పోటెత్తిన సీతపల్లి వాగు

దేవీపట్నం, న్యూస్‌టుడే: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో నీటి మట్టం క్రమంగా పెరుగుతోంది. దేవీపట్నం మండలం గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వద్ద సోమవారం రాత్రి నుంచి మంగళవారం సాయంత్రానికి రెండు అడుగుల మేర నీటిమట్టం పెరిగింది. పూడిపల్లి వద్ద సీతపల్లి వాగు పోటెత్తింది. గోదావరి దండంగి - డి.రావిలంక గ్రామాల మధ్య ఆర్‌అండ్‌బీ రహదారి వరకు వచ్చింది. వరద మరింత పెరిగితే పోశమ్మగండి వైపు రాకపోకలు నిలిచిపోయే ప్రమాదముంది. గండిపోశమ్మ ఆలయం వద్ద వరద పెరుగుతుండటంతో ఆలయ అధికారులు అప్రమత్తమయ్యారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులను గోదావరిలో స్నానాలకు దిగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు ఆలయ అధికారి వెంకటేశ్వరరావు చెప్పారు.

దండంగి- డి.రావిలంక గామాల మధ్య ఆర్‌అండ్‌బీ రహదారిపైకి చేరుతున్న గోదావరి

హైడ్రో ప్రాజెక్టుకు స్థల సర్వే

అనంతగిరి: గుమ్మకోట పంచాయతీ గుజ్జెలి, టోకూరు పంచాయతీ చిట్టంవలసలో ఏర్పాటు చేయబోయే హైడ్రోపవర్ ప్రాజెక్టులకు స్థల సర్వే చేయాలని కలెక్టరేట్ నుంచి జిల్లా సర్వే కార్యాలయానికి లేఖ పంపారు. గుజ్జెలిలో 30 చదరపు కిలోమీటర్లు, చిట్టంవలసలో 17 చ.కి.మీ. మేర డ్రోన్ల ద్వారా సర్వే చేయాలని ఆ లేఖలో పేర్కొన్నారు. గుజ్జెలి 1500, చిట్టంవలసలో 800 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేయనున్నారు.

పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

పింఛన్ల పంపిణీలో ముందంజ

వరసగా పదోసారి జిల్లాలో ప్రథమస్థానం

మారేడుమిల్లి, రంపచోడవరం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో మారేడుమిల్లి మండలం రికార్డు సృష్టించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అల్లూరి సీతారామరాజు జిల్లా పింఛన్ల పంపిణీలో పదిసార్లు ప్రథమ స్థానంలో నిలిచింది. జులై నెలకు సంబంధించి పింఛన్ల పంపిణీ మంగళవారం చేపట్టగా మారేడుమిల్లి మండలంలో మొదటిరోజే దాదాపు పూర్తయిందని ఎంపీడీఓ శ్రీనివాస విశ్వనాథ్ చెప్పారు. మండలంలో 1904 మంది పింఛనుదారులకు రూ. 78,94,500 పంపిణీ చేశామన్నారు. రంపచోడవరంలో ఎమ్మెల్యే శిరీషాదేవి పింఛన్లు పంపిణీ చేయగా, సున్నంపాడు పంచాయతీలో సర్పంచి లచ్చిరెడ్డితో కలిసి ఎంపీడీఓ పింఛనుదారులకు నగదు అందజేశారు. పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తూనిక మూలకు.. దళారులు బయటకు

జి.మాడుగుల, న్యూస్‌టుడే

దళారులను నమ్మి గిరిజనులు మోసపోకూడదనే ఉద్దేశంతో మన్యంలోని అన్ని వారపు సంతల్లో డిజిటల్ తూనిక కేంద్రాలను ఏర్పాటు చేశారు. గతంలో తెదేపా ప్రభుత్వం, ఐటీడీఏ ఆధ్వర్యంలో 2014-15లో ఎస్‌డీపీ నిధులతో వీటిని అందుబాటులోకి తెచ్చారు. గిరిజనులు పండించే పంటలను ఈ కేంద్రాల వద్ద తూకం వేసి, ఎన్ని కేజీలు వచ్చిందో రసీదును పొంది విక్రయించాల్సి ఉంది. ఈ విధానం వల్ల గిరిజనులు మోసపోకుండా ఉంటారు. కొన్నాళ్లు ఈ సక్రమంగా నడిచింది. తరవాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటి నిర్వహణను గాలికొదిలేసింది. రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన కేంద్రాలు, యంత్రాల నిర్వహణ లేమితో నిరుపయోగంగా మారాయి.

మద్దిగరువులో నిరుపయోగంగా తూనిక కేంద్రం

మూలకు చేరిన డిజిటల్ తూనిక యంత్రం

మన్యంలోని 11 మండలాల్లో రోజూ ఎక్కడో ఒక చోట వారపు సంతలు జరుగుతూనే ఉంటాయి. సాధారణంగా గిరిజనులు పండించే పంటలు, సేకరించిన అటవీ ఉత్పత్తులు సంతలకు తీసుకొచ్చి విక్రయిస్తుంటారు. పంట విక్రయంతో వచ్చిన డబ్బులతో తమకు కావాల్సిన వస్తువులను కొనుగోలు చేసి తిరిగి గ్రామాలకు వెళ్లిపోతారు. ఇక్కడ దళారులు బెట్టు కాటాలు పెట్టి గిరిజనులను మోసగిస్తున్నారు. తెచ్చిన పంటలో కనీసం 3 నుంచి 5 కేజీల వరకు తగ్గించి జేబులు నింపుకొంటున్నారు. ఈ మోసాలను అరికట్టాలనే ఉద్దేశంతో డిజిటల్ తూనిక కేంద్రాలను తీసుకువచ్చినా ఇవీ మూలకు చేరాయి. అక్షరాస్యత పెద్దగా లేని గిరిజనులు తూకంలో మోసాలను గమనించలేకపోతున్నారు. ఈ కేంద్రాలను పర్యవేక్షించాల్సిన ఐటీడీఏ అధికారులు సైతం దీనిపై దృష్టి పెట్టడం లేదు.

దళారులను నమ్మి మోసపోతున్న గిరిజనులు

ఇదీ పరిస్థితి..
- పెదబయలు మండలంలో ప్రతి సోమవారం వారపు సంత జరుగుతుంది. లక్షలు వెచ్చించి నిర్మించిన డిజిటల్ తూనిక కేంద్రాలు మూలకు చేరడంతో, దళారుల చేతిలో మోసపోతున్నారు.
- డుంబ్రిగుడ మండలం, కించుమండ, అరకుకు కేంద్రాలకు గాను అరకులో భవనాన్ని రైతు సేవా కేంద్రంగా మార్చారు. కించుమండలో నిరుపయోగంగా దర్శనమిస్తోంది.
- జి.మాడుగుల మండలం, సంత బయలు, మద్దిగరువు వారపు సంతల్లోని కేంద్రాలు నిర్వహణ లేమితో యంత్రాలు పాడవుతున్నాయి.

వినియోగంలోకి తేవాలి: డిజిటల్ తూనిక కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలి. ఈ కేంద్రాలు మూతబడటంతో గిరిజనులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. ఈ మధ్య డిజిటల్ యంత్రాలు వాడుతున్నా వాటిలోనూ దళారులు మోసం చేస్తున్నారు. వీటికి అడ్డుకట్ట వేయాలంటే తూనిక కేంద్రాలు వెంటనే అందుబాటులోకి తీసుకురావాలి. రైతుసాధికార సంస్థ ద్వారా కాఫీ, మిరియాలు, పసుపును కొనుగోలు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందిస్తున్నాం. – కృష్ణ, యూనిట్ ఇన్‌ఛార్జి, రైతు సాధికార సంస్థ

కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తాం... డిజిటల్ తూనిక కేంద్రాలు వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం. గిరిజనులు దళారులను నమ్మి మోసపోకుండా ఉండేందుకు ప్రభుత్వం పలు అటవీ ఫలసాయాలు కొనుగోలు చేస్తోంది. సంతల్లో ఈ కేంద్రాలు మూతబడిన విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తెరచుకునే విధంగా చర్యలు తీసుకుంటాం. – పి.ఎస్.కుమార్, డివిజనల్ పంచాయతీ అధికారి, పాడేరు

మన్యం వీరుడి జయంత్యుత్సవాలకు ఏర్పాట్లు

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంత్యుత్సవాలను ఈ నెల 4న కృష్ణదేవిపేట కేంద్రంగా ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశాలతో ఆయా శాఖల అధికారులు పనుల్లో నిమగ్నమయ్యారు. కృష్ణదేవిపేటలోని అల్లూరి నందనవనాన్ని ముస్తాబు చేస్తున్నారు. అల్లూరి, గంటం దొర సమాధుల పైకప్పునకు మరమ్మతు చేయించారు. జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణరావు, నర్సీపట్నం రెవెన్యూ డివిజన్ అధికారి రమణ ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. పార్కులో నాటేందుకు కడియం నర్సరీ నుంచి పూల మొక్కలను తెప్పించారు. శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు నందనవనంలో జరుగుతున్న ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం పర్యాటక, రెవెన్యూ, మండల పరిషత్తు, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, కూటమి నాయకులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, నాయకులు చింతకాయల రాజేష్, తారకవేణు గోపాల్, అప్పలనాయుడు, జెమీలు, కమలాంబిక తదితరులు పాల్గొన్నారు.

మన్యంలో ఈదురుగాలులతో భారీ వర్షం

పాడేరు, అరకులోయ, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా మూడు రోజులుగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. చలిగాలులు జిల్లా వాసులను వణికిస్తున్నాయి. పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాడేరులో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎడతెరిపి లేకుండా వర్షం పడింది. దీంతో జనజీవనం స్తంభించిపోయింది. ప్రజలు ఇళ్లకే పరిమితం అయ్యారు. ఈదురు గాలుల కారణంగా పాడేరు సబ్ కలెక్టర్ కార్యాలయం బోర్డు ఊడి కిందపడింది. మోదకొండమ్మ ఆలయం ఎదురుగా ప్రచార బోర్డులు నేలకొరిగాయి. ప్రధాన గెడ్డలు, కొండవాగుల్లో నీటి ప్రవాహం పెరిగింది.

అరకులోయ మండలం బస్కి పంచాయతీ జాకరవలస రోడ్డుకు అడ్డంగా కూలిన చెట్టు

✦ ముంచంగిపుట్టు మండలంలో అత్యధికంగా 62.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కూనవరం 22.2, జి.మాడుగుల, మారేడుమిల్లి 19.2. వరరామచంద్రపురం 16.4, గంగవరం 14.8, చింతూరు, హుకుంపేటల్లో 14.6 చొప్పున, ఎటపాక 12.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా మొత్తం 329.2 మి.మీ., సగటున 15 మి.మీ. వర్షపాతం నమోదైందని అధికారులు వెల్లడించారు.

రాగల అయిదు రోజుల్లో వర్షాలు

చింతపల్లి, న్యూస్‌టుడే: రానున్న అయిదు రోజుల్లో అల్లూరి జిల్లాలోని పలు మండలాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానం వాతావరణ విభాగం నోడల్ అధికారి డాక్టర్ ఆళ్ల అప్పలస్వామి తెలిపారు. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలతో పాటు ఈదురుగాలులు వీస్తాయన్నారు.

పునరావాసంలో నిర్లక్ష్యం సహించం

శ్రీరామగిరిలో గ్రామస్థులతో మాట్లాడుతున్న పీవో భరత్

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: వరదల సమయంలో ముంపు బాధితులకు పునరావాసం కల్పించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అపూర్వ భరత్ స్పష్టం చేశారు. రేఖపల్లి మండల పరిషత్తు కార్యాలయంలో అధికారులు, ప్రజాప్రతినిధులతో వరద సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మందుల నిల్వలతోపాటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించాలని ఏడీఎం హెచ్‌ఓను ఆదేశించారు. ఎంపీపీ లక్ష్మి, జడ్పీటీసీ సభ్యుడు రంగారెడ్డి, తహసీల్దారు సరస్వతి తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం శ్రీరామగిరి తదితర ముంపు గ్రామాల్లో పర్యటించారు. శ్రీరామగిరి నుంచి కొండపై వరకు స్థానికులు ఏర్పాటు చేసుకుంటున్న గుడారాలను, సమీపంలోని చెరువును పరిశీలించారు. అక్కడి నుంచి తిరిగి వస్తుండగా మొద్దులగూడెం గ్రామస్థులు పీఓ కారును ఆపి సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

హెలికాప్టర్ అందుబాటులో ఉంచండి

కూనవరం: గోదావరి వరదల సమయంలో నాలుగు మండలాలకు రాకపోకలు స్తంభించే ప్రమాదం ఉందని, ప్రభుత్వంతో మాట్లాడి హెలికాప్టర్‌ను అందుబాటులో ఉంచాలని ఉప ఎంపీపీ పెంటయ్య, పలు పార్టీల నాయకులు కోరారు. టేకులబోరులో పీఓ అపూర్వభరత్ వరదల సమయంలో చేపట్టాల్సిన సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను తరలించేందుకు గతంలో హెలికాప్టర్‌ను వినియోగించినట్లు నాయకులు గుర్తుచేశారు. బోదునూరు, ఏడుగురాళ్లపల్లి రహదారికి మరమ్మతు చేయించాలన్నారు. కోతులగుట్ట గురుకులాన్ని పునరావాస కేంద్రంగా మారిస్తే విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడుతుందన్నారు.

www.JANAKULA.IN

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

పాడేరు, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్యంపై ఆశ్రమ పాఠశాలల్లో ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇన్‌ఛార్జి జిల్లా వైద్యాధికారి విశ్వేశ్వరరావునాయుడు సూచించారు. పాఠశాలల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా మంగళవారం పాడేరులోని తలారిసింగి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలను సందర్శించి ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. వర్షాలు, వాతావరణంలో వచ్చిన మార్పుల దృష్ట్యా వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. వారానికి ఒక పాఠశాలలో వైద్యశిబిరం నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో అవసరమన్నారు. సమతుల ఆహారం, నియమిత శారీరక వ్యాయామంపై అవగాహన కల్పించారు. ఆరోగ్యంపై విద్యార్థులకు సలహాలు ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెరుచుకోని బూసుకొండ బడి తలుపులు

సీలేరు, న్యూస్‌టుడే: గూడెం కొత్తవీధి మండలం దుప్పిలవాడ పంచాయతీ బూసుకొండ పాఠశాల ఉపాధ్యాయులు లేక నేటికి తెరుచోలేదు. దీంతో తమ పిల్లలు భవిష్యత్తు ఏమిటని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. దుప్పిలవాడ పంచాయతీ బూసుకొండ పాఠశాలలో సుమారు 30 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఉపాధ్యాయుల రాక సుమారు 18 రోజులు నుంచి పాఠశాల తెరుచుకోకపోవడంతో విద్యార్థులు ఇంటికే పరిమితమయ్యారని, ఇలా మా పిల్లాలు భవిష్యత్తు ఏమిటని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అధికారులు స్పందించి బూసుకొండ పాఠశాలకు తక్షణమే ఉపాధ్యాయుడ్ని నియమించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

పిల్లల సందడి లేని బూసుకొండ పాఠశాల

మ్యుటేషన్లలో ఇంత జాప్యమా?

రెవెన్యూ సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం

పాడేరు, న్యూస్‌టుడే: ప్రజలకు సంతృప్తికరమైన రెవెన్యూ సేవలు అందించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ సదస్సులు పూర్తయి ఆరు నెలలు గడిచినా మ్యుటేషన్లు ఎందుకు పూర్తి చేయదని తహసీల్దార్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టరేట్ నుంచి 22 మండలాల రెవెన్యూ అధికారులతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 368 సమస్యలు పరిష్కారం కాకుండా ఉన్నాయని పేర్కొన్నారు. సచివాలయంలో రెవెన్యూ సేవలు ప్రజలకు సక్రమంగా అందించడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రతి వారం క్షేత్రస్థాయి సిబ్బందితో సమీక్షించాలని, నెలాఖరు నాటికి సమస్యలు పరిష్కరించాలన్నారు. మూడు డివిజన్లలోని సబ్ కలెక్టర్లు దీనిపైనే దృష్టి పెట్టాలని చెప్పారు. మ్యుటేషన్ల ప్రక్రియ సక్రమంగా జరగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రీ సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. సంయుక్త కలెక్టర్ అభిషేక్ గౌడ మాట్లాడుతూ భూముల రీ సర్వే ప్రక్రియ ఈనెల 15 తేదీ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. పెదబయలు, జి.మాడుగుల, మారేడుమిల్లి మండలాల్లో రీసర్వే 13 నోటిఫికేషన్ జారీపై సంతృప్తి వ్యక్తం చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

వర్షాలపై అప్రమత్తం... ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. మట్టి, కచ్చా ఇళ్లలో ఉన్న వారిని పక్కా గృహాలకు తరలించాలన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు కాజ్‌వేలు గుర్తించి తనకు నివేదించాలన్నారు. కొట్టుకుపోయిన కాజ్‌వే వద్ద ప్రమాదకర బోర్డులు, రెడ్‌రిబ్బన్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ప్రజలు గెడ్డలు, వాగులు దాటవద్దని సూచించారు. జలపాతాల వద్దకు పర్యాటకులను అనుమతించవద్దని తహసీల్దార్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి పద్మలత, రంపచోడవరం, పాడేరు సబ్ కలెక్టర్‌లు కల్పశ్రీ, శౌర్యమాన్ పటేల్, 22 మండలాల రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

వైద్యులు ప్రత్యక్ష దైవాలు

పాడేరు, న్యూస్‌టుడే: వైద్యుల దినోత్సవం రోజున డాక్టర్ బి.సి.రాయ్‌కి నివాళి ప్రకటించడమే కాదు.. ఆయన అడుగుజాడల్లో నడవాలని వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హేమలతాదేవి అన్నారు. ప్రపంచ వైద్యుల దినోత్సవం పాడేరు వైద్య కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ముందుగా జ్యోతి వెలిగించి డాక్టర్ బీసీ రాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోగిని ప్రేమించలేని డాక్టర్ కూడా రోగితో సమానం అనే సినిమా డైలాగ్ గుర్తు చేస్తూ.. అందరినీ ఆదరిస్తూ సేవలందించాలని కోరారు. వైద్యులు ప్రత్యక్ష దైవాలన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్‌తోపాటు అధ్యాపకులు, ఆచార్యులను సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీకుమారి, డాక్టర్ పాపరత్నం, ఆచార్యులు డాక్టర్ రాధ, శిరీష, చంద్రమోహన్, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రాయ్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న హేమలతాదేవి, చిత్రంలో అధ్యాపకులు

(c) eenadu

ప్రభుత్వం వరమిచ్చినా.. కరుణించని నేతలు!

నిధులొచ్చినా మొదలు కాని పనులు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: వృథాగా పోతున్న నీటికి అడ్డుకట్ట వేస్తేనే సాగు భూములకు సంజీవిని అవుతుంది. వైకాపా ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురైన ఆనకట్టల గేట్ల పునరుద్ధరణ, గండ్ల పూడ్చివేతకు కూటమి ప్రభుత్వం నిధు లిచ్చి నెల రోజులు అవుతున్నా.. పనులు చేపట్టేందుకు సాగునీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా వందల క్యూసెక్కుల నీరు వృథాగా పోతోంది. తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులు చెబుతున్నా.. పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. జిల్లాలో ఆగస్టు నుంచి వరి నాట్లు ముమ్మరమవుతాయి. ఈలోగా మరమ్మతులు పూర్తి చేస్తేనే రైతులకు మేలు జరుగుతుంది.

గబ్బాడ ఆనకట్ట గేటు ఇలా..

★ రావణాపల్లి జలాశయం కింద నర్సీపట్నం, గొలుగొండ మండలాల్లో 2,600 ఎకరాల ఆయకట్టు ఉంది. గబ్బాడ ఆనకట్ట గేట్లు పాడై ఐదేళ్లు కావస్తోంది. జలాశయ నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరుకున్నప్పుడు అదనపు నీరు పొర్లుకట్ట మీదుగా ఈ ఆనకట్టకు చేరుతుంది. ఇక్కడి నుంచి కాలువలకు మళ్లించాలి. గేట్లు సరిగా లేక క్యూసెక్కుల కొద్దీ నీరు ఏటిపాలవుతోంది. ఈ గేట్ల మరమ్మతుకు రూ. 4 లక్షలు మంజూరయ్యాయి.

★ గొలుగొండ మండలం కొత్తూరు కాలువకు పలు చోట్ల గతంలో గండ్లు పడ్డాయి. నీరు పొలాలను ముంచెత్తుతోంది. గట్లను బలోపేతం చేసేందుకు రూ. 9.81 లక్షలు కేటాయించారు.

★ మాకవరపాలెం మండలంలో కోడూరు ఆనకట్ట, మల్లవరం ఆనకట్ట, గొలుగొండ మండలంలో ముంగర్లపాలెం ఆనకట్ట గేట్లు పాడయ్యాయి. వీటిని పునరుద్ధరించేందుకు రూ. 3 లక్షలు చొప్పున మంజూరు చేశారు.

అంతా మీ చేతుల్లోనే..: కూటమి ప్రభుత్వం సాగునీటి వినియోగదారుల సంఘాలను పునరుద్ధరించి ఎన్నికలు నిర్వహించింది. ఈ సంఘాలన్నింటికీ ఇప్పుడు అధ్యక్షులు ఉన్నారు. కాలువల మరమ్మతు, అభివృద్ధిలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి దాదాపు రూ. 2 కోట్ల వరకు ప్రభుత్వం కేటాయించింది. ఆనకట్టల షట్టర్ల పునరుద్ధరణ, గతంలో గండ్లు పడిన కాలువల గట్లను బలోపేతం చేయాల్సి ఉంది. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పనులన్నీ మొదలయ్యేలా ఎమ్మెల్యేలు దృష్టిసారించాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

నియోజకవర్గాల వారీగా కేటాయింపు ఇలా..

★ నర్సీపట్నం నియోజకవర్గంలో తాండవ జలాశయ కాలువల్లో 21 చోట్ల మరమ్మతులకు రూ. 1.71 కోట్లు, చిన్నతరహా నీటి వనరుల కింద ఏడు చోట్ల పనులు చేసేందుకు రూ. 29.81 లక్షలు.

★ పాయకరావుపేట నియోజకవర్గంలోని కోటవురట్ల మండలంలో తాండవ కాలువల కింద 21 చోట్ల మరమ్మతు చేపట్టేందుకు రూ. 1.66 కోట్లు, చిన్నతరహా నీటి వనరుల కింద 15 చోట్ల పనులు చేపట్టేందుకు రూ. 35 లక్షలు. ★ ఎలమంచిలి నియోజకవర్గంలో చిన్నతరహా నీటివనరుల కింద 12 చోట్ల పనులు చేపట్టేందుకు రూ. 99.7 లక్షలు. ★ తాండవ ఆయకట్టు పరిధిలోని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో నాలుగుచోట్ల పనులు చేపట్టేందుకు రూ. 22 లక్షలు మంజూరయ్యాయి.

బాధ్యతలు గుర్తించాలి

పంటలకు సాగునీరు సజావుగా చేరేలా పనులు చేసేందుకు ప్రభుత్వం నిధులిచ్చింది. గండ్లు పూడ్చడం, గేట్ల మరమ్మతు తదితర పనులు చేపట్టాల్సిన బాధ్యతలను సాగునీటి వినియోగదారుల సంఘాలకు అప్పగించింది. నిధుల కేటాయింపు పూర్తవడంతో తక్షణమే పనులు చేపట్టాలని అందరికీ విజ్ఞప్తి చేశాం. ఎలమంచిలి నియోజకవర్గంలో నాలుగుచోట్ల పనులు చేపట్టారు. మిగతాచోట్లా ముందుకు రావాలి.

–వి.బాలసూర్యం, జలవనరుల శాఖ ఈఈ, నర్సీపట్నం

మరువలేని మాట.. స్ఫూర్తి బాట

పట్టాభిరామ్‌కు జిల్లాతో అనుబంధం

దేవరపల్లి, చీడికాడ, న్యూస్‌టుడే: ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు దివంగత బి.వి.పట్టాభిరామ్ మరణం జిల్లా ప్రజలను ఎంతో ఆవేదనకు గురిచేసింది. జిల్లాతో ఆయనకు ప్రత్యేక అనుబంధముంది. మాడుగుల, చోడవరం నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో విద్యార్థుల కోసం నిర్వహించిన పలు వ్యక్తిత్వ వికాస సదస్సులకు ఆయన హాజరై వారిలో ప్రేరణ నింపారు. ఆయన మాటలు విని స్ఫూర్తిపొంది జీవితంలో పైకి ఎదిగిన విద్యార్థులు, యువత ఎందరో ఉన్నారు. పట్టాభిరామ్ ప్రసంగాలు ఈ ప్రాంతంలోని విద్యార్థులకు ఎంతో కొంత మార్పును తీసుకొస్తాయని విశ్వసించి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ మాజీ ఉపకులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు ఆయనను ఆహ్వానించారు. దానికి అంగీకరించి 2000లో తొలిసారి మాడుగుల వచ్చి పదో తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆయన అడిగిన ప్రశ్నలకు కార్పొరేట్ విద్యార్థులకు తీసిపోని విధంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమాధానాలు చెప్పడాన్ని చూసి ఆయనెంతో ముచ్చటపడ్డారు. వెంటనే 'మట్టిలో మాణిక్యాలు' అనే కార్యక్రమానికి రూపకల్పన చేసి, దానికి మాడుగుల నియోజకవర్గం నుంచే శ్రీకారం చుట్టారు. ఏటా పదో తరగతి పరీక్షల ముందు మూడుసార్లు పర్యటించి పిల్లలకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేవారు. 'కష్టపడి ఏ పని చెయ్యకు.. ఇష్టపడి ఏ పనైనా చెయ్యి' అనే నినాదం పిల్లల్లో ఉత్తేజాన్ని నింపేవారు. చేసేపనిని ఆస్వాదించడమే విజయానికి మహామంత్రం అంటూ ఉద్బోధ చేసేవారు. మాడుగుల నియోజకవర్గంలో ఆయన స్ఫూర్తిప్రయాణం సుమారు 18 ఏళ్లపాటు కొనసాగింది. ఈ ప్రాంతానికి చెందిన పన్నా ప్రమీల పదో తరగతిలో ఆయన ప్రసంగంతో ప్రేరణ పొంది ఈరోజు స్త్రీ వైద్య నిపుణురాలి స్థాయికి ఎదిగారు. అలాంటి మట్టిలో మాణిక్యాలు ఈ ప్రాంతం నుంచి ఎందరో వెలుగులోకి రావడానికి పట్టాభిరామ్ ప్రసంగాలు దోహదపడ్డాయి.

పట్టాభిరామ్‌ను సన్మానిస్తున్న పూర్వ ఉపకులపతి ముత్యాలనాయుడు (పాతచిత్రం)

పారితోషికం తీసుకోలేదు

2000లో ప్రత్యేక క్లాసులు చెప్పేందుకు పట్టాభిరామ్‌ను సంప్రదించినప్పుడు ప్రయాణ ఖర్చులతోపాటు పారితోషికం అడిగారు. మాడుగుల ఆర్‌సీఎం స్కూల్లో ఆయన అడిగిన ప్రశ్నలకు పిల్లలు చెప్పిన సమాధానంతో సంతృప్తి చెందారు. కార్యక్రమం ముగిశాక పారితోషికం ఇస్తే సున్నితంగా తిరస్కరించారు. ఏటా మూడుసార్లు వచ్చేవారు. అలా 18 ఏళ్లపాటు నిస్వార్థంగా సేవలందించారు. ఆయన లేని లోటు తీరనిది.

– ముర్రు ముత్యాలనాయుడు

నూజివీడులోనే ట్రిపుల్ ఐటీ పీయూసీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లకు చెందిన పీయూసీ తరగతులను నూజివీడు క్యాంపస్‌లోనే నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఇక్కడి క్యాంపస్‌లో వసతి గృహాలు, తరగతి గదులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పలు వసతి గృహాలను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు. గతంలో ఇక్కడ ఉన్న శ్రీకాకుళం ఇంజినీరింగ్ విభాగాన్ని శ్రీకాకుళం క్యాంపస్‌కు తరలించేందుకు నిర్ణయించారు. 2, 3 తేదీల్లో శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు, 4, 5 తేదీల్లో ఒంగోలు క్యాంపస్ విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియను నూజివీడులోనే నిర్వహిస్తారు. గైర్హాజరైన విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని రెండో కౌన్సెలింగ్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే జులై 14 నుంచి తరగతులు ప్రారంభిస్తామని రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ ప్రకటించారు.

సమాజంలో వైద్యుని పాత్ర కీలకం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమాజంలో వైద్యుని పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. జాతీయ వైద్య దినోత్సవం పురస్కరించుకుని కలెక్టరేట్‌లో మంగళవారం వైద్య సిబ్బందితో కలిసి కేక్ కోశారు. కలెక్టర్ మాట్లాడుతూ రోగుల పట్ల సేవా దృక్పథంతో మెలగాలన్నారు. ప్రజారోగ్యమే ధ్యేయంగా అంకిత భావంతో సేవలు అందించాలన్నారు. వైద్యుల సహకారంతోనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. అనంతరం కేక్‌ను జిల్లా వైద్యాధికారులకు తినిపించారు. జిల్లా వైద్యాధికారి బాలాజీ, ఆసుపత్రుల సమన్వయ అధికారి శ్రీనివాస్, ఎన్టీఆర్ ఆసుపత్రి సమన్వయ అధికారి కృష్ణారావు, జిల్లా ఉపవైద్యాధికారి జ్యోతి పాల్గొన్నారు.

వైద్యాధికారులతో కలిసి కేకు కోస్తున్న కలెక్టర్

డెంగీ నివారణ బాధ్యత అందరిదీ

డెంగీ నివారణ మనందరి బాధ్యత అని, జులై నెలను నివారణ మాసంగా పాటించాలని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. మాసోత్సవ గోడపత్రులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 31 వరకూ డెంగీ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు వైద్య అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. జిల్లా మలేరియా అధికారి కె.వి.దొర, డీఎంహెచ్‌ఓ బాలాజీ, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.శ్రీనివాస్, ఎన్టీఆర్ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డా.కృష్ణారావు పాల్గొన్నారు.

మామూలోడు కాదు.. 'మార్కుల' మాయలోడు

పునఃమూల్యాంకనంలో భారీగా అక్రమాలు

ఏటా విద్యార్థుల నుంచి రూ. 2 కోట్ల వసూలు

ఆచార్య ప్రసాదరెడ్డి నియమించిన అధికారే సూత్రధారి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ కేంద్రం అక్రమాలకు కేంద్ర బిందువుగా నిలుస్తోంది. పూర్వ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి నియమించిన ఓ అధికారి రీవాల్యుయేషన్‌లో అవకతవకలకు పాల్పడుతూ రూ.కోట్లు కొల్లగొడుతున్నారు. గత ఆరేళ్లుగా అతని హవా నిరాటంకంగా కొనసాగుతుండటం గమనార్హం. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైనా ఆ అరాచక అధికారికి అడ్డుకట్ట పడకపోవడంపై వర్సిటీ వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది.

ఒక్కో సబ్జెక్టుకు రూ.15వేల వరకు వసూలు: ఆంధ్ర విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల్లో చదివే విద్యార్థుల మార్కుల జాబితాలను ఏయూ కంప్యూటర్ కేంద్రంలో తయారు చేస్తుంటారు. పరీక్ష ఫెయిలైన లేదా మార్కులు తక్కువ వచ్చాయని భావించిన పలువురు విద్యార్థులు రీ వాల్యుయేషన్‌కు దరఖాస్తు చేస్తుంటారు. ఈ విధంగా నెలకు వర్సిటీకి సమారు 5వేల నుంచి 6వేల వరకు దరఖాస్తులు వస్తుంటాయి. ఇందులో 150 నుంచి 200 మంది విద్యార్థులు అక్రమ పద్ధతిలో ఉత్తీర్ణులు కావడానికి కంప్యూటర్ కేంద్రంలోని అధికారిని ఆశ్రయిస్తున్నారు. ఒక్కో సబ్జెక్టులో ఉత్తీర్ణులు చేయడానికి రూ.10వేల నుంచి రూ.15వేల వరకు ఆ అధికారి వసూలు చేస్తున్నాడు. ఈ విధంగా ఒక్క నెలలో రూ.15లక్షల వరకు కొల్లగొడుతున్నాడు. ఏడాదికి అక్రమ వసూళ్ల మొత్తం రూ.2కోట్ల వరకు ఉంటుందని అంచనా.

ఎలా అక్రమాలకు పాల్పడుతున్నారంటే..

ఏయూ కంప్యూటర్ కేంద్రం

పునఃమూల్యాంకనానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థి జవాబు పత్రాన్ని సంబంధిత అధ్యాపకుడి చేత రీ వాల్యుయేషన్ చేయిస్తారు. ఆ జవాబు పత్రం (ఆన్సర్ షీట్) కంప్యూటర్ కేంద్రానికి చేరుతుంది. అక్కడ జవాబు పత్రాన్ని స్కానింగ్ చేసి మార్కుల జాబితా తయారు చేస్తారు. ఇక్కడే డబ్బులిచ్చిన విద్యార్థికి పాస్ మార్కులు వచ్చేలా మాయ చేస్తున్నారు. జవాబుపత్రంపై చిన్న పెన్ను గీత పడినా దాన్ని కంప్యూటర్ ఆమోదించదు. అప్పుడు కంప్యూటర్‌లో మాన్యువల్‌గా మార్కులు నమోదు చేయాల్సి ఉంటుంది. అక్రమార్కులు జవాబుపత్రాలపై గీతలు పెట్టి మాన్యువల్‌గా విద్యార్థులకు పాస్‌మార్కులు వేసి మార్కుల జాబితా తయారు చేస్తున్నారు. దొడ్డిదారిలో ఉత్తీర్ణులయ్యే విద్యార్థులను ఆకర్షించేందుకు ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో, ఏయూ అవుట్ గేట్ వద్ద, ఏయూ పరిపాలనా భవనం పరిసరాల్లో పలువురు వ్యక్తులను ఆ అధికారి నియమించుకున్నారు.

వెల్లడికాని 400మంది మార్కులు: రీ వాల్యుయేషన్‌కి దరఖాస్తు చేసుకున్న 400 మంది విద్యార్థుల మార్కుల జాబితా విడుదల చేయలేదు. జనవరి నెలలో వీటిని రీ వాల్యుయేషన్ చేసినట్లు చెబుతున్నారు. మార్కుల జాబితా విద్యార్థులకు పంపించకపోవడానికి కారణాలను అధికారులు బయట పెట్టకపోవడం గమనార్హం. ఓ విద్యార్థి రీ వాల్యుయేషన్‌కి దరఖాస్తు చేసుకోగా అతని జవాబుపత్రం లభించలేదని చెబుతున్నారు. ఆయా అక్రమాలపై లోతైన దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని వర్సిటీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి

★ కంప్యూటర్ కేంద్రం బాధ్యుడిగా ఏయూ కంప్యూటర్ సైన్స్ విభాగ ఆచార్యులను నియమించడం ఆనవాయితీగా వస్తోంది. దీనికి ఆరేళ్ల క్రితం అప్పటి ఉపకులపతి ఆచార్య ప్రసాదరెడ్డి తూట్లు పొడిచి మరో విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకుడిని నియమించారు. అతను వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలిలో పనిచేసిన ఉన్నతాధికారికి బంధువు కావడం గమనార్హం. ప్రస్తుత వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ కంప్యూటర్ కేంద్రంపై దృష్టి సారించి ప్రక్షాళన చేయాలని వర్సిటీ వర్గాలు కోరుతున్నాయి.

ఉపాధ్యాయులూ.. సమయపాలన పాటించండి

కోటవురట్ల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని డీఈఓ అప్పారావు నాయుడు ఆదేశించారు. కోటవురట్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి బోధనపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వెనుకబడిన విద్యార్థులను ముందజలో ఉంచేలా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, విద్యాబోధనలో తేడాలు వస్తే సహించేది లేదన్నారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సుకుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

వసతులు కల్పించాలని వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచండి

మాకవరపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలంటే తల్లిదండ్రుల్లో నమ్మకం పెరిగేలా మెరుగైన విద్యాబోధన చేయాలని డీఈవో అప్పారావునాయుడు ఉపాధ్యాయులకు సూచించారు. శెట్టిపాలెం ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల శాతం పెరిగేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, సర్పంచి రామునాయుడుతోపాటు పిల్లల తల్లితండ్రులను అభినందించారు. ఉపాధ్యాయిని సీహెచ్ దేవి, సర్పంచి పిల్లలను పాఠశాలలో చేర్పించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో వసతులు కల్పించాలని కోరుతూ స్థానిక తెదేపా నాయకులు డీఈవోకు వినతిపత్రం అందజేశారు.

తొలగని శిథిలాలు.. చెరగని ప్రమాద గుర్తులు

★ సింహగిరిపై ప్రమాదానికి రెండు నెలలు

★ నిలిచిన 'ప్రసాద్' పథకం పనులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం క్షేత్రంలో ఏప్రిల్ 30 చందనోత్సవం రోజున భక్తులపై గోడ కూలిన ఘటన జరిగి రెండు నెలలైంది. ఆ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం చెందారు. బాధ్యులైన దేవస్థానం, పర్యాటక శాఖకు చెందిన ఇంజినీరింగ్ అధికారులను సస్పెండ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

★ అయితే ఇప్పటికీ అక్కడ సాధారణ పరిస్థితులు నెలకొనలేదు. మరో పక్క ప్రసాద్ పథకం పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

శిథిలాలతో భక్తుల అవస్థలు: ప్రమాదంపై ప్రభుత్వం స్పందించి త్రిసభ్య కమిటీ విచారణకు ఆదేశించింది. మే 1న కమిటీ సింహగిరిపై పర్యటించి లోపాలను గుర్తించింది. పనుల్లో భాగస్వాములైన ఇంజినీరింగ్ అధికారులతో పాటు గుత్తేదారుపై చర్యలకు సిఫార్సు చేసింది. ఈవో సుబ్బారావు, రెండు శాఖల అధికారులను సస్పెండ్ చేశారు. బాధ్యులపై పోలీసు కేసులు నమోదు చేసి ఆధారాలను సేకరించారు.

★ ఇప్పటికీ గోడ శిథిలాలను తొలగించ లేదు. ఆ ప్రాంతంలోకి ఎవరూ వెళ్లకుండా ఇనుప కంచె ఏర్పాటు చేసి వదిలేశారు. శిథిలాల తొలగింపునకు దేవస్థానం అధికారులు అనుమతి కోరగా.. అధికారికంగా పోలీసుల నుంచి అనుమతులు రాలేదని సమాచారం. శిథిలాల కారణంగా భక్తులు బస్టాండు నుంచి ఆలయానికి రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

www.JANAKULA.IN

ప్రమాద ఘటనా స్థలిలో తొలగించని శిథిలాలు

60 శాతం పనులే పూర్తి..

సింహగిరిపై రూ. 54కోట్లతో చేపట్టిన ప్రసాద్ పథకం పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. వాస్తవానికి 2024 డిసెంబరు నెలాఖరుకు పూర్తి కావాల్సి ఉన్నా 60 శాతం పనులే జరిగాయి. పర్యాటకశాఖ అధికారుల కోరిక మేరకు 2025 మార్చి నెలాఖరు వరకు గడువు పొడిగించారు. అప్పటికీ కొలిక్కి రాకపోవడంతో మరో రెండు నెలల గడువు కోరారు. ఇంతలోనే గోడ కూలడంతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి.

★ ఇప్పటికైనా పర్యాటకశాఖ మంత్రి, ఉన్నతాధికారులు ప్రసాద్ పథకం పనులపై దృష్టి సారించి వీలైనంత వేగంగా పూర్తి చేయాలని భక్తులు కోరుతున్నారు.

సంక్షేమాధికారిణి గంగాభవాని సస్పెన్షన్

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పాయకరావుపేట బీసీ బాలికల కళాశాల వసతిగృహ సంక్షేమాధికారిణి గంగాభవానిని కలెక్టర్ సస్పెండ్ చేశారు. హోం మంత్రి అనిత పట్టణంలోని బృందావనంలోని వసతిగృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన విషయం తెలిసిందే. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సమయంలో అన్నంలో వెంట్రుక వచ్చింది. వసతిగృహ నిర్వహణ సక్రమంగా లేదని అనిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో వార్డెన్ గంగాభవానిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ బాలికల కళాశాల వసతిగృహం వద్ద నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సీఐ అప్పన్న చెప్పారు.

డీఎఫ్‌ఓ శామ్యూల్‌కు సామాజిక అటవీ విభాగం బాధ్యతలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సామాజిక అటవీ విభాగం డీఎఫ్‌ఓ బాధ్యతలను జిల్లా అటవీ శాఖాధికారి శామ్యూల్‌కు అప్పగించారు. అటవీ విభాగం ఇన్‌ఛార్జి డీఎఫ్‌ఓగా మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

1.21 లక్షల మందికి పింఛన్ల లబ్ధి

పాడేరు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛను పథకాన్ని లబ్ధిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ దినేష్‌కుమార్ పేర్కొన్నారు. పాడేరు మండలం లగిశపల్లి పంచాయతీ ఆదివాసీ గ్రామమైన ఉగ్గంగొయ్యిలో మంగళవారం కలెక్టర్, పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి లబ్ధిదారులకు పింఛను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ కేటగిరీల కింద లబ్ధిదారులకు పింఛన్లు ప్రతినెలా ఒకటో తేదీన అందజేయడానికి జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. పింఛన్ల ద్వారా జిల్లా వ్యాప్తంగా 1,21,659 మందికి రూ. 51.13 కోట్ల లబ్ధి చేకూరుతుందన్నారు. మొదటి రోజైన మంగళవారం సాయంత్రం నాలుగు గంటల సమయానికి 84.69 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. పింఛన్ల పంపిణీలో జిల్లాలో మారేడుమిల్లి మండలం వరుసగా పదోసారి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. తొలి రోజే శత శాతం పంపిణీ చేసిన సిబ్బందిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ మురళి, స్థానిక తెదేపా నేతలు బొర్రా విజయరాణి, లగిశపల్లి సర్పంచి పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఉగ్గంగొయ్యిలో పింఛనుదారులకు పింఛను పంపిణీ చేస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, సర్పంచి పార్వతమ్మ

నిర్వాసితుల సమస్యలపై ఆందోళన నేడు

రంపచోడవరం, న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసితుల సమస్యలపై స్థానిక ఐటీడీఏ ఎదుట బుధవారం ఆందోళన చేపట్టనునట్లు సీపీఎం ప్రాంతీయ కన్వీనర్ మట్ల వాణిశ్రీ, నాయకులు శాంతిరాజు చెప్పారు. దేవీపట్నం మండలంలోని ముంపు ప్రభావిత గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. ఐటీడీఏ ఎదుట ఆందోళనకు తరలిరావాలని నిర్వాసితులను కోరారు.

పునరావాస కాలనీలో పర్యటిస్తున్న వాణిశ్రీ తదితరులు

రోడ్డు ప్రమాదంలో రావికమతం వాసి మృతి

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం నుంచి జీవనోపాధికి రాజమహేంద్రవరం వెళ్లిన ముక్కా నాగేశ్వరరావు (53) సోమవారం రాత్రి అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నాగేశ్వరరావు కొంతకాలంగా భార్య సత్యవతి, కుమారుడు హేమంత్, కుమార్తె మౌనికతో కలిసి రాజమండ్రిలో నివాసం ఉంటూ అక్కడికి సమీపంలోని కడియం నర్సరీలో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. విధి నిర్వహణలో భాగంగా సోమవారం రాత్రి నర్సరీలోని మొక్కలను వ్యానులో ఎక్కించుకొని కొనుగోలు చేసిన వారి వద్దకు చేరవేసేందుకు తీసుకెళ్తున్నారు. రాజమహేంద్రవరం హైవేలో హుకుంపేట సమీపంలో టైరు పంక్చర్ అవడంతో రోడ్డు పక్కనే వాహనాన్ని ఆపి మరో టైరు మారుస్తున్నారు. అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడి నాగేశ్వరరావును తొలుత రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడలోని ఆసుపత్రికి తరలించగా భార్య సత్యవతి ఫిర్యాదు మేరకు రాజమండ్రి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

నాగేశ్వరరావు (పాతచిత్రం)

విద్యుదాఘాతంతో..

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: బీఆర్‌టీ కాలనీలో విద్యుదాఘాతానికి గురై ఒకరు మృతిచెందారు. దీనికి సంబంధించి పట్టణ ఎస్సై ఈశ్వరరావు కథనం ప్రకారం.. కూండ్రపు లక్ష్మణరావు (36) సోమవారం రాత్రి ఇంట్లో టేబుల్ ఫ్యాన్ ప్లగ్ పెడుతున్న సమయంలో విద్యుదాఘాతానికి గురయ్యారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందారు. భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

స్టీల్‌ప్లాంట్ భూముల పరిశీలన

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండలంలో ఏర్పాటు చేస్తున్న ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంటుకు సంబంధించి ప్రభుత్వం కేటాయించిన భూములను పరిశ్రమకు చెందిన జపాన్ ప్రతినిధుల బృందం పరిశీలించింది. ఆ మేరకు వీరంతా తహసీల్దారు ఆర్.నరసింహమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం డి.ఎల్.పురం, అమలాపురం తదితర ప్రాంతాల్లో తిరిగారు. ఇక్కడ కేటాయించిన భూములు చూడటంతో పాటు, క్యాప్టివ్ పోర్టుకు ప్రతిపాదించిన స్థలం, టౌన్‌షిప్ ఏర్పాటు చేసే ఏరియా తదితర వాటిని తహసీల్దార్ వీరికి వివరించారు. ఆ మేరకు వీటిపై ప్రతినిధులు సంతృప్తి చెందారు. కొన్ని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ప్రస్తుతం చురుగ్గా సాగుతున్న బల్క్ డ్రగ్ పార్కు అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సర్వేయరు పి.సత్తిబాబు, ఎస్సై విభీషణరావు పాల్గొన్నారు.

భూములను పరిశీలిస్తున్న ప్రతినిధులు

పాఠశాలలో విద్యార్థిని ఆకస్మిక మృతి

జి.మాడుగుల, న్యూస్‌టుడే: ఆశ్రమ వసతి గృహంలో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థిని ఊహించని విధంగా మంగళవారం పాఠశాలలో మృత్యువాత పడింది. ఈ బాలిక తల్లిదండ్రులు వ్యవసాయదారులు. ఆదివాసీ తెగకు చెందినవారు. ఉన్నత చదువులు చదువుకుని ఎంతో ఎదుగుతుందనుకున్న కుమార్తె అనూహ్యంగా తమను విడిచి వెళ్లిపోయిందంటూ బోరున విలపించారు. సొలభం పంచాయతీ సారుబయలు గ్రామానికి చెందిన మర్రి లక్ష్మి జి.మాడుగుల బండవీధి ఆశ్రమ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతోంది. రోజూలాగానే వసతిగృహం నుంచి పాఠశాలకు వెళ్లింది. విరామ సమయంలో మరుగుదొడ్డికి వెళ్లి వస్తూ.. కళ్లు తిరిగి కింద పడిపోయింది. తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థినిని సిబ్బంది వెంటనే పాడేరు జిల్లా ఆసుపత్రికి సొంత వాహనంలో తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారని సహాయ గిరిజన సంక్షేమాధికారిణి (ఏటీడబ్ల్యూఓ) నాగశిరీష తెలిపారు. విద్యార్థి మృతి విషయాన్ని పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులకు తెలియజేశారు. పాడేరు చేరుకున్న వారు తమ కుమార్తెను పట్టుకొని రోదించిన తీరు అందరిని కంటతడి పెట్టించింది. అప్పటివరకు తమతో ఉన్న లక్ష్మి మృతి చెందడంతో తోటి విద్యార్థులు దుఃఖసాగరంలో మునిగిపోయారు. ఏటీడబ్ల్యూఓ నాగ శిరీషా పాడేరు జిల్లా ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించారు. పాఠశాలకు వెళ్లి విచారణ చేస్తామన్నారు. విద్యార్థిని మృతదేహానికి పాడేరు ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహిస్తున్నారని, అనంతరం మృతికి కారణం తెలుస్తుందని ఆమె పేర్కొన్నారు.

మృతి చెందిన విద్యార్థిని లక్ష్మి

తెరుచుకున్న వంతమర్రి పాఠశాల

కొయ్యూరు, న్యూస్‌టుడే: బూదరాళ్ల పంచాయతీ వంతమర్రిలోని ప్రాథమిక పాఠశాల భాషా వాలంటీర్ రాకతో తెరచుకుంది. ఉపాధ్యాయుల బదిలీలతో వంతమర్రి పాఠశాల జూన్‌లో తెరచుకోలేదు. మాతృబాషా వాలంటీర్‌గా గతేడాది కొర్రా అప్పారావు పనిచేశారు. ఆయన మంగళవారం పాఠశాలను తెరచి విద్యాబోధన చేస్తుండటంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. అయితే శాశ్వత ఉపాధ్యాయుడు లేకపోవడంతో అయిదో తరగతి పాసైన విద్యార్థులను వేరే పాఠశాలలో చేర్చలేకపోతున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై స్థానిక సహాయ గిరిజన సంక్షేమాధికారి క్రాంతికుమార్‌ని 'న్యూస్‌టుడే' సంప్రదించగా కొయ్యూరు బాలురు-1 ఆశ్రమ పాఠశాల నుంచి ఒక ఉపాధ్యాయుడిని ఒకటి, రెండు రోజుల్లో అక్కడకు పంపించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

వంతమర్రి పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు

బాలికను మోసగించిన యువకుడి అరెస్టు

రాంబిల్లి, న్యూస్‌టుడే: ప్రేమ పేరుతో బాలికను మోసగించిన వై.లోవ గ్రామానికి చెందిన బద్ది స్వామి (20)ని మంగళవారం అరెస్టు చేశామని సీఐ సీహెచ్.నరసింగరావు చెప్పారు. ఓ బాలిక (16)ను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించినట్లు సోమవారం ఫిర్యాదు అందిందన్నారు. పోక్సో చట్టం కింద నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు చెప్పారు.

జాతీయ రహదారిపై ట్రావెల్ బస్ బోల్తా

కశింకోట: జాతీయ రహదారిపై నర్సింగబిల్లి సమీపంలో మంగళవారం తెల్లవారుజామున ట్రావెల్ బస్ బోల్తా పడింది. పశ్చిమ బెంగాల్ నుంచి తొమ్మిది మందితో వెళ్తున్న ఈ బస్సు అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో అదుపుతప్పి బోల్తాపడింది. ప్రయాణికులంతా స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందింది.

పురిటినొప్పులు.. డోలీ కష్టాలు

పెదబయలు, న్యూస్‌టుడే : పెదబయలు మండలం మారుమూల కుంతుర్ల పంచాయతీ పాతపాడు గ్రామంలో ఓ నిండు గర్భిణికి పురిటినొప్పులకు తోడు డోలీ కష్టాలు తప్పలేదు. పాతపాడు గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో అంబులెన్స్ అక్కడికి చేరుకోలేకపోయింది. దీంతో గర్భిణి వి.వెంకటలక్ష్మి పురిటినొప్పులతో ఇక్కట్లు పడుతుంటే బంధువులు డోలీమోతతో గోమంగి ఆసుపత్రికి తరలించారు. ఏళ్లతరబడి గ్రామానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఉపయోగంలేదని గ్రామస్థులు వాపోయారు.

వెంకటలక్ష్మిని డోలీపై తీసుకెళ్తున్న గిరిజనులు

ఏలేరు కాలువలో మృతదేహం

కశింకోట, న్యూస్‌టుడే: చరకాం పంచాయతీ పరిధిలోని ఏలేరు కాలువలో గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం మంగళవారం లభ్యమైంది. సీఐ స్వామినాయుడు కథనం ప్రకారం.. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అక్కడకు చేరుకుని 60-70 ఏళ్ల వయసున్న వృద్ధురాలిగా గుర్తించామన్నారు. వివరాలకు 94407 96088, 94939 92223 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	79	70
లైవ్	101	90
డ్రెస్‌డ్	146	150
స్కిన్‌లెస్	167	160

(c) eenadu

రైతు సేవలకు ఏదీ మార్గం..?

మండలంలోని చిలకలగెడ్డ పంచాయతీ కేంద్రంలోని రైతు సేవా కేంద్రానికి వెళ్లే మార్గం అధ్వానంగా ఉండటంతో పనుల నిమిత్తం కేంద్రానికి వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి పక్కనే ఉన్న ఈ కేంద్రం ఆవరణలో తుప్పలు పెరిగాయి. కనీసం నడిచేందుకు కూడా దారి లేనంత అధ్వానంగా మారింది. రైతు సేవా కేంద్రంతో పాటు హెల్త్ వెల్‌నెస్ సెంటర్ ఇక్కడే ఉండగా వీటి స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

– అనంతగిరి, న్యూస్‌టుడే

రైతు సేవా కేంద్రానికి వెళ్లే మార్గం మధ్యలో తుప్పలు ఇలా..

ఈ దారిలో ప్రయాణం నరకమే..

ఎటపాక మండల పరిధిలోని కాపవరం ప్రధాన రహదారి నుంచి గోగుబాక, గొమ్ముకొత్తగూడెం, గొమ్ముకోయగూడెం మీదుగా గోగుబాక వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు అధ్వానంగా మారింది. రహదారిలో రాళ్లు తేలడంతోపాటు, గోతులు ఏర్పడ్డాయి. కాపవరం నుంచి గోగుబాక వరకు ఉన్న రెండు కిలోమీటర్ల అంతర్గత రహదారి దారుణంగా మారింది. పూర్తిగా రాళ్లతో ఉండడం వల్ల వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వేసిన రోడ్లేనని... రాష్ట్రం విడిపోయిన తర్వాత కనీసం మరమ్మతులు నోచుకోలేదని స్థానికులు చెబుతున్నారు. దశాబ్దాలుగా దీన్ని పట్టించుకునే వారు కరువయ్యారని వాపోతున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి కనీసం మెటల్ రోడ్డు నిర్మించాలని, లేదా ఉన్న రోడ్డుకి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై ఎంపీడీవో ప్రేమ్‌సాగర్‌ని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా కాపవరం నుంచి గోగుబాక వెళ్లే రహదారిపై రాళ్లు తేలినట్లు తమ దృష్టికి కూడా వచ్చిందన్నారు. ఆ రోడ్డు మరమ్మతుకు ఎంత నిధులు అవసరమో పరిశీలించి, ఆ తర్వాత మరమ్మతుకు చర్యలు చేపడతామని తెలిపారు. – ఎటపాక, న్యూస్‌టుడే

రాళ్లుతేలిన కాపవరం-గోగుబాక రోడ్డు

మారేడుమిల్లి ప్రధాన రహదారి నుంచి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే దారిలో గాడి

ఎత్తు రోడ్డుతో తప్పని అవస్థలు

మారేడుమిల్లిలో ప్రధాన రహదారి నుంచి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే మార్గం ప్రమాదకరంగా తయారైంది. రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు ఇక్కట్లకు గురవుతున్నారు. మారేడుమిల్లి నుంచి భద్రాచలం వెళ్లే అంతర్రాష్ట్ర రహదారి నుంచి జడ్పీ పాఠశాల, రెవెన్యూ కార్యాలయం, గిరిజన సంక్షేమ బాలుర, బాలికల ఆశ్రమ పాఠశాలలు, మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, యూనియన్ బ్యాంకుకు వెళ్లేందుకు సీసీ రోడ్డు ఉంది. ఇటీవల అంతర్రాష్ట్ర రహదారిని పునర్నిర్మించారు. సిమెంటు రోడ్డు కంటే ఎత్తులో ప్రధాన రహదారిని నిర్మించడంతో రెండూ కలిసే చోట ఎత్తుపల్లంగా ఉంది. తారు రోడ్డు నుంచి సీసీ రోడ్డుకు కార్లు తిరిగే క్రమంలో కింద తగులుతోంది. ద్విచక్ర వాహనాల ఇంజిన్లూ రోడ్డుకు తగులుతున్నాయని పలువురు చెబుతున్నారు. అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సిన అవసరముంది. – న్యూస్‌టుడే, మారేడుమిల్లి

పంపుహౌస్‌ను వీడని పాములు

భయాందోళనలో సిబ్బంది

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: స్థానిక సత్యసాయి రక్షిత తాగునీటి పథకం పంపుహౌస్‌లోకి పాములూ వస్తూనే ఉన్నాయి. గిరిజన గ్రామాలకు రక్షిత తాగునీటిని అందించే లక్ష్యంతో ఈ పథకాన్ని ఏర్పాటు చేశారు. కుత్రవాడ వద్దనున్న ప్లాంటులో పాములేరు వాగు నీటిని శుద్ధి చేసి మారేడుమిల్లితోపాటు మరో మూడు మండలాలకు చెందిన సుమారు 75 గ్రామాలకు తాగునీరు సరఫరా చేస్తున్నారు. మారేడుమిల్లిలో నిర్మించిన మినీ ట్యాంకులు, గుజ్జుమామిడివలస, కుండాడ పంచాయతీలకు నీటిని సరఫరా చేసేందుకు పంపుహౌస్ నిర్మించారు. రోజూ సిబ్బంది పంపుహౌస్ సంపును నీటితో నింపి మినీట్యాంకులకు సరఫరా చేస్తున్నారు. ఈ పంపుహౌస్ లోపలకు వెళ్తున్న సిబ్బందిపై పాముల సంచారంతో భయాందోళన చెందుతున్నారు. 'పంపుహౌస్‌లో పాములు' శీర్షికతో మే 23న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఈ క్రమంలో మంగళవారం ఓ పామును పంప్‌హౌస్‌లోకి రాగా సిబ్బంది హతమార్చారు.

చింతపల్లి ఈవోపీఆర్‌డీగా మహాలక్ష్మి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సాధారణ బదిలీల్లో భాగంగా చింతపల్లి ఈవోపీఆర్‌డీగా సీహెచ్. మహాలక్ష్మిని ప్రభుత్వం నియమించింది. ఈమె మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈమె మాకవరపాలెంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్‌డీగా విధులు నిర్వహించారు. ఇంతవరకు ఇక్కడ ఈవోపీఆర్‌డీ (ఇన్‌ఛార్జి ఎంపీడీవో)గా పనిచేసిన శ్రీనివాసరావు అచ్యుతాపురం బదిలీపై వెళ్లారు.

అర్హులందరికీ రాయితీ విత్తనాలు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: పోలవరం నిర్వాసిత రైతులకు అన్నదాత సుఖీభవ సాయంతోపాటు రాయితీపై విత్తనాలు, ఎరువులు అందజేయాలని పెద్దమట్టపల్లి ఎంపీటీసీ సభ్యుడు ప్రదీప్ కోరారు. చిన్నమట్టపల్లిలో మంగళవారం ఏర్పాటైన గ్రామసభలో మాట్లాడుతూ.. అర్హులైన రైతులందర్నీ లబ్ధిదారులుగా చేర్చి న్యాయం చేయాలన్నారు. సర్పంచి రామారావు, ఎంపీపీ లక్ష్మి, పీఏసీ కమిటీ నాయకులు, సున్నంవారిగూడెం, కన్నాయిగూడెం, చిన్నమట్టపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యుడు ప్రదీప్

ముంపు ప్రాంతాల్లో ముందస్తు చర్యలకు వినతి

ఎటపాక, న్యూస్‌టుడే: గోదావరి ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతూ తహసీల్దార్ సుబ్బారావుకు స్థానిక వైకాపా నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఎంపీపీ కామేశ్వరి, జడ్పీటీసీ సభ్యురాలు సుష్మిత, గుండాల ఎంపీటీసీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, నాయకులు వెంకటరామారావు, నవీన్, రేవతి తదితరులు వినతిపత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

స్థానికులకు ఉపాధి కల్పించరూ..

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: చాపరాయి జలవిహారిలో స్థానికులకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని టీఎన్‌టీయూసీ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి స్వామి డిమాండ్ చేశారు. ఎకో టూరిజం అభివృద్ధితో రెండేళ్ల క్రితం జలవిహారి బాధ్యతలు ఐటీడీఏ తీసుకుంది. చాపరాయి జలవిహారిని అభివృద్ధి చేసిన ఐటీడీఏ 15మందికి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. కేవలం అయిదుగురికే ఉపాధిని కల్పించి, కొల్లాపుట్టు జలతరంగిణి ఎకో టూరిజంలో పని చేస్తున్న సిబ్బందిని నియమించి స్థానిక యువతకు విస్మరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ఐటీడీఏ పీవో స్పందించి చాపరాయిలో స్థానికులకు ఉపాధి కల్పించాలని ఆయన కోరారు.

పాత నేరస్థుల కదలికలపై నిఘా

మోతుగూడెం, న్యూస్‌టుడే: డొంకరాయి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసులున్న వారి కదలికలపై నిఘా పెట్టినట్లు ఎస్సై శివకుమార్ చెప్పారు. పాత నేరస్థులకు మంగళవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. సస్పెక్ట్ షీట్ తెరుస్తామని, గంజాయి రవాణాకు దూరంగా ఉండాలని సూచించారు.

ఎస్సీ కాలనీలో బోరు తవ్వకం

ఎటపాక, న్యూస్‌టుడే: స్థానిక ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు జమాల్‌ఖాన్ ట్రస్టు ముందుకొచ్చింది. కాలనీ యువకుల వినతి మేరకు బోరు తవ్వకం పనులను ట్రస్టు అధ్యక్షుడు జమాల్‌ఖాన్ మంగళవారం ప్రారంభించారు. నాయకులు భాస్కరరావు, రవికుమార్, శ్రీనివాస్, మహేష్, ట్రస్టు సభ్యులు రసూల్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

3న వికసిత్ సంకల్ప సభ

చింతూరు, న్యూస్‌టుడే: కూనవరంలో ఈ నెల 3న వికసిత్ సంకల్ప సభ నిర్వహించనున్నట్లు భాజపా నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం వారంతా సమావేశమయ్యారు. రాజ్యసభ సభ్యుడు పాక సత్యనారాయణ, జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి, ఎస్టీ కార్పొరేషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జి గంగయ్య, ట్రైకార్ డైరెక్టర్ కృష్ణారావు, జీసీసీ డైరెక్టర్ రాజారావు, కాఫీ బోర్డు డైరెక్టర్ ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. రమణారెడ్డి, రామారావు, శ్రీనివాస్, సత్యనారాయణ పాల్గొన్నారు.

కళాశాల భవనాల పరిశీలన

చింతూరు, న్యూస్‌టుడే: నిర్మాణంలో ఉన్న చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు సీసం సురేష్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ బృందంతో కలిసి మంగళవారం కళాశాల భవనాన్ని పరిశీలించారు. నాగేష్, రాజయ్య, వీరభద్రం, లెనిన్, వీరయ్య వెంట ఉన్నారు.

భారీ వర్షాలు.. నేలకూలిన వృక్షాలు

మోతుగూడెం, న్యూస్‌టుడే: మోతుగూడెం - ఫోర్‌బే మధ్య ఘాట్ రోడ్డులో మంగళవారం ఉదయం రెండు చెట్లు విరిగిపడటంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జెన్‌కో ఫోర్‌బే జలాశయ షిఫ్ట్ ఉద్యోగులు ఇచ్చిన సమాచారంతో ఉన్నతాధికారులు స్పందించి గుర్తేరు వద్ద పనిచేసే కార్మికులను అక్కడకు పంపారు. వారొచ్చి చెట్లను తొలగించడంతో వాహనాలు ముందుకు కదిలాయి.

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెదబయలు మండలం కొండ కోట గ్రామంలో కన్నయ్య అనే ఇంటి గోడ కూలిపోయింది. దీంతో ఇంట్లో ఉన్న ధాన్యం ఇతర

చెట్టును తొలగిస్తున్న కార్మికులు

బురదమయంగా జి.మాడుగుల సంత ఆవరణ

సామగ్రి తడిసి నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

బోసిపోయిన వారపు సంత

జి.మాడుగుల, న్యూస్‌టుడే: జి.మాడుగుల మండలంలో వర్షంతో వారపు సంత అంతంత మాత్రంగానే జరిగింది. వారపు సంత స్థలం బురదతో చిత్తడిగా మారింది. చిరు వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ప్రజలు లేక వారపు సంత బోసిపోయింది.

భూపతిపాలెం జలాశయానికి జలకళ

రంపచోడవరం, న్యూస్‌టుడే: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో భూపతిపాలెం జలాశయం నిండుకుండలా మారింది. ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు వచ్చి చేరుతోంది. రంపచోడవరం మండలంతోపాటు గంగవరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన పది వేల ఎకరాల ఆయకట్టు ఈ జలాశయం దిగువన సాగవుతోంది.

నిండుకుండలా మారిన భూపతిపాలెం జలాశయం

జీఎస్టీ అమలుతో పన్నువిధానం సులభం

అరకులోయ పట్టణం: జీఎస్టీతో ప్రభుత్వం, వినియోగదారుడికి సులభతరమైన పన్నువిధానం అందుబాటులోకి వచ్చిందని అరకులోయ ప్రభుత్వ డిగ్రీ, మహిళా డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ భరత్‌కుమార్ నాయక్, పటాసి చలపతిరావు అన్నారు. ఆయా కళాశాలల్లో మంగళవారం వస్తు సేవల పన్ను దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు పన్ను విధానాలపై అవగాహన కల్పించారు. ఒకే దేశం, ఒకే పన్ను, పన్ను విధానాలు, జీఎస్టీ స్లాబులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

జీఓ 51 రద్దు చేయాలి

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: అనంతగిరి మండలం పెదకోట హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణ సామర్థ్యం పెంపుకోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నంబర్ 51ని తక్షణం రద్దు చేయాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కిల్లో సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ వేర్వేరు ప్రకటనల్లో డిమాండ్ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

పాడేరు : 89853 66570, అరకులోయ: 63034 86346
రంపచోడవరం: 94908 77172

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: ?: మారేడుమిల్లి నుంచి ఆకుమామిడికోట వెళ్లే రహదారిలో ఒక్కులూరు వద్ద చెట్టు ప్రమాదకరంగా ఉంది. – ప్రతాప్‌రెడ్డి, ఒక్కులూరు ✓: పరిశీలించి చెట్టు తొలగింపునకు చర్యలు చేపడతాం. – శ్రీనివాసరావు, ఈవోఆర్డీ, మారేడుమిల్లి

ప్రజల్లోకి ప్రభుత్వ పథకాలు

జి.మాడుగుల, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు చొరవ తీసుకోవాలని ... జి.మాడుగుల మండలం బొయితిలి, బీరం, నుర్మతి, కిల్లంకోట, జి.మాడుగుల పంచాయతీల్లో గ్రామ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. మండల పార్టీ అధ్యక్షుడు అప్పలరాజు, తెదేపా సీనియర్ నాయకులు చిట్టిబాబు, కొండలరావు, కళ్యాణం, పిన్నయ్య, బీంబాబు, రామరాజు, సూరిబాబు, శాంతికుమార్ పాల్గొన్నారు.

జనసేన పార్టీ బలోపేతానికి కృషి

రంపచోడవరం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఆ పార్టీ వీరమహిళ వరలక్ష్మి పేర్కొన్నారు. అరకు పార్లమెంటు ఇన్‌ఛార్జి వంపూరి గంగులయ్యను పాడేరులో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆమె చెప్పారు. నాయకులు పోతురాజు, వినోద్‌కుమార్, తదితరులు వెంట ఉన్నారు.

సీలేరులో విద్యుత్తు సరఫరాకు అంతరాయం

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు నుంచి విద్యుత్తు సరఫరా అయ్యే విద్యుత్తు లైన్లపై చెట్టు కొమ్మలు పడటంతో జలవిద్యుత్కేంద్రంలోని స్విచ్‌యార్డులో రెండు జంపర్లు కాలిపోయాయి. దీంతో సీలేరులో సుమారు ఏడుగంటలు పాటు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. హోరున కురుస్తున్న వర్షంలోనూ ఏపీ జెన్‌కో సిబ్బంది ఏడు గంటల పాటు శ్రమించి విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు. మంగళవారం ఉదయం ఏడు గంటల సమయంలో సీలేరు నుంచి ఉత్పత్తి అయ్యే విద్యుత్తును సరఫరా చేసే 11 కేవీ విద్యుత్తు లైన్లపై చెట్టు కొమ్మలు పడ్డాయి. దీంతో షార్ట్ సర్క్యూట్ అయి ఫ్యూజులు పోయి స్విచ్‌యార్డుల్లో రెండు జంపర్లు కాలిపోయాయి. దీనికి తోడు సీలేరుకు విద్యుత్తు సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్‌లో వమురు (?) లీకేజీ అవుతున్నట్లు సిబ్బంది గుర్తించారు. విషయం తెలిసిన వెంటనే జలవిద్యుత్కేంద్రం స్విచ్‌యార్డు సిబ్బంది స్విచ్‌యార్డుకు చేరుకుని కాలిపోయిన జంపర్లు తొలగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. సీలేరుకు విద్యుత్తు సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ నుంచి వమురు (?) లీకేజీ అవుతుండటంతో వాటికి మరమ్మతులు నిర్వహించారు. ... మరమ్మతులు చేసి మంగళవారం ... రెండు గంటలకు విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించారు. ఏడు గంటలు పాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో జెన్‌కో, ప్రభుత్వ కార్యకలాపాలు నిలిచిపోయాయి.

వర్షంలోనూ మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

మొండిగెడ్డలో 'పొలం పిలుస్తోంది'

గూడెం కొత్తవీధి, న్యూస్‌టుడే: మొండిగెడ్డలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయాధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ బయ్యపురెడ్డి, డాక్టర్ సందీప్, డాక్టర్ వెంకటేష్ హాజరయ్యారు. సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వ్యవసాయాధికారి మధుసూదన్ మాట్లాడుతూ కౌలు రైతులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని, వ్యవసాయ రుణాల కోసం రైతుసేవా కేంద్రం వద్దకు వెళ్లి సంప్రదించాలని కోరారు.

కేంద్ర పథకాలపై ప్రచారం

పాడేరు, న్యూస్‌టుడే: కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఆర్థిక చేరిక కేంద్రీకృతంపై జులై ఒకటి నుంచి సెప్టెంబర్ 30 వరకు ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు లీడ్ బ్యాంకు మేనేజర్ మాతునాయుడు తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాలోని 430 గ్రామ పంచాయతీలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి అందరికీ బ్యాంకు ఖాతాలు తెరుస్తామన్నారు. ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజనపై వివరిస్తూ ప్రజలంతా వినియోగించుకోవాలని సూచిస్తామని కలెక్టర్ దినేష్‌కుమార్ అన్నారు. అనంతరం ప్రచార గోడ పత్రులు ఆవిష్కరించారు. సహాయ కలెక్టర్ చిరంజీవి నాగ వెంకట్ సహిత్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్ నంద్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి

గంగవరం, న్యూస్‌టుడే: యూటీఎఫ్ ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తోందని అల్లూరి జిల్లా కార్యదర్శి కృష్ణ అన్నారు. గంగవరంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు రాంబాబు, కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదును ప్రారంభించారు. రమణబాబు దొర, రుక్మిణీదేవి, చిన్నారెడ్డి, వెంకన్నదొర, లలిత, లావణ్య, ప్రసాద్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణ

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

గంగవరం, న్యూస్‌టుడే: పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే శిరీషాదేవి అన్నారు. గంగవరం మండలంలో తెదేపా మండల అధ్యక్షుడు అర్జున్‌తో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. [illegible] రాంబాబు, ప్రధాన కార్యదర్శి భానుప్రకాశ్, జనసేన మండల అధ్యక్షుడు సిద్దు, ఎంపీటీసీ సభ్యుడు ఆదినారాయణ, బుల్లియమ్మ, వీరబాబు, అబ్బాయిరెడ్డి, సత్యవేణి పాల్గొన్నారు.

రంపచోడవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో అర్హులందరికీ సామాజిక పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే శిరీషాదేవి చెప్పారు. స్థానిక పెదగొట్టాలరేవు వీధిలో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పింఛన్ల పంపిణీని మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఐ.పోలవరం, బి.వెలమకోట, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లోని వేటమామిడి, కోనలోవ, చెరువుకొమ్ముపాలెం గ్రామాల్లో పింఛన్లు పంపిణీ చేశారు. నాయకులు బాపిరాజు, అనంతమోహన్, నిరంజనీదేవి, జనార్దన్, సత్య, బాబి, ఎంపీటీసీ సభ్యుడు సుబ్బారావు పాల్గొన్నారు. రంపచోడవరం మండలం సిరిగిందలపాడులో మాజీ ఎమ్మెల్యే శీతంశెట్టి వెంకటేశ్వరరావు సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు.

దేవీపట్నం, ఎటపాక: ఇందుకూరుపేటలో రంపచోడవరం ఐటీడీఏ పీవో సింహాచలం పింఛన్ల పంపిణీ చేశారు. అనంతరం మునినిగుంట బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. భోజనశాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎంఈవో బాలుదొర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గౌరీదేవిపేటకు చెందిన డయాలసిస్ రోగి తానికొండ శ్రీనివాసరావుకు కొత్తగా పింఛను మంజూరు కాగా, సర్పంచి శివకనకరాజు, వైస్ ఎంపీపీ మంగేశ్వరరావు అతడికి అందజేశారు. ఉప సర్పంచి నర్సింహరావు, నాయకులు రాము, లక్ష్మణ్‌రావు, రాజా, భద్రరావు, మోహన్‌రావు, పంచాయతీ కార్యదర్శి శ్రీలక్ష్మీ, ఏఎన్ఎం నాగమణి, వెల్ఫేర్ అసిస్టెంట్ పద్మప్రియ పాల్గొన్నారు.

అరకులోయ, న్యూస్‌టుడే: పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించటమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్టీసీ ఛైర్మన్ దొన్నుదొర అన్నారు. మండలంలోని చినలబుడు, పెదలబుడు పంచాయతీల పరిధిలోని పింఛన్ లబ్ధిదారులకు మంగళవారం పింఛను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెదేపా నాయకులు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇందుకూరుపేటలో పింఛను అందిస్తున్న పీవో

చినలబుడులో లబ్ధిదారులకు పింఛను అందజేస్తున్న ఆర్టీసీ జోన్ ఛైర్మన్ దొన్నుదొర

www.JANAKULA.IN

చిన్నారులకు పోషకాహారం తప్పనిసరి

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: రోజూ చిన్నారులకు పోషకాహారం అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలని సీడీపీవో రాణి అన్నారు. మండలంలోని అరుకు పంచాయతీ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఆమె సందర్శించి తనిఖీ చేశారు. దస్త్రాలు, స్టాక్ పాయింట్‌ను పరిశీలించారు. మెనూను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. కేంద్రంలోని పరిసరాలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

అరకులో రికార్డులు తనిఖీ చేస్తున్న సీడీపీవో రాణి

మాట్లాడుతున్న అల్లూరి యూత్ సభ్యులు

అల్లూరి జయంతికి సన్నాహాలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: మండల కేంద్రం డుంబ్రిగుడలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆ సంఘం మండల అధ్యక్షుడు సూర్యప్రకాష్ తెలిపారు. కిడారి సామాజిక భవనంలో ఆ సంఘం సభ్యులతో అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి స్వామి, ఆ సంఘం మండల కార్యదర్శులు అరుణ్‌రాజు, నవసూర్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు కూల్చేవరకు ఉద్యమం

చింతూరు, న్యూస్‌టుడే: ఏజెన్సీలో అక్రమ కట్టడాలు కూల్చేవరకు ఉద్యమిస్తామని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను పేర్కొన్నారు. చింతూరులో మంగళవారం ఆదివాసీ సంక్షేమ పరిషత్, ఏవీఎస్‌పీ నాయకులు, సభ్యులు మంగళవారం సమావేశమయ్యారు. అక్రమ కట్టడాల తొలగింపులో ఉన్నత న్యాయస్థానాల ఆదేశాలను ధిక్కరించి పంచాయతీ, రెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. కార్యక్రమంలో కిరణ్‌బాబు, సురేష్, శ్రీకాంత్, కృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న యువకులు

వారపుసంత వేలం రద్దుకు వినతి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: వడ్డిగూడెం పంచాయతీలో వారపుసంత వేలం రద్దు చేయాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షుడు సోయం లక్ష్మణరావు, ప్రచార కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వ భరత్ మంగళవారం వినతిపత్రం అందజేశారు.

విలీన మండలాల్లో భూమి పండగ సందడి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: విలీన మండలాల్లోని గిరిజన గ్రామాల్లో భూమి పండగ సందడి నెలకొంది. మహిళలు గ్రామాల్లో తిరుగుతూ ఆటపాటలతో రహదారులపై వాహన చోదకుల నుంచి పండగ మామూళ్లు వసూలు చేస్తున్నారు. ఐదు రోజులపాటు ఈ పండగ కొనసాగుతుందని గిరిజనులు పేర్కొన్నారు.

శబరి వంతెనపై నృత్యం చేస్తూ వాహన చోదకులను ఆపుతున్న మహిళలు

పర్యాటకాన్ని ప్రైవేటు పరం చేయొద్దు

అనంతగిరి, న్యూస్‌టుడే: పర్యాటకశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న విడిదిగృహాలు, రెస్టారెంట్‌ల వంటివి ప్రైవేటు పరం చేసే ఆలోచనను ప్రభుత్వం మానుకోవాలని జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు అన్నారు. మండలంలోని అనంతగిరి హరితా రిసార్ట్సు ఎదురుగా కార్మికులతో కలిసి మంగళవారం ఆందోళన చేపట్టారు. ఆయన మాట్లాడుతూ... మన్యం ప్రాంతంలో గిరిజన చట్టాలు అమలులో ఉండగా ప్రైవేటు వ్యక్తులకు ఏ విధంగా అప్పగిస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి మోస్య, విజయ్‌కుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.



హరితా రిసార్ట్సు వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

లోకుల గాంధీ సేవలు మరువలేనివి

కొయ్యూరు, న్యూస్‌టుడే: భాజపా నేత దివంగత లోకుల గాంధీ జయంతిని మంగళవారం భాజపా నేతలు, గాంధీ కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. నడింపాలెంలోని గాంధీ విగ్రహానికి భాజపా మండల శాఖ అధ్యక్షుడు శివకుమార్, గాంధీ సోదరుడు కిరణ్ తదితరులు పూలమాల వేసి నివాళి అర్పించారు. శరభన్నపాలెంలోని గాంధీ స్మృతివనంలో నివాళులు అర్పించారు. రత్నంపేటలో భాజపా గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎ.రాజు, ఉపాధ్యక్షుడు ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన చీరలను పేదలకు పంపిణీ చేశారు. కొయ్యూరు ప్రాథమిక పాఠశాలలో భాజపా నేతలు జి.దేముడు, శరభయ్యలు పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. భాజపా నేతలు అచ్యుతవాణి, అర్జున్‌రెడ్డి, గొలుగొండ భాజపా మండల అధ్యక్షుడు గౌరినాయుడు, ప్రధాన కార్యదర్శి ఎస్.రామదాసుతోపాటు గాంధీ అభిమానులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నడింపాలెంలో లోకుల గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న భాజపా నేతలు

రాజవొమ్మంగి, కూనవరం న్యూస్‌టుడే: రాజవొమ్మంగిలో భాజపా మండల అధ్యక్షుడు సూరిబాబు పీహెచ్‌సీలో వైద్యాధికారిణి క్రాంతి సౌజన్యతో కలిసి రోగులకు పండ్లు, రొట్టెలు అందజేశారు.

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: దివంగత బీజేపీ నేత లోకుల గాంధీ జయంతి సందర్భంగా ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు శేఖర్, అజయ్‌ల ఆధ్వర్యంలో చింతపల్లి ఏరియా ఆసుపత్రిలోని రోగులు, సాధువులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. నాయకులు మాతే లక్ష్మణరావు, భారతి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు సేవలందించడంలోనే సంతృప్తి

చింతపల్లి, న్యూస్‌టుడే: అస్వస్థతతో బాధపడుతున్న రోగులకు సేవలందించడం ద్వారా కలిగే సంతృప్తి వెలకట్టలేనిదని చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారిణి డాక్టర్ ఇందిర ప్రియాంక అన్నారు. వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిలో మంగళవారం కేకు కోశారు. వైద్యనిపుణులు నీలవేణి, వాసవి, శ్రీలత, సంతోష్, అనూష, రుక్మిణి, లావణ్య, భారతి చంద్రశేఖర్, ఆసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ అనిల్ పాల్గొన్నారు.

మోతుగూడెం, న్యూస్‌టుడే : తులసిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి ఉదయ్‌కుమార్ రెడ్డితో కేకు కోసి సిబ్బందికి పంచారు. వారంతా ఆయన్ను సన్మానించారు. ఎంపీహెచ్ఈవో ముక్తేశ్వరరావు, సిబ్బంది కిషోర్, చుక్కమ్మ, నరేష్ పాల్గొన్నారు.

కూనవరం: మండలంలోని కోతుల గుట్ట సామాజిక వైద్యశాలలో జాతీయ వైద్యుల దినోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ మహేశ్‌బాబు కేకు కోసి వైద్యులు, సిబ్బందికి పంచారు. వైద్యులు తేజ, ప్రజ్వల, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యుల దినోత్సవంలో చింతపల్లి ఆసుపత్రి వైద్యాధికారులు

(c) eenadu

సీటీశాఖలో బదిలీలకు 4 వరకు గడువు

పట్నంబజారు, న్యూస్‌టుడే: వాణిజ్యపన్నులశాఖలో ఉద్యోగుల బదిలీ ప్రక్రియను ఈ నెల 4 వరకు పొడిగించారు. నిబంధనల ప్రకారం గత నెల 30లోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంది. ఈ మేరకు ఆ శాఖ ఉద్యోగులు ఆన్‌లైన్‌లో వివరాలు పొందుపరిచారు. అసిస్టెంట్ కమిషనర్లు, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్లను వారి పనితీరును బట్టి ఏ, బి, సి గ్రేడ్లుగా విభజించి బదిలీ చేసేందుకు ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది.

మరణ ధ్రువీకరణ పత్రానికి రూ.8 లక్షల డిమాండ్

పంచాయతీ కార్యదర్శికి జైలు శిక్ష, జరిమానా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : మరణ ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు రూ.8 లక్షలు డిమాండ్ చేసిన పంచాయతీ కార్యదర్శికి రెండేళ్ల కఠిన కారాగారవాసం, రూ.10వేలు జరిమానా విధిస్తూ విజయవాడ అనిశా న్యాయస్థానం తీర్పు చెప్పింది. గుంటూరు చైతన్యపురి కాలనీలో నివాసం ఉంటున్న అన్నపురెడ్డి నాగిరెడ్డి.. తన పిన్ని మరణ ధ్రువీకరణ పత్రం కోసం ఉమ్మడి గుంటూరు జిల్లా వినుకొండ మండలం చీకటీగలపాలెం పంచాయతీలో 2010లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ పత్రం ఇచ్చేందుకు అప్పటి గ్రామ ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి కనుగంటి మహేంద్ర రూ.8 లక్షలు డిమాండ్ చేశారు. ఆయన లంచం తీసుకుంటుండగా.. విజయవాడ అనిశా అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి, విజయవాడ ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో ఛార్జిషీటు దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో జైలు శిక్ష జరిమానా విధిస్తూ సోమవారం తీర్పు వచ్చింది.

అనిశాకు ఫిర్యాదు చేయండిలా.. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి జరుగుతుంటే.. ఫిర్యాదు చేయవచ్చని అనిశా ప్రధాన కార్యాలయం తెలిపింది. టోల్‌ఫ్రీ నంబరు 1064 లేదా 94404 40057, మెయిల్‌ఐడీ complaintsacb@ap.gov.inకు ఫిర్యాదు చేయాలని సూచించింది.

94 శాతం పింఛన్ల పంపిణీ

జిల్లాపరిషత్తు (గుంటూరు): జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛను పథకంలో లబ్ధిదారులు 94 శాతం మందికి నగదు అందజేశారు. మంగళవారం ఉదయం నుంచి పింఛన్ల పంపిణీని జిల్లా వ్యాప్తంగా ప్రారంభించారు. మొత్తం 2,50,624 మందికి రూ.109.05 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. దీనిలో 2,35,791 మందికి రూ.102.28 కోట్లు పంపిణీ చేశారు. మిగిలిన వారికి బుధవారం అందజేయనున్నారు.

చక్కని పాలనకు.. చల్లని అడుగులు

ఏజీసీ భవనాలకు 'డిస్ట్రిక్ట్ కూలింగ్'తో శీతలీకరణ

ఈనాడు, అమరావతి

అమరావతి ప్రభుత్వ సముదాయం (ఏజీసీ)లోని భవనాలకు నూతన పరిజ్ఞానం 'డిస్ట్రిక్ట్ కూలింగ్' ద్వారా శీతలీకరణ అందించనున్నారు. ఈ సముదాయంలోని ఐకానిక్ టవర్లు, శాశ్వత హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు ఏసీ యంత్రాలు బిగించకుండా, వీటి స్థానంలో ఈ వ్యవస్థ ద్వారా చల్లదనం అందిస్తారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో తబ్రీద్ సంస్థతో ఒప్పందంపై 2018లో సీఆర్డీఏతో సంతకాలు అయ్యాయి. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ ఒడంబడిక అమలుకు నోచుకోలేదు. రూ.350 కోట్లతో 20వేల టన్నుల సామర్థ్యం గల కేంద్రీయ శీతలీకరణ యూనిట్ ఏర్పాటు చేయనున్నారు. పాత ఒప్పందం ప్రకారం అదే ధరకు అందించేందుకు సంస్థ ముందుకొచ్చింది. దీనికి ప్రపంచ బ్యాంకు కూడా ఆమోదం తెలిపింది.

భూగర్భంలో ప్రత్యేక పైప్‌లైన్ల ద్వారా..

అమరావతిలో అత్యధిక భవనాల సాంద్రత ఉన్న ప్రాంతాల్లో వ్యక్తిగత ఏసీలు ఏర్పాటు చేసుకోకుండా. డిస్ట్రిక్ట్ కూలింగ్ వ్యవస్థ ద్వారా ఎక్కువ ప్రయోజనం ఉంటుందని సీఆర్డీఏ భావిస్తోంది. కేంద్రీయ ప్లాంట్ ద్వారా బహుళ భవనాలకు భూగర్భంలో ప్రత్యేక పైప్‌లైన్ల ద్వారా శీతలీకరణ అందిస్తారు. పీపీపీ విధానంలో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. దీనివల్ల ప్రభుత్వంపై భారం పడదు. గడువు ముగిశాక ప్రాజెక్టును ప్రభుత్వానికి అప్పగిస్తారు.

50 శాతం మేర విద్యుత్తు బిల్లులో ఆదా

అమరావతి ప్రభుత్వ సముదాయంలోని సూపర్ బ్లాక్ 'ఈ'లో అసెంబ్లీ భవనాన్ని 103.76 ఎకరాల్లో 11.21 లక్షల చ. అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మూడు అంతస్తుల్లో ఆకృతులు రూపొందించారు. హైకోర్టు సూపర్ బ్లాక్ 'ఎఫ్'లో 42.36 ఎకరాల్లో 20.32 లక్షల చ.అడుగుల విస్తీర్ణంలో రానుంది. బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 7 అంతస్తులతో భవనాన్ని నిర్మిస్తున్నారు. ఐకానిక్ టవర్లలో సమీకృత రాష్ట్ర సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాలు రానున్నాయి. విస్తీర్ణం 68.88 లక్షల చ.అడుగులు. గుత్త సంస్థలకు ఇటీవల సీఆర్డీఏ ఎల్‌వోఏలు అందజేసింది. వీటికి కొత్త వ్యవస్థ ద్వారా అందించే శీతలీకరణ ద్వారా దాదాపు 50శాతం మేర విద్యుత్తు ఆదా కావడంతో పాటు వ్యయంలో 20శాతం వరకు తగ్గనుందని భావిస్తున్నారు.

మాయ దారి.. ప్రాణాలు హరీ!

- రైల్వేమార్గాలపై రెండు వరుసలుగానే ఎన్‌హెచ్
- రోడ్డు కుచించుకుపోవడంతో ప్రమాదాలు

ఈనాడు – అమరావతి, న్యూస్‌టుడే – పెదకాకాని, ఏఎన్‌యూ, తాడేపల్లి

చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారిలో కొంత భాగం ప్రమాణాలకు తగ్గట్టుగా లేదు. రాష్ట్ర పరిపాలన కేంద్రానికి ఇరువైపులా ఉన్న గుంటూరు-విజయవాడ నగరాలను కలిపే ప్రాంతంలో అనేక లోటుపాట్లున్నాయి. ఫలితంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుని విలువైన ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. గుంటూరు నగరంలోని నందివెలుగు వంతెన నుంచి కనకదుర్గ వారధి వరకు 28 కిలోమీటర్ల పరిధిలో జాతీయ రహదారిని క్షేత్రస్థాయిలో పరిశీలించగా నిర్మాణంలో లోపాలు.. మానవ తప్పిదాలు.. అతి వేగం.. చోదకుల నిర్లక్ష్యం ప్రమాదాలకు కారణాలుగా కనబడుతున్నాయి.



☛ **కొలనుకొండ వద్ద** ఎయిమ్స్ నుంచి వస్తున్నవారు జాతీయరహదారిపైకి వస్తుండడం, అదే సమయంలో రైల్వేమార్గంపై నిర్మించిన వంతెన రెండు వరుసలు మాత్రమే ఉండడంతో వాహనాల వేగం నియంత్రణ కాలేక.. సర్వీసు రోడ్డు నుంచి వస్తున్న వాహనాలను ఢీకొడుతున్నాయి. ఎక్కువగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.

☛ **గుంటూరు నగరం నుంచి విజయవాడవైపు** వెళ్లే వాహనాలు పెదకాకాని వద్ద సర్వీసు రోడ్డులో వచ్చి ఎన్‌హెచ్‌పైకి చేరుతున్నాయి. అదే సమయంలో జాతీయరహదారిపై వేగంగా వస్తున్న వాహనాలను ఢీకొడుతున్నాయి. విజయవాడ నుంచి వచ్చే వాహనాలు గుంటూరు నగరంలోకి వెళ్లడానికి పెదకాకాని వద్ద ఎన్‌హెచ్ దిగాల్సి వస్తోంది. సర్వీసు రోడ్డులోకి వచ్చేటప్పుడు వెనక నుంచి వస్తున్న వాహనాలు ఢీకొంటున్నాయి.

☛ **డీజీపీ కార్యాలయం, పరిసర ప్రాంతాల్లోని** కార్యాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులు, సిబ్బంది జాతీయ రహదారి దాటుతున్నప్పుడు వేగంగా వస్తున్న వాహనాలు ఢీకొంటున్నాయి.

☛ **కుంచనపల్లి వద్ద** మూడు వరుసలుగా ఉన్న రోడ్డు.. బకింగ్‌హామ్ కాలువపై రెండు వరుసలుగా ఉండడంతో రాత్రివేళ ప్రమాదాలు జరుగుతున్నాయి.

☛ **తక్కెళ్లపాడు వద్ద** అప్పటివరకు మూడు వరుసలుగా ఉన్న రహదారి రైల్వేమార్గం పైవంతెనకు వచ్చేసరికి రెండు వరుసలకు మారిపోవడంతో వేగంగా వస్తున్న వాహనాలు రాత్రివేళ ప్రమాదాలకు గురవుతున్నాయి.

☛ **నంబూరు సమీపంలో** లిటిల్ సిస్టర్ ఆఫ్ ది పూర్ సంస్థ వద్ద ఎన్‌హెచ్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో కొంతమంది వాహనాలు నిలుపుతున్నారు. వీటిని గుర్తించకుండా వేగంగా వస్తున్న వాహనాలు ఢీకొంటున్నాయి. ఇక్కడ రహదారి కొంత మలుపు తిరిగి ఉండడం కూడా ప్రమాదాలకు కారణమవుతోంది.

☛ **పెదకాకాని సమీపంలో** పల్లాలమ్మ చెరువు వద్ద సర్వీసు రోడ్డు నుంచి జాతీయరహదారిపైకి వాహనాలు ప్రవేశిస్తున్నప్పుడు వెనక నుంచి వేగంగా వస్తున్న వాహనాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి.

☛ **నందివెలుగు వంతెన వద్ద** పాదచారులు రాకపోకలు సాగించకుండా వేసిన కంచెను తెంచేసి రోడ్డు దాటుతుండడంతో వాహనాలు ఢీకొడుతున్నాయి.

కోలకతా-చెన్నై జాతీయరహదారిలో నందివెలుగు రోడ్డు నుంచి కృష్ణా నదిపై వారధి వరకు 28 కిలోమీటర్ల దూరంలో జనవరి నుంచి ఇప్పటివరకు రోడ్డు ప్రమాదాల వివరాలు....

పోలీసుస్టేషన్	ప్రమాదాలు	మరణాలు	క్షతగాత్రులు
పెదకాకాని	6	6	6
మంగళగిరిగ్రామీణ	12	3	15
మంగళగిరిపట్టణం	10	2	18
తాడేపల్లి	36	7	30
మొత్తం	64	18	69

జీఎస్టీ ఆదాయం రూ.7,300 కోట్లు

జ్యోతి వెలిగిస్తున్న సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సుజిత్ మల్లిక్

పట్నంబజారు, న్యూస్‌టుడే: జీఎస్టీతో దేశం ప్రగతిపథంలో దూసుకుపోతోందని సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సుజిత్ మల్లిక్ అన్నారు. జీఎస్టీ అమల్లోకి వచ్చి ఎనిమిదేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఇన్నర్ రింగ్ రోడ్డులోని ఫంక్షన్ హాలులో నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. జీఎస్టీ చెల్లిస్తున్నవారి సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. గుంటూరు సెంట్రల్ జీఎస్టీ కమిషనరేట్ పరిధిలో తొలి ఏడాది రూ. 2,850 కోట్ల ఆదాయం రాగా.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 7,300 కోట్ల వరకు వచ్చిందన్నారు. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తొలినాళ్లలో చెల్లింపుదారుల సంఖ్య 19 వేలమంది ఉండగా.. ఇప్పుడు 75 వేల మందికి పెరిగారని వివరించారు. ఆచార్య నాగార్జున వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు మాట్లాడుతూ.. ప్రజా ప్రయోజనాలను పరిరక్షించేలా వస్తు సేవల పన్ను నిర్మాణాన్ని సమగ్రంగా విశ్లేషించాలని సూచించారు. కొన్ని పన్ను రేట్లను హేతుబద్ధీకరించాల్సిన అవసరం ఉందని, ఆహార ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో పెట్టుకుని పన్ను నిర్మాణంలో కొన్ని మార్పులు చేయాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఎన్విరానిక్స్ ఎండీ దాసరి రామకృష్ణ, సీపీడబ్ల్యూడీ చీఫ్ ఇంజినీర్ ముక్కామల వెంకటేశ్వరరావు, జీఎస్టీ అడిషనల్ కమిషనర్ బి.లక్ష్మీనారాయణ, జాయింట్ కమిషనర్ రెజ్వాని, అసిస్టెంట్ కమిషనర్లు ఎం.నాగరాజు, బి.రవికుమార్, మరియదాసు, సూపరింటెండెంట్లు ఆర్‌పిపి కుమార్, యుగంధర్, గాదె శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని ఏజెన్సీలకు నోటీసులివ్వండి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ స్పేస్ అప్లికేషన్ నివేదిక ప్రకారం.. 2021-24 మధ్య కాలంలో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన ఇసుక తవ్వకాలపై ఏజెన్సీలకు నోటీసులు ఇవ్వాలని కలెక్టర్ నాగలక్ష్మి మైనింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. వర్షాకాలం నేపథ్యంలో నిర్మాణ అవసరాలకు అనుగుణంగా ఇసుకను స్టాక్ పాయింట్లలో అందుబాటులో ఉంచాలని సూచించారు. ప్రధాన రహదారులకు సమీపంలో అవి ఉండాలన్నారు. వాటి నుంచి వసూలు చేసేందుకు నిర్దేశించిన రవాణా ఛార్జీలపై ఇసుక వినియోగదారుల నుంచి అభిప్రాయాలు సేకరించాలన్నారు. రిజర్వాయర్‌లో ఇసుక పూడికతీతకు సంబంధించి ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల సరిహద్దు ప్రకారం ప్యాకేజీలను సిద్ధం చేసి టెండర్లు పిలవడానికి ప్రతిపాదనలు తయారుచేయాలన్నారు. ఇసుక అమ్మకాలు జరిగే ప్రాంతాల వద్ద ధరలు తెలియజేసే బోర్డులు, సీసీ టీవీలు ఏర్పాటు చేయాలని, దీనిపై తహసీల్దార్లు తనిఖీలు చేసి నివేదిక అందించాలన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్ తేజ, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి, జిల్లా మైన్స్ జియాలజీ అధికారి డి.శ్రీవెంకటసాయి, తెనాలి ఆర్డీవో శ్రీహరి, జిల్లా భూగర్భ జలవనరుల శాఖ డీడీ వందనం, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ ఎండీ నజీమాబేగం తదితరులు పాల్గొన్నారు.

www.JANAKULA.IN

పీజీ మెడికల్ సీటు ఇప్పిస్తానని సజ్జల సన్నిహితుడి మోసం

- రూ.1.20 కోట్లు తీసుకుని ఏడాదిన్నరగా కాలయాపన
- తాడేపల్లి స్టేషన్‌లో కేసు నమోదు

తాడేపల్లి, న్యూస్‌టుడే: తన కుమారుడికి పీజీ మెడికల్ సీటు ఇప్పిస్తానంటూ గత వైకాపా ప్రభుత్వంలో సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సన్నిహితుడు అడపా ప్రేమ్‌చంద్ రూ. 1.20 కోట్లు తీసుకుని మోసగించారని తాడేపల్లి మండలం కుంచనపల్లికి చెందిన మన్నె సుబ్బారావు మంగళవారం మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేశారు.

ప్రజా దర్బార్‌లో ఫిర్యాదు ప్రతిని మంత్రికి అందించారు. తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయగా.. పోలీసులు మోసం కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేస్తామని సీఐ వీరేంద్ర తెలిపారు. బాధితుడు సుబ్బారావు ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి..

'మా అబ్బాయి మన్నె రూప్‌సాయికి పిన్నమనేని మెడికల్ కాలేజీలో పీజీ సీటు ఇప్పిస్తానంటూ ప్రేమ్‌చంద్ రూ. 2 కోట్లకు ఒప్పందం కుదుర్చుకున్నారు. రూ. 1.20 కోట్లను అవినాష్, బాలిరెడ్డి అనే వ్యక్తుల బ్యాంక్ ఖాతాల ద్వారా పంపించా. సీటు ఇప్పించకపోతే సొమ్ము తిరిగిచ్చేస్తానని, సీటు బాధ్యత సజ్జల రామకృష్ణారెడ్డి, నాటి సీఎంవోలోని ధనుంజయరెడ్డికి అప్పగించినట్లు ప్రేమ్‌చంద్ చెప్పారు. వారు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో సీటు ఇప్పిస్తామని సీఈవో అండ్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాధికారెడ్డితో చెప్పించారు. మరో రూ. 2 కోట్లు అదనంగా కావాలన్నారు. అంత చెల్లించలేనని చెప్పడంతో బెంగళూరులోని రామయ్య మెడికల్ కాలేజీ, రాజరాజేశ్వరి మెడికల్ కాలేజీలో సీటు ఇప్పిస్తామని తీసుకెళ్లారు. అక్కడి రెవెన్యూ మంత్రి ఇచ్చారని నమ్మించి ఓ తప్పుడు లేఖను చూపి.. రామయ్య మెడికల్ కాలేజీలో ఎంఎస్ జనరల్ సర్జన్‌గా సీటు కేటాయించినట్లు నకిలీ ధ్రువపత్రాలు ఇచ్చారు. వాటితో కళాశాలకు వెళ్లగా.. నా కుమారుడి పేరు మీద సీటు కేటాయించలేదని చెప్పారు. డబ్బు తిరిగిచ్చేయాలని ప్రేమ్‌చంద్‌ను కోరగా.. రెండు దఫాల్లో రూ. 10 లక్షలే ఇచ్చారు. ఒప్పంద సమయంలో వారిచ్చిన ఐదు చెక్కులను బ్యాంకులో వేస్తే చెల్లలేదు. ప్రేమ్‌చంద్‌ను అడుగుతుంటే.. సొమ్ము సజ్జలకు ఇచ్చానని చెబుతున్నారు. గట్టిగా అడుగుతుంటే మీ దిక్కున్న చోట చెప్పుకోండి.. మా ప్రభుత్వం వచ్చాక మీ అంతు చూస్తామని బెదిరించారు. ప్రేమ్‌చంద్ గత ప్రభుత్వంలో పౌరసరఫరాలశాఖలో సజ్జల రామకృష్ణారెడ్డి ద్వారా గుడ్లు, బియ్యం వంటి సరకుల సరఫరా కాంట్రాక్టులు పొంది భారీగా అవినీతికి పాల్పడ్డారు. విశాఖనగరంలోని ఇసుకతోట దగ్గర రూ. 5 కోట్ల విలువైన ఖాళీ స్థలాన్ని, రాజమహేంద్రవరంలో పి.జె.కన్‌స్ట్రక్షన్ నుంచి రూ. 2 కోట్ల విలువైన ప్లాటును అక్రమాలు చేసి సంపాదించారు. ప్రేమ్‌చంద్‌ను విచారించి డబ్బు వెనక్కి ఇప్పించి.. అతనిపై చర్యలు తీసుకోవాల'ని సుబ్బారావు ఫిర్యాదులో కోరారు.

తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసిన సుబ్బారావు

ఆర్థిక తోడు.. పేదలకు గూడు

న్యూస్‌టుడే – జిల్లా పరిషత్తు

పేరేచర్లలో వైకాపా ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన ఇళ్ల దుస్థితి

నిరుపేదల ఇళ్ల నిర్మాణంలో పురోగతి కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలో 56 శాతం ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. మిగిలినవాటిని 2026 మార్చి నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. గ్రామీణ ప్రాంతాల్లో సెంటున్నర, పట్టణ ప్రాంతాల్లో సెంటు చొప్పున స్థలాల్లో పేదలకు ఇళ్లు నిర్మిస్తామని చెప్పిన నాటి వైకాపా ప్రభుత్వం వాటిపై దృష్టి పెట్టలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక అదనంగా సాయం మంజూరు చేయడంతో ఇళ్ల నిర్మాణంలో పురోగతి సాధ్యమైంది. మిగిలిన ఇళ్ల నిర్మాణాల లక్ష్యం చేరుకోవడానికి జిల్లా అధికారులు ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తున్నారు.

★ అప్పటి వైకాపా ప్రభుత్వం గృహం యూనిట్ వ్యయం రూ. 1.80 లక్షలుగా నిర్ణయించింది. భవన నిర్మాణ సామగ్రి ధరలు నాలుగు రెట్లు పెరిగినా.. యూనిట్ వ్యయాన్ని పెంచకపోవడం, బిల్లులు సకాలంలో విడుదల చేయకపోవడంతో చాలా నిర్మాణాలు పునాదుల దశలోనే నిలిచిపోయాయి. కూటమి అధికారంలోకి వచ్చాక ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 75 వేల చొప్పున అదనంగా మంజూరు చేసింది. జిల్లాలో ఇప్పటివరకు 1,193 మందికి రూ. 2.73 కోట్లు విడుదల చేసింది. నిర్మాణ పనులు చేపట్టిన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేసింది. నిరుపేదలకు ఆర్థిక దన్ను లభించడంతో ఇళ్ల నిర్మాణాలు పురోగతిలో ఉన్నాయి.

జిల్లాలో మంజూరైన ఇళ్లు	:	11,049
ఇప్పటికి పూర్తయినవి	:	6,143
రూఫ్ లెవల్‌లో ఉన్నవి	:	2,200
రూఫ్ కాస్ట్‌లో ఉన్నవి	:	1,800
ప్రగతి దశలో ఉన్నవి	:	906

6,143 ఇళ్ల నిర్మాణాలు పూర్తి

లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

– ప్రసాద్, జిల్లా గృహనిర్మాణసంస్థ ప్రాజెక్టు డైరెక్టరు



కూటమి ప్రభుత్వం అందిస్తున్న అదనపు ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి. అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో వారికి అవగాహన కలిగిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించాం.

కర్కశ హృదయమే యమపాశమై...!

- బాలికను కాలువలోకి నెట్టేసిన గుర్తు తెలియని వ్యక్తి
- మృతదేహాన్ని బయటకు తీసిన ఎస్డీఆర్‌ఎఫ్ బలగాలు

బాలిక మృతదేహం

తాడేపల్లి, న్యూస్‌టుడే: సుమారు పదేళ్ల వయస్సు కలిగిన బాలికను గుర్తుతెలియని వ్యక్తి కృష్ణా పశ్చిమ డెల్టా ప్రధాన కాలువలోకి నెట్టేసిన ఘటన మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. తాడేపల్లి, మంగళగిరి మధ్య జాతీయ రహదారిపై ఉన్న డెల్టా కాలువ వంతెనపై నుంచి గుర్తుతెలియని వ్యక్తి పదేళ్ల వయసు కలిగిన బాలికను కాలువలోకి నెట్టివేశాడు. అదే సమయంలో అటుగా వెళుతున్న ఓ మహిళ గమనించి 100కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో అప్రమత్తమైన సీఐ వీరేంద్ర తమ సిబ్బందిని కాలువ వద్దకు పంపారు. ఎస్డీఆర్‌ఎఫ్ బలగాలను రంగంలోకి దింపి గాలింపు చర్యలు చేపట్టగా గంటలోనే బాలిక మృతదేహాన్ని బయటకు తీశారు. బాలిక వివరాలు తెలియరాలేదు. సదరు వ్యక్తి బాలికను ఎందుకు కాలువలోకి నెట్టేశాడు. ఎక్కడ నుంచి వచ్చారు? వారి వివరాలను తెలుసుకునేందుకు పోలీసులు విచారణ ప్రారంభించారు. ఆయా మార్గాల్లోని సీసీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. మృతదేహాన్ని ఎయిమ్స్ శవాగారానికి తరలించారు.

పనుల పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో కేంద్ర జలశక్తి శాఖ ద్వారా పథకాల పనులు బాగా జరుగుతున్నాయని అధికారులు కిరణ్ కుమార్ కర్లపు, రేష్మ పిళ్లై తెలిపారు. వివిధ ప్రాంతాల్లో మంగళవారం పర్యటించిన అనంతరం కలెక్టర్ నాగలక్ష్మితో సమావేశమయ్యారు. పనుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం లేదన్నారు. చేసిన పనుల వివరాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేసేలా చూడాలని కోరారు. సమావేశంలో డ్వామా పీడీ శంకర్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్‌ఈ కల్యాణ చక్రవర్తి పాల్గొన్నారు.

అస్మాకు అండగా..

- అందిన దివ్యాంగుల పింఛను
- 'ఈనాడు' కథనానికి స్పందన

అస్మాకు పింఛను అందజేస్తున్న జోసఫ్‌నగర్ సచివాలయ సంక్షేమ కార్యదర్శి శ్రీనివాసరావు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కూలికెళ్లనిదే పూట గడవదు. ఓ వైపు పనులకు వెళుతూనే.. మరోవైపు దివ్యాంగురాలై మంచానికే పరిమితమైన కుమార్తె అస్మాను చూసుకుంటుందా తల్లి. పింఛనుకు అన్ని అర్హతలున్నా వేలిముద్రలు, ఐరిస్ నమోదు కాక అస్మాకు 21 ఏళ్ల వయసు వచ్చినా ప్రభుత్వ పింఛను అందలేదు. కుమార్తె మందులకు, కుటుంబం గడవడానికి కష్టంగా ఉన్నా.. తల్లి కరీమా అష్టకష్టాలు పడ్డారు. గుంటూరులోని జోసఫ్‌నగర్‌కు చెందిన ఆమె కుమార్తెను ఎత్తుకుని మే నెల 5న కలెక్టరేట్‌కు వచ్చారు. కుమార్తెను కుర్చీలో కూర్చోబెట్టలేని పరిస్థితి. ఇంటికి తిరిగి వెళ్లేవరకూ తన భుజాలపై ఎత్తుకునే ఉన్నారామె. ఆమె కన్నీటి వేదనను 'వేలిముద్ర పడక.. పింఛను అందక' శీర్షికన 'ఈనాడు' వెలుగులోకి తెచ్చింది. స్పందించిన అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అస్మా పరిస్థితిని ప్రత్యేక కేసుగా పరిగణించి ప్రభుత్వం పింఛను మంజూరు చేస్తూ ఆదేశాలిచ్చిందని డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి తెలిపారు. అస్మాకు జూన్ నెల నుంచే పింఛను అందాల్సి ఉంది. సాంకేతిక కారణాలతో ఇవ్వడం సాధ్యం కాలేదు. రెండు నెలల పింఛను మొత్తం రూ. 12 వేలను స్థానిక సచివాలయం సంక్షేమ కార్యదర్శి నండూరి శ్రీనివాసరావు మంగళవారం కరీమా ఇంటికెళ్లి అందించారు. ఈ మొత్తం తన కుమార్తె మందులకు ఉపయోగపడుతుందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

బాలుడి కుటుంబానికి సొసైటీ సహకారం

తోపుడు బండి అందించిన కలెక్టర్ నాగలక్ష్మి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: టిఫిన్ బండి ఏర్పాటు చేసుకోవడానికి అనుమతివ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని సోమవారం కలిసి విన్నవించుకున్న బాలుడి కుటుంబానికి అధికార యంత్రాంగం సహకారం అందించింది. కలెక్టర్ నాగలక్ష్మితో పాటు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు అప్పటికప్పుడు స్పందించి బండి ఏర్పాటుకు జాగా చూపించారు. తాజాగా గివింగ్ బ్యాక్ టూ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ తరఫున తోపుడు బండిని కలెక్టర్ నాగలక్ష్మి ద్వారా మంగళవారం కలెక్టరేట్‌లో బాలుడు యశ్వంత్, తల్లి రాధికకు అందించారు. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ గివింగ్ బ్యాక్ టూ సొసైటీ సేవా కార్యక్రమాలను అభినందించారు. సేవాభావంతో చేసే కార్యక్రమాలు ఎంతో సంతృప్తినిస్తాయన్నారు. సమాజ సేవ ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలన్నారు.

జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్‌ఈ అశోక్

జిల్లా పీఆర్ ఎస్‌ఈగా అశోక్

జిల్లాపరిషత్తు(గుంటూరు): జిల్లా పంచాయతీ రాజ్ శాఖ పర్యవేక్షక ఇంజినీరుగా జి.అశోక్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఆయన జిల్లా పరిషత్తు కార్యాలయంలోని ఎస్‌ఈ కార్యాలయంలో విధుల్లో చేరారు. అనంతరం జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

పథకం ప్రకారమే సొమ్ము దారి మళ్లింపు!

దుబాయిలో మల్టీబ్యాంకు ఖాతాలో రూ.18 కోట్లు

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - పటమట: పథకం ప్రకారమే అద్విక ట్రేడింగ్ పేరుతో భారీగా డిపాజిట్లు వసూలు చేసి.. వాటిని మూడేళ్లలో ఆదిత్య దారి మళ్లించినట్లు తెలుస్తోంది. దుబాయిలోని మల్టీ బ్యాంకు అనే ఫారెక్స్ ట్రేడింగ్ సంస్థలో 94 మందికి ఖాతాలు తెరవగా.. అందులో రూ.18 కోట్లు ఉన్నట్లు గుర్తించారు. ఆదిత్య అప్రూవల్ లేకుండా ఈ నగదు తీసుకొనే వీల్లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో అందులో ఖాతాలున్న వారు ఆందోళన చెందుతున్నారు. ఆదిత్యతో మాట్లాడి నగదు తీసుకునే వీలు కల్పించాలని పోలీసులను కోరుతున్నారు. ఆదిత్య వద్ద చెల్లింపుల రికార్డులూ సరిగా లేవు. తన వద్ద నగదు లేదనీ పిల్లల స్కూల్ ఫీజూ చెల్లించలేదని ఆదిత్య విచారణలో చెప్పినట్లు తెలిసింది.

ఇప్పటికి 1600 మంది బాధితులు...

క్రైమ్ డీసీపీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో విచారణ సాగుతోంది. అద్విక కార్యాలయంలో కంప్యూటర్లు, ల్యాప్‌ట్యాప్‌లను రెవెన్యూ అధికారుల సమక్షంలో స్వాధీనం చేశారు. కార్యాలయానికి మంగళవారం మరో 10 మంది బాధితులు రాగా.. స్టేట్‌మెంట్లు తీసుకున్నారు. మొత్తం 45 మంది ఏజెంట్లలో 23 మందిని విచారించగా ఐదుగురు కీలక ఏజెంట్లు పరారీలో ఉన్నారు. మిగిలిన వారినీ రెండ్రోజుల్లో పిలిపించనున్నారు. ఇప్పటికి 1,600 మంది పెట్టుబడి పెట్టినట్లు తేలగా వీరిలో 200 మందికి రూ.85 కోట్లు చెల్లించారు. గతంలో ఓ బడా నేత సహాయకుడు.. పలువురితో రూ.30 కోట్లు పెట్టించారు. అతను ఐదు రోజులుగా విజయవాడలోనే ఉండి అద్విక కార్యాలయం చుట్టూ తిరుగుతూ పోలీసులతో మాట్లాడుతున్నారు. ఏజెంట్ల నుంచి వారు వసూలు చేసిన మొత్తం, దాని నుంచి వచ్చిన కమీషన్, నెల వారీగా డిపాజిటర్లకు చెల్లించిన మొత్తం వివరాలు తీసుకుంటున్నారు. వీటిని క్రోడీకరించాకే దారి మళ్లిన సొమ్ము ఎంతనేది తేలుతుంది.

పన్నులు తప్పించుకునేలా...

తొలుత అద్విక ట్రేడింగ్ కంపెనీ ద్వారా పెట్టుబడులు స్వీకరించారు. అనూహ్యంగా పెట్టుబడులు రాగా పన్నుల భారం తప్పించుకునేలా మోహిత్ ట్రేడింగ్ కంపెనీ పెట్టారు. ఆరు నెలలుగా దీని ద్వారా పెట్టుబడులు స్వీకరించారు. విజయవాడ వ్యక్తి.. అద్వికలో కొన్నాళ్లు పని చేశాడు. నిరుడు అక్కడ మానేసి.. తాడేపల్లిలో యూనిక్స్ ట్రేడింగ్ కంపెనీ పెట్టగా.. అతని వద్ద కూడా చాలామంది పెట్టుబడులు పెడుతున్నట్లు తెలిసింది.

40 శాతం వాటాపై దృష్టి...

అద్విక సలహాదారు కీర్తికి.. గోల్డెన్ లీప్ సంస్థలో ఆదిత్య 40 శాతం వాటా ఇచ్చాడు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. 2024 లోనే రూ.180 కోట్లకు పైగా పెట్టుబడులొచ్చాయి. అప్పటి నుంచి పెట్టుబడుదారులు, ఏజెంట్లకు అందులో 50 శాతమూ చెల్లించలేదని గుర్తించారు. అద్విక సొసైటీకి, ట్రేడింగ్ కంపెనీకి సంబంధం లేదని సొసైటీ సభ్యులు చెబుతున్నారు. అద్విక సీఈవో పొట్టి రవికిరణ్ సొసైటీకీ సీఈవోగా ఉన్నట్లు వెబ్‌సైట్‌లో కనిపిస్తోంది. ఇప్పటివరకు పోలీసులకు 92 ఫిర్యాదులందాయి.

(c) eenadu

పొగాకు రైతుల ఆగ్రహం

స్థానికంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆందోళన

రాస్తారోకో చేస్తున్న రైతు సంఘం నాయకులు, రైతులు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు, కాకుమాను మండలాల్లో బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని మంగళవారం పెద నందిపాడు పాతబస్టాండ్ కూడలిలో (పాత మద్రాసు రహదారి) ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు రహదారి పై బైఠాయించి రాస్తారోకో నిర్వహిం చారు. ఉదయం 10.30 గంటల నుంచి 12 గంటల వరకు రాస్తారోకో కార ణంగా గుంటూరు, బాపట్ల, పర్చూరు వైపు వెళ్లే వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. బాపట్ల జిల్లాకు చెందిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని కాకుమాను మండలంలో ఏర్పాటు చేశారు.. మరి గుంటూరు జిల్లాకు చెందిన పెదనందిపాడు, కాకుమాను మండలాలకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం ఏమిటని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. అజయ్‌కుమార్ ప్రశ్నించారు. ఆ రెండు మండలాల్లో 11 వేల ఎకరాల్లో పొగాకు సాగు చేశారని చెప్పారు. అధికారులు స్పష్టమైన భరోసా ఇస్తేనే ఆందోళన విరమిస్తామని ఎమ్మెల్యే తేల్చి చెప్పారు.

ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి..: కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. చివరకు ఉప తహసీల్దారు చొరవతో మార్క్‌ఫెడ్ డీఎం నాయకులతో ఫోన్‌లో మాట్లాడారు. వచ్చే సోమవారం లోపు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తా మని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. రైతు సంఘ నాయకులు వెంకటేశ్వరావు, రమేష్‌బాబు, శంకర్రావు, చంద్రరావు, అప్పారావు పాల్గొన్నారు.

నియోజకవర్గాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ నాగలక్ష్మి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోనూ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు(ఎంఎస్ఎంఈ) ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా స్థాయి పరిశ్రమల ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ(డీఐఈపీసీ) సమావేశం జరిగింది. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మంగళగిరిలో ఏర్పాటు చేస్తున్న గోల్డ్ క్లస్టర్, హ్యాండ్లూమ్ శారీస్ క్లస్టర్ పనులు వేగవంతం చేయాలన్నారు. మార్కాపూర్ కిచెన్ క్లస్టర్‌కు తాడికొండ, ప్రతిపాదిత నియోజకవర్గంలో అవసరమైన స్థలాలు గుర్తించాలని సూచించారు. నియోజకవర్గాల్లో ఇండస్ట్రియల్ పార్కుల ఏర్పాటుకు గుర్తించిన స్థలాలను ఏపీఐఐసీకి అందించాలన్నారు. జిల్లాలో 45 ఎంఎస్ఎంఈలకు సంబంధించి వివిధ విభాగాల్లో రాయితీకి రూ.2.52 కోట్లు మంజూరు చేస్తూ సమావేశంలో ఆమోదించారు. సమావేశంలో డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ జయలక్ష్మి, గుంటూరు ఆర్డీవో కె.శ్రీనివాసరావు, అదనపు లీడ్ బ్యాంకు మేనేజర్ పి.కృష్ణారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గందరగోళం మధ్యనే ఏఎన్ఎంల కౌన్సెలింగ్

సీనియారిటీ జాబితాలోనూ తప్పులు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు ప్రభుత్వం ఆమోదం తెలపడంతో సచివాలయాల్లో ఏఎన్ఎం (గ్రేడ్-3)గా పని చేస్తున్నవారికి మంగళవారం బదిలీల కౌన్సెలింగ్ ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి జూమ్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు ఉంటాయని ప్రకటించడంతో వారంతా దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వేచి ఉన్నారు. ఐదు గంటలు ఆలస్యంగా ఏడు గంటలకు ప్రారంభించారు. గతంలో పదేళ్లపైన పైబడిన వెళ్లిన ఖాళీలు చూప కుండానే కౌన్సెలింగ్ ప్రారంభించడంతో ఏఎన్ఎంలు ఆందోళన చేశారు. దీంతో తప్పు సరిదిద్ది కుని తిరిగి మొదలుపెట్టారు. ఒకేచోట 5 ఏళ్ల నుంచి పని చేస్తున్నవారిని తప్పకుండా బదిలీ చేయాలని, జూన్ 30వ తేదీ లోపు కౌన్సెలింగ్ ద్వారా బదిలీల ప్రక్రియ పూర్తిచేయాలని ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. అయినా డీఎంహెచ్‌వో కార్యాలయంలో బదిలీకి అర్హులైన జాబితా, ఖాళీల వివరాలను సమయానికి ప్రకటించ లేకపోయారు.

అర్ధరాత్రి ఆందోళన: సోమవారం అర్ధరాత్రి వెల్లడించిన జాబితా తప్పులతడకగా ఉందని ఏఎన్ఎంలు ఆరోపించడంతో వాటిలో మార్పులు చేసి మంగళవారం సాయంత్రం వెల్లడించారు. అందు లోనూ ఖాళీల సక్రమంగా చూపించలేకపోవడంతో మళ్లోసారి ఆందోళన చేశారు. దీంతో జాబితాను సరిచేసి కౌన్సెలింగ్ ప్రారంభం కాగానే జూమ్ లింక్ నిలిచిపోయింది. చివరికి అర్ధరాత్రి కూడా కౌన్సె లింగ్ సాగుతూనే ఉంది. ఏఎన్ఎంలు దరఖాస్తుల్లో సూచించిన ఐదు ప్రాంతాల్లో ఖాళీలు ఉంటే.. వాటినే కేటాయిస్తున్నామని అధికారులు తెలుపుతున్నారు. మరోవైపు ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలు తెచ్చుకున్న వారికి ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోగ్య కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ముందుగా జాబితా తయారుకా నందునే గందరగోళానికి దారి తీసిందని సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

భవిష్యత్తులోనూ కళాశాల అభివృద్ధికి సాయం

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుంటూరు వైద్య కళాశాల(జీఎంసీ)కి సాయం అందించడం పూర్వ విద్యార్థిగా గర్వపడుతున్నానని పల్మనాలజిస్ట్ కమ్మూరి శ్రీనివాసరావు తెలిపారు. ఆధునీకరించిన లెక్చర్ గ్యాలరీ, ఏసీ రీడింగ్ రూమ్, కోఆపరేటివ్ స్టోర్సును మంగళవారం ప్రారంభించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ 1983 బ్యాచ్‌కి చెందిన గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ నాగభైరవ తిరుమలరావుతో కలిసి రూ.30 లక్షలు సాయం చేశామన్నారు. భవిష్యత్తులోనూ కళాశాల అభివృద్ధికి తమ వంతు సాయం తప్పకుండా అందిస్తామన్నారు. ప్రధానాచార్యులు సుందరాచారి నేతృత్వంలో కళాశాల ఎంతో ప్రగతిపథంలో నడుస్తుందన్నారు. తాము ఇచ్చిన సాయంతో చేపట్టిన పనులు ఎంతో సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. కార్యక్రమంలో దాత తిరుమలరావు, ప్రిన్సిపల్ సుందరాచారి, ఉప ప్రిన్సిపల్ శ్రీధర్, బయో కెమిస్ట్రీ విభాగం అధిపతి నవనీతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గ్యాలరీ ప్రారంభిస్తున్న శ్రీనివాసరావు, పక్కన సుందరాచారి, తిరుమలరావు, శ్రీధర్, నవనీతలక్ష్మి తదితరులు

నూతన రైల్వే మార్గంలో టికెట్ల జారీకి ఏర్పాట్లు

నడికుడి-శ్రీకాళహస్తి మార్గంలో తొలిసారి ప్రయాణికుల రైలు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: నడికుడి-శ్రీకాళహస్తి మార్గంలో తొలిసారి ప్రయాణికుల రైలు ఈనెల 4వ తేదీన పరుగులు పెట్టబోతోంది. దీంతో అక్కడ ఉన్న నెమలిపురి, రొంపిచర్ల స్టేషన్లలో మొదటిసారి టికెట్ల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం సికింద్రాబాద్ నుంచి ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఉన్న కంప్యూటర్లను సిద్ధం చేస్తున్నారు. 2020, జూన్ 30న ఈ నూతన మార్గంలో రైళ్ల రాకపోకలకు అనుమతి మంజూరైంది. గత ఐదేళ్ల నుంచి సరకుల రవాణా రైళ్లు రాకపోకలు మాత్రమే కొనసాగుతున్నాయి. ఐదేళ్ల తర్వాత తొలిసారి వారానికోసారి ప్రయాణికుల రైలు నడిపేందుకు ఉన్నతాధికారులు అనుమతి మంజూరు చేశారు. రైళ్ల రాకపోకలు ప్రారంభమవుతున్నందున నూతన స్టేషన్లలో టికెట్ల విక్రయం ప్రారంభించడానికి ముందుగానే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం అవసరమైన మౌలిక వసతులను ఆ రెండు స్టేషన్లలో ఏర్పాటు చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని రైళ్లు ప్రారంభించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. మార్కాపురం నుంచి నడికుడి వరకు నూతన మార్గంలో రైళ్లను నడపాలని ఆ ప్రాంత వాసులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తుండడం గమనార్హం. నూతనంగా రానున్న ప్రత్యేక రైలు మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మీదుగా పలు ప్రాంతాలను కలుపుతూ తిరుపతి వెళ్లనుంది. జులై 4 నుంచి 25వ తేదీ వరకు ప్రతి శుక్రవారం నాందేడ్‌లో 16.30 గంటలకు బయలుదేరే ప్రత్యేక రైలు(07189) నడికుడి 00.05, పిడుగురాళ్ల 00.30, నెమలపురి 01.00, రొంపిచర్ల 01.25, వినుకొండ 02.00, మార్కాపురం, దొనకొండ, కంభం, నంద్యాల మీదుగా తిరుపతికి శనివారం 12.30 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు(07190) తిరుపతిలో జులై 5 నుంచి 26వ తేదీ వరకు ప్రతి శనివారం 14.20 గంటలకు బయలుదేరి వినుకొండ 22.05, రొంపిచర్ల 22.25, నెమలిపురి 22.35, పిడుగురాళ్ల 22.45, నడికుడి 23.00, నాందేడ్‌కు ఆదివారం 09.30 గంటలకు చేరుతుంది.

IN THE DEBTS RECOVERY TRIBUNAL AT GR. & 1st FLOOR, SRI NARAYANA BHAWAN, SAI BABA STREET, DABAGARDENS VISAKHAPATNAM- 530020
O.A. NO. 90 OF 2020

BETWEEN:-
ICICI BANK LTD., Door No. 6/1, First Floor Diamond Plaza, Arundlpet Guntur- 522002
...Applicant
AND
Smt. Yerrabothula Padmavathi Devi Gubtur and another
...Defendants

SUMMONS TO DEFENDANTS BY PAPER PUBLICATION

To,
D1) Smt. Yerrabothula Padmavathi Devi, Flat No. 302, Yaganti Nivas, Rajendra Nagar, 1st Line Guntur, Pattabhipuram Guntur, Guntur-522006, Andhra Pradesth.
D2) Sri Yerrabothula Surendra Reddy, Flat No. 302, Yaganti Nivas, Rajendra Nagar, 1st Line Guntur, Pattabhipuram Guntur, Guntur - 522006, Andhra Pradesth.

WHEREAS O.A. No. 90 of 2020 was listed before the Honourable Presiding Officer/Registrar on 01/09/2025.
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under U/S 19(4) of the Act, (OA) filed against you for the recovery of Rs. 34,33,091.35/- (Rupees Thirty Four Lakhs Thirty Three Thousand Ninety One and Thirty Five Paise Only) (Application along with copies of documents etc. Annexed).
In accordance with sub section (4) of section 19 of the Act, you the defendants are directed as under:-
(i) To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
(iii) You are restrained from dealing with or disposing of secured assets the original application, pending hearing and disposal of the application or such other assets and properties disclosed under serial number 3A of for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without prior approval of the tribunal;
(v) You shall not be liable to account for the sale proceeds realized by sale of secured assets or other properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institution holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appeal before Presiding Officer/ Registrar on 01/09/2025 at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.
Given under my hand and the seal of this Tribunal on this date: 05/06/2025.

Signature of the Officer
Authorizea to issue Summons

ఎమర్జెన్సీ అనుభవాలు ఉపరాష్ట్రపతితో పంచుకున్న శివాజీ

ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌తో డాక్టర్ యలమంచిలి శివాజీ

గుంటూరు(పట్టాభిపురం), న్యూస్‌టుడే: ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్‌ను. రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ యలమంచిలి శివాజీ దిల్లీలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 1975 ఎమర్జెన్సీ సమయంలో తనకు ఎదురైన అనుభవాలను ఉపరాష్ట్రపతికి.. మాజీ ఎంపీ శివాజీ వివరించారు. ఆ సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో ముందుగా అరెస్టయిన వ్యక్తిగా ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. మాజీ ప్రధాని చరణ్‌సింగ్, రాష్ట్రీయ లోక్‌దళ్ వ్యవస్థాపకుడు అజిత్ సింగ్, మాజీ ఉపప్రధాని దేవీలాల్ తదితరులతో తనకున్న సాన్నిహిత్యాన్ని జగదీప్ ధన్‌ఖడ్‌కు శివాజీ తెలియజేశారు. కృష్ణా జిల్లాలోని సొంతూరు కనుమూరులో రక్షిత మంచినీటి పథకాన్ని 1990, జూన్ 25న అప్పటి ఉపప్రధాని దేవీలాల్ ప్రారంభించిన విషయాన్ని శివాజీ గుర్తు చేశారు. దేవీలాల్ వచ్చిన మీ ఊరుకు తాను కూడా వస్తానని ఆయన హామీ ఇచ్చారని శివాజీ తెలిపారు. కుటుంబ సభ్యుల వివరాలను ఉపరాష్ట్రపతి దంపతులు ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారని, ఈ భేటీ సుదీర్ఘ స్నేహ బంధానికి, ఆత్మీయ సంభాషణలకు వేదికగా నిలిచిందని శివాజీ పేర్కొన్నారు.

జస్టిస్ మల్లికార్జునరావు తండ్రి.. శ్రీరామచంద్రమూర్తికి వైకుంఠ సమారాధన



శ్రీరామచంద్రమూర్తి (పాత చిత్రం)

అయినవిల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు తండ్రి శ్రీరామచంద్రమూర్తి దివంగతులైన సందర్భంగా స్వగ్రామమైన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం నేదునూరులో మంగళవారం 12వ రోజున కర్మకాండలో భాగంగా సపిండీకరణం జరిగింది. వైకుంఠ సమారాధనలో భాగంగా నారాయణ స్తుతి చేపట్టారు. శ్రీరామచంద్రమూర్తి పెద్ద కుమారుడు వెంకటాచలం అమలాపురంలో ఫార్మా వ్యాపారం చేశారు. రెండో కుమారుడు జస్టిస్ మల్లికార్జునరావు హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నారు. మూడో కుమారుడు సుబ్బారావు విజయవాడలో ఏపీపీగాను, నాలుగో కుమారుడు రవిప్రసాద్ ఒడిశాలో ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. కుమార్తె బాలమ్మ హైదరాబాద్‌లో ఉంటున్నారు. పలువురు బంధువులు, కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	47,085
అమ్మకాలు:	45,067
నిల్వలు:	8,953

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	9,500-13,200
నంబర్ 5	10,000-13,200
273	10,000-12,500
341	10,000-13,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-13,700
బాడిగ	10,000-12,800
దేవనూరు డీలక్స్	10,000-12,800
ఆర్మూర్	9,700-11,000

ఏసీ కామన్ వెరైటీ

334	9500-12,800
నంబర్ 5	10,000-13,300
273	10,000-12,400
341	10,000-13,300
4884	10,000-12,400
సూపర్ 10	9,800-12,800

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	10,000-13,500
బాడిగ	10,000-12,800
తాలు	4,500-7,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

www.JANAKULA.IN

విజ్ఞాన్స్, ఏపీ ఫిషరీస్ సంస్థ అవగాహన ఒప్పందం

అవగాహన ఒప్పంద పత్రాలు మార్చుకున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్, రిజిస్ట్రార్ పి.ఎం.వి.రావు

పొన్నూరు, న్యూస్‌టుడే: విజయవాడ సమీపంలోని పోరంకి వద్ద ఉన్న ఏపీ ఫిషరీస్ సంస్థ, చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని రిజిస్ట్రార్ పి.ఎం.వి.రావు మంగళవారం వెల్లడించారు. ఫిషరీస్ సంస్థ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్, విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ పి.ఎం.వి.రావు అవగాహన ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. అనంతరం రిజిస్ట్రార్ మాట్లాడుతూ.. జల జీవుల అభివృద్ధి కోసం కలిసి పరిశోధన చేస్తామని ప్రకటించారు. ఆక్వా రైతులకు సాంకేతిక శిక్షణ కూడా అందిస్తామని తెలిపారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ మాట్లాడుతూ.. విజ్ఞాన్స్ యూనివర్సిటీతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. విద్యార్థులకు సరికొత్త మార్గాల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాల్లో శిక్షణ ఇవ్వడమే ఒప్పంద లక్ష్యమని పేర్కొన్నారు.

మృతదేహం వెలికితీత

శవపేటికను బయటకు తీస్తున్న సిబ్బంది

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణ మారీసుపేటకు చెందిన సుభాషిణి (65) మే 25న మృతి చెందగా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు పూర్తి చేశారు. ఇదిలా ఉండగా జూన్ 19న తెనాలిలో జరిగిన ఇద్దరు వృద్ధురాళ్ల హత్యల కేసును పోలీసులు దర్యాప్తు చేసిన క్రమంలో ఆ కేసులోని ముగ్గురు నిందితులు(కుసుమకుమారి, గోపీకృష్ణ, ఆటో డ్రైవర్(17)) సుభాషిణిని కూడా హత్య చేసినట్లు తెలుసుకున్నారు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చి వారి సమక్షంలో మల్లెపాడు శ్మశాన వాటికలో పూడ్చి పెట్టిన సుభాషిణి మృతదేహాన్ని మంగళవారం వెలికి తీశారు. తహసీల్దార్ గోపాలకృష్ణ, త్రీ టౌన్ సీఐ రమేష్‌బాబు, ఎస్సై కరిముల్లా ఇతర అధికారులు, సిబ్బంది సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. ఫోరెన్సిక్ నిపుణులు మృతదేహం నుంచి నమూనాలు సేకరించిన అనంతరం తిరిగి పూడ్చి పెట్టారు. నిందితులు విచారణలో వెల్లడి చేసిన అంశాలను అనుసరించి హత్య కేసు నమోదు చేశామని దర్యాప్తులో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు సీఐ రమేష్‌బాబు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. తమకు తెలిసిన వ్యక్తే అని కుసుమకుమారికి సుభాషిణిని చూస్తూ ఉండమని చెప్పే వారమని, చివరకు తాము నమ్మిన మనిషే ఇలా చేస్తుందని అనుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుభాషిణి మృతదేహాన్ని బంగారు గొలుసు మాత్రమే మాయం అయిందని, ఇంట్లోని నగదు అలానే ఉందని, గొలుసును పెద్దావిడ ఎక్కడో పెట్టి ఉంటుందని అనుకున్నామని వివరించారు. పోలీసులు తమకు ఫోన్ చేసిన తర్వాత ఇదంతా తెలిసిందన్నారు.

నూజివీడులోనే శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ పీయూసీ తరగతులు

నూజివీడు రూరల్: శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లకు చెందిన పీయూసీ తరగతులను నూజివీడు క్యాంపస్‌లోనే నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఇక్కడి క్యాంపస్‌లో వసతి గృహాలు, తరగతి గదులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పలు వసతి గృహాలను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు. గతంలో ఇక్కడ ఉన్న శ్రీకాకుళం ఇంజినీరింగ్ విభాగాన్ని శ్రీకాకుళం క్యాంపస్‌కు తరలించేందుకు నిర్ణయించారు. 2, 3 తేదీల్లో శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు, 4, 5 తేదీల్లో ఒంగోలు క్యాంపస్ విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియను నూజివీడులోనే నిర్వహిస్తారు. గైర్హాజరైన విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని రెండో కౌన్సెలింగ్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే జులై 14 నుంచి తరగతులు ప్రారంభిస్తామని రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ ప్రకటించారు.

సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు దిగుతాం

కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని నిరసన తెలుపుతున్న కార్మికులు

మంగళగిరి, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు వేతనాలు పెంచాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యాన మంగళగిరిలో కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని మంగళవారం కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. తొలుత నగరపాలక కార్యాలయం నుంచి ప్రదర్శనగా అంబేడ్కర్ విగ్రహం కూడలికి చేరుకున్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు విమర్శించారు. జీవో నంబర్ 36 ప్రకారం కార్మికులకు రూ.26 వేలు వేతనం ఇవ్వాల్సి ఉండగా కేవలం రాష్ట్రంలో కొన్ని చోట్ల రూ.15 వేలు నుంచి రూ.18 వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. ఈ నెల 4వ తేదీ విజయవాడలో జరిగే సభకు తరలిరావాలని కోరారు. అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి బాలకృష్ణ, సీఐటీయూ నాయకులు బాలాజీ పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్సడ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫ్‌సి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159
ఆస్తి తనిఖీ కొరకు : 83328 35007

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత: 1) గుమ్మడి నవ్య కాంతి శ్రీ, తండ్రి: జి. రవిరత్న బాబు, డి.నెం. 5-57-1/2, రెండవ లైను, కోబాలపేట, గుంటూరు-522002, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 2) గుమ్మడి రూపేష్ రాజ్ ఇస్రాయిల్, తండ్రి: జి. రవి రత్న బాబు, డి.నెం. 5-57-1/2, రెండవ లైను, కొబాలపేట, గుంటూరు-522002, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 3) గుమ్మడి నవ్య కాంతి శ్రీ, తండ్రి: జి. రవిరత్న బాబు, ఫ్లాట్ నెం. ఎస్-3, బ్లాక్ నెం. బి, బి-5, జెడ్.పి.హెచ్. స్కూల్ దగ్గర, చల్లావారిపాలెం గ్రామ పంచాయితీ, అక్కిరెడ్డిపాలెం నల్లపాడు, గుంటూరు-522002, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. 4) గుమ్మడి రూపేష్ రాజ్ ఇస్రాయిల్, తండ్రి: జి. రవి రత్న బాబు, ఫ్లాట్ నెం. ఎస్-3, బ్లాక్ నెం. బి, బి-5, జెడ్.పి.హెచ్. స్కూల్ దగ్గర, చల్లావారిపాలెం గ్రామ పంచాయితీ, అక్కిరెడ్డిపాలెం నల్లపాడు, గుంటూరు-522002, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
డిమాండ్ నోటీసు తేది: 18-03-2023 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.18-03-2023 నాటికి రూ.1,00,60,398/- + వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి.(ఏవైనా చెల్లింపులు ఉన్నచో మినహాయించబడును).

షెడ్యూల్ ఆస్తి వివరములు :
గుంటూరు, నల్లపాడు, అంకిరెడ్డిపాలెం, చల్లవారి పాలెం గ్రామ పంచాయితీ, జడ్.పి.హెచ్. స్కూలు దగ్గర, డి.నెం. 820/ఎ, డోరు నెం. 10-32/ఎ లో కలర్స్ పార్క్ అపార్ట్‌మెంట్సలో రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం. ఎస్-3, బ్లాక్ నెం. బి, బి-5, మొత్తం 4,200 చ॥గ॥ల విస్తీర్ణం స్థలములో 40చ॥గ॥ అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటాతో ప్లింత్ ఏరియా + ఉమ్మడి ఏరియా-1040 చ॥అ॥ మరియు కార్ పార్కింగ్ ఏరియా - 100 చ॥అ॥తో గల బిల్డింగ్. (సేల్ డీడ్ నెం.1865/2019, తేది: 20-03-2019 గుమ్మడి నవ్య కాంతి శ్రీ, తండ్రి: జి. రవి రత్నబాబు గారికి చెందిన ఆస్తి).
బిల్డింగ్ హద్దులు: తూర్పు: నల్లపాడు నుండి అంకిరెడ్డిపాలెం రోడ్డు, దక్షిణం: కలర్స్ పార్క్ అపార్ట్‌మెంట్ ఆస్తి, పడమర: చల్ల సీతారామిరెడ్డి, చల్ల వీర రాఘవమ్మ మరియు ఇతరులకు చెందిన 30 అ॥ రోడ్డు, ఉత్తరం: ఇతరుల భూమి. ఫ్లాట్ ఎస్-3 హద్దులు: తూర్పు: గ్రౌండ్‌లో ఖాళీ స్థలము, దక్షిణం: గ్రౌండ్‌లో ఖాళీ స్థలము, పడమర: ఉమ్మడి వరండా, మెట్లు & లిఫ్ట్, ఉత్తరం: గ్రౌండ్‌లో ఖాళీ స్థలము.

రిజర్వు ధర : రూ.25,25,000/- ధరావత్తు : రూ.2,52,500/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 04-08-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 02-07-2025 నుండి 03-08-2025 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.
తేది: 01-07-2025, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ప్యాపీ పెట్‌స్కాన్‌తో క్యాన్సర్ కణాన్ని గుర్తించొచ్చు

యంత్రం వద్ద నాగకిశోర్, పక్కన శంకరమహదేవ్

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: శరీరంలో క్యాన్సర్ కణం ఎక్కడున్నా కచ్చితంగా గుర్తించేందుకు అవసరమైన ప్యాపీ పెట్‌స్కాన్ యంత్రాన్ని గుంటూరు ఒమేగా హాస్పిటల్స్‌లో ఏర్పాటు చేసినట్లు చీఫ్ సర్జికల్ ఆంకాలజిస్ట్ నాగకిశోర్ తెలిపారు. ఆసుపత్రిలో మంగళవారం నాగకిశోర్ మీడియాతో మాట్లాడారు. రక్తంలో గ్లూకోజు లెవల్స్‌తో సంబంధం లేకుండానే ఈ పరీక్ష చేయొచ్చన్నారు. రోగి పరగడుపున రావాల్సిన అవసరం లేదన్నారు. ఈ పరికరం సాయంతో క్యాన్సర్ ఏ దశలో ఉంది, ఎక్కడెక్కడికి విస్తరించిందీ స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ప్రత్యేకంగా పేగు, ఊపిరితిత్తులు, కాలేయ క్యాన్సర్లను గుర్తించేందుకు ఈ స్కాన్ ఎంతో మేలు చేస్తుందన్నారు. స్కాన్ పరీక్ష తక్కువ సమయంలోనే పూర్తవుతున్నందున పిల్లలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ యంత్రాన్ని కోస్తాంధ్రలో తొలిసారి గుంటూరులో బిగించామన్నారు. సమావేశంలో న్యూక్లియర్ మెడిసిన్ నిపుణుడు శంకర మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

తెనాలిలో 4.6 మి.మీ వర్షపాతం

కలెక్టరేట్ (గుంటూరు): జిల్లాలో సోమవారం ఉదయం నుంచి మంగళవారం ఉదయం వరకు సగటున 1.5 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. తెనాలి 4.6, దుగ్గిరాల 3.8, కొల్లిపర 3.2, మంగళగిరి 2.6, తుళ్లూరు 2.6, తాడేపల్లి 2.4, చేబ్రోలు 2.2, పెదకాకాని 2, ఫిరంగిపురం 1.2, గుంటూరు తూర్పు 1, తాడికొండ 0.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 95, రిటైల్ ధర - 117, చికెన్ విత్‌స్కిన్ - 170, చికెన్ స్కిన్‌లెస్ - 193.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -90 రిటైల్ ధర 112 చికెన్ విత్ స్కిన్ - 162, చికెన్ స్కిన్‌లెస్ - 185.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 96, 104, 115 చికెన్ విత్ స్కిన్ - 184 చికెన్ స్కిన్‌లెస్ - 194.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 590 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర : ✆ 87907 41166.

PEOPLE CARE
OLD AGE HOME
రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA. వృద్ధులకు, పేషంట్ల సేవలకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95052 76677, 82474 49036.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
నందనవనం @ చిలకలూరిపేట 500 గజాల స్థలము 3BHK ప్రీమియం విల్లాలు అన్ని సౌకర్యాలతో కేవలం 39 లక్షల రూపాయలు మాత్రమే సంప్రదించండి. 77027 87797, 97005 65357.

JOBS
Wanted Experienced Accountant to work on Tally ERP for an interior industry in Narasaraopet, Work timings from 9AM to 6.30 PM. 83310 29045.
Wanted Telecallers Male/ Female to work in auto nagar, Guntur. from 9.30 AM to 6.30 PM @ 13,500 PM Contact 83310 29045.
రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. భో+వ+ మంచి జీతం+ఇన్సెంటివ్స్ కలవు. 9959021122/ 9959031122.
గుంటూరు, కన్నవారితోట DTDC కొరియర్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్-2 కావలెను. టైమింగ్స్ 10 am - 7 pm. జీ: 10,000/-. సా: 4 PM - 10 PM. జీ: 7,000/-. 98858 87519.
ప్రముఖ టైల్స్ కంపెనీ వారికి నంబూరు ఆఫీసు నందు పనిచేయుటకు అకౌంటెంట్ మరియు డ్రైవర్ (AMT కారు) కావలెను. అనుభవం గల వారు సంప్రదించండి. ✆ 76749 08888.
ట్రైనీ మెషిన్ ఆపరేటర్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ & మార్కెటింగ్ స్టాఫ్. Qlf: ITI/ DIP/ DEG/ ENGG. 17K- 20K+ & ఫ్రీ రూమ్+ ఫుడ్. ✆ 6371797847.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

తెనాలి

•తెనాలి •పొన్నూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పొన్నూరు పట్టణ పరిధిలోని శాంతినగర్‌లో వీధి దీపం చుట్టూ పిచ్చి మొక్కలు అల్లుకుపోయాయి. రాత్రి సమయంలో రాకపోకలు నిర్వహించడం చాలా ఇబ్బందిగా ఉంది. - **నామా డేవిడ్, శాంతి నగర్.** ✔ పిచ్చి మొక్కలు తొలగిస్తాం. - **జంగం అపర్ణ, సహాయ ఇంజినీరు.** ? పట్టణ పరిధిలోని ఓం కాలనీలోని మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసన వస్తుంది.- **పి. కళ్యాణి, స్థానికుడు** ✔ వ్యర్థాలు తొలగిస్తాం. - **శ్రీనివాసరావు, ప్రజారోగ్యశాఖాధికారి** – న్యూస్‌టుడే, పొన్నూరు

? పట్టణంలోని నాజరుపేట కొల్లూరు వారి వీధి, గంగానమ్మ పేట నుంచి బస్టాండ్‌కు వెళ్లే మార్గంలో వీధి దీపాలు వెలగడం లేదు. - **కల్పన, స్థానికురాలు** ✔మరమ్మతులు చేయిస్తాం.

? కొత్తపేటలో కుక్కల బెడద అధికంగా ఉంది. స్థానికుల వెంట పడుతున్నాయి. - **గాయత్రి, స్థానికురాలు** ✔ సమస్య పరిష్కరిస్తాం.- పై ప్రశ్నలకు పురపాలక ఇన్‌ఛార్జ్ కమిషనర్ లక్ష్మీపతిరావు సమాధానాలు ఇచ్చారు. - **న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

మేమున్నాం.. మీకు తోడుగా శీర్షికన ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో పేరుకుపోయిన చెత్త తొలగించారు. - **న్యూస్‌టుడే, పొన్నూరు**

స్పందనకు వందనం

స్పందించి.. పట్టుకెళ్లి..

ఈనాడు కథనానికి స్పందన

పొన్నూరు, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని విద్యానగర్, 1వ, 15వ వార్డుల్లో కుక్కల సమస్యతో నానా ఇబ్బందులు పడుతున్నామని సోమవారం 'ఫోన్‌ఇన్' కార్యక్రమంలో కమిషనర్ ఎం.రమేష్‌బాబుకు స్థానికులు ఫిర్యాదు చేశారు. కమిషనర్ వెంటనే స్పందించి కుక్కలను కు.ని. ఆపరేషన్లు చేయించేందుకు తెనాలి కుక్కల శస్త్ర చికిత్స కేంద్రానికి తరలించారు.

శస్త్ర చికిత్స కోసం కుక్కలను తీసుకు వెళ్తూ..

ఆలకించాం.. పరిష్కరిస్తాం..

ఈనాడు మీతోడు

పొన్నూరు, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ.. ముందుకు వెళ్తున్నామని పొన్నూరు పురపాలక సంఘ కమిషనర్ ముప్పాళ్ల రమేషుబాబు పేర్కొన్నారు. సోమవారం 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫోన్‌ఇన్' కార్యక్రమానికి రెండో మంగళవారం కూడా పుర ప్రజలు ఫోన్లు చేసి పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

? ఎస్‌పీపీ రోడ్డులో కల్వర్టు కింద వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసన వస్తుంది. - **షేక్ సుభానీ, స్థానికుడు**
కమిషనర్: వ్యర్థాలు తొలగిస్తాం.
? టిడ్కో గృహాలకు వెళ్లే మార్గంలో మద్యం తాగుతున్నారు. - **మస్తాన్‌వల్లి, నిడుబ్రోలు**
కమిషనర్: పోలీసులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం. ? 5వ వార్డులో వీధి దీపం వెలగడం లేదు. - **షేక్ రియాజ్, స్థానికుడు. కమిషనర్:** బాగు చేయిస్తాం.
? డీవీసీ కాలనీలో ప్రధాన మురుగునీటి కాలువ ఖానాకు తలుపులు లేకపోవడంతో మురుగు నీరు లోపలి ప్రవేశించడంతో దుర్వాసన వస్తుంది. - **అలాభక్షి, స్థానికుడు.**
కమిషనర్: తలుపులు ఏర్పాటు చేస్తాం.

విద్యార్థుల నమోదు పెంచాలి

నారాకోడూరు(చేబ్రోలు), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచాలని డీఈవో రేణుక పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నమోదు శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా 6వ తరగతిలో నూతనంగా చేరిన విద్యార్థులతో ముచ్చటించారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది. అందరికీ సర్వేపల్లి రాధాకృష్ణ మిత్ర కిట్లు అందజేశారా? అని పరిశీలించారు. పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న కోలా ప్రసాద్ తన ఇద్దరు కుమార్తెలను చేర్పించడంతో వారిని అభినందించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్షా అధికారులు పద్మావతి, సుజాత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు భరోసా

వెంకటకృష్ణాపురం(పెదకాకాని): ప్రతి కౌలు రైతుకు కౌలు గుర్తింపు కార్డు ఇచ్చి కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తున్నట్లు సర్పంచి ధూళిపాళ్ల వెంకటేశ్వరరావు తెలిపారు. వెంకటకృష్ణాపురం గ్రామంలో మంగళవారం కౌలు గుర్తింపు కార్డులను రైతులకు ఏఈ రమణకుమార్‌తో కలిసి పంపిణీ చేశారు.

బాధ్యతల స్వీకరణ

తెనాలి(కొత్తపేట): సమాజం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి నల్లూరు వెంకటేశ్వరరావు, గుమ్మడి వెంకటనారాయణ, వెంపటి హరిప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని క్లబ్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఏడాది పాటు బాధ్యతల్లో ఉండనున్నారు. 2024-25 ఏడాదికి రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురానికి అమరావతి రీజియన్‌లో రెండో ఉత్తమ క్లబ్ అవార్డు, మరో 13 అవార్డులు లభించాయని వారు తెలిపారు.

అనధికార కట్టడానికి అడ్డుకట్ట

తెనాలి(కొత్తపేట): ఓ భవన యజమాని మంగళవారం బాలాజీరావుపేటలో అనుమతి లేని అంతస్తు నిర్మాణ పనులు చేపట్టారు. దాన్ని పట్టణ ప్రణాళికా అధికారులు అడ్డుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పట్టించుకుంటే కష్టాలు తీరుతాయ్..!

- తుంగభద్రలో పెరిగిన మట్టి దిబ్బలు
- ఆందోళనలో అన్నదాతలు

పొన్నూరు, న్యూస్‌టుడే

పొన్నూరు పట్టణ నడిబొడ్డున తుంగభద్ర మురుగు నీటి కాలువ ఉంది. శ్రీనగర్ కాలనీ ఎదురుగా మురుగు నీటి కాలువలో మట్టి దిబ్బలు పేరుకుపోయాయి. వాటిని తొలగించకపోవడంతో పిచ్చి మొక్కలు దట్టంగా మొలిచాయి. భారీ వర్షాలు కురిసినప్పుడు నీటి ప్రవాహాన్ని మట్టి దిబ్బలు అడ్డుకుంటున్నాయి. ఎగువ ప్రాంతంలో కట్టలు కోతకు గురై పచ్చని పొలాలు ముంపు బారిన పడుతున్నాయి.

◆ కాకుమాను మండల పరిధిలోని కొల్లిమర్ల గ్రామం నుంచి మురుగు నీటి కాలువ ప్రారంభవుతుంది. ఈ కాలువ పొన్నూరు మండల పరిధిలోని మాచవరం గ్రామ శివారులోని తుంగభద్ర మురుగు నీటి కాలువలోకి కలుస్తుంది. చింతలపూడి శివారులో తుంగభద్ర మురుగు నీటి కాలువపై నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరుకుంది. 2018లో

శిథిలావస్థకు చేరిన వంతెన

పాత వంతెన పక్కనే సుమారు రూ. కోటి రూపాయిలతో నూతన వంతెన నిర్మించారు. పాత వంతెనపై నుంచి రాకపోకలను నిలిపివేశారు. వంతెన దిమ్మెలు నీటి ప్రవాహాన్ని అడ్డుకోవడంతో కట్టలు బలహీనంగా ఉన్న ప్రాంతంలో కట్టలు కోతకు గురవుతున్నాయి. కసుక్రరు, దొప్పలపూడి, మన్నవ తదితర గ్రామాల్లోని పొలాలు ముంపు బారిన పడుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.

◆ తుంగభద్రలోని మట్టి దిబ్బలు, చింతలపూడి సమీపంలోని వంతెన దిమ్మెలు తొలగించమని గత వైకాపా పాలకులకు అనేక సార్లు రైతులు ఫిర్యాదు చేసిన ఆనాటి పాలకులు సమస్యను పరిష్కరించకుండా మాటలతో కాలయాపన చేశారు. గత ఏడాది కూడా భారీ వర్షాలకు ఈ ప్రాంతంలోని పచ్చని పొలాలు ముంపు బారిన పడడంతో రూ.లక్షల్లో పంట నష్టం జరిగిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం అయిన స్పందించి రెండు సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఆ ప్రాంత అన్నదాతలు విజ్ఞప్తి చేస్తున్నారు.

మురుగు ప్రవాహానికి అడ్డుగా పిచ్చిచెట్లు

◆ ఈ విషయమై మురుగు నీటి సహాయ ఇంజినీరు విజయ్ వర్ధన్‌రాజును న్యూస్‌టుడే వివరణ కోరగా.. చింతలపూడి సమీపంలోని వంతెన దిమ్మెలను తొలగించేందుకు ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపామని నిధులు రాగానే దిమ్మెలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

ప్రభుత్వంతో పర్యాటక రంగం ఒప్పందం

ఏ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని పర్యాటక విభాగం ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకుందని విభాగాధిపతి ఆచార్య ఉదయ్‌కుమార్ వెల్లడించారు. జూన్ 26 నుంచి 27 వరకు విజయవాడలో నిర్వహించిన పర్యాటక సదస్సుకు ఆయన ముఖ్య వక్తగా పాల్గొన్నారు. ఆ సదస్సు వివరాలను, ఎంవోయూ లాభాలను మంగళవారం ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్‌కు వెల్లడించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.(క్వింటా)

అత్యధికం: 2000
అత్యల్పం: 1200
సగటు: 1600

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌గా ఆచార్య లింగరాజు

ఏ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్‌గా ఆచార్య చేబ్రోలు లింగరాజు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. తనకు అవకాశం కల్పించిన ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్‌కు, రెక్టార్ రత్నషీలామణి, రిజిస్ట్రార్ సింహాచలానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆచార్య లింగరాజుకు ఇంజినీరింగ్ కళాశాల సహాయ ప్రిన్సిపల్స్ డాక్టర్ గోపీకృష్ణ, డాక్టర్ చంద్రమౌళి, వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పాల్‌కుమార్, ఓఎస్‌డీ ఆచార్య రవికుమార్, డాక్టర్ శశిధర్, డాక్టర్ బాబు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

బీటెక్, బీపీఈడీ పరీక్షలు ప్రారంభం

ఏ.ఎన్.యు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నుంచి బీపీఈడీ, పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఏఎన్‌యూలోని ఇంజినీరింగ్ కళాశాల, వ్యాయామ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను పీజీ పరీక్షల విభాగం సమన్వయకర్త ఆచార్య సుబ్బారావు తనిఖీ చేశారు. విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ప్రత్యేక పరిశీలకులు, స్క్వాడ్ బృందాలను నియమించామని చెప్పారు. పరీక్ష రాసే విద్యార్థులకు తాగునీటిని ఏర్పాటు చేయాలని సూచించారు.

డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాల విడుదల

ఏ.ఎన్.యు: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాలలో ఈ ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన 4వ సెమిస్టర్ పరీక్షల ఫలితాలను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ విడుదల చేశారు. మొత్తం 9143 మంది పరీక్షలు రాయగా 5938 మంది ఉత్తీర్ణత సాధించారు. పరీక్షా పత్రాల పునఃమూల్యాంకనం కోసం ఈనెల 15 లోపు ఒక్కో పేపర్‌కు రూ.1490 చెల్లించాలని ఏసీఈ రెడ్డి ప్రకాశరావు చెప్పారు. మరిన్ని వివరాలను ఏఎన్‌యూ వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ రత్నషీలామణి, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, సీడీఈ సంచాలకుడు వెంకటేశ్వర్లు, సీడీఈ సమన్వయకర్త రామచంద్రరావు, యూజీ పరీక్షల విభాగం సమన్వయకర్త ఆచార్య ఎన్.వి. కృష్ణారావు, సీఈ ఆలపాటి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శోభాయమానం.. జగన్నాథ రథయాత్ర

పెదకాకాని, న్యూస్‌టుడే : విశ్వ ప్రఖ్యాత పూరి జగన్నాథుని రథయాత్రకు సంఘీభావంగా మంగళవారం పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానం నుంచి శోభాయమానంగా పూరీ జగన్నాథుని రథయాత్ర వీవీఐటీయూ(వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నోలాజికల్ విశ్వవిద్యాలయం) వరకు సాగింది. వీవీఐటీయూ ఆధ్వర్యంలో ఈ యాత్ర నిర్వహించారు. తొలుత వీవీఐటీ సంస్థల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ సుభద్ర, బలభద్ర సమేత జగన్నాథ రథాన్ని రథయాత్రను ప్రారంభించారు. గోళ్లమూడి గ్రామ ప్రజలు దేవతా మూర్తులకు పూలతో స్వాగతం పలికి ప్రత్యేక హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీవీఐటీయూ అధ్యాపకులు, విద్యార్థులు, ఇస్కాన్ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

శివాలయం నుంచి ప్రారంభమైన ఊరేగింపు

కుసుమ హరనాథునికి ప్రత్యేక పూజలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కుసుమ హరనాథుని జయంతి మంగళవారం గాంధీనగర్‌లోని మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆయనకు ప్రత్యేక పూజలు చేశారు. భజనలు వంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అన్నదానం చేశారు. ముద్దాభక్తుని రమణయ్య పాల్గొన్నారు.

సందడిగా సుభద్రాదేవికి సారె ఉత్సవం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణ ఇస్కాన్ ఆలయ ఛైర్మన్ సింహగౌరదాసు ఆధ్వర్యంలో చేపట్టిన నాలుగు రోజుల జగన్నాథ రథయాత్ర కార్యక్రమం సందర్భంగా మంగళవారం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవి ఆలయ ప్రాంగణంలో సుభద్రాదేవి సారె ఉత్సవం సందడిగా సాగింది. అధిక సంఖ్యలో మహిళలు సుభద్రాదేవికి సమర్పించడానికి సారె సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పలు పోటీల్లో ప్రతిభ కనబరిచిన వెస్ట్ బెర్రీ విద్యార్థులకు బహుమతులు గెలుచుకున్నారు. తొలుత పలువురు నృత్యకారిణుల కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

సుభద్రాదేవికి సారె తెస్తున్న మహిళలు

www.JANAKULA.IN

మరమ్మతులు చేస్తారా... వదిలేస్తారా?

మండల పరిధిలోని జీబీసీ రహదారిలోని ములుకుదురు గ్రామం నుంచి పొన్నూరు పట్టణ శివారు వరకు రహదారిపై గోతులు ప్రమాదకరంగా మారాయి. మూడు నెలల కిందట కూటమి ప్రభుత్వం రహదారి మరమ్మతులు కోసం రూ.40 లక్షలు మంజూరు చేశారు. నిధులు మంజూరు చేసినప్పటికీ మరమ్మతులు చేయకపోవడంతో వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేసే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. - **న్యూస్‌టుడే, పొన్నూరు**

తాగునీరు వృథా



మండల పరిధిలోని వల్లభరావుపాలెం ప్రధాన రహదారిలో తాగునీటి పైపులైన్‌కు లీకు ఏర్పడింది. తాగునీరు వృథాగా పోతున్నాయి. తాగునీరు కలుషితం కాకముందే పంచాయతీ అధికారులు స్పందించి మరమ్మతులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, పొన్నూరు**

రహదారి ఇలా.. నడిచేదెలా..

చిరువ్యాపారుల ఆక్రమణలు, రోడ్డుపై నిలువరించిన వాహనాలు ప్రమాదాలకు తావిస్తున్నాయి. కొల్లిపర గ్రామ కూడలిలోని రహదారుల్లో మహిళలు కనీసం నడిచేందుకు తావులేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు పంచాయతీ సిబ్బందికి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రోడ్డుపై నిలిపే వాహనాలను తొలగించాలని కోరినా ఘర్షణలు పడుతున్నారని వాపోతున్నారు.
- **న్యూస్‌టుడే, కొల్లిపర**

వాహనాలకు రక్షణ కరవు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి పట్టణ చెంచుపేట డొంక రోడ్డులో రాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు నివాస గృహాల ముందు నిలిపి ఉంచిన కార్ల అద్దాలు పగులగొట్టి లోపల ఉన్న వస్తువులు చోరీ చేస్తున్నారని, ద్విచక్ర వాహనాల అద్దాలు కూడా ధ్వంసం చేస్తున్నారని స్థానికులు మంగళవారం తెలిపారు. పోలీసులు పెట్రోలింగ్ పెంచాలని, ఈ తరహా ఘటనలను నిలువరించాలని, నిందితులను పట్టుకోవాలని కోరుతున్నారు.

జన సురక్షను సద్వినియోగం చేసుకోండి

తెనాలి టౌన్: జన సురక్ష కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు గ్రామస్థులను కోరారు. లీడ్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ ఆధ్వర్యంలో తెనాలి మండలం కొలకలూరులో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో జనధన్ ఖాతాలు, జీవనజ్యోతి, సురక్ష భీమా తదితర పథకాలు, డిజిటల్ మోసాల గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఎల్‌డీఎం కృష్ణారెడ్డి, ఏపీఎం జయశ్రీ, శ్యామ్‌ప్రసాద్, హర్ష, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

పొగాకు నాణ్యత పరిశీలిస్తున్న జేసీ భార్గవ తేజ పక్కన అధికారులు

పొగాకు కొనుగోలు కేంద్రం పరిశీలన

పెదకాకాని, న్యూస్‌టుడే : పెదకాకానిలోని సెంట్రల్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం జేసీ భార్గవతేజ పరిశీలించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోళ్లు నిదానంగా జరుగుతున్నాయని, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నరసింహారెడ్డి, సిబ్బంది సమయ పాలన పాటించడం లేదని వారు జేసీకి వివరించారు. కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చట్టపరమైన చర్యలుంటాయని జేసీ హెచ్చరించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చిన పొగాకును జిల్లా వ్యవసాయశాఖ అధికారి నాగేశ్వరరావు, సేకరణ అధికారులు రమేష్, సుబ్రమణ్యం పొగాకు నాణ్యతను పరీక్షించే విధానాన్ని వివరించారు. పొగాకులో మూడు గ్రేడులు ఉంటాయని మొదటి గ్రేడుకు రూ.12 వేలు, రెండో గ్రేడు రూ.9 వేలు, మూడో గ్రేడు రూ.6 వేలకు నిర్ణయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణకాంత్, ఏవో రమణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

★ పెదకాకానిలోని పొగాకు కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లి రంగారెడ్డి బృందంతో కలిసి సందర్శించారు. పొగాకు నాణ్యతను గ్రేడ్లుగా విభజించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఘనంగా డాక్టర్స్ డే

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణ రోటరీ క్లబ్ ఆఫ్ వైకుంఠపురం, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా డాక్టర్స్ డే వేడుకలు మంగళవారం రోటరీ క్లబ్, విజయలక్ష్మి నర్సింగ్ హోమ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్‌ల నిర్వాహకులు, డాక్టర్ డి.రవీంద్రనాథ్, కె.శరత్‌రాజ్, డి.జీవనలత, తలశిల రాకేష్, డాక్టర్ విజయలక్ష్మి, అమరేంద్ర, సంయుక్తను శాలువాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ సహాయ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లూరు వెంకటేశ్వరరావు, గుమ్మడి వెంకట నారాయణ, వెంపటి హరిప్రసాద్, మురళీకృష్ణ, ఈదర శ్రీనివాసరావు, వెలగా శరత్‌బాబు, రామ్మోహనరావు, నిర్మల, వెంకటేశ్వరరావు, రామ్మోహనరావు, నాగిరెడ్డి పాల్గొన్నారు.

వైద్యులను సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో..

రామకృష్ణ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వైద్యులు అనిల్ కుమార్, శేషగిరిరావు, శ్రీనివాస్

తెనాలి(కొత్తపేట): కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థి, బాపట్ల జిల్లా బూతుమల్లికి చెందిన కన్నెగంటి రామకృష్ణ చివరి వరకు పేదలకు వైద్య సేవలందించిన ఆదర్శ వైద్యులని పలువురు ఐఎంఏ వైద్యులు పేర్కొన్నారు. మంగళవారం కాకుమాను వుల్లక్కి ఐఎంఏ భవనంలో నిర్వహించిన రామకృష్ణ జయంతి సభలో పాల్గొన్నారు. అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, వైద్యులు ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు కె.అనిల్‌కుమార్, కోశాధికారి కె.శ్యామ్‌ప్రసాద్, వి.శేషగిరిరావు, కె.శ్రీనివాసరావు, సాంబశివుడు, మూర్తి, సత్యనారాయణ, నాగయ్య, ఉమామహేశ్వరరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

పాఠశాల బస్సుల తనిఖీ.. కేసు నమోదు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: రవాణా శాఖ అధికారులు మంగళవారం తెనాలిలో ప్రైవేటు పాఠశాల బస్సులను ఆకస్మిక తనిఖీ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం, ఇతర నిబంధనలు పాటించని వారిపై ఆరు కేసులు నమోదు చేసి రూ.17 వేలు అపరాధ రుసుము విధించారు. ఎంవీఐ రాఘవరావు, ఏఎంవీఐ అమృతరాణి, సిబ్బంది తనిఖీలు నిర్వహించారు, కొనసాగుతాయని వివరించారు.

వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే జిల్లా ఆసుపత్రిలో అందిస్తున్న ఉచిత వైద్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయకర్త డాక్టర్ బి.వి.రంగారావు సూచించారు. మంగళవారం జిల్లా ఆసుపత్రికి వచ్చి ప్రతి విభాగానికి వెళ్లి సేవల తీరుపై రోగులను అడిగి తెలుసుకున్నారు. క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులు, ఆసుపత్రి మరమ్మతులు పరిశీలించారు. వైద్యులు, నర్సులు, సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో చంద్రికకు వెండి పతకం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: జూన్ 22 నుంచి 30వ తేది వరకు కర్ణాటక రాష్ట్రంలో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో తెనాలికి చెందిన బి.చంద్రిక 84 కేజీల విభాగంలో వెండి పతకం సాధించారని గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ భాస్కరావు, ప్రధాన కార్యదర్శి సంధాని మంగళవారం ప్రకటనలో తెలిపారు.

ప్రోత్సాహకాలు అందిపుచ్చుకోవాలి

పెదకాకాని, న్యూస్‌టుడే : ఉప్పలపాడు గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నూతనంగా నిర్మించిన పంట కుంటలు మంగళవారం కేంద్ర బృంద సభ్యుడు డైరెక్టర్ హెల్త్ అండ్ ఫ్యామిలీ సెంట్రల్ నోడల్ అధికారి కిరణ్‌కుమార్ పరిశీలించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలు ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ వి.శంకర్, సర్పంచి కర్నాటి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి కరిముల్లా పాల్గొన్నారు.

మద్యం మత్తులో గొడవ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: దుగ్గిరాల మండలానికి చెందిన ఇరువురు వ్యక్తులు మంగళవారం ఉదయం తెనాలి మారీసుపేటలోని అల్పాహార బండి వద్దకు వచ్చి, తిని బిల్లు చెల్లించే విషయంగా ఘర్షణ పడ్డారు. అందులో ఒకరు రెండో వ్యక్తిని కర్రతో తలమీద కొట్టగా తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారంతో 108 ద్వారా తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. త్రీ టౌన్ ఎస్సై ప్రకాశరావు గాయపడిన వ్యక్తి వద్దకు వెళ్లి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయగా అతను పూర్తిగా మద్యం మత్తులో ఉన్నాడు. తొలుత తన మీద బ్లేడ్ బ్యాచ్ దాడి చేసిందని చెప్పడంతో పోలీసుల ఆ కోణంలో ఘటన జరిగిన ప్రాంతంలో విచారణ చేసి అది నిజం కాదని అతను తప్పుదోవ పట్టించడానికి చెబుతున్నాడని గ్రహించారు. గాయపడిన వ్యక్తి పేరు దస్తగిరి భాషగా ప్రాథమికంగా తెలుస్తుందని, మత్తులో ఉండడంతో అతను ఏదీ సరిగ్గా చెప్పడం లేదని విచారణ చేస్తున్నామని ఎస్సై ప్రకాశరావు తెలిపారు.

ఎన్‌సీసీతో క్రమశిక్షణ

ఎన్‌సీసీ క్యాడెట్లతో గ్రూప్ కమాండర్, ఇతర అధికారులు

తెనాలి టౌన్, తెనాలి(కొత్తపేట): ఎన్‌సీసీతో క్రమశిక్షణ అలవడుతుందని, ఫిట్‌నెస్ ఆరోగ్యానికి మేలు చేస్తుందని గ్రూప్ కమాండర్ కల్నల్ సుధన్‌శు పేర్కొన్నారు. ఆయన మంగళవారం తెనాలి వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల్లోని ఎన్‌సీసీ విభాగాన్ని సందర్శించారు. ఎన్‌సీసీ అధికారులు ఉదయ్‌కుమార్, గురుదీప్‌కుమార్, కరస్పాండెంట్ నన్నపనేని సుధాకర్, వైస్ ప్రిన్సిపల్ దేవిప్రియ, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొనగా అశోక్ పర్యవేక్షించారు.

వివాదాస్పద భూమి పరిశీలన

చేబ్రోలు, న్యూస్‌టుడే: చేబ్రోలు, నారాకోడూరు గ్రామాల మధ్య ఉన్న పారంబోకు డొంకలోకి పక్కనే ఉన్న ఇంజినీరింగ్ కళాశాలలోని వసతి గృహం నుంచి వచ్చే మురుగు నీటిని యాజమాన్యం డొంకలోకి రైతుల పంట పొలాల్లోకి విడుదల చేయడంతో రైతులు, కళాశాల యాజమాన్యం మధ్య వివాదం ఏర్పడింది. కళాశాల యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించగా. రైతులు రెండు సార్లు కలెక్టర్‌కు ఫిర్యాదులు చేసుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు తెనాలి సబ్ కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, తెనాలి డీఎస్పీ నేతృత్వంలో జాయింట్ కమిటీని ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో పరిశీలించాలన్నారు. 2011 నుంచి విద్యార్థులు సంఖ్య ఎంత, వారికి అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేశారా? వసతి గృహంలో ఉండే విద్యార్థినులు ఎంత మంది, కళాశాలలో మురుగు పోయేందుకు విధానం తదితర అంశాలను మంగళవారం పరిశీలించమని సబ్ కలెక్టర్ సంజనా సింహ తెలిపారు. కళాశాలలోని మురుగు పంట పొలాల్లోని కాల్వల ద్వారా అప్పాపురం కాలువలో కలుస్తుందని గుర్తించారు. అదే విధంగా అక్కడ పొలం ఏ మేరకు ఉంది. రైతులు ఎంతమంది ఉన్నారు అనే వివరాలు సేకరించారు. ఇరు పక్షాల వినతిపత్రాలు స్వీకరించిన ఆమె రెండు రోజుల్లో నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో తెనాలి డీఎస్పీ జనార్ధనరావు, డీపీవో సాయికుమార్, తహసీల్దార్ శ్రీనివాసశర్మ, ఎంపీడీవో ఊహారాణి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మురుగు నీటి కాలువ పరిశీలిస్తున్న తెనాలి సబ్ కలెక్టర్, ఇతర అధికారులు

వాహనం ఢీ.. ఒకరి మృతి

చేబ్రోలు, న్యూస్‌టుడే: గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడని ఎస్సై వెంకట కృష్ణ తెలిపారు. గత నెల 29న రాత్రి గుర్తు తెలియని ఓ వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. తీవ్ర గాయాలతో ఉన్న అతన్ని స్థానికులు 108లో తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు.

MARGADARSI CHIT FUND PVT.LTD.
Chit Groups are available at our TENALI BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
FT V	40	1,00,000	40,00,000
FT W	40	2,500	1,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000

Please Contact Branch Manager Mr. T.SRINIVASA RAO, for further Details. Mobile No: 99899-92779, Land Line : 08644-224334, 222157.

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

వారాహి అమ్మవారికి సారె

తుళ్లూరు, న్యూస్‌టుడే: మందడంలోని షణ్ముఖ వారాహీ పీఠంలో వారాహి అమ్మవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అయిదో రోజైన మంగళవారం అమ్మవారికి భక్తులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి ఆషాఢ సారె సమర్పించారు. ఆషాఢ షష్ఠి సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామికి పూజలు చేశారు.

పదోన్నతులపై హర్షం

మంత్రి సత్యప్రసాద్‌ను సత్కరిస్తున్న సివిల్ సర్వీసు అసోసియేషన్ ప్రతినిధులు

తాడేపల్లి: డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించినందుకుగానూ ఏపీ సివిల్ సర్వీసు అసోసియేషన్ ప్రతినిధులు (డిప్యూటీ కలెక్టర్స్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్స్) తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను కలిసి మంగళవారం శాలువాతో సత్కరించారు. తమకు పదోన్నతి కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఆ సంఘం అధ్యక్షుడు విశ్వేశ్వరనాయుడు, కార్యదర్శి మోహన్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి రవీంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

? తాడికొండ గ్రామ శివారు కంతేరు వెళ్లే ప్రధాన రహదారిలో మలుపు వద్ద గుంతలు పడ్డాయి. వాటిని తప్పించబోయి ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. **- పవన్, ప్రయాణికుడు** ✔ ప్రధాన రహదారిలో మలుపులు వద్ద గుంతలు మరమ్మతులు చేయిస్తాం. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేస్తాం. **- రాజశేఖర్, ఏఈ, ర.భ శాఖ** ? పొన్నెకల్లు గ్రామ శివారు మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. గ్రామంలో మురుగునీరు నిల్వ ఉండి దోమలు వృద్ధి చెందుతున్నాయి. **-శ్రీకాంత్, గ్రామస్థుడు** ✔ కాలువల్లో పూడికను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తాం. - జానీ, గ్రామ కార్యదర్శి - **తాడికొండ, న్యూస్‌టుడే**

వైభవంగా పూజలు

నాగులపాడు(పెదనందిపాడు) న్యూస్‌టుడే: నాగులపాడులోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం స్కంద షష్ఠి (సుబ్రహ్మణ్యేశ్వరుని జన్మదినం) సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కమిటీ ప్రసాదాలు పంపిణీ చేసింది.

కంటికి వెలుగు..పేదలకు మేలు

రాజధానిలో 'ఎల్‌వీ ప్రసాద్' ఉచిత వైద్య సేవలు

తుళ్లూరు, న్యూస్‌టుడే

అమరావతిలో ఎల్‌వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ప్రాథమిక నేత్ర వైద్య కేంద్రాన్ని ప్రారంభించింది. దీని ద్వారా అత్యాధునిక వైద్య సేవలను అందించనున్నారు. మందడంలో ఏర్పాటు చేసిన దీని ద్వారా రాజధాని 29 గ్రామాల పరిధిలోని అర్హులైన పేదలు పూర్తి ఉచితంగా సేవలు పొందవచ్చు. త్వరలో అమరావతిలో ఈ సంస్థ విశాలమైన నేత్ర వైద్యశాలను నిర్మించనుంది. 1987 ప్రారంభమైన ఈ సంస్థ అంచెలంచెలుగా ఎదిగి ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందిస్తుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకారంతో ఆరోగ్య సదుపాయాల సేవా కేంద్రంగా పనిచేస్తోంది.

21 మంది విజన్ గార్డియన్‌ల నియామకం..

రాజధానిలో ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించడానికి 21 మంది విజన్ గార్డియన్లు (కమ్యూనిటీ కంటి ఆరోగ్య కార్యకర్తలను నియమించారు). శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని విజయవాడలోని ఎల్‌వీ ప్రసాద్ కంటి వైద్యశాలకు తీసుకువెళ్లి వైద్యం అందిస్తారు. రాజధానితో పాటు ఇతర ప్రాంతాల వారు ఈ సేవలు పొందవచ్చు. అనారోగ్య సమస్యలు, కేంద్రానికి రాలేని వృద్ధులకు ఇంటి వద్దే కంటి పరీక్షలు నిర్వహిస్తారు.

టెలికన్సల్టెన్సీ సేవలు...

రాజధాని గ్రామం మందడంలోని ప్రాథమిక కంటి వైద్య కేంద్రంలో శిక్షణ పొందిన కంటి వైద్య నిపుణులు నేత్ర పరీక్షలు చేస్తారు. గ్లాకోమా, రెటీనా వంటి అన్ని వ్యాధులకు కేంద్రంలో పరీక్షలు నిర్వహిస్తారు. నిపుణుల అభిప్రాయాల కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌తో టెలీ కన్సల్టెన్సీ విధానం ద్వారా వైద్య సహాయం అందిస్తారు.

స్థానికులకు ఉపాధి...

అమరావతిలో నిర్మిస్తున్న ప్రముఖ నేత్ర వైద్య సంస్థ ఎల్‌వీ ప్రసాద్ నేత్ర విజ్ఞాన సంస్థ ద్వారా స్థానికంగా అనేక మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయి. ఇటీవల సీఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో పలువురు యువతీ, యువకులకు ఆ సంస్థ ఉద్యోగాలు కల్పించింది. త్వరలో మరికొంత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

మందడంలో ప్రారంభించిన కేంద్రం

తెదేపా కార్యకర్తకు ఆర్థిక సాయం

తాడేపల్లి, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తకు తెదేపా అండగా నిలిచిందని ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కొమ్మారెడ్డి కిరణ్ అన్నారు. చిర్రావూరులో అనారోగ్యానికి గురైన కార్యకర్త రామారావు నివాసానికి స్థానిక నాయకులతో కలసి వెళ్లి పరామర్శించిన అనంతరం రూ.20 వేలు వైద్య సహాయం కోసం అందజేశారు. కార్యకర్తలకు మంత్రి నారా లోకేశ్ అండగా ఉంటారన్నారు. ఆయన స్ఫూర్తితోనే ఆర్థిక సాయం అందజేసినట్లు చెప్పారు.

7 నుంచి నిరుద్యోగులకు శిక్షణ

నల్లపాడు(ప్రత్తిపాడు): ప్రత్తిపాడు నియోజకవర్గంలోని నిరుద్యోగుల కోసం నల్లపాడులోని ఎమ్‌బీటీఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 7వ తేదీ నుంచి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు నైపుణ్యాభివృద్ధి జిల్లా అధికారి కె.సంజీవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు డొమెస్టిక్ ఐటీ హెల్ప్ డెస్క్, అటెండెంట్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిగ్రీ చదివిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 63042 92828 నంబరులో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

పాలసేకరణ కేంద్రం అధ్యక్షురాలిగా ఎన్నిక

పల్లపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: పల్లపాడు గ్రామ పాలసేకరణ కేంద్రం అధ్యక్షురాలిగా కాకాని లక్ష్మీతిరుపతమ్మను మంగళవారం రాత్రి డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాల ఉత్పత్తిదారుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది.

బాధ్యతల స్వీకరణ

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: వట్టిచెరుకూరు మండలం ముట్లూరు పీహెచ్‌సీ వైద్యురాలిగా మానస ప్రియదర్శిని మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల జిల్లా వెదుళ్లపల్లి నుంచి ఆమె బదిలీపై ఇక్కడికి వచ్చారు. కాట్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలిగా దివ్యశ్రీ బాధ్యతలు స్వీకరించారు.

పద్మశాలీ సంఘం అధ్యక్షుడిగా నియామకం

మంగళగిరి: పద్మశాలీ ఇంటర్నేషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ మంగళగిరి శాఖ అధ్యక్షుడిగా తాటిపాముల లక్ష్మీపెరుమాళ్ల నియమితులయ్యారు. కొలనుకొండలోని కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు స్వర్గం పుల్లారావు ఈ మేరకు నియామక పత్రాన్ని అందజేశారు. ఆ శాఖ మాజీ అధ్యక్షుడు అవ్వారు సత్య కృపాల్ డాంగే, ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు, కేంద్ర కమిటీ సభ్యుడు జొన్నాదుల బాబు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాయితీ విత్తనాలు సద్వినియోగం చేసుకోండి

దుగ్గిరాలలో జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తున్న ఏవో విజయబాబు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: వరి విత్తనాలు రాయితీపై రైతు సేవా కేంద్రాల వద్ద అందుబాటులో ఉన్నాయని ఏవో విజయ్‌బాబు చెప్పారు. మంగళవారం ఆయన దుగ్గిరాల, చింతలపూడిలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. సీసీఆర్సీ కార్డులు పొందడం వల్ల కౌలు రైతులకు ఉన్న ప్రయోజనాలను ఆయన వివరించారు. వరి విత్తనాలు, సూక్ష్మపోషకాలు, జీవన ఎరువులు సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయన్నారు. 25 కిలోల వరి విత్తనాల ధర రూ.1075 కాగా సబ్సిడీ రూ.125 పోను రూ. 950 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఏఈవో ప్రజ్ఞాన్‌బాబు, దివ్యశ్రీ, వీపీఏలు లావణ్య, సుధ, పలువురు రైతులు ఉన్నారు.

నడింపాలెం(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: ప్రత్తిపాడు మండలం నడింపాలెంలో ఏవో షేక్ సుగుణ, సర్పంచి పాలెపు కుమారి, ఎంపీటీసీ సభ్యులు మాణిక్యరావు, వెంగళాయపాలెంలో వ్యవసాయాధికారి బి.కిశోర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

తాడేపల్లి రోటరీ సేవలకు పురస్కారాల పంట

అవార్డులు చూపుతున్న రోటరీ ప్రతినిధులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి చేసిన విశిష్ట సేవా కార్యక్రమాలకు 15 పురస్కారాలు లభించాయి. హైదరాబాద్‌లోని హైటెక్స్ కన్వెన్షన్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో రెండు రోజుల కిందట నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవంలో క్లబ్ అధ్యక్షుడు రావూరి రమేష్‌బాబు ఈ అవార్డులను జిల్లా గవర్నర్ శరత్‌చౌదరి అందజేశారు. ఈ మేరకు తాడేపల్లి మండలం వడ్డేశ్వరంలో మంగళవారం ఆయా వివరాలను రమేష్ బాబు వివరించారు. తాడేపల్లి, కుంచనపల్లి, మంగళగిరిలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన, కంప్యూటర్లు, శుద్ధ జల శీతల యంత్రాలు, ఫర్నిచర్ అందించడం, క్రీడాకారులకు ఆట వస్తువులు సమకూర్చడం ఇతర సామాజిక సేవా కార్యక్రమాల్లో చేసిన కృషికి ఈ గుర్తింపు లభించిందన్నారు. మంగళగిరి అక్షయపాత్ర ఫౌండేషన్ కిచెన్‌కు రూ.6 లక్షలతో కోల్డ్ స్టోరేజ్ క్యాబిన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. అమరావతి క్యాపిటల్ పేరుతో రోటరీ క్లబ్‌ను రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. చార్టర్ అధ్యక్షుడు జంగాల వెంకటేష్, రోటరీ కార్యదర్శి సుకుమార్ రెడ్డి, ప్రతినిధులు శివన్నారాయణ, రాజేష్, నగేష్, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణహితంగా రాజధాని నిర్మాణం

నిర్మాణాలు పరిశీలిస్తున్న బృందం సభ్యులు, సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులు

తుళ్లూరు: రాజధాని అమరావతిలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ బ్యాంకు ప్రతినిధుల బృందం పర్యటించింది. నిర్మాణంలో ఉన్న అఖిల భారత సర్వీసు ఉద్యోగులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవన సముదాయాలు, టిడ్కో గృహ సముదాయాలను ప్రతినిధులు పరిశీలించారు. తొలుత విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయంలో సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులతో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పర్యావరణ హితంగా అమరావతిని రూపొందిస్తున్న విధానాలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, స్థానిక యువత, మహిళలకు అందిస్తున్న నైపుణ్య శిక్షణ, నిధుల సమీకరణ, ల్యాండ్ మోనిటైజేషన్ తదితర అంశాలను సీఆర్డీఏ అదనపు కమిషనర్లు జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్, మల్లారపు నవీన్‌లు వివరించారు.

'విద్యుత్తు స్మార్ట్ మీటర్లు వద్దు'

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరిలో విద్యుత్తు స్మార్ట్ మీటర్లు బిగించడానికి వస్తే వ్యతిరేకించి అడ్డుకోవాలని సీపీఎం నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ కోరారు. మంగళగిరి ఆంజనేయకాలనీలో సీపీఎం ఆధ్వర్యాన స్మార్ట్ మీటర్లు వ్యతిరేక ప్రచారాన్ని మంగళవారం నిర్వహించారు. మీటర్ల వల్ల కలిగే నష్టాలు కరపత్రాల రూపంలో ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు. నాయకుడు హేమసుందరరావు తదితరులు పాల్గొన్నారు.

'ఏడాది కాలంలో ఎంతో ప్రగతి'

మేడికొండూరులో వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రావణ్‌కుమార్

మేడికొండూరు, వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛను పేదలకు ఎంతో మేలు చేస్తుందని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. మండలంలోని కొర్రపాడు, భీమినేనివారిపాలెం, మేడికొండూరులో మంగళవారం పింఛన్లు పంపిణీ జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఎన్నో రకాలుగా సంక్షేమ పథకాలు అందిస్తుందని తెలిపారు. ఆయా గ్రామాల్లో పింఛనుదారులతో ఆప్యాయంగా మాట్లాడి వారి సమస్యలపై ఆరా తీశారు. మేడికొండూరులో కొంతమంది ఉపాధి కూలీలు కలిసి సమస్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ★ వట్టిచెరుకూరు మండలంలోని గ్రామాల్లో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరిగింది. తొలి రోజు 92.23 శాతం పంపిణీ పూర్తయిందని ఎంపీడీవో రమేష్‌బాబు, ఈవోపీఆర్డీ జ్యోతి తెలిపారు.

వట్టిచెరుకూరు: పింఛన్లు అందిస్తున్న ఎంపీడీవో రమేష్‌బాబు

www.JANAKULA.IN

మాయమాటలు చెప్పి.. స్థలం రాయించుకుని

కుమారుడు మోసం చేశాడని తల్లి ఫిర్యాదు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: మోసపూరితంగా ఓ కుమారుడు తన తల్లితో స్థలాన్ని రిజిస్టర్ చేయించుకున్న ఘటన ఇది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెదనందిపాడుకు చెందిన ఎం. కామేశ్వరి ని తన రెండో కుమారుడు రవీంద్రబాబు మోసం చేసి మనమడు పాస్‌పోర్ట్ నిమిత్తం ష్యూరిటీ అని చెప్పి కాకుమాను రిజిస్ట్రార్ కార్యాలయానికి తీసుకువెళ్లి స్థలాన్ని రాయించుకున్నాడు. ఆ తరువాత పెద్దకుమారుడు సుధాకరరావు, చిన్నకుమారుడు కోటిసూర్యం లను తీసుకుని కాకుమాను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి ఆమె విచారించగా అసలు విషయం తెలిసిందని, ఆ దస్తావేజులు రద్దు పరచి న్యాయం చేయాలని బాధితురాలు చేసిన ఫిర్యాదు మేరకు ఎస్సై మధూపవన్ మంగళవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చౌక బియ్యం పట్టివేత

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండలో అక్రమంగా నిల్వ చేసిన 7 క్వింటాళ్ల చౌక బియ్యాన్ని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హనుమంతురావు, సివిల్ డీటీ దేవరాజు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. తాడికొండ చెరువు కట్ట సమీపంలో 18 బస్తాల రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేశారన్న సమాచారంతో అధికారులు తనిఖీలు చేపట్టారు. 40 కేజీల బస్తాలు 18 గుర్తించి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ వ్యవహారంలో తుళ్లూరు ప్రాంతానికి చెందిన మాజీ ఎండీయూ ఆపరేటర్ ఆనంద్‌పై కేసు నమోదు చేశారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు సాధు రామచంద్రరావు గారి కుమారుడు సాధు శివకిరణ్, డోర్ నెం.12-1655/4, రెవిన్యూ వార్డు నెం-12, మహనాడు, తాడేపల్లి, గుంటూరు జిల్లా, గారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా:-

నాక్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని తాతా ఏడుకొండలు వగైరాల నుండి క్రయం పొంది మంగళగిరి సబ్-రిజిష్టరు వారి ఆఫీసులో విక్రయ ద.నెం.7488/2011, తేది.12-09-2011గా రిజిష్టరు పొంది యున్నారు. సదరు ఆస్తికి లింకు విక్రయ ద.నెం.3/1982, ఎస్.ఆర్.ఓ మంగళగిరి అయివున్నది.

మొదటగా తాతా వీరాస్వామి గారి కుమారుడు వెంకటేశ్వర్లు గారు ఆత్మకూరు గ్రామ డి.నెం.162/1లో య.0.23 సెంట్లు భూమిని విక్రయ ద.నెం.3/1982, తేది.30-12-1981గా కొనుగోలు చేసియున్నారు. సదరు వెంకటేశ్వర్లు గారు ఇంటెస్టేట్‌గా మరణించియున్నారు. వారి భార్య మరియు తల్లిగారు లోగడనే మరణించియున్నారు. వారి మరణ ధృవీకరణ పత్రము మరియు కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రము సంబంధిత అధికారులనుండి తీసుకొనియుండలేదు. సదరు తాతా వెంకటేశ్వర్లు గారికి ఏడుకొండలు మరియు వెంకట్రావు అను ఇద్దరు కుమారులు కలరు. సదరు వెంకట్రావు గారు ఇంటెస్టేట్‌గా మరణించియున్నారు. వారి మరణధృవీకరణ పత్రము మరియు కుటుంబసభ్యుల ధృవీకరణ పత్రము సంబంధిత అధికారులనుండి తీసుకొనియుండలేదు. కావున సదరు తాతా వెంకటేశ్వర్లు గారి కుటుంబసభ్యులైన 1.తాతా ఏడుకొండలు (కుమారుడు) వీరి కుమారుడు 2. తాతా బాలకృష్ణ, 3. తాతా చక్రవర్తి, లేటు తాతా వెంకట్రావు గారి భార్య 4. తాతా వెంకటేశ్వరమ్మ వీరి కుమారుడు, కుమార్తె 5. తాతా శంకరరావు, 6. వీరంకి శివ నాగమణిగార్లు సదరు ఆస్తిలోని కొంత భాగం 190 చ.గ॥లు నా క్లయింటు అయిన సాధు శివకిరణ్ గారికి విక్రయించియున్నారు. పై విషయములన్నీ యదార్థములు.

దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నాక్లయింటు సంపూర్ణ, స్వాధీనహక్కు భుక్తములలో ఉన్నదని, సదరు ఆస్తి నిర్వివాద ఆస్తి అని సదరు విషయములు వాస్తవములు అని తెలియజేయుచున్నారు. నాక్లయింటు సదరు విక్రయ దస్తావేజు ద్వారా ఏదైనా నేషనలైజ్డ్ బ్యాంకు, ప్రైవేటు బ్యాంకు, ఇతర ఋణసంస్థల నుండి గానీ, వ్యక్తులనుండి గానీ ఋణమును పొందగోరుచున్నారు. సదరు ఆస్తి యొక్క తనఖాపైన ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ ఈబహిరంగ ప్రకటన తేది నుండి వారంరోజులలోగా నాకు లిఖితపూర్వకంగా తెలియజేయవలెను. తదుపరి క్లయిములు నాక్లయింటును గానీ, సదరు ఋణదాతలైన నేషనలైజ్డ్ బ్యాంకు, ప్రైవేటు బ్యాంకు, ఇతర ఋణసంస్థలనుగానీ, వ్యక్తులనుగానీ బైండు చేయజాలవు.

షెడ్యూలు : గుంటూరు డి., మంగళగిరి, సబ్ డి॥యిలాకా, మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ పంచాయితీ ఏర్యాలో చేరిన, ఆత్మకూరు గ్రామం తాలూకు సర్వేనెం.162/1రులోని 190చ.గ॥లు స్థలమునకు హద్దులు:- తూర్పు : పంచాయితీ రోడ్డు హద్దు అ.26.0లు. దక్షిణం : మొసలి ఫకీరయ్యగారి స్థలము హద్దు అ.64.6లు. పడమర : అ.15లు వెడల్పుగల బజారు హద్దు అ.27.0లు. ఉత్తరం : కొండేటి శ్రీనివాసరావు గారి ప్రహరీ గోడ హద్దు అ.64.6లు.

మంగళగిరి
ది.02-07-2025

ఇట్లు : వాకా రామగోపాల్‌గౌడ్, న్యాయవాది,
డోర్ నెం.1-443, కొత్తపేట,
మంగళగిరి - 522 503.
సెల్ నెం: 98481 16475

'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేయండి

మాట్లాడుతున్న శివశంకరరావు

తాడేపల్లి, న్యూస్‌టుడే: ఇచ్చిన మాట ప్రకారం 'అన్నదాత సుఖీభవ' పథకం అమలు చేసి కౌలు రైతులకు పెట్టుబడి సాయం కింద రూ.20 వేలు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకరరావు కోరారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరం ప్రజా సంఘాల కార్యాలయంలో రైతు సంఘం నాయకుల సమావేశం మంగళవారం నిర్వహించారు. మండల సంఘం అధ్యక్షుడు మోదుగుల శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు. రైతులకు భారంగా మారిన స్మార్ట్ మీటర్లు బిగించే విధానం నిలిపివేయాలని కోరారు. ఆ సంఘం మండల కార్యదర్శి కాజ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కుంచనపల్లి ఆంధ్రరత్న పంపింగ్ స్కీమ్ పంట కాలువ మురుగుతో నిండిపోయిందని, పూడికతీసి సాగునీరు సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

పరిశుభ్రతతో వ్యాధులు దూరం

మంగళగిరిలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది

తాడేపల్లి, న్యూస్‌టుడే: ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచడం ద్వారానే వ్యాధులు దూరమవుతాయని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనూష తెలిపారు. మంగళగిరి గణపతినగర్‌లోని ఆరోగ్య కేంద్రం వద్ద డెంగీ వ్యతిరేక మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోజుల తరబడి జ్వరం ఉన్నట్లయితే అశ్రద్ధ చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీమన్నారాయణ, ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ పూజిత, డాక్టర్ రాజేష్, డాక్టర్ ఇందుప్రియ తదితరులు పాల్గొన్నారు.

విపత్తుల వేళ రక్షణ చర్యలపై అవగాహన

ప్రాణ రక్షక పరికరాల తయారీ విధానం చూపుతున్న కమాండర్లు

తాడికొండ, న్యూస్‌టుడే: విపత్తుల సమయంలో ఇంటిలోని వస్తువులతో ప్రాణాలు రక్షించుకోవచ్చని నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కమాండర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. తాడికొండ మండలం పరిషత్ కార్యాలయంలో 'విపత్తుల సమయంలో ప్రాణ రక్షణ'పై మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిలుగా కమాండర్స్ ప్రదీప్ కుమార్, వాసుదేవరాజులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ..వరదలు వచ్చిన సమయంలో ఇంటిలోని సైకిల్ ట్యూబ్‌లు, థర్మాకోల్, కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లను పరికరాలుగా చేసుకుని ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు. వరద నీరు ఇళ్లలోకి చేరే ప్రమాదం ఉన్నప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఇంటిలో కరెంటు సరఫరా నిలిపివేసి మేడపైకి వెళ్లాలని తెలిపారు. నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సభ్యులు గ్రామంలోని మహిళలకు ఇళ్లలోని వస్తువులతో వివిధ పరికరాలు తయారు చేశారు. తాడికొండ డిప్యూటీ తహసీల్దారు నిర్మల కృష్ణ ఆర్ఐ హనుమంతురావు, ఏపీఎం సాంబశివరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

'ఖజానాధికారి నిర్ణయాలతో ఇబ్బందులు'

దుగ్గిరాల, న్యూస్‌టుడే: దుగ్గిరాల ఖజానాధికారి అసంబద్ధ నిర్ణయాల కారణంగా ఈ కార్యాలయ పరిధిలోని పలు పాఠశాలల జీతాల బిల్లులు ఆన్‌లైన్‌కాక ఇబ్బందులు పడుతున్నారని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.మల్లేశ్వరరావు, జిల్లా కోశాధికారి గయాసుద్దౌలా మంగళవారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. గత నెల 21న బిల్లులు ఆన్‌లైన్‌లో సమర్పిస్తే 30వ తేదీ వరకు ఎలాంటి అభ్యంతరాలు చెప్పకుండా ఎస్టీవో చివరి రోజు బిల్లులు వెనక్కి పంపడమేంటని వారు ప్రశ్నించారు. చివరి రోజు ఇలా చేయడం వల్ల మళ్లీ ఆన్‌లైన్ చేసే అవకాశం లేక ఉపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారన్నారు. డీడీవోల అధికారాన్ని సైతం ఆమె ప్రశ్నించే విధంగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఫైలీప్ రిజిస్టర్‌లో నమోదు చేయాల్సిన బాధ్యత కార్యాలయానికి చెందింది కాగా పాఠశాలల నుంచి సిబ్బందిని రప్పించుకుంటున్నారని పేర్కొన్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

వైద్యుల సేవలు ఎనలేనివి

వట్టిచెరుకూరు, ఫిరంగిపురం, పెదనందిపాడు, దుగ్గిరాల, న్యూస్‌టుడే: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం పలుచోట్ల వైద్యులను ఘనంగా సత్కరించారు. పెదనందిపాడు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వైద్యురాలు ఎం.రాజ్యలక్ష్మి, స్నేహమిత్ర మండలి ఆధ్వర్యంలో వైద్యుడు డి.కోటేశ్వరరావును, ఆర్ఎంపీ బలరాంలను సన్మానించారు. వట్టిచెరుకూరు పీహెచ్‌సీ వైద్యులు శివాని, సరితలను, ఫిరంగిపురం మండలం నుదురుపాడు పీహెచ్‌సీలో వైద్యురాలు యానిగ్రేస్‌ను సిబ్బందిని సన్మానించారు. దుగ్గిరాల పీహెచ్‌సీలో వైద్యులు రెహమాన్, ఇందిరలతో కేకు కోయించారు.

పెదనందిపాడు: వైద్యురాలు రాజ్యలక్ష్మిని సన్మానించిన రోటరీ కుటుంబ సభ్యులు

వట్టిచెరుకూరులో..

'గత అక్రమాలు అడ్డుకునేందుకే ఫిర్యాదులు'

నిరసన తెలుపుతున్న సభ్యులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: గత వైకాపా హయాంలో పనిచేసిన ఏపీఎం, యానిమేటరు చేసిన అక్రమాలు వెలుగులోకి వస్తాయనే ఉద్దేశంతోనే పాలకవర్గం మార్చకుండా కలెక్టరు ఎస్.నాగలక్ష్మికి తరచూ ఫిర్యాదులు చేస్తున్నారని గొట్టిపాడు రాధాకృష్ణ గ్రామైక్య సంఘంలోని సభ్యులు ఆరోపించారు. ఆ సంఘానికి పాలకవర్గాన్ని ఎన్నుకునేందుకు సోమవారం మెజారిటీ గ్రూపు సభ్యులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో పాలకవర్గ ఎన్నిక నిలిపేయాలని గ్రూపు సభ్యులైన శివకుమారి, మరి కొందరు మహిళలు సోమవారం కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి ఫిర్యాదు చేశారు. దీంతో పాలకవర్గ ఎన్నిక నిలిచింది. దీన్ని నిరసిస్తూ మంగళవారం ఉదయం ఎంపీడీవో కార్యాలయం వద్ద మెజారిటీ గ్రూపు సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాధాకృష్ణ గ్రామైక్య సంఘంతో సంబంధం లేని సభ్యురాలు శ్రీకాంతంను యానిమేటరుగా వైకాపా హయాంలో అప్పటి ఏపీఎం నియమించారని చెప్పారు. పలు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ విషయం తెలుసుకుని ఈ గ్రామైక్య సంఘంలో 30 గ్రూపులు ఉండగా 19 గ్రూపుల మద్దతు ఉండటంతో యానిమేటరును మార్చి స్వాతిని ఎన్నుకున్నట్లు తెలిపారు. అప్పటి నుంచి గ్రూపులకు చెందిన తీర్మానం పుస్తకాలు ఇవ్వకుండా శ్రీకాంతంకు అనుకూలంగా కొందరు మహిళలు కలెక్టర్‌కు పలుమార్లు ఫిర్యాదులు చేశారని, పాలకవర్గం మార్చేందుకు కలెక్టర్ అనుమతి ఇవ్వాలని కోరారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందించారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

ప్రత్తిపాడు: తుమ్మలపాలెం సమీపంలోని శ్రీమిట్టపల్లి ఇంజినీరింగ్ కళాశాల ఎదురు సర్వీసు రోడ్డులో జూన్ 20న రాత్రి గుర్తు తెలియని వృద్ధుడు(60) వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా.. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. వీఆర్వో చంద్రరాయుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగేంద్ర తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముద్దాయికి రెండేళ్ల జైలు

మేడికొండూరు: గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన కేసులో ముద్దాయికి 2 సంవత్సరాలు జైలు శిక్ష విధించారని పోలీసులు తెలిపారు. సీఐ నాగూర్‌మీరాసాహెబ్ తెలిపిన వివరాల మేరకు.. 2021 జనవరిలో డోకిపర్రు అడ్డరోడ్డు వద్ద అదే గ్రామానికి చెందిన గుంటుపల్లి వెంకటేశ్వరావు, అతడి భార్య అనిత ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. ప్రకాశం జిల్లా హనుమంతునిపాడు మండలం వేములపాడుకు చెందిన మాలంపాటి శ్రీకాంత్‌రెడ్డి కారులో అతివేగంగా వస్తూ ఢీకొన్నాడు. ఈ ఘటనలో భర్త మృతి చెందగా..భార్య గాయాలపాలైంది. నేరం రుజువు కావడంతో ముద్దాయి శ్రీకాంత్‌రెడ్డికి రెండేళ్ల జైలు, రూ.500 జరిమానా విధిస్తూ మంగళవారం గుంటూరు ఐదో కోర్టు జడ్జి పోలారు లత తీర్పు వెల్లడించారని సీఐ తెలిపారు.

దాడి ఘటనపై కేసు

తుళ్లూరు, న్యూస్‌టుడే: దాడి ఘటనపై బుధవారం తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉద్దండరాయునిపాలేనికి చెందిన పమిడిపాటి ప్రసాద్‌కు, స్థానికంగా ఉండే కరారి హనోక్ మధ్య సోమవారం రోడ్డుపై వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో హనోక్‌తోపాటు అతడి బంధువులు... ప్రసాద్, అతడికి సోదరుడిపై కర్రలు, చేతులతో దాడి చేసి గాయపర్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మంగళవారం ఎస్.ఐ కె.ఏడుకొండలు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ కె.శ్రీనివాసరావు తెలిపారు.

ఇంటి యజమానిపై కత్తితో దాడి

మేడికొండూరు: ఇంటి యజమానిపై ఓ వ్యక్తి కత్తితో దాడి చేసిన ఘటన ఇది. సీఐ నాగూర్‌మీరాసాహెబ్ తెలిపిన వివరాల మేరకు.. సిరిపురానికి చెందిన రావూరి ప్రభాకర్‌కు చెందిన ఇంట్లో వరగానికి చెందిన తలారి సత్యానందం ఒంటరిగా అద్దెకు ఉంటున్నాడు. మంగళవారం సాయంత్రం ప్రభాకర్. ఆ ఇంటికి వెళ్లగా ఇద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ క్రమంలో సత్యానందం కత్తితో దాడి చేయడంతో ప్రభాకర్ చేతికి గాయమైంది. క్షతగాత్రుడ్ని 108 వాహనంలో గుంటూరు ఆసుపత్రికి తరలించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హోమ్ లోన్ సెంటర్-2 (ఆర్‌ఎసిపిసి-2), డోర్ నెం: 59-13-4, ఘంటసాలవారి వీధి, గాయత్రి నగర్, విజయవాడ-520008

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని 13(2) క్రింద దిగువ వారికి

టు
శ్రీ ఉపాధ్యాయుల ఫణి, తండ్రి: యు. కాశీ విశ్వనాథ్, డోర్ నెం. 12-7/1, జియఫ్-4, విజయలక్ష్మీ ఎన్‌క్లేవ్ 2, అమరావతి రోడ్, చర్చి ప్రక్కన, క్రిస్టియన్‌పేట, తాడేపల్లి-522 501, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.
అకౌంట్ నెం.37542020006- హోమ్ లోన్, 37579638532- సురక్ష.
సార్ / మేడమ్,
మీరు గొల్లపూడి బ్రాంచి-05653, విజయవాడ-521 225, యన్‌టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ నుండి ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తిని తనఖా ఉంచి వివిధ క్రెడిట్ లోన్ ఫెసిలిటీస్ సౌకర్యాన్ని పొందియున్నారు. సదరు ఋణము **ది.20-06-2025వ** తేదీ నాటికి మొత్తము బకాయి **రూ.42,37,022.00 (అక్షరాల నలభైరెండులక్షల ముప్పైఏడువేల ఇరవైరెండు రూపాయిలు మాత్రమే)** మరియు ఒప్పందపరమైన వడ్డీ తదుపరి కాస్ట్స్, ఛార్జీలు, ఇతరములైన ఖర్చులు మొత్తము బకాయిగా ఉన్నవి.

తనఖాపెట్టిన స్థిరాస్తి వివరము

షెడ్యూల్-ఎ: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ పరిధి, తాడేపల్లి మండలం, గుండిమెడ హామ్లెట్, పాతూరు గ్రామ పంచాయితీ, గుండిమెడ గ్రామం, డి.నెం.4ఎ & 5ఎ, సమీప డోర్ నెం.2-40, 2371 చ॥గ॥ల ఇంటి స్థలం శ్రీ ఉపాధ్యాయుల ఫణి, తండ్రి: ఉపాధ్యాయుల కాశీ విశ్వనాథ్ గారికి చెందిన డాక్యుమెంట్ నెం.3664/2018, తేది:16-02-2018, మంగళగిరి జెయస్ఆర్ఓ. హద్దులు: తూర్పు: చాగంటి కృష్ణా రెడ్డి మరియు ఇతరుల భూమి-97.11 అడుగులు, దక్షిణం: రెడ్డి బత్తుల చంద్రశేఖరరెడ్డి గారి భూమి-219.6 అడుగులు, పడమర: ఆర్ & బి రోడ్డు-97.9 అడుగులు, ఉత్తరం: ఆర్ప్రోడైట్ హౌసింగ్ & డెవలప్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఇతరుల భూమి-218.0 అడుగులు. ఈ నాలుగు హద్దుల మధ్యగల విస్తీర్ణం 2371 చ॥గ॥లు లేక 1982.45 చ॥మీ॥ల స్థలములోని అవిభాజ్యపు మరియు అనిర్దిష్టపు భాగము 47.24 చ॥గ॥లు లేక 39.5 చ॥మీ॥లతోపాటు అన్ని హక్కులు.
షెడ్యూల్-బి: షెడ్యూల్ ఎ స్థలములోని వరుణిక ప్యారడైజ్ ఫేజ్-2, బి-బ్లాక్, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం.105 నకు హద్దులు: తూర్పు: రేర్ ఓపెన్, దక్షిణం: లాట్-లాట్, పడమర: వరండా, ఉత్తరం: యస్‌డిఇ ఓపెన్. ఈ హద్దుల మధ్య గల 950 చ॥అడుగుల ప్లింత్ ఏరియా, 238 చ॥అడుగుల కామన్ ఏరియా, స్టిల్ట్ ఫ్లోర్ లోని 100 చ॥అడుగుల కారు పార్కింగుతోపాటు అన్ని ఉమ్మడి సౌకర్యాలు మరియు హక్కులు.
శ్రీ ఉపాధ్యాయుల ఫణి, తండ్రి: యు. కాశీ విశ్వనాథ్ మీకు బ్యాంకు వారు మంజూరు చేసిన ఋణసౌకర్యం నిమిత్తం పైన ఉదహరించిన స్థిరాస్తులను తనఖా ఉంచినారు. పైన పేర్కొనబడిన చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద **ది.20-06-2025వ తేదీన** డిమాండ్ నోటీసును బ్యాంకుచే మీకు జారీచేయడమైనది. కానీ జారీ చేసిన నోటీసును ఋణగ్రహీత/(లు) స్వీకరించనందున **ఈ పత్రికా ప్రకటన జారీచేయడమైనది.** బ్యాంకు వారు జారీచేసిన షరతులు మరియు నిబంధనలు పాటించుటలో మీరు విఫలమైనందున ఖాతా క్రమము తప్పి ఆర్.బి.ఐ మార్గదర్శకాల ప్రకారం **ది:18-06-2025న** ఎన్.పి.ఎగా (మొండిబకాయి) వర్గీకరించబడినది. సదరు పైన తెలిపిన ఋణమొత్తము మరియు ఒప్పందపరమైన వడ్డీ ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 60 దినములలో తిరిగి చెల్లించవలసినదిగా మిమ్మల్ని కోరడమైనది. లేనియెడల ఎటువంటి తదుపరి ప్రకటన లేకుండా సెక్షన్ 13(4) క్రింద పైన తెలిపిన సెక్యూరిటీపై SARFAESI చట్టం, 2002 లోని నిబంధనలు అమలు చేసేందుకు, చర్యలు చేపట్టుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ అగు దిగువ సంతకందారునకు అధికారం కలదు. ఉద్దేశించబడిన చట్టంలో మరియు లేదా అమలులో ఉన్న ఏ చట్టం క్రింద మాకు లభించే ఏ ఇతర హక్కులకు భంగం కలుగకుండా ఇవి జారీచేయడమైనది.

తేది : 01-07-2025
ప్రదేశం: విజయవాడ

అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

గుంటూరు తూర్పు

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేత

పట్నంబజారు, న్యూస్‌టుడే: పాతగుంటూరులోని మారుతినగర్‌లో విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పాతగుంటూరులోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ మస్తాన్ ఒక ప్రకటనలో తెలిపారు. పాతగుంటూరులోని వినోభానగర్, జెండాసెంటర్, జాకీర్ హుస్సేన్‌నగర్, ఎల్.బి.నగర్, క్రిస్టియన్‌పేట, మారుతీనగర్, కొండయ్యకాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

కౌన్సెలింగ్ పారదర్శకంగా నిర్వహించండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆరోగ్య కార్యదర్శుల కౌన్సెలింగ్ పారదర్శకంగా నిర్వహించాలని యునైటెడ్ విలేజ్ వార్డు హెల్త్ సెక్రటరీ సంఘం (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షుడు వై. నేతాజీ కోరారు. అవకతవకలు లేకుండా కౌన్సెలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద గ్రామ వార్డు ఆరోగ్య కార్యదర్శులు, సంఘం నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో అన్నమ్మ, శ్యామ్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
94406 38515, 80085 73097

వ్యర్థాల్ని తొలగించిన అధికారులు

స్పందనకు వందనం

పట్నంబజారు, న్యూస్‌టుడే: చేపలమార్కెట్ సెంటర్లో గుట్టలుగా పేరుకుపోయిన వ్యర్థాల్ని అధికారులు తొలగించారు. స్థానికుల నుంచి మేమున్నాం..మీకు తోడుగాకు వచ్చిన ఫిర్యాదుల్ని కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. స్పందించిన అధికారులు వ్యర్థాల తొలగింపునకు చర్యలు చేపట్టారు.

★ **బాలాజీనగర్ 3వ లైన్** సైడు కాలువల్లో చెత్త, పూడికలు చేరి మురుగునీటి ప్రవాహానికి ఆటంకంగా ఉందని స్థానికుడు కిషోర్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో కాలువల్లో వ్యర్థాలు తీయించారు.

★ **ఐడీసీ కాలనీ ప్రధాన రోడ్డులో** వీధుల మలుపుల వద్ద చెత్తకుప్పలను తొలగించకపోవడంతో రహదారి అపరిశుభ్రంగా ఉంటున్నాయని స్థానికులు భాను 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య అధికారులకు తెలియజేయడంతో చెత్తకుప్పలు తీయించారు.

★ **షాప్ ఎంప్లాయిస్ కాలనీ ప్రధాన రోడ్డులో** చెత్తకుప్పలు తీయకపోవడంతో వీధి అపరిశుభ్రంగా ఉంటోందని స్థానికుడు రవి కుమార్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో చెత్త కుప్పలు తొలగించారు.

★ **సీతానగరం మూడోలైన్** సైడు కాలువల్లో పూడికలు చేరి మురుగునీటి పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు కిషోర్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య అధికారులకు తెలియజేయడంతో కాలువల్లో సిల్ట్ తీయించారు. **- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

బాకీ తీర్చలేదని ఇంటికి తాళం వేసిన వ్యక్తిపై ఫిర్యాదు

పట్నంబజారు, న్యూస్‌టుడే: అప్పు తిరిగి చెల్లించలేదని ఇంటికి తాళం వేసిన వ్యక్తిపై బాధితులు పాతగుంటూరు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసిన సంఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం.. పాత గుంటూరు శివాలయం దిక్కి చెందిన గోపీ అనే వ్యక్తి జీఎంసీలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగి. రాంబాబు వద్ద కొద్ది రోజుల కిందట రూ. 7 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. ప్రతి నెలా వడ్డీ చెల్లిస్తున్నాడు. ఇటీవల రాంబాబు తనకు మొత్తం రూ. 15 లక్షలు ఇవ్వాలని గోపీ ఇంటికి తాళాలు వేశాడు. బాధితుడు మంగళవారం పాత గుంటూరు పోలీసులకు రాంబాబుపై ఫిర్యాదు చేశాడు. కేసును దర్యాప్తు చేస్తున్నామని సీఐ వెంకట ప్రసాద్ తెలిపారు.

ఈ-ఆటోలు కదలవు.. చెత్త తరగదు!

న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

వెహికల్ షెడ్‌లో ఈ-ఆటోలు

ప్రజారోగ్యానికి పారిశుద్ధ్యం అత్యంత కీలకం. పరిసరాల్లో స్వచ్ఛత లేకపోతే రోగాలు విజృంభించేందుకు అవకాశం ఎక్కువ. నగరంలో స్వచ్ఛత కోసం ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నా.. క్షేత్రస్థాయిలో ఆశించిన పురోగతి కనిపించడం లేదు. ఏ వీధిలో చూసినా చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. ప్రధాన ప్రాంతాలు, మార్కెట్ కూడళ్లలో కూడా ఇదే పరిస్థితి. నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు నూతన విధానాలు అమల్లోకి తెస్తున్నారు. కానీ.. చెత్త సమస్యలకు పరిష్కారం లభించడం లేదు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్ పరిశీలనలో భాగంగా వీధుల్లో చెత్త కుప్పలు (బ్లాక్ స్పాట్) ఉండకూడదు. డంపర్‌బిన్ పాయింట్లు నగరంలో ఉండకూడదని చాలా చోట్ల వాటితోపాటు కంపోస్టర్ బిన్లను తొలగించారు. ఇళ్ల నుంచి చెత్త సేకరణను మెరుగుపరిచి.. ఎప్పటికప్పుడు బయటకు తరలించి చేయకుండా చర్యలు తీసుకోవాలి. ఇక్కడే సమస్య వస్తోంది. విపరీతమైన జాప్యం కారణంగా వీధుల్లో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. కౌన్సిల్ సమావేశంలో కూడా ఎమ్మెల్యేలతోపాటు పలు డివిజన్ల కార్పొరేటర్లు ఇదే విషయాన్ని ప్రస్తావించారు. సిబ్బంది సరిగా ఉండడం లేదని, ట్రాక్టర్లు అందుబాటులో ఉంచడం లేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ నేపథ్యంలో జీఎంసీ పరిధిలోని మూడు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించేందుకు అధికారులు దృష్టి పెట్టారు.

నగరంలో డివిజన్లు	: 57
నివాసాలు	: 2.30 లక్షలు
పారిశుద్ధ్య కార్మికులు	: 2,400 మంది
నిత్యం వచ్చే చెత్త	: 480 మె.టన్నులు
ఈ-ఆటోలు	: 220
మరమ్మత్తులకు గురైనవి	: 130 పైగా

ఈ-ఆటోలను అందుబాటులోకి తెస్తేనే ఉపయోగం..

నగరంలోని 207 వార్డు సచివాలయాల పరిధిలో ఇళ్ల నుంచి చెత్త సేకరణకు 220 ఈ-ఆటోలను స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో సమకూర్చారు. వైకాపా ప్రభుత్వ హయాంలో వీటి నిర్వహణ లేక తరచూ మరమ్మతులకు గురయ్యాయి. బ్యాటరీ డౌన్ కావడం, గేర్‌బాక్సుల్లో లోపాలు తరచూ బయటపడుతున్నాయి. వీటి మరమ్మతులు చూడాల్సిన బాధ్యతను మొదట్లో గ్రీనటెక్ అనే సంస్థకు అప్పగించారు. కానీ.. దాని ప్రతినిధులు స్పందించడం లేదు. ఇప్పటికే 130పైగా ఈ-ఆటోలు కేవీపీ కాలనీలోని వెహికల్ షెడ్‌కు పరిమితమయ్యాయి. ఇటీవల పలుమార్లు కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్షలు చేసినప్పుడు ఈ-ఆటోల వ్యవహారం కూడా చర్చకు వచ్చింది. వెంటనే సదరు సంస్థ సమావేశం ఇచ్చి వాటి మరమ్మతులు చేయించాలని ఆయన ఆదేశించారు. ఈ మేరకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అధికారులకు జీఎంసీ అధికారులు లేఖలు రాశారు. ఇప్పటివరకు మరమ్మతులు చేయించేందుకు ముందుకు రాలేదు. ఈ-ఆటోలు మూలనపడిన కారణంగా డివిజన్లలో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. ఇప్పటికైనా ఈ.ఆటోల సమస్యలను పరిష్కరించగలిగితే ప్రాథమిక దశలో ఇంటింటి చెత్త సేకరణ ప్రక్రియ మెరుగవుతుందని పలువురు భావిస్తున్నారు. తర్వాత దశలో జీటీఎస్‌ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటే తరలింపు సజావుగా పూర్తి చేయొచ్చు.

పగలే విద్యుత్తు వెలుగులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: నగరంలోని అనేక ప్రాంతాల్లో వీధి దీపాల్లేకపోవడం, ఉన్నవి రాత్రిపూట వెలగకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. మంగళవారం నెహ్రూనగర్, బుచ్చయ్యతోట పరిసర ప్రాంతాల్లో పగటివేళ వీధి దీపాలు వెలగడం గమనార్హం. ఉదయం నుంచి సాయంత్రం వరకు అవి వెలుగుతూనే ఉన్నాయి.

కొత్తపేటలో శ్వాసపరీక్షలు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కొత్తపేటలో పోలీసులు మంగళవారం వాహనచోదకులకు శ్వాసపరీక్షలు (డ్రంక్ అండ్ డ్రైవ్) నిర్వహించారు. సీఐ వీరయ్య ఆధ్వర్యంలో ఎస్సైలు, సిబ్బంది నాజ్‌సెంటర్, రాజాగారితోట, బోసుబొమ్మకూడలిలో వాహనచోదకులకు శ్వాసపరీక్షలు నిర్వహించారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నవారిపై కేసులు నమోదు చేశారు.

త్వరలో వెండింగ్ జోన్ల ఏర్పాటు


వెండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్‌లతో కలిసి కూడళ్లు పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీనివాసులు

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: వీధి వ్యాపారుల కోసం త్వరలోనే వెండింగ్ జోన్లు ఏర్పాటు చేస్తామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం కమిటీ సభ్యులు, కార్పొరేటర్లతో కలిసి నగరంలో పలు ప్రాంతాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వీధివ్యాపారుల గుర్తింపు ప్రక్రియ పూర్తవుతోందన్నారు. అందరికీ కార్డు జారీ చేసి స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. మంగళవారం వెండింగ్ కమిటీ సభ్యులు ఆటోనగర్ వై. జంక్షన్ నుంచి గడ్డిపాడు వద్ద మసీదు, అంబేడ్కర్ విగ్రహం, నందివెలుగురోడ్డు, మణిహోటల్ సెంటర్, స్టేడియం వద్ద రెడ్‌ట్యాంక్, నల్లచెరువు మూడు బొమ్మల కూడలి, కన్యకాపరమేశ్వరి ఆలయం రోడ్డు చాకలికుంట, శ్రీనివాసరావుతోట, ఐటీసీ కూడలి, పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వెనుక, టీజేపీఎస్ కాలేజీ దగ్గర, పూజిత పబ్లిక్ స్కూల్, శ్రీనిధి కల్యాణమండపం, గుజ్జనగుండ్ల పాలిటెక్నిక్ కళాశాల, డాన్‌బాస్కో, జేకేసీ కాలేజీ రోడ్డు, ఆర్టీవో కార్యాలయం తదితర ప్రాంతాల్లో జోన్‌ల ఏర్పాటుకు స్థలాలు గుర్తించారని తెలిపారు. పర్యటనలో వెండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు ఈరంటి వరప్రసాద్, బొడ్డుపల్లి స్మితపద్మజ, సంకూరి శ్రీనివాసరావు, షేక్ మీరావలి, ట్రాఫిక్ సీఐ సింగయ్య, సీపీ రాంబాబు, ఈఈ సుందరరామిరెడ్డి, వీధివ్యాపారుల సంఘం నాయకులు తలార్, నరసింహారావు, ఉపాసెల్ పీవో రామారావు తదితరులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్‌లో సదుపాయాలు కల్పిస్తాం

బీసీ సంక్షేమ హాస్టల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: బీసీ సంక్షేమ వసతి గృహంలో విద్యార్థులకు సదుపాయాలు కల్పిస్తామని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. విద్యార్థులు కలెక్టర్ నాగలక్ష్మిని కలిసి హాస్టల్‌లో సదుపాయాలు కల్పించాలని కోరగా మంగళవారం ఎమ్మెల్యే నసీర్ సందర్శించారు. విద్యార్థులకు ఏమేం కావాలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే బీసీ సంక్షేమ హాస్టల్ గురించి సీఎం చంద్రబాబు వద్ద ప్రస్తావించానన్నారు. గదులు, గ్రంథాలయ నిర్మాణం, మరుగుదొడ్ల ఏర్పాటు తదితర అంశాలపై దృష్టి సారించామన్నారు. సీఎం చంద్రబాబు స్పందించి నిధులు మంజూరు చేశారని వివరించారు.

పింఛన్ సక్రమంగా అందుతోందా? ప్రతి నెలా ఒకటో తేదీన పింఛన్ సరిగ్గా అందుతుందా..సమస్యలు ఏమైనా ఉన్నాయా…అని ఎమ్మెల్యే నసీర్ ఆరా తీశారు. 14, 15, 17 డివిజన్లలో లబ్ధిదారులకు ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. ప్రతినెలా ఒకటో తేదీన పింఛను క్రమం తప్పకుండా అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

www.JANAKULA.IN

ఉత్తమ వైద్యుడికి సత్కారం

విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం గుంటూరుకు చెందిన డాక్టర్. ఆర్. మురళీబాబురావును సత్కరించి అవార్డు అందిస్తున్న మంత్రి సత్యకుమార్, వీసీ చంద్రశేఖర్, ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీహరిరావు

- న్యూస్‌టుడే, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం

మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించండి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే, సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి కొరటాల సత్యనారాయణ స్ఫూర్తితో మతోన్మాద కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి నేతాజీ పిలుపునిచ్చారు. మంగళవారం బ్రాడీపేటలోని కార్యాలయంలో సత్యనారాయణ వర్ధంతి సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాశం రామారావు, నళినీకాంత్, అప్పారావు, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, కృష్ణకాంత్, పద్మ, కల్యాణి పాల్గొన్నారు.

సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నేతాజీ, పాశం రామారావు, నళినీకాంత్, అప్పారావు

దేశ ప్రగతిలో సీఏలది కీలకపాత్ర

పట్నంబజారు, న్యూస్‌టుడే: దేశ ప్రగతిలో చార్టర్డ్ అకౌంటెంట్స్ కీలక పాత్ర పోషిస్తున్నారని క్రేన్ సంస్థ అధినేత గ్రంధి లక్ష్మీకాంతారావు చెప్పారు. శ్రీనివాసరావుతోటలోని ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా గుంటూరు బ్రాంచి కార్యాలయంలో మంగళవారం 77వ చార్టర్డ్ అకౌంటెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం జెండా వందనం చేసి.. ఉచిత రక్తదానంతో పాటు మొక్కలు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రంధి లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ.. చార్టర్డ్ అకౌంటెంట్స్ విద్యను ఎంచుకోవడం బంగారు భవిష్యత్తుకు పునాది వంటిదన్నారు. ఎస్ఐఆర్‌సీ వైస్ ఛైర్మన్ సీఏ ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ.. చార్టర్డ్ అకౌంటెంట్ విద్యకు గుంటూరు ముఖ్యకేంద్రంగా ఉందని చెప్పారు. ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా గుంటూరు బ్రాంచి అధ్యక్షుడు చింతా రఘునందన్ మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సీఏ విద్యకు విశేష ఆదరణ లభిస్తోందన్నారు. కార్యక్రమంలో కుందుల రామ్, రుద్రవరపు భరద్వాజ, నరేష్, కె. మృత్యుంజయరావు, ఎన్. రాజశేఖర్, దేసు సంపత్, షేక్ బాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న క్రేన్ సంస్థల అధినేత గ్రంధి లక్ష్మీ కాంతారావు, చింతా రఘునందన్, ముప్పాళ్ల సుబ్బారావు

సీఏలు, వైద్యులకు సన్మానం

పట్నంబజారు, న్యూస్‌టుడే: దేశ ఆర్థిక వ్యవస్థలో చార్టర్డ్ అకౌంటెంట్లు కీలక పాత్ర పోషిస్తున్నారని డాక్టర్ ఊటుకూరు సురేష్ చెప్పారు. డాక్టర్స్ డే, చార్టర్డ్ అకౌంటెంట్స్ డేల సందర్భంగా మంగళవారం ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ (ఆవోపా) అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్నంబజారులోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఆవోపా నిర్వాహకులు పలువురు డాక్టర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లను ఘనంగా సత్కరించారు. ఆవోపా రాష్ట్ర అధ్యక్షుడు తటవర్తి రాంబాబు, సీఏ రామచంద్రరావు, కె.వి. బ్రహ్మం, రాధాకృష్ణయ్య, మహంకాళి శ్రీనివాసరావు, సాయి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

పలువురు వైద్యులు, సీఏ.లను సత్కరించిన ఆవోపా నిర్వాహకులు తటవర్తి రాంబాబు, కె.వి.బ్రహ్మం

ప్రకటన

నా క్లయింటు ఉప్పుగుండూరి విజయలక్ష్మి, W/o. వెంకటరావు, ఫ్లాట్ నెం. 302 పూజా రెసిడెన్సీ, 7/1, చంద్రమౌళీనగర్, గుంటూరు వారి నుండి సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా…

నా క్లయింటుకు The Telugu Cine Workers Co-Operative Housing Society Ltd., చిత్రపురి Hills మణికొండ జాగీర్ గ్రామం గండిపేట (మం) రంగారెడ్డి జిల్లా హైదరాబాద్, తెలంగాణ, Rep by its President వల్లభనేని అనిల్‌కుమార్, సెక్రటరి కాదంబరి కిరణ్‌కుమార్ నుండి విక్రయం పొంది ది.20/4/2021 తేదిన శేరి లింగంపల్లి Sub Regd. కార్యాలయం, గండిపేట (M) రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ ద్వారా రిజిస్టర్ కాబడిన Conveyance Deed పొందిన అపార్ట్‌మెంట్ ఎం.ఐ.జి.2-801 తాలుకు ఒరిజినల్ డాక్యుమెంట్ నెం.4886/2021 యొక్క ఒరిజినల్ దస్తావేజును నా క్లయింటు ది.28/6/2025 ఉదయం 11 గం॥ల సమయంలో నాజ్ సెంటర్‌లోని జిరాక్స్ షాపు నందు కాపీలు తీసుకుని RTC బస్టాండుకు తన భర్తతో కలిసి బైక్‌పై వెళ్ళుచుండగా మార్గమధ్యలో సదరు దస్తావేజు పడిపోయినది. నా క్లయింటు బస్టాండు వద్దకు చేరి దస్తావేజును చూసుకొనగా ఒరిజినల్ దస్తావేజు కనిపించనందున తిరిగి నాజ్ సెంటర్‌లోని జిరాక్సు షాపుకు వచ్చు మార్గములో వెదకి, చుట్టు ప్రక్కల వారిని విచారించినను దస్తావేజు దొరకలేదు. సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనను దొరికిన ఎడల ఈ దిగువ చిరునామాకు గాని లేదా నా క్లయింటు నెం. 9949924145 గాని తెలియపరచగలరు. అలా కాకుండా ఎవరైన సదరు దస్తావేజును అడ్డు పెట్టుకుని యిందలి ఆస్థిని గురించి ఎలాంటి లావాదేవీలు జరిపినను అది నా క్లయింటును బైండు చేయజాలవనియు, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడుననియు తెలియపరచడమైనది.

ఇట్లు
Ch. దయారత్నం
న్యాయవాది, గుంటూరు, Cell: 80748 57876

పింఛన్లు అందజేస్తున్న తెదేపా నాయకులు జాగర్లమూడి శ్రీనివాసరావు

పింఛన్ల పంపిణీ

పట్నంబజారు, న్యూస్‌టుడే: గుంటూరు 8వ డివిజన్‌లో మంగళవారం ఉదయం పింఛన్ల పంపిణీని తెదేపా నాయకుడు జాగర్లమూడి శ్రీనివాసరావు ప్రారంభించారు. కార్యక్రమంలో జ్యోతుల జస్వంత్, సాయి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయితో అత్త, అల్లుడు అరెస్టు

నిందితుల వివరాలు తెలుపుతున్న ఏఈఎస్ సూర్యనారాయణ, సీఐలు కోటేశ్వరరావు, రేఖ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: గంజాయిని అమ్మడానికి గుంటూరు వచ్చిన అత్త, అల్లుడిని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాలు… తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా వస్రం తండాకు చెందిన భూక్యా భారతి గంజాయి విక్రయిస్తుంటుంది. ఆమె అల్లుడు నల్గొండ జిల్లా వెంపటి మండలం రామన్నగూడెం తండాకు చెందిన యక్కన్న డిగ్రీ చదివి గంజాయి అమ్మకాలకు అలవాటు పడ్డాడు. వీరిద్దరూ కలిసి గంజాయితో మంగళవారం రైలులో గుంటూరు వచ్చారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ జిల్లా సహాయ కమిషనర్ రవికుమార్‌రెడ్డి నేతృత్వంలో ఏఈఎస్ సూర్యనారాయణ, సీఐలు కోటేశ్వరరావు, రేఖ తమ సిబ్బందితో ఆర్పీఎఫ్ అధికారులను కలవడానికి వచ్చారు. అదే సమయంలో రైల్వేస్టేషన్ బయట జీజీహెచ్ సమీపంలో ఆటో కోసం వేచి ఉన్న అత్త, అల్లుడి తీరుపై అనుమానం వచ్చి తనిఖీ చేయగా 8.760 కిలోల గంజాయి బయటపడింది. వారిద్దరినీ అరెస్టు చేశామని, వీరు ఖమ్మంలో శివ అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేశారని ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

బాలకుటీర్ వజ్రోత్సవం ప్రారంభం

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: శ్రీవేంకటేశ్వర బాలకుటీర్ వజ్రోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని బాలకుటీర్ సొసైటీ అధ్యక్షుడు పి.లక్ష్మణరావు అన్నారు. మంగళవారం బ్రాడీపేటలోని బాలకుటీర్ పాఠశాల ఆవరణలో వజ్రోత్సవాల సభ నిర్వహించారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ నాగళ్ల రఘురాం అధ్యక్షత వహించారు. వజ్రోత్సవాల లోగో, జెండా, పైలాన్‌ను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన లక్ష్మణరావు మాట్లాడుతూ వేలాదిమంది విద్యార్థులకు ఉన్నత భవితను అందించారన్నారు. బాలకుటీర్ వ్యవస్థాపక అధ్యక్షురాలు నన్నపనేని మంగాదేవి మాట్లాడుతూ విద్యార్థుల్లో మానవీయ విలువలు పెరిగేలా.. నైపుణ్యవంతులుగా మారేలా ఉపాధ్యాయులు చూడాలన్నారు. కరస్పాండెంట్ రఘురాం మాట్లాడుతూ వజ్రోత్సవాలను ఈ ఏడాదంతా ఘనంగా నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రావెల సాంబశివరావు, సహ కార్యదర్శి జయశ్రీ, ట్రస్ట్ బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

వజ్రోత్సవాల పైలాన్ ఆవిష్కరిస్తున్న లక్ష్మణరావు, పక్కన వ్యవస్థాపక అధ్యక్షురాలు మంగాదేవి

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RACPC, 26-1-52, కన్నవారితోట, గుంటూరు-522004,
ఫోన్ : 0863-2337730, మెయిల్ ఐడి: sbi.05256@sbi.co.in

Rule 8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ తూములూరు బసవయ్య**, తండ్రి : వీరరాఘవులు, డోర్ నెం. 15-13-68, ఆర్.టి.సి. కాలనీ రోడ్డు, గాంధీ నగర్ ఎక్స్‌టెన్షన్, మసీదు ఏరియా, గుంటూరు - 522001 వారు **తేది: 28-04-2025** నాటికి **రూ.38,80,443/-** (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల ఎనభై వేల నాలుగు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.28-04-2025**న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.30-06-2025**న **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/చట్టబద్ధ వారసులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది: 28-04-2025** నాటికి **రూ.38,80,443/-** (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల ఎనభై వేల నాలుగు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏమైన మొత్తములు చెల్లించినచో తీసివేయబడును) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/చట్టబద్ధ వారసులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

శ్రీ తూములూరు బసవయ్య, తండ్రి : వీర రాఘవులు గారికి చెందిన ఆస్తి: షెడ్యూలు: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ - డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, టౌన్ సర్వే కాని గుంటూరు సిటీ, ఆర్.టి.సి. కాలనీ రోడ్డు, గాంధీ నగర్, మసీదు ఏరియా, గుంటూరు డి.నెం.482/ఏ/2ఏ2 లోని 79.7/9 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు అందు నిర్మించిన ఎస్.సి.నెం. 1134100358885, అసెస్మెంట్ నెం.1021175541, డోర్ నెం.15-13-68తో గల క్రింది మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : షేక్ మౌలాలి సాహెబ్ గారికి చెందిన ఆస్తి - 16'.2", **దక్షిణం** : కనిగిరి పోలమ్మ గారికి చెందిన ఆస్తి - 42'.0", **పడమర** : మున్సిపల్ రోడ్డు - 18'.0", **ఉత్తరం** : షేక్ బాజీ గారికి చెందిన ఆస్తి - 42'.0".
ఈ హద్దులలోని విస్తీర్ణం 79.7/9 చ॥గ॥లు లేదా 66.71 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అందు నిర్మించిన క్రింది మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి భవనం.
(తేది.04.04.2022న రిజిష్టరు కాబడిన సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3932/2022, తేది.31.03.2022 ప్రకారం).

తేది : 30-06-2025
ప్రదేశం : గుంటూరు

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వాహనాలు బారులు.. జనానికి కష్టాలు..

రైలుగేటు మార్గంలో బారులుతీరిన వాహనాలు

నాలుగు రహదారుల కూడలిలో ట్రాఫిక్‌జామ్

నెహ్రూనగర్, న్యూస్‌టుడే

నెహ్రూనగర్‌లో మంగళవారం ట్రాఫిక్‌జామ్ కావడంతో వాహనచోదకులు, పాదచారులు నానా అవస్థలు పడ్డారు. శంకర్‌విలాస్ పైవంతెనల పనులు ప్రారంభించడంతో వాహనాలను దారి మళ్లించారు. దీనివల్ల నెహ్రూనగర్ కూడలిలో గత కొద్దిరోజులుగా వాహనాల రద్దీ బాగా పెరిగింది. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు ఒక్క పోలీసును కూడా ఏర్పాటు చేయలేదు. కొత్తపేట, సీతానగర్, నెహ్రూనగర్, బుచ్చయ్యతోట, చేనేత కాలనీ, ఆబర్లిపేట, వెంకటాద్రిపేట, సంజీవనగర్, మోతీలాల్‌నగర్, గణేశ్వరరావువీధి, ప్రకాష్‌నగర్, గుంటూరువారితోట, ఆర్టీసీకాలనీ తదితర ప్రాంతాల నుంచి నిత్యం వేలాదిమంది ఇటుగా రాకపోకలు సాగిస్తుంటారు. గుంటూరు ప్రభుత్వ సుపత్రి, రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, న్యూగుంటూరు రైల్వేస్టేషన్‌లకు వెళ్లడానికి ఇటుగా సులువైన మార్గం కావడంతో అధిక సంఖ్యలో ప్రయాణిస్తుంటారు. ప్రస్తుతం నెహ్రూనగర్ కూడలిలో ట్రాఫిక్ జామ్ అవుతుండడంతో అత్యవసర పనులపై, ఆసుపత్రులకు వెళ్లేవారు ఇబ్బంది పడ్డారు. రైల్వేగేటు తీసినప్పుడు నలువైపులా వాహనాలు అడ్డదిడ్డంగా రావడంతో సమస్య తలెత్తుతోంది. ట్రాఫిక్ జామ్‌తో వాహనాలు బారులు తీరడం, పట్టాల మధ్యలో వాహనాలు కదలకపోవడంతో రైలు వచ్చే సమయంలో గేటు వేయటానికి సిబ్బంది ఇబ్బందిపడాల్సి వస్తోంది.

రజకుల సంక్షేమానికి కృషి అభినందనీయం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: రజకుల సంక్షేమానికి, వారి రక్షణకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రజక జన సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు చేస్తున్న కృషి అభినందనీయమని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. మంగళవారం రజక జన సేవా సంఘం కార్యాలయంలో శ్రీనివాసరావు పుట్టినరోజు సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. వివిధ సంఘాల నాయకులు భగత్‌సింగ్, ఉమామహేశ్వరరావు, నరసింహారావు, రమాదేవి, విల్సన్, నీలాబంరం పాల్గొన్నారు.

వైద్య వృత్తితో ఆత్మసంతృప్తి

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: వైద్యవృత్తిలో సేవలందించడం ద్వారా ఆత్మసంతృప్తి లభిస్తుందని జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. ఉమాజ్యోతి అన్నారు. మంగళవారం భాష్యం ప్రధాన క్యాంపస్‌లో భాష్యం మెడెక్స్, భాష్యం మెడిఎయిమ్స్ క్యాంపస్‌ల ఆధ్వర్యంలో నేషనల్ డాక్టర్స్ డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఉమాజ్యోతి మాట్లాడుతూ జీవితాన్ని సానుకూల దృక్పథంతో చూడాలని చెప్పారు. ఈఎన్‌టీ ప్రొఫెసర్, జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ యు. శ్రీనివాసరావు, మచిలీపట్నం జీజీహెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ న్యూరాలజీ డాక్టర్ గాజుల రామకృష్ణ, భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, విద్యాసంస్థల ముఖ్య సలహాదారు మైఖేల్‌రాజ్, డాక్టర్ సీహెచ్ భార్గవి, డాక్టర్ కె.మానస, డాక్టర్ శివకైలాష్, డాక్టర్ గోపీనాథ్, భాష్యం మెడెక్స్ ప్రిన్సిపల్ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ ఉమాజ్యోతి. పక్కన భాష్యం రామకృష్ణ

రమేష్ ఆసుపత్రి వైద్యులతో చిన్నారి విద్యార్థులు

డాక్టర్స్ డే వేడుకలు....

నగరపాలక సంస్థ: రాజేంద్రనగర్ కెనడీస్ నెక్స్ట్‌జెన్ కిడ్స్ స్కూల్‌లో మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా వేడుక నిర్వహించారు. విద్యార్థులను ఆస్టర్ రమేష్ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వైద్య నిపుణులు చిన్నారులతో ముచ్చటించి ఆరోగ్యకరమైన జీవితానికి పాటించాల్సిన సూచనలు ఇచ్చారు. రమేష్ హాస్పటల్ ఎండీ డాక్టర్ మమత చిన్నారులతో మాట్లాడారు. పాఠశాల ప్రిన్సిపల్ పీవీఎల్ హేమలత, డైరెక్టర్లు కె.శ్రీకాంత్‌బాబు, డాక్టర్ కె.శ్రీవిద్య పాల్గొన్నారు.

గుంటూరు పశ్చిమ

త్వరలో వెండింగ్ జోన్ల ఏర్పాటు

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: వీధి వ్యాపారుల కోసం త్వరలోనే వెండింగ్ జోన్లు ఏర్పాటు చేస్తామని కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం కమిటీ సభ్యులు, కార్పొరేటర్లతో కలిసి నగరంలో పలు ప్రాంతాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వీధివ్యాపారుల గుర్తింపు ప్రక్రియ పూర్తవుతోందన్నారు. అందరికీ కార్డు జారీ చేసి స్థలాలు కేటాయిస్తామని తెలిపారు. మంగళవారం వెండింగ్ కమిటీ సభ్యులు నగరంలోని పలు ప్రాంతాల్లో జోన్‌ల ఏర్పాటుకు స్థలాలు గుర్తించారని తెలిపారు.

నగరంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మాధవి, మేయర్ రవీంద్ర

పట్టాభిపురం: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి నగరంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే గళ్లా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్ర వెల్లడించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ 18వ డివిజన్‌లోని రామనామక్షేత్రం అయిదో లైనులో రూ.93 లక్షలతో సిమెంట్ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి, 24వ డివిజన్‌లో పీకలవాగుపై రూ.28 లక్షలతో కల్వర్టు నిర్మాణ పనులు చేపట్టామన్నారు. మొత్తం ఒక్కరోజే రూ.1.21 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. మేయర్ రవీంద్ర మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేస్తున్నామన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాధవి, మేయర్ రవీంద్ర.. వృద్ధులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు.

పవన్ జోవిత ఫౌండేషన్ సేవలు

గుంటూరు సాంస్కృతికం: పవన్ జోవిత ఫౌండేషన్ అధ్వర్యంలో డాక్టర్ అంబేడ్కర్ ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 60 మంది బాలలకు రాత పుస్తకాలు, పెన్నులు, విద్యా ఉపకరణాలు మంగళవారం అందజేశారు. సంస్థ వ్యవస్థాపకుడు సీతా పవన్ మాట్లాడుతూ చదువు అవసరాన్ని గుర్తించి పేద బాలలున్న పాఠశాలలో సంస్థ నిరంతరం సేవలు అందిస్తోందన్నారు. సీతా మణికంఠ, శ్రీనివాస్, నాగూర్, ప్రేమ్‌చంద్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

97042 53525, 80085 74897

? నవభారత్‌నగర్ 4వ లైన్‌లో పది రోజులుగా చెత్త సేకరణ సక్రమంగా చేయడం లేదు. ఇళ్లలో చెత్త పేరుకుపోతోంది. **- స్థానికుడు** ✔ రోజూ చెత్త సేకరించేలా చూస్తాం. **- సోమశేఖర్, శానిటరీ సూపర్‌వైజర్, జీఎంసీ**

? విద్యానగర్ 4/3లో శివరామయ్య రెసిడెన్సీ దగ్గరున్న సైడ్ కాలువ పూడుకుపోయి వారం రోజులైనా పట్టించుకోవడంలేదు. దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. **- స్థానికుడు** ✔ కాలువలో పూడిక తీయించేలా చూస్తాం. **- సోమశేఖర్, శానిటరీ సూపర్‌వైజర్,** -న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

ఈ-ఆటోలు కదలవు.. చెత్త తరగదు!

న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

వెహికల్ షెడ్‌లో ఈ-ఆటోలు

ప్రజారోగ్యానికి పారిశుద్ధ్యం అత్యంత కీలకం. పరిసరాల్లో స్వచ్ఛత లేకపోతే రోగాలు విజృంభించేందుకు అవకాశం ఎక్కువ. నగరంలో స్వచ్ఛత కోసం ప్రజారోగ్య విభాగం ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్నా.. క్షేత్ర స్థాయిలో ఆశించిన పురోగతి కనిపించడం లేదు. ఏ వీధిలో చూసినా చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. ప్రధాన ప్రాంతాలు, మార్కెట్ కూడళ్లలో కూడా ఇదే పరిస్థితి. నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు నూతన విధానాలు అమల్లోకి తెస్తున్నారు. కానీ.. చెత్త సమస్యలకు పరిష్కారం లభించడం లేదు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్ పరిశీలనలో భాగంగా వీధుల్లో చెత్త కుప్పలు (బ్లాక్ స్పాట్) ఉండకూడదు. డంపర్‌బిన్ పాయింట్లు నగరంలో ఉండకూడదని చెప్పడంతో వాటితోపాటు కంపోస్టర్ బిన్లను తొలగించారు. ఇళ్ల నుంచి చెత్త సేకరణను మెరుగుపరిచి.. ఎప్పటికప్పుడు బయటకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలి. ఇక్కడే సమస్య వస్తోంది. విపరీతమైన జాప్యం కారణంగా వీధుల్లో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి. కౌన్సిల్ సమావేశంలో కూడా ఎమ్మెల్యేలతోపాటు పలు డివిజన్ల కార్పొరేటర్లు ఇదే విషయాన్ని ప్రస్తావించారు. సిబ్బంది సరిగా ఉండడం లేదని, ట్రాక్టర్లు అందుబాటులో ఉంచడం లేదని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ నేపథ్యంలో జీఎంసీ పరిధిలోని మూడు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించేందుకు అధికారులు దృష్టి పెట్టారు.

నగరంలో డివిజన్‌లు : 57	
నివాసాలు	: 2.30 లక్షలు
పారిశుద్ధ్య కార్మికులు	: 2,400 మంది
నిత్యం వచ్చే చెత్త	: 480 మెట్రిక్ టన్నులు
ఈ-ఆటోలు	: 220
మరమ్మతులకు గురైనవి	: 130 పైగా

అందుబాటులోకి తెస్తేనే ఉపయోగం..

నగరంలోని 207 వార్డు సచివాలయాల పరిధిలో ఇళ్ల నుంచి చెత్త సేకరణకు 220 ఈ-ఆటోలను స్వచ్ఛభారత్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సమకూర్చారు. వైకాపా ప్రభుత్వ హయాంలో సరైన నిర్వహణ లేక తరచూ మరమ్మతులకు గురయ్యాయి. బ్యాటరీ డౌన్ కావడం, గేర్‌బాక్సుల్లో లోపాలు తరచూ బయటపడుతున్నాయి. వీటి మరమ్మతులు చూడాల్సిన బాధ్యతను మొదట్లోనే కైనెటిక్ అనే సంస్థకు అప్పగించారు. కానీ.. దాని ప్రతినిధులు స్పందించడం లేదు. ఇప్పటికే 130కు పైగా ఈ-ఆటోలు కేవీపీ కాలనీలోని వెహికల్ షెడ్‌కు పరిమితమయ్యాయి. ఇటీవల పలుమార్లు కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సమీక్షలు చేసినప్పుడు ఈ-ఆటోల వ్యవహారం కూడా చర్చకు వచ్చింది. వెంటనే సదరు సంస్థ సమాచారం ఇచ్చి మరమ్మతులు చేయించాలని ఆయన ఆదేశించారు. ఈ మేరకు స్వచ్ఛ భారత్ కార్పొరేషన్ అధికారులకు జీఎంసీ అధికారులు లేఖలు రాశారు. ఇప్పటివరకు స్పందించేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఈ-ఆటోలు మూలనపడ్డ కారణంగా డివిజన్లలో పారిశుద్ధ్య సమస్యలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. ఇప్పటికైనా ఈ-ఆటోల సమస్యలను పరిష్కరించగలిగితే ప్రాథమిక దశలో ఇంటింటి చెత్త సేకరణ ప్రక్రియ మెరుగవుతుందని పలువురు భావిస్తున్నారు. తర్వాత దశలో జీటీఎస్‌ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటే తరలింపు సజావుగా పూర్తి చేయొచ్చు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 30, వంగ 34, బెండ 33, పచ్చిమిర్చి 32, కాకర 43, బీర 35, క్యాబేజి 18, క్యారెట్ 40, దొండ 33, బంగాళదుంప 26, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుళ్లు 32, దోస 15, సొర 12, పొట్లకాయ 19, అరటికాయ 7, చామదుంప 26, బీట్‌రూట్ 32, కీర దోసకాయ 37, బీన్స్ 83, క్యాప్సికమ్ 78, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 30, అల్లం 58, వెల్లుల్లి 110. **-న్యూస్‌టుడే, పట్టాభిపురం**

ఉద్యోగ విరమణ ఖాళీలు పదోన్నతితో భర్తీ

దేవానాయక్ నుంచి పదోన్నతి ఉత్తర్వులు అందుకుంటున్న శివకుమార్, పక్కన సుధేష్ణసేన్, రమేష్‌కుమార్ తదితరులు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో ఉద్యోగ విరమణ వల్ల ఏర్పడిన ఖాళీలను అర్హులైన ఉద్యోగులతో వెంటనే పదోన్నతి ద్వారా భర్తీ చేస్తున్నామని మండల రైల్వే అధికారి సుధేష్ణసేన్ తెలిపారు. సీనియర్ ట్రైన్ మేనేజర్‌గా పనిచేస్తున్న దేవానాయక్ గతనెల 30న ఉద్యోగ విరమణ చేయగా.. ఆ ఖాళీని ఈనెల 1న శివకుమార్‌కు పదోన్నతి ఇవ్వడం ద్వారా భర్తీ చేశారు. ఈసందర్భంగా రైల్ వికాస్ భవన్‌లో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. సుధేష్ణసేన్ మాట్లాడుతూ గుంటూరు డివిజన్‌లో 'మిషన్ ఉన్నతి' కార్యక్రమం ద్వారా అర్హులైన ఉద్యోగులకు వెంటనే పదోన్నతి కల్పిస్తున్నామన్నారు. దీనివల్ల ఉద్యోగులు పదోన్నతి కోసం వేచి ఉండాల్సిన పనిలేదని, ఎవరివద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. అనంతరం ఉద్యోగ విరమణ చేసిన దేవానాయక్ నుంచి శివకుమార్‌కు పదోన్నతి ఉత్తర్వులు ఇప్పించారు. కార్యక్రమంలో ఏడీఆర్‌ఎం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జీఎంసీ ఉప ప్రిన్సిపల్‌గా మాధవి

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుంటూరు వైద్య కళాశాల(జీఎంసీ) ఉప ప్రిన్సిపల్ (అకడమిక్)గా అనాటమీ విభాగం అధిపతి డి.మాధవిని నియమిస్తూ ప్రధానాచార్యులు సుందరాచారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మరో ఉప ప్రిన్సిపల్ శ్రీధర్ (అడ్మిన్)గా వ్యవహరించనున్నారు. ఇప్పటి వరకు శ్రీధర్‌తో పాటు పనిచేసిన ప్రభాకరరావు విజయవాడకు బదిలీపై వెళ్లినందున కొత్తగా మాధవిని నియమించారు.

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఒ.యస్.నెం. 177/2024

బిట్వీన్:
ఆళ్ళ సాంబశివ రావు. ...వాది
మరియు
ఆళ్ళ వాసంతి వగైరాలు. ... ప్రతివాదులు
టు,
డి-1: ఆళ్ళ వాసంతి, భర్త. లేటు నాగేశ్వరరావు,
డి-2: ఆళ్ళ మార్కండేయ శ్రీకాంత్, తండ్రి. లేటు నాగేశ్వరరావు
డి-3: ఆళ్ళ శివ ఆంజనేయ ప్రశాంత్, తండ్రి. లేటు నాగేశ్వరరావు, అందరి నివాసం డోర్ నెం.26-34-26/9ఎ,ఏ.టి.అగ్రహారం 9వ లైను, యస్.కె.బి.యం. హైస్కూల్ దగ్గర, గుంటూరు.
డి-4: పెదమల్లు అనురాధ, భర్త.ఆంజనేయులు, నివాసం డోర్ నెం.18-60, రాకేష్ గ్రాండ్,ఫ్లాటు నెం.103, 1వలైను విద్యా నగర్, లిటిల్ ఫ్లవర్ స్కూలు ఎదురు, గుంటూరు సిటీ.
పై నెంబరు దావాలో ప్రతి వాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:14-07-2025కి వాయిదావేసినారు. కావున ఆ రోజున ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:14-07-2025

చిట్టాల జమదగ్ని, సుప్రజ మున్నంగి, నిర్మల గోలి,
వాది తరపు న్యాయవాదులు, గుంటూరు. సెల్: 7702284565

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గుంటూరు విద్యుత్తు, న్యూస్‌టుడే: టౌన్-4 సబ్ డివిజన్ పరిధిలో లైన్ల మరమ్మతులు చేస్తున్నందున విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని డీఈఈ పీహెచ్ ఖాన్ తెలిపారు. దీనివల్ల బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వినోబానగర్, ఎల్వీనగర్, క్రిస్టియన్‌పేట, మారుతీనగర్, కొండయ్యకాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

జీఎంసీలో తొలిసారి సిమ్యులేషన్ ల్యాబ్

సుందరాచారిని సన్మానిస్తున్న సాల్మన్‌రాజు పక్కన శంకర్ తదితరులు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: గుంటూరు వైద్య కళాశాల(జీఎంసీ) ఫార్మకాలజీ విభాగంలో తొలిసారి ఏర్పాటు చేసిన సిమ్యులేషన్ ల్యాబ్‌ను ఆ విభాగం పూర్వ అధిపతి ఆచార్య శంకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ గతంలో ఔషధాలు ఎలా పని చేస్తాయో జంతువులపై ప్రయోగాలు చేసి విద్యార్థులకు తెలియజేసేవారమన్నారు. ప్రస్తుతం జంతువులపై ప్రయోగాలను ప్రభుత్వం నిషేధించినందున కంప్యూటర్ సాయంతో ఆ పరీక్షలు విద్యార్థులతో చేయించొచ్చన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ఆయా కంప్యూటర్లలో ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఉందన్నారు. అనంతరం ఆధునికీకరించిన సెమినార్ హాల్‌ను ప్రిన్సిపల్ సుందరాచారి, మ్యూజియంను ఆ విభాగం అధిపతి సాల్మన్‌రాజు, డిమానిస్ట్రేషన్ గదిని తిరుమలరావు ప్రారంభించారు. అనంతరం ప్రిన్సిపల్ సుందరాచారిని ఘనంగా సన్మానించారు.

వసతిగృహ నిర్మాణానికి విరాళం

దాత నడికట్టు రామిరెడ్డిని సత్కరిస్తున్న నిర్వాహకులు

చిరుమామిళ్ల(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే: నాదెండ్ల మండలం చిరుమామిళ్ల గ్రామానికి చెందిన దాత, గోల్కొండ గ్రూపు సంస్థల ఛైర్మన్ నడికట్టు రామిరెడ్డి గుంటూరులో నిర్మిస్తున్న ఎస్.ఎన్.ఆర్. రెడ్డి బాలుర వసతిగృహం నిర్మాణానికి రూ.8లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అంజిరెడ్డి, సుబ్బారెడ్డి, సంజీవరెడ్డి, వీసీఆర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డిలు రామిరెడ్డిని ఘనంగా సత్కరించారు. వసతిగృహాన్ని అన్ని మౌలిక వసతులతో నిర్మించాలని రామిరెడ్డి సూచించారు. దీంతోపాటు రొంపిచర్ల మండలం విప్పర్ల రెడ్డిపాలెంలో నూతనంగా నిర్మిస్తున్న శివాలయం నిర్మాణానికి రామిరెడ్డి రూ.లక్ష విరాళం అందజేశారు. ఆలయ కమిటీ పోలిమేర వెంకటరెడ్డి, యన్నం శివారెడ్డి తదితరులు అభినందించారు.

సంక్షేమ సహాయకుల బదిలీల ఉత్తర్వులపై కసరత్తు

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలో గ్రామ సచివాలయాల సంక్షేమ సహాయకుల బదిలీల ఉత్తర్వులు జారీ చేయడంపై సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. జూన్ 30వ తేదీ రాత్రి 10 గంటల వరకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన బదిలీ చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో వందల సంఖ్యలో సంక్షేమ సహాయకులు బదిలీకి దరఖాస్తు చేసుకున్నారు. కొన్నిచోట్ల ప్రజాప్రతినిధుల అనుచరులు ఉద్యోగులను చేర్చుకోవడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండడంతో వారిని సర్దుబాటు చేయడం అధికారులకు కత్తి మీద సాములా మారింది. గుంటూరులోని సంక్షేమ భవన్‌లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు చెన్నయ్య ఏఎస్‌డబ్ల్యూవోలు, కార్యాలయ పర్యవేక్షకులతో మంగళవారం సమావేశం నిర్వహించి సమాలోచనలు జరిపారు. అయిదేళ్లు పూర్తయిన ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాల్సి ఉండడంతో వారు ప్రత్యామ్నాయంగా కోరుకున్న సచివాలయాలకు బదిలీ చేయాల్సి ఉంది. దాంతో మంగళవారం రాత్రికి బదిలీ ఉత్తర్వులు జారీ చేసేలా ప్రయత్నాలు చేస్తున్నారు.

www.JANAKULA.IN

నాణ్యతకు తిలోదకాలు.. ప్రమాదాలకు నెలవులు

ధ్వంసమైన మ్యాన్‌హోల్స్ మూతలు

పట్టాభిపురం, న్యూస్‌టుడే

నగరంలోని పలు ప్రధాన రహదార్లలో మ్యాన్‌హోల్ మూతలు ప్రమాదాలకు హేతువులుగా తయారయ్యాయి. గత ప్రభుత్వంలో నాసిరకంగా మూతలు తయారుచేసి అమర్చడంతో ఇప్పుడీ పరిస్థితి దాపురించింది. మ్యాన్‌హోల్‌పై పెట్టిన మూతల్లో నాణ్యత లేకపోవడంతో వాహనాల తాకిడికి అవి పగిలిపోయి ఇనుప రాడ్లు బయటపడుతున్నాయి. వాహనాలు, సైకిళ్ల టైర్లు ఇరుక్కుపోయి వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. టైర్లు పాడైపోతున్నాయని వాహనచోదకులు గగ్గోలు పెడుతున్నారు.

పట్టించుకోకపోతే ఎలా..

★ గుజ్జనగుండ్ల సెంటర్‌లో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ ప్రాంతంలో ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన మ్యాన్‌హోల్ మూత వాహనాల తాకిడికి పగిలిపోయి నెలలు గడిచిపోతుంది. దగ్గరకు వచ్చే వరకు ఇది కనిపించకపోవడంతో వాహనాల టైర్లు ఇనుపరాడ్లు మీదుగా వెళ్లినపుడు కొన్ని సందర్భాల్లో పంక్చర్లు అవుతున్నాయి. కొంత మంది వాహనచోదకుల టైర్లు ఇరుక్కుపోయి ప్రమాదాల బారిన పడుతున్నారు.

గుజ్జనగుండ్ల సెంటర్‌లో మ్యాన్‌హోల్ మూత పగిలిపోయి ఇనుప రాడ్లు బయటపడ్డాయిలా..

★ అమరావతి రోడ్డులోని స్వగృహ ఫంక్షన్ హాల్ వద్ద మ్యాన్‌హోల్ మూత నాపరాళ్లు పెట్టి తారు వేసినట్లు ఉంది. దీంతో భారీ వాహనాలు రాకపోకలు జరపడం, ఎండలు, వర్షాల ధాటికి తారు పోవడంతో నాపరాళ్లు కనిపిస్తున్నాయి. ఇనుప రాడ్ల మధ్యలో సైకిళ్ల టైర్లు ఇరుక్కుపోయి పలువురు ప్రమాదాల బారిన పడ్డారు. రెండు రోజుల క్రితం ఓ సైక్లిస్ట్ ప్రమాదానికి గురయ్యారు. మ్యాన్‌హోల్ ధ్వంసమైన విషయాన్ని ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయింది. తాము ప్రమాదాల బారిన పడుతున్నా అధికారులకు ఏమాత్రం పట్టడం లేదని వాహనచోదకులు, సైక్లిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మ్యాన్‌హోల్ మూతల్ని నాణ్యతతో తయారుచేసి అమర్చాలని ప్రజలు కోరుతున్నారు.


అమరావతి రోడ్డులో స్వగృహ ఫంక్షన్ హాల్ వద్ద పరిస్థితిదీ

దేశ ప్రగతిలో సీఏలది కీలకపాత్ర

కార్యక్రమంలో పాల్గొన్న గ్రంధి లక్ష్మీ కాంతారావు, చింతా రఘునందన్, ముప్పాళ్ల సుబ్బారావు

పట్నంబజారు, న్యూస్‌టుడే: దేశ ప్రగతిలో చార్టర్డ్ అకౌంటెంట్స్ కీలక పాత్ర పోషిస్తున్నారని క్రేన్ సంస్థ అధినేత గ్రంధి లక్ష్మీకాంతారావు చెప్పారు. శ్రీనివాసరావుతోటలోని ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా గుంటూరు బ్రాంచి కార్యాలయంలో మంగళవారం 77వ చార్టర్డ్ అకౌంటెంట్స్ డే వేడుకలు నిర్వహించారు. ఉచిత రక్తదానంతోపాటు మొక్కలు పంపిణీ చేశారు. గ్రంధి లక్ష్మీకాంతారావు మాట్లాడుతూ. . ఈ విద్యను ఎంచుకోవడం బంగారు భవిష్యత్తుకు పునాది వంటిదన్నారు. ఎస్ఐఆర్‌సీ వైస్ ఛైర్మన్ సీఏ ముప్పాళ్ల సుబ్బారావు మాట్లాడుతూ.. సీఏ విద్యకు గుంటూరు ముఖ్యకేంద్రంగా ఉందని చెప్పారు. ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా గుంటూరు బ్రాంచి అధ్యక్షుడు చింతా రఘునందన్ మాట్లాడుతూ.. దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న సీఏ విద్యకు విశేష ఆదరణ లభిస్తోందన్నారు. కుందుల రామ్, రుద్రవరపు భరద్వాజ, నరేష్, కె.మృత్యుంజయరావు, ఎన్.రాజశేఖర్, దేసు సంపత్, షేక్ బాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఐ.ఏ. నెం.533/2024 ఇన్ ఒ.యస్.నెం. 177/2024

బిట్వీన్:
ఆళ్ళ సాంబశివ రావు. ...పిటీషనర్/వాది
మరియు
ఆళ్ళ వాసంతి వగైరాలు
...రెస్పాండెంట్స్/ప్రతివాదులు
టు,
ఆర్-1/డి-1: ఆళ్ళ వాసంతి, భర్త. లేటు నాగేశ్వరరావు,
ఆర్-2/డి-2: ఆళ్ళ మార్కండేయ శ్రీకాంత్, తండ్రి. లేటు నాగేశ్వరరావు
ఆర్-3/డి-3: ఆళ్ళ శివ ఆంజనేయ ప్రశాంత్, తండ్రి. లేటు నాగేశ్వరరావు, అందరి నివాసం డోర్ నెం.26-34-26/9ఎ,ఏ.టి.అగ్రహారం 9వ లైను, యస్.కె.బి.యం. హైస్కూల్ దగ్గర, గుంటూరు.
ఆర్-4/డి-4: పెదమల్లు అనురాధ, భర్త. ఆంజనేయులు, నివాసం డోర్ నెం.18-60, రాకేష్ గ్రాండ్,ఫ్లాటు నెం.103, 1వలైను విద్యా నగర్, లిటిల్ ఫ్లవర్ స్కూలు ఎదురు, గుంటూరు సిటీ.
పై నెంబరు దావాలోని ఐ.ఏ.533/2024లో రెస్పాండెంట్స్/ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు వారి నుండి నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:14-07-2025కి వాయిదావేసినారు. కావున ఆ రోజున ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించ బడును. (శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:14-07-2025

చిట్టాల జమదగ్ని, సుప్రజ మున్నంగి, నిర్మల గోలి,
వాది తరపు న్యాయవాదులు, గుంటూరు. సెల్: 7702284565

పీఎన్‌బీఎస్‌లో మహిళపై దాడి

కృష్ణలంక, న్యూస్‌టుడే: మహిళపై వ్యక్తి దాడికి పాల్పడిన ఘటన విజయవాడ పీఎన్‌బీఎస్‌లో చోటుచేసుకుంది. గుంటూరుకు చెందిన మహిళ తన స్నేహితుడితో కలిసి మంగళవారం పీఎన్‌బీఎస్‌కు చేరుకుంది. హైదరాబాద్ ప్లాట్‌ఫాం వద్ద ఇద్దరూ కొద్దిసేపు మాట్లాడుకున్నారు. అనంతరం ఆమె హనుమాన్‌జంక్షన్ సమీపంలోని వీరవల్లిలో ఉన్న తన తల్లిదండ్రుల వద్దకు వెళ్తానని అనడంతో అతడు వద్దని వారించాడు. దాంతో కొద్దిసేపు ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అతడు కోపంతో చరవాణితో ఆమెపై దాడి చేశాడు. అది ఆమె ముక్కుకు తగిలి తీవ్ర రక్తస్రావమైంది. బస్‌స్టేషన్ సిబ్బంది వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చిన విషయాన్ని గమనించి దాడికి పాల్పడిన వ్యక్తి పరారయ్యాడు. పోలీసులు వచ్చి ఆమెను ప్రథమ చికిత్స చేయించారు. ఘటనపై మహిళ ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.

ఉత్తమ వైద్యులకు సత్కారం

జీజీహెచ్‌లో..

ప్రభుత్వ ఛాతీ, సాంక్రమిక వ్యాధుల వైద్యశాలలో..

విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో గుంటూరుకు చెందిన డాక్టర్.ఆర్.మురళీబాబు రావును సత్కరించి అవార్డు అందిస్తున్న మంత్రి సత్యకుమార్, వీసీ చంద్రశేఖర్, ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీహరిరావు. గుంటూరులోనూ వైద్యశాలల్లో వైద్యులను సన్మానించారు. **- న్యూస్‌టుడే, గుంటూరు వైద్యం**

బనకచర్ల ప్రాజెక్టు ఆలోచన ఆపాలి

మాట్లాడుతున్న ప్రొఫెసర్ కె.బయ్యపురెడ్డి

కలెక్టరేట్ (గుంటూరు), న్యూస్‌టుడే: రాష్ట్రంలో నిర్మించ తలపెట్టిన బనకచర్ల ప్రాజెక్టు ఆలోచన ఆపాలని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ కె.బయ్యపురెడ్డి అన్నారు. జనచైతన్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం రామన్నపేటలోని కార్యాలయంలో బనకచర్ల ప్రాజెక్టుపై మాట్లాడారు. ఆర్థిక, సామాజిక, సాంకేతిక, పర్యావరణ పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా, నీటిపారుదల నిపుణులతో సంప్రదించకుండా హడావుడిగా ప్రాజెక్టు ప్రతిపాదనలు రూపొందించి కేంద్రానికి పంపడం అవివేకమన్నారు. అప్పులపాలైన రాష్ట్రంలో మరో భారీ ప్రాజెక్టుపై వెచ్చించడం, వేల ఎకరాల భూమిని సేకరించడం, పనుల కోసం అంచనా వ్యయం ప్రాజెక్టు పూర్తయ్యే నాటికి లక్షల కోట్లకు చేరినా ఆశ్చర్యపడనక్కర్లేదన్నారు. జనచైతన్య వేదిక అధ్యక్షుడు వి.లక్ష్మణరెడ్డి, ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ డి.ఎ.ఆర్.సుబ్రహ్మణ్యం, సామాజిక విశ్లేషకుడు టి.ధనుంజయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాల ప్రదానం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: అమరావతి రోడ్డులోని హిందూ మేనేజిమెంట్ కళాశాలలో మంగళవారం ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేశారు. ఏఎన్‌యూ ప్రకటించిన తృతీయ సెమిస్టరు ఎంబీఏ, ఎంబీఏ హాస్పిటల్ మేనేజిమెంట్ కోర్సుల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు నగదు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్వీ రమణ మాట్లాడుతూ విద్యార్థులంతా డిస్టింక్షన్‌లో ఉత్తీర్ణులయ్యారని, వారిలో మొదటి మూడు స్థానాలు పొందిన వారికి ఓరియంటల్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్ దివంగత పీవీ నాథ్ పేరున ఆయన కుమారుడు రవి, శ్రీలక్ష్మి దంపతులు(స్వీడన్) స్మారక నగదు బహుమతులు అందించారు.

ఉద్యోగులకు ఆరోగ్య పథకం అండ

డాక్టర్ కోటేశ్వరరావును సత్కరిస్తున్న జీఎస్టీ పెన్షనర్ల సంఘ సభ్యులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్‌ఎస్) అన్ని విధాలా అండగా ఉంటుందని సీజీహెచ్‌ఎస్ చీఫ్ వైద్యాధికారి డాక్టర్ కోటేశ్వరరావు అన్నారు. సెంట్రల్ జీఎస్టీ పింఛనర్ల సంఘం ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయనను నిర్వాహకులు సత్కరించారు. పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు టి.వివేకానంద, సీజీహెచ్‌ఎస్ లోకల్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు గుమ్మడి సీతారామయ్యచౌదరి, సంఘం కోశాధికారి పి.కోటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో సీజీహెచ్‌ఎస్ సిబ్బంది అయేషా, సునీల్, మురళి తదితరులు పాల్గొన్నారు.

భర్త, అత్తమామలపై కేసు

పట్టాభిపురం: అధిక కట్నం కోసం భార్యను వేధిస్తున్న భర్త, అత్తమామలపై అరండల్‌పేట ఠాణాలో కేసు నమోదైంది. వల్లూరివారితోటకు చెందిన శ్రావణికి ఏడేళ్ల క్రితం తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన శివ నాగ సుబ్రహ్మణ్యంతో వివాహమైంది. పెళ్లిలో కట్నకానుకలు బాగానే తీసుకున్నా అదనపు కట్నం కోసం శ్రావణిని వేధిస్తున్నారు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసు విధులకు ఆటంకం.. ఇద్దరిపై కేసు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: పోలీసు విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరు మందు బాబులపై పట్టాభిపురం ఠాణాలో కేసు నమోదైంది. గుజ్జనగుండ్ల సెంటర్‌లో ట్రాఫిక్ సీఐ శ్రీహరి విధులు నిర్వహిస్తున్నారు. మద్యం తాగిన రోషన్, రాంబాబు ఇష్టారాజ్యంగా వాహనం నడుపుతూ వస్తున్నారు. అదేమని ప్రశ్నించినందుకు శ్రీహరిని నోటికొచ్చినట్లు అసభ్య పదజాలంతో దూషించారు. దీంతో ఆయన పట్టాభిపురం ఠాణాలో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలు

మాట్లాడుతున్న జిల్లా స్టెప్ సీఈవో చంద్రముని

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకుని, వాటిని సాధించుకోవడానికి కృషి చేస్తే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకుంటారని జిల్లా యువజన సేవలు, స్టెప్ సీఈవో ఆర్.చంద్రముని అన్నారు. నగరంలోని ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో స్టెప్, స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్పోకెన్ ఇంగ్లిష్ ఉచిత శిక్షణ తరగతులు మంగళవారం నిర్వహించారు. శిక్షకుడు ప్రత్యూష సుబ్బారావు కెరీర్ కౌన్సెలింగ్‌పై శిక్షణ ఇచ్చారు. సమావేశంలో విజ్ఞాన కిట్స్ కళాశాల ప్రొఫెసర్ అరవింద్, స్టెప్ విభాగం జిల్లా కార్యాలయ మేనేజర్ బి.రాధిక, ఆంధ్ర క్రైస్తవ కళాశాల కరస్పాండెంట్ బెంజిమెన్, విద్యార్థులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
RACPC, 26-1-52, కన్నవారితోట, గుంటూరు-522004,
ఫోన్ : 0863-2337730, మెయిల్ ఐడి: sbi.05256@sbi.co.in

Rule 8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్ 13(2)కు అనుబంధమైన రూలు 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ తూములూరు బసవయ్య,** తండ్రి : వీరరాఘవులు, డోర్ నెం.15-13-68, ఆర్.టి.సి. కాలనీ రోడ్డు, గాంధీ నగర్ ఎక్స్‌టెన్షన్, మసీదు ఏరియా, గుంటూరు - 522001 వారు **తేది: 28-04-2025** నాటికి **రూ.38,80,443/-** (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల ఎనభై వేల నాలుగు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులతో కలిపి నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది.28-04-2025**న డిమాండ్ నోటీసు జారీ చేయబడినది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము దిగువ పేర్కొన్న ఆస్తిని **తేది.30-06-2025**న **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/చట్టబద్ధ వారసులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **తేది: 28-04-2025** నాటికి **రూ.38,80,443/-** (అక్షరాల ముప్పై ఎనిమిది లక్షల ఎనభై వేల నాలుగు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే) (డిమాండ్ నోటీసు జారీ చేసిన తరువాత ఏమైనా మొత్తములు చెల్లించినచో తీసివేయబడును) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి ఛార్జీకి లోబడి వుండునని ఇందుమూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీత/చట్టబద్ధ వారసులు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

స్థిరాస్తి వివరములు

శ్రీ తూములూరు బసవయ్య, తండ్రి : వీర రాఘవులు గారికి చెందిన ఆస్తి: షెడ్యూలు: గుంటూరు జిల్లా, గుంటూరు సబ్ - డిస్ట్రిక్ట్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, టౌన్ సర్వే కాని గుంటూరు సిటీ, ఆర్.టి.సి. కాలనీ రోడ్డు, గాంధీ నగర్, మసీదు ఏరియా, గుంటూరు డి.నెం.482/ఎ/2ఎ2 లోని 79.7/9 చ॥గ॥ల విస్తీర్ణం గల స్థలం మరియు అందు నిర్మించిన ఎస్.సి.నెం. 1134100358885, అసెస్మెంట్ నెం.1021175541, డోర్ నెం.15-13-68తో గల క్రింది మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు :** షేక్ మౌలాలి సాహెబ్ గారికి చెందిన ఆస్తి - 16'.2", **దక్షిణం :** కనిగిరి పోలమ్మ గారికి చెందిన ఆస్తి - 42'.0", **పడమర :** మున్సిపల్ రోడ్డు - 18'.0", **ఉత్తరం :** షేక్ బాజీ గారికి చెందిన ఆస్తి - 42'.0".
ఈ హద్దులలోని విస్తీర్ణం 79.7/9 చ॥గ॥లు లేదా 66.71 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం అందు నిర్మించిన క్రింది మరియు మొదటి అంతస్తులతో కూడిన ఆర్‌సిసి భవనం.
(తేది.04.04.2022న రిజిష్టరు కాబడిన సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.3932/2022, తేది.31.03.2022 ప్రకారం).

తేది : 30-06-2025
ప్రదేశం : గుంటూరు

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

వ్యాధుల కాలం.. జాగ్రత్తగా ఉందాం..!

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

జిల్లా అంతటా వర్షాలు కురుస్తున్నాయి. వర్షపు నీరు, మురుగునీరు కలిసి ఆయా ప్రాంతాల్లో పరిసరాలు అపరిశుభ్రంగా మారతాయి. ఈ కాలంలో వచ్చే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అన్ని ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా సంక్రమిత వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. సకాలంలో వైద్యం అందకపోతే ఒక్కోసారి ప్రాణాపాయం సంభవించే అవకాశం ఉంది.

మచిలీపట్నం సర్వజన ఆస్పత్రిలో రోగులు

మలేరియా: దోమ కుట్టిన 7 నుంచి 10 రోజుల్లోపు చలి, వణుకు, ఒళ్లు నొప్పులతో విపరీతమైన జ్వరం రోజు విడిచి రోజు వస్తుంది.

డెంగీ: ఇదీ దోమకాటు ద్వారానే వస్తుంది. ఆకస్మిక జ్వరం, కీళ్లు, కండరాలు, కంటి లోపలి భాగంలో నొప్పులు ఉంటే డెంగీగా అనుమానించాలి. కొంతమందికి శరీరంపై ఎర్రటి దద్దుర్లు, చిగుళ్ల నుంచి రక్తం వస్తుంది. దీనిని ఎలీసా పరీక్ష ద్వారా ప్రభుత్వ ఆస్పత్రుల్లో నిర్ధారిస్తారు.

అతిసారం: ఐదేళ్లలోపు చిన్నపిల్లల మరణాల్లో అతిసార వ్యాధి అగ్రస్థానంలో ఉంది. కలుషిత నీరు, కలుషిత ఆహారం తీసుకోవడం దీనికి కారణం. వాంతులు, విరోచనాలు, కడుపు నొప్పి లక్షణాలు ఉంటాయి. విపరీతమైన దాహం వేస్తూ నోరు ఎండిపోయి ఉంటుంది. చర్మం బిగుతుగా ఉండి, మూత్ర విసర్జన తగ్గిపోతుంది.

టైఫాయిడ్: కలుషితమైన ఆహారం లేదా నీరు తీసుకోవడం ద్వారా టైఫాయిడ్ వస్తుంది. తీవ్రమైన జ్వరం, వీపు, ఛాతీ, పొట్టపైన దద్దుర్లు వస్తాయి. చిన్నపిల్లల్లో విరేచనాలు, పెద్దవారిలో మలబద్ధకం, కడుపునొప్పి, తలనొప్పితో పాటు ఆకలి మందగించడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. పేగుల్లో పుండ్లు పడి తీవ్ర అస్వస్థతకి గురవుతారు.

వ్యాధి	2022	2023	2024	(జూన్) 2025
	కేసులు			
మలేరియా	01	–	04	–
టైఫాయిడ్	1038	2476	3846	200
డెంగీ	44	79	109	02
అతిసారం	1396	1195	1148	447

పరిశుభ్రతే ప్రధానం

–డా.శర్మిష్ట, జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. వివిధ రకాల జ్వరాలు, పరిసరాల పరిశుభ్రత ఆవశ్యకత, దోమల నివారణ తదితర అంశాలపై కరపత్రాలు ముద్రించి ప్రజలకు పంపిణీ చేసేందుకు కృషి చేస్తున్నాం. జిల్లా వ్యాప్తంగా అన్ని పీహెచ్‌సీల వైద్యులకు ఆదేశాలు జారీ చేశాం. అన్ని గ్రామాల్లో నీటి పరీక్షలు నిర్వహిస్తున్నాం. ప్రజలు పరిశుభ్రత పాటించడం ద్వారా చాలా వ్యాధులకు దూరంగా ఉండొచ్చు.

మందులు అందుబాటులో ఉన్నాయి

సీజనల్ వ్యాధులకు అవసరమైన చికిత్స అందించడానికి అన్ని వసతులు సర్వజనాసుపత్రిలో ఉన్నాయి. వివిధ రకాల పరీక్షలు చేసి వైద్యసేవలు అందిస్తున్నాం. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాం. సీజనల్ వ్యాధులకు సకాలంలో చికిత్స అందిస్తే ఎలాంటి ఇబ్బంది ఉండదు. – డా.ఆశాలత, సూపరింటెండెంట్, మచిలీపట్నం సర్వజనాసుపత్రి

రేపు డయల్ యువర్ డీఎంహెచ్‌వో

జిల్లా వ్యాప్తంగా ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న సమస్యలతో పాటు వివిధ అంశాలపై గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో డయల్ యువర్ డీఎంహెచ్‌వో కార్యక్రమం జరుగుతుంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉన్న సమస్యలు, వైద్యులు అందుబాటులో లేకపోవడం, వసతుల లేమి, ప్రసవాలు చేయకపోవడం, మందుల కొరత, సిబ్బంది అలసత్వం, 104 వాహనాల ద్వారా సక్రమంగా సేవలు అందకపోవడం... ఇలా వైద్యఆరోగ్యశాఖకు సంబంధించిన ఎలాంటి సమస్యలు అయినా నేరుగా డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకొచ్చే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. గురువారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఆమె అందుబాటులో ఉంటారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ఫోన్ నంబరు
81438 66499

– మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

పథకం ప్రకారమే సొమ్ము దారి మళ్లింపు!

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - పటమట: పథకం ప్రకారం అద్వికా ట్రేడింగ్ పేరుతో భారీగా డిపాజిట్లు వసూలు చేసి.. వాటిని మూడో వ్యక్తుల ద్వారా దారి మళ్లించినట్లు తెలుస్తోంది. 23 మందిని విచారించగా.. దుబాయిలోని మష్రిక్ బ్యాంకు అనే ఫారెక్స్ ట్రేడింగ్ సంస్థలో 94 మందికి ఖాతాలు తెరిచారు. అందులో రూ.18 కోట్లు ఉన్నట్లు గుర్తించారు. ఆదిత్య అగ్నిహోత్రి లేకుండా ఈ నగదు తీసుకునే వీల్లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో అందులో ఖాతాలున్న వారు ఆందోళన చెందుతున్నారు. ఆదిత్యతో మాట్లాడి నగదు తీసుకునే వీలు కల్పించాలని పోలీసులను కోరుతున్నారు. ఆదిత్య వద్ద పెట్టుబడుల రికార్డులు సరిగా లేవు. తన వద్ద నగదు లేదని పిల్లల స్కూల్ ఫీజు చెల్లించలేని పరిస్థితిలో ఉన్నట్లు ఆదిత్య విచారణలో చెప్పినట్లు తెలిసింది.

దుబాయిలో మష్రిక్‌బ్యాంకు ఖాతాలో రూ.18 కోట్లు

ఇప్పటికే 1600 మంది బాధితులు

క్రైమ్ డీసీపీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో విచారణ సాగుతోంది. అద్వికా కార్యాలయంలో కంప్యూటర్లు, ల్యాప్‌టాప్‌లను అధికారుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. కార్యాలయానికి మంగళవారం మరో 10 మంది బాధితులు రాగా.. స్టేట్‌మెంట్లు తీసుకున్నారు. మొత్తం 45 మంది ఏజెంట్లలో 23 మందిని విచారించగా ఐదుగురు కీలక ఏజెంట్లు పరారీలో ఉన్నారు. మిగిలిన వారినీ రెండ్రోజుల్లో పిలిపించనున్నారు. ఇప్పటికి 1,600 మంది పెట్టుబడి పెట్టినట్లు తేలగా వీరిలో 200 మందికి రూ.85 కోట్లు చెల్లించారు. గతంలో ఓ బడా నేత సహాయకుడు.. పలువురితో రూ.30 కోట్లు పెట్టించారు. అతను ఐదు రోజులుగా విజయవాడలోనే ఉండి అద్వికా కార్యాలయం చుట్టూ తిరుగుతూ పోలీసు అధికారులతో మాట్లాడుతున్నారు. ఏజెంట్ల నుంచి వారు వసూలు చేసిన మొత్తం, దాని నుంచి వచ్చిన కమీషన్, వారీగా డిపాజిటర్లకు చెల్లించిన మొత్తం వివరాలు తీసుకుంటున్నారు. వీటిని క్రోడీకరించాకే దారి మళ్లిన సొమ్ము ఎంతనేది తేలుతుంది.

పన్నులు తప్పించుకునేలా... తొలుత అద్విక ట్రేడింగ్ కంపెనీ ద్వారా పెట్టుబడులు స్వీకరించారు. అనూహ్యంగా పెట్టుబడులు రాగా పన్నుల తప్పించుకునేలా మోహిత్ ట్రేడింగ్ కంపెనీ పెట్టారు. ఆరు నెలలుగా దీని ద్వారా పెట్టుబడులు స్వీకరించారు. విజయవాడ వ్యక్తి.. అద్వికలో కొన్నాళ్లు పని చేశాడు. నిరుడు అక్కడ మానేసి.. తాడేపల్లిలో యూనిక్స్ ట్రేడింగ్ కంపెనీ పెట్టగా.. అతని వద్ద కూడా చాలామంది పెట్టుబడులు పెడుతున్నట్లు తెలిసింది.

40 శాతం వాటాపై దృష్టి

అద్విక సలహాదారు కీర్తికి.. గోల్డెన్ లీఫ్ సంస్థలో ఆదిత్య 40 శాతం వాటా ఇచ్చాడు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కంపెనీ మొదటి నుంచే భారీగా నిధులు దారి మళ్లినట్లు సమాచారం. 2024లోనే రూ.180 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. అప్పటి నుంచి పెట్టుబడుదారులు, ఏజెంట్లకు అందులో 50 శాతమూ చెల్లించలేదని గుర్తించారు. అద్విక సొసైటీకి, ట్రేడింగ్ కంపెనీకి సంబంధం లేదని సొసైటీ సభ్యులు చెబుతున్నారు. అద్విక ట్రేడింగ్ కంపెనీ సీఈవో పొట్టి రవికిరణ్ సొసైటీకి సీఈవోగా ఉన్నట్లు వెబ్‌సైట్‌లో కనిపిస్తోంది. ఇప్పటికే విచారణకు రావాలని సొసైటీ సభ్యులకు పోలీసులు తాఖీదులిచ్చారు. అయితే ఇప్పటివరకు పోలీసులకు 92 ఫిర్యాదులు అందాయి.

మొక్కులు చెల్లించి.. భక్తితో తరించి..

మోపిదేవి ఆలయానికి ఒక్కరోజే రూ.13.18 లక్షల ఆదాయం

మోపిదేవి, న్యూస్‌టుడే: మోహినీపురం రహదారులు మంగళవారం భక్తులు, వాహనాలతో కిటకిటలాడాయి. మోపిదేవిలో స్వయంభుగా వెలసిన శ్రీవల్లీ దేవసేనా సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆషాఢ శుక్లపక్ష స్కంద షష్ఠి పర్వదినం మంగళవారం రావడంతో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పోటెత్తారు. దాదాపు 20 వేల మంది మొక్కులు చెల్లించి ఆర్జిత సేవలు, విశేష పూజల్లో పాల్గొన్నారు. ఈ ఒక్క రోజే రూ.13,17,501 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో దాసరి శ్రీరామవరప్రసాద రావు తెలిపారు. సుప్రభాత సేవలో 18 మంది, మహన్యాస ఏక రుద్రాభిషేకాల్లో 475, శాంతి కల్యాణం 97, సర్ప, రాహు, కేతు దోషపూజల్లో 447, మండప అభిషేకాల్లో 488, పాలపొంగళ్ల పూజల్లో 82 మంది పాల్గొన్నారు. అన్నదానాలకు రూ.1.72 లక్షలు, ప్రసాదాలు రూ.1.52 లక్షలు, ఆర్జిత సేవలకు రూ.9.43 లక్షలు, ఇతర ఆర్జిత సేవలకు రూ.50,501 ఆదాయం వచ్చినట్లు వివరించారు. ఆర్టీసీ బస్సులకు మంచి ఆదాయం వచ్చింది.

ఆలయంలో భక్తుల రద్దీ

చక్కని పాలనకు.. చల్లని అడుగులు

ఈనాడు, అమరావతి

ఏజీసీ భవనాలకు 'డిస్ట్రిక్ట్ కూలింగ్'తో శీతలీకరణ

అమరావతి ప్రభుత్వ సముదాయం (ఏజీసీ)లోని భవనాలకు నూతన పరిజ్ఞానం 'డిస్ట్రిక్ట్ కూలింగ్' ద్వారా శీతలీకరణ అందించనున్నారు. ఈ సముదాయంలోని ఐకానిక్ టవర్లు, శాశ్వత హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు ఏసీ యంత్రాలు బిగించకుండా, చిల్లర్ ప్లాంట్ ద్వారా చల్లదనం అందిస్తారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో ఒప్పందం కుదిరి 2018లో సీఆర్డీఏతో సంతకాలు అయ్యాయి. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ ఒప్పందం అమలుకు నోచుకోలేదు. రూ.350 కోట్లతో 20వేల టన్నుల సామర్థ్యం గల కేంద్రీయ శీతలీకరణ యూనిట్ ఏర్పాటు చేయనున్నారు. పాత ఒప్పందం ప్రకారం అదే ధరకు అందించేందుకు సంస్థ ముందుకొచ్చింది. దీనికి ప్రపంచ బ్యాంకు కూడా ఆమోదం తెలిపింది.

ప్రత్యేక పైప్‌లైన్ల ద్వారా..: అమరావతిలో అత్యధిక భవనాల సాంద్రత ఉన్న ప్రాంతాల్లో వ్యక్తిగత ఏసీలు ఏర్పాటు చేసుకోకుండా.. డిస్ట్రిక్ట్ కూలింగ్ వ్యవస్థ ద్వారా ప్రయోజనం ఉంటుందని సీఆర్డీఏ భావిస్తోంది. కేంద్రీయ ప్లాంట్ ద్వారా చల్లని నీటిని బహుళ భవనాలకు భూగర్భంలో ప్రత్యేక పైప్‌లైన్ల ద్వారా శీతలీకరణ అందిస్తారు. పీపీపీ విధానంలో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. దీని వల్ల ప్రభుత్వంపై భారం పడదు. గడువు ముగిసిన తర్వాత ప్రాజెక్టును ప్రభుత్వానికి అప్పగిస్తారు.

50 శాతం మేర విద్యుత్తు బిల్లులో ఆదా: అమరావతి ప్రభుత్వ సముదాయంలోని సూపర్ బ్లాక్ 'ఈ'లో అసెంబ్లీ భవనాన్ని 103.76 ఎకరాల్లో 11.21 లక్షల చ.అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మూడు అంతస్తుల్లో ఉక్కుతో రూపొందించారు. హైకోర్టు సూపర్ బ్లాక్ 'ఎఫ్'లో 42.36 ఎకరాల్లో 20.32 లక్షల చ.అడుగుల విస్తీర్ణంలో రానుంది. బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 7 అంతస్తులతో భవనాన్ని నిర్మిస్తున్నారు. ఐకానిక్ టవర్లలో సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాలు రానున్నాయి. వీటి మొత్తం విస్తీర్ణం 68.88 లక్షల చ.అడుగులు. పనులు దక్కించుకున్న గుత్త సంస్థలకు ఇటీవల సీఆర్డీఏ ఎల్‌వోఏలు అందజేసింది. వీటికి కొత్త వ్యవస్థ ద్వారా అందించే శీతలీకరణ ద్వారా దాదాపు 50శాతం మేర విద్యుత్తు ఆదా కావడంతో పాటు వ్యయంలో 20 శాతం వరకు తగ్గనుందని భావిస్తున్నారు.

పోలుకొండ దారి.. పోలేము మరి!

గొంగళ్లమూడి సమీపంలో..

తమిరిశ పాఠశాలకు వెళ్లే దారిలో...

పోలుకొండ పెట్రోలు బంకు వద్ద ..

ఈ దారి చూశారా... ఎంత అధ్వానంగా ఉందో. అడుగడుగునా గుంతలే. రాళ్లు తేలి అంచులు కోసుకుపోయినట్లుగా... చోదకులు రోడ్డు పక్కగా వెళితే పడిపోవడమే. నందివాడ మండలం తమిరిశ నుంచి పోలుకొండ వరకు సుమారు 7 కి.మీ ఇదే పరిస్థితి. వర్షం పడితే చాలు గుంతలన్నీ బయటపడతాయి. భారీ గుంతలతో నిత్యం వందల మంది రాకపోకలు సాగించే ఈ మార్గంలో చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి రోడ్డు వేసేలా చర్యలు తీసుకోవాలని మెరకగూడెం, తమిరిశ, గొంగళ్లమూడి, అనమనమూడి గ్రామస్థులు కోరుతున్నారు. –ఈనాడు, కృష్ణా

www.JANAKULA.IN

అప్పటికప్పుడే దోచేస్తున్నారు..!

ఈనాడు, అమరావతి

సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తుగడ
రుణాల పేరుతో ఖాతాలు ఖాళీ

మనకు తెలియకుండానే మంజూరైన రుణాలను నేరగాళ్లు కొట్టేస్తున్న ఉదంతాలు ఇటీవల నమోదవుతున్నాయి. ఆ సొమ్మును ఇతర ఖాతాలకు దారి మళ్లించి డ్రా చేస్తున్నారు. మన నెట్... మొబైల్ బ్యాంకింగ్ యాప్‌లోకి చొరబడి రుణం కోసం దరఖాస్తు చేసి, ఆ మొత్తాన్ని నిమిషాల్లోనే మళ్లిస్తున్నారు. మీకు రుణం మంజూరైందనీ, కొంత ప్రాసెసింగ్ ఫీజు కట్టాలని చెబుతూ అందినంత దోచేస్తున్నారు. రుణాల పేరుతో బురిడీ కొట్టిస్తూ నిమిషాల్లో కష్టార్జితాన్ని స్వాహా చేస్తున్నారు.

☛ ఓ చిరుద్యోగికి.. బ్యాంకు లోగోను డీపీ పెట్టిన ఓ వాట్సాప్ నెంబరు నుంచి సందేశం వచ్చింది. మీ ఖాతాకు.. పాన్‌కార్డు అప్‌డేట్ చేయాలని ఉంది. అందులోని ఏపీకే లింక్‌ను క్లిక్ చేసి వివరాలు నమోదు చేయాలన్నారు. దీంతో అతను లింక్ నొక్కి ఖాతా, మొబైల్ నెంబరు, డెబిట్ కార్డు పిన్, పాన్ కార్డు వివరాలు నమోదు చేశారు. కాసేపటికే బ్యాంకు ఖాతాలో రూ.11 లక్షలు జమైందని ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. చూసేలోపే 4 లావాదేవీల్లో ఖాతా నుంచి సొమ్ము డెబిట్ అయింది. బ్యాంకుకు వెళ్తే.. వ్యక్తిగత రుణానికి దరఖాస్తు చేశారనీ.. అది వివిధ ఖాతాలకు బదిలీ అయిందన్నారు.

☛ పటమటవాసికి ఓ నెంబరు నుంచి ఫోన్ చేసి.. రూ.6 లక్షలు లోన్ మంజూరైందన్నారు. అతడి మెయిల్‌కు దీని సమాచారమూ పంపారు. ఆ మర్నాడే ఆర్బీఐ పేరుతో మరో మెయిల్ వచ్చింది. మీకు మంజూరైన రుణానికి... రూ.18,950 ఛార్జీలు చెల్లించాలన్నారు. నిజమని నమ్మి.. యూపీఐ ద్వారా చెల్లించాడు. ఇలా వివిధ ఛార్జీల పేరుతో రూ. 12 లక్షలు చెల్లించాడు. అయినా ఇంకా డబ్బు లాగే యత్నం చేయడంతో మోసాన్ని గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు.

ఏజెన్సీల నుంచి వివరాలు తీసుకుంటూ..

బ్యాంకులు.. ఖాతాదారుల లావాదేవీలను, వారి సిబిల్ స్కోర్ ఆధారంగా రుణాలు ఇస్తుంటాయి. ఇటీవల ఖాతాదారులకు తనిఖీలు లేకుండా ఇన్‌స్టంట్‌గా నిమిషాల్లో రుణాలు ఇస్తున్నాయి. సంబంధిత ఖాతాదారుడి స్థాయి మేరకు రుణ మొత్తం ఆమోదిస్తుంటాయి బ్యాంకులు. ఎవరికి ఎంత పరిమితి ఉంది? తదితర వివరాలను మోసగాళ్లు ఏజెన్సీల నుంచి తీసుకుంటున్నారు. వాటి ఆధారంగా ఆ వ్యక్తి నుంచి కొన్ని వివరాలు తీసుకుని వాటితో లాగిన్ అయి, రుణానికి దరఖాస్తు చేస్తున్నారు. ఆ మొత్తం ఖాతాలో పడగానే... వేరే ఖాతాలకు మళ్లిస్తున్నారు.

వలలో పడొద్దు

★ ఖాతాదారుల నుంచి బ్యాంకులు కార్డు నంబరు, సీవీవీ, ఓటీపీ వివరాలు అడగవు. ★ అనుమానం వస్తే బ్యాంకుకు వెళ్లి అడగాలి. ★ అధిక రక్షణ ఉన్న, అధీకృత వెబ్‌సైట్ల నుంచే ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించాలి. ★ వివిధ వెబ్‌సైట్లలోని అనుమానిత లింక్‌లలో మీ ఖాతాల వివరాలు నమోదు చేయొద్దు. ★ రుణం మంజూరు చేసే సంస్థ గురించి క్షుణ్నంగా తెలుసుకోవాలి. రుణానికి ఛార్జీలు కట్టాలనీ, టీడీఎస్ చెల్లించాలని ఆర్‌బీఐ నుంచి నేరుగా వ్యక్తులకు మెయిల్స్ రావు.

పర్యావరణహితంగా రాజధాని నిర్మాణం

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ బ్యాంకు ప్రతినిధుల బృందం పర్యటించింది. నిర్మాణంలో ఉన్న అఖిల భారత సర్వీసు ఉద్యోగులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవన సముదాయాలు, టిడ్కో గృహ సముదాయాలను ప్రతినిధులు పరిశీలించారు. తొలుత విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయంలో సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులతో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పర్యావరణ హితంగా అమరావతిని రూపొందిస్తున్న విధానాలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, స్థానిక యువత, మహిళలకు అందిస్తున్న నైపుణ్య శిక్షణ, నిధుల సమీకరణ, ల్యాండ్ మోనిటైజేషన్ తదితర అంశాలను సీఆర్డీఏ అదనపు కమిషనర్లు జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్, మల్లారపు నవీన్‌లు వివరించారు.

నిర్మాణాలు పరిశీలిస్తున్న బృందం సభ్యులు, సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులు

మద్యం మత్తులో కళాశాల బస్సు డ్రైవర్

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : సుమారు 35 మంది విద్యార్థులు ఉన్న కళాశాల బస్సు వేగంగా వస్తోంది. ఇదేదో తేడాగా ఉందని పోలీసులు ఆపారు. చోదకుడిని బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షిస్తే.. సాధారణం కంటే అయిదు రెట్లు రీడింగ్ నమోదవడంతో ఉలిక్కిపడ్డారు. బస్సును ఆపకపోతే ప్రమాదం జరిగేదని పోలీసులు అభిప్రాయపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి.. ముఖ్యమంత్రి చంద్రబాబు రాక సందర్భంగా మంగళవారం సాయంత్రం విజయవాడ, మహాత్మాగాంధీరోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు. పశువుల ఆసుపత్రి కూడలిలో ట్రాఫిక్ సీఐ బాలమురళీ విధుల్లో ఉన్నారు. మొగల్రాజపురానికి చెందిన ఓ కళాశాల బస్సు వేగంగా వస్తోంది. డ్రైవింగ్ తేడాగా ఉండడంతో పోలీసులు ఆపారు. మద్యం తాగినట్లు అనుమానం రావడంతో డ్రైవర్ శ్రీనివాసరావును కిందకు దింపారు. బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీ చేస్తే రీడింగ్ 151.9 చూపింది. సాధారణంగా 30 వరకు రీడింగ్ అనుమతిస్తారు. శ్రీనివాసరావు రీడింగ్ 5 రెట్లు ఎక్కువ చూపడంతో అంతా ఉలిక్కిపడ్డారు. అంత మత్తులో వాహనం నడపడం కష్టమని పోలీసులు అంటున్నారు. ఆ సమయంలో బస్సులో 35 మంది విద్యార్థులు ఉన్నారు. వెంటనే వారందరినీ కిందకు దించి వేరే బస్సులో పంపించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. బస్సును సీజ్ చేశారు. విజయవాడలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు హెచ్చరించారు.

బ్రీత్ ఎనలైజర్‌లో 151.9 రీడింగ్

డ్రైవర్‌పై కేసు

కృష్ణలంక, న్యూస్‌టుడే: పోలీసులు కళాశాల బస్సు సీజ్ చేసి, మద్యం తాగి వాహనం నడిపినందుకు డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు.

భోజనం బావుందా.. రోజూ ఇలాగే ఉంటుందా?

గూడూరు, న్యూస్‌టుడే: భోజనం బావుందా... రోజూ ఇలాగే ఉంటుందా.. చిక్కీ, రాగిజావ ఇస్తున్నారా అని కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థులను ఆరా తీశారు. మంగళవారం బందరు, పెడన నియోజకవర్గాల్లోని వివిధ గ్రామాల్లో పర్యటించిన ఆయన గూడూరు మండలంలోని కప్పలదొడ్డి జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆయన విద్యార్థులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఏమవుతారు అని కొందరు బాలికలను అడగ్గా డాక్టర్ అవుతామని చెప్పారు. ఆ లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి కృషి చేస్తే అనుకున్నది సాధించవచ్చన్నారు. పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు, పది ఫలితాలు ఎలా వచ్చాయని ఉపాధ్యాయులను కలెక్టర్ ప్రశ్నించారు. పాఠశాలలో 270 మంది విద్యార్థులు ఉన్నారని, పదిలో 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నామని హెచ్‌ఎం సుధారాణి తెలిపారు. బాగా చదివే విద్యార్థులను ఓ కేటగిరీగా వేరుచేసి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ బాలాజీ

కలిసిన మది.. కసిరిన విధి

★ సిగాచీ పరిశ్రమలో పేలుళ్లలో కొత్త జంట దుర్మరణం
★ నెలకిందటే ప్రేమ వివాహం.. అంతలోనే మృత్యుఒడికి

విస్సన్నపేట, గంపలగూడెం, న్యూస్‌టుడే

ఒకేచోట కొలువుదీరారు.. అక్కడే మనసులు కలిశాయి.. ఆప్యాయతలు విరబూశాయి.. మూడు ముళ్లతో.. ఏడడుగులతో... జీవితాంతం కలిసి ఉండాలని భావించారు.. పెద్దలు సమ్మతించకున్నా రిజిస్టర్ మ్యారేజీ చేసుకున్నారు.. పరిణామాలను ఎమ్మెల్యే కొలికపూడికి వివరించగా.. ఆయన పెద్దలతో మాట్లాడి పెళ్లికి ఒప్పించారు. ఇటీవల యువ జంటను.. ఎమ్మెల్యే దంపతులు వారింటికి పిలిచి ఆశీర్వదించారు. అన్యోన్యానికి ప్రతిరూపమైన జంటను చూసి విధికి కన్నుకుట్టిందేమో.. కలిసి జీవించాలనే వారి కలలను ఆదిలోనే చిదిమేసింది. హైదరాబాద్ సమీప పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో సోమవారం జరిగిన పేలుడులో వీరిద్దరూ దుర్మరణం పాలయ్యారు. వెరోసి యువతి రామాల శ్రీరమ్య(25) స్వస్థలం విస్సన్నపేట మండలం పుట్రేలలో విషాదం నెలకొంది.

నిఖిల్‌రెడ్డి, శ్రీరమ్య

ఆరు నెలల పరిచయం.. ప్రేమ.. పుట్రేలకు చెందిన నారయ్య, పద్మ దంపతులు. జ్యోత్స్న, శ్రీరమ్య సంతానం. వీరు కూలి పనులు చేసి కుమార్తెలను చదివించారు. పెద్దకుమార్తె జ్యోత్స్న హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. చిన్న కుమార్తె శ్రీరమ్య తిరుపతిలో ఎమ్మెస్సీ చదివి.. ఆరు నెలల కిందట సిగాచీ పరిశ్రమలో ఉద్యోగంలో చేరింది. అక్కడే కడప జిల్లా జమ్మలమడుగు యువకుడు నిఖిల్‌రెడ్డితో పరిచయం ప్రేమకు దారితీసింది. తొలుత పెద్దలు సమ్మతించకపోవడంతో.. రిజిస్టర్ మ్యారేజీ చేసుకున్నారు. ఆపై వీరు ఎమ్మెల్యే కొలికపూడిని సంప్రదించగా ఆయన చొరవతో.. ఆషాఢం వెళ్లాక ఇద్దరికీ సంప్రదాయ బద్ధంగా పెళ్లి చేయాలని పెద్దలు సంకల్పించారు.

విధి నిర్వహణలోనూ కలిసుండాలని.. సోమవారం ఉదయం 5.30 గంటలకు నిఖిల్‌రెడ్డి, 10 గంటలకు శ్రీరమ్య విధులకు హాజరవ్వాలి. నిఖిల్‌రెడ్డి కోసం శ్రీరమ్య కూడా తన పని గంటలను ముందుకు మార్చుకొని ఉదయం 5.30 గంటలకు హాజరైంది. ఉదయం 9 గంటలకు ప్రమాదం జరగ్గా.. ఇద్దరూ దుర్మరణం పాలయ్యారు. శ్రీరమ్య 10 గంటలకు విధులకు వచ్చినట్లయితే బతికుండేది. మరోవైపు ఎమ్మెల్యే కొలికపూడి మంగళవారం హైదరాబాద్‌లో పరిశ్రమ వద్దకు వెళ్లి వివరాలు ఆరా తీసి.. శ్రీరమ్య కుటుంబీకులను పరామర్శించి..అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

తల్లడిల్లిన తల్లిదండ్రులు.. 'నోట మాట రావడంలేదు.. ఏం చెప్పమంటారు.. పాతికేళ్లుగా ప్రేమగా పెంచుకున్న బిడ్డ మమ్మల్ని అన్యాయం చేసి వెళ్లిపోయిందని' తల్లి పద్మ విలపించింది. 'ఇద్దరు ఆడపిల్లలైనా.. మగపిల్లలుగానే భావించి చదివించా. కూలీ పనులకు వెళ్లొచ్చి అలసిపోయి.. బిడ్డతో మాట్లాడక పది రోజులైంది. సోమవారం మాట్లాడాలని నాలుగు సార్లు ఫోన్ చేసినా తీయలేదు. మంగళవారమూ చేశాను. ఈలోపే ప్రమాదంలో చనిపోయినట్లు చెప్పడంతో తట్టుకోలేకపోతున్నా. చేతికొచ్చిన బిడ్డ బాగా చూసుకుంటుందని సంబరపడేలోపే వెళ్లిపోయిందని' తండ్రి నారయ్య బోరున విలపించాడు. మరో నెల రోజుల్లో పెళ్లిపీటలు ఎక్కాల్సిన బిడ్డ... పాడె ఎక్కబోతోందని బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. మంగళవారం పోస్టుమార్టం అయ్యాక.. శ్రీరమ్య మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

సంస్మరణ సభ

బెజవాడ రాజారావు హైస్కూలు సహవ్యవస్థాపకులుగా, SKPVV హిందూ హైస్కూలు గ్రేడ్ 1 తెలుగు పండిట్‌గా విద్యావ్యాప్తికి ఎనలేని కృషిచేసి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల అభ్యున్నతికి తోడ్పాటు అందించిన ...

కీ.శే. బెజవాడ కనకదుర్గా వరలక్ష్మి గారు
జననం: 18-2-1946
మరణం: 22-6-2025

భర్త: బెజవాడ రాజారావు
Cell: 94402 80263, 89859 17897
కుమారుడు: శ్యామ్ ప్రకాష్
కోడలు: లక్ష్మీప్రసన్న
కుమార్తె: మధులత
అల్లుడు: జొన్నలగడ్డ శ్రీరామ శివప్రసాదరావు

సంస్మరణ సభ: ది. 2-7-2025 బుధవారం ఉదయం11 గం.లకు బెజవాడ రాజారావు హైస్కూలు, అరవింద వీధి, విద్యాధరపురం, విజయవాడ-12 నందు జరుగును.

(c) eenadu

ఈసురోమని పనులు..ఊతమిస్తే పూర్తయ్యేను..

వసతిగృహాల్లో తాండవిస్తున్న సమస్యలు

న్యూస్‌టుడే, కలెక్టరేట్ (మచిలీపట్నం)

నిరుపేద విద్యార్థులు ఉండే సంక్షేమ వసతిగృహాల మరమ్మతుల్లో జాప్యం చోటుచేసుకుంటోంది. ఫలితంగా వివిధ వసతిగృహాల్లో విద్యార్థులు సమస్యలు, అసౌకర్యాలతోనే సహవాసం చేయాల్సి వస్తోంది. విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే అన్ని వసతిగృహాల్లో మరమ్మతులు పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో గతేడాది చివర్లోనే అధికారులు టెండర్ల ప్రక్రియ పూర్తి చేశారు. పూర్తి చేసిన పనులకు బిల్లుల చెల్లింపు విషయంలో చోటుచేసుకున్న జాప్యం పనుల పురోగతిపై పడడంతో విద్యార్థులకు అవస్థలు తప్పడం లేదు.

☛ వైకాపా పాలనలో ఐదేళ్ల పాటు ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాల నిర్వహణ పూర్తిగా గాలి కొదిలేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక మరుగుదొడ్లకు మరమ్మతులు, తాగునీటి సౌకర్యం, దోమల నియంత్రణ కోసం కిటికీలు, డోర్లకు మెష్‌లు, ఫ్యాన్లు, బల్బుల ఏర్పాటు, భవనాలకు రంగులతో పాటు ఇతర అవసరమైన పనులు చేపట్టాలని ఆదేశించింది. దీంతో గతేడాది అక్టోబరులో రాష్ట్ర విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(ఏపీఈడబ్ల్యూఐడీసీ) టెండర్లు పిలిచింది.

మంజూరు రూ.8.50 కోట్లు..

చెల్లింపులు రూ.5.94 లక్షలు

● జిల్లాలో ఎస్సీ, బీసీ, ఎస్టీలకు సంబంధించి 83 సంక్షేమ వసతిగృహాలు ఉన్నాయి. దాదాపు అన్నింటిలో అవసరం మేరకు మౌలిక వసతులు లేక, వార్షిక నిర్వహణ లేక శిథిల స్థితికి చేరువ అవుతున్నాయి. వీటికి రెండు విడతలుగా మరమ్మతులు నిర్వహించేందుకు రూ.8.50 కోట్ల డీఎంఎఫ్‌టీ నిధులు మంజూరు చేశారు.

● మొదటి దశలో గుర్తించిన 47 పనుల్లో అనుకున్న సమయానికి పూర్తిచేయని 30 పనులు అధికారులు రద్దు చేయగా మిగిలిన 17 పూర్తయ్యాయి. రెండో దశలో 59 పనులకు టెండర్లు పిలిచారు. వీటిలో 47 పనులను ప్రారంభించిన గుత్తేదారులు ఇప్పటివరకూ 31 పూర్తి చేశారు. రెండు దశల్లో పూర్తి చేసిన పనులకు సంబంధించి ఒక్క బిల్లు నిమిత్తం రూ.5.94 లక్షలు మాత్రమే విడుదల చేశారు.

● బిల్లుల చెల్లింపులో జాప్యంతో ఒకటికి మించి పనులు దక్కించుకున్న గుత్తేదారులు పెద్ద మొత్తంలో పెట్టుబడి పెడితే వడ్డీల రూపంలో నష్టపోవాల్సి వస్తుందనే భయంతో వాటిని నిలిపివేశారు. మరోపక్క భవనాల మరమ్మతులు పూర్తి చేయాలని స్థానిక ప్రజాప్రతినిధులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశిస్తున్నా పురోగతి నామమాత్రంగానే ఉంది. తమ బిడ్డలు శిథిల భవనాల్లోనే ఉండాల్సిన పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు తక్షణం పనులు పూర్తి చేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పనులు పూర్తికాని ఎస్సీ బాలుర హాస్టల్

కాటూరు పొలాల్లో ప్రమాదకరంగా..

మరోచోట ఇలా..

ఏ నిమిషానికి.. ఏది కూలునో?!

ఖరీఫ్ సీజన్ మొదలైంది. రైతులు దుక్కి దున్ని పంటలు వేసేందుకు సిద్ధం అవుతున్నారు. ఉయ్యూరు మండలం కాటూరు సమీపంలో పొలాల్లో కరెంటు స్తంభాలు ఒరిగి ప్రమాదకరంగా ఉండటంతో ఆందోళన చెందుతున్నారు. కొన్నిచోట్ల పూర్తిగా ఒకవైపు కిందకు వంగి ఎప్పుడు మీద పడతాయో తెలియకుంది. అధికారులు స్పందించి వెంటనే స్తంభాలను సరిచేయాలని కోరుతున్నారు. - ఈనాడు, కృష్ణా

నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

మచిలీపట్నం (కోనేరు సెంటర్), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణం రద్దు చేయాలని కార్మిక, రైతు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుట్టాయిపేటలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఆయా పక్షాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రమాదేవి, సీఐటీయూ జిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, ఎల్ఐసీ యూనియన్ డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిషోర్ కుమార్ తదితరులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీరుపై ధ్వజమెత్తారు. ఎన్నో పోరాటాల ద్వారా దశాబ్దాల కిందట సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం అమానుషమని పేర్కొన్నారు. 8గంటల పని విధానం స్థానంలో 10 గంటల పని, రాత్రి షిఫ్టుల్లోనూ మహిళలు పనిచేసే విధంగా పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలు సవరించడం హేయమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే విధానం మానుకోవాలని కోరారు. పాత కార్మిక చట్టాలను అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో ఈ నెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను అన్ని వర్గాలు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వివిధ కార్మిక పక్షాల నాయకులు దుర్గారావు, శీలం నారాయణ, కేవీ గోపాలరావు, పంచకర్ల రంగారావు, కొడాలి శర్మ, సీహెచ్ రాజేష్ తదితరులు సమావేశంలో ప్రసంగించారు.

సమావేశంలో మాట్లాడుతున్న రమాదేవి

మౌలిక వసతుల కల్పనపై తక్షణ చర్యలు

గూడూరు, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్ (గ్రామీణ్)లో భాగంగా జిల్లాలో గుర్తించిన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన గూడూరు మండలం లేళ్లగరువు గ్రామంలో పర్యటించి ప్రభుత్వ పాఠశాలలు, ఇతర సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అన్ని వసతులు ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. ప్రార్థనా మందిరాల ప్రాంగణాల్లో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి మందిరం వద్ద తడి, పొడి చెత్త బుట్టలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఇంటి నుంచి సక్రమంగా చెత్త సేకరించాలన్నారు. చెత్త ఎలా తరలిస్తున్నారు..ఎన్ని రోజులకోసారి తరలిస్తున్నారని పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించి సంబంధిత రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన చెక్‌లిస్ట్ ప్రకారం అన్ని సదుపాయాలు కల్పించాలని, ఇది చాలా ముఖ్యమన్న విషయాన్ని గుర్తించాలన్నారు. పలువురు స్థానికులు తమకు పింఛను మంజూరు చేయాలని కోరగా ప్రభుత్వం ప్రకటన విడుదల చేసిన తరవాత దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తహసీల్దారు రాజ్యలక్ష్మి, ఎంపీడీవో కేవీ రామకృష్ణ, గ్రామీణ నీటిసరఫరా విభాగ ఈఈ నటరాజ్, డీఎల్‌డీవో పద్మావతి, డీఎల్‌పీవో రజావుల్లా, సర్పంచి మానస పాల్గొన్నారు.

ఇగ్నో రీజినల్ డైరెక్టర్ బాధ్యతల స్వీకరణ

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇగ్నో విజయవాడ కేంద్రం రీజినల్ డైరెక్టర్‌గా డాక్టర్ కె.సుమలత మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఉన్న రీజినల్ డైరెక్టర్ డాక్టర్ డీఆర్ శర్మ సోమవారం సాయంత్రం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.సుమలత మాట్లాడుతూ.. ప్రాంతీయ కేంద్రం పరిధిలోని విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. దూర విద్యను ఎక్కువ మందికి చేరువ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. బాధ్యతలు చేపట్టిన సుమలతకు డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ ప్రసాద్‌బాబు, శరత్‌చంద్ర, అసిస్టెంట్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ మమత, డిప్యూటీ రిజిస్ట్రార్ బాలచందర్, ఇగ్నో సిబ్బంది అభినందనలు తెలిపారు.

డాక్టర్ కె.సుమలత

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -90 రిటైల్ ధర 112 చికెన్ విత్ స్కిన్ - 162, చికెన్ స్కిన్‌లెస్ - 185.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 96, 104, 115 చికెన్ విత్ స్కిన్ - 184 చికెన్ స్కిన్‌లెస్ - 194.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 590 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

సాంకేతికాధికారుల బాధ్యతల స్వీకరణ

ఎన్టీఆర్ కలెక్టరేట్: ప్రతిష్ఠాత్మకమైన జలవనరుల శాఖ విజయవాడ సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్లలో సాంకేతికాధికారులు (టెక్నికల్ ఆఫీసర్లు) మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని కేసీ డివిజన్‌కు కె.పాండురంగారావు, కేఈ డివిజన్‌కు ఆర్.అమరేశ్వరరావు, ప్రత్యేక డివిజన్‌కు సి.హెచ్.కోటేశ్వరరావు, కృష్ణా జిల్లా గుడివాడలోని డ్రైనేజీ డివిజన్‌కు కె.రాము నియమితులవగా, వారు బాధ్యతలు చేపట్టారు. వీరిని ఏపీ ఎన్జీవో నగర కార్యదర్శి షేక్ నజీరుద్దీన్, పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు అభినందించారు.

ఆలయానికి రూ.లక్ష విరాళం

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీసత్యదేవుని, గంగానమ్మ ఆలయాల పునర్నిర్మాణం నిమిత్తం దివంగత తంగిరాల సీతారామాంజనేయశాస్త్రి, శ్యామలాంబ దంపతుల జ్ఞాపకార్థం కుమారుడు, ఎన్నారై శివరామకృష్ణ రూ.లక్ష విరాళం ఆలయ నిర్వాహకులకు మంగళవారం అందజేశారు.

నిత్యాన్నదాన పథకానికి రూ.50,116 వితరణ

మోపిదేవి, న్యూస్‌టుడే: అంబేడ్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఊబలంకకు చెందిన కొవ్వూరి రామకృష్ణారెడ్డి-ఉమారాజశ్రీ దంపతులు మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయ నిత్యాన్నదాన పథకానికి మంగళవారం రూ.50,116 వితరణ చేశారు. ఈ మొత్తాన్ని ఆలయ ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావుకు అందించారు.

'ప్రభుత్వంపై బురద చల్లేందుకే వైకాపా సర్పంచి పెట్రోల్ డ్రామా'

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకే వైకాపా సర్పంచి పెట్రోల్ డ్రామా ఆడారని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి పేర్కొన్నారు. తోట్లవల్లూరులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంట్రాక్టర్లకు డబ్బులు చెల్లించకుండా నానా ఇబ్బందులు గురిచేయడం వల్ల 50 మంది ఆత్మహత్య చేసుకున్నారని, చాలామంది విలువైన ఆస్తులు పోగొట్టుకున్నారని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పార్టీలకు అతీతంగా ప్రతి గుత్తేదారుకు డబ్బులు చెల్లించుకుంటూ వస్తోందన్నారు. తోట్లవల్లూరు మండలంలో జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు చాలా వరకు వైకాపాకు చెందిన వారే ఉన్నారని తెలిపారు. వైకాపా ప్రభుత్వంలో మండల పరిషత్తు మీ చేతిలోనే ఉన్నప్పుడు చేసిన పనులకు బిల్లులు ఎందుకు పెట్టుకోలేక పోయారని ప్రశ్నించారు. వైకాపా ప్రభుత్వంలో అధికారులను సైతం లెక్క చేయకుండా మీ ఇష్టానుసారం ఎలాంటి తీర్మానాలు, అంచనాలు లేకుండా పనులు చేశారని వెంకటగురుమూర్తి పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోనే ఉండగానే గుర్విందపల్లి సర్పంచి ఉదయభాస్కర్ గ్రామ పంచాయతీ పనులు పూర్తిచేసి మాజీ ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ చేత ప్రారంభోత్సవం చేసిన సంగతి మరచిపోయారేమో గుర్తుచేసుకోండని అన్నారు. అప్పటి అధికారులు గ్రామ పంచాయతీకి సంబంధించి బిల్లులన్నీ చెల్లించామని చెబుతున్నారని తెలిపారు. బొడ్డపాడు సర్పంచి మూడే శివశంకర్, తెదేపా నాయకుల తటుకూరి రమణ, వల్లూరు రాంబాబు పాల్గొన్నారు.

దుర్గమ్మ భక్తులకు మెరుగైన ఏర్పాట్లు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఆషాడ సారె, దసరా ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని దుర్గమ్మ భక్తుల సౌకర్యార్థం గతం కంటే మెరుగైన ఏర్పాట్లు చేయనున్నట్లు సీపీ రాజశేఖరబాబు తెలిపారు. దుర్గగుడి ఈవో శీనానాయక్, ఏడీసీపీ రామకృష్ణ, ఏసీపీ దుర్గారావులతో కలిసి దసరా ఉత్సవాలకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను క్షేత్రస్థాయిలో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థానం తరపున భక్తులకు కల్పించిన సౌకర్యాలను ఈవో శీనానాయక్ సీపీకి వివరించారు. అనంతరం కుమ్మరిపాలెం సెంటర్‌లోని తితిదే స్థలం, సీతమ్మ వారి పాదాల ఘాట్, రైల్వేస్టేషన్ ప్రాంతాలను పరిశీలించారు. కనకదుర్గానగర్, అర్జున వీధి, రథం సెంటర్‌లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకున్న చర్యలను సీపీ పరిశీలించారు.

శాస్త్రోక్తంగా వారాహి నవరాత్రోత్సవాలు..

లోక కల్యాణార్థం ఇంద్రకీలాద్రిపై వారాహి నవరాత్రోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు ఈవో శీనానాయక్ తెలిపారు. గత నెల 26న ప్రారంభమైన వారాహి ప్రత్యేక పూజలు.. ఈ నెల 4న పూర్ణాహుతితో ముగుస్తాయని పేర్కొన్నారు. భక్తులతో సంబంధం లేకుండా పంచ వారాహి మంత్రాలతో జప, తర్పణ హోమాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ NTR జిల్లా, విజయవాడ అర్బన్, 4-1-22, బంగారయ్య కొట్టు, కొత్తపేట, కాపురస్తులు శ్రీ బాల్హా సాంబశివరావు S/o గురవయ్య గారు మాకిచ్చిన సంజాయిషీపై యావన్మందికీ ఈ ప్రకటన ద్వారా తెలియజేయునదేమనగా.

మా క్లయింట్ ఈ దిగువ షెడ్యులు దాఖలా స్థిరాస్తిని శ్రీమతి తిరుమలరాజు రాజ్యలక్ష్మి Age : 59, W/o రవీంద్రనాథ్, N.T.R. జిల్లా, విజయవాడ, ముత్యాలంపాడు, G.S.రాజు వీధి, డోర్ No: 23-15-12రు, వార్ల వద్ద నుండి కొనుగోలు చేయుటకు ఒప్పందం కుదుర్చుకొనియున్నారు.

ఈ విషయంలో ఎవరికైనా సదరు ఈ షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు కానీ, లీజులు కానీ, అప్పులు గాని ఏమైనా యున్న యెడల ఈ ప్రకటన వెలువడిన ఏడు రోజుల లోపల ఈ దిగువ షెడ్యూలు పేర్కొన్న అడ్వకేట్ వారికి వారి యొక్క అభ్యంతరములు కానీ, క్లయిములు గాని, తెలియపరచగలరని తెలియజేయుచున్నాము. సదరు గడువు లోపల ఎవరి వద్ద నుండి ఎటువంటి అభ్యంతరములు రాని యెడల మా క్లయింట్ ఒప్పందం ప్రకారం ఈ దిగువ దాఖలా ఆస్తిని కొనుగోలు చేయుదురు అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: N.T.R. జిల్లా, విజయవాడ రూరల్ మండలం, అంబాపురం గ్రామ పంచాయతీలో R.S. No : 35-3రు దాఖలా య. 0.22బ్లున్నూ మరియు R.S. No: 36-1రు, దాఖలా య.0.28బ్లున్నూ వెరశి భూమిపై ఏక ఖండముగా యున్న య.0.50.బ్లు వ్యవసాయ భూమిలో దక్షిణ భాగములో మేము కొనుగోలు ఒప్పందం చేసిన య.0.20 సెంట్ల భూమికి తిరుమలరాజు రాజ్యలక్ష్మి గారు తెలియ చేసిన **హద్దులు : తూర్పు :** ఇతరుల వ్యవసాయ భూమి, **దక్షిణం :** వలివర్తి అన్నపూర్ణ గారు విక్రయించిన వ్యవసాయ భూమి, **పడమర :** 33 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** రాజ్యలక్ష్మి గారి మిగతా య.0.30. సెంట్ల వ్యవసాయ భూమి.

POTHINA GAGAN KARTHIK
Advocate, High Court of A.P
D No. 3-1-325, 2nd Floor Naveen Nithin Building,
3rd Lane (Right), Mithilanagar, Vijayawada-520 012
Ph : 98487 62345

నూజివీడులోనే శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ పీయూసీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లకు చెందిన పీయూసీ తరగతులను నూజివీడు క్యాంపస్‌లోనే నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఇక్కడి క్యాంపస్‌లో వసతి గృహాలు, తరగతి గదులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పలు వసతి గృహాలను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు. గతంలో ఇక్కడ ఉన్న శ్రీకాకుళం ఇంజినీరింగ్ విభాగాన్ని శ్రీకాకుళం క్యాంపస్‌కు తరలించేందుకు నిర్ణయించారు. 2, 3 తేదీల్లో శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు, 4, 5 తేదీల్లో ఒంగోలు క్యాంపస్ విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియను నూజివీడులోనే నిర్వహిస్తారు. గైర్హాజరైన విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని రెండో కౌన్సెలింగ్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే జులై 14 నుంచి తరగతులు ప్రారంభిస్తామని రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ ప్రకటించారు.

చర్చిలకు భద్రత కల్పించాలి

పామర్రు, న్యూస్‌టుడే: ప్రభుత్వం చర్చిలకు భద్రత కల్పించాలని ఏపీ సంక్షేమ సంఘ అధ్యక్షుడు కొల్లాబత్తుల సాల్మన్‌రాజు అన్నారు. మంగళవారం చాట్లవానిపురంలోని విజన్‌లైఫ్ సెంటరులో నిర్వహించిన పీటీపీఎఫ్ సదస్సులో పాల్గొని మాట్లాడారు. చర్చిలపై జరుగుతున్న దాడులు అరికట్టాలని, క్రైస్తవుల శ్మశాన వాటికలకు స్థలం కేటాయించాలన్నారు. ఎబినేజర్, కె.రవి, సత్యకుమార్, శ్యామ్యూల్, ఎం.శ్యామ్యూల్, ఎం.చంటిబాబు, వి.ఆదాము, కె.సునీల్, తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్ఆర్ వెళ్లే సర్వే నంబర్ల పరిశీలన

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే : తోట్లవల్లూరు మండలం బొడ్డపాడు, చినపులిపాక, నార్తువల్లూరు, సౌత్‌వల్లూరు ప్రాంతాల్లో నుంచి ఓఆర్ఆర్ బైపాస్ వెళ్లనుంది. ఈ నేపథ్యంలో ఆ గ్రామాల్లో సర్వే నంబర్లను ఎన్‌హెచ్ అధికారులు జె.శ్రీనివాస్, తదితరులు పరిశీలించారని తహసీల్దార్ ఎం.కుసుమకుమారి మంగళవారం తెలిపారు. మండలంలో ఓఆర్ఆర్ వెళ్లే రూట్ మ్యాప్ పరిశీలించారని తెలిపారు.

25 ఏళ్లు.. 25 పుస్తకావిష్కరణలు

www.JANAKULA.IN

బి.వి.పట్టాభిరామ్‌కు విజయవాడ పుస్తక మహోత్సవంతో అనుబంధం

విజయవాడ (గవర్నర్‌పేట) : ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, రచయిత, హిప్నాటిస్ట్ డాక్టర్ బి.వి.పట్టాభిరామ్‌కు విజయవాడ పుస్తక మహోత్సవంతో చక్కని అనుబంధం ఉంది. 35 సంవత్సరాల విజయవాడ పుస్తక మహోత్సవ చరిత్రలో.. వరుసగా 25 పుస్తక మహోత్సవాలకు విచ్చేశారు. దీనికోసమే ప్రత్యేకంగా ఆయన ఏటా ఒక కొత్త పుస్తకాన్ని రాసేవారు. ప్రధానంగా యువత కోసం రాసిన పుస్తకాలు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చాయి. ఆయన పుస్తకావిష్కరణ లేని సంవత్సరం లేదంటే అతిశయోక్తి కాదంటున్నారు నిర్వాహకులు. 25 సంవత్సరాల పాటు వచ్చి తన పుస్తకాలను ఆవిష్కరించారు. యువత కోసం ప్రత్యేకమైన ఉపన్యాసాలు ఇచ్చేవారు. మంత్రముగ్ధమైన తన మాటలతో ఎంతో మందిలో మార్పు తీసుకువచ్చారు. కళాశాల విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ఆయన ప్రసంగాలు వినడానికే పుస్తక మహోత్సవానికి వచ్చేవారు కోకొల్లలు. సాహిత్య వేదిక ప్రాంగణం కిటకిటలాడిపోయేది. పట్టాభిరామ్‌కు విజయవాడలో అనేక మంది అభిమానులు ఉన్నారు. జనవరి 4వ తేదీ ఆయనకు ప్రత్యేకమైన తేదీ. ఆ రోజే తన పుస్తకాలను ఆవిష్కరించేవారు.

పుస్తక మహోత్సవ కమిటీ ప్రగాఢ సంతాపం.. డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ ఆకస్మిక మరణంపై విజయవాడ పుస్తక మహోత్సవ కమిటీ ప్రగాఢ సంతాపం తెలిపింది. ఆయన మరణంతో విజయవాడ పుస్తక మహోత్సవం ఒక మంచి రచయితను, వక్తను, వ్యక్తిత్వ వికాస నిపుణుడిని కోల్పోయిందని కమిటీ అధ్యక్షుడు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి మనోహర్‌నాయుడు పేర్కొన్నారు. ఆయన మరణం తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు కమిటీ తరఫున సానుభూతి తెలియజేశారు.

నెలాఖరు వరకు విద్యుత్తు ఆధునికీకరణ పనులు

చల్లపల్లి, గుడివాడ: ఏపీ ట్రాన్స్‌కో 220కేవీ నున్న-గుడివాడ ట్రాన్స్‌మిషన్ లైను ఆధునికీరణలో భాగంగా 2వ తేదీ నుంచి 31వ తేదీ వరకు సాంకేతిక మరమ్మతులు నిర్వహించనున్నట్లు ఉయ్యూరు ఈఈ కృష్ణానాయక్, చల్లపల్లి డీఈ పులి శివనాగేశ్వరరావులు మంగళవారం తెలిపారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 6 వరకు పనులు చేయనున్నట్లు పేర్కొన్నారు. గుడివాడ ఉపకేంద్రం 220 కేవీలో ఒక సర్క్యూట్ సరఫరా తాత్కాలికంగా నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు మాత్రం 220 కేవీ గుడివాడ ఉపకేంద్రం, 132 కేవీ పామర్రు, మచిలీపట్నం, అవనిగడ్డ, చిగురుకోట ఉపకేంద్రాల పరిధిలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు సహకరించాలని వారు కోరారు.

వేధింపులు భరించలేక కొడుకుని చెక్కతో కొట్టి చంపిన తండ్రి

జగ్గయ్యపేట గ్రామీణం: పున్నామ నరకం నుంచి తప్పిస్తాడనుకున్న కొడుకు మద్యానికి బానిసై బతికుండగానే నరకం చూపిస్తుంటే. . ఆ వేధింపులు భరించలేక తండ్రి చెక్కతో కొట్టడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. ఈ ఘటన షేర్‌మహమ్మద్‌పేటలో చోటుచేసుకుంది. ఎస్ఐ సూర్యశ్రీనివాస్ కథనం ప్రకారం.. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహమ్మద్‌పేట గ్రామానికి చెందిన గోళ్ల వెంకటనారాయణ(35) లారీ డ్రైవర్. 15 ఏళ్ల క్రితం భద్రాద్రికొత్తగూడెం జిల్లా చండ్రుగొండ మండలంలోని రావికంపాడుకు చెందిన కృష్ణవేణితో వివాహమైంది. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. నిత్యం మద్యం తాగి వచ్చి గొడవ చేస్తుండడంతో విసుగు చెందిన భార్య అయిదేళ్ల క్రితం పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. మద్యానికి బానిసైన వెంకటనారాయణ కొన్ని రోజులుగా తాగి వచ్చి తల్లిదండ్రులను హింసిస్తున్నాడు. సోమవారం రాత్రి సమయంతో కూడా బాగా తాగి వచ్చి డబ్బులు ఇవ్వాలని తల్లిదండ్రులపై దౌర్జన్యానికి దిగాడు. ఈ క్రమంలో వాగ్వాదం, తోపులాట జరిగి తండ్రి కృష్ణ.. కొడుకును చెక్క మొద్దుతో బలంగా కొట్టడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. మృతుడి తల్లి నాగేంద్ర మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గోళ్ల వెంకట నారాయణ (పాత చిత్రం)

టైపు పరీక్షలు ఆగస్టులో నిర్వహించండి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ప్రభుత్వం జులైలో నిర్వహించే టైపు, షార్ట్‌హ్యాండ్ పరీక్షలను రెండు వారాల పాటు వాయిదా వేసి ఆగస్టులో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ టైప్ అండ్ షార్ట్‌హ్యాండ్ ఇన్‌స్టిట్యూషన్స్ అసోసియేషన్ (ఏపీటీఎస్ఐఏ) రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాములు కోరారు. దీనిపై విద్యాశాఖా మంత్రి నారా లోకేశ్‌కు లేఖ రాసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్‌హ్యాండ్ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న తర్వాత విద్యార్థులకు శిక్షణ నిమిత్తం 40 రోజులు సమయం అవసరమన్నారు. సాధారణంగా ఆగస్టు నెలాఖరు లేదా సెప్టెంబరు మొదటి వారంలో పరీక్షలు నిర్వహించేవారని తెలిపారు. అలా కాకుండా ఈ ఏడాది జులై 12, 13 తేదీల్లో షార్ట్‌హ్యాండ్, 26, 27 తేదీల్లో టైపు పరీక్షలు నిర్వహించేందుకు స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌బీటీఈటీ) సిద్ధమవుతోందన్నారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

ది కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమితి లిమిటెడ్
పాల ఉత్పత్తుల కర్మాగారము, విజయవాడ.
(రిజిష్టర్డ్ నెం. 2001/355)

టెండరు నోటీసు నెం.2546/S6 - 2025, ది.01.07.2025

విజయ పాలు మరియు పాల పదార్థముల రవాణా మరియు పంపిణీ కొరకు పంపిణీదారులు కావలెను:

విజయవాడ పాల ఫ్యాక్టరీ ఆవరణ నుండి పాలు పాల పదార్థములను డెలివరీ తీసుకుని విజయవాడ పట్టణములో మరియు పరిసర ప్రాంతములలోని **48** రూట్లలోను మరియు విజయవాడ పాల ఫ్యాక్టరీ నుండి రూరల్ ప్రాంతాలైన జగ్గయ్యపేట, నూజివీడు, తిరువూరు, జక్కంపూడి, మంగళగిరి, అమరావతి, తెనాలి, గుంటూరు, చీరాల, ఒంగోలు పరిసర ప్రాంతముల నందు **17** రూట్లలో గల విజయ పాల విక్రయ కేంద్రాలకు విజయ పాలు మరియు పాల పదార్థములు **మూడు (3)** సంవత్సరముల కాలముకు ఉదయం మరియు సాయంత్రం వేళలందు లీటరు / కేజి రేటు ప్రాతిపదికపై ఇన్సులేటెడ్ / రిఫ్రిజిరేటెడ్ వాహనముల ద్వారా రవాణా మరియు పంపిణీ చేయుటకు రూట్ల వారీగా ఆసక్తి గల పంపిణీదారుల నుండి సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. దీనికి సంబంధించి పూర్తి వివరములు మేనేజింగ్ డైరెక్టర్, పాల ఉత్పత్తుల కర్మాగారము, విజయవాడ వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

1.	రవాణా మరియు పంపిణీ కాల పరిమితి	**మూడు (3) సంవత్సరములు** **01-09-2025 నుండి 31-08-2028**
2.	టెండరు షెడ్యూలు ధర ఒక్కంటికి (ప్రతి రూటుకు ఒక టెండరు షెడ్యూలు)	రూ.2,000 = 00
3.	టెండరు షెడ్యూలు ఇవ్వబడు కాలము	**ది.02-07-2025 నుండి 12-07-2025** ఆఫీసు పనిచేయు అన్ని దినములలో ఉ॥గం॥10-30 ని॥ల నుండి సా॥ గం॥ 04.00ల వరకు
4.	సీలు వేయబడిన టెండర్లు తీసుకొను సమయం	**ది.02-07-2025 నుండి 14-07-2025 మధ్యాహ్నం గం॥01.00ల వరకు** మరియు **ది.14-07-2025 మధ్యాహ్నం గం॥03.00ల నుండి** టెక్నికల్ టెండరు దాఖలు పరిశీలన
5.	సీలు వేయబడిన రేటు బిడ్ టెండర్లు తెరవబడు సమయం	విజయవాడ లోకల్ **48** రూట్లు మరియు విజయవాడ రూరల్ **17** రూట్లు (పాలు, పాల పదార్థములకు సంబంధించినవి) **ది.15-07-2025 ఉ॥ గం॥10.30ని॥లకు** పాల ఉత్పత్తుల కర్మాగారము, విజయవాడ.
6.	ఎర్నెస్టు మనీ డిపాజిట్ (EMD)	పాలు మరియు పాల పదార్థముల రవాణా మరియు పంపిణీ కొరకు ఒక్కొక్క రూటునకు రూ.25,000/- లు చొప్పున **THE KDMPMACU LTD** విజయవాడ వారికి డి.డి రూపములో చెల్లించవలెను.

పాలు మరియు పాల పదార్థముల రవాణా మరియు పంపిణి కొరకు 2018 ఆపైన మోడల్ గల వాహనములకు మాత్రమే "టెండరు షెడ్యూలు" ఇవ్వబడును. 2018 ముందు మోడల్ గల వాహనములు అనుమతించబడవు.

టెండరు షెడ్యూలు కొనుగోలు చేయు సమయమున వాహనము యొక్క ఒరిజినల్ "సి" సర్టిఫికెట్ ను తప్పనిసరిగా చూపించవలెను. వాహనము మోడలు, కెపాసిటీ తగు విధముగా ఉన్నవని సర్టిపై చేసిన పిమ్మట మాత్రమే టెండరు షెడ్యూలు కొనుగోలు చేయవలెను. వాహనము ఎవరి పేరుతో రిజిష్టరు చేయబడి ఉన్నదో వారు మాత్రమే టెండరు షెడ్యూలు కొనుగోలు చేసి ఆ వాహనమును రూటునందు పెట్టవలెను.

ప్రస్తుతం రవాణా వాహనము లేకుండా టెండరులో పాల్గొనదలచిన వారు పాలు, పాల పదార్థములను రవాణా చేయుటకు రూటు ఒక్కింటికి రూ.1,00,000/-లు చొప్పున ఎర్నెస్టు మనీ డిపాజిట్ (EMD) చెల్లించవలెను.

ప్రతి టెండరు దారుడు తమ రెండు రకాల టెండర్లను విడి విడిగా సీల్డ్ కవర్ల ద్వారా (01. టెక్నికల్ వివరములు దాఖలు, 02.రేటు దాఖలు) సమితి కార్యాలయము నందు ఏర్పాటు చేసిన రెండు బాక్సులలో వేయవలెను.

టెక్నికల్ వివరములు : 01. వెహికల్ పర్మిట్, 02. ఫిట్‌నెస్ సర్టిఫికెట్, 03. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, 04. వాయు కాలుష్యం సర్టిఫికెట్, 05. ఇన్సూరెన్సు సర్టిఫికెట్, 06. FSSAI సర్టిఫికెట్.

రేటు బిడ్ : రూట్ ప్రకారము రేటు ఒక లీటరు / కేజి కి

గమనిక : టెండర్లలో పాల్గొనదలచిన వారికి సమితితో ఎటువంటి బకాయిలు ఉండకూడదు. బకాయిలు ఉన్న టెండర్ దారుల టెండర్లు తిరస్కరించబడును.

టెండరు ఏ కారణము తెలుపకయే వాయిదా వేయుటకు లేదా రద్దు పరచుటకు సమితి మేనేజింగ్ డైరెక్టర్ వారు సర్వహక్కులు కలిగియున్నారు.

సం/- మేనేజింగ్ డైరెక్టర్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర : ✆ 87907 41166.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. విజయవాడ: శ్రీ శరణు లాడ్జి, పాత బస్టాండ్ ఎదురుగా, బందర్ రోడ్, ప్రతీ నెల 2, 16 తేదీల్లో మందులు.

PERSONAL CLASSIFIEDS

MISSING

కనబడుటలేదు
ఆచూకీ తెలిపిన వారికి Rs. 1,00,000/-



ఎరుపు - తెలుపు చారల టీ షర్ట్, నలుపు రంగు ప్యాంట్ ధరించినాడు
బి.బాలాజి, పాల్వంచ
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
Cell: 63055 16767, 98485 57574, 90149 32861

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA. వృద్ధులకు, పేషంట్ల సేవలకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F పర్యవేక్షకు మీ ఇంటికి పంపగలము. ✆ 95052 76677, 82474 49036.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

REAL ESTATE

FLAT FOR SALE

అశోక్‌నగర్ బందరు రోడ్డుకి అతి సమీపమున పప్పుల మిల్లు బస్టాప్ నందు నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. ✆ 73829 81107.

VJA ఎనికేపాడు NH పేస్ SBI దగ్గర Jeep షోరూమ్ ప్రక్కన రిలయన్స్ కృష్ణ గ్రాండియర్ 4వ ఫ్లోర్ 3BHK (2376 చ॥అ॥) ఫ్లాట్ Ready to Occupy. ✆ 90000 09927.

PLOT FOR SALE

కేసరపల్లి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి, నేషనల్ హైవేకి అతి సమీపంలో APCRDA లేఅవుట్ ఓపెన్ ప్లాట్లు మరియు ఇండివిడ్యువల్ హౌసెస్ అమ్మకు. ✆ 99120 64640.

Plot for Sale. 289 square yards. Landmark: Etkinson school. Near Iron yard, Bhavanipuram, Vijayawada. No Brokers please. Contact: Y.S.N.Murthy garu, 8096652350.

SHOP FOR SALE

SHOPS FOR SALE
విజయవాడ, గొల్లపూడి ఉత్తరముఖ వేంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా గల ఫార్మా కాంప్లెక్స్‌లో గ్రౌండ్, 3వ మరియు 4వ అంతస్తులలో గల షాపులు అమ్మకమునకు కలవు. సంప్రదించండి.
Ph: 98481 10301

TO LET

సూర్యారావుపేట ప్రకాశం రోడ్‌లో నందన స్కిన్‌కేర్ ఎదురుగా గ్రౌండ్ ఫ్లోర్‌లో 2 సింగిల్ బెడ్‌రూమ్ పోర్షన్స్ 1st ఫ్లోర్‌లో 1 సింగిల్ బెడ్‌రూమ్ ఫ్యామిలీస్‌కి మాత్రమే అద్దెకు. ✆ 91609 12102.

JOBS

ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో P/F టైమ్ పనిచేయుటకు VRS, రిటైర్డ్, రియల్ ఎస్టేట్, బిజినెస్ మెన్ కావలెను. M/F, వ:30 To 70 Yrs. ✆ 94905 03345, 70327 24663.

రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. భో+ వ+ మంచి జీతం+ ఇన్సెంటివ్స్ కలవు. 9959021122/ 9959031122.

క్రాస్‌రోడ్స్ స్వీట్స్ & రెస్టారెంట్, జమ్మిచెట్టు సెంటర్, మొగల్‌రాజ్‌పురం, విజయవాడ ★ సూపర్‌వైజర్స్ కావలెను. ఈరోజు, రేపు 12 Pm To 3 Pm బయోడేటాతో సంప్రదించండి.

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ (M/F) మరియు సేల్స్‌గర్ల్స్ విజయవాడ నందు పనిచేయుటకు కావలెను. అర్హత, అనుభవంను బట్టి జీతం కలదు. ఫోన్: 92904 76666.

పరిటాల లోని ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజీ వారికి అనుభవం గల అకౌంటెంట్ కావలెను. వెంటనే సంప్రదించండి. ✆ 98489 12544.

శ్రీ సాయి శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ & డవలపర్స్ తాడేపల్లి వారి వినుకొండ దగ్గర్లో 22 ఎ॥ ఎర్రచందనం, మహాగని వెంచర్‌లో ప్లాట్లు అమ్ముటకు ఏజెంట్స్ కావలెను. ✆ 80081 93109, 95050 93432.

ACCOUNTING

విజయవాడలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి Tally వచ్చి, 20 సం॥ అనుభవం కల్గిన అకౌంటెంట్ అర్జెంటుగా కావలెను. శాలరీ: 35,000/-. ✆ 92929 59531.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మచిలీపట్నం
•మచిలీపట్నం •పెడన

వంతెన నిర్మాణంపై కలెక్టర్ సమీక్ష

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: పెనమలూరు మండలం పోరంకి గ్రామం వద్ద బందరు కాలువపై నిర్మించనున్న వంతెన పనులపై కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. మచిలీపట్నంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆర్అండ్‌బీ, ఇరిగేషన్ అధికారులతో సమావేశమయ్యారు. ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సమీపంలో వంతెన నిర్మాణానికి చేసిన ప్రతిపాదనలు, కాలువ కట్టపై ఇరువైపులా ఉన్న ఆక్రమణలు, భూసేకరణ, అందించాల్సిన పరిహారం, నిర్మాణానికి పట్టే సమయం తదితర అంశాలపై సమీక్షించారు. ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలాషారోన్, నీటిపారుదలశాఖ ఎస్ఈ మోహన్‌రావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ భాస్కరరావు, ఈఈ లోకేష్, కంకిపాడు తహసీల్దారు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధర వరలు

రైతుబజారులో కూరగాయల ధరలు: టమాట 33, వంగ 30, బెండ 30, పచ్చిమిర్చి 32, కాకర 44, క్యాబేజీ 20, క్యారెట్ 42, దొండ 32, బంగాళాదుంప 28, ఉల్లిపాయలు 27, గోరుచిక్కుడు 30, దోస 18, సొర 10,8, అరటికాయ 8, 7, చిక్కుళ్లు 54, బీర 24, చామదుంప 30, మునగ 10/08, కంద 64, బీట్‌రూట్ 30, కీరదోస 42, బీన్స్ 88, క్యాప్సికం 84, అలసందలు 38, చిలకడదుంప 36, కొత్తిమీర 16/08, పుదీనా 15/5. బుధవారం రైతుబజారుకు సెలవు, గురువారం ఉదయం 7 గంటలవరకు ఈ ధరల వర్తిస్తాయి. -మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

సినిమాలు

రేవతి: కుబేర
మినీరేవతి: మార్గన్
సిరివెంకట్: కన్నప్ప
-మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందనకు వందనం

❖ నగరంలోని దేశాయిపేటకు వెళ్లే రహదారిలో పాఠశాల సమీపంలో రోడ్డు పక్కన చెత్త, పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. సమస్యను స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు.

❖ నగరంలోని నాయర్‌బడ్డీ సెంటరు నుంచి హిందూ కళాశాలకు వెళ్లే రహదారి పక్కన వివిధ పనుల నిమిత్తం తవ్విన గుంతలు ప్రమాదకరంగా మారాయి. స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురించడంతో పాటు పలువురు మేమున్నాం మీకు తోడుగా ద్వారా కమిషనర్ బాపిరాజుకు వివరించగా ఆయన స్పందించారు. ఉద్యోగులకు చెప్పి గుంతలు పూడ్చేలా చర్యలు తీసుకున్నారు.

❖ నగరంలోని బైపాస్‌రోడ్డులో రోడ్డు పక్కన ఖాళీ కొబ్బరి బొండాలు గుట్టలుగా పడేయడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి తొలగించేలా చర్యలు తీసుకున్నారు.
- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

❖ గూడూరు మండలం పినగూడూరులంక గ్రామంలో గడ్డి లోడుతో వెళ్తున్న లారీ విద్యుత్తు తీగలను తాకడంతో రహదారి వెంబడి ఉన్న పలు వీధి దీపాలు పాడైపోయాయి. సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకురాగా సర్పంచి రెహమతున్నీసాకు వివరించగా స్పందించి కొత్తగా విద్యుద్దీపాలు ఏర్పాటు చేయించారు. 20 కొత్త బల్బులు ఏర్పాటు చేయించామని ఆమె తెలిపారు. - గూడూరు, న్యూస్‌టుడే

విధుల్లో చేరిన ఎంపీడీవో

గూడూరు: గూడూరు ఎంపీడీవో అనూహ్య మంగళవారం విధుల్లో చేరారు. ఐదు నెలల కిందట ఆమె శిక్షణ నిమిత్తం వెళ్లిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి పలువురు అధికారులు ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తూ వచ్చారు. శిక్షణ పూర్తికావడంతో ఆమె జడ్పీ సీఈవో కన్నమనాయుడికి రిపోర్టు చేసిన అనంతరం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చి విధుల్లో చేరారు.

ఎప్పటికి తరలిస్తారు.. ఎలా కరిగిస్తారు?

అక్టోబరు 2 నాటికి సాధ్యమేనా?

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

క్రషింగ్ చేసేందుకు జేసీబీతో టిప్పర్‌లో వేస్తూ..

బందరు నగరంలో డంపింగ్ యార్డు సమస్య శాశ్వతంగా పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ప్రస్తుతం యార్డులో ఉన్న చెత్తను బయోమైనింగ్ చేసే పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఓ పక్క పనులు సాగుతుంటే మరో పక్క నగరం నుంచి వచ్చే చెత్త యార్డులో చేరుతోంది. అక్టోబరు నాటికి చెత్తను పూర్తి స్థాయిలో తొలగిస్తామని మంత్రి రవీంద్ర ప్రకటించినా క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితి చూస్తే అప్పటికి సాధ్యమవుతుందా అన్న అనుమానాలు నగరవాసుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

రోజురోజుకు పెరుగుతున్న చెత్త మేట..

ప్రస్తుతం నగరంలోని ఆయా ప్రాంతాల నుంచి 84 టన్నులకు పైగా చెత్త వస్తోంది. దానిలో జిందాల్ ప్లాంట్‌కు 27 టన్నులు తరలిస్తున్నారు. మిగిలిన 57 టన్నులు డంపింగ్ యార్డులోనే వేస్తున్నారు. ప్రతి రోజూ అలా వచ్చిన చెత్త మేటవేసుకుపోతోంది. చెత్త సమస్య పరిష్కరించే క్రమంలో తడి, పొడి ఇంటి వద్దే విభజన జరగాలని కలెక్టర్ ఆదేశించడంతో పాటు పర్యవేక్షణకు ఐదుగురు ప్రత్యేకాధికారులను నియమించారు. అయినా ఇళ్ల నుంచి చెత్త వస్తూనే ఉంది. దీంతో అక్టోబరు 2 నాటికి చెత్తను పూర్తి స్థాయిలో తొలగించి శుభ్రం చేసే ప్రక్రియ పూర్తవుతుందా అన్న అనుమానాలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. తుది లెక్కల ప్రకారం దాదాపు 50వేల టన్నుల వరకు చెత్త ఉంటుందని నిర్ధారించారు. దానిని తొలగించేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రూ. 3.75కోట్లు నిధులు కేటాయించగా ప్రస్తుతం పనులు సాగుతున్నాయి. ఎంత వేగంగా చేసినా అవసరమైన ఏర్పాట్లు చేయకపోతే డంపింగ్ యార్డు శుభ్రం చేయడం ఆలస్యం అవుతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి.

కాంపాక్టర్లు ఎప్పటికి వచ్చేనో?

నగరంలో చెత్త సమస్య పరిష్కరించేందుకు ఇళ్ల నుంచి వచ్చే చెత్త డంపింగ్ యార్డుకు వెళ్లకుండా ఎప్పటి చెత్తను అప్పుడు సరాసరి జిందాల్ ప్లాంట్‌కు పంపించేలా చర్యలు తీసుకున్నారు. దానిలో భాగంగానే ప్రభుత్వం రూ.2.20కోట్లతో రెండు పెద్ద కాంపాక్టర్లు కేటాయించింది. మంత్రి రవీంద్ర మూడు కేటాయిస్తామని ప్రకటించినా ప్రస్తుతం రెండే కేటాయించారు. ఇప్పటికీ అవి నగరానికి చేరలేదు. అవి వస్తే చాలావరకు సమస్య పరిష్కారం అవుతుందని అధికారులు భావిస్తున్నారు.

జనాభా: 2లక్షలు	మొత్తం ఇళ్లు: 56 వేలు
రోజూ వచ్చే చెత్త: 84 టన్నులు	
జిందాల్ ప్లాంట్‌కు వెళ్లేది: 27 టన్నులు	
ఏళ్లుగా నిల్వ: దాదాపు 50 వేల టన్నులు	

వాహనాలు వారంలో వచ్చేస్తాయ్..

- బాపిరాజు, నగరపాలక సంస్థ కమిషనర్

ప్రభుత్వం కేటాయించిన రెండు కాంపాక్టర్లు వారంలో నగరానికి చేరతాయి. ఒక్కోదానికి 45 టన్నుల చెత్త తరలించే సామర్థ్యం ఉంది. రెండింటి ద్వారా 90 టన్నుల వరకు రోజూ తరలించవచ్చు. దీంతో చెత్త డంపింగ్ యార్డుకు రాకుండానే ప్లాంటుకు వెళ్లిపోతుంది. కచ్చితంగా ప్రభుత్వం నిర్దేశించిన సమయంలోపే డంపింగ్ యార్డులో చెత్త అంతటినీ తరలిస్తాం.

ప్రతి ఒక్కరూ సేవాభావం పెంపొందించుకోవాలి

ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులతో అతిథులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సేవా భావం పెంపొందించుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి కె. రాంజీ అన్నారు. నగరంలోని సన్‌స్టార్ పాఠశాల ప్రాంగణంలో మానవత స్వచ్ఛంద సేవాసంస్థ మచిలీపట్నం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సంస్థ అధ్యక్షులుగా జి.కిషోర్‌కుమార్, కార్యదర్శి డా.హసీమ్‌బేగ్, కోశాధికారి పీవీ ఆర్‌వీ ప్రసాదరావు, ఉపాధ్యక్షుడు బొమ్మిడి అయ్యప్పస్వామి, సంయుక్త కార్యదర్శి పీవీ ఫణికుమార్, గౌరవ ఛైర్మన్‌గా మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, కోఛైర్మన్‌గా కార్పొరేటర్ చిత్తజల్లు నాగరాము, డైరెక్టర్ పి. శ్రీరామ్, కన్వీనర్ ముదిగొండ శాస్త్రి, వివిధ విభాగాల బాధ్యులు అంబటిపూడి సుబ్రహ్మణ్యం, బీకే మల్లికార్జునుడు, వి. సుందరరామ్, ఎస్కే నూర్జహాన్‌బేగం తదితరులు ప్రమాణ స్వీకారం చేశారు. తెదేపా రాష్ట్ర నాయకులు గొర్రెపాటి గోపీచంద్, న్యాయవాది లంకిశెట్టి బాలాజీతో పాటు సంస్థ జిల్లా కన్వీనర్ పొట్లూరి వీరశేషగిరిరావు, కార్యదర్శి సీతల ప్రసాద్‌లు ప్రసంగించారు. కార్యక్రమంలో డా. ధన్వంతరి ఆచార్యను సత్కరించారు.

తులనాత్మక పట్టిక తప్పనిసరి

గోకవరం (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: రీసర్వేకు సంబంధించి తులనాత్మక పట్టికను తప్పనిసరిగా అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ డి.కె. బాలాజీ స్పష్టం చేశారు. మంగళవారం గోకవరం సచివాలయాన్ని సందర్శించిన కలెక్టర్ గ్రామంలో జరిగిన రీసర్వే వివరాలను మండల సర్వేయర్ రాజబాబు, గ్రామ సర్వేయర్ విజయలను అడిగి తెలుసుకున్నారు. వీఎస్ లాగిన్‌లో వివరాలు ఉన్నాయని రాజబాబు కలెక్టర్‌కు వివరించారు. రీసర్వేలో 5శాతంకు మించి ఎక్కడైనా తేడా వచ్చిందా అని కలెక్టర్ ప్రశ్నించారు. గోకవరం తులనాత్మక పట్టి(కంపారిజన్ స్టేట్‌మెంట్) వివరాలు అడగ్గా సర్వేయర్లు చూపకపోవడంతో కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పట్టికను తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలన్నారు. ఆయన వెంట మచిలీపట్నం ఉత్తర తహసీల్దార్ నాగభూషణం తదితరులు ఉన్నారు.

నేడు ఇంతేరులో ఎమ్మెల్యే పర్యటన

కృత్తివెన్ను, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమంలో భాగంగా పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ బుధవారం మండలంలోని ఇంతేరులో పర్యటించనున్నారు. ఈ మేరకు ఇంటింటికీ వెళ్లి గతేడాదిగా చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయనున్నారు.

పరీక్షలకు వరి విత్తనాలు

పెడన, న్యూస్‌టుడే: నడుపూరులోని ఆరాధ్య సీడ్స్ షాపులో మండల వ్యవసాయాధికారి(ఏవో) సజ్జా జెన్నీ మంగళవారం తనిఖీలు నిర్వహించారు. వరి విత్తనాల నమూనాలను సేకరించి మచిలీపట్నంలోని వ్యవసాయశాఖ ల్యాబ్‌కు పరీక్షల కోసం పంపించామని ఏవో చెప్పారు. ఎరువుల దుకాణదారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా విక్రయాలు జరపాలని ఆదేశించారు.

వైద్యులు.. దైవ సమానులు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: వైద్యులు దైవ సమానులని పలువురు వక్తలు పేర్కొన్నారు. వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని వివిధ సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం పలువురు వైద్యులను సత్కరించారు. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నుంచి ఉత్తమ వైద్యుని పురస్కారం అందుకున్న మచిలీపట్నంకు చెందిన వైద్యులు డా.అశ్వినీకుమార్‌ను మచిలీపట్నంకు చెందిన వివిధ సంస్థల ప్రతినిధులు విజయవాడ వెళ్లి సన్మానించారు. సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర సమన్వయకర్త కొమరగిరి శ్యామ్‌ప్రసాద్, మచిలీపట్నం కన్వీనర్ పోతకూరు ఆంజనేయకుమార్, వైద్యులు రామి శ్రీనివాసరావు, ఏ.కిరణ్‌కుమార్‌తో పాటు హెచ్. విరజీకుమార్, పి.వరప్రసాద్, వై.రాజమోహన్, కొమరగిరి ఉదయ్‌కుమార్ తదితరులు అశ్వినీకుమార్ దంపతులను సత్కరించారు. వాసవీక్లబ్ ఆధ్వర్యంలో పాటు అనుబంధ సంస్థల ప్రతినిధులు జల్లూరి రాంబాబు, కె.నాగలక్ష్మి, శ్రీకాకుళపు రేణుకారాణి, అన్నం అశోక్, తమ్మన అనురాధ, సంగీత తమ్మన మధుసూదనప్రసాద్, యండూరి సురేష్ తదితరులు డా.లక్ష్మీజగదీష్‌ను సత్కరించారు. భారత వికాస్‌పరిషత్ ఆధ్వర్యంలో నగరంలోని బాలాజీ విద్యాలయంలో చర్మవ్యాధి నిపుణులు కె.పవన్‌కుమార్, ఆయుర్వేద వైద్యులు కె.శ్రీవిద్యలను సత్కరించారు. విద్యాలయ కరస్పాండెంట్ కొమరగిరి చంద్రశేఖర్, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. బ్రహ్మసమాజం, వైజ్‌మెన్ క్లబ్‌ల ఆధ్వర్యంలో వైద్యులు ప్రతిభ, నేతి ప్రభాకర్‌లను సత్కరించారు. ఆయా సంస్థల ప్రతినిధులు డా.ఉడత్తు శ్రీనివాసరావు, సయ్యద్‌ఖాదర్, లింగం మోజెస్, మజేటి లక్ష్మీకాంతం, కొండ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వినీకుమార్ దంపతులు, డా.వెంకట్రావుతో వివిధ సంస్థల ప్రతినిధులు

డా.జగదీష్‌కు వాసవీ అనుబంధ క్లబ్‌ల ప్రతినిధుల సత్కారం

ఫిజియోథెరపీతో వైకల్యానికి ఉపశమనం

శిబిరానికి హాజరైన బాలలు

పెడన, పెడన గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు కలిగిన బాలలకు రోజూ ఫిజియోథెరపీ చేయడం ద్వారా వైకల్యానికి కొంతమేర ఉపశమనం లభిస్తుందని ఎంఈవో వైవీ హరినాథ్ అన్నారు. స్థానిక బంగ్లా స్కూల్లోని భవిత కేంద్రంలో మంగళవారం ఫిజియోథెరపీ శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో నేర్పించిన వ్యాయామాలను తల్లిదండ్రులు ఇంటి వద్ద పిల్లలతో చేయించాలని సూచించారు. కార్యక్రమంలో బంగ్లా స్కూలు హెచ్ఎం గమిడి భాగ్యలక్ష్మీ, ఐఈఆర్పీలు హమీద్, శ్రీరమ్య, ఫిజియోథెరపిస్ట్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. సమగ్రశిక్షా ఆర్థిక సౌజన్యంతో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని ఎంఈవో తెలిపారు.

www.JANAKULA.IN

విద్యార్థినికి ఆర్థిక సాయం

షణ్ముఖాంజలికి సాయం అందిస్తున్న బాలాజీ

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందులతో ఉన్నత విద్య అభ్యసించేందుకు ఇబ్బందులు పడుతున్న విద్యార్థినికి లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్, మైత్రి ఫౌండేషన్ మంగళవారం ఆర్థిక సాయాన్ని అందించాయి. దేశాయిపేట మున్సిపల్ స్కూల్లో 10వ తరగతి చదివి 576 మార్కులతో పాఠశాలలో ప్రథమురాలిగా నిలిచిన సంజీవు షణ్ముఖాంజలికి శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలో సీటు వచ్చింది. తండ్రి అంగవైకల్యంతో బాధపడుతుండగా తల్లి రోల్డ్‌గోల్డ్ కంపెనీలో కార్మికురాలిగా జీవనం సాగిస్తున్నారు. షణ్ముఖాంజలి అభ్యర్థన మేరకు ట్రిపుల్ ఐటీలో సీటు వచ్చిన మద్దాల సువర్ణరాజు, కొల్లి విజయకుమార్, లంకిశెట్టి హరనాధ్‌బాబు, అంజనేయులు పాల్గొన్నారు.

చంద్రరాయ్ జయంతి వేడుకలు

వైద్యుల వేషధారణలో చిన్నారులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ 143వ జయంతి వేడుకలు స్థానిక కొమ్మారెడ్డి హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 1, 2వ తరగతి విద్యార్థులు వైద్యుల వేషధారణలో సందడి చేశారు.

వివాదాస్పద భూమికి సరిహద్దుల ఏర్పాటు

సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్డీవో స్వాతి, పక్కన డీఎస్పీ రాజా

బంటుమిల్లి, న్యూస్‌టుడే: వివాదానికి కారణమైన భూమికి ఎట్టకేలకు మంగళవారం మచిలీపట్నం ఆర్డీవో స్వాతి పర్యవేక్షణలో, బందరు డీఎస్పీ రాజా బందోబస్తు నడుమ ప్రభుత్వ రికార్డు ప్రకారం సర్వే చేసి సరిహద్దులు ఏర్పాటు చేశారు. ఇటీవల పెడన మిల్లి ఆర్థవానిగూడెంలో ఓ వ్యవసాయ భూమి విషయమై ఎన్నో వర్గాలకి చెందిన పలువురు గొడవపడడంతో పాటు ఒకరి మీద ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. వివాదం తార స్థాయికి చేరడంతో దాడులకు పాల్పడ్డారు. దీంతో ఎట్టకేలకు రెవెన్యూ శాఖ స్పందించి పోలీస్ శాఖ సహకారంతో సరిహద్దులు ఏర్పాటు చేయడంతో పాటు ఆక్రమణకు గురైన భూమిని గుర్తించారు. డివిజనల్ సర్వేయర్ వర్మ, ఇన్‌ఛార్జి తహసీల్దార్ కాగిత వన పూర్ణచంద్రరావు, సీఐ నాగేంద్రప్రసాద్, ఎస్సై గణేష్‌కుమార్, ఆర్.శివశంకర్, వీఆర్‌వో అమల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అర్హులు అందరికీ పింఛన్లు

పింఛన్లు పంపిణీ చేస్తున్న కొనకళ్ల నారాయణరావు

మచిలీపట్నం కార్పొరేషన్,న్యూస్‌టుడే: అర్హులు అందరికీ ప్రభుత్వం పింఛన్లు అందజేస్తుందని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. మంగళవారం నగరంలోని 10వ డివిజన్‌తో పాటు పలు ప్రాంతాల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. డివిజన్ ఇన్‌ఛార్జి కోస్తా మురళీకృష్ణ, నాయకులు షేక్‌సలీం, బాబి, రాజేష్, ముజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఒన్నార్‌కానూరు(మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: ఒన్నార్‌కానూరులో మంగళవారం 439 పింఛన్లకు సంబంధించి రూ. 20.13 లక్షలను జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు గోపు సత్యనారాయణ పంపిణీ చేశారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి దివి మహేష్, చెక్క ఏడుకొండలు, పీత రాము తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లి, న్యూస్‌టుడే: అవ్వ, తాతలకు ఇచ్చి మాట ప్రకారం అధికారంలోకి రాగానే పింఛను రూ. 4వేలకు పెంచి అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే చెందుతుందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. మంగళవారం అర్తమూరులో లబ్ధిదారులకు ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. తెదేపా మండల కన్వీనర్ కూనపురెడ్డి వీరబాబు, డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ తదితరులు పాల్గొన్నారు.

పెడన, న్యూస్‌టుడే: సామాజిక పింఛన్ల పంపిణీలో పెడన మున్సిపాలిటీ మంగళవారం జిల్లాలో మొదటి స్థానాన్ని సాధించింది. మొత్తం 4354 పింఛన్లకు 4185 పంపిణీ చేసి 95.90శాతాన్ని సాధించారు. పెడన తర్వాత గన్నవరం, గుడివాడ మున్సిపాలిటీలు ద్వితీయ, తృతీయ స్థానాలను పొందాయి. పెడన మండలంలో 5539 పింఛన్లకు 5206 శాతం పూర్తి చేసి 93.66 శాతాన్ని సాధించారు. జిల్లాలో ప్రథమ స్థానం సాధనకు కృషి చేసిన ఉద్యోగుల్ని కమిషనర్ ఎల్.వెంకటేశ్వరరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. బంటుమిల్లిలో ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పింఛన్లు అందజేశారు.

మచిలీపట్నం (కోనేరుసెంటరు), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలు అర్హులందరికీ చేరువ కావాలని నగరపాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ ఎం.గోపాలరావు స్పష్టం చేశారు. నగర పరిధిలోని 45వ డివిజన్‌లో మంగళవారం ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక నాయకులు పీవీ ఫణి కుమార్, గంజాల రవికుమార్, తదితరులతో కలిసి పరిశీలించారు. పింఛన్ల పంపిణీ విషయంలో సిబ్బంది ఎవరైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయ సిబ్బంది రామాంజనేయులు, రమాదేవి తదితరులు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు.

నేడు కేంద్ర బృందం పర్యటన

పెడన గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పుల్లపాడు, మడక, నందమూరు గ్రామాల్లో బుధవారం మధ్యాహ్నం కేంద్ర బృందం పర్యటించనున్నట్లు ఎంపీడీవో అరుణకుమారి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు బృందం చూస్తుందని పేర్కొన్నారు. పుల్లపాడులో గృహ నిర్మాణం, మడకలో పొదుపు సంఘాల మహిళలు, పింఛనుదారులతో బృందం మాట్లాడనుందని తెలిపారు. నందమూరులో రహదారి, మినీగోకులం, నర్సరీని చూస్తారని వివరించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

కృత్తివెన్ను ఎంపీడీవోగా అరుణకుమారి

కృత్తివెన్ను: కృత్తివెన్ను మండల పరిషత్ ఇన్‌ఛార్జి అభివృద్ధి అధికారిగా పెడన ఎంపీడీవో అరుణకుమారి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు కార్యాలయ సిబ్బంది, తదితరులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.

కాలువలకు సాగునీటి విడుదల

పూజ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

కౌతవరం (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని కౌతవరం లాకుల నుంచి ప్రారంభమయ్యే బంటుమిల్లి ప్రధాన కాలువకు గత వారం రోజులుగా అధికారులు 100 క్యూసెక్కుల వంతున సాగునీటిని విడుదల చేస్తున్నారు. మంగళవారం పెడన ఎమ్మెల్యే బంటుమిల్లి లాకుల వద్ద పూజలు చేసి సాగునీటిని విడుదల చేసినట్లు ప్రకటించారు. జూన్ 19న ప్రభుత్వం కాలువలకు సాగు నీటిని విడుదల చేసింది. పుల్లేరు కాల్వ ద్వారా వచ్చిన నీటిని జూన్ నెల 24 నుంచి కౌతవరం లాకుల వద్ద క్యాంప్‌బెల్, పోల్‌రాజ్, బంటుమిల్లి కాల్వలకు విడుదల చేస్తున్నారు. కానీ నాయకులు, అధికారులు సాగునీటిని మంగళవారం విడుదల చేస్తున్నట్లు ఎమ్మెల్యేతో పూజలు చేయించడం గమనార్హం.

పుస్తకాల వితరణ

బంటుమిల్లి, న్యూస్‌టుడే: మండలంలోని మణిమేశ్వరం పంచాయతీ లేళ్లగూడెం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జుజ్జువరపు ప్రసాదరావు తన తల్లిదండ్రులు సంజీవమ్మ, హనుమంతరావుల జ్ఞాపకార్థం విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఉపకరణాలను మంగళవారం అందించారు. ఈ మేరకు గ్రామస్థులు ఆయనను అభినందించారు.

విత్తనశుద్ధి చేసుకోండి

మాట్లాడుతున్న లహరి

చిన్నాపురం (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: వరిలో దుంప నారుమళ్లకు ఒక కేజీ విత్తనానికి 1 గ్రాము కార్బెండాజిమ్, మెట్ట నారుమళ్లకు ఒక కేజీ విత్తనాలకు 3 గ్రాముల కార్బెండాజిమ్‌తో విత్తనశుద్ధి చేసుకోవాలని ఘంటసాల వ్యవసాయ పరిశోధనా క్షేత్రం శాస్త్రవేత్త కె.లహరి రైతులకు సూచించారు. మంగళవారం చిన్నాపురంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. కార్యక్రమానికి ఏవో ఎం.రామ్‌కుమార్ అధ్యక్షత వహించగా ప్రకృతి వ్యవసాయ విభాగం అధికారిణి బండారు శ్రీలత, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ దీపిక తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

మారాలి తీరు.. అందాలి నీరు

త్వరితగతిన పనులు చేయాలంటున్న రైతులు

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

బందరుకాలువలో మందులు పిచికారీ చేస్తున్న సిబ్బంది

ఇటీవల కాల్వలకు నీరు విడుదల చేశారు. రైతులు ఖరీఫ్‌కు సిద్ధమయ్యారు. ఇంకా కాల్వల్లో తూడు తొలగింపు పనులు పూర్తి కాకపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఆయా కాల్వల్లో తూడు తొలగింపు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. ఇంకా పనులు పూర్తికాకపోవడంతో పనులు ఎప్పటికి పూర్తవుతాయో... శివారుకు నీరు చేరుతుందో లేదో నని రైతులు వాపోతున్నారు.

82 పనులు.. రూ.4.13కోట్లు: నీటిపారుదల శాఖకు సంబంధించి బందరు డివిజన్ పరిధిలో విస్తరించి ఉన్న బందరు కాలువ, రామరాజుకాలువ, వాటి పరిధిలోని ఉపకాల్వల్లో ఉన్న తూడు తొలగింపు పనులు చేపట్టేందుకు ప్రభుత్వం రూ. 4.13 కోట్లు కేటాయించింది. ఆ నిధులతో బందరు, పెడన, అవనిగడ్డ, పామర్రు, పెనమలూరు నియోజకవర్గాల పరిధిలోని వివిధ కాల్వల్లో 82 పనులు చేయాల్సి ఉంది. నీళ్లు వదిలినా ఇప్పటివరకు పనులు పూర్తికాకపోవడంతో అసలు చేస్తారా లేదా అన్న అనుమానాలు రైతుల నుంచి వ్యక్తమవుతున్నాయి. వీరంకిలాకు సెక్షన్ పరిధిలోని బందరు కాల్వలో గుర్రపుడెక్క దట్టంగా అల్లుకుపోయింది. పెడన నియోజకవర్గ పరిధిలో విస్తరించిన రామరాజుపాలెం ఛానల్లోనూ అదే పరిస్థితి ఉంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా కాల్వల్లో గుర్రపుడెక్క, తూడుపై రసాయనాలు పిచికారీ పనులు చేపట్టారు. కొన్నిచోట్ల డ్రోన్‌ల సాయంతో కూడా మందుల పిచికారీ ప్రక్రియ చేపట్టారు. ఇంతవరకు బాగానే ఉన్నా పూర్తిస్థాయిలో తూడు తొలగింపు ఎప్పటికి పూర్తిచేస్తారో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు.

తూడు తొలగించకపోతే తిప్పలే..

ఆయా ప్రాంతాల్లో రైతులు ఖరీఫ్ సాగుకు సమాయత్తమయ్యారు. ఇప్పటికే పెడన, బందరు, అవనిగడ్డ, గుడివాడ, పామర్రు తదితర నియోజకవర్గాల్లో వెదపద్ధతిలో సాగు చేపట్టగా, పలువురు రైతులు నారుమళ్లుపోసి నాట్లు వేసేందుకు చూస్తున్నారు. ప్రస్తుతం కాల్వలకు తక్కువగా నీరు విడుదల చేస్తున్నారు. కాల్వల్లో తూడు తొలగించకపోతే సరిపడా నీరు సరఫరా చేసినా శివారుకు అందదని రైతులు వాపోతున్నారు. నీరు అందక శివారు ప్రాంతాల్లో మోటారు ఇంజిన్‌లు పెట్టి సాగు చేసిన ఉదంతాలు ఉన్నాయి. త్వరితగతిన పనులు పూర్తిచేసి శివారు ప్రాంతాల వరకు నీరు అందించేలా కూటమి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

త్వరలోనే పూర్తి చేస్తాం

డివిజన్ పరిధిలో ఎంపిక చేసిన అన్ని కాల్వల్లో తూడు తొలగింపు పనులు త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నాం. డ్రోన్‌లను వినియోగించి రసాయనాలు పిచికారీ చేయించాం. పెనమలూరు పరిధిలోని బందరుకాల్వలో కర్రనాచు ఉంటే తొలగించాం. ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లో రసాయనాల పిచికారీ ప్రక్రియ పూర్తయ్యింది. త్వరలోనే యంత్రాలు పెట్టి పూర్తిస్థాయిలో తూడుతొలగించి, శివారు వరకు నీరు అందించేలా చర్యలు తీసుకుంటాం. ఆదిశగా క్షేత్రస్థాయి ఏఈలు, ఇతర సిబ్బందికి ఆదేశాలు జారీ చేశాం.
- అపర్ణ, నీటిపారుదలశాఖ మచిలీపట్నం డీఈ

WANTED P.R.O's
PUBLIC RELATION OFFICERS
Young and dynamic candidates with pleasing manners and convincing skills.
(Owning a Two wheeler essential)
ATTRACTIVE SALARY FOR DESERVING CANDIDATES
ADITYA DEGREE COLLEGE
Zilla Court Road, Near Rayapati Sriramulu Municipal Park
MACHILIPATNAM
Contact: 70932 36662, 70937 46662

(c) eenadu

పెనమలూరు
• పెనమలూరు • గన్నవరం

వంతెన నిర్మాణంపై కలెక్టర్ సమీక్ష

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: పెనమలూరు మండలం పోరంకి గ్రామం వద్ద బందరు కాలువపై నిర్మించనున్న వంతెన పనులపై కలెక్టర్ డీకే బాలాజీ మంగళవారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. మచిలీపట్నంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆర్అండ్‌బీ, ఇరిగేషన్ అధికారులతో సమావేశమయ్యారు. ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి సమీపంలో వంతెన నిర్మాణానికి చేసిన ప్రతిపాదనలు, కాలువ కట్టపై ఇరువైపులా ఉన్న ఆక్రమణలు, భూసేకరణ, అందించాల్సిన పరిహారం, నిర్మాణానికి పట్టే సమయం తదితర అంశాలపై సమీక్షించారు. ఉయ్యూరు ఆర్డీవో బీఎస్ హేలాషారోన్, నీటిపారుదలశాఖ ఎస్ఈ మోహన్‌రావు, ఆర్అండ్‌బీ ఎస్ఈ భాస్కరరావు, ఈఈ లోకేష్, కంకిపాడు తహసీల్దారు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా చండీ వారాహి యజ్ఞం

వారాహి మాతకు పూజలు

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం సందర్భంగా హనుమాన్ జంక్షన్ శ్రీలక్ష్మీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం చండీ వారాహి మాత యజ్ఞం నిర్వహించారు. అమ్మవారి నవరాత్రుల సందర్భంగా ఈ నెల 1 నుంచి 3 వరకు ఆలయంలో యజ్ఞం నిర్వహిస్తున్నట్లు అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు తెలిపారు. మాజీ సర్పంచి కాకాని అరుణ అమ్మవారికి నూతన వస్త్రాలు అందజేశారు.

హనుమాన్ చాలీసా పారాయణం

హనుమాన్ జంక్షన్: హనుమాన్ జంక్షన్ అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వెనుక భాగంలో ఏర్పాటు చేసిన ఉత్సవ పందిరిలో భజన మండలి సభ్యులు చాలీసా పారాయణం, కోలాట ప్రదర్శన నిర్వహించారు. కొయ్యూరుకు చెందిన మూల్పూరి ధనకోటేశ్వరరావు, కాళికాదేవి దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందనకు పందనం

★ అంబాపురం ప్రధాన రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగాయని, ఫలితంగా పాములు రోడ్లపైకి వస్తున్నాయని గ్రామస్థులు 'మేమున్నాం మీకు తోడుగా' సమాచారం ఇవ్వగా, స్పందించిన పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు సిబ్బంది చేత పిచ్చి మొక్కలను తొలగించారు. ★ పి.నైనవరం గ్రామంలో కొందరు యువకులు అర్ధరాత్రుల్లో గలాటా చేస్తున్నారని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా'కు సమాచారం ఇవ్వగా, స్పందించిన 2వ పట్టణ పోలీసు స్టేషన్ సీఐ చిరంజీవిరావు యువకులను పట్టుకుని కౌన్సెలింగ్ ఇచ్చారు. ★ నున్న ప్రధాన రహదారికి ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి రాకపోకల సమయంలో కళ్లకు తగులుతున్నాయని గ్రామస్థులు 'మేమున్నాం మీకు తోడుగా'కు సమాచారం ఇవ్వగా, స్పందించిన పంచాయతీ కార్యదర్శి కోట సురేష్‌బాబు పిచ్చి మొక్కలను తొలగించారు. - న్యూస్‌టుడే, నున్న

★ మల్లవల్లిలో కర్మా ముదురు కాల్వలో పిచ్చి మొక్కలు, పొదలు దట్టంగా పెరిగిపోయిన విషయాన్ని పంచాయతీ కార్యదర్శి అంజనేయులు దృష్టికి తీసుకువెళ్లగా సోమవారం వాటిని శుభ్రం చేయించారు. ★ ఓగిరాలలో రక్షిత నీటి పథకం సమీపంలో దట్టంగా పొదలు అల్లుకుపోయిన సంగతిని పంచాయతీ కార్యదర్శి ప్రియాంక దృష్టికి తీసుకువెళ్లగా సోమవారం పారిశుద్ధ్య కార్మికుల చేత తొలగింపజేశారు. -న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్

★ యనమలకుదురు శివపార్వతీనగర్‌లో చెత్త తీయడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. ఈ విషయమై స్పందించిన శానిటరీ అధికారి సుధాకర్ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. ★ యనమలకుదురు సాయినగర్‌లో మురుగు కాలువల్లో పూడిక తీయడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. ఈ విషయమై స్పందించిన కమిషనర్ షేక్ నజీర్ సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరించారు. ★ కానూరు కృష్ణానగర్ రోడ్లలో కాలువల్లో పూడిక తీత పనులు జరగక ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. ఈ విషయమై స్పందించిన అసిస్టెంట్ కమిషనర్ కిరణ్‌కుమార్ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. ★ కానూరు పంట కాలువ రోడ్డు రామ్‌సాయి అపార్టుమెంటులో కొన్ని రోజులుగా చెత్త తీసుకెళ్లడం లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తెచ్చారు. ఈ విషయమై స్పందించిన కమిషనర్ షేక్ నజీర్ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరించారు. -న్యూస్‌టుడే, కానూరు

కాటూరు రోడ్డులో కాలు కదపలేం!

ఎక్కడ పడితే అక్కడే వాహనాల నిలిపివేత

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు నగర పంచాయతీలో కీలకమైన కాటూరు రోడ్డులో నడవడానికి కాలు కదపలేని పరిస్థితి నెలకొంది. రూ.లక్షలతో ఫ్లాట్‌ఫాంలు నిర్మించినా అధికారుల నిర్లక్ష్యంతో అవి ఆక్రమణదారులతో మూసుకుపోయాయి. పట్టణ ప్రణాళిక విభాగం, పోలీసు, ఇతర శాఖల నిర్లిప్తతతో ఆ రహదారిపై నడవలేని స్థితి నెలకొంది. నిత్యం ఎక్కడో ఒకచోట చిన్నాచితక ప్రమాదాలు కూడా జరుగుతున్నాయి. అటుగా మూడు సినిమా థియేటర్లు, ఒక మాల్, మూడు సూపర్ మార్కెట్లు, దాదాపు 15 వస్త్ర శాలలు, నాలుగు పాఠశాలలు, రెండు కళాశాలలు, 6 బ్యాంకులున్నాయి. భారీ వాణిజ్య సముదాయాలు సైతం ఉన్నాయి. ఉదయం నుంచి రాత్రి వరకు రహదారి అత్యంత రద్దీగా ఉంటుంది. సెంట్రల్ పార్కింగ్ కావడంతో మరీ ఇరుకుగా మారింది. అక్కడే నాలుగు చక్రాల వాహనాలు సైతం నిలుపుతున్నారు. హోటళ్లు, తోపుడు బండ్ల వారు వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ◆ నగర పంచాయతీ రహదారికి ఇరువైపులా డ్రెయిన్ నుంచి కొంత మార్కింగ్ చేసినా ద్విచక్ర వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలిపేస్తున్నారు. ఫలితంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. దీనిపై పట్టణ సీఐ టీవీవీ రామారావు మాట్లాడుతూ ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ద్విచక్రవాహనాల నిలుపుదల

సెంటర్ పార్కింగ్ వద్ద పరిస్థితి ఇలా..

పండగలా పింఛన్ల పంపిణీ

జక్కుల నెక్కలంలో వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకట్రావ్

కానూరు, న్యూస్‌టుడే: పింఛన్లు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే బోడేప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం పోరంకి సుగాలీ కాలనీలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. కమిషనర్ షేక్ నజీర్, అనుమోలు ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు. ✦ కామయ్యతోపులో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు వెలగపూడి శంకర బాబు, దోనేపూడి రవికిరణ్ తదితరులు పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు.

ఉయ్యూరు గ్రామీణం: ముదునూరులో తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు దండమూడి చౌదరి పింఛన్లు పంపిణీ చేశారు. తెలుగు యువత మండల నాయకులు కోడే హరీష్, తుమ్మల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడు: మండల వ్యాప్తంగా సచివాలయ ఉద్యోగులు, కూటమి నాయకులు వేకువ జాము నుంచే ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.

గన్నవరం గ్రామీణం: అర్హత కలిగిన ప్రతిఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ అన్నారు. గన్నవరం మండలం జక్కులనెక్కలంలో ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను అధికారులతో కలిసి పంపిణీ చేశారు. కొత్తగా బాపులపాడు-163, గన్నవరం-132, ఉంగుటూరు-113 మందికి పింఛన్లు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గూడపాటి తులసీమోహన్, బెనర్జీ, పిన్నిబోయిన వెంకటేశ్వరరావు, సుబ్రహ్మణ్యం, కాటూరి అప్పారావు, వీర్ల రాంబాబు, పరచూరి నరేష్ పాల్గొన్నారు.

హనుమాన్‌జంక్షన్: బాపులపాడు మండల వ్యాప్తంగా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. ఉదయం నుంచి నిర్విరామంగా వర్షపు జల్లులు పడుతూనే ఉన్నా సిబ్బంది పంపిణీ చేపట్టారు. పలుచోట్ల ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. బాపులపాడులో రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ డి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో పంపిణీ జరిగింది.

పోరంకిలో ఎమ్మెల్యే బోడేప్రసాద్, కమిషనర్ షేక్ నజీర్ తదితరులు

పీఎన్‌బీఎస్‌లో మహిళపై దాడి

కృష్ణలంక, న్యూస్‌టుడే: మహిళపై వ్యక్తి దాడికి పాల్పడిన ఘటన విజయవాడ పీఎన్‌బీఎస్‌లో చోటుచేసుకుంది. గుంటూరుకు చెందిన మహిళ తన స్నేహితుడితో కలిసి మంగళవారం పీఎన్‌బీఎస్‌కు చేరుకుంది. హైదరాబాద్ ప్లాట్‌ఫాం వద్ద ఇద్దరూ కొద్దిసేపు మాట్లాడుకున్నారు. అనంతరం ఆమె హనుమాన్‌జంక్షన్ సమీపంలోని వీరవల్లిలో ఉన్న తన తల్లిదండ్రుల వద్దకు వెళ్తానని అనడంతో అతడు వద్దని వారించాడు. దాంతో కొద్దిసేపు ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అతడు కోపంతో చరవాణితో ఆమెపై దాడి చేశాడు. అది ఆమె ముక్కుకు తగిలి తీవ్ర రక్తస్రావమైంది. బస్‌స్టేషన్ సిబ్బంది వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చిన విషయాన్ని గమనించి దాడికి పాల్పడిన వ్యక్తి పరారయ్యాడు. పోలీసులు వచ్చి ఆమెను ప్రథమ చికిత్స చేయించారు. ఘటనపై మహిళ ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కఠిన చర్యలు

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు పట్టణ సీఐ టీవీవీ రామారావు నేతృత్వంలో పట్టణ పోలీసులు రాత్రిళ్లు బృందాలుగా ఏర్పడి బహిరంగ ప్రదేశాలు, రియల్ వెంచర్లు, ఖాళీ స్థలాల్లో దాడులు చేస్తూ మద్యం తాగుతున్న వారిని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని అదుపులోకి తీసుకుంటున్నారు. సోమవారం రాత్రి వివిధ ప్రాంతాల్లో దాడులు చేసి బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న 18 మందిని అదుపులోకి తీసుకున్నారు. పొలం గట్లపై మద్యం తాగి అక్కడే సీసాలు పగులగొడుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. దానిని నివారించేందుకు దాడులు చేస్తున్నాయని సీఐ రామారావు చెప్పారు. దాడుల్లో దొరికిన వారికి కౌన్సెలింగ్ ఇచ్చామని.. వారిని కోర్టులో హాజరుపర్చనున్నట్లు తెలిపారు.

జూదరుల అరెస్టు

కంకిపాడు గ్రామీణం: మండల పరిధిలోని ఈడుపుగల్లు గ్రామ శివారులో జూదం ఆడుతున్నారనే సమాచారంతో కంకిపాడు పోలీసులు మంగళవారం సాయంత్రం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 8 మందిని అదుపులోకి తీసుకుని రూ.2500 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సందీప్ తెలిపారు.

కేంద్ర బృందం తనిఖీలు

మడిచర్లలో పనుల వివరాలు తెలుసుకుంటున్న ప్రతినిధులు

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా గత ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన పనులను పరిశీలించేందుకు ఇద్దరు సభ్యులతో కూడిన కేంద్ర బృందం మంగళవారం బాపులపాడు మండలంలో పర్యటించింది. రేమల్లె, మడిచర్ల గ్రామాలను బృంద సభ్యులు రాజ్‌ప్రియ్ సింగ్, కేశవ్‌రోజ్ సందర్శించారు. మినీ గోకులాలు, పంటకుంటలు, ఇంకుడుగుంతలు, సిమెంట్ రహదారులు, అమృత్ సరోవర్ కింద అభివృద్ధి చేసిన చెరువును పరిశీలించారు. దస్త్రాల్లో నమోదు చేసిన పనుల వివరాలు క్షేత్ర స్థాయిలో సక్రమంగా ఉన్నది, లేనిదీ తనిఖీ చేశారు. కానుమోలు-రంగయ్యప్పారావుపేట-రామన్నగూడెం రహదారి నిర్మాణ పనులను కూడా బృందం పర్యవేక్షించింది. జడ్పీ సీఈవో కన్నమనాయుడు, డ్వామా, డీఆర్డీఏ, గృహనిర్మాణ పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన తప్పనిసరి

పెనమలూరు, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థుల్లో ఎప్పటికప్పుడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం పెంపొందేలా అధ్యాపకులు బోధనలు చేయాలని ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ (ఐసీటీ) అకాడమీ సైబర్ నిపుణుడు మహ్మద్ ఫక్రుద్దీన్ అన్నారు. గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల, ఐసీటీ అకాడమీ సంయుక్తంగా పలు కళాశాలల అధ్యాపకులకు పవర్ బీఐ డేటా అనలిస్ట్ అసోసియేట్ అనే అంశంపై [illegible] పాటు నిర్వహించనున్న శిక్షణ శిబిరం మంగళవారం ధనేకుల కళాశాలలో ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన ఫక్రుద్దీన్ మాట్లాడుతూ.. అధ్యాపకులకు డేటా విశ్లేషణపై లోతైన అవగాహన ఉండాలన్నారు. అంతర్జాతీయంగా ఉపయోగిస్తున్న నూతన సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచుకొని విద్యార్థులకు బోధించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కడియాల రవి, డీన్‌లు ఆర్.సత్యప్రసాద్, జి.రాజేష్, కె.సౌమ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

www.JANAKULA.IN

మాట్లాడుతున్న ఐసీటీ సైబర్ నిపుణుడు ఫక్రుద్దీన్

ప్రతిష్ఠాత్మకంగా 'సుపరిపాలనలో తొలి అడుగు'

పెనమలూరు: పెనమలూరు నియోజకవర్గంలో నిర్వహించనున్న 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం బుధవారం ఉయ్యూరు మండలం కలవపాముల గ్రామం నుంచి మొదలుకానుంది. ఉదయం 8 గంటలకు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పార్టీ శ్రేణులతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఆ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు మంగళవారం నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో పెనమలూరు, కంకిపాడు, ఉయ్యూరు మండలాల్లోని తెదేపా నేతలు, మండల, గ్రామ కమిటీలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించాలన్నారు. నూతనంగా ఎంపికైన మండల, గ్రామ పార్టీ కమిటీల ప్రతినిధులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. తాను కూడా అందరికీ అందుబాటులో ఉంటానన్నారు. పార్టీ పరిశీలకులు జువ్వాది రాంబాబు, రాజు, చిరుమామిళ్ల సూర్యనారాయణ, తెదేపా నేతలు వెలగపూడి శంకరబాబు, మారుపూడి ధనకోటేశ్వరరావు, కోయ ఆనంద్, దేవినేని రాజా, గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, అన్నే ధనయ్య, తుమ్మలపల్లి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

ఇందుపల్లి (గన్నవరం గ్రామీణం): యూరియా, ఇతర ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని వ్యవసాయాధికారి జి.రమేష్ హెచ్చరించారు. ఉంగుటూరు మండలం ఇందుపల్లి సొసైటీలో యూరియా, ఇతర నిల్వలను ఆయన మంగళవారం పరిశీలించారు. ఎరువుల కొనుగోలు ఇతర విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. తొలుత వేమండలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా రైతులకు సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు.

ఉచిత వైద్య శిబిరం నేడు

యనమలకుదురు (కానూరు), న్యూస్‌టుడే: యనమలకుదురు ఎన్టీఆర్ గార్డెన్స్‌లో బుధవారం ఉదయం 7 గంటల నుంచి కామినేని ఆసుపత్రి వైద్యుల నేతృత్వంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెదేపా నాయకులు మొక్కపాటి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందిస్తారని చెప్పారు.

సంగీతంలో విద్యార్థుల ప్రతిభ

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఇటీవల తెనాలిలో ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయిలో జరిగిన సంగీత, వాయిద్య పోటీల్లో ఉయ్యూరులోని శ్రీమ్యూజిక్ శిక్షణ కేంద్రం విద్యార్థులు ప్రతిభ చూపారు. కీ బోర్డు సీనియర్స్ విభాగంలో సాయి రాఘవ ప్రథమస్థానం, మైథిలి మిత్ర తృతీయ స్థానం సాధించారు. జూనియర్స్ విభాగంలో ధూళిపూడి భవన్‌కాంత్ ద్వితీయస్థానం, సోలో ఓకల్ విత్ ఇన్‌స్ట్రుమెంట్‌లో లక్ష్మిశెట్టి లాస్య ప్రియ తృతీయ స్థానం, కీబోర్డు సబ్‌జూనియర్స్ విభాగంలో వక్కపట్ల గగన్‌సూర్య ద్వితీయ, ఓకల్ వాయిద్యంలో తృతీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఏనుగుదాటి దాన్యహేమ ద్వితీయ స్థానంలో నిలిచారు. వారందరిని శిక్షకుడు ధూళిపూడి శేషగిరిరావు అభినందించారు.

డ్రెయిన్ల నిర్మాణానికి ప్రాధాన్యం

వేల్పూరు (కంకిపాడు), న్యూస్‌టుడే: పల్లెల్లో పక్కా డ్రెయిన్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎంపీపీ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని వేల్పూరులో రూ.18 లక్షలతో చేపట్టిన డ్రెయిన్ నిర్మాణం పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. సర్పంచి చెన్నుబోయిన శివనాగేంద్రమ్మ, ఏఎంసీ ఛైర్మన్ అన్నే ధనయ్య, ఎంపీసీసీ సభ్యుడు నాగేశ్వరరావు, తెదేపా నాయకులు చలసాని సాంబశివరావు, చీలి అజయ్, రత్నాకర్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

అప్ ఇవీ

కంకిపాడులో 'విజయ సంకల్ప యాత్ర'

కంకిపాడు, న్యూస్‌టుడే: కేంద్రంలో అధికారం చేపట్టి 11 ఏళ్లయిన సందర్భంగా భాజపా ఆధ్వర్యంలో మంగళవారం కంకిపాడులో 'విజయ సంకల్ప యాత్ర' నిర్వహించారు. 11 ఏళ్ల కాలంలో దేశాభివృద్ధికి చేపట్టిన సంక్షేమ పథకాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. నాయకులు విజయేంద్ర, దీవి రోహిణీకుమార్, గుళ్లపూడి శ్రీనివాసరావు, అయినాల విశ్వేశ్వరరావు, చెన్నం నాగభూషణం, అంకిశెట్టి మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

భాజపా బలోపేతానికి కృషి

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: భాజపా బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుళ్లపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో భాజపా తనదైన గుర్తింపు తెచ్చుకుందని.. అదేవిధంగా జిల్లాలో, నియోజకవర్గంలో, మండలంలో పార్టీ బలోపేతం అయ్యేలా కార్యక్రమాలు చేపడదామన్నారు. నాయకులు విజయేంద్ర, దీవి రోహిణీకుమార్, అయినాల విశ్వేశ్వరరావు, మాధవ, బాపట్ల అనీల్, కృష్ణమోహన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

కానూరు, న్యూస్‌టుడే: జులై 9న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా మాజీ అధ్యక్షులు వై.నరసింహారావు అన్నారు. మంగళవారం కానూరు కొత్త ఆటోనగర్‌లో కార్మికులను కలిసి సమ్మె జయప్రదం చేయాలని కోరారు. ఆయన మాట్లాడుతూ.. కార్మికులను కట్టుబానిసలుగా చేసే లేబర్‌కోడ్స్‌ను రద్దు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. పెనమలూరు మండల కమిటీ అధ్యక్షురాలు లక్ష్మీప్రసన్న, నాయకులు షేక్ కాశీం, మస్తాన్‌వలీ, తదితరులు పాల్గొన్నారు.

జీవన ఎరువుల వినియోగంతో మేలు

కుందేరు/నెప్పల్లి (కంకిపాడు), న్యూస్‌టుడే: వరి, చెరకు తదితర పంటల్లో జీవన ఎరువుల వినియోగంతో 'తక్కువ పెట్టుబడి - నాణ్యమైన అధిక దిగుబడి' లక్ష్యం సాకారమవుతుందని ఉయ్యూరు చెరకు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ యు.విజయభాస్కరరెడ్డి తెలిపారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా మంగళవారం కుందేరు, నెప్పల్లి పరిధిలోని పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ఏవో ఉషారాణి, సర్పంచి కలకోట రాధిక, వీఏఏలు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు ఎనలేనివి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: వైద్య వృత్తిని సామాజిక బాధ్యతగా భావించే వైద్యుల సేవలు ఎనలేనివని పలువురు పేర్కొన్నారు. వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం హనుమాన్ జంక్షన్‌లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యులు పూషడపు శ్రీకాంత్, నడిమింటి బలరామకృష్ణ, సీనియర్ ఆర్ఎంపీ వైద్యుడు వేమూరి వెంకటేశ్వరరావును సత్కరించారు. బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సీనియర్ వైద్యులు దుట్టా రామచంద్రరావు, యువ వైద్యుడు బలరామకృష్ణను సన్మానించారు.

హనుమాన్ జంక్షన్: వైద్యుల దినోత్సవం సందర్భంగా హనుమాన్‌జంక్షన్ లయన్స్ క్లబ్‌లో 11 మంది వైద్యులను సత్కరించారు. విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, ప్రముఖ వైద్యుడు దుట్టా రామచంద్రరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఉయ్యూరు, న్యూస్‌టుడే: వైద్యుల సేవలు మరువలేనివని ఏజీఎస్‌జీఎస్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ సత్తార్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏజీఎస్‌జీఎస్ కళాశాల ప్రాంగణంలో శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ షమీమ్, సాధారణ వైద్యనిపుణులు డాక్టర్ ధీరజ్‌లను ఘనంగా సత్కరించారు. అసోసియేషన్ కార్యదర్శి బాపిరాజు పర్యవేక్షించారు. అలాగే అదే కళాశాల ప్రాంగణంలో ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్లు సంగం తిరుమలరావు, డి.కుషల్ ధీరజ్, సుధాకర్‌ను సత్కరించారు. వైద్యవిధాన పరిషత్ వైద్యశాలలోని వైద్యాధికారులను వైద్యశాల ఛైర్మన్ మండవ జయదేవ్ నేతృత్వంలో సన్మానించారు. ✦ హోప్ హాస్పిటల్స్ అధినేత ప్రముఖ కీళ్లు, ఎముకల వైద్య నిపుణుడు డాక్టర్ జాన్ డేవిడ్, డాక్టర్ జ్యోతి ఇతర వైద్య బృందం వైద్యవిధాన పరిషత్ వైద్యశాలలోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

ఉయ్యూరు: డాక్టర్లు షమీమ్, ధీరజ్‌లను సత్కరిస్తున్న ఏజీఎస్‌జీఎస్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు


హనుమాన్ జంక్షన్ లయన్స్ క్లబ్‌లో..



గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

నగదు బహుమతి అందిస్తున్న రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కోన శశిధర్

గుడివాడ, న్యూస్‌టుడే : కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని విద్యా శాఖ రాష్ట్ర కార్యదర్శి కోన శశిధర్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐఎంఏ హాలులో బట్టు వెంకటరత్నం ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గుడివాడ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 17 మంది విద్యార్థులకు రూ.1.60 లక్షల నగదు ప్రోత్సాహకాలతో పాటు బట్టు మనోరంజితం మెమోరియల్ ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయుల అభివృద్ధికి నాణ్యమైన విద్యా ప్రమాణాల పెంపునకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించామన్నారు. ప్రైవేటు పాఠశాలల కన్నా మెరుగైన సౌకర్యాలు, ఉత్తమ విద్యా విధానాలతో ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. ఈ ఏడాది ఏకరూప దుస్తులు, బ్యాగులు, పుస్తకాలు సకాలంలో పంపిణీ చేశామన్నారు. పదిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు ప్రదానం, తల్లికి వందనం అందించడంలో ఎలాంటి వివక్షత చూపలేదన్నారు. మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, విజయనగరం జిల్లా కలెక్టర్ బట్టు అంబేద్కర్, జిల్లా జడ్జి జి.గోపి, ట్రస్టు ఛైర్మన్ బట్టు పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన విజయాలను ప్రజల్లోకి తీసుకెళదాం

బ్రోచర్‌లు ఆవిష్కరిస్తున్న కొనకళ్ల, శ్రీనివాసరావు తదితరులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తెదేపా జిల్లా అధ్యక్షుడు కొనకళ్ల నారాయణరావు చెప్పారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన బ్రోచర్‌లు ఆవిష్కరించి మాట్లాడారు. బుధవారం నుంచి ప్రారంభం కానున్న ఇంటింటికీ పార్టీ విజయాలు చేరవేసే కార్యక్రమంపై స్థానిక పార్టీ నేతలతో నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఏడాది కాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినప్పటికీ చెప్పిన అన్ని హామీలను 80 శాతం అమలు చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ఎస్సీ వర్గీకరణ, సురక్షిత ఆంధ్రప్రదేశ్, మహిళా, బీసీ సంక్షేమం, మత్స్యకార సేవలు, ల్యాండ్ టైట్లింగ్ యాక్టు రద్దు, గుంతలు లేని రహదారులు, 68 లక్షల టన్నుల ధాన్యం సేకరణ తదితర కార్యక్రమాలపై ప్రజలు వివరించాలని సూచించారు. నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జీని అధిష్ఠానం నియమిస్తుందన్నారు. రాష్ట్ర నాయకుడు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో అరాచకాల నుంచి బయటపడిన ప్రజలు నేడు అభివృద్ధి, సంక్షేమంతో కూడిన సుపరిపాలన ఫలాలు ఆస్వాదిస్తున్నారన్నారు. తెదేపా నాయకులు బొబ్బా గోవర్ధన్, కొల్లూరి వెంకటేశ్వరరావు, తుమ్మల చౌదరిబాబు, మెండు లక్ష్మణరావు, బండే శ్రీనివాసరావు, నడకుదుటి జనార్ధన్‌రావు, మోర్ల రాంబాబు, కర్రా సుధాకర్, షేక్ బాబావలి, లకనం నాగాంజనేయులు, బండే కనకదుర్గ, మండవ బాలవర్ధిరావు, తదితరులు పాల్గొన్నారు.

పామర్రు, న్యూస్‌టుడే: గత ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మై టీడీపీ యాప్ తీసుకురావడం జరిగిందని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా తెలిపారు. యాప్‌కు సంబంధించి ఎలాంటి సాంకేతిక సమస్య వచ్చినా మచిలీపట్నం పార్లమెంటు కో-ఆర్డినేటర్ కల్యాణ్ శివకుమార్ 77318 54695కు, పెడన అసెంబ్లీ కో-ఆర్డినేటర్ వినిల్ 81431 92822ను సంప్రదించాలని సూచించారు.

పేదల వైద్యానికి ప్రాధాన్యం

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

అవనిగడ్డ, న్యూస్‌టుడే: పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చెప్పారు. మంగళవారం తన కార్యాలయంలో నియోజకవర్గంలో 32 మందికి సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.12,23,641 చెక్కులను అందజేశారు. ఈ నిధి పేదలకు భరోసాగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఆదుకోనున్న అన్నదాత సుఖీభవ

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే

రైతులను సాగులో ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం తీసుకు వచ్చింది. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. కర్షకుల అండగా నిలిచేలా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ద్వారా ఏటా రూ.20 వేలు ఆర్థిక సాయం అందించనుంది. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు, కేంద్రం రూ.6 వేలు ఇవ్వనుంది. మొదటి విడత పీఎం కిసాన్ కింద రూ.2 వేలు, అన్నదాత సుఖీభవ కింద రూ.5 వేలు కలిపి రూ.7 వేలు అందించనున్నారు. వ్యవసాయ శాఖ వెబ్ ల్యాండ్ ఆధారంగా రైతుల జాబితా తయారు చేసి రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా వడపోత విధానంలో అర్హుల జాబితా సిద్ధం చేశారు. ప్రస్తుతం లిస్టులో లేని రైతులు ఈ ఆగస్టులో ఆర్థిక సాయం జమయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పామర్రు నియోజకవర్గంలో 29315 మంది రైతులు అర్హుల జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఇంకా 594 మంది పెండింగ్‌లో ఉన్నారు.

పామర్రు నియోజకవర్గంలో 29315 మంది అర్హుల గుర్తింపు

పామర్రు నియోజకవర్గంలో అర్హుల జాబితా

మండలం	అర్హులు	పెండింగ్
తోట్లవల్లూరు	5883	136
పామర్రు	4993	183
పమిడిముక్కల	6710	107
మొవ్వ	7851	112
పెదపారుపూడి	3878	56

ఈ-కేవైసీ చేయించుకుంటున్న రైతులు

త్వరలో బ్యాంకు ఖాతాల్లో జమ

పథకానికి అర్హుల జాబితా సిద్ధం చేశాం. రైతుల ఈ-కేవైసీ కూడా చేయించాం. త్వరలోనే రైతుల బ్యాంకు ఖాతాలకు మొదటి విడతలో రూ.7 వేలు జమ కానుంది. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు ఈ ఆర్థిక సాయం భరోసాగా నిలుస్తుంది. ఈ మొత్తాన్ని రైతులు సద్వినియోగం చేసుకుంటే మంచిది. - శ్రీదేవి, వ్యవసాయాధికారిణి, తోట్లవల్లూరు మండలం

4న వంగవీటి రంగా జయంతి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఈ నెల 4వ తేదీన వంగవీటి మోహన్‌రంగా 78వ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు, రాధా, రంగా మిత్ర మండలి నాయకుడు యాసం చిట్టిబాబు చెప్పారు. స్థానిక తెదేపా మండలి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆ రోజు ఉదయం 9 గంటలకు ప్రభుత్వాసుపత్రి ఎదురుగా ఉన్న రంగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తామన్నారు. ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు పాల్గొంటారని చెప్పారు. కూటమి నాయకులు గుడివాక శివరావు, బచ్చు రమానాథ్ తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో సత్ఫలితాలు

ఘంటసాల, న్యూస్‌టుడే: నారుమడిలో యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా సత్ఫలితాలు పొందవచ్చని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డి.సుధారాణి తెలిపారు. మంగళవారం తాడేపల్లి, కొడాలిలో రైతులతో 'పొలం పిలుస్తోంది' నిర్వహించారు. సామూహిక ఎలుకల నివారణకు యాజమాన్య పద్ధతులు సూచించారు. ఏవో పద్మజ, ఏడీఏ శ్యామల, మాజీ సర్పంచి దండమూడి శివనాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన ప్రభువే శరణమయ్యప్పా..

అన్న సమారాధన ప్రారంభిస్తున్న సీఐ ఈశ్వరరావు, రాంబాబు తదితరులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: గ్రామ దేవత శ్రీసంపతలమ్మ అమ్మవారి ఆలయ ఆవరణలో అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. సీఐ కె.ఈశ్వరరావు అయ్యప్పస్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఉప సర్పంచి ముమ్మనేని నాని, జనసేన నాయకుడు అడపా రాంబాబు పాల్గొన్నారు.

పచ్చని చెట్లపై గొడ్డలి వేటు

పులిగడ్డ జలవనరుల శాఖ అతిథి గృహం, కార్యాల...

నియోజకవర్గంలో పచ్చని చెట్లపై కలప మాఫియా కన్ను పడింది. వీటిని పరిరక్షించాల్సిన అధికారులు చోద్యం చేస్తున్నారు. చల్లపల్లి-వెంకటాపురం రహదారికి ఇరువైపులా స్వచ్ఛ భారత్‌లో నాటిన మొక్కలు భారీ వృక్షాలుగా ఎదిగి నీడనిస్తున్నాయి. వాటిపై కొంతమంది దృష్టి పడింది. వీరి స్వార్థానికి చల్లపల్లి రామానగరం రహదారి, అవనిగడ్డ-కోడూరు రహదారిలో భారీ వృక్షాలు నేలకొరిగాయి. జిల్లా చెట్ల నరికివేతపై ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అధికారులను నిలదీసి పునరావృతం కాకుండా బాధ్యతగా విధులు నిర్వహించాలని హెచ్చరించారు. తాజాగా పులిగడ్డలోని జలవనరుల శాఖ అతిథి గృహం, కార్యాలయ ఆవరణలో వృక్షాలను కొంతమంది నరికివేసి కలప విక్రయించుకున్నారు. వీటిని 2014లో మనం-వనం పథకంలో అప్పటి స్పీకర్ కోడెల శివప్రసాద్ నాటించగా పెరిగి పెద్దవై వృక్షాలయ్యాయి. వీటిని పరిరక్షించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. **- న్యూస్‌టుడే, అవనిగడ్డ గ్రామీణం, మోపిదేవి**

శిలాఫలకం.. కలగా భవనం

కోడూరులో ఎంపీ వల్లభనేని బాలశౌరి చొరవతో 2023 నవంబరులో శంకుస్థాపన చేసిన మల్టీపర్పస్ కమ్యూనిటీ భవన నిర్మాణం అడుగు ముందుకు పడలేదు. రోటరీ క్లబ్, ఎస్‌బీఐ, సీఎస్‌ఆర్ నిధులతో ఈ భవనం నిర్మిస్తున్నట్లు శంకుస్థాపన సమయంలో ఎంపీ తెలిపారు. అప్పట్లో ఎన్నికలకు ఆరు మాసాల ముందు శంకుస్థాపన చేసినా ఇప్పటి వరకు ఈ భవన పనులు కలగా మిగిలిపోయాయి. ఎంపీ బాలశౌరి చొరవ తీసుకుని ఈ భవన నిర్మాణం జరిగేలా దృష్టి సారించాలని ప్రజలు వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కోడూరు(అవనిగడ్డ)**

గుర్రపు డెక్క తొలగిస్తే మేలు

పంట కాల్వలకు నీటిని విడుదల చేయడంతో పై నుంచి కొట్టుకు వచ్చిన గుర్రపుడెక్క, చెత్త స్థానిక సీతాయి లంక వద్ద కాలిబాట వంతెనకు పట్టి సాగు నీటి ప్రవాహానికి అడ్డుపడుతోంది. వెంటనే తొలగిస్తే ప్రవాహం సాఫీగా దిగువకు చేరుతుంది. లేకపోతే ఎగువ నుంచి వచ్చే ఇటువంటి చెత్త మరింత ఎక్కువయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి గుర్రపు డెక్క, చెత్తను వెంటనే తొలగించాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, అవనిగడ్డ**

వంతెనలు బాగు చేసేదెప్పుడో?

నరసింహపురం వద్ద లింగన్నకోడుపై..

కోడూరు ప్రధాన పంట కాల్వపై గంగానమ్మ గుడి వద్ద బ్రిటిష్ కాలంలో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. ఇరువైపులా రెయిలింగ్‌లు పడిపోయినా చిన్నకార్లు, ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. కృష్ణాపురం నుంచి నరసింహపురం వెళ్లే రహదారిలో విశ్వనాథపల్లి అడ్డ రోడ్డు సమీపంలో లింగన్న కోడుపై వంతెన కింద దిమ్మలు బీటలు వారాయి. రెయిలింగ్‌లు దెబ్బ తిన్నాయి. స్లాబు పెచ్చులూడి ఇనుప చువ్వలు బయట పడ్డాయి. వీటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కోడూరు(అవనిగడ్డ)**

కూటమి ప్రభుత్వంలోనే పేదలకు భరోసా

పింఛను సొమ్ము పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

అవనిగడ్డ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో పేదలకు నిజమైన భరోసా లభిస్తోందని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. అవనిగడ్డలో మంగళవారం ఆయన ఎన్టీఆర్ భరోసా పథకంలో వృద్ధులు, దివ్యాంగులు, అనారోగ్యంతో మంచానికి పరిమితమైన లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు.

పామర్రు, పెదపారుపూడి: న్యూస్‌టుడే: స్థానిక తోటలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి తాడిశెట్టి నరేష్, పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పింఛన్లు పంపిణీ చేశారు. ★ పెదపారుపూడి మండలంలో 94 శాతం పంపిణీ చేశామని డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు. భూషణగుళ్లలో మంగళవారం ఇంటింటికీ వెళ్లి ఆయన పింఛన్లు పంపిణీ చేశారు.

పామర్రు: పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

కలుషిత నీటి సరఫరాకు అడ్డుకట్ట వేయండి

www.JANAKULA.IN

ప్రత్యేకాధికారి సాయిబాబుకు ఫిర్యాదు చేస్తున్న ఎంపీటీసీ సభ్యుడు బొప్పన భాను.. సమాధానం ఇస్తున్న ఈవో శ్రీనివాసరావు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అవనిగడ్డ గ్రామ పంచాయతీ పరిధి కొత్తపేట, తిప్పపాలెం గ్రామాల్లో కుళాయిల నుంచి బురద నీరు సరఫరా అవుతోందని, వర్షం కురిసిన రోజు అలా ఉంటోందని, నివారణకు చర్యలు తీసుకోవాలని ఎంపీటీసీ సభ్యుడు బొప్పన భాను.. నియోజకవర్గ ప్రత్యేకాధికారి పి.సాయిబాబుకు ఫిర్యాదు చేశారు. అవనిగడ్డ మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం మంగళవారం ఎంపీపీ తుంగల సుమతి అధ్యక్షతన జరిగింది. ప్రత్యేకాధికారి సాయిబాబు.. వివిధ శాఖల ప్రగతిపై సమీక్షించారు. జలవనరుల శాఖ కార్యాలయ ఆవరణలో సుబాబుల్, పులిగడ్డ-అవనిగడ్డ కరకట్ట వెంట ఉన్న చెట్లను నరికివేసి కలప తరలించుకుపోయారని, ఏం చర్యలు తీసుకున్నారని మండల కో- ఆప్షన్ సభ్యుడు నజీర్ బాషా.. జేఈ విజయ్‌కుమార్ ప్రశ్నించగా ఆయన పొంతన లేని సమాధానం ఇచ్చారు. ఖరీఫ్‌లో వరి విత్తనాలు బీపీటీ-1061 రకం సరఫరా చేయాలని వేకనూరు ఎంపీటీసీ సభ్యుడు వర్రే నరేష్ ఏవో శుభహారికను కోరగా ప్రస్తుతం ఆ రకం సరఫరా లేదన్నారు. జీలుగ, పిల్లపెసర పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలపై సరైన సమాధానం లేదు. వైద్యఆరోగ్య శాఖ అందించే సేవలకు ఐసీడీఎస్ శాఖ అధికారులు సహకరించాలని బాల్యవివాహాలు అరికట్టాలని ప్రత్యేకాధికారి సాయిబాబు చెప్పారు. తహసీల్దారు కె.నాగమల్లేశ్వరావు, ఎంపీడీవో మరియాదేవి, ఉప ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ లతో పాటు వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు

గొర్రెపాటి రచనలు స్ఫూర్తిదాయకం

వెంకట సుబ్బయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న వెంకటరామకృష్ణ, స్వచ్ఛ కార్యకర్తలు

ఘంటసాల, న్యూస్‌టుడే: పండిత గొర్రెపాటి వెంకట సుబ్బయ్య రచనలు స్ఫూర్తిదాయకమని జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి వెంకటరామకృష్ణ తెలిపారు. మంగళవారం స్థానిక స్వచ్ఛ కార్యకర్తల ఆధ్వర్యంలో వెంకటసుబ్బయ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. వెంకటరామకృష్ణ మాట్లాడుతూ ప్రముఖ రచయిత వెంకటసుబ్బయ్య ఆనాడు 'ఘంటసాల చరిత్ర' రాసి భావితరాలకు అందించడమే కాకుండా పలు పుస్తకాలు రచించారని కొనియాడారు. వెంకట రామకృష్ణ ఆధ్వర్యంలో తహసీల్దారు కార్యాలయ ఉద్యోగులకు 'ఘంటసాల చరిత్ర' పుస్తకాలు పంపిణీ చేశారు. స్వచ్ఛ కార్యకర్తలు గొర్రెపాటి సురేష్, వేమూరి రత్నశేఖర్, పోతన లక్ష్మీశ్వరరావు, వడ్డమూడి వెంకటకృష్ణారావు, దోనేపూడి అహోబలరావు, వక్కలగడ్డ ప్రసాదరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ అధ్యక్షుడిగా హనుమకుమార్

కూచిపూడి: కూచిపూడి రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా జొన్నలగడ్డ హనుమకుమార్(చినముత్తేవి), కార్యదర్శిగా సాయి(కూచిపూడి) బాధ్యతలు చేపట్టనున్నట్లు క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కోనేరు మంజునాథ్, చిగురుపాటి కృష్ణారావులు తెలిపారు. జులై 2వ తేదీన రవిప్రకాష్ సిలికానాంధ్ర సంజీవని వైద్యాలయ మందిరంలో సమావేశం నిర్వహిస్తారని చెప్పారు.

విద్యుత్తు తీగల చోరీ

పామర్రు గ్రామీణం: కనుమూరులో విద్యుత్తు తీగలు చోరీ జరిగిన నేపథ్యంలో కేసు నమోదు చేశామని ఎస్ఐ మంగళవారం తెలిపారు. గ్రామానికి చెందిన పెదపూడి నాగేశ్వరరావుకు చెందిన విద్యుత్తు తీగలను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారన్నారు.

ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా ఇమ్రాన్

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా వ్యవహరించిన ఈవోపీఆర్డీ టి.విజయసారథి సోమవారం ఉద్యోగ విరమణ చేయడంతో కార్యాలయ నిర్వాహణాధికారి(ఏవో) ఎండీ ఇమ్రాన్‌ను ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా అధికారులు నియమించారు.

విద్యుత్తు ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: వర్షాకాలంలో విద్యుత్తు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ఏడీఈ ఎన్.సుబ్రహ్మణ్యేశ్వరరావు చెప్పారు. జాతీయ విద్యుత్తు భద్రతా వారోత్సవాలు-2025లో భాగంగా మంగళవారం స్థానిక ప్రధాన రహదారి వెంట ప్రదర్శన నిర్వహించారు.

బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోండి

పెదపారుపూడి, న్యూస్‌టుడే: ఎస్‌బీఐ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కొత్తగా బాధ్యతలు స్వీకరించిన వెంట్రప్రగడ స్టేట్‌బ్యాంక్ మేనేజర్ ఎం.నాగరాజు అన్నారు. వెంట్రప్రగడ స్టేట్‌బ్యాంక్‌లో 70వ భారతీయ స్టేట్‌బ్యాంక్ అవతరణ దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. మేనేజర్ కేక్ కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఫీల్డ్ ఆఫీసర్ చైతన్య, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

రైలు కిందపడి వ్యక్తి మృతి

గుడివాడ: పెదపారుపూడి మండలం దోసపాడు రైల్వేస్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి (60) సోమవారం రాత్రి రైలు ఢీకొని మృతి చెందాడు. గుడివాడ రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. ఆచూకీ తెలిసిన వారు గుడివాడ రైల్వే పోలీసులకు 9440627570, 9866221412 నంబర్లలో సంప్రదించాలన్నారు.

కాలువలకు సాగునీరు విడుదల

కౌతవరం: నీరు వదులుతున్న పెడన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ అధికారులు

బండికోళ్లంక(మోపిదేవి), న్యూస్‌టుడే: రైతులకు ముందస్తుగా సాగునీరు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని డీసీ ఛైర్మన్ నిడమానూరి దిలీప్, మోపిదేవి, పెదకళ్లేపల్లి నీటి సంఘ అధ్యక్షులు వేములపల్లి పిచ్చేశ్వరరావు, గొర్రెపాటి నాగేశ్వరరావులు పేర్కొన్నారు. 11వ నంబరు పంట కాలువకు మంగళవారం పూజల అనంతరం ఏడు వేల ఎకరాల ఆకట్టుకు సాగునీరు అందించారు. కూటమి నాయకులు జనార్ధనరావు, రావి నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ ఈఈ రవికిరణ్, డీఈ గౌతమి, ఏఈలు రామ్‌కుమార్, రవితేజ చందన రంగారావు, సీతారామాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

కౌతవరం(గుడ్లవల్లేరు): మండలంలోని కౌతవరం లాకుల నుంచి ప్రారంభమయ్యే బంటుమిల్లి ప్రధాన కాల్వకు గత వారం రోజులుగా అధికారులు 100 క్యూసెక్కుల వంతున సాగు నీటిని విడుదల చేస్తున్నారు. మంగళవారం పెడన ఎమ్మెల్యే బంటుమిల్లి లాకుల వద్ద పూజలు చేసి సాగునీటిని విడుదల చేసినట్లు ప్రకటించారు. జూన్ 19న ప్రభుత్వం కాల్వలకు సాగు నీటిని విడుదల చేసింది. పుల్లేరు కాల్వ ద్వారా వచ్చిన నీటిని ఆ నెల 24 నుంచి కౌతవరం లాకుల వద్ద క్యాంప్‌బెల్, పోల్‌రాజ్, బంటుమిల్లి కాల్వలకు విడుదల చేస్తున్నారు. కానీ నాయకులు, అధికారులు సాగునీటిని మంగళవారం విడుదల చేస్తున్నట్లు ఎమ్మెల్యేతో పూజలు చేయించడం గమనార్హం.

డ్రోన్‌లతో ఈవ్‌టీజర్లకు చెక్

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలో విద్యా సంస్థల వద్ద ఆడ పిల్లలను వేధింపులకు గురి చేసే ఆకతాయిల ఆటకట్టించేందుకు డ్రోన్ కెమెరాలు వినియోగిస్తున్నట్లు గుడివాడ వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరాల సాయంతో ఆకతాయిలను అదుపులోకి తీసుకుని మంగళవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆడపిల్లలు, యువతులు ఎవరైనా తమ వెంటపడి వేధించేవారి వివరాలు శక్తి టీమ్‌లకు సమాచారం ఇస్తే వెంటనే వారిని అదుపులోకి తీసుకుంటామన్నారు. ఫిర్యాదు చేసినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

పార్టీ పటిష్ఠతకు కృషి

గరికపర్రు(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే : గ్రామాల్లో పార్టీ పటిష్ఠతకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని నాగార్జున సాగర్ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్, పరిశీలకుడు కె.వీరబాబు పేర్కొన్నారు. మండలంలోని గరికపర్రు కల్యాణ మండపంలో మంగళవారం మండల స్థాయి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి పలువురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తోట్లవల్లూరు మండల తెదేపా అధ్యక్షుడుగా వీరపనేని శివరామప్రసాద్‌ను మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మండల ప్రధాన కార్యదర్శిగా వీరంకి పరుశురామ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పరిశీలకుడు వీరబాబు ప్రకటించారు.

ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలం ఉండ్రపూడి- పోలవరం అడ్డరోడ్డు వద్ద ఉన్న శ్రీ వీరాంజనేయస్వామి ఆలయం మంగళవారం భక్తులతో కిటకిటలాడింది. ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రసాదరావు పర్యవేక్షణలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా జిల్లా నలుమూలల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో వచ్చారు.

ఉద్యోగ విరమణ సన్మానం

వేమవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: ఎంపీడీవోగా పదవీ విరమణ చేసిన తమ్మిశెట్టి విజయసారథిని వేమవరం శ్రీకొండలమ్మతల్లి దేవస్థాన సమీపంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో సంఘ నేతలు సన్మానించారు. విజయసారథి-అనంతలక్ష్మి దంపతులకు పలువురు అభినందించారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక గ్రామీణ నీటి సరఫరా శాఖ డీఈ సత్యనారాయణ నైపుణ్యం గల అధికారి అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కొనియాడారు. రెవెన్యూ సమావేశ మందిరంలో జరిగిన సత్యనారాయణ ఉద్యోగ విరమణ అభినందన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. నియోజకవర్గంలో ఎక్కడ సమస్య ఉన్నా తక్షణం స్పందించి వెళ్లి పరిష్కరించారని తెలిపారు. అనంతరం సత్యనారాయణను అభినందించారు. జనసేన నాయకులు మండలి వెంకట్రామ్ పాల్గొన్నారు.

మోపిదేవి, న్యూస్‌టుడే: గురుకుల పాఠశాలలో స్టాఫ్‌నర్సుగా ఉద్యోగ విరమణ చేసిన మునిరత్నం-సత్యనారాయణ దంపతులను గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు కె.వీరరవి, విద్యా కుటుంబం, ఆహ్వానితులు సత్కరించారు.

30 మంది రక్త దానం

గుడివాడ, న్యూస్‌టుడే: ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సహకారంతో స్థానిక ఏరియా ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం 30 మంది రక్తదానం చేశారు. గుడివాడ రోటరీ క్లబ్ అధ్యక్షుడు యలమంచిలి నాగేశ్వరరావు, ఐఎమ్ఏ అధ్యక్షుడు మాగంటి శ్రీనివాస్‌లు రక్తదాన ప్రాముఖ్యత వివరించారు. క్లబ్ కార్యదర్శి గుళ్లపల్లి కిరణ్ బాబు, కౌన్సిలర్ గవిర్నేని బాబూ శ్రీకర్, సహాయ గవర్నర్ ముళ్లపూడి రమణ మూర్తి, డాక్టర్ సుగుణవతి తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు ఎనలేనివి

అవనిగడ్డ: కేక్ కోస్తున్న డాక్టర్ జయకుమార్, వైద్యులు

పామర్రు వైద్యులను సన్మానిస్తున్న ఘంటసాల ఎన్టీఆర్ కళాపీఠం అధ్యక్షుడు మురళీకృష్ణ తదితరులు

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం గుడివాడ, పామర్రు, అవనిగడ్డ నియోజకవర్గాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పలుచోట్ల వైద్య సిబ్బంది కేక్‌లు కోసి వైద్యులను సత్కరించారు. వక్తలు మాట్లాడుతూ సమాజంలో వారందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు.

- న్యూస్‌టుడే బృందం

గుడివాడ: వైద్యులు రామకృష్ణ దంపతులను సత్కరిస్తున్న మానవత సేవా సంఘ ప్రతినిధులు

వైద్య శిబిరానికి స్పందన

వైద్య శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న డాక్టర్ శ్యామ్‌కుమార్

సింగలూరు(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: సింగలూరులో భాగ్యవిదాత ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బండారు శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో పెట్టుడు పళ్ల ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు సిబార్ దంతవైద్య కళాశాల రజతోత్సవాల్లో భాగంగా రెండు రోజుల శిబిరాన్ని స్థానిక ఎస్ఆర్‌జీఈసీ ప్రిన్సిపల్ కరుణకుమార్ ప్రారంభించారు. గుంటూరు సిబార్ దంతవైద్య కళాశాల వైస్ ప్రిన్సిపల్ మన్నె ప్రకాశ్, విభాగాధిపతి కడియాల కృష్ణకిశోర్, 21 మంది వైద్య బృందం కలిసి 60 మంది రోగులను పరీక్షించారు. వీరిలో 20 మందికి పూర్తిగా పెట్టుడు పళ్ల సెట్ అవసరాన్ని గుర్తించారు. రూ.30 వేల నుంచి రూ.50 వేల వరకు వ్యయమయ్యే పళ్ల సెట్‌ను వీరికి ఉచితంగా అందించనున్నట్లు శ్యామ్‌కుమార్ వివరించారు.

ప్రకటన

మహారాజశ్రీ శ్రీ అవనిగడ్డ VIవ అదనపు జిల్లా కోర్టు వారి ఎదుట
IA No. 26/2025
IN
AS. No. 113/2016

Between:
తోట వీరబాబు
... పిటీషనర్/ అప్పీలెంట్
AND
లంకె వెంకటేశ్వరరావు Died & 9 మంది ... రెస్పాండెంట్స్/ రెస్పాండెంట్

9వ రెస్పాండెంటు: పోతరాజు శేషగిరి రావు S/o లేటు కృష్ణమూర్తి, టీచర్, R/o. R.చంద్రశేఖరరావు హాస్పిటల్ దగ్గర, రామానాయుడు పేట, మచిలీపట్నం.

10వ రెస్పాండెంటు: పోతరాజు వెంకట రమణ, S/o లేటు కృష్ణమూర్తి, ఆస్తులు, R/o. పెట్రోలు బంకు వెనుక, 1వ వార్డు, అవనిగడ్డ గ్రామం, అవనిగడ్డ మండలం, కృష్ణా జిల్లా.

పై నంబరు అప్పీలు నందు IA No. 26/2025లోని రెస్పాండెంట్స్ 9 మరియు 10 వారలకు పై కోర్టునందు ది. 24-07-2025న వాయిదా ఉన్నందున సదరు పై 9 మరియు 10 రెస్పాండెంట్స్ స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ ఉదయం 10.30 గంటలకు హాజరు అయి, తమయొక్క ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేనియెడల పరోక్షమున తీర్మానించబడును.

ఇటు: పిటీషనర్ తరపు న్యాయవాది
V.V.VARADA RAJULU,
B.Com., B.L., Advocate, Dr. No. 4-328-A,
Rajupeta, Machilipatnam
Ph. No: 94403 75127
మచిలీపట్నం, ది. 01-07-2025

(c) eenadu

మరో నెలన్నరలో కృష్ణా జలాలు అందిస్తాం

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: ఎ.కొండూరు మండల ప్రజలకు మరో నెలన్నర రోజుల్లో కృష్ణాజలాలు అందిస్తామని జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ప్రతి ఇంటికీ కుళాయిల ద్వారా రక్షిత తాగునీరు సరఫరా చేస్తామన్నారు. మంగళవారం ఎ.కొండూరులో పర్యటించిన ఆయన జల్‌జీవన్ మిషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..కిడ్నీ వ్యాధి ప్రభావిత గిరిజన గ్రామాలకు శుద్ధి జలాలు త్వరగా అందించేందుకు పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. ఇప్పటికే ప్రధాన పైపులైన్ పనులు పూర్తయ్యాయని..మిగిలినవి కూడా చేసేసి ఆగస్టులో సరఫరా ప్రారంభిస్తామన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా జిల్లాకు క్వాంటమ్ వ్యాలీ వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకంలో ఉద్యాన పంటల సాగుపై రైతులను చైతన్యపరచాలని స్థానిక అధికారులకు సూచించారు. ఉదయం కంభంపాడులో ఎన్టీఆర్ భరోసా పథకంలో లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ తనిఖీ చేశారు. ఆయన వెంట వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

కలెక్టర్ లక్ష్మీశకు గిరిజన మహిళల స్వాగతం

వెల్వడం రహదారికి త్వరలో మరమ్మతులు: లోకేశ్

మైలవరం, న్యూస్‌టుడే: 'అధ్వాన రహదారితో వెల్వడం ప్రజలకు కలుగుతున్న అసౌకర్యానికి చింతిస్తున్నా' అని మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందించారు. ఆ గ్రామంలో నడవలేని స్థితికి చేరిన ప్రధాన రహదారి దుస్థితిని తెలియజేసేలా 'లోకేశ్ అన్నా మా ఊరి సమస్యను దయ ఉంచి పరిష్కరించండి' అంటూ వెల్వడంలో సోమవారం పలు ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఆ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న ఆయన మంగళవారం సాయంత్రం ఎక్స్‌లో స్పందించారు. నాలుగు నెలల కిందట తారు తొలగించి, గ్రావెల్ వేయటం ద్వారా రహదారి దుస్థితితో ఆ గ్రామ ప్రజలకు, విద్యార్థులకు, కార్మికులకు కలుగుతున్న అసౌకర్యం గురించి తెలుసుకున్నానని, స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్, అధికారులతో సమన్వయం చేసుకుంటూ అతి త్వరలో రహదారిని అభివృద్ధి చేయిస్తానని ప్రకటించారు.

చక్కని పాలనకు.. చల్లని అడుగులు

ఏజీసీ భవనాలకు 'డిస్ట్రిక్ట్ కూలింగ్'తో శీతలీకరణ

అమరావతి ప్రభుత్వ సముదాయం (ఏజీసీ)లోని భవనాలకు నూతన పరిజ్ఞానం 'డిస్ట్రిక్ట్ కూలింగ్' ద్వారా శీతలీకరణ అందించనున్నారు. ఈ సముదాయంలోని ఐకానిక్ టవర్లు, శాశ్వత హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు ఏసీ యంత్రాలు బిగించకుండా, వీటి స్థానంలో ఈ వ్యవస్థ ద్వారా చల్లదనం అందిస్తారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో తబ్రీద్ సంస్థతో ఒప్పందంపై 2018లో సీఆర్డీఏతో సంతకాలు అయ్యాయి. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ ఒడంబడిక అమలుకు నోచుకోలేదు. రూ.350 కోట్లతో 20వేల టన్నుల సామర్థ్యం గల కేంద్రీయ శీతలీకరణ యూనిట్ ఏర్పాటు చేయనున్నారు. పాత ఒప్పందం ప్రకారం అదే ధరకు అందించేందుకు సంస్థ ముందుకొచ్చింది. దీనికి ప్రపంచ బ్యాంకు కూడా ఆమోదం తెలిపింది.

ప్రత్యేక పైప్‌లైన్ల ద్వారా..: అమరావతిలో అత్యధిక భవనాల సాంద్రత ఉన్న ప్రాంతాల్లో వ్యక్తిగత ఏసీలు ఏర్పాటు చేసుకోకుండా.. డిస్ట్రిక్ట్ కూలింగ్ వ్యవస్థ ద్వారా ప్రయోజనం ఉంటుందని సీఆర్డీఏ భావిస్తోంది. కేంద్రీయ ప్లాంట్ ద్వారా చల్లని నీటిని బహుళ భవనాలకు భూగర్భంలో ప్రత్యేక పైప్‌లైన్ల ద్వారా శీతలీకరణ అందిస్తారు. పీపీపీ విధానంలో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. దీని వల్ల ప్రభుత్వంపై భారం పడదు. గడువు ముగిసిన తర్వాత ప్రాజెక్టును ప్రభుత్వానికి అప్పగిస్తారు.

50 శాతం మేర విద్యుత్తు బిల్లులో ఆదా: అమరావతి ప్రభుత్వ సముదాయంలోని సూపర్ బ్లాక్ 'ఈ'లో అసెంబ్లీ భవనాన్ని 103.76 ఎకరాల్లో 11.21 లక్షల చ. అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు

మూడు అంతస్తుల్లో ఆకృతులు రూపొందించారు. హైకోర్టు సూపర్ బ్లాక్ 'ఎఫ్'లో 42.36 ఎకరాల్లో 20.32 లక్షల చ.అడుగుల విస్తీర్ణంలో రానుంది. బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 7 అంతస్తులతో భవనాన్ని నిర్మిస్తున్నారు. ఐకానిక్ టవర్లలో సమీకృత రాష్ట్ర సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాలు రానున్నాయి. వీటి మొత్తం విస్తీర్ణం 68.88 లక్షల చ.అడుగులు. పనులు దక్కించుకున్న గుత్త సంస్థలకు ఇటీవల సీఆర్డీఏ ఎల్‌వోఏలు అందజేసింది. వీటికి కొత్త వ్యవస్థ ద్వారా అందించే శీతలీకరణ ద్వారా దాదాపు 50 శాతం మేర విద్యుత్తు ఆదా కావడంతో పాటు వ్యయంలో 20 శాతం వరకు తగ్గనుందని భావిస్తున్నారు. - ఈనాడు, అమరావతి

అప్పటికప్పుడే దోచేస్తున్నారు..!

ఈనాడు, అమరావతి

సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తుగడ
రుణాల పేరుతో ఖాతాలు ఖాళీ

'మనకు తెలియకుండానే మంజూరైన రుణాలను నేరగాళ్లు కొట్టేస్తున్న ఉదంతాలు ఇటీవల నమోదవుతున్నాయి. ఆ సొమ్మును ఇతర ఖాతాలకు దారి మళ్లించి డ్రా చేస్తున్నారు. మన నెట్... మొబైల్ బ్యాంకింగ్ యాప్‌లోకి చొరబడి రుణం కోసం దరఖాస్తు చేసి, ఆ మొత్తాన్ని నిమిషాల్లోనే మళ్లిస్తున్నారు. మీకు రుణం మంజూరైందనీ, కొంత ప్రాసెసింగ్ ఫీజు కట్టాలని చెబుతూ అందినంత దోచేస్తున్నారు. రుణాల పేరుతో బురిడీ కొట్టిస్తూ నిమిషాల్లో కష్టార్జితాన్ని స్వాహా చేస్తున్నారు.'

☛ ఓ చిరుద్యోగికి.. బ్యాంకు లోగోను డీపీ పెట్టిన ఓ వాట్సాప్ నెంబరు నుంచి సందేశం వచ్చింది. మీ ఖాతాకు.. పాన్‌కార్డు అప్‌డేట్ చేయాలని ఉంది. అందులోని ఏపీకే లింకును క్లిక్ చేసి వివరాలు నమోదు చేయాలన్నారు. దీంతో అతను లింక్ నొక్కి ఖాతా, మొబైల్ నెంబరు, డెబిట్ కార్డు పిన్, పాన్ కార్డు వివరాలు నమోదు చేశారు. కాసేపటికే బ్యాంకు ఖాతాలో రూ.11 లక్షలు జమైందని ఫోన్‌కు మెసేజ్ వచ్చింది. చూసేలోపే 4 లావాదేవీల్లో ఖాతా నుంచి సొమ్ము డెబిట్ అయింది. బ్యాంకుకు వెళ్తే.. వ్యక్తిగత రుణానికి దరఖాస్తు చేశారనీ.. అది వివిధ ఖాతాలకు బదిలీ అయిందన్నారు.

☛ పటమటవాసికి ఓ నెంబరు నుంచి ఫోన్ చేసి.. రూ.6 లక్షలు లోన్ మంజూరైందన్నారు. అతడి మెయిల్‌కు దీని సమాచారమూ పంపారు. ఆ మర్నాడే ఆర్బీఐ పేరుతో మరో మెయిల్ వచ్చింది. మీకు మంజూరైన రుణానికి... రూ.18,950 ఛార్జీలు చెల్లించాలన్నారు. నిజమని నమ్మి.. యూపీఐ ద్వారా చెల్లించాడు. ఇలా వివిధ ఛార్జీల పేరుతో రూ. 12 లక్షలు చెల్లించాడు. అయినా ఇంకా డబ్బు లాగే యత్నం చేయడంతో మోసాన్ని గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు.

ఏజెన్సీల నుంచి వివరాలు తీసుకుంటూ..

బ్యాంకులు.. ఖాతాదారుల లావాదేవీలను, వారి సిబిల్ స్కోర్ ఆధారంగా రుణాలు ఇస్తుంటాయి. ఇటీవల ఖాతాదారులకు తనిఖీలు లేకుండా ఇన్‌స్టంట్‌గా నిమిషాల్లో రుణాలు ఇస్తున్నాయి. సంబంధిత ఖాతాదారుడి స్థాయి మేరకు రుణ మొత్తం ఆమోదిస్తుంటాయి బ్యాంకులు. ఎవరికి ఎంత పరిమితి ఉంది? తదితర వివరాలను మోసగాళ్లు ఏజెన్సీల నుంచి తీసుకుంటున్నారు. వాటి ఆధారంగా ఆ వ్యక్తి నుంచి కొన్ని వివరాలు తీసుకుని వాటితో లాగిన్ అయి, రుణానికి దరఖాస్తు చేస్తున్నారు. ఆ మొత్తం ఖాతాలో పడగానే... వేరే ఖాతాలకు మళ్లిస్తున్నారు.

వలలో పడొద్దు

★ ఖాతాదారుల నుంచి బ్యాంకులు కార్డు నంబరు, సీవీవీ, ఓటీపీ వివరాలు అడగవు. ★ అనుమానం వస్తే బ్యాంకుకు వెళ్లి అడగాలి. ★ అధిక రక్షణ ఉన్న, అధీకృత వెబ్‌సైట్ల నుంచే ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించాలి. ★ వివిధ వెబ్‌సైట్లలోని అనుమానిత లింక్‌లలో మీ ఖాతాల వివరాలు నమోదు చేయొద్దు. ★ రుణం మంజూరు చేసే సంస్థ గురించి క్షుణ్నంగా తెలుసుకోవాలి. రుణానికి ఛార్జీలు కట్టాలనీ, టీడీఎస్ చెల్లించాలని ఆర్బీఐ నుంచి నేరుగా వ్యక్తులకు మెయిల్స్ రావు.

పథకం ప్రకారమే సొమ్ము దారి మళ్లింపు!

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - పటమట: పథకం ప్రకారమే అద్విక ట్రేడింగ్ పేరుతో భారీగా డిపాజిట్లు వసూలు చేసి.. వాటిని మూడేళ్లలో ఆదిత్య దారి మళ్లించినట్లు తెలుస్తోంది. దుబాయిలోని మల్టీ బ్యాంకు అనే ఫారెక్స్ ట్రేడింగ్ సంస్థలో 94 మందికి ఖాతాలు తెరవగా.. అందులో రూ.18 కోట్లు ఉన్నట్లు గుర్తించారు. ఆదిత్య అప్రూవల్ లేకుండా ఈ నగదు తీసుకొనే వీల్లేకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో అందులో ఖాతాలున్న వారు ఆందోళన చెందుతున్నారు. ఆదిత్యతో మాట్లాడి నగదు తీసుకునే వీలు కల్పించాలని పోలీసులను కోరుతున్నారు. ఆదిత్య వద్ద చెల్లింపుల రికార్డులూ సరిగా లేవు. తన వద్ద నగదు లేదనీ పిల్లల స్కూల్ ఫీజూ చెల్లించలేదని ఆదిత్య విచారణలో చెప్పినట్లు తెలిసింది.

Advika trading company

దుబాయిలో మల్టీబ్యాంకు ఖాతాలో రూ.18 కోట్లు

ఇప్పటికి 1600 మంది బాధితులు

క్రైమ్ డీసీపీ తిరుమలేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో విచారణ సాగుతోంది. అద్విక కార్యాలయంలో కంప్యూటర్లు, ల్యాప్‌ట్యాప్‌లను రెవెన్యూ అధికారుల సమక్షంలో స్వాధీనం చేశారు. కార్యాలయానికి మంగళవారం మరో 10 మంది బాధితులు రాగా.. స్టేట్‌మెంట్లు తీసుకున్నారు. మొత్తం 45 మంది ఏజెంట్లలో 23 మందిని విచారించగా ఐదుగురు కీలక ఏజెంట్లు పరారీలో ఉన్నారు. మిగిలిన వారినీ రెండ్రోజుల్లో పిలిపించనున్నారు. ఇప్పటికి 1,600 మంది పెట్టుబడి పెట్టినట్లు తేలగా వీరిలో 200 మందికి రూ.85 కోట్లు చెల్లించారు. గతంలో ఓ బడా నేత సహాయకుడు.. పలువురితో రూ. 30 కోట్లు పెట్టించారు. అతను ఐదు రోజులుగా విజయవాడలోనే ఉండి అద్విక కార్యాలయం చుట్టూ తిరుగుతూ పోలీసులతో మాట్లాడుతున్నారు. ఏజెంట్ల నుంచి వారు వసూలు చేసిన మొత్తం, దాని నుంచి వచ్చిన కమీషన్, నెల వారీగా డిపాజిటర్లకు చెల్లించిన మొత్తం వివరాలు తీసుకుంటున్నారు. వీటిని క్రోడీకరించాకే దారి మళ్లిన సొమ్ము ఎంతనేది తెలుతుంది.

పన్నులు తప్పించుకునేలా... తొలుత అద్విక ట్రేడింగ్ కంపెనీ ద్వారా పెట్టుబడులు స్వీకరించారు. అనూహ్యంగా పెట్టుబడులు రాగా పన్నుల భారం తప్పించుకునేలా మోహిత్ ట్రేడింగ్ కంపెనీ పెట్టారు. ఆరు నెలలుగా దీని ద్వారా పెట్టుబడులు స్వీకరించారు. విజయవాడ వ్యక్తి.. అద్వికలో కొన్నాళ్లు పని చేశాడు. నిరుడు అక్కడ మానేసి.. తాడేపల్లిలో యూనిక్స్ ట్రేడింగ్ కంపెనీ పెట్టగా.. అతని వద్ద కూడా చాలామంది పెట్టుబడులు పెడుతున్నట్లు తెలిసింది.

40 శాతం వాటాపై దృష్టి

అద్విక సలహాదారు కీర్తికి.. గోల్డెన్ లీప్ సంస్థలో ఆదిత్య 40 శాతం వాటా ఇచ్చాడు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కంపెనీ మొదటి నుంచే భారీగా నిధులు దారి మళ్లినట్లు సమాచారం. 2024లోనే రూ.180 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. అప్పటి నుంచి పెట్టుబడిదారులు, ఏజెంట్లకు అందులో 50 శాతమూ చెల్లించలేదని గుర్తించారు. అద్విక సొసైటీకి, ట్రేడింగ్ కంపెనీకి సంబంధం లేదని సొసైటీ సభ్యులు చెబుతున్నారు. అద్విక ట్రేడింగ్ కంపెనీ సీఈవో పొట్టి రవికిరణ్ సొసైటీకి సీఈవోగా ఉన్నట్లు వెబ్‌సైట్‌లో కనిపిస్తోంది. ఇప్పటికే విచారణకు రావాలని సొసైటీ సభ్యులకు పోలీసులు తాఖీదులిచ్చారు. అయితే ఇప్పటివరకు పోలీసులకు 92 ఫిర్యాదులు అందాయి.

మద్యం మత్తులో కళాశాల బస్సు డ్రైవర్

బ్రీత్ ఎనలైజర్‌లో 151.9 రీడింగ్

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : సుమారు 35 మంది విద్యార్థులు ఉన్న కళాశాల బస్సు వేగంగా వస్తోంది. ఇదేదో తేడాగా ఉందని పోలీసులు ఆపారు. చోదకుడిని బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షిస్తే.. సాధారణం కంటే అయిదు రెట్లు రీడింగ్ నమోదవడంతో ఉలిక్కిపడ్డారు. బస్సును ఆపకపోతే ప్రమాదం జరిగేదని పోలీసులు అభిప్రాయపడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి.. ముఖ్యమంత్రి చంద్రబాబు రాక సందర్భంగా మంగళవారం సాయంత్రం విజయవాడ, మహాత్మాగాంధీరోడ్డులో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు. పశువుల ఆసుపత్రి కూడలిలో ట్రాఫిక్ సీఐ బాలమురళీ విధుల్లో ఉన్నారు. మొగల్రాజపురానికి చెందిన ఓ కళాశాల బస్సు వేగంగా వస్తోంది. డ్రైవింగ్ తేడాగా ఉండడంతో పోలీసులు ఆపారు. మద్యం తాగినట్లు అనుమానం రావడంతో డ్రైవర్ శ్రీనివాసరావును కిందకు దింపారు. బ్రీత్ ఎనలైజర్‌తో తనిఖీ చేస్తే రీడింగ్ 151.9 చూపింది. సాధారణంగా 30 వరకు రీడింగ్ అనుమతిస్తారు. శ్రీనివాసరావు రీడింగ్ 5 రెట్లు ఎక్కువ చూపడంతో అంతా ఉలిక్కిపడ్డారు. అంత మత్తులో వాహనం నడపడం కష్టమని పోలీసులు అంటున్నారు. ఆ సమయంలో బస్సులో 35 మంది విద్యార్థులు ఉన్నారు. వెంటనే వారందరినీ కిందకు దించి వేరే బస్సులో పంపించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. బస్సును సీజ్ చేశారు. విజయవాడలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజశేఖర్‌బాబు హెచ్చరించారు.

డ్రైవర్‌పై కేసు

కృష్ణలంక, న్యూస్‌టుడే: పోలీసులు కళాశాల బస్సు సీజ్ చేసి, మద్యం తాగి వాహనం నడిపినందుకు డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు.

మరణ ధ్రువీకరణ పత్రానికి రూ. 8 లక్షల డిమాండ్

పంచాయతీ కార్యదర్శికి జైలు శిక్ష, జరిమానా

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : మరణ ధ్రువీకరణ పత్రం ఇచ్చేందుకు రూ.8 లక్షలు డిమాండ్ చేసిన పంచాయతీ కార్యదర్శికి రెండు సంవత్సరాలు కఠిన కారాగారవాసం, రూ.10 వేలు జరిమానా విధిస్తూ విజయవాడ అనిశా న్యాయస్థానం సోమవారం తీర్పు చెప్పింది. గుంటూరు చైతన్యపురి కాలనీలో ఉంటున్న అన్నపురెడ్డి నాగిరెడ్డి.. తన పిన్ని మరణ ధ్రువీకరణ పత్రం కోసం ఉమ్మడి గుంటూరు జిల్లా వినుకొండ మండలం చీకటీగలపాలెం పంచాయతీలో 2010లో దరఖాస్తు చేసుకున్నారు. ఈ పత్రం ఇచ్చేందుకు అప్పటి గ్రామ ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి కనుగంటి మహేంద్ర రూ.8 లక్షలు డిమాండ్ చేశారు. ఆయన లంచం తీసుకుంటుండగా.. విజయవాడ అనిశా అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి, విజయవాడ ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానంలో ఛార్జిషీటు దాఖలు చేశారు. నేరం రుజువు కావడంతో జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు వచ్చింది.

అనిశాకు ఫిర్యాదు చేయండిలా..

ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి జరుగుతుంటే.. అనిశా అధికారులకు ఫిర్యాదు చేయవచ్చని ప్రధాన కార్యాలయం తెలిపింది. టోల్‌ఫ్రీ 1064 లేదా 94404 40057, లేదా మెయిల్ ఐడీ complaints-acb@ap.gov.in కు ఫిర్యాదు చేయాలని సూచించింది.

మహారాజశ్రీ విజయవాడ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఒ.ఎస్.నెంబర్.529/2023
బిట్వీన్:
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, విజయవాడ, రిప్రజెంటెడ్ బై జిపిఏ హోల్డర్, విజయవాడ. ...వాది
మరియు
పోలాన కోటేశ్వర రావు, S/o పి.పూర్ణచంద్రరావు, నివాసం: డోర్ నెం.1-124, పిర్యాది నైనవరం, అంబాపురం, యాదవుల బజార్, విజయవాడ- 520012
...ప్రతివాది
పై నెంబరు దావా నందు పైన తెలిపిన ప్రతివాదికి దావా సమస్తు అందజేయు నిమిత్తం ది.17.07.2025వ తేదీకి వాయిదా వేసినారు. కావున పైన తెలిపిన ప్రతివాది వాయిదా రోజు ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి వారికి గల అక్షేపణలు తెలుపుకొనవలయును. లేని యెడల వారి పరోక్షమందు సదరు పై దావా తీర్మాణము కాబడునని ఇందుమూలముగా తెలియచేయటమైనది.
(కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారము)
వాయిదా తేదీ: 17.07.2025
ఇట్లు, కునుకు రాజశేఖర్,
వాది తరుపు అడ్వకేట్
గాంధీనగర్, విజయవాడ- 520003
Mobile: 93921 64499, 99634 63334

www.JANAKULA.IN

రైతు ఆశలు ఆవిరి..!

ముగిసిన సీజన్.. మల్లెలు పరిమిత సరఫరా
రైతును.. ప్రజలను దోచేస్తున్న పూల వ్యాపారులు

ఈనాడు, అమరావతి

మార్కెట్‌లో మల్లెల ధరలు చుక్కలను తాకుతున్నాయి. రైతు నుంచి వ్యాపారులు కొనే ధరకు, ప్రజలకు అమ్మే ధరకు భారీ వ్యత్యాసం ఉంటోంది. వారి నుంచి కొన్న మొత్తానికి రెట్టింపునకు ప్రజలకు అమ్మేస్తున్నారు. అటు రైతుకు.. ఇటు ప్రజలకు టోకరా వేస్తున్నారు. మల్లెల సీజన్ దాదాపు ముగియడం, సరఫరా భారీగా పడిపోవడంతో వ్యాపారులు ఈ దందా చేస్తున్నారు. చామంతి, కనకాంబరాల ధరలూ భయపెడుతున్నాయి.

రైతుకు రూ.200.. వ్యాపారికి రూ.400: విజయవాడ మార్కెట్‌కు మంగళగిరి పరిధిలోని పెదవడ్లపూడి, మైలవరం మండలం చంద్రగూడెం నుంచి రైతులు పూలు తీసుకొస్తారు. ఏటా ఫిబ్రవరిలో మొదలై మే వరకు మల్లెలు ఎక్కువగా పూస్తాయి. ఈ సీజన్‌లో మార్కెట్‌కు రోజుకు 10 టన్నులపైగా పూలు వస్తాయి. జులై నాటికి బాగా పడిపోతోంది. ప్రస్తుతం టన్ను వస్తే గొప్పే. ఈ నేపథ్యంలో ధరల్లో సాధారణంగా కొంత పెరుగుదల సహజం. ఇది రైతులకు దక్కితే కష్టానికి ఫలితం వస్తుంది. వ్యాపారులు రైతుల నుంచి పూల నాణ్యత మేరకు కేజీ రూ.160 నుంచి రూ.200 కొంటున్నారు. మార్కెట్‌లో మాత్రం రూ.350-400లకు అమ్ముతున్నారు. దీంతో రైతులకు పెట్టుబడి, రవాణా ఖర్చులు కూడా రాని దైన్యం.

విజయవాడ మార్కెట్‌లో కిలో రూ.లలో

తేదీ	మల్లె	చామంతి	కనకాంబరం
జులై 1	400	400	400
జూన్ 30	200	400	800
జూన్ 29	160	400	600

అన్ని పూలూ అంతే: ఉగాది పండగ వేళ మల్లెలు కేజీ రూ.600, చామంతి రూ.400కి అమ్మారు. కనకాంబరాలు 10 రోజుల కిందట కూడా రూ.800కి అమ్మారు. చామంతులు, కనకాంబరాలు కూడా కొనుగోలు, అమ్మకం ధరలకు పొంతన లేదు. ప్రస్తుతం చామంతి, కనకాంబరాలు కూడా కేజీ రూ.400 చొప్పున అమ్ముతున్నారు. వీరి నుంచి కొన్న వీధి వ్యాపారులు మరింత వడ్డించి ఇష్టారాజ్యంగా ప్రజలకు అమ్ముతున్నారు. వ్యాపారుల దోపిడీలో అటు రైతులు, ఇటు ప్రజలు నష్టపోతున్నారు.

పెట్టుబడి ఖర్చులూ రాక అప్పులపాలవుతున్నారు

రైతుల కష్టాన్ని వ్యాపారులు దోచేస్తున్న వేళ.. పెట్టుబడి ఖర్చులూ రాక అప్పులపాలవుతున్నారు. పెదవడ్లపూడి, చంద్రగూడెంలో దాదాపు 2 వేల ఎకరాల్లో మల్లె తోటలు సాగు జరుగుతోంది. ఎకరా మల్లెతోటకు కేవలం కౌలే రూ.లక్ష చెల్లించాలి. ఎరువులు, రసాయనాలు, కోతకూలీ, రవాణా అన్ని కలిపి ఎకరాకు రూ.2 లక్షల వరకు పెట్టుబడి అవుతోంది. కుంచనపల్లి రైతు సత్యనారాయణ అర ఎకరం కౌలుకు తీసుకుని సాగు చేస్తే సీజన్లో ధరలు బాగా పడిపోవడంతో కిలో రూ.30కే అమ్మి అప్పుల పాలయ్యారు. ఇలాంటి రైతులు ఉమ్మడి జిల్లాలో చాలా మందే ఉన్నారు.

అన్ని మండలాల్లోనూ వర్షం

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలోని అన్ని మండలాల్లో వర్షాలు కురిశాయి. మంగళవారం ఉదయం నమోదైన వివరాలు.. తిరువూరులో అధికంగా 32.8 మిల్లీ మీటర్ల వర్షం పడింది. రెడ్డిగూడెం 22.4, విస్సన్నపేట 22.2, ఎ.కొండూరు 18.4, గంపలగూడెం 17.2, వత్సవాయి 12, మైలవరం 10.2, పెనుగంచిప్రోలు 9.6, కంచికచర్ల 8.2, జి.కొండూరు 7.4, జగ్గయ్యపేట, నందిగామ 7.2, వీరులపాడు 6.2, ఇబ్రహీంపట్నం 4.8, చందర్లపాడు 4.4, విజయవాడ సెంట్రల్, తూర్పు, పశ్చిమ 2.8, ఉత్తరం 2.6, విజయవాడ గ్రామీణ మండలంలో 2.2 మి.మీ. మేర పడింది. సగటు 10.17 మి.మీ.గా ఉంది.

బందరు కాలువకు నీటి విడుదల పెంపు: ఎన్టీఆర్ కలెక్టరేట్: బ్యారేజీ నుంచి కృష్ణా తూర్పు ప్రధాన కాలువకు మంగళవారం 5,531 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. రైవస్‌కు 3,003, ఏలూరు 1,021, బందరు 854, కేఈబీ కాలువకు 653 క్యూసెక్కులు ఇస్తున్నారు. బందరు కాలువకు సోమవారం కంటే మంగళవారం నీటి విడుదల మరింత పెంచారు.

దుర్గగుడి క్లోక్‌రూంలో బ్యాగ్ మాయం

చరవాణి, డబ్బులు, విలువైన పత్రాలున్నాయి

ఈనాడు, అమరావతి: విజయవాడ దుర్గగుడిలోని క్లాక్‌రూం వద్ద భక్తులు దాచుకునే వస్తువులకు ఏమాత్రం భద్రత లేకుండాపోయింది. తరచూ బ్యాగులు మాయమవుతూనే ఉన్నాయి. నెల్లూరుకు చెందిన పాలోజి వంశీకృష్ణ సోమవారం అమ్మవారి దర్శనానికి వచ్చాడు. మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారి దర్శనానికి వెళ్తూ.. తన చేతిలో ఉన్న బ్యాగులోనే రూ.36 వేల విలువైన చరవాణి, తన తండ్రివి ఇన్సూరెన్స్ పేపర్లు, పవర్ బ్యాంక్, రూ.5 వేలు సహా ఇతర వస్తువులన్నీ కలిపి పెట్టి.. దానిని కనకదుర్గానగర్‌లోని దుర్గగుడి క్లోక్‌రూంలో టోకెన్ తీసుకుని ఉంచాడు. దర్శనం ముగిశాక.. 2.30 గంటలకు వచ్చి టోకెన్ చూపించగా బ్యాగ్ లేదని నిర్వాహకులు తెలిపారు. అదేమని ప్రశ్నిస్తే.. ఎవరో వచ్చి మీ నంబరు ఉన్న టోకెన్ ఇచ్చి.. బ్యాగు పట్టుకెళ్లిపోయారని చెప్పారు. నాకు ఇచ్చిన టోకెన్ నా దగ్గరే ఉందని చూపించినా మాకు సంబంధం లేదని వాళ్లు చేతులెత్తేశారు.

బాధితుడు వంశీకృష్ణ

బాధితుడిపైనే తప్పు నెట్టేసి..: బ్యాగుల బాధ్యత మాది కాదు.. మీరు విలువైన వస్తువులు ఎందుకు పెట్టారు? అలా పెట్టడం వల్లే బ్యాగ్ ఎత్తుకుపోయారని తిరిగి బాధితుడిదే తప్పన్నట్లు.. క్లోక్‌రూం సిబ్బంది మాట్లాడారు. చదువుకున్నోడివే కదా, నీకు ఆ మాత్రం తెలియదా.. అని విరుచుకుపడ్డారు. నేను ఫోన్‌ను బ్యాగ్‌లో పెట్టడం మీ సిబ్బంది చూసినా, ఏమీ అనలేదు, ఇదంతా అనుమానాస్పదంగా ఉందని వంశీకృష్ణ గట్టిగా నిలదీశాడు.

అంతా అనుమానాస్పదమే..

సీసీ కెమెరాలున్నాయ్ కదా, ఫుటేజీ చూపించమని నిలదీయడంతో.. నీకు ఫోన్ ఇచ్చేస్తాం ఉండు అని వెళ్లి... ఓ మూడు ఫోన్లను తెచ్చి చూపించి దీనిలో ఒకటి తీసుకోమని బేరం పెట్టారు. ఆ ఫోన్లు వాడేసినవే కావడం, వాటిలో ఎలాంటి డేటా లేకుండా మొత్తం ఫార్మాట్ కొట్టేసి ఉండడంతో.. వంశీకృష్ణకు అనుమానం వచ్చి ఇవి ఎవరివో తెచ్చి నాకిస్తారేంటి? వద్దని తేల్చి చెప్పాడు. ఆ తర్వాత బాధితుడు వెళ్లి దుర్గగుడి సిబ్బందికి చెబితే.. ఠాణాలో ఫిర్యాదు చేయమని చెప్పారు. దీంతో విజయవాడ వన్‌టౌన్‌లో వంశీకృష్ణ ఫిర్యాదు చేశాడు.

కలిసిన మది.. కసిరిన విధి

★ సిగాచీ పరిశ్రమలో పేలుళ్లలో కొత్త జంట దుర్మరణం
★ నెలకిందటే ప్రేమ వివాహం.. అంతలోనే మృత్యుఒడికి

విస్సన్నపేట, గంపలగూడెం, న్యూస్‌టుడే

ఒకేచోట కొలువుదీరారు.. అక్కడే మనసులు కలిశాయి.. ఆప్యాయతలు విరబూశాయి.. మూడు ముళ్లతో.. ఏడడుగులతో... జీవితాంతం కలిసి ఉండాలని భావించారు.. పెద్దలు సమ్మతించకున్నా రిజిస్టర్ మ్యారేజీ చేసుకున్నారు.. పరిణామాలను ఎమ్మెల్యే కొలికపూడికి వివరించగా.. ఆయన పెద్దలతో మాట్లాడి పెళ్లికి ఒప్పించారు. ఇటీవల యువ జంటను.. ఎమ్మెల్యే దంపతులు వారింటికి పిలిచి ఆశీర్వదించారు. అన్యోన్యానికి ప్రతిరూపమైన జంటను చూసి విధికి కన్నుకుట్టిందేమో.. కలిసి జీవించాలనే వారి కలలను ఆదిలోనే చిదిమేసింది. హైదరాబాద్ సమీప పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో సోమవారం జరిగిన పేలుడులో వీరిద్దరూ దుర్మరణం పాలయ్యారు. వెరసి యువతి రామాల శ్రీరమ్య(25) స్వస్థలం విస్సన్నపేట మండలం పుట్రేలలో విషాదం నెలకొంది.

ఆరు నెలల పరిచయం.. ప్రేమ.. పుట్రేలకు చెందిన నారయ్య, పద్మ దంపతులు. జ్యోత్స్న, శ్రీరమ్య సంతానం. వీరు కూలి పనులు చేసి కుమార్తెలను చదివించారు. పెద్ద కుమార్తె జ్యోత్స్న హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. చిన్న కుమార్తె శ్రీరమ్య తిరుపతిలో ఎమ్మెస్సీ చదివి.. ఆరు నెలల కిందట సిగాచీ పరిశ్రమలో ఉద్యోగంలో చేరింది. అక్కడే కడప జిల్లా జమ్మలమడుగు యువకుడు నిఖిల్‌రెడ్డితో పరిచయం ప్రేమకు దారితీసింది. తొలుత పెద్దలు సమ్మతించక పోవడంతో.. రిజిస్టర్ మ్యారేజీ చేసుకున్నారు. ఆపై వీరు ఎమ్మెల్యే కొలికపూడిని సంప్రదించగా ఆయన చొరవతో.. ఆషాఢం వెళ్లాక ఇద్దరికీ సంప్రదాయబద్ధంగా పెళ్లి చేయాలని పెద్దలు సంకల్పించారు.

నిఖిల్‌రెడ్డి, శ్రీరమ్య

పరిశ్రమలో మృతుల జాబితా పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

విధి నిర్వహణలోనూ కలిసుండాలని..

సోమవారం ఉదయం 5.30 గంటలకు నిఖిల్‌రెడ్డి, 10 గంటలకు శ్రీరమ్య విధులకు హాజరవ్వాలి. నిఖిల్‌రెడ్డి కోసం శ్రీరమ్య కూడా తన పని గంటలను ముందుకు మార్చుకొని ఉదయం 5.30 గంటలకు హాజరైంది. ఉదయం 9 గంటలకు ప్రమాదం జరగ్గా.. ఇద్దరూ దుర్మరణం పాలయ్యారు. శ్రీరమ్య 10 గంటలకు విధులకు వచ్చినట్లయితే బతికుండేది. మరోవైపు ఎమ్మెల్యే కొలికపూడి మంగళవారం హైదరాబాద్‌లో పరిశ్రమ వద్దకు వెళ్లి వివరాలు ఆరా తీసి.. శ్రీరమ్య కుటుంబీకులను పరామర్శించి..అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

తల్లడిల్లిన తల్లిదండ్రులు.. 'నోట మాట రావడంలేదు.. ఏం చెప్పమంటారు.. పాతికేళ్లుగా ప్రేమగా పెంచుకున్న బిడ్డ మమ్మల్ని అన్యాయం చేసి వెళ్లిపోయిందని' తల్లి పద్మ విలపించింది. 'ఇద్దరు ఆడపిల్లలైనా.. మగ పిల్లలుగానే భావించి చదివించా. కూలీ పనులకు వెళ్లొచ్చి అలసిపోయి.. బిడ్డతో మాట్లాడక పది రోజులైంది. సోమవారం మాట్లాడాలని నాలుగుసార్లు ఫోన్ చేసినా తీయలేదు. మంగళవారమూ చేశాను. ఈలోపే ప్రమాదంలో చనిపోయినట్లు చెప్పడంతో తట్టుకోలేకపోతున్నా. చేతికొచ్చిన బిడ్డ బాగా చూసుకుంటుందని సంబరపడేలోపే వెళ్లిపోయిందని' తండ్రి నారయ్య బోరున విలపించాడు. మరో నెల రోజుల్లో పెళ్లిపీటలు ఎక్కాల్సిన బిడ్డ... పాడె ఎక్కబోతోందని బంధువులు కన్నీరు మున్నీరయ్యారు. మంగళవారం పోస్టుమార్టం అయ్యాక.. శ్రీరమ్య మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు.

సంస్మరణ సభ

కీ.శే. తవ్వా కనకదుర్గా వరలక్ష్మి గారు
జననం : 18-2-1946
మరణం : 22-6-2025

బెజవాడ రాజారావు హైస్కూలు సహవ్యవస్థాపకులుగా, SKPVV హిందూ హైస్కూలు గ్రేడ్ 1 తెలుగు పండిట్‌గా విద్యావ్యాప్తికి ఎనలేని కృషిచేసి, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల అభివృద్ధికి తోడ్పాటు అందించిన మీ మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, ఇవే మా ఘన నివాళులు. మీరందించిన స్ఫూర్తి సదా మాకు అనుసరణీయం.
భర్త : బెజవాడ రాజారావు
Cell : 94402 80263, 89859 17897
కుమారుడు : శ్యామ్ ప్రకాష్
కోడలు : లక్ష్మీప్రసన్న
కుమార్తె : మధులత
అల్లుడు : జొలూరి శ్రీరామ శివప్రసాదరావు
మనుమళ్ళు, మనుమరాండ్రు
సంస్మరణ సభ: ది. 2-7-2025 బుధవారం ఉదయం11 గం.లకు బెజవాడ రాజారావు హైస్కూలు, అరవింద వీధి, విద్యాధరపురం, విజయవాడ-12 నందు జరుగును.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

దుర్గమ్మ భక్తులకు మెరుగైన ఏర్పాట్లు

దసరా ఏర్పాట్లపై సీపీ రాజశేఖరబాబుకు వివరిస్తున్న ఈవో శీనానాయక్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఆషాఢ సారె, దసరా ఉత్సవాలను దృష్టిలో ఉంచుకొని దుర్గమ్మ భక్తుల సౌకర్యార్థం గతం కంటే మెరుగైన ఏర్పాట్లు చేయనున్నట్లు సీపీ రాజశేఖరబాబు తెలిపారు. దుర్గగుడి ఈవో శీనానాయక్, ఏడీసీపీ రామకృష్ణ, ఏసీపీ దుర్గారావులతో కలిసి దసరా ఉత్సవాలను సంబంధించి తీసుకోవాల్సిన చర్యలను క్షేత్రస్థాయిలో మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా దేవస్థానం తరఫున భక్తులకు కల్పించిన సౌకర్యాలను ఈవో శీనానాయక్ సీపీకి వివరించారు. అనంతరం కుమ్మరిపాలెం సెంటర్‌లోని తితిదే స్థలం, సీతమ్మ వారి పాదాల ఘాట్, రైల్వేస్టేషన్ ప్రాంతాలను పరిశీలించారు. కనకదుర్గానగర్, అర్జున వీధి, రథం సెంటర్‌లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకున్న చర్యలను సీపీ పరిశీలించారు.

శాకంబరీ దేవి ఉత్సవాలు.. లోక కల్యాణార్థం ఇంద్రకీలాద్రిపై వారాహి నవరాత్రోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నట్లు ఈవో శీనానాయక్ తెలిపారు. గత నెల 26న ప్రారంభమైన వారాహి ప్రత్యేక పూజలు.. ఈ నెల 4న పూర్ణాహుతితో ముగుస్తాయని పేర్కొన్నారు. భక్తులతో సంబంధం లేకుండా పంచ వారాహి మంత్రాలతో జప, తర్పణ హోమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు

విజయవాడ: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -90, లైవ్ ధర 112, డ్రెస్డ్ విత్ స్కిన్ -162, విత్ అవుట్ స్కిన్ - 185. అమరావతి పౌల్ట్రీ రైతుల సంఘం: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 98, 104, 115, డ్రెస్డ్ విత్ స్కిన్ - 184, విత్ అవుట్ స్కిన్ - 194.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 590 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

నూజివీడులోనే శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్‌ఐటీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లకు చెందిన పీయూసీ తరగతులను నూజివీడు క్యాంపస్‌లోనే నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఇక్కడి క్యాంపస్‌లో వసతి గృహాలు, తరగతి గదులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పలు వసతి గృహాలను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు. గతంలో ఇక్కడ ఉన్న శ్రీకాకుళం ఇంజినీరింగ్ విభాగాన్ని శ్రీకాకుళం క్యాంపస్‌కు తరలించేందుకు నిర్ణయించారు. 2, 3 తేదీల్లో శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు, 4, 5 తేదీల్లో ఒంగోలు క్యాంపస్ విద్యార్థులకు ప్రవేశాల ప్రక్రియను నూజివీడులోనే నిర్వహిస్తారు. గ్రేడ్యుయేట్ విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని రెండో కౌన్సెలింగ్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే జులై 14 నుంచి తరగతులు ప్రారంభిస్తామని రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ ప్రకటించారు.

ఉత్తమ వైద్యులకు సత్కారం

వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో నగరానికి చెందిన డాక్టర్ ఎ.శ్రీనివాసరావు, డాక్టర్ భాస్కరనాయుడు, డాక్టర్ డీఎస్‌వీఎల్ నరసింహంలకు 'బెస్ట్ డాక్టర్' అవార్డులు అందజేస్తున్న మంత్రి సత్యకుమార్, వీసీ చంద్రశేఖర్, ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీహరిరావు. - ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే

రుణాలు సద్వినియోగం చేసుకోండి

ప్రచార పత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, బ్యాంకుల ప్రతినిధులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: బ్యాంకు అనుసంధాన (బీఎస్), స్త్రీ నిధి తదితరాల ద్వారా పొందిన రుణాలను జీవనోపాధి, సంపద సృష్టికి వినియోగించుకోవాలని కలెక్టర్ జి.లక్ష్మీశ స్వయం సహాయ సంఘాల మహిళలకు సూచించారు. నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో వార్షిక రుణ- జీవనోపాధి ప్రణాళిక, సూక్ష్మ రుణ ప్రణాళిక- జీవనోపాధులపై మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో 16 మండల సమాఖ్యలు, 767 గ్రామ సమాఖ్య సంఘాలు ఉన్నాయని తెలిపారు. మొత్తం 24,880 స్వయం సహాయక సంఘాలు.. 2,47,611 మంది సభ్యులు ఉన్నారని చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 1,93,691 మంది సభ్యులకు రూ.1,147.59 కోట్ల మేర రుణ మద్దతు లభించిందన్నారు. 2025-26కు సంబంధించి సభ్యుల వృత్తిగత జీవనోపాధి అవసరాల ఆధారంగా రూ.1,266 కోట్ల వార్షిక రుణ- జీవనోపాధి కార్యాచరణ ప్రణాళిక రూపకల్పన చేశామని వివరించారు. ప్రతి రుణంపైనా పర్యవేక్షణ తప్పనిసరన్నారు. మహిళలు ఆయా రుణాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, దీనికి డీఆర్డీఏ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు.

ప్రత్యేక ప్రచారానికి శ్రీకారం.. ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ లక్ష్యాలను చేరుకునేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు ప్రారంభించామని లీడ్ బ్యాంకు మేనేజర్ కె.ప్రియాంక తెలిపారు. ఇవి సెప్టెంబరు 30వ తేదీ వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. బ్యాంకుల సేవలు వాటి సరళంగా పొందడంతో పాటు, అనుసంధాన సేవలపై అవగాహన కల్పిస్తామని వివరించారు. ప్రచార పత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. డీఆర్డీఏ పీడీ ఎ.ఎన్.వి.నాంచారరావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కల్యాణి, వివిధ బ్యాంకుల సమన్వయకర్తలు, ఏపీఎంలు తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ NTR జిల్లా, విజయవాడ అర్బన్, 4-1-22, బంగారయ్య కొట్టు, కొత్తపేట, కాపురస్తులు శ్రీ బాల్తా సాంబశివరావు S/o గురవయ్య గారు మాకిచ్చిన సంజాయిషీపై యావన్మందికీ ఈ ప్రకటన ద్వారా తెలియజేయునదేమనగా.

మా క్లయింట్ ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని శ్రీమతి తిరుమలరాజు రాజ్యలక్ష్మి Age : 59, W/o రవీంద్రనాథ్, N.T.R. జిల్లా, విజయవాడ, ముత్యాలంపాడు, G.S.రాజు వీధి, డోర్ No: 23-15-12రు, వార్ల వద్ద నుండి కొనుగోలు చేయుటకు ఒప్పందం కుదుర్చుకొనియున్నారు.

ఈ విషయంలో ఎవరికైనా సదరు ఈ షెడ్యూల్ దాఖలా ఆస్తిపై ఎటువంటి లావాదేవీలు కానీ, లీజులు కానీ, అప్పులు గాని ఏమైనా యున్న యెడల ఈ ప్రకటన వెలువడిన ఏడు రోజుల లోపల ఈ దిగువ షెడ్యూలు పేర్కొన్న అడ్వకేట్ వారికి వారి యొక్క అభ్యంతరములు కానీ, క్లయిములు గాని, తెలియపరచగలరని తెలియజేయుచున్నాము. సదరు గడువు లోపల ఎవరి వద్ద నుండి ఎటువంటి అభ్యంతరములు రాని యెడల మా క్లయింట్ ఒప్పందం ప్రకారం ఈ దిగువ దాఖలా ఆస్తిని కొనుగోలు చేయుదురు అని ఇందుమూలముగా తెలిజేయడమైనది.

షెడ్యూలు: N.T.R. జిల్లా, విజయవాడ రూరల్ మండలం, అంబాపురం గ్రామ పంచాయతీలో R.S. No : 35-3రు దాఖలా య. 0.22టున్నూ మరియు R.S. No: 36-1రు, దాఖలా య.0.28టున్నూ వెరశి భూమిపై ఏక ఖండముగా యున్న య.0.50.టు వ్యవసాయ భూమిలో దక్షిణ భాగములో మేము కొనుగోలు ఒప్పందం చేసిన య.0.20 సెంట్ల భూమికి తిరుమలరాజు రాజ్యలక్ష్మి. గారు తెలియ చేసిన **హద్దులు : తూర్పు :** ఇతరుల వ్యవసాయ భూమి, **దక్షిణం :** వలివర్తి అన్నపూర్ణ గారు విక్రయించిన వ్యవసాయ భూమి, **పడమర :** 33 అడుగుల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** రాజ్యలక్ష్మి గారి మిగతా య.0.30. సెంట్ల వ్యవసాయ భూమి.

POTHINA GAGAN KARTHIK
Advocate, High Court of A.P
D No. 3-1-325, 2nd Floor Naveen Nithin Building, 3rd Lane (Right), Mithilanagar, Vijayawada-520 012
Ph : 98487 62345

జస్టిస్ మల్లికార్జునరావు తండ్రి..

శ్రీరామచంద్రమూర్తికి వైకుంఠ సమారాధన



అయినవిల్లి: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు తండ్రి శ్రీరామచంద్రమూర్తి దివంగతులైన సందర్భంగా స్వగ్రామమైన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం నేదునూరులో మంగళవారం 12వ రోజున కర్మకాండలో భాగంగా సపిండీకరణం జరిగింది. వైకుంఠ సమారాధనలో భాగంగా నారాయణ స్తుతి చేస్తున్నారు. శ్రీరామచంద్రమూర్తి పెద్ద కుమారుడు వెంకటాచలం అమలాపురంలో ప్రాక్టీస్ చేశారు. రెండో కుమారుడు జస్టిస్ మల్లికార్జునరావు హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నారు. మూడో కుమారుడు సుబ్బారావు విజయవాడలో ఏపీపీగాను, నాలుగో కుమారుడు రవి ప్రసాద్ ఒడిశాలో ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. కుమార్తె బాలమ్మ హైదరాబాద్‌లో ఉంటున్నారు. పలువురు బంధువులు, కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

డెంగీ, మలేరియాపై జాగ్రత్తలు తప్పనిసరి

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: డెంగీ, మలేరియా వ్యాధులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎం.సుహాసిని సూచించారు. విజయవాడలోని తన కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో కలిసి మంగళవారం గోడపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బుధవారం నుంచి నెల రోజులు పాటు యాంటి డెంగీ, మలేరియా మాసంగా పాటించాలన్నారు. సిబ్బంది ఆయా అంశాలపై ప్రజలకు వివరిస్తూ అవగాహన ప్రదర్శనలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు కార్తిక్, శ్రావణి, బాలాజీ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

25 ఏళ్లు.. 25 పుస్తకావిష్కరణలు

బి.వి.పట్టాభిరామ్‌కు విజయవాడ పుస్తక మహోత్సవంతో అనుబంధం

విజయవాడ (గవర్నర్‌పేట), న్యూస్‌టుడే: ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, రచయిత, హిప్నాటిస్ట్ డాక్టర్ బి.వి.పట్టాభిరామ్‌కు విజయవాడ పుస్తక మహోత్సవంతో చక్కని అనుబంధం ఉంది. 35 సంవత్సరాల విజయవాడ పుస్తక మహోత్సవ చరిత్రలో.. వరుసగా 25 పుస్తక మహోత్సవాలకు విచ్చేసి.. ప్రతి ఏడాది ఒక కొత్త పుస్తకాన్ని రాసేవారు. ప్రధానంగా యువత కోసం రాసిన పుస్తకాలు పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చాయి. ఆయన పుస్తకావిష్కరణ లేని సంవత్సరం లేదంటే అతిశయోక్తి కాదంటున్నారు నిర్వాహకులు. 25 సంవత్సరాల పాటు వచ్చి తన పుస్తకాలను ఆవిష్కరించారు. యువత కోసం ప్రత్యేకమైన ఉపన్యాసాలు ఇచ్చేవారు. మంత్రముగ్ధమైన తన మాటలతో ఎంతో మందిలో మార్పు తీసుకువచ్చారు. కళాశాల విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు. ఆయన ప్రసంగాలు వినడానికే పుస్తక మహోత్సవానికి వచ్చేవారు కోకొల్లలు. సాహిత్య వేదిక ప్రాంగణం కిటకిటలాడేది. పట్టాభిరామ్ విజయవాడలో అనేక మంది అభిమానులు ఉన్నారు. జనవరి 4వ తేదీ ఆయనకు ప్రత్యేకమైన తేదీ. ఆ రోజే తన పుస్తకాలను ఆవిష్కరించేవారు.

పుస్తక మహోత్సవ కమిటీ ప్రగాఢ సంతాపం.. డాక్టర్ బి.వి.పట్టాభిరామ్ ఆకస్మిక మరణంపై విజయవాడ పుస్తక మహోత్సవ కమిటీ ప్రగాఢ సంతాపం తెలిపింది. ఆయన మరణంతో విజయవాడ పుస్తక మహోత్సవం ఒక మంచి రచయితను, వక్తను, వ్యక్తిత్వ వికాస నిపుణుడిని కోల్పోయిందని కమిటీ అధ్యక్షుడు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి మనోహర్‌నాయుడు పేర్కొన్నారు. ఆయన మరణం తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు కమిటీ తరఫున సానుభూతి తెలియజేశారు.

పర్యావరణ హితంగా రాజధాని నిర్మాణం

నిర్మాణాలు పరిశీలిస్తున్న బృందం సభ్యులు, సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: రాజధాని అమరావతిలో ప్రపంచ బ్యాంకు, ఏడీబీ బ్యాంకు ప్రతినిధుల బృందం పర్యటించింది. నిర్మాణంలో ఉన్న అఖిల భారత సర్వీసు ఉద్యోగులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల భవన సముదాయాలు, టిడ్కో గృహ సముదాయాలను ప్రతినిధులు పరిశీలించారు. తొలుత విజయవాడలోని సీఆర్డీఏ కార్యాలయంలో సీఆర్డీఏ, ఏడీసీఎల్ అధికారులతో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పర్యావరణ హితంగా అమరావతిని రూపొందిస్తున్న విధానాలు, సామాజిక సంక్షేమ కార్యక్రమాలు, స్థానిక యువత, మహిళలకు అందిస్తున్న నైపుణ్య శిక్షణ, నిధుల నిర్వహణ, ల్యాండ్ మోనిటైజేషన్ తదితర అంశాలను సీఆర్డీఏ అదనపు కమిషనర్లు జి.సూర్యసాయి ప్రవీణ్ చంద్, మల్లారపు నవీన్‌లు వివరించారు.



ఫారమ్ నెం. INC-25A

పబ్లిక్ కంపెనీని ప్రైవేటు కంపెనీగా మార్చుట కొరకు వార్తా పత్రికలో ప్రచురించబడే ప్రకటన

ప్రాంతీయ డైరెక్టర్ సముఖమునకు, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ
సౌత్ ఈస్టర్న్ రీజియన్, హైదరాబాద్.
కంపెనీల ఇన్ కార్పొరేషన్ నిబంధనలు, 2014 యొక్క నిబంధన 41 మరియు కంపెనీల చట్టం 2013 యొక్క విభాగం 14, కంపెనీల చట్టం, 2013 యొక్క విషయంలో
మరియు
కార్యాలయం గల M/s. క్రాంతి ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, (CIN : U01122AP1999PLC031881) దాని నమోదిత కార్యాలయం 45-19-4/7, సూర్య అపార్ట్‌మెంట్స్, కృష్ణా జిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520004, ఇండియా విషయంలో
.....దరఖాస్తుదారు

సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా సూచించునది ఏమనగా పైన తెలిపిన నిబంధనలతో చదవబడే కంపెనీల చట్టం 2013 యొక్క విభాగం 14 కింద కేంద్ర ప్రభుత్వానికి కంపెనీ దరఖాస్తు చేయగోరుచున్నది మరియు సదరు మార్పు కొరకు కంపెనీకి వీలు కల్పించుటకు జులై 1,2025 మంగళవారం నాడు జరిగిన అసాధారణ సమావేశంలో ప్రత్యేక తీర్మానము నిబంధనలో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్పు చేయుగోరుచున్నది.

కంపెనీ యొక్క ప్రతిపాదన / స్టేటస్ ద్వారా ప్రభావిత ఆసక్తి గల వ్యక్తి ఎవరైనా వ్యతిరేకించుటకు గల కారణాలు మరియు అతని ఆసక్తి స్వభావాన్ని పేర్కొంటు దిగువ పేర్కొన్న చిరునామా వద్ద వారి నమోదిత కార్యాలయం వద్ద దరఖాస్తుదారు కంపెనీకి కాపీతో ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 14 రోజులలోగా సంబంధిత ప్రాంతీయ డైరెక్టర్, సౌత్ ఈస్టర్న్ రీజియన్, 3వ అంతస్తు కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోలు, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500 068 తెలంగాణ వారికి తమ అభ్యంతరాలకు మద్దతుగా రిజిస్టర్ పోస్టు ద్వారా అఫిడవిట్ పంపవలెను.

దరఖాస్తుదారు తరపున :
M/s. క్రాంతి ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్
Sd/-
డి.చంద్రశేఖర్
డైరెక్టర్, DIN: 02462404
నమోదిత కార్యాలయం చిరునామా: 45-19-4/7,సూర్యా అపార్ట్‌మెంట్స్, కృష్ణాజిల్లా, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520004, ఇండియా. kranthienterprise04@gmail.com

తేది:01-07-2025
స్థలం: విజయవాడ

ఇగ్నో రీజనల్ డైరెక్టర్ బాధ్యతల స్వీకరణ

డాక్టర్ కె.సుమలత

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఇగ్నో విజయవాడ కేంద్రం రీజనల్ డైరెక్టర్‌గా డాక్టర్ కె.సుమలత మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఉన్న రీజనల్ డైరెక్టర్ డాక్టర్ డీఆర్ శర్మ సోమవారం సాయంత్రం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.సుమలత మాట్లాడుతూ.. ప్రాంతీయ కేంద్రం పరిధిలోని విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తామన్నారు. దూర విద్యను ఎక్కువ మందికి చేరువ చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. బాధ్యతలు చేపట్టిన సుమలతకు డిప్యూటీ డైరెక్టర్లు డాక్టర్ ప్రసాద్‌బాబు, శరత్‌చంద్ర, అసిస్టెంట్ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ మమత, డిప్యూటీ రిజిస్ట్రార్ బాలచందర్, ఇగ్నో సిబ్బంది అభినందనలు తెలిపారు.

మహిళ దారుణ హత్య

www.JANAKULA.IN

హైమావతి (పాత చిత్రం)

జి.కొండూరు, న్యూస్‌టుడే: పొలానికి గేదెల కాపలాకు వెళ్లిన ఓ మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామంలో చోటు చేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు చెవుటూరు గ్రామానికి చెందిన ఉమ్మడి చలపతిరావు భార్య హైమావతి(58) గ్రామ సమీపంలోని పొలంలోకి తమ గేదెలను తోలుకొని మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో వెళ్లింది. ఆమె పొలంలో ఉండగా ఎవరో గుర్తు తెలియని వ్యక్తి ఆమెను గట్టిగా కర్రతో కొట్టడంతో స్పృహ కోల్పోయి కింద పడిపోయింది. ఈ క్రమంలో ఆమెను పెట్రోలు పోసి తగల పెట్టేందుకు ఆ వ్యక్తి ప్రయత్నించాడు. ఇది మొత్తం కాస్త దూరంగా వేరే పొలంలో గేదెలు కాస్తున్న వ్యక్తి చూడడంతో గమనించిన దుండగుడు అక్కడ నుంచి పరారయ్యాడు. వెంటనే ఆ గేదెల కాపరి జరిగిన విషయాన్ని వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. విషయం తెలుసుకున్న వారంతా సంఘటనా స్థలానికి చేరుకోగా అప్పటికే ఆమె మృతి చెందినట్లు గమనించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో మైలవరం ఏసీపీ వై.ప్రసాదరావు, సీఐ చంద్రశేఖర్, జి.కొండూరు ఎస్సై సతీష్‌కుమార్ అక్కడికి ఆమె మృతి చెందినట్లు నిర్ధారణ చేసుకుని క్లూస్ టీంతో దర్యాప్తు చేపట్టారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మైలవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

సమీప బంధువులే చేశారని అనుమానం.. మృతురాలికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. అందులో ఓ కుమారుడు కొడుకు(మనువడు) ఆస్తి కోసం ఈమెను ఈ విధంగా చంపేదుకు ప్రయత్నించి ఉంటాడనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ అనుమానితుడి ఫోన్ స్విచ్‌ఆఫ్ చేసి పరారిలో ఉన్నట్లు తెలుస్తోంది. పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.

ది కృష్ణాజిల్లా పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సమితి లిమిటెడ్
పాల ఉత్పత్తుల కర్మాగారము, విజయవాడ.
(రిజిష్టర్డ్ నెం. 2001/355)

టెండరు నోటీసు నెం.2546/S6 - 2025, ది.01.07.2025

విజయ పాలు మరియు పాల పదార్థముల రవాణా మరియు పంపిణీ కొరకు పంపిణీదారులు కావలెను:

విజయవాడ పాల ఫ్యాక్టరీ ఆవరణ నుండి పాలు పాల పదార్థములను డెలివరీ తీసుకుని విజయవాడ పట్టణములో మరియు పరిసర ప్రాంతములలోని 48 రూట్లలోను మరియు విజయవాడ పాల ఫ్యాక్టరీ నుండి రూరల్ ప్రాంతాలైన జగ్గయ్యపేట, నూజివీడు, తిరువూరు, జక్కంపూడి, మంగళగిరి, అమరావతి, తెనాలి, గుంటూరు, చీరాల, ఒంగోలు పరిసర ప్రాంతముల నందు 17 రూట్లలో గల విజయ పాల విక్రయ కేంద్రాలకు విజయ పాలు మరియు పాల పదార్థములు **మూడు (3)** సంవత్సరముల కాలముకు ఉదయం మరియు సాయంత్రం వేళలందు లీటరు / కేజి రేటు ప్రాదిపదికపై ఇన్సులేటెడ్ / రిఫ్రిజిరేటెడ్ వాహనముల ద్వారా రవాణా మరియు పంపిణీ చేయుటకు రూట్ల వారీగా ఆసక్తి గల పంపిణీదారుల నుండి సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. దీనికి సంబంధించి పూర్తి వివరములు మేనేజింగ్ డైరెక్టర్, పాల ఉత్పత్తుల కర్మాగారము, విజయవాడ వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

1.	రవాణా మరియు పంపిణీ కాల పరిమితి	మూడు (3) సంవత్సరములు 01-09-2025 నుండి 31-08-2028
2.	టెండరు షెడ్యూలు ధర ఒక్కంటికి (ప్రతి రూటుకు ఒక టెండరు షెడ్యూలు)	రూ.2,000 = 00
3.	టెండరు షెడ్యూలు ఇవ్వబడు కాలము	ది.02-07-2025 నుండి 12-07-2025 ఆఫీసు పనిచేయు అన్ని దినములలో ఉ॥గం॥10-30 ని॥ల నుండి సా॥ గం॥ 04.00ల వరకు
4.	సీలు వేయబడిన టెండర్లు తీసుకొను సమయం	ది.02-07-2025 నుండి 14-07-2025 మధ్యాహ్నం గం॥01.00ల వరకు మరియు ది.14-07-2025 మధ్యాహ్నం గం॥03.00ల నుండి టెక్నికల్ టెండరు దాఖలు పరిశీలన
5.	సీలు వేయబడిన రేటు బిడ్ టెండర్లు తెరవబడు సమయం	విజయవాడ లోకల్ 48 రూట్లు మరియు విజయవాడ రూరల్ 17 రూట్లు (పాలు, పాల పదార్థములకు సంబంధించినవి) ది.15-07-2025 ఉ॥ గం॥10.30ని॥లకు పాల ఉత్పత్తుల కర్మాగారము, విజయవాడ.
6.	ఎర్నస్టు మనీ డిపాజిట్ (EMD)	పాలు మరియు పాల పదార్థముల రవాణా మరియు పంపిణీ కొరకు ఒక్కొక్క రూటునకు రూ.25,000/- లు చొప్పున THE KDMPMACU LTD విజయవాడ వారికి డి.డి రూపములో చెల్లించవలెను.

పాలు మరియు పాల పదార్థముల రవాణా మరియు పంపిణీ కొరకు 2018 ఆపైన మోడల్ గల వాహనములకు మాత్రమే "టెండరు షెడ్యూలు" ఇవ్వబడును. 2018 ముందు మోడల్ గల వాహనములు అనుమతించబడవు.

టెండరు షెడ్యూలు కొనుగోలు చేయు సమయమున వాహనము యొక్క ఒరిజినల్ "సి" సర్టిఫికెట్ ను తప్పనిసరిగా చూపించవలెను. వాహనము మోడలు, కెపాసిటీ తగు విధముగా ఉన్నవని సర్టిఫై చేసిన పిమ్మట మాత్రమే టెండరు షెడ్యూలు కొనుగోలు చేయవలెను. వాహనము ఎవరి పేరుతో రిజిస్టరు చేయబడి ఉన్నదో వారు మాత్రమే టెండరు షెడ్యూలు కొనుగోలు చేసి ఆ వాహనమును రూటునందు పెట్టవలెను.

ప్రస్తుతం రవాణా వాహనము లేకుండా టెండరులో పాల్గొనదలచిన వారు పాలు, పాల పదార్థములను రవాణా చేయుటకు రూటు ఒక్కంటికి రూ.1,00,000/-లు చొప్పున ఎర్నస్టు మనీ డిపాజిట్ (EMD) చెల్లించవలెను.

ప్రతి టెండరు దారుడు తమ రెండు రకాల టెండర్లను విడి విడిగా సీల్డ్ కవర్ల ద్వారా (01. టెక్నికల్ వివరములు దాఖలు, 02.రేటు దాఖలు) సమితి కార్యాలయము నందు ఏర్పాటు చేసిన రెండు బాక్సులలో వేయవలెను.

టెక్నికల్ వివరములు : 01. వెహికల్ పర్మిట్, 02. ఫిట్‌నెస్ సర్టిఫికెట్, 03. రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, 04. వాయు కాలుష్యం సర్టిఫికెట్, 05. ఇన్సూరెన్సు సర్టిఫికెట్, 06. FSSAI సర్టిఫికెట్.

రేటు బిడ్ : రూట్ ప్రకారము రేటు ఒక లీటరు / కేజి కి

గమనిక : టెండర్లలో పాల్గొనదలచిన వారికి సమితితో ఎటువంటి బకాయిలు ఉండకూడదు. బకాయిలు ఉన్న టెండర్ దారుల టెండర్లు తిరస్కరించబడును.

టెండరు ఏ కారణము తెలుపకయే వాయిదా వేయుటకు లేదా రద్దు పరచుటకు సమితి మేనేజింగ్ డైరెక్టర్ వారు సర్వహక్కులు కలిగియున్నారు.

సం/- మేనేజింగ్ డైరెక్టర్

వేధింపులు భరించలేక

కొడుకుని చెక్కతో కొట్టి చంపిన తండ్రి

గొల్ల వెంకట నారాయణ (పాత చిత్రం)

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పున్నామ నరకం నుంచి తప్పిస్తాడనుకున్న కొడుకు మద్యానికి బానిసై బతికుండగానే నరకం చూపిస్తుంటే.. ఆ వేధింపులు భరించలేక తండ్రి చెక్కతో కొట్టడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. ఈ ఘటన షేర్‌మహమ్మద్‌పేటలో చోటు చేసుకుంది. ఎస్ఐ సూర్యశ్రీనివాస్ కథనం ప్రకారం.. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని షేర్‌మహమ్మద్‌పేట గ్రామానికి చెందిన గొల్ల వెంకటనారాయణ(35) లారీ డ్రైవర్. 15 ఏళ్ల క్రితం భద్రాద్రికొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని రావికంపాడుకు చెందిన కృష్ణవేణితో వివాహమైంది. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. నిత్యం మద్యం తాగి వచ్చి గొడవ చేస్తుండడంతో విసుగు చెందిన భార్య అయిదేళ్ల క్రితం పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. మద్యానికి బానిసైన వెంకటనారాయణ కొన్ని రోజులుగా తాగి వచ్చి తల్లిదండ్రులను హింసిస్తున్నాడు. సోమవారం రాత్రి సమయంలో కూడా బాగా తాగి వచ్చి డబ్బులు ఇవ్వాలని తల్లిదండ్రులపై దౌర్జన్యానికి దిగాడు. ఈ క్రమంలో వాగ్వాదం, తోపులాట జరిగి తండ్రి కృష్ణ.. కొడుకును చెక్క మొద్దుతో బలంగా కొట్టడంతో అక్కడే కుప్పకూలిపోయాడు. మృతుడి తల్లి నాగేంద్ర మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నగర బ్రాండ్ ఇమేజ్ ట్యాగ్‌లైన్ ఎంపికకు కసరత్తు

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: రాజధాని అమరావతి ముఖ ద్వారమైన విజయవాడకు బ్రాండ్ ఇమేజ్ ట్యాగ్‌లైన్ ఎంపిక కోసం అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. కలెక్టర్ ఆదేశాలపై నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఛైర్మన్‌గా ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ ట్యాగ్‌లైన్ ఎంపికపై చర్చించేందుకు మంగళవారం ప్రధాన కార్యాలయంలో సమావేశమైంది. ప్రజల నుంచి అందిన ప్రతిపాదనల ఆధారంగా ట్యాగ్‌లైన్ ఎంపిక చేస్తారు. ఎంపిక విధి విధానాలపై కమిటీ సభ్యులతో కమిషనర్ చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగరానికి వన్నెతెచ్చేలా నయా ట్యాగ్‌లైన్ ఎంపిక ఉండాలని అన్నారు. ట్యాగ్‌లైన్ కోసం ప్రజల నుంచి 229 ప్రతిపాదనలు అందాయని తెలిపారు. వాటిని కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి టాప్ టెన్ ట్యాగ్‌లైన్లను గుర్తించి తనకు నివేదిక ఇవ్వాలని అన్నారు. అందులో ఐదింటిని ఎంపిక చేసి కలెక్టర్‌కు నివేదిస్తామని వెల్లడించారు. తరువాత తుది ట్యాగ్‌లైన్ ఎంపిక జరుగుతుందని తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు ఎ.శిల్ప, నటరాజన్ షణ్ముగం, స్వామి, భాస్కరరావు, కె.వి.రమణారావు, మోహన్ పాల్గొన్నారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర : ✆ 87907 41166.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. విజయవాడ: శ్రీ శరణం లాడ్జి పాత బస్టాండ్ ఎదురుగా, బందర్ రోడ్, ప్రతీ నెల 2, 16 తేదీల్లో మందులు.

PERSONAL CLASSIFIEDS

MISSING

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA. వృద్ధులకు, పేషంట్ల సేవలకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95052 76677, 82474 49036.

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

REAL ESTATE

FLAT FOR SALE

అశోక్‌నగర్ బందరు రోడ్డుకి అతి సమీపమున పప్పుల మిల్లు బస్టాప్ నందు నిర్మించిన 3 BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. ✆ 73829 81107.

VJA ఎనికేపాడు NH ఫేస్ SBI దగ్గర Jeep షోరూమ్ ప్రక్కన రిలయన్స్ కృష్ణ గ్రాండియర్ 4వ ఫ్లోర్ 3BHK (2376 చ॥అ॥) ఫ్లాట్ Ready to Occupy. ✆ 90000 09927.

PLOT FOR SALE

కేసరపల్లి ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కి, నేషనల్ హైవేకి అతి సమీపంలో APCRDA లేఅవుట్ ఓపెన్ ప్లాట్లు మరియు ఇండివిడ్యువల్ హౌసెస్ అమ్మకం. ✆ 99120 64640.

Plot for Sale. 289 square yards. Landmark: Etkinson school. Near Iron yard, Bhavanipuram, Vijayawada. No Brokers please. Contact: Y.S.N.Murthy garu, 8096652350.

SHOP FOR SALE

SHOPS FOR SALE
విజయవాడ, గొల్లపూడి ఉత్తరముఖ వేంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా గల ఫార్మా కాంప్లెక్స్‌లో గ్రౌండ్, 3వ మరియు 4వ అంతస్తులలో గల షాపులు అమ్మకమునకు కలవు. సంప్రదించండి.
Ph: 98481 10301

TO LET

సూర్యారావుపేట ప్రకాశం రోడ్‌లో నందన స్కిన్‌కేర్ ఎదురుగా గ్రౌండ్ ఫ్లోర్‌లో 2 సింగిల్ బెడ్‌రూమ్ పోర్షన్స్ 1st ఫ్లోర్‌లో 1 సింగిల్ బెడ్‌రూమ్ ఫ్యామిలీస్‌కి మాత్రమే అద్దెకు. ✆ 91609 12102.

JOBS

ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో P/F టైమ్ పనిచేయుటకు VRS, రిటైర్డ్, రియల్ ఎస్టేట్, బిజినెస్ మెన్ కావలెను. M/F, వ:30 To 70 Yrs. ✆ 94905 03345, 70327 24663.

రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. భో+ వ+ మంచి జీతం+ ఇన్సెంటివ్స్ కలవు. 9959021122/ 9959031122.

క్రాస్‌రోడ్స్ స్వీట్స్ & రెస్టారెంట్, జమ్మిచెట్టు సెంటర్, మొగల్‌రాజ్‌పురం, విజయవాడ ★ సూపర్‌వైజర్స్ కావలెను. ఈరోజు, రేపు 12 Pm To 3 Pm బయోడేటాతో సంప్రదించండి.

మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ (M/F) మరియు సేల్స్‌గర్ల్ విజయవాడ నందు పనిచేయుటకు కావలెను. అర్హత, అనుభవంను బట్టి జీతం కలదు. ఫోన్: 92904 76666.

పరిటాల లోని ప్రముఖ ఇంజినీరింగ్ కాలేజి వారికి అనుభవం గల అకౌంటెంట్ కావలెను. వెంటనే సంప్రదించండి. ✆ 98489 12544.

శ్రీ సాయి శ్రీనివాస కన్‌స్ట్రక్షన్స్ & డవలపర్స్ తాడేపల్లి వారి విసుకొండ దగ్గర్లో 22 ఎ॥ ఎర్రచందనం, మహాగని వెంచర్‌లో ప్లాట్లు అమ్ముటకు ఏజెంట్స్ కావలెను. ✆ 80081 93109, 95050 93432.

ACCOUNTING

విజయవాడలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి Tally వచ్చి, 20 సం॥ అనుభవం కల్గిన అకౌంటెంట్ అర్జెంటుగా కావలెను. శాలరీ: 35,000/-. ✆ 92929 59531.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరువూరు
• తిరువూరు • మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
ఇబ్రహీంపట్నం గ్రామీణం 9773300487 గొల్లపూడి 8008574638

? కొండపల్లి శివకృష్ణ థియేటర్ సమీపంలోని కాలనీలో వీధి లైట్లు వెలగడం లేదు. ఈ విషయమై సిబ్బందికి తెలియజేసినా ఫలితం లేదు. - రాములు, కొండపల్లి
✔ ఆ ప్రాంతంలోని వీధి లైట్లకు సంబంధించి తీగలు గాలులకు కలిసిపోయాయి. దీంతో విద్యుదాఘాతం ఏర్పడి ఫీజులు పోతున్నాయి. వెంటనే మరమ్మతులు నిర్వహించి దీపాలను వెలిగిస్తాం. - వాసు, వీధి దీపాల పర్యవేక్షకుడు.
- న్యూస్‌టుడే, కొండపల్లి

స్పందనకు వందనం

● పట్టణంలోని సుందరయ్య కాలనీలోని డ్రెయినేజీలో పూడిక తొలగించాలని స్థానికులు మేమున్నాం..మీకు తోడుగాకు తెలుపగా ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుర్రి జగదీష్ స్పందించారు. పురపాలిక కార్మికులతో పూడికను తొలగింపజేశారు. ● పట్టణంలోని 20వ వార్డులో ముత్యాలమ్మ గుడి వీధిలోని కాలువల్లో పూడిక మట్టి తొలగించాలని స్థానికులు చేసిన ఫిర్యాదుపై శానిటరీ అధికారి స్పందించి పురపాలిక కార్మికులతో శుభ్రం చేయించారు. ● పట్టణంలోని 5వ సచివాలయం పరిధిలో లైన్‌బజార్‌లోని డ్రెయినేజీలో పూడిక ఉందని స్థానికుడైన ఎస్‌కే.సుభాని మేమున్నాం..మీకు తోడుగాకు చేసిన ఫిర్యాదును పారిశుద్ధ్య అధికారులకు తెలుపగా స్పందించారు. పురపాలిక కార్మికులను పంపి శుభ్రం చేయించారు. - న్యూస్‌టుడే, తిరువూరు

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

కొండపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో పోటీతత్వం తప్పనిసరిగా ఉండాలని డీఏవీ(దయానంద ఆంగ్లోవేదిక్) పాఠశాల ప్రిన్సిపల్ మన్‌మోహన్ అన్నారు. జాతీయ స్థాయి కత్తిసాము అండర్-10 పోటీలకు పాఠశాల మూడో తరగతి విద్యార్థి కుమోక్షిత్ కార్తికేయ ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మన్‌మోహన్ తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో అంతర్‌జిల్లాల అండర్-10 కత్తిసాము పోటీలు గత వారంలో నిర్వహించారు. ఇందులో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించిన కార్తికేయ ప్రతిభచాటి రజత పతకాన్ని పొందాడు. ఈ నేపథ్యంలో సెలక్షన్ కమిటీ కార్తికేయను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేసింది. మహారాష్ట్ర జులై 5 నుంచి నిర్వహించే పోటీల్లో రాష్ట్రం నుంచి పాల్గొననున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం బాలుడిని అభినందించి జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేసింది. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు మధుసూదనరావు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోకిలంపాడులో 'సుపరిపాలనలో తొలి అడుగు' నేడు

కోకిలంపాడు(తిరువూరు): మండలంలోని కోకిలంపాడులో బుధవారం సాయంత్రం 4 గంటలకు సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా ఇంటింటి పర్యటన ప్రారంభిస్తున్నట్లు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేసిన సంక్షేమ పథకాలు, సాధించిన విజయాలు, ప్రభుత్వం చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటా ప్రజలకు తెలియజేస్తానన్నారు.

కొన్నోళ్లకు లేదు పట్టా.. అమ్మినోళ్లు లేరు పత్తా

పూరగుట్టలో.. నకిలీ పట్టాలతో దోపిడీ

మైలవరం, న్యూస్‌టుడే

● ఇటీవల మైలవరంలో ఓ ఎస్టీ మహిళ కొందరు మధ్యవర్తుల ద్వారా ఒకరి వద్ద నుంచి పూరగుట్ట కాలనీలో తహసీల్దార్ సంతకంతో ఉన్న ఇంటి పట్టాను రూ.1.25 లక్షలకు కొనుగోలు చేసింది. ప్రభుత్వం ఇచ్చిన పట్టా కావడంతో, రిజిస్ట్రేషన్ కుదరదు కాబట్టి, 99 సంవత్సరాల లీజు పేరిట ఒప్పంద పత్రం రాసుకున్నారు. ఇంటి స్థలం అమరింది కదా అని స్థలంలోకి వెళ్లి పనులు చేయాలని భావిస్తే, ఇది మా స్థలమంటూ మరో మహిళ కుటుంబ సభ్యులు అడ్డం తిరిగారు. ఆరా తీస్తే అడ్డం తిరిగిన మహిళ వద్ద ఒరిజినల్ పట్టా, కొనుగోలు చేసిన మహిళ వద్ద దొంగపట్టా అని తేలడంతో, సదరు మహిళ లబోదిబోమంటూ మధ్యవర్తులను ఆశ్రయించింది. వడ్డీతో సహా తన సొమ్ములు చెల్లించాలని డిమాండ్ చేసింది. దాంతో అక్రమాలు బయటపడకుండా..గుట్టు చప్పుడు కాకుండా ఆమెకు రూ.1 లక్ష చెల్లించి, మిగతావి త్వరలో చెల్లిస్తామని హామీ ఇచ్చి, వివాదం బయటకు రాకుండా చేశారు. సిబ్బంది సహకారంతో చోటా నాయకుల ముసుగులో కొందరు అక్రమాలకు పాల్పడినట్లు ప్రచారం సాగుతోంది.

కాలనీలో ఇళ్లు...

● మైలవరానికే చెందిన మరో మహిళ అదే విధంగా స్థలం కొనుగోలు చేయడం, సంబంధిత చోటుకు వెళ్లి తొలుత పాకవేశాక, ఇది అన్యాయం మా స్థలమంటూ మైలవరానికే చెందిన ఒక బీసీ మహిళా కుటుంబం అడ్డుపడ్డారు. దాంతో మోసపోయామని గ్రహించిన కొనుగోలుదారులు తమ డబ్బులు ఇవ్వాలంటూ నిలదీయడంతో గుట్టుగా సెటిల్ చేసుకుంటున్నారు. ఇలా ఒకట్రెండు ఉదంతాలే కాకుండా, పెద్ద ఎత్తున నకిలీ పట్టాలను సృష్టించారన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి.

దొంగ రిజిస్ట్రేషన్లు?

అక్రమాలకు అలవాటు పడిన కొందరు సిబ్బంది, గత ప్రభుత్వ హయాంలో గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, పట్టాలు లేకపోయినా కథ నడిపారన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి. ప్రైవేటు వ్యక్తులు, మధ్య దళారులకు అనుసంధానంగా పనిచేస్తూ కొనుగోలుదారులను తీసుకువచ్చే బాధ్యత తీసుకున్నారని, పెద్ద ఎత్తున సంపాదించి, విలాసవంతమైన ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేశారన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి.

అక్రమాలకు అడ్డాగా..

జిల్లాలోనే రెండో అతి పెద్ద ప్రభుత్వ లేఅవుట్లలో ఒకటిగా ఉన్న మైలవరం పూరగుట్ట కాలనీలో గత ప్రభుత్వ హయాంలో భారీగా అవకతవకలు జరిగాయి. పెద్ద ఎత్తున ప్లాట్ల అమ్మకాలు సాగాయి. వాటికి పరాకాష్ట అన్నట్లుగా ఇటీవల కాలంలో ఏకంగా 2022 సమయంలో మండలంలో పనిచేసిన తహసీల్దార్ సంతకంతో నకిలీ పట్టాలు బయటకు రావడంతో నివ్వెరపోవాల్సి వస్తోంది. ఇలా అధికారం, రాజకీయం కలగలిపి అమాయలకు స్థలాలు అమ్మేసి పత్తా లేకుండా పోతుండడంతో ప్రజలు అల్లాడుతున్నారు.

ఫిర్యాదులు అందలేదు

నకిలీ పట్టాలకు సంబంధించి మాకెటువంటి ఫిర్యాదులు అందలేదు. పూర్తి స్థాయిలో విచారించి, అక్రమాలు జరిగితే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. - అబ్దుల్‌దరియా, తహసీల్దార్

అంతరిక్షంలో జాతీయ జెండా ఎగురవేయడమే లక్ష్యం

ఎ.కొండూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: అంతరిక్షంలో భారత దేశ జాతీయ పతాకాన్ని ఎగురవేయడమే తన లక్ష్యమని జాహ్నవి దంగేటి స్పష్టం చేశారు. ఆస్ట్రోనాట్‌గా ఎంపికైన ఆమె మంగళవారం ఎ.కొండూరు, గంపలగూడెం మండలం పెదకొమిరలోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలను సందర్శించి, బాలికలకు స్ఫూర్తిదాయకమైన సందేశం అందించారు. అంతరిక్ష యాత్రకు ఎంపికవ్వడంపై ఆమె చేసిన సాధనపై విద్యార్థుల సందేశాలను నివృత్తి చేశారు. కేజీబీవీల ప్రిన్సిపల్స్ ఎం.వెంకటలక్ష్మి, ఎం.శ్యామల తదితరులు పాల్గొన్నారు.

బాలికలకు సందేశం అందిస్తున్న ఆస్ట్రోనాట్ జాహ్నవి, పక్కన అధికారులు

వైద్యులు.. ప్రాణదాతలు

మైలవరం న్యూస్‌టుడే: జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి, వివిధ ఆసుపత్రులలోని వైద్యులను ఘనంగా సన్మానించారు.

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: వైద్యులు ప్రాణదాతలని లయన్స్ క్లబ్ ఆఫ్ ఐడీఏ అధ్యక్షుడు రఘునాథ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం పీహెచ్‌సీ వైద్యులను పర్యావరణ క్లబ్ సభ్యులు సన్మానించారు.

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం గ్రామీణం),న్యూస్‌టుడే: గుంటుపల్లి వ్యాగన్ వర్క్‌షాపు వైద్యశాల వైద్యులను పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫ్ రైల్వే వ్యాగన్ వర్క్‌షాపు ఆధ్వర్యంలో సన్మానించారు.

మైలవరంలో సీనియర్ వైద్యుడు పూర్ణచంద్రరావును సన్మానిస్తున్న కోయ సుధా తదితరులు

తిరువూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు చెందిన వైద్యులను లయన్స్ క్లబ్ సభ్యులు సత్కరించారు.

తాత్కాలికంగా గోతుల పూడ్చివేత

మైలవరం: మండలంలోని వెల్వడంలో ప్రధాన రహదారిపై ఇబ్బందికరంగా మారిన గోతులను గురజాల లక్ష్మయ్య ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు కోడూరి మంగేశ్ కుమార్ ఆధ్వర్యంలో తాత్కాలికంగా పూడ్చివేత పనులు మంగళవారం నిర్వహించారు. గతంలో రహదారిపై తొలగించిన తర్వాత పొక్లెయిన్ సాయంతో భాస్కర్ కాలనీ వద్ద గోతులను పూడ్చారు. రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు విజయ్ కుమార్, బాబు, వీరేశ్వరరావు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

జి.కొండూరు, న్యూస్‌టుడే: స్థానిక సొసైటీ బ్యాంకు ఆవరణలో జాతీయ బ్యాంకుల సహకారంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బ్యాంకర్ల సంఘం సమన్వయకర్త సీజీఎం భాస్కరరావు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, జీవన జ్యోతి బీమా యోజన, అటల్ పింఛన్ యోజన తదితర పథకాలను వివరించి పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం మాజీ ఛైర్మన్ ఉయ్యూరు వెంకటనరసింహారావు, ఎస్‌బీఐ బీబీ డి.శ్రీనివాసరావు, ఎల్‌డీఎం ప్రియాంక, ఏపీజీబీ డీఆర్‌డీఏ నాంచారరావు, కేడీసీసీ జీఎం ఎన్.రంగబాబు, పంచాయతీ కార్యదర్శి జనపతిలోగేశ్వరరావు, బ్యాంకు మేనేజర్ కిరీటేలు, సూపర్‌వైజర్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పథకాల క్యాలెండర్ చూపుతున్న భాస్కరరావు తదితరులు

మరింత మెరుగుకు కృషి చేయండి

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న సంసిద్ధత కార్యక్రమాన్ని మంగళవారం మానిటరింగ్ అధికారి కొచర్ల మోహనరావు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన కేతనకొండలోని రెండు ప్రాథమిక పాఠశాలలను, చిలుకూరులోని ఉన్నతపాఠశాలల్లో విద్యార్థుల అభ్యాస సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..సంసిద్ధత కార్యక్రమాన్ని జులై 31 వరకు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుతం ఈ కార్యక్రమం అమలు బాగానే ఉందని రాబోయే రోజులలో మరింత మెరుగ్గా అమలు చేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

చిన్నారి అభ్యసన సామర్థ్యాలు పరిశీలిస్తున్న మోహనరావు

విద్యార్థులకు త్రీడీ ప్రింటింగ్‌పై శిక్షణ

మైలవరం న్యూస్‌టుడే: స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ విద్యార్థులకు క్యాడ్ డిజైన్ నుంచి త్రీడీ ప్రింటింగ్‌పై ఐదు రోజుల బూట్ క్యాంప్ శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించారు. రిసోర్స్ పర్సన్ జుల్ఫికర్ అలీ మాట్లాడుతూ.. క్యాడ్ డిజైన్, త్రీడీ ప్రింటింగ్ వంటి సాంకేతిక రంగాల వైపు విద్యార్థులు దృష్టి సారించాలని అన్నారు. శిక్షణ కార్యక్రమాలతో నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చని ప్రిన్సిపల్ అప్పారావు సూచించారు. కార్యక్రమంలో డీన్ పిచ్చిరెడ్డి, విభాగాధిపతి శ్రీకర రెడ్డి, కార్యక్రమ కోఆర్డినేటర్ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు తప్పనిసరి

జి.కొండూరు, న్యూస్‌టుడే: వర్షాకాలం నేపథ్యంలో పశువులకు, జీవాలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని జిల్లా సంయుక్త సంచాలకులు హనుమంతరావు సూచించారు. వెలగలేరులో మంగళవారం చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఆయన హాజరై రైతులకు పలు సూచనలిచ్చారు. అనంతరం రాయితీపై పశువుల దాణా, పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మైలవరం ఏడీ హరిహరనాథ్, ఏవో సూరిబాబు, వెటర్నరీ డాక్టర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఎంఈవో తనిఖీ

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: కుదప జిల్లా పరిషత్తు ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో పి.రమేష్‌బాబు మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, రికార్డులు, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ప్రతి రోజు మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఉపాధ్యాయులకు సూచనలు సలహాలు అందజేశారు.

ఉపాధ్యాయినికి సన్మానం

కొండపల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులకు మంచి మార్గదర్శకులుగా ఉపాధ్యాయిని నిర్మల విధులు నిర్వహించారని ప్రధానోపాధ్యాయురాలు హేమలత అన్నారు. కొండపల్లి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో జీవశాస్త్ర ఉపాధ్యాయినిగా విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన డి.నిర్మలను సహచర ఉద్యోగులు మంగళవారం అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహారావు, లక్ష్మణరావు, రిజ్వానా, ఎస్ఎంసీ ఛైర్ పర్సన్ బాజీబీ పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవం

తిరువూరు, న్యూస్‌టుడే: భారతీయ స్టేట్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవాన్ని పట్టణంలో ప్రధాన శాఖలో మంగళవారం ఆశాఖ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. స్థానిక మెయిన్ బ్రాంచి చీఫ్ మేనేజర్ దాసరి నాగన్న, స్టాఫ్ యూనియన్ కార్యదర్శి బీఎల్‌హెచ్.ప్రసాద్, అధికారులు పాల్గొని కేకు కోశారు. ఈ సందర్భంగా చిట్టేల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ బహుమతిగా అందజేశారు.

కృష్ణా జలాలు సరఫరా చేయాలి

ఎ.కొండూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే: మూత్రపిండాల వ్యాధి ప్రభావితమైన ఎ.కొండూరు మండలానికి కృష్ణాజలాలు సత్వరమే సరఫరా చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి డీవీ.కృష్ణ, మండల కార్యదర్శి పి.ఆనందరావు ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని జల్‌జీవన్ పనులను మంగళవారం వాళ్లు పరిశీలించారు. డయాలసిస్ బాధితులను విజయవాడ ఆస్పత్రులకు తరలించేందుకు మరో వాహనం ఏర్పాటు చేయాలని, పోషకాహారం కూడా అందించాలని కోరారు. అనంతరం గంపలగూడెం మండలంలోని వినగడప సమీప కట్లేరుపై వంతెన నిర్మించాలని కోరుతూ ఈ నెల 5న సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు.

సర్టిఫికేట్ పోయినది
NTR జిల్లా, గంపలగూడెం మండలం, మేడూరు గ్రామ కాపురస్తులు రావూరి ఆంజనేయులు, S/o భూషణం తెలియజేయునది ఏమనగా.. నేను జూన్ 2006లో ఇంటర్ పూర్తిచేసియున్నాను. 061955730 నెంబరు గల ఒరిజినల్ ఇంటర్ సర్టిఫికేట్ ది. 14-06-2025 శనివారంనాడు జిరాక్స్ కోసం మా స్వగ్రామము నుండి గంపలగూడెం వెళుతుండగా మార్గమధ్యలో పోయినది. దొరికినవారు క్రింది నెంబరుకు తెలియజేయగలరు.
✆ 93815 05148

అమ్మో ఆ వైపు వెళ్లలేం

మేజర్ పంచాయతీ మైలవరంలో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులూ ట్రాఫిక్ సమస్యకు వదలడంలేదు. పోస్టాఫీస్ రోడ్డులో వాహన రాకపోకలు దీర్ఘకాలంగా ఇబ్బందులు ఎదురవుతున్నా ఎవరూ పట్టించుకోవడంలేదు. పోలీస్ సబ్ కంట్రోల్ నుంచి మొదలయ్యే ఈ మార్గంలో దుకాణాలను దాటి వరకు ఎక్కడికక్కడ ట్రాఫిక్ నిలిచిపోతోంది. అనుమతుల్లేని వాణిజ్య దుకాణాల సముదాయాల ఎదుట రహదారిని ఆక్రమించడం, రేకులతో ముందుకు చొచ్చుకు రావడం, ఆయా దుకాణాలకు వచ్చే వాహనాలను ఇరుకు రహదారిపైనే నిలుపుతుండటంతో నడక కూడా కష్టంగా మారింది. ఆక్రమణలను తొలగించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మైలవరం

మీరైనా సమస్య తీర్చండయ్యా

మండలంలోని పినపాక కట్టలూరు గ్రామాల మధ్య ఉన్న గ్రావెల్ రహదారి అధ్వానంగా తయారైంది. దాదాపు రెండు దశాబ్దాల కిందట అప్పటి వ్యవసాయశాఖ మంత్రి ఈ రెండు గ్రామాల ప్రజలు, రైతుల విజ్ఞప్తి మేరకు ఈ రోడ్డును గ్రావెల్‌తో ఏర్పాటు చేశారు. ఇదికాస్తా కొన్నాళ్లకు దుస్థితికి చేరి చుట్టూ కంప చెట్లు పెరిగిపోయి చిట్టడవిని తలపిస్తోంది. దీంతో ఆ రహదారి వెంబడి ప్రయాణించేందుకు వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం ఈ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేసి బీటీ రోడ్డు వేసి సమస్య తొలగించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, జి.కొండూరు

నీరు సక్రమంగా పారేదెలా..

ఎన్నెస్పీ రంగాపురం మేజర్ కాల్వ పిచ్చి చెట్లు, పొదలతో నిండిపోయి నీటి పారుదలకు అడ్డుగా మారింది. గతేడాది సెప్టెంబరు కురిసిన భారీ వర్షాలకు ఈ కాల్వకు పలు చోట్ల గండ్లు పడ్డాయి. ఈ పొదల వల్ల చివరి భూములకు నీరు చేరడం గగనంగా మారి రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ మేజర్ కాల్వను అభివృద్ధి చేసి ఆయకట్టు భూములకు సాగర్ జలాలు సక్రమంగా అందేలా చూడాలని కర్షకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, రెడ్డిగూడెం

ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య

తిరువూరు, న్యూస్‌టుడే: నాణ్యమైన విద్య అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని ఎంఈవో శ్యామ్‌సుందరరావు తల్లిదండ్రులకు సూచించారు. పట్టణంలోని సుందరయ్య కాలనీలో మంగళవారం నిర్వహించిన బడిబాటలో ఆయన ఇంటింటా పర్యటించి బడి ఈడు కలిగి బడి చేరాల్సిన పిల్లలను గుర్తించారు. ప్రభుత్వ విద్యాలయాల్లో అభ్యసించిన విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తున్నట్లు చెప్పారు. పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించేందుకు సుముఖత చూపినట్లు తెలిపారు.

సర్కారు బడుల్లో పథకాలు, సౌకర్యాలను వివరిస్తున్న ఎంఈవో శ్యామ్‌సుందరరావు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న అనేక వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో-2 వీరాస్వామి అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేర్చేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఇబ్రహీంపట్నం ఖాజీ మాన్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు ప్రత్యేక సదుపాయాలు ఉన్నాయని..అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధనను నిర్వహిస్తున్నారని చెప్పారు. బడి ఈడు పిల్లలెవ్వరూ బడి బయట ఉండకూడదన్నారు. కార్యక్రమంలో జీఎస్ గోపాలకృష్ణ, జయశ్రీ తదిరులు పాల్గొన్నారు.

నాగేశ్వరరావు సేవలు ప్రశంసనీయం

నాగేశ్వరరావు దంపతులతో ప్రజాప్రతినిధులు, అధికారులు

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండల పరిషత్ అభివృద్ధి అధికారి పీవీఎస్.నాగేశ్వరరావు ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం రాత్రి తోటమూలలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయాల ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. పంచాయతీరాజ్ శాఖలో నాలుగు దశాబ్దాలపాటు ప్రశంసనీయమైన సేవలు అందించారని వక్తలు కొనియాడారు.

మాట్లాడుతున్న కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి సుబ్బారాయుడు

15న మున్సిపల్ కార్మికుల చలో విజయవాడ

గొల్లపూడి, న్యూస్‌టుడే: మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ ఈనెల 15న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుబ్బారాయుడు పేర్కొన్నారు. ఆయా నాయకులు సమావేశం గొల్లపూడిలోని ఏఐటీయూసీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారాయుడు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ రంగంలో పొరుగు సేవల విభాగంలో నీటి సరఫరా విభాగం, ఫిట్టర్లు, ఎలక్ట్రీషియన్‌లు, ప్లంబర్లు, కార్యాలయ సిబ్బంది, ఇలా...అనేక మంది పని చేస్తున్నారని తెలిపారు. వారందరికీ కనీస వేతనాలు గత ప్రభుత్వంలో అందలేదని, కూటమి ప్రభుత్వాన్ని ఏడాది కాలంగా కోరుతున్నా స్పందించడం లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారానికై ఈనెల 3వ తేదీ నుంచి దశలవారీగా ఆందోళనలు నిర్వహిస్తామని..15వ తేదీన చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపడతామని వెల్లడించారు. సమావేశంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.రవీంద్రనాథ్, సంఘం అధ్యక్షుడు ఎ.రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సమ్మె జయప్రదానికి పిలుపు

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

మైలవరం, న్యూస్‌టుడే: ఈనెల 9న నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు పిల్లి నరసింహారావు, ప్రధాన కార్యదర్శి పి.అప్పారావు కోరారు. సమ్మెకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం స్థానిక సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని, నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వరరావు, డి.శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, సురేష్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. **తిరువూరు:** నగర పంచాయతీ ఇంజినీరింగ్ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో పురపాలిక కార్యాలయం వద్ద మోకాళ్లపై కూర్చుని ధర్నా చేశారు. నాయకులు బి.వెంకటేశ్వరరావు, వాసు, బాజీ, మోహన్‌రావు, మస్తాన్, సుజాత, పావని, నారాయణ, శ్రీను, రఫీ ఆందోళనలో పాల్గొన్నారు.

ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారు: సీపీఎం

మైలవరం న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి గోతులతో నిండిన రహదారిని అభివృద్ధి పేరిట తవ్వేసి పనులు పూర్తి చేయకుండా ప్రజలను నరకయాతన పెడుతున్నారని సీపీఎం మండల కార్యదర్శి సుధాకర్ ఆరోపించారు. మైలవరం నుంచి వెల్వడం ప్రధాన రహదారిని అభివృద్ధి చేయాలంటూ ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానికులతో కలిసి గణపవరం అడ్డరోడ్డు వద్ద మంగళవారం రాస్తారోకోకు ఉపక్రమించారు. సమాచారం అందుకున్న ఎస్సై కె.సుధాకర్, సిబ్బందితో కలిసి వారిని అడ్డుకున్నారు. సుధాకర్‌ను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఆందోళన చేస్తున్న వారంతా అక్కడి నుంచి వెళ్లిపోయి, వెల్వడం భాస్కర కాలనీలో, గోతుల దుస్థితిపై ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ వద్ద రహదారి పక్కన బైఠాయించి దారి బాగు చేయాలంటూ నినాదాలు చేశారు. త్వరలోనే బాధిత గ్రామాల ప్రజలందరితో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరెడ్డి, ఇసాక్, స్థానికులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నివాసాల మధ్య కొండచిలువ కలకలం

మైలవరం, న్యూస్‌టుడే: మండలంలోని జంగాలపల్లిలో నివాసాలకు సమీపంలో సంచరిస్తున్న కొండచిలువను మంగళవారం గ్రామస్థులు చంపేశారు. గ్రామంలో పాడుబడిన బావి సమీపంలోని చెత్తలోకి దూరిన పామును సమీపంలో పాలు తీసేందుకు వెళ్లిన రైతు ప్రసాద్ గమనించి కేకలు వేయడంతో జనాలు పోగై, వెంబడించి కొట్టి చంపారు. పది అడుగుల పొడవు ఉంటుందని తెలిపారు. ఇటీవల కాలంలో పాముకాటుకు గ్రామంలో పలువురు తీవ్ర అస్వస్థతకు గురవటమే గాక, ఒకరు మరణించారని స్థానికులు పేర్కొన్నారు. పాడుబడిన బావి వద్ద వ్యర్థాల నుంచే విష పురుగులు వస్తున్నాయని, పంచాయతీ అధికారులు వాటి తొలగింపునకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్-2 (ఆర్ఏసిపిసి-2), డోర్ నం: 59-13-4, ఘంటసాలవారి వీధి, గాయత్రి నగర్, విజయవాడ-520008
డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని 13(2) క్రింద డిమాండ్ నోటీసు
[illegible]
తేది : 01-07-2025
ప్రదేశం: విజయవాడ
అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విజయవాడ తూర్పు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80085 74652

స్పందనకు వందనం

● నాలుగో డివిజన్ లయోల కళాశాల ఎదురుగా వెంకటేశ్వరనగర్‌లో భూగర్భ డ్రెయినేజీ మ్యాన్‌హోల్ పొంగుతోందని స్థానిక నివాసి సాంబశివరావు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షితులు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన యంత్రం సాయంతో పూడిక తీయించారు. ● నాలుగో డివిజన్ వెటర్నరీ కాలనీ రెండో అడ్డరోడ్డులో 4-21/112 విద్యుత్ స్తంభానికున్న దీపాలు గత కొంత కాలంగా వెలగడం లేదని స్థానిక నివాసి వి.బి.జి.తిలక్ మేమున్నాం... మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేశారు. ● మూడో డివిజన్ హైటెన్షన్ రోడ్డు, నాగార్జుననగర్‌లో చెట్ల కొమ్మలు పడేశారని స్థానిక నివాసి రాజేష్ మేమున్నాం... మీకు తోడుగా ద్వారా శానిటరీ అధికారి ఆంథోనీ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో కొమ్మలను తీసివేయించారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

నేడు నీటి సరఫరా నిలుపుదల

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: హెడ్‌వాటర్ వర్క్స్ నుంచి గులాం మోహిద్దీన్ నగర్ వరకు నీటిని సరఫరా చేసే రిజర్వాయర్ 400 ఎంఎం పంపింగ్ మెయిన్ పగిలిపోయినందున నగరంలోని పలు ప్రాంతాలకు 2వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు నీటి సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.
● సీతారాంపురం, మాచవరం డౌన్, నేతాజీ రోడ్డు, అరండల్ పేట, గవర్నరుపేట, గులాం మోహిద్దీన్‌నగర్ కొండ ప్రాంతం, కడియాలవారి వీధి, బ్రహ్మానంద రెడ్డి నగర్ 8వ రోడ్డు, నిమ్మతోట, విశాలాంధ్ర రోడ్డు, శ్రీనివాసరావు వీధి, బారిస్టర్ వారి వీధి, లంకపల్లివారి వీధి, బోయిపాటివారి వీధి, టి.వెంకటేశ్వరరావు వీధిలో సరఫరా ఉండదని తెలిపారు.

ప్రజల్లోకి 'కూటమి' అభివృద్ధి.. సంక్షేమ పథకాలు

మాట్లాడుతున్న తెదేపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు రఘురామ్

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేయాలని తెదేపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురామ్, శాసనసభ్యుడు గద్దె రామ్మోహన్ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. గురునానక్ కాలనీలోని నాక్ కల్యాణ మండపంలో సుపరిపాలనలో తొలి అడుగుపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. నెట్టెం మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పాలన అంటే ఇలా ఉండాలనే భావన ప్రజల్లో కలిగిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవా కార్యక్రమాలు, అభివృద్ధి గురించి బూత్ పరిధిలోని 60 మంది సభ్యులను కలిసి తెలియజేయాలని అన్నారు. గద్దె మాట్లాడుతూ కుటుంబ సాధికార సారథులు తమ పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఏడాది పాలనలో చేసిన అభివృద్ధిని వివరించాలని సూచించారు. నియోజకవర్గ పరిశీలకుడు వెలగపూడి శంకర్ బాబు, నాయకులు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పింఛనుదారులకు రూ.27.23 కోట్లు అందజేత

పింఛన్ల పంపిణీని పరిశీలిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల సొమ్మును అధికారులు మంగళవారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. మొత్తం రూ.27.23 కోట్లు అందించారు. కమిషనర్ ధ్యానచంద్ర, అధికారులు లబ్ధిదార్ల ఇళ్లకు వెళ్లి పింఛన్ల సొమ్ము అందించారు. 3 నియోజకవర్గాల్లో ప్రస్తుతం 65,789 మంది లబ్ధిదారులు ఉన్నారు. వారిలో 62,712 మందికి మొదటి రోజు సొమ్ము అందజేశారు. ప్రభుత్వం రూ.28.67 కోట్లు విడుదల చేయగా.. రూ.27.23 కోట్లు పంపిణీ చేశారు. ఇంకా 3,077 మందికి రూ.1.43 కోట్లు ఇవ్వాల్సి ఉంది. వారికి రెండు, మూడు రోజుల్లో కానీ, వచ్చే నెలలో కానీ అందిస్తారు.

కోడి పందెందారుల ఆట కట్టించిన డ్రోన్

పటమట, న్యూస్‌టుడే: నగరంలో కోడి పందేలు నిర్వహిస్తే పోలీసులు పట్టుకుంటారని, ఆదివారం సాయంత్రం రామలింగేశ్వరనగర్ వద్ద కృష్ణానది లోపల నిర్వహించారు. అంత లోపలికి పోలీసులు రాలేరని అనుకున్నారు. ఇంతలో డ్రోన్ కెమెరా ద్వారా పందేల విషయాన్ని పోలీసులు గమనించారు. వెంటనే స్టేషన్‌కి సమాచారం ఇవ్వగా.. పోలీసులు వెళ్లి పందెం రాయుళ్లను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేశారు. పటమట స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఘటన వైరల్ అవుతోంది.

నైపుణ్య వృద్ధి.. వ్యాపార సిద్ధి

ఫల రసాల తయారీపై కోవె ఆధ్వర్యంలో శిక్షణ

విద్యార్థినులు తయారు చేసిన ఉత్పత్తులతో కోవె ప్రతినిధులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

విద్యార్థి దశలోనే వ్యాపారవేత్తలుగా ఎదిగేందుకు అవసరమైన నైపుణ్యాలు పెంపు, తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకొనే విధానాలపై కాన్ఫడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ (కోవె) శిక్షణ ఇప్పించి ఉజ్వల భవితకు బాట వేస్తోంది. నగరంలోని స్టెల్లా కళాశాల బీఎస్సీ ఫుడ్ టెక్నాలజీ విద్యార్థినులకు తక్కువ పెట్టుబడితో ఇంటి వద్దే ఫల రసాలు తయారు చేసుకొనే విధానంపై 45 రోజుల పాటు అవగాహన కల్పించారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారికి ధ్రువపత్రాలు అందజేశారు.

మధ్య తరగతి విద్యార్థినులను గుర్తించి..

కోవె ఏపీ చాప్టర్ ఆధ్వర్యంలో గతేడాది బ్యూటిఫికేషన్, జ్యూట్ బ్యాగుల తయారీలో శిక్షణ, అమ్మకాలు చేపట్టారు. ఈ ఏడాది కర్నూలు, ఎమ్మిగనూరు, నంద్యాలలో 600 మందికి చిరు ధాన్యాలతో ఆహార పదార్థాల తయారీ, విక్రయాలపై అవగాహన కల్పించారు. విజయవాడలో ఫల రసాల తయారీపై తర్ఫీదునిచ్చారు. అందుకు కళాశాలలో చదివే ఔత్సాహికులైన మధ్య తరగతి విద్యార్థినులను గుర్తించారు. వారు తమ కాళ్లపై తాము నిలబడేలా ప్రోత్సహిస్తున్నారు. ఉత్పత్తులను ఈ-మార్కెటింగ్ చేసే విధానం, రుణాలు తీసుకోవడంపై కూడా అవగాహన కల్పించారు. ప్రస్తుతం టైలరింగ్ శిక్షణ మొదలు పెట్టారు. కోవె ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం నిరంతర ప్రక్రియ అని రాష్ట్ర అధ్యక్షురాలు యార్లగడ్డ గీతాశ్రీకాంత్, కార్యదర్శి విజయలక్ష్మి, ప్రాజెక్టు సమన్వయకర్త కొడాలి కవిత చెబుతున్నారు.

స్వయం ఉపాధికి బీజం..

మాది ప్రసాదంపాడు. బీఎస్సీ ఫుడ్ టెక్నాలజీ చదువుతున్నా. కోవె ఆధ్వర్యంలో 45 రోజుల శిక్షణ తీసుకున్నాం. చదువు పూర్తికాగానే సొంత వ్యాపారం పెట్టుకోవాలని నిర్ణయం తీసుకున్నా. స్క్వాష్‌లు, ఫల రసాలు తయారీతో పాటు మార్కెటింగ్ విధానాలు తెలుసుకున్నా. - లిగియా వలేరు

ఆన్‌లైన్ మార్కెటింగ్‌పై దృష్టి

మేము రామవరప్పాడులో ఉంటాం. ఇప్పటివరకు పుస్తకాలకే పరిమితమయ్యాం. శిక్షణ ద్వారా తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభార్జన ఎలాగో నేర్చుకున్నాం. ఆన్‌లైన్ మార్కెటింగ్ చిట్కాలు తెలుసుకున్నాం. ఇంటి వద్ద ఉత్పత్తి తయారీ నుంచి అమ్మకాల వరకు మెలకువలు నేర్చుకున్నా. - ఎలిశెట్టి ఎస్తేర్‌రాణి

రూ.లక్ష పెట్టుబడితో వ్యాపారం..

రూ. లక్ష పెట్టుబడితో ఎలా వ్యాపారంలో ఎదగవచ్చో తెలుసుకున్నాం. వ్యాపారంతో పాటుగా ఫుడ్ టెక్నాలజీలో పీజీ చేయాలని అనుకుంటున్నా. రామవరప్పాడులో ఉంటున్న నేను ప్రభుత్వ రాయితీలు పొందుతూ.. బ్యాంకుల సహకారంతో ఫల రసాలు తయారు చేయాలనుకుంటున్నా. - వెంపటి ఆశ్రిత

5న స్థాయీ సంఘం సమావేశం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ స్థాయీ సంఘం సమావేశం ఈ నెల 5వ తేదీన నిర్వహిస్తారు. సమావేశం తేదీని ప్రస్తుతం ప్రకటించడంతో ప్రతిపాదనల కోసం కార్యదర్శి విభాగం అధికారులు మంగళవారం సర్క్యులర్ జారీ చేశారు. నగరపాలక సంస్థ విభాగాల పరిధిలోని ప్రతిపాదనలను సిద్ధం చేసి కార్యదర్శికి పంపాలని సూచించారు. అధికారుల ప్రతిపాదనల ఆధారంగా ఎజెండా సిద్ధం చేయనున్నారు.

సమ్మె విరమించండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: కార్మికులు సమ్మె విరమించి వెంటనే విధుల్లో చేరాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. కార్మిక సంఘం నాయకులు, కార్మికులతో ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులతో కమిటీ నియమించాలని తెలిపారు. కమిటీ దృష్టికి కార్మికుల సమస్యలు తీసుకెళ్తామని, మంత్రులు పరిష్కారం చూపుతారని వెల్లడించారు. మిగిలిన కార్మిక నాయకులు, కార్మికులతో చర్చించి నిర్ణయం వెల్లడిస్తామని సంఘం నాయకులు తెలిపారు. అధికారులు ఆర్.శ్రీనాథ్ రెడ్డి, పి.సత్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విజయవాడ నగరపాలక సంస్థ: వ్యాపార సంస్థలు, వస్త్ర దుకాణాలు, షాపింగ్ మాల్స్, ఆస్పత్రులు, విద్యాసంస్థల నిర్వాహకులకు అగ్ని ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సరైన అవగాహన లేని కారణంగా ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్రంగా నష్టపోతున్నారని నగరపాలక సంస్థ అగ్నిమాపక విభాగం అధికారులు వెల్లడించారు. బందరు రోడ్డులోని వస్త్ర దుకాణాలు, పాఠశాలలను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి అగ్ని ప్రమాదాల నివారణ పరికరాలను పరిశీలించారు. సిబ్బందికి, విద్యార్థులకు వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. డీఎఫ్‌వో మాల్యాద్రి పాల్గొన్నారు.

'గుర్తింపు లేక నీట్ పీజీ రాసే అవకాశం కోల్పోయాం'

మంత్రితో మాట్లాడుతున్న విదేశీ ఎంబీబీఎస్ విద్యార్థులు

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: విదేశాల్లో ఎంబీబీఎస్ విద్యనభ్యసించినా ఏపీ వైద్య మండలి తమను గుర్తించడం లేదని, తమ ఎంబీబీఎస్ పట్టాకు శాశ్వత రిజిస్ట్రేషన్ చేయడం లేదని విద్యార్థులు మంగళవారం కూడా విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం ఎదుట ఆందోళన కొనసాగించారు. దేశమంతా వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటుంటే తమ న్యాయమైన హక్కు సాధించడానికి ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏడాదిన్నర నుంచి 1596 మంది విదేశీ ఎంబీబీఎస్ విద్యార్థులు ఎన్ఎంసీ చుట్టూ తిరుగుతున్నామని వాపోయారు. ముఖ్యంగా వైద్య మండలి గుర్తించకపోవడంతో రెండు సార్లు నీట్ పీజీ అవకాశాలు పోగొట్టుకున్నామని, ఇదే ధోరణి కొనసాగిస్తే మళ్లీ రెండేళ్ల ప్రవేశ పరీక్ష రాసే అవకాశం తమకు ఉండదని అన్నారు. ఇతర రాష్ట్రాలు ఒప్పుకున్నాయని, మన రాష్ట్రానికి ఏమైందని ప్రశ్నించారు. ఇప్పటికే ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ శ్రీహరిరావును కలిశామని, ఆయన తమ పట్ల కఠినంగా ఉన్నారని తెలిపారు. వైద్య శాఖ మంత్రి వస్తున్నారని తెలిసి ఉన్నతాధికారి సెలవు పెట్టడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.
● ఆరోగ్య విశ్వవిద్యాలయంలో నిర్వహించిన వైద్యుల దినోత్సవంలో పాల్గొనేందుకు వచ్చిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను విద్యార్థులు కలిశారు. తమ గోడు వినిపించారు. సమస్య పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం అక్కడ ఆందోళన చేస్తుండగా.. ధర్నా చౌకకు వెళ్లిపోవాలని పోలీసులు సూచించారు. అయినా రాత్రి 8 గంటల వరకు నిరసన కొనసాగించారు. పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని గుణదల, మాచవరం స్టేషన్లకు తరలించారు.

పీజీ మెడికల్ సీటు ఇప్పిస్తానంటూ.. సజ్జల సన్నిహితుడి మోసం

తాడేపల్లి: తన కుమారుడికి పీజీ మెడికల్ సీటు ఇప్పిస్తానంటూ గత వైకాపా ప్రభుత్వంలో సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సన్నిహితుడు అడపా ప్రేమ్‌చంద్ రూ. 1.20 కోట్లు తీసుకుని మోసగించారని తాడేపల్లి మండలం కుంచనపల్లికి చెందిన మన్నె సుబ్బారావు అనే వ్యక్తి రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌కు ఫిర్యాదు చేశారు. ప్రజా దర్బార్‌లో ఫిర్యాదు ప్రతిని మంత్రికి అందించారు. తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేయగా.. పోలీసులు మోసం కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేస్తున్నామని సీఐ వీరేంద్ర తెలిపారు. బాధితుడు సుబ్బారావు ఫిర్యాదులో పేర్కొన్న అంశాలు ఇలా ఉన్నాయి. 'మా అబ్బాయి మన్నె రూప్‌సాయికి పిన్నమనేని మెడికల్ కాలేజీలో పీజీ సీటు ఇప్పిస్తానంటూ ప్రేమ్‌చంద్ రూ. 2 కోట్లకు ఒప్పందం కుదుర్చుకున్నారు. రూ. 1.20 కోట్లు అడిగితే, బలిరెడ్డి అనే వ్యక్తి బ్యాంక్ ఖాతాల ద్వారా పంపించా. సీటు ఇప్పించకపోతే సొమ్ము తిరిగిస్తానని, సీటు బాధ్యత సజ్జల రామకృష్ణారెడ్డి, నాటి సీఎంవోలోని ధనుంజయరెడ్డికి అప్పగించినట్లు ప్రేమ్‌చంద్ చెప్పారు. వారు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీలో సీటు ఇప్పిస్తామని సీఈవో అండ్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ రాధికారెడ్డితో చెప్పించారు. ఇందుకు మరో రూ. 2 కోట్లు అదనంగా కావాలన్నారు. అంత సొమ్ము చెల్లించలేనని చెప్పడంతో బెంగళూరులోని రామయ్య మెడికల్ కాలేజీ, రాజరాజేశ్వరి మెడికల్ కాలేజీలో సీటు ఇప్పిస్తామని తీసుకెళ్లారు. అక్కడి రెవెన్యూ మంత్రి ఇచ్చారని నమ్మించి ఓ తప్పుడు లేఖను చూపి.. రామయ్య మెడికల్ కాలేజీలో ఎంఎస్ జనరల్ సర్జన్‌గా సీటు కేటాయించినట్లు నకిలీ ధ్రువపత్రాలు సృష్టించారు. వాటిని నిజమని నమ్మి కళాశాలకు వెళ్లగా.. నా కుమారుడి పేరు మీద సీటు కేటాయించలేదని చెప్పారు. తన డబ్బు తిరిగివ్వాలని ప్రేమ్‌చంద్‌ను కోరగా.. రెండు దఫాల్లో రూ. 10 లక్షలు మాత్రమే ఇచ్చారు. ఒప్పంద సమయంలో వారిద్దరి సమక్షంలో సొమ్ము సజ్జల రామకృష్ణారెడ్డికి ఇచ్చానని చెబుతున్నారు. గట్టిగా అడిగితే మీ దిక్కున్న చోట చెప్పుకోండి.. మా ప్రభుత్వం వచ్చాక మీ అంతు చూస్తామని బెదిరించారు. ప్రేమ్‌చంద్ గత ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖలో సజ్జల రామకృష్ణారెడ్డి ద్వారా కందిపప్పు, బియ్యం సరఫరా చేసేవారు. భారీగా ఆస్తులు కూడబెట్టారు. విశాఖపట్నం నగరంలోని ఇసుకతోట దగ్గర రూ. 5 కోట్ల విలువైన ఖాళీ స్థలాన్ని, రాజమహేంద్రవరంలో పి.జె. కన్‌స్ట్రక్షన్ నుంచి రూ. 2 కోట్ల విలువైన ప్లాటును అక్రమాలు చేసి సంపాదించారు. ప్రేమ్‌చంద్‌ను విచారించి రూ. 1.10 కోట్లు వెనక్కి ఇప్పించి.. అతనిపై చర్యలు తీసుకోవాల'ని సుబ్బారావు ఫిర్యాదులో కోరారు.

www.JANAKULA.IN

పుస్తకాన్ని అందజేస్తున్న రెక్టార్ ఫాదర్ జాన్ తదితరులు

పుస్తక పఠనంతో విజ్ఞాన సముపార్జన

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: పుస్తక పఠనంతో విజ్ఞాన సముపార్జన సాధ్యమవుతుందని ఆంధ్ర లయోల కళాశాల రెక్టార్ ఫాదర్ పి.ఆర్.జాన్ అన్నారు. ఫాదర్ గొర్రెల గ్రంథాలయం ఆధ్వర్యంలో నందన్ నీలేకని రచించిన 'ఇమేజింగ్ ఇండియా' పుస్తక సమీక్ష మంగళవారం కళాశాలలో నిర్వహించారు. బీఏ విద్యార్థి ఎస్. ఆనంత రాముడు పుస్తకాన్ని సమీక్షించారు. రచయిత సమస్యలను నిర్మొహమాటంగా పరిష్కారాలను చూపించారని అన్నారు. 12 ఏళ్లుగా పుస్తకాల సమీక్ష చేస్తున్నామని గ్రంథాలయాధికారి జి.ఎ.ప్రసాదరావు అన్నారు. పూర్వవిద్యార్థి మెంటార్‌గా వ్యవహరించారు. రోజాబెట్, కాంచ సాయి నవ్యకర్తలుగా వ్యవహరించారు.

పీఎన్‌బీఎస్‌లో మహిళపై దాడి

కృష్ణలంక, న్యూస్‌టుడే: మహిళపై వ్యక్తి దాడికి పాల్పడిన ఘటన విజయవాడ పీఎన్‌బీఎస్‌లో చోటుచేసుకుంది. గుంటూరుకు చెందిన మహిళ తన స్నేహితుడితో కలిసి మంగళవారం పీఎన్‌బీఎస్‌కు చేరుకుంది. హైదరాబాద్ ప్లాట్‌ఫాం వద్ద ఇద్దరూ కొద్దిసేపు మాట్లాడుకున్నారు. అనంతరం ఆమె హనుమాన్‌జంక్షన్ సమీపంలోని వీరవల్లిలో ఉన్న తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లాలని అనడంతో అతడు వద్దని వారించాడు. దాంతో కొద్దిసేపు ఇద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అతడు కోపంతో చరవాణితో ఆమెపై దాడి చేశాడు. దీంతో ఆమె ముక్కుకు గాయమై రక్తస్రావమైంది. బస్‌స్టేషన్ సిబ్బంది వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చిన విషయాన్ని గమనించి దాడికి పాల్పడిన వ్యక్తి పరారయ్యాడు. పోలీసులు వచ్చి ఆమెకు ప్రథమ చికిత్స చేయించారు. ఘటనపై మహిళ ఫిర్యాదు చేయలేదని పోలీసులు తెలిపారు.

ఉత్తమ సేవలకు గుర్తింపు

సాధించిన పురస్కారాలతో భాస్కర్, శేషుకుమార్, మల్లేశ్వరరావు తదితరులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: పేదలకు ఆర్థిక సాయం, చదువుకు చేయూత, ఉచిత వైద్య శిబిరాలతో పాటు వివిధ సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించినందుకు రోటరీ క్లబ్ ఆఫ్ విజయవాడ డైమండ్స్‌కు 2024-2025 సంవత్సరానికి గాను డైమండ్ బెస్ట్ క్లబ్ పురస్కారం లభించిందని జిల్లా ఈపీఎఫ్ ఛైర్మన్ మలపాలక భాస్కర్, క్లబ్ అధ్యక్షుడు వై.శేషుకుమార్, కార్యదర్శి కె. మల్లేశ్వరరావు మంగళవారం తెలిపారు. పురస్కారాన్ని రాజమహేంద్రవరంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్, జిల్లా గవర్నరు ఎం.వెంకటేశ్వరరావు అందజేశారని పేర్కొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

సమ్మెలో సిబ్బంది... తాగునీటికి ఇబ్బంది

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: వేతనాలు పెంచాలని, ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని కోరుతూ నగరపాలక సంస్థ నీటి సరఫరా ఇంజినీరింగ్ విభాగం కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఆ ప్రభావం నీటి సరఫరాపై పడింది. నీటి సమస్యలు అధికం కాకుండా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. తాత్కాలిక ప్రాతిపదికన సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నా.. నిర్దేశిత సమయానికి తాగునీరు విడుదల కాకపోగా, పూర్తి స్థాయిలో అందడం లేదు.
☛ నగరంలోని 2.18 లక్షల మంది ఎసెస్‌మెంట్‌దారులు ఉండగా, 1.26 లక్షల కుళాయిలు ఉన్నాయి. నగరపాలక సంస్థ అందించే తాగునీరే ఆధారం. కొందరు డబ్బు చెల్లించి నీరు కొంటున్నారు.. అత్యధికులు నగరపాలక సంస్థ నీటినే తాగడానికి, వాడుకకు ఉపయోగిస్తారు. వారికి నిత్యం రెండు పూటలా సరఫరా చేయాల్సి ఉండగా, కార్మికులు సమ్మెలోకి దిగడంతో కొద్దిరోజులుగా అంతరాయాలు తప్పడం లేదు. పైపులు పగిలి నీరు వృథా అవుతున్నా మరమ్మతులు చేసేందుకు సిబ్బంది రావడం లేదు. భవన యజమానులు దరఖాస్తు చేసుకుంటున్నా... సిబ్బంది కొరత పేరిట కొత్త కుళాయి కనెక్షన్లు ఇవ్వడం లేదు. శివారు, కొండ ప్రాంతాలు, మురికివాడల్లో నీటి సమస్య కాస్త ఎక్కువగా ఉంది. అధికారులకు ఫిర్యాదులు అందుతున్నాయి.. వెంటనే పరిష్కరించేందుకు సిబ్బంది కొరత వెంటాడుతోంది. నిర్దేశిత వేళల్లో రిజర్వాయర్ల నుంచి సరఫరా చేయకపోవడంతో కొంత ఇబ్బంది ఎదురవుతోంది.

సరైన అవగాహన లేక ఇక్కట్లు

సిబ్బందిని ప్రత్యామ్నాయంగా విధుల్లోకి తీసుకున్నా.. నీటి సరఫరాపై వారికి సరైన అవగాహన లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం రెగ్యులర్ కార్మికులు 68 మంది మాత్రమే ఉన్నారు. వారు ప్రధాన నీటి ప్లాంట్లు, బూస్టర్లు, పంపింగ్ స్టేషన్లు, రిజర్వాయర్ల వద్ద, ఇతర ముఖ్యమైన ప్రాంతాల్లో పనిచేస్తున్నారు. నీటి సరఫరా విభాగంలో ఆప్కాస్ కింద 374 మంది పని చేస్తున్నారు. వారిలో 237 మంది సమ్మెలోకి వెళ్లారు. ఫలితంగానే నీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.
☛ 'కార్మికుల సమ్మె కారణంగా నీటి సరఫరా వేళల్లో ఇబ్బందులు ఉన్నాయి. కొన్ని ప్రాంతాలకు నీరు సక్రమంగా అందడం లేదని మా దృష్టికి వచ్చింది. రెండు, మూడు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుంది. కార్మికుల సమస్యల పరిష్కారం ప్రభుత్వం పరిధిలో ఉంది.' అని చీఫ్ ఇంజినీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి వివరించారు.

దేశ.. రాష్ట్రాభివృద్ధిలో సీఏల పాత్ర కీలకం

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : వృత్తి పట్ల అంకితభావం, నిబద్ధత, నైతిక విలువలను పాటించడంతో పాటు సకాలంలో ప్రజలు పన్నులు చెల్లించేలా ప్రోత్సహిస్తూ ఛార్టర్డ్ అకౌంటెంట్లు దేశ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) విజయవాడ బ్రాంచ్ ఛైర్మన్ కంచమరెడ్డి నారాయణ అన్నారు. ఛార్టర్డ్ అకౌంటెంట్స్(సీఏ) దినోత్సవాన్ని నగరంలోని ఐసీఏఐ భవన్‌లో మంగళవారం నిర్వహించారు. 42 మంది రక్తదానం చేశారు. మొక్కలు నాటారు. జయంత్ ఉప్పులూరి, మనీష్ కుమార్ జైన్, వి.వీరపవన్‌కుమార్, టి.వినీలా పాల్గొన్నారు.

కుటీర పరిశ్రమలపై అవగాహన సదస్సు

పటమట, న్యూస్‌టుడే: డ్వాక్రా మహిళలకు కుటీర పరిశ్రమలపై అవగాహన కల్పించి స్వయం ఉపాధి పొందేలా కేశినేని ఫౌండేషన్ ద్వారా ఎంపీ కేశినేని శివనాథ్ కృషి చేస్తున్నారని తెదేపా నాయకుడు గద్దె క్రాంతి కుమార్ అన్నారు. మంగళవారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11వ డివిజన్ కనకమేడల కమ్యూనిటీ హాల్‌లో డ్వాక్రా సంఘ సభ్యులకు కుటీర పరిశ్రమల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. నాయకులు సంజయ్ వర్మ, రాజేష్, కోనేరు రాజేష్, చెన్నుపాటి ఉషా రాణి తదితరులు పాల్గొన్నారు.

హ్యాకథాన్‌లో ప్రతిభ

పటమట, న్యూస్‌టుడే: గూగుల్ డెవలపర్ స్టూడెంట్స్ క్లబ్ హ్యాకథాన్ విజేతలుగా విజయవాడ ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు నిలిచినట్లు ప్రిన్సిపల్ కొసిరెడ్డి వీర్రాజు తెలిపారు. గత నెల 28, 29న వైజాగ్‌లోని గీతం యూనివర్సిటీలో నిర్వహించిన పోటీల్లో కళాశాలకు చెందిన డిగ్రీ విద్యార్థులు జి.తేజశ్రీ, ఎ.భాస్కర్‌రెడ్డి, కె.లోకేష్ కలిసి రూపొందించిన 'సేఫ్ గార్డియన్' ప్రాజెక్టు ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. రూ.30 వేల నగదు బహుమతి పొందినట్లు చెప్పారు. మంగళవారం కళాశాలలో విద్యార్థులను పలువురు అభినందించారు.

వైద్యులు... ప్రాణదాతలు

సన్మానం అందుకున్న వైద్యులతో ఐ.ఎం.ఎ. సభ్యులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : వైద్యులు ప్రాణదాతలు అని.. వారు విశ్రాంతి, సమయాన్ని లెక్కచేయకుండా రోగులకు సేవలు అందిస్తారని డాక్టర్ కొడాలి రామకృష్ణ, డాక్టర్ జి.సమరం పేర్కొన్నారు. మంగళవారం ఐ.ఎం.ఎ. హాలులో జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పలువురు వైద్యులు.. డాక్టర్స్ డే విశిష్టతను వివరించారు. పశ్చిమబెంగాల్ రెండో ముఖ్యమంత్రి.. డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ పుట్టిన తేదీని జాతీయ వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యరంగంలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. నగరానికి చెందిన సీనియర్ వైద్యులు కొడాలి రామకృష్ణ, జి.సమరం, ఆర్.వెంకటేశ్వరరావు, కామినేని పట్టాభిరామయ్య, ప్రభాదేవి, ఆర్.ఎస్.రమాదేవి, ఎన్.వి.కృష్ణారావు, ఎస్.రామకృష్ణ, వి.రామారావులను ఐ.ఎం.ఎ. ఘనంగా సత్కరించింది. అత్యుత్తమ సేవలు అందించిన వీరిని నేటితరం వైద్యులు స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు కోరారు. కార్యక్రమంలో ఐ.ఎం.ఎ. రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సుభాష్‌చంద్రబోస్, నగర అధ్యక్షుడు డాక్టర్ బోడేపూడి హనుమయ్య, కార్యదర్శి డాక్టర్ సురేష్‌కుమార్, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

వైద్య నిపుణులకు సత్కారం

ఇంద్రటవర్స్‌లో వైద్యురాలు సుజాతను సత్కరిస్తున్న రవీంద్ర

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలల్లో వైద్యులు జి.వెంకటేశ్వర చౌదరి, ఐ.విశాల్, వీఎస్‌ఆర్ భూపాల్, ఓలాస్ గోరాలను ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య సత్కరించారు.
☛ ఎంజీరోడ్డు ఇంద్ర టవర్స్‌లోని శ్రీచైతన్య కళాశాలలో ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ వెల్లంకి సుజాతను ఎగ్జిక్యూటివ్ ఏజీఎం మద్దినేని మురళీకృష్ణ, ఏజీఎం రామకృష్ణ, డీన్ బి.రవీంద్రబాబు, ప్రిన్సిపల్ మల్లిక సత్కరించారు.

వైద్యులు ఈశ్వర్, ప్రసన్నకుమార్, ప్రభాదేవిలను సన్మానించిన ప్రిన్సిపల్ తదితరులు

సమాజంలో డాక్టర్ల పాత్ర కీలకం

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: ప్రతి వైద్యుడు నిత్య విద్యార్థే అని, సమాజంలో వారి పాత్ర కీలకమని సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా.ఏడుకొండలు అన్నారు. వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం కళాశాలలో వేడుకలు నిర్వహించారు. వైద్యులు జి.ఈశ్వర్, టి.జె.ప్రసన్నకుమార్, కె.ప్రభాదేవిలను సత్కరించారు. ఆయన మాట్లాడుతూ... వైద్య విద్యార్థులంతా వృత్తిని నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. విద్యార్థులు, కళాశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హజ్ యాత్రికుల రాక

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : రాష్ట్రానికి చెందిన 529 మంది పవిత్ర హజ్ యాత్ర విజయవంతంగా పూర్తి చేసుకొని మంగళవారం హైదరాబాద్ వచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ హసన్ బాషా, మైనార్టీ సలహాదారు షరీఫ్ హైదరాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి వెళ్లి వారికి స్వాగతం పలికారు. బాషా మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో మరింత మంది యాత్రకు వెళ్లేందుకు ప్రభుత్వం సహకరిస్తుందని హామీ ఇచ్చారు.

ధర వరలు



వంకాయలు-28/30, టమాటా-32, బెండ-30, పచ్చిమిర్చి-32, కాకర-44, బీర-24/30, క్యాబేజి-20, క్యారెట్-28/42, దొండ-30, బంగాళదుంప-27, ఉల్లిపాయలు-27, గోరుచిక్కుళ్లు-30, దోస-18, సొర-10/8, పొట్ల-20/25, అరటికాయ-8/7, చామదుంప-28, అల్లం-60, మునగ-10/8, ఆకు కూరలు (కట్ట)-3, కంద-64, బీట్‌రూట్-30, కీరదోస-42, బీన్స్-88, క్యాప్సికమ్-84, నిమ్మ (డజను)-18/24, కొత్తిమీర-7/14, పుదీనా-5/15 **(నిన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి.** **- ఎన్టీఆర్ కలెక్టరేట్, విజయవాడ**

జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్‌లో సత్తా

సాధించిన పతకాలతో చంద్రిక, కోచ్ నరేంద్ర

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: కర్ణాటక రాష్ట్రం దావణగిరిలో గత నెల 22 నుంచి 30వ తేదీ వరకు జరిగిన జాతీయ సీనియర్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో నగరానికి చెందిన బొల్లినేని చంద్రిక ఓ పసిడి, రెండు రజత, ఒక కాంస్యంతో సత్తా చాటిందని కోచ్ కేవీస్వీ నరేంద్ర తెలిపారు.

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: హరిద్వార్‌లో గత నెల 23 నుంచి 25వ తేదీ వరకు జరిగిన జరిగిన జాతీయ సబ్ జూనియర్ తైక్వాండో పోటీల్లో గుణదలలోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌కి చెందిన ఆర్.అక్షిత పతకాలు కైవసం చేసుకుందని ప్రధానోపాధ్యాయిని పి.షైనీ థామస్ తెలిపారు. అక్షిత గ్రూపు పూంసే, న్యూ వ్యక్తిగత పూంసేలో రెండు పసిడి, సాధారణ పూంసే, ఫ్రీ స్టైల్ పూంసే వ్యక్తిగత ఈవెంట్లలో రెండు రజత పతకాలు సొంతం చేసుకుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పతకాలు గెలుపొందిన క్రీడాకారిణిని, కోచ్‌లు మలిశెట్టి అంకమ్మరావు, పి.విక్టర్ ఆదిత్యలను కరస్పాండెంట్ ఎం.వరప్రసాద్ అభినందించారు.

అక్షితను అభినందిస్తున్న వరప్రసాద్, షైనీ థామస్ తదితరులు

మల్టీ డే క్రికెట్ విజేత 'గుంటూరు'

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఏసీఏ సెంట్రల్ జోన్ అండర్-19 అంతర్ జిల్లాల మల్టీ డే క్రికెట్ టోర్నీలో గుంటూరు జట్టు విజేతగా నిలవగా.. పశ్చిమ గోదావరి జట్టు ద్వితీయ స్థానం కైవసం చేసుకుంది. మంగళగిరి స్టేడియంలో కృష్ణా, పశ్చిమ గోదావరి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో పశ్చిమ గోదావరి జట్టు 79 పరుగుల ఆధిక్యంతో విజయం సాధించింది. కృష్ణా జట్టు 26 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో మంగళవారం రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్ కొనసాగించి 40.1 ఓవర్లలో 94 పరుగులకు ఆలౌటైంది. ప్రత్యర్థి బౌలర్ రణదీప్ (6/18) మెరిశాడు. పశ్చిమ గోదావరి జట్టు తొలి ఇన్నింగ్‌లో 122 పరుగులు, రెండో ఇన్నింగ్‌లో 227 పరుగులు చేయగా.. కృష్ణా జట్టు తొలి ఇన్నింగ్‌లో 176 పరుగులు చేసిన సంగతి పాఠకులకు తెలిసిందే.
☛ పేరేచర్ల మైదానంలో గుంటూరు, ప్రకాశం జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో గుంటూరు జట్టు ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ప్రకాశం రెండో ఇన్నింగ్స్ 32 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో మంగళవారం బ్యాటింగ్ కొనసాగించి 39.4 ఓవర్లలో 154 పరుగులకు ఆలౌటైంది. ప్రత్యర్థి బౌలర్ వీపీఎస్ రెడ్డి (5/31) మెరిశాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు జట్టు 16 ఓవర్లలో 4 వికెట్లను కోల్పోయి 105 పరుగులతో గెలిచింది. వై. శశాంక్ (59)రాణించాడు. ప్రకాశం జట్టు తొలి ఇన్నింగ్‌లో 342 పరుగులు చేయగా.. గుంటూరు జట్టు తొలి ఇన్నింగ్‌లో 395 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

విజేతగా నిలిచిన గుంటూరు జట్టు

(c) eenadu

నందిగామ
• నందిగామ • జగ్గయ్యపేట

మురుగు నిల్వ.. దోమల బెడద

మండల పరిధిలోని చట్టన్నవరం గ్రామానికి వెళ్లే రహదారి మురుగు నీటితో అధ్వానంగా మారింది. జనావాసాలు ఉండే ప్రదేశాల్లో నీరు నిల్వ ఉండడంతో దోమల బెడద అధికమైందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి మురుగు లేకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అల్లూరు(వీరులపాడు)

మంత్రి లోకేశ్ చొరవ.. దివ్యాంగుడికి పింఛను

గోపాలకృష్ణకు నగదు అందజేస్తున్న ఏవో రాంబాబు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: మంత్రి లోకేశ్ చొరవతో పెనుగంచిప్రోలుకు చెందిన దివ్యాంగుడు యాదా గోపాలకృష్ణకు రూ.15 వేల పింఛను మంజూరైంది. గోపాలకృష్ణ కొన్నేళ్లుగా వత్సవాయి మండల ఉపాధి హామీ పథకంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా విధులు నిర్వర్తించేవారు. ఏడాది క్రితం ఇంట్లో విద్యుదాఘానికి గురై రెండు చేతులు, కాలు కోల్పోయి మంచానికే పరిమితమయ్యారు. ఈ నేపథ్యంలో పింఛన్ కోసం అర్జీ దాఖలు చేయగా రేషన్‌కార్డు ఈకేవైసీ సమస్యతో పాటు, చేతులు లేకపోవడంతో వేలిముద్రలు పడక పింఛను మంజూరు కాలేదు. సమస్యను వివరిస్తూ.. మంత్రి లోకేశ్‌కు ట్వీట్ చేశారు. స్పందించిన ఆయన గోపాలకృష్ణకు పింఛను మంజూరు చేయాలని కలెక్టర్‌కు ఆదేశాలు ఇచ్చారు. దీంతో వత్సవాయి మండల పరిషత్ కార్యాలయ ఏవో రాంబాబు రూ.15 వేల నగదును మంగళవారం అందజేశారు. పింఛన్ మంజూరు చేయడంపై మంత్రి లోకేశ్‌కు గోపాలకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

పశువులకు టీకాలు తప్పనిసరి

జి.కొండూరు, న్యూస్‌టుడే: వర్షాకాలం నేపథ్యంలో పశువులకు, జీవాలకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని జిల్లా సంయుక్త సంచాలకులు హనుమంతరావు సూచించారు. వెలగలేరులో మంగళవారం చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఆయన హాజరై రైతులకు పలు సూచనలిచ్చారు. అనంతరం రాయితీపై పశువుల దాణా, పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. ఏడీ హరిహరనాథ్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందనకు వందనం

◆ పెనుగంచిప్రోలు తాగునీటి పథకం మునేరులో ఉన్న బోరు పైపు పగిలి నీరంతా వృథాగా పోతున్న విషయాన్ని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి శ్యాంకుమార్‌కు తెలియజేశారు. ఆయన సిబ్బందిని పంపించి పైపులైనుకు మరమ్మతులు చేయించారు. ◆ పెనుగంచిప్రోలు కుమ్మర్ల నివాస ప్రాంతంలో రహదారి వెంట డ్రెయిన్ లేక మురుగు పారుదల నిలిచిపోయింది. ఈ సమస్యను స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి శ్యాంకుమార్‌కు తెలిపారు. ఆయన జేసీబీతో తాత్కాలిక డ్రెయిన్ నిర్మాణం చేయించారు. ◆ పెనుగంచిప్రోలు తూర్పు బజార్ డ్రెయిన్‌లో పూడిక తీసిన వ్యర్థాలు తొలగించాలని స్థానికుల వినతిని 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి శ్యాంకుమార్‌కు తెలిపాం. ఆయన సిబ్బందిని పంపించి చెత్త ఎత్తించారు. – న్యూస్‌టుడే, పెనుగంచిప్రోలు

◆ కమ్మవారిపాలెం గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదని అందిన ఫిర్యాదు మేరకు గ్రామ సచివాలయ కార్యదర్శి హనుమంతరావు స్పందించారు. గ్రామంలో పలుచోట్ల 40 ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. ◆ కొండూరులోని పాత పంచాయతీ కార్యాలయం వీధిలో డ్రెయిన్లు పూడుకుపోయాయని అందిన ఫిర్యాదు మేరకు గ్రామ సచివాలయ కార్యదర్శి ఇ.కృష్ణకుమారి స్పందించారు. పారిశుద్ధ్య కార్మికులతో డ్రెయిన్లలో పూడిక తీయించారు. ◆ ఐతవరం గ్రామంలో వీధి దీపాలు వెలగడం లేదని అందిన ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి జీవనజ్యోతి స్పందించారు. పలుచోట్ల ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేయించారు. – న్యూస్‌టుడే, నందిగామ గ్రామీణం

7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని గ్రామాల్లో నిర్వహించాలని చందాపురం గ్రామానికి చెందిన న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు మంగళవారం ఓ ప్రకటనలో కోరారు. మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, విద్యార్థి నాయకులు, మహిళా నాయకులు, న్యాయవాదులు, ఉద్యోగ సంఘ నాయకులు దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

రేపటి నుంచి అన్ని పాఠశాలల్లో నిర్వహణ

కార్డులు చూపుతున్న బాలికలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

ప్రభుత్వ బడుల్లో పేద విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి అధికారులు కార్యాచరణ సిద్ధం చేశారు. ఈ నెల 3వ తేదీ నుంచి ప్రతి గురువారం పీహెచ్‌సీల వారీగా అన్ని పాఠశాలల్లో ఆరోగ్య కార్యకర్తలు సందర్శించి వైద్య పరీక్షలు చేయనున్నారు. వివరాలను విద్యార్థుల ఆరోగ్య ప్రగతి కార్డుల్లో నమోదు చేస్తారు. అనారోగ్యం తీవ్రత ఎక్కువగా ఉన్న విద్యార్థులను వైద్య నిపుణులతో పరీక్షలు చేయించి అవసరమైన మందులు పంపిణీ చేస్తారు.

☛ నందిగామ డివిజన్లో 69 జడ్పీ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వాటిలో 19,482 మంది విద్యార్థులు చదువుతున్నారు. గతంలో జవహర్ బాల ఆరోగ్య రక్ష పేరుతో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని తరువాత రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమంగా మార్చారు.

బాలికల్లో రక్తహీనత గుర్తించి...

గతేడాది నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో కొంతమంది విద్యార్థులకు ఆరోగ్య ప్రగతి కార్డులు ఇవ్వలేదు. వారి వివరాలను ప్రగతి కార్డుల బదులు రాత పుస్తకంలో నమోదు చేశారు. ఈ ఏడాది అందరికీ కార్డులు అందేలా చూడాల్సిన పరిస్థితి ఉంది. ఒక్కసారి ఈ కార్డులు మంజూరు చేస్తే అయిదు సంవత్సరాల పాటు పని చేస్తుంది. నందిగామ మండలంలో 61 ఎంపీఎస్, ఎంపీయూపీ పాఠశాలల్లో 4743 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఒక్క లింగాలపాడు పీహెచ్‌సీ పరిధిలో మాత్రమే 22 పాఠశాలల్లో 2723 మంది విద్యార్థులున్నారు. విద్యార్థులందరికీ ప్రతి వారం ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామని ఎంపీహెచ్‌వో భిక్షాలు స్పష్టం చేశారు.

☛ పాఠశాలల్లో ఆరోగ్య పరీక్షల ద్వారా బాలికల్లో రక్తహీనతను గుర్తించి వారికి ఐరన్ మాత్రలు పంపిణీ చేస్తారు. పోషకాహారం పంపిణీకి చర్యలు తీసుకుంటారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యం ఇస్తున్నారు. వేరుశనగ చిక్కీలు పంపిణీ చేస్తున్నారు.

సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతానికి పిలుపు

మాట్లాడుతున్న ఎన్ఎస్పీ పీసీ కమిటీ ఛైర్మన్ వీరబాబు

నందిగామ, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎన్ఎస్పీ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు తెలిపారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు ఆమె కార్యాలయంలో మంగళవారం 'సుపరిపాలనలో తొలి అడుగు'పై అవగాహన సదస్సు నిర్వహించారు. పార్లమెంట్, నియోజకవర్గ స్థాయి ఇన్‌ఛార్జులు షేక్ ఖాజా, బచ్చుల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. వీరబాబు మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఏడాదిలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. టికే తల్లికి వందనం అమలు చేసినట్లు వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఆగస్టు 15 నుంచి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కంచికచర్ల యార్డు ఛైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ, తెదేపా పట్టణ, మండల అధ్యక్షులు యేచూరి రామకృష్ణ, మేకల సుధాకర్, కొండ్రగుంట శ్రీనివాస్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. వాటన్నింటినీ ప్రతి ఇంటికి తీసుకెళ్లి వివరించాలని కోరారు. అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. ఎన్నికల హామీలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్ప

ప్రజల సంతోషాలే కూటమి ప్రభుత్వ లక్ష్యం

పెనుగంచిప్రోలులో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, పక్కన కూటమి నాయకులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పేర్కొన్నారు. పెనుగంచిప్రోలులో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మంగళవారం ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్ నగదును పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి, సంక్షేమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చింతల సీతారామయ్య, కూటమి నాయకులు గజ్జి కృష్ణమూర్తి, కర్ల వెంకటనారాయణ, జిల్లేపల్లి సుధీర్‌బాబు, కాకాని శ్రీనివాసరావు, కల్లూరి శ్రీవాణి, శివ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ నిర్మాణానికి స్థల పరిశీలన

వత్సవాయి, న్యూస్‌టుడే: భీమవరం సమీపంలోని టోల్ ప్లాజా వద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య జిల్లా వైద్యాధికారిణి సుహాసినితో కలిసి మంగళవారం పరిశీలించారు. ఇది అందుబాటులోకి వస్తే రోడ్డు ప్రమాద బాధితులకు వెంటనే వైద్య సేవలు అందుతాయి. కార్యక్రమంలో మాజీ సర్పంచి కొత్తా వైకుంఠరావు, షేక్ మజీద్, జగ్గయ్యపేట వైద్యాధికారులు హరీశ్, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

వెబ్ ఆప్షన్ల నమోదుకు హెల్ప్‌లైన్ కేంద్రం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థినులు తాము కోరుకున్న కోర్సుల్లో ప్రవేశాల కోసం వెబ్ ఆప్షన్ల నమోదుకు హెల్ప్ లైన్ కేంద్రం ఏర్పాటు చేశామని, దానిని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ఎం.రమేష్‌బాబు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత నెల 30 నుంచి ఈ నెల 5వ తేదీ వరకు వెబ్ ఆప్షన్ల నమోదుకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు చెప్పారు. అనంతరం ఈ నెల 6న వెబ్ ఆప్షన్ల మార్పు చేసుకొనే అవకాశం కల్పించినట్లు తెలిపారు. 9న విద్యార్థులకు సీట్లు కేటాయిస్తారని వెల్లడించారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 10 నుంచి 14వ తేదీలోపు ఆయా కళాశాలల్లో ప్రవేశాలు పొందాలని చెప్పారు. ఈ నెల 2, 3 తేదీల్లో 50,001 నుంచి 90 వేల ర్యాంకు వరకు, 4, 5 తేదీల్లో 90,001 నుంచి ఆపైన ర్యాంకు సాధించిన వారు వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. సందేహాలుంటే తమ కళాశాల హెల్ప్‌లైన్ కేంద్రాన్ని సంప్రదించాలని, వివరాలకు 83092 35213 నంబరులో సంప్రదించాలని కోరారు.

'హామీలు అమలు చేయాల్సిందే'

నందిగామ: వైద్యుడు శ్రీకాంత్‌రెడ్డికి సమ్మె నోటీసు ఇస్తున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోపాల్, ఆశా కార్యకర్తలు

నందిగామ, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని నందిగామలో ఆశా కార్యకర్తలు సమ్మె నోటీసులు అందజేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు డీవీఆర్ కాలనీ, అనాసాగరంలోని పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని వైద్యులు శ్రీకాంత్‌రెడ్డి, వైద్యురాలిని కలిసి సమ్మె నోటీసులు ఇచ్చారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా ఈ నెల 9న సమ్మె చేయనున్నట్లు తెలిపారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ.. ఆశావర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే యోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘ నాయకులు తిరుమలదేవి, వనజ, ఉమాదేవి, సునీత తదితరులు పాల్గొన్నారు.

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని లింగాలపాడు, గోళ్లమూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులకు మంగళవారం ఆశా కార్యకర్తలు సమ్మె నోటీసులను అందజేశారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని కోరారు.

లబ్ధిదారులకు వాసవీ వృద్ధాప్య పింఛన్లు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో ఆర్యవైశ్య సంఘం నాయకుడు పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో దాతల సహకారంతో వాసవీ వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేశారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దివంగత చిలకల మల్లికార్జునరావు జ్ఞాపకార్థం సతీమణి ధనలక్ష్మి, కుమారులు, కోడళ్ల సౌజన్యంతో ఒక్కొక్కరికి రూ.500 చొప్పున పది మంది ఆర్యవైశ్యులకు ఆయన చిన్న కుమారుడు, దాత చిలకల వేణు, ధనుష్, జస్విక పింఛన్లు అందజేశారు.

www.JANAKULA.IN

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యమని జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ తొండపు దశరథ జనార్దన్ తెలిపారు. గౌరవరంలో ఇటీవల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి శంకర్ నేత్రాలయంలో శుక్లాల ఆపరేషన్లు నిర్వహించారు. వారికి మళ్లీ కంటి పరీక్షలు నిర్వహించి 55 మందికి కళ్లజోళ్లు అందించారు. ఈ సందర్భంగా దశరథ జనార్దన్ మాట్లాడుతూ నియోజకవర్గంలో లక్ష మందికి ఉచిత కంటి పరీక్షలు ఫౌండేషన్ ద్వారా నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. అందులో భాగంగా ప్రతి గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు 150 మందికి ఆపరేషన్లు, 800 మందికి కళ్లజోళ్లు అందజేశామన్నారు. కార్యక్రమంలో నాయకులు కట్టా వెంకట నరసింహారావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కళ్లజోళ్లు అందించిన వారితో ఫౌండేషన్ ఛైర్మన్ తొండపు దశరథ జనార్దన్ తదితరులు

'పాత్రికేయులపై దాడులు అరికట్టాలి'

నందిగామ, న్యూస్‌టుడే: హైదరాబాదులో మహా టీవీ ఆఫీసుపై దాడికి నిరసనగా నందిగామలో ఆర్డీవో కార్యాలయం వద్ద పాత్రికేయులు మంగళవారం ఆందోళన చేపట్టారు. అనంతరం ఆర్డీవో కె.బాలకృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు. దాడి చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

దివ్యాంగులకు నిత్యావసర సరకులు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో శ్రీసత్య దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వాహకులు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. పట్టణంలో మంగళవారం తలమాల చినరాయప్ప, భార్య క్రీస్తు మేరీల జ్ఞాపకార్థం కుమారులు 15 మంది దివ్యాంగులకు నిత్యావసర సరకులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు రామిరెడ్డి కోటిసూర్యం తదితరులు పాల్గొన్నారు.

'భూములు ఎడారిలా మార్చేందుకు యత్నం'

ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

పరిటాల(కంచికచర్ల), న్యూస్‌టుడే: పరిటాల సమీపంలోని క్వారీ యజమానులు అక్రమ క్వారీయింగ్‌కు పాల్పడుతూ సాగు భూములను నిస్సారంగా మారుస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. యజమానుల అక్రమాలను నిరసిస్తూ క్వారీల వద్ద రైతులు మంగళవారం ఆందోళన చేపట్టారు. అనుమతులకు మించి క్వారీయింగ్ చేస్తున్నారని ఆరోపించారు. స్థానిక రైతులకు ప్రధాన సాగు నీటి వనరుగా ఉన్న ఎన్నెస్పీ కాలువ, కాచేటి వాగును ఆక్రమించి రహదారి నిర్మించారని తెలిపారు. బఫర్ జోన్ పరిధిపై అవాస్తవాలు ప్రచారం చేస్తూ.. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. దశాబ్దాలుగా క్వారీల నుంచి వచ్చే కాలుష్యంతో పంటలు సక్రమంగా పండక తాము ఆర్థికంగా నష్టపోయామని.. తమ భూములను ఎడారిలా మార్చేందుకు క్వారీ యజమానులు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటికైనా స్పందించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. తమ సమస్య పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని తెలిపారు. పరిటాల, కొత్తపేట రైతులు పాల్గొన్నారు.

నందిగామ: నగదు అందజేస్తున్న ఛైర్‌పర్సన్ కృష్ణకుమారి, నాయకులు

సామాజిక పింఛన్ల పంపిణీ

నందిగామ, నందిగామ గ్రామీణం, కంచికచర్ల: ప్రతి నెలా ఒకటో తేదీనే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు పురపాలక సంఘ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, ఎన్ఎస్పీ పీసీ కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. వంద పడకల ప్రభుత్వ వైద్యశాల ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, నాయకులు బచ్చుల సుబ్రహ్మణ్యం నాయకులు పాల్గొన్నారు. * పాతకంచలలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లను తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు రామిరెడ్డి శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు. పల్లగిరిలో పింఛన్ల పంపిణీని ఎంపీడీవో పి.శ్రీనివాసరావు పర్యవేక్షించారు.* అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛను అందించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెదేపా మండల అధ్యక్షుడు కోగంటి బాబు అన్నారు. పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నారు.

యువకుడిపై పోక్సో కేసు

పెనుగంచిప్రోలు: ఓ గ్రామానికి చెందిన బాలిక అదృశ్యం, లైంగిక వేధింపులకు పాల్పడిన యువకుడు సురేష్‌పై మంగళవారం పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అర్జున్ తెలిపారు.

భూవివాదం.. ఒకరిపై ఇద్దరు దాడి

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: సుబ్బాయిగూడెంకు చెందిన కూచి రామారావుపై దాడికి పాల్పడిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అర్జున్ మంగళవారం తెలిపారు. కంచికచర్ల మండలం మోగులూరు గ్రామానికి చెందిన రాయల వెంకట్, గోపిలు.. భూమి వీలునామాకు సంబంధించిన వివాదం పురస్కరించుకుని రామారావుపై దాడి చేసినట్లు తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

వైద్యులకు సన్మానం

సత్కారం పొందిన డాక్టర్లతో లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ఆర్ఎంపీ కొండను...

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు వైద్యుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వినాయకుడి దేవాలయంలో వైద్యులు బొందలపాటి నరసింహారావు, రావిపాటి శ్రీనివాసరావు, చిన్న, లక్ష్మీకాంత్‌లకు సత్కరించారు. వారి సేవలను కొనియాడారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మాలెంపాటి ప్రసాదరావు, కార్యదర్శి చెరుకుమల్లి శ్రీనివాసరావు, ప్రతినిధులు యర్రంరెడ్డి గాంధీ, మందడపు సీతారామయ్య, సుబ్రహ్మణ్యం, పబ్బతి నరేంద్ర, కౌన్సిలర్ మారం అమరయ్య తదితరులు పాల్గొన్నారు. నందిగామలో ఆర్ఎంపీ కొండను.. కౌన్సిలర్లు మారం అమరయ్య, బాపట్ల సాంబయ్య, తానూరి రాము తదితరులు సత్కరించారు.

రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలకు అక్కాచెల్లెళ్లు

తుషార, దేవాన్షిలతో కాపా రవీంద్రనాథ్

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామకు చెందిన అక్కాచెల్లెళ్లు రాష్ట్రస్థాయి చదరంగం పోటీలకు ఎంపికయ్యారు. స్థానిక కాకతీయ అపోలో పాఠశాలలో తాటి తుషార నాలుగో తరగతి, దేవాన్షి మూడో తరగతి చదువుతున్నారు. గత నెల 29న విజయవాడలో నిర్వహించిన జిల్లా స్థాయి సబ్‌జూనియర్స్ ఓపెన్ గర్ల్స్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో వారిద్దరూ తలపడ్డారు. అండర్-8 విభాగంలో తుషార మొదటి స్థానం, దేవాన్షి అయిదో స్థానంలో నిలిచారు. వారిద్దరూ ఈ నెల 6న విజయవాడ నలంద విద్యాలయంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వారికి తల్లి త్రివేణి కొన్నాళ్లుగా శిక్షణ ఇస్తున్నారు. ఆ చిన్నారులను పాఠశాల అధినేత కాపా రవీంద్రనాథ్ మంగళవారం అభినందించారు.

నాయకులకు దిశానిర్దేశం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్ఎస్ఆర్ గ్రాండ్‌లో మంగళవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికీ తెదేపా కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్యతో పాటు మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న తెదేపా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుధవారం నుంచి నియోజకవర్గంలో ప్రారంభించబోయే కార్యక్రమం గురించి తాతయ్య వారికి దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు, కసుకుర్తి శ్రీనివాసరావు, ముల్లంగి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో రహదారికి మరమ్మతులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో పింఛన్లు పంపిణీ చేసేందుకు మంగళవారం వచ్చిన ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య స్థానిక బైపాస్ రోడ్డు దుస్థితి చూసి వెంటనే స్పందించారు. రహదారిలో గోతులు ఏర్పడి అందులో వర్షపునీరు నిలవడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోందని స్థానికులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే క్వారీ నుంచి కంకరతో కలిపిన వెట్‌మిక్స్ తెప్పించి గోతుల్లో పరిచి మరమ్మతులు చేయించారు. తర్వాత మరోసారి స్థానికులతో కలిసి వచ్చి పరిశీలించారు. ఎమ్మెల్యే స్పందించిన తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు చింతల సీతారామయ్య, మాదినేని విక్రమ్, జిల్లేపల్లి సుధీర్‌బాబు, నల్లపనేని కొండ, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వారాహి నవరాత్రి ఉత్సవాలు

పుష్పాలంకరణలో అమ్మవారు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ శివారు అనాసాగరం కాదంబరిశ్యామక ఆశ్రమంలో ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని వారాహి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం అమ్మవారికి పచ్చి పసుపుతో అభిషేకం చేశారు. అమ్మవారికి మధుర బలి, కూష్మాండ బలి ఇచ్చారు. కంద దీపాలు వెలిగించారు. వారాహి హోమం నిర్వహించారు. సుబ్రహ్మణ్యస్వామికి పంచామృతాభిషేకం చేశారు. ఈ నెల 4వ తేదీ వరకు నిత్యం సాయంత్రం 6 గంటలకు పూజలు నిర్వహిస్తామని ఆశ్రమ నిర్వాహకురాలు శ్రీదేవి మాత తెలిపారు.

కల్వర్టు నిర్మాణం పూర్తి

చందర్లపాడు, న్యూస్‌టుడే: చింతలపాడు, అమరవరం డొంక రోడ్డులో నల్లవాగుపై చేపట్టిన కల్వర్టు నిర్మాణం పూర్తయింది. రైతులు తాము పండించిన పంటను ఇళ్లకు తెచ్చుకోవడానికి, ఎరువులు పొలాలకు తీసుకెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అప్పటి ఎంపీ కేశినేని నాని దృష్టికి గ్రామస్థులు సమస్యను తీసుకెళ్లగా 2023లో రూ.15 లక్షల నిధులు కేటాయించారు. పనులు చేపట్టడానికి గుత్తేదారులు ముందుకు రాలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు చేపట్టి పూర్తి చేశారు. రెండు వైపుల అప్రోచ్ రోడ్డు వేయాల్సి ఉంది. పనులు పూర్తయితే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తొలగుతాయని రైతులు చెబుతున్నారు.

15న చలో విజయవాడ

గొల్లపూడి: మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలంటూ ఈనెల 15న చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుబ్బారాయుడు పేర్కొన్నారు. ఆయా నాయకులు సమావేశం గొల్లపూడిలోని ఏఐటీయూసీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. సుబ్బారాయుడు మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో పొరుగు సేవల విభాగంలో పనిచేసే వారికి కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

చిల్లకల్లు ఎస్సీ కాలనీ పరిశీలన



డ్రెయినేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: చిల్లకల్లు ఎస్సీ కాలనీలో నెలకొన్న డ్రెయినేజీ సమస్యను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మంగళవారం పరిశీలించారు. ప్రజల ఫిర్యాదుల మేరకు స్థానిక నాయకులతో కలిసి ఆ ప్రాంతాన్ని ఆయన పరిశీలించి సమస్య వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం, శుభ్రతకు డ్రెయినేజీ వ్యవస్థ కీలకమన్నారు. సమస్య ఉన్నచోట వెంటనే తాత్కాలిక చర్యలు తీసుకోవాలన్నారు. శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కారుపాటి డేవిడ్, ముత్తినేని అశోక్, మల్లెబోయిన జ్వాల తదితరులు పాల్గొన్నారు.

కాలనీలో సమస్యల పరిష్కారానికి హామీ

కంచికచర్ల, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ పాలనలో స్థానిక దీక్షా కళాశాల సమీపంలోని పేదల కాలనీలో నెలకొన్న సమస్యలపై ఈ నెల 1వ తేదీన 'ఈనాడు'లో ప్రచురితమైన 'సమస్యలతో సహవాసం' కథనానికి తెదేపా మండల అధ్యక్షుడు కోగంటి బాబు స్పందించారు. సంబంధిత అధికారులు, కూటమి నాయకులతో కలిసి మంగళవారం ఆయన కాలనీని పరిశీలించారు. కాలనీ వాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

CHANGE OF NAME
I, Ramireddi Yedukondalu (old Name) S/o. Venkateswarlu, residing at D.No. 2-52, Kanchala Village, Nandigama Mandal, N.T.R. District (A.P) have changed my name from the existing Ramireddi Yedukondalu to Ramireddi Venkata Ramana (New Name) as per affidavit dt: 02-01-2024 executed in presence of Notary Public, Nandigram, Krishna District, AP

(c) eenadu

విజయవాడ పశ్చిమ

నగరాభివృద్ధికి కృషి చేయండి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాతబస్తీ బ్రాహ్మణ వీధిలోని వైకాపా కార్యాలయంలో కార్పొరేటర్లతో మాజీ ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నూతనంగా ఎన్నికైన కార్పొరేటర్లు రహంతున్నీసా, పుల్లేటికుర్తి జానులను ఆయన అభినందించారు. సమన్వయంతో పనిచేసి నగరాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ పశ్చిమ : 90320 99986

స్పందనకు వందనం

✦ పూర్ణానందంపేట మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో చెత్త పేరుకుపోయిందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలియజేయగా.. పారిశుద్ధ్య అధికారులు స్పందించి చెత్తను తరలించారు. ✦ ఊర్మిళా నగర్ రెండో లైన్‌లో కాలువలో పూడిక తీయకపోవడంతో మురుగు రోడ్డుపై పారుతోందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలియజేయగా.. పారిశుద్ధ్య అధికారులు స్పందించి కాల్వలో పూడిక తీయించారు. -న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

నేడు నీటి సరఫరా నిలుపుదల

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: హెడ్‌వాటర్ వర్క్సు నుంచి గులాం మొహిద్దీన్ నగర్ వరకు నీటిని సరఫరా చేసే రిజర్వాయర్ 400 ఎంఎం పంపింగ్ మెయిన్ పగిలిపోయినందున నగరంలోని పలు ప్రాంతాలకు 2వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు నీటి సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. పైపులకు మరమ్మతులు పూర్తి చేసిన తర్వాత నీటి సరఫరా చేస్తామని వెల్లడించారు. ✦ సీతారామపురం, మాచవరం డౌన్, నేతాజీ రోడ్డు, అరండల్ పేట, గవర్నరుపేట, గులాం మొహిద్దీన్‌నగర్ కొండ ప్రాంతం, కడియాలవారి వీధి, బ్రహ్మానందరెడ్డి నగర్ రోడ్డు, నిమ్మతోట, విశాలాంధ్ర రోడ్డు, శ్రీనివాసమ్మ వీధి, బారిస్టర్ వారి వీధి, లంకపల్లివారి వీధి, జోయి పాటివారి వీధి, టి.వెంకటేశ్వరరావు వీధిలో సరఫరా ఉండదని తెలిపారు.

అధ్యాపకులు వృత్తి నైపుణ్యాలు పెంచుకోవాలి

చిట్టినగర్: అధ్యాపకులు వృత్తి నైపుణ్యాలు పెంచుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని నిట్(వరంగల్) కంప్యూటర్ విభాగం ఆచార్యుడు పి.వెంకటసుబ్బారెడ్డి అన్నారు. పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం, ఐఈఈఈ సంయుక్త ఆధ్వర్యంలో క్వాంటం కంప్యూటింగ్ అల్గారిథం, అనువర్తనాలపై అధ్యాపకులకు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ కంప్యూటింగ్ రంగంలో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులను అధ్యాపకులు గమనించి వాటిపై పట్టు సాధించాలన్నారు. కళాశాల కార్యదర్శి అమర్‌నాథ్, కళాశాల ప్రిన్సిపల్ శరవణకుమార్, వైస్ ప్రిన్సిపల్ పతంజలిశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆచార్యుడు వెంకటసుబ్బారెడ్డి

రైతుబజార్.. సమస్యలతో బేజార్..!

ఇష్టారాజ్యంగా కూరగాయల ధరలు ★ అడ్డదిడ్డంగా వాహనాల నిలుపుదల

భవానీపురం, న్యూస్‌టుడే

భవానీపురం రైతుబజారులో నెలకొన్న సమస్యలను పట్టించుకునే నాథుడే లేక సామాన్య ప్రజలు పడరానిపాట్లు పడుతున్నారు. రైతుబజారులోపల వాహనాలు ఇష్టం వచ్చినట్లు పార్కింగ్ చేస్తున్నారు. కొందరు వాహనాలపై నేరుగా స్టాల్స్ వద్దకు వచ్చేస్తున్నారు. మరికొందరు వాహనాలపైనే ఉండి కూరగాయలు, ఆకుకూరలు కొనుగోలు చేస్తున్నారు. ఆ విధంగా చేయడం వల్ల మిగిలిన వినియోగదారులకు ఇబ్బందిగా మారుతోంది. స్టాల్స్ నిర్వాహకులు వారికి చెప్పలేని పరిస్థితి. సమస్యను అధికారుల దృష్టికి వినియోగదారులు ఎన్నో సార్లు తీసుకెళ్లినా ఫలితం ఉండటం లేదు. వినియోగదారుల సమస్యలను పట్టించుకునేవారు కరవయ్యారు.

వినియోగంలో లేని తాగునీటి కుళాయి

నిర్వహణ అధ్వానం..

రైతుబజారులోని స్టాల్స్ నిర్వాహకులు, వినియోగదారుల సమస్యలను పర్యవేక్షించేందుకు ఎస్టేట్ అధికారిని నియమించారు. ఆయన కార్యాలయంలో ఎప్పుడు ఉంటారో, ఎప్పుడు వెళ్తారో కూడా తెలియని పరిస్థితి. దీంతో వినియోగదారుల సమస్యలను కార్యాలయంలో పని చేసే సిబ్బందికి చెప్పుకోవాల్సి వస్తోంది. అయినా మార్పులేదు. రైతుబజారులో స్టాల్స్ వద్ద నిర్ణయించిన ధర కంటే ఎక్కువగా విక్రయిస్తున్నారు. అలాగే తూకంలోనూ తేడాలు ఉంటున్నాయి. చిల్లర విషయంలోనూ తరచూ గొడవలు జరుగుతున్నాయి. ఇలా అనేక సమస్యలు తిష్టవేశాయి. స్టాల్స్ వద్ద కూరగాయల బోర్డుల్లోని ధరల్లోను తేడాలు ఉంటున్నాయి. ప్రతి రోజు కూరగాయల ధరలు మారుతుంటాయి. ఆ ధరలను స్టాల్స్ వద్ద ఏర్పాటు చేసే బోర్డుల్లోనూ మార్చాల్సి ఉన్నా సక్రమంగా చేయడం లేదు. కొందరు స్టాల్స్ నిర్వాహకులు బోర్డులో ఉన్న ధర కంటే ఎక్కువకు కూరగాయలు విక్రయిస్తున్నారు. రైతుబజారులో ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిలో నీరు రావడం లేదు. అవి నిరుపయోగంగా ఉన్నాయి. మార్కెట్లో ఉన్నవారు, వచ్చేవారు నీటి కోసం పడరాని పాట్లు పడాల్సి వస్తోంది. అలంకారప్రాయంగా మారిన కుళాయిలను అందుబాటులోకి తీసుకురావాలని, ఆమేరకు సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

భవానీపురం రైతు బజారులో ఇలా..

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

భవానీపురం రైతుబజార్‌లో బోరు మరమ్మతులకు గురి కావడం వల్ల నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడింది. మరమ్మతులు చేయించాల్సిందిగా ఎస్టేట్ అధికారికి చెప్పా. మిగిలిన సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
- రాజాబాబు, ఏడీఎం, మార్కెటింగ్ శాఖ

ఎంపీ కేశినేని శివనాథ్‌తో మాట్లాడుతున్న నాయకులు

హాకర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి

విజయవాడ వన్‌టౌన్: దుర్గా ఘాట్‌లో చిన్న చిన్న దుకాణాలు ఏర్పాటు చేసుకుని భక్తులకు పూజా సామగ్రి, ఇతర సరుకులు విక్రయించే వారిని దుర్గగుడి అధికారులు ఖాళీ చేయించారని, వారిని ఆదుకోవాలని కోరుతూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)కు వినతిపత్రం అందజేసినట్లు తెదేపా నాయకులు పిల్లా సుదర్శన్‌రావు, హరిబాబులు తెలిపారు. పాతబస్తీలోని తెదేపా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. చిరు వ్యాపారుల దుకాణాలను ఖాళీ చేయించడం తగదన్నారు. సమావేశంలో ఎ.మురళీ, శ్యామలా, సరోజిని పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్య సాధనకు కృషి చేయాలి

అధికారులతో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్, పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వికసిత్ భారత్‌లో భాగంగా స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్య సాధనకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. తాడిగడపలోని పశ్చిమ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యుడు సుజనాచౌదరితో కలిసి స్వర్ణాంధ్ర విజన్-2047పై సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను అగ్రభాగాన నిలిపేందుకు రూపొందించిన విజన్‌కు అనుగుణంగా అందరికీ ఆరోగ్యం, ఉపాధి కల్పన, పేదల ఆదాయ వృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కూటమి ఏడాది పాలనలో వైద్య రంగంలో వచ్చిన మార్పులను వివరించారు. పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి మాట్లాడుతూ దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశంలో విజన్ యాక్షన్ ప్లాన్ స్పెషల్ అధికారి రమేశ్‌చంద్ర, జిల్లా వైద్యాధికారిణి సుహాసిని, జోనల్ కమిషనర్ రమ్యకీర్తన, జీజీహెచ్ ఆసుపత్రి సూపరింటెండెంట్ శాంతి, తహసీల్దార్ ఇంతియాజ్ పాషా పాల్గొన్నారు.

జగన్మాత సేవలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడి కుటుంబం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. నగర భాజపా నాయకులు, దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలను దేవస్థానం ఏఈవో రమేష్ అందజేశారు. కార్యక్రమంలో భాజపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, స్థానిక నాయకులు పొట్టి శ్రీహరి, ఉత్తంచంద్ భండారి పాల్గొన్నారు.

మాధవ్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఏఈవో రమేష్

మాట్లాడుతున్న శాసనసభ్యుడు సుజనాచౌదరి

చిట్టినగర్‌లో వైద్యులు వెంకటేశ్వరరావు, కిషోర్‌బాబులను సత్కరిస్తున్న స్మైల్స్ క్లబ్ ప్రతినిధులు

ప్రజారోగ్యం మెరుగుకు కృషి

భవానీపురం, న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్యం మెరుగుకు కృషి చేస్తానని విజయవాడ పశ్చిమ శాసనసభ్యుడు సుజనాచౌదరి పేర్కొన్నారు. రౌండ్ టేబుల్ ఇండియా, రోటరీ క్లబ్ లేడిస్ సర్కిల్, సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో భవానీపురంలోని కార్యాలయంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు వైద్య సేవలందిస్తోందన్నారు. ఆరోగ్య సంరక్షణలో రోగనిర్ధారణ ముఖ్యమని, అందుకే సుజనా ఫౌండేషన్ ద్వారా వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు వైద్యులను సన్మానించారు. తెదేపా నాయకుడు ఎంఎస్‌బేగ్, వైద్యులు, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

చిట్టినగర్, న్యూస్‌టుడే: ప్రాణదాతలైన వైద్యులను సత్కరించుకోవడం ఆనందదాయకమని లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైల్స్ అధ్యక్షుడు వై.బాబూరావు అన్నారు. చిట్టినగర్‌లోని శ్రీగౌతమ్ స్మార్ట్ పాఠశాల ప్రాంగణంలో లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ స్మైల్స్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు దైవంతో సమానమని అన్నారు. వారి సేవలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. అనంతరం వైద్యులు వై.వెంకటేశ్వరరావు, కిషోర్‌బాబు, జ్యోతీశ్వరరావు, ఎం.రాగసుధ, భానుప్రకాష్‌ల తదితరులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్మైల్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నందం దుర్గా వెంకట ప్రసాద్, కోశాధికారి పోతిన పవన్, నమ్మి అప్పారావు, ఎన్వీ రావు, ఏడుకొండలు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విజయవాడ నగరపాలక సంస్థ: వ్యాపార సంస్థలు, వస్త్ర దుకాణాలు, షాపింగ్ మాల్స్ ఆస్పత్రులు, విద్యాసంస్థల నిర్వాహకులకు అగ్ని ప్రమాదాల నివారణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సరైన అవగాహన లేని కారణంగా ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్రంగా నష్టపోతున్నారని నగరపాలక సంస్థ అగ్నిమాపక విభాగం అధికారులు వెల్లడించారు. బందరు రోడ్డులోని వస్త్ర దుకాణాలు, పాఠశాలలను అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేసి అగ్ని ప్రమాదాల నివారణ పరికరాలను పరిశీలించారు. సిబ్బందికి, విద్యార్థులకు వాటి వినియోగంపై అవగాహన కల్పించారు. డీఎఫ్‌వో మాల్యాద్రి పాల్గొన్నారు.

5న స్థాయీ సంఘం సమావేశం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ స్థాయీ సంఘం సమావేశం ఈ నెల 5వ తేదీన నిర్వహిస్తారు. సమావేశం తేదీని ప్రస్తుతం ప్రకటించడంతో ప్రతిపాదనల కోసం కార్యదర్శి విభాగం అధికారులు మంగళవారం సర్క్యులర్ జారీ చేశారు. నగరపాలక సంస్థ విభాగాల పరిధిలోని ప్రతిపాదనలను సిద్ధం చేసి కార్యదర్శికి పంపాలని సూచించారు.

కనుల పండువగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

క్రతువు నిర్వహిస్తున్న రుత్వికులు

ఇంద్రకీలాద్రి: షష్ఠిని పురస్కరించుకొని ఇంద్రకీలాద్రిపై సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం మంగళవారం కనుల పండువగా నిర్వహించారు. శ్రీవల్లి, దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి వార్ల ఉత్సవ మూర్తులకు మంగళస్నానాలు నిర్వహించి కల్యాణమూర్తులుగా అలంకరించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ కల్యాణం నిర్వహించారు. ఉభయదాతలకు ఆలయ మర్యాదలతో జగన్మాత దుర్గమ్మ దర్శనం చేయించి, ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం ఈవో శీనానాయక్ పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

పైపులైన్ మార్చుతున్న సిబ్బంది

చిట్టినగర్, న్యూస్‌టుడే: 46వ డివిజన్ లంబాడీపేట ముక్కా అప్పారావు వీధి కొండ ప్రాంతంలో తాగునీటి సమస్యతో 16 కుటుంబాల వారు ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను గత వైకాపా ప్రభుత్వ హయాంలో అనేక సార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కరించలేదు. విషయాన్ని స్థానికులు కూటమి నాయకుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు స్పందించారు. సుజనా మిత్ర సభ్యుడు సప్పా శ్రీనివాసరావు, ఏఈ శ్రీనివాసరావు చొరవతో వార్డు కార్యదర్శి కిషోర్, వినోద్‌ల సహకారంతో టేనర్‌పేట పంపింగ్ బూస్టర్ పైపులైను కనెక్షన్ తొలగించి, సాయిరాం సెంటర్‌లోని నాగమ్మ సత్రం పంపింగ్ బూస్టర్ పైపులైనుకు అనుసంధానం చేయడంతో సమస్య పరిష్కారమైంది. కూటమి నాయకులు, అధికారుల కృషితో నాలుగేళ్లకు పైగా నెలకొన్న తాగునీటి ఇబ్బందులు తొలగడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సమ్మె విరమించండి

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: కార్మికులు సమ్మె విరమించి వెంటనే విధుల్లో చేరాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర సూచించారు. కార్మిక సంఘ నాయకులు, కార్మికులతో ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అందుకోసం ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులతో కమిటీ నియమించాలని తెలిపారు. కమిటీ దృష్టికి కార్మికుల సమస్యలు తీసుకెళ్తామని, మంత్రులు పరిష్కారం చూపుతారని వెల్లడించారు. మిగిలిన కార్మిక నాయకులు, కార్మికులతో చర్చించి నిర్ణయం వెల్లడిస్తామని సంఘం నాయకులు తెలిపారు. అధికారులు ఆర్.శ్రీనాథ్‌రెడ్డి, పి.సత్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

పింఛనుదారులకు రూ.27.23 కోట్లు అందజేత

విజయవాడ నగరపాలక సంస్థ: ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల సొమ్మును అధికారులు మంగళవారం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేశారు. మొత్తం రూ.27.23 కోట్లు అందించారు. కమిషనర్ ధ్యానచంద్ర, అధికారులు లబ్ధిదార్ల ఇళ్లకు వెళ్లి పింఛన్ల సొమ్ము అందించారు. 3 నియోజకవర్గాల్లో ప్రస్తుతం 65,789 మంది లబ్ధిదారులు ఉన్నారు. వారిలో 62,712 మందికి మొదటి రోజు సొమ్ము అందజేశారు. ప్రభుత్వం రూ.28.67 కోట్లు విడుదల చేయగా.. రూ.27.23 కోట్లు పంపిణీ చేశారు. ఇంకా 3,077 మందికి రూ.1.43 కోట్లు ఇవ్వాల్సి ఉంది. వారికి రెండు, మూడు రోజుల్లో కానీ, వచ్చే నెలలో కానీ అందిస్తారు.

www.JANAKULA.IN

సమ్మెలో సిబ్బంది... తాగునీటికి ఇబ్బంది

న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ

వేతనాలు పెంచాలని, ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని కోరుతూ నగరపాలక సంస్థ నీటి సరఫరా ఇంజినీరింగ్ విభాగపు కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఆ ప్రభావం నీటి సరఫరాపై పడింది. నీటి సమస్యలు అధికం కాకుండా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. తాత్కాలిక ప్రాతిపదికన సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నా... నిర్దేశిత సమయానికి తాగునీరు విడుదల కాకపోగా, పూర్తి స్థాయిలో అందడం లేదు.

✦ నగరంలోని 2.18 లక్షల మంది ఎస్సెస్మెంట్‌దారులు ఉండగా, 1.26 లక్షల కుళాయిలు ఉన్నారు. నగరపాలక సంస్థ అందించే తాగునీరే వారికి ఆధారం. కొందరు డబ్బా నీరు కొనుక్కుంటున్నా.. అత్యధికులు నగరపాలక సంస్థ నీటినే తాగడానికి, వాడుకకు ఉపయోగిస్తారు. వారికి నిత్యం రెండు పూటలా సరఫరా చేయాల్సి ఉండగా, కార్మికులు సమ్మెలోకి దిగడంతో కొద్దిరోజులుగా అంతరాయాలు తప్పడం లేదు. పైపులు పగిలి నీరు వృథా అవుతున్నా మరమ్మతులు చేసేందుకు సిబ్బంది రావడం లేదు. భవన యజమానులు దరఖాస్తు చేసుకుంటున్నా.. సిబ్బంది కొరత పేరిట కొత్త కుళాయి కనెక్షన్లు ఇవ్వడం లేదు. శివారు, కొండ ప్రాంతాలు, మురికివాడల్లో నీటి సమస్య కాస్త ఎక్కువగా ఉంది. అధికారులకు ఫిర్యాదులు అందుతున్నా.. వెంటనే పరిష్కరించేందుకు సిబ్బంది కొరత వెంటాడుతోంది. నిర్దేశిత తేదీల్లో రిజర్వాయర్లను కూడా శుభ్రం చేయడం లేదు.

సరైన అవగాహన లేక ..

సిబ్బందిని ప్రత్యామ్నాయంగా విధుల్లోకి తీసుకున్నా.. నీటి సరఫరాపై వారికి సరైన అవగాహన లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం రెగ్యులర్ కార్మికులు 68 మంది మాత్రమే ఉన్నారు. వారు ప్రధాన నీటి ప్లాంట్లు, బూస్టర్లు, పంపింగ్ స్టేషన్లు, రిజర్వాయర్ల వద్ద, ఇతర ముఖ్యమైన పనులు చేస్తున్నారు. నీటి సరఫరా విభాగంలో ఆప్కాస్ కింద 374 మంది పని చేస్తున్నా, వారిలో 237 మంది సమ్మెలోకి వెళ్లారు. ఫలితంగానే నీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

✦ 'కార్మికుల సమ్మె కారణంగా నీటి సరఫరా వేళల్లో ఇబ్బందులు ఉన్నాయి. కొన్ని ప్రాంతాలకు నీరు సక్రమంగా అందడం లేదని మా దృష్టికి వచ్చింది. రెండు, మూడు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుంది. కార్మికుల సమస్యల పరిష్కారం ప్రభుత్వం పరిధిలో ఉంది.' అని చీఫ్ ఇంజినీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి వివరించారు.

పింఛన్ల మొత్తం పెంపుతో ఆర్థిక భరోసా

ఊర్మిళానగర్‌లో పింఛన్ నగదు అందిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

భవానీపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పింఛన్లతో ప్రజలకు ఆర్థిక భరోసా ఏర్పడిందని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. భవానీపురం ఊర్మిళానగర్‌లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంగళవారం ఉదయం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పింఛన్ మొత్తం పెంచడంతో వృద్ధులు, దివ్యాంగులు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు మోరబోయిన రాంబాబు, అలుగండ్ల సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిట్టినగర్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా కొత్త పింఛన్లు మంజూరు చేయలేదని సీపీఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు ఆరోపించారు. 50వ డివిజన్ గొల్లపాలెంగట్టు, తదితర ప్రాంతాలలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు కార్యాలయాల చుట్టూ తిరిగినా పింఛన్లు ఇవ్వలేదన్నారు. దివ్యాంగులకు సదరం ధ్రువపత్రాలు నిత్యం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం పింఛన్లు పంపిణీ చేశారు.

అగ్మెంటెడ్ విధానంలో విగ్రహం గురించి వివరిస్తున్న బొమ్మ

యాప్ అప్‌గ్రేడ్ అవ్వలేదని చూపిస్తూ...

బాపూ మ్యూజియంలో విగ్రహాలకు అగ్మెంటెడ్ లేబుల్స్

4జీతో ఆగింది.. 5జీలో రాకుంది

చరిత్రకు గుర్తుగా నిలిచిన ఆనవాళ్లను భావితరాలకు అందించేవి మ్యూజియంలు, పురాతన కట్టడాలు. అలాంటి కట్టడాలకు, చరిత్రకు గుర్తింపు తీసుకొస్తూ దక్షిణ భారత దేశంలోనే మొట్టమొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అగ్మెంటెడ్ రియాలిటీ విధానాన్ని 2019లో అప్పటి సీఎం చంద్రబాబు తీసుకొచ్చారు. ఈవిధానంలో ఎన్టీఆర్ జిల్లా కొండపల్లికోటలో పురాతన విగ్రహాలు, చిత్రాల పక్కన ఉన్న లేబుల్‌ను స్కాన్ చేస్తే వీడియో రూపంలో దాని గురించి వివరిస్తుంది. ఆ తరవాత వైకాపా హయాంలో విజయవాడ బాపూ మ్యూజియంలో అగ్మెంటెడ్ విధానం ఏర్పాటు చేశారు. కానీ 2022లో 5జీ సేవలు అందుబాటులోకి వచ్చినా యాప్ అప్‌గ్రేడ్ చేయడానికి నిధులు ఇవ్వకపోవడంతో 4జీ మొబైల్స్‌లో మాత్రమే అగ్మెంటెడ్ పరిమితమైంది. 5జీ మొబైల్స్ వాడే పర్యాటకులకు యాప్ అందుబాటులో లేదనే సమాధానం వస్తోంది. దానిని 5జీకి సైతం అందుబాటులోకి తేవాలని పలువురు కోరుతున్నారు. దీనిపై బాపూమ్యూజియం ఏడీ వెంకట్రావును వివరణ కోరగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలో పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. -ఈనాడు, అమరావతి

రాజగోపురం ప్రాంగణంలో సారెతో మహిళలు

మహా మండపంలో..

జగన్మాత దుర్గమ్మకు ఆషాఢ సారె

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన జగన్మాత దుర్గమ్మకు పలు మహిళా బృందాలు మంగళవారం సారె సమర్పించారు. పూలు, పండ్లు, పట్టువస్త్రాలు, పొంగళ్లు, మిఠాయిలతో తీసుకొచ్చిన సారెను.. మల్లికార్జున మహా మండపంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ ఉత్సవమూర్తి ఎదుట అర్చకులకు అందజేశారు. మెట్ల మార్గంలో భక్త బృందాలు రాజగోపుర ప్రాంగణానికి చేరుకున్నారు. దేవస్థానం వేద పండితులు వారికి సామూహిక ఆశీర్వచనం చేశారు. గవర్నరుపేట, కృష్ణలంక, సత్యనారాయణపురం, భవానీపురం, గుంటూరు ప్రాంతాలకు చెందిన మహిళా బృందాలు సారె సమర్పించారు.

కార్మికులను ఆదుకోవాలి: సీఐటీయూ

ధర్నా చేస్తున్న సీఐటీయూ నాయకులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే: వీఎంసీ ఇంజినీరింగ్, టౌన్‌ప్లానింగ్, కంప్యూటర్ ఆపరేటర్స్, స్ట్రీట్ లైటింగ్, వెహికల్ డిపో కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ నగర ఉపాధ్యక్షుడు వి.సాంబులు డిమాండ్ చేశారు. పాతబస్తీ కొత్తపేట బూస్టర్ హౌస్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవో నం-36 ప్రకారం వేతనాన్ని రూ.15 వేల నుంచి రూ.21వేలకు పెంచాలని కోరారు. అందరికీ తల్లికి వందనం అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నగర నాయకులు ప్రవీణ్, దుర్గారావు, కిరణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

కట్నం కోసం భర్త వేధిస్తున్నాడని ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: కట్నం కోసం భర్త వేధిస్తున్నట్లు ఓ మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు తెలిపిన వివరాల మేరకు.. గొల్లపూడికి చెందిన మాణిక్యం, శ్యాంబాబులకు 18 ఏళ్ల కిందట వివాహమైంది. శ్యాంబాబు టైల్స్ పనిచేస్తుంటాడు. కొన్నాళ్లుగా తన భర్త కట్నం కోసం వేధిస్తున్నాడని మాణిక్యం భవానీపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళకు గాయాలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం పైనుంచి ప్రమాదవశాత్తు పడిపోయిన మహిళకు గాయాలయ్యాయి. కొత్తపేట పోలీసుల కథనం మేరకు.. రాజీవ్‌నగర్ ఉడా కాలనీకి చెందిన సుందరరావు అనే వ్యక్తి తన అమ్మమ్మ లక్ష్మిని పింఛను తీసుకునే నిమిత్తం మంగళవారం ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం దాసారానికి ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో విజయవాడ గ్రామీణ ప్రాంతం పాముల కాలువ సమీపంలో వేగ నిరోధకాన్ని దాటే సమయంలో వాహనం పైనుంచి లక్ష్మి కిందపడిపోవడంతో గాయాలయ్యాయి. ఆమెను విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతోంది. క్షతగాత్రురాలి మనవడు సుందరరావు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రకటన

నా క్లయింట్ State Bank of India, RACPC (HLC)-II, గాయత్రి నగర్, విజయవాడ, యన్.టి.ఆర్. జిల్లా వారి సంజాయిషీ పొంది తెలియచేయునది ఏమనగా.. విజయవాడ కాపురాస్తులు గంగోలు సుబ్బారావు గారి కుమారుడు గంగోలు ఏడుకొండలు గారు నా క్లయింటు బ్యాంక్ వారి నుండి దిగువ షెడ్యూల్ ఆస్తిని తనఖా ఉంచి ఋణ సహాయమును కోరియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి మరియు ఇంకొంత ఆస్తి క్యానం చెంచయ్య నాయుడు గారికి డాక్యుమెంట్ నెంబర్ 3018/1996 బినామి హక్కు విడుదల ద్వారా సంక్రమించినదని దరిమిలా క్యానం చెంచయ్య నాయుడు మరియు వారి సంతతి అయిన క్యానం నరసింహారావు, క్యానం దత్తాత్రేయరావు, క్యానం సాయోజీ రావ్, క్యానం నాగన్న నాయుడు గారు కొంత ఆస్తిని 16/01/1945 తేదీన రంగన పార్థసారధి గారికి విక్రయించి 156/1945 దస్తావేజు రిజిస్టర్ చేయించినారని దరిమిలా సదరు క్యానం చెంచయ్య నాయుడు ఏవిధమైన లిఖిత పూర్వకమైన ఏర్పాటు చేయకుండా ది.27/03/1954న మరణించినారని దరిమిలా వారి సంతతి గుర్రం నాగయ్య గారికి మరియు యారశింగు చెంచులక్ష్మి గారికి ఒక్కొక్కరికి 260 చ.గ. మరియు అందలి కట్టడములతో విక్రయించి దస్తావేజు నెంబర్ 4809/2003 మరియు 4808/2003, ది.25/06/2003 S.R.O. Vijayawadaగా రిజిస్టర్ చేసియున్నారని దరిమిలా వారిరువురు 520 చ.గ.లలో శ్రీ విజయసాయి టవర్స్ అను అపార్ట్‌మెంట్ నిర్మించగా అందులో గంగోలు ఏడుకొండలు గారు ఈ దిగువ షెడ్యూలు ఫ్లాటును రిజిస్టర్ దస్తావేజు నెంబర్ 10370/2004, ది.31/07/2004, S.R.O. Vijayawada ద్వారా కొనుగోలు చేసినారు. వారు షెడ్యూల్ ఆస్తిని స్వాధీన హక్కు భుక్తములతో అనుభవించుచున్నారని తెలిపియున్నారు. కావున సదరు షెడ్యూల్ ఆస్తిని నా క్లయింట్ వారు తనఖా ఉంచుకొని ఋణము మంజూరు చేయుటకు ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు గాని, కోర్టు జప్తులు గాని, ఇతరత్రా క్లయిమ్‌లు గాని ఉన్నయెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలో రిజిస్టర్ పోస్ట్ విత్ ఎకనాలెడ్జ్‌మెంట్ ద్వారా తెలుపుకొనగలరు. లేనియెడల తదుపరి వచ్చు క్లయిమ్‌లు నా క్లయింటును బైండు చేయజాలవు అని తెలియపరచడమైనది.

షెడ్యూల్: Flat No. GF-3 in Ground Floor in "SRI VIJAYA SAI TOWERS" having a plinth area of 672.03 Sq. feet, together with 34.66 Sq. Yards or 28.98 Sq. mts of 1/15th undivided and unspecified joint share in the total extent of 520 Sq. Yards or 434.78 Sq. mts of site, in NTS No. 548, bearing Door Nos. 16-2-14, 15 and 16, Assessment No. 107302344, situated in Lakshmana Street, Purnanandam Pet, Vijayawada, within the limits of Vijayawada Municipal Corporation, Vijayawada District-Registry, NTR District, Bounded by: **East:** Municipal Road, **South:** Compound Wall of Bommisetty Hanumayamma, **West:** Compound Wall of this property along the property of Rangana Pardhasaradhi Nayudu, **North:** Compound Wall of this property along the property of Shaik Bibi Johny.
Boundaries of the Flat No. GF-3:- **East:** Parking Space, **South:** Corridor, **West:** Corridor, **North:** Corridor

V.RAJA SURESH., M.Com., LL.B, Advocate
41-18-53, Tirumala Rao Street, Krishnalanka
VIJAYAWADA-520 013. Cell No: 93462 21022.

(c) eenadu

విజయవాడ మధ్య

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
63036 11232

? పాయకాపురం చెరువు కూడలిలో రాత్రివేళ కొందరు రోడ్డుపై కూర్చుని మద్యం తాగుతున్నారు. స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. - **ధర్మేంద్ర, పాయకాపురం**
✔ పరిశీలించి నిఘా ఏర్పాటు చేస్తాం. - **కృష్ణమోహన్, సీఐ, నున్న**
? వాంబేకాలనీ హెచ్ బ్లాక్ వద్ద రోడ్డుపై కొందరు చెత్త వేస్తున్నారు. - **లీలాకుమారి, స్థానికురాలు**
✔ పరిశీలించి చెత్తను తరలిస్తాం. - **శ్రీనివాసరావు, శానిటరీ అధికారి**
- **నూకేష్, పాయకాపురం**
? దేవీనగర్ ఆరో లైన్‌లో డీఆర్‌డబ్ల్యూ నం: 681 వద్ద సైడు కాల్వలో చెత్త పేరుకుపోయింది. మురుగు నీరు నిలిచిపోయింది. దోమలు బాగా పెరిగిపోతున్నాయి. - **కొమ్ము రాంబాబు, స్థానికుడు**
✔ తగిన చర్యలు తీసుకుంటాం. - **సి.హెచ్.బాబు శ్రీనివాస్, ఏఎంహెచ్‌వో, వీఎంసీ - న్యూస్‌టుడే, సీతారాంపురం**

జి.వి.పట్టాభిరామ్ మృతికి సంతాపం

సూర్యారావుపేట: వ్యక్తిత్వ వికాస నిపుణులు, మెజీషియన్ డాక్టర్ బి.వి. పట్టాభిరామ్ మరణం తెలుగునాట తీరని లోటని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు ఇండస్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. మెజీషియన్‌గా కెరియర్ ప్రారంభించిన ఆయన.. సైకాలజీలో పీహెచ్‌డీ చేశారని చెప్పారు. కౌన్సిలింగ్ సైకాలజిస్ట్‌గా ఎన్నో సేవలు అందించారని తెలిపారు. వ్యక్తిత్వ వికాస పుస్తకాలు రాసి తెలుగు నాట ప్రభంజనం సృష్టించారని, అనేక విద్యా సంస్థల్లో మోటివేషన్ తరగతులు నిర్వహించారని తెలిపారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

పండ్ల మార్కెట్ తరలించాలని విజ్ఞప్తి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే: ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా.. ప్రజల సౌకర్యార్థం కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్‌ను నున్నకు తరలించాలని పలువురు వ్యాపారులు మంత్రి లోకేశ్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించారు. నగరం నడిబొడ్డున నాలుగు ఎకరాల్లో పండ్ల మార్కెట్ ఉంది. వివిధ రాష్ట్రాల నుంచి రద్దీ కారణంగా లోడింగ్, అన్‌లోడింగ్ చేసేందుకు వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఇక్కడి నుంచి దగ్గరలోనే.. 23 ఎకరాల్లో ఉన్న నున్న మార్కెట్‌కు తరలించాలని కోరారు. పైగా ఇక్కడి మార్కెట్లో ఉన్న వార్డు సచివాలయం, ఆలయానికి రాకపోకలు సాగించడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. 50ఏళ్ల క్రితం 20 మంది వ్యాపారులతో ప్రారంభమవగా.. ఇప్పుడు 250 మంది వ్యాపారులు ఉన్నారని చెప్పారు. ఇక్కడి నుంచి తరలిస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. నున్న మార్కెట్ పక్కనే బైపాస్ ఉండటం, రవాణాకు అనువుగా ఉంటుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని వ్యాపారులు వెల్లడించారు.

మంత్రి లోకేశ్‌కు వినతి పత్రం ఇస్తున్న వ్యాపారులు

వైద్యులు... ప్రాణదాతలు

సన్మానం అందుకున్న వైద్యులతో ఐ.ఎం.ఎ. సభ్యులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: వైద్యులు ప్రాణదాతలు అని.. వారు విశ్రాంతి, సమయాన్ని లెక్కచేయకుండా రోగులకు సేవలు అందిస్తారని డాక్టర్ కొడాలి రామకృష్ణ, డాక్టర్ జి.సమరం పేర్కొన్నారు. మంగళవారం ఐ.ఎం.ఎ. హాలులో జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పలువురు వైద్యులు.. డాక్టర్స్ డే విశిష్టతను వివరించారు. పశ్చిమబెంగాల్ రెండో ముఖ్యమంత్రి, డాక్టర్ బిధాన్ చంద్రరాయ్ పుట్టిన తేదీని జాతీయ వైద్యుల దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్యరంగంలో ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. నగరానికి చెందిన సీనియర్ వైద్యులు కొడాలి రామకృష్ణ, జి.సమరం, ఆర్.వెంకటేశ్వరరావు, కామినేని పట్టాభిరామయ్య, ప్రభాదేవి, ఆర్.ఎస్.రమాదేవి, ఎన్.వి.కృష్ణారావు, ఎస్.రామకృష్ణ, వి.రామారావులను ఐ.ఎం.ఎ. ఘనంగా సత్కరించింది. అత్యుత్తమ సేవలు అందించిన వీరిని నేటితరం వైద్యులు స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు కోరారు. కార్యక్రమంలో ఐ.ఎం.ఎ. రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ సుభాష్‌చంద్రబోస్, నగర అధ్యక్షుడు డాక్టర్ బోడేపూడి హనుమయ్య, కార్యదర్శి డాక్టర్ సురేష్‌కుమార్, డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

మాచవరం, న్యూస్‌టుడే : ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గత నాలుగేళ్ల నుంచి విధులు నిర్వర్తిస్తున్న విలీన అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు సురేంద్ర, ప్రధాన కార్యదర్శి కొల్లేటి రమేష్ ఒక ప్రకటనలో కోరారు. గత ప్రభుత్వం ఎయిడెడ్ కళాశాలల నుంచి ప్రభుత్వ కళాశాలలకు సుమారు 2వేల మంది అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ప్రభుత్వ కళాశాలల్లో విలీనం చేసిందని పేర్కొన్నారు. ఇంత వరకు సర్వీసు నిబంధనలు రూపొందించకుండా.. ఎలాంటి ప్రయోజనాలు, పదోన్నతులు కల్పించలేదని వాపోయారు.

ఒరిగితే.. తీగలు తెగితే..?

మధురానగర్, న్యూస్‌టుడే

బుడమేరు గట్టుపై ప్రమాద ఘంటికలు

నగరంలోని రామకృష్ణాపురం ప్రధాన రహదారిపై బుడమేరు గట్టుపై ఉన్న విద్యుత్తు స్తంభాలు కాలువలోకి వాలిపోతున్నాయి. బుడమేరు వంతెన నుంచి రైల్వే లైను వరకు దాదాపు 20 వరకు ఉన్నాయి. వీటిపై 11 కె.వి. లైన్ ఉంది. రోజు రోజుకు వాలిపోతుండడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రామకృష్ణాపురం పరిసర ప్రాంతాల్లోని నివాసాలకు దీని ద్వారానే విద్యుత్తు సరఫరా అవుతుంది. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే సరఫరా నిలిచిపోయి.. అంధకారం నెలకొంటుందని స్థానికులు భయపడుతున్నారు.

పక్కకు వాలిపోతున్న విద్యుత్తు స్తంభాలు

ట్రాన్స్‌ఫార్మర్‌కూ ప్రమాదమే..

ప్రధాన రహదారిపై బుడమేరు పక్కనే దిమ్మెను ఏర్పాటు చేసి, దానిపై ట్రాన్స్‌ఫార్మర్ బిగించారు. ఈ దిమ్మె కూడా కుంగిపోయి.. పక్కకు వాలిపోయింది. గత ఏడాది సెప్టెంబరులో బుడమేరుకు భారీ వరద వచ్చింది. ఈ క్రమంలో ఇక్కడి వరకు వరద ఉద్ధృతంగా ప్రవహించింది. గట్టు ఏమైనా బలహీనపడి.. స్తంభాలు ఒరుగుతున్నాయని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

20వేల మంది జనాభా

రామకృష్ణాపురంలో దాదాపు 5వేల కుటుంబాలు ఉన్నాయి. ఇక్కడ 20వేల మంది జీవిస్తున్నారు. సరఫరా నిలిచిపోతే పునరుద్ధరణకు రోజులు పడుతుంది. అన్ని స్తంభాలను మార్చితేనే ప్రమాదాలు జరగకుండా కాపాడవచ్చు. మరో వైపు కొత్తగా వేసినా.. అవి కుంగిపోకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. మధురానగర్ విద్యుత్తు ఏఈ రామలింగేశ్వరరావును వివరణ కోరగా.. 'స్తంభాలు మార్చాలని నగరపాలకసంస్థ అధికారులు అడిగారు. వీటిని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటాం. ఇక్కడ కొత్తగా కట్టిన ఫెన్సింగ్ లోపల వైపు స్తంభాలు వేయాలా? లేక బయట వైపా అనేది అక్కడి నేల స్వభావం చూసి నిర్ణయం తీసుకుంటాం.' అని చెప్పారు.

సమ్మెలో సిబ్బంది... తాగునీటికి ఇబ్బంది

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: వేతనాలు పెంచాలని, ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని కోరుతూ నగరపాలక సంస్థ నీటి సరఫరా ఇంజినీరింగ్ విభాగపు కార్మికులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో ఆ ప్రభావం నీటి సరఫరాపై పడింది. నీటి సమస్యలు అధికం కావడంతో అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేశారు. తాత్కాలిక ప్రాతిపదికన సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నా.. నిర్దేశిత సమయానికి తాగునీరు విడుదల కావడంలేదు, పూర్తి స్థాయిలో అందడం లేదు.

❑ నగరంలోని 2.18 లక్షల మంది ఎస్సెస్‌మెంట్‌దారులు ఉండగా, 1.26 లక్షల కుళాయిలు ఉన్నాయి. నగరపాలక సంస్థ అందించే తాగునీరే వారికి ఆధారం. కొందరు డబ్బా నీరు కొనుక్కుంటున్నా.. అత్యధికులు నగరపాలక సంస్థ నీటినే తాగడానికి, వాడుకకు ఉపయోగిస్తారు. వారికి నిత్యం రెండు పూటలా సరఫరా చేయాల్సి ఉండగా, కార్మికులు సమ్మెలోకి దిగడంతో కొద్దిరోజులుగా అంతరాయాలు తప్పడం లేదు. పైపులు పగిలి నీరు వృథా అవుతున్నా మరమ్మతులు చేసేందుకు సిబ్బంది రావడం లేదు. భవన యజమానులు దరఖాస్తు చేసుకుంటున్నా.. సిబ్బంది కొరత పేరిట కొత్త కుళాయి కనెక్షన్లు ఇవ్వడం లేదు. శివారు, కొండ ప్రాంతాలు, మురికివాడల్లో నీటి సమస్య కాస్తా ఎక్కువగా ఉంది. అధికారులకు ఫిర్యాదులు అందుతున్నా.. వెంటనే పరిష్కరించేందుకు సిబ్బంది కొరత వెంటాడుతోంది. నిర్దేశిత తేదీల్లో రిజర్వాయర్లను కూడా శుభ్రం చేయడం లేదు.

సరైన అవగాహన లేక..

❑ సిబ్బందిని ప్రత్యామ్నాయంగా విధుల్లోకి తీసుకున్నా.. నీటి సరఫరాపై వారికి సరైన అవగాహన లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రస్తుతం రెగ్యులర్ కార్మికులు 68 మంది మాత్రమే ఉన్నారు. వారు ప్రధాన నీటి ప్లాంట్లు, బూస్టర్లు, పంపింగ్ స్టేషన్లు, రిజర్వాయర్ల వద్ద, ఇతర ముఖ్యమైన పనులు చేస్తున్నారు. నీటి సరఫరా విభాగంలో ఆప్కాస్ కింద 374 మంది పని చేస్తున్నా, వారిలో 237 మంది సమ్మెలోకి వెళ్లారు. ఫలితంగానే నీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

❑ 'కార్మికుల సమ్మె కారణంగా నీటి సరఫరా వేళల్లో ఇబ్బందులు ఉన్నాయి. కొన్ని ప్రాంతాలకు నీరు సక్రమంగా అందడం లేదని మా దృష్టికి వచ్చింది. రెండు, మూడు రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుంది. కార్మికుల సమస్యల పరిష్కారం ప్రభుత్వం పరిధిలో ఉంది.' అని చీఫ్ ఇంజినీర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి వివరించారు.

సాంకేతికాధికారుల బాధ్యతల స్వీకరణ

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రతిష్ఠాత్మకమైన జలవనరుల శాఖ విజయవాడ సర్కిల్ పరిధిలోని నాలుగు డివిజన్లలో సాంకేతికాధికారులు (టెక్నికల్ ఆఫీసర్లు) మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. విజయవాడలోని కేసీ డివిజన్‌కు కె.పాండురంగారావు, కేఈ డివిజన్‌కు ఆర్.అమరేశ్వరరావు, ప్రత్యేక డివిజన్‌కు సి.హెచ్.కోటేశ్వరరావు, కృష్ణా జిల్లా గుడివాడలోని డ్రైనేజ్ డివిజన్‌కు కె.రాము నియమితులయ్యారు, వారు బాధ్యతలు చేపట్టారు. వీరికి ఏపీ ఎన్జీవో నగర కార్యదర్శి షేక్ నజీరుద్దీన్, పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు అభినందించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మధురానగర్, సూర్యారావుపేట, న్యూస్‌టుడే: సూపర్‌సిక్స్ అమలులో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి ఇంటి వద్దే అందిస్తున్నామని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం 31వ డివిజన్ అంబేడ్కర్‌నగర్‌లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నగదు పంచారు. ఆయన మాట్లాడుతూ.. పేదలు, వృద్ధులు, వితంతువులు తదితరులకు ఆర్థిక భరోసా అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం వర్తింపజేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అన్నారు. సూర్యారావుపేటలో 23వ డివిజన్ కార్పొరేటర్, తెదేపా ఫ్లోర్‌లీడర్ పింఛన్లు పంపిణీ చేపట్టారు. కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. బుధవారం నుంచి సుపరిపాలన వేడుకలు నిర్వహిస్తామని.. ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో చింతా దుర్గారావు, కోటి తదితరులు పాల్గొన్నారు.

అజిత్‌సింగ్‌నగర్: సెంట్రల్ నియోజకవర్గం పరిధిలో పలువురు లబ్ధిదారులు ఒకటో తేదీనే పింఛను అందడంతో హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం అజిత్ సింగ్‌నగర్, న్యూరాజరాజేశ్వరి పేట, ఇందిరానాయక్ నగర్, వాంబే కాలనీ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు అధికారులు, కూటమి నాయకులు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.

పాయకాపురం: వృద్ధులు, వికలాంగులకు పింఛన్ల విషయంలో వైకాపా అధినేత, పులివెందుల ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పారని.. ఆయనలా కూటమి ప్రభుత్వం మాట తప్పలేదని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. 61, 62వ డివిజన్లు.. హెచ్-బ్లాక్ వాంబేకాలనీ, ఎల్బీఎస్ నగర్‌లలో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే లబ్ధిదారులతో కలిసి సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఆకుల సూర్యప్రకాశ్, బత్తుల కొండ, పైడి శ్రీను, రమణమ్మ, అమ్మారావు పాల్గొన్నారు.

పింఛను నగదు చూపుతున్న వృద్ధులు.. చిత్రంలో ఎమ్మెల్యే ఉమా తదితరులు

న్యూరాజరాజేశ్వరి పేటలో..

ఏడాది పాలనపై ప్రజాభిప్రాయ సేకరణ

అజిత్‌సింగ్‌నగర్: కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజాభిప్రాయం సేకరించి సమస్యలు తెలుసుకుంటామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన అజిత్‌సింగ్‌నగర్‌లోని తెదేపా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 2 నుంచి ఆగస్టు 2వ తేదీ వరకు ప్రచారం చేస్తామని చెప్పారు. నియోజకవర్గంలో 2.80 లక్షల మంది ఓటర్లు, 96 సచివాలయాలు, 267 పోలింగ్ బూత్‌ల పరిధిలో 600 మంది తెదేపా బూత్ ఇన్‌ఛార్జులు, కుటుంబ సాధికార సారథి(కె.ఎస్.ఎస్.) బాధ్యులు, యూనిట్ ఇన్‌ఛార్జులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులు పాల్గొంటారన్నారు. సమస్యలు తెలుసుకుని, 'మై తెదేపా' యాప్‌లో నమోదు చేస్తామని చెప్పారు. గత వైకాపా ప్రభుత్వం ప్రజలకు హామీలు ఇచ్చి ఎలా మోసం చేసిందో వివరిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం రూ. 240 కోట్లతో చేసిన అభివృద్ధి పనులను తెలియజేస్తామన్నారు. సూపర్‌సిక్స్ పథకాల అమలును తెలియజేస్తామని చెప్పారు. న్యూరాజరాజేశ్వరిపేట, వాంబే కాలనీ, సుందరయ్య నగర్, రాజీవ్ నగర్ తదితర ప్రాంతాల్లో ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఉచితంగా చేశామని పేర్కొన్నారు. గత ఏడాది సెప్టెంబరులో వచ్చిన బుడమేరు వరదతో విజయవాడలో పలు ప్రాంతాలు నీట మునిగాయని, ఎంతటి వరద వచ్చినా చుక్క నీరు నిల్వ ఉండకుండా రూ.4వేల కోట్లతో ఆధునికీకరణ పనులు చేపట్టామని వివరించారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యం చేయించుకోలేని పేదలకు సీఎంఆర్ఎఫ్ పథకం ద్వారా రూ.కోట్లు అందిస్తున్న విషయాలను ప్రజలకు గుర్తు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తామని ఉమా తెలిపారు.

www.JANAKULA.IN

గుంత పూడ్చరూ.. చింత తీర్చరూ.!

స్థానిక డాబా కొట్లు సెంటర్ నుంచి న్యూరాజరాజేశ్వరిపేటలోకి వెళ్లే ప్రధాన రహదారి మలుపులో గుంత ప్రమాదకరంగా మారింది. ఇటీవల వీఎంసీ అధికారులు తాగునీటి పైపులైన్ల మరమ్మతుల నిమిత్తం రోడ్డు తవ్వారు. తర్వాత సరిగా పూడ్చకపోవడంతో సమస్య తలెత్తింది. అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు అదుపుతప్పి కింద పడిపోతున్నారని చెబుతున్నారు. అధికారులు స్పందించి గుంత పూడ్చాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్**

తీరిన ప్రయాణ కష్టాలు

దేవీనగర్-రామకృష్ణాపురం రైల్వేలైను కింద రహదారి కష్టాలు స్థానికులకు తీరిపోయాయి. చిన్నపాటి వర్షం వస్తే బురదమయంగా మారి, రోజుల తరబడి అలాగే ఉండేది. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగించేది. వైకాపా ప్రభుత్వ హయాంలో దీనిపై అనేక విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావుల చొరవతో రైల్వే అధికారులు స్పందించారు. రైలు వంతెన కింద బీటీ రోడ్డు వేశారు. ఇప్పుడు జోరు వాన వచ్చినా.. నీరు నిలబడడం లేదు. రాకపోకలకు ఇబ్బందులు తొలగిపోయాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, మధురానగర్**

వర్షం వస్తే.. గతంలో ఇలా బురదగా మారిపోయేది...

బీటీ రోడ్డు వేయడంతో సులువుగా రాకపోకలు

ప్రమాదాల నివారణకు చర్యలు

సీతారాంపురం, న్యూస్‌టుడే

స్పందనకు వందనం

సీతారాంపురం ఐనవోలు వారి వీధి నుంచి ఏలూరు రోడ్డులోకి తిరిగే మలుపు వద్ద కల్వర్టు కుంగింది. ద్విచక్ర వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. దీనిపై 'ఆదమరిస్తే ప్రమాదమే..!' శీర్షికతో జూన్ 23న 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు.. కల్వర్టు వద్ద కుంగిన ప్రాంతంలో తారుతో సరిచేశారు. ☛ స్థానిక 25వ డివిజన్ అరండల్‌పేటలో.. ఏలూరు రోడ్డు మలుపులోని కల్వర్టుల వద్ద ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. సిమెంటు దిమ్మెల మధ్య ఖాళీలు, దారి ఎత్తు పల్లాలుగా ఉండడంతో చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. దీనిపై 'చోదకులారా జాగ్రత్త..!' శీర్షికతో జూన్ 27న 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు.. కల్వర్టుపై దిమ్మెలు సరిచేశారు. పల్లం ఉన్న చోట్ల తారు వేసి రోడ్డును సరి చేశారు.

అరండల్‌పేటలో తారుతో సరిచేశారిలా..

ఆలయానికి రూ.4.50 లక్షల విరాళం

మాచవరం: మాచవరంలో వెలసిన స్వయంభు శ్రీదాసాంజనేయస్వామి ఆలయానికి నగరానికి చెందిన (ప్రవాస భారతీయులు) తుమ్మల వెంకట రాజేష్, భవ్యకృష్ణ దంపతులు రూ. 4,49,850 విరాళంగా అందజేశారు. నగరంలోని వెంకట రాజేష్ తల్లిదండ్రులు తుమ్మల అరుణకుమారి, వెంకట కృష్ణారావు దంపతులు మంగళవారం దేవస్థానం కార్యనిర్వహణాధికారి పి.లోకేశ్వరి సమక్షంలో ఆలయ బ్యాంక్ అకౌంట్‌లో విరాళం జమ చేశారు. దాతలు వెంకట కృష్ణారావు, అరుణకుమారి దంపతులచే స్వామివారికి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఈవో లోకేశ్వరి దాతలకు స్వామివారి శేష వస్త్రం, ప్రసాదం అందించారు.

దాతలతో ఈవో లోకేశ్వరి

తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన అజిత్‌సింగ్‌నగర్ తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజాక్షేత్రంలో సమస్య తలెత్తిన వెంటనే పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తోందన్నారు. ప్రజా దర్బార్‌కు వచ్చే సమస్య సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్నామని, ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, అన్యాక్రాంతమైన భూములను కాపాడాలంటూ వివిధ సమస్యలపై ప్రజలు వినతి పత్రాలు అందించారు. వాంబేకాలనీ 'హెచ్' బ్లాక్‌లో ఉంటున్న శ్రీనివాస్ వినికిడి సమస్యతో బాధపడుతున్నారని వివరించడంతో యుద్ధప్రాతిపదికన వినికిడి యంత్రం అందజేశారు.

నేడు నీటి సరఫరా నిలుపుదల

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: హెడ్‌వాటర్ వర్క్స్ నుంచి గులాం మోహిద్దీన్ నగర్ వరకు నీటిని సరఫరా చేసే రిజర్వాయర్ 400 ఎంఎం పంపింగ్ మెయిన్ పగిలిపోయినందున నగరంలోని పలు ప్రాంతాలకు 2వ తేదీ ఉదయం నుంచి సాయంత్రం వరకు నీటి సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. పైపులకు మరమ్మతులు పూర్తి చేసిన తర్వాత నీటి సరఫరా చేస్తామని వెల్లడించారు.

❖ సీతారాంపురం, మాచవరం డౌన్, నేతాజీ రోడ్డు, అరండల్ పేట, గవర్నరుపేట, గులాం మోహిద్దీన్‌నగర్ కొండ ప్రాంతం, కడియాలవారి వీధి, బ్రహ్మానందరెడ్డి నగర్ 8వ రోడ్డు, నిమ్మతోట, విశాలాంధ్ర రోడ్డు, శ్రీనివాసరావు వీధి, బారిస్టర్ వారి వీధి, లంకపల్లివారి వీధి, బోయిపాటివారి వీధి, టి.వెంకటేశ్వరరావు వీధిలో సరఫరా ఉండదని తెలిపారు.

పరిశ్రమల్లో భద్రతా నిబంధనలు తప్పనిసరి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : పరిశ్రమల్లో భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిందేనని, ప్రమాణాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ జి. లక్ష్మీశ హెచ్చరించారు. ప్రతి ప్రాణం అత్యంత విలువైనది, ప్రజల భద్రతకు తొలి ప్రాధాన్యం ఉంటుందన్నారు. నగరంలోని కలెక్టరేట్‌లో జిల్లా క్రైసిస్ గ్రూప్ (డీసీజీ) సమావేశం మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. జాతీయ, రాష్ట్ర విపత్తుల నిర్వహణ ప్రాధికార సంస్థల మార్గదర్శకాల ప్రకారం.. ఆన్‌సైట్, ఆఫ్‌సైట్ మాక్ డ్రిల్లులు తప్పనిసరిగా నిర్వహించాలని సూచించారు. పరిశ్రమల భద్రతపై విద్యార్థి దశలోనే అవగాహన పెంపొందించేలా ప్రభుత్వ ఐటీఐల్లోని 240 మంది విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. డీసీజీ సభ్యులు కర్మాగారాల్లో ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని ఆదేశించారు. డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, కర్మాగారాల డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఎం.శివకుమార్‌రెడ్డి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎ.వి. శంకరరావు, కొండపల్లి పారిశ్రామిక సంఘం ప్రతినిధి ఎం.ఎస్.రామచంద్రరావు, డీపీవో పి.లావణ్య కుమారి, హెచ్‌పీసీఎల్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, వీటీపీఎస్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

మాజీ కార్పొరేటర్‌ను కలిసిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు

సూర్యారావుపేట: భాజపాలో మూడు సార్లు కార్పొరేటర్‌గా గెలిచిన డోగుపర్తి ఝాన్సీని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కుటుంబ క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. భాజపా సీనియర్ నేతలను రాష్ట్ర అధ్యక్షుడు మర్యాదపూర్వకంగా కలవడం ఆ పార్టీలో ఒక సంప్రదాయం.


ఝాన్సీని సన్మానిస్తున్న పీవీఎన్ మాధవ్

10న గురుబలసిద్ధి వ్రతం

గాంధీనగర్, న్యూస్‌టుడే : సంపూర్ణ ఆరోగ్యం, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధి కోసం ఈ నెల 10న ఏలూరు లాకుల సెంటరులోని శ్రీకోదండ రామాలయంలో శ్రీపాద శ్రీవల్లభ గురుబలసిద్ధి వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆధ్యాత్మికవేత్త వేముల హజరత్తయ్య గుప్తా అన్నారు. మంగళవారం గాంధీనగర్‌లోని నరసింహ నివాస్‌లో కార్యక్రమ ఆహ్వాన పత్రిక ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. వేదా ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో త్రిదండి రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ట్రస్టు ఛైర్‌పర్సన్ యడ్లపాటి శిరీషరాణి, శేషసాయి తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : అమ్మ ప్రేమ ఆదరణ సంస్థ సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. మంగళవారం స్థానిక 60వ డివిజన్ వాంబే కాలనీ 'జీ' బ్లాక్‌లో ఆ సంస్థ ఆధ్వర్యంలో ఫౌండర్ కొవ్వాడ వెంకట నారాయణ జయంతి నిర్వహించారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు, క్యాన్సర్ బాధితులకు ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో 60, 61 క్లస్టర్ ఇన్‌ఛార్జి కంచి ధనశేఖర్, 60వ డివిజన్ ఇన్‌ఛార్జి మల్లేశ్వరరావు, అధ్యక్షుడు బేవర సూర్య, కార్యదర్శి కంచేటి నాగరాజు, సంస్థ ప్రతినిధులు అన్నపూర్ణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

సినిమాకు వచ్చి వృద్ధుడి మృతి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : గవర్నర్‌పేటలో సినిమా చూసేందుకు వచ్చిన గుర్తు తెలియని ఓ వృద్ధుడు (60) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఆదివారం ఉదయం ఆటకు టిక్కెట్ కొనుగోలు చేసి సెల్లార్‌లోని కుర్చీలో కూర్చున్నాడు. అకస్మాత్తుగా చనిపోవడంతో.. సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. అతడు హనుమాన్‌పేటలోని ట్రావెల్స్ వద్ద పనిచేస్తాడని తెలియడంతో అక్కడ విచారించారు. కానీ వివరాలు తెలియరాలేదు. మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీలో ఉంచారు. ఆచూకీ తెలిసిన వారు గవర్నర్‌పేట పోలీస్ స్టేషన్ (0866-2576023) నంబరులో సంప్రదించాలని పోలీసులు కోరారు.

జీతాలు పెంచే వరకు పోరాటం

గాంధీనగర్: ఇంజినీరింగ్ కార్మికుల జీతాలు పెంచే వరకు పోరాటం ఆగదని మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ నగర గౌరవాధ్యక్షుడు దోనెపూడి కాశీనాథ్ పేర్కొన్నారు. మంగళవారం ధర్నాచౌక్‌లో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. నగరంలో చెత్తను తరలించే వాహనాలను 24 గంటలూ మరమ్మతులు చేసే కార్మికుల జీతాలు పెంచకపోవడం అన్యాయమన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు మద్దతుగా పారిశుద్ధ్య కార్మికులను కూడా సమ్మెలోకి దించుతామని హెచ్చరించారు. నగర అధ్యక్షుడు జ్యోతిబసు, స్టీఫెన్‌బాబు, దుర్గాప్రసాద్, కోటేశ్వరరావు, బాబూరావు, చిన్న, వెంకట్రావు, కుమారి, స్వరూప, దుర్గారావు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

రాఘవయ్యపార్క్ కూడలి(కృష్ణలంక): కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు జులై 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక, ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. బాలోత్సవ భవన్‌లో మంగళవారం రాష్ట్ర ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాలు, రైతులు, వ్యవసాయ కూలి, మహిళా యువజన విద్యార్థి రాష్ట్ర నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఆయా సంఘాల నాయకులు.. నాలుగు లేబర్ కోడ్లు రద్దు, కనీస వేతనం రూ.26 వేలు, పాత కార్మిక చట్టాల పునరుద్ధరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు కార్మిక చట్టాలు వర్తింపజేసి ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచాలని కోరారు. ఆయా సంఘాలకు చెందిన రాంపల్లి రవీంద్రనాథ్, ఏవీ నాగేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు, వెంకట సుబ్బరావమ్మ, వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

టైపు పరీక్షలు ఆగస్టులో నిర్వహించరూ..

గవర్నర్‌పేట: ప్రభుత్వం జులైలో నిర్వహించే టైపు, షార్ట్‌హ్యాండ్ పరీక్షలను రెండు వారాల పాటు వాయిదా వేసి ఆగస్టులో నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ టైప్ అండ్ షార్ట్‌హ్యాండ్ ఇన్‌స్టిట్యూషన్స్ అసోసియేషన్ (ఏపీటీఎస్ఐఏ) రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాములు కోరారు. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు లేఖ రాసినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. షార్ట్‌హ్యాండ్ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న తర్వాత విద్యార్థులకు శిక్షణ నిమిత్తం 40 రోజులు సమయం అవసరమన్నారు. సాధారణంగా ఆగస్టు నెలాఖరు లేదా సెప్టెంబరు మొదటి వారంలో పరీక్షలు నిర్వహించేవారని తెలిపారు. అలా కాకుండా ఈ ఏడాది జులై 12, 13 తేదీల్లో షార్ట్‌హ్యాండ్, 26, 27 తేదీల్లో టైపు పరీక్షలు నిర్వహించేందుకు స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ (ఎస్‌బీటీఈటీ) సిద్ధమవుతోందన్నారు. తక్కువ సమయం ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సన్నద్ధత కోసం గడువు ఇవ్వాలని ఎస్‌బీటీఈటీ బోర్డు అధికారులను ఆయన కోరారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాల్సిందే

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. జులై 9న దేశవ్యాప్తంగా నిర్వహించే సమ్మెలో ముఠా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చింది. మంగళవారం గవర్నర్‌పేటలోని ఎన్టీఆర్ కాంప్లెక్సు వద్ద కార్మికులతో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ సెంట్రల్ సిటీ అధ్యక్షుడు కె.దుర్గారావు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కోట్లాది మంది కార్మికులు, రైతులు సమ్మెలోకి దిగుతున్నట్లు వెల్లడించారు. హక్కులను కాపాడుకునేందుకు ఐక్యంగా పోరాడాలని కోరారు. కార్యక్రమంలో ముఠా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎం.బ్రహ్మయ్య, ఎం.సీతారాములు, సి.హెచ్.నరసింహులు, జి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కాంప్లెక్సు వద్ద ముఠా కార్మికులు

కనీస వేతనాల అమలుకు డిమాండ్

మధురానగర్: హోటల్ రంగంలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, 8 గంటల పని విధానాన్ని పాటించాలని సీఐటీయూ డిమాండ్ చేసింది. మంగళవారం బి.ఆర్.టి.ఎస్.రోడ్డులోని నండూరి ప్రసాదరావు సీఐటీయూ కార్యాలయం వద్ద కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. సీఐటీయూ సెంట్రల్ సిటీ అధ్యక్షుడు కె.దుర్గారావు మాట్లాడుతూ.. నగరంలో హోటల్ రంగం విస్తరిస్తోందన్నారు. ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఈ రంగంలో కార్మికులుగా పనిచేస్తున్నారని, వారికి కనీస వేతనాలు ఇవ్వడం లేదని వాపోయారు. 8 గంటల పని విధానం అమలు జరగడం లేదని విమర్శించారు. ఈ నెల 9న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగదీష్, ఎం.వి.రమణ, కొండయ్య, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

బి.ఆర్.టి.ఎస్. రోడ్డులో హోటల్ కార్మికుల నిరసన

(c) eenadu

చెప్పే వారిద్దరు.. వినేవారు ఐదుగురు

మహిళా సర్పంచుల శిక్షణకు హాజరైంది ఈ ఐదుగురే

పంచాయతీరాజ్ చట్టంతోపాటు పాలనకు సంబంధించిన వివిధ అంశాలపై మహిళా సర్పంచులకు అవగాహన కల్పించేందుకు నర్సీపట్నంలో ఏర్పాటైన శిక్షణ కార్యక్రమం అపహాస్యమవుతోంది. రోలుగుంట, పాయకరావుపేట, నర్సీపట్నం, కోటవురట్ల, గొలుగొండ, రావికమతం మండలాల నుంచి 76 మంది మహిళా సర్పంచులు శిక్షణ తరగతులకు హాజరుకావాల్సి ఉండగా.. సోమవారం 39 మంది రాగా, మంగళవారం ఆ సంఖ్య ఐదుకు పడిపోయింది. నర్సీపట్నం మండలం నుంచి నిద్ర లలిత (దుగ్గాడ), ఈర్లె రాజేశ్వరి (గబ్బాడ), పెట్ల సత్యవతి (నీలంపేట), గొలుగొండ, రోలుగుంట మండలాల నుంచి పెదిరెడ్ల నూకరత్నం (సాలిక మల్లవరం) బంటు లక్ష్మి (కొండపాలెం) సర్పంచులు హాజరయ్యారు. అదీ గంట ఆలస్యంగా. వీరికి మాస్టర్ ట్రైనర్లు అశోక్‌కుమార్, జె.వి.పరమేశ్వరరావు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మూడు రోజులపాటు ఇక్కడే ఉండేలా భోజనం, వసతి కల్పించినా.. ఎవరూ ఉండటం లేదు.

– నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే

జిల్లాలో 215 మి.మీ. వర్షపాతం నమోదు

అనకాపల్లి, న్యూస్‌టుడే: జిల్లాలో మంగళవారం వేకువ జాము నుంచి వర్షం పడుతూనే ఉంది. జిల్లా అంతటా 215 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని పరిశోధన కేంద్రం వాతావరణ విభాగం శాస్త్రవేత్తలు ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి మండలంలో అత్యధికంగా 28.4 మి.మీ., రావికమతంలో 21.4 మి.మీ. పడిందని తెలిపారు. జిల్లాలోని సబ్బవరం, ఎస్.రాయవరం, దేవరాపల్లి, కె.కోటపాడు, నక్కపల్లిలో ఓ మోస్తరు వర్షం కురిసిందని, మిగిలిన మండలాల్లో చిరుజల్లులు పడ్డాయన్నారు.

★ జిల్లా అంతటా బుధవారం వర్షం పడే అవకాశాలు ఉన్నాయని పరిశోధన కేంద్రం ఏడీఆర్ సీహెచ్.ముకుందరావు తెలిపారు. గురువారం నుంచి ఆదివారం వరకు జల్లులు పడతాయన్నారు. వాతావరణం మేఘావృతమై ఉంటుందని పేర్కొన్నారు. పగటి అత్యధిక ఉష్ణోగ్రతలు 26.5 డిగ్రీల సెల్సియస్ నుంచి 31.8 డిగ్రీలు ఉంటాయన్నారు.

చేరువలో.. చిరకాల స్వప్నం..

చకచకా పోలవరం ఎడమకాలువ నిర్మాణం

ఈనాడు డిజిటల్, అనకాపల్లి – న్యూస్‌టుడే, పాయకరావుపేట

"2027 చివరినాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఎడమ ప్రధాన కాలువను ఈ ఏడాదిలోగానే పూర్తి చేసి.. అనకాపల్లి వరకు గోదావరి నీరు ఇస్తాం."

– ఇటీవల సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు చేసిన ప్రకటన ఇది.

పేట వద్ద నిర్మాణ పనులు

రైతుల చిరకాల స్వప్నం నెరవేరబోతోంది. జిల్లాలో పోలవరం ఎడమ కాలువ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గత ప్రభుత్వంలో నత్తనడకన సాగిన పనులు కూటమి ప్రభుత్వం రాకతో జోరందుకున్నాయి. సర్కారు కాలువ నిర్మాణానికి నిధులు పుష్కలంగా మంజూరు చేయడంతోపాటు బిల్లులు కూడా సకాలంలో విడుదల చేస్తోంది. ఈ ఏడాది చివరిలోగా అనకాపల్లి జిల్లా వాసులకు నీరందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడంతో అందుకు అనుగుణంగా గుత్తేదారులు జిల్లా పరిధిలో కొండల తవ్వకం సహా.. చాలాకాలంగా పెండింగ్ ఉన్న పనులు చకచకా పూర్తి చేస్తున్నారు.

» రూ. 417 కోట్లతో నిర్మాణాలు: జిల్లాలో పాయకరావుపేట నుంచి కశింకోట మండలం తాళ్లపాలెం వరకు పోలవరం కాలువ ప్రవహిస్తుంది. మొత్తం 55 కి.మీ పొడవున రూ. 417 కోట్లతో నిర్మాణాలు చేస్తున్నారు. ఆరో ప్యాకేజీలో భాగంగా పాయకరావుపేట నుంచి ఎస్.రాయవరం మండలంలోని దార్లపూడి వరకు 25 కి.మీ. పొడవున పనులు చేపట్టేందుకు రూ. 317 కోట్లు కేటాయించారు. అక్కడి నుంచి తాళ్లపాలెం వరకు పనులు చేసేందుకు రూ.100 కోట్లు కేటాయించారు.

జోరుగా అనుసంధాన పనులు..

తుని, పాయకరావుపేట మధ్య తాండవ నదిపై అక్విడక్టు నిర్మిస్తున్నారు. ఇప్పటికే నదిపై నిర్మాణ పనులు పూర్తి చేశారు. దీనిని జిల్లాలోని కాలువతో అనుసంధానించేందుకు ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. దీనికోసం పాయకరావుపేట నుంచి నర్సీపట్నం వెళ్లే రోడ్డుకు ఇరువైపులా మిగతా అక్విడక్టు పనులు చేపడుతున్నారు. పాయకరావుపేటలో దుర్గానగర్, రెల్లివానికొండ ప్రాంతంలో కాలువ తవ్వకానికి బ్లాస్టింగ్ చేస్తున్నారు. ఇరువైపులా కాంక్రీట్ గోడ నిర్మిస్తున్నారు. నక్కపల్లి మండలంలోని గొడిచెర్ల, సీతంపాలెం, జగన్నాథపురం తదితర ప్రాంతాల్లో అండర్‌పాస్‌లు, అసంపూర్తిగా వదిలేసిన వంతెనల నిర్మాణాలు పూర్తి చేస్తున్నారు.

» ఇదివరకు తీసిన కాలువలో పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతోపాటు జారిపడిన మట్టి పేరుకుపోయింది. వీటిని తొలగిస్తున్నారు. తాండవ, వరాహ నదులతోపాటు పోలవరం ఎడమ కాలువ పరిధిలోని పంట కాలువల్లోకి గోదావరి జలాలు పంపించేందుకు అవసరమైన నిర్మాణాలు చేపడుతున్నారు.

» ఆగస్టు నాటికి జిల్లాకు జలాలు: పోలవరం ఎడమ కాలువ పనులను కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. పనులు త్వరితగతిన జరుగుతున్నాయి. ఆగస్టు నాటికి గోదావరి నీటిని జిల్లా ప్రజలకు అందించాలన్నది లక్ష్యం. దీనికోసం పనులు శరవేగంగా జరిపిస్తున్నాం. వర్షాల కారణంగా పనుల్లో స్వల్ప జాప్యం జరుగుతోంది. కాలువ ఆధునికీకరణ సహా మిగతా పనులన్నీ జరుగుతున్నాయి.

– రామకోటేశ్వరరావు, ఈఈ

చరవాణి తిరిగి చేతికొచ్చింది!

పోగొట్టుకున్న 625 సెల్‌ఫోన్లు బాధితులకు అందజేత

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పోగొట్టుకున్న రూ. 1.2 కోట్ల విలువ జేసే 625 సెల్‌ఫోన్లను బాధితులకు ఎస్పీ తుహిన్‌సిన్హా మంగళవారం అందజేశారు. జిల్లా కార్యాలయంలో నిర్వహించిన 10వ విడత మొబైల్ రికవరీ మేళాలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 5,600 ఫిర్యాదులు నమోదు కాగా.. 10 విడతల్లో 3,226 సెల్‌ఫోన్లను అందజేశామన్నారు. ప్రత్యేక సెల్‌ను ఏర్పాటుచేసి నిరంతర నిఘాతో వీటిని కనుగొన్నట్లు తెలిపారు. ఈ ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని, సీఈఐఆర్ పోర్టల్, జిల్లా పోలీస్‌వాట్సాప్ నంబరు 93469 12007కు 'హాయ్' అని పంపి ఫిర్యాదు చేయవచ్చన్నారు. చరవాణిలు పోగొట్టుకున్న వారికి వీటిని అందజేసే సమయంలో బాధితులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రాజెక్టు వర్క్ డేటా పోగొట్టుకున్న ఫోన్‌లోనే ఉండడంతో వైవాకు వెళ్లలేకపోయానని, ఫోన్ దొరికిందని చెప్పడంతో ఎంతో సంతోషించానని ఓ యువతి తెలిపింది. ప్రభుత్వం ఇచ్చిన ట్యాబ్‌లో విలువైన సమాచారాన్ని పోగొట్టుకున్నానని, ట్యాబ్‌ను తిరిగి తనకు అందజేయడం ఎంతో ఆనందంగా ఉందని మరో యువతి తెలిపింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు దేవ ప్రసాద్, మోహనరావు, సైబర్ సెల్ సోషల్ మీడియా ఇన్‌స్పెక్టర్ బండి వెంకట్రావు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫోన్ అందజేస్తున్న ఎస్పీ తుహిన్‌సిన్హా

నలుగురు డీటీలకు అదనపు బాధ్యతలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో నలుగురు ఉప తహసీల్దార్లకు తహసీల్దార్లుగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ కలెక్టర్ విజయకృష్ణన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కె.కుమార స్వామి (అనకాపల్లి), ఎం.ఎస్.అరుణ కుమార్ (పరవాడ), జి.వి.రమణకృష్ణ (కశింకోట), ఆర్.వి.మురళీధర్ (మునగపాక) అదనపు బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

గిరి ప్రదక్షిణకు పక్కాగా ఏర్పాట్లు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: సింహాచలం నృసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో 9, 10 తేదీల్లో నిర్వహించే గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం ఆయన నగర సీపీ, ఇతర అధికారులతో కలిసి గిరిప్రదక్షిణ జరిగే మార్గంలో పలు ప్రాంతాలను పరిశీలించారు.

అల్లూరి జయంత్యుత్సవాలకు ఏర్పాట్లు

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంత్యుత్సవాలను ఈ నెల 4న కృష్ణదేవిపేట కేంద్రంగా ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశాలతో ఆయా శాఖల అధికారులు పనుల్లో నిమగ్నమయ్యారు. కృష్ణదేవిపేటలోని అల్లూరి నందనవనాన్ని ముస్తాబు చేస్తున్నారు. అల్లూరి, గంటందొర సమాధుల పైకప్పునకు మరమ్మతు చేయించారు. జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణరావు, నర్సీపట్నం ఆర్డీఓ రమణ ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. పార్కులో నాటేందుకు కడియం నర్సరీ నుంచి పూల మొక్కలను తెప్పించారు. శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు నందనవనంలో జరుగుతున్న ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం అధికారులతో కలిసి పరిశీలించారు.

పార్కును పరిశీలిస్తున్న అయ్యన్న, అధికారులు

అనంతరం పర్యాటక, రెవెన్యూ, మండల పరిషత్తు, పంచాయతీరాజ్ శాఖల అధికారులు, కూటమి నాయకులతో సమావేశమయ్యారు. నర్సీపట్నం ఆర్డీఓ రమణ, తహసీల్దార్ శ్రీనివాసరావు, నాయకులు చింతకాయల రాజేష్, తారకవేణుగోపాల్, అప్పలనాయుడు, జెమీలు, కమలాంబిక తదితరులు పాల్గొన్నారు.

అసలే అష్టవంకర్లు.. ఆపై ఆక్రమణలు

అనకాపల్లి, న్యూస్‌టుడే

పట్టణంలో పెరుగుబజారు రహదారి విస్తరణలో కొన్ని చోట్ల ఆక్రమణలు జరిగినట్లు విచారణలో తేలింది. దాదాపు ఎనిమిది నుంచి పది చోట్ల ఆక్రమణలు చోటు చేసుకున్నట్లు, రెండుచోట్ల రహదారి మధ్యలో విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు చేసినట్లు ఉన్నతాధికారుల సర్వేలో నిగ్గుతేలినట్లు సమాచారం. ఆక్రమణలను గుర్తించకుండా అధికారులు ఇరువైపులా కాలువల నిర్మాణం పూర్తి చేశారు.

రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభాలు

పెరుగుబజారు రహదారిని అష్టవంకర్లతో నిర్మిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీనిపై 'ఈనాడు'లో ప్రచురించిన కథనాలకు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించారు. అక్రమాలపై ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. కలెక్టరు విజయకృష్ణన్ విచారణకు ఆదేశించారు. ఈమేరకు ప్రణాళికా విభాగం జిల్లా అధికారి గోపాలరాజు ఆధ్వర్యంలో విస్తరణకు సంబంధించిన కొలతలు తీశారు. ఆక్రమణలు చోటు చేసుకున్నట్లు గుర్తించినట్లు తెలిసింది.

ఈ రహదారిని 50 అడుగులకు విస్తరిస్తున్నారు. విస్తరణ పనులు గత వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టారు. పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు మామూళ్లు ఇచ్చిన వారికి అడుగు నుంచి మూడడుగుల వరకు ముందుకు వచ్చి నిర్మించుకునేందుకు అంగీకరించినట్లు తెలిసింది. కొన్ని భవనాలకు దిగువన 50 అడుగుల మేరకే స్థలం విడిచి పెట్టినా పై అంతస్తులను రెండు నుంచి నాలుగడుగులు ముందుకు నిర్మించుకున్నారు. ఇలాంటిచోట విద్యుత్తు స్తంభాలను రహదారి మధ్యలో వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇటీవల పదవీ విరమణ చేసిన ప్రణాళిక విభాగం అధికారి దీనికి సూత్రధారిగా తెలుస్తోంది.

● దీనిపై జోనల్ కమిషనర్ బి.వి.రమణను వివరణ కోరగా కొన్ని చోట్ల ఆక్రమణలు ఉన్నట్లు తెలిసిందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు.

www.JANAKULA.IN

బొమ్మల పరిశ్రమ ఏర్పాటుకు కృషి

మంత్రి అనిత

కోటవురట్ల, న్యూస్‌టుడే: నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కోటవురట్ల మండలంలో ఆహార ప్రాసెసింగ్ యూనిట్, బొమ్మల పరిశ్రమ ఏర్పాటుకు కృషి చేస్తున్నామని, అందుకు సరిపడా ప్రభుత్వ భూమిని సేకరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. కోటవురట్ల మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఆమె పర్యటించారు. బాపిరాజు కొత్తపల్లిలో పర్యటించిన ఆమెకు ఘన స్వాగతం పలికారు. పలువురు వృద్ధుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. గ్రామంలో రూ. 26 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైనేజీలకు సంబంధించిన శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి సమన్వయం చేసుకుంటూ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నట్లు తెలిపారు. గ్రామంలో 399 మంది లబ్ధిదారులకు రూ. 17 లక్షలకు పైగా ప్రతి నెలా పింఛను ఇస్తున్నట్లు తెలిపారు. వైకాపా పాలనలో పంచాయతీల్లో బ్లీచింగ్ పౌడర్, చెత్త తొలగింపునకూ డబ్బులు ఉండేవి కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్నామని చెప్పారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరించిన హోం మంత్రి అనిత, తెదేపా నాయకులు

ప్రజల రవాణా కష్టాలు తీర్చేందుకు జల్లూరు వంతెన పూర్తి చేశామని, అసంపూర్తిగా ఉన్న పందూరు వంతెన పూర్తి చేయడానికి రూ.అయిదు కోట్ల నిధులు మంజూరు చేస్తామని మంత్రి అనిత తెలిపారు. కోటవురట్లలో సీతారామరాజు నగర్ కాలనీ భూమి దేవాదాయ శాఖ పరిధిలో ఉందని, శాశ్వత హక్కు పత్రాలు ఇప్పించేలా చర్యలు పలువురు మహిళలు మంత్రిని కోరారు. అనంతరం రాట్నాలపాలెం చర్చిలో జరిగిన ఎంఈఓ జోష్ ఉద్యోగ విరమణ కార్యక్రమంలో పాల్గొని సత్కరించారు. తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, నాయకులు వేచలపు జనార్దన్, ప్రకాష్, జనసేన మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ఎంపీడీఓ చంద్రశేఖర్, తహసీల్దార్ తిరుమలబాబు పాల్గొన్నారు.

జోరువానలోనూ పింఛన్ల పంపిణీ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో మంగళవారం 92.69 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేశామని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పీడీ శచీదేవి పేర్కొన్నారు. కలెక్టర్ విజయకృష్ణన్ పట్టణంలోని నూకాలమ్మ దేవాలయం వీధిలో జోరువానలో లబ్ధిదారుల ఇంటికి వెళ్లి స్వయంగా పింఛను నగదు అందించారు. పింఛను ప్రతి నెలా పూర్తిగా అందుతోందా? సచివాలయ సిబ్బంది డబ్బులు అడుగుతున్నారా? తదితర వివరాలపై ఆరా తీశారు. 2,542,85 మందికిగాను 2,36,561 మందికి రూ.100 కోట్ల మేర నగదు పీడీ శచీదేవి తెలిపారు.

పింఛను అందిస్తున్న కలెక్టర్

భవిత కేంద్రాల్లో ప్రవేశాల సందడి

నర్సీపట్నం, న్యూస్‌టుడే

జిల్లా వ్యాప్తంగా భవిత కేంద్రాల్లో దివ్యాంగ విద్యార్థుల ప్రవేశాలతో సందడి వాతావరణం నెలకొంది. వీటిల్లో చేరే వారికి సదుపాయాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం రూ. కోట్లలో ఖర్చు చేస్తోంది. ఈ విషయాన్ని ప్రత్యేక ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు వివరిస్తూ దివ్యాంగ బాలలు బడిబాట పట్టేలా చొరవ చూపుతున్నారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు రెండేళ్లుగా ఎన్నో ప్రయోజనాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ ఏడాది 250 మంది కొత్తగా ప్రవేశాలు పొందారు. భవిత కేంద్రాల్లో ప్రస్తుతం మూడు వేల మందికిపైగా ఉన్నారు.

» పాఠశాలల్లో చేరే దివ్యాంగులకు డిజిటల్ విద్య బోధన జరుగుతోంది. 40 శాతం వైకల్యం ఉన్న 9, 10 తరగతుల విద్యార్థులకు జాతీయ ఉపకార వేతనం లభిస్తుంది.

» 14 నుంచి 18 ఏళ్లలోపు వారికి కొత్తగా బ్యాటరీ సైకిళ్లు అందజేస్తున్నారు. పిల్లలకు ఇప్పటికే అమలవుతున్న వివిధ భత్యాలు పెరిగే అవకాశముంది.

» తీవ్ర మానసిక వైకల్యంతో ఇంటికే పరిమితమైన వారుంటే ప్రత్యేక ఉపాధ్యాయులు ఇళ్లకే వచ్చి విద్యాబోధన చేస్తారు. బియ్యం, కోడి గుడ్లు ఇంటికే సరఫరా చేస్తున్నారు.

» ఆటిజం పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం కొత్తగా నియోజకవర్గానికి ఒక ఆటిజం కేంద్రం ఏర్పాటు కానుంది. దివ్యాంగ విద్యార్థులందరికీ సర్వేపల్లి రాధాకృష్ణన్ కిట్లను అందజేస్తున్నారు.

సర్వేలో దివ్యాంగుని వివరాలు నమోదు చేసుకుంటున్న ప్రత్యేక ఉపాధ్యాయులు

» భవిత కేంద్రాల్లోని ప్రత్యేక ఉపాధ్యాయుల చొరవతో విద్యార్థులు కొందరు క్రీడల్లో జాతీయ పతకాలు సాధిస్తున్నారు. ఈ కేంద్రాలకు పరవాడ జాతీయ థర్మల్ విద్యుత్తు సంస్థ (ఎన్‌టీపీసీ) రూ. 13 లక్షల విలువైన సామగ్రి అందజేసింది.

ప్రవేశాలు పొందితేనే పథకాల వర్తింపు: ప్రత్యేక అవసరాల పిల్లలంతా భవిత కేంద్రాల్లో ప్రవేశాలు పొందితేనే సంక్షేమ పథకాలు, ప్రయోజనాలన్నీ అందుతాయి. ప్రస్తుతం ప్రవేశాలు ఆశాజనకంగా ఉన్నాయి. ఇంకా మిగిలిన వారిని గుర్తించే సర్వే కొనసాగుతోంది. వివరాలకు భవిత కేంద్రాల్లో సంప్రదించవచ్చు. – జయప్రకాష్, సమగ్ర శిక్షా ఏపీసీ, అనకాపల్లి

ప్రభుత్వం వరమిచ్చినా.. కరుణించని నేతలు!

నిధులొచ్చినా మొదలు కాని పనులు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: వృథాగా పోతున్న నీటిని అడ్డుకట్ట వేస్తేనే సాగు భూములకు సంజీవిని అవుతుంది. వైకాపా ప్రభుత్వ పాలనలో నిర్లక్ష్యానికి గురైన ఆనకట్టల గేట్ల పునరుద్ధరణ, గండ్ల పూడ్చివేతకు కూటమి ప్రభుత్వం నిధులిచ్చి నెల రోజులు అవుతున్నా.. పనులు చేపట్టేందుకు సాగునీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులు ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా వందల క్యూసెక్కుల నీరు వృథాగా పోతోంది. తక్షణమే పనులు ప్రారంభించాలని అధికారులు చెబుతున్నా.. పట్టించుకోని వ్యవహరిస్తున్నారు. జిల్లాలో ఆగస్టు నుంచి వరి నాట్లు ముమ్మరమవుతాయి. ఈలోగా మరమ్మతులు పూర్తి చేస్తేనే రైతులకు మేలు జరుగుతుంది.

గబ్బాడ ఆనకట్ట గేటు ఇలా..

★ రావణాపల్లి జలాశయం కింద నర్సీపట్నం, గొలుగొండ మండలాల్లో 2,600 ఎకరాల ఆయకట్టు ఉంది. గబ్బాడ ఆనకట్ట గేట్లు పాడై ఏళ్లు కావస్తోంది. జలాశయం నీటిమట్టం గరిష్ఠ స్థాయికి చేరుకున్నప్పుడు అదనపు నీరు పొర్లుతోంది మీదుగా ఈ ఆనకట్టకు చేరుతుంది. ఇక్కడి నుంచి కాలువలకు మళ్లించాలి. గేట్లు సరిగా లేక క్యూసెక్కుల కొద్దీ నీరు ఏటిపాలవుతోంది. ఈ గేట్ల మరమ్మతుకు రూ. 4 లక్షలు మంజూరయ్యాయి.

★ గొలుగొండ మండలం కొత్తూరు కాలువకు పలు చోట్ల గతంలో గండ్లు పడ్డాయి. నీరు పొలాలను ముంచెత్తుతోంది. గట్లను బలోపేతం చేసేందుకు రూ. 9.81 లక్షలు కేటాయించారు.

★ మాకవరపాలెం మండలంలో కోమారు ఆనకట్ట, మల్లవరం ఆనకట్ట, గొలుగొండ మండలంలో ముంగరపాలెం ఆనకట్ట గేట్లు పాడయ్యాయి. వీటిని పునరుద్ధరించేందుకు రూ. 3 లక్షలు చొప్పున మంజూరు చేశారు.

అంతా మీ చేతుల్లోనే..: కూటమి ప్రభుత్వం సాగునీటి వినియోగదారుల సంఘాలను పునరుద్ధరించి ఎన్నికలు నిర్వహించింది. ఈ సంఘాలన్నిటికీ ఇప్పుడు అధ్యక్షులు ఉన్నారు. కాలువల మరమ్మతు, అభివృద్ధి బాధ్యతలను వారికే అప్పగించింది. ప్రతి నియోజకవర్గానికి దాదాపు రూ.2 కోట్ల వరకు ప్రభుత్వం కేటాయించింది. ఆనకట్టల షట్టర్ల పునరుద్ధరణ, గతంలో గండ్లు పడిన కాలువల గట్లను బలోపేతం చేయాల్సి ఉంది. రైతు ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పనులన్నీ మొదలయ్యేలా ఎమ్మెల్యేలు దృష్టిసారించాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

బాధ్యతలు గుర్తించాలి

పంటలకు సాగునీరు సజావుగా చేరేలా పనులు చేసేందుకు ప్రభుత్వం నిధులిచ్చింది. గండ్లు పూడ్చడం, గేట్ల మరమ్మతు తదితర పనులు చేపట్టాల్సిన బాధ్యతలను సాగునీటి వినియోగదారుల సంఘాలకు అప్పగించింది. నిధుల కేటాయింపు పూర్తవడంతో తక్షణమే పనులు చేపట్టాలని అందరికీ విజ్ఞప్తి చేశాం. ఎంపికైన నియోజకవర్గంలో నాలుగుచోట్ల పనులు చేపట్టారు. మిగతాచోట్ల ముందుకు రావాలి.

-వి.బాలసూర్యం, జలవనరుల శాఖ ఈఈ, నర్సీపట్నం

నియోజకవర్గాల వారీగా కేటాయింపు ఇలా..

★ నర్సీపట్నం నియోజకవర్గంలో తాండవ జలాశయ కాలువల్లో 21 చోట్ల మరమ్మతులకు రూ. 1.71 కోట్లు, చిన్నతరహా నీటి వనరుల కింద ఏడు చోట్ల పనులు చేసేందుకు రూ. 29.81 లక్షలు.

★ పాయకరావుపేట నియోజకవర్గంలోని కోటవురట్ల మండలంలో తాండవ కాలువల కింద 21 చోట్ల మరమ్మతులు చేపట్టేందుకు రూ. 1.66 కోట్లు, చిన్నతరహా నీటి వనరుల కింద 15 చోట్ల పనులు చేపట్టేందుకు రూ. 35 లక్షలు.

★ ఎలమంచిలి నియోజకవర్గంలో చిన్నతరహా నీటివనరుల కింద 12 చోట్ల పనులు చేపట్టేందుకు రూ. 99.7 లక్షలు.

★ తాండవ ఆయకట్టు పరిధిలోని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో నాలుగుచోట్ల పనులు చేపట్టేందుకు రూ. 22 లక్షలు మంజూరయ్యాయి.

మరువలేని మాట.. స్ఫూర్తి బాట

పట్టాభిరామ్‌కు జిల్లాతో అనుబంధం

దేవరాపల్లి, చీడికాడ, న్యూస్‌టుడే: ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు దివంగత బి.వి.పట్టాభిరామ్ మరణం జిల్లా ప్రజలను ఎంతో ఆవేదనకు గురిచేసింది. జిల్లాతో ఆయనకు ప్రత్యేక అనుబంధముంది. మాడుగుల, చోడవరం నియోజకవర్గాల్లోని పలు మండలాల్లో విద్యార్థుల కోసం నిర్వహించిన పలు వ్యక్తిత్వ వికాస సదస్సులకు ఆయన హాజరై వారిలో ప్రేరణ నింపారు. ఆయన మాటలు విని స్ఫూర్తిపొంది జీవితంలో పైకి ఎదిగిన విద్యార్థులు, యువత ఎందరో ఉన్నారు. పట్టాభిరామ్ ప్రసంగాలు ఆ ప్రాంతంలోని విద్యార్థులకు ఎంతో కొంత మార్పును తీసుకొస్తాయని విశ్వసించి ఆది కవి నన్నయ విశ్వవిద్యాలయం మాజీ ఉప కులపతి ఆచార్య ముర్రు ముత్యాలనాయుడు ఆయనను ఆహ్వానించారు. దీంతో ఆయన 2000లో తొలిసారి మాడుగుల వచ్చి పదో తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఆయన అడిగిన ప్రశ్నలకు కార్పొరేట్ విద్యార్థులకు దీటుగా గ్రామీణ ప్రాంత విద్యార్థులు సమాధానాలు చెప్పడాన్ని చూసి ఆయన ముగ్ధులయ్యారు. వెంటనే 'మట్టిలో మాణిక్యాలు' అనే కార్యక్రమానికి రూపకల్పన చేసి, దానికి మాడుగుల నియోజకవర్గం నుంచే శ్రీకారం చుట్టారు. ఏటా పదో తరగతి పరీక్షల ముందు మూడుసార్లు వచ్చి పిల్లలకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేవారు. 'కష్టపడి ఏ పని చెయ్యి.. ఇష్టపడి ఏ పనైనా చెయ్యి' అనే నినాదంతో పిల్లల్లో ఉత్తేజాన్ని నింపేవారు. చేసేపనిని ఆస్వాదించడమే విజయానికి మహామంత్రం అంటూ ఉద్బోధ చేసేవారు. మాడుగుల నియోజకవర్గంలో ఆయన స్ఫూర్తిప్రయాణం సుమారు 18 ఏళ్లపాటు కొనసాగింది. ఆ ప్రాంతానికి చెందిన పన్నా ప్రమీల పదో తరగతిలో ఆయన ప్రసంగంతో ప్రేరణ పొంది ఈరోజు ఓ వైద్య నిపుణురాలి స్థాయికి ఎదిగారు. అలాంటి మట్టిలో మాణిక్యాలు ఈ ప్రాంతం నుంచి ఎందరో వెలుగులోకి రావడానికి పట్టాభిరామ్ ప్రసంగాలు దోహదపడ్డాయి.

పట్టాభిరామ్‌ను సన్మానిస్తున్న పూర్వ ఉపకులపతి ముత్యాలనాయుడు (పాతచిత్రం)

పారితోషికం తీసుకోలేదు

2000లో ప్రత్యేక క్లాసులు చెప్పేందుకు పట్టాభిరామ్‌ను సంప్రదించినప్పుడు ప్రయాణ ఖర్చులతోపాటు పారితోషికం అడిగారు. మాడుగుల ఆర్‌సీఎం స్కూల్లో ఆయన అడిగిన ప్రశ్నలకు పిల్లలు చెప్పిన సమాధానంతో సంతృప్తి చెందారు. కార్యక్రమం ముగిశాక పారితోషికం ఇస్తే సున్నితంగా తిరస్కరించారు. ఏటా మూడుసార్లు వస్తున్నారు. అలా 18 ఏళ్లపాటు నిస్వార్థంగా సేవలందించారు. ఆయన లేని లోటు తీరనిది.

- ముర్రు ముత్యాలనాయుడు

నూజివీడులోనే ట్రిపుల్ ఐటీ పీయూసీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లకు చెందిన పీయూసీ తరగతులను నూజివీడు క్యాంపస్‌లో నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఇక్కడి క్యాంపస్‌లో వసతి గృహాలు, తరగతి గదులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పలు వసతి గృహాలను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు. గతంలో ఇక్కడ ఉన్న శ్రీకాకుళం ఇంజినీరింగ్ విభాగాన్ని శ్రీకాకుళం క్యాంపస్‌కు తరలించేందుకు నిర్ణయించారు. 2, 3 తేదీల్లో శ్రీకాకుళం, 4, 5 తేదీల్లో ఒంగోలు క్యాంపస్ విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియను నూజివీడులోనే నిర్వహిస్తారు. గ్రేడ్ల రిజర్వేషన్ల ప్రకారం విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని రెండో కౌన్సెలింగ్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే జులై 14 నుంచి తరగతులు ప్రారంభిస్తామని రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ ప్రకటించారు.

సమాజంలో వైద్యుని పాత్ర కీలకం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమాజంలో వైద్యుని పాత్ర ఎంతో కీలకమని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. జాతీయ వైద్య దినోత్సవం పురస్కరించుకుని కలెక్టరేట్‌లో మంగళవారం వైద్య సిబ్బందితో కలిసి కేకు కోశారు. కలెక్టర్ మాట్లాడుతూ రోగుల పట్ల సేవా దృక్పథంతో మెలగాలన్నారు. ప్రజారోగ్యమే ధ్యేయంగా అంకిత భావంతో సేవలు అందించాలన్నారు. వైద్యుల సహకారంతోనే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. అనంతరం కేక్‌ను జిల్లా వైద్యాధికారులకు తినిపించారు. జిల్లా వైద్యాధికారి బాలాజీ, ఆసుపత్రుల సమన్వయ అధికారి శ్రీనివాస్, ఎన్టీఆర్ ఆసుపత్రి సమన్వయ అధికారి కృష్ణారావు, జిల్లా ఉపవైద్యాధికారి జ్యోతి పాల్గొన్నారు.

వైద్యాధికారులతో కలిసి కేకు కోస్తున్న కలెక్టర్

డెంగీ నివారణ బాధ్యత అందరిదీ

డెంగీ నివారణ మనందరి బాధ్యతని, జులై నెలను నివారణ మాసంగా పాటించాలని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. మాసోత్సవ గోడప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈనెల 31 వరకూ డెంగీ వ్యాధిపై అవగాహన కల్పించేందుకు వైద్య అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. జిల్లా మలేరియా అధికారి కె.వి.దొర, డీఎంహెచ్‌ఓ బాలాజీ, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా.శ్రీనివాస్, ఎన్టీఆర్ ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి డా.కృష్ణారావు పాల్గొన్నారు.

మామూలోడు కాదు.. 'మార్కుల' మాయలోడు

పునఃమూల్యాంకనంలో భారీగా అక్రమాలు

ఏటా విద్యార్థుల నుంచి రూ. 2 కోట్ల వసూలు

ఆచార్య ప్రసాదరెడ్డి నియమించిన అధికారే సూత్రధారి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ కేంద్రం అక్రమాలకు కేంద్ర బిందువుగా నిలుస్తోంది. పూర్వ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి నియమించిన ఓ అధికారి రీవాల్యుయేషన్‌లో అవకతవకలకు పాల్పడుతూ రూ.కోట్లు కొల్లగొడుతున్నారు. గత ఆరేళ్లుగా అతని హవా నిరాటంకంగా కొనసాగుతుండటం గమనార్హం. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైనా ఆ అరాచక అధికారికి అడ్డుకట్ట పడకపోవడంపై వర్సిటీ వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది.

ఒక్కో సబ్జెక్టుకు రూ.15వేల వరకు వసూలు: ఆంధ్ర విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల్లో చదివే విద్యార్థుల మార్కుల జాబితాలను ఏయూ కంప్యూటర్ కేంద్రంలో తయారు చేస్తుంటారు. పరీక్ష ఫెయిలైన లేదా మార్కులు తక్కువ వచ్చాయని భావించిన పలువురు విద్యార్థులు రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేస్తుంటారు. ఈ విధంగా నెలకు వర్సిటీకి సమారు 5వేల నుంచి 6వేల వరకు దరఖాస్తులు వస్తుంటాయి. ఇందులో 150 నుంచి 200 మంది విద్యార్థులు అక్రమ పద్ధతిలో ఉత్తీర్ణులు కావడానికి కంప్యూటర్ కేంద్రంలోని అధికారిని ఆశ్రయిస్తున్నారు. ఒక్కో సబ్జెక్టులో ఉత్తీర్ణులు చేయడానికి రూ.10వేల నుంచి రూ.15వేల వరకు ఆ అధికారి వసూలు చేస్తున్నాడు. ఈ విధంగా ఒక్క నెలలో రూ.15లక్షల వరకు కొల్లగొడుతున్నాడు. ఏడాదికి అక్రమ వసూళ్ల మొత్తం రూ.2కోట్ల వరకు ఉంటుందని అంచనా.

ఎలా అక్రమాలకు పాల్పడుతున్నారంటే..

పునఃమూల్యాంకనానికి దరఖాస్తు చేసుకున్న విద్యార్థి జవాబు పత్రాన్ని సంబంధిత అధ్యాపకుడి చేత రీ వాల్యుయేషన్ చేయిస్తారు. ఆ జవాబు పత్రం (ఆన్సర్ షీట్) కంప్యూటర్ కేంద్రానికి చేరుతుంది. అక్కడ జవాబు పత్రాన్ని స్కానింగ్ చేసి మార్కుల జాబితా తయారు చేస్తారు. ఇక్కడే డబ్బులిచ్చిన విద్యార్థికి పాస్ మార్కులు వచ్చేలా మాయ చేస్తున్నారు. జవాబుపత్రంపై చిన్న పెన్ను గీత పడినా దాన్ని కంప్యూటర్ ఆమోదించదు. అప్పుడు కంప్యూటర్‌లో మాన్యువల్‌గా మార్కులు నమోదు చేయాల్సి ఉంటుంది. అక్రమార్కులు జవాబుపత్రాలపై గీతలు పెట్టి మాన్యువల్‌గా విద్యార్థులకు పాస్‌మార్కులు వేసి మార్కుల జాబితా తయారు చేస్తున్నారు. దొడ్డిదారిలో ఉత్తీర్ణులయ్యే విద్యార్థులను ఆకర్షించేందుకు ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో, ఏయూ అవుట్ గేట్ వద్ద, ఏయూ పరిపాలనా భవనం పరిసరాల్లో పలువురు వ్యక్తులను ఆ అధికారి నియమించుకున్నారు.

ఏయూ కంప్యూటర్ కేంద్రం

వెల్లడికాని 400మంది మార్కులు: రీ వాల్యుయేషన్‌కి దరఖాస్తు చేసుకున్న 400 మంది విద్యార్థుల మార్కుల జాబితా విడుదల చేయలేదు. జనవరి నెలలో వీటిని రీ వాల్యుయేషన్ చేసినట్లు చెబుతున్నారు. మార్కుల జాబితా విద్యార్థులకు పంపించకపోవడానికి కారణాలను అధికారులు బయట పెట్టకపోవడం గమనార్హం. ఓ విద్యార్థి రీ వాల్యుయేషన్‌కి దరఖాస్తు చేసుకోగా అతని జవాబుపత్రం లభించలేదని చెబుతున్నారు. ఆయా అక్రమాలపై లోతైన దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని వర్సిటీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి

★ కంప్యూటర్ కేంద్రం బాధ్యుడిగా ఏయూ కంప్యూటర్ సైన్స్ విభాగ ఆచార్యులను నియమించడం ఆనవాయితీగా వస్తోంది. దీనికి ఆరేళ్ల క్రితం అప్పటి ఉపకులపతి ఆచార్య ప్రసాదరెడ్డి తూట్లు పొడిచి మరో విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకుడిని నియమించారు. అతను వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలిలో పనిచేసిన ఉన్నతాధికారికి బంధువు కావడం గమనార్హం. ప్రస్తుత వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ కంప్యూటర్ కేంద్రంపై దృష్టి సారించి ప్రక్షాళన చేయాలని వర్సిటీ వర్గాలు కోరుతున్నాయి.

ఉపాధ్యాయులూ.. సమయపాలన పాటించండి

కోటవురట్ల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని డీఈఓ అప్పారావు నాయుడు ఆదేశించారు. కోటవురట్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి బోధనపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. వెనుకబడిన విద్యార్థులను ముందజలో ఉంచేలా ఉపాధ్యాయులు దృష్టి సారించాలని ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ, విద్యాబోధనలో తేడాలు వస్తే సహించేది లేదన్నారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు సుకుమార్, ఉపాధ్యాయులు ఉన్నారు.

వసతులు కల్పించాలని వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచండి

మాకవరపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలంటే తల్లిదండ్రుల్లో నమ్మకం పెరిగేలా మెరుగైన విద్యాబోధన చేయాలని డీఈవో అప్పారావునాయుడు ఉపాధ్యాయులకు సూచించారు. శెట్టిపాలెం ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించారు. పాఠశాలలో విద్యార్థుల శాతం పెరిగేందుకు కృషి చేసిన ఉపాధ్యాయులు, సర్పంచి రామునాయుడుతోపాటు పిల్లల తల్లితండ్రులను అభినందించారు. ఉపాధ్యాయిని సీహెచ్ దేవి, సర్పంచి పిల్లలను పాఠశాలలో చేర్పించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో వసతులు కల్పించాలని కోరుతూ స్థానిక తెదేపా నాయకులు డీఈవోకు వినతిపత్రం అందజేశారు.

తొలగని శిథిలాలు.. చెరగని ప్రమాద గుర్తులు

★ సింహగిరిపై ఘటనకు రెండు నెలలు

★ నిలిచిన 'ప్రసాద్' పథకం పనులు

www.JANAKULA.IN

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం క్షేత్రంలో ఏప్రిల్ 30 చందనోత్సవం రోజున భక్తులపై గోడ కూలిన ఘటన జరిగి రెండు నెలలైంది. ఆ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం చెందారు. బాధ్యులైన దేవస్థానం, పర్యాటక శాఖకు చెందిన ఇంజినీరింగ్ అధికారులను సస్పెండ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

★ అయితే ఇప్పటికీ అక్కడ సాధారణ పరిస్థితులు నెలకొనలేదు. మరో పక్క ప్రసాద్ పథకం పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

శిథిలాలతో భక్తుల అవస్థలు: ప్రమాదంపై ప్రభుత్వం స్పందించి త్రిసభ్య కమిటీ విచారణకు ఆదేశించింది. మే 1న కమిటీ సింహగిరిపై పర్యటించి లోపాలను గుర్తించింది. పనుల్లో భాగస్వాములైన ఇంజినీరింగ్ అధికారులతో పాటు గుత్తేదారుపై చర్యలకు సిఫార్సు చేసింది. ఈవో సుబ్బారావు, రెండు శాఖల అధికారులను సస్పెండ్ చేశారు. బాధ్యులపై పోలీసు కేసులు నమోదు చేసి ఆధారాలను సేకరించారు.

★ ఇప్పటికీ గోడ శిథిలాలను తొలగించ లేదు. ఆ ప్రాంతంలోకి ఎవరూ వెళ్లకుండా ఇనుప కంచె ఏర్పాటు చేసి వదిలేశారు. శిథిలాల తొలగింపునకు దేవస్థానం అధికారులు అనుమతి కోరగా.. అధికారికంగా పోలీసుల నుంచి అనుమతులు రాలేదని సమాచారం. శిథిలాల కారణంగా భక్తులు బస్టాండు నుంచి ఆలయానికి రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రమాద ఘటనా స్థలిలో తొలగించని శిథిలాలు

60 శాతం పనులే పూర్తి..

సింహగిరిపై రూ. 54కోట్లతో చేపట్టిన ప్రసాద్ పథకం పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. వాస్తవానికి 2024 డిసెంబరు నెలాఖరుకు పూర్తి కావాల్సి ఉన్నా 60 శాతం పనులే జరిగాయి. పర్యాటకశాఖ అధికారుల కోరిక మేరకు 2025 మార్చి నెలాఖరు వరకు గడువు పొడిగించారు. అప్పటికీ కొలిక్కి రాకపోవడంతో మరో రెండు నెలల గడువు కోరారు. ఇంతలోనే గోడ కూలడంతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి.

★ ఇప్పటికైనా పర్యాటకశాఖ మంత్రి, ఉన్నతాధికారులు ప్రసాద్ పథకం పనులపై దృష్టి సారించి వీలైనంత వేగంగా పూర్తి చేయాలని భక్తులు కోరుతున్నారు.

సంక్షేమాధికారిణి గంగాభవాని సస్పెన్షన్

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పాయకరావుపేట బీసీ బాలికల కళాశాల వసతిగృహ సంక్షేమాధికారిణి గంగాభవానిని కలెక్టర్ సస్పెండ్ చేశారు. హోం మంత్రి అనిత పట్టణంలోని బృందావనంలోని వసతిగృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన విషయం తెలిసిందే. విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న సమయంలో అన్నంలో వెంట్రుక వచ్చింది. వసతిగృహ నిర్వహణ సక్రమంగా లేదని అనిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ నేపథ్యంలో వార్డెన్ గంగాభవానిని సస్పెండ్ చేస్తూ కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. బీసీ బాలికల కళాశాల వసతిగృహం వద్ద నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు సీఐ అప్పన్న చెప్పారు.

డీఎఫ్‌ఓ శామ్యూల్‌కు సామాజిక అటవీ విభాగం బాధ్యతలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సామాజిక అటవీ విభాగం డీఎఫ్‌ఓ బాధ్యతలను జిల్లా అటవీ శాఖాధికారి శామ్యూల్‌కు అప్పగించారు. అటవీ విభాగం ఇన్‌ఛార్జి డీఎఫ్‌ఓగా మంగళవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

AUTO

VEHICLES FOR SALE

Creta 2022 Run 72000 Diesel * TATA Punch 2022 Run 7000 Petrol Owner Dirven for Sale. ✆ 9849113313, 8333859555.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUILDING CONSTRUCTION

ఇళ్లు, ప్లాట్లు మీకు నచ్చిన విధంగా కట్టించి ఇవ్వబడును. 100 - 500 గజాలలోపు స్థలాలు డెవలప్‌మెంట్ / అవుట్ రేట్‌కు కావలెను. * మావద్ద లోన్ సదుపాయం కలదు. MSR బిల్డర్స్ వైజాగ్. Ph: 9121314141.

EDUCATION

Paramedical Direct Admissions Best Job Guranteed Batchlor & Diploma Courses MPHW/ GNM, DMLT / B.Sc., MLT D. Anesthesia / Dialasis D.Cathlab. Phsyiotheraphy 30yrs. Old Campus 100% Placement 100% Theory & Practicals, Practicals in KGH DDR College Vizag Website : ddrgroupinstitutions.com Cont : 8919624744, 9885194049.

REAL ESTATE

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

North- East Corner Building for Sale. Ready to Move. 121 Sq.Yds. (Cellar+ G+1) 60 Ft., Double Rd., Facing. Prime Location at Atchutapuram ✆ 9885824528.

LAND FOR SALE

GENERAL

మధురవాడ స్టేడియం ఎదురుగా 400 చ॥గు॥ల భూమి మరియు NH:16కి 3 కిలోమీటర్ల దూరంలో 5 ఎకరాల కొబ్బరితోట అమ్మకమునకు కలదు. Cont: 9985843846.

PLOT FOR SALE

GENERAL

Prime Site 72 & 54 Cents at Dabbanda Near Simhachalam 18km from RTC Complex, Vizag. Contact: 8333859555, 9440320255.

TO LET

RUSHIKONDA

3200 Sft 3 BHK Flat for Rent @ Rushikonda Beach Road with 2 Car Parking, 3rd Floor, Sudhir Nivas, Maruthi Nagar. Ph: 8291989919.

EENADU Classifieds

COMMERCIAL

BHEEMILI

10 DBBR flats suitable for group housing / coaching center hostel etc., at Bhimili Anandavanam road point. Cont: 9493026234, 9515725367.

JOBS

Walk-in-Interview. A 3 decades multi crore well dev. org. for Vizag Branches. 1. Divl. Managers: 12 No's, M/F, P.G. Retd. Gr-1 Gaz. Officers State / Central / Banking / Insurance Sectors. Salary + Perks 1.20 Lakhs P.M. 2. Sr. Managers: 15 No's, M/F, 5 years Business exp. in any Govt. / Private Sector. Salary + Perks: 1.00 Lakh P.M. 3. Sr. Supervisors: 18 No's, Only Female. Educated Housewives / Hotel management preferred. Salary + Perks.: 75,000/- P.M. Interviews on: 2nd & 3rd July. Cont: 6302219484.

Wanted Proficient Maths & Physics Teachers (Part/Full Time) for Saraswathi School Pendurthi Campus. ✆ 9613112233

Delivery Boys Wanted Visiting Card Co. - Vizag Salary 13K - 15K + Petrol Speak Telugu, Hindi. Call : 9887840205.

రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. భో+వ+మంచి జీతం + ఇన్సెంటివ్స్ కలవు. 9959021122/ 9959031122.

ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైవ్స్, Rtd., VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర॥ ✆ 9676595920.

ద్విచక్ర వాహన ఫైనాన్స్ సంస్థనందు అనకాపల్లి పరిసర ప్రాంతాలలో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా చేయుటకు ఆసక్తిగలవారు సంప్రదించగలరు. మంచి జీతం, ఇన్సెంటివ్. Cell: 91337 31415, 83090 14336.

* లేడీ ఆఫీసు ఇన్‌చార్జి-1, Q.f: డిగ్రీ * లేడీ రిసెప్షనిస్ట్-2, Q.f: ఇంటర్. మంచి జీతము కలదు. అర్జంట్‌గా కావలెను. ద్వారకానగర్ 3rd లైన్, వైజాగ్. సంప్రదించండి: 9121351451.

కళాసీలు కావలెను. జీతం 11,500/- భువనేశ్వరి పెయింట్స్ & హార్డ్‌వేర్, రామాటాకీస్, వైజాగ్. సెల్: 8886571718.

ప్రముఖ అగ్రగామి సంస్థలో మా కొత్త బ్రాంచిలో ఈ క్రింది అభ్యర్థులను ఎంపిక చేయబడును. అర్హత: కేంద్ర, రాష్ట్ర సంస్థల్లో పదవీవిరమణ చేసినవారు, ఆదాయం: 80,000 ఆపైన. కనీసం 35 సం॥లు పైబడినవారు, కనీసం ఒక సం॥ ఏదైనా సంస్థలో అనుభవం కలిగిన వారు అయి ఉండాలి. ✆ 9110781653 , 9032460409

FACULTY/ TEACHERS

Wanted Teacher for English and 1st to 5th Teachers, Sri Raghavendra School, Srinagar, Gajuwaka. Ph: 7095646444.

ACCOUNTING

Wanted Jr. Accountant: For manual work Receipts, Payments, Voucher's Filing, Book verification, (Q: B.Com) Bhuvaneswari Paints & H/W, Ramatalkies. Ph: 9848194141.

SECRETARIAT- OFFICE STAFF

An Export-Import Co Requires M/F Graduate, Min 5 Yr Exp, Proficient In English, Gem Tenders, Basic Accounting. 94418 36954.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు, నైట్ వాచ్‌మెన్, టెలికాలర్, ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. అర్హత: 10th, హిందీ మాట్లాడాలి. Ct: 7306582829, 6300682457, 0891-3570630.

సెక్యూరిటీ గార్డ్స్ (M/F) కావలెను. జగదాంబ ఏరియాలో పనిచేయుటకు. జీతము: 14,000/- & ఇతర సదుపాయాలు కలవు. ✆ 8179552684, 9966682926.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసి ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రోడ్డు ప్రమాదంలో రావికమతం వాసి మృతి

రావికమతం, న్యూస్‌టుడే: రావికమతం నుంచి జీవనోపాధికి రాజమహేంద్రవరం వెళ్లిన ముక్కా నాగేశ్వరరావు (53) సోమవారం రాత్రి అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. నాగేశ్వరరావు కొంతకాలంగా భార్య సత్యవతి, కుమారుడు హేమంత్, కుమార్తె మౌనికతో కలిసి రాజమండ్రిలో నివాసం ఉంటూ అక్కడికి సమీపంలోని కడియం నర్సరీలో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. విధి నిర్వహణలో భాగంగా సోమవారం రాత్రి నర్సరీలోని మొక్కలను వ్యానులో ఎక్కించుకొని కొనుగోలు చేసిన వారి వద్దకు చేరవేసేందుకు తీసుకెళ్తున్నారు. రాజమహేంద్రవరం హైవేలో హుకుంపేట సమీపంలో టైరు పంక్చర్ అవడంతో రోడ్డు పక్కనే వాహనాన్ని ఆపి మరో టైరు మారుస్తున్నారు. అదే సమయంలో వెనుక నుంచి వస్తున్న లారీ ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడి నాగేశ్వరరావును తొలుత రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడలోని ఆసుపత్రికి తరలించగా భార్య సత్యవతి ఫిర్యాదు మేరకు రాజమండ్రి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

నాగేశ్వరరావు (పాతచిత్రం)

విద్యుదాఘాతంతో..

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: బీఆర్‌టీ కాలనీలో విద్యుదాఘాతానికి గురై ఒకరు మృతిచెందారు. దీనికి సంబంధించి పట్టణ ఎస్సై ఈశ్వరరావు కథనం ప్రకారం.. కూండ్రపు లక్ష్మణరావు (36) సోమవారం రాత్రి ఇంట్లో టేబుల్ ఫ్యాన్ ప్లగ్ పెడుతున్న సమయంలో విద్యుదాఘాతానికి గురయ్యారు. చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందారు. భార్య నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

స్టీల్‌ప్లాంట్ భూముల పరిశీలన

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండలంలో ఏర్పాటు చేస్తున్న ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంటుకు సంబంధించి ప్రభుత్వం కేటాయించిన భూములను పరిశ్రమకు చెందిన జపాన్ ప్రతినిధుల బృందం పరిశీలించింది. ఆ మేరకు వీరంతా తహసీల్దారు ఆర్.నరసింహమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం డి.ఎల్.పురం, అమలాపురం తదితర ప్రాంతాల్లో తిరిగారు. ఇక్కడ కేటాయించిన భూములు చూడటంతో పాటు, క్యాప్టివ్ పోర్టుకు ప్రతిపాదించిన స్థలం, టౌన్‌షిప్ ఏర్పాటు చేసే ఏరియా తదితర వాటిని తహసీల్దార్ వీరికి వివరించారు. ఆ మేరకు వీటిపై ప్రతినిధులు సంతృప్తి చెందారు. కొన్ని సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ప్రస్తుతం చురుగ్గా సాగుతున్న బల్క్ డ్రగ్ పార్కు అభివృద్ధి పనులను పరిశీలించారు. కార్యక్రమంలో సర్వేయరు పి.సత్తిబాబు, ఎస్సై విభీషణరావు పాల్గొన్నారు.

భూములను పరిశీలిస్తున్న ప్రతినిధులు

బాలికను మోసగించిన యువకుడి అరెస్టు

రాంబిల్లి, న్యూస్‌టుడే: ప్రేమ పేరుతో బాలికను మోసగించిన వై.లోవ గ్రామానికి చెందిన బద్ది స్వామి (20)ని మంగళవారం అరెస్టు చేశామని సీఐ సీహెచ్.నరసింగరావు చెప్పారు. ఓ బాలిక (16)ను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసగించినట్లు సోమవారం ఫిర్యాదు అందిందన్నారు. పోక్సో చట్టం కింద నిందితుడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు చెప్పారు.

జాతీయ రహదారిపై ట్రావెల్ బస్ బోల్తా

కశింకోట: జాతీయ రహదారిపై నర్సింగబిల్లి సమీపంలో మంగళవారం తెల్లవారుజామున ట్రావెల్ బస్ బోల్తా పడింది. పశ్చిమ బెంగాల్ నుంచి తొమ్మిది మందితో వెళ్తున్న ఈ బస్సు అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో అదుపుతప్పి బోల్తాపడింది. ప్రయాణికులంతా స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు అందింది.

నిబంధనలు పాటించని పాఠశాల వాహనాలపై కేసులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: నిబంధనలు పాటించకుండా నడుపుతున్న పాఠశాల వాహనాలపై కేసులు నమోదు చేసినట్లు జిల్లా రవాణాశాఖాధికారి మనోహర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మంగళవారం నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో వాహన పన్ను, ఫిట్‌నెస్, పర్మిట్ లేకుండా నడుపుతున్న రెండు పాఠశాల వాహనాలను సీజ్ చేశామన్నారు. వాహనాల్లో ప్రథమ చికిత్స పెట్టె, అగ్నిప్రమాద రక్షణ చర్యలు లేకపోవడం, పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్లడం, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనాలు నడపడాన్ని గుర్తించి 44 వాహనాలపై కేసులు నమోదు చేసి రూ. 97,480 జరిమానా విధించామన్నారు. పరిమితికి మించి ఆటోలో విద్యార్థులను తరలిస్తున్న వారిపై కేసులు పెట్టినట్లు తెలిపారు. విద్యార్థుల రక్షణ నిమిత్తం తనిఖీలు కొనసాగిస్తామని, నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బస్సు రికార్డులు తనిఖీ చేస్తున్న ఇన్‌స్పెక్టర్లు

ఏలేరు కాలువలో మృతదేహం

కశింకోట, న్యూస్‌టుడే: చరకాం పంచాయతీ పరిధిలోని ఏలేరు కాలువలో గుర్తు తెలియని వృద్ధురాలి మృతదేహం మంగళవారం లభ్యమైంది. సీఐ స్వామినాయుడు కథనం ప్రకారం.. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అక్కడకు చేరుకుని 60-70 ఏళ్ల వయసున్న వృద్ధురాలిగా గుర్తించామన్నారు. వివరాలకు 94407 96088, 94939 92223 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	79	70
లైవ్	101	90
డ్రెస్డ్	146	150
స్కిన్‌లెస్	167	160

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి: రాజా: **భైరవం**, రామచంద్ర: **మారన్**, శ్రీసత్య: **కట్టప్ప జడ్జిమెంట్**, సత్యనారాయణ స్క్రీన్-1: **కన్నప్ప**, స్క్రీన్-2: **8 వసంతాలు**, వెంకటేశ్వర: **చంద్రేశ్వర**, పర్తిసాయి: **కుబేర**, షిర్డిసాయి: **సితారే జమీన్ పర్**, **అచ్యుతాపురం:** స్క్రీన్-1: **కుబేర** స్క్రీన్-2: **కన్నప్ప**

అచ్యుతాపురం తహసీల్దార్‌గా సత్యనారాయణ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: అచ్యుతాపురం తహసీల్దార్‌గా సత్యనారాయణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కశింకోటలో తహసీల్దార్‌గా పనిచేసిన ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సత్యనారాయణకు కార్యాలయ ఉద్యోగులు, వీఆర్వోలు, వీఆర్ఏలు, ఉపతహసీల్దార్ శ్యామ్ పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఉత్తమమైన సేవలు అందిస్తానని తహసీల్దార్ తెలిపారు.

కశింకోటలో 110 మంది విద్యార్థుల చేరిక

కశింకోట, న్యూస్‌టుడే: కశింకోట జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాలలో జూన్ నెలాఖరు నాటికి 110 మంది విద్యార్థినులు చేరినట్లు హెచ్ఎం ఎం.ఎస్.స్వర్ణకుమారి తెలిపారు. కొత్తగా పాఠశాలలో ప్రవేశించిన విద్యార్థులకు మంగళవారం వీరికి స్వాగతం పలికారు. కూటమి ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తుండటంతో తల్లిదండ్రులు సర్కారు పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించడానికి ముందుకు రావడం హర్షణీయమన్నారు. ఎస్టీయూ అధ్యక్షుడు ఆచంట రవి, జిల్లా సైన్సు అధికారి డి.కాళిదాసు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా
అనకాపల్లి- 80085 74722 | పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: గవరపాలెం రామునాయుడు కాలనీలో చెత్త పేరుకుపోయింది. – ఏ.కిరణ్, ✓: వెంటనే సిబ్బందిని పంపించి చెత్త తొలగిస్తాం. – రవి కుమార్, శానిటరీ సూపర్‌వైజర్

అనకాపల్లి పట్టణం ?: పట్టణంలోని గాంధీనగరంలో రహదారి మరమ్మతులకు గురైంది. – రమాదేవి, ✓: ప్రతిపాదనలు చేసి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం. – గోపాలకృష్ణ, డీఈ

పాయకరావుపేట, న్యూస్‌టుడే ?: ద్విచక్ర వాహనాలపై కొందరు అతివేగంగా ప్రయాణిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నారు. – జి.శ్రీను, శ్రీరాంపురం, ✓: అతివేగంతో వెళ్లేవారిపై కేసులు నమోదు చేస్తాం. – అప్పన్న, సీఐ

ఎలమంచిలి, న్యూస్‌టుడే ?: ఎలమంచిలి శివాలయం రోడ్డు గోతులు పడి ప్రమాదకరంగా దారితీస్తోంది. – భగవాన్, ఎలమంచిలి, ✓: రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపిస్తాం. – ప్రసాద రాజు, కమిషనర్

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే ?: పులపర్తిలో మురుగు కాలువలో ఏపుగా తుప్పలు పెరిగిపోయాయి. – సతీష్, స్థానికుడు. ✓: తుప్పలు తొలగిస్తాం. – శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే ?: తిమ్మరాజుపేట నుంచి ఖాజీపాలెం వరకు విద్యుత్తు దీపాలు లేక ఇబ్బంది పడుతున్నాం. – తాతబాబు, ఖాజీపాలెం, ✓: పంచాయతీ అధికారులతో మాట్లాడి దీపాలను ఏర్పాటు చేస్తాం. – భానుప్రకాశ్, ఏఈ

పాయకరావుపేట, న్యూస్‌టుడే ?: పాయకరావుపేటలోని మండల కాంప్లెక్సు ఎదురుగా ఉన్న సర్వీసు రోడ్డులో కాలిబాటపై రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. చెత్త, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. – పి.కుమార్, స్థానికుడు, ✓: కాలిబాటను శుభ్రం చేయిస్తాం. ఇబ్బందులు తొలగిస్తాం. – జయప్రకాశరావు, ఎంపీడీఓ

గాడిన పడని పాలన

అనకాపల్లి, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో పాలన గాడిలో పడలేదు. కీలకమైన విభాగాల అధికారులు కొరత తీరలేదు. అనకాపల్లి జోనల్ కమిషనర్‌గా బీవీ రమణ ఉన్నారు. ఈయన విశాఖలోని ప్రధాన కార్యాలయంలో కార్యదర్శిగా ఉంటూ ఇక్కడ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వారంలో మూడు రోజులే ఇక్కడికి వస్తున్నారు. దీంతో పూర్తి స్థాయి జోనల్ కమిషనర్‌గా కె.చక్రవర్తిని నియమిస్తూ ఈనెల 10న ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈయన విశాఖలోని ఉద్యానశాఖ సహాయ సంచాలకుడిగా పనిచేస్తున్నారు. నియమించి 20 రోజులు కావస్తున్నా ఇంతవరకు విధుల్లో చేరలేదు. ఈయన నియామకాన్ని నిలుపుదల చేసినట్లు తెలిసింది.

ప్రణాళికా విభాగం అయోమయం..: ప్రణాళికా విభాగం పరిస్థితి అయోమయంగా ఉంది. ఇక్కడ ఏ సీటులో ఏఅధికారి ఎప్పుడు ఉంటారో తెలియని పరిస్థితి. ఏసీపీ లేరు. గాజువాక ఏసీపీ కె.వెంకటరావు ఇన్‌ఛార్జిగా ఉన్నారు. టీపీఎస్ పోస్టు ఖాళీగా ఉంది. టీపీవో కనకరావును ఇన్‌ఛార్జిగా నియమించారు. బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్లు ముగ్గురిలో ఒక్కరూ లేరు. నాలుగు జోన్లకు ఒక్కరే సర్వేయర్. పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే పెరుగుబజారు రహదారి విస్తరణ చేపట్టి ఏడాది కావస్తున్నా ఇంతవరకు చాలా మందికి డీడీఆర్ బాండ్లు ఇవ్వలేదు. దీనివల్ల రహదారి నిర్మాణం చేపట్టలేదు. ఇంటి నిర్మాణాలకు అనుమతులు మంజూరులో తీవ్ర జాప్యం ఏర్పడుతోంది. పట్టణంలోని నిర్మాణాలపై పర్యవేక్షణ లేకుండా పోయింది.

రెవెన్యూ అధికారే లేరు..: ఇక్కడ పనిచేసిన రెవెన్యూ అధికారి కుమార్‌ను బదిలీ చేసి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు ఎవరినీ నియమించలేదు. సూపరింటెండెంట్ కె.రమణకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. ఈ విభాగంలో పనులన్నీ నత్తనడకన సాగుతున్నాయి. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి ఏడాది గడిచినా పన్నులు విధించడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. దీని వలన జీవీఎంసీ ఆదాయం కోల్పోతోంది. పట్టణంలోని చాలా ఇళ్లకు నంబర్లు లేవు. ఇంటి నంబర్లు లేని దాదాపు వెయ్యికు పైగా భవనాలు ఉన్నాయి. దరఖాస్తు చేసుకుంటున్నా పట్టించుకోవడం లేదు.

ఆరోగ్యశాఖ.. అదెక్కడ

వర్షాకాలం ప్రారంభమైంది. పారిశుద్ధ్యం మెరుగుపడకపోతే ప్రజలు రోగాలబారిన పడే ప్రమాదం ఉంది. ఆరోగ్యశాఖ అధికారితో సహా మేస్త్రీల వరకు అన్ని పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. ఆరోగ్యఅధికారి నాగేశ్వరరావు పదవీవిరమణ చేసి దశాబ్దం కావస్తోంది. అప్పటి నుంచి ఈ పోస్టు భర్తీ చేయలేదు. ఐదుగురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు ఒక్కరే ఉన్నారు. 12 మంది మేస్త్రీలకు ప్రస్తుతం నలుగురే పనిచేస్తున్నారు. కార్మికులపై నియంత్రణ లేదు.

దీనిపై జోనల్ కమిషనర్ బీవీ రమణను వివరణ కోరగా కొత్తగా జోనల్ కమిషనర్‌ను నియమించారని అయన ఇంత వరకు ఎందుకు విధుల్లో చేరలేదో తెలియదన్నారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని ఉన్నతాధికారులకు తెలిపామన్నారు.

శాకంబరీదేవిగా పరదేశమ్మ

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: బీఆర్టీకాలనీలో ఆషాఢ మాసం సందర్భంగా పరదేశమ్మను మంగళవారం శాకంబరీదేవిగా అలంకరించారు. ప్రతినిధులు బండి రాధిక, దాడి శ్రీదేవి, దాడి రాజేశ్వరి, కె సూరిబాబు, నాగభూషణం, ఎన్ఎం నాయుడు, కామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ వ్యవస్థాపక వేడుకలు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి నెహ్రూచౌక్ ఎస్‌బీఐ ప్రధాన శాఖలో మంగళవారం బ్యాంకు ఫౌండేషన్ డే వేడుకలు జరిగాయి. బ్యాంకు సీనియర్ ఖాతాదారులతో కేక్‌ను కట్ చేయించారు. బ్రాంచి మేనేజర్ ఈశ్వరి ఆధ్వర్యంలో అధికారులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: తిమ్మాపురం, కొనవానిపాలెం, కొరుప్రోలు, పెద గుమ్ములూరు గ్రామాలకు బుధవారం విద్యుత్తు సరఫరాలో నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరాలో అంతరాయం కలుగుతుందన్నారు.

బాలిక అదృశ్యం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామాపురం కాలనీలో బాలిక అదృశ్యమైంది. పదోతరగతి చదువుతున్న 16 ఏళ్ల బాలిక సోమవారం పాఠశాల నుంచి ఇంటికి వచ్చింది. రాత్రి 8 గంటల సమయంలో బయటకు వెళ్లి అప్పటి నుంచి కనిపించడం లేదని ఈమె అన్నయ్య మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పట్టణ ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు.

మద్యం పట్టివేత: ఒకరి అరెస్ట్

రాంబిల్లి, న్యూస్‌టుడే: లాలంకోడూరు శివారులో మద్యం నిల్వచేసి అమ్ముతున్న అదే గ్రామానికి చెందిన లాలం వెంకటేష్‌ను అరెస్టు చేశామని సీఐ సీహెచ్.నరసింగరావు చెప్పారు. మంగళవారం దాడి చేసి రూ.8520 విలువైన మద్యాన్ని పట్టుకున్నామన్నారు.

కూటమి రాకతో రాష్ట్రం ప్రగతి బాట: అనిత

పార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అనిత

నక్కపల్లి, న్యూస్‌టుడే: వైకాపా అయిదేళ్ల పాలనలో అధోగతి పాలైన రాష్ట్రం.. కూటమి పాలనతో తిరిగి ప్రగతి బాట పట్టిందని మంత్రి వంగలపూడి అనిత అన్నారు. సారిపల్లిపాలెంలోని క్యాంపు ఆఫీసు వద్ద మంగళవారం తెదేపా బూత్ ఇన్‌ఛార్జులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఇంటింటికీ తీసుకెళ్లి వివరించాలన్నారు. దీనికోసం ప్రభుత్వం ‘తొలి అడుగు’ కార్యక్రమం చేపడుతుందన్నారు. సీతారాంపురంలో బుధవారం పాల్గొంటున్నట్లు మంత్రి వెల్లడించారు. నాయకులు లాలం కాశీనాయుడు, దేవర సత్యనారాయణ, కొప్పిశెట్టి వెంకటేష్, గింజాల లక్ష్మణరావు, పెట్ల లింగన్నాయుడు, అమలకంటి అబద్ధం, పెదిరెడ్డి చిట్టిబాబు, వినోద్‌రాజు పాల్గొన్నారు. తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త కొప్పిశెట్టి వెంకటేష్ జన్మదిన వేడుకల్లో మంత్రి అనిత పాల్గొని కేకును కోసి వెంకటేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

వ్యాయామ పరికరాలు అందజేత

పరికరాలను ప్రారంభిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణంలో రోటరీక్లబ్ అధ్వర్యంలో మంగళవారం లక్ష రూపాయల వ్యాయామ పరికరాలను శారదాకాలనీ పార్కుకు జిల్లా సహాయ గవర్నర్ కాండ్రేగుల మురళీకృష్ణ అందజేశారు. క్లబ్ అధ్యక్షులు సరిపల్లి రాజేష్, కార్యదర్శి త్రినాథ్, ప్రోగాం ఛైర్మన్ బుద్ధ రమణాజీ, సతీష్ పాల్గొన్నారు.

మట్టిరోడ్డుతో అవస్థలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో మట్టి రహదారులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శివారు ప్రాంతాలు విస్తరిస్తున్నా సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారు. గవరపాలెంలోని ఎన్టీఆర్ కాలనీలో కొన్నేళ్ల నుంచి మట్టిరోడ్డే దర్శనమిస్తున్నారు. వీటిని సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వివాదంలో పంచాయతీ స్థలం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పట్టణం నడిబొడ్డున ఉన్న పంచాయతీ స్థలం వివాదంలో చిక్కుకుంది. ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా పంచాయతీకి 1.83 ఎకరాల స్థలం ఉంది. ఇక్కడే చేపల మార్కెట్, తాగునీటి పథకాలు, ఖాళీ స్థలం ఉంది. తాజాగా ఇదే స్థలంలో అన్న క్యాంటీన్ నిర్మాణానికి హోంమంత్రి వంగలపూడి అనిత శంకుస్థాపన చేశారు. పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ తరుణంలో పనులు నిలిపివేయాలంటూ లాయర్ నోటీసులు వచ్చాయి. వార్డు సభ్యురాలు నారపురెడ్డి పద్మావతి తాఖీదులు వచ్చిన విషయాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకువెళ్లారు. వాస్తవానికి 2016లోనే సదరు వ్యక్తి స్థలం తనదేనంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అప్పట్లో ఈ స్థలం పంచాయతీకి చెందుతుందని న్యాయస్థానం 2018లో తీర్పునిచ్చింది. పంచాయతీ స్థలంలో సిబ్బంది ఆ సమయంలో బోర్డులు ఏర్పాటు చేశారు. మరోసారి స్థలం తనదేనంటూ జిల్లా కోర్టును ఆశ్రయించారు. దీనిపై ఈవో లవరాజును వివరణ కోరగా స్థలానికి సంబంధించిన అన్ని పత్రాలు పంచాయతీ వద్ద ఉన్నాయన్నారు.

అరటికాయల మార్కెట్ స్థలం

గోతుల దారితో గాయాలపాలు!

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లిలో వివాహానికి హాజరైన రామారావు దంపతులు రాత్రి సమయంలో బైక్‌పై చోడవరం బయల్దేరారు. గోతులు కనిపించక వాహనం అదుపు తప్పి బోల్తా పడ్డారు. రామారావుకు కుడిచేయి విరిగిపోయింది.

▼ చినబాబుకాలనీకి చెందిన వెంకటేశ్వరరావు అనకాపల్లిలో రెండో ఆట సినిమాకు వెళ్లి ఇంటికి వస్తున్నారు. గుండాల కూడలి వద్ద ఉన్న గోతుల్లో పడి కాలుకు గాయాలయ్యాయి.

అనకాపల్లి-చోడవరం రహదారి గోతులతో బెంబేలెత్తిస్తోంది. గుండాల కూడలి నుంచి ఏలేరు కాలువ వరకు రోడ్డు అధ్వానంగా మారడంతో వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. కిలో మీటరు దూరం ఉండే ఈ ప్రాంతంలో అడుగుకో గొయ్యి కనిపిస్తోంది. వర్షానికి వీటిలో నీరు చేరి ప్రమాదాలకు దారితీస్తోంది. వెంటనే గోతులు పూడ్చేందుకు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

చోడవరం రహదారి

వ్యవసాయ శాఖ కార్యాలయం సమీపంలో..

WWW.JANAKULA.IN

మహారాజశ్రీ యలమంచిలి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P.No. 13/2022 in OS 159/2018
యర్రా నూకరత్నం ... DHR
And
పెంకే రాము & మరొకరు ... JDR
వేలం ప్రకటన
పై నెంబరు E.P. లో డి.హెచ్.ఆర్.కు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్. తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని కోర్టువారు తే 28-07-2025 దిన ఉదయం గం॥ 10.30 ని॥ నుండి బహిరంగ వేలం వేయుదురు. కావున పాటదారులు యావన్మంది వేలం షరతులను శ్రీ కోర్టువారి ఆఫీసులో గాని డి.హెచ్.ఆర్. అడ్వకేట్ గారి ఆఫీసు నందుగాని తెలుసుకుని వేలంలో పాల్గొనవచ్చును.
షెడ్యూలు
పూర్వము విశాఖపట్నం జిల్లా ప్రస్తుతం అనకాపల్లి జిల్లా, నక్కపల్లి సబ్‌రిజిస్ట్రీ పాయకరావుపేట గ్రామం సర్వే నెం. 140-1, 10వ వార్డు, పాతశెట్టిబలిజపేట డో.నెం. 10-36, అసెస్మెంట్ నెంబరు 1752, ఎలక్ట్రికల్ సర్వీస్ కనెక్షన్ నెం. 7416 దాఖలా 59.15 చదరపు గజముల విస్తీర్ణంలో గల పెంకుటిల్లుకు హద్దులు.
తూ: పెంకే మరిడయ్య & లావేటి దేవుళ్ళు ఇళ్లు
ద: పంచాయతీ రోడ్డు,
ప: పెంకే సన్యాసిరావు ఇల్లు,
ఉ: పంచాయితీ రోడ్డు
పై హద్దులు మధ్యస్థం గల ఖాళీ స్థలంతో కూడిన పెంకుటిల్లు సమస్త ఈజిమెంట్ హక్కులతో సహా
వాది విలువ: 2,50,000
అమీను విలువ: 3,00,000
మార్కెట్ విలువ: 6,73,750
JVBSR. SASTRY
అడ్వకేట్, యలమంచిలి
Cell: 9848835323

మహారాజశ్రీ యలమంచిలి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో..
EP No. 01/2023 in OS No. 20/2017
Between:
మానేపల్లి వీర వెంకట సత్యనారాయణ ...DHR
And
సల్లల బుల్లిదొర & మరొకరు ...JDR's
వేలం ప్రకటన
పై నెంబరు ఇ.పి.లో డి.హెచ్.ఆర్.కు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం జె.డి.ఆర్స్ తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని కోర్టువారు **తేది. 30-07-2025న ఉదయం గం॥ 10.30 ని॥ల** నుండి బహిరంగ వేలం వేయుదురు. కావున పాటదారులు యావన్మంది వేలం షరతులను శ్రీ కోర్టువారి ఆఫీసులోగానీ, డి.హెచ్.ఆర్. అడ్వకేట్ గారి ఆఫీసునందు గానీ తెలుసుకొని వేలంలో పాల్గొనవచ్చును.
షెడ్యూలు: పూర్వము విశాఖపట్నం జిల్లా, ప్రస్తుతం అనకాపల్లి జిల్లా, నక్కపల్లి సబ్‌రిజిస్ట్రీ, పాయకరావుపేట మండలం, అరట్లకోట పంచాయతీ, అరట్లకోట గ్రామం తాలూకు సర్వే నెం. 58/1Nకు దాఖలా అసెస్మెంట్ నెం. 464కు, డో.నెం. 4-88కు, కరెంటు సర్వీస్ నెం. 789కు గలిగిన 281 చ॥గ॥ల ఖాళీ స్థలంలో 490 చ॥అ॥ల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్.సి.సి. శ్లాబ్ ఇల్లు అందుల నివేశన స్థలంనకు కొలతలు, హద్దులు: తూ: 42.0 అ॥లు దారిమార్గం, ద: 55.6 అ॥లు వేముల చిన సాంబమూర్తి గారి స్థలం, ప: 48.0 అ॥లు దారి మార్గం, ఉ: 57.0 అ॥లు అన్నంనీడి అప్పారావు గారి ఇల్లు.
పై హద్దుల మధ్యస్థంలో గల ఆర్.సి.సి. స్లాబ్ ఖాళీ స్థలంతో కూడిన ఇంటికి సమస్త ఈజిమెంట్ హక్కులతో సహా.
❖ వాది విలువ : 20,00,000
❖ మార్కెట్ విలువ : 12,35,900
❖ అమీన్ విలువ : 23,00,000
J.V.B.S.R. SASTRY, అడ్వకేట్, యలమంచిలి. సెల్: 9848835323

సీహెచ్ అగ్రహారం హెచ్ఎంకు సత్కారం

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతనిప్పుల అగ్రహారం జడ్పీ పాఠశాల హెచ్ఎం ఎల్లేటి జగదీశ్వరరావు పదవీ విరమణ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సీఆర్పీ దేవి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాయకరావుపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర సంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎంపికైన బి.కాశీవిశ్వనాథ్‌ను తెదేపా నాయకులు సత్కరించారు. పేటలో మంగళవారం తెదేపా మండల శాఖ మాజీ అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు తదితరులు ఆయనను సన్మానించారు. కంకిపాటి వెంకటేశ్వరరావు, చింతకాయల రాంబాబు, పెదిరెడ్డి శ్రీను, గారా కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సహకార సేవలను సద్వినియోగం చేసుకోండి

మునగపాక, న్యూస్‌టుడే: సహకార సంఘాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని నాగులాపల్లి డీసీసీబీ అసిస్టెంటు రిజిస్ట్రార్ జ్యోతీశ్వరరావు కోరారు. మంగళవారం అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా తోటాడ బహుళ ప్రయోజన సేవా కేంద్రం ఆవరణలో సహకార ఉద్యోగులు మొక్కలు నాటారు. సీఈఓ మళ్ల స్వామిచంద్ర నాయుడు, ఆడారి ఆనంద సన్యాసినాయుడు, దొడ్డి రమేష్, కోరిమిల్లి వెంకటి, ఆడారి జనార్దన్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి పెద్దపీట

మునగపాక, న్యూస్‌టుడే: విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు అన్నారు. తిమ్మరాజుపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు యూనిఫాం, బ్యాగులు, పుస్తకాలు కూటమి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

తక్కువ ప్రీమియంతో అధిక బీమా

మునగపాక, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.శచీదేవి కోరారు. నాగులాపల్లిలో జనసురక్ష కార్యక్రమంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి భద్రత కల్పించేందుకు అటల్ పెన్షన్, ప్రధానమంత్రి సురక్ష, ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి యోజన వంటి బీమా పథకాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. 18 ఏళ్ల వయస్సు నిండినవారు అర్హులన్నారు. జులై నుంచి సెప్టెంబరు వరకు ప్రీమియం చెల్లించుకోవచ్చన్నారు. ఎల్‌డీఎం సత్యనారాయణ, వెలుగు ఏపీఎం వై.బాలరాజు, శ్రావణ్, రామకృష్ణ, కమల, నీలిమ, హేమ పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ పథకాలు

అనకాపల్లిలో పింఛను అందిస్తున్న పీలా, రామకృష్ణ

అనకాపల్లి/ గ్రామీణం, కశింకోట, న్యూస్‌టుడే: పేదలందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మాజీ ఎమ్మెల్యే, కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. అనకాపల్లి రజక కాలనీలో మంగళవారం ఆయన జనసేన ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణతో కలిసి పింఛన్లు అందజేశారు. నాయకులు బీఎస్ఎంకే జోగినాయుడు, పీలా నాగశ్రీను పాల్గొన్నారు. భట్లపూడి, కశింకోటలో కూడా పీలా పింఛన్లు పంపిణీ చేశారు. గవరపాలెంలో మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర వేరువేరుగా పింఛన్లు అందజేశారు.

ఎలమంచిలి గ్రామీణం, రాంబిల్లి, అచ్యుతాపురం, మునగపాక, న్యూస్‌టుడే: పేదలకు సంక్షేమ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పేర్కొన్నారు. పులపర్తి, గూండ్రుబిల్లి గ్రామాల్లో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఉప్పవరంలో 80 శాతం రాయితీపై రైతులకు కిసాన్ డ్రోన్లు పంపిణీ చేశారు. కుమ్మరాపల్లి, మర్రిపాలెం గ్రామాల్లో రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు పింఛన్లను పంపిణీ చేశారు. మునగపాకలో తెలుగురైతు రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి దాడి ముసిలినాయుడు పింఛన్లు పంపిణీ చేశారు.

పాయకరావుపేట, నక్కపల్లి, న్యూస్‌టుడే: పేటలో సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వృద్ధులు, దివ్యాంగులకు నగదు అందజేశారు. నక్కపల్లిలో ఎంపీడీఓ డి.సీతారామరాజు, డీఎల్‌పురంలో తెదేపా మండల శాఖ అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు కార్యక్రమంలో పాల్గొన్నారు.

గూండ్రుబిల్లిలో పింఛను ఇస్తున్న ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్

నేటి నుంచి తెదేపా ఇంటింటి పర్యటనలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తైన సందర్భంగా బుధవారం నుంచి తెదేపా ఆధ్వర్యంలో ఇంటింటి పర్యటన చేపట్టామని పార్టీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబు తెలిపారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ. సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో చేపట్టిన ‘డోర్ టు డోర్’ కార్యక్రమం నెల రోజులు కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన విజయాలు, కూటమి ప్రభుత్వం చేపట్టబోయే వాటిపై ప్రజలకు తెలియజేస్తామన్నారు. బూత్, యూనిట్, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు, కేఎస్ఎస్ సభ్యులు ప్రతి ఇంటిని సందర్శించి యాప్‌లో నమోదు చేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలు తెలుసుకుంటామన్నారు. ప్రభుత్వ పథకాలు అందకపోయినా ఇతర ఏ సమస్యలు చెప్పినా అవన్నీ యాప్‌లో నమోదు చేస్తామన్నారు.

ఉచిత వైద్యశిబిరం

అనకాపల్లి, న్యూస్‌టుడే: స్థానిక వేల్పులవీధిలో డైలీపాసింజర్ల అసోసియేషన్ పూర్వపు గౌరవ అధ్యక్షులు బొద్దపు మాణిక్యం జయంతి మంగళవారం నిర్వహించారు. ముందుగా ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, 83వ వార్డు తెదేపా ఇన్‌ఛార్జి బొద్దపు ప్రసాద్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి భారీగా రోగులు తరలివచ్చారు. దాదాపు మూడు వందల మందికి వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టరు సబ్బవరపు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు

మాట్లాడుతున్న ప్రగడ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని రహదార్ల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు తెలిపారు. అచ్యుతాపురంలో మంగళవారం తెదేపా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ.4వేలు చొప్పున పింఛన్, తల్లికి వందనం సాయం అందించిన ఘనత ప్రభుత్వాదే అన్నారు. త్వరలో ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి అమలు చేస్తామన్నారు. మాజీ ఎంపీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ తెదేపా చేస్తున్న మంచి పనులను ప్రజలకు వివరించాలన్నారు. నాయకులు రాజాన రమేష్‌కుమార్, పీలా తులసీరామ్, బొండా జగన్నాథం, దూలి రంగనాయకులు, నాగభూషణం పాల్గొన్నారు.

మహిళ మెడలో పుస్తెలతాడు అపహరణ

కశింకోట, న్యూస్‌టుడే: కశింకోటలో మంగళవారం మహిళ మెడలో పుస్తెలతాడును ఇద్దరు యువకులు అపహరించుకుపోయారు. ఎస్సై కె.లక్ష్మణరావు కథనం ప్రకారం.. భవాని కాలనీకి చెందిన చదరం సత్యవతి సాయంత్రం ఆరు గంటల సమయంలో బజారు నుండి ఇంటికి వస్తుండగా ఇద్దరు యువకులు బైక్‌పై వచ్చి ఆమె మెడలో ఉన్న నాలుగు తులాల పుస్తెలతాడు లాక్కొని జాతీయ రహదారిపై పరారయ్యారు. దీనిపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

జన్మదిన శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆత్మీయులు శ్రీ K.S.S శర్మ గార్కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

శ్రీ K.S.S శర్మ గారు
ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్, అనకాపల్లి
ఉమామహేశ్వరి సైకిల్ స్టోర్స్
చిన్నం శ్రీనివాసరెడ్డి
మెయిన్‌రోడ్, అనకాపల్లి

జన్మదిన శుభాకాంక్షలు
ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ శ్రీ K.S.S శర్మ గార్కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు



శ్రీ K.S.S శర్మ గారు
ఛార్టెడ్ అకౌంటెంట్, న్యూకాలనీ, అనకాపల్లి
మళ్ళ బ్రదర్స్, అనకాపల్లి
మళ్ళ నాగేశ్వరరావు (లేటు)
MTV నూకేష్, మహేష్
మళ్ళ దేవరాజ్
మళ్ళ దివాకర్, రమేష్‌నాయు
మళ్ళ అచ్చియ్యనాయుడు
లోకనాథ్, బాబ్జినాయుడు
నరేంద్రనాయుడు

జన్మదిన శుభాకాంక్షలు
ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్ శ్రీ K.S.S. శర్మ గార్కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు... వారు మరెన్నో జన్మదినోత్సవాలు జరుపుకోవాలని కోరుకుంటూ...

శ్రీ K.S.S శర్మ గారు
ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్, అనకాపల్లి
అక్షయ సుబ్రమణ్య కన్‌స్ట్రక్షన్ - అనకాపల్లి
పెంటకోట రామ్‌కుమార్

జన్మదిన శుభాకాంక్షలు
ఆడిట్ రంగంలో మంచి పనితీరుతో అందరి మన్ననలు అందుకుంటున్న మా శ్రేయోభిలాషి శ్రీ K.S.S. శర్మ గార్కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

శ్రీ K.S.S శర్మ గారు
ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్, అనకాపల్లి
G. సుధాకర్
అనకాపల్లి

జన్మదిన శుభాకాంక్షలు
ఆడిట్ రంగంలో చక్కని పనితీరుతో అందరి మన్ననలు అందుకుని, మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న శ్రీ K.S.S. శర్మ గార్కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు

శ్రీ K.S.S. శర్మ గారు
ప్రముఖ ఛార్టెడ్ అకౌంటెంట్, అనకాపల్లి
SRI LATHA TRANSFORMERS
Prop: B.Venkateswara Rao
SRI BALAJI INFRA PROJECTS
Mg. Partner: B.Venkateswara Rao
" An ISO 9001-2015 and BIS Certified Company"
Specialist in: Manufacturing Repairs & Servicing of Power & Distribution Transformers and Erection of Transmission Lines of all Capacities.
INDUSTRIAL PARK, K.N.R. PETA, ANAKAPALLI
చేబోలు జగదీష్ కుటుంబ సభ్యులు
K.N.R. పేట, అనకాపల్లి మండలం

(c) eenadu

తెరపై ఈనాడు

నర్సీపట్నం శ్రీకృష్ణ: ఎ5ఏ1 డి మూవీ, సితారే జమీన్‌పర్, ఆదీ2: కన్నప్ప, ఆదీ3: కుబేర, ఆదీ4: కన్నప్ప, మార్గన్, హనుమాన్, బంగారాజు: మార్గన్, చోడవరం శ్రీసాయిలక్ష్మి: కన్నప్ప, సాయిలక్ష్మి: మార్గన్, పూర్ణ: కుబేర

ముసురుతో నువ్వు పంటకు దెబ్బ

గొలుగొండ: వారం రోజులుగా ముసురుపట్టి కురుస్తున్న వర్షాలకు నువ్వు పంట దెబ్బతిని ప్రమాదముందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొమ్మిక, ఆయిలపాక, జీడి తోటల్లో ఈ ఏడాది అంతర పంటగా మండల వ్యాప్తంగా 500 ఎకరాల్లో నువ్వు సాగు చేస్తున్నారు. ఖరీఫ్‌లో వరి సాగుకు ముందు నువ్వు వేసి దమ్ము సమయంలో కలియదున్నుతున్నారు. పంట చేతికొచ్చే తరుణంలో వర్షం వల్ల మొక్కల వేర్లు కుళ్లిపోవడంతోపాటు గింజ కట్టకుండానే కాయలు డొల్లగా మారుతున్నాయని రైతులు చెబుతున్నారు.

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

పదిరోజులైనా మొలకెత్తని విత్తనాలు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం రాయితీపై ఇచ్చిన ఆర్‌జీఎల్ రకం విత్తనాలు మొలకెత్తడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గాదిరాయి గ్రామానికి చెందిన పెదిరెడ్డి నాయుడు రైతు ఒమ్మలి సచివాలయంలో ఆర్‌జీఎల్ రకం విత్తనాలు సుమారుగా 6 బస్తాలు తీసుకున్నారు. మండలంలోని నారుమడిలో వేసి పదిరోజులు అవుతున్న మొలకలు రావడ్లేదని వాపోతున్నారు. నాసిరకం విత్తనాలు పంపిణీ చేశారని అధికారులు పరిశీలించి ఆదుకోవాలని కోరుతున్నారు.

విత్తనాలు వేసిన నారుమడి

అ ఫీ ఇ ఫీ

ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపీడీఓగా బాలదొర

మాకవరపాలెం, న్యూస్‌టుడే: మండల పరిషత్తు ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపీడీఓగా తామరం పంచాయతీ కార్యదర్శి బాలదొర మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఇక్కడ పనిచేసిన సీతామహాలక్ష్మి చింతపల్లి మండలానికి బదిలీ కాగా.. ఆమె స్థానంలో బాలదొరకు బాధ్యతలు అప్పగించారు.

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడిగా జయచంద్ర

చీడికాడ: ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యుడిగా చీడికాడ మండలం తురువోలు గ్రామానికి చెందిన వైద్యులు ముక్క జయచంద్రనాయుడు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు ఆయన్ను ఎన్టీఆర్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ చంద్రశేఖర్, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రాధిక రెడ్డి, ఏపీఎంసీ చైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు సన్మానించారు.

తాగునీటి ట్యాంకుల శుభ్రత

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: కొత్తమల్లంపేటలో తాగునీటి ట్యాంకులను పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ మంగళవారం శుభ్రం చేయించారు. రామాలయం వీధిలో బాలీ తాగునీటి ట్యాంకుతోపాటు బీసీ కాలనీ, హైస్కూల్ వద్ద నున్న ట్యాంకులను బ్లీచింగ్‌తో కడిగి తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు.

వర్షపు నీరు తొలగింపు

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం పట్టణంలో జలవనరుల శాఖ కార్యాలయం ఎదుట వర్షపు నీటిని సిబ్బంది తొలగించారు. 'అధికారులదే శ్రద్ధ' శీర్షికన సోమవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.

సాగునీటి కాలువల్లో పూడికతీత

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: అమ్మపేట, గాదంపాలెం గ్రామాల పరిధిలోని సాగునీటి కాలువల్లో రైతులు మంగళవారం పూడికతీత పనులు చేపట్టారు. ఆయకట్టు భూములను నీరందక రెండేళ్లుగా ఇబ్బందులు పడుతున్నామని, ఈ పరిస్థితుల్లో శ్రమదానంతో కాలువలను బాగు చేసుకునేందుకు శ్రీకారం చుట్టామని వారు పేర్కొన్నారు.

మొక్కలు నాటి సైన్స్‌పై అవగాహన

రోలుగుంట, న్యూస్‌టుడే: విద్యాబోధనలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరిరావు విద్యార్థుల క్షేత్రస్థాయిలో మొక్కలు నాటించారు. 6నుంచి 9వ తరగతి విద్యార్థులను బృందాలుగా ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించారు. ఈ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

నర్సీపట్నం అర్బన్: శివపురంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వాసవీ వనిత క్లబ్ సభ్యులు నోటు పుస్తకాలు, కాపీరైటింగ్ పుస్తకాలు, అక్షరమాల క్యాలెండర్లు పంపిణీ చేశారు. క్లబ్ ప్రోగ్రాం ప్రతినిధి దేవత అరుణ, పద్మనాభుని రాజి, కేదారలక్ష్మి విజయలక్ష్మి, దాసరి దేవి పాల్గొన్నారు.

చోడవరంలో వైద్యుల దినోత్సవం

చోడవరం, న్యూస్‌టుడే: వైద్యుల దినోత్సవాన్ని చోడవరం పట్టణంలో నిర్వహించారు. వాసవీ క్లబ్, యువజన, మహిళా విభాగాల సారథ్యంలో మంగళవారం ఆనందమయ వాతావరణంలో జరిగింది. డా.కె.జగ్గారావును పట్టణంలోని వైద్యులను శాలువా కప్పి సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. పసుమర్తి లక్ష్మణ్, పెన్నం రాజు, పసుమర్తి మల్లిక్, లక్ష్మణరావు, అర్రెపు శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు

పదేళ్లుగా పడుతూ లేస్తూ..

రాయపురాజుపేట గ్రామంలో ఎర్రిగెడ్డపై కల్వర్టు నిర్మాణానికి దశాబ్దకాలంగా స్థానికులు ఎదురుచూస్తున్నారు. ఎన్ని సార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అదిగో ఇదిగో అంటూ పనులు చేపడతున్నారే కానీ ఎలాంటి పనులు చేయట్లేదని వాపోతున్నారు. గతంలో వైకాపా పాలనలో ప్రభుత్వ విప్ ధర్మశ్రీ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఆగమేఘాలపై భూమి పూజ చేశారు. వైకాపా నాయకుల ఆర్భాటాలపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, చోడవరం

చోడవరం మండలంలో రాయపురాజుపేట గ్రామం వద్ద ఎర్రిగెడ్డ ప్రవహిస్తోంది. ఈ గెడ్డ పై కాజువే నిర్మాణం ఉండేది. రాయపురాజుపేటతో పాటు సీమునాపల్లి, కె.కొటపాడు మండలం చౌడువాడ గ్రామస్థులు చోడవరం చేరుకునేందుకు ఈ మార్గంపైనే ఆధారపడే వారు. ఈ ప్రాంతంలో సాగుచేసిన చెరకును గోవాడ చక్కెర పరిశ్రమకు తరలించేందుకు రాయపురాజుపేట-అంబేరుపురం రహదారి ఎంతగానో ఉపయోగకరంగా ఉండేది. 2017లో ఎర్రిగెడ్డ పై కల్వర్టు వర్షాలకు కొట్టుకుపోయింది. తదనంతర కాలంలో తాత్కాలిక డైవర్షన్ పేరిట గొట్టాలు వేశారు. కొంత కాలానికి అదీ ధ్వంసమైంది. అప్పటి నుంచి పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఇక్కడ ఎలాంటి పనులు చేయలేదు.

కల్వర్టు లేక ప్రజలందరూ వెంకన్నపాలెం మీదుగా చుట్టూ తిరిగి రాకపోకలు సాగిస్తూ అవస్థలు పడుతున్నారు. 2023 ఆగస్టులో అప్పటి ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ రాయపురాజుపేట - అంబేరుపురం రహదారి నవీకరణ పేరిట భూమి పూజ చేశారు. ఏపీ.ఐ.ఎం నిధులు రూ.83.80 లక్షలు విడుదలయ్యాయని, పనులు చేపట్టేందుకు ఎవరూ రాలేదని చెబుతున్నారు.

కట్టిన కల్వర్టు కూలడంతో ఎర్రిగెడ్డ ఇలా..

ఎర్రిగెడ్డ పై కల్వర్టు ఉండే ప్రాంతమిదే..

ఆమోదముపైనే..: మా గ్రామానికి ఎర్రిగెడ్డపై కల్వర్టు నిర్మించి రహదారిని అభివృద్ధి చేస్తామంటూ వైకాపా హయాంలో అప్పటి ఎమ్మెల్యే ఆమోదముద్రతో శంకుస్థాపన చేశారు. కానీ నిధులు రాకపోవడంతో పనులు ప్రారంభించలేదు. కల్వర్టు కాలి పదేళ్లు దాటినా ఎలాంటి చర్యలు తీసుకోలేదంటే ఈ సమస్య పరిష్కారానికి నేతల చిత్తశుద్ధి ఏంటో అర్థం చేసుకోవచ్చు. నేను సర్పంచిగా ఉన్నప్పుడు కొందరి సహకారంతో రూ.70వేల వ్యయంతో సిమెంట్ గొట్టాలతో దారి ఏర్పాటు చేశాం. భారీ వర్షాలకు గొట్టాలు కొట్టుకుపోయాయి. శాశ్వత ప్రాతిపదికన కల్వర్టు నిర్మాణం జరగాలి. – బొడ్డేడ రామునాయుడు, సర్పంచి, రాయపురాజుపేట, చోడవరం మండలం

అంగన్‌వాడీల్లో అక్రమాలకు అడ్డుకట్ట

నర్సీపట్నం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో అక్రమాలను పూర్తిగా తెరదించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. కేంద్రాల్లో సరకులు పక్కదారి పట్టకుండా చెక్ పెట్టేందుకు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం 'పోషణ్ ట్రాకర్' పేరిట యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీని ద్వారా ముఖ హాజరు తప్పనిసరి చేశారు. ఇప్పుడు దీనిని శతశాతం పక్కాగా అమలు చేయాలంటూ తాజాగా ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో కార్యకర్తలంతా మరింత జాగ్రత్త తీసుకుంటున్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారానికి రూ.కోట్లలో ఖర్చవుతోంది. గతంలో వైకాపా ప్రభుత్వం రూపొందించిన యాప్ లోపభూయిష్టం కావడంతో సరకులు దారి పట్టేవి. వీటిని పక్కాగా అందించాలనే ఉద్దేశంతో కూటమి సర్కారు కేంద్రాలకు వచ్చే వారి నిమిత్తం బాల సంజీవని యాప్ 2.0 తీసుకువచ్చింది. కార్యకర్తలంతా దీనిపై శిక్షణ పొందారు. రోజూ ఉదయం, సాయంత్రం ముఖ హాజరు తీసుకునేలా ఏర్పాట్లు చేసింది. ఎంతమంది కేంద్రాలకు వచ్చారో ఫొటోలు తీసి అప్ లోడ్ చేస్తున్నారు.

ఉన్నతాధికారుల పర్యవేక్షణకు వీలుగా..

కేంద్రాల్లో ఇప్పుడు పోషకాహార పంపిణీపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల యాప్‌లతో ఉన్నతాధికారుల నిఘా పక్కగా ఏర్పడింది. ఏ చిన్న తేడా చోటుచేసుకున్నా మరు క్షణం అధికారుల దృష్టికి వెళ్లేలా ఇది దోహదపడుతున్నాయి. దీని ద్వారా గర్భిణులు, బాలింతలకు పోషకాహారం ఏ మేరకు సరఫరా అవుతుందో ప్రతీ ఒక్కరు సులువుగా గుర్తించగలుగుతారు. మధ్యాహ్నం భోజనం వడ్డించే సమయంలోనూ ఫొటోలు తీసి నమోదు చేయాల్సి ఉంది. జులై ఒకటో తేదీ నుంచి పోషణ్ ట్రాకర్ యాప్ మరింత పక్కాగా పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీనిపై ఇప్పటి నుంచే అన్నీ పద్ధతిగా కొనసాగేలా చర్యలు తీసుకుంటున్నారని జిల్లా ఐసీడీఎస్ పీడీ కార్యాలయం నోడల్ అధికారి సువర్ణ తెలిపారు.

వానొస్తే బురదమయం

ఇటు మైదానం, అటు మన్యం వాసులు రాకపోకలు సాగించే ఎ.ఎల్.పురం ఆర్టీసీ బస్టాండు ఆవరణ వర్షం పడితే చిత్తడిగా మారుతోంది. ఇక్కడి నుంచి అల్లూరి జిల్లా పాడేరు, చింతపల్లి, కొయ్యూరు, రాజవొమ్మంగి, రంపచోడవరం, మారేడుమిల్లితోపాటు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏలేశ్వరం, రాజమహేంద్రవరం, కాకినాడ ప్రాంతాలకు బస్సులు వెళ్తుంటాయి. వర్షం పడితే బస్టాండు ఆవరణ చిత్తడిగా మారి ప్రయాణికులు బస్సెక్కే క్రమంలో జారి పడిపోతున్నారు. బస్టాండు ఆవరణను సీసీ రోడ్డుగా అభివృద్ధి చేసేందుకు కొలతలు తీసి ఏడాదవుతున్నా ఇప్పటికీ అతీగతిలేదు. ఆర్టీసీ అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గొలుగొండ

ఎ.ఎల్.పురం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో బురద

సన్మార్గంలో నడిపించాలి: అయ్యన్న

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: రేపటి పౌరులు సన్మార్గంలో నడిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సభాపతి అయ్యన్నపాత్రుడు సూచించారు. పదవీ విరమణ చేసిన జి.ఎస్.రవిశంకర్ కుమార్ (బాబి) సన్మాన కార్యక్రమం మంగళవారం రాత్రి ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటైంది. ముఖ్య అతిథిగా హాజరైన అయ్యన్న మాట్లాడుతూ ఒకప్పుడు ఉపాధ్యాయుడికి గ్రామాల్లో అత్యంత గౌరవం లభించేందని గుర్తు చేశారు. అభివృద్ధి విషయంలో ఉపాధ్యాయులు స్వేచ్ఛగా సలహాలు ఇవ్వొచ్చన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ అసెంబ్లీలో మాట్లాడలేకపోయినా.. ఎమ్మెల్యేల ద్వారా ప్రస్తావింపజేయగలనన్నారు. ప్రజాధనాన్ని కొన్ని సంక్షేమ పథకాల కంటే పంటలకు గిట్టుబాటు ధరలు ఇప్పించేందుకు, ప్రాజెక్టుల నిర్మాణాలకు, వైద్యరంగానికి ఎక్కువగా ఖర్చుచేస్తే బాగుంటుందనేది తన వ్యక్తిగత అభిప్రాయమని పేర్కొన్నారు. పట్నాలో ఒక ఎమ్మెల్యే రూ.15 లక్షలకు మించి ఖర్చు చేయడం లేదన్నారు. ఇక్కడ రూ.కోట్లు కుమ్మరిస్తున్న పరిస్థితి కనిపిస్తోందన్నారు. కళారంగంలో, ఆకట్టుకునే రచనల్లో, సేవా కార్యక్రమాల్లో బాబి మాస్టారు ఆదర్శంగా నిలిచారని అభినందించారు. కౌన్సిలర్లు చింతకాయల పద్మావతి, రాజేశ్, జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డీజీనాథ్, ఎంఈవోలు తలుపులు, నాగేంద్ర పాల్గొన్నారు.

సమావేశంలో ప్రసంగిస్తున్న అయ్యన్నపాత్రుడు

డాక్టర్ మారుతీకృష్ణను సత్కరిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

వైద్యులకు సత్కారం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్‌లో సభ్యత్వం ఉన్న 15 మంది వైద్యులను జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని క్లబ్ సభ్యులు మంగళవారం సత్కరించారు. వైద్యులు అధికారి గోపాలరావు, మారుతీకృష్ణ, నళినీప్రసాద్ తదితరులు సత్కారం పొందినవారిలో ఉన్నారు. క్లబ్ సభ్యులు కోన సతీష్, రామారావు, శర్మ తదితరులు పాల్గొన్నారు.

సర్వేకు స్పందించారు!

రావికమతం, న్యూస్‌టుడే: మండలంలోని మేజరు పంచాయతీ మేడివాడలోని 70శాతం మంది ప్రజలు క్లాప్ మిత్రలు చెత్త సేకరణకు ఇళ్ల వద్దకు రాలేదని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ఐవీఆర్‌ఎస్ సర్వేలో తెలియజేసినట్లు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిషత్ సీఈవో నారాయణమూర్తి తెలిపారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన మేడివాడ గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. వీధుల్లో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్పంచి వజ్రపు లీలా వెంకటరత్నం, ఎంపీడీవో వెంకన్నబాబు, ఈవోపీఆర్డీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఈవో నారాయణమూర్తి

తొలి అడుగులో అందరూ భాగస్వాములు కావాలి

www.JANAKULA.IN

దేవరాపల్లి, కె.కోటపాడు, చీడికాడ, న్యూస్‌టుడే: కూటమి ఏడాది పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ ఫలాల గురించి తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి తెలపాలని తెదేపా శ్రేణులకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సూచించారు. నేటి నుంచి గ్రామంలోని ప్రతీ బూత్‌లో ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణపై కె.కోటపాడు మండలాల క్లస్టరు, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులతో ఆయన మంగళవారం సమావేశమయ్యారు. పార్టీ ఆదేశాలకు కట్టుబడి పని చేయని వారిని సస్పెండు చేస్తానని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకుడు దాసు, దేవరాపల్లి మండల తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు. చీడికాడ మండల కేంద్రంలోని కల్యాణ మండపంలో పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

దేవరాపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

నేడు కంటి వైద్య శిబిరం

మాకవరపాలెం: స్థానిక యూనియన్ బ్యాంక్ వద్ద శంకర్ ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం కంటి వైద్య శిబిరం జరగనుంది. కంటి సంబంధ సమస్యలతో బాధపడే వారు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరానికి హాజరై పరీక్ష చేయించుకోవచ్చు.

చోడవరం: చోడవరం పట్టణంలో జవహర్ క్లబ్ ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు క్లబ్ అధ్యక్షుడు పోతల ప్రకాష్ ఓ ప్రకటనలో తెలిపారు.

నాతవరం, న్యూస్‌టుడే: సామాజిక సేవలో భాగంగా సరుగుడు, సుందరకోట పంచాయతీల్లో లేటరైట్ గుత్తేదారులు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. సోమవారం సిరిపురంలో, మంగళవారం సుందరకోటలో ఈ శిబిరాలు జరిగాయి.

ఆదరణ ఆశ్రమం ప్రారంభం

చోడవరం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ పెద్దలను గౌరవించాలని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు అన్నారు. ముఖ్యంగా వయసు పైబడిన వారి పట్ల దయతో మెలగాలని చెప్పారు. మండలంలోని వెంకన్న పాలెం గ్రామంలో ఆదరణ ఆశ్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఆశ్రమంలో 50 మంది వరకు ఉండేలా ఏర్పాట్లు చేస్తామని నిర్వాహకులు కింగ్ డమ్ పీస్ కార్యదర్శి రాజశేఖర్ తెలిపారు.

చోడవరం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేసి పదవీ విరమణ చేసిన కోటేశ్వరరావుకు వీడ్కోలు సత్కార సభ మంగళవారం జరిగింది. ఈ సత్కార సభకు ఎమ్మెల్యే రాజు ముఖ్యఅతిథిగా హాజరై కోటేశ్వరరావు అందించిన విద్యా సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, సకురు కోటేశ్వరరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ముఠా కార్మికులు సమ్మెను విజయవంతం చేయండి

రావికమతం, న్యూస్‌టుడే: ముఠా కార్మికులకు సమగ్ర చట్టం తేవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీఐటీయూ మండల కార్యదర్శి వజ్రపు సత్యవతి అన్నారు. మంగళవారం రావికమతంలో ముఠా కార్మికుల దేశ వ్యాప్త సమ్మెకు సంబంధించి గోడ పత్రికను ఆవిష్కరించారు. సమ్మెలో ముఠా కార్మికులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని సత్యవతి కోరారు.

సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి చెప్పారు. వాలంటీర్లు లేకపోయినా తొలిరోజే 98 శాతం మందికి పంపిణీ జరుగుతోందన్నారు. నర్సీపట్నం పురపాలక సంఘం పరిధిలో 6,964 మందికి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా మంగళవారం సాయంత్రానికి 6,478 మందికి పంపిణీ చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

చోడవరం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా కింద మంగళవారం సాయంత్రం నాటికి 40,828 మందికి సామాజిక పింఛను కింద రూ.17.31 కోట్లు నగదును అందజేసినట్లు స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు తెలిపారు. చోడవరం, గోవాడ గ్రామాలలో తెలుగు రైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడుతో కలిసి ఎమ్మెల్యే పింఛను అందజేశారు.

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: గొలుగొండ మండల వ్యాప్తంగా పలుచోట్ల వేకువ జాము నుంచి తెరిపిలేకుండా వర్షం కురిసింది. సచివాలయ సిబ్బంది వర్షంలో తడుస్తూనే ఇంటింటికి వెళ్లి పింఛను సొమ్ము పంపిణీ చేశారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న పద్మావతి


పింఛనుదారుకు నమస్కారం చేస్తున్న ఎమ్మెల్యే రాజు, మల్లునాయుడు

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743, చోడవరం - 80085 74732, మాడుగుల - 80085 74740 చీడికాడ - 80085 74742

గొలుగొండ, న్యూస్‌టుడే: గుజ్జుమానుపాకల వద్ద బొడ్డేరులో ఇసుక తవ్వకాల వల్ల వంతెన పునాదులు దెబ్బతింటున్నాయి. – శ్రీనివాసరావు, సామాజిక కార్యకర్త, ★ ఈ విషయం మా దృష్టికి వచ్చింది. వంతెనకు సమీపంలో ఇసుక తవ్వకాలు జరపకుండా చర్యలు తీసుకుంటాం. – ప్రసాదరావు, జేఈ, ర.భ.శా.

నాతవరం, న్యూస్‌టుడే: నర్సీపట్నం - తుని రహదారిలో బెన్నవరం మలుపు వద్ద సోలార్ సిగ్నల్ లైట్ వెలగడం లేదు. రాత్రి వేళ వాహన చోదకులు మలుపులో ప్రమాదాలకు గురవుతున్నారు. – లాలం వెంకటరమణ, ములగపూడి ★ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. – భీమరాజు, ఎస్సై, నాతవరం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: స్థానిక 8, 9 వార్డుల్లో కుక్కల బెడద అధికంగా ఉంది. ఇళ్లల్లోని చొరబడి చెప్పులను కొరికేస్తున్నాయి. – రుత్తల సత్యనారాయణ, నర్సీపట్నం, ★ కుక్కల సంతతి పెరగకుండా వాటికి శస్త్రచికిత్స చేయిస్తున్నాం. – చిట్టిబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

★ చోద్యం నుంచి కృష్ణదేవిపేట వెళ్లే రహదారిలో గుజ్జుమానుపాకల వద్ద కల్వర్టు అప్రోచ్ దెబ్బతిని గోతులు పడ్డాయి. 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికన గత నెల 28న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన ర.భ.శా. అధికారులు గోతులు పూడ్పించి సమస్యను పరిష్కరించారు. – న్యూస్‌టుడే, గొలుగొండ

విద్యాసామగ్రి వితరణ

రోలుగుంట: మండలంలోని కొండపాలెం ప్రాథమిక పాఠశాలలో 30న ప్రధానోపాధ్యాయుడిగా ఉద్యోగ విరమణ చేసిన ఈశ్వరప్రసాద్ తన పదవీ విరమణకు గుర్తుగా విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశారు. ఈ మేరకు 1నుంచి 5వ తరగతి వరకూ అదే పాఠశాలలో చదువుతున్న సుమారు 40మంది విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు తదితర ఉపకరణాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాము, జ్యోతి పాల్గొన్నారు.

107 కేజీల గంజాయి పట్టివేత

చోడవరం గ్రామీణ, న్యూస్‌టుడే: కారులో మన్యం ప్రాంతం నుంచి గంజాయి తరలిస్తుండగా చోడవరం పోలీసులు పట్టుకున్నారు. ఏఎస్సై నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. గంజాయి రవాణాపై ముందస్తు సమాచారంతో చోడవరం మండలం గౌరీపట్నం కూడలిలో వాహనాలు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో వడ్డాది నుంచి చోడవరం వైపు వస్తున్న కారులోని ఇద్దరు దిగి పారిపోతుండగా వారిని అరెస్టు చేశారు. నిందితులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన జితేంద్ర, వహిద్ అహ్మద్‌గా తెలిపారు. వీరి నుంచి 107 కేజీల గంజాయి, కారు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

పట్టుబడిన సరకుతో పోలీసులు

ఘనంగా ఏఐఐఈఏ వ్యవస్థాపక దినోత్సవం

చోడవరం, న్యూస్‌టుడే: జీవిత బీమా ఉద్యోగుల సంఘం ఆల్ ఇండియా ఎంప్లాయిస్ అసోసియేషన్(ఏఐఐఈఏ) 75వ వ్యవస్థాపక దినోత్సవం స్థానిక జీవిత బీమా సంస్థ కార్యాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించారు. ముందుగా సంఘ పతకాన్ని సంఘ అధ్యక్షుడు అప్పారావు ఆవిష్కరించారు.

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం కార్యాలయం వద్ద పతాకాన్ని ఎగురవేశారు. నాయకులు వరప్రసాద్, కామేశ్వరి, పడాల్, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

చోడవరంలో వేడుకల్లో ఏఐఐఈఏ ప్రతినిధులు

డెంగీ జ్వరాల నియంత్రణపై ర్యాలీ

నాతవరం, న్యూస్‌టుడే: డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా నాతవరంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు మంగళవారం ర్యాలీ నిర్వహించారు. డెంగీ జ్వరాలు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వైద్యాధికారి రవితేజ, సిబ్బంది రమణ, అప్పారావు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పండగల సందడి

చీడికాడ, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం గ్రామ దేవత పండగ సందడి నెలకొంది. తురువోలు, బైలపూడిలో పరదేశమ్మతల్లి పండగ నిర్వహించారు. అమ్మవారికి భక్తులు పెద్దఎత్తున పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

పెందుర్తి

తెరపై ఈనాడు
పెందుర్తి, న్యూస్‌టుడే
లక్ష్మీకాంత్ స్క్రీన్-1 - **కుబేర**
స్క్రీన్-2 - **కన్నప్ప**

చురుగ్గా పాలిటెక్నిక్ ఐచ్ఛికాల నమోదు

పెందుర్తి, న్యూస్‌టుడే: పాలిసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఐచ్ఛికాల నమోదు ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. మంగళవారం 30మంది అభ్యర్థులు పాల్గొన్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.చంద్రశేఖర్ తెలిపారు. మూడో తేదీ వరకు ఐచ్ఛికాల నమోదు జరుగుతుందన్నారు. కళాశాలలో హెల్ప్‌లైన్ సెంటర్ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న ఉచిత సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్టీసీ టికెట్ ఛార్జీలు 10 శాతం తగ్గింపు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖపట్నం నుంచి విజయవాడ, హైదరాబాద్, రాజమహేంద్రవరం, అమలాపురం వెళ్లే అమరావతి, ఇంద్ర, నైట్‌రైడర్ శీతల బస్సుల్లో టికెట్ ఛార్జీలు 10 శాతం తగ్గించినట్టు ఆర్‌ఎం బి.అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సంస్థ అధికారులు, సూపర్‌వైజర్లతో సమావేశమయ్యారు. గిరి ప్రదక్షిణ భక్తుల తరలింపునకు అవసరమైన బస్సుల్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో చీఫ్ మెకానికల్ ఇంజినీర్ కె.రాజశేఖర్, డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ కె.పద్మావతి, డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సాయినగర్ కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. –బి.కనకరాజు, సబ్బవరం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –చైతన్య, ఈవోపీఆర్డీ, సబ్బవరం
?: సబ్బవరం కోమటి వీధిలో వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద అధికంగా ఉంది. –పి.వెంకటరావు, సబ్బవరం ✓: వెంటనే పరిశీలించి వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. –వై.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: కృష్ణరాయపురం ప్రధాన రహదారిలో ఏర్పడిన గోతులకు మరమ్మతులు చేపట్టాలి. –నీలకంఠరావు, కృష్ణరాయపురం ✓: ఇంజినీరింగు విభాగం అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరిస్తాం. –హేమవతి, జోనల్ కమిషనర్

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ లుపిన్ పార్కు నుంచి శ్మశానవాటికకు వెళ్లే మార్గంలో ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలు, పేరుకుపోయిన వ్యర్థాల కారణంగా స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. –సంతోష్, స్థానికుడు ✓: మీ ప్రాంతంలో వెంటనే శుభ్రత చర్యలు చేపడతాం. –మురళీధర్ పట్నాయక్, పంచాయతీ కార్యదర్శి, పరవాడ

అధ్వాన దారులు..రాకపోకలకు ఇక్కట్లు

ఫోకస్

పరవాడ, న్యూస్‌టుడే

పరవాడ మండలంలోని పలు గ్రామాల రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలురోడ్లు చిత్తడిగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బొట్టవానిపాలెం-రేఖవానిపాలెం మార్గంలో గొల్లగరువు వద్ద రోడ్డు బురదమయంగా మారి వాహనచోదకులు, పాదచారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. లంకెలపాలెం-అసకపల్లి ప్రధాన రహదారితో పాటు మెట్టపాలెం-పాతరాజానపాలెం రోడ్డు, వాడచీపురుపల్లి-వెంకటాపురం రోడ్డు, పెద్దస్వయంభూవరం నుంచి మూలస్వయంభూవరం మీదుగా సోమునాయుడుపాలెం వెళ్లే రోడ్లు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారాయి. కురుస్తున్న వర్షాలకు గుంతల్లో నీరు చేరడంతో లోతు తెలియక వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. రాత్రి వేళ ఈ సమస్య మరింత అధికంగా ఉండడంతో ప్రయాణికులు హడలిపోతున్నారు. గత ప్రభుత్వం కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో వీటికి ఈ దుస్థితి ఏర్పడిందని పరిసర గ్రామాల ప్రజలు వాపోతున్నారు. తరచూ వాహనాలు మొరాయిస్తున్నాయని ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి శిథిల రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

మెట్టపాలెం-పాతరాజానపాలెం రోడ్డు ఇలా..

రావాడ పంచాయతీ గొల్లగరువు గ్రామం వద్ద..

అసకపల్లి-లంకెలపాలెం మార్గంలో..

సబ్బవరం, న్యూస్‌టుడే: సుమారు 12 కిలోమీటర్ల అసకపల్లి-లంకెలపాలెం మార్గంలో అడుగడుగునా గుంతలు ఏర్పడడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సబ్బవరం ప్రాంతానికి చెందినవారు లంకెలపాలెం వెళ్లాలంటే ఇదొక్కటే మార్గం. ఈ మార్గంలో అసకపల్లి, ఎరుకునాయుడుపాలెం, పెదముషిడివాడ, లంకెలపాలెం మీదుగా ఆయా ప్రాంతాల రైతులు రోజూ కూరగాయలు తీసుకెళ్తుంటారు. పరవాడ ఫార్మాసిటీ, ఎన్టీపీసీలలో పనిచేసే సబ్బవరం ప్రాంత ఉద్యోగులంతా ఈ మార్గంలోనే రాకపోకలు చేస్తారు. ఈ రోడ్డుకు కనీస మరమ్మతులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు.

పైడివాడ గ్రామ సమీపంలో..

ఎన్‌క్లోజర్ల సుందరీకరణపై దృష్టి

ఎండాడ, న్యూస్‌టుడే: జూ సందర్శకులకు వీక్షణ అనుభవం కలిగించేందుకు జంతువులు, పక్షుల ఎన్‌క్లోజర్ల వద్ద సుందరీకరణకు ప్రాధాన్యమివ్వాలని అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ రాహుల్‌పాండే అన్నారు. మంగళవారం జూలో పర్యటించిన ఆయన పలు ఎన్‌క్లోజర్ల నిర్మాణ పనులు, తదితరాలను పరిశీలించారు. అంతరించిపోతున్న జంతువుల సంతానోత్పత్తి విషయంలో వైద్యాధికారుల పనితీరును అభినందించారు. జూలో చేస్తున్న అభివృద్ధి పనులు, సందర్శకుల వీక్షణకు కల్పిస్తున్న సౌకర్యాలు, జంతువుల దత్తత, భవిష్యత్తు ప్రాజెక్టులను అటవీ సంరక్షణాధికారి మొహమ్మద్‌దివాన్‌మైదీన్, క్యూరేటర్ జి.మంగమ్మ ఆయనకు వివరించారు. అడవి పిల్లులు, ఎలుగుబంట్లు, తదితర వాటి ఎన్‌క్లోజర్ల సుందరీకరణకు అవసరమైన నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎన్‌క్లోజర్ల వద్ద అధికారులతో మాట్లాడుతున్న సీసీఎఫ్ రాహుల్‌పాండే

కుట్టు శిక్షణ శిబిరం నిర్వహణ తీరుపై ఆరా..

సరిపల్లి (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం సరిపల్లి గ్రామంలో కొనసాగుతున్న కుట్టు శిక్షణ శిబిరాన్ని మండల పరిషత్ పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు మంగళవారం తనిఖీ చేశారు. శిక్షణకు వస్తున్న మహిళల హాజరు పట్టీలను పరిశీలించారు. సుమారు పదిహేను కుట్టు మిషన్లు మరమ్మతులకు గురైనట్లు పలువురు ఆయన దృష్టికి తీసుకురాగా.. వెంటనే బీసీ కార్పొరేషన్ ప్రతినిధులతో ఫోన్‌లో మాట్లాడారు. తక్షణమే వాటికి మరమ్మతులు చేయించాలని ఆదేశించారు.

అసకపల్లి బంగారమ్మ తల్లికి జేజేలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అసకపల్లి గ్రామదేవత బంగారమ్మ పండగ మంగళవారం ఘనంగా జరిగింది. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక నాయకులు కాపుశెట్టి శేషుబాబు, నీలవేణి తదితరులు దర్శించుకున్నారు.

ఘనంగా జీఎస్టీ దినోత్సవం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జీఎస్టీ దినోత్సవాన్ని ప్రిన్సిపల్ బి.సీతాలక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. జీఎస్టీ వల్ల ప్రయోజనాలను కామర్స్ విభాగాధిపతి ఎం.గోవిందరావు విద్యార్థులకు వివరించారు. ఈసందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

దేవీపురంలో ప్రత్యేక పూజలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం దేవీపురంలో జరుగుతున్న వారాహి నవరాత్రుల్లో భాగంగా మంగళవారం అమ్మవారి ఎదుట శ్రీచక్ర ఆకారంలో సిరిజ్యోతులు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రుద్రసహిత వారాహి హోమం నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు.

వామనావతారంలో జగన్నాథుడు

చింతలగ్రహారం(వేపగుంట), న్యూస్‌టుడే: చింతలగ్రహారం కృష్ణాలయంలో జరుగుతున్న జగన్నాథస్వామి రథోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారు వామనావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి వర్షం కురుస్తున్నప్పటికీ భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. రాత్రి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

సరకుల లోడులో రికార్డు

పెదగంట్యాడ: ఆధునిక ఓడరేవుల్లో ఒకటైన అదానీ గంగవరం పోర్టు మంగళవారం తీర ప్రాంత సరకు నిర్వహణలో సరికొత్త రికార్డును నమోదు చేసుకుందని పోర్టు వర్గాలు తెలిపాయి. పోర్టులో ఎంవీస్టార్ నౌకలో 24 గంటల్లో 61,317 మెట్రిక్ టన్నుల సరకును లోడుచేయడం ద్వారా రికార్డు సృష్టించిందన్నారు. జనవరిలో 57వేల మెట్రిక్ టన్నుల రికార్డును అధిగమించిందన్నారు. ఉద్యోగ బృందం సమష్టి కృషికి ఇది నిదర్శనమని సంబంధిత వర్గాలు కొనియాడాయి.

మర్యాదపూర్వక కలయిక

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్‌ను జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు మంగళవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. 95, 97వార్డుల నాయకులు చిక్కాల సతీశ్, దుర్గాప్రసాద్, కె.వి.సంతోష్, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: స్థానిక ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. డీన్ రమాదేవి, ప్రధానోపాధ్యాయిని కవిత ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు వైద్యుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు, వారి సేవల ప్రాధాన్యతను ఉపాధ్యాయులు వివరించారు.

డాక్టర్ల వేషధారణలో ఉన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

అఖిల భారత సమ్మె విజయవంతానికి పిలుపు

మాట్లాడుతున్న సిటూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9న సిటూ ఆధ్వర్యంలో జరగనున్న అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని సిటూ జిల్లా అధ్యక్షుడు కె.ఎం.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సమ్మెకు కార్మికులను సమాయత్తం చేసే కార్యక్రమంలో భాగంగా నాయుడుతోటలోని ఓ కల్యాణమండపంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిటూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.వెంకటరెడ్డి, కార్యదర్శి బి.జగన్, గోపాలపట్నం జోన్‌కమిటీ అధ్యక్షుడు జె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే

పరవాడ, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. ప్రభుత్వం రాయితీపై అందిస్తోన్న వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గ స్థాయిలో పరవాడ రైతు సేవా కేంద్రం(ఆర్ఎస్‌కే) వద్ద మంగళవారం ఆయన ప్రారంభించి ప్రసంగించారు. అధికారులు రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందించాలని సూచించారు. అనంతరం పలువురికి వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, వ్యవసాయశాఖ ఏడీఏ సీహెచ్ సుబ్రహ్మణ్యం, పరవాడ, సబ్బవరం, పెందుర్తి మండలాల వ్యవసాయాధికారులు రమాదేవి, సత్యనారాయణ, చంద్రావతి, సర్పంచులు సిరిపురపు అప్పలనాయుడు, మోటూరు సన్యాసినాయుడు, కూటమి నాయకులు చింతకాయల ముత్యాలు, వియ్యపు చిన్నా, వర్రి పరదేశినాయుడు, వెన్నెల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వరి విత్తనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, స్థానిక నాయకులు

ఉత్సాహంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం చురుగ్గా సాగింది. ఉదయం 7గంటల నుంచే సిబ్బంది ఇంటింటికీ వెళ్లి వర్షాన్ని సైతం లెక్క చేయకుండా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. పరవాడ భూలోకమాంబ ఆలయ సమీపంలో పలువురు లబ్ధిదారుల ఇళ్లకు ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. పరవాడ మండల పరిషత్తు కూడలికి సమీపంలో ఉన్న పలువురి ఇళ్లకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే, పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అందజేశారు. మండల వ్యాప్తంగా 95శాతం పంపిణీ ప్రక్రియ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్‌నాయుడు, ఈవోపీఆర్డీ ధర్మారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో 8020 మంది లబ్ధిదారులు ఉండగా 7744 మందికి పంపిణీ చేశామని, ఆ మేరకు ఈ ప్రక్రియ 96.38 శాతం పూర్తయినట్లు ఎంపీడీవో పి.ప[illegible] లెక్క చేయకుండా అధికారులంతా సహకరించారన్నారు. ఎంపీడీవో ఉదయం 6గంటలకు సబ్బవరం మండలంలోని వంగలి గ్రామంలో పలువురికి పింఛన్లు పంపిణీ చేశారు. మిగిలిన లబ్ధిదారులకు బుధవారం అందజేస్తామన్నారు.

www.JANAKULA.IN

వేపగుంట, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోన్-8 పరిధిలో 93 శాతం పింఛన్లు పంపిణీ జరిగింది. జోన్ పరిధిలో 16490 మంది పింఛనుదారులు ఉండగా 15341 మందికి అందజేశారు. ఈ ప్రక్రియ కోసం ఈ జోన్‌కు రూ.7.31 కోట్లు మంజూరుగా కాగా ఒక్కరోజులోనే 89 నుంచి 98వ వార్డుల పరిధిలోని పింఛనుదారులకు రూ.6.78 కోట్లు అందజేసినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం విజయవంతంగా జరిగింది. తొమ్మిది గ్రామ సచివాలయాల పరిధిలోని 15 పంచాయతీల్లో 4145 మంది లబ్ధిదారులకుగాను 3923 మందికి పంపిణీ చేయగా..94.64 శాతం నమోదైనట్లు ఎంపీడీవో అప్పలరాజు వివరించారు. ఆయన వి.జుత్తాడ గ్రామంలో చేపట్టిన పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. రాంపురంలో జడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు పింఛన్లు పంపిణీ చేశారు.

పరవాడలో పింఛను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ

లబ్ధిదారునికి పింఛను సొమ్ము అందజేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

‘ఆర్క’ సామాజిక సేవలు ఆదర్శనీయం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: సామాజిక సేవలో ఆర్క ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయమని పలువురు వక్తలు కొనియాడారు. మంగళవారం దయాల్‌నగర్‌లో ఆర్క ఫౌండేషన్ 4వ వార్షికోత్సవం పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అవయవ దాతల సంఘం అధ్యక్షురాలు సీతామహాలక్ష్మి, డిప్యూటీ మేయర్ గోవిందరాజు, మాజీ ఎమ్మెల్యేలు గురుమూర్తిరెడ్డి, నాగిరెడ్డి, ఎమ్మెల్యే గణబాబు కుమారుడు మౌర్యసింహ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ షాలిని, డాక్టర్ కార్తిక్, ఆర్క ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి సేవా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ఫౌండేషన్ వార్షికోత్సవంలో చిన్నారుల సాంస్కృతిక వేడుక

వేర్వేరు కేసుల్లో ముగ్గురి అరెస్టు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన వేర్వేరు చోరీ కేసుల్లో ముగ్గురిని అరెస్టు చేసి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు నేర విభాగం ఏసీపీ డి.లక్ష్మణరావు తెలిపారు. ఆ వివరాలివీ.. చినముషిడివాడ శాంతినగరం ప్రాంతానికి చెందిన మండా జయేశ్వరి పోర్టులో ఆటోడ్రైవర్‌గా పని చేస్తుంటారు. ఆమె ప్రతిరోజూ నరవ శ్రీను అనే వ్యక్తి ఆటోలో ఉద్యోగానికి వెళ్లి వస్తుంటారు. ఈ క్రమంలో మే 12వ తేదీ సాయంత్రం కార్యాలయం నుంచి ఇంటికి ఆటోలో వస్తుండగా మార్గమధ్యలో ఓ యువతి అదే ఆటో ఎక్కింది. చినముషిడివాడ రాగానే జయేశ్వరి ఆటో దిగి ఇంటికెళ్లాక హ్యాండ్ బ్యాగ్ చూసుకోగా పర్సు, రూ.50వేల నగదు మాయమైనట్లు గుర్తించి ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆరా తీయగా.. కొత్తవలస మండలం ముషిరాం గ్రామానికి చెందిన మాకిరెడ్డి గణేశ్వరి అలియాస్ గని (19) నిందితురాలిగా గుర్తించి ఆమెను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

★ తన ఇంటి వద్ద నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనం చోరీ గురైనట్లు రాంపురం గ్రామానికి చెందిన కర్రి హేమంత్ మే 14న తేదీన ఫిర్యాదు చేశారు. ఈ కేసులో కొత్తవలస సమీప 202 కాలనీకి చెందిన గంటా ఏలేసు(29), మర్రి సతీశ్(27)లను నిందితులుగా గుర్తించి పోలీసులు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి ద్విచక్ర వాహనం, రూ.46వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో ప్రతిభ చూపిన వెస్ట్ సబ్ డివిజన్ నేర విభాగం సీఐ ఎన్.శ్రీనివాసరావు, ఎస్ఐ డి.సూరిబాబు, ఏఎస్ఐ కె.శ్రీనివాసరావు, హెచ్‌సీ జి.నాగరాజు, మహిళా హెచ్‌సీ టి.పద్మజ, ఇతర సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

వుడా భూముల్లో మొక్కలు వేసుకుంటే అభ్యంతరమెందుకు?

వేపగుంట, న్యూస్‌టుడే: తమ ఆధీనంలో ఉన్న భూముల్లో మొక్కలు వేసుకుంటే అడ్డు చెప్పడానికి మీరెవరంటూ వుడా భూపరిరక్షణ దళం సిబ్బందిని రైతులు ప్రశ్నించారు. వివాదాస్పద 144 ఎకరాల వుడా స్థలాల్లో రైతులు మంగళవారం మూకుమ్మడిగా యూకలిప్టస్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. జీవీఎంసీ జిల్లా స్థలాలను యోగా కార్యక్రమానికి వచ్చే వాహనాల పార్కింగ్ కోసమంటూ వీఎంఆర్డీఏ అధికారులు సుమారు 30 ఎకరాల మేర చదును చేయించినా.. ఆ పని కోసం వినియోగించలేదు. ఆ స్థలాలు చదును చేసి ఉండడం, ప్రస్తుతం వర్షాలు పడుతుండటంతో రైతులు మొక్కలు నాటే ప్రక్రియ చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న వుడా భూపరిరక్షణ దళ సిబ్బంది అక్కడకు చేరుకుని మొక్కలు నాటవద్దని రైతులను అడ్డుకునేందుకు యత్నించారు. [illegible] భూ సమస్య పరిష్కరించకుండా, మరోవైపు పంటలు పండించుకోనీయకుంటే తామెలా బతకాలంటూ సిబ్బందిని ప్రశ్నించారు. దాంతో విషయం ఉన్నతాధికారులకు తెలియజేసి వారు అక్కడి నుంచి వెళ్లిపోవడంతో రైతులు యథావిధిగా పనులు కొనసాగించారు.

మొక్కలు వేస్తున్న రైతులు, చిత్రంలో భూపరిరక్షణ దళం సిబ్బంది

కర్రి రాము సేవలు మరువలేనివి

కోటనరవ(వేపగుంట), న్యూస్‌టుడే: పెందుర్తి మండల సీనియర్ తెదేపా నాయకుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కర్రి రామునాయుడు(రాము) పార్టీకి, గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని ఎమ్మెల్యే గణబాబు అన్నారు. కర్రి రాము జయంతి మంగళవారం కోటనరవలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని, కర్రి రామునాయుడు స్మారక మార్గ్ పేరిట నామకరణం చేసిన రహదారిని ఎమ్మెల్యే ప్రారంభించారు. 30 మంది యువకులు రక్తదానం చేశారు. రాము కుమారులు కర్రి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కార్పొరేటర్లు మొల్లి ముత్యాలనాయుడు, దాడి వెంకటరమేశ్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, జనసేన నాయకులు బండి రమణ తదితరులు పాల్గొన్నారు.


కర్రి రాము విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే గణబాబు తదితరులు

గిరి ప్రదక్షిణ ఏర్పాట్ల పరిశీలన

సింహాచలం, అడివివరం, న్యూస్‌టుడే: జులై 9న ప్రారంభమయ్యే సింహాచలం గిరి ప్రదక్షిణ ఉత్సవంలో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేయనున్నట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఈవో త్రినాథరావు, జీవీఎంసీ, దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి గిరి ప్రదక్షిణ మార్గంలోని వివిధ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై క్షేత్రస్థాయి సమీక్ష చేశారు. తొలుత సింహాచలం తొలిపావంచా వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై ఈవో త్రినాథరావుతో చర్చించారు. గిరి ప్రదక్షిణ మార్గంలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ చేపడతామన్నారు. ప్రధాన కూడళ్లలో అధికంగా మరుగుదొడ్లు, డ్రమ్ములతో నీరు అందుబాటులో ఉంచుతామన్నారు. సాగర తీరంలోని లుంబినీ పార్కు వద్ద స్నానపు గదులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాత్రివేళ ఇబ్బంది లేకుండా వీధిదీపాలు అమర్చడంతో పాటు మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. అవసరమైన చోట్ల విద్యుత్తు స్తంభాల మార్పు చేసేందుకు విద్యుత్తు శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. హనుమంతవాక మార్గంలో రోడ్డు అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గిరి ప్రదక్షిణ మార్గంలో అవసరమైన చోట్ల జీవీఎంసీ మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని, మిగిలిన చోట్ల దేవస్థానం చేపట్టాలని పేర్కొన్నారు. ఆ మేరకు జీవీఎంసీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఈవో త్రినాథరావుకు చెప్పారు. కార్యక్రమంలో దేవస్థానం ఈఈ సీహెచ్‌వీ రమణ, జోనల్ కమిషనర్లు శివప్రసాద్, రాము, హేమవతి, ఈఈలు సత్యనారాయణరాజు, సంపత్ కుమార్, శ్రీనివాసరావు, డీఈఈ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

వైద్యులు ప్రాణ దాతలు

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణం పోసి ప్రాణదాతలుగా నిలుస్తున్నారని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ(డీఎల్ఎస్ఏ) కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమి, రూపాకుల విశాలాక్షి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మీనాక్షి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన డాక్టర్స్ డే వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కొవిడ్ సమయంలో వైద్యులు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలందించారన్నారు. ఆంధ్ర వైద్య కళాశాల(ఏఎంసీ) ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి మాట్లాడుతూ రోగికి వైద్య సేవల పట్ల అవగాహన కల్పించి ప్రేమాభిమానాలతో వైద్యం అందించాలన్నారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి మాట్లాడుతూ రోగికి సకాలంలో నాణ్యమైన వైద్యం అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చునన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉత్తమ సేవలు అందించిన వైద్యులను సత్కరించారు.

ముఠా కార్మికులకు న్యాయం చేయాలి

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: ముఠా కార్మికులకు న్యాయం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. లంకెలపాలెంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఠా కార్మికులకు పనిభద్రతతో పాటు రూ.10లక్షల బీమా, పింఛను సౌకర్యం కల్పించాలన్నారు. సిటూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య కల్యాణోత్సవం మంగళవారం సింహగిరిపై వైభవంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేతుడైన గోవిందరాజ స్వామిని అలంకరించి ఆలయ ఆస్థాన మండపంలోని వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయ వేడుకను జరిపించారు.

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

జగన్నాథుడికి అప్పన్న కానుకలు

సింహాచలం, న్యూస్‌టుడే: నగరంలో జరుగుతున్న జగన్నాథ స్వామి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నృసింహావతారాన్ని పురస్కరించుకుని సింహాద్రి అప్పన్న స్వామి తరఫున కానుకలు సమర్పించారు. అప్పన్న ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఏఈవో ఎన్.ఆనంద్‌కుమార్, వేదపండితులు నగరానికి తరలి వెళ్లి జగన్నాథ స్వామికి పట్టువస్త్రాలు, ఫల పుష్పాలు సమర్పించారు. తొలుత అప్పన్న ఆలయంలో స్వామి అనుజ్ఞ తీసుకుని నాదస్వర మంగళవాయిద్యాల నడుమ బేడా మండపం ప్రదక్షిణం చేశారు.

స్వామికి కానుకలు సమర్పిస్తున్న అధికారులు, అర్చకులు

(c) eenadu

ఉత్సాహంగా చదరంగం పోటీలు

'ఈనాడు-ఈటీవీ ఛాంపియన్' ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులకు చదరంగం పోటీలు జరిగాయి. మంగళవారం అనంతపురంలోని కృష్ణకళామందిరంలో నిర్వహించిన పోటీల్లో పలువురు ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎత్తుకు పైఎత్తు వేస్తూ రాణించారు. విజేతలకు అనంతపురం జిల్లా రెవెన్యూ అధికారి మలోల, 'ఈనాడు' యూనిట్ సారథి టీవీ. చంద్రశేఖర ప్రసాద్ తదితరులు ట్రోఫీలు అందజేశారు.

పూర్తి వివరాలు 6వ పేజీలో..

'సుపరిపాలనలో తొలి అడుగు'

విజయవంతం చేద్దాం

రాయదుర్గం : కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను బుధవారం నుంచి ఇంటింటికి వెళ్లి ప్రచారం చేసి.. విజయవంతం చేయాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, ప్రభుత్వ విప్, కాలవ శ్రీనివాసులు సూచించారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా, తల్లికి వందనం, దీపం పథకం, డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు, ఆగస్టు నుంచి మహిళలకు ఉచిత ప్రయాణం తదితరాలను వివరించాలన్నారు.

కొడికొండ- శిర మధ్య నాలుగు వరుసల రహదారి

మరింత సాఫీగా సాగనున్న ప్రయాణం

హిందూపురం, మడకశిర, చిలమత్తూరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారుల అభివృద్ధిలో భాగంగా కొడికొండ- శిర 544ఈ జాతీయ రహదారి నాలుగు వరుసలు రూపుదిద్దుకోనుంది. దీనికోసం ప్రతిపాదనలు (డీపీఆర్) సిద్ధం చేసి పంపాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. భవిష్యత్తులో ఈ రహదారుల్లో వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. జాతీయ రహదారుల నిబంధనల మేరకు 24 మీటర్ల మేర రహదారి విస్తరించి ఉండాలి. దీనిలో 4 మీటర్లు డివైడర్ ఏర్పాటు చేయగా మిగిలిన 20 మీటర్లలో రహదారి ఉండాలి. ప్రస్తుతం రెండు వరుసలుగా ఉన్న జాతీయ రహదారులను నాలుగు వరుసలుగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో వాహనాల రాకపోకలు పెరిగి ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

ఎన్‌హెచ్ 44, 48కు అనుంధానంగా..

కశ్మీర్ నుంచి కన్యాకుమారి ఎన్‌హెచ్ 44, బెంగళూరు నుంచి పుణె జాతీయ రహదారి 48తో అనుసంధానం చేస్తూ 2016-17లో కొడికొండ-శిర జాతీయ రహదారి 544ఈ 99 కిలోమీటర్లు రూ.వెయ్యి కోట్లతో ఏర్పాటు చేశారు. ఈ రహదారి అందుబాటులోకి రావటంతో అనంతపురం, తాడిపత్రి నుంచి మంగళూరు పోర్టు, పుణె, ముంబయి తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు సులువుగా చేరుతున్నాయి.

విస్తరణకు అందుబాటులో అవసరమైన భూమి

కొడికొండ నుంచి మడకశిర వరకు నాలుగు వరుసల రహదారి ఏర్పాటు చేసేందుకు అనువైన భూమి అందుబాటులో ఉంది. రెండు వరసల జాతీయ రహదారి ఏర్పాటు చేసే సమయంలోనే అధికారులు ముందస్తుగా అదనంగా భూసేకరణ చేశారు. మడకశిర నుంచి శిర వరకు రెండు వరసల రహదారికి మాత్రమే భూసేకణ చేసినందున ఇక్కడ అదనంగా సేకరించాల్సి ఉంది.

ప్రస్తుతం రెండు వరుసలుగా ఉన్న జాతీయ రహదారి

భద్రతా లోపాలు.. కార్మికులే సమిధలు!

- పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు
- తూతూమంత్రంగా తనిఖీలు

తూముకుంట పారిశ్రామికవాడ

ఈనాడు, అనంతపురం -న్యూస్‌టుడే, హిందూపురం: పరిశ్రమల్లో భద్రతా లోపాలు కార్మికుల ప్రాణాలను బలిగొంటున్నాయి. కొన్ని యాజమాన్యాలు కనీస రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదాలు సంభవిస్తున్నాయి. దీనికితోడు అధికారుల పర్యవేక్షణ కొరవడింది. నిబంధనలు పాటిస్తున్నారా.. లేదా అన్నది అధికారులకు పట్టడం లేదు. ఉమ్మడి అనంత జిల్లాలోని సిమెంటు, స్టీల్, రసాయన పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తనిఖీల్లో లోపాలను గుర్తించినా సంబంధిత యాజమాన్యాలపై కఠినంగా వ్యవహరించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నైపుణ్యం కొరవడి..

ఉమ్మడి జిల్లాలో ప్రధానంగా తాడిపత్రి, హిందూపురం, రాయదుర్గం ప్రాంతాల్లో సిమెంట్, స్టీలు, పాలిమర్స్, క్యాస్ట్ ఐరన్, పెయింట్.. తదితర పరిశ్రమల్లో వేలాది మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఆయా చోట్ల రియాక్టర్లు, బాయిలర్లు, బ్లాస్ట్ ఫర్నేస్‌ల వంటి కీలక విభాగాల వద్ద సాంకేతిక అంశాలపై అవగాహన, నైపుణ్యం ఉన్నవారితోనే పనిచేయించాలి. అర్హతలున్న వారినే విధుల్లో నియమించాలంటే ఆ మేరకు ఎక్కువ వేతనాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈక్రమంలో కొన్ని యాజమాన్యాలు నైపుణ్యం, విద్యార్హత లేని వారిని నియమించుకుంటున్నాయి. నామమాత్రపు శిక్షణ ఇచ్చి కీలక ప్రదేశాల్లో పనిచేయిస్తున్నారు. దాదాపు అన్ని పరిశ్రమల్లో బిహార్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకొచ్చి ఇక్కడ కార్మికులుగా చేర్చుకుంటున్నారు.

కొన్ని ఉదంతాలు..

- ఈ ఏడాది జూన్‌లో హిందూపురంలోని తూముకుంట పారిశ్రామికవాడలో ఉన్న స్టీల్ పరిశ్రమలో కడ్డీ గుచ్చుకుని బిహార్ కార్మికుడు మృత్యువాతపడ్డాడు.
- గతేడాది నవంబరులో శింగనమల మండలం లోలూరులోని కర్పూరం ఫ్యాక్టరీలో రియాక్టర్ నుంచి గ్యాస్ లీకై ఏడుగురు కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.
- అదే ఏడాది డిసెంబరులో యాడికి మండల పరిధిలోని సిమెంట్ పరిశ్రమ కోల్‌మిల్లులో ప్రమాదం సంభవించడంతో ఓ కార్మికుడు మరణించాడు. ఐదుగురు గాయపడ్డారు.
- 2023, మార్చిలో తూముకుంటలోని స్టీల్ పరిశ్రమలో కర్ణాటకకు చెందిన కార్మికుడు వెల్డింగ్ చేస్తుండగా అక్కడికక్కడే చనిపోయాడు.
- 2021లో ఫార్మా పరిశ్రమలో కార్మికుడిపై రియాక్టర్ పడటంతో మృత్యువాతపడ్డాడు.

ఇరు జిల్లాల్లో ఇలా..

జిల్లా	పరిశ్రమలు	కార్మికులు
అనంతపురం	604	18,363
శ్రీసత్యసాయి	317	36,508

పర్యవేక్షణ ఏదీ?

చాలా పరిశ్రమల్లో పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టడం లేదు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ విభాగం అధికారులు పర్యవేక్షించాలి. ఎప్పటికప్పుడు తనిఖీ చేసి ప్రమాదాలు జరగకుండా ఏ మేరకు చర్యలు తీసుకుంటున్నారనే అంశాలను పరిశీలించాలి. ఒకవేళ ఉల్లంఘనలు ఉంటే అక్కడికక్కడే సరిచేయించడమో.. చర్యలు తీసుకోవడమో చేయాలి. అధికారులు ఇవేమి పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

నిబంధనలు ఉల్లంఘిస్తే నోటీసులిస్తున్నాం

- రాధాకృష్ణ, పరిశ్రమల సేఫ్టీ అధికారి

పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు గ్లౌజ్, మాస్కు, హెల్మెట్ తప్పనిసరి. దీంతోపాటు సేఫ్టీ అధికారిని నియమించుకోవాలి. ప్రతి ఫ్యాక్టరీలో 24 గంటల పాటు అంబులెన్స్ అందుబాటులో ఉంచుకోవాలి. నిబంధనలు పాటించని పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు తనిఖీ చేసి నోటీసులు ఇస్తున్నాం. తగిన చర్యలు తీసుకుంటున్నాం.

బత్తల హరిప్రసాద్ నివాసం వద్ద సీబీఐ అధికారుల బృందం

వైకాపా నాయకుడి ఇంట్లో సీబీఐ తనిఖీలు

కదిరి పట్టణం, కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో జిల్లా వైకాపా నాయకుడు డాక్టర్ బత్తల హరిప్రసాద్ నివాసంలో మంగళవారం రాత్రి సీబీఐ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో హరిప్రసాద్ అందుబాటులో లేరు. ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చిన అధికారులు... అవసరమైన సమాచారాన్ని సేకరించారు. వైద్యకళాశాలల్లో సీట్ల భర్తీ, ప్రైవేటు కళాశాలలకు అనుమతులు ఇప్పించే విషయంలో భారీ స్థాయిలో లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలో దాడులు జరిగినట్లు తెలుస్తోంది. సీబీఐ సీఐ శ్రావణ్‌కుమార్ నేతృత్వంలో అధికారుల బృందం తనిఖీలు చేపట్టింది. అర్ధరాత్రి 12 గంటల తరువాత కూడా తనిఖీలు కొనసాగాయి.

దేశ ప్రగతిలో భాగస్వాములు కండి

అనంతపురం (అరవిందనగర్) న్యూస్‌టుడే: దేశ ఆర్థిక ప్రగతిలో భాగస్వాములవ్వాలని సెంట్రల్ జీఎస్టీ (సెంట్రల్ గూడ్స్, సర్వీసెస్ ట్యాక్స్) అనంతపురం డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ సుందర్ రాజు పారిశ్రామికులు, ఆడిటర్లను కోరారు. అనంతలోని సంగమేశ్‌నగర్లోని సెంట్రల్ జీఎస్టీ భవన్లో మంగళవారం సీజీఎస్టీ డే ఉత్సవాలను నిర్వహించారు. అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ డివిజన్‌కు కేటాయించిన లక్ష్యాలు, లక్ష్య సాధన సంతృప్తికరంగా ఉందన్నారు. నూతన పన్ను విధానంతో దేశ ఆర్థిక ప్రగతి మరింత బలోపేతమవుతుందన్నారు. క్యూ టే హంగ్ (హ్యుందాయ్ ట్రాన్సిస్ ఇండియా), సబ్రత్ కుమార్ (మొహపాత్ర సీనియర్ జీయం ఫైనాన్స్, కమర్షియల్ ,అల్ట్రాటెక్ సిమెంట్స్ లిమిటెడ్) తదితరులు పాల్గొన్నారు.

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY & SCIENCES : TIRUPATI
(AUTONOMOUS)
Venkatapuram (V), Karakambadi Road, Renigunta (M), Tirupati. AP
NBA & NAAC Accredited Institution
17 Years of Academic Excellence and for Discipline
Trusted by 76 Recruiters for on campus drives
B.Tech - CSE, AI&ML, AI&DS, CSE (Data Science) , CSIT, CSE (Cyber Security) , ECE, EEE, Mech Engg. and Civil Engg.
M.Techs - Computer Science & Engineering, Digital electronics & Communication Systems, Power systems, Production Engineering & Engineering Design, Structural Engineering, Master of Business Administration, Master of Computer Applications.
Contact - 9701591084
Date:01-07-2025
Sd/- PRINCIPAL

ముగ్గురు వైద్యుల బదిలీ నిలిపివేత

ఈనాడు కథనానికి స్పందన

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: 'వందల్లో రోగులు.. వైద్యులు ముగ్గురు' అనే శీర్షికతో జూన్ 26న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించారు. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు చొరవ తీసుకుని వైద్య,ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్, కలెక్టర్ వినోద్‌కుమార్‌తో మాట్లాడి రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రాయదుర్గం ప్రభుత్వాసుపత్రిలో రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని..మెడికల్ సూపరింటెండెంట్ మెర్సి జ్ఞాన సుధ ఎమ్మిగనూరుకు, చిన్నపిల్లల వైద్యనిపుణులు ఉమామహేశ్ కదిరి, మోహన్‌సాయి చిత్తూరుకు బదిలీ అయిన ఉత్తర్వులను రద్దు చేశారు. వెంటనే వారు రాయదుర్గంలో రిపోర్ట్ చేయాలని ఉన్నతాధికారుల నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి.

www.JANAKULA.IN

చంద్రన్న ఇచ్చాడు.. జగనన్న లాగేసుకున్నాడు!

భూమి కొనుగోలు పథకం లబ్ధిదారులకు శాపంగా మారిన రీసర్వే

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, ఉరవకొండ: గత వైకాపా ప్రభుత్వంలో చేపట్టిన రీసర్వే పాపాలు రైతుల్ని వెంటాడుతూనే ఉన్నాయి. కనీస అవగాహన లేకుండా నిర్వహించడంతో వందలాది రైతులు హక్కు కోల్పోతున్నారు. తమ పేరుతో ఉన్న భూములు రీసర్వే తర్వాత సర్కారుకు చెందినవిగా మారిపోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. రీసర్వే కారణంగా నష్టపోయిన వందలాది ఎస్సీ రైతులు మంగళవారం విడపనకల్లు తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని తమకు జరిగిన అన్యాయంపై నిరసన వ్యక్తం చేశారు.

భూమి పత్రాన్ని చూపుతున్న బాధితురాలు ఎర్రమ్మ

- భూమి లేని ఎస్సీలను ఆర్థిక చేయూత అందించాలనే లక్ష్యంతో 2002లో ముఖ్యమంత్రి చంద్రబాబు భూమి కొనుగోలు పథకాన్ని అమలు చేశారు. విడపనకల్లు మండలం కరకముక్కల గ్రామంలో సర్వే నంబర్లు 288ఏ, 288సీ, 46, 219, 43, 52-5లో 115 ఎకరాల ఆలయ భూమి కొనుగోలు చేసి 103 మంది ఎస్సీలకు పంచారు. 75 శాతం రాయితీ, 25 శాతం రుణంతో మాగాణిలో ఎకరా... మెట్టలో 2 ఎకరాలు చొప్పున అందించారు. చాలామంది భూమిపై తీసుకున్న రుణాలను తీర్చేసుకుని రిజిస్ట్రేషన్లు కూడా చేసుకున్నారు. రెండు దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. 2023లో జరిగిన రీసర్వేలో అధికారుల నిర్లక్ష్యంతో ఆలయ, ప్రభుత్వ భూములుగా నమోదు చేశారు. ఆన్‌లైన్‌లోనూ రైతుల పేర్లు తొలగించారు. దీంతో ప్రభుత్వ పథకాలు, రాయితీలు, బ్యాంకు రుణాలకు దూరమయ్యారు.

ఎన్ని అర్జీలు ఇచ్చినా..

రీసర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్ది తమకు హక్కు కల్పించాలని బాధిత రైతులు రెండేళ్లుగా రెవెన్యూ అధికారులు చుట్టూ తిరుగుతున్నారు. వందలాది అర్జీలు రాసి మొరపెట్టుకున్నా సమస్య పరిష్కరించడానికి అధికారులు చొరవ చూపడం లేదు. కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజా పరిష్కార వేదికలోనూ మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోతున్నారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని బాధిత రైతులు కోరుతున్నారు.

పేదల సంక్షేమానికి ప్రాధాన్యం: కలెక్టర్

వెలిగొండలో పింఛను పంపిణీ చేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ఉరవకొండ, న్యూస్‌టుడే: పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఉరవకొండ మండలం వెలిగొండలో మంగళవారం ఇంటింటా పింఛన్లను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం పేదల కోసం పథకాలు అమలు చేస్తోందన్నారు. చౌక ధాన్యం డిపోను తనిఖీ చేసి, అక్కడ పలువురు కార్డుదారులకు నిత్యావసరాలను పంపిణీ చేశారు. మొక్కలు నాటారు. తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని పలువురు ఆయన దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈని ఆదేశించారు. చెత్త డంపింగ్ కేంద్రం నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం ఉరవకొండ తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఉపాధి పథకంలో ఇంకుడు గుంతలు తవ్వుకునేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారి తిప్పేనాయక్, మండల ప్రత్యేక అధికారి ఖుష్బూ కొఠారి, డ్వామా పీడీ సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీవో రవిప్రసాద్, ఎంపీపీ నరసింహులు, సర్పంచి వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

శాకంబరిగా కన్యకాపరమేశ్వరి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: అషాఢమాసం సందర్భంగా గుంతకల్లులో మంగళవారం వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు శాకంబరి అలంకరణలో దర్శనం ఇచ్చారు. ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఉదయం ఆలయంలో కన్యకా పరమేశ్వరికి విశేష పూజలు చేశారు. వివిధ రకాల కూరగాయలతో అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పించారు.

కేసీజీహెచ్ఎస్‌లో రికార్డు స్థాయిలో ప్రవేశాలు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: జిల్లాలో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థ కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ ఏడాది ఇప్పటికే 406 మంది కొత్తగా ప్రవేశాలు పొందారు. 6వ తరగతిలోనే సుమారు 150 మందికిపైగా చేరారు. 6, 8, 9 తరగతుల్లోనూ ఎక్కువ సంఖ్యలో విద్యార్థులు చేరారని హెచ్ఎం గంధం శ్రీనివాసులు తెలిపారు. ఆరో తరగతిలో ప్రవేశాలకు ప్రతిరోజూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

ఎన్టీఆర్ భరోసా.. అనంతదే అగ్రస్థానం!

ఎన్ఐసీ కేంద్రంలో పింఛన్ల పంపిణీని పర్యవేక్షిస్తున్న పీడీ శైలజ, అధికారులు

అనతపురం (అశోక్‌నగర్), పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీలో అనంతపురం జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. ప్రతి నెలా రెండు, మూడు స్థానంలో అనంతపురం ఉండగా ఈ నెలలో ఏకంగా మొదటి స్థానానికి ఎగబాకి రెండోసారి రికార్డు నమోదు అయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటి వద్దకే పింఛన్లను గ్రామ, వార్డు సచివాలయం సిబ్బంది ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టారు. పంపిణీ చేయడంతో పాటు ప్రజల్లో ఉన్న సంతృప్తి స్థాయిని అదే రోజు ప్రభుత్వం ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా లబ్ధిదారులకు నేరుగా ఫోన్ చేసి సర్వే చేస్తున్నారు.

రెండోసారి రికార్డు

ఈనేపథ్యంలో ఎప్పటికప్పుడు పంపిణీ ప్రక్రియ పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఇతరత్రా వారికి భరోసా కల్పిస్తున్నారు.

బదిలీ అయినా..

గ్రామ, వార్డు సచివాలయాల్లోని సిబ్బంది 80 శాతం వరకు బదిలీ అయ్యారు. మహిళా పోలీసులకు సంబంధించి మంగళవారం ఉదయం వరకు కౌన్సెలింగ్‌లోనే ఉండి అనంతరం పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతపురం జిల్లాలో పింఛన్ల పంపిణీలో 5,665 మంది సిబ్బంది పంపిణీ చేశారు. కలెక్టరు వినోద్‌కుమార్ ఉరవకొండ మండలం వెలిగొండలో పింఛన్లు పంపిణీ చేశారు.

విజయ రహస్యం

- అనంతపురం జిల్లాలో ఉదయం గంటలకే పంపిణీ ప్రక్రియ ప్రారంభం అయింది. ఇటీవల కలెక్టరు వినోద్‌కుమార్ అధికారులతో, పంపిణీ చేసే సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.
- డీఆర్‌డీఏ పీడీ శైలజతో పాటు 36 మంది అధికారులు కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ కేంద్రంలో ఉండి ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు పర్యవేక్షించారు. ఎక్కడైనా వెనుకబడి ఉన్నా, సాంకేతిక సమస్యలు ఎదురైనా వెంటనే ఆయా మండలాల్లోని స్పెషల్ ఆఫీసర్లను అప్రమత్తం చేశారు.

జిల్లా	పింఛన్లు	మంజూరైంది రూ.కోట్లలో	పంపిణీ రూ.కోట్లలో	స్థానం
అనంతపురం	2,77,192	123.47	118	1
శ్రీసత్యసాయి	2,60,883	114.04	106.83	13

తాడిపత్రి ప్రథమం.. గుంతకల్లు చివర

అనంతపురం జిల్లాలో 95.78 శాతం మందికి మొదటి రోజే పింఛన్లు పంపిణీ చేసి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవగా, శ్రీసత్యసాయిలో 94.04 శాతం మందికి పంపిణీ చేశారు. జిల్లాలో 97.98 శాతంతో తాడిపత్రి ప్రథమం, రాయదుర్గం 970.5 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. 11 మండలాల్లో 96 శాతానికి పైగా చేరుకుంది. గుంతకల్లు మండలంలో కేవలం 93.59 శాతం మందికి పంపిణీ చేయడంతో జిల్లాలో చిట్ట చివరన నిలిచింది.

ఆనందం, ఆరోగ్యం.. ఆటలతో సొంతం

'ఈనాడు - ఈటీవీ ఛాంపియన్' రెవెన్యూ ఉద్యోగుల చెస్ పోటీలు

చదరంగంలో ఎత్తులు వేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జీవితకాలంపాటు ఆరోగ్యం, ఆనందంగా ఉండాలంటే ఆటపాటల పోటీల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా రెవెన్యూ అధికారి మాలోల పిలుపునిచ్చారు. ఆటలు నిజ జీవితానికి ముడిపడి ఉన్నాయని, ఈ విషయం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. మంగళవారం 'ఈనాడు-ఈటీవీ ఛాంపియన్' ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగుల చదరంగం పోటీలు కృష్ణకళా మందిరంలో జరిగాయి. ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉద్యోగం, కుటుంబ బాధ్యతలతో మొద్దుబారిన మెదడు చురుకుగా పనిచేయాలంటే ఆటలు ఆడటం, పాటలు పాడటం జీవితంలో అంతర్భాగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించడానికి 'ఈనాడు-ఈటీవీ' యాజమాన్యం ఆటల పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పోటీల నిర్వహణకు ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఏ రోజు పని అదేరోజు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని, వాయిదాలు వేయడం మానుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో ఓడిన వారు తప్పులను సరిదిద్దుకుని రాబోయే రోజుల్లో గెలవడానికి సాధన చేయాలని సూచించారు. రెవెన్యూ ఉద్యోగుల క్రీడలు, సాంస్కృతిక సంఘం జిల్లా అధ్యక్షుడు దివాకర్‌రావు మాట్లాడుతూ.. రెవెన్యూ ఉద్యోగులకు చదరంగం పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజరు చంద్రశేఖర్‌ప్రసాద్ మాట్లాడుతూ.. నిత్యం పని ఒత్తిడితో సతమతమవుతున్న ఉద్యోగుల కోసం వివిధ రకాల క్రీడలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం విజేతలకు డీఆర్‌ఓ మాలోల చేతుల మీదుగా ట్రోఫీలు అందజేశారు. చెస్ ఆర్బిటర్ ఉస్సేన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి పగడాల మల్లికార్జున్ పాల్గొన్నారు.

చెస్ ఆడుతున్న మహిళలు

ఛాంపియన్‌గా ఎన్.మల్లికార్జున

రెవెన్యూ ఉద్యోగుల జిల్లా స్థాయి చెస్ పోటీల్లో గార్లదిన్నె డీటీ ఎన్.మల్లికార్జున విజేతగా నిలిచారు. నాకౌట్ విధానంలో జరిగిన ఈ పోటీల్లో ఆయన అందరి ఎత్తులను చిత్తుచేసి ట్రోఫీ అందుకున్నారు. రెండో స్థానాన్ని జి.గురుప్రసాద్ చేజిక్కించుకున్నాడు. పోటీల్లో పలువురు ఉద్యోగులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఎత్తులకు పై ఎత్తులు వేసి పోటీలను ఆసక్తికరంగా మార్చారు. గెలిచిన, ఓడిన ఉద్యోగులు క్రీడాస్ఫూర్తిని చాటారు. విజేతలకు డీఆర్‌ఓ మాలోల ట్రోఫీలు అందజేశారు.

ట్రోఫీ అందుకోవడం గర్వంగా ఉంది

ఈ పోటీల్లో విజేతగా నిలవడం ఆనందంగా ఉంది. ఉద్యోగంలో ఎంతో ఒత్తిడికి గురవుతున్న రెవెన్యూ ఉద్యోగులకు ఇలాంటి పోటీలు చాలా అవసరం. ఇదే స్ఫూర్తితో ఏ స్థాయి పోటీలు జరిగినా పాల్గొంటాను. - ఎన్.మల్లికార్జున, చెస్ ఛాంపియన్

ఇలాంటి పోటీలు అవసరం

'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలు ఎంతో ఉత్సాహాన్ని నింపాయి. ఇలాంటి పోటీలు ప్రతి ఏటా నిర్వహిస్తే ఉద్యోగులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.. రెండో స్థానం సాధించినందుకు గర్వంగా ఉంది. - గురుప్రసాద్, ద్వితీయ స్థానం

కుళ్లాయిస్వామికి నిత్యపూజా నివేదన

అగ్నిగుండంలో దుంగలు వేస్తున్న భక్తులు

నార్పల, న్యూస్‌టుడే : గూగూడు కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అర్చకులు పీర్లకు మంగళవారం నిత్యపూజా నివేదన చేశారు. ఉదయం 7 గంటల నుంచే పీర్లను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. ఉత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టం సమీపిస్తుండటంతో గూగూడుకు భక్తుల తాకిడి పెరిగింది. కలప దుంగలను ట్రాక్టర్లలో తీసుకొచ్చి అగ్నిగుండంలో వేసి మొక్కులు తీర్చుకున్నారు. మొదట ఆంజనేయస్వామిని దర్శించుకొని కుళ్లాయిస్వామి పీర్లమాకానంలో పూజలు నిర్వహించారు. అనంతరం గుండంలో చక్కెర, కొబ్బెర వేశారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్పీ జగదీశ్ ఆధ్వర్యంలో నిరంతరం డ్రోన్లతో పర్యవేక్షిస్తున్నారు. బుధవారం ఐదో సరిగెత్తు జరగనుంది.

ఇకనుంచైనా సత్ప్రవర్తనతో మెలగాలి

న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజశేఖర్

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టుదల, ఆవేశం, పలు కారణాలతో నేరాలు, ఘటనలకు పాల్పడి జైలుకు వచ్చి విలువైన కాలాన్ని వృథా చేసుకొంటున్నారని, ఇప్పటి నుంచైనా సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక సబ్‌జైల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దస్త్రాలు, అక్కడి సౌకర్యాలు పరిశీలించి ఖైదీలతో ముఖాముఖిగా మాట్లాడారు. 'గతంలో చేసిన తప్పిదం వల్ల కుటుంబ సభ్యులు ఎన్నో ఇబ్బందులు పడుతుంటారు.. ఇకనుంచైనా జీవితంలో మార్పులు తెచ్చుకునేలా అందరితో కలివిడిగా ఉండాలని పేర్కొన్నారు. ఎవరికైనా న్యాయపరమైన సలహాలు, సూచనలు సహాయం కావాలంటే సంస్థ తరఫున ఉచితంగా కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరింటెండెంట్ ధనుంజయనాయుడు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ దాదా ఖలందర్, సిబ్బంది పాల్గొన్నారు.

రానున్న ఐదు రోజుల్లో తేలికపాటి వర్షాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో చిరుజల్లులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని రేకులకుంట వాతావరణ కేంద్రం శాస్త్రవేత్త నారాయణస్వామి తెలిపారు. ఐదు రోజుల పాటు ఈదురు గాలులు వీస్తాయన్నారు. ఆ రోజుల్లో పగటి ఉష్ణోగ్రతలు 32.5 నుంచి 33.9 డిగ్రీలుగానూ, రాత్రి ఉష్ణోగ్రతలు 24.2 నుంచి 25.6 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. నైరుతి దిశగా గాలులు గంటకు 13 కిలోమీటర్ల వేగంతో వీస్తాయన్నారు. ఉదయం పూట గాలిలో తేమ 72 శాతం, మధ్యాహ్నం పూట 43 శాతం ఉంటుందని శాస్త్రవేత్త తెలిపారు.

ఫుట్‌బాల్ పోటీల విజేత శ్రీసత్యసాయి జట్టు

రెండు, మూడు స్థానాల్లో తిరుపతి, అనంతపురం

శ్రీసత్యసాయి జిల్లా జట్టుతో నిర్వాహకులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో శ్రీసత్యసాయి జిల్లా జట్టు విజేతగా నిలిచింది. మంగళవారం జూనియర్ బాలుర ఫుట్‌బాల్ పోటీల్లో భాగంగా ఫైనల్ మ్యాచ్‌లో తిరుపతి జట్టుతో శ్రీసత్యసాయి జట్టు తలపడింది. దీంతో రెండోస్థానంలో తిరుపతి, మూడో స్థానంలో అనంతపురం జట్టు నిలిచినట్లు నిర్వాహకులు ప్రకటించారు. పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులు త్వరలో అమృత్‌సర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం విజేత జట్లకు ట్రోఫీలు, ధ్రువపత్రాలు, అందజేశారు.

పట్టు తప్పితే.. ప్రమాదమే

డి.హీరేహాళ్ మండలం హోసగుడ్డం సమీపంలో మంగళవారం రాయదుర్గం వైపు నుంచి బళ్లారి వైపు టాటా ఏస్ వాహనంలో సుమారు నలభై మందికిపైగా విద్యార్థులు ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న దృశ్యం 'న్యూస్‌టుడే' కెమెరాకు చిక్కింది. ఈ విషయమై ఎస్సై గురుప్రసాద్‌రెడ్డిని వివరణ కోరగా నిబంధనలకు వ్యతిరేకంగా ఆటోలు తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. -న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం

EENADU eClassifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

... Cell: 7382114647.

EDUCATION

GNM అడ్మిషన్స్ ... G.N.M ... Only గర్ల్స్ ... 9030661651, ATP.

TO LET

COMMERCIAL

అనంతపురంలోని రాముపీరా టవర్స్ గ్రౌండ్ ఫ్లోర్‌లో నెం:38 గల షాపు (338 sq. feets) బాడుగకు కలదు. సంప్రదించండి: 9398198472, 8142938310.

JOBS

Wanted: Tutors (Gents), Bus Incharges, PET's Montessori Elite EM School, Gollapalli, Rapthadu (M), Anantapur. Con.: 9666332816, 9966676304.

MARKETING/ SALES

... ATP, ... 8374559867, 8465066566.

గమనిక

ఈ లైన్ ప్రకటన రూ.395/- మాత్రమే

వివరాలకు: 8008709784

అభిప్రాయ సేకరణ రసాభాస

పురుగుమందు డబ్బాతో రైతు ఆందోళన

మాట్లాడుతున్న ఆర్డీవో వసంతబాబు

రాయదుర్గం పట్టణం, డి.హీరేహాళ్, బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: జిల్లాలోని డి.హీరేహాళ్, బొమ్మనహాళ్ మండలాల మధ్య రూ.560 కోట్ల వ్యయంతో 'ధనలక్ష్మి ఐరన్ ఇండస్ట్రీస్ ప్రైవేటు లిమిటెడ్' పరిశ్రమ స్థాపనకు మంగళవారం చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ రైతుల నిరసనల మధ్య సాగింది. ఆర్డీవో వసంతబాబు మాట్లాడుతూ ప్రభుత్వం పారిశ్రామిక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగా స్థానికంగా పరిశ్రమ స్థాపనకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, రైతుల అభిప్రాయాలతోనే ముందుకెళ్తామని ఆర్డీవో పేర్కొన్నారు. హిర్దేహాళ్, నేమకల్లు గ్రామాల నడుమ ఇప్పటికే నడుస్తున్న ఆరు ఇనుప స్పాంజ్ పరిశ్రమల నుంచి వెదజల్లుతున్న కాలుష్యంతో అనారోగ్యాలకు గురవుతున్నామని పలువురు రైతులు నిరసన తెలిపారు. మరో ప్రాంతంలో పరిశ్రమను ఏర్పాటు చేయాలని సూచించారు. హిర్దేహాళ్‌కు చెందిన రైతు మారెన్న పరిశ్రమల వల్ల పత్తి పంట నష్టపోయానని, మళ్లీ పరిశ్రమ ఏర్పాటు చేస్తే ఇక్కడే పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకుంటామని డబ్బాను బయటికి తీయగా పోలీసులు అడ్డుకున్నారు. పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు మాట్లాడుతూ కాలుష్యం, పొగ బయటకు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల డిమాండ్లను పరిష్కరించి పరిశ్రమను ఏర్పాటు చేయాలన్నారు. అందరి అభిప్రాయాలను వీడియో తీసి ఉన్నతాధికారులకు పంపి తదుపరి నిర్ణయం తీసుకుంటామని ఆర్డీవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు శ్రీనివాసులు, మునివేలు, కాలుష్య నియంత్రణ ఈఈ ప్రసాద్‌బాబు, ఇంజినీర్లు వెంకటరెడ్డి, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

రైతు నుంచి పురుగుమందు డబ్బాను లాక్కుంటున్న పోలీసులు

రైల్వే భద్రతా ప్రమాణాలపై దృష్టి : డీఆర్ఎం

అధికారులకు సూచనలిస్తున్న డీఆర్ఎం చంద్రశేఖర్

గుంతకల్లు గ్రామీణం, న్యూస్‌టుడే : రైల్వే ప్రయాణికుల సురక్షిత ప్రయాణం రైల్వే బోర్డు నిర్దేశించిన భద్రతా ప్రమాణాలపై ఆధారపడి ఉందని రైల్వే డీఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా అన్నారు. ఆయన మంగళవారం గుంతకల్లు-బళ్లారి సెక్షన్‌ను వివిధ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ముఖ్యంగా హగరి నదిపై ఉన్న పెద్ద వంతెనను పరిశీలించారు. వంతెన మీదుగా వెళ్లే రైల్వే లైన్ల వెడల్పు కచ్చితంగా ఉందో లేదో తెలుసుకోవడానికి ఆయన స్కేలును ఉపయోగించి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో డివిజన్‌కు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

HEFT ENERGY CONCEPT TO COMPLETION

WALK-IN DRIVE M/s HEFT ENERGY PRIVATE LIMITED

Join one of the fastest-growing companies in Renewable Energy Sector We are conducting walk-in interviews for the following roles:

Positions: Technicians

Date & Time: 05-07-2025 to 06-07-2025, Time: 9.00 AM to 05.00 PM

Venue: Alexander Hotels, No.11-120, Sapthagiri Circle, OPP. To Municipal Corporation office, Anantapur, AP – 515001.

Eligibility

- Qualification: ITI - Fitter, Electrician, Rigger & Mechanical
- Experience: 1–5 years - Preferable from Wind Sector, Engineering & Construction. ITI / Diploma – Freshers
- Experienced Technicians (Non-Qualified) Minimum 3 Years experience in Wind, Engineering & Construction.
- Helper – Experienced in construction Sector – Minimum 3 yrs

Bring updated resume, Present employer salary slips, Aadhar Card, PAN Card, Passport Size photo, Academic & Experience Certificates.

Note: "Male Candidates Only"

Contact: 9344997784, 9626499837

Email: hr@heft-energy.com

పెద్దారెడ్డి అవినీతిపై పక్కా ఆధారాలున్నాయి

మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి

మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి అవినీతి, అరాచకాలపై నా వద్ద చిట్టా ఆధారాలతోసహా ఉన్నాయి. దేనికీ భయపడను. పెద్దారెడ్డి సమాజానికి చీడ పురుగులాంటివాడు. ఆయన ఆక్రమించిన స్థలాలు కావాలా.. ఇళ్లు కావాలా? చెప్పండి. అనంత వెంకట్రామిరెడ్డి, కేతిరెడ్డి సోమనాథ్‌లకు ఒక సెట్ పంపుతా.. అని తెదేపా నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సవాల్ విసిరారు. వైకాపా నాయకులు ఎస్పీని కలవడంపై జేసీ స్పందించారు. మంగళవారం అనంతపురం నగరం లక్ష్మీనగర్‌లోని నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పవర్ ఉంటే జుట్టు.. లేకుంటే కాళ్లు అంటూ జేసీ ఫ్లెక్సీ ప్రదర్శించారు. పెద్దారెడ్డి మాట తీరును టీవీలో మీడియాకు చూపించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ.. సాక్షి దినపత్రిక, ఛానెల్‌లో తాను వైకాపాలో చేరుతాననని ప్రచారం చేస్తున్నారు. ఎందుకు చేరాలో చెప్పండి. అది ఒక పార్టీనా? అంటూ జేసీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పెద్దారెడ్డి కట్టుకున్న ఇళ్లు కూడా దొంగదని రిజిస్ట్రేషన్ అధికారులే తేల్చారు. కొండలు, గుట్టలు వదల్లేదు. భూములు సోలార్‌కు మారినా.. పట్టాదారు పాసు పుస్తకాలు అలానే ఉన్నాయని ప్రశ్నించారు. గోరంట్ల మాధవ్ కొడవళ్లు నీ హయాంలో చూడలేదా? ఆ కొడవళ్ల సంగతి ప్రస్తావించిన ప్రతిసారీ ప్రజలు అసహ్యించుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్‌మెన్ లేకుండా నేను, నా కొడుకు తిరుగుతున్నాం. గతంలో పని చేసిన డీఎస్పీ చైతన్య.. తనను ఎంతగానో ఇబ్బంది పెట్టారు. ఇప్పటికీ ప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తూనే ఉన్నాం.. ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఏదో రోజు చర్యలు చేపట్టే టైం వస్తుంది.. మా వాళ్లకు చెబుతున్నా.. స్టోర్లు సరిగా పంచాల్సిందే. అంగన్‌వాడీ సరిగా చూడాల్సిందే. ఉపాధి హామీ పథకంలో సక్రమంగా జరగాల్సిందే. లేకపోతే దాంట్లోనే మనకు చెడ్డపేరు వస్తోందని చెప్పానన్నారు.

గుత్తేదారుడిపై దాడి

గాయపడిన అశోక్‌కుమార్

ధర్మవరం, న్యూస్‌టుడే: తాడిమర్రి మండలం దాడితోట సమీపంలోని దాబా వద్ద మంగళవారం వైఎస్ఆర్ కడప జిల్లా పార్నపల్లికి చెందిన అశోక్‌కుమార్‌పై దాడి జరిగింది. అశోక్‌కుమార్ చిత్రావతి జలాశయం వద్ద నిర్మాణంలో ఉన్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పనులకు సామగ్రి సరఫరా చేస్తున్నాడు. దాబా వద్ద ఉన్న తనపై పార్నపల్లికి చెందిన పుల్లా నాయుడు, ధనుంజయ మరికొందరు కర్రలతో దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆరు నెలలుగా బెదిరింపులకు పాల్పడుతున్నారని, హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌కు సామగ్రి సరఫరా చేయడం మానుకోవాలంటూ తనను విచక్షణా రహితంగా కొట్టారని అశోక్‌కుమార్ పోలీసులకు తెలిపాడు. గాయపడిన అతన్ని స్థానికులు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తాడిమర్రి పోలీసులు వివరాలు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

ఎస్సీ, ఎస్టీల సంక్షేమంపై దృష్టి : కలెక్టర్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమల్లో వంద శాతం సత్ఫలితాలు వచ్చేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో సంక్షేమ శాఖల అధికారులతో సమీక్ష జరిపారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై దళిత, గిరిజనులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. మెప్మా, వెలుగు ప్రాజెక్టుల పరిధిలో మహిళలకు అన్ని రకాల సేవలు అందించేలా చూడాలని కలెక్టర్ చెప్పారు. అనంత శిల్పారామాన్ని ప్రజలు నిత్యం సందర్శిస్తున్నారు. ఖాళీ స్టాళ్లలో మెప్మా సంఘాలకు అవకాశం కల్పించాలన్నారు. అంబేడ్కర్ భవన్ పక్కనున్న ఖాళీ స్థలాన్ని పరిశీలించి రెవెన్యూతో కలిసి ప్రత్యేక నివేదిక ఇవ్వాలన్నారు. ఈ భవన్ నిర్వహణ కూడా మెరుగ్గా ఉండాలన్నారు. సంక్షేమ వసతి గృహాలను మరింత మెరుగ్గా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. హిజ్రాలకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని దివ్యాంగుల సంక్షేమ శాఖకు సూచించారు.

బీటెక్, బీఫార్మసీ పరీక్ష ఫలితాల విడుదల

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ పరిధిలో ఏప్రిల్, మే నెలల్లో నిర్వహించిన బీటెక్, బీఫార్మసీ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల చేశారు. వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య ఆదేశాల మేరకు పరీక్షల విభాగం అధికారులు ఫలితాలు విడుదల చేశారు. బీటెక్ మూడో సంవత్సరం మొదటి, రెండో సెమిస్టర్ సప్లిమెంటరీ, బీఫార్మసీ మూడో సంవత్సరం ఒకటి, రెండు సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. పరీక్షల విభాగం సంచాలకులు నాగప్రసాద్ నాయుడు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ శివకుమార్, శంకర్‌శేఖర రాజు, శ్రీధర్, అంకారావు పాల్గొన్నారు.

తగరకుంట ప్రభాకర్‌రెడ్డి హత్య కేసు.. ప్రత్యేక పీపీ రాజీనామా ఆమోదం

అనంతపురం(మూడోరోడ్డు), న్యూస్‌టుడే: తగరకుంట ప్రభాకర్‌రెడ్డి హత్య కేసు ప్రత్యేక పీపీ కె. సిద్దయ్య రాజీనామాను ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు రాజీనామా ఆమోదించినట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత ప్రభుత్వం ఈ కేసు విచారణ కోసం న్యాయవాది సిద్దయ్యను ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించిన విషయం విదితమే. ఈ కేసు విచారణ తుది దశకు చేరుకుంది. ఈ క్రమంలో ఇటీవల సిద్దయ్య పీపీ పోస్టుకు రాజీనామా చేశారు. ఈ కేసు విచారణ బాధ్యతలకు ఎస్సీ, ఎస్టీ కోర్టు పీపీ నిర్వహించే అవకాశం ఉంది.

హెచ్చెల్సీ ఎస్ఈగా విశ్వనాథ్‌రెడ్డి

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: జిల్లా జలవనరుల శాఖలో కీలకమైన హెచ్చెల్సీ ప్రాజెక్టు ఎస్ఈగా (ఎఫ్ఏసీ) గారపాటి విశ్వనాథ్‌రెడ్డి నియమితులయ్యారు. మంగళవారం ఆయన పదవీ బాధ్యతలు తీసుకున్నారు. ఈయన ప్రస్తుతం ఎంఐ ఎస్ఈగా పని చేస్తున్నారు. దీనితో పాటు హెచ్చెల్సీ ఎఫ్ఏసీ ఎస్ఈగా కూడా కొనసాగుతారు. మొన్నటి దాకా ఇన్‌ఛార్జి ఎస్ఈ పురర్దనరెడ్డి పదవీ విరమణ పొందారు. ఈయన స్థానంలోకి విశ్వనాథ్‌రెడ్డిని నియమించారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర జలవనరుల శాఖ ఈఎన్‌సీ శ్యామ్‌ప్రసాద్ ప్రత్యేక ఉత్తర్వు జారీ చేశారు. బాధ్యతలు తీసుకున్న ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందనే ఫిర్యాదు చేశా..

నకిలీ ఈ-స్టాంపు వ్యవహారంలో ఆరోపణలు తగవు: ఉన్నం మారుతీచౌదరి

మాట్లాడుతున్న ఉన్నం మారుతీచౌదరి

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం నకిలీ ఈ-స్టాంపు వ్యవహారంలో తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి కుమారుడు, తెదేపా నేత ఉన్నం మారుతీ చౌదరి పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో మారుతీచౌదరి పాత్ర ఉందని కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు పాత్రికేయుల సమావేశంలో వెల్లడించిన విషయాన్ని ఖండిస్తూ.. మంగళవారం అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మారుతీ చౌదరి మాట్లాడారు. నకిలీ ఈ-స్టాంపు వ్యవహారం గత వైకాపా ప్రభుత్వం నుంచే నడుస్తోందన్నారు. ప్రభుత్వానికి గండి కొట్టే విధంగా మీసేవా కేంద్ర నిర్వాహకుడు బాబు వ్యవహరించారని అతను.. గతంలో సాక్షి యాజమాన్యం కింద పని చేశారని పేర్కొన్నారు. మాజీ మంత్రి ఉషశ్రీచరణ్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న సమయంలో కళ్యాణదుర్గంలో ఉన్న మూడు మీ సేవా కేంద్రాలను మూత వేయించారన్నారు. దీంతో కోపం పెంచుకున్న ఆది.., మీ సేవా కేంద్రంలో పని చేస్తున్న కొంత మంది కుర్రాళ్లు ఈ నకిలీ ఈ-స్టాంపుల గురించి తనకు వివరించారని చెప్పారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకునే వారు కాదని భావించి, నెల క్రితం నకిలీ ఈ-స్టాంపును రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీకి వాట్సప్ ద్వారా పంపానన్నారు. ఐజీకి తాను వాట్సప్ చేయటంతోనే ఇదంతా బయటకు వచ్చిందన్నారు. అంతేగానీ తాను కుట్ర చేయాలనే ఉద్దేశంతో ఈ నకిలీ వ్యవహారాన్ని బయటకు తెచ్చానని ఆరోపించడం సరైంది కాదన్నారు. 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో తమకు ఎవరితోనూ శత్రుత్వం లేదన్నారు. రాజకీయంగా ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. తనపై అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని, ఈ వ్యవహారంలో డీఎస్పీ తన పేరును ఏ విధంగా ప్రస్తావించారో సమాధానం చెప్పాలన్నారు. మీసేవ బాబు గతంలో వైకాపాలో ఉండి, తర్వాత తెదేపాలో చేరారని వివరించారు.

గొర్రెల మందపై చిరుత దాడి

వజ్రకరూరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలంలో గొర్రెల మందతో పాటు గాడిదలపై చిరుత దాడి చేసింది. స్థానికుల ద్వారా తెలిసిన వివరాలిలా.. మండలంలోని పాత కడమలకుంట శివారులో గ్రామానికి చెందిన చాకలి వెంకటేశ్ కొన్నాళ్లుగా గొర్రెల మందను నిలుపుకొంటున్నాడు. అక్కడే రెండు గాడిదలను కూడా పెంచుతున్నాడు. సోమవారం రాత్రి పొద్దుపోయాక చిరుత గాడిదలపై దాడి చేసింది. ఇందులో ఒక గాడిద మృతిచెందగా, మరో దానికి తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం అక్కడే ఉన్న గొర్రెల మందపై దాడిచేసి ఓ మేక పిల్లను పట్టుకుని చెట్ల పొదల్లోకి పారిపోయింది. వెంకటేశ్ చిరుతను చూసి భయంతో గ్రామానికి వెళ్లి విషయాన్ని స్థానికులకు తెలిపారు. ఈ ఘటనతో స్థానిక రైతులు భయాందోళనకు గురవుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

హనుమంతరాయుడు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ సమీపంలోని ముదిగల్లు బైపాస్‌లో లారీ- ద్విచక్రవాహనం ఢీకొన్న ప్రమాదంలో బోయలపల్లి సర్పంచి దుర్గమ్మ భర్త హనుమంతరాయుడు(36) దుర్మరణం పాలయ్యారు. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన మేరకు.. మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలోని ఒంటిమిద్ది బైపాస్‌లో నిర్వహించిన వైకాపా విస్తృతస్థాయి సమావేశానికి హాజరయ్యేందుకు హనుమంతరాయుడు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదంపై ఆరాతీసి, మృతదేహాన్ని పంచనామా నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

నూతన పద్ధతుల్లో బోధన

పుస్తకాలు అందజేస్తున్న సీడీపీవో లక్ష్మీప్రసన్న

కళ్యాణదుర్గం గ్రామీణం: అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు నూతన పద్ధతులతో బోధించాలని సీడీపీవో లక్ష్మీప్రసన్న పేర్కొన్నారు. మంగళవారం శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం ఆమె మాట్లాడారు. బాలసంజీవని, పోషణ యాప్‌లో వివరాలు తప్పకుండా నమోదు చేయాలన్నారు. అనంతరం 122 కేంద్రాలకు పాఠ్యపుస్తకాలు, గ్యాస్ పొయ్యిలు, వంట పాత్రలు అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుధారాణి, అరుణ, కాంతీబ, రాధమ్మ, లక్ష్మీదేవి, రామాంజినమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

5న జాతీయ లోక్‌అదాలత్

మాట్లాడుతున్న జడ్జి భాను

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: రాజీ కాదగిన కేసులను ఈనెల 5న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో పరిష్కారం అయ్యేలా చూడాలని జూనియర్ సివిల్ జడ్జి భాను పేర్కొన్నారు. మంగళవారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో సీఐలు, ఎస్సైలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎక్కువ కేసులు పరిష్కరించి, లోక్‌అదాలత్‌ను జయప్రదం చేయాలని సూచించారు. కార్యక్రమంలో సీఐలు నీలకంఠ, వంశీకృష్ణ, ఎస్సైలు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం: 80085 73018
పెనుకొండ: 91000 20922
మడకశిర: 76759 19016

సమస్య: బ్రహ్మసముద్రం ఉన్నత పాఠశాలలో మరుగుదొడ్ల సముదాయం అసంపూర్తి పనులతో ఇబ్బంది పడుతున్నాం. **- పాఠశాల విద్యార్థినులు.**

సమాధానం: ప్రభుత్వానికి ప్రతిపాదించాం. నిధులు మంజూరవగానే నిర్మాణాలు పూర్తి చేస్తాం. **-భవానీ శంకర్ ఎంఈవో-2.**

సమస్య: అంబాపురం- గోనేహాళ్ క్రాస్ వద్ద కళ్యాణదుర్గం- బళ్లారి ర.భ రోడ్డుపై వేగ నిరోధకాలు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. **- స్థానికులు, అంబాపురం క్రాస్.**

సమాధానం: పరిశీలించి, వేగ నిరోధకాలు ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకొంటాం.
- రవిశంకరరెడ్డి, ర.భ డీఈ.
– న్యూస్‌టుడే, కణేకల్లు

రేషన్ కార్డులకు వేళాయె

• మార్పులు, చేర్పులకు సదవకాశం

దరఖాస్తుల వివరాలు నమోదు చేస్తున్న ఉద్యోగులు

న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

కుటుంబ జీవనంతోపాటు ప్రభుత్వ పథకాలు అందాలంటే రేషన్‌కార్డు తప్పని సరి. ఇప్పటికీ రేషన్ కార్డులు లేని నిరుపేదలు, మధ్యతరగతి వారు కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి, ఉన్నవారి కార్డుల్లో మార్పులు చేర్పుల నిమిత్తం ప్రస్తుతం ప్రభుత్వం అవకాశం కల్పిస్తోంది. వీటికి సంబంధించి గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తుల స్వీకరణ మొదలవడంతో వెల్లువలా వస్తున్నాయి.

స్మార్టు కార్డుల రూపంలో...

కళ్యాణదుర్గం డివిజన్ వ్యాప్తంగా 11 మండలాల్లో 6,717 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఇందులో కొత్త కార్డుల మంజూరు, కుటుంబంలో సభ్యుల విభజన, నూతన సభ్యుల చేర్పులు, మృతిచెందిన వారి పేర్లు తొలగింపు, చిరునామాల్లో మార్పులు చేర్పులు చేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం వార్డు, గ్రామ సచివాలయాలకు వచ్చిన దరఖాస్తుదారులకు సంబంధించి సిబ్బంది లాగిన్ చేసి ఈకేవైసీ పూర్తిచేసే పనిలో నిమగ్నమయ్యారు. కొత్తగా స్మార్టు కార్డుల రూపంలో మంజూరు చేయనుండటంతో ఈ ప్రక్రియ జరుగుతోంది.

దరఖాస్తులు పరిశీలిస్తున్నాం

కొత్తగా వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నాం. అందులో చేర్పులు, మార్పులు చేస్తున్నాం. ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకొన్నాం. దరఖాస్తులు చేసుకొనేందుకు గడువు లేదు. అర్హులు ఎవరైనాఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. త్వరలోనే కొత్తకార్డులు ప్రభుత్వం మంజూరు చేయనుంది.
- వసంత్‌బాబు, ఆర్డీవో, కళ్యాణదుర్గం

కళ్యాణదుర్గం డివిజన్‌లో దరఖాస్తుల పరిస్థితి

మండలం	ఇప్పటికే వచ్చినవి..
కళ్యాణదుర్గం అర్బన్	403
కళ్యాణదుర్గం రూరల్	525
కుందుర్పి	640
శెట్టూరు	527
బ్రహ్మసముద్రం	762
కంబదూరు	765
రాయదుర్గం అర్బన్	618
రాయదుర్గం రూరల్	476
బొమ్మనహాళ్	450
డి.హీరేహాళ్	395
గుమ్మఘట్ట	544
కణేకల్లు	615
మొత్తం	6,717

నిరసన తెలుపుతున్న రైతులు, సీపీఐ నాయకులు

ధాన్యం డబ్బులు చెల్లించాలని ఆందోళన

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: రబీలో వరి ధాన్యం సేకరించి రెండు నెలలు కావస్తున్నా డబ్బులు చెల్లించలేదని మంగళవారం రైతులు, సీపీఐ నాయకులు ఉద్దేహాల్ సొసైటీ కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన నిర్వహించారు. రాయదుర్గం సీపీఐ తాలుకా కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల్లో 642271 బస్తాలు ధాన్యం కొనుగోలు చేసి ఒక్కపైసా ఇవ్వకపోతే ఎలా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తేజ, రైతులు రామాంజినేయులు, పెద్దిరెడ్డి, తిమ్మప్ప పాల్గొన్నారు.

‘పరిశ్రమ ఏర్పాటు తగదు’

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: హిర్దేహాళ్, పులకుర్తి, బొమ్మనహాళ్ మండలం నేమకల్లు గ్రామాల మధ్య ఐరన్ పరిశ్రమ ఏర్పాటును రైతులు, గ్రామస్థులు వ్యతిరేకించినట్లు ఏపీ రైతు సంఘం నాయకులు ఎం.మల్లికార్జున ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మంగళవారం తహసీల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం సమర్పించారు.

భక్తిశ్రద్ధలతో పీర్ల ప్రతిష్ఠ

ఉరవకొండ: వజ్రకరూరు మండలం గడేహోతూరులోని వన్నూరు స్వామి పీర్లను మంగళవారం భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. వాటికి పెద్ద వడుగూరులో ప్రతిష్ఠ చేయించి చిన్నహోతూరు సమీపం నుంచి మంగళవాయిద్యాలు, తప్పెట్ల శబ్దాల మధ్య ఊరేగింపుగా తీసుకొచ్చారు.

వైద్యంపై నిర్లక్ష్యం చేసేవారిపై చర్యలకు డిమాండ్

కళ్యాణదుర్గం గ్రామీణం: సామాజిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బంది చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు అచ్యుత్ ప్రసాద్, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోము డిమాండ్ చేశారు. మంగళవారం వారు ఈమేరకు వైద్యాధికారిణి ప్రసన్న భారతికి వినతిపత్రాన్ని అందజేశారు.

వేతనాలు చెల్లించాలని కలెక్టర్‌కు వినతి

ఉరవకొండ: 14 నెలలుగా వేతనం అందకపోవడంతో కుటుంబం గడవడం కష్టంగా మారిందని ఉరవకొండ ఆర్‌డబ్ల్యూఎస్ తాగునీటి పథకంలో పనిచేస్తున్న కార్మికులు కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌కు మంగళవారం వెలిగొండలో వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం ప్రతినిధులు మల్లికార్జున, ఉమాపతి, సాదిక్‌వలి, తిప్పయ్య, కొల్లప్ప, కేశవ పాల్గొన్నారు.

‘పాదయాత్రకు పిలుపు’

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరామిరెడ్డి నీటి పథకంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పాదయాత్ర చేపడుతున్నామని ఆ సంఘం జిల్లా కోశాధికారి వన్నూరస్వామి, సీఐటీయూ మండల అధ్యక్షులు రంగనాథ్ మంగళవారం తహసీల్దారు, ఎంపీడీవోలకు వినతిపత్రం అందజేశారు.

ఉపాధి పనుల సద్వినియోగంతో మేలు

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: గ్రామాల్లో శ్రామికులు ఉపాధి పనులను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని ఎంపీడీవో కుళ్లాయిస్వామి పేర్కొన్నారు. మంగళవారం కూడేరు వద్ద ఉపాధి పనులు తనిఖీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీవో పోలేరయ్య పాల్గొన్నారు.

చాబాలలో చోరీ

వజ్రకరూరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం చాబాల పాఠశాల సమీపంలో నివాసముండే లింగమూర్తి ఇంట్లో చోరీ జరిగింది. మంగళవారం ఉదయం లింగమూర్తి ఇంటికి తాళం వేసి పొక్లెయిన్ పనిమీద వెళ్లగా.. ఆయన భార్య వ్యవసాయ పనులకు వెళ్లి మధ్యాహ్నం తిరిగొచ్చేసరికి ఈ ఘటన చోటుచేసుకుంది. బీరువాలో దాచిన రూ.71500 నగదును దొంగలు దోచుకెళ్లినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఇళ్ల వద్దకే ప్రభుత్వ పథకాలు

పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: అర్హులకు పింఛన్ సొమ్ము, నిత్యావసర సరకులు ఇళ్ల వద్దకే చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం శీబాయిలో ఎన్‌టీఆర్ భరోసా పింఛన్లు, దివ్యాంగులు, వృద్ధులకు ఇళ్ల వద్దకే నిత్యావసరాల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గానికి సాగునీరు తెచ్చేలా చూస్తామన్నారు. పాలవాయి ఉన్నత పాఠశాలలో సమస్యలు ఉన్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా.. పరిష్కరించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆర్డీవో వసంత్‌బాబు, ఎంపీడీవో ధనుంజయనాథ్, సర్పంచి కవిత, మార్కెట్ యార్డు ఛైర్‌పర్సన్ లక్ష్మీదేవి, తెదేపా మండల పార్టీ కన్వీనర్ వెంకటేశులు పాల్గొన్నారు.

నేటి నుంచి పల్లెబాట: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి కావడంతో పల్లెబాట కార్యక్రమం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం శీబాయి ప్రజావేదికలో ఆయన మాట్లాడారు.

3న ప్రయివేటు పాఠశాలల బంద్‌కు పిలుపు

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రయివేటు పాఠశాలలపై స్థానిక అధికారుల వేధింపులకు వ్యతిరేకంగా 3న పాఠశాలలు బంద్ నిర్వహిస్తున్నట్లు రాయదుర్గం ప్రయివేటు పాఠశాలల అసోసియేషన్ అధ్యక్షుడు వన్నూరుస్వామి మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

డి.హీరేహాళ్: గురువారం స్వచ్ఛందంగా ప్రైవేట్ పాఠశాలలు బంద్‌కు సహకరించాలని రాయదుర్గం తాలూకా ప్రైవేట్ పాఠశాల అసోసియేషన్ అధ్యక్షులు ఎం.వన్నూరస్వామి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

పింఛన్లతో గుర్తింపు, గౌరవం

పింఛన్లు పంపిణీ చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, న్యూస్‌టుడే: సంపాదించలేని స్థితిలో ఉన్న వృద్ధులు, వికలాంగులు, అనారోగ్యానికి గురైన వారికి ప్రతి నెలా ప్రభుత్వం ఇస్తున్న సామాజిక పింఛన్లతో కుటుంబంలో గుర్తింపు, గౌరవం లభిస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. 29వ వార్డులో మంగళవారం ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో కమిషనర్ దివాకర్‌రెడ్డి, ప్రత్యేకాధికారి నాగేశ్వరరావు, కౌన్సిలర్ బుళ్ళారి జ్యోతి, చేనేత కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ టంకశాల హనుమంతు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పొరాళు పురుషోత్తం పాల్గొన్నారు.

బెళుగుప్ప: 14 సచివాయాల పరిధిలోని మొత్తం 5615 పింఛన్లకుగాను 5279 మందికి సొమ్ము అందజేసినట్లు ఎంపీడీవో లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మల్లి పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో పంటలకు మేలు

ఉరవకొండ: సస్యరక్షణ చర్యలు వివరిస్తున్న కేవీకే శాస్త్రవేత్త శిరీష తదితరులు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఖరీఫ్ వేరుసెనగ సాగు చేసే రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని ఏడీఏ యల్లప్ప పేర్కొన్నారు. మంగళవారం ముద్దినాయనపల్లిలో నిర్వహించిన ‘పొలం పిలుస్తోంది’ కార్యక్రమంలో వారు రైతులకు పలు సూచనలు చేశారు. విత్తనశుద్ధి చేసుకోవాలని, వ్యవసాయంలో యాజమాన్య పద్ధతులు, రాయితీ విత్తనాలు, పంటల బీమా తదితరాలు వివరించారు. కార్యక్రమంలో ఏవో శ్రావణ్‌కుమార్, కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త మల్లికార్జున, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

www.JANAKULA.IN

‘పంటల బీమా’ సద్వినియోగం చేసుకోండి

ఉరవకొండ: ప్రభుత్వం వేరుసెనగ, పత్తి, ఆముదం వంటి పంటలకు బీమా సదుపాయాన్ని కల్పించిందని, దానిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో రామకృష్ణుడు పేర్కొన్నారు. రాకెట్ల, ఇంద్రావతి గ్రామాలు, విడపనకల్లు మండలంలో గడేకల్, డొనేకల్ గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన ‘పొలం పిలుస్తోంది’ కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. కేవీకే శాస్త్రవేత్త శిరీష, ఏవో పెన్నయ్య, బీమా కంపెనీ ప్రతినిధి శ్రీనివాస్‌తో కలిసి వేరుసెనగ ఇతరత్రా పంటలను పరిశీలించారు.

రోడ్డుపైకి రావాలంటే అష్టకష్టాలు!

కష్టంగా రోడ్డు మీదకు వస్తున్న వృద్ధురాలు, మహిళలు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: టీ కూడలి సమీపంలో కల్వర్టు నిర్మాణంలో ఉండటంతో పాత బస్టాండ్ నుంచి రోడ్డు మీదకు వచ్చే పాదచారులు అష్టకష్టాలు పడుతున్నారు. పట్టణంలో ప్రధాన మురుగు సమస్య తీర్చడానికి కల్వర్టు నిర్మించి పట్టణంలోని వర్షం నీళ్లు, మురుగు మళ్లించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఈ పనులు ప్రారంభించారు. వర్షాలు కురుస్తుండటంతో గుంతల్లో నీళ్లు చేరి పనులు ఆలస్యం అవుతున్నాయి. దీంతో పాత బస్టాండ్ నుంచి రోడ్డు మీదకు వచ్చే వృద్ధులు, మహిళలు అవస్థలు పడుతున్నారు. త్వరితగతిన కల్వర్టు పనులు పూర్తిచేయాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

సూచికలిలా.. దారి తెలిసేదెలా?

కళ్యాణదుర్గం పట్టణంలోని దొడగట్ట బైపాస్ పక్కనే గ్రామాల పేర్లు, కిలోమీటర్లు చూపే సూచిక బోర్డులు వృథాగా పడిపోయాయి. ఏఏ గ్రామాలు ఎంత దూరంలో ఉన్నాయో చూపే నామ పలకలు లేకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై రోడ్లు భవనాల శాఖ డీఈ ప్రసాద్ ‘న్యూస్‌టుడే’తో మాట్లాడుతూ సూచిక బోర్డులను సరిచేయించే ఏర్పాట్లు చేయిస్తామన్నారు.
- న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం.

స్తంభించిన మురుగు..

రాయదుర్గం చంద్రబాబు నాయుడు కాలనీలో బీసీ బాలుర వసతి గృహం సమీపంలో మురుగు ముందుకు కదలడం లేదు. దీంతో దుర్వాసనతో పాటు దోమలు వృద్ధి చెంది రోగాల బారిన పడుతున్నట్లు స్థానికులు వాపోయారు. మురుగును తొలగించి, నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్రను వివరణ కోరగా పారిశుద్ధ్య కార్మికులను పంపి మురుగు తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం.**

‘బస్‌బే’ను బాగు చేయరూ!

అనంతపురం- బళ్లారి జాతీయ రహదారి ఉరవకొండ మండలం పెన్నహోబిలం సమీపంలో ఆమిద్యాల వద్ద ఏర్పాటు చేసిన బస్‌బే శిథిలమైంది. కొన్ని రేకులు గాలికి ఎగిరిపోగా.. మిగతావి దెబ్బతిన్నాయి. దీంతో బస్సుల కోసం అక్కడ ప్రజలు వేచి ఉండటానికి ఆందోళన పడుతున్నారు. జాతీయ రహదారి అధికారులు స్పందించి కనీసం మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, ఉరవకొండ.

వామ్మో.. కోతుల బెడద

ఉరవకొండ, న్యూస్‌టుడ: ఉరవకొండ మండలం పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కోతుల బెడద విపరీతంగా ఉంది. దాడి చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తుండటంతో భక్తులు హడలెత్తి పోతున్నారు. చేతిలో చిన్న సంచి పట్టుకున్నా.. లాక్కెళ్తున్నాయి. మహిళలు తలలో పెట్టుకున్న పూలను సైతం లాగేస్తున్నాయి. కోతుల సంచారం కారణంగా దూరం నుంచి వచ్చిన భక్తులు ఆలయ పరిసరాల్లో సేద తీరడానికి అవకాశం లేకుండా పోయింది. వీటిని అరికట్టేలా దేవాదాయ అధికారులు కనీస చర్యలు చేపడుతున్న దాఖలాల్లేవు. సంబంధిత అధికారులు గుర్తించి భక్తులకు ఇబ్బందుల్లేకుండా తగు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.


ఆలయ ఉత్తర ద్వారంలో కోతుల గుంపు

నేడు జయపురానికి మంత్రి రాక

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘సుపరిపాలనలో తొలి అడుగు’ కార్యక్రమాన్ని కూడేరు మండలం జయపురంలో బుధవారం నిర్వహించనున్నట్లు అధికార యంత్రాంగం పేర్కొంది. ఈ కార్యక్రమానికి అతిథిగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ హాజరు కానున్నారని తెలిపారు.

డి.హీరేహాళ్ మండల తెదేపా కన్వీనర్‌గా మోహన్‌రెడ్డి

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: కాదలూరుకు చెందిన తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ పాటిల్ శైలజ భర్త కాదలూరు పాటిల్ మోహన్‌రెడ్డి మంగళవారం రాయదుర్గంలో జరిగిన నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో డి.హీరేహాళ్ తెదేపా మండల కన్వీనర్‌గా ఎన్నికయ్యారు.

న్యాయవాదులపై దాడులు అరికట్టాలి

నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: న్యాయవాదులపై దాడులు అరికట్టాలని బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వన్నూరుస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక కోర్టులో న్యాయవాదులు ఒక రోజు విధులు బహిష్కరించి కోర్టు ఎదుట నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు రవిచంద్ర, కోశాధికారి రాజశేఖర్‌రెడ్డి, న్యాయవాదులు శ్రీనివాసన్, రేణుక, శ్యామల, నిర్మల, రఘు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చేవరకు పోరాటం: వైకాపా

మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: ఎన్నికల్లో కూటమి నాయకులు హామీలు ఇచ్చి విస్మరించారని, వాటిని అమలు చేసే వరకు వైకాపా ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వైకాపా సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీనివాస కళ్యాణ మండపంలో నిర్వహించిన నియోజకవర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాది కూటమి పాలనలో హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారు? చేయాల్సిన ఎన్ని? తదితర వివరాలను వైకాపా నాయకులు ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, ఉమామహేశ్వర నాయుడు, మున్సిపల్ ఛైర్మన్ రాజ్‌కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలగంగాధర తిలక్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఉదయం సీజనల్ వ్యాధులపై రాయదుర్గం అర్బన్ వైద్యాధికారి యశ్వంత్‌కుమార్, అజార్ఖాన్ వైద్యులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మలేరియా సూపర్‌వైజర్ ఎర్రిస్వామి, సూర్యనారాయణ, శ్రీనివాసులు,ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కణేకల్లులో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయండి

కణేకల్లు, న్యూస్‌టుడే: కణేకల్లులో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయడంతోపాటు విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి ఈ మేరకు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మూతపడిన బాలికల ఎస్సీ వసతి గృహం పునరుద్ధరించాలని, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ ఏర్పాటు చేయాలని తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రం అందజేశారు. జిల్లా కోశాధికారి శంకర్, మండల అధ్యక్షుడు మహేంద్ర, నాయకులు తేజ, బాబా ఫకృద్దీన్, మహేంద్ర, శర్మాస్, వన్నూరుస్వామి, ఏకాంత్, సురేష్, వినయ్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ నాయకుల ఆందోళన

మదనపల్లె రైల్వేస్టేషన్‌లో ఒకరికి గాయాలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం సీటీఎం రైల్వేస్టేషన్‌లో మంగళవారం సాయంత్రం రక్తం మడుగులో కళ్యాణదుర్గం శివారు సిబాయికి చెందిన రామాంజులు అలియాస్ లక్ష్మీనరసింహను గుర్తించి మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కదిరి రైల్వే పోలీసులు విచారణ చేస్తున్నారు.

పేదలకు సకాలంలో వైద్యం అందించాలి

ఉరవకొండ: జాతీయ వైద్యుల దినోత్సవాన్ని మంగళవారం ఉరవకొండ లయన్స్ క్లబ్‌లో ఘనంగా నిర్వహించారు. వైద్యులు డాక్టర్ గంగాధర్, అర్జున్, హర్షవర్ధన్‌లను సత్కరించారు. క్లబ్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి వేదమూర్తి, కోశాధికారి హర్షవర్ధన్‌లు మాట్లాడుతూ ఆసుపత్రులకు వచ్చే పేదలకు మెరుగైన సేవలు అందేలా చూడాలని వైద్యులను కోరారు.

(c) eenadu

గుంతకల్లు

●గుంతకల్లు ●శింగనమల ●తాడిపత్రి

ఇసుక తరలిస్తే కఠినచర్యలు

శింగనమల, న్యూస్‌టుడే : ఇసుక అక్రమంగా రవాణ చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పెన్నా పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. రైతుల పంట పొలాలకు సాగు నీరు లేకుండా చేస్తున్నారన్నారు. గ్రామాల్లో ఇసుక తరలిస్తున్న వాహనాలను అడ్డుకోవాలని స్థానికులకు తెలిపామన్నారు. శింగనమల మండలం నిదనవాడ గ్రామంలో రైతులు ఐక్యతగా ఇసుక తరలింపును అడ్డుకొన్నారన్నారు. భూగర్భ జలాలు అడుగంటేలా ఇసుక తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నేడు ఇంటింటికీ తెదేపా

గార్లదిన్నె, న్యూస్‌టుడే : మండల కేంద్రం గార్లదిన్నెలో బుధవారం ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ పాండు మంగళవారం తెలిపారు. మంగళవారం ఆయన ఆయా వివరాలను వెల్లడించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా చేపట్టే ఇంటింటికీ తెలుగు దేశం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, ఏడీసీసీ బ్యాంకు ఛైర్మన్ ముంటిమడుగు, తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు పాల్గొంటారన్నారు. తెదేపా శ్రేణులు, అభిమానులు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమానికి ఆరు మండలాల కన్వీనర్లు, క్లస్టర్ యూనిట్, బూత్ బాధ్యులు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గంగామాతకు ప్రత్యేక పూజలు


అలంకరణలో గంగమ్మ

పామిడి, న్యూస్‌టుడే : పామిడి బెస్తవీధిలోని గంగమ్మ మంగళవారం శాకంబరి అలంకరణలో కనువిందు చేశారు. ఆషాఢ మాసం తొలి మంగళవారం సందర్భంగా ఫల, పుష్ప, కూరగాయాలు, ఆకు కూరలతో సర్వంగ సుందరంగా అలంకరణ చేశారు. మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదం పంచారు.

ఒప్పంద కార్మికుల సమస్యలు పరిష్కరించండి

మున్సిపల్ కమిషనర్ నయిమ్ అహ్మద్‌తో చర్చిస్తున్న మున్సిపల్ ఒప్పంద కార్మికులు

గుంతకల్లు గ్రామీణం, న్యూస్‌టుడే : మున్సిపల్ కార్యాలయంలో ఇంజినీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఒప్పంద కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ జేఏసీ నాయకులు మున్సిపల్ కమిషనర్ నయిమ్ అహ్మద్‌కు విన్నవించారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. తమ సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి ఆదేశాలు వచ్చిన తక్షణమే అమలు చేసి న్యాయం చేస్తామన్నారు. ఐకాస నాయకులు, ఇంజినీరింగ్ విభాగం ఒప్పంద కార్మికులు పాల్గొన్నారు.

శివారు కాలనీలు.. సమస్యలు జోరు

● సీసీదారులు, మురుగు కాలువలు కరవు ● తీవ్ర అవస్థల్లో కాలనీవాసులు

టైలర్స్ కాలనీలో సీసీదారులకు నోచుకోని వైనం

తాడిపత్రి, న్యూస్‌టుడే : తాడిపత్రి పురపాలికలోని శివారు కాలనీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. ఏళ్ల తరబడి కనీస వసతులు లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా సీసీదారులు, భూగర్భ మురుగునీటి వ్యవస్థ, తాగు నీటి పైపులైన్ వంటివి సమకూరలేదు. పురపాలికలో 36 వార్డులు, సుమారు రూ.1.30 లక్షల జనాభా ఉంది. తాడిపత్రిలో 12 వరకు శివారు కాలనీలు ఉండగా వాటిల్లో సమస్యలు తాండవిస్తున్నారు. గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల కాలం గడిపిందే తప్పా ఎలాంటి అభివృద్ధి చేసిన పాపాన పోలేదని జనం మండిపడుతున్నారు.

పురపాలిక :	తాడిపత్రి
వార్డుల సంఖ్య :	36
శివారు కాలనీ సంఖ్య :	12
సమస్యలు :	మౌలిక వసుతల లేమి

క్షేత్రస్థాయిలో ఇవిగో సమస్యలు

● టైలర్స్ కాలనీ, చేనేత కాలనీ, సీపీఐ కాలనీల్లోని శివారు వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి నోచుకున్న పాపాన పోలేదు. దీంతో వర్షాకాలంలో ఎక్కడపడితే అక్కడ బురద నిల్వ ఉంటోంది. దుర్వాసనతో పాటు దోమల బెడద తీవ్రంగా ఉంది.

● తాడిపత్రిలోని చేనేత కాలనీ, సీపీఐ కాలనీ, టైలర్స్ కాలనీ, నందలపాడు తదితర ప్రాంతాల్లో మురుగు కాలువలు లేవు. మురుగునీరు దిగువ ప్రాంతాల్లోకి చేరుతోంది. భూగర్భ మురుగు వ్యవస్థ ఉన్నా అవిబ్లాక్ అయ్యాయి. ఇటు దుర్వాసన, అటు దోమలు బెడత ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు.

● చేనేత కాలనీ, టైలర్స్ కాలనీ, సీపీఐ కాలనీల్లో మున్సిపాలిటీ నుంచి వచ్చే నీరు సరిగా రావడం లేదు. నిత్యం ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉంది. కొన్ని కాలనీల్లో విద్యుత్తు స్తంభాలు లేకపోవడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

సమస్య పరిష్కారానికి కృషి

శివారు కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు రూ.11.50 కోట్లను కేటాయించి కౌన్సిల్‌లో తీర్మానించారు. ఆయా పనుల నివేదికను ఉన్నతాధికారులకు పంపుతాం. త్వరలోనే కాలనీల్లో సీసీరహదారులు, తాగునీటి పైప్‌లైన్, భూగర్భ మురుగు నీటి వ్యవస్థ వంటి వాటివి ఏర్పాటు చేస్తాం.

- శివరామకృష్ణ, మున్సిపల్ కమిషనర్

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 99897 94244

సమస్య: గుంతకల్లులోని రామస్వామి ఆలయం మార్గంలో చెత్త సేకరణ సక్రమంగా చేయడం లేదు. చెత్త కుప్పలు అక్కడే ఉంటున్నాయి. **- శంకరనారాయణ**

సమాధానం : క్షేత్రస్థాయిలో పరిశీలించి చెత్తను తొలగించి.. శుభ్రం చేయిస్తాం. **- సుదర్శన్, శానిటేషన్ కార్యదర్శి, 17వ సచివాలయం.**

సమస్య: : 60 అడుగుల రోడ్డు, బ్యాంకు కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదు.

- బాలయ్య, విశ్రాంత ప్రిన్సిపల్.

సమాధానం : క్షేత్రస్థాయిలో పరిశీలించి వీధి దీపాలు ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరిసాం. **- సుదర్శన, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం**

సమస్య: గుంతకల్లులో ఆలూరు రోడ్డు ఏరియా, ప్రశాంతి నగర్‌లో మంగళవారం కుళాయిలకు రంగుమారిన తాగునీరు సరఫరా అయ్యాయి. **- రాజేశ్వరి**

సమాధానం: వీలైనంత త్వరగా క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- సుదర్శన, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం**

సమస్య : మండల తహసీల్దార్ ఈరమ్మ గుంతకల్లు నుంచి కార్యాలయానికి రావడానికి ఆలస్యం అవుతుంది. రోజు ఆలస్యం కావడంతో అక్కడికి వచ్చే వారు ఎదురు చూడాల్సి వస్తోంది. సమయ పాలన పాటించాలి. **- రామకృష్ణ, వైద్యుడు, కల్లూరు**

సమాధానం : గుంతకల్లు నుంచి వచ్చే సమయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చిన అర్జీలకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే గ్రామాల్లోకి వెళ్లి వస్తుంటా. ఆ సమయంలో ఆలస్యమవుతోంది. మిగిలిన రోజుల్లో సమయ పాలన కచ్చితంగా పాటిస్తూ ప్రజల సేవలో ఉంటాం.

- ఈరమ్మ, తహసీల్దార్, గార్లదిన్నె

– న్యూస్‌టుడే గుంతకల్లు పట్టణం

సమస్య : శింగనమల మండలం తరిమెల శ్మశాన వాటికలో ముళ్ల పొదలు పెరిగిపోయాయి. **- నారాయణస్వామి, తరిమెల**

సమస్య : శింగనమల ఎస్సీ కాలనీ శ్మశాన వాటికకు దారి లేదు. **- మునీంద్ర**

సమాధానం : సమస్య మాదృష్టికి రాలేదు. సంబంధిత అధికారులతో శ్మశాన వాటికను శుభ్రం చేయించి సమస్యను పరిష్కరిస్తాం.

- శేషారెడ్డి, తహసీల్దారు

– న్యూస్‌టుడే శింగనమల

నిబంధనలు పాటించకుంటే చర్యలు

సూచనలు ఇస్తున్న ఎంఈవో కిష్టయ్య

నార్పల, న్యూస్‌టుడే: విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తే ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేస్తామని ఎంఈవో కిష్టయ్య హెచ్చరించారు. మంగళవారం ఆయన నార్పలలో ప్రైవేట్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠపుస్తకాలు, నోటుపుస్తకాలు అధిక ధరలకు విక్రయించకూడదని సూచించారు. తల్లిదండ్రులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు తగిన వసతులు కల్పించడంతో పాటు, నాణ్యమైన విద్యను బోధించాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఈవో నారపరెడ్డి, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యులకు ఘన సన్మానం

తాడిపత్రిలో వైద్యులకు సత్కారం

గుంతకల్లు, తాడిపత్రి, శింగనమల నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో మంగళవారం వైద్యుల దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ వైద్యులను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. అనంతరం సమాజంలో వైద్యులు అందిస్తున్న సేవలను వక్తలు ప్రశంసించారు. **-న్యూస్‌టుడే, బృందం**

జనచైతన్య కాలనీలో కుక్కల బెడద

కాలనీలో గుంపులుగా కుక్కల సంచారం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీ పరిధిలోని జనచైతన్య కాలనీలో వీధి కుక్కల భయంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నాయి. కాలనీలో 300 పైగా కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. అయితే కాలనీలో 150కి పైగా వీధి కుక్కలు ఉన్నాయి. చీకటి పడిందంటే చాలు ద్విచక్రవాహనాల్లో వస్తున్న వాహన చోదకుల వెంటపడి దాడులు చేస్తున్నాయి. కుక్కల భయంతో వాహన చోదకులు వాహనాలు వేగంగా నడిపి ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు చొరవ తీసుకుని కుక్కల బోను ఏర్పాటుచేసి గ్రామానికి దూరంగా తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవతో రైతులను ఆదుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. పెద్దవడుగూరులోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ కన్వీనర్ వెంకటరావు ఆధ్వర్యంలో నాయకులు నారాయణ, శ్రీనివాసరెడ్డి, సుధాకర్, నాగేంద్ర, రంగనాయకులు, హుస్సేన్ పీరా, రఘురామయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవను ఇప్పటి వరకు రైతుల ఖాతాలో జమ కాలేదన్నారు. రైతుకు పెట్టుబడి సాయం అందిచాలని డిమాండ్ చేసారు.

శ్మశానవాటికను పరిరక్షించండి

వినతిపత్రాన్ని అందజేస్తున్న ముస్లింలు

యాడికి, న్యూస్‌టుడే : యాడికిలోని ముస్లిం శ్మశానవాటికను పరిరక్షించాలని కోరుతూ స్థానిక ముస్లింలు తహసీల్దార్ కె.ప్రతాప్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కోఆప్షన్ సభ్యుడు షేక్షావలి, ఖాజాహుసేన్ మాట్లాడుతూ శ్మశానవాటికలో కొందరు పశువులను వదిలి అపవిత్రం చేస్తున్నారన్నారు. సమస్యను పరిష్కరించాలని తహసీల్దార్‌ను కోరగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారని వారు పేర్కొన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ప్రథమం

పింఛను సొమ్ము అందజేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్, పాల్గొన్న తెదేపా నాయకులు

గుంతకల్లు గ్రామీణం: సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానంలో ఉందని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ పేర్కొన్నారు. పట్టణంలోని 32వ వార్డులో [illegible] కార్యక్రమంలో సోమవారం పాల్గొన్నారు. వార్డు కౌన్సిలర్ సుధాకర్, కృపాకర్, ఆనంద్, వైద్యురాలు పత్తి హిమబిందు, కృష్ణారెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు, కమిషనర్ నయిమ్ అహ్మద్, తెదేపా నాయకులు, పాల్గొన్నారు.

www.JANAKULA.IN

పారిశుద్ధ్య పనుల పరిశీలన

పనులు చేయిస్తున్నఎంపీడీవో యోగానందరెడ్డి తదితరులు

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : కల్లూరు గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను మంగళవారం ఎంపీడీవో యోగానందరెడ్డి సందర్శించి పరిశీలించారు. ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. చెత్తా చెదారాన్ని రోడ్లపై వేయకుండా ఇంట్లోనే డబ్బాలో వేసుకొని కార్మికులు వచ్చినప్పుడు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ దామోదరమ్మ, పంచాయతీ కార్యదర్శి మహేశ్వర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

స్వగ్రామం.. తరగని మమకారం

● పేదలకు తోచిన సాయం
● పలువురికి ఆదర్శం విజయ్‌భరత్‌రెడ్డి

పొలాలకు వెళ్లే రోడ్డుకు మరమ్మతులు చేయిస్తూ

తురకపల్లి (గుత్తి గ్రామీణం), న్యూస్‌టుడే : పుట్టిన గ్రామానికి ఎంతో మంది సేవ చేయాలనుకుంటారు. కొంత మంది మాత్రమే తన కలను సాకారం చేసుకుంటున్నారు. జీవితం హాయిగా సాగిపోతే చాలు ఇతరులు ఎలా ఉంటే మనకెందుకు అనుకునే రోజులు ఇవీ. గుత్తి మండలంలోని తురకపల్లి గ్రామానికి చెందిన ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీరు తన గ్రామానికి సేవ చేస్తూ ముందుకు సాగుతున్నాడు. తురకపల్లికి చెందిన నారాయణరెడ్డి, దేవేంద్రమ్మ దంపతుల కుమారుడు విజయ్ భరత్‌రెడ్డి హైదరాబాద్‌లో పని చేస్తున్నారు. అక్కడ ఉంటూనే తన గ్రామానికి, పేదలకు సాయం చేస్తున్నాడు. సంపాదించిన దాంట్లోనే కొంత సేవా కార్యక్రమానికి వెచ్చిస్తున్నాడు.

గ్రామానికి అండగా..

విజయ్‌భరత్ రెడ్డి తన చిన్ననాటి నుంచి గ్రామానికి పేదలకు సేవ చేయాలని నిర్ణయించుకున్నాడు. తల్లిదండ్రుల సహకారంతో తన సొంతూరులో పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నాడు. గ్రామంలోని పేదలను గుర్తించి దాదాపు రూ.2 లక్షలు విలువ చేసే 8 ఆవులను అందజేశారు.

● గ్రామంలోని పాఠశాలకు మైక్‌సెట్, కొంత నగదు అందజేశారు. గ్రామంలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలకు తనవంతు సాయం చేస్తున్నాడు. గ్రామానికి చెందిన వారు రోడ్డు ప్రమాదంలో గాయపడినా వారికి అండగా నిలుస్తున్నాడు. ఏడాది కిందట గ్రామం నుంచి పొలాలకు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. తన సొంత డబ్బుతో దాదాపు రూ.40 వేల దాకా ఖర్చు చేసి రెండు కిలోమీటర్ల దారికి మరమ్మతులు చేయించాడు. గ్రామంలో తాగునీరు, విద్యుత్తు సమస్యలు తలెత్తితే సొంత ఖర్చులతో పరిష్కారం చూపుతున్నాడు.

యువత ముందుకు రావాలి

-విజయ్ భరత్ రెడ్డి, తురకపల్లి

కొందరికి సొంత గ్రామానికి ఎంతో కొంత చేయాలని ఉంటుంది. అందుకే గ్రామంలో పేదలకు సాయం చేస్తున్నా. నిత్యం గ్రామంలో లేకపోయినా నావంతు ప్రయత్నం చేసి ఆదుకుంటున్నా.

చదరంగంలో అత్యుత్తమ ప్రతిభ

బాలాజీ

పునీత్‌రెడ్డి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లుకు చెందిన ఐదుగురు క్రీడాకారులు బాలాజీ, పునీత్‌రెడ్డి, కార్తిక్, రాఘువలు జునైరా చదరంగంలో అంతర్జాతీయ రేటింగ్ సాధించారు. గత మే నెల 31న బెలగావిలో అంతర్జాతీయ చెస్ క్లాసిక్ టోర్నీ, జూన్ 21న మైసూరులో రాపిడ్ అంతర్జాతీయ టోర్నీ జరిగింది. ప్రపంచ చదరంగ సమాఖ్య, భారత చదరంగ సమాఖ్య సంయుక్తంగా ఈ టోర్నీ రేటింగ్‌ను జూలై 1తేదీన ప్రకటించారని మంగళవారం కోచ్ అనిల్‌కుమార్ తెలిపారు. బెలగావిలో బీడీసీఏ టోర్నీలో క్లాసిక్ విభాగంలో బాలాజీ 1472 రేటింగ్, పునీత్‌రెడ్డి 1472 రేటింగ్, రాఘవ 1478 రేటింగ్ సాధించారు. మైసూరులో అంతర్జాతీయ రాపిడ్ టోర్నీలో కార్తిక్ 1493 రేటింగ్, జునైరా 1401 రేటింగ్ సాధించారు. విద్యార్థులు ఇంటర్నేషనల్ రేటింగ్ సాధంచడంతో తల్లిదండ్రులు, కోచ్ అనిల్‌కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

వైకాపా విస్తృత స్థాయి సమావేశం

మాట్లాడుతున్న వైకాపా రాష్ట్ర నాయకుడు సతీశ్‌రెడ్డి, పాల్గొన్న వైకాపా నాయకులు

గుంతకల్లు గ్రామీణం, న్యూస్‌టుడే : పట్టణంలోని కొనకొండ్ల రోడ్డులోని పీఎంఆర్ కన్వెన్షన్ హాలులో వైకాపా పార్టీ విస్తృస్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. గుంతకల్లు మాజీ శాసనసభ్యుడు వై.వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. వైకాపా రాష్ట్ర నాయకుడు సతీశ్‌రెడ్డి, అనంతపురం జిల్లా పార్లమెంట్ పరిశీలకుడు నరేశ్ కుమార్ రెడ్డి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి, శింగనమల నియోజకవర్గ ఇన్‌ఛార్జి శైలజనాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వైకాపా రాష్ట్ర నాయకుడు సతీశ్‌రెడ్డి మాట్లాడుతూ వైకాపా ప్రజల తరపున అధికార పార్టీతో పోరాడుతోందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నైరుతి రెడ్డి, గుంతకల్లు, గుత్తి, పామిడి సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

గుర్తు తెలియని వ్యక్తి మృతి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లులోని చెన్నై ఎగ్మోర్ 22157 నంబరు దివ్యాంగుల బోగీలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడని రైల్వే ఎస్సై మహేంద్ర తెలిపారు. మృతుడి వద్ద గుర్తింపు పేపర్లు గాని, రైలు టికెట్లు గాని లేవన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ మృత్యువాతపడ్డాడని ఎస్సై తెలిపారు.

పోలీసుల అదుపులో జూదరులు

యాడికి: జూదం ఆడుతున్న తొమ్మిది మందిని మంగళవారం యాడికి పోలీసులు అరెస్టు చేశారు. సీఐ ఈరన్న తెలిపిన వివరాల మేరకు.. యాడికి కోటవీధిలోని పంచాయతీ కార్యాలయం వెనక ఉన్న ఓ ఇంటిలో జూదం ఆడుతున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి దాడులు చేశామన్నారు. జూదం ఆడుతుండగా అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.34,100 నగదు, రెండు ద్విచక్ర వాహనాలతో పాటు ఎనిమిది చరవాణులను స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

గుంతకల్లు పట్టణం: గుంతకల్లులో మంగళవారం 11 మంది జూదరులను అరెస్టు చేసి రూ.22,560 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఒకటో పట్టణ పోలీసులు పేర్కొన్నారు. హనుమేశ్ నగర్‌లో ఆంధ్ర ప్రగతి బ్యాంకు ఎదురుగా బయలు ప్రదేశంలో జూదం ఆడుతున్నారని సమాచారం రావడంతో ఎస్సై కొండయ్య, సిబ్బందితో దాడులు చేసి వారిని అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ నాగేశ్వరరావు తెలిపారు.

కుక్కల దాడిలో గొర్రెల మృత్యువాత

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చెదుళ్ల గ్రామంలో మంగళవారం ఉదయం వీధి కుక్కల దాడిలో 20 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. చెదుళ్ల గ్రామానికి చెందిన రాగే యల్లప్ప గొర్రెలు మేపుతూ వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గ్రామ శివారులో గొర్రెలకు స్థావరం ఏర్పాటు చేసుకున్నాడు. ఉదయాన్నే గొర్రెలను ఇనుప కంచెలో ఉంచి భోజనం తినడానికి ఇంటికి వెళ్లాడు. తిరిగి వచ్చే సమయానికి వీధి కుక్కలు ఇనుప కంచెలో ప్రవేశించి 20 గొర్రెలను చంపేశాయని బాధితుడు లబోదిబోమంటున్నాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరుతున్నాడు.

గుత్తిఆర్.ఎస్.లో చోరీ

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిఆర్.ఎస్.లోని టెలికాం ఉద్యోగి ఇంట్లో చోరీ జరిగింది. వైఎస్సార్ కడప జిల్లా కేంద్రంలో పని చేస్తున్న ఆమె సుందరయ్యకాలనీలో పై అంతస్తులో ఉంటున్నారు. ఆమె విధులకు వెళ్లగా శనివారం రాత్రి చోరీ జరిగింది. కింద ఇంటిలో నివాసం ఉంటున్నవారు ఆమెకు సమాచారం ఇచ్చారు. ఇంటిలోని బీరువాలో రూ.లక్షతోపాటు మూడు తులాల బంగారు ఆభరణాలను గుర్తు తెలియని దుండగులు చోరీ చేశారు. ఈఘటనపై ఆమె తన సోదరుడితో కలిసి మంగళవారం పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు విచారణ చేపట్టారు.

కోనఉప్పలపాడులో దొంగతనం

యాడికి, న్యూస్‌టుడే : మండలంలోని కోనఉప్పలపాడులో ఓ ఇంట్లో చోరీ ఘటన అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. శివమ్మ అనే మహిళ ఇంటి బయట నిద్రిస్తున్న సమయంలో యాడికికి చెందిన ఓ వ్యక్తి లోపలికి వెళ్లి చాకచక్యంగా రూ.లక్షకు పైగా విలువ చేసే బంగారం, వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లాడు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

5 నుంచి ఆషాఢ మాస బ్రహ్మోత్సవాలు

పామిడి : ఈ నెల 5 నుంచి 11 వరకు శ్రీరంగ సుభే ఫిర్కా భగవాన్ దాస్ విఠోబ స్వామి ఆషాఢ మాస బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు కార్యనిర్వహణాధికారి కృష్ణయ్య ప్రకటనలో తెలిపారు.

వృథాగా తాగునీరు

మండలంలోని వరదాయపల్లి గ్రామంలో మసీద్ సమీపంలో తాగునీరు వృథా అవుతోంది. పంచాయతీ బోరుకు సంబంధించిన పైపు పగిలిపోవడంతో నిత్యం నీరు వృథాగా పోతూ ప్రధాన రహదారిపై నిలుస్తోంది. నెలలుగా సమస్య ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి తాగునీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రతాప్ రాజ్‌ను వివరణ కోరగా నీటి వృథాను అరికడతామని తెలిపారు. – న్యూస్‌టుడే పెద్దపప్పూరు

అలంకారప్రాయంగా ట్యాంకులు

గుంతకల్లులో దోనిముక్కల ఏరియా జగనన్న కాలనీల్లో ఏర్పాటు చేసిన మినీ నీటి ట్యాంకులు పనిచేయడం లేదు. ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉన్న వారు కొన్ని లేఅవుట్లలో డబ్బులు చెల్లించి ట్యాంకర్ల నీటిని తెప్పించుకుంటున్నారు. జగనన్న కాలనీల్లో పది లేఅవుట్లలో ఈ దుస్థితి నెలకొంది. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

– న్యూస్‌టుడే గుంతకల్లు పట్టణం

ప్రమాదం జరిగితేనా స్పందిస్తారా?

తాడిపత్రిలోని సంజీవనగర్ 5వ రోడ్డులో మ్యాన్‌హోల్ ప్రమాదకరంగా మారింది. వారం రోజుల కిందట దారి మధ్యలో ఉన్న మ్యాన్‌హోల్ ధ్వంసమైంది. ప్రధాన రహదారి కావడంతో నిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని, ఆదమరిచి ఎవరైనా అటువైపు వెళ్తే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. దీనిపై మున్సిపల్ ఏఈ నాగేంద్ర ప్రసాద్‌ను వివరణ కోరగా వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

– న్యూస్‌టుడే తాడిపత్రి

ఇసుక తవ్వకాలపై అభ్యంతరం

పెన్నానదిలో ఆందోళన చేస్తున్న రైతులు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే : మండలంలోని మొలకతాళ్ల సమీపంలో ఉన్న పెన్నానది పరివాహక ప్రాంతంలో ప్రభుత్వం ఇద్దరికీ ఇసుక రేవులకు అనుమతులు ఇవ్వగా అందులో ఇసుకను తవ్వకాలు చేపట్టిన వారిని శింగనమల మండలం నిదనవాడ గ్రామ రైతులు మంగళవారం అడ్డగించారు. తమ పరిధిలోనే ఇసుకను తవ్వున్నారంటూ ఆ గ్రామ రైతులు అడ్డగించడంతో రెండు మండలాల సీఐలు రామసుబ్బయ్య, కౌలుట్లయ్య సిబ్బందితో అక్కడికి చేరుకొని రెవెన్యూ అధికారులతో కొలతలు వేయించి సమస్యను సద్దుమణిగేలా చర్యలు తీసుకున్నారు.

దోమతెరలు వాడుదాం

గుత్తి, న్యూస్‌టుడే : డెంగీ వారోత్సవాన్ని మంగళవారం సబ్‌యూనిట్ అధికారి ప్రభాకర్, మలేరియా అధికారి లాజరస్‌లు బసినేపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేశారు. ప్రజలు దోమకాటుకు గురికాకుండా దోమతెరలను వాడాలన్నారు.

వంటమనిషి కావలెను
ఇంటియందు పనిచేయుటకు వంటమనిషి కావలెను. గుంతకల్లు టౌన్ నందు 6 మెంబర్స్ ఉన్న ఇంటిలో వంట చేయుటకు ఆడ వంటమనిషి కావలెను. బ్రాహ్మణ, వైశ్య, లింగాయిత సామాజిక వర్గానికి ప్రాధాన్యము ఇవ్వబడును. మంచి జీతం ఇవ్వబడును. సంప్రదించండి
8179506127

(c) eenadu

అనంతపురం

• అనంతపురం • రాప్తాడు

పొగాకు వాడకానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ

సంతకం చేస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే : పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా మంగళవారం అనంత లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఆవరణలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి పాల్గొన్నారు. పొగాకు వినియోగించటం వల్ల అనేక దుష్ప్రభావాలున్నాయని వివరించారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణస్వామి, సామాజిక కార్యకర్త శ్రీరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

శ్రీనివాస్‌నగర్ : 8008573000
మూడోరోడ్డు: 8008573002
ఆజాద్‌నగర్: 9652620265

సమస్య: నీరుగంటి వీధిలో వారం నుంచి తాగునీరు రావడం లేదు. - **అశోక్**
సమాధానం: చర్యలు తీసుకుంటాం.
సమస్య: బళ్లారి బైపాస్ వద్ద ఆవులు రోడ్డుకు అడ్డంగా నిలబడుతున్నాయి. - **పరమేశ్వర్**
సమాధానం: ఆవుల యజమానులకు నోటీసులు ఇస్తాం.
(పై ప్రశ్నలకు ఈఈ నరసింహ, ఎంహెచ్‌ఓ రంగస్వామి సమాధానాలు ఇచ్చారు.)
- న్యూస్‌టుడే, అశోక్‌నగర్, కమలానగర్

ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడిగా జిల్లా వాసి

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: ఎస్ఎఫ్ఐ నూతన కేంద్ర కమిటీలో జిల్లాకు చెందిన **ఓతూరు పరమేశ్‌**కు చోటు దక్కింది. ఈయన ప్రస్తుతం అనంతపురం జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. కేంద్రీయ యూనివర్సిటీ సమస్యల పరిష్కారం కోసం, పాఠశాలల విలీనానికి వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని పరమేశ్ తెలిపారు.

సరఫరాపై చొరవేదీ.. మరమ్మతుల ఊసేదీ?

అశోక్‌నగర్: నగరపాలక ఇంజినీరింగ్ కార్మికులు సమ్మె చేస్తుండటంతో తాగునీటి సరఫరాపై ప్రభావం పడుతోంది. 8 రోజులుగా కార్మికులు నిరవధిక సమ్మెకు దిగడంతో నగరపాలక అధికారులు ప్రత్యామ్నాయం ఏర్పాట్లు చేశారు. అయినా కొన్ని ప్రాంతాలకు నీరు అరకొరగా సరఫరా అవుతోంది. పైపులైను లీకేజీలు సత్వరం మరమ్మతులు చేయలేకపోతున్నారు. వాల్వులు సక్రమంగా తిప్పి సరఫరా చేయడంలో అవగాహన రాహిత్యంతో పూర్తిస్థాయిలో తాగునీరు అందించలేకపోతున్నారు.

బళ్లారి బైపాస్‌లో ప్రధాన పైపులైన్‌కు అరకొరగా మరమ్మతులు.. లీకేజీలతో మడుగు

మిట్ట, దూర ప్రాంతాలకు ప్రతిబంధకం

ట్యాంకులకు దూరంగా ఉన్న ప్రాంతాలకు తాగునీరు పూర్తి స్థాయిలో అందడం లేదు. గతంలో పని చేస్తున్న కార్మికులు అనుభవంతో ఏ మేరకు నీటి ఒత్తిడి పెంచితే దూర ప్రాంతాలకు సరఫరా అవుతుందో అవగాహన ఉండేది. కొన్ని ప్రాంతాల్లో కొత్త వారు పని చేస్తున్నారు. రెగ్యులర్ కార్మికులు, ఇంజినీరింగ్ విభాగం క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తే సమస్య పరిష్కారం అవుతుంది.

ఇవీ సమస్య ఉన్న ప్రాంతాలు

ఒకే ప్రాంతంలోని కొన్ని వీధులకు నీరు వచ్చి మరికొన్నిటికి సరఫరా అవ్వడం లేదు. హౌసింగ్ బోర్డు శివారు, వెంకటేశ్వరనగర్, విజయనగర్ కాలనీ, గౌరవ్‌గార్డెన్, ఆర్.కె. నగర్, నాయక్‌నగర్, సంగమిత్ర కాలనీ, కట్ట కింద గేరి, మరువ కొమ్మ కాలనీ, సంగమిత్ర కాలనీ, ఇందిరాగనగర్, యువజన కాలనీ, సోమనాథనగర్, తిరుమల నగర్, మొదటి రోడ్డు, బిందెల వారి కాలనీల్లో అరకొరగా అందుతున్నాయి. గౌరవ్ గార్డెన్‌లో ఉన్న వాల్వ్ పోవడంతో వెంటనే మరమ్మతులు చేయక పోవడంతో అటు నీటి సరఫరా సక్రమంగా జరగడంలేదు, ఇటు లీకేజీలతో పరిసరాలు బురదమయం అవుతున్నాయి.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పోరు: ఏఐఎస్ఎఫ్

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే : ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు, వసతి దీవెన బకాయిల చెల్లింపులపై రాష్ట్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి పేర్కొన్నారు. నగరంలోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవనంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. రూ.4,200 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబరు 77 ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నగర అధ్యక్షుడు మంజునాథ్, వంశీ, సమీర్, బాబ్‌జాన్, మణి పాల్గొన్నారు.

'ప్రజలు బాగుపడితే జగన్ ఓర్వలేడు'

అనంత నగరపాలక, న్యూస్‌టుడే : ప్రజలు సుభిక్షంగా ఉంటే జగన్ ఓర్వలేరని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విమర్శించారు. మంగళవారం నగరంలోని 4వ డివిజన్‌లోని రెవెన్యూ కాలనీ, 37వ డివిజన్‌లోని రాంనగర్ రైల్వే గేటు, 46వ డివిజన్లలోని ఐదో రోడ్డు పెద్దమ్మ దేవాలయం వీధుల్లో పింఛన్లు పంపిణీ చేశారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, కమిషనరు బాలస్వామి, నగరపాలక అధికారులు పాల్గొన్నారు. పింఛన్ల పంపిణీలో 96.25 శాతం చేశామన్నారు.

పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, కమిషనరు బాలస్వామి

రాంనగర్: సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నగరంలో రోజుకు 30 ఇళ్ల చొప్పున తిరిగి విజయవంతం చేయాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం తెదేపా కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతపురం అర్బన్‌లో 292 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. బూత్ ఇన్‌ఛార్జి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

24 గంటలూ అందుబాటులో వైద్యసేవలు

నగరంలోని పెద్దాసుపత్రి వైద్య సేవలు అందకపోవడం, అపరిశుభ్రత, డబ్బులు వసూలు చేయడం వంటి సమస్యలు ఎదురవుతున్నాయి. వాటికోసం ప్రత్యేక ఫిర్యాదుల విభాగం ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఫోన్ నంబర్ల బ్రోచర్‌ను ఎమ్మెల్యే, వైద్యాధికారులు ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆసుపత్రిలో ఏ సమస్య ఉన్నా 89777 69871 నంబరుకు ఫోన్ చేయాలన్నారు.

అలోకనం ఆవిష్కరణ

తపోవనం: దళితుల జీవితాలపై అనేక పుస్తకాలు రచించిన విశ్రాంత ప్రిన్సిపల్ కల్లూరు ఆలోకనం సాహిత్య విమర్శపై మరో పుస్తకం రాశారు. అనంతపురం గ్రామీణ మండలం రాజీవ్‌కాలనీకి చెందిన ఆయన గిరిజన సంక్షేమ పాఠశాలల్లో అధ్యాపకుడిగా, ప్రిన్సిపల్‌గా పని చేసి నాలుగేళ్ల కిందట పదవీ విరమణ చేశారు. తాజాగా ఆలోకనం సాహిత్య విమర్శ గ్రంథాన్ని రచించారు. జులై 2న హైదరాబాద్‌లోని కళాసుబ్బారావు కళావేదికలో నిర్వహించనున్న సాహితీ వార్షోత్సవాల్లో ఈ రచనను ఆవిష్కరించనున్నారు.

శిక్షణకు న్యాయమూర్తులు

అనంతపురం(లీగల్): అదనపు జిల్లా న్యాయమూర్తులకు మంగళగిరిలోని జ్యుడీషియల్ అకాడమీలో ఈనెల 5న ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణకు జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న ఇద్దరు అదనపు జిల్లాన్యాయమూర్తులు వెళ్లనున్నారు. పోక్సో కోర్టు న్యాయమూర్తి చినబాబు, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి హరితలు వెళ్లనున్నారు. శనివారం ఈ కోర్టులకు న్యాయమూర్తులకు ఇన్‌ఛార్జిలను నియమించనున్నారు.

3న ప్రైవేటు పాఠశాలల బంద్

అనంతపురం విద్య: ఈనెల 3న ప్రైవేటు పాఠశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర సమన్వయకర్త కుసుమ పుల్లారెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలలు మూసివేసి, శాంతియుత నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఆర్టీఈ 12(1)సీ ప్రకారం బలవంతంగా ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించడం, షోకాజ్ నోటీసులు జారీ చేయడం, పాఠశాలల గుర్తింపు రద్దుచేస్తామని బెదిరింపులు, ధ్రువీకరణ లేని ఫిర్యాదుల ఆధారంగా తనిఖీలు నిర్వహించడం తదితర సమస్యలపై ఆందోళన చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

వృద్ధురాలిపై దాడి.. కేసు నమోదు

అనంత నేరవార్తలు : ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో ఓ వృద్ధురాలిపై కొందరు దాడి చేయడంతో.. వారిపై అనంతపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పాముర్తి యికి చెందిన వృద్ధురాలు సుబ్బమ్మ, నారాయణస్వామి కుటుంబాల మధ్య కొంతకాలంగా ఆర్థిక లావాదేవీల విషయంలో మనస్పర్థలు ఉండేవి. అవి తారాస్థాయికి చేరడంతో గత నెల 29న వృద్ధురాలిపై సోములదొడ్డి వద్ద నారాయణస్వామి పొలంలో దాడి చేశారు. వారిలో జయమ్మ, నాగవేణి, రవి, నారాయణస్వామి, శ్వేతలు వృద్ధురాలిని దూషిస్తూ విచక్షణారహితంగా కొట్టి గాయపరిచారు. బాధితురాలి బంధువులు పద్మావతి కుమారుడు నాగేంద్ర దాడి నుంచి రక్షించి చికిత్స కోసం ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు.

ఇంటింటికి మంచిని వివరిద్దాం: ఎమ్మెల్యే

రాంనగర్ (అనంతపురం), రాప్తాడు: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి.. సంక్షేమం వంటి మంచి కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి శ్రీరామ్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తెదేపా కార్యక్రమం ముద్రించిన కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుతో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందన్నారు. ఈనెల 2 నుంచి నెలరోజుల పాటు ఇంటింటికి తెదేపా కార్యక్రమం కొనసాగుతుందన్నారు. బూత్, క్లస్టర్ ఇన్‌ఛార్జులు, గ్రామ, మండల కమిటీల సభ్యులంతా సమన్వయంతో ఇంటింటికి వెళ్లాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలోను 50 ఇళ్లు తిరగాలని, సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు తెలియజేయాలన్నారు. ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలు కూడా తీసుకోవాలన్నారు. అనంతరం రాప్తాడు మండలం బుక్కచెర్లలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరాలని సునీత కోరారు.

బుక్కచెర్ల గ్రామంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న పరిటాల సునీత

● ఆత్మకూరు మండలం సింగంపల్లి తండాకు చెందిన ఆదినారాయణ భార్య అరుణమ్మ గత నెల 6న రహదారి ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించింది. అరుణమ్మ రూ.100 చెల్లించి, తెదేపాకు సభ్యత్వం తీసుకుందని, ప్రమాద బీమా కింద రూ.5 లక్షలు మంజూరైంది. మంగళవారం అనంతపురం క్యాంపు కార్యాలయంలో కుటుంబ సభ్యులకు రూ.5 లక్షలు పరిహారం ఎమ్మెల్యే సునీత అందజేశారు.

రూ.13 వేల వేతనంతో జీవనం సాగించేదెలా?

అనంత నగరపాలక: కేవలం రూ.13 వేల జీతంతో కార్మికులు ఎలా జీవించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్, నగర అధ్యక్షుడు వెంకటనారాయణ విమర్శించారు. నగర, పురపాలికల్లో పని చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మంగళవారం నగరపాలక ప్రధాన గేటు ముందు కళ్లకు గంతలు, చెవిలో పువ్వులు పెట్టుకుని వినూత్న నిరసన వ్యక్తం చేశారు. సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. వెంటనే న్యాయం చేయకపోతే చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జున, సంజీవరాయుడు పాల్గొన్నారు.

వారాహి మాతకు భక్తజన నీరాజనం

అనంత సాంస్కృతికం: నగరంలో పలు ఆలయాల్లో కొనసాగుతున్న వారాహి నవరాత్రుల ఉత్సవాల నేపథ్యంలో మంగళవారం రాత్రి ఆలయాలు కిటకిటలాడాయి. కొత్తూరు కన్యకాపరమేశ్వరీ ఆలయంలో 'ధూమ్ర వారాహి' అలంకరణలో అమ్మవారిని ముస్తాబు చేసి ప్రత్యేక పూజలు చేశారు. మహిళామండలి అధ్యక్షురాలు నిర్మలాదేవి ఆధ్వర్యంలో ద్వాదశ నామ స్తోత్రం, సామూహిక లలితాపారాయణం, సామూహిక కుంకుమార్చన తదితర కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. బీఎస్ఎన్ఎల్ విశ్రాంత అధికారి మనూరు నాగరాజు, ఉమారాణి దంపతులు, వసంత రాంబాబు కుటుంబ సభ్యులు ఉత్సవ దాతలుగా వ్యవహరించారు.

బీసీ రిజర్వేషన్లు కల్పించాలి

కమలానగర్, న్యూస్‌టుడే : రాష్ట్రవ్యాప్తంగా బలిజ, కాపు, తెలగ, ఒంటరి కులాలకు బీసీ రిజర్వేషన్లు కల్పించాలని ఉమ్మడి అనంతపురం జిల్లా బలిజ బల సంఘాల నాయకులు శ్రీనివాసులు, సంజీవరాయుడు, దివాకర్ పేర్కొన్నారు. మంగళవారం ఆ సంఘ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆర్థికంగా వెనకబడిన కులాలను కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ (ఎకనామికల్ వీకర్ సెక్షన్) పేరుతో 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశించడం జరిగిందన్నారు. అయితే 2019లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ కోటాలో బలిజ, కాపు, తెలగ, ఒంటరి కులాలకు 5 శాతం ప్రత్యేకంగా రిజర్వేషన్లు కల్పించిందన్నారు. వైకాపా అధికారంలో జగన్ మోహన్‌రెడ్డి ఉన్న 5 శాతం రిజర్వేషన్లను తొలగించారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ 10 శాతం రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకటనారాయణ, మహాలక్ష్మి, శ్రీకాంత్, రామాంజనేయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న శ్రీనివాసులు, సంజీవరాయుడు, దివాకర్, ఇతర నాయకులు

మల్టీడే క్రికెట్ పోటీల్లో అనంతపురం జట్టు విజయం

కడప : మల్టీడే క్రికెట్ పోటీల్లో భాగంగా వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో చిత్తూరుపై అనంతపురం జట్టు ఘన విజయం సాధించింది. 179 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండోరోజు ఆట ప్రారంభించిన అనంతపురం జట్టు 58.2 ఓవర్లలో 260 పరుగులకు ఆలౌటైంది. రెహాన్ 163 పరుగులతో సత్తా చాటాడు. చిత్తూరు బౌలర్లలో సాయిచరణ్‌కు 6 వికెట్లు దక్కాయి. చిత్తూరు జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 34.5 ఓవర్లలో 99 పరుగులకే కుప్పకూలింది. అనంతపురం బౌలర్లు వరుణ్‌సాయి 7, సాయిప్రతాప్‌రెడ్డి 3 వికెట్లు తీసుకున్నారు. 29 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని వికెట్ నష్టపోకుండా ఛేదించింది.

శివబాలయోగి ఆశ్రమంలో శాకంబరి అలంకరణ

అనంత సాంస్కృతికం: నగరంలోని బెంగళూరు రోడ్డులో నెలకున్న శివ బాలయోగి మహారాజ్ ఆశ్రమం శ్రీఅనంతేశ్వరస్వామి ఆలయంలో [illegible] కూరలకు చేసిన శాకంబరీ అలంకరణ ఆకట్టుకుంది. పాతూరు ఆర్యవైశ్య మహిళామండలి సభ్యులు చీర, సారె తెచ్చారు. అధ్యక్ష, కార్యదర్శులు జూటూరు అరవింద్, కలవల మల్లికార్జున, ఉపాధ్యక్షులు రత్నగిరి దేవరాజ్, కలవల మహేశ్, మహిళామండలి అధ్యక్షురాలు జ్యోతి మాట్లాడుతూ.. 40 కిలోల కూరగాయలు, 20 కిలోల పండ్లు, పలు రకాల ఆకుకూరలతో అనంతేశ్వరీమాతను అలంకరించారు. అనంతరం అన్నదానానికి ఆర్థిక చేయూతనందించిన నాగరాజు, గీతావాణి దంపతులను, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు చల్లా స్వర్ణలత బృందాన్ని ఆలయ కమిటీ ఘనంగా సన్మానించింది.

www.JANAKULA.IN

పల్లకీసేవలో భక్తులు

పంపనూరు స్వామికి పంచామృతాభిషేకం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్ఠి సందర్భంగా స్వామి వారి కల్యాణం జరిగింది. స్వామి వారి కల్యాణంలో పాల్గొనేందుకు భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచి స్వామి వారికి పంచామృతాభిషేకం, క్షీరాభిషేకం, అర్చనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

సమ్మె విరమించి విధుల్లో చేరండి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: సమ్మె విరమించి విధుల్లో చేరాలని కమిషనరు బాలస్వామి ఇంజినీరింగ్ కార్మికులను సూచించారు. నగరపాలక వద్ద ఇంజినీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె 12వ రోజుకు చేరుకుంది. మంగళవారం సాయంత్రం కమిషనరు కార్మికుల వద్దకు చేరుకొని సీడీఎంఏ తగు నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. వర్షాకాలం ప్రారంభం కానుండటంతో విధుల్లో చేరాలని హితవు పలికారు. తక్షణమే సమ్మె విరమించకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

వైభవం... సుబ్రహ్మణ్యేశ్వరుడి కల్యాణం

అనంత సాంస్కృతికం: నగరంలోని అశోక్‌నగర్ హరిహర దేవాలయంలో మంగళవారం వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణోత్సవం సందడిగా జరిగింది. ఆషాఢ శుద్ధ షష్ఠి సందర్భంగా కల్యాణోత్సవ నిర్వాహకుడు ఆనంద్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మధుసూదన్‌స్వామి అర్చక బృందం చేసిన వేదమంత్రోచ్చరణ హోరెత్తించింది. కల్యాణం అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది.

కల్యాణోత్సవంలో ఉభయకర్తలు

ప్రమాదకరంగా..

నగరంలోని హౌసింగ్‌బోర్డు వెంకటేశ్వరస్వామి ఆలయ స్వాగత తోరణం ఎదురుగా మురుగు కాల్వపై సిమెంట్ పలకలు వేయకుండా వదిలేశారు. వాహనదారులు ఏమరపాటుగా ఉంటే కాలువలో పడే ప్రమాదం ఉంది. శుభ్రం చేసేందుకు ఇలా వదిలేశారనుకుంటే దానికి తగిన రక్షణ ఏర్పాట్లు చేయాల్సి ఉంది. ఇప్పటికే కొన్ని ప్రమాదాలు జరిగాయి. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, శారదానగర్**

అతిక్రమణ తగునా..

ద్విచక్రవాహనంలో ఇద్దరు మించి వెళ్లరాదని ఆర్టీవో, పోలీసులు ఫ్లెక్సీలు, పత్రికా ప్రకటనల ద్వారా అవగాహన కల్పిస్తున్నా ప్రజలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఏకంగా అయిదుగురు కూర్చొని ద్విచక్ర వాహనాల్లో ప్రయాణిస్తున్నారు. చిన్న పిల్లల్ని కూర్చొబెట్టుకుని ప్రమాదకరంగా వెళ్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఊహించని నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. - **న్యూస్‌టుడే, శారదానగర్**

ఘనంగా వైద్యుల దినోత్సవం

అనంతపురం (వైద్యం) : జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయం, ప్రభుత్వ వైద్యశాల, ప్రభుత్వ వైద్యకళాశాలల్లో మంగళవారం వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ ఈ.బి.దేవి, ప్రిన్సిపల్ డాక్టర్ షారోన్‌సోనియా, సూపరింటెండెంట్ డాక్టర్ ఆత్మారాంతో పాటు పలువురు వైద్యులను అధికారులు, ఉద్యోగులు, నర్సులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ సేవలు అందిస్తున్న వైద్యులను సన్మానించారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రతి వైద్యుడు కృషిచేయాలన్నారు.

ఈ.బి.దేవికి అభినందనలు తెలుపుతున్న వైద్యులు, అధికారులు, ఉద్యోగులు

కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర పుస్తకావిష్కరణ

కమలానగర్, న్యూస్‌టుడే : కొండపల్లి సీతారామయ్య కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో తన అనుభవాన్ని సిద్ధాంతాన్ని జోడించి భారతదేశంలో జరగవలసిన విప్లవ ఉద్యమాన్ని తీరుతెన్నులను వివరించారని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌లో రచయిత లోచర్ల విజయభాస్కర్ రెడ్డి అధ్యక్షతన లోచర్ల పెద్దారెడ్డి అక్షరీకరించిన కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. విరసం రచయితలు పాణి, వరలక్ష్మి, నాగేశ్వరాచారి, కవులు, కళాకారులు తమ అభిప్రాయాలను పంచుకున్నారు.

పుస్తకావిష్కరణలో రచయితలు, కవులు

రాష్ట్ర భాజపా నూతన అధ్యక్షుడికి అభినందన

తపోవనం: భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పి.వంశీ నాగేంద్ర మాధవ్‌ను జిల్లాకు చెందిన పలువురు సీనియర్ నాయకులు అభినందించారు. మంగళవారం విజయవాడలో ఆయనను కలిసి కండువాలు కప్పి అభినందించారు. భాజపా రాష్ట్ర నాయకులు కనుంపల్లి చిరంజీవిరెడ్డి, అంకాళ్‌రెడ్డి, లక్ష్మీనారాయణ జిల్లా నుంచి వెళ్లి రాష్ట్ర అధ్యక్షుడిని సత్కరించారు. భాజపాలో కిందిస్థాయి నుంచి ఎదిగిన మాధవ్ రాష్ట్రంలో పార్టీని మరింత బలోపేతం చేయగలరని విశ్వాసం వ్యక్తం చేశారు.

ఊబిలోకి దిగుతూ.. పాతాళంలోకి జారుతూ!

✦ చాపకింద నీరులా అసాంఘిక కార్యకలాపాలు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో వ్యభిచార గృహాలు విస్తరిస్తున్నాయి. పోలీసులు దాడులు జరిపి, కేసులు నమోదు చేస్తున్నా మార్పు రావడం లేదు. రెండు నెలల్లో ఎనిమిది గృహాలపై దాడి చేసి నిర్వాహకులను అరెస్టు చేశారంటే వాటి తీవ్రత అర్థం చేసుకోవచ్చు. ఇటీవల నగరంలో నమోదైన కేసులు, పలు అసాంఘిక ఘటనలు ఆందోళన కల్గిస్తున్నాయి.

● కొందరు మహిళలు ఇళ్లను అద్దెకు తీసుకుని టైలరింగ్, ఎంబ్రాయిడరీ దుకాణాల పేరుతో వ్యభిచారం నిర్వహిస్తున్నారు. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నవారిని, తెలిసిన మహిళలను ఈ ఊబిలోకి లాగుతున్నారు. వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో వివాహితులనూ ఆకర్షిస్తున్నారు. ఇటీవల నగరంలో పట్టుబడిన బాధితుల్లో బెంగళూరు, గుంటూరు, ప్రకాశం, హైదరాబాద్ నగరాలకు చెందిన మహిళలు ఉండటం గమనార్హం.

ఇటీవల నగరంలో ..

జూన్ 22న త్రీటౌన్ పీఎస్ పరిధిలోని రెవెన్యూ కాలనీలో వ్యభిచార గృహంపై దాడి చేసి నిర్వాహకురాలితో పాటు విటున్ని అరెస్టు చేశారు. నెల క్రితం ఇదే స్టేషను పరిధిలోని శాంతినగర్ బోర్డు కాలనీకి సమీపంలో ఓ ఇంటిపై దాడి చేసి మహిళతో పాటు పురుషున్ని అలాగే ముగ్గురు విటుల్ని, ముగ్గురు బాధితులను పట్టుకున్నారు. బాధితుల్లో గుంతకల్లు, గుత్తి, పామిడి ప్రాంతాలకు చెందినవారున్నారు.

● రుద్రంపేటలో ఓ ఉద్యోగికి చెందిన ఇంటిని నిర్వాహకులు వ్యాపారం పేరుతో అద్దెకు తీసుకుని వ్యవహారం నడిపించేవారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో, పోలీసులు నిఘా పెట్టి వారిని అదుపులోకి తీసుకున్నారు. బాధిత యువతులకు కౌన్సెలింగ్ నిర్వహించి పంపారు.

నిఘా పెంచాం..

నగరంలో వ్యభిచార గృహాలు, కార్యకలాపాలపై నిఘా పెంచాం. స్టేషన్లవారీగా సిబ్బందిని నియమించాం. పాత నేరస్థుల కదలికలపై దృష్టి పెట్టాం. ఇలాంటివి ఎక్కడ జరిగినా తీవ్రంగా పరిగణిస్తున్నాం..
- **శ్రీనివాసరావు, డీఎస్పీ, అనంతపురం**

ఆరోపణలు ఎన్నో..

పోలీసులు అడపాదడపా దాడులు చేస్తున్నా పూర్తి స్థాయిలో దృష్టి సారించలేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికే పలు కాలనీలో గుట్టుగా ఇలాంటి వ్యవహారాలు కొనసాగుతున్నాయి. వాటిలో హెచ్ఐవీ నియంత్రణ పద్ధతులు పాటిస్తున్నారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది. మహిళలకు ఏదో శిక్షణ ఇస్తున్నట్లు బయటకు అనిపించేలా నడిపిస్తున్నారు. ఇళ్లను అద్దెకిస్తున్న యజమానులకు అవగాహన కల్పించాలి. ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి అలాంటి గృహాలను గుర్తించి నిర్మూలించాల్సిన ఆవశ్యకత ఉంది.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

అనంతపురం విద్య, న్యూస్‌టుడే: తపోవనంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల నుంచి ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయులను మంగళవారం సన్మానించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి సన్మానించారు. ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్, ఉపాధ్యాయులు కిష్టప్ప, సురేష్, నాగరాజు, సత్యమయ్య, మురళీధర్‌లను సన్మానించారు. పాఠశాలకు, విద్యార్థులకు వారి అందించిన సేవలను గుర్తించి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

కార్తికేయుడికి క్షీరాభిషేకం

అనంత సాంస్కృతికం: నగరంలోని హెచ్ఎల్‌సి కాలనీ శ్రీమంజునాథ దేవాలయంలో కొలువైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి మంగళవారం ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు జరిగాయి. ఆషాఢ శుద్ధ షష్ఠి రోజు ప్రత్యేక వేడుకలు జరపడం ఆనవాయితీ. పంచామృతాభిషేకం వేడుకలకు ముందర ఆలయ ప్రధాన అర్చకుడు బసవరాజు అష్టోత్తర నామావళి జపించారు.

9న డి.ఎస్. నకారా కాంస్య విగ్రహం ఆవిష్కరణ

రుద్రంపేట, న్యూస్‌టుడే : ప్రభుత్వ పెన్షనర్ల పితామహుడు ధరమ్ స్వరూప్ నకారా కాంస్య విగ్రహం ఈ నెల 9న పెన్షనర్ల భవన్‌లో ఆవిష్కరిస్తున్నట్లు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పెద్దన్నగౌడ్, జయరామప్ప తెలిపారు. మంగళవారం పెన్షనర్ల భవన్‌లో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఎస్.జి.పి.ఎ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ప్రభుదాస్ చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. జిల్లా సహాధ్యక్షుడు ఖలందర్, కార్యనిర్వహక కార్యదర్శి ప్రభాకర్, కోశాధికారి రామకృష్ణ సభ్యులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

అనంత సాంస్కృతికం: నగరంలో మొహర్రం కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. పలుచోట్ల వెలసిన పీర్ల శిబిరాలను భక్తులు సందర్శిస్తూ చదివింపులు చేసుకుంటున్నారు. 5వ రోడ్డులో కసుమూరు ఖాలేసా మస్తాన్‌వలి హజరత్ మౌలాలి మకాన్‌లో పెట్టె మెరవణి చేసి స్వామివారి ప్రథమ దర్శనం చేయించారు. మకాన్‌లో వెలసిన పెద్ద పీర్లను పలువురు దర్శించుకుంటున్నారు. ఆలయ కమిటీ సభ్యులు తెలిపిన మేరకు 5న శనివారం రాత్రి ఏడుగంటలకు చిన్న సరిగెత్తు, 7న పానకాల జాతర, అగ్ని గుండం ఏర్పాటు, 8న అగ్నిగుండ ప్రవేశం, సాయంత్రం జలధికి వెళ్లే కార్యక్రమం జరుగుతుంన్నారు. 10న గురువారం స్వామి చివరి దర్శనం ఉంటుందన్నారు.

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే : **గంగా :** మార్గన్, **గౌరి, త్రివేణి, ఎస్వీ సినిమా, నీలిమ :** కన్నప్ప, **గౌతమి :** ఎఫ్1, **గాయత్రి :** హనుమాన్ జంక్షన్, **తరంగిణి :** చంద్రేశ్వర, **శాంతి :** కుబేర.

URGENT REQUIREMENT

Samsidh group of Schools Anantapur looking for a graduate for the post of Public Relations Officers. Experience Required Minimum 3 years in Credit Card and Insurance Sales.

Salary will be the best of the Industry.

Contact: 6363656900
naveenc@azvasa.in

ఆర్టీసీకి ఆదాయం తెస్తున్న కార్గో

పీలేరు, న్యూస్‌టుడే: ఆర్టీసీకి అనుబంధంగా నడుస్తున్న కార్గో సర్వీస్ ఆదాయం తెచ్చి పెడుతోంది. అధికారులు చేపడుతున్న ప్రత్యేక చర్యలు క్షేత్రస్థాయిలో మంచి ఫలితాలు ఇస్తున్నాయి. జూన్ మాసంలో జిల్లాలోని అన్ని డిపోల నుంచి సంస్థకు ఆదాయాన్ని సమకూర్చి పెట్టింది. కొన్ని లక్ష్యాలను మించి సాధించడం గమనార్హం.

డిపో	ఆదాయం (రూ.లలో)	సాధించిన శాతం
మదనపల్లె-1	3,01,564	101.88
మదనపల్లె-2	23,77,022	82.16
పీలేరు	5,62,045	99.83
రాజంపేట	5,65,337	89.31
రాయచోటి	10,70,424	98.84
మొత్తం ఆదాయం: రూ. 48,76,392		

చెస్ పోటీల్లో తలపడుతున్న ఉద్యోగులు

విజేతలకు జ్ఞాపికలు అందిస్తున్న డీఆర్వో వెంకటపతి, 'ఈనాడు' కడప యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు

ఉల్లాసంగా.. ఉత్సాహంగా...

కడప ఏడురోడ్లు, జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: 'ఈనాడు ఛాంపియన్' ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు గత పద్దెనిమిది రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి చదరంగం పోటీలు సందడిగా ముగిశాయి. జిల్లాలోని పలు శాఖల అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపే ధ్యేయంగా ఎత్తులు, పైఎత్తులతో తలపడ్డారు. విజేతలుగా నిలిచిన వారికి కడప కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో బహుమతులు అందించారు. ఈ సందర్భంగా 'ఈనాడు' చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలను వక్తలు కొనియాడారు. ఉద్యోగుల మానసిక ఉల్లాసానికి క్రీడలు నిర్వహించడం ప్రశంసనీయమని అభినందించారు.

- వివరాలు 6వ పేజీలో...

గోడ పత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీధర్, అధికారులు

పథకాలపై విస్తృత ప్రచారం అవసరం

రాయచోటి, న్యూస్‌టుడే: ఆర్థిక సమ్మిళితత్వంపై జిల్లావ్యాప్తంగా విస్తృత ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఆర్థిక సమ్మిళితత్వానికి సంబంధించిన ప్రచార గోడ పత్రాలను రాయచోటిలోని తన ఛాంబర్‌లో ఆయన మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామ పంచాయతీలో ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష యోజన, అటల్ పింఛను యోజనలపై ప్రజలందరికీ తెలిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ ఆంజనేయులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదం.. నేరుస్తారా గుణపాఠం!

◆ ఉమ్మడి జిల్లాలో వరుస దుర్ఘటనలు
◆ విమర్శలకు తావిస్తున్న నిర్వహణ తీరు

ఈనాడు, కడప: పరిశ్రమలు ఉద్యోగాలు తెస్తాయి. చిన్నాచితకా వ్యాపారాలు వృద్ధి చెంది చుట్టుపక్కల ప్రాంతాలు బాగు పడతాయి. పన్నుల రాబడి అధికమై ప్రభుత్వాలకూ ఆదాయం సమకూరుతుంది. ఇటువంటి బంగారు బాతుల నిర్వహణలో అలసత్వం వహిస్తే మాత్రం పెను ప్రమాదం తప్పదు. కడుపు నింపేవే కడుపు కోతకు కారణమవుతాయి. జీవితానిచ్చేవే కుటుంబాలకు పెద్ద దిక్కును.. అండను లేకుండా చేస్తాయి. ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పవల్లులే రంగుల కలలను కాలరాస్తాయి. హైదరాబాద్ శివారు పటాన్‌చెరువు మండలం పాశమైలారంలోని సిగాచీ ఔషధ పరిశ్రమలో చోటుచేసుకున్న ప్రమాదం ఇందుకు నిదర్శనం. ఈ దుర్ఘటన అనేక కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. కడప జిల్లా ముద్దనూరు మండలం పెనికలపాడు గ్రామానికి చెందిన యువ దంపతులు నిఖిల్ కుమార్ రెడ్డి, శ్రీరమ్యలను బలి తీసుకుంది. ఈ పరిణామంతో జిల్లాలోని కొన్ని పరిశ్రమల్లోనూ భద్రతకు సంబంధించిన అంశం ఇప్పుడు చర్చకు దారి తీసింది.

కలసపాడు వద్ద చోటుచేసుకున్న పేలుడు ఘటనను పరిశీలిస్తున్న పోలీసులు(పాత చిత్రం)

● **ఉదాసీన వైఖరి తగదు:** పారిశ్రామిక వాడలు, గనుల్లో తరచూ సంభవిస్తున్న ప్రమాదాలు ప్రాణాలను బలిగొంటున్నాయి. ఎప్పుడేం జరుగుతోందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కార్మికులు, ఉద్యోగులు విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో తనిఖీల తీరు, యాజమాన్యాల నిర్వహణ తీరుపై అనుమానాలు కమ్ముకున్నాయి. ప్రమాదాలు చోటుచేసుకోకుండా కొన్ని యాజమాన్యాలు పటిష్ఠ చర్యలు అమలు చేయించడం లేదంటూ కార్మిక సంఘాల నాయకులు మండిపడుతున్నారు. చేతులు కాలాక విచారణ కమిటీల ఆర్భాటం తప్ప.. అనేక సందర్భాల్లో అసలు ఆ నివేదికల్ని అధికారులు కూడా బహిర్గతం చేయలేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా యాజమాన్యాలు ఉదాసీన వైఖరి విడనాడి భద్రతా లోపాల్ని గుర్తించి సరి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

2021
కలసపాడు మండలం మామిళ్లపల్లె వద్ద ముగ్గురాయి గనిలో భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో పది మంది మరణించారు. గనిలో ముగ్గు రాళ్లను తొలగించడానికి వినియోగించే జిలెటిన్ స్టిక్స్ పేలడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

2023
జమ్మలమడుగు మండలంలోని సిమెంట్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్తు నియంత్రిక పేలడం ఇందుకు కారణమైంది. ఈ ఘటనతో పెద్దఎత్తున ఆస్తి నష్టం వాటిల్లగా.. కార్మికులు చాకచక్యంగా తప్పించుకోవడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు.

2022
పులివెందుల నియోజకవర్గం ఎం.తుమ్మలపల్లె యురేనియం పరిశ్రమలో వేడి నీళ్ల పైపు పగిలింది. ఈ ప్రమాదంలో ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను పరిశ్రమ వర్గాలు దాచి పెట్టే ప్రయత్నం చేయడం గమనార్హం.

2026
కడప పారిశ్రామికవాడలో 45 వరకు పరిశ్రమలున్నాయి. వీటిల్లో వందల మంది ఉపాధి పొందుతున్నారు. ఇందులోని ఒక పరిశ్రమలో ప్రమాదం చోటుచేసుకుని భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది.

రాయచోటిలో ఉగ్ర నాగులు

అర్ధరాత్రి ఇద్దరి అరెస్టుతో ఉలికిపాటు ◆ సంబంధాలపై ఆరా తీస్తున్న పోలీసులు

రాయచోటి, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి.. ప్రశాంతతకు, ఘన చరిత్రకు పెట్టింది పేరు. గత పదిహేనేళ్లుగా పట్టణం శరవేగంగా విస్తరిస్తోంది. వ్యాపార కార్యకలాపాలు వృద్ధి చెందుతున్నాయి. ఇలాంటి తరుణంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఓ ఉదంతం అందరినీ ఒక్కసారిగా కలవరపాటుకు గురిచేసింది. పట్టణంలో దాగి ఉన్న ఉగ్ర నాగులను చెన్నైకి చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు పట్టుకున్నారనే వార్త తెలియడంతో రాయచోటి వాసులు ఉలిక్కిపడ్డారు.

● **గత ముప్పై ఏళ్లుగా కార్యకలాపాలు:** తమిళనాడుకు చెందిన వరుసకు సోదరులైన అబూబక్కర్ సిద్దీఖీ, మొహమ్మద్ అలీలు దశాబ్దాల క్రితమే రాయచోటికి వచ్చారు. ఇక్కడే వివాహాలు చేసుకుని స్థానికుల్లో కలిసిపోయారు. పైకి వస్త్ర వ్యాపారం చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నట్లు కనిపిస్తున్నా.. వీరు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో చోటుచేసుకున్న బాంబు పేలుళ్లకు సంబంధించిన కేసుల్లో ప్రధాన నిందితులనే విషయం తెలిసి ఈ ప్రాంత వాసులు ఆందోళన చెందుతున్నారు. 1995 నాటి నుంచి దేశంలోని వివిధ ప్రధాన పట్టణాలు, నగరాల్లో సంభవించిన ఉగ్ర బాంబు పేలుళ్లతో వీరికి సంబంధం ఉన్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు గుర్తించి పట్టుకోగలిగారు. నిందితుల ఇళ్లలో ఉగ్రవాద సాహిత్యం.. బాంబుల తయారీకి ఉపయోగించే సామగ్రి లభించడం ఆందోళన కలిగిస్తోంది. ఇక్కడున్న కాలంలో వీరు మరి కొందరికి శిక్షణ ఇచ్చినట్లు తేలడం మరింత కలవరపాటుకు గురిచేస్తోంది.

మహమ్మద్ అలీ ఇంటి వద్ద పోలీసులు

● **అప్రమత్తమైన జిల్లా పోలీసులు:** రాయచోటిలో ఉగ్రవాదులను ఐబీ అధికారులు పట్టుకోవడంతో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. అన్ని స్టేషన్లను అప్రమత్తం చేశారు. రాయచోటిలోని కొత్తపల్లి, ఇతర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఉగ్ర నాగులైన అబూబకర్ సిద్దిక్, మహమ్మద్ అలీలు ఎవరెవరితో సంబంధాలు నెరిపారనే అంశంపై దృష్టి సారించి ఆరా తీస్తున్నారు. ఇద్దరు ఉగ్రవాదుల కుటుంబ సభ్యులతో పాటు సుండుపల్లికి చెందిన ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దర్యాప్తులో మరెన్ని విషయాలు వెలుగు చూస్తాయో వేచి చూడాల్సి ఉంది.

మహిళల ఆర్థికాభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

ఆర్పీలకు ట్యాబ్‌లు అందజేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటి, న్యూస్‌టుడే: మహిళలు ఆర్థికాభ్యున్నతి సాధించే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. రాయచోటిలోని మెప్మా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాంకుల ద్వారా విరివిగా రుణాలు ఇప్పించి ఆర్థికంగా స్వయం ఉపాధి యూనిట్లు నెలకొల్పుకొనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ప్రతి పేద మహిళ ఒక పారిశ్రామికవేత్త కావాలనే దిశగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆర్పీలకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం పి.అబ్బాస్ అలీఖాన్, మెప్మా సిబ్బంది, స్వయం సహాయక మహిళలు పాల్గొన్నారు.

యూరియా.. దొరకడమే లేదయా!

☛ రైతులను వేధిస్తున్న కొరత
☛ అధిక ధరలతో తప్పని కలత

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పంటలు సజావుగా పెరిగేందుకు.. అధిక దిగుబడుల కోసం రైతులు యూరియా(నత్రజని)ను వాడుతుండడం పరిపాటి. ఈ ఏడాది రుతు పవనాలు ముందస్తుగా పలకరించడంతో రాజంపేట, రైల్వే కోడూరు నియోజవర్గాల పరిధిలో ఉద్యాన పంటలతో పాటు చెరువులు, చెయ్యేరు పరివాహక ప్రాంతం కింద వరి పంటను ఇప్పటికే పలువురు సాగు చేశారు. వీటికి ఇప్పుడు యూరియా అవసరం అవుతోంది. అందుబాటులో లేకపోవడంతో అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

● **సిబ్బంది బదిలీలతో ఇక్కట్లు:** యూరియా కోసం రైతు సేవా కేంద్రాలు, డీలర్ల వద్దకు తిరుగుతున్నప్పటికీ లభ్యం కావడం లేదు. విధి లేని పరిస్థితుల్లో రైతులు బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోంది. రైతు సేవా కేంద్రంలో ఇబ్బందికి బదిలీలు రావడం కూడా రైతుల పాలిట శాపంగా మారింది. గ్రామ సచివాలయం పరిధిలో పని చేసే రైతు సేవా కేంద్ర ఇబ్బంది ఎరువులు, పురుగు మందులు రైతులకు అమ్మకాలు చేసి వచ్చిన డబ్బులను తిరిగి ప్రభుత్వ ఖాతాలో నేరుగా జమ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం బదిలీలతో నిల్వలు ఉంచలేదు. కనీసం డీలర్ల వద్ద ఉన్న యూరియాను రైతులకు అందించే ప్రయత్నమూ చేయడం లేదు. ఈ విషయమై జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణ మాట్లాడుతూ.. రైతు సేవా కేంద్రాల్లో కొరత ఉన్నది వాస్తవమే అన్నారు. బయట మార్కెట్‌లో అందుబాటులో ఉందని.. అధిక ధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ నెల అయిదో తేదీలోపు అన్ని సేవా కేంద్రాల్లో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

● జిల్లాలో ప్రధాన పంటలు సాగు(హెక్టార్లలో)
● వరి: 11,470 ● సజ్జలు: 290
● మొక్కజొన్న: 1,044 ● రాగి: 301
● కంది: 2,440 ● ఉలవలు: 560
● వేరుసెనగ: 37,214 ● అరటి: 21,290
● మొత్తం మండలాలు: 30 ● రైతు సేవా కేంద్రాలు: 419
● జిల్లావ్యాప్తంగా గత ఏడాది ఎరువుల వినియోగం: 83 వేల మెట్రిక్ టన్నులు
● ఈ సంవత్సరం అందుకు 20 శాతం అదనంగా అవసరం అవుతాయని అధికారుల అంచనా
● ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఎరువులు: 2,000 మెట్రిక్ టన్నులు

95.99 శాతం పింఛన్ల పంపిణీ

చిన్నమండెం, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో అన్నమయ్య జిల్లా రెండో స్థానంలో నిలిచింది. మొత్తం 30 మండలాల్లో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది 215028 పింఛన్లకు గాను రాత్రి 9.40 గంటల సమయానికి 2,06,408 మంది లబ్ధిదారులకు నగదు అందించారు. తద్వారా 95.99 శాతం పంపిణీ పూర్తి చేసి జిల్లాను రాష్ట్రంలో రెండో స్థానంలో నిలిపారు. నగదు పరంగా చూస్తే రూ.92.68 కోట్లకుగాను రూ.88.75 కోట్లు(95.76 శాతం) అందించారు.

అసంపూర్తి ఇళ్లు.. నమ్మక ద్రోహానికి ఆనవాళ్లు

◆ దారీ తెన్నూ లేని ప్రాంతాల్లో లేఅవుట్లు
◆ అయిదేళ్లుగా పూర్తి కాని నిర్మాణ లక్ష్యాలు

రాజంపేటలోని ఊటుకూరు లేఅవుట్‌లో పూర్తి కాని ఇళ్ల నిర్మాణాలు

రాయచోటి, న్యూస్‌టుడే: 'అధికారంలోకి వచ్చాక ప్రతి పేదకూ ఇల్లు కట్టిస్తాం' అని ప్రజాసంకల్ప యాత్రలో వైకాపా అధినేత ఆశ పెట్టారు. ఊరూరా అదే మాట చెప్పి జనంతో ఓట్లేయించుకున్నారు. గెలిచాక దారీతెన్నూ లేని ప్రాంతాల్లో లేఅవుట్లు వేయించారు. కనీసం వసతులూ కల్పించకుండా పేదల సొంతింటి కలలను కుప్పకూల్చారు. నమ్మి ఓట్లేసినందుకు నమ్మక ద్రోహాన్ని మిగిల్చారు.

● **మధ్యలోనే నిలిపేశారు:** జిల్లాలో 2019-2024 మధ్య 79,721 పక్కా ఇళ్లు మంజూరయ్యాయి. జిల్లాలోని రాయచోటి, రాజంపేట, మదనపల్లె, తంబళ్లపల్లి, పీలేరు నియోజకవర్గాలలో 342 లేఅవుట్లలో పేదలకు స్థలాలు మంజూరు చేశారు. కొన్నిచోట్ల ఈ పట్టాలు చేతులు మారాయి. చేసిన పనులకు బిల్లులు సకాలంలో ఇవ్వకపోవడంతో లబ్ధిదారులు చాలా వరకు మధ్యలోనే ఆపేశారు. మొత్తంమీద వైకాపా ప్రభుత్వ హయాంలో కేవలం 33 వేలే నిర్మించగలిగారు. మిగిలినవి వివిధ దశల్లో ఆగిపోయాయి.

● **కూటమి రాకతో కదిలారు:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఇళ్లు నిర్మించుకునేలా అదనపు సాయం అందించేందుకు ముందుకొచ్చింది. క్షేత్రస్థాయిలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోలేని ఆ వర్గాలకు చెందిన లబ్ధిదారులను అధికారులు గుర్తించారు. జిల్లాలో 30 వేల మందికి పైగా ఉన్నట్లు లెక్కలు తేల్చారు. అదనపు సాయంపై లబ్ధిదారులకు అవగాహన కల్పించి నెల వారీ పురోగతి సాధించాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ పలుమార్లు అధికారులతో సమీక్షించారు. దీంతో లబ్ధిదారుల్లో కొంత కదలిక వచ్చింది. 5,570 ఇళ్లను పూర్తి చేయించగలిగారు. మిగిలిన 26,711 ఇళ్లు నేటికి అసంపూర్తిగానే ఉన్నాయి. గృహ నిర్మాణాలపై ఆ సంస్థ పీడీ శివయ్య మాట్లాడుతూ.. జిల్లాలో పురోగతి సాధించడంలో గతంలో కొంత వెనుకబడ్డామన్నారు. ప్రస్తుతం బీసీ, ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ప్రభుత్వం అదనపు సాయం అందిస్తోందని చెప్పారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాన్ని నిర్ణీత గడువు లోపు పూర్తి చేయించేలా చర్యలు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

● జిల్లాలో మొత్తం మంజూరైన గృహాలు:	● గత ప్రభుత్వంలో పూర్తైనవి:	● ఇప్పటి వరకు ప్రారంభించనివి:	● కూటమి ప్రభుత్వం పూర్తిచేసింది:	● అసంపూర్తిగా ఉన్నవి:	● పునాదులు దాటనివి:	● పునాది దశలో ఉన్నవి:	● గోడల దశలో నిలిచినవి:	● స్లాబ్ దశలో ఆగినవి:	● ఇతర స్థాయిలో నిలిచినవి:
79,721	33,170	14,270	5,570	26,711	2,084	18,669	4,899	1,059	1,400

మార్కెట్‌కు రైతులు తీసుకొచ్చిన టమాట

పైపైకి టమాట ధర

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌లో టమాట ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. రెండు నెలల తర్వాత సోమవారం కిలో రూ. 35 పలికింది. ఆ మరుసటి రోజైన మంగళవారం కిలోపై రూ.10 అదనంగా పెరిగి రూ. 45కు చేరింది. మార్కెట్‌లో అత్యల్పంగా కిలో రూ.25 పలికింది. మంగళవారం నాడు మార్కెట్‌కు రైతులు 1,153 టన్నుల కాయలను తీసుకొచ్చారు. మొదటి రకం కిలోకు రూ.39-రూ.45, రెండో రకానికి రూ.25 - రూ.37 ధర లభించింది. సగటున రూ.32 నుంచి రూ.42తో రైతుల నుంచి వ్యాపారులు కొనుగోలు చేసినట్లు మార్కెట్ యార్డ్ కార్యదర్శి జగదీష్ తెలిపారు.

మొక్కై నాటాలి.. వనమై ఎదగాలి

◆ పర్యావరణ పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు
◆ వారోత్సవాలకు అధికార యంత్రాంగం ప్రణాళికలు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: జీవకోటి మనుగడకు పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరం. ఈ భూమ్మీద స్వచ్ఛమైన గాలి అందకుంటే రకరకాల వ్యాధులు ప్రబలి ప్రాణులు అంతరించే ప్రమాదం ఉంది. ప్రాణావసరం అయిన పర్యావరణ పరిరక్షణను గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. మొక్కల పెంపకాన్ని అటకెక్కించింది. ఉన్న నర్సరీలను మూసేసింది. పైగా సీఎం హోదాలో వైఎస్.జగన్ మోహన్ రెడ్డి పర్యటనకు వెళ్లిన సమయంలో పచ్చదనంపై గొడ్డలి వేటు పడేది. ప్రస్తుతం కూటమి సర్కారు అధికారం చేపట్టిన తర్వాత పర్యావరణ పరిక్షణకు చర్యలు తీసుకుంటోంది. పచ్చదనాన్ని మరింత పెంపొందించే లక్ష్యంతో మొక్కల పెంపకాన్ని ఉద్యమంలా చేపడుతోంది. ఈ క్రమంలోనే అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ వారోత్సవాల నిర్వహణకు సిద్ధమైంది.

◆ **లక్ష్యం 18 లక్షలు:** అటవీ శాఖ అధ్వర్యంలో జిల్లాలో 2025 డిసెంబరు నాటికి 18 లక్షల మొక్కలు పెంచాలని నిర్ణయించారు. ఈ మేరకు జులై 5న పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా 5 లక్షల మొక్కల నాటించే లక్ష్యంతో అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. అందుకుగాను ఔత్సాహికులకు నర్సరీల ద్వారా ఉచితంగా మొక్కలు అందిస్తున్నారు. పరిశ్రమలు, ఇతర ప్రైవేట్ సంస్థలకు కలెక్టర్ నిర్ణయించిన ధరకు ఇవ్వనున్నారు.

◆ **ఇవీ అందించే మొక్కలు:** నర్సరీల ద్వారా నేరేడు, దేవకాంచన, నెమలినార, నీరుద్ధి, కానుగ, దిరిసినం, రావి, తెల్లమద్ది, ఉసిరి, జిట్టేగి, విప్ప, మద్ది, చింత, పొడగ, వేప, బాదం, మారేడు, పచ్చతురాయి, జామ, రూలా, బొప్పాయి, టేకోమ, ఖర్జూర, సీతాఫలం, నిమ్మ, దానిమ్మ, మునగ, గోరింటాకు తదితర మొక్కలు సరఫరా చేస్తారు.

◆ **అందరూ భాగస్వాములు:** మొక్కల పెంపకంపై జిల్లా అటవీ శాఖ అధికారి జనంతసింగ్ మాట్లాడుతూ.. 2025 డిసెంబరు నాటికి 18 లక్షల మొక్కల పెంపకం చేపట్టనున్నామన్నారు. అందరూ భాగస్వాములయ్యేలా ప్రజలు, రైతులు, స్వచ్ఛంద సంస్థలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

పీలేరులోని నర్సరీలో మొక్కలు

● జిల్లా భౌగోళిక విస్తీర్ణం: 8.50 లక్షల హెక్టార్లు
● మొత్తం అటవీ భూభాగం: 2.50 లక్షల హెక్టార్లు
● ఉండాల్సిన పచ్చదనం: 33 శాతం
● డిసెంబరు నాటికి లక్ష్యం: 18 లక్షల మొక్కలు
● జులై 5న నాటాల్సిన మొక్కలు: 5 లక్షలు

లోక్ అదాలత్ నిర్వహణపై సమీక్ష

కడప న్యాయవిభాగం: ఈ నెల 5న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై జడ్జి బాబా ఫక్రుద్దీన్ ఉమ్మడి జిల్లా పోలీసు అధికారులతో లోక్ అదాలత్ భవనంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY AND SCIENCES - KADAPA
(AUTONOMOUS)
Approved by AICTE & Affiliated to SBTET, Vijayawada.
Accredited by NBA (B.Tech - EEE, ECE & CSE) & NAAC 'A' Grade
Utukur (P), C.K.Dinne (V&M), Kadapa, YSR Dist., A.P.
Web: www.aitskadapa.ac.in
AP POLYCET COUNSELING CODE: AITK
Diploma (Polytechnic) Courses Offered:
❖ Electrical and Electronics Engineering (EEE)
❖ Electronics and Communication Engineering (ECE)
❖ Computer Engineering (CME)
Transport facility is available from Kadapa Town, Vontimitta, Rayachoti and Mydukur.
You can avail free help desk at our campus for web options.
For Details Contact :
9603999591, 8801236667, 7386324079

అప్పా.. తెరిస్తేనే భరోసా

◆ రైతులను ఆదుకోని ఫలరాజు ◆ పరిశ్రమను పునరుద్ధరిస్తేనే మేలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ఫలరాజు మామిడితో పాటు అరటి, బొప్పాయి పంటలకు రైల్వేకోడూరు ప్రాంతం ప్రసిద్ధి. ఏటా సుమారు ఇరవై వేల ఎకరాల్లో రైతులు సాగు చేస్తుంటారు. అయినప్పటికీ అనుబంధ పరిశ్రమలు లేకపోవడంతో దిగుబడులను విక్రయించుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విధి లేని పరిస్థితుల్లో పొరుగు జిల్లాకు వెళ్లాల్సి వస్తోంది. కొన్నిసార్లు పరిశ్రమల నిర్వాహకులు నిరాకరిస్తే ఆరుగాలం శ్రమించి పండించిన దిగుబడులను కన్నీరు దిగమింగుకుటూ నేలపాలు చేస్తున్నారు.

● **నాడు జాతీయ స్థాయిలో మన్ననలు:** అనంతరాజుపేట ఉద్యాన పరిశోధనా కేంద్రానికి అనుబంధంగా అప్పా పరిశ్రమ ఏర్పాటైంది. వందల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించింది. నాణ్యమైన మామిడి, జామ, బొప్పాయి, అరటి, దానిమ్మ వంటి పండ్ల రసాలతో జాతీయ స్థాయిలో మన్ననలు అందుకుంది. కొంతకాలం తర్వాత నష్టాల పేరుతో పరిశ్రమ మూసివేతకు గురైంది. తదనంతర కాలంలో నిర్వహణ బాధ్యతను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో గత ముప్పై సంవత్సరాలుగా పరిశ్రమ తలుపులు తెరుచుకోవడం లేదు.

మూతపడిన అనంతరాజుపేట అప్పా పండ్ల రసాల పరిశ్రమ

● **ప్రత్యామ్నాయం లేక దళారులపాలు..:** వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు లేకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించి ఉత్పత్తులు అమ్ముకోవాల్సి వస్తోంది. ప్రస్తుతం మామిడి సీజన్ నడుస్తోంది. రసాలు, గుజ్జు తయారీకి ఉపయోగపడే తోతాపురి రకాన్ని టన్ను రూ. 2,000కు దిగజార్చి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. కొన్ని చోట్ల ఆ మాత్రం ధర కూడా చెల్లించడం లేదు. దీంతో పెట్టుబడులూ దక్కక రైతులు యార్డు ప్రాంతంలోనే కాయలను పారబోస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం స్పందించి అప్పా పండ్ల రసాల పరిశ్రమకు పూర్వ వైభవం తెస్తే బాగుంటుందని అధికారులు, రైతులు ఆశిస్తున్నారు. ఈ విషయమై రైల్వేకోడూరు ఉద్యాన శాఖ అధికారి ఎం.వెంకట భాస్కర్ మాట్లాడుతూ.. అప్పా పరిశ్రమను పునరుద్ధరించగలిగితే రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. పండ్ల రసాలు, గుజ్జు తయారీతో పలువురికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.

కౌన్సెలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న డైరెక్టర్ కుమార స్వామి గుప్తా

ట్రిపుల్ ఐటీలో 878 మందికి ప్రవేశాలు

వేంపల్లె, న్యూస్‌టుడే: ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలోని కేంద్ర గ్రంథాలయంలో రెండో రోజైన మంగళవారం చేపట్టిన కౌన్సెలింగ్‌లో 399 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. సోమ, మంగళవారాల్లో వివిధ జిల్లాలకు చెందిన 878 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందగా. . 132 మంది గైర్హాజరయ్యారు. దీంతో ఆ సీట్లు ఖాళీగా మిగిలిపోయాయి. ఇడుపులపాయకు మొత్తం 1,060 సీట్లు కేటాయించగా.. అందులో సూపర్ న్యూమరరీ కోటా కింద తెలంగాణ, ఇతర రాష్ట్రాల విద్యార్థులకు 50 కేటాయించారు. మిగిలిన 1,010 సీట్లలో సోమవారం 443 మంది, మంగళవారం 435 మంది కౌన్సెలింగ్‌కు హాజరై ప్రవేశాలు పొందారు. మిగిలిన 132 సీట్లను పదో తరగతి మార్కులు మెరిట్ ఉన్న విద్యార్థులతో ఆ తర్వాత భర్తీ చేస్తారు. కౌన్సెలింగ్ ప్రక్రియను డైరెక్టర్ కుమార స్వామి గుప్తా పర్యవేక్షించారు. ఏవో రవికుమార్, అకడమిక్ డీన్ రమేష్ కైలాస్, ఆర్థిక అధికారి కోటేశ్వరి, ఈబీఎస్ సమన్వయకర్త సుధాకర్‌రెడ్డి, కౌన్సెలింగ్ నిర్వాహకులు లింగమూర్తి, జ్ఞానవెంకట్, అసోసియేట్ డీన్లు రాఘవరెడ్డి, రఫీ, నవీన్, పవన్, శ్రీకాంత్‌రెడ్డి, పీఆర్వో తిరుపతిరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త దీప్తి తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
స్మృతి, వర్ధంతి, జయంతి ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయము, ఆలంఖాన్‌పల్లి, కడప.
కడప : ✆ 99899 97626
మదనపల్లి : ✆ 80080 01768

(c) eenadu

గృహ నిర్మాణ బిల్లుల చెల్లింపుల్లో అవకతవకలు

● ఇద్దరు క్షేత్ర సహాయకులపై వేటు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని ఇద్దరు క్షేత్ర సహాయకులను సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ వెంకటరత్నం చెప్పారు. మంగళవారం మండల ఉపాధి పథకం కార్యాలయ ఆవరణలో ఉపాధి పనులకు సంబంధించి సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలో ఏప్రిల్ 2024 నుంచి మార్చి 2025 వరకు జరిగిన పనులకు సంబంధించి మొత్తం 1,469 పనులకు సంబంధించి రూ. 7,19,34,488 ఖర్చు చేశారు. నీటి కుంటలు, ఉద్యానవనాల పెంపకం, గృహ నిర్మాణాలు, సిమెంట్ రోడ్లకు సంబంధించి జరిగిన పనులపై సమీక్షించారు. వీరిలో కోళ్లబైలు పంచాయతీకి చెందిన క్షేత్రసహాయకుడు రెడ్డిశేఖర్, కొత్తవారిపల్లెకు చెందిన కిరణ్‌కుమార్ గృహ నిర్మాణాల బిల్లులు లబ్ధిదారులకు కాకుండా ఇతరులకు చెల్లింపులు చేశారనే ఆరోపణలపై సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. తిరిగి అసలైన లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలని వారిని ఆదేశించారు. మండలంలోని 68 పనులకు సంబంధించి క్లస్టర్ ఏపీడీ, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో విచారించి నివేదిక ఇవ్వాలన్నారు. పనులకు సంబంధించి క్షేత్ర సహాయకుల నుంచి రూ.53,959 నగదు తిరిగి చెల్లించే విధంగా ఆదేశించారు. మరి కొందరికి రూ.18,500 అపరాధ రుసుం విధించారు. అసంపూర్తిగా ఉన్న 31 పనులను పూర్తి చేయాలని క్షేత్ర సహాయకులను ఆదేశించారు. క్షేత్ర సహాయకులు దస్త్రాలు సక్రమంగా నిర్వహించకపోవడంపై డ్వామా పీడీ అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీడీ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ ఏఈ వెంకట రమణ, ఎస్టీఎం లోకేశ్వర్, ఎస్ఆర్ భారతి, ఏపీవోలు సుబ్రహ్మణ్యం, కేశవులు, సర్పంచి శరత్, పంచాయతీల సహాయ ఇంజినీర్లు, ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు, క్షేత్రసహాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై విచారణ చేస్తున్న డ్వామా పీడీ వెంకటరత్నం, అధికారులు

భాజపాను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : రానున్న రోజుల్లో రాష్ట్రంలో భాజపాను క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేసి సొంతంగా అధికారంలోకి తీసుకొచ్చే విధంగా కలిసి పనిచేద్దామని కొత్తగా ఎంపికైన ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ సూచించారు. మదనపల్లెకు చెందిన భాజపా సీనియర్ నేతలు చల్లపల్లె నరసింహారెడ్డి, ఎన్.సేతు మంగళవారం విజయవాడకు వెళ్లి రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేయడం, అందరినీ కలుపుకొని సమన్వయంతో భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని సూచించారు. కార్యకర్తలు నిర్మించుకున్న భాజపా ఎన్నో సవాళ్లను అధిగమించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని, ఈ విషయాన్ని రాష్ట్రంలోని పార్టీ కార్యకర్తలు గుర్తుంచుకుని అదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంపై దృష్టి సారించాలన్నారు. కొత్త అధ్యక్షుడి నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీ మరింత విస్తరిస్తుందని మదనపల్లెకు చెందిన నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో మదనపల్లె సీనియర్ నేతలు చల్లపల్లె నరసింహారెడ్డి, ఎన్.సేతు

పోలీసుల అదుపులో కంటెయినర్ డ్రైవర్

● చెన్నైలో అదుపులోకి తీసుకున్న వైనం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : కురబలకోట మండలం చెన్నామర్రిమిట్ట వద్ద జులై 30వ తేదీ తెల్లవారుజామున టెంపో ట్రావెల్ వాహనాన్ని కంటెయినర్ ఢీకొట్టడంతో ముగ్గురు మృతి చెందగా 12 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదానికి కారణమైన వాహనం ఘటనా స్థలం నుంచి వెళ్లిపోవడంతో పోలీసులు విచారణ చేపట్టారు. డీఎస్పీ మహేంద్ర, సీఐ సత్యనారాయణ వాహనాన్ని గుర్తించేందుకు ముదివేడు ఎస్ఐ దిలీప్‌కుమార్‌తో పాటు నిమ్మనపల్లె ఎస్ఐ తిప్పేస్వామిలను రెండు బృందాలుగా ఏర్పాటు చేసి విచారణకు పంపారు. ఓ బృందం కదిరికి వెళ్లగా మరో బృందం పుంగనూరు వైపు వెళ్లారు. కదిరికి వెళ్లిన బృందం ప్రమాదం జరిగిన సమయానికి సుమారు రెండు గంటల వ్యవధిలో మూడు కంటైనర్లు కురబలకోట వైపు వచ్చినట్లు గుర్తించారు. వాటి నంబర్లు సేకరించి పుంగనూరు వైపు వెళ్లిన బృందానికి సమాచారం ఇచ్చారు. దీంతో వారు టోల్‌గేట్ వద్ద ఉన్న కెమెరాల్లో పరిశీలించి అనంతపురం నుంచి చెన్నైకు వెళ్లిన కంటైనర్‌కు డ్రైవర్ వైపు దెబ్బతిని ఉన్నట్లు గుర్తించారు. దాని నంబరు ఆధారంగా చెన్నైకు వెళ్లి కంటైనర్‌ను, చెంగల్‌పట్టుకు చెందిన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని మంగళవారం సాయంత్రం ముదివేడు స్టేషన్‌కు తీసుకొచ్చారు. డ్రైవర్ నుంచి వివరాలు సేకరిస్తున్నారు. ముందు వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఎదురుగా వచ్చిన టెంపోట్రావెల్ వాహనాన్ని ఢీకొట్టినట్లు తెలిసింది. అక్కడే ఉంటే కొడతారన్న భయంతో డ్రైవర్ వాహనంతో సహా పరారైనట్లు పోలీసులు చెబుతున్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేసి నిందితుడిని అరెస్టు చేయనున్నట్లు ముదివేడు పోలీసులు తెలిపారు.

R.O.C. No. 4075/2024/A1 మదనపల్లె పురపాలక సంఘము, తేదీ: 01.07.2025

బహిరంగ వేలము నోటీసు

మదనపల్లె పురపాలక సంఘము నకు చెందిన దినసరి కూరగాయల మార్కెటు, వారపు సంత మరియు ప్రైవేట్ బస్టాండు వసూలు చేసుకొనే హక్కుపై ది: 09.07.2025వ తేదీ ఉదయం గం॥ 11:00 లకు మున్సిపల్ కార్యాలయము నందు కమిషనరు గారిచే గాని లేదా వారి అనుమతి పొందిన ఇతర అధికారులచేగానీ బహిరంగ వేలం నిర్వహించబడును. బహిరంగ వేలములో పాల్గొను పాటదారులు దిగువ షరతులకు లోబడి బహిరంగ వేలం పాటలో పాల్గొనవచ్చును.

వ. సం.		సాల్వెన్సీ సర్టిఫికేట్	పాట కాలమందు చెల్లించవలసిన డిపాజిట్ రూ(డి లు మాత్రమే.డి)
1	2	3	4
1	వారపు సంత	రూ. 40,00,000/-	రూ. 10,00,000/-
2	దినసరి కూరగాయల మార్కెటు	రూ. 50,00,000/-	రూ. 20,00,000/-
3	ప్రైవేట్ బస్టాండు	రూ. 1,00,000/-	రూ. 30,000/-

షరతులు : 1. జిల్లా గెజిట్ నెం: 01/2025 తేది: 13.02.2025 నందు షరతులకు లోబడి పాటలో పాల్గొనవలెను. 2. పాట పాడుటకు ముందుగ గెజిట్‌ను పూర్తిగా చదువుకొని పాటలో పాల్గొనవలెను. 3. పాటదారుని పేరున మునిసిపాలిటీకి ఏ విధమైన బకాయిలు వుండరాదు. అట్టి వారు అనర్హులు. 4. బహిరంగ వేలము పాట సొమ్ము పై 18% GST ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము తప్పని సరిగా చెల్లించవలెను. 5. పాట ఖాయ పరచిన వెంటనే బహిరంగ వేలము యొక్క లీజుకు సంబంధించి అగ్రిమెంటు రిజిస్ట్రేషన్ చేయించి దాఖలు చేయవలెను. రిజిస్ట్రేషన్ చార్జీలు పూర్తిగా పాట దారులు చెల్లించు కొనవలెను. 6. పాట ఖాయపరచిన 7 దినములులోగా 3 నెలసరి కిస్తులు ముందుగా అడ్వాన్స్‌గా చెల్లించి, మిగిలిన 9 నెలలు కిస్తులకు పోస్ట్ డెట్ చెక్కులు ఇవ్వవలెను. సదరు చెక్కులు మీకు లీజును ఇచ్చిన నెల నుండి డిశంబరు-2025 వరకు నెలకొక్కటి చొప్పున పురపాలక సంఘ నిధులకు నిర్ణయించిన గడువు తేదీన జమ చేసుకొనబడును. 7. ప్రతి నెల నెలసరి కీస్తు ఆ నెల 5వ తేదీ లోగా చెల్లించవలెను, నిర్ణీత సమయం దాటిన నూటికి నెలకి 2.5% అపరాధ రుసుము చెల్లించవలెను. 8. పాట రద్దు పరుచుటకు గాని వాయిదా వేయుటకు పూర్తిగా అధికారము కౌన్సిలు వారికి కలవు. 9. మిగిలిన షరతులు కార్యాలయము పని చేయు సమయములో రెవెన్యూ విభాగము నందు తెలుకొనవచ్చును.

సం/- **కమిషనర్**, మదనపల్లె పురపాలక సంఘం

ఎత్తుకు పైఎత్తు... విజయం సాధించేట్టు

● 'ఈనాడు' జిల్లాస్థాయి చెస్ ఛాంపియన్‌గా వీరేంద్రరావు

● ద్వితీయ స్థానంలో సుబ్బారావు

ఈనాడు ఈటీవీ ఛాంపియన్

కడప ఏడురోడ్లు, జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : 'ఈనాడు ఛాంపియన్' ఆధ్వర్యంలో గత పద్దెనిమిది రోజులుగా వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు చెస్ పోటీలు నిర్వహించారు. అందులో విజేత, రన్నరప్‌లుగా నిలిచిన వారికి కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి చదరంగం పోటీలను ఈనాడు కడప యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సమగ్రశిక్ష అకడమిక్ మానిటరింగ్ ఆఫీసరు (ఏఎంవో) వై.వీరేంద్రరావు విజేతగా, రిమ్స్ అసిస్టెంట్ సివిల్ సర్జన్ సుబ్బారావు రన్నరప్‌గా నిలిచారు. బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి డీఆర్వో వెంకటపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనాడు సంస్థ వార్తలకే పరిమితం కాకుండా ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహిస్తుండడం ప్రశంసనీయమన్నారు. 'లక్ష్య' కార్యక్రమం ద్వారా పలువురిని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతోందన్నారు. విధి నిర్వహణలో నిత్యం ఒత్తిడికి గురయ్యే ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉద్యోగుల్లోని క్రీడా నైపుణ్యాలను వెలికితీస్తుండడం ప్రశంసనీయమన్నారు. ఈనాడు కడప యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. . గతంలో చెరువుల్లో పూడికతీత, మొక్కల పెంపకం తదితర ప్రజాప్రయోజన కార్యక్రమాలను ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి సంస్థ చేపట్టిందన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు పలు క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు కూడా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా చదరంగం పోటీలను నిర్వహించినట్లు వివరించారు. తర్వాత క్యారమ్స్, బ్యాడ్మింటన్ పోటీలు ఉంటాయని.. ఈ పోటీల్లో ప్రభుత్వ ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. క్రీడల్లో పాల్గొనేందుకు ప్రభుత్వ ఉద్యోగుల నుంచి చక్కటి స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విజేత వీరేంద్రరావు, సుబ్బారావుకు ట్రోఫీలు అందజేశారు. ఈనాడు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. టోర్నమెంట్ డైరెక్టరుగా అనీస్ దర్బారీ, ఆర్బిటర్లుగా శ్రీకాంత్, జాఫర్ వ్యవహరించారు.

పోటీలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులు

చాలా సంతోషంగా ఉంది

ఈనాడు సంస్థ చేపట్టిన చదరంగం పోటీల నిర్వహణ అత్యున్నత స్థాయిలో ఉంది. ఏ మాత్రం రాజీ పడకుండా పోటీలను ఉన్నతస్థాయి ప్రమాణాలతో నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీస్తున్న సంస్థకు ప్రత్యేక అభినందనలు. ఇలాంటి టోర్నమెంట్లు మరిన్ని నిర్వహించాలి. జిల్లాస్థాయి చదరంగం పోటీల్లో విజేతగా నిలవడం సంతోషంగా ఉంది.

- వై.వీరేంద్రరావు, ఏఎంవో, సమగ్రశిక్షా

నిర్వహణ అభినందనీయం

ప్రభుత్వ ఉద్యోగులకు ఈనాడు సంస్థ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం. ఈ పోటీల ద్వారా ఉద్యోగుల్లోని క్రీడా ప్రతిభ నైపుణ్యాలను వెలికి తీయడం సంతోషకరం. 'ఈనాడు ఛాంపియన్' జిల్లాస్థాయి చెస్ పోటీల్లో రన్నరప్‌గా నిలిచినందుకు ఆనందంగా ఉంది.

- సుబ్బారావు, అసిస్టెంట్ సివిల్ సర్జన్, రిమ్స్

చదరంగం అభివృద్ధికి దోహదం



ప్రభుత్వ ఉద్యోగులకు ఈనాడు సంస్థ నిర్వహించిన చెస్ టోర్నమెంట్ ద్వారా జిల్లాస్థాయిలో చెస్ అభివృద్ధికి దోహదపడుతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు పోటీలు నిర్వహించడంతో పాటు చక్కగా కవరేజీ చేస్తూ వచ్చారు. ఈ ప్రోత్సాహంతో మరింత మంది ఆసక్తి కనబరుస్తారు. ఈనాడు సంస్థ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించారు.

- అనీస్ దర్బారీ, టోర్నమెంట్ డైరెక్టర్

ఫుట్‌బాల్ పోటీల విజేత శ్రీసత్యసాయి

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో శ్రీసత్యసాయి జిల్లా జట్టు విజేతగా నిలిచింది. మంగళవారం జూనియర్ బాలుర ఫుట్‌బాల్ పోటీల్లో భాగంగా ఫైనల్ మ్యాచ్‌లో తిరుపతి జట్టుతో శ్రీసత్యసాయి జట్టు తలపడింది. దీంతో రెండోస్థానంలో తిరుపతి, మూడో స్థానంలో అనంతపురం జట్టు నిలిచినట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీవేద పాఠశాల కరస్పాండెంట్ ఉజ్వలరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీడాస్ఫూర్తిని పెంపొందించే ఆటల్లో రాణించాలని అన్నారు. పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులు త్వరలో అమృత్‌సర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు వెళ్లాల్సి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దిలీప్‌కుమార్, మురళీధర్ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించేందుకు అవకాశం కల్పించడంతో పాటు సౌకర్యాలు అందించిన శ్రీవేద పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విజేత జట్టుకు ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు, పతకాలు అందజేశారు. కార్యక్రమంలో రామలింగారెడ్డి, పోతబోలు కిరణ్, ఫుట్‌బాల్ అసోసియేషన్ సభ్యులు ఉపేంద్రరెడ్డి, కిషోర్, మురళి, సిరాజ్, పవన్, దినకర్, శ్రీనివాస్, మహేంద్రనాయక్, కమలేష్, బాలాజీ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మొదటి స్థానంలో నిలిచిన శ్రీసత్యసాయి జిల్లా జట్టుతో నిర్వాహకులు

వికసిత్ భారత్ అంబాసిడర్స్ యువ కనెక్ట్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి

రాయచోటి, న్యూస్‌టుడే: కేంద్ర యువ వ్యవహారాలు, క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వికసిత్ భారత్ అంబాసిడర్స్-యువ కనెక్ట్ అనే కార్యక్రమంలో మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాల మంత్రులతో కలిసి యువత భవిష్యత్తుపై చర్చ సాగిందన్నారు. యువతలో నాయకత్వ లక్షణాలు, పౌర బాధ్యతపై చురుకైన పాత్ర పోషించే అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. వికసిత్ భారత్-2047 దిశగా యువతను ప్రేరేపించేందుకు కూటమి ప్రభుత్వం కీలక అడుగు వేస్తోందన్నారు. రాష్ట్రంలో యువతకు సంబంధించిన కార్యకలాపాలు విజయవంతంగా అమలు చేయడానికి సహకరిస్తామని ఆయన పేర్కొన్నారు.

ఆశయాల ప్రచారానికి 'జనంలోకి జనసేన'

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : పవన్‌కల్యాణ్ ఆశయాలను, జనసేన పార్టీ సిద్ధాంతాలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడానికి క్రియాశీల కార్యకర్తలు కార్యక్రమాలను రూపొందించుకోవాలని ఆ పార్టీ నాయకుడు శ్రీరామ రామాంజినేయులు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో క్రియాశీల కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిందని, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలు మెచ్చుకునే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. అట్టడుగు వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు, సేవలందిస్తూ జాతీయ స్థాయిలో మన్ననలను అందుకోవడం గర్వకారణమన్నారు. కూటమి ప్రభుత్వంలోని భాగస్వాములైన తెదేపా, జనసేన, భాజపా నాయకులు సమష్టి నిర్ణయాలతో ముందుకెళ్లి ప్రజలు మెచ్చే పరిపాలన అందిస్తున్నారని కొనియడారు.

సమావేశంలో మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకుడు శ్రీరామ రామాంజినేయులు

ఎన్డీయే కూటమితో పేదల సంక్షేమం

రాజంపేట, న్యూస్‌టుడే: ఎన్డీయే కూటమితోనే పేదల సంక్షేమమని తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. స్థానిక పార్టీ రాజంపేట పార్లమెంట్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పాలనలో సుపరిపాలన అంటే ఏంటో ప్రజలు తెలుసుకున్నారన్నారు. ఇప్పటికే దీపం పథకం, తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పింఛను, అన్నా క్యాంటీన్ల హామీలను అమలు చేసినట్లు తెలిపారు. ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. జడ్పీ మాజీ ఛైర్మన్ సుగవాసి బాలసుబ్రహ్మణ్యం అవినీతికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారిన వైకాపా నేతల మధ్యలో కూర్చుని తెదేపాపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్ర మంతటా కూటమి గాలి వీస్తే రాజంపేటలో తమరెందుకు ఓడిపోయారో నియోజకవర్గ ప్రజలకు తెలుసన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ సి.సుధాకర్, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దెపల్లి ప్రతాప్, తెదేపా నాయకులు సుబ్రహ్మణ్యంనాయుడు, రెడ్డయ్యనాయుడు, ప్రవీణ్‌కుమార్, రాజానాయుడు, పీరుసాహెబ్, టీఎన్ఎస్ఎఫ రాష్ట్ర ప్రధానకార్యదర్శి వేణుగోపాల్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు

కుటుంబమంతా కలిసి

ఆమెను చంపేసిరి

www.JANAKULA.IN

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: వివాహేతర సంబంధానికి అడ్డొస్తోందని కట్టుకున్న భార్యను కుటుంబ సభ్యులతో కలిసి కడతేర్చాడో భర్త... ఈ హత్యకు నిందితుడి అమ్మమ్మ, తల్లి, చెల్లెలు సహకరించారు. రాయచోటి డీఎస్పీ కృష్ణ మనోహర్ కథనం మేరకు వివరాలివి. .. చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలం మంగపల్లెకు చెందిన శంకర్‌రెడ్డి కుమార్తె ఇందుజ (30)కు పీలేరు మండలం కాకులారంపల్లె పంచాయతీ బందార్లపల్లెకు చెందిన శంకర్‌రెడ్డి కుమారుడు విజయ్‌శేఖర్‌రెడ్డితో ఆరేళ్ల కిందట వివాహం జరిగింది. ఈ దంపతులకు రుషిత (4), చార్విక్ (5) పిల్లలు. ఈ క్రమంలో విజయ్‌శేఖర్‌రెడ్డి మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. దీంతో కుటుంబ కలహాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో భార్య ఇందుజ అడ్డు తొలగించుకుంటే తమ వివాహేతర సంబంధం కొనసాగించవచ్చని భావించిన శంకర్‌రెడ్డి ఆమె హత్యకు పథకం వేశారు. శనివారం రాత్రి ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్న గంగ జాతరకు గ్రామస్థులంతా వెళ్లారు. గ్రామంలో జన సంచారం లేకపోవడంతో విజయ్‌శేఖర్‌రెడ్డి, ఇతని అమ్మమ్మ అమ్మణ్ణమ్మ, తల్లి శాంతమ్మ, అక్క సునంద, వివాహేత సంబంధం కొనసాగిస్తున్న మహిళ అందరూ కలిసి ఇందుజ గొంతు నులిమి చంపేశారు. అనంతరం సమీపంలోని వ్యవసాయ బావిలో పడేసి ఆత్మహత్యగా చిత్రీకరించాలని యత్నించారు. ఇతని తల్లి శాంతమ్మ సలహా మేరకు మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చి పడక గదిలో పడుకోబెట్టారు. నిద్రలోనే మృతి చెందిందని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అల్లుడే తమ బిడ్డను చంపాడని ఇందుజ తల్లి జీవన జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీలేరు ఎస్ఐ లోకేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ మేరకు విచారణ చేపట్టిన పోలీసులు సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను అరెస్టు చేసి రిమాండుకు పంపారని డీఎస్పీ వివరించారు. ఈ కేసును ఛేదించిన పీలేరు సీఐ యుగంధర్, ఎస్ఐ, సిబ్బందిని డీఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ కృష్ణ మనోహర్

రక్తపు మడుగులో అనంత జిల్లా వాసి

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం సీటీఎం రైల్వేస్టేషన్‌లో రక్తం మడుగులో ఉన్న వ్యక్తిని మంగళవారం సాయంత్రం ప్రభుత్వ సుపత్రికి తరలించారు. స్థానిక స్టేషన్ మాస్టర్ గుర్తించి 108కు సమాచారం ఇవ్వగా వారు ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తికి చికిత్స అందించిన తర్వాత కొంత కోలుకుని తన ఊరు అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం వద్ద సిబాయి అని తన పేరు రామాంజులు అని ఒకసారి లక్ష్మీనరసింహ అని మరోసారి తెలిపారు. తలకు బలమైన గాయం కావడం వల్ల అతను సక్రమంగా మాట్లాడటం లేదని వైద్యులు తెలిపారు. అయితే కళ్యాణదుర్గం నుంచి అతను సీటీఎం రైల్వే స్టేషన్‌కు ఎలా వచ్చాడు? గాయాలెలా అయ్యాయన్న విషయాలు చెప్పడం లేదు. ప్రస్తుతం ఆయన మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇతని బంధువులు, కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే వచ్చి మెరుగైన చికిత్స నిమిత్తం తీసుకెళ్లాలని వైద్యులు, పోలీసులు కోరుతున్నారు.

తీవ్రంగా గాయపడిన లక్ష్మీ నరసింహ (రామాంజులు)

బి.కొత్తకోటలో పట్టపగలే చోరీ

బి.కొత్తకోట: బి.కొత్తకోట పట్టణంలోని బిలాల్ మసీదు వీధిలో పట్టపగలే చోరీ జరిగింది. ఇంటికి తాళం వేసి 15 రోజుల క్రితం ఊరికి వెళ్లిన కుటుంబ యజమాని మంగళవారం రావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. బాధితురాలు షేక్ జహీరాబీ స్థానిక పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. కర్ణాటక రాష్ట్రం కోలారులో ఉంటున్న కుమార్తె రేష్మా ఇంటికి బాధితురాలు వెళ్లింది. ఇంటికి తాళం వేసి ఉండటాన్ని గమనించిన దుండగులు గడ్డపారలతో తలుపులు పగులగొట్టి లోనికి ప్రవేశించారు. రెండు బీరువాల్లో ఉన్న బంగారు, వెండి ఆభరణాలను అపహరించుకుని మళ్లీ తలుపులను యథావిధిగా మూసి వెళ్లిపోయారు. సామాజిక భద్రతా పింఛను తీసుకునేందుకు మంగళవారం ఇంటికి వచ్చిన బాధితురాలు బీరువాలు తెరిచి ఉండటంతో పాటు గృహోపకరణాలు చిందరవందరగా పడి ఉండటాన్ని చూసి చోరీ జరిగినట్లు నిర్ధారణకు వచ్చారు. చోరీ కాబడ్డ ఆభరణాల విలువ రూ.3 లక్షల వరకు ఉంటుందని బాధితురాలు వాపోయారు. ఈ మేరకు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

నిప్పంటించుకుని యువతి ఆత్మహత్య

కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే: కలికిరి-మదనపల్లె రోడ్డులోని జగన్ కాలనీకి చెందిన ఎర్రయ్య కుమార్తె చందన (23) మంగళవారం పెట్రోలు పోసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి తెలిపారు. గత కొద్ది నెలలుగా అనారోగ్యంతో పాటు మతిస్థిమితం సరిగాలేక ఇంటి దగ్గరే ఉంటోందని చెప్పారు. ఉదయం కలికిరి చెరువు వంకలోకి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మదనపల్లె రూరల్ సీఐ సత్యనారాయణ, మదనపల్లె రవాణాశాఖ అధికారి శివలింగయ్య, రోడ్లు, భవనాలశాఖ డీఈ శివరాం అన్నారు. మంగళవారం వారు జూన్ 30న తెల్లవారుజామున చెన్నామర్రిమిట్ట వద్ద టెంపోట్రావెల్ వాహన ప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. కంటైనర్ వేగంగా మిట్ట ప్రాంతం నుంచి దిగువకు వచ్చే సమయంలో ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో సోలార్ బ్లింకర్స్, స్పీడ్ లిమిట్ బోర్డులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మలుపులో వాహనాలు బాగా కనిపించేలా రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రహదారులు కొత్తగా వేయడం వల్ల వాహనదారులు వేగంగా నడిపి ప్రమాదాలు గురవుతున్నట్లు గుర్తించామన్నారు. ప్రమాదాలు నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు.

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్

కొత్తకోట గ్రామీణం, న్యూస్‌టుడే : వేగంగా వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి రహదారి అవతలి వైపునకు దూసుకెళ్లి ఆర్టీసీ బస్సును ఢీకొన్న ఘటన వనపర్తి జిల్లా కొత్తకోట బైపాస్ వద్ద జాతీయ రహదారి-44పై చోటుచేసుకుంది. ఎస్సై ఆనంద్ కథనం ప్రకారం.. అన్నమయ్య జిల్లా మదనపల్లి ఆర్టీసీ డిపో-1కి చెందిన బస్సు సోమవారం సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌కు బయల్దేరింది. బస్సు రాత్రి 2.40 గంటలకు కొత్తకోట బైపాస్ మదర్‌థెరిస్సా కూడలి వద్దకు రాగానే హైదరాబాద్ నుంచి తిరుపతి వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి విభాగినిని ఢీకొని అవతలి వైపునకు దూసుకెళ్లి ఆర్టీసీ బస్సును ముందు భాగంలో ఢీకొట్టి నిలిచిపోయింది. ప్రమాదంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ సుధాకర్‌తో పాటు ప్రయాణికురాలు పావని తలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

వీధి దీపాలు ఆపేసి కార్మికుల నిరసన

● తాగునీటి సరఫరా పూర్తిగా బంద్

● ఐకాస నాయకులతో కమిషనర్ చర్చలు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : పురపాలక సంఘం ఇంజినీరింగ్ విభాగంలో పనిచేస్తున్న పొరుగుసేవల కార్మికులు సోమవారం అర్ధరాత్రి నుంచి పట్టణంలో తాగునీటి సరఫరా, వీధిదీపాల నిర్వహణను కూడా ఆపేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మదనపల్లెలోని పురపాలక సంఘంలోని కార్మికులు ఉద్యమాన్ని ఉద్ధృతం చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. గత 28 రోజులుగా మదనపల్లె పురపాలక సంఘం కార్యాలయం ఎదుట కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టి అనేక రకాలుగా నిరసన తెలియజేశారు. ప్రభుత్వం వీరి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించకపోవడంతో సమ్మెను మరింత ఉద్ధృతం చేయడానికి సిద్ధమయ్యారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఐకాస నాయకులతో ఏర్పాటు చేసిన చర్చలు విఫలం కావడంతో కార్మికులు సమ్మెను యథావిధిగా కొనసాగిస్తున్నారు.

★ పురపాలక సంఘంలో తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుద్ధ్యం నిర్వహణ అత్యవసరం. సోమవారం అర్ధరాత్రి నుంచి పట్టణంలో తాగునీటి సరఫరాను పూర్తిగా ఆపేశారు. మంగళవారం కొన్నిచోట్ల నీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. గత ఆదివారం రాత్రి పట్టణంలో వీధి దీపాలను వేయకుండా కార్మికులు ఆపేసి నిరసన తెలియజేశారు. రాత్రి 10.30 గంటల వరకు పట్టణం చీకటిలోనే ఉంది. ప్రజలు ఇబ్బంది పడకూడదన్న కారణంతో కమిషనర్ వీధి దీపాల నిర్వహణ బాధ్యతను సచివాలయ సిబ్బందికి అప్పగించారు. రోజూ సాయంత్రం వీరు వీధి దీపాలు నిర్వహణ పనులు పర్యవేక్షిస్తున్నారు. బుధవారం కూడా తాగునీటి సరఫరా లేకుంటే పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

★ పట్టణ ప్రజలు ఇబ్బంది పడకుండా కార్మికులు సహకరించాలని పురపాలక సంఘం కమిషనర్ ప్రమీల ఐకాస నాయకులకు సూచించారు. మంగళవారం నాయకులు కన్నయ్య, ఎస్.కె.రెడ్డెప్ప, గోపాలకృష్ణ తదితరులను తన కార్యాలయానికి పిలించుకుని మాట్లాడారు. ప్రభుత్వం రాష్ట్ర నాయకులతో చర్చలు జరుపుతోందని త్వరలోనే సమస్యలు పరిష్కారమౌతాయని అంతవరకు విధులకు హాజరుకావాలని సూచించారు. సగం మంది శిబిరంలో కూర్చొని మిగిలిన కార్మికులు తాగునీటి సరఫరా, వీధి దీపాలు నిర్వహణ చేపట్టాలని సూచించగా, నాయకులు అంగీకరించలేదు. దీంతో కమిషనర్ నోటీసులు ఇస్తానని స్పష్టం చేశారు.

పొర్లుదండాలతో నిరసన తెలుపుతున్న కార్మికులు

EENADU eClassifieds

BUSINESS SERVICES | JOBS

BUSINESS OFFER | TO LET | COMMERCIAL

గమనిక

Contact: 9849040153

Contact: 9701824212

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ. 350/- మాత్రమే

Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620

మదనపల్లె

•మదనపల్లె •పీలేరు •తంబళ్లపల్లె

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

వైద్యుడు చెన్నయ్య ప్రసాద్‌ను సన్మానిస్తున్న మిట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యువరాజ్, అధ్యాపకులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : రోగులకు సకాలంలో వైద్యసేవలు అందించి వారి ప్రాణాలు కాపాడుతున్న వైద్యుల సేవలు మరువలేనివని రెడ్‌క్రాస్ సొసైటీ, భరతమాత స్ఫూర్తి కేంద్రం సభ్యులు అన్నారు. మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మదనపల్లె ప్రభుత్వాసుపత్రిలోని వైద్యులకు మిఠాయిలు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ కోటేశ్వరి, డీఆర్ జగదీష్, పి.శ్రీనివాసులు, చంద్రశేఖర్, హర్షకృష్ణ, నాగరాజు, రాజశేఖర్, మహేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు. వైద్యుల దినోత్సవం సందర్భంగా హోప్ ఉన్నత పాఠశాలలో బెటర్ లైఫ్ ఆయుర్వేదిక్ ఆసుపత్రి వైద్యులు దివ్య, దీప్తిలు ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రీన్‌బోర్డును ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు నీతాకుమారి, ఉపాధ్యాయులు సునంద, దినేష్, మునివెంకటప్ప తదితరులు పాల్గొన్నారు. మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ... కొవిడ్ వంటి మహమ్మారి వ్యాపించిన సమయంలో వైద్యులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు సేవలందించారన్ని కొనియాడారు. ఈ సందర్భంగా డాక్టర్ చెన్నయ్యప్రసాద్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కమాల్‌బాషా, అంతర్జాతీయ సెల్ డీన్ శ్రీమంత్‌బసు, పార్క్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.రమేష్‌రెడ్డి, డాక్టర్ దామోదర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

పీలేరులో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

కలకడ, న్యూస్‌టుడే : ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయాధికారి శ్రీనివాస్ తెలిపారు. మండలంలోని కదిరాయచెర్వు, అగ్రహారం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ... 80 శాతం రాయితీపై డ్రోన్లు సరఫరా చేస్తారని, రైతులు అయిదుగురు బృందంగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. డ్రోన్‌తో మందులు, ఎరువులు పిచికారీ చేసుకోవచ్చునని పేర్కొన్నారు. రైతులు అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ యోజన పథకాల ద్వారా ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

MADHASU RIHARIKA (Old name), D/o M.Hanumanthu doing student, D.No. 1-43, Kothapeta Street, Near Ramalayam, Gurramkonda Post & Mandal, Annamayya Dt., A.P. my name has been changed to **MADASU RIHARIKA** (New Name).

PUBLIC NOTICE

Under instructions from my client The Branch Manager, M/s Shriram Finance Ltd, B.Kothakota Branch, issue the Trade Loan Sri. H.Fayaz S/o H.Samiulla, residing at D.No.16-18-2, Panchayat office road, B-Kothakota Town, Annamayya District, by keeping of her property more fully described here under are security by way of Regd. Mortgage as such if anybody have any claims, charges, mortgages, sale agreements, Court attachments etc. shall be informed to the address mentioned below in writing within 7 days from the date of this notice. otherwise, later objections will not bind on my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

Chittoor (now Annamayya) District, B-Kothakota Sub-District, B-Kothakota Mandal, B-Kothakota Nagara Panchayat and Gramam, 16th Ward, Panchayat Office road, S.No.699-3, 101.11 Square yards site and in house D.No. 16-18-2, Assessment No. 1189007817.
Bounded on: East: 12 feet width road, **West:** Site belongs to M.Chandra **North:** 12 feet width road, **South:** Site belongs to R.Chinna Venkatramana
Within this area measuring **East - West** both side 26 feet or 7.93 meters, **North - South** both side 35 feet or 10.67 meters, in total area 101.11 Square yards site and in constructed house.

G.Janardhana Reddy, B.A, B.L., Advocate, Madanapalle

అన్న... ఆకలవుతోంది క్యాంటీన్ తెరవరూ!

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: నగరాలు, పట్టణాల్లో నడుస్తున్న అన్న క్యాంటీన్లను గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని ఏడు వేర్వేరు ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లను ప్రారంభించడానికి రూ. 4.47 కోట్లు నాలుగు రోజుల క్రితం మంజూరు చేసింది. ఇదే సమయంలో ఆరేళ్ల క్రితం మంజూరైన బి.కొత్తకోటను విస్మరించింది. నగర పంచాయతీ కేంద్రమైనప్పటికీ అన్న క్యాంటీన్‌కు ఆమోదం లభించకపోవడంపై స్థానికుల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిరుపేదలకు చౌక ధరకు ఆహారాన్ని అందించే లక్ష్యంతో తెదేపా ప్రభుత్వం 2014-19 మధ్యకాలంలో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసింది. తంబళ్లపల్లె నియోజకవర్గంలో పట్టణ స్థాయికి ఎదిగిన బి.కొత్తకోటకు అన్న క్యాంటీన్‌ను మంజూరు చేయడంతో పాటు భవన నిర్మాణానికి రూ.35 లక్షలు కేటాయించారు. ప్రజారోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక బీసీ కాలనీలో ఈ పనులకు ఫిబ్రవరి తొమ్మిది, 2019న అప్పటి ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఏకపక్షంగా మూసివేసింది. ఈ క్రమంలో అన్న క్యాంటీన్ భవనం పిల్లర్ల దశలోనే ఆగిపోయింది. తెదేపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మళ్లీ పనులు ప్రారంభమవుతాయని స్థానికులు ఆశించారు. అయితే ఇప్పటి వరకు దీని ఊసే లేకుండా పోయింది. తాజాగా కొత్త అన్న క్యాంటీన్లు మంజూరైనా వాటి జాబితాలో బి.కొత్తకోటకి స్థానం దక్కకపోవడంతో నిరాశ కల్గిస్తోంది. ఈ విషయంపై స్థానిక నగర పంచాయతీ కమిషనరు జీవీ పల్లవి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ... అసంపూర్తిగా మిగిలిన బి.కొత్తకోట అన్న క్యాంటీన్ భవనాన్ని పూర్తిచేసి ప్రారంభించే విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

బీసీ కాలనీలో పిల్లర్లకే పరిమితమైన అన్న క్యాంటీన్ భవనం

మాజీ ఎంపీపీకి తెలంగాణ సీఈవో నివాళి

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రం మండలం తిరుమలరెడ్డిపల్లెకు చెందిన దివంగత మాజీ ఎంపీపీ సి.నారాయణరెడ్డి నాలుగో వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన కుమారుడు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమాధి వద్ద కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. మండలం, పెద్దకుప్పం గ్రామ పంచాయతీకి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు.

సమాధి వద్ద నివాళులర్పిస్తున్న సుదర్శన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు

నైపుణ్యాలు పెంచుకుంటేనే మనుగడ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: మారుతున్న సాంకేతిక ఆధారంగా అధ్యాపకులు నైపుణ్యాలు పెంచుకుంటేనే మనుగడ సాధ్యమని ఐబీఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ అజయ్ భగవత్ అన్నారు. మంగళవారం విశ్వం ఇంజినీరింగ్ కళాశాలలో ఐక్యూఏసీ బృందం ఆధ్వర్యంలో రెండు రోజుల ఫలితాల ఆధారిత విద్యపై అధ్యాపకుల అభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఆయన మాట్లాడుతూ... కృత్రిమ మేధ దీటుగా అధ్యాపకులు ఎప్పటికప్పుడు నైపుణ్యాలు పెంచుకోవాలి. వాటిని విద్యార్థులకు ఎప్పటికప్పుడు అందించాలని వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ రమణారెడ్డి, ఐక్యూఏసీ డీన్ డాక్టర్ బి.రమేష్‌బాబుతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

డెంగీ నియంత్రణకు కలిసి పోరాటం

ములకలచెరువు, న్యూస్‌టుడే: డెంగీ జ్వరంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిణి జాహ్నవిరెడ్డి తెలిపారు. ములకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రిలో సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ డెంగీ మాసోత్సవం సందర్భంగా ఆసుపత్రి సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఈ దోమలు పగలే కుడతాయని, మంచినీటిలోనే దోమ పెరుగుతుందన్నారు. నీరు నిల్వ ఉన్న పాత్రలు, డ్రమ్ములను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులు దరిచేరవన్నారు. కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాసులు, శంకరమ్మ, భారతీకృష్ణ, ప్రసాద్, ప్రీతి, అమరావతి పాల్గొన్నారు.

మంచూరు (వాల్మీకిపురం): వైద్యసిబ్బందితో పాటు ప్రజల భాగస్వామ్యంతో డెంగీ వ్యాధిని నియంత్రిద్దామని ఆరోగ్య విద్యాధికారి మహమ్మద్ రఫీ అన్నారు. మంగళవారం మండలంలోని కొత్తమంచూరులో డెంగీ వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా డెంగీ వ్యాధి నివారణపై అవగాహన సదస్సుతో పాటు ర్యాలీ నిర్వహించారు. గ్రామస్థులకు డెంగీ నివారణతో పాటు వ్యాధి ప్రబలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య సిబ్బంది నాగిరెడ్డి, భారతమ్మ, వాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వాల్మీకిపురంలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది, గ్రామస్థులు

ఉన్నతమైంది ఉపాధ్యాయ వృత్తి

ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. మంగళవారం మదనపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు అన్వర్ బాషా, ఆయన సతీమణి హిందీ ఉపాధ్యాయురాలు షేక్ సాగరాబిలకు ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... దంపతులు ఇద్దరు ఉపాధ్యాయులుగా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారన్నారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని అలాంటి వృత్తిలో రాణించడం గొప్పవిషయమన్నారు. అనంతరం దంపతులను ఆయన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీవైఈవో లోకేశ్వరరెడ్డి, మాజీ ఉపాధ్యాయ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి, ఎంఈవోలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, ఎస్టీయూ నాయకులు మధుసూదన్, ఆర్వీ రమణ, మహమ్మద్ ఖాన్‌తో పాటు పలువురు ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకు సూపర్ సిక్స్ పథకాలు

కలికిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

కలికిరి, న్యూస్‌టుడే: ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం కలికిరి నగిరిపల్లెలో మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌ఛార్జులతో సమావేశం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలు, ఉద్యోగులు, వ్యాపారులు, ఎన్ఆర్ఐలు గత వైకాపా పాలనపై విసుగుచెంది కూటమికి సంపూర్ణ మెజార్టీతో అధికారాన్ని కట్టబెట్టారని ఎమ్మెల్యే అన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమల్లో భాగంగా డీఎస్సీ పోస్టుల భర్తీ, పెంచిన ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, ఏడాదికి ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఎంత మంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం అమలు చేసిందని అన్నారు. వచ్చే ఆగస్టు నుంచి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పించడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ క్రమంలో 2వ తేదీ నుంచి ఇంటింటికీ తెదేపా కార్యక్రమానికి శ్రీకారం చుడతామని ఆయన చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా బుధవారం కలికిరి పట్టణం అమరనాథరెడ్డి కాలనీ, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతంలో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. వేదికపై శ్రీకాంత్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, నిజాముద్దీన్, నాయకులు పాల్గొన్నారు.

ఒకటో తేదీనే అందరికీ పింఛన్లు...

మదనపల్లె పట్టణం: క్రమం తప్పకుండా ఒకటో తేదీనే ప్రతి నెలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇంటికి పెద్దకొడుకై పింఛన్లు అందజేస్తున్నారని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. మంగళవారం పట్టణంలో పలుచోట్ల ఆయన లబ్ధిదారులకు సామాజిక పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 70 లక్షల పైచిలుకు లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేస్తున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో ఇంత మొత్తాన్ని ఇవ్వడంలేదన్నారు. ఒంటరి మహిళలు, వృద్ధులకు ప్రభుత్వం మంజూరు చేసే పింఛను వారికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం పేదప్రజల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందన్నారు. తెదేపా నాయకులు నాగూర్ వలీ, మధుబాబు, నాదెళ్ల శివ, నస్రీన్‌తాజ్, పురపాలక సంఘం కమిషనర్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ములకలచెరువు: గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ప్రజలకు తెలియజేసి, సుపరిపాలన అందిస్తున్న సంక్షేమాన్ని ప్రతి గడపకు తెలియజేయాల్సిన బాధ్యత తెదేపా కార్యకర్తలపై ఉందని తంబళ్లపల్లె తెదేపా ఇన్‌ఛార్జి జయచంద్రారెడ్డి సూచించారు. ములకలచెరువు తెదేపా కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త విధిగా తీసుకోవాలని కోరారు. నూతన గ్రామ కమిటీ సభ్యులు బాధ్యతగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వ సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు గుత్తికొండ త్యాగరాజు, వై.సురేష్, కేవీ.రమణ, జనార్దన్‌రెడ్డి, మస్తాన్‌రెడ్డి, నరసింహారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

www.JANAKULA.IN

డెయిరీ ఎదుట అక్రమ నిర్మాణాలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మదనపల్లె పాలడెయిరీ ఎదుట రహదారి కోసం వదిలిన స్థలం ఆక్రమించుకుంటున్నారని తహసీల్దారు కిషోర్‌కుమార్‌కు ఏపీ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య మేనేజర్ నవీన్ ఫిర్యాదు చేశారు. మంగళవారం తహసీల్దారుకు రాతపూర్వకంగా అర్జీ ఇచ్చారు. పొన్నూటిపాళ్యం పంచాయతీ బెంగళూరు రోడ్డులో రెండు వేర్వేరు సర్వేనంబర్లలో నాలుగు ఎకరాల విస్తీర్ణంలో ఏపీడీడీసీఎఫ్ లిమిటెడ్‌కు ప్రభుత్వం స్థలం కేటాయించిందన్నారు. ఇందులో రహదారి కోసం కొంత స్థలం కేటాయించి ప్రహరీ ఏర్పాటు చేశారన్నారు. ఈ ప్రహరీని ఆక్రమించి కొందరు ఎలాంటి అనుమతులు లేకుండా దుకాణాలు, హోటళ్లు ఏర్పాటు చేసుకున్నారని, క్షేత్రస్థాయిలో దస్త్రాలు పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు.

ఉద్రిక్తతకు దారితీసిన భూముల వేలం

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని చెన్నకేశవస్వామి ఆలయానికి సంబంధించిన వేలం ద్వారా రూ.1.95 లక్షలు ఆదాయం వచ్చినట్లు దేవాదాయశాఖ ఈవో మునిరాజా తెలిపారు. మంగళవారం దేవస్థానం ఆవరణలో బహిరంగ వేలం నిర్వహించగా రైతులు పాల్గొన్నారు. ఆలయానికి చెందిన 13 ఎకరాల భూముల్లో పోతుపేట సమీపంలో ఉన్న ఏడెకరాల భూమి వేలంలో రైతుల మధ్య పోటీ నెలకొంది. పాత గుత్తేదారు వైకాపా నాయకుడు కాగా మరో వైపు తెదేపా మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఈశ్వరప్ప పోటీ పడ్డారు. తెదేపా మద్దతుదారు రూ. 1.65 లక్షలకు దక్కించుకున్నాడు. దీంతో తన పంట పోతుందంటూ వైకాపా నాయకుడు అడ్డు తిరిగి భూమిలో పంట తొలగించే వరకు సమయం ఇవ్వాలని కోరాడు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

పోలీసు స్టేషన్ ఎదుట ఆందోళన

చింతపర్తి (వాల్మీకిపురం), న్యూస్‌టుడే : మండలంలోని చింతపర్తి పంచాయతీ కోటపల్లెకు చెందిన గురునాథ్‌కు న్యాయం చేయాలని కోరుతూ మాల మహానాడు నాయకులు మంగళవారం పోలీసుస్టేషన్ ఎదుట బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ... గత నెల 27వ తేదీన మండలంలోని బోయపల్లెకు చెందిన భార్గవ్, అతని అనుచరులు 15 మందితో దాడి చేశారన్నారు. అయినా పోలీసులు ఇప్పటి వరకు దాడి చేసిన వారిని అరెస్టు చేయకపోవడం బాధాకరమని, తక్షణమే వారిని అరెస్ట్ చేసి తమకు న్యాయం చేయాలని ఆందోళన చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు శివయ్య, నాయకులు మోహన్, మనోహర్, వెంకటస్వామి, సుధా, నాగార్జున, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

రాయచోటి
• రాయచోటి • రాజంపేట • రైల్వేకోడూరు

మెనూ అమలు తప్పనిసరి

భవిత కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఈవో సుబ్రహ్మణ్యం

వీరబల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులకు మెనూ తప్పక పాటించి మధ్యాహ్న భోజనాన్ని వడ్డించాలని డీఈవో సుబ్రహ్మణ్యం అన్నారు. వీరబల్లిలో జడ్పీ పాఠశాల, భవిత కేంద్రాన్ని, కేజీబీవీ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయనతో పాటు ఎంఈవో కృష్ణయ్య, జనార్దనాయుడు, హెచ్‌ఎం రెడ్డెయ్య తదితరులున్నారు.

సామాజిక పింఛన్లతో భరోసా

మహిళకు పింఛను అందజేస్తున్న తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు

రాజంపేట, న్యూస్‌టుడే: నిరుపేదలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఆసరాగా నిలుస్తున్నాయని తెదేపా జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. రాజంపేట పట్టణం మన్నూరివారిపల్లిలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు లబ్ధిదారులకు ఆయన అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి నెలా పింఛను కోసం ఎంతో ఆశగా ఎదురు చూసే పేదలకు ఒకటో తేదీనే నగదు అందజేయడం ఆనందాన్నిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో పురపాలక కమిషనర్ జి.శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం... మీకు తోడుగా..

(10 AM to 1 PM)
రాజంపేట: 9441872651
రాయచోటి: 9703622242
రైల్వేకోడూరు: 9703572572

స్పందనకు సంతోషం

సుండుపల్లి, న్యూస్‌టుడే: సుండుపల్లిలోని జగనన్న కాలనీలో తాగునీటి మోటారు రెండు వారాల కిందట మరమ్మతులకు గురైంది. ఈ సమస్యపై మేమున్నాం మీకు తోడుగాలో గత నెల 26న ప్రచురితమైంది. స్పందించిన అధికారులు మోటారుకు మరమ్మతులు చేయించారు. సమస్య తీరడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

?: మురుగు నీటి కాలువలో పలు చోట్ల పూడిక నిండిపోయి మురుగు నీరు ప్రవహించడం లేదు. పూడిక తొలగించి నీరు నిలువ లేకుండా సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలి. - స్థానికులు, కె.ఐ.వీధి, సుండుపల్లి పంచాయతీ

✓: వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి పూడిక తొలగింపజేస్తాం. నీరు సాఫీగా పారేలా చర్యలు తీసుకుంటాం. - రామచంద్ర, పంచాయతీ కార్యదర్శి, సుండుపల్లి
- న్యూస్‌టుడే, సుండుపల్లి

?: నివాసాల నుంచి వెలువడే వృథా నీరు గాలివీడు రోడ్డులోని నాలుగు రోడ్ల కూడలి ప్రధాన రహదారిలో ప్రవహిస్తోంది. మురుగు నీటిని తొక్కుకుంటూ రాకపోకలు సాగించాల్సి వస్తోంది. - ప్రభాకర్‌రెడ్డి, స్థానికుడు, నాలుగు రోడ్ల కూడలి, గాలివీడు

✓: ఇళ్ల నుంచి వెలువడుతున్న మురుగునీటిని రహదారిపై ప్రవహించకుండా తగిన చర్యలు తీసుకుంటాం. స్థానికులు సహకరించాలి. - సరోజమ్మ, గోరాన్‌చెరువు గ్రామ పంచాయతీ కార్యదర్శి
- న్యూస్‌టుడే, గాలివీడు

సమస్యలు వింటూ.. భరోసా ఇస్తూ

రాయచోటిలో మున్సిపల్ కమిషనర్‌తో ఉదయం నడక

ఈనాడు మీతోడు

రాయచోటి పురపాలకలో నెలకొన్న సమస్యల పరిష్కారం దిశగా 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన 'కమిషనర్‌తో ఉదయం నడక' రెండు గంటల పాటు సాగింది. పురపాలకలోని 8, 4వ వార్డులో ఉదయం ఆరు నుంచి 8 గంటల వరకు పర్యటించారు. వార్డుల్లో నెలకొన్న పలు సమస్యలను స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని సమస్యలను అప్పటికప్పుడే పరిష్కరించారు. ఆర్థికపరమైన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ సి.వి.రమణ, సూపర్‌వైజర్లు హరి, హుసేన్, సచివాలయ శానిటరీ సెక్రెటరీ తరుణ్, వెల్ఫేర్ సెక్రెటరీ మోహన్ సిబ్బంది పాల్గొన్నారు.
-న్యూస్‌టుడే, రాయచోటి

రహిమాన్‌మసీదు వీధిలో తాగునీటి సమస్యను కమిషనర్ వాసుబాబుకు వివరిస్తున్న స్థానికులు

సక్రమంగా లేకపోవడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఖాదర్‌హుస్సేన్ అనే వ్యక్తి కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. వీధిలోని పలు విద్యుత్తు స్తంభాలను పరిశీలించి తీగలను తొలగించి కొత్తవి సక్రమంగా ఇవ్వాలని సిబ్బందిని ఆదేశించారు.

✦ 4వ వార్డులోని రహిమాన్ మసీదు వద్ద తాగునీరు నాలుగైదు రోజులకైనా రావడం లేదని షేక్ బాషాజాన్ అనే వ్యక్తి కమిషనర్ దృష్టికి తెచ్చారు. దీని ప్రకారం వదులుతున్నామని పైపులైన్లు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందిగా మారిందని ఆయన తెలియజేశారు. పాత మున్సిపల్ కార్యాలయం వీధిలో స్థానికులు చెత్తను కుప్పగా పోస్తున్నారని ఆ మార్గంలో వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందని రంజాన్‌బీ అనే మహిళ కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే చెత్త నిల్వలు తొలగించి వీధిలో బ్లీచింగ్ చేయించాలని సిబ్బందికి సూచించారు.

✦ అగ్గిపుల్లల ఫ్యాక్టరీ వీధిలో పారిశుద్ధ్య పనులు చేస్తున్న కార్మికులు, వార్డు సచివాలయ సిబ్బంది పర్యవేక్షణ సంబంధించిన రిజిస్టర్లను పరిశీలించారు. ఉదయం 5 గంటల నుంచే వీధులు శుభ్రం చేయాలని సూచించారు.

✦ మహమ్మద్‌పురా వీధిలో ప్లాస్టిక్ వ్యర్థాలతో మురుగు నీరు నిండిపోయి అధ్వానంగా తయారైందని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే పరిష్కరించాలని పారిశుద్ధ్య నిర్వాహకుడు హరినాథ్‌ను ఆదేశించారు. సమీపంలోని చౌక దుకాణాన్ని పరిశీలించి లబ్ధిదారులకు సరకులు పంపిణీ చేయడాన్ని చూసి తూకాలలో పొరపాట్లు లేకుండా లబ్ధిదారులకు సరకులు ఇవ్వాలని డీలర్‌కు సూచించారు.

✦ మహమ్మద్‌పురా వీధిలో విద్యుత్తు తీగలు

✦ 8వ వార్డులో పారిశుద్ధ్య పరిస్థితి అధ్వానంగా ఉందని వీధుల్లోనే చెత్త నిల్వలు ఉండడంతో దుర్వాసన వస్తుండంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే సిబ్బందిని పిలిపించి రషీదియా ట్రావెల్ వీధిలోని చెత్తను ఊడ్పించి శుభ్రం చేయించారు.

✦ అదే వీధిలో ఉన్న ప్రైవేట్ శుద్ధి నీటి కేంద్రం వద్ద పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటాన్ని గుర్తించారు. నిర్వాహకులతో నీటిలో ఫ్లోరైడ్ శాతం, టెస్టింగ్ రిపోర్టు వివరాలను ఆరా తీశారు. నీటిశుద్ధి కేంద్రంలో ఐఎస్ఐ పరికరాలతోనే నీటిని శుద్ధి చేసి ఇవ్వాలని ఆదేశించారు.

✦ రషీదయా పాఠశాల వీధిలో తాగునీటి కుళాయిలకు మరలు లేక పోవడంతో నీరు వృథాగా పోతోందని స్థానికులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. నీటి కుళాయిలు పరిశీలించి వెంటనే మూతలు ఏర్పాటు చేసి నీరు వృథా కాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.

15వ ఆర్థిక సంఘం నిధులతో రోడ్ల నిర్మాణం

పురపాలకలో దెబ్బతిన్న రహదారులతో పాటు మట్టి వీధులను సిమెంట్ రోడ్లుగా మార్చేందుకు పాలక వర్గం అనుమతితో చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ వాసుబాబు పేర్కొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.3 కోట్ల మేర ఉన్నాయి. ఇంటి పన్నులు, ఇతర ఆదాయ వనరుల ద్వారా వచ్చిన నిధులను పురపాలక అభివృద్ధికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పాలకవర్గం అనుమతితో ఖర్చు చేసేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

రషీదియా ట్రావెల్ వీధిలో చెత్త నిల్వలు తొలగిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు

ఘనంగా వైద్యుల దినోత్సవం

వైద్యులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక సాయి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో మంగళవారం పలువురు వైద్యులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు హరినాథరెడ్డి తెలిపారు. సమాజంలో వైద్య వృత్తి గౌరవప్రదమైందన్నారు.

వీరబల్లి, న్యూస్‌టుడే: వైద్యులను గౌరవించేందుకే జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని వీఆర్‌డీఎస్ ఛైర్మన్ సురేంద్రారెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని మంగళవారం వైద్యురాలు మనీషాను శాలువా పూలమాలలతో సత్కరించారు. ఆపత్కాలంలో అపరబ్రహ్మలు వైద్యులన్నారు. తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎంతో మంది ప్రాణాలు కాపాడుతున్న వైద్యుల కృషి వెలకట్టలేనిదన్నారు.

నందలూరు: నాగిరెడ్డిపల్లెలోని ప్రభుత్వ వైద్యశాలలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్పంచి జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ వైద్య అధికారి శరత్ కమల్‌ను శాలువాతో సత్కరించారు. కేకు కోసి వైద్య సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా నాయకులు కానకుర్తి వెంకటయ్య, చుక్కా కొండయ్య, శివ నరసింహులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యులను సన్మానిస్తున్న వీఆర్‌డీఎస్ ఛైర్మన్ సురేంద్రారెడ్డి

పీర్ల మకాన్ల వద్ద అగ్ని గుండాల ఏర్పాటు

భక్తులు తెచ్చిన భాషికాలను గంధం పీరుకు అలంకరిస్తున్న కమిటీ సభ్యులు

చిన్నమండెం, న్యూస్‌టుడే: మొహర్రం కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం చిన్నమండెంలో పీర్ల మకాన్ల ముందు అగ్ని గుండాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మూడు మకాన్లలోని 32 పీర్లను కొలువు దీర్చి ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం అయిదు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు భక్తులకు గంధం పీరు దర్శనం కల్పించారు. చిన్నారుల ఆరోగ్యం కోసం గంధం పీరు దగ్గర ఆటీలు(దారాలు వేయడం) వేశారు. బోడిరెడ్డిగారిపల్లెలో పీర్ల మకాను ముందు అగ్నిగుండం ఏర్పాటు చేశారు. చిన్నమండెం పెద్ద మకానులోని గంధం పీరు వద్ద బుధవారం సంతానం లేని వారు వచ్చి ముడుపులు కట్టుకోవచ్చని కమిటీ సభ్యులు తెలిపారు.

వీరబల్లి, న్యూస్‌టుడే: మత సామరస్యానికి ప్రతీకగా ఈడిగపల్లిలో మొహర్రం కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. మకాన్‌లో పీర్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులు దర్శన భాగ్యం కల్పించారు. పీర్ల చావడిని ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల నాలుగో తేదీ అగ్నిగుండం ఏర్పాటు చేస్తామని పీర్ల కమిటీ వారు తెలిపారు.

ఈడిగపల్లిలో కొలువుదీరిన పీర్ల వద్ద భక్తులు

అర్హులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు

రైతులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణ

www.JANAKULA.IN

రామాపురం, న్యూస్‌టుడే: కౌలు రైతులకు గుర్తింపు కార్డులిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి శివనారాయణ అన్నారు. మండలంలోని నీలకంఠరావుపేట పంచాయతీలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రైతులు ప్రస్తుతం ఖరీఫ్ సీజన్‌లో సాగు చేయాల్సిన పంటలు వేరుసెనగ, కంది పంటలల్లో పాటించాల్సిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 80 శాతం రాయితీతో కిసాన్ డ్రోన్లు అందజేస్తోందన్నారు. రైతులు ఈ అవకాశాని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు ఆధునిక పద్ధతులను అవలంభించాలన్నారు. 365 రోజులు భూమిని కప్పి వుంచే 25 రకాల పంటలు సాగు చేయించాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని సూచించారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె సహాయ సంచాలకులు జయరాణి, వ్యవసాయ అధికారిణి నాగమణి, నీలకంఠరావుపేట ఉప సర్పంచి మహబూబ్ బాషా, రైతుల పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేస్తున్న వాసవి సేవా సంస్థ ప్రతినిధులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం ఎంపీపీ కొత్తిండ్లు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు వాసవి సహృదయ సేవాసంస్థ ఆధ్వర్యంలో విద్యా సామగ్రిని మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలకలు, నీటి సీసాలు, రాత పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో వాసవి సేవాసంస్థ ప్రతినిధులు రవికాంత్, యశ్వంత్ కుమార్, సాయికృష్ణ, గుప్త పనింద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీకాలతో వ్యాధులకు అడ్డుకట్ట

చిన్నమండెం, న్యూస్‌టుడే: పాడి పశువులకు సోకే థైలేరియాసిస్ వ్యాధి నివారణకు చిన్నమండెంలో ఏర్పాటు చేసిన ఉచిత టీకాల వైద్య శిబిరాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ గుణశేఖరపిళ్లై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న వ్యాధిని దృష్టిలో ఉంచుకుని శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. వ్యాధి సోకిన పశువుల్లో జ్వరాలతో నలతగా ఉండి రక్తహీనతకు గురవుతుందన్నారు. టీకాలు వేయడంతో వ్యాధిని పూర్తిగా అరికట్టవచ్చన్నారు. ఉప సంచాలకులు డాక్టర్ మాలకొండయ్య, ఏడీ శ్రీధర్‌రెడ్డి, వైద్యుడు భాస్కర్ ఆధ్వర్యంలో పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పాడి రైతులకు సూచనలిస్తున్న జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ గుణశేఖరపిళ్లై

రోగులకు మెరుగైన వైద్య సేవలు

రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనరసయ్య

చిన్నమండెం, న్యూస్‌టుడే: సీజనల్‌గా వచ్చే జ్వరాల పట్ల ప్రజలను చైతన్యం చేయాలని డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనరసయ్య సూచించారు. చిన్నమండెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ పీహెచ్‌సీకి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలందించాలన్నారు. సేవల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. వర్షాలకు గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. లేకపోతే దోమలకు ఆవాసాలుగా మారి మలేరియా, డెంగీ, చికెన్ గన్యా వంటి జ్వరాలు ప్రబలే అవకాశాలున్నట్లు వివరించారు. క్షేత్రస్థాయి సిబ్బంది గ్రామాలకు వెళ్లి ప్రతి శుక్రవారం డ్రైడే పాటించే విధంగా ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. దాని వలన కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన

రాజంపేట, న్యూస్‌టుడే: తమ దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో పుర కార్యాలయం ఎదుట మంగళవారం పుర కార్మికులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సి.రవికుమార్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో చేపట్టిన 16 రోజుల సమ్మె కాలానికి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జీవో ఉన్నా ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. పుర కార్మికులందరికీ తల్లికివందనం పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పుర సంఘ నాయకులు పి.వి.రమణ, లక్ష్మీదేవి, ప్రసాద్, సాలమ్మ, సురేష్, రమణ, శంకర్ పాల్గొన్నారు.

పురపాలక కార్యాలయం ఎదుట కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తం చేస్తున్న పుర కార్మికులు

ఎస్పీని కలిసిన తెదేపా నాయకులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : కడప పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్‌ను ఒంటిమిట్టకు చెందిన కల్లుగీత కార్మికుల ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, మామిళ్ల ఈశ్వరయ్య మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి సన్మానం చేశారు. అనంతరం మండలంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు.

అంది వచ్చాడనుకుంటే మృత్యువాత పడ్డాడు!

సాయిదుర్గాప్రసాద్ (పాత చిత్రం)

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: రాజంపేట మండలం మందరానికి చెందిన ఈశ్వరయ్య, లక్ష్ముమ్మ దంపతులకు రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. వారికి నలుగురు సంతానం కాగా ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు. కూలీ పనులు చేసి ముగ్గురు కుమార్తెలకు వివాహాలు జరిపించారు. కుమారుడు సాయిదుర్గాప్రసాద్ (19)ను రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కష్టపడి చదివిస్తున్నారు. ఈ క్రమంలో కొంత కాలంగా కుటుంబ యజమాని ఈశ్వరయ్య మూత్రపిండాల వ్యాధితో బాధ పడుతూ మంచానికే పరిమితమయ్యారు. కుమారుడు ప్రయోజకుడై ఆసరాగా ఉంటాడని కలలు కంటున్న వేళ మంగళవారం పశువులకు మేత తెచ్చేందుకు పొలానికి వెళ్లిన కుమారుడిని పాము కాటు వేయడంతో మృత్యువాత పడ్డాడు. దీంతో దిక్కు తోచని స్థితిలో ఆ కుటుంబం గుండెలవిసేలా రోదిస్తోంది.

సేంద్రియ సాగుతో అధిక దిగుబడులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం ద్వారా అధిక దిగుబడులతో పాటు పెట్టుబడి వ్యయం బాగా మిగులుతుందని వ్యవసాయాధికారి నాగలక్ష్మి అన్నారు. రాజంపేట మండలం ఆకేపాడు, హెచ్ చెర్లోపల్లి గ్రామాల్లో సాగు చేస్తున్న అరటి పంటలను మండల వ్యవసాయాధికారులు పరిశీలించారు. రాజంపేట మండలానికి ఒక డ్రోన్ మంజూరైందన్నారు. 80 శాతం రాయితీలో మంజూరు చేస్తామన్నారు. అనంతరం డ్రోన్ ఉపయోగాలను స్థానిక రైతులు వివరించారు. కార్యక్రమంలో హస్తవరం, ఆకేపాడు రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

గాలివీడు: సేంద్రియ వ్యవసాయంతో మంచి దిగుబడులు సాధించవచ్చునని ప్రకృతి వ్యవసాయం డీపీఎం వెంకటమోహన్ పేర్కొన్నారు. స్థానిక రైతు సేవా కేంద్రంలో మంగళవారం ప్రకృతి వ్యవసాయంపై సమీక్ష నిర్వహించారు. పంటల సాగు వివరాలు, తీసుకోవాల్సిన పద్ధతులను వివరించారు. గోరాన్‌చెరువు పరిధిలో సాగులో ఉన్న కూరగాయల తోటను పరిశీలించారు.

చెర్లోపల్లిలో రైతులు సాగు చేస్తున్న పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన నేతలు

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో భాజపా జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్, నాయకులు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర భాజపా అధ్యక్షుడిగా ఎంపికైన పీవీఎన్ మాధవ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి గడ్డం చెంగల్రాజు, మండలాధ్యక్షుడు సాయం శ్రీధర్, సీనియర్ నాయకులు తోట శ్రీనివాసులు, సుబ్బారావు, రూపేష్‌రెడ్డి తెలిపారు. విజయవాడలో మంగళవారం ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశామని వారు చెప్పారు.

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నేడు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవడంతో మండలంలోని కొత్తమాధవరం, కొండమాచుపల్లెలో బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెదేపా మండల శాఖ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలిరాయుడు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అన్నమయ్య జిల్లా తెదేపా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు హాజరవుతారని పేర్కొన్నారు.

విత్తనాల కొనుగోలులో జాగ్రత్తలు అవసరం

సిద్దవటం, న్యూస్‌టుడే : రైతులు ఎట్టి పరిస్థితుల్లో విడిగా విత్తనాలు కొనుగోలు చేయొద్దని మండల వ్యవసాయ అధికారి రమేష్ రెడ్డి రైతులకు సూచించారు. సిద్దవటం మండలం టక్కోలులోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విడిగా విత్తనాలు కొనుగోలు చేసి పంట సాగు చేయడంతో దిగుబడులు తగ్గిపోయి రైతులు నష్టపోయే అవకాశం ఉందన్నారు.

సాంకేతికత వినియోగంతో మేలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం అవసరమని.. ఆధునిక పద్ధతులతో అధిక లాభాలు తీసుకోవచ్చని వ్యవసాయ శాఖ ఏడీఏ సుబ్రహ్మణ్యం అన్నారు. మండల పరిధిలోని వెంకటరెడ్డిపల్లెలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో సందీప్‌తో కలిసి పంటపొలాలు పరిశీలించారు. ప్రస్తుతం సాగు దశలో ఉన్న బొప్పాయి పంటపై రైతులకు వివరించారు. రైతులు డ్రోన్లు వినియోగించాలన్నారు. ప్రభుత్వం 80 శాతం సబ్సిడీతో వాటిని మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. రైతులు బృందాలుగా ఏర్పడితే మంచి ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు. సచివాలయ వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలిస్తున్న ఏడీఏ సుబ్రహ్మణ్యం, ఏవో సందీప్ తదితరులు

పోషకాహారం పక్కదారి పట్టకుండా చర్యలు

సిద్దవటం, న్యూస్‌టుడే : చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు అందించే పోషకాహారం పక్కదారి పట్టకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఐసీడీఎస్ సూపర్‌వైజరు శ్రీవిద్య తెలిపారు. భాకరాపేట సెక్టారు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు మంగళవారం పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ నెల నుంచి ముఖ ఆధారిత గుర్తింపునకు సంబంధించి పోషణ్ ట్రాకర్ ప్రత్యేక యాప్ అందుబాటులోకి వచ్చిందన్నారు. సరకులు పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారులకు ముఖ ఆధారిత గుర్తింపు పనులు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు.

బహుజనుల అభివృద్ధికి కృషి

సిద్దవటం, న్యూస్‌టుడే : బహుజనులు అభివృద్ధికి సమాజ్‌వాది పార్టీ కృషి చేస్తోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు భవనాశి వెంకటసుబ్బరాయుడు పేర్కొన్నారు. సిద్దవటం మండలం కనుమలోపల్లిలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం సమాజ్‌వాది పార్టీ జాతీయ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ.. దేశ రాజకీయాల్లో బహుజనులు రాణించి రాజ్యాధికారం సాధనకు సమష్టిగా కృషి చేయాలని కోరారు.

జన సురక్ష పథకంపై అవగాహన

మాట్లాడుతున్న లీడ్‌బ్యాంకు మేనేజర్ ఆంజనేయులు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ జన సురక్ష పథకంపై అవగాహన కలిగి ఉండాలని లీడ్ బ్యాంకు మేనేజరు ఆంజనేయులు అన్నారు. స్థానిక వెంకటేశ్వర కళాశాలలో మంగళవారం ఆ పథకంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. లక్కిరెడ్డిపల్లె ఎస్బీఐ మేనేజరు హరిప్రసాద్ మాట్లాడుతూ.. జన సురక్ష పథకం లబ్ధిని ఎలా పొందాలో వివరించారు. బిట్స్ సీఎఫ్ఎల్ కౌన్సిలర్ పవన్‌కుమార్ మాట్లాడుతూ చరవాణుల్లో వచ్చే ఎలాంటి లింక్‌లు ఓపెన్ చేయకుండా జాగ్రత్త వహించాలన్నారు.

CHANGE OF NAME
I, No. 12616694Y Rank : HAV, CHEPPALI CHANBASHA, Presently residing at Door No. 5/142-A-2-9, Masapet Village & Post, Rayachoty Teh, Annamayya Dist., A.P. - 516 270 hereby inform that I have changed my daughter name from C YASIRA (Name as per Army Records) to CHEPPALI YASIRA (Name as per Aadhaar Card).

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

కలం పట్టు.. గళం వినిపించు

మీ గ్రామం/పట్టణం/ నగరంలో తాగునీరు, పారిశుద్ధ్యం, మురుగునీటి పారుదల, రహదారుల సమస్యలు ఉన్నాయా? పథకాల అమలులో లోపాలు, నిధుల దుర్వినియోగం, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయా? మీ ప్రాంతాల విశేషాలు, ప్రత్యేకతలు, ఇతరులకు స్ఫూర్తినిచ్చే అంశాలు, ప్రతిభాపాటవాలు.. అలాగే ఆహ్లాదం, అబ్బుర పరిచే దృశ్యాలతో కూడిన వివరాలను క్లుప్తంగా మాకు పంపండి. వాటిని మీ పేరు తోనే 'ఈనాడు' 'పౌరపాత్రికేయం' ద్వారా ప్రచురిస్తాం. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తాం. ఇంకెందుకు ఆలస్యం.. ఈ కింది నంబరుకు వాట్సాప్ చేయండి. సమాజాభివృద్ధికి దోహదపడండి.

వాట్సాప్ నంబరు : 96528 85839
(దీనికి వాట్సాప్ మాత్రమే చేయాలి. ఫోన్ కాల్స్ స్వీకరించరు)

గమనిక : మీ పేరు, ఊరు, మండలం, జిల్లా, చరవాణి నంబరు తప్పక పేర్కొనాలి. సామాజిక మాధ్యమాల్లోని అంశాలు/ ఫొటోలను పంపకూడదు. స్వయంగా మీ కంటితో చూసిన అంశాలు, మీరు తీసిన చిత్రాలనే పంపాలి. మా ప్రమాణాల మేరకు పారదర్శకంగా ఉన్నవాటిని ప్రచురిస్తాం.

వైద్యుల సేవలు ప్రశంసనీయం

సిద్ధార్థ, విజయమ్మలను సత్కరిస్తున్న నారాయణ భట్టు

బాపట్ల, న్యూస్‌టుడే: భగవంతుడి ప్రతిరూపంగా ప్రజలకు వైద్యులు అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ నారాయణ భట్టు అన్నారు. వైద్యుల దినోత్సవం సందర్భంగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో డీఎంహెచ్‌వో విజయమ్మ, ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్ సిద్ధార్థ, వైద్యులను మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా నారాయణ భట్టు మాట్లాడుతూ ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆర్ఎంవో సుజాత, వైద్యులు పద్మావతి, శాంతి, వైష్ణవి, సుజాత లక్ష్మి, చల్లా రామ్మోహనరావు, శ్రీనివాసరావు తదితరులు సత్కారం అందుకున్న వారిలో ఉన్నారు.

స్వగృహ ప్రాప్తిరస్తు

20వ తేదీ తరువాత సామూహిక ప్రవేశాలు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే

వేటపాలెంలో గృహాలను పరిశీలిస్తున్న అధికారులు

గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిన గృహాలను పూర్తి చేయడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. అవసరమైన నిధులు విడుదల చేస్తోంది. వీటిలో ఈ నెల 20వ తేదీ తరువాత సామూహిక ప్రవేశాలు నిర్వహించేందుకు చర్యలు చేపడుతోంది. వైకాపా ప్రభుత్వ హయాంలో జిల్లాలో పీఎంఏవై 1.0 కింద 50,415 గృహాలు మంజూరు కాగా అందులో పూర్తి చేసింది 15,285 మాత్రమే. మిగిలిన వాటిలో చాలావరకు పనులు మొదలు పెట్టలేదు. కొన్ని వివిధ దశల్లో ఉన్నాయి. లబ్ధిదారులకు బిల్లులు అందజేయక పోవడమే ఇందుకు ప్రధాన కారణం. కాగా, అంతకుముందు తెదేపా హయాంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద మధ్యలో నిలిచిన ఇళ్లకు ఒక్క పైసా విడుదల చేయలేదు. వాటిని పూర్తి చేయడానికి లబ్ధిదారులు అప్పులు చేయాల్సిన పరిస్థితి. కొందరైతే వాటిని అలాగే వదిలేశారు. కూటమి ప్రభుత్వం వైకాపా హయాంలో నిలిచిన గృహాలన్నింటినీ పూర్తి చేయడానికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా ఎన్ని గృహాలు మంజూరయ్యాయి.. వాటి పరిస్థితిపై పూర్తి నివేదిక తెప్పించుకోవడంతో పాటు వాటి పనులు ప్రారంభించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో వారు లబ్ధిదారులతో సమావేశాలు నిర్వహించి, పూర్తి చేయడానికి చర్యలు చేపట్టారు.

అదనపు సాయం కింద రూ.5 కోట్లు

కొత్త ప్రభుత్వం కొలువు తీరిన వెంటనే ఎస్సీ, ఎస్టీలకు రూ.50 వేలు, బీసీలకు రూ.75 వేలు అదనంగా రుణం అందించి గృహాలు పూర్తి చేయడానికి ముందుకొచ్చింది. దాదాపు 2,600 ఇళ్లకు రూ.5 కోట్ల వరకు అందజేసింది. తద్వారా ఇప్పటి వరకు 3,615 గృహాలు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. ఇవి కాకుండా గతంలో ఒక్కొక్క యూనిట్ ఖరీదు రూ.1.80 లక్షలుండగా అందులో బకాయి ఉన్న వాటిని యుద్ధప్రాతిపదికన మంజూరు చేసి, గృహాలు పూర్తి చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహిస్తున్నారు.

రెండు రోజుల్లోనే నగదు జమ.. 'పూర్తయిన గృహాలను ఈ నెలలో సామూహికంగా ప్రారంభించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇళ్ల నిర్మాణం మధ్యలో నిలిచిన వారిలో ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఉంటే వారికి అదనంగా రుణం మంజూరు చేసింది. ఇంకా ఎవరైనా ఉంటే నిధులు విడుదల చేయడానికి సర్కారు సిద్ధంగా ఉంది. బిల్లులు అప్‌లోడ్ చేసిన రెండు రోజుల్లో లబ్ధిదారుల ఖాతాలకు నగదు జమవుతుంది. మిగిలిన వారు త్వరితగతిన ఇళ్లు నిర్మించుకోవడానికి ముందుకు రావాలి' అని జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీడీ వై.వెంకటేశ్వరరావు అన్నారు.

అయ్యో.. రొయ్య!

- వైరస్‌ల ఉద్ధృతితో మృత్యువాత
- నిండా మునిగిన ఆక్వా రైతులు

న్యూస్‌టుడే - బాపట్ల, కర్లపాలెం

ప్రతికూల వాతావరణ పరిస్థితులు, వ్యాధుల విజృంభణతో రొయ్య రైతులు నిండా మునిగిపోయారు. తెల్లమచ్చ (వైట్‌స్పాట్), వైట్‌గట్, ఈహెచ్‌పీ వ్యాధులతో సాగుదారులు భారీగా నష్టపోయారు. రోజుల వ్యవధిలో చెరువుల్లో లక్షలాది రొయ్యలు చనిపోవడంతో కనీసం

పెట్టుబడి ఖర్చులు కూడా దక్కలేదు.

జిల్లాలోని ఎనిమిది తీర మండలాల్లో 28 వేల ఎకరాల్లో రొయ్యలు సాగు చేస్తున్నారు. 60 శాతం వనామీ, 40 శాతం టైగర్ రకాలు వేస్తుంటారు. ఆక్వా రైతుల్లో సగానికి పైగా కౌలుకు చేస్తుంటారు. ఎకరా చెరువుకు రూ.40 వేల నుంచి రూ.లక్ష వరకు కౌలు చెల్లిస్తున్నారు. ఖర్చులు పెరిగి పెట్టుబడి అధికమవుతోంది. ఒకప్పుడు ఆక్వా సాగు సిరులు కురిపించినా.. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. దిగుబడులు బాగా వస్తే మార్కెట్లో ధర లేక తక్కువకు విక్రయించి నష్టపోతున్నారు. ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు వనామీ రొయ్యల్లో వైట్‌గట్ సమస్య తీవ్రతకు కారణమని నిపుణులు చెబుతున్నారు. వంద కౌంట్ రొయ్యల ధర కూడా ఆశాజనకంగా లేదు. మార్కెట్లో కిలో ధర రూ.220 మాత్రమే పలుకుతోంది. టైగర్ రకం రొయ్యల్లోనూ ఎదుగుదల నెమ్మదించింది. ఇరవై కౌంట్ ధర రూ.680 నుంచి రూ.620కు దిగజారింది. పంట చేతికొచ్చే జులై, ఆగస్టు నెలల్లో ధరలు మరింత పడిపోకుండా ఉంటేనే కనీసం పెట్టుబడి వ్యయం పోను కొంతైనా మిగులుతుంది. ధరలు దిగజారితే సాగుదారులు తీవ్రంగా నష్టపోతారు.

కర్లపాలేనికి చెందిన కౌలురైతు సాంబశివరావు రెండెకరాల చెరువులో మార్చి చివరి వారంలో పాండిచ్చేరి నుంచి మూడు లక్షల వనామీ రొయ్య పిల్లలు తెచ్చి వేశారు. మొదట నెల రోజులు వాటి ఎదుగుదల బాగుంది. రొయ్యలు 200 కౌంట్‌కు పెరిగాక వెట్‌గట్ సమస్య వచ్చింది. నివారణకు ఖరీదైన మందులు పిచికారీ చేశారు. వ్యాధి తగ్గలేదు. మేత తినడం ఆపేయడంతో లూజ్‌షెల్ సమస్య వచ్చింది. లక్షల సంఖ్యలో చనిపోయాయి. జీవించి పడితే 90 కౌంట్ రొయ్యలు 700 కిలోల దిగుబడి మాత్రమే వచ్చింది. వైరస్ కారణంగా సాగుకు రూ.ఆరున్నర లక్షలు ఖర్చు కాగా.. రొయ్యలు విక్రయించగా రూ.1.54 లక్షల ఆదాయమే వచ్చింది.

బాపట్లకు చెందిన రైతు సుబ్బారావు తన తీరంలోని హేచరీ నుంచి నాలుగు లక్షల వనామీ రొయ్య పిల్లలు కొని మూడెకరాల చెరువుల్లో ఏప్రిల్ మొదటి వారంలో వేశారు. అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు. పంట 35 రోజులు దాటగానే వైట్‌గట్ సమస్య వచ్చింది. 160 కౌంట్ దశలో అవి మేత తినడం ఆపేశాయి. వ్యాధి నివారణకు మందులు పిచికారీ చేసినా ఫలితం లేదు. ఎదుగుదల ఆగిపోయి రొయ్యలు చనిపోయాయి. పరిస్థితి బాగా లేదని పట్టగా.. 130 కౌంట్ రొయ్యలు 1170 కిలోల దిగుబడి వచ్చింది. ఇదే సమయంలో 100 కౌంట్ ధర రూ.230 నుంచి రూ.210కు దిగజారింది. పెట్టుబడి రూ.7 లక్షలు కాగా.. రొయ్యలు విక్రయించగా రూ.2.10 లక్షలు మాత్రమే వచ్చింది.

త్వరలో బాపట్ల పురపాలిక ఎన్నికలు

బాపట్ల: శివారు గ్రామాల విలీన అంశాన్ని పక్కనపెట్టి ప్రస్తుతమున్న 34 వార్డులతో పురపాలక సంఘాన్ని కొనసాగించి త్వరలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. తెదేపా కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పట్టణంలో ఎన్నికలు జరిగి కౌన్సిలర్లు, ఛైర్మన్‌తో కొత్త పాలకవర్గం ఏర్పాటయ్యేలా చేయడం ద్వారా 15వ ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన రూ.ఆరు కోట్లు సాధిస్తామన్నారు. గత ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే కోన రఘుపతి, కమిషనర్ భానుప్రతాప్‌లు పురపాలక సంఘాన్ని అస్తవ్యస్తం చేశారన్నారు. నిధుల దుర్వినియోగం భారీగా జరిగిందని ఆరోపించారు. ఐదేళ్లలో చోటుచేసుకున్న అక్రమాలపై త్వరలో విచారణ ప్రారంభమవుతుందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారాయణను కలిసి పురపాలక సంఘం పరిస్థితిని వివరించానని, త్వరలో ప్రత్యేక గ్రాంట్ కింద రూ.మూడు కోట్లు వస్తాయన్నారు. ప్రాధాన్య క్రమంలో పనులు చేస్తామన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు: మంత్రి

పింఛను అందిస్తున్న గొట్టిపాటి రవికుమార్

మేదరమెట్ల: అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కొరిశపాడు మండలం దైవాలరావూరులో ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ సామాజిక పింఛన్లను ఆయన మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాలువలను ప్రారంభించారు. జల్‌జీవన్ మిషన్‌లో భాగంగా రూ.86.80 లక్షలతో చేపట్టబోయే తాగునీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేశారు. స్థానికులతో మాట్లాడి ప్రభుత్వ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో బడుగు, బలహీన వర్గాలకు ఆర్థిక భద్రత లభిస్తోందన్నారు. సర్కారు సూపర్ సిక్స్ హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు. గ్యాస్ రాయితీ నగదు జమ కావడం లేదని కొంతమంది మహిళలు మంత్రి దృష్టికి తీసుకురాగా.. సమస్యను వెంటనే పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఎంపీపీ సాధినేని ప్రసన్నకుమారి, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, ఎంపీడీవో రాజ్యలక్ష్మి, సర్పంచి కోనూరి సీతామహాలక్ష్మి, సీఐ మల్లికార్జునరావు, ఎస్సైలు సురేష్, మహమ్మద్ రఫీ, తెదేపా నాయకులు చెన్నుపాటి హరిబాబు, ముమ్మన నరసింహారావు, బాచిన బాలకోటయ్య పాల్గొన్నారు.

పింఛను నగదు రూ.9.5 లక్షలు గోల్‌మాల్

యద్దనపూడి: సామాజిక పింఛను నగదు గోల్‌మాల్ వ్యవహారం మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. యద్దనపూడి- 1 సచివాలయ సంక్షేమ సహాయకుడు చరణ్ ప్రభుత్వ ఖాతాకు జమ చేయాల్సిన రూ.9.50 లక్షలు సొంతానికి వాడుకున్నారు. నకిలీ చలానాలు సృష్టించి నాలుగు నెలలుగా అధికారులను మభ్యపెడుతున్నారు. నిబంధనల ప్రకారం.. ప్రతినెలా పింఛను పంపిణీ చేసిన తర్వాత.. మృతి చెందిన, అందుబాటులో లేని వారికి ఇవ్వాల్సిన నగదును అదే నెల 7వ తేదీలోపు ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలి. అలా చేయకపోవడంపై ఎంపీడీవో హేమలతాదేవి ప్రశ్నించారు. సాంకేతిక కారణాలతో నగదు జమకావడం లేదని అతను బుకాయించారు. దీనిపై డీఆర్డీఏ అధికారులు ఇటీవల ఎంపీడీవోను అప్రమత్తం చేశారు. దీంతో ఆమె.. జిల్లా కార్యాలయానికి వెళ్లి నగదు జమ చేసిన చలానాలు అప్‌డేట్ చేయించుకోవాలని చరణ్‌కు సూచించారు. అతను జిల్లా కార్యాలయానికి వెళ్లి చలానాలు చూపించగా.. అవి నకిలీవని అధికారులు నిర్ధారించడంతో విషయం బయటపడింది. వెంటనే నగదు మొత్తం చెల్లించాలని అధికారులు అతన్ని ఆదేశించారు. ఈ విషయమై ఎంపీడీవోను వివరణ కోరగా విషయం వాస్తవమేనని, ప్రభుత్వ ఖాతాకు జమ చేయని మొత్తం చెల్లించాలని సంక్షేమ సహాయకుడు చరణ్‌కు షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు.

ఇసుక తవ్వకాలకు అడ్డుకట్ట

క్వారీలోకి వచ్చే దారికి అడ్డంగా ముళ్ల కంచె ఏర్పాటు చేయిస్తున్న తహసీల్దార్ ప్రభాకరరావు, ఎస్సై రమేష్.

ఈనాడు కథనాలకు స్పందన

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం పరిధిలోని పూలవారిపాలెం వద్ద 216 జాతీయ రహదారిపై రైల్వేట్రాక్ పైవంతెన కింద ఇసుక అక్రమ తవ్వకాలను తహసీల్దార్ జె.ప్రభాకరరావు, ఎస్సై ఎస్.రమేష్‌లు నిలుపుదల చేశారు. 'తవ్వేయ్.. తరలించెయ్' శీర్షికన మంగళవారం 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి వారు స్పందించారు. వంతెన కింద తవ్వకాలు జరపడంతో ఏర్పడ్డ పెద్ద గొయ్యిలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇక నుంచి ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఇసుక తరలించకుండా ఆ భూముల నుంచి వెళ్లే దారులకు అడ్డంగా మట్టి గట్టు వేయించి.. ముళ్ల కంచె, రాళ్లు ఏర్పాటు చేశామని తెలిపారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దానియేలు, సిబ్బంది పాల్గొన్నారు.

వంతెనపై వెలుగులు

చినగంజాం, న్యూస్‌టుడే : చినగంజాం పరిధిలోని పూలవారిపాలెం వద్ద జాతీయ రహదారిలోని రైల్వేట్రాక్ పైవంతెనపై, చినగంజాం బైజంక్షన్ వద్ద వీధి దీపాలను వెలిగించారు. '5 కిలోమీటర్లు.. 79 స్తంభాలు.. వెలిగేవి 7' శీర్షికన గత నెల 6న 'ఈనాడు'లో ప్రచురించిన కథనానికి రహదారి నిర్వహణ కంపెనీ ప్రతినిధులు (మిత్ర ఇంజినీరింగ్ హైదరాబాద్) స్పందించారు. రెండు రోజులుగా చేస్తున్న పనుల్లో భాగంగా 50 దీపాలు ఏర్పాటు చేసి, సోమవారం రాత్రికి వెలిగేలా చేశారు. ఒక్కో దీపానికి రూ.4 వేల చొప్పున 50 దీపాలకు రూ.2 లక్షల వ్యయమైనట్లు ఆ కంపెనీ ఏఈ పి.రవి, పెట్రోలింగ్ అధికారి షేక్ మొహిద్దీన్ తెలిపారు. దీపాల వెలుగుల మధ్య వాహన చోదకులు, ప్రజలు సంతోషంగా రాకపోకలు సాగిస్తున్నారు.

www.JANAKULA.IN

చక్కని పాలనకు.. చల్లని అడుగులు

ఏజీసీ భవనాలకు 'డిస్ట్రిక్ట్ కూలింగ్'తో శీతలీకరణ

ఈనాడు, అమరావతి : అమరావతి ప్రభుత్వ సముదాయం (ఏజీసీ)లోని భవనాలకు నూతన పరిజ్ఞానం 'డిస్ట్రిక్ట్ కూలింగ్' ద్వారా శీతలీకరణ అందించనున్నారు. ఈ సముదాయంలోని ఐకానిక్ టవర్లు, శాశ్వత హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు ఏసీ యంత్రాలు బిగించకుండా, వీటి స్థానంలో ఈ వ్యవస్థ ద్వారా చల్లదనం అందిస్తారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో తబ్రీద్ సంస్థతో ఒప్పందంపై 2018లో సీఆర్డీఏతో సంతకాలు అయ్యాయి. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ ఒడంబడిక అమలుకు నోచుకోలేదు. రూ.350 కోట్లతో 20వేల టన్నుల సామర్థ్యం గల కేంద్రీయ శీతలీకరణ యూనిట్ ఏర్పాటు చేయనున్నారు. పాత ఒప్పందం ప్రకారం అదే ధరకు అందించేందుకు సంస్థ ముందుకొచ్చింది. దీనికి ప్రపంచ బ్యాంకు కూడా ఆమోదం తెలిపింది.

ప్రత్యేక పైప్‌లైన్ల ద్వారా.. అమరావతిలో అత్యధిక భవనాల సాంద్రత ఉన్న ప్రాంతాల్లో వ్యక్తిగత ఏసీలు ఏర్పాటు చేసుకోకుండా.. డిస్ట్రిక్ట్ కూలింగ్ వ్యవస్థ ద్వారా ప్రయోజనం ఉంటుందని సీఆర్డీఏ భావిస్తోంది. కేంద్రీయ ప్లాంట్ ద్వారా చల్లని నీటిని బహుళ భవనాలకు భూగర్భంలో ప్రత్యేక పైప్‌లైన్ల ద్వారా శీతలీకరణ అందిస్తారు. పీపీపీ విధానంలో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. దీని వల్ల ప్రభుత్వంపై భారం పడదు. గడువు ముగిసిన తర్వాత ప్రాజెక్టును ప్రభుత్వానికి అప్పగిస్తారు.

50 శాతం మేర విద్యుత్తు బిల్లులో ఆదా.. అమరావతి ప్రభుత్వ సముదాయంలోని సూపర్ బ్లాక్ 'ఈ'లో అసెంబ్లీ భవనాన్ని 103.76 ఎకరాల్లో 11.21 లక్షల చ. అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మూడు అంతస్తుల్లో ఆకృతులు రూపొందించారు. హైకోర్టు సూపర్ బ్లాక్ 'ఎఫ్'లో 42.36 ఎకరాల్లో 20.32 లక్షల చ.అడుగుల విస్తీర్ణంలో రానుంది. బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 7 అంతస్తులతో భవనాన్ని నిర్మిస్తున్నారు. ఐకానిక్ టవర్లలో సమీకృత రాష్ట్ర సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాలు రానున్నాయి. వీటి మొత్తం విస్తీర్ణం 68.88 లక్షల చ.అడుగులు. పనులు దక్కించుకున్న గుత్త సంస్థలకు ఇటీవల సీఆర్డీఏ ఎల్‌వోఏలు అందజేసింది. వీటికి కొత్త వ్యవస్థ ద్వారా అందించే శీతలీకరణ ద్వారా దాదాపు 50శాతం మేర విద్యుత్తు ఆదా కావడంతో పాటు వ్యయంలో 20శాతం వరకు తగ్గనుందని భావిస్తున్నారు.

6లో ఖర్చు తగ్గేలా.. రైతుకు మేలు కలిగేలా.. నేపియర్ గడ్డి పెంపకంలో మెలకువలు

6లో

రైతేరాజు

సంక్షేమ సహాయకుల బదిలీల ఉత్తర్వులపై కసరత్తు

గుంటూరు, న్యూస్‌టుడే : ఉమ్మడి గుంటూరు జిల్లాలో గ్రామ సచివాలయాల సంక్షేమ సహాయకుల బదిలీల ఉత్తర్వులు జారీ చేయడంపై సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. జూన్ 30వ తేదీ రాత్రి 10 గంటల వరకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన బదిలీ చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాంతో వందల సంఖ్యలో సంక్షేమ సహాయకులు బదిలీకి దరఖాస్తు చేసుకున్నారు. కొన్నిచోట్ల ప్రజాప్రతినిధుల అనుచరులు ఉద్యోగులను చేర్చుకోవడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండడంతో వారిని సర్దుబాటు చేయడం అధికారులకు కత్తి మీద సాములా మారింది. గుంటూరులోని సంక్షేమ భవన్‌లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు చెన్నయ్య ఏఎస్‌డబ్ల్యూవోలు, కార్యాలయ పర్యవేక్షకులతో మంగళవారం సమావేశం నిర్వహించి సమాలోచనలు జరిపారు. అయిదేళ్లు పూర్తయిన ఉద్యోగులను తప్పనిసరిగా బదిలీ చేయాల్సి ఉండడంతో వారు ప్రత్యామ్నాయంగా కోరుకున్న సచివాలయాలకు బదిలీ చేయాల్సి ఉంది. దాంతో మంగళవారం రాత్రికి బదిలీ ఉత్తర్వులు జారీ చేసేలా ప్రయత్నాలు చేస్తున్నారు.

జిల్లా పీఆర్ ఎస్ఈగా అశోక్ బాధ్యతల స్వీకరణ

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లా పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షక ఇంజినీరుగా జి.అశోక్ బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఆయన జిల్లా పరిషత్తు కార్యాలయంలోని ఎస్ఈ కార్యాలయంలో విధుల్లో చేరారు. అనంతరం జడ్పీ ఛైర్‌పర్సన్ కత్తెర హెనీక్రిస్టినాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

ఎంసీసీలు.. ఉపాధి సోపానాలు

చదువు పూర్తవుతూనే విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేలా.. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం నిరీక్షించకుండా వారి విద్యార్హతకు తగ్గట్టు అవకాశాలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వం బృహత్తర కార్యక్రమానికి రూపకల్పన చేసింది. మోడల్ కెరీర్ కేంద్రాల (ఎంసీసీ) ద్వారా యువతకు అటు నైపుణ్యం.. ఇటు ఉద్యోగ, ఉపాధిని చేరువ చేయాలని తలస్తే అప్పటి వైకాపా ప్రభుత్వం వాటి ఏర్పాటుపై నిర్లక్ష్యం వహించింది. 2022లో కేంద్రాల ఏర్పాటుకు నిధులు మంజూరైతే.. అధికారం దూరమయ్యే వరకు వాటిని ఏర్పాటు చేయలేకపోయింది. ఈలోపు నిధులు వెనక్కి వెళ్లిపోయాయి.

న్యూస్‌టుడే, సత్తెనపల్లి, బాపట్ల

- 2022లోనే జిల్లాకు ఒకటి చొప్పున మంజూరు
- వైకాపా హయాంలో ఏర్పాటుపై తీవ్ర నిర్లక్ష్యం

కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్.. నేషనల్ కెరీర్ సర్వీస్ సంయుక్తంగా మోడల్ కెరీర్ సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళిక రూపకల్పన చేశాయి. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 207 ఎంసీసీల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసింది. జిల్లాకు ఒకటి చొప్పున వీటిని ఏర్పాటుచేసి పోటీ ప్రపంచానికి తగ్గట్లుగా విద్యార్థులకు నైపుణ్యాలు నేర్పించడం, ఉన్నత చదువులు అభ్యసించి ఉద్యోగాలు రాని వారికి అవసరమైన నైపుణ్యాలు నేర్పించి ఉపాధి అవకాశాలు కల్పించడం వీటి లక్ష్యంగా నిర్దేశించారు.

రూ.60 లక్షలు.. ఒక్కో ఎంసీసీ ఏర్పాటుకు రూ.60 లక్షలను కేంద్రం మంజూరు చేసింది. రెండు వేల చదరపు అడుగుల్లో ఏర్పాటు చేయాలని మార్గదర్శకాలు జారీ చేశారు. ఒక్కో ఎంసీసీలో సెంటర్ మేనేజర్ కం కౌన్సిలర్ ఒకరు, ఇద్దరు కౌన్సిలర్లు, రిజిస్ట్రేషన్ మేనేజర్, అసిస్టెంట్, యంగ్ ప్రొఫెషనల్ ఒకరు, సపోర్టు స్టాఫ్ ఇద్దరు చొప్పున మొత్తం ఎనిమిది మంది పనిచేస్తారు. వీరిలో యంగ్ ప్రొఫెషనల్స్ నియామకాన్ని కేంద్రమే ఎంసీసీల మంజూరు సమయంలోనే చేపట్టింది. వీరిలో ఎక్కువ మంది ఒప్పంద ఉద్యోగ కాల పరిమితి ఈ ఏడాది చివరితో ముగియబోతున్నా ఇప్పటివరకు కేంద్రాలనే ఏర్పాటు చేయలేదు.

ప్రభుత్వ భవనాలు ఉన్నా..: ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించి గుంటూరు పట్టాభిపురంలోని మీ-సేవ భవనం, నరసరావుపేటలోని ఇరిగేషన్ క్వార్టర్స్, బాపట్లలోని మానవ వనరుల అభివృద్ధి సంస్థ కార్యాలయాల్లో ఎంసీసీలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చేశారు. ఇవన్నీ ప్రభుత్వ భవనాలు అయినందున ఎలాంటి ఇబ్బందులు లేకపోయినా వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం వహించింది.

ఎంపీల చొరవే కీలకం

ఉమ్మడి జిల్లాకు సంబంధించి గత నెలాఖరు వరకు ఉపాధి కల్పన కార్యాలయంలో 19 వేల మంది తమ వివరాలు నమోదు చేసుకున్నారు. వీరంతా ఏడో తరగతి ఆపై విద్యార్హత కలిగి ఉన్నారు. ఏటా పదో తరగతి నుంచి పీజీ, ఇంజినీరింగ్ పూర్తి చేసేవారు సుమారు 2.50 లక్షల మంది ఉంటారు. వీరితో పాటు లక్షల మంది పాఠశాల విద్యార్థులకు ఎంసీసీలు ప్రయోజనకరంగా ఉంటాయి. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల ఎంపీలు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఎంసీసీలు ఏర్పాటయ్యేలా చొరవ చూపిస్తే యువతకు మేలు జరుగుతుంది.

(c) eenadu

ప్రతిభావంతులకు నవోదయం

■ 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులకు ఆహ్వానం ■ జులై 29 తుది గడువు ■ డిసెంబరు 13న ప్రవేశ పరీక్ష

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే

మద్దిరాలలో జవహర్ నవోదయ విద్యాలయం

చిలకలూరిపేట మండలం మద్దిరాల వద్ద ఉన్న జవహర్ నవోదయ విద్యాలయంలో 2026- 27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతిలో ప్రవేశానికి నిర్వహించే పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు నవోదయ విద్యాలయ సమితి, న్యూ దిల్లీ ప్రకటన విడుదల చేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 17 నియోజకవర్గాల నుంచి ఈ విద్యాసంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. జులై 29 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ ఏడాది డిసెంబరు 13న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ప్రవేశ పరీక్ష రాసిన వారి నుంచి 80 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి 6నుంచి 12వ తరగతి వరకు సీబీఎస్‌ఈ సిలబస్‌లో విద్యాబోధన, ఉచిత ఆవాస, భోజన సౌకర్యాలు కల్పిస్తారు. ఎంపిక చేసే విద్యార్థుల్లో 75 శాతం మందిని గ్రామీణ ప్రాంతాల నుంచి తీసుకుంటారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, దివ్యాంగ అభ్యర్థుల కోసం రిజర్వేషన్ ఉంటుంది. బాలికల కోసం 1/3 శాతం రిజర్వ్ చేస్తారు.

నాలుగేళ్లలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రవేశ పరీక్షకు వచ్చిన దరఖాస్తులు, ఎంపికైన విద్యార్థుల వివరాలు..

సంవత్సరం	దరఖాస్తుల సంఖ్య	ఎంపికైన వారు
2022	4397	67
2023	4196	74
2024	4273	64
2025	4916	71 (ఇప్పటి వరకు)

అర్హత ఇలా.. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5వ తరగతి చదువుతూ 01.05.2014 నుంచి 31.07.2016 మధ్య జన్మించిన విద్యార్థులు ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. తల్లిదండ్రులు ఉమ్మడి గుంటూరు జిల్లా నివాసితులై ఉండాలి. విద్యార్థి కూడా ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే చదువుకుని ఉండాలి. ఈ అర్హత ఉన్న విద్యార్థులు **హెచ్‌టీటీపీఎస్://నవోదయ.జీవోవీ.ఇన్** ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష మొత్తం 80 ప్రశ్నలు...100 మార్కులకు ఉంటుంది. ఒక్కో ప్రశ్నకు 1.25 మార్కులు కేటాయిస్తారు. పరీక్ష సమయం 2 గంటలు. పరీక్షలో రీజనింగ్, అర్థమెటిక్, లాంగ్వేజ్‌ల నుంచి ప్రశ్నలుంటాయి.

డిజిటల్ విద్యాబోధన

జవహర్ నవోదయలో 6వ తరగతిలో చేరే ప్రతి విద్యార్థి 12వ తరగతి పూర్తయ్యే లోపు అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నాం. జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్డ్, నీట్ పరీక్షలకు కూడా విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తున్నాం. అన్ని తరగతుల్లో డిజిటల్ విద్యాబోధన చేస్తున్నాం. చదువుతో పాటు ఆటలు, సంగీతం, నృత్యాలు, ఎన్‌సీసీ, స్కౌట్ ఇలా అన్ని విభాగాల్లో విద్యార్థులకు శిక్షణ ఉంటుంది. 8వ తరగతిలో మైగ్రేషన్ పద్ధతిలో ఇక్కడ చదువుతున్న విద్యార్థులను ఇతర రాష్ట్రాల నవోదయ విద్యాలయాలకు పంపించడం ద్వారా అక్కడి భాషలు, సంస్కృతి సంప్రదాయాలు తెలుసుకునే అవకాశం లభిస్తోంది. ఒక్కో విద్యార్థికి కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ ఏటా రూ.1.70 లక్షలు ఖర్చు చేస్తోంది. ఇక్కడ చదువుకోవడం విద్యార్థులకు ఒక వరం. నవోదయలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, శాస్త్రవేత్తలు, ఇంజినీర్లుగా ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారు. **- నల్లూరి నరసింహారావు, ప్రిన్సిపల్, జె.ఎన్.వి., మద్దిరాల**

ఖర్చు తగ్గేలా.. రైతుకు మేలు కలిగేలా..

నూతన యంత్రాల రూపకల్పనలో ఏజీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కలుపు మందు పిచికారీ చేసే యంత్రం

న్యూస్‌టుడే, బాపట్ల

పంటల సాగులో కలుపు సమస్య రైతులను ఇబ్బంది పెడుతోంది. తక్కువ ఖర్చుతో వేగంగా కలుపు నివారణ మందు పిచికారీ చేసేలా కొత్త యంత్రాన్ని బాపట్ల ఎన్జీజీ వ్యవసాయ కళాశాల ఎంటెక్ విద్యార్థి కె.కోటేశ్వరరావు అభివృద్ధి చేశారు. కెమెరాతో అనుసంధానమై దృష్టి ఆధారిత స్ప్రేయర్ పంటల వరుసల మధ్య ఉన్న కలుపు మొక్కలను మాత్రమే గుర్తించి మందును పిచికారీ చేస్తుంది. దీనివల్ల మందు వృథా కాదు. ఖర్చు తగ్గుతుంది. మందు బాగా పని చేసి కలుపును నివారిస్తుంది. యంత్రానికి అమర్చిన విజన్ కెమెరాలు పంట వరుసల మధ్యలో కలుపు మొక్కల చిత్రాలు సేకరిస్తాయి. సంగ్రహించిన చిత్రాలను కంట్రోలర్ పరిశీలించి చిత్రంలో ఉన్న పచ్చదనం శాతాన్ని లెక్కిస్తుంది. పచ్చదనం శాతం రెండు కంటే ఎక్కువగా ఉంటే కలుపు మొక్క ఉన్నట్లు నిర్ధారిస్తుంది. యంత్రంలోని సోలెనాయిడ్ వాల్వ్ నిర్దిష్ట సమయంలో తెరుచుకుని కలుపు మందు పిచికారీ చేస్తుంది. ఈ కొత్త యంత్రం ద్వారా కలుపు మందు వినియోగం 28.43 శాతం తగ్గుతుంది. కలుపు నివారణ సామర్థ్యం 84.52 శాతానికి పెరిగినట్లు పరిశోధనలో తేలిందని కళాశాల ఆచార్యుడు రాజశేఖర్ తెలిపారు. హెక్టారు పంట భూమిలో కలుపు నివారణ మందు పిచికారీ చేయడానికి రూ.390 ఖర్చు అవుతుంది. యంత్రం తయారీకి రూ.65 వేల వ్యయమైంది. అన్ని రకాల పంటల్లో దీనిని వినియోగించవచ్చని ఆయన వివరించారు.

రంధ్రాలు వేసి కూరగాయల మొక్కలు నాటే పరికరం

మొక్కలు సులువుగా నాటేలా..: కూరగాయ సాగులో నారు కూలీలతో నాటించే సంప్రదాయ పద్ధతి స్థానంలో పొలంలో నేలపై రంధ్రాలు వేసి కూరగాయల మొక్కలు సులువుగా నాటే యంత్రాన్ని ఎన్జీజీ వ్యవసాయ కళాశాల ఎంటెక్ విద్యార్థి వెంకటేష్ రూపొందించారు. ప్రధానంగా ఈ యంత్రం కూరగాయలు సాగు చేసే రైతులకు ఉపయోగకరం. యంత్రం ద్వారా నర్సరీ ట్రేలలో పెంచిన కూరగాయల నారు మాత్రమే నాటాలి. 35 నుంచి 45 రోజుల నారును ఎంపిక చేసుకుని ట్రేలలో సిద్ధంగా ఉంచాలి. పరికరం ద్వారా 45 నుంచి 60 సెం.మీ. ఎడంలో నేలపై వివిధ కూరగాయ మొక్కలను నాటడానికి అవకాశం ఉంది. నారును మీటరింగ్ యూనిట్‌లో అమర్చడానికి ఇద్దరు మనుషులు కావాలి. వీరు వెనక కుర్చీల్లో కూర్చొని మొక్కలను మీటరింగ్ యూనిట్‌లో పెట్టగానే డిబ్లింగ్ యూనిట్ నేలలో రంధ్రాలు చేసి నారు క్రమంలో నాటుతుంది. పరికరం వెనక భాగంలో ఉన్న చక్రాలు మొక్క చుట్టూ నొక్కడం ద్వారా మొక్క నిలబడుతుంది. గంటకు అర ఎకరంలో మొక్కలు నాటవచ్చని, హెక్టారుకు రూ.700 ఖర్చు అవుతుందని, 30 శాతం కూలీల ఖర్చు తగ్గించుకోవచ్చని కళాశాల ఆచార్యుడు రాజశేఖర్ తెలిపారు. యంత్రం తయారీకి రూ.70 వేల వ్యయమైంది.

నిత్య అన్నామృత పథకం బాగు

వెంకట్రావును సత్కరిస్తున్న శ్రీనివాసరావు, రామారావు తదితరులు

గొనసపూడి (చినగంజాం), న్యూస్‌టుడే: సభ్యత్వ నమోదులో భాగంగా యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు కొమ్మాజి శ్రీనివాసరావు, బాపట్ల జిల్లా గౌరవాధ్యక్షుడు సిద్దం పాపారావు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావులు మంగళవారం గొనసపూడిలో యువ పారిశ్రామికవేత్త విక్రం నారాయణరావు నిర్వహిస్తున్న 'గొనసపూడి నిత్య అన్నామృత అన్నపూర్ణేశ్వరీ భవనం'లో భోజనం చేశారు. వారు నిర్వహిస్తున్న అన్నామృత పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బందితో మాట్లాడారు. అనంతరం నారాయణరావు తండ్రి వెంకట్రావును నాయకులు శాలువాతో సత్కరించారు. తెదేపా బాపట్ల జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు కొండ్రగుంట శ్రీహరి, దివ్వకోలు రాము పాల్గొన్నారు.

నూజివీడులోనే శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ పీయూసీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లకు చెందిన పీయూసీ తరగతులను నూజివీడు క్యాంపస్‌లోనే నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఇక్కడి క్యాంపస్‌లో వసతి గృహాలు, తరగతి గదులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పలు వసతి గృహాలను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు. గతంలో ఇక్కడ ఉన్న శ్రీకాకుళం ఇంజినీరింగ్ విభాగాన్ని శ్రీకాకుళం క్యాంపస్‌కు తరలించేందుకు నిర్ణయించారు. 2, 3 తేదీల్లో శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు, 4, 5 తేదీల్లో ఒంగోలు క్యాంపస్ విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియను నూజివీడులోనే నిర్వహిస్తారు. గైర్హాజరైన విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని రెండో కౌన్సెలింగ్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే జులై 14 నుంచి తరగతులు ప్రారంభిస్తామని రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ ప్రకటించారు.

గ్రంథాలయాల అభివృద్ధికి సహకరిస్తాం

ఉద్యోగినిని సత్కరించి అభినందిస్తున్న కోటేశ్వరరావు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: గ్రంథాలయాల అభివృద్ధి, వసతుల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తెలిపారు. నరసరావుపేటలోని గ్రంథాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈసందర్భంగా పాఠకులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. జిల్లాలో స్థానిక సంస్థల నుంచి గ్రంథాలయ సెస్సు ద్వారా రావాల్సిన మొత్తాలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. గ్రంథాలయంలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేసిన సాకిరెడ్డి శివపార్వతిని సత్కరించి అభినందించారు. గ్రంథాలయ అధికారిణి వై.రాధ ఉన్నారు.

www.JANAKULA.IN

ఇసుక అక్రమ రవాణా ఆగలేదండి!

వేటపాలెంలో ఇసుక తరలిస్తున్న ట్రాక్టరు స్వాధీనం చేసుకున్న వీఆర్వో కృష్ణవేణి

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ఇసుక అక్రమ రవాణా నిరోధనానికి తనిఖీ కేంద్రాలు (చెక్‌పోస్టులు) ఏర్పాటు చేశామని అధికారులు పేర్కొంటున్నారు. అక్రమ రవాణా ఆగలేదనే దానికి సాక్ష్యం మంగళవారం పందిళ్లపల్లి నుంచి ట్రాక్టరులో ఇసుక తీసుకొచ్చి మంకెనవారిపాలెం వద్ద ఉండగా గ్రామరెవెన్యూ అధికారి కృష్ణవేణి స్వాధీనం చేసుకోవడమే. దీన్ని వీఆర్వో పట్టుకోవడంతో అందరికి తెలిసింది. చీకటి పడిన తరువాత, వేకువజామున అక్రమార్కులు ట్రాక్టర్ల ద్వారా బైపాస్ గుండా తరలిస్తున్నారు. వాన్‌పిక్ భూములు ఈడీ అటాచ్‌మెంట్‌లో ఉన్నాయని తెలిసినా వాటి నుంచి ఇసుకను రోజులు తరబడి పొక్లెయిన్‌తో తవ్వి, ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ఇక ప్రభుత్వ, ఆటవీ భూముల్లో అయితే చెప్పనక్కర్లేదు. ఇటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయకపోవడం వల్లనే రెచ్చిపోతున్నారని అంటున్నారు. అధికారులు స్పందించి దీనిపై నిఘా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దాడి కేసులో తురకా కిశోర్‌కు రిమాండ్

మాచర్ల (కారంపూడి): ఓ వ్యక్తిపై దాడి చేసి కాళ్లు, చేతులూ విరగొట్టిన కేసులో మాచర్ల మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ తురకా కిశోర్‌కు జడ్జి శ్రీనివాస కల్యాణ్ రిమాండ్ విధించారు. సీఐ శ్రీనివాసరావు వివరాల ప్రకారం.. 2019లో దుర్గి మండలం జంగమహేశ్వరపాడుకు చెందిన పాశం అమరయ్యపై అదే గ్రామానికి చెందిన మన్నెయ్యతో కలిసి కిశోర్ దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దుర్గి పోలీసు స్టేషన్లో బాధితుడు ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన ఎస్సై సుధీర్ పీటీ వారెంట్‌తో గుంటూరు జిల్లా జైలులో ఉన్న కిశోర్‌ను మాచర్ల అదనపు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ముందు హాజరు పరచారు. జడ్జి రిమాండ్ విధించగా.. అతడిని తిరిగి గుంటూరు జిల్లా జైలుకు తరలించారు.

బీర సాగులో యాజమాన్య పద్ధతులు

చెరుకుపల్లి: తక్కువ కాలవ్యవధిలో ఫలసాయం చేతికి రావాలనుకునే రైతులకు బీర సాగు అనుకూలంగా ఉంటుందని మండల వ్యవసాయాధికారి ఎండీ ఫరూక్ సూచించారు. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే విత్తిన 50 నుంచి 60 రోజుల్లో పంట రావడం మొదలవుతుందన్నారు. ఖరీఫ్‌లో జూన్ నుంచి ఆగస్టు వరకు విత్తుకోవచ్చు. ఎకరానికి 600 గ్రాముల విత్తనం అవసరం. కిలోకు 5 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ పట్టించిన తర్వాత 10 గ్రాముల ట్రైకోడెర్మావిరిడితో విత్తనశుద్ధి చేస్తే తొలిదశలో ఆశించే రసం పీల్చే పురుగులు, తెగుళ్ల నుంచి రక్షించుకోవచ్చు. విత్తేముందు ఎకరానికి 40 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్‌ను పాదుల్లో వేయాలి. 20 కిలోల నత్రజని విత్తిన 25-30 రోజులకు ఒకసారి, పూత పిందె దశలో మరో 20 కిలోలు వినియోగించాలి. ఎప్పటికప్పుడు కలుపు మొక్కలు తొలగించాలి. 20 రోజులకోసారి పాదుల చుట్టూ మట్టిని గుల్ల చేసి మొక్క దగ్గరకు నెట్టాలి. మొక్క పెరుగుదల దశ నుంచి పూత పిందె వచ్చే వరకు 5 శాతం వేపగింజల కషాయాన్ని 15 రోజులకు ఒకసారి పిచికారీ చేయాలి. సమగ్ర యాజమాన్య పద్ధతులతో మంచి ఆదాయం పొందవచ్చు.

రైతేరాజు

విత్తన మొలక శాతం గమనించండిలా!

పొన్నూరు, న్యూస్‌టుడే: పంట విత్తే ముందు రైతులు తప్పనిసరిగా మొలక శాతం తెలుసుకోవాలని పొన్నూరు వ్యవసాయ శాఖ అధికారి ఆర్.వెంకటేశ్వరరావు సూచించారు. మొలక శాతం తెలుసుకోకుండా విత్తితే ఒక్కోసారి మొలకలు సరిగా రాక విత్తనం ఖర్చు వృథా అవుతుంది. మళ్లీ విత్తుకునే అదును మించిపోతుంది. వరి విత్తనాల్లో కనీసం 80 శాతానికి పైగా మొలకలు రావాలి. విత్తనాల మొలక శాతం తెలుసుకోవడానికి ఒక మందపాటి వస్త్రాన్ని తీసుకోవాలి. దాన్ని నీటితో తడిపి బల్లపై పరచాలి. దీనిపై వంద విత్తనాల వంతున పది వరుసలుగా పేర్చాలి. తర్వాత నీటితో తడిపిన మరో మందపాటి వస్త్రాన్ని కప్పాలి. వాటిని చాపమాదిరిగా చుట్టి ఒక పాత్రలో ఏటవాలుగా ఉంచాలి. తడి ఆరిపోకుండా అప్పుడప్పుడు నీటిని చల్లుతుండాలి. మొలక శాతం తెలుసుకునేందుకు ఈ పద్ధతి అనుకూలంగా ఉంటుంది. మూడు, నాలుగు రోజుల నుంచి విత్తనాలు మొలకెత్తుతాయి. ఎన్ని మొలకలొచ్చాయో లెక్కించాలి. వాటిలో 80 శాతం విత్తనాలు మొలకెత్తితే నాణ్యత గల వాటిగా గుర్తించవచ్చు.

నేపియర్ గడ్డి పెంపకంలో మెలకువలు

వినుకొండ, న్యూస్‌టుడే: పశువుల మేతకు నేపియర్ గడ్డి మేలు. ఒకసారి నాటితే మూడేళ్ల దిగుబడి పొందొచ్చు. సాగుకు అవసరమైన సూచనలను నూజండ్ల పశువైద్యాధికారి డా.డి.వి.శివాజి వివరించారు. నీటి సౌకర్యం ఉన్న అన్ని రకాల నేలల్లో సాగు చేయొచ్చు. చవుడు, నీరు నిలిచే పల్లపు, ముంపు భూములు పనికిరావు. ఏడాది వయసున్న మొక్కలను భూమికి 4-5 అంగుళాల లోతున రెండు కణుతులు (గనుపులు) లోపల ఉండేలా ఏటవాలుగా వర్షాకాలం ప్రారంభంలో నాటి మొక్క మట్టు గట్టిగా అదిమి మొదట్లో యూరియా వేయాలి. ఎత్తు పెరుగుతుంది కావున వరుసల మధ్య 60 సెం.మీ., మొక్కల మధ్య 50 సెం.మీ. దూరం ఉండాలి. ఎకరానికి 12-13 వేల కాండం ముక్కలు నాటాలి. ❖ దుక్కిలో 10 బండ్ల ఎరువు, చివరి దుక్కిలో 100 కిలోలు సూపర్ ఫాస్ఫేట్, 50 మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వాడితే పచ్చి మేత దిగుబడి బాగుంటుంది. ప్రతి కోత తర్వాత యూరియా 50 కిలోలు ఎకరానికి వేయాలి. పక్షం రోజులకు ఒకసారి నీటితడి అందించాలి. మొదటి కోత 70-80 రోజులకు వస్తుంది. తర్వాత 40-45 రోజులకు వస్తుంది. మొత్తం 8-10 కోతల్లో 120-140 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుంది. సాగుకు సీఓ-3, డే-4, సూపర్‌నేపియర్ రకం అనుకూలం.

మొండివాగు కట్టలు బలోపేతం

పూర్తయిన తరువాత ఇలా..

వరదల సమయంలో మొండివాగు(కప్పలవాగు) కట్టలు తెగి రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని చేపట్టిన గండ్ల పూడ్చి, కట్టలను పటిష్ఠం చేసే పనులు పూర్తయ్యాయి. వ్యవసాయ సీజన్ ప్రారంభం కావటంతో కారంచేడు మండలంలోని 1500 ఎకరాల ఆయకట్టులో కప్పలవాగు కారణంగా రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వెంటనే తీర్చాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు ఈనెల 22వ తేదీ నుంచి పనులు చేపట్టారు. దీనిలో భాగంగా గండ్లు పడిన ఆరు ప్రాంతాలను గుర్తించి వాటిని పూడ్చటంతో పాటు కాలువ కట్టను పటిష్ఠ పరిచారు. రైతులకు సాగునీరు అందేలా గండ్లు పడిన ప్రాంతంలోని సాగునీటి కాలువకు మరమ్మతులు చేపట్టి పూర్తి చేశారు. ఎంతోకాలంగా తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే ఏలూరి చొరవచూపి పనులు చేయించటంపై రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, కారంచేడు

ఎనిమిది కాళ్ల దూడ జననం

వింత ఆకారంలో దూడ

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా సత్తెనపల్లి పరిధిలోని వడ్డవల్లికి చెందిన పశుపోషకుడు కొండూరు సాంబయ్యకు చెందిన గేదె ఎనిమిది కాళ్లు, మూడు చెవులు, ఒక తల కలిగిన దూడను ఈనింది. సోమవారం ఈత కష్టంగా ఉండటంతో గేదెను స్థానిక పశు వైద్యశాలకు తీసుకెళ్లారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు వీరయ్య, అనిల్‌కుమార్, పశువైద్యుడు పుల్లారెడ్డి శస్త్రచికిత్స చేసి దూడను వెలికితీశారు. అప్పటికే దూడ మృతి చెందినట్లు గుర్తించారు. జన్యుపరమైన లోపాలతో ఇటువంటి దూడలు అరుదుగా జన్మిస్తాయని వైద్యులు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర : ✆ 87907 41166.

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA. వృద్ధులకు, పేషంట్ల సేవలకు, ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95052 76677, 82474 49036.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

నందనవనం @ చిలకలూరిపేట 500 గజాల స్థలము 3BHK ప్రీమియం విల్లాలు అన్ని సౌకర్యాలతో కేవలం 39 లక్షల రూపాయలు మాత్రమే సంప్రదించండి. 77027 87797, 97005 65357.

JOBS

Wanted Experienced Accountant to work on Tally ERP for an interior industry in Narasaraopet, Work timings from 9AM to 6.30 PM. 83310 29045.

Wanted Telecallers Male/ Female to work in auto nagar, Guntur. from 9.30 AM to 6.30 PM @ 13,500 PM Contact 83310 29045.

రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. భో+వ+ మంచి జీతం+ఇన్సెంటివ్స్ కలవు. 9959021122/ 9959031122.

గుంటూరు, కన్నవారితోట DTDC కొరియర్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్-2 కావలెను. టైమింగ్స్ 10 am - 7 pm. జీ: 10,000/-. సా: 4 PM - 10 PM. జీ: 7,000/-. 98858 87519.

ప్రముఖ టైల్స్ కంపెనీ వారికి సంబూరు ఆఫీసు నందు పనిచేయుటకు అకౌంటెంట్ మరియు డ్రైవర్ (AMT కారు) కావలెను. అనుభవం గల వారు సంప్రదించండి. ✆ 76749 08888.

ట్రయినీ మెషిన్ ఆపరేటర్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ & మార్కెటింగ్ స్టాఫ్. Qlf: ITI/ DIP/ DEG/ ENGG. 17K- 20K+ & ఫ్రీ రూమ్+ ఫుడ్. ✆ 6371797847.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

108కు సమాచారం అందిస్తున్న మంత్రి పీఏ శ్రీనివాసరావు, చిత్రంలో గొట్టిపాటి

మేదరమెట్ల, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం ఆటోను ఢీకొట్టిన సంఘటనలో ఒకరికి తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ సంఘటన కొరిశపాడు మండలం మేదరమెట్లలోని దైవాలరావూరు రోడ్డులో మంగళవారం చోటుచేసుకుంది. మేదరమెట్ల ఎస్సై మహమ్మద్ రఫీ తెలిపిన వివరాల ప్రకారం. . నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడు గ్రామానికి చెందిన ఇస్తర్ల శ్రీకాంత్ ద్విచక్రవాహనంపై కొరిశపాడు మండలంలోని రాచపూడి వెళ్తున్నారు. దైవాలరావూరు రోడ్డులో ఎదురుగా వస్తున్న ఆటోను ఢీకొట్టారు. ప్రమాదంలో శ్రీకాంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో పింఛన్ల పంపిణీ ముగించుకుని తిరిగి వస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రమాదస్థలంలో కొద్దిసేపు ఆగారు. క్షతగాత్రుడిని పరామర్శించారు. మంత్రి సిబ్బంది 108కు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న 108 క్షతగాత్రుడిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ఆటో-కారు ఢీ.. ఇద్దరికి..


ప్రమాదంలో దెబ్బతిన్న కారు

మార్టూరు, న్యూస్‌టుడే: చెన్నై- కోల్‌కత్తా జాతీయ రహదారిపై మంగళవారం ఆటో- కారు ఢీకొన్న సంఘటన మార్టూరు కూరగాయల మార్కెట్ వద్ద జరిగింది. ముందు వెళుతున్న ఆటోని వెనుక నుంచి కారు ఢీకొట్టినట్లు హైవే పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆటో నడుపుతున్న ఉలవపాడు మండలం రాజుపాలేనికి చెందిన కొమెర రవి, కారు చోదకుడు, నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలెం వాసి మండరం రేవంత్‌కు గాయాలయ్యాయని చెప్పారు. వీరిని అంబులెన్సులో చిలకలూరిపేటలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించామన్నారు.

తీరానికి కొట్టుకొచ్చిన యువకుడి మృతదేహం

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: సముద్ర స్నానం చేస్తూ అలల తాకిడికి గల్లంతైన యువకుడి మృతదేహం రెండు రోజుల తర్వాత మంగళవారం ఉదయం తీరానికి కొట్టుకువచ్చింది. ఈనెల 29న చీరాల వైకుంఠపురానికి చెందిన ఆర్.భాను నాగరాజు (18)తో పాటు మరో నలుగురు స్నానం చేస్తుండగా.. ఇద్దరు అలల తాకిడికి లోపలకి కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే.. వీరిలో సాయి అనే యువకుడ్ని మత్స్యకారులు కాపాడగా.. భాను గల్లంతయ్యాడు. వాడరేవు తీరానికి భాను మృతదేహం కొట్టుకువచ్చింది. పోలీసులు మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యులు ఆవేదనతో కుమిలిపోతున్నారు.

నూతన రైల్వే మార్గంలో టికెట్ల జారీకి ఏర్పాట్లు

నడికుడి-శ్రీకాళహస్తి లైనులో తొలిసారి ప్రయాణికుల రైలు

గుంటూరు రైల్వే, న్యూస్‌టుడే: నడికుడి-శ్రీకాళహస్తి మార్గంలో తొలిసారి ప్రయాణికుల రైలు ఈనెల 4వ తేదీన పరుగులు పెట్టబోతుంది. దీంతో అక్కడ ఉన్న నెమలపురి, రొంపిచర్ల స్టేషన్లలో మొదటిసారి టికెట్ల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం సికింద్రాబాద్ నుంచి ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ఉన్న కంప్యూటర్లను సిద్ధం చేస్తున్నారు. 2020, జూన్ 30న ఈ నూతన మార్గంలో రైళ్ల రాకపోకలకు అనుమతి మంజూరైంది. గత ఐదేళ్ల నుంచి సరకుల రవాణా రైళ్ల రాకపోకలు మాత్రమే కొనసాగుతున్నాయి. ఐదేళ్ల తర్వాత తొలిసారి వారానికోసారి ప్రయాణికుల రైలు నడిపేందుకు ఉన్నతాధికారులు అనుమతి మంజూరు చేశారు. రైళ్ల రాకపోకలు ప్రారంభమవుతున్నందున నూతన స్టేషన్లలో టికెట్ల విక్రయం ప్రారంభించడానికి ముందుగానే ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం అవసరమైన మౌలిక వసతులను ఆ రెండు స్టేషన్లలో ఏర్పాటు చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని రైళ్లు ప్రారంభించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు. మార్కాపురం నుంచి నడికుడి వరకు నూతన మార్గంలో రైళ్లను నడపాలని ఆ ప్రాంత వాసులు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తుండడం గమనార్హం. నూతనంగా రానున్న ప్రత్యేక రైలు మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మీదుగా పలు ప్రాంతాలను కలుపుతూ తిరుపతి వెళ్లనుంది. జులై 4 నుంచి 25వ తేదీ వరకు ప్రతి శుక్రవారం నాందేడ్‌లో 16.30 గంటలకు బయలుదేరే ప్రత్యేక రైలు(07189) నడికుడి 00.05, పిడుగురాళ్ల 00.30, నెమలపురి 01.00, రొంపిచర్ల 01.25, వినుకొండ 02.00, మార్కాపురం, దొనకొండ, కంభం, నంద్యాల మీదుగా తిరుపతికి శనివారం 12.30 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (07190) తిరుపతిలో జులై 5 నుంచి 26వ తేదీ వరకు ప్రతి శనివారం 14.20 గంటలకు బయలుదేరి వినుకొండ 22.05, రొంపిచర్ల 22.25, నెమలిపురి 22.35, పిడుగురాళ్ల 22.45, నడికుడి 23.00, నాందేడ్‌కు ఆదివారం 09.30 గంటలకు చేరుతుంది.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 95, రిటైల్ ధర - 117, చికెన్ విత్‌స్కిన్ - 170, చికెన్ స్కిన్‌లెస్ - 193.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -90 రిటైల్ ధర 112 చికెన్ విత్ స్కిన్ - 162, చికెన్ స్కిన్‌లెస్ - 185.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 96, 104, 115 చికెన్ విత్ స్కిన్ - 184 చికెన్ స్కిన్‌లెస్ - 194.

నెక్ సూచించిన కోడిగుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 590 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

వసతి గృహం నిర్మాణానికి రూ.8 లక్షల విరాళం


దాత రామిరెడ్డిని సత్కరిస్తున్న నిర్వాహకులు

చిలకలూరిపేట గ్రామీణ: నాదెండ్ల మండలం చిరుమామిళ్లకు చెందిన దాత, గోల్కొండ గ్రూపు సంస్థల ఛైర్మన్ నడికట్టు రామిరెడ్డి రామిరెడ్డి గుంటూరు నగరంపాలెంలో నిర్మిస్తున్న ఎస్.ఎన్.ఆర్.రెడ్డి బాలుర వసతి గృహం నిర్మాణానికి రూ.8 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అంజిరెడ్డి, సుబ్బారెడ్డి, సంజీవరెడ్డి, వీసీఆర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డిలు రామిరెడ్డిని సత్కరించారు. రొంపిచర్ల మండలం విప్పర్ల రెడ్డిపాలెంలో శివాలయం నిర్మాణానికి రూ.లక్ష అందజేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

ప్రతిభావంతులకు ప్రోత్సాహకం అందజేత

పేటేరు(రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని వైద్యుడు ఆకురాతి వెంకటసుబ్బారావు అన్నారు. రేపల్లె మండలం పేటేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మంగళవారం ప్రోత్సాహక నగదు అందజేశారు. 588 మార్కులు సాధించిన విద్యార్థికి రూ.10 వేలు, 550కు పైగా మార్కులు పొందిన నలుగురికి, 500 దాటిన ఆయిదుగురికి రూ.5 వేలు, రూ.2 వేలు చొప్పున నగదు అందజేశారు. పదోతరగతి చదువుతున్న విద్యార్థులకు రాత పుస్తకాలు పంపిణీ చేశారు. హెచ్‌ఎం బాబూజీ, ఎస్‌ఎంసీ ఛైర్మన్ రేణుకయ్య, పట్టణ ఆదర్శ వేదిక ప్రతినిధులు కిశోర్ బాబు, మోహనరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

మత్స్య వారాహిదేవిగా బండ్లమ్మ

చందోలు(పిట్టలవాని పాలెం), న్యూస్‌టుడే: చందోలు శ్రీబండ్లమ్మ ఆలయంలో ఆషాఢమాసం సందర్భంగా నిర్వహిస్తున్న శ్రీవారాహి నవరాత్రుల్లో భాగంగా మంగళవారం అమ్మవారిని 'మత్స్య వారాహీదేవి'గా అలంకరించారు. భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల: 80085 73141, రేపల్లె: 80085 73136, వేమూరు: 91107 83738

? రేపల్లె రూరల్‌లో ఆవుల సంచారంతో పారిశుద్ధ్య సమస్యతోపాటు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. **- సాంబశివరావు, స్థానికుడు** ✔ ఆవుల పోషకులతో మాట్లాడి రోడ్లపై రాకుండా చర్యలు తీసుకోవాలని సూచిస్తాం. **- ఆకురాతి రామచంద్రరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, రేపల్లె. -న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్**

? చందోలు నుంచి పోతార్లంక వెళ్లే రహదారిలో నడిమిపల్లెపాలెం మలుపు వద్ద రహదారిపై చెత్త, వ్యర్థాలు వేయటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. **- సురేంద్ర, నోడిపాలెం** ✔ పరిశీలించి రహదారి పక్కన చెత్త, వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకుంటాం. **- సుజాత, పంచాయతీ కార్యదర్శి, -న్యూస్‌టుడే, పిట్టలవానిపాలెం**

? పట్టణంలోని కంకటపాలెం రైల్వేగేటు దాటిన తర్వాత పాతపాలెం ప్రాంతానికి 13 రోజులుగా ట్యాంకర్ రాలేదు. నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. **-దిలీప్‌కుమార్** ✔ పాతపాలెం ప్రాంతానికి నీటి ట్యాంకర్ పంపి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటా. **-రఘునాథరెడ్డి, పురపాలక కమిషనర్ -న్యూస్‌టుడే, బాపట్ల**

విద్యుత్తు అక్రమ కనెక్షన్ తొలగింపు

స్పందనకు వందనం

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: అక్రమంగా విద్యుత్తు వినియోగిస్తే చర్యలు తీసుకుంటామని విద్యుత్తుశాఖ డీఈ సురేష్‌బాబు అన్నారు. గత నెల 30న మేమున్నాం..మీతోడుగా శీర్షికన ఈనాడులో ప్రచురితమైన సమస్యపై ఆయన స్పందించారు. ఆరుంబాక ఎంపీపీ (హెచ్‌ఈ) పాఠశాలను ఆయన పరిశీలించారు. పాఠశాల విద్యుత్తు కనెక్షన్ నుంచి పశువుల చావిడికి వినియోగిస్తున్న కనెక్షన్ తొలగించారు.

రహదారిపై గుంతతో ఇబ్బందులు

పిట్టలవాని పాలెం, న్యూస్‌టుడే: భవనంవారి పాలెం పంచాయతీ పరిధిలోని గౌడ పాలెం సీసీ రహదారిపై గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్షాల వేళ గుంతల్లో వర్షపునీరు నిలుస్తోంది. ఈ విషయమై ఎంపీడీవో ఎలీషాబాబు మాట్లాడుతూ రహదారిని పరిశీలించి గుంతలో నీరునిల్వకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

పోలీస్‌స్టేషన్ సందర్శన

నగరం: రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు స్థానిక పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలు కాపడటానికి పోలీసు యంత్రాంగం అహర్నిశలు శ్రమిస్తుందన్నారు. నగరం ప్రధాన కూడలిలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రికార్డులు, స్టేషన్ పరిసరాలు పరిశీలించారు.

అంగన్‌వాడీ భవనాలు అందుబాటులోకి వచ్చేనా

న్యూస్‌టుడే, రేపల్లె అర్బన్, కనగాల, గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ)

అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు మధ్యలో నిలిచిపోవడంతో అవస్థలు తప్పడంలేదు. పక్కా భవనాలు లేక చాలాచోట్ల అద్దె వాటిల్లో కొనసాగుతున్నాయి. అరకొర సౌకర్యాలతో చిన్నారులతోపాటు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషణ అందించే ఈ కేంద్రాల్లో నిర్వహణ కొరవడుతోంది. 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వ హయాంలో అంగన్‌వాడీ కేంద్రాలకు నూతన భవనాలు మంజూరు చేసింది. నిర్మాణాలు వివిధ దశల్లో ఉండగా వైకాపా సర్కార్ వచ్చి బిల్లులు చెల్లించకపోవడంతో గత ఐదేళ్లుగా పనులు ముందుకు సాగలేదు. కూటమి ప్రభుత్వమైనా పనులు నిలిచిపోయిన అంగన్‌వాడీ భవనాలు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. • 2014-19 మధ్య మంజూరైన అంగన్‌వాడీ భవనాలు దాదాపు 100 ఉంటే వాటిలో 84 వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నాయి. పనులు తుదిదశలో ఉన్నవి దాదాపు 16 వరకు ఉంటాయని అధికారులు చెబుతున్నారు. వీటినైనా అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది. • కొన్నిచోట్ల తక్కువ అద్దె ఉండడంతో ఇరుకుగదుల్లో అంగన్‌వాడీ కేంద్రాలు నడుపుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే మహిళలు, గర్భిణులకు ఏదైనా అవసరం వస్తే వినియోగించేందుకు మరుగుదొడ్ల సౌకర్యం లేదు. కేంద్రాల్లో గదులు విస్తీర్ణం లేకపోవడం, కూర్చునేందుకు కుర్చీలు, బల్లలు లేవు. చిన్నారులు ఆడుకునేందుకు, నిద్రపోయేందుకు తగిన వసతులు లేవు. అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే కోడిగుడ్లు, బియ్యం, పాలు భద్రపరిచేందుకు సౌకర్యాలు కొరవడ్డాయి.

నడింపల్లి ఎస్సీకాలనీలో అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం

జిల్లాలో ఇదీ పరిస్థితి
జిల్లాలో ప్రాజెక్టులు : 9
అంగన్‌వాడీ కేంద్రాల సంఖ్య: 1888
అద్దె భవనాల్లో కొనసాగుతున్నవి: 814
సొంత భవనాలు ఉన్నవి : 958
మొత్తం చిన్నారుల సంఖ్య: 69,317

ప్రతిపాదనలు పంపాం

జిల్లావ్యాప్తంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి పక్కా భవనమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఇప్పటికే పలు దశల్లో నిర్మాణ పనులు నిలిచిపోయిన, స్థలం ఉండి నిర్మాణం చేపట్టని చోట్ల నిర్మాణాల కోసం ప్రభుత్వానికి తగిన ప్రతిపాదనలు పంపాం. ఉన్నతాధికారులు కూడా ప్రభుత్వానికి ఫైల్‌ను పంపారు. అనుమతులు, నిధులు రాగానే పనులు మొదలు పెడతాం.

- రాధామాధవి, పీడీ, బాపట్ల

ప్రజా సమస్యలపై పోరాడిన కొరటాల

కొరటాల చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: ప్రజాసమస్యలపై కొరటాల సత్యనారాయణ పోరాడారని సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్య అన్నారు. అద్దేపల్లిలో కొరటాల వర్ధంతి పురస్కరించుకుని మంగళవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కొరటాల ఉన్నత కుటుంబంలో జన్మించినా కమ్యూనిస్టు భావాలకు అనుగుణంగా పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు టి.కృష్ణమోహన్, నాయకులు వేములపల్లి వెంకట్రామయ్య, రామస్వామి, మురుగుడు సత్యనారాయణ, నాగరాజు, మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె సీపీఎం కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కొరటాల సత్యనారాయణ 19వ వర్ధంతి నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సీపీఎం రేపల్లె కార్యదర్శి సీహెచ్ మణిలాల్, సాయిప్రసాద్, కిశోర్‌బాబు, లక్ష్మణరావు, గోపి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రాలు వరం

చెరుకుపల్లి న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాల పిల్లలకు భవిత కేంద్రాలు వరమని సమ్మిళిత విద్య జిల్లా కోఆర్డినేటర్ జ్యోత్స్న అన్నారు. చెరుకుపల్లి మోడల్ పాఠశాలలో నిర్వహిస్తున్న భవిత కేంద్రాన్ని మంగళవారం ఆమె సందర్శించారు. పిల్లల్లో అభ్యసన సామర్థ్యం పరిశీలించారు. మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దివి రాంబాబు, ఉపాధ్యాయులు బాలాజీ, సాంబయ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: గ్రామంలోని మానేపల్లివారి చెరువును పూడ్చిన ప్రాంతంలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసేందుకు అనుమతులు వచ్చాయి. పక్కనే ఆక్రమణల్లో ఉన్న గృహాలను తహసీల్దారు శ్రీనివాసరావు, సీఐ ఆంజనేయులు పర్యవేక్షణలో మంగళవారం తొలగించారు. వైకాపాకు చెందిన ఓ నేత మాంసం దుకాణం ఉండటంతో ఆందోళన జరుగుతుందనే ఉద్దేశంతో పోలీసులు భారీగా బందోబస్తు నిర్వహించారు. నోటీసులు ఇవ్వకుండా ఆక్రమణలు ఎలా తొలగిస్తారంటూ కొద్దిసేపు ఆందోళన చేసినా అధికారులు పట్టించుకోలేదు. క్రేన్ ద్వారా ఆ ప్రాంతంలో ఆక్రమణలను నేలమట్టం చేశారు. ఎస్సై శివయ్య, పంచాయతీ కార్యదర్శి నాయక్, తదితరులు పర్యవేక్షించారు.

జూద శిబిరంపై దాడి

నగరం, న్యూస్‌టుడే: యేలేటిపాలెం శివారు వెలమవారిపాలెం మామిడి తోటలో జూద శిబిరంపై నగరం పోలీసులు మంగళవారం దాడులు నిర్వహించారు. ఎస్సై భార్గవ్ కథనం ప్రకారం.. గ్రామ శివారులోని మామిడి తోటలో రాత్రివేళల్లో కొన్ని రోజులుగా పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో సిబ్బంది దాడిచేసి పది మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.32,200 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.

పేదలకు ఆర్థిక భరోసా

బాపట్ల, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్ల ద్వారా పేదలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భద్రత కల్పించిందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మండల పరిధిలోని గోపాపురం, పూండ్ల, మర్రిపూడి గ్రామాల్లో ఆయన మంగళవారం పర్యటించి వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు పింఛన్ల నగదు పంపిణీ చేశారు. వేగేశన మాట్లాడుతూ అర్హులందరికీ పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. పింఛను మొత్తాన్ని రూ.4 వేలకు పెంచటం ద్వారా పేదల జీవితాల్లో సీఎం చంద్రబాబు వెలుగులు నింపారని పేర్కొన్నారు. నందిరాజుతోటలో లబ్ధిదారులకు పింఛన్ల నగదు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ పంపిణీ చేశారు. ఏఎంసీ ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు బొంతు శివసాంబిరెడ్డి, తహసీల్దారు సలీమా, ఎంపీడీవో బాబూరావు, తెదేపా మండల అధ్యక్షుడు ముక్కామల శివ, పీఆర్ ఏఈ మోహనరావు, కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.

పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే నరేంద్రవర్మ

రాష్ట్రంలో సుపరిపాలన

చుండూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సుపరిపాలన సాగుతుందని ఎమ్మెల్యే ఆనందబాబు చెప్పారు. చుండూరు మండలం మున్నంగివారిపాలెంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటుపడిందని ఆరోపించారు. ఎక్కడ చూసినా గుంతల రోడ్లేనని, వాటిపై జనం ప్రయాణం చేయలేక అవస్థలు పడ్డారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదికే రోడ్లకు మరమ్మతులు చేశామని తెలిపారు. అనంతరం స్థానికంగా రూ. 34లక్షలతో వేసిన సిమెంటు రోడ్డును ప్రారంభించారు. వేమూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ జి.పూర్ణకుమారి, నేతలు సాంబిరెడ్డి, జి.యల్లారెడ్డి, కె.వెంకటరెడ్డి, డీసీ ఛైర్మన్ టి.శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

వైద్య వృత్తి పవిత్రం

బాపట్ల, న్యూస్‌టుడే: వైద్య వృత్తి పవిత్రమైందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నేత కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. వైద్యుల దినోత్సవం సందర్భంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ, మహిళా సమాఖ్య, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు బత్తుల శరత్‌బోస్, జి.ఆంజనేయులను సత్కరించారు. వైద్యులు సేవాభావంతో పని చేయాలని పేర్కొన్నారు. ప్రతినిధులు గురజాల శ్రీనివాసరావు, కేశవులు, సూరిబాబు, పద్మజ, శాంతరామ్, రామాంజనేయులు, మంజులత తదితరులు పాల్గొన్నారు.

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో మంగళవారం ఎంసీఏ ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం నిర్వహించారు. విద్యలో ప్రతిభ కనబరిచిన 28 మంది విద్యార్థులకు రూ.1.59 లక్షల నగదు పంపిణీ చేశారు. లెఫ్టినెంట్ కల్నల్ డాక్టర్ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ సైన్స్‌లో క్విజ్‌పోటీల్లో విజేతలు ముగ్గురికి రూ.3 వేలు, రూ.2 వేలు, వెయ్యి చొప్పున నగదు బహుమతి అందజేశారు. తొలుత పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి మృతిచెందిన పలువురి వైద్యుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. తెదేపా నేత అనగాని శివప్రసాద్, ఎంసీఏ ప్రతినిధులు పరుచూరి శ్రీనివాసరావు, కోగంటి రత్నాకరబాబు, గొట్టుముక్కల పాపారావు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడు శరత్‌బోస్‌ను సత్కరిస్తున్న సంస్థ ప్రతినిధులు శ్రీనివాసరావు, కేశవులు

www.JANAKULA.IN

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తూ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తోందని తెదేపా నేత అనగాని శివప్రసాద్ అన్నారు. రేపల్లె ఏడోవార్డులో లబ్ధిదారులకు మంగళవారం పింఛన్ల నగదు పంపిణీ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పింఛన్‌ను రూ.4 వేలకు పెంచి ప్రతి నెలా ఒకటోతేదీన ఉద్యోగుల జీతంలా పేదలకు పింఛన్ నగదు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కూటమి నేతలు పంతాని మురళీధరరావు, గూడపాటి శ్రీనివాసరావు, మత్తి భాస్కరరావు, పట్టాభిరామారావు, అంకాలు, అంజేయులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిజాంపట్నం, న్యూస్‌టుడే : పేదల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని తెదేపా నేత అనగాని శివప్రసాద్, జడ్పీటీసీ సభ్యుడు నర్రా సుబ్బయ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలో పింఛన్ల పంపిణీ పండగ వాతావరణంలా జరిగింది. పల్లపట్ల పంచాయతీ కోఫూరివారిపాలెంలో జరిగిన కార్యక్రమంలో శివప్రసాద్ పాల్గొని పంపిణీ చేశారు. నిజాంపట్నం పంచాయతీ గోకుల్‌నగర్‌లో నర్రా సుబ్బయ్య, మధ్యపాలెంలో తెదేపా నేతలు నాయుడు గోపి, కన్నా మీరయ్యలు అర్హులకు పింఛన్లు పంపిణీ చేశారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్నా పేదల సంక్షేమం విస్మరించరాదనే ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్లు పంపిణీ చేస్తున్నారన్నారు. ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని నాయకులు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కూచినపూడి మార్కెట్ యార్డు ఛైర్మన్ ఒగిబోయిన వెంకట్ యాదవ్ ఎంపీడీవో నర్రా నాగలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పింఛను అందజేస్తున్న తెదేపా నేత శివప్రసాద్

కార్మికుల వేతనం పెంచాలని డిమాండ్

బాపట్ల, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో పని చేస్తున్న ఇంజినీరింగ్ కార్మికుల వేతనం రూ.24,500కు పెంచాలని పురపాలక ఇంజినీరింగ్ కార్మికుల సంఘ పట్టణాధ్యక్షుడు మురళీకృష్ణ డిమాండ్ చేశారు. పురపాలక కార్యాలయం వద్ద మంగళవారం కార్మికులు మోకాళ్లపై నిలుచుని నిరసన తెలిపారు. ఆయన మాట్లాడుతూ సమ్మె కాలంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. తల్లికి వందన పథకాన్ని వర్తింపజేయాలని కోరారు. 12వ పీఆర్సీ అమలుకు చర్యలు చేపట్టాలన్నారు. కమిషనర్ రఘునాథరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. నేతలు శరత్, హరిబాబు, అంకారావు, రత్నం, నాని, నిర్మల పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చొని నిరసన తెలుపుతున్న కార్మికులు

హామీలు అమలు చేయాలని నిరసన

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు హామీలు అమలు చేయాలని కోరుతూ రేపల్లె పురపాలక సంఘ కార్యాలయం ఎదుట మంగళవారం మోకాళ్లపై కూర్చొని నిరసన ప్రదర్శన నిర్వహించారు. గతంలో కార్మికుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. న్యాయబద్ధమైన సమస్యలు పరిష్కరించకుంటే ఈ నెల 4 నుంచి అత్యవసర సేవలు నిలిపేసి సమ్మెలో పాల్గొంటామని హెచ్చరించారు. సీఐటీయూ బాపట్ల జిల్లా అధ్యక్షుడు సీహెచ్ మణిలాల్, ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు ప్రభాకరరావు, రవి, రాఘవేంద్రరావు, శ్రీను, గీత, అనూష తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై కూర్చొని నిరసన తెలుపుతున్న కార్మికులు

గుర్రపు డెక్కతో రైతుల ఆందోళన

ఖాజీపాలెం(పిట్టలవాని పాలెం), న్యూస్‌టుడే: పిట్టలవానిపాలెం మండలంలోని జి.ఎన్.పాలెం, పోతనకట్టవారి పాలెం, ఖాజీపాలెం గ్రామాల సమీపంలో తెనాలి డ్రెయిన్ గుర్రపుడెక్కతో నిండి ఉంది. పొలాల్లో నుంచి డ్రెయిన్‌లోకి వచ్చిన మురుగు సక్రమంగా దిగువకు ప్రవహించకపోవడంతో గతంలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గుర్రపుడెక్క తొలగింపునకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

తెనాలి డ్రెయిన్‌లో ఖాజీపాలెం వద్ద గుర్రపుడెక్క

భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడిగా సతీష్

బాపట్ల, న్యూస్‌టుడే: భాజపా జాతీయ కార్యవర్గ సభ్యుడిగా మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ నియమితులయ్యారు. తన నియామకానికి సహకరించిన భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరికి సతీష్ ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో భాజపా బలోపేతానికి అంకితభావంతో పని చేస్తానని పేర్కొన్నారు.

కౌలురైతులకు సీసీఆర్ కార్డులు

బాపట్ల, న్యూస్‌టుడే: కౌలురైతులు తప్పనిసరిగా సీసీఆర్ కార్డులు తీసుకోవాలని ఏడీఏ ధనరాజ్ అన్నారు. మండల పరిధిలోని ముత్తాయపాలెం, అడవి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను ఈ-క్రాప్ చేయించాలని పేర్కొన్నారు.

విద్యార్థుల సంఖ్య పెంచాలి

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేలా ప్రతి ఉపాధ్యాయుడు చొరవ తీసుకోవాలని ఎంఈవో రాజారత్నం సూచించారు. చందోలు పంచాయతీ పరిధిలోని రసూల్‌పేట, మెయిన్ ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఆయన సందర్శించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.

పొగతో పట్టణవాసులు ఉక్కిరిబిక్కిరి

బాపట్ల, న్యూస్‌టుడే: పురపాలక డంపింగ్ యార్డులో వ్యర్థాలకు కొందరు ఆకతాయిలు నిప్పు పెట్టడంతో పొగ వ్యాపించి పట్టణ వాసులు ఉక్కిరిబిక్కిరయ్యారు. వాయు కాలుష్యంతో తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. పట్టణం నుంచి రోజూ 50 టన్నులకు పైగా వ్యర్థాలు సేకరించి శివారున ఉన్న డంపింగ్‌యార్డుకు తరలిస్తున్నారు. ఘన వ్యర్థాలను వాహనాల్లో గుంటూరు శివారులోని జిందాల్ పవర్ ప్లాంట్‌కు తరలిస్తున్నారు. అయినా టన్నుల కొద్దీ వ్యర్థాలు పేరుకుపోయాయి. ఈ క్రమంలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దట్టమైన పొగ వ్యాపించి రామకృష్ణాపురం, క్రిస్టియన్‌పేట, రాజీవ్‌గాంధీకాలనీ, రైలుపేట ప్రాంతంలోని ప్రజలకు ఊపిరి తీసుకోవటం కష్టంగా మారింది. పొగ ప్రభావంతో శ్వాస సమస్యతో పాటు కళ్ల మండాయని స్థానికులు చెప్పారు. అగ్నిమాపక శకటాలు, ట్యాంకర్లతో అధికారులు పది గంటలకు పైగా శ్రమించి నీరు చల్లించి మంటలు ఆర్పారు. బాపట్ల-జమ్ములపాలెం రోడ్డులో వాహనదారులు అవస్థలు పడ్డారు. యార్డు వద్ద నిఘా పెట్టి వ్యర్థాలకు నిప్పుపెట్టకుండా పురపాలక అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది. దీనిపై పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ డంపింగ్‌యార్డులో వ్యర్థాలకు మంటలు ఎలా అంటుకున్నాయో విచారణ చేస్తామని, భవిష్యత్తులో ఇలా జరగకుండా చర్యలు చేపడతామని చెప్పారు.

మంటలు ఆర్పుతున్న సిబ్బంది

ఐలవరంలో మురుగు కాలువ నిర్మాణం

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: ఐలవరంలో మురుగుకాలువ నిర్మాణంతో సమస్య తీరింది. ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు మండల పరిషత్ సాధారణ నిధులు రూ.6.50 లక్షలతో మురుగు కాలువ నిర్మించారు. వర్షాకాలంలో వాన కురిస్తే నీరు రోడ్లపై నిలువకుండా సమస్య తీరింది.

మహిళల భద్రతకు నాలుగు శక్తి బృందాలు

బాపట్ల: మహిళలు, విద్యార్థినుల భద్రతకు జిల్లాలో ప్రత్యేకంగా నాలుగు శక్తి బృందాలు పని చేస్తున్నట్లు శక్తి బృందం ఇన్‌ఛార్జి ఎస్సై అనిత అన్నారు. ముత్తాయపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో గుడ్, బ్యాడ్ టచ్, శక్తి యాప్‌లపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.

ఇంటింటికి తెదేపా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

బాపట్ల, న్యూస్‌టుడే: సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి తెదేపా కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బూత్ ఇన్‌ఛార్జిలదే కీలకపాత్ర అన్నారు. నియోజకవర్గంలో 202 పోలింగ్ బూత్‌ల పరిధిలో విస్తృతంగా నిర్వహించాలన్నారు. ప్రతిరోజూ 50 ఇళ్లను సందర్శించి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రతి ఇంటి వద్ద రెండు, మూడు నిమిషాల సమయం కేటాయించాలని చెప్పారు. నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, తెదేపా పట్టణ, మండల అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, ముక్కామల సాంబశివరావు, ఏపూరి భూపతిరావు తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికి తెదేపా కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించి ప్రజల్లోకి పార్టీ నేతలు, కార్యకర్తలు విస్తృతంగా వెళ్లాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు సలగల రాజశేఖరబాబు అన్నారు. మంగళవారం మాట్లాడుతూ జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో కార్యక్రమం నిర్వహించాలన్నారు.

గుర్తుతెలియని మృతదేహం

చుండూరు, న్యూస్‌టుడే: చుండూరు-నిడుబ్రోలు రైల్వే మార్గంలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు తెనాలి రైల్వే పోలీసులు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తి (45)మంగళవారం ఉదయం రైలులో నుంచి జారిపడి మృతి చెందినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. అతని శరీరంపై నలుపురంగు బనియన్, బ్లూ కలర్ జీన్స్ ప్యాంట్ ఉన్నాయని చెప్పారు.

ఆగిన వాహనాన్ని ఢీకొట్టిన కంటైనర్

చెరుకుపల్లి గ్రామీణ: రోడ్డు పక్కనే ఆగిన కంటైనర్ వాహనాన్ని వెనుక నుంచి వచ్చిన మరో కంటైనర్ లారీ ఢీకొట్టింది. మండలంలోని ఆరుంబాక పంచాయతీ పరిధి, యేమినేనివారిపాలెం వద్ద జాతీయ రహదారిపై ప్రమాదం జరిగింది. సోమవారం అర్ధరాత్రి తర్వాత జరిగిన ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి. ఢీకొట్టిన కంటైనర్ లారీ క్యాబిన్ పూర్తిగా దెబ్బతింది. చోదకుడు గాయపడ్డాడు. ఘటనపై కేసు నమోదు కాలేదు.

ఓపెన్ జిమ్ ఏర్పాటుకు సన్నాహాలు

రేపల్లె అర్బన్: రేపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఓపెన్ జిమ్ ఏర్పాటుకు మున్సిపల్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మంగళవారం తెదేపా నేతలు అనగాని శివప్రసాద్, గూడపాటి శ్రీనివాసరావు పుర పాలక అధికారులతో కలిసి ఆ పరిసరాలు పరిశీలించారు. మున్సిపల్ ఏఈ శామ్యూల్, కళాశాల ప్రిన్సిపల్ రవి చంద్రకుమార్, తేజ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



(c) eenadu

చీరాల

•చీరాల •అద్దంకి •పర్చూరు

నేడు మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్, పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం బుధవారం చేపట్టనున్నట్లు మార్కెట్ కమిటీ అధికారులు మంగళవారం తెలిపారు. కార్యక్రమానికి విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరుకానున్నట్లు వెల్లడించారు. ఛైర్మన్‌గా వరగాని పద్మావతి, వైస్ ఛైర్మన్‌గా ధర్మవరపు నాగేశ్వరరావు, సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు చెప్పారు.

మేమున్నాం... మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల అర్బన్: 9849165189 అద్దంకి: 9440915704 పర్చూరు: 8008574106

? స్థానిక సినిమా థియేటర్ వీధిలో రెండు చోట్ల వీధి దీపాలు వెలగటం లేదు. పంచాయతీ అధికారులు స్పందించి వీధి దీపాలకు మరమ్మతులు చేయించాలని విన్నవించారు. - స్థానికులు, ఏల్చూరు

✔ తక్షణం పరిశీలిస్తాం. వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెస్తాం. - పూర్ణచంద్, పంచాయతీ కార్యదర్శి, ఏల్చూరు - న్యూస్‌టుడే, సంతమాగులూరు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పర్చూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు నియంత్రికల మరమ్మతుల్లో భాగంగా బుధవారం మండలంలోని చెరుకూరులో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ ఎల్. రమేష్‌నాయక్ మంగళవారం తెలిపారు.

సుపరిపాలన తొలి అడుగు

బల్లికురవ: బల్లికురవలో బుధవారం సుపరిపాలన తొలి అడుగు - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించనున్నారు. దీనిలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ పాల్గొననున్నట్లు క్యాంపు కార్యాలయ వర్గాలు తెలిపాయి.

చెత్త సంపద కేంద్రం పరిశీలన

యద్దనపూడి, న్యూస్‌టుడే: గ్రామాల్లో చెత్తను కేంద్రానికి తరలించి సంపద సృష్టించాలని ఎంపీడీవో పీబీ కృష్ణ కోరారు. మండలంలోని పోలూరు ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాన్ని మంగళవారం సిబ్బందితో కలిసి పరిశీలించారు.

వ్యాపారుల ఇబ్బందులు పరిష్కరించండి

సీఐను సన్మానిస్తున్న వ్యాపారులు

చీరాల, న్యూస్‌టుడే: వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు పరిష్కరించాలని వ్యాపార సంఘాల ప్రతినిధులు ఒకటో పట్టణ సీఐ సుబ్బారావును కోరారు. మంగళవారం ఎంజీసీ మార్కెట్ కార్యాలయంలో వ్యాపార సంఘాల నాయకులు సీఐతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ సమస్యతో వ్యాపారులు పడుతున్న ఇబ్బందులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్టేషన్ గేటు వద్ద తాయిలు మహిళలను వేధిస్తున్నారని, చర్యలు తీసుకోవాలన్నారు. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఇతర ఇబ్బందులను వివరించారు. సమస్యల పరిష్కారానికి పోలీసు పరంగా తాము అండగా ఉంటామని సీఐ భరోసా ఇచ్చారు. అనంతరం సీఐను వ్యాపార సంఘాల ప్రతినిధులు సన్మానించారు. ఎంజీసీ, టీటీ ఎంప, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష, కార్యదర్శులు పి.చంద్రశేఖర్, కుమారస్వామి, శీలం వేణుగోపాల్, బ్రహ్మానందం, టి.సురేష్‌బాబు, లీలాధర్, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

స్కౌట్స్‌తో సమాజ సేవ

చినగంజాం: స్కౌట్స్‌తో సమాజ సేవతో పాటు ఉన్నత చదువుల్లో సీట్లు సాధించడానికి అవకాశం ఉందని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి అన్నారు. చినగంజాం జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కౌట్స్, గైడ్స్ యూనిట్లను ప్రారంభించి పలు అంశాలపై హెచ్‌ఎం తెలిపారు. స్కౌట్స్ టీచర్ రామకోటిరెడ్డి, గైడ్స్ టీచర్ జ్యోతి, ఎన్‌సీసీ మాజీ అధికారి ఎస్. నరసింహారావు, పర్వతరెడ్డి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

డ్రగ్స్ వినియోగం చట్టరీత్యా నేరం

చీరాల అర్బన్, వేటపాలెం, న్యూస్‌టుడే: డ్రగ్స్ వినియోగం చట్టరీత్యా నేరమని ఒకటో పట్టణ సీఐ ఎస్.సుబ్బారావు పేర్కొన్నారు. స్థానిక శ్రీమేధావి జూనియర్ కళాశాలలో మంగళవారం డ్రగ్స్, గంజాయి తీసుకోవడం వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, తెలియని ఫోను నంబర్ల నుంచి వచ్చే కాల్స్ తీయకపోవడమే మంచిదన్నారు. వేటపాలెం బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సై జనార్దన్ మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలతో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, దూరంగా ఉండాలని చెప్పారు.

ఇంకొల్లులో పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యం

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు మేజరు పంచాయతీలో పారిశుద్ధ్య పనులకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని కార్యదర్శి రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. సర్పంచి ప్రసన్న అధ్యక్షతన మంగళవారం పంచాయతీ ఆవరణలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఆగస్టు 1 నుంచి గ్రామంలో చెత్త సేకరణకు ఎంపికచేసిన 8 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. నాలుగు వీధులకు ఒకరు చొప్పున ట్రాక్టర్‌తో ఇంటింటికి తిరిగి వ్యర్థాలు సేకరిస్తామని చెప్పారు. వాటిని ఒకచోటకు చేర్చి నాలుగు రోజులకోసారి పల్నాడు జిల్లా యద్దనపాడు దగ్గర జిందాల్ సంస్థ ఏర్పాటు చేసిన వ్యర్థాల రీసైక్లింగ్ కేంద్రానికి తరలిస్తామన్నారు. రామమందిరం దగ్గర నుంచి సినిమాహాళ్ల కూడలి వరకు రహదారి పక్కన మురుగు కాలువ నిర్మించి, పంచాయతీ ఆటోలు డబీ స్థలం విడగొట్టి వ్యాపారస్థులు దుకాణ సముదాయాలు నిర్మిస్తామని చెప్పారు. ఉపసర్పంచి లతీఫ్ పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే జైలుకే..

మేదరమెట్ల, న్యూస్‌టుడే

బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షిస్తూ..

రహదారి ప్రమాదాలను నియంత్రించే పనిలో భాగంగా పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపడుతున్నారు. బ్రీత్ ఎనలైజర్ ద్వారా మద్యం తాగిన వారిని గుర్తించి, కేసులు నమోదు చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లు, లారీలు, ఆటోలను తనిఖీ చేస్తున్నారు. గత ఏడాది ఆగస్టు వరకు రూ.5 వేల లోపు జరిమానాలు ఉండేవి. అక్టోబర్ నుంచి ఇవి పెరిగాయి. ప్రస్తుతం మద్యం తాగిన స్థాయిని బట్టి జరిమానా విధించడంతో పాటు రెండు మూడుసార్లు చిక్కిన వారికి జైలు శిక్ష విధిస్తున్నారు.

✶ అద్దంకి నగరం, గ్రామీణం పరిధిలో ప్రతి నెలా 15కు పైగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదవుతున్నట్లు పోలీసులు తెలిపారు.

✶ అద్దంకి సర్కిల్ పరిధిలో (అద్దంకి పట్టణం, రూరల్, కొరిశపాడు, మేదరమెట్ల, జె.పంగులూరు మండలాలు) జనవరి నుంచి ఇప్పటి వరకు 105 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. వారిలో 48 మందిని కోర్టులో హాజరుపరచగా ఒక్కొక్కరికి రూ.2 వేల జరిమానా విధించారు.

మద్యం తాగి వాహనాలను నడిపిన వారిపై జరిమానా వేయకుండా, వారిని విడిపించడానికి ఎలాంటి ఒత్తిడి వచ్చినా పోలీసులు తలొగ్గకుండా సున్నితంగా తిరస్కరిస్తున్నారు. మద్యం తాగినట్లు తేలితే వాటిని వెంటనే కేసు నమోదు చేస్తున్నారు. అనంతరం నిర్ణీత కాలవ్యవధిలో న్యాయమూర్తి ఎదుట హాజరుపరుస్తున్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపడంతో ఎంతో మంది మృత్యువాత పడుతున్నారు. ఈ నేపథ్యంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పోలీసు శాఖ విస్తృతంగా ప్రచారం చేస్తోంది. తనిఖీల్లో భాగంగా జాతీయ రహదారి నుంచి గ్రామాల్లోకి వెళ్లే దారుల్లో ఎక్కువ మంది కేసులు నమోదవుతున్నాయి. పట్టణాల్లోనూ శివారు ప్రాంతాల్లో తనిఖీలు చేపడుతున్నారు. కొందరు మద్యం మత్తులో మోటారు ప్రయాణిస్తూ తనిఖీల్లో దొరుకుతున్నారు. మత్తు వదిలాక పోలీసుస్టేషన్, న్యాయస్థానం చుట్టూ తిరుగుతున్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

మద్యం మత్తులో వాహనాలు నడిపే చర్యలు తప్పవు. తనిఖీల్లో పట్టుబడితే రూ.10వేలల్లో జరిమానా చెల్లించాలి. అంతే కాదు జైలుశిక్ష పడే అవకాశం ఉంది. జరిమానాతో సరిపెట్టకుండా ప్రమాదాల వల్ల జరిగే నష్టాలపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రతి రోజు తనిఖీలు చేస్తున్నాం.

- మల్లికార్జునరావు, అద్దంకి రూరల్ సీఐ

మోకాళ్లపై నిలబడి కార్మికుల నిరసన

చీరాల, న్యూస్‌టుడే: పురపాలక ఇంజినీరింగ్ విభాగం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. ఈసందర్భంగా యూనియన్ నాయకుడు చిమటా వీరాస్వామి మాట్లాడుతూ ఇంజినీరింగ్ కార్మికుల న్యాయమైన, ప్రభుత్వం వాగ్దానం చేసిన సమస్యల పరిష్కారం కోసం వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నామన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, జీవో 36 ప్రకారం రూ.24,500 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. నాగేశ్వరరావు, సురేష్, చాంద్‌బాషా, కొండయ్య, శాంతారావు, క్రాంతి, విశ్వేశ్వరరావు, ప్రభాకరరావు పాల్గొన్నారు.

గ్రామాల్లో శాంతి భద్రతలు పరిరక్షించాలి

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే: పర్చూరు, కారంచేడు పోలీస్‌స్టేషన్లకు ఎస్సైలుగా నియమితులై బాధ్యతలు చేపట్టిన జీవీ చౌదరి, ఖాదర్‌బాషాలు మంగళవారం జిల్లా ఎస్పీ తుషార్‌డూడీని కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని ఎస్పీ సూచించారని ఎస్సైలు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వారిని శాలువతో సత్కరించి అభినందించారు.

శుభ్రతతో వ్యాధులు దూరం

అద్దంకి, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరమవుతాయని వైద్యురాలు ప్రసన్నలక్ష్మి అన్నారు. మండలంలోని ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంగళవారం ఆమె మాట్లాడారు. హెచ్‌ఎం యు.శ్రీనివాసరావు, హనుమంతరావు, ఉపాధ్యాయులు రాజు, దేవి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం

మార్టూరు: ఇసుకదర్శిలో లబ్ధిదారులకు పింఛను నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే ఏలూరి, నారాయణరావు

మార్టూరు, యద్దనపూడి, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. మండలంలోని ఇసుకదర్శిలో మంగళవారం నారాయణరావుతో కలిసి లబ్ధిదారులకు ప్రభుత్వం మంజూరుచేసిన పింఛను నగదును పంపిణీ చేశారు. యద్దనపూడి, వింజనంపాడు, బొబ్బేపల్లి, గన్నవరం గ్రామాల్లో తెదేపా నాయకులు తెల్లపోలు సాంబశివరావు, నల్లపనేని రంగయ్య చౌదరి, సానిదేని సుధీర్‌బాబు స్థానిక అధికారులతో కలిసి అందజేశారు.

అద్దంకి, న్యూస్‌టుడే: పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అధికారులు, కూటమి నాయకులు సమన్వయంతో కలిసి పంపిణీ చేశారు. 15వ వార్డు తెదేపా ఇన్‌ఛార్జి మండలి సుధాకర్, 16వ వార్డు నాయకులు వై.రామాంజనేయులు, నాగరాజు, వెంకటసుబ్బారావు, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, భాజపా పట్టణ అధ్యక్షుడు షేక్ కాలేషాబాబు, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్ పాల్గొన్నారు.

చీరాల, న్యూస్‌టుడే: పింఛన్లు వృద్ధులకు భరోసా నింపుతున్నాయని, వారి ఆర్థిక అవసరాలు కొంతమేర తీరుతున్నాయని ఎంపీడీవో కె.జనార్దన్ పేర్కొన్నారు. మంగళవారం కొత్తపేట శ్రీనివాస నగర్‌లో జనార్దన్ పింఛన్లు పంపిణీ చేశారు. పట్టణంలో నాయకులు ఉదయాన్నే అధికారులతో కలిసి లబ్ధిదారులకు నగదు అందజేశారు.

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని ముప్పవరం ఎస్సీ కాలనీలో జరిగిన పింఛన్ల పంపిణీలో మండల తెదేపా నాయకులు కుక్కపల్లి ఏడుకొండలు, గ్రామ సంరక్షణ సహాయకులు కాటా అనంతలక్ష్మి, గ్రామ తెదేపా అధ్యక్షుడు వేల్పుల మరియదాసు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వలపర్ల సుబ్బారావు, బీసీ సాధికార కమిటీ సభ్యులు దాసరి హనుమంతరావు పాల్గొన్నారు.

✦ పంగులూరులో జరిగిన పంపిణీలో మండల ప్రత్యేకాధికారి ఎం.అనంతరాజు, ఉప ఎంపీడీవో కె.సుమంత్, కార్యదర్శి బి.రాంబాబు, పుల్లారావు, వేణుమాధవ్ పాల్గొన్నారు. ముప్పవరంలో అద్దంకి నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు గరిమిడి జగన్మోహనరావు అందజేశారు.

జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా మువ్వల

చీరాల, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా చీరాలకు చెందిన మువ్వల వెంకట రమణారావును పార్టీ అధిష్ఠానం నియమించింది. తద్వారా త్వరలో జరిగే జాతీయ అధ్యక్ష ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఆయనకు లభించింది. రమణారావు గతంలో ఉమ్మడి ప్రకాశం, బాపట్ల జిల్లాలకు అధ్యక్షుడిగా పనిచేశారు. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషిస్తానని చెప్పారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి శాంతి

లోక్ అదాలత్‌తో సత్వరన్యాయం

పర్చూరు, న్యూస్‌టుడే: లోక్ అదాలత్ ద్వారా సత్వరన్యాయం పొందవచ్చని జూనియర్ సివిల్ జడ్జి పి.శాంతి చెప్పారు. మంగళవారం స్థానిక కోర్టు భవనాల సమావేశ మందిరంలో ఈ నెల జరిగే జాతీయ లోక్ అదాలత్‌పై పోలీస్ అధికారులతో సమీక్షించారు. కేసుల్లోని వారికి రాజీయే రాజమార్గమని, రాజీపడదగిన కేసులను గుర్తించి ఇరుపక్షాల ఒప్పందంతో రాజీచేయాలన్నారు. లోక్ అదాలత్‌లో పరిష్కరించిన కేసులకు ఎటువంటి అప్పీలు ఉండదని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులకు తెలియజేయాలని సూచించారు. సీఐ వై.వి రమణయ్య, ఎస్సైలు ఖాదర్‌బాషా, జి.సురేష్ పాల్గొన్నారు.

రోడ్డు పక్కన చెత్త తొలగింపు

అద్దంకి, న్యూస్‌టుడే: మండలంలోని వెంపరాల, తిమ్మాయపాలెం, గోపాలపురం, పంచాయతీల్లో మంగళవారం చెత్త తొలగింపు చేపట్టారు. గ్రామాల్లో రోడ్ల పక్కన పేరుకుపోయిన చెత్తను యంత్రాల సహాయంతో తొలగించారు.

PASSPORT పోయినది

W/o. అద్దూరి ఆదిలక్ష్మి, W/o. ముసలయ్య, Door No. 23-7-21 (1), తెల్ల గాంధీ బొమ్మ ఎదురు రోడ్డు, చీరాల. ది. 21/6/2025 వ తేదిన బైక్ పై Xerox కోసం ముంతా వారి సెంటర్‌కి వెళ్ళగా మార్గమధ్యలో నా Passport (No. T4193401) పోయినది. ఎంత వెతికినను దొరకలేదు. దొరికినవారు సంప్ర: 92472 03805, 85000 02799.

జనరల్ నోటీసు

నా క్లయింట్లు బాపట్ల జిల్లా వేటపాలెం మండలం వేటపాలెం గ్రామంలోని ప్రసాదు పేట కాపురస్థులు లేట మెడబలిమి శ్యాంప్రసాద్ గారి కుమారులు 1 ఆరోగ్య సందీప్ మరియు 2. శాంతి స్వరూప్ మరియు వీరి సోదరి తిమ్మసముద్రం గ్రామంలోని అంబేద్కర్ నగర్ కాపురస్థురాలు కాకుమాను సుగుణరావు గారి భార్య ఆషాప్రియ అనువారి వలన సంజాయిషీ పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా...

తమ ఆస్తి తాలూకు దస్తావేజులు జిరాక్సు కాపీల తీయించు నిమిత్తం వేటపాలెం గడియార స్థంభం సెంటరు వద్దకు తీసుకొని వెళ్ళుచుండగా ది. 02-03-2001న చీరాల సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిష్టరు కాబడిన దస్తావేజు నెం.499/2001 గల ఒరిజినల్ విక్రయ దస్తావేజు జారిపోయినది. సదరు దస్తావేజు కొరకు ఎంత వెతికిననూ కనిపించలేదు. ఎవరికైనా సదరు దస్తావేజు దొరికిన ఎడల నాకు గాని, నా క్లయింట్లుకు గాని అందజేయవలసినదిగా కోరడమైనది.

పుల్లెల హరిబాబు, బి.ఏ., ఎల్.ఎల్.బి., అడ్వకేటు, కొత్తపేట, చీరాల-523 157 Cell: 99483 20308

చీరాల: సన్మానం పొందిన వైద్యులతో వాకర్స్ ప్రతినిధులు

పర్చూరు: అవగాహన కల్పిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

చినగంజాం: వైద్యురాలిగా మారి పరీక్ష చేస్తున్న విద్యార్థిని

వైద్యుల సేవలు వెలకట్టలేనివి

చీరాల, వేటపాలెం, న్యూస్‌టుడే: మనిషికి పునర్జన్మనిచ్చే వైద్యుల సేవలు వెలకట్టలేనివని వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పోలుదాసు రామకృష్ణ పేర్కొన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం వైద్యులు బాబూరావు, ఎ.శంకర్‌రెడ్డి, దేగల శ్రీనివాస్, ఎంవీ రమణ బాబు, ఎం.అబ్రహాం లైన్సీల్‌బాబు, ఎ.సజ్జలను సత్కరించారు. గురుప్రసాద్, నారాయణమూర్తి, మురళీకృష్ణ, సురేష్, జనార్దన్‌రావు, శ్రీనివాసరావు, సుభాషిణి పాల్గొన్నారు.

✦ వేటపాలెంలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వైద్యులు కేవీఎస్ రామానుజం, దివిత సీతారామచక్రవర్తి, పవన్ చక్రవర్తి, రాఘవేంద్ర సుధాపాణి, ఆప్తాల్మాలిక్ అసిస్టెంట్ రాజేష్, చిలంకూరి శ్రీరామ్‌లను సత్కరించారు. ఎ.వి.సురేష్, అక్కల చంద్రశేఖర రెడ్డి, కొత్త శ్రీనివాసరావు, పోలకం చంద్రశేఖర్, పద్మనాభుని శ్రీనివాసరావు ఉన్నారు.

పర్చూరు: స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్యులు కేక్ చేసి రోగులకు పంచారు. వైద్యులు సౌమ్య, గురుమహేశ్వరరెడ్డి, అరుణ్‌కుమార్, సత్యదీప్తి, ఆలీ, సింధూర పాల్గొన్నారు.

✦ విద్యార్థులు చిన్ననాటి నుంచే ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉప్పుటూరు హోమియో వైద్యులు డి.చంద్రశేఖర్ తెలిపారు. గ్రామంలో జడ్పీహెచ్, ఎంపీపీయూఎస్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీహెచ్‌వో శ్రుతి పాల్గొన్నారు.

మార్టూరు: రోటరీ క్లబ్ నేతృత్వంలో మార్టూరు సీహెచ్‌సీ వైద్యులు అశోక్‌రెడ్డి, విష్ణుతేజ, కిశోర్‌కుమార్, సాయిప్రసాద్, గార్గేయి, సిద్ధార్థ, సుబ్రహ్మణ్యం, వి.శ్రీనివాసరావులను సత్కరించారు.

మార్టూరు సీహెచ్‌సీలో వైద్యులను సత్కరిస్తున్న రోటరీ ప్రతినిధులు

ఎం.సాంబశివరావు, సీహెచ్.నాగేశ్వరరావు, జి.రవి కుమార్, రావి అంకమ్మ చౌదరి, ఇంటూరి ఆంజనేయులు పాల్గొన్నారు. రోగులకు రొట్టె, మజ్జిగ, పండ్లు పంపిణీ చేశారు.

రామచంద్రానగర్ (చినగంజాం): కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని రామచంద్రానగర్ ప్రాథమిక పాఠశాలలోని 5వ విద్యార్థినులు వాటుపల్లి ఆరిఫా, కొక్కిలగడ్డ లాస్య, దండు ప్రోలు భావ్యశ్రీలు అచ్చం వైద్యుల వేషధారణతో తోటి విద్యార్థినులకు రకరకాల వైద్య పరీక్షలు చేసి అబ్బురపరిచారు.

చీరాల అర్బన్: చీరాల రోటరీ క్షీరపురి ఆధ్వర్యంలో మంగళవారం హోమియో, దంత వైద్య నిపుణులు ఆలపాటి విజయ్‌కుమార్, బోరుగడ్డ రవితేజకు చిరు సత్కారం చేశారు. నాగమల్లేశ్వరరావు, వంశీకృష్ణ, హేమంత్‌కుమార్, మల్లికార్జునరావు, రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, రమణ పాల్గొన్నారు.

ఇంకొల్లు: రోటరీ క్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ ఆధ్వర్యంలో ఇంకొల్లు రోటరీ గంగ కార్యాలయంలో వైద్యులు ధర్మానందరావు, ఆలా శ్రీకృష్ణమూర్తి, గంటా రాజగోపాలరావు, అంజలి, శోభారాణి తదితరులను సన్మానించారు.

చీరాల రోటరీకి అవార్డులు

చీరాల, న్యూస్‌టుడే: చీరాల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవలకు పలు అవార్డులు వచ్చాయని క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ బాల వెంకటేశ్వరరావు, సురేష్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో జిల్లా గవర్నర్ కాట్రగడ్డ శరత్‌చౌదరి చేతుల మీదుగా ఇవి అందుకున్నట్లు చెప్పారు. క్లబ్‌కు ఐదు జ్ఞాపికలు, ఎనిమిది ప్రశంసా పత్రాలు వచ్చాయన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని చెప్పారు.

అవార్డులు అందుకుంటున్న క్లబ్ సభ్యులు

నూతన కార్యవర్గం బాధ్యతల స్వీకరణ

అద్దంకి: రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ నూతన కార్యవర్గం మంగళవారం బాధ్యతలు స్వీకరించింది. పట్టణంలోని శ్రీ క్రాంతి నర్సింగ్ హోమ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి డాక్టర్ ఫణీంద్రబాబు అధ్యక్షత వహించారు. నూతన అధ్యక్షుడిగా బాచిన శివధర పూర్ణచంద్రరావు బాధ్యతలు స్వీకరించారు. రావి అంకమ్మ చౌదరి, చప్పిడి వీరయ్య, అళహరి హరిప్రసాద్, వెంకటగురుశేఖర్ పాల్గొన్నారు.

అమరవీరుడు 'పుట్టా'కు నివాళి

మార్టూరు: దేశం కోసం ప్రాణాలర్పించిన మార్టూరు వాసి, అమరవీరుడు పుట్టా సుబ్బారావుకు స్థానికులు నివాళులర్పించారు. ఆపరేషన్ విజయ్, ఇండో-చైనా యుద్ధంలో అసువులుబాసిన సుబ్బారావు సేవలు మరువలేనివన్నారు. మంగళవారం సుబ్బారావు జయంతిని పురస్కరించుకుని మార్టూరులోని అమ్మ ఆశ్రమం, వెంకయ్య ఆశ్రమంలోని వృద్ధులు, పేదలకు అన్నదానం, మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు. అయ్యప్పస్వామి, వేణు, శ్రీను పాల్గొన్నారు.

తండా వాసులకు మెరుగైన రవాణా సౌకర్యం

నాగరాజుపల్లి తండాకు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

మార్టూరు, న్యూస్‌టుడే: కొన్నేళ్లుగా తండా వాసులను వేధిస్తున్న రహదారి సమస్య ఎట్టకేలకు తీరనుంది. మండలంలోని నాగరాజుపల్లి తండా వాసులకు వల్లాపల్లి వైపు నుంచి మెరుగైన రవాణా సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీరి రోడ్డు సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేకంగా నిధులు సమకూర్చడంతో మంగళవారం రోడ్డు పనులను ప్రారంభించారు. వల్లాపల్లి వెళ్లే మార్గంలో కొండ వరకు అభివృద్ధి చేయనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కారంచేడు బ్రాంచ్, బాపట్ల జిల్లా, ఆం.ప్ర. ఫోన్ : 93265 03321

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది.11.07.2025 శుక్రవారం మ॥ 3.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలం వేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులు ఎవరైనా మరణించి యున్నచో వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

లోన్ ఖాతా నెంబ.	ఋణగ్రహీతల పేర్లు & చిరునామా	స్థూల బరువు
033216540006575	శ్రీమతి గర్నిపూడి చిట్టెమ్మ, భర్త : పెద్ద సింగయ్య, 20-186, అంబేద్కర్ కాలనీ, కారంచేడు, ప్రకాశం జిల్లా, ఆం.ప్ర-523168	16 గ్రాములు
033216540007559	శ్రీ మిరియాల రామయ్య, తండ్రి : మిరియాల వెంకటేశ్వర్లు, రంగయ్య పేట, కారంచేడు.	42.3 గ్రాములు

నియమనిబంధనలు: 1) వేలంలో పాల్గొనువారు రూ.10,000/- (అక్షరాల పదివేల రూపాయలు మాత్రమే) ధరావత్తు చెల్లించవలెను. 2) వేలంలో సక్సెస్ఫుల్ బిడ్డరు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో అనసక్సెస్ఫుల్ బిడ్డరు వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. 3) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) ఏ స్థితిలోనైనా వేలం రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 01.07.2025, స్థలం: కారంచేడు సం/- బ్రాంచ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

చీరాల, న్యూస్‌టుడే: పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని సీఐటీయూ పట్టణ కార్యదర్శి ఎం.వసంతరావు డిమాండ్ చేశారు. పంచాయతీ ఉద్యోగులు, కార్మికుల సంఘ సమావేశం మంగళవారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. వీరాంజనేయులు, సురేష్, ఆనంద్, పోతురాజు, నాగమ్మ పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా మాదాల

మార్టూరు, న్యూస్‌టుడే: మార్టూరు రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా మాదాల సాంబశివరావు ఎంపికయ్యారు. ఆమేరకు మంగళవారం నూతన కమిటీ త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నట్లు రోటరీ ప్రతినిధులు వెల్లడించారు. కార్యదర్శిగా సీహెచ్.నాగేశ్వరరావు, కోశాధికారిగా జి.రవికుమార్, సహాయ గవర్నర్‌గా రావి అంకమ్మచౌదరిలను ఎంపిక చేశారన్నారు. ఈనెల 12న కార్యవర్గం బాధ్యతలు స్వీకరిస్తుందని చెప్పారు

అవీ ఇవీ

బడిబయట పిల్లలను బడిలో చేర్పించండి

సంతరావూరు, కడవకుదురు (చినగంజాం), న్యూస్‌టుడే: బడిబయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ఇంకొల్లు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో జి.సులోచనరాణి, క్లస్టర్ హెచ్‌ఎం కుర్రా రామారావు అన్నారు. కడవకుదురు, సంతరావూరుల్లో మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో జరిగిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. సూపర్‌వైజర్ కేవీవీ ఉషారాణి, సీఆర్పీ సునీల్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో మహిళా సర్పంచులే కీలకం

పర్చూరు, న్యూస్‌టుడే: గ్రామాలాభివృద్ధిలో మహిళా సర్పంచులు కీలకంగా వ్యవహరించాలని శిక్షకుడు కె.రఘుబాబు సూచించారు. స్థానిక ఎమ్మార్సీ భవనంలో మహిళా నాయకత్వంలో మార్పు-స్థానిక స్వపరిపాలనలో సాధికారత అనే అంశంపై మహిళా సర్పంచులకు జరుగుతున్న శిక్షణ తరగతులు మంగళవారంతో రెండోరోజుకు చేరాయి. దీనిలో చినగంజాం, కారంచేడు, పర్చూరు, వేటపాలెం, ఇంకొల్లు, చీరాల, యద్దనపూడి మండలాలకు చెందిన 42 మంది గ్రామ ప్రథమ పౌరులు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయండి

అద్దంకి, న్యూస్‌టుడే: కార్మికులకు అన్యాయం జరిగేలా తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌లకు వ్యతిరేకంగా ఈ నెల 9న నిర్వహించే జాతీయ సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు టి.వెంకటేశ్వర్లు, కె.ప్రసాద్‌లు కోరారు. మంగళవారం పట్టణంలోని అన్ని బ్యాంకులు, ఎల్ఐసీ కార్యాలయాల్లో కరపత్రాలు పంచారు. శివనాయక్, కోటేశ్వరమ్మ, సత్యనారాయణ, రాంకోటిరెడ్డి పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
చీరాల బ్రాంచ్, చీరాల మండలం, బాపట్ల జిల్లా - 523155 సెల్ : 95021 97250

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించిననూ తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది.11.07.2025 శుక్రవారం మ॥ 3.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలం వేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులు ఎవరైనా మరణించి యున్నచో వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

వ. సంఖ్య	లోన్ ఖాతా నెం.	ఋణగ్రహీత పేర్లు & చిరునామా	స్థూల బరువు
చీరాల బ్రాంచ్ : 95021 97250			
1	008016630000814	బత్తుల వెంకట రఘునందన్ S/o వెంకటేశ్వరు హరిప్రసాద్ నగర్, చీరాల	26.5 గ్రా॥
జాండ్రపేట బ్రాంచ్ : 95029 06326			
2	09276630000598	ఐలా చాందిని H.No. 11-195-11, S.T. Colony దేవాంగపురి, జాండ్రపేట, చీరాల	4.5 గ్రా॥
గవినివారిపాలెం బ్రాంచ్ : 9030327398			
3	016516630000407	యారం స్వప్నసుందరి C/o షేక్ మహబూబ్ H.No. 22-8-9/1, ఇస్లాంపేట శాంతి థియేటర్ ప్రక్కన, చీరాల	9.7 గ్రా
వేటపాలెం బ్రాంచ్ : 98483 23340			
4	060316540007296	దాసరి గంగమ్మ W/o నగేష్ బబ్బులవారిపాలెం, బాపట్ల జిల్లా	4.0 గ్రా॥
5	060316540006476	షేక్ సమీర్, S/o షేక్ అఫీజ్ వేటపాలెం, బాపట్ల జిల్లా	2.7 గ్రా॥

నియమనిబంధనలు : 1) వేలంలో పాల్గొనువారు రూ.10,000/- (అక్షరాల పదివేల రూపాయలు మాత్రమే) ధరావత్తు చెల్లించవలెను. 2) వేలంలో సక్సెస్ఫుల్ బిడ్డరు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో అనసక్సెస్ఫుల్ బిడ్డరు వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. 3) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) ఏ స్థితిలోనైనా వేలం రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది : 30.06.2025, స్థలం : చీరాల.

సం/- బ్రాంచ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

www.JANAKULA.IN

(c) eenadu

ఫ్లోబస్.. ప్రారంభం

బస్సు లోపలున్న ప్రయోగశాలను పరిశీలిస్తున్న వీసీ ఉమ, రిజిస్ట్రార్ రజిని తదితరులు

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో సోమవారం ఎడోధ్వజ సంస్థకు చెందిన ఫ్లోబస్‌ను వీసీ ఆచార్య వి.ఉమ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్సిటీ టీబీఐలో ఇంక్యుబేటీగా ఉన్న మధులాష్‌బాబు దీనిని రూపొందించారని, ప్రయోగశాలను విద్యార్థుల దరికి చేర్చేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. ఫ్లోబస్ కోసం వర్సిటీ నుంచి రూ.25 లక్షలు ఎడోధ్వజ సంస్థకు అందజేసినట్లు చెప్పారు. అనంతరం సిబ్బంది, విద్యార్థినులతో కలిసి ప్రయోగశాలను సందర్శించారు. రిజిస్ట్రార్ రజిని, టీబీఐ సీఈవో సూర్యకుమార్, ఎడోధ్వజ సీఈవో మధులాష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం పర్యటన షెడ్యూల్ ఇలా..

కుప్పం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధ, గురువారాల్లో కుప్పంలో పర్యటించనున్నారు.

బుధవారం.. ▸ మధ్యాహ్నం 12.30: శాంతిపురం మండలం తుమ్మిశి హెలిప్యాడ్‌కు రాక. ▸ 12.50: ఏపీ మోడల్ స్కూల్ వద్ద బహిరంగ సభ ▸ 1.30 - 3: పలు ప్రారంభోత్సవాలు, సంక్షేమ పథకాల పంపిణీ, బహిరంగ సభలో ప్రసంగం. ▸ 3.00-4.00: ప్రభుత్వ కార్యక్రమాలకు ఒప్పందాలు, పథకాల స్టాళ్ల సందర్శన. ▸ 4.35-7: తిమ్మరాజుపల్లెలో ఇంటింటా ప్రజలతో మాటామంతీ. ▸ 7.05: శివపురంలోని స్వగృహంలో రాత్రి బస.

గురువారం.. ▸ 10.35-12.05: కుప్పం ప్రభుత్వాస్పత్రిలోని నెర్వ్ సెంటర్ ప్రారంభోత్సవం. ▸ 12.15-1.30: శివపురంలోని స్వగృహంలో అధికారులతో సమీక్ష. ▸ 2.30-4.00: తెదేపా శ్రేణులతో సమావేశం. ▸ 4.05: తుమ్మిశి హెలిప్యాడ్ నుంచి బెంగళూరుకు పయనం.

ప్రభుత్వమే ఆధరవు చూపాలి

పలుకుబడికి చెక్ పెట్టి.. సిండికేట్లను దారిలోకి తెస్తేనే!

మామిడిపై సీఎం చంద్రబాబు సమీక్షించాలని అన్నదాతల వేడుకోలు

మామిడి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా అదనపు రాయితీ ఇస్తానని ప్రకటించింది. తోతాపురి కాయలు విక్రయిస్తే కిలోకు రూ.4 ప్రభుత్వం అదనంగా ఇచ్చేలా రూ.200 కోట్ల వరకు భారాన్ని భరిస్తానని వెల్లడించింది. అయితే గుజ్జు పరిశ్రమలు, ర్యాంపుల నిర్వాహకులు ఆశించిన ధర ఇవ్వకపోవడంతో అన్నదాతలు నిరాశకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో సొంత నియోజకవర్గం కుప్పంలో బుధవారం పర్యటించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మామిడి రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పరిశ్రమ వర్గాలు, అధికారులతో సమీక్షించి ఓ పరిష్కారాన్ని చూపితే ప్రయోజనం ఉంటుంది.

- ఈనాడు- చిత్తూరు, తిరుపతి

గంగాధరనెల్లూరులోని జైన్ పరిశ్రమ ఎదుట ఉన్న ట్రాక్టర్లు

ఈ ఏడాది ఆశించిన దాని కన్నా అధికంగా తోతాపురి దిగుబడులు వచ్చాయి. గతంతో పోలిస్తే సరాసరి లక్ష- 1.20 లక్షల టన్నులు ఎక్కువగా ఉంది. పొరుగునే ఉన్న క్రిష్ణగిరి జిల్లాలోనూ ఇదే పరిస్థితి తలెత్తడంతో అక్కడి నుంచే ఉమ్మడి చిత్తూరు జిల్లాకు మామిడి వస్తోంది. సీజన్ ప్రారంభంలోనే కిలోకు రూ.8 చెల్లించాలని వ్యాపారులకు.. చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లు సుమిత్‌కుమార్, వెంకటేశ్వర్ సూచించినా సిండికేట్ కారణంగా ఆ ధర రావడం లేదు. ప్రభుత్వం అదనంగా ఇస్తామన్న ధరలో ఏమాత్రం కోత విధించలేదు. చివరి కాయ వరకూ కిలోకు రూ.4 ఇస్తామని కలెక్టర్లు పదేపదే చెబుతున్నారు. ప్రస్తుతం అత్యధిక పరిశ్రమలు కిలోకు రూ.5 మాత్రమే ఇవ్వడం, టోకెన్లు దొరక్కపోవడంతో అన్నదాతలు ఆగ్రహంగా ఉన్నారు.

అన్నదానంలో వినియోగిస్తేనే..

అంతర్జాతీయ మార్కెట్‌లో మామిడి గుజ్జుకు డిమాండ్ లేదని గుజ్జు పరిశ్రమల ప్రతినిధులు అంటున్నారు. పశ్చిమ ఆసియా, ఐరోపా దేశాలకు ఎగుమతి ఖర్చులూ గణనీయంగా పెరిగాయని వాపోతున్నారు. ఆయా దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు తలెత్తిన తరుణంలో బీమా కూడా అధికంగానే ఉందని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశీయంగా మార్కెట్ పెరిగితేనే మామిడి రైతులకు కష్టాలు తప్పుతాయి. ఎప్పటి నుంచో పారిశ్రామికవర్గాలు కోరుతున్న విధంగా రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలైన తిరుమల, శ్రీశైలం, విజయవాడ దుర్గమ్మ, శ్రీకాళహస్తి, కాణిపాకంలో నిర్వహించే అన్నదానంలో మామిడి రసాన్ని అందిస్తే ప్రస్తుతానికి ఉపశమనం లభిస్తుంది. గతంలోనే ఈ ప్రతిపాదన ముఖ్యమంత్రి ముందుకు వచ్చినా ఆ దిశగా అడుగులు వేయలేదు.

రూ.5 ఇప్పిస్తే ఉపశమనం

మరోవైపు గుజ్జు పరిశ్రమలు కిలోకు రూ.5-6 మాత్రమే ఇస్తున్నాయి. ర్యాంపుల నిర్వాహకులు రూ.2-3 చెల్లిస్తున్నారు. ప్రభుత్వం ప్రస్తుతం ప్రకటించిన కిలోకు రూ.4కు అదనంగా మరో రూపాయి ఇస్తే ఎంతోకొంత కష్టాల నుంచి గట్టెక్కుతారు.

కొన్ని స్థానిక పరిశ్రమలతో తలనొప్పి..

గంగాధరనెల్లూరు మండలంలోని జైన్ పరిశ్రమ.. మిగతావాటితో పోలిస్తే ధర ఎక్కువ ఇస్తోంది. అదేవిధంగా తూకంలోనూ మోసం చేయడం లేదు. దాంతో ఈ కర్మాగారానికి అన్నదాతలు బారులు తీరుతున్నారు. కొన్ని స్థానిక పరిశ్రమలు మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. ర్యాంపులు కిలోకు రూ.2-3 మాత్రమే ఇస్తున్నాయని.. తాము రూ.4 మాత్రమే చెల్లిస్తామని స్పష్టం చేస్తున్నారు. ఇటువంటి వాటిపై ఉక్కుపాదం మోపేలా అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వాలి. తద్వారా సిండికేట్‌కు చెక్ పెట్టినట్లవుతుంది. స్థానిక కంపెనీలు తక్కువ ధర ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తేనే దారిలోకి వస్తాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు తమకున్న పలుకుబడితో ఇష్టారాజ్యంగా టోకెన్లు తీసుకుని మిగతా రైతులకు అన్యాయం చేయకూడదని స్పష్టమైన ఆదేశాలివ్వాలి.

హలో.. ఎలా ఉన్నారు?

- ట్రయల్ రన్ పూర్తి చేసిన వైద్యులు
- కుప్పంలో ప్రారంభమైన డిజిటల్ వైద్యసేవలు

ట్రయల్ రన్ వర్చువల్ విధానంలో వైద్యులు, డీఐఎన్‌సీ సిబ్బంది

రాష్ట్రంలో ఇకపై ప్రభుత్వ ఆసుపత్రుల్లో డిజిటల్ వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి.. ఈ పైలట్ ప్రాజెక్టుకు వేదిక కానుంది. ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం, టాటా సంస్థ సహకారంతో 'టాటా డిజిటల్ నెర్వ్ కేంద్రం' ఏర్పాటు చేసింది. నెర్వ్ కేంద్రానికి నియోజకవర్గంలోని 13 పీహెచ్‌సీలను అనుసంధానించి ప్రతి రోగికి 'అభా' గుర్తింపు కార్డును ఇచ్చి, ఆరోగ్య పరిస్థితిని అందులో నమోదు చేయనున్నారు. మంగళవారం వర్చువల్ విధానంలో ట్రయల్ రన్ పూర్తి చేశారు. అలాగే గర్భిణుల కోసం ప్రతి పీహెచ్‌సీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వర్చువల్ ప్యాడ్ (వీప్యాడ్)ను కూడా పూర్తి చేశారు. పీహెచ్‌సీల్లో వైద్యులు లేని సమయాల్లో రోగులకు వర్చువల్ విధానంలో వైద్యం అందించి, వారికి అవసరమైన మందులు అందించనున్నారు. నెర్వ్ కేంద్రంలో మొత్తం 30 మంది ఉండగా. . వీరిలో ఐదుగురు వైద్యులు, ఐదుగురు స్టాఫ్ నర్సులు, నలుగురు డీఐఎన్‌సీ కో-ఆర్డినేటర్లు, 16 మంది రోగుల పరిరక్షణ కో-ఆర్డినేటర్లు ఉంటారు. వీరిలో ఇద్దరు మినహా మిగిలిన వారందరూ మహిళలే కావడం విశేషం. మరో ఆరు నెలల్లో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ప్రతినిధులు తెలిపారు.

- ఈనాడు, చిత్తూరు; న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

95 శాతం పింఛన్ల పంపిణీ

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: సామాజిక పింఛన్ల పంపిణీ మంగళవారం ఉదయం నుంచే వేగంగా సాగింది. మొదటి రోజు సాయంత్రానికి మొత్తం 95 శాతం పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. జిల్లాలో మొత్తం 2,65,722 మందికి రూ.113.45 కోట్లు మంజూరు కాగా.. 2,52,436 మందికి రూ.107.77 కోట్లు పంపిణీ చేశారు. మిగిలిన వారు బుధవారం ఆయా గ్రామ, వార్డు సచివాలయాల్లో పింఛను తీసుకోవచ్చు.

చిత్తూరులో పింఛను అందజేస్తున్న ఎంపీ ప్రసాదరావు, ఎమ్మెల్యే జగన్మోహన్

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల: టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. సోమవారం శ్రీవారిని 78,730 మంది దర్శించుకున్నారు.

104FM Tirupati

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008555167, 9000180635

నాణ్యత లేకున్నా కొని..

తితిదే ఖజానాకు గండికొట్టి!

శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీలో అవినీతి

తిరుపతి (తితిదే): ఐదేళ్ల వైకాపా పాలనలో పాలకమండలిలోని పెద్దలు, కొందరు అధికారులు తితిదేను భ్రష్టు పట్టించారు. చివరికి తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నరసింగాపురంలోని శ్రీశ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీకి అవసరమైన యంత్ర పరికరాల్లోనూ నాణ్యత లేనివి కొనుగోలు చేశారనే విమర్శలున్నాయి. రూ.3.90 కోట్లతో కొన్న యంత్రాలు.. ఔషధాల తయారీకి వినియోగించలేని దుస్థితిలో ఉన్నాయంటే నాటి పాలకులు ఎలా వ్యవహరించారో అర్థమవుతోంది. 2022 ఫిబ్రవరి 17న ఇలాంటి యంత్రాన్ని సరఫరా చేసేందుకు తితిదే బోర్డు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. యంత్రాలు ఒకటి కూడా సరిగా పనిచేయడం లేదని ప్రయోగాత్మకంగా పరీక్షించిన రోజే డొల్లతనం బయటపడిందని ప్రస్తుత బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపిస్తున్నారు. యంత్ర పరికరాలు సరఫరా చేసే సంస్థకు అంత సామర్థ్యం ఉందా? లేదా? అని ముందుగానే పరిశీలించాలి. ఇలాంటివి జరగకుండా ఆఘమేఘాలపై హైదరాబాద్‌కు చెందిన సంస్థకు కట్టబెట్టడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

విజిలెన్స్ నివేదిక బహిర్గతమైతేనే..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాటి వైకాపా అక్రమాలు, అవకతవకలు, నిబంధనల ఉల్లంఘనలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఐదేళ్లలో తీసుకున్న నిర్ణయాలు, జరిగిన అవినీతిని విజిలెన్స్ అధికారులు నిగ్గు తేల్చి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. వీటిని తిరుమల తిరుపతి దేవస్థానానికి పంపి చర్యలకు సిఫార్సు చేయాల్సిన బాధ్యత సర్కార్‌పై ఉంది. నాటి తితిదే ఛైర్మన్లు, ఉన్నతాధికారుల పాత్ర ఏంటో బహిర్గతం కానుంది.

ANNAMACHARYA

INSTITUTE OF TECHNOLOGY & SCIENCES : TIRUPATI

(AUTONOMOUS)

Venkatapuram (V), Karakambadi Road, Renigunta (M), Tirupati. AP

NBA & NAAC Accredited Institution

17 Years of Academic Excellence and for Discipline

Trusted by 76 Recruiters for on campus drives

B.Tech - CSE, AI&ML, AI&DS, CSE (Data Science) , CSIT, CSE (Cyber Security) , ECE, EEE, Mech Engg. and Civil Engg.

M.Techs - Computer Science & Engineering, Digital electronics & Communication Systems, Power systems, Production Engineering & Engineering Design, Structural Engineering, Master of Business Administration, Master of Computer Applications.

Contact - 9701591084

Date:01-07-2025 Sd/- PRINCIPAL

www.JANAKULA.IN

(c) eenadu

చేనుకు చేవ.. రైతుకు తోవ

పుంగనూరు, న్యూస్‌టుడే: పంట కాలంతో సంబంధం లేకుండా ప్రధాన పంటకు ముందుగా విత్తనాలు విత్తుకునే ప్రీ మాన్‌సూన్ డ్రై సోయింగ్(పీఎండీఎస్)ను ఎక్కువ మంది రైతులు అనుసరించేలా వ్యవసాయాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గతేడాది 45,535 ఎకరాల్లో అమలు చేయగా ఈ ఏడాది 47,546 ఎకరాలకు విస్తరిస్తోంది.

పంపిణీకి సిద్ధం చేస్తున్న పీఎండీఎస్ కిట్లు

జిల్లా వ్యాప్తంగా దుక్కులతో పొలాలను సిద్ధం చేస్తున్నారు. నవధాన్యాలతో పాటు ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు, నూనె గింజలు వంటి వివిధ విత్తనాలు వర్షాలకు ముందే భూమిలో చల్లాలి. వర్షాలకు అవి మొలకెత్తుతాయి. తొలుత ఆకుకూరలు కోతకు వస్తాయి. ఇవి పూర్తయ్యాక కూరగాయలు కోతకు వస్తాయి. తర్వాత వచ్చే చిరుధాన్యాలు, అపరాల దిగుబడులను అమ్ముకోవడం ద్వారా రైతుకు అదనపు ఆదాయం సమకూరుతుంది.

భూమికి సారం

పంటకు ప్రాణప్రదమైన భూమి పైపొర మట్టి కొట్టుకుపోకుండా పీఎండీఎస్ సాగు విధానం అడ్డుకుంటుంది. మొక్కలు సజీవ వేరు వ్యవస్థతో మట్టిని సారవంతం చేస్తాయి. 60 రోజుల తర్వాత ప్రధాన పంట సాగు చేసే కాలానికి అనుగుణంగా భూమిలో కలియ దున్నితే పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగపడుతుంది. పోషక విలువలతో కూడిన నవధాన్య పంట పశువులకు పచ్చిమేతగా పనికొస్తుంది. నేల గుల్లబారి వానపాములు వృద్ధి చెందుతాయి. నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. వేర్ల ద్వారా భూమిలో వివిధ సూక్ష్మజీవులు పెరిగి ప్రధాన పంటకు కావాల్సిన సూక్ష్మ, స్థూల పోషకాలు లభిస్తాయి. మంచి దిగుబడులు వస్తాయి. పీఎండీఎస్ విధానంలో బహుళ ప్రయోజనాలు ఉన్నందున రైతులను ఆ దిశగా ప్రోత్సహిస్తున్నామని జిల్లా ప్రకృతి వ్యవసాయ ఏడీపీ వాసు తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగు.. ప్రభుత్వ సహకారం బాగు

పుత్తూరు, న్యూస్‌టుడే: రైతుల ఆర్థికాభివృద్ధికి ఆయిల్‌పామ్ సాగు ఎంతో దోహదపడుతుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రస్తుతం ఈ సాగు విస్తరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో వంటనూనెల ధరలు బాగా పెరిగిపోయాయి. వినియోగదారులకు సరిపడా దొరకని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని ఉద్యానశాఖ అధికారులకు లక్ష్యం నిర్దేశించింది. దీంతో ఆ శాఖ అధికారులు గ్రామాల్లో రైతులకు సాగుపై అవగాహన కల్పిస్తున్నారు.

చిత్తూరు జిల్లాలో నగరి, విజయపురం, నింద్ర, ఎస్ఆర్‌పురం మండలాల్లో సుమారు 300 ఎకరాల్లో, తిరుపతి జిల్లాలో పుత్తూరు, శ్రీకాళహస్తి, గూడూరు, వడమాలపేట సూళ్లూరుపేట తదితర ప్రాంతాల్లో 500 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. సాగు విస్తీర్ణం మరింత పెరిగేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. మనదేశం ఏటా విదేశాల నుంచి 50 శాతం వంటనూనె దిగుమతి చేసుకుంటోంది. ఈ కొరతను అధిగమించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అనేక రాయితీలు ఇచ్చి ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నాయి. నీటి వసతి ఉన్న భూముల్లో పండిస్తే లాభాలు పొందొచ్చు.

● **రాయితీలివీ:** బిందుసేద్యం పరికరాలు 90 శాతం రాయితీపై రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోంది. మొక్క ప్రైవేటుగా కొంటే రూ.400-500 ఉంటుంది. ప్రభుత్వమే కంపెనీలకు నగదు చెల్లించి.. రైతులకు ఉచితంగా మొక్కలిచ్చేలా చర్యలు చేపట్టింది. దీనికి తోడు సంవత్సరానికి మొక్కలకు ఎరువుల కోసం రూ.11 వేలు, అంతర పంటల కోసం నాలుగేళ్ల పాటు రూ.11 వేలు అందిస్తారు. మొక్క ఒకసారి నాటితే 30-35 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుంది. నాటిన నాలుగేళ్ల వరకు అంతర పంటలుగా కూరగాయలు, ఆకుకూరలు, వేరుసెనగ, మిరప, టమాటా సాగు చేసుకోవచ్చు. నాలుగో ఏట దిగుబడి వస్తుంది.

● **ఆసక్తి చూపుతున్న రైతులు:** పుత్తూరు మండలం తిమ్మరాజు కండ్రిగ గ్రామానికి చెందిన రైతు సుధాకర్ రాజు తనకున్న నాలుగెకరాల్లో మొక్కలు నాటారు. ప్రస్తుతం ఇతర పంటల వల్ల నష్టాలు తప్ప ఆదాయం రావడం లేదని, దీంతో ఆయిల్‌పామ్ వైపు మొగ్గు చూపుతున్నట్లు పేర్కొన్నారు. తడుకు గ్రామంలో సుమారు 10 ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారు. మరికొందరు రైతులు కూడా సుముఖత చూపుతున్నారు. సాగు చేసేందుకు రైతులు ఎవరైనా ముందుకొస్తే స్థానిక ఉద్యానశాఖ అధికారులను సంప్రదిస్తే.. డాక్యుమెంటేషన్ పూర్తి చేసి వారికి మొక్కలు అందజేస్తామని ఉద్యానశాఖ ఏడీ కోటేశ్వరరావు పేర్కొన్నారు.

● **ఆదాయ వ్యయాలు:** ఎకరానికి రూ.40-50 వేల వరకు ఖర్చవుతుంది. 8-10 టన్నుల దిగుబడి వస్తుంది. పామాయిల్ టన్ను ధర ప్రస్తుతం రూ.22,500 వరకు ఉంది. ఎకరానికి రూ.2-2.50 లక్షల వరకు ఆదాయం లభిస్తుంది. ఖర్చులు పోను ఎకరానికి రూ.1.50 లక్షల ఆదాయం పొందొచ్చు.

గొర్రెల్లో కాలిపుండ్ల నివారణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వర్షాలు పడే సమయంలో గొర్రెలు కాలి పుండ్ల వ్యాధితో ఇబ్బందులు పడుతుంటాయి. నడవలేక కుంటుతుంటాయి. ఈ వ్యాధి సూక్ష్మజీవుల కారణంగా వ్యాప్తి చెందుతుంది. చిత్తడి నేలల్లో, వరికోతల తరువాత మంద తిరిగినప్పుడు ఈ లక్షణాలు ఎక్కువగా కనిపిస్తుంటాయి.

● **వ్యాధి లక్షణాలు:** గొర్రెల కాలి గిట్టల మధ్యలో ఎర్రగా కందుతుంది. మేత సరిగా మేయవు. బరువు తగ్గిపోతుంటాయి. ఎర్రగా కందిన భాగం ఉబ్బి చీము పట్టి చెడు వాసన వస్తుంది. వ్యాధి తీవ్రత కారణంగా గిట్టలు ఊడిపోయే ప్రమాదముంది.

● **చికిత్స:** వ్యాధి సోకిన గిట్టలను 10 శాతం మైలతుత్తం ద్రావణంతో కాని, 10 శాతం జింకు సల్ఫేట్ ద్రావణంతో లేదా 5 శాతం ఫార్మలిన్ ద్రావణంతో రోజుకు రెండు దఫాలు శుభ్రం చేయాలి. యాంటీబయాటిక్ ఆయింట్‌మెంట్ 30 రోజులు పూయాలి. పశువైద్యుని సలహా ప్రకారం యాంటీబయాటిక్ మందులు వాడాలి.

● **మంద నుంచి వేరు చేయాలి:** మందలో వ్యాధి లక్షణాలు గమనించిన వెంటనే పశువైద్యున్ని సంప్రదించి చికిత్స అందించాలి. వ్యాధి సోకిన గొర్రెలను మంద నుంచి వేరు చేసి ఇంటి వద్దే ఉంచాలి. మందను చిత్తడి నేలల్లో, నీళ్లు నిలిచే ప్రదేశాల్లో కాకుండా ఎత్తయిన పొడి ప్రదేశాల్లో నిలపాలి.

– భాస్కర్, శ్రీకాళహస్తి
సహాయ సంచాలకులు, పశుసంవర్ధక శాఖ

ప్రశ్న జవాబు

రేణిగుంట, న్యూస్‌టుడే:

ప్రశ్న: వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం, ప్రభుత్వ సహకారం గురించి తెలుపగలరు?
– రైతు యుగంధర్, కరకంబాడి

జవాబు: పురుగు, తెగుళ్లు, గడ్డి మందుల పిచికారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం రాయితీపై రైతు సంఘాలకు డ్రోన్లు ఇస్తోంది. రూ.10 లక్షల డ్రోన్ సెట్ రూ.2 లక్షలకే అందిస్తోంది. డ్రోన్ ద్వారా కేవలం 6 నిమిషాల్లోనే ఎకరా పురుగు మందు పిచికారీ చేయొచ్చు. ఇప్పటికి ఇచ్చినవారు ఎకరాకు రూ.600 తీసుకుంటారు. కావాల్సిన రైతులు మండల వ్యవసాయాధికారి కార్యాలయం లేదా రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించవచ్చు.

– సునీల్‌కుమార్,
మండల వ్యవసాయాధికారి, రేణిగుంట

www.JANAKULA.IN

తగ్గుతున్న దిగుబడులు.. పెరుగుతున్న ధరలు

కిలో టమోటా రూ.30

పుంగనూరు, న్యూస్‌టుడే: సీజన్ ప్రారంభం నుంచి టమాటా ధరలు హెచ్చు తగ్గులతో సాగుతోంది. ఏటా ఏప్రిల్ నుంచి జులై వరకు టమాటా దిగుబడులకు సీజన్. అయితే గడచిన రెండు నెలల్లో ఆశించిన స్థాయిలో ధరలు రాలేదు. పొరుగు, సొంత రాష్ట్రాలోనూ సాగు విస్తీర్ణం పెరగడం, దిగుబడులు ఆశాజనకంగా రావడంతో కిలో టమాటా రూ.6 నుంచి 15ల మధ్యనే ఉంది. మంగళవారం టమాటా ధర కిలో రూ.25 నుంచి రూ.30ల వరకు పలికింది. కేవలం పొరుగు రాష్ట్రాల్లో దిగుబడులు లేకపోవడం, స్థానికంగా దిగుబడులు తగ్గడంతో టమాటా ధరకు రెక్కలొచ్చాయి. వాటికి తోడు జిల్లాలో వాతావరణంలో వచ్చిన మార్పు.. ఊజీ ఈగ తాకిడి ఫలితంగా ధరలు పెరుగుతున్నాయి.

పుంగనూరులో ఎగుమతికి సిద్ధం చేసిన టమాటా పెట్టెలు

జిల్లాలో పది రోజుల కిందట, నేటి ధరల వివరాలు..

మార్కెట్	గత నెల 21న		ప్రస్తుతం	
	టన్నుల్లో	కిలో (రూ)	టన్నుల్లో	కిలో (రూ)
పుంగనూరు	820	12 నుంచి 14	637	25 నుంచి 30
పలమనేరు	475	11 నుంచి 14	350	22 నుంచి 30
వి.కోట	102	12 నుంచి 15	90	20 నుంచి 26

గిట్టుబాటు ధరలే

ఈ రెండు నెలల ధరలతో ప్రస్తుతం ఉన్న ధరలు పోల్చుకుంటే గిట్టుబాటు ధరలే. కాపోతే దిగుబడులు లేకపోవడం, వైరస్ ప్రభావం, గాలుల కారణంగా పూత, పిందె రాలిపోవడంతో ఆదాయం రావడం లేదు. జిల్లాలో పుంగనూరు, పలమనేరు, కుప్పం, పూతలపట్టు నియోజకవర్గాల్లో టమాటా సాగుపై 75 శాతం రైతులు ఆధారపడ్డారు. ప్రకృతి సహకరించకపోవడంతో రైతుకు నష్టాలే ఉంటున్నాయి.

పెట్టుబడులు రావచ్చు

ఈ నెలంతా ఇదే ధరలు ఉంటే పెట్టుబడులు రావచ్చు. దిగుబడులు ఆశాజనకంగా లేవు. వైరస్ తాకిడి ఎక్కువైంది. పూత, పిందె నిలవడం లేదు. పంట నాణ్యత తగ్గడంతో పారబోసే కాయలే ఎక్కువగా ఉంటున్నాయి. - మదన్‌మోహన్‌రెడ్డి, రైతు, చదళ్ల

మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్ కుమార్, పక్కన ఎమ్మెల్సీ, ఎస్పీ

సీఎం పర్యటన విజయవంతం చేయండి

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెండు రోజుల కుప్పం పర్యటనలో ముందస్తు ఏర్పాట్లు చేపట్టి.. విజయవంతం అయ్యేందుకు కృషి చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని, పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజలకు తాగునీరు, వైద్యసేవలు అందుబాటులో ఉంచాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి పర్యటన విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎస్పీ మణికంఠ, జేసీ విద్యాధరి, తితిదే పాలకవర్గ సభ్యుడు శాంతారామ్ పాల్గొన్నారు.

జిల్లాకు చేరిన యూరియా

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: ఖరీఫ్ పంటల సాగు అవసరాల నిమిత్తం మంగళవారం జిల్లాకు 200 టన్నుల యూరియా చేరింది. ప్రస్తుతం జిల్లాలో 2,200 టన్నుల యూరియా నిల్వ ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీకృష్ణ తెలిపారు.

డిప్యూటీ ఈవోగా బాధ్యతల స్వీకరణ

సాగర్‌బాబు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ డిప్యూటీ ఈవోగా కేవీ సాగర్‌బాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు జిల్లా శ్రీమాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవోగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

ఆరు సహకార సంఘాలకు పీఐసీల నియామకం

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని ఆరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నూతన అఫీషియల్ పర్సన్ ఇన్‌ఛార్జి కమిటీ(పీఐసీ)లను నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. పులిచెర్ల, నింద్ర, సదుం, అరగొండ, చిట్టమూరు, చిన్నగొట్టిగల్లు సహకార సంఘాలకు పీఐసీలను నియమించారు.

నూజివీడులోనే శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ పీయూసీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లకు చెందిన పీయూసీ తరగతులను నూజివీడు క్యాంపస్‌లోనే నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఇక్కడి క్యాంపస్‌లో వసతిగృహాలు, తరగతి గదులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సంద్ర అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పలు వసతిగృహాలను యుద్ధప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు. గతంలో ఇక్కడ ఉన్న శ్రీకాకుళం ఇంజినీరింగ్ విభాగాన్ని శ్రీకాకుళం క్యాంపస్‌కు తరలించేందుకు నిర్ణయించారు. 2, 3 తేదీల్లో శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు, 4, 5 తేదీల్లో ఒంగోలు క్యాంపస్ విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియను నూజివీడులోనే నిర్వహిస్తారు. గైర్హాజరైన విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని రెండో కౌన్సెలింగ్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే జులై 14 నుంచి తరగతులు ప్రారంభిస్తామని రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ ప్రకటించారు.

సార్వత్రిక పాఠశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



మాట్లాడుతున్న ఏపీ సార్వత్రిక విద్యా పీఠం రాష్ట్ర సమన్వయకర్త నరసింహారావు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ఏపీ సార్వత్రిక విద్యాపీఠం పరిధిలోని పాఠశాలల్లో పదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యాపీఠం రాష్ట్ర సమన్వయకర్త నరసింహారావు తెలిపారు. స్థానిక జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లాలోని అధ్యయన కేంద్రాల సమన్వయకర్తలకు మంగళవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సార్వత్రిక విద్యాపీఠం జిల్లా ఇన్‌ఛార్జి కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, జిల్లాలోని అధ్యయన కేంద్రాల కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ ఐదో సెమిస్టర్ ఇన్‌స్టంట్ పరీక్షలు వాయిదా

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ పరిధిలో డిగ్రీ ఐదో సెమిస్టర్ ఇన్‌స్టంట్ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు వర్సిటీ పరీక్షల విభాగం నియంత్రణాధికారి రాజమాణిక్యం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ప్రారంభం కావాల్సిన పరీక్షలు జులై 7 నుంచి జరుగుతాయని, వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ చూడాలన్నారు.

1.63 లక్షల టన్నుల తోతాపురి కొనుగోలు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలోని గుజ్జు పరిశ్రమలు, ర్యాంపుల వద్ద తోతాపురి మామిడి కాయల ట్రాక్టర్లు, లారీలు బారులు తీరుతున్నాయి. గత నెల 8వ తేదీ నుంచి గుజ్జు పరిశ్రమలు తోతాపురి కాయల కొనుగోలు ప్రారంభించాయి. ఇప్పటి వరకు 32 గుజ్జు పరిశ్రమలు 1,17,869 టన్నుల తోతాపురి మామిడిని 16,315 మంది రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన రెడ్డి తెలిపారు. 31 ర్యాంపుల నిర్వాహకులు 8973 మంది రైతుల నుంచి 45,202 టన్నుల మామిడి కొనుగోలు చేశారన్నారు. ఇప్పటివరకు పరిశ్రమలు, ర్యాంపులు 25,288 మంది రైతుల నుంచి 1,63,071 టన్నుల కాయలను కొనుగోలు చేశాయన్నారు. ప్రస్తుతానికి జిల్లాలో 50-55 శాతం తోతాపురి మామిడి కోతలు పూర్తయ్యాయని చెప్పారు. జిల్లాలోని ర్యాంపుల నుంచి మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు తోతాపురి మామిడి ఎగుమతులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు.

ఛాంబర్లు ఖాళీ లేవంటూ సాకులు

రైతులను ముప్పుతిప్పలు పెడుతున్న గుజ్జు పరిశ్రమలు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలో ఈ యేడు గుజ్జు పరిశ్రమలు, ర్యాంపుల నిర్వాహకులు మామిడి రైతులను ముప్పుతిప్పలకు గురిచేస్తున్నాయి. మూడు రోజులుగా తమ వద్ద ఛాంబర్లు ఖాళీగా లేవంటూ అన్‌లోడింగ్‌లో తీవ్ర జాప్యం ప్రదర్శిస్తున్నాయి. కొన్ని గుజ్జు పరిశ్రమలు మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. విస్తారంగా సాగయ్యే తోతాపురి మామిడికి గిట్టుబాటు ధర కానరాలేదు. రైతులను ఆదుకోవాల్సిన గుజ్జు పరిశ్రమలు ఇదే అదునుగా పిప్పి పిండిచేస్తున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర ఎక్కడా అమలు కాకపోగా.. టన్ను రూ.5-6వేలకు కొనుగోలు చేస్తున్నారు. మరోవైపు అన్ లోడింగ్‌కు 3-4 రోజులు పడుతుండడంతో రైతులు ఆవేదనకు గురవుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ కొరవడడమే ఇందుకు కారణమని రైతులు ఆరోపిస్తున్నారు.

ధర లేదని మామిడి చెట్ల నరికివేత

తవణంపల్లె, న్యూస్‌టుడే: మామిడికి మద్దతు ధర దక్కకపోవడంతో ఆవేదనతో ఓ రైతు తన పొలంలోని మామిడి చెట్లను నరికేశారు. సరకల్లు గ్రామానికి చెందిన రైతు రమేష్ తన 1.5 ఎకరాల పొలంలో సుమారు 40 ఏళ్లుగా మామిడి చెట్లు పెంచుతున్నారు. ఏటా మామిడి విక్రయిస్తారు. ఈ ఏడాది కిలో కేవలం రూ.2.50కు అడగడంతో ఆవేదన చెందారు. భవిష్యత్తులోనూ మామిడికి గిట్టుబాటు ధర రాదనే బాధతో పొలంలోని 50 చెట్లను నరికేశారు. రైతు రమేష్‌బాబుతో ‘న్యూస్‌టుడే’ మాట్లాడగా.. ఏడాదికి ఒకసారి వచ్చే పంటకు గిట్టుబాటు ధర లేకపోవడం.. దానిని విక్రయించడానికి అవస్థలు పడటం బాధగా ఉందని.. అందుకే మామిడి చెట్లను తొలగించినట్లు వాపోయారు.

గోదాము చేరిన నియంత్రికలు

చిత్తూరు(మిట్టూరు): చిత్తూరులోని విద్యుత్తు శాఖ జిల్లా గోదాముకు మంగళవారం 100కేవీ నియంత్రికలు 12 చేరాయి. ప్రస్తుతం గోదాములో నియంత్రికలు, వైర్లు, అనుబంధ పరికరాల కొరత లేదని.. అవసరమైన మేరకు అందుబాటులో ఉన్నాయని జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు.

పలమనేరులో నీటి సరఫరా బంద్

పలమనేరు, న్యూస్‌టుడే: డిమాండ్ల సాధన కోసం మున్సిపల్ కార్మికులు చేపడుతున్న సమ్మెలో భాగంగా పట్టణ ప్రజలకు తాగునీటి సరఫరా ఆపేశారు. సోమవారం నుంచి మంగళవారం వరకు రెండు రోజులపాటు నీటి సరఫరా ఆగిపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు. అలాగే వీధి దీపాలను కూడా వెలిగించకుండా తమ నిరసన తెలిపారు. తమ డిమాండ్లను వెంటనే పరిశీలించాలని వారు కోరారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజ, చిన్ని, శ్రీనివాసులు, మునస్వామి పాల్గొన్నారు.

నిరసనలో పాల్గొన్న కార్మికులు

కొనసాగిన పొరుగు సేవల కార్మికుల నిరసన

చిత్తూరు నగరం: తమ సమస్యల్ని పరిష్కరించాలని నగరపాలక కార్యాలయం ఎదుట పొరుగు సేవల కార్మికుల నిరసన మంగళవారం కొనసాగింది. ఏపీ మున్సిపల్ ఇంజినీరింగ్ టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గంజి రామ్మూర్తి మాట్లాడుతూ 12వ పీఆర్సీ ప్రకారం పొరుగు సేవల కార్మికులకు జీతాలను పెంచాలని కోరారు. ప్రభుత్వం స్పందించాలని.. లేకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్తామని హెచ్చరించారు. సంఘం నాయకులు శరవణ, శివ కుమార్, శివప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల బస్సు, ద్విచక్ర వాహనం ఢీ

వ్యక్తికి తీవ్రగాయాలు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మదనపల్లెకు చెందిన ఓ ప్రైవేటు పాఠశాల బస్సు సోమవారం సాయంత్రం పుంగనూరు మండలం చంద్రమాకుపల్లె సమీపంలో ఓ ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల మేరకు.. మదనపల్లెలోని ఓ ప్రైవేటు పాఠశాల బస్సు సోమవారం సాయంత్రం చంద్రమాకులపల్లె సమీపంలోని రేగడకాలవ వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మదనపల్లె మండలం పోతబోలుకు చెందిన గంగాద్రిని ఢీకొంది. ఈ ప్రమాదంలో గంగాద్రి తీవ్రంగా గాయపడ్డారు. భార్య మంజుల ఫిర్యాదు మేరకు హెడ్‌కానిస్టేబుల్ జనార్ధన్ మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థిని ఢీకొన్న పాఠశాల బస్సు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పాఠశాలకు వెళ్తున్న బాలుడిని పెద్దపంజాణికి చెందిన ఓ స్కూల్ బస్సు ఢీ కొనడంతో విద్యార్థికి తీవ్రగాయాలైన ఘటన కొత్తయిండ్లు మున్సిపల్ ఉన్నత పాఠశాల గేటు వద్ద మంగళవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు... మున్సిపల్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న జెట్టిగుండ్లపల్లెకు చెందిన అరుణ్‌కుమార్ పాఠశాల నుంచి వస్తుండగా బస్సు ఢీకొంది. ప్రమాదంలో విద్యార్థి తీవ్రంగా గాయపడటంతో ఉపాధ్యాయులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మదనపల్లెకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మార్గంలో వేగ నిరోధకాలు లేకపోవడంతోనే ప్రమాదం జరిగిందని.. వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)	
బ్రాయిలర్ (రైతు ధర)	93
రిటైల్	115
లేయర్	115
బ్రాయిలర్	167
బ్రాయిలర్ స్కిన్ లెస్	190
లేయర్ మాంసం	195

పార్టీ విధేయులకే అవకాశమివ్వండి.. అవకాశవాదులకు కాదు

సంస్థాగత కమిటీల ఎన్నికపై అభ్యంతరం.. ఆపై రాజీ

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: పార్టీ విధేయులకే కమిటీల్లో అవకాశం కల్పించాలని, అవకాశవాదులకు కాదని తెదేపా నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తెదేపా జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ అధ్యక్షతన ఆ పార్టీ చిత్తూరు నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సంస్థాగత కమిటీల ఎంపికపై పలువురు నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు ఇబ్బందులు ఎదుర్కొని పార్టీ జెండా మోసిన వారుండగా, పనులు చక్కబెట్టుకునేందుకు పార్టీలు మార్చిన వారికి కమిటీల్లో ప్రాధాన్యతనిస్తే కుదరదని పట్టుబట్టారు. దీంతో కాసేపు సమావేశం రసాభాసగా మారింది. జోక్యం చేసుకున్న ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు నాయకుల మధ్య రాజీ కుదిర్చారు. నేతలు సి.ఆర్.రాజన్, హేమలత, సునీల్‌కుమార్, రాంప్రసాద్‌రెడ్డి, శ్రీధర్‌వర్మ, గిరినాయుడు, రాజసింహులు, చంద్రప్రకాష్, ఎ.ఎస్.మనోహర్, సురేంద్రకుమార్, బాలాజీ, కోదండయాదవ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగన్మోహన్, పక్కన ఎంపీ దగ్గుమళ్ల, నాయకులు

గంజాయి పీలుస్తూ.. డ్రోన్ కెమెరాకు చిక్కి..

పాత భవనంలో ఉన్న యువకులు

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు-తిరుపతి మార్గంలోని హోటల్ గ్రాండ్ రిడ్జ్ సమీపంలోని ఓ పాత భవనంలో గంజాయి పీలుస్తూ నలుగురు యువకులను పోలీసుల డ్రోన్ కెమెరాలు గుర్తించాయి. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు గంజాయి స్థావరాలపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా నిఘా పెట్టారు. పాత భవనంలో నలుగురు యువకులు అనుమానాస్పదంగా కనిపించడంతో అప్రమత్తమైన ఈగల్ టీం అక్కడకు చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. గంజాయి పీలుస్తున్నట్లు గుర్తించి తిరుచానూరు పోలీసు స్టేషన్‌కు అప్పగించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా చూడాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఇనుప కంచె తయారీ పరిశ్రమలో అగ్ని ప్రమాదం

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: వెదురుకుప్పం మండలం అగ్గిచేనుపల్లె సమీపంలో ఎస్‌హెచ్ ఎంటర్‌ప్రైజెస్ పేరిట ఉన్న ఇనుప కంచె తయారీ పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంలో రూ.లక్షల్లో ఆస్తికి నష్టం వాటిల్లింది. గ్రామస్థుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన సుధాకరరెడ్డి గ్రామ సమీపంలో ఇనుప కంచె, స్పాంజ్‌ల తయారీ పరిశ్రమ నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి పనులు ముగించుకొని పరిశ్రమకు తాళం వేసి అందరూ గ్రామంలోకి వెళ్లారు. అర్ధరాత్రి దాటాక పరిశ్రమ నుంచి దట్టమైన పొగతో కూడిన మంటలు ఎగసి పడటంతో గ్రామస్థులంతా అక్కడికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మంటలను అదుపు చేసేలోపే సామగ్రి కాలిపోయింది. మంటల ధాటికి సరకు రవాణా వాహనం సైతం పాక్షికంగా దగ్ధమైంది.

ప్రాణం తీసిన వివాహేతర సంబంధం

కుటుంబ సభ్యులతో కలిసి భార్యను చంపిన భర్త

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: వివాహేతర సంబంధానికి అడ్డొస్తోందని కట్టుకున్న భార్యను కుటుంబ సభ్యులతో కలిసి కడతేర్చాడో భర్త. ఈ హత్యకు నిందితుడి అమ్మమ్మ, తల్లి, చెల్లెలు సహకరించారు. రాయచోటి డీఎస్పీ కృష్ణ మనోహర్ కథనం మేరకు.. చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలం మంగపల్లెకు చెందిన శంకర్‌రెడ్డి కుమార్తె ఇందుజ(30)తో పీలేరు మండలం కాకులారంపల్లె పంచాయతీ బందార్లపల్లెకు చెందిన శంకర్‌రెడ్డి కుమారుడు విజయ్‌శేఖర్‌రెడ్డితో ఆరేళ్ల కిందట వివాహం జరిపించారు. వీరి వైవాహిక జీవితం కొంతకాలం పాటు సజావుగా సాగింది. ఈ దంపతులకు రుషిత(4), చార్విక్(5) సంతానం. ఈ క్రమంలో విజయ్‌శేఖర్‌రెడ్డి మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. దీంతో కుటుంబ కలహాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో భార్య ఇందుజ అడ్డు తొలగించుకుంటే తమ వివాహేతర బంధం కొనసాగించవచ్చని భావించి పథకం వేశారు.

మృతదేహాన్ని బావిలో పడేసి.. మళ్లీ ఇంటికి తెచ్చి.. శనివారం రాత్రి ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్న గంగ జాతరకు గ్రామస్థులంతా వెళ్లారు. గ్రామంలో జన సంచారం లేకపోవడంతో విజయ్‌శేఖర్‌రెడ్డి, ఇతని అమ్మమ్మ అమ్మణ్ణమ్మ, తల్లి శాంతమ్మ, అక్క సునంద, వివాహేతర సంబంధం కొనసాగిస్తున్న మహిళ అందరూ కలిసి భార్య ఇందుజను కొట్టి గొంతు నులిమి చంపేశారు. అనంతరం సమీపంలోని వ్యవసాయ బావిలో పడేసి ఆత్మహత్యగా చిత్రీకరించాలని యత్నించాడు. ఇతని తల్లి శాంతమ్మ సలహా మేరకు బావిలోంచి మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చి పడక గదిలో పడుకోబెట్టారు. నిద్రలోనే మృతి చెందిందని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. విషయం తెలుసుకుని ఇందుజ తల్లిదండ్రులు, బంధువులు పీలేరుకు చేరుకున్నారు. అల్లుడే తమ బిడ్డను చంపాడని తల్లి జీవన జ్యోతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పీలేరు ఎస్ఐ లోకేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను అరెస్టు చేసి రిమాండుకు పంపామని డీఎస్పీ వివరించారు.

నిందితులను అరెస్టు చూపుతున్న పోలీసులు

EENADU Classifieds
PERSONAL CLASSIFIEDS
CHANGE OF NAME
I, Gali Sreenivasulu (Old Name), S/o Gali Lakshmaiah, R/o Door No: 18-1-46N, K.T Road, Prashanth Nagar, Tirupati Urban Mandal, Tirupati District - 517501, Andhrapradesh. I Changed my Name to GALI SRINIVASULU. Henceforth, I will be known as Gali Srinivasulu.
I, ENAMMALA PRASAD, residing at D.No: 19-12-571, Bairagipatteda, Tirupati Urban, Tirupati District, Andhra Pradesh. I hereby declare that previously my daughter name was E HIMASREE (Old Name). Henceforth be known as ENAMMALA HASNI (New Name), D/o Enammala Prasad.
REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
JOBS
9640003789
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
80085 13290
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనపై 5% GST వర్తించును
గమనిక

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

ఉపాధ్యాయులకు సత్కారం

పూతలపట్టు, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో మండలం పరిధిలో పని చేస్తున్న వారు ఇతర ప్రాంతాలకు వెళ్లగా, వారి స్థానంలో వచ్చిన వారికి స్థానిక ఎంఆర్సీ కార్యాలయంలో మంగళవారం యూటీఎఫ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరిగింది. యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షుడు రెడ్డప్పనాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్పీ బాషా, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉద్యోగ మేళా

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: స్థానిక విజ్ఞానసుధ డిగ్రీ కళాశాలలో బుధవారం ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్ తెలిపారు. ప్రముఖ కంపెనీల ప్రతినిధులు ఈ జాబ్ మేళాకు హాజరవుతున్నారని చెప్పారు. డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) చిత్తూరు నగరం: 80085 74598 నగరి: 9866112017 గంగాధరనెల్లూరు: 80085 74605 పూతలపట్టు: 9505557466

పెనుమూరు, న్యూస్‌టుడే:

సమస్య: స్థానిక సాయినగర్ ప్రధాన వీధిలోని మురుగు కాలువ పిచ్చిమొక్కలతో నిండి అధ్వానంగా మారింది. అధికారులు స్పందించి బాగు చేయాలి. **-స్థానికులు**

సమాధానం: కాలువను పరిశీలించి వెంటనే బాగు చేయిస్తాం. **-ప్రభు కిరణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి**

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే:

సమస్య: మొగిలీశ్వరస్వామి ఆలయానికి వెళ్లే మార్గంలోని రహదారిపై క్రాస్ మార్కుల సూచిక ఏర్పాటు చేసిన సూచిక బోర్డుకు తీగలు అల్లుకున్నాయి. బోర్డు కనిపించక వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. **-సురేంద్ర, వాహనదారుడు**

సమాధానం: తీగలు తొలగింపజేసి సమస్య పరిష్కరిస్తాం. **-శ్రీనివాసులు, సీఐ**

విజయపురం, న్యూస్‌టుడే: సమస్య: గంగమాంబాపురం దళితవాడలో సీసీ రోడ్డు ఎగుడుదిగుడుగా ఉంది. వీధి దీపాలు వెలగడం లేదు. **-గ్రామస్థులు**

సమాధానం: సమస్యను వెంటనే పరిష్కరిస్తాం. **- దుష్యంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి**

గణనాథుడి సేవలో తితిదే అదనపు ఈవో

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామిని తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి కుటుంబ సభ్యులతో కలసి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ మర్యాదల ప్రకారం ఈవో పెంచల కిషోర్, అర్చకులు రాజగోపురం వద్ద స్వాగతం పలికి దర్శనం చేయించారు. డిప్యూటీ ఈవో సాగర్‌బాబు, సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు ఉన్నారు.

వెంకయ్యచౌదరికి జ్ఞాపిక అందిస్తున్న ఈవో పెంచల కిషోర్

వరసిద్ధుడి సేవలో ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామిని మంగళవారం రాత్రి కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు(పంతం నానాజీ) కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈవో పెంచల కిషోర్, అర్చకులు వారికి రాజగోపురం వద్ద స్వాగతం పలికి దర్శనం చేయించారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

పుత్తూరు, న్యూస్‌టుడే: మహిళల ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. పుత్తూరు మున్సిపాలిటీలోని ఆర్పీలు, టీఎల్ఎఫ్ ఆర్పీ, బీసీలకు, సీవోలకు మంగళవారం ట్యాబ్‌లు అందజేశారు. మున్సిపల్ కమిషనర్ మంజునాథ్‌గౌడ్, పద్మశాలి, వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్లు గంజి మాధవయ్య, షణ్ముగరెడ్డి, పుత్తూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ డీఎస్ గణేష్, పుత్తూరు పట్టణ తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గాలి జీవరత్నంనాయుడు, నాయకులు పాల్గొన్నారు. ❖ మున్సిపాలిటీలోని 22వ వార్డులో పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం చెర్లోపల్లిలోని ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్నారు.

ట్యాబ్‌లు అందుకున్న వారితో ఆర్పీలతో ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

ఘనంగా ద్రౌపదీదేవి కల్యాణం

కార్వేటినగరం, న్యూస్‌టుడే: స్థానిక ద్రౌపది సమేత ధర్మరాజుల ఆలయంలో మహాభారత ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి అమ్మవారి కల్యాణోత్సవాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి గ్రామవీధుల్లో ఊరేగించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రవియాదవ్, కార్యదర్శి గౌతంవర్మ, ఉపాధ్యక్షుడు రవిరెడ్డి పాల్గొన్నారు.

మహిళల ముందడుగు

• కుటుంబానికి చేదోడుగా

• స్వయం ఉపాధిలో రాణిస్తున్న గృహిణులు

గుడిపాల, న్యూస్‌టుడే: నేటి తరం గృహిణులు ఇంటి పనులకే పరిమితం కాకుండా ఆత్మవిశ్వాసంతో ఆర్థిక స్వావలంబన సాధిస్తున్నారు. ప్రస్తుతం పెరుగుతున్న నిత్యావసర ధరలు, చాలీచాలని ఆదాయంతో కుటుంబాన్ని ముందుకు నడిపించడం సామాన్య ప్రజలకు తలకు మించిన భారంగా మారుతోంది. ఇంటి భారాన్ని భర్తపైనే మోపకుండా తమవంతు సహకారాన్ని అందిస్తున్నారు గృహిణులు. స్వయం ఉపాధిలో శిక్షణ తీసుకుని కుటుంబానికి చేదోడుగా నిలుస్తున్నారు మండలానికి చెందిన కొందరు మహిళలు.

జ్యోతి.. దర్జీ వృత్తిలో దర్జాగా

అడవితిప్ప గ్రామానికి చెందిన జ్యోతి సత్యదేవి మహిళా మండలి స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా ఉన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో డీఆర్డీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు శిక్షణలో తర్ఫీదు పొందారు. వారి ద్వారానే రాయితీతో కుట్టు యంత్రం తీసుకున్నారు. ఇంటి పనులు చూసుకుంటూ తీరిక సమయంలో దుస్తులు కుట్టి నెలకు రూ.8 వేల వరకు సంపాదిస్తున్నారు. భర్తకు చేదోడుగా ఉంటూ పిల్లల్ని ఉన్నతంగా చదివిస్తున్నారు. గ్రామంలోని ఔత్సాహిక మహిళలకు కుట్టు శిక్షణలో తర్ఫీదునిస్తూ ఉపాధి కల్పిస్తున్నారు.

వ్యాపారంలో రుక్మిణి

చిత్తపార గ్రామానికి చెందిన రుక్మిణి శ్రీవల్లి స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిగా ఉన్నారు. తమకున్న కొద్దిపాటి పొలంలో ఆకు కూరలు, కాయగూరలను సాగు చేస్తున్నారు. పంటలను సాగు చేయడానికి కావాల్సిన పెట్టుబడిని బ్యాంక్ లింకేజీ ద్వారా రూ.1.50 లక్షలు తీసుకున్నారు. సేంద్రియ ఎరువులతో పంటలు పండించి మండలంలో జరిగే సంతల్లో విక్రయిస్తున్నారు. తద్వారా వచ్చే ఆదాయంతో కొంత పొదుపు చేసి కుటుంబ అభివృద్ధిలో తనవంతు చేయూత నందిస్తున్నారు.

అగరబత్తీల తయారీలో అనసూయ

మండిశ్రేష్టి పురం గ్రామానికి చెందిన అనసూయ అగరబత్తీ తయారీ వ్యాపారంలో రాణిస్తున్నారు. ఓంశక్తి స్వయం సహాయ సంఘంలో సభ్యురాలిగా కొనసాగుతున్నారు. బట్టలకు చేతులతో చేస్తుంటే కూలీ గిట్టేది కాదు. స్వయం ఉపాధి రావడంతో సంకల్పంతో బ్యాంకు లింకేజీ ద్వారా రూ.1.80 లక్షలు, సంఘంలోని పొదుపు ద్వారా కొంత మొత్తాన్ని సమకూర్చుకుని అగరబత్తీల తయారీకి కావాల్సిన యంత్రాలు, ముడిసరుకులను కొనుగోలు చేసుకుని గ్రామంలోని ఇంటి వద్దే వ్యాపారం ప్రారంభించారు. ఖర్చులు పోనూ నెలకు రూ.పది వేల వరకు సంపాదిస్తూ ఇల్లు నిర్మించుకున్నట్లు చెబుతున్నారు.

పారిశుద్ధ్య పనులు

స్పందనకు వందనం

పాలసముద్రం, న్యూస్‌టుడే: శ్రీకావేరిరాజపురం పంచాయతీ సీఎం కండ్రిగ గ్రామంలోని మురుగునీటి కాలువలో అధ్వానంగా పేరుకుపోయిన మురుగును ఎట్టకేలకు తొలగించారు. 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షికన ఈనాడులో ప్రచురించిన వార్తకు స్పందించిన ఎంపీడీవో సతీష్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల సహాయంతో మురుగును తొలగించి, బ్లీచింగ్ చేయించారు.

పిచ్చిమొక్కల తొలగింపు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలోని శవపరీక్ష గది వద్ద ఉన్న పిచ్చిమొక్కలను మంగళవారం తొలగించారు. ఇటీవల ఈనాడులో వార్త ప్రచురితమైంది. స్పందించిన వైద్యాధికారిణి శిరీష, పంచాయతీరాజ్ అధికారులు సమస్య పరిష్కరించారు.



అమ్మవారికి హారతిస్తున్న సీకే లావణ్య

వైభవంగా గుండాలమ్మ జాతర

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: చిత్తూరు నగరం టాప్‌లేన్ అశోకపురంలో గుండాలమ్మ జాతర మంగళవారం వైభవంగా ప్రారంభమైంది. మాజీ ఎమ్మెల్యే సీకేబాబు సతీమణి సీకే లావణ్య అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి అంబలి, మహా కుంభ నైవేద్యాన్ని సమర్పించారు.

తాగునీటి సరఫరా పనులకు ఆర్థికసాయం

చిత్తూరు(టౌన్), న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యార్థుల తాగునీటి అవసరాల్ని తీర్చేందుకు మాజీ కౌన్సిలర్ పార్థసారథినాయుడు మంగళవారం రూ.15 వేల విరాళం అందించారు. నగరంలోని వరదప్పనాయుడు నగరపాలక పాఠశాలలో నీటి కుళాయిలు విరిగిపోయాయి. ట్యాంకు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమస్యను తెలుసుకున్న ఆయన స్పందించి, నీటి సరఫరా అవసరమైన పనుల నిమిత్తం ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతికి నగదును అందజేశారు. ఉపాధ్యాయులు నిరంజన్, కళావతి తదితరులు ఉన్నారు.

నగదు అందిస్తున్న పార్థసారథినాయుడు

న్యాయవాదులతో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర

రాజీ అయ్యే కేసులు పరిష్కారమయ్యేలా చూడండి

పుత్తూరు, న్యూస్‌టుడే: రాజీ అయ్యే కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కారం అయ్యేలా చూడాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర పేర్కొన్నారు. పుత్తూరు సబ్‌కోర్టులో మంగళవారం న్యాయవాదులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జులై 5వ తేదీన పుత్తూరు సబ్‌కోర్టు ఆవరణలో జాతీయ లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పుత్తూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జానకి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి రమ్యసాయి, పుత్తూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గాలి సురేష్‌బాబు, న్యాయవాదులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

చిత్తూరు(జిల్లా పంచాయతీ), తవణంపల్లె, న్యూస్‌టుడే: పూతలపట్టు నియోజకవర్గ పరిధిలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పలువురి చికిత్స కోసం ఎమ్మెల్యే మురళీమోహన్ సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. మంగళవారం స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని కార్యాలయంలో ఆయన తవణంపల్లె మండలం కారకాంపల్లెకు చెందిన పునీతతేజకు రూ.82,096, పూతలపట్టుకు చెందిన లోకనాథ్‌గుప్తాకు రూ.1,46,260, బంగారుపాళ్యం మండలం తుంబకుప్పం గ్రామానికి చెందిన రాణికి రూ.31,084 చొప్పున మొత్తం రూ.2,59,440 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

బాధితులకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

www.JANAKULA.IN

విలీన పాఠశాలకు పిల్లల్ని పంపం

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తమ పిల్లల్ని విలీన పాఠశాలకు పంపమని అనంతాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు మంగళవారం నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ విద్యాశాఖాధికారులు అనంతాపురం ప్రాథమిక పాఠశాలను బీఎన్ఆర్‌పేట జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం అన్యాయమన్నారు. తమ పాఠశాలలో 24 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. తమ గ్రామం నుంచి చిత్తూరు-తిరుత్తణి రహదారి దాటి బీఎన్ఆర్‌పేట ఉన్నత పాఠశాల ఉందన్నారు. విలీన పాఠశాల తమకొద్దని, తమ అభ్యర్థనపై విద్యాశాఖాధికారులు స్పందించకుంటే తమ పిల్లల్ని బడికి పంపమని వారు స్పష్టం చేశారు.

నిరసన తెలుపుతున్న పిల్లలు, తల్లిదండ్రులు

భిక్షాటన పదం తొలగింపు హర్షణీయం

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: దాసరి కుల ధ్రువీకరణ పత్రంలో భిక్షాటన పదాన్ని ప్రభుత్వం తొలగించడం హర్షణీయమని దాసరి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రవి అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆయన మాట్లాడారు.

బాలికలు చట్టాలు తెలుసుకోవాలి

నగరి, న్యూస్‌టుడే: బాలికలు చట్టాల గురించి తప్పక తెలుసుకోవాలని సీఐ విక్రమ్ తెలిపారు. నగరి జడ్పీ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు పార్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మా ఊళ్లో ఇంతే! నవ్వుకోకండంతే..!

■ నాలుగు దిక్కులా.. నాలుగు విధాలుగా

నగరి, న్యూస్‌టుడే: పట్టణ లాండ్ మార్కు ఏమిటని ఎవరిని అడిగినా టక్కున చెబుతారు టవర్‌క్లాక్ అని. బస్టాండ్ వద్ద నాగలాపురం, తిరుపతి, చెన్నై, చిత్తూరు వెళ్లే.. నాలుగు రోడ్లు కలిసే చోట కనిపించే ఈ టవర్ క్లాక్ 1965లో పంచాయతీ సమయంలో ఏర్పాటు చేశారు. నాటి నుంచి నేటి వరకు దీన్ని పట్టణంలో ఓ ప్రత్యేక చిహ్నంగా చూస్తారు.

అప్పట్లో అమెరికా అధ్యక్షుడిగా ఉన్న జాన్ కెనడీ చిత్రపటం ఈ టవర్ క్లాక్‌లో ఉంటుంది. నగరి పట్టణం మారినా, ఈ టవర్ క్లాక్ మాత్రం లాండ్‌మార్కుగా మిగిలిపోయింది. యంత్ర పరికరాలతో నడిచే రోజుల్లో ఈ టవర్ క్లాక్‌లో నాలుగు దిక్కులా ఒకే సమయాన్ని సూచించేది. పాత పరికరం మరమ్మతుకు గురికావడంతో, గతేడాది ప్రస్తుత ఆధునిక సాంకేతికతతో డిజిటల్ సమయం సూచించేలా రూపొందించారు. ఆ డిజిటల్ సమయం నాలుగు దిక్కులా.. నాలుగు విధాలుగా సమయం సూచిస్తోంది.

క్లాక్‌లో తూర్పు, ఉత్తరం వైపు చూపుతున్న భిన్న సమయాలు

● అంతర్జాతీయ విమానాశ్రయాల్లో వివిధ దేశాల కాలమానం ప్రకారం సమయం సూచించేలా నడిచే గడియారాలు ఉన్నట్లు, ఈ క్లాక్‌లో నాలుగు వైపులా భిన్నమైన సమయం సూచిస్తుంది. ఏది నిజమైన సమయమో అర్థం కాక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ప్రతి గంటకు గంటలు మోగే పరికరాన్ని సైతం ఇందులో అమర్చారు. అది సమయానికి ముందు 15 నిమిషాల తేడాతో మోగుతుండటం విశేషం. ఇది సరైన సమయాన్ని సూచించేలా సరిచేయాల్సిన అవసరం ఉంది. లేదంటే నిత్యం ఈ సమయం చూసి ప్రజలు నవ్వుకోవడమే మిగిలింది.

డాక్టర్ శ్రీనివాసులురెడ్డి సేవలు అభినందనీయం

పుత్తూరు, న్యూస్‌టుడే: డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి సేవలు అభినందనీయమని కేకేసీ హోమియో వైద్య కళాశాల ఛైర్మన్ కుప్పయ్యశెట్టి పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ శ్రీనివాసులు రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేకు కోశారు. కేకేసీ హోమియో కళాశాల వైస్ ఛైర్మన్ నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.

సుపరిపాలనను విజయవంతం చేయండి

జీడీనెల్లూరు, న్యూస్‌టుడే బృందం: కూటమి ప్రభుత్వం అమలుచేసే సుపరిపాలన కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు సమష్టి కృషితో విజయవంతం చేయాలని తెదేపా నాయకులు అన్నారు. ఈ విషయమై నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించారు.

ప్రజల అభీష్టం మేరకే చర్యలు

వెదురుకుప్పం: ప్రభుత్వం చేపట్టే ఏ పనైనా ప్రజల అభీష్టం మేరకే నిర్వహించేలా అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యుగంధర్ తెలిపారు. మంగళవారం యనమలమంద కాలనీలో విద్యార్థులు పాఠశాల స్థాయి తగ్గింపును వ్యతిరేకిస్తూ కొనసాగిస్తున్న నిరసనను ఆయన తహసీల్దారు బాబు, విద్యాశాఖాధికారి దామోధరంతో కలసి పరిశీలించారు. పాఠశాల విషయంలో అధికారులు పునరాలోచించి విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన అన్నారు.

పతకాల ధీరులు

జాతీయ, రాష్ట్ర స్థాయిలో సత్తా

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: సాఫ్ట్‌బాల్.. పేరులో సున్నితంగా ఉన్నా.. ఈ ఆట ఎంతో కఠినం. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఈ విద్యార్థులు.. ఈ క్రీడలో అనేక గాయాల్ని ఎదుర్కొని మెలకువల్ని నేర్చుకున్నారు. ఐరాలలోని బాలుర వసతి గృహంలో చదువుతున్న వీరు.. వసతి గృహ సంక్షేమ అధికారి సురేష్ ప్రోత్సాహంతో ప్రతిరోజూ సాధన చేశారు. అంకిత భావంతో కృషి చేస్తే సాధించనిదంటూ ఏదీ ఉండదని నిరూపించారు.

బాస్కెట్‌బాల్‌లో మేటిగా..

చిత్తూరు నగరానికి చెందిన స్నేహ పదోతరగతి విద్యార్థిని. బాస్కెట్‌బాల్ క్రీడలో రెండేళ్లుగా సాధన చేస్తోంది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గతేడాది పాలకొల్లులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. చెన్నైలో జరిగిన 68వ జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహించింది. జాతీయ పోటీల్లో పతక సాధనే తన లక్ష్యమంటోంది.

➡ సాధనతో మెరుగ్గా..

జీడీనెల్లూరు మండలం పాత వెంకటాపురం గ్రామానికి చెందిన ప్రకాష్ పదోతరగతి విద్యార్థి. క్రీడలంటే ఇష్టం. ఖోఖో, సాఫ్ట్‌బాల్‌లో మూడేళ్లుగా సాధన చేస్తున్నాడు. శిక్షకుల సూచనలతో ఆటతీరును మెరుగుపరచుకున్న ఇతను గతేడాది సాఫ్ట్‌బాల్ సబ్ జూనియర్స్ పోటీల్లో రాష్ట్ర జట్టుకి ఎంపికయ్యాడు. జమ్మూ కశ్మీర్‌లో జరిగిన జాతీయ పోటీల్లో కాంస్య పతకం సాధించాడు. జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించడమే తన ఆశయమని అంటున్నాడు.

➡ అకుంఠిత దీక్షతో..

ఐరాలకు చెందిన దినేష్ పదోతరగతి విద్యార్థి. కుటుంబానిది వ్యవసాయ నేపథ్యం. ఆరో తరగతి నుంచి కత్తిసాము క్రీడలో సాధన చేస్తున్నాడు. 2023లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో కాంస్యం, గతేడాది జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో రజత పతకం గెలిచాడు. బిహార్ రాష్ట్రం పాట్నాలో జరిగిన అండర్-16 పోటీల్లో పోరాట పటిమ కనబరచి ప్రశంసలు అందుకున్నాడు.

కంటిచూపుపై అశ్రద్ధ వద్దు

విద్యార్థికి నేత్ర పరీక్ష చేస్తున్న వైద్యాధికారి రష్మిత తదితరులు

గుడిపాల, న్యూస్‌టుడే: విద్యార్థులు కంటి చూపుపై అశ్రద్ధ చూపవద్దని బొమ్మసముద్రం పీహెచ్‌సీ వైద్యాధికారి రష్మిత అన్నారు. మంగళవారం బొమ్మసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 150 మంది విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించగా ఇందులో పదికి దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించారు. ప్రిన్సిపల్ సబ్జాన్ బాషా తదితరులు పాల్గొన్నారు. ● వైద్యుల దినోత్సవాన్ని మంగళవారం గుడిపాల పీహెచ్‌సీలో నిర్వహించారు. వైద్యులు సంధ్య, శోభారాణిలను సిబ్బంది సన్మానించారు.

తప్పిన ప్రమాదం

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా స్థానిక కొంగారెడ్డిపల్లి షర్మన్ పాఠశాల ప్రహరీ కూల్చివేత సమయంలో ప్రమాదం తప్పింది. ప్రహరీ కూల్చేస్తున్న సమయంలో స్థానికంగా ఉన్న వ్యాపారులకు స్వల్ప గాయలయ్యాయి. తక్షణం స్పందించిన నగరపాలక ఏసీపీ నాగేంద్ర జాగ్రత్తగా ప్రహరీ కూల్చివేతకు చర్యలు చేపట్టారు.

పరిసరాల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో పాటు పౌష్టికాహారం తీసుకోవడంతో వ్యాధులు దరిచేరవని జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం ఆయన డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా ఆశా, ఆరోగ్య కార్యకర్తలు, విద్యార్థులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. డీఎంవో వేణుగోపాల్, వైద్యాధికారి ప్రవీణ్ పాల్గొన్నారు. **వెదురుకుప్పం:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద అవగాహన ప్రదర్శన చేపట్టారు. వైద్యాధికారులు కృష్ణచైతన్య, చెంగారెడ్డి, సీహెచ్‌వో కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

జీడీనెల్లూరులో ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులతో ర్యాలీలో వైద్యాధికారులు

క్రైం కార్నర్

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

కార్వేటినగరం, న్యూస్‌టుడే: మండలంలోని కత్తెరపల్లి వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన కత్తెరపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం(68) తిరుపతి పద్మావతి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఏఎస్సై గోవిందస్వామి తెలిపారు.

సుబ్రహ్మణ్యం (పాతచిత్రం)

హత్య కేసు నిందితుల అరెస్టు

నింద్ర, విజయపురం: విజయపురం మండలం పాతార్కాడు సమీపంలో గత నెల 23న జరిగిన హత్య కేసులో పరారీలోని తమిళనాడు సరిహద్దు గ్రామమైన అరుంబాకానికి చెందిన ప్రభు, సేతుపతిని సోమవారం నల్లాటూరు-నగరి రోడ్డులో అరెస్టు చేసినట్లు నగరి రూరల్ సీఐ భాస్కర్ తెలిపారు. సీఐ కార్యాలయంలో మంగళవారం నిందితులను అరెస్టు చూపించి.. కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు. ఎస్సై రంగా పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో జూదరులు

చిత్తూరు (నేరవార్తలు): రెండో పట్టణ సీఐ నెట్టికంఠయ్య గంగనపల్లెలో నగరంలో మంగళవారం దాడులు చేపట్టారు. జూదమాడుతున్న శ్రీనివాసులు, గంగాధరం, తులసిరామ్ రెడ్డి, విజయ్, శేఖర్, రమేష్ నుంచి రూ.8,600 స్వాధీనం చేసుకున్నారు. శామిరెడ్డి వీధిలో లాటరీ టికెట్ల విక్రేత శ్మరుగదాస్ అనే వ్యక్తి నుంచి రూ.8,850, కొన్ని స్లిప్పులను స్వాధీనం చేసుకున్నారు.

14 మందికి జరిమానా

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: నగరంలో మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన 14 మందికి రూ.10 వేలు చొప్పున ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జరిమానా విధించింది.

'ఫోర్జరీ కేసు నమోదు చేయిస్తాం'

కాణిపాకం: బొమ్మసముద్రంలో నెలకొన్న వివాదాస్పద స్థలానికి సంబంధించి అదే గ్రామానికి చెందిన సాంబశివనాయుడు ఫోర్జరీ సంతకాలతో తప్పుడు ధ్రువపత్రాలను సృష్టించాడని దీనిపై విచారణ జరిపి ఫోర్జరీ కేసు నమోదు చేయిస్తామని తహసీల్దార్ లోకేశ్వరి మంగళవారం తెలిపారు. ఆలయ స్థలాన్ని వీఆర్వో, సర్వేయర్ సంతకాలను ఫోర్జరీ చేసి రికార్డులు సృష్టించిందని విచారణకు ఆదేశించినట్లు వివరించారు.

మామిడి చెట్ల నరికివేత

పెనుమూరు: భూమి తమకు దక్కదన్న కోపంతో మామిడి చెట్లను నరికేసిన ఘటన మండలంలోని కె.ఒడ్డుపల్లె వద్ద సోమవారం రాత్రి జరిగింది. బాధితులు, పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన కుమారి అన్న జయచంద్ర పేరుపై వివిధ సర్వే నంబర్లలో సుమారు రెండెకరాల భూమి ఉంది. కొన్నేళ్ల కిందట అదే గ్రామానికి చెందిన గోవిందు నుంచి కొనుగోలు చేశారు. ఆరేళ్ల కిందట మామిడిచెట్లు నాటారు. ఇటీవల ఆ భూమి తమదే అంటూ గోవిందు తన బంధువు చక్రపాణి సహకారంతో అడ్డం తిరిగాడు. కాగా కోర్టులో తమకు తీర్పు అనుకూలంగా వచ్చినట్లు కుమారి కుటుంబీకులు తెలిపారు. భూమి తమకు దక్కదనే అక్కసుతో గోవిందు, చక్రపాణి, చిన్నక్క, హేమంత్, సుబ్రహ్మణ్యం మామిడి చెట్లు నరికేశారని బాధితులు పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. వ్యతిరేక వర్గీయులు కూడా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఎస్సై రామచంద్రయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించి రెవెన్యూ అధికారుల సూచనల మేరకు చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

పోలీసు వాహనం బోల్తా

పాలసముద్రం: త్రుటిలో పోలీసు వాహనానికి ప్రమాదం తప్పింది. చిత్తూరు- బలిజకండ్రిగ ప్రధాన రహదారి వ్యవసాయ సహకార కేంద్రం కార్యాలయం ఎదురుగా ప్రమాదకర మలుపు వద్ద మంగళవారం పోలీసు వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. డ్రైవర్ ఒక్కరే ఉండగా స్వల్ప గాయాలయ్యాయి.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ఒంగోలు నేరవిభాగం: అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు ప్రకాశం జిల్లా ఒంగోలులో మంగళవారం అరెస్టు చేశారు. ఒంగోలు ఎక్సైజ్ సీఐ ఎ.లీనా కథనం మేరకు.. ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు ఇక్కడ విస్తృతంగా తనిఖీలు చేపడుతుండగా.. స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఎనిమిది కిలోల గంజాయి లభ్యమైంది. నిందితుడిని చిత్తూరు జిల్లా నగరి మండలానికి చెందిన ఎస్.మణిగా గుర్తించారు. దాడుల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.గీత, సిబ్బంది పి.రవి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం •పుంగనూరు

సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

గ్రామాభివృద్ధికి ప్రాధాన్యం

శాంతిపురం: గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కర్లగట్ట పంచాయతీ చీమనపల్లెలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఆయన ప్రారంభించారు. ప్రధాన రహదారి నుంచి ఎస్సీ కాలనీ వరకు కి.మీ.సిమెంటు రహదారికి రూ.70 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్సీ తెలిపారు. నేతలు రుద్రప్ప, గిరిధర్, బసవరాజుస్వామి పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

శ్రీనివాస్

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక శుభారాం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా శ్రీనివాస్ మంగళవారం అదనపు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న డాక్టర్ రాజశేఖర్ సోమవారం పదవీ విరమణ చేశారు.

ఆర్థికసాయం అందజేత.. చౌడేపల్లె: స్థానిక జగనన్న కాలనీకి చెందిన షాహిదా కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రామచంద్రారెడ్డి రూ.10వేలు ఆర్థిక సాయం ప్రకటించారు. నగదును జడ్పీటీసీ సభ్యుడు దామోదర్‌రాజు మంగళవారం అందించారు.

లయన్స్ క్లబ్‌లో ఇద్దరికి జిల్లా పదవులు

జి.వరదారెడ్డి, డా.శివ

పుంగనూరు, న్యూస్‌టుడే: జిల్లా లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గంలో పుంగనూరుకు చెందిన డా.శివను జిల్లా అంబాసిడర్, డయాలసిస్ వింగ్ ఛైర్మన్ జి.వరదారెడ్డిని జిల్లా హెల్త్ క్యాంప్స్ ఛైర్మన్‌గా నియమిస్తూ జిల్లా గవర్నరు అశ్వర్థనారాయణస్వామి మంగళవారం ప్రకటన విడుదల చేశారు.

సోమల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా అమరేంద్రకుమార్

సోమల, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్‌గా అమరేంద్రకుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపల్ గంగాధర్ నాయుడు పుంగనూరు బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీపై వెళ్లారు.

ప్రతి హామీ అమలు చేసేందుకు సిద్ధం

మాట్లాడుతున్న చల్లా బాబు

సోమల, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసేందుకు సీఎం చంద్రబాబు సిద్ధంగా ఉన్నారని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు చల్లా రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమల మార్కెట్ కమిటీ యార్డులో మంగళవారం తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షులు, బూత్ కమిటీ కన్వీనర్లు, క్లస్టర్ కో-ఆర్డినేటర్లు, నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెదేపా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలన్నారు. వైకాపా నాయకుల అసత్య ప్రచారాలను తిప్పికొట్టి ప్రజలకు వాస్తవాలు తెలపాలన్నారు.

వైద్యుల సేవలు ఆదర్శప్రాయం.. కుప్పం: ఆరోగ్యవంతమైన సమాజం సాకారానికి వైద్యులు అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని పీఈఎస్ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హెచ్.ఆర్.కృష్ణారావు పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన జాతీయ వైద్యుల దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్‌కే సుబ్రహ్మణ్య పాల్గొన్నారు.

అర్హుల జాబితా సిద్ధం

✦ త్వరలో రైతుల ఖాతాల్లోకి పెట్టుబడి భరోసా
✦ ఇంకా కొనసాగుతున్న నమోదు ప్రక్రియ

ఈ-కేవైసీ చేయించుకుంటున్న రైతులు

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని అమలు చేసేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. రైతులకు అండగా నిలిచేలా 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం అందించేందుకు చర్యలు తీసుకుంది. పుంగనూరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఇప్పటి వరకు అన్నదాత సుఖీభవ పథకంలో 38,595 మంది రైతులకు ఆర్థిక సాయంతో లబ్ధి చేకూర్చేందుకు అర్హులుగా గుర్తించారు. ఇంకా రైతుల నమోదు కార్యక్రమం జరుగుతోంది.

మండలం	రైతులు
పుంగనూరు	9221
చౌడేపల్లె	6422
సోమల	6846
సదుం	5916
పులిచెర్ల	5807
రొంపిచెర్ల	4383

వెబ్‌ల్యాండ్ ఆధారంగా సేకరణ..

వ్యవసాయ శాఖ వెబ్ ల్యాండ్ ఆధారంగా రైతుల జాబితాను ఖరారు చేసి రియల్ టైమ్ గవర్నెన్స్ ద్వారా వడబోత విధానంలో అర్హుల జాబితాను సిద్ధం చేశారు. ప్రజా ప్రతినిధులు, ఆదాయ పన్ను చెల్లింపుదారులు, ప్రభుత్వ ఉద్యోగులు, వ్యవసాయేతర పనులకు భూమిని వినియోగించే వారిని తొలగించారు. ఇప్పటికే రైతులతో ఈకేవైసీ పూర్తి చేయించారు.

బ్యాంకు ఖాతాల్లో జమ..



అర్హుల జాబితాను సిద్ధం చేస్తున్నాం. రైతుల ఈ-కేవైసీ కూడా పూర్తి చేశాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరలోనే రైతుల బ్యాంకు ఖాతాలకు మొదటి విడతలో రూ.7 వేలు జమ చేయనుంది. ఖరీఫ్ సీజన్‌లో ఆర్థిక సాయం సద్వినియోగం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. **- శివకుమార్, ఏడీఏ, పుంగనూరు**

ప్రజలు సహకరించాలి

పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుపడటానికి ప్రజలు సహకరించాలని కమిషనరు మధుసూదనరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎన్‌ఎస్‌పేటలో రామసముద్రం రోడ్డులో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను ఆయన పర్యవేక్షించారు. పురపాలక కాలువపై పలువురు బండలు వేసి కాలువను కప్పేయడంతో వాటిని తొలగించారు. శానిటరీ ఇన్‌స్పెక్టరు మునివెంకటప్ప, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు రోడ్డుకు మోక్షం

చౌడేపల్లె, న్యూస్‌టుడే: చారాల పంచాయతీ జంగాలపల్లె సమీపంలోని గుట్టలో వెలసిన మల్లేశ్వరస్వామి ఆలయానికి దారి లేకపోవడంతో పరిసర గ్రామాల ప్రజలు సమస్యను తెదేపా మండల అధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డికి తెలిపారు. స్పందించిన ఆయన ఆలయ పరిసరాలు పరిశీలించారు. మంగళవారం సంబంధిత అధికారులతో చర్చించారు. ఆలయాన్ని కలుపుతూ జంగాలపల్లె-పాపిశెట్టిపల్లె, ఎస్.అగ్రహారం-పంజాణిపల్లెలకు రోడ్లు వేయడానికి ప్రతిపాదనలు రూపొందించారు. సుమారు రూ.9.80 లక్షల చొప్పున రెండు రోడ్లు, రూ.19.60లక్షలతో మట్టి రోడ్లు వేయడానికి చర్యలు చేపట్టారు.

హంద్రీనీవా కాలువ పనుల పరిశీలన

కాలువ పనులు పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ సీఈ శేషబాబు

పుంగనూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలో సాగుతున్న హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులను క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజినీరు శేషబాబు పరిశీలించారు. మంగళవారం ఈడిగపల్లె, హనుమంతరాయదిన్నె, పెద్దవెలగటూరు(పెద్దపంజాణి) మార్గంలో పలుచోట్ల పనులను పరిశీలించారు. త్వరితగతిన పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఎస్ఈ విఠల్ ప్రసాద్, ఈఈ రాజగోపాల్, డీఈ రవి ఇతర అధికారులు పాల్గొన్నారు.



కడా కార్యాలయ ఆవరణలో స్వర్ణ కుప్పం అభివృద్ధి చిత్రాలు వేస్తున్న కార్మికులు..
✦ప్రారంభానికి సిద్ధమైన ఆర్‌అండ్‌బీ కార్యాలయం

స్వర్ణ కుప్పం.. అభివృద్ధి హితం

కడా ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలకు అద్దం పట్టేలా విజన్ స్వర్ణ కుప్పం చిత్రాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. కుప్పం అభివృద్ధికి కడా డాక్యుమెంటరీ తయారు చేసింది. దీనిని ప్రతిబింబించేలా చిత్రాలను వేయిస్తోంది. ఇందులో భాగంగా కొత్తపేటలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ఏళ్లుగా నిలిచిన కుప్పం ఆర్‌అండ్‌బీ కార్యాలయ భవన నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధమైంది. **- ఈనాడు చిత్తూరు: న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

ముస్తాబవుతున్న కుప్పం..

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పంలో రెండు రోజుల పర్యటనకు బుధవారం రానున్న నేపథ్యంలో కుప్పాన్ని ముస్తాబు చేస్తున్నారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో నెర్వ్ కేంద్రాన్ని గురువారం ప్రారంభించనున్నారు. అందుకు అవసరమైన ఏర్పాట్లను ఆస్పత్రిలో చేపడుతున్నారు.

నెర్వ్ కేంద్రంలో ఏర్పాట్లు చేస్తున్న కార్మికులు..

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

కుప్పం పట్టణం: సమస్య: కుప్పం చెరువు కట్ట ప్రహరీపై ఏర్పాటు చేసిన కంచె కిందపడేలా ఉంది. **- రమేష్**
సమాధానం: కంచె బాగు చేస్తాం. **- కమిషనర్**
పలమనేరు: సమస్య: జవిళి వీధిలోని భజన మందిరం వద్ద చెత్త వేస్తున్నారు. **- నందీష్, పలమనేరు**
సమాధానం: అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటాం. **- ఎన్వీ రమణారెడ్డి, కమిషనర్**
సోమల, న్యూస్‌టుడే: సమస్య: సోమల పంచాయతీ గన్నావారిపల్లెలో తాగునీటి పైపు పగిలి నీరు వృథాగా పోతోంది. **- స్థానికులు, గన్నావారిపల్లె**
సమాధానం: పైప్‌లైన్‌కు మరమ్మతు చేస్తాం.
- లక్ష్మీదేవి, ఈవోపీఆర్డీ

శుభ్రత పనులు

స్పందనకు వందనం

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని గుడ్లచెరువు సమీపంలోని ఓంశక్తి ఆలయం వద్ద చెత్తను మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఆలయ పరిసరాల్లో చెత్త ఉండటంతో 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు మంగళవారం శుభ్రత పనులు చేపట్టారు.

ఉద్యోగమే పరమావధిగా భావించాలి

ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రాజేంద్రన్‌ను సన్మానిస్తున్న నాయకులు, అధికారులు

కల్లూరు, న్యూస్‌టుడే: ఉద్యోగమే పరమావధిగా పనిచేస్తూ గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడంలో సదుం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రాజేంద్రన్ కృషి చేశారని.. తిరుపతి డివిజన్ ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నరేంద్ర, డీఈఈలు మురళి, శ్రీను కొనియాడారు. మంగళవారం కల్లూరు షాదీమహల్‌లో సదుం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ రాజేంద్రన్ ఉద్యోగ విరమణను పురస్కరించుకుని ఆయనను ఘనంగా సన్మానించారు. రాష్ట్ర తెదేపా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు ముల్లంగి వెంకటరమణ, సదుం జడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ సురేంద్రరెడ్డి, మండల తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు

పుంగనూరు, న్యూస్‌టుడే: వాహనదారులు రోడ్డు నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని ఎమ్వీఐ సుప్రియ హెచ్చరించారు. మంగళవారం బైపాస్, మినీ బైపాస్‌లో వాహనాల దస్త్రాలను పరిశీలించారు. ముఖ్యంగా స్కూల్ బస్సులు పూర్తిస్థాయి కండీషన్‌లో ఉంటూ, దస్త్రాలు సక్రమంగా ఉంటేనే రోడ్డుపైకి రావాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు, డ్రైవర్లు సహకరించాలని కోరారు.

సమస్యగా జాతీయ రహదారి విస్తరణ

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: బండకిందపల్లె గ్రామస్థులకు జాతీయ రహదారి విస్తరణ పెద్ద సమస్యగా మారింది. రహదారికి అటువైపు పాఠశాల ఉండటంతో విద్యార్థులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. జాతీయ రహదారిలో వాహనాలు వేగంగా వెళ్తుండటంతో ఇది వరకే ప్రమాదాలు జరిగాయని... అధికారులకు చెప్పినా స్పందించపోవడంతో పిల్లలను మంగళవారం పాఠశాలకు పంపలేదు. విషయం తెలుసుకున్న తహసీల్దారు అమర్నాథ్ అక్కడికి చేరుకుని స్థలాన్ని పరిశీలించారు. ప్రస్తుతం కల్వర్టుగా ఉన్న చోట రహదారిగా మార్చి పిల్లల రాకపోకలకు అనుకూలంగా ఉంచాలన్నారు.

పిల్లల గొడవ.. పెద్దల దాడి

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: చిన్నారులు గొడవ పడటంతో... పెద్దలు దాడి చేసుకుని గాయపడి ఆసుపత్రి పాలైన ఘటన మంగళవారం జరిగింది. పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన పిల్లలు ఘర్షణ పడ్డారు. ఆ విషయం పిల్లలు తల్లిదండ్రులకు తెలపడంతో వారి తల్లులు మొదట గొడవ పడ్డారు. అనంతరం వారి తండ్రులు అక్కడికి చేరుకుని దాడి చేసుకున్నారు. శాంతినగర్‌కు చెందిన నరుషా, జంగిల్‌బాషా మరికొంతమంది కలిసి ముజీబ్, తస్లీమ్ దంపతులపై దాడి చేశారు. వీరికి తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మరో వర్గం కూడా ఆసుపత్రిలో చేరినట్లు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారును ఢీకొన్న ద్విచక్ర వాహనం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కారును వెనుక నుంచి ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన మంగళవారం పుంగనూరు బైపాస్ రోడ్డులో చోటు చేసుకుంది. పలమనేరు-మదనపల్లె వెళ్తున్న కారును మదనపల్లెకు చెందిన బాలాజీ ద్విచక్ర వాహనంపై వెళ్తూ వెనుక నుంచి ఢీకొట్టాడు. ప్రమాదంలో బాలాజీకి తీవ్రగాయాలయ్యాయి.

ఆటో బోల్తా.. ఏడుగురికి గాయాలు

చౌడేపల్లె: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో మంగళవారం ఆటో బోల్తాపడటంతో ఏడుగురు గాయపడ్డారు. బోయకొండ గంగమ్మ దర్శనార్థం వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న సోమల మండలం నంజంపేటకు చెందిన ఏడుగురికి గాయాలయ్యాయి.

పంటలపై ఆగని ఏనుగుల దాడి

కల్లూరు: పాళెం పంచాయతీలోని పంట పొలాలపై 17 ఏనుగుల గుంపు దాడి చేయడంతో రైతులకు అపారనష్టం ఏర్పడింది. జూపల్లెవారిపల్లె, కోటపల్లెకు చెందిన బాబునాయుడు, శ్రీనివాసులు, శ్రీరాములు, గోపి, కల్లూరుకు చెందిన మధునాయుడు చెందిన అరటి, మామిడి చెట్లను ధ్వంసం చేశాయి.

(c) eenadu

అధినేత ఆగమనం..

అభిమాన సంద్రం

● సీఎం చంద్రబాబు రాకతో ఉప్పొంగిన మలకపల్లి

● పింఛన్ల పంపిణీ.. బంగారు కుటుంబాల దత్తత

బంగారు కుటుంబం లబ్ధిదారులతో మాట్లాడుతూ..

పంట నష్టపరిహారం చెక్కు విడుదల చేస్తున్న సీఎం, మంత్రులు

సభకు వస్తున్న దివ్యాంగుడు శ్రీనివాసు

చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్, ఎస్పీ, మంత్రులు దుర్గేష్, నిమ్మల, ఐజీ, ఎమ్మెల్యేలు బత్తుల, వాసు, మద్దిపాటి, ఎమ్మెల్సీ పేరాబత్తుల


సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, తాళ్లపూడి, గోపాలపురం, కొవ్వూరు పట్టణం, చాగల్లు: ముఖ్యమంత్రి అయ్యాక తొలిసారి తూర్పుగోదావరి జిల్లాకు వచ్చిన తెదేపా అధినేత చంద్రబాబునాయుడుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో పింఛన్ల పంపిణీ, ప్రజావేదిక సభకు ఆయన హాజరయ్యారు. ప్రతికూల వాతావరణంతో సీఎం హెలికాప్టర్ కొంత దూరం వచ్చి తిరిగి గన్నవరం వెళ్లడం.. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో రావడంతో దాదాపు మూడున్నర గంటలు కార్యక్రమం ఆలస్యమైంది. మధురపూడి విమానాశ్రయం వద్ద సీఎంకు మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి వాసు, మద్దిపాటి వెంకటరాజు, కలెక్టర్ ప్రశాంతి, ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ నరసింహకిశోర్ తదితరులు స్వాగతం పలికారు. మలకపల్లిలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు బూరుగుపల్లి శేషారావు, టీవీ రామారావు తదితరులు స్వాగతం పలికారు. మధ్యాహ్నం 2 గంటలకు వచ్చిన ముఖ్యమంత్రి సాయంత్రం 6.45కు తిరుగు ప్రయాణమయ్యారు.

సమస్యలు తెలుసుకొని..

ముఖ్యమంత్రితో చర్మకార పింఛను లబ్ధిదారుడు పోసిబాబు కొవ్వూరు మండలం ధర్మవరం నుంచి మలకపల్లి వరకు కారులో ప్రయాణం చేసి తన కుటుంబ పరిస్థితుల గురించి వివరించారు. సీఎం అతని ఇంటికెళ్లి పింఛను ఇచ్చి..వారికి అవసరమైన సహాయం చేయాలని కలెక్టర్‌కు ఆదేశించారు. అక్కడున్న డప్పును చంద్రబాబు తీసుకుని వాయించారు. కిరాణా జనరల్ స్టోర్‌కు వెళ్లి నిర్వాహకుడు కొండా వెంకటేశ్వరరావుతోనూ ముచ్చటించారు. సమాజంలో పెద్దలకు, పేదలకు మధ్య అంతరాన్ని తగ్గించేందుకు పీ4 విధానానికి శ్రీకారం చుట్టానని సీఎం అన్నారు.

కాపవరంలో కొవ్వూరు నియోజకవర్గ తెదేపా సమావేశానికి హాజరైనవారు

మలకపల్లిలో ప్రజా వేదిక సభకు వస్తున్న గ్రామస్థులు

నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహిస్తున్నట్లు జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని సూచించారు.

అందరూ అ..ఆ లు దిద్దేలా!

అక్షర ఆంధ్రకు శ్రీకారం

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

జిల్లాలో అందరూ అక్షరాస్యులుగా మారాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం అక్షర ఆంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గతంలో తెదేపా హయాంలో వయోజన విద్యను స్ఫూర్తిదాయకంగా అమలు చేయడంతో ఎంతో మంది నిరక్షరాస్యులైన మహిళలు సంతకాలు చేయడం నేర్చుకున్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన సాక్షరత భారత్‌లో మరికొందరు వయోజనులు అక్షరాలు నేర్చుకుంటున్నారు.

ఉల్లాస్ స్ఫూర్తితో..

కూటమి అధికారంలోకి వచ్చాక మహిళలు చదువుకోవాలనే ఆలోచనతో ఉల్లాస్ కార్యక్రమాన్ని అమలు చేసింది. తొలివిడత ఫలితాల స్ఫూర్తితో అక్షర ఆంధ్ర(అ, ఆ) పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

పురుషులకూ బోధన..

అక్షర ఆంధ్రలో జిల్లా వ్యాప్తంగా 22 మండలాలు, 4 పురపాలక సంఘాల పరిధిలో 61,733 మందిని అక్షరాస్యులుగా మార్చాలని నిర్ణయించారు. 15 నుంచి 59 ఏళ్ల మధ్య నిరక్షరాస్యులను గుర్తించనున్నారు. లింగ భేదం లేకుండా మహిళలు, పురుషులను గుర్తించి వారికి విద్యా

పరీక్షలు రాస్తున్న మహిళలు

బోధన చేయనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధి హామీ పథకంలో వేతనదారులు, మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయాలు, నైట్ వాచ్‌మెన్‌లు, భద్రతా సిబ్బందిని అక్షరాస్యులుగా తీర్చదిద్దనున్నారు.

మొదటి విడత కార్యక్రమంతో..

జిల్లాలో తొలివిడత ఉల్లాస్ కార్యక్రమాన్ని గతేడాది నవంబరు 16న గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభించారు. 9 మండలాల పరిధిలో 7,120 మందికి పాఠ్యాంశాలు బోధించినట్లు అధికారులు చెబుతున్నారు. వారికి విద్యార్హత ధ్రువపత్రాలు మంజూరు చేసేందుకు మార్చి చివరిలో పరీక్షలు నిర్వహించారు.

సచివాలయాల ద్వారా అమలు

వయోజనుల్లో నిరక్షరాస్యులను గుర్తించే ప్రక్రియ జిల్లాలో సచివాలయాల ద్వారా త్వరలో చేపడతాం. గుర్తించిన వారికి ఆగస్టు 8 నుంచి తరగతులు ప్రారంభించనున్నాం. గ్రామ, వార్డు సచివాలయాల్లో విద్య, సంక్షేమ కార్యదర్శులను అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగస్వాములను చేయనున్నాం.

-భాస్కర్, వయోజనవిద్య జిల్లా సమన్వయకర్త

నిర్మాణాల వేగవంతానికి ఆదేశం

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో వివిధ పథకాలలో భాగంగా కొనసాగుతున్న నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఇంజినీరింగ్ శాఖ అధికారులు, గుత్తేదారులతో సమీక్ష నిర్వహించారు. జొన్నాడ పైవంతెన నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ వంతెనకు ఆనుకుని నిర్మించిన సర్వీస్ రోడ్డుకు పూర్తి స్థాయిలో మరమ్మతులు నిర్వహించి వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. 216 జాతీయ రహదారిపై నిర్మిస్తున్న బైపాస్ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అయినవిల్లిలో 400 కేవీ విద్యుత్తు ఉప కేంద్రం నిర్మాణానికి భూసేకరణ పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో జేసీ నిశాంతి, జాతీయ రహదారులు, ఇంజినీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

కనకాయలంక.. ముంపు ఉండదిక

వంతెన నిర్మాణానికి రూ.24 కోట్లు

– న్యూస్‌టుడే, పి.గన్నవరం

వశిష్ఠ గోదావరికి అనుబంధంగా ఉన్న నదీపాయపై పశ్చిమగోదావరి జిల్లా కనకాయలంక-పి.గన్నవరం మండలం చాకలిపాలెం మధ్య కనకాయలంక వద్ద వంతెన నిర్మించేందుకు ప్రభుత్వం రూ.24 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండల పరిధిలో ఉన్న కనకాయలంక ప్రజలు నిత్యం చాకలిపాలెం వైపు రాకపోకలు సాగిస్తుంటారు. విద్యార్థుల చదువులు మొదలుకుని ప్రతి పనికి ఇక్కడికి రావాల్సిందే. ఇక్కడ వశిష్ఠ ఎడమ ఏటిగట్టు దిగువన లోతట్టు కాజ్‌వే ప్రతిసారి వరదలకు ముంపుబారిన పడుతుంది. ఆ సమయంలో చాకలిపాలెం వైపు రావడానికి నానాకష్టాలు పడుతుంటారు. ఈ సమస్య లేకుండా వంతెన నిర్మిస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు గతంలో హామీ ఇచ్చారు. ఆయన కృషి ఫలితంగా తాజాగా నిధులు మంజూరయ్యాయి. దీంతో ఇక్కడి ప్రజల కష్టాలకు తెరపడినట్లయింది.

నిర్మాణం ఇలా..

4.25 మీటర్ల వెడల్పు (సింగిల్‌లేన్)తో 310 మీటర్ల పొడవు (సూపర్‌స్ట్రక్చర్), 8.20 మీటర్ల ఎత్తుతో చాకలిపాలెం వైపున 20 మీటర్లు, కనకాయలంక వైపున 30 మీటర్ల అప్రోచ్‌లతో వంతెన నిర్మించేందుకు డిజైన్ ఖరారైందని గోదావరి హెడ్‌వర్క్స్ డివిజన్ ఈఈ గంగుమళ్ల శ్రీనివాస్ తెలిపారు. మొత్తం 15 పియర్లు, రెండు అబెట్‌మెంట్‌లు కలిపి మొత్తం 17 పునాదులపై వంతెన నిర్మాణం చేపడతారు. 16 ఖానాలు వస్తాయి.

వరదల సమయంలో ముంపుబారిన పడిన లోతట్టు కాజ్‌వేపై కనకాయలంక గ్రామ ప్రజల అవస్థలు

పెదలంక వాసుల కోసం మరొకటి

పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని పెదలంక గ్రామం రాజోలు మండలం తాటిపాకమఠం సమీపంలో వశిష్ఠ ఎడమ ఏటిగట్టు దిగువన గోదావరి చెంతన ఉంది. వీరుకూడా నిత్యం తాటిపాకమఠం వైపు రాకపోకలు సాగించాలి. వీరు బయటకు రావడానికి గన్నవరం ప్రధాన పంటకాలువపై వంతెన నిర్మించేందుకు వీలుగా ప్రభుత్వం రూ.82 లక్షలు మంజూరు చేసింది. దీనిని కూడా సింగిల్‌లేన్ వంతెనగా నిర్మిస్తారు.

త్వరలోనే టెండర్ దశకు..

కనకాయలంకతో పాటు పెదలంక వంతెన పనులు పూర్తి చేసేవిధంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. త్వరలోనే టెండర్ దశకు వెళతాయి. గోదావరి వరదల అనంతరం కనకాయలంక వద్ద వంతెన నిర్మాణ పనులు, వచ్చే వేసవిలో కాలువలు కట్టేసిన అనంతరం క్లోజర్ పిరియడ్‌లో గన్నవరం ప్రధాన కాలువపై పెదలంక వంతెన పనులు చేపట్టేవిధంగా కార్యాచరణ చేస్తున్నాం. **- నిమ్మల రామానాయుడు, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి**

www.JANAKULA.IN

సందడిగా పింఛన్ల పంపిణీ

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛను పథకం నిరుపేదలకు అండగా నిలుస్తోందని కలెక్టర్ ఆర్. మహేష్‌కుమార్ పేర్కొన్నారు. అమలాపురం పట్టణంలోని 25వ వార్డు ప్రభాకర్‌నగర్‌లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పండుగ కార్యక్రమాన్ని కలెక్టర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటిష్ఠ పర్యవేక్షణ, సమన్వయంతో సజావుగా పింఛన్ల పంపిణీ జరుగుతోందన్నారు. ప్రత్యేక ప్రణాళికతో పీ4 వంటి వినూత్న విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్, మహేష్, వర్మ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం ప్రభాకర్‌నగర్‌లో మహిళకు పింఛను అందిస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

వంతెన నిర్మాణ బిల్లులు చెల్లించేందుకు చర్యలు

పి.గన్నవరం: ఊడిమూడిలంక, జి. పెదపూడి లంక, బూరుగులంక, అరిగెలవారిపేట గ్రామాల కోసం గోదావరి నదీపాయపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులకు సంబంధించి గుత్తేదారుడితో పాటు భూసేకరణకు సహకరించిన రైతులకు బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్ వెల్లడించారు. మంగళవారం పంచాయతీరాజ్(ప్రాజెక్టు విభాగం) ఇంజినీరింగ్ ఈఈ పి.రామకృష్ణారెడ్డి, డీఈఈ అన్యం రాంబాబు, గుత్తేదారు సంస్థ ఎ.ఇ.ఇ.(అసోసియేటెడ్ ఇంజినీరింగ్ ఎంటర్‌ప్రైజెస్) అధినేత పి.పి.రాజు కలెక్టర్ కార్యాలయంలో వంతెన నిర్మాణ పనుల గురించి వివరించారు. రూ.49.50 కోట్ల అంచనా వ్యయంతో మొదలుపెట్టిన వంతెన నిర్మాణానికి సంబంధించి రూ.30 కోట్ల పైబడి విలువైన పనులు పూర్తిచేశామని, ఇంతవరకు పైసాకూడా రాలేదని గుత్తేదారు సంస్థ అధినేత పీపీ రాజు వివరించారు. రైతులకు రూ.2.50 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి పాల్గొన్నారు.

జడ్పీ ఆస్తులు చేజారుతున్నాయ్!

అద్దెలు అందవు.. లీజులు వసూలు కావు

ఈనాడు, కాకినాడ:

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రూ.కోట్ల విలువైన జిల్లా పరిషత్ స్థలాలు, భూములు ఆక్రమణదారుల చెరలో చిక్కుకుపోయాయి. ఉన్న అరకొర ఆస్తుల నుంచి ఆదాయం పొందడంలో యంత్రాంగం విఫలమవుతోంది. వైకాపా హయాంలో పేదల ఇళ్ల పేరిట జడ్పీ భూములను తీసుకున్నారు. ఇప్పటికైనా ఆస్తుల సంరక్షణపై దృష్టి సారించకుంటే గడ్డు పరిస్థితి తప్పేలా లేదు. బుధవారం జడ్పీ సర్వసభ్య సమావేశం జరగనుంది. ఇటువంటి కీలక అంశాలపై ఏ నిర్ణయం తీసుకుంటారనేది చూడాల్సి ఉంది.

ఆస్తులున్నా, ఆదాయమేదీ..

● జడ్పీ భూములు లీజుకు ఇచ్చినా సాగుదారులు, అనుభవదారుల నుంచి ఆ మొత్తాన్ని వసూలు చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారు. సుమారు రూ.32.29 లక్షల ఆదాయాన్ని కోల్పోవాల్సి వచ్చింది. ఇందులో కాట్రేనికోన మండలం అడవిపేట పరిధిలో 50.42 ఎకరాల భూములున్నాయి. వీటి లీజు బకాయిలే రూ.19.19 లక్షలు.

● ఉమ్మడి జిల్లాలో జడ్పీకి చెందిన 68 ప్రాంతాల్లో కొబ్బరి చెట్లున్నాయి. స్థానిక నేతలు, వారి అనుచరులే లీజు దక్కించుకున్నారు. రూ.33.56 లక్షలు కట్టాల్సి ఉన్నా వారు చెల్లించలేదు.

తగిన ఆదాయం రాని మండపేటలోని జడ్పీ వాణిజ్య సముదాయం

సొమ్మెకరిది..

జడ్పీకి ముఖ్యమైన ప్రాంతాల్లో వాణిజ్య సముదాయాలు, దుకాణాలు ఉన్నాయి. వీటిని లీజుకు తీసుకున్న వ్యక్తులు ఇతరులకు ఎక్కువ అద్దెలకు ఇచ్చుకుని లాభపడుతున్నారు. వీరి నుంచి 2021-24లో సుమారు రూ.16.77 లక్షలు బకాయిలు వసూలు కావాల్సి ఉంది.

● కాకినాడ నడిబొడ్డునున్న జడ్పీ దుకాణాలను తక్కువ ధరలకే లీజుకు దక్కించుకున్నా ఆ సొమ్ము చెల్లించలేదు. 2020 నుంచి 2024 వరకు రూ.13.94 లక్షల బకాయిలు పేరుకుపోయాయి. ఇందులో రెండు దుకాణాలను ఒకరే లీజుకు తీసుకున్నారు. అతను రూ.9.20 లక్షలు కట్టలేదు.

● కడియం జడ్పీ పాఠశాల, మండపేట జడ్పీ కాంప్లెక్స్ దుకాణాల నుంచి కూడా లీజు డబ్బులు వసూలు కావడం లేదు.

ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు బోలెడు..

● రామచంద్రాపురం ఆర్డీవో కార్యాలయాన్ని జడ్పీకి చెందిన రెండెకరాల స్థలంలో నిర్మించారు. లీజు బకాయిలు రూ.77.14 లక్షలు పేరుకుపోయాయి.

● కాకినాడలో పంచాయతీరాజ్ ఈఈ కార్యాలయం వినియోగిస్తున్న భవనానికి నెలకు రూ.9800 చొప్పున జడ్పీకి చెల్లించాలి. 2014లో ఒకసారి రూ.1.33 లక్షలు చెల్లించారు అంతకు ముందు, తర్వాత కట్టనేలేదు. రూ.20.71 లక్షల బకాయిలు ఉన్నాయి. మహిళా, శిశు సంక్షేమశాఖ నుంచి రూ.15.12 లక్షలు రావాల్సి ఉంది.

● జడ్పీ సీఈవో లక్ష్మణరావు వద్ద ప్రస్తావించగా జిల్లా పరిషత్తు ఆస్తులను ఆదాయ వనరులుగా మార్చుకుంటామని తెలిపారు. ఇటీవల వీటి గురించి ఉన్నతాధికారులు సమావేశాలు పెట్టి ఎలా సంరక్షించుకోవాలి? ఎంత ఆదాయం తెచ్చుకోవచ్చనేది సూచనలు చేశారని.. ఆ మేరకు కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు.

ఈ ఏడాదికి ఒక్కడే

పుల్లేటికుర్రు పంచాయతీ పరిధి కడలివారిపాలెం ప్రాథమిక పాఠశాలలో ఈ సంవత్సరం ఒక్క విద్యార్థి చేరాడు. అతనికే ఉపాధ్యాయుడు నారాయణమూర్తి బోధిస్తున్నారు. ఇక్కడ ఒకటి, రెండు తరగతులు ఉన్నాయి. గతంలో 35 మంది ఉండేవారు. కె.పెదపూడి పాఠశాలలో 3, 4, 5 తరగతులను గత ప్రభుత్వం విలీనం చేసింది. అప్పటి నుంచి ఏడుగురితో కొనసాగించేవారు. గతేడాది ముగ్గురు ఉండగా ఇప్పుడు ఒక్క విద్యార్థే చదువుకుంటున్నాడు. ఎంఈవో ప్రకాష్ మాట్లాడుతూ.. ఒక విద్యార్థి ఉన్నా కొనసాగించాలనేది ప్రభుత్వ నిర్ణయంగా ఉందన్నారు. **- న్యూస్‌టుడే, అంబాజీపేట**

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

కందిపప్పు కేటాయింపుల్లేవ్..!

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

జిల్లాలో ఈ నెలకు సంబంధించి రేషన్ దుకాణాల్లో కందిపప్పు పంపిణీ చేయడం లేదు. పౌర సరఫరాల సంస్థ నుంచి జిల్లాకు కేటాయింపులు లేక డీలర్లు డీడీలు తీయడం లేదు. గత నాలుగు నెలలుగా బియ్యం, పంచదారతోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి. ఆరు నెలలుగా రాగి, గోధుమ పిండి ఊసే లేదు. గత నెల నుంచి జిల్లాలో ఎండీయూ వాహనాలను తొలగించి, డీలర్ల ద్వారానే సరకులు అందిస్తున్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు జులై నెలకు సంబంధించి అయిదు రోజుల ముందుగానే ఇంటి వద్ద నిత్యావసరాలు అందించారు. ఈ ఏడాది జనవరిలో 50 శాతం కార్డులకు కందిపప్పు సరఫరా చేశారు. నాలుగు నెలలుగా కందిపప్పు లేకుండానే నిత్యావసరాలు అందిస్తున్నారు. జిల్లాలో 926 రేషన్ దుకాణాల పరిధిలో 5,37,902 కార్డులు ఉన్నాయి. ప్రతి నెలా ఒక్కొక్క కార్డుదారుడికి కేజీ కందిపప్పు రూ.67కు అందించేవారు. ఈ లెక్కన ప్రతినెలా 537 టన్నుల కందిపప్పు అవసరం అయ్యేది. ఆ మేరకు ఏ నెలా కేటాయింపులు జరగలేదని అధికారులు తెలిపారు. కిలో కందిపప్పు ధర నాణ్యత ఆధారంగా బహిరంగ మార్కెట్లో రూ.110 నుంచి రూ.130 వరకు ఉంది. బహిరంగ మార్కెట్లో కొనుగోలు చేయలేక ఇబ్బందులు పడుతున్నామని కార్డుదారులు వాపోతున్నారు.

వివరాలు

రేషన్ దుకాణాలు: 926
కార్డుదారులు: 5,37,902
అవసరమైన కందిపప్పు: 537 టన్నులు
అంగన్‌వాడీ కేంద్రాలు: 1,726
కేటాయింపు: 22 టన్నులు

ఉన్నతాధికారులకు చెబుతాం

ఈ నెలలో కేవలం అంగన్‌వాడీ కేంద్రాలకు మాత్రమే కందిపప్పు కేటాయించారు. రేషన్ కార్డుదారులకు సంబంధించి విడుదల కాలేదు. ప్రస్తుతం బియ్యం, పంచదార మాత్రమే పంపిణీ చేస్తున్నాం. ఈ సమస్యను ఉన్నతాధికారులు దృష్టికి తీసుకు వెళతాం.

-శ్రీనివాసరావు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్

(c) eenadu

రీజెన్సీ పరిశ్రమ పునరుద్ధరణకు సహకరించాలి

సంస్థ ఛైర్మన్ జీఎన్ నాయుడు

యానాం, న్యూస్‌టుడే: రీజెన్సీ పరిశ్రమ పునరుద్ధరణకు యానాం ప్రజలంతా సహకరించాలని, కలసికట్టుగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సంస్థ ఛైర్మన్ డాక్టర్ జీఎన్ నాయుడు కోరారు. తీరప్రాంత గ్రామం సావిత్రినగర్‌లో మంగళవారం గ్రామస్థులతో ముఖాముఖి సభలో ఆయన మాట్లాడారు. యానాం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకునే రీజెన్సీతో పాటు అనుబంధ పరిశ్రమల్ని ఏర్పాటు చేసి ఉపాధి కల్పించామన్నారు. పరిశ్రమ మూతపడటం వల్ల రూ.300 కోట్లు వరకు నష్టం వాటిల్లిందన్నారు. 12 ఏళ్ల తర్వాత మళ్లీ తెరిచే ప్రయత్నం చేస్తున్నామని, దీనికి ప్రజలు మద్దతివ్వాలన్నారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఇండస్ట్రీ కార్యదర్శి ఈలప్రోలు విష్ణువర్ధనరావు మాట్లాడుతూ యానాం పట్ల ప్రత్యేక ప్రేమ ఉన్నందునే జీఎన్ నాయుడు 85 ఏళ్ల వయసులోనూ రీజెన్సీ పరిశ్రమ తిరిగి ప్రారంభించాలనే పట్టుదలతో ఉన్నారన్నారు. రీజెన్సీ ప్రారంభమైతే స్థానిక యువతకు ఉపాధి లభిస్తుందని, దీనికోసం ఎలాంటి పోరాటం చేయడానికైనా తమ పార్టీ సిద్ధంగా ఉందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అరదాని దినేష్ అన్నారు. అనంతరం జీఎన్ నాయుడును సత్కరించారు.

మాట్లాడుతున్న జీఎన్ నాయుడు

వర్షంతో రాకపోకలకు యాతన

ఉపరితల ద్రోణి కారణంగా మంగళవారం ఉదయం మామిడికుదురు మండలంలో వర్షం కురవడంతో పలుచోట్ల రహదారుల గుంతల్లో నీరు నిలిచిపోయి వాహన చోదకులు అవస్థలు పడ్డారు. మామిడికుదురు, నగరం గ్రామంలో 216 జాతీయ రహదారిపై నిలిచిన నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. లూటుకుర్రు, పెదపట్నం, గెద్దాడ, ఆదుర్రు, పెదపట్నంలంక, బి.దొడ్డవరంలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. స్థానిక గ్రామాల ప్రజలు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, మామిడికుదురు

కెనరా బ్యాంక్ Canara Bank

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ, డి.నెం.2-26-1, వార్డు నెం.5, 50 బిల్డింగ్స్ సెంటర్, శ్రీనగర్, కాకినాడ-533003.

రుణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

1) శ్రీ పలివెల త్రిమూర్తులు, తండ్రి : గోవిందు, డి.నెం.8-5-15, గుబ్బల వారి వీధి, రామచంద్రపురం, అంబేడ్కర్-533255. (ఋణగ్రహీత)
2) శ్రీమతి పలివెల విమల, భర్త : త్రిమూర్తులు, డి.నెం. 8-5-15, గుబ్బల వారి వీధి, రామచంద్రపురం, అంబేడ్కర్-533255. (ఋణగ్రహీత)
3) శ్రీమతి తోలాపు మరియ, భర్త : పౌలదాసు, డి.నెం.19-9-18/4, పాత పోస్టు ఆఫీసు రోడ్, రామచంద్రపురం, అంబేడ్కర్-533255. (హామీదారు)

[illegible]

లోన్ వర్గీకరణ & ఖాతా నెం	లోన్ మొత్తం & లోన్ తేది	డిమాండ్ నోటీసు మొత్తం	వడ్డీ రేటు
హౌసింగ్ ఫైనాన్స్ ఖాతా నెం: 5516619000024	రూ. 18,44,000/- డి: 25.01.2018	రూ. 13,01,406.04 [illegible]	9.15 % (ROI) +2% Penal Int.

[illegible]

హద్దులు మరియు కొలతలు : తూర్పు : 27-00 అ॥లు = 8.235 మీ॥లు రోడ్డు, దక్షిణం : ఈ స్థలం మరియు మేడిశెట్టి శ్రీనివాసులు గారి స్థలానికి మధ్యన ఉన్న 40.6 ఉమ్మడి గోడ, పడమర : 27-00 అ॥లు = 8.23 మీ॥లు రోడ్డు, ఉత్తరం : 40.06 అ॥లు = 12.352 మీ॥లు రోడ్డు.
అన్ని సాధారణ దారులు, నీటి దారులు మరియు ఈజిమెంటరీ హక్కులు మొ॥వితో కలదు.
టైటిల్ హోల్డర్ : శ్రీ పలివెల త్రిమూర్తులు, తండ్రి : గోవిందు
తేది: 24.06.2025, ప్రదేశం: కాకినాడ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

ఆనంద తీరం.. ఆధ్యాత్మిక పర్యాటకం

మామిడికుదురు, న్యూస్‌టుడే: గోదావరి ప్రాంతమంటేనే ఆధ్యాత్మిక వైభవానికి నెలవు. ఇక్కడ 93 కిలోమీటర్ల మేర విస్తరించిన తీరంలో అనేక పుణ్య క్షేత్రాలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం దేవాలయ పర్యాటకాభివృద్ధికి సంకల్పించింది. తీర్థయాత్ర, పునరుజ్జీవం, ఆధ్యాత్మికాభివృద్ధి(ప్రసాద్) పథకం ద్వారా అన్ని దేవాలయాలను ఒకే వలయంలోకి తీసుకొచ్చి చక్కగా దర్శించుకునేలా, చుట్టుపక్కల ఉన్న విహార కేంద్రాలను సందర్శించేలా కార్యాచరణకు బృహత్తర ప్రణాళికను రూపొందుతోంది.

ఆదుర్రులోని రిసార్ట్స్

ప్రముఖ ఆలయాల్లో నేత్ర భాగ్యం..

ప్రముఖ ఆలయాలైన ద్రాక్షారామ, వాడపల్లి, అయినవిల్లి, అప్పనపల్లి, అంతర్వేదిలను ప్రసాద్ పథకంలోకి తీసుకొస్తున్నారు. ఇక్కడ భక్తులకు కొద్ది రోజులు ఉండేందుకు వసతులు సమకూరుస్తారు. వచ్చే 20 ఏళ్లలో రద్దీ ఏవిధంగా ఉంటుందో అంచనా వేసి అందుకు తగిన విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నారు. భద్రతాపరంగా పటిష్ఠమైన చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ చేస్తారు. బీచ్, హెరిటేజ్, బోటింగ్ పర్యాటకానికి ప్రాధాన్యాన్ని ఇవ్వనున్నారు. వీటికి సంబంధించి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ మహేశ్‌కుమార్ ఇటీవల జరిగిన జిల్లా పర్యాటక కమిటీ సమావేశంలో వీటిని పూర్తి స్థాయిలో సమీక్షించి ప్రణాళికలను వెంటనే సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. వివిధ రిసార్ట్స్, హోటల్ రెస్టారెంట్లకు సంబంధించిన ప్రతినిధులను ఆహ్వానించి జిల్లా పర్యాటక అధికారి ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయించారు.

పాశర్లపూడి వైనతేయ వారధి చెంత నదీ విహారం

బృహత్తర ప్రణాళిక సిద్ధమవుతోంది..

ప్రసాద్ పథకంలో దేవాలయ పర్యాటకాభివృద్ధికిగాను ప్రత్యేకంగా దృష్టి పెట్టి బృహత్తర ప్రణాళికను అమలు చేసే దిశగా కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. దేవాలయ పర్యాటకం అభివృద్ధితో స్థానికంగా మరిన్ని రంగాలు మరింత పురోగతి సాధిస్తాయి.
- వి.సత్యనారాయణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ జిల్లా అధికారి

- మలికిపురం మండలం దిండిలో హరిత కోకోనట్ రిసార్ట్స్ ఉంది. దీనికి అనుబంధంగా తీరంలో మరిన్ని చోట్ల పర్యాటక హంగులు సమకూర్చుతున్నారు.
- వైనతేయ నదీ తీరంలోని పాశర్లపూడి, ఆదుర్రులో గతంలో స్వదేశీ దర్శన్‌లో సముద్ర ముఖ ద్వారం సమీపంలో నిర్మించిన బోటింగ్ రిసార్ట్స్ ఉన్నాయి. ఇక్కడి నుంచి పడవ విహారంలో పుణ్య క్షేత్రాల సందర్శన, ప్రకృతి అందాల వీక్షణ చేసే అవకాశం ఉంది.
- రాజోలు నియోజకవర్గంలోని కేశనపల్లి, దిండి గ్రామాల్లో హెరిటేజ్ హోం స్టే కోసం గృహాలను గుర్తించారు. కోటిపల్లి తీరంలోని రిసార్ట్స్‌ను ఉపయోగించుకోవడంతో పాటు ఎస్.యానాం సముద్ర తీరంలో రిసార్ట్స్‌కు, జల క్రీడలకు చక్కని అవకాశాలున్నందున అక్కడి మూడు ఎకరాల భూములను ఉపయోగించుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు.
- మలికిపురం మండలం చింతలమోరి బీచ్, లొల్లలాకులు, పిచ్చుకలంక పర్యాటక ప్రదేశాలను మరింత ఆహ్లాదకరంగా రూపొందించేలా దృష్టి పెట్టారు.

పట్టాభి.. మన తీవి

- ఇంద్రజాల ప్రదర్శనలతో ఎనలేని ఖ్యాతి
- ఆయన మృతితో ఉమ్మడి జిల్లాలో విషాదం

న్యూస్‌టుడే, గాంధీనగర్(కాకినాడ)

ఇంద్రజాల ప్రదర్శన చేస్తున్న పట్టాభిరామ్ (పాతచిత్రం)

ప్రమాదం ఆయనను కుంగదీయాలని చూసినా తలొగ్గలేదు.. తన మాటలతో మాయచేస్తూ మనసులను తగిన గాయాలకు ఉపశమనం కలిగించే వైద్యుడయ్యారు. మాయలు, మంత్రాలు లేవంటూ తన ఇంద్రజాల ప్రదర్శనలతో ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేశారు. హిప్నాటిజం చేస్తూనే అది శాస్త్రీయం కాదని ఖండించారు. నటుడిగా, వెంట్రిలాక్విజంతోనూ అందరినీ మెప్పించి... ప్రముఖ నటులనే తన అభిమానులుగా మార్చుకున్న వ్యక్తి బి.వి.పట్టాభిరామ్. కాకినాడ జిల్లాలో జన్మించి హైదరాబాద్‌లో స్థిరపడిన పట్టాభిరామ్‌కు ఈ ప్రాంతంతో విడదీయరాని అనుబంధం ఉంది. ఆయన మృతితో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో విషాదం నెలకొంది.

పుట్టింది శీలలో.. పెరిగింది కాకినాడలో

పట్టాభిరామ్ కాకినాడ జిల్లా కాజులూరు మండలం శీల గ్రామంలో జన్మించారు. తండ్రి రావుసాహెబ్ భావరాజు సత్యనారాయణ 15 మంది సంతానంలో ఈయన ఒకరు. రామచంద్రపురంలో ప్రాథమిక విద్య సాగింది. కౌమార దశలో ఓ ప్రమాదంలో తగిలిన గాయంతో కాలికి స్వల్ప వైకల్యంతో ఇబ్బంది పడ్డారు. కాకినాడ పీఆర్ ప్రభుత్వ కళాశాలలో బీఏ చదివేటప్పుడు ఇంద్రజాలంపై ఆసక్తి పెంచుకున్నారు. స్నేహితులతో రెండు మూడు గంటల పాటు ప్రదర్శనలు ఇస్తూ జిల్లా వాసులను మైమరపింపజేశారు. కాకినాడలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం చేసేవారు. తర్వాత హైదరాబాద్ బదిలీపై వెళ్లి అక్కడ స్థిరపడ్డారు. పట్టాభిరామ్ భార్య జయది ఉప్పాడ సమీపంలోని మూలపేట. వీరికి ప్రశాంత్ ఒక్కడే కుమారుడు. ఆయన అన్నయ్య సత్యమూర్తి ప్రముఖ కార్టూనిస్టు.

యువతను జాగృత పరుస్తూ..

కాజులూరు, ద్రాక్షారామ, తాళ్లరేవు, కరప, కాకినాడ రూరల్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులతోపాటు, పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులను పట్టాభిరామ్ నిర్వహించేవారు. కాకినాడకు చెందిన సైకాలజిస్టు గొడవర్తి సత్యమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన సైకాలజీ టుడే మనో వైజ్ఞానిక మాసపత్రికకు సహ సంపాదకుడిగా వ్యవహరించి, అనేక వ్యాసాలతో పాఠకుల సందేహాలను నివృత్తి చేసేవారు. కాకినాడ పీఆర్ కళాశాలలో బీఎస్సీలో లెక్కల్లో టాపర్‌గా నిలిచిన ఇద్దరికి తన తండ్రి పేర నగదు బహుమతి అందజేయాలని రూ.లక్ష నిధిని ఏర్పాటు చేశారు.

బహుముఖ ప్రజ్ఞావంతుడు

పీఆర్ కళాశాలలో పట్టాభిరామ్, నేను సమకాలికులం. వ్యక్తిత్వ నిర్మాణానికి ఆయన గొప్ప ఉదాహరణ. వైకల్యానికి కుంగిపోకుండా, కొన్ని మాసాలు మంచానికే పరిమితమైనప్పటికీ ఆత్మవిశ్వాసంతో దానిని అధిగమించారు. బహుముఖ ప్రజ్ఞావంతుడైన వ్యక్తిని కోల్పోవడం బాధాకరం.
- డాక్టర్ గొడవర్తి సత్యమూర్తి, కౌన్సెలింగ్ సైకాలజిస్టు, విశ్రాంత అధ్యాపకుడు

తెలుగువారికి తీరనిలోటు

పట్టాభిరామ్ కాకినాడలో జరిగిన సాహిత్య కార్యక్రమాలతోపాటు, వ్యక్తిత్వ వికాస తరగతులకు హాజరయ్యే సమయంలో ఆయనతో అనుబంధం పెరిగింది. విజ్ఞానదాయకమైన వ్యక్తిత్వ వికాసంతోపాటు, సాహిత్యానికి సంబంధించిన అనేక విషయాలను చర్చించేవాళ్లం. ఆయన మరణం సాహితీ లోకంతోపాటు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి తీరనిలోటు.
- మార్ని జానకిరామ్ చౌదరి, సాహితీ స్రవంతి నగరాధ్యక్షుడు, కాకినాడ

పింఛను పెంచి ఆదుకోండి

బిడ్డను మోసుకొస్తున్న సత్యనారాయణ, నాగమణి దంపతులు

18 ఏళ్ల కుమార్తె అరుణతో అలజింగి వెంకటలక్ష్మి..

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు పలువురు బాధితులు తమ గోడును వెల్లబుచ్చుకున్నారు. అరికరేవులకు చెందిన మారిశెట్టి వీర వెంకట సత్యనారాయణ, నాగమణి దంపతులు, కొవ్వూరు మండలం పసివేదలకు చెందిన అలజింగి వెంకటలక్ష్మి బిడ్డలు మంచానికే పరిమితమయ్యారు. తమ బిడ్డలకు ప్రస్తుతం దివ్యాంగులకు ఇచ్చే 6 వేలు పింఛను వస్తోందని, 15వేలు పింఛను మంజూరు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరారు. **- ఈనాడు, రాజమహేంద్రవరం**

సౌరఫలకం.. నిఘానేత్రం

మలకపల్లిలో ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా సభావేదికకు వెళ్లే మార్గంలో సౌరఫలకాలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఇవి. **- ఈనాడు, కాకినాడ**

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

www.JANAKULA.IN

అయినవిల్లి, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీ గంటి హరీష్‌మాధుర్ అన్నారు. మంగళవారం అయినవిల్లిలంకలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాసరావు, మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, సర్పంచి కుమ్మరి మాధవి, వస్కా శ్యామ్‌సుందర్, మేడిశెట్టి అంజిబాబు, సలాది పుల్లయ్యనాయుడు, మట్టపర్తి రాజేశ్వరరావు, వెలిగట్ల సాయిబాబు, మట్టపర్తి అచ్యుత్, పెంద్ర రమేష్ పాల్గొన్నారు.

అయినవిల్లిలంకలో పింఛను పంపిణీ చేస్తున్న ఎంపీ హరీష్

శ్రీవాణి దీక్ష విరమణ

ద్వారపూడి, న్యూస్‌టుడే: మండపేట మండలం కేశవరం గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణం చేపట్టాలని కోరుతూ 75 రోజులుగా శాంతియుతంగా నిరాహార దీక్ష చేస్తున్న సామాజిక కార్యకర్త వల్లూరి శ్రీవాణి మంగళవారం అనారోగ్య కారణాలతో దీక్ష విరమించారు. పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ప్రజా సంఘాల నేతలు ఆమెకు సంఘీభావంగా నిలిచి నిమ్మరసం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ఆందోళనను తాత్కాలికంగా విరమిస్తున్నానని, భవిష్య కార్యచరణను త్వరలో ప్రకటిస్తానన్నారు. అధికారులు స్పందించి ప్రహరీ నిర్మాణం చేపట్టాలని కోరారు.

శ్రీవాణికి నిమ్మరసం ఇస్తున్న వివిధ సంఘాల సభ్యులు

అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఇసుక, లంకమట్టి వంటి సహజ వనరులను అక్రమంగా తవ్వి తరలిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని కొత్తపేట ఆర్డీవో పి.శ్రీకర్ స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వనరులను తరలించినవారికి గనులశాఖ అధికారులు నోటీసులు జారీచేశారని వెల్లడించారు. ఆయా ర్యాంపుల్లో తవ్వకాలను డ్రోన్లతో చిత్రీకరించామన్నారు. అక్టోబరు 15 వరకు ఎలాంటి తవ్వకాలు చేపట్టకూడదని హెచ్చరించారు. మంగళవారం వై.వి.పాలెం ఏటిగట్టు దిగువున, కందాలపాలెం, మానేపల్లి ర్యాంపులను ఆయనతో పాటు తహసీల్దార్ పి.శ్రీపల్లవి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. కందాలపాలెం వద్ద ర్యాంపులోకి ట్రాక్టర్‌పై వెళ్లి పరిశీలన చేశారు. మానేపల్లి ర్యాంపు వద్ద రెండు పొక్లెయిన్లను సీజ్ చేశారు. గోదావరి నదిలో వేసిన బాటలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ట్రాక్టర్‌పై వెళుతున్న ఆర్డీవో శ్రీకర్, తహసీల్దార్ శ్రీపల్లవి

జులై నెలంతా సెక్షన్ 30 అమలు

రామచంద్రపురం: రామచంద్రపురం పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఈనెల 31 వరకు సెక్షన్ 30 అమలులో ఉంటుందని రామచంద్రపురం డీఎస్పీ బి.రఘువీర్ తెలిపారు. రామచంద్రపురం, ద్రాక్షారామ, పామర్రు, మండపేట పట్టణం, మండపేట గ్రామీణం, అంగర, రాయవరం పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ప్రాంతాలకు ఇది వర్తిస్తుందన్నారు. దీని ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడానికి వీలు లేదన్నారు. అవసరమైన వారు ముందస్తుగా డీఎస్పీ కార్యాలయంలో వివరాలు సమర్పించి అనుమతి పొందాలన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	24,000
పాతకాయ: గండేరా	25,000
గటగట	26,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-18,000
కొత్త (పచ్చి) కాయ	17,000-18,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	4,500
కిలో	300

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	90-00
రిటైల్ లైవ్	112-00
డ్రెస్ట్	162-00
స్కిన్‌లెస్	185-00

గోదావరికి వరద తాకిడి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ: గోదావరి నదికి వరద నీరు తాకింది. ఉత్తరాది రాష్ట్రాల్లో వర్షాలు కురవడంతో ఆ నీరు నదిలోకి చేరుతోంది. దీంతో నీరు కాస్త రంగు మారింది. పుష్కర ఘాట్ మొదటి స్తంభం వద్ద 46 అడుగులకు వరద నీరు చేరింది. తెలంగాణ, మహారాష్ట్రలో భారీ వర్షాలు పడుతుండగా అక్కడ ప్రాజెక్టుల్లోకి నీరు చేరుతోంది. ఆ నీరంతా నదిలో కలుస్తుంది.


పుష్కరఘాట్ వద్ద 46 అడుగులకు చేరిన నీరు

జనన ధ్రువీకరణ నకిలీ పత్రం కేసులో.. విశ్రాంత ఉపాధ్యాయుడికి పదేళ్ల జైలు

యానాం: పుదుచ్చేరిలోని వీఓసీ మహోన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేసిన సి.నారాయణసామి వయసు తక్కువ చూపిస్తూ నకిలీ జనన ధ్రువీకరణ పత్రం అందజేసిన నేరానికి పదేళ్లు జైలు శిక్ష పడింది. ఆయన వాస్తవానికి 2013లో ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంది. వయసు తక్కువగా చూపడంతో 2018 వరకు విధుల్లో కొనసాగారు. దీనివల్ల ప్రభుత్వానికి రూ.41.80 లక్షల నష్టం వాటిల్లిందని ప్రిన్సిపల్ గతంలో సీబీసీఐడీకి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపిన పోలీసులు వాస్తవాల్ని నిర్ధారించడంతో న్యాయమూర్తి నిందితుడికి పదేళ్ల జైలు, రూ.21వేలు జరిమానా విధించారు.

ఇసుక అక్రమ తవ్వకాలపై కొరడా

మూడు లారీలు సీజ్

పామర్రు: కోనసీమ జిల్లా కె.గంగవరం మండల పరివాహక ప్రాంతంలో అక్రమంగా ఇసుక తవ్వేస్తున్నట్టు ఇటీవల పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో కలెక్టరు ఆదేశాలపై రామచంద్రపురం ఆర్డీవో డి.అఖిల ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. మసకపల్లి గ్రామంలోని సర్వే నంబరు-8 ఏటిగట్టు వద్ద అనుమతులు లేకుండా అక్రమంగా గోంద్రుమట్టిని తరలించడాన్ని అధికారులు గుర్తించారు. మట్టిలోడుతో సిద్ధంగా ఉన్న మూడు లారీలను సీజ్‌చేయాలని ఆర్డీవో ఆదేశించారు. తహసీల్దారు శ్రీరామ్ మూడు లారీలను సీజ్‌చేసి జిల్లా భూగర్భ, గనుల శాఖకు అప్పగించారు. కార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్వో, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మసకపల్లి వద్ద ఇసుక ర్యాంపును పరిశీలిస్తున్న ఆర్డీవో అఖిల

డీసీసీబీ అభివృద్ధికి కృషి

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో రైతులకు అండగా ఉంటున్న జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(డీసీసీబీ)కు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు, అభివృద్ధికి కృషి చేస్తానని ఛైర్మన్ (పర్సన్ ఇన్‌ఛార్జి) తుమ్మల రామస్వామి(బాబు) అన్నారు. ఆయన మంగళవారం ఆప్కాబ్ విజయవాడ సీజీఎం ఎన్.వెంకటరత్నం బృందంతో సమావేశం నిర్వహించారు.

EENADU Classifieds

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. రాజమండ్రి (ఇంతకు ముందు మెట్రో లాడ్జి) ఇప్పుడు same కేంప్. శ్రీసాయిలక్ష్మి లాడ్జిలో మందులు. SVG మార్కెట్ రోడ్, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 3, 17 తేదీల్లో.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

కేరళ సాయిభగవతి మాంత్రిక జ్యోతిష్యం, పి.వి.పళని స్వామి. వ్యాపారం, ఉద్యోగం, ఆరోగ్య సమస్య, చదువు, ప్రేమ, పెళ్లి, భార్యాభర్తల కలహం, సంతాన, స్త్రీ పురుష వ్యక్తిగత, ఎటువంటి సమస్యలైనా పరిష్కారం. సంప్ర: 90084 29340.

REAL ESTATE

HOUSE FOR SALE

KAKINADA CITY

అన్నవరం మెయిన్‌రోడ్‌లో 3 సెంట్లు 20 గ॥ల్లో 1 BHK, 2 షాపులు షట్టర్స్ గలవి, 5 సెంట్లు ఖాళీస్థలంతో కలిపి అమ్మకం. Contact: 81256 96501, 89195 69546.

GENERAL

Kkd & సామర్లకోటలో 45 లక్షలు & 30 లక్షలకే, House (85 లక్షలు, 1.20 లక్షలకే విల్లా), Open Sites అమ్మకం. 80% లోన్ Kuda, 98490 40891.

EENADU for Advertisement Contact: 8008597607

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి గైట్ కాలేజ్ ఎదురుగా, చక్రద్వారబంధంలో 384 చ॥గ॥ల స్థలము అమ్మబడును. నో బ్రోకర్స్, Contact Cell: 98483 14211.

JOBS

Male Manager cum Cashier. Minimum experience 10 years. Age limit 45 years. The Raymond Shop, Kotagummam, Rajahmundry.

Telecallers, Minimum Experience 1 year. The Raymond Shop, Kotagummam, Rajahmundry. Send your application only via Whats App to: 97037 33355.

రాజమండ్రిలో పెట్రోల్ బంక్‌లో పని చేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. కాంటాక్ట్: Cell: 99633 18578.

రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. భో+ వ+ మంచి జీతం + ఇన్సెంటివ్స్ కలవు. 99590 21122/ 99590 31122.

రామకృష్ణ ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్దులు, పేషంట్లు సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. వ. + జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ✆ 92814 52845, 82475 00574.

రామకృష్ణ ఓల్డేజ్ హోం (TG No-1) Hyd శ్రీమంతుల ఇండ్లలో వృద్దులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+ వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119430, 9618802390.

కాకినాడ, విద్యుత్‌నగర్‌లో ఇంటిపని చేయుటకు పనివారు కావలెను. భార్య ఇంటిపని చేసుకొంటూ, భర్త బయట ప్రైవేటుగా పని చేసుకొనవచ్చును. జీతం + ఉచిత వసతి కలదు. ✆ 90145 27768.

సివిల్ ఇంజినీర్ కావలెను. 5 సం॥ల అనుభవం కలిగి ఉండాలి, రాజమండ్రిలో పనిచేయుటకు. Contact Cell: 733 111 7337.

ప్రభాకరనిధి, దేవిచౌక్, రాజమండ్రి నందు బిజినెస్ ప్రమోషన్ చేయుటకు అభ్యర్థులు కావలెను. ఆసక్తిగలవారు సంప్రదించండి. సెల్: 79952 33384.

FACULTY/ TEACHERS

Wanted experienced teachers to teach Mathematics, English & Social for High School & Upper Primary. Sri Aditya EM School, Kadiam. ✆ 98665 31066.

TOURS AND TRAVELS

మహాలయ పక్షంలో నేపాల్ (ముక్తినాథ్) 6-9-25 తేదీ, 12 రోజులు, టికెట్ 25,000. రైలు. భోజనం, A/C బస్సు, రూం. కె.వాసు, నెల్లూరు. ✆ 94913 40504.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-70 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

జస్టిస్ మల్లికార్జునరావు తండ్రి.. శ్రీరామచంద్రమూర్తికి వైకుంఠ సమారాధన

అయినవిల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు తండ్రి శ్రీరామచంద్రమూర్తి దివంగతులైన సందర్భంగా స్వగ్రామమైన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం నేదునూరులో మంగళవారం 12వ రోజున కర్మకాండ నిర్వహించారు. వైకుంఠ సమారాధనలో భాగంగా నారాయణ స్తుతి చేపట్టారు. శ్రీరామచంద్రమూర్తి పెద్ద కుమారుడు వెంకటాచలం అమలాపురంలో ఫార్మా వ్యాపారం చేసేవారు. రెండో కుమారుడు జస్టిస్ మల్లికార్జునరావు హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నారు. మూడో కుమారుడు సుబ్బారావు విజయవాడలో ఏపీపీగాను, నాలుగో కుమారుడు రవిప్రసాద్ ఒడిశాలో ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. కుమార్తె బాలమ్మ హైదరాబాద్‌లో ఉంటున్నారు. పలువురు బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీరామచంద్రమూర్తి (పాత చిత్రం)

లారీని ఢీకొట్టిన వ్యాన్.. చోదకుడి మృతి

కిర్లంపూడి, న్యూస్‌టుడే : విశాఖపట్నం - రాజమహేంద్రవరానికి ఆంగ్ల దినపత్రికను తరలిస్తున్న వ్యాన్ కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్‌ప్లాజా సమీపంలో ఎన్‌హెచ్‌పై ఆగి ఉన్న లారీని వెనక నుంచి ఢీకొట్టినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. వివరాలివీ.. విశాఖపట్నం నుంచి పేపరు కట్టలను తరలిస్తున్న వ్యాను టోల్‌ప్లాజా సమీపానికి వచ్చేసరికి మంగళవారం తెల్లవారుజామున 4.30 గంటల సమీపంలో రోడ్డుపై ఆగిఉన్న లారీని వెనక నుంచి ఢీకొట్టడంతో డ్రైవరు సూరిశెట్టి శ్రీధర్(43) వ్యాన్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయారు. ఎన్‌హెచ్ నిర్వహణ అంబులెన్స్ సిబ్బంది, స్థానికులు క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్‌ను అతికష్టంపై బయటకుతీసి ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆలమూరు మండలం జొన్నాడకి చెందిన శ్రీధర్ పదేళ్లుగా ఆంగ్లపత్రిక పేపర్ కట్టలను తరలించేవాడు. కడియానికి చెందిన వాహన యజమాని వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శ్రీధర్‌కు భార్య మంగ, ఇంటర్, 8వ తరగతి చదువుతున్న లాస్య, యజ్ఞ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడి సోదరుడు సూరిశెట్టి గంగాజలం ఫిర్యాదుపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

సూరిశెట్టి శ్రీధర్ (పాత చిత్రం)

(c) eenadu

జొన్నాడ ఇసుక రేవు పరిశీలన

ఆలమూరు: జొన్నాడ ఇసుక రీచ్‌ను మంగళవారం మండలస్థాయి టాస్క్‌ఫోర్స్ బృందం పరిశీలించింది. తహసీల్దార్ ప్రకాష్ బాబు, ఎంపీడీవో రాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అక్టోబర్ 15 వరకు ఇసుక తవ్వకాలపై నిషేధం ఉందని, అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

సెక్షన్ 30 అమలు

కొత్తపేట: కొత్తపేట సబ్‌డివిజన్ పరిధిలో ఈ నెల 31 వరకు సెక్షన్ 30 అమల్లో ఉంటుందని డీఎస్పీ సుంకర మురళీమోహన్ తెలిపారు. మంగళవారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. కొత్తపేట, రావులపాలెం, ఆలమూరు, ఆత్రేయపురం, పి.గన్నవరం, అంబాజీపేట, అయినవిల్లి, నగరం, రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులు, ర్యాలీలు వంటివి నిర్వహించరాదన్నారు.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

వెంకన్న సన్నిధిలో సీనియర్ సివిల్‌జడ్జి

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అమలాపురం సీనియర్ సివిల్‌జడ్జి పి.రమాదేవి దంపతులు మంగళవారం దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.

జడ్జికి స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ ప్రతినిధులు

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884
ఉ॥ 10 - మ॥ 1

స్పందనకు వందనం

కొళాయిలకు మరమ్మతులు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం కొత్తకాలనీలో మంచినీటి కొళాయిలకు మరమ్మతులు రావడంతో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎల్.దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకుని వెళ్లడంతో సిబ్బందిని పంపి బాగు చేయించారు.

పంటబోదెలో పూడికతీత

రావులపాలెం గ్రామీణం: ఈతకోట నుంచి ముమ్మిడివరప్పాడు వెళ్లే రోడ్డులో పంటబోదెలో పూడిక పేరుకుపోవడంతో సాగునీరు పారక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఉపాధిహామీ పథకం అధికారులకు తెలియజేయగా కూలీలతో పూడిక తీయించారు.

తీర గ్రామాల్లో రక్షణ చర్యలకు సన్నద్ధం

మామిడికుదురు: తీర గ్రామాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై సంబంధిత అధికారులంతా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసి ఇవ్వాలని డీఎల్‌డీవో జె.వేణుగోపాల్ అన్నారు. మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష చేశారు. బలహీనంగా ఉన్న ఏటిగట్లను గుర్తించి ఇసుక బస్తాలు సిద్ధం చేయాలన్నారు. బాధితులకు పునరావాస సౌకర్యాలు, అవసరమైన పడవల ఏర్పాటు, తాగునీరు, భోజన వసతి తదితర వాటికి సంబంధించి చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. వరద ప్రమాద హెచ్చరికలు జారీ అయ్యే సమయంలో ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలన్న విషయాలపై సిద్ధంగా ఉండాలన్నారు. తహసీల్దారు సునీల్‌కుమార్, ఉప తహసీల్దారు శరణ్య, ఏవో వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అధికారులతో సమీక్షిస్తున్న డీఎల్‌డీవో వేణుగోపాల్

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బండారు, నాయకులు

సంక్షేమం, అభివృద్ధిలో ముందంజ

కొత్తపేట, న్యూస్‌టుడే: ఏడాదిలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తపేట కాపు కల్యాణ మండపంలో 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతాంగానికి ఉపయోగపడేలా లొల్లలాకుల అభివృద్ధి, పిచ్చుకలంకను పర్యాటకంగా అభివృద్ధి తదితర కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అన్న క్యాంటిన్లు, మత్స్యకార భరోసా, తల్లికి వందనం, దీపం లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ తదితరాలతో మేలు జరుగుతుందన్నారు. కరపత్రాలను ఆవిష్కరించారు. రాష్ట్ర రైతు నాయకులు ఆకుల రామకృష్ణ, పలివెల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

గట్టుతో గుబులు

న్యూస్‌టుడే, ఆత్రేయపురం, రావులపాలెం పట్టణం

గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకొని ముందుకెళ్లాల్సిన దూరదృష్టి యంత్రాంగంలో లోపించింది. ఏటిగట్ల విషయంలో అది కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం గోదావరి వరదలు వచ్చే కాలం. బలహీనంగా ఉన్న గట్లు తెగితే తీవ్రనష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. 1986 నాటి వరదలను దృష్టిలో పెట్టుకుని జిల్లావ్యాప్తంగా చాలావరకు అభివృద్ధి చేశారు. కొత్తపేట నియోజకవర్గంలోని ఆత్రేయపురం, రావులపాలెం మండలాల పరిధిలోని గౌతమి కుడిగట్టును ఆత్రేయపురం, వాడపల్లి, వెలిచేరు, పేరవరం, ఉచ్చిలి, మెర్లపాలెం, ఊబలంక, రావులపాలెం తదితర చోట్ల అసంపూర్తిగా వదిలేశారు. దీంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వెలిచేరు వద్ద ఇలా..

పేరవరంలో బలహీనంగా ఏటిగట్టు

ఏటా వీడని భయం

జులై నెల వచ్చిందంటే చాలు ఈ ప్రాంత ప్రజలకు వరద గుబులు రేగుతుంది. కంటిపై కునుకు లేకుండా గడుపుతుంటారు. ఏటా వరదల సమయంలో 25 లక్షల క్యూసెక్కుల మేర నీరు వచ్చినా ఎటువంటి ప్రమాదం లేదని జలవనరులశాఖ చెబుతున్నప్పటికీ చాలాచోట్ల గట్లు బలహీనంగా ఉండటంతో ఎప్పుడు ఎక్కడ గండి పడుతుందోనన్న ఆందోళన ప్రజలను వీడటం లేదు. గత వరదల సమయంలో గట్లు బలహీనంగా ఉండటంతో నదీ పరీవాహక ప్రజలు బెంబేలెత్తారు. దీనిపై మండల సమావేశాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకొస్తున్నా చర్యలు లేవు. ఇప్పటికైనా తగు చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరుతున్నారు.

కోతకు గుర్రై, మట్టిని తరలించి..

ప్రధానంగా మార్గాన్ని పటిష్ఠంగా ఉంచితే వరద తాకిడి గట్టుకు తాకదు. అనేక ప్రాంతాల్లో ఇవి కోతకు గురవ్వడం, కొందరు అక్రమార్కులు మట్టిని తొలగించడం వల్ల సమస్య తలెత్తుతోంది. మట్టి తరలించేందుకు వేసిన ర్యాంపులు సరిచేయలేదు. ప్రస్తుతం వరద రక్షణ గట్లు నడవడానికి సైతం వీలులేకుండా ఉన్నాయి. తుప్పలు, చెత్తాచెదారంతో నిండాయి.

ప్రభుత్వానికి నివేదించాం

ఆత్రేయపురం, రావులపాలెం మండలాల పరిధిలో ఏటిగట్ల పటిష్ఠతకు చర్యలు తీసుకుంటాం. దీనికి సంబంధించి రూ.46 కోట్లతో ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించాం. నిధులు వస్తే ఎటువంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం. - ఎన్.శివప్రసాద్, జేఈ, గోదావరి హెడ్‌వర్క్స్(గౌతమి కుడిగట్టు)

అతిసారంపై అప్రమత్తత అవసరం

అంబాజీపేట: అతిసారంపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, అంబాజీపేట, ముక్కామల పీహెచ్‌సీల వైద్యులు కె.ఎస్.శ్రీనివాస్, కె.సుమప్రియ అన్నారు. అతిసార మాసోత్సవాల్లో భాగంగా ఆయా పీహెచ్‌సీల ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీలను నిర్వహించారు. ఉద్యోగులు, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న వైద్యులు, సిబ్బంది

యువకుల రక్తదానం

వద్దిపర్రు(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: వద్దిపర్రు గ్రామానికి చెందిన ఎవీఎస్ అధికారి పల్లేటి రాజబాబు పుట్టినరోజు సందర్భంగా మంగళవారం స్థానిక పల్లేటి ట్రస్టు, రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 30 మంది యువకులు రక్తదానం చేశారు. తొలుత కేకు కోసి పంచారు. ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే డెంగీ నివారణ

మామిడికుదురు, రావులపాలెం పట్టణం, గ్రామీణం, ఆత్రేయపురం, న్యూస్‌టుడే: పరిసరాలను నిత్యం శుభ్రంగా ఉంచుకుంటూ, మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటే డెంగీ బారిన పడకుండా ఉండొచ్చని నగరం పీహెచ్‌సీ సిబ్బంది నినదించారు. జాతీయ డెంగీ మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. వ్యాధి లక్షణాలను వివరించారు. వైద్యాధికారి జాన్ లెవీ, ఆరోగ్య పర్యవేక్షకుడు బి.నరసింహారావు, సీహెచ్‌వో కె.ఎస్.సత్యవతి, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ జాన్‌లెవీని సత్కరించారు. ★ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల ఎటువంటి వ్యాధులు దరిచేరవని ఊబలంక పీహెచ్‌సీ వైద్యులు శ్రీకాంత్, హసీనా అన్నారు. రావులపాలెం పరిసర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. ★ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ఆత్రేయపురం పీహెచ్‌సీ వైద్యాధికారులు ఐ.హైమశ్రీ, పి.సౌమ్య, సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు సూచించారు. డెంగీ మాసోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ విజయభాను తదితరులు పాల్గొన్నారు.

రావులపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

ప్రతి విద్యార్థి పురోగతిపై దృష్టి పెట్టండి

మామిడికుదురు, న్యూస్‌టుడే: పాఠశాలల్లో ప్రతి విద్యార్థి పురోగతిపై ఉపాధ్యాయులు పూర్తి దృష్టి పెట్టి వారిని ప్రతిభావంతంగా తీర్చిదిద్దాలని డీఎల్‌డీవో జె.వేణుగోపాల్ అన్నారు. లూటుకుర్రు జడ్పీ ఉన్నత పాఠశాలను మంగళవారం సందర్శించిన ఆయన అక్కడి తరగతి గదులను చూశారు. ఈ సందర్భంగా విద్యార్థి మిత్ర కిట్లలో భాగంగా వచ్చిన ఏకరూప దుస్తులు, బూట్ల నాణ్యతను పరిశీలించారు. ఎంఈవోలు ఎస్.లక్ష్మీనారాయణ, ఎం.వెంకన్నబాబు ఆయన వెంట ఉన్నారు. అనంతరం డీఎల్‌డీవో మామిడికుదురు మండల పరిషత్ కార్యాలయాన్ని పరిశీలించి స్థానిక అధికారులతో మాట్లాడారు.

భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షుడికి అభినందన

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: అమరావతిలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర భాజపా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మాధవ్‌ను ఆత్రేయపురానికి చెందిన రాష్ట్ర యువమోర్చా కార్యదర్శి చిర్ల వెంకటపద్మావతి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో పార్టీ మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

విద్యాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక: నామన

మామిడికుదురు, న్యూస్‌టుడే: మగటపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థి మిత్ర కిట్లను జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ నామన రాంబాబు మంగళవారం పంపిణీ చేశారు. విద్యాభివృద్ధికి పటిష్ఠమైన ప్రణాళికతో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సర్పంచి సూరిశెట్టి లక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు గుండాబత్తుల పార్వతి, ప్రధానోపాధ్యాయిని కె.రామలక్ష్మి పాల్గొన్నారు.

రాయితీపై డ్రోన్ అందజేత

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేట కృషీవల కోకోనట్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ సంస్థకు వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా 80 శాతం రాయితీపై డ్రోన్‌ను మంగళవారం అందించారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద దీనిని సంస్థ ప్రతినిధులు గణపతి వీరరాఘవులు, ముత్యాల జమ్మీలు, అడ్డాల గోపాలకృష్ణకు అందజేశారు. అంబాజీపేట యూనియన్ బ్యాంకు మేనేజర్ ఎం.శ్రీధర్, పి.గన్నవరం ఇన్‌ఛార్జి ఏడీఏ విజయకుమార్, ఏవో దుర్గాప్రసాద్, ఏఈవో దంగేటి దుర్గారావు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ పేరుతో అన్నదానం

కొత్తపేట, న్యూస్‌టుడే: డొక్కా సీతమ్మ పేరుతో భోజనశాల ఏర్పాటు చేయడం అభినందనీయమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం గొలకోటివారిపాలెంలోని పంచముఖ ఆంజనేయస్వామికి ఆయన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డొక్కా సీతమ్మ పేరుతో ఏర్పాటు చేసిన భోజన శాలను ప్రారంభించారు. ప్రతి మంగళవారం అన్నదానం జరుగుతుందని కమిటీ సభ్యులు మాధవ తెలిపారు. అనంతరం పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. కరుటూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రామాల్లో పింఛన్ల పంపిణీ

కొత్తపేట, న్యూస్‌టుడే: సంక్షేమం, అభివృద్ధి రెండింటిలోనూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. మంగళవారం మందపల్లి, వాడపాలెం గ్రామాల్లో వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. నియోజకవర్గం మొత్తం 41,908 పింఛన్లకు గాను రూ.18.19 కోట్లు పంపిణీ జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతం కృష్ణ, ఎస్.సత్యనారాయణ, దర్నాల రామకృష్ణ పాల్గొన్నారు.

www.JANAKULA.IN

గుంతల దారులు.. చోదకుల అవస్థలు

జొన్నాడ-కాకినాడ ప్రధాన రహదారిపై ఆలమూరులో పలు చోట్ల గుంతలు పడటంతో రాకపోకలకు వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఈ రహదారి దురవస్థ వర్ణనాతీతంగా ఉండేది. కూటమి అధికారంలోకి వచ్చాక తాత్కాలిక మరమ్మతులు చేయడంతో ప్రయాణికులు స్వాంతన పొందారు. వర్షాకాలం మొదలయ్యే ప్రస్తుత తరుణంలో మళ్లీ అక్కడక్కడా ఈ రహదారిపై గుంతలు పడ్డాయి. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఆలమూరు

మీద పడితే అంతే..

అయినవిల్లిలంక ప్రాథమికోన్నత పాఠశాలలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం వద్ద మరుగుదొడ్డి తలుపు పైభాగం ఊడిపోయి ప్రమాదకరంగా వేలాడుతోంది. ఈ తలుపు జారిపడతే అక్కడి చిన్నారులు గాయపడతారని తల్లిదండ్రులు వాపోతున్నారు. దీనిని పరిశీలించి మరమ్మతులు చేపడతామని పంచాయతీ కార్యదర్శి సూర్యనారాయణమూర్తి తెలిపారు.

- న్యూస్‌టుడే, అయినవిల్లి

చెత్తకుప్పలతో దుర్గంధం

అప్పనపల్లి బాలబాలాజీస్వామి పాత ఆలయానికి వెళ్లే రహదారి చెంత చెత్తకుప్పలు ఉండటం కారణంగా భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. వాటి నుంచి విపరీతంగా దుర్వాసన వస్తుండటంతో ముక్కు మూసుకుని వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. వ్యర్థాలను పూర్తిగా తొలగించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని ఆలయ ఇన్‌ఛార్జి ఏసీ సత్యనారాయణ దృష్టికి తీసుకువెళ్లగా అక్కడి రోడ్డు పక్కన చక్కదిద్దేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, మామిడికుదురు

స్తంభం.. రాకపోకలకు ఆటంకం

లక్కవరం కూడలిలో బట్టేలంక నంబర్-1 పంటకాలువపై వంతెన దారి మధ్యలో విద్యుత్తు స్తంభం ప్రయాణికుల రాకపోకలకు అడ్డుగా ఉంది. ఏడెనిమిది సంవత్సరాల క్రితం ఇక్కడ ఉన్న వంతెనను విస్తరించారు. ఆ సమయంలో స్తంభాన్ని తొలగించలేదు. ఈ వంతెన మీదుగా బట్టేలంకకు వెళ్లడానికి నిత్యం పలువురు ద్విచక్ర వాహనాలు, సైకిళ్లపై ప్రయాణిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ప్రమాదకరంగా ఉంటోంది. స్తంభాన్ని మార్చడానికి చర్యలు తీసుకుంటామని లక్కవరం పంచాయతీ కార్యదర్శి అబ్బాస్‌అలీ చెప్పారు. - న్యూస్‌టుడే, మలికిపురం

నాడు-నేడూ అసంపూర్తిగానే..

చిరతపూడి చిట్టిచెరువుగట్టు ప్రాథమిక పాఠశాల భవనం నేటికీ అసంపూర్తిగానే దర్శనమిస్తోంది. గత వైకాపా పాలనలో నాడు-నేడు పథకంలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అయిదేళ్లు గడిచిపోయాయి. ఇప్పటికీ అసంపూర్తిగానే ఉంది. కూటమి ప్రభుత్వంలోనైనా పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. దీనిపై మండల విద్యాశాఖాధికారి మోకా ప్రకాష్‌ను వివరణ కోరగా నిధుల కొరతతో పనులు నిలిచిపోయినట్లు చెప్పారు. - న్యూస్‌టుడే, అంబాజీపేట

ఆక్వా చెరువుల తవ్వకాలకు యత్నం

అయినవిల్లి, న్యూస్‌టుడే: నేదునూరులో రొయ్యల చెరువుల అక్రమ తవ్వకాలకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయని స్థానిక రైతులు వాపోతున్నారు. మురుగు కాలువకు ఆనుకుని చెరువులు తవ్వితే ముంపునీరు కిందకు దిగని కారణంగా పంటచేలు దెబ్బతింటాయని అయినవిల్లి, వెలువలపల్లి, చింతనలంక గ్రామాలకు చెందిన వారు అంటున్నారు. ఇప్పటికే భూగర్భజలాలు కలుషితం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి

అంబాజీపేట, న్యూస్‌టుడే: మహాన్యూస్ ఛానల్ ప్రధాన కార్యాలయంపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని అంబాజీపేటలో ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా ప్రతినిధులు మంగళవారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. స్థానిక చౌరస్తా నుంచి పి.గన్నవరం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం వరకు ప్రదర్శన కొనసాగింది. పలు ఛానళ్లు, పత్రికలకు చెందిన విలేకరులు పాల్గొని సీఐ రుద్రరాజు భీమరాజు, ఎస్సై కె.చిరంజీవిలకు వినతిపత్రం అందజేశారు.

జూద శిబిరంపై దాడి

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: సఖినేటిపల్లిలో జరుగుతున్న జూద శిబిరంపై పోలీసులు మంగళవారం దాడి చేశారు. ఆరుగురు జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న రూ.4,500 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై దుర్గాశ్రీనివాస్ తెలిపారు.

సమ్మెను విజయవంతం చేయండి

రావులపాలెం పట్టణం, ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ఉద్యోగ, రైతు వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఈ నెల 9న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూకల బలరాం అన్నారు. రావులపాలెంలోని ఉల్లి సంచార ఆటో యూనియన్ సభ్యులు, ఆత్రేయపురం కొబ్బరి వలుపు, భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించిన గోడపత్రికలను మంగళవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కుచ్చు పాపారావు, చిన్న, సూరన్న, లక్ష్మణ్, కొలసాయి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం

మలికిపురంలో నిపుణులకు సత్కారం

రాజోలు, మలికిపురం, అంబాజీపేట, ఆలమూరు, పి.గన్నవరం, న్యూస్‌టుడే: రాజోలు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ పి.సి.రాయ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రిన్సిపల్ పి.సాయిబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి నేత్రవైద్య నిపుణురాలు కె.సృజన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చదువుతో పాటు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సమాజసేవలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మనాభం, బోస్, నల్లి రాజు పాల్గొన్నారు. ■ మలికిపురం రోటరీక్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో వైద్యనిపుణులు రాపాక రమేశ్‌బాబు, అలేఖ్య దంపతులను సన్మానించారు. రోటరీక్లబ్ అధ్యక్షుడు గెడ్డం ఫిలిప్‌రాజు, సభ్యులు పాల్గొన్నారు. ■ అంబాజీపేట మండలం ఇరుసుమండ దీవెన ఆసుపత్రి వైద్యులు అంబటి విజయరాజు, ఎస్.అచ్యుతమౌనికలను సర్పంచి జల్లి బాలరాజు, మాజీ సర్పంచి నూకపెయ్యి చిన్న, కుమార్ సత్కరించారు. ■ ఆలమూరు సీహెచ్‌సీ, పెదపళ్ల, చొప్పెల్ల పీహెచ్‌సీ వైద్యాధికారులకు సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ■ పి.గన్నవరం సామాజిక ఆసుపత్రి సూపరింటెండెంట్ రాఘవేంద్రరావు ఆధ్వర్యంలో కేకు కోసి పంచారు. వైద్యులు కోటేశ్వరరావు, సురేంద్ర, మాధురి, వందన తదితరులు పాల్గొన్నారు. మమత స్వచ్ఛంద సేవాసమితి వ్యవస్థాపకుడు కోరుకొండ జాన్, గౌరవ అధ్యక్షుడు నల్లా పెద్దకాపు వైద్యులను సత్కరించారు.

ఇరుసుమండలో గ్రామస్థుల ఆధ్వర్యంలో..

అన్నదాతలకు అండగా 'రైతు నేస్తం'

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: రైతుల ఆర్థిక సుస్థిరతే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు నేస్తం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెదేపా రైతువిభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ అన్నారు. రావులపాలెం మండలం గోపాలపురం తెదేపా అధ్యక్షుడు అధికారి నాగు అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డీసీసీబీ రావులపాలెం బ్రాంచి సౌజన్యంతో గోపాలపురం పీఏసీఎస్ రైతులకు రుణాలు అందించడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఓదూరి శివ, నూకపెయ్యి సుధాకర్, యాళ్ల మునీశ్వరరావు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలకు చేసిన సేవలే గుర్తింపునిస్తాయని డీఎల్‌డీవో టి.వి.రాజేశ్వరరావు, డీఎల్పీవో రాజు అన్నారు. రావులపాలెం డిప్యూటీ ఎంపీడీవో వి.కృష్ణ ఉద్యోగ విరమణ నేపథ్యంలో ఎంపీడీవో మహేష్ ఆధ్వర్యంలో మంగళవారం సత్కార సభ నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు కుడుపూడి శ్రీనివాస్, ఎల్.దుర్గాప్రసాద్, ఏవో మంగతాయారు, విజయ్, కె.శారద తదితరులు పాల్గొన్నారు.

కృష్ణ దంపతులను సత్కరిస్తున్న పంచాయతీ అధికారులు

పూడిక తీసి.. వెతలు తీర్చి

- న్యూస్‌టుడే, మలికిపురం

లక్కవరం మైనర్ డ్రెయిన్‌లో పూడిక తొలగించి సరి చేస్తున్నారు. ఇది చింతలపల్లి పంటకాలువ నుంచి శ్మశానవాటిక మీదుగా 1.4 కి.మీ.లు ప్రవహించి వేపచెట్టు మీడియం డ్రెయిన్‌లో కలుస్తుంది. డంపింగ్ యార్డులా మారిపోయింది. గ్రామంలో సేకరించిన చెత్తాచెదారం, వ్యర్థాలను గట్టు పొడవునా వేస్తుండటంతో మొత్తం పూడిపోయి సమస్యాత్మకంగా తయారైంది. దశాబ్దాల నుంచి ఎవరూ పట్టించుకోని పరిస్థితుల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల ఏర్పడిన లక్కవరం సాగునీటి సంఘం అధ్యక్షుడు రాపాక మల్లికార్జునరావు దీనిపై దృష్టిపెట్టి శుభ్రం చేయించారు.

తూర పగిలి నీరువృథా..

గూడపల్లి మైనర్ డ్రెయిన్ తూర్పువైపు ప్రవహించి గంటాలమ్మ ఆలయం సమీపంలోని కూనవరం డ్రెయిన్‌లో కలుస్తుంది. లక్కవరం, గూడపల్లి మైనర్ డ్రెయిన్లను చింతలపల్లి పంటకాలువ కింద యూటీ(అండర్ టన్నెల్)తో కలిపి ఉంది. ఇదికూడా చాలా ఏళ్లనుంచి పనిచేయడం లేదు. ఇటీవల యూటీకి ఉన్న తూర ధ్వంసమై పంటకాలువలోని సాగునీరు గూడపల్లి డ్రెయిన్‌లోకి వృథాగా పోతోందని స్థానిక రైతు, లక్కవరం నీటిసంఘం టీసీ చెబుతున్నారు. దీన్ని సరిచేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

లక్కవరం డ్రెయిన్‌లో పొక్లెయిన్‌తో పనులు

చర్యలు తీసుకుంటాం

లక్కవరం, గూడపల్లి మైనర్ డ్రెయిన్లు ఎప్పటినుంచో మూసుకుపోయాయి. వీటిని సరిచేసి మురుగునీటి పారుదల సక్రమంగా ఉండేటట్లు చర్యలు తీసుకుంటాం. యూటీని(తూర) సరిచేస్తాం.
- ఆర్.నాగార్జున, జలవనరులశాఖ (డ్రెయినేజీ విభాగం) డీఈ

రాజోలు రోటరీ క్లబ్‌కు పురస్కారాలు

రాజోలు: 2024-25 సంవత్సరానికి గాను రాజోలు రోటరీ క్లబ్‌కు ఆరు పురస్కారాలు దక్కాయని అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. రాజమహేంద్రవరంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా వీటిని అందుకున్నామని వివరించారు. వివిధ విభాగాల్లో పురస్కారాలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య సంఘ సభ్యులు మంగళవారం ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాసు శ్రీనివాసరంగనాయకమూర్తి, చలువాది త్రినాథ్, కొత్త శ్రీనివాసరావు, రాజా నాగరత్నకుమార్, కాసు సతీష్, లక్కింశెట్టి బాలాజీ, కాసు భవాని, కొత్త పద్మావతి పాల్గొన్నారు.

జ్ఞాపిక అందుకుంటున్న క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్

ఆక్రమణలు, మొక్కల తొలగింపు

మలికిపురం: దిండి గ్రామంలో రామరాజులంక పంటకాలువ గట్టుపై ఆక్రమణలు, మొక్కలు తొలగించి శుభ్రం చేశారు. ఈ గట్టుపై స్థానికులు కొందరు ఆక్రమించుకుని మొక్కలు వేయడంతో నీరు సక్రమంగా పారుదల లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఫలితం ఉండేది కాదు. దీంతో సర్పంచి ముదునూరి శ్రీనివాసరాజు కల్పించుకుని ఎంపీటీసీ సభ్యులు తాడి దుర్గ, సురేశ్ సహకారంతో రూ.40 వేల సొంత నిధులతో దిండి-రామరాజులంక సరిహద్దు నుంచి బాలయోగి కూడలి వరకు గట్టుపై మొక్కలు, చెట్లు తొలగించారు. ఇకమీదట ఆక్రమణలకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్థానికులు కోరుతున్నారు.

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం

శక్తి యాప్‌తో మహిళలకు రక్షణ

అవగాహన కల్పిస్తున్న ఎస్సై కిషోర్‌బాబు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పిల్లల భద్రత, మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం 'శక్తి యాప్ పోలీస్'ను తెచ్చిందని, దీనిని అందరూ డౌన్‌లోడ్ చేసుకోవాలని పట్టణ ఎస్సై కిషోర్‌బాబు పేర్కొన్నారు. ఈ యాప్‌పై అమలాపురం వడ్డి గూడెం సాంఘిక సంక్షేమ వసతిగృహంలో మంగళవారం బాలికలకు అవగాహన కల్పించారు.

ఇంటింటా పింఛన్ల పంపిణీ

పింఛను అందిస్తున్న రమణబాబు

అమలాపురం పట్టణం: అమలాపురంలో తెదేపా, జనసేన పార్టీ, భాజపా నాయకులు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, యేడిద శ్రీను, తిక్కిరెడ్డి నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

అమలాపురం గ్రామీణం: పేరూరులో డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి పింఛన్లు అందజేశారు.

కొత్తలంక పీహెచ్‌సీ వద్ద ర్యాలీలో వైద్యసిబ్బంది

పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించడం ద్వారా డెంగీ బారిన పడకుండా జాగ్రత్త వహవచ్చని కొత్తలంక పీహెచ్‌సీ వైద్యాధికారి డా.సీహెచ్ ముకుంద సూచించారు. జాతీయ డెంగీ మాసోత్సవంలో భాగంగా ముమ్మిడివరం మండలం కొత్తలంకలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో విమలకుమారి, శాంతకుమారి, వనిత, సుశీల, శ్రీనివాసరావు, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సీఐటీయూ) పిలుపు మేరకు ముమ్మిడివరం నగర పంచాయతీ ఇంజినీరింగ్ కార్మికులు మంగళవారం కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. సంఘ ఉపాధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగంలో పనిచేసే కార్మికులకు జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఐయిదేళ్ల సర్వీసు పూర్తి చేసిన కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. ఈ నెల 4న వలో విజయవాడ కార్యక్రమం అనంతరం పూర్తి స్థాయి సమ్మెలోకి వెళ్తామన్నారు.

నిరసన తెలుపుతున్న కార్మికులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమస్య: అమలాపురం ప్రధాన తపాలా కార్యాలయం ఎదురుగా చెట్టుపక్కన వారు చెత్త వేస్తున్నారు. వర్షపునీరు వెళ్లేదారి లేక అక్కడే నిలిచిపోతోంది. -నాయుడు, వ్యాపారి

సమస్య: అమలాపురంలోని గడియార స్తంభం సెంటర్ రోడ్డు దుమ్ము, ధూళితో నిండి అపరిశుభ్రంగా తయారైంది. అధికారులు స్పందించి శుభ్రం చేయించాలి. -ఫణి

సమస్య: గోఖలేసెంటర్లో రహదారి పక్కన మట్టి, వ్యర్థాలు పేరుకుపోయాయి. వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలి. -రమేష్, వ్యాపారి

సమస్య: కొంకాపల్లిలోని ఏవీఆర్ నగర్‌లో చెత్త వ్యర్థాలు తీయక కీటకాలు పెరిగిపోయి ఇబ్బందులు పడుతున్నాం. -అనిల్

పరిష్కారం: గడియార స్తంభం సెంటర్ రోడ్డు, గోఖలేసెంటర్లో వ్యర్థాలు, ఏవీఆర్ నగర్‌లో చెత్త వ్యర్థాల సమస్యలు తెలుపగా ఆయా వార్డుల సచివాలయ కార్యదర్శులు స్పందించారు. సిబ్బందితో వాటిని తొలగించారు. ప్రధాన తపాలా కార్యాలయం ఎదురుగా ఎవరైనా చెత్త, వ్యర్థాలు వేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు. - న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718 , ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

ఏడాదిగా సుపరిపాలన: ఎమ్మెల్యే

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం నియోజకవర్గంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కోరారు. తెదేపా కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గ తెదేపా నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ కూటమి ఏడాది పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవకాశం ఇస్తే, అంబేడ్కర్ ఆ అర్హత అందించారన్నారు. కార్యక్రమంలో అముడా ఛైర్మన్ అల్లాడ స్వామినాయుడు, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, డీసీఎంఎస్ ఛైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, నాయకులు సత్తిబాబు రాజు, కడలి వెంకటేశ్వరరావు, కంకటాల రామం, నియోజకవర్గ పరిశీలకుడు పెచ్చెట్టి బాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆనందరావు, చిత్రంలో తెదేపా నాయకులు

ఎంపీ దృష్టికి వాహనదారుల సమస్యలు

అమలాపురంలో ఎంపీ హరీష్‌మాథుర్‌కు వినతిపత్రం అందిస్తున్న కోనసీమ రవాణా జేఏసీ నాయకులు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: సాంకేతికపరమైన విధానం వల్ల వాహన యజమానులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని అమలాపురం ఎంపీ హరీష్‌మాథుర్ తెలిపారు. మోటారు వాహనాల పిట్‌నెస్ కోసం ప్రభుత్వం నూతన విధానంలో సమస్యలు ఉన్నాయని కోనసీమ రవాణా జేఏసీ నాయకులు అమలాపురం ఎంపీ నివాసంలో ఎంపీ హరీష్‌మాథుర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు.

ఆలయ పునర్ నిర్మాణానికి విరాళం

అమలాపురం పట్టణం: భూపయ్యఅగ్రహారం సీతారామచంద్రమూర్తి స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి జీవీఎంఎం సేవా ట్రస్టు ఛైర్మన్ గుళ్లపల్లి సత్యనారాయణ మంగళవారం రూ.1,01,116 విరాళం అందజేశారు. జిల్లెళ్ల గోపాల్, విశ్వప్రగడ చిన్నా, మండలిక నరసింహమూర్తి, గొర్తి పవన్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందిజేస్తున్న గుళ్లపల్లి సత్యనారాయణ

పోషక వనం.. ఆరోగ్యకరం

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

అమలాపురం మండలంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలో పోషక వనాన్ని పరిశీలిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇప్పటికే పౌష్టికాహారం అందిస్తున్నారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణులు మరింత ఆరోగ్యంగా ఉండేందుకు ఆయా అంగన్‌వాడీ కేంద్రాల వద్ద పోషక వనాల ఏర్పాటుకు చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. తొలివిడతలో సొంత భవనాలున్న కేంద్రాలను ఇప్పటికే ఎంపిక చేసిన ఐసీడీఎస్ అధికారులు అక్కడ పోషక వనాలను పెంచే దిశగా చర్యలు చేపడుతున్నారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో తాజాగా కూరగాయల పెంపకం ప్రారంభించారు.

ప్రాజెక్టు పరిధిలో ఇలా..

అమలాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో అమలాపురం గ్రామీణం, అమలాపురం పట్టణం, అల్లవరం, ఉప్పలగుప్తం మండలాలున్నాయి. వీటి పరిధిలోని 235 అంగన్‌వాడీ కేంద్రాల్లో 106 సొంత భవనాల్లో నడుస్తున్నాయి. తొలి దశలో గతేడాది డిసెంబరులో కిచెన్ గార్డెన్ల పేరుతో పోషణ్ వాటిక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాజెక్టు పరిధిలో 43 కేంద్రాలను ఎంపిక చేసి అక్కడే ఆకు కూరలు, వివిధ రకాల కూరగాయలు పెంచుతున్నారు. రక్తహీనత, అనారోగ్య సమస్యలను అధిగమించేందుకు పోషక వనాలు ఉపయోగపడుతున్నాయని సిబ్బంది చెబుతున్నారు.

మరింత బలోపేతం చేసేందుకు..

ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఎంపిక చేసిన 43 అంగన్‌వాడీ కేంద్రాల్లోని పోషక వనాలకు రూ.10వేలు అందిస్తున్నారు. ఈ నగదుతో విత్తనాలు కొనుగోలు చేయడంతోపాటు ఇతర ఖర్చులతో ఆకు కూరలు, కూరగాయలు పండించాల్సి ఉంది. మునగ, కరివేపాకు, మెంతి, పాలకూర, తోటకూర వంటి పంటలను పండిస్తూ పిల్లలకు చక్కటి పౌష్టికాహారం అందిస్తున్నారు. ఈ కేంద్రాలనే మరింత బలోపేతం చేసే దిశగా రూ.16వేలు కేటాయించారు. వీటి చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేయనున్నారు. ఇది అవసరం లేనిచోట అదనపు వసతుల కల్పన చేపట్టే దిశగా ఐసీడీఎస్ అధికారులు చర్యలు చేపడుతున్నారు.

అమలాపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు వివరాలు	
అంగన్‌వాడీ కేంద్రాలు	235
గర్భిణులు	1119
బాలింతలు	1087
6 నెలలలోపు పిల్లలు	1093
6 నెలలు-3 ఏళ్ల మధ్య పిల్లలు	6011
3-6 ఏళ్ల మధ్య పిల్లలు	497

మరింత ఆరోగ్యం

పోషక వనాల ఏర్పాటుతో అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉండే చిన్నారులు, గర్భిణులు, బాలింతలు మరింత ఆరోగ్యంగా ఉంటారు. రోజూ మధ్యాహ్నభోజనంలో మునగ, వివిధ రకాల ఆకు కూరలు, కూరగాయలతో వండిపెట్టేలా చర్యలు తీసుకుంటున్నాం.
-వై.కనకదుర్గా రమాదేవి, సీడీపీవో, అమలాపురం

ఘనంగా ఆషాఢ మాస ఉత్సవం

శ్రీసుబ్బాలమ్మకు తీపి కావిడి పెడుతున్న మహిళలు

అమలాపురం పట్టణం: ఆషాఢ మాసం సందర్భంగా అమలాపురం గ్రామదేవత సుబ్బాలమ్మ తల్లికి భక్తులు, మహిళలు మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండిబీది చెరువు గట్టు వద్ద సూర్యబాబు సంఘ అధ్యక్షుడు బాస్కర్ల రామకృష్ణ ఆధ్వర్యంలో సుబ్బాలమ్మ, నూకాలమ్మ, రాజులమ్మ అమ్మవార్లకు సేవ మహోత్సవం చేశారు. తెదేపా నాయకులు మెట్ల రమణబాబు, చిక్కాల గణేష్, బొర్రా ఈశ్వరరావు తదితరులు పూజలు చేశారు. సూర్యబాబు వీధిలో మహిళలు చలివిడి, పానకం తీపి కావిడిని సుబ్బాలమ్మ ఆలయం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. ఈదరపల్లి వంతెన రోడ్డులో కలప వర్తక సంఘం, పొన్నాడ కుమార్ ఆధ్వర్యంలో సుబ్బాలమ్మ సేవ నిర్వహించారు. అనంతరం భారీ అన్నసమారాధన నిర్వహించారు.

తమలపాకులతో అమ్మవారి అలంకరణ

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ముమ్మిడివరం సీహెచ్ గున్నేపల్లిలోని సత్తెమ్మతల్లి అమ్మవారిని తమలపాకులతో అలంకరించారు. ఆషాఢమాసం సందర్భంగా మంగళవారం అమ్మవారిని సుందరంగా తీర్చిదిద్దారు. భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

టెన్నిస్‌లో వైశాలి ప్రతిభ

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: భీమనపల్లి పంచాయతీ పరిధి భట్టుపాలేనికి చెందిన ఆకేటి వైశాలి టెన్నిస్ పోటీల్లో రాణిస్తోంది. గత నెల 26 నుంచి 30 వరకు హరియాణా రాష్ట్రంలో జరిగిన 20వ జాతీయ జూనియర్ సాఫ్ట్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో బంగారు పతకం సాధించింది. వైశాలి తండ్రి వృత్తిరీత్యా విజయవాడలో ఉంటున్నారు. 9వ తరగతి చదువుతున్న ఈమెకు చిన్నప్పటి నుంచి టెన్నిస్ క్రీడ అంటే ఎంతో ఇష్టం. తండ్రి, తల్లి పద్మజ ప్రోత్సాహంతో శిక్షణ పొందుతూ పలు పతకాలు సాధించింది. ఈ ఏడాది మార్చిలో జరిగిన రాష్ట్రస్థాయి జూనియర్ టెన్నిస్ పోటీల్లో, ఫిబ్రవరిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించింది. గత ఏడాది రాష్ట్రస్థాయిలో పతకం సాధించి మధ్యప్రదేశ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి క్రీడలకు రాష్ట్రం తరఫున పాల్గొంది. ఆమెను భట్టుపాలెం గ్రామస్థులు మంగళవారం అభినందించారు.

బంగారు పతకంతో వైశాలి(వృత్తంలో)

చదరంగంలో శాన్వి సత్తా

అమలాపురం గ్రామీణం: ఇటీవల గుంటూరులో జరిగిన ఆల్ ఇండియా వన్డే ఓపెన్ చెస్ టోర్నమెంట్‌లో అండర్-7 బాలికల విభాగంలో అమలాపురం దిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన బి.శాన్వి ప్రతిభ చాటినట్లు కోచ్ వి.శ్రీనుబాబు తెలిపారు. ఆమె ట్రోఫీ, నగదు బహుమతి గెలుచుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా శాన్విని పాఠశాల ఛైర్మన్ నాయుడు, డైరెక్టర్ మనువిహార్, ప్రిన్సిపల్ దేవీదీక్షిత్ అభినందించారు.

అకడమిక్ క్యాలెండర్‌ను అనుసరించాలి

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: ప్రతి ఉపాధ్యాయుడు అకడమిక్ క్యాలెండర్‌ను అనుసరించాలని జిల్లా విద్యాశాఖాధికారి షేక్ సలీం బాషా సూచించారు. ఐ.పోలవరం మండలం మురమళ్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ప్రధానోపాధ్యాయుల టేబుల్‌పై అకడమిక్ క్యాలెండర్ విధిగా ఉండాలన్నారు. మధ్యాహ్న భోజనం రుచిగా, శుచిగా ఉండేలా ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలన్నారు.

మాట్లాడుతున్న డీఈవో షేక్ సలీంబాషా

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: ఉప్పలగుప్తం సబ్‌స్టేషన్ పనుల నిమిత్తం బుధవారం పలు గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని అమలాపురం ఈఈ కె.రాంబాబు తెలి[illegible]పారు. ఉప్పలగుప్తం, పేరాయిచెరువు, జగ్గరాజుపేట, గొల్లవిల్లి, వాడపర్రు, కూనవరం, కిత్తనచెరువు, చీకట్లపాలెం, సన్నవిల్లి, సుధాపాలెం, భట్టుపాలెం, నంగవరం, భీమనపల్లి, సింగరాయపాలెం, విలసవిల్లి, మునిపల్లి, పెద్దగాడవిల్లి, చిన్నగాడవిల్లి, వానపల్లిపాలెం, ఎన్.కొత్తపల్లి, రాఘవులపేట గ్రామాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సరఫరా ఉండదని తెలిపారు.

వెంకన్న సన్నిధిలో సీనియర్ సివిల్‌జడ్జి

చిత్రపటం అందజేస్తున్న ఆలయ ప్రతినిధులు

వాడపల్లి(ఆత్రేయపురం): కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అమలాపురం సీనియర్ సివిల్‌జడ్జి పి.రమణారెడ్డి దంపతులు మంగళవారం దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. వీరికి అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు

ఉప్పలగుప్తం: సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని వక్తలు పేర్కొన్నారు. భీమనపల్లి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన అరవ స్వామినాయుడును గ్రామస్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం ఘనంగా సన్మానించారు. హెచ్ఎం నూకల సత్యనారాయణ, ఎస్ఎంసీ ఛైర్మన్ గుర్రం చిన్న, ఎంపీటీసీ సభ్యురాలు దేశంశెట్టి నాగరత్నకుమారి, నాగులపల్లి శేషవేణి, దేశంశెట్టి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

స్వామినాయుడు దంపతులను సన్మానిస్తున్న గ్రామస్థులు, ఉపాధ్యాయులు

www.JANAKULA.IN

రోడ్డు కుంగి.. పొలాలు ఎండి

న్యూస్‌టుడే, అల్లవరం

గూడాలలో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఓఎన్జీసీ క్షేత్రం నుంచి గెయిల్ ప్లాంట్ వరకు ప్రధాన రహదారి పంట కాలువ వైపు కుంగిపోతోంది. ఈ మట్టంతా రహదారికి అనుకుని ఉన్న ముఖ సారువ పంట కాలువలోకి జారింది. ఆ కాలువ మూసుకుపోయి దిగువ ప్రాంతాలకు సాగునీరు అందడం లేదు. దీనిపై ఆధారపడి గూడాల, తాడికోన గ్రామాల్లో సుమారు 300 ఎకరాల భూములు ఉన్నాయి. పంట కాలువ విస్తీర్ణం తగ్గి పోవడంతో సక్రమంగా నీరు అందడం లేదని రైతులు వాపోతున్నారు.

పూడుకు పోతున్న ముఖ సారువ పంటకాలువ

రక్షణ గోడ నిర్మిస్తేనే..

ఓఎన్జీసీ క్షేత్రం నుంచి గెయిల్ ప్లాంట్ వరకు సుమారు 500 మీటర్ల మేర రోడ్డు కుంగిపోతోంది. గతంలో ఇక్కడ రక్షణ గోడ నిర్మాణానికి రూ.19 లక్షలతో ప్రతిపాదనలు పంపించారు. గత ప్రభుత్వంలో నిధులు విడుదల కాకపోవడంతో నిర్మాణం జరగ లేదు.

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం

మాకు గూడాలలో ముఖ సారువ కాలుపై ఆధారపడి 15 ఎకరాల భూమి ఉంది. కొన్నాళ్లుగా సక్రమంగా నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు స్పందించి రోడ్డుకు రక్షణ గోడ నిర్మించి, కాలువను ఆధునికీకరించాలి.
-పోలిశెట్టి వెంకటేశ్వరరావు, రైతు, గూడాల

ప్రతిపాదనలు పంపించాం

గూడాలలో ముఖ సారువ కాలువ వైపు రోడ్డు కుంగుతున్న ప్రాంతంలో 500 మీటర్ల మేర రక్షణ గోడకు రూ.19 లక్షలతో ప్రతిపాదనలు పెట్టాం. నిధులు విడుదలైన వెంటనే పనులు ప్రారంభించి కాలువ పూడుకుపోకుండా చర్యలు తీసుకుంటాం.
-అంబేడ్కర్, ర.భ శాఖ ఏఈఈ, అల్లవరం

ఘనంగా ఎస్‌బీఐ వార్షికోత్సవం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: భారతీయ స్టేట్ బ్యాంకు(ఎస్‌బీఐ) 70వ వార్షికోత్సవాన్ని ముమ్మిడివరంలోని బజార్ బ్రాంచి కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. బ్రాంచి మేనేజర్ ఎస్.శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బ్యాంకు పూర్వ ఉద్యోగులు నూక సూర్యనారాయణమూర్తి, ద్రోణేశ్వరరావును సత్కరించారు.

డెంగీపై అప్రమత్తంగా ఉండాలి

కాట్రేనికోన: డెంగీ వ్యాధి పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పల్లంకుర్రు పీహెచ్‌సీ వైద్యురాలు డా.నీలిమ సూచించారు. వైద్యసిబ్బందితో కలిసి మంగళవారం పల్లంకుర్రులో డెంగీ మాసోత్సవ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

వాలిన విద్యుత్తు స్తంభం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే : అమలాపురం ప్రభాకర్‌నగర్ రోడ్డులో మంగళవారం ఉదయం వీచిన గాలులకు విద్యుత్తు స్తంభం ఒరిగిపోయింది. విద్యుత్తు శాఖ అధికారులకు సమాచారం తెలుపగా సిబ్బంది వచ్చి మరమ్మతులు చేశారు.

వాహనచోదకులు శిరస్త్రాణం ధరించాలి

అల్లవరం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు విధిగా శిరస్త్రాణం ధరించాలని ఎస్సై తిరుమల రావు కోరారు. మంగళవారం అల్లవరంలో ప్రధాన కూడలిలో వాహనదారులకు హెల్మెట్ ఆవశ్యకతను వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న రహదారి ప్రమాదాల్లో సుమారు 60 శాతం మంది కేవలం తలకు బలమైన గాయాలు కావడం వల్లనే మృత్యువాత పడుతున్నారన్నారు. శిరస్త్రాణం ధరిస్తే ప్రమాద తీవ్రత తగ్గుతుందన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే దాట్ల

ఐ.పోలవరం: ప్రతి ఒక్కరూ నాయకత్వ లక్షణాలు అలవర్చుకుని గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ప్రభుత్వవిప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు సూచించారు. ముమ్మిడివరం నియోజకవర్గ తెదేపా విస్తృతస్థాయి సమావేశం మురమళ్లలో మంగళవారం నిర్వహించారు. ఈ నెల 2 నుంచి నిర్వహించే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. చెల్లి వివేకానంద, నాగిడి నాగేశ్వరావు, గుత్తుల సాయి, టేకుమూడి లక్ష్మణరావు, మోకా ఆనందసాగర్, రాయపురెడ్డి నీలకంఠేశ్వరావు, తాడి నర్సింహారావు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు. సీహెచ్ గున్నేపల్లిలో ఎన్టీఆర్ భరోసా పథకంలో మంగళవారం పింఛన్ల పంపిణీ చేశారు.

ఆలయ నిర్మాణానికి రూ.2.75 కోట్లు సహాయం

యానాం: యానాం మీసాల వెంకన్న ఆలయం పునర్‌నిర్మాణానికి పుదుచ్చేరి ప్రభుత్వం రూ.2.75 కోట్లు ఇవ్వడానికి ముఖ్యమంత్రి ఎన్.రంగసామి అంగీకరించారని దిల్లీలో పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తెలిపారు. మంగళవారం పుదుచ్చేరి నుంచి ఆయన మాట్లాడారు. సీఎం దస్త్రాలపై సంతకాలు చేసి ఆర్థికశాఖ అనుమతికి పంపించారన్నారు.

విద్యార్థులకు తప్పిన ప్రమాదం

ముమ్మిడివరం: విద్యార్థులను తీసుకెళ్తున్న ఓ ప్రైవేటు పాఠశాల బస్సు అదుపుతప్పి పక్కకు ఒరగడంతో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. అమలాపురానికి చెందిన ఓ ప్రైవేటు పాఠశాల బస్సు ఠాణేలంక- పల్లవారిపాలెం రోడ్డులో పల్లవారిపాలెం వద్ద అదుపు తప్పడంతో పక్కకు ఒరిగిపోయింది. బస్సును నిలిపివేసి విద్యార్థులను సురక్షితంగా కిందికి దించారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు వైద్యాధికారి భరత్‌లక్ష్మి వైద్య సిబ్బందికి సూచించారు. టీబీ ముక్త భరత్ అభియాన్ మాసోత్సవంలో భాగంగా మురమళ్లలో దగ్గుతో బాధపడేవారికి పరీక్షలు నిర్వహించారు. టీబీ పట్ల అవగాహన కల్పించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేశనకుర్రు వైద్యాధికారి రాజేష్‌బాబు, వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు వెలకట్టలేనివి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అత్యవసర పరిస్థితుల్లో రోగి ప్రాణాలు నిలబెట్టే వైద్యుడిని దేవుడిగా భావిస్తారని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ దుర్గారావు దొర పేర్కొన్నారు. వైద్యుల దినోత్సవం సందర్భంగా అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రిలో అఖిల భారత వైద్య సంఘం కోనసీమ శాఖ అధ్యక్షుడు జె.శివకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. బ్లడ్‌బ్యాంకు అధికారిణి డాక్టర్ అన్నపూర్ణ ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన 16 మంది వైద్యులు రక్తదానం చేశారు.

వైద్యులను సన్మానిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

ఐఎంఏ కోనసీమ శాఖ జిల్లా కార్యదర్శి కడలి ప్రసాద్ తదితరులు మాట్లాడారు. ● వశిష్ట లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు బూరగాయాల గాయత్రి, సభ్యుల ఆధ్వర్యంలో డాక్టర్ పప్పు శర్మను సన్మానించారు. కె.అగ్రహారంలో అమలాపురం వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు బోణం సత్యవరప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యులను సత్కరించారు.

అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రిలో రక్తదానం చేస్తున్న వైద్యులు

అమలాపురం గ్రామీణం: బండారులంకలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల దినోత్సవాన్ని శ్రీశైలం ట్రస్టీబోర్డు మాజీ సభ్యుడు చింతా శంకరమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని వైద్యులు గౌతమి, అమృత, అన్నామణిని సత్కరించారు. ● లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షుడు సూదా గణపతి అధ్యక్షతన వైద్యుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. పట్టణంలోని వైద్యులు పి.ఎస్.శర్మ, రుద్రరాజు శిల్పలను సత్కరించారు. అనంతరం చార్టెర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంతా సత్యనారాయణ, గోకవరపు వరప్రసాద్, జి.కామేశ్వరరావులను సన్మానించారు.

లయన్స్‌క్లబ్ వద్ద శర్మను సత్కరిస్తున్న సభ్యులు

సేవలు అభినందనీయం

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: సవరప్పాలెం శాఖా గ్రంథాలయ అధికారిగా నైనాల నాగేశ్వరరావు అందించిన సేవలు అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. స్థానిక గ్రంథాలయంలో ఉద్యోగ విరమణ చేసిన నాగేశ్వరరావు సత్కార సభను మంగళవారం నిర్వహించారు. గ్రంథాలయ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియడారు.

విద్యాసామగ్రి అందజేత

ఉప్పలగుప్తం: సరిపల్లి చెందిన ఉత్తమ ఉపాధ్యాయురాలు గెడ్డం పల్లాలమ్మ జయంతి సందర్భంగా కుమారుడు గెడ్డం సురేష్‌బాబు మంగళవారం స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాతపుస్తకాలు, ఇతర విద్యాసామగ్రి అందజేశారు. సర్పంచి గెడ్డం స్వరూపరాణి, హెచ్ఎం కె.సత్యనారయణమ్మ తదితరుల పాల్గొన్నారు.

భూములు కౌలు హక్కు బహిరంగ వేలం ప్రకటన

డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అల్లవరం మండలం, బోడసకుర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర & సీతారామ స్వామి వారి దేవస్థానము హక్కుభుక్తములో గల ఈ క్రింది పేర్కొనబడిన పల్లం/మెరక భూములను 2025-2026 సం॥రం నుండి 2027-2028 సం॥ల వరకు అనగా 3 సం॥ల కాలమునకు కౌలు హక్కు ఇచ్చు నిమిత్తము దేవదాయ, ధర్మదాయశాఖ అధికారుల సమక్షమున బహిరంగ వేలంపాట జరుపబడును.

ది.15-07-2025 మంగళవారం ఉ॥ 10.00 గం॥లకు బోడసకుర్రు గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి & శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానం వద్ద ఈ క్రింది భూములను కౌలుకు బహిరంగ వేలం పాట పెట్టబడును.

వ.సెం.	భూమివున్న గ్రామం	రి.స.నెం.	భూమి విస్తీర్ణం	పల్లం/మెరక	పాట ధరావత్తు	సాల్వెన్సీ సర్టిఫికెట్ విలువ
1.	బోడసకుర్రు	321/1	4-59	పల్లం	రూ. 20,000/-	రూ.3,00,000/-
2.	బోడసకుర్రు	321/2	1-86	పల్లం	రూ.5,000/-	రూ.2,00,000/-

బోడసకుర్రు, ది.01-07-2025. సం/- యస్.సత్యమహేంద్ర, కార్యనిర్వహణాధికారి, సెల్: 96663 37772

(c) eenadu

మండపేట
• మండపేట • రామచంద్రపురం

ఈవోకు విరాళం అందిస్తున్న దాత బంధువులు

భీమేశ్వరాలయ అన్నదానానికి విరాళం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: ద్రాక్షారామ భీమేశ్వరాలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి ద్రాక్షారామకు చెందిన వేమూరి రామమ్మూర్తి, శేషమ్మ దంపతుల పేరిట వారి కుమార్తె వేమూరి విజయలక్ష్మి మంగళవారం రూ.1.05 లక్షల విరాళం అందజేశారు. ఈ మొత్తాన్ని తమ బంధువుల ద్వారా ఆలయ కార్యనిర్వహణాధికారి, సహాయ కమిషనరు ఏవీ దుర్గాభవానికి అందించారు. దాత బంధువులకు స్వామివారి ప్రసాదం, చిత్రపటాలను ఈవో అందించి ప్రత్యేక పూజలు చేయించారు.

వసతిగృహంలో దోమల మందు పిచికారీ

ద్రాక్షారామ: రామచంద్రపురం మండలం హసనబాద గ్రామంలోని సమీకృత బాలుర వసతిగృహంలో మంగళవారం సబ్ యూనిట్ అధికారి నాగబాబు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. వసతిగృహ దార్బిల్లలో ఏసీఎం 5 శాతం మందు ద్రావణం పిచికారీ చేయించారు. అంతకుముందు జాతీయ డెంగీ మాసోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజరు శ్రీనివాస్, ఏఎన్‌ఎం వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్లు బ్రహ్మాజీ, ఏసుబాబు, కృష్ణ, కొండయ్య, ఆశా పాల్గొన్నారు.

మందు పిచికారీ చేయిస్తున్న అధికారులు

ఎమ్మెల్యేతో పీఏసీఎస్ సభ్యుల భేటీ

మండపేట: జమీమేడపాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) నూతన ఛైర్మన్‌గా ఎంపికైన సలాది బాలకృష్ణ, సభ్యులు, కూటమి నాయకులతో కలిసి మంగళవారం ఎస్‌ఐసీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిశారు. తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యేను సత్కరించి జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు సంగిశెట్టి అమ్మన్న, బి.మదనమోహన రమణారావు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను సత్కరిస్తున్న సభ్యులు, కూటమి నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ఉ॥ 10 - మ॥ 1
ద్రాక్షారామ: 80085 74192
ద్వారపూడి: 91543 96553

వ్యర్థాల తొలగింపు

రాయవరం, న్యూస్‌టుడే: రాయవరం మండలం లొల్ల రామారావుపేట డ్రెయినేజీలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు నిలిచిపోయింది, దుర్వాసనను భరించలేకపోతున్నామని 'మేమున్నాం.. మీకు తోడుగా'కు స్థానికులు సమాచారం అందించారు. ఈ విషయాన్ని సర్పంచి చాట్రాతి జానకిరాంబాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన సర్పంచి డ్రెయినేజీలోని వ్యర్థాలను పారిశుద్ధ్య కార్మికులతో తొలగించారు.

రోడ్డుకు బెర్మ్ లేదు.. ప్రమాదాలకు అడ్డులేదు..

ద్రాక్షారామ నుంచి ఆదివారపుపేట వెళ్లే మార్గంలో మండలమ్మపేట వద్ద డ్రైనేజీ అధ్వానంగా మారింది. రెండేళ్ల క్రితం అభివృద్ధి పనుల్లో భాగంగా కొంతవరకు నిర్మించి మిగతా వదిలేశారు. ఇది పూర్తిగా కచ్చా డ్రెయిన్ కావడంతో మురుగునీరు ముందుకు పారే పరిస్థితి కనిపించడం లేదు. అప్పుడప్పుడు చెత్త తొలగించినా మళ్లీ యథాస్థితికి చేరుకుంటోంది. తీవ్ర దుర్గంధంతో పాటు దోమలు విజృంభిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. మరోపక్క ఇక్కడి రహదారి మలుపు తిరగడం.. దానికి బెర్మ్ లేకపోవడంతో పలు వాహనాలు అదుపుతప్పి డ్రైనేజీలోకి దూసుకువెళ్తున్నాయి. అధికారులు దీనిపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ద్రాక్షారామ

గుంతలమార్గం.. గుర్తించకపోతే ప్రమాదం

ఈనాడు డిజిటల్ రాజమహేంద్రవరం, న్యూస్‌టుడే, అంగర: అడుగుకో గుంత ఏర్పడటంతో రోడ్డు ఎక్కడ ఉందో వెతుక్కుంటూ ప్రయాణించాల్సిన దుస్థితి ఎదురవుతోంది. జొన్నాడ-యానాం రహదారిలో దాదాపు 46.5 కిలోమీటర్ల పొడవైన మార్గం దారుణంగా మారింది. ఈ రహదారిలో నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. గుంతలతో నిండిన మార్గంలో వాహనాలు మరమ్మతులకు గురవడంతో పాటు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గత వైకాపా ప్రభుత్వం ఆయిదేళ్లు రోడ్ల మరమ్మతులపై దృష్టి సారించకపోవడంతో రహదారి గుంతలతో నిండిపోయింది. గతంలో పుష్కరాల సమయంలో నిర్మించిన ఈ రోడ్డు వైకాపా హయాంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.30 లక్షలతో మరమ్మతులు చేపట్టినా ఇసుక లారీలు, టిప్పర్లు పరిమితులకు మించిన లోడ్‌తో రాకపోకలు సాగిస్తుండటంతో మళ్లీ గుంతలతో నిండిది. ఈ రోడ్డులో కాకినాడ, యానాం, ద్రాక్షారామానికి ఎక్కువ మంది రాకపోకలు సాగిస్తుంటారు. పరిసరాల్లో నాలుగు చోట్ల ఇసుక ర్యాంపులు ఉండడంతో రోజుకి 1000 వరకు లారీలు, టిప్పర్లు తిరుగుతుంటాయి. ఏటిగట్టును ఆనుకొని ఉన్న ఆలమూరు, కపిలేశ్వరపురం, కె.గంగవరం, కాజులూరు, తాళ్లరేవు, మండలాలకు చెందిన వారికి ఇదే ప్రధాన రహదారి.

✦ దారుణంగా జొన్నాడ-యానాం రహదారి

గుంతలతో ప్రమాదకరంగా మారిన మార్గం

పరిమితికి మించిన బరువుతో..

ఇసుక లారీలు, టిప్పర్లు పరిమితికి మించిన లోడ్‌తో వెళుతుండటంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది కపిలేశ్వరపురం శివారు సత్యనారాయణపురంలో స్థానికులు ఇటీవల వాహనాలను అడ్డుకుని ధర్నా నిర్వహించారు. మరమ్మతులు చేశాక భారీ వాహనాలను అనుమతిస్తామని ప్రకటించారు. అయితే ఆ మార్గం నుంచే యథావిధిగా రాకపోకలు సాగుతున్నాయి. దీనివల్ల దుమ్ము, ధూళి ఎగిరి వాహనదారుల కళ్లలో పడుతోంది. వర్షంతో గుంతల్లోకి నీరు చేరి అవి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రివేళల్లో పరిస్థితి మరింత దిగజారుతోంది. రహదారి బురదగా మారి వాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారు.

ఆరు నెలల్లో పనులు చేపడతాం..

జొన్నాడ నుంచి యానాం వరకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. కూటమి ప్రభుత్వం వచ్చాక మరమ్మతులు చేపట్టాం. ఆరు నెలల్లో పునర్నిర్మాణం ప్రారంభించి 2027 పుష్కరాల నాటికి ఆధునిక హంగులతో అందుబాటులోకి తీసుకువస్తాం. రెండు వరుసల రహదారిపై ఇంకా స్పష్టత రాలేదు. దీనిపై ఉన్నతాధికారులకు నివేదించాం. - సూర్యనారాయణ, డీఈ, ర.భ.శాఖ

రామచంద్రపురంలో పట్టాభిరామ్ విద్యాభ్యాసం

రామచంద్రపురం: ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు, హిప్నాటిస్ట్ డా.బి.వి.పట్టాభిరామ్ కృత్తివెంటి పేర్రాజు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ప్రస్తుతం జూనియర్ కళాశాల)లో విద్యాభ్యాసం చేశారు. ఇక్కడ ఆయన పదవతరగతి పూర్తిచేశారు. అనంతరం హైదరాబాద్ వెళ్లిన ఆయన ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి సైకాలజీ, ఫిలాసఫీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో స్నాతకోత్తర పట్టాలు అందుకున్నారు. మానసిక శాస్త్రం, ఫిలాసఫీ గైడెన్స్ కౌన్సెలింగ్, హిప్నోథెరపీలో అమెరికా నుంచి పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టా పుచ్చుకున్న ఆయన ఒత్తిడిని జయించడం, వ్యక్తుల మధ్య సంబంధాలు తదితర అంశాలపై ప్రసంగాలు చేస్తూ ఎందరినో ప్రభావితం చేశారు. తెలుగు, ఇంగ్లిష్, కన్నడ, తమిళభాషల్లో పట్టాభిరామ్ రాసిన పుస్తకాలు బాగా ప్రాచుర్యం పొందాయి. అంతటి గొప్ప వ్యక్తి రామచంద్రపురంలో తమతో కలిసి చదివిన విషయాన్ని బాల్య స్నేహితులు గుర్తుచేసుకుంటున్నారు. గతంలో ఒకసారి కళాశాలకు విచ్చేసి మధురస్మృతులు పంచుకున్నారని పూర్వ విద్యార్థులు చెబుతున్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడితో మండపేట నేతల భేటీ

మండపేట, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన పీవీఎన్ మాధవ్‌ను విజయవాడలోని పార్టీ కార్యాలయంలో మండపేట నియోజకవర్గానికి చెందిన నాయకులు మంగళవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గం కన్వీనర్ కేవీవీ సాయిరాం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోటిపల్లి శ్రావణి, రాష్ట్ర కిసాన్ కార్యవర్గ సభ్యుడు వల్లభనేని రవీంద్రబాబు, కిసాన్ మోర్చ జోనల్ ఇన్‌ఛార్జి చేకూరి రమేష్‌వర్మ, జిల్లా ఉపాధ్యక్షుడు కోన సత్యనారాయణ, మండల, పట్టణ నాయకులు ఉన్నారు.

ద్రాక్షారామ: హసనబాద సర్పంచి, భాజపా నేత నాగిరెడ్డి సతీష్‌రావు భాజపా కొత్త అధ్యక్షుడు మాధవ్‌ను అభినందించారు. విజయవాడలో ప్రమాణ స్వీకార మహోత్సవానికి కోనసీమ జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి గుర్రాల సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా భాజపా ఇన్‌ఛార్జి కర్రి చిట్టిబాబు, రామచంద్రపురం, కె.గంగవరం మండల పార్టీ అధ్యక్షులు ఆకేటి శ్రీకృష్ణ, కొప్పిశెట్టి చంద్రరావు ఉన్నారు.

నూతన అధ్యక్షుడు మాధవ్‌తో సాయిరాం, శ్రావణి

విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు

ద్రాక్షారామ: జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ద్రాక్షారామ సూర్య పాఠశాల విద్యార్థులకు భీమేశ్వర దంత వైద్యశాలలో మంగళవారం పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి వైద్యుడు క్రాంతికుమార్ పలువురిని పరీక్షించి ఉచితంగా టూత్‌పేస్టులు అందించారు. దంత సంరక్షణపై అవగాహన కల్పించారు. యాజమాన్య ప్రతినిధులు స్వరూప్, బుచ్చిరాజు, సత్తిరాజు, కుమారి పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్ సెట్టు అందజేత

రాయవరం, న్యూస్‌టుడే: తాము చదువుకున్న మంగళవారం పూర్వ విద్యార్థులు మైక్ సెట్ సమకూర్చారు. 2000-2025 మధ్య విద్యనభ్యసించిన పలువురు రూ.11 వేల విలువైన ఛార్జింగ్ మైక్, స్పీకర్లను అందించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుడిమెట్ల విజయభాస్కరరెడ్డి, వీరంశెట్టి సత్తిబాబు, పడాల శివమణికంఠారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

5న వైకాపా నియోజకవర్గ సమావేశం

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: వైకాపా నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశాన్ని ఈనెల 5న నిర్వహిస్తామని నియోజకవర్గం ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాశ్ తెలిపారు. ఈ మేరకు సన్నాహక సమావేశాన్ని మంగళవారం ద్రాక్షారామలో పార్టీ మండల అధ్యక్షుడు పోలినాటి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

కుటుంబానికి ప్రేమను పంచండి

రామచంద్రపురం: పదవీ విరమణ చేసిన తల్లిదండ్రులకు పిల్లలు ప్రేమను పంచుతూ జాగ్రత్తగా చూసుకోవాలని రామచంద్రపురం సీఐ వెంకటనారాయణ కోరారు. ఏఎస్‌ఐలుగా పనిచేసి పదవీ విరమణ చేసిన బి.మల్లికార్జునరావు, పి.నాగార్జునరావులను బలుసు కల్యాణ మండపంలో సీఐ వెంకటనారాయణ, ఎస్‌ఐ నాగేశ్వరరావు, ఏఎస్‌ఐ రాజు, ద్రాక్షారామ ఎస్‌ఐ లక్ష్మణ్ తదితరులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పోలీసు ఉద్యోగులు, సన్మాన గ్రహీతల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జునరావు, నాగార్జునరావులను సత్కరించిన సీఐ, ఎస్‌ఐ, పోలీసులు

ఆరోగ్య సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ఆరోగ్య సమాజ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకమని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్‌తో పాటు పలువురు వైద్యులను మంగళవారం ఆయన సత్కరించారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గం ఇన్‌ఛార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకులు, వైద్యులు పాల్గొన్నారు. కడలి రాంపండు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట శ్రీనివాసరావు తదితరులు వేర్వేరుగా వైద్యులను సత్కరించారు.

వైఎస్సార్‌నగర్‌లో పైపులైన్లకు మరమ్మతులు

రామచంద్రపురం: వైఎస్సార్‌నగర్‌లో పైపులైన్లకు మంగళవారం మరమ్మతులు చేపట్టారు. దాదాపు నెల రోజులుగా మరమ్మతులు చేయక చివరి అయిదు వీధులకు తాగునీరు అందడం లేదని గత నెల 26న 'వర్షాకాలం వచ్చినా తాగునీటి ఎద్దడేనా' శీర్షికన ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించారు. కమిషనర్ కె.వి.ఆర్.ఆర్.రాజు, డీఈ శ్రీకాంత్ ఆధ్వర్యంలో సిబ్బంది పైపులైన్లను సరిచేసి మంగళవారం తాగునీటిని సరఫరా చేశారు.

www.JANAKULA.IN

ఇసుక ర్యాంపు కార్యకలాపాలు బంద్

మండపేట: కపిలేశ్వరపురం ఇసుక ర్యాంపుల్లో ఎలాంటి కార్యకలాపాలు జరగడం లేదని తహసీల్దారు శ్రీనివాస్ తెలిపారు. రామచంద్రపురం ఆర్డీవో ఆదేశాలతో రెవెన్యూ అధికారులతో కలిసి మంగళవారం ఆయన ర్యాంపులను పరిశీలించారు. నదిలోకి వెళ్లే మార్గాలకు గండ్లుకొట్టినట్లు గుర్తించారు. తాతపూడి, కపిలేశ్వరపురం ఇసుక ర్యాంపుల్లో స్టాక్ పాయింట్ల రికార్డులు తనిఖీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇసుక పంపిణీ జరగాలని, అందుకు విరుద్ధంగా జరిగితే చర్యలు తీసుకుంటామని సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు.

ర్యాంపు వద్ద అధికారులతో చర్చిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

కాజులూరు: మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థిక స్వావలంబన సాధించాలని ఎంపీడీవో రాంబాబు కోరారు. ఉచిత కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న మహిళలు రూపొందించిన వస్త్రాలను మంగళవారం మానవ వనరుల సమావేశ భవనంలో ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ మహిళకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. రెండు నెలల పాటు కాజులూరు, శీల, చేదువాడ గ్రామాల మహిళలకు ఉచితంగా కుట్టుశిక్షణ ఇచ్చి తద్వారా వారు ఆర్థిక స్వావలంబన సాధించేలా మంత్రి సుభాష్ ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

దుస్తులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

యువతి అదృశ్యం

మండపేట: పట్టణానికి చెందిన యువతి అదృశ్యమైనట్లు మంగళవారం పోలీసులు కేసు నమోదుచేశారు. ఆమె మూడు రోజుల క్రితం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంటి తెలిపారు.

దుర్గంధం.. వ్యాధులకు కేంద్రం..

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: దుర్గంధానికి కేరాఫ్ అడ్రస్‌గా ద్రాక్షారామ మార్కెట్ నిలుస్తోంది. ఇప్పటివరకు మార్కెట్లో చెత్త పేరుకుపోవడం, వర్షపునీరు నిలిచిపోవడం లాంటి సమస్యలు ఉండేవి. ప్రస్తుతం పరిస్థితి మరింత దిగజారి శునకాలు, మేకలు, కోళ్ల మృతకళేబరాలు సైతం డ్రైనేజీల్లోకి వస్తున్నాయి. వీటి నుంచి వెలువడుతున్న దుర్గంధంతో ముక్కు మూసుకోవాల్సి వస్తోంది. అన్నాయిపేట దుర్గమ్మ గుడి నుంచి మార్కెట్ మీదుగా పోలీస్‌స్టేషన్ వెనుక నుంచి మండాలమ్మపేట వరకు పంటబోదె ప్రవహిస్తుంది. దీని పక్కనే డ్రైనేజీ కూడా ఉంది. మార్కెట్‌లోని మాంస వ్యాపారులు కోళ్ల వ్యర్థాలను తరచుగా డ్రైన్‌లో వేస్తుండగా తాజాగా మేక మృతకళేబరం కనిపించింది. కుళ్లిపోయినస్థితిలో ఉన్న దీని నుంచి తీవ్ర దుర్గంధం వ్యాపిస్తోందని పంచాయతీ సర్పంచి కొత్తపల్లి అరుణ దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. మార్కెట్లో సమస్యల పరిష్కారంపై ఇటీవల కలెక్టరుకు వినతిపత్రం ఇచ్చామని, డ్రైనేజీ ఆక్రమణల తొలగింపుపై దృష్టి సారిస్తామని ఆమె చెప్పారు. పారిశుద్ధ్య పనులు వెంటనే చేపడతామని వివరించారు.

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

మంచిమనిషి, నిగర్వి, అందరికీ ఆదర్శప్రాయులు, మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మానవతామూర్తి, మా భవితకు బంగారు బాటలు వేసిన మహోన్నతవ్యక్తి శ్రీ గరగ కామరాజు గారి అకాల మరణానికి చింతిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ శ్రీ గరగ కామరాజు గారు
పసలపూడి నీటి సంఘం మాజీ వైస్‌ప్రెసిడెంట్
పంచాయతీ మాజీ వార్డు సభ్యులు, సోమేశ్వరం, రాయవరం మండలం
జననం: 1953 మరణం: 21-06-2025

భార్యలు: కీ॥శే॥ శ్రీమతి సత్యవతి, కీ॥శే॥ శ్రీమతి వెంకటలక్ష్మి
కుమారులు: వెంకటేశ్వరరావు - శ్రీమతి అమ్మాజి; సోమన్న - శ్రీమతి విష్ణుచక్ర అనంతలక్ష్మి; సతీష్‌కుమార్ (USA)
కుమార్తె: శ్రీమతి రామలక్ష్మి - చిక్కం వెంకటేశ్వరరావు
మనుమలు: కార్తిక్, మోక్షిత్ సత్యసాత్విక్, కౌశిక్
మనుమరాలు: వెన్సిక
అన్నదమ్ములు: గరగ సుబ్బారావు (లేటు) - శ్రీమతి సూర్యవతి; గరగ బాపన్న (లేటు) - శ్రీమతి పార్వతి; గరగ సోమన్న (లేటు) - శ్రీమతి సత్యవతి; గరగ సత్యనారాయణ - శ్రీమతి పార్వతి

పెద్దకార్యం: ది.02-07-2025 బుధవారం, రాయవరం మండలం, సోమేశ్వరం గ్రామంలో మా స్వగృహమునందు జరుగును.

మంచిమనిషి శ్రీ గరగ కామరాజు గారి అకాల మరణానికి చింతిస్తూ, వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి కుటుంబసభ్యులకు మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ..

గరగ శ్రీనివాసరావు, 98661 00346
గరగ సోమన్న, 90063 99999

గరగ వెంకటేశ్వరరావు, సోమేశ్వరం, సెల్: 99597 87275
గరగ వీరవెంకట సత్యనారాయణ, సోమేశ్వరం, 77955 47999

గరగ శ్రీనివాసరావు
గరగ ఈశ్వరరావు, సెల్: 90000 58555

గరగ కృష్ణమూర్తి, సెల్: 98493 37374
గరగ దారబాబు
విజ్జపురెడ్డి చిట్టిబాబు

చిక్కం వెంకటేశ్వరరావు
శ్రీమతి రామలక్ష్మి, మాజీ ఎంపీటీసీ
సోమేశ్వరం, సెల్: 99590 01599

గరగ బాలయోగి
గరగ శ్రీకృష్ణ ధనరాజు, ఎక్సైజ్ సిఐ
శ్రీకృష్ణ సత్యప్రసాద్, ఎస్‌బిఐ మేనేజర్
సోమేశ్వరం, సెల్: 94404 84282, 94401 13313

ఆరిఫ్ (NDR)
సర్పంచ్, సోమేశ్వరం, 98496 96665
రాయవరం మండల సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షులు

శ్రీ సిటీ Iconic Living
రామచంద్రపురం
మే॥పా॥ తాడి శ్రీనివాసరెడ్డి

తుమ్మా నరసింహమూర్తి
తుమ్మా నానిబాబు
కడియపులంక, సెల్: 94404 73751

గరగ ధనకొండ S/o ఏడుకొండలు
సెల్: 99088 08890

కొమ్మిరెడ్డి వెంకటేశ్వరరావు
K.V.R. ఫ్రూట్స్
రామచంద్రపురం, సెల్: 98499 44826

శాకా సత్తిబాబు
శాకా వినయ్‌వంశీ
సెల్: 94931 43333

టేకుమూడి విష్ణుచక్రం S/o దశరథ రామయ్య
సోమేశ్వరం, సెల్: 99890 90299

సత్తి కొండారెడ్డి & సన్స్
సోమేశ్వరం
సెల్: 9494 91 4444

కర్రి ఆదినారాయణరెడ్డి (ఆదిరెడ్డి స్వామి) & సన్స్
సోమేశ్వరం, సెల్: 99491 01223

సత్తి లక్ష్మణరెడ్డి
సోమేశ్వరం, సెల్: 98489 83339

తుమ్మా పెద్దబ్బులు & సన్స్
కడియపులంక
సెల్: 94403 73771

కంఠంశెట్టి గోవిందరాజు
కడియపులంక
సెల్: 97047 79878

శాకా శ్రీను
కాంట్రాక్టర్, సెల్: 99499 11540

కాళ్ల అప్పారావు
ఎంపీటీసీ, సెల్: 98668 70577

తాడి వీరవెంకట రామచంద్రారెడ్డి
సోమేశ్వరం, సెల్: 99637 50090

బింగిన రామకృష్ణ
శ్రీ విజయలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్
కాకినాడ, సెల్: 90320 32433

కర్రి భామిరెడ్డి బ్రదర్స్
సోమేశ్వరం, సెల్: 9333 88 1234

శాకా వీర్రాఘవులు & సన్స్
సెల్: 99638 15555

శాకా ఆదినారాయణ S/o రామారావు
సెల్: 87908 15815

శాకా అన్నవరం & సన్స్
సెల్: 9966 166 588

శాకా కోటేశ్వరరావు
పసలపూడి నీటి సంఘం ప్రెసిడెంట్
సోమేశ్వరం, సెల్: 970 491 9646

ఆదిలక్ష్మి లారీ ట్రాన్స్‌పోర్ట్
ప్రొ: శాకా దుర్గాప్రసాద్(సిద్దప్ప)
సోమేశ్వరం, సెల్: 96767 51399

దాసరి సతీష్‌కుమార్
సోమేశ్వరం
సెల్: 9000 322 666

శాకా అమ్మిరాజు
ప్రొ: శ్రీ బాలాత్రిపుర సుందరి కేబుల్ నెట్‌వర్క్
సోమేశ్వరం, సెల్: 95777 33344

నిమ్మకాయల సాంబశివరావు
(RMP డాక్టర్)
సెల్: 93475 41266

గరగ వెంకటేశ్వరరావు S/o సత్యనారాయణ (కరప)
ధాన్యం కమీషన్ వ్యాపారం, సోమేశ్వరం
సెల్: 97012 74446

కోట వెంకట్రావు & సన్స్
మాజీ ఎంపీటీసీ, సోమేశ్వరం
సెల్: 99891 04757

యాళ్ళ లోవకుమార్
సోమేశ్వరం
సెల్: 97058 61333

మద్దూరి వెంకట కుమార్
సోమేశ్వరం

(c) eenadu

నిరుపేద విద్యార్థుల భవితకు ఊతం

✦ ఇంటర్ విద్యార్థులకు నీట్, జేఈఈ మెయిన్స్ పుస్తకాలు

సీతానగరం: ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, హైస్కూల్ ప్లస్‌లలో చదివే పేద విద్యార్థులకు కూటమి సర్కారు నీట్, జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్, ఏపీ ఈఏపీసెట్ తదితర పోటీ పరీక్షలకు ఉపయోగపడేలా అధ్యయన సామగ్రి అందించింది. అదనపు తరగతులు నిర్వహించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేస్తోంది.

8 వేలమందికి పైగా..

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, హైస్కూల్ ప్లస్‌లు 32 ఉండగా.. సుమారు ఎనిమిది వేలమందికి పైగా చదువుతున్నారు. వీరంతా నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులే. ఇప్పటి వరకు ప్రభుత్వ కళాశాలల్లో సాధారణ బోధన ఉండటం వల్ల పోటీ పరీక్షల్లో ప్రైవేటు, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ర్యాంకులను సాధించలేకపోయేవారు. ఈ నేపథ్యంలో ఆయా కళాశాలల్లో ఐఎఫ్‌బీ ప్యానల్స్ ద్వారా అంతర్జాలం సాయంతో బోధన చేస్తున్నారు. గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ విభాగాల్లో ప్రత్యేక పుస్తకాలను విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని వెదుళ్లపల్లి ఉపాధ్యాయుడు నాగేంద్ర తెలిపారు. ప్రభుత్వం పంపించిన ఒక్కో పుస్తకం ధర రూ. 350కు పైగా ఉంటుందన్నారు. 'వెదుళ్లపల్లి హైస్కూల్ ప్లస్‌లో ఎంపీసీ చదువుతున్నా. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 461 మార్కులు సాధించా. కళాశాలలో పోటీపరీక్షలకు శిక్షణ ఇస్తున్నారు. ప్రభుత్వం అందించిన పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. జేఈఈ ఇతరత్రా పరీక్షల్లో ప్రతిభ చూపుతామన్న నమ్మకం వచ్చింది.' అని ముగ్గళ్లకు చెందిన విద్యార్థిని విజయలక్ష్మి ఆనందం వ్యక్తం చేశారు.

పుస్తకాలతో ఇంటర్ బాలికలు

వెన్నంటే ఉంటాం..
వెలుగులు నింపుతాం

● మలకపల్లి 'ప్రజావేదిక'లో ముఖ్యమంత్రి చంద్రబాబు

● పింఛన్ల పంపిణీ.. బంగారు కుటుంబాల దత్తత

చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్, ఎస్పీ, మంత్రులు దుర్గేష్, నిమ్మల, ఐజీ, ఎమ్మెల్యేలు బత్తుల, వాసు, మద్దిపాటి, ఎమ్మెల్సీ పేరాబత్తుల

సభలో ప్రసంగిస్తున్న సీఎం

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, తాళ్లపూడి, గోపాలపురం, కొవ్వూరు పట్టణం, చాగల్లు: ముఖ్యమంత్రి అయ్యాక తొలిసారి తూర్పుగోదావరి జిల్లాకు వచ్చిన తెదేపా అధినేత చంద్రబాబునాయుడుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో పింఛన్ల పంపిణీ, ప్రజావేదిక సభకు ఆయన హాజరయ్యారు. ప్రతికూల వాతావరణంతో సీఎం హెలికాప్టర్ కొంత దూరం వచ్చి తిరిగి గన్నవరం వెళ్లడం.. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో రావడంతో దాదాపు మూడున్నర గంటలు కార్యక్రమం ఆలస్యమైంది. మధురపూడి విమానాశ్రయం వద్ద సీఎంకు మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి వాసు, మద్దిపాటి వెంకటరాజు, కలెక్టర్ ప్రశాంతి, ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ నరసింహకిశోర్ తదితరులు స్వాగతం పలికారు. మలకపల్లిలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు బూరుగుపల్లి శేషారావు, టీవీ రామారావు తదితరులు స్వాగతం పలికారు. మధ్యాహ్నం 2 గంటలకు వచ్చిన ముఖ్యమంత్రి సాయంత్రం 6.45కు తిరుగు ప్రయాణమయ్యారు.

పంట నష్టపరిహారం చెక్కు విడుదల చేస్తున్న సీఎం చంద్రబాబు, మంత్రులు

డప్పు కొడుతున్న చంద్రబాబు..చిత్రంలో పోసిబాబు

సభకు వస్తున్న దివ్యాంగుడు శ్రీనివాసు

మలకపల్లిలో గ్రామస్థుల సందడి

లబ్ధిదారు నవ్యశ్రీతో మాట్లాడిస్తున్న సీఎం..

సభకు వస్తున్న మహిళలు

డప్పు కొట్టి: ముఖ్యమంత్రితో చర్మకార పింఛను లబ్ధిదారుడు పోసిబాబు ధర్మవరం నుంచి మలకపల్లి వరకు కారులో ప్రయాణం చేశారు. సీఎం అతని ఇంటికెళ్లి పింఛను అందించారు. అక్కడున్న డప్పును చంద్రబాబు తీసుకుని వాయించారు. అంతకుముందు కిరాణా జనరల్ స్టోర్‌కు వెళ్లి నిర్వాహకుడు కొండా వెంకటేశ్వరరావుతో ముచ్చటించారు. పీ4 పథకంలో మార్గదర్శకులుగా ఉన్న ఠాగూర్ పరిశ్రమ ఎండీ పి.కాశీ విశ్వనాథరాజు, ఇమ్మణ్ణి శంకర్ వీర్రాజులను ముఖ్యమంత్రి వేదికపై సన్మానించారు.

పీ4తో పేదరిక నిర్మూలన

సమాజంలో పెద్దలకు, పేదలకు మధ్య అంతరాన్ని తగ్గించేందుకు పీ4 విధానానికి శ్రీకారం చుట్టానని సీఎం అన్నారు. తాను, పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ సాధారణ కుటుంబాల నుంచి ఈ స్థాయికి చేరామని గుర్తుచేశారు. పేదలను సమాజంలో ఉన్నతంగా ఉన్నవారు దత్తత తీసుకుని వారి జీవన ప్రమాణాల మెరుగుదలకు ప్రోత్సహించాలని సూచించారు. జిల్లాలో 65,470 బంగారు కుటుంబాలు గుర్తించామని కలెక్టర్ వివరించారు. మలకపల్లిలో 97 కుటుంబాలు గుర్తించగా 11 మందిని దత్తత తీసుకునేందుకు మార్గదర్శకులు ముందుకొచ్చారని కార్యదర్శి తెలిపారు.

కార్యకర్తలతో మమేకమై..

సాయంత్రం 4.30 గంటలకు కాపవరం ఏఎంసీ ప్రాంగణంలో కార్యకర్తల సమావేశంలో సీఎం పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షించి అంతా ఐక్యంగా కలిసి ఉండాలని సూచించారు. అందరితో ఫొటోలు దిగారు.

సభకు హాజరై.. ప్రజావేదిక కార్యక్రమానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, సర్పంచి రాపాక రాజేశ్వరి, జేసీ చిన్నరాముడు, ఆర్డీవో రాణిసుస్మిత, నాయకులు మద్దిపాటి ప్రకాశరావు, రామారావు, నామన పరమేశ్వరరావు హాజరయ్యారు.

జిల్లా సమస్యలపై ఆరా...

జిల్లాలో ఎర్ర, కొవ్వాడ, బురద కాలువల ఆధునికీకరణ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్‌తో చర్చించారు. వరి, ఆక్వా, కోకో సాగు, దిగుబడులు, మద్దతు ధరపై ఆరా తీశారు. రహదారులపై గుంతలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సీఎంకు కలెక్టర్ అజ్జరంలో ప్రత్యేకంగా తయారు చేయించిన డిన్నర్ సెట్‌ను బహూకరించారు.

అక్రమాలకు ప్రణాళిక..!

✦ దారి తప్పిన ప్లానింగ్ కార్యదర్శులు

✦ మధ్యవర్తులు మారుతున్న వైనం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో అనధికార భవన నిర్మాణాల విషయంలో వార్డు ప్లానింగ్ కార్యదర్శుల పాత్ర కీలకం. వీరంతా చూసి చూడనట్లు వ్యవహరించడంతో క్షేత్ర స్థాయిలో చాలా చోట్ల గుట్టుచప్పుడు కాకుండా అదనపు అంతస్తుల నిర్మాణాలు సాగిపోతున్నాయి. ఒక్కొక్క సచివాలయంలో ఆ పరిధిలోని ప్రాంతాలకు సంబంధించి ప్లానింగ్ ఇంజినీరు బాధ్యత వహిస్తారు. ఎక్కడెక్కడ నిర్మాణాలు జరుగుతున్నాయి, వాటికి ఏ మేరకు అనుమతులు ఉన్నాయి, నిబంధనలు పాటిస్తున్నారా .. ఇవన్నీ ముందస్తుగా పరిశీలించాల్సిన బాధ్యత వారిపై ఉంటుంది. నిత్యం అక్కడే అందుబాటులో ఉంటారు కాబట్టి పర్యవేక్షణ కూడా సులువుగా ఉంటుంది. అలాంటి యంత్రాంగం విధులను పక్కన పెట్టి అధికారులను తప్పుదారి పట్టిస్తున్నారు. ఎక్కడైనా భవన నిర్మాణం జరిగితే క్షేత్ర స్థాయిలో పరిశీలించి, ఉన్నత స్థాయి అధికారులకు తెలియజేయాల్సి ఉంటుంది. కొన్ని సార్లు అనుమతులకు ఇక్కడ దరఖాస్తు చేస్తే, వెంటనే పరిశీలించి తప్పొప్పులను సరిచేయాల్సి ఉంటుంది. అలాంటి వీరిని కొన్ని రాజకీయ శక్తులు తమ గుప్పెట్లో పెట్టుకొని నడిపిస్తున్నాయి. కొంతమంది మాఫియాగా మారి, వారితో బేరసారాలు మాట్లాడుకుని విషయాన్ని బయటకు పొక్కనీయడం లేదు. కొన్నిసార్లు పై స్థాయి అధికారులతో కూడా మిలాఖత్ అవుతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొంత మంది ప్రణాళికా విభాగం అధికారులు వీరిని ఎరగా వేస్తున్నారు. వారి చేత బేరాలు ఆడించి , సొమ్మును కూడా వారితోనే పొందుతున్నారు. దీంతో భారీ భవనానికి రూ 3 లక్షల నుంచి రూ 5 లక్షల వరకు డిమాండ్ చేస్తున్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయం

ఆ ప్రాంతాలకు డిమాండ్..

నగరంలో మెయిన్ రోడ్డు, కోటగుమ్మం, గోదావరి గట్టు, దానవాయిపేట, ప్రకాశంనగర్, కంబాలచెరువు, దేవీచౌక్ , తిలక్ రోడ్డు, ఏవీఏ రోడ్డు, జేఎన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో ప్లానింగ్ కార్యదర్శులకు డిమాండ్ ఉంటోంది. ఇక్కడ పని చేయాలంటే కనీసం రాజకీయ నేతల అండదండలు, వారి సిఫార్సు ఉండాలి. పై స్థాయిలో రాజకీయ ఒత్తిళ్లతోనే వారికి నచ్చిన విధంగా బదిలీ చేయాల్సి ఉంటుంది.

నోటీసులు జారీ చేసినా..

నగరంలో అనధికార భవనాలపై గతంలో సర్వే నిర్వహించారు. ఇప్పటివరకు 180కి పైగా భవనాలు నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించారు. అయితే వీటిలో 120 భవనాలకు నోటీసులు జారీ చేశారు. కాగా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కొంత మంది యజమానులు కోర్టును ఆశ్రయించడంతో వేచి చూడాల్సిన పరిస్థితి. సకాలంలో యంత్రాంగం గుర్తించి చర్యలు తీసుకోకపోవడంతో తప్పులు దొర్లుతూనే ఉన్నాయి.

పంటల బీమా నమోదుకు అవకాశం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఖరీఫ్ (2025-26)కు సంబంధించి పంటల బీమా నమోదుకు రైతులు ముందుకు రావాలని కాకినాడ జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎన్.విజయ్‌కుమార్ తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై), పునఃసంస్థాపిత వాతావరణ ఆధారిత పంటల బీమా యోజన (ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్) కింద రైతులు సార్వా పంటల కోసం నమోదు చేసుకోవాలన్నారు. ఈ ప్రక్రియను భూ రికార్డుల ఏకీకరణతో జాతీయ పంటల బీమా పోర్టల్ (ఎన్‌సీఐపీ) ద్వారా చేసుకోవాలని సూచించారు. ఎకరానికి వరికి రూ.760, పత్తికి రూ.2 వేల చొప్పున చెల్లించాలని చెప్పారు. వరికి ఆగస్టు 15లోపు, పత్తికి జులై 15 లోపు నమోదు చేయాలని పేర్కొన్నారు. పంట రుణాలు పొందిన రైతులు వారి బ్యాంకు ద్వారా నేరుగా బీమాకు నమోదవుతారని, రుణాలు పొందని రైతులు బీమా నమోదుకు సీఎస్‌సీ కేంద్రాలను సంప్రదించాలని విజయ్‌కుమార్ తెలిపారు.

www.JANAKULA.IN

94.32 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

వి.ఎల్.పురం(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ మంగళవారం రాత్రి 8 గంటల సమయానికి 94.32 శాతం పూర్తయింది. ఆయా మండలాల్లో క్లస్టర్ల వారీగా ఉదయం నుంచే సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు పంపిణీ ప్రక్రియ ప్రారంభించారు. జిల్లాలో మొత్తం 2,33,319 మంది లబ్ధిదారులకు రూ.102 కోట్ల మేర పంపిణీకి చేయాల్సి ఉండగా 2,20,073 మందికి రూ.95.93 కోట్లు పంపిణీ పూర్తి చేసినట్లు డీఆర్‌డీఏ పీడీ మూర్తి తెలిపారు.

మాయమవుతున్న జడ్పీ ఆస్తులు

అద్దెలు అందవు.. లీజులు వసూలు కావు

ఈనాడు, కాకినాడ: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రూ.కోట్ల విలువైన జిల్లా పరిషత్ స్థలాలు, భూములు ఆక్రమణదారుల చెరలో చిక్కుకుపోయాయి. ఉన్న అరకొర ఆస్తుల నుంచి ఆదాయం పొందడంలో యంత్రాంగం విఫలమవుతోంది. వైకాపా హయాంలో పేదల ఇళ్ల పేరిట జడ్పీ భూములను తీసుకున్నారు. ఇప్పటికైనా ఆస్తుల సంరక్షణపై దృష్టి సారించకుంటే గడ్డు పరిస్థితి తప్పేలా లేదు. బుధవారం జడ్పీ సర్వసభ్య సమావేశం జరగనుంది.

జిల్లా పరిషత్తు కార్యాలయాన్ని ఆనుకుని ఉన్న ఈ దుకాణాల నుంచి లీజులు సక్రమంగా రావడంలేదు

✦ జడ్పీ భూములు లీజుకు ఇచ్చినా సాగుదారులు, అనుభవదారుల నుంచి ఆ మొత్తాన్ని వసూలు చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారు. సుమారు రూ.32.29 లక్షల ఆదాయాన్ని కోల్పోవాల్సి వచ్చింది. ఇందులో కాట్రేనికోన మండలం అడవిపేట పరిధిలో 50.42 ఎకరాల భూములున్నాయి. వీటి లీజు బకాయిలే రూ.19.19 లక్షలు.

✦ ఉమ్మడి జిల్లాలో జడ్పీకి చెందిన 68 ప్రాంతాల్లో కొబ్బరి చెట్లున్నాయి. స్థానిక నేతలు, వారి అనుచరులే లీజు దక్కించుకున్నారు. రూ.33.56 లక్షలు కట్టాల్సి ఉన్నా వారు చెల్లించలేదు. ✦ కడియం జడ్పీ పాఠశాల, మండపేట జడ్పీ కాంప్లెక్స్ దుకాణాల నుంచి కూడా లీజు డబ్బులు వసూలు కావడం లేదు. కాకినాడ నడిబొడ్డునున్న జడ్పీ దుకాణాలను తక్కువ ధరలకే లీజుకు దక్కించుకున్నా ఆ సొమ్ము చెల్లించలేదు. 2020 నుంచి 2024 వరకు రూ.13.94 లక్షల బకాయిలు పేరుకుపోయాయి.

✦ రామచంద్రాపురం ఆర్డీవో కార్యాలయాన్ని జడ్పీకి చెందిన రెండెకరాల స్థలంలో నిర్మించారు. లీజు బకాయిలు రూ.77.14 లక్షలు పేరుకుపోయాయి. ఈ సమస్యపై జడ్పీ సీఈవో లక్ష్మణరావు స్పందిస్తూ.. జడ్పీ ఆస్తుల భద్రతపై ఉన్నతాధికారులు పలు సూచనలు చేశారని.. ఆ మేర కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97607

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80082 34669

గోదావరికి వరద తాకిడి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: గోదావరి నదికి వరద నీరు తాకింది. ఉత్తరాది రాష్ట్రాల్లో వర్షాలు కురవడంతో ఆ నీరు నదిలోకి చేరుతోంది. దీంతో నీరు కాస్త రంగు మారింది. పుష్కర ఘాట్ మొదటి స్తంభం వద్ద 46 అడుగులకు వరద నీరు చేరింది. తెలంగాణ, మహారాష్ట్రలో భారీ వర్షాలు పడుతుండగా అక్కడ ప్రాజెక్టుల్లోకి నీరు చేరుతోంది. ఆ నీరంతా నదిలో కలుస్తుంది.

పుష్కరఘాట్ వద్ద 46 అడుగులకు చేరిన నీరు

శ్రద్ధాంజలి

మా కుటుంబ ఉన్నతికై, గౌరీపట్నం గ్రామ అభివృద్ధికై అహర్నిశలు కృషి చేసి మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మా మార్గదర్శకులు

శ్రీ ఆండ్రు వెంకటేశ్వరరావు గారి

మరణం మాకు తీరనిలోటు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రీ ఆండ్రు వెంకటేశ్వరరావు గారు

మాజీ సర్పంచ్: గౌరీపట్నం, సీనియర్ టీడీపీ నాయకులు

జననం: 11-4-1949 మరణం: 28-6-2025

భార్య: చంటి దేవి

కుమారుడు : ఆండ్రు అనిల్

కోడలు : రాధిక

సోదరులు : ఆండ్రు రామారావు (లేటు) వెంకటలక్ష్మి (లేటు) ఆండ్రు సత్తిరాజు సూర్య కుమారి, ఆండ్రు బుల్లిరాజు వరలక్ష్మి

కుమార్తె : వాసిరెడ్డి అరుణ

అల్లుడు : విద్యాసాగర్

సోదరీమణులు : కంఠమణి సత్యవతి రాజారావు (లేటు), కొడవటి పాపాయమ్మ లక్ష్మణరావు (లేటు) అల్లూరి సోమరాజు రామారావు (లేటు) కొడవటి మంగరాణి (లేటు) బాబూరాజేంద్రప్రసాద్ (లేటు)

మరియు కుటుంబసభ్యులు

పెద్దకార్యం: ది.10-7-2025 గురువారం, దేవరపల్లి మండలం, గౌరీపట్నం గ్రామంలో మా స్వగృహమునందు జరుపబడును. కావున తెలియపర్చడమైనది.

బియ్యపు గింజ పరిమాణంలో స్టెతస్కోప్

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం నగరానికి చెందిన సూక్ష్మ కళాకారుడు సింహాద్రి సతీశ్ వైద్యుల దినోత్సవం సందర్భంగా సూక్ష్మ స్టెతస్కోప్‌ను బియ్యం గింజ పరిమాణంలో రూపొందించారు. ఇది చూపరులను ఆకట్టుకుంటోంది.

సామాన్యులకు అందుబాటులో ఆధునిక వైద్యం

రాజానగరం, న్యూస్‌టుడే: అత్యాధునిక వైద్య పరికరాలు, తక్కువ ఖర్చుతో సామాన్యులకు అందుబాటులో జీఎస్ఎల్ ఆసుపత్రి వైద్య సేవలు అందించడం అభినందనీయమని ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. రాజానగరం సమీపంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాలలో మంగళవారం నిర్వహించిన డాక్టర్స్ డే, కళాశాల వ్యవస్థాపక దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. వైద్య విద్యార్థులు మాత్రమేకాక వైద్యులు సైతం ఆధునాతన చికిత్స పద్ధతులను నిరంతరం నేర్చుకోవాలని సూచించారు. పెద్ద లేబొరేటరీ జీఎస్ఎల్ కళాశాలలో ఉందన్నారు. కాకినాడ జేఎన్‌టీయూ ప్రొఫెసర్, కేర్ మెటిరియల్ డా. కె.వి.ఎస్.జీ. మురళీకృష్ణ మాట్లాడుతూ రోగులు చెప్పేది వైద్యులు శ్రద్ధగా వింటే వారికి సగం ఉపశమనం కలుగుతుందన్నారు. నీట్ 2025లో జాతీయస్థాయిలో 19వ ర్యాంకు, రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించిన కార్తీక్ రామ్ కిరీటి మాట్లాడుతూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించే వరకు నిలబడాలన్నారు. వైద్య రంగంలో అత్యున్నత బి.సి.రాయ్ అవార్డు గ్రహీత, సైకియాట్రిస్ట్ డాక్టర్ కర్రి రామారెడ్డి మాట్లాడుతూ రూ.7,500 విరాళంగా కట్టి మెడిసిన్‌లో చేరానని, ప్రతి సంవత్సరం ఏదో ఒక సబ్జెక్టులో మెడల్ సాధిస్తూ వచ్చానని తెలిపారు. తణుకులో 40 ఏళ్లుగా ప్రాక్టీస్ చేస్తున్న డా.టి.రామబ్రహ్మం మాట్లాడుతూ తన తల్లిదండ్రుల కోరిక మేరకు కన్సల్టేషన్ ఫీజు తీసుకోకుండా రోగులకు వైద్యం చేస్తున్నట్లు చెప్పారు. విశాఖ విద్యాలయంలో చదువుతున్న అక్షజ జాగార్లు, డా.జనవ వరాలు తదితరులు మాట్లాడారు. అతిథులను జీఎస్ఎల్ వైద్య విద్యా సంస్థల ఛైర్మన్ డా.గన్ని భాస్కరరావు శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు.

వేదికపై శ్రీనివాసరావు, డా. గన్ని తదితరులు

తిరుమల విద్యార్థికి సీఎం అభినందన

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: నీట్-2025 ఫలితాల్లో ఓపెన్ కేటగిరీలో అఖిల భారత స్థాయిలో 19వ ర్యాంకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించిన రాజమహేంద్రవరం తిరుమల విద్యార్థి డి.కార్తీక్ రామ్ కిరీటిని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. జేఈఈ అడ్వాన్స్‌డ్-2025లో ఈడబ్ల్యూఎస్ కేటగిరీలో ఆలిండియా ఎనిమిదో ర్యాంకు సాధించిన కె.యశ్వంత్ సాత్విక్, ఎస్సీ కేటగిరీలో ఆలిండియా రెండో ర్యాంకు పొందిన కె.ప్రణీత్‌లను కూడా ముఖ్యమంత్రి కొనియాడారు. తిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు విద్యార్థులతో ఆయనను కలిశారు. తిరుమల విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ జి.సతీష్‌బాబు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, చిత్రంలో తిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ తిరుమలరావు

పట్టాభి.. మన టీవి

- ఇంద్రజాల ప్రదర్శనలతో ఎనలేని ఖ్యాతి
- ఆయన మృతితో ఉమ్మడి జిల్లాలో విషాదం

న్యూస్‌టుడే, గాంధీనగర్(కాకినాడ)

ప్రమాదం ఆయనను కుంగదీయాలని చూసినా తలొగ్గలేదు.. తన మాటలతో మాయచేస్తూ మనస్సుకు తగిలిన గాయాలకు ఉపశమనం కలిగించే వైద్యుడయ్యారు.. మాయలు, మంత్రాలు లేవంటూ తన ఇంద్రజాల ప్రదర్శనతో ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేశారు.. హిప్నాటిజం చేస్తూనే అది శాస్త్రీయం కాదని ఖండించారు.. నటుడిగా, వెంట్రిలాక్విజమ్‌లతో అందరినీ మెప్పించి... ప్రముఖ నటీనటులనే తన అభిమానులుగా మార్చుకున్న వ్యక్తే బి.వి.పట్టాభిరామ్. కాకినాడ జిల్లాలో జన్మించి హైదరాబాద్‌లో స్థిరపడిన పట్టాభిరామ్‌కు ఈ ప్రాంతంతో విడదీయరాని అనుబంధం ఉంది. ఆయన మృతితో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో విషాదం నెలకొంది.

పుట్టింది శీలలో.. పెరిగింది కాకినాడలో

పట్టాభిరామ్ కాకినాడ జిల్లా కాజులూరు మండలం శీల గ్రామంలో జన్మించారు. తండ్రి రావుసాహెబ్ భావరాజు సత్యనారాయణ 15 మంది సంతానంలో ఈయన ఒకరు. రామచంద్రపురంలో ప్రాథమిక విద్య సాగింది. కౌమార దశలో ఓ ప్రమాదంలో తగిలిన గాయంతో కాలికి స్వల్ప వైకల్యంతో ఇబ్బంది పడ్డారు. కాకినాడ పీఆర్ ప్రభుత్వ కళాశాలలో బీఏ చదివేటప్పుడు ఇంద్రజాలంపై ఆసక్తి పెంచుకున్నారు. స్టేజీలపై రెండు మూడు గంటల పాటు ప్రదర్శనలు ఇస్తూ జిల్లా వాసులను మైమరపింపజేశారు. కాకినాడలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం చేసేవారు. తర్వాత హైదరాబాద్ బదిలీపై వెళ్లి అక్కడ స్థిరపడ్డారు. పట్టాభిరామ్ భార్య జయది ఉప్పాడ సమీపంలోని మూలపేట. వీరికి ప్రశాంత్ ఒక్కడే కుమారుడు. ఆయన అన్నయ్య సత్యమూర్తి ప్రముఖ కార్టూనిస్టు.

ఇంద్రజాల ప్రదర్శన చేస్తున్న పట్టాభిరామ్ (పాతచిత్రం)

యువతను జాగృత పరుస్తూ...

కాజులూరు, ద్రాక్షారామ, తాళ్లరేవు, కరప, కాకినాడ, రూరల్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులతోపాటు, పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులను పట్టాభిరామ్ నిర్వహించేవారు. కాకినాడకు చెందిన సైకాలజిస్టు గొడవర్తి సత్యమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన సైకాలజీ టుడే మనో వైజ్ఞానిక మాసపత్రికకు సహ సంపాదకుడిగా వ్యవహరించి, అనేక వ్యాసాలతో పాఠకుల సందేహాలను నివృత్తి చేసేవారు. కాకినాడ పీఆర్ కళాశాలలో బీఎస్సీలో లెక్కల్లో టాపర్‌గా నిలిచిన ఇద్దరికి తన తండ్రి పేర నగదు బహుమతి అందజేయాలని రూ.లక్ష నిధిని ఏర్పాటు చేశారు.

వృత్తిని దైవంగా భావించేవారు..

వ్యక్తిత్వ వికాస నిపుణుడిగా గొప్ప పేరున్న పట్టాభిరామ్ వృత్తిని దైవంగా భావించేవారు. ఆయనతో పాటు నన్ను పదేళ్ల కిందట కాకినాడలో ఓ స్కూల్ వార్షికోత్సవానికి పిలిచారు. తర్వాత కాలంలో కొన్ని కేసులకు సంబంధించి రోగులను పంపించేవారు. నేను సాధిస్తున్న డిగ్రీలను చూసి, నెల రోజుల కిందట ఫోన్ చేసి అభినందించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను. **- డాక్టర్ కర్రి రామారెడ్డి, మానసిక వైద్యులు**

నా ఆట మెచ్చుకున్నారు..

ఎఫ్‌సీఐలో క్రీడా కోటాలో కొలువు సాధించా. ఉద్యోగంలో చేరిన కొత్తలో నేను ఆడుతుంటే చూసిన పట్టాభిరామ్ చాలా బాగా ఆడుతున్నావ్ తమ్ముడు అంటూ భుజం తట్టి ప్రశంసించారు. ఆయన వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులకు తరచూ వెళ్లేవాణ్ని. ఎన్నో అమూల్యమైన సూచనలు చేసేవారు. పట్టాభిరామ్ సమాజానికి అందించిన సేవలు అమూల్యం. **- సుంకర నాగేంద్ర కిశోర్, విశ్రాంత ఉద్యోగి**

-న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

పింఛను పెంచి ఆదుకోండి

బిడ్డను మోసుకొస్తున్న సత్యనారాయణ, నాగమణి దంపతులు

18 ఏళ్ల కుమార్తె అరుణతో అలజంగి వెంకటలక్ష్మి

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు పలువురు బాధితులు తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు. అరికిరేవులకు చెందిన మారిశెట్టి వీర వెంకట సత్యనారాయణ, నాగమణి దంపతులు, కొవ్వూరు మండలం పసివేదలకు చెందిన అలజంగి వెంకటలక్ష్మి, తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామానికి చెందిన పెంట వీరమ్మ బిడ్డలు మంచానికి పరిమితమయ్యారు. తమ బిడ్డలకు ప్రస్తుతం దివ్యాంగుల పింఛను రూ.6 వేలు వస్తోందని, 15వేలు పింఛను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరారు. - ఈనాడు, రాజమహేంద్రవరం

సౌరఫలకం.. నిఘానేత్రం

మలకపల్లిలో ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా సభా వేదికకు వెళ్లే మార్గంలో సౌరఫలకాలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఇవి. **- ఈనాడు, కాకినాడ**

కష్టించే వారికి గుర్తింపు

- పార్టీకి చేటు తెస్తే సహించను
- తెదేపా జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు

కాపవరంలో కొవ్వూరు నియోజకవర్గ తెదేపా సమావేశానికి హాజరైనవారు

చాగల్లు, కొవ్వూరు పట్టణం, తాళ్లపూడి, గోపాలపురం, న్యూస్‌టుడే: తెదేపాకు కార్యకర్తలే బలమని, కష్టించి పని చేసిన వారికి గుర్తింపు ఉంటుందని పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. శ్రేణులంతా పార్టీ సిద్ధాంతాలను అనుసరించాలని దిశానిర్దేశం చేశారు. తాళ్లపూడి మండలం మలకపల్లిలో మంగళవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ, పేదల సేవ (ప్రజావేదిక) కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. అనంతరం కొవ్వూరు మండల పరిధి కాపవరంలోని ఏఎంసీ గోదాము ప్రాంగణంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. తెదేపాకు కంచుకోటగా ఉన్న కొవ్వూరులో 2019 ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయామని, 2024 ఎన్నికల్లో మెజార్టీతో గెలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి మన స్థానాన్ని సుస్థిరం చేసుకోవాలని సూచించారు. బలమైన తెదేపా ఇపుడు జనసేన, భాజపా పొత్తుతో మరింత శక్తివంతమైందన్నారు. వైకాపా అనాలోచిత పరిపాలనతో చిన్నాభిన్నమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఓ గాడిలోకి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామన్నారు. పార్టీలో ఇప్పటి వరకు ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క అన్నారు. పార్టీకి చేటు తెచ్చే వారిని ఉపేక్షించేది లేదన్నారు. ప్రజాప్రతినిధులు పనితీరును మరింత మెరుగుపర్చుకోవాలన్నారు. ఈనెల 2 నుంచి నిర్వహించనున్న కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి పార్టీ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలను చైతన్యపర్చాలన్నారు. ఎమ్మెల్యే ముప్పిడి మాట్లాడుతూ తనకు మూడుసార్లు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి అధినేత చంద్రబాబు ఆదరించారన్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయచౌదరి, కంఠమణి రామకృష్ణ, ఏఎంసీ ఛైర్మన్ నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి, ఎంపీపీ కాకర్ల సత్యనారాయణ, నియోజకవర్గ పరిశీలకుడు గొర్రెల శ్రీధర్, తెదేపా పక్ష నాయకుడు సూరపనేని చిన్ని, మద్దిపట్ల శివరామకృష్ణ, ఎస్.రాజీవ్‌కృష్ణ, ఆళ్ల హరిబాబు, వట్టికూటి వెంకటేశ్వరరావు, బూత్, వార్డు, యూనిట్, క్లస్టరు ఇన్‌ఛార్జులు, పార్టీలో వివిధ హోదాలు గల 400 మంది సమావేశానికి హాజరయ్యారు. సమావేశానంతరం చంద్రబాబుతో అందరూ ఫొటోలు తీసుకునేందుకు ఉత్సాహం చూపించారు.

www.JANAKULA.IN

ప్రత్యేక విమానంలో సీఎం రాక

సీఎం చంద్రబాబు కోసం వేచియున్న మంత్రులు, ఎమ్మెల్యే, కలెక్టర్ తదితరులు

కోరుకొండ: ముఖ్యమంత్రి చంద్రబాబు షెడ్యూల్ ప్రకారం మంగళవారం హెలికాప్టర్‌లో మలకపల్లి చేరుకోవాల్సి ఉండగా.. వాతావరణం అనుకూలించకపోవడంతో ప్రత్యేక విమానంలో మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో రాజమహేంద్రవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. షెడ్యూల్ మారడంతో అప్పటికప్పుడు మంత్రులు, ఎమ్మెల్యేలు, కలెక్టరు, వివిధ శాఖల అధికారులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. ప్రత్యేక విమానంలో దిగిన చంద్రబాబు నేరుగా కాన్వాయ్‌తో బయలుదేరివెళ్లారు. పర్యటన ముగించుకున్న ఆయన రాత్రి 7.30 గంటల ప్రాంతంలో ఇక్కడి నుంచి బయలుదేరి గన్నవరం వెళ్లారు. ఉదయం విమానాశ్రయం చేరుకున్న సీఎం చంద్రబాబుకు ఘనస్వాగతం లభించింది. మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ రాజశేఖర్, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి వాసు, మద్దిపాటి వెంకట్రాజు, కలెక్టరు పి.ప్రశాంతి, ఆర్డీవో కృష్ణనాయక్, డీఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ నరసింహకిశోర్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, ఏపీడీ శ్రీకాంత్, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు స్వాగతం పలికారు. రాత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ముప్పిడి వెంకటేశ్వరరావు, అధికారులు, నాయకులు వీడ్కోలు పలికారు.

లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ చండీ హోమం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: పుష్కరఘాట్ వద్ద గోదారమ్మకు నిర్వహిస్తున్న నిత్యహారతి వేడుక పదేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం హారతి పురోహిత సంఘం ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. శ్రీరుద్ర సహిత చండీ పారాయణం పఠించి పూజలు చేశారు. గోదావరి నిత్యహారతి పురోహిత సంఘం సభ్యులు భక్తితో పూజలు నిర్వహించి, చండీ సప్తశతి హోమం చేశారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, కాంగ్రెస్ నాయకుడు టి.కె.విశ్వేశ్వరరెడ్డి, తెదేపా నాయకుడు గన్ని కృష్ణ, నిమ్మలపూడి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ. వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు: 79951 98451.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (క్రింద బ్యాంకునకు తనఖాచేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీత : శ్రీ చక్కపల్లి వెంకట రాజు, తండ్రి : భాస్కర రావు, డి నెం.78-2-17, శ్యామలా నగర్, సోమలమ్మ గుడి దగ్గర, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా-533101. మరొక చిరునామా : డోర్ నెం.73-16-13, మైత్రి ప్లాజా, ఎ వి అప్పారావు రోడ్, రాజమండ్రి, తూర్పు గోదావరి, ఆంధ్రప్రదేశ్-533101. మరొక చిరునామా : ఫ్లాట్ నెం.103, జిఐవి గ్రాండ్, ఎ వి అప్పారావు రోడ్, విద్యుత్ నగర్, గెయిల్ ఆఫీస్ ఎదురుగా, రాజమండ్రి-533103.
డిమాండ్ నోటీసు తేది: 03.04.2023. ప్రస్తుత బకాయి మొత్తం: తేది 25.06.2025 నాటికి రూ. 30,90,615/- + తేది 26.06.2025 నుండి భవిష్య వడ్డీ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి.

తెలిసిన ఋణభారములతో గల స్థిరాస్తి వివరములు

రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.12873/2022 తేది.15.12.2022, ఎస్ఆర్ఓ, రాజానగరం ప్రకారం శ్రీ చక్కపల్లి వెంకట రాజు, తండ్రి : శ్రీ భాస్కర రావు గారి పేరున ఉన్న షెడ్యూల్ ఆస్తి : షెడ్యూల్-ఎ : తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం మండలం, దివాన్ చెరువు గ్రామ పంచాయితీ, పాలచర్ల గ్రామం, జిరాయితీ మెట్ట భూమి. (1) ఆర్.ఎస్ నెం.602 సందు మొత్తం విస్తీర్ణం ఎకరా 20.75 సెంట్లులోని ఎకరా 2.72 సెంట్లు భూమి సంబంధిత సబ్-డివిజన్ ఆర్ ఎస్ నెం.602/12 తో కలదు. (2) ఆర్.ఎస్ నెం.602 సందు మొత్తం విస్తీర్ణం ఎకరా 20.75 సెంట్లులోని ఎకరా 2.05 సెంట్లులోని ఎకరా 0.20 సెంట్లు భూమి సంబంధిత సబ్-డివిజన్ ఆర్ ఎస్ నెం.602/14 తో కలదు. (3) ఆర్.ఎస్ నెం.602 సందు మొత్తం విస్తీర్ణం ఎకరా 20.75 సెంట్లులోని ఎకరా 1.85 సెంట్లు భూమి సంబంధిత సబ్-డివిజన్ ఆర్ ఎస్ నెం.602/16 తో కలదు. (4) ఆర్.ఎస్ నెం.602 సందు మొత్తం విస్తీర్ణం ఎకరా 20.75 సెంట్లులోని ఎకరా 1.30 సెంట్లు భూమి సంబంధిత సబ్-డివిజన్ ఆర్ ఎస్ నెం.602/11 తో కలదు. (5) ఆర్.ఎస్ నెం.602 సందు మొత్తం విస్తీర్ణం ఎకరా 20.75 సెంట్లులోని పడమరలో మధ్య ఎకరా 2.62 సెంట్లులో ఉత్తరం వైపు ఎకరా 0.80 సెంట్లు భూమి సంబంధిత సబ్-డివిజన్ ఆర్ ఎస్ నెం.602/13 తో కలదు. ఐటమ్ 1 నుండి 5 కలిపి మొత్తం విస్తీర్ణం ఎకరా 6.87 సెంట్లు భూమి మరికొంత భూమిని కలిపి సాధారణ లేఅవుట్ క్రింద ఇంటి ప్లాట్లుగా విభజించి, C. No.1668/2017/R తో, ధృవీకరించబడిన T.L.P.NO.113/2017/R తో, టౌన్ మరియు కంట్రీ ప్లానింగ్, గుంటూరు యొక్క డైరెక్టర్ నుండి అనుమతి పొందబడి ఆమోదించబడిన లేఅవుట్ ప్లాట్లలో, ప్లాట్ నెం.6 ఖాళీ స్థలం 2351.67 చ॥గ॥ల విస్తీర్ణంతో కలదు. ఆర్ ఎస్ నెం.602/12 మరియు 602/13. హద్దులు : తూర్పు : 60 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు - 127.6 అ॥లు, పడమర : లే-అవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.7 - 127.6 అ॥లు, దక్షిణం : లే-అవుట్ ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.5 - 166 అ॥లు, ఉత్తరం : 40 అ॥ల వెడల్పు లే-అవుట్ రోడ్డు - 166 అ॥లు.
షెడ్యూల్-బి : అవిభాజ్యమైన ఉమ్మడి వాటాతో ఉన్న భూమి 52.55 చ॥గ॥లు (లేదా) 43.93 చ॥మీ॥లు విస్తీర్ణంతో చంద్రిక విలాసిని ప్రాజెక్ట్ నందు నటభైరవి బ్లాక్ (స్టిల్ట్+G+4) లో కార్పెట్ ఏరియా 786 చ॥అ॥లు, ప్లింత్ ఏరియా 960 చ॥అ॥లు, సూపర్ బిల్టప్ ఏరియా 1200 చ॥అ॥లుతో గ్రౌండ్ ఫ్లోర్‌లోని 8వ బ్లాక్ లోని టు బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.801 (వెస్ట్ ఫేస్) మరియు 110 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో కలదు. హద్దులు: తూర్పు : శూన్యాకాశం, పడమర : ఉమ్మడి వరండా, శూన్యాకాశం, ఉత్తరం : శూన్యాకాశం, లిఫ్ట్, దక్షిణం : శూన్యాకాశం.

రిజర్వు ధర : రూ. 20,52,000/- ధరావత్తు : రూ.2,05,200/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-

2 ఋణగ్రహీతలు : 1) శ్రీ గంటి రాంబాబు, తండ్రి : శ్రీ గంటి కృష్ణ, డి నెం.26-16-3/1, మొదటి అంతస్తు, కంబాలపేట, నందం గనిరాజు జంక్షన్ దగ్గర, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533101. మరొక చిరునామా : డి నెం.13-2-5/1A, కోటిలింగాలపేట, రామాలయం ఎదురుగా, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533101. మరొక చిరునామా : జెకె కన్సల్టెన్సీ సర్వీసెస్, డి నెం.46-12-19/A, దానవాయిపేట, శ్రేయా హాస్పిటల్ ప్రక్కన, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533103. 2) శ్రీమతి గంటి మాధవి, భర్త : శ్రీ గంటి రాంబాబు, డి నెం.26-16-3/1, మొదటి అంతస్తు, కంబాలపేట, నందం గనిరాజు జంక్షన్ దగ్గర, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533101. మరొక చిరునామా : డి నెం.13-2-5/1A, కోటిలింగాలపేట, రామాలయం ఎదురుగా, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533101. మరొక చిరునామా : జెకె కన్సల్టెన్సీ సర్వీసెస్, డి నెం.46-12-19/A, దానవాయిపేట, శ్రేయా హాస్పిటల్ ప్రక్కన, రాజమండ్రి, తూర్పు గోదావరి జిల్లా-533103.
డిమాండ్ నోటీసు తేది: 06.12.2023. ప్రస్తుత బకాయి మొత్తం: తేది 25.06.2025 నాటికి రూ. 41,90,068/- + తేది 26.06.2025 నుండి భవిష్య వడ్డీ మరియు అన్ని ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి.

తెలిసిన ఋణభారములతో గల స్థిరాస్తి వివరములు

రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.12428/2016 తేది.24.11.2016, ఎస్ఆర్ఓ, రాజమండ్రి ప్రకారం శ్రీ గంటి రాంబాబు, తండ్రి : శ్రీ గంటి కృష్ణ & శ్రీమతి గంటి జయ మాధవి, భర్త : శ్రీ గంటి రాంబాబు గార్ల పేరున ఉన్న, తనఖాపెట్టిన స్థిరాస్తి : ఎ-షెడ్యూల్: తూర్పు గోదావరి జిల్లా, రాజానగరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, రాజానగరం మండలం, దివాన్‌చెరువు గ్రామ పంచాయితీ, పాలచర్ల గ్రామం మరియు తాలూక, స్వరూప్ నగర్ హిల్ కాలనీ, ఆర్.ఎస్ నెం.507/2 నందు దివాన్ చెరువు గ్రామపంచాయతీ వద్ద ఎకరా 7.46 సెంట్లులోని ఎకరా 1.70 సెంట్లు భూమిని ఇతరుల తాలూకు భూమితో కలిపి ఒకే లే-అవుట్‌గా ఏర్పాటు చేయబడినది. ఇది P.R.No.31. తేది.31.01.1985 ప్రకారం ఆమోదించబడిన లేఅవుట్, ఇందులో ప్లాట్ నెం.28 లోని 342.22 చ॥గ॥ల స్థలంలో "శ్రీ త్రిపుర రెసిడెన్సీ" అను పేరుతో అపార్ట్‌మెంట్ నిర్మించబడినది. హద్దులు : తూర్పు : 40 అ॥ల వెడల్పు రోడ్డు, దక్షిణం : స్థలం ప్లాన్ ప్రకారం ప్లాట్ నెం.29, పడమర : ప్లాట్ నెం.30 స్థలం కొంత భాగం మరియు ప్లాట్ నెం.26 కొంత భాగం, ఉత్తరం : ప్లాట్ నెం.27.
పై హద్దుల యందు విస్తీర్ణం 342.22 చ॥గ॥లు (లేదా) 286.13 చ॥మీ॥లు స్థలంలోని అవిభాజ్యమైన మరియు నిర్దిష్టపరచని వాటాతో ఉన్న విస్తీర్ణం 24.44 చ॥గ॥లు (లేదా) 20.436 చ॥మీ॥లు అనగా 1/14వ వాటాతో కలదు.
షెడ్యూల్-బి : పైన చెప్పబడిన ఎ-షెడ్యూల్ 342.22 చ॥గ॥లులో నిర్మించిన శ్రీ త్రిపుర రెసిడెన్సీ, మొదటి అంతస్తులోని విస్తీర్ణం 1066 చ॥అ॥లుతో (మెట్లు, బాల్కనీలు, కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్ ఏరియాలతో కలిపి) నార్త్‌వెస్ట్ కార్నర్ టూ బెడ్ రూమ్ ఫ్లాట్ నెం.202. హద్దులు : తూర్పు : ప్రవేశం & ఉమ్మడి వరండా, దక్షిణం : ఫ్లాట్ నెం.201, పడమర : శూన్యాకాశం, ఉత్తరం : శూన్యాకాశం.

రిజర్వు ధర : రూ. 20,07,000/- ధరావత్తు : రూ.2,00,700/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-

ఇ-వేలం తేది : 18-07-2025 సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది 02-07-2025 నుండి తేది 17-07-2025 వరకు ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి. వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్ ఫ్రీ నెంబర్లు +91 - 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com సు సంప్రదించండి.
(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్టపరమైన / నాన్ స్టేట్యుటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.
గమనిక-1: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు పిఎస్‌బి అలయన్స్ నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి.ను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.
గమనిక-2: ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ. 50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు అమ్మకం ధరలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం. 16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెటును బ్యాంక్ వారికి సమర్పించవలెను. (వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది: 25.06.2025, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రాజానగరంలోని ఏటీఎస్ కేంద్రం వద్ద రవాణా వాహనాల యజమానులు, జేఏసీ నాయకుల ఆందోళన

వాహనాల సామర్థ్య తనిఖీ విధానంపై నిరసన

రాజానగరం, న్యూస్‌టుడే: రవాణా వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలను రవాణా శాఖ అధికారుల నుంచి ప్రైవేటు సంస్థలకు అప్పగించడాన్ని నిరసిస్తూ ప్రైవేట రవాణా వాహనాల యజమానుల సంఘం, రాజకీయ పార్టీల జేఏసీ మంగళవారం రాజానగరంలోని ఏటీఎస్ కేంద్రం వద్ద ఆందోళన చేశారు. జేఏసీ కన్వీనర్లు వాసంశెట్టి గంగాధరరావు, బాక్స్ ప్రసాద్, రాజకీయ పార్టీల అఖిలపక్ష నాయకులు, మాజీ ఎంపీ మార్గాని భరత్, డీసీసీ అధ్యక్షుడు టి.కె.విశ్వేశ్వరరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మద్దతుగా నిలిచారు. మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల్లో ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ (ఏటీఎస్)లు ఏర్పాటు చేయలేదన్నారు. విశ్వేశ్వరరెడ్డి, మధు మాట్లాడుతూ పాత పద్ధతిలో ఎంవీఐల ద్వారా వాహనాల సామర్థ్య పరీక్షలు చేయాలని డిమాండ్ చేశారు. జేఏసీ కన్వీనర్ వాసంశెట్టి గంగాధరరావు మాట్లాడుతూ ఏటీఎస్ సెంటర్లకు వ్యతిరేకంగా త్వరలో జేఏసీ సమావేశంలో చర్చించి తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతామన్నారు. బాక్స్ ప్రసాద్ మాట్లాడుతూ రవాణా కార్మికుల సమస్యలపై కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టి సారించాలని కోరారు. తొలుత జేఏసీ ఆధ్వర్యంలో ఆటోలు, లారీలు, గూడ్స్ వ్యాన్‌లు తదితర వాహనాలతో రాజమహేంద్రవరంలోని కంబాలచెరువు వద్ద గల హైటెక్ బస్టాండ్ నుంచి రాజానగరంలోని ఏటీఎస్ కేంద్రానికి ర్యాలీ నిర్వహించారు. జేఏసీ నాయకులు పోలుపల్లి నాగేశ్వరరావు, సప్పా ఆదినారాయణ, కాకినాడ కృష్ణ, జి.నరసింహారావు, లారీ యూనియన్ నాయకులు గోపాల్, రావు తదితరులు పాల్గొన్నారు.

జస్టిస్ మల్లికార్జునరావు తండ్రి.. శ్రీరామచంద్రమూర్తికి వైకుంఠ సమారాధన

అయినవిల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు తండ్రి శ్రీరామచంద్రమూర్తి దివంగతులైన సందర్భంగా స్వగ్రామమైన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం నేదునూరులో మంగళవారం 12వ రోజున కర్మకాండ నిర్వహించారు. వైకుంఠ సమారాధనలో భాగంగా నారాయణ స్తుతి చేపట్టారు. శ్రీరామచంద్రమూర్తి పెద్ద కుమారుడు వెంకటాచలం అమలాపురంలో ఫార్మా వ్యాపారం చేసేవారు. రెండో కుమారుడు జస్టిస్ మల్లికార్జునరావు హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నారు. మూడో కుమారుడు సుబ్బారావు విజయవాడలో ఏపీపీగాను, నాలుగో కుమారుడు రవిప్రసాద్ ఒడిశాలో ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. కుమార్తె బాలమ్మ హైదరాబాద్‌లో ఉంటున్నారు. పలువురు బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


శ్రీరామచంద్రమూర్తి (పాత చిత్రం)

ఉపాధ్యాయులకు ఆయన మా'స్టారే'

ప్రధానోపాధ్యాయిని నుంచి ఎనిమిదో తరగతిలో ప్రవేశ పత్రం పొందుతున్న ఉపాధ్యాయుడు చింతపల్లి శ్రీనివాస్, తన కుమార్తె మేరీగ్రేస్

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చేరండంటూ ప్రభుత్వ ఉపాధ్యాయులే ప్రచారం చేస్తారు. కానీ చాలా మంది తమ పిల్లలను మాత్రం ప్రైవేటు పాఠశాలల్లో చదివిస్తుంటారు.. ఇది అందరికి తెలిసిన విషయమే.. కానీ ఈ మాస్టారు మాత్రం అందరిలా కాదు.. పిల్లలకే కాదు.. ప్రభుత్వ పాఠశాలల్లో చేరండంటూ ప్రచారాన్ని తన ఇంటి నుంచే ప్రారంభించారు. నగరంలోని చున్నీలాల్‌జాజూ పాఠశాలలో సాంఘికశాస్త్ర సహ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చింతపల్లి శ్రీనివాస్ తన కుమార్తె మేరీగ్రేస్‌కు ఎనిమిదో తరగతిలో ప్రవేశం కల్పించాలంటూ ప్రధానోపాధ్యాయిని సీతామహాలక్ష్మికి దరఖాస్తు చేసుకున్నారు. ఆమె మంగళవారం ఆ విద్యార్థినికి ప్రవేశం కల్పిస్తూ సంబంధిత పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చింతపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. గతంలో తాను శ్రీనాగరాజా మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలలోనే విధులు నిర్వహించినట్లు చెప్పారు. ప్రస్తుతం బదిలీపై చున్నీలాల్‌జాజూ పాఠశాలకు వచ్చానని చెప్పారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	24,000
పాతకాయ: గండేరా	25,000
గటగట	26,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-18,000
కొత్త (పచ్చి) కాయ	17,000-18,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	4,500
కిలో	300

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	90-00
రిటైల్ లైవ్	112-00
డ్రెస్డ్	162-00
స్కిన్‌లెస్	185-00

92.7 FM Rajamahendravaram
92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

HEALTH & CARE
మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు, రాజమండ్రి (ఇంతకు ముందు మెట్రో లాడ్జి) ఇప్పుడు same కేంప్, శ్రీసాయిలక్ష్మి లాడ్జిలో మందులు. SVG మార్కెట్ రోడ్, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 3, 17 తేదీల్లో.

PROFESSIONAL SERVICES

ASTROLOGY
కేరళ సాయిభగవతి మాంత్రిక జ్యోతిష్యం, పి.వి.పళని స్వామి, వ్యాపారం, ఉద్యోగం, ఆరోగ్య సమస్య, చదువు, ప్రేమ, పెళ్లి, భార్యాభర్తల కలహం, సంతాన, స్త్రీ, పురుష వ్యక్తిగత, ఎటువంటి సమస్యలైనా పరిష్కారం. సంప్ర: 90084 29340.

REAL ESTATE

HOUSE FOR SALE
KAKINADA CITY
అన్నవరం మెయిన్‌రోడ్‌లో 3 సెంట్ల 20 గ॥ల్లో 1 BHK, 2 షాపులు షట్టర్స్ గలవి, 5 సెంట్ల ఖాళీస్థలంతో కలిపి అమ్మకం. Contact: 81256 96501, 89195 69546.

GENERAL
Kkd & సామర్లకోటలో 45 లక్షలు & 30 లక్షలకే, House (85 లక్షలు, 1.20 లక్షలకే విల్లా), Open Sites అమ్మకం. 80% లోన్ Kuda, 98490 40891.

EENADU for Advertisement Contact: 8008597607

PLOT FOR SALE
RAJAMAHENDRAVARAM RURAL
రాజమండ్రి గైట్ కాలేజ్ ఎదురుగా, చక్రద్వారబంధంలో 384 చ॥గ॥ల స్థలము అమ్మబడును. నో బ్రోకర్స్, Contact Cell: 98483 14211.

JOBS
Male Manager cum Cashier. Minimum experience 10 years. Age limit 45 years. The Raymond Shop, Kotagummam, Rajahmundry.

Telecallers, Minimum Experience 1 year. The Raymond Shop, Kotagummam, Rajahmundry. Send your application only via Whats App to: 97037 33355.

రాజమండ్రిలో పెట్రోల్ బంక్‌లో పని చేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. కాంటాక్ట్: Cell: 99633 18578.

రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. భో+ వ+ మంచి జీతం + ఇన్సెంటివ్స్ కలవు. 99590 21122/ 99590 31122.

రామకృష్ణ ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్లు సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. వ. + జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ✆ 92814 52845, 82475 00574.

రామకృష్ణ ఓల్డేజ్ హోం (TG No-1) Hyd శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+ వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119430, 9618802390.

కాకినాడ, విద్యుత్‌నగర్‌లో ఇంటిపని చేయుటకు పనివారు కావలెను. భార్య ఇంటిపని చేసుకొంటూ, భర్త బయట ప్రైవేటుగా పని చేసుకొనవచ్చును. జీతం - ఉచిత వసతి కలదు. ✆ 90145 27768.

సివిల్ ఇంజినీర్ కావలెను. 5 సం॥ల అనుభవం కలిగి ఉండాలి, రాజమండ్రిలో పనిచేయుటకు. Contact Cell: 733 111 7337.

ప్రభాకరనిధి, దేవిచౌక్, రాజమండ్రి నందు బిజినెస్ ప్రమోషన్ చేయుటకు అభ్యర్థులు కావలెను. ఆసక్తిగలవారు సంప్రదించండి. సెల్: 79952 33384.

FACULTY/ TEACHERS
Wanted experienced teachers to teach Mathematics, English & Social for High School & Upper Primary. Sri Aditya EM School, Kadiam. ✆ 98665 31066.

TOURS AND TRAVELS
మహాలయ పక్షంలో నేపాల్ (ముక్తినాథ్) 6-9-25 తేదీ, 12 రోజులు, టికెట్ 25,000. రైలు, భోజనం, A/C బస్సు, రూం. కె.వాసు, నెల్లూరు. ✆ 94913 40504.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-70 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాజమహేంద్రవరం

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

కంబాలచెరువు: పాఠశాల, కళాశాల బస్సులు రవాణాశాఖ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని రవాణాశాఖ అధికారి సురేష్ హెచ్చరించారు. ప్రత్యేక బృందాలతో రాజమహేంద్రవరం నగరం, గ్రామీణం పరిధిలోని తనిఖీలు చేపట్టామన్నారు. కొన్ని బస్సులు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు గుర్తించి కేసులు నమోదు చేశామన్నారు. రూ.1.54 లక్షలు అపరాధ రుసుం వసూలు చేసినట్లు వివరించారు.

రైతుబజారులో నిన్నటి ధరలు(రూ.లో)

దేవీచౌక్, న్యూస్‌టుడే: టమాట-26/చిన్నవి-23, వంకాయలు నలుపు-28/గులాబీ-36/తెలుపు-32/దొమ్మేరు-40, బెండ-34, బీర పందిరి-36/32, దొండ-34, క్యారెట్-34, బీట్‌రూట్-36, గోరుచిక్కుళ్లు-34, దోస-16

చలనచిత్రాలు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): సూర్యప్యాలెస్, అనుశ్రీ, రాజా, అప్సర, అశోక, వీవీసమహల్: కన్నప్ప; సూర్యామినీ: ఎఫ్-1 ది మూవీ; స్వామి, శివజ్యోతి: కుబేర; రంభ: మా; ఊర్వశి: 8 వసంతాలు; మేనక: చంద్రేశ్వర, హనుమాన్‌జంక్షన్; శ్యామల: మార్గన్.

కళలు నేర్చుకుందామా.. అయితే పదండి..

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : సరిగమలు సాధన చేయాలనే కోరిక ప్రతి ఒక్కరికి ఉంటుంది. వీనుల విందైన సంగీతం వింటున్నప్పుడు కలిగే ఆనందం వర్ణనాతీతం. మనసుకు ప్రశాంతత కలిగిస్తూ.. చిరుశబ్దంతో వీణ తంత్రులు మీటుతూ హాయిగా వినిపిస్తున్న సంగీతం మానసిక ఆహ్లాదాన్ని కలిగిస్తుంది. కళలు నేర్చుకోవాలనే తపన అందరికీ ఉన్నా.. పరిస్థితుల కారణంగా నేర్చుకునే అవకాశం దొరకదు. అలాంటి వారందరికీ రాజమహేంద్రవరం నగరంలోని విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాలలో చేరడానికి జులై 1 నుంచి 31 వరకు అవకాశం ఉంది. ఆసక్తి ఉన్నవారు ఇష్టమైన కోర్సులో చేరవచ్చని ప్రిన్సిపల్ నాగలక్ష్మి తెలిపారు.

పాఠశాల వేదికపై వీణ కచేరీ చేస్తున్న విద్యార్థులు

అర్హతలు ఇవి ...

జులై 1 నాటికి పదేళ్లు నిండిన వారు పాఠశాలలో చేరడానికి అర్హులు. నాలుగేళ్ల సర్టిఫికెట్ కోర్సు, రెండేళ్ల డిప్లొమో కోర్సులు అందుబాటులో ఉన్నాయి. పదేళ్లు నిండిన వారు వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా సర్టిఫికెట్ కోర్సులో చేరవచ్చు. డిప్లొమో కోర్సులో చేరాలంటే సర్టిఫికెట్ కోర్సులో ఉత్తీర్ణులై జులై 1వ తేదీ నాటికి 15 ఏళ్ల వయసు నిండాలి.

అందుబాటులో కోర్సులు..

కర్ణాటక సంగీతం, గాత్రం, వీణ, వయోలిన్, నాదస్వరం, డోలు, కూచిపూడి నృత్యంలో నాలుగేళ్ల సర్టిఫికెట్, రెండేళ్ల డిప్లొమో కోర్సులు అందుబాటులో ఉన్నాయి. దరఖాస్తు రుసుము రూ.50 చెల్లించాలి. ఏడాది సర్టిఫికెట్ కోర్సుకు 1,600, డిప్లొమో కోర్సుకు ఏడాదికి 2,100 రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

అనుకూలమైన సమయాల్లో...

విద్యార్థులకు పాఠశాల, కళాశాలలకు వెళ్లడానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అనుకూలమైన సమయాల్లో పాఠశాల శిక్షణ సమయాలు ఉంటాయి. ఉదయం 7 గంటల నుంచి 9.30 గంటలు, సాయంత్రం 4 గంటల నుంచి 6.30 గంటల వరకు శిక్షణ సమయాలు ఉంటాయి. విద్యార్థులు, ఉద్యోగులు, గృహిణులు ఎవరైనా ఇందులో చేరవచ్చు. 'పాఠశాలలో చేరిన విద్యార్థులకు వారు ఎంచుకున్న కోర్సులో నిపుణులైన ఉపన్యాసకులు శిక్షణ ఇస్తారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహణలో పరీక్షలు నిర్వహిస్తారు. భారతీయ కళలు ప్రపంచ వ్యాప్తంగా పేరొందాయి. తల్లిదండ్రులు తమ పిల్లల్ని వారు ఇష్టపడుతున్న కళలు నేర్చుకునేందుకు ప్రోత్సాహం ఇవ్వాలి.' అని విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మి అన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతులకు బుధవారం పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాను నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు. సమయం: ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రాంతాలు: కోర్లమ్మపేట, రామచంద్రరావుపేట, సాంబశివరావుపేట, దేవీచౌక్, తుమ్మలావ సమయం: ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రాంతాలు: వెంకటేశ్వరనగర్, వాకర్స్ పార్కురోడ్డు, మహాలక్ష్మి గుడి వీధి, విద్యుత్తు కాలనీ.

ఆరోగ్య, జీవిత బీమాలపై జీఎస్టీ వద్దు

దేవీచౌక్, న్యూస్‌టుడే: అఖిల భారతీయ బీమా ఉద్యోగుల సంఘం ఆవిష్కరణ దినోత్సవం రాజమహేంద్రవరం మోరంపూడి సమీపంలోని ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయం వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు మాథ్యూస్ యూనియన్ పతాకం ఆవిష్కరించారు. యూనియన్ ప్రారంభించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్లాటినమ్ జూబ్లీ లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కోదండ రామ్ మాట్లాడుతూ ప్లాటినమ్ జూబ్లీ వేడుకలు సంవత్సరంపాటు కొనసాగుతాయని తెలిపారు. ఎల్ఐసీ ప్రభుత్వ రంగంలో ఉండటం వల్ల ప్రజల సొమ్ముకు భద్రత కల్పించడంతోపాటు పాలసీదారులు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తూ సంస్థ సేవలు అందిస్తోందన్నారు. అనంతరం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ప్రజలకు భారంగా మారిన ఆరోగ్య, జీవిత బీమాలపై జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గన్నెయ్య, రమేష్‌బాబు, విశ్వనాథ్, జి.శ్రీనివాస్, జి.వి.అప్పారావు, శిరీష, రవికుమార్, ఎస్.ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు, ఉద్యోగులు

సర్కారు బడుల బలోపేతానికి కృషి

ఆర్వోప్లాంట్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

టి.నగర్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం భవానీ ఛారిటబుల్, పరమేష్ బయోటెక్ సంయుక్తంగా జమునా నగరపాలక సంస్థ పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంటు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొరాయించిన సర్వర్లు

సరకుల పంపిణీ అంతంత మాత్రమే

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: చౌకధరల దుకాణాల్లో సాంకేతిక సమస్య తలెత్తింది. సర్వర్లు నెమ్మదించడంతో జులై నెలకు సంబంధించి తొలిరోజు మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రేషన్ సరకుల పంపిణీ ప్రక్రియ వేగంగా ముందుకు సాగలేదు. రాజమహేంద్రవరం నగరం, గ్రామీణంలో రేషన్ లబ్ధిదారులు కొంత ఇబ్బంది పడ్డారు. నగరంలో 105 చౌకదుకాణాలు ఉండగా వీటి పరిధిలో 83,403 రేషన్‌కార్డులు ఉన్నాయి. గ్రామీణ మండలంలో 104 దుకాణాలకు గాను 79,645 కార్డులకు సరకులను ఈ నెల 15 వరకు అందించాల్సి ఉంది. సాయంత్రం నుంచి సమస్య తొలగి సర్వర్లు యథావిధిగా పనిచేయడంతో సరకుల పంపిణీ వేగవంతం చేశారు.

వి.ఎల్.పురంలోని చౌకదుకాణం వద్ద లబ్ధిదారుల నిరీక్షణ

9న సార్వత్రిక సమ్మె

ప్రచార గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 9న జరిగే సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పూర్ణిమరాజు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ప్రకాశ్‌నగర్‌లో ప్రైవేటు ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె ప్రచార గోడపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పూర్ణిమరాజు మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలరాసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను కార్మికవర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాంబాబు, ప్రైవేటు ఆసుపత్రుల ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అర్జున్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎస్ విధానాన్ని రద్దు చేయాలంటూ ఆందోళన

వి.ఎల్.పురం: రవాణా వ్యవస్థ మనుగడకు, కార్మికుల భద్రతకు ముప్పుగా మారిన ఆటోమేటిక్ టెస్టింగ్ సిస్టం(ఏటీఎస్) విధానాన్ని ఉపసంహరించాలని ఏపీ ట్యాక్సీ ఓనర్స్, డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. రవాణా వాహనాల సామర్థ్యాన్ని(ఫిట్‌నెస్) పరీక్షించేందుకు ఏటీఎస్‌ను అమలులోకి తేవడంతోపాటు దాని నిర్వహణ ప్రైవేటు సంస్థకు అప్పగించడంపై రాజమహేంద్రవరం జిల్లా రవాణా కార్యాలయం వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయ ఏవో ఎం.సత్తిబాబుకు వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ముచ్చకర్ల సత్యనారాయణ, కోశాధికారి దొమ్మేటి సోమశంకర్, రాజమహేంద్రవరం, కొవ్వూరు, నిడదవోలు, అనపర్తి ట్యాక్సీ స్టాండ్ అధ్యక్ష, కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

రవాణా కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న నాయకులు

ఎత్తిపోతల నీటి విడుదల నేడు

సీతానగరం: మండలంలోని కాటవరం, తొర్రిగెడ్డ ఎత్తిపోతల పథకాల నుంచి బుధవారం ఉదయం సాగునీరు విడుదల చేయనున్నట్లు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ వేగి శ్రీనివాసు మంగళవారం తెలిపారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణచౌదరి చేతుల మీదుగా ఉదయం 9 గంటలకు కాటవరం, 10.30 గంటలకు తొర్రిగెడ్డ నుంచి నీటిని విడుదల చేస్తారన్నారు. ఎమ్మెల్యే చొరవతో ఇప్పటికే పంట కాలువల్లో పూడికతీత పనులు చేశామన్నారు. ఎత్తిపోతల పథకాల వద్ద గోదావరి నీటిమట్టం 14.5 మీటర్లకు పెరిగిందని, సుమారు 13,451 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 240 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తామని జలవనరులశాఖ జేఈ ఎస్.శివరామకృష్ణ తెలిపారు.

95.8 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఇంటింటా పింఛన్ పంపిణీలో భాగంగా మంగళవారం తొలి రోజు అర్బన్‌లో 95.8 శాతం పూర్తి చేశారు. నగరంలో 96 సచివాలయాలు ఉండగా 28,023 మంది లబ్ధిదారులు ఉన్నారు. వీరిలో 26,994 మందికి పింఛన్లు పంపిణీ చేశారు. వీరి కోసం రూ 12.34 కోట్లు పంపిణీ చేయాల్సి ఉండగా రూ 11.86 కోట్లు అందించారు. 12వ డివిజన్‌లో అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వృద్ధులకు పింఛన్లు అందజేశారు.

అడ్మిషన్లు జరుగుచున్నవి

10th క్లాస్ పాసైన విద్యార్థులకు అందిస్తున్న కోర్సులు
- కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్
- మెడికల్ ల్యాబ్ టెక్నాలజి (MLT)
- మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ (నర్సింగ్) - F
- ఫిజియోథెరపి

ఇంటర్ పాసైన విద్యార్థులకు అందిస్తున్న కోర్సులు
- డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజి
- డిప్లొమా ఇన్ డయాలసిస్ టెక్నీషియన్

SC, ST, BC, మైనారిటీ విద్యార్థులకు ఉచిత హాస్టల్ సౌకర్యం

నివ్య జూనియర్ కాలేజ్ & పారామెడికల్ కాలేజ్ (Recog. by Govt. of A.P.) దానవాయిపేట, రాజమండ్రి. ఫోన్: 98853 68855

స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా పోరాటం

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: విద్యుత్తు స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నామని సీపీఐ జిల్లా కార్యదర్శి మధు అన్నారు. మంగళవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్మార్ట్‌మీటర్లు బిగించడం వల్ల వినియోగదారులపై భారం పెరుగుతుందన్నారు. ఒక్కొక్క స్మార్ట్‌మీటరుకు రూ.12-18 వేల వరకు ఖర్చవుతుందని పేర్కొన్నారు. దీనిని విద్యుత్తు బిల్లులో కలుపుతారన్నారు. ఈ నెల 5న నిర్వహించే ధర్నాలో పెద్ద సంఖ్యలో విద్యుత్తు వినియోగదారులు, సీపీఐ శ్రేణులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీపీఐ నగర కార్యదర్శి కొండలరావు, నాయకులు సునీల్, లావణ్య, త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మధు

www.JANAKULA.IN

ప్రకటన

మా క్లయింట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మోరంపూడి జంక్షన్ బ్రాంచి, రాజమహేంద్రవరం తరఫున బ్రాంచి మేనేజర్ గారు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,

దిగువ షెడ్యూల్ ఆస్తిని క్రియం పొందుటకు మండా బీమా శంకరం గారి కుమారుడు మండా శివ ప్రసాద్ గారు శ్రీమతి కుడకా సూర్యకుమారి వగైరాలతో క్రియ అగ్రిమెంట్ అయి సదరు క్రియం పొందుటకు తదుపరి మా క్లయింట్ వద్ద తనఖా పెట్టుటకు మరియు హౌసింగ్ లోన్ పొందుటకు మా క్లయింట్ వద్ద దరఖాస్తు చేసుకుని ఉన్నారు. కాగా దిగువ షెడ్యూల్ ఆస్తి రాజమహేంద్రవరం మున్సిపల్ కౌన్సిల్ వారి ది 29-09-1976 తేదీన వ్రాయించిన రిజిస్టర్డ్ క్రియ దస్తావేజు (నెం.3424/1976రు) రీత్యా కుప్పిలి సీత రామస్వామి గారికి దఖలు పడి వారు ది.12-10-1976 తేదీన వ్రాయించిన రిజిస్టర్డ్ క్రియ దస్తావేజు (నెం.3556/1976రు) రీత్యా కుడకా రామకృష్ణ గారికి దఖలు పడి వారు ది.05-01-2012 తేదీన Intestateగా మరణించినందున వారి వారసులయిన వారి భార్య కుడకా సూర్య కుమారి, వారి కుమార్తెలు చిన్మయి రాజీ, హంస వేణి గార్లకు దఖలు పడినది మరియు నెం. 3424/1976 & 3556/1976 ర్ల క్రియ దస్తావేజులు అసలు (originals) పోయినవని, వన్ టౌన్ పి.ఎస్. రాజమహేంద్రవరం వారు 20-09-2024 తేదీన not traced certificate ఇచ్చినారని తెలిజేసినారు.

కావున దిగువ షెడ్యూల్ ఆస్తి గూర్చి గాని నెం.3424/1976 & 3556/1976 ర్ల క్రియ దస్తావేజులు అసలు (originals) గూర్చి గాని ఎవరికైనను ఏ విధమైన క్లెయిములు / అభ్యంతరాలు ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో లిఖిత పూర్వకముగా తగిన ఆధారములతో తెలియపరచవలెను. లేని యెడల ఏ విధమైన క్లెయిములు / అభ్యంతరాలు లేవని భావించబడును. వారం రోజుల తర్వాత వచ్చే క్లెయిములు మా క్లయింటుని బైండు చేయవు.

Schedule: All that house site admeasuring 75 Sq. yards which is eastern portion of site in Plot No.95 in Konala Nookaraju layout together with building bearing D.No. 45-34-5/8, Rajamahendravaram, SRO Rajahmundry, East Godavari District, bounded by:
East : Site in Plot No.96-45'; **South** Road - 15'; **West :** House wall of Kolli Sri Ramulu - 45'; **North :** Road - 15'
Within the boundaries 75 Sq. yards site together with constructions thereon and all easementary rights.

మద్దూరి సాయి భాస్కర్ శంకర్, అడ్వకేట్
రాజమహేంద్రవరం, దానవాయిపేట, రాజమహేంద్రవరము.
01-07-2025. Cell: 9848257690

విద్యార్థుల ప్రతిభ

దేవీచౌక్, న్యూస్‌టుడే : సూరంపాలెంలోని ఆదిత్య గ్లోబల్ యూనివర్సిటీలో జూన్ 22 నుంచి జులై ఒకటి వరకు 18 ఆంధ్ర బెటాలియన్ ఆధ్వర్యంలో మేజర్ మహ్మద్ ఆసిఫ్ సారథ్యంలో జరిగిన ఎన్‌సీసీ వార్షిక శిక్షణ శిబిరంలో రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన 42 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు. డ్రిల్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, సోలో సింగింగ్ అంశాల్లో ప్రథమ, ఖో..ఖో క్రీడలో ద్వితీయ స్థానాలు సాధించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్రరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్మూర్తి, సహాయ ప్రిన్సిపల్ చంద్రశేఖర్, లెఫ్టినెంట్ ఈసూబ్ బాషా షేక్, ఇతర అధ్యాపకులు మంగళవారం జరిగిన కార్యక్రమంలో అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న అధ్యాపకులు

చరవాణి చూశారా.. చక్కబెట్టేస్తారు..!

న్యూస్‌టుడే, కంబాలచెరువు(రాజమహేంద్రవరం)

గత 15 రోజుల కిందట జీజీహెచ్‌కు కొత్తగా వచ్చిన ఓ అసోసియేట్ ప్రొఫెసర్‌ను ఇద్దరు దుండగులు బురిడీ కొట్టించారు. ఆసుపత్రి ఎదుట ద్విచక్రవాహనంపై నుంచి పడిపోతున్నట్లుగా నటించడంతో వైద్యుడు వారికి సాయం చేసేందుకు వెళ్లారు. ఆయన జేబులోని ఫోన్ లాక్కున్నారు. వైద్యుడు తేరుకుని చూసుకునేలోపు దుండగులు పరారయ్యారు.

- నాలుగు రోజుల కిందట జీజీహెచ్‌లో జీడీఏగా పనిచేస్తున్న ఓ యువతి ఆసుపత్రి ప్రధాన ద్వారం వద్ద ఫోన్‌లో ఎఫ్ఆర్ఎస్ హాజరు వేసేందుకు ప్రయత్నిస్తుండగా ద్విచక్రవాహనంపై కూర్చున్న ఇద్దరు వ్యక్తులు ఫోన్ లాక్కుని పరారయ్యారు.
- మూడు రోజుల కిందట ఆసుపత్రిలో ఎంఎన్‌వోగా పనిచేస్తున్న ఓ వ్యక్తి విధులు ముగించుకుని జైలు రోడ్డులో వెళ్తుండగా ద్విచక్రవాహనంపై వచ్చిన దుండగులు చొక్కా జేబులో ఉంచిన చరవాణిని లాక్కుని ఉడాయించారు. రోగులు, వైద్యులు, సిబ్బంది ఆసుపత్రికి వచ్చే సమయమే వారికి అదను.. జీజీహెచ్ ప్రధాన ద్వారమే

జీజీహెచ్ వద్ద పెరుగుతున్న చోరీలు

వారికి లక్ష్యం.. ఏమరపాటుగా ఎవరున్నారా అని పరిశీలించి సినీ ఫక్కీలో చరవాణిలు మాయం చేస్తేస్తారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వద్ద చరవాణుల చోరీలు ఇటీవల ఎక్కువ అయ్యాయి. జీజీహెచ్ అవుట్‌పోస్ట్ పోలీసుస్టేషన్‌లో పూర్తి స్థాయిలో సిబ్బంది లేక.. ఆసుపత్రి భద్రత సిబ్బంది నిర్లక్ష్యంతో రోగులు, వైద్యులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

సినీఫక్కీలో దొంగతనాలు

ఆసుపత్రి వద్ద ఇద్దరు ద్విచక్రవాహనాలపై కూర్చొని ఉంటారు. ఎవరైనా చరవాణితో వస్తున్న వారి దగ్గరగా బండిమీద వచ్చి అక్కడ అదుపుతప్పి పడిపోతున్నట్లుగా నటిస్తారు. ఎవరైతే బాధితులు ఉన్నారో వారు సాయం చేద్దామని వెళ్తుండగా ఇద్దరు దుండగుల్లో మరో వ్యక్తి హడావుడి సృష్టించి, నెమ్మదిగా బాధితుడి ఫోన్ చోరీ చేస్తాడు. బాధితులు తేరుకునేలోపు ఇద్దరు ఒకే ద్విచక్రవాహనంపై ఉడాయిస్తారు.

కొరవడిన నిఘా

జీజీహెచ్ మొత్తం 50 మందికి పైగా భద్రత సిబ్బంది ఉన్నారు. 50కి పైగా సీసీటీవీ కెమెరాలున్నాయి. ఇంత వ్యవస్థ ఉన్నా చోరీలు ఆగడం లేదు. ఏడాది కిందట ఆసుపత్రిలో వరసగా ద్విచక్రవాహన చోరీలు జరిగాయి. ఇప్పుడు మళ్లీ చరవాణి చోరీలు పెరిగిపోయాయి. ఒకే తీరున జరుగుతున్నా సెక్యూరిటీ సిబ్బంది వారిని పట్టుకోవడంలో విఫలమవుతున్నారు. మూడోపట్టణ పోలీసులకు పలు ఫిర్యాదులు వస్తున్నా వారు కనీసం పర్యవేక్షణ చేయడం లేదు.

సౌర విద్యుత్తు ఏర్పాటుకు 300 మంది ఎంపిక

సీతానగరం: పీఎం సూర్యఘర్ పథకంలో స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు సౌర విద్యుత్తు అందించేందుకు మండలంలో 300 మందిని ఎంపిక చేసినట్లు సెర్ప్ ఏపీఎం ఎండీ జిలానీ తెలిపారు. వీరికి రూ.30 వేల నుంచి రూ.78 వేల వరకు రాయితీతోపాటు బ్యాంకు రుణాలు ఉన్నాయన్నారు. అవసరమైన దస్త్రాలతో స్త్రీశక్తి భవనంలో గ్రామ సమాఖ్యలు రిజిస్ట్రేషన్ చేస్తున్నాయన్నారు.

ఐ.ఎల్.టి.డి వంతెన రోడ్డులో..

మల్లయ్యపేట రోడ్డుపై..

ఇసుక.. ముందంతా మసక

రాజమహేంద్రవరం నగరంలో నిత్యం రద్దీగా ఉండే మల్లయ్యపేట, ధవళేశ్వరం గట్టు రోడ్డు, ఐఎల్‌టీడీ వంతెనకు వెళ్లే మార్గాల్లో ప్రయాణమంటే వాహనదారులు హడలిపోతున్నారు. రహదారులు సగం వరకు ఇసుక పరిచినట్లు ఉండడమే ఇందుకు కారణం. నగరం మీదుగా రావులపాలెం, విజయవాడ వైపు వెళ్లే ఆర్టీసీ బస్సులు, భారీ వాహనాలు, పాఠశాల బస్సులు, ద్విచక్ర వాహనాలతో నిత్యం ఈ మార్గాలు రద్దీగా ఉంటాయి. ఇంత ప్రాధాన్యమున్న రోడ్లలో సగంపైగా చేరడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గట్టిగా గాలి వీచినప్పుడు, ముందు భారీ వాహనం వెళ్లినప్పుడు రోడ్డుపై దుమ్ము లేచి ఎదురుగా ఏమున్నదీ కనిపించడం లేదు. దీనివల్ల వాహనాలు అదుపు తప్పి, ముందు వెళ్తున్న వాటిని ఢీకొని ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రోడ్లపై చేరిన ఇసుక తొలగించి, ప్రమాదాలను నివారించాలని వాహనచోదకులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ఏ.వి.ఏ రోడ్డు

అందరూ చదవాలి.. ఉన్నతంగా ఎదగాలి

సీతానగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే ఉచిత విద్యతోపాటు సంక్షేమ పథకాల వల్ల కుటుంబాల్లో ఆర్థిక జీవన స్థితిగతులు మెరుగుపడతాయని ప్రధానోపాధ్యాయుడు యలమర్తి వెంకన్న అన్నారు. కె.కూనవరంలో విద్యా కమిటీ, గ్రామస్థులు, ఉపాధ్యాయులు కలిసి 'అందరూ చదవాలి-అందరూ ఎదగాలి' నినాదంతో మంగళవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

కొనసాగుతున్న నిరాహార దీక్ష

రాజమహేంద్రవరం సాంస్కృతికం: గోవధ నిషేధం, హిందూ దేవాలయాల పరిరక్షణ తదితర డిమాండ్లతో సీతంపేటలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష రెండో రోజుకు చేరుకుంది. మాతృరూపిణి సేవా సంస్థ వ్యవస్థాపకుడు అజ్జరపు హరిబాబు నిర్వహిస్తున్న దీక్షలో ఆయనకు మద్దతుగా మంగళవారం యువజన నాయకుడు శ్రీపాద సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. నగరానికి చెందిన ప్రజాపక్షం వ్యవస్థాపకుడు దేశిరెడ్డి బలరామ నాయుడు, శిష్టకరణ సేవాసంఘం నాయకుడు రఘుపాత్రుని సాయిబాబా, జిల్లా బ్రాహ్మణ సంఘం కోశాధికారి నందనవనం జయకృష్ణ, భాజపా నాయకులు నిడమర్తి వెంకట్, సునీల్ గౌతమ్ తదితరులు సంఘీభావం తెలిపారు.

ఆడిటర్లు, వైద్యులకు సత్కారం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ ఆధ్వర్యంలో మంగళవారం ఆడిటర్స్, డాక్టర్స్ డే సందర్భంగా సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఐకాన్ ఆడిటర్ అసోసియేషన్ రాజమహేంద్రవరం బ్రాంచ్ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, వైస్ ఛైర్మన్ లక్ష్మీనరసింహారావు, బోడా చిన్న సూర్యనారాయణ, ఆడిటర్ భాస్కరరామ్, సీనియర్ డాక్టర్ సాంబశివారెడ్డిని ఘనంగా సత్కరించారు. క్లబ్ చాటర్ ప్రెసిడెంట్ తీగెల రాజా మాట్లాడుతూ ఆడిటర్స్, డాక్టర్స్ మెరుగైన సేవలందిస్తూ సమాజ హితానికి పాటుపడుతున్నారన్నారు. వెంకన్నబాబు, రఘునాథరాజు, రొటేరియన్లు పాల్గొన్నారు.

ఆడిటర్ భాస్కరరామ్‌ను సత్కరిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ ప్రతినిధులు

ఉచిత వైద్యశిబిరం

కంబాలచెరువు: రాజమహేంద్రవరంలోని ఎస్బీఐ పరిపాలన కార్యాలయం ఆధ్వర్యంలో ఉద్యోగులు, పింఛనుదారులకు సోమవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. దంత, నేత్ర, గుండె, ఎముకలు, కీళ్లు, బీపీ, మధుమేహం సంబంధిత వైద్య పరీక్షలు చేశారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్‌కుమార్ శిబిరం ప్రారంభించి మాట్లాడారు. వైద్యాధికారి చంద్రశేఖర్, చీఫ్ మేనేజర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరం ప్రారంభిస్తున్న ఎస్బీఐ ప్రతినిధులు

రామారావు సేవలు అభినందనీయం

రాజమహేంద్రవరం సాంస్కృతికం: జవహర్ వాకర్స్ క్లబ్ రాజమహేంద్రవరం ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం వేంకటేశ్వరనగర్ పార్కులో నగరానికి చెందిన డాక్టర్ పంతం అచ్యుత రామారావు అందిస్తున్న సేవలకు గుర్తింపుగా క్లబ్ తరఫున ఆయనను సత్కరించారు. ప్రతి ఆదివారం నిరుపేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి సమాజ హితానికి పాటుపడుతున్నారని కొనియాడారు.

జీఎంసీలో వైద్యుల దినోత్సవం

రాజమహేంద్రవరం వైద్యం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్య కళాశాలలో మంగళవారం బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, జీజీహెచ్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ కెనడీని సత్కరించి జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందించారు.

డాక్టర్ కెనడీకి సన్మానం

కూరుకుపోయిన ప్రధాన కాలువ

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: స్థానిక స్టేడియం రోడ్డు, రైల్వే ట్రాక్ ఆనుకొని రాతి ఛానల్‌లో కలిసే ప్రధాన కాలువ కూరుకుపోయింది. దీనిపై మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతు పేరుతో కాలువ వద్ద కొంత మేర తవ్వి వదిలేశారని, దీంతో మురికినీరు రోడ్డుపైకి చేరుతోందని వాపోయారు.

పరస్పర దాడి కేసులో అరెస్టు

పెద్దాపురం: వాహనం విషయంలో ఘర్షణపడి ఆదివారం రాత్రి మరిడమ్మ జాతర రోజున పరస్పరం దాడి చేసుకున్న ఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేశామని పెద్దాపురం ఎస్సై మౌనిక తెలిపారు. ఈ కేసులో క్షతగాత్రులైన రాజమహేంద్రవరానికి చెందిన దుర్గాప్రసాద్, పెద్దాపురానికి చెందిన వెంకటాచలంను మంగళవారం అరెస్టు చేసి పెద్దాపురం కోర్టులో హాజరుపరిచామన్నారు. న్యాయమూర్తి వారికి 15 రోజుల రిమాండ్ విధించినట్లు పేర్కొన్నారు.

శ్రీ గోడాడ గోషాయి మఠం
దేవదాయ ధర్మదాయ శాఖ

పుష్కరాల రేవు, రాజమహేంద్రవరం నగరం మరియు మండలం తూర్పుగోదావరి జిల్లా.

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం పుష్కరాల రేవులో శ్రీ గోడాడ గోషాయి మఠం, సంప మండపం, గోదావరి మాత ఆలయాలలో భక్తులు సమర్పించు కొబ్బరి చెక్కలు, చీరలు రవికలు ప్రోగుచేసుకొను నిమిత్తం ది. 26-07-2025 నుండి ది.25-07-2026 వరకు ది. 17-07-2025 గురువారం ఉదయం 10 గం.లకు మఠం కార్యాలయం వద్ద శ్రీ తనిఖీదారు దేవదాయ ధర్మదాయశాఖ రాజమహేంద్రవరం వారి సమక్షంలో టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించబడును. కావున ఆసక్తిగలవారు పాల్గొనవలసినదిగా కోరడమైనది. పూర్తి వివరములకు మఠం కార్యాలయం పని వేళల్లో సంప్రదించగలరు.

రాజమహేంద్రవరం కార్యనిర్వహణాధికారిణి గ్రేడ్ -I
తేది.01-07-2025 సెల్: 90599 22816

శ్రీ చందా సత్రం
దేవదాయ ధర్మదాయ శాఖ, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా

షాపులు అద్దె హక్కు టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం నగరములో ఉన్న శ్రీ చందా సత్రము యొక్క పూర్తి హక్కుభుక్తమైనటువంటి దానవాయిపేట, డోరు నెం.46-7-43 నందు షాపు నెం.5, 6 రెండు షాపులకు దేవదాయ ధర్మదాయ శాఖ ఉన్నతాధికారుల ఆదేశములకు లోబడి అప్పగించిన తేది నుండి 3 సంవత్సరముల కాలపరిమితికి నెలసరి అద్దె హక్కును గూర్చి రాజమహేంద్రవరం శ్రీ తనిఖీదారు, దేవదాయ ధర్మదాయ శాఖ, రాజమహేంద్రవరం వారి సమక్షమున శ్రీ చందా సత్రం కార్యనిర్వహణాధికారిణి వారిచే ది.11-07-2025 తేదిన శుక్రవారం ఉదయం 11.00 లకు సత్రం కార్యాలయం వద్ద టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించబడును. పాట ధరావత్తు రూ.25000/-లు. కావున ఆసక్తి గలవారు పాల్గొనవలసినదిగా కోరడమైనది. పూర్తి వివరములకు సత్రం కార్యాలయం పని వేళల్లో సంప్రదించగలరు.

తేది:01-07-2025 కార్యనిర్వహణాధికారిణి గ్రేడ్ -1
రాజమహేంద్రవరం సెల్: 90599 22816

శ్రీ చందా సత్రం - దేవదాయ ధర్మదాయ శాఖ
రాజమహేంద్రవరం నగరం మరియు మండలం తూర్పుగోదావరి జిల్లా

శ్రీ చందా సత్రంనకు అన్నదాన సామాగ్రి టెండరు ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరంలో శ్రీ చందా సత్రం నందు జరుగు నిత్య అన్నదానము నిమిత్తం ది.01-08-2025 నుండి ది.31-07-2026 వరకు అవసరమైన కిరాణా సామాగ్రి, బియ్యం, శానిటేషన్ సామాగ్రి, కూరగాయలు మరియు పెరుగు వగైరాలు తమ స్వంత బాధ్యతపై సత్రం వద్దకు సరఫరా చేయుటకుగాను సీల్డ్ టెండర్లు ది.17-07-2025 ఉదయం 10.00 గం.ల. లోపు కోరబడుచున్నవి. దాఖలు చేయబడిన సీల్డ్ టెండర్లు అదే రోజు ఉదయం 11.00 గంటలకు సత్రం కార్యాలయము నందు హాజరైన టెండరుదారులు మరియు శ్రీ తనిఖీదారు, దేవదాయ ధర్మదాయశాఖ, రాజమహేంద్రవరం వారి సమక్షంలో తెరవబడును. టెండర్ షెడ్యూల్ కొరకు రూ.100/-లు సత్రము కార్యాలయమునందు చెల్లించి షెడ్యూల్ పొందవచ్చును. ఇతర వివరములు, నియమ నిబంధనలు కార్యాలయము పనిచేయు వేళల్లో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	సరుకు వివరములు	ధరావత్తు	ది.01-08-2025 నుండి ది.31-07-2026 వరకు సరఫరా చేయవలసిన సరకు (తక్కువ ఎక్కువ కావచ్చును)
1.	కిరాణా సరుకులు, బియ్యం మరియు శానిటేషన్ సామాగ్రి	10,000/-	3,00,000/-
2.	కూరగాయలు, ఆకుకూరలు	2,000/-	80,000/-
3.	పెరుగు	2,000/-	45,000/-

రాజమహేంద్రవరం, కార్యనిర్వహణాధికారిణి, గ్రేడ్-1
ది.01-07-2025. సెల్: 90599 22816

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం • అనపర్తి

అందరూ చదవాలి.. ఉన్నతంగా ఎదగాలి

సీతానగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చేరితే ఉచిత విద్యతోపాటు సంక్షేమ పథకాల వల్ల కుటుంబాల్లో ఆర్థిక జీవన స్థితిగతులు మెరుగుపడతాయని ప్రధానోపాధ్యాయుడు యలమర్తి వెంకన్న అన్నారు. కె.జగనన్నకాలనీలో విద్యా కమిటీ, గ్రామస్థులు, ఉపాధ్యాయులు కలిసి 'అందరూ చదవాలి-అందరూ ఎదగాలి' నినాదంతో మంగళవారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటా తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ బడుల్లో ప్రవేశాలపై అవగాహన కల్పించారు. ఇద్దరు విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారు. ఉపాధ్యాయులు భువనేశ్వరి, రమాదేవి, సూర్యనారాయణమ్మ, సుధాకర్, అర్జున్ పాల్గొన్నారు.

ధాన్యం బకాయిలు చెల్లించాలి

బిక్కవోలు, న్యూస్‌టుడే: రబీ పంటకాలంలో విక్రయించిన ధాన్యం సొమ్ము రైతులకు ఇంకా చేరలేదని, తక్షణం చెల్లించాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే డా.సత్తి సూర్యనారాయణ రెడ్డి బిక్కవోలులో రెవెన్యూ అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. గతేడాది ఈసమయానికి కలిపి అన్నదాతల ఖాతాల్లో జమ అయ్యేవని, అర్హులైన రైతులకు రూ.40,000 చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు ఉన్నారు.

మహిళా ప్రాంగణం.. నిర్వహణ అధ్వానం

న్యూస్‌టుడే, బొమ్మూరు

మహిళలు, యువతులకు వివిధ అంశాల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించే బొమ్మూరులోని జిల్లా మహిళా ప్రాంగణం పాములు, విష కీటకాలకు నిలయంగా మారింది. ఉచిత శిక్షణలు ఇచ్చేందుకు 1984లో నందమూరి తారక రామారావు మహిళా ప్రాంగణాన్ని నెలకొల్పారు. విరిగిపోయిన తలుపులు, ఊడిపోతున్న కిటికీలు, ఊచలతో భవనం శిథిలావస్థకు చేరింది. ప్రాంగణానికి ఇన్‌ఛార్జి మేనేజర్‌గా వ్యవహరించిన డీఎస్ సీడీఏ నర్సమ్మ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ప్రస్తుతం అటెండర్, క్లాస్-4 ఉద్యోగిని మాత్రమే ఉన్నారు.

ప్రాంగణంలో దట్టంగా పెరిగిన పిచ్చిమొక్కలు

సంచరిస్తున్న విషపురుగులు..

ప్రాంగణంలో చెట్లు, పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగిపోయాయి. పాములు తిరుగుతుండటంతో సిబ్బంది భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. భవనం వెనుక, క్వార్టర్స్ వద్ద అడుగు పెట్టలేనంత దారుణంగా ఉంది. గతంలో క్లాస్-4 ఉద్యోగిని కోటేష్ అమ్మలు వరండాలో కూర్చున్న సమయంలో పాము కాటేసింది. ఆమె గుర్తించకపోవడంతో కొద్ది సేపటికి వాంతులు, విరేచనాలతో ప్రమాద పరిస్థితి చేరగా కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు. పాము కాటు వేసిందని వైద్యులు గుర్తించి అత్యవసర సేవలు అందించడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చొరవతో ప్రాంగణం ఎదురుగా మొక్కలు తొలగించినా మళ్లీ పెరిగిపోయాయి.

తొలగించారు.. ప్రమాదం తప్పించారు

కడియం, న్యూస్‌టుడే: కడియం మండలంలో విద్యుత్తు ఇనుప స్తంభాలు పలుచోట్ల తుప్పుపట్టి ప్రమాదకరంగా ఉన్నాయని గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేయడంపై 'తుప్పు పట్టి వణుకు పుట్టిస్తున్నాయ్' శీర్షికతో 'ఈనాడు'లో ఇటీవల ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. కడియం బీసీ పేటలో ప్రమాదకర స్థితిలో ఉన్న ఇనుప స్తంభాన్ని తొలగించి సిమెంట్ స్తంభం ఏర్పాటు చేశారు. గ్రామంలో ఏయే చోట్ల స్తంభాలు మార్పు చేయనున్నట్లు కడియం సెక్షన్ ఏఈ శ్రీనివాస్ తెలిపారు.

ఈనాడు స్పందన

ఘనంగా వైద్యుల దినోత్సవం

రాజానగరం, న్యూస్‌టుడే: కమ్యూనిటీ పారా మెడికల్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పీఎంపీ అసోసియేషన్) రాజానగరం, రంగంపేట మండలాల ఆధ్వర్యంలో రాజానగరంలో వైద్యుల దినోత్సవం నిర్వహించారు. సంఘం మండల శాఖ అధ్యక్షుడు బుడ్డిగ అప్పారావు ఆధ్వర్యంలో రాజానగరం పీహెచ్‌సీ వద్ద డా.రాంభాస్కర్, డా.వెంకటలక్ష్మి, డా.ఉదయ్ ఏంజిల్స్‌ను సత్కరించారు. సంఘ మండల కార్యదర్శి కాపా సత్యనారాయణ, కోశాధికారి ఎ.నాగేశ్వరరావు, డి.వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

కోరుకొండలో అరుణ్‌ప్రసాద్‌ను సత్కరిస్తున్న పీఎంపీలు

ఉచిత వైద్య శిబిరం

నామవరంలోని భారతీయ విద్యాభవన్స్ పాఠశాలలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. రాజమహేంద్రవరం దంత వైద్యులు వి.వి.సత్యప్రసాద్, అడబాల, విక్రమ్, డాక్టర్ వర్షిత పరీక్షలు చేశారు. ప్రిన్సిపల్ సూర్యన్, బీవీబీ ప్రాంతీయ విద్యా అధికారి జి.ఎస్.ఎన్.మూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోరుకొండ: కోరుకొండ మండల పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షుడు కుంచే వినోద్ ఆధ్వర్యంలో సీనియర్ వైద్యుడు పెద్దింటి అరుణ్‌ప్రసాద్, విద్యాసాగర్‌ను పీఎంపీలు సత్కరించారు. శివకుమార్, వెంకటేశ్వరరావు, గంగాధర్, జోగారావు, లక్ష్మణరావు, ప్రసాద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

బిక్కవోలు: స్థానిక శ్రీకుమార సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. 322 మంది భక్తులు కలశారాధన, సర్పదోష నివారణ పూజలు చేయించుకున్నారని ఈవో భాస్కర్ తెలిపారు. రిజిస్ట్రేషన్ చేయించుకోకుండా బయట పూజలు చేయించుకోవడం తగదన్నారు. భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు.

కడియంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

బిక్కవోలులో..

కడియం: కడియంలో కొలువైన శ్రీభ్రమరాంబిక సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో వారాహిదేవి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ప్రధాన అర్చకుడు అప్పలి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీక్షాధారణతో పలు గ్రామాలకు చెందిన భక్తులు విశిష్ట కుంకుమ పూజలు చేశారు. అమ్మవారికి ఉప సర్పంచి, మండల తెదేపా అధ్యక్షుడు వెలుగుబంటి రఘురామ్ దంపతులు చీర, సారె సమర్పించారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

రాజానగరం, న్యూస్‌టుడే: జీఎస్ఎల్ వైద్య కళాశాల వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా మంగళవారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన వైద్య విద్యార్థులు తమ సంస్కృతి, సంప్రదాయాలను గుర్తు చేసే విధంగా ప్రదర్శనలు ఇచ్చారు.

అడ్మిషన్లు జరుగుచున్నవి

10th క్లాస్ పాసైన విద్యార్థులకు అందిస్తున్న కోర్సులు
- కంప్యూటర్ సైన్స్ & ఇంజనీరింగ్
- మెడికల్ ల్యాబ్ టెక్నాలజి (MLT)
- మల్టీపర్పస్ హెల్త్ వర్కర్స్ (నర్సింగ్) - F
- ఫిజియోథెరపి

ఇంటర్ పాసైన విద్యార్థులకు అందిస్తున్న కోర్సులు
- డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజి
- డిప్లొమా ఇన్ డయాలసిస్ టెక్నీషియన్

SC, ST, BC, మైనారిటీ విద్యార్థులకు ఉచిత హాస్టల్ సౌకర్యం

నివ్య జూనియర్ కాలేజ్ & పారామెడికల్ కాలేజ్ (Recog. by Govt. of A.P.) దానవాయిపేట, రాజమండ్రి, ఫోన్: 98853 68855

ప్రకటన

నా క్లయింటు అయిన చంద్రమౌళి గణేష్, S/o. చంద్రమౌళి సుబ్రమణ్యం, రాజమండ్రి వారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు తూ॥గో॥జిల్లా, రాజమహేంద్రవరం కాపురస్తులు శ్రీమతి భేరి మల్లిక, W/o. శ్రీనివాస వీర రామ ప్రసాదరావు గారి వద్ద నుండి ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిని కొనుగోలు నిమిత్తం అగ్రిమెంటు పొందియున్నారు. అయితే వీరికి సంబంధించిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ నెం. 8960/1984 of SRO, రాజమండ్రి జిరాక్స్ నిమిత్తం వెళుతుండగా పోయినది అని తెలియజేసినారు. కావున షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైనను ఏవిధమైన హక్కులు గాని, తనఖాలు గాని, హామీలు గాని, కోర్టు జప్తులు గాని మరియు ఇతరత్రా లావాదేవీలు ఏమైనను ఉన్న ఎడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలో ఈ దిగువ తెలిపిన అడ్రస్‌కు లిఖితపూర్వకంగా తెలియచేయవలసిందిగా తెలియజేయుచున్నాము. లేని ఎడల షెడ్యూల్ ఆస్తిపై ఏవిధమైన లావాదేవీలు లేని నిష్పేచితమైన ఆస్తిగా భావించి నా క్లయింటు రిజిస్ట్రేషను చేసుకొనుదురు. ఆ తదుపరి వచ్చిన క్లయిములు ఏమైనను మా క్లయింటును బైండు చేయవని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్ మండలం, కడియం సబ్-రిజిస్ట్రారు ఆఫీసు, ధవళేశ్వరం గ్రామపంచాయతీ, ధవళేశ్వరం గ్రామం, ఆర్.ఎస్. నెం. 84/1, 199.33 Sq.yards, D.No. 6-452 (G+1) RCC బిల్డింగ్‌నకు హద్దులు. తూర్పు: రాజవీధి (46-0), దక్షిణం: సుభాకరరావు గారి ఇల్లు (39-0). పడమర: పంది సురేఖ గారి స్థలం మరియు ఏటిగట్టు (46-0). ఉత్తరం: పంది సురేఖ గారి స్థలం మరియు ఏటిగట్టు (46-0).

కవి శ్రీదేవి, అడ్వకేటు
ప్లాట్ నెం.303, ఎస్-స్క్వేర్ అపార్ట్‌మెంట్
రాజమహేంద్రవరం, సెల్: 9491446020

మాధవ్‌ను కలిసిన నాయకులు

అనపర్తి గ్రామీణం, కడియం, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసిన పీవీఎన్ మాధవ్‌ను మంగళవారం విజయవాడలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ● భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌ను రాజమహేంద్రవరం గ్రామీణ నియోజకవర్గ భాజపా నేతలు మంగళవారం విజయవాడలోని ఎస్ఎస్ఎస్ కన్వెన్షన్ హాలులో కలిసి మొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ గ్రామీణ కన్వీనర్ ఆకుల శ్రీధర్, మండల అధ్యక్షుడు బొరుసు సుబ్రహ్మణ్యం, నాగులపల్లి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌తో ఎమ్మెల్యే నల్లమిల్లి

చంద్రబాబుతో..

అనపర్తి గ్రామీణం: కొవ్వూరు నియోజకవర్గం మలకపల్లిలో ప్రజావేదిక కార్యక్రమానికి హాజరయిన సీఎం చంద్రబాబును ఎమ్మెల్యే నల్లమిల్లి, తెదేపా నేత మనోజ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.

సౌర విద్యుత్తు ఏర్పాటుకు 300 మంది ఎంపిక

సీతానగరం: పీఎం సూర్యఘర్ పథకంలో స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు సౌర విద్యుత్తు అందించేందుకు ఇప్పటి వరకు మండలంలో 300 మందిని ఎంపిక చేసినట్లు సెర్ప్ ఏపీఎం తెలిపారు. వీరికి రూ.30 వేల నుంచి రూ.78 వేల వరకు రాయితీతో పాటు బ్యాంకు రుణాలు ఉన్నాయన్నారు. వీరికి రూ.1,000 రుసుము, అవసరమైన దస్త్రాలతో స్త్రీశక్తి భవనంలో గ్రామ సమాఖ్యలు రిజిస్ట్రేషన్ చేస్తున్నాయన్నారు. డ్వాక్రా సంఘాల్లో కొత్తవారికి కూడా రాయితీపై ఈ పథకం వర్తిస్తుందన్నారు. ఇంటి పైకప్పుపై సౌరఫలకాలు ఏర్పాటు చేసుకుంటే విద్యుత్తు బిల్లు తగ్గుతుందని తెలిపారు.

www.JANAKULA.IN

మహారాజశ్రీ అనపర్తి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. No.48/19 O.S. No. 97/16

Between:

కోనాల వెంకటరెడ్డి, S/o సత్తిరెడ్డి
బలభద్రపురం, బిక్కవోలు (మం) ...DHR

మరియు

1. డొక్కుబుర్ర సత్యం, S/o సారంగధరుడు, బలభద్రపురం, బిక్కవోలు (మం).
2. ఉండ్రాసు సత్యవతి, W/o అప్పారావు, మండపేట, ఆలమూరు (మం).
3. కటకం వీరమ్మ, W/o చిన్నోడు, సింగంపల్లి గ్రామం. ...JDR's

వేలం ప్రకటన

పై నెంబరు గ్రంథములో షెడ్యూలు ఆస్తిని పై కోర్టువారు ది.16-07-2025న ఉదయం 10:30 ని॥లకు పై కోర్టువారు వేలం వేయుదురు. గాన ఆసక్తిగల వ్యక్తులు పై కోర్టువారి ఆఫీసు వారిని గాని, DHR అడ్వకేట్ గారిని వేలం వివరములకు సంప్రదించవచ్చు.

తూ॥గో॥జిల్లా, బిక్కవోలు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసు, బిక్కవోలు మండలం, బలభద్రపురం గ్రామంలో 6వ బ్లాకు, హరిజనపేటలో R.S. నెం. 502/4లో చేరిన పెంకుటిల్లు, డో.నెం. 6-828 సరిహద్దులు: తూ: గ. 10-00 లేదా 9.144 మీ॥ పంచాయతీ వీధి, ప: గ. 11-00 లేదా 10.958 మీ॥ డొక్కుబుర్ర సూర్యారావు గారి ఖాళీస్థలం, ద: గ. 12-00 లేదా 10.973 మీ॥ డొక్కుబుర్ర పుత్రయ్య గారి ఖాళీస్థలం; ఉ: గ.8-00 లేదా 7.315మీ॥ పంచాయతీ వీధి. సమస్త ఈజిమెంటు హక్కులతో సహా.

అమీనా విలువ: రూ.4,00,000/-
JDR's విలువ: ఇవ్వలేదు
మార్కెట్ విలువ: రూ.1,42,800/-
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

కె.వి.సుబ్బారెడ్డి
DHR తరఫు అడ్వకేట్, సెల్: 99490 35905
అనపర్తి, ది. 28-06-2025

సంచార జీవులకు పింఛను భరోసా

సీతానగరం, న్యూస్‌టుడే: చేల గట్లపై కలుగుల్లో ఉంటూ పంటను నాశనం చేసే ఎలుకలను పట్టుకోవడమే వారి జీవనాధారం. తెల్లవారకముందే లేచి రోజుకోచోట చేలల్లో సంచరిస్తుంటారు. సీతానగరం సచివాలయం-1 పరిధిలో సంచారజీవులు పది మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం ఉంది. వీరికి ఇప్పటికీ చరవాణు లంటే తెలియదు. మంగళవారం తెల్లవారుజామున వీరు పొలాలకు చేరకముందే దుకాణ సముదాయం వద్ద ఉండగా జోరున కురుస్తున్న వర్షంలో సచివాలయ ఉద్యోగి ఫణికుమార్ పింఛను అందజేశారు. వీరంతా దొరకడంతో తనకు అప్పగించిన 70 పింఛన్ల పంపిణీ ఉదయం 9 గంటలకల్లా నూరు శాతం పూర్తిచేయగలిగానని ఆయన తెలిపారు.

సొమ్ము అందజేస్తున్న సచివాలయ ఉద్యోగి

బొమ్మూరు: రాజమహేంద్రవరం గ్రామీణంలో పింఛను పంపిణీ సజావుగా జరిగిందని మండల ప్రత్యేకాధికారిణి జ్యోతి తెలిపారు. 19,544 మందికిగాను 18,600 మంది లబ్ధిదారులకు రూ.8.15 కోట్లు అందజేశామని ఎంపీడీవో ఆర్మ్‌స్ట్రాంగ్ చెప్పారు. తొలిరోజు 95 శాతం పంపిణీ పూర్తి చేసినట్లు తెలిపారు.

ప్రకటన

నా క్లయింట్ ముక్కాల భరత్ కుమార్, S/o ఎమ్.సూర్యనారాయణ, వయసు 34, 331 IBC పీసీపీడీ కాలనీ, సారపాక, మోతెపాటి నగర్, ఖమ్మం, తెలంగాణ వారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ ది.30-6-2025న ఈ దిగువ తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తిని కొనుగోలు నిమిత్తం శ్రీ కొండాలి జగపతిరాయ్ చౌదరి, విశాఖపట్నం వాస్తవ్యులు గారితో అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. సదరు కొండాలి జగపతిరాయ్ చౌదరిగారు ఈ ఆస్తిని 25-8-2006 తేదీన రాజానగరం సబ్ రిజిస్ట్రారు కార్యాలయం నందు 6520/2006 క్రియ దస్తావేజు రీత్యా పూర్తి హక్కులు కలిగియున్నారు. కావున యావన్మందికి ఈ దిగువ తెలిపిన షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్‌లు గాని, ఇంట్రస్టులు గాని, అభ్యంతరాలు గాని ఉన్నయెడల ఈ దిగువ తెలిపిన ఆఫీసుకు ఈ రోజు నుంచి ఏడు రోజుల లోపులో తగు సాక్ష్యాలు, డాక్యుమెంట్ల ద్వారా సంప్రదించి మీ అభ్యంతరాలను తెలుపగలరు. తదుపరి ఎటువంటి అభ్యంతరాలు ఉన్నా గాని, లీగల్ లిటిగేషన్స్ ఆయినా గాని నా క్లయింటును మరియు షెడ్యూలు ఆస్తిని బైండ్ఓవర్ చేయజాలవు. మరియు ఏడు రోజుల తర్వాత వచ్చే అభ్యంతరాలను పరిగణనలోనికి తీసుకొనబడవు. ఎవరైనా తప్పుడు పత్రాలు గాని, తప్పుడు సాక్ష్యాలు గాని సృష్టించి మా క్లయింట్ను ఇబ్బంది పెట్టదలచిన వారిపై తగు న్యాయమైన చర్యలు తీసుకొనబడును.

షెడ్యూలు ఆస్తి వివరాలు

తూర్పుగోదావరి జిల్లా, రాజానగరం సబ్ రిజిస్ట్రారు పరిధి, దివాన్‌చెరువు, పంచాయతీ లిమిట్స్, పాలచర్ల గ్రామం తాలూకు, రాజానగరం మండలం, సర్వే నెం. 251/2, 253లో గల లేఅవుట్ ఎస్‌వీఎల్ నగర్ నందు ప్రస్తుత ల్యాండ్ సర్వేనెంబరు ప్రకారం ఎల్‌పినెం.335లో గల ప్లాట్ నెం.187, 200 వదరపు గజాలకు హద్దులు. తూర్పు: 100 అడుగుల రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 186, ఉత్తరం: 30 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.188.

ఆర్.బి.హెచ్.సింగ్, న్యాయవాది, సామర్లకోట
సెల్: 85008 04726

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

దివాన్‌చెరువు బ్రాంచి (08819), దివాన్‌చెరువు, తూర్పు గోదావరిజిల్లా

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(Annexure 9 ప్రకారం)

సెక్యూరిటైజేషన్ & రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క 54) ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దివాన్‌చెరువు బ్రాంచ్, దివాన్‌చెరువు, తూర్పుగోదావరి జిల్లా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూలు 9 ప్రకారం సంక్రమించిన అధికారములతో ఋణగ్రహీతలు: 1. శ్రీ బళ్ళ హనుమంతరావు, తండ్రి: తిరుపతి, డోర్ నెం.1-119/1, ప్లాట్ నెం.2, బ్యాంక్ కాలనీ, పాత కోలమూరు గ్రామం, రాజమండ్రి రూరల్, తూర్పు గోదావరి జిల్లా-533102, 2. బళ్ళ సుమతి, తండ్రి: బి.హనుమంతరావు, డోర్ నెం.1-119/1, ప్లాట్ నెం.2, బ్యాంక్ కాలనీ, పాత కోలమూరు గ్రామం, రాజమండ్రి రూరల్, తూర్పు గోదావరి జిల్లా-533102, (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దివాన్‌చెరువు బ్రాంచ్, దివాన్‌చెరువు వారి నుండి ఋణం పొంది ఉన్నారు) ది.07-11-2024 నాటికి హౌసింగ్ లోన్ అకౌంట్ నెం.35712965111 చెల్లించవలసిన బకాయి రూ.13,90,266.00 (అక్షరాల పదమూడు లక్షల తొంబై వేల రెండు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే) మరియు హౌసింగ్ లోన్ అకౌంట్ నెం.41499231820 చెల్లించవలసిన బకాయి రూ.2,43,914.00 (అక్షరాల రెండు లక్షల నలభై మూడు వేల తొమ్మిది వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే) మరియు ఎడ్యుకేషన్ లోన్ అకౌంట్ నెం.38283658793 చెల్లించవలసిన బకాయి రూ.18,56,042.00 (అక్షరాల పద్దెనిమిది లక్షల యాభై ఆరు వేల నలభై రెండు రూపాయలు మాత్రమే) + తేదీ:08-11-2024 నుండి పైన తెలిపిన సొమ్ము పై కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు మొదలగునవి నోటీసు తేదీ నుండి 60 రోజుల లోగా చెల్లించవలసినదిగా తేదీ:07-11-2024న డిమాండ్ నోటీసు జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు మిగిలిన బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టం సెక్షన్ 13 (4) కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 మరియు 9 ప్రకారం దిగువ పేర్కొన్న ఆస్తిని తేది.26-06-2025న ప్రతీకాత్మకమైన స్వాధీనత తీసుకోవడమైనదని ఋణగ్రహీతలు ప్రత్యేకంగా మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా హౌసింగ్ లోన్ అకౌంట్ నెం.35712965111 చెల్లించవలసిన బకాయి రూ.13,62,289.00 (అక్షరాల పదమూడు లక్షల అరవై రెండు వేల రెండు వందల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు హౌసింగ్ లోన్ అకౌంట్ నెం.41499231820 చెల్లించవలసిన బకాయి రూ.2,03,397.00 (అక్షరాల రెండు లక్షల మూడు వేల మూడు వందల తొంభై ఏడు రూపాయలు మాత్రమే) మరియు ఎడ్యుకేషన్ లోన్ అకౌంట్ నెం.38283658793 చెల్లించవలసిన బకాయి రూ.16,04,920.00 (అక్షరాల పదహారు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల ఇరవై రూపాయలు మాత్రమే) + తేదీ.25-06-2025 నుండి పైన తెలిపిన సొమ్ముపై కాంట్రాక్చువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దివాన్ చెరువు బ్రాంచ్, దివాన్‌చెరువు వారి ఛార్జీకి లోబడి ఉండునని ప్రత్యేకించి ఋణగ్రహీతలు ఆస్తియజమాని మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరములు

తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి యస్.ఆర్.ఓ.లో చేరిన రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1571/2005, తేదీ:21-02-2015 శ్రీ బళ్ళ హనుమంతరావు, తండ్రి: తిరుపతి గారికి చెందిన ఆస్తి.

రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ అధికార పరిధిలో మరియు రాజమండ్రి రూరల్, కోలమూరు గ్రామ పంచాయతీ పరిధిలో రి.సర్వే నెం.552లో డోర్ నెం.115-1-189లో ప్లాట్ నెం.2లో గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ ఆర్.సి.సి. రూఫ్డ్ నివాసయోగ్యమైన బిల్డింగ్‌కు హద్దులు:-

తూర్పు: 45.0 అ॥లు 25.0 వెడల్పు గల రోడ్డు పడమర: 45.0 అ॥లు రి.సర్వే నెం.551లో గల భూమి ఉత్తరం: 63.0 అ॥లు బాలిన వెంకాయ్యమ్మ గారికి చెందిన ప్లాట్ నెం.1 దక్షిణం: 68.0 అ॥లు సలాది అమ్మాజి గారికి చెందిన ప్లాట్ నెం.3

పైన పేర్కొన్న సరిహద్దుల్లో 327.50 చ॥గ॥లు=273.82 చ॥మీ॥లు ఆర్.సి.సి. రూఫ్డ్ బిల్డింగ్‌కు కన్‌స్ట్రక్షన్, సాధారణ హక్కులు, ఉమ్మడి మరియు అన్ని సాధారణ హక్కులతో సహా

తేది: 26-06-2025
ప్రదేశం: దివాన్‌చెరువు
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎత్తిపోతల నీరు విడుదల నేడు

సీతానగరం, న్యూస్‌టుడే: మండలంలోని కాటవరం, తొర్రిగెడ్డ ఎత్తిపోతల పథకాల నుంచి బుధవారం ఉదయం సాగునీరు విడుదల చేయనున్నట్లు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ వేగి శ్రీనివాసు మంగళవారం తెలిపారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణచౌదరి చేతుల మీదుగా ఉదయం 9 గంటలకు కాటవరం, 10.30 గంటలకు తొర్రిగెడ్డ నుంచి నీటిని విడుదల చేస్తారన్నారు. ఎమ్మెల్యే చొరవతో ఇప్పటికే పంట కాలువల్లో పూడికతీత పనులు చేశామన్నారు. ఎత్తిపోతల పథకాల వద్ద గోదావరి నీటిమట్టం 14.5 మీటర్లకు పెరిగిందని, సుమారు 13,451 ఎకరాలకు సాగునీరు అందించేందుకు 240 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తామని జలవనరులశాఖ జేఈ ఎస్.శివరామకృష్ణ తెలిపారు. రఘుదేవపురం ఎండీ వద్ద కల్వర్టుపై పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, రైతులకు ఇబ్బందులు లేకుండా శివారు ఆయకట్టుకు నీరు చేరుతుందన్నారు.

ఎంపీటీసీ మాజీ సభ్యుడు భద్రం మృతి

కోరుకొండ: శ్రీరంగపట్నం ఎంపీటీసీ మాజీ సభ్యుడు సూరిశెట్టి వీరభద్రం మంగళవారం మృతి చెందారు. ఈయన మృతదేహాన్ని వైకాపా నాయకులు జక్కంపూడి విజయలక్ష్మి, జక్కంపూడి గణేష్ తదితరులు సందర్శించి నివాళి అర్పించారు.

సొసైటీ సీఈవోగా ప్రసాద్

సీతానగరం: రఘుదేవపురం సహకార వ్యవసాయ పరపతి సంఘం సీఈవోగా సీనియర్ స్టాఫ్ అసిస్టెంట్ గెడ్డం ప్రసాద్‌ను నియమిస్తూ జిల్లా సహకార సంఘం ఆదేశాలిచ్చినట్లు పీఏసీ కూచి సుబ్బారావు తెలిపారు. ఇక్కడి సీఈవో ములగాల రామకృష్ణ ఉద్యోగ విరమణ చేశారన్నారు.

వ్యసనాలకు బానిసై.. భార్యాపిల్లలు దూరమై..

సీతానగరం, న్యూస్‌టుడే: చెడు అలవాట్లకు బానిస కావడంతోపాటు భార్యతో విభేదాలు, ఒంటరి జీవితంలో ఆరోగ్యం క్షీణించడంతో పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన వంగలపూడికి చెందిన తిర్నాటి వెంకటశ్రీనివాసు(39) రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. సీతానగరం హెచ్‌సీ వాసంశెట్టి శ్రీను తెలిపిన వివరాల ప్రకారం.. మద్యం, ఇతరత్రా చెడు వ్యసనాలతో ఆయన ఆస్తినంతా పోగొట్టుకుని పక్షవాతానికి గురై మంచాన పడ్డారు. భార్య రాజమహేంద్రవరం వెళ్లిపోయి అక్కడ పనిచేసుకుంటూ ఇద్దరు పిల్లలనూ చదివించుకుంటున్నారు. శ్రీనివాసు మనస్తాపంతో గత నెల 22న పురుగు మందు తాగారు. తల్లి వెంకటలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ శ్రీను తెలిపారు.

భూములు సేద్యం కొరకు కౌలు హక్కునకు టెండరు-కం-బహిరంగ వేలంపాట ప్రకటన

ఈ దిగువ స్టేట్‌మెంట్ నందు చూపిన దేవస్థానముల భూములు సేద్యము చేసుకొను కౌలు హక్కు 2025-26 సం,,రం నుండి 2027-28సం॥రం వరకు అనగా 3 సంవత్సరముల కాలపరిమితికి దేవదాయశాఖ అధికారుల సమక్షములో భూములు సేద్యం కొరకు కౌలు హక్కునకు టెండరు-కం-బహిరంగ వేలంపాట పెట్టబడును. వేలంపాటలో పాల్గొనువారు ఈ క్రింది స్టేట్ మెంట్ నందు చూపిన దరావతు చెల్లించి పాటలో పాల్గొనవలసినదిగా తెలియజేయడమైనది.

వ నెం.	దేవస్థానం పేరు	ఆర్.యస్. నెం., గ్రామం	విస్తీర్ణం ఎ.సెం	పల్లం/ మెరక	ధరావతు రూ.	కౌలు కాల పరిమితి	వేలంపాట జరుగు ప్రదేశం, తేదీ, సమయం
1	శ్రీ విశ్వేశ్వర స్వామివారి దేవస్థానము, ప్రక్కిలంక గ్రామము, తాళ్లపూడి మండలం	67/1 142/2 కాటవరం గ్రామం, సీతానగరం మండలం	3.60 3.29	పల్లం పల్లం	10,000/- 10,000/-	2025-26 నుండి 2027-28	శ్రీ రామలింగేశ్వర స్వామివారి దేవస్థానము, కాటవరం తేది.11.07.2025 ఉదయం గం.11.00లకు నిర్వహించబడును

షరతులు: వేలంపాట షరతులు, ఇతర వివరములకు పెద్దేవం (గ్రూపు) దేవస్థానం కార్యాలయం నందు ఆఫీసు పనిచేయు వేళల్లో కార్యనిర్వహణాధికారి వారిని అడిగి తెలుసుకొనవచ్చును

గ్రామం: ప్రక్కిలంక
తేది: 01.07.2025
కార్యనిర్వహణాధికారి, ఎన్.సూర్యప్రకాశ రావు, సెల్: 9441265809

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

D.No: 2-40-11, ILTD జంక్షన్, ఆల్కాట్ గార్డెన్స్, స్వరాజ్ నగర్, రాజమండ్రి. 0883-2475681

ఋణగ్రహీత(లు)/ హామీదారు(లు) యొక్క చట్టబద్ధ వారసులు కొరకు నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) కు లోబడి జారీ చేయబడిన నోటీసు.

1) ఋణగ్రహీత యొక్క చట్టబద్ధ వారసులు: శ్రీమతి గుడ్ల వీరరాఘవమ్మ లీగల్ హెయిర్ సర్టిఫికేట్ ప్రకారం W/o గుడ్ల సాయిప్రసాద్, D.No.4-11-22, శారద వీధి, ఆల్కాట్ గార్డెన్స్, రాజమండ్రి.
2) ఋణగ్రహీత యొక్క చట్టబద్ధ వారసులు: గుడ్ల వెంకటేశ్వర్లు లీగల్ హెయిర్ సర్టిఫికేట్ ప్రకారం S/o గుడ్ల సాయిప్రసాద్, D.No.4-11-22, శారద వీధి, ఆల్కాట్ గార్డెన్స్, రాజమండ్రి - 533 101.
3) ఋణగ్రహీత యొక్క చట్టబద్ధ వారసులు: శ్రీమతి కంభం పుష్పలతాదేవి, లీగల్ హెయిర్ సర్టిఫికేట్ ప్రకారం D/o గుడ్ల సాయిప్రసాద్, W/o కుమార్, D.No.4-11-17, శారద వీధి, ఆల్కాట్ గార్డెన్స్, రాజమండ్రి.
ఋణగ్రహీత: శ్రీ గుడ్ల సాయిప్రసాద్ S/o అప్పల నరసయ్య (చనిపోయిన ఋణగ్రహీత)

డిమాండ్ నోటీసు తేది: 17-04-2025 ఎన్.పి.ఎ తేది: 30-03-2017

లోన్ పేరు మరియు అకౌంట్ నెం. Mort Loan A/c 6812కు చెల్లించవలసిన బకాయి మొత్తము తేది: 31-03-2024 నాటికి 22,82,013/- (అక్షరాల ఇరవై రెండు లక్షల ఎనభై రెండు వేల పదమూడు మాత్రమే) మరియు 1-4-2024 నుండి భవిష్య వడ్డీ కాస్ట్ ఖర్చులు కూడా మీరు చెల్లించవలసి ఉంటుంది. మరియు మార్టిగేజ్ లోన్ అకౌంట్ నెం: 6946కు చెల్లించవలసిన బకాయి మొత్తము తేది: 31-03-2024 నాటికి 3,96,541 అక్షరాల మూడు లక్షల తొంబై ఆరువేల ఐదు వందల నలభై ఒకటి మాత్రమే మరియు 1-4-2024 నుండి భవిష్య వడ్డీ కాస్ట్ ఖర్చులు కూడా మీరు చెల్లించవలసి ఉంటుంది మరియు 31-03-2024 నాటికి రెండు ఖాతాల యొక్క సరాసరి మొత్తం 26,78,554/- అక్షరాల ఇరవై ఆరు లక్షల డబ్భై ఎనిమిది వేల ఐదు వందల యాభై నాలుగు మాత్రమే మరియు 1-4-2024 నుండి భవిష్య వడ్డీ కాస్ట్ ఖర్చులు కూడా మీరు చెల్లించవలసి ఉంటుంది.

స్థిరాస్తి షెడ్యూలు వివరాలు:

రిజిష్టర్డు పార్టీషన్ డీడ్ పత్రం సం.5480/2009 తేది. 19-11-2009 ఇ.ఎం., శ్రీ గుడ్ల అప్పారావు, శ్రీ గుడ్ల సాయి ప్రసాద్ మరియు శ్రీ గుడ్ల శ్రీనివాసరావు, తండ్రి గుడ్ల అప్పలనరసయ్య గారికి చెంది. తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ ఆఫీసు హద్దులు, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా హద్దులు, నరసింహరావుపేట ఏరియా పాత వార్డు నెం.2, ప్రస్తుత వార్డు నెం.3, ఆల్కాట్ గార్డెన్స్, శారద వీధి, ఇది వరకు టిఎస్ నెం.1034, పాత డోర్ నెం.2-237/ఎ, 2-238, సి.ఎస్.నెం.4-11-18, అంచనా నెం.5068, ప్రస్తుత మున్సిపల్ అంచనా సం: 1064030057, మరియు ప్రస్తుత సి.ఎస్.నెం.4-11-21, అంచనా నెం.5069లో, ప్రస్తుత మున్సిపల్ అంచనా నెం.1064030068 మరియు ప్రస్తుత సిఎస్ నెం: 4-11-22 మరియు ప్రస్తుత మున్సిపల్ అంచనా నెం: 1064030055, సి.ఎస్.నెం.4-11-23లో ఉమ్మడిగా 1 ఐటంగా మూడుగా విభజించిన పాత పెంకుటిల్లు మరియు స్థలం క్రింద, మధ్యలో విభజించిన భాగం పాత పెంకుటిల్లు మరియు విస్తీర్ణం 33.33 చ॥గ॥లుతో 100 చ॥గ॥ల స్థలం నుంచి దీని హద్దులు. తూర్పు: ఈ ఆస్తి మరియు "సి" మార్క్ షెడ్యూలు ఆస్తికి అనగా గుడ్ల శ్రీనివాసరావు గారికి చెందిన దాని మధ్య ఉమ్మడిగా నిర్మించనున్న గోడ 30.0 అ॥లు, దక్షిణం: పస తాతకు చెందిన ప్రహరీగోడ ఈ ఆస్తిని అనుకొనియున్నది 10.0 అ॥లు, పడమర: ఈ ఆస్తి మధ్య ఉమ్మడిగా నిర్మించనున్న గోడ మరియు "ఎ" మార్క్ షెడ్యూలు ఆస్తి, గుడ్ల అప్పారావుకు చెందింది 30.0 అ॥లు, ఉత్తరం: రాజా వీధి (శారద వీధి) 10.0 అ॥లు, పై హద్దులకు లోబడి విస్తీర్ణం 33.33 చ॥గ॥లు లేదా 27.86 చ॥మీ॥ల స్థలం మరియు పాత పెంకుటిళ్లు అన్ని ఈజిమెంటు హక్కులతో...

డిమాండ్ నోటీసు

ఋణగ్రహీతలు: శ్రీ అడబాల వెంకటరమణ, S/o చినసత్యనారాయణ, D.No.2-294, మడికి, ఆలమూరు, ఆలమూరు మండలం
సహఋణగ్రహీతలు: శ్రీ అడబాల సీతారామయ్య, S/o చినసత్యనారాయణ, D.No.2-294 మడికి, ఆలమూరు, ఆలమూరు మండలం
డిమాండ్ నోటీసు తేది: 17-04-2025 యన్‌పిఏ తేది: 30-03-2021

లోన్ పేరు మరియు అకౌంట్ నెం. మార్టిగేజ్ లోన్ అకౌంట్ నెం. 8402 కు చెల్లించవలసిన బకాయి మొత్తము ది. 31-03-2024 నాటికి 3,10,355/- అక్షరాల మూడు లక్షల పదివేల మూడు వందల యాభై ఐదు మాత్రమే మరియు 1-04-2024 నుండి భవిష్య వడ్డీ కాస్ట్ ఖర్చులు కూడా మీరు చెల్లించవలసి ఉంటుంది.

స్థిరాస్తి షెడ్యూలు వివరాలు:

రిజిస్టర్డ్ సేల్‌డీడ్ పత్రం సం.1409/1984, తేది. 09-07-1984 ఇ.ఎం., శ్రీ అడబాల వెంకటరమణ మరియు అడబాల సీతారామయ్య, తండ్రి: చిన్న సత్యనారాయణ, తూర్పుగోదావరి జిల్లా, మడికి, సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు హద్దులు, ఆలమూరు మండలం, మడికి గ్రామ పంచాయతీ, ఆర్.ఎస్. నెం. 187/3, మొత్తం విస్తీర్ణం ఎక. 3.22 సెంట్లు, దీని మధ్యలో ఎక. 0.04 1/2 సెంట్లు. హద్దులు: తూర్పు: అడబాల రామారావు భూమి; దక్షిణం: దూలం నారాయుడు భూమి; పడమర: దూలం తిమ్మారాజు నుంచి దరఖాస్తుదార్లు కొన్న భూమి; ఉత్తరం: అమలుదార్ల భూమి.
పై హద్దులకు లోబడి విస్తీర్ణం ఎక. 0.04 1/2 సెంట్లు భూమి అన్ని ఈజిమెంటు హక్కులతో.
రిజిస్టర్డ్ సేల్‌డీడ్ పత్రం సం.1410/1984, తేది. 09-07-1984
తూర్పు: దూలం సత్యనారాయణచే దరఖాస్తుదార్లకు అమ్మిన ఆస్తి; దక్షిణం: దూలం నారాయుడు భూమి; పడమర: అమలుదారుని భూమి; ఉత్తరం: అమలుదారుని భూమి.
పై హద్దులకు లోబడి విస్తీర్ణం ఎక. 0.3 సెంట్లు భూమి అన్ని ఈజిమెంటు హక్కులతో.

ఋణగ్రహీతలు: శ్రీమతి సూరంపూడి ముత్యాలమ్మ, W/o సత్యనారాయణ, D.No.1-6, నవాబ్‌పేట, E.G.Dt.
సహ ఋణగ్రహీతలు: శ్రీమతి M.ఆదిలక్ష్మి W/o యేసుబాబు నాయుడు D.No.33-142, Plot No: 71, Road No:4, గణేష్ టెంపుల్ దగ్గర రామకృష్ణపురం, హైదరాబాద్-500056
సహ ఋణగ్రహీతలు: శ్రీమతి లంక అరుణ, W/o దుర్గాప్రసాదరావు, D.No.3-22-9, ఆదర్శనగర్, బాలాజీపేట, రాజమండ్రి
సహ ఋణగ్రహీతలు: సూరంపూడి V.G.S.నారాయణ (GP of Attorney Executed), S/o సూరంపూడి ముత్యాలమ్మ, C/o Self
డిమాండ్ నోటీసు తేది: 19-11-2024 యన్‌పిఏ తేది: 31-07-2023

లోన్ పేరు మరియు అకౌంట్ నెం. ADVIMMOV A/C No.131కు చెల్లించవలసిన బకాయి మొత్తం 31-10-2024 నాటికి 12,04,911/- అక్షరాల పన్నెండు లక్షల నాలుగు వేల తొమ్మిది వందల పదకొండు మాత్రమే మరియు 1-11-2024 నుండి భవిష్య వడ్డీ మరియు కాస్ట్స్, ఖర్చులు కూడా మీరు చెల్లించవలసి ఉంటుంది.

స్థిరాస్తి షెడ్యూలు వివరాలు:

రిజిస్టర్డ్ సేల్‌డీడ్ పత్రం సం.1965/1988, తేది. 23-09-1988 ఇ.ఎం., సూరంపూడి సత్యనారాయణ, తండ్రి: సూరంపూడి వెంకయ్యకు చెందింది (శ్రీ సూరంపూడి సత్యనారాయణ మరణం తర్వాత, భర్త మరియు ఇద్దరు వివాహిత కుమార్తెలు మరియు ఒక కుమారుడు వారసులుగా అతని తరఫు ఋణగ్రస్తులు). ఆస్తి: తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు మండలం, నవాబుపేట గ్రామ పంచాయతీ ఏరియా, నవాబుపేట గ్రామం, ఆర్.ఎస్. నెం. 8/2 మరియు దాని విస్తీర్ణం ఎక. 1.00 సెంట్లు మరియు దాని తూర్పున విస్తీర్ణం ఎక. 0.17 సెంట్లు మరియు దాని తూర్పున విస్తీర్ణం 506.8 చ॥గ॥లు స్థలం, డోర్ నెం. 1-6 ఆర్‌సిసి భవనంతో. దీని హద్దులు: తూర్పు: రోడ్; దక్షిణం: తోటకూర భాస్కరరావు ఆస్తి; పడమర: సూరంపూడి నారయ్య ఆస్తి; ఉత్తరం: సూరంపూడి వెంకయ్య ఆస్తి.
పై హద్దులకు లోబడి విస్తీర్ణం 506.8 చ॥గ॥ల స్థలం, డోర్ నెం. 1-6లో ఆర్‌సిసి భవనం అన్ని ఈజిమెంటు హక్కులతో గలదు.

ఋణగ్రహీతలు: శ్రీ గాడ మణికంఠ, S/o వెంకన్న, D.No.12-17 రాజావారి వీధి, కడియం, రాజమండ్రి రూరల్
డిమాండ్ నోటీసు తేది: 17-04-2025 యన్‌పిఏ తేది: 31-05-2023

లోన్ పేరు మరియు అకౌంట్ నెం. Mort Loan A/c 53కు చెల్లించవలసిన బకాయి మొత్తము తేది: 31-03-2024 నాటికి 3,83,116/- (అక్షరాల మూడు లక్షల ఎనభై మూడు వేల నూట పదహారు మాత్రమే మరియు 1-4-2024 నుండి భవిష్య వడ్డీ కాస్ట్ ఖర్చులు కూడా మీరు చెల్లించవలసి ఉంటుంది.

స్థిరాస్తి షెడ్యూలు వివరాలు:

రిజిష్టర్డు పార్టీషన్ సెటిల్‌మెంట్ డీడ్ ఇఎం, పత్రం సం.5958/2022 తేది. 20-07-2022, శ్రీ గడ మణికంఠ, తండ్రి స్వర్గీయ వెంకటేశ్వరరావు గారికి చెందినది, తూర్పుగోదావరి జిల్లా, కడియం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం హద్దులు, కడియం మండల ఏరియా, కడియం గ్రామం తాలూకు, కడియం గ్రామ పంచాయతీ ఏరియా బ్లాకు నెం.3 ఆర్.ఎస్.నెం463/1, పాత డోర్ నెం.9-15/1, కొత్త డోర్ నెం.9-15, డాబా ఇల్లు మరియు ఇతరుల ఉత్తర దిశ భాగం విస్తీర్ణం 74.8 చ॥గ॥లు లేదా 63.54 చ॥మీ--ల స్థలం దీనికి హద్దులు. తూర్పు: గడ వెంకటరమణ ఆస్తి ఉమ్మడి గోడ మరియు ఈ ఆస్తి 11.8 అ॥లు, దక్షిణం: గృహాలలో బి వాటాదారుని భాగం 53.0 అ॥లు, పడమర: ఖాళీ స్థలం 11.8 అ॥లు, ఉత్తరం: 2 ఐటంల ఉమ్మడి దారి 51.2 అ॥లు
పై హద్దులకు లోబడి విస్తీర్ణం 67.2 చ॥గ॥లు లేదా 56.18 చ॥మీ॥ల స్థలం పాత డోర్ నెం.9-15/1, కొత్త డోర్ నెం.9-15లో ఉత్తర దిశ భాగం, అన్ని ఈజిమెంట్ హక్కులతో..

ఋణగ్రహీతలు: శ్రీ కానేటి విక్టర్ దేవ కృపావరం, S/o గాబ్రియల్, D.No.12-158, రత్న ప్లాజా, ధవళేశ్వరం, E.G.Dt.
సహ ఋణగ్రహీతలు: శ్రీ కానేటి సుజయ్ గాబ్రియల్, S/o విక్టర్ దేవ కృపావరం, D.No.12-158, రత్న ప్లాజా, ధవళేశ్వరం, E.G.Dt.
డిమాండ్ నోటీసు తేది: 19-11-2024 యన్‌పిఏ తేది: 31-05-2022

లోన్ పేరు మరియు అకౌంట్ నెం. MORTLN A/C No.8622కు చెల్లించవలసిన బకాయి మొత్తం 31-10-2024 నాటికి 5,77,220/- అక్షరాల ఐదు లక్షల డబ్భైఏడు రెండు వందల ఇరవై మరియు 1-11-2024 నుండి భవిష్య వడ్డీ మరియు కాస్ట్స్, ఖర్చులు కూడా మీరు చెల్లించవలసి ఉంటుంది. మరియు మార్టిగేజ్ లోన్ A/C No.8667కు చెల్లించవలసిన బకాయి మొత్తం 31-10-2024 నాటికి 2,17,718/- అక్షరాల రెండు లక్షల పదిహేడు వేల ఏడువందల పద్దెనిమిది మరియు 1-11-2024 నుండి భవిష్య వడ్డీ మరియు కాస్ట్స్, ఖర్చులు కూడా మీరు చెల్లించవలసి ఉంటుంది. మరియు రెండు ఖాతాల యొక్క సరాసరి మొత్తం 31-10-2024 నాటికి 7,94,938/- అక్షరాల ఏడు లక్షల తొంభై నాలుగు వేల తొమ్మిది వందల ముప్పై ఎనిమిది మరియు 1-11-2024 నుండి భవిష్య వడ్డీ, కాస్ట్స్, ఖర్చులు కూడా మీరు చెల్లించవలసి ఉంటుంది.

స్థిరాస్తి షెడ్యూలు వివరాలు:

ఎ-షెడ్యూలు రిజిస్టర్డ్ సేల్‌డీడ్ పత్రం సం.7277/2013, తేది. 13-11-2013ల ఇ.ఎం., కానేటి విక్టర్ దేవ కృపావరం, తండ్రి: గాబ్రియల్, తూర్పుగోదావరి జిల్లా, కడియం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, రాజమండ్రి గ్రామీణం, ధవళేశ్వరం గ్రామ పంచాయతీ, ధవళేశ్వరం గ్రామం, ఆర్.ఎస్. నెం. 114/1 భాగం, పూర్తి విస్తీర్ణంలో ఎక 2.67 సెంట్లలో దక్షిణ భాగం ఎక. 1.33 సెంట్లు భూమి మరియు ఇతరుల భూమి మొత్తంగా లేఅవుట్ ప్లాట్లుగా డిటిసిపి ప్రకారం ఆమోదించబడినవి. ఇందులో ప్లాటు నెం.35, విస్తీర్ణం 288.88 చ॥గ॥ల స్థలం మరియు జి+3 నివాస భవనం "రత్న ప్లాజా" పేరిట యున్నది. దీని హద్దులు: తూర్పు: క్వారీ రోడ్ 40.00లు; దక్షిణం: ప్లాటు నెం.36 స్థలం 65.0 అ.లు; పడమర: ప్లాటు నెం.34 స్థలం 40.0 అ.లు; ఉత్తరం: 40.0 అ.ల వెడల్పు రోడ్ - 65.0 అ.లు.
పై హద్దులకు లోబడి విస్తీర్ణం 288.88 చ॥గ॥లు లేదా 241.53 చ.మీ.ల స్థలం, ఇందులో విభజించని ఉమ్మడి హక్కులతో విస్తీర్ణం 32.09 చ॥గ॥లు లేదా 26.83 చ.మీ.ల స్థలం అన్ని ఈజిమెంటు హక్కులతో.
బి-షెడ్యూలు ఎ-షెడ్యూలు స్థలంలో జి+3 నివాస భవనం "రత్నా ప్లాజా" పేరిట నిర్మించబడింది. ఇందులో రెండవ అంతస్తు పడమర దిశగా 1230 చ.అ.ల ప్లింత్ ఏరియా ప్లాటు నెం.ఎస్-2 (మెట్లు, బాల్కనీలు, కామన్ ఏరియా మరియు కారు పార్కింగ్‌తో). దీని హద్దులు: తూర్పు: అందరి కారిడార్ మరియు మెట్లు; దక్షిణం: బహిరంగం; పడమర: బహిరంగం; ఉత్తరం: బహిరంగం.
పై హద్దులకు లోబడి 1230 చ.అ. ఏరియా ప్లాటు రెండవ అంతస్తులో ప్లాటు నెం.ఎస్-2, బి-షెడ్యూలులో మరియు ఎ-షెడ్యూలులోని విభజన కాని ఉమ్మడి వాటా అన్ని ఈజిమెంటు హక్కులతో.

ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, స్వరాజ్య నగర్ బ్రాంచ్, రాజమండ్రి నందు తనఖా ఋణాన్ని పొందిన పైన పేర్కొన్న ఋణగ్రహీతల యొక్క ఋణాలు సదుపాయం విఫలమైన కారణం చేత సంబంధిత ఋణగ్రహీతలు యొక్క పేరున ఉన్న ఆస్తులపై తనఖా ద్వారా భద్రపరుస్తున్నాము. పైన పేర్కొన్న ఋణగ్రహీతలు యొక్క తనఖా ఖాతా సక్రమంగా లేని కారణంతో తనఖా మంజూరు యొక్క షరతులు, నిబంధనలకు కట్టుబడి మరియు ఆర్‌బిఐ మార్గదర్శకాల చట్టం క్రింద NPAగా నిర్దేశించాము. SARFAESI Act. 2002 ద్వారా జారీచేయబడిన నోటీసులో ఉన్న చిరునామా అందుబాటులో లేకపోవడం వలన బట్వాడా చేయబడలేదు. డిమాండ్ నోటీసులను తిరస్కరించిన కారణం చేత ఋణగ్రహీతలు మొత్తం ఒప్పంద వడ్డీ రేటు, ఖర్చులు, ఛార్జీలు మొదలైన మొత్తాలు అన్ని భరిస్తూ ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించవలసి ఉంటుంది. లేనియెడల పైన పేర్కొన్న చట్టం క్రింద బ్యాంక్ బకాయిలను గ్రహిస్తూ చర్య తీసుకోవడానికి దిగువ సంతకందారు నిర్బంధించబడవచ్చు.

తేది: 01-07-2025,
ప్రదేశం: రాజమండ్రి.
సం/- అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

(c) eenadu

కొవ్వూరు

●కొవ్వూరు ●నిడదవోలు ●గోపాలపురం

9న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

నిడదవోలు, న్యూస్‌టుడే: ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు రేఖా భాస్కరరావు కోరారు. నిడదవోలు రైసుమిల్లర్స్ అసోసియేషన్ హాల్‌లో నిడదవోలు ఏఐటీయూసీ నిడదవోలు ఏరియా సమితి సమావేశం మామిడూరి నాగేంద్ర వరప్రసాదరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. రేఖా భాస్కరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ సమ్మె చేపట్టున్నామన్నారు. రాష్ట్ర నాయకుడు ఎ.నరసింహారావు, నాయకులు గన్నాబత్తుల సత్యనారాయణ, పెంటపాటి వెంకట్రావు, బద్దె సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

రెయిన్ కోట్లు బహూకరణ

పెరవలి: పెరవలి మండలం ఖండవల్లిలోని పారిశుద్ధ్య కార్మికులు వర్షంలో తడవకుండా రెయిన్ కోట్లు మంగళవారం పంపిణీ చేశారు. వీరు చేసే సేవలకు స్పందించి పారిశ్రామికవేత్త భూపతిరాజు శ్రీరామరాజు వీరికి బహూకరించారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి పూజలు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ఆషాఢ మాసం కుమార షష్ఠి పురస్కరించుకుని కె.సావరం, ఉండ్రాజవరం, పాలంగి, సూర్యారావుపాలెం, వేలివెన్ను, దమ్మెన్ను, మోర్తలో కొలువైన వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారికి వేదమంత్రాలతో అభిషేకాలు, పూజలు, విశేష అలంకరణ మంగళవారం చేశారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న శేషారావు

'ఇంటింటికీ తెదేపా' విజయవంతానికి పిలుపు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో నిర్వహించనున్న సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు అన్నారు. నిడదవోలు నియోజకవర్గ స్థాయి తెదేపా సమావేశం వేలివెన్నులో మంగళవారం నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. శేషారావు మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలు, అభిప్రాయాలు యాప్‌లో నమోదు చేయాలన్నారు. నియోజకవర్గంలో రూ.61 కోట్ల ధాన్యం సొమ్ము రైతుల ఖాతాల్లో రెండ్రోజులుగా జమ అవుతోందన్నారు. ఆయా మండలాల తెదేపా అధ్యక్షులు వెలగన సూర్యారావు, కొమ్మిన వెంకటేశ్వరరావు, అతికల రామకృష్ణమ్మ, తిరుపతి సత్యనారాయణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండు కి.మీ. వెళితేనే చరవాణి సిగ్నల్

నల్లజర్ల, న్యూస్‌టుడే: తమ గ్రామంలో బీఎస్‌ఎన్‌ఎల్ సెల్‌టవర్ సక్రమంగా పని చేయకపోవడంతో చరవాణులకు సిగ్నల్స్ సక్రమంగా అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సింగరాజుపాలెం ఎంపీటీసీ సభ్యురాలు వామిశెట్టి పావనికుమారి తెలిపారు. ఈ మేరకు మంగళవారం విజయవాడలోని బీఎస్‌ఎన్‌ఎల్ ప్రధాన కార్యాలయంలో జీఎం.శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేసి సమస్యను వివరించారు. చరవాణిలో మాట్లాడాలంటే గ్రామం నుంచి 2 కి.మీ. దూరం వెళ్లాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జీఎం స్పందించి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. కార్యక్రమంలో వామిశెట్టి పరమేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్‌ఎన్‌ఎల్ జీఎం శ్రీనివాస్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎంపీటీసీ పావనికుమారి తదితరులు

సేవలతోనే ఉద్యోగులకు గుర్తింపు

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయునిగా పనిచేసే ఉద్యోగ విరమణ చెందిన పి.నిరీక్షణరాజుకు కె.సావరంలోని బీసీ కల్యాణ మండపంలో వీడ్కోలు సభను మంగళవారం నిర్వహించారు. పలువురు విద్యా వేత్తలు, ఉపాధ్యాయులు, నిరీక్షణరాజు, రమణి దంపతులను ఘనంగా మంగళవారం సత్కరించారు.

న్యూటన్ పాండుకు పురస్కారం

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలుకు చెందిన సామాజిక వేత్త డాక్టర్ విప్పర్తి ఐజక్ న్యూటన్‌పాండుకు మార్వెల్ బుక్ ఆఫ్ రికార్డ్సు పురస్కారాన్ని అందించారు. ఆయన చేస్తున్న వివిధ సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా 57 అంతర్జాతీయ, జాతీయ, పురస్కారాలు అందుకున్న సందర్భంగా మార్వెల్ బుక్ ఆఫ్ రికార్డ్సు-2025లో నమోదు చేశారు.

ముఖ్యమంత్రి రాకతో.. మురిసిన మలకపల్లి

'మీ ఇంటి నిర్మాణం పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది.. మీ కుటుంబాన్ని మార్గదర్శకులు అన్ని విధాలా ఆదుకుంటారు.. నువ్వు బాగా చదువుకుని మార్గదర్శకురాలిగా మారాలి' అని బంగారు కుటుంబానికి ఎంపికైన మలకపల్లి నవ్యశ్రీ ఉద్దేశించి ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తాళ్లపూడి మండలం మలకపల్లిలో మంగళవారం నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన నవ్యశ్రీ కుటుంబ సభ్యులు, మార్గదర్శకులు, ఆగ్రోస్ పరిశ్రమ ఎండీ ఎ.కాశీవిశ్వనాథరాజుతో ముచ్చటించారు. నవ్యశ్రీ కుటుంబ నేపథ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. తమది నిరుపేద కుటుంబమని, తల్లిదండ్రులు సూర్యారావు, సుజాత కూలి పనులు చేసి ముగ్గురు కుమార్తెలను పెంచుతున్నారన్నారు. తాను బీఎస్సీ(కెమిస్ట్రీ) చదివానని, ఎస్సీసీలో ప్రావీణ్యం ఉందని, ప్రస్తుతం ఓ ప్రైవేటు పాఠశాలలో పని చేస్తున్నానని వివరించింది.

బాగా చదువుకొని మార్గదర్శకులుగా మారాలి..

కాపవరంలో మాట్లాడుతున్న కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి. వేదికపై సీఎం చంద్రబాబు, నాయకులు రామకృష్ణ, సుబ్బారావు చౌదరి

ఎంత జీతం వస్తుందని చంద్రబాబు ప్రశ్నించారు. రూ.10 వేలు వస్తుందని ఆమె సమాధానమిచ్చారు. తన సోదరి త్రివేణి దివ్యాంగురాలని, మరో సోదరి పావని బీఎస్సీ నర్సింగ్ చదువుతోందన్నారు. విన్నారు కదా.. ఆ కుటుంబానికి మీరే చేయూతనివ్వాలని మార్గదర్శకుడైన కాశీవిశ్వనాథరాజును చంద్రబాబు అడగ్గా నవ్యశ్రీతోపాటు పావని చదువుకు సహకరిస్తామని, ఇతరత్రా అవసరాలుంటే వారితో చర్చిస్తామన్నారు. తక్షణం ఏదైనా చేస్తారా అంటూ ముఖ్యమంత్రి అడగ్గా ఆగ్రోస్‌లో తమ సంస్థ ద్వారా నవ్యశ్రీకి ఉద్యోగం ఇస్తానని హామీ ఇచ్చారు. దీనిపై చంద్రబాబు స్పందిస్తూ ఈ కుటుంబాన్ని నా చేతుల మీదుగా మీకు అప్పగిస్తున్నానని, పావనికి వీజీ (నర్సింగ్) చేయించి ఆమెకు కూడా ఉపాధి కల్పించాలని సూచించారు. విశ్వనాథరాజు మాట్లాడుతూ ఇప్పటి వరకు పీ3 అంటే విన్నామని, మీ విజన్‌తో ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పీ4 సంకల్పం అభినందనీయమని పేర్కొన్నారు.

విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం కొవ్వూరు నియోజకవర్గంలో పర్యటించారు. తొలుత తాళ్లపూడి మండలం మలకపల్లిని సందర్శించి దివ్యాంగురాలైన కమమాటి పోసినాబాయికి చర్యకురాలికి పింఛను అందించారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని బంగారు కుటుంబం లబ్ధిదారులు, మార్గదర్శకులతో మాట్లాడారు. బాగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదిగి బంగారు కుటుంబం మార్గదర్శకులుగా మారాలని లబ్ధిదారులకు సూచించారు. నియోజకవర్గంలోని నెలకొన్ని సమస్యలను ఎమ్మెల్యే వివరించగా విని సానుకూలంగా స్పందించారు. కొవ్వూరు మండలం పరిధి కాపవరంలోని ఎంఎస్ గోదావరి ప్రాంగణంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని దిశానిర్దేశం చేశారు.

– ఈనాడు డిజిటల్, రాజమహేంద్రవరం

– న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం, తాళ్లపూడి, గోపాలపురం

ఉన్నతస్థాయికెళతా.. అండగా నిలుస్తా..

ముఖ్యమంత్రి చూపించిన ప్రేమాభిమానాలతో ఉద్యోగానికి గురయ్యా. కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకుంటా. మార్గదర్శకురాలిగా మారి నా లాంటి బంగారు కుటుంబాలను ఆదుకుంటాను. నా కుటుంబానికి అండగా నిలుస్తాను.

– నవ్యశ్రీ, బంగారు కుటుంబం లబ్ధిదారు



రాజధాని నిర్మాణానికి రూ. లక్ష విరాళం అందిస్తున్న తాటిపూడికి చెందిన నామ కొండలరావు

కొవ్వూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాంతీయ ఆసుపత్రి స్థాయికి పెంచాలని, జిల్లా ఆసుపత్రి చేయడానికి తగ్గ సౌకర్యాలు ఇక్కడ ఉన్నాయని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన పలు సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గ పరిధిలో ఆరు అయిదు ఎత్తిపోతల పథకాలతో అన్నదాతలకు ఎంతో మేలు కలిగింది.

కనికరించండి.. కష్టాలు తీర్చండి..

వైకాపా పాలనలో వీటిని పూర్తిగా నిర్వీర్యపరిచారన్నారు. పట్టణంలోని మోటార్లు, బోర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు పాడై ఆయకట్టుకు నీరందడం లేదన్నారు. వీటిని వినియోగంలోకి తెచ్చేందుకు సహకరించాలని కోరారు. కొవ్వూరులో 2019లో ఏర్పాటైన ప్రత్యేక డిగ్రీ కళాశాలను ఇంటర్ కళాశాలలో నడుపుతున్నారని, నూతన భవన నిర్మాణానికి నిధులివ్వాలన్నారు. కొవ్వూరు, పోలవరం, గోపాలపురం నియోజకవర్గాల పరిధిలోని విద్యార్థుల కల నెరవేర్చాలన్నారు. అంబేడ్కర్ ఆలోచన విధానంలో భాగంగా మాల, మాదిగ, రెల్లి కులాలకు ఉన్న ఉప కులాల సమస్యలు పరిష్కరించాలన్నారు. వీటిపైముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందించారు.

పింఛను పెంపునకు ఆదేశం

మలకపల్లిలో పింఛనుదారుడు పోసినాబాయి ఇంటికి వెళ్లి ముచ్చటించి తిరిగి ప్రజావేదికకు వెళ్తున్న క్రమంలో చంద్రబాబు ఓ ఇంటి వద్ద ఆగారు. పక్షవాతంతో మంచానపడి మిత్రమైన కోడి కుమారి దీన పరిస్థితిని ఆమె కుమారుడు సునీల్ చంద్రబాబుకు వివరించారు. ప్రతి నెలా ఆమె మందులకు రూ.12 వేలు అవుతోందని, వచ్చే పింఛను రూ.6 వేలు సరిపోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి పింఛను రూ.15 వేలు చొప్పున అందజేయాలని కలెక్టర్ ప్రశాంతిని ఆదేశించారు. కార్యక్రమం అనంతరం అధికారులు మీ ఇంటికి వచ్చి పూర్తిస్థాయిలో సమస్యను పరిష్కరిస్తారని బాధితురాలి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

పక్షవాతంతో బాధపడుతున్న కోడి కుమారి

పేదరిక నిర్మూలనపై ప్రత్యేక శ్రద్ధ

కొవ్వూరు పట్టణం, తాళ్లపూడి, గోపాలపురం, న్యూస్‌టుడే– ఈనాడు డిజిటల్, రాజమహేంద్రవరం : దేశంలో ఎక్కడా లేని విధంగా పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. తాళ్లపూడి మండలం మలకపల్లిలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్న ప్రజావేదిక కార్యక్రమంలో ఆమె ప్రారంభోపన్యాసం చేశారు. కొవ్వూరు నియోజకవర్గ పరిధిలో 30,569 మందికి రూ.13.29 కోట్లు, తాళ్లపూడి మండలంలో రూ.3.25 కోట్లు, మలకపల్లి గ్రామంలో 783 మందికి రూ.33.12 లక్షలు ప్రతి నెలా పింఛన్ల కింద అందుతోందన్నారు. పేదల అభ్యున్నతికి పాటుపడుతుతూ బంగారు కుటుంబాలుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. సూపర్ సిక్స్ పథకం ద్వారా ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. వైకాపా హయాంలో ధాన్యం అమ్మిన సొమ్ము కోసం అయిదారు నెలల ఎదురుచూడాల్సి వచ్చేదని, కూటమి పాలనలో నచ్చిన మిల్లులో ధాన్యం అమ్ముకుని 5 గంటల వ్యవధిలో నగదు జమ అవుతోందన్నారు. గతేడాది పంట నష్టపోయిన నియోజకవర్గంలోని 1400 మంది రైతులకు రూ.1.52 కోట్లు ఇటీవలే అందించన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు, మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు, రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ, మాజీ సర్పంచి మద్దిపాటి ప్రకాశం, మద్దిపాటి రామారావు, మద్దిపట్ల శివరామకృష్ణ, జేసీ ఎస్.చినరాముడు, ఆర్డీవో రాణి సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

దప్పు వాయిస్తున్న సీఎం చంద్రబాబు, పక్కన జనసేన ఇన్‌ఛార్జి టీవీ రామారావు

www.JANAKULA.IN

మలుపు ప్రమాదాలకు పిలుపు

దేవరపల్లిలో పల్లంట్ల వెళ్లే రహదారిలో పోలవరం కుడి కాలువ సమీపంలో ఉన్న మలుపులో గుంతలతో ప్రయాణికులు ఇక్కట్ల పాలవుతున్నారు. వర్షం నీరు చేరి బురదమయం కావడంతో రాత్రి వేళల్లో వాహనాలు జారిపోయి ప్రమాదాలు జరుగుతున్నాయి. దేవరపల్లి నుంచి నిడదవోలు వెళ్లడానికి దగ్గర మార్గం కావడంతో రైతులు, వ్యాపారులు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. రహదారి దుస్థితిపై ర.భ. శాఖ అధికారులకు అనేకసార్లు విన్నవించినా స్పందన లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఇన్‌ఛార్జి ఎంపీడీవో రాజారావును సంప్రదించగా, పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

అదుపు తప్పితే అంతే..

ఉండ్రాజవరం మండలంలోని తీపర్రు, తాడిపర్రు ప్రాంతంలో ప్రధాన కాలువకు ఇరువైపులా నిర్మించిన రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. రాత్రి వేళల్లో వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ వంతెన మీదుగా నిడదవోలు, రాజమహేంద్రవరం వైపు నిత్యం ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రాధాన్యతను గుర్తించి రక్షణ గోడలకు మరమ్మతులు చేయించాలని పరిసర గ్రామాల ప్రజలు అధికారులకు కోరుతున్నారు. పరిశీలించి సమస్య పరిష్కరిస్తామని ఇరిగేషన్ ఏఈ మురళి తెలిపారు. – న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

నీరు నిలిచిపోయి అవస్థలు

పెరవలి మండలం ఖండవల్లి శివారు లంక మాలపల్లిలో సిమెంటు రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. దీని వల్ల వాహనాలు జారి ప్రమాదాలు జరుగుతున్నాయని చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని పెద్దవీధి 14వ వార్డు స్థానికులు వాపోతున్నారు. దీనిపై పంచాయతీ విస్తరణాధికారి వెంకటరమణను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే పెరవలి

రోడ్డంతా గుంతలు

పెరవలి మండలంలో నడుపల్లి-కానూరు రహదారి పెద్దపెద్ద గుంతలతో అధ్వానంగా తయారయ్యింది. నిడదవోలు-నరసాపురం రోడ్డులో కల్వర్టు నిర్మాణం చేపట్టడంతో బస్సులు, వాహనాల రాకపోకలను నడుపల్లి-కానూరు మీదుగా మళ్లించారు. అంతంతమాత్రంగా ఉండే ఈ రహదారిపై అధిక సంఖ్యలో భారీ వాహనాలు తిరగడంతో దుస్థితికి చేరింది. వర్షం పడటంతో రోడ్డంతా బురదమయంగా తయారై రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కనీసం గోతులైనా పూడ్చాలని వాహన చోదకులు కోరుతున్నారు. ఈ విషయంపై పీఆర్ డీఈ కరుటూరి రామ్మోహనరావును వివరణ కోరగా, సిమెంట్ రహదారి, కల్వర్టు నిర్మాణానికి నాబార్డు నిధులు రూ.2 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. త్వరలో నిర్మాణం చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, పెరవలి

ఆరోగ్య, జీవిత బీమాలపై జీఎస్టీ వద్దు

దేవీచౌక్, న్యూస్‌టుడే: అఖిల భారతీయ బీమా ఉద్యోగుల సంఘం ఆవిష్కరణ దినోత్సవం రాజమహేంద్రవరం మోరంపూడి సమీపంలోని ఎల్ఐసీ డివిజనల్ కార్యాలయం వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు మాథ్యూస్ యూనియన్ పతాకం ఆవిష్కరించారు. యూనియన్ ప్రారంభించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్లాటినమ్ జూబ్లీ లోగో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి కోదండరామ్ మాట్లాడుతూ ప్లాటినమ్ జూబ్లీ వేడుకలు సంవత్సరంపాటు కొనసాగుతాయని తెలిపారు. ఎల్ఐసీ ప్రభుత్వ రంగంలో ఉండటం వల్ల ప్రజల సొమ్ముకు భద్రత కల్పించడంతోపాటు పాలసీదారులు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తూ సంస్థ సేవలు అందిస్తోందన్నారు. అనంతరం దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ప్రజలకు భారంగా మారిన ఆరోగ్య, జీవిత బీమాలపై జీఎస్టీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గన్నెయ్య, రమేష్‌బాబు, విశ్వనాథ్, జి.శ్రీనివాస్, జి.వి.అప్పారావు, శిరీష, రవికుమార్, ఎస్.ఎన్.రాజు తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు రైతు మృతి

చాగల్లు: చాగల్లు మండలం నందిగంపాడుకు చెందిన సత్యనారాయణ(51) అనే రైతు మంగళవారం ఉదయం పొలంలో గడ్డి కోస్తుండగా పాము కాటేసింది. చికిత్స నిమిత్తం ఆయనను స్థానికులు చాగల్లులోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. సత్యనారాయణ మృతితో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ద్విచక్రవాహనం అదుపు తప్పి తీవ్ర గాయాలు

నల్లజర్ల, న్యూస్‌టుడే: అచ్చన్నపాలెం జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం ద్విచక్రవాహనం అదుపుతప్పడంతో ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరొకరు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అనంతపల్లి గ్రామానికి చెందిన కంబాల సత్తిబాబు వృత్తి రీత్యా తాపీ పని చేస్తుంటాడు. ఈ క్రమంలో పని ముగించుకుని తమ స్వగ్రామానికి వేరొకరిని తన ద్విచక్రవాహనంపై వెనుక ఎక్కించుకుని వస్తుండగా ఈ సంఘటన జరిగిందని తెలిపారు. తీవ్ర గాయాలైన సత్తిబాబును అంబులెన్సులో తాడేపల్లిగూడెంలోని ఓ ఆసుపత్రిలో చేర్చారు. ఈ ప్రమాదంపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని నల్లజర్ల పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి..

చాగల్లు, న్యూస్‌టుడే: చాగల్లు సాయిబాబా గుడి సమీపంలో మంగళవారం మధ్యాహ్నం వ్యాను, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు గాయపడ్డారు. వారికి 108 వాహనంలో నిడదవోలులోని ఆసుపత్రికి తరలించారన్నారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం

నిడదవోలు, నల్లజర్ల,ఉండ్రాజవరం, దేవరపల్లి, న్యూస్‌టుడే: నిడదవోలులో వివిధ క్లబ్‌ల సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ వైద్యుడు బూరుగుపల్లి అప్పారావు, పిల్లల వైద్య నిపుణులు ప్రభాకరరావు, పీఎంపీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఫయాజ్ అన్సారీ, డాక్టర్ వినీల్, తదితరులను సత్కరించారు. ● నల్లజర్లలో ఏళ్లుగా వైద్య సేవలు అందిస్తున్న వెంకటపతి దంపతులను పీఎంపీ మండలశాఖ తరపున, పార్డ్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ తరపున నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి ప్రధాన వైద్యాధికారి గంగాధరరావును సత్కరించారు. ● ఉండ్రాజవరంలో వైద్యులను ఘనంగా సత్కరించారు. ● దేవరపల్లిలోని కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్యుడు సుమంత్, మంగారావును సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

సీనియర్ వైద్యుడు బూరుగుపల్లి అప్పారావును సత్కరిస్తున్న రోటరీ సభ్యులు

ఏటీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఆందోళన

వి.ఎల్.పురం: రవాణా వ్యవస్థ మనుగడకు, కార్మికుల భద్రతకు ముప్పుగా మారిన ఆటోమేటిక్ టెస్టింగ్ సిస్టం(ఏటీఎస్) విధానాన్ని ఉపసంహరించాలని ఏపీ ట్యాక్సీ ఓనర్స్, డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. రవాణా వాహనాల సామర్థ్యాన్ని(ఫిట్‌నెస్) పరీక్షించేందుకు ఏటీఎస్‌ను అమలులోకి తేవడంతోపాటు దాని నిర్వహణ ప్రైవేటు సంస్థకు అప్పగించడంపై రాజమహేంద్రవరం జిల్లా రవాణా కార్యాలయం వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయ ఏవో ఎం.సత్తిబాబుకు వినతిపత్రం అందజేశారు.

శ్రీ వేంకటేశ్వర గురుకుల విద్యాలయం

(గౌరీపట్నం, దేవరపల్లి మండలం, ఈస్ట్ గోదావరి జిల్లా)
ప్రభుత్వ గుర్తింపు పొందిన ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల

అర్హత కలిగిన ఉపాధ్యాయులు కావలెను

1. ఇంగ్లీష్ (హైస్కూల్ 10th,9th,8th క్లాసెస్ బోధించుటకు ఇంగ్లీషు టీచరు కావలెను)
2. సంస్కృతం 3. హాస్టల్ వార్డెన్ (Male)

జీతం: అనుభవం మరియు ప్రతిభ ఆధారంగా నిర్ణయించబడును.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:
93987 45258, 94407 73030

భూముల కౌలు హక్కునకు టెండర్-కమ్-బహిరంగ వేలం ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, పెరవలి మండలం, కాకరపర్రు గ్రామం లో వేంచేసి యున్న శ్రీ సీతారామస్వామివారి దేవస్థానము సంపూర్ణ హక్కు భుక్తములో గల ఈ దిగువ గ్రామము తాలూకు దిగువ ఉదహరించిన 3 ప్రతులకు వెరసి మొత్తము య.13.10 సెంట్లకు ది.01-08-2025 నుండి ది.31-07-2028 వరకూ అనగా 3 సం.రాలు కాలమునకు కౌలు హక్కు యిచ్చు నిమిత్తము బహిరంగ వేలం పాట జరుపబడును. ఆంధ్రప్రదేశ్ హిందూ మత దేవదాయ ధర్మదాయ చట్టములోని సెక్షన్ (82) లోని ఉపసెక్షన్ ప్రకారం మరియు ఆంధ్ర ప్రదేశ్‌ప్రభుత్వము జీ.ఓ. ఎమ్.ఎస్.నెం.379. తేది.11-03-2003 ప్రకారం జారీ చేయబడిన నిబంధనలను అనుసరించి సదరు భూమిని కౌలు హక్కునకు శ్రీస్వామివారి ఆలయము వద్ద దేవదాయ ధర్మదాయశాఖ, తణుకు అధికారుల వారి సమక్షములో టెండర్-కం-బహిరంగ వేలం పాట జరుపబడును. ది.21-07-2025 సోమవారం ఉదయం గం.10.00లకు కాకరపర్రు గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతారామస్వామివారి దేవస్థానము వద్ద ఈ క్రింది భూములను కౌలుకు బహిరంగ వేలంపాట పెట్టబడును.

వ. నెం	భూమి యున్న గ్రామము	రి.స.నెంబరు	భూమి విస్తీర్ణం య సెంట్లు	పాట ధరావత్తు
1	కాకరపర్రు	33/1	4.57	22000/-
2	కాకరపర్రు	3/14	8.28	41000/-
3	కాకరపర్రు	11/14	0.25	1500/-

పాట షరతులు

1. వేలం హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ, వారి ఉత్తర్వులకు లోబడి ఈ వేలం ధాన్యం బస్తాల రూపంలో కాకుండా నగదు రూపంలో పాడుకొనవలెను.
2. పాటలో పాల్గొనదలచిన పాటకు ముందుగా పైన తెలియ జేసిన ప్రకారము ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవలెను. హెచ్చు పాటదారుని ధరావతు తప్ప మిగిలిన పాట దారులు ధరావతులు బహిరంగ వేలం పూర్తి అయిన పిదప వాపసు ఇవ్వబడును. హెచ్చు పాట దారుని ధరావతు కౌలు కాల పరిమితి పూర్తి అయిన పిదప ముదరా చూచుకొనబడును. దానికి వడ్డీ ఇవ్వబడదు.
3. హెచ్చు పాటదారుడు పాట సొమ్ములో అనగా ఒక సంవత్సరము సొమ్మును అడ్వాన్సుగా చెల్లించే నిర్ణయము.
4. ప్రతి పాట దారుడు తనకు గల స్థిరాస్తి వివరములు తెలుపు సాల్వేన్సీ సర్టిఫికేట్, సదరు ఆస్తికి సంబంధించిన దస్తావేజులు తీసుకొని వచ్చి పాటకు ముందు అధికారులకు దాఖలుపరచవలెను లేని ఎడల పాటలో పాల్గొనుటకు అర్హులు కారు.
5. డిపార్ట్‌మెంట్ అధికారులు కౌలుహక్కు ఖాయపర్చినట్లు తెలియపరచిన వారం దినములలో అంగీకరించిన పాటదారు తన స్వంత ఖర్చున స్టాంపులు తెచ్చి కార్యనిర్వహణాధికారి వారు ఇచ్చు మూసాయిదా ప్రకారం కౌలు కదపా రెజిష్టరు చేయించి ఇవ్వవలసి యుండును. కౌలు సదరు రిజిష్టరు చేయనిదే అంగీకరించిన పాటదారులకు కాలు భూమిలో ప్రవేశించుటకు ఎట్టి అధికారము ఉండదు.
6. దేవస్థానమునకు ఏ విధమైన బకాయిలు ఉన్న వారు కానీ, లావాదేవీలు ఉన్న వారు కానీ పాటలో పాల్గొనరాదు.
7. ఏ కారణము తెలుపకయే వేలం పాట రద్దు చేయుటకు గానీ, వాయిదా వేయుటకు గాని, కార్యనిర్వహణాధికారి వారికి అధికారము కలదు.
8. మిగిలిన పాట షరతులు, వివరములు, దేవస్థానము ఆఫీసు పనిచేయు వేళలో కార్యనిర్వహణాధికారి వారిని అడిగి తెలుసుకొనవలెను. పాటకు ముందు పూర్తి షరతులు పాటదారులందరికీ చదివి వినిపించబడును.

గ్రామం కాకరపర్రు
తేది: 01.07.2025
ఫోన్: 8639468448

ఇట్లు
కార్యనిర్వహణాధికారి
శ్రీ సీతా రామ స్వామి వారి దేవస్థానము, కాకరపర్రు (గ్రా), పెరవలి (మం), తూ.గో. జిల్లా

కంద ధర పతనంతో రైతుల ఆందోళన

పెరవలి, న్యూస్‌టుడే: కంద ధర పతనం అవడంతో రైతులు నష్టాల్లో కూరుకుపోయారు. ఈ కంద సాగు రైతులు జిల్లాతో పాటు, కోనసీమ జిల్లాలో కూడా దీనిని సాగుచేస్తున్నారు. జిల్లాలో నిడదవోలు, కొవ్వూరు నియోజకవర్గాలలో 4వేల ఎకరాల విస్తీర్ణంలో రైతులు సాగు చేశారు. గత సంవత్సరం పుట్టి (250 కేజీలు)ధర రూ.12వేలు పలకగా నేడు అది కాస్త దిగ జారి రూ.7వేలుకు పడిపోయింది. దీంతో కందరైతులు నష్టాల్లో కూరుకుపోయారు. పెరవలి మండలంలో లంకలను ఆధారంగా చేసుకుని కౌలురైతులు ఎక్కువగా కందను సాగు చేస్తున్నారు. మండలంలోని అన్నవరప్పాడు, మల్లేశ్వరం, ఖండవల్లి, తీపర్రు, ముక్కామల, కాకరపర్రు, కానూరు, ఉసులుమర్రు గ్రామాలలోని రైతులు దీనిని సాగుచేస్తున్నారు.

పెరవలి మండలం అన్నవరప్పాడులో తవ్వుతున్న కంద

ఎకరానికి 60 నుంచి 80పుట్టెలు దిగుబడి

కంద సాగు ఎకరానికి 60 నుంచి 80 పుట్టెల వరకు పండుతుంది. ఈపంట గోదావరి తీరం లంకల్లోనూ, కొబ్బరి తదితర వాటిలో అంతరపంటగా ఎక్కువగా కౌలురైతులు సాగు చేస్తున్నారు. విత్తనం నాటడానికి పెట్టిన పెట్టుబడులు రూ.11వేలు కూడా రాలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పెట్టుబడులు దక్కని పరిస్థితి

నేను కౌలుకు రెండెకరాలు చేస్తున్నాను. దీనిలో ఎకరం పొలంలో కంద చేను వేశాను. దీనికి రూ. లక్ష వరకు పెట్టుబడి పెట్టాను. ప్రస్తుతం ఆ పెట్టుబడులు కూడా రాని పరిస్థితి. ఇక కౌలు ఎలా చెల్లించాలో తెలియని స్థితి. ఇలా ఉంటే ఇక కందసాగు చేయాల్సిన పనుండదు.

-రామారావు, ఖండవల్లి, పెరవలి మండలం

రూ.7 వేలకు పడిపోయిన ధర

ధర గత రెండు నెలల కిందట రూ.12వేలు ఉండేది. అది కాస్త రూ.7వేలుకు పడిపోయింది. ఇక్కడ పండించిన పంటను వాహనాలలో మద్రాసు, ఢిల్లీ తదితర పట్టణాలకు తరలిస్తుంటాం. ఇతర రాష్ట్రాల్లో దిగుబడి ఎక్కువగా ఉండటంతో దీని ధర ఇక్కడ పడిపోయింది.

- ఆనందం గణపతి, కంద వ్యాపారి, ఖండవల్లి, పెరవలి మండలం.

(c) eenadu

నూజివీడులోనే పీయూసీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లకు చెందిన పీయూసీ తరగతులను నూజివీడులోనే నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఇక్కడి క్యాంపస్‌లో వసతి గృహాలు, తరగతి గదులను సిద్ధం చేయాలని ఆదేశించారు. గతంలో ఇక్కడ ఉన్న శ్రీకాకుళం ఇంజినీరింగ్ విభాగాన్ని శ్రీకాకుళం క్యాంపస్‌కు తరలించేందుకు నిర్ణయించారు. 2, 3 తేదీల్లో శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు, 4, 5 తేదీల్లో ఒంగోలు క్యాంపస్ విద్యార్థుల ప్రవేశాలు నూజివీడులోనే నిర్వహిస్తారు. గైర్హాజరైన విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని రెండో కౌన్సెలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే జులై 14 నుంచి తరగతులు ప్రారంభిస్తామని రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ ప్రకటించారు.

బంగారు భవితే లక్ష్యంగా సుపరిపాలన: మంత్రి

లబ్ధిదారులకు పింఛను సొమ్ము అందజేస్తున్న పార్థసారథి

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలకు బంగారు భవితే లక్ష్యంగా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని, రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా కింద 65 లక్షల మందికి ప్రతి నెల రూ.2,712 కోట్లు, జిల్లాలో 2.58 లక్షల మందికి రూ.113 కోట్లు అందిస్తున్నామని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం ఆగిరిపల్లి మండలం చొప్పరమెట్ల, తాడేపల్లి గ్రామాల్లోని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి మంత్రి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేని విధంగా కోట్లాది రూపాయల సామాజిక పింఛన్లు పండగ వాతావరణంలో అందిస్తున్న రాష్ట్రం ఏపీ అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నారని అన్నారు. భూ సమస్యల పరిష్కారానికి జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్లతో ప్రత్యేక పరిష్కార వేదిక నిర్వహిస్తామని, మండలంలోని రహదారులు, డ్రెయినేజీల సమస్యలు త్వరలో పరిష్కరిస్తామని, ఆగిరిపల్లి శోభనాచలుడి ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

గోడపత్రాన్ని విడుదల చేస్తున్న వెట్రిసెల్వి, ఇతర అధికారులు

సారా రహిత జిల్లాగా ఏలూరు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో గుర్తించిన 140 గ్రామాల్లో నాటు సారా తయారీ, విక్రయాలను పూర్తిగా నిరోధించినందున ఏలూరు జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించారు. ఈ సందర్భంగా సంబంధిత గోడపత్రాన్ని మంగళవారం కలెక్టరేట్‌లో విడుదల చేశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలోని ఐదు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో గుర్తించిన 140 గ్రామాల్లో నాటు సారా తయారీని పూర్తిగా నిర్మూలించాలని సంకల్పించి గత నాలుగు నెలల కాలంలో దాన్ని నెరవేర్చినట్లు చెప్పారు. ఈ గ్రామాల్లో ఇకపై నాటు సారా తయారు చేసినా, విక్రయించినా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ ఉప కమిషనర్ బి.శ్రీలత, సహాయ కమిషనర్ ప్రభుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

ప్రజా సమస్యలను ఆలకిస్తున్న ఎంపీ మహేశ్ కుమార్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపడుతున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ తెలిపారు. స్థానిక శాంతినగర్‌లోని ఎంపీ విడిది కార్యాలయంలో మంగళవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రజలు అందజేసిన వినతులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సామాజిక సమస్యల పరిష్కారానికి అవసరమైన నిధుల మంజూరు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు అందజేసిన అర్జీలను పరిష్కరించి ప్రగతి నివేదికలను తనకు సమర్పించాలని అన్నారు.

గనులశాఖ ఇన్‌ఛార్జి ఉప సంచాలకుడిగా కిశోర్ బాబు

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: జిల్లా భూగర్భ గనుల శాఖ ఇన్‌ఛార్జి ఉప సంచాలకుడిగా కిశోర్‌బాబు నియమితులయ్యారు. ఇప్పటి వరకు ఆ స్థానంలో పనిచేసిన రవికుమార్ సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ నేపథ్యంలో ఆశాఖలో అసిస్టెంట్ జియాలజిస్టుగా పనిచేస్తున్న కిశోర్‌బాబుకు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.

సేవలకు సుస్తీ.. వైద్యం నాస్తి

- కీలక విభాగాల్లోనే వైద్యుల్లేరు
- హృద్రోగ విభాగం ఎప్పటికో
- నేడు అభివృద్ధి కమిటీ సమావేశం

ఈనాడు-ఏలూరు: సుదూరాల నుంచి వ్యయ, ప్రయాసలకోర్చి వస్తున్న పేదలకు ఏలూరు ప్రభుత్వ బోధనాసుపత్రిలో అరకొర వైద్యసేవలే అందుతున్నాయి. అసలు కొన్ని విభాగాల్లో వైద్యులే లేరు. ఎంతో ముఖ్యమైన గుండె, నరాల వ్యాధుల విభాగాల ఏర్పాటు ఊసే లేదు. వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, ఔషధాల కొరత వేధిస్తోంది. రోగం నయం చేయించుకోవటానికి వచ్చిన వారికి ఆసుపత్రిలో ఆహ్లాదకరమైన వాతావరణమే లేదు. ఎక్కడ చూసినా పారిశుద్ధ్యం లోపిస్తోంది. కొన్ని మందులు లేక అంతిమంగా రోగిపై ఆర్థిక భారం పడుతోంది. తల తిరగుడు నివారణ మందులతో పాటు పలు ఇంజెక్షన్లు లేవు. బుధవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరగనుంది. ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ తదితరులు హాజరయ్యే ఈ సమావేశంలో ఆసుపత్రిలో సమస్యలు లేకుండా చేయటానికి ఏం నిర్ణయాలు తీసుకుంటారో చూడాలి.

ప్రాథమిక చికిత్స చేసి పంపేయడమే.. వైద్యులు, పారామెడికల్ సిబ్బంది లేకుండా మెరుగైన వైద్యసేవలు ఎలా ఆశించగలమో ఉన్నతాధికారులే ప్రశ్నించుకోవాలి. రహదారి ప్రమాదాల్లో చిక్కుకున్న వారికి ఇక్కడ తాత్కాలికంగా ప్రాథమిక చికిత్సలు చేసి విజయవాడ, గుంటూరు జీజీహెచ్‌కు, ఎయిమ్స్‌కు రిఫర్ చేస్తున్నారు. ప్రసూతి విభాగం పూర్తిగా గాడి తప్పింది. ఇక్కడకు సేవలకు వచ్చినవారిని చాలా వరకు రిఫరల్ పంపుతున్నారు. తల తిరగటం, కాళ్లు చచ్చుబడటం తదితర నరాల సంబంధిత వ్యాధులతో నిత్యం సగటున 70-80 మంది ఓపీకి వస్తుంటే వారికి జనరల్ మెడిసిన్, న్యూరోసర్జన్లు మాత్రమే చూస్తున్నారు. న్యూరాలజీ విభాగ ఏర్పాటును విస్మరించారు.

సిబ్బంది ఏరీ?

- న్యూరో సర్జరీలో ఇద్దరు వైద్యులు ఉండగా రెండుమాసాల క్రితం ఒకరు కాకినాడకు బదిలీపై వెళ్లిపోయారు. ఒకరితోనే ఆ విభాగం నెట్టుకొస్తోంది.
- కీలకమైన జనరల్ మెడిసిన్‌లో ప్రొఫెసర్, అసోసియేట్, అసిస్టెంట్, ఎస్ఆర్‌లు అంతా కలిపి 15 మంది ఉండాలి. నలుగురే ఉన్నారు.
- ఎముకలు-కీళ్ల విభాగంలో ఐదుగురికి ఇద్దరే పనిచేస్తున్నారు.
- రోగులకు సేవలు చేసేవారిలో సీనియర్ రెసిడెంట్లు చాలా కీలకం. ఈ ఖాళీలు 70 దాకా ఉన్నాయి.
- ఎమర్జెన్సీ, ట్రామా కేర్ విభాగాల్లోనే చాలా వరకు స్టాఫ్‌నర్సుల కొరత ఉంది. అన్ని విభాగాల్లో కలిపి 100 మంది నర్సులు ఉండాలి. కానీ 20కు పైగా ఖాళీలు ఉన్నాయి.
- అంకాలజీ, నెఫ్రాలజీ, న్యూరో, హృద్రోగ విభాగాలు ఏర్పాటు చేసి రోగులకు సేవాలోపం లేకుండా చూడాలి.

తొలి అడుగు.. మేలి మలుపు

నేటి నుంచి ఇంటింటికీ తెదేపా శ్రేణులు

ఈనాడు-ఏలూరు: నెల రోజుల పాటు 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహణకు తెదేపా శ్రేణులు సిద్ధమయ్యాయి. బుధవారం నుంచి జిల్లాలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహణకు జిల్లా పార్టీ యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. దీనికి అవసరమైన యాప్, కరపత్రాలను ఇప్పటికే పార్టీ ముద్రించి పంపింది. వాటిని తీసుకుని ఇంటింటికీ వెళ్లి ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయనున్నారు. ప్రతి నియోజకవర్గంలో పార్టీకి క్లస్టర్, బూత్, గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలతోపాటు కుటుంబ సాధికార సారథులు(కేఎస్ఎస్) ఉంటారు. వీరంతా నెల పాటు జనంలో తిరగాల్సిందేనని ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను తెలియజేసి ఆ వివరాలను యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందని తెదేపా జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు తెలిపారు.

ఊరూరా వెళ్లి వివరించి.. ప్రభుత్వం ఏడాదిలో సాధించిన విజయాలతో పాటు వైకాపా కుట్ర రాజకీయాలు ఆ పార్టీ రాష్ట్రాభివృద్ధిని ఎలా నిర్వీర్యం చేసింది ప్రజలకు తెలియజేస్తారు. నేరుగా గ్రామాలకు వెళ్లి ప్రజల ముంగిట కూటమి పాలనకు.. వైకాపా విధ్వంస పాలనకు ఉన్న తేడాను సోదాహరణంగా వివరించటానికి నాడు-నేడు చిత్రాలతో ప్రజల ముంగిట ఉంచేలా పెద్దఎత్తున మెటీరియల్‌ను రాష్ట్ర పార్టీ నుంచి సేకరించుకున్నారు. కార్యక్రమంలో కచ్చితంగా పార్టీ ఎమ్మెల్యేలు ఉన్న చోట వారే చొరవ తీసుకుని మిగిలిన శ్రేణులతో కలిసి వెళ్లాలని ఇటీవల జరిగిన పార్టీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ప్రజలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు దగ్గరయ్యేందుకు ఇదో మార్గమని సూచించారు. జనసేన ఎమ్మెల్యేలు ఉన్న చోట పార్టీ ఇన్‌ఛార్జుల సారథ్యంలో ఈ కార్యక్రమం జరుగుతుంది.

అక్కడికక్కడే స్పష్టత.. గ్రామాలకు పార్టీ యంత్రాంగం వెళ్లినప్పుడు పింఛన్లు, రేషన్‌కార్డులు, రుణాలు ఇంకేమైనా సమస్యలు ప్రజలు చెబితే వాటిపై వెంటనే ఎమ్మెల్యేలు స్పందించి ఆయా సమస్యలకు అప్పటికప్పుడే అధికారులను పిలిచి వాటిపై స్పష్టత ఇప్పిస్తారు. అవసరమైతే యంత్రాంగంతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి హామీని పొందేలా కార్యక్రమం ఉంటుందని జిల్లా పార్టీ అధ్యక్షుడు గన్ని తెలిపారు.

ప్రశాంతంగా రెండో రోజు కౌన్సెలింగ్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీలో అడ్మిషన్ల ప్రక్రియ రెండో రోజు ప్రశాంతంగా సాగింది. ట్రిపుల్ ఐటీ రిజిస్ట్రార్ ఆచార్య సంద్ర అమరేంద్రకుమార్ పర్యవేక్షణలో ట్రిపుల్ ఐటీ ఉద్యోగులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. మొత్తం 555 మందిని ప్రవేశాలకు హాజరవ్వాలని అధికారులు విద్యార్థులకు లేఖలను పంపారు. అడ్మిషన్లు పొందిన వారి సంఖ్య 434 కాగా.. వారిలో బాలురు 134, బాలికలు 300 మంది ఉన్నారు. గైర్హాజరైన వారందరికి మరోసారి అవకాశం కల్పిస్తామని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ పేర్కొన్నారు.

రైతేరాజు
మిశ్రమ సాగుతో మంచి ఆదాయం 6లో
అరటిలో పోషక లోపాలతో జాగ్రత్త అవసరం

3న ప్రైవేటు పాఠశాలల బంద్‌కు పిలుపు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ప్రైవేటు విద్యా సంస్థల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం జులై 3వ తేదీన ప్రైవేటు పాఠశాలల బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు ఏపీ ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంబీఎస్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని రోజులుగా విద్యా హక్కు చట్టంపై ప్రభుత్వం, అధికారులు ఇస్తున్న తాకీదులను పరిశీలిస్తే ఆ చట్టం సక్రమంగా అమలు కాక పోవడానికి కారణం ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలే అన్నట్లుగా ఉంటోందన్నారు. యాజమాన్యాలకు ప్రభుత్వం ఇవ్వాల్సిన బకాయిలను ఇవ్వకుండా ఈ విధంగా ప్రచారం చేయడం బాధాకరమని అన్నారు. ఇటువంటి చర్యలను నిరసిస్తూ అపుస్మా ఆధ్వర్యంలో జులై 3వ తేదీన ప్రైవేటు పాఠశాలల బంద్ పాటించాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనికి ముందుగా 2వ తేదీన శాంతియుత ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

నేత్రపర్వం.. జగన్నాథుని రథోత్సవం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం(ఇస్కాన్) ఏలూరు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మూడో రోజు జగన్నాథస్వామి రథయాత్ర నగరంలో నేత్రపర్వంగా కొనసాగింది. ముఖ్య అతిథిగా హాజరైన త్రిదండి సుఖదేవ్ గోస్వామి మహారాజ్, ఎల్.ఎల్.పరాయణ్ దాస్, నిత్యముక్తాదాస్, బాలాజీ ప్రభు, తిరుపాణియం శ్రీనివాస్ పెరుమాల్ రథోత్సవాన్ని ప్రారంభించారు. యాత్రలో సాంస్కృతిక కళా బృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భక్తులు స్వామివారి రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు. రామకోటి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై స్వామివార్లను కొలువుదీర్చి కథా ప్రవచనం, మహా హారతి, పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమాల్లో ఏలూరు ఇస్కాన్ మందిర అధ్యక్షులు రాధావల్లభ దాస్, రూపమయి కిశోర్ దాస్ ప్రభు ఇస్కాన్ ప్రతినిధులు, నగర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


108 రకాల పిండి వంటలతో జగన్నాథునికి నివేదన

www.JANAKULA.IN

పట్టించుకుంటేనే.. స్వర్గసీమ!

అధ్వానంగా పోలవరం కుడి కాలువ నిర్వహణ

వంగూరు వద్ద గండి ★ లక్ష్మీపురం గట్టు పొడవునా పెరిగిన కంప చెట్లు

పెదవేగి, పెదపాడు, న్యూస్‌టుడే: కృష్ణా, గోదావరి నదులు అనుసంధానం చేసే పట్టిసీమపై పోలవరం ప్రాజెక్టు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇందుకు కుడి కాలువ తీరే నిదర్శనం. దెందులూరు నియోజకవర్గంలోని పలు చోట్ల కాలువ గండ్లు పడి, చప్టాలు విరిగి, లాకులు తుప్పు పట్టి దర్శనమిస్తున్నాయి. లాకులకు కనీసం గ్రీజు వేసిన దాఖలాల్లేవు. కాలువ వైపు వాల్వ్‌లు, లాకులు, పైవంతెనల వద్ద పిచ్చిమొక్కలు, కంపచెట్లు ఏపుగా పెరిగిపోయాయి.

ఖరీఫ్ ప్రారంభమైనా.. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై పక్షం దాటినా.. కుడి కాలువ మరమ్మతులు చేపట్టకపోవడంపై అన్నదాతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'తుప్పు పట్టిన గేట్లకు మరమ్మతులు, గ్రీజు పెట్టించేందుకు చర్యలు తీసుకుంటాం. కంపచెట్ల తొలగింపు, చప్టాల బాగుకు టెండర్లు పిలిచాం. ఎవరూ ముందుకు రాలేదు. మళ్లీ టెండర్లు పిలుస్తాం' అని పోలవరం కుడి కాలువ పెదవేగి ఏఈ రవికుమార్ తెలిపారు.

రెవెన్యూ సిబ్బందికి ఉద్యోగోన్నతి

నరసాపురం, న్యూస్‌టుడే: రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న పలువురు సిబ్బందికి ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఏలూరు కలెక్టర్ వెట్రిసెల్వి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సీనియర్ అసిస్టెంట్లు, రీ సర్వే డీటీలుగా పనిచేస్తున్న 14 మందికి రెగ్యులర్ డీటీలుగా, సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న 15 మందికి రీ సర్వే డీటీలుగా ఉద్యోగోన్నతి కల్పించి పశ్చిమ గోదావరి, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాలకు కేటాయించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు వీరిని మండల కార్యాలయాల్లో నియమించాల్సి ఉంది.

ఆయిల్‌పామ్ రైతులు విలవిల

ఆరు నెలల కనిష్ఠానికి ధరల పతనం

కుక్కునూరు, న్యూస్‌టుడే: గత ఆరునెలల కాలంలో ఆయిల్ పామ్ గెలలు కనిష్ఠ ధరకు పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో 1.40 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారు. సుమారు 80- 90 వేల కుటుంబాలకు ఈ పంట జీవనాధారంగా ఉంటోంది. రాష్ట్రంలో ఈ సాగు చేస్తున్న జిల్లాల్లో ఏలూరు ప్రధానమైంది. ఏప్రిల్ నెల వరకూ రూ.20 వేలు పైబడి పలికిన టన్ను ధర, మే నుంచి రూ.18 వేలకు పడిపోయింది.

గత కొన్ని నెలలుగా ఆయిల్ పామ్ గెలల ధరలు టన్నుకు (రూ.లలో) ఇలా..		
నవంబరు	24	20,240
డిసెంబరు	24	20,290
జనవరి	25	20,050
ఫిబ్రవరి		20,727
మార్చి		20,935
ఏప్రిల్		20,123
మే		18,650
జూన్		18,500

ముడి చమురు దిగుమతులపై ఆధారపడి.. గత ఏడాది నవంబరులో కేంద్రం ముడి చమురుపై సుంకం పెంచటంతో ఇతర దేశాల నుంచి దిగుమతులు తగ్గాయి. అప్పటినుంచి ధరలు పెరుగుతూ వచ్చాయి. ఏప్రిల్‌లో సుంకం తగ్గించటంతో పతనమయ్యాయి. గతేడాది జూన్‌లో రూ.13,550 పలికిన టన్ను ధర.. సుంకం పెంచటంతో నవంబరు నాటికి రూ.20,240కు పెరిగింది. అప్పటి నుంచి క్రమంగా పెరుగుతూ వచ్చి ఏప్రిల్ తర్వాత తగ్గుముఖం పట్టాయి. జులైలో మరికొంత తగ్గే అవకాశం ఉన్నట్లు ఆయిల్‌ఫెడ్ వర్గాల అంచనా.

స్థిరీకరణ నిధి అవసరం.. నూనెగింజల పంటల్లో అగ్రభాగాన ఉన్న ఆయిల్‌పామ్ పంటకు ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ పంట ధరను ఆయిల్‌ఫెడ్ నిర్ణయిస్తుంది. ఏటా ఒక ధర నిర్ణయించి, ఆ ఏడాదంతా అదే ధర కొనసాగించాలి. మార్కెట్లో ఆటుపోట్లు తలెత్తినపుడు రైతులు నష్టపోకుండా స్థిరీకరణ నిధి నుంచి చెల్లింపులు జరపాలి.

4న మహా సుదర్శన హోమం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం మావుళ్లమ్మ ఆలయ ప్రాంగణంలో ఈ నెల 4న మహా సుదర్శన హోమం నిర్వహించనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ బి.ఎం.నగేష్ మంగళవారం తెలిపారు. ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరి ఆర్థిక సమస్యలు తొలగాలని కోరుతూ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు సూచన మేరకు తొలిసారిగా హోమం నిర్వహిస్తున్నామన్నారు. అధిక సంఖ్యలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

పట్టణాంధకారం

జంగారెడ్డిగూడెం, చింతలపూడిలలో దీపాలు వెలగక చిమ్మచీకటి

జంగారెడ్డిగూడెం, చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం, చింతలపూడి పట్టణాలు అంధకారంలో మగ్గుతున్నాయి. వెలగని దీపాలను బాగు చేసి వెలిగించకపోవడం ఒక సమస్య అయితే, నిర్లక్ష్యం, సిబ్బంది కొరతతో పట్టించుకోకపోవడం మరో కారణం. దీంతో ఈ రెండు పట్టణాల్లో పలు ప్రధాన వీధులతోపాటు అంతర్గత వీధులు, కాలనీల్లో వీధి దీపాలు వెలగడం లేదు. వాహనాల వెలుగులు, దుకాణాల వెలుగులే దిక్కవుతున్నాయి. రాత్రి 9 దాటితే అంధకారం అలముకుంటోంది.

జంగారెడ్డిగూడెంలో ఇంజినీరింగ్ కార్మికులు రెండు రోజులుగా సమ్మె చేస్తున్నారు. వీరిలో కొందరు దీపాల నిర్వహణ విధులకు గైర్హాజరు అవుతున్నారు. దీంతో దీపాలు ఆన్ చేసేవారు, ఉదయం ఆర్పేవారు లేక పట్టణంలో పలు ప్రాంతాలు చీకట్లోనే మగ్గాయి. సోమ, మంగళవారాల్లో దీపాలు సరిగా వెలగక ఈ పట్టణంలో చీకటి అలముకుంది.

వెలగనవి ఎక్కువే.. జంగారెడ్డిగూడెం పట్టణంలో సుమారు 4వేల దీపాలు ఉండగా సుమారు వెయ్యి వెలగడం లేదు. ఇటీవల ఏలూరు రోడ్డు, అశ్వారావుపేట రోడ్డులో కొత్త కేబుల్ వేయడంతో ఈ రెండు ప్రధాన రహదారులలో సమస్య తొలగింది. కానీ కొవ్వూరు రోడ్డు, బాలికల ఉన్నత పాఠశాల రోడ్డుతో పాటు పలు ప్రాంతాల్లో దీపాలు వెలగడం లేదు. ఇటీవల 350 కొత్తవి కొన్నారు. వీటిని ప్రాథమికంగా వార్డుకు 6 చొప్పున అమరుస్తున్నారు. ఇప్పటికి 9 వార్డుల్లోనే వేశారు. ఇంకా 20 వార్డుల్లో అమర్చాలి. సుమారు 300 దీపాలు వృథాగానే ఉన్నాయి. దీపాల నిర్వహణ విధులకు కొందరు కార్మికులు హాజరవుతున్నారని, అన్ని దీపాలు వెలిగించేందుకు చర్యలు తీసుకుంటామని పురపాలక కమిషనర్ కేవీ రమణ పేర్కొన్నారు.

ఎవరూ పట్టించుకోరే.. చింతలపూడి పట్టణంతోపాటు పలు శివారు ప్రాంతాల్లో పలు దీపాలు వెలగడం లేదు. నగర పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పెద్దగా పట్టించుకోవడం లేదు. వందలాది దీపాలు ఇక్కడ వెలగడం లేదు. అయితే 2,100 వీధి దీపాలు ఉండగా 101 మాత్రమే వెలగడం లేదని అధికారులు చెబుతున్నారు. వెలగని దీపాలను గుర్తించి మరమ్మతులు చేస్తున్నాం, అన్నీ వెలిగిస్తామని నగరపంచాయతీ కమిషనర్ రాంబాబు పేర్కొన్నారు.

గురుకులం పిలుస్తోంది

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని ఎనిమిది గురుకుల పాఠశాలల్లో 5 నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న 424 సీట్లు భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అభ్యర్థులకు ఈ నెల 8న ఉదయం 10 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. దరఖాస్తులను 6వ తేదీలోగా సంబంధిత పాఠశాలలో అందజేయాలన్నారు. నరసాపురంలోని బాలికల పాఠశాలలో 48 సీట్లు, గోపాలపురం బాలికలు-37, ఏలూరు (వంగూరు వద్ద) బాలికలు-52, వేములదీవి (నరసాపురం స్టేషన్‌పేట) మత్స్యకారుల బాలురు-37, పాలకొల్లు (కట్టుకాలువ) బాలురు-119, పెనుగొండ(పోడూరు) బాలురు-63, తాడేపల్లిగూడెం బాలురు-38, కొవ్వూరు (వాడపల్లి) బాలురు పాఠశాలలో 30 సీట్లు ఉన్నాయని చెప్పారు.

నకిలీ దస్తావేజులు తనఖాపెట్టి రూ.లక్షలు కాజేసి 6లో అన్నీ తెలుసుకోండి ఉన్నతంగా చదువుకోండి

సూపర్-50తో ప్రతిభకు ఊతం

తరగతుల ప్రారంభం

విద్యార్థినులకు సూచనలిస్తున్న శిరమయ్య

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లోని పదో తరగతిలో తెలివైన గిరిజన విద్యార్థులను గుర్తించి వారి ప్రతిభకు మరింత పదును పెట్టి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం సూపర్-50 పేరుతో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోంది. గత విద్యా సంవత్సరం పాడేరు ఐటీడీఏ పరిధిలో వీటిని ప్రయోగాత్మకంగా నిర్వహించారు. అక్కడ సత్ఫలితాలు సాధించడంతో ఈ విద్యా సంవత్సరం కేఆర్‌పురం, పార్వతీపురం, సీతంపేట ఐటీడీఏల పరిధుల్లో అధికారులు ఎంపిక చేసిన పాఠశాలల్లోనూ అమలు చేస్తున్నారు. కేఆర్‌పురం ఐటీడీఏ పరిధిలో బాలికలకు కామయ్యకుంట, బాలురకు నూతిరామన్నపాలెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను ఎంపిక చేశారు. ఈ పాఠశాలల్లో 50 మందికి చొప్పున తరగతులు నిర్వహిస్తారు. ఐటీడీఏ వద్ద విద్యార్థులకు పోటీ పరీక్ష నిర్వహించి ఎంపిక చేశారు. వీరికి మంగళవారం తరగతులను ప్రారంభించారు. అవసరమైన సదుపాయాలు కల్పించి పాఠ్యాంశాల్లో ప్రత్యేక బోధన, తర్ఫీదు ఇచ్చి తీర్చిదిద్దుతామని అకడమిక్ మోనటరింగ్ అధికారి కె.శిరమయ్య తెలిపారు.

చేపల రేవుకు చుక్కాని!

నేడు కేంద్ర బృందం పరిశీలన

ఫిష్ ల్యాండింగ్ కేంద్రం నిర్మాణ ప్రాంతం

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలం బియ్యపుతిప్ప వద్ద ఫిష్ ల్యాండింగ్ కేంద్రం (చేపల రేవు) నిర్మాణానికి గ్రహణం వీడనుంది. వైకాపా ప్రభుత్వ హయాంలో నిలిచిన పనుల్ని పూర్తి చేసేందుకు కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ చేసిన కృషి ఫలించింది. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోస్టల్ ఇంజినీరింగ్ ఫర్ ఫిషరీస్ (బెంగళూరు) శాస్త్రవేత్తల బృందం బుధవారం ఈ కేంద్రం నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి ప్రభుత్వానికి నివేదిక అందించనుంది.

అభివృద్ధికి ఊతం.. ఫిష్ ల్యాండింగ్ కేంద్రం ఈ ప్రాంత అభివృద్ధికి ఊతం కానుంది. ఇక్కడ బోట్లను నిలుపుకోవడానికి వీలుగా జెట్టీలు నిర్మిస్తారు. మత్స్య ఉత్పత్తుల విక్రయ కేంద్రం, బోట్లు, వలలకు మరమ్మతులు చేసుకునేందుకు సదుపాయాలు కల్పిస్తారు. పెట్రోలు బంకులు, పలు వ్యాపార సంస్థలు నెలకొల్పే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఈ కేంద్రం నిర్మాణాన్ని పునఃప్రారంభించి వేగంగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టిందని.. దీనిలో భాగంగానే కేంద్ర బృందం పరిశీలనకు వస్తుందని మత్స్యశాఖ సహాయ సంచాలకుడు ఎల్ఎల్ఎన్ రాజు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

గత సర్కారు పాపమే.. గతంలో తెదేపా ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఫిష్ ల్యాండింగ్ కేంద్రం నిర్మాణానికి రూ.18.50 కోట్లు మంజూరు చేయగా అప్పట్లో మంత్రి నారా లోకేశ్ భూమి పూజ చేశారు. తరువాత గుత్తేదారు సుమారు రూ.2 కోట్ల వరకు వెచ్చించి నిర్మాణాలు చేశారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులు నిలిచిపోయాయి. ఇక్కడ ఫిష్ ల్యాండింగ్ సెంటరు కాదు.. మినీ ఫిషింగ్ హార్బరు నిర్మిస్తామంటూ గత ప్రభుత్వంలో మంత్రులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నరసాపురం సభలో ప్రకటించారు. సీఆర్‌జడ్ నిబంధనల ప్రకారం ఫిషింగ్ హార్బరు నిర్మాణానికి పలు కేంద్ర సంస్థల నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంది. ఈ దిశగా ఎలాంటి ప్రయత్నాలు లేకపోవడంతో నిర్మాణానికి ముందడుగు పడలేదు.

(c) eenadu

డీజీపీగా చంద్రశేఖర్ బాధ్యతలు

వీరవాసరం, న్యూస్‌టుడే: కేరళ డీజీపీగా వీరవాసరం గ్రామానికి చెందిన రావాడ ఆజాద్ చంద్రశేఖర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వీరవాసరంలో ఆయన బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు మిఠాయిలు పంచారు.

క్రికెట్ జట్టు ఎంపిక

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సీనియర్ పురుషుల క్రికెట్ జట్టును ఎంపిక చేసినట్లు క్రికెట్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా త్రిసభ్య కమిటీ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. జులై 3 నుంచి 13 వరకు మూలపాడులో నిర్వహించే సెంట్రల్ జోన్ అంతర జిల్లాల క్రికెట్ పోటీల్లో ఈ జట్టు సభ్యులు పాల్గొంటారని అన్నారు. జట్టు కెప్టెన్‌గా బి.మునీశ్వర్మ, వైస్ కెప్టెన్‌గా జీఎస్ స్వామి నాయుడు ఎన్నికైనట్లు వెల్లడించారు. కె.రేవంత్ నాగకుమార్, హరీశ్, ఎం.హర్షవర్ధన్, వి.జశ్వంత్, ఎ.దినేశ్, పి.భువనేశ్వర్, బి.సాయి చరణ్‌తేజ, ఎండీ మెహబూబ్ ఆలీ, ఎ.ప్రేమ్‌చంద్, జి.రుత్విక్, వి.దీపక్‌చంద్, రాకేశ్, బి.జయకృష్ణ సభ్యులుగా ఎంపికైనట్లు తెలియజేశారు.

అన్నీ తెలుసుకోండి ఉన్నతంగా చదువుకోండి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే

ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌కు సమయం ఆసన్నమైంది. సాంకేతిక కళాశాలల్లో ప్రవేశానికి జులై 17 నుంచి కౌన్సెలింగ్ నిర్వహించేలా ప్రభుత్వం షెడ్యూలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఎలాంటి బ్రాంచి ఎంపిక చేసుకోవాలి? కళాశాల ఎంపిక చేసుకునే సమయంలో ఏ అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి? అనే ప్రశ్నలు విద్యార్థులకు తలెత్తుతుంటాయి.

✦ ఇంటర్ తర్వాత విద్యార్థులు ఎంసెట్, జేఈఈ, ఇతర విశ్వవిద్యాలయాల ప్రవేశ పరీక్షలు రాసి ఇంజినీరింగ్, ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ కళాశాలల్లో మంచి కళాశాల, బ్రాంచిలో చేరాలని ఆత్రుతగా చూస్తున్నారు.

✦ టాపర్స్ సీఎస్ఈకి ప్రాధాన్యత ఇస్తుండగా తర్వాత స్థానాల్లో ఐటీ, ఈసీఈ, ఈఈఈ బ్రాంచ్‌లు ఉన్నాయి.

✦ ఏ బ్రాంచిలో చదివినా సాఫ్ట్‌వేర్, ఐటీ కొలువులు సాధించవచ్చు.

ఉభయ జిల్లాల్లో ఇంజినీరింగ్ కళాశాలల వివరాలు	కళాశాలలు	సీట్లు
ఏలూరు జిల్లా	7	3,700
పశ్చిమగోదావరి జిల్లా	9	5,200

కంప్యూటర్స్ సైన్స్‌లో రాణించాలంటే..

కంప్యూటర్స్ సైన్స్, ఏఐ, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ బ్రాంచిలు తీసుకోవాలనుకుంటున్న విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే స్వీయ సముపార్జన అలవాటు చేసుకోవాలి. సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవటానికి మొదటి సంవత్సరం నుంచే సీ ప్రోగ్రామింగ్, కోడింగ్, తదితర అంశాలపై పట్టు సాధించాలి. రెండో ఏడాది నుంచి డేటాస్ట్రక్చర్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. నాలుగో సంవత్సరంలో మంచి ప్రాజెక్టులు ఎంపిక చేసుకోవాలి. ఫుల్‌స్టాక్ డెవలపర్, డేవ్‌ఆప్స్ ఇంజినీర్, సైబర్ సెక్యూరిటీ అనలిస్టు, క్లౌడ్ ఆర్కిటెక్టు, బ్లాక్ చెయిన్ డెవలపర్ వంటి ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. ఏఐ డేటా సైన్స్ చేసిన వారికి డేటాసైంటిస్టు, బిగ్ డేటా అనలిస్టు, బిజినెస్ ఇంటెలిజెన్సు, స్వయం నియంత్రిత వాహనాలు, ఆటోమేషన్ రంగాల్లో మెషీన్‌లెర్నింగ్‌కు ప్రాధాన్యం ఉంది. - **పి.వెంకటేశ్వరరావు, కంప్యూటర్స్ సైన్స్ నిపుణుడు**



సాంకేతిక విద్యార్థులు

విషయ పరిజ్ఞానం అవసరం

మెకానికల్ ఇంజినీరింగ్ ఎవర్ గ్రీన్ బ్రాంచి. చదవాలనుకునే విద్యార్థులకు ఒక వస్తువును తయారు చేయటానికి కావాల్సిన విషయ పరిజ్ఞానం అవసరం. డిజైన్, థర్మల్, మాన్యుఫ్యాక్చరింగ్, ఇండస్ట్రియల్ మేనేజ్‌మెంటుపై దృష్టి సారించాలి. క్రమం తప్పకుండా పారిశ్రామిక పర్యటనలు చేయాల్సి ఉంటుంది. కంప్యూటర్స్ పరిజ్ఞానం కూడా అందిపుచ్చుకోవాల్సి ఉంటుంది. నిర్మాణ రంగం ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లో ఊపు అందుకుంటోంది. - **కె.శివాజీబాబు, మెకానికల్ రంగ నిపుణుడు**

భౌతికశాస్త్రంపై పట్టు తప్పనిసరి

ఈసీఈ చదవాలంటే భౌతిక శాస్త్రంపై పట్టు ఉండాలి. వీరికి మొదటి సంవత్సరంలో ఫిజిక్స్ బేసిక్స్ థియరీ, సెమీకండక్టర్ ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ డివైజెస్‌లలో పట్టు ఉండాలి. ఈ మూడింటినీ జాగ్రత్తగా చదివి పట్టు సాధించాలి. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌కు సంబంధించి కొన్ని లాంగ్వేజెస్‌తో ప్రోగ్రాం రూపొందిస్తారు. ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ రూపకల్పన తయారీ రంగంలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. మూడో సంవత్సరంలో వీఎల్ఎస్ఐ, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, మైక్రో ఎలక్ట్రానిక్స్, మైక్రోవేవ్, రాడార్, సిగ్నల్ ప్రాసెసింగ్, వంటి శాఖలపై అధ్యయనం చేయాల్సి ఉంది. ఈఈఈ విద్యార్థులకు కూడా అటు ప్రభుత్వ రంగంలో, ప్రైవేటు రంగంలో అవకాశాలున్నాయి. సోలార్ ఎనర్జీకి పెరుగుతున్న ప్రాధాన్యతా క్రమంలో ఈ బ్రాంచికి అవకాశాలున్నాయి. - **ఆర్.వెంకటరావు, భౌతికశాస్త్ర నిపుణుడు**

మిశ్రమ సాగుతో మంచి ఆదాయం

ఆదర్శంగా నిలుస్తున్న రైతు

పెనుగొండ గ్రామీణ, మార్టేరు, న్యూస్‌టుడే

తక్కువ విస్తీర్ణంలో మిశ్రమ పంటలు సాగు చేపట్టి మంచి ఆదాయం ఆర్జించవచ్చని నిరూపించారు పెనుగొండ మండలం సిద్ధాంతం శివారు పుటాలదిబ్బ ప్రాంతానికి చెందిన రైతు మామిడిశెట్టి ఏడుకొండలు. ఆయన డిగ్రీ చదివినా వ్యవసాయం మీద ఉన్న మక్కువతో కూరగాయల సాగుకు శ్రీకారం చుట్టారు. 30 ఏళ్ల తర్వాత ఆయన కొత్త ఆలోచనతో సాగు చేయడం ప్రారంభించారు. దీనిలో భాగంగా నాలుగెకరాల కౌలు భూమిలో వరి, ఎకరం సొంత భూమిలో దొండ, కంద మిశ్రమ సాగు చేస్తున్నారు. ఆయా సీజన్ల అనుగుణంగా పంటను మార్చుకుంటూ మంచి ఆదాయం ఆర్జించడమే కాకుండా తనతో పాటు మరికొంత రికి ఉపాధి కల్పిస్తున్నారు. ఈ సాగుకు సంబంధించిన విషయాలను ఆయన 'న్యూస్‌టుడే'కు వివరించారు.

పుటాలదిబ్బలో దొండ పంటలో సాగు చేస్తున్న కంద

ఏడాదికి రూ.లక్ష ఆదాయం

దొండ, కంద పంటలకు సంబంధించి విత్తనం, పందిరి, కూలీలు, ఇతర ఖర్చులన్నీ కలిపి దాదాపు రూ.2.50 లక్షలు అవుతోంది. అన్నీ అనుకూలిస్తే ఖర్చులన్నీ పోనూ ఏడాదికి రూ.లక్ష నుంచి లక్షన్నర ఆదాయం వస్తోంది. కంద పంట కాలవ్యవధి ఆరు నెలలు కాగా.. దొండ పంట వేశాక రావడానికి 180 రోజులు సమయం పడుతుంది. సుమారు రెండేళ్లకు పైగా పంటనిస్తుంది. దొండ పంటలో నష్టమనే మాట ఉండదు. ఈ పంటను సిద్ధాంతం, పెనుగొండ ఇతర స్థానిక మార్కెట్లలో తీసుకెళ్లి వ్యాపారులకు విక్రయిస్తాం.

రైతేరాజు

కంద సాగులో లాభమెక్కువ.. కంద సాగు పెట్టుబడి అంతగా ఉండదు. అనుకూలిస్తే మాత్రం మంచి ఆదాయమే వస్తోంది. కంద మొక్క వేర్లు మట్టిని గుల్ల చేస్తాయి. పంటల మీద చీడ పీడల సమస్య అంతగా ఉండదు. సరైన విత్తనం ఎంచుకుని సరైన సమయంలో ఎరువులు వేస్తే చాలు. 'నేనే మరో నలుగురికి పని కల్పిస్తున్నాననే సంతృప్తి నాకుంది. ప్రకృతి వైపరీత్యాల తీవ్రత ఎక్కువగా ఉంటే మాత్రం కొంత నష్టం ఉంటుంది. ఎప్పుడూ ఒకటే కాకుండా పరిస్థితులకు అనువుగా పంటలను ఎంపిక చేసి సాగు చేస్తే సిరులు కురిపిస్తాయని రైతు ఏడుకొండలు తెలిపారు.

చెస్ క్రీడతో మెదడుకు పదును

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: చెస్ మెదడుకు పదును పెట్టే క్రీడ అని జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ బాషా అన్నారు. ఏలూరులోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో 'ఈనాడు ఛాంపియన్స్' ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ కార్యాలయ ఉద్యోగులకు మంగళవారం చెస్ పోటీలు నిర్వహించారు. ఉద్యోగులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు కూడా క్రీడలు ఎంతో అవసరమన్నారు. ప్రధానంగా చెస్ ఆడటం వల్ల ఆలోచన శక్తి పెరిగి త్వరితగతిన మంచి నిర్ణయాలు తీసుకుంటారన్నారు. విద్యార్థులు ఎప్పుడూ ఉత్సాహంగా ఉంటారని చెప్పారు. 'ఈనాడు' సంస్థ వార్తలకే పరిమితం కాకుండా సమాజంలో పలు చైతన్య కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పోటీల్లో గెలుపొందిన కె.కాళికామాత (ప్రథమ), ఎం.శ్రీనివాసరావు (ద్వితీయ)లకు డీఏవో బహుమతులు అందజేశారు. కార్యాలయ పర్యవేక్షకులు డీఎస్ ఆచార్యులు కార్యక్రమాలు పర్యవేక్షించారు. సీనియర్ సహాయకులు వీఎస్ఆర్ గంగాధరరావు, ఉద్యోగులు కార్యక్రమానికి సహకరించారు. పోటీకి జాన్ వెస్లీ ఆర్బిట్రేటర్‌గా వ్యవహరించారు.

చెస్ ఆడుతున్న ఉద్యోగులు

కాళికామాతకు బహుమతి అందజేస్తున్న హబీబ్ బాషా

వరద విపత్తులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి : కలెక్టర్

అధికారులతో సమీక్షిస్తున్న వెట్రిసెల్వి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: గోదావరి వరద విపత్తులను ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ఐటీడీఏ పీవో, సబ్ కలెక్టర్, ఆర్డీవోలు, పోలీసు, రెవెన్యూ, నీటి పారుదల తదితర శాఖల అధికారులతో మంగళవారం కలెక్టరేట్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అకాల వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు విపత్తు నియంత్రణ కార్యాచరణ చేపట్టాలన్నారు. గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయడంతోపాటు అత్యవసర ఫోను నంబర్లను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. వరదల సమయంలో 24 గంటలు పనిచేసేలా కంట్రోలు రూములను ఏర్పాటు చేయాలన్నారు. భద్రాచలంతోపాటు గోదావరి నదికి ఎగువ తెలంగాణలోని ప్రాంతాల్లో నమోదవుతున్న వరద సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో మూడు నెలలకు సరిపడ నిత్యావసర సరకులను సమకూర్చాలని ఆదేశించారు. జేసీ పి.ధాత్రిరెడ్డి మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తుగా జనరేటర్లను సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో వి.విశ్వేశ్వరరావు, ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని భ్రష్టు పట్టించి ఇప్పుడు మాటలేల?

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైకాపా పాలనలో విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిన మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై లేనిపోని వ్యాఖ్యలు చేయడం సరికాదని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.మహేశ్ యాదవ్ అన్నారు. స్థానిక తెదేపా జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈసెట్ కౌన్సెలింగ్ నిర్వహించడం లేదంటూ కూటమి ప్రభుత్వంపై జగన్ మోహన్ రెడ్డి విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. గత వైకాపా పాలనలో ఈసెట్ కౌన్సెలింగ్ ఎప్పుడు నిర్వహించారో ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. 2022లో సెప్టెంబరులో, 2023లో జులైలో ఈసెట్ కౌన్సెలింగ్ నిర్వహించారని మహేశ్ యాదవ్ గుర్తుచేశారు. వైకాపా పాలనలో గాడి తప్పిన విద్యా వ్యవస్థను కూటమి ప్రభుత్వం గాడిలో పెడుతుంటే చూసి ఓర్వలేని జగన్‌మోహన్ రెడ్డి ఇష్టానుసారం మాట్లాడుతున్నారని చెప్పారు. ఈ సమావేశంలో సంఘ జిల్లా అధికార ప్రతినిధి కె.మణికంఠ, ఏలూరు నియోజకవర్గ నాయకులు పి.వింధ్య, ఎం.స్వామి, ఎం.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేశ్ యాదవ్

ఎంపీడీవోల కార్యవర్గం ఎన్నిక

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని ఎంపీడీవోల సంఘం సమావేశం భీమవరం మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బీఎస్ఎస్ఎస్ కృష్ణమోహన్ (ఆచంట), ప్రధాన కార్యదర్శిగా ఎన్.గంగాధరరావు (భీమవరం), ఉపాధ్యక్షులుగా జి.స్వాతి (కాళ్ల), ఎ.శ్రీనివాస్ (ఇరగవరం), కోశాధికారిగా సీహెచ్ త్రిశూలరాణి (మొగల్తూరు), కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎంవీఎస్ఎస్ శ్రీనివాస్ (ఉండి), ప్రచార కార్యదర్శిగా టీఎస్ మూర్తి (పెనుగొండ), పి.శామ్యూల్ (అత్తిలి)ను ఎన్నుకున్నారు.

నూతనంగా ఎన్నికైన కార్యవర్గంతో ఎంపీడీవోలు

కొనసాగిన డీఎస్సీ పరీక్షలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: డీఎస్సీ పరీక్షలు కొనసాగాయి. జిల్లాలోని మూడు కేంద్రాల్లో మంగళవారం నిర్వహించిన పరీక్షకు 21 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. ఉదయం పరీక్షకు 520 మందికిగాను 508 మంది హాజరయ్యారు. 12 మంది హాజరు కాలేదు. మధ్యాహ్నం పరీక్షకు 519 మంది హాజరు కావాల్సి ఉండగా 510 మంది హాజరయ్యారు. 9 మంది గైర్హాజరయ్యారు.

750 మంది హాజరు .. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాల్లో మంగళవారం జరిగిన మెగా డీఎస్సీ-2025 పరీక్షలకు 21 మంది గైర్హాజరయ్యారని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు 771 మందికి 750 మంది హాజరైనట్లు పేర్కొన్నారు.

అరటిలో పోషక లోపాలపై జాగ్రత్త అవసరం

పెనుమంట్ర, న్యూస్‌టుడే: అరటి సాగులో పోషక లోపాలు, తెగుళ్ల బెడదతో దిగుబడి తగ్గే అవకాశం ఉంది. మొక్కల మధ్య దూరం తక్కువ ఉంటే చీడపీడలు ఆశిస్తాయని అవగాహనతో ఈ సమస్యను అధిగమించవచ్చునని ఉద్యానాధికారిణి ప్రియదర్శిని తెలిపారు. దీనికి సంబంధించి ఆమె పలు సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు.

★ పొటాష్ ధాతువు లోపిస్తే ఆకుల అంచు పసుపుగా మారి మొత్తం ఎండిపోతుంది. దీనికి గాను మొక్కకు 80 గ్రాముల చొప్పున మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌ను 40 రోజుల వ్యవధిలో నాలుగు సార్లు వేయాలి. లీటరు నీటిలో ఐదు గ్రాముల సల్ఫేట్ ఆఫ్ పొటాష్ కలిపి ఆకులపై చల్లాలి.

★ అరటిలో జింకు లోపిస్తే ఈనెల వెంట చారలు వస్తాయి. ఆకు పాలిపోయి అడుగు భాగం ముదురు ఊదా రంగులోకి మారుతుంది. దీని నివారణకు ఒక్కో మొక్క మొదళ్లో 10 గ్రాముల జింక్ సల్ఫేట్ వేయాలి. లీటరు నీటిలో జింక్ సల్ఫేట్ కలిపి ఆకులపై పిచికారీ చేయాలి.

★ గంధకం లోపిస్తే లేత ఆకులు ఆకుపచ్చగా మారడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీనికి గంధకం ఉన్న ఎరువు వినియోగించాలి.

డా. పి.విజయలక్ష్మి, ప్రధాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం

మీరూ అడగొచ్చు ✆ చరవాణి 73826 33692

ఉద్యాన విశ్వవిద్యాలయం న్యూస్‌టుడే

ప్రశ్న: వంగలో నారుకుళ్లు తెగులును ఎలా నివారించాలి ? - **పూర్ణచంద్రరావు, వేల్పూరు**

సమాధానం: ఎత్తైన మడుల్లో నారు పెంచాలి. నారుమడిని కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీటరు నీటిలో కలిపి మడిని బాగా తడిపిన తర్వాత విత్తుకోవాలి. ఒక కిలో విత్తనాలకు కార్బెండిజమ్ 1 గ్రా., థైరమ్ 1.5 గ్రా. కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి. జీవనియంత్రక శిలీంధ్రాలు ట్రైకోడెర్మా విరిడి, ట్రైకోడెర్మా హార్జియారమ్ 4-6 గ్రా/ కిలో విత్తనానికి పట్టించాలి. లేదా ట్రైకోడెర్మా విరిడి, ట్రైకోడెర్మా హార్జియారమ్ 1-2 కిలోలు 10 కిలోల పశువుల ఎరువుకు జత చేసి విత్తే ముందు నారుమడి మట్టిలో బాగా కలపాలి. అధిక వర్షాలకు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి.

ప్లాంక్టాన్ ఉత్పత్తితో మేత వినియోగం అదుపు

మొగల్తూరు, న్యూస్‌టుడే: ఆక్వా చెరువుల్లో ఉత్పత్తి వ్యయం పెరిగి సాగు చేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. యాజమాన్య పద్ధతులు అవలంబించడం ద్వారా సాగు వ్యయాన్ని అదుపు చేయవచ్చని భీమవరానికి చెందిన ఆక్వారంగ నిపుణుడు డాక్టర్ అడబాల గోపాలరావు సూచించారు. చెరువుల్లో ప్లాంక్టాన్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు ఇలా ఉన్నాయి. ఈస్టు 250 గ్రాములు, బెల్లం, అగ్రిలైమ్, డీఏపీ ఒక్కొక్కటి అరకిలో చొప్పున, డీవోబీ మూడు కిలోలు, సూపర్ రెండున్నర కిలోలు, ప్రొబయోటిక్ 25 గ్రాములు లేదా సూపర్ పీఎస్ అరలీటరు చొప్పున తీసుకుని 200 లీటర్ల నీటిలో కలపాలి. ఖాళీగా ఉన్న పాత్రలో రెండు రోజులు నిలువ చేసి ఆ నీటిని చేపలు, రొయ్యల సాగు చేస్తున్న ఆక్వా చెరువులో చల్లాలి. ఇలా చేయడం ద్వారా చేపలు, రొయ్యలు ఆరోగ్యంగా ఉండటంతో పాటు మేతల వినియోగం తగ్గించవచ్చని గోపాలరావు రైతులకు సూచించారు.

వరిలో విత్తనశుద్ధి తప్పనిసరి

మార్టేరు, న్యూస్‌టుడే: వరి సాగు చేపట్టే క్రమంలో తప్పనిసరిగా విత్తనశుద్ధి చేయాలని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సహ పరిశోధనా సంచాలకులు టి.శ్రీనివాస్ తెలిపారు. విత్తన శుద్ధికి సంబంధించి ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. ప్రతి కిలోకు 2.5 గ్రాముల కార్బెండిజమ్‌తో కలిపి పొడి విత్తనశుద్ధి చేసుకోవాలి. లేదంటే విత్తనం మొలకగట్టి వేసుకొనేటప్పుడు ఒక లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజమ్ కలిపి విత్తనాన్ని 24గంటలు నానబెట్టి మళ్లీ 24 గంటలు మండి కడితే సరైన మొలక వస్తుంది. ప్రతి సెంటుకు ఐదు కిలోల విత్తనం అవసరం అవుతోంది. విత్తనం ఎక్కువైతే నారు బలహీనంగా తయారవుతోంది. కొన్ని రకాల విత్తనాల్లో నిద్రావస్థ ఉంటుంది. దానిని సైతం తొలగించుకోవాలని సూచించారు.

పురుగు మందు తాగి వ్యవసాయ కూలీ మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కుటుంబ కలహాల నేపథ్యంలో పురుగు మందు తాగి వ్యవసాయ కూలి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగపాలెం మండలం అయిపరాజుగూడెంకు చెందిన కొప్పాల హానక్ (25) వ్యవసాయ కూలీ. అతనికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. కొద్దిరోజులుగా దంపతుల మధ్య చిన్నచిన్న గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే తీవ్ర మనస్తాపంతో హానక్ మంగళవారం పురుగుమందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని ఏలూరు సర్వజన ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి ధర్మాజీగూడెం పోలీసులు కేసు నమోదు చేశారు.

ఇసుక లారీ ఢీకొని వ్యక్తి.. పాలకోడేరు, న్యూస్‌టుడే: గొల్లలకోడేరు వివేకానంద నగర్ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పాలకోడేరు గ్రామానికి చెందిన ఆవాల వెంకటేశ్వరరావు (41) మృతి చెందారు. మృతుని భార్య దుర్గాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఎన్.హరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం సాయంత్రం గొల్లలకోడేరు నుంచి ద్విచక్ర వాహనంపై వస్తున్న వెంకటేశ్వరరావును ఎదురుగా వచ్చిన ఇసుక లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: హేలాపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఏలూరులో ఘనంగా వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగరానికి చెందిన వైద్యులు బి.దశరథ, ఎన్.రమ్య, స్వరూపరెడ్డి, ఎస్.శ్రీహర్ష, వి.సింధుజలను సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు వైద్యపరంగా సేవలు అందించేవారు ధన్యజీవులన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి దుష్యంతు, కోశాధికారి కె.సత్యనారాయణ, వైద్యులు డి.సుబ్బారావు, ఎంఎల్వీ ప్రసాద్, రాజేశ్వరరావు, చార్టర్డ్ అకౌంటెంట్ జి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ప్రతినిధులతో వైద్యులు

ఉత్తమ వైద్యులకు సత్కారం.. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం 'బెస్ట్ డాక్టర్' పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏలూరుకు చెందిన వైద్యులు ఎ.అశ్వినీకుమార్‌ను సత్కరించి అవార్డు అందిస్తున్న మంత్రి సత్యకుమార్, వీసీ చంద్రశేఖర్, ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీహరిరావు తదితరులు.

రామదూతా.. అతులిత బలధామా

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పోటెత్తారు. స్వామివారికి ప్రీతికరమైన తమలపాకులతో అష్టోత్తరం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి దర్శనార్థం విచ్చేసిన భక్తులు ఆలయ ముఖమండపం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం ఒక్క రోజే వివిధ సేవల రూపేణా రూ.1,75,143 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఆర్వీ చందన తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -90 రిటైల్ ధర 112 చికెన్ విత్ స్కిన్ - 162, చికెన్ స్కిన్‌లెస్ - 185.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 96, 104, 115 చికెన్ విత్ స్కిన్ - 184 చికెన్ స్కిన్‌లెస్ - 194.

ఖాతాదారుల నగదు ఖాళీ

తపాలా శాఖ ఉద్యోగిపై వేటు

పోడూరు, న్యూస్‌టుడే: పోడూరు మండలం పెనుమదం తపాలా కార్యాలయంలో పొదుపు ఖాతాదారుల నగదు గల్లంతైన వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై అప్రమత్తమైన ఆశాఖ అధికారులు విచారణ జరిపి బాధ్యుడైన ఉద్యోగిని సస్పెండ్ చేశారు. అధికారుల కథనం ప్రకారం.. గుంటూరుకు చెందిన మండగుర్తి నిఖిల్ గతేడాది డిసెంబర్ 3న పెనుమదం శాఖలో పోస్టుమాస్టర్‌గా విధుల్లో చేరారు. నాలుగు నెలల వ్యవధిలో అతడు రూ.లక్ష పైగా ఖాతాదారుల నగదును సొంతానికి వాడుకున్నట్లు ఆరోపణలున్నాయి. దీనిపై ఖాతాదారుల నుంచి ఫిర్యాదులు అందడంతో పాలకొల్లు ప్రధాన తపాలా కార్యాలయ సహాయ పర్యవేక్షకుడు ఏవీఎన్ నరసింహరావు విచారణ చేపట్టారు. సుమారు 20 మంది బాధితులను విచారించారు. నిఖిల్ నుంచి నగదు రాబట్టి ఖాతాదారులకు వ్యక్తిగత ఖాతాలకు జమ చేయడంతో పాటు అతడిని సస్పెండ్ చేశారు. మరో నలుగురికి నగదు జమ చేసి ఖాతా పుస్తకాలను అందజేయాల్సి ఉందని అధికారులు తెలిపారు.

గోదారి.. రంగుమారి

కొత్త నీటితో కళకళ

కుక్కునూరు, న్యూస్‌టుడే: గోదావరి నురగ కక్కుతూ కొత్తనీటితో కళకళలాడుతోంది. ఎగువ ప్రాంతంలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోదావరిలోకి కొత్తనీరు చేరుతోంది. మొన్నటివరకూ నాలుగున్నర అడుగుల మేర ప్రవహించిన నీటి మట్టం, మంగళవారం 8 అడుగులు దాటి ప్రవహిస్తోంది. ఒకేసారి వరద పెరగడంతో ఇసుక తిన్నెలపై వేసుకున్న జాలర్ల గుడిసెలు నీటమునిగాయి. వింజరం, కుక్కునూరులలోని జాలర్ల కుటుంబాలు సామగ్రి సర్దుకొని ఒడ్డుకు చేరుకున్నాయి. తెలంగాణ అంతటా ముసురు నెలకొనడంతో, వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. గోదావరి ఉప నదులతో పాటు తాలిపేరు, పెదవాగు వంటి వాగుల ద్వారా తెలంగాణ ప్రాంతంలో కురిసిన వర్షపు నీరంతా నదిలోకి చేరుతోంది. పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ కుక్కునూరు మండలం గొమ్ముగూడెం వరకు వచ్చాయి. దీంతో గొమ్ముగూడెం వద్ద గోదావరి రెండువైపులా గట్లను తాకేలా నీటితో నిండి ఉంది. గోదావరిలో నీటి ప్రవాహం పెరగడంతో అధికారులు, తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా మెలగాల్సిన సమయం కూడా ఆసన్నమైంది.

నకిలీ దస్తావేజులు తనఖా పెట్టి.. రూ.లక్షలు కాజేసి..

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: నకిలీ దస్తావేజులు తనఖాపెట్టి మహిళను మోసగించడంతో పాటు రూ.లక్షలు కాజేసిన వ్యక్తిపై జంగారెడ్డిగూడెం పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఎస్సై జబీర్ కథనం మేరకు.. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన మాడా పార్వతి వద్ద అదే పట్టణానికి చెందిన ఉద్దగిరి సత్యనారాయణ 2018లో 250 గజాల స్థలం దస్తావేజులు తనఖా పెట్టి రూ.20 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. కొంతకాలం తరువాత ఆ స్థలం విలువ రూ.33 లక్షల వరకు ఉందని, మిగతా నగదు ఇచ్చి స్థలాన్ని కొనుగోలు చేయాలని పార్వతిని సత్యనారాయణ కోరడంతో ఆమె రూ.17 లక్షలను అతడికి ఇచ్చారు. అనంతరం ఆ స్థలాన్ని చూపించమని తాను పలుమార్లు అడిగినా చూపించకపోగా.. చంపుతానని బెదిరిస్తున్నట్లు పార్వతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 6304901226

EENADU Classifieds

PROFESSIONAL SERVICES

ASTROLOGY

కేరళ సాయిభగవతి మాంత్రిక జ్యోతిష్యం, పి.వి.పళని స్వామి. వ్యాపారం, ఉద్యోగం, ఆరోగ్య సమస్య, చదువు, ప్రేమ, పెళ్లి, భార్యాభర్తల కలహం, సంతాన, స్త్రీ, పురుష వ్యక్తిగత, ఎటువంటి సమస్యలైనా పరిష్కారం. సంప్ర: 90084 29340.

REAL ESTATE

FLAT FOR SALE

ఏలూరు- పడమర లాకులు దగ్గర సన్ సిటీ అపార్ట్‌మెంట్‌లో 2BHK డీలక్స్ ఫ్లాట్స్ అన్ని వసతులు గలవి అమ్మకమునకు కలవు. సంప్ర॥ ✆ 98481 55444.

PLOT FOR SALE

భీమవరం మెంటేవారి తోటలో బైపాస్ రోడ్‌కు దగ్గర్లో 5 సెంట్లు చొప్పున 2 స్థలాలు అమ్మకం. కాంటాక్ట్: 98482 09906.

JOBS

WANTED Qualified Teachers to teach 6th to 10th in E.M. for Social, Telugu, Hindi, English. Cont: Sri Vidyaniketan (EM) High School, Chinakapavaram, Cont: 96031 80118, 94410 09848.

రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలికాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. బో+వ+మంచి జీతం + ఇన్సెంటివ్స్ కలవు. 9959021122/ 9959031122.

పాలిటెక్నిక్/ ఇంజనీరింగ్ నందు మెకానికల్ చదివిన అభ్యర్థులు ఐ.టి.ఐ స్టూడెంట్స్‌నకు క్లాసులు చెప్పుటకు కావలెను. శ్రీ రాఘవేంద్ర ఐ.టి.ఐ, ఉండి రోడ్డు, భీమవరం - 2. కాంటాక్ట్: 95503 66990.

రామకృష్ణ ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్లు సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. వ. + జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ✆ 92814 52845, 82475 00574.

రామకృష్ణ ఓల్డేజ్ హోం (TG No-1) Hyd శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+ వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119430, 9618802390.

సివిల్ ఇంజినీర్ కావలెను. 5 సం॥ల అనుభవం కలిగి ఉండాలి, రాజమండ్రిలో పనిచేయుటకు. Contact Cell: 733 111 7337.

ఏలూరులోని ప్రముఖ స్కూల్‌లో బోధించుటకు సోషల్, ఇంగ్లీష్ టీచర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. సెల్: 99498 64789.

SECURITY GUARDS

పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమడోలు, తణుకులలో సెక్యూరిటీ గార్డులు కావలెను. 8 గం॥ డ్యూటీ, వీక్లీ ఆఫ్, జీతం: 15,000/- PF + ESI. Ex. సర్వీస్ జీతం: 20,000/-, PF + ESI. ✆ 95818 58667.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.70 పైII తణుకు ఆఫీసు: 08819-224254

ఏలూరు

• ఏలూరు • దెందులూరు • ఉంగుటూరు

91 శాతం పింఛన్లను పంపిణీ

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో సామాజిక పింఛన్ల పంపిణీని సక్రమంగా నిర్వహించాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. మంగళవారం ఏలూరులో పింఛన్ల పంపిణీ తీరును ఆమె పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్నానికి 91 శాతం పింఛన్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏలూరు నగరంలో పింఛన్ల పంపిణీ తీరును జిల్లా ప్రత్యేకాధికారి కె.ఆమ్రపాలి పరిశీలించారు. స్థానిక పత్తేబాద, ఎస్సీ నివాసిత ప్రాంతాల్లో ఆమె పర్యటించి పలువురికి పింఛన్ల సొమ్ము అందజేశారు.

పంచామృతాభిషేకం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఏలూరు సత్రంపాడులోని లక్ష్మీగణపతి ఆలయంలో కొలువుదీరిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారికి స్కంద షష్ఠి మంగళవారం సందర్భంగా పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో నేత్రపర్వంగా అభిషేకాలు చేశారు.

అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

పారాయణ చేస్తున్న భక్తులు

అప్పనవీడు (పెదపాడు), న్యూస్‌టుడే: అప్పనవీడు అభయాంజనేయస్వామి దర్శనానికి మంగళవారం తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. స్వామికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. 108 సార్లు ప్రదక్షిణలు చేసి భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అంతకు ముందు ఆలయం వెనుకభాగంలో పలు గ్రామాలకు చెందిన మహిళా భక్తులు హనుమాన్‌చాలీసా పారాయణ చేశారు. ఆలయ సత్రం వద్ద అన్నదానం నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

ఏలూరు టూటౌన్: 80085 74487	ఏలూరు గ్రామీణ: 80085 74535
పెదపాడు, పెదవేగి: 80085 74483	ఉంగుటూరు: 79933 00492

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? శ్రీరామ్‌నగర్ ఒకటో రోడ్డు చివరిలో చాలా రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. చీకట్లో పాములు, పురుగులతో భయాందోళన చెందుతున్నాం. **- బెనర్జీ, స్థానికుడు** ✔ సిబ్బందిని పంపించి వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగిస్తాం. **- సాంబశివ రావు, విద్యుత్తు ఏఈ, ఏలూరు నగరపాలక సంస్థ**

? కండ్రికగూడెంలోని ప్రధాన మురుగు కాలువలో చెత్త చెదారం, వ్యర్థాలు పేరుకుపోయి మురుగునీటి ప్రవాహానికి అడ్డుపడుతుంది. **- రమేష్, స్థానికుడు** ✔ పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి డ్రెయిన్‌లో పూడిక తీయించి శుభ్రం చేయిస్తాం. **- చంద్రయ్య, అదనపు కమిషనర్, ఏలూరు నగరపాలక సంస్థ**

? కృష్ణా ఏలూరు కాలువ కింద ఏలూరు మండలంలోని ఆయకట్టుకు నేటికీ సాగునీరు విడుదల చేయలేదు. సాగులో ఆలస్యమైతే ఆ ప్రభావం దిగుబడిపై చూపుతుంది. **- కృష్ణారావు, చాటపర్రు** ✔ కృష్ణా కాలువ ఏలూరుకు చేరుకుంది. జూట్ మిల్లు సమీపంలో కొత్త వంతెన నిర్మాణం జరుగుతుంది. కొద్ది రోజుల్లో నీటిని శివారు గ్రామాలకు విడుదల చేస్తాం. **- దుర్గారావు, ఏఈ, కృష్ణా కాలువ, ఏలూరు సెక్షన్**

ఖరీఫ్ సాగు షురూ

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఖరీఫ్ సాగుకు అన్నదాతలు సన్నద్ధమయ్యారు. వర్షాలకు పొలాలు దుక్కి దున్నడానికి వీలుగా మారడంతో ఖరీఫ్ కాస్త ముందుగానే ప్రారంభమైంది. ఏలూరు ప్రధాన కాలువకు జూన్ 10న నీటిని విడుదల చేశారు. దీంతో ఇప్పటికే పొలాల్లో దమ్ములు ఊపందుకున్నాయి. పలుచోట్ల నారు మళ్లు, నాట్లు కూడా వేశారు.

ట్రాక్టర్‌తో దమ్ము చేస్తున్న రైతు

నియోజకవర్గంలో 52,899 ఎకరాల్లో వరి సాగు చేయనున్నారు. బాదంపూడి, నాచుగుంట, వెల్లమిల్లిలో నాట్లు వేశారు. ఎంటీయూ 7029 (స్వర్ణ), ఎంటీయూ 1318, ప్రైవేటు రకం సంపద స్వర్ణ, పీఎల్‌ఏ 1,100 రకాలను సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. స్వర్ణకు ప్రత్యామ్నాయంగా ఎంటీయూ 1224, ఎంటీయూ 1262 రకాలను సాగు చేయాలని శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. ఈ నెల 15 నాటికి వరి నాట్లు ప్రక్రియ పూర్తి చేసుకుంటే.. నవంబరు, డిసెంబరులో సంభవించే ప్రకృతి వైపరీత్యాల నుంచి పంటను కాపాడుకోవచ్చని చెబుతున్నారు. సాగు ఖర్చులు పెరగడంతో కేంద్రం ఈ ఖరీఫ్ కాలానికి మద్దతు ధర క్వింటాకి రూ. 2,369గా నిర్ణయించింది. గతేడాది కంటే రూ. 69 ఎక్కువ.

గతేడాది ఆదిలోనే.. గత ఖరీఫ్‌లో వర్షాలకు ఆదిలోనే అన్నదాతలు నష్టాలు చవిచూశారు. నాచుగుంట, బాదంపూడి, రావులపర్రు, దొంతవరం, కాకర్లమూడిలో నారుమళ్లు వరదలకు మునిగిపోయాయి. యనమదుర్రు డ్రెయిన్‌కు గణపవరం మండలం మొయ్యేరు శివాలయం వద్ద స్లూయిస్ శిథిలమైంది. దీంతో ఏటా వర్షాకాలంలో పిప్పరలో సుమారు 250 ఎకరాల వరి పంట నీట మునిగిపోతోంది. ఈ సీజన్‌లో ముంపు సమస్య పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నియోజకవర్గంలో ఖరీఫ్ సాగు (ఎకరాల్లో)

మండలం	సాగు విస్తీర్ణం	అవసరమైన నారుమళ్లు	పోసినవి	నాట్లు వేసినవి
ఉంగుటూరు	24,043	1,190	916	125
భీమడోలు	12,734	642	489	219
నిడమర్రు	3,450	173	54	--
గణపవరం	12,672	633	152	--

అందుబాటులో ఉండేలా చర్యలు

సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. వ్యవసాయ శాఖ అనుమతి ఉన్న దుకాణాల్లోనే కొనుగోలు చేసి రసీదు తీసుకోవాలి. లీటరు నీటిలో 10 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి పొడిని కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి.
- ప్రవీణ్ కుమార్, వ్యవసాయ అధికారి, ఉంగుటూరు

నిస్వార్థ వైద్యసేవలందించిన రాయ్

ఏలూరు టూటౌన్, గ్రామీణ, దెందులూరు, పెదపాడు, పెదవేగి, గణపవరం, న్యూస్‌టుడే: ఏలూరు, దెందులూరు, ఉంగుటూరు నియోజకవర్గాల్లో డాక్టర్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. భారతరత్న డాక్టర్ బీసీ రాయ్ నిస్వార్థంగా వైద్య సేవలందించారని జిల్లా లయన్స్ సీనియర్ నాయకులు అమరశ్రీ అన్నారు. వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం అమరశ్రీ, ఇందిరాదేవి దంపతులు నగరంలోని ప్రముఖ వైద్యులైన ఎం.ఎల్.వి.ప్రసాద్, శార్వాణి, ప్రసన్నకుమార్, స్వరూపారెడ్డి, విజయ్‌భాస్కర్ రెడ్డి, భరద్వాజ్‌లను ఘనంగా సత్కరించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా రెడ్‌క్రాస్ ఛైర్మన్ ప్రసాద్, పిల్లల వైద్య నిపుణులు వీణ, మమత, సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకుడు శశిధర్, రెడ్‌క్రాస్ వైస్‌ఛైర్మన్ సత్యనారాయణ రాజు, కార్యదర్శి బెన్నీ, పలువురు వైద్యులు పాల్గొన్నారు. దెందులూరులోని బీఆర్‌డీ నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కండ్రికగూడెం యూపీహెచ్‌సీ, పోతునూరు పీహెచ్‌సీ వైద్యులు, ఆంధ్ర, ఆయుష్ ఆసుపత్రుల వైద్యులకు కళాశాల నిర్వాహకులు బి.సి.రాయ్ చిత్రపటం జ్ఞాపికగా అందజేసి అభినందించారు. పెదపాడు మండలం అప్పనవీడులోని ప్రముఖ వైద్యుడు నడిమింటి బలరామకృష్ణను వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సత్కరించారు. వట్లూరులోని గురుకుల బాలికల పాఠశాలలో వైద్యులు కె.భారతిని ఘనంగా సత్కరించారు. గణపవరం మండల పరిధిలోని పీహెచ్‌సీ, ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులను ప్రజా సంఘాలు, కూటమి నాయకులు, పీఎంపీలు వేర్వేరుగా సత్కరించారు.

'తొలి అడుగు' విజయవంతం చేయాలి

ఏలూరు అర్బన్, టూటౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక తెదేపా జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేశారు. నగర మేయర్ నూర్జహాన్, తెదేపా పరిశీలకుడు మీరావలి, నాయకులు సునీత, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక 20వ డివిజన్‌లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బడేటి చంటి పాల్గొని పలువురికి సొమ్ము అందజేశారు. జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు, ఈడా ఛైర్మన్ శివప్రసాద్, ఏఎంసీ ఛైర్మన్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు. ఏలూరు వన్‌టౌన్ 5వ డివిజన్ నాగేంద్ర కాలనీ తదితర ప్రాంతాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని తెదేపా రాష్ట్ర కార్యదర్శి దాసరి ఆంజనేయులు పర్యవేక్షించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బడేటి చంటి

నిలిచిన విద్యుత్తు సరఫరా

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఈదురు గాలులకు సోమవారం రాత్రి యర్రమళ్లలోని విద్యుత్తు ఉప కేంద్రం సమీపంలోని నాలుగు విద్యుత్తు స్తంభాలు విరిగిపడ్డాయి. దీంతో పెదతాడేపల్లి నుంచి ఉంగుటూరు విద్యుత్తు ఉప కేంద్రానికి వచ్చే విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఏఈ శ్రీరామ్ ఆధ్వర్యంలో సిబ్బంది సరఫరా పునరుద్ధరించారు.

భీమడోలు: పింఛను పంపిణీలో ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు

కూటమి ప్రభుత్వం పేదల పక్షం

భీమడోలు, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెదేపా ఆవిర్భవించగా ఆ స్ఫూర్తితోనే రాష్ట్రంలో పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. భీమడోలులో మంగళవారం ఉదయం నిర్వహించిన లబ్ధిదారుల ఇళ్ల వద్దే ఎన్‌టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులతో కలసి ఆయన పాల్గొన్నారు. పింఛన్ పథకం లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి బట్వాడా చేసిన ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, సుపరిపాలన గురించి స్థానికులకు వివరించారు.

లోబ్రిడ్జి నుంచి రాకపోకలకు అగచాట్లు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: లోబ్రిడ్జి నుంచి రాకపోకలకు జనం అగచాట్లు పడుతున్నారు. కొద్దిపాటి వర్షాలకు వాటిలో నీరు నిలిచిపోతోంది. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు సీఆర్‌ఆర్ కళాశాల సమీపంలోని లోబ్రిడ్జిలో మోకాలు లోతున నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు తమ వాహనాలు నీటిలో మునిగి మరమ్మతులకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ పథకాల అమల్లో నిర్లక్ష్యం తగదు

చింతమనేని ప్రభాకర్

పెదవేగి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాల అమల్లో ఎవరైనా నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. పెదవేగి మండలం పినకడిమిలో మంగళవారం ఏఎంసీ ఛైర్‌పర్సన్ గారపాటి రామసీతతో కలిసి ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తశుద్ధితో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అనంతరం ఆయన గ్రామంలోని ఎంపీపీ పాఠశాలను పరిశీలించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. గ్రామంలో పర్యటించి డ్రెయిన్లు, రహదారులను పరిశీలించి మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పర్యవేక్షకులు రవికుమార్, పంచాయతీ కార్యదర్శి జితేంద్ర, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ పాఠశాల విద్యార్థులతో ఎమ్మెల్యే

విద్యార్థిని సంఘ నాయకుల ఎన్నిక

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: నగరంలోని సెయింట్ థెరిసా కళాశాలలో సోమవారం విద్యార్థిని సంఘ నాయకులను ఎన్నుకున్నట్లు ప్రధానాచార్యులు పి.మెర్సీ ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షురాలిగా ఎం.దుర్గాశ్రావణి, ఉపాధ్యక్షురాలిగా ఎస్.సమీర, కార్యదర్శిగా ఎం.విన్నీ, సంయుక్త కార్యదర్శిగా షేక్ రిజ్వానా, కోశాధికారిగా పి.పూజశ్రీ ఎన్నికైనట్లు వెల్లడించారు.

www.JANAKULA.IN

సుబ్రహ్మణ్యం దంపతులను సత్కరిస్తున్న శ్రీదేవి

ఉత్తమ సేవలతో అందరి మన్నన

నాయుడుగూడెం (పెదపాడు), న్యూస్‌టుడే: ప్రతి ఉద్యోగి ఉత్తమ సేవలతోనే అందరి మన్నన పొందుతారని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రీజనల్ మేనేజర్ శ్రీదేవి తెలిపారు. పెదపాడు మండలం నాయుడుగూడెంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకులో పనిచేస్తున్న అభివృద్ధి అధికారి కట్నేని సుబ్రహ్మణ్యం ఉద్యోగ విరమణ సత్కార సభ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఆమె మాట్లాడారు.

వైద్యశాల భవనంలో.. వర్షపు ధార

ఏలూరు టూటౌన్, న్యూస్‌టుడే: వైద్యశాల భవనం పైనుంచి నీరు కారుతుండటంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. ఏలూరు సర్వజన ఆసుపత్రి భవనం పైఅంతస్తులోని 61వ వార్డులో స్లాబ్ నుంచి నీరు ధారగా కిందకు పడుతుంది. రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తుండటంతో నిరాటంకంగా స్లాబ్‌లో నుంచి నీరు కారి కింద గచ్చుపై పడి గది అంతా చిత్తడిగా మారింది. ధార కింద బకెట్ పెట్టారు. ఇలానే వర్షం పడితే స్లాబ్ పాడైపోయే అవకాశాలు ఉన్నాయని అధికారులు స్పందించాలని పలువురు రోగులు కోరుతున్నారు.

స్లాబ్ నుంచి నీరు కిందకు పడటంతో ఏర్పాటు చేసిన బకెట్

ఏలూరు సినిమాలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే

అంబిక డీలక్స్	అందాల రాక్షసి
అంబిక మినీ	తొలిప్రేమ
సాయిబాలాజీ	శ్రీశ్రీశ్రీ రాజావారు
బాలాజీ	హౌ టూ ట్రైన్ యువర్ డ్రాగన్
సత్యనారాయణ స్క్రీన్ 1	కన్నప్ప
సత్యనారాయణ స్క్రీన్ 2	మార్గన్
సత్యనారాయణ స్క్రీన్ 3	8 వసంతాలు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	కుబేర
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	సితారే జమీన్ పర్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	వైభవం
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	కుబేర
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	మార్గన్
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	కన్నప్ప
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 4	కన్నప్ప

సమగ్ర సస్యరక్షణతో అధిక దిగుబడులు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: సమగ్ర సస్యరక్షణతోపాటు మేలైన యాజమాన్య పద్ధతులను అనుసరిస్తే నాణ్యమైన అధిక దిగుబడులు సాధించవచ్చునని జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ భాషా తెలిపారు. దెందులూరు మండలం పెరుగుగూడెంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తన ఎంపికలో రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రైవేటు వ్యాపారుల వద్ద విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలని సూచించారు. ఉద్యానశాఖ సహాయ సంచాలకులు సంతోష్, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు అనిల్ కుమారి, ఏవో శ్రీనివాసరాజు తదితరులు మాట్లాడారు.

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే : పెదనిండ్రకొలను సచివాలయంలో గ్రామ సర్పంచి ముగ్గళ్ల యాకోబు అధ్యక్షతన నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఎం.ఇంగర దైవ ఆశీర్వాదం మాట్లాడారు.

● బువ్వనపల్లి, నిడమర్రు గ్రామాల్లో గొర్రెలకు, మేకలకు 856 డోసులు మందు పంపిణీ చేసినట్లు పశు వైద్యుడు సందీప్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపుతప్పిన ఘటనలో ఓ యువకుడు మృతిచెందాడు. పోలీసుల కథనం ప్రకారం.. కృష్ణా జిల్లా పెడనకు చెందిన గాలి ముత్యు పండు (19) అతని బంధువు చిన్నారావు తాపీ పనులు చేస్తుంటారు. గతంలో రాజమహేంద్రవరంలో పనిచేసిన సమయంలో అక్కడ వీరికి కొంత డబ్బులు రావాల్సి ఉండటంతో అవి వసూలు చేసుకునేందుకు మంగళవారం ద్విచక్ర వాహనంపై వీరిద్దరూ పెడన నుంచి రాజమహేంద్రవరం బయలుదేరారు. నగర శివారు జాతీయ రహదారిపై ఓ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కన వంతెన గోడను ఢీకొనడంతో వాహనం నడుపుతున్న పండు తీవ్రంగా గాయపడి ఘటనా స్థలంలోనే మృతిచెందాడు. వెనుక కూర్చున్న చిన్నారావు స్వల్పగాయాలతో బయటపడ్డాడు. గ్రామీణ ఎస్సై దుర్గాప్రసాద్ తమ సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

భర్తపై కేసు... ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వేధిస్తున్న భర్త, అతని కుటుంబ సభ్యులపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారి కథనం ప్రకారం.. టి నరసాపురం మండలం మక్కినవారిగూడెంకు చెందిన సుజాతకు, వెంకటరమణకు 2012లో వివాహమైంది. కొంత కాలం కాపురం సజావుగా సాగినా భర్త వెంకటరమణతోపాటు అత్త, మామ, ఆడపడుచు సుజాతను వేధిస్తున్నారు. దీంతో బాధితురాలు ఏలూరు మహిళా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయటంతో సీఐ సుబ్బారావు ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి వెంకటరమణతో పాటు అతని తల్లిదండ్రులు, ఆడపడుచుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నేర వార్తలు

విశ్రాంత ఉద్యోగి చరవాణి చోరీ... ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఓ విశ్రాంత ఉద్యోగి నుంచి ఇద్దరు యువకులు చరవాణి లాక్కుపోయారు. పోలీసులు కథనం ప్రకారం.. శాంతినగర్‌కు చెందిన విశ్రాంత ఉద్యోగి గుజ్జుల రామదాసు గత నెల 27 సాయంత్రం సత్రంపాడు నుంచి నడుచుకుంటూ ఇంటికి వెళుతుండగా మన్నా చర్చి సమీపంలో ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు ఆయన వద్ద ఉన్న చరవాణి అపహరించారు. తొలుత వాహనం పడిపోయినట్లుగా నటించారు. ఓ యువకుడు దాన్ని లేపే ప్రయత్నం చేస్తుండగా.. ఈలోగా విశ్రాంత ఉద్యోగి వారి సమీపంలోకి రాగానే మరో యువకుడు చరవాణి లాక్కున్నాడు. ఆ తర్వాత ఇద్దరూ ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. పోలీసులు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కోళ్ల వ్యర్థాలు తరలిస్తున్న లారీల స్వాధీనం.. పెదపాడు, న్యూస్‌టుడే: కోళ్లు, జంతువుల వ్యర్థాలను తరలిస్తున్న రెండు లారీలను మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు పెదపాడు ఎస్సై కె.శారదాసతీశ్ తెలిపారు. ఆమె కథనం ప్రకారం.. విజయవాడ పరిసర ప్రాంతాల నుంచి పెదపాడు మండలంలోని చేపల చెరువుల వద్దకు తరలిస్తుండగా వసంతవాడ, తోటగూడెం వద్ద వాటిని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. చేపల చెరువుల యజమానులు, లారీ డ్రైవర్లు, లారీ యజమానులు, క్లీనర్‌లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జూదరుల అరెస్టు.. ఉంగుటూరు, న్యూస్‌టుడే: వెల్లమిల్లిలో ఓ ఇంట్లో నిర్వహిస్తున్న జూద శిబిరంపై దాడి చేసి తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నామని చేబ్రోలు ఎస్సై మామిడాల సూర్యభగవాన్ మంగళవారం తెలిపారు. వారి వద్ద నుంచి రూ. 35,860 స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

ఆ దారిలో.. ప్రయాణమంటే నరకమే

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఏలూరు ఒకటో నగరం వెన్నవల్లివారి పేటలోని లంబాడి పేట ప్రధాన రహదారి గుంతలు తేలి వాహనాల రాకపోకలకు, బాటసారుల నడకకు ప్రయాసలా మారింది. నిత్యం పాఠశాల విద్యార్థులు భారీ గుంతలతో ఛిద్రమైన మార్గంలో ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్షాల వేళ గుంతలు చెరువుల్లా మారి రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

(c) eenadu

రాజీతో సమయం, డబ్బు ఆదా

మాట్లాడుతున్న న్యాయమూర్తి మధుబాబు

చింతలపూడి, న్యూస్‌టుడే: ఈ నెల ఐదో తేదీన నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని చింతలపూడి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సీహెచ్.మధుబాబు అన్నారు. న్యాయవాదులతో స్థానిక కోర్టు ఆవరణలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి సీహెచ్.మధుబాబు మాట్లాడుతూ.. కేసులను రాజీ చేసుకుంటే సమయంతో పాటు డబ్బు ఆదా అవుతుందన్నారు. సమావేశంలో బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

పోలవరం
•పోలవరం • చింతలపూడి

బస్టాండ్ పరిశీలన

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం బస్టాండ్‌ను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఏలూరు ఆర్టీసీ అధికారులకు విజయవాడ జోన్-2 ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.విజయరత్నం ఆదేశించారు. తూర్పుగోదావరి జిల్లా పరిధిలో జరిగిన ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమానికి వచ్చిన ఆయన మంగళవారం పోలవరం బస్టాండ్‌ను సందర్శించారు. వర్షాలకు బస్టాండ్ లోపల అధ్వానంగా ఉండటంతో బస్సులు తిరగడానికి వీలులేకుండా పెరుగుతున్న చెట్లు, తుప్పలు అపరిశుభ్ర వాతావరణం చూసి వెంటనే చరవాణిలో ఆర్టీసీ అధికారులతో మాట్లాడారు. త్వరలో మళ్లీ వస్తానని అప్పటికి పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఆయన వెంట కొవ్వూరు ఇన్‌ఛార్జి డీఎం రవికుమార్ ఉన్నారు.

అడుగడుగునా గోతులు.. వర్షపు నీటితో మడుగులు!

అధ్వాన దారుల్లో వాహనదారుల అవస్థలు

నందాపురం మలుపు వద్ద గోతులు

చింతలపూడి, చింతలపూడి పట్టణం, టి.నరసాపురం, బుట్టాయగూడెం, పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల్లో పలు రహదారులు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. మూడ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోతుల్లో నీరు నిలిచి ప్రమాదకరంగా మారాయి. ఎక్కడ గొయ్యి ఉందో.. అర్థం కాక.. వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. కనీసం మరమ్మతులైనా చేపట్టాలని కోరుతున్నారు.

బుట్టాయగూడెం మండలం రామన్నగూడెం నుంచి నిమ్మలగూడెం అడ్డరోడ్డు వరకు రహదారిపై అడుగడుగునా ఉన్న గోతుల్లో వర్షం నీటితో నిండి మడుగులను తలపిస్తున్నాయి. పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఈ మార్గంలో రెండేళ్ల కిందట 2.7 కిలోమీటర్ల మేర తారు రోడ్డు నిర్మాణానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ నిధులు రూ.80 లక్షలు మంజూరయ్యాయి. పనులు చేపట్టిన కొద్ది రోజులకే నిధులు విడుదల కాకపోవడంతో నిలిచిపోయాయి. తిరిగి మళ్లీ ప్రతిపాదనలు పంపామని, మంజూరు కాగానే పనులు చేస్తామని పంచాయతీరాజ్ శాఖ ఏఈ అంకిరెడ్డి తెలిపారు.

పోలవరం బస్టాండ్‌కు వెళ్లే మార్గం ఏమాత్రం చినుకులు పడినా అధ్వానంగా మారిపోతుంది. బస్సులు రాకపోకలతో ఏర్పడిన గోతుల కారణంగా మరింత దయనీయంగా ఉందని ప్రయాణికులతో పాటు సిబ్బంది గగ్గోలు పెడుతున్నారు. లోపల బురద అంతా బస్సులతో పాటు ప్రధాన రహదారిపైకి చేరడంతో ద్విచక్రవాహనాలు జారి పోతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

బొర్రంపాలెంలో ఇలా..

టి.నరసాపురం మండలంలో రహదారులు అధ్వానంగా మారాయి. ప్రధానంగా టి.నరసాపురం, మక్కినవారిగూడెం, బొర్రంపాలెం వంటి పెద్ద గ్రామాల మధ్యలో రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. దీంతో వాహనదారులు, ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయని, టెండర్లు పూర్తి కాగానే పనులు ప్రారంభిస్తామని జంగారెడ్డిగూడెం ఆర్‌అండ్‌బీ డీఈ హరికృష్ణ తెలిపారు.

రాళ్లు పోసి.. చింతలపూడి బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లే రహదారిపై పాత ఇంటిని తొలగించిన రాళ్లను తెచ్చిపోశారు. దీంతో ద్విచక్ర వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షం కురిస్తే నీరు నిలిచి రాళ్లు కనిపించక మరింత ప్రమాదకరంగా ఉంటుంది.

చింతలపూడి పట్టణంలో రహదారులు మరమ్మతులు చేపట్టి ఆరు నెలలైనా కాకుండానే మళ్లీ గోతులు పడ్డాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని బైపాస్ రహదారి సమీపంలో, రత్నా థియేటర్, ఫైర్‌స్టేషన్ వద్ద పెద్ద పెద్ద గోతులు పడ్డాయి. పట్టణంలోని ప్రధాన రహదారి మార్గంలోనూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది. దీంతో ఇటీవల మరమ్మతులు చేపట్టారు. కానీ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మళ్లీ గోతులు పడటంతో వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. పరిశీలించి చర్యలు చేపడతామని ఆర్‌అండ్‌బీ ఏఈ సుందరరావు తెలిపారు.

10 AM to 1 PM
మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం : 80085 74478
కొయ్యలగూడెం : 80085 74947
చింతలపూడి : 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ?చింతలపూడిలోని పాతబస్టాండ్ నుంచి కొవ్వూరువారిపేట వెళ్లే రహదారి ఆక్రమణకు గురైంది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిపడుతున్నాం. -సతీశ్, స్థానికుడు
✔ సర్వే చేసి ఆక్రమణలు తొలగిస్తాం. -రాంబాబు, కమిషనర్

కోడెనాగు హల్‌చల్

పామును చూపుతున్న క్రాంతి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఓ పాము హల్‌చల్ చేసింది. స్టేషన్ వెనుక వైపు ఉన్న మూత్రశాలలోకి మంగళవారం కోడె నాగు దూరింది. గమనించిన కానిస్టేబుళ్లు స్థానిక స్నేక్‌సేవియర్ సొసైటీ అధ్యక్షుడు క్రాంతికి సమాచారం అందించారు. ఆయన ఆరడుగుల కోడె నాగును చాకచక్యంగా పట్టుకుని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారు.

దొరసానిపాడు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా రత్నాజీ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడు తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మద్దిపాటి రత్నాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు ఎన్నుకున్నారు. ఈ పదవి ఇచ్చినందుకు గాను గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, తెదేపా మండలాధ్యక్షుడు లంకా సత్యనారాయణకు రత్నాజీ కృతజ్ఞతలు తెలిపారు.

వామనావతారంలో జగన్నాథస్వామి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం లక్ష్మీపురం జగన్నాథస్వామి రథోత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా జగన్నాథస్వామి మంగళవారం వామనావతారంలో దర్శనమిచ్చారు. స్వామివారిని భక్తులు దర్శించి తరించారు.

అశ్వ వాహనంపై అంజనీపుత్రుడు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల తూర్పు వీధిలో కొలువైన ఆంజనేయస్వామి మంగళవారం అశ్వ వాహనంపై ఊరేగారు. హనుమద్ జయంతి ఉత్సవాలు ముగింపును పురస్కరించుకుని టీన్‌మార్, డప్పుల వాయిద్యాల నడుమ వేడుకను నేత్రపర్వంగా జరిపించారు. ముందుగా అశ్వ వాహనాన్ని పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం స్వామివారిని వాహనంలో కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత స్వామివారిని గ్రామ పురవీధుల్లో ఊరేగించారు.

ఎంపీ దృష్టికి విద్యుత్తు సమస్య

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పొంగుటూరు పంచాయతీ పరిధిలో నెలకొన్న విద్యుత్తు సమస్యపై ఏలూరు ఎంపీ మహేశ్ కుమార్ స్పందించారు. తెదేపా కొయ్యలగూడెం మండల అధ్యక్షుడు పారేపల్లి నరేశ్ ఆధ్వర్యంలో నాయకులు ఎంపీని ఏలూరులోని ఆయన కార్యాలయంలో మంగళవారం కలిశారు. పొంగుటూరు, కన్నాయగూడెం గ్రామాల్లో విద్యుత్తు సరఫరా సక్రమంగా లేక గ్రామస్థులు పడుతున్న అవస్థలను వివరించారు. ఈ సందర్భంలో ఎంపీ సంబంధిత అధికారులతో చరవాణిలో మాట్లాడి సమస్యను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారని నరేశ్ తెలిపారు. ఎంపీని కలిసినవారిలో మద్దుకూరి కృష్ణ, ప్రగడ రమేష్, పసుపులేటి వెంకటరమణ తదితరులున్నారు.

పింఛను పెంపుతో బడుగులకు భరోసా

బుట్టాయగూడెం: వృద్ధుడికి పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: ప్రభుత్వం అందజేస్తోన్న సామాజిక పింఛన్లు పేద కుటుంబాల జీవనానికి మరింత భరోసాను నిలుస్తున్నాయని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. బుట్టాయగూడెంలో మంగళవారం ఆయన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కామవరపుకోట, న్యూస్‌టుడే: బడుగు బలహీన వర్గాలకు భరోసాగా పింఛను పెంపుదల చేసి సకాలంలో అందిస్తున్న ఘనత చంద్రబాబుదని మాజీ ఎమ్మెల్యే గంటా మురళీరామకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక యానాదుల కాలనీలో సచివాలయ సిబ్బందితో కలిసి వృద్ధులకు, డయాలసిస్ రోగులకు పెన్షన్లు అందజేశారు. అనంతరం తెదేపా నాయకులతో కలిసి కాలనీలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కూటమి పాలన ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ పిలుపు మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని కలిసి కట్టుగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కిలారు సత్యనారాయణ, వజీర్ ఖాన్, గోపి, భాస్కరరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

టి.నరసాపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెదేపా రాష్ట్ర కార్యదర్శి జయవరపు శ్రీరామమూర్తి అన్నారు. కేతవరంలో మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీ చేస్తున్న మురళీరామకృష్ణ

www.JANAKULA.IN

3,738 మందికి కౌలు కార్డుల అందజేత లక్ష్యం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెంలో 3,738 మంది రైతులకు ఈ సీజన్‌లో కౌలు కార్డులు ఇవ్వాలన్నది తమ లక్ష్యమని వ్యవసాయాధికారి పవన్‌కుమార్ తెలిపారు. మండల వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ.. గుర్తింపు కార్డుల కోసం కౌలు రైతులు తమ వద్ద దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయ శాఖకు చెందిన పాడి పంటలు నెలవారీ పుస్తకాన్ని రైతులకు అందజేశారు. రైతులు అల్లూరి రామకృష్ణ, పిండి రాము, కొంచాడ ఉమాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం: పుస్తకం ప్రదర్శిస్తున్న రైతులు

చింతలపూడి, న్యూస్‌టుడే: కౌలు రైతులంతా తప్పనిసరిగా సీసీఆర్ కార్డులు తీసుకోవాలని ఏవో మురళీకృష్ణ అన్నారు. మండలంలోని యర్రంపల్లిలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పొందాలంటే కౌలు కార్డులు ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారిణి షాఫియా పాల్గొన్నారు.

నారుమడుల యజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

పోలవరం, న్యూస్‌టుడే: ఎకరానికి అయిదు సెంట్ల వరి నారు సరిపోతుందని వ్యవసాయశాఖధికారి కె.రాంబాబు అన్నారు. మండలంలోని ప్రగడపల్లిలో మంగళవారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వరినారుమడుల యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఎకరం చేలో సంప్రదాయ పద్ధతిలో నాట్లు వేయడానికి 20 నుంచి 25 కిలోలు, వేదజల్లే పద్ధతికి 24, బెంగాల్ విధానంలో 12 నుంచి 15 కిలోల విత్తనాలు చల్లుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతు సేవాకేంద్ర సిబ్బంది కె.రమ్య తదితరులు పాల్గొన్నారు.

వాగు.. నిర్లక్ష్యం నిండు!

మురికి కూపంలా దర్శనమిస్తున్న పాతలకుంట వాగు

ధర్మాజీగూడెం(లింగపాలెం, న్యూస్‌టుడే): ధర్మాజీగూడెంలోని పాతలకుంట వాగు నిర్లక్ష్యానికి గురైంది. పూర్వం గ్రామంలోని వర్షపు నీరు ఎర్రకుంట చెరువులోకి వెళ్లేలా గ్రామస్థులు ఊరి మధ్య నుంచి వాగును తవ్వారు. ఊరు మధ్యలో ఉండటంతో గ్రామంలోని చెత్తాచెదారం వేయడంతో వాగు పూర్తిగా పూడిపోయింది. కొన్నేళ్ల నుంచి పూడిక తీయకపోవడంతో నీరు ప్రవహించే మార్గం లేక ఇళ్లలోని వాడకపు నీరు వాగులో చేరి మురికి కూపంలా దర్శనమిస్తోంది. వర్షాకాలం వస్తే పొంగి గ్రామంలోని 3, 4 వార్డుల్లో కొన్ని గృహాలు ముంపునకు గురవుతున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. ఈ విషయమై జలవనరుల శాఖ ఏఈ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ. . పూడిక తీత పనులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామన్నారు.

నిలిచిన ట్రాఫిక్

వృక్షాన్ని తొలగిస్తున్న అధికారులు, స్థానికులు

లింగపాలెం, న్యూస్‌టుడే: ఈదురుగాలులతో కూడిన వర్షం కారణంగా ఏలూరు- చింతలపూడి ప్రధాన రహదారిపై లింగపాలెం సీతమ్మ చెరువు సమీపంలో భారీ చింతచెట్టు మంగళవారం ఉదయం నేలకొరిగింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సుమారు గంట పాటు ఇరువైపులా వాహనాలు ఆగిపోయాయి. ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. గ్రామస్థులు, అధికారులు పొక్లెయిన్ సాయంతో చెట్టును తొలగించారు.

కూలిన చెట్టు

పోలవరం, న్యూస్‌టుడే: ఎల్ఎన్డీపేట సమీపంలో 365బీబీ జాతీయ రహదారిపై ఉదయం చెట్టు కూలిపోవడంతో వాహనాల రాకపోకలకు కొంతసేపు అంతరాయం ఏర్పడింది. పోలవరం ప్రధాన వీధుల్లో నీరు నిలిచిపోవడంతో డ్రెయిన్లలో పూడిక తీసే పనిలో పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు. పోలవరం తహసీల్దార్ కార్యాలయంలో 20.4 మి.మీ. వర్షపాతం నమోదైంది.

అంచు.. ప్రమాదం పొంచు!

కట్కూరు- యడవల్లి మార్గంలోని ప్రధాన రహదారి చివరి అంచు కుంగి గొయ్యి ఏర్పడింది. ఇక్కడ ఎలాంటి సూచిక ఏర్పాటు చేయలేదు. వాహన చోదకులు దగ్గరకెళ్లే వరకూ గొయ్యి కనిపించడం లేదు. పొరపాటున వాహనాలు అదుపుతప్పి పడితే భారీ మూల్యమే చెల్లించాల్సి ఉంటుందని చోదకులు, ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, వేలేరుపాడు గ్రామీణ**

ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శుక్లాబోయిన రాంబాబు డిమాండ్ చేశారు. కొయ్యలగూడెం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలో సెక్టార్లస్థాయి అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సంఘం సమావేశాలు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సమావేశాల్లో భాగంగా బయ్యనగూడెం సెక్టార్ నుంచి లక్ష్మీశ్యామల, మంగ, నాగమణి, పొంగుటూరు సెక్టారుకు నాగదేవి, భాగ్యలక్ష్మి, రాజేశ్వరి, కొయ్యలగూడెం సెక్టారుకు శిరీష, జ్యోతి, గంగారత్నం, ప్రతినిధులుగా ఎన్నికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సంఘం అధ్యక్షురాలు భారతి పాల్గొన్నారు

నేటి నుంచి 'సుపరిపాలనలో తొలి అడుగు'

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం పట్టణంలో బుధవారం నుంచి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి పర్యటన ప్రారంభించనున్నట్లు తెదేపా పట్టణ అధ్యక్షుడు కొండ్రెడ్డి కిశోర్ తెలిపారు. తెదేపా పట్టణ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన కూటమి నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. అశ్వారావుపేట రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బుధవారం కార్యక్రమానికి శ్రీకారం చుడతామన్నారు.

జిల్లా మహాసభల విజయవంతానికి పిలుపు

గోడ ప్రతులు ప్రదర్శిస్తున్న ఆంజనేయరాజు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: చింతలపూడిలో ఈ నెల 5, 6, 7 తేదీల్లో జరగనున్న సీపీఐ జిల్లా మహా సభలను విజయవంతం చేయాలని పార్టీ కొయ్యలగూడెం మండల శాఖ కార్యదర్శి ఆంజనేయ రాజు కోరారు. కొయ్యలగూడెంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ అనుబంధ సంఘాల సభ్యులతో పాటు ప్రజలు రావాలని విజ్ఞప్తి చేశారు. మహా సభల గోడ ప్రతులను సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. వెలగల నాని, రామకృష్ణ, రాంబాబు, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

9న కార్మికుల సమ్మె

మాట్లాడుతున్న బలరాం

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే : దేశవ్యాప్తంగా ఈ నెల 9న నిర్వహించే కార్మిక సమ్మెకు సీపీఎం సంపూర్ణ మద్దతు ఇస్తోందని రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బి.బలరాం తెలిపారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలంగా మార్చడం అన్యాయమన్నారు. జిల్లా కార్యదర్శి ఎ.రవి, మండల కార్యదర్శి ఎం.జీవరత్నం తదితరులు మాట్లాడారు. కార్యక్రమలో డీఎన్‌వీడీ ప్రసాద్, ఆర్.లింగరాజు, తెల్లం రామకృష్ణ, పి.రామకృష్ణ, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు సత్కారం

వైద్యులను సన్మానించిన లయన్స్ క్లబ్ సభ్యులు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని జంగారెడ్డిగూడెం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 50 మంది వైద్యులను మంగళవారం ఘనంగా సత్కరించారు. లయన్స్ అధ్యక్షుడు దాసరి శేషుకుమార్, ప్రతినిధులు రత్నకుమారి, రవిచంద్రారెడ్డి, కాకర్ల వీరభద్రరావు, కన్నం హనుమంతరావు, కొండపల్లి పండు, మద్దిపాటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడిలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులను మంగళవారం సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టి.నరసాపురం, న్యూస్‌టుడే: టి.నరసాపురంలో లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు పెద్దిన ప్రసాదు ఆధ్వర్యంలో టి.నరసాపురం పీహెచ్‌సీ వైద్యురాలు కల్పనను సన్మానించారు. అధ్యక్షుడు లింగారెడ్డి శ్రీనివాస్, కార్యదర్శి వంశీ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఆనందం సుబ్బారావు పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బీసీ రాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు వైద్యులను సత్కరించారు. కార్యదర్శి మురళీకృష్ణ, సత్యనారాయణ, బసవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: అంతర్జాతీయ వైద్యుల, ఆడిటర్ల దినోత్సవాలను కొయ్యలగూడెంలో నిర్వహించారు. రోటరీ అసిస్టెంట్ గవర్నర్ అయిలూరి విశ్వనాథశర్మ ఆధ్వర్యంలో వైద్యులు, ఆడిటర్లను క్లబ్ సభ్యులు సత్కరించారు. మాదేటి సత్యనారాయణ, కొనల్ల రామచంద్రరావు, సభ్యులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు నాగసూరి మాధురి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. చార్టర్డ్ అకౌంట్స్, వైద్యుల దినోత్సవం సందర్భంగా సీఏలు, వైద్యులను సత్కరించారు. గోకుల తిరుమల పారిజాతగిరిలో మొక్కలు నాటారు.

టి.నరసాపురంలో వైద్యురాలికి సత్కారం

కలెక్టరు ఆదేశాలతో బాలసదనం పరిశీలన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: బాల సదనంలో విద్యార్థులు పడుతున్న అవస్థలు పరిశీలించేందుకు మంగళవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శారద నూజివీడు విచ్చేశారు. ఇక్కడ ఇరవై మందికిపైగా విద్యార్థులు ఆశ్రయం పొంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు. చిన్నారులు ఉంటున్న అద్దె భవనం కుప్పకూలే పరిస్థితికి చేరింది. విషయం కలెక్టరు వెట్రిసెల్వి దృష్టికి వెళ్లడంతో వెంటనే పరిశీలన నిమిత్తం పీడీని పంపించారు. అధికారులు నూతన భవనం కోసం వేట మొదలెట్టారు. స్వయంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ శారద సూపర్‌వైజర్ రాగమయితో కలిసి రెండు భవనాలను పరిశీలించారు.

ఆడిట్ నిర్వహణలో జాగ్రత్తలు అవసరం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఆడిట్ నిర్వహణలో సొసైటీల కార్యదర్శులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సహకార శాఖ నూజివీడు డిప్యూటీ రిజిస్ట్రార్ రవికుమార్ తెలిపారు. మంగళవారం సొసైటీల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 1 వ తేదీ నుంచి 6వ తేదీ వరకు నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు.

సారా స్థావరాలపై దాడి

కుక్కునూరు, న్యూస్‌టుడే: కిన్నెరసాని నది ఒడ్డున నిర్వహిస్తున్న సారా స్థావరాలపై కుక్కునూరు పోలీసులు సీఐ రమేశ్‌బాబు ఆధ్వర్యంలో సిబ్బంది దాడులు నిర్వహించారు. 1500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు.

నూతన అధ్యక్షుడిని కలిసిన భాజపా శ్రేణులు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్‌ను మంగళవారం విజయవాడలో మండల నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు భాజపా మండల అధ్యక్షుడు గొలిశెట్టి వాసు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో చిరవూరి శ్రీను, ముళ్లపూడి చిట్టి, మోడేపల్లి నాగు, తదితరులు పాల్గొన్నారు.

గొలుసు దుకాణాలు తొలగించాలి

టి.నరసాపురం, న్యూస్‌టుడే: మండలంలో మద్యం గొలుసు దుకాణాలను వెంటనే తొలగించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గుడెల్లి వెంకట్రావు అన్నారు. టి.నరసాపురంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో మూడు నుంచి ఆరు వరకు గొలుసు దుకాణాలు ఉన్నాయని, అధికారులు పట్టించుకోకపోవడంతో వాటి సంఖ్య పెరుగుతూనే ఉందని ఆరోపించారు.

కొత్త ఆలోచనలతో సృజనాత్మకత మెరుగు

ప్రసంగిస్తున్న శ్రీనివాసరావు

జంగారెడ్డిగూడెం, న్యూస్‌టుడే: విద్యార్థులు కొత్త ఆలోచనలు చేయడంతో సృజనాత్మకత పెరుగుతుందని సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ బి.శ్రీనివాసరావు అన్నారు. కళాశాలలో మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం, ఉన్నత విద్యా మండలి సంయుక్త ఆధ్వర్యంలో యువత, సృజనాత్మక ఆలోచనలు అన్న అంశంపై సదస్సు నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసాద్‌బాబు సదస్సుకు అధ్యక్షత వహించారు. ఇందులో శ్రీనివాసరావు మాట్లాడుతూ.. యువత సామాజిక పరిస్థితులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సదస్సులో అధ్యాపకులు యు.వెంకటాచార్యులు, మట్టా మధు, పి.సన్యాసిరావు తదితరులు మాట్లాడారు.

ట్రాక్టరు ట్రక్కు చోరీ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ట్రాక్టరు ట్రక్కు చోరీ ఘటనపై జంగారెడ్డిగూడెం పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన కొండపల్లి వెంకటేశ్వరరావు స్థానికంగా ట్రాక్టరు ట్రక్కుల తయారీ, మరమ్మతులు చేసే దుకాణాన్ని 20 ఏళ్ల నుంచి నడుపుతున్నారు. ఈ క్రమంలోనే కొయిదా గ్రామానికి చెందిన చిట్టిబాబు కొత్త ట్రక్కు కావాలని చెప్పడంతో.. దానిని తయారు చేసి ఏలూరు రోడ్డులోని తన స్థలంలో కొద్ది రోజుల క్రితం ఉంచారు. గత నెల 26న ఆ ట్రక్కును గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించుకుపోయారని బాధితుడు వెంకటేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

భార్యను వేధిస్తున్న భర్తపై కేసు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: భార్యను వేధిస్తున్న భర్తపై బాధితురాలి ఫిర్యాదు మేరకు జంగారెడ్డిగూడెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన వసంతకు.. ద్వారకాతిరుమల మండలం దొరసానిపాడుకు చెందిన సత్తెనపల్లి శివకృష్ణతో అయిదేళ్ల కిందట వివాహమైంది. రెండేళ్లుగా శివకృష్ణ మరో మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో పాటు కట్నం తీసుకురావాలని వసంతను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాడు. ఇందుకు కుటుంబసభ్యులు సైతం సహకరిస్తుండటంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఏలూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వేధిస్తున్న భర్త, అతని కుటుంబ సభ్యులపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. టి.నరసాపురం మండలం మక్కినవారిగూడేనికి చెందిన సుజాతకు, వెంకటరమణకు 2012లో వివాహమైంది. కొంత కాలం కాపురం సజావుగా సాగినా.. భర్త వెంకటరమణతో పాటు అత్త, మామ, ఆడపడుచు సుజాతను వేధిస్తున్నారు. దీంతో బాధితురాలు ఏలూరు మహిళా పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో సీఐ సుబ్బారావు ఆదేశాల మేరకు.. మంగళవారం రాత్రి వెంకటరమణతో పాటు అతని తల్లిదండ్రులు, ఆడపడుచుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

(c) eenadu

నూజివీడు
•నూజివీడు •కైకలూరు

కలెక్టరు ఆదేశాలతో బాలసదనం పరిశీలన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: బాల సదనంలో విద్యార్థుల వసతున్న అవస్థలు పరిశీలించేందుకు మంగళవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శారద నూజివీడు విచ్చేశారు. ఇక్కడ ఇరుకైన గదుల్లో ఉంటూ విద్యార్థులు ఆశ్రయం పొంది ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు. చిన్నారులు ఉంటున్న అద్దె భవనం కప్పు కూలే పరిస్థితికి చేరింది. విషయం కలెక్టరు వెట్రిసెల్వి దృష్టికి వెళ్లడంతో వెంటనే భవనం నిమిత్తం పీడీని పంపించారు. అధికారులు నూతన భవనం కోసం వేట మొదలెట్టారు. స్వయంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ శారద సూపర్‌వైజర్ రాగమయితో కలిసి రెండు భవనాలను పరిశీలించారు. ఆ భవనాల్లో ఒక భవనానికి స్వల్ప మరమ్మతులు చేయాల్సి ఉందని, అవి పూర్తి అయిన వెంటనే ఇక్కడ నుంచి తరలిస్తామని పీడీ పేర్కొన్నారు.

ధ్యానంతో బహుముఖ ప్రయోజనాలు

మెడిటేషన్ చేస్తున్న విద్యార్థులు

కలిదిండి, న్యూస్‌టుడే: ధ్యానంతో జ్ఞాపకశక్తి, మనో వికాసం, ఏకాగ్రత వంటి బహుముఖ ప్రయోజనాలు ఉంటాయని హైదరాబాద్‌కు చెందిన పిరమిడ్ ఆధ్యాత్మిక సొసైటీ ప్రతినిధి మిట్ట మనోహర్ తెలిపారు. తాడినాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించారు. ధ్యానం చేసే విధానంపై అవగాహన కల్పించారు. హెచ్.ఎం. జీవీ రమణ, విద్యా కమిటీ ఛైర్మన్ కాపవరపు సింహాద్రి అప్పారావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందాలి

ముసునూరు, న్యూస్‌టుడే: ప్రతి కౌలు రైతు గుర్తింపు కార్డు పొందాలని మండల వ్యవసాయ అధికారి ఎ.రామచంద్రరావు అన్నారు. మంగళవారం ముసునూరు మండలం కొర్లగుంట, ముసునూరు గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వరి నాటేటప్పుడు నారు ఆకు కొనలు తుంచి నాటాలన్నారు. పచ్చిరొట్ట పైరును సాగు పొలాలను, వెదజల్లిన వరి పొలాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.

రైతులకు సూచనలు చేస్తున్న శాస్త్రవేత్తలు

అమ్మో దారులిలా.. ప్రయాణమెలా..

రాచపట్నంలో భారీ గుంతల్లో వాహనదారుల ఇక్కట్లు

కైకలూరు, న్యూస్‌టుడే: చిరుజల్లులు కురిస్తే చాలు కైకలూరు- కలిదిండి ప్రధాన రోడ్డు మార్గం వాహనచోదకులను భయపెడుతోంది. గుంతల మయంగా మారిన ఈ మార్గంలో ప్రయాణమంటేనే ప్రజలు ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి. గత వైకాపా ప్రభుత్వం ఈ రోడ్డు అభివృద్ధిని పట్టించుకున్న పాపాన పోలేదు సరికదా చిన్నపాటి గుంతలను పూడ్చటంలో మీనమేషాలు లెక్కించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రూ.3 కోట్లతో నూతన రోడ్డు ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. అయితే వర్షాల కారణంగా గుత్తేదారు పనులు ప్రారంభించలేదు. దీనిపై ఆర్ అండ్ బీ డీఈ అనిల్‌కుమార్‌ను వివరణ కోరగా వర్షం తగ్గిన వెంటనే రోడ్డు పనులు ప్రారంభిస్తామని, ఈలోగా గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

మండవల్లి, న్యూస్‌టుడే: అమ్మో ఆ దారిలో ప్రయాణం నరకమంటూ లంక గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షాలకు లంక గ్రామాల రహదారులు బురదతో వాహనాలు వెళ్లేందుకు వీలు లేకుండా తయారవుతున్నాయి. మరీ ముఖ్యంగా ఇంగిలిపాకలంక నుంచి పెనుమాకలంకకు వెళ్లే 8 కిలోమీటర్ల రహదారి 20 ఏళ్లుగా శిథిలావస్థలోనే ఉంది. రోడ్డుపైన పెద్దపెద్ద గుంతలు పడి ప్రయాణికుల వాహనాలు వెళ్లే పరిస్థితి లేదు. ఎక్కడ చూసినా భారీ గోతులు.. ఎత్తు పల్లాలు.. పక్కనే ఉన్న కాలువలోకి సగం రోడ్డు జారి ప్రమాదాలకు నెలవుగా మారింది. ఈ రోడ్డు నాలుగు గ్రామాల్లోని 8 వేల మందికి బతుకే కాకుండా గుడివాడకు వెళ్లేందుకు 15 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.

నందిగామలంక వద్ద రోడ్డెక్కిన నీరు..

చినుకుపడితే చిత్తడే.. ఇక చినుకు పడితే ఇక వాహనాలు ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. వర్షం దాటికి గుంతల్లో నీరు చేరి చేపల చెరువులను తలపిస్తున్నాయి. భారీ ఎత్తున పేరుకుపోయిన బురదలో అడుగు తీసి వేయలేని పరిస్థితి నెలకొంది.

రెండుసార్లు శంకుస్థాపన.. ఈ రోడ్డును నిర్మించేందుకు 2018లో రూ.4 కోట్లతో, గత ప్రభుత్వ హయాంలో 7.8 కోట్లతో శంకుస్థాపన చేసినా రోడ్డు నిర్మించలేదు. ఈ రోడ్డుతోనే ఏలూరు నుంచి గుడివాడకు వెళ్లేందుకు దగ్గరి దారిగా ఈ రోడ్డును నిర్మించడం వల్ల 15 వేల మంది ప్రజలు లబ్ధిపొందనున్నారు. దీనిపై రోడ్డు భవనాల డీఈ అనిల్ కుమార్‌ను వివరణ కోరగా ఇంగిలిపాకలంక నుంచి పెనుమాకలంక వరకు రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వంలో మంజూరైన నిధులు రద్దయ్యాయని తర్వాత అంచనాలతో నివేదికలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	కైకలూరు	:73060 88555
ముసునూరు	: 93983 81268	కలిదిండి	:90594 84862

కైకలూరు, న్యూస్‌టుడే: ? కైకలూరు రక్షిత తాగునీటి పథకం నుంచి కుళాయిల్లో సరఫరా చేస్తున్న నీరు దుర్వాసన వస్తుంది. తాగేందుకు ఏమాత్రం ఉపయోగపడటం లేదు.- **మల్లికార్జునరావు, బ్రహ్మంగారి గుడివీధి** ✔ క్లోరినేషన్ చేసిన శుద్ధజలం అందించేలా చర్యలు తీసుకుంటాం. - **వై.ప్రసాద్, పంచాయతీ ఈవో**

శివనామ పారాయణ చేస్తున్న మహిళలు

ఆషాఢం సారె సమర్పణ

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు శ్యామలాంబ అమ్మవారికి ఆలయ క్షేత్రంలోని పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వారికి ఆలయ మాస్టారు పుష్పయించుకున్న వికాస తరంగిణి మహిళల ఆధ్వర్యంలో సారె సమర్పించారు. ఈ సందర్భంగా స్వామివారికి అర్చకులు విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించి దర్శనం కల్పించారు. ఈవో వీఎన్‌కే శేఖర్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రీమన్నారాయణ గోష్ఠి బృందం చిట్టి హేమలత ఆధ్వర్యంలో శివనామ పారాయణ నిర్వహించారు.

నూతన వంగడాలు సాగు చేయాలి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: కాలానుగుణమైన విత్తనాల వినియోగం, బీడ పీడలను తట్టుకుని అధిక దిగుబడినిచ్చే నూతన వంగడాలను రైతులు సాగు చేయాలని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త ఫణి కుమార్ సూచించారు. పెదగొన్నూరు, కొర్రగుంటపాలెంలో మంగళవారం నిర్వహించిన 'పొలం పిలుస్తోంది'లో ఆయన పాల్గొని మాట్లాడారు. మార్టేరు పరిశోధన కేంద్రం నుంచి కొత్తగా వచ్చిన 1221, 1262 రకాల విత్తనాలు ఈ ప్రాంతానికి బాగా సరిపోతాయని తెలిపారు. మండలంలో ఏవో జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులు వెదజల్లడం కంటే డ్రమ్ సీడర్ విధానంలో సాగు చేస్తే వరి సాగు మెలకెత్తే కలుపు నివారణకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఏవో వేణుమాధవ్ మాట్లాడుతూ కౌలు రైతులందరూ విధిగా కౌలు కార్డులను తక్షణమే వీఆర్వోలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మినీ కిట్ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు.

ప్రతి ఇంటికీ సంక్షేమ లబ్ధి కల్పనే లక్ష్యం

చాట్రాయి, న్యూస్‌టుడే: ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాన్ని అందించే లక్ష్యంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పని చేస్తూ, త్వరలో ప్రతి ఇంటిని సందర్శించి చేపట్టిన అభివృద్ధిని తెలియ చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారని తెదేపా ఎస్సీ విభాగ నాయకుడు నక్కా రాము తెలిపారు. సూరంపాలెం, చనుబండ గ్రామాల్లో మంగళవారం ఆయన జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి మేరుపోతు శ్రీనివాసరావుతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు.

మండవల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం అందిస్తున్న సామాజిక పింఛన్ల పంపిణీతో పేదల బతుకులకు భరోసా కల్పిస్తుందని మండవల్లి సర్పంచి యూన్నీ పేర్కొన్నారు. ఏ ఆసరా లేని వితంతు, వృద్ధులు, దివ్యాంగులకు సామాజిక పింఛన్లే ఆధారమని తెలిపారు. అర్హులైన వారందరికి పింఛన్లను పంపిణీ చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. 95 శాతానికిపైగా మంగళవారం పింఛన్ దారులకు మొత్తాలను అందించినట్లు ఎంపీడీవో నాగలింగాచారి పేర్కొన్నారు. బుధవారం 100 శాతం పంపిణీ చేస్తామని తెలిపారు.

నగదు అందిస్తున్న తెదేపా నాయకుడు రాము

కైకలూరు, న్యూస్‌టుడే: ఒకటో తేదీన ఠంచనుగా పింఛను అందిస్తూ కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెదేపా బూత్ కన్వీనర్ వీరబాబు, సుధ, పట్టణ తెదేపా అధ్యక్షుడు పడమట వాసు అన్నారు. మంగళవారం కైకలూరు పట్టణంలోని పలు వార్డుల్లో తెదేపా శ్రేణులు, సచివాలయ సిబ్బందితో ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ల నగదు పంపిణీ చేశారు. గత వైకాపా ప్రభుత్వం విడతల వారీగా పింఛన్లు పెంచి దగా చేస్తే.. ఇచ్చిన మాటకు కట్టుబడి రెట్టింపు పింఛను అందించిన ప్రజా సేవకుడు చంద్రబాబునాయుడని కొనియాడారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు తెంటు నాగేశ్వరరావు, భాస్కరరావు, మోహన్, రసూల్‌ఖాన్, శివ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

కలిదిండి, న్యూస్‌టుడే : ప్రభుత్వ బడుల్లో విద్యార్థులకు దాతలు బహుముఖ రూపాల్లో చేయూతనివ్వడం అభినందనీయమని తెదేపా మండల అధ్యక్షుడు పోకల జోగిరాజు మంగళవారం పేర్కొన్నారు. హ్యాండ్ ఇన్ హ్యాండ్ సంస్థ ప్రతినిధులు రేమిల్లి సునీల్‌కుమార్, సురేష్‌కుమార్ సోదరులు రూ.3 లక్షల విలువైన బ్యాగులు, రాత పుస్తకాలు బొస్సులారంపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అందించారు. తాము చదువుకున్న పాఠశాలలోని విద్యార్థులకు చేయూతనిచ్చే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నామని దాతలు పేర్కొన్నారు. హెచ్‌ఎం సునీలా జ్యోతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం సేవలు అభినందనీయం

కైకలూరు, న్యూస్‌టుడే: నిరుపేదలకు అండగా ఉంటూ ఆసరా ర్తులకు విద్య, వైద్యం వంటి సేవలతో చేయూత నందిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం చేస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ అన్నారు.

వృద్ధులకు దుప్పట్లు ఇస్తున్న జయమంగళ

ఈ మేరకు స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం సంఘం నిర్వాహకులు ఆధ్వర్యంలో జయమంగళ చేతుల మీదుగా పలువురు వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశారు. సంఘం సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. వైస్ ఎంపీపీ మంగినేని రామకృష్ణ, గురజాడ ఆనందకుమార్, తుపాకుల సుబ్బారావు, కొండ ప్రసాద్, దీవెల బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

సినిమా

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	మార్గన్
సత్యనారాయణ మినీ	
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	కన్నప్ప
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	కుబేర
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	ఎఫ్ । ద మూవీ
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	ఓదెల 2
కైకలూరు: విజయలక్ష్మి జీ3	కన్నప్ప
మాగంటి సినిమాస్	మార్గన్
శ్రీవెంకటరమణ సినిమాస్	కుబేర
ముదినేపల్లి: పూర్ణిమ	కన్నప్ప

అయిదేళ్లూ కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారు: మంత్రి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో రాష్ట్రం ధ్వంసమైంది. ఐదేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంగళవారం నూజివీడు రోటరీ ఆడిటోరియంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పార్థసారథి మాట్లాడుతూ తెదేపా, జనసేన, భాజపాతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్తున్నామన్నారు. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని తీసుకుని వెళుతున్నామని పేర్కొన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు తెలియజేయాలన్నారు. 75శాతం హామీలను నెరవేర్చినట్లు చెప్పారు. గౌడ సోదరులకు వైన్ షాపుల్లో 15 శాతం రిజర్వేషన్ కల్పన చేసినట్లు తెలిపారు. నాయీబ్రాహ్మణులు, పద్మశాలీలకు, ఎస్సీలకు

మాట్లాడుతున్న పార్థసారథి

విద్యుత్తు రాయితీలు, గొర్రెలు, మత్స్య కారులకు రుణాలు పెంచడం, త్వరలో ఉచిత బస్సు పథకం అమలు, రైతులకు అన్నదాత సుఖీభవ, కోకో, పామాయిల్ పంటల ధరల పెంపు, మామిడి రైతులకు బీమా సౌకర్యం తదితరాలను చేపట్టినట్లు చెప్పారు. క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్లు, నాల్గు మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆపదలోని వారికి అండగా ఉంటా.. ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న కార్యకర్తలు, నాయకుల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటానని మంత్రి కొలుసు పార్థసారథి భరోసా కల్పించారు. ఆగిరిపల్లి మండలం చొప్పరమెట్లకు చెందిన తెదేపా నాయకుడు రామినేని మురళి, బళ్ల సూర్య ప్రకాశ్, బట్టే సూర్యకుమారి ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందారు. దాంతో మంగళవారం వారి గృహాలకు మంత్రి వెళ్లి పరామర్శించారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి భరోసా కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచి కూరాకుల ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన ఈవో కొండలరావు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సింగరాయపాలెంలోని లక్ష్మీ నరసింహస్వామి, అమృతేశ్వర స్వామి, బావాజీ మఠం గ్రూపు ఆలయాల ఈవోగా ఆకుల కొండలరావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన వైవీ నాయుడు ఉద్యోగ విరమణ చేయడంతో ఆయన స్థానంలో గుడ్లవల్లేరు మండలం కొండాలమ్మ ఆలయ ఈవోగా ఉన్న కొండలరావు వచ్చారు.

www.JANAKULA.IN

అంబులెన్స్ కావాలంటే.. గంట ఆగండి!

ఆపదలో ఉన్న రోగులను సకాలంలో ఆసుపత్రులకు తరలించి ప్రాణాలను కాపాడాల్సిన ఆపద్బాంధవి 108 వాహనానికి జబ్బు చేసింది. గత వైకాపా ప్రభుత్వం అయిదేళ్ల పాటు వీటి నిర్వహణను గాలికొదిలేసింది. మండల కేంద్రమైన ముసునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన 108 వాహనం తరచూ మొరాయిస్తుండటంతో నెల రోజుల కిందట మరమ్మతుల నిమిత్తం విజయవాడకు తరలించారు. అత్యవసర పరిస్థితుల్లో గర్భిణులు, ఇతర రోగులు అంబులెన్సు కోసం ఫోన్ చేస్తే.. పక్క మండలాల నుంచి రావాలని, గంట సమయం పడుతుందని అటునుంచి సమాధానం వస్తుంది. దీంతో చేసేది లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన దుస్థితి ఏర్పడింది. దీంతో నెల రోజుల నుంచి సేవలు అందడం లేదు. వాటి లోపల సీట్లు పాడవడం, లైట్లు, బ్యాటరీలు సరిగా పనిచేయకపోవడం, సెల్ఫ్ సమస్య, అదనపు టైర్లు లేకపోవడం వంటి సమస్యలు ఏర్పడ్డాయి. కాలం చెల్లిన వాహనాల కారణంగా అటు సిబ్బంది, ఇటు క్షతగాత్రులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై వైద్యురాలు షకీనా ఇవాంజెలిన్‌ను సంప్రదించగా.. అత్యవసర సమయంలో పక్క మండలాల నుంచి వాహనాన్ని రప్పిస్తున్నామన్నారు. మరమ్మతులకు గురైన అంబులెన్సు వారం రోజుల్లో అందుబాటులోకి వస్తుందని చెప్పారు. **- న్యూస్‌టుడే, ముసునూరు**

ప్రారంభించకుండానే... శిథిలావస్థకు..!

చిన్నంపేట వ్యవసాయ క్షేత్రంలో నిర్మించిన అంగన్‌వాడీ కేంద్ర భవనం ప్రారంభానికి నోచుకోకుండానే శిథిలావస్థకు చేరుతోంది. గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో ఇక్కడ రూ.4 లక్షల నిధులతో భవన నిర్మాణాన్ని చేపట్టారు. నిధులు చాలక అసంపూర్తిగా వదిలేశారు. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటిని నిర్లక్ష్యంగా వదిలేసింది. సమీపంలో పాఠశాల శిథిల భవనంలో కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. తాజాగా కూటమి ప్రభుత్వం భూగర్భ జలాలను కాపాడేందుకు ఇంకుడు గుంతలను నిర్మించేందుకు రూ.20 వేలు నిధులు ఇవ్వగా ఇక్కడ అసంపూర్తి భవనానికి వినియోగించారు. భవనం పూర్తి చేయాలంటే రూ.2 లక్షల నిధులు కావాల్సి ఉందని తెదేపా నాయకులు అత్తులూరి శ్రీనివాసరావు తెలిపారు. ఇదే విషయంపై నూజివీడు ఐసీడీఎస్ సీడీపీవో పి.విజయకుమారిని వివరణ కోరగా.. తాను ఇటీవలే ఇక్కడ చేరానని, అసంపూర్తి భవనాలపై వివరాలు సేకరించి, నిధుల కోసం ప్రతిపాదన చేస్తామన్నారు. **- న్యూస్‌టుడే, చాట్రాయి**

చిన్నంపేటలో అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం

మా మొర ఆలకించండి

మంత్రి లోకేశ్‌ను కలిసిన ట్రిపుల్ ఐటీ అతిథి అధ్యాపకులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఆర్జీయూకేటీ పరిధిలోని నాలుగు ట్రిపుల్ ఐటీల్లో 2018 నుంచి పని చేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులు తమకు అన్యాయం జరుగుతోందంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. మంగళవారం అమరావతిలో మంత్రిని కలిసి.. కాంట్రాక్ట్ పేపర్ నోటిఫికేషన్, ఎగ్జామ్ రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఇంటర్వ్యూ అన్నింటిలో అర్హత సాధించి ఉద్యోగం సాధించినా ఆనాటి నుంచి నేటి వరకు గెస్ట్ ఫ్యాకల్టీగానే మిగిలి పోయామని ఆవేదన చెందారు. గత ప్రభుత్వం అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేసిందని ఆయనకు తెలిపారు. తమ తరువాత రిక్రూట్‌మెంట్ అయిన అధ్యాపకులకు జీవో నెం.110 ఇచ్చి జీతం రూ.35వేల నుంచి రూ. 39వేలకు పెంచారని, గెస్ట్ ఫ్యాకల్టీకి మాత్రం రూ.25 వేలు ఇస్తున్నారని వివరించారు. హైకోర్టును ఆశ్రయించిన రిట్ పిటిషన్ కాపీలను మంత్రికి చూపించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుస్సేన్, దళవాయి లోక్‌నాథ్, పీకా మణికంఠ, నారాయణ, సునీత, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ వేంకటాచల స్వామివారి దేవస్థానము
కొత్తపేట, నూజివీడు టౌన్ & మండలం, ఏలూరు జిల్లా

టెండర్-కం-బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా, నూజివీడు పట్టణంలో వేంచేసియున్న శ్రీ వేంకటాచల స్వామివారి దేవస్థానమునకు సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములు గల షాపులను ఉన్నవి ఉన్నట్లుగా 3 సంవత్సరముల కాలపరిమితికి (అనగా 2025-2026 నుండి 2027-2028 వరకు) నెలవారీ అద్దెకు ఇచ్చుటకు ది.09-07-2025 అనగా బుధవారం మధ్యాహ్నం 4-00 గంటలకు బహిరంగ వేలంపాట దేవదాయ ధర్మదాయశాఖ అధికారులచే శ్రీ కొడిమెల కొండయ్య శ్రీరామ విలాస సత్రము నందు నిర్వహించబడును. కావున పాటలో పాల్గొనదలచిన వారు ఈ క్రింది తెలిపిన విధముగా ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనగలరు.

వ. నెం.	షాప్ సంఖ్య	లైసెన్సు వివరము (షాపు విస్తీర్ణం)	కాల పరిమితి	ప్రథమ ధరావతు
1.	రూమ్ నెం.04	6x8 అడుగులు	09/07/2025	25,000/-
2.	రూమ్ నెం.06	6x8 అడుగులు	to 08/07/2028	25,000/-
3.	రూమ్ నెం.07	6x8 అడుగులు	(3 సంవత్సరాల	25,000/-
4.	రూమ్ నెం.10	4x5 అడుగులు	కాల పరిమితి)	25,000/-

ఇతర పాట షరతులు పాటకు ముందు చదివి వినిపించబడును, ఇతర వివరములు కొరకు కార్యనిర్వహణ అధికారివారి కార్యాలయంలో సంప్రదించగలరు.
నూజివీడు, తేదీ: 01-07-2025 సం/- కార్యనిర్వహణాధికారి

అందరికీ నాణ్యమైన వైద్యం

కోరుకొల్లు (కలిదిండి), న్యూస్‌టుడే: అందరికీ.. అన్ని వేళలా నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యంగా పని చేయాలని వైద్యాధికారులు జి.ధీరజ్‌కుమార్, షేక్ మహ్మద్ అబ్రర్ ఉస్మాన్ సిబ్బందికి సూచించారు. వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కోరుకొల్లు పీహెచ్‌సీలో మంగళవారం కేకు కోసి.. మిఠాయిలు పంచారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మర్యాదగా, సౌమ్యంగా మాట్లాడాలని తెలిపారు. విధుల్లో భాగంగా ఏదైనా ఇంటింటి సర్వేలు నిర్వహించినప్పుడు సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. ఏఎన్ఎంలు, ఆశాలు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

కోరుకొల్లులో సిబ్బందితో కలిసి కేకు కోస్తున్న వైద్యులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక విజయ ఫార్మసీ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ వినయ్‌కుమార్, డైరెక్టర్ తనూజ మాట్లాడుతూ 'వైద్యో నారాయణో హరి' అనే నానుడి ప్రజల మనసులో వైద్యుడి స్థానానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కరోనా, ఆపద సమయంలో ప్రాణాలకు తెగించిన వైద్యులే నిజమైన సూపర్ హీరోలన్నారు. అనంతరం ముదినేపల్లిలోని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందించారు.

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: సమాజంలో వైద్యుల పాత్ర కీలకమని పలువురు వక్తలు తెలిపారు. ఆగిరిపల్లి, సగ్గూరు, ఈదర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మంగళవారం వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైద్యులను సిబ్బంది సత్కరించి వారి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డా.జగన్మోహనరావు, డా.టీనా, డా.మంజుల, డా.సునంద కుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

పాల సేకరణ సంఘంలో అవినీతిపై విచారణ చేయాలి

చాట్రాయి, న్యూస్‌టుడే: కృష్ణా మిల్క్ యూనియన్ డైరెక్టర్‌గా పని చేస్తున్న బొట్టు రామచంద్రరావు ప్రాతినిధ్యం వహించే చీపురుగూడెం పాల సేకరణ సంఘం పరిధిలో నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలని కోరుతూ మంగళవారం తెదేపా నాయకుడు బొట్టు లక్ష్మణరావు సంఘం ఎదుట నిరహార దీక్షకు దిగారు. సంఘం ఖాతాల్లో చాలా మేరకు నిధులు ఖాళీ చేశారని, లక్షల్లో ఉండాల్సిన నగదు వేలకు చేరినట్లు ఆరోపించారు. పాల సేకరణ లెక్కల్లో అవినీతి చోటు చేసుకుందని, కొలతల్లో కూడా లీటర్లలో తేడా ఉన్నట్లు తెలిపారు. జిల్లా మిల్క్ యూనియన్‌కు చేరాల్సిన పాలను ఇతరులకు అధిక ధరలకు అమ్మేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇక్కడ అవినీతిపై లెక్కలు తీసే వరకు దీక్ష కొనసాగిస్తానని ఆయన తెలిపారు. నిరసనలో పాడి రైతులు తాతినేని వెంకటేశ్వరరావు, తమ్మిశెట్టి లక్ష్మణరావు, పెన్నుబోయిన లింగస్వామి, లింగారెడ్డి చెన్నారావు, చీకటి గంగాధరరావు, మోరంపూడి రామకృష్ణ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఇదే విషయమై జిల్లా మిల్క్ యూనియన్ డైరెక్టర్ బొట్టు రామచంద్రరావును వివరణ కోరగా ప్రతి ఏడాది ఆడిట్ చేస్తారని, ఉమ్మడి ఖాతాల్లో నిధులు తీయడం సాధ్యం కాదన్నారు. ఎవరైనా వచ్చి లెక్కలు చూసుకోవచ్చని, కావాలనే చేస్తున్న ఆరోపణలుగా తెలిపారు. తనను రైతులు ఎన్నుకున్నారని, వారి అభీష్టం మేరకు పదవిలో ఎన్నేళ్లైనా ఉండవచ్చని తెలిపారు.

నిరహార దీక్ష చేస్తున్న లక్ష్మణరావు తదితరులు

తరగతుల రద్దుపై అభిప్రాయ సేకరణ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మండలంలో ఇటీవల రద్దు చేసిన ప్రాథమికోన్నత పాఠశాలలపై మంగళవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో అభిప్రాయాలు సేకరించారు. కనీస సమాచారం ఇవ్వకుండా, అభ్యంతరాలు స్వీకరణ చేయకుండా ప్రాథమికోన్నత తరగతుల రద్దు చేయడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడి చదువుకు దూరమవుతున్నారని ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యురాలు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందించారు. దీనిపై స్పందించిన జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు ఎంఈవో-2 నరేశ్‌కుమార్ ఎనిమిది పాఠశాలల్లో ఎస్ఎంసీ కమిటీలు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దల నుంచి లిఖిత పూర్వకంగా అభిప్రాయాలు తీసుకున్నారు. దాకరం, దేవపూడి, కాకరవాడ, కొర్రగుంటపాలెం, వణుదుర్రు, చినకామనపూడి, కోమర్రు, చేవూరు పాఠశాలల్లో ప్రాథమికోన్నత తరగతులు కొనసాగించాలని కోరుతూ తీర్మానాలు అందించారు. నివేదికను డీఈవోకు అందిస్తామని ఎంఈవో తెలిపారు.

అవి ఇవి అన్నీ

ప్రతి గ్రామంలో నూరుశాతం వసూలే లక్ష్యం.. ముదినేపల్లి, న్యూస్‌టుడే: ప్రతి గ్రామంలో నీటి తీరువా నూరు శాతం వసూలే లక్ష్యంగా పని చేయాలని తహసీల్దారు లతీఫ్ బాషా సూచించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో నూరుశాతం నీటి తీరువా వసూలు చేసిన వైవాక, సింగరాయపాలెం వీఆర్వోలు నాగరాజు, రామ సుబ్బయ్యలను పూలమాలలతో సత్కరించారు. డిప్యూటీ తహసీల్దారు పవన్, ఆర్ఐ రాజశేఖర్, రీసర్వే డీటీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆడిట్ నిర్వహణలో జాగ్రత్తలు అవసరం.. నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ఆడిట్ నిర్వహణలో సొసైటీల కార్యదర్శులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సహకార శాఖ నూజివీడు డిప్యూటీ రిజిస్ట్రార్ రవికుమార్ తెలిపారు. మంగళవారం సొసైటీల కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 1 వ తేదీ నుంచి 6వ తేదీ వరకు నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సమావేశంలో వివిధ సహకార శాఖ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు.. పెదపాడు, న్యూస్‌టుడే: అప్పనవీడు అభయాంజనేయస్వామి దర్శనానికి మంగళవారం తెల్లవారుజాము నుంచే భక్తులు బారులు తీరారు. స్వామికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. 108 సార్లు ప్రదక్షిణలు చేసి భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం చేయండి.. మండవల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ రైతు, శ్రామిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న చేపడుతున్న సమ్మెను విజయవంతం చేయాలని సీపీఎం అనుబంధ రైతు సంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ కోరారు. మండవల్లి మండలం శింగనపూడి, మండవల్లి గ్రామాల్లో మంగళవారం కరపత్రాలను పంపిణీ చేశారు. కేంద్రం రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని ఆరోపించారు. వీటన్నింటిని ఎదిరించి పోరాటం చేసేందుకు నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలన్నారు. తహసీల్దారు కార్యాలయం వద్ద ఇళ్ల స్థలాలు మెరక చేయాలంటూ లబ్ధిదారులు చేస్తున్న ఆందోళనకు మద్దతు తెలిపారు. ఇందులో కర్ర జగదీశ్, పక్కిరి జేమ్స్, పౌలు పాల్గొన్నారు.

కలిదిండి, న్యూస్‌టుడే: కార్మిక సంఘాల నేతృత్వంలో ఈ నెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి జక్కుల మహేశ్ తెలిపారు. మార్కెట్ యార్డు కార్యాలయంలో మంగళవారం భవన నిర్మాణ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా కార్మికుల సమస్యలపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేయాలని తీర్మానించారు. శేషపు మహంకాళిరావు, పి.బాలాజీ, కె.శ్రీను, బి.సూరిబాబు, జి.నారాయణ మూర్తి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న సీఐటీయూ నాయకులు

కాలు జారి పడిపోయిన బస్సు డ్రైవర్

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మూత్ర విసర్జన కోసం బస్సు దిగుతూ డ్రైవర్ కిందపడి గాయాలపాలైన సంఘటన ఇది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం భీమవరం డిపోకు చెందిన హనుమంతరావు మంగళవారం మధ్యాహ్నం భీమవరం నుంచి మచిలీపట్నం బయలుదేరారు. సుమారు మధ్యాహ్నం 3.30గంటలకు ముదినేపల్లి బస్టాండ్‌కు చేరారు. మూత్ర విసర్జనకు బస్సు దిగుతుండటంతో ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. తలకు గాయమవటంతో స్థానికులు వైద్య పరీక్షలు చేయించారు. బస్సు నడపలేనని తెలపడంతో కండక్టర్ మరో బస్సులో ప్రయాణికులను గుడివాడకు తీసుకువెళ్లి అక్కడ నుంచి మచిలీపట్నం బస్సు ఎక్కించారు. రాత్రి 8 గంటల సమయంలో భీమవరం డిపో నుంచి మరో డ్రైవర్ వచ్చి బస్సును, హనుమంతరావును తీసుకువెళ్లారు.

వివాహితతో అసభ్య ప్రవర్తనపై కేసు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ఇంటిలో ఒంటరిగా ఉన్న వివాహితతో అసభ్యకరంగా ప్రవర్తించి కోరిక తీర్చాలని బలవంత పెట్టిన సంఘటన పేరూరులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. గ్రామానికి చెందిన సత్యనారాయణ సోమవారం మధ్యాహ్నం తన ఇంటికి సమీపంలో నివాసముంటున్న వివాహిత ఒంటరిగా ఉండటాన్ని గమనించి బలాత్కరించేందుకు యత్నించాడు. అయితే ఆమె కేకలు వేయడంతో సత్యనారాయణ అక్కడ నుంచి పారిపోతూ చంపుతానని బెదిరించాడు. ఈ నేపథ్యంలో వివాహిత మెడపై గోళ్ల గాయాలయ్యాయి. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం హెడ్ కానిస్టేబుల్ టి.శంకరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం-దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ రాజాచల్లాయ్యమ్మరావు ధర్మ సత్రము, నూజివీడు

టెండర్-కం-బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా, నూజివీడు పట్టణంలో గల శ్రీ రాజా చల్లాయ్యమ్మరావు ధర్మ సత్రమునకు సంపూర్ణ హక్కుభుక్తములు గల ఈ క్రింది తెలిపిన షాపులకు 1 సంవత్సరము కాలపరిమితికి లీజు హక్కునకు ఇచ్చుటకు గాను ది.09-07-2025 అనగా బుధవారం మధ్యాహ్నం 3-30 గంటలకు దేవదాయ ధర్మదాయశాఖ అధికారులచే శ్రీ కొడిమెల కొండయ్య శ్రీరామ విలాస సత్రము నందు లీజు హక్కునకు బహిరంగ వేలంపాట నిర్వహించబడును. కావున పాటలో పాల్గొనదలచిన వారు ఈ క్రింది తెలిపిన విధముగా ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనగలరు.

వ. నెం.	రూమ్ సంఖ్య	లైసెన్సు వివరము (షాపు విస్తీర్ణం)	కాల పరిమితి	ప్రథమ ధరావతు
1.	రూమ్ నెం.01	5x12 అడుగులు	09/07/2025	10,000/-
2.	రూమ్ నెం.02	5x12 అడుగులు	to	10,000/-
3.	రూమ్ నెం.04	5x12 అడుగులు	08/07/2026	10,000/-
4.	రూమ్ నెం.05	5x12 అడుగులు	(ఒక	10,000/-
5.	రూమ్ నెం.06	5x6 అడుగులు	సంవత్సరము	6,000/-
6.	రూమ్ నెం.07	5x6 అడుగులు	కాల పరిమితి)	6,000/-
7.	రూమ్ నెం.08	5x6 అడుగులు		6,000/-
8.	రూమ్ నెం.09	5x6 అడుగులు		6,000/-
9.	రూమ్ నెం.10	5x6 అడుగులు		6,000/-
10.	రూమ్ నెం.11	5x6 అడుగులు		6,000/-

ఇతర పాట షరతులు పాటకు ముందు చదివి వినిపించబడును, ఇతర వివరములు కొరకు కార్యనిర్వహణ అధికారివారి కార్యాలయంలో సంప్రదించగలరు.
నూజివీడు, తేదీ: 01-07-2025 సం/- కార్యనిర్వహణాధికారి

(c) eenadu

అధినేత ఆగమనం..

● సీఎం చంద్రబాబు రాకతో ఉప్పొంగిన మలకపల్లి
● పింఛన్ల పంపిణీ.. బంగారు కుటుంబాల దత్తత

అభిమాన సంద్రం

బంగారు కుటుంబం లబ్ధిదారులతో మాట్లాడుతూ..

పంట నష్టపరిహారం చెక్కు విడుదల చేస్తున్న సీఎం, మంత్రులు

సభకు వస్తున్న దివ్యాంగుడు శ్రీనివాసు

చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న కలెక్టర్, ఎస్పీ, మంత్రులు దుర్గేష్, నిమ్మల, ఐజీ, ఎమ్మెల్యేలు బత్తుల, వాసు, మద్దిపాటి, ఎమ్మెల్సీ పేరాబత్తుల



సభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, తాళ్లపూడి, గోపాలపురం, కొవ్వూరు పట్టణం, చాగల్లు: ముఖ్యమంత్రి అయ్యాక తొలిసారి తూర్పుగోదావరి జిల్లాకు వచ్చిన తెదేపా అధినేత చంద్రబాబునాయుడుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో పింఛన్ల పంపిణీ, ప్రజావేదిక సభకు ఆయన హాజరయ్యారు. ప్రతికూల వాతావరణంతో సీఎం హెలికాప్టర్ కొంత దూరం వచ్చి తిరిగి గన్నవరం వెళ్లడం.. అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో రావడంతో దాదాపు మూడున్నర గంటలు కార్యక్రమం ఆలస్యమైంది. మధురపూడి విమానాశ్రయం వద్ద సీఎంకు మంత్రులు నిమ్మల రామానాయుడు, కందుల దుర్గేష్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, ఆదిరెడ్డి వాసు, మద్దిపాటి వెంకటరాజు, కలెక్టర్ ప్రశాంతి, ఐజీ అశోక్‌కుమార్, ఎస్పీ నరసింహకిశోర్ తదితరులు స్వాగతం పలికారు. మలకపల్లిలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు బూరుగుపల్లి శేషారావు, టీవీ రామారావు తదితరులు స్వాగతం పలికారు. మధ్యాహ్నం 2 గంటలకు వచ్చిన ముఖ్యమంత్రి సాయంత్రం 6.45కు తిరుగు ప్రయాణమయ్యారు.

సమస్యలు తెలుసుకొని..

ముఖ్యమంత్రితో చర్మకార పింఛను లబ్ధిదారుడు పోసిబాబు కొవ్వూరు మండలం ధర్మవరం నుంచి మలకపల్లి వరకు కారులో ప్రయాణం చేసి తన కుటుంబ పరిస్థితుల గురించి వివరించారు. సీఎం అతని ఇంటికెళ్లి పింఛను ఇచ్చి..వారికి అవసరమైన సహాయం చేయాలని కలెక్టర్‌కు ఆదేశించారు. అక్కడున్న డప్పును చంద్రబాబు తీసుకుని వాయించారు. కిరాణా జనరల్ స్టోర్‌కు వెళ్లి నిర్వాహకుడు కొండా వెంకటేశ్వరరావుతోనూ ముచ్చటించారు. సమాజంలో పెద్దలకు, పేదలకు మధ్య అంతరాన్ని తగ్గించేందుకు పీ4 విధానానికి శ్రీకారం చుట్టానని సీఎం అన్నారు.

కాపవరంలో కొవ్వూరు నియోజకవర్గ తెదేపా సమావేశానికి హాజరైనవారు

మలకపల్లిలో సభకు వస్తున్న గ్రామస్థులు

10న మెగా పీటీఎం

కాకినాడ నగరం: జిల్లాలో ఈ నెల 10న మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశాన్ని (పీటీఎం) నిర్వహిస్తున్నట్లు సమగ్ర శిక్షా ఏపీసీ పి.వేణుగోపాల్ తెలిపారు. మెగా పీటీఎం 2.0 పేరుతో ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ ఎయిడెడ్, అన్ ఎయిడెడ్, జూనియర్ కళాశాలల్లో తప్పనిసరిగా జరపాలని సూచించారు. అన్ని అంశాలపైనా చర్చించాలని సూచించారు. ఆ దిశగా ఎంఈవోలు, డీవైఈవోలు, ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని వేణుగోపాల్ సూచించారు.

జడ్పీ ఆస్తులు చేజారుతున్నాయ్!

ఈనాడు, కాకినాడ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో రూ.కోట్ల విలువైన జిల్లా పరిషత్ స్థలాలు, భూములు ఆక్రమణదారుల చెరలో చిక్కుకుపోయాయి. ఉన్న అరకొర ఆస్తుల నుంచి ఆదాయం పొందడంలో యంత్రాంగం విఫలమవుతోంది. వైకాపా హయాంలో పేదల ఇళ్ల పేరిట జడ్పీ భూములను తీసుకున్నారు. ఇప్పటికైనా ఆస్తుల సంరక్షణపై దృష్టి సారించకపోతే గడ్డు పరిస్థితి తప్పేలా లేదు. బుధవారం జడ్పీ సర్వసభ్య సమావేశం జరగనుంది. ఇటువంటి కీలక అంశాలపై ఏ నిర్ణయం తీసుకుంటారనేది చూడాల్సి ఉంది.

అద్దెలు అందవు.. లీజులు వసూలు కావు

జిల్లా పరిషత్తు కార్యాలయాన్ని ఆనుకుని ఉన్న ఈ దుకాణాల నుంచి లీజులు సక్రమంగా రావడంలేదు

సొమ్ము కరిది.. జడ్పీకి ముఖ్యమైన ప్రాంతాల్లో వాణిజ్య సముదాయాలు, దుకాణాలు ఉన్నాయి. వీటిని లీజుకు తీసుకున్న వ్యక్తులు ఇతరులకు ఎక్కువ అద్దెలకు ఇచ్చుకుని లాభపడుతున్నారు. వీరి నుంచి 2021-24లో సుమారు రూ.16.77 లక్షల బకాయిలు వసూలు కావాల్సి ఉంది. ✦ కాకినాడ నడిబొడ్డునున్న జడ్పీ దుకాణాలను తక్కువ ధరలకే లీజుకు దక్కించుకున్నా ఆ సొమ్ము చెల్లించలేదు. 2020 నుంచి 2024 వరకు రూ.13.94 లక్షల బకాయి పేరుకుపోయాయి. ఇందులో రెండు దుకాణాలను ఒకరే లీజుకు తీసుకున్నారు. అతను రూ.9.20 లక్షలు కట్టలేదు. ✦ కడియం జడ్పీ పాఠశాల, మండపేట జడ్పీ కాంప్లెక్స్ దుకాణాల నుంచి కూడా లీజు డబ్బులు వసూలు కావడం లేదు.

ఆస్తులున్నా ఆదాయమేదీ..

✦ జడ్పీ భూములు లీజుకు ఇచ్చినా సాగుదారులు, అనుభవదారుల నుంచి ఆ మొత్తాన్ని వసూలు చేయడంలో నిర్లక్ష్యం చూపుతున్నారు. సుమారు రూ.32.29 లక్షల ఆదాయం కోల్పోవాల్సి వచ్చింది. ఇందులో కాట్రేనికోన మండలం ఆదివిపాలెం పరిధిలో 50.42 ఎకరాల భూములున్నాయి. వీటి లీజు బకాయిలే రూ.19.19 లక్షలు. ✦ ఉమ్మడి జిల్లాలో జడ్పీకి చెందిన 68 ప్రాంతాల్లో కొబ్బరి చెట్లున్నాయి. స్థానిక నేతలు, వారి అనుచరులే లీజు దక్కించుకున్నారు. రూ.33.56 లక్షలు కట్టాల్సి ఉన్నా వారు చెల్లించలేదు.

✦ రామచంద్రపురం ఆర్డీవో కార్యాలయాన్ని జడ్పీకి చెందిన రెండెకరాల స్థలంలో నిర్మించారు. లీజు బకాయిలు రూ.77.14 లక్షలు పేరుకుపోయాయి. ✦ కాకినాడలో పంచాయతీరాజ్ ఈఈ కార్యాలయం వినియోగిస్తున్న భవనానికి నెలకు రూ.9800 చొప్పున జడ్పీకి చెల్లించాలి. 2014లో ఒకసారి రూ.1.33 లక్షలు చెల్లించారు అంతకు ముందు, తర్వాత కట్టలేదు. రూ.20.71 లక్షల బకాయిలు ఉన్నాయి. మహిళా, శిశు సంక్షేమశాఖ నుంచి రూ.15.12 లక్షలు రావాల్సి ఉంది. ✦ జడ్పీ సీఈవో లక్ష్మణరావు వద్ద ప్రస్తావించగా జిల్లా పరిషత్తు ఆస్తులను ఆదాయ వనరులుగా మార్చుకుంటామని తెలిపారు. జడ్పీలు వీటి గురించి ఉన్నతాధికారులు సమావేశాలు పెట్టి ఎలా సంరక్షించుకోవాలి? ఎంత ఆదాయం తెచ్చుకోవచ్చునేది సూచనలు చేశారని.. ఆ మేరకు కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు.

ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు బోలెడు..

ఆ బడికి తాళం తానే..!

కాకినాడ జిల్లా పెద్దాపురం పట్టణం వరహాలయ్యపేటలోని బచ్చు వీరరాఘవమ్మ పురపాలిక ప్రాథమిక పాఠశాలలో ఒక ఉపాధ్యాయురాలు, ఒకే విద్యార్థిని ఉన్నారు. ఆమె వస్తేనే పాఠం చెప్పేందుకు తరగతి గది తెరిచే పరిస్థితి నెలకొంది. వాస్తవంగా ఈ పాఠశాలలో గతేడాది 1 నుంచి 5వ తరగతి వరకు 27 మంది విద్యార్థులు ఉండేవారు. పురపాలిక కార్యాలయం వెనుక ఉన్న మహాత్మాగాంధీ పాఠశాలను మోడల్ ప్రైమరీ పాఠశాలగా, బచ్చు వీరరాఘవమ్మ పాఠశాలను ఫౌండేషన్ స్కూల్‌గా ఈ ఏడాది మార్పు చేశారు. దాంతో ఒకటి నుంచి అయిదో తరగతి వరకు ఉండేదానిని రెండో తరగతికి పరిమితం చేశారు. ప్రస్తుతం ఇక్కడున్న 18 మందిని మోడల్ స్కూల్‌కు పంపించడంతో ఈ పాఠశాలలో ఒకే విద్యార్థిని మిగిలింది. ఎంఈవో రామకృష్ణచౌదరిని అడగ్గా పక్కనున్న ఎస్సీ బాలికల వసతి గృహానికి ఇంకా విద్యార్థులు రాలేదని, దాంతో బచ్చు వీరరాఘవమ్మ ప్రాథమిక పాఠశాలలో ఒకరే ఉన్నారన్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

పోలీసులపై విచారణకు ఆదేశం

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ డీపీవో కార్యాలయంలో గతంలో పనిచేసిన పలువురు పోలీసు అధికారులు అవకతవకలకు పాల్పడిన ఘటనలో క్రమశిక్షణా చర్యలకు డీజీపీ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్సైగా పనిచేసిన ఎండీ ఉస్మాన్, ఎస్.మండల్, మాజీ సూపరింటెండెంట్లు ఎం.జె.సుధాకర్, ఏవీకే నాయుడు, సత్యనారాయణ, రామ్‌ప్రసాద్‌లపై విచారణ జరపాలని ఆదేశించింది. విచారణ అధికారిగా ఐజీ శ్రీకాంత్‌ను నియమించారు. మూడు నెలల్లో నివేదిక అందజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

రెవెన్యూ సేవలు అందేదెలా?

జిల్లాలో 12 చోట్ల తహసీల్దారు పోస్టులు ఖాళీ

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ప్రభుత్వ పాలనలో కీలకమైన రెవెన్యూ శాఖలో సిబ్బంది కొరత వేధిస్తోంది. కలెక్టరేట్, రెండు ఆర్డీవో కార్యాలయాలు, 21 తహసీల్దారు కార్యాలయాల్లో మొత్తం 12 తహసీల్దారు పోస్టులు ఖాళీగా ఉండడంతో ప్రజా సేవలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) అర్జీలు, కొత్త రేషన్‌కార్డులు, విభజన, చేర్పులు, మార్పులు, 22ఏ భూముల రీ-వెరిఫికేషన్, రీ-సర్వే అనంతరం జాయింట్ ఎల్‌పీఎంల సమస్యలు, వెబ్‌ల్యాండ్‌లో సవరణలు, ఓటర్ల జాబితా రూపకల్పన వంటి కీలక పనుల్లో తహసీల్దారు పాత్ర ప్రధానం. గత ప్రభుత్వంలో భూముల సమస్యలు పేరుకుపోయాయి. రీ-సర్వే, నిషిద్ధ జాబితాలో భూముల ఫ్రీహోల్డ్, ఆక్రమణలు వంటి వాటిపై పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక రెవెన్యూశాఖను ప్రక్షాళన చేయాలని కసరత్తు చేస్తున్నారు.

కాకినాడ కలెక్టరేట్

ఇన్‌ఛార్జులే దిక్కు

జిల్లా విభజన తరువాత కాకినాడ జిల్లాకు 30 తహసీల్దారు పోస్టులను కేటాయించారు. ప్రస్తుతం కలెక్టరేట్‌లో రెండు, ఆర్డీవో కార్యాలయాల్లో రెండు, మండల కార్యాలయాల్లో ఎనిమిది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రతి ఏటా తహసీల్దార్లు ఉద్యోగ విరమణ చేయడంతో ఖాళీ పోస్టులు పెరుగుతున్నాయి. ప్రస్తుతం తొండంగి, గొల్లప్రోలు, రౌతులపూడి, కోటనందూరు, ఏలేశ్వరం, కరప, పెదపూడి, గండేపల్లి మండలాల్లో ఉప తహసీల్దారులే ఇన్‌ఛార్జులుగా వ్యవహరిస్తున్నారు. కలెక్టరేట్‌లో రెండు కీలక పోస్టుల్లోనూ డీటీలే ఉన్నారు. జిల్లాలో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా వచ్చిన 12 మంది, ఉద్యోగోన్నతులు పొందిన 20 మంది ఉపతహసీల్దార్లు ఉద్యోగోన్నతుల జాబితాలో ఉన్నారు. జోన్-2 పరిధిలో సీనియారిటీ విషయంలో వీరి మధ్య కోర్టు కేసు నడుస్తోంది. ఇది పరిష్కారమైతే పోస్టులు భర్తీ అయ్యే అవకాశముంది.

పేరుకుపోతున్న దస్త్రాలు

కీలకమైన తహసీల్దారు పోస్టులు ఖాళీగా ఉండంతో ఎక్కడికక్కడ దస్త్రాలు పేరుకుపోతున్నాయి. తహసీల్దార్ల లాగిన్లలో పరిష్కరించిన తరువాత ఆర్డీవో, జేసీ, కలెక్టర్ లాగిన్లకు వీటిని చేరవేస్తారు. పూర్తిస్థాయి తహసీల్దార్లు లేక ఇన్‌ఛార్జిలుగా ఉన్న ఉప తహసీల్దార్లపై భారం పెరుగుతోంది. జిల్లాలో కొత్త రేషన్‌కార్డుల విషయంలో 7 వేల దరఖాస్తులు ఇంకా తహసీల్దారు లాగిన్లలో పెండింగ్‌లో ఉన్నాయంటే.. పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థమవుతోంది. వెబ్‌ల్యాండ్‌లో సవరణకు వందల కొద్దీ దరఖాస్తులు అలాగే ఉన్నాయి.

ప్రభుత్వానికి నివేదించాం

జిల్లాలో తహసీల్దారు కొరతపై ప్రభుత్వానికి నివేదించాం. సీనియారిటీ సమస్యపై కోర్టులో కేసు ఉంది. ప్రస్తుతం ఉన్న అధికారులతోనే రెవెన్యూ సేవలకు ఏమాత్రం ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

–జె.వెంకటరావు, డీఆర్వో, కాకినాడ జిల్లా

కొడవలి కొండపై అధికారుల సర్వే

కొడవలిలోని తురకల కొండ ప్రాంతాన్ని సర్వే చేస్తున్న అధికారులు

గొల్లప్రోలు: కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండల పరిధిలోని కొడవలిలో చారిత్రక బౌద్ధారామాన్ని ఆనుకుని ఉన్న తురకల కొండపై మైన్స్, రెవెన్యూ అధికారులు మంగళవారం సర్వే నిర్వహించారు. కలెక్టరు షాన్‌మోహన్ ఆదేశాలతో సర్వే నంబరు 133/1లో ఉన్న తురకల కొండపై నిర్వహించిన గ్రావెల్ తవ్వకాల ప్రాంతాన్ని పరిశీలించారు. క్వారీ నిర్వహణకు సంబంధించి ఇంతవరకు ముగ్గురికి అనుమతులిచ్చిన ప్రాంతాల్లో సర్వే చేశారు. రోవర్లతో డీజీపీఎస్ సర్వే నిర్వహించామని, నివేదికను మైన్స్ ఉన్నతాధికారుల ద్వారా కలెక్టరుకు అందజేస్తామన్నారు. మైన్స్‌శాఖ టెక్నికల్ అసిస్టెంట్లు సత్యతేజ, రవీంద్ర, సర్వేయరు శ్రీధర్, ఆర్ఐ బాలకృష్ణ, వీఆర్వో గోవింద పాల్గొన్నారు.

తొలిరోజు 93.49 శాతం పింఛన్ల పంపిణీ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని 21 మండలాల పరిధిలో మంగళవారం తొలిరోజు 93.49 శాతం మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల సొమ్ము పంపిణీ చేశారు. 620 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 5 వేల మంది సిబ్బంది ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు లబ్ధిదారులకు పింఛను సొమ్ము అందజేశారు. ఈ నెలకు జిల్లాలో 2,69,158 మందికి రూ.116.28 కోట్ల పింఛను సొమ్మును విడుదల చేయగా, మొదటిరోజు 2,51,623 మందికి రూ.108.27 కోట్లు పంపిణీ చేశారు. మిగిలిన లబ్ధిదారులకు బుధ, గురువారాల్లో అందజేస్తామని డీఆర్‌డీఏ పీడీ జి.శ్రీనివాసరావు తెలిపారు.

WWW.JANAKULA.IN

అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: గురుపౌర్ణమి సందర్భంగా అరుణాచలంలో జరిగే గిరి ప్రదక్షిణకు జిల్లాలోని కాకినాడ, తుని, ఏలేశ్వరం డిపోల నుంచి ఈనెల 8వ తేదీన ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం.శ్రీనివాసరావు తెలిపారు. ఈ బస్సులు ఆయా డిపోల నుంచి ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకు బయల్దేరి కాణిపాకం, శ్రీపురం దర్శనం అనంతరం అరుణాచలం వెళతాయి. గిరి ప్రదక్షిణ పూర్తయిన తరువాత కంచి, శ్రీకాళహస్తి ఆలయాల సందర్శన అనంతరం 11వ తేదీ ఉదయం జిల్లాకు చేరుకుంటాయి. ఈ బస్సులకు కాకినాడ, ఏలేశ్వరం నుంచి ఒక్కో టిక్కెట్ ధర రూ.3,100, తుని నుంచి రూ.3,300గా నిర్ణయించారు. పూరి జగన్నాథ ఆలయానికి వెళ్లేందుకు కూడా ప్రత్యేక బస్సులు సిద్ధంగా ఉన్నాయన్నారు. సరిపడా ప్రయాణికులు ఉంటే వారు ఉన్నచోట నుంచి ఏర్పాటు చేస్తామని డీపీటీవో తెలిపారు. ఇతర వివరాలకు కాకినాడ- 73829 10658, ఏలేశ్వరం- 99592 25532, తుని- 99592 25539 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

పంటల బీమా నమోదుకు అవకాశం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఖరీఫ్ (2025-26)కు సంబంధించి పంటల బీమా నమోదుకు రైతులు ముందుకు రావాలని జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎన్.విజయ్‌కుమార్ తెలిపారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై), పునఃసంస్థాపిత వాతావరణ ఆధారిత పంటల బీమా యోజన (ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్) కింద రైతులు సార్వా పంటల కోసం నమోదు చేసుకోవాలన్నారు. ఈ ప్రక్రియను భూ రికార్డుల ఏకీకరణతో జాతీయ పంటల బీమా పోర్టల్ (ఎన్‌సీఐపీ) ద్వారా చేసుకోవాలని సూచించారు. ఎకరానికి వరికి రూ.760, పత్తికి రూ.2 వేలు చొప్పున చెల్లించాలని చెప్పారు. వరికి ఆగస్టు 15లోపు, పత్తికి జులై 15లోపు నమోదు చేయాలని పేర్కొన్నారు. పంట రుణాలు పొందిన రైతులు వారి బ్యాంకు ద్వారా నేరుగా బీమాకు నమోదవుతారని, రుణాలు పొందని రైతులు బీమా నమోదుకు సీఎస్‌సీ కేంద్రాలను సంప్రదించాలని విజయ్‌కుమార్ తెలిపారు.

అమృతమూర్తికి
అశ్రునివాళి
నా భార్య శ్రీమతి పెనుమాల సావిత్రి గారు
ది. 24-06-2025 మంగళవారం నాడు
స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
పెద్దకర్మ : ది. 06-07-2025 ఆదివారం నాడు
D.No: 3-204, మధురానగర్, కాకినాడలోని
మా స్వగృహమునందు జరుపబడును.
కావున బంధువులు మరియు స్నేహితులు విచ్చేసి
వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని మనవి.
భర్త : పెనుమాల విశ్వనాథం
సెల్ : 89857 81389
కుమారుడు - కోడలు :
డా॥ పి.వి.బుద్ధ పి.వి.పద్మ
Retd. Superintendent, GGH, KKD
H.O.D. General Surgeon, KIMS, Amalapuram
కుమార్తెలు - అల్లుళ్లు
మనుమలు, మనుమరాండ్రు
కుటుంబసభ్యులు మరియు బంధుమిత్రులు
కీ॥శే॥ శ్రీమతి పెనుమాల సావిత్రి గారు
జననం : 14-04-1936
మరణం : 24-06-2025

(c) eenadu

'సుపరిపాలనకు తొలి అడుగు'ను జయప్రదం చేయండి

తెదేపా జిల్లా అధ్యక్షుడు నవీన్‌కుమార్

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: సుపరిపాలనకు తొలి అడుగు పేరిట బుధవారం నుంచి తలపెట్టిన కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు జయప్రదం చేయాలని తెదేపా జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్‌కుమార్ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని, వాటిని ప్రజలకు తెలిపేల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. పింఛన్ల పెంపుతో రాష్ట్రంలో 64 లక్షల మందికి లబ్ధి చేకూరుతోందని, తల్లికి వందనం ద్వారా 67 లక్షల మందికి ఆర్థిక సాయం అందించిందని తెలిపారు. డీఎస్సీ ద్వారా 16వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. త్వరలో ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, నిరుద్యోగ భృతి అందిస్తారని వివరించారు. వచ్చే నెల రోజుల పాటు ఇంటింటా తిరిగి ప్రచారం చేయాలని ఆయన శ్రేణులకు సూచించారు.

ఆప్కాబ్ సీజీఎం వెంకటరత్నం బృందంతో సమావేశమైన డీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జి తుమ్మల రామస్వామి(బాబు)

డీసీసీబీ అభివృద్ధికి కృషి

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలో రైతులకు అండగా ఉంటున్న జిల్లా సహకార కేంద్ర బ్యాంకు(డీసీసీబీ)కు పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు, అభివృద్ధికి కృషి చేస్తానని ఛైర్మన్ (పర్సన్ ఇన్‌ఛార్జి) తుమ్మల రామస్వామి(బాబు) అన్నారు. ఆయన మంగళవారం ఆప్కాబ్ విజయవాడ సీజీఎం ఎస్.వెంకటరత్నం బృందంతో సమావేశం నిర్వహించారు. బ్యాంకు పురోగతికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఆప్కాబ్ ఆధ్వర్యంలో బ్యాంకు వృద్ధికి, రాయితీపై రుణాలు మంజూరు చేయాలని కోరారు. బ్యాంకు నిరర్థక ఆస్తులను తగ్గించి, నష్టాలను తగ్గించేలా చూడాలన్నారు. డిపాజిట్లు పెంచడం ద్వారా కొత్తరకాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. డీసీసీబీ ఇన్‌ఛార్జి సీఈవో ప్రవీణ్‌కుమార్, సీజీఎంలు, ఏజీఎంలు తదితరులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఇన్‌ఛార్జి పీడీగా దుర్గాదేవి

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ(ఐసీడీఎస్) ఇన్‌ఛార్జి ప్రాజెక్టు డైరెక్టర్‌గా పిఠాపురం సీడీపీవో దుర్గాదేవి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పీడీగా పనిచేసిన విజయకుమారి ఉద్యోగ విరమణ చేశారు.

పట్టాభి.. మన టీవి

- ఇంద్రజాల ప్రదర్శనలతో ఎనలేని ఖ్యాతి
- ఆయన మృతితో ఉమ్మడి జిల్లాలో విషాదం

ఇంద్రజాల ప్రదర్శన చేస్తున్న పట్టాభిరామ్ (పాతచిత్రం)

న్యూస్‌టుడే, గాంధీనగర్(కాకినాడ)

ప్రమాదం ఆయనను కుంగదీయాలని చూసినా తలొగ్గలేదు.. తన మాటలతో మాయచేస్తూ మనస్సుకు తగిన గాయాలకు ఉపశమనం కలిగించే వైద్యుడయ్యారు.. మాయలు, మంత్రాలు లేవంటూ తన ఇంద్రజాల ప్రదర్శనతో ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేశారు.. హిప్నాటిజం చేస్తూనే అది శాస్త్రీయం కాదని ఖండించారు.. నటుడిగా, వెంట్రిలాక్విజమ్‌లతో అందరినీ మెప్పించి... ప్రముఖ నటీనటులనే తన అభిమానులుగా మార్చుకున్న వ్యక్తే బి.వి.పట్టాభిరామ్. కాకినాడ జిల్లాలో జన్మించి హైదరాబాద్‌లో స్థిరపడిన పట్టాభిరామ్‌కు ఈ ప్రాంతంతో విడదీయరాని అనుబంధం ఉంది. ఆయన మృతితో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో విషాదం నెలకొంది.

పుట్టింది శీలలో.. పెరిగింది కాకినాడలో

పట్టాభిరామ్ కాకినాడ జిల్లా కాజులూరు మండలం శీల గ్రామంలో జన్మించారు. తండ్రి రావుసాహెబ్ భావరాజు సత్యనారాయణ 15 మంది సంతానంలో ఈయన ఒకరు. రామచంద్రపురంలో ప్రాథమిక విద్య సాగింది. కౌమార దశలో ఓ ప్రమాదంలో తగిలిన గాయంతో కాలికి స్వల్ప వైకల్యంతో ఇబ్బంది పడ్డారు. కాకినాడ పీఆర్ ప్రభుత్వ కళాశాలలో బీఏ చదివేటప్పుడు ఇంద్రజాలంపై ఆసక్తి పెంచుకున్నారు. స్టేజీలపై రెండు మూడు గంటల పాటు ప్రదర్శనలు ఇస్తూ జిల్లా వాసులను మైమరపింపజేశారు. కాకినాడలో ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం చేసేవారు. తర్వాత హైదరాబాద్ బదిలీపై వెళ్లి అక్కడ స్థిరపడ్డారు. పట్టాభిరామ్ భార్య జయది ఉప్పాడ సమీపంలోని మూలపేట. వీరికి ప్రశాంత్ ఒక్కడే కుమారుడు. ఆయన అన్నయ్య సత్యమూర్తి ప్రముఖ కార్టూనిస్టు.

యువతను జాగృత పరుస్తూ...

కాజులూరు, ద్రాక్షారామ, తాళ్లరేవు, కరప, కాకినాడ, రూరల్ తదితర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులతోపాటు, పరీక్షల్లో మంచి మార్కులు సాధించేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులను పట్టాభిరామ్ నిర్వహించేవారు. కాకినాడకు చెందిన సైకాలజిస్టు గొడవర్తి సత్యమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన సైకాలజీ టుడే మనో వైజ్ఞానిక మాసపత్రికకు సహ సంపాదకుడిగా వ్యవహరించి, అనేక వ్యాసాలతో పాఠకుల సందేహాలను నివృత్తి చేసేవారు. కాకినాడ పీఆర్ కళాశాలలో బీఎస్సీలో లెక్కల్లో టాపర్‌గా నిలిచిన ఇద్దరికి తన తండ్రిపేర నగదు బహుమతి అందజేయాలని రూ.లక్ష నిధిని ఏర్పాటు చేశారు.

బహుముఖ ప్రజ్ఞావంతుడు

పీఆర్ కళాశాలలో పట్టాభిరామ్, నేను సమకాలికులం. వ్యక్తిత్వ నిర్మాణానికి ఆయన గొప్ప ఉదాహరణ. వైకల్యానికి కుంగిపోకుండా, కొన్ని మాసాలు మంచానికైే పరిమితమైనప్పటికీ ఆత్మవిశ్వాసంతో దానిని అధిగమించారు. బహుముఖ ప్రజ్ఞావంతుడైన వ్యక్తిని కోల్పోవడం బాధాకరం.

- డాక్టర్ గొడవర్తి సత్యమూర్తి, కౌన్సెలింగ్ సైకాలజిస్టు, విశ్రాంత అధ్యాపకుడు

తెలుగువారికి తీరనిలోటు

పట్టాభిరామ్ కాకినాడలో జరిగిన సాహిత్య కార్యక్రమాలతోపాటు, వ్యక్తిత్వ వికాస తరగతులకు హాజరయ్యే సమయంలో ఆయనతో అనుబంధం పెరిగింది. విజ్ఞానదాయకమైన వ్యక్తిత్వ వికాసంతోపాటు, సాహిత్యానికి సంబంధించిన అనేక విషయాలను చర్చించేవాళ్లం. ఆయన మరణం సాహితీ లోకంతోపాటు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారికి తీరనిలోటు.

- మార్ని జానకిరామ్ చౌదరి, సాహితీ స్రవంతి నగరాధ్యక్షుడు, కాకినాడ

పింఛను పెంచి ఆదుకోండి

బిడ్డను మోసుకొస్తున్న సత్యనారాయణ, నాగమణి దంపతులు

18 ఏళ్ల కుమార్తె అరుణతో అలజింగి వెంకటలక్ష్మి

తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం మలకపల్లిలో ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు వద్ద పలువురు బాధితులు తమ గోడు వెల్లబుచ్చుకున్నారు. అరికిరేవులకు చెందిన మారిశెట్టి వీర వెంకట సత్యనారాయణ, నాగమణి దంపతులు, కొవ్వూరు మండలం పసివేదలకు చెందిన అలజింగి వెంకట లక్ష్మి బిడ్డలు మంచానికే పరిమితమయ్యారు. తమ బిడ్డలకు ప్రస్తుతం దివ్యాంగులకు ఇచ్చే 6 వేలు పింఛను వస్తోందని, 15వేలు పింఛను మంజూరు చేయాలిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. - ఈనాడు, రాజమహేంద్రవరం

సౌరఫలకం.. నిఘానేత్రం

మలకపల్లిలో ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. దీనిలో భాగంగా సభా వేదికకు వెళ్లే మార్గంలో సౌరఫలకాలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఇవి. - ఈనాడు, కాకినాడ

అటు హెచ్చరికలు.. ఇటు నిరసనలు

కుమ్మరిలోవ రహదారిపై నిర్వాసితుల బైఠాయింపు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: పోలవరం ఎడమ కాలువ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో రైతులు, నిర్వాసితులకు నష్టపరిహారం అందించే ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. తుని మండల పరిధిలోని కాలువ నిర్మాణంలో భాగంగా తొలగించనున్న కుమ్మరిలోవ కాలనీ నిర్వాసితులకు నష్టపరిహారం అందించడంతోపాటు వారికి ఇళ్లస్థలాల కేటాయింపు పూర్తి చేశామని అధికారులు పేర్కొన్నారు. దీంతో 4వ తేదీ నుంచి ఈ ప్రాంతంలో కొండను తొలగించే పనులు చేపట్టనున్నామని, ఈలోగా కాలనీవాసులు ఇళ్లను ఖాళీ చేయాలని తహసీల్దార్ గ్రామంలో సిబ్బందితో చాటింపు వేయించారు.

న్యాయం చేయాలని నిర్వాసితుల ఆందోళన..

దీనిపై కాలనీవాసులు నిరసన తెలియజేస్తూ మంగళవారం మధ్యాహ్నం గ్రామ సమీపంలోని ప్రధాన రహదారిపై బైఠాయించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు కేటాయించినా నేటికీ వాటిని అప్పగించలేదని, కాలనీలోని నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించలేదని వాపోయారు. కేటాయించిన ఇళ్ల స్థలాల వద్ద విద్యుత్తు, నీటి సరఫరా వంటి కనీస వసతులు లేవన్నారు. గ్రామంలో ఒక వర్గం వారు ఇళ్లను తమకు అద్దెకు ఇచ్చేందుకు ససేమిరా అంటున్నారని, ఈ పరిస్థితుల్లో ఇళ్లను ఖాళీ చేయలేమని కాలనీవాసులు రెండు గంటలకు పైగా రోడ్డుపై బైఠాయించడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు నిర్వాసితులతో చర్చించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

ఆహార పదార్థాల్లో నాణ్యత కరవు.. సిబ్బందికి నోటీసులు

శంఖవరంలో తనిఖీ చేస్తున్న ఆహార కమిషన్ సభ్యులు లక్ష్మిరెడ్డి, కిరణ్

కాకినాడ కలెక్టరేట్, శంఖవరం న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఆహార కమిషన్ సభ్యులు ఇ.లక్ష్మిరెడ్డి, జె.కిరణ్ మంగళవారం శంఖవరం, జగ్గంపేట, పెద్దాపురం మండలాల్లోని పలు అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు, చిన్నారులకు అందిస్తున్న ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. శంఖవరం మండలంలో మధ్యాహ్న భోజనం సరఫరా చేస్తున్న ఒక ఏజెన్సీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహార పదార్థాలు నాణ్యతతో లేవని, తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. శంఖవరం మండలం నెల్లిపూడి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో నిల్వ గుడ్లు గుర్తించారు. రికార్డులు సక్రమంగా లేవని నిర్ధారించారు. అక్కడి సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. జగ్గంపేటలోని ఎస్సీ సంక్షేమ హాస్టల్‌లో ఆహార పదార్థాలను తనిఖీ చేయగా, సక్రమంగా లేవని గుర్తించి, అధికారులకు సూచనలు చేశారు. ఇక్కడే నిర్వహిస్తున్న ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో ఆహార పదార్థాలు బావున్నాయని ప్రశంసించారు. పెద్దాపురం మండలం దివిలిలోని ఎస్టీ వసతి గృహాన్ని తనిఖీ చేశారు. సభ్యులు బుధవారం బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించనున్నారు.

ఆక్వారిస్ట్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో ఎమ్మెల్యే వనమాడి

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆర్నమెంటల్ ఫిష్ ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. నగరంలోని హోటల్‌లో మంగళవారం రాష్ట్ర ఆక్వారిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చొల్లంగి వీరబాబు, గౌరవాధ్యక్షుడిగా నాగవర్మ(విశాఖ), ఉపాధ్యక్షుడిగా కొవ్వూరి విమల బాబు(గుంటూరు), కార్యదర్శిగా బొల్ల బంగార్రాజు(రాజమహేంద్రవరం), సహ కార్యదర్శిగా టి.రంగారావు(విశాఖ), కోశాధికారిగా మీర్‌జమీర్ హుస్సేన్(నెల్లూరు) ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ ఆక్వారిస్ట్ అసోసియేషన్‌కు ప్రభుత్వం తరఫున ప్రోత్సాహకాలు అందించేందుకు తనవంతు సహకారమందిస్తానన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల కార్పొరేషన్ డైరెక్టర్ కడలి ఈశ్వరి, మత్స్యశాఖ డీడీ కృష్ణారావు, అధికారి గోపి, అసోసియేషన్ సభ్యులు సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

www.JANAKULA.IN

ప్రజల జీవన విధానం మెరుగుపరచడమే లక్ష్యం

రోటరీ గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి

గాంధీనగర్: రోటరీ అంటే ప్రజలని, వారి జీవన విధానాన్ని మెరుగుపర్చడమే తమ లక్ష్యమని ట్రస్టు ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ వై.కల్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి సూర్యకళామందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. రోటరీ డిస్ట్రిక్ట్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ప్రస్తుత గవర్నర్ డాక్టర్ మల్ల వెంకటేశ్వరరావు.. కల్యాణ చక్రవర్తికి బాధ్యతలు అప్పగించారు. అనంతరం నూతన గవర్నర్ మాట్లాడుతూ యువతకు ఉపాధి, వ్యాధి నిరోధక, నీటి సంరక్షణ వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యమివ్వనున్నట్లు పేర్కొన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులతో సీపీఆర్‌పై డాక్టర్ చక్రధరరావు బృందం శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. క్లబ్ పాస్ట్ గవర్నర్లు, వివిధ రంగాల ప్రముఖులు, వైద్యులు, రోటరీక్లబ్‌ల సభ్యులు పాల్గొన్నారు.

దేశ నిర్మాణంలో సీఏల పాత్ర కీలకం

జెండా ఎగురవేస్తున్న బ్రాంచి ఛైర్మన్ శ్రీనివాసరాజు తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే: దేశ నిర్మాణంలో ఛార్టెడ్ అకౌంటెంట్లు కీలక పాత్ర పోషిస్తున్నారని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఛార్టెడ్ అకౌంటెంట్స్ కాకినాడ బ్రాంచి ఛైర్మన్ తాళ్లూరి శ్రీనివాసరాజు అన్నారు. ఎన్ఎఫ్‌సిఎల్‌రోడ్డులోని కార్యాలయంలో మంగళవారం సీఏ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత సీఏ జెండాను ఛైర్మన్ శ్రీనివాసరాజు ఎగురవేశారు. అనంతరం రోటరీ బ్లడ్‌బ్యాంకు సౌజన్యంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తాళ్లూరి 107వ సారి రక్తదానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. శ్రీనివాసరాజు, సీనియర్ ఛార్టెడ్ అకౌంటెంట్ ఆదిత్యశర్మలు మాట్లాడుతూ నేడు సీఏ వృత్తిలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించి, సుసంపన్న దేశ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. అనంతరం డాక్టర్ వాడ్రేవు రవి ఆధ్వర్యంలో ఆరోగ్యవంతమైన జీవన విధానంపై సదస్సు జరిగింది. కార్యదర్శి పాండురంగమూర్తి, కోశాధికారి పవన్‌కుమార్, రోటరీ సభ్యులు ఎన్.నాగేశ్వరరావు, డాక్టర్ సతీష్, మాచారెడ్డి, డాక్టర్ కామరాజు, చిరంజీవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫార్మా ఉద్యోగి హత్య.. పోలీసుల అదుపులో నిందితుడు

తొండంగి: కాకినాడ జిల్లా తొండంగి మండలం రామారావుపేటలో జరిగిన ఫార్మా ఉద్యోగి హత్య సంచలనమైన విషయం తెలిసిందే. సుదూర ప్రాంతాల నుంచి పొట్టకూటి కోసం వచ్చి పరిశ్రమ సమీప గ్రామంలో నివాసముంటూ ఉద్యోగం చేసుకుంటున్నారు. చరవాణి విషయంలో వీరి మధ్య జరిగిన ఘర్షణ హత్యకు దారి తీసింది. ఈ ఘటనలో పార్వతీపురం మన్యం జిల్లా జియ్యమ్మవలస మండలం పరజిపాడు గ్రామానికి చెందిన శెట్టి వెంకటనాయుడు (44) మృతి చెందాడు. పరారైన వ్యక్తిని మంగళవారం ఎస్సై జగన్మోహనరావు ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. తవిటి నాయుడు భయంతో పరారయ్యాడని అలోక్‌కుమార్ (నాగరాజు) హత్య చేశాడని నిర్ధారించినట్లు ఎస్సై జగన్మోహనరావు తెలిపారు. నిందితుడ్ని బుధవారం కోర్టుకు తీసుకెళతామని ఎస్సై తెలిపారు.

EENADU Classifieds

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. రాజమండ్రి (ఇంతకు ముందు మెట్రో లాడ్జి) ఇప్పుడు same కేంప్. శ్రీసాయిలక్ష్మీ లాడ్జిలో మందులు. SVG మార్కెట్ రోడ్, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీ నెల 3, 17 తేదీల్లో.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

కేరళ సాయిభగవతి మాంత్రిక జ్యోతిష్యం, పి.వి.పళని స్వామి. వ్యాపారం, ఉద్యోగం, ఆరోగ్య సమస్య, చదువు, ప్రేమ, పెళ్లి, భార్యాభర్తల కలహం, సంతానం, స్త్రీ పురుష వ్యక్తిగత, ఎటువంటి సమస్యలైనా పరిష్కారం. సంప్ర: 90084 29340.

REAL ESTATE

HOUSE FOR SALE

KAKINADA CITY

అన్నవరం మెయిన్‌రోడ్‌లో 3 సెంట్లు 20 గ॥ల్లో 1 BHK, 2 షాపులు షట్టర్స్ గలవి, 5 సెంట్లు ఖాళీస్థలంతో కలిపి అమ్మకం. Contact: 81256 96501, 89195 69546.

GENERAL

Kkd & సామర్లకోటలో 45 లక్షలు & 30 లక్షలకే, House (85 లక్షలు, 1.20 లక్షలకే విల్లా), Open Sites అమ్మకం. 80% లోన్ Kuda, 98490 40891.

EENADU for Advertisement Contact: 8008597607

PLOT FOR SALE

RAJAMAHENDRAVARAM RURAL

రాజమండ్రి గైట్ కాలేజ్ ఎదురుగా, చక్రద్వారబంధంలో 384 చ॥గ॥ల స్థలము అమ్మబడును. నో బ్రోకర్స్, Contact Cell: 98483 14211.

JOBS

Male Manager cum Cashier. Minimum experience 10 years. Age limit 45 years. The Raymond Shop, Kotagummam, Rajahmundry.

Telecallers, Minimum Experience 1 year. The Raymond Shop, Kotagummam, Rajahmundry. Send your application only via Whats App to: 97037 33355.

రాజమండ్రిలో పెట్రోల్ బంక్‌లో పని చేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. కాంటాక్ట్: Cell: 99633 18578.

రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. భో+ వ+ మంచి జీతం + ఇన్సెంటివ్స్ కలవు. 99590 21122/ 99590 31122.

రామకృష్ణ ఓల్డేజ్ హోం. VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు, పేషంట్లు సేవకు ఇంటి/ వంటపని, బేబీకేర్ కొరకు వర్కర్లు కావలెను. భో. వ. + జీతం: 16-18 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ✆ 92814 52845, 82475 00574.

రామకృష్ణ ఓల్డేజ్ హోం (TG No-1) Hyd శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు/ పేషెంట్ల సేవకు ఇంటి/ వంట పని, బేబీకేర్ కొరకు స్త్రీ/పు. వర్కర్లు కావలెను. భో+ వ+ జీతం: 16-18 వేలు. ఏజెంట్ కమీషన్ 5000/-. ✆ 9515119430, 9618802390.

కాకినాడ, విద్యుత్‌నగర్‌లో ఇంటిపని చేయుటకు పనివారు కావలెను. భార్య ఇంటిపని చేసుకొంటూ, భర్త బయట ప్రైవేటుగా పని చేసుకొనవచ్చును. జీతం + ఉచిత వసతి కలదు. ✆ 90145 27768.

సివిల్ ఇంజినీర్ కావలెను. 5 సం॥ల అనుభవం కలిగి ఉండాలి, రాజమండ్రిలో పనిచేయుటకు. Contact Cell: 733 111 7337.

ప్రభాకరనిధి, దేవిచౌక్, రాజమండ్రి నందు బిజినెస్ ప్రమోషన్ చేయుటకు అభ్యర్థులు కావలెను. ఆసక్తిగలవారు సంప్రదించండి. సెల్: 79952 33384.

FACULTY/ TEACHERS

Wanted experienced teachers to teach Mathematics, English & Social for High School & Upper Primary. Sri Aditya EM School, Kadiam. ✆ 98665 31066.

TOURS AND TRAVELS

మహాలయ పక్షంలో నేపాల్ (ముక్తినాథ్) 6-9-25 తేదీ, 12 రోజులు, టికెట్ 25,000. రైలు. భోజనం, A/C బస్సు, రూం. కె.వాసు, నెల్లూరు. ✆ 94913 40504.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-70 పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి)	24,000
పాతకాయ: గండేరా	25,000
గటగట	26,000
కొత్తకాయ: గండేరా	26,000
గటగట	24,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	16,000-18,000
కొత్త (పచ్చి) కాయ	17,000-18,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	4,500
కిలో	300

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	90-00
రిటైల్ లైవ్	112-00
డ్రెస్డ్	162-00
స్కిన్‌లెస్	185-00

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

హఠాత్తుగా వాహనం ఆగడంతో ఢీకొన్న కార్లు

గండేపల్లి,న్యూస్‌టుడే: ఎన్‌హెచ్‌పై ఘోర రోడ్డు ప్రమాదం తప్పిందని స్థానికులు, పోలీసులు తెలియజేస్తున్నారు. వివరాలివీ.. విశాఖపట్నం వైపు నుంచి రాజమహేంద్రవరం వైపునకు వెళ్తున్న కంటైనర్ వ్యాన్ మురారి గ్రామ శివారున పుష్కరకాలువ వంతెనపై ఉన్న గొయ్యివద్ద అకస్మాత్తుగా ఆగింది. అదే సమయంలో వ్యాన్ వెనుక పక్క పక్కన వస్తున్న రెండు కార్లు వ్యాన్‌ను ఎడమవైపు ఒకటి, కుడి వైపు ఒకటి బలంగా ఢీకొట్టాయి. అదే సమయంలో కార్లు వెనుక వస్తున్న వాహనం కార్లను బలంగా ఢీకొట్టింది. ఈప్రమాదంలో ఎవరికి గాయాలు కాలేదు. మూడు వాహనాలు మాత్రం ధ్వంసమయ్యాయి. ఎస్సై శివనాగబాబు సిబ్బంది ట్రాఫిక్‌ను నియంత్రించి వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చేశామన్నారు.

జాతీయ రహదారిపై ఘటనా స్థలంలో దెబ్బతిన్న కార్లు

లారీని ఢీకొట్టిన వ్యాన్.. చోదకుడి మృతి

సూరిశెట్టి శ్రీధర్ (పాత చిత్రం)

కిర్లంపూడి, న్యూస్‌టుడే : విశాఖపట్నం - రాజమహేంద్రవరానికి ఆంగ్ల దినపత్రికను తరలిస్తున్న వ్యాన్ కిర్లంపూడి మండలం కృష్ణవరం టోల్‌ప్లాజా సమీపంలో ఎన్‌హెచ్‌పై ఆగిఉన్న లారీని వెనక నుంచి ఢీకొట్టినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. వివరాలివీ.. విశాఖపట్నం నుంచి పేపరు కట్టలను తరలిస్తున్న వ్యాను టోల్‌ప్లాజా సమీపానికి వచ్చేసరికి మంగళవారం తెల్లవారుజామున 4.30 గంటల సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీని వెనక నుంచి ఢీకొట్టడంతో డ్రైవరు సూరిశెట్టి శ్రీధర్(43) వ్యాన్ క్యాబిన్‌లో ఇరుక్కుపోయారు. ఎన్‌హెచ్ నిర్వహణ అంబులెన్స్ సిబ్బంది, స్థానికులు క్యాబిన్‌లో ఇరుక్కున్న డ్రైవర్‌ను అతికష్టంపై బయటకు తీసి ప్రత్తిపాడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆలమూరు మండలం జొన్నాడకి చెందిన శ్రీధర్ పదేళ్లుగా ఆంగ్లపత్రిక పార్శిళ్లను తరలించేవాడు. కడియానికి చెందిన వాహన యజమాని వద్ద డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. శ్రీధర్‌కు భార్య మంగ, ఇంటర్, 8వ తరగతి చదువుతున్న లాస్య, యజ్ఞ అనే ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. మృతుడి సోదరుడు సూరిశెట్టి గంగాజలం ఫిర్యాదుపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

జస్టిస్ మల్లికార్జునరావు తండ్రి.. శ్రీరామచంద్రమూర్తికి వైకుంఠ సమారాధన



శ్రీరామచంద్రమూర్తి (పాత చిత్రం)

అయినవిల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తల్లాప్రగడ మల్లికార్జునరావు తండ్రి శ్రీరామచంద్రమూర్తి దివంగతులైన సందర్భంగా స్వగ్రామమైన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం నేదునూరులో మంగళవారం 12వ రోజున కర్మకాండ నిర్వహించారు. వైకుంఠ సమారాధనలో భాగంగా నారాయణ స్తుతి చేపట్టారు. శ్రీరామచంద్రమూర్తి పెద్ద కుమారుడు వెంకటాచలం అమలాపురంలో ఫార్మా వ్యాపారం చేసేవారు. రెండో కుమారుడు జస్టిస్ మల్లికార్జునరావు హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్నారు. మూడో కుమారుడు సుబ్బారావు విజయవాడలో ఏపీపీగాను, నాలుగో కుమారుడు రవిప్రసాద్ ఒడిశాలో ఇంజినీర్‌గా పనిచేస్తున్నారు. కుమార్తె బాలమ్మ హైదరాబాద్‌లో ఉంటున్నారు. పలువురు బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

రహదారి ప్రమాదంలో యువకుడి దుర్మరణం

సర్పవరం జంక్షన్: పిఠాపురం జగ్గయ్యచెరువు విశ్వంగారి లేఅవుట్ ప్రాంతానికి చెందిన చాగంటి వీరవెంకట భీమమల్లికార్జునశర్మ(39) అవివాహితుడు. ఓ ప్రైవేటు బ్యాంకులో ఉద్యోగం మానేసి ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటున్నాడు. సోమవారం రాత్రి స్నేహితులను కలిసేందుకు ద్విచక్ర వాహనంపై కాకినాడ వెళ్లి అర్ధరాత్రి తిరిగి పిఠాపురం బయలుదేరాడు. కాకినాడ జయేంద్రనగర్ వద్ద గుర్తు తెలియని వాహనం అతన్ని ఢీకొట్టింది. తలకు తీవ్ర గాయాలైన మల్లికార్జునశర్మను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. తండ్రి వీరేశ్వరరావు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సర్పవరం స్టేషన్ ఎస్సై ఆచార్యులు తెలిపారు.

విభాగినిని ఢీకొనడంతో వ్యక్తి..

సీతారామరాజు (పాత చిత్రం)

తుని గ్రామీణం: గవరయ్య కోనేరు ఎన్‌హెచ్‌పై జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందినట్లు రూరల్ ఎస్సై తెలిపారు. రాజులకొత్తూరు గ్రామానికి చెందిన దంతులూరి వరహా సీతారామరాజు(52) మంగళవారం మధ్యాహ్నం తుని వచ్చి తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా గవరయ్యకోనేరు సమీపంలో రహదారిపై ఉన్న వర్షపునీటిలో జారిపడి విభాగినిని ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని తుని ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. సీతారామరాజుకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నట్లు బంధువులు తెలిపారు.

(c) eenadu

కాకినాడ

రైతుబజారులో నిన్నటి ధరలు(కిలోకు)

గాంధీనగర్: టమాట - 22, 24, వంకాయలు - 34, 44, 50, బెండకాయలు - 38, పచ్చిమిర్చి - 46, 48, కాకరకాయ - 40, బీర - 32, 40, క్యాబేజీ - 29, క్యారెట్ - 36, దొండకాయలు - 32, 36, బంగాళాదుంపలు - 20, 23, ఉల్లి - 23, 29, గోరుచిక్కుళ్లు - 36, దోసకాయలు - 14, చిక్కుళ్లు - 68, చేమదుంపలు - 40, బీట్‌రూట్ - 34, కీరదోస - 40, బీన్స్ - 96, అల్లం - 50, క్యాప్సికం - 78, బొబ్బర్లు - 36, చిలకడదుంపలు - 36, ఒకటి చొప్పున ఆనపకాయ - 12, 17, పొట్లకాయ - 16, 20, అరటికాయ - 7, 9, మునగకాడ - 12, 14, మామిడికాయ - 10, 12, నిమ్మకాయలు(డజన్) - 24, 36, 48

నగరంలో సినిమాలు ఆనంద్ సినిమాస్ 4(స్క్రీన్స్)- కన్నప్ప, మార్గాన్, కుబేర, ఎఫ్1 ది మూవీ, దేవి మల్టీప్లెక్స్ 4(స్క్రీన్స్)- కన్నప్ప, మార్గాన్, మా, లక్ష్మి- కుబేర, సత్యగౌరి - కన్నప్ప, తిరుమల - కన్నప్ప, సీఅండ్‌సీ 1- ఎఫ్1 ది మూవీ, సీఅండ్‌సీ 2- కుబేర, శ్రీప్రియ - సింగిల్, పద్మప్రియ- కన్నప్ప, సూర్య1(వాకలపూడి) - కుబేర, సూర్య 2 - కన్నప్ప - న్యూస్‌టుడే, గాంధీనగర్

రిసోర్సుపర్సన్లకు ట్యాబ్‌ల పంపిణీ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో పనిచేస్తున్న రిసోర్సుపర్సన్లకు మంగళవారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. స్థానిక స్మార్ట్‌సిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వనమాడి కొండబాబు వీటిని అందజేశారు. పని భారం తగ్గించేందుకు ట్యాబ్‌లు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. మెప్మా పీడీ ప్రియంవద, టీపీఆర్వో శైలజ, సిటీ మిషన్ మేనేజర్ వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

వారాహి అమ్మవారి నామస్మరణ

సర్పవరం జంక్షన్: కాకినాడ గ్రామీణంలోని ఆలయాల్లో మంగళవారం వారాహి అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. శ్రీపీఠంలో స్వామిపరిపూర్ణానంద సరస్వతి ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యస్వామికి పంచామృత అభిషేకాలు, హోమాలు నిర్వహించారు.

రోగులకు పండ్లు పంపిణీ

కాకినాడ కలెక్టరేట్: సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్‌యాదవ్ పుట్టిన రోజు వేడుకలను మంగళవారం స్థానిక జడ్పీ కూడలిలో బీసీ నాయకులు కుక్కల పోతురాజు యాదవ్, జాట్ల శేషుకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేకు కోసి కార్యకర్తలకు పంచారు. జీజీహెచ్‌లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. బీసీ నాయకులు యనమల శివరామకృష్ణన్, నులుకుర్తి వెంకటేశ్వరరావు, కోలా ప్రసాద్‌వర్మ, అల్లి రాజబాబు, టి. పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
సాంబమూర్తినగర్ : 91548 46719
మసీదుసెంటర్ : 91541 18210
గాంధీనగర్ : 80085 74159
బాలాజీచెరువు : 80085 74154
కాకినాడ నగరం : 80085 74157
ఉ. 10 - మ. 1

కొమ్మలు తొలగించారు..

శాంతినగర్ ప్రధాన రహదారిలో అఖిల్ జూనియర్ కళాశాల వద్ద చెట్ల కొమ్మలు నరికి అక్కడే పడేయడంతో గత 20 రోజులుగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. సచివాలయం శానిటరీ కార్యదర్శి మౌనిక సిబ్బందితో చెట్ల కొమ్మలను తొలగింపజేసి సమస్యను పరిష్కరించారు.

మురుగు పారుదలకు చర్యలు

కాకినాడ శాంతినగర్‌లోని ప్రధాన రహదారి పక్కన కాలువలో వ్యర్థాలు, ఎండిన చెట్టుకొమ్మలు పేరుకుపోయాయి. మురుగు నిలిచి దుర్వాసన వస్తోందని 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పూడికలు తొలగించి, మురుగు సాఫీగా పారేలా చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, మసీదుసెంటర్

ఫ్యూజు బాక్సుకు మూత ఏర్పాటు

కొత్తకాకినాడ నగరపాలక ప్రాథమిక పాఠశాల వద్ద దీపాల నియంత్రణ బాక్సుకు మూత లేకుండా, తీగలు బయటకు కనిపిస్తూ ప్రమాదకరంగా ఉంది. దీనిపై గతనెల 27న 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. బాక్సుకు మూత ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

కొత్త స్తంభం ఏర్పాటు చేయరూ..

గాంధీనగర్ బాలభవన్ దగ్గర్లో విద్యుత్తు స్తంభం చాలా రోజులుగా ఒక పక్కకు వరిగిపోయింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కొత్త సిమెంటు స్తంభం ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

మత్తులో నడపొద్దు.. బలి కావొద్దు

తనిఖీల్లో పట్టుబడుతున్న వాహనదారులు ✦ జరిమానా, జైలుశిక్ష విధింపు

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

మద్యం తాగి వాహనాలు నడుపుతుండడంతో పలు రోడ్డుప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ఘటనల్లో కొంతమంది చనిపోతుండగా, మరికొందరు తీవ్రగాయాలపాలవుతున్నారు. మత్తులో నడిపేవారి వల్ల ఎదురుగా వచ్చే వారు సైతం ప్రమాదాల బారిన పడుతూ తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు నగర ట్రాఫిక్ పోలీసులు దీనిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. విస్తృతంగా దాడులు నిర్వహించి వారిపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ముందు నిలబెడుతున్నారు.

వాహనదారుడికి శ్వాస పరీక్ష చేస్తున్న పోలీసులు

ప్రత్యేక చర్యలు

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకోవడానికి పోలీసులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. నగరంలో ప్రధాన కూడళ్ల వద్ద, మద్యం దుకాణాలు, బార్లు ఉన్న చోట్ల, కీలక ప్రదేశాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేస్తున్నారు. అనంతరం న్యాయస్థానాల్లో హాజరు పరుస్తున్నారు. ఈ క్రమంలో వీరిలో కొంత మందికి అత్యధికంగా రూ.10 వేల వరకు జరిమానా విధిస్తున్నారు. మోతాదుకు మించి మద్యం తాగిన వాహనదారులకు, జరిమానా చెల్లించని వారికి రెండు రోజుల నుంచి అయిదు రోజుల వరకూ జైలు శిక్ష విధిస్తున్నారు. వీరు రెండోసారి ఇలానే పట్టుబడితే అధిక జరిమానా, జైలు శిక్ష విధించడంతో పాటు లైసెన్స్ రద్దుచేయడం తప్పదని పోలీసులు హెచ్చరికలు జారీ చేస్తున్నారు.

గత నాలుగేళ్లలో కేసుల వివరాలిలా..

ఏడాది	ట్రాఫిక్-1 స్టేషన్	ట్రాఫిక్-2 స్టేషన్	మొత్తం
2022	655	392	1047
2023	790	799	1589
2024	1104	945	2049
2025 (ఇప్పటి వరకు)	755	595	1350

అవగాహన కల్పిస్తున్నా..

మద్యం తాగి వాహనాలు నడపరాదని ఆటోడ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, ఇతరులకు పోలీసులు అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారు. రోడ్డుప్రమాదాలకు గురైతే తరవాత ఎదురయ్యే పరిణామాలు, కుటుంబ పరిస్థితులు, శిక్షలు, జరిమానాలు తదితర వాటిపై అర్థమయ్యే రీతిలో వివరిస్తూ చైతన్య పరుస్తున్నారు. అయినప్పటికీ కొందరి తీరు మారడం లేదు.

ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తేనే సురక్షితం

ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. దీనిపై నగరంలోని అన్ని రకాల వాహనాల యూనియన్ కార్యాలయాలతో పాటు పలు ప్రాంతాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం. మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడితే రూ.10 వేలు జరిమానాతో పాటు జైలు శిక్ష విధిస్తారు. ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించి కొత్త మోటారువెహికల్ చట్టాల ప్రకారం కేసులు నమోదు చేస్తున్నాం. సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని వాహనదారులను అవగాహన కల్పిస్తున్నాం.

– ఎస్.రమేష్, రామారావు, కాకినాడ ట్రాఫిక్-1, 2 సీఐలు

ఆరోగ్య సంరక్షణకు వైద్యుల కృషి

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: సమాజంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమైందని, ప్రజల ఆరోగ్య సంరక్షణకు వైద్యులు నిరంతరం కృషిచేస్తున్నారని కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎ. విష్ణువర్ధన్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రంగరాయ వైద్య కళాశాల డైనింగ్ హాల్‌లో మంగళవారం పలువురు వైద్యులను ఘనంగా సత్కరించారు. ప్రిన్సిపల్ విష్ణువర్ధన్, వైస్ ప్రిన్సిపల్(అకడమిక్) డాక్టర్ డీఎస్వీఎల్ శశి, వైస్ ప్రిన్సిపల్ డా.పి. ఉమామహేశ్వరరావు(అడ్మిన్) పాల్గొని మాట్లాడారు. అనంతరం వైద్యులు ఐవీరావు, గన్ని భాస్కరరావు, ఎంబీఆర్ శర్మ, ఎస్ఎస్‌సీ చక్రరావు, లావణ్యకుమారి, ప్రభోద్ కుమార్, రాగూర్, జీఎస్ మూర్తి, మహాలక్ష్మి, నాగేశ్వరరావు, ఆదిత్య సత్యప్రసన్న, ఎస్వీ లక్ష్మీనారాయణ, ఎంబీబీ విలియంను ఘనంగా సత్కరించారు.



సత్కారం పొందిన వైద్యులతో ఆర్ఎంసీ ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్ తదితరులు

కాకినాడ కలెక్టరేట్: స్థానిక గాంధీనగర్‌లోని ఏస్ మేకర్స్ స్కూల్‌లో మంగళవారం వైద్యుల దినోత్సవం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అనంతరం వైద్యులు వి.వెంకటరావు, బిక్కిన శ్రీనివాసు, పి. మణికుమార్, వి. శ్రీకాంత్‌లను సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. పాఠశాల ఛైర్మన్ ఎన్. శివప్రసాద్, ఎస్. కావ్యలక్ష్మి, ఎన్. ధరణిశ్రీ, జి. రాజు పాల్గొన్నారు.

అలయెన్స్‌క్లబ్ కాకినాడ శరవణ్ ఆధ్వర్యంలో జేఎన్‌టీయూకే డిస్పెన్సరీలోని వైద్యులు, సీఏలను సన్మానిస్తున్న సభ్యులు

సేవలు నిరుపమానం

గాంధీనగర్: సమాజంలో వైద్యులు, ఛార్టెడ్ అకౌంటెంట్లు అందించే సేవలు నిరుపమానమని వక్తలు పేర్కొన్నారు. అలయన్స్‌క్లబ్ కాకినాడ శరవణ్ ఆధ్వర్యంలో జాతీయ వైద్యులు, సీఏల దినోత్సవాలను జేఎన్‌టీయూకే డిస్పెన్సరీలో నిర్వహించారు. డాక్టర్ డి.వి.వి. సత్యనారాయణ, డాక్టర్ ఎస్. సుధీర్, సీఏ నంబూరి సతీష్‌లను సత్కరించారు. క్లబ్ వ్యవస్థాపకుడు యార్ల రత్నారావు, ప్రోగ్రాం ఛైర్మన్ మురళీధర్, మునిరెడ్డి, సభ్యులు కుటుంబరావు, పద్మ, వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. అలయన్స్ క్లబ్ స్వాతి హీలింగ్ హ్యాండ్స్ గాంధీనగర్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మత్స్య విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ లక్ష్మణకుమార్, శస్త్రచికిత్స నిపుణులు నులుకుర్తి తారకకృష్ణ, డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావులను సత్కరించారు. క్లబ్ గవర్నర్ పెంకే గోవిందరాజు, క్లబ్ అధ్యక్షుడు మద్ద వికాస్, కార్యదర్శి శ్రీనివాసరావు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

www.JANAKULA.IN

ఆర్అండ్‌బీ సాంకేతిక అధికారిగా దొరబాబు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆర్అండ్‌బీ కాకినాడ సర్కిల్ కార్యాలయంలో సాంకేతిక అధికారిగా(టెక్నికల్ ఆఫీసర్) జి. దొరబాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనను ఏపీఎన్‌జీవో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు జి.రామ్మోహనరావు, సహ అధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వరరావు అభినందించారు.

దొరబాబును అభినందిస్తున్న సంఘ ప్రతినిధులు

సౌకర్యాలు కల్పించాలని నిరసన

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ గ్రామీణ మండలంలోని అచ్చంపేట బుల్లబ్బాయిరెడ్డి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని మంగళవారం కలెక్టరేట్ వద్ద మహిళలు ఆందోళన నిర్వహించారు. భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ(ఆర్‌సీపీఐ) ఉమ్మడి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కాలనీలో రోడ్లు, డ్రెయిన్లు నిర్మించాలని, తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని కోరారు. ఏళ్ల తరబడి కనీస సదుపాయల్లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు.

నిరసన తెలుపుతున్న మహిళలు

పట్టాభిరామ్ మృతికి సంతాపం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రముఖ కౌన్సెలింగ్ సైకాలజిస్ట్, రచయిత, కాకినాడ పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థి డాక్టర్ బీవీ పట్టాభిరామ్ మృతికి పలువురు సంతాపం తెలిపారు. కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం తరపున భామిరెడ్డి, జి.సత్యమూర్తి, నరసరాజు, సత్యస్వరూప్ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

పైపులైను పగిలి తాగునీరు వృథా

కాకినాడలోని వెంకట్‌నగర్ ప్రధాన రహదారిపై పైపులైను పగిలిపోవడంతో మంచినీరు వృథాగా పోతోంది. దీంతో ఆ మార్గంలో వాహనదారులు, పాదచారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులకు గురవుతున్నారు. రహదారిపై సైతం చిన్నపాటి గుంత ఏర్పడింది. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. దీనిపై ఎస్ఈ కామేశ్వరరావును సంప్రదించగా మరమ్మతులు చేపడతామని తెలిపారు. - న్యూస్‌టుడే, మసీదుసెంటర్

రహదారి చెంత అధ్వానం

కాకినాడ గొడారిగుంట-దుమ్ములపేట బైపాస్ రోడ్డు పక్కన చెత్తాచెదారం, ఎండిన చెట్టుకొమ్మలు, ఇతర వ్యర్థాలు కుప్పలుకుప్పలుగా పేరుకుపోయి అధ్వానంగా ఉంది. చుట్టుపక్కల నుంచి చెత్తను సేకరించి రహదారి పక్కన పడేయడంతో ఆ మార్గంలో దుర్వాసన వెదజల్లుతోంది. సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు ఇరువైపులా డంపింగ్ యార్డును తలపిస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి చెత్తను తొలగించాలని నగరవాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మసీదుసెంటర్

ఆదమరిస్తే.. అంతే సంగతులు!

కాకినాడ గొడారిగుంట నాలుగు రోడ్ల కూడలి వద్ద మ్యాన్‌హోల్‌పై ఇనుప చట్రం లేక ప్రమాదకరంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిలో రాకపోకల సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు జరగకుండా స్థానికులు కర్రకు ఎర్రటి వస్త్రం చుట్టి మ్యాన్‌హోల్‌కు అడ్డుగా ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

ఆకర్షణీయ నగరం.. వీధుల్లో అంధకారం

ఆకర్షణీయ నగరంగా గుర్తింపు పొందిన కాకినాడలోని వీధుల్లో అంధకారం నెలకొంది. చాలా ప్రాంతాల్లో రాత్రి సమయంలో వీధి దీపాలు వెలగడం లేదు. దీంతో స్థానికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కుక్కల స్వైరవిహారం, ఆయా కూడళ్ల వద్ద పశువులు తిష్ఠ వేయడంతో చీకట్లో కనబడక వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పళ్లంరాజునగర్ ప్రధాన రహదారిలో డివైడర్ వద్ద ఏర్పాటు చేసిన దీపాలు సగం వరకు వెలగడం లేదు. సురేష్‌నగర్, శశికాంత్‌నగర్ బైపాస్ రహదారితోపాటు గొడారిగుంట, జయేంద్రనగర్, ఆర్ఆర్‌నగర్ ప్రాంతాల్లో దీపాలు వెలగడం లేదు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

తక్కువ ధరకు బంగారం పేరిట టోకరా

శ్రీకాకుళం గ్రామీణం: తక్కువ ధరకు బంగారం ఇస్తామని మోసం చేసిన ఉదంతమిది. శ్రీకాకుళం గ్రామీణ పోలీసు స్టేషన్ ఎస్సై కె.రాము తెలిపిన వివరాల మేరకు కాకినాడకు చెందిన శ్రీను ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అక్కడ ఓ మార్ట్ వద్ద పరిచయమైన మహిళ తక్కువ ధరకు బంగారం ఇస్తామని నమ్మబలికింది. ఈ విషయమై శ్రీకాకుళంలోని ఆమె సోదరుడితో ఫోన్‌లో మాట్లాడించింది. ఆయన సోదరుడు సూరిబాబుతో కలిసి శ్రీకాకుళం నగర పరిధి పెద్దపాడులోని అప్పన్నతల్లి ఆలయం వద్దకు మంగళవారం చేరుకున్నారు. తులం బంగారం రూ.50 వేలకే వస్తుందని అక్కడికి కారులో వచ్చిన వారు కొన్ని వస్తువులు చూపారు. వారిని నమ్మి రూ.6 లక్షలు అందజేశారు. కొంత దూరం వెళ్లి చూడగా నకిలీవని గుర్తించి 112కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి గ్రామీణ పోలీసు స్టేషన్ సిబ్బంది చేరుకునేసరికి మోసం చేసిన వారు జారుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

ప్రభుత్వ పనితీరుపై ఇంటింటా ప్రచారం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలోనే ప్రజల మన్ననలను చూరగొందని మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. స్థానిక జిల్లా తెదేపా కార్యాలయంలో మంగళవారం 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరుతో నగర నియోజకవర్గ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. చిక్కాల మాట్లాడుతూ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం పింఛన్ల పెంపు, అన్నక్యాంటీన్ల పునరుద్ధరణ, ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం తదితర పథకాలను అమలు చేసిందన్నారు. ఎమ్మెల్యే కొండబాబు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో దోచుకోవడం, దాచుకోవడం తప్ప ఏమీ చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణం పరుగులు తీస్తున్నాయన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై నెలరోజుల పాటు ఇంటింటా తిరిగి ప్రచారం చేయాలని చెప్పారు. పరిశీలకులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ, సుర్ల లోవరాజు మాట్లాడారు. నగర తెదేపా అధ్యక్షుడు మల్లిపూడి వీరు, నాయకులు గ్రంధి బాబ్జి, సుంకర తిరుమలకుమార్, బచ్చు శేఖర్, పంతాడి రాజు, మెంటారావు, తుమ్మల రమేష్, డాక్టర్ కొండమూరి సత్యనారాయణ, పలివెల లక్ష్మి, డబ్బీరు జగదాంబ, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, వేదికపై ఎమ్మెల్యే కొండబాబు తదితరులు

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

కాకినాడ నగరం: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు అన్నారు. స్థానిక 34వ డివిజన్ బ్యాంకుపేటలో మంగళవారం ఆయన సామాజిక పింఛన్లను పంపిణీ చేశారు. నగర తెదేపా అధ్యక్షుడు మల్లిపూడి వీరు, డివిజన్ నాయకులు పొంగా బుజ్జి, సత్య, బచ్చు కృష్ణ, కటౌట్ శ్రీను, నక్కా సూరిబాబు, సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్రవాహనాలు ఢీకొని ఇద్దరికి తీవ్ర గాయాలు

మసీదుసెంటర్: ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో కాకినాడ గ్రామీణ మండలం వాకలపూడికి చెందిన కె.దుర్గాప్రసాద్, ఉప్పాడకు చెందిన ఎన్.రాము తీవ్రంగా గాయపడ్డారు. వారిని కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు.

ఆటో బోల్తాపడి డ్రైవర్‌కు... చొల్లంగి వద్ద మంగళవారం ఆటో బోల్తా పడిన ఘటనలో తాళ్లరేవు మండలం సీతారామపురానికి చెందిన కె.వెంకటరమణకు తీవ్రగాయాలవడంతో చికిత్స నిమిత్తం కాకినాడ జీజీహెచ్‌లో చేర్చారు.

చికిత్స పొందుతూ క్షతగాత్రుడు మృతి

మసీదు సెంటర్ (కాకినాడ): విశాఖ జిల్లా కూసర్లపూడికి చెందిన ఎన్.సన్యాసినాయుడు (60) పాయకరావుపేట పరిధిలో రోడ్డుప్రమాదానికి గురైన ఘటనలో తీవ్రంగా గాయపడడంతో గతనెల 20న కాకినాడ జీజీహెచ్‌లో చేర్చారు. ఆయన చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. దీనిపై పాయకరావుపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

గడ్డిమందు తాగిన బాలుడు...

పెద్దాపురానికి చెందిన బాలుడు(17) గడ్డిమందు తాగిన ఘటనలో తీవ్రఅస్వస్థతకు గురవడంతో గతనెల 30న జీజీహెచ్‌లో చేర్చారు. అతను చికిత్సపొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతిచెందాడు. దీనిపై పెద్దాపురం పోలీసులు కేసు నమోదు చేశారు.

ప్రకటన

మా క్లయింట్ కాకినాడ, జగన్నాథపురం, ఏసువారి వీధి, డోర్ నెం.45-2-17 రు కాపురస్థులు చాట్రాతి చంద్రమౌళి గారి కుమారుడు చాట్రాతి మురళీకృష్ణ గారు ఇచ్చిన సంజాయిషీపైన యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

మా క్లయింట్ సిరిపురం గ్రామ కాపురస్థులు కొండేపూడి నాగేశ్వరరావు గారి భార్య కొండేపూడి సత్యవాణి గారి వద్ద తూరంగి గ్రామం తాలూకు సర్వే నెం.217/1రులో 110 చ.గజముల స్థలంను డాక్యుమెంట్ నెం.4851/2021రు క్రయ దస్తావేజు ద్వారా ది.19-05-2021న ఖరీదు చేసినారు. సదరు దస్తావేజు తాలూకు లింకు డాక్యుమెంట్ అనగా నెం. 7774/2007 రు గల స్వాధీన క్రయ అగ్రిమెంట్‌తో కూడిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ అనగా కామాడి పార్థసారథి గారి భార్య కామాడి విజయలక్ష్మి గారికి కామాడి జగన్నాథరావు గారి కుమారుడు కామాడి పార్థసారథి వ్రాయించి ఇచ్చిన మరియు డాక్యుమెంటు నెం. 5621/2005 G.P.A. ముప్పెన సాయికృష్ణ గారి భార్య ముప్పెన సరోజిని గార్కి 05-05-2005 తేదీన గవర రామారావు గారి కుమారుడు గవర సూర్యప్రకాశరావు గారు వ్రాయించి ఇచ్చిన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఒరిజినల్ డాక్యుమెంట్ ఫొటోస్టాట్ కాపీలు తీయించు నిమిత్తం తీసుకుని వెళ్ళుచుండగా కాకినాడ జగన్నాథపురం వంతెన సమీపంలో పడిపోయినది. సదరు డాక్యుమెంట్ గురించి ఎంత వెతికినను కనిపించలేదు. పైన తెలిపిన ఒరిజినల్ డాక్యుమెంట్ ఎవరికైనను దొరికినయెడల సదరు డాక్యుమెంట్ మా క్లయింట్‌కు గాని, నాకు గాని అందచేసిన యెడల వారికి తగిన పారితోషికము చెల్లించబడును. సదరు డాక్యుమెంట్‌ను బట్టి ఎవరైనను ఎట్టి అన్యాక్రాంతములు జరిపించిన యెడల అట్టివి మా క్లయింటును బైండు చేయవనియు, అట్టి వారిపై మా క్లయింట్ తగిన క్రిమినల్ చర్యలు జరిపించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

కాకినాడ, దోమా శ్రీనివాసరావు
ది.01-7-2025. అడ్వకేట్, సెల్: 94407 17221

సాంకేతిక విద్య ఆర్జేడీగా రామచంద్రరావు

కలెక్టర్ షాన్‌మోహన్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆర్జేడీ

కాకినాడ కలెక్టరేట్: ఆంధ్రావర్సిటీ రీజియన్ సాంకేతిక విద్య ఆర్జేడీగా జీవీ రామచంద్రరావు మంగళవారం స్థానిక బాలికల పాలిటెక్నిక్ కళాశాలలోని కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఆర్జేడీగా పనిచేసిన జె. సత్యనారాయణమూర్తి సోమవారం ఉద్యోగ విరమణ చేశారు. ఆయన స్థానంలో రామచంద్రరావు నియమితులయ్యారు. కలెక్టర్ షాన్‌మోహన్‌ను నూతన ఆర్జేడీ మర్యాదపూర్వకంగా కలిశారు.

వైద్యవిద్యార్థినికి బంగారు పతకం



ఉజితను అభినందిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎడ్యుకేటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏలూరులోని ఆశ్రం వైద్య కళాశాలలో గత నెల 27 నుంచి 29వ తేదీ వరకు రాష్ట్రీయ కాన్ఫరెన్సులో రంగరాయ వైద్య కళాశాల పీజీ విద్యార్థిని సత్తా చాటారు. ఈ కాన్ఫరెన్సుకు కళాశాలలోని సామాజిక వైద్యశాస్త్ర విభాగం నుంచి ప్రొఫెసర్ అండ్ హెచ్‌వోడీ డాక్టర్ సుజాత, డాక్టర్ శ్రీదేవి, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో మొదటి సంవత్సరం విద్యార్థిని డాక్టర్ ఉజిత రాష్ట్రంలోనే మొదటి ర్యాంకు పొంది బంగారు పతకం సాధించారు. ఆమెను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్, ఇతర వైద్యులు, తోటి విద్యార్థులు అభినందించారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణను వెనక్కు తీసుకోవాలని మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ డిమాండ్ చేశారు. స్థానిక శాంతినివాస్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. మాలలంతా రోడ్లపైకి వచ్చి శాంతియుతంగా, ప్రజాస్వామ పద్ధతిలో పోరాడాలని సూచించారు. ఎస్సీల కచ్చితమైన జనాభా లెక్కలు లేకుండా ఏ విధంగా వర్గీకరణ అమలు చేస్తారని ప్రశ్నించారు. దీనిపై న్యాయ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. సమావేశంలో కొప్పుల ప్రేమ్‌బాబు, చిన్నం వెంకటేశ్వరరావు, నెల్లి సూరిబాబు, దారా నూకరాజు పాల్గొన్నారు.

పాఠశాల బస్సుల్లో నిబంధనల ఉల్లంఘనపై కేసులు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ జిల్లా రవాణా శాఖ ఉప కమిషనర్ కె.శ్రీధర్ ఆదేశాల మేరకు ప్రాంతీయ రవాణా అధికారి శివారెడ్డి పర్యవేక్షణలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు నగరంలోని పలు ప్రాంతాల్లో మంగళవారం పాఠశాలల బస్సులను తనిఖీ చేశారు. ఎంవీఐ లక్ష్మీకిరణ్, ఏఎంవీఐలు గౌరీశంకర్, కళాజ్యోతి, సిబ్బందితో కలిసి రెండు బృందాలు అన్నమ్మఘాటీ, అచ్చంపేట తదితర ప్రాంతాల్లో వాహనాలను పరిశీలించారు. నిబంధనలు పాటించని వాటిపై మొత్తం 13 కేసులు నమోదు చేసి, రూ.లక్ష జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలపరిమితి, బీమా, రికార్డులు, బస్సు కండీషన్ తదితర అంశాలను పరిశీలించి కేసులు నమోదు చేశామన్నారు. ఎఫ్‌టీలు పూర్తి చేసుకుని రికార్డులతో మాత్రమే బస్సులను నడపాలని, లేదంటే జరిమానాలు తప్పవని హెచ్చరించారు.

బస్సులను తనిఖీ చేస్తున్న రవాణాశాఖ అధికారులు

టెండర్ కమ్ బహిరంగ వేలం ప్రకటన

కాకినాడ జిల్లా, కాకినాడ మండలం, కాకినాడ నగరం, మెయిన్‌రోడ్ నందు గల శ్రీ తమ్మన వెంకటరత్నం సత్రం సంపూర్ణ హక్కు భుక్తములో గల డోర్ నెం.28-1-53 & 54లో **FF-1, FF-2, FF-3, FF-4, FF-6, 5** షాపులను 3 సం॥ల కాలమునకు నెలవారీ అద్దె చెల్లించు పద్ధతిపై లీజుకు ఇచ్చుటకు 4వ సారి ది.**11-7-2025** శుక్రవారం ఉదయం 10.30 ని॥లకు దేవదాయ, ధర్మదాయ శాఖ అధికారుల సమక్షములో వ్యవస్థాపక ధర్మకర్త వారిచే బహిరంగవేలం జరుపబడును.
గమనిక: పాట షరతులు, ఇతర వివరములు సత్రం ఆఫీసు పనిచేయు వేళలయందు అడిగి తెలుసు కొనవచ్చును.
కాకినాడ. తమ్మన వెంకట సత్తిరాజు,
తేది: 01-07-2025 వ్యవస్థాపక ధర్మకర్త (7382434133)

(c) eenadu

భాజపా బలమేంటో చూపిస్తాం..

సామర్లకోట: తెలుగు రాష్ట్రాల్లో భాజపా బలం చూపిస్తామని ఉమ్మడి రాష్ట్ర మున్సిపల్ కౌన్సిల్ ఛాంబర్ మాజీ అధ్యక్షుడు గొరకపూడి చిన్నయ్యదొర అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాజపా బలమేంటో అర్థమవుతుందన్నారు. భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్‌ను విజయవాడలో మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశానని పేర్కొన్నారు.

మాధవ్‌కు అభినందనలు తెలుపుతున్న చిన్నయ్యదొర

కాకినాడ గ్రామీణం
• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి

కాజులూరు: మహిళలు అన్నిరంగాల్లో రాణించి ఆర్థిక స్వావలంబన సాధించాలని ఎంపీడీవో రాంబాబు కోరారు. ఉచిత కుట్టుశిక్షణ పూర్తిచేసుకున్న మహిళలు రూపొందించిన వస్త్రాలను మంగళవారం ఆయన పరిశీలించారు. కాజులూరు, శీల, చేదువాడల మహిళలకు ఉచితంగా కుట్టుశిక్షణ ఇచ్చి తద్వారా వారు ఆర్థిక స్వావలంబన సాధించేలా మంత్రి సుభాష్ ప్రయత్నిస్తున్నారని చెప్పారు.

దాతల సహకారం మరువలేనిది

కాజులూరు: దాతల సహకారం మరువలేనిదని పెనుమళ్ల జడ్పీ పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం కాకినాడకు చెందిన విశ్రాంత అధ్యాపకులు శ్రీకృష్ణ, శ్రీపాప రూ.60 వేల విలువైన 15 ఫ్యాన్లు, నీటిశుద్ధి పరికరం ఇచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325
ఉ॥ 10 - మ॥ 1 పెద్దాపురం: 80085 74198 పిఠాపురం: 80085 65544

సమస్య: కాకినాడ గ్రామీణం రేపూరు రహదారిలో మురుగు కాలువల్లో పూడికతో దోమలు, దుర్వాసన వస్తోంది. - ఎం.రామకృష్ణ

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి రమేష్‌కు తెలుపగా సిబ్బందిని పంపి పూడిక తీయించారు.

- న్యూస్‌టుడే, సర్పవరం జంక్షన్

సమస్య: గొల్లప్రోలు ఈబీసీకాలనీ శివారు వీధిలో కాలువ పూడుకుపోయి మురుగు నిలిచి దుర్వాసనవస్తోంది. - స్థానికులు

పరిష్కారం: ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో పూడిక తొలగింపజేశారు.

- న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: కొత్తపల్లి గ్రామం ముత్యాలమ్మ చెరువు వెంట చెత్త పేరుకుపోయింది. దాంతో వాసనొస్తోంది. - స్థానికులు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ సిబ్బందిని పంపి చెత్తను తొలగింపజేశారు.

- న్యూస్‌టుడే, కొత్తపల్లి

సమస్య: విజయరాయుడుపాలెం ఎస్సీకాలనీ అంగన్‌వాడీ కేంద్రం వీధిలో విద్యుద్దీపాలు సరిగా వెలగడం లేదు. - భాస్కర్

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి ప్రసాద్‌కు చెప్పగా సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయించారు.

- న్యూస్‌టుడే, కరప

సమస్య: పిఠాపురంలోని కోట గుమ్మం సెంటర్‌లో మురుగు కాలువలు పూడికతో అధ్వానంగా ఉన్నాయి. - శ్రీను

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా ఉదయాన్నే కార్మికులతో శుభ్రం చేయించారు.

- న్యూస్‌టుడే, పిఠాపురం

సమస్య: పట్టణంలోని కబడ్డీవీధి పాత లైబ్రరీ ప్రాంతంలో కాలువల్లో మురుగు పేరుకుపోయి ఇబ్బందిపడుతున్నాం. - శంకర్

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణ కార్మికులతో కాలువలు శుభ్రం చేయించారు.

- న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: వేములవాడ శివారు సిరిగలపల్లిలంక దుర్గాదేవి ఆలయం వీధిలో వీధి దీపాలు వెలగడం లేదు. - సత్తిబాబు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి ఉమామహేశ్వరికి తెలుపగా సిబ్బందితో మరమ్మతులు చేయించారు.

- న్యూస్‌టుడే, కరప

సమస్య: స్థానిక నాగంపేటలో రహదారిపై చెత్తపోగులున్నాయి. వాటిని తొలగించడానికి చర్యలు తీసుకోవాలి. - టి.శ్రీనివాసు

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా కార్మికులతో శుభ్రం చేయించారు.

- న్యూస్‌టుడే, పెద్దాపురం

అసంపూర్తి పనులు.. అక్కరకురాని భవనాలు

న్యూస్‌టుడే, గొల్లప్రోలు

పేద, మధ్యతరగతి కుటుంబాల వారు శుభకార్యాలు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు గత తెదేపా ప్రభుత్వ హయాంలో సామాజిక భవనాల నిర్మాణం చేపట్టారు. వాటిని ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా పట్టించుకోకపోవడంతో నేటికీ పునాది, మొండి గోడల దశలోనే ఉన్నాయి. చివరి దశకు చేరుకున్న వాటికి కొద్దిపాటి నిధులతో

తాటిపర్తిలో పునాది దశలో కాపు సామాజిక భవనం

పనులు చేయిస్తే వినియోగంలోకి వస్తాయని ప్రజలు ఎదురుచూస్తున్నారు. పిఠాపురం, పెద్దాపురం, కాకినాడ గ్రామీణ నియోజకవర్గాల పరిధిలో 14 సామాజిక భవనాలు వివిధ దశల్లో నిలిచిపోయాయి. అసంపూర్తిగా మిగలడంతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయని వాపోతున్నారు. ● గొల్లప్రోలు పట్టణంలోని శెట్టిబలిజ పేట, ఎస్సీకాలనీల్లో సామాజిక భవనాల పనులు స్లాబు దశలో నిలిచాయి. ఇక్కడ కాపు సామాజిక భవన నిర్మాణానికి మంజూరు వచ్చినా పనులు చేయక నిధులు రద్దయ్యాయి. గొల్లప్రోలు మండలం దుర్గాడ, తాటిపర్తిలో రూ.25 లక్షల చొప్పున నిధులు మంజూరు కావడంతో కాపు సామాజిక భవనాల నిర్మాణ పనులు చేపట్టారు. పునాది దశకు రాగానే ఎన్నికలు జరిగి వైకాపా ప్రభుత్వం రావడంతో పనులు నిలిచిపోయాయి. ● పెద్దాపురం పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో కాపు కల్యాణ మండప నిర్మాణానికి 2012లో

గొల్లప్రోలు ఎస్సీకాలనీలో నిలిచిన భవనం

శంకుస్థాపన చేశారు. స్లాబు దశ వరకు చేరుకుని అసంపూర్తిగా నిలిచిపోయింది. 13 ఏళ్లవుతున్నా.. నేటికీ పూర్తి కాలేదు. ● పిఠాపురం మండలం చిత్రాడ, రాపర్తి, వెల్దుర్తి, విరవాడలలో కాపు సామాజిక భవనాలు అసంపూర్తిగా ఉన్నాయి. ● తాళ్లరేవు మండలం ఇంజరం పంచాయతీ అరటికాయలంకలో 2014లో రూ.10 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఎస్సీ సామాజిక భవనం ముందుకు సాగడం లేదు.

ప్రతిపాదనలు పంపించాం..

సామాజిక భవనాల నిర్మాణం పూర్తి చేసేందుకు ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. దుర్గాడ, తాటిపర్తిలలో కాపు సామాజిక భవనాల పనులకు రూ.45 లక్షల చొప్పున అవసరం. మంజూరు కాగానే పనులు చేపడతాం.

- కృష్ణమోహన్, ఏఈ

వైద్యానికి జనసైనికుల సాయం

పిఠాపురం: పిఠాపురంలోని జగ్గయ్యచెరువు వాసి కేశబోయిన ప్రభ కుమార్తె నవీన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సకు ఆర్థికంగా ఇబ్బందిపడుతోంది. విషయం తెలుసుకున్న స్థానిక జనసేన నాయకులు రాంబాబు, జనార్దన్, రవి, రాజేష్, పోశయ్య రూ.12 వేలు, దొరబాబు రూ.5 వేలు ఇచ్చారు.

తహసీల్దార్లుగా బాధ్యతలు

గొల్లప్రోలు, కరప: గొల్లప్రోలు ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా గోపాలకృష్ణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సత్యనారాయణ పదవీ విరమణ చేయడంతో గోపాలకృష్ణకు అదనంగా బాధ్యతలు అప్పగించారు. ఆయన డీటీ నాగసౌజన్య, రీసర్వే డీటీ మస్తాని, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ✤ కరప తహసీల్దార్‌గా తుమ్మల దుర్గాప్రసాద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన సత్యనారాయణ ఉద్యోగ విరమణ చేయడంతో ఆయన స్థానంలో కాకినాడ కలెక్టరేట్‌లో డీటీగా చేస్తున్న దుర్గాప్రసాద్‌ను ఇక్కడ నియమించారు. డీటీ దుర్గాప్రసాద్, ఆర్ఐ పవన్ స్వాగతించారు.

సౌకర్యాలు కల్పించాలని నిరసన

కాకినాడ కలెక్టరేట్: కాకినాడ గ్రామీణ మండలంలోని అనిశెట్టి బుల్లబ్బాయిరెడ్డి కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని మంగళవారం కలెక్టరేట్ వద్ద మహిళలు ఆందోళన నిర్వహించారు. భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ(ఆర్‌సీపీఐ) ఉమ్మడి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కాలనీలో రోడ్లు, డ్రెయిన్లు నిర్మించాలని, తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేయాలని కోరారు. ఏళ్ల తరబడి కనీస సదుపాయల్లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కలెక్టరేట్‌లో వినతి పత్రం అందజేశారు.

నినాదాలు చేస్తున్న మహిళలు

వర్గీకరణతో ఉప కులాలకు న్యాయం: వడ్డి

పెద్దాపురం: ఓబీసీ, ఎస్టీ ఉపకులాలకు వర్గీకరణతోనే సామాజిక న్యాయం జరుగుతుందని జాతీయ సామాజిక న్యాయ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డి కామరాజు అన్నారు. మంగళవారం స్థానిక కొండయ్యపేటలోని సామాజిక భవనంలో ప్రసన్నకుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర జాబితాలో 2,479, రాష్ట్ర జాబితాలో 3,150 కులాలు ఉన్నాయన్నారు. విద్యా ఉద్యోగాల్లో ఎస్టీ రిజర్వేషన్లు అమలు జరిగేవరకు శాంతియుతంగా న్యాయ పోరాటం చేస్తామన్నారు. రాజు, చంద్రరావు, సత్యనారాయణ, వెంకటరమణ, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పంపిణీ

తాళ్లరేవు: కొత్త కోరింగలో తెదేపా రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రామలక్ష్మి, సీతారామపురంలో లక్ష్మణరావు, పి.మల్లవరంలో వెంకటరమణ, తాళ్లరేవులో ఎంపీడీవో సత్యనారాయణ మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ● **కాజులూరు:** కాజులూరులో మంగళవారం పింఛన్ల పంపిణీ 91 శాతం పూర్తయిందని ఎంపీడీవో రాంబాబు తెలిపారు.

ఆక్రమణల తొలగింపు

తాళ్లరేవు: కోరింగ పంచాయతీ సీతారామపురంలో పాత వంతెనను ఆక్రమించి ఏర్పాటు చేసిన దుకాణాలను మంగళవారం తొలగించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు పంచాయతీ కార్యదర్శి వీజేవీ రమణ, వీఆర్వోలు లంక శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రెండు దుకాణాలను జేసీబీతో తొలగించారు.

గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

గొల్లప్రోలు: గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో స్వప్న తెలిపారు. తాటిపర్తిలో మంగళవారం తనిఖీ చేశారు. ఇంటింటా చెత్త సేకరణ తీరును పరిశీలించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై మహిళలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో వ్యాధులను కట్టడి చేద్దామన్నారు. డిప్యూటీ ఎంపీడీవో కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మె కరపత్రాలు పంపిణీ

తాళ్లరేవు: ఉపాధి హామీ చట్టం రక్షణకోసం ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కమిడి సత్య శ్రీనివాస్, టేకుమూడి ఈశ్వరరావు మంగళవారం కోరారు.

వారాహి అమ్మవారి నామస్మరణ

సర్పవరం జంక్షన్: కాకినాడ గ్రామీణంలోని ఆలయాల్లో మంగళవారం వారాహి అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. శ్రీపీఠంలో స్వామిపరిపూర్ణానంద సరస్వతి ఆధ్వర్యంలో సుబ్రహ్మణ్యస్వామికి పంచామృత అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. రాయుడుపాలెం హ్రాం పీఠంలో మహిళలు కుంకుమపూజలు చేశారు.

ప్రత్యేక పూజలు

సామర్లకోట: భీమేశ్వరాలయంలో కుమార షష్టి సందర్భంగా ఈవో నీలకంఠం ఆధ్వర్యంలో వేదపండితులు, అర్చకులు కుమారషష్టి పూజలు నిర్వహించారు.

ఆదాయం రూ.31.66 లక్షలు

పెద్దాపురం: తిరుపతి గ్రామంలోని శ్రీశృంగార వల్లభస్వామి ఆలయ హుండీని మంగళవారం లెక్కించగా రూ.31.6 లక్షలు వచ్చిందని ఈవో శ్రీనివాసరావు తెలిపారు.

సుబ్రహ్మణ్యేశ్వరా పాహిమాం

గొల్లప్రోలు: మల్లవరం క్షేత్రంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేసేందుకు భక్తులు పోటెత్తారు. షష్టి, మంగళవారం కలిసి రావడంతో అభిషేకాలకు వెయ్యిమంది దంపతులు వచ్చారు.

పూజలు చేస్తున్న భక్తులు

రాకపోకలు సాగించేదెలా..?

మన చైతన్యం.. జనసాకర్యం

కరప మండలం అరట్లకట్టలోని జగనన్న కాలనీ మౌలిక సదుపాయాల కల్పనకు నోచుకోకపోవడంతోపాటు రహదారులు అధ్వానంగా ఉండటంతో రాకపోకలు సాగించేక ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. వర్షం వస్తే బురదమయంగా మారే దుస్థితితో స్థానికులు పడుతున్న ఇబ్బందులను ఎస్.శ్రీనివాస్ అనే యువకుడు 'ఈనాడు' దృష్టికి తీసుకువచ్చారు. ఎంపీడీవో అనుపమకు వివరించగా కాలనీలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపడతామని తెలిపారు. - న్యూస్‌టుడే, కరప

www.JANAKULA.IN

గుర్రపుడెక్కతో సాగునీటి ఇక్కట్లు

గొల్లప్రోలు శివారు ఊబంద కాలువలో గుర్రపుడెక్క ఏపుగా పెరిగి సాగునీటి ప్రవాహానికి అడ్డంకిగా మారి రైతులు ఇబ్బందిపడుతున్నారు. ఊబంద కళింగలా దగ్గర, పంట కాలువలో గుర్రపుడెక్క, పూడికతో సార్వా సాగుకు ఆటంకంగా మారింది. నిధులు మంజూరయ్యాయని, పనులు చేపడతామని జలవనరులశాఖ ఏఈ పద్మజ తెలిపారు.

- న్యూస్‌టుడే, గొల్లప్రోలు

మూత లేక.. వృథా ఆగక..

అరట్లకట్ట ఈబీసీకాలనీలో వీధి కుళాయికి మూతలేకపోవడంతో తాగునీరు వృథాగా పోతోంది. ప్రజలకు రక్షిత జలాల పంపిణీకి ప్రభుత్వం ఏటా రూ.కోట్లలో వ్యయం చేస్తున్నా.. చిన్నపాటి మరమ్మతుల్లేక రక్షిత నీరు మట్టిపాలవుతోంది. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వర్ధన్‌కు తెలుపగా పంచాయతీ సిబ్బందితో మాట్లాడి మూతలు ఏర్పాటు చేయిస్తామన్నారు. - న్యూస్‌టుడే, కరప

బాధపడలేక.. బాటేశారు..

యు.కొత్తపల్లి మండలం ఉప్పాడ చేపలరేవులో మత్స్యకారులే స్వయంగా రోడ్డు ఏర్పాటు చేసుకుంటున్నారు. వేటకు వెళ్లిన బోట్లు చేపలరేవుకు సుదూరంలో నిలపాల్సివస్తోంది. దాంతో చేపలను రేవులోకి చేర్చడానికి మత్స్యకారులు తీవ్రంగా శ్రమించాల్సిన పరిస్థితి. రవాణా వ్యయప్రయాసలు తగ్గించుకునేందుకు హార్బర్ కమిటీ ఆధ్వర్యంలో వారే స్వయంగా బోటు పార్కింగ్ నుంచి చేపలరేవులోకి రోడ్డు ఏర్పాటు చేసుకుంటున్నారు.

- న్యూస్‌టుడే, కొత్తపల్లి

పుంతరోడ్డులో ఇబ్బందులు

రామేశ్వరంలో ఈనుగాడిపుంత రోడ్డులో నిర్మించిన శ్మశానవాటికతో ధాన్యం తరలింపు, ఆరబోతకు ఇబ్బందిపడుతున్నామని 500 ఎకరాల రైతులు వాపోతున్నారు. వైకాపా ప్రభుత్వంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారానికి తాము పొలాలు ఇవ్వలేదని అవసరం లేకున్నా.. పంచాయతీ నిధులతో శ్మశానవాటిక నిర్మించారని ఆరోపిస్తున్నారు. కార్యదర్శి సూర్యలక్ష్మిని అడగ్గా ఉన్నతాధికారులకు చెబుతామన్నారు.

- న్యూస్‌టుడే, పెదపూడి

పరస్పర దాడి.. ఇద్దరి అరెస్టు

పెద్దాపురం: వాహనం విషయంలో ఘర్షణపడి ఆదివారం రాత్రి మరిడమ్మ జాతర రోజున పరస్పరం దాడి చేసుకున్న ఘటనపై ఇప్పటికే కేసు నమోదు చేసింది తెలిసిందేనని పెద్దాపురం ఎస్సై మౌనిక తెలిపారు. ఈ కేసులో క్షతగాత్రులైన రాజమహేంద్రవరానికి చెందిన దుర్గాప్రసాద్, పెద్దాపురానికి చెందిన వెంకటాచలంను మంగళవారం అరెస్టు చేసి పెద్దాపురం కోర్టులో హాజరుపరిచామన్నారు. న్యాయమూర్తి వారికి 15 రోజుల రిమాండ్ విధించారన్నారు.

మహారాజశ్రీ 6వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు : కాకినాడ
I.A.No.250/2022, O.S.No.478/2022
Between:
మాగపు కిరణ్ కుమార్
...పిటీషనర్ / ప్లెయింటిఫ్
మరియు
మోర్తా సుబ్రమణ్యం & వగైరాలు
...రెస్పాండెంట్లు / ప్రతివాదులు
R1 : మోర్తా సుబ్రమణ్యం, S/o. (లేటు) సత్తిరాజు, డో.నెం. 1-1A-24, మహాత్మా వీధి, కొండయ్యపాలెం, కాకినాడ.
R2 : మోర్తా రామచంద్రరావు, S/o. (లేటు) సత్తిరాజు, డో.నెం. 70-3-8/2, విద్యా నగర్, రమణయ్యపేట, కాకినాడ.
R3 : మోర్తా మణి, W/o. (లేటు) అచ్యుతరామయ్య, గృహిణి, డో.నెం. 6-7, వేములవాడ గ్రామం, కరప మండలం.
R4 : మోర్తా మంజు, S/o.(లేటు)అచ్యుతరామయ్య,స్టూడెంట్, డో.నెం. 6-7, వేములవాడ, గ్రామం, కరప మండలం.
R5 : మోర్తా రాము, S/o. (లేటు) అచ్యుతరామయ్య, స్టూడెంట్, డో.నెం. 6-7, వేములవాడ, గ్రామం, కరప మండలం.
R6 : పోతురాజు జయలక్ష్మి, W/o. రామచంద్రరావు, డో.నెం. 1-1A-20/2, మహాత్మా వీధి, కొండయ్యపాలెం, కాకినాడ.
R7 : నామల జయలక్ష్మి, W/o. మధుసూధనరావు, డో.నెం. 1-1A-20, మహాత్మా వీధి, కొండయ్యపాలెం, కాకినాడ.
R8 : కొల్లపు రామలక్ష్మి, W/o. శ్రీనివాసరావు, డో.నెం. 3-50, కాపవరం గ్రామం,రామచంద్రపురం మండలము.
R9 : కొప్పుల సుబ్బలక్ష్మి, W/o. రాము, డో.నెం. 1-12-21/A, మహాత్మా వీధి,కొండయ్యపాలెం, కాకినాడ.
R10 : శ్రీమతి కొండెపూడి స్వాతి, W/o. వీర్రాజు,డో.నెం. 1-12-21/A, మహాత్మా వీధి, కొండయ్యపాలెం, కాకినాడ.
R11 :కొయ్య బాబూరావు,S/o.సంపులు,డో.నెం.1-12- 58/2, వీరమళ్ళ వారి వీధి, మిలటరీ రోడ్, భానుగుడి, కాకినాడ.
పై నెంబరు పిటీషన్ I.A. No. 250/2024 లో 4,5 రెస్పాండెంట్లు మైనర్లు అయినందున 3వ రెస్పాండెంట్ ని గార్డియన్ గా అపాయింట్ చేయమని పిటీషన్‌లో మీరు రెస్పాండెంట్లు అయ్యివున్నారు. మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబర్ పిటీషన్ ది.16-07-2025 సం॥ తేదిన వాయిదా అయ్యివున్నది. కావున మీరు పై తేదిన పైన తెలిపిన కోర్టులో ఉదయం గం.10.30 ని॥లకు హాజరై ఆక్షేపణలు తెలియపరచుకోవలెను. లేని యెడల పై పిటీషన్ తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది. || By Court Order ||
కాకర వెంకటేశ్వరరావు, అడ్వకేట్
#12-1-40, జవహర్ వీధి, కాకినాడ.
Ph: 0884-2367503, Cell: 9848314081

మహిళల చట్టాలు తెలుసుకుందాం

కరప: మహిళల హక్కులు, చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగిఉండాలని భీమాబాయ్ మహిళా మండలి ప్రతినిధి డి.అర్జునరావు సూచించారు. వేళంగిలో మంగళవారం గృహ హింస, నిర్భయ, బాల్యవివాహాల కట్టడి తదితర చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. లోవకుమారి, అనితకుమారి, ధనలక్ష్మి, లత తదితరులు పాల్గొన్నారు.

చేబ్రోలులో రోడ్డు ప్రమాదం.. ఇద్దరికి గాయాలు

గొల్లప్రోలు: చేబ్రోలు శివారు బైపాస్ రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. మోటారుసైకిల్‌పై వెళుతున్న చేబ్రోలుకు చెందిన ఓరుగంటి అప్పలరాజు, కర్రి చక్రంను కారు ఢీకొట్టగా తీవ్రంగా గాయపడ్డారు. వారిని కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

మధ్యాహ్న భోజన పథకం తనిఖీ

సామర్లకోట: పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో పుల్లయ్య అన్నారు. మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో అమలుతీరును తనిఖీ చేశారు. విద్యార్థులకు భోజనం వడ్డించారు.

వైద్యులు భగవంతుడితో సమానం

సర్పవరం జంక్షన్, సామర్లకోట: సేవాభావంతో వైద్యసేవలందించేవారు భగవంతుడితో సమానమని, కొందరు వైద్యులు సొంత లాభం మానుకుని ప్రతి ఆదివారం గ్రామాల్లో పేదలకు ఉచితంగా సేవలందిస్తున్నారని లయన్స్ ప్రాంతీయ ఛైర్మన్ దేవత పుత్రరావు తెలిపారు. కాకినాడ గ్రామీణం రమణయ్యపేటలోని అడబాల ట్రస్టు కార్యాలయంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సేవల్లో స్ఫూర్తిగా నిలుస్తున్న అడ్డాల సత్యనారాయణ, గౌరీశేఖర్, భావతేజ, సువర్ణరాజులను సన్మానించారు. శ్రీదేవిరెడ్డి, ప్రసూన, వాణి, రత్నప్రసాదరావు, సత్యనారాయణరాజు పాల్గొన్నారు. ✦ సామర్లకోటలో డాక్టర్స్ దినోత్సవం నిర్వహించారు. భీమేశ్వర లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణలోని వైద్యులను సత్కరించారు. వారిలో రత్నరాజు, మహోన్నత్, వల్లీదేవి తదితరులున్నారు. వీర్రాజు, శ్రీనివాసరావు, సీతారామరాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. ✦ **పిఠాపురం:** వైద్యులు దైవంతో

రమణయ్యపేటలో వైద్యులను సన్మానిస్తున్న విజన్ ప్రతినిధులు

సమానమని ప్రిన్సిపల్ వేణు అన్నారు. పిఠాపురం భాష్యం పాఠశాలలో మంగళవారం డాక్టర్స్ డే నిర్వహించారు. విద్యార్థులు వైద్యుల వేషధారణలో పాఠశాలకు వచ్చారు. డాక్టర్ పిల్లా శ్రీధర్‌ను సత్కరించారు. ఇందిరానగర్, మంగాయమ్మరావుపేటలోని వైద్యులు జయరాం, వినయ్‌లను సిబ్బంది సత్కరించారు. ✦ **పెదపూడి:** జి.మామిడాడకు చెందిన లయన్స్ క్లబ్ శ్రీసూర్య ఆధ్వర్యంలో మంగళవారం వైద్యుల దినోత్సవం నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో డా.కోనాల రామకృష్ణారెడ్డికి నివాళి అర్పించారు. ✦ **తాళ్లరేవు:** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తాళ్లరేవులో సీహెచ్‌సీలో డిప్యూటీ సివిల్ సర్జన్ సునీత, వైద్యులు సౌజన్య, శిరీష, అజయ్, సిరిల్‌ను, పీఎంపీ, ఆర్ఎంపీలను సత్కరించారు.

నేత్రదానం

తాళ్లరేవు: పి.మల్లవరానికి చెందిన ధూళిపూడి సీతారాం (60) మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఆమె కుటుంబ సభ్యులను సామాజిక కార్యకర్త వెంకటరమణ ఒప్పించగా.. కళ్ల కార్నియాలను కాకినాడ బాదం బాలకృష్ణ ఐబ్యాంక్ సిబ్బంది సేకరించారు.

డీజిల్ పట్టివేత

తాళ్లరేవు: యానాం నుంచి అక్రమంగా తరలిస్తున్న డీజిల్‌ను కోరింగ వద్ద ఎస్సై సత్యనారాయణ పట్టుకున్నారు. పాలకొల్లుకు చెందిన ఇద్దరిని అదుపులోకి తీసుకుని, 700 లీటర్ల డీజిల్‌ను తరలిస్తున్న ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఈ రహదారులకు మోక్షం ఎప్పుడో..!

న్యూస్‌టుడే, కరప

వైకాపా పాలనలో వివిధ రహదారుల పనులు హడావుడిగా ప్రారంభించారు. తొలుత వేగంగా చేపట్టిన గుత్తేదారులకు సకాలంలో బిల్లులు అందక సగంలో ఆపేశారు. దీంతో ఆయా రహదారులు రాళ్లు తేలి, భారీ గుంతలతో రాకపోకలు సాగించలేనివిగా తయారయ్యాయి. నెలల తరబడి పనులను అసంపూర్తిగా వదిలేయడంతో గుంతల దారుల్లో రాకపోకలు సాగించేందుకు జనం ఆందోళన చెందుతున్నారు.

పరిశీలన

గొర్రిపూడి-జి.వేమవరం దారిపై గుంతలు

అటకెక్కిన కరప, గొర్రిపూడి రోడ్ల నిర్మాణాలు

ఇదీ దారుల దుస్థితి..

కరప మండలంలో రూ.కోట్ల నిధులు వెచ్చించి చేపట్టిన రోడ్ల నిర్మాణాలు పూర్తి కానేలేదు. ఎన్‌డీబీ నిధులు సుమారు రూ.18 కోట్లతో రెండేళ్ల క్రితం చేపట్టిన కరప-కరకుదురు దారి, గొర్రిపూడి-జి.వేమవరానికి రూ.6.5 కోట్లతో చేపట్టిన రోడ్డు పనులు కొంత మేరకు జరిగి.. నిధులు రాక అటకెక్కాయి. కరప నుంచి అరట్లకట్ట మీదుగా పెదపూడి మండల కరకుదురు వరకు గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణంతోపాటు ఊరు దాటాక బీటీరోడ్డు వేసేందుకు, అరట్లకట్టలో వంతెన, గొడ్డటిపాలెంలో కల్వర్టు నిర్మాణం చేపట్టారు. పనులు ప్రారంభించి రెండేళ్లవుతున్నా నత్తనడకన సాగుతుండడంపై ఆయా గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గొర్రిపూడి నుంచి తాళ్లరేవు మండలం జి.వేమవరం వరకు సుమారు రూ.6.4 కోట్లతో దారి చేపట్టారు. మండల ప్రజలతోపాటు కాజులూరు మండలాలకు చెందినవారు యానాం వెళ్లేందుకు ఇది దగ్గర దారి కావడంతో ఎంతో ప్రాధాన్యం ఉంది. నిత్యం వందలాది వాహనాలు ఇటుగా రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ దారిపై భారీ గుంతలు పడడంతో రాకపోకలు సాగించేందుకు నరకయాతన పడుతున్నారు. వర్షాలకు నీరుచేరి ఏగుంత ఎక్కడుందో తెలియక వాహనదారులు పడిపోతున్నారు.

కరపలో అసంపూర్తిగా వదిలేసిన కాలువ

త్వరితగతిన పూర్తి చేయిస్తాం..

గత ప్రభుత్వ హయాంలో ఎన్‌డీబీ నిధులతో చేపట్టిన రోడ్లు అసంపూర్తిగా ఉన్న మాట వాస్తవమే. రోడ్ల నిర్మాణాలపై ప్రభుత్వానికి నివేదిక ఇచ్చాం. గుత్తేదారుతో పనులు పూర్తి చేయించేలా చర్యలు తీసుకుంటాం. త్వరితగతిన ప్రజలకు రోడ్లను వినియోగంలోకి తీసుకొస్తాం.

- శ్రీనివాస్, డీఈ
రహదారులు భవనాల శాఖ

సభ్యులు ఓటర్లుగా నమోదు కావాలి

కరప: ఏపీ ఎన్‌జీజీవో అసోసియేషన్ కరప యూనిట్ పరిధిలోని సంఘ సభ్యులు ఓటర్లుగా నమోదు కావాలని ఎన్నికల అధికారి సత్తిరాజు మంగళవారం తెలియజేశారు. ఈ నెల 10న నామినేషన్, 21న ఎన్నిక నిర్వహిస్తామన్నారు. కరప యూనిట్ పరిధిలోని కరప మండలం, కాకినాడ గ్రామీణ మండలం, ఏపీఎస్పీ కార్యాలయం, కమర్షియల్ ట్యాక్స్ కార్యాలయం, పండూరు పీహెచ్‌సీ ప్రాంతాల్లో సంఘ సభ్యులున్నారని, సభ్యులందరూ ఈ నెల 5వ తేదీలోపు ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు.

లయన్స్‌క్లబ్ అధ్యక్షుడిగా డాక్టర్ అమలకంటి

సామర్లకోట: పట్టణంలోని భీమేశ్వర లయన్స్‌క్లబ్ భవనంలో నూతన కార్యవర్గ పరిచయ అభినందన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అతిథులుగా లయన్స్‌క్లబ్ జిల్లా ఛైర్మన్ చిత్తులూరి వీర్రాజు నూతన కమిటీని ప్రకటించారు. పట్టణ క్లబ్ అధ్యక్షులుగా డాక్టర్ అమలకంటి శ్రీనివాసరావు, కార్యదర్శిగా బడుగు సీతారామరాజు(బాబి), కోశాధికారిగా ఏలేటి రమేష్, సభ్యులు ఎన్నికయ్యారు. లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈశ్వరకుమార్, ఆదినారాయణరెడ్డి, పైడిరత్నం, శంకరరావు, సురేష్, శ్రీను, విజయకృష్ణ, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గ సభ్యులను అభినందించిన ప్రతినిధులు

కౌలు హక్కు టెండరు కమ్ బహిరంగ వేలం ప్రకటన (మూడో పిలుపు)
కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, సర్పవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ భావనారాయణస్వామి వారి దేవస్థానమునకు చెందిన మాధవపట్నం గ్రామంలో సర్వే నెం 46/3 లో గల య. 1.20 సెంట్లు భూమి కౌలు హక్కుకు మరియు సర్పవరం గ్రామంలో సర్వే నెం. 35లో య.2.50 సెంట్లు రాజ్యలక్ష్మి ఉద్యానవనం నందు గల చెరువులో చేపల పెంపు సాగు చేసుకొను హక్కు 3 సంవత్సరముల కాల పరిమితి అనగా 2025-26 సంవత్సరం నుండి 2027-28 సంవత్సరం వరకు ది.10-07-2025 తేదీన ఉదయం 10:30 గంటల నుండి దేవస్థానం వద్ద కౌలు హక్కు టెండర్ కమ్ బహిరంగ వేలం పాటలు నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు వేలంపాట నందు పాల్గొనవలసిందిగా తెలియపరచడమైనది. మిగిలిన వివరములు దేవస్థానం కార్యాలయం నందు సంప్రదించవలెను.
సర్పవరం కార్యనిర్వహణాధికారి
01-07-2025.

(c) eenadu

తుని

• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

తునిలో జెండా ఆవిష్కరించిన నాయకులు, ఉద్యోగులు

జీవితబీమా సంస్థ ఆవిర్భావ దినోత్సవం

తుని పట్టణం, న్యూస్‌టుడే: జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని జీఎన్‌టీ రోడ్డులో ఉన్న కార్యాలయంలో సంఘ నాయకులు జెండా ఎగురవేశారు. ఉద్యోగ సంఘ నాయకుడు జి.శోభన్‌కుమార్, బ్రాంచి మేనేజర్ జి.సత్యనారాయణ, యూనియన్ కార్యదర్శి కెఎన్‌వి సత్యనారాయణ, పాలసీదారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవ్వుతూ ఉంటే సంపూర్ణ ఆరోగ్యం

విశ్రాంత ఉపాధ్యాయుడు సోమరాజుని సన్మానించిన విద్యార్థులు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు, పెన్షనర్ల సంఘ గౌరవ అధ్యక్షుడు ఉద్దగిరి సోమరాజు తన 97వ పుట్టిన రోజు వేడుకలను విద్యార్థుల మధ్య మంగళవారం జరుపుకొన్నారు. ఆయన పలు సేవా కార్యక్రమాలను చేస్తూ మన్ననలు పొందుతున్నారు. ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్‌లో జన్మదినోత్సవాన్ని చేసుకున్న ఆయన మిఠాయిలు పంచారు. విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు ఈ సందర్భంగా సోమరాజు మాస్టారును సన్మానించి అభినందించారు. నిత్యం నవ్వుతూ ఉల్లాసంగా ఉంటే సంపూర్ణ ఆరోగ్యం మన సొంతమవుతుందని సోమరాజు పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066
ఉ॥ 10 - మ॥ 1

స్పందనకు వందనం

పాఠశాల ఆవరణ శుభ్రం

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రాజపూడి ఎస్సీ కాలనీలో ప్రభుత్వ పాఠశాల ఆవరణలో కలుపుమొక్కలు, తుప్పలు పేరుకుపోయాయి. దీంతో దోమలు, విషపురుగులు సంచరిస్తున్నాయి. సమస్యను గ్రామ సర్పంచి విష్ణుమూర్తి దృష్టికి తీసుకువెళ్లడంతో పంచాయతీ సిబ్బందిని పంపి పాఠశాల చుట్టూ పేరుకుపోయిన కలుపు మొక్కలను తొలగించి శుభ్రం చేయించారు.

పూడిక తీశారు.. ఏలేశ్వరం: జె.అన్నవరంలో ప్రధాన కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయని, నీరు ముందుకు పోవడం లేదని స్థానికులు పేర్కొన్నారు. సమస్యను ఎంపీడీవో కేవీ సూర్యనారాయణకి వివరించగా, ఆయన వెంటనే స్పందించారు. పంచాయతీ కార్మికులను పంపి ప్రధాన కాలువల్లో ఉన్న వ్యర్థాలు, పూడికను తొలగింపజేశారు.

సమస్య: మండలంలోని దానవాయిపేట నాలుగో వార్డులో ఉన్న చేతిపంపు మరమ్మతులకు గురైంది. వినియోగంలోకి తీసుకురావాలి. - రాంబాబు, స్థానికుడు

సమాధానం: పంచాయతీ సిబ్బందికి తెలియజేసి చేతిపంపునకు మరమ్మతులు చేయిస్తాం. - విశ్వాస్, పంచాయతీ కార్యదర్శి

- న్యూస్‌టుడే, తొండంగి

రోడ్డు ఇలా.. ప్రయాణం ఎలా..?

రామచంద్రపురం నుంచి వీరవరం వెళ్లే ర.భ.రోడ్డులో పడ్డ గోతులలో నీరు బయటకు పోయేలా తవ్విన గాడులతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. అసలే ఇరుకుగా ఉన్న రోడ్డులో సగం వరకు గాడి తవ్వారు. గోతుల్లో నీరు పోయినప్పటికి రాకపోకలు సాగించే వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ర.భ.శాఖ అధికారులు స్పందించి రహదారిలో పడ్డ గోతులను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు, గ్రామాల ప్రజలు కోరుతున్నారు. దీనిపై ర.భ.శాఖ డిఈఈ రాఘవరావును వివరణ కోరగా రోడ్డు విస్తరణ పనులలో భాగంగా రహదారిని పూర్తిస్థాయిలో ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

- న్యూస్‌టుడే, కిర్లంపూడి

ముమ్మరంగా పోలవరం కాలువ సీసీ లైనింగ్ పనులు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: పోలవరం ఎడమ కాలువ సీసీ లైనింగ్ పనులు చేపట్టేదశకు అధికారులు చేరుకున్నారు. మండలంలోని హంసవరం సమీపంలోని పోలవరం కాలువ సీసీలైనింగ్ పనులు చేపట్టారు. ఒక పక్క వర్షాలు కురుస్తుండటంతో కాలువలోకి నీరు చేరడంతో వచ్చిన నీటిని ఎగువ ప్రాంతాలకు తరలించి పనులు చేపట్టారు. గత ప్రభుత్వంలో కనీసం ఒక తట్టమట్టి తీసిన పైనం లేకపోవడంతో పెద్ద ఎత్తున తుప్పలు పెరిగిపోవడంతో అయిదేళ్లపాటు కాలువలోకి చేరిన నీటిని తొలగించి కూటమి ప్రభుత్వంలో పనులు చేపట్టారు. గడిచిన ఆరు నెలల వ్యవధిలో కాలువకు రూపురేఖలు వస్తున్నాయి. మండల పరిధిలోని సుమారు 18 కి.మీ. పొడవునా నిర్మించనున్న ఈ కాలువ పనుల్లో సుమారు 9 కి.మీ. పొడవునా సీసీ లైనింగ్ పనులు చేపట్టాల్సి ఉండగా అన్ని సమస్యలను అధిగమించిన అధికారులు కాలువ నిర్మాణ పనుల్లో చేపట్టనున్న సీసీ లైనింగ్ పనులను ప్రారంభించారు.

సీహెచ్‌సీ కిటకిట

ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం మంగళవారం ఇసుకేస్తే రాలనంత జనంతో రద్దీగా మారింది. ప్రసూతి సేవలకు ప్రత్యేకించిన రోజు కావడంతో 240 మంది గర్భిణులు పరీక్షలకు వచ్చారు. మరో 150 మంది సాధారణ రుగ్మతలకు చికిత్స చేయించుకున్నారు. వీరితో వచ్చిన సహాయకులు ఆసుపత్రిలోని అన్ని విభాగాల వద్ద కనిపించారు. వర్షం కూడా తోడవ్వడంతో ఆసుపత్రి వెలుపల, వరండాల్లోనూ నిరీక్షించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సౌమ్యతో సహా ఆరుగురు డాక్టర్లు వైద్యసేవలు అందించారు. - న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జగ్గంపేట: బొర్రంపాలెం గ్రామానికి చెందిన సాగి తులసీకి ముఖ్యమంత్రి సహాయనిధి రూ.2,03,803ల చెక్కును జిల్లా తెదేపా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ మంగళవారం అందజేశారు. పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఆశాజ్యోతి అన్నారు. నాయకులు డి.మూర్తి, ఎం.రాజా, తదితరులు పాల్గొన్నారు.

డొక్కా సీతమ్మ క్యాంటీన్‌లో అన్నదానం

జగ్గంపేట: జగ్గంపేట డొక్కా సీతమ్మక్యాంటీన్‌లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం భోజనాలు ఏర్పాటుచేస్తున్నామని పార్టీ నాయకులు తెలిపారు. ఏఎంసీ వైస్ ఛైర్మన్ బుదిరెడ్డి శ్రీనివాస్, కురుమళ్ల నాగేశ్వరరావు, మునిలి గంగాధర్, మండపాక శ్రీరామ్, తదితరులు పాల్గొన్నారు.

విజయవాడకు తరలిన భాజపా శ్రేణులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమానికి ప్రత్తిపాడు నుంచి విజయవాడకు పార్టీ నాయకులు మంగళవారం తరలివెళ్లారు. నాయకులు మట్ల మంగరాజు, ఉమ్మిడి వెంకట్రావు, పైలా సుభాష్‌చంద్రబోస్, ఊటా వీరబాబు తదితరులు ఉన్నారు.

సత్యనారాయణ సేవలు ప్రశంసనీయం

రౌతులపూడి: ఉపాధ్యాయుడు గంటా సత్యనారాయణ సేవలు అభినందనీయమని ఎంఈవో గాడి కొండబాబు, యూటీఎఫ్ నాయకులు అన్నారు. గుమ్మరేగుల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తు పదవీ విరమణ చేసిన సత్యనారాయణను మంగళవారం సత్కరించారు. ఉపాధ్యాయుడు గంటిమళ్ల సత్తిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అభినందన సభలో పలువురు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనం నడిపితే చర్యలు

రౌతులపూడి: మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు తప్పవని సీఐ సూర్య అప్పారావు హెచ్చరించారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. నిబంధనలు పాటించని చోదకులకు జరిమానా విధించారు.

ఊళ్లపై బండరాళ్లు!

● అధిక లోడుతో లారీలు.. జనం బెంబేలు
● రౌతులపూడి-కత్తిపూడి దారిలో రోజూ నరకం..

న్యూస్‌టుడే-ప్రత్తిపాడు, రౌతులపూడి, శంఖవరం

బండలతో వెళ్తున్న లారీ చక్రం ఉన్నట్టుండి ఊడుతుంది. 16 అడుగుల రహదారిపై పోటీపడి 30 నుంచి 40 టన్నుల లోడుతో దూసుకుపోతుంటాయి. ఎన్ని ట్రిప్పులు తిరిగితే అంత ఆదాయమనే టిప్పర్లు క్వారీల నుంచి పోటీపడి పరుగెడుతున్నాయి. నియోజకవర్గంలో క్వారీ శకలాల ఆటలకు ఇదీ. రౌతులపూడి నుంచి కత్తిపూడి వరకు ప్రత్యక్షంగా 10 గ్రామాలు పరోక్షంగా 40 గ్రామాల ప్రజలు అల్లాడుతున్నారు. రౌతులపూడి మండలంలోని 15 క్వారీల నుంచి నల్లరాతి బండలు, కంకర, గ్రావెలు, మట్టి ఇలా కొండలన్నీ 10- 14 చక్రాల వాహనాల్లో తరలుతున్నాయి. 60 వేల జనాభా రహదారి భద్రత ప్రశ్నార్థకంగా ఉంది. క్వారీల నుంచి యలమంచిలి, రాంబిల్లి పోర్టుకు, ఉప్పాడ సముద్ర తీరానికి, పిఠాపురం, కాకినాడ తదితర ప్రాంతాలకు తరలుతున్నాయి. అనుమతులున్నాయని 50 కి.మీ వేగం తగ్గట్లేదు. పీజీఆర్ఎస్‌కు జనం ఫిర్యాదులిస్తున్నా మార్పు లేదు.

ఇలా చేస్తే బాగు.. రవాణా, మైన్స్, విజిలెన్స్, జీఎస్టీ సహా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో క్వారీ లారీల రవాణాపై నిఘా ఉంచాలి. లారీ వేగానికి కళ్లెం పడాలి. శంఖవరం కత్తిపూడికి బైపాస్ ఏర్పాటు, రౌతులపూడి వరకూ రహదారిని విస్తరించడం, రాత్రి సమయాల్లో మాత్రమే లారీలు తిరిగేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. క్వారీ లారీల రవాణా పెనుసవాలుగా ఉందని ఉన్నతాధికారులు దృష్టిపెట్టాలని కోరుతున్నారు.

భయం.. భయంగా..

శంఖవరం - రౌతులపూడి రహదారి ఇరుగ్గా ఉంటుంది. 24 కి.మీ పొడవున ఉండే ఈ దారి లారీల తాకిడికి ధ్వంసమైంది. శంఖవరం వద్ద లారీ చక్రం ఊడిపోయి 200 మీటర్లు దూసుకెళ్లింది. నెల్లిపూడి శాంతిఆశ్రమం ఆర్చి వద్ద బండరాళ్లు పడ్డాయి. పెద్దమల్లాపురం వద్ద బండరాయి మీద నుంచి క్వారీ వాహనం దూసుకెళ్లడంతో జనం ఆందోళన చేశారు. బరువు లాగలేక వెనుక ఉన్న లోడు నుంచి లారీ క్యాబిన్ విడిపోయిన ఘటన జరిగింది. ఈ తీరుతో జనం భయం గుప్పిట్లో బతుకుతున్నారు. శంఖవరంలో ప్రధాన రహదారే సందులా ఉంటుంది. ఇందులోంచే లారీలు వెళ్తాయి. తేటగుంట రోడ్డు సిమెంటు రోడ్డు వేయమని ఆందోళన చేశారు.

శంఖవరంలో ఇరుకు రోడ్డులోంచి లారీ

దుమ్ముతో రౌతులపూడి మండలవాసుల పాట్లు

నిఘా ఉంచాం..

సమస్యపై పోలీసు, రవాణాశాఖ అధికారులను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా రహదారి భద్రతకు క్వారీ లారీలు సవాలు కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. తరచూ తనిఖీలు నిర్వహించి నిబంధనల ఉల్లంఘనపై కేసులు రాస్తున్నామన్నారు. చోదకులు, క్వారీ నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

'పది' ప్రతిభావంతులకు అవార్డులు

జగ్గంపేట: జగ్గంపేట మాజీ సర్పంచి మీసాల తాతారావు జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇటీవల 'పది'లో సత్తాచాటిన విద్యార్థులకు మంగళవారం ప్రతిభ అవార్డులను అందజేశారు. తాతారావు భార్య బంగారమ్మ చేతుల మీదుగా లక్కాకుల నందినీ, అడపా సామ్యుల్‌లకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లక్కాకుల శ్రీను, వెంట్రాప్రగడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో విప్లవ యువజన సంఘం ప్రదర్శన

ఉపాధి అవకాశాలు కల్పించాలి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, నైపుణ్యాలతో రాణించేలా గ్రామీణ యువతకు చేదోడుగా నిలవాలని సి.పి.ఐ(ఎంఎల్)లిబరేషన్ అనుబంధ విప్లవ యువజన సంఘం డిమాండ్ చేసింది. ప్రత్తిపాడులోని లిబరేషన్ కార్యాలయం నుంచి అల్లూరి బొమ్మ కూడలి, అంబేడ్కర్ కూడలి మీదుగా ప్రదర్శన నిర్వహించింది. సంఘ అధ్యక్షుడు తాడి లక్ష్మణరావు, చిన్నం నానిబాబు, సుదర్శన తదితరులు నాయకత్వం వహించారు. అనంతరం జరిగిన సభకు సి.పి.ఐ(ఎంఎల్)లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి బుగత బంగార్రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 15 మందితో విప్లవ యువజన సంఘం కమిటీని ఎన్నుకున్నారు.

www.JANAKULA.IN

పాదాలమ్మ పండుగ

రౌతులపూడి: బలరాంపురం గ్రామంలో మంగళవారం పాదాలమ్మతల్లి పండుగ నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో గ్రామస్థులు పాల్గొన్నారు. భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో కలిసి విందులో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సత్యప్రభ తెదేపా శ్రేణులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VIZIANAGARAM
A C P: 61/2024
Between:
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Vizianagaram Rep. By its Branch Manager ...Disputant
And :
P. Veera Babu & 04 others ...Opponents
To
Op: 2: Ms. Varadhi Vishnu Priya, W/o. B.Siva Kumar, Hindu, 39 yrs, W/as: Sec. Gr. Teacher, E.No.0376265, MPP School, Kavalapadu, Tuni (M), Kakinada Dist. R/o. 4-46, Srirampuram, Payakaraopeta (M), Kakinada Dist.
Please take notice that the above Dispute was filed against you for Recovery of Rs: 1,70,349/- (Rupees One Lakh Seventy Thousand Three Hundred and Forty Nine Only) and the same is posted to **16-07-2025 at 11.00 AM** for your appearance Before the Honourable Deputy Registrar/ Arbitrator, 1st Lane, Kotha Agraharam, Vizianagaram-535001 in the above Court at 11.00 AM.
If you fail to attend before the Deputy Registrar Office on that day the matter will be heard and decided exparte.
(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, VIZIANAGARAM)
SVVN BAPI RAJU
BRANCH MANAGER/FOREMAN
M/s Margadarsi Chit Fund (P) Ltd., VIZIANAGARAM.

కూటమి ప్రభుత్వంతోనే సూపర్ సిక్స్

గరవపేటలో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే దివ్య

తుని గ్రామీణం, తొండంగి, గండేపల్లి: సూపర్ సిక్స్ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతాయని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యనమల దివ్య అన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆమె మంగళవారం గవరపేటలో అర్హులకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. ఏడాది పాలనపై ప్రజల వద్దకు వచ్చే పార్టీ నాయకులు, కార్యకర్తలకు మీ అభిప్రాయాలు తెలియజేయాల్సిందిగా కోరారు. ఎంపీడీవో సాయి నవీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ● ప్రభుత్వం అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్లను వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా ఎమ్మెల్యే యనమల దివ్య కోదాడలో లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శి కె.రాజబాబుతో కలిసి మంగళవారం అందజేశారు. వృద్ధులను ఆప్యాయంగా పలకరించారు. ముందుగా గ్రామంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. నాయకులు యనమల రాజేష్, చొక్కా అప్పారావు, భూర్తి సింహాచలం, సారిపల్లి బాబూరావు, బెండపూడి నాయుడు తదితరులు పాల్గొన్నారు. ● గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు పోతుల మోహనరావు వృద్ధులు, దివ్యాంగులకు పింఛన్లను అందజేశారు. ప్రతి నెల 1న సుమారు 90 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేస్తున్నామని గండేపల్లి ఎంపీడీవో చంద్రరావు పేర్కొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

రౌతులపూడి, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. రాజవరం- దిగువశివాడ, గంగవరం రహదారి నిర్మాణానికి ఎమ్మెల్యే సత్యప్రభ శంకుస్థాపన చేశారు. రాజవరం-గంగవరం రహదారి నిర్మాణానికి రూ.60 లక్షలు, దిగువశివాడ రహదారి నిర్మాణానికి రూ.కోటి నిధులు ఉపాధి పథకం నుంచి మంజూరయ్యాయన్నారు. ఎ.మల్లవరం గురుకుల పాఠశాలలో విద్యార్థులకు కిట్లను అందజేశారు. ఎస్.అగ్రహారం పాఠశాలకు అదనపు తరగతి గదులు, ప్రహరీ అవసరమని స్థానికులు వినతిపత్రం అందజేశారు.

● ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. ఎమ్మెల్యే సత్యప్రభ ప్రత్తిపాడులో పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. నాయకులు కొమ్ముల కన్నబాబు, దొరబాబు, నాని, దాసంశేషారావులతో కలిసి ఇళ్లకు వెళ్లి అందజేశారు. డీఆర్‌డిఏ పీడీ జి.శ్రీనివాసరావు ధర్మవరంలో పింఛన్లు అందజేశారు. ● ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లిలో ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి పింఛను పంపిణీలో పాల్గొన్నారు. గ్రామీణంలో 6572 మందికి పింఛన్లు అందజేయాల్సి ఉందని ఎంపీడీవో సూర్యనారాయణ చెప్పారు. ● నెల్లిపూడిలో ఫింఛన్ల పంపిణీలో ఏఎంసీ ఛైర్‌పర్సన్ బద్ది మణి, నాయకులు రామారావు, రమణ, పాల్గొన్నారు.

పెద్దనాపల్లిలో సొమ్ము అందిస్తున్న ఎంపీపీ బుజ్జి

ఆంధ్రా అరుణాచలం.. జిల్లాకు వరం

4 నుంచి నాయనార్ల విగ్రహ ప్రతిష్ఠ ఉత్సవాలు

అరుణాచలేశ్వర సన్నిధిలో ఎమ్మెల్యేలు చినరాజప్ప, నెహ్రూ, సత్యప్రభ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ఆంధ్రా అరుణాచలంగా ప్రసిద్ధి కెక్కిన రాచపల్లి శ్రీరమణ సేవాశ్రమం క్షేత్రం జిల్లాకే తలమానికమని ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్యప్రభ అన్నారు. శ్రీఅపీత కుచాంబ సమేత అరుణాచలేశ్వర క్షేత్రాన్ని వారు మంగళవారం సందర్శించారు. స్వామివారు, ఉపాలయాల్లోని అమ్మవారితో సహా దేవతామూర్తులను దర్శించారు. ఆలయంలో 63 నాయనార్ల విగ్రహాల ప్రతిష్ఠ ఈనెల 7న జరుగనున్న నేపథ్యంలో ఏర్పాట్లను తెలుసుకున్నారు. తిరువణ్ణామలై ఆలయ నమూనాతో ఉన్న ఈ ఆలయంలో తెలుగు రాష్ట్రాల్లోనే మొదటిసారి నాయనార్ల ప్రతిమలు ప్రతిష్ఠించడం విశేషమని ఆధ్యాత్మిక ప్రవచనకర్త అరుణాచల మాధవి, ఆశ్రమ వ్యవస్థాపకులు స్వామి రామానంద ఎమ్మెల్యేలకు వివరించారు. ఈనెల 4న ప్రతిష్ఠా మహోత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఆసియా ఖండంలోనే రెండో అరుణాచల క్షేత్రం ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉండడం అదృష్టమని, ఆలయ అభివృద్ధికి సహకరిస్తామన్నారు. నాయకులు బుద్ధరాజు గోపిరాజు, కొమ్ముల కన్నబాబు తదితరులు ఎమ్మెల్యేల వెంట ఉన్నారు.

బడిబాటకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు..

ఏసును పాఠశాలలో చేర్పిస్తున్న సూర్యచంద్ర

కిర్లంపూడి, న్యూస్‌టుడే: బడిఈడు పిల్లలు పాఠశాలలు మానేసి బయట ఆకతాయిలుగా తిరుగుతూ భవిష్యత్తును పాడుచేసుకుంటున్నారని అటువంటి వారిని గుర్తించి సామాజిక బాధ్యతగా పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని బూరుగుపూడి మాజీ సర్పంచి పాటంశెట్టి సూర్యచంద్ర తెలిపారు. బూరుగుపూడిలో రెండేళ్లుగా బడిమానేసి తిరుగుతున్న మూడే ఏసును గుర్తించి అతడికి కౌన్సెలింగ్ చేసి తల్లిదండ్రులను ఒప్పించి సూర్యచంద్ర మంగళవారం స్థానిక ఉన్నత పాఠశాలలో చేర్పించారు. ఇకపై నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మధ్యలో బడిమానేసిన పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామన్నారు. ప్రధానోపాధ్యాయురాలు మాధవి, ఇతర ఉపాధ్యాయులు ఉన్నారు.

కార్యాలయాలకు వెళ్లాలంటే.. అడుసు తొక్కాల్సిందే..

చిత్తడిగా జగ్గంపేట తహసీల్దారు కార్యాలయం

గండేపల్లి, జగ్గంపేట న్యూస్‌టుడే: వానొస్తే కార్యాలయాల ప్రాంగణాలు అధ్వానంగా తయారై అర్జీదారులకు, సిబ్బందికి తిప్పలు తప్పవు. నియోజకవర్గ కేంద్రం జగ్గంపేట తహసీల్దార్ కార్యాలయం, గండేపల్లి తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లాలంటే అడుసులో కాలు వేయక తప్పదు..! జగ్గంపేట మండలంలో 16 పంచాయతీలు, 21 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. గండేపల్లి మండలంలో 18 గ్రామ పంచాయతీలు, 13 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. రోజూ రెవెన్యూ సమస్యలు, ఇతరేతర పనులు కోసం వచ్చేవారి సంఖ్య ఎక్కువే. దీనికి తగ్గట్టుగా కార్యాలయాల ప్రాంగణాలు లేకపోవడం గమనార్హం. దీనిపై జగ్గంపేట తహసీల్దార్ రమేష్ మాట్లాడుతూ.. కార్యాలయాలకు వచ్చేవారికి ఇబ్బందులు కలగకుండా పంచాయతీ అధికారులకు సమస్య తెలియజేసి పరిష్కరిస్తామన్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR AT VIZIANAGARAM
A C P: 59/2024
Between:
M/s Margadarsi Chit Fund Pvt. Ltd., Vizianagaram Rep. By its Branch Manager ...Disputant
And :
A.N.Satyanarayana & 04 others ...Opponents
To
Op:3: Mr. Ambujalapu Narasimha Rao, S/o Satti Raju, Hindu, 51 yrs, W/as: Sec. Gr.Teacher, E.No: 0356990, MPUP School, Vemavaram, Thondangi (M), East Godavari Dist. R/o. 5-4-9, Kothapeta, Tuni, Kakinada Dist.
Please take notice that the above Dispute was filed against you for Recovery of Rs: 3,87,211/- (Rupees Three Lakhs Eighty Seven Thousand Two Hundred and Eleven Only) and the same is posted to **16-07-2025 at 11.00 AM** for your appearance Before the Honourable Deputy Registrar/ Arbitrator, 1st Lane, Kotha Agraharam, Vizianagaram -535001 in the above Court at 11.00 AM.
If you fail to attend before the Deputy Registrar Office on that day the matter will be heard and decided exparte.
(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, VIZIANAGARAM)
SVVN BAPI RAJU
BRANCH MANAGER/FOREMAN
M/s Margadarsi Chit Fund (P) Ltd., VIZIANAGARAM.

జనరల్ మార్కెట్‌లో అన్నీ సమస్యలే..!

పురపాలక దుకాణ సముదాయం దుస్థితి

న్యూస్‌టుడే - తుని

పట్టణంలోని జనరల్ మార్కెట్ ప్రాంతం ఏళ్లుగా దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. కూరగాయలు, కిరాణా, చేపలు ఇతర సామగ్రి కోసం రోజూ వచ్చే కొనుగోలుదారులు, వ్యాపారులు రాకపోకలు సాగించే ఈ ప్రాంగణంలో కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. పాత షెడ్లు, నిర్మాణాలు తొలగించి 2009లో అప్పటి కౌన్సిల్ రూ.1.05 కోట్ల వ్యయంతో 97 దుకాణాలు నిర్మించింది. అయితే వ్యాపారాలకు అనువుగా లేక అనేకం నిరుపయోగంగా పడివున్నాయి. అనేక మంది దుకాణదారులు వ్యాపారాలు సాగక, గోదాములుగా వాడుకుంటూ ఇంకో చోట వ్యాపారాలు చేసుకుంటున్నారు.

మూతపడ్డ పలు దుకాణాలు

పిల్లర్లు, గోడలు సైతం బీటలు వారి శిథిలావస్థకు చేరాయి. అంతర్గత రోడ్లు, కాలువలు, రక్షిత తాగునీటి వసతి, దీపాలు లేక రాత్రి వేళ అవస్థలు వర్ణణాతీతం. చిరువ్యాపారులు ఎక్కడపడితే అక్కడ దుకాణాలు పెట్టడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.

కనీస వసతులు కరవు

మార్కెట్ ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉంది. అనేక మంది జంతు వ్యర్థాలు, ఇతర చెత్త మార్కెట్ వెనుక తాండవ నది ఒడ్డునే వేస్తుండటంతో కాలుష్యభరిత వాతావరణం నెలకొంది. దుకాణ సముదాయాల మధ్య కనీస దూరం లేకపోవడంతో అటు- ఇటు రాకపోకలు కష్టంగా ఉంది. పైకప్పుపై రేకులు లేక వర్షాలకు వ్యాపారులు, కొనుగోలుదార్లు తడిచి ముద్దవుతున్నారు. మరమ్మతులు లేక స్లాబులు, మార్కెట్‌లో భద్రత పర్యవేక్షణకు ఎక్కడా కనీసం సీసీ కెమెరాలు కానరావు. దీంతో రద్దీ సమయాల్లో చోరుల బెడద ఎక్కువే.

జనరల్ మార్కెట్ ప్రాంగణంలో వ్యర్థాలు

చర్యలు తీసుకుంటాం...

జనరల్ మార్కెట్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజలు, వ్యాపారులకు అవసరమైన వసతుల కల్పనకు కృషి చేస్తా. సీసీ కెమెరాల అవసరాన్ని గుర్తించాం. మెరుగ్గా దుకాణ సముదాయ నిర్వహణ అంశాన్ని కౌన్సిల్ దృష్టికి తీసుకువెళతాం.
- చల్లకొండ నాగ సతీష్, డీఈ, తుని

వైద్యులకు వందనం..

తుని: కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు

తుని పట్టణం, న్యూస్‌టుడే: తునిలో వైద్యులు ఉదయం నడకపై ప్రజలకు మంగళవారం అవగాహన కల్పించారు. ఐఎంఏ తుని, పాయకరావుపేట శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. స్థానిక రాజా పార్క్‌లో వాకింగ్ చేసి ఉదయం నడకతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు వివరించారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఎస్.వి. సుబ్బారావు, కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్, కోశాధికారి ఏ.వి.రమణ, సహ కార్యదర్శి ఎస్.శశికళ, రవిచంద్ర, డి. కృష్ణారెడ్డి, శరత్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రత్తిపాడు: వైద్యుల దినోత్సవం ప్రత్తిపాడు సీహెచ్‌సీలో మంగళవారం ఘనంగా జరిగింది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సౌమ్య, వైద్యులు కేకు కోశారు. ప్రజల ఆరోగ్యానికి భరోసా ఇచ్చే వైద్యునికి ప్రతి ఒక్కరూ కృతజ్ఞతతో మెలగాలని ఆసుపత్రి కమిటీ సభ్యుడు వెలుగుల నాని అన్నారు. సీహెచ్‌సీ వైద్యులు సౌమ్య, రఘురామ్, వినయ్, శ్వేతలను సిబ్బంది, గ్రామస్థులు సత్కరించారు.

ఏలేశ్వరం: సమాజంలో వైద్యులకు విశిష్టమైన స్థానం ఉందని ఏలేశ్వరం కౌన్సిలర్ అలమండ చలమయ్య అన్నారు. వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రముఖ వైద్యుడు సఖిరెడ్డి విజయబాబు, డా. వెంకట్ తదితరులను చలమయ్య, పలువురు పట్టణ ప్రముఖులు సన్మానించారు. ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ శైలజను కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపీ, మూది నారాయణస్వామి, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సభ్యుడు జె.వీరబాబు సన్మానించారు.

ఏలేశ్వరంలో వైద్యులను సన్మానించిన కౌన్సిలర్, ప్రముఖులు

తొండంగి: వైద్యుల దినోత్సవాన్ని మండలంలోని నాలుగు పీహెచ్‌సీల్లో నిర్వహించారు. వైద్యులు పి.రవికుమార్, భారతి, అర్చన, శిరీషలను సిబ్బంది సత్కరించారు.

జగ్గంపేట: జగ్గంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు వైద్యులు పలు సూచనలు చేశారు. మంగళవారం స్థానిక కొంగలరావిచెట్టు వద్ద ఉన్న శ్రీ విజయలక్ష్మీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు పాఠశాల విద్యార్థినులకు వైద్యురాలు రూపావతి స్త్రీలకి సంబంధించిన వ్యాధులపై పలు సూచనలు చేశారు. వైద్యుడు రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రస్తుత వాతావరణంలో వేడిగా ఉండే పదార్థాలను తీసుకోవాలన్నారు. హెచ్ఎం రంగారావు, ప్రభాకర్ మాస్టార్, ఆసుపత్రి సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

(c) eenadu

కార్యక్రమ ప్రారంభ జ్యోతి వెలిగిస్తున్న గవర్నర్ థావర్ చంద్ గహ్లోత్

ఆత్మ నిర్భర్ ఆవిష్కరణలే కీలకం

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : దేశానికి ఆత్మనిర్భర్, స్వయం నిర్భర ఆవిష్కరణలే కీలకమని గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ పేర్కొన్నారు. ప్రపంచం కుగ్రామంగా మారిన ఈ సమయంలో భారతదేశాన్ని స్వావలంబన, ప్రపంచ నాయకత్వం వైపు నడిపించే ఏకైక మార్గం ఆవిష్కరణే అని వివరించారు. ఆవిష్కరణ, మేధో సంపత్తి, ఎంటర్‌ప్రైజ్ నేతృత్వంలో వృద్ధిని పెంపొందించే దండు దృష్టి సారించిన జాతీయ జాగృతి కార్యక్రమ 'ఇన్నోవాస్టార్- ఎ విడార్ టు వికసిత్ యాత్ర' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కౌన్సిల్ ఫర్ ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అండ్ రీసెర్చ్, జైన్ విశ్వవిద్యాలయం ఈ సర్వా కార్యక్రమాన్ని నిర్వహించాయి. భారతదేశం ఎల్లప్పుడూ మేధో సంపత్తి ఉన్న భూమి అని, తక్షశిల, నలంద తదితర పురాతన విశ్వవిద్యాలయాల నుంచి, చరకుడు, ఆర్యభట్ట తదితర దిగ్గజాల పని తీరును గుర్తిస్తే వాస్తవాలు అర్థమవుతాయని తెలిపారు. గ్లోబల్ ఇన్నోవేషన్ ఇండెక్స్‌లో భారత్ 2015లో 81వ స్థానం నుంచి 2023లో 40 స్థానానికి చేరుకోవడం శుభ పరిణామమన్నారు. ఆయా సంస్థల ప్రతినిధులు డాక్టర్ చెన్‌రాజ్ జైన్, డాక్టర్ శ్వేతా సింగ్, ఆచార్య అశుతోష్ శర్మ, ఏఐసీటీఈ ఛైర్మన్ ఆచార్య టీజీ సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

భయాందోళన బెంగళూరులోని ప్రఖ్యాత ధర్మప్రభువుల విక్టోరియా ఆసుపత్రిలో 'కాలిన గాయాలకు చికిత్స' విభాగంలో మంటలు చెలరేగాయి. విద్యుత్తు వ్యవస్థ లోపాల ఫలితంగా మంగళవారం రాత్రి తలెత్తిన మంటల కారణంగా ఆ విభాగంలో పరిస్థితిని అదుపు చేయడానికి వస్తువులు, ఇతర సామగ్రిని బయట పడేస్తున్న సిబ్బంది. **వివరాలు.. 6లో**

వ్యాఘ్రరాజాల మరణ మృదంగం

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : కర్ణాటకలో గత ఐదున్నర ఏళ్లలో 82 పులులు మృత్యువాత పడ్డాయి. ఒకదానితో మరొకటి పోరాడి గాయపడి మరణించిన పులుల సంఖ్యే వీటిలో ఎక్కువని అటవీశాఖ మంత్రి ఈశ్వర ఖండ్రే తెలిపారు. మలెమహదేశ్వర బెట్ట పరిధిలో తల్లిపులి, నాలుగు పులి పిల్లల మరణాలకు సంబంధించిన సమగ్ర నివేదికను పది రోజుల్లో ఇవ్వాలని అధికారులను ఆదేశించానని ఆయన మంగళవారం ఇక్కడ చెప్పారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించానని తెలిపారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే, పులులు, ఏనుగులు, ఇతర వన్యప్రాణుల సంరక్షణకు కర్ణాటక ప్రభుత్వం మొదటి నుంచి పెద్ద పీట వేస్తున్నట్లు వివరించారు. చర్మం, గోళ్లు, మాంసం కోసం వన్యప్రాణులను వేటాడే వారిని అధికారులు పూర్తిగా నియంత్రించారని తెలిపారు.

దొంగల ముఠా రాజధాని నగరంలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఓ ముఠాను పోలీసులు ఎట్టకేలకు మంగళవారం కట్టడి చేశారు. వారి నుంచి స్వాధీనం చేసుకున్న నగలు, ఇతర వస్తువులను వైట్‌ఫీల్డ్ ఠాణాలో పరిశీలిస్తున్న నగర పోలీస్ కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్, ఇతర అధికారులు **(న్యూస్‌టుడే, వైట్‌ఫీల్డ్)**

సిద్ధునే సర్వాధికారి!

- నాయకత్వ మార్పా.. లేదే!
- తేల్చి చెప్పిన అధికార పక్షం

ఈనాడు, బెంగళూరు : అధికారపక్షంలో అత్యంత వేగంగా రాజకీయాలు మారుతున్నాయి. రోజుల వ్యవధిలోనే అధికార పంపిణీపై అభిప్రాయాలు తలకిందులవుతున్నాయి. రాష్ట్ర నేతలు అదే పనిగా చేస్తున్న వ్యాఖ్యలను జాతీయ నేతలు ఎట్టకేలకు ఖండిస్తూ ఓ స్పష్టమైన నిర్ణయానికి వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. విపక్షాలకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వానికి అండగా నిలవాలన్న సందేశాలు, ఆదేశాలతో పార్టీ నేతలకు హెచ్చరికలు చేస్తున్నారు. నిన్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. అంతా అధిష్ఠానం చేతుల్లోనే అంటూ అధికార పంపిణీపై నర్మగర్భంగా మాట్లాడినా మంగళవారం మరో జాతీయ నేత కుండబద్దలు కొడుతూ అదేం లేదంటూ తేల్చారు.

వదంతుల ఫలితమే ఇదంతా..

రెండేళ్ల ప్రభుత్వ పాలనను మరింత సమగ్రంగా సమీక్షిస్తున్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా సోమవారం కొన్ని ప్రాంతాల ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. మంగళవారం పార్టీకి చెందిన పలు విభాగాల ప్రముఖులతోనూ కలిసి మాట్లాడారు. మధ్యలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఈ స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులతోనూ చర్చించారు. ఈ రెండు రోజుల సమీక్ష తర్వాత మాధ్యమాలతో ఒకే మాటతో పార్టీలో వెల్లువెత్తుతున్న భిన్నాభిప్రాయాలకు ముగింపు పలికారు. 'నిన్న చెప్పా.. నేడూ చెబుతున్నా రాష్ట్రంలో నాయకత్వ మార్పు మాటే లేదు. ఈ సమావేశాల్లో ఈ అంశంపై చర్చ కూడా ఎవరూ లేవనెత్తలేదు. విపక్ష నేత ఆర్.అశోక్ మొదలు భాజపా రాష్ట్రాధ్యక్షుడు బి.వై.విజయేంద్ర వరకు రాష్ట్రంలో కాంగ్రెస్‌ సర్కారును, ఆ సర్కారు అమలు చేస్తున్న గ్యారంటీలను రద్దు చేయించాలన్న లక్ష్యంతో చేస్తున్న వదంతుల ఫలితంగానే ఈ అలజడి రేగింది. మా లక్ష్యం... శాసనసభ్యులు, ఎంపీల నియోజకవర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందించాలన్నదే. ప్రతి శాసనసభ్యుడితో ప్రత్యేకంగా మాట్లాడుతూ వారి అవసరాలను తెలుసుకుంటాం. వాటిని ప్రభుత్వం ముందుంచి తగిన నిధులు అందేలా చేయటమే మా పని' అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద తగిన నిధులున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకునేందుకు ఈ సమీక్ష సమావేశాన్ని వేదికగా మార్చుకున్నామన్నారు.

డీకే శివకుమార్ స్నేహబాటలు

మా మధ్య సఖ్యత

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య- ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేరిట రెండు శక్తి కేంద్రాలు రాష్ట్ర కాంగ్రెస్‌ను అతలాకుతలం చేస్తుంటే మా మధ్య ఏం లేదంటూ ఈ ఇద్దరు అగ్రనేతలు సందేశమిస్తున్నారు. మైసూరు, బెంగళూరులో వీరిద్దరూ ఒకే వేదిక నుంచి మాట్లాడుతూ సంపూర్ణ సంకేతాన్ని చూపారు. మా మధ్య అధికార పోరు లేదు. ఉన్నదల్లా విపక్ష నేతలు, ఒకరిద్దరు మాపార్టీ నేతల్లోనే అంటూ సిద్ధరామయ్య మంగళవారం ఓ కార్యక్రమం సందర్భంగా చెప్పారు. మరోవైపు డీకే శివకుమార్ కేపీసీసీ సారథిగా పార్టీ నేతలకు హెచ్చరికలు జారీ చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు బెళగావి సమావేశంలో ఈ ఏడాదిని పార్టీ కార్యవర్గ సంవత్సరంగా ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ పిలుపును నేతలంతా అందిపుచ్చుకోవాలన్నారు. మాకు అధికారాన్ని అందుకోవాలన్న ఆశలేదు. మా లక్ష్యమంతా 2028 ఎన్నికలు మాత్రమే. ఆలోగా ఆత్రుత ఎందుకని నేతలకు హితవు పలికారు. ప్రస్తుత ముఖ్యమంత్రికి వీలైనంత స్వేచ్ఛనిచ్చి, ఆయనకు సజావుగా పాలించే సహకారం అందించాలని డీకే సూచించారు. ఒకరిద్దరు నేతలు నిన్న రెండు మూడు నెలల్లో ముఖ్యమంత్రి కావాలని బహిరంగంగా మాట్లాడారు. నాకు లేని తొందర వారికెందుకని డీకే ప్రశ్నించారు. మాధ్యమాల ఎదుట పార్టీ వ్యవహారాలపై బహిరంగంగా మాట్లాడిన రామనగర ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్‌కు నోటీసులు జారీ చేస్తానంటూ డీకే హెచ్చరించారు. ఆయనతో పాటు మాగడి ఎమ్మెల్యే బాలకృష్ణకు కూడా డీకే శివకుమార్ పరోక్షంగా హెచ్చరికలు పంపారు.

మళ్లీ.. అదే తీరు

బీఆర్ పాటిల్

సీనియర్ ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ మరోసారి నోరు జారారు. ఇప్పటికే మంత్రి జమీర్ అహ్మద్ చూస్తున్న గృహ నిర్మాణ శాఖపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన మరో వీడియోతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై విమర్శలతో వార్తల్లో నిలిచారు. ఓ వ్యక్తితో మొబైల్‌లో మాట్లాడిన ఆయన.. 'సిద్ధరామయ్యకు అదృష్టం కలిసొచ్చి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయనను సోనియాగాంధీకి పరిచయం చేసిందే నేనే. నాకు గాడ్, ఫాదర్ లేక ముఖ్యమంత్రి కాలేకపోయా' అంటూ చెప్పిన ఆడియో మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. బీఆర్ పాటిల్ మాటలపై ముఖ్యమంత్రి స్పందిస్తూ మేమిద్దరం స్నేహితులం. నాతో చనువుగా ఉండే బీఆర్ పాటిల్‌తో నేరుగా మాట్లాడగలను. అదృష్టమో, అవకాశమో.. ఏదో ఒకటి కలిసొచ్చి ముఖ్యమంత్రి అయ్యాను కదా అంటూ సిద్ధరామయ్య బదులిచ్చారు. మొత్తంగా రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా సమీక్ష సమయంలో బీఆర్.పాటిల్ వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నేను రణ్‌దీప్ సింగ్‌కు చెప్పాల్సిందంతా చెప్పాను. నిర్ణయం వారిదేనంటూ బీఆర్ పాటిల్ బదులిచ్చారు.

మోదీ పాలనలో ధరల మోత

రణ్‌దీప్‌సింగ్ సుర్జేవాలా

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : కేంద్రంలోని భాజపా ప్రభుత్వం పదేపదే ధరలు పెంచుతూ సామాన్యులపై భారం మోపుతోందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల బాధ్యుడు రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన మంగళవారం ఇక్కడ కాంగ్రెస్‌భవన్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గ్యాస్ సిలిండర్ తదితర వస్తువులకు రానున్న రోజుల్లో భద్రత కల్పించాల్సిన పరిస్థితులు రావచ్చునని ఎద్దేవా చేశారు. జాతీయ రహదారులపై టోల్‌రుసుం పెంపుదల నుంచి రైల్వే ఛార్జీలను పెంచి అన్నివర్గాలపై భాజపా పాలకులు భారం మోపారని మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరోక్షంగా ప్రజల జేబులను కత్తిరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రైల్వేఛార్జీల మోత ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. టోల్ రుసుం పెంచి వాహనదారుల ముక్కుపిండి వసూలు చేస్తున్నారని తప్పుబట్టారు. బుల్లెట్ రైలు ప్రారంభిస్తామని ప్రజలకు ఇచ్చిన హామీ నేటికీ కార్యరూపం దాల్చలేదన్నారు.

గుండె.. దడదడ

నిర్లక్ష్యం చేయొద్దు

డాక్టర్ మంజునాథ్

ఛాతీలో నొప్పిని గ్యాస్ట్రిక్ సమస్యలు అని భావించి.. నిర్లక్ష్యం చేయడంతోనే సమస్య తీవ్రం అవుతుందని బెంగళూరు గ్రామీణ లోక్‌సభ సభ్యుడు- ప్రఖ్యాత హృద్రోగ నిపుణుడు డాక్టర్ మంజునాథ్ తెలిపారు. బయటి ఆహారంపై ఎక్కువగా ఆధారపడడం, వ్యాయామం లేకపోవడం, విపరీతంగా వ్యాయామం చేయడం, జీవనశైలిలో మార్పులు, ఒత్తిడితో కూడుకున్న పనులు చేయడంతో ఇటీవల గుండెపోటుతో మరణించేవారి సంఖ్య ఎక్కువ అయిందన్నారు.

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : హాసన జిల్లాలో గత 40 రోజుల్లో 24 మంది గుండెపోటుతో మరణించారు. తుమకూరులో భాజపా యువ నాయకుడు, గ్రామ పంచాయతీ అధ్యక్షుడు స్వామి (36), శివమొగ్గ జిల్లాలో వైద్యుడు సందీప్ (48) గుండెపోటుతో కన్నుమూయడంతో ఆయా కుటుంబాల్లో విషాదం అలుముకుంది. హాసనలో తాజాగా సోమనహళ్లికి చెందిన సంజయ్ (27) అనే యువకుడు మరణించాడు. సోమవారం సాయంత్రం ఛాతీలో నొప్పి రావడంతో సోమనహళ్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్ష చేయించుకున్నాడు. నొప్పి తీవ్రం కావడంతో హాసనకు తరలిస్తుండగా మార్గంమధ్యలోనే రాత్రి మరణించాడు. ఆయనూరు గ్రామానికి చెందిన హర్షిత (25) అనే బాలింతకు ఆదివారం రాత్రి ఛాతీలో నొప్పి రావడంతో హాసనలోని ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మంగళవారం మరణించింది. ఆమె నెలన్నర కిందటే ఒక బిడ్డకు జన్మనిచ్చింది. ఈ మరణాలకు కారణాలను గుర్తించి పది రోజుల్లో నివేదిక అందించేందుకు ప్రత్యేక సమితిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. జయదేవ ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ రవీంద్రనాథ్ నేతృత్వంలోని సమితికి ప్రభుత్వం మంగళవారం బాధ్యతలు అప్పగించింది.

● ప్రభుత్వ జయదేవ్ వైద్యాలయ మైసూరు, బెంగళూరు శాఖల్లో ఈసీజీ, హృదయ సంబంధిత వైద్య పరీక్షలు చేయించుకునే వారి సంఖ్య ఈ వారం రోజుల్లో రెట్టింపైంది. మైసూరు, మండ్య, హాసన, చామరాజనగర జిల్లాల నుంచి 30 నుంచి 50 ఏళ్ల వయసు వ్యక్తులు ముందు జాగ్రత్తగా వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారని వైద్యులు తెలిపారు. మైసూరు జయదేవ శాఖకు నిత్యం సగటున 150 మంది, బెంగళూరు జయదేవలో 400 మంది ఈసీజీ ఇతర పరీక్షలు చేయించుకునేవారు. హాసనలో గుండెపోటు కేసులు పెరిగిన అనంతరం మైసూరులో ఓపీడీకి వెయ్యి మంది వస్తుండగా, బెంగళూరులో 1500 మంది వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. ప్రైవేటు వైద్యశాలలు, రోగ నిర్ధారణ కేంద్రాల్లోనూ పరీక్షలు, వైద్యులతో సంప్రదింపులు చేస్తున్నారు. ఈ ఆసుపత్రులకు వస్తున్న వారిలో సింహ భాగం ఎటువంటి ఆరోగ్య సమస్య లేకపోయినా భయంతోనే పరీక్షలు చేయించుకుంటున్నారని ప్రముఖ వైద్యుడు డాక్టర్ భాస్కర్ శెట్టి తెలిపారు. కొవిడ్ కోసం వేయించుకున్న టీకాతోనే మరణాలు సంభవిస్తున్నాయనేందుకు శాస్త్రీయ ఆధారాలు ఏమీ లేవని డాక్టర్ మంజునాథ్ స్పష్టం చేశారు. గుండెపోటు, హృదయ సంబంధిత ఇతర సమస్యలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకునే దిశలో ప్రత్యేక పథకాలను జారీ చేయాలని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తాను త్వరలో భేటీ అవుతానని చెప్పారు.

www.JANAKULA.IN
బెంగళూరులోని ప్రభుత్వ జయదేవా హృద్రోగాలయ ఓపీ విభాగం మంగళవారం కిటకిట

జలపాతం చెంత దుస్సాహసం

నీటి గలగలల దూధ్‌సాగర్ సమీప వంతెనపై రైలు మందగమనం

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : కర్ణాటక-గోవా సరిహద్దుల్లో కానవచ్చే సుందర దూధ్ సాగర్ జలపాతం చెంత నిబంధనలు ఉల్లంఘించి రైలు పట్టాలు, వంతెన, సొరంగ మార్గంలో నడుస్తున్న 21 మంది పర్యాటకులను నైరుతి రైల్వే పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. వారిని రైల్వే న్యాయస్థానం ముందు హాజరు పరచి, జరిమానా చెల్లించిన అనంతరం విడిచి పెట్టామని పోలీసులు తెలిపారు. యశ్వంతపుర-వాస్కో ఎక్స్‌ప్రెస్ ద్వారా క్యాసల్ రాక్ వరకు వచ్చి, అక్కడి నుంచి పట్టాలు, సొరంగ మార్గంలో నడుస్తూ వారంతా దొరికిపోయారు. వర్షాకాలం పూర్తయ్యే వరకు పర్యాటకులు నిబంధనలు ఉల్లంఘించకుండా భద్రతను పెంచుతున్నామని అధికారులు తెలిపారు.

కారు పల్టీకొట్టి.. ఐదుగురి దుర్మరణం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : దొడ్డబళ్లాపుర సమీపంలో మంగళవారం ఉదయం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. కరేనహళ్లికి చెందిన నారాయణప్ప (70), పురుషోత్తమ (62), కాళప్ప (69), డీఎన్ ఈశ్వరప్ప (75) కారు డ్రైవరు నరసింహమూర్తి (50) అనే వ్యక్తులను మృతులుగా గుర్తించారు. దొడ్డబళ్లాపుర నుంచి మంచేనహళ్లి సమీపంలోని భీమేశ్వర బెట్టకు వెళుతుండగా, మాకళి వద్ద లారీని ఓవర్‌టేక్ చేసే సమయంలో కారు అదుపు తప్పి పల్టీలు కొట్టింది. నలుగురు అక్కడికక్కడే మరణించగా, ఆసుపత్రికి తరలిస్తుండగా మరొకరు మార్గం మధ్యలో మరణించారు. తీవ్రంగా గాయపడిన వారిని చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దొడ్డబళ్లాపుర గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఆటోలో ప్రేమికుల చివరి శ్వాస

బెళగావి, న్యూస్‌టుడే : తమ ప్రేమను ఇరువైపులా కుటుంబ సభ్యులు అంగీకరించలేదన్న బాధతో రాఘవేంద్ర జాధవ్ (28), రంజితా చోబరి (26) అనే ఇద్దరు ప్రేమికులు చివరికి తీవ్ర నిర్ణయమే తీసుకున్నారు. ఆ ఇద్దరూ ఓ ఆటోలో విషం తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. కర్ణాటకలోని బెళగావి జిల్లా గోకాక్ పట్టణ శివారు ప్రాంతం చిక్కనంది గ్రామానికి చెందిన వీరిద్దరూ కొన్నేళ్ల నుంచి పరస్పరం ప్రేమించుకున్నారు. రంజితకు మరో యువకునితో పక్షం రోజుల కిందటే వివాహాన్ని నిశ్చయం చేశారు. ఇదే బాధతో ఇద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. గోకాక్ గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మరోసారి.. వానదంచుడే

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : గత వారం మొత్తం దంచి కొట్టిన ముంగారు వర్షాల తీవ్రత మంగళవారం కాస్త తగ్గుముఖం పట్టింది. తీర ప్రాంత జిల్లాలు, మల్నాడు, కొడగు జిల్లాలతో పాటు బెంగళూరు, మండ్య, చుట్టుపక్కల జిల్లాల్లో వరుణుడు మంగళవారం జల్లులతో సరిపెట్టాడు. ఉత్తర కన్నడ, దక్షిణ కన్నడ, ఉడుపి, చిక్కమగళూరు, హాసన, శివమొగ్గ, కొడగు జిల్లాల్లో బుధవారం నుంచి శనివారం వరకు ఎల్లో అలర్ట్ ఉంటుందని వాతావరణ శాఖ అధికారులు ప్రకటించారు. అన్ని జలాశయాలు జలకళ సంతరించుకోవడం, కాలువల్లో, చెరువుల్లో నీరు ఉండడంతో నాట్లు, విత్తనాలు విత్తుకునే ప్రక్రియ అన్ని జిల్లాల్లో ప్రారంభమైంది. ధార్వాడ, బెళగావి, హావేరి, దావణగెరె, చిత్రదుర్గ, మండ్య, హాసన, శివమొగ్గ, బాగలకోటె తదితర జిల్లాల్లో సేద్యపు పనులు ఊపందుకున్నాయి. చిక్కబళ్లాపుర, కోలారు, రామనగర, బెంగళూరు గ్రామీణం తదితర జిల్లాలల్లో నాట్లు వేసుకునేందుకు రైతులు తమ పొలాలను సిద్ధం చేసుకుంటున్నారు. నీటితో నిండిన జలాశయాల నుంచి కాలువలు, కుంటలు, చెరువులకు నీటిని విడుదల చేస్తున్నామని నీటిపారుదల శాఖ మంత్రి డీకే శివకుమార్ తెలిపారు. ఎరువులు, విత్తనాలకు లోటు లేదని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పారు. నకిలీ ఎరువులు, విత్తనాలు సరఫరా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆలమట్టి నిండుకుండ..

రాయచూరు: ఆలమట్టి ఆనకట్ట శరవేగంతో భర్తీ అవుతోంది. 24 గంటల వ్యవధిలో 2.143 శతకోటి ఘనపుటడుగుల వరద నీరు ప్రవహించడంతో మంగళవారం సాయంత్రానికి 86.972 (గరిష్ఠ సామర్థ్యం 123.081) టీఎంసీలతో కళకళలాడింది. మరో 36.109 టీఎంసీలు చేరితే పూర్తి సామర్థ్యాన్ని చేరుకుంటుంది. జలాశయంలోకి 84,167 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 70 వేల క్యూసెక్కులు ఉంది. మునుపటి రోజుతో పోలిస్తే ప్రవాహం కాస్త తగ్గింది. ఒక రోజు ముందు 84.829 టీఎంసీల ఉండేవి. నారాయణపురలో సాయంత్రం 6 గంటలకు 26.58 టీఎంసీల నీరు చేరింది. ఎగువ భాగం నుంచి 70 వేల క్యూసెక్కులు ప్రవహిస్తోంది. 22 గేట్లను తెరచి నదికి 65,510 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. గరిష్ఠ స్థాయికి చేరువ కాగానే దిగువకు విడుదల చేసే నీటి ప్రమాణాన్ని పెంచుతారు.

వానదేవుడు మంగళవారం కాస్త తెరిపినివ్వడంతో ధార్వాడ సమీప లక్మేపుర గ్రామ రైతులు సేద్యపు పనుల్లో వేగంగా కదిలిన వేళ..

యువకుడి దారుణహత్య

శివమొగ్గ, న్యూస్‌టుడే : కుంశి గ్రామానికి చెందిన వసంత్ (34) అనే యువకుడు సోమవారం రాత్రి హత్యకు గురయ్యాడు. చిక్కమరస గ్రామంలో కూలి పనులు ముగించుకుని వస్తున్న సమయంలో మారణాయుధాలతో దాడి చేసి హత్య చేశారు. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరిని అదుపులోనికి తీసుకున్నామని ఇన్‌స్పెక్టర్ దీపక్ తెలిపారు.

పెరిగిన టోల్ ధరలు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : హోసూరు రోడ్డులో అత్తిబెలె, ఎలక్ట్రానిక్ సిటీ, నైస్ రోడ్డులో టోల్ ధరలు మంగళవారం నుంచి పెరిగాయి. అన్ని వాహనాలకూ వసూలు చేస్తున్న ధర రూ.5 చొప్పున పెరిగింది. హోసూరు రోడ్డు ఎలివేటెడ్ హైవేపై వెళ్లే ద్విచక్ర వాహనాల ధరలను పెంచలేదని టోల్ ప్లాజా ప్రతినిధులు తెలిపారు.

జల సిరి సొబగు!



ఎటుచూసినా వానలు. మలెనాడును ముంచెత్తి మురిపించిన వానదేవుడు. వెరసి చిక్కమగళూరు జిల్లాలో భూగర్భనీటి మట్టం చేతికందే స్థాయికి ఎదిగి వచ్చింది. జిల్లా కేంద్రానికి చేరువలోని బేకనహళ్లి గ్రామ శివార్లలో ఓ తటాకం నిండు కుండలా తొణికిసలాడుతుండగా.. నీటిలోనే పెరిగి ఓ జాతి మొక్కలు పూలు పూయించి.. జలరాణి సిగలో తురిమినట్లుంది కదూ! గంగమ్మ సిగలో సిరుల పూల దండ తురిమినంత ముచ్చట! **(న్యూస్‌టుడే, చిక్కమగళూరు)**

ముగ్గురు అధికారులపై వేటు

మైసూరు, న్యూస్‌టుడే : భార్య బతికే ఉన్నా.. హత్య చేశాడంటూ ఆదివాసీ సురేశ్‌ను రెండేళ్ల పాటు కారాగారానికి పంపించిన సంచలన కేసులో.. కుశాల నగర ఇన్‌స్పెక్టర్ బీజీ ప్రకాశ్, ఇలవాల ఇన్‌స్పెక్టర్ మహేశ్ కుమార్, జయపుర ఠాణా ఇన్‌స్పెక్టర్ ప్రకాశ్ ఎత్తినమనెలను సస్పెండ్ చేస్తూ హోం శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. తాను ప్రేమిస్తున్న వ్యక్తితో తన భార్య పరారైందని చెబుతున్నా వినకుండా తనకు శిక్ష వేయించారని సురేశ్ ఆరోపించారు. కారాగారం నుంచి విడుదలైన అనంతరం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో ఆయనను కారాగారానికి పంపించిన ఇన్‌స్పెక్టర్లను విధుల నుంచి తప్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

రాబకొవి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల సమాఖ్య కార్యాలయం

రాబకొవి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

బళ్లారి, న్యూస్‌టుడే: రాయచూరు, బళ్లారి, కొప్పళ, విజయనగర జిల్లాల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల సమాఖ్య (రాబకొవి) డైరెక్టర్ల ఎన్నికకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. రాయచూరు, కొప్పళ జిల్లాల నుంచి నలుగురు చొప్పున డైరెక్టర్లు, బళ్లారి, విజయనగర జిల్లాలకు నలుగురు డైరెక్టర్లను ఎన్నుకోవాల్సి ఉంది. ప్రతి జిల్లా నుంచి ముగ్గురు డైరెక్టర్లు జనరల్, ఒకటి మహిళకు రిజర్వేషన్ కేటాయించారు. రాబకొవిలో మొత్తం 805 పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు ఉండగా, అందులో కేవలం 466 సహకార సంఘాలకు మాత్రమే ఓటు హక్కు ఉంది. బళ్లారి-28 కొప్పళ-154, రాయచూరు-55, విజయనగర-229 ఓటర్లు ఉన్నారు.

ఎన్నికల అధికారి ప్రమోద్

నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

రాబకొవి పాల ఉత్పత్తిదారుల సంఘాల సమాఖ్య 12 డైరెక్టర్లకు నామినేషన్ ప్రక్రియ జూన్ 30 నుంచి ప్రారంభమైంది. జులై 2న నామినేషన్ దాఖలు చేయడానికి చివరి తేదీ. 3న నామినేషన్ పత్రాలు పరిశీలన, 4న నామినేషన్ పత్రాలు ఉపసంహరించుకోవడానికి చివరి తేదీ. పోటీల్లో ఉండే అభ్యర్థుల పేర్లను అదే రోజు రాబకొవి ప్రకటిస్తోంది. జులై 10న ఎన్నిక జరుగుతుందని ఎన్నికల అధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రకటించారు.

మొత్తం నామినేషన్లు దాఖలు

రాయచూరు, బళ్లారి, కొప్పళ, విజయనగర జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల సమాఖ్య (రాబకొవి) 12 డైరెక్టర్ల స్థానాలకు మొత్తం పది నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి, బళ్లారి ఉప విభాగం అసిస్టెంట్ కమిషనర్ ప్రమోద్ తెలిపారు. వారిలో విజయనగర జిల్లా నుంచి బి.సిద్దేశ్, కె.పరమరెడ్డి, పూజారి మల్లికార్జున, కొప్పళ జిల్లా నుంచి కృష్ణారెడ్డి గలభి, మంజునాథ, హంపయ్యస్వామి, ఎన్.సత్యనారాయణ, ఎం.కృష్ణకుమారి సోమవారం నామినేషన్ పత్రాలు సమర్పించారు. మంగళవారం విజయనగర జిల్లా నుంచి నాగమణి రెండు నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు తెలిపారు.

బళ్లారికి దూరంగా ఉండే పరిస్థితి

బళ్లారి, విజయనగర ప్రత్యేక జిల్లాలుగా విడిపోయినా.. రెండు జిల్లాలకు నాలుగు డైరెక్టర్లు మాత్రమే ఉన్నాయి. బళ్లారి జిల్లా నుంచి 28, విజయనగర జిల్లాలు 229 మంది ఓటర్లు ఉన్నారు. విజయనగర జిల్లాలో అత్యధిక ఓటర్లు ఉండటంతో పోటీ చేసిన విజయనగర జిల్లాల నుంచి డైరెక్టర్లుగా గెలుపొందే అవకాశాలు ఉండటంతో బళ్లారి జిల్లా నుంచి పోటీ చేసినా ప్రయోజనం లేక పోవడంతో పోటీకి దూరంగా ఉండే పరిస్థితి కనిపిస్తోంది. దీనిపై నేటి వరకు బళ్లారి, విజయనగర జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు ఈ ఎన్నికపై చర్చించలేదు. మొదట్లో రెండు జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు చర్చించి తలో రెండు డైరెక్టర్లను ఎంపిక చేస్తారని చర్చ జరిగింది. బుధవారం నామినేషన్ దాఖలు చేయడానికి చివరి రోజు ఏమి జరుగుతుందో అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

ఘనంగా ఏఐఐఇఎఫ్‌ఏ 75వ ప్లాటినం దినోత్సవం

ఏఐఐఎఫ్ఐ దినోత్సవంలో సంఘం నినదిస్తున్న అధ్యక్షుడు దత్తాత్రేయ, కార్యదర్శి సూర్యనారాయణ, మేనేజర్, సిబ్బంది, సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి జిల్లా బీమా ఉద్యోగుల సంఘం ఎల్ఐసీ శాఖ-2లో ఏఐఐఎఫ్ఏ 75వ ప్లాటినం వార్షికోత్సవం మంగళవారం కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. బ్రాంచ్ మేనేజర్ సంపత్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ గోపాల్, సంఘం అధ్యక్షుడు దత్తాత్రేయ, కార్యదర్శి సూర్యనారాయణ, అభివృద్ధి అధికారులు శశిధర్, ఏజెంట్లు ఉద్యోగులు పాల్గొని మొదట జెండా ఎగురవేశారు. అనంతరం కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించి మాట్లాడారు. బీమా సంస్థ ప్రారంభం, మొత్తం నగదు, డిపాజిట్లు, ప్రజల నమ్మకం గురించి వివరించారు.

ప్రభుత్వ పాఠశాలలకు అభ్యసన సామగ్రి వితరణ

విద్యార్థులకు రాతపుస్తకాల వితరణ చేస్తున్న యశవంత్‌రాజ్ నాగిరెడ్డి, డా.రమేష్‌గోపాల్ సురేంద్రకుమార్ తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి సేవా సమితి ఆధ్వర్యంలో బళ్లారి నగర పాలికె, గ్రామీణ ప్రదేశంలో మూడు ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా సామగ్రిని వితరణ చేశారు. బళ్లారి వాణిజ్య, పరిశ్రమల సంస్థ అధ్యక్షుడు యశవంత్ నాగిరెడ్డి, మాజీ అధ్యక్షులు డా.రమేష్‌గోపాల్, నాగేశ, సేవా సమితి అధ్యక్షుడు సురేంద్రకుమార్ భప్నా, కార్యదర్శి రామచంద్ర, వీరాంజినేయులు, సత్యనారాయణ, తిప్పేస్వామి తదితరులు హాజరయ్యారు. డీసీ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంధ్రాళ్‌లోని రామనగర ప్రభుత్వ పాఠశాల, విజయపుర క్యాంపులోని ప్రభుత్వ పాఠశాలకు రాతపుస్తకాలు, పెన్, పెన్సిళ్లు, రబ్బరు, డ్రాయింగ్ పుస్తకాలు, కంపాస్ బాక్స్, పుస్తకాల సంచి తదితర వాటిని అందజేసి మాట్లాడారు. విద్యార్థులు పేద, సామాన్య కుటుంబంలో జన్మించారని, ఆర్థిక ఇబ్బందులతో చదువులను మధ్యలో నిలిపివేయకుండా ఉన్నత విద్యాభ్యాసం అభ్యసించాలన్నారు.

హత్యాయత్నం నిందితుడికి నాలుగేళ్ల జైలు శిక్ష

హొసపేటె, న్యూస్‌టుడే: న్యాయవాదిపై చాకుతో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడు కూడ్లిగి తాలూకా మొరబెల్ తండావాసి హనుమానాయక్‌కు హొసపేటె అదనపు జిల్లా న్యాయస్థానం నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.50వేల జరిమానా విధిస్తూ మంగళవారం తీర్పు చెప్పింది. ప్రభుత్వ న్యాయవాది టి.అంబణ్ణ తెలిపిన మేరకు కేసు, తీర్పు వివరాలు ఇలా ఉన్నాయి..నిందితుడు హనుమానాయక్, మరో వ్యక్తి నడుమ భూవివాదాలు ఉండేవి. హనుమానాయక్ ప్రత్యర్థి తరఫున న్యాయవాది స్వరూపానంద నాయక్ కేసు వాదిస్తున్నారు. 2022 మార్చి 11న కూడ్లిగి న్యాయస్థానం ఆవరణంలో నిందితుడు హనుమానాయక్, న్యాయవాది స్వరూపానందతో వాగ్వాదానికి దిగి, తరువాత కత్తితో దాడిచేసి పారిపోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి కూడ్లిగి పోలీసులు న్యాయస్థానానికి అభియోగపత్రం సమర్పించారు. కేసు విచారణ చేపట్టిన న్యాయమూర్తి డి.పి.కుమారస్వామి వాదోపవాదాలు విన్న తరువాత నేరం రుజువు కావడంతో నిందితుడు హనుమానాయక్‌కు 4 ఏళ్ల జైలు శిక్ష, రూ.50వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది టి.అంబణ్ణ కేసు వాదించారు.

బైకు బోల్తాపడి బాలుడి మృతి

హొసపేటె: చోదకుడి అదుపుతప్పిన బైకు బోల్తాపడిన ప్రమాదంలో వెనుక ఆసనంలో కూర్చున్న ముబారక్ (16) అనే బాలుడు కిందపడి తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటన హరపనహళ్లి పట్టణ శివారు హడగలి మార్గంలో జరిగింది. అదే తాలూకా ఉచ్చంగి దుర్గకు చెందిన దస్తగీర్‌సాబ్ పరిచయస్తుడైన బాలుడు ముబారక్‌ను బైకుపైన ఎక్కించుకుని నిర్లక్ష్యంగా నడపడంతో ఈ దుర్ఘటన చోటు చేసుకుందని పోలీసులు తెలిపారు. చోదకుడు దస్తగీర్‌సాబ్‌కు స్వల్ప గాయాలయ్యాయి. దీనిపై హరపనహళ్లి ఠాణా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మల్నాడుదుర్గమ్మతల్లికి పుష్పాలంకరణ

కౌల్‌బజార్ పెద్దమ్మతల్లికి విశేష అలంకరణ

వైభవంగా పెద్దమ్మతల్లి గంగోత్సవం

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: కౌల్‌బజార్ పెద్దమ్మతల్లి ఆలయంలో వార్షిక గంగోత్సవం వైభవంగా జరిపారు. మంగళవారం అమ్మవారికి గంగాజలంతో అభిషేకించారు. కుంభోత్సవం చేపట్టారు. పుష్పాలు, ఆభరణాలతో అలంకరించారు. భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. మల్నాడు దుర్గమ్మ తల్లి ఆలయంలో విశేష పూజలు జరిపి భక్తులకు ప్రసాదవితరణ చేశారు. లలితసహస్రనామ పఠించారు. కార్యక్రమంలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తాపడి ఆరుగురికి గాయాలు

దొడ్డేరి వద్ద రహదారిపై బోల్తా పడిన ఆటోరిక్షా

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: చెళ్లకెర-పావగడ రహదారిలో దొడ్డేరి గ్రామం వద్ద వంతెనపై వేగంగా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఎదురుగా వచ్చిన ఆటోను ఢీకొనడంతో ఆటో బోల్తాపడింది. ఈ ఘటనలో ఆరుగురు ప్రయాణికులు గాయపడినట్లు పోలీసులు తెలిపారు. మంగళవారం వారు తెలిపిన వివరాల మేరకు.. ఈ ప్రమాదంలో కురుబరహట్టికి చెందిన సుమా, రంగమ్మ, మంజునాథ్, కుమార్, స్వామి, రమేశ్ గాయపడగా వారిని చెళ్లకెర ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సకు చేర్పించారు. క్షతగాత్రుడు, ఆటో చోదకుడు మంజునాథ్ స్థానిక పోలీసు ఠాణాలో ద్విచక్ర వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపిన ఆరోపణలపై చోదకుడు దేవరమరికుంటే గ్రామానికి చెందిన కుమార్(49) పై ఫిర్యాదు చేశారు. చెళ్లకెర పోలీసు ఠాణాలో కేసు నమోదైంది.

బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్

నూతన తహసీల్దార్‌గా వచ్చిన గౌసియా బేగంకు స్వాగతం పలుకుతున్న ఉద్యోగులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: నూతన తహసీల్దార్‌గా గౌసియా బేగం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు తహసీల్దార్ విశ్వనాథ్ కొద్ది నెలల క్రితం లంచం స్వీకరిస్తూ లోకాయుక్త వలలో చిక్కారు. ఆయన స్థానంలో కుడుగుడ తహసీల్దార్ నరసప్ప ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ప్రభుత్వం పూర్తి స్థాయి తహసీల్దార్‌గా గౌసియా బేగంను సిరుగుప్పకు బదిలీ చేయడంతో మంగళవారం ఆమె కార్యాలయంలో అధికార బాధ్యతలు స్వీకరించారు. నూతన తహసీల్దార్‌కు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం పదాధికారులు, కార్యాలయ అధికారులు, ఉద్యోగులు స్వాగతం పలికారు. ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు టి.హంపిస్వామి, కార్యదర్శి చంద్రకాంత్, సభ్యుడు వెంకటేశ్, ఉప తహసీల్దార్ యూసఫ్ సిద్దార్థ్ కారంజి, రెవెన్యూ అధికారులు మంజునాథ్, మల్లికార్జున, హనుమంతప్ప, షేక్షావలి, గ్రామ పరిపాలన అధికారి రామప్ప, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీశైల, ఉద్యోగులు పాల్గొన్నారు.

రూ.8 కోట్లతో సరిహద్దు గ్రామాలకు రోడ్లు

భూమిపూజ చేసిన ఎమ్మెల్యే గోపాలకృష్ణ

చెళ్లకెర (చిత్రదుర్గం), న్యూస్‌టుడే: పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాకు అనుసంధానం కల్పించే సరిహద్దు ప్రాంతాల రోడ్లను అభివృద్ధి పరచి రవాణా సంచారాన్ని మెరుగుపరుచడానికి చర్యలు తీసుకొంటున్నట్లు మొలకాల్మూరు ఎమ్మెల్యే ఎన్.వై.గోపాలకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం నియోజవర్గంలోని బేడరెడ్డిహళ్లిలో రూ.8 కోట్ల వ్యయంతో చేపట్టిన రహదారి అభివృద్ధి పనులకు భూమిపూజ చేసి ప్రారంభించి మాట్లాడారు. మొలకాల్మూరు నియోజకవర్గం సుమారు వంద కిలోమీటర్ల మేరకు అనంతపురం జిల్లాతో సరిహద్దులను పంచుకొందన్నారు. సరిహద్దుల్లో ఇరు రాష్ట్రాల్లో ప్రజలు నివసిస్తున్నారన్నారు. రెండు రాష్ట్రాల ప్రజలు ఎంతో అన్యోన్యంగా కలిసిమెలిసి జీవిస్తున్నారన్నారు. బుక్కాంబుదిలో రూ.10 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులకు పూజలు చేసి ప్రారంభించారు. తాలూకా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగేశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నలుగురు సైబర్ మోసగాళ్ల అరెస్టు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ప్రజలకు డబ్బులు ఆశ చూపించి వారి పేరుతో నకిలీ కంపెనీలను ప్రారంభించి అనంతరం వాటిని విక్రయించి బ్యాంకులు, వ్యక్తులను మోసగిస్తున్నారనే ఆరోపణపై నాగదేవనహళ్లి నివాసి లక్ష్మీశ్ (33), సంతృప్తినగర నివాసి సునీల్‌కుమార్ (45), అగర నివాసి ప్రకాశ్ (33), రామనగర నివాసి పుట్టస్వామయ్య(45)లను సీసీబీ పోలీసులు అరెస్టు చేశారు. వీరు వివిధ ప్రాంతాల్లో ప్రజలను నమ్మించి నకిలీ కంపెనీలను సృష్టించి వాటిని ఇతరులకు విక్రయించడం, బ్యాంకు ఖాతాలు తెరిపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ మంగళవారం విలేకర్లకు తెలిపారు. నిందితులు దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. 357 బ్యాంకు ఖాతాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఖాతా ద్వారా కోట్లాది రూపాయలు లావాదేవీలు జరిగి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం చేశారు. నిందితుల నుంచి ల్యాప్‌టాప్, నాలుగు చరవాణులు, వివిధ బ్యాంకుల చెక్కు బుక్కులు, తదితర వాటిని స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు.

శిరస్త్రాణంపై అవగాహన ప్రారంభం

బళ్లారి, న్యూస్‌టుడే: శిరస్త్రాణంపై అవగాహన కల్పించడానికి ప్రత్యేకంగా సిద్ధం చేసిన సంచార వాహనంతో అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఎస్పీ శోభారాణి, ఏఎస్పీ రవికుమార్, నవీన్‌కుమార్ పాల్గొని పోలీసులకు ఉచితంగా శిరస్త్రాణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణతో పాటు మహిళలు, పిల్లలు, వృద్ధుల సురక్షిత ప్రయాణం, వాహనాల వేగంపై ప్రత్యేక నిఘా, మాదక ద్రవ్యాల నియంత్రణ, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. ద్విచక్రవాహనదారులు తప్పకుండా శిరస్త్రాణం ధరించి సురక్షిత ప్రయాణం చేయాలన్నారు.

సిద్ధం చేసిన సంచార అవగాహన వాహనాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ, ఏఎస్పీలు

www.JANAKULA.IN

పోలీసులకు శిరస్త్రాణాలు అందిస్తున్న ఎస్పీ చిత్రంలో ఏఎస్పీలు

వాల్మీకి మండలి కేసు సీబీఐకి అప్పగింత

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : వాల్మీకి అభివృద్ధి మండలిలో అక్రమాలకు సంబంధించి కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రత్యేక దర్యాప్తు దళంతో కేసు పక్కదారి పడుతోందని ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాళ్, మాజీ మంత్రి అరవింద లింబావళి ఉన్నత న్యాయస్థానంలో అర్జీ వేసుకున్నారు. కార్పొరేషన్‌లో నగదు పక్కదారి పట్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉన్నతాధికారి పి.చంద్రశేఖరన్ గత ఏడాది మే 26న 5 పుటల డెత్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నారు. ఆ లేఖలో ఉన్న వివరాల ఆధారంగా సిట్ దర్యాప్తు చేయలేదని, మాజీ మంత్రి నాగేంద్రను కాపాడేలా విచారణ కొనసాగిందంటూ యత్నాళ్, లింబావళి వేసుకున్న అర్జీ విచారణను పూర్తి చేసి న్యాయస్థానం ఈ ఆదేశాలు ఇచ్చింది.

నకిలీ తాళాలతో దొంగతనాల పర్వం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నకిలీ తాళాలతో ఇళ్లలో 120కి పైగా దొంగతనాలకు పాల్పడిన నిందితులు ఉత్తరహళ్లి నివాసి ప్రకాశ్(48), పరప్పన అగ్రహార నివాసి రాజీవ్‌గాంధీ (38)లను మడివాళ పోలీసులు అరెస్టు చేశారని నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్‌సింగ్ తెలిపారు. మంగళవారం ఇక్కడ నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితులు నుంచి రూ. 75 లక్షలు విలువైన 779 గ్రాముల బంగారు నగలు, వంద గ్రాముల వెండి వస్తువులు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 138 నకిలీ తాళాలను స్వాధీనం చేసుకున్నారు. ఆహార పదార్థాలు, ఇతర వస్తువుల డెలివరీ బాయ్‌ల తరహాలో పగలు ద్విచక్రవాహనాలపై వివిధ ప్రాంతాల్లో సంచరించి తాళాలను వేసి ఉన్న ఇళ్లను గుర్తించి రాత్రివేళల్లో ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. మైకో లేఅవుట్, బొమ్మనహళ్లి, ఎస్ఆర్ లేఅవుట్, కోరమంగల, తిలక్‌నగర, హుళిమావు, మహదేవపుర, బండేపాళ్య, హెచ్.ఎస్.ఆర్. లేఅవుట్, సుబ్రమణ్యపుర, ఆర్.ఆర్.నగర, బేగూరు, మడివాళ, సుద్దగుంటపాళ్య తదితర ప్రాంతాల్లో తెల్లవారు జామున మూడు గంటల నుంచి నాలుగు గంటలలోపు దొంగతనాలకు పాల్పడినట్లు వివరించారు.

రాజ్యాంగంపై సంఘ్‌పరివార్ వ్యాఖ్యానాలు తగవు

హొసపేటె, న్యూస్‌టుడే: రాజ్యాంగ పీఠికలో పొందుపరిచిన లౌకిక, సమానత్వం అనే పదాలను తొలగించడం మంచిదని నాగ్పూర్‌కు చెందిన సంఘ్‌పరివార్ నాయకుడు, రచయిత దత్తాత్రేయ హొసబాళె ఆరెంజ్ అనే పుస్తకంలో రాయడం అనుచితమని అఖిల భారత న్యాయవాదుల సమాఖ్య హొసపేటె ముఖ్యులు, న్యాయవాదులు ఎ.కరుణానిధి, బిసాటి మహేశ్ తీవ్రంగా ఖండించారు. మంగళవారం ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. భారత ఉపరాష్ట్రపతి కూడా దత్తాత్రేయ హొసబాళె రచనను సమర్థించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలో భాజపా అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాజ్యాంగ, పీఠికపై లేనిపోని వ్యాఖ్యానాలు చేయడం, వివాదాలు సృష్టిస్తోందని విచారం వ్యక్తం చేశారు. ఇతర దేశాలతో పోలిస్తే, మన రాజ్యాంగం, అందులోని పీఠికను అత్యంత అర్థపూర్ణంగా పొందుపరిచారు. భారతీయులెవరూ వాటిపై ఎలాంటి వ్యాఖ్యానాలు చేయరాదు, విమర్శించరాదని తేల్చిచెప్పారు. రచయిత దత్తాత్రేయ ఏకంగా రాజ్యాంగ పీఠికపై వివాదం చేస్తున్నా కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. 1986లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మన రాజ్యాంగం పీఠికలో సెక్యులర్, సమానత్వం అనే రెండు పదాలను చేర్చింది, అందుకోసమే ఆ పదాలను తొలగించాలని సంఘ్ పరివార్‌వారు కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తున్నారని దుయ్యబట్టారు. రాజ్యాంగం, దాని పీఠికపై లేనిపోని విమర్శలు చేస్తే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన చేపడతామని హెచ్చరించారు. న్యాయవాదులు కల్యాణయ్య, మరియప్ప, బసవరాజ్, వెంకటేశులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న న్యాయవాదుల సమాఖ్య అధ్యక్షుడు కరుణానిధి

హొసదుర్గం తాగునీటి పథకానికి ఆటంకాలు కల్పించొద్దు

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: భద్రా డ్యాం కుడి కాలువ నుంచి చిక్కమగళూరు జిల్లాలోని తరికెర, అజ్జంపుర, జిల్లాకు చెందిన హొసదుర్గం తాలూకాలోని ఐదువందలకు పైగా గ్రామాలకు తాగునీరు అందించడానికి చేపట్టిన పథకాన్ని పొరుగున ఉన్న దావణగెర జిల్లా రైతులు, కొంత మంది రాజకీయ నాయకులు అడ్డుకోవడంపై చిత్రదుర్గం ఎంపీ, మాజీ ఉపముఖ్య మంత్రి గోవిందకారజోళ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలకు తాగునీరు అందించడానికి సరిహద్దులను నిర్మించలేమన్నారు. తినే అన్నానికి, తాగే నీటిని అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. రూ.800 కోట్లతో చేపట్టిన ఈ పథకం పనులను పూర్తి చేసుకొని ట్రయల్ రన్‌కు చేరువైందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ పథకాన్ని నిలుపదల చేయడం సమంజసం కాదన్నారు. దావణగెర జిల్లా ప్రజలు అర్థం చేసుకొని తాగునీటి పథకానికి ఆటంకం కలుగజేయవద్దని విజ్ఞప్తి చేశారు. విధానపరిషత్ సభ్యుడు నవీన్, మాజీ ఎమ్మెల్యే ఎస్.కె. బసవరాజన్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఎంపీ గోవిందకారజోళ, ఎమ్మెల్సీ నవీన్, మాజీ ఎమ్మెల్యే బసవరాజన్

విక్టోరియాలో 'నిప్పు'రవ్వ

కాలిన గాయాల విభాగంలో కలకలం

కాలిన గాయాల చికిత్స కేంద్రంలో లేచిన మంటలు

బెంగళూరు (హొయసలనగర), న్యూస్‌టుడే : నగరంలోని విక్టోరియా ఆసుపత్రి ఆవరణలోని బర్నింగ్ చికిత్స కేంద్రంలో మంగళవారం తెల్లవారు జామున మూడు గంటలకు అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్తు షాక్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. అగ్నిమాపక దళం ఆసుపత్రికి వచ్చి మంటలను ఆర్పింది. ఆకేంద్రంలో చికిత్స పొందుతున్న 26 మంది రోగులను హెచ్. బ్లాక్‌కు తరలించారు. విక్టోరియా ఆసుపత్రి బర్నింగ్ సెంటర్ సెమినార్ హాల్లో స్విచ్‌బోర్డు వద్ద మంటలు లేశాయి. మంటలు గమనించిన సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వార్డులో 14 మంది పురుషులు, ఐదుగురు మహిళల, ఏడుగురు బాలలు, ఐసీయూలో ఐదుగురు చికిత్స పొందుతున్నారు. పరిస్థితులు అదుపులో ఉన్నాయని ఆసుపత్రి డైరెక్టర్ రమేష్ కృష్ణ తెలిపారు.

సిగంధూరు తీగల వంతెనతో పర్యాటక రంగ అభివృద్ధి

వంతెనపై అధ్యక్షుడు బి.వై.విజయేంద్ర, ఎంపీ బి.వై. రాఘవేంద్ర, మాజీ మంత్రి అరగజ్ఞానేంద్ర తదితరులు

చెళ్లకెర(చిత్రదుర్గం),న్యూస్‌టుడే: శివమొగ్గ జిల్లా సాగర్ తాలూకా అంబరగొడ్లు, కలసవళ్లి గ్రామాల మధ్య శరావతి నది పోటు జలాల్లో రూ.425 కోట్ల వ్యయంతో 2.25 కి.మీ. పొడవు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన తీగల వంతెన మలెనాడు జిల్లాల్లో పర్యాటక రంగం అభివృద్ధికి సహకరిస్తుందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర పేర్కొన్నారు. మంగళవారం శివమొగ్గ లోక్‌సభ సభ్యుడు బి.వై. రాఘవేంద్ర, మాజీ మంత్రి అరగ జ్ఞానేంద్ర, ఇతర భాజపా నేతలు, కార్యకర్తలతో నూతన తీగల వంతెనపై పర్యటించారు. ఈ ప్రాంతంలో ప్రముఖ తీర్థ క్షేత్రమైన సిగంధూరు చౌడేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే వేలాది మంది భక్తులకు వంతెన వరంగా మారిందన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా రాత్రింబవళ్లు ఇక్కడ గ్రామాల ప్రజలు సంచరించవచ్చన్నారు.

వైద్యుల సేవలు అమూల్యమైనవి

సింధనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారులను సత్కరిస్తున్న పారా మెడికల్ విద్యార్థులు

సింధనూరు, న్యూస్‌టుడే: వైద్యులు ప్రత్యక్ష దైవాలు..ఇతరుల ప్రాణాలు రక్షించడానికి తమ జీవితాలనే అంకితం చేసే వైద్యులకు ఈ సమాజంలో అత్యుత్తమ స్థానం ఉందని సన్‌రైజ్ పారా మెడికల్ కళాశాల విద్యార్థులు కొనియాడారు. మహమ్మారి కొవిడ్ సమయంలో వైద్యుల వెలకట్టలేని సేవలను నెమరువేసుకున్నారు. మంగళవారం విద్యార్థులంతా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ముఖ్య వైద్యాధికారి నాగరాజ్ కాట్వా, తాలూకా వైద్యాధికారి అయ్యనగౌడ, ఆసుపత్రిలోని వివిధ విభాగాల వైద్యులందరినీ సత్కరించారు. వారికి మిఠాయిలు అందించారు. అనంతరం ప్రభుత్వ ఆయుష్ వైద్యాలయం, ఇతర ఆసుపత్రులకు వెళ్లి వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని పుష్ప గుచ్ఛాలు అందించి వైద్యులకు అభినందనలు తెలిపారు. కళాశాల అధ్యక్షుడు ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

చక్కగా చదువుకోమంటే.. విద్యార్థి బలవన్మరణం

శివమొగ్గ, న్యూస్‌టుడే : తక్కువ మార్కులు వస్తున్నాయని, ఇతర వ్యాపకాలు విడిచిపెట్టి శ్రద్ధగా చదువుకోవాలని తల్లిదండ్రులు హితవు చెప్పడం ఆ బాలుడికి నచ్చలేదు. స్వేచ్ఛగా మననివ్వడం లేదంటూ నిఖిల్ (14) అనే బాలుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సాగర తాలూకా ఆవినహళ్లి హోబళి తుంబె గ్రామానికి చెందిన నిఖిల్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థి. ఎనిమిదిలో తక్కువ మార్కులు రావడంతో శ్రద్ధగా చదువుకోవాలని హితవు చెప్పడంతోనే బలవన్మరణానికి పాల్పడ్డాడని సాగర గ్రామీణ ఠాణా పోలీసులు గుర్తించారు.

అమ్మభాషను మరువరాదు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: తెలుగువారి గతవైభవాన్ని నేటి తరానికి అందించే ప్రయత్నం జరగాలని పూర్వ ఉపసభాపతి అవనిగడ్డ శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారని రాష్ట్రేతర తెలుగు సమాఖ్య కార్యాధ్యక్షుడు రాఘవస్మారక సంఘం అధ్యక్షుడు కోటేశ్వరరావు తెలిపారు. జూన్ చివరిలో రెండురోజుల పాటు కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్‌లో నిర్వహించిన రాష్ట్రేతర తెలుగు సమాఖ్య పదోవార్షిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడరన్నారు. పిల్లలకు భాషను, సంస్కృతిని నేర్పాలని, స్వరాష్ట్రం కన్నా..ఇతర రాష్ట్రాల తెలుగువారి అభిమానం విలువైందన్నారు. పలురాష్ట్రాల తెలుగువారిని సంఘటితం చేస్తూ..తెలుగు భాషాభివృద్ధిలో పాలుపంచుకుంటున్న సంస్థ ప్రతినిధుల సేవలు శ్లాఘనీయమని కొనియాడరని తెలిపారు. బళ్లారి నగరం నుంచి రాతెస ప్రతినిధులు 26 మంది వెళ్లామన్నారు. కళాప్రదర్శన నిర్వహించామని తెలిపారు. కళాపోషకులు భీమనేని భాస్కర్‌నాయుడు, ప్రసాద్, కోటేశ్వరరావును సత్కరించారు. కళాకారులకు, ప్రతినిధులకు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. సమావేశానికి తెలుగు సంస్కృతి సమితి అధ్యక్షుడు గోపాలకృష్ణ, కార్యదర్శి ప్రభాకర్, విట్టాకృష్ణ, ఆంధ్రకళాసమితి శ్యాంసుందర్, పాలడగు శ్రీనివాసరావు, రాఘవ స్మారక సంఘం సహకార్యదర్శి మాడసాల రామాంజనేయులు, విట్టాకృష్ణ, రవిగుప్త, వెంకటేశులు, కాళీదాస్, డా.శ్రీనివాస్, విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు జి.ఆర్.వెంకటేశ్, డా.దేవన్న, న్యాయవాది యతిరాజు, శేషగిరిరావు, శేషరెడ్డి పాల్గొన్నారని తెలిపారు.

భీమనేని భాస్కర్‌నాయుడును సత్కరిస్తున్న పూర్వఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, గుమ్మడి గోపాలకృష్ణ

(c) eenadu

సమస్యలు పరిష్కరించాలని డీకే శివకుమార్‌కు వినతి

డీకే శివకుమార్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

మాన్వి, న్యూస్‌టుడే: రాయచూరు జిల్లాకు సంబంధించిన సమస్యలపై చర్చించేందుకు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉప ముఖ్యమంత్రి డి.కె.శివకుమార్‌తో కలిశారు. జిల్లా కాంగ్రెస్ నాయకుల బృందం బెంగళూరులో ఆయన కార్యాలయంలో కలిసి చర్చించారు. రాయచూరు లోక్‌సభ సభ్యుడు జి.కుమార్‌నాయక్, మాన్వి ఎమ్మెల్యే హంపయ్యనాయక్, మస్కి ఎమ్మెల్యే బసవనగౌడ తుర్వీహాళ్, ఎమ్మెల్సీ బసవనగౌడ బాదర్లి, మాజీ ఎమ్మెల్యే హులిగేరి, యువ నాయకుడు రవిబోసురాజు పాల్గొన్నారు.

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

ఓ స్ఫూర్తి పాఠం .. వరి నాట్లు వేయించింది

వరినాట్లు వేస్తున్న విద్యార్థులు

కంప్లి, న్యూస్‌టుడే: తాలూకాలోని ఇటిగి ప్రభుత్వ పాఠశాల ఏడో తరగతి విద్యార్థులు మంగళవారం పాఠశాల సమీపంలోని ఓ రైతు పొలంలో వరినాట్లు వేశారు. ప్రధానోపాధ్యాయుడు చంద్రయ్య సొప్పిమఠ మాట్లాడుతూ ఏడో తరగతి కన్నడ పాఠ్య పుస్తకంలో వి. గాయత్రి రాసిన ఓ పాఠం స్ఫూర్తితో విద్యార్థులు వరినాటుకు సన్నద్ధమయ్యారని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరాటేలో సత్తా చాటిన మౌనిక

కె.హెచ్.మౌనిక

బళ్లారి, న్యూస్‌టుడే: గోజి రియో కరాటే కోన్ఫర్ సంస్థ ఆధ్వర్యంలో హుబ్బళ్లి తాలూకా గుండి గ్రామం బసవేశ్వర భవనంలో జరిగిన రెండో రాష్ట్ర స్థాయి పోటీల్లో కె.హెచ్. మౌనిక విజేతగా నిలిచింది. బళ్లారి నగరం ప్రభుత్వ ఆదర్శ విద్యాలయంలో కె.హెచ్. మౌనిక 6వ తరగతి చదువుతోంది. ఈ సందర్భంగా ఆదర్శ పాఠశాల ముఖ్య ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.

జాతీయ కరాటే పోటీలకు ఎంపికైన జయశ్రీ

కె.జయశ్రీ

బళ్లారి: బెంగళూరు ట్రెడిషనల్ శోటోకాన్ కరాటే అకాడమీ, ది గ్లోబల్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన కరాటే పోటీల్లో పాల్గొన్న కె.జయశ్రీ విజేతగా నిలిచి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. నగరానికి చెందిన కె.జయశ్రీ ఆదర్శ విద్యాలయంలో 6వ తరగతి చదువుతోంది.

ఔషధ మొక్కల ఉద్యానవనం.. పరిశోధనలకు ఊతం

సంరక్షణకు నగరపాలికె శ్రీకారం

బళ్లారి, న్యూస్‌టుడే: అంతరించిపోతున్న ఔషధ మొక్కలను సంరక్షించే ఉద్దేశంతో పరిశోధన విద్యార్థులకు ఉపయోగపడే విధంగా బళ్లారి నగర పాలికె ఔషధ మొక్కల ఉద్యానవనం పెంచింది. నిత్యం ఉదయం నడకకు వెళ్లే వారికి ఔషధ మొక్కల నుంచి వచ్చే వాసనతో ఆరోగ్యకర జీవనం సాగించడానికి ఉపయుక్తంగా మారిందని ఉద్యానవన అధికారులు పేర్కొంటున్నారు.

రూ.10 లక్షలతో నిర్మాణం

బళ్లారి నగర పాలికె పరిధి కోటె ప్రదేశంలోని ప్రాదేశిక తపాలా శాఖ కార్యాలయ ఆవరణలో 2017లో నగర పాలికె 14వ ఆర్థిక ప్రణాళిక కమిషన్ నుంచి రూ.10 లక్షల వ్యయంతో ఔషధ ఉద్యానవనం ఏర్పాటు చేసింది. ఈ ఉద్యానవనంలో సహజ ఔషధ మూలికలు అనేక ఆయుర్వేద, సంప్రదాయ వైద్య వ్యవస్థలో ఉపయోగించే ఔషధ మొక్కలు పెంచారు. ఆయుర్వేద పరిశోధన విద్యార్థులకు ఉపయోగకరంగా మారింది. ఔషధ మొక్కలు అందంగా ఉన్నాయి. నిత్యం ఉదయం, సాయంత్రం నడకకు వచ్చిన నగర వాసులు ఔషధ మొక్కల నుంచి వాసనతో ఆరోగ్యకర జీవనం సాగించడమే కాకుండా విశ్రాంతి తీసుకోవడానికి చుట్టూ బల్లలు ఏర్పాటు చేయడం మరింత ఉపయోగకరంగా మారింది. ఔషధ మొక్కలు ఏ ఏ వ్యాధులకు ఉపయోగపడతాయో అనే వివరాలను గోడలపై రాయడం విశేషం.

మొక్కల ఉపయోగాలను గోడలపై రాసిన దృశ్యం

ఉద్యానవనంలో 48 రకాల మొక్కలు

ఔషధ ఉద్యానవనంలో మొత్తం 48 రకాల ఔషధ మొక్కలను పెంచారు. మధుమేహం, పురుగువ్యాధి, చర్మవాదులు, రక్తపోటు నియంత్రణ, గర్భధారణ, మూత్రసంబంధ సమస్యలు, క్యాన్సర్, దగ్గు, జుట్టు రాలిపోవడం నివారించడం, జ్వరం విరేచనాలు, నులిపురుగులు నివారణ, శ్వాసకోశ సమస్యలు, అజీర్ణం, విరేచనాలు, మలబద్ధకం, ఆకలి పుట్టించడం, కంటి చూపు పెంచడం, కాలేయ వ్యాధులు, కడుపు నొప్పి, వాపులను తగ్గించడం, గుండె జబ్బులు, నెలసరి సమస్యలు, తదితర వ్యాధులు నివారించడానికి 48పైగా ఔషధ మొక్కలను పెంచారు.

విశ్రాంతి కోసం నిర్మించిన షెడ్డు

పరిజ్ఞానం పెంచుకోవాలి

దేశంలో వేల సంవత్సరాల నుంచి ఆయుర్వేద చికిత్స సంప్రదాయంగా వస్తోంది. ఆయుర్వేద వైద్యంలో ఔషధ మొక్కలు కీలకంగా పనిచేస్తాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని బళ్లారి నగర పాలికె ప్రత్యేకంగా ఔషధ మొక్కలకు ప్రత్యేక ఉద్యానవనం ఏర్పాటు చేయడం నగర వాసులతో పాటు పరిశోధన విద్యార్థులకు అనుకూలంగా మారింది. బళ్లారి నగరంలో ఇలాంటి ఉద్యానవనాలు పెంచితే అనుకూలంగా ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.

ఔషధ మొక్కల ఉద్యానవన ముఖ ద్వారం

పాఠశాలలో వైద్యుల దినోత్సవం

వైద్యులను సన్మానించిన నిర్వాహకులు

కంప్లి, న్యూస్‌టుడే: స్థానిక సణాపుర మార్గంలోని రెయిన్‌బో గ్లోబల్ పాఠశాలలో మంగళవారం వైద్యుల దినోత్సవం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు మల్లేశ్వరి మాట్లాడుతూ డాక్టర్ బి.సి.రాయ్ జులై 1న జన్మించారు. యాదృచ్ఛికంగా ఆయన అదే రోజు మరణించారు. ఆయన దేశానికి అందించిన సేవలను గుర్తించి 1992లో కేంద్రంలోని పి.వి.నరసింహారావు సర్కారు ఆయన జన్మదినాన్ని వైద్యుల దినోత్సవంగా ఆచరించాలని నిర్ణయించిందన్నారు. అనంతరం ప్రతిభా దినోత్సవాన్ని సైతం నిర్వహించి వైద్యులు, విలేకరులను సత్కరించారు. కార్యక్రమంలో విద్యా సంస్థ అధ్యక్షుడు షాఫియాక్, కార్యదర్శి చాంద్ బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభావంత క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

హనుమసాగర్‌లో పెన్‌కాక్ సిలత్ రాష్ట్ర పోటీలు ప్రారంభించి మాట్లాడుతున్న రాజశేఖర్ హిట్నాళ

గంగావతి,న్యూస్‌టుడే: కొప్పళ జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహిస్తామని లోక్‌సభ సభ్యుడు రాజశేఖర్ హిట్నాళ భరోసా ఇచ్చారు. కొప్పళ జిల్లా కుష్టగి తాలూకా హనుమసాగర్‌లో పెన్‌కాక్ సిలత్ పోరాట క్రీడ రాష్ట్రస్థాయి పోటీలను ఆయన మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనేలా అవకాశాలు కల్పిస్తామన్నారు, ప్రస్తుతం జిల్లాలో ఆ స్థాయి వసతులు లేకపోవడంతో విచారం వ్యక్తంచేశారు. ఆత్మరక్షణ పోరాట కళ సిలత్‌కు ఆసియా, ఒలింపిక్ పోటీల్లో అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం దీన్ని గుర్తించే ప్రయత్నాలు చేస్తామన్నారు. పెన్‌కాక్ సిలత్ జాతీయ సాంకేతిక సంచాలకుడు అబ్దుల్ రజాక్, ప్రముఖులు దొడ్డబసవనగౌడ బయ్యాపుర, విశ్వనాథ్ నాగూరు, ప్రశాంత్ గడిద్ పాల్గొన్నారు.

నగరాభివృద్ధి ప్రాధికార అధ్యక్షుడిగా బాబూగౌడ బాదర్లి

వై.నరేంద్రనాథ్

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు నగరాభివృద్ధి ప్రాధికార నూతన అధ్యక్షుడిగా ఎమ్మెల్యే సోదరుని తనయుడు బాబూగౌడ బాదర్లి నియమితులయ్యారు. ఈ మేరకు నగరాభివృద్ధి శాఖ మంగళవారం ఆదేశ పత్రం పంపింది. తెలుగు ప్రముఖుడు వై.నరేంద్రనాథ్‌ ఐదులో నామినేట్ సభ్యుని పదవి లభించింది. వ్యాపారంతో ప్రాధికార పాలక మండలి ఉన్నారు. ఎమ్మెల్యే బాదర్లి సీఎం స్థాయిలో పట్టుబట్టి తన వర్గాన్ని పాలకమండలి సభ్యులుగా నియమించుకున్నారు. తెలుగువారికి ఐదులో చోటు దక్కడంతో క్యాంపుల్లో ఆనందం వ్యక్తమైంది. సభ్యుడు నరేంద్రనాథ్ తెలుగు పెద్దల నుంచి అభినందనలు అందుకుంటున్నారు. బాబూగౌడ అధ్యక్షుడిగా మొత్తం నలుగురిని ప్రభుత్వం నామినేట్ సభ్యుల్ని నియమించింది. వై.నరేంద్రనాథ్, చంద్రశేఖర్‌రెడ్డి, న్యాయవాది ఖాజీ మల్లిక్, మమత మౌలప్ప నూతన సభ్యులయ్యారు. బెంగళూరులో ఉన్న ఎమ్మెల్యే సింధనూరు రాగానే నగరాభివృద్ధి ప్రాధికార నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం చేస్తుంది.

బాబూగౌడ బాదర్లి

నగరసభ కమిషనర్‌గా గంగాధర

నూతన కమిషనర్‌కు స్వాగతం పలుకుతున్న ఉద్యోగుల సంఘం పదాధికారులు, ఉద్యోగులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: సిరుగుప్ప నగర సభ నూతన కమిషనర్‌గా గంగాధర బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం సాయంత్రం నగరసభ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పరిధిలో పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, కార్యాలయంలో వివిధ పనులపై వచ్చే ప్రజలకు సకాలంలో పనులు పూర్తయ్యేలా, స్థానిక అధికారులు, ఉద్యోగులతో కలిసి సేవలు అందిస్తానని పేర్కొన్నారు. కార్యాలయానికి వచ్చిన ఆయనకు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు టి.హుచ్చీరప్ప, ప్రధాన కార్యదర్శి డా.చంద్రకాంత్, రాష్ట్ర పరిషత్ సభ్యుడు హనుమంతప్ప, ఉపాధ్యక్షురాలు అనిత, కార్యాలయ అధికారులు అమరేశప్ప, రాజాభక్షి, వెంకోబ స్వాగతం పలికారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

మొక్కనాటి నీరు పోస్తున్న న్యాయమూర్తులు

మాన్వి, న్యూస్‌టుడే : మన చుట్టూ ఉన్న పరిసరాలు, పర్యావరణాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిఫ్ కోర్టు సివిల్ న్యాయమూర్తి శివరాజ్ వి సిద్ధేశ్వర పేర్కొన్నారు. తాలూకా న్యాయ సేవా సమితి, అటవీశాఖ, న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో జూనియర్ న్యాయమూర్తి ఆనంద్ కొణ్ణూరు, వలయ అటవీ శాఖాధికారి సురేష్ అలమేలు, ఏపీపీ అర్చనా యాదవ్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రవికుమార్ పాటిల్, ఉపాధ్యక్షుడు మనోహర్ విశ్వకర్మ, కార్యదర్శి చెన్నబసవనాయక్, సీనియర్ న్యాయవాదులు గుమ్మబసవరాజ్, అమరేశప్ప, కొరవయ్యనాయక్, మల్లేశ్ మాచనూరు, దత్తాత్రేయ, అటవీశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యులను బంధించండి

ధ్వంసమైన కనకదాస విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు

కారటగి, న్యూస్‌టుడే: తాలూకాలోని బేవినాళ గ్రామంలో కనకదాస విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి బంధించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండు చేశారు. బ్లాక్ కాంగ్రెస్ నేతృత్వంలో నాయకులు మంగళవారం బేవినాళ గ్రామంలోని విగ్రహం వద్దకు వెళ్లి పరిశీలించి కురుబ సముదాయ ప్రజలతో మాట్లాడారు. గ్రామాల్లో శాంతికి భంగం కలిగించే ఇలాంటి ఘటనలు జరగడం ఖండనీయం. గత నెల 24న అర్ధరాత్రి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. పోలీసు అధికారులు వెంటనే నిందితులను బంధించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు శరణేగౌడ మాలిపాటిల్ బూదగుంప, రెడ్డి శ్రీనివాస్, శివారెడ్డి నాయక్, శశిధర గౌడ, బసవరాజ నీరగంటి, చెన్నబసవ సుంకద పాల్గొన్నారు.

అన్నభాగ్య బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

కొప్పళలో ఐదు గ్యారంటీల అమలును సమీక్షిస్తున్న రెడ్డి శ్రీనివాస్

గంగావతి,న్యూస్‌టుడే: అన్నభాగ్య బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలని ఐదు గ్యారంటీల సమితి జిల్లాధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ సూచించారు. ఆయన మంగళవారం ఈ పథకాల అమలును సమీక్షించారు. కొందరు చవక ధరల డిపోలవారు అవకతవకలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రమాణంలో బియ్యం పంపిణీ చేయకుంటే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ పంపిణీ సమయాన్ని పొడిగించాలన్నారు. ఆహార పదార్థాల నాణ్యతను సైతం పరిశీలించాలన్నారు. విద్యుత్తు బిల్లుల వసూళ్ల సమయంలో జెస్కాం సిబ్బంది వినియోగదారులతో మర్యాదగా మసలుకోవాలన్నారు. గృహజ్యోతి దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ఐదు గ్యారంటీల అమలులో ఫిర్యాదులు అందితే అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. జడ్పీ సీఈవో వర్ణిత్ నేగి, ఉపాధ్యక్షుడు ఎస్‌బీ ఖాద్రి, సభ్యులు మంజునాథ్ గొండబాళ, అమరేశప్ప పాల్గొన్నారు.

విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలి

కంప్లిలో జాతాలో పాల్గొన్న పోలీసు అధికారులు, విద్యార్థులు

www.JANAKULA.IN

కంప్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు ఇప్పటినుంచే దురలవాట్లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించి జీవితాన్ని ఉజ్వలంగా తీర్చి దిద్దుకోవాలని కంప్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వాసు కుమార్ సూచించారు. స్థానిక షామియాచంద్ ప్రభుత్వ పీయూ కళాశాలలో మంగళవారం మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవ సందర్భంగా సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనంతరం విద్యార్థులు పట్టణంలో జాగృతి జాతా నిర్వహించి మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సబ్ ఇన్‌స్పెక్టర్ అవినాశ్, ఇతర అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్మికుల దేశవ్యాప్త సమ్మెకు మద్దతివ్వాలి

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కాంబ్లీ, తదితరులు

మాన్వి, న్యూస్‌టుడే : కార్మిక, రైతు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 9న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు మద్దతివ్వాలని వివిధ కార్మిక సంఘాల సంచాలకులు కోరారు. మంగళవారం పత్రికా భవనంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలన్నారు. 22 ప్రధాన అంశాలను ప్రస్తావిస్తూ సమ్మెకు పిలుపు ఇచ్చినట్లు వివరించారు. పోరాట సమితి సంచాలకుడు డీహెచ్ కాంబ్లీ, సంచాలకులు సంగయ్యస్వామి, సిద్ధరామయ్యస్వామి, చెన్నమ్మ, లలితా, రాజేశ్వరి, అబ్రహం, సరస్వతి, ఈరమ్మ పాల్గొన్నారు.

పరిసరాలను కాపాడదాం

మొక్కకు నీరు పోసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అధ్యక్షురాలు రేణుకమ్మ, ఇతర ప్రతినిధులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: పరిసరాలను మనం కాపాడితే అవి మనల్ని కాపాడతాయని నగరసభ అధ్యక్షురాలు రేణుకమ్మ పేర్కొన్నారు. పట్టణంలోని వివేకానంద వసతి పాఠశాలలో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి బాలలు పరిసర సంరక్షణ గురించి అవగాహన పెంచుకుని మొక్కలు నాటాలన్నారు. ధర్మస్థల గ్రామీణ అభివృద్ధి తాలూకా యోజన అధికారి సధీర్ హంగళూరు, కృషి అధికారి విరేశ్, ఇతర సభ్యులు, జనజాగృతి వేదిక మాజీ అధ్యక్షుడు కోటిరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివయోగి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చరిత్రలో నిలిచిపోయేలా కన్నడ సాహిత్య సమ్మేళనం

నిర్వహణకు బాధ్యమంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ ఆదేశం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారిలో జరగనున్న 88వ అఖిల భారత కన్నడ సాహిత్య సమ్మేళనం చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్వహించాలని గృహనిర్మాణ, వక్ఫ్, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా బాధ్య మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ అధికారులు, సాహిత్య పరిషత్ అధ్యక్షులకు తెలియజేశారు. మంగళవారం బెంగళూరు కన్నడ సాహిత్య పరిషత్ కార్యాలయంలో మంత్రి అధ్యక్షతన కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు మహేశ్ జోషి, జిల్లా పాలనాధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా, ఎస్పీ శోభారాణి తదితరులతో ఏర్పాటు చేసి సమావేశంలో మంత్రి మాట్లాడారు. అఖిల భారత కన్నడ సాహిత్య సమ్మేళనం కన్నడిగులకు పెద్ద పండగ, ఇది చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్వహించడానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందించాలని మంత్రి కోరారు. కన్నడ సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డా. మహేష్ జోషి మాట్లాడుతూ అఖండ బళ్లారి జిల్లాలో ఐదు అఖిల భారత కన్నడ సాహిత్య సమ్మేళనాలు జరిగాయి. స్వాతంత్ర్యం తర్వాత 88వ సమ్మేళనం 6వ సమ్మేళనమని గుర్తుచేశారు. 68 సంవత్సరాల తర్వాత 88వ అఖిల భారత కన్నడ సాహిత్య సమ్మేళనం బళ్లారిలో జరుగుతున్నట్లు వివరించారు. ఈ సమ్మేళనం అధ్యక్షురాలిగా బుకర్ పురస్కార గ్రహీత ద్వారా ప్రపంచ గుర్తింపు పొందిన బాను ముస్తాక్‌ను బళ్లారి నగరంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఎంపిక చేసినట్లు మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి కసాప సభ్యులను అభినందించారు. జిల్లా పాలనాధికారి ప్రశాంత్ కుమార్ మిశ్రా మాట్లాడుతూ 88వ అఖిల భారత కన్నడ సాహిత్య సమ్మేళనం బళ్లారిలో జరగడం గర్వకారణం, జిల్లా యంత్రాంగం పూర్తిగా సహకరించి విజయవంతం చేస్తామన్నారు. అనంతరం మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్‌కు జీవితకాల సభ్యత్వ గుర్తింపు కార్డును అందజేశారు. సాహిత్య పరిషత్ గౌరవ కార్యదర్శి బి.ఎం.పటేల్ పాండు, సభ్యులు శ్రీధరమూర్తి, జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారీస్ సుమైర్, ఎస్పీ డా.శోభారాణి పాల్గొన్నారు.

మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్‌తో సాహిత్య పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డా.మహేశ్ జోషి, డీసీ ప్రశాంత్‌కుమార్ మిశ్రా, ఎస్పీ డా.వి.జె.శోభారాణి తదితరులు

చిరస్మరణీయుడు డాక్టర్ బీసీ రాయ్

మాన్వి, న్యూస్‌టుడే : పేదల పాలిక ఆరాధ్యదైవం డాక్టర్ బీసీ రాయ్ అని పలువురు వైద్యులు కొనియాడారు. స్థానిక ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ శరణప్ప బల్లటగి మాట్లాడుతూ మహాత్మగాంధీని ఆదర్శంగా తీసుకుని బీసీ రాయ్ పేదల ఉన్నతికి శ్రమించారన్నారు.

చెరువు ఆక్రమణను అడ్డుకోండి

చెరువు రహదారి ఆక్రమణల తొలగింపుపై అధికారులతో చర్చిస్తున్న రైతులు

గంగావతి,న్యూస్‌టుడే: సంగాపుర లక్ష్మీనారాయణ చెరువు ఆక్రమణలు తొలగించాలని రైతులు కోరారు. వారు మంగళవారం నీటి పారుదలశాఖ అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. సుమారు 750 మీటర్ల పొడవైన ఈ రహదారిని గతంలో నీటి పారుదల శాఖ ఏర్పాటు చేసిందన్నారు. కొందరు రహదారిని ఆక్రమించి పంటలు వేశారన్నారు. గతంలో లారీలు తిరిగే ఈ రహదారిలో ప్రస్తుతం ద్విచక్రవాహనాలు సైతం సంచరించడం లేదన్నారు. వెంటనే ఆక్రమణలు తొలగించి రహదారిని నిర్మించి ఇవ్వాలని ఏఈఈ అమరేశ్‌ను కోరారు. రైతులు కమర్‌పాషా, సుబ్బారావ్ గూగిబండ, సుందర్‌రాజు, రాజు పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామి ఆలయ కమిటీ ఎన్నిక

వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ నూతన పదాధికారులు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ కమిటీకి నూతన పదాధికారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. మంగళవారం మంత్రాలయ శ్రీరాఘవేంద్ర స్వామి మఠం ఆధ్వర్యంలో నిర్వహించే ఆలయ కమిటీకి గౌరవ అధ్యక్షుడిగా హెచ్.జె.వెంకటేశ్ ఆచారి, అధ్యక్షుడిగా డా.జె.శ్రీనివాసమూర్తి, ఉపాధ్యక్షులుగా సంజయ్ ఆచారి, బలకుంది రాఘవేంద్ర ఆచారి, ప్రధాన కార్యదర్శిగా హెచ్.జె.మురళీధర, సహ కార్యదర్శిగా మాధవచార్య, కోశాధికారిగా ప్రాణేశ్‌రావ్, నిర్దేశకులుగా ప్రహ్లాదరావు, హనుమంతరావు, పవన్‌కుమార్ దేశాయి, నరసింహమూర్తి, ప్రకాశ్, పద్మనాభరావ్, నారాయణచారి, లక్ష్మీ జనర్దనరావుతో కూడిన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని నూతన అధ్యక్షుడు శ్రీనివాస మూర్తి తెలిపారు.

మిగిలిన ఆహార పదార్థాలు పశువులకు పెట్టొద్దు

సిరుగుప్ప, న్యూస్‌టుడే: ఇళ్లలో, వివిధ శుభ, ఇతర కార్యక్రమాల్లో మిగిలిపోయిన, నిల్వ ఉన్న అన్నం, ఇతర ఆహార పదార్థాలను గోవులు, పశువులకు పెడితే తిన్న పశువులు విషప్రభావానికి గురవుతాయని పశువైద్యుడు దేవేంద్రప్ప పేర్కొన్నారు. మంగళవారం సిరిగేరి గ్రామంలో పశు యజమాని రామయ్య ఇంట్లో మిగిలిపోయిన అన్నం గోవుకు పెట్టడంతో అది అనారోగ్యానికి గురై అపస్మారక స్థితికి చేరుకుంది. వెంటనే చుట్టుపక్కల వారు పశువైద్యుడు దేవేంద్రప్పకు సమాచారం అందించగా ఆయన వచ్చి గోవుకు చికిత్స అందించారు.

కంప్లిలో పత్రికా దినోత్సవం

కంప్లిలో కేకు కోసి పత్రికా దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న పురసభ అధ్యక్షుడు భట్ట ప్రసాద్

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి పాత బస్టాండు వద్ద దినపత్రికల ఏజెంట్లు, పేపర్ బాయ్‌లు మంగళవారం పత్రికా దినోత్సవం నిర్వహించారు. పురసభ అధ్యక్షుడు భట్ట ప్రసాద్ కేకు కోసి దినోత్సవాన్ని ప్రారంభించారు. దిన పత్రికలు పంపిణీ చేసే పలువురు యువకులు మాట్లాడుతూ రోజూ ఉదయం చలికి, వర్షానికి లెక్క చేయకుండా ఇంటింటికీ వెళ్లి దిన పత్రికలు పంపిణీ చేస్తున్నాం. అందరం ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన వారం. పత్రికలు పంపిణీ చేసేవారికి పురసభ నుంచి ద్విచక్ర వాహనం, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. పురసభ సభ్యుడు టి.వి.సుదర్శన రెడ్డి, ఏజెంట్లు ఆనంద రావు, ఎం.భరత్ కుమార్, సంతోష్, ఎం.లక్ష్మణ, ధనుంజయ, హనుమేశ్, శశిధర్ పాల్గొన్నారు.

బాల కార్మిక పద్ధతిని సంపూర్ణంగా నిర్మూలిద్దాం

కంప్లి, న్యూస్‌టుడే: అందరం కలిసి బాల కార్మిక పద్ధతిని సంపూర్ణంగా నిర్మూలిద్దామని కంప్లి తహసీల్దార్ మంజు నాయక్ పిలుపునిచ్చారు. కంప్లి తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం జరిగిన పిల్లల హక్కుల రక్షణ తాలూకా టాస్క్‌ఫోర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు సమన్వయంతో బాలల హక్కులను రక్షించాలన్నారు. అనంతరం అధికారుల బృందం పట్టణంలోని దుకాణాలు, హోటళ్లు, గ్యారేజీలు, ఇతర వ్యాపార సముదాయాల వద్దకు వెళ్లి బాలల హక్కుల రక్షణ కరపత్రాలు పంపిణీ చేశారు. ఒక చోట పని చేస్తున్న బాల కార్మికుడ్ని రక్షించి యజమానిపై కేసు నమోదు చేశారు. తాలూకా పంచాయతీ అధికారి ఆర్.కె.శ్రీకుమార్, పురసభ ముఖ్యాధికారి బి.మల్లికార్జున, అధికారులు శివశంకర తళవార్, మౌనేశ్, టి.ఎం.బసవరాజ్, రేవణ్ణ పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

1-07-2025 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1624.38	1584.15
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	33,916	11,854
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	2389	296
నీటి నిల్వ (టి.ఎం.సి)	74.486	6.782

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

పట్టణ స్వచ్ఛతకు సహకరించండి

నాగన్‌కల్ వద్ద చెరువు నీటిని పరిశీలిస్తున్న పురసభ ముఖ్యాధికారి

కారటగి, : కారటగి పట్టణ ప్రజలు స్వచ్ఛతకు సహకరించాలని పురసభ ముఖ్యాధికారి సాబణ్ణ ప్రజలను కోరారు. పట్టణంలోని 2, 3, 5, 6, 10, 11 వార్డుల్లో మంగళవారం ఆయన పర్యటించి ప్రజలతో మాట్లాడారు. ఇళ్లలో సేకరించిన చెత్తను వీధుల్లో, మురుగు కాలువల్లో వేయొద్దు. పురసభ ఇచ్చిన బుట్టల్లో వేసి ఇళ్ల ముందుకు వచ్చిన చెత్త సకరణ వాహనంలో వేయాలని సూచించారు. వివిధ వార్డుల్లో తాగునీటి సమస్యను ప్రజలు అధికారి దృష్టికి తేవడంతో ఆయన పట్టణానికి తాగునీరు అందించే నాగనకల్ చెరువు వద్దకు వెళ్లి పరిశీలించారు. చెరువు నీరు కలుషితమవకుండా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. తుంగభద్ర ప్రధాన కాలువ నుంచి చెరువలోకి నీరందించే వితరణ కాలువను పరిశీలించారు. పురసభ అధికారులు నాగరాజ తళవార్, మంజునాథ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

గిరిసీమల సిరి.. కుందదరి

● చినుకురాలే వేళ ఆ అందమే వేరు! ● పర్యాటక వైభవానికి పెట్టింది పేరు

పడమటి కనుమల్లో కొండపై ఉన్న కుందదరి.. గిరిధామంపై ఏనాడూ ఎండిపోని కొలనులు

మందిరంలో పూజలందుకుంటున్న జైన విగ్రహం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : పడమటి కనుమల పాదప్రాంతానికి చేరువలోని కుందదరి జైన పర్యాటక కేంద్రం దేశ, విదేశీ విహారులకు ఆటపట్టుగా మారుతోంది. శివమొగ్గ- ఉడుపి జిల్లాల సరిహద్దులోని ఈ గిరిసీమ చక్కని ప్రకృతి అందాలకు ఆటపట్టు. రాష్ట్రంలో జైనుల పవిత్ర కేంద్రంగా గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ అభివృద్ధికి శ్రీకారం చుట్టింది. జులై నుంచి ఆగస్టు వరకు ఈ కొండపై ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగనున్నాయి. ఇక్కడికి వచ్చే భక్తుల కోసం మౌలిక వసతులు కల్పించనున్నారు. పడమటి కనుమల్లో సముద్ర మట్టానికి 826 మీటర్ల ఎత్తులో కుందదరి విస్తరించింది. దట్టమైన కొండ పైభాగాన 17వ శతాబ్దానికి చెందిన 'కుందదరి జైన మందిరం' ఇక్కడ చూడొచ్చు. ఏడాదికి ఓసారి జైనులు కదలివచ్చి ఉత్సవాలు నిర్వహిస్తారు. శివమొగ్గ జిల్లా సరిహద్దుకు 25 కిలోమీటర్లు, ఉడుపికి 21 కిలోమీటర్ల దూరంలో- ప్రధాన రహదారిపై తిరుత్తణహళ్లి నుంచి 12 కిలోమీటర్లు ప్రయాణించి.. నడక, మెట్ల మార్గాల్లో గిరిధామాన్ని అధిరోహించాలి. కుందదరి దిగువ ప్రాంతం వరకు రవాణా సౌకర్యం కల్పించారు. అక్కడే వాహనాలు నిలిపి నడక సాగించాలి. కొండపై విశాలమైన తామర కొలను విస్తరించింది. అది ఏనాడూ ఎండిపోక పోవడం ప్రస్తావనార్హం. దాన్ని తిలకించేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతుంటారు. చరిత్రలో.. యుద్ధాలకు భయపడిన జైన మునులు కొండపైకి వచ్చి స్థిరనివాసం ఏర్పాటు చేసుకుని ప్రార్థనలు చేసుకునే వారని వారి చారిత్రక పుస్తకాలు చెబుతున్నాయి. ఓ కొండగుహలో వెలసిన జైనమందిరం ప్రసిద్ధి చెందింది. అక్కడికి వెళ్లిన భక్తులు కింద కూర్చొనే పూజలు చేయాలి. నిలబడేందుకు వీలు లేనంత తక్కువ ఎత్తులో మందిరాన్ని నిర్మించారు. పడమటి కనుమల పచ్చదనం మధ్య ఏర్పడిన ఆలయాన్ని తిలకించేందుకు పర్యాటకులు ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వం మౌలిక సౌకర్యాలపై దృష్టి సారించింది.

ఓ కొండ శిఖరంపై జైన మందిరం



మెట్లెక్కి.. కొండపైకి చేరుకునే వెసులుబాటు

చక్కగా చదువుకోమంటే.. విద్యార్థి బలవన్మరణం

శివమొగ్గ, న్యూస్‌టుడే : తక్కువ మార్కులు వస్తున్నాయని, ఇతర వ్యాపకాలు విడిచిపెట్టి శ్రద్ధగా చదువుకోవాలని తల్లిదండ్రులు హితవు చెప్పడం ఆ బాలుడికి నచ్చలేదు. స్వేచ్ఛగా మననివ్వడం లేదంటూ నిఖిల్ (14) అనే బాలుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సాగర తాలూకా ఆవినహళ్లి హోబళి తుంబె గ్రామానికి చెందిన నిఖిల్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థి. ఎనిమిదిలో తక్కువ మార్కులు రావడంతో శ్రద్ధగా చదువుకోవాలని హితవు చెప్పడంతోనే బలవన్మరణానికి పాల్పడ్డాడని సాగర గ్రామీణ ఠాణా పోలీసులు గుర్తించారు.

గుండెపోటుతో ప్రభుత్వ వైద్యుడు..మృతి

శివమొగ్గ, న్యూస్‌టుడే : భద్రావతి తాలూకా హొళెహొన్నూరుకు చెందిన వైద్యుడు సందీప్ (48) గుండెపోటుతో మరణించారు. ప్రభుత్వ సముదాయ ఆరోగ్య కేంద్రంలో గత ఎనిమిదేళ్లుగా ఆయన సేవలు అందిస్తున్నారు. మంగళవారం ఉదయం ఆరోగ్య కేంద్రానికి వెళ్లేందుకు సిద్ధమవుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఆసుపత్రికి తరలించేలోగా ఆయన మరణించారు.

వాల్మీకి మండలి కేసు సీబీఐకి అప్పగింత

నాగేంద్రకు మళ్లీ సంకటమే

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : వాల్మీకి అభివృద్ధి మండలిలో అక్రమాలకు సంబంధించి కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రత్యేక దర్యాప్తు దళంతో కేసు పక్కదారి పడుతోందని ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాళ్, మాజీ మంత్రి అరవింద లింబావళి ఉన్నత న్యాయస్థానంలో అర్జీ వేసుకున్నారు. కార్పొరేషన్‌లో నగదు పక్కదారి పట్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉన్నతాధికారి పి.చంద్రశేఖరన్ గత ఏడాది మే 26న 5 పుటల డెత్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నారు. ఆ లేఖలో ఉన్న వివరాల ఆధారంగా సిట్ దర్యాప్తు చేయలేదని, మాజీ మంత్రి నాగేంద్రను కాపాడేలా విచారణ కొనసాగిందంటూ యత్నాళ్, లింబావళి వేసుకున్న అర్జీ విచారణను పూర్తి చేసి న్యాయస్థానం ఈ ఆదేశాలు ఇచ్చింది.

విక్టోరియాలో 'నిప్పు'రవ్వ

కాలిన గాయాల విభాగంలో కలకలం

కాలిన గాయాల చికిత్స కేంద్రంలో లేచిన మంటలు

బెంగళూరు (హొయసలనగర), న్యూస్‌టుడే : నగరంలోని విక్టోరియా ఆసుపత్రి ఆవరణలోని బర్నింగ్ చికిత్స కేంద్రంలో మంగళవారం తెల్లవారు జామున మూడు గంటలకు అగ్నిప్రమాదం సంభవించింది. విద్యుత్తు షాక్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగినట్లు గుర్తించారు. అగ్నిమాపక దళం ఆసుపత్రికి వచ్చి మంటలను ఆర్పింది. ఆకేంద్రంలో చికిత్స పొందుతున్న 26 మంది రోగులను హెచ్.బ్లాక్‌కు తరలించారు. విక్టోరియా ఆసుపత్రి బర్నింగ్ సెంటర్ సెమినార్ హాల్లో స్విచ్‌బోర్డు వద్ద మంటలు లేశాయి. మంటలు గమనించిన సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వార్డులో 14 మంది పురుషులు, ఐదుగురు మహిళల, ఏడుగురు బాలలు, ఐసీయూలో ఐదుగురు చికిత్స పొందుతున్నారు. పరిస్థితులు అదుపులో ఉన్నాయని ఆసుపత్రి డైరెక్టర్ రమేష్ కృష్ణ తెలిపారు.

రోగులను మరో విభాగానికి తరలించి రక్షించి.. ఊపిరి పీల్చుకున్నారు

వాస్తవ వార్తల కోసమే పోరాటం

స్పష్టం చేసిన సిద్ధరామయ్య

కార్యక్రమ ప్రారంభ జ్యోతి వెలిగిస్తున్న సిద్ధరామయ్య

ప్రభుత్వం సమకూర్చిన బస్సు పాస్‌లను ప్రదర్శిస్తున్న విలేకరులు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : వాస్తవాంశాలతో కూడిన వార్తల కోసం వేచి చూసే యుగంలో ఉన్నామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. అబద్ధపు వార్తలు, తమకు అనుకూలంగా రాసుకునే వార్తల సంఖ్య ఎక్కువ కావడం దురదృష్టకరమని అన్నారు. ప్రచార మాధ్యమాలు తనతో పాటు, ఏ నేతనూ మెప్పించేలా వార్తలు ప్రసారం చేయకూడదని హితవు పలికారు. కర్ణాటక మాధ్యమ అకాడమీ, సమాచార శాఖ, వర్కింగ్ జర్నలిస్టుల సంఘం సంయుక్తంగా నిర్వహించిన పత్రికా దినోత్సవం-2025లో భాగంగా నిర్వహించిన చర్చాగోష్ఠిలో విలేకరులకు ఉచిత బస్సు పాస్, ఆరోగ్య సంజీవని పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఊహలతో కూడిన వార్తలు రాయడం, సొంతంగా విశ్లేషించడాన్ని మానుకోవాలని హితవు పలికారు. పత్రికలు, ఛానెళ్లు స్వతంత్రంగా, భయం లేకుండా వార్తలు రాయడాన్ని కొనసాగించాలని సూచించారు. తనకు వ్యతిరేకంగా పత్రికలు, ఛానెళ్లు తప్పుడు వార్తలు ముద్రించినా, ప్రసారం చేసినా తాను ఫోన్ చేసి ప్రశ్నించనని చెప్పారు. తన కారుపై కాకి కూర్చుంటే, దాన్నే వార్తగా రోజంతా చూపించడం సబబేనా అని ప్రశ్నించారు. ఆధునిక యుగంలో మూఢ నమ్మకాలను ప్రజల నుంచి దూరం చేయవలసిన బాధ్యత ప్రచార మాధ్యమాలపై ఉందన్నారు. స్వాతంత్ర్యానికి ముందు ప్రజలను జాగృతపరిచేలా పత్రికలు ఉండేవని గుర్తు చేశారు. రాజ్యాంగంలోని విలువలు కాపాడడంతో పాత్రికేయుల ధర్మమని చెప్పారు. ద్వేషాన్ని రెచ్చగొట్టేవారికి వ్యతిరేకంగా పని చేయాలని సూచించారు.

నకిలీ తాళాలతో దొంగతనాల పర్వం

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నకిలీ తాళాలతో ఇళ్లలో 120కి పైగా దొంగతనాలకు పాల్పడిన నిందితులు ఉత్తరహళ్లి నివాసి ప్రకాశ్(48), పరప్పన అగ్రహార నివాసి రాజీవ్‌గాంధీ (38)లను మడివాళ పోలీసులు అరెస్టు చేశారని నగర పోలీసు కమిషనర్ సీమంత్ కుమార్‌సింగ్ తెలిపారు. మంగళవారం ఇక్కడ నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిందితుల నుంచి రూ.75 లక్షలు విలువైన 779 గ్రాముల బంగారు నగలు, వంద గ్రాముల వెండి వస్తువులు, రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. 138 నకిలీ తాళాలను స్వాధీనం చేసుకున్నారు. ఆహార పదార్థాలు, ఇతర వస్తువుల డెలివరీ బాయ్‌ల తరహాలో పగలు ద్విచక్రవాహనాలపై వివిధ ప్రాంతాల్లో సంచరించి తాళాలను వేసి ఉన్న ఇళ్లను గుర్తించి రాత్రివేళల్లో ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. మైకో లేఅవుట్, బొమ్మనహళ్లి, ఎస్ఆర్ లేఅవుట్, కోరమంగల, తిలక్‌నగర, హుళిమావు, మహదేవపుర, బండేపాళ్య, హెచ్.ఎస్.ఆర్.లేఅవుట్, సుబ్రమణ్యపుర, ఆర్.ఆర్.నగర, బేగూరు, మడివాళ, సుద్దగుంటపాళ్య తదితర ప్రాంతాల్లో తెల్లవారు జామున మూడు గంటల నుంచి నాలుగు గంటలలోపు దొంగతనాలకు పాల్పడినట్లు వివరించారు.

అమ్మభాషను మరువరాదు

భీమనేని భాస్కర్‌నాయుడును సత్కరిస్తున్న పూర్వఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, గుమ్మడి గోపాలకృష్ణ

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: తెలుగువారి గతవైభవాన్ని నేటి తరానికి అందించే ప్రయత్నం జరగాలని పూర్వ ఉపసభాపతి అవనిగడ్డ శాసనసభ్యుడు మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారని రాష్ట్రేతర తెలుగు సమాఖ్య కార్యధ్యక్షుడు రాఘవస్మారక సంఘం అధ్యక్షుడు కోటేశ్వరరావు తెలిపారు. జూన్ చివరిలో రెండురోజుల పాటు కేరళ రాష్ట్రంలోని కొచ్చిన్‌లో నిర్వహించిన రాష్ట్రేతర తెలుగు సమాఖ్య పదోవార్షిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడరన్నారు. పిల్లలకు భాషను, సంస్కృతిని నేర్పాలని, స్వరాష్ట్రం కన్నా..ఇతర రాష్ట్రాల తెలుగువారి అభిమానం విలువైందన్నారు. పలురాష్ట్రాల తెలుగువారిని సంఘటితం చేస్తూ..తెలుగు భాషాభివృద్ధిలో పాలుపంచుకుంటున్న సంస్థ ప్రతినిధుల సేవలు శ్లాఘనీయమని కొనియాడారని తెలిపారు. బళ్లారి నగరం నుంచి రాతెస ప్రతినిధులు 26 మంది వెళ్లామన్నారు. కళాప్రదర్శన చేశామని తెలిపారు. కళాపోషకులు భీమనేని భాస్కర్‌నాయుడు, ప్రసాద్, కోటేశ్వరరావు తదితరులను సత్కరించారు. కళాకారులకు, ప్రతినిధులకు జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. సమాపో[illegible] సంస్కృతి సమితి అధ్యక్షుడు గోపాలకృష్ణ, కార్యదర్శి ప్రభాకర్, విట్టాకృష్ణ, ఆంధ్రకళాసమితి శ్యాంసుందర్, పాలడగు శ్రీనివాసరావు, రాఘవ స్మారక సంఘం సహకార్యదర్శి మాడసాల రామాంజనేయులు, విట్టాకృష్ణ, రవిగుప్త, వెంకటేశులు, కాళీదాస్, డా.శ్రీనివాస్, విశ్రాంత ఆంధ్రోపన్యాసకులు జి.ఆర్.వెంకటేశ్, డా.దేవన్న, న్యాయవాది యతిరాజు, శేషగిరిరావు, శేషరెడ్డి తదితరులు పాల్గొన్నారని తెలిపారు.

www.JANAKULA.IN

నలుగురు సైబర్ మోసగాళ్ల అరెస్టు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ప్రజలకు డబ్బులు ఆశ చూపించి వారి పేరుతో నకిలీ కంపెనీలను ప్రారంభించి అనంతరం వాటిని విక్రయించి బ్యాంకులు, వ్యక్తులను మోసగిస్తున్నారనే ఆరోపణపై నాగదేవనహళ్లి నివాసి లక్ష్మీశ్ (33), సంతృప్తినగర నివాసి సునీల్‌కుమార్ (45), అగర నివాసి ప్రకాశ్ (33), రామనగర నివాసి పుట్టస్వామయ్య(45)లను సీసీబీ పోలీసులు అరెస్టు చేశారు. వీరు వివిధ ప్రాంతాల్లో ప్రజలను నమ్మించి నకిలీ కంపెనీలను సృష్టించి వాటిని ఇతరులకు విక్రయించడం, బ్యాంకు ఖాతాలు తెరిపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ మంగళవారం విలేకర్లకు తెలిపారు. నిందితులు దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు గుర్తించామని తెలిపారు. 357 బ్యాంకు ఖాతాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. ఖాతా ద్వారా కోట్లాది రూపాయలు లావాదేవీలు జరిగి ఉండవచ్చని అనుమానాలు వ్యక్తం చేశారు. నిందితుల నుంచి ల్యాప్‌టాప్, నాలుగు చరవాణులు, వివిధ బ్యాంకుల చెక్కు బుక్కులు, తదితర వాటిని స్వాధీనం చేసుకొని విచారణ చేపట్టారు.

అధికారంలోకి వస్తే ఆర్‌ఎస్‌ఎస్‌పై నిషేధమే

కర్ణాటక మంత్రి తీవ్ర హెచ్చరిక

కలబురగి, న్యూస్‌టుడే : కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై నిషేధాన్ని విధిస్తామని కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే వ్యాఖ్యానించారు. రాజ్యాంగంలో సవరణలు చేయాలని డిమాండ్ చేయడం, సముదాయాలు, ప్రాంతాలు, ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడంతో పాటు రాజ్యాంగానికి లోబడి పని చేయడం లేదని విమర్శించారు. 'ఒకవేళ మేము మళ్లీ అధికారంలోకి వస్తే ఆర్ఎస్ఎస్‌ను నిషేధిస్తాం. ఇందిరాగాంధీ గతంలో నిషేధించలేదా? మేమూ అలాగే చేస్తాం. చట్టాలన్నీ అనుసరిస్తున్నట్లే మాత్రమే ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు కనిపిస్తారు. వారి ఖాతాల్లోకి వచ్చిన రూ.250 కోట్ల నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో వెల్లడించాలి' అని డిమాండ్ చేశారు. చట్టసభ సభ్యులుగా మేము చట్టాలు రూపొందిస్తామని, రాజ్యాంగానికి అతీతంగా ప్రవర్తించబోమని ప్రియాంక్ వ్యాఖ్యానించారు. గత నెల 27న కూడా ఆర్ఎస్ఎస్‌పై ప్రియాంక్ విమర్శలు గుప్పించారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమం లేదా మరే ఇతర స్వాతంత్ర్య పోరాటాల్లోనూ పరివారం పాల్గొనలేదని ట్వీట్ చేశారు. రాజ్యాంగాన్ని, జాతీయ పతాకాన్ని వ్యతిరేకిస్తున్న ఆర్ఎస్ఎస్‌కు భాజపా కీలు బొమ్మలా పని చేస్తోందంటూ అదే ట్వీట్‌లో దుయ్యబట్టారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనయుడే.. ప్రియాంక్ ఖర్గే. ఆయన విమర్శలు ప్రస్తుతం హాట్ టాపిక్‌లా మారాయి.

వైద్యుల సేవలు అమూల్యం

సింధనూరు, న్యూస్‌టుడే: వైద్యులు ప్రత్యక్ష దైవాలు..ఇతరుల ప్రాణాలు రక్షించడానికి తమ జీవితాలనే అంకితం చేసే వైద్యులకు ఈ సమాజంలో అత్యుత్తమ స్థానం ఉందని సన్‌రైజ్ పారా మెడికల్ కళాశాల విద్యార్థులు కొనియాడారు. మహమ్మారి కొవిడ్ సమయంలో వైద్యుల వెలకట్టలేని సేవలను నెమరువేసుకున్నారు. మంగళవారం విద్యార్థులంతా జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ముఖ్య వైద్యాధికారి నాగరాజ్ కాట్వా, తాలూకా వైద్యాధికారి అయ్యనగౌడ, ఆసుపత్రిలోని వివిధ విభాగాల వైద్యులందరినీ సత్కరించారు. వారికి మిఠాయిలు అందించారు.

చిరుత కాళ్లు నరికేశారు

చామరాజనగర, న్యూస్‌టుడే : మలెమహదేశ్వర వన్యజీవి ధామ కౌదళ్లి పరిధిలో తిమ్మరాయన కొంచలు సమీపాన వేటగాళ్లు ఒక చిరుత నాలుగు కాళ్లను నరికి వెళ్లారని సామాజిక కార్యకర్త దినేశ్ కల్లహళ్లి ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 5న చిరుత కాళ్లను నరకడంతో అది మరణించినా, అధికారులు ఆ విషయాన్ని దాచి పెట్టారంటూ అటవీశాఖ మంత్రి ఈశ్వర ఖండ్రేకు మంగళవారం ఫిర్యాదు చేశారు. చిరుత వయోసహజ సమస్యలతోనే మరణించిందని నివేదిక రూపొందించారని ఆరోపించారు. ఆ ఘటనపై దర్యాప్తునకు ఆదేశించానని ఈశ్వర ఖండ్రే చెప్పారు.

గుండెపోటుతో విద్యార్థి మృతి

శివమొగ్గ, న్యూస్‌టుడే : శివమొగ్గ శివార్లలోని బసవగంగూరు గ్రామంలోని డీవీఎస్ కళాశాలలో చివరి ఏడాది డిగ్రీ చదువుతున్న శ్రీనిధి (20) అనే విద్యార్థి గుండెపోటుతో మరణించాడు. ఛాతీలో నొప్పి రావడంతో బాధితుడ్ని చికిత్స కోసం స్థానిక ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మరణించాడు.

ఆటోవాలా నీటిపాలు

మైసూరు, న్యూస్‌టుడే : ఆర్థిక, కుటుంబ సమస్యలతో వ్యధకు గురైై లక్ష్మణ తీర్థ నదిలోకి దూకిన కేబుల్ ఆపరేటర్ పురుషోత్తమ్ (48) చివరికి తుది శ్వాస వదిలాడు. మృతదేహాన్ని నీటి నుంచి మంగళవారం వెలికితీశారు. హుణసూరు తాలూకా మాకనహళ్లికి చెందిన పురుషోత్తమ్ గత శనివారమే ఇంటి నుంచి బయటకు వచ్చాడు. నది ఒడ్డున అతని ఆటో, చరవాణి, చెప్పులు వదిలి ఆత్మహత్య చేసుకున్నాడని తేలింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో నాలుగు రోజులు గాలించగా, మృతదేహం మంగళవారం లభించింది. హుణసూరు గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఆమె కోసం.. ఆత్మహత్య

చామరాజనగర, న్యూస్‌టుడే : తాను ప్రేమించిన యువతి వివాహం చేసుకునేందుకు నిరాకరించడంతో సంతోశ్ (24) అనే యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. గుండ్లుపేటె తాలూకా బన్నితాళపురకు చెందిన అతని తల్లిదండ్రులు విడాకులు తీసుకున్నారు. అమ్మమ్మ ఊరైన సాగడె వద్ద తల్లితో కలిసి ఉంటున్నాడు. పొలంలో ఒక చెట్టుకు కుళ్లిన స్థితిలో ఉన్న అతని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని తల్లి, సోదరుని ఫిర్యాదుతో తెరకణాంబి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

పాల కేంద్రలో మద్యం

హెడియాలలో కలకలం

మైసూరు, న్యూస్‌టుడే : నందిని పార్లర్‌లో పాలతో పాటు మద్యం విక్రయిస్తున్న వీడియో వైరల్‌గా మారింది. నంజనగూడు తాలూకా హెడియాల గ్రామంలో గ్రామ పంచాయతీ ముందున్న పార్లర్‌లో ఉదయం 6 నుంచి 10 గంటల వరకు సాయంత్రం 7 నుంచి 10 వరకు పాలతో పాటు మద్యాన్ని విక్రయిస్తున్నట్లు కర్ణాటక పాల సమాఖ్య గుర్తించింది. వీడియో ఆధారంగా పార్లర్ నిర్వాహకునిపై సమాఖ్య ప్రతినిధులు నంజనగూడు గ్రామీణ ఠాణాలో ఫిర్యాదు చేశారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	90
క్యారెట్-	110
బీరకాయలు-	55
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	35
సొరకాయ-	45
దొండకాయలు-	45
పొట్లకాయ-	35
టమాటా(నాటు)-	25
టమాటా(సాధారణ)-	20
గుమ్మడి-	35
ఆలుగడ్డ-	30
ఉల్లి(మేలురకం)-	30
ఉల్లి(సాధారణ)-	25
వెల్లుల్లి-	190
సాంబారు ఉల్లి-	170
బీట్‌రూట్-	40
వంకాయలు-	60
బెండకాయలు-	55
ముల్లంగి-	45
నిమ్మకాయ-	280

పండ్లు,ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	420
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	395
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	45
బొప్పాయి-	35
ఆరంజి-	195
బత్తాయి-	95

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

ఎక్స్‌కార్ప్‌పై కేసు విచారణ వాయిదా

బెంగళూరు (మారతహళ్లి), న్యూస్‌టుడే : హైదరాబాద్‌లో ఒక మహిళ రైల్వే ట్రాకుపై కారు నడుపుతున్న వీడియోను సామాజిక మాధ్యమం నుంచి తొలగించాలని ఎక్స్ కార్ప్‌కు కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ నుంచి నోటీసులు జారీ అయ్యాయి. సంబంధిత కేసు విచారణ కర్ణాటక హైకోర్టులో మంగళవారం ప్రారంభమైన నేపథ్యంలో కంపెనీ తరపున సీనియరు న్యాయవాది కేజీ రాఘవన్ చేసిన వ్యాఖ్యలను జస్టిస్ ఎం.నాగప్రసన్న, కేంద్రం ప్రభుత్వం తరపు న్యాయవాది తుషార్ మెహతా అభ్యంతరం వ్యక్తం చేశారు. 'ప్రతి టామ్, డిక్ అండ్ హ్యారీ అధికారి మాకు నోటీసులు పంపితే ఎలా? వారు అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారు' అని రాఘవన్ వ్యాఖ్యలు చేశారు. రైలు ట్రాకుపై మహిళ కారు నడపడం, కుక్క మనిషిని కొరకడం వార్త కాదని, మనిషి కుక్కను కొరికితే వార్త అని న్యాయమూర్తికి తెలుసంటూ రాఘవన్ వ్యాఖ్యానించారు. ఆయన వాదనల్లో వాడిన పదాలు, వ్యాఖ్యలకు తుషార్ మెహతా తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఇతర దేశాల్లో సామాజిక మాధ్యమాలపై నియంత్రణ ఉంటుందని, ఇక్కడ కూడా అదే పద్ధతిని అనుసరించాలని స్పష్టం చేశారు. ఐటీ చట్టాల్లోని నిబంధనలకు అనుగుణంగా కొన్ని వీడియోలు, వ్యాఖ్యలను తొలగించాలని ఆదేశించే అధికారం కేంద్రానికి ఉంటుందని తేల్చిచెప్పారు. వాదనలను ఆలకించిన అనంతరం తదుపరి విచారణను 8వ తేదీకి వాయిదా వేశారు.

రాబకొవి ఎన్నికల వేడి

బళ్లారి, న్యూస్‌టుడే: రాయచూరు, బళ్లారి, కొప్పళ, విజయనగర జిల్లాల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల సమాఖ్య (రాబకొవి) డైరెక్టర్ల ఎన్నికకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. రాయచూరు, కొప్పళ జిల్లాల నుంచి నలుగురు చొప్పున డైరెక్టర్లు, బళ్లారి, విజయనగర జిల్లాలకు నలుగురు డైరెక్టర్లను ఎన్నుకోవాల్సి ఉంది. ప్రతి జిల్లా నుంచి ముగ్గురు డైరెక్టర్లు జనరల్, ఒకటి మహిళకు రిజర్వేషన్ కేటాయించారు. రాబకొవిలో మొత్తం 805 పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు ఉండగా, వారిలో కేవలం 466 సహకార సంఘాలకు మాత్రమే ఓటు హక్కు ఉంది. బళ్లారి-28చ కొప్పళ-154, రాయచూరు-55, విజయనగర-229 ఓటర్లు ఉన్నారు.

నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

రాబకొవి పాల ఉత్పత్తిదారుల సంఘాల సమాఖ్య 12 మంది డైరెక్టర్లకు నామినేషన్ ప్రక్రియ జూన్ 30 నుంచి ప్రారంభమైంది. జులై 2న నామినేషన్ దాఖలు చేయడానికి చివరి తేదీ. 3న నామినేషన్ పత్రాల పరిశీలన, 4న నామినేషన్ పత్రాలు ఉపసంహరించుకోవడానికి చివరి తేదీ. పోటీల్లో ఉండే అభ్యర్థుల పేర్లను అదే రోజు రాబకొవి ప్రకటిస్తోంది. జులై 10న ఎన్నిక జరుగుతున్నట్లు ఎన్నికల అధికారి ప్రశాంత్‌కుమార్ మిశ్రా ప్రకటించారు.

బళ్లారికి దూరంగా ఉండే పరిస్థితి

బళ్లారి, విజయనగర ప్రత్యేక జిల్లాలుగా విడిపోయినా.. రెండు జిల్లాలకు నాలుగు డైరెక్టర్లు మాత్రమే ఉన్నాయి. బళ్లారి జిల్లా నుంచి 28, విజయనగర జిల్లాలు 229 ఓటర్లు ఉన్నారు. విజయనగర జిల్లాలో అత్యధిక ఓటర్లు ఉండటంతో పోటీ చేసిన విజయనగర జిల్లాల నుంచి డైరెక్టర్లుగా గెలుపొందే అవకాశాలు ఉండటంతో బళ్లారి జిల్లా నుంచి పోటీ చేసినా ప్రయోజనం లేక పోవడంతో పోటీకి దూరంగా ఉండే పరిస్థితి కనిపిస్తోంది. దీనిపై నేటి వరకు బళ్లారి, విజయనగర జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు ఈ ఎన్నికపై చర్చించలేదు. మొదట్లో రెండు జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు చర్చించి తలో రెండు డైరెక్టర్లను ఎంపిక చేస్తారని చర్చ జరిగింది. బుధవారం నామినేషన్ దాఖలు చేయడానికి చివరి రోజు ఏమి జరుగుతుందో అని ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

మొత్తం నామినేషన్లు దాఖలు

రాయచూరు, బళ్లారి, కొప్పళ, విజయనగర జిల్లా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల సమాఖ్య (రాబకొవి) 12 డైరెక్టర్ల స్థానాలకు మొత్తం పది నామినేషన్ పత్రాలు దాఖలు చేసినట్లు ఎన్నికల అధికారి, బళ్లారి ఉప విభాగం అసిస్టెంట్ కమిషనర్ ప్రమోద్ తెలిపారు. వారిలో విజయనగర జిల్లా నుంచి బి.సిద్దేశ్, కె.పరమరెడ్డి, పూజారి మల్లికార్జున, కొప్పళ జిల్లా నుంచి కృష్ణారెడ్డి గలబి, మంజునాథ, హంపయ్యస్వామి, ఎన్.సత్యనారాయణ, ఎం.కృష్ణకుమారి సోమవారం నామినేషన్ పత్రాలు సమర్పించారు. మంగళవారం విజయనగర జిల్లా నుంచి నాగమణి రెండు నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు తెలిపారు.



రాబకొవి పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాల సమాఖ్య కార్యాలయం

(c) eenadu

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సోమశేఖర్, తదితరులు

చోళనాయకనహళ్లిలో చెక్‌డ్యామ్ పనులు ప్రారంభం

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : యశ్వంతపుర విధానసభ క్షేత్రం చోళనాయకనహళ్లి గ్రామపంచాయతీలో చెక్‌డ్యామ్ నిర్మాణ పనులకు మంగళవారం స్థానిక ఎమ్మెల్యే సోమశేఖర్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, జిల్లా, తాలూకా పంచాయతీ సభ్యులు, వార్డు అధ్యక్షుడు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

ఇంజినీరింగ్ ప్రాజెక్టుల ప్రదర్శన ప్రారంభం

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : సప్తగిరి ఎన్‌పీఎస్ విశ్వవిద్యాలయంలో మంగళవారం ఇంజినీరింగ్ ప్రాజెక్ట్ ఎక్స్‌పోను రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.నాగరాజ్, ఇంజినీరింగ్ కళాశాల డీన్ డాక్టర్ ఎన్.సి.మహేంద్రబాబు, అసోసియేట్ డీన్‌లు ప్రారంభించారు. 201 సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టులు, 102 హార్డ్‌వేర్ ప్రాజెక్ట్‌లను విద్యార్థులు ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు ఈ ప్రదర్శన కొనసాగుతుంది.

జ్యోతి వెలిగిస్తున్న నాగరాజ్, మహేంద్రబాబు తదితరులు

హోసూరు కబుర్లు

జూజువాడి పాఠశాలకు అదనపు వసతులు

హోసూరు, న్యూస్‌టుడే: హోసూరు నగర పాలికె పరిధి జూజువాడి పారిశ్రామికవాడలో నిర్వహిస్తున్న ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాలకు ఆధునిక మరుగుదొడ్లు సమకూరాయి. ఈ బడిలో కార్మిక కుటుంబాల విద్యార్థులు అధిక సంఖ్యలో చదువుకుంటున్నారు జూజువాడి ఒకటి, రెండవ వార్డుల కార్పొరేటర్లు అశోక, శ్రీధర్ కలిసి పాఠశాల అభివృద్ధికి శ్రమిస్తున్నారు. వివిధ పారిశ్రామికవేత్తలను కలిసి సీఎస్‌ఆర్ నిధులు సేకరించి ఆ డబ్బుతో పాఠశాలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఇటీవల టెన్నికొ ఆటోమోటివ్ ఇండియా లిమిటెడ్ యాజమాన్యం సహకారంతో రూ.30 లక్షల సీఎస్‌ఆర్ నిధులతో విద్యార్థుల కోసం ఆధునిక మరుగుదొడ్లను నిర్మించారు. మంగళవారం వాటిని టెన్నికో పరిశ్రమ ప్రతినిధులతో కలిసి శ్రీధర్, అశోక ప్రారంభించారు. కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు దేవనాథన్, గణేశన్, ఆర్.కె.రంజిత్, వెంకటేశన్, సెంథిల్‌కుమార్, ఉపాధ్యాయిని నర్మదాదేవి, పోషక ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక మరుగుదొడ్డిని ప్రారంభిస్తున్న టెన్నికొ అధికారి, కార్పొరేటర్లు శ్రీధర్, అశోక

చెరువుల్లో ఆక్రమణలపై ఉక్కుపాదం

భూస్వాధీన ప్రక్రియ ప్రారంభం

జేసీబీతో అబ్బిగెరె చెరువులో వెలసిన షెడ్డు తొలగింపు

చెరువు భూమిలో సమాధి...

సుళుకెరె చెరువులో ఇనుప కంచె ఏర్పాటు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: రాజధాని బెంగళూరు నగరంలోని చెరువులు, రాజకాలువలకు సంబంధించిన భూ ఆక్రమణలపై నగరపాలికె దృష్టి సారించింది. కబ్జాకు గురైన భూములను గుర్తించి స్వాధీనం చేసుకునే ప్రక్రియ చేపట్టింది. ఇందులో భాగంగా అబ్బిగెరె, సుళుకెరె చెరువుల భూములను కబ్జాదారులు ఆక్రమించి నిర్మించిన షెడ్లు, సమాధులను జేసీబీతో తొలగించింది. అబ్బిగెరె చెరువు భూమిని కొందరు ఆక్రమించుకుని అక్కడ తమ బంధువుల సమాధులు నిర్మించడం దారుణం. ఈ చెరువుకు సంబంధించి ఎకరా భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నట్లు పాలికె అధికారులు వెల్లడించారు. ఆ భూమిలో వేసిన షెడ్లతో పాటు వలస కార్మికుల నివాసాలను కూల్చి వేశామన్నారు. సుళుకెరె చెరువులోని ఆక్రమణలను తొలగించి, సర్వే జరిపి భూమి చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేశారు. వర్షాలు నిలిచిపోవడంతో భూకబ్జాలపై దృష్టి పెట్టినట్లు పాలికె ప్రత్యేక కమిషనర్ ప్రీతి గహ్లోట్ వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న భూమిలో వివిధ జాతుల మొక్కలు నాటుతామన్నారు. చెరువులో పూడికతీత చేపట్టి వాననీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. కొత్తగా గట్లు నిర్మించి అభివృద్ధి చేస్తామని వివరించారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : బెంగళూరు దక్షిణ తాలూకా తావరకెరె ప్రాంతంలో నకిలీ పత్రాలను సృష్టించి ప్రభుత్వ భూముల కబ్జాలకు పాల్పడిన వారిని గుర్తించి కఠిన చర్యలు చేపట్టాలని బెంగళూరు నగర దక్షిణ జిల్లా భాజపా మాజీ అధ్యక్షుడు ఎన్.ఆర్.రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఇక్కడ బెంగళూరు నగర జిల్లాధికారి జగదీశ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. తావరకెరె ప్రాంతం చెన్నేహళ్లి గ్రామంలో సర్వే నంబర్లు 19, 20, 21, 27, యలచిగుప్ప రామపుర గ్రామంలో సర్వే నం.4కు చెందిన 61.30 ఎకరాల ప్రభుత్వ భూములను రాజకీయ నేతలు, ప్రభుత్వ ఉన్నతాధికారుల అండదండలతో కబ్జా చేశారని ఆరోపించారు. కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

జిల్లాధికారికి వినతి పత్రం అందజేస్తున్న భాజపా నాయకుడు రమేష్

యక్షగాన కళాకారుడికి కాళింగనావడ ప్రశస్తి

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: యక్షగానం, నాటక రంగాన్ని ప్రోత్సహిస్తున్న నగరంలోని కళాకదంబ ఆర్ట్స్ సెంటర్ సంస్థ 16వ వార్షికోత్సవం సందర్భంగా 42 ఏళ్లుగా యక్షగాన భాగవతుడిగా సేవలందిస్తున్న రాఘవేంద్రమయ్యకు ప్రతిష్ఠాత్మక కాళింగనావడ ప్రశస్తి అందించనుంది. ఆ సంస్థ డైరెక్టర్ డా.రాధాకృష్ణఉరాళ ఈ విషయం తెలిపారు. ప్రతి సంవత్సరం తమ సంస్థ యక్షగాన ప్రతిభావంత కళాకారులకు కాళింగనావడ ప్రశస్తి అందిస్తున్న విషయం తెలిసిందేనన్నారు. ఈ ఏడాదికి రాఘవేంద్ర మయ్యను ఎంపిక చేశామన్నారు. అక్టోబరు 12న బనశంకరిలోని చెన్నమ్మఅచ్చుకట్టు పరంపర ఆడిటోరియంలో జరిగే వేడుకలో ఆయనకు ప్రశస్తితో పాటు రూ.25వేల నగదు, వెండి సామగ్రి, జ్ఞాపిక ప్రదానం చేస్తామన్నారు.

రాఘవేంద్ర మయ్య

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

హోసూరు, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దినేశ్‌కుమార్ అన్నారు. ఆయన మంగళవారం కలెక్టరు కార్యాలయ సభాంగణంలో నిర్వహించిన జిల్లా ప్రణాళిక సంఘం కార్యకలాపాల సమీక్షలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై చర్చించారు. హాజరైన ఎంపీ గోపీనాథ్ హోసూరు మైదానం నిర్మాణం లోపాలపై చర్చించారు. తళి ఎమ్మెల్యే టి.రామచంద్రన్, కమిటీ సభ్యులు రమ్య, నాంజిల్ జేసు, సుబ్రమణి, డాక్టర్ దగి, రహమత్‌ఉల్లా, నారాయణమూర్తి, మారియప్పన్, శెల్వం, అప్సల్, హాజీ తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

'గృహ నిర్మాణ శాఖలో అవినీతి'

చిత్రదుర్గం, న్యూస్‌టుడే: పేదలకు ఇళ్లు మంజూరు చేయడానికి వారి నుంచి గృహ నిర్మాణ శాఖ అక్రమంగా డబ్బులు వసూలు చేస్తోందని, గృహ నిర్మాణ శాఖ మంత్రి జమీర్ అహ్మద్‌ఖాన్‌ను పదవి నుంచి తప్పించాలని జేడీఎస్ జిల్లా అధ్యక్షుడు జయణ్ణ డిమాండ్ చేశారు. ఆయన ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మంగళవారం చిత్రదుర్గంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చేపట్టి జిల్లా పాలనాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జయణ్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యావసర వస్తువులు, విద్యుత్తు, రిజిస్ట్రేషన్, బస్సు చార్జీలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తోందని మండిపడ్డారు. అనంతరం నిరసనకారులు సీఎం సిద్దరామయ్య, మంత్రి జమీర్ అహ్మద్‌ఖాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిరసన ప్రదర్శనలో పార్టీ జిల్లా మాజీ అధ్యక్షురాలు యశోదర, ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి నాయక, ఉపాధ్యక్షుడు కాంత రాజ్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న జేడీఎస్ నాయకులు, కార్యకర్తలు

భూస్వాధీనంపై అన్నదాతల నిరసన

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే: అభివృద్ధి పేరుతో దేవనహళ్లి చన్నరాయపట్న రైతుల నుంచి బలవంతంగా చేపట్టిన భూస్వాధీన ప్రక్రియను నిలిపివేయాలంటూ మంగళవారం చిక్కబళ్లాపుర జిల్లా బాగేపల్లి తాలూకా కార్యాలయం ఎదుట అఖిల భారత కిసాన్ సంఘటన కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. దేవనహళ్లి తాలూకా చెన్నరాయపట్టణ హోబళి పరిధిలోని 13 గ్రామాల్లో 1,777 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకునేందుకు ప్రభుత్వం నోటిఫై చేసిందని సంఘం రాష్ట్ర సంచాలకుడు కేవీ రామచంద్ర మండిపడ్డారు. దీనికి వ్యతిరేకంగా 1,184 రోజులుగా బాధిత రైతులు ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించక పోవడం దారుణమన్నారు. సారవంత భూములను స్వాధీనం చేసుకుని సిరిసంపన్న వ్యాపారం చేసుకునేందుకు కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ధర్నాలో ఏఐకేఎస్ బాగేపల్లి తాలూకా అధ్యక్షుడు రామిరెడ్డి, కార్యదర్శి ఆదిశేషు, ఏపీఎంసీ కూరగాయల మార్కెట్ హమాలి కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి ఆర్.ఎం.చలపతి తదితరులు పాల్గొన్నారు.

బాగేపల్లి తాలూకా కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏఐకేఎస్ కార్యకర్తలు

అప్పుల బాధతో వ్యాపారి బలవన్మరణం

పావగడ, న్యూస్‌టుడే : నాగలాపురంలో చిల్లర కొట్టు ద్వారా వ్యాపారం చేసుకొంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఎం.టి. మంజునాథ (35) బలవన్మరణం చెందినట్లు వై.ఎన్.హొసకోట పోలీసులు తెలిపారు. వ్యాపారం కోసం ప్రైవేట్ వ్యక్తుల నుంచి అప్పులు చేసి...వాటిని తిరిగి కట్టలేక ఒత్తిడికి గురై సోమవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందినట్లు భార్య లక్ష్మి ఫిర్యాదు చేసింది. మృతుడికి కీర్తన (11) జాహ్నవి (9) లహరి(7) అనే ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మంజునాథ

విద్యార్థులకు రాత పుస్తకాల పంపిణీ

నగరంలోని చిక్కబాణవార, బిళ్ళిగెరె, అబ్బిగెరెలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు సూరజ్ ఫౌండేషన్ అధ్యక్షుడు సుజాత మునిరాజు రాత పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసి మాట్లాడారు. దాసరహళ్లి నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాల, కళాశాలకు ఐదేళ్లుగా తమ ఫౌండేషన్ తరఫున రాతపుస్తకాలు, పెన్నులు ఇస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో అధిక సంఖ్యలో పేద విద్యార్థులు చదువుకుంటారని, వారికి సాయం చేయాలన్న లక్ష్యంతో వీటిని పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో దాసరహళ్లి పంచాయతీ మాజీ సభ్యురాలు భాగ్యమ్మ, చిక్కన్న, భాజపా నాయకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, బెంగళూరు (జాలహళ్లి)

వైద్యులు దైవ స్వరూపులు

యశ్వంతపుర విధానసభ క్షేత్రంలో మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా కెంగేరి ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను స్థానిక భాజపా నాయకులు ర.ఆంజనప్ప, జె.రమేష్ తదితరులు సన్మానించి మాట్లాడారు. 'వైద్యో నారాయణ హరి' అని పెద్దలు అన్నారని, వైద్యులు దేవుళ్లతో సమానమని, వారి సేవలకు వెలకట్టలేమన్నారు. సన్మానం అందుకున్న వైద్యుల్లో డాక్టర్ మీరా, డా.గిరిజా, డా.సుమ, డా.ప్రభ, డా.సవిత తదితరులున్నారు. -న్యూస్‌టుడే, బెంగళూరు (కెంగేరి)

లోతైన అధ్యయనం తప్పనిసరి

పద్మప్రసాద్‌ను గౌరవిస్తున్న వెంకటేశ్వరులు, పురుషోత్తమ్, దాక్షాయణి తదితరులు

తుమకూరు, న్యూస్‌టుడే: పాత్రికేయులు తమకు వచ్చిన సమాచారాన్ని లోతుగా అధ్యయనం చేసిన తర్వాతే వార్తగా ఇవ్వాలని, అప్పుడే సమాజానికి మేలు జరుగుతుందని సీనియర్ విద్వాంసుడు డా. ఎస్.పి.పద్మప్రసాద్ అన్నారు. తుమకూరు విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగం, జిల్లా పాత్రికేయుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కన్నడ దినపత్రిక దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాత్రికేయులకు సూక్ష్మదృష్టితో పాటు వృత్తి నైపుణ్యం ఉండాలన్నారు. 50ఏళ్ల క్రితం పత్రికోద్యమం సరళంగా ఉండేదని, నేడు వేగం పెరిగిందన్నారు. మాధ్యమ క్షేత్రంలో నెలకొన్న పోటీ తప్పుడు వార్తలకు కారణమవుతోందన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ.ఎం.వెంకటేశ్వరులు మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో వార్తలు బదిలీ అవుతున్నాయే తప్ప జ్ఞానం కాదన్నారు. యువ పాత్రికేయులు పుస్తకాలు చదివి జ్ఞానం పెంచుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొ.కొట్రేష్, ప్రిన్సిపల్ డా.దాక్షాయణి, జర్నలిజం విభాగం హెచ్‌ఓడీ సిబంతి పద్మనాభం, జిల్లా పాత్రికేయుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తమ్, ప్రధాన కార్యదర్శి రఘురాం తదితరులు పాల్గొన్నారు.

డీఎంఎఫ్ నిధులతో మార్కెట్ భవనం నిర్మాణం

చిత్రదుర్గం, న్యూస్‌టుడే : పట్టణంలోని గాంధీ కూడలిలో అర్ధాంతరంగా ఆగిన కూరగాయల మార్కెట్ భవన నిర్మాణాన్ని డీఎంఎఫ్ నిధులతో పూర్తి చేయడానికి చర్యలు చేపట్టినట్లు జిల్లా బాధ్యమంత్రి డి.సుధాకర్ తెలిపారు. మంగళవారం మంత్రి సుధాకర్ కూరగాయల మార్కెట్, పురాతన పుష్కరిణి పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. పుష్కరిణిని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అక్కడ పేరుకుపోయిన చెత్త కుప్పలను వెంటనే తొలగించాలని నగరసభ కమిషనర్ రేణుకను ఆదేశించారు. పట్టణంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి నగరసభ సిబ్బంది ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. మంత్రి వెంట జిల్లా పాలనాధికారి వెంకటేశ్, నగరసభ అధ్యక్షులు సుమిత తదితర అధికారులు ఉన్నారు.

మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మంత్రి సుధాకర్, అధికారులు

పాదచారి మార్గాల పరిశీలన

బెంగళూరు (అడుగోడి) : ప్రజలు స్వేచ్ఛగా పాదచారి మార్గాల్లో సంచరించకుండా అభివృద్ధి పేరుతో అడ్డంకులు కల్పించడం తగదని పాలికె చీఫ్ కమిషనర్ మహేశ్వర్‌రావు అధికారులను సుత్తిమెత్తగా మందలించారు. ఆయన మంగళవారం పాలికె ఉన్నతాధికారులతో కలిసి దాసరహళ్లి ప్రాంతంలో సంచరించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులతో పాటు రాజకాలువ ఆక్రమణలను పరిశీలించారు. పాదచారి మార్గం పనులు పూర్తి చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇలాగుంటే నగరవాసులు వాటిపై ఎలా నడుస్తారని ప్రశ్నించారు. ఏవైనా ప్రమాదాలు జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని నిలదీశారు. పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం రాజ కాలువపై జరిగిన ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాన నీరు కాలువల్లో సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

దాసరహళ్లిలో అసంపూర్తి పాదచారి మార్గాన్ని చూస్తున్న చీఫ్ కమిషనర్ మహేశ్వర్‌రావు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

ప్రతి ఒక్కరూ ఇంటి ముందు ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని ఎమ్మెల్యే గోపాలయ్య సూచించారు. ఆయన ఇక్కడి మహాలక్ష్మి లేఅవుట్‌లోని బీబీఎంపీ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని మొక్క నాటి ప్రారంభించి మాట్లాడారు. ప్రకృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఉత్తర జిల్లా భాజపా ఉపాధ్యక్షుడు జయరామయ్య, నాయకులు బి.డి.శ్రీనివాస్, శివానంద్, మంజునాథ్, అధికారులు పాల్గొన్నారు.
–న్యూస్‌టుడే, బెంగళూరు (యడియూరు)

తైక్వాండోలో పతకాలు కైవసం

కర్ణాటక గ్రాండ్‌ప్రిక్స్ ఓపెన్ తైక్వాండో పోటీల్లో ప్యాంథర్స్ అకాడమీ క్రీడాకారులు సత్తా చాటారు. నగరంలోని మాగడి సమీప మమతా కన్వెన్షన్ హాలులో జరిగిన పోటీల్లో ప్యాంథర్స్ అకాడమీ క్రీడాకారులు వేర్వేరు వయో విభాగాల్లో 14 స్వర్ణ, 12 రజత, 5 కాంస్య పతకాలు సాధించారని శిక్షకుడు ఎస్. సతీష్‌కుమార్ మంగళవారం తెలిపారు.
–న్యూస్‌టుడే, బెంగళూరు (క్రీడలు)

భర్త హత్య కేసులో యావజ్జీవం

తుమకూరు, న్యూస్‌టుడే: తుమకూరు జిల్లా మధుగిరి తాలూకా కొడిగేనహళ్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో అంజినప్ప అనే వ్యక్తిని తన ప్రియుడి చేత భార్య హత్య చేయించింది. వీరిద్దరికి జిల్లా కోర్టు యావజ్జీవ కారాగార శిక్షతో పాటు రూ. 50వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చిందని ఎస్పీ కార్యాలయ సిబ్బంది మంగళవారం తెలిపారు. వారు తెలిపిన కథనం ప్రకారం.. అంజినప్ప భార్య యశోదకు ప్రియుడు మంజునాథతో వివాహేతర సంబంధం ఉంది. ఈ విషయం భర్తకు తెలియడంతో ఆమె మంజునాథతో కలిసి 2018 మే 12న అర్ధరాత్రి హత్య చేసింది. కొడగేనహళ్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. మధుగిరి డీఎస్పీ కల్లేశప్ప దర్యాప్తు చేపట్టి నిందితులను మూడో అడిషనల్ ప్రత్యేక తుమకూరు జిల్లా కోర్టుకు హాజరుపరిచారు. కోర్టు విచారణను చేపట్టింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ జ్యోతి వాదించారు. సాక్ష్యాధారాలను పరిశీలించిన తర్వాత న్యాయస్థానం యశోద, మంజునాథ్‌ను దోషులుగా నిర్ధారించింది.

సెంచురీ క్లబ్ పదాధికారుల ఎన్నిక

నగరంలోని ప్రతిష్ఠాత్మక సెంచురీ క్లబ్‌కు కొత్త పదాధికారులు ఎన్నికయ్యారు. భారతరత్న సర్.ఎం.విశ్వేశ్వరయ్య ప్రారంభించిన ఈ క్లబ్‌కు రాజరుషి నాల్వడి కృష్ణరాజ ఒడెయార్ పోషకులుగా ఉండేవారు. వార్షిక ఎన్నికలు క్లబ్ ఆవరణలో జరిగాయి. 2025-26 ఏడాదికి కొత్త అధ్యక్షుడిగా సీఎన్ గురుప్రసన్న, కార్యదర్శిగా బీఏ అభిషేక్, కోశాధికారిగా ఏఎం రాఘవేంద్రన్, ఉపాధ్యక్షులుగా కె.ఆర్.పరంజ్యోతి, ఎం.ఆర్.కృష్ణమూర్తి, సభ్యులుగా ఎం.ఎన్.లక్ష్మణ్, కె. శ్రీనాథ్, ఎం.ఆర్.నందీష్, సంగీత శ్రీకిషన్, వైకే బసవరాజు, కేజే పరితోష్, లీనాకాశీనాథ్, కె.శివకుమార్, ఆనంద్ గోవిందస్వామి ఎన్నికైన వారిలో ఉన్నారు.
–న్యూస్‌టుడే, బెంగళూరు (క్రీడలు)

క్రైమ్.. కార్నర్

వివిధ చోరీ కేసుల్లో నిందితుల అరెస్టు

బెంగళూరు (యలహంక, బాణసవాడి, హొయసలనగర), న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లో వివిధ చోరీలకు పాల్పడిన కేసుల్లో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న ఆరోపణలపై ఆంధ్రప్రదేశ్‌లోని అన్నమయ్య జిల్లా మదనపల్లి వాసి హేమంత్‌ను హెచ్.ఎ.ఎల్ పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి రూ.40 లక్షలు విలువచేసే 32 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. 20 వాహనాలను మదనపల్లిలో అమ్మినట్లు పోలీసులు గుర్తించారు.

● బంగారు నగల దుకాణంలో పనిచేస్తున్న సిబ్బందిని బెదిరించి నగలు, ఇతర వస్తువులను దోపిడీ చేసి పరారైన రాజస్థాన్ వాసులు నారాయణలాల్, కీరరామ్, పుష్పేంద్రసింగ్, మహేంద్ర, దిలీప్‌కుమార్ అనే నిందితులను కె.ఆర్.పురం పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 50లక్షల విలువచేసే 478 గ్రాములు బంగారు నగలు స్వాధీనం చేసుకున్నారు. కె.ఆర్.పురం సిగేహళ్లి ప్రధాన రహదారిలోని బంగారు నగల దుకాణంలో నిందితులు దోపిడీకి పాల్పడ్డారు.

● తాళాలు వేసిన ఇళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న తమిళనాడు విల్లుపురానికి చెందిన నిందితులు మణి, రవికుమార్‌ను ఆర్.ఆర్.నగర పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.58.60లక్షలు విలువచేసే 547.94 గ్రాములు బంగారు నగలు, ఏడు కిలోల వెండి వస్తువులు, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆర్.ఆర్.నగరలోని బీఈఎంఎల్ లేఅవుట్‌లో ఉంటున్న దొరెస్వామి అనే వ్యక్తి ఇంట్లో నిందితులు ఇటీవల చోరీకి పాల్పడ్డారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.

మోసగాడికి కటకటాలు..

మంగళూరు, న్యూస్‌టుడే: కారు విక్రయిస్తానని ఓఎల్‌ఎక్స్ యాప్‌లో ప్రకటన ఇచ్చి, బయానా తీసుకుని వంచనకు పాల్పడుతున్న రవిచంద్ర మంజునాథ రేవణకర అనే యువకుడిని సైబర్ క్రైమ్ ఠాణా పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. నిందితుడు ఉత్తర కన్నడ జిల్లా సొరబకు చెందిన వాడు. మంగళూరులో ఒక వ్యక్తి నుంచి రూ.2.5 లక్షలు తీసుకొని రవిచంద్ర మోసానికి పాల్పడ్డాడు. నిందితుడి నుంచి మరిన్ని వివరాలు రాబట్టేందుకు పోలీసులు విచారణ తీవ్రం చేశారు.

క్షురకునిపై కేసు నమోదు

కలబురగి, న్యూస్‌టుడే: కిణి సుల్తాన గ్రామంలో షెడ్యూల్డు కులానికి చెందిన యువకుడికి క్షౌరం చేయనన్న క్షురకుడిపై ఆళంద ఠాణా పోలీసులు కేసు నమోదు చేశారు. తాను క్షౌరం చేయనని క్షురకుడు పట్టుబట్టడం, దీనికి సంబంధించి జరిగిన గొడవను స్థానికులు చరవాణిలో రికార్డు చేసి వీడియోను వైరల్ చేశారు. పోలీసులు స్వయంప్రేరితంగా కేసు నమోదు చేసుకున్నారు.

భర్తకు వ్యతిరేకంగా ఫిర్యాదు

బెంగళూరు (అడుగోడి), న్యూస్‌టుడే: రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమందికి పడక సుఖం అందించాలని ఒత్తిడి తెస్తున్న భర్త యూనిక్‌పాషాకు వ్యతిరేకంగా భార్య నగరంలోని బనశంకరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇప్పటివరకు ఆరుసార్లు భర్త తనకు విడాకులిచ్చారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. భర్తతో పాటు అత్తమామలు వరకట్నం కోసం వేధింపులకు గురిచేశారని వాపోయారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

సహాధ్యాయి అత్యాచారంపై యువతి...

మంగళూరు, న్యూస్‌టుడే: కళాశాలలో సహాధ్యాయి కృష్ణ జె.రావు చేతిలో అత్యాచారానికి గురైన యువతి (21) ఆదివారం రాత్రి మగబిడ్డకు జన్మనిచ్చింది. గర్భవతి అయిన ఆమెను వివాహం చేసుకుంటానని నిందితుడు నమ్మిస్తూ వచ్చాడు. చివరకు పెళ్లికి నిరాకరించడంతో ఆమె పుత్తూరు ఠాణాలో ఫిర్యాదు చేసి, ఆసుపత్రిలో చేరారు. నిందితుడు స్థానిక భాజపా నాయకుడి కుమారుడని పోలీసులు వెల్లడించారు.

రుణం చెల్లించలేదని నిర్బంధం

విజయపుర, న్యూస్‌టుడే: తీసుకున్న రుణం తీర్చలేదని ఉదయకుమార బావిమనె అనే విశ్రాంత ఉపాధ్యాయుడిని పడగానూరు గ్రామానికి చెందిన ప్రభాకర ధవళగి అనే వ్యక్తి కిడ్నాప్ చేశాడని పోలీసులు తెలిపారు. తన వద్ద 27 రోజులు నిర్బంధంలో ఉంచుకొని వేధించాడని, రూ.31.50 లక్షలు ఇస్తేనే విడుదల చేస్తానని హెచ్చరించాడని బాధితుడి భార్య రేష్మ ఆరోపించారు. ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ప్రభాకర బాధితుడిని వదిలేసి పారిపోయాడు. నిందితుడి కోసం దేవరహిప్పరగి ఠాణా పోలీసులు గాలింపు చేపట్టారు.

ఆటోలు జప్తు చేసిన రవాణా అధికారులు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: బైక్ ట్యాక్సీపై నిషేధాన్ని విధించిన అనంతరం ఆటోడ్రైవర్లు ఇష్టానుసారంగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. యాప్‌లో ఆటోను బుక్ చేసుకున్నా అదనంగా నగదు ఇస్తేనే వస్తామని వేధిస్తున్నారని వినియోగదారులు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో రవాణా శాఖ జాయింటు కమిషనర్ శోభ నేతృత్వంలో సిబ్బంది నగరంలోని వివిధ ప్రాంతాల్లో దాడులు చేసి ఎక్కువ నగదు డిమాండ్ చేసిన డ్రైవర్లపై 250 కేసులు నమోదు చేశారు. సామర్థ్యానికి మించి ప్రయాణికులను తరలిస్తూ కేసులు పడిన వందకుపైగా ఆటోలను జప్తు చేసుకున్నట్లు శోభ తెలిపారు.

ఆవు పొదుగు కోసేశారు

శివమొగ్గ, న్యూస్‌టుడే: హొసనగర తాలూకా తోటదకొప్ప గ్రామంలో నవీన్ అనే వ్యక్తికి చెందిన ఆవు పొదుగును గుర్తు తెలియని దుండగులు కోసి పరారయ్యారు. తన ఇంటికి సమీప ఖాళీ పొలంలో గడ్డి మేసేందుకు తొమ్మిదేళ్ల వయసున్న ఆవును నవీన్ విడిచిపెట్టారు. కొద్దిసేపటి తర్వాత అది బాధతో అరుస్తున్నట్లు గమనించిన నవీన్ దగ్గరకు వెళ్లి చూడగా పొదుగు కోసి ఉన్నట్లు గుర్తించి చికిత్స కోసం పశువుల ఆసుపత్రిలో చేర్పించారు. బాధితుడి ఫిర్యాదుతో హొసనగర గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

గుండెపోటుతో యువ నేత మృతి

తుమకూరు, న్యూస్‌టుడే: తుమకూరు గ్రామీణ విధానసభ క్షేత్రంలోని హెబ్బాక గ్రామానికి చెందిన ఊరకెరె గ్రామ పంచాయతీ మాజీ అధ్యక్షుడు నీలకంఠస్వామి(36) మంగళవారం ఉదయం 8.30 గంటల సమయంలో ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందారు. భాజపా యువ మోర్చా ప్రతినిధిగా ఉన్న నీలకంఠస్వామి ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు రవిశంకర్ హెబ్బాక అన్న కుమారుడు. నీలకంఠస్వామి తన కుమార్తెను ఉదయం పాఠశాలకు వదిలి ఇంటికి వచ్చిన కొన్ని క్షణాలకే తల తిరుగుతోందని కింద పడిపోయారు. కుటుంబ సభ్యులు ఆయన్ను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లగా పరీక్షించిన వైద్యులు చనిపోయినట్లు నిర్ధారించారు. మృతుడికి తల్లిదండ్రులు, అక్క, భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. ఆయన పార్థివదేహాన్ని నగర, రూరల్ ఎమ్మెల్యేలు జ్యోతిగణేష్, సురేష్‌గౌడ, భాజపా జిల్లా అధ్యక్షుడు రవిశంకర్ హెబ్బాక, రూరల్ యువ నేత అరకెరె రవీష్ తదితరులు సందర్శించి నివాళులర్పించారు. కేంద్ర మంత్రి సోమణ్ణ సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం 10.30 గంటలకు స్వగ్రామం హెబ్బాకలోని తోటలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.


నీలకంఠస్వామి

(c) eenadu

సమస్యలు పరిష్కరించాలని డీకే శివకుమార్‌కు వినతి

మాన్వి : రాయచూరు జిల్లాకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉప ముఖ్య మంత్రి డి.కె.శివకుమార్‌ను కోరారు. జిల్లా కాంగ్రెస్ నాయకుల బృందం మంగళవారం బెంగళూరులో డీకేని కలిసి చర్చించారు. రాయచూరు లోక్‌సభ సభ్యుడు జి.కుమార్‌నాయక్, మాన్వి ఎమ్మెల్యే హంపయ్యనాయక్, మస్కి ఎమ్మెల్యే బసనగౌడ తుర్విహాళ్, ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లి, మాజీ ఎమ్మెల్యే హంపనగౌడ, యువ కాంగ్రెస్ నాయకుడు రవిబోసురాజు జిల్లా సమస్యలను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు.

డీకే శివకుమార్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కాంగ్రెస్ నాయకులు

బళ్ళారి

• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

శరవేగంగా నిండుతున్న ఆలమట్టి

రాయచూరు, న్యూస్‌టుడే : ఆలమట్టి ఆనకట్ట శరవేగంగా భర్తీ అవుతోంది. 24 గంటల వ్యవధిలో 2.143 శత కోటి ఘనపుటడుగుల వరద నీరు ప్రవహించడంతో మంగళవారం సాయంత్రానికి 86.972 (గరిష్ఠ సామర్థ్యం 123. 081) టీఎంసీలతో నిండింది. మరో 36.109 టీఎంసీలు చేరితే పూర్తి సామర్థ్యాన్ని చేరుకుంటుంది. జలాశయం లోకి ఇన్‌ఫ్లో 84,167 క్యూసెక్కులు, అవుట్ ఫ్లో 70 వేల క్యూసెక్కులు ఉంది. నిన్నటితో పోలిస్తే తగ్గింది. ఒక రోజు ముందు 84.829 టీఎంసీలు ఉండేవి. నారాయణపురలో సాయంత్రం 6 గంటలకు 26.58 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. ఎగువ భాగం నుంచి 70 వేల క్యూసెక్కులు చేరుతున్నాయి. 22 గేట్లను తెరచి నదికి 65,510 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. గరిష్ఠ స్థాయికి చేరితే దిగువకు విడుదల చేసే నీటి ప్రమాణాన్ని పెంచుతారు.

సిద్ధునే సర్వాధికారి!

→ నాయకత్వ మార్పా.. లేదే! → తేల్చి చెప్పిన అధికార పక్షం

సిద్ధరామయ్య, డీకే శివకుమార్ స్నేహబాటలు

ఈనాడు, బెంగళూరు : అధికార పక్షంలో అత్యంత వేగంగా రాజకీయాలు మారుతున్నాయి. రోజుల వ్యవధిలోనే అధికార పంపిణీపై అభిప్రాయాలు తలకిందులవుతున్నాయి. రాష్ట్ర నేతలు అదే పనిగా చేస్తున్న ప్రకటనలను జాతీయ నేతలు ఎక్కడికక్కడ ఖండిస్తూ ఓ స్పష్టమైన నిర్ణయానికి వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. విపక్షాలకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా ప్రభుత్వానికి అండగా నిలవాలన్న సందేశాలు, ఆదేశాలతో పార్టీ నేతలను హెచ్చరికలు చేస్తున్నారు. నిన్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. అంతా అధిష్ఠానం చేతుల్లోనే అంటూ అధికార పంపిణీపై నర్మగర్భంగా మాట్లాడినా మంగళవారం మరో జాతీయ నేత కుండబద్దలు కొడుతూ అదేం లేదంటూ తేల్చారు.

ముఖ్యమంత్రి మార్పు లేదు

రెండేళ్ల ప్రభుత్వ పాలనను మరింత సమగ్రంగా సమీక్షిస్తున్న ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా సోమవారం కొన్ని ప్రాంతాల ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. మంగళవారం పార్టీకి చెందిన పలు విభాగాల ప్రముఖులతోనూ కలిసి మాట్లాడారు. మధ్యలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఈ స్థానాలకు పోటీ చేసిన అభ్యర్థులతోనూ చర్చించారు. ఈ రెండు రోజుల సమీక్ష తర్వాత మాధ్యమాలతో ఒకే మాటతో పార్టీలో వెల్లువెత్తుతున్న విన్నాభిప్రాయాలకు ముగింపు పలికారు. 'నిన్నా చెప్పా.. నేడూ చెబుతున్నా రాష్ట్రంలో నాయకత్వ మార్పు మాటే లేదు. ఈ సమావేశాల్లో ఈ అంశంపై చర్చ కూడా ఎవరూ లేవనెత్తలేదు. విపక్ష నేత ఆర్.అశోక్ మొదలు భాజపా రాష్ట్రాధ్యక్షుడు బి.వై.విజయేంద్ర వరకు రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు, ఆ సర్కారు అమలు చేస్తున్న గ్యారంటీలను రద్దు చేయించాలన్న లక్ష్యంతో చేస్తున్న వదంతుల ఫలితంగానే ఈ అలజడి రేగింది. మా లక్ష్యమంతా శాసనసభ్యులు, ఎంపీల నియోజకవర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందించాలన్నదే. ప్రతి శాసనసభ్యుడితో ప్రత్యేకంగా మాట్లాడుతూ వారి అవసరాలను సేకరించాం. వాటిని ప్రభుత్వం ముందుంచి తగిన నిధులు అందేలా చేయటమే మా 'పని' అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం వద్ద తగిన నిధులున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకోవడమే ఈ సమీక్ష సమావేశాల వేదికగా మార్చుకున్నామన్నారు.

మా మధ్య సఖ్యత

ముఖ్యమంత్రి సిద్ధరామయ్య- ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సైతం రెండు శక్తి కేంద్రాలు రాష్ట్ర కాంగ్రెస్‌ను అతలాకుతలం చేస్తుంటే మా మధ్య ఏం లేదంటూ ఈ ఇద్దరు అగ్ర నేతలు సందేశమిస్తున్నారు. మైసూరు, బెంగళూరులో వీరిద్దరూ ఒకే వేదిక నుంచి మాట్లాడుతూ సఖ్యత సంకేతాన్ని చూపారు. మా మధ్య అధికార పోరు లేదు. ఉన్నదల్లా విపక్ష నేతలు, ఒకరిద్దరు మా పార్టీ నేతల్లోనే అంటూ సిద్ధరామయ్య మంగళవారం ఓ కార్యక్రమం సందర్భంగా చెప్పారు. మరోవైపు డీకే శివకుమార్ కేపీసీసీ సారథిగా పార్టీ నేతలకు హెచ్చరికలు జారీ చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు బెళగావి సమావేశంలో ఏదైనా పార్టీ కార్యకర్తల సంఘటితత్వం ఆధారంగానే పిలుపునివ్వాలి. ఈ పిలుపును నేతలంతా అందిపుచ్చుకోవాలన్నారు. మాకు అధికారాన్ని అందుకోవాలని ఆశలేదు. మా లక్ష్యమంతా 2028 ఎన్నికలు మాత్రమే. ఆలోగా ఆత్రుత ఎందుకని నేతలకు హితవు పలికారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వీలైనంత స్నేహ ఇష్టం, ఆయను సజావుగా పాలించే సహకారం అందించాలని డీకే సూచించారు. ఒకరిద్దరు నేతలు నన్ను రెండు మూడు నెలల్లో ముఖ్యమంత్రి కావాలని బహిరంగంగా మాట్లాడారు. నాకు లేని తొందర వారికెందుకని డీకే ప్రశ్నించారు. మాధ్యమాల్లో పార్టీ వ్యవహారాలపై బహిరంగంగా మాట్లాడిన రామనగర ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్‌కు నోటీసులు జారీ చేస్తానంటూ డీకే హెచ్చరించారు. ఆయనతో పాటు మాగడి ఎమ్మెల్యే బాలకృష్ణకు కూడా డీకే శివకుమార్ పరోక్షంగా హెచ్చరికలు పంపారు.

మళ్లీ.. అదే తీరు

సీనియర్ ఎమ్మెల్యే బీఆర్ పాటిల్ మరోసారి నోరు జారారు. ఇప్పటికే మంత్రి జమీర్ అహ్మద్ చూస్తున్న గృహ నిర్మాణ శాఖపై అసంతృప్తి వ్యక్తం చేసిన ఆయన మరో వీడియోతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై విమర్శలతో వార్తల్లో నిలిచారు. ఓ వ్యక్తితో మొబైల్‌లో మాట్లాడిన ఆయన.. 'సిద్ధరామయ్యకు అదృష్టం కలిసొచ్చి ముఖ్యమంత్రి అయ్యారు. ఆయనను సోనియాగాంధీకి పరిచయం చేసిందే నేనే. నాకు గాడ్ ఫాదర్ లేక ముఖ్యమంత్రి కాలేకపోయా' అంటూ చెప్పిన ఆడియో మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. బీఆర్ పాటిల్ మాటలపై ముఖ్యమంత్రి స్పందిస్తూ మేమిద్దరం స్నేహితులం. నాతో చనువుగా ఉండే బీఆర్ పాటిల్‌తో నేరుగా మాట్లాడగలను. అదృష్టమో, అవకాశమో.. ఏదో ఒకటి కలిసొచ్చి ముఖ్యమంత్రి అయ్యాను కదా అంటూ సిద్ధరామయ్య బదులిచ్చారు. మొత్తంగా రణ్‌దీప్ సింగ్ సుర్జేవాలా సమీక్ష సమయంలో బీఆర్.పాటిల్ వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. నేను రణ్‌దీప్ సింగ్‌కు చెప్పాల్సిందంతా చెప్పాను. నిర్ణయం వారిదేనంటూ బీఆర్ పాటిల్ బదులిచ్చారు.

బీఆర్ పాటిల్

వాస్తవ వార్తల కోసమే పోరాటం

స్పష్టం చేసిన సిద్ధరామయ్య

కార్యక్రమ ప్రారంభ జ్యోతి వెలిగిస్తున్న సిద్ధరామయ్య

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : వాస్తవాంశాలతో కూడిన వార్తల కోసం వేచి చూసే యుగంలో ఉన్నామని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పేర్కొన్నారు. అబద్ధపు వార్తలు, తమకు అనుకూలంగా రాసుకునే వార్తల సంఖ్య ఎక్కువ కావడం దురదృష్టకరమని అన్నారు. ప్రచార మాధ్యమాలు తనతో పాటు, ఏ నేతనూ మెప్పించేలా వార్తలు ప్రసారం చేయకూడదని హితవు పలికారు. కర్ణాటక మాధ్యమ అకాడమీ, సమాచార శాఖ, వర్కింగ్ జర్నలిస్టుల సంఘం సంయుక్తంగా నిర్వహించిన పత్రికా దినోత్సవం-2025లో భాగంగా నిర్వహించిన చర్చాగోష్ఠిలో విలేకరులకు ఉచిత బస్సు పాస్, ఆరోగ్య సంజీవని పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఊహలతో కూడిన వార్తలు రాయడం, సొంతంగా విశ్లేషించడాన్ని మానుకోవాలని హితవు పలికారు. పత్రికలు, ఛానెళ్లు స్వతంత్రంగా, భయం లేకుండా వార్తలు రాయడాన్ని కొనసాగించాలని సూచించారు. తనకు వ్యతిరేకంగా పత్రికలు, ఛానెళ్లు తప్పుడు వార్తలు ముద్రించినా, ప్రసారం చేసినా తాను ఫోన్ చేసి ప్రశ్నించనని చెప్పారు. తన కారుపై కాకి కూర్చుంటే, దాన్నే వార్తగా రోజంతా చూపించడం సబబేనా అని ప్రశ్నించారు. ఆధునిక యుగంలో మూఢ నమ్మకాలను ప్రజల నుంచి దూరం చేయవలసిన బాధ్యత ప్రచార మాధ్యమాలపై ఉందన్నారు. స్వాతంత్ర్యానికి ముందు ప్రజలను జాగృతపరిచేలా పత్రికలు ఉండేవని గుర్తు చేశారు. రాజ్యాంగంలోని విలువలు కాపాడడం పాత్రికేయుల ధర్మమని చెప్పారు. ద్వేషాన్ని రెచ్చగొట్టేవారికి వ్యతిరేకంగా పని చేయాలని సూచించారు.

ప్రభుత్వం సమకూర్చిన బస్సు పాస్‌లను ప్రదర్శిస్తున్న విలేకరులు

శ్రామికుల హక్కులను కాలరాస్తున్న కేంద్రం

ప్రసంగిస్తున్న షబ్బీర్, నాయకులు

రాయచూరు, న్యూస్‌టుడే : శ్రామికుల హక్కులను హరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈనెల 9న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షబ్బీర్ పిలుపునిచ్చారు. హట్టి పట్టణంలో మంగళవారం కట్టడ, ఇతర నిర్మాణ కార్మికుల సంఘం తాలూకా రెండో సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా షబ్బీర్ ప్రసంగిస్తూ సమ్మెను జయప్రదం చేస్తే ఎన్‌డీఏ ప్రభుత్వం దిగి వస్తుందన్నారు. మరో వారం రోజుల్లో నిర్వహిస్తున్న ఆందోళనకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కోవిడ్ సమయంలో ప్రభుత్వాలు కార్మికులు ఆశించిన విధంగా సాయం చేయలేదని, కార్మిక కల్యాణ మండలి నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు. వీటిపై దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. 19 మందితో తాలూకా నూతన సమితిని నియమించినట్లు వెల్లడించారు. సమావేశంలో ప్రతినిధులు రమేష్ వీరాపుర, హనీఫ్, వనజాక్షి, ఫక్రుద్దీన్, వెంకటేష్, పెంచలయ్య, సాహీరా బేగం, రజియాబేగం పాల్గొన్నారు.

మాన్వి : కార్మిక, రైతు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 9న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు మద్దతివ్వాలని వివిధ కార్మిక సంఘాల సంచాలకులు కోరారు. మంగళవారం పత్రికా భవనంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని పోరాటాలు చేస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలన్నారు. 22 ప్రధాన అంశాలను ప్రస్తావిస్తూ సమ్మెకు పిలుపు ఇచ్చినట్లు వివరించారు. సమావేశంలో పోరాట సమితి సంచాలకుడు డీహెచ్ కాంబ్లీ, సంఘాల సంచాలకులు సంగయ్యస్వామి చించరకి, సిద్ధరామయ్యస్వామి, చెన్నమ్మ, లలితా, రాజేశ్వరి, అబ్రహం, సరస్వతి, ఈరమ్మ తదితరులు పాల్గొన్నారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కాంబ్లీ, తదితరులు

ఉపాధ్యాయుల సేవలు అనన్యం

సన్మానం స్వీకరించిన గురువులతో నిర్వాహకులు

రాయచూరు, న్యూస్‌టుడే : పదవీ విరమణ చేసిన ముఖ్య గురువులు, ఉపాధ్యాయులను ప్రాథమిక ఉపాధ్యాయులు, జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం, బీఈవో కార్యాలయం అధికారులు, సిబ్బంది సోమవారం రాత్రి ప్రభుత్వ ఉద్యోగుల భవనంలో ఘనంగా వీడ్కోలు పలికి సత్కరించారు. 20 ఏళ్లుగా సేవలందిస్తున్న టీచర్లకు సీనియారిటీ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ఉప నిర్దేశకురాలు ఇందిరా మాట్లాడుతూ సుదీర్ఘకాలం విద్యార్థులకు జ్ఞాన జ్యోతులు వెలిగించిన గురువుల సేవలను మరువలేమన్నారు. ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణ శావంతగేరా మాట్లాడుతూ అన్ని వృత్తులతో పోలిస్తే ఉపాధ్యాయ ఉద్యోగం సంతృప్తికరం, పవిత్రమైందని తెలిపారు. విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని అభిలషించారు. తాలూకా బీఈవో ఈరణ్ణ కోసిగి మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరికీ మార్గదర్శన చేయాలని కోరారు. తాలూకా ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు మల్లేష్ నాయక్ మాట్లాడుతూ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. కార్యక్రమంలో పరిమళ, ప్రసన్నకుమార్, రాఘవేంద్ర గబ్బూరు, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సిరివార, (మాన్వి) : ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవంతో కూడుకున్నదని, దాని పవిత్రతను కాపాడుకోవాలని ప్రిన్సిపల్ వెంకటేశ్ నవకల్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆయన ప్రిన్సిపల్‌గా పనిచేస్తూ పదవీ విరమణ చేశారు. స్థానిక సంఘ సంస్థల ఆధ్వర్యంలో ఆయనకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ దేశ నిర్మాతలను సృష్టించే శక్తి ఉపాధ్యాయులకు ఉందన్నారు. పట్టణ పంచాయతీ ఉపాధ్యక్షుడు చెన్నప్ప, కన్నడ సేన తాలూకా అధ్యక్షుడు వెంకటేశ్, ము దాయం ప్రముఖులు శరణప్ప, మహాదేవ్, బసవరాజ్, అయ్యప్ప, బసవరాజ్ హీరా, రాజా భోవి పాల్గొన్నారు.

www.JANAKULA.IN

వెంకటేశ్ దంపతులను సన్మానిస్తున్న స్థానిక ప్రముఖులు

ఆటోలో ప్రేమికుల చివరి శ్వాస

బెళగావి, న్యూస్‌టుడే : తమ ప్రేమను ఇరువైపుల కుటుంబ సభ్యులు అంగీకరించలేదన్న బాధతో రాఘవేంద్ర జాధవ్ (28), రంజితా చోబరి (26) అనే ఇద్దరు ప్రేమికులు చివరికి తీవ్ర నిర్ణయమే తీసుకున్నారు. ఆ ఇద్దరూ ఓ ఆటోలో విషం తాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. కర్ణాటకలోని బెళగావి జిల్లా గోకాక్ పట్టణ శివారు ప్రాంతం చిక్కనంది గ్రామానికి చెందిన వీరిద్దరూ కొన్నేళ్ల నుంచి పరస్పరం ప్రేమించుకున్నారు. రంజితకు మరో యువకునితో పక్షం రోజుల కిందటే వివాహాన్ని నిశ్చయం చేశారు. ఇదే బాధతో ఇద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. గోకాక్ గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కారు పల్టీకొట్టి.. ఐదుగురి దుర్మరణం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : దొడ్డబళ్లాపుర సమీపంలో మంగళవారం ఉదయం సంభవించిన రోడ్డు ప్రమాదంలో ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. కరేనహళ్లికి చెందిన నారాయణప్ప (70), పురుషోత్తమ (62), కాళప్ప (69), డీఎన్ ఈశ్వరప్ప (75) కారు డ్రైవరు నరసింహమూర్తి (50) అనే వ్యక్తులను మృతులుగా గుర్తించారు. దొడ్డబళ్లాపుర నుంచి మంచేనహళ్లి సమీపంలోని భీమేశ్వర బెట్టకు వెళుతుండగా, మాకళి వద్ద లారీని ఓవర్‌టేక్ చేసే సమయంలో కారు అదుపు తప్పి పల్టీలు కొట్టింది. నలుగురు అక్కడికక్కడే మరణించగా, ఆసుపత్రికి తరలిస్తుండగా మరొకరు మార్గమధ్యలో మరణించారు. తీవ్రంగా గాయపడిన వారిని చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దొడ్డబళ్లాపుర గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

చక్కగా చదువుకోమంటే..విద్యార్థి బలవన్మరణం

శివమొగ్గ, న్యూస్‌టుడే : తక్కువ మార్కులు వస్తున్నాయని, ఇతర వ్యాపకాలు విడిచిపెట్టి శ్రద్ధగా చదువుకోవాలని తల్లిదండ్రులు హితవు చెప్పడం ఆ బాలుడికి నచ్చలేదు. స్వేచ్ఛగా ఉండనివ్వడం లేదంటూ నిఖిల్ (14) అనే బాలుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సాగర తాలూకా తుంబె గ్రామానికి చెందిన నిఖిల్ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదో తరగతి విద్యార్థి. ఎనిమిదో తరగతిలో తక్కువ మార్కులు రావడంతో శ్రద్ధగా చదువుకోవాలని హితవు చెప్పడంతోనే బలవన్మరణానికి పాల్పడ్డాడని సాగర గ్రామీణ ఠాణా పోలీసులు గుర్తించారు.

ప్రభుత్వ వైద్యుడు..గుండెపోటుతో మృతి

శివమొగ్గ, న్యూస్‌టుడే : భద్రావతి తాలూకా హొళెహొన్నూరుకు చెందిన వైద్యుడు సందీప్ (48) గుండెపోటుతో మరణించారు. ప్రభుత్వ సముదాయ ఆరోగ్య కేంద్రంలో గత ఎనిమిదేళ్లుగా ఆయన సేవలు అందిస్తున్నారు. మంగళవారం ఉదయం ఆరోగ్య కేంద్రానికి వెళ్లేందుకు సిద్ధమవుతూ ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. ఆసుపత్రికి తరలించేలోగా ఆయన మరణించారు.

వాల్మీకి మండలి కేసు సీబీఐకి అప్పగింత

బెంగళూరు (మారతహళ్లి) : వాల్మీకి అభివృద్ధి మండలిలో అక్రమాలకు సంబంధించి కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ప్రత్యేక దర్యాప్తు దళంతో కేసు పక్కదారి పడుతోందని ఎమ్మెల్యే బసనగౌడ పాటిల్ యత్నాళ్, మాజీ మంత్రి అరవింద లింబావళి ఉన్నత న్యాయస్థానంలో అర్జీ వేసుకున్నారు. కార్పొరేషన్‌లో నగదు పక్కదారి పట్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉన్నతాధికారి పి. చంద్రశేఖరన్ గత ఏడాది మే 26న 5 పుటల మరణ వాఙ్మూలం రాసి ఆత్మహత్య చేసుకున్నారు. ఆ లేఖలో ఉన్న వివరాల ఆధారంగా సిట్ దర్యాప్తు చేయలేదని, మాజీ మంత్రి నాగేంద్రను కాపాడేలా విచారణ కొనసాగిందంటూ యత్నాళ్, లింబావళి వేసుకున్న అర్జీ విచారణను పూర్తి చేసి న్యాయస్థానం ఈ ఆదేశాలు ఇచ్చింది.

చిరస్మరణీయుడు డాక్టర్ బీసీ రాయ్

వైద్యుల దినోత్సవాన్ని ప్రారంభిస్తున్న వైద్యులు

మాన్వి, న్యూస్‌టుడే : పేదల పాలిట ఆరాధ్యదైవం డాక్టర్ బీసీ రాయ్ అని పలువురు వైద్యులు కొనియాడారు. స్థానిక ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ మాజీ అధ్యక్షుడు డాక్టర్ శరణప్ప బల్లటగి మాట్లాడుతూ మహాత్మాగాంధీని ఆదర్శంగా తీసుకుని బీసీ రాయ్ పేదల ఉన్నతికి శ్రమించారన్నారు. పేదల కోసమే కోల్‌కతాలో ఆసుపత్రిని ప్రారంభించారన్నారు. డాక్టర్ చంద్రశేఖరయ్య స్వామి మాట్లాడుతూ ఉచిత చికిత్సలకు మరో పేరు బీసీ రాయ్ అన్నారు. తాలూకా వైద్యాధికారి డాక్టర్ శరణబసవరాజ్, వైద్యులు హనుమేష్, సంగమేశ్, శ్రీధర్ ఇల్లూరు, సుధాకరరెడ్డి, వివేకానంద, అరవింద్‌కుమార్, ఆరోగ్య శిక్షణాధికారులు బాలప్పనాయక్, బాబుచిన్ను, బసయ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నక్కుంది పంచాయతీ ఎన్నిక ఏకగ్రీవం

మాన్వి, న్యూస్‌టుడే : తాలూకాలోని నక్కుంది గ్రామ పంచాయతీ మూడో వ్యవధికి మంగళవారం ఎన్నిక నిర్వహించారు. నూతన అధ్యక్షురాలిగా ఈరమ్మ దేవప్ప, ఉపాధ్యక్షుడిగా రాజశేఖరగౌడ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన టీపీఈవో ఖాలీద్ అహ్మద్ తెలిపారు. పంచాయతీలో 11 మంది సభ్యులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇద్దరు సభ్యులు ఎన్నికకు దూరంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను సభ్యులు సత్కరించారు. స్థానిక ప్రముఖులు అభినందించారు.

ఏడాదిగా అందని సాయం

పాత్రికేయులతో మాట్లాడుతున్న వీరనగౌడ, ప్రతినిధులు

రాయచూరు : భవన నిర్మాణ కార్మికులకు అవసరమైన పింఛన్, పిల్లలకు విద్య, వివాహాలకు సాయం, మరణించిన కార్మికుడి కుటుంబానికి చేయూత పథకాలను సక్రమంగా కొనసాగించాలని కేఎస్‌డబ్ల్యూసీ సంఘం అధ్యక్షుడు వీరనగౌడ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారు. ఆయన మంగళవారం పత్రికాభవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమస్యలను పరిష్కరించాలని చాలా సార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదని వాపోయారు. కార్మికుల సంక్షేమ నిధికి వసూలవుతున్న సెస్‌ను సాయానికి కాకుండా.. టూల్‌కిట్లకు ఖర్చు చేస్తూ సొమ్మును వృథా చేస్తున్నారని బాధపడ్డారు. పథకాలను ఏటా అమలు చేయకపోతే కార్మికశాఖ మంత్రి సంతోష్ లాడ్ ఇంటి వద్ద ధర్నా చేస్తామని ఆయన హెచ్చరించారు. ప్రతినిధులు ఆనందప్ప, వీరణ్ణ, రంగప్ప, తిమ్మప్ప, భీమప్ప, నాగరాజ్, వీరేశ్ పాల్గొన్నారు.

సమష్టి పోరుతో ఎయిమ్స్‌ను సాధించుకుందాం

రాయచూరు : రాయచూరు శాసన సభ్యుడు శివరాజ్ పాటిల్, ఎయిమ్స్ సాధనా పోరాట సమితి ప్రతినిధులు వ్యక్తిగత పంతాలకు పోకుండా, ఎయిమ్స్‌ను సాధించుకునేందుకు ఐఐటీ పోరాట తరహాలో ఉద్యమం చేయాలని విద్యార్థి క్షేమాభివృద్ధి సంఘం రాష్ట్రాధ్యక్షుడు కె.రాజేష్‌కుమార్ విజ్ఞప్తి చేశారు. భాజపా నాయకులు ఉద్యమకారులపై పెట్టిన కేసులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన పత్రికా భవన్‌లో విలేకరులతో మాట్లాడారు. వైద్య పరంగా వెనుకబడిన జిల్లాలో ఎయిమ్స్‌ను స్థాపించాల్సిన అవసరముందన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై గట్టి ఒత్తిడి తేవాలని ఆయన విన్నవించారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

మొక్కనాటి నీరు పోస్తున్న న్యాయమూర్తులు

మాన్వి, న్యూస్‌టుడే : మన చుట్టూ ఉన్న పరిసరాలు, పర్యావరణాన్ని సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మున్సిఫ్ కోర్టు సివిల్ న్యాయమూర్తి శివరాజ్ వి సిద్ధేశ్వర పేర్కొన్నారు. తాలూకా న్యాయ సేవా సమితి, తాలూకా అటవీశాఖ, న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. జూనియర్ న్యాయమూర్తి ఆనంద్ కొణ్ణూరు, వలయ అటవీ శాఖాధికారి సురేష్ అలమేలు, ఏపీపీ అర్చనా యాదవ్, న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రవికుమార్ పాటిల్, ఉపాధ్యక్షుడు మనోహర్ విశ్వకర్మ, కార్యదర్శి చెన్నబసవనాయక్, సీనియర్ న్యాయవాదులు గుమ్మబసవరాజ్, అమరేశప్ప, కొరవయ్యనాయక్, మల్లేశ్ మాచనూరు, దత్తాత్రేయ, అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నగరాభివృద్ధి ప్రాధికార అధ్యక్షుడిగా బాబూగౌడ బాదర్లి

బాబూగౌడ బాదర్లి

సింధనూరు, న్యూస్‌టుడే: సింధనూరు నగరాభివృద్ధి ప్రాధికార నూతన అధ్యక్షుడిగా ఎమ్మెల్యే సోదరుని తనయుడు బాబూగౌడ బాదర్లి నియమితులయ్యారు. ఈ మేరకు నగరాభివృద్ధి శాఖ మంగళవారం ఆదేశ పత్రం పంపింది. తెలుగు ప్రముఖుడు వై. నరేంద్రనాథ్‌కు ఇందులో నామినేట్ సభ్యుని పదవి లభించింది. చాన్నాళ్లుగా ప్రాధికారకు పాలక మండలి లేదు. దీంతో రాజకీయంగా అందరి కళ్లూ దీని పైనే ఉన్నాయి. ఎమ్మెల్యే బాదర్లి సీఎం స్థాయిలో పట్టుబట్టి తన వర్గాన్ని పాలకమండలి సభ్యులుగా నియమించుకోవడంలో కృతకృత్యులయ్యారు. తెలుగువారికి ఇందులో చోటు దక్కడంతో క్యాంపుల్లో ఆనందాలు వెల్లివిరిశాయి. సభ్యుడు నరేంద్రనాథ్ తెలుగు పెద్దల నుంచి అభినందనలు అందుకుంటున్నారు. బాబూగౌడ అధ్యక్షుడిగా మొత్తం నలుగురిని ప్రభుత్వం నామినేట్ సభ్యుల్ని నియమించింది. వై. నరేంద్రనాథ్, చంద్రశేఖర్ రెడ్డి, న్యాయవాది ఖాజీ మల్లిక్, మమత మౌలప్ప నూతన సభ్యులయ్యారు. బెంగళూరులో ఉన్న ఎమ్మెల్యే సింధనూరు రాగానే నగరాభివృద్ధి ప్రాధికార నూతన పాలక మండలి ప్రమాణస్వీకారం చేస్తుంది.

జీప్యాట్‌లో నవోదయకు నాలుగు ర్యాంకులు

నవీన్‌కుమార్

మహేశ్

లతా

చంద్రకళ

రాయచూరు, న్యూస్‌టుడే : ఎంఫార్మ్ పీజీ కోర్సుల్లో ప్రవేశానికి జాతీయ స్థాయిలో నిర్వహించిన జీప్యాట్‌లో నవోదయ ఫార్మసీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. నాలుగు ర్యాంకులు దక్కించుకున్నారు. ఆర్.నవీన్‌కుమార్ (479 ర్యాంకు), మహేశ్ (1440), కె.లతా (1672), చంద్రకళా (7633) ర్యాంకులు వచ్చాయి. దేశ వ్యాప్తంగా 47,142 మంది పరీక్ష రాయగా 4714 మంది అర్హత సాధించారు. వీరికి ప్రభుత్వం రూ. 12,400 ఉపకార వేతనం ఇస్తుంది. అదే విధంగా మొహాలి, అహ్మదాబాద్, కోల్‌కతా, గౌహతి, హైదరాబాద్, రాయబరేలి, హాజీపురలో ప్రవేశం పొందేందుకు జరిగిన నైపర్ పరీక్షలో నవోదయ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించారు. మహేశ్‌కు 355, ఆర్. నవీనకుమార్‌కు 662, కె. లతాకు 1278 ర్యాంకులు వచ్చాయి. ర్యాంకర్లను విద్యా సంస్థల ఛైర్మన్ ఎస్.రాజేంద్ర రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ తాడిపత్రి శ్రీనివాస్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ దొడ్డయ్య అభినందించారు.

రిమ్స్ ఆసుపత్రిలో బాలుడి అదృశ్యం

విష్ణునాయక్

రాయచూరు : రిమ్స్‌లో చికిత్సకు చేరిన బాలుడు అదృశ్యమయ్యాడు. మార్కెట్ యార్డు ఠాణా పోలీసులు వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి.. జూన్ 17న తొమ్మిదేళ్ల విష్ణునాయక్ అనే బాలుడిని రిమ్స్ ఐదో అంతస్తు జనరల్ వార్డులోని 503 సంఖ్య గదిలో చేర్పించారు. 22వ తేదీ తెల్లవారుజామున బాలుడు కన్పించలేదు. రిమ్స్‌లోని అన్ని వార్డుల్లోనూ పరిశీలించినా జాడ దొరకలేదు. బంధువుల ఇళ్లకు వెళ్లాడేమోనని తల్లిదండ్రులు విచారించినా ప్రయోజనం లేదు. గుర్తు తెలియని వ్యక్తులు అపహరించి ఉంటారని తల్లి నాగలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ బాలుడు కన్పిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

(c) eenadu

ఈనాడు కర్నూలు
బుధవారం జులై 2, 2025

పందికోనకు జలసత్వాలు

■ పెండింగ్ పనుల పూర్తికి చర్యలు
■ రూ.210 కోట్లతో ప్రతిపాదనలు

ఈనాడు, కర్నూలు : పందికోన జలాశయం పరిధిలో పెండింగ్ పనులు పూర్తి చేయాలని 'కూటమి' ప్రభుత్వం నిర్ణయించింది. హంద్రీనీవా సుజల స్రవంతి (హెచ్ఎన్ఎస్ఎస్) కాల్వ నీటి ఆధారంగా పందికోన ప్రాజెక్టును నిర్మించారు. 61,400 ఎకరాలకు సాగు నీరు ఇవ్వాల్సి ఉంటుంది. ఏళ్లుగా పలు పనులు పెండింగ్‌లో ఉండంతో నిర్దేశించిన ఆయకట్టుకు నీరు అందడం లేదు. ఆయా పనులు పూర్తి చేయడానికి రూ.210 కోట్లు ఖర్చు అవుతాయని అధికారులు ప్రతిపాదించినట్లు ఎస్ఈ పాండురంగయ్య తెలిపారు.

పందికోన జలాశయం

పనులు నిలిపేసిన వైకాపా

హెచ్ఎన్ఎస్ఎస్ నుంచి జిల్లాలో 80 వేల ఎకరాలకు నీరందించేలా అధికారిక నీటి కేటాయింపు జరిగినప్పటికీ నేటి వరకు ఆ స్థాయిలో నీరు తీసుకోలేదు. కాల్వల వ్యవస్థలు సరిగా లేకపోవడమే ఇందుకు ప్రధాన కారణం. పందికోన జలాశయం పరిధిలో ప్రధాన, ఉప కాలువలు నిర్మించలేదు. గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్లపాటు పనులు చేయకుండా నిర్లక్ష్యం చేసింది. వైకాపా అధికారంలోకి వచ్చేనాటికి జరుగుతున్న పనులనూ జీవో నంబరు 365 ప్రకారం ఆపేసింది.

దృష్టి సారించిన కూటమి ప్రభుత్వం

▸ హెచ్ఎన్ఎస్ఎస్ సామర్థ్యాన్ని 3,850 క్యూసెక్కులకు పెంచేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పందికోన జలాశయం ప్రాజెక్టు పరిధిలోనే ఉండడంతో ఆ విస్తరణ ప్రాజెక్టుకు కేటాయించిన నిధుల్లో కొంత మొత్తాన్ని పందికోన జలాశయ పిల్ల కాలువల నిర్మాణానికి ఉపయోగించాలని యోచిస్తున్నారు.

▸ జలాశయం పరిధిలో సుమారు 48 కి.మీ.ల దూరంపాటు అక్కడక్కడా ప్రధాన కాలువ నిర్మాణం జరగాలి. గతంలో కొన్ని పనులు చేసిన నేపథ్యంలో పెండింగు పనులు పూర్తిచేస్తే సరిపోతుంది. డిస్ట్రిబ్యూటరీలు, కొన్ని వంతెనలు, పిల్ల కాలువలు తవ్వాల్సి ఉంటుంది.

▸ ప్రస్తుతం పందికోన జలాశయం నుంచి 19 వేల ఎకరాల వరకు నీరందుతోంది. కాలువల నిర్మాణం పూర్తిస్థాయిలో జరిగితే మిగిలిన 42,400 వేల ఎకరాలకు నీరందుతుంది.

పెరగనున్న నిల్వ సామర్థ్యం

▸ పందికోన జలాశయం వాస్తవ సామర్థ్యం 1.12 టీఎంసీలు కాగా ప్రస్తుతం 0.85 టీఎంసీల కన్నా ఎక్కువ నీటిని నిల్వ చేయడంలేదు. జలాశయ రివిట్‌మెంట్, పారాపిట్ వాల్ తదితర పనులు పెండింగులో ఉండడంతో ముందస్తు జాగ్రత్త చర్యగా జలాశయాన్ని పూర్తిగా నింపడంలేదు.

▸ జలాశయం కుడి కాలువ 37 కి.మీ.లు ఉండగా ఎడమ కాలువ 9.60 కి.మీ.ల దూరంపాటు విస్తరించి ఉంది. ఆయా కాలువల మట్టి పనులు జరిగాయి. అక్కడక్కడా వంతెనలు, కల్వర్టులు కట్టకుండా ఆపేయడంతో కాలువల్లో నీరుపారే పరిస్థితి లేకుండా పోయింది. తాజా ప్రతిపాదనలు ఖరారైతే జలాశయంలో 1.12 టీఎంసీలను నిల్వ చేసుకోవడానికి వీలుంటుంది.

అదుపు తప్పితే... హంద్రీలోకే

మద్దికెర–కొత్తపల్లి మార్గంలో వంతెనపై కూలిపోయిన రక్షణ గోడ

హంద్రీనీవా ప్రధాన కాలువపై గ్రామాల్లో రాకపోకలు సాగించేందుకు నిర్మించిన వంతెనలపై పలు చోట్ల కూలిపోయాయి. వంతెన పైభాగంలో ఇరువైపులా నిర్మించిన రెయిలింగ్ శిథిలమై ప్రమాదకరంగా మారాయి. మద్దికెర మండలంలోని మద్దికెర- కొత్తపల్లి, మద్దికెర- బొజ్జనాయని పేట, మద్దికెర- పెరవలి, మద్దికెర- హంప, పత్తికొండ, దేవనకొండ మండలాల పరిధిలోని పలు గ్రామాల పరిధిలో పలు చోట్ల కూలిపోయాయి. రైతులతోపాటు ప్రజలు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, ఆటోలు.. ఇతర వాహనాలపై రాకపోకలు సాగిస్తుంటారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా కాలువలో పడి కొట్టుకుపోయే పరిస్థితి. సంబంధిత అధికారులు ఎవరూ స్పందించడం లేదని, కనీసం మరమ్మతులు కూడా చేపట్టడం లేదని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ ఏఈ హరిప్రసాద్ మాట్లాడుతూ.. వంతెనల పరిశీలించి ఎలాంటి ప్రమాదం లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. నిర్వహణ విషయమై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. – న్యూస్‌టుడే, పత్తికొండ

6వ పేజీలో
సేవా స్ఫూర్తి.. యువశక్తి దీప్తి

డిప్లొమా పారామెడికల్
Qualification: Inter Any Group
DANS, D-CARDIO, DMLT, DMIT, DMST, DPERFU, DCLT, DDIALY
BOLLINENI MED SKILLS
KIMS HOSPITAL CAMPUS
JOHARAPURAM ROAD, KURNOOL
CELL: 7680945357, 7995013422

నైపుణ్య పాఠం.. ఉపాధికి మార్గం

■ ఇంటి వద్దే ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ ■ యువతకు చేయూతనిచ్చేలా ప్రభుత్వం చర్యలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: పది, ఇంటర్, డిగ్రీ.. ఇలా వివిధ కోర్సులు పూర్తి చేసినవారు మొదట జిల్లా ఉపాధి కల్పన కార్యాలయానికి వెళ్లి తమ పేర్లు నమోదు చేసుకునేవారు. ప్రతి మూడేళ్లకోసారి రెన్యువల్ చేసుకునేవారు. ప్రభుత్వ కొలువుకు దరఖాస్తు చేసుకుంటే ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారా అని మొదట అడిగేవారు.. అప్పట్లో దీనికి ప్రాధాన్యముండేది. కాలక్రమేణా దీని విలువ తగ్గిపోయింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో దీనిని ప్రామాణికంగా తీసుకోవడం లేదు. ఫలితంగా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వైపు ఎవరూ కన్నెత్తి చూడటం లేదు. ప్రస్తుతం ప్రభుత్వ ఉపాధి కల్పన శాఖ అధికారులే విద్యార్థుల వద్దకెళ్లి ఆన్‌లైన్ విధానంలో ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటూ సూచిస్తున్నారు.

సమయం వృథా చేయొద్దు

– వి.దీప్తి, జిల్లా ఉపాధికల్పనాధికారిణి, ఉమ్మడి కర్నూలు జిల్లా

కాలం ఎంతో విలువైనది.. ప్రభుత్వ కొలువే కావాలని.. మెరుగైన వేతనాలు అవసరమంటూ చాలామంది యువతీ యువకులు కాలయాపన చేస్తున్నారు. మొదట ఏదో ఒక కొలువులో చేరాలి. అక్కడ నైపుణ్యాలు పెంపొందించుకొని ముందుకు సాగాలి. ఉద్యోగ మేళాల ద్వారా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా జీవితంలో స్థిరపడే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

ఉద్యోగ మేళాలతో అవకాశాలు

▸ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో ప్రతినెల ఒక్క జిల్లాలో నాలుగు మినీ ఉద్యోగ మేళాలు చొప్పున ఏటా 48 వరకు నిర్వహించాల్సి ఉంది. 2024 జూన్ నుంచి 2025 మే వరకు కర్నూలు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో 75 ఉద్యోగ మేళాలు జరిగాయి. వివిధ కంపెనీల ప్రతినిధులు 1,861 మందిని ఎంపిక చేసుకున్నారు. నంద్యాల జిల్లాలో 61 ఉద్యోగ మేళాలు నిర్వహించగా 2,961 మందికి ఉపాధి చూపారు. కొలువులు సాధించినవారిలో కొందరు నిలదొక్కుకుంటుండగా.. మరికొందరు మధ్యలో నిలిచిపోతున్నారు. కొందరు మాత్రం ఉద్యోగాల్లో ప్రతిభ చాటుతున్నారు.

▸ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయాల ద్వారా ఈ ఏడాది కొత్తగా స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను ప్రభుత్వం నిర్వహిస్తోంది. పది, ఇంటర్.. ఆపై చదివినవారై.. 18-35 ఏళ్ల వయస్సు వారికి మూడు నెలలపాటు రిటెయిల్ సేల్స్ అసోసియేట్స్ సర్టిఫికెట్ కోర్సుల్లో తర్ఫీదు ఇవ్వనున్నారు. మొదటి దఫా జిల్లాలో 30 మందికి శిక్షణ ఇప్పించి వారికి ఉపాధి చూపేందుకుగాను ప్రభుత్వం రూ.2.80 లక్షలు మంజూరు చేసింది. జిల్లా ఉపాధికల్పన కార్యాలయం ఆధ్వర్యంలో త్వరలో శిక్షణ ప్రారంభంకానుంది.

చరవాణిలోనే నమోదు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆన్‌లైన్ విధానం ప్రవేశపెట్టింది. ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్ కోసం జిల్లా ఉపాధి కల్పన కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్దే ఆన్‌లైన్ విధానంలో చరవాణి ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునేలా employment.ap.gov.in వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. పదో తరగతి పాసైన విద్యార్థి ఈ వెబ్‌సైట్‌లో తన ఆధార్ నంబరుతో లాగిన్నైతే లాగిన్, పాస్‌వర్డ్ వస్తుంది. విద్యార్థి అందులో లాగిన్నై పదో తరగతి మార్కుల జాబితా, కుల ధ్రువీకరణ పత్రం, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, సంతకం స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంది. ఆ తర్వాత విద్యార్థి చరవాణికి ఓటీపీ వస్తుంది. దీనిని నమోదు చేయాలి. వివరాలను పరిశీలించి రిజిస్ట్రేషన్ పత్రం జారీ చేస్తారు.

కొలువు సమాచారం అందిస్తూ..

జిల్లాలో పది, ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ చదివినవారిలో 47,263 మంది ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆన్‌లైన్ విధానంలో నమోదు చేసుకున్న విద్యార్థులకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం ఆధ్వర్యంలో employment.ap.gov.in, www.ncs.gov.in వెబ్‌సైట్ల ద్వారా ఉద్యోగమేళా సమాచారం, కెరీర్ గైడెన్స్, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఉద్యోగ అవకాశాలు తదితర సమాచారాన్ని చేరవేస్తున్నారు.

● పదో తరగతి తర్వాత ఏం చదవాలి.. ఏ కోర్సులు చేస్తే ఉద్యోగావకాశాలు బాగుంటాయి. ప్రస్తుతం డిమాండ్ ఉన్న కోర్సులేవీ.. తదితర సమగ్ర వివరాలను జిల్లా ఉపాధి కల్పన అధికారులు కెరీర్ గైడెన్స్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు నిత్యం మార్గనిర్దేశనం చేస్తున్నారు.

సకాలంలో బడి బస్సులు నడిపిస్తాం

■ విద్యార్థుల ఇబ్బందులు తొలగిస్తాం ■ 'ఈనాడు' ఫోన్‌ఇన్‌లో జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులు

'విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు సకాలంలో నడిపేలా చర్యలు తీసుకుంటాం. వారి ఇబ్బందులు తొలగిస్తాం. బస్సు సౌకర్యం లేని ప్రాంతాల్లో నూతన సర్వీసులు ఏర్పాటుచేసేలా చూస్తాం' అని జిల్లా ప్రజా రవాణా అధికారి శ్రీనివాసులు తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభమై 20 రోజులవుతోంది. చాలా ప్రాంతాల్లో బస్సులు అస్తవ్యస్తంగా నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం ఫోన్‌ఇన్ నిర్వహించగా పలువురు విద్యార్థులు ఫోన్ చేసి తమ సమస్యలను నివేదించారు. – న్యూస్‌టుడే, కర్నూలు ఆర్టీసీ

చరవాణిలో సమస్యలు వింటున్న ప్రజా రవాణాధికారి శ్రీనివాసులు, పక్కన సహాయ మేనేజర్ చలపతి

? ఆదోని నుంచి నదిచాగి వరకు నడిచే విద్యార్థి బస్సును మేలిగనూరు వరకు పొడిగించాలి. - వెంకటేశ్, మేలిగనూరు

✔ మేలిగనూరు వరకు పొడిగించేలా ఆదోని డిపో మేనేజర్‌కు ఆదేశాలు ఇస్తాం.

? నగర సర్వీసులుంటే విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీనిపై దృష్టి పెట్టాలి. - జోహెబ్, కర్నూలు

✔ సిటీ సర్వీసుల అంశం నా పరిధిలో లేదు. దీనిని కేంద్ర కార్యాలయం నిర్ణయిస్తుంది.

? హాలహర్వి నుంచి గూళ్యం వరకు నడిచే బస్సు ఉదయం రెండు ట్రిప్పులు, సాయంత్రం ఒక ట్రిప్పు మాత్రమే నడుస్తోంది. ఫలితంగా విద్యార్థులు ఇంటికి సకాలంలో చేరుకోలేకపోతున్నారు. సాయంత్రం కూడా రెండు ట్రిప్పులు నడిపితే బాగుంటుంది. - నాగరాజు, గూళ్యం

✔ సాయంత్రం వేళలోనూ రెండు ట్రిప్పులు నడిపేలా చర్యలు తీసుకుంటాం. ఇప్పటికే డిపో మేనేజర్‌కు ఫోన్‌లో సమాచారం ఇచ్చాం.

? పత్తికొండ-ఎమ్మిగనూరు వయా కైరుప్పల మీదుగా నడిచే బస్సు సర్వీసులు సమయానికి రావడం లేదు. - రవికుమార్, కైరుప్పల

✔ ప్రతి డిపో పరిధిలో విద్యార్థులకు అనుకూలమైన సమయంలో బస్సులు నడపాలి. వారికి ఇబ్బందులు లేకుండా సంబంధిత డిపో మేనేజర్లకు ఆదేశాలు ఇస్తాం.

? హుసేనాపురంలో సర్వీసు రోడ్డుపై బస్సులు ఆపడం లేదు. విద్యార్థులు ప్రధాన రహదారిపైకి వస్తున్నారు. తగిన చర్యలు తీసుకోవాలి. - మాలిక్ బాషా, గడివేముల

✔ కర్నూలు డిపో మేనేజరుతో చర్చించి సర్వీసు రోడ్డుపై బస్సులు ఆపేలా చూడమని చెబుతాం. విద్యార్థుల భద్రత కూడా మాకు ముఖ్యమే.

? పుల్లయ్య ఇంజినీరింగ్ కళాశాల వద్ద సాయంత్రం వేళల్లో కర్నూలు వైపు వెళ్లే బస్సులు ఆపడం లేదు. - అఖిలేష్

✔ కర్నూలు, నందికొట్కూరు డిపోలకు చెందిన బస్సులన్నీ కళాశాల వద్ద ఆపేలా డిపో మేనేజర్ ద్వారా డ్రైవర్లు, కండక్టర్లకు తగిన ఆదేశాలు జారీ చేస్తాం.

? ఆదోని-శిరిగుప్ప మధ్య బస్సులు సకాలంలో నడపకపోవడంతో ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థులు బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. - నజీరుద్దీన్, మదిరె

✔ విద్యార్థులకు అనుకూలంగా ఉండే సమయంలోనే బస్సులు నడుపుతున్నాం. ఏవైనా సమస్యలుంటే డిపో మేనేజర్‌తో మాట్లాడి పరిష్కరిస్తాం.

? ఎమ్మిగనూరు నుంచి రాగిమాన్‌దొడ్డికి సాయంత్రం 4 గంటలకు బస్సు నడుస్తుంది. 5 గంటలకు కూడా నడిపితే విద్యార్థులు, గ్రామస్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. - సుబ్బరాయుడు, రాగిమాన్‌దొడ్డి గ్రామం

✔ సాయంత్రం 5 గంటలకు కూడా బస్సు నడిపేలా డిపో మేనేజర్‌కు సూచిస్తాం. అందరికీ అనుకూలమైన సమయంలో బస్సు నడుపుతాం.

www.JANAKULA.IN

93.83 శాతం పింఛన్ల పంపిణీ

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛను లబ్ధిదారులకు మంగళవారం ఉదయం నుంచి నగదు పంపిణీ చేశారు. కర్నూలు జిల్లాలో 2,36,640 మందికిగాను 2,22,045 మందికి అందించారు. జిల్లా పరిధిలో 93.83 శాతం మేర పింఛన్లు పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు.

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY & SCIENCES : TIRUPATI
(AUTONOMOUS)
Venkatapuram (V), Karakambadi Road, Renigunta (M), Tirupati. AP
NBA & NAAC Accredited Institution
17 Years of Academic Excellence and for Discipline
Trusted by 76 Recruiters for on campus drives
B.Tech - CSE, AI&ML, AI&DS, CSE (Data Science), CSIT, CSE (Cyber Security), ECE, EEE, Mech Engg. and Civil Engg.
M.Techs - Computer Science & Engineering, Digital electronics & Communication Systems, Power systems, Production Engineering & Engineering Design, Structural Engineering, Master of Business Administration, Master of Computer Applications.
Contact - 9701591084
Date:01-07-2025 Sd/- PRINCIPAL

కరపత్రాలు విడుదల చేస్తున్న మంత్రి టీజీ భరత్ తదితరులు

ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజలకు వివరించాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. నగరంలోని మంత్రి కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో మంత్రి మంగళవారం ముఖ్య సమావేశం నిర్వహించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంపై దిశా నిర్దేశం చేశారు. ప్రజలకు మంచి చేయడం ఒక భాగమైతే.. చేస్తున్న మంచి కార్యక్రమాలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పడం మరో భాగమన్నారు. పార్టీ నగర అధ్యక్షులు నాగరాజు యాదవ్, కార్పొరేషన్ డైరెక్టర్లు ముంతాజ్, సంజీవలక్ష్మి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దిగువకు పరవళ్లు

■ త్వరలో కాలువలకు నీటి విడుదల

కృష్ణమ్మ బిరబిరా పరుగులు పెడుతోంది.. తుంగభద్ర పరవళ్లు తొక్కుతోంది.. ఎగువన కురిసిన వర్షాలకు వే'గంగా' దిగువకు జలప్రవాహం మొదలైంది.. ఆయకట్టు రైతులు వరిమళ్లు సిద్ధం చేసుకొంటున్నారు.. నీటి విడుదలకు జలవనరుల శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. జిల్లా భౌగోళిక పరిస్థితుల నేపథ్యంలో సాధారణంగా ఆగస్టు నెలలో నీటిని విడుదల చేస్తుంటారు.. ఎగువన భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఈసారి త్వరగా నీటి విడుదల చేయనున్నారు. ఫలితంగా రైతులకు మేలు జరగనుంది. – న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

అంశం	కేసీ	ఎల్లెల్సీ	ఎస్సార్బీసీ	హంద్రీ	తెలుగుగంగ
కి.మీ.లు	305	78	144	135	96
డిస్ట్రిబ్యూటర్లు	293	66	21	11	39
ఆయకట్టు (ఎకరాలు)	2.68లక్షలు	1.51లక్షలు	1.90లక్షలు	80వేలు	1.14లక్షలు
కేటాయించిన నీరు (టీఎంసీలు)	31.90	24	19	12	29
కాల్వలో నీటి సామర్థ్యం (క్యూసెక్కులు)	3,800	750	2,400	3,850	5,000

వే'గంగా' తరలివస్తోంది

❐ కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతానికి సాగు, తాగునీరు అందించే తుంగభద్ర జలాశయానికి భారీగా వరద చేరుతోంది. గేట్ల స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది డ్యాంలో 80 టీఎంసీల నీటిని నిల్వ చేయాలని నిపుణులు సూచించారు. ప్రస్తుతం జలాశయంలో 72 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 70 వేల క్యూసెక్కుల వరకు ఉంది. ఈ నేపథ్యంలో ఏ క్షణంలోనైనా గేట్లు తెరిచే అవకాశముంది. వరద పరిస్థితికి అనుగుణంగా 25 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే తుంగభద్ర నది పరివాహక గ్రామాలకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

❐ శ్రీశైలం జలాశయంలో 870 అడుగులకుపైగా నీటిమట్టం ఉంది. ఇన్‌ఫ్లో లక్ష క్యూసెక్కుల వరకు ఉంది. ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా త్వరలో నీటిని విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

ఆరు లక్షల ఎకరాలకు..

ఉమ్మడి కర్నూలు జిల్లాలో తుంగభద్ర దిగువ కాల్వ, కర్నూలు-కడప (కేసీ), శ్రీశైల ఎడమగట్టు (ఎస్సార్బీసీ), హంద్రీనీవా, తెలుగుగంగ కాల్వలు ప్రవహిస్తున్నాయి. వాటికి 115.9 టీఎంసీల నీటిని కేటాయించారు.. ఎనిమిది లక్షల ఎకరాలకు నీరు అందించాల్సి ఉండగా ఆరు లక్షల వరకే అందుతోంది. ఇందుకు ప్రధాన కారణం కాల్వలు బాగలేకపోవడమే.

పెద్దకర్మ
ప్రేమ, ఆప్యాయతానురాగాలు పంచి కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మాతృమూర్తి
కీ॥శే॥ శ్రీమతి గడ్డం వెంకట రత్నం గారి ఆకస్మిక మృతికి చింతిస్తూ... ఆమె పవిత్రాత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కీ॥శే॥ శ్రీమతి గడ్డం వెంకటరత్నం గారు
W/o లేట్ గడ్డం వెంకన్న గారు
మరణం : 22-6-2025
పెద్దకర్మ : 2-7-2025న బుధవారం ఉ॥ 11 గం॥లకు కర్నూలు పట్టణంలో దేవనగర్ రైల్వేగేట్ ప్రక్కనే ఉన్న M.S.9 ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబడును.
Cell: 63030 79279.
కుమారులు: Dr. జి.ఎస్.రామప్రసాద్, శ్రీ జి.ఉమా మహేశ్వరరావు
కోడళ్లు: Dr. ఎం.భువనేశ్వరి, శ్రీమతి జి.విజయలక్ష్మి
కుమార్తెలు: జి.జి.రాజ్యలక్ష్మి, డాక్టర్ జి.వి.రమాదేవి, డాక్టర్ జి.ఎల్.శోభిత, శ్రీమతి జి.మాలతి
అల్లుళ్లు: లేట్ ఎం.రాజేందర్‌రావు, డాక్టర్ కె.వి.రమణ, డాక్టర్ ఎస్.రాధాకృష్ణ, లేట్ జి.పెంచలయ్య
మనవళ్లు : జి.రోహిత్, డాక్టర్ జి.సుధీర్, కె.ఆశిష్, ఎస్.రాహుల్, డాక్టర్ ఎస్.దీపక్
మనవరాళ్లు : ఎం.సుష్మ, ఎం.డి.సింధూరి, ఎం.సువర్ణ, జి.బి.మేఘన, జి.లాస్య, కె.అభిషిక్త, జి.దేదీప్య, జి.ప్రణవి
మునిమనవళ్లు : నిమయ్, కె.అభిసాయి, పి.నితీష్, జి.అవియాన్
మునిమనవరాళ్లు : పి.దర్శిక, పి.అనగ
G.V.R. చిల్డ్రన్ హాస్పిటల్ యాజమాన్యం & సిబ్బంది
NR పేట, కర్నూలు.

పశ్చిమాన వెనకబడింది!

■ అక్కడికెళ్లేందుకు ఆసక్తి చూపని ఉపాధ్యాయులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ముగిసింది.. ఉపాధ్యాయులంతా పట్టణ బడిలోనే తిష్ఠ వేశారు.. దీంతో పల్లె బడి ఖాళీ అయ్యింది. ఇటీవల జరిగిన బదిలీల ప్రక్రియలో ఉపాధ్యాయులు కర్నూలు, నంద్యాల, ఎమ్మిగనూరు పట్టణాలకు సమీపంలోని పాఠశాలలనే ఎంపిక చేసుకొన్నారు. పశ్చిమ ప్రాంతంలో 16 మండలాలు, చాగలమర్రి, సంజామల, కొలిమిగుండ్ల, అవుకు, ఆత్మకూరు, గడివేముల, రుద్రవరం మండలాలపై తీవ్ర ప్రభావం పడింది.

పాత ప్రాంతాల్లోనే విధులు

బదిలీల ప్రక్రియ పూర్తైనప్పటికీ పాత ప్రాంతాల్లోనే ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. కొంతమందే బదిలీ చేసిన స్థానాలకు వెళ్లారు. పాత ప్రాంతంలో పని చేసే పాఠశాల నుంచి బదిలీ అయి తమకు కేటాయించిన స్థానానికి వెళ్లాలంటే అక్కడ ఉపాధ్యాయుల కొరత ఏర్పడుతోంది. డీఎస్సీ నియామకాలు పూర్తైయ్యేవారకు పాత ప్రాంతంలోనే విధులు నిర్వహించాలని బదిలీ అయిన ఉపాధ్యాయులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు.

223 పోస్టులు అవసరం

▸ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 223 ఉపాధ్యాయ పోస్టులు అవసరమని స్కూల్ ఎడ్యుకేషన్‌కు జిల్లా విద్యాశాఖ గత నెలలో లేఖ రాసినట్లు సమాచారం. ఇందులో ప్రభుత్వ 1, ఎంపీపీ, జిల్లా పరిషత్తులో 214, మున్సిపల్ కార్పొరేషన్‌లో 8 పోస్టుల అవసరం ఉంది.

▸ ఎంపీపీ, జడ్పీలో ఎస్జీటీ ఉర్దూ 12, మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎస్జీటీ ఉర్దూ 12, తెలుగు 45, మున్సిపాలిటీల్లో ఎస్జీటీ ఉర్దూకు సంబంధించి 24 మంది ఉపాధ్యాయులు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. వీరిని అవసరం ఉన్నచోట వినియోగించుకునేందుకు అనుమతివ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలుస్తోంది.

డీఎస్సీపైనే ఆశలు

● రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2,645 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే ప్రకటన ఇచ్చింది. పరీక్షలూ చివరి దశకు చేరుకున్నాయి. ఇందులో ఎస్జీటీ కింద 1,600, స్కూల్ అసిస్టెంట్ కింద 1,045 పోస్టులున్నాయి. ఈ ప్రక్రియ ఆగస్టు నెలాఖరులోపు పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

● ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను నియమిస్తే నాణ్యమైన విద్య అందించడంతోపాటు నిరుద్యోగ యువతకు కొంతమేర ఉపాధి కల్పించినట్లవుతుంది. ఆ దిశగా ప్రభుత్వం దృష్టి సారించాలని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

ఐదు తరగతులకూ ప్రధానోపాధ్యాయుడే!

పత్తికొండ మండలంలోని కోతిరాళ్ల ప్రాథమిక పాఠశాలలో ఐదు తరగతులున్నాయి.. 104 మంది విద్యార్థులున్నారు. కానీ, వారికి బోధించడానికి మాత్రం ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ ఒక్కరే ఉన్నారు. వ్యక్తిగత, ఇతర కారణాలతో ఆయన సెలవు పెట్టినా, పాఠశాల పనిపై మండల కేంద్రానికి వెళ్లినా అంతే సంగతి. గతంలో ఇక్కడ పనిచేసిన ఇద్దరు ఉపాధ్యాయులు పదోన్నతిపై ఇతర ప్రాంతాలకు వెళ్లారు. వారి స్థానంలో ఎవరూ ఇక్కడికి రాలేదు. దీంతో విద్యార్థులకు బోధనతోపాటు వారికి హాజరు వేయడం, క్రమశిక్షణగా కూర్చోబెట్టడం, నూతన ప్రవేశాలు, టీసీలు ఇవ్వడం, మధ్యాహ్న భోజనంపై పర్యవేక్షణ తదితర అంశాలన్నీ ఆయనకు కత్తిమీద సాముగా మారాయి. సరైన బోధన అందక విద్యార్థులు సైతం ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయమై మండల విద్యాధికారులు తిమ్మారెడ్డి, రమేశ్ దృష్టికి 'ఈనాడు' తీసుకెళ్లగా ఇద్దరు ఉపాధ్యాయుల్ని డిప్యుటేషన్‌పై వేస్తామని హామీ ఇచ్చారు. – న్యూస్‌టుడే, కోతిరాళ్ల(పత్తికొండ గ్రామీణం)

2,389 క్యూసెక్కుల నీటి విడుదల

హాలహర్వి, న్యూస్‌టుడే: తుంగభద్ర జలాశయం నుంచి దిగువకు నీరు విడుదల చేశారు. జలాశయం ఎగువన వర్షాలు కురుస్తుండటంతో మంగళవారం ఉదయానికి 33,916 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో దిగువన విద్యుత్తు ఉత్పత్తికి, నదికి కలిపి 2,389 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయంలో 1,624.38 అడుగులు.. 74.49 టీఎంసీలు నీటి నిల్వ ఉంది.

7న ఐఏబీ సమావేశం

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: కర్నూలు జిల్లా సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశం 7వ తేదీ సాయంత్రం 4 గంటలకు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు కర్నూలు సర్కిల్ ఎస్ఈ, ఐఏబీ కన్వీనర్ బి.బాలచంద్రారెడ్డి మంగళవారం తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించే సమావేశంలో తుంగభద్ర దిగువ కాల్వకు నీటి విడుదలపై నిర్ణయం తీసుకుంటారని ఆయన చెప్పారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ
తస్మాద పరిహార్యేర్థే న త్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోను మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప
స్మృతి, వర్ధంతి, జయంతి ప్రకటనల వివరాలకు
కర్నూలు: 99899 97628
80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

(c) eenadu

భావితరం.. ప్రయాణ అపాయం

పాఠశాల బస్సులు అందుబాటులో లేకపోవడం విద్యార్థులకు శాపంగా మారింది. అవుకు మండలంలోని పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. మండలంలోని మెట్టుపల్లె, రామవరం, సుంకేసుల, చనుగొండ్ల, శివవరం గ్రామాలకు చెందిన దాదాపు వంద మంది విద్యార్థులు ఆటోల్లో ప్రమాదకరమైన ప్రయాణాలు సాగిస్తూ బడులకు చేరుకుంటున్నారు. మన్నేనాయక్‌తండా, ఇస్రానాయక్‌తండా, మంగంపేటతండాలకు చెందిన విద్యార్థులు కాలినడక బడులకు వెళుతున్నారు. బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులకు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అవుకు

వంతెన.. ప్రమాదం అంచున

బనగానపల్లి మండలం పండ్లాపురం-నందవరం గ్రామాల మధ్య వాగుపై నిర్మించిన వంతెన ప్రమాదకరంగా ఉంది. వంతెన రక్షణ గోడను ఓ వాహనం ఢీ కొట్టడంతో దెబ్బతింది. ఈ దారిపై నందవరం ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వెళ్తుంటారు. ఏ మాత్రం ఆదమరిస్తే వాహనం వాగులో పడిపోయే ప్రమాదముంది. సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

గట్టు కోత.. గుబులులో అన్నదాత

హొళగుంద మండల పరిధిలో తుంగభద్ర దిగువ కాలువ ప్రవహిస్తుంది. కొన్ని చోట్ల కాలువ డీపీలు, లైనింగ్ గట్టులు కోతకు గురైనా గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఇప్పుడు ప్రమాదకరంగా మారింది. కడ్లమాగి క్యాంపు మార్గంలో టీబీబీ 193 కి.మీ పరిధి కొటేహాల్ క్రాస్

రెగ్యులేటర్ వంతెన రాళ్లు శిథిలమై, లైనింగ్ గట్టు మట్టి కోతకు గురై కుంగింది. పది రోజుల్లో తుంగభద్ర దిగువ కాలువకు నీటిని విడుదల చేయనుండడంతో కాలువ గట్టు కోతకు గురై వంతెన దగ్గర గండిపడే ప్రమాదం ఉందని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, హొళగుంద

సేవా స్ఫూర్తి.. యువశక్తి దీప్తి

● ఎన్‌సీసీలో జాతీయ స్థాయిలో రాణిస్తున్న యువత

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: క్రమశిక్షణ, సమైక్యత, సేవాభావానికి పెట్టింది పేరు ఎన్‌సీసీ. ఆటుపోటే సుగుణాలను విద్యార్థి దశలోనే ఎన్‌సీసీ అలవరుస్తోంది. ఎన్‌సీసీ ద్వారా బలగాల బహుమతి ఉంటుంది. విద్యార్థులు దేశభక్తి అలవర్చుకొని, ప్రైవేటు ఉద్యోగాలు సాధించి దేశానికి సేవ చేస్తూ ప్రదర్శనలు ఇస్తున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థినులు ఈ ఏడాది జాతీయ స్థాయిలో ప్రతిభ చాటారు. నేపథ్యంలో 'ప్రత్యేక కథనం'..

ఎన్‌సీసీతో విద్యార్థులకు ఉపయోగం

✦ ఎన్‌సీసీ ధ్రువీకరణ పత్రం పొందిన వారు దేశానికి సేవ చేసే భాగ్యం, సైన్యంలో చేరేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయి.
✦ 'సి' ధ్రువీకరణ పత్రం పొందితే కొల్లిలోని నౌకాయాన అకాడమీలో చేరవచ్చు.
✦ విమానయాన ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ పొందవచ్చు.
✦ పారా మిలటరీ దళంలో ఎన్‌సీసీ, ఏబీసీ ధ్రువీకరణ పత్రం అభ్యర్థులకు పది మార్కులు అదనంగా ఉంటాయి.
✦ ఇంజినీరింగ్, ఎంబీబీఎస్, ఇతర ఉద్యోగ, కోర్సుల్లో రిజర్వేషన్ ఉపయోగపడుతుంది.

గురితప్పని 'దక్షిత'

నా పేరు దక్షిత. పదోతరగతి చదువుతున్నా. నాన్న దేవేంద్రబాబు ఉపాధ్యాయుడిగా, అమ్మ విమల న్యాయవాద వృత్తిలో రాణిస్తున్నారు. ప్రభుత్వ బడిలో చదవాలనే సంకల్పంతో ఇక్కడే చదువుతున్నా. సైన్యంలో రాణించాలనేది నా లక్ష్యం. 2023లో ఎన్‌సీసీలో చేరి అనంతపురం, కర్నూలులో జరిగిన క్యాంప్‌లో రైఫిల్, కవాతులో ప్రదర్శనలు ఇచ్చాను. 2024లో అనంతపురంలో రైఫిల్ గురి చేసి పతకం సొంతం చేసుకున్నా. అనంతరం జాతీయ స్థాయికి ఎంపిక చేశారు. 2025 మేలో జాతీయ స్థాయి క్యాంపును తమిళనాడులోని ఊటీలో పది రోజుల పాటు నిర్వహించారు. ప్రతి రోజూ కొండలు ఎక్కడం, సాధన చేయడం నేర్పించారు. కవాతులో శిక్షణ ఇచ్చారు. జాతీయ స్థాయిలో పతకం రావడంతో పాటు భవిష్యత్తులో దేశ రక్షణ అధికారిగా రాణించాలని నా ఆశయం.

శత్రువులను ఎదిరిస్తా..

నా పేరు దీపిక. పదోతరగతి చదువుతున్నా. అమ్మా నాన్న బాలస్వామి, మాధవి ఎలక్ట్రీషియన్. దేశభక్తి చాటి శత్రువులను ఎదిరించడం స్వదేశ నా లక్ష్యం. ఎన్‌సీసీలో చేరి రెండేళ్ల పాటు వివిధ క్యాంపుల్లో ప్రదర్శనలు ఇచ్చా. అనంతపురంలో 22 రైఫిల్ పోటీలో సత్తా చాటాను. బెటాలియన్‌లో రైఫిల్‌లో గురి చేసి సాధించా. 2024 జులైలో జరిగిన టీఎస్‌సీ విభాగంలో ఆల్‌వార్ క్యాంప్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి ప్రతిభా పురస్కారం అందుకున్నా. జాతీయ స్థాయిలో ఊటీలో జరిగిన క్యాంపులో పతకాలు సొంతం చేసుకున్నా. దేశానికి సేవ చేయాలన్నదే నా సంకల్పం.

కవాతులో సత్తాచాటి

నా పేరు తులసి. తొమ్మిదో తరగతి చదువుతున్నా. అమ్మానాన్నలు రాజు, నాగమణి వ్యాపారం నిర్వహిస్తున్నారు. సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలన్నదే నా సంకల్పం. అందుకోసం 2024లో ఎన్‌సీసీలో చేరా. అనంతపురం బెటాలియన్, నంద్యాలలో జరిగిన పోటీల విభాగంలో కవాతు, రైఫిల్ షూటింగ్, డ్రిల్‌లో సాధన చేయడంతో పతకం సాధించా. 2025 జూన్‌లో నంద్యాలలో జరిగిన బెటాలియన్ కవాతులో పాల్గొన్నారు. పది రోజుల పాటు శిక్షణ పొందాను. రాష్ట్రస్థాయిలో డ్రిల్, కవాతు పోటీల్లో ప్రదర్శనలు ఇచ్చాను. జాతీయ స్థాయి క్యాంపులో రాణించాలన్నది నా ఆశయం.

జశ్వంత్.. బ్యాడ్మింటన్‌లో భేష్

■ జాతీయస్థాయిలో రాణిస్తున్న విద్యార్థి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: చిన్నప్పటి నుంచి క్రీడలపై ఆసక్తితో షటిల్ బ్యాడ్మింటన్ నేర్చుకున్నాడు నంద్యాల విద్యార్థి జశ్వంత్. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ప్రత్యేకంగా శిక్షణ తీసుకుని ఆటపై పట్టు సాధించాడు. పోటీల్లో రాణిస్తూ.. అండర్‌-13 విభాగంలో ఆల్ ఇండియా ర్యాంకింగ్‌లో 1వ స్థానం, డబుల్స్‌లో 6వ స్థానంలో నిలిచి ప్రశంసలు అందుకుంటున్నాడు.

● నంద్యాల పట్టణం క్రాంతి నగర్‌లోని నంది ప్యారడైజ్‌లో నివసిస్తున్న మహంకాళి గౌతమి, మోహన్‌రాజ్ దంపతుల కుమారుడు మహంకాళి జశ్వంత్. ప్రస్తుతం 7వ తరగతి చదువుతున్నాడు. చిన్నప్పటి నుంచి క్రీడలపై ఆసక్తి చూపుతుండటంతో తల్లిదండ్రులు ప్రోత్సహించారు. బెంగళూరులోని ప్రకాష్ పదుకొనే అకాడమీలో షటిల్ బ్యాడ్మింటన్‌లో శిక్షణ తీసుకుంటున్నాడు. నాలుగేళ్ల నుంచి శిక్షణ తీసుకుంటూ ఆటలో నైపుణ్యం సాధించాడు. ఇప్పటి వరకు ఐదుసార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించాడు. అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నట్లు జశ్వంత్ చెబుతున్నాడు.

పతకం, ట్రోఫీ చూపుతున్న జశ్వంత్

సాధించిన విజయాలు

❍ 2023లో కోల్‌కతాలో జరిగిన జాతీయస్థాయి అండర్-11లో పోటీల్లో బంగారు పతకం సాధించాడు.
❍ 2024లో జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో క్వార్టర్ ఫైనల్స్ వెళ్లి ప్రశంసా పత్రం అందుకున్నాడు.
❍ 2024లో రాంచీ, అస్సాంలో జరిగిన జాతీయ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో క్వార్టర్ ఫైనల్స్ వెళ్లి ప్రశంసాపత్రాలు అందుకున్నాడు.
❍ ఈనెల 27, 28 తేదీల్లో గోవాలో జరిగిన జాతీయ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో సింగిల్స్‌లో కాంస్యం, డబుల్స్‌లో స్వర్ణ పతకాలు సాధించాడు.

రెవెన్యూ అధికారులతో సమీక్షిస్తున్న మంత్రి టి.జి భరత్, పక్కన జేసీ డా.బి.నవ్య, ఆర్డీవో, తహసీల్దార్లు

అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తాం

● మంత్రి టీజీ భరత్

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: కర్నూలు నగరంలో అర్హులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. ప్రభుత్వ అతిథి గృహంలో మంత్రి, జేసీ డా.బి.నవ్య, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, కర్నూలు రూరల్, అర్బన్, కల్లూరు తహసీల్దార్లు వెంకట రమేష్‌బాబు, రవికుమార్, ఆంజనేయులుతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ.. మంగళగిరిలో మంత్రి నారా లోకేశ్ ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేసినట్లుగా కర్నూలులో కూడా పంపిణీ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. నగరంలోని పంప్ హౌస్ సమీపంలోని గూడెం కొట్టాల ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇస్తామని యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ప్రజలకిచ్చిన హామీ మేరకు వారికి పట్టాలు ఇచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలోని పలు ప్రాంతాల్లో ఏళ్లుగా నివాసం ఉంటున్న వారికి వారి పేరు మీద పట్టాలు ఇచ్చేందుకు ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెంకటరమణ కాలనీ మున్సిపల్ వాటర్ వర్క్స్ ఎదురుగా ఉన్న నాలుగున్నర ఎకరాల చుక్కల భూమిని పోలీసు వారి నుంచి తీసుకొని కర్నూలు ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనుల నిమిత్తం వినియోగించాలన్నారు.

'సుపరిపాలనలో తొలి అడుగు' విజయవంతం చేయండి

పాలకుర్తి తిక్కారెడ్డి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఏడాదిలో కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో ప్రజలకు అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, వైకాపా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి ఓటమి తర్వాత రాష్ట్రంలో కొనసాగించిన అరాచకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించాలని కర్నూలు పార్లమెంట్ తెదేపా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశానుసారం బుధవారం నుంచి జిల్లాలోని అన్ని గ్రామాల్లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. తెదేపా జిల్లా కార్యాలయం నుంచి మంగళవారం పాత్రికేయులతో మాట్లాడారు. సామాజిక పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ఉచితంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఉచిత ఇసుక పాలసీ, అన్న క్యాంటీన్లు పునఃప్రారంభం, తల్లికి వందనం కింద తల్లి ఖాతాల్లో ఒక్కో విద్యార్థికి రూ.13 వేలు చొప్పున జమ చేయడం, వంటి వాటితోపాటు త్వరలో అన్నదాత సుఖీభవ ద్వారా పెట్టుబడి సాయం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, నిరుద్యోగ భృతి వంటి వాటిని ఆచరణలోకి తేవడం గురించి ప్రజలకు వివరించాలన్నారు.

WWW.JANAKULA.IN

తెదేపాతోనే అభివృద్ధి సాధ్యం

మాట్లాడుతున్న మల్లెల రాజశేఖర్

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు, తితిదే పాలకమండలి సభ్యుడు మల్లెల రాజశేఖర్ కోరారు. ఆయన మంగళవారం ఓర్వకల్లులో మాట్లాడారు. గత వైకాపా పాలనలో సకాలంలో పింఛన్లు అందక అర్హులందరూ ఇబ్బందులు పడ్డారన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా అమలుచేస్తోందని చెప్పారు. తెదేపాతోనే అభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. తెదేపా మండల కన్వీనర్ గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూజివీడులోనే శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్‌ఐటీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లకు చెందిన పీయూసీ తరగతులను నూజివీడు క్యాంపస్‌లోనే నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఇక్కడి క్యాంపస్‌లో వసతి గృహాలు, తరగతి గదులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పలు వసతి గృహాలను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు. గతంలో ఇక్కడ ఉన్న శ్రీకాకుళం ఇంజినీరింగ్ విభాగాన్ని శ్రీకాకుళం క్యాంపస్‌కు తరలించేందుకు నిర్ణయించారు. 2, 3 తేదీల్లో శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు, 4, 5 తేదీల్లో ఒంగోలు క్యాంపస్ విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియను నూజివీడులోనే నిర్వహిస్తారు. గైర్హాజరైన విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని రెండో కౌన్సెలింగ్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తకాగానే జులై 14 నుంచి తరగతులు ప్రారంభిస్తామని రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ ప్రకటించారు.

పోలీసు శాఖలో తాత్కాలిక నియామకాలు రద్దు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: తాత్కాలిక నియామకాలను(అటాచ్‌మెంట్) రద్దు చేస్తూ.. ఎస్పీ విక్రాంత్‌పాటిల్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా పలు పోలీసు స్టేషన్లకు చెందిన కానిస్టేబుల్, హెడ్‌కానిస్టేబుళ్లు, ఏఎస్సైలు అటాచ్‌మెంట్ ప్రాతిపదికన వేర్వేరు పోలీసు స్టేషన్లలో పనిచేస్తున్నారు. కర్నూలు నగరం, ఆదోని తదితర ప్రాంత పోలీసు స్టేషన్లలో ఇలా ఎక్కువ మంది కొలువుతీరారు. సుమారు వంద మందిపైనే అటాచ్‌మెంట్లపై వేర్వేరు చోట్ల పనిచేస్తున్నట్లు తెలిసింది. అనివార్య కారణాల నేపథ్యంలో ఎస్పీ మంగళవారం అకస్మాత్తుగా అటాచ్‌మెంట్లు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు పలువురు సీఐ, ఎస్సైలు సిబ్బందిని రిలీవ్ చేసి వారివారి మాతృస్టేషన్లకు పంపించారు. ఆకస్మిక పరిణామం పోలీసు శాఖలో చర్చనీయాశంగా మారింది.

పోక్సో కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడు షేక్‌చాంద్‌బాషా(21)కు 20 ఏళ్ల జైలుశిక్ష, రూ.25 వేలు జరిమానా విధిస్తూ కర్నూలు పోక్సో కోర్టు న్యాయమూర్తి ఇ.రాజేంద్రబాబు మంగళవారం తీర్పు ఇచ్చారు. ఆదోని పట్టణం అమరావతి నగర్‌కు చెందిన షేక్‌చాంద్‌బాషా కూలిపని చేస్తూ జీవనం సాగించే వాడు. ఓ బాలికను పరిచయం చేసుకుని ప్రేమపేరుతో మాయమాటలు చెప్పాడు. ఆమెను హైదరబాద్‌కు తీసుకెళ్లి, పెళ్లి చేసుకుని అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు 2021 ఫిబ్రవరి 7న పోలీసు స్టేషన్‌లో షేక్‌చాంద్‌బాషాపై పోక్సో, అత్యాచారం ఇతరత్రా చట్టాల కింద కేసు నమోదైంది. అప్పటి డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి దర్యాప్తు చేపట్టి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నిందితుడిపై నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి జైలుశిక్ష, జరిమానా విధించారు. డోన్ డీఎస్పీ వెంకట్రామయ్య, పత్తికొండ సీఐ జయన్న, పోక్సో కోర్టు పీపీ సీవీ శ్రీనివాసులు, కోర్టు కానిస్టేబుల్ హనీఫ్‌ను ఎస్పీ విక్రాంత్‌పాటిల్ అభినందించారు. పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడే వారికి ఈ తీర్పు గుణపాఠం కావాలన్నారు.

డ్రోన్ సాంకేతికతపై శిక్షణ

శిక్షణలో పాల్గొన్న అధ్యాపకులతో ట్రిపుల్ ఐటీ ప్రొఫెసర్లు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ప్రపంచం డ్రోన్ టెక్నాలజీతో నడుస్తోందని డైరెక్టర్ బీఎస్ మూర్తి పేర్కొన్నారు. నగరంలోని జగన్నాథగట్టుపై ఉన్న ట్రిపుల్ ఐటీ డీఎంలో ఇంజినీరింగ్ అధ్యాపకులకు డ్రోన్ టెక్నాలజీపై శిక్షణ తరగతులు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆయన మాట్లాడుతూ.. ఇంజినీరింగ్ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. డ్రోన్, ఐవోటీ కోర్సులకు ఆరు నెలల శిక్షణ ఉంటుందన్నారు. మొదటి విడతలో ఐవోటీలో 50 మందికి, డ్రోన్ టెక్నాలజీలో 43 మంది అధ్యాపకులకు శిక్షణ ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ గురుమూర్తి, ప్రొఫెసర్లు సత్యబాబు, నరేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో చెత్తదిబ్బలు కనిపించకూడదు

వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన ఉప సీఈవో సుబ్బారెడ్డి, డీఎల్‌డీవో రమణారెడ్డి, ఎంపీడీవోలు

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే: గ్రామాల్లో ఏళ్లతరబడి నిల్వఉన్న చెత్తదిబ్బలు తొలగించి, శుభ్రంగా ఉంచాలని, ఎంపీడీవోలు క్షేత్ర స్థాయి పర్యటించి సమగ్ర నివేదికలు అందించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి డైరెక్టర్ కృష్ణతేజ ఆదేశించారు. అమరావతి నుంచి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జడ్పీమినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఉప సీఈవో వెంకట సుబ్బారెడ్డి, డీఎల్‌డీవో వెంకట రమణారెడ్డి, ఎంపీడీవోలు హాజరయ్యారు. ● ప్రతి పంచాయతీలోని చేతిపంపులు తనిఖీలు చేసి, నీటిని పరీక్షించాలని డైరెక్టర్ ఆదేశించారు. ఎంపీడీవోలు రఘునాథ్, శ్రీనువాసులు, కవిత, దశరథరామయ్య, జ్యోతిర్మయి, మణిమంజరి, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గని గుంతలు.. మృత్యు కారకాలు

కోవెలకుంట్ల మండలం జొలదరాశి గ్రామం దగ్గర వాహన చోదకులకు ప్రమాదం పొంచి ఉంది. కోవెలకుంట్ల నుంచి నంద్యాలకు వెళ్లే రోడ్డులో నిత్యం వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి. జొలదరాశి దగ్గర రోడ్డు పక్కనే నీటితో ఉన్న గని గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. వాహన చోదకులు ఏమాత్రం ఆదమరచిన వాహనాలు గుంతలో పడే ప్రమాదం ఉంది. గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

నాటి గురువులే ఆదర్శం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: నాటి గురువులు నేర్పినా పాఠాలే నేటి సీనియర్ వైద్యులకు ఆదర్శమని వైద్యకళాశాల ప్రిన్సిపల్ చిట్టినరసమ్మ అన్నారు. వైద్యకళాశాలలో వైద్యుల దినోత్సవం పురస్కరించుకొని సీనియర్ వైద్యులను ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. సీనియర్ వైద్యులు సుదర్శన్, నిరుపమ, జిక్కి, గఫూర్, ఉదయ్‌కుమార్, జాహ్నవి, వెంకటరమణ, గిడ్డయ్య, మహేంద్రకుమార్ సీతరామయ్యను శాలువ, జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకుడు డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ హరిచరణ్, డాక్టర్ విజయానంద్‌బాబు, డాక్టర్ సాయి సుధీర్, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

జారిపడి మహిళ మృతి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు మరుగుదొడ్డిలో జారిపడి ఓ మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని కలుగొట్ల గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన సుబ్బయ్య చిన్న కుమార్తె వసుంధర (26)ను గోస్పాడుకు చెందిన మహేష్‌కు ఇచ్చి ఐదేళ్ల కిందట వివాహం చేశారు. వీరికి సంతానం లేదు. ఇటీవల ఆమె పుట్టింటికి రాగా ఉదయం మరుగుదొడ్డిలోకి వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారిపడి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు కోవెలకుంట్లలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందారు.

పిల్లలు కాలేదని వివాహిత ఆత్మహత్య

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వివాహం జరిగి నాలుగేళ్లయినా పిల్లలు కాలేదని మనస్థాపంతో ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలూరు మండలం ఏ.గోనేహాలు గ్రామంలో చోటుచేసుకుంది. ఆలూరు ఎస్సై మహబూబ్‌బాషా కథనం ప్రకారం.. మండలంలోని మొలగవల్లికి చెందిన శ్వేత(23)కు మేనబావ నాగభూషణంతో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. భార్యాభర్తలు సంతోషంగా ఉన్నారు. శ్వేతకు సంతానం కాలేదు. భర్త బళ్లారిలో చికిత్స కూడా అందించారు. తనకు ఇక పిల్లలు కలుగరని మనస్తాపానికి గురైన శ్వేత మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

అనారోగ్యంతో ఏఎస్సై..

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : విధులు ముగించుకుని ఇంటికి వెళ్లేందుకని బస్సు కోసం ఎదురు చూస్తున్న ఏఎస్సై మాధవస్వామి (60) బస్టాండులోనే హఠాన్మరణం చెందినట్లు నంద్యాల ఒకటో పట్టణ సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. డోన్ పట్టణానికి చెందిన మాధవస్వామి నంద్యాల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో రెండేళ్లుగా ఏఎస్సైగా పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం విధులు ముగించుకుని డోన్‌కు వెళ్లేందుకని స్థానిక ఆర్టీసీ బస్టాండుకు వెళ్లి బస్సు కోసం ఎదురు చూస్తున్నారు. ఆ సమయంలో ఆయనకు మూర్ఛ రావడం గమనించిన ఆర్టీసీ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకుని ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

ఏటీఎం కార్డు మార్చి.. ఖాతాలోంచి రూ.49,900 కాజేసి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఏటీఎం కేంద్రంలోకి నగదు డ్రా చేసుకునేందుకు వచ్చిన ఓ యువతిని సినీఫక్కీలో ముగ్గురు యువకులు మాయ చేశారు. ఏటీఎం కార్డును మార్చేసి.. రూ.49,900 కొట్టేశారు. మూడో పట్టణ పోలీసుల కథనం ప్రకారం.. ఆదోని పట్టణానికి చెందిన యువతి మంగళవారం పట్టణంలోని ఓ ఏటీఎం కేంద్రంలో నగదు డ్రా చేసుకునేందుకు వెళ్లింది. అదే సమయంలో ముగ్గురు యువకులు కూడా వచ్చారు. కోడ్ తప్పు కొట్టావని ఒకరు పేర్కొనగా.. మరో యువకుడు యువతి చేతిని గిల్లడంతో ఆమె వెనుకవైపు చూసింది. ఆ సమయంలో మరో యువకుడు ఆ యువతి ఏటీఎంలో పెట్టిన కార్డును మార్చి బయటకు వెళ్లిపోయారు. తర్వాత నగదు ఉపసంహరణ కావడం లేదని యువతి వెళ్లిపోగా.. కొద్దిసేపటికే ఆమె ఖాతా నుంచి రూ.49,900 డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది. వెంటనే పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు విచారణ చేపట్టి ఏటీఎం కేంద్రంలోని సీసీ కెమెరాను పరిశీలించగా. యువకులు కార్డు మార్చినట్లు తెలిసింది.

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు

గౌ॥ శ్రీ డా॥ M.కృష్ణనాయక్ గారు, M.S., M.Ch.

వైద్య వృత్తిలో విశిష్ట సేవలందించినందుకు నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా Dr.NTR హెల్త్ యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ డా॥ పి.చంద్రశేఖర్ గారు, గౌ॥ డా॥ డి.శ్రీహరి రావు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ గారు మరియు గౌ॥ శ్రీ వై.సత్యకుమార్ యాదవ్ గారు, రాష్ట్ర వైద్య విద్యా ఆరోగ్య శాఖ మంత్రివర్యులు గారి చేతుల మీదుగా Best Doctor అవార్డు అందుకొన్న శుభసందర్భంగా వారికివే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

డాక్టర్లు మరియు సిబ్బంది
జనరల్ సర్జరీ విభాగం
విశ్వభారతి మెడికల్ కాలేజి
జనరల్ హాస్పిటల్, కర్నూలు

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కం॥ Cell: 7382114647.

EDUCATION

DISTANCE EDUCATION

Open 10th, Inter, DPPTTC, Online Degree, PG, MBA & MCA Courses. Cont: Sri Sai College of Distance Education, Knl. ✆ 79812 23882.

REAL ESTATE

HOUSE FOR SALE

రోహిణి ఇన్‌ఫ్రా వారి నూతన ప్రాజెక్ట్ కామదేను నివాస్ - 2, బెంగుళూరు రోడ్డు లక్ష్మీపురం దగ్గర ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. అనూష: 91600 38988, 88866 62148.

JOBS

MARKETING/ SALES

Wanted Marketing Executives for Reputed Company. No Targets Permanent Salary Starting from 10,000/- & Incentives. ✆ 63052 04940.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

విద్యార్థుల భద్రతే ముఖ్యం

పాఠశాల బస్సులను తనిఖీ చేస్తున్న డీఎస్పీ హేమలత, ఎంవీఐ శిరిదీప్తి, సీఐ సుబ్బారావు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: పాఠశాలల బస్సుల్లో ప్రయాణించే విద్యార్థుల భద్రతకు నిర్వాహకులు అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదోని డీఎస్పీ మర్రిపాటి హేమలత, ఎంవీఐ శిరిదీప్తి సూచించారు. మంగళవారం ఆదోనిలోని పాఠశాలల బస్సులను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్సుల సామర్థ్యం, రికార్డులను పరిశీలించారు. పాఠశాలల నిర్వాహకులు, బస్సు డ్రైవర్లు, క్లీనర్లకు అవగాహన కల్పించారు. వారి వెంట ట్రాఫిక్ సీఐ గంటా సుబ్బారావు ఉన్నారు.

వ్యవసాయ మార్కెట్‌యార్డు ధరలు

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో మంగళవారం జరిగిన వ్యాపారంలో పలికిన పంట దిగుబడుల ధరలు. పత్తి క్వింటాలు కనిష్ఠంగా రూ.5100, గరిష్ఠంగా రూ.8079, మధ్య ధర రూ.7659. వేరుసెనగ రూ.5319-6339-6229, ఆముదాలు రూ.5987-5987-5987లు పలికాయి.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

ఆదోని పురపాలకం : ?: ఆదోని పట్టణంలోని గుప్తా స్టోర్స్ రహదారిలో దుకాణాలున్నా.. నిర్వాహకులు తమ సరకులను రహదారులపై పెట్టి వ్యాపారాలు సాగిస్తున్నారు. వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుంది. సమస్య పరిష్కరించాలి. – నశీరుద్దీన్‌పటేల్, ఆదోని

✔: ఆ ప్రాంతంలో పర్యటించి సమస్యను పరిశీలించి పరిష్కారానికి కృషి చేస్తాం. – కృష్ణ, కమిషనరు, ఆదోని పురపాలక సంఘం.

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని కబేళా వీధిలో రోడ్డు మధ్యలో మురుగు కాల్వలు శిథిలమై రాకపోకలకు అంతరాయంగా మారింది. – నరసింహులు, మద్దికెర.

✔: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

– శివకుమార్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర.

హొళగుంద, న్యూస్‌టుడే: ?: స్థానిక ఆరవ వార్డు బీరప్ప గుడి దగ్గర ఉన్న విద్యుత్ స్తంభానికి పిచ్చి మొక్కల తీగలు అల్లుకున్నాయి. గాలి వీచినపుడు తీగలు తగిలి విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుంది – వీరభద్ర హొళగుంద

✔: సమస్యను పరిష్కరించి ఇబ్బంది కలగకుండా చేస్తాం – క్రిష్ణ లైన్‌మెన్ హొళగుంద

32ఏళ్ల క్రితం తప్పిపోయిన యువకుడి కథ సుఖాంతం

వీరేశ్‌ను జగదీశ్‌కు అప్పగించిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : 32ఏళ్ల క్రితం రైలు ఎక్కి చెన్నైకి వెళ్లి.. ముంబయిలో స్థిరపడి.. కుటుంబ సభ్యుల ఆచూకీ కోసం ఆదోని పట్టణానికి వచ్చిన వీరేశ్ జనార్దన్ కథ సుఖాంతమైంది. వీరేశ్ జనార్దన్ సోమవారం సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ను ఆశ్రయించిన విషయం తెలిసిందే. కర్నూలు పట్టణంలో ఉంటున్న జగదీశ్ వచ్చి యువకుడు తమ బంధువంటూ మంగళవారం సబ్ కలెక్టర్‌ను ఆశ్రయించారు. ఆయన ఆదేశాల మేరకు ఆదోని తహసీల్దారు రమేశ్, పురపాలక కమిషనరు కృష్ణ విచారణ చేపట్టారు. జగదీశ్ తెలిపిన వివరాల ప్రకారం.. తన భార్య లక్ష్మి అన్న జనార్దన్ అప్పట్లో ఆదోని పట్టణం గౌళిపేటలో ఉండేవాడన్నారు. జనార్దన్ కుమారుడు వీరేశ్ జనార్దన్ చిన్నప్పుడే తప్పిపోయాడని రాణాలో ఫిర్యాదు చేశారన్నారు. వీరేశ్ తల్లి చిన్నప్పుడే సోలాపూర్‌కు వెళ్లిపోయిందని.. తండ్రి 1997లో చనిపోయాడని.. నానమ్మ, తండ్రి పాత చిత్రాలను చూపించారు. పూర్తిస్థాయిలో విచారణ చేసిన సబ్ కలెక్టర్.. వీరేశ్ కర్నూలు నుంచి వచ్చిన జగదీశ్ బంధువేనని నిర్ధారించి ఆయనకు అప్పగించారు.

పనులు పరుగు.. రహదారి మెరుగు

☛ 167వ జాతీయ రహదారి నిర్మాణంలో వేగిరం

శివారులోని కర్నూలు వైపు ప్రాంతంలో పూర్తయిన బీటీ రహదారి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణ శివారులోని 167వ జాతీయ రహదారి నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు వేగవంతం చేసింది. శివారు బళ్లారి రహదారిలోని మహాయోగి లక్ష్మమ్మ ఆర్చ్ నుంచి కర్నూలు రహదారిలో ఆంజనేయస్వామి విగ్రహం వరకు 7.303 కిలోమీటర్ల దూరంతో చేపట్టిన పనులు పూర్తి చేసి వచ్చే ఏడాది ఆరంభం నాటికి వినియోగంలోకి తీసుకురానున్నారు. రూ.241.99 కోట్లతో చేపట్టిన పనులు 80శాతం పూర్తయ్యాయి. రోడ్డు కోసం రూ.125.58 కోట్లతో 79.4673 ఎకరాలు సేకరించారు. ఇందులో ప్రభుత్వానిది 24.635, ప్రైవేటుది 54.83 ఎకరాలు. బాధితులకు రూ.65.83 కోట్లు పంపిణీ చేశారు. ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న రైల్వే వంతెన మార్గం పనులకు రైల్వే శాఖ పచ్చజెండా ఊపినట్లు తెలుస్తోంది. ఇరువైపులా రహదారి నిర్మాణ పనులతోపాటు కర్నూలు ప్రాంతం వైపు బీటీ రహదారి పనులు కూడా పూర్తయ్యాయి. బళ్లారి రహదారి వైపు కొనసాగుతున్నాయి.

రెండేళ్లపాటు ఆలస్యం

కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందే 167వ జాతీయ రహదారి పనులు మంజూరయ్యాయి. వైకాపా హయాంలో పనులు సకాలంలో మొదలు కాక, దాదాపు రెండేళ్లపాటు ఆలస్యమయ్యాయి. 2023 మార్చి 10న టెండర్ ప్రకటన జారీ చేశారు. అక్టోబరు 9న ఎం.సి.ఎస్.ఆర్ కంపెనీ పనులు దక్కించుకుంది. 2026 ఫిబ్రవరి 28 నాటికి పూర్తి చేసేలా ఒప్పందం చేసుకున్నారు. ఫిబ్రవరి 2024న పనులు మొదలుపెట్టారు. వైకాపా హయాంలో పనుల డిజైన్ మొదలు, భూసేకరణ వరకు అనేక రకాలుగా అవినీతి, అక్రమాలపై ఆరోపణలు వినిపించాయి. నేటికీ పలువురు భూ బాధితులు పోరాటం చేస్తున్నారు.

తగ్గనున్న ట్రాఫిక్ సమస్యలు

రోజుకు సరాసరి 30వేల వాహనాలు ఇటుగా రాకపోకలు సాగిస్తుంటాయి. జాతీయ రహదారి పనులు పనులు పూర్తి కాకపోవడంతో ఈ వాహనాలన్నీ పట్టణం మీదుగా సాగుతున్నాయి. అసలే ఇరుకు దారులు.. రహదారుల విస్తరణ కూడా లేక పట్టణ వాహనదారులకే ఇబ్బందులు తప్పడం లేదు. ఇక బయటి వాహనాలు.. అందులోనూ లారీ, భారీ కంటైనర్లు, బస్సులు, ట్రక్కులు, ట్రాక్టర్లు తదితర వాహనాలతో పట్టణ రహదారులు సరిపోక.. అడుగడుగునా ట్రాఫిక్ సమస్యలు. ఈ పనులు పూర్తయితే భారీ వాహనాలతో పాటు దూర ప్రాంతాలకు వెళ్లేవారు బయటి రహదారిని వినియోగించుకుంటారు. దీంతో పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గనున్నాయి.

పరిసరాలు శుభ్రం

చిప్పగిరి, న్యూస్‌టుడే : స్థానిక కెనరా బ్యాంకు, బస్టాండ్, పోలీస్‌స్టేషన్ ఆవరణలో గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది మంగళవారం శుభ్రం చేశారు. 'ఈనాడు-మీతోడుగా' ద్వారా సర్పంచి దాసరి గోవిందరాజులు, పంచాయతీ కార్యదర్శి ప్రమీల దృష్టికి తీసుకెళ్లడంతో శుభ్రం చేసి, దోమలు, ఈగలు రాకుండా మందు పిచికారి చేశారు.

దారున్నా... అడుగేయలేం

రూ.లక్షలు వెచ్చించి రహదారి నిర్మించినా.. మురుగు పారేందుకు అవసరమైన కాల్వ నిర్మించడం మరిచిపోయారు. దీంతో రాకపోకలకు ఆటంకంగా మారింది. మద్దికెరలోని సాయినగర్ కాలనీలో ఇటీవల రూ.60 లక్షలతో సీసీ రహదారులు నిర్మించారు. వాటితోపాటు కాల్వలు నిర్మించలేదు. స్థానికులకు అవస్థలు తప్పడం లేదు. – న్యూస్‌టుడే, మద్దికెర

ప్రహరీని ఢీకొట్టి.. ప్రమాదం తప్పి

పత్తికొండ- ఆస్పరి మార్గంలో అటికెలగుండు సమీపంలో మంగళవారం ఓ కంటైనర్ నల్లవాగు వంతెన ప్రహరీని ఢీకొట్టింది. చెన్నై నుంచి ముంబయి వైపు వెళ్తున్న కంటైనర్ వంతెన మలుపు వద్ద అదుపుతప్పి ప్రహరీని ఢీకొట్టి నిలిచిపోయింది. అందులో ఉన్న డ్రైవర్, క్లీనర్‌కు ఎలాంటి ప్రమాదం వాటిల్లకపోవటంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రహదారిపై వాహనం నిలిచిపోవటంతో ఆ మార్గం గుండా వెళ్లే వాహనాల రాకపోకలకు కొంత సేపు అంతరాయం ఏర్పడింది. – న్యూస్‌టుడే, పత్తికొండ గ్రామీణం

మురుగు కాల్వగా సిమెంట్ రోడ్డు

చిప్పగిరి మండలంలోని ఏరూరులోని ప్రాథమిక పాఠశాల నుంచి ఉన్నత పాఠశాల వరకు దాదాపు అర కిలోమీటరు దూరం సిమెంట్ రోడ్డు వేశారు. మురుగు కాల్వలు నిర్మించకపోవడంతో.. కాలనీవాసులు ప్రధాన రహదారి పైకే వృథా నీటి వదలడంతో మురుగు కాల్వను తలపిస్తోంది. దోమలు, ఈగలు పెరిగి వ్యాధులకు కారణమవుతున్నాయి. ఏరూరులో 650 గడపలు, 3వేల జనాభా ఉంది. 80శాతం సీసీ రహదారులు వేశారు. కానీ, మురుగు కాల్వలు నిర్మించలేదు. మురుగు కాల్వ నిర్మాణానికి రూ.20 లక్షలు మంజూరు చేశారు. భూమి పూజ చేశారు. నిధులు రాకపోవడంతో ఎక్కడ గొంగళి అక్కడే అన్నచందనంగా మారింది. – న్యూస్‌టుడే, చిప్పగిరి

అదుపు తప్పితే అంతే

హొలహర్వి మండలంలోని జాతీయ రహదారి పరిస్థితి అధ్వానంగా మారింది. గతేడాది కురిసిన భారీ వర్షాలకు మేదేహాల్ వద్ద కోతకు గురైంది. భారీ వాహనాలతోపాటు చిన్నపాటి వాహనాలు కూడా రాకపోకలు సాగిస్తున్నాయి. ఇప్పటికే కొందరు ద్విచక్ర వాహనదారులు కోతకు గురైన రహదారిలో పడి ప్రమాదాలకు గురయ్యారు. గుత్తేదారులు, అధికారులు జాతీయ రహదారి నిర్మాణం వైపు చూడకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హొళహర్వి

సమష్టిగా ఉద్యమిస్తేనే సమస్యల పరిష్కారం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీలు అందరూ కలిసికట్టుగా ఉద్యమించాలని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటమ్మ అన్నారు. మంగళవారం ఆదోనిలోని రెవెన్యూ భవనంలో యూనియన్ నాయకురాలు సరోజ అధ్యక్షతన అంగన్‌వాడీ అర్బన్ కార్యకర్తల సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ... అంగన్‌వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం యూనియన్ అర్బన్ కమిటీ నూతన అధ్యక్షురాలిగా రేణుక, ప్రధాన కార్యదర్శిగా సరోజ, కమిటీ సభ్యులుగా పద్మ, పుష్ప, లక్ష్మీదేవి, లలిత, రాజేశ్వరి, మంజుల, భానులను ఎన్నుకున్నారు. సీఐటీయూ అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, పి.ఎస్.గోపాల్, ప్రాజెక్టు నాయకురాళ్లు పద్మ, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వెంకటమ్మ

వైద్యులకు సన్మానం

ఆదోని పాత పట్టణం, న్యూస్‌టుడే : ఆదోని పట్టణంలో ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్, వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం అంతర్జాతీయ వైద్యుల దినోత్సవంతో పాటు ఛార్టెడ్ అకౌంట్ దినోత్సవాన్ని నిర్వహించారు. వైద్యులు గంగాధర్‌రావు, అనురాధ వాసవితోపాటు ఛార్టెడ్ అకౌంటెండ్ జేపీ రవిశంకర్‌ను సత్కరించి జ్ఞాపిక అందజేశారు. సంఘం అధ్యక్షుడు వంకదారి శ్రీనాథ్‌గుప్తా, ప్రధాన కార్యదర్శి డైమండ్ రఘు తదితరులు పాల్గొన్నారు.

మద్దికెర: ప్రపంచ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మద్దికెర ప్రాథమిక వైద్యశాలలో మంగళవారం కేకు కోసి వేడకలను నిర్వహించారు. వైద్యులు రాగిణి, శ్రీలక్ష్మి, జిలాన్‌బాషా, సీహెచ్‌వో నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ: ఆదోని పట్టణంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన వైద్యులు డాక్టరు కృష్ణమూర్తి, అల్తాఫ్, అయేషా, వినయ్‌కుమార్‌లను సత్కరించారు. క్లబ్ జిల్లా ఛైర్మన్లు డాక్టరు గోపినాథ్, ప్రసాద్‌రావు, అధ్యక్షుడు ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

www.JANAKULA.IN

పత్తికొండ గ్రామీణం: పత్తికొండ ప్రభుత్వాసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాన వైద్యాధికారిణి కల్పన మాట్లాడారు. ఆసుపత్రి సిబ్బంది వైద్యులను సత్కరించారు.

మద్దికెరలో కేకు కోస్తున్న వైద్యులు, సిబ్బంది

ఆదోనిలో వైద్యులను సన్మానిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

సంక్షిప్త సమాచారం

దేవనకొండ: దేవనకొండ ఎంపీడీవోగా జ్యోతి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీలో భాగంగా కడప జిల్లా కమలాపురం నుంచి దేవనకొండ మండలానికి వచ్చినట్లు తెలిపారు.

మద్దికెర: వైకాపా ఎస్సీ సెల్ కార్యవర్గం కార్యదర్శిగా మద్దికెరకు చెందిన మాజీ సర్పంచి సుధాకర్, కార్యవర్గ సభ్యుడిగా గంధం చంద్రశేఖర్ ఎంపికయ్యారు. వారు మాట్లాడుతూ..తమను గుర్తించి జిల్లా స్థాయిలో పార్టీ పదవి ఇచ్చినందుకు వారు మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, మండల కన్వీనరు మల్లికార్జున్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఆదోని పాతపట్టణం: రాష్ట్ర భాజపా అధ్యక్షుడిగా ఎన్నికైన మాధవ్‌ను విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కర్నూలు జిల్లా భాజపా మాజీ అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ మంగళవారం సన్మానించి, అభినందించారు.

ఆదోని పాత పట్టణం: ఆదోని ఎమ్మెల్యే డాక్టరు పి.వి.పార్థసారథి భాజపా జాతీయ కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికవ్వడంపై స్థానిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఆదోని ఎస్కేడీ కాలనీ: ఆదోని పట్టణంలో మంగళవారం తెదేపా ఆదోని మాజీ ఇన్‌ఛార్జి గుడిసె ఆదికృష్ణమ్మ జన్మదిన వేడుకలు నిర్వహించారు. కృష్ణమ్మ, తెదేపా నాయకులు రక్తదానం చేశారు.

దేవనకొండ: దేవనకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న హెల్త్ సూపర్ వైజర్ హనుమంతమ్మ దంపతులను మంగళవారం సన్మానించారు. 32ఏళ్లు వైద్య, ఆరోగ్యలో సేవలందించారని ఆమె సేవలు కొనియాడారు.

హొళగుంద: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతోపాటు ఆరోగ్య నియమాలు పాటించాలని ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది సూచించారు. మంగళవారం హొళగుంద కస్తూర్బా బాలికల విద్యాలయంలో విద్యార్థినులకు బరువు, ఎత్తు, పరీక్షలు చేపట్టారు.

వెల్దుర్తి: వెల్దుర్తి బీసీ బాలికల వసతి గృహ వార్డెన్‌గా గిరిజాదేవిరెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న శైలజ కర్నూలుకు బదిలీ అయ్యారు. కర్నూలు బాలుర జూనియర్ కళాశాల వసతి గృహ వార్డెన్‌గా పనిచేస్తున్న ఈమెను డిప్యూటేషన్‌పై వెల్దుర్తికి బదిలీ చేశారు.

వెల్దుర్తి: వెల్దుర్తిలోని సత్యసాయి పాఠశాల విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై పోలీసులు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు.

తుగ్గలి: తుగ్గలి కేజీబీవీని పత్తికొండ గ్రామీణ సీఐ పులిశేఖర్ మంగళవారం పరిశీలించారు. ప్రహరీ సమస్యను అధికారులు దృష్టికి తీసుకుపోవాలని సూచించారు.

జొన్నగిరి(తుగ్గలి): జొన్నగిరి గ్రామ సచివాలయంలో వ్యవసాయాధికారి సురేష్‌బాబు మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. కౌలు రైతు కార్డులు పొందడం వల్ల కలిగే ప్రయోజనాలను వీఆర్వో కాశిరంగస్వామి కర్షకులకు వివరించారు.

పత్తికొండ గ్రామీణం: కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా పులికొండలో 'సుపరిపాలనలో బుధవారం తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెదేపా మండల కన్వీనర్ కడవల సుధాకర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

హాలహర్వి: హాలహర్విలో చాలా మంది రైతులు కంది, పత్తి పంటలను సాగు చేశారని.. పశువులను ఇష్టారాజ్యంగా వదిలేయకుండా కట్టడి చేయాలని సర్పంచి మల్లికార్జున అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఇటీవల గ్రామసభ ఏర్పాటు చేసి పశువులను ఇష్టానుసారంగా వదిలేస్తే యాజమానికి వెయ్యి రూపాయలు విధించేందుకు తీర్మానం చేశామన్నారు. ఇందుకు ప్రత్యేకంగా ఇద్దరు వ్యక్తులను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఆదోని సాంస్కృతికం: ఆదోని పట్టణం శివారు కొండపై వెలసిన శ్రీరేణుకా యల్లమ్మవ్వ సన్నిధిలో ఆషాఢ మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆషాఢ మాసం మొదటి మంగళవారాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ఆలయ ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి తరలివచ్చి నైవేద్యం, టెంకాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు బోనాలు సమర్పించారు.

హాలహర్వి: హాలహర్విలో నూతన పీర్ల ప్రతిమను మంగళవారం ఊరేగించారు. స్థానిక భక్తుల సహకారంతో బదినేహాల్ గ్రామంలో ప్రతిమను తయారు చేయించారు.

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని వైకాపా జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, ఆలూరు వైకాపా ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. ఆలూరు నియోజకవర్గ సమావేశం మంగళవారం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యులు కిట్టు, దొరబాబు, ఆలూరు ఎంపీపీ రంగమ్మ, పార్టీ నాయకులు సురేంద్ర రెడ్డి, రామాంజనేయులు, ఎల్లప్ప, కురవ ఈరన్న, జనార్దన్ నాయుడు, మండల కన్వీనర్లు మారయ్య, మల్లికార్జున, షఫీఉల్లా, బసవరాజు, రామిరెడ్డి, వరుణ్, రాజు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పనితీరును వివరిద్దాం

మాట్లాడుతున్న ఆలూరు తెదేపా ఇన్‌ఛార్జి వీరభద్ర గౌడ్

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నెరవేర్చిన హామీల గురించి ఇంటింటికి వెళ్లి వివరిద్దామని ఆలూరు తెదేపా ఇన్‌ఛార్జి వీరభద్ర గౌడ్ అన్నారు. ఆలూరులోని పార్టీ కార్యాలయంలో మంగళవారం బూత్ క్లస్టర్, మండల కన్వీనర్, పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 80శాతం హామీలను అమలు చేసిన ఘనత చంద్రబాబునాయుడిదేనన్నారు. బుధవారం నుంచి చేపట్టనున్న 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం గురించి వివరించారు. ఆర్టీఎస్ కన్వీనర్ వెంకన్న, ఏబీసీడీసీ అధ్యక్షుడు కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని పురపాలక సంఘాల్లో ఇంజినీరింగ్ విభాగంలో ఆప్కోస్ కార్మికుల సమస్యలు తీర్చాలని డిమాండు చేస్తూ మంగళవారం ఆదోని పట్టణంలో కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక కోట్ల విజయభాస్కర్‌రెడ్డి విగ్రహం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగించి అక్కడే నిరసన తెలిపారు. కార్మికులకు వేతనం పెంపు క్రమబద్ధీకరణ, విధి నిర్వహణలో మృతి చెందితే పరిహారంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం వంటి సాధారణ కోరికలు కోరుతున్నా ప్రభుత్వం నెరవేర్చడం లేదన్నారు. ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్మిక సంఘం నాయకులు అహమ్మద్, బాషా, పీరా, సోమన్న, చంద్ర, కరీముల్లా, బషీర్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ముందు నాయకుల నిరసన

వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడి ఎంపికపై హర్షం

చందోలి(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: పత్తికొండ వ్యవసాయ సహకార పరపతి సంఘం ఛైర్మన్‌గా గ్రామానికి చెందిన తలారి రంగప్ప ఎంపిక సంతోషకరమని చందోలి గ్రామ తెదేపా నాయకులు అన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ మంగళవారం గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఎమ్మెల్యే శ్యాంబాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. రంగప్పను సత్కరించారు.

రంగప్పను సత్కరిస్తున్న తెదేపా నాయకులు, అభిమానులు

పంటలను నాశనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

ఆర్డీవోకు వినతిపత్రం ఇస్తున్న కైరుప్పల రైతులు, మహిళలు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: 40ఏళ్లుగా సాగు చేస్తున్న భూములను ఆక్రమించుకొని, సాగుచేసిన పంటలను నాశనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆస్పరి మండలం కైరుప్పల గ్రామ రైతులు విజ్ఞప్తి చేశారు. ఆర్డీవో కార్యాలయం వద్ద మంగళవారం ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. గతంలో సదరు వ్యక్తులు సాగులో లేకపోవడంతో ఆ భూములను ఆక్రమించి.. ప్రస్తుతం ఆ భూములు తమవేనంటూ సాగు చేసిన ఆముదం, పత్తి, సజ్జ పంటలను వారు దున్నేశారన్నారు.

సాంకేతిక పద్ధతులతో రైతులకు ప్రయోజనం

అవగాహన కల్పిస్తున్న సుధాకర్

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే : రైతులు పంటసాగులో నూతన సాంకేతిక పద్ధతులు పాటించి అధిక దిగుబడులు సాధించాలని ఆదోని మండల వ్యవసాయ అధికారి సుధాకర్ అన్నారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆదోని మండలం మండిగిరి పంచాయతీ పరిధిలోని రైతులకు అవగాహన కల్పించారు. పత్తి, వేరుసెనగ సాగు చేసిన రైతులు వాతావరణ బీమా కింద ఇన్సూరెన్స్ ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని సూచించారు. ఏఈవో సతీశ్, పట్టు పరిశ్రమ శాఖ అధికారిణి విమలబాయి, ఎంపీఈవో భారతి తదితరులు పాల్గొన్నారు.

ఏళ్లు గడుస్తున్నా.. ఏలుతున్న సమస్యలు

◆ పత్తికొండ పట్టణంలో ప్రజల పాట్లు

రామదాసునగర్‌లో మట్టి రహదారి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గ కేంద్రమైన పత్తికొండ పట్టణంలోని వివిధ కాలనీల్లో సౌకర్యాల లేమితో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శివారు జగ్జీవన్‌రామ్‌కాలనీ, రామదాసునగర్, లక్ష్మీనగర్‌లోని ఆయా వీధుల్లో సమస్యలు తాండవిస్తున్నాయి. ఆయా కాలనీలు ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా, 2500లకు పైగా జనాభా నివసిస్తున్నా.. రహదారి, విద్యుత్తు స్తంభాలు వంటి సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

మట్టిదారులతోనే..

30ఏళ్ల క్రితం ఏర్పడిన రామదాసునగర్, సమీప కాలనీల్లో సుమారు 250కి పైగా కుటుంబాలు ఉంటున్నారు. ప్రధాన రహదారి ఇప్పటికీ మట్టిరోడ్డు ఉండటంతో చిన్నపాటి చినుకులు పడ్డా బురదమయంగా మారి వాహనదారులు, పాదచారులకు ఇబ్బందిగా మారింది. సీసీ రహదారులు, డ్రైనేజీ కాల్వలు లేకపోవటంతో ఇళ్ల నుంచి వచ్చే వాడుకనీరు సైతం రహదారుల పైకి చేరుతోంది.

కర్ర స్తంభాలే దర్శనం

జగ్జీవన్‌రామ్ కాలనీ ఏర్పడి 25ఏళ్లకు పైగా అవుతున్నా పలుచోట్ల విద్యుత్తు స్తంభాలు లేక కర్రలతో తీగలు ఏర్పాటు చేసుకున్న పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. వర్షాకాలంలో గాలుల తీవ్రత అధికంగా ఉన్నప్పుడు కిందకు పడిపోయి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

నిధుల కొరతతో జాప్యం

–నరసింహులు, పత్తికొండ గ్రామ పంచాయతీ కార్యదర్శి

నిధుల కొరత కారణంగా పట్టణంలోని కొన్ని కాలనీల్లో సీసీ రహదారులు ఏర్పాటుకు ఇబ్బందిగా మారింది. నిధులు మంజూరైనప్పుడు సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటాం. విద్యుత్తు స్తంభాల సమస్యను సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకెళతాం.

క్షయ నిర్మూలనకు కృషి చేద్దాం

ఆదోని వైద్యం: పట్టణంలోని బంగారుబజారు అర్బన్ ఆరోగ్య కేంద్రం పరిధిలో సంతపేటలో మంగళవారం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో క్షయ నిర్మూలనపై సదస్సు నిర్వహించారు. వార్డు కౌన్సిలరు బాలాజీయాదవ్ అధ్యక్షతన వైద్యాధికారి అనిల్‌సాగర్ పాల్గొని మాట్లాడారు. అనంతరం వార్డులో ర్యాలీ నిర్వహించారు.

జిల్లా మహాసభల జయప్రదానికి వినతి

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలూరులో నిర్వహించనున్న సీపీఐ జిల్లా మహాసభను జయప్రదం చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పార్టీ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య పిలుపునిచ్చారు. ఈ నెల 11న నిర్వహించే సీపీఐ 12వ మహాసభ కరపత్రాలను మంగళవారం ఆయన విడుదల చేశారు. నిర్వహణకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించారు. నాయకులు మద్దిలేటి శెట్టి, భూపేష్, నాగేంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మాదిగ మహామేళాను విజయవంతం చేయండి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలులో ఈ నెల 7న నిర్వహించే ఎమ్మార్పీఎస్ మహా మేళాను జయప్రదం చేయాలని సమితి జిల్లా అధ్యక్షుడు పులికొండ మాదిగ కోరారు. పత్తికొండలోని ఎస్సీ కాలనీలో మంగళవారం మహామేళా కరపత్రాలను విడుదల చేశారు. నాయకులు వెంకటేశ్వర్లు మాదిగ, ఈశ్వర్, రంగస్వామి, నరసింహులు, లక్ష్మన్న, నాగరాజు, రంగన్న పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : విద్యార్థులు రహదారి ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పెద్దతుంబళం ఎస్సై మహేశ్‌కుమార్ అన్నారు. ఆదోని మండలం పెద్దతుంబళం గ్రామంలోని నేషనల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు రహదారులపై వెళ్లే సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. పాఠశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

కృష్ణగిరి, న్యూస్‌టుడే: మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన ఎం.మోనికా(19) కర్నూలు సర్వజన వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై జి.కృష్ణమూర్తి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... మోనికా కొద్ది రోజులుగా కడుపు నొప్పితో బాధపడుతోంది. సోమవారం కడుపు నొప్పి భరించలేక ఇంటిలో ఉన్న వెంట్రుకల రంగు ద్రావణం తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. వెంటనే కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కర్నూలు జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఏడుగురిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఆదోని పట్టణంలోని యల్లమ్మ కొండ ప్రాంతంలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఏడుగురు వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఒకటో పట్టణ సీఐ శ్రీరామ్ తెలిపారు. కొండ ప్రాంతంలో బహిరంగ మద్యపానం చేస్తున్న 17మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

(c) eenadu

ఎమ్మిగనూరు
• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

ఉప విభాగంలో లక్ష ఎకరాల్లో పత్తి సాగు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: ఉప విభాగంలోని ఎమ్మిగనూరు, గోనెగండ్ల, నందవరం, మంత్రాలయం మండలాల్లో ఖరీఫ్‌లో పత్తి సాధారణ సాగు రూ.1,47,500 ఎకరాలు గాను లక్ష ఎకరాల్లో సాగైనట్లు మంగళవారం ఏడీఏ ఎస్.మహమ్మద్ ఖాద్రీ తెలిపారు. వేరుసెనగ 6వేల ఎకరాలు, రెండు వేల ఎకరాల్లో ఆముదాలు, తదితర పంటలు సాగైనట్లు వెల్లడించారు. నాలుగు మండలాలకు ఖరీఫ్‌లో రాయితీపై వేరుసెనగ విత్తనం 430 క్వింటాళ్లు కేటాయించారు. ఇప్పటి వరకు 187మంది రైతులు విత్తనం కోసం రైతు సేవ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు ఏడీఏ చెప్పారు. ప్రభుత్వం అందించే రాయితీ వేరుసెనగ విత్తనం నాణ్యత లేకపోవడం, బహిరంగ మార్కెట్లో, రాయితీపై అందించే వాటి ధర తేడా పెద్దగా లేకుండా కొనుగోలుకు ఆసక్తి చూపలేదని రైతు సంఘాల నాయకులు చెబుతున్నారు. చాలా మంది ఈసారి బహిరంగ మార్కెట్లో తెచ్చి విత్తుకున్నారు.

దేవీమాతకు ప్రత్యేక అలంకరణ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: వారాహి నవరాత్రుల్లో భాగంగా దేవీమాతకు ప్రత్యేక అలంకరణ చేశారు. పట్టణంలోని హెచ్‌బీఎస్ కాలనీలో వెలసిన గాయత్రీదేవికి మంగళవారం పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఎమ్మిగనూరు (గ్రామీణ)	కోసిగి
80085 73794	95504 34095

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: గ్రామంలో చాలా రోజుల నుంచి మురుగు కాల్వలు శుభ్రం చేయడం లేదు. రహదారిపైనే దోమలు బెడద ఎక్కువైంది. అధికారులు గ్రామ కార్యదర్శి, సర్పంచి పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి మురుగు కాల్వలు శుభ్రం చేయించాలి. -గ్రామస్థులు, రంగాపురం.

✓: రంగాపురం గ్రామంలో నెలకొన్న ఆ సమస్యను గ్రామ కార్యదర్శి, సర్పంచి దృష్టికి తీసుకెళ్తాం. పంచాయతీలో నిధులు అనుసరించి పారిశుద్ధ్య నిర్వహణ చర్యలు చేపడతాం. -ప్రభావతి దేవి, ఎంపీడీవో, పెద్దకడబూరు.

మంత్రాలయం, న్యూస్‌టుడే: ?: గ్రామంలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసిన తర్వాత బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదు. గ్రామంలో బోర్లకు 3ఫేజ్ విద్యుత్తు సౌకర్యం ఇవ్వకపోవడంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. -వీరన్న, విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి, రచ్చుమర్రి గ్రామం

✓: బ్లీచింగ్ పౌడర్ చల్లిస్తాం. బోర్లకు మరమ్మతులు చేయిస్తాం. విద్యుత్తుశాఖ అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. -వేణుగోపాల్, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి, రచ్చుమర్రి గ్రామం

కోసిగి, న్యూస్‌టుడే: ?: కోసిగిలోని 3వ వార్డు కడపాటిలో డ్రైనేజీ కాలువల్లో మురుగు నీరు నిండి దుర్వాసన వస్తోంది. అధికారులు స్పందించి శుభ్రం చేయించాలి. -వెంకటేష్, కోసిగి

✓: పారిశుద్ధ్య కార్మికులను పంపించి డ్రైనేజీ కాలువలో ఉండే మురుగు తొలగిస్తాం. -చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి, కోసిగి

సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

పెద్దకడబూరులో మాట్లాడుతున్న ఎమ్మిగనూరు డీఎస్పీ

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: సైబర్ మోసాల పట్ల బాలికలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రబాబు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో పెద్దకడబూరు ఎస్సై నిరంజన్‌రెడ్డి ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు డీఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సైబర్ నేరాలు, వాటి వల్ల కలిగే నష్టాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను తెలిపారు. శక్తి యాప్‌పై అవగాహన కల్పించి అత్యవసర పరిస్థితుల్లో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుక్సానా పర్వీన్, శక్తిటీం ఏఎస్‌ఐ నటరాజ్ పాల్గొన్నారు.

నీటి కుంటలపై నిర్లక్ష్యం

✦ 1230 గాను పూర్తయినవి 379

30.81 శాతం నిర్మాణం..

ఎమ్మిగనూరు గ్రామీణం, ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: జిల్లా పశ్చిమ ప్రాంతంలో వర్షాధారంగా అధిక పంటలు వేస్తారు. భూగర్భ జలాలు పెంపు, వర్షాభావ పరిస్థితుల్లో పంటలను రక్షించేందుకు పంట కుంటలు తవ్వడం ఎంతో ఉపయోగపడతాయి. ఉపాధిహామీ పథకం కింద వీటి తవ్వకాలు చేపట్టారు. ఈసారి జిల్లాలో పెద్ద ఎత్తున పంట కుంటలు ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం సంకల్పించింది. కానీ క్షేత్రస్థాయిలో ఆశించిన లక్ష్యం మేర నిర్మాణాలు జరగలేదు.

ఎమ్మిగనూరు క్లస్టర్‌లో ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల, గూడూరు, సి.బెళగల్ మండలాలు వస్తాయి. ఈ ఏడాది 1230 పంట కుంటల తవ్వకం లక్ష్యం కాగా 996 మంజూరయ్యాయి. ఇందులో 379 నిర్మాణం పూర్తయ్యాయి. క్లస్టర్‌లోని ఐదు మండలాల్లో లక్ష్యంలో 30.81శాతం పంట కుంటల నిర్మాణం పూర్తవగా.. గోనెగండ్లలో 27.93 శాతం, గూడూరు మండలంలో 28 శాతం మేర పూర్తయ్యాయి.

ఎస్.నాగలాపురం వద్ద పంట కుంటలో నిలిచిన వర్షం నీరు

మండలాల్లో నిర్మాణాల వివరాలు

మండలం	మంజూరు	నిర్మాణంలో ఉన్నవి	పూర్తి
ఎమ్మిగనూరు	255	133	101
గోనెగండ్ల	222	105	81
సి.బెళగల్	125	43	67
గూడూరు	157	71	42
నందవరం	237	110	88

రక్షక తడులకు సంజీవనులు

జిల్లాలో పశ్చిమ ప్రాంతంలో వర్షాభావ పరిస్థితులు అధికం. పంట కాపు, పూత కాత వంటి దశల్లో వర్షాలు లేక పంటలు దెబ్బతిని దిగుబడులు గణనీయంగా తగ్గుతాయి. ఈ పరిస్థితుల్లో పంట కుంటల ద్వారా రక్షక తడులు అందించడంతో పంట ఉత్పాదక పెరుగుతుంది. వరుణుడు ముఖం చాటేసిన సమయంలో పంట కుంటలు రైతులకు సంజీవనులుగా పని చేస్తాయి. దీంతో ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నిర్దేశించిన లక్ష్యంలో వెనుకబడి ఉంది. 5మీ పొడవు, 5మీటర్ల వెడల్పు, రెండు మీటర్ల లోతు కుంట నిర్మాణానికి రూ.46వేలు. 1010 మీటర్ల వెడల్పు, పొడవు, 2మీటర్ల లోతు కుంటకు రూ.92వేలు, 2020మీటర్ల పొడవు, వెడల్పు, 2మీటర్ల లోతు కుంట రూ.1.84లక్షలతో నిర్మిస్తున్నారు.

నిరంతరం తవ్వుకోవచ్చు

–అలీ పీరన్, ఏపీడీ, ఉపాధిహామీ పథకం

పంట కుంటల తవ్వకం రైతులకు ఎంతో ప్రయోజకరంగా ఉంటుంది. అవసరమైన రైతులు జూన్, జులై లోనూ తవ్వుకోవచ్చు. క్షేత్రస్థాయిలోనూ రైతులకు అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నాం.

బాధ్యతతో రైతులకు సేవ చేస్తాం

రాఘవేంద్రరెడ్డి, రామకృష్ణారెడ్డిని సత్కరిస్తున్న తిమ్మప్ప, తెదేపా శ్రేణులు

మంత్రాలయం, న్యూస్‌టుడే: తమపై నమ్మకంతో మంచాల సొసైటీ డైరెక్టర్లుగా నియమించినందుకు బాధ్యతతో రైతులకు సేవ చేస్తామని డైరెక్టర్లుగా నియమితులైన బీటీ తిమ్మప్ప, రాయల నాగేష్‌లు పేర్కొన్నారు. మంగళవారం మాధవరంలోని తెదేపా నియోజకవర్గ బాధ్యుడు రాఘవేంద్రరెడ్డిని వారు మర్యాద పూర్వకంగా కలిశారు. రాఘవేంద్రరెడ్డి, ఆయన సోదరుడు మంచాల సొసైటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డిలను శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఎంపీటీసీ వెంకటేష్, తెదేపా నాయకులు వరదరాజులు, నరసింహ, డేవిడ్, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతో పార్టీ మరింత బలోపేతం: ఎమ్మెల్యే బీవీ

వృద్ధురాలికి ఇంటి వద్ద పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే బీవీ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: బడుగు, బలహీన వర్గాల కోసం స్థాపించిన తెదేపాను మరింత బలోపేతం చేయాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి పిలుపునిచ్చారు. కర్నూలు కల్యాణ మండపంలో మంగళవారం తెదేపా సంస్థాగత ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలు పునాదులన్నారు. కొత్తగా ఎన్నికైన అధ్యక్షులు పథకాలపై విస్తృత ప్రచారం చేయాలని పేర్కొన్నారు. రాబోయే పంచాయతీ, పురపాలిక ఎన్నికల్లో పార్టీని గెలిపించే బాధ్యతను తీసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులుగా మాచాని మహేష్, మండలం అధ్యక్షుడిగా కేటీ వెంకటేశ్వర్లు, నందవరం అధ్యక్షులుగా కాశీంవలి, గోనెగండ్ల అధ్యక్షులుగా తిరుపతయ్య నాయుడును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో తెదేపా పరిశీలకులు లక్ష్మీనారాయణ, శ్రీరాములు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో ఎమ్మెల్యే బీవీ మంగళవారం పింఛన్లు పంపిణీ చేశారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చేశాం

ఇంటింటి కుళాయిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నాగలాపురం(పెద్దకడబూరు), న్యూస్‌టుడే: గత వైకాపా ఐదేళ్ల పాలనలో పెద్దకడబూరు మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చేశామని మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. జలజీవన్ మిషన్ పథకం కింద రూ.26.50 లక్షలతో ఏర్పాటు చేసిన ట్యాంకు నుంచి గ్రామంలో రూ.5 లక్షలతో పైపులైన్ ద్వారా ఏర్పాటు చేసిన తాగునీటి పథకాన్ని మంగళవారం ప్రారంభించారు. సర్పంచి చంద్రిక, ఆమె భర్త హనుమంతరెడ్డి, ఏఈ సాయికుమార్, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సమదుస్తులు

ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేస్తున్న ఎంఈవో-2 నిరంజన్

గోనెగండ్ల,న్యూస్‌టుడే: మండలంలోని 55 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 10475 మంది విద్యార్థులకు సమదుస్తులు, బూట్లు, బ్యాగులు అందజేసినట్లు మండల విద్యాధికారి-2 నిరంజన్ తెలిపారు. మంగళవారం మండలంలోని చిన్ననేలటూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు మన్మోహన్ ఎంఈవో సమదుస్తులు పంపిణీ చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి మూడు జతల సమదుస్తులు, బూట్లు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, సీతన్న, పుల్లన్న, గోవిందు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి పన్నులతో గ్రామాభివృద్ధి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధి చెందాలంటే ఇంటి పన్నులు చెల్లించాలని ఆదోని డివిజన్ పంచాయతీ అధికారిణి తిమ్మక్క కోరారు. నందవరం గ్రామంలో మంగళవారం పర్యటించి అవగాహన కల్పించారు. తడిపొడి చెత్తను వేరుగా వేయాలన్నారు. సంపద కేంద్రాల్లో చెత్తతో ఎరువుల తయారవుతాయని అన్నారు. సందీప్, జయలక్ష్మి, గోవర్ధనమ్మ, హరిత తదితరులు పాల్గొన్నారు.

పగిలిన పైపు.. పట్టించుకోని అధికారులు

మండలంలోని చిన్నతుంబళం గ్రామం బీసీ కాలనీలో మూడు చోట్ల నీటి గొట్టం పగిలి లీకేజీ ఏర్పడింది. నీరు వృథాగా పోతోంది. అంతర్గత రహదారిలో నీరు చేరి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని గ్రామస్థులు వాపోతున్నారు. లీకేజీ వల్ల దిగువన కుళాయిలకు నీటి సరఫరా తగ్గిందని తెలిపారు. ఈ సమస్యను పట్టించుకున్న నాధుడే లేరని ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపి లీకేజీ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, చిన్నతుంబళం(పెద్దకడబూరు)

నిర్లక్ష్యం వృక్షమై..!

పట్టణంలోని తహసీల్దారు కార్యాలయం ఆనుకొని ఉన్న పురాతనమైన భవనంలో ఉప ఖజానా కార్యాలయం ఏర్పాటు చేశారు. కార్యాలయం గోడకు దాదాపు రెండేళ్ల నుంచి మొలిచిన మొక్క.. ప్రస్తుతం చెట్టుగా మారి ఊడలు దిగింది. అసలే పాత గోడ ఆపై చెట్టు వేర్లు గోడలోకి వెళ్లడంతో రాతి కట్టడం వదులుగా మారి ప్రమాదం పొంచి ఉంది. దాన్ని తొలగించడంలో అధికారుల్లో నిర్లక్ష్యం మేట వేసింది. –న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు గ్రామీణం

కాలువ కనుమరుగు..

నగర పంచాయతీలోని బీసీ కాలనీ చివరి వీధిలో మురుగు ముందుకు కదలడం లేదు. కాలువలు శుభ్రం చేయకపోవడంతో కాలువ అంచులకు దట్టంగా పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగింది. దీంతో మురుగు ఎక్కడికక్కడే నిలుస్తోంది. దుర్వాసన రావడంతో పాటు దోమలు విజృంభిస్తున్నాయని స్థానికులు వాపోయారు. కాలువ శుభ్రం చేసి సమస్యను పరిష్కారించాలని ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, గూడూరు

WWW.JANAKULA.IN

ఆటో ఇటో పడితే ఎలా..?

ఎమ్మిగనూరు మండల పరిధిలోని సోగనూరుకు ఉన్న దారి గుంతలమయంగా మారడంతో బస్సు రావడం లేదు. దీంతో దాదాపు 200 మందికి పైగా విద్యార్థులు నిత్యం పది ఆటోల్లో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. గుంతలుపడిన రహదారులతో పాటు, కొన్ని చోట్ల కల్వర్టులు దెబ్బతినడంతో బస్సు నడపడం ఇబ్బందిని ఆర్టీసీ డిపో మేనేజర్, సిబ్బంది తేల్చారు. రహదారిని త్వరగా పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

పంట బీమా చేస్తే రైతులకు మేలు

బనవాసిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏవో శివశంకర్, రైతులు

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు పంట బీమాను ఈనెల 15వ తేదీలోపు చేయించుకోవాలని ఏవో శివ శంకర్ అన్నారు. మంగళవారం బనవాసి, మల్కాపురం గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఏవో మాట్లాడుతూ.. పంట బీమా చేస్తే రైతులకు మేలని అన్నారు. వర్షాభావం, అధిక వర్షాలకు పంటలు దెబ్బతింటే గ్రామం యూనిట్‌గా తీసుకొని బీమా వచ్చే అవకాశం ఉందన్నారు. ఏఈవోలు నరసింహుడు, వినోద్, వీఏఏ మనోహర్‌రాజు, ఎంపీఈవో వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

కోసిగి, న్యూస్‌టుడే: పత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ కోసం ఎకరాకు 20 చొప్పున నీలం, పసుపు రంగు జిగురు అట్టలు అమర్చుకోవాలని మండల వ్యవసాయ అధికారి వరప్రసాద్ అన్నారు. కోసిగి మండలం పరిధిలోని ఆర్లబండ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.

లేబర్ చట్టాలను రద్దు చేయాలని సమ్మె

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ చట్టాలను ప్రవేశపెట్టడం దారుణమని సీపీఎం నాయకులు రాముడు ఆరోపించారు. పురపాలక కమిషనర్ గంగిరెడ్డికి మంగళవారం నోటీస్ అందజేశారు. రాముడు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆరోపించారు. లేబర్ చట్టాలను రద్దు చేయాలని ధర్నాలు, సమ్మె చేపడుతున్నట్లు వెల్లడించారు. నాగరాజు, కేశన్న, రాజమ్మ, సరోజ, కిరణ్, పక్కీర్ సాబ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీస్ జారీ చేస్తున్న సీపీఎం నాయకులు

యోగాంధ్రలో జనార్దన్ ప్రతిభ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: యోగాంధ్ర కార్యక్రమంలో రాష్ట్రస్థాయిలో జరిగిన ప్రదర్శనల్లో నందవరం మండలం వెలుగు కార్యాలయంలో పనిచేస్తున్న జనార్దన్ ప్రతిభ చాటారు. కర్నూలులో కలెక్టర్ ప్రత్యేకంగా మంగళవారం జనార్దన్‌ను అభినందించారు. అంతకుముందు కలెక్టర్ రంజిత్ బాషా, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ చేతుల మీదుగా ప్రతిభ పురస్కారాలు అందుకున్నట్లు ఆయన వివరించారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన కౌన్సిలర్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌ను విజయవాడలో మంగళవారం భాజపా కౌన్సిలర్ దయాసాగర్ కలిశారు. మర్యాద పూర్వకంగా కలిసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు నాయకులు పాల్గొన్నారు.

బంగారు రథంపై ప్రహ్లాదరాయలు

శ్రీమఠం ప్రాకారంలో బంగారు రథంపై ప్రహ్లాదరాయలు

మంత్రాలయం, న్యూస్‌టుడే: ఉత్సవమూర్తి ప్రహ్లాదరాయలను బంగారు రథంపై వైభవంగా ఊరేగించారు. మంగళవారం శ్రీమఠంలో బృందావనానికి పంచామృతాభిషేకం నిర్వహించి, నవరత్న కవచాలతో అలంకరించారు. ప్రహ్లాదరాయలను చెక్క, వెండి, బంగారు రథాలపై వైభవంగా ఊరేగించారు. మరోవైపు రాఘవేంద్ర స్వామి బృందావనం దర్శనార్థం మంగళవారం 9 మంది జర్మనీ మహిళలు, ఒక పురుషుడు మంత్రాలయం వచ్చారు. రాఘవేంద్ర మఠం అద్భుతమైన ఆలయమని జర్మనీ వాసులు ఆనందం వ్యక్తం చేశారు.

జర్మనీ వాసులతో శ్రీపతి ఆచార్, జైతీర్థ ఆచార్

ఆరాధనోత్సవాలు జయప్రదం చేయండి

రాఘవేంద్ర స్వామి సప్త రాత్రోత్సవాలను ఆగస్టు 8 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్నామని.. వీటిని జయప్రదం చేయాలని శ్రీమఠం మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం తితిదే కల్యాణ మండపంలో మండల స్థాయి అధికారులతో శ్రీమఠం మేనేజర్ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. 14 శాఖల మండలం స్థాయి అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

చిన్నకడబూరులో వానదేవుడి పండగ

చిన్నకడబూరు(పెద్దకడబూరు), న్యూస్‌టుడే: మండలంలోని చిన్నకడబూరు గ్రామంలో మంగళవారం గ్రామస్థులు వానదేవుడి పండగ నిర్వహించారు. ఆంజనేయస్వామికి 101 బిందెలు, దేవతలకు 5 బిందెలతో జలాభిషేకాలు నిర్వహించి ఊరంతా పిండివంటలు, కాయ కర్పూరాలతో నైవేద్యాలు సమర్పించారు.

సంక్షిప్త సమాచారం

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలో మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి జన్మదినం వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఆయనను ఎంపీపీ కేశన్న, పలువురు సర్పంచులు, వైకాపా నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: సి.బెళగల్‌లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు సర్పంచి పాండురంగన్న ఆధ్వర్యంలో హరితరాయబారులు కాల్వల్లో పేరుకుపోయిన చెత్త తొలగింపు పనులకు శ్రీకారం చుట్టారు. మంగళవారం డిప్యూటీ ఎంపీడీవో షైపుల్లా బేగ్ సి.బెళగల్ గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్య పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఎమ్మిగనూరు నేరవార్లు, న్యూస్‌టుడే: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు హోమియో వైద్యురాలు ధనలక్ష్మి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులు, వారి సహాయకులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాగరాజు పాల్గొన్నారు.

సి.బెళగల్, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో మొహర్రంలో భాగంగా పీర్లచావిడిలను అందంగా తీర్చిదిద్దారు. మంగళవారం రాత్రి ఆయా గ్రామాల్లో పీర్లదేవుళ్ల పెట్టెలను ఊరేగించి చావిడిల్లో కొలువుదీర్చారు.

సి.బెళగల్ ,న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో సచివాలయాల సిబ్బంది ఉదయమే ఇంటింటికీ పర్యటించి వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలో అన్ని రకాల పింఛన్లు 7018గాను 6475 మందికి పంపిణీ చేసి 92.26 శాతం సాధించినట్లు ఎంపీడీవో రాణెమ్మ తెలిపారు.

మారందొడ్డి, ఈర్లదిన్నె (సి.బెళగల్),న్యూస్‌టుడే: మండలంలోని మారందొడ్డి, ఈర్లదిన్నె గ్రామాల్లో వెలసిన ఎల్లమ్మ ఆలయాల్లో ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఈర్లదిన్నె ఆలయంలో కుంకుమార్చన, పుష్పార్చనలో మహిళలు భారీగా పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో వెలసిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి 12 తులాల శూలాన్ని భక్తులు రాముడు, లక్ష్మీదేవి, గుంటె ప్పలు అందజేశారు. గోనెగండ్ల,న్యూస్‌టుడే: గోనెగండ్లలో అనారోగ్యంతో బాధపడుతున్న తెదేపా కార్యకర్త బేతాల హుస్సేన్‌కు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. వైద్య ఖర్చుల కోసం తనవంతుగా సాయం చేసినట్లు చెప్పారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: తుంగభద్ర దిగువ కాలువ కోడుమూరు సబ్‌డివిజన్ పరిధిలోని 11 తూముల పునర్నిర్మాణానికి రూ.83.62 లక్షల నిధులు వచ్చినట్లు డీఈఈ సుబ్బరాయుడు తెలిపారు. త్వరలో పనులను పూర్తి చేయనున్నట్లు చెప్పారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: నందవరం మండలానికి చెందిన బీఎస్‌ఎఫ్ జవాన్ షేక్‌ఖలీల్ రెండెకరాల భూమిపై మంగళవారం చేసిన రీసర్వేలో 1.32 ఎకరాలు తేలింది. మిగిలిన భూముల విషయంలో జవాన్‌కు అనుకూలంగా ఉండే విధంగా చూడాలని అధికారులు ఆదేశించారు.

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ సమీపంలో కర్నూలు రహదారిలో మంగళవారం ఎర్రకోటకు చెందిన మహానంది.. ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బర్రె పొడవడంతో కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. రహదారి భద్రత వాహనం పోలీసులు చికిత్స కోసం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పట్టణంలో భాష్యం పాఠశాలలో డాక్టర్స్ డే వేడుకలను మంగళవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ మాచాని కవిత మాట్లాడుతూ.. వైద్య వృత్తిలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. సీఈఓ అనిల్‌కుమార్, రామకృష్ణ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

మండల కన్వీనర్‌గా తిరుపతయ్య నాయుడు

గోనెగండ్ల, న్యూస్‌టుడే: మండల తెదేపా కన్వీనర్‌గా గోనెగండ్లకు చెందిన తిరుపతయ్యనాయుడు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరులో ఎన్నిక జరిగింది. ఆయనను మండలంలోని 28గ్రామాల సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎస్ఐ వేధిస్తున్నారని సీఐకి ఫిర్యాదు

గూడూరు, న్యూస్‌టుడే: గూడూరు నగర పంచాయతీకి చెందిన సంఘాల మధు స్థానిక ఎస్ఐ తిమ్మయ్యపై కోడుమూరు సీఐ తబ్రేజ్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. కుటుంబ విషయంలో కలుగజేసుకొని మద్యం దుకాణం నుంచి ముడుపులు ఇవ్వాలని వేధిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారించి చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. గూడూరు పట్టణానికి చెందిన బోయ చిట్టెమ్మ ఫిర్యాదు మేరకు సంఘాల మధు, రాజులపై కేసు నమోదు చేసినందుకు ఈ ఆరోపణలు చేస్తున్నారని ఎస్ఐ తిమ్మయ్య పేర్కొన్నారు.

ఆమోదిస్తారు... వదిలేస్తారు

✦ రూ.కోట్ల నిధులు వృథా

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: చేనేత పురి అభివృద్ధి పనులను అజెండాలో ఆమోదించి వదిలేస్తున్నారు. కంకర తేలిన, మట్టి దారులతో నిత్యం కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైకాపా హయాంలో అభివృద్ధి పనులను ఆమోదించిన అనంతరం వాటిని పట్టించుకోలేదు. నిధులు కేటాయించి పనులకు పూజలు చేసి తరువాత వాటిని రద్దు చేస్తున్నట్లు ప్రకటించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలో ఆమోదించి వదిలేసిన పనుల తీరుపై 'న్యూస్‌టుడే' పరిశీలన కథనం..

రూ.5 కోట్లు కేటాయింపు

ఎమ్మిగనూరు పట్టణంలో 34 వార్డుల్లో అభివృద్ధి పనుల కోసం సాధారణ, 15వ ఆర్థిక సంఘం నిధుల కింద మూడేళ్లలో కౌన్సిల్‌లో దాదాపు రూ.5కోట్ల విలువ చేసే పనులకు ఆమోదించారు. సీసీ రోడ్లు, కల్వర్టులు, ఇతర పనుల కోసం 68 పనులకు ఆమోదించారు. మూడేళ్లలో అజెండాలో పెట్టి వదిలేశారు. వీటిలో సగం పనులను చేపట్టకుండా వదిలేస్తున్నారు.

పనులు జరగక

☛ క్లబ్ ఏరియా ప్రాంతంలో రూ.20లక్షలతో కల్వర్టు నిర్మించేందుకు మూడేళ్ల కిందట ఆమోదించారు.

☛ కొత్త ఇందిరానగర్ కాలనీలో రూ.20లక్షలతో సీసీ రోడ్డు, లక్ష్మణ్ టాకీస్ ఏరియాలో రూ.20లక్షలతో సీసీ రోడ్డు, సాయిగణేష్ కాలనీలో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు, గీతానగర్‌లో రూ.50లక్షలు, శక్తినగర్, మైనారిటీ కాలనీ, 11వ వార్డు ఆంజనేయస్వామి వీధి, క్లబ్ ఏరియా, కొత్త ఇందిరానగర్, అయ్యప్ప స్వామి ఏరియాలో 22 పనులను వదిలేశారు.

జోగి కాలనీలో మట్టి దారి

భూమి పూజ చేసి..

జోగి కాలనీలో రూ.20లక్షలతో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం కోసం ఏడాది కిందట కౌన్సిల్‌లో ఆమోదించారు. ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి చేతుల మీదుగా పనులకు భూమి పూజ చేశారు. ఏడాది కావస్తున్నా పనుల్లో పురోగతి లేదు. గుత్తేదారుడు పనులు వదిలేశారు. కాలనీలో దాదాపు వంద కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. ఇళ్ల ముందు మురుగు నీటితో దుర్వాసన భరించలేని పరిస్థితి. రాత్రివేళ దోమలతో ప్రజలు నరకయాతన పడుతున్నారు.

కంకరతో నరకయాతన

చాపలబండ వీధిలో కంకర తేలిన రహదారి

పట్టణంలోని చాపలబండ వీధిలో కంకర తేలిన రహదారి ఇది. సీసీ రోడ్డు నిర్మాణం కోసం రెండేళ్ల కిందట రూ.12లక్షలకు కౌన్సిల్‌లో ఆమోదించారు. వీధిలో 600 మీటర్లకు పైగానే సీసీ దారులు నిర్మించాలి. ఆమోదించిన పనులు మొదలు కాకపోవడంతో గుంతలు పడిన దారిలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో ఉంటున్న 3వేల మందికి పైగా స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి నిర్మిస్తామని హామీ ఇచ్చి రద్దు చేశారు.

పనులు చేపట్టేందుకు చర్యలు: –గంగిరెడ్డి, పురపాలక కమిషనర్, ఎమ్మిగనూరు

ఆమోదించిన పనుల కోసం టెండర్లు పిలిచాం. కొన్నింటిలో టెండర్లు పిలిచినా రాకపోవడంతో రద్దు చేయడం జరిగింది. మిగిలిన పనులు త్వరగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం.

(c) eenadu

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

తిరుమలకు ప్రత్యేక బస్సు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: ఏపీ టూరిజం ఆధ్వర్యంలో తిరుమల దర్శనానికి ప్రత్యేక టూర్‌కు సంబంధించి బస్సును ఏర్పాటు చేసినట్లు కర్నూలు జిల్లా టూరిజం డీవీఎం జి.లక్ష్మీనారాయణ తెలిపారు. కర్నూలు నుంచి నంద్యాల మీదుగా తిరుమల తిరుపతి దేవాస్థానానికి ప్రత్యేక బస్సును నడుపుతున్నట్లు తెలిపారు. కర్నూలు నుంచి ఒక్కొక్కరికి రూ.2,670, నంద్యాల నుంచి రూ.2,470 ప్యాకేజీతో. ఇందులో ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పూర్తిగా ఉచితమని తెలిపారు. ఈ ప్యాకేజీలో ప్రత్యేక ప్రవేశ దర్శనం, ట్విన్ షేరింగ్ నాన్ ఏసీ వసతి సౌకర్యం, ప్రొఫెషనల్ టూర్ గైడ్ సేవలు, ఇతర ప్రముఖ దేవాలయాల దర్శనం.. (శ్రీకాళహస్తి, శ్రీనివాసమంగాపురం, తిరుచానూరు) తదితర ప్రాంతాల దర్శనం ఉంటున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బీసీ రాయ్ సేవలు ఆదర్శనీయం

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: వైద్యరంగానికి బీసీ రాయ్ అందించిన సేవలు ఆదర్శనీయమని సీనియర్ గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యుడు శంకర్‌శర్మ అన్నారు. నగర శివారులోని పుల్లారెడ్డి దంత కళాశాలలో వైద్యుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ వైద్యులు శంకర్‌శర్మను ఆ కళాశాల ప్రిన్సిపల్ నాగలక్ష్మిరెడ్డి, కరస్పాండెంట్ మురళీధర్‌రెడ్డి తదితరులు సత్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05408, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలకసంస్థ : ?: ఇందిరాగాంధీ నగర్, ఎస్టేట్ కాలనీల్లో కలుషిత నీరు సరఫరా అవుతోంది. నీటిని తాగి రోగాలబారిన పడుతున్నాం. - స్థానికులు

?: మమతానగర్‌లో కాలువలు శుభ్రం చేయాలి. పెద్ద ఎత్తున వ్యర్థాలు పేరుకుపోయాయి. - వీరేష్

✓: సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తాం. - నగరపాలక సంస్థ అధికారులు

సంక్షిప్త సమాచారం

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ఉద్యోగులకు పదవీ విరమణ సహజమని.. వారు అందించిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని నగరపాలక కమిషనర్ రవీంద్రబాబు అన్నారు. పదవీ విరమణ పొందిన పట్టణ ప్రణాళిక బిల్డింగ్ సూపర్‌వైజర్ ఇ.దామోదర్, ప్లైమెన్ టీవీ రమణలను మంగళవారం సత్కరించారు. ప్రజారోగ్య విభాగంలో 9 మంది పారిశుద్ధ్య కార్మికులు పదవీ విరమణ చేశారు.

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక పరిధిలోని పారిశుద్ధ్య గుత్తేదారులు మంగళవారం సమ్మె చేశారు. నగరపాలక కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరారు.

పందిపాడు (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే: కల్లూరు పట్టణ పరిధి పందిపాడులోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థిమిత్ర కిట్లను మంగళవారం పంపిణీ చేశారు. తెదేపా నేత శేఖర్ చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాభివృద్ధికి నిత్యం కృషి చేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు లక్ష్మణ యాదవ్, నాగరాజు, రవి, శివ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపాడు (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే: దామోదరం సంజీవయ్య ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పెద్దపాడులోని సంజీవయ్య నివాస ప్రాంగణంలో దామోదరం మునిస్వామి జయంతిని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఛైర్మన్ దామోదరం రాధాకృష్ణమూర్తి, సభ్యులు ఈశ్వరయ్య, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఓర్వకల్లు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని.. అర్హులైనవారు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కలెక్టర్ రంజిత్‌బాషా అన్నారు. నన్నూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తెదేపా నాయకులు విశ్వేశ్వరరెడ్డి, విజయుడు, ఖాజామియ్యా, తదితరులు పాల్గొన్నారు.

నీటి నాణ్యత.. శుద్ధ అబద్ధం

❍ నిబంధనలకు విరుద్ధంగా కేంద్రాలు
❍ పట్టించుకోని నగరపాలక అధికారులు

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: కర్నూలు నగరంలో రోజురోజుకు శుద్ధజల కేంద్రాల సంఖ్య పెరిగిపోతోంది. ఏ వీధిలో చూసినా ఇవి కనిపిస్తున్నాయి. 20 లీటర్ల నీటి క్యానుకు రూ.10 నుంచి రూ.20 వరకు వసూలు చేస్తున్నారు. అనుమతులు తీసుకోకనే యథేచ్ఛగా కేంద్రాలను నడుపుతున్నారు. నిత్యం తనిఖీలు చేపట్టి నిబంధనలకు విరుద్ధంగా ఉన్న కేంద్రాలపై చర్యలు తీసుకోవాల్సిన నగరపాలక అధికారులు ఆ దిశగా దృష్టి సారించడం లేదు. తనిఖీల మాటను పూర్తిగా మరిచిపోయారు.

నగరంలోని ఓ శుద్ధజల కేంద్రం

అనుమతులు లేకనే నిర్వహణ

కర్నూలు నగరంలో 6.5 లక్షలకుపైగా జనాభా నివసిస్తున్నారు. నగర పరిధిలో 250కి పైగా శుద్ధజల కేంద్రాలు ఉన్నాయి. అందులో సగం వాటికి కూడా అనుమతులు లేవు. పలు శుద్ధ జల కేంద్రాలకు బీఐఎస్ మార్కు లేదు. కనీసం ట్రేడ్ లైసెన్సు కూడా లేకపోవడం గమనార్హం. చాలా కేంద్రాల నిర్వాహకులు ట్రేడ్ లైసెన్సు తీసుకోకుండానే నడుపుతున్నారు. ఈ విషయం అధికారులకు తెలిసినా అటువైపు కన్నెత్తి చూడటం లేదు. ప్రైవేటు శుద్ధ జలకేంద్రాల్లో ప్రమాణాలను పాటించడం లేదు. అసలు ఆ నీరు ఎంత సురక్షితమో అర్థం కాని పరిస్థితి నెలకొంది. ఆ కేంద్రం ఏర్పాటు చేసినప్పుడు ఓసారి నీటి నమూనా పరీక్షలు చేయిస్తారు. ఏటా నీటిలో కాఠిన్యత మారుతుంటుంది. ఈ నేపథ్యంలో నిర్ణీత కాలవ్యవధిలో పరీక్షలు చేయించాల్సి ఉంటుంది. నగరంలో ఇదెక్కడా అమలు కావడం లేదు. నగరపాలక సంస్థకు చెందిన అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో ఏమాత్రం తనిఖీలు నిర్వహించడం లేదు.

ప్రతి నెలా రూ.60 లక్షలకుపైగా ఖర్చు

నగరపాలక సంస్థ సరఫరా చేసే నీటినే నగరంలో ప్రైవేటు శుద్ధ జల కేంద్రాల నిర్వాహకులు మరోసారి శుద్ధి చేసి విక్రయిస్తున్నారు. చాలా కేంద్రాలకు సొంత బోర్లు లేవు. నగరపాలక సంస్థ సరఫరా చేసే నీటినే నిల్వ చేసుకుని శుద్ధి చేసి సొమ్ము చేసుకుంటుండటం గమనార్హం. ప్రైవేటు ఆర్వో కేంద్రాల్లో నీటి క్యానుకు రూ.10 నుంచి రూ.20 వరకు వసూలు చేస్తున్నారు. నగరంలో ప్రతిరోజు జనం కేవలం శుద్ధ జలానికే రూ.2 లక్షలకుపైగా ఖర్చు చేస్తున్నారు. ఈ లెక్కన పరిశీలిస్తే ప్రతి నెలా రూ.60 లక్షలకుపైగా నిధులు వెచ్చిస్తున్నారు.

☛ సరైన సురక్షిత జలం వినియోగించకుంటే వ్యాధుల ముప్పు తప్పదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దంత సంబంధిత వ్యాధులు, ఫ్లోరోసిస్, జీర్ణ వ్యవస్థపై ప్రభావం చూపి అల్సర్ వంటి సమస్యలు తలెత్తుతాయని పేర్కొంటున్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి

మాట్లాడుతున్న డా.జి.భరత్‌రెడ్డి

లక్ష్మీపురం (కల్లూరు గ్రామీణ), న్యూస్‌టుడే: ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని చిన్నపిల్లల వైద్య నిపుణులు జి.భరత్‌రెడ్డి అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని లక్ష్మీపురం పరిధిలోని రిడ్జ్ పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతను అలవర్చుకోవాలన్నారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీఈవో సౌమ్య గోపినాథ్, వైద్యుడు జి.జనార్దన్‌రెడ్డి, డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపల్ రాజ్‌కమల్ తదితరులు పాల్గొన్నారు.

కేసీ గట్టుపై.. చెత్త గుట్టలు

కర్నూలు నగరంలో ప్రవహిస్తున్న కేసీ కాల్వ నిర్వహణను అధికారులు గాలికొదిలేస్తున్నారు. కాల్వవెంట పరిసరాలు ఎలా ఉందనేది కేసీసీ ఇంజినీర్లు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. జొహరాపురం వంతెన సమీపంలోని కేసీ కాల్వ గట్టుపై చెత్తాచెదారాన్ని నెలల తరబడి తొలగించక పోవడంతో గుట్టగుట్టలుగా పేరుకుపోయింది. దుర్గంధం వెలువడుతుండటంతో ఆ ప్రాంత వాసులు ఇబ్బంది పడుతున్నారు. ఈదురు గాలులకు గట్టుపై ఉన్న చెత్తాచెదారం కాల్వలోకి పడుతోంది. తొలగించి, శుభ్రం చేయించేందుకు నగరపాలక సంస్థ, కేసీసీ ఇంజినీర్లు చొరవచూపాలని జొహరాపురం కాలనీ వాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కర్నూలు జలమండలి

వర్షం కురిసింది.. మురుగు ముంచెత్తింది

నగరంలో మంగళవారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. ఫలితంగా రహదారులు జలమయమయ్యాయి. కాలువలు నిండి పొంగి ప్రవహించాయి. ఫలితంగా పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కృష్ణానగర్‌లో పరిస్థితి దారుణంగా మారింది. కాలువల్లో పూడికతీతకు నగరపాలక సంస్థ రూ.కోటికిపైగా నిధులు వెచ్చించినా ప్రయోజనం లేకపోతోంది. వర్షం కురిసిన ప్రతి సారి కాలనీ రహదారులు జలమయం అవుతున్నాయి. కనీసం రాకపోకలు కూడా సాగించలేని పరిస్థితి నెలకొంది.

– న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలక సంస్థ

రూ.కోట్లు.. నీళ్లలా ఖర్చు చేశారు

కలెక్టరేట్ సముదాయాన్ని ఏడాది కిందట రూ.8 కోట్లతో ఆధునికీకరించారు. భవనం మొదటి అంతస్తులో వర్షం నీరు నిలుస్తోంది. అక్కడక్కడ కలెక్టరేట్ సముదాయం పైకప్పు నుంచి వర్షం నీరు కారుతోంది. రూ.కోట్లు నీళ్లలా ఖర్చు చేసినా.. సమస్య మాత్రం పరిష్కారం కాలేదు. కలెక్టరేట్ పైకప్పుపై వర్షం నీరు నిల్వకుండా పనులు చేయించినా.. డీఆర్‌డీఏ కార్యాలయానికి వెళ్లేదారిలో పాచిపట్టిన వర్షం నీరు మురుగులో రాకపోకలు సాగించే దుస్థితి నెలకొంది. వర్షం నీరు నిల్వ ఉండకుండా కిందకు వెళ్లే ఏర్పాట్లు చేయించాలని కలెక్టరేట్ ఉద్యోగులు, సందర్శకులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కర్నూలు సచివాలయం

ముగిసిన బదిలీలు

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యవసాయశాఖలో 454 మందిది గ్రామ వ్యవసాయ సహాయకులు (వీఏఏ)ల స్థాన చలనం (బదిలీలు) కల్పించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కర్నూలు, నంద్యాల డీఏవోలు పీఎల్ వరలక్ష్మి, వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గత ఆదివారం నుంచి చేపట్టిన బదిలీలు ఎట్టకేలకు ముగిశాయి. కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆమోదంతో బదిలీ అయిన వారికి ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు వారు తెలిపారు.

● ఉమ్మడి కర్నూలు జిల్లా పశుసంవర్ధక శాఖలో మొత్తం 52 మంది ఏహెచ్‌ఏలకు బదిలీలు చేశారు. ఇందులో ఐదేళ్లు పూర్తయిన వారు 16, రేషనలైజేషన్ ద్వారా మిగిలిపోయిన 20 మందికి, తమను బదిలీ చేయాలని కోరుతూ అభ్యర్థించిన 16 మందికి కలిపి 52 మందికి స్థాన చలనం చేసినట్లు కర్నూలు జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డా.జి.శ్రీనివాస్ తెలిపారు.

● ఉమ్మడి కర్నూలు జిల్లా ఉద్యానశాఖలో 212 మంది గ్రామ ఉద్యాన సహాయకులకు స్థానం చలనం కల్పించారు. ఉద్యానశాఖ డీడీ శ్రీనివాసులు, కర్నూలు జిల్లా ఉద్యానశాఖ అధికారి పి.రామాంజనేయులు, నంద్యాల ఉద్యాన శాఖ అధికారుల సమక్షంలో బదిలీల ప్రక్రియ ముగిసింది.

కర్నూలు నగరం (జడ్పీ), న్యూస్‌టుడే: గ్రామీణ నీటి సరఫరా (ఆర్‌డబ్ల్యూఎస్) నాణ్యత పరిశీలన (క్వాలిటీ కంట్రోల్) విభాగం కర్నూలు డీఈఈగా మధుసూదన్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గత నెల 30న డీఈఈ కుష్‌కుమార్‌రెడ్డి పదవీ విరమణ చేయడంతో. . బనగానపల్లి డీఈఈకి అదనపు బాధ్యతలు అప్పగించారు. కార్యాలయ ఉద్యోగులు శేషఫణిగౌడ్, బ్రహ్మానందరెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కర్నూలు వైద్య కళాశాలలో మంగళవారం సచివాలయ ఏఎన్ఎంల బదిలీల ప్రక్రియ ముగిసింది. మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు బదిలీల కౌన్సెలింగ్ జరిపారు. జడ్పీ సీఈవో నాసరరెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ శాంతికళ ఆధ్వర్యంలో ప్రక్రియ పూర్తి చేశారు.

యోగాతో ఆరోగ్యం

యోగా విజేతలను అభినందిస్తున్న కలెక్టర్

కర్నూలు సచివాలయం, క్రీడలు(బి.క్యాంపు), న్యూస్‌టుడే: దైనందిన జీవితంలో యోగా ఒక భాగం కావాలని కలెక్టర్ పి.రంజిత్‌బాషా అన్నారు. జిల్లాస్థాయి యోగాంధ్ర పోటీల్లో విజేతైన 19 మంది విద్యార్థులను ఆయన తన చాంబర్‌లో అభినందించారు. కార్యక్రమంలో సెట్కూరు సీఈవో డా.వేణుగోపాల్, జిల్లా పరిషత్ సీఈవో నాసర్‌రెడ్డి, ఆయుష్ యోగా వైద్యులు డా.కేవీఎన్.ప్రసాద్, యోగా సంఘం నాయకులు అవినాశ్‌శెట్టి, మునిస్వామి, ముంతాజ్‌బేగం, తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో భవిష్యత్తు అంధకారం

ప్రదర్శనలో విద్యార్థులు, ఈగల్ పోలీసులు

కర్నూలు గాయత్రీఎస్టేట్, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాల వాడకం వల్ల భవిష్యత్తు అంధకారంగా మారుతుందని పలువురు ప్రముఖులు అన్నారు. ఈగల్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సీ.క్యాంపులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపల్ మురళి, ఈగల్ పోలీసులు మాసుంవలి, ఎలీషా, రమేష్‌లు మాట్లాడారు. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మాజీ కార్పొరేటర్ గున్నామార్క్, రామయ్యశాస్త్రి పాల్గొన్నారు.

పథకాలను ప్రజలకు వివరించాలి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి తెలిపారు. కర్నూలు మాధవనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో ఓర్వకల్లు, కల్లూరు మండలాలు, కల్లూరు పట్టణ పరిధిలోని వార్డు ఇన్‌చార్జులు, యూనిట్ ఇన్‌చార్జులు తదితరులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు.. అమలు చేయనున్న వాటిని వివరించాలన్నారు. ఈ సమావేశంలో నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, పాణ్యం నియోజకవర్గ పరిశీలకులు ఆదెన్న, కల్లూరు మండల తెదేపా అధ్యక్షుడు రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సూదిరెడ్డి పల్లెలో దారుణ హత్య

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే: కర్నూలు మండలం సూదిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన కురువ శేషన్న(54) మంగళవారం రాత్రి హత్యకు గురయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. సూద్దిరెడ్డి పల్లె గ్రామానికి చెందిన కురువ శేషన్న తన నివాసంలో ఉండగా.. అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఇంట్లోకి చొరబడి, కొడవళ్లు, కర్రలతో దాడి చేసి, హతమార్చినట్లు తెలిసింది. సమాచారం తెలుసుకున్న కర్నూలు తాలుకా పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

రహదారి ప్రమాదంలో యువకుడి దుర్మరణం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు మండలం దిన్నెదేవరపాడు రింగ్‌రోడ్డుపై మంగళవారం రాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో బోయ నరేశ్ (24) అనే యువకుడు మృతి చెందారు. కల్లూరు మండలం పుసులూరుకు చెందిన నరేశ్ కర్నూలు నుంచి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతున్నారు. అతను పొరబాటున నంద్యాల వైపు వెళ్లే రింగ్‌రోడ్డు పైకెక్కి తిరిగి యూటర్న్ తీసుకుంటుండగా వెనుక వైపు నుంచి మరో ద్విచక్రవాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందారు. వెనుక వస్తున్న మరో బైకు చోదకుడికి గాయాలవగా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తరగతుల విలీనం వద్దు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: తరగతుల విలీనాన్ని నిలిపివేసి, పాఠశాలలు కొనసాగించాలని ఏఐడీఎస్‌వో రాష్ట్ర అధ్యక్షుడు హరీష్ కుమార్‌రెడ్డి అన్నారు. నిరుపేద విద్యార్థుల భవిష్యత్తుతో విద్యార్థులు నిర్లక్ష్యానికి 6, 7, 8 తరగతుల విలీనాన్ని తక్షణమే ఆపాలని.. బి.క్యాంపు ప్రాంతంలోని నగరపాలక ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఏఐడీఎస్‌వో, పీడీఎస్‌యూ విద్యార్థి సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. డీఈవో శ్యాముల్‌పాల్ స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా వెళ్లి పోవడం తల్లిదండ్రులు, విద్యార్థులను అవమానపరచడమే అన్నారు. కార్యక్రమంలో నాయకుల రమణ, ఏఐడీఎస్‌వో కార్యదర్శి మల్లేష్, ఉచ్చప్ప, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శిశువు వీధిపాలు

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే: సర్వజన వైద్యశాలలో అప్పుడే పుట్టిన శిశువును న్యూడయాగ్నోస్టిక్ ల్యాబ్ మూలన పడేసిన ఘటన మంగళవారం వెలుగు చూసింది. మృతశిశువును పడేశారా.. లేదా బతికుండగానే వదిలేశారా? అన్నది తెలియరాలేదు. మంగళవారం ఉదయం శిశువుకు చీమలు పట్టి ఉండగా సెక్యూరిటీ సిబ్బంది ఆస్పత్రి అధికారులకు ఫిర్యాదు చేశారు.

సేవలు వినియోగించుకోవాలి

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న అధికారులు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జనసురక్ష పథకాలను సద్వినియోగం చేసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ ఎస్ఆర్ రామచంద్రరావు అన్నారు. కర్నూలు జిల్లా సహకార బ్యాంకు ఆధ్వర్యంలో సూదిరెడ్డిపల్లె గ్రామంలో మంగళవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో మూడు నెలల పాటు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. వివిధ పథకాలు తక్కువ ప్రీమియంతో గరిష్ఠ ప్రయోజనం కల్పించడంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక భద్రతను బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డు డీడీఎం ఎం.సుబ్బారెడ్డి, డీఆర్డీఏ పీడీ రమణారెడ్డి, కేడీసీసీ బ్యాంకు సీఈవో రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి పంపిణీ

కర్నూలు క్రీడలు(బి.క్యాంపు), న్యూస్‌టుడే: వాలీబాల్ క్రీడాకారుల నైపుణ్యం వెలికి తీసేందుకు వాలీబాల్ క్రీడాపోటీలు నిర్వహిస్తామని జిల్లా ఇన్‌చార్జి జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతి రావు అన్నారు. నగరంలోని డీఎస్ఏ స్టేడియంలో డోన్, గూడూరు నాలుగు మండలాలకు చెందిన సీనియర్ వాలీబాల్ క్రీడాకారులకు వాలీబాల్ క్రీడకు సంబంధించిన నెట్లను వాలీబాల్ సంఘం కార్యదర్శి షరీఫ్, వాలీబాల్ శిక్షకుడు రవి, రాజేష్, డీఎస్ఏ శిక్షకుడు ఇర్ఫాన్, శేషఫణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నగదు పంపిణీ చేస్తున్న మల్లెల రాజశేఖర్

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని నంద్యాల పార్లమెంటు నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ పేర్కొన్నారు. హుసేనాపురంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వంద శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహబూబ్‌బాషా, నారాయణ, రాముడు, రామగోవిందు తదితరులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేయాలి

కర్నూలు సచివాలయం, న్యూస్‌టుడే: కర్నూలు వ్యవసాయ సబ్ డివిజన్ (ఏడీఏ) కార్యాలయంలో మెసెంజర్‌గా పనిచేసిన వి.నారాయణ సేవలు మరువలేనివని కర్నూలు జిల్లా వ్యవసాయాధికారిణి పీఎల్ వరలక్ష్మి పేర్కొన్నారు. కర్నూలు ఏడీఏ కార్యాలయ ఆవరణలో మంగళవారం నారాయణ పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. నంద్యాల డీఏవో వెంకటేశ్వరరావు, కర్నూలు ఏడీఏ సాలురెడ్డి, వ్యవసాయాధికారులు మాట్లాడారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విశ్వనాథ్, దస్తగిరిరెడ్డి, ఏపీ ఎన్జీవో సంఘం నగర అధ్యక్షులు కాశన్న, వ్యవసాయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రవిప్రకాష్, వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలతోనే హక్కుల సాధన

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: లంబాడి హక్కుల సాధన కోసం 1997 జులై 1వ తేదీన లంబాడి హక్కుల పోరాట సమితిని హైదరాబాద్‌లో ఏర్పాటు చేశామని సమితి రాష్ట్ర అధ్యక్షుడు కైలాస్ నాయక్ అన్నారు. కర్నూలు నగరంలోని లంబాడి హక్కుల పోరాట సమితి కార్యాలయంలో మంగళవారం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో లంబాడి హక్కుల సంఘం నాయకులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్.. ఎప్పుడయ్యేను గోల్

❍ రెండేళ్లుగా శిక్షణకు తొలగని అడ్డంకులు

కర్నూలు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కర్నూలు కేంద్రం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారిని జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఆటగాళ్లుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 2022లో ఏర్పాటైన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కర్నూలు కేంద్రంలో ఫుట్‌బాల్ క్రీడ శిక్షణ మరుగునపడింది. కేంద్రంలో ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్, తైక్వాండో శిక్షణ ఇస్తున్నారు. ఇందులో ప్రవేశం పొందాలంటే రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రతిభ చూపిన వారికి మాత్రమే అవకాశం ఉంటుంది. చిన్నారులకు మాత్రం ఏటా పరీక్షలు నిర్వహించి ప్రవేశం కల్పిస్తారు. ఇందులో శిక్షణ పొందే క్రీడాకారులకు రూ.5 వేల క్రీడా సామగ్రి, భోజన ఖర్చులకుగాను రోజుకు రూ.300 అందజేస్తారు. వీటితోపాటు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు వెళ్లే క్రీడాకారులకు ప్రయాణ ఖర్చులు కూడా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా 20 నుంచి 30 మంది క్రీడాకారులకు వసతి గృహంలో చోటు లభిస్తుంది. ఇక్కడ శిక్షణ పొందిన క్రీడాకారులు ఏటా నిర్వహించే సంతోష్ ట్రోఫీకి (జాతీయ స్థాయి) నలుగురైదుగురు ఏపీకి ప్రాతినిధ్యం వహించడం విశేషం.

ప్రతిభ కనుమరుగు

ఇదంతా బాగానే ఉన్నా... గత మూడేళ్ల నుంచి ఇక్కడ ఫుట్‌బాల్ శిక్షణ ప్రశ్నార్థకంగా మారుతోంది. 2023 నుంచి 2025 వరకు ఫుట్‌బాల్ శిక్షణ కేంద్రం ఎంపికలు జరగకపోవడంతో యువ క్రీడాకారుల ప్రతిభ కనుమరుగవుతోంది. ఈ విషయమై ఏప్రిల్‌లో శాప్ ఛైర్మన్ రవినాయుడు పర్యటన సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు సైతం ఫుట్‌బాల్ కేంద్రానికి లేఖ రాసినా ఇప్పటి వరకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదు.

కేంద్రంపై ఒత్తిడి తేవాలి

– నాగరత్నమయ్య, సీనియర్ క్రీడాకారుడు

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కర్నూలు కేంద్రం నుంచి నలుగురైదుగురు క్రీడాకారులు ఏటా జరిగే సంతోష్ ట్రోఫీలో పాల్గొనేవారు. కేంద్రానికి పూర్వ వైభవం రావాలంటే అన్ని సంఘాలు ఏకమై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలి.

క్రమ శిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

పట్టా అందుకుంటున్న ఫార్మసీ విద్యార్థి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: చదువుతో పాటు క్రమ శిక్షణ అలవర్చుకుంటే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని జేఎన్‌టీయూ ఆడిట్ అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. నగరంలోని మైపర్ ఫార్మసీ కళాశాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. కార్యక్రమంలో సెవెన్ హిల్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రిన్సిపల్ నిరంజన్ బాబు, కళాశాల డైరెక్టర్ సతీష్, అకడమిక్ డైరెక్టర్ స్టెల్లా సతీష్, తదతరులు పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా కర్నూలులోని బంగారుపేట, మండలపరిధిలోని పసుపుల తండా పరిధిలోని నాటుసారా స్థావరాలపై మంగళవారం మద్యనిషేధ, అబ్కారీశాఖ అధికారులు, సిబ్బంది ఆకస్మికంగా దాడి చేశారు. రహస్య ప్రదేశాల్లో దాచిన బెల్లం ఊట, నాటుసారా గుర్తించి ధ్వంసం చేశారు. తండాలో బట్టీ వద్ద 12 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని, నీలిషికారి జయమ్మకు సంబంధించిన బట్టీగా గుర్తించారు. కర్నూలు స్టేషన్‌లో ఆమెపై కేసు నమోదు చేశారు. దాడుల్లో సీఐ సుభాషిణి, ఎస్సైలు రెహనా, తేజ సిబ్బంది దాడుల్లో పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే జరిమానా

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: మద్యం మత్తులో వాహనాలు నడిపి కర్నూలు ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పోలీసులకు చిక్కిన 70 మంది మందుబాబులకు కోర్టు జరిమానా విధించింది. కర్నూలు పరిధిలోని వేర్వేరు కూడళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 70 మంది నిందితులను పోలీసులు మంగళవారం జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపరిచారు. ఒక్కొక్కరికీ రూ.5వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు. ఈమేరకు 70 మంది మందుబాబులు మొత్తం రూ.3.5 లక్షలు చెల్లించినట్లు సీఐ మన్సురుద్దీన్ తెలిపారు.

In the Court of the IVth Addl.Dt. Judge :: Kurnool

G.O.P No 26/25

Radhika singireddy ..Petitioner

Vs

Boggula Radhakrishna Reddy - Respondent

General Notice

నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం కోవెలకుంట్ల గ్రామ ప్రజలకు తెలియజేయడమేమనగా పై నెంబరు G.O.Pలో B.Jaisvi Aadhya Reddy మైనరుగా ఉన్నదని మైనర్ గార్డియన్‌గా మైనర్ తల్లి అయిన రాధిక శింగిరెడ్డి C/o S. చంద్రశేఖర్ రెడ్డి, H.No:10-598/D10, శ్రీలక్ష్మీసదన్, సరస్వతి నగర్, కోవెలకుంట్ల, నంద్యాల జిల్లా. అను ఆమె తనను గార్డియన్‌గా నియమించమని కోరుతూ పై కోర్టులో అర్జీదాఖలు చేసినది. ఇందుపైన ఎవరికైన ఆక్షేపణ ఉన్న 29-7-2025వ తేది పగలు 10.30గం॥లకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలెను. లేని యెడల పరోక్షమున విచారించి తీర్మానింపబడును.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు

C.V.శ్రీనివాసులు, K.సరోజ

అర్జీదార్లపరం అడ్వకేట్స్, కర్నూలు

Cell: 94402 25596, 90593 50666

www.JANAKULA.IN

(c) eenadu

సకాలంలో బడి బస్సులు నడిపిస్తాం

చరవాణిలో సమస్యలు తెలుసుకుంటున్న జిల్లా ప్రజా రవాణా అధికారిణి రజియా సుల్తానా

- అవసరమైన ప్రాంతాలకు కొత్త సర్వీసులు
- 'ఈనాడు' ఫోన్‌ఇన్‌లో జిల్లా ప్రజా రవాణా అధికారిణి రజియా సుల్తానా

'విద్యార్థుల సౌకర్యార్థం సకాలంలో బస్సులు నడిపి ఇబ్బందులు లేకుండా చూస్తాం. అవసరమైన ప్రాంతాల్లో బస్సు స్టాపులు ఏర్పాటుచేసి బస్సులు ఆపేలా చర్యలు తీసుకుంటాం. బస్సు సౌకర్యం లేని ప్రాంతాల్లో సర్వీసులు నడిపేలా చూస్తాం' అని జిల్లా ప్రజా రవాణా అధికారిణి రజియా సుల్తానా తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభమై 20 రోజులవుతోంది. చాలా ప్రాంతాల్లో బస్సులు అస్తవ్యస్తంగా నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం ఫోన్‌ఇన్ నిర్వహించగా పలువురు విద్యార్థులు ఫోన్ చేసి తమ సమస్యలను నివేదించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మాధవీలత పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

? ప్యాపిలి మండలం మద్దికుంటతండా నుంచి బూరుగుల గ్రామంలోని పాఠశాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేదు. 3 కి.మీ. నడిచి వెళ్తున్నాం. బస్సు సౌకర్యం కల్పించాలి.
- భాను, పదో తరగతి విద్యార్థిని

✓ డోన్ డీఎంతో మాట్లాడి బస్సు నడిపేలా చర్యలు తీసుకుంటాం.

? బనగానపల్లి నుంచి నంద్యాల వెళ్లే మార్గంలో బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.
- దానం, గోనవరం

✓ బస్సులు ఆపేలా అవసరమైన చర్యలు తీసుకుంటాం.

? రుద్రవరం ప్రాథమిక పాఠశాలకు బస్సు సాయంత్రం 3.30 గంటలకు వస్తోంది. 3.45 గంటలకు వస్తే విద్యార్థులు వెళ్లేందుకు వీలుగా ఉంటుంది.
-మాధవీలత, ఉపాధ్యాయురాలు

✓ 3.45 గంటలకు బస్సు నడిపేలా తగిన ఆదేశాలు ఇస్తాం.

? ఇసుకపల్లె నుంచి బీరవోలుకు బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం.
- సత్యంరాజు, బీరవోలు

✓ రహదారి దెబ్బతినడంతో బస్సులు నడపడం లేదు. రహదారికి మరమ్మతులు చేస్తే బస్సు సౌకర్యం పునరుద్ధరిస్తాం.

? రుద్రవరం నుంచి శిరివెళ్ల మోడల్ స్కూల్‌కు సాయంత్రం 5.30కు బస్సు వస్తోంది. విద్యార్థులు గంట సేపు వేచి ఉండాల్సి వస్తోంది. సాయంత్రం 4.15 గంటలకు బస్సు వచ్చేలా చూడాలి.
- పద్మప్రియ, ఉపాధ్యాయురాలు

✓ విద్యార్థుల సౌకర్యార్థం సాయంత్రం 4.15 గంటలకు బస్సు నడిచేలా చూస్తాం.

? ఆర్జీఎం కళాశాల వద్ద ఆర్టీసీ బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అయ్యలూరుమెట్ట వద్దనున్న ఎస్వీఆర్ కళాశాల వద్ద బస్సులు ఆపడం లేదు.
- నాయుడు, పాణ్యం, ఎన్.సుంకన్న, నంద్యాల

✓ వెంటనే బస్సుస్టాప్ ఏర్పాటు చేస్తాం. బస్సులు ఆపేలా తగిన ఆదేశాలు జారీ చేస్తాం.

? ఆత్మకూరు నుంచి వేంపెంటకు వచ్చే బస్సును వేంపెంటలోని బస్టాండులో ఆపుతున్నారు. విద్యార్థులు కి.మీ. మేర నడుస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకోవాల్సి వస్తోంది. పాఠశాల వరకు బస్సును నడపాలి. **- రఫిక్ అహ్మద్, హెచ్‌ఎం**

✓ ఆత్మకూరు డీఎంతో మాట్లాడి బస్సును పాఠశాల వరకు నడిపేలా చూస్తాం.

సమావేశంలో మాట్లాడుతున్న జె.చంద్రశేఖర్

పేద విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తున్నాం

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: ప్రైవేటు విద్యా సంస్థల్లో పేద విద్యార్థుల ప్రవేశాలకు సంబంధించి ఆర్టీఈ 12(1)సికి తాము వ్యతిరేకం కాదని, ఇప్పటి దాకా విద్యార్థులు ఎవరినీ తిరస్కరించకుండా ప్రవేశాలు కల్పించామని యూపీఎస్‌ఎఫ్ రాష్ట్ర డైరెక్టర్ జె.చంద్రశేఖర్ పేర్కొన్నారు. స్థానిక సార్క్‌మోడల్ పాఠశాలలో అన్‌ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ ఫెడరేషన్(యూపీఎస్‌ఎఫ్) పరిధిలోని వివిధ పాఠశాలల కరస్పాండెంట్ల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు.

ఎర్ర భూతం ఏడిపిస్తోంది

రెడ్‌మార్కులో జొలదరాశి భూములు ● మూడేళ్లుగా రైతుల అవస్థ

కుందూ వరద నీటికి అడ్డుకట్ట వేస్తాం.. నీటిని నిల్వ చేసి పొలాలకు మళ్లిస్తాం.. ఇందులో భాగంగా కోవెలకుంట్ల మండలంలో జొలదరాశి, చాగలమర్రి మండలంలో రాజోలి జలాశయాలు నిర్మిస్తామంటూ ఆర్భాటం చేశారు. నాలుగేళ్లుగా సర్వే చేపట్టి భూ సేకరణ చేశారు. రైతుల నుంచి భూములు సేకరించారు. ఆయా ప్రాంతాలను బట్టి భూమి విలువను లెక్కగట్టారు. ఎకరాకు రూ.14.75 లక్షల నుంచి రూ.18 లక్షల వరకు ధర నిర్ణయించారు. భూములను 'రెడ్‌మార్కు'లో పెట్టారు. చిల్లిగవ్వ చెల్లించలేదు..'పునాది' పడని ప్రాజెక్టులను 'కూటమి' ప్రభుత్వం రద్దు చేసింది. సేకరించిన భూములకు సంబంధించి 'రెడ్‌మార్కు' తొలగించకపోవడంతో అన్నదాతలు ఇబ్బంది పడుతున్నారు. – న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

పాతిన హద్దురాయి

"జలాశయం నిర్మాణం కోసం నాలుగెకరాలిచ్చా. మిగిలిపోయిన పొలాల్లో సాగుకు అప్పులు చేశాం. పంటలు సక్రమంగా పండటంలేదు. భూములను అమ్ముకొని సమస్యలు తీర్చుకుందామంటే రెడ్‌మార్క్‌లో ఉండటంతో అమ్మేందుకు వీలు లేకుండా పోయింది. ప్రభుత్వం స్పందించి రెడ్‌మార్క్‌లో ఉన్న భూములను తొలగించాలి." –జి.చెన్నకృష్ణారెడ్డి, జొలదరాశి

2022 జులైలో ఒప్పందం

● ఎలాంటి అనుమానాలొద్దు భూములు తీసుకున్న వెంటనే ఖాతాల్లో డబ్బులు జమ చేసేస్తామని అధికారులు చెప్పగానే సంతకాలు పెట్టారు. 2022 జులైలో పట్టాపాసు పుస్తకాల నకళ్లు తీసుకున్నారు. అదే ఏడాది డిసెంబరులో పరిహారం అన్నారు. ఇప్పటికీ పైసా రాలేదు. ఆయా భూముల క్రయ విక్రయాలు లేకుండా రెడ్ మార్కులో పెట్టారు. పరిహారం అందకపోవడం.. భూముల్ని అమ్ముకోలేక.. బ్యాంకుల్లో తాకట్టు పెట్టి రుణాలు తెచ్చుకోలేక అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. పరిహారంపై కోవెలకుంట్ల మండలం కలుగొట్లకు చెందిన రమేశ్ గౌడ్ హైకోర్టును ఆశ్రయించారు. అయినా అప్పటి ప్రభుత్వంలో కదలిక లేదు.

న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం ఎం.శ్రీనివాసరెడ్డి, కలుగొట్ల

మొదటి విడతలో 8.5 ఎకరాల పొలాన్ని జలాశయ నిర్మాణం కోసం ఇచ్చా. పరిహారం ఇస్తామని అవార్డు పాస్ చేసి రెడ్‌మార్క్‌లో ఉంచారు. పరిహారం కోసం జిల్లా అధికారులను అడిగితే జలాశయం రద్దు చేయలేదని, బడ్జెట్ కేటాయిస్తే మూడేళ్ల కిందట నిర్ణయించిన ధరలకే పరిహారం ఇస్తామన్నారు. జలాశయాన్ని రద్దు చేసి పొలాలను రెడ్‌మార్కులో నుంచి తొలగించాలని నాతోపాటు మరో ఇద్దరు కలిసి హైకోర్టును ఆశ్రయిస్తాం.

1,393 ఎకరాల సేకరణ

● జొలదరాశి జలాశయానికి సంబంధించి 2,465 ఎకరాలు సేకరిస్తామన్నారు. కోవెలకుంట్ల మండలం జొలదరాశి, కోవెలకుంట్ల, వల్లంపాడు, చింతకుంట, పెద్ద కొప్పెర్ల, ఉప్పటూరు, కలుగొట్ల, రేవనూరు, చిన్న కొప్పెర్ల, గోవిందిన్నె, వెలుగటూరు, గోస్పాడు మండలం ఎస్.కూలూరు, బనగానపల్లి మండలం టంగుటూరు గ్రామాల్లో సర్వే చేశారు. తొలి విడత 627 ఎకరాలు సేకరించారు. ఎకరాకు రూ.16 లక్షల ఇస్తామన్నారు.

● రాజోలి జలాశయం నిర్మాణానికి చాగలమర్రి మండలం గొట్లూరు, రాజోలి, ఉయ్యాలవాడ మండలం కాకరవాడ, ఆర్.జంబులదిన్నె గ్రామాల్లో 7,700 ఎకరాలు సేకరించాలని ప్రతిపాదించారు. మొదటి విడత 766 ఎకరాలు సేకరించారు. ఎకరాకు రూ.12.50 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

ప్రభుత్వానికి నివేదించాం

– సురేష్‌బాబు, ఎస్సార్బీసీ ఈఈ

జొలదరాశి, రాజోలి, కుందూ విస్తరణ పనులు అన్ని కలుపుకొని ఒకే ప్యాకేజీ కింద సుమారు రూ.1,500కోట్లు కేటాయించారు. ఇందులో జొలదరాశి జలాశయానికి భూసేకరణ పనులు పూర్తికాలేదు. నాలుగు గ్రామాలకు అవార్డు పాస్ చేయగా గత ప్రభుత్వం నుంచి సొమ్ము రాలేదు. కొత్త ప్రభుత్వం వచ్చాక 25 శాతం లోపు పనులు పూర్తికాని వాటిని రద్దు చేయాలని ఉత్తర్వులు ఇచ్చింది. ప్రాజెక్టు అవసరమని ప్రభుత్వానికి నివేదించాం.

పాచి.. తివాచీ

బండిఆత్మకూరు మండలం ఈర్నపాడు గ్రామం మధ్యలో ఉన్న ఖాళీ స్థలం మురుగు కుంటలా మారింది. ఇందులో ఏడాదంతా మురుగునీరు నిల్వ ఉంటోంది. దీంతో పైన పాచి పట్టింది. దూరం నుంచి చూసేవారికి పచ్చికతో నిండిన క్రీడా మైదానంలా కనిపిస్తోంది. దగ్గరికెళ్తేగానీ ఇది మురుగు కూపమని తెలియదు. దుర్వాసన, దోమల బెడదతో అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోతున్నారు. ఊరి మధ్య ఉన్న దీని చుట్టూ రక్షణ కంచె కూడా లేదు. పిల్లలు పొరపాటున మురుగు గుంతలో పడితే మునిగిపోయి ప్రాణాలు పోతాయని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ నీరు నిలవకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

సీమ ప్రాజెక్టులకు నీరు విడుదల చేయాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : సీమ ప్రాజెక్టులకు తక్షణమే నీరు విడుదల చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షుడు బొజ్జా దశరథరామిరెడ్డి కోరారు. తుంగభద్ర ఎగువ, దిగువ కాలువలకు నీటిని విడుదల చేయకుండా తుంగభద్ర జలాశయం నుంచి నదిలోకి వదులుతున్నారని మంగళవారం అన్నారు. గతనెల 22 నాటికే శ్రీశైలం జలాశయం నీటిమట్టం 854 అడుగులకు చేరినా నీరు విడుదల చేయలేదన్నారు. దీనిని నిరసిస్తూ బుధవారం కర్నూలులోని జల వనరులశాఖ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్నట్లు తెలిపారు.

ప్రసాదాల తయారీలో నాణ్యత పాటించండి

మహానంది, న్యూస్‌టుడే : మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించాలని, ప్రసాదాల తయారీలో నాణ్యత పాటించాలని జిల్లా దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్ ఆదేశించారు. మహానంది క్షేత్రాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. రూ.50, రూ.20 టికెట్ల కౌంటర్లను తనిఖీ చేశారు. లడ్డూ, పులిహోర ప్రసాదాలను పరిశీలించి నాణ్యతపై అధికారులకు సూచనలు చేశారు. పడితరం స్టోర్లను తనిఖీ చేశారు. 15 రోజులకు ఒకసారి క్షేత్రంలో తనిఖీలు చేయనున్నట్లు ఆయన చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి, ఏఈవో మధు, సూపరింటెండెంట్లు శశిధర్‌రెడ్డి, నీలకంఠంరాజు, నాగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అన్నారు. పట్టణంలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను, పూర్తి చేసిన పనుల నాణ్యతను, పాతబస్టాండు సమీపంలో జరుగుతున్న షాదీఖానా భవన నిర్మాణాన్ని మంగళవారం మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ మాట్లాడుతూ భూగర్భ డ్రైనేజీ పనుల్లో నాణ్యత పాటించాలని సూచించారు. మొదటి దశలో చేపట్టిన రూ.8 కోట్ల విలువైన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. జడ్పీ బాలికల పాఠశాలకు

జుర్రేరు వాగు సుందరీకరణ పనులపై అధికారులతో మాట్లాడుతున్న మంత్రి బీసీ

వెళ్లి మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించారు. అనంతరం జుర్రేరు వాగు వద్దకు వెళ్లి సుందరీకరణకు తీసుకోవాల్సిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సుందరీకరణకు రూ.7 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. టెండర్ల దశ పూర్తి కాగానే పనులు చేపడతామన్నారు. వాగులో ఆక్రమణలను తొలగించాలని అధికారులకు సూచించారు. షాదీఖానా నిర్మాణం త్వరలోనే పూర్తికానుందన్నారు. మొహర్రం ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. బంగారు పీర్ల కొలువైన ఆస్థానంలోకి వెళ్లి ఏర్పాట్లను తెలుసుకున్నారు.

కృష్ణమ్మ వరివళ్లు

- త్వరలో కాలువలకు నీటి విడుదల

కృష్ణమ్మ బిరబిరా పరుగులు పెడుతోంది.. తుంగభద్ర పరవళ్లు తొక్కుతోంది.. ఎగువన కురిసిన వర్షాలకు 'వే'గంగా' దిగువకు జలప్రవాహం మొదలైంది..ఆయకట్టు రైతులు వరిమళ్లు సిద్ధం చేసుకొంటున్నారు.. నీటి విడుదలకు జలవనరుల శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. కర్నూలు జిల్లా సాగునీటి సలహా మండలి (ఐఏబీ) సమావేశాన్ని ఈనెల 7వ తేదీన నిర్వహించనున్నారు. జిల్లా భౌగోళిక పరిస్థితుల నేపథ్యంలో సాధారణంగా ఆగస్టు నెలలో నీటిని విడుదల చేస్తుంటారు.. ఎగువన భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఈసారి త్వరగా నీటి విడుదల చేయనున్నారు.

– న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

www.JANAKULA.IN

కేసీ ఆయకట్టు పరిధిలో వరిమడి

ఆరు లక్షల ఎకరాలకు

● ఉమ్మడి కర్నూలు జిల్లాలో తుంగభద్ర దిగువ కాల్వ, కర్నూలు-కడప (కేసీ), శ్రీశైల ఎడమగట్టు (ఎస్సార్బీసీ), హంద్రీనీవా, తెలుగుగంగ కాల్వలు ప్రవహిస్తున్నాయి. వాటికి 115.9 టీఎంసీల నీటిని కేటాయించారు.. ఎనిమిది లక్షల ఎకరాలకు నీరు అందించాల్సి ఉండగా ఆరు లక్షల వరకే అందుతోంది. ఇందుకు ప్రధాన కారణం కాల్వలు బాగలేకపోవడమే.

● కేసీ కాలువ పరిధిలో 1,71,636 ఎకరాలు సాగవుతుంది. కర్నూలు జిల్లా పరిధిలో 3,738 ఎకరాలు, నంద్యాల జిల్లాలో 1,67,873 ఎకరాలుగా ఉంది. కర్నూలు జిల్లాతోపాటు నంద్యాల జిల్లాలోని నందికొట్కూరు, ఆత్మకూరు నియోజకవర్గాల పరిధిలో ప్రవహించే కేసీ కాలువకు తుంగభద్ర నీరే ఆధారం. నంద్యాల జిల్లాలోని మిగతా ప్రాంతాలకు కృష్ణా జలాలు ఆధారం. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 160 కి.మీల మేర కేసీ కాలువ ప్రవహిస్తుంది.

● వెలుగోడు జలాశయంలో 16.02 టీఎంసీల నీటిని నిల్వ చేసి శ్రీశైలం నియోజకవర్గంలోని వెలుగోడు, బండిఆత్మకూరు, మహానంది, ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రుద్రవరం, ఆళ్లగడ్డ, చాగలమర్రి మండలాల్లో ఖరీఫ్ సీజన్‌లో 60 వేల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందించనున్నారు. నంద్యాల పట్టణానికి 0.5 టీఎంసీ, ఆళ్లగడ్డకు 0.25, ఆత్మకూరు పట్టణానికి 0.25 టీఎంసీ నీటిని వెలుగోడు రిజర్వాయర్ నుంచే అందించనున్నారు.

● శ్రీశైలం కుడి గట్టు కాలువ ద్వారా నంద్యాల, గడివేముల, పాణ్యం, బనగానపల్లి, గోస్పాడు, కోవెలకుంట్ల మండలాల్లోని 37 గ్రామాల పరిధిలో 45 వేల ఎకరాలకు సాగు నీరు అందించనున్నారు. ప్రస్తుతం గోరుకల్లు రిజర్వాయర్‌లో 1.5 టీఎంసీల నీరు ఉంది. ఇదే ప్రాజెక్టు కింద అవుకు రిజర్వాయర్‌లో ప్రస్తుతం ఒక టీఎంసీ నీరుంది. అవుకు జలాశయాన్ని నింపి ఖరీఫ్‌లో 4 వేల ఎకరాలకు సాగు నీరు అందించనున్నారు.

అంశం	కేసీ	ఎల్లెల్సీ	ఎస్సార్బీసీ	హంద్రీ	తెలుగుగంగ
కి.మీ.లు	305	78	144	135	96
డిస్ట్రిబ్యూటర్లు	293	66	21	11	39
ఆయకట్టు (ఎకరాలు)	2.68 లక్షలు	1.51 లక్షలు	1.90 లక్షలు	80 వేలు	1.14 లక్షలు
కేటాయించిన నీరు (టీఎంసీలు)	31.90	24	19	12	29
కాల్వలో నీటి సామర్థ్యం (క్యూసెక్కులు)	3,800	750	2,400	3,850	5,000

వేగంగా తరలివస్తోంది

● కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతానికి సాగు, తాగునీరు అందించే తుంగభద్ర జలాశయానికి భారీగా వరద చేరుతోంది. గేట్ల స్థితిగతులను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది డ్యాంలో 80 టీఎంసీల నీటిని నిల్వ చేయాలని నిపుణులు సూచించారు. ప్రస్తుతం జలాశయంలో 72 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్‌ఫ్లో 70 వేల క్యూసెక్కుల వరకు ఉంది. ఈ నేపథ్యంలో ఏ క్షణంలోనైనా గేట్లు తెరిచే అవకాశముంది. వరద పరిస్థితికి అనుగుణంగా 25 వేల క్యూసెక్కుల నీరు విడుదల చేసేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే తుంగభద్ర నది పరివాహక గ్రామాలకు అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

● శ్రీశైలం జలాశయంలో 870 అడుగులకుపైగా నీటిమట్టం ఉంది. ఇన్‌ఫ్లో లక్ష క్యూసెక్కుల వరకు ఉంది. ఈ నేపథ్యంలో నంద్యాల జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా త్వరలో నీటిని విడుదల చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఐఏబీ సమావేశం అనంతరం నీటిని విడుదల చేయాలా? లేకుంటే ముందుగానే ఇవ్వాలా? అన్న విషయమై సమాలోచనలు సాగుతున్నాయి.

పల్లెకు వెళ్లలేం

బండిఆత్మకూరు మండలం నారపురెడ్డికుంట గూడెం ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలో 15 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఉపాధ్యాయుడు వచ్చినా ఒక్క విద్యార్థి కూడా హాజరుకాలేదు. పాఠశాలలో పనిచేసే ఆయా హాజరవుతున్నట్లు సంతకాలున్నాయి. బడి ఆవరణ అపరిశుభ్రతతో నిండిపోయింది. విద్యార్థులు రాకపోవడంతో ఉపాధ్యాయుడు ఖాళీగా కూర్చోవాల్సి వచ్చింది.

– న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

- పట్టణాల్లో ఉండేందుకే ఉపాధ్యాయుల ప్రాధాన్యం
- పశ్చిమలోని విద్యాలయాలపై తీవ్ర ప్రభావం

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ ముగిసింది.. ఉపాధ్యాయులంతా పట్టణ బడిలోనే తిష్ఠ వేశారు.. దీంతో పల్లె బడి ఖాళీ అయ్యింది. ఇటీవల జరిగిన బదిలీల ప్రక్రియలో ఉపాధ్యాయులు కర్నూలు, నంద్యాల, ఎమ్మిగనూరు పట్టణాలకు సమీపంలోని పాఠశాలలనే ఎంపిక చేసుకొన్నారు. పశ్చిమ ప్రాంతంలో 16 మండలాలు, చాగలమర్రి, సంజామల, కొలిమిగుండ్ల, అవుకు, ఆత్మకూరు, గడివేముల, రుద్రవరం మండలాలపై తీవ్ర ప్రభావం పడింది.

–న్యూస్‌టుడే, కర్నూలు విద్య

పాత ప్రాంతాల్లోనే విధులు

● బదిలీల ప్రక్రియ పూర్తైనప్పటికీ పాత ప్రాంతాల్లోనే ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. కొంతమందే బదిలీ చేసిన స్థానాలకు వెళ్లారు. పాత ప్రాంతంలో పనిచేసే పాఠశాల నుంచి బదిలీ అయి తమకు కేటాయించిన స్థానానికి వెళ్లాలంటే అక్కడ ఉపాధ్యాయుల కొరత ఏర్పడుతోంది. డీఎస్సీ నియామకాలు పూర్తయ్యేవరకు పాత ప్రాంతంలోనే విధులు నిర్వహించాలని బదిలీ అయిన ఉపాధ్యాయులకు మౌఖిక ఆదేశాలు జారీ చేశారు.

● నగరంలోని పాత కంట్రోల్ రూమ్ వద్ద నున్న ప్రభుత్వ బాలికల ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి ఐదు వరకు సుమారు 170 మంది విద్యార్థులు ఉన్నారు. నిబంధనల ప్రకారం 40 మంది విద్యార్థులకు ఒక ఉపాధ్యాయుడు ఉండాలి. ఈ విద్యాలయంలో ప్రస్తుతం ఇద్దరు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు.

● వెల్దుర్తి మండల పరిధిలోని మంగంపల్లె ప్రాథమిక పాఠశాలలో కేవలం ఒక విద్యార్థి మాత్రమే ఉన్నారు. ఇక్కడ ఒక ఎంటీఎస్, మరొకరు రెగ్యులర్ ఉపాధ్యాయుడు ఉన్నారు.

● 1 నుంచి 20 మంది విద్యార్థులున్న పాఠశాలలు 150 ఉండటం గమనార్హం.

223 పోస్టులు అవసరం

● ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 223 ఉపాధ్యాయ పోస్టులు అవసరమని స్కూల్ ఎడ్యుకేషన్‌కు జిల్లా విద్యాశాఖ గత నెలలో లేఖ రాసినట్లు సమాచారం. ఇందులో ప్రభుత్వ 1, ఎంపీపీ, జిల్లా పరిషత్తులో 214, మున్సిపల్ కార్పొరేషన్‌లో 8 పోస్టుల అవసరం ఉంది.

● ఎంపీపీ, జడ్పీలో ఎస్జీటీ ఉర్దూ 12, మున్సిపల్ కార్పొరేషన్‌లో ఎస్జీటీ ఉర్దూ 12, తెలుగు 45, మున్సిపాలిటీల్లో ఎస్జీటీ ఉర్దూకు సంబంధించి 24 మంది ఎక్కువగా ఉన్నట్లు గుర్తించారు. వీరిని అవసరమైనచోట వినియోగించుకునేందుకు అనుమతివ్వాలని ప్రభుత్వానికి లేఖ రాసినట్లు తెలుస్తోంది.

డీఎస్సీపైనే ఆశలు

● రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే ఉమ్మడి కర్నూలు జిల్లాలో 2,645 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు కూటమి ప్రభుత్వం ఇప్పటికే ప్రకటన ఇచ్చింది. పరీక్షలూ చివరి దశకు చేరుకున్నాయి. ఇందులో ఎస్జీటీ కింద 1,600, స్కూల్ అసిస్టెంట్ కింద 1,045 పోస్టులున్నాయి. ఈ ప్రక్రియ ఆగస్టు నెలాఖరులోపు పూర్తి చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

● ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను నియమిస్తే నాణ్యమైన విద్య అందించడంతోపాటు యువతకు ఉపాధి కల్పించినట్లవుతుంది. ఆ దిశగా ప్రభుత్వం దృష్టి సారించాలని విద్యావేత్తలు పేర్కొంటున్నారు.

నగదు అందజేస్తున్న మంత్రి ఫరూక్

లబ్ధిదారుల కళ్లలో ఆనందం తెదేపాతోనే సాధ్యం

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : సామాజిక పింఛన్ల లబ్ధిదారుల కళ్లలో ఆనందం నింపడం తెదేపాతోనే సాధ్యమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని 36వ వార్డులో మంగళవారం ఆయన ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.వెయ్యికి అక్కడి నుంచి రూ.2 వేలకు పెంచిన ఘనత చంద్రబాబునాయుడికే దక్కుతుందన్నారు. రూ.3 వేల పింఛన్ ఇస్తామని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి ఏటా రూ.250 చొప్పున పెంచుతూ మాట తప్పారని విమర్శించారు. నాలుగోసారి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం పింఛను మొత్తాన్ని రూ.4 వేలకు పెంచారని మంత్రి చెప్పారు.

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY & SCIENCES : TIRUPATI
(AUTONOMOUS)
Venkatapuram (V), Karakambadi Road, Renigunta (M), Tirupati. AP
NBA & NAAC Accredited Institution
17 Years of Academic Excellence and for Discipline
Trusted by 76 Recruiters for on campus drives
B.Tech - CSE, AI&ML, AI&DS, CSE (Data Science), CSIT, CSE (Cyber Security), ECE, EEE, Mech Engg. and Civil Engg.
M.Techs - Computer Science & Engineering, Digital electronics & Communication Systems, Power systems, Production Engineering & Engineering Design, Structural Engineering, Master of Business Administration, Master of Computer Applications.
Contact - 9701591084
Date:01-07-2025 Sd/- PRINCIPAL

పెద్దకర్మ

కీ.శే. శ్రీమతి గడ్డం వెంకటరత్నం గారు
W/o లేట్ గడ్డం వెంకన్న గారు
మరణం : 22-6-2025
Cell: 63030 79279.
G.V.R. చిల్డ్రన్ హాస్పిటల్ యాజమాన్యం & సిబ్బంది NR పేట, కర్నూలు.

జ్ఞాపకాల మదిలో..
స్మృతి, వర్ధంతి, జయంతి ప్రకటనల వివరాలకు
కర్నూలు: 99899 97628 80080 12489
నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

భావితరం.. ప్రయాణ అపాయం

పాఠశాల బస్సులు అందుబాటులో లేకపోవడం విద్యార్థులకు శాపంగా మారింది. అవుకు మండలంలోని పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. మండలంలోని మెట్టుపల్లి, రామవరం, సునేసుల, చనుగొండ్ల, శివవరం గ్రామాలకు చెందిన దాదాపు వంద మంది విద్యార్థులు ఆటోల్లో ప్రమాదకరమైన ప్రయాణాలు సాగిస్తూ బడులకు చేరుకుంటున్నారు. మన్నేనాయక్‌తండా, ఇస్తానాయక్‌తండా, మంగంపేటతండాలకు చెందిన విద్యార్థులు కాలినడక బడులకు వెళుతున్నారు. బస్సు సౌకర్యం కల్పించాలని అధికారులను కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అవుకు

వంతెన.. ప్రమాదం అంచున

బనగానపల్లి మండలం పండ్లాపురం-నందవరం గ్రామాల మధ్య వాగుపై నిర్మించిన వంతెన ప్రమాదకరంగా ఉంది. వంతెన రక్షణ గోడను ఓ వాహనం ఢీ కొట్టడంతో దెబ్బతింది. ఈ దారిపై నందవరం ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు వెళ్తుంటారు. ఏ మాత్రం ఆదమరిచినా వాహనం వాగులో పడిపోయే ప్రమాదముంది. సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

గని గుంతలు.. మృత్యు కారకాలు

కోవెలకుంట్ల మండలం జోలదరాశి గ్రామం దగ్గర వాహన చోదకులకు ప్రమాదం పొంచి ఉంది. కోవెలకుంట్ల నుంచి నంద్యాలకు వెళ్లే రోడ్డులో నిత్యం వాహనాల రాకపోకలు జరుగుతుంటాయి. జోలదరాశి దగ్గర రోడ్డు పక్కనే నీటితో ఉన్న గని గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. వాహన చోదకులు ఏమాత్రం ఆదమరచిన వాహనాలు గుంతలో పడే ప్రమాదం ఉంది. - న్యూస్‌టుడే, కోవెలకుంట్ల

సేవా స్ఫూర్తి.. యువశక్తి దీప్తి

● ఎన్‌సీసీలో జాతీయ స్థాయిలో రాణిస్తున్న యువత

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: క్రమశిక్షణ, సమైక్యత, సేవాభావనికి పెట్టింది పేరు ఎన్‌సీసీ. అటువంటి సుగుణాలను విద్యార్థి దశలోనే ఎన్‌సీసీ అలవరుస్తోంది. ఎన్‌సీసీ యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. విద్యార్థులు దేశభక్తి అలవర్చుకుని, నైపుణ్యాలను సాధన చేస్తూ ప్రదర్శనలు ఇస్తున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ విద్యార్థినులు ఈ ఏడాది జాతీయ స్థాయిలో ప్రతిభచాటారు. సేవాదృక్పథం 'ప్రత్యేక కథనం'.

ఎన్‌సీసీతో విద్యార్థులకు ఉపయోగం

✦ ఎన్‌సీసీ ప్రవేశ ధ్రువీకరణ పత్రం పొందిన వారు దేశానికి సేవ చేసే భాగ్యం, సైన్యంలో చేరేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటాయి.

✦ 'సి' ధ్రువీకరణ పత్రం పొందితే కొచ్చిలోని నౌకాయాన అకాడమీలో చేరవచ్చు.

✦ విమానయాన ఉద్యోగాల్లో 10 శాతం రిజర్వేషన్ పొందవచ్చు.

✦ పారా మిలటరీ దళంలో ఎన్‌సీసీ, ఏపీసీ ధ్రువీకరణ పత్రం అభ్యర్థులకు పది మార్కులు అదనంగా ఉంటాయి.

✦ ఇంజినీరింగ్, ఎంబీబీఎస్, తదితర ఉద్యోగ, కోర్సుల్లో చేరేందుకు ఉపయోగపడుతుంది.

గురితప్పని 'దక్షిత'

నా పేరు దక్షిత. పదోతరగతి చదువుతున్నాను. నాన్న దేవేంద్రబాబు ఉపాధ్యాయుడు, అమ్మ విమల న్యాయవాద వృత్తిలో రాణిస్తున్నారు. ప్రభుత్వ బడిలో చదవాలనే సంకల్పంతో ఇక్కడే చదువుతున్నా. సైన్యంలో రాణించాలనేది నా కల. 2023లో ఎన్‌సీసీలో చేరి అనంతపురం, కర్నూలులో జరిగిన క్యాంప్‌లో రైఫిల్, కవాతులో ప్రదర్శనలు ఇచ్చాను. 2024లో అనంతపురంలో రైఫిల్ గురి చేసి పతకం సొంతం చేసుకున్నా. అనంతరం జాతీయ స్థాయికి ఎంపికయ్యా. 2025 మేలో జాతీయ స్థాయి క్యాంపును తమిళనాడులోని ఊటీలో పది రోజుల పాటు నిర్వహించారు. ప్రతి రోజూ కొండలు ఎక్కడం, సాధన చేయడం నేర్పించారు. కవాతులో శిక్షణ ఇచ్చారు. జాతీయ స్థాయిలో పతకం రావడంతో పాటు భవిష్యత్తులో దేశ రక్షణ అధికారిగా రాణించాలని నా ఆశయం

శత్రువులను ఎదిరిస్తా..

నా పేరు దీపిక. పదోతరగతి చదువుతున్నా. అమ్మ నాన్న బాలకృష్ణ, మాధవి వ్యవసాయదారులు. దేశభక్తి చాటి శత్రువులను ఎదిరించాలన్నది నా లక్ష్యం. ఎన్‌సీసీలో చేరి రెండేళ్ల పాటు వివిధ క్యాంపుల్లో ప్రదర్శనలు ఇచ్చా. అనంతపురంలో 22 రైఫిల్ పోటీలో సత్తా చాటాను. బెటాలియన్‌లో రైఫిల్‌లో గురి చేసి పతకం సాధించా. 2024 జులైలో జరిగిన టీఎస్‌సీ విభాగంలో తల్‌సైనిక్ క్యాంప్ పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి ప్రతిభా పురస్కారం అందుకున్నా. జాతీయ స్థాయిలో ఊటీలో జరిగిన క్యాంపులో పతకాలు సొంతం చేసుకున్నా. దేశానికి సేవ చేయాలన్నదే నా సంకల్పం.

కవాతులో సత్తాచాటి

నా పేరు తులసి. తొమ్మిదో తరగతి చదువుతున్నా. అమ్మానాన్నలు రాజు, నాగమణి వ్యాపారం నిర్వహిస్తున్నారు. సైన్యంలో చేరి దేశానికి సేవ చేయాలన్నదే నా సంకల్పం. అందుకోసం 2024లో ఎన్‌సీసీలో చేరా. అనంతపురం బెటాలియన్, నంద్యాలలో జరిగిన పోటీల విభాగంలో కవాతు, రైఫిల్ షూటింగ్, డ్రిల్‌లో సాధన చేయడంతో పతకం అందుకున్నా. 2025 జూన్‌లో నంద్యాలలో జరిగిన బెటాలియన్ కవాతులో పాల్గొన్నారు. పది రోజుల పాటు శిక్షణ పొందాను. రాష్ట్రస్థాయిలో డ్రిల్, కవాతు పోటీల్లో ప్రదర్శనలు ఇచ్చాను. జాతీయ స్థాయి క్యాంపులో రాణించాలన్నది నా ఆశయం.

జశ్వంత్.. బ్యాడ్మింటన్‌లో భేష్

■ జాతీయస్థాయిలో రాణిస్తున్న విద్యార్థి

పతకం, ట్రోఫీ చూపుతున్న జశ్వంత్

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే : చిన్నప్పటి నుంచి క్రీడలపై ఆసక్తితో షటిల్ బ్యాడ్మింటన్ నేర్చుకున్నాడు నంద్యాల విద్యార్థి జశ్వంత్. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ప్రత్యేకంగా శిక్షణ తీసుకుని ఆటపై పట్టు సాధించాడు. పోటీల్లో రాణిస్తూ.. అండర్-13 విభాగంలో ఆల్ ఇండియా ర్యాంకింగ్‌లో 1వ స్థానం, డబుల్స్‌లో 6వ స్థానంలో నిలిచి ప్రశంసలు అందుకుంటున్నాడు.

● నంద్యాల పట్టణం క్రాంతి నగర్‌లోని నంది ప్యారడైజ్‌లో నివసిస్తున్న మహంకాళి గౌతమి, మోహన్‌రాజీవ్ దంపతుల కుమారుడు మహంకాళి జశ్వంత్. ప్రస్తుతం 7వ తరగతి చదువుతున్నాడు. చిన్నప్పటి నుంచి క్రీడలపై ఆసక్తి చూపుతుండటంతో తల్లిదండ్రులు ప్రోత్సహించారు. బెంగళూరులోని ప్రకాశ్ పడుకొనే అకాడమీలో షటిల్ బ్యాడ్మింటన్‌లో శిక్షణ తీసుకుంటున్నాడు. నాలుగేళ్ల నుంచి శిక్షణ తీసుకుంటూ ఆటలో నైపుణ్యం సాధించాడు. ఇప్పటి వరకు ఐదుసార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించాడు. అంతర్జాతీయ స్థాయిలో రాణించడమే లక్ష్యంగా సాధన చేస్తున్నట్లు జశ్వంత్ చెబుతున్నాడు.

సాధించిన విజయాలు

❍ 2023లో కోల్‌కతాలో జరిగిన జాతీయస్థాయి అండర్-11లో పోటీల్లో బంగారు పతకం సాధించాడు.

❍ 2024లో జమ్మూకశ్మీర్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో క్వార్టర్ ఫైనల్స్ వెళ్లి ప్రశంసా పత్రం అందుకున్నాడు.

❍ 2024లో రాంచీ, అసోంలో జరిగిన జాతీయ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో క్వార్టర్ ఫైనల్స్ వరకు వెళ్లి ప్రశంసాపత్రాలు అందుకున్నాడు.

❍ ఈనెల 27, 28 తేదీల్లో గోవాలో జరిగిన జాతీయ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీల్లో సింగిల్స్‌లో కాంస్యం, డబుల్స్‌లో స్వర్ణ పతకాలు సాధించాడు.

పారా ఒలింపియన్ అర్షద్‌కు అభినందన

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పతకాలు సాధించిన నంద్యాలకు చెందిన పారా ఒలింపియన్ షేక్ అర్షద్‌ను కలెక్టర్ జి.రాజకుమారి అభినందించారు. డీఎస్‌డీవో రాజుతో కలిసి అర్షద్ మంగళవారం నంద్యాల కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. బాడీ బిల్డింగ్, ఆర్చరీ, ఈత, ట్రైతలాన్, వీల్‌ఛైర్, ఫెన్సింగ్ తదితర పోటీల్లో పతకాలు సాధించినట్లు కలెక్టర్‌కు తెలిపారు. ఇతన్ని స్ఫూర్తిగా తీసుకుని మరికొందరు క్రీడల్లో రాణించాలని సూచించారు.

అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు

గౌ॥ శ్రీ డా॥ M.కృష్ణనాయక్ గారు, M.S., M.Ch.

వైద్య వృత్తిలో విశిష్ట సేవలందించినందుకు నేషనల్ డాక్టర్స్ డే సందర్భంగా Dr.NTR హెల్త్ యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ డా॥ పి.చంద్రశేఖర్ గారు, గౌ॥ డా॥ డి.శ్రీహరి రావు, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ గారు మరియు గౌ॥ శ్రీ వై.సత్యకుమార్ యాదవ్ గారు, రాష్ట్ర వైద్య విద్యా ఆరోగ్య శాఖ మంత్రివర్యులు గారి చేతుల మీదుగా Best Doctor అవార్డు అందుకొన్న శుభసందర్భంగా వారికివే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

డాక్టర్లు మరియు సిబ్బంది
జనరల్ సర్జరీ విభాగం
విశ్వభారతి మెడికల్ కాలేజి
జనరల్ హాస్పిటల్, కర్నూలు

ఉపాధిహామీ లక్ష్యాలు అధిగమించాలి

మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : జిల్లాలో ఉపాధిహామీ పథకం లక్ష్యాలను వందశాతం అధిగమించాలని కలెక్టర్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. నంద్యాల పట్టణంలోని డ్వామా కార్యాలయంలో మంగళవారం ఉపాధిహామీ పథకం సిబ్బందితో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతి కుటుంబానికి వందరోజుల పని కల్పించాలని సూచించారు. పండ్ల తోటల పెంపకం, కార్మికుల లక్ష్యం, సగటు వేతనం, పంట కుంటలు, ఇంకుడు గుంతలు తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించారు. ప్రగతిలో వెనుకబడిన మండలాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో డ్వామా పీడీ సూర్యనారాయణ, ఎంఅండ్‌ఈ భాస్కర్‌నాయుడు, ఏపీడీలు నరసింహారెడ్డి, సాంబశివరావు, అన్వరాబేగం తదితరులు పాల్గొన్నారు.

సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : పీఎం సూర్యఘర్ పథకాన్ని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. సౌర ఫలకాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎస్‌బీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో ఆమె మంజూరు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నంద్యాల మండలం పాండురంగాపురం, డోన్ మండలం గోసానిపల్లి గ్రామాలను సౌర విద్యుత్తు గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఎస్‌బీఐ రుణాలు మంజూరు చేసిందన్నారు. ఎల్‌డీఎం రవీంద్రకుమార్, ఎస్‌బీఐ ప్రాంతీయ మేనేజర్ వెంకటసూర్యప్రకాశ్, బ్రాంచి మేనేజర్ శేషు తదితరులు పాల్గొన్నారు.

నూజివీడులోనే శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్‌ఐటీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లకు చెందిన పీయూసీ తరగతులను నూజివీడు క్యాంపస్‌లోనే నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఇక్కడి క్యాంపస్‌లో వసతి గృహాలు, తరగతి గదులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పలు వసతి గృహాలను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు. గతంలో ఇక్కడ ఉన్న శ్రీకాకుళం ఇంజినీరింగ్ విభాగాన్ని శ్రీకాకుళం క్యాంపస్‌కు తరలించేందుకు నిర్ణయించారు. 2, 3 తేదీల్లో శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు, 4, 5 తేదీల్లో ఒంగోలు క్యాంపస్ విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియను నూజివీడులోనే నిర్వహిస్తారు. గైర్హాజరైన విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని రెండో కౌన్సెలింగ్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తవగానే జులై 14 నుంచి తరగతులు ప్రారంభిస్తామని రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ ప్రకటించారు.

పీఠాధిపతితో సత్కారం అందుకుంటున్న ప్రధాన అర్చకుడు కిడాంబి వేణుగోపాలన్

అహోబిలం ప్రధాన అర్చకుడికి బిరుదు

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు కిడాంబి వేణుగోపాలన్‌కు ఆగమ విద్వాన్‌మణి బిరుదు దక్కింది. తమిళనాడులోని శ్రీరంగంలో అహోబిలం పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ 70వ జన్మదిన వేడుకల సందర్భంగా విద్వాన్ సదస్సు నిర్వహించారు. అందులో దేశంలోని నలుమూలల నుంచి 2వేల మంది వేదపండితులు పాల్గొన్నారు. అందులో అహోబిలం ఆలయ ప్రధాన అర్చకుడు ఆగమ విధుల్లో భగవత్ ఆరాధన పద్ధతులు వంటి అంశాలను తెలియజేశారు. ఇందుకు ఆయనకు అరుదైన ఆగమ విద్వాన్ మణి బిరుదును అందించి పీఠాధిపతి సత్కరించారు.

www.JANAKULA.IN

రాత్రి గస్తీ పటిష్టం చేయాలి

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : నేర నియంత్రణే లక్ష్యంగా జిల్లాలో రాత్రి గస్తీని పటిష్టం చేయాలని ఎస్పీ అదిరాజ్‌సింగ్ రాణా పోలీసు అధికారులను ఆదేశించారు. నంద్యాలలోని జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ఆయన డోన్, నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా డివిజన్లలోని పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.. కేసుల దర్యాప్తులో ఆధునిక సాంకేతికతను వినియోగించాలని చెప్పారు. ప్రతి కేసు వివరాలను సీసీటీఎన్‌ఎస్‌లో ఎప్పటికప్పుడు పొందుపరచాలన్నారు. రాత్రిళ్లు అనుమానాస్పదంగా బయట సంచరించే వారి వేలిముద్రలను సేకరించి నేర రికార్డులతో సరిపోల్చి నేరగాళ్లను పట్టుకోవాలన్నారు. అదృశ్యం, పోక్సో కేసుల దర్యాప్తు, మహిళలపై జరిగే నేరాల నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్పీలు మంద జావళి ఆల్ఫోన్స్, యుగంధర్‌బాబు, సాయుధ బలగాల ఏఎస్పీ చంద్రబాబు, డీఎస్పీలు ప్రమోద్‌కుమార్, రామాంజినాయక్ పాల్గొన్నారు.

సమీక్ష నిర్వహిస్తున్న ఎస్పీ అదిరాజ్‌సింగ్‌రాణా

కూటమి ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం

వృద్ధురాలికి నగదు ఇస్తున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

బనగానపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే పేదలకు న్యాయం జరుగుతుందని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని గోపాల్‌నగర్‌లో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేశారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. చంద్రబాబు పరిపాలన ఎలా ఉందని మహిళలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సామాజిక పింఛను సొమ్ము పెంచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. త్వరలోనే అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తామన్నారు. ఆగస్టు నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం ఉంటుందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా భావించి పరిపాలన చేస్తున్నామని చెప్పారు. ఈ ఏడాదిలోనే నిరుద్యోగ యువతకు పింఛను ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ నాగశ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మధుసూదన్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

అంకిరెడ్డిపల్లె నీటి గోస

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని అంకిరెడ్డిపల్లె గ్రామస్థులు తాగు నీటి కోసం ఖాళీ బిందెలతో మంగళవారం రోడ్డెక్కారు. రెండు రోజులుగా గ్రామంలో కుళాయికి నీళ్లు రావటంలేదన్నారు. సుదూర ప్రాంతాల నుంచి ఇబ్బందులతో తాగునీటిని తెచ్చుకుంటున్నట్లు వాపోయారు. గ్రామంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉందని అధికారులకు పలుమార్లు తెలిపినప్పటికీ ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. నాపరాళ్ల గనుల్లో పనులు చేసుకుంటూ జీవిస్తున్నామన్నారు. గ్రామస్థులు ఖాళీ బిందెలతో రహదారిపై నిరసన తెలపటంతో వాహనాల రాకపోకలు ఆగిపోయాయి. విషయం తెలుసుకొన్న ఏఎస్సై గోవిందునాయక్ సిబ్బందితో వెళ్లి గ్రామస్థులకు నచ్చజెప్పి నిరసనను విరమింపజేశారు.

పాఠశాలల్లో ప్రవేశాలు పెంచండి

వెలుగోడు, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచేందుకు కృషి చేయాలని డీఈవో జనార్దన్‌రెడ్డి ఉపాధ్యాయులను ఆదేశించారు. పదో తరగతి వరకు అప్‌గ్రేడ్ అయిన వెలుగోడు మండలంలోని పాఠశాలలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. మాధవరం, మోతుకూరు, అబ్దుల్లాపురం, గుంతకందాల పాఠశాలలను పరిశీలించారు. అక్కడున్న మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. ఆయా గ్రామాల్లో ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి ఉన్నత పాఠశాలలుగా మారిన నేపథ్యంలో వివిధ గ్రామాల నుంచి వెలుగోడు, వేల్పనూరులోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలకు వెళ్లి చదువుతున్న విద్యార్థులు వారి గ్రామాల్లోని బడికే వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఎంఈవో బ్రహ్మానాయక్, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. వెలుగోడు జడ్పీ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. అసౌకర్యంగా ఉన్న మెట్లను తొలగించి కొత్తగా నిర్మించాలని హెచ్‌ఎం మాలిక్‌ఖాన్‌ను ఆదేశించారు. పాఠశాలలో సమస్యల పరిష్కారానికి ప్రతిపాదనలు తయారు చేసి పంపించాలని చెప్పారు.

క్రైం కార్నర్

జారిపడి మహిళ మృతి

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు మరుగుదొడ్డిలో జారిపడి ఓ మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని కలుగొట్ల గ్రామంలో మంగళవారం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన సుబ్బయ్య చిన్న కుమార్తె వసుంధర (26)ను గోస్పాడుకు చెందిన మహేష్‌కు ఇచ్చి ఐదేళ్ల కిందట వివాహం చేశారు. వీరికి సంతానం లేదు. ఇటీవల ఆమె పుట్టింటికి రాగా ఉదయం మరుగుదొడ్డిలోకి వెళ్లి ప్రమాదవశాత్తు కాలు జారిపడి అపస్మారక స్థితిలోకి వెళ్లడంతో కుటుంబ సభ్యులు కోవెలకుంట్లలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మృతి చెందారు.

పిల్లలు కాలేదని వివాహిత ఆత్మహత్య

ఆలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: వివాహం జరిగి నాలుగేళ్లయినా పిల్లలు కాలేదని మనస్థాపంతో ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆలూరు మండలం ఏ.గోనేహాలు గ్రామంలో చోటుచేసుకుంది. ఆలూరు ఎస్సై మహబూబ్‌బాషా కథనం ప్రకారం.. మండలంలోని మొలగవల్లికి చెందిన శ్వేత(23)కు మేనబావ నాగభూషణంతో నాలుగేళ్ల క్రితం వివాహమైంది. భార్యాభర్తలు సంతోషంగా ఉన్నారు. శ్వేతకు సంతానం కాలేదు. భర్త బళ్లారిలో చికిత్స కూడా అందించారు. తనకు ఇక పిల్లలు కలుగరని మనస్తాపానికి గురైన శ్వేత మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లగా. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చెప్పారు.

అనారోగ్యంతో ఏఎస్సై..

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : విధులు ముగించుకుని ఇంటికి వెళ్లేందుకని బస్సు కోసం ఎదురు చూస్తున్న ఏఎస్సై మాధవస్వామి (60) బస్టాండులోనే హఠాన్మరణం చెందినట్లు నంద్యాల ఒకటో పట్టణ సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. డోన్ పట్టణానికి చెందిన మాధవస్వామి నంద్యాల ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో రెండేళ్లుగా ఏఎస్సైగా పనిచేస్తున్నారు. మంగళవారం ఉదయం విధులు ముగించుకుని డోన్‌కు వెళ్లేందుకని స్థానిక ఆర్టీసీ బస్టాండుకు వెళ్లి బస్సు కోసం ఎదురు చూస్తున్నారు. ఆ సమయంలో ఆయనకు మూర్ఛ రావడం గమనించిన ఆర్టీసీ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకుని ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు.

ఏటీఎం కార్డు మార్చి.. ఖాతాలోంచి రూ.49,900 కాజేసి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే : ఏటీఎం కేంద్రంలోకి నగదు డ్రా చేసుకునేందుకు వచ్చిన ఓ యువతిని సినీఫక్కీలో ముగ్గురు యువకులు మాయ చేశారు. ఏటీఎం కార్డును మార్చేసి.. రూ.49,900 కొట్టేశారు. మూడో పట్టణ పోలీసుల కథనం ప్రకారం.. ఆదోని పట్టణానికి చెందిన యువతి మంగళవారం పట్టణంలోని ఓ ఏటీఎం కేంద్రంలో నగదు డ్రా చేసుకునేందుకు వెళ్లింది. అదే సమయంలో ముగ్గురు యువకులు కూడా వచ్చారు. కోడ్ తప్పు కొట్టావని ఒకరు పేర్కొనగా.. మరో యువకుడు యువతి చేతిని గిల్లడంతో ఆమె వెనుకవైపు చూసింది. ఆ సమయంలో మరో యువకుడు ఆ యువతి ఏటీఎంలో పెట్టిన కార్డును మార్చి బయటకు వెళ్లిపోయారు. తర్వాత నగదు ఉపసంహరణ కావడం లేదని యువతి వెళ్లిపోగా.. కొద్దిసేపటికే ఆమె ఖాతా నుంచి రూ.49,900 డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది. వెంటనే పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు విచారణ చేపట్టి ఏటీఎం కేంద్రంలోని సీసీ కెమెరాను పరిశీలించగా. యువకులు కార్డు మార్చినట్లు తెలిసింది.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 54-20-1B/3F/U6, 3వ అంతస్తు, కెఫిసీ మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, విజయవాడ-520008, ఎన్.టి.ఆర్.జిల్లా, ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 యొక్క రూల్స్ లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత'ల చిరునామా: త్రినేత్ర గెస్ట్ లైన్, పార్టనర్స్ : అట్ల చంద్ర మోహన్ రెడ్డి & అట్ల సుజన కుమారి, ఇ.నెం.25/684-406, సర్వే నెం.746/2, రామసాయి ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్స్ ప్రక్కన, నంద్యాల టౌన్ & జిల్లా. శ్రీ అట్ల చంద్ర మోహన్ రెడ్డి, తండ్రి : అట్ల మౌలాలి రెడ్డి, డి.నెం.5-8-2, పోతూరి వీధి, ఆళ్ళగడ్డ మండలం, నంద్యాల జిల్లా - 518543. శ్రీమతి అట్ల సుజన కుమారి, భర్త : అట్ల చంద్రమోహన్ రెడ్డి, డి.నెం.5-8-2, పోతూరి వీధి, ఆళ్ళగడ్డ మండలం, నంద్యాల జిల్లా - 518543.

డియర్ సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.05-10-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.29-09-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.60,67,631/- (అక్షరాల అరవై లక్షల అరవై ఏడు వేల ఆరు వందల ముప్పై ఒక్క రూపాయలు మాత్రమే) + తేది.30.09.2023 నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.12.02.2024న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది. 15-02-2024న (సాక్షి : నంద్యాల జిల్లా ఎడిషన్(తెలుగు) మరియు ది హిందూ : నంద్యాల ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

తేది.05-10-2023 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

ఆస్తి వివరములు

1. కర్నూలు జిల్లా, నంద్యాల, టిటిడి రోడ్డు, 25వ వార్డు, సర్వే నెం.746/2 లోని ఎ.0.10 సెంట్ల 143 లింకుల విస్తీర్ణం గల భూమి అందు షాపులు, లాడ్జితో సహా గల కమర్షియల్ భవనం నంద్యాల వద్ద రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.1248/2001, తేది.09.02.2001 మరియు రెక్టిఫికేషన్ డీడ్ నెం.3427/2007, తేది.25.05.2007 ప్రకారం శ్రీ అట్ల చంద్ర మోహన్ రెడ్డి, తండ్రి : అట్ల మౌలి రెడ్డి గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: రాకపోకలకు గల 30 అ॥ల రోడ్డు, పడమర : మేడా రామ్ ప్రసాద్ గారి స్థలం, ఉత్తరం : రాకపోకలకు గల 15 అ॥ల రోడ్డు, దక్షిణం : అట్ల చంద్రమోహన్ రెడ్డి గారి ఆస్తి.
2. కర్నూలు జిల్లా, నంద్యాల, టిటిడి రోడ్డు, 25వ వార్డు, సర్వే నెం.746/2 లోని ఎ.0.10 సెంట్ల 143 లింకుల విస్తీర్ణం గల భూమి అందు షాపులు, లాడ్జితో సహా గల కమర్షియల్ భవనం నంద్యాల వద్ద రిజిష్టరు కాబడిన రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.4420/2002, తేది.25.11.2002 ప్రకారం శ్రీమతి అట్ల సుజన కుమారి, భర్త : అట్ల చంద్రమోహన్ రెడ్డి గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: రాకపోకలకు గల 30 అ॥ల రోడ్డు, పడమర : మేడా రామ్ ప్రసాద్ గారి స్థలం, ఉత్తరం : అట్ల చంద్రమోహన్ రెడ్డి గారి ఆస్తి, దక్షిణం : కాలువ.

తేది: 24-06-2025
ప్రదేశం: విజయవాడ

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కం॥ Cell: 7382114647.

EDUCATION

DISTANCE EDUCATION

Open 10th, Inter, DPPTTC, Online Degree, PG, MBA & MCA Courses. Cont: Sri Sai College of Distance Education, Knl. ✆ 79812 23882.

REAL ESTATE

HOUSE FOR SALE

రోహిణి ఇన్‌ఫ్రా వారి నూతన ప్రాజెక్ట్ కామదేను నివాస్ - 2, బెంగుళూరు రోడ్డు లక్ష్మీపురం దగ్గర ఇండిపెండెంట్ హౌసెస్ కలవు. అనూష: 91600 38988, 88866 62148.

JOBS

MARKETING/ SALES

Wanted Marketing Executives for Reputed Company. No Targets Permanent Salary Starting from 10,000/- & Incentives. ✆ 63052 04940.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

ఇన్నర్ రింగురోడ్డు పనులు ప్రారంభం

స్తంభాలు తొలగిస్తున్న పురపాలక సిబ్బంది

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే : ఆత్మకూరు పట్టణంలో నిర్మించనున్న ఇన్నర్ రింగురోడ్డు పనులను మంగళవారం ప్రారంభించారు. రహదారి నిర్మాణంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న సిమెంటు స్తంభాల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. రహదారి ప్రారంభం నుంచి పాత బస్టాండు, ప్రభుత్వ పాఠశాల, శివస్వామి దర్గా వరకు ఉన్న పాత స్తంభాలు తొలగించి కొత్త స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు. కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ.. స్తంభాలు తొలగించిన వెంటనే సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. ఏఈలు షాహీర్‌బాషా, ఓబులేసు, పట్టణ ప్రణాళిక అధికారి రామకృష్ణ పాల్గొన్నారు.

విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే : వెలుగు సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రాంతీయ సమన్వయకర్త ప్రసాద్ హెచ్చరించారు. స్థానిక ఐకేపీ కార్యాలయంలో మంగళవారం ఆయన సీసీలు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. బుక్ కీపర్లు సంఘాల సభ్యుల వద్ద డబ్బు వసూలు చేస్తే విధుల నుంచి తొలగించనున్నట్లు స్పష్టం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

ఆత్మకూరు పట్టణం: ?: మార్కెట్‌యార్డు ఎదురుగా రహదారి పక్కన వర్షపునీరు నిలిచింది. - రమణ, స్థానికుడు
✔: వర్షంనీరు తొలగిస్తాం. - రమేష్‌బాబు, కమిషనర్
?: సిద్దపల్లె రస్తాలో అగ్నిమాపక కేంద్రం పక్కన వీధిదీపం వెలగడం లేదు. - మహబూబ్, స్థానికుడు
✔: వీధిదీపానికి మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. - షాహీర్‌బాషా, పురపాలక ఏఈ

వైద్యులు పేదలకు సేవలందించాలి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే : వైద్యులు పేదలకు సేవలందించాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సూచించారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా నంద్యాలలోని తిరుమల ఆసుపత్రిలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఉచిత వైద్య శిబిరాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నంద్యాల ఐఎంఏ భవన నిర్మాణానికి స్థలం కేటాయించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ శిబిరంలో వందలాదిమంది రోగులకు చికిత్స అందించనున్నట్లు వైద్యులు డా.అనిల్‌కుమార్, డా.హరిత తెలిపారు. అనంతరం మంత్రి చేతుల మీదుగా వైద్యులకు పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు డా.రవికృష్ణ, డా.మధుసూదన్‌రెడ్డి, డా.వసుధ, డా.నర్మద, డా.విజయభాస్కర్‌రెడ్డి, డా.కల్పన, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఫరూక్

చినుకు పడితే.. సంతకు వెళ్లలేం

☛ అధ్వానంగా కూరగాయల మార్కెట్లు ☛ ఇబ్బందులు పడుతున్న వ్యాపారులు, వినియోగదారులు

పరిశీలన

కూరగాయల మార్కెట్లు సమస్యల నిలయాలుగా మారాయి. దశాబ్దాల కిందట ఏర్పాటైన వీటిని ప్రస్తుత జనాభా అవసరాలకు తగ్గట్లు ఆధునికీకరించలేదు. సౌకర్యాలు సమకూర్చాల్సిన పాలకులు, అధికారులు పట్టించుకోవడం లేదు. దుకాణాలు చాలా ఇరుకుగా ఉన్నాయి. వర్షం కురిస్తే దారులు మడుగులవుతాయి. అడుగుపెట్టలేని పరిస్థితి. జిల్లా కేంద్రం నంద్యాలతో పాటు నందికొట్కూరు, ఆత్మకూరు పట్టణ పురపాలక సంఘాల్లోని కూరగాయల మార్కెట్లు, వెలుగోడు, మిడుతూరు, పాణ్యం, గడివేములలోని వారపు సంతలు జరిగే ప్రాంతాలు ఓ మోస్తరు వర్షం కురిసినా బురదమయం అవుతున్నాయి. దీంతో వ్యాపారులు, వినియోగదారులు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది.
- న్యూస్‌టుడే, నంద్యాల పురపాలకం, నందికొట్కూరు, ఆత్మకూరు పట్టణం, మిడుతూరు

అపరిశుభ్రంగా మారిన మార్కెట్ దారులు

మిడుతూరులో ప్రతి శనివారం వారపు సంత జరుగుతుంది. ప్రధాన రహదారిపైనే విక్రయాలు సాగిస్తుండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది.

అడుగు పెట్టాలన్నా అవస్థే..

నందికొట్కూరు, న్యూస్‌టుడే : నందికొట్కూరు పట్టణంలో చాలా ఇరుకైన సందులో కూరగాయల మార్కెట్ నిర్వహిస్తున్నారు. ప్రతి సోమవారం వారపు సంత జరుగుతుంది. నందికొట్కూరు, మిడుతూరు, జూపాడుబంగ్లా, పగిడ్యాల, పాములపాడు, గడివేముల, కల్లూరు, కర్నూలు మండలాల నుంచి రైతులు కూరగాయలు తెస్తుంటారు. ఆ రోజు 20 వేల మందికి పైగా వినియోగదారులు వస్తారు. దీంతో ఈ ప్రాంతం కిక్కిరిసిపోతుంది. రహదారిపైనే సరుకులు పెట్టి విక్రయాలు సాగిస్తుండటంతో అడుగుపెట్టాలన్నా కష్టంగా ఉంటుంది.

నంద్యాలలో భయం.. భయం

నంద్యాల కూరగాయల మార్కెట్ నిత్యం వేలాదిమంది వినియోగదారులతో రద్దీగా ఉంటుంది. ఏటా రూ.కోట్లలో వ్యాపారం జరుగుతోంది. పురపాలికకు భారీగా ఆదాయం సమకూరుతోంది. అయినప్పటికీ మార్కెట్ అభివృద్ధిని గత పాలకులు విస్మరించారు. ఇక్కడ 30 ఏళ్ల కిందట నిర్మించిన దుకాణ సముదాయాలు శిథిలావస్థకు చేరాయి. భారీ వర్షాలు కురిస్తే ఇవి కూలిపోయే ప్రమాదం ఉందని దుకాణదారులు భయపడుతున్నారు. 2023 జులైలో మార్కెట్‌లోని ఓ దుకాణం ముందు స్లాబు కూలింది. ఓ వ్యాపారికి గాయాలయ్యాయి. ఇప్పటికీ మరమ్మతులు చేయలేదు.

● గత ఏప్రిల్‌లో కూడా మరో దుకాణం పెచ్చులూడి వినియోగదారుడు గాయపడ్డారు.

● మార్కెట్‌లో రహదారులు, కాల్వలు అధ్వానంగా ఉన్నాయి. చిన్నపాటికి వర్షానికే దారులు బురదమయం అవుతున్నాయి. దీంతో వినియోగదారులు అడుగు పెట్టాలన్నా అవస్థలు పడుతున్నారు.

ఆత్మకూరులో అధ్వానం

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే : ఆత్మకూరు పురపాలక సంఘంలో వారపు సంత నిర్వహించే ప్రాంతంలో దశాబ్దాలుగా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు. ఇక్కడ 40 ఏళ్ల కిందట నిర్మించిన రేకుల షెడ్లు శిథిలావస్థకు చేరాయి. వర్షం కురిస్తే కారుతున్నాయి. అరుగులు ఏర్పాటు చేయకపోవడంతో వ్యాపారులు కూరగాయలను నేలపైనే పెట్టి విక్రయిస్తున్నారు. వర్షాలు కురిసిన సందర్భాల్లో మార్కెట్ ఆవరణమంతా చిత్తడిగా మారుతోంది. దీంతో బురదలోనే కూరగాయల విక్రయాలు సాగిస్తున్నారు.

పురపాలక సంఘం :	నంద్యాల	నందికొట్కూరు	ఆత్మకూరు
జనాభా :	3 లక్షల మంది	63 వేల మంది	57 వేల మంది
రోజూ మార్కెట్‌కు వచ్చే వారు :	5 వేల మంది	2 వేలు	వెయ్యి మంది
నిత్యం జరిగే వ్యాపారం :	రూ.10 లక్షలు	రూ.2 లక్షలు	రూ.1.50 లక్షలు
మార్కెట్ ద్వారా ఏటా పురపాలకకు వచ్చే ఆదాయం:	రూ.కోట్లు	రూ.2.50 లక్షలు	రూ.4.80 లక్షలు

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

వేల్పనూరు (వెలుగోడు), న్యూస్‌టుడే : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వేల్పనూరు గ్రామంలో మంగళవారం ఆయన ఆత్మకూరు, వెలుగోడు, బండిఆత్మకూరు, మహానంది, శ్రీశైలం నాయకులతో సమావేశం నిర్వహించారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో ప్రతి కుటుంబాన్ని కలిసి ప్రభుత్వ పని తీరు, సంక్షేమ పథకాల వల్ల వారికి కలిగిన లబ్ధిని వివరించాలన్నారు. కార్యక్రమంలో కేసీ కెనాల్ ప్రాజెక్టు ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, బండిఆత్మకూరు తెదేపా మండల అధ్యక్షుడు లాయర్ కృష్ణారెడ్డి, కండ్ల మనోహర్‌రెడ్డి, అన్నారపు శేషిరెడ్డి, మల్లికార్జునరెడ్డి, సాగునీటి సంఘం ఛైర్మన్ పాల్గొన్నారు.

నాయకులకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన ప్రగతిని ఇంటింటికి వెళ్లి చెప్పాలని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ నాయకులను కోరారు. నంద్యాలలోని తెదేపా కార్యాలయంలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు సన్నాహక సమావేశం నిర్వహించారు. బుధవారం నుంచి పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లాలని చెప్పారు.

సమావేశం నిర్వహిస్తున్న ఫిరోజ్

హతవీధి.. ఎలా ప్రయాణించేది

● నందికొట్కూరులో అధ్వానంగా అంతర్గత రహదారులు

హాజీనగర్‌లోని ఓ వీధిలో నిలిచిన వర్షంనీరు

పురపాలక సంఘం : నందికొట్కూరు	
వార్డులు : 29	జనాభా : 63 వేల మంది
ఇళ్లు : 16,200	కాలనీలు : 22

నందికొట్కూరు, న్యూస్‌టుడే : నందికొట్కూరు పురపాలక సంఘంలో అంతర్గత రహదారులు దారుణంగా దెబ్బతిన్నాయి. పలు కాలనీల్లో మట్టి రోడ్లే దిక్కయ్యాయి. గుంతలమయమైన వాటిపై వర్షంనీరు, మురుగు నిలిచి బురదగా మారాయి. వాటిపై రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు నిల్వతో తీవ్ర అపరిశుభ్రంగా మారిన రోడ్లపై నడిచి వెళ్లాలంటే నరకం కనిపిస్తోందని ప్రజలు వాపోతున్నారు. శివారు కాలనీల్లో పరిస్థితి మరింత అధ్వానంగా ఉంది.

ఏడాదిగా పనులు అసంపూర్తి

బైరెడ్డి రాజశేఖరరెడ్డి, బైరెడ్డి శేషశయనారెడ్డి కాలనీల్లో ఉన్న మట్టి రోడ్లు గుంతలమయం కావడంతో పాటు మురుగు కూపాలుగా మారాయి. స్థానికుల విజ్ఞప్తి మేరకు కొన్ని కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి కంకర తోలారు. ఏడాదైనా పనులు చేయకుండా వదిలేశారు. కంకరపై ప్రయాణం కష్టంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తరచూ జారిపడి ప్రమాదాలకు గురవుతున్నారు.

మట్టిరోడ్లపై ముప్పుతిప్పలు

● హాజీనగర్ కాలనీలోని మసీదు సందులో ఏళ్ల తరబడి మురుగునీరు నిలుస్తోంది. రహదారి నిర్మాణం చేపట్టి మురుగు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

● నందికొట్కూరు పురపాలకలోని మారుతీనగర్, హాజీనగర్, బైరెడ్డి శేషశయనారెడ్డి, బైరెడ్డి రాజశేఖరరెడ్డి, విద్యానగర్, సుబ్బరావుపేట వంటి పాత కాలనీలతో పాటుగా నూతనంగా ఏర్పాటైన వీఐపీ, ఆర్‌ఆర్ హోమ్స్, టీచర్స్ కాలనీ, కరివేపాకు తోట వంటి కాలనీల్లో మట్టి రహదారుల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సాయిబాబాపేటలో కాల్వలపై గుంతలు ఏర్పడి నీళ్లు నిలుస్తున్నాయి.

● మారుతీనగర్ కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయానికి ఎదురుగా ఉన్న కాలనీకి మట్టి రోడ్డే దిక్కయింది.

● సుబ్బరావుపేటలోని అయ్యప్పస్వామి ఆలయానికి వెళ్లే మట్టి రహదారి మొత్తం గుంతలు ఏర్పడి వర్షం నీరు నిలుస్తోంది.

బటన్ నొక్కి నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జయసూర్య

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పాములపాడు, న్యూస్‌టుడే : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పేర్కొన్నారు. పాములపాడు మండలంలోని ఇస్కాల ఎత్తిపోతల పథకం నుంచి మంగళవారం ఆయన నీటిని విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు, ఉద్యాన తోటల సాగుకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

www.JANAKULA.IN

భాజపా బలోపేతానికి కృషిచేస్తాం

భాజపా రాష్ట్ర అధ్యక్షుడిని అభినందిస్తున్న జిల్లా అధ్యక్షుడు మధు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే : భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ నేతృత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని జిల్లా అధ్యక్షుడు అభిరుచి మధు పేర్కొన్నారు. భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మాధవ్‌ను మంగళవారం విజయవాడలో జిల్లా నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. నంద్యాల జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తామని చెప్పారు.

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ భాజపా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మాధవ్ ఆధ్వర్యంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని మోమిన్ షబానా పేర్కొన్నారు. విజయవాడలో మంగళవారం ఆమె రాష్ట్ర నూతన అధ్యక్షుడిని కలిసి అభినందించారు.

గ్రామాల్లో నేడు ప్రజాప్రతినిధుల పర్యటన

నందికొట్కూరు, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యే గిత్తా జయసూర్య బుధవారం నందికొట్కూరు, కొత్తపల్లి మండలాల్లో వేర్వేరుగా పర్యటించనున్నారు. ఎంపీ శబరి నందికొట్కూరు మండలం దాగట్ల, ఎమ్మెల్యే కొత్తపల్లి మండలం గువ్వలకుంట్ల, వీరాపురం గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేసిన పథకాల గురించి ప్రజలకు వివరించనున్నారు.

భూసార పరీక్షల ఆధారంగానే ఎరువులు వాడాలి

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే : రైతులు భూసార పరీక్ష ఆధారంగా మాత్రమే ఎరువులు వాడాలని ఏడీఏ ఆంజనేయులు, డీఆర్సీ ఏడీ చెన్నయ్య సూచించారు. మండలంలోని పెద్దదేవళాపురం గ్రామంలో ఏవో పవన్‌కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధీకృత డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మొక్కజొన్న పంటను పరిశీలించి బెట్ట నుంచి కాపాడుకునేందుకు యూరియా ద్రావణం పిచికారీ చేయాలని సూచించారు. రైతులకు కౌలు హక్కు పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి పెద్దన్న, రైతులు పాల్గొన్నారు.

పెద్దదేవళాపురంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ ఆంజనేయులు

ఎల్ఐసీలో ఖాళీలు భర్తీ చేయాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే : జీవిత బీమా సంస్థలో ఖాళీలను త్వరగా భర్తీ చేయాలని ఏఐఐఈఏ అధ్యక్షుడు విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఎల్ఐసీ ఆత్మకూరు శాఖ కార్యాలయంలో మంగళవారం అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. సంస్థ అభివృద్ధికి కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. సంఘం చేసిన పోరాటాలు, సాధించిన విజయాల గురించి చర్చించారు. సంస్థ లాభాలకు కృషి చేస్తున్న ఉద్యోగులపై పనిభారం తగ్గించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు జగన్నాథరాజు, కరీం, నాగన్న, శోభారాణి, సిబ్బంది, ఏజెంట్లు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేయిస్తున్న ఉద్యోగులు, ఏజెంట్లు

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : పోతిరెడ్డిపాడు, తుంగభద్ర జలాశయం నుంచి సాగునీరు విడుదల చేయాలని కోరుతూ నంద్యాల కలెక్టరేట్ ఎదుట బుధవారం ధర్నా నిర్వహిస్తున్నట్లు భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గడ్డం అంకాల్‌రెడ్డి, రాజంరెడ్డి భూపాల్‌రెడ్డి మంగళవారం తెలిపారు. శ్రీశైలం జలాశయం నీటిమట్టం వారం కిందటే 860 అడుగులు దాటినా పోతిరెడ్డిపాడు నుంచి నీటిని విడుదల చేయడం లేదని వారు విమర్శించారు. ధర్నాకు రైతులు భారీగా తరలిరావాలని కోరారు.

విద్యార్థి అదృశ్యం

గడివేముల, న్యూస్‌టుడే : మండలంలోని పెసరవాయి గ్రామానికి చెందిన జశ్వంత్‌కుమార్ సోమవారం నుంచి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విద్యార్థికి తల్లిదండ్రులు మరణించారు. సోదరునితో కలిసి పెద్దమ్మ సంరక్షణలో ఉంటున్నారు. గడివేముల ఆదర్శ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థి సోమవారం పాఠశాలకు వచ్చి సాయంత్రం విద్యార్థి బస్సులో తిరిగి వెళ్లాడు. గ్రామంలో బస్సు దిగకుండా నేరుగా నంద్యాలకు వెళ్లాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. అతని ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు గాలిస్తున్నారు.

అమ్మవార్లకు సారె సమర్పణ

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలోని రోజాకుంటలో ఉన్న పార్వతీదేవి అమ్మవారికి, ఆత్మకూరు బస్టాండు ప్రాంతంలోని జగజ్జనని అమ్మవారికి మంగళవారం పలువురు భక్తులు సారె సమర్పించారు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని భక్తులు పెద్దమ్మ ఆలయం నుంచి సారెను పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవార్లకు సమర్పించారు. ఆలయాల్లో ఉదయం నుంచి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు.

పెద్దమ్మ ఆలయం నుంచి సారె తీసుకొస్తున్న మహిళలు

శాకంబరీదేవిగా కన్యకాపరమేశ్వరి

అమ్మవారికి సారె సమర్పిస్తున్న భక్తులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే : ఆత్మకూరు పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారిని మంగళవారం శాకంబరీదేవిగా అలంకరించారు. ఉదయం అమ్మవారికి వారాహిదేవి అభిషేకం చేశారు. ఆషాఢ మాసం సందర్భంగా చీర, సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు లలితా సహస్ర నామ పారాయణం, సామూహిక కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు.

ఉచిత స్పర్శ దర్శనం పునఃప్రారంభం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో మల్లన్న ఉచిత స్పర్శ దర్శనం మంగళవారం పునఃప్రారంభమైంది. ఈవో ఎం.శ్రీనివాసరావు లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా భక్తులకు ప్రత్యేక కౌంటర్ ద్వారా టోకెన్లు జారీ చేశారు. టోకెన్లు కలిగిన భక్తులనే ఉచిత స్పర్శ దర్శనానికి అనుమతించారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన భక్తులు మల్లికార్జునస్వామి స్పర్శ దర్శనం చేసుకున్నారు.

లడ్డూ ప్రసాదంలో 'బొద్దింక' ఘటనపై కేసు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైల మహాక్షేత్రంలో లడ్డూ ప్రసాదంలో బొద్దింక వచ్చిందంటూ ఓ భక్తుడు చేసిన ఆరోపణపై ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఈవో ఎం.శ్రీనివాసరావు మంగళవారం రాత్రి తెలిపారు. గతనెల 29న నెల్లూరు జిల్లా కావలికి చెందిన శరత్‌చంద్ర ముగ్గురు స్నేహితులతో కలిసి శ్రీశైలం వచ్చారు. దర్శనం ముగిసిన తర్వాత వారు ప్రసాద విక్రయ కేంద్రాల వద్ద లడ్డూలు కొనుగోలు చేశారు. ఆ సమయంలో వారు కాసేపు అటూఇటు సంచరించిన విషయాన్ని సీసీ కెమెరా ఫుటేజీల ద్వారా గుర్తించినట్లు ఈవో వెల్లడించారు. దుష్ప్రచారం కోసమే లడ్డూలో బొద్దింక వచ్చిందంటూ ఫిర్యాదు చేసినట్లు కనిపిస్తోందని పేర్కొన్నారు. మరోవైపు శ్రీశైలం పోలీసులు సైతం ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితులను గుర్తించే పనిలో ఉన్నారు.

హోటళ్లలో విజిలెన్స్ తనిఖీలు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలోని పలు హోటళ్లపై మంగళవారం విజిలెన్స్ అధికారులు, పురపాలక శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది దాడులు నిర్వహించారు. పట్టణంలోని భీమాస్, సురభి హోటళ్లలో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళి మాట్లాడుతూ హోటళ్లలో శుభ్రత పాటించకపోవడంతో పాటు ఆహార సంరక్షణలో లోపాలను గుర్తించినట్లు తెలిపారు. వాటి యాజమానులకు ఒక్కొక్కరికి రూ.35 వేలు చొప్పున జరిమానా విధించినట్లు చెప్పారు. అనంతరం నిషేధిత ప్లాస్టిక్ కవర్లు, అపరిశుభ్రమైన ఆహార ఉత్పత్తులను వాడటం గుర్తించి హర్ష ట్రేడర్స్, పూర్ణిమ, నరేంద్ర, జై భవానీ స్టోర్ల నిర్వాహకులకు రూ.5 వేలు చొప్పున, న్యూ హిందుస్తాన్ ట్రేడర్స్‌కు రూ.2 వేల జరిమానా విధించినట్లు వివరించారు.

PUBLIC NOTICE

Under the Instructions of my client M/s. Hindustan Petroleum Corporation Limited (A Govt. of India Enterprise) represented by its Senior Regional Manager, Peddapalli Village, Bhakrapeta, Siddavatam Mandal, Y.S.R.District, A.P. Pin: 516247, I Issue this public Notice as follows

That my client Corporation propses to take on lease the scheduled land owned by Sri. Palukuri Surya Pavan Kumar, S/o. Palukuri Venkateswarlu. Therefore, it is hereby called upon the public that if any person(s) having a better claim of right, title, possession or interest etc., than Sri Palukuri Surya Pavan Kumar over the Schedule land, should submit his/her written objection (s) along with supporting documents to the undersigned within 30 days from the date of publication and if no objection is received within stipulated period, my client-Corporation would construe that there were no objections and would take the scheduled land on lease and that Corporation will not entertain any further objection (s).

SCHEDULE PROPERTY

All that is a land admeasuring an extent of 648 Sq. Mtrs in Sy.No.500-3 (Sub-Division 500-3A) situated in Moolasagarm Village, Nandyal Mandal & District, A.P. **Boundaries: East:** Land of Kekireddy Lalithamma, **West:** Land of K.Venkateswaramma, **North:** Kurnool-Nandyal bypass Road, **South:** Land of Udumalpuram Polimera, Temple.

Sd/- V.M.SREERAMULU
Advocate
Nandyal. Cell No.94404 20158.

స్టాపింగ్ ఉన్నా ఆపరు

○ పాణ్యం మీదుగా కర్నూలు, హైదరాబాద్, ఆదోని, బనగానపల్లి, తాడిపత్రి, అనంతపురం, బెంగళూరు, బేతంచెర్ల, డోన్ తదితర పట్టణాలకు బస్సులు రాకపోకలు సాగిస్తున్నాయి. నంద్యాల, ఆళ్లగడ్డ, కర్నూలు, కడప ఆర్టీసీ డిపోలకు చెందిన బస్సులు ఎక్కువగా తిరుగుతుంటాయి. పాణ్యం మండలం పరిధిలో పలు ఇంజినీరింగ్, ఫార్మసీ, వైద్య కళాశాల, వైద్యశాలలు ఉన్నాయి. దీంతో నిత్యం వేలాది మంది విద్యార్థులు, సిబ్బంది, రోగులు పాణ్యంలో బస్సులు దిగి కళాశాలలు, వైద్యశాలలకు వెళ్తున్నారు. మళ్లీ ఇక్కడి నుంచి సొంతూళ్లకు చేరుకుంటున్నారు.

○ పాణ్యం వద్ద జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ప్లైఓవర్ నిర్మించారు. దీంతో చాలా బస్సులు కిందకు దిగకుండా ప్లైఓవర్ మీదినుంచే వెళ్తున్నాయి. నంద్యాల, ఆళ్లగడ్డ డిపోలకు చెందిన అన్ని రకాల బస్సులకు పాణ్యంలో స్టాపింగ్ ఉన్నా రాత్రి 9 గంటలు దాటితే బస్టాండుకు రాకుండా ప్లైఓవర్ మీదుగా నేరుగా వెళ్తున్నాయి.

పాణ్యం.. రాత్రయితే చేరుకోలేం

■ 9 గంటల తర్వాత ఆగని బస్సులు ■ ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు

పాణ్యం బస్టాండు వద్ద బస్సుల కోసం వేచి ఉన్న ప్రయాణికులు

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే : పాణ్యం.. పేరుకు నియోజకవర్గ కేంద్రం. జిల్లా కేంద్రానికి 17 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. గ్రామం మీదుగా కర్నూలు- కడప జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 44) వెళ్తుంది. కానీ రాత్రి సమయంలో బస్సు సౌకర్యం లేదు. ఇక్కడి నుంచి వెళ్లే బస్సులు లేవు. ఇతర ప్రాంతాల నుంచి రావు. జాతీయ రహదారిపై పెద్ద సంఖ్యలో బస్సులు తిరుగుతున్నా పాణ్యం వద్ద ఆపడం లేదు. దీంతో ఇక్కడి నుంచి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వారు నంద్యాలకు ఆటోల్లో వెళ్లి అక్కడ బస్సులు ఎక్కాల్సి వస్తోంది. కళ్ల ముందే బస్సులు వెళ్తున్నా తమకు కష్టాలు తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆటోలే శరణ్యం

బస్సులు ఆపకపోవడంతో రాత్రిళ్లు పాణ్యం వచ్చేవారు నంద్యాలలో బస్సులు దిగి ఆటోలు, ద్విచక్ర వాహనాల్లో ఇక్కడికి చేరుకోవాల్సి వస్తోంది. ఇక్కడి నుంచి వెళ్లే వారు నంద్యాలకు ఆటోల్లో వెళ్లి అక్కడ బస్సులు ఎక్కుతున్నారు. కొన్ని బస్సులను ప్లైఓవర్‌పైనే ఆపి ప్రయాణికులను దించేస్తున్నారు. దీంతో మహిళలు, వృద్ధులు, చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారు. వంతెన దిగేందుకు అర కిలోమీటరు పైగా నడవాల్సి వస్తోంది. హైదరాబాద్‌కు వెళ్లే ప్రయాణికులు జాతీయ రహదారిపై గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది.

వంతెనపైనే దించేస్తున్నారు - రఫీ, పాణ్యం



నా కుమార్తె హైదరాబాద్‌లో చదువుతుండటంతో నెలలో రెండు, మూడుసార్లు అక్కడికి వెళ్లొస్తుంటా. హైదరాబాద్ వెళ్లాలంటే పాణ్యంలో బస్సులు ఆపడం లేదు. నంద్యాలకు వెళ్లి బస్సు ఎక్కాల్సి వస్తోంది. తిరుగు ప్రయాణంలో కర్నూలులో బస్సెక్కితే తెల్లవారు జామున ప్లైఓవర్‌పైనే దించేస్తున్నారు. దీంతో రాత్రిళ్లు మహిళలతో బస్టాండు వరకు నడిచి రావాల్సి వస్తోంది. రాత్రి సమయాల్లో కూడా పాణ్యంలో బస్సులు నిలిపేలా అధికారులు చర్యలు చేపట్టాలి.

పలు గ్రామాల్లో వర్షం

కొత్తపల్లి, న్యూస్‌టుడే : కొత్తపల్లి మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. మండల కేంద్రంలో అరగంట పాటు జోరు వాన పడింది. దీంతో రహదారులపై నీరు ప్రవహించింది. రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

పగిడ్యాల, న్యూస్‌టుడే : మండలంలో మంగళవారం సాయంత్రం రెండు గంటల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. లక్ష్మాపురం, ప్రాతకోట, పగిడ్యాల, బీరవోలు, సంకిరేణిపల్లె తదితర గ్రామాల్లో మంచి వాన పడింది. పగిడ్యాల నుంచి నందికొట్కూరుకు వెళ్లే రహదారిపై గుంతల్లో నీరు నిలవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే : నందికొట్కూరు పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదైంది. పట్టణంలోని రహదారులు జలమయం అయ్యాయి. మండలంలో సాగుచేసిన మొక్కజొన్న ఎండుముఖం పట్టిన సమయంలో వర్షం పడటంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కొత్తపల్లి బీసీకాలనీలో రహదారిపై పారుతున్న వర్షంనీరు

నందికొట్కూరు, న్యూస్‌టుడే : పట్టణంలోని చౌడేశ్వరీదేవీ ఆలయం నుంచి శివశంకర్ టాకీస్ వరకు రోడ్డుకు ఇరువైపులా ఏర్పడిన గోతులను పురపాలక సిబ్బంది మంగళవారం మట్టితో పూడ్చివేశారు. వర్షానికి గోతుల్లో నీరు నిలిచి వాహనదారులు ఇబ్బందులు పడకుండా చదును చేయించినట్లు కమిషనర్ బేబీ చెప్పారు.

ఆళ్లగడ్డ
• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

భక్తిశ్రద్ధలతో పీర్లపెట్టెల ఊరేగింపు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలో మొహర్రం వేడుకల సందర్భంగా మంగళవారం తెల్లవారుజామున పీర్లపెట్టెల ఊరేగింపు కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్ద ఇమాం, చిన్న ఇమాం పీర్లను పెట్టెల్లో ఉంచి ముస్తాబు చేసి వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ వేడుకలను చూసేందుకు భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఊరేగింపు అనంతరం చావిళ్లలో పీర్లను కొలువుంచి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

పీర్ల పెట్టెలను ఊరేగిస్తున్న ప్రజలు

గుళ్లదుర్తికి నేడు మంత్రి బీసీ రాక

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: మండలంలోని గుళ్లదుర్తి గ్రామానికి బుధవారం రోడ్లు, భవనాలశాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి వస్తున్నట్లు ఎంపీడీవో వరప్రసాదరావు మంగళవారం తెలిపారు. గ్రామంలో జరిగే పలు అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ప్రభుత్వం నిర్వహించే 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో మంత్రి పాల్గొననున్నట్లు తెలిపారు. మండలస్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది తప్పక హాజరు కావాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

ఆళ్లగడ్డ:	డోన్ పట్టణం:	బనగానపల్లె:
8008 574916	94408 57790	80085 73763

చాగలమర్రి, న్యూస్‌టుడే: ?: రాజోలి గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానస్థితికి చేరుకుంది. మరమ్మతులు చేపట్టాలి. - మురళి, రాజోలి.

✔: రహదారి మరమ్మతుల కోసం ప్రతిపాదనలు పంపిస్తాం. - కొండారెడ్డి, పీఆర్ఏఈ.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలో ఏఎఫ్‌సీ హోటల్ పక్కన కాల్వలో వ్యర్థాలు నిండిపోయాయి. - శ్రీనివాసులు, బేతంచెర్ల.

✔: పారిశుద్ధ్య సిబ్బందితో కాల్వను శుభ్రం చేయిస్తాం. - మధు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: వనికెన్‌దిన్నె గ్రామ శివారులోని ప్రకృతి సంపద సృష్టి కేంద్రాన్ని ఉపయోగంలోకి తేవాలి. - మనోహర్.

✔: ప్రకృతి సంపద సృష్టి కేంద్రాన్ని ఉపయోగంలోకి వచ్చేలా చర్యలు తీసుకుంటాం. -రామసుబ్బయ్య, ఏపీవో, శిరివెళ్ల.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని వెలగటూరు రోడ్డులో ఎస్సీ బాలికల వసతి గృహం దగ్గర మురుగు రహదారిపై పారుతోంది. - దస్తగిరి, స్థానికుడు.

✔: పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. -ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.

ఐక్యతతోనే పార్టీ బలోపేతం

ఏపీ భాజపా అధ్యక్షుడు మాధవ్‌ను కలిసిన హేమసుందర్‌రెడ్డి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: విజయవాడలో భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికై ప్రమాణస్వీకారం చేసిన పీవీఎన్ మాధవ్‌ను భాజపా కిసాన్‌మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు హేమసుందర్‌రెడ్డి మంగళవారం కలిశారు. ఆయనతో పాటు మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి, కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను మర్యాదపూర్వకంగా కలిసినట్లు హేమసుందర్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని పీవీఎన్ మాధవ్ సూచించినట్లు హేమసుందర్‌రెడ్డి తెలిపారు.

నీటి విడుదలకు చర్యలు తీసుకోవాలి

చిన్నకంబలూరు(రుద్రవరం), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని శ్రీశైలం బ్యాక్ వాటర్‌ను పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా విడుదల చేసి నంద్యాల జిల్లాలోని వెలుగోడు, గోరుకల్లు జలాశయాలను నింపాలని ఏపీ రైతు సంఘం నంద్యాల జిల్లా కమిటీ జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు తెలిపారు. ఆయన చిన్నకంబలూరులో మాట్లాడుతూ శ్రీశైలం జలాశయం నీటి మట్టం 854 అడుగులు దాటిపోయిన నేపథ్యంలో కృష్ణా జిల్లాలను వాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో రైతులు రామకిట్టు, గోపాల్, నాగయ్య, బాలు, లింగమయ్య పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్లలో సమస్యల కూత!

పరిశీలన

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: రైల్వే స్టేషన్లలో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు స్టేషన్లలో రూ.కోట్లు వెచ్చిస్తున్నప్పటికీ ఫలితం లేకుండా పోతోంది. స్టేషన్లలోని మరుగుదొడ్లు, తాగునీరు, కూర్చొనేందుకు బెంచీలు, షెడ్లు, ఫ్లోరింగ్ దెబ్బతినడం ఇతర సమస్యలు నెలకొన్నాయి. స్టేషన్లలో ప్లాట్‌ఫాం సైతం దూరంగా నిర్మించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. డోన్, చిన్నమల్కాపురం, మల్లియాల, బేతంచెర్ల, ఆర్ఎస్ రంగాపురం, సిమెంట్‌నగర్ రైల్వే స్టేషన్లలో సమస్యలతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.

అవస్థలు పడుతున్న ప్రయాణికులు

జిల్లాలో ప్రాధాన్యం గల డోన్ రైల్వేస్టేషన్ రోజూ సగటున 45 దాకా రైళ్ల రాకపోకలు సాగిస్తున్నాయి. 25 దాకా గూడ్స్ రైళ్లు తిరుగుతుంటాయి. డోన్ రైల్వే స్టేషన్ నుంచి రోజూ సగటున 3,500 మంది ప్రయాణిస్తుండగా.. రూ.2లక్షల వరకు ఆదాయం వస్తోంది. ప్రధాన జంక్షన్ అయినప్పటికీ సమస్యలు తిష్టవేశాయి. స్టేషన్‌లో ప్రయాణికులకు అత్యవసరం వస్తే ఉగ్గబట్టుకుని కూర్చోవాల్సిన దుస్థితి ఏర్పడుతోంది. మరుగుదొడ్లు ఉన్నా.. నిరుపయోగంగా మారాయి. తాగునీటి సౌకర్యం కోసం కుళాయిలను ఏర్పాటు చేసినా.. నీరు రాక నిరుపయోగంగా మారాయి. కొన్ని ప్లాట్‌ఫాంలలో శౌచాలయ నిర్మాణాలే చేపట్టకపోవడం శోచనీయం. ఉపరితల వంతెన, ప్లాట్‌ఫాం సుదూరంగా ఉండటంతో వృద్ధులు, పిల్లల తల్లులు, పిల్లలు అంత దూరం వెళ్లి రైలు ఎక్కేందుకు అవస్థలు పడాల్సి వస్తోంది. ఫ్లోరింగ్‌కు వేసిన బండలు అక్కడక్కడ దెబ్బతిన్నాయి. మండలంలోని చిన్నమల్కాపురం, మల్లియాల రైల్వేస్టేషన్లలోనూ సమస్యలు రాజ్యమేలుతున్నాయి. మరుగుదొడ్లు, బెంచీలు, నీడనిచ్చేందుకు రేకులషెడ్డు వంటి సౌకర్యాలు కొరవడ్డాయి. రైల్వే స్టేషన్‌లో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారులు పరిష్కరిస్తే ప్రయాణికులకు మేలు జరిగే అవకాశం ఉంటుంది.

ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంలో మరుగుదొడ్లకు తాళం

డోన్ రైల్వేస్టేషన్‌లో నీళ్లు రాని కుళాయి

మౌలిక సౌకర్యాలు గాలికి..

బేతంచెర్లలోనూ అదే స్థితి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: బేతంచెర్ల రైల్వేస్టేషన్‌లోనూ సమస్యలు కూతపెడుతున్నాయి. ఈ స్టేషన్ నుంచి నిత్యం ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్, గూడ్స్ రైళ్లు 30కి పైగానే రాకపోకలు సాగిస్తుంటాయి. స్టేషన్ నుంచి మంచి ఆదాయం వస్తున్నా.. ప్రగతికి నోచుకోవడం లేదు. రెండో ప్లాట్‌ఫాంపై రేకులషెడ్డు వేయకపోవడంతో ఎండావాన వచ్చినా.. రైళ్ల కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి. కూర్చొనేందుకు బెంచీలు లేక ప్రయాణికులు నేలపైనే కూర్చోవాల్సి వస్తోంది. బేతంచెర్ల పరిశ్రమలకు ఎంతో ప్రసిద్ధి పొందింది. ఈ ప్రాంతం నుంచి వివిధ రాష్ట్రాలకు పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు రైళ్లల్లో ప్రయాణాలు సాగిస్తుంటారు. మరుగుదొడ్లు లేక ఆరుబయటకు రైళ్ల పట్టాలు దాటుకుని వెళ్లాల్సి వస్తోంది. ప్రయాణికులకు తాగునీరు లేక దుకాణాల్లో కొనాల్సి వస్తోంది. మండలంలోని ఆర్ఎస్ రంగాపురం రైల్వేస్టేషన్‌లోనూ సమస్యలు చుట్టుముట్టాయి. వాటిని పరిష్కరించే వారు కరవయ్యారు.

విద్యార్థి మిత్ర కిట్ల అందజేత

యు.కొత్తపల్లె(డోన్),న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహించే మెగా పేరెంట్- టీచర్ మీటింగ్ కార్యక్రమాన్ని ఈనెల 10న నిర్వహించనున్నట్లు డోన్ డివిజన్ ఉపవిద్యాధికారి వెంకటరామిరెడ్డి అన్నారు. మంగళవారం యు.కొత్తపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన పరిశీలించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను విద్యార్థులకు అందజేశారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

డోన్, న్యూస్‌టుడే: న్యాయవాదులు, న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులపై దేశంలో దాడులు పెరిగిపోతున్నాయని వీటిపై కఠిన శిక్షలు అమలు చేయాలని డోన్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కర్‌నాయుడు, ఐఏఎల్ రాష్ట్ర కార్యదర్శి రాగుల రాముడు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కోర్టు వద్ద ఐఏఎల్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోల్‌కతాలో లా విద్యార్థినిపై జరిగిన అత్యాచార ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు చంద్రశేఖర్, మధ్వయ్య, రఘునాథ్, శ్రీనివాసులు, కుమారి, వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీలు

బనగానపల్లె, న్యూస్‌టుడే: ప్రతి గ్రామంలో కమిటీలు ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు సూచించారు. మంగళవారం బనగానపల్లెలో ఎమ్మార్పీఎస్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండల ఇన్‌ఛార్జిగా యనకండ్ల చెంచు మారెన్నను పెద్ద మనుష్యులు నియమించినట్లు తెలిపారు. సమావేశంలో అన్ని వర్గాల ప్రజల మద్దతుతో ఎస్సీ వర్గీకరణ సాధించామని తెలిపారు. వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో సుదీర్ఘ పోరాటం చేసామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కత్తి ఓబులేసు, కోవెలకుంట్ల మండల ఇన్‌ఛార్జి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

గుడిపాడు (ప్యాపిలి), న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తే వారిని చిరస్మరణీయంగా గుర్తుంచుకుంటారని ఎంఈవోలు వెంకటేశ్వర్లు, రామకృష్ణ పేర్కొన్నారు. గుడిపాడు ఎంపీయూపీ పాఠశాలలో పనిచేసి బదిలీపై హుస్సేనాపురం ప్రాథమిక పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయుడిని మంగళవారం స్థానిక పాఠశాలలో సన్మానించారు. హెచ్ఎం శ్రీధర్, ఉపాధ్యాయులు అంజనేయప్రసాద్, మహబూబ్ బాషా, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

డోన్, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పీఎండీ ఇబ్రహీం అన్నారు. మల్లెంపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తూ పదవీవిరమణ పొందిన ఆయనకు గ్రామ పెద్దలు సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మెహతాజ్ షోరూంకు చెందిన జహంగీర్ పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు.

మాయలూరు(ఉయ్యాలవాడ), న్యూస్‌టుడే: మాయలూరు ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షరీఫ్, సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి, కృష్ణయ్య, సుబ్బారెడ్డి, సంజీవగౌడ్‌లను పాల్గొన్నారు.

టంగుటూరు(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: టంగుటూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న సతీష్‌కుమార్, విజయ్‌కుమార్ ఇటీవల బదిలీపై వెళ్లడంతో వారిని సన్మానించారు.

అపరిశుభ్రంగా వైద్యశాల పరిసరాలు

ఉయ్యాలవాడ పీహెచ్‌సీ పరిసరాలు వర్షం నీరు, మురుగుతో అపరిశుభ్రంగా మారాయి. దుర్వాసనతో పాటు దోమల బెడదతో ఆసుపత్రి సిబ్బంది అవస్థలు పడుతున్నారు. వైద్యశాలకు ప్రహరీ లేక పోవటంతో పశువులు, వరాహాలు మురుగులో పొర్లుతూ ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు వైద్యశాల పరిసరాల్లో గుంతలను పూడ్చి వేసి మురుగు నీరు నిల్వ ఉండకుండా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఉయ్యాలవాడ

ప్రభుత్వం మారినా పాత పేర్లే!

ప్యాపిలి పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం సమీపంలో ఉన్న భవనానికి డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం అని ఉంది. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తయినా అధికారుల తీరులో మార్పు రాకపోవడం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ వైఎస్సార్ రైతు భరోసా కేంద్రానికి బదులుగా రైతు సేవా కేంద్రం అని జీవో విడుదల చేసింది. కానీ ఇక్కడి వ్యవసాయశాఖ అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. – న్యూస్‌టుడే, ప్యాపిలి

నరికేసినా.. మళ్లీ చిగురించి

దొర్నిపాడు మండలంలోని చాకరాజువేముల-డబ్ల్యూ కొత్తపల్లె గ్రామాల మధ్య ప్రధాన రహదారి ఇరువైపులా ఉన్న చెట్లు వర్షాలకు చిగురించాయి. ఉపాధి హామీ పథకం కింద రూ.లక్షల ఖర్చుతో రహదారికి ఇరువైపులా కానుగ మొక్కలు నాటారు. కొంత కాలం వరకు పరిరక్షించారు. ఇటీవల కొందరు స్వార్థపరులు వంట చెరుకు కోసం నరికేశారు. వానలు పడటంతో మళ్లీ చిగురించాయి.

– న్యూస్‌టుడే, చాకరాజువేముల (దొర్నిపాడు)

ఇరుకు రహదారి.. ఇక్కట్లకు నిలయంగా మారి

సంజామలలో ఉన్న ఇరుకు రహదారి ఇక్కట్లకు నిలయంగా మారింది. ఈ రహదారిలో వాహనాలు ఎదురుపడితే ముందుకు సాగేందుకు ఒక్కోసారి అరగంట సమయం పడుతోంది. వాహనాలు ముందుకు సాగే సమయంలో రహదారి పక్కనే ఉన్న మురుగు కాల్వల్లో వాహనాల టైర్లు ఇరుక్కుంటున్నాయి. గ్రామం వెలుపల ఉన్న బైపాస్ రహదారిని అభివృద్ధి చేస్తే ఇబ్బందులు తీరుతాయని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సంజామల

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పథకం కింద మంగళవారం కేవీఎస్ కాలనీలో లబ్ధిదారులకు పింఛను సొమ్మును ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు కచ్చితంగా అమలు చేస్తామన్నారు. అనంతరం కేవీఎస్ కాలనీలోని రేషన్ ద్వారా నిత్యావసర సరకులను కార్డుదారులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్, వైస్ ఛైర్మన్ కొట్రికె హరికిషన్, సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

మహిళకు పింఛను సొమ్ము అందిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

పొదుపు మహిళలకు వడ్డీలేని రుణాలు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాల మహిళలకు ఉన్నతి పథకం కింద వడ్డీలేని రుణాలను ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల పరిధిలోని ధర్మవరం, కొచ్చెరువు గ్రామాల్లోని పొదుపు సంఘాల మహిళలకు ఉన్నతి పథకం కింద లబ్ధిదారులకు వడ్డీలేని రుణాలకు సంబంధించిన మంజూరు పత్రాలను ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపట్టే సంక్షేమ ఫలాల గురించి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి తెదేపా నాయకులు, కార్యకర్తలు, బూత్‌స్థాయి నాయకులకు సూచించారు. మంగళవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ తెదేపా నాయకులు, కార్యకర్తలకు సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్రకార్యదర్శి వలసల రామకృష్ణ, తెదేపా నియోజకవర్గ పరిశీలకులు నాయక్, విజయ్‌కుమార్, గడ్డం రామకృష్ణారెడ్డి గోవిందనాయుడు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ కొట్రికె హరికిషన్ పాల్గొన్నారు.

మరిన్ని సేవలు అందించేందుకు కృషి

కార్యక్రమంలో పాల్గొన్న రోటరీ క్లబ్ సభ్యులు

డోన్, న్యూస్‌టుడే: రోటరీ క్లబ్ ద్వారా పేదలకు మరిన్ని సేవలందిస్తామని క్లబ్ నూతన అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన జింకల కృష్ణ పేర్కొన్నారు. మంగళవారం రోటరీ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక రోటరీ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. అనంతరం ఈ ఏడాది రోటరీ సేవలు విస్తరించేందుకు అన్ని విధాలుగా కృషిచేస్తామన్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా జింకల కృష్ణ, బలరాం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో డా. హనీఫ్, డా. వాసుదేవాచారి, డా. రాజేంద్రప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

వీధి వ్యాపారుల స్థితిగతులపై సర్వే

డోన్‌పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపాలిటీ పరిధిలో వీధి వ్యాపారుల స్థితిగతులపై సర్వే నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ప్రసాద్‌గౌడ్ మంగళవారం తెలిపారు. వీధి వ్యాపారుల వివరాలను సేకరించే నిమిత్తం ప్రత్యేక సర్వేలను మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభించినట్లు పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులను రెన్యువల్ చేస్తామన్నారు.

కలుపు యాజమాన్యంపై అవగాహన

నగళ్లపాడు(చాగలమర్రి), న్యూస్‌టుడే: గ్రామాల్లో మొక్కజొన్న రైతులు కలుపు యాజమాన్యం అత్యంత కీలకమని మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ తెలియజేశారు. మండలంలోని నగళ్లపాడు గ్రామంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మొక్కజొన్న పంటలో ప్రస్తుత పరిస్థితుల్లో కలుపు యాజమాన్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

www.JANAKULA.IN

కార్యాలయం తరలిస్తే ఉద్యమిస్తాం

డోన్, న్యూస్‌టుడే: సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం తరలింపు చేపడితే తాము మరిన్ని ఆందోళనలు చేపడతామని సీపీఎం నాయకులు నక్కిశ్రీకాంత్ అన్నారు. స్థానిక కార్యాలయం వద్ద దస్తావేజులేఖరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దీక్షలకు సీపీఎం నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యాలయాన్ని శివారు ప్రాంతానికి తరలిస్తే ప్రజలు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటారన్నారు. ఎలాంటి భద్రతలేకుండా అక్కడ ఎలా తరలిస్తారన్నారు. కొందరి సొంత ప్రయోజనాలకు ప్రభుత్వ కార్యాలయాలను తరలిస్తారా అంటూ ప్రశ్నించారు. కార్యక్రమంలో నాయకులు చిన్నరహిమాన్, రామాంజనేయులు పాల్గొన్నారు.

దీక్షలో పాల్గొన్న దస్తావేజులేఖరులు, సీపీఎం నాయకులు

రవాణా నిబంధనలు తప్పనిసరి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ మండల పరిధిలో 44వ జాతీయ రహదారిలో సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం వరకు ఆల్ ఇండియా పర్మిట్ బస్సులపై ఎంవీఐ టి. క్రాంతికుమార్ తన సిబ్బందితో ప్రత్యేక తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా నిబంధనలకు అతిక్రమించి వెళ్తున్న బస్సుల యజమానులకు జరిమానా విధించారు. రవాణా నిబంధనలు, ప్రజల భద్రత దృష్ట్యా తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామన్నారు. వాహనదారులు నిబంధనలకు లోబడి ప్రయాణించాలని సూచించారు.

బస్సు పత్రాలను పరిశీలిస్తున్న ఎంవీఐ క్రాంతికుమార్

తపాలా కార్యాలయాల తనిఖీ

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ, పడకండ్ల తపాలా కార్యాలయాలను నంద్యాల పోస్టల్ సూపరింటెండెంట్ అప్పలస్వామి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆళ్లగడ్డ తపాలా కార్యాలయంలో తపాలా బట్వాడా, నగదు లావాదేవీలను పరిశీలించి సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు. ఆయన వెంట ఆళ్లగడ్డ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ రామనాథ్, సిబ్బంది గురవయ్య, జనార్దన్, భాస్కర్‌రావు, పెద్దరాజు ఉన్నారు.

పింఛను కోసం వృద్ధురాలి తిప్పలు

పింఛను కోసం ఓ వృద్ధురాలు అగచాట్లు పడిన ఘటన దొర్నిపాడులో చోటు చేసుకుంది. జమాల్‌బీ అనే వృద్ధురాలు పింఛను కోసం ట్రాలీ ఆటోలో సోమవారం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సివచ్చింది. దొర్నిపాడుకు చెందిన జమాల్‌బీ రెండు నెలల క్రితం కాలు విరగడంతో నంద్యాలలోని కుమార్తె ఇంట్లో ఉంటూ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఆమె రాలేని పరిస్థితి ఉండటంతో మంగళవారం పింఛను సొమ్ము కోసం ట్రాలీ ఆటోలో స్వగ్రామానికి వచ్చారు. పింఛను అందించే అధికారి వద్దకు వెళ్తే వేరే చోట ఇస్తారు వెళ్లమన్నారు. సచివాలయం వద్దకు వెళ్తే ఇక్కడ కాదు మరో అధికారి ఇస్తారని తిప్పారు. అక్కడ ఓ అధికారి ఆమె వద్దకు వచ్చి చివరికి పింఛను అందించారు. ప్రభుత్వం ఇంటి వద్దకే ఇవ్వమని ఆదేశిస్తే అధికారులు మాత్రం వృద్ధులను కార్యాలయాల చుట్టూ తిప్పి ఇస్తున్నారని కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. – న్యూస్‌టుడే, దొర్నిపాడు

రహదారి గుంతలు.. నాణ్యతా లోపాలు

డోన్ జాతీయ రహదారిలోని ఉడుములపాడు బ్రిడ్జి పైన ఉన్న రహదారి గుంతలు పడి అధ్వానంగా మారింది. ప్రతిరోజు ఈ రహదారిపై భారీ వాహనాలు వేలల్లో తిరుగుతుంటాయి. ఇక్కడకు రాగానే వాహనాలు గుంతలో పడి అదురుతున్నాయని ప్రయాణికులు వాపోతున్నారు. ఇవి ఇలాగే ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఎన్ఎహెచ్ అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. –న్యూస్‌టుడే, డోన్ నేరవిభాగం

సంక్షిప్త సమాచారం

మహదేవపురం (శిరివెళ్ల), న్యూస్‌టుడే: మహదేవపురం గ్రామంలోని ఎస్సీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారానికి సంబంధించి నూతన మోటారును ఏర్పాటు చేసినట్లు సర్పంచి పెద్ది రమణయ్య పేర్కొన్నారు. కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

గోవిందపల్లె (శిరివెళ్ల), న్యూస్‌టుడే: వాహనదారులు స్వీయ జాగ్రత్తలు పాటిస్తేనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని సీఐ దస్తగిరిబాబు పేర్కొన్నారు. గోవిందపల్లె గ్రామ ప్రధాన కూడలి వద్ద సీఐ మంగళవారం మాట్లాడుతూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

అవుకు, న్యూస్‌టుడే: అవుకు మండల పరిపాలనాధికారిగా విధులు నిర్వహిస్తున్న శ్రీరాములుకు ఎంపీడీఓగా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ఆయన మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎంపీడీఓగా పని చేసిన వెంగన్న పదవీవిరమణ చేశారు.

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పేదలకు అన్నదానం చేయడం పుణ్యకార్యమని పింఛనర్ల సంఘం కోశాధికారి జి.గోపాల్, ఆర్గనైజర్ రామదాసురెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వారి జన్మదినం సందర్భంగా పట్టణంలోని లెప్రసీ, అంధుల కాలనీల్లో పేదలకు అన్నదానం నిర్వహించారు.

డోన్, న్యూస్‌టుడే: నట్టల నివారణ మందులు వేయించుకోకపోతే జీవాలకు ప్రాణ నష్టం వాటిల్లుతుందని ఏడీ నాగరాజు అన్నారు. మంగళవారం స్థానిక పశు వైద్యశాల వద్ద జీవాలకు నట్టల నివారణ మందును తాపించారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి మండల వ్యాప్తంగా తొలి రోజు 95.75శాతం పింఛన్ల పంపిణీ చేసినట్లు ఎంపీడీవో రాజేంద్రప్రసాదు తెలిపారు. మండల వ్యాప్తంగా 6135 పింఛన్లు ఉండగా 5874 పింఛన్లు పంపిణీ చేశామని వివరించారు. నంద్యాల జిల్లాలో 95.75శాతం తొలిరోజు పంపిణీ చేసి రెండో స్థానంలో నిలిచామన్నారు.

అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం),న్యూస్‌టుడే: అహోబిలం గ్రామంలో బుధవారం తెదేపా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కార్యక్రమంలో పాల్గొంటారని తెదేపా వర్గాలు తెలిపాయి.

బాచేపల్లె(ఆళ్లగడ్డ గ్రామీణం),న్యూస్‌టుడే: మండలంలోని బాచేపల్లెతండాలో మంగళవారం వైద్యుల దినోత్సవం సందర్భంగా వెంకటసుబ్బారెడ్డి ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది మధుసూదన్, అజయ్, నాయక్, రవి, బబ్లు పాల్గొన్నారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పేదరికం లేని సమాజమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమని, ఆదిశగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నారని తెదేపా క్రిస్టియన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మేకల నాగరాజు, తెదేపా ఎస్సీసెల్ జిల్లా అధికార ప్రతినిధి రూబెన్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో కోటపేట కాలనీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని నగదును పంపిణీ చేశారు.

ఎం.గోవిందిన్నె(కోవెలకుంట్ల గ్రామీణం), న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎం.గోవిందిన్నె గ్రామం శివాలయం సమీపంలో మంచినీటి పైప్‌లైన్ పగిలిపోయి నీరంతా వృథా అవుతోంది. అధికారులు స్పందించి పైప్‌లైన్‌కు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కరుణించని వరుణుడు.. ఆందోళనలో కర్షకుడు

కోవెలకుంట్ల, సంజామల, న్యూస్‌టుడే: గత ఏడాదిలో తెగుళ్లు, అకాల వర్షాలు, గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టాలతో ఇబ్బందులు పడ్డారు. ఈ ఏడాదైనా పంటలు బాగా పండి తమ కష్టాలు తీరాలని ఆశిస్తూ ఖరీఫ్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఖరీఫ్ ప్రారంభానికి ముందు వర్షాలు బాగా కురవడంతో రైతులు మొక్కజొన్న, మినుము పంటలు సాగు చేశారు. పంటలు సాగు చేశాక వరుణుడు ముఖం చాటేయడంతో పంటలు వాడుపడుతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

కోవెలకుంట్ల మండలంలో వాడుతున్న మినుము పైరు

మినుము, మొక్కజొన్న వైపు మొగ్గు

☛ కోవెలకుంట్ల వ్యవసాయ సబ్ డివిజన్‌లోని కోవెలకుంట్ల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, సంజామల, అవుకు, కొలిమిగుండ్ల మండలాల్లో గతేడాది రైతులు మిరప, పొగాకు పంటలు అధికంగా సాగు చేసి తెగుళ్లు, అధిక వర్షాలు, ధరలు లేని కారణంగా తీవ్రంగా నష్టపోయారు. దీంతో ఈ పంటలను మానేసి ఈ సారి ఖరీఫ్‌లో మినుము, మొక్కజొన్న పంటలవైపు మొగ్గుచూపారు. ఏప్రిల్, మే నెలల్లో సాధారణ వర్షపాతం కన్నా అధికంగా వానలు కురవడంతో కర్షకులు ఎంతో ఉత్సాహంగా ఈ పంటలను సాగు చేశారు.

☛ ఇప్పటికే సబ్ డివిజన్‌లో 1,964 హెక్టార్లలో మొక్కజొన్న, 1,051 హెక్టార్లలో మినుము పంటలను సాగు చేశారు. పంటలు సాగు చేశాక వరుణదేవుడు ముఖం చాటేశాడు. గత నెలలో సాధారణ వర్షపాతం 388 మి. మీ. ఉండగా అతితక్కువగా 171. 2 మి. మీ. మాత్రమే కురిసింది. ప్రతి రోజూ మేఘాలు ఊరిస్తూ వానలు పడకుండా ఉసూరుమనిపిస్తున్నాయి. ఎండు ముఖం పడుతున్న పంటలను కాపాడుకునేందుకు తడుల కోసం అదనపు ఖర్చులను భరిస్తూ రైతన్నలు అవస్థలు పడుతున్నారు. ఇప్పటి వరకు సేద్యాలు, విత్తనాలు, నాటు, కలుపులు అన్ని కలుపుకొని రూ. 10వేల వరకు పెట్టుబడులు పెట్టగా నీటితడుల కోసం పైపులతో వాగులు, వంకలు, గుంతల నుంచి నీటిని మళ్లించుకునేందుకు ఎకరాకు రూ. 2వేల వరకు అదనపు ఖర్చు పెట్టాల్సి వస్తోందని, వరుణ దేవుడు కరుణించి వానలు కురిపిస్తే కష్టాలు తీరతాయని ఆశగా ఎదురుచూస్తున్నారు.

సబ్ డివిజన్‌లో వర్షపాతం వివరాలు(మి.మీ.)

నెల	సాధారణం	పడింది
ఏప్రిల్	131	208.4
మే	223	682.3
జూన్	388	171.2

కోవెలకుంట్ల వ్యవసాయ సబ్‌డివిజన్‌లో సాగైన పంటల వివరాలు (హెక్టార్లలో)

మండలం	మొక్కజొన్న	మినుము
కోవెలకుంట్ల	254	49
దొర్నిపాడు	15	818
ఉయ్యాలవాడ	155	35
సంజామల	757	72
అవుకు	522	45
కొలిమిగుండ్ల	261	32

సాగు భారమైంది – శంకర్‌రెడ్డి, రైతు, కోవెలకుంట్ల.

నేను రెండెకరాల్లో ఎకరాకు రూ. 10 వేల పెట్టుబడితో మినుము సాగు ఆరంభించాను. వాన పడకపోవడంతో పంట వాడుపడుతోంది. అదనంగా పైపులైన్ వేసుకునేందుకు ఎకరాకు రూ. 2 వేల వరకు ఖర్చవుతోంది.

(c) eenadu

ఈనాడు
ఒడిశా
బుధవారం జులై 2, 2025

14న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము రాక

ద్రౌపదీ ముర్ము

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ నెల 14న రెండు రోజుల రాష్ట్ర పర్యటకు వస్తున్నారు. భువనేశ్వర్ ఎయిమ్స్ వైద్య కళాశాల స్నాతకోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొంటారు. రాత్రి రాజ్‌భవన్‌లో విశ్రాంతి తీసుకుంటారు. 15న కటక్ రెవెన్షా వర్సిటీ స్నాతకోత్సవం, ఇతర కార్యక్రమాల్లో పాల్గొని దిల్లీ ప్రయాణమవుతారు. ఆమె పర్యటన పూర్తి వివరాలు అధికారికంగా తెలియాల్సి ఉంది.

రాయగడలో అతిసారం

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో అతిసారం కేసులు పెరుగుతుండడం ఆందోళన కలిగిస్తోంది. గడిచిన 24 గంటల్లో 20 మందికిపైగా అతిసార రోగులు జిల్లా కేంద్రాసుపత్రిలో చేరడం గుబులు రేపుతోంది. వీరంతా వాంతులు, విరేచనాలతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరినట్లు వైద్యాధికారులు చెబుతున్నారు. వైద్యుడు సురేష్‌దే మాట్లాడుతూ ప్రస్తుతానికి తొమ్మిది మంది చికిత్స పొందుతున్నారని, మరో పది మందికిపైగా బాధితులు కోలుకుని ఇళ్లకు వెళ్లిపోయారని చెప్పారు. వర్షాల నేపథ్యంలో కలుషిత నీరు తాగడం, బయట ఆహారం, అడవి పుట్టగొడుగులు తినడం వల్ల వ్యాధి ప్రబలి ఉంటుందని అనుమానం వ్యక్తం చేశారు.

అంబులెన్స్ కూరుకుపోయి అవస్థలు

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: బురద రోడ్డులో 108 వాహనం కూరుకుపోవడంతో ఓ బాలింత నరకం అనుభవించింది. మల్కాన్‌గిరి జిల్లా కోరుకొండ సమితి కామముడి పంచాయతీ కర్కాగుడకు చెందిన అర్జున్ బిశోయి భార్య మలావతి మంగళవారం మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆమె పరిస్థితి బాగోలేకపోవడంతో అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. వాహనం గ్రామానికి వస్తుండగా హతిఅంబో- గుండిగూడ రహదారిపై బురదలో కూరుకుపోయింది. దీంతో ఓ ట్రాక్టర్ సాయంతో వాహనాన్ని బయటకు తీసి వేరే మార్గంలో 60 కిలోమీటర్లు ప్రయాణించి తల్లీబిడ్డను కుడుములుగుమ్మ ఆరోగ్య కేంద్రానికి చేర్చారు.

పొంగిన నదులు... వణికించిన వరదలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: గత కొద్ది రోజులుగా ఆగాగి కురుస్తున్న వర్షాలు బాలేశ్వర్, మయూర్‌భంజ్ జిల్లాలను వణికిస్తున్నాయి. సువర్ణరేఖ, సోనో, బుడాబొలంగ, జలకా తదితర నదులు ప్రమాదస్థాయిని దాటి పొంగి ప్రవహిస్తూ పరివాహక, లోతట్టు ప్రాంతాల ప్రజలను భయపెడుతున్నాయి. ఈ రెండు జిల్లాల్లో 48 పంచాయతీలపై వరదలు ప్రభావం చూపాయి. భోగరాయి సమితిలో ఎక్కువగా 16 పంచాయతీలపై వరదలు ప్రభావం చూపగా, బలియాపాల్, జలేశ్వర్ సమితుల పరిధిలో పన్నెండు చొప్పున, బస్తా పరిధిలో 6, రాస్‌గోవిందపూర్, సొరసాకోన పంచాయతీలు ముప్పు ఎదుర్కొంటున్నాయి. వరదల తీవ్రతకు భోగరాయి సమితిలో 9, బలియాపాల్‌లో నాలుగు గ్రామాలకు బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయినట్లు సమాచారం. దీంతో ఆయా గ్రామాలకు పడవలే ప్రధాన రవాణా వనరుగా మారాయి. అత్యవసర సేవలు, రిలీఫ్ సామగ్రి, నిత్యావసర సరకులు, మందులు తదితర వాటి కోసం బోట్లను వినియోగిస్తున్నారు.

ముంపులో 10 వార్డులు

బరిపద పట్టణాన్ని వరదలు చుట్టుముట్టడంతో 10 వార్డులు ముంపునకు గురయ్యాయి. వీటిలో 2, 3, 4, 6, 7, 9, 10, 17, 19, 27 వార్డుల్లో వరదలు ప్రభావం చూపాయి. పట్టణం మీదుగా ప్రవహిస్తున్న జరలి, సర్లి, సుఖ్‌జొడా నదీ తీర ప్రాంతాలు ఆక్రమణకు గురికావడంతో మురుగునీటి వ్యవస్థ సరిగా లేక వరదలు చుట్టుముడుతున్నాయన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దీంతో బాధిత ప్రజలకు కంటి మీద కునుకు కరవవుతోంది. మయూర్‌భంజ్ కలెక్టర్ హేమకాంత్ సే లోతట్టు ప్రాంతాలను పరిశీలించి వరదనీటి స్థాయి తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

బలియాపాల్‌లోని వరద ప్రాంతంలో పడవ నుంచి దింపుతున్న సామగ్రి

బరిపదలో ఏడో వార్డులో వరదనీరు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సువర్ణరేఖ, జలకా, బుడాబొలంగ నదుల్లో ప్రవాహం తగ్గింది. మంగళవారం ప్రమాదస్థాయికి దిగువన ప్రవహిస్తున్నాయని జలవనరుల శాఖ చీఫ్ ఇంజినీరు చంద్రశేఖరసాహు భువనేశ్వర్‌లో విలేకర్లకు చెప్పారు. పరిస్థితిపై గట్టి నిఘా ఉంచామన్నారు. రెవెన్యూ, విపత్తుల నివారణ శాఖల మంత్రి సురేష్‌పూజారి మాట్లాడుతూ నదుల్లో ప్రవాహం తగ్గినందున లోతట్టు ప్రాంతాల్లోని గ్రామాల్లో ప్రవేశించిన వరద నీరు రెండురోజుల్లో తగ్గుతుందన్నారు. సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయని, ఒడ్రాఫ్ జవానులు బాధితులకు సేవలందిస్తున్నారని చెప్పారు. 7 రోజుల వరకు సహాయ సామగ్రి పంపిణీ చేస్తామని, ఆయాచోట్ల వంటలు, వడ్డనలు జరుగుతున్నాయన్నారు. వరద నీరు వీడిన తర్వాత, రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులు పంట నష్టాలు అధ్యయనం చేస్తారని, నివేదికలు అందిన తర్వాత అన్నదాతలకు ఆర్థిక సాయం, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కేటాయిస్తామన్నారు.

ముంపులోనే గ్రామాలు... ముప్పులోనే ప్రజలు

ప్రభావిత ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలు ముమ్మరం

బాలేశ్వర్‌లో వీడని వరదనీరు

ముంపులో బలియాపాల్ గ్రామం

బలియాపాల్ గ్రామంలో పరిస్థితి ఇది..

రిలీఫ్ కమిషనర్ సమీక్ష

ప్రత్యేక రిలీఫ్ కమిషనర్ (ఎస్ఆర్‌సీ) మంగళవారం మధ్యాహ్నం భువనేశ్వర్‌లోని రాజీవ్ భవన్‌లోని కంట్రోల్ రూంలో అధికారులతో సమావేశమై వరద ప్రభావిత గ్రామాల పరిస్థితి సమీక్షించారు. సహాయ కార్యక్రమాల్లో లోపాలు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

సహాయ కార్యక్రమాల్లో ఒడ్రాఫ్ జవానులు

పంటలకు తీవ్ర నష్టాలు

బాలేశ్వర్ జిల్లాలోని ఖొగ్రాయి, బలియాపాల్, జలేశ్వర్ సమితిలోని గ్రామాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. 30కిపైగా గ్రామాలు ముంపులో ఉన్నాయి. మంచినీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చింది. గొట్టపు బావులు ముంపులో ఉన్నందున బాధితుల గొంతెండుతోంది. నీరు వీడడానికి నాలుగైదు రోజులు పడుతుందని బాధితులంటున్నారు. కూరగాయలు, ఇతర పంటలు చాలావరకు పాడయ్యాయని అన్నదాతలు కన్నీటి పర్యంతమవుతున్నారు. పక్షం రోజుల్లో రెండుసార్లు వరదలు ముంచెత్తాయని, ప్రభుత్వ సాయం ఏ మూలకూ సరిపోదని బావురుమంటున్నారు. ఇళ్ల చుట్టూ, వీధుల్లో వరద నీరు ఉండడంతో గడప దాటలేకపోతున్నారు. మయూర్‌భంజ్ జిల్లాలోని ఆనంద్‌పూర్ సమితిలోనూ నష్టాలు వాటిల్లాయి. 12 గ్రామాల్లో ఇంకా వరద నీరు నిలిచిఉంది.

అధికారులతో వరద పరిస్థితిపై సమీక్షిస్తున్న ఎస్ఆర్‌సీ దేవరంజన్ కుమార్‌సింగ్

సహాయ కమిషనర్‌పై దాడి ఘటనలో నలుగురి అరెస్టు


సీఎం మోహన్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఓఏఎస్ సంఘం ప్రతినిధులు. చిత్రంలో ప్రధాన కార్యదర్శి మనోజ్

ఓఏఎస్ సంఘం ఆందోళన వాయిదా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్ నగరపాలక సంస్థ (బీఎంసీ) సహాయ కమిషనర్ రత్నాకర్ సాహుపై దాడి ఘటనలో ఖారవేళనగర్‌కు చెందిన నలుగురు భాజపా నాయకుల్ని సోమవారం రాత్రి అరెస్టు చేశారు. భువనేశ్వర్ 29వ వార్డు కార్పొరేటర్ జీవన్‌రౌత్ అరెస్టయిన వారిలో ఉన్నారు. రత్నాకర్‌పై దాడి తర్వాత బిజద మేయరు సులోచనదాస్, కార్పొరేటర్లు, సిబ్బంది రాత్రి వరకు జనపథ్ వద్ద ధర్నా చేశారు. నిందితులతోపాటు వారికి మద్దతుగా ఉన్న భాజపా నేత జగన్నాథ ప్రధాన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు లోక్‌సేవాభవన్ ఓఏఎస్ అధికారుల సంఘం మంగళవారం నుంచి సామూహిక సెలవులపై వెళతామని హెచ్చరించారు. ఐఏఎస్ అధికారులు వీరికి మద్దతు తెలిపారు. దీంతో ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ అహుజా, భువనేశ్వర్ కమిషనర్ సురేష్‌దేవదత్తసింగ్ ఓఏఎస్ అధికారుల సంఘం ప్రతినిధులతో చర్చించారు. వారిచ్చిన వినతిపత్రం సీఎం స్వీకరించారు. రత్నాకర్‌పై దాడి ఘటనలో కఠిన చర్యలు తీసుకుంటామని మోహన్ హామీ ఇచ్చిన తర్వాత సెలవుల నిర్ణయం వాయిదా వేస్తున్నట్లు సంఘం ప్రతినిధులు ప్రకటించారు.

www.JANAKULA.IN

అయిదుగురి సస్పెన్షన్.. భువనేశ్వర్ నగరపాలక సంస్థ (బీఎంసీ) సహాయ కమిషనర్ రత్నాకర్ సాహుపై దాడి ఘటనపై విపక్షనేత నవీన్‌పట్నాయక్ తీవ్రంగా పరిగణించారు. అధికారంలో ఉన్న భాజపా దుర్వినియోగానికి పాల్పడుతోందని, అధికారులపై నేతలు చెయ్యి చేసుకోవడం దారుణమని మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మరోవైపు భాజపా రాష్ట్రశాఖ అధ్యక్షుడు మన్మోహన్ సామల్ బీఎంసీకి చెందిన కార్పొరేటర్లు అపురూప నారాయణరౌత్, సచికాంత స్వయిన్, దేబాశిష్ ప్రధాన్‌లతోపాటు పార్టీ నేతలు సంజీవ్‌మిశ్ర, రశ్మి రంజన్ మహాపాత్ర‌లను పార్టీ నుంచి సస్పెండు చేసినట్లు ప్రకటించారు.

సమస్య చూడండి.. వారధి నిర్మించండి

తొలనా పంచాయతీలో వాగులో రాకపోకలు

గుణుపురం, న్యూస్‌టుడే: వంతెనలు, సరైన రహదారులు లేక జిల్లా వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. గుణుపురం సమితిలో తొలనా పంచాయతీకి బొడాంసింగి గ్రామానికి మధ్య వాగు ఉంది. ఇటీవల కురిసిన వర్షాలకు నీటి ప్రవాహం పెరిగి పంచాయతీ ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. గత బిజద ప్రభుత్వం హయాంలో రెండేళ్ల కిందట రూ.కోట్లతో వంతెన పనులు ప్రారంభించారు. నత్తనడకన సాగుతుండడంతో నేటికీ పూర్తి కాలేదు. దీంతో విద్యార్థులు బడికి, ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాలన్నా గెడ్డలో దిగాల్సిందే. వర్షాలు ఎక్కువైతే రాకపోకలు నిలిచిపోతాయి. గుణుపురం గ్రామీణ పనుల విభాగం అదనపు కార్యనిర్వాహక ఇంజినీరు చిత్తరంజన్ పండాతో మాట్లాడగా ఈ ఏడాది చివరికల్లా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

డోలీలే దిక్కు.. గుడారి సమితి పెండిలి పంచాయతీలో బొండాంగొ పరిస్థితి ఇదే. ఇక్కడా గెడ్డ కారణంగా అవస్థలు పడుతున్నారు. వంతెన నిర్మించాలని ఏళ్లుగా కోరుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని స్థానికులు వాపోతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో నరకం చూస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్ని గ్రామాలకు రహదారులు సక్రమంగా లేక డోలీలే దిక్కవుతున్నాయన్నారు. దీనిపై గుడారి బీడీవో సుచిస్మితా బెహరా మాట్లాడుతూ ఇటీవల గ్రామాన్ని పరిశీలించానని, సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానన్నారు.

భారీ వర్షాలతో ప్రజల ఇక్కట్లు

నేలకొరిగిన చెట్టు

సిమిలిగుడ, రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: కొరాపుట్, రాయగడ జిల్లాల్లో భారీ వర్షాలతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కొరాపుట్‌లో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లు జలమయమయ్యాయి. సిమిలిగుడ సమితి రాజ్‌పుట్ పంచాయతీ పూజారిపుట్‌లో మంగళవారం బలరాం పూజారి ఇంటిపై చెట్టు పడడంతో పైకప్పు ధ్వంసమైంది. నందపూర్ సమితి బిలాపుట్ పంచాయతీలో సోగురు - జోలాపుట్ మార్గంలో రెండు చోట్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. వీటిని అగ్నిమాపక సిబ్బంది తొలగించారు. నష్టం వివరాలు అంచనా వేస్తున్నామని, వివరాలు రావాల్సి ఉందని జిల్లా అత్యవసర విభాగాధికారి జ్ఞానేంద్ర త్రిపాఠి తెలిపారు. ★ గాలులు, వర్షం వల్ల కాశీపూర్ సమితిలోని భలుమస్క- సికరపయి మార్గంలో చెట్లు, విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. ప్రధాన రహదారిలో చెట్లు పడడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఘాట్‌రోడ్డులో కొండలపై బండరాళ్లు, మట్టి జారి పడుతోంది. దీంతో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది.

నృసింహునిగా జగన్నాథుడు

బ్రహ్మపురలో వివిధ ప్రాంతాల్లోని గుండిచా మందిరాల్లో మంగళవారం సాయంత్రం జగన్నాథస్వామిని నృసింహ అవతారంతో అలంకరించి పూజించారు. స్థానిక గుసానినువాగాంలోని గుండిచా మందిరంలో స్వామి దర్శనానికి భక్తులు తరలివచ్చారు.
–న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

పూరీలో భక్తుల మృతి ఘటనపై దర్యాప్తు ప్రారంభం

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీలోని గుండిచా మందిరం వద్ద ముగ్గురు భక్తుల మృతి చెందిన ఘటనపై దర్యాప్తు ప్రారంభమైంది. అభివృద్ధి కమిషనర్ అనూగార్గ్‌కు ప్రభుత్వం దర్యాప్తు బాధ్యత అప్పగించిన సంగతి తెలిసిందే. మంగళవారం పూరీ వెళ్లిన ఆమె ప్రత్యక్షసాక్షులు, విధుల్లో ఉన్న సేవాయత్‌లు, పోలీసు అధికారుల వాంగ్మూలాలు రికార్డు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ అన్ని కోణాల్లో పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని తెలిపారు.

విలేకర్లతో మాట్లాడుతున్న అనూగార్గ్. పక్కన పాలనాధికారి అరవిందపాఢి

బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

బెలగడకు చెందిన బసంతీ కుటుంబీకులకు చెక్కు అందజేస్తున్న మంత్రి సురేష్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పూరీ గుండిచా మందిరం వద్ద తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన వారి కుటుంబాలను మంగళవారం రెవెన్యూ, విపత్తు నివారణ శాఖల మంత్రి సురేష్ పూజారి పరామర్శించారు. ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.25 లక్షల ఆర్థిక సాయం చెక్కులు అందజేశారు. ఆదివారం తెల్లవారుజామున ఈ దుర్ఘటనలో బెలగడకు చెందిన బసంతీసాహు, బలిపట్నాకు చెందిన ప్రభాతిదాస్, ప్రేమ్‌కాంత్ మహంతి మృతిచెందిన సంగతి తెలిసిందే.

అపశ్రుతులు పునరావృతం కారాదు

అధికారులు, సేవాయత్‌లతో మోహన్ సమీక్ష

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీ జగన్నాథుని ఘోషయాత్రలో స్వామి రథం ముందుకు సాగలేదు. ఆ తర్వాత గుండిచా మందిరం వద్ద జరిగిన విషాద ఘటనలో ముగ్గురు భక్తులు మృతి చెందారు. మోహన్‌చరణ్‌మాఝి ప్రభుత్వ ప్రతిష్ఠ మసకబారింది. శనివారం తిరుగు (బహుడా) యాత్ర నిర్వహించనున్నారు. ఆదివారం సున్నాభెషా, సోమవారం అధరపొణా, మంగళవారం నీలాద్రి బిజె ఉత్సవాలు జరగనున్నాయి. విఘ్నాలు పునరావృతం కాకుండా ఈ వేడుకలన్నీ జాగ్రత్తగా చేపట్టి అప్రతిష్ఠ పెరగకుండా చూసుకోవాలని ప్రభుత్వం ముందస్తు చర్యలకు శ్రీకారం చుట్టింది.

తొలుత ఉన్నతాధికారులతో

సీఎం మోహన్ మంగళవారం మధ్యాహ్నం పూరీ వచ్చారు. ప్రభుత్వ సర్క్యూట్ అతిథి భవనంలో ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. కార్యక్రమంలో న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్, పూరీ ఎంపీ సంబిత్‌పాత్ర, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మనోజ్ అహుజా, శ్రీక్షేత్ర పాలనాధికారి అరవిందపాఢి, డీజీపీ యోగేష్ బహదూర్ ఖురానియా తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పూరీలో జరగాల్సిన వేడుకలను విజయవంతం చేయాలని, అధికారులు సమన్వయంగా విధులు నిర్వహించాలని, భక్తులకు పూర్తి భద్రత కల్పించాలని ఆదేశించారు.

సమస్యలు వివరించిన సేవాయత్‌లు

సాయంత్రం సీఎం ఛత్రీసా నియోగుల (36 తెగల సేవాయత్‌లు) సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. వారి ఇబ్బందులు విన్నారు. తమకిస్తున్న పారితోషికాలు పెంచాలని, పిల్లల చదువులు, ఉద్యోగాలకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. రథాలపైకి అందరూ వెళ్లరాదన్న ఆంక్షలు సడలించాలన్నారు. తామంతా అంకితభావంతో సేవలు చేస్తున్నామన్నారు. అందుకు గుర్తింపునివ్వాలని కోరారు. సేవాయత్‌ల సమస్యలు విన్న మోహన్ చరణ్ మాఝి మాట్లాడుతూ న్యాయం చేస్తామని, తమ ప్రభుత్వం ఎవరినీ ఉపేక్షించబోదని, అవసరమైన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. బహుడా, సున్నాభెషా, ఇతర వేడుకలు నిర్ణీత వేళల్లో చేయాలని అపశ్రుతులకు తావీయరాదని కోరారు. సీఎం పిలుపు మేరకు మేరకు తామంతా నిష్ఠగా విధులు నిర్వహిస్తామని సేవాయత్ ప్రతినిధులు చెప్పారు.

పూరీలో ఉన్నతాధికారులతో సీఎం మోహన్ సమావేశం. చిత్రంలో మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్

11 ఏళ్ల బాలికపై అత్యాచారం
పోలీసుల అదుపులో నిందితుడు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా గొళంత్రా ఠాణా పరిధిలోని ఓ గ్రామంలో 11 ఏళ్ల బాలికపై అత్యాచారం జరిగింది. సమీప బంధువైన 19 ఏళ్ల యువకుడు ఈ దారుణానికి పాల్పడ్డాడు. శనివారం పాఠశాల వద్ద బాలికను తన వెంట రమ్మని పిలిచిన యువకుడు సమీపంలోని నిర్జన ప్రదేశంలో అత్యాచారం చేశాడని బాధిత కుటుంబ సభ్యులు సోమవారం ఠాణాలో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. బాధిత బాలికకు, నిందితుడికి వైద్య పరీక్షలు చేయించి, నిందితుడ్ని అరెస్టు చేసి మంగళవారం న్యాయస్థానానికి తరలించినట్లు బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. విలేకరులకు చెప్పారు. బాలికను శిశు సంక్షేమ కమిటీ (సీడబ్ల్యూసీ) ఎదుట హాజరుపరిచి, తర్వాత ఆదేశాల మేరకు ఆమె తల్లికి అప్పగించామని ఎస్పీ తెలిపారు.

గుండిచా సన్నిధిలో మహిళల పంచమి వ్రతాలు

అంతర్యామి ఆదుకోవయ్యా..!

గోపాలపూర్, న్యూస్‌టుడే: లక్ష్మీవల్లభ, భక్తవత్సల.. నమోనమామి అన్న ప్రార్థనలతో పూరీలోని గుండిచా ఆలయ ఆవరణ మార్మోగింది. హీరా పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం మహాలక్ష్మి, జగన్నాథులను మహిళలు ఆరాధించారు. కొత్తగా పెళ్లైన జంటలు నోములు నోచారు. ఉదయం నుంచి గుండిచా సన్నిధి భక్తజనంతో కళకళలాడింది. గట్టి బందోబస్తు, వరుసల్లో భక్తులు వెళ్లేందుకు ఏర్పాట్లు చేశారు. సోమవారం రాత్రి 9 నుంచి ఒంటి గంట వరకు జగన్నాథ, బలభద్ర, సుభద్రలకు (ముగ్గురు మూర్తులు) 'బొనాకొలగి' గోప్యసేవలు చేసిన సేవాయత్‌లు 2 గంటలకు పవళింపు సేవ చేపట్టారు. మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు ఆలయం తలుపులు తెరిచి ముగ్గురు మూర్తుల సన్నిధిలో మంగళహారతి, అబకాశ, మైలం, తిలకధారణ తర్వాత పురుషోత్తముని గోపాలవల్లభసేవ జరిగింది. 6.30 గంటల నుంచి దర్శనాలు ప్రారంభమయ్యాయి. గుండిచా ఒబడా (మహాప్రసాదం) మధ్యాహ్నం స్వామికి నైవేద్యమైన తర్వాత ఆనందబజారులో భక్తులంతా ఆరగించారు.

శారదాబలి కిటకిట

సెలవులపై వెళ్లిన ఓఏఎస్, ఓఆర్ఎస్ అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్ నగరపాలక సంస్థ (బీఎంసీ) సహాయ కమిషనర్ రత్నాకర్ సాహుపై దాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అధికారులకు భద్రత కల్పించాలన్న డిమాండుతో మంగళవారం కొన్ని జిల్లాల ఓఏఎస్, ఓఆర్ఎస్ అధికారులు సామూహికంగా సెలవులు పెట్టారు. కటక్, జగత్సింగ్‌పూర్, భద్రక్, గంజాం, రాయగడ, సోన్‌పూర్, బాలేశ్వర్, దేవగఢ్ జిల్లాల అధికారులు సెలవులు పెట్టారని తెలిసింది. భువనేశ్వర్ లోక్‌సేవాభవన్ (సచివాలయం) అధికారులు సీఎం హామీతో ఆందోళన విరమించారు. జిల్లాల్లో ఉన్నవారు పట్టు వీడలేదు.

'వికసిత్ ఒడిశా'కు సహకరించాలి

ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి మంగళవారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో ఐసీఐసీఐ, యాక్సెస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకుల ప్రతినిధులతో సమావేశమయ్యారు. వికసిత్ ఒడిశా ధ్యేయంగా తమ ప్రభుత్వం విస్తృత కార్యక్రమాలు అమలు చేస్తున్న తరుణంలో బ్యాంకులు సహకరించాలని కోరారు. –న్యూస్‌టుడే, భువనేశ్వర్

(c) eenadu

బ్రహ్మపుర అభివృద్ధికి వినతి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర శివారు పంచాయతీల్ని బ్రహ్మపుర పురపాలక సంఘం (బీఈఎంసీ)లో విలీనం ప్రక్రియను వేగవంతం చేయాలని, నగరంలోని దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఒడిశా డెవలప్‌మెంట్ ఫోరం కోరింది. ఆ సంస్థ ప్రతినిధులు, ఇతరులు సోమవారం సాయంత్రం బీఈఎంసీ కమిషనర్ ప్రమేష్ అరవింద్ రాజేషిర్కేను ఆయన కార్యాలయంలో కలిసి వివిధ అంశాలపై ఆయనతో చర్చించి, ఓ వినతిపత్రాన్ని అందజేశారు. రోడ్ల మరమ్మతులు, ట్రాఫిక్ ఇక్కట్లు పరిష్కరించాలి. కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి వి.సోమేశ్వరరావు, ఇతర ప్రతినిధులు సరోజ్ పట్నాయక్, ప్రత్యూష్ పాణిగ్రాహి, మానస్ రంజన్ పాత్ర, కిరణ్ కుమార్ పండా, రమేష్ సాహు తదితరులు ఉన్నారు.

బీఈఎంసీ కమిషనర్ రాజేషిర్కేకు వినతిపత్రం ఇస్తున్న ఒడిశా డెవలప్‌మెంట్ ఫోరం ప్రతినిధులు

ఓఏఎస్ అధికారుల సామూహిక సెలవులు

రాయగడ, న్యూస్‌టుడే: భువనేశ్వర్ నగరపాలక సంస్థ సహాయ కమిషనర్ రత్నాకర్ సాహుపై సోమవారం జరిగిన దాడిని ఓఏఎస్ అధికారుల సంఘం ఖండించింది. మంగళవారం రాయగడ జిల్లా అధికారులు సర్క్యూట్ హౌస్ సమావేశ భవనంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. సంఘ జిల్లా అధ్యక్షుడు, అదనపు కలెక్టర్ నవీన్‌చంద్ర నాయక్ మాట్లాడుతూ ఘటనకు కారకులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. చర్యలు చేపట్టే వరకు జిల్లాలో ఓఏఎస్ అధికారులు సామూహిక సెలవులపై ఉంటారని తీర్మానించారు. తీర్మాన కాపీలను ముఖ్యమంత్రికి పంపించారు. కలెక్టర్ పరుల్ పట్వారీకి అందజేశారు. అదనపు కలెక్టర్ నిహార్ రంజన్ కోహర్, జిల్లా ముఖ్య కార్యనిర్వాహక అధికారి అజ్జయకుమార్ భెమురే హాజరయ్యారు. ● పర్లాఖెముండి: గజపతి జిల్లా పాలనాధికారి కార్యాలయ ఉద్యోగులు డిమాండ్ చేశారు. అదనపు పాలనాధికారి ఫాల్గుణ మాఝి అధ్యక్షతన సబ్ కలెక్టర్ అనూప్ పండా వివిధ శాఖల ఉద్యోగులు సామూహిక సెలవులు పెట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు.

కలెక్టర్ పరుల్ పట్వారీకి తీర్మాన పత్రం ఇస్తున్న ఓఏఎస్ అధికారులు

పాలనాధికారి కార్యాలయం వద్ద అదనపు కలెక్టర్ ఫాల్గుణ మాఝి, సబ్ కలెక్టర్ అనూప్ పండా, ఉద్యోగులు

'ఉద్ఘాటన' నాటిక ప్రదర్శన

బ్రహ్మపురంలోని పురజన కళా సంస్థ 'గంజాం కళా పరిషత్' నెలనెలా సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా సోమవారం రాత్రి డాక్టర్ మిహిర్ కుమార్ ప్రధాని రాసిన 'ఉద్ఘాటన' నాటిక ప్రదర్శించారు. దీనికి అపూర్వ పట్నాయక్ దర్శకత్వం వహించారు. – న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

మొక్కలు నాటి పచ్చదనం పెంచండి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: ప్రకృతి ప్రేమికుడు, రాష్ట్ర జీవ కార్పొరేషన్ మాజీ అధ్యక్షుడు సుభాష్ మహరాణా నాయకత్వంలో మంగళవారం 'వన మహోత్సవం' ప్రారంభమయ్యాయి. స్థానిక గాంధీనగర్‌లోని పదో లైనులో యాభై మొక్కల్ని నాటారు. అతిథులుగా బీఈఎంసీ మేయరు సంఘమిత్ర దొళాయి, బిజద జిల్లా అధ్యక్షుడు రమేష్‌చంద్ర చ్యవపట్నాయక్, బ్రహ్మపుర మాజీ ఎంపీ చంద్రశేఖర్ సాహు, మాజీ ఎమ్మెల్యే బిక్రం కుమార్ పండా తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. ● పర్లాఖెముండి: ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని పాలనాధికారి బిజయకుమార్ దాస్ అన్నారు. మంగళవారం జరిగిన వనమహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా అటవీశాఖ అధికారి కె.నగరాజు, ఎస్పీవీవీ మాధవానంద నాయక్, విశ్రాంత తహసీల్దారు పూర్ణ చంద్ర మహాపాత్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

మొక్కలతో బిజద నాయకులు

పాలనాధికారి దాస్‌కి మొక్క అందజేస్తున్న విద్యార్థిని

వీడని కరిరాజుల బెడద

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా కళ్యాణసింగుపూర్ సమితిని ఏనుగుల బెడద వీడడం లేదు. గత కొద్ది రోజులుగా కలహండి జిల్లా నుంచి కె.సింగుపూర్ వరకు నియమగిరి ప్రాంతాల్లో సంచరిస్తున్నాయి. అసలే అంధకారంలో ఉంటున్న గిరిజనులకు ఇప్పుడు కరిరాజుల భయం పట్టుకుంది. పంటలు పాడు చేస్తున్నాయి. సింగారి పంచాయతీ టికరపడలో పలువురి ఇళ్లు ధ్వంసం చేశాయి. అటవీ శాఖ సిబ్బంది వాటి రాకను గమనిస్తున్నారని రేంజర్ చందనగమాంగ్ తెలిపారు.

టికరపడలో ఏనుగులు ధ్వంసం చేసిన ఇల్లు

కొండచరియలు విరిగిపడి రాకపోకలు బంద్

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: జిల్లాలో గత పది రోజులుగా వర్షం కురుస్తుండడంతో ఖైరపుట్ సమితి కరమగుడ -అంద్రాహల్ మధ్య మంగళవారం కొండచరియలు, చెట్లు విరిగి రహదారిపై పడ్డాయి. దీంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. స్థానికులు అధికారులకు సమాచారం ఇచ్చినా ఎవరూ రాకపోవడంతో వారే చెట్లు, రాళ్లను తొలగించారు. ఇటువంటి ఘటనలు పునరావృతమవుతున్నా యంత్రాంగం స్పందించడం లేదని, ఇక్కట్లు తప్పడం లేదని వాపోయారు.

కొండచరియలు, చెట్లను తొలగిస్తున్న గ్రామ ప్రజలు

భూ సమస్యలు పరిష్కరించాలి

గోగుపాడులో సమావేశమైన ఆదివాసీ సంఘ సభ్యులు

గుణుపురం, న్యూస్‌టుడే: ఆంధ్ర, ఒడిశా సరిహద్దు గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలు పరిష్కరించాలని ఆదివాసీ సంఘర్ష్ మోర్చా అధ్యక్షుడు గమాంగ్ అన్నారు. రెండు రోజుల సమావేశంలో పాల్గొన్నారు. ఒడిశాకు చెందిన గిరిజనులు ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్నారని, కొందరు ఆక్రమించుకుంటున్నారని ఆరోపించారు. న్యాయం చేయాలని కోరారు. శరత్ సబర, కస్తూరి సబర, భారతి సబర, గణేష్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

ప్రధానాచార్యులు సంజుక్తపాడి

కాశీనగర్, న్యూస్‌టుడే: గజపతి జిల్లా కాశీనగర్ పట్టణంలోని శ్రీరామ్ జూనియర్ కళాశాల ప్రధానాచార్యురాలిగా సంజుక్తపాడి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. కళాశాల స్థాపించిన నాటి నుంచి ఒడియా అధ్యాపకురాలుగా ఆమె పని చేస్తున్నారు. కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని సంజుక్త అన్నారు. సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు. అంతకుముందు ప్రధానాచార్యుడు నటకృష్ణ సాహూకార్ పదవీ విరమణ పొందడంతో ఆయనకు వీడ్కోలు సభ ఏర్పాటు చేసి సన్మానించారు.

జగన్నాథాయ.. ఉగ్ర నారసింహాయ నమః

గుండిచా ఆలయంలో నరసింహునిగా జగన్నాథుడు, వరాహ అవతారంలో బలభద్రుడు

రాయగడలో నృసింహ అవతారంలో జగన్నాథుడు

జయపురంలో...

ఖరగ్‌పూర్‌లో పద్మ అలంకరణలో

పర్లాఖెముండిలో...

జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా వైభవంగా జరుగుతున్నాయి. హీరా పంచమి సందర్భంగా రాయగడ, గుణుపురంలో జగన్నాథుని నరసింహునిగా, బలభద్రుడ్ని వరాహ అవతారంలో అలంకరించి పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకుని, ప్రసాదం స్వీకరించారు. – న్యూస్‌టుడే, రాయగడ, గుణుపురం, ఖరగ్‌పూర్, పర్లాఖెముండి, జయపురం

ప్రపంచ క్రీడా పోటీల్లో మన పోలీసుల సత్తా

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలు-2025లో ఒడిశా పోలీసులు సత్తా చాటి పతకాలు సాధించినట్లు ఆ శాఖ 'ఎక్స్' వేదికలో పోస్టు చేసింది. ఈ ఏడాది బర్మింగ్‌హామ్‌లో జరిగిన ఈ పోటీల్లో 800 మీటర్ల పరుగు పందెంలో అశోక్ దండసేన స్వర్ణ పతకం, మహిళల విభాగంలో సుస్మిత తిగ్గా రజత పతకాన్ని దక్కించుకున్నారు. దేశ, రాష్ట్ర ఖ్యాతిని నిలబెట్టిన వీరిద్దరిని అధికారులు ప్రశంసించారు.

అశోక్ దండసేన

సుస్మిత తిగ్గా

చకచకా పొలం పనులు.. జయపురం: జిల్లాల్లో వారం రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో వ్యవసాయ పనులు ప్రారంభమయ్యాయి. రైతులు పొలాలను దున్ని నారు మడులు సిద్ధం చేసుకుంటున్నారు. ఆయా ప్రాంతాల్లో మహిళలు వరి నాట్లు పనులు చేస్తున్నారు.

జాతీయ అథ్లెటిక్స్‌లో బినతికి రజతం

బినతి బెహరా

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: బెంగళూరులో జరిగిన జాతీయ ఓపెన్ అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్ర క్రీడాకారిణి బినతి బెహరా పతకం గెలుచుకుంది. పోటీల్లో మహిళా విభాగంలో నిర్వహించిన వంద మీటర్ల పరుగులో రెండోస్థానం దక్కించుకుని రజత పతకం కైవసం చేసుకున్నట్లు రాష్ట్ర క్రీడాశాఖ 'ఎక్స్'లో వెల్లడించింది. దీంతో ఒడిశా రిలయన్స్ ఫౌండేషన్ అథ్లెటిక్స్ కేంద్రానికి చెందిన ముగ్గురు క్రీడాకారులు పతకాలు కైవసం చేసుకున్నారు.

96 మందికి ఉపకార వేతనాలు

ఉపకార వేతనం అందిస్తున్న అతిథులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిడ్నాపూర్ జిల్లా ఘటాల్ పట్టణ దిలీప్ గుచ్చాయిన్ చారిటబుల్ ట్రస్టు, రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్తంగా 96 మంది విద్యార్థులకు సోమవారం ఉపకార వేతనాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు.

జిల్లా ఫుట్‌బాల్ లీగ్ పోటీలు

నటరాజ్ ఫుట్‌బాల్, యునైటెడ్ స్పోర్టింగ్ క్లబ్ జట్ల క్రీడాకారులు, రిఫరీలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: గంజాం జిల్లా అథ్లెటిక్ సంఘం (జీడీఏఏ) తరఫున గంజాం జిల్లా ఫుట్‌బాల్ లీగ్ పోటీలు-2025 సోమవారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. స్థానిక మహాత్మాగాంధీ క్రీడామైదానంలో ఈ [illegible] రకు నిర్వహిస్తున్న పోటీల్లో జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన బారెక్స్, పతితపావన్, సొడాకా టైగర్స్ (పొలసరా), నటరాజ్, యునైటెడ్ స్పోర్టింగ్, బ్రహ్మపుర పోలీసు, పీఎన్‌పూర్, నైట్ ఎఫ్‌సీ, ఖెముండి (దిగపొహండి), చత్రపురం ఫుట్‌బాల్ క్లబ్ జట్లు తలపడుతున్నట్లు జీడీఏఏ ప్రధాన కార్యదర్శి జె.కామేశ్వరరావు 'న్యూస్‌టుడే'కు చెప్పారు. మంగళవారం జరిగిన మొదటి మ్యాచులో నటరాజ్ ఫుట్‌బాల్ జట్టు 3-2 గోల్ల తేడాతో యునైటెడ్ స్పోర్టింగ్ క్లబ్ జట్టుపై గెలుపొందింది. సాయంత్రం సొడాకా టైగర్స్, బారెక్స్ జట్ల మధ్య జరిగింది. జీడీఏఏ ఫుట్‌బాల్ విభాగం కార్యదర్శి జి.మన్మథ్‌బాబు, రిఫరీలు విన్సెంట్‌దాస్, రమేష్‌బెహరా తదితరులు మ్యాచులు పర్యవేక్షిస్తున్నారు.

గోసురక్షా పేరిట వేధింపులు తగదు

ధర్నాలో మాట్లాడుతున్న బాలచంద్ర, వివిధ పార్టీల నాయకులు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గోసురక్షా పేరిట కొందరు బలవంతంగా వసూలు చేస్తున్నారని, అమాయకులపై వేధింపులకు పాల్పడుతున్నారని నాయకులన్నారు. గంజాం జిల్లా ధారాకోట ఠాణా పరిధిలో ఇద్దరి దళితులపై జరిగిన అమానుష ఘటన నిందనీయమన్నారు. పలు డిమాండ్లతో [illegible] సీసీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ, ఆప్, దళిత మహాసభ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం దక్షిణ మండల ఆర్డీసీ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. నాయకులు సంగ్రాం నాయక్, ప్రకాష్ పాత్ర్, జుధిష్ఠర బెహరా, బాలచంద్ర షడంగి, ఆదిత్య కుమార్ రథ్, పర్యావరణవేత్త ప్రఫుల్ల సామంత్రాయ్ పాల్గొన్నారు. ● పర్లాఖెముండి: ఆదివాసీలకు న్యాయం చేయాలని ఆల్ ఇండియా ఆదివాసీ సంఘం డిమాండ్ చేసింది. ధారకోట ఠాణా పరిధిలో ఆదివాసీలపై జరిగిన ఘటన నిందితులపై చర్యలు తీసుకోవాలంటూ ముఖ్యమంత్రి పేరిట రాసిన వినతి పత్రాన్ని పాలనాధికారికి అందజేశారు. రాష్ట్ర కన్వీనర్ కేదార్ సబర్, సభ్యులు శ్రీను బెహరా, కడుక సబర్, చంద్ర సబర పాల్గొన్నారు.

పోలీసుల తీరు దారుణం: కాంగ్రెస్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పూరీలో భక్తుల దుర్మరణానికి దారి తీసిన పరిస్థితులను నిరసిస్తూ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఆదివారం రాత్రి ముఖ్యమంత్రి నివాసభవనం వద్ద శాంతియుత ధర్నా చేశారు. పోలీసులు లాఠీలు ఝులిపించారని, ఒక అధికారి కాంగ్రెస్ కార్యకర్త కాళ్లు విరగ్గొట్టిన ఘటన భాజపా ప్రభుత్వం నిరంకుశత్వాన్ని సూచిస్తోందని పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్ అన్నారు. పోలీసుల తీరు దారుణంగా ఉందన్నారు. మంగళవారం ఆయన భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ పోలీసులు అమానుషంగా వ్యవహరించారన్నారు. యువజన కాంగ్రెస్ నాయకుడు యాసిర్ నవాజ్ మాట్లాడుతూ భాజపా పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయిందని, నిరంకుశ పాలన సాగుతోందని ఆరోపించారు.

చట్టాలపై అవగాహన శిబిరం

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా న్యాయ అథారిటీ తరఫున మంగళవారం ప్రభుత్వ కళాశాలలో వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. బాలికలు సమస్యలు ఎదుర్కొంటే న్యాయశాఖను ఆశ్రయించాలని, న్యాయం పొందేందుకు చట్టాలను అనుసరించాలని తెలియజేశారు. న్యాయవాది సాయి అంబికా అధ్యక్షతన జరిగిన ఈ శిబిరంలో న్యాయవాదులు ప్రసన్న ప్రసాద్ పట్నాయక్, కిశోర్ పట్నాయక్, సదాశివ్‌సాహు పాల్గొన్నారు.

అలరించిన భక్తి గీతాలాపన

రాయగడ, న్యూస్‌టుడే: పట్టణంలో న్యూకాలనీ రామలింగేశ్వర ఆలయ కల్యాణ మండపంలో అన్నమాచార్య సంకీర్తన మండలి వారు నిర్వహించిన భక్తి గీతాలాపన అలరించింది. జగన్నాథ స్వామి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో పి.కల్యాణి, లాడి జయలక్ష్మి, కొత్తకోట శాంతిప్రియ, గిరీష్ పట్నాయక్, జి.ధర్మారావు, పి.వి.మోహనరావు తదితరులు అన్నమాచార్య కీర్తనలు, భక్తిగీతాలు ఆలపించారు.

9 మంది ఉద్యోగ విరమణ

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ డివిజన్‌లో సోమవారం 39 మంది రైల్వే ఉద్యోగులు ఉద్యోగ విరమణ చేశారు. సౌత్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో డీఆర్ఎం కేఆర్ చౌదరి వారిని సత్కరించారు. బకాయిల చెక్కులు, జ్ఞాపికలు అందజేశారు.

సిటిజన్ కమిటీ సమావేశం

జయపురం, న్యూస్‌టుడే: జయపురం సీనియర్ సిటిజన్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. సభ్యురాలు బినోదిని శాంత పాత్ర్ నేతృత్వంలో సమస్యలపై చర్చించారు. డీహెచ్‌హెచ్‌లో వైద్య నిపుణుల నియామకం, రహదారి మరమ్మతులు, రెండో మార్కెట్ పనులు, రాత్రివేళలో పోస్టాఫీసు తెరవాలని తదితర సమస్యలు ఎమ్మెల్యే తారాప్రసాద్ వాహినీపతి దృష్టికి తీసుకెళ్తామన్నారు.

కేవీని పరిశీలించిన పాలనాధికారి

జయపురం, న్యూస్‌టుడే: కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ 5న కొరాపుట్ జిల్లా పర్యటన నేపథ్యంలో కేంద్రీయ విద్యాలయాన్ని కలెక్టర్ కీర్తివాసన్ మంగళవారం సందర్శించారు. పాఠశాల ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రశంసించారు. సబ్‌కలెక్టర్ సస్యరెడ్డి, బీఈవో సూరజ్ పట్నాయక్ ఉన్నారు.

ఆ నలుగురిని అరెస్టు చేయండి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: తనపై దాడిచేసిన బేబీకోలే, ఆమె అనుచరులు ముగ్గురిని అరెస్టు చేయాలని అమరా వామపంతి కార్యదర్శి అనిల్‌దాస్ డిమాండ్ చేశారు. లేకుంటే ఆందోళన చేపడతామన్నారు. టీఎంసీ పశ్చిమ మిడ్నాపూర్ జిల్లా కమిటీ అధ్యక్షుడు సుజయ్ హజ్రా బేబీకోలేకు మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేశారు. ఈ ఘటన పార్టీ ప్రతిష్ఠ దెబ్బతీస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సామాజిక భవనం ప్రారంభం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని 15వ వార్డులో కొత్తగా నిర్మించిన సామాజిక భవనాన్ని పురపాలక సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రాజ్యసభ మాజీ సభ్యుడు నెక్కంటి భాస్కరరావు ప్రారంభించారు. దీన్ని రూ.12 లక్షలతో నిర్మించినట్లు పురపాలక వర్గాలు తెలిపాయి. పురాధ్యక్షుడు మహేష్ పట్నాయక్, వార్డు కౌన్సిలర్ సంతోష్‌కుమార్ దొళాయి పాల్గొన్నారు.

సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న నెక్కంటి

హామీతో ఆందోళన విరమణ

ఆందోళనకారులతో చర్చిస్తున్న అధికారులు

నవరంగపూర్, న్యూస్‌టుడే: గత 10 రోజులుగా ఆందోళన చేస్తున్న చందహండి వాసులను ఎస్‌డీవో సౌరవ్‌కుమార్ పాత్ర్, సెక్షన్ ఇన్‌ఛార్జి హిమాన్షు శేఖర్, బీడీవో చైను గండ్, తహసీల్దార్ సదాశివ్, ఠాణాధికారి జుగల్‌కిశోర్ షా కలిసి మాట్లాడారు. డిమాండ్లు పరిష్కరిస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఆక్రమణల తొలగింపు నిలిపివేత

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా జోరిగావ్ సమితిలో ఇటీవల పురపాలక అధికారులు ఆక్రమణలు తొలగించారు. దీంతో 30 కుటుంబాలు రోడ్డున పడ్డాయి. మంగళవారం బిజద నేతలు రమేష్‌మాఝి, ప్రదీప్ మాఝి, భాజపా నేత చంద్రభాను నాయక్, బాధితులు పాలనాధికారి శుభంకర్ మహాపాత్ర్‌ను కలిశారు. 35 ఏళ్లకు పైగా ఇక్కడ ఇళ్లు, దుకాణాలు నిర్మించుకుని నివసిస్తున్నామని, వాటిని ధ్వంసం చేసి నీడ లేకుండా చేయడం సరికాదన్నారు. తాత్కాలికంగా ఆక్రమణల తొలగింపు నిలిపి వేస్తామని, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులతో చర్చించి స్థలం లేనివారికి నాలుగు సెంట్లు చొప్పున భూమి అందజేస్తామని నేతలు హామీ ఇచ్చారు.

సమావేశంలో పాల్గొన్న పాలనాధికారి, బిజద నేతలు, బాధితులు

ఉచిత ఆరోగ్య శిబిరం

సాన్ అండ్ నీల్ ఫౌండేషన్ తరఫున ఉచిత ఆరోగ్య పరీక్షలు, చైతన్య శిబిరం జరిగింది. స్థానిక బెజ్జిపురంలోని మా కాలువ మందిరం కల్యాణ మండపంలో మంగళవారం నిర్వహించిన శిబిరంలో రోగులకు కంటి పరీక్షలు చేపట్టారు. దీనితోపాటు మధుమేహం, రక్తపోటు తదితర పరీక్షలు నిర్వహించారు. కంటి పరీక్షలు చేసిన వారిలో పదిమందిని గుర్తించి కేటరాక్ట్ ఆపరేషన్లు చేసేందుకు శంకర కంటి ఆసుపత్రికి తరలించారు.
—న్యూస్‌టుడే, బ్రహ్మపుర బజారు

కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల నియామకం

సిమిలిగుడ, రాయగడ, పర్లాఖెముండి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం సోమవారం రాత్రి రాష్ట్రంలోని 30 జిల్లాల అధ్యక్షులను ఎంపిక చేసింది. కొరాపుట్‌కు శశిభూషణ్ పాత్ర్, రాయగడకు దుర్గాప్రసాద్ పండా, గజపతికి దాశరథి గమాంగ్‌ను నియమించినట్లు పీసీసీ అధ్యక్షుడు భక్తచరణ్ దాస్ ఆదేశాలు జారీ చేశారు. వారికి పార్టీ శ్రేణులు అభినందనలు తెలిపాయి.

దాశరథి గమాంగ్

శశిభూషణ్ పాత్ర్

దుర్గాప్రసాద్ పండా

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

ప్రయాణికులకు సౌకర్యాలు పెంచండి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ ఎమ్మెల్యే హిరణ్మయి ఛటోపాధ్యాయ్ డీఆర్ఎం కె.ఆర్.చౌదరిని కలిసినట్లు డీఆర్ఎం కార్యాలయం మంగళవారం తెలిపింది. ఆయన రైలు ప్రయాణికులకు సౌకర్యాలు పెంచాలని కోరినట్లు పేర్కొంది. కొత్తగా ప్రారంభించిన ప్రాజెక్టులు, రైళ్ల రాకపోకలకు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నదిలో మునిగి ఇద్దరి మృత్యువాత

మల్కానిగిరి, న్యూస్‌టుడే: నదిలో మునిగి ఇద్దరు మృతి చెందిన ఘటన మల్కాన్‌గిరి జిల్లా మత్తిలి ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిలిగుడ కాలనీకి చెందిన లబడెర(38), శుక్రి పటకా(32) సోమవారం పొలం పనికి వెళ్లారు. తిరిగొస్తుండగా నిలిగుడ నది దాటుతుండగా మునిగిపోయారు. ఎంతసేపటికీ రాకపోవడంతో అనుమానంతో నదిలో గాలించగా మృతదేహాలు గుర్తించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు మత్తిలి పోలీసులు తెలిపారు.

భవనం పైనుంచి పడి కార్మికుడి దుర్మరణం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా అస్కా ఠాణా పరిధిలోని చక్కెర పరిశ్రమ ఆవరణలో మంగళవారం మధ్యాహ్నం ఇరవై అడుగుల ఎత్తైన భవనం పైకప్పు రేకుల పనులు చేస్తున్న ఓ కార్మికుడు ప్రమాదవశాత్తూ కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. అస్కాలోని ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడు జాజ్‌పూర్ జిల్లాకు చెందిన సల్మాన్ ఖాన్‌గా తెలిసింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

సామూహిక దాడిలో యువకుడి మృతి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా చత్రపురం ఠాణా పరిధిలో గొబా గ్రామంలోని తరాతరిణి రోడ్డు కూడలి వద్ద మంగళవారం పాతకక్షల నేపథ్యంలో ఒక వర్గానికి చెందిన పది మందికిపైగా యువకులు కత్తులు, కర్రలు, ఇనుము రాడ్‌లతో మరో వర్గానికి చెందిన వారిపై దాడి చేశారు. గాయపడ్డ ఐదుగుర్ని చత్రపురంలోని ఆసుపత్రిలో చేర్పించారు. వీరిలో పరిస్థితి విషమించడంతో తోఫాన్ స్వయిన్(28)ను ఎమ్కేసీజీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. చత్రపురం ఎస్డీపీవో చందన్ ఘడేయి, ఠాణా అధికారి, సిబ్బందితో గ్రామంలో నిందితుల కోసం గాలిస్తున్నారు.

విషం తాగి మహిళ ఆత్మహత్య

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: విషం తాగి మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన మల్కాన్‌గిరి జిల్లా పోడియ సమితిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిలిగుడ పంచాయతీ ధరంపల్లి గ్రామానికి చెందిన కలి మడ్కామి(33) సోమవారం రాత్రి విషం తాగింది. కుటుంబ సభ్యులు ఆమెను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, అక్కడ నుంచి మల్కాన్‌గిరి జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు. ఆమె మతిస్థిమితం బాగోలేకపోవడంతో విషం తాగి ఉంటుందని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో చోదకుడికి గాయాలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహన చోదకుడికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు శ్రీకాకుళం జిల్లా మందస మండలం మూదుర్రు గ్రామానికి చెందిన జి.నేతాజీ తల్లి పార్వతితో ద్విచక్రవాహనంపై మంగళవారం పనిమీద పర్లాఖెముండి పట్టణానికి వచ్చారు. తిరిగి వెళ్తుండగా, పాటికోట-ఏడో మైలు గ్రామాల మధ్య ఎదురుగా వస్తున్న ప్రైవేటు బస్సు ఢీకొట్టాయి. ప్రమాదంలో నేతాజీకి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు జిల్లా ప్రధాన ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పుట్ట గొడుగులు తిన్న ఎనిమిది మందికి అస్వస్థత

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం సమితిలోని సాతులి గ్రామంలో సోమవారం పొలం నుంచి పుట్ట గొడుగులు తెచ్చి వండుకుని తిన్న ఒకే కుటుంబంలోని ఎనిమిది మంది వాంతులు చేసుకుని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వారిని సమీపంలోని ఖండదెవుళి ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. వారి ఆరోగ్యం విషమించడంతో మంగళవారం ఎమ్కేసీజీకి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు తెలిసింది.

పాత కక్షలతో యువకుడి హత్య

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా బెగునియాపడా ఠాణా పరిధిలోని బి.నువాపల్లిలో పాతకక్షల నేపథ్యంలో నిరాకార్ దాస్ (35) అనే యువకుడు హత్యకు గురయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని పరీక్షకు తరలించారు. శాస్త్రీయ బృందంతో ఆధారాలు సేకరించారు. నలుగుర్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ప్రత్యర్థులు దాస్‌పై సామూహికంగా దాడి చేయగా, ఘటనా స్థలంలోనే ఆయన మృతిచెందాడు. మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు హృదయ విదారకంగా విలపిస్తుండడం కలచివేసింది.

తుపాకులు, పిస్తోళ్ల స్వాధీనం

బ్రహ్మపుర నగరం: గొళంత్రా ఠాణా పరిధిలోని టమనా కూడలి వద్ద ఠాణా అధికారి డీఎస్పీ బిబేకానంద స్వయిన్ నాయకత్వంలో పోలీసులు మంగళవారం అక్రమ ఆయుధాలు స్వాధీనం చేసుకుని ఐదుగురిని అరెస్టు చేశారు. 17 ఏళ్ల బాలుడ్ని పట్టుకున్నారు. వారి నుంచి రెండు ఎస్‌బీఎల్‌ఎం తుపాకులు, రెండు పిస్తోళ్లు, నాలుగు తూటాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ శరవణ వివేక్ ఎం. ప్రకటనలో తెలిపారు.

సాస్‌ల తయారీ కేంద్రంపై దాడి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పెద్దబజారు ఠాణా పరిధిలో పిచిపిచియా నగర్‌లోని సాస్‌ల తయారీ కేంద్రంపై సోమవారం పోలీసులు, బీఈఎంసీ ఆహార భద్రతా అధికారులు దాడి చేశారు. అపరిశుభ్ర పరిసరాలు, కల్తీ సాస్‌లు తయారీ చేస్తున్నారని బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. తెలిపారు. ఆరోగ్యానికి హాని చేసే రసాయనాలు, రంగులు వీటి తయారీకి వినియోగిస్తున్నట్లు తెలిసిందన్నారు. కేంద్రం నిర్వాహకుడు సరైన అనుమతులు, ఇతర పత్రాలు చూపించలేకపోయారని ఆయన పేర్కొన్నారు. దీంతో కేంద్రం నిర్వాహకుడు ప్రశాంత కుమార్ పాణిగ్రహిని అరెస్టు చేశామని, పెద్దమొత్తంలో తయారీ సామగ్రి, ముడి సరకు తదితరాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ తెలిపారు.

www.JANAKULA.IN

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

సీతానగరం: సీతానగరం ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బి.శ్రావణి, వి.ప్రియాంక, వి.సమిత్రకు, తనూజకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎ.నరసింహం జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు రూ.10 వేల నగదును అందించారు. హెచ్ఎం ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు ఉన్నారు.

సమ్మె నోటీసు

సీతానగరం: ఈనెల 9న దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొంటామని సీహెచ్ఓ ఎస్.వి.రమణకు ఆశా కార్యకర్తలు నోటీసు అందజేశారు. కనీస వేతనం అమలు చేయాలని, ఒప్పంద జీవోలు విడుదల చేయాలని డిమాండు చేశారు. సీటు మండల కార్యదర్శి వెంకటరమణ, ఆశాలు పద్మ, లక్ష్మి, రమణమ్మ పాల్గొన్నారు.

తిండి పెట్టరు.. తెచ్చుకోక తప్పదు..!

సామాజికాసుపత్రుల్లో రోగులకు అందని పోషకాహారం

ధరలు గిట్టుబాటు కాక ఆసక్తి చూపని గుత్తేదారులు

న్యూస్‌టుడే, పలాస

ప్రభుత్వాసుపత్రుల్లో పేదలకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు రోగులకు పోషకాహారం అందజేయాలి. రోజూ ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి వేళ భోజనం పెట్టాలి. క్షేత్ర స్థాయిలో అలా జరగట్లేదు.

జిల్లాలో శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజనాసుపత్రి, టెక్కలి జిల్లా ఆసుపత్రి, నరసన్నపేట ప్రాంతీయాసుపత్రితో పాటు 13 సామాజిక ఆసుపత్రులు నడుస్తున్నాయి. ఆయా చోట్ల రోగులకు పోషకాహారం అందించేందుకు ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.80 చొప్పున అందిస్తోంది. కొన్ని ఆసుపత్రుల్లో వివిధ కారణాలతో టెండర్ల ప్రక్రియ ఖరారు కాకపోవడంతో పోషకాహారం అందట్లేదు. కొన్ని చోట్ల టెండర్లతో సంబంధం లేకుండా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ(హెచ్‌డీసీ) ద్వారా నిర్వహణ చేసినప్పటికీ బిల్లులు రాక గుత్తేదారులు వెనుకడుగు వేస్తున్నారు. పలాస, హరిపురం, ఇచ్ఛాపురం, ఆమదాలవలస సామాజిక ఆసుపత్రుల్లో ఉన్నవారే ఇళ్ల, హోటళ్ల నుంచి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.

పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో కొనుగోలు చేసిన రొట్టె తింటున్న బాలిక

రూ.80తో ఏం ఇవ్వగలం..?

ఆసుపత్రుల్లో ఉదయం ఇడ్లీ, సాంబార్ లేక చట్నీ, పొంగల్, కిచిడీ, ఉప్మా, 5 స్లైస్ రొట్టెలు, టీ లేదా పాలు, మధ్యాహ్నం 8 పుల్కాలు, అన్నం, కూర, సాంబార్, ఉడకబెట్టిన గుడ్డు, పెరుగు, మజ్జిగ, అరటి పండు, రాత్రి 6 పుల్కాలు, కూర, సాంబార్, ఉడకబెట్టిన గుడ్డు, పెరుగు, మజ్జిగ, అరటి పండు, రాత్రి 6 పుల్కాలు, కూర, సాంబార్, ఉడకబెట్టిన గుడ్డు పెట్టాలి. గర్భిణులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి వేర్వేరుగా మెనూ ప్రకారం ఆహారం అందించాలి. వైద్యులకు కూడా భోజనం సరఫరా చేయాలి. ఐదుకు ప్రభుత్వం రోజుకు రోగులకు రూ.80, వైద్యులకు రూ.100 చొప్పున ఫుడ్ ఛార్జీలు అందిస్తోంది. రూ.80కు ఇవన్నీ ఎక్కడ ఇవ్వగలమని గుత్తేదారులు చేతులెత్తేస్తున్నారు.

● కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్న క్యాంటీన్లను పునరుద్ధరించింది. వాటి ద్వారా రూ.5కే నాణ్యమైన ఆహారం అందిస్తోంది. సామాజిక ఆసుపత్రులు ఉండే ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేస్తే రోగులు, వారి సహాయకులకు ఉపయోగకరంగా ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

ఇబ్బంది లేకుండా చూస్తున్నాం..

జిల్లాలోని కొన్ని ఆసుపత్రుల్లో రోగుల సంఖ్య తక్కువగా ఉండటంతో గుత్తేదారులు ఆహారం సరఫరా చేయడానికి ముందుకు రావట్లేదు. అలాంటి చోట బయట హోటళ్ల నుంచి తెప్పించి ఇస్తున్నాం. ఎక్కడా రోగులకు ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. ప్రభుత్వం నిర్ణయించిన ధరల మేరకు బిల్లులు పెండింగ్‌లో లేకుండా చెల్లింపులు జరుపుతున్నాం. – కల్యాణ్‌బాబు, డీసీహెచ్ఎస్, శ్రీకాకుళం

రోడ్డంతా ఛిద్రం.. అడుగడుగునా గండం..

పార్వతీపురం- కూనేరు రహదారిలో రోజూ వాహనాలు కూరుకుపోతున్నాయి. మంగళవారం చోళపదం- సరుగుడగూడ మధ్యలో రెండు చోట్ల లారీలు బురదలో దిగబడ్డాయి. బుదవారం ఐదేళ్ల క్రితం సోమినాయుడువలస- అర్తాం మధ్య గుంతలో మరో రెండు లారీలకు ఇదే పరిస్థితి ఎదురైంది. ఎన్నెస్ నీల కంఠం ఆధ్వర్యంలో రెండు క్రేన్లతో లారీలను బయటకు తీశారు. – న్యూస్‌టుడే, కొమరాడ

2.50 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: కురుపాం రేంజ్ పరిధిలో ఈ ఏడాది 86 హెక్టార్లలో 2.50 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యమని రేంజ్ అధికారి గంగరాజు తెలిపారు. మండలంలోని పి.ఆమిటి, కారివలస ప్రాంతాల్లో మొక్కల పరిశీలించారు. 4 నర్సరీల్లో టేకు, వెదురు, మేడి, వేగిస, ఎర్రచందనం మొక్కలు పెంచుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే 15 వేల మొక్కలు నాటించామని, 30 వేల మొక్కలు రైతులకు అందజేశామన్నారు. తనిఖీ అధికారి శ్రీను, సిబ్బంది ఉన్నారు.

ఖరీఫ్ గట్టెక్కేదెలా!

ఏఈలు, లస్కర్ల కొరత

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే

ఖరీఫ్ సాగుకు సమయం ఆసన్నమైంది. ఓ వైపు ఆధ్వాన్నంగా కాలువలు, మరో వైపు జలవనరుల శాఖలో సిబ్బంది కొరత. సాగునీటి నిర్వహణ సక్రమంగా జరగడం లేదు. దీంతో ఏటా తోటపల్లి రిజర్వాయరు పరిధిలోని శివారు భూములకు నీరందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

తోటపల్లి ప్రధాన ఎడమ కాలువ దుస్థితి

మూడు మండలాలకు ఒక్కరే..

పాలకొండ జలవనరుల శాఖ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం పరిధిలో పాలకొండ, వీరఘట్టం, శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలాలు ఉన్నాయి. పాలకొండ సెక్షన్-1లో సెక్షన్-2లో పని చేస్తున్న ఏఈలు ఇటీవల బదిలీపై వెళ్లారు. ఆ స్థానాల్లో ఎవరినీ నియమించకపోవడంతో ఖాళీల్లో వీర ఘట్టం ఏఈ అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. బూర్జ మండలానికి ఈయనే దిక్కు. ప్రస్తుతం ఖరీఫ్ ఆరంభం కావడంతో మూడు మండలాలను ఒక్కరే చూడడం సాధ్యం కావడం లేదు.

భారీగా నిధులున్నా..

గత ప్రభుత్వంలో సాగునీటి కాలువల నిర్వహణ పట్టించుకోకపోవడంతో రూపుమారిపోయాయి. కూటమి ప్రభుత్వం కాలువలపై దృష్టిసారించి సాగునీటి కాలువలు మెరుగుపర్చేందుకు భారీగా నిధులు విడుదల చేసింది. పాలకొండ మండలానికి రూ.22 లక్షలు, వీరఘట్టం మండలానికి రూ.1.20 కోట్లు, కుడి కాలువకు రూ.36 లక్షల నిధులు మంజూరయ్యాయి.

పర్యవేక్షణ ఎలా..

తోటపల్లి ప్రాజెక్టు పరిధిలో కుడి, ఎడమ కాలువల పరిధిలో 65 వేల ఎకరాల భూమి ఉంది. నీటి నిర్వహణ పర్యవేక్షణకు 36 మంది లస్కర్లు ప్రస్తుతం ఏడుగురు మాత్రమే ఉన్నారు. కాలువల్లో అడ్డుకట్టలు, నీరు మళ్లింపుపై చర్యలు చేపట్టాల్సి ఉండగా లస్కర్ల కొరతతో ఆ పనులు జరగడం లేదు. దీంతో శివారు ఆయకట్టు భూములకు సాగునీరు అందడం లేదు.

ఉన్నతాధికారులకు నివేదికలు..

సిబ్బంది కొరత వాస్తవమే. సాధారణ బదిలీల్లో భాగంగా ఏఈల స్థాన చలనం జరిగింది. సీజనల్ లస్కర్ల నియామకానికి ఉన్నతాధికారులకు నివేదించాం. – గనిరాజు, డీఈఈ, జలవనరుల శాఖ

వసుధైక కుటుంబం.. వైద్యమే జీవితం

అందరూ వారే..

విజయనగరంలో తొలి తరం వైద్యుడు డా.ఎ.ప్రభాకరరావు గుర్తింపు పొందారు. అప్పట్లో ఎంతో మందికి ఉచిత సేవలు అందించారని పేరుంది. ప్రస్తుతం కొత్తపేటలో నివాసం ఉంటున్నారు. ఆయన పెద్దకుమారుడు మధుకర్ నగరంలోని ప్రభుత్వాసుపత్రిలో రేడియాలజిస్టుగా పనిచేశారు. ఆయన సతీమణి చిత్రరేఖ పలు వైద్యాలయాల్లో విధులు చేస్తున్నారు. రెండో కుమారుడు సూర్య సుధాకరరావు గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు. ఈయన భార్య నర్సింగ్ స్టాఫ్ జెస్సీ. ప్రభాకరరావు కుమార్తె శైలజ ఎండోక్రైనాలజిస్టు. ఈమె భర్త రవికిరణ్ ఆర్థోపెడిక్ నిపుణుడిగా ఉన్నారు. వైద్య సేవలో ఉన్న గుర్తింపు ఏంటో తెలుసుకున్నాను, అందుకే కుటుంబ సభ్యులను ఆ రంగంలోకి తీసుకొచ్చినట్లు ఆ పెద్ద డాక్టర్ చెబుతున్నారు.

వైద్యో నారాయణో హరి అంటారు.. నేడు ఎంతోమంది ప్రాణాలు కాపాడుతున్నారు డాక్టర్లు.. ప్రభుత్వ పరంగానైనా.. ప్రైవేటు విభాగంలోనైనా కొందరు మెరుగైన సేవలు అందిస్తూ గుర్తింపు పొందుతున్నారు.. అలాంటి వారు తమ పిల్లలను సైతం ఈ రంగంలోకి కొలువుదీర్చుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు.. నేడు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.

–న్యూస్‌టుడే, వైద్యవిభాగం, పాచిపెంట

గ్రామీణుల బాధలు చూడలేక..

గురుగుబిల్లి ప్రాంతానికి చెందిన జీవీ.రవిచంద్ర ఆ ప్రాంతంలో ఉన్నత విద్యను అభ్యసించిన వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. కేజీహెచ్, విజయనగరం మహారాజా ఆసుపత్రుల్లో పాటు పలు వైద్యాలయాల్లో సుమారు 35 ఏళ్ల పాటు గైనకాలజీ, చిన్న పిల్లల విభాగాల్లో సేవలందించారు. ఈయన తండ్రి రామ్మూర్తినాయుడు డిప్యూటీ కలెక్టరుగా పనిచేశారు. తల్లి అమ్మడు గృహిణి. అప్పట్లో గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం అందక రోగులు పడుతున్న ఇబ్బందులు గమనించి రామ్మూర్తినాయుడు తన పిల్లలను వైద్యులుగా తయారు చేయాలనుకున్నారు. దీంతో రవిచంద్రతో పాటు ఆయన సోదరుడు చంద్రశేఖర్, చెల్లెలు రాజేశ్వరి, కుమారుడు శ్రీరామ్, కోడలు సాత్విక, కుమార్తె సాయి గౌరి సింధూజ, అల్లుడు రోహన్ వివిధ చోట్ల పనిచేస్తున్నారు. రవిచంద్ర తన సొంత ప్రాంతంలో సేవలందించాలనే సంకల్పంతో చేస్తున్నారని సోదరి తెలిపారు.

తండ్రి స్ఫూర్తితో..

పశువైద్యశాఖలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు పాచిపెంట మండలం కొత్తవలస గ్రామానికి చెందిన గంటా రామేశ్వరరావు. తమ చిన్నప్పటి రోజుల్లో స్థానికంగా ఎవరూ వైద్యులు లేరని, చదువుకున్న వారు కూడా తక్కువేనని, అందుకే తాను వివిధ స్థాయిల్లో ఈ వృత్తిని ఎంచుకున్నట్లు చెబుతున్నారాయన. కుమార్తెలు ఉపమ, అపూర్వను సైతం ఇదే రంగంలోకి తీసుకొచ్చేందుకు పరితపించారు. రోజూ ద్విచక్రవాహనంపై 15 కిలోమీటర్లు పయనించి, వారిని సాలూరుకు తీసుకెళ్లి చదివించేవాడినని, ప్రస్తుతం ఇద్దరూ వైద్యులుగా స్థిరపడ్డారని పేర్కొంటున్నారు.

మంచి పేరు కోసం..

తమ పెద్దల స్ఫూర్తితో ఈ రంగంలోకి వచ్చామని, వారి అడుగు జాడల్లో నడుస్తూ మరికొంతమందిని తీర్చిదిద్దుతున్నామని చెబుతున్నారు నగరానికి చెందిన డా.కేవీ.మురళీ మోహన్. ఈయన ఎముకల వైద్య నిపుణుడు. ఆయన భార్య అరుణ లండన్‌లో వైద్య సేవలు అందిస్తున్నారు. తల్లిదండ్రుల మార్గంలోనే పయనిస్తూ కుమారుడు అరుణ్, కుమార్తె మేఘన కూడా పట్టాలు అందుకున్నారు. తమ వంశంలో మరో 10 మంది వరకు వైద్యులున్నారని మురళీ మోహన్ వెల్లడించారు.

www.JANAKULA.IN

దొరకని కార్మికుడి ఆచూకీ.. బంధువుల ఆందోళన

పటాన్‌చెరు అర్బన్, న్యూస్‌టుడే: తెలంగాణలోని సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో సోమవారం జరిగిన పేలుడు ఘటనలో ఒడిశాకు చెందిన సిద్ధార్థ గౌడ్(18) అనే కార్మికుడి ఆచూకీ లభ్యం కావడం లేదని అతని బంధువులు ఆందోళన చెందుతున్నారు. అతని ఫొటో చూపిస్తూ క్షతగాత్రులు చికిత్స పొందుతున్న పటాన్‌చెరులోని ధ్రువ ఆసుపత్రి వద్ద గాలిస్తున్నారు. చికిత్స పొందుతున్న వారిలోనూ యువకుడి పేరు లేకపోవడంతో ఆందోళన చెందుతున్నారు.

అంగన్‌వాడీల బలోపేతంపై దృష్టి

పర్లాఖెముండి గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు అందరూ సహకరించాలని కలెక్టరు ఎ.శ్యామ్ ప్రసాదు అన్నారు.

చూస్తే.. గుండె చెరువే!

ఆక్రమణలతో చిన్నబోతున్న జలనిధులు

నీళ్లతో కళకళలాడాల్సిన చెరువులను కనిపించకుండా కప్పేస్తున్నారు. ఎకరాలకు ఎకరాలు ఆక్రమిస్తున్నారు. సాగుకు జలవనరులు లేకుండా పైరుకు దాహం మిగుల్చుతున్నారు. అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా సర్వేలు.. పరిశీలనకే పరిమితమవుతున్నారు తప్ప.. చర్యలు చేపట్టడం లేదని రైతులు వాపోతున్నారు. జిల్లాలో పలుచోట్ల పరిస్థితిపై 'న్యూస్‌టుడే' పరిశీలన కథనమిది.

న్యూస్‌టుడే పరిశీలన

రూపురేఖలు మాయం

కురుపాం గ్రామీణం: కురుపాంలోని రావాడ కూడలి సమీపంలో సుమారు 21.69 ఎకరాల విస్తీర్ణంలో ఉండాల్సిన లంకెల చెరువు ప్రస్తుతం 17 ఎకరాలకు చేరింది. ఈ పరిధిలో 80 ఎకరాల ఆయకట్టు ఉన్నా సాగు నీరు చేరడం లేదు. ఫిర్యాదులు చేస్తే అధికారులు సర్వేలకే పరిమితమయ్యారు. ఈ ప్రాంతంలో 7.59 ఎకరాల్లో ఉన్న ఎర్రచెరువు సైతం ఆక్రమణకు గురవుతోంది. పరిశీలించి చర్యలు చేపడతామని తహసీల్దారు జయ తెలిపారు.

చెరువా.. పొలమా..

బలిజిపేట: మండలంలోని తుమరాడ సమీపంలో ఉన్న రాజు చెరువు విస్తీర్ణం 25 ఎకరాలు. మొత్తం 170 మంది రైతులు 130 ఎకరాలు సాగు చేస్తున్నారు. ఇక్కడ 10 ఎకరాల మేర ఆక్రమించారు. దీంతో పూర్తిస్థాయిలో నీరు అందడం లేదని రైతులు చెబుతున్నారు. విషయం బలిజిపేట ఇన్‌ఛార్జి తహసీల్దారు బాలమురళీకృష్ణ వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి ఆక్రమణలు తొలగిస్తామన్నారు.

20 ఎకరాల్లో పరులపాలు

పాలకొండ: ఎన్కే రాజపురంలో కూర్మనాథ సాగరం 100 ఎకరాలకు పైగా విస్తరించి ఉంది. 250 ఎకరాల వరకు ఆయకట్టుకు నీరు అందించాలి. నిర్వహణ లేక ఆక్రమణకు గురి కావడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. సుమారు 20 ఎకరాలు ఆక్రమించి రికార్డులు తారుమారు చేసినట్లు ఆరోపణలున్నాయి.

సర్వేకు ప్రతిపాదనలు

జియ్యమ్మవలస: మండలంలోని పరజపాడు సమీపంలోని జగన్నాథ సాగరం విస్తీర్ణం సుమారు 100 ఎకరాల పైనే. ప్రస్తుతం 15-20 ఎకరాలను ఆక్రమించారని రైతుల మాట. ఈ చెరువు నీటిని పరజపాడు, లక్ష్మీపురం, గదబవలస తదితర గ్రామాల్లోని 280 ఎకరాలకు మళ్లిస్తారు. చెరువు పూర్తి విస్తీర్ణంపై సర్వే చేయాలని రైతులు కోరుతున్నారు. నాలుగు నెలల క్రితమే సర్వేకోసం రెవెన్యూ శాఖకు ప్రతిపాదన పంపించామని వట్టిగెడ్డ ఎడమ కాలువ ఏఈ వినయ్‌కుమార్ తెలిపారు.

లాభాల బంతి

– జలుమూరు, న్యూస్‌టుడే

కాలంతో పని లేకుండా అన్ని సమయాల్లో పండించేందుకు అనువైన పంట బంతి. వ్రతాలు, శుభకార్యాల సమయంలో ముందుగా గుర్తుకొచ్చేది ఈ పూలే. అలాంటి బంతి పంట వేసి లాభాలు గడిస్తున్నారు జలుమూరు మండలం తలతరియా గ్రామానికి చెందిన రైతు రెల్ల సూర్యనారాయణ. స్వాములు మాలాధారణ సమయంలో డిమాండు ఎక్కువగా ఉంటుందని, ప్రస్తుతం ఖరీఫ్‌లో వేసే వరి పంటతో పోల్చితే రెండింతలు ఆదాయం ఇస్తుందని తెలిపారు. తన వ్యవసాయ క్షేత్రంలో 1.50 ఎకరాల్లో పదేళ్లుగా పండిస్తున్నాడు. మొక్క నాటిన రెండు నెలలకు పంట ప్రారంభమై మరో రెండు నెలల చేతికి అందుతుంది. అది పూర్తయిన వెంటనే రెండో పంటకు సిద్ధం చేస్తాను. విత్తనాలు, కలుపు నివారణ చర్యలు, పంట చేతికి అందేవరకు సుమారు రూ.20 వేల వరకు ఖర్చవుతుంది. ప్రస్తుతం పొలం వద్ద కిలో రూ.100 పలుకుతుంది. వారానికి 120 కిలోల వరకు పువ్వులు దిగుబడి వస్తుంది. వారానికి రూ.12 వేల ఆదాయం వస్తుంది. ఇలా ఎనిమిది వారాలపాటు పంట విక్రయించగా రూ.96 వేల ఆదాయం వస్తుందని, పెట్టుబడి మినహాయిస్తే రూ.76 వేల ఆదాయం వస్తుందని వివరించారు.

తలతరియా వద్ద బంతి పువ్వులతో ఉన్న పంట

సస్యరక్షణ చర్యలు ఇలా..

వర్షాలు ఎక్కువగా పడితే వేరు కుళ్లు తెగులు వస్తుంది. నివారణకు పొలంలో నీరు నిల్వలేకుండా చేయాలి, బ్లైటాక్స్ ద్రావణం ఒక లీటరు నీటికి 3 గ్రాములు కలిపి వేరు తడిసేలా పిచికారీ చేయాలి. తేమ ఎక్కువగా ఉన్నా.. వర్షం పడుతున్న ఫంగస్ వ్యాపిస్తుంది. హిమాఎక్ట్ బెంజోయిన్ ద్రావణాన్ని ఒక లీటరు నీటికి 0.5 మి.లీ కలిపి పిచికారీ చేయాలి. మొక్క నాటే సమయంలో సేంద్రియ ఎరువులు ఎక్కువగా వాడాలి. యూరియా, పొటాష్, కాంప్లెక్స్ ఎరువు తగు మోతాదులో వేసుకోవాలని ఉద్యానశాఖ అధికారి మంగమ్మ తెలిపారు.

అనుభవమే కలిసొస్తుంది

గత పదేళ్లుగా పండిస్తున్నాను. మెట్ట ప్రాంతం కావడంతో అనుకూలంగా ఉంటుంది. వర్షాలు ఎక్కువగా పడితే నష్టపోతాం. వాతావరణం అనుకూలిస్తే రోజు పంట చేతికి అందుతుంది. అంతరపంటగా కూరగాయలు, ఆకు కూరలు వేస్తాం. అవి ఇంటి అవసరాలకు సరిపోతున్నాయి.

-రెల్ల సూర్యనారాయణ, రైతు, తలతరియా గ్రామం

రైతేరాజు

సరుబుజ్జిలి,న్యూస్‌టుడే: విత్తనాలను ఎంపికతోపాటు కలుపు నివారణ చర్యలతో పురుగు, తెగుళ్ల నాశనం చేయవచ్చని ఆమదాలవలస వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్. బి.స్వాతి అన్నారు. రైతులు చరవాణిలో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

కలుపు నివారణతో అధిక దిగుబడులు

? ప్రశ్న: నేరుగా విత్తే వరిలో దశల వారీగా ఎలాంటి కలుపు మందులు వాడొచ్చు. -కె.గోవిందరావు, సేపేనపేట

☛ సమాధానం: పొలంలో విత్తనం వేసిన 2-3 రోజుల్లోపు ప్రెటిలక్లోర్ మందును 400మి.లీ చొప్పున పిచికారీ చేయాలి. విత్తిన 20 రోజులకు గడ్డి, తుంగ జాతి కలుపు నివారణకు నామినిగోల్డ్ మందును ఎకరాకు 100మి.లీ చొప్పున పిచికారీ చేయాలి. 25-30 రోజుల్లో వెడల్పాటి ఆకుల కలుపు నివారణకు 2, 4-డి సోడియం సాల్ట్‌ను ఎకరాకు 400 గ్రాములు పిచికారీ చేసుకుంటే కలుపును అదుపు చేసి మంచి దిగుబడి సాధించొచ్చు.

? : గోగు పంట వేసి 45 రోజులు అవుతుంది. మొక్కలపై తెల్లటి పిండి నల్లి కనిపిస్తోంది. నివారణకు చర్యలు తెలపండి. -ఎస్.రమణమూర్తి, అక్కురాడ

☛ : పిండినల్లి ఆశిస్తే చిగురులు ముడతపడి పంట నష్టం కలుగుతుంది. పురుగులు స్రవించే తేనె వల్ల నల్లచీమలు ఎక్కువగా చేరి నష్ట పరుస్తాయి. నివారణకు వేపనూనె 5 మి.లీ లేదా ప్రొఫెనోపాస్ 2మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

? : ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఎలాంటి కూరగాయల పంటలు వేసుకోవచ్చు. -ఎస్.రాము.లింగాలవలస

☛ : వంగ, మిరప వంటి కూరగాయ పంటలు వేసుకోవచ్చు. జులై మొదటి వారంలో క్యాబేజీ, కాలీ ఫ్లవర్ లాంటి పంటల నారు సిద్ధం చేసుకుని ఆగస్టు, సెప్టెంబరు మాసంలో నాటుకోవచ్చు.

పచ్చిరొట్టతో పంటలకు మేలు

జలుమూరు, న్యూస్‌టుడే : రైతులు ఖరీఫ్‌లో ప్రధాన పంటలు వేసే ముందు పచ్చిరొట్ట (కట్టెజనుము, పిల్లిపెసర, జీలుగ) వంటి పంట వేయడంతో ఎంతో మేలు చేకూరుతుందని వ్యవసాయాధికారి కె.రవికుమార్ తెలిపారు. జూన్ మొదటి వారంలో విత్తనాలు వేసుకుంటే మొక్క పెరిగిన తరువాత భూమిలో కలియదున్నాలి. దాంతో భూమికి సేంద్రియ పదార్థం అందడం వల్ల సూక్ష్మజీవుల సాంద్రత పెరగడంతోపాటు మొక్కకు అవసరమైన పోషకాలు అందుబాటులోకి వస్తాయి. ఎరువుల వినియోగం చాలా వరకు తగ్గుతుంది. గాలిలోని నత్రజని నేలలో స్థిరీకరించబడుతుంది. తేమశాతం ఎక్కువగా కలిగి ఉంటుంది. గాలిగదులు ఏర్పడి మొక్కకు అవసరమైన పోషకాలు సకాలంలో అందుతాయి. పంట దిగుబడులు పెంచేందుకు ఎంతగానో దోహద పడుతుందని వ్యవసాయాధికారి తెలిపారు.



చల్లవానిపేట వద్ద ఏపుగా పెరిగిన పచ్చిరొట్ట

అ ఆ.. అందరికీ చేరువయ్యేలా..!

న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా గతంలో తెదేపా ప్రభుత్వం వయోజన విద్యను స్ఫూర్తిదాయకంగా అమలు చేసింది. దాని ఫలితంగా నేడు ఎంతో మంది నిరక్షరాస్యులైన మహిళలు సంతకం చేయగలుగుతున్నారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం ఆచరణలోకి తెచ్చిన 'సాక్షరతా భారత్‌'ను సద్వినియోగం చేసుకుంటూ గ్రామీణ ప్రాంతాల్లో చదువుకు దూరమైన వయోజనులు అక్షరాలు నేర్చుకుంటున్నారు.

గార మండలం రామచంద్రాపురంలో పుస్తకాలు చదువుతున్న మహిళలు

● జిల్లాలో తొలి విడత ఉల్లాస్ కార్యక్రమాన్ని గతేడాది నవంబరు 16న ప్రారంభించారు. డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా మార్చడమే ధ్యేయంగా కార్యక్రమం కొనసాగించారు. ఈ ఏడాది మార్చి వరకు సుమారు 200 గంటల పాటు విద్యాబోధన చేశారు. 1,099 వాలంటీర్లు 38,912 మంది బాధ్యతలు తీసుకుని.. 27,580 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దారు.

● ఉల్లాస్ స్ఫూర్తితో 'అక్షర ఆంధ్ర' అమలుకు సన్నాహాలు

● గత వైకాపా ప్రభుత్వం వయోజన విద్యను పూర్తిగా విస్మరించింది. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తక్షణమే వయోజనులైన మహిళలు చదువుకోవాలనే ఆలోచనతో ఉల్లాస్ కార్యక్రమాన్ని అమలు చేసింది. తొలి విడత విజయవంతం కావడంతో దాన్ని విస్తృతం చేయాలని ప్రభుత్వం ఆలోచించింది. అందులో భాగంగా అక్షర ఆంధ్ర(అ, ఆ) పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది.

పురుషులకూ బోధన

అక్షర ఆంధ్రలో జిల్లావ్యాప్తంగా 33,087 మందిని అక్షరాస్యులుగా మార్చాలని సంకల్పించారు. ఆ మేరకు 15 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్కులైన నిరక్షరాస్యులను గుర్తించనున్నారు. లింగ భేదం లేకుండా మహిళలు, పురుషులను గుర్తించి వారికి విద్యాబోధన చేయనున్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధి హామీ పథకం వేతనదారుల్లోని నిరక్షరాస్యులు, మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాల్లోని ఆయాలు, నైట్ వాచ్‌మ్యాన్‌లు, భద్రతా సిబ్బందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దనున్నారు.

సచివాలయాల ద్వారా అమలు..

వయోజనుల్లో నిరక్షరాస్యులను గుర్తించే ప్రక్రియ ప్రస్తుతం జిల్లాలో మొదలైంది. వయోజన విద్యాశాఖలో ఉద్యోగులు పరిమిత సంఖ్యలో ఉండటంతో గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న విద్య, సంక్షేమ కార్యదర్శులను 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం అమలు చేయనున్నారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని తిరిగి మొదలు పెట్టేందుకు ప్రభుత్వం నుంచి సూచనలు రావాల్సి ఉంది. – ముద్దాడ వెంకటరమణ, జిల్లా సమన్వయకర్త, వయోజన విద్య

రాష్ట్రపతిని కలిసిన గీతాప్రెస్ ప్రతినిధులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో గీతాప్రెస్‌కు చెందిన ప్రతినిధి బృందం సోమవారం రాత్రి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసింది. ఆమెకు మూడు పుస్తకాలు అందజేసింది. పర్యావరణానికి సంబంధించిన ఒడియా పుస్తకం 'కళ్యాణ్'ను గీతాప్రెస్ మేనేజర్ లాల్‌మణి త్రిపాఠి రాష్ట్రపతికి ఇచ్చారు. గీతాసార్థక్ సంజీవని, భక్త చరితామృత గ్రంథాలనూ ఆమెకు అందజేశారు.

యువతిని చాకుతో పొడిచి చంపిన యువకుడు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక బి.ఎన్.పూర్ ఠాణా పరిధిలో కొత్తబస్టాండు రోడ్డులోని ఓ లాడ్జి గదిలో మంగళవారం ప్రియా కుమారి మహరణా (24) అనే యువతిని అభయ కుమార్ మహరణా (24) అనే యువకుడు చాకుతో పొడిచి చంపాడు. నిందితుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దక్షిణ మండల ఐజీ నితీ శేఖర్, బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం.లు రాత్రి ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

వేలాది మందికి అన్న ప్రసాదాలు

పవిత్ర హీరాపంచమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం గోపాల్‌పూర్‌లోని గుండిచా మందిరం ఆవరణలో ఆలయ పాలకవర్గం వేలాది మందికి మహాలక్ష్మి అన్న ప్రసాదాలు ఉచితంగా పంపిణీ చేసింది. –న్యూస్‌టుడే, గోపాలపూర్

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80085 97609

(c) eenadu

కలం పట్టు.. గళం వినిపించు

మీ గ్రామం/పట్టణం/ నగరంలో తాగునీరు, పారిశుద్ధ్యం, మురుగునీటి పారుదల, రహదారుల సమస్యలు ఉన్నాయా? పశువుల ఆసుపత్రుల లోపాలు, నిధుల దుర్వినియోగం, ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయా? మీ ప్రాంతాల విశేషాలు, ప్రత్యేకతలు, ఇతరులకు స్ఫూర్తినిచ్చే అంశాలు, ప్రతిభాపాటవాలు... ఇలాగే ఆసక్తిని, అబ్బుర పరిచే దృశ్యాలతో కూడిన వివరాలను క్లుప్తంగా మాకు పంపండి. వాటిని మీ పేరుతోనే 'ఈనాడు' 'పౌరపాత్రికేయం' ద్వారా ప్రచురిస్తాం. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తాం. ఇంకెందుకు ఆలస్యం.. ఈ కింది నంబరుకు వాట్సప్ చేయండి. సమాజాభివృద్ధికి దోహదపడండి.

వాట్సప్ నంబరు : 96528 85839

(దీనికి వాట్సాప్ మాత్రమే చేయాలి. ఫోన్ కాల్స్ స్వీకరించబడవు)

గమనిక : మీ పేరు, ఊరు, మండలం, జిల్లా, చరవాణి నంబరు తప్పక పేర్కొనాలి. సామాజిక మాధ్యమాల్లోని అంశాలు/ ఫొటోలను పంపకూడదు. స్వయంగా మీ కంటితో చూసిన అంశాలు, మీరు తీసిన చిత్రాలనే పంపాలి. మా ప్రమాణాల మేరకు పారదర్శకంగా ఉన్నవాటిని ప్రచురిస్తాం.

పొగాకు కొనుగోళ్లలో ప్రమాణాలు పాటించాలి

పొగాకు బేళ్లు పరిశీలిస్తున్న కమిషనర్ ఢిల్లీరావు

యడ్లపాడు: మండలంలోని సుగంధ ద్రవ్యాల పార్కులో ఏర్పాటు చేసిన బర్లీ పొగాకు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ కమిషనర్, డైరెక్టర్ ఎస్.ఢిల్లీరావు మంగళవారం సందర్శించారు. పొగాకు కొనుగోళ్ల ప్రక్రియను పరిశీలించి.. నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. తేమ 21 శాతం కంటే తక్కువగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఏపీ మార్క్‌ఫెడ్ అధికారులతో మాట్లాడి కొనుగోళ్ల వివరాలు, నియోజకవర్గ పరిధిలోని ఏయే మండలాల్లో ఎంత శాతం కొనుగోలు చేసింది తెలుసుకున్నారు. అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ బి.మురళీకిశోర్, నరసరావుపేట ఏడీఏ కె.వి.శ్రీనివాసరావు, ఏవో హరిప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

అరకొర సిబ్బంది.. బోధనకు ఇబ్బంది

ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఇదీ పరిస్థితి

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, వినుకొండ

వినుకొండ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. ఈ ప్రభావం విద్యార్థుల ప్రవేశాలపై పడుతోంది. సరిపడా బోధన సిబ్బంది లేరని తమ పిల్లలను చేర్పించడానికి తల్లిదండ్రులు వెనకడుగు వేస్తున్నారు. జిల్లాలో ఇలాంటివి అయిదు పాఠశాలలుండగా.. నరసరావుపేట మినహా మిగిలిన చోట్ల సరిపడా ఉపాధ్యాయులు లేరు. వినుకొండ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఆరు నుంచి పది వరకు 700 మంది విద్యార్థులున్నారు. ప్రధానోపాధ్యాయుని సహా 25 మంది బోధన సిబ్బంది ఉండాలి కానీ ఐదుగురే ఉన్నారు. తెలుగు, హిందీ, జీవ, సాంఘికశాస్త్ర సబ్జెక్టుల ఉపాధ్యాయులు లేరు. ఈ కారణంగా మూడు సెక్షన్లను కుదించి రెండు చేశారు. ఇటీవల బదిలీల్లో అయిదుగురిని నియమించారు.. అయినా సరిపోరు. పిడుగురాళ్ల మండలం పిల్లుట్ల ఉన్నత పాఠశాలలో ఇద్దరే ఉపాధ్యాయులున్నారు. విజయపురిసౌత్‌లో ఓ పూర్వ విద్యార్థి ఆర్థిక సాయంతో వాలంటీర్లకు జీతాలు ఇచ్చి నడిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో గత శనివారం వినుకొండ పాఠశాల వద్దకు విద్యార్థుల తల్లిదండ్రులు వచ్చి ఆందోళన చేశారు.

పాఠశాల	విద్యార్థులు	ఉపాధ్యాయులు
వినుకొండ	700	5
గురజాల	323	6
విజయపురి సౌత్	417	4
పిల్లుట్ల	200	2

'బదిలీలపై వెళ్లిన కొందరిని వెనక్కి తీసుకొచ్చేలా చూస్తాం. ఉపాధ్యాయుల కొరత లేకుండా సర్దుబాటు చేస్తాం. డీఎస్సీ నియామకాలతోనే ఖాళీలు భర్తీ అవుతాయి' అని గుంటూరు పాఠశాల విద్య ఆర్జేడీ లింగేశ్వరరెడ్డి తెలిపారు.

పరిధికి మించి వైద్యం.. ప్రాణాలతో చెలగాటం

జూన్ 17న జ్వరంతో బాధ పడుతున్న తొమ్మిదేళ్ల బాలిక యడ్లపాడులోని ఓ మెడికల్ దుకాణం నిర్వాహకుడు సెలైన్ పెట్టి, ఇంజక్షన్ చేసి పంపించాడు. ఇంటికెళ్లిన కొన్ని నిమిషాల్లోనే బాలిక అస్వస్థతకు గురై గుంటూరు సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది.

జూన్ 30న నరసరావుపేట పెదచెరువు వీధికి చెందిన అయిదేళ్ల బాలికకు జ్వరం రావడంతో తల్లిదండ్రులు సమీపంలోని ఆర్‌ఎంపీ వద్దకు తీసుకెళ్లారు. అతను సెలైన్ పెట్టి, ఇంజక్షన్ చేసిన కొన్ని నిమిషాల్లోనే చిన్నారి చనిపోయింది.

గతేడాది పెదకూరపాడు మండలంలో ఓ మహిళ ఆర్‌ఎంపీ వద్ద చికిత్స పొందింది. అతను ఇచ్చిన శాంపిల్ మాత్రలు వికటించడంతో ముఖం వాచిపోయింది. గుంటూరులోని ప్రైవేటు ఆసుపత్రిలో చూపించుకుని రూ.50 వేలు ఖర్చు చేసి కోలుకుంది.

ఈనాడు డిజిటల్, నరసరావుపేట, న్యూస్‌టుడే, పెదకూరపాడు

జిల్లాలో కొందరు ఆర్‌ఎంపీల తీరు రోగుల ప్రాణాల మీదకు తెస్తోంది. ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని నిబంధనలు ఉన్నా.. ఎక్కడా అమలు కావడంలేదు. ప్రమాదకర వ్యాధులు, అత్యవసర కేసులకూ వైద్యం చేయడం.. అది వికటించి రోగులు మృతి చెందుతున్న ఘటనలు తరచూ వెలుగు చూస్తుండటం ఆందోళన కలిగించే విషయం. ప్రస్తుతం తీవ్ర జ్వరాలు, డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధుల సీజన్ కావడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

నిబంధనలు పాటించని కొందరు ఆర్‌ఎంపీలు

జిల్లాలో కొందరు ఆర్‌ఎంపీలు, ఔషధ దుకాణదారులు నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలందిస్తున్నారు. కొందరు నాలుగైదు పడకలు ఏర్పాటు చేసి చికిత్సలు చేస్తుండగా.. మరికొందరు ఏకంగా ప్రసవాలు, గర్భస్రావాలు చేస్తున్నారు. ఆడ శిశువైతే వద్దనుకునే కుటుంబాలవారికి సహకరిస్తూ సంబంధిత ఆసుపత్రులకు రెఫర్ చేస్తూ ఇటు బాధితుల నుంచి, అటు వైద్యశాలల నిర్వాహకుల నుంచి కమీషన్లు తీసుకుంటున్నారు. కొందరు గర్భిణులను ప్రసవాల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రులకు పంపిస్తున్నారు.

కానరాని తనిఖీలు.. నిబంధనల ప్రకారం వైద్య ఆరోగ్య శాఖాధికారులు ప్రతి మూడు నెలలకొకసారి ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీలు చేస్తూ క్లినిక్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం ప్రకారం కొనసాగుతున్నాయా లేదా అని నిర్ధారించాలి. ఆర్‌ఎంపీ, పీఎంపీలు అందిస్తున్న వైద్యసేవలపై ప్రత్యేక నిఘా ఉంచాలి. పరిధికి మించి వైద్యం చేస్తున్న వారిపై నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టాల్సి ఉంటుంది. అయితే వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎవరైనా ఫిర్యాదు చేస్తేనే తనిఖీలు చేస్తూ మమ అనిపిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు.. 'తనిఖీలు చేపట్టి నిబంధనలు ఉల్లంఘించే ఆర్‌ఎంపీలు, పీఎంపీలపై చర్యలు తీసుకుంటాం. వారు రోగులకు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి' అని డీఎంహెచ్‌వో రవి తెలిపారు.

మెప్మాలో డిజిటల్ సేవలు

వినుకొండ: మహిళల సాధికారతను పెంపొందించేందుకు పని చేస్తున్న మెప్మా రిసోర్స్ పర్సన్ల(ఆర్‌పీ)కు సాంకేతికత చేరువ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లాలోని ఎనిమిది పురపాలక సంఘాల్లో 325 మందికి ట్యాబ్‌లు పంపిణీ చేశారు. జులై ఒకటి నుంచి పూర్తిగా యాప్ ద్వారా అన్ని రకాల సేవలు అందించనున్నారు. బుక్ కీపింగ్, నైపుణ్య శిక్షణ, ప్రభుత్వ పథకాలపై అవగాహన వంటి సేవలను మరింత సమర్థంగా నిర్వహించనున్నారు. ఇక నుంచి పుస్తకాల మోత, పేపర్లలో రాయడం కాకుండా స్వయం సహాయ సంఘాల్లో నిర్వహించే అన్ని లావాదేవీలు నూతనంగా అందుబాటులోకి తెచ్చిన మహిళా ఆకాశం యాప్‌లో నమోదు చేయడం ద్వారా క్షేత్రస్థాయిలోని టౌన్ లెవల్ ఆర్పీ నుంచి జిల్లా మెప్మా అధికారి వరకు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్లో చూసేందుకు వీలవుతుంది. పారదర్శకత పెరగడంతో పాటు అక్రమాలకు చోటు లేకుండా చర్యలు తీసుకునేందుకు సులువుగా ఉంటుందని, తద్వారా సేవలు మెరుగుపడనున్నాయని మెప్మా అధికారి ఉమర్ తెలిపారు.

ఆర్‌పీలకు ట్యాబ్‌లు అందజేస్తున్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: గ్రంథాలయాల అభివృద్ధి, వసతుల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. నరసరావుపేటలోని గ్రంథాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. పాఠకులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. మరుగుదొడ్లు నిర్మించాలని పాఠకులు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. జిల్లాలోని స్థానిక సంస్థల నుంచి రావాల్సిన గ్రంథాలయ సెస్సు బకాయిల గురించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. గ్రంథాలయంలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేసిన సాకిరెడ్డి శివపార్వతిని సత్కరించి అభినందించారు. గ్రంథాలయ అధికారిణి వై.రాధ, ఉద్యోగులు పాల్గొన్నారు.

కురిసిందా వాన.. కూలిందా వేదన

బెల్లంకొండ నుంచి నందిరాజుపాలెం వెళ్లే ప్రధాన రహదారిలోని యర్రబాలెం మేజరు కాలువ లాకుల వద్ద వంతెన పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీనిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. నందిరాజుపాలెం మీదుగా పిడుగురాళ్లకు వెళ్లే దారి ఇదే.. వారధి శిథిలావస్థకు చేరి కొన్నేళ్లయినా అధికారులు, ప్రజాప్రతినిధులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. పగుళ్లు ఏర్పడి, అంచులు విరిగిపోతున్నాయి. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నాయి. వంతెనపై వర్షపు నీరు నిలిచినా, కాలువకు వరద వచ్చినా కూలిపోయే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి వంతెనను పునర్నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, బెల్లంకొండ**

6లో ఖర్చు తగ్గేలా.. రైతుకు మేలు కలిగేలా.. నేపియర్ గడ్డి పెంపకంలో మెలకువలు — రైతేరాజు

సహకార సంఘాలతోనే సత్వర అభివృద్ధి

మొక్క నాటి నీరు పోస్తున్న నాగరాజు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: సహకార సంఘాలతోనే సత్వర అభివృద్ధి, దేశ ఆర్థిక పురోభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా సహకార అధికారి ఎం.నాగరాజు అన్నారు. ఐక్యరాజ్య సమితి 2025 ఏడాదిని అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో 6వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం ఇక్కుర్రు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘ కార్యాలయంలో ఆయన మొక్కలు నాటి కార్యక్రమాలను ప్రారంభించారు. జిల్లాలోని అన్ని సంఘాల్లో మోడల్ ఆడిటింగ్, స్వచ్ఛత కార్యక్రమాలు, పాఠశాలల్లో సహకార సంఘాలపై అవగాహన సదస్సులు, సహకార సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డివిజినల్ సహకార అధికారి తిరుపతయ్య సూచించారు. స్వర్ణ చినరామిరెడ్డి, సీఈవో కంటు శ్రీనివాసరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

www.JANAKULA.IN

ఎంసీసీలు.. ఉపాధి సోపానాలు

చదువు పూర్తవుతూనే విద్యార్థులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పొందేలా.. నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం చాలాకాలం నిరీక్షించకుండా వారి విద్యార్హతకు తగ్గట్టు అవకాశాలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వం బృహత్తర కార్యక్రమానికి రూపకల్పన చేసింది. మోడల్ కెరీర్ కేంద్రాల(ఎంసీసీ) ద్వారా అటు నైపుణ్యం.. ఇటు ఉద్యోగ, ఉపాధిని యువతకు చేరువ చేయాలని తలస్తే అప్పటి వైకాపా ప్రభుత్వం వాటి ఏర్పాటుపై తీవ్ర నిర్లక్ష్యం వహించింది. అది యువత పాలిట శాపంగా మారింది. 2022లో కేంద్రాల ఏర్పాటుకు నిధులు మంజూరైతే.. అధికారం నుంచి దూరమయ్యే వరకు వాటిని ఏర్పాటు చేయలేకపోయింది. ఈలోపు నిధులు వెనక్కి వెళ్లిపోయాయి.

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

❖ 2022లోనే జిల్లాకు ఒకటి చొప్పున మంజూరు
❖ వైకాపా హయాంలో ఏర్పాటుపై తీవ్ర నిర్లక్ష్యం

కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ.. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్.. నేషనల్ కెరీర్ సర్వీస్ సంయుక్తంగా మోడల్ కెరీర్ సెంటర్ల ఏర్పాటుకు ప్రణాళిక రూపకల్పన చేశాయి. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 207 ఎంసీసీల ఏర్పాటుకు నిధులు మంజూరు చేసింది. జిల్లాకు ఒకటి చొప్పున వీటిని ఏర్పాటుచేసి పోటీ ప్రపంచానికి తగ్గట్లుగా విద్యార్థులకు నైపుణ్యాలు నేర్పించడం, ఉన్నత చదువులు అభ్యసించి ఉద్యోగాలు రాని వారికి అవసరమైన నైపుణ్యాలు నేర్పించి ఉపాధి అవకాశాలు కల్పించడం వీటి లక్ష్యంగా నిర్దేశించారు.

ఒక్కోదానికి రూ.60 లక్షలు

ఒక్కో ఎంసీసీ ఏర్పాటుకు రూ.60 లక్షలను కేంద్రం మంజూరు చేసింది. రెండు వేల చదరపు అడుగుల్లో ఏర్పాటు చేయాలని మార్గదర్శకాలు జారీ చేశారు. ఒక్కో ఎంసీసీలో సెంటర్ మేనేజర్ కం కౌన్సిలర్ ఒకరు, ఇద్దరు కౌన్సిలర్లు, రిజిస్ట్రేషన్ మేనేజర్, అసిస్టెంట్, యంగ్ ప్రొఫెషనల్ ఒకరు, సపోర్టు స్టాఫ్ ఇద్దరు చొప్పున మొత్తం ఎనిమిది మంది పనిచేస్తారు. వీరిలో యంగ్ ప్రొఫెషనల్స్ నియామకాన్ని కేంద్రమే ఎంసీసీల మంజూరు సమయంలోనే చేపట్టింది. వీరిలో ఎక్కువ మంది ఒప్పంద ఉద్యోగ కాల పరిమితి ఈ ఏడాది చివరితో ముగియబోతున్నా ఇప్పటివరకు కేంద్రాలనే ఏర్పాటు చేయలేదు.

ఎంపీల చొరవే కీలకం

ఉమ్మడి జిల్లాకు సంబంధించి గత నెలాఖరు వరకు ఉపాధి కల్పన కార్యాలయంలో 19 వేల మంది తమ వివరాలు నమోదు చేసుకున్నారు. వీరంతా ఏడో తరగతి ఆపై విద్యార్హత కలిగి ఉన్నారు. ఏటా పదో తరగతి నుంచి పీజీ, ఇంజినీరింగ్ పూర్తి చేసేవారు సుమారు 2.50 లక్షల మంది ఉంటారు. వీరితో పాటు లక్షల మంది పాఠశాల విద్యార్థులకు ఎంసీసీలు ప్రయోజనకరంగా ఉంటాయి. పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల ఎంపీలు కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఎంసీసీలు ఏర్పాటయ్యేలా చొరవ చూపిస్తే యువతకు మేలు జరుగుతుంది.

ప్రభుత్వ భవనాలు ఉన్నా..: ఉమ్మడి గుంటూరు జిల్లాకు సంబంధించి గుంటూరు పట్టాభిపురంలోని మీ-సేవ భవనం, నరసరావుపేటలోని ఇరిగేషన్ క్వార్టర్స్, బాపట్లలోని మానవ వనరుల అభివృద్ధి సంస్థ కార్యాలయాల్లో ఎంసీసీలు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చేశారు. ఇవన్నీ ప్రభుత్వ భవనాలు అయినందున ఎలాంటి ఇబ్బందులు లేకపోయినా వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం వహించింది.

పులిచింతల ప్రాజెక్టు సందర్శన

ప్రాజెక్టును పరిశీలిస్తున్న ఆర్మీ బృందం, డీఈఈలు

అచ్చంపేట, న్యూస్‌టుడే: పులిచింతల ప్రాజెక్టును మంగళవారం సికింద్రాబాద్ ఆర్మీ రెజిమెంట్ బృందం సందర్శించింది. వరదలు, అత్యవసర పరిస్థితుల్లో ఆర్మీ బృందం చేపట్టే చర్యల గురించి ప్రాజెక్టు ఇంజినీర్లకు వివరించారు. ఆ సమయంలో ఉండేందుకు అవసరమైన భవనాలను పరిశీలించారు. జడపల్లిమోటు తండాలోని ప్రాథమిక పాఠశాల భవనం, ప్రాజెక్టు ఆవలి వైపు (తెలంగాణ) పోలీసు క్వార్టర్స్, వజినేపల్లిలోని సీడబ్ల్యూసీ భవనాన్ని పరిశీలించినట్లు ప్రాజెక్టు ఏఈ విక్రమ్ తెలిపారు. ఆర్మీ అధికారి సేతురాం, ప్రాజెక్టు డీఈఈ సంతోష్ రాథోడ్, వెంకట్, అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

దోమలతో డెంగీ వ్యాప్తి: డీఎంహెచ్‌వో

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: దోమల ద్వారా డెంగీ ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని డీఎంహెచ్‌వో డాక్టర్ రవి అన్నారు. జాతీయ డెంగీ వ్యతిరేక మాసోత్సవం సందర్భంగా జిల్లా మలేరియా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రదర్శనను ప్రారంభించిన డీఎంహెచ్‌వో మాట్లాడుతూ డెంగీని వ్యాప్తి చేసే దోమలు వ్యర్థ వస్తువుల్లో నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో వృద్ధి చెందుతాయన్నారు. వాటిని నివారించేందుకు ప్రతి శుక్రవారం డ్రైడేగా అమలు చేయాలన్నారు. మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ మాట్లాడుతూ దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమతెరలు వాడాలని సూచించారు. జ్వర లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. డిప్యూటీ డీఎంహెచ్‌వో పద్మావతి, డీఐవో గీతాంజలి, వైద్యాధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఎంఈవో, హెచ్‌ఎంలకు సూచనలిస్తున్న డీఈవో చంద్రకళ

శిథిల పాఠశాల భవనం పరిశీలన

ఈనాడు కథనానికి స్పందన

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: శిథిలావస్థకు చేరిన పాఠశాల నుంచి విద్యార్థులను సమీపంలోని పాఠశాలకు తరలించాలని డీఈవో చంద్రకళ ఎంఈవో శ్రీనివాసరావు, హెచ్‌ఎంలకు సూచించారు. చిలకలూరిపేట మండలం గొట్టిపాడు ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాల దుస్థితిపై 'భయం గుప్పిట బడి చదువులు' శీర్షికన జూన్ 27న 'ఈనాడు'లో వచ్చిన చిత్ర కథనానికి డీఈవో స్పందించారు. మంగళవారం ఆమె పాఠశాలను సందర్శించారు. దెబ్బతిన్న భవన గదులను చూసి ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే విద్యార్థులను పక్కనే ఉన్న మిట్టపాలెం యూపీ పాఠశాలకు పంపించాలని ఆదేశించారు. దీనికి విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యంతరం తెలియజేశారు. పాఠశాల భవనం ప్రమాదకరంగా ఉన్నందున విద్యార్థులు ఉండటం శ్రేయస్కరం కాదని డీఈవో అన్నారు. సంబంధిత శాఖ అధికారులను పిలిపించి భవన నాణ్యతను పరిశీలించి అవసరమైతే తొలగించాలని సూచించారు.

పింఛను నగదు రూ.9.5 లక్షలు గోల్‌మాల్

సంక్షేమ సహాయకుడి చేతివాటం

యడ్లపాడు: సామాజిక పింఛను నగదు గోల్‌మాల్ వ్యవహారం మంగళవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. యడ్లపాడు- 1 సచివాలయ సంక్షేమ సహాయకుడు చరణ్ ప్రభుత్వ ఖాతాకు జమ చేయాల్సిన రూ.9.50 లక్షలను సొంతానికి వాడుకున్నారు. నకిలీ చలానాలు సృష్టించి గత నాలుగు నెలలుగా అధికారులను మభ్యపెడుతున్నారు. నిబంధనల ప్రకారం.. ప్రతినెలా పింఛను పంపిణీ చేసిన తర్వాత.. మృతి చెందిన, అందుబాటులో లేని వారికి ఇవ్వాల్సిన నగదును అదే నెల 7వ తేదీ లోపు ప్రభుత్వ ఖాతాకు జమ చేయాలి. అయితే చరణ్ నాలుగు నెలలుగా ఆ సొమ్మును ప్రభుత్వ ఖాతాకు జమ చేయక పోవడంపై ఎంపీడీవో హేమలతాదేవి ప్రశ్నించారు. సాంకేతిక కారణాలతో నగదు జమకావడం లేదని అతను బుకాయించారు. దీనిపై డీఆర్డీఏ అధికారులు ఇటీవల ఎంపీడీవోను అప్రమత్తం చేశారు. దీంతో ఆమె.. జిల్లా కార్యాలయానికి వెళ్లి నగదు జమ చేసిన చలానాలు అప్‌డేట్ చేయించుకోవాలని చరణ్‌కు సూచించారు. అతను జిల్లా కార్యాలయానికి వెళ్లి చలానాలు చూపించగా.. అవి నకిలీవని అధికారులు నిర్ధారించడంతో విషయం బయటపడింది. వెంటనే నగదు మొత్తం చెల్లించాలని అధికారులు అతన్ని ఆదేశించారు. ఈ విషయమై ఎంపీడీవోను వివరణ కోరగా విషయం వాస్తవమేనని, ప్రభుత్వ ఖాతాకు జమ చేయని మొత్తం చెల్లించాలని సంక్షేమ సహాయకుడికి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు.

భూములిచ్చిన రైతులను ఆదుకోవాల్సిందే


చెక్కు అందజేస్తున్న ఎంపీ లావు, ఎమ్మెల్యే యరపతినేని, కలెక్టర్ అరుణ్‌బాబు

దాచేపల్లి, న్యూస్‌టుడే: పరిశ్రమలకు భూములిచ్చిన రైతులను ఆదుకోవాల్సిందేనని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. దాచేపల్లి మండలం పెదగార్లపాడులో మంగళవారం భవ్య, చెట్టినాడు సిమెంటు కర్మాగారాలతో ఇళ్లు, పంటలు నష్టపోయిన వారికి పరిహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ అరుణ్‌బాబు, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా నష్టపోయిన అందరికీ పరిహారం అందిస్తున్నట్లు తెలిపారు. ఆయా సిమెంటు కర్మాగారాలతో భూములు కోల్పోయిన రైతుల బిడ్డలు 50 మందికి ఉద్యోగావకాశాలు కల్పించామన్నారు. 137 గృహాలకు రూ.41,10,000, పంట నష్టపరిహారంగా రూ.81,52,850 అందజేసినట్లు వివరించారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతామన్నారు. గురజాల, మాచర్ల నియోజకవర్గాల ప్రజల దాహార్తి తీర్చడానికి వాటర్ గ్రిడ్ పథకం కింద రూ.1200 కోట్లతో చేపట్టే పనులకు టెండర్లు పూర్తి చేశామన్నారు. భూసేకరణ అనంతరం పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కలెక్టర్ అరుణ్‌బాబు మాట్లాడుతూ కర్మాగారాల యాజమాన్యాలు, ప్రభుత్వంతో మాట్లాడి నష్టపరిహారం అందించేలా చూశామన్నారు. ప్రతి సచివాలయంలో హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో మురళి, గురజాల ఆర్డీవో మురళీకృష్ణ, తహసీల్దార్ శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నెరవేరిన కల.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే యరపతినేని నేతృత్వంలో తంగెడ, పెదగార్లపాడు, తక్కెళ్లపాడు, కేశానుపల్లి రైతులకు న్యాయం జరిగింది. తెదేపా నాయకుల పోరాటం ఫలించింది.

నియోజకవర్గాల్లో పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలు

గుంటూరు: జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలోనూ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు(ఎంఎస్ఎంఈ) ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా స్థాయి పరిశ్రమల ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ(డీఐఈపీసీ) సమావేశం జరిగింది. కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లా విజన్ యాక్షన్ ప్లాన్‌లో నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.

చక్కని పాలనకు.. చల్లని అడుగులు

ఏజీసీ భవనాలకు 'డిస్ట్రిక్ట్ కూలింగ్'తో శీతలీకరణ

ఈనాడు, అమరావతి

అమరావతి ప్రభుత్వ సముదాయం(ఏజీసీ)లోని భవనాలకు నూతన పరిజ్ఞానం 'డిస్ట్రిక్ట్ కూలింగ్' ద్వారా శీతలీకరణ అందించనున్నారు. ఈ సముదాయంలోని ఐకానిక్ టవర్లు, శాశ్వత హైకోర్టు, అసెంబ్లీ భవనాలకు ఏసీ యంత్రాలు బిగించకుండా, వీటి స్థానంలో ఈ వ్యవస్థ ద్వారా చల్లదనం అందిస్తారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్న సమయంలో తబ్రీద్ సంస్థతో ఒప్పందంపై 2018లో సీఆర్డీఏతో సంతకాలు అయ్యాయి. 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ ఒడంబడిక అమలుకు నోచుకోలేదు. రూ.350 కోట్లతో 20 వేల టన్నుల సామర్థ్యం గల కేంద్రీయ శీతలీకరణ యూనిట్ ఏర్పాటు చేయనున్నారు. పాత ఒప్పందం ప్రకారం అదే ధరకు అందించేందుకు సంస్థ ముందుకొచ్చింది. దీనికి ప్రపంచ బ్యాంకు కూడా ఆమోదం తెలిపింది.

ప్రత్యేక పైప్‌లైన్ల ద్వారా.. అమరావతిలో అత్యధిక భవనాల సాంద్రత ఉన్న ప్రాంతాల్లో వ్యక్తిగత ఏసీలు ఏర్పాటు చేసుకోకుండా.. డిస్ట్రిక్ట్ కూలింగ్ వ్యవస్థ ద్వారా ప్రయోజనం ఉంటుందని సీఆర్డీఏ భావిస్తోంది. కేంద్రీయ ప్లాంట్ ద్వారా చల్లని నీటిని బహుళ భవనాలకు భూగర్భంలో ప్రత్యేక పైప్‌లైన్ల ద్వారా శీతలీకరణ అందిస్తారు. పీపీపీ విధానంలో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. దీనివల్ల ప్రభుత్వంపై భారం పడదు. గడువు ముగిసిన తర్వాత ప్రాజెక్టును ప్రభుత్వానికి అప్పగిస్తారు.

50 శాతం మేర విద్యుత్తు బిల్లులో ఆదా.. అమరావతి ప్రభుత్వ సముదాయంలోని సూపర్ బ్లాక్ 'ఈ'లో అసెంబ్లీ భవనాన్ని 103.76 ఎకరాల్లో 11.21 లక్షల చ. అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు మూడు అంతస్తుల్లో ఆకృతులు రూపొందించారు. హైకోర్టు సూపర్ బ్లాక్ 'ఎఫ్'లో 42.36 ఎకరాల్లో 20.32 లక్షల చ.అడుగుల విస్తీర్ణంలో రానుంది. బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 7 అంతస్తులతో భవనాన్ని నిర్మిస్తున్నారు. ఐకానిక్ టవర్లలో సమీకృత రాష్ట్ర సచివాలయం, విభాగాధిపతుల కార్యాలయాలు రానున్నాయి. వీటి మొత్తం విస్తీర్ణం 68.88 లక్షల చ. అడుగులు. పనులు దక్కించుకున్న గుత్త సంస్థలకు ఇటీవల సీఆర్డీఏ ఎల్‌వోఏలు అందజేసింది. వీటికి కొత్త వ్యవస్థ ద్వారా అందించే శీతలీకరణ ద్వారా దాదాపు 50 శాతం మేర విద్యుత్తు ఆదా కావడంతో పాటు వ్యయంలో 20 శాతం వరకు తగ్గనుందని భావిస్తున్నారు.

(c) eenadu

ప్రతిభావంతులకు నవోదయం

■ 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులకు ఆహ్వానం ■ జులై 29 తుది గడువు ■ డిసెంబరు 13న ప్రవేశ పరీక్ష

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే

చిలకలూరిపేట మండలం మద్దిరాల వద్ద ఉన్న జవహర్ నవోదయ విద్యాలయలో 2026- 27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆరో తరగతిలో ప్రవేశానికి నిర్వహించే పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు నవోదయ విద్యాలయ సమితి, న్యూ దిల్లీ ప్రకటన విడుదల చేసింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 17 నియోజకవర్గాల నుంచి ఈ విద్యాసంవత్సరంలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. జులై 29 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఈ ఏడాది డిసెంబరు 13న ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. ప్రవేశ పరీక్ష రాసిన వారి నుంచి 80 మంది ప్రతిభావంతులైన విద్యార్థులను ఎంపిక చేస్తారు. ఎంపికైన వారికి 6నుంచి 12వ తరగతి వరకు సీబీఎస్ఈ సిలబస్‌లో విద్యాబోధన, ఉచిత ఆవాస, భోజన సౌకర్యాలు కల్పిస్తారు. ఎంపిక చేసే విద్యార్థుల్లో 75 శాతం మందిని గ్రామీణ ప్రాంతాల నుంచి తీసుకుంటారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, దివ్యాంగ అభ్యర్థుల కోసం రిజర్వేషన్ ఉంటుంది. బాలికల కోసం 1/3 శాతం రిజర్వ్ చేస్తారు.

మద్దిరాలలో జవహర్ నవోదయ విద్యాలయ

నాలుగేళ్లలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రవేశ పరీక్షకు వచ్చిన దరఖాస్తులు, ఎంపికైన విద్యార్థుల వివరాలు..

సంవత్సరం	దరఖాస్తుల సంఖ్య	ఎంపికైన వారు
2022	4397	67
2023	4196	74
2024	4273	64
2025	4916	71 (ఇప్పటి వరకు)

అర్హత ఇలా.. ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 5వ తరగతి చదువుతూ 01.05.2014 నుంచి 31.07.2016 మధ్య జన్మించిన విద్యార్థులు ఆరో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. తల్లిదండ్రులు ఉమ్మడి గుంటూరు జిల్లా నివాసితులై ఉండాలి. విద్యార్థి కూడా ఉమ్మడి గుంటూరు జిల్లాలోనే చదువుకుని ఉండాలి. ఈ అర్హత ఉన్న విద్యార్థులు **హెచ్‌టీటీపీఎస్://నవోదయ.జీవోవీ.ఇన్** ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రవేశ పరీక్ష మొత్తం 80 ప్రశ్నలు...100 మార్కులకు ఉంటుంది. ఒక్కో ప్రశ్నకు 1.25 మార్కులు కేటాయిస్తారు. పరీక్ష సమయం 2 గంటలు. పరీక్షలో రీజనింగ్, అర్థమెటిక్, లాంగ్వేజ్ నుంచి ప్రశ్నలుంటాయి.

డిజిటల్ విద్యాబోధన జవహర్ నవోదయలో 6వ తరగతిలో చేరే ప్రతి విద్యార్థి 12వ తరగతి పూర్తయ్యే లోపు అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతున్నాం. జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్‌డ్, నీట్ పరీక్షలకు కూడా విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తున్నాం. అన్ని తరగతుల్లో డిజిటల్ విద్యాబోధన చేస్తున్నాం. చదువుతో పాటు ఆటలు, సంగీతం, నృత్యాలు, ఎన్‌సీసీ, స్కౌట్ అండ్ గైడ్స్ ఇలా అన్ని విభాగాల్లో విద్యార్థులకు శిక్షణ ఉంటుంది. 8వ తరగతిలో మైగ్రేషన్ పద్ధతి ద్వారా ఇక్కడ చదువుతున్న విద్యార్థులను ఇతర రాష్ట్రాల నవోదయ విద్యాలయాలకు పంపించడం ద్వారా అక్కడి భాషలు, సంస్కృతి సంప్రదాయాలు తెలుసుకునే అవకాశం లభిస్తోంది. ఒక్కో విద్యార్థికి కేంద్ర మానవ వనరుల మంత్రిత్వశాఖ ఏటా రూ.1.70 లక్షలు ఖర్చు చేస్తోంది. ఇక్కడ చదువుకోవడం విద్యార్థులకు ఒక వరం. నవోదయలో చదువుకున్న ఎంతో మంది విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లు, శాస్త్రవేత్తలు, ఇంజినీర్లుగా ఉన్నత స్థానాల్లో రాణిస్తున్నారు. - నల్లూరి నరసింహారావు, ప్రిన్సిపల్, జే.ఎన్.వి., మద్దిరాల

ఖర్చు తగ్గేలా.. రైతుకు మేలు కలిగేలా..

నూతన యంత్రాల రూపకల్పనలో ఏజీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

కలుపు మందు పిచికారీ చేసే యంత్రం

న్యూస్‌టుడే, బాపట్ల

పంటల సాగులో కలుపు సమస్య రైతులను ఇబ్బంది పెడుతోంది. తక్కువ ఖర్చుతో వేగంగా కలుపు నివారణ మందు పిచికారీ చేసే కొత్త యంత్రాన్ని బాపట్ల ఎన్టీఆర్ వ్యవసాయ కళాశాల ఎంటెక్ విద్యార్థి కె.కోటేశ్వరరావు అభివృద్ధి చేశారు. కెమెరాతో అనుసంధానమై దృష్టి ఆధారిత స్ప్రేయర్ పంటల వరుసల మధ్య ఉన్న కలుపు మొక్కలపై మాత్రమే మందును పిచికారీ చేస్తుంది. దీనివల్ల మందు వృథా కాదు. ఖర్చు తగ్గుతుంది. మందు బాగా పని చేసి కలుపును నివారిస్తుంది. యంత్రానికి అమర్చిన విజన్ కెమెరాలు పంట వరుసల మధ్యలో కలుపు మొక్కల చిత్రాలు సేకరిస్తాయి. సంగ్రహించిన చిత్రాలను కంట్రోలర్ పరీక్షించి చిత్రంలో ఉన్న పచ్చదనం శాతాన్ని లెక్కిస్తుంది. పచ్చదనం శాతం రెండు కంటే ఎక్కువగా ఉంటే కలుపు మొక్క ఉన్నట్లు నిర్ధారిస్తుంది. యంత్రంలోని సోలినాయిడ్ వాల్వ్ నిర్దిష్ట సమయంలో తెరుచుకుని కలుపు మందు పిచికారీ చేస్తుంది. ఈ కొత్త యంత్రం ద్వారా కలుపు మందు వినియోగం 28.43 శాతం తగ్గుతుంది. కలుపు నివారణ సామర్థ్యం 84.52 శాతానికి పెరుగుతుందని పరీక్షలో తేలినట్లు కళాశాల ఆచార్యుడు రాజ్‌కిరణ్ తెలిపారు. హెక్టారు పంట భూమిలో కలుపు నివారణ మందు పిచికారీ చేయటానికి రూ.390 ఖర్చు అవుతుంది. యంత్రం తయారీకి రూ.65 వేల వ్యయమైంది. అన్ని రకాల పంటల్లో దీనిని వినియోగించవచ్చని ఆయన వివరించారు.

మొక్కలు సులువుగా నాటేలా.. : కూరగాయల సాగులో నారు కూలీలతో నాటించే సంప్రదాయ పద్ధతి స్థానంలో పొలంలో నేలపై రంధ్రాలు వేసి కూరగాయల మొక్కలు సులువుగా నాటే యంత్రాన్ని ఎన్టీఆర్ వ్యవసాయ కళాశాల ఎంటెక్ విద్యార్థి వెంకటేష్ రూపొందించారు. ప్రధానంగా ఈ యంత్రం కూరగాయలు సాగు చేసే రైతులకు ఉపయోగకరం. యంత్రం ద్వారా నర్సరీ ట్రేలలో పెంచిన కూరగాయల నారు మాత్రమే నాటాలి. 35 నుంచి 45 రోజుల నారును ఎంపిక చేసుకుని ట్రేలలో సిద్ధంగా ఉంచాలి. పరికరం ద్వారా 45 నుంచి 60 సెం.మీ. ఎడంలో నేలపై వివిధ కూరగాయల మొక్కలు నాటడానికి అవకాశం ఉంది. నారును మీటరింగ్ యూనిట్‌లో అమర్చటానికి ఇద్దరు మనుషులు కావాలి. వీరు వెనక కుర్చీల్లో కూర్చొని మొక్కలను మీటరింగ్ యూనిట్‌లో పెట్టగానే డిబ్లింగ్ యూనిట్ నేలలో రంధ్రాలు వేసి వరుస క్రమంలో నాటుతుంది. పరికరం వెనుక భాగంలో ఉన్న చక్రాలు మొక్క వేర్ల వద్ద నొక్కడం ద్వారా మొక్క నిలబడుతుంది. గంటకు అర ఎకరంలో మొక్కలు నాటవచ్చని, హెక్టారుకు రూ.700 ఖర్చు అవుతుందని, 30 శాతం కూలీల ఖర్చు తగ్గించుకోవచ్చని కళాశాల ఆచార్యుడు రాజ్‌కిరణ్ తెలిపారు. యంత్రం తయారీకి రూ.70 వేల వ్యయమైంది.

రంధ్రాలు వేసి కూరగాయలు మొక్కలు నాటే పరికరం

బీర సాగులో యాజమాన్య పద్ధతులు

రైతేరాజు

చెరుకుపల్లి: తక్కువ కాలవ్యవధిలో ఫలసాయం చేతికి రావాలనుకునే రైతులకు బీర సాగు అనుకూలంగా ఉంటుందని మండల వ్యవసాయాధికారి ఎండీ ఫరూక్ సూచించారు. సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే విత్తిన 50 నుంచి 60 రోజుల్లో పంట రావడం మొదలవుతుందన్నారు. ఖరీఫ్‌లో జూన్ నుంచి ఆగస్టు వరకు విత్తుకోవచ్చు. ఎకరానికి 600 గ్రాముల విత్తనం అవసరం. కిలోకు 5 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ పట్టించి తర్వాత 10 గ్రాముల ట్రైకోడెర్మావిరిడితో విత్తనశుద్ధి చేస్తే తొలిదశలో ఆశించే రసం పీల్చే పురుగులు, తెగుళ్లను నివారించుకోవచ్చు. విత్తేముందు ఎకరానికి 40 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్‌ను పాదుల్లో వేయాలి. 20 కిలోల నత్రజనిని విత్తిన 25-30 రోజులకు ఒకసారి, పూత పిందె దశలో మరో 20 కిలోలు వినియోగించాలి. ఎప్పటికప్పుడు కలుపు మొక్కలు తొలగించాలి. 20 రోజులకోసారి పాదుల చుట్టూ మట్టిని గుల్ల చేసి మొక్కకు ఎగదోయాలి. మొక్క పెరుగుదల దశ నుంచి పూత పిందె వచ్చే వరకు 5 శాతం వేపగింజల కషాయాన్ని 15 రోజులకు ఒకసారి పిచికారీ చేయాలి. సమగ్ర యాజమాన్య పద్ధతులతో మంచి ఆదాయం పొందవచ్చు.

విత్తన మొలక శాతం గమనించండిలా!

పొన్నూరు, న్యూస్‌టుడే: పంట విత్తే ముందు రైతులు తప్పనిసరిగా మొలక శాతం తెలుసుకోవాలని పొన్నూరు వ్యవసాయ శాఖాధికారి ఆర్.వెంకటేశ్వరరావు సూచించారు. మొలక శాతం తెలుసుకోకుండా విత్తితే ఒక్కోసారి మొలకలు సరిగా రాక విత్తనం ఖర్చు వృథా అవుతుంది. మళ్లీ విత్తుకునే అదును మించిపోతుంది. వరి విత్తనాల్లో కనీసం 80 శాతానికి పైగా మొలకలు రావాలి. విత్తనాల మొలక శాతం తెలుసుకునేందుకు ఒక మందపాటి వస్త్రాన్ని తీసుకోవాలి. దాన్ని నీటితో తడిపి పరచాలి. దీనిపై వంద విత్తనాలు వరుసగా పరచాలి. తర్వాత నీటితో తడిపిన మరో మందపాటి వస్త్రాన్ని కప్పాలి. వాటిని చాపమాదిరిగా చుట్టి ఒక పాత్రలో ఏటవాలుగా పెట్టాలి. తడి ఆరిపోకుండా అప్పుడప్పుడు నీటిని చల్లుతుండాలి. మొలక శాతం తెలుసుకునేందుకు ఈ పద్ధతి అనుకూలంగా ఉంటుంది. మూడు, నాలుగు రోజుల నుంచి విత్తనాలు మొలుస్తాయి. ఎన్ని మొలకలు వచ్చాయో లెక్కించాలి. వాటిలో 80 శాతం విత్తనాలు మొలకెత్తితే నాణ్యత గల వాటిగా గుర్తించవచ్చు.

నేపియర్ గడ్డి పెంపకంలో మెలకువలు

వినుకొండ, న్యూస్‌టుడే: పశువుల మేతకు నేపియర్ గడ్డి మేలు. ఒకసారి నాటితే మూడేళ్ల దిగుబడి పొందొచ్చు. సాగుకు అనుకూలమైన సూచనలను నూజెండ్ల పశువైద్యాధికారి డా.డి.వి.శివాజి వివరించారు. నీటి సౌకర్యం ఉన్న అన్ని రకాల నేలల్లో సాగు చేయొచ్చు. చవుడు, నీరు నిలిచే పల్లపు, ముంపు భూములు పనికిరావు. ఏడాది వయసున్న మొక్కలను భూమికి 4-5 అంగుళాల లోతున రెండు కణుతులు (గనుపులు) లోపల ఉండేలా ఏటవాలుగా వర్షాకాలం ప్రారంభంలో నాటి మొక్క చుట్టూ గట్టిగా అదిమి మొదట్లో యూరియా వేయాలి. ఎత్తు పెరుగుతుంది కావున వరుసల మధ్య 60 సెం.మీ., మొక్కల మధ్య 50 సెం.మీ.దూరం ఉండాలి. ఎకరానికి 12-13 వేల కాండం మొక్కలు నాటాలి. ❖ దుక్కిలో 10 బండ్ల ఎరువు, చివరి దుక్కిలో 100 కిలోలు సూపర్ ఫాస్ఫేట్, 50 మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వాడితే పచ్చి మేత దిగుబడి బాగుంటుంది. ప్రతి కోత తర్వాత యూరియా 50 కిలోలు ఎకరానికి వేయాలి. పక్షం రోజులకు ఒకసారి నీటితడి అందించాలి. మొదటి కోత 70-80 రోజులకు వస్తుంది. తర్వాత 40-45 రోజులకు వస్తుంది. మొత్తం 8-10 కోతల్లో 120-140 మెట్రిక్ టన్నులు దిగుబడి వస్తుంది. సాగుకు సీఓ-3, డీ-4, సూపర్‌నేపియర్ రకం అనుకూలం.

ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన పంట దిగుబడులు

యడ్లపాడు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం చేయటం ద్వారా రైతులు తక్కువ ఖర్చుతో నాణ్యమైన పంట దిగుబడులు పొందవచ్చని పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశ్వశ్రీ(ఐఏఎస్) అన్నారు. యడ్లపాడు మండలం కొత్తపాలెంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగులో ఉన్న ఉద్యాన పంటలను ఆమె మంగళవారం సందర్శించారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న అభ్యుదయ రైతులతో ముఖాముఖి మాట్లాడారు. ప్రకృతి వ్యవసాయంలో కీలకమైన తొమ్మిది సార్వత్రిక సూత్రాలైన పశువుల పేడ, మూత్రం, కషాయాల వినియోగం అంశాలను రైతులు ద్వారా తెలుసుకున్నారు. ఘన, ద్రవ కషాయాలు, విత్తన గుళికల తయారీ విధానాన్ని రైతులు ప్రత్యక్ష ప్రదర్శన చేసి చూపించారు. నేల ఆరోగ్యానికి 30 రకాల విత్తనాలతో పీఎండీఎస్ పద్ధతిలో పండించిన నవధాన్య సాగును పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి మాట్లాడుతూ ప్రధాన పంటలో అంతర పంటలు కూడా వేసుకుంటే చీడపీడల నివారణ, భూమి సారవంతం కావటంతో పాటు అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు.

పంటను పరిశీలిస్తున్న పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విశ్వశ్రీ, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి

డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ కార్యాలయం
ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, పల్నాడు
షార్ట్ టెండర్ నోటిఫికేషన్
TENDERS RC.No. DCO/GNT/20-P/2025 Date: 30.6.2025

[illegible]

జిల్లా	టెండరు ఫారంలను డౌన్‌లోడ్ చేసుకొనుటకు ఆఖరు తేది	పూర్తి చేసిన టెండరు ఫారంలను దాఖలు చేయుటకు ఆఖరు తేది	టెండర్లు తెరచుట తేది & స్థలము
పల్నాడు	తేది.4.07.2025 మధ్యాహ్నం 12.00 గంటల వరకు	తేది.4.07.2025 సాయంత్రం 4.00 గంటల వరకు	తేది 5.07.2025 జాయింట్ కలెక్టర్ వారి కార్యాలయము పల్నాడుజిల్లాలో ఉదయం 11.00 గంటలకు

[illegible]

సం/- జాయింట్ కలెక్టర్ / ఛైర్మన్
జిల్లా కొనుగోలు సంఘం పల్నాడు జిల్లా వారి తరుపున

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ చేసిన ప్రభుత్వరంగ సంస్థ)
నరసరావుపేట రూరల్ బ్రాంచి, నరసరావుపేట. Phone No. 6281003914 Email: bm0744@apgb.bank
Lr No. 7999/RONRT/SARFAESI/2025-26/17 Date: 01-07-2025
సింబాలిక్ స్వాధీనత ప్రకటన

[illegible]

1) ఆస్తి యొక్క వివరములు: [illegible]
సర్వే నెం.: రీసర్వే నెం.1771
విస్తీర్ణము: 726.65 చ.గ.లు [illegible]
యజమాని పేరు: [illegible]
సరిహద్దులు: [illegible]

2) ఆస్తి యొక్క వివరములు: [illegible]
సర్వే నెం.: రీసర్వే నెం.1690 [illegible]
విస్తీర్ణము: [illegible]
యజమాని పేరు: [illegible]
సరిహద్దులు: [illegible]

తేది : 01.07.2025 ప్రదేశం : నరసరావుపేట
సం/- చీఫ్ మేనేజర్ అండ్ అధీకృత అధికారి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

www.JANAKULA.IN

తల్లిదండ్రుల సమావేశం విజయవంతం చేయాలి

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 10న జరిగే తల్లిదండ్రుల సమావేశాలను విజయవంతం చేయాలని డీఈవో చంద్రకళ అన్నారు. మంగళవారం మండలంలోని లింగంగుంట్ల శంకరభారతీపురం పాఠశాలలో జిల్లాలోని ఎంఆర్‌సీ, సీఆర్‌పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో చంద్రకళ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ ఏర్పాటు చేయాలని, ఆ రోజు విద్యార్థులంతా పాఠశాలకు తప్పకుండా హాజరు కావాలని చెప్పారు. ప్రతి పాఠశాలలో ఫొటో బూత్ ఏర్పాటు చేయాలని తెలిపారు. తల్లిదండ్రులతో ప్రతి విద్యార్థి ఫొటో తీసుకుని భద్రపరుచుకునేలా చూడాలన్నారు. ఎంఈవో కార్యాలయ సిబ్బంది, సీఆర్‌ఎంటీలు అంతా ఉదయం 9 గంటల కల్లా ఎంఈవో కార్యాలయంలో, పాఠశాలల్లో ముఖ ఆధారిత హాజరు తప్పనిసరిగా వేయాలన్నారు.

మాట్లాడుతున్న డీఈవో చంద్రకళ

ప్రవేశాలు త్వరగా పూర్తి చేయండి

నరసరావుపేట అర్బన్: నూతన విద్యా సంవత్సరానికి సంబంధించి బుధవారం సాయంత్రంలోగా పాఠశాలల్లో ఒకటో తరగతిలో ప్రవేశాలు పొందిన వారికే 'తల్లికి వందనం' వర్తిస్తుందని డీఈవో చంద్రకళ స్పష్టం చేశారు. ఎస్‌బీపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎంఈవో కార్యాలయ ఉద్యోగులు, సీఆర్‌ఎంటీలతో సమావేశం నిర్వహించారు. సమగ్ర శిక్షా ప్రాజెక్టు సమన్వయకర్త వరద సుబ్బారావు పాల్గొన్నారు. విద్యార్థుల చేరికలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

భార్యాభర్తల వివాదం

పురుగు మందు తాగి భర్త ఆత్మహత్య

నరసరావుపేటసెంట్రల్: భార్యాభర్తల మధ్య వివాదం కారణంగా భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన పట్టణ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామీణ పోలీసుల కథనం ప్రకారం.. బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం మిన్నెకల్లుకు చెందిన తాటికొండ శ్రీను(39) ఐదేళ్లుగా నరసరావుపేట పట్టణ శివారు పాలపాడు రోడ్డులోని ఓ అపార్టుమెంట్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. సోమవారం భార్యాభర్తల మధ్య వివాదం తలెత్తడంతో అదేరోజు రాత్రి భార్య, పిల్లలను మిన్నెకల్లులో వదిలి నరసరావుపేటకు వచ్చాడు. పట్టణ శివారులో పురుగు మందు తాగి మృతి చెంది ఉండటం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చారు.

కారు, స్కూటీ ఢీ: ఒకరి మృతి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: తనకొచ్చిన పింఛన్ సొమ్ముతో మనవరాలి చదువుకు కావాల్సిన వస్తువులు కొనివ్వడానికి స్కూటీపై బయలుదేరిన వ్యక్తి రోడ్డు ప్రమాదానికి గురై మృత్యువాత పడ్డాడు. ఈ ఘటన మండాది సమీపంలోని తెరాల క్రాస్ వద్ద మంగళవారం జరిగింది. స్థానికుల సమాచారం మేరకు.. మండలంలోని మండాది గ్రామానికి కొణతం ఓబుల్‌రెడ్డి (65) పొలం పనితో జీవనం సాగిస్తున్నాడు. ఆయన ఉదయం పింఛన్ సొమ్ము తీసుకున్నాడు. ఆయన మనవరాలు ప్రవళిక పదోతరగతిలో ఉత్తమ మార్కులు సాధించి, ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. ఆమె రెండు రోజుల్లో కళాశాలకు వెళ్లేందుకు సిద్ధమవుతోంది. అవసరమైన విద్యా సామగ్రి, వస్తువులు కొనుగోలు చేసేందుకు మనవరాలితో కలిసి స్కూటీపై మాచర్లకు బయలుదేరాడు. మార్గ మధ్యలో యర్రగొండపాలెం వైపు వెళుతున్న కారు ఢీకొంది. దీంతో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ప్రవళిక తీవ్రంగా గాయపడటంతో మెరుగైన వైద్యం కోసం నరసరావుపేట ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.



ఓబుల్‌రెడ్డి (పాత చిత్రం)

వసతి గృహం నిర్మాణానికి రూ.8 లక్షల విరాళం

చిలకలూరిపేట గ్రామీణ: నాదెండ్ల మండలం చిరుమామిళ్లకు చెందిన దాత, గోల్కొండ గ్రూపు సంస్థల ఛైర్మన్ నడికట్టు రామిరెడ్డి రామిరెడ్డి గుంటూరు నగరంపాలెంలో నిర్మిస్తున్న ఎస్.ఎన్.ఆర్.రెడ్డి బాలుర వసతిగృహం నిర్మాణానికి రూ.8 లక్షల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అంజిరెడ్డి, సుబ్బారెడ్డి, సంజీవరెడ్డి, వీసీఆర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డిలు రామిరెడ్డిని సత్కరించారు. రొంపిచర్ల మండలం విప్పర్ల రెడ్డిపాలెంలో శివాలయం నిర్మాణానికి రూ.లక్ష అందజేశారు.

దాత రామిరెడ్డిని సత్కరిస్తున్న నిర్వాహకులు

దాడి కేసులో తురకా కిశోర్‌కు రిమాండ్

మాచర్ల (కారంపూడి): ఓ వ్యక్తిపై దాడి చేసి కాళ్లూ, చేతులూ విరగొట్టిన కేసులో మాచర్ల మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ తురకా కిశోర్‌కు జడ్జి శ్రీనివాస కల్యాణ్ రిమాండ్ విధించారు. సీఐ శ్రీనివాసరావు వివరాల ప్రకారం.. 2019లో దుర్గి మండలం జంగమహేశ్వరపాడుకు చెందిన పాశం అమరయ్యపై అదే గ్రామానికి చెందిన మన్నెయ్యతో కలిసి కిశోర్ దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. దుర్గి పోలీసు స్టేషన్లో బాధితుడు ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన ఎస్సై సుధీర్ పీటీ వారెంట్‌తో గుంటూరు జిల్లా జైలులో ఉన్న కిశోర్‌ను మాచర్ల అదనపు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ముందు హాజరు పరచారు. జడ్జి రిమాండ్ విధించగా.. అతడిని తిరిగి గుంటూరు జిల్లా జైలుకు తరలించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 95, రిటైల్ ధర - 117, చికెన్ విత్‌స్కిన్ - 170, చికెన్ స్కిన్‌లెస్ - 193.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -90 రిటైల్ ధర 112 చికెన్ విత్ స్కిన్ - 162, చికెన్ స్కిన్‌లెస్ - 185.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 96, 104, 115 చికెన్ విత్ స్కిన్ - 184 చికెన్ స్కిన్‌లెస్ - 194.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్ల ధర 100 గుడ్లకు రూ. 590 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ఎనిమిది కాళ్ల దూడ జననం

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా సత్తెనపల్లి పరిధిలోని వడ్డవల్లికి చెందిన పశుపోషకుడు కొండూరు సాంబయ్యకు చెందిన గేదె ఎనిమిది కాళ్లు, మూడు చెవులు, ఒక తల కలిగిన దూడను ఈనింది. సోమవారం ఈత కష్టంగా ఉండటంతో గేదెను స్థానిక పశువైద్యశాలకు తీసుకెళ్లారు. పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు వీరయ్య, అనిల్‌కుమార్, పశువైద్యుడు పుల్లారెడ్డి శస్త్రచికిత్స చేసి దూడను వెలికితీశారు. అప్పటికే దూడ మృతి చెందినట్లు గుర్తించారు. జన్యుపరమైన లోపాలతో ఇటువంటి దూడలు అరుదుగా జన్మిస్తాయని వైద్యులు తెలిపారు.

వింత ఆకారంలో దూడ

91.9FM Vijayawada ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

EENADU Classifieds

BUSINESS SERVICES
REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
PEOPLE CARE
OLD AGE HOME
JOBS

[illegible]

Wanted Experienced Accountant to work on Tally ERP for an interior industry in Narasaraopet. Work timings from 9AM to 6.30 PM. 83310 29045.

Wanted Telecallers Male/Female to work in auto nagar, Guntur. from 9.30 AM to 6.30 PM @ 13,500 PM Contact 83310 29045.

[illegible]

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
(ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం)

గమనిక [illegible]

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడులో ప్రకటన ఇవ్వడం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

నరసరావుపేట

• నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

గాలయ్య కుటుంబ సభ్యులతో ఎస్పీ కంచి శ్రీనివాసరావు

నిబద్ధతతో సేవలందిస్తే మంచి పేరు

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట): విధి నిర్వహణలో నిబద్ధతతో సేవలందిస్తే మంచి పేరు ప్రతిష్ఠలు వస్తాయని ఎస్పీ కంచి శ్రీనివాసరావు అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగ విరమణ పొందిన సిబ్బంది గాలయ్య, అల్లాభక్షులను మంగళవారం ఆయన పూలమాల, శాలువాతో సత్కరించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో మంచి నడవడిక, క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తే గుర్తింపు లభిస్తుందన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

నూజండ్ల: ఉపాధి పనుల వద్ద కూలీలకు హాజరు వేయాలి, చేసే ఉపాధి పనులు ప్రజలకు ఉపయోగపడాలని ఎంపీడీవో ఉమాదేవి అన్నారు. మంగళవారం చింతలచెరువు, తరగుబిల్లి, దాట్లవారిపాలెంలో ఉపాధి పనులను ఆమె పరిశీలించారు. నిబంధనల ప్రకారం పనులు కొనసాగించాలని ఆదేశించారు. ఏపీవో ఆంజనేయరాజు సిబ్బంది ఉన్నారు.

ఉప్పరపాలేనికి ఆర్టీసీ బస్సు సౌకర్యం

యడ్లపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ఉప్పరపాలెం గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం మంగళవారం అందుబాటులోకి వచ్చింది. ఈ సర్వీసు వల్ల ఉప్పరపాలెం నుంచి లింగారావుపాలెం పాఠశాలకు వెళ్లే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? నరసరావుపేట పట్టణం శృంగేరీ పీఠానికి వెళ్లే రహదారిలో ఇటీవల ఆర్చి నిర్మించారు. గతంలో అపరిశుభ్రంగా ఉండే పరిసరాలు శుభ్రం చేసి సుందరంగా మార్చారు. అయితే పలువురు ఆ రహదారిలో మూత్ర విసర్జన చేస్తున్నారు. **- సోమేశ్వరరావు, భక్తుడు**
✔ సిబ్బందిని తెలియజేసి తగిన చర్యలు తీసుకుంటాం. **- రమాదేవి, పారిశుద్ధ్య అధికారి –న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట)**

? చిలకలూరిపేట పట్టణంలోని జాతీయ రహదారి పక్కన మురుగు కాలువలపై పిచ్చి చెట్లు మొలిచి, వ్యర్థాలతో నిండాయి. **- కరిముల్లా**
✔ కాలువలపై ఉన్న పిచ్చి చెట్లను తొలగించి, పూడిక తొలగిస్తాం **- రమణారావు, పారిశుద్ధ్య అధికారి. – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

పీఎంశ్రీ పథకం.. పాఠశాలకు వరం

నూతనంగా ఏర్పాటు చేసిన క్రీడా మైదానం

ఇంకుడు గుంత నిర్మాణం

శావల్యాపురం, న్యూస్‌టుడే

విద్యా రంగంలో మెరుగైన మార్పులు తీసుకురావడం, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ)పథకాన్ని తీసుకొచ్చింది. దీని ద్వారా శావల్యాపురం జడ్పీ ఉన్నత పాఠశాల రూపురేఖలు మారాయి. ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులు ఉత్తమ పౌరులుగా, నిపుణులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ పథకం అమలు చేస్తున్నారు. దీనికి కేంద్రం 60

ఇప్పటికే రూ.15.49లక్షలు కేటాయింపు

శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూరుస్తోంది. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, మౌలిక వసతుల ఆధారంగా జిల్లాలో పాఠశాలను ఎంపిక చేశారు. దీంతో పాటు అదనంగా పాఠశాల విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలకు తీసుకెళ్లడం, జాతీయ వేడుకలు, జాతీయ నాయకుల జయంతి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు, డిజిటల్ తరగతులు ఆధారంగా ఏర్పాటు చేస్తున్నారు. వీటితోపాటు అదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, నిర్మాణం, ల్యాబుల్లో పరికరాలు సమకూర్చడం, క్రీడా మైదానాలు అభివృద్ధి చేస్తున్నారు.

❖ నీటి సంరక్షణ ప్రాధాన్యం ఇస్తూ పాఠశాలల్లో ఇంకుడు గుంతలు తవ్వుతున్నారు. బడిలోనూ కూరగాయలు పండించి, వినియోగించేందుకు కిచెన్ గార్డెన్లు ఏర్పాటు, వాటి రక్షణకు చర్యలు చేపడుతున్నారు. వీటితో పాటు మరుగుదొడ్ల మరమ్మతులు, గ్రంథాలయాలు ఏర్పాటు పనులు చేస్తున్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా రూ.50వేల నుంచి రూ.1.5 లక్షల వరకు ఆయా పాఠశాలలకు నిధులు కేటాయిస్తున్నారు.

చేపట్టిన పనులు

- ✦ రూ.4.25 లక్షల వ్యయంతో పాఠశాల ఆవరణలో నూతనంగా వాలీబాల్, బ్యాడ్మింటన్, లాంగ్‌జంప్, హైజంప్, రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు
- ✦ రూ.85వేలతో పాఠశాలలో రెండు ఇంకుడు గుంతల నిర్మాణం
- ✦ 1.27లక్షలతో కిచెన్ గార్డెన్ ఏర్పాటు
- ✦ సీడ్‌బ్యాంక్ పథకం ద్వారా దివ్యాంగులైన 9 మంది విద్యార్థులకు రూ.3వేలు చొప్పున ప్రోత్సాహం
- ✦ రూ.85వేలతో ర్యాంపు ఏర్పాటు
- ✦ నూతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన రూ.6లక్షల విలువైన నీటి శుద్ధి ప్లాంటు

విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులు

పీఎంశ్రీ ద్వారా విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు సమకూరుతున్నాయి. ఇప్పటికే క్రీడా మైదానం, మధ్యాహ్న భోజనానికి ఉపయోగపడేలా కిచెన్ గార్డెన్, త్వరలో ప్రయోగశాలలకు సంబంధించిన ప్రత్యేక గదుల నిర్మాణానికి కూడా నిధులు కేటాయించే అవకాశం ఉంది. **- బొడ్డపాటి విజయలక్ష్మి ప్రధానోపాధ్యాయిని శావల్యాపురం పీఎంశ్రీ పాఠశాల**

నరసరావుపేట రోటరీ క్లబ్‌కు 14 అవార్డులు

అవార్డులు అందుకుంటున్న క్లబ్ నేతలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే : అంతర్జాతీయ సేవా సంస్థ రోటరీ క్లబ్ నరసరావుపేట శాఖకు 14 అవార్డులు లభించాయి. 2024-25 మధ్య క్లబ్ చేపట్టిన సేవా కార్యక్రమాలకు పురస్కారాలు లభించాయి. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన రోటరీ జిల్లా అవార్డుల ప్రదానోత్సవంలో క్లబ్ ప్రతినిధులకు పురస్కారాలను అందజేశారు. క్లబ్ నిర్వహణ, ప్రజాసేవ, యువతకు సంబంధించిన కార్యక్రమాలు, విద్య, వైద్య రంగాలకు అందించిన సహకారం తదితర అంశాలపై అవార్డులు దక్కినట్లు క్లబ్ అధ్యక్షుడు కపలవాయి రాజేంద్రప్రసాద్ తెలిపారు. వ్యక్తిగత విభాగంలో మామిడి సుబ్బారావు, మేళ్లచెరువు సుబ్రహ్మణ్యంకుమార్‌లకు పురస్కారాలు లభించాయని వెల్లడించారు. క్లబ్ నేతలను రోటరీ మాజీ జిల్లా గవర్నర్లు కేపీ రంగారావు, రాజశేఖరరెడ్డి అభినందించారు.

ఎన్టీఆర్ విగ్రహానికి నమస్కరిస్తున్న జీవీ ఆంజనేయులు పక్కన మల్లికార్జునరావు తదితరులు

'చేసిన కార్యక్రమాలు ప్రజలకు వివరించండి'

వినుకొండ రూరల్, కనమర్లపూడి(శావల్యాపురం): ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కోరారు. గంగినేని కల్యాణ మండపంలో మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచార కార్యక్రమం ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో తెదేపా నాయకులకు ఆయన దిశానిర్దేశం చేశారు. బుధవారం నుంచి ప్రచారంలో పాల్గొనాలని ఆయన సూచించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పర్యవేక్షకుడు మక్కెన మల్లికార్జునరావుతో కలిసి పూలమాలలు వేశారు. ఆ పార్టీ పరిశీలకులు శివప్రసాద్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. శావల్యాపురం మండలం కనమర్లపూడిలో బుధవారం సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం చీఫ్‌విప్ జి.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు తెదేపా మండల అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు తెలిపారు.

పార్టీ బలోపేతానికి కమిటీలు పనిచేయాలి

నూజండ్ల: పార్టీ బలోపేతానికి గ్రామ, మండల కమిటీలు అంకిత భావంతో పనిచేయాలని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం కంభంపాడు సంస్థాగత ఎన్నికల్లో భాగంగా నూతనంగా ఎన్నికైన కమిటీకి అభినందనలు తెలిపారు. వారిని సన్మానించారు. అధ్యక్షుడిగా యండ్లూరి వెంకట్రావు, ఉపాధ్యక్షుడిగా మాలపాటి రామారావు, ప్రధాన కార్యదర్శిగా గంగినేని శ్రీను, తెలుగు యువత మేదరమెట్ల శ్రీధర్, తెలుగు రైతు సంఘానికి శ్రీను, బూత్ కన్వీనర్ సుబ్బారావులతో కూడిన కమిటీని ఆయన అభినందించారు.

అన్నవరంలో నగదు అందజేస్తున్న డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి

సామాజిక పింఛన్ల పంపిణీ

వినుకొండ, న్యూస్‌టుడే: సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ మంగళవారం ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు వినుకొండ మూడో వార్డు ఇందిరానగర్‌కు చెందిన తురకా శ్రీనుకు రూ.6వేలు నగదు అందజేశారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పర్సన్ ఇన్‌ఛార్జి మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్, మున్సిపల్ కౌన్సిలర్ షేక్ వలపుర తెదేపా నాయకులు పాల్గొన్నారు.

రొంపిచర్ల: సకాలంలో నూరుశాతం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయాలని డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి అన్నారు. మండలంలోని అన్నవరంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని ఆమె పరిశీలించారు. ఎంపీడీవో కె.మాధ్యూబాబు పంపిణీలో పాల్గొన్నారు.

నరసరావుపేట అర్బన్: ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు ఛైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు అన్నారు. పట్టణంలో మంగళవారం 23, 24 వార్డుల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

విధి నిర్వహణలో ప్రజల మన్ననలు పొందడం ముఖ్యం

వెంకటేశ్వరస్వామిని సత్కరిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు హైమావతి, ప్రజాప్రతినిధులు

శావల్యాపురం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ప్రజల మన్ననలు పొందడం ప్రతి ఉద్యోగికి ముఖ్యమని వినుకొండ పంచాయతీ రాజ్ డీఈఈ గంగాధర్ తెలిపారు. మంగళవారం శావల్యాపురం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీరాజ్ ఏ.ఇ.గా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న కె. వెంకటేశ్వర స్వామికి సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఆయనకు జడ్పీటీసీ సభ్యురాలు పారా హైమావతి, ప్రజా ప్రతినిధులు ఎంపీపీ ముండ్రుమాని సుహాసిని, అనిల్‌కుమార్, ఈపూరు మార్కెట్ యార్డు మాజీ అధ్యక్షుడు మందాడి వెంకటేశ్వర్లు తదితరులు ఏ.ఇ. దంపతులను పూలమాలలతో సత్కరించి, శాలువాతో సన్మానించి, ప్రత్యేక జ్ఞాపిక అందించారు.

సమ్మె ఒప్పందాలు అమలు చేయాలంటూ ఆందోళన

మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు, నాయకులు

నరసరావుపేటసెంట్రల్, న్యూస్‌టుడే: సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని, ఇంజినీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్, సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం నల్లబ్యాడ్జిలు ధరించి ఆందోళన నిర్వహించారు. సీఐటీయూ జిల్లా గౌరవాధ్యక్షుడు సిలార్ మసూద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది గడుస్తున్నా మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచలేదన్నారు. ఈనెల 4న చలో విజయవాడ కార్యక్రమాన్ని కార్మికులు విజయవంతం చేయాలన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుంటే దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఫెన్సింగ్ పోటీల్లో వినుకొండ విద్యార్థి సత్తా

వినుకొండ రూరల్: నిర్మల పాఠశాలలో తరగతి విద్యార్థి ఫెన్సింగ్ అండర్ 10 జట్టు పోటీల్లో సత్తా చాటాడు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన ఆరో రాష్ట్ర స్థాయి అండర్ 10,12 కేటగిరీలో నిర్వహించిన పోటీలో బ్రాంజ్ మెడల్ సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయిని బెనడిక్ తెలిపారు. మహారాష్ట్రలో త్వరలో నిర్వహించే జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించినట్లు తెలిపారు.

బొల్లా శవ రాజకీయాలు మానుకోవాలి

శావల్యాపురం, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్ నుంచి మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వరకు శవ రాజకీయాలు చేయడం, తప్పుడు ఆరోపణలు, అసత్యాలు మాట్లాడటం సిగ్గు చేటని తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గడిపూడి విశ్వనాథం తెలిపారు. చీఫ్‌విప్ జి.వి.ఆంజనేయులు క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. వేల్పూరుకు చెందిన తెదేపా నేత బొల్లా పేరయ్య, పార్టీ మండల అధ్యక్షుడు గుంటూరు సాంబశివరావు మాట్లాడుతూ తిరుపతిరావు భార్యభర్తల మనస్పర్థల కారణంగా ఆత్మహత్య చేసుకున్నారన్నారు. దీనిపై వారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేసినా కూటమి నాయకుల ఒత్తిడి వల్లే మరణించాడనడం మాజీ ఎమ్మెల్యే మాట్లడటం తప్పన్నారు. ఇప్పటికైనా బొల్లా తన సొంత గ్రామంలో జరుగుతున్న సంఘటనల వాస్తవాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని వారు హితవు పలికారు.

www.JANAKULA.IN

రోడ్డు తవ్వారు.. అలాగే ఉంచారు

మండలంలోని జాలలపాలెంలో గత ప్రభుత్వ హయాంలో వేసిన సీసీ రోడ్డును అడ్డంగా సగానికి పైగా తవ్వి నేటి వరకు పూడ్చకుండా అలాగే వదిలేశారు. ఆ మార్గంలో తారు రోడ్డు వేయడంతో వాహనాలు తిరుగుతున్నాయి. గొయ్యి ఉండటం వల్ల ప్రమాదమని తెలిసినా అధికారులు పట్టించుకోవడం లేదు. దీనిపై పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మిని సంప్రదించగా మురుగు నీటి సమస్య వల్ల తవ్వాల్సి వచ్చిందని రెండు రోజుల్లో పూడ్చిస్తామని తెలిపారు. **-న్యూస్‌టుడే, వినుకొండ రూరల్**

మురుగు పారక అవస్థలు

నరసరావుపేట షాలేంనగర్ మొదటి లైనులో వైకాపా హయాంలో రూ. లక్షలు వెచ్చించి డ్రైనేజీ నిర్మాణం చేపట్టారు. దీనిలో మురుగు సరిగా పారక పిచ్చిమొక్కలు పేరుకుని ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. దోమలు వృద్ధి చెంది రోగులు ప్రబలుతున్నాయని వాపోతున్నారు. దీనిపై పారిశుద్ధ్య అధికారి రమాదేవిని అడగగా పూడిక తీయించి పిచ్చిమొక్కలు తొలగిస్తామని పేర్కొన్నారు.

–న్యూస్‌టుడే మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట)

తుప్పుపడుతున్నా పట్టించుకోరే

'బడికొస్తా' పథకం ద్వారా నాటి(2014-19) తెదేపా ప్రభుత్వం ఉన్నత పాఠశాలలో చదువుతున్న 8వ తరగతి బాలికలకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేసింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా స్టిక్కర్లు తొలిగించి కొత్తవి అంటించి పంపిణీ చేశారు. సాంకేతిక సమస్యల వల్ల కొన్ని పంపిణీ చేయకుండా మూలకు చేర్చారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు పాఠశాలల గదుల్లో తుప్పుపడుతున్నాయి. వినుకొండ జడ్పీ ఉన్నత పాఠశాలలో 40 నిరుపయోగంగా ఉన్నాయి. దీనిపై పాఠశాల హెచ్ఎం నిల్వ సైకిళ్ల గురించి ఉన్నతాధికారులకు తెలియజేశారని ఎంఈవో జఫ్రుల్లా తెలిపారు.– న్యూస్‌టుడే, వినుకొండ

రోడ్డుపైనే విద్యుత్తు స్తంభం.. రాకపోకలకు విఘాతం

చిలకలూరిపేట పట్టణంలో ఆర్‌వీఎస్‌సీవీఎస్ పాఠశాల పక్క బజారులో విద్యుత్తు స్తంభం సిమెంటు రోడ్డుపైనే ఉంది. ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు, పాఠశాల, కళాశాల విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. అదే ప్రాంతంలో మూలమలుపు కూడా ఉండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారుతోంది. సమస్యపై పురపాలకం సహ ఏఈ కోటేశ్వరరావు మాట్లాడుతూ సీసీ రోడ్డు పై ఉన్న స్తంభాన్ని ఎవరికీ ఇబ్బంది లేకుండా రోడ్డు పక్కన ఏర్పాటు చేస్తామని తెలిపారు. **- న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం**

ఇన్‌ఛార్జి ఏఈ నియామకం

శావల్యాపురం, న్యూస్‌టుడే : శావల్యాపురం మండల పంచాయతీ రాజ్ ఇన్‌ఛార్జి ఏఈగా వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ప్రస్తుతం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కె.వెంకటేశ్వరస్వామి ఉద్యోగ విరమణ చేయడంతో పీఐయూ విభాగంలో ఎ.ఇ.గా వ్యవహరిస్తున్న వెంకటేశ్వర్లును నియమిస్తూ జిల్లా పంచాయతీరాజ్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

వైకాపా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గోపిరెడ్డి

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లాను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డాగా మారుస్తానని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నియామక ప్రకటన విడుదల చేయడంతో పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం అపార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన్ని కలిసి అభినందనలు తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల సమన్వయకర్తలను సంప్రదించుకుంటూ, వారి సూచనలు, సలహాలు స్వీకరిస్తూ పార్టీని బలోపేతం చేస్తానని ఆయన తెలిపారు.

నిరసన కార్యక్రమం విజయవంతం చేయండి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా జులై 5న చిలకలూరిపేటలో జరిగే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో మంగళవారం సమావేశంలో పాల్గొన్న ఆయన మట్లాడుతూ గృహాలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోకపోతే మరో విద్యుత్తు ఉద్యమం తప్పదని హెచ్చరించారు. స్మార్ట్ మీటర్ల విధానం, సర్దుబాటు ఛార్జీల విధానాన్ని తొలగించాలన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి మూడేళ్లకు ఒకసారి కమ్యూనిస్టు పార్టీ మహాసభలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుదన్నారు. దీనిలో భాగంగా మండల, జిల్లా మహాసభలు జరుగుతాయన్నారు. రాష్ట్రంలో 26 జిల్లాల మహాసభలు పూర్తయిన తర్వాత ఆగస్టు 23, 24, 25 ఒంగోలులో రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

అవీ ఇవీ

రొట్టెల పంపిణీ

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ముస్లింలకు ముఖ్యమైన జులై నెలలో కర్బలా యుద్ధంలో అమరులైన హుస్సేన్ ఇబ్న్ అలీ, అతని అనుచరుల త్యాగాన్ని గుర్తు చేసుకుంటారని జిల్లా ఎంఐఎం పార్టీ నాయకుడు కరిముల్లా అన్నారు. మొహరం సందర్భంగా ఓవైసీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

కళాకారులు లావణ్య, విజయరాజును సన్మానిస్తున్న గుమ్మడి తదితరులు

కళాకారులకు సన్మానం

వినుకొండ రూరల్: వెల్లటూరు రోడ్డులోని గుమ్మడి వృద్ధాశ్రమాన్ని మంగళవారం ఈటీవీ పాడుతా తీయగా ఆర్కెస్ట్రా బృంద సభ్యులు సీహెచ్ విజయరాజు, గాయకురాలు లావణ్య సందర్శించి బియ్యం, పండ్లు అందజేశారు. ఈసందర్భంగా వారిని ఆశ్రమ నిర్వాహకులు వెంకటేశ్వర్లు తదితరులు సత్కరించారు.

మెట్ల మార్గం శుభ్రం

వినుకొండ, న్యూస్‌టుడే: తొలిఏకాదశి సందర్భంగా కొండమెట్ల మార్గం శుభ్రం చేయడంతో పాటు కొండపైన పెరిగిన కంపచెట్లు, గడ్డి తొలిగిస్తున్నారు. భక్తుల సందర్శనకు ఇబ్బంది కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 6న భారీ తిరునాళ్ల సందర్భంగా వేలాది మంది భక్తులు కొండపైన రామలింగేశ్వరస్వామిని దర్శించుకునేందుకు వస్తున్నందున పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. దేవదాయశాఖ వినుకొండ గ్రూపు కార్యనిర్వహణాధికారి సుధాకరరెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుభాష్‌చంద్రబోస్, ఏఈఈ ఆదినారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఇస్మాయిల్ ఏర్పాట్లను పరిశీలించారు.

విద్యుత్తు ఉపకేంద్రానికి ప్రత్యామ్నాయ లైను ఏర్పాటు

నూజండ్ల, న్యూస్‌టుడే: నూజండ్ల విద్యుత్తు ఉప కేంద్రానికి ప్రత్యామ్నాయ లైను పనులు మంగళవారం చేపట్టారు. విద్యుత్తు సరఫరా నిలిపి వేసి లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. అధికారులు, సిబ్బంది ముమ్మరంగా పనులు నిర్వహిస్తున్నారు. బాపట్ల జిల్లా ఈదర నుంచి అప్పాపురం, నూజండ్లకు లైన్ ఏర్పాటు చేశారు. ఉపకేంద్రానికి కలపడం కోసం సరఫరా నిలిపి వేసి లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. సాయంత్రానికి లైను పూర్తి చేయనున్నట్లు ఏఈ సుధాకర్ తెలిపారు. దీంతో దశాబ్దాల కాలం నాటి సమస్య తీరనుంది.

పంటల బీమా సద్వినియోగం చేసుకోండి

మాట్లాడుతున్న నరసరావుపేట వ్యవసాయశాఖ సహాయ సంచాలకుడు శ్రీనివాసరావు

రొంపిచర్ల: ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్ట పోకుండా ప్రభుత్వం రైతులకు బీమా సౌకర్యం కల్పిస్తోందని దానిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారులు కోరారు. నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వారు పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు..

చిలకలూరిపేట గ్రామీణ : చిలకలూరిపేట కొత్త యార్డులో ఏర్పాటు చేసిన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రానికి గ్రేడింగ్ చేసిన పొగాకును తెచ్చి క్వింటా రూ.9వేల నుంచి రూ.12వేల వరకు ధర పొందాలని నరసరావుపేట డివిజన్ వ్యవసాయ సహాయసంచాలకుడు కేవీ శ్రీనివాసరావు కోరారు.

ప్రతి ఇంటికి సుపరిపాలన తొలి అడుగు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నెలరోజుల పాటు నిర్వహిస్తున్నట్లు తెదేపా జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రానికి నాలుగోసారి సీఎంగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన నేపథ్యంలో ప్రభుత్వ విజయాలను ప్రజలకు తెలియజేయడం, ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే లక్ష్యంగా ప్రతి ఇంటికి వెళ్లాలన్నది లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, తెదేపా కుటుంబ సాధికారత సభ్యులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

గృహహింస బాధిత మహిళలకు అండ

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: గృహహింస బాధిత మహిళలకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ అండగా నిలుస్తుందని, అందుకు టోల్‌ఫ్రీ నంబరు 15100ను సంప్రదించాలని మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్, 13వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి ఎన్. సత్యశ్రీ మంగళవారం తెలిపారు. బాధిత మహిళలకు చట్ట ప్రకారం ఆర్థిక, ఆరోగ్య, ఉచిత నివాస, చట్టపరమైన సహాయాలు అందుతాయన్నారు. ఎలాంటి సమస్య ఎదురైనా టోల్‌ఫ్రీ నంబరును వినియోగించుకోవాలని సూచించారు.

వైద్యుడు కొల్లా అమర్‌ను సత్కరించిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

వైద్యులకు సత్కారం

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేటలో వైద్యుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రముఖ చిన్న పిల్లల వైద్యుడు కొల్లా అమర్‌ను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సత్కరించి అభినందనలు తెలిపారు. వైద్యులు ముప్పాళ్ల హనుమంతరావు, బలరామ కృష్ణ తేజస్వినిలను, సెంట్రల్ బ్యాంక్ మేనేజర్, సిబ్బంది సత్కరించారు. వైద్యులు కందిమళ్ల వాసుదేవరావు, తేజస్వి దంపతులను కూడా సత్కరించారు.

వినుకొండ రూరల్: ఎన్టీఆర్ వైద్యసేవ వైద్యమిత్రల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి వినుకొండ ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ శ్రీనివాసరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



సూపరింటెండెంట్‌ను అభినందిస్తున్న బుజ్జి

ప్రజలకు అత్యున్నత సేవలే లక్ష్యం

వేడుకల్లో బ్యాంక్ ఆర్ఎం రవికుమార్, డీఈవో చంద్రకళ తదితరులు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: దేశంలో ప్రజలకు అత్యున్నత సేవలు అందించడమే లక్ష్యంగా ఎస్‌బీఐ కృషి చేస్తుందని ప్రాంతీయ మేనేజర్ రవికుమార్ పేర్కొన్నారు. నరసరావుపేటలోని ఎస్‌బీఐ ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం బ్యాంకు 70వ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీఈవో చంద్రకళ హాజరయ్యారు. పట్టణంలోని అమ్మనాన్న ప్రేమాలయం వృద్ధుల ఆశ్రమానికి నిత్యావసరాలు, రెండు మంచాలు అందజేశారు.

శావల్యాపురం : విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే బ్యాంకు నిర్వహణ పూర్తి అవగాహన ఉండాలని శావల్యాపురం ఎస్‌బీఐ మేనేజరు వలేటి ప్రసాదు తెలిపారు. మంగళవారం బ్యాంకు 70వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శావల్యాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలోని 8,9,10 తరగతుల్లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందజేశారు.

గంజాయి విక్రేతల అరెస్టు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే: చిలకలూరిపేటలో గంజాయి విక్రయిస్తూ, తాగుతున్న యువకులను పోలీసులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. పట్టణ సీఐ రమేష్ వివరాల మేరకు.. చిలకలూరిపేట పట్టణంలోని జాగుపాలెం, కొత్త ఓగేరు వాగు బ్రిడ్జి వద్ద దాసరి పవన్ సాయి, కటికల సింగయ్య, వేముల దుర్గాప్రసాద్ ముగ్గురు యువకులు గంజాయి తాగడంతో పాటు విక్రయిస్తున్నారు. పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు సీఐ పి.రమేష్ ఆధ్వర్యంలో ఎస్సై పి.హాజరత్తయ్య, సిబ్బంది వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేసి, మంగళవారం కోర్టులో హాజరుపరిచారు.

జూదరుల..

ఈపూరు: ఈపూరు శివారులోని పొలాల్లో జూద స్థావరంపై మంగళవారం దాడులు చేసినట్లు ఎస్సై ఉమామహేశ్వరరావు తెలిపారు. జూదం ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టుచేసి వారి వద్ద నుంచి రూ.2,950 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. నిందితులను బుధవారం కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్సై చెప్పారు.

బంగారు గొలుసు చోరీ

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: ఇంట్లోని బీరువాలో ఉన్న బంగారు గొలుసు అపహరించారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసుల వివరాల మేరకు.. వినుకొండ పట్టణంలోని రిలయన్స్ పెట్రోల్ బంకు వెనుక నివసించే పెద్దిరెడ్డి అంజమ్మ మూడు సవర్ల బంగారు గొలుసు, రూ. 500 నగదు బీరువాలో ఉంచారు. మంగళవారం నగదు అవసరం కాగా బీరువా తెరవగా అందులోని గొలుసు కనిపించలేదు. దీంతో దొంగలు అపహరించినట్లు నిర్ధారించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

లింకు దస్తావేజులు పోయినవి
తేలప్రోలు శ్రీనివాసరావు S/o క్రిష్ణారావు పండరీపురం, చిలకలూరిపేట మండలం మరియు గ్రామానికి చెందినవారు. చిలకలూరిపేట సబ్ రిజిష్టర్ ఆఫీసులో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు నెం 2747/2023 వాటి లింకు డాక్యుమెంట్ నెం 2557/2000 యన్.ఆర్.టి. సెంటర్‌కు వెళ్తుండగా మార్గమధ్యలో పోయినవి. దొరికిన వారు తెలియజేయగలరు.
Cell : 81061 54224

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? కాకిరాల గ్రామంలోని మురుగు కాలువలో పూడిక పేరుకుపోయి, దుర్వాసన వస్తోంది. - గ్రామస్థులు ✔ సిబ్బందిని పంపి రెండ్రోజుల్లో శుభ్రతా చర్యలు చేపడతాం. - మస్తాన్ హుసేన్, కార్యదర్శి

? ముటుకూరు ఎస్సీ కాలనీలోని మురుగు కాలువల్లో నీరు కదలక దుర్వాసన వస్తోంది. - కాలనీ వాసులు
✔ వారం రోజుల్లో కాలువల్లోని చెత్తాచెదారం తొలగిస్తాం. - గజేంద్రనాథ్, కార్యదర్శి – న్యూస్‌టుడే, దుర్గి

? పట్టణంలోని రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్, వైవీ రెడ్డి కాంప్లెక్స్ మధ్య రోడ్డుపై చెత్త, వ్యర్థాలు పడేస్తున్నారు. - స్థానికులు, పాతబస్టాండ్ ✔ చెత్త, వ్యర్థాలు రోడ్డుపై లేకుండా తొలగిస్తాం. - విజయసారథి, శానిటరీ ఇన్‌స్పెక్టర్. - న్యూస్‌టుడే, సత్తెనపల్లి

? నగర పంచాయతీ పరిధిలోని 4వ వార్డు శివాలయం పరిసర ప్రాంతాల్లో కొందరు ఆకతాయిలు మద్యం తాగుతూ.. పరిసరాలను అశుభ్ర పరుస్తున్నారు. - శ్రీనివాసరావు, స్థానికుడు
✔ ఆలయ పరిసర ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తాం. ఆకతాయిలను పట్టుకుని చర్యలు తీసుకుంటాం. - భాస్కర్, సీఐ. - న్యూస్‌టుడే, దాచేపల్లి

? ముస్సాపురం గ్రామంలోని పలు వీధుల్లో దీపాలు వెలగడం లేదు. రాత్రివేళల్లో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - గోపి, ముస్సాపురం ✔ కార్యదర్శి ద్వారా సమస్యను పరిష్కరిస్తాం. - సోమయాజులు, ఎంపీడీవో. – న్యూస్‌టుడే, పెదకూరపాడు

ముళ్ల పొదల తొలగింపు

స్పందనకు వందనం

బెల్లంకొండ, న్యూస్‌టుడే: బెల్లంకొండ నుంచి వన్నాయపాలెం వెళ్లే డొంక రోడ్డుకు ఇరువైపులా ఏపుగా ముళ్ల పొదలు పెరిగాయి. రాకపోకలకు ఇబ్బందులు తలెత్తాయి. ఈ సమస్యపై జూన్ 19న 'ముళ్ల పొదుచుకువస్తున్నాయ్' అనే శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు సర్పంచి జ్యోతి సముద్రం స్పందించారు. పొక్లెయిన్ ద్వారా ముళ్ల పొదలను తొలగించే కార్యక్రమం చేపట్టారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఏఈ సైదారావు తెలిపారు. కొండమోడులోని 11 కేవీ ఫీడర్‌లో లైన్ల మరమ్మతుల దృష్ట్యా శ్రీనివాసకాలనీ, బ్రహ్మనందరెడ్డి కాలనీ, [illegible] ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.
బెల్లంకొండ: మండలంలోని [illegible] ఫీడర్ లైన్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు [illegible] గ్రామాలకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ [illegible] తెలిపారు.

శిరస్త్రాణంతో ప్రాణరక్షణ

రాజుపాలెం: ద్విచక్ర వాహనదారులు శిరస్త్రాణం ధరిస్తే ప్రమాదాల జరిగినప్పుడు ప్రాణహాని లేకుండా ఉంటుందని ఎస్సై [illegible] సూచించారు. [illegible] కొండమోడు కూడలిలో, గుంటూరు-మాచర్ల రహదారిపై మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టి, ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించారు.

వేంకటేశ్వర ఆలయ వార్షికోత్సవం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: మండాది గ్రామంలో మంగళవారం పద్మావతి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. స్వామికి ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు చేశారు. కల్యాణోత్సవం, గ్రామోత్సవం నిర్వహించారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

మాచర్ల (కారంపూడి): ఎస్బీఐ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం మాచర్లలోని బ్యాంకు ఆవరణలో ఖాతాదారుల సమక్షంలో నిర్వహించారు. కేకు కోసి మేనేజర్ సతీష్‌కుమార్ ఖాతాదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్నామన్నారు. బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వరదొస్తే.. వంతెన నిలుస్తుందా?

పెదకూరపాడు, న్యూస్‌టుడే

కనిపించని రక్షణ గోడలు.. పాడైన పిల్లర్లు.. కోతకు గురైన అనుసంధాన దారులు.. పెచ్చులూడుతున్న స్లాబ్‌లు.. ఇది పెదకూరపాడు నియోజకవర్గంలోని పలు రహదారుల్లో వంతెనల దుస్థితి. పాతకాలం నాటి చప్టాలు, వారధులపై రాకపోకలు సాగించాలంటే ప్రజలు భయపడుతున్నారు. ఏళ్ల కిందటి నిర్మాణాలు శిథిలావస్థకు చేరాయి. వానలు, వరదలు వస్తే.. ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని బెంబేలెత్తిపోతున్నారు. ప్రమాదం జరగక ముందే కనీసం మరమ్మతులు చేయించాలని అధికారులు, పాలకులను కోరుతున్నారు.

పాటిబండ్ల దారిలో..

పెదకూరపాడు నుంచి పాటిబండ్ల వెళ్లే మార్గంలో డంపింగ్ యార్డు సమీపాన వంతెన శిథిలావస్థకు చేరింది. స్లాబ్‌కు బీటలు వారాయి. గత వైకాపా పాలనలో రహదారి నిర్మించినా, వంతెనకు మరమ్మతులు చేపట్టలేదు. 75 త్యాళ్లూరు ఉన్నత పాఠశాలకు వెళ్లే మార్గంలోనూ శిథిల వంతెన ప్రమాదకరంగా మారింది. రెయిలింగ్ లేక ఎప్పుడు ఏ ముప్పు జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. పెదకూరపాడు పాలకేంద్రం, పంచాయతీ కార్యాలయం సమీపంలోని వంతెనలు అంతే.

రక్షణ గోడలేవీ..

బెల్లంకొండ: మండల పరిధిలోని నాగిరెడ్డిపాలెం - నందిరాజుపాలెం, బెల్లంకొండ క్రాస్‌రోడ్డు, చౌటపాపాయపాలెం గ్రామాలకు వెళ్లే రహదారులపై వంతెనలు శిథిలమయ్యాయి. కనీసం రక్షణ గోడలు లేవు.

పెదమద్దూరు వాగుపై..

అమరావతి: అమరావతి- విజయవాడ రోడ్డులో పెదమద్దూరు వాగుపై దశాబ్దాల కిందట గ్రామస్థుల సహకారంతో నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరింది. భారీ వాహనాలు వెళ్లే సమయంలో అది కదులుతోంది. రాజధాని అమరావతి పనులు ఊపందుకోవడంతో హైదరాబాద్ నుంచి సామగ్రితో వచ్చే వాహనాలు ఈ మార్గంలోనే ప్రయాణిస్తున్నాయి. ఈ మార్గంలో రద్దీ పెరిగింది. గతంలో వరదలకు వంతెన దెబ్బతినడంతో కొన్నాళ్లు రాకపోకలు నిలిపేశారు. పక్కనే కొత్త వంతెన పనులు నత్తనడకన సాగడంతో ఎప్పుడు పూర్తవుతుందో తెలియని పరిస్థితి. ఈసారి పెదమద్దూరు వాగుకు వరద వస్తే పరిస్థితి ఏమిటన్న ఆందోళన అందరిలో నెలకొంది.

యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: యువతకు ఉద్యోగాలు కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. యాభై కంపెనీలు తీసుకొచ్చి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు చెప్పారు. మంగళవారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని ఆరోపించారు ప్రజల ఆరోగ్యంతో ఆడుకున్నారన్నారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. పెదగార్లపాడులో సిమెంట్ ఫ్యాక్టరీతో భూములు కోల్పోయిన 50 మందికి ఉద్యోగాలు ఇప్పిస్తున్నామని చెప్పారు. ఫ్యాక్టరీ వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం ఇప్పిస్తున్నట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి రైతులకు ఎందుకు నష్టపరిహారం ఇప్పించలేదని ఆయన ప్రశ్నించారు. గురజాల మండలం మాడుగుల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం బుధవారం ప్రారంభమవుతుందని చెప్పారు.

తేమ లేకుండా విత్తనం వేయొద్దు

రెడ్డిగూడెం(రాజుపాలెం), న్యూస్‌టుడే: భూమిలో తేమ లేకుండా విత్తనాలు నాటొద్దని ఏడీఏ హనుమంతరావు సూచించారు. మంగళవారం రెడ్డిగూడెంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని ఖరీఫ్‌లో సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. కృత్రిమ ఎరువుల వినియోగం వద్దని, సేంద్రియ వ్యవసాయం వైపు అన్నదాతలు దృష్టి సారించాలని కోరారు. ఏవో వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

పడవల నిర్వహణకు వేలం పాటలు 3న

అచ్చంపేట, న్యూస్‌టుడే: కృష్ణానది తీరంలోని చింతపల్లి, గింజుపల్లి పడవ, మాదిపాడు బల్లకట్టు, మాచవరం మండలం గోవిందాపురం బల్లకట్టు, అమరావతి మండలం దిడుగు పడవల నిర్వహణ ద్వారా రేవులలో సుంకం వసూలుకు వేలం పాటలు ఈనెల 3న నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. గుంటూరు జడ్పీ కార్యాలయంలో వేలం ఉంటుందన్నారు.

వైద్యులు.. ప్రత్యక్ష దైవాలు

పెదకూరపాడు, న్యూస్‌టుడే: ప్రాణాన్ని కాపాడే వైద్యులు ప్రత్యక్ష దైవాలని, కరోనా సహా అన్ని ఆరోగ్య విపత్తుల కాలంలో వారి సేవలు త్యాగపూరితమైనవని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం వైద్య సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. [illegible]

సత్తెనపల్లి: పట్టణంలో వివిధ సంస్థల ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం మంగళవారం నిర్వహించారు. [illegible]

అచ్చంపేట: వైద్య వృత్తి పవిత్రమైందని వైద్యుడు మధుసూదనరావు తెలిపారు. అచ్చంపేటలో ఆర్ఎంపీ, పీఎంపీల ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించారు. సంఘం ప్రతినిధులు షేక్ అబ్దుల్లా, కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, సునీల్‌కుమార్, శ్రీనివాసరావు తదితరులు మాట్లాడారు.

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: మాచర్లలోని వైద్యులను లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించారు. క్లబ్ గవర్నర్ [illegible] మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తున్నారు. వైద్యులు మురళీకృష్ణ, ఉషారాణి, సౌమ్య, హరీష్ తదితరులను సత్కరించారు.

రెంటచింతల, న్యూస్‌టుడే: మంచి వైద్యుడు అనిపించుకునేలా ప్రతి ఒక్కరి పనితీరు ఉండాలని పీహెచ్‌సీ వైద్యుడు కృష్ణారెడ్డి అన్నారు. స్థానిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వైద్యులు కృష్ణారెడ్డి, ప్రదీప్ కుమార్‌రెడ్డిలను సన్మానించారు.

పెదకూరపాడు సీహెచ్‌సీలో కేకు కోస్తున్న వైద్యులు, సిబ్బంది

సత్తెనపల్లి: సూపరింటెండెంట్ లక్ష్మణరావును సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

పింఛనుతో పేదలకు ఆసరా

ఓర్వకల్లు(అచ్చంపేట), న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పేదలకు ఆసరాగా నిలుస్తాయని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. మంగళవారం ఆయన ఓర్వకల్లులో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామసభలో మాట్లాడారు. [illegible]

ఓర్వకల్లులో పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

సత్తెనపల్లి: ఎన్టీఆర్ భరోసా పథకంతో సామాజిక భద్రతా పింఛనుదారుల గౌరవాన్ని రాష్ట్ర ప్రభుత్వం పెంచిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని 16వ వార్డులో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల నగదును ఇంటింటికి వెళ్లి ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. మున్సిపల్ మాజీ ఛైర్మన్ రామస్వామి, డీఈ మధుసూదనరావు, కౌన్సిలర్ [illegible]

కారంపూడిలో నగదు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి

కారంపూడి: [illegible]

కార్యకర్తలకు అండ: తెదేపా కార్యకర్తలకు అండగా ఉండి, వారి కుటుంబాలకు భరోసా ఇస్తుందని ఎమ్మెల్యే జూలకంటి అన్నారు. కారంపూడి మండలం నరమాలపాడు గ్రామానికి చెందని పార్టీ కార్యకర్త రవికుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, ఆయన కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కును మంగళవారం ఎమ్మెల్యే అందించారు.

ఇలా వెళ్లొద్దు.. భద్రం బిడ్డో!

దాచేపల్లి నుంచి శ్రీనగర్ గ్రామానికి ఆటోలో ప్రమాదపుటంచున విద్యార్థులు ప్రయాణం చేశారు. ఆటోవాలాలు సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించుకోవడంతోపాటు ఆటో వెనుక ముగ్గురు చిన్నారులు నిలబడ్డారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. అధికారులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వాహనాలపై చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, దాచేపల్లి

డొంక రోడ్డుకు కొత్త రూపు

www.JANAKULA.IN

రూపుదిద్దుకున్న దారి

మండల పరిధి పెదమక్కెనలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ చొరవతో డొంక రోడ్డుకు కొత్త రూపు వచ్చింది. రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలన్న రైతుల విన్నపం మేరకు ఎంపీ స్పందించారు. యంత్రాన్ని సమకూర్చారు. దానికి ఇంధన, నిర్వహణ ఖర్చుల నిమిత్తం రూ.1.30 లక్షలు రైతులు స్వచ్ఛందంగా పోగేశారు. యార్డు ఛైర్మన్ కోమటినేని శోభారాణి, శ్రీనివాసరావు దంపతులు మరో రూ.లక్ష విరాళమిచ్చారు. రోడ్డు వెడల్పుకు కొందరు రైతులు సహకరించి కొంత స్థలాన్ని విడిచిపెట్టారు. స్థానిక నాయకులు కోమటినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కె.రత్తయ్య, కె.అప్పారావు, వెంకటేశ్వర్లు, హరిబాబు, ఎం.కృష్ణ, రైతుల సహకారంతో పెదమక్కెన నుంచి కొత్రపాడు వెళ్లే సుమారు 2.5 కిలోమీటర్ల గ్రావెల్ రహదారికి మరమ్మతులు చేపట్టారు. ఎగుడుదిగుడు రోడ్డు కొత్త రూపు సంతరించుకుంది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే, సత్తెనపల్లి గ్రామీణ

సైబర్ నేరాలపై అవగాహన

మాచర్ల (కారంపూడి), న్యూస్‌టుడే: మాచర్ల మండలం అలుగురాజుపల్లి సమీపంలోని న్యూటన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలతో కలిగే అనర్థాలపై అవగాహన కార్యక్రమం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా నేషనల్ సైబర్ క్రైమ్ చీఫ్ అడ్వైజర్ ప్రదీప్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. కళాశాల సెక్రటరీ శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపల్ జగదీష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎయిర్ పిస్టల్ పోటీలకు అర్హత

రెంటచింతల: రెంటచింతల-2 సచివాలయ మహిళా పోలీస్ చిన్నపురెడ్డి శివకోటేశ్వరమ్మ ఎయిర్ పిస్టల్ పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. త్వరలో కేరళ రాష్ట్రంలో జరగనున్న పోటీలకు ఏపీ తరపున పాల్గొననున్నారు. 2023లో జరిగిన అంతర జిల్లా పోటీల్లో బంగారు పతకం సాధించినట్లు ఆమె తెలిపారు.

ఇంటింటికీ వెళదాం.. ప్రగతి వివరిద్దాం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: విధ్వంసం నుంచి వికాసం వైపునకు రాష్ట్రం అడుగులు వేస్తుందని, కూటమి పాలనలో ఏడాదిలోనే ఎన్నో అద్భుతాలు ఆవిష్కృతమయ్యాయని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని రఘురామ్‌నగర్ ప్రజావేదికలో మంగళవారం పార్టీ శ్రేణులతో సుపరిపాలనలో తొలి అడుగు.. ఇంటింటికీ తెదేపా కార్యక్రమంపై ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు తీయిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ఏడాదిలో రూ.25 కోట్ల మేరకు అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు కన్నా చెప్పారు. ప్రతి ఇంటికి పార్టీ శ్రేణులు వెళ్లి ఏడాదిలో ప్రభుత్వం చేసిన మంచిని వివరించాలని కోరారు.

ఉపాధ్యాయులకు సత్కారం

పెదకూరపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యాభివృద్ధికి అంకితభావంతో విధులు నిర్వహించిన ఉపాధ్యాయులు రహంతుల్లా, దర్శి నిర్మలసేవలు ఆదర్శనీయమని ఎంఈవో సత్యనారాయణ అన్నారు. బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులను హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఘనంగా సత్కరించారు. హెచ్ఎం సాంబశివరావు పాల్గొన్నారు.
ముప్పాళ్ల: మండలంలోని మాదల జడ్పీ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ పదోన్నతిపై ప్రధానోపాధ్యాయులుగా బదిలీ అయిన రమేష్, అమర శ్రీనివాస్, పూర్ణచంద్రరావులతోపాటు మరో తొమ్మిది మంది ఉపాధ్యాయుల్ని సత్కరించారు. ప్రధానోపాధ్యాయుడు సురేష్‌బాబు పాల్గొన్నారు.

ఇంటింటా చెత్త సేకరణపై ఆరా

నకరికల్లు: నకరికల్లు మండలం నర్సింగపాడులో మంగళవారం ఉదయం ఇంటింటా చెత్త సేకరణపై ఎంపీడీవో జి.కాశయ్య, ఈవోపీఆర్డీ ప్రసాద్ ఆరా తీశారు. పంచాయతీ సిబ్బంది తడి పొడి చెత్తను వేరు చేసి సేకరించాలన్నారు. వర్మీ కంపోస్టు ఎరువును తయారు చేయాలని సూచించారు. చెత్త నుంచి సంపద కేంద్రంలో మొక్కలు నాటారు.

'అధీకృత డీలరు వద్దే విత్తనాలు కొనండి'

మాచవరం: ఖరీఫ్ సీజను నేపథ్యంలో రైతులు గుర్తింపు పొందిన డీలరు వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని ఏవో రామమ్మ కోరారు. విత్తన సంచులను జాగ్రత్తగా దాచుకోవాలని చెప్పారు. మంగళవారం కొత్తగణేశునిపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.

'కష్టపడ్డ ప్రతి కార్యకర్తను గుర్తుపెట్టుకుంటా'

మాచవరం, న్యూస్‌టుడే: తెదేపా కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తు పెట్టుకొని, తగిన గుర్తింపు ఇస్తానని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు స్పష్టం చేశారు. పిన్నెల్లిలోని ముస్లిం బజారు, ఎస్సీ కాలనీ, రామచంద్రాపురంలో ఆయన పర్యటించారు. గత ఎన్నికల్లో విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

గ్రానైట్ లారీల పట్టివేత

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: వాణిజ్య పనులశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని బైపాస్‌రోడ్డులో ఆ శాఖ అధికారులు మంగళవారం తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో ఎలాంటి పత్రాలు లేకుండా గ్రానైట్‌ను తరలిస్తున్న నాలుగు లారీలను పట్టుకున్నారు. వాటిని నడికూడి వ్యవసాయ మార్కెట్ యార్డుకు తరలించినట్లు అధికారులు తెలిపారు. తనిఖీల్లో డిప్యూటీ అసిస్టెంటు కమిషనర్ ఎం.రవికుమార్, అసిస్టెంటు కమిషనర్ వి.భార్గవ్, జీఎస్టీఓ పీటర్‌బాబు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనుల పరిశీలన

పిడుగురాళ్ల: పట్టణంలో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను ఈఈ వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు. కొన్ని రోజుల నుంచి పనులు జరుగుతున్నాయి. నాణ్యతపై ఆరా తీశారు. డీఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఏఈ రోహిణి పాల్గొన్నారు.

మినీ లారీ ఢీకొని యువతి దుర్మరణం

పిడుగురాళ్ల: రోడ్డు దాటుతున్న యువతిని మినీ లారీ ఢీకొన్న ఘటన మంగళవారం రాత్రి పట్టణంలోని పెద్దమసీదు సెంటరులో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పట్టణంలోని పఠానువలి కుమార్తె అప్సా (25) ఓ మొబైల్ దుకాణంలో పనిచేస్తోంది. దుకాణం నుంచి ఇంటికి వెళ్లడానికి రోడ్డు దాటుతుండగా గుంటూరు వైపు వెళ్లే మినీ లారీ ఢీకొంది. దీంతో యువతికి తీవ్రగాయాలయ్యాయి. యువతిని చికిత్స కోసం ఓ ప్రైవేట్ ఆసుపత్రి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. యువతికి మరో రెండు నెలల్లో వివాహం చేయాలని తల్లిదండ్రులు భావిస్తుండగా, రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివనాగరాజు చెప్పారు.

సమస్యలు పరిష్కరించాల్సిందే

కార్మికుల ప్రదర్శన

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పట్టణంలో మంగళవారం ప్రదర్శన చేశారు. కార్మికులు నల్ల కండువాలు ధరించి రోడ్లు భవనాల అతిథిగృహం నుంచి ఐలాండ్ సెంటరు దాకా ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ నాయకుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఇంజినీరింగ్ కార్మికులకు నైపుణ్యాన్ని బట్టి వేతనాలు ఇవ్వాలని కోరారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

డెంగీ మాసోత్సవ ప్రదర్శన

క్రోసూరు (అచ్చంపేట), న్యూస్‌టుడే: జులై మాసాన్ని వైద్యఆరోగ్యశాఖ డెంగీ మాసోత్సవంగా ప్రకటించిందని క్రోసూరు పీహెచ్‌సీ వైద్యుడు షాద్ పేర్కొన్నారు. మంగళవారం చైతన్య ప్రదర్శన నిర్వహించి, గోడ పత్రికలు ఆవిష్కరించారు. ఆరోగ్య విస్తరణాధికారి శ్యాంసన్ ఆధ్వర్యంలో డెంగీ నివారణ ప్రతిజ్ఞ చేశారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి షేక్ బేగ్, స్టాఫ్‌నర్సు అంజమ్మ, పర్యవేక్షకులు శివుడు, ప్రభాకర్ పాల్గొన్నారు.

క్రోసూరులో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య ఉద్యోగులు

బెల్లంకొండ, న్యూస్‌టుడే: వర్షాకాలంలో దోమల ఉద్ధృతి పెరుగుతుందని, కాలానుగుణ వ్యాధుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని చంద్రాజుపాలెం పీహెచ్‌సీ వైద్యాధికారి దీపిక తెలిపారు. జాతీయ డెంగీ నివారణ మాసోత్సవ ర్యాలీ నిర్వహించారు. వైద్యుడు కిరణ్ కుమార్, సీహెచ్‌వో మణికుమారి పాల్గొన్నారు.

వాళ్లు అంతే.. వీళ్లూ ఇంతే!

స్వచ్ఛ సంకల్పానికి తూట్లు

భట్రుపాలెంలో కాలువ దుస్థితి

న్యూస్‌టుడే, దాచేపల్లి

ఆరోగ్య సమాజమే లక్ష్యంగా స్వచ్ఛ భారత్, స్వచ్ఛ సర్వేక్షణ్ తదితర కార్యక్రమాలు చేపడుతున్నారు. చెత్త, వ్యర్థాలు రోడ్ల పక్కన, బహిరంగ ప్రదేశాల్లో వేయొద్దని అధికారులు, పాలకులు సూచిస్తున్నారు.. అంతవరకే తమ పని అన్నట్లు చేతులు దులిపేసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్యం మెరుగుపరచడంలో విఫలమవుతున్నారు. మరోవైపు ప్రజలు కూడా అధికారులు చెప్పింది చెవికి ఎక్కించుకోవడం లేదు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నా పట్టించుకోవడం లేదు. గ్రామాల్లో ఇళ్ల పక్కన, ప్రధాన రహదారుల వెంట ఎక్కడపడితే అక్కడ చెత్త పడేస్తున్నారు. స్వచ్ఛ సంకల్పానికి తూట్లు పొడుస్తున్నారు.

ఏ గ్రామం చూసినా..

దాచేపల్లి మండలం కాట్రపాడు - భట్రుపాలెం మధ్యలో రహదారిపై చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. భట్రుపాలెంలో తాగునీటి పైపులకు లీకులు ఏర్పడి రోడ్లపై నీరు పారుతూ కలుషితమవుతున్నాయి. ముత్యాలంపాడు గ్రామంలో బహుళ ప్రయోజన సౌకర్య కేంద్రం వద్ద చెత్త డంపింగ్ యార్డును తలపిస్తోంది. ఎస్సీ కాలనీలో మురుగు కాలువలు పూడిపోయాయి.

✦ పిచ్చి మొక్కలు, జమ్ము, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండాయి. పెదగార్లపాడులోని పలు వీధుల్లో మురుగు కాలువలు పూడికతో నిండిపోయాయి. మాదినపాడులో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు.

✦ ప్రధాన వీధిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద మురుగు నిల్వ ఉంటోంది. దోమలు, దుర్వాసనతో స్థానికులు అల్లాడుతున్నారు. కేసానుపల్లి నుంచి కారంపూడి వెళ్లే ప్రధాన రహదారి పక్కన కొందరు చెత్తను కుప్పలుగా పడేస్తున్నారు. తక్కెళ్లపాడు గ్రామ సరిహద్దులో చెత్త వేసి, నిప్పు పెడుతున్నారు.

పెదగార్లపాడులోని ఓ వీధి ఇలా..

పారిశుద్ధ్య చర్యలు చేపడతాం

పారిశుద్ధ్య సిబ్బందితో ప్రతి రోజు ఇళ్ల వద్దకు వెళ్లి రిక్షాల ద్వారా చెత్త సేకరించేలా చర్యలు తీసుకుంటాం. మురుగు కాలువల్లో పూడిక తొలగిస్తాం. ఉన్నతాధికారులతో చర్చించి త్వరితగతిన చెత్త నుంచి సంపద సృష్టించే కేంద్రాలను గాడిన పెడతాం. వర్షాకాలం మరింత అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తాం. - వీరయ్య, ఎంపీడీవో

సొమ్ము ఇస్తేనే దస్త్రం కదిలేది

రెవెన్యూ శాఖలో అవినీతి బాగోతం

అమరావతి, న్యూస్‌టుడే: రెవెన్యూశాఖలో కొందరు అధికారుల అవినీతి పెచ్చుమీరుతోంది. అర్జీలు తీసుకొస్తున్న అన్నదాతల అవసరాలు గుర్తించి, వారి నుంచి వసూళ్లకు పాల్పడుతున్నారు. మండల పరిధిలోని లింగాపురానికి చెందిన ఓ రైతు తల్లి కొంతకాలం కిందట చనిపోయింది. ఆమె పేరున మూడెకరాల భూమి ఉంది. ఆమె మరణానంతరం వారసత్వంగా కుమారుడికి చెందాల్సి ఉంది. ఆ రైతు భూమిని తన పేరు మీద మార్చుకోవడానికి తహసీల్దార్ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు పరిశీలించిన రెవెన్యూ అధికారులు సరైన ధ్రువపత్రాలు లేవని తిరస్కరించారు. ఏం చేయాలో పాలుపోని రైతు కార్యాలయ సిబ్బందిని సంప్రదించగా.. నగదు ఇస్తే పని సులువు అవుతుందని ఉందని చెప్పడంతో ఆ రైతు సుమారు రూ.2 లక్షలకుపైగా ముట్టజెప్పినట్లు విమర్శలు వస్తున్నాయి. దీనిపై గ్రామస్థులు ఓ ప్రజాప్రతినిధికి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీనిపై తహసీల్దార్ డానియేల్‌ను అడగ్గా నగదు వసూలు చేసిన విషయం తనకు తెలియదని, కింది స్థాయి సిబ్బందితో ఆరా తీసి, తగిన చర్యలు తీసుకుంటామన్నారు.

లాభసాటి వ్యవసాయం చేద్దాం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి, రైతులకు సాగులో మెలకువలు నేర్పించి, తద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించడమే పొలం పిలుస్తోంది కార్యక్రమం ఉద్దేశమని వ్యవసాయాధికారి గంగాధర్ అన్నారు. మంగళవారం మండాది గ్రామంలో పత్తి పొలాలను పరిశీలించారు. సస్యరక్షణ చర్యలను రైతులకు వివరించారు.

ఈనాడు
పార్వతీపురం మన్యం

బుధవారం జులై 2, 2025

క్వాంటమ్.. విజ్ఞాన యానం



ఇంజినీరింగ్ విద్యలో ఇక మైనర్ కోర్సు

అమలుకు సిద్ధమైన జేఎన్‌టీయూ

న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

క్వాంటమ్ కంప్యూటింగ్.. ప్రస్తుతం ఎక్కడ విన్నా ఇదే పేరు.. ఆధునిక సాంకేతికత, అత్యాధునిక పరిజ్ఞానంతో పనిచేసే వ్యవస్థే ఈ విధానం. రెప్పపాటులోనే పని పూర్తిచేసే ఈ కంప్యూటర్లు రాష్ట్రంలో త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. ఆ దిశగా ఇప్పటికే 'క్వాంటమ్ వ్యాలీ' పేరుతో కూటమి ప్రభుత్వం ముందుకెళుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరంలోనే ఇంజినీరింగ్, డిగ్రీలో దీనిని మైనర్ కోర్సుగా పరిచయం చేసేందుకు విద్యాశాఖ అడుగులు వేస్తోంది. అందులో భాగంగా విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం అమలుకు సిద్ధమైంది.

3 క్రెడిట్లు..

విద్యాలయం: జేఎన్‌టీయూ గురజాడ
అనుబంధ కళాశాలలు: 26
కోర్సుకు ఇచ్చే క్రెడిట్లు: 03
సిలబస్ అంశాలు: అల్గారిథమ్స్, హార్డ్‌వేర్, మెమరీ, క్వాంటమ్‌తో కూడిన ఏఐ
ఎవరు చేయవచ్చు: కంప్యూటర్ సైన్స్‌తో పాటు అన్ని బ్రాంచుల విద్యార్థులు అర్హులు

బీటెక్‌లో..

ఇంజినీరింగ్ విద్యలో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ఈ ఏడాది మైనర్ కోర్సుగా పరిచయం చేస్తున్నారు. జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయంలో మూడు, నాలుగో సంవత్సరం విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. వీరు ఏదో ఒక సంవత్సరంలో ఈ కోర్సును చదువుకునేలా ఐచ్ఛికం చేశారు. సిలబస్ రూపకల్పన పూర్తయింది. ఈ కంప్యూటింగ్ గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, సీఎస్ఈ(ఏఐ)తో మిళితమై ఉంటుంది. విశ్వవిద్యాలయం పరిధిలో 26 అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలలకు సిలబస్‌ను అందించారు. ప్రత్యేకించి రిసోర్స్ పర్సన్లు లేకపోవడంతో అన్ని అనుబంధ కళాశాలల ఎఫ్‌డీపీ(ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం)ని నిర్వహించారు. 2000 మంది ఆచార్యులకు మరోసారి శిక్షణ ఇవ్వనున్నారు.

డిగ్రీలో ఇలా..

రాజ్యలక్ష్మి

రాజేశ్వరరావు

సింగిల్ మేజర్ విధానం అమల్లో ఉంది. ప్రస్తుతం రెండు ప్రధాన సబ్జెక్టులను చదువుతున్నారు. ఇక నుంచి డబుల్ మేజర్ విధానం తీసుకొచ్చే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. మేజర్‌తో పాటు మైనర్ కోర్సులను కూడా చదవాల్సి ఉంటుంది. సీఎస్‌సీ విద్యార్థులకు తప్పనిసరి. ఉదాహరణకు.. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు.. కంప్యూటర్ సైన్స్, గణితం సబ్జెక్టులను రెండు మేజర్లుగా చదువుతున్నారు. వీరంతా ఇప్పుడు మైనర్ కోర్సు కింద క్వాంటమ్ కంప్యూటింగ్ తీసుకోవాలి. త్వరలో అన్ని గ్రూపుల వారికి అందించే అవకాశం ఉందని **జేఎన్‌టీయూ ఉపకులపతి రాజ్యలక్ష్మి** తెలిపారు. విద్యార్థులతో పాటు తాము నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు కార్యశాలలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తు అంతా ఏఐ అనుసంధానిత క్వాంటమ్‌దేనని ఇంజినీరింగ్ విద్య నిపుణుడు **ఆర్.రాజేశ్వరరావు** వెల్లడించారు. ఈ కోర్సుకు మూడు క్రెడిట్లు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

సమస్యలు చెప్పండి.. పరిష్కారం పొందండి

వర్షాలు పడటంతో మలేరియా, వైరల్ జ్వరాలు విజృంభిస్తున్నాయి. ఆసుపత్రులకు రోగులు వరుస కడుతున్నారు. ఈ నేపథ్యంలో మీ ప్రాంతాల్లో అధ్వాన పరిసరాలు, మురుగుతో నిండిన కాలువలు, ఆసుపత్రుల్లో మందులు, వైద్యుల కొరత, వైద్య చికిత్సకు ఎదురవుతున్న సమస్యలను నేరుగా **కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్** దృష్టికి తీసుకురావొచ్చు. 'ఈనాడు' ఫోన్‌ఇన్‌కు కాల్ చేసి సమస్యలకు పరిష్కారం పొందవచ్చు.

తేదీ: 04.07.2025, శుక్రవారం
సమయం: ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య
ఫోను నంబరు: 08963-358680

– న్యూస్‌టుడే, పార్వతీపురం

నేటి నుంచి 'సుపరిపాలనకు తొలి అడుగు'

పార్వతీపురం, పురపాలిక, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమం నిర్వహిస్తోంది. దీనిలో భాగంగా ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ధిదారుల ఆనందాన్ని తెలుసుకునేందుకు 'జనంలోకి తెదేపా' కార్యక్రమం బుధవారం నుంచి నిర్వహించనున్నారు. సాలూరులో మంత్రి సంధ్యారాణి, పార్వతీపురంలో ఎమ్మెల్యే విజయచంద్ర నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఇంటికీ

నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

వెళ్లి సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలని నిర్ణయించారు. తల్లికి వందనం, ఒకటో తేదీనే పింఛన్లు, కొత్తగా రేషను పంపిణీ, గ్రామాలకు రహదారులు గురించి తెలియజేయనున్నారు. ప్రతిపక్షం చేస్తున్న దుష్ప్రచారాన్ని వివరించనున్నారు.

జనంతో బాబు.. శవయాత్రకు జగన్

ప్రజల కష్ట సుఖాల్లో భాగస్వామ్యమవుతూ వారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలు పాటుపడుతున్నారని ఎమ్మెల్యే విజయచంద్ర పేర్కొన్నారు. అదే సమయంలో వైకాపా నేత జగన్ మాత్రం మృతదేహాల వెంట తిరుగుతూ శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని, దీనిలో భాగంగా క్వాంటమ్ వ్యాలీని అమరావతికి తీసుకువచ్చేలా అడుగులు వేస్తున్నట్లు చెప్పారు.

మన్యం డీపీవో సరెండర్

ఈనాడు, పార్వతీపురం మన్యం: జిల్లా పంచాయతీ అధికారి కొండలరావును కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ ప్రభుత్వానికి సరెండర్ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. డీపీవో పనితీరుపై కొంతకాలంగా ఆయన అసంతృప్తితో ఉన్నారు. ఆ శాఖలో అసలు ఏమి జరుగుతోందీ తెలియడం లేదని పలు సమీక్షా సమావేశాల్లో గుర్తించారు. జిల్లా అధికారి అసమర్థత వల్ల కింది స్థాయి సిబ్బంది సైతం ప్రభుత్వ కార్యక్రమాల అమలు నివేదికలు ఎప్పటికప్పుడు తాజా సమాచారంతో ఇవ్వడం లేదని తెలిసింది. డీపీవోను కొనసాగిస్తే వర్షాకాలంలో పంచాయతీల్లో పారిశుద్ధ్యం మెరుగు వంటి కార్యక్రమాలు సక్రమంగా చేపట్టలేమని భావించినట్లు సమాచారం. ఆరు నెలల క్రితం అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి మన్యం జిల్లాకు ఆయన వచ్చారు. ఇటీవల సాధారణ బదిలీల్లో ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వులిచ్చింది. మన్యం డీపీవోగా విశాఖ జిల్లా డ్వామా ఫైనాన్స్ మేనేజరుగా పనిచేస్తున్న శిష్టు రవీంద్రను నియమించింది. తన బదిలీపై డీపీవో కొండలరావు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా నాలుగు వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించినట్లు సమాచారం.

అక్కడ ఆత్మలూ పనిచేశాయట!

ఈనాడు, విజయనగరం

గ్రామీణులకు పని కల్పించి, ఆర్థిక స్థిరత్వం కల్పించేలా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకం అక్రమార్కులకు వరమైంది. వలస వెళ్లిన వారు, చనిపోయిన వారి పేరున తప్పుడు మస్తర్లు వేసి నిధులు పక్కదారి పట్టించారు. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన అవినీతి తవ్వేకొద్దీ ఊరినట్లు సామాజిక తనిఖీల్లో బయటపడినా చర్యల్లేవు.

రాష్ట్ర ప్రభుత్వం జిల్లా నీటి యాజమాన్య సంస్థల (డ్వామా) పర్యవేక్షణలో ఉపాధి పథకాన్ని అమలు చేస్తోంది. దీనిలో ఎక్కువగా చెరువుల్లో పూడిక తీత, కందకాల తవ్వకం పనులు చేపట్టారు. గత ప్రభుత్వ పాలనలో పనిలోకి రాని వేతనదారుల పేరిట దొంగ మస్తర్లు, అధిక కొలతలు, చేసిన పనులే మళ్లీ చేసి దస్త్రాల్లో నమోదు చేశారు. ఎంపీడీవోలు, ఏపీవోల నుంచి క్షేత్ర స్థాయి సిబ్బంది వరకు ఇందులో పాత్ర ఉన్నట్లు సామాజిక తనిఖీల్లో బయటపడింది. ఒక్కో తనిఖీకి రూ.50 వేలు నుంచి రూ.లక్ష వసూలు చేసినట్లు ఫిర్యాదులొచ్చినా.. పర్యవేక్షణాధికారి స్పందన లేదని ఆరోపణలున్నాయి.

వీరూ వేతనదారులే..

భోగాపురం మండలంలో 2023-24లో చేపట్టిన ఉపాధి పనుల్లో మృతులు, పరిశ్రమల కార్మికులు, వలసదారులు పనులు చేసినట్లు మస్తర్లు వేసి సుమారు రూ.45 లక్షలు స్వాహా చేశారు. గత డిసెంబరులో జరిగిన సామాజిక తనిఖీలో ఈ అక్రమాలు వెలుగుచూశాయి. లింగాలవలస, భోగాపురాలకు చెందిన ఓదూరు పాప, శీల సూరి, ఎరుబోతు గౌరమ్మ మృతి చెందినా పనులు చేసినట్లు దస్త్రాల్లో నమోదైంది. కవులవాడలో కొత్త చెరువు, కొయ్యవాని చెరువుల్లో పనులు చేయకుండా రూ.20

లక్షలు కూలీల ఖాతాల్లో జమ చేసి, ఈ మొత్తాన్ని మేట్లు, క్షేత్ర సహాయకులు, కూలీలు పంచుకున్నారు. ఇతర గ్రామాల కూలీల పేరిట మస్తర్లు వేసి రూ.18 లక్షలు అక్రమాలకు పాల్పడ్డారు. మొక్కలు నాటకుండా, వెల్‌నెస్ భవనం నిర్మించకుండా నిధులు అందుకున్నారు.

ఇష్టారీతిన చెల్లింపులు

జిల్లాల విభజనకు ముందు సాలూరు మండలంలో 2019-20 నుంచి 2021-22 వరకు జరిగిన పనుల వద్ద వర్క్‌సైట్ బోర్డుల ఏర్పాటుకు రూ.74.49 లక్షలు చెల్లించారు. ఇందులో రూ.44.95 లక్షలు జీజీఎ ఖాతాలో, మిగిలిన రూ.29.54 లక్షలు గ్రామ పంచాయతీ సహా పలువురి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేశారు. బోగస్ సంస్థ పేరిట మెంటాడ మండల అధికారులు బోర్డులు కొనుగోలు చేశారని విచారణలో బయటపడినా చర్యలు తీసుకోలేదు. పూసపాటిరేగ మండలంలో శ్మశానవాటికలు అభివృద్ధి చేయకుండా డబ్బులు చెల్లించారు. మేట్ల శిక్షణ పేరిట కొందరు ఏపీవోలు డబ్బులు దారిమళ్లించారు. నామమాత్రపు చర్యలే ఉన్నాయి.

తిన్నది ఎక్కువ.. కక్కింది తక్కువ..

2008-09 నుంచి 2023-24 వరకు ఉమ్మడి జిల్లాలో చేపట్టిన 459 తనిఖీల్లో 7,053 మంది ఉద్యోగులు అక్రమాలకు పాల్పడి, రూ.2,94,57,582 మింగేసినట్లు తేల్చారు. ఇందులో రూ.1,51,04,434 రికవరీ చేయగా, ఇంకా రూ.1,42,53,113 ఉంది. 'నీరు-చెట్టు' పథకం కింద 65 మంది రూ.2,76,89,516 స్వాహా చేశారు. ఇందులో జలవనరుల శాఖ ఏఈలు, ఏపీవో, బీపీఎం, డీఈఈ, ఈఈ, ఈసీ, ఎఫ్ఏ, పీవో, సర్పంచులు, టీఏలు భాగస్వాములయ్యారు. అన్ని కోణాల్లో విచారించి 29 మంది రూ.28,02,488 పక్కదారి పట్టించినట్లు గుర్తించారు. వారిలో 27 మంది నుంచి రూ.25,93,295 రికవరీ చేశారు. 'నిధుల దుర్వినియోగంపై సామాజిక తనిఖీల్లో రుజువైన ఉద్యోగుల వేతనాల నుంచి రికవరీ చేస్తున్నాం. కొందరిపై చర్యలు తీసుకుంటున్నాం. గతంలో 'నీరు-చెట్టు' పథకం కింద నిధుల దుర్వినియోగంపై జలవనరుల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది..' అని జిల్లా నీటియాజమాన్య సంస్థ అధికారులు పేర్కొన్నారు.

రోడ్డంతా ఛిద్రం.. అడుగడుగునా గండం..!

పార్వతీపురం- కూనేరు రహదారిలో రోజూ వాహనాలు కూరుకుపోతున్నాయి. ఈ మార్గంలో ప్రయాణం అంటేనే చోదకులు భయపడుతున్నారు. మంగళవారం చోళపదం- సరుగుడగూడ మధ్యలో రెండు చోట్ల లారీలు బురదలో దిగిపోయాయి. బుధవారం ఇదేమార్గంలో సోమినాయుడువలస- అర్తాం మధ్య గుంతలో మరో రెండు లారీలకు ఇదే పరిస్థితి ఎదురైంది. రహదారి బాగోలేక ఆర్టీసీ సర్వీసు రద్దు చేయడంతో విద్యార్థులు, ఉద్యోగులు అవస్థలు పడుతున్నారు. ఎస్సై నీలకంఠం ఆధ్వర్యంలో రెండు క్రేన్లతో లారీలను బయటకు తీశారు.

– న్యూస్‌టుడే, కొమరాడ

www.JANAKULA.IN

రేకుల షెడ్డే పాఠశాల.. రాళ్ల గుట్టలే పాకశాల!!

జిల్లాలో ఎత్తయిన కొండలు, పచ్చని అడవి మధ్య ఉంది మక్కువ మండలంలోని చిలకమెండంగి గ్రామం. ఇక్కడ సుమారు 50 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. పిల్లలకు విద్యను దగ్గర చేసేందుకు 1987లో ప్రభుత్వం పాఠశాల ఏర్పాటు చేసింది. 38 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ పక్కా భవనానికి నోచుకోలేదు. దీంతో మట్టి గోడలు, రాళ్ల గుట్టల మధ్య పిల్లల చదువులు సాగుతున్నాయి. 1-5 తరగతులకు చెందిన 22 మంది విద్యార్థులకు ఒక్కరే ఉపాధ్యాయుడు. సాధారణ సమయాల్లో చెట్ల కింద పాఠాలు బోధిస్తారు. వర్షాలు పడుతుండటంతో గ్రామస్థులు వంట సామగ్రి భద్రపర్చుకునేందుకు ఏర్పాటు చేసిన షెడ్డులో బోధన జరుగుతోంది. మధ్యాహ్న భోజనం వండే సౌకర్యం లేక ఓ ఇంట్లో వంటలు చేస్తున్నారు. తరగతి గది నుంచి అక్కడికి చేరాలంటే రాళ్ల మధ్య నుంచి 40 అడుగులకు పైగా కిందకు దిగాలి. ప్రభుత్వాలు మారు

తున్నా విద్యార్థుల అవస్థలు తీరడం లేదని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. గతంలో నాడు-నేడు పాఠశాల భవన నిర్మాణానికి రూ.10 లక్షలు మంజూరయ్యాయని, రోడ్డు లేక పనుల ప్రారంభానికి ఎవరూ ముందుకు రాలేదని ఉపాధ్యాయుడు ఎస్.సత్తిరాజు తెలిపారు. మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

– న్యూస్‌టుడే, మక్కువ

రూ.20 కోట్లతో అనుసంధాన రహదారులు

పాచిపెంట, న్యూస్‌టుడే: పాచిపెంట మండలంలోని గిరిశిఖర గ్రామాలకు అనుసంధాన రహదారులు వేసేందుకు కూటమి ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసినట్లు మహిళా శిశు, గిరిజన శాఖల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. మండలంలోని తెట్టడవలస, అమ్మవలసలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. నందేడవలస నుంచి కేరంగికి రూ.6 కోట్లతో నిర్మించిన రోడ్డును త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తెట్టడవలస పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఏఎంసీ అధ్యక్షుడు సూర్యనారాయణ, సర్పంచి ఎల్.కుమారి, ఎంపీడీవో పాత్రో, ఎంఈవో సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

మంత్రి సంధ్యారాణితో కలిసి నగదు చూపుతున్న పింఛనుదారులు

అమ్మ వంట తృప్తిగా తిందాం

న్యూస్‌టుడే, పార్వతీపురం పురపాలక

మహిళలను వ్యాపార, పారిశ్రామిక వేత్తలుగా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దీనిలో భాగంగా మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఉపాధి కల్పించేలా 'తృప్తి' క్యాంటీన్ల నిర్వహణకు శ్రీకారం చుట్టింది. నెల్లూరులో ఈ పథకం విజయవంతం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని నిర్ణయించింది.

సాధారణంగా ఫలహారశాలలు భవనాల్లో నిర్వహిస్తారు. వీటిని కంటైనర్లలో నిర్వహించేలా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. స్వయం సహాయక సంఘాల నుంచి ఆసక్తిగల వనితలకు(నలుగురు చొప్పున సభ్యులకు) బాధ్యత అప్పగిస్తారు. రాష్ట్రవ్యాప్తంగా తృప్తి క్యాంటీన్ల నిర్వహణకు ప్రభుత్వం 'సర' అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకొంది.

రుణ సౌకర్యం..

కంటైనరు పెట్టుకునే స్థలం మహిళలు చూసుకోవాలి. క్యాంటీన్ నిర్వహణ వ్యయం రూ.12.30 లక్షలు. ఇందులో 75 శాతం అంటే రూ.9.22 లక్షలు ఎస్‌హెచ్‌జీ సభ్యుల వాటా కింద చెల్లించాలి. మిగిలిన 25 శాతం రూ.3.07 లక్షలు సంస్థ భరిస్తుంది. ఎస్‌హెచ్‌జీ సభ్యులు పెట్టుబడి మొత్తాన్ని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ.. బ్యాంకు నుంచి రుణంగా అందిస్తుంది. వచ్చే ఆదాయంలో ఎస్‌హెచ్‌జీ గ్రూప్‌నకు 75 శాతం, సంస్థ 25 శాతం తీసుకుంటుంది. స్టార్ హోటళ్ల తరహాలో తృప్తి క్యాంటీన్లలో మెనూ అమలు చేస్తారు.

సౌరశక్తితో నిర్వహణ..

కంటైనర్ క్యాంటీన్ పూర్తిగా సౌరశక్తితో నడుస్తుంది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనాలను విద్యుత్తు వినియోగించి తయారు చేస్తారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ సహాయంతో పరికరాలు శానిటైజ్ చేసి వినియోగిస్తారు. మహిళలకు వీటి నిర్వహణపై శిక్షణ ఇవ్వనున్నారు.

ప్రతిపాదనలు స్వీకరిస్తున్నాం..

ఉమ్మడి జిల్లాలో తృప్తి క్యాంటీన్ల నిర్వహణకు స్వయం సహాయక సంఘాల నుంచి ప్రతిపాదనలు స్వీకరిస్తున్నట్లు మెప్మా ప్రాజెక్టు సంచాలకుడు జీవీ చిట్టిరాజు తెలిపారు. ఆసక్తి ఉన్న మహిళలు ముందుకు వస్తే సహకరిస్తామన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఈ పథకం దోహదపడుతుందన్నారు.

(c) eenadu

గండ్లు పూడ్చితేనే గండం తప్పేది

రెండేళ్లుగా మరమ్మతులకు నోచుకోని కాలువ

సంతకవిటి మండలంలోని మద్దువలస ఉపకాలువలకు రెండేళ్ల కిందట పడిన గండ్లు ఇవి. మరమ్మతులు చేపట్టకపోవడంతో ఎంఆర్, ఎస్ఆర్.అగ్రహారాలు, చింతలపేట, షాలీపేట, మల్లయ్యపేట, మంతిన తదితర గ్రామాల్లోని వందల ఎకరాలకు సాగునీరు అందడం లేదు. మరోవైపు భారీవర్షాలకు సమీపంలోని పొలాలు, గ్రామాలు ముంపుబారిన పడుతున్నాయి. 24 ఎల్ కాలువదీ ఇదే పరిస్థితి. శ్రీహరినాయుడుపేట వద్ద ఏర్పడిన గండి గురించి అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని గొల్లవలస సర్పంచి దాలినాయుడు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మద్దువలస ప్రాజెక్టు డీఈఈ నాగేశ్వరరావును వివరణ కోరగా.. పూడ్చివేత పనులు చేస్తున్నామని, ఉపకాలువల మరమ్మతులకు ఇంకా నిధులు రాలేదన్నారు. - న్యూస్‌టుడే, సంతకవిటి

చూడు సారథి.. ప్రమాదానికిదే వారధి

సంతకవిటి మండలంలోని పీజేపేట, శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం పరిధిలోని నారాయణపురం గ్రామాల మధ్య ర.భ.శాఖ ప్రధాన రహదారిలో నారాయణపురం ఆనకట్ట ఎడమ ప్రధాన కాలువపై ఉన్న శిథిల వంతెన ఇది. వారధికి ఇరువైపులా రక్షణ గోడలు కూలిపోయాయి. పైకప్పు పెచ్చులూడుతోంది. ఇది ఎప్పుడు కుప్ప కూలి.. ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటుగా నిత్యం భారీ ఇసుక లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ముప్పు తప్పదు. ఈ సేతువు లేకుంటే రెండు జిల్లాల ప్రజల రాకపోకలు నిలిచిపోతాయి. శిథిల వంతెన స్థానంలో కొత్తది నిర్మించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరైన వెంటనే నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆర్అండ్‌బీ ఏఈ ఆంజనేయ నాయకర్ తెలిపారు. - న్యూస్‌టుడే, సంతకవిటి

ఈ రోడ్లు.. ఇంతేనట

కూనేరు రోడ్డులోని చోళపదం వద్ద ఇలా..

చినబొండపల్లిలో..

ఉమ్మడి జిల్లాలోని పలు ప్రధాన రహదారులు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. ఏళ్లుగా వాటి పరిస్థితి అలానే ఉన్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పార్వతీపురం నుంచి కొరాపుట్ వెళ్లే మార్గంలో చినబొండపల్లి వంతెన వద్ద చినుకు పడితే చోదకులకు వణుకు పుడుతోంది. కొరాపుట్, జయపురం(ఒడిశా), జగదల్‌పూర్(ఛత్తీస్‌గఢ్), పార్వతీపురం, మక్కువ మండలాల వారికి ఇదే ప్రధాన మార్గం. రోజూ 500లకుపైగా వాహనాలు తిరుగుతాయి. నిర్వహణ లేకపోవడంతో ఇలా ఎక్కడికక్కడే భారీ గుంతలు ఏర్పడ్డాయి. వర్షం పడితే ప్రమాదాలు జరుగుతున్నాయి. మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించామని ర.భ.శాఖ డీఈఈ అప్పాజీ తెలిపారు. ★ మరోవైపు పార్వతీపురం నుంచి కూనేరు వెళ్లే రాష్ట్రీయ దారిదీ ఇదే దుస్థితి. మంగళవారం చోదకులు అష్టకష్టాలు పడ్డారు. - న్యూస్‌టుడే, కొమరాడ, పార్వతీపురం గ్రామీణం

మంగమ్మ బిడ్డ నవ్వాడు

80 రోజుల తర్వాత నిలిచిన ప్రాణం
పార్వతీపురం ఆసుపత్రి వైద్యుల ఘనత

మంగమ్మకు డిశ్చార్జి ఇస్తున్న పర్యవేక్షకురాలు నాగశివజ్యోతి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: మగబిడ్డ జన్మించాడన్న ఆనందం ఆ అమ్మ కళ్లలో కొన్ని క్షణాలే ఉన్నాయి. తక్కువ బరువుతో పుట్టిన పసికందును చూసి తల్లిదండ్రులతో పాటు వైద్యులూ ఆశలు వదిలేశారు. చివరి ప్రయత్నంగా జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ నవజాత శిశు కేంద్రంలో వైద్యులు చేసిన పోరాటంతో ఆ బిడ్డ ముఖంలో చిరునవ్వులు చిందాయి.

కొమరాడ మండలంలోని జాల గ్రామానికి చెందిన గిరిజన దంపతులు చిన్నారావు, మంగమ్మ. ఆమెకు నెలలు నిండక ముందే నొప్పులు రావడంతో కూనేరు రామభద్రపురం పీహెచ్‌సీలో చేర్పించారు. ఏప్రిల్ 11న మగబిడ్డ జన్మించాడు. కేవలం 730 గ్రాముల బరువుతో పాటు శ్వాసకోశ లోపం, రక్తంలో సూక్ష్మ జీవుల వృద్ధి, నిద్రలో శ్వాస ఆగిపోవడం, కండర సంబంధిత సమస్యలు వెంటాడాయి. దీంతో పార్వతీపురంలోని జిల్లా ఆసుపత్రిలో ఉన్న నవజాత శిశు కేంద్రానికి తరలించారు. అక్కడ 80 రోజులు చికిత్స అందించగా ఆరోగ్యం మెరుగు పడటంతో మంగళవారం ఇంటికి పంపించారు.

వైద్యం ఎలాగంటే.. శిశువుకు ఎక్కువ రోజులు కృత్రిమ శ్వాస (ఆక్సిజన్) అందిస్తూ ఇంట్రావెనస్ యాంటీబయాటిక్స్ ద్వారా ఇన్‌ఫెక్షను నివారించారు. కంగారూ మదర్ కేర్ ద్వారా శిశువు తాప నియంత్రణ, తల్లి బంధం పెంపొందించడం, వినికిడి, నేత్ర సంబంధ స్క్రీనింగులతో వైద్యం అందించారు. దీంతో బిడ్డ బరువు 1.6 కిలోలకు చేరుకుంది. ఇన్ని రకాల సమస్యల నుంచి బయట పడేయడం ఆసుపత్రి పర్యవేక్షకురాలు నాగ శివజ్యోతి తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవల సామర్థ్యానికి ఈ కేసు నిదర్శనమన్నారు. నవజాత శిశు కేంద్రం వైద్యులు గణేష్ చైతన్య, రాజీవ్, చిన్న పిల్లల వైద్యులను ఆమె అభినందించారు. బిడ్డను ఇంటికి తీసుకెళ్తూ ఆ గిరిజన దంపతులు వైద్య బృందానికి ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు.

వడివడిగా వాడల అభివృద్ధి

బొబ్బిలి, న్యూస్‌టుడే: ప్రతి నియోజకవర్గాన్ని పారిశ్రామికవాడగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది. ముందుగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు నెలకొల్పేందుకు అడుగులు వేసింది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నుంచి వర్చువల్‌గా ఎంఎస్ఎంఈలకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసేందుకు అధికారులు స్థలాలను సేకరించారు. తాజాగా బొబ్బిలి, ఎస్.కోట, నెల్లిమర్ల, గజపతినగరం నియోజకవర్గాల్లో పార్కుల అభివృద్ధికి రూ.28 కోట్లతో ప్రభుత్వం టెండర్లు పూర్తి చేసింది. ఒక్కో చోట రూ.7 కోట్లతో త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు. దీంతో నిరుద్యోగులకు ఆశలు చిగురించాయి.

రామభద్రపురం మండలం కొట్టక్కిలో గుర్తించిన స్థలం

ఇవి కల్పిస్తారు

★ గ్రామీణ ప్రాంతాల్లో 20 ఎకరాలకు తక్కువ కాకుండా పార్కు ఏర్పాటు ★ పట్టణ ప్రాంతాల్లో తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పరిశ్రమలు ★ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు(ఎఫ్ఎఫ్‌సీ)ల నిర్మాణం ★ షెడ్లు నిర్మించి విద్యుత్తు, నీటి వసతి వంటి మౌలిక సదుపాయాల కల్పన ★ ఉత్పత్తుల మార్కెటింగుకు ప్రభుత్వ చొరవ ★ ఆసక్తి కలిగిన వారు పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం ★ రైతులు కూడా సొంత భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వెసులుబాటు ★ ప్లగ్ అండ్ పే విధానంలో అన్ని రకాల సదుపాయాల అమలు

త్వరలో పనుల ప్రారంభం

రాజాం, చీపురుపల్లి, విజయనగరంలో టెండర్లు పిలిచేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. స్థలాల గుర్తింపు కొలిక్కి వచ్చింది. టెండర్లు పూర్తయిన చోట కొన్ని రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. పరిశ్రమల ఏర్పాటుకు కొత్తవారు ముందుకు రావాలి. - మురళీమోహన రావు, ఏపీఐఐసీ జోనల్ ప్రబంధకుడు

జిల్లాలో ఎంఎస్ఎంఈల వివరాలు ఇలా..

నియోజకవర్గం	మండలం	గ్రామం	విస్తీర్ణం(ఎకరాల్లో)
బొబ్బిలి	రామభద్రపురం	కొట్టక్కి	30.00
ఎస్.కోట	కొత్తవలస	బలిగట్టం	57.09
నెల్లిమర్ల	నెల్లిమర్ల	నెల్లిమర్ల	03.00
గజపతినగరం	బొండపల్లి	కొండకిండాం	57.49
రాజాం	రేగిడి ఆమదాలవలస	సంకిలి	20
చీపురుపల్లి	గరివిడి	కుమరాం	10
విజయనగరం	విజయనగరం	కొండకరకం	10

మానసాదేవి.. మనసా స్మరామీ

చీపురుపల్లి మండలం రామలింగాపురంలో స్వయంభూగా వెలసిన మానసాదేవికి మంగళవారం విశేషపూజలు నిర్వహించారు. వేదపండితులు పంచామృత అభిషేకాల అనంతరం తల్లిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ఆవరణలో పలువురు భక్తులు కుంకుమార్చన చేశారు. - న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

పైడిమాంబ.. పాహిమాం

ఉత్తరాంధ్రుల ఆరాధ్య దేవత విజయనగరం పైడితల్లి అమ్మవారు మంగళవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రీతికరమైన రోజు కావడంతో తల్లిని పుష్పాలతో అలంకరించారు. వనంగుడి అమ్మవారు పట్టుచీరతో కనువిందు చేశారు. అంతకుముందు వేదపండితులు పంచామృతాలతో అభిషేకాలు జరిపారు. - న్యూస్‌టుడే, కంటోన్మెంట్

చోరీకి వచ్చాడు.. మత్తులో నిద్రపోయాడు!

గదిలో చిందర వందరగా సామగ్రి

ఇంట్లో నిద్రిస్తున్న వ్యక్తి

బొబ్బిలి, న్యూస్‌టుడే: వ్యసనాలకు బానిసయ్యాడు. కుటుంబ సభ్యులు దూరంగా ఉంచడంతో భిక్షాటనతో పాటు దొంగతనాలకు అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో ఓ ఇంట్లోకి చోరీకి వెళ్లి మద్యం మత్తులో అక్కడే నిద్రలోకి జారుకుని.. చివరికి పోలీసులకు పట్టుబడ్డాడు ఓ కేటుగాడు. ఈ ఘటన బొబ్బిలి పట్టణం గొల్లపల్లి దాడితల్లి కాలనీలో మంగళవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. ఎస్సై రమేష్ వివరాల మేరకు.. గొల్లపల్లి కాలనీలో నివాసం ఉంటున్న ఎస్.శ్రీనివాసరావు మూడు రోజుల క్రితం కుటుంబంతో కలిసి స్వగ్రామం అలజంగి వెళ్లారు. ఈ క్రమంలో బొబ్బిలి మండలం పిరిడి గ్రామానికి చెందిన కృష్ణ ఆ ఇంటి తాళాలు విరగ్గొట్టి రెండు రోజుల కిందట లోపలికి ప్రవేశించాడు. బీరువాలోని సామగ్రి చిందర వందర చేశాడు. ఇంట్లోని వెండి, ఇత్తడి సామగ్రిలో కొన్ని తీసుకుని దుకాణంలో అమ్మాడు. వచ్చిన డబ్బుతో పూటుగా మద్యం తాగి మళ్లీ అదే ఇంట్లోకి వెళ్లి హాయిగా నిద్రపోయాడు. గుర్తించిన స్థానికులు మంగళవారం సాయంత్రం ఇంటి యజమానికి తెలియజేశారు. అక్కడే ఉన్న బంధువులు వెళ్లి చూడగా.. ఇంట్లో నిద్రపోయి కనిపించాడు. పోలీసులు చేరుకుని, నిందితుడిని స్టేషన్‌కు తరలించారు. విలువైన వస్తువులు ఏమీ పోలేదని గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు దర్యాప్తు నిర్వహిస్తున్నామని ఎస్సై తెలిపారు.

ఎదురు లేని వెదురు సోయగం

సిద్ధమైన పుష్పగుచ్ఛాలు

గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా లభించే వెదురుతో వివిధ రకాల గృహోపకరణాలు తయారు చేస్తున్నారు సీతంపేట మండలం మేకవ గ్రామస్థులు. ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నాబార్డు సహకారంతో మన్యం సహజ వీడీవీకే ద్వారా 30 మంది గిరిజనులు ఇప్పటికే శిక్షణ పొందారు. వ్యవసాయ, కూలి పనులు ముగించుకున్న తరువాత, సెలవు రోజుల్లో వెదురు సేకరిస్తూ, వివిధ రకాల కళాకృతులను తీర్చిదిద్దుతున్నారు. స్టాండులు, స్టూళ్లు, బ్యాగులు, టీపాయ్‌లు, బొకేలు, పూలు, కుర్చీలు, టేబుళ్లు, సోఫాలను తయారు చేస్తూ మార్కెట్లు, ఎగ్జిబిషన్లు, ఔట్‌లెట్లు, ఇతరత్రా వేదికలపై స్టాల్స్ పెడుతూ అమ్మకాలు చేపడుతున్నారు. ఒక్కొక్కరూ నెలకు రూ.5 వేల నుంచి రూ.15 వేల వరకు సంపాదిస్తున్నారని ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు, సమన్వయకర్త బి.శంకరరావు తెలిపారు. గిరాకీ ఉన్న నేపథ్యంలో తగిన తోడ్పాటు అందిస్తున్నామని చెప్పారు. - న్యూస్‌టుడే, సీతంపేట

వెదురు కుర్చీలు, బల్లలు

మేకవ గ్రామంలో తయారీ దారుడు

ఏఎంసీ బలోపేతానికి కృషి: ఎంపీ

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఏఎంసీ ఛైర్మన్, సభ్యులు, చిత్రంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే లలితకుమారి తదితరులు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: కొత్తవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. మంగళవారం కొత్తవలస మండలం తుమ్మికాపల్లిలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఏఎంసీ పాలకవర్గ ప్రమాణస్వీకారం జరిగింది. లక్కవరపుకోట మండలం గనివాడ గ్రామానికి చెందిన ఛైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, సభ్యులతో మార్కెట్ కమిటీ సహాయ సంచాలకుడు బి.రవికిరణ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తయితే ఈ ప్రాంత రైతులకు సాగునీటికి ఇబ్బంది ఉండదన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా చేయాల్సిన పనులు పూర్తి చేయాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే సహకారం అందిస్తామన్నారు. ప్రకృతి సాగుపై అన్నదాతలు దృష్టి సారించాలని సూచించారు. కొత్తవలసలో రైతు బజారు, మార్కెట్ కమిటీ కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కోరారు. ఇందుకూరి సుధారాజు, కేబీఏ.రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు రూ.లక్ష విరాళం

www.JANAKULA.IN

సీతారాంను సత్కరిస్తున్న సర్పంచి, ఎంఈవో, ఎస్ఎంసీ ఛైర్మన్, నాయకులు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గుమ్మలక్ష్మీపురానికి చెందిన బి.రాఘవులు, ఈశ్వరమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు సీతారాం (టెలికాం విశ్రాంత డీఈ) స్థానిక జడ్పీ పాఠశాలకు రూ.లక్ష విరాళం అందించారు. రాఘవులు స్మారక శాశ్వత విద్యా కానుక పేరుతో బ్యాంకులో డిపాజిట్ చేసి వడ్డీ డబ్బులను ఏటా పదిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఎంఈవో-2 బీముడు, సర్పంచి గౌరీశంకరరావు, ఎస్ఎంసీ ఛైర్మన్ రాజేష్, ఉప సర్పంచి కిశోర్ తదితరులు సత్కరించారు.

అంగన్‌వాడీల బలోపేతంపై దృష్టి: కలెక్టర్

చీరలను పరిశీలిస్తున్న శ్యామ్‌ప్రసాద్

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు అందరూ సహకరించాలని కలెక్టరు ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని అడ్డాపుశీల అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. మౌలిక వసతులు, పోషకాహారం, నాణ్యమైన విద్య అందించాలన్నారు. చిన్నారులతో ముచ్చటించారు. ★ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని కలెక్టర్ సూచించారు. అడ్డాపుశీలలో స్త్రీనిధి రుణం రూ.1.10 లక్షలు తీసుకుని నిర్వహిస్తున్న చీరల దుకాణం పరిశీలించారు. వస్త్రాల నాణ్యతను చూసి, మహిళలను అభినందించారు. డీఆర్డీఏ పీడీ సుధారాణి, ఎంపీడీవో రమేష్ ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం.. విజయనగరం విద్యా విభాగం, న్యూస్‌టుడే: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు- 2025కు అర్హతగల ఉపాధ్యాయులు దరఖాస్తులు చేసుకోవాలని డీఈవో యు.మాణిక్యం నాయుడు సూచించారు. పదేళ్ల సర్వీసు పూర్తి చేసిన ప్రభుత్వ, జడ్పీ, మండల పరిషత్తు, ఎయిడెడ్, పురపాలక యాజమాన్యాల్లో పనిచేస్తున్న వారు అర్హులని, ఆన్‌లైన్‌లో ఈనెల 13 లోగా వివరాలు నమోదు చేసుకోవాలని, ఇతర సమాచారానికి https://nationalawardstoteacher.education.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	90	150	160

వ్యసనాలతో తీవ్ర ముప్పు

మాట్లాడుతున్న టాస్క్‌ఫోర్సు సీఐ బంగారు పాప

నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని టాస్క్‌ఫోర్సు సీఐ బంగారు పాప సూచించారు. భారతీయ న్యాయ సేవా ఫౌండేషన్, విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జమ్ము నారాయణపురం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగంతో ముప్పు తప్పదని హెచ్చరించారు. విక్రయాలు, రవాణా, వినియోగంతో కేసులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని చెప్పారు. నిందితులను గుర్తిస్తే 100, 1972కు తెలియజేయాలని కోరారు. చెడు వ్యసనాలకు దూరమైతేనే మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఎంఈవో సత్యవతి, ఫౌండేషన్ సలహాదారుడు శ్రీనివాస్ సోము, కార్యదర్శి విజయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

3న వైకాపా జిల్లా విస్తృతస్థాయి సమావేశం

మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరంలో ఈనెల 3న జరగనున్న వైకాపా జిల్లాస్థాయి విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు కోరారు. మంగళవారం ధర్మపురిలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి కురసాల కన్నబాబు పాల్గొంటారన్నారు. ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో హామీలేవీ అమలు కాలేదన్నారు. ప్రజల వద్దకు వెళ్లి రచ్చబండ నిర్వహించి వారికి తెలియజేస్తామన్నారు. జిల్లాలో ఏం జరుగుతోందో తెలియడం లేదన్నారు. 5వ తేదీ మధ్యాహ్నం పార్వతీపురం నియోజకవర్గ స్థాయి సమావేశం జరుగుతుందన్నారు. కేవీ.సూర్యనారాయణరాజు, నరసింహమూర్తి, నెక్కల నాయుడు బాబు, సిరిపురపు జగన్, పతివాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

JOBS

శ్రీకాకుళం దగ్గరలో వ్యవసాయం చేయించుటకు కుటుంబంతో వచ్చే సూపర్‌వైజర్ కావలెను. వివరాలకు సంప్రదించండి. 6303972751.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు, నైట్ వాచ్‌మెన్, టెలికాలర్, ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. అర్హత: 10th, హిందీ మాట్లాడాలి. Ct: 7306582829, 6300682457, 0891-3570630.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పాముకాటుకు గిరిజన యువకుడి మృతి

సంతోష్‌కుమార్ (పాతచిత్రం)

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట మండలం చెక్కాపురానికి చెందిన మండంగి సంతోష్‌కుమార్ (31) పాముకాటుకు గురై మంగళవారం శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మృతి చెందినట్లు దోనుబాయి ఎస్సై ఎస్.కె.మస్తాన్, ఏఎస్సై త్రినాథరావు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి ఇంట్లో మంచంపై నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి తర్వాత సంతోష్‌కుమార్‌కు పాము కాటు వేసింది. సమీపంలోని దోనుబాయి పీహెచ్‌సీకి తీసుకువచ్చి ప్రథమ చికిత్స చేసి, అక్కడి నుంచి పాలకొండ ప్రాంతీయాసుపత్రికి, శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై మస్తాన్ తెలిపారు. శ్రీకాకుళంలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. కుటుంబాన్ని పోషించాల్సిన కుమారుడి మృతితో తల్లిదండ్రులు సుభద్ర, బలరాం, ఇద్దరు సోదరులు, సోదరి కన్నీరుమున్నీరు అవుతున్నారు. ముగ్గురు కుమారుల్లో చిన్నవాడైన సంతోష్‌కుమార్‌ను గారాబంగా పెంచిన తల్లిదండ్రులు విగత జీవిగా పడి ఉన్న కొడుకును చూసి తీవ్రంగా రోదిస్తున్నారు. కలివిడిగా ఉండే యువకుడి మృతితో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

యువతి ఆత్మహత్య

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలతో యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన గంట్యాడ మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ సాయికృష్ణ వివరాల మేరకు.. రామవరం పంచాయతీ కరకవలస గ్రామానికి చెందిన ఎస్.సత్యవేణి(24) స్థానికంగా ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నారు. వైద్యుల్ని సంప్రదించి, మందులు వాడుతున్నా ఫలితం లేకపోవడంతో మనస్తాపానికి గురయ్యారు. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లోని పంకాకు ఉరివేసుకున్నారు. గుర్తించిన తల్లిదండ్రులు విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తండ్రి అప్పారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

వాహనంతో వచ్చి కొల్లగొట్టి..!

గజపతినగరం, న్యూస్‌టుడే: గజపతినగరం రైల్వే స్టేషను కాలనీలో దొంగతనం జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. కాలనీకి చెందిన పి.పార్వతి ఆదివారం ఇంటికి తాళం వేసుకుని హైదరాబాద్‌లోని కుమార్తె వద్దకు వెళ్లారు. కుమారుడు గణపతి సమీప పురిటిపెంటలో భార్యతోపాటు నివాసం ఉంటున్నారు. తల్లి ఊర్లో లేక పోవడంతో మంగళవారం ఉదయం ఉద్యోగానికి వెళ్లే ముందు రోజు మాదిరిగానే ఇంటికి వెళ్లి తాళాలు పరిశీలించుకుని వెళ్లాడు. సాయంత్రం చూడగా తాళాలు విరగ్గొట్టి ఉన్నాయి. చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు తెలియజేశారు. ఇంట్లో ఏం పోయిందనే విషయం పార్వతి వస్తే కానీ తెలిసే పరిస్థితి లేదు. మధ్యాహ్నం ఒక వాహనం రెండు గంటలపాటు దొంగతనం జరిగిన ప్రాంతంలో ఉండి వెళ్లిందని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని పోలీసులు జాతీయ రహదారి వద్ద ఉన్న సీసీ కెమెరా పుటేజీలో గుర్తించినట్లు సమాచారం. ఎస్ఐ కిరణ్ కుమార్ నాయుడు వద్ద ప్రస్తావించగా.. దొంగతనం జరిగిందని, పార్వతి వస్తే పూర్తి సమాచారం తీసుకుని చర్యలు చేపడతామని తెలిపారు.

శుభ్రత పాటిద్దాం.. డెంగీని అరికడదాం

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: మీ పరిసరాల్లో ఖాళీ కొబ్బరి బొండాలు.. పనికిరాని టైర్లు ఉన్నాయా.. కాలువల్లో మురుగు పేరుకుపోయిందా.. రోజుల కొద్దీ నీరు నిలిచిపోతోందా.. అయితే వెంటనే శుభ్రత చర్యలు పాటించండి. బొండాలు, టైర్లు దూరంగా విసిరేసి.. కాలువలను శుభ్రం చేయించుకోండి. లేకపోతే డెంగీ దోమ విజృంభించి మీ ఆరోగ్యాన్ని పాడు చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మంగళవారం నుంచి జిల్లాలో జాతీయ డెంగీ మాసోత్సవాలు చేపట్టి అవగాహన కల్పిస్తున్నారు.

ఏటా కేసులు..

జిల్లాలో పరిసరాల శుభ్రత సక్రమంగా పాటించకపోవడంతో ఏటా డెంగీ జ్వరాలు నమోదు అవుతున్నాయి. ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తున్నా పూర్తిస్థాయిలో స్పందన కనిపించడం లేదు. 2023లో 232, 2024లో 123 నమోదవగా ఈ ఏడాది ఇప్పటి వరకు 08 మాత్రమే నమోదయ్యాయి. వర్షాలు పడుతున్నందున కేసులు నమోదయ్యే అవకాశం ఉందని డీఎంహెచ్‌వో భాస్కరరావు తెలిపారు. మంగళవారం పలు పాఠశాలల్లో మలేరియా నియంత్రణాధికారిణి మణి, అధికారులు సూర్యనారాయణ, జగన్మోహనరావు, వినోద్, రామచంద్రతో కలిసి అవగాహన కల్పించారు. 1503 పాఠశాలలు, 351 పంచాయతీల్లో సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు.

ఇవీ లక్షణాలు.. తీవ్ర జ్వరం, తలనొప్పి, కీళ్లు, కండరాల నొప్పులు, వికారం, వాంతులు తదితరాలు. వీటిలో ఏ లక్షణాలు ఉన్నా సమీప వైద్యులను సంప్రదించాలి.

పాటించాల్సిన జాగ్రత్తలు..

డెంగీ దోమలు నిల్వ నీటిలో పెరుగుతాయి. ఈ నేపథ్యంలో నివాస ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. ❖ పాత్రలపై మూతలు ఏర్పాటు చేయాలి. ❖ ఇళ్ల పరిసరాల్లో ఖాళీ కొబ్బరి బొండాలు, టైర్లు ఉంచొద్దు. ❖ పనికిరాని మొక్కలు తొలగించి శుభ్రత పాటించాలి. ❖ కూలర్లలో నీరు మారుస్తూ ఉండాలి. ❖ ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తే దోమలను నియంత్రించవచ్చు.

(c) eenadu

ఇదండీ వరహాల గెడ్డ దుస్థితి

పార్వతీపురం పట్టణంలో వరహాల గెడ్డ పరిస్థితి ఇది. వేసవిలో చేపట్టాల్సిన పూడిక తొలగింపు ఇప్పటికీ జరగలేదు. దీంతో వర్షాలు కురిస్తే జనశక్తి కాలనీ మార్గం, బైపాసు, గణేష్‌నగర్ కాలనీలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పురపాలక డీఈఈ శ్రీనివాసరాజు వద్ద విషయం ప్రస్తావించగా.. కాలువల్లో పూడిక తీత పనులు ప్రారంభించామని, గెడ్డనూ శుభ్రం చేస్తామని చెప్పారు.
– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

యార్డు కాదు.. రహదారే!

వర్షం పడిన ప్రతిసారీ సాలూరు డంపింగ్‌యార్డులో చెత్త రోడ్డెక్కుతోంది. పట్టణంలో రోజూ 19.5 టన్నుల వ్యర్థాలు సేకరిస్తున్నారు. వాహనాల్లో యార్డుకు తరలించాలి. కానీ వర్షం పడి రోడ్డు బురదగా మారడంతో చెత్తను పట్టణ ప్రత్యామ్నాయ దారిలో వేస్తున్నారు. ప్రస్తుతం కుళ్లిపోయి వాసన రావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో అక్కడ వేయాల్సి వస్తోందని శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ తెలిపారు. – న్యూస్‌టుడే, సాలూరు

భవనాలు లేక ఇబ్బందులు

గరుగుబిల్లి మండలంలో 65 అంగన్‌వాడీ కేంద్రాలకు 24 సొంత భవనాల్లో, మిగిలినవి అద్దెకు నడుస్తున్నాయి. కేఆర్‌ఎన్‌వలస, మరుపెంట, రావివలస, కొంకడివరం, పెద్దూరులో నాడు- నేడు పథకంలో మంజూరైనా నిధులు సకాలంలో విడుదల కాలేదు. లఖణాపురం, సాంబన్నవలస, చినగుడబ, వల్లరిగుడబలో నిర్మాణాలు పూర్తికావాల్సి ఉంది. కేఆర్‌ఎన్‌వలసలో సగంలో నిలిచిన నిర్మాణాన్ని చిత్రంలో చూడొచ్చు. విషయం సీడీపీవో సుగుణ వద్ద ప్రస్తావించగా.. నిధుల కోసం ఇటీవల ప్రతిపాదనలు పంపించామన్నారు. – న్యూస్‌టుడే, గరుగుబిల్లి

సోలార్ పథకం.. లీకులమయం

గుమ్మలక్ష్మీపురం మండలం డెప్పిగూడలో ఏర్పాటు చేసిన సోలార్ మంచి నీటి పథకం ప్లాస్టిక్ ట్యాంకు పగిలిపోయింది. నీరు సరఫరా చేసే సమయంలో లీకై వృథాగా పోతోంది. దీంతో శివారుకు నీరు రావడం లేదని, బోర్లపై ఆధారపడి పని చేయాల్సి వస్తోందని గ్రామస్థులు చెబుతున్నారు. సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. రక్షిత పథకం పరిశీలించి బాగు చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.
– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

మోనంగి దారికి మోక్షమెన్నడో..?

సాలూరు మండలంలోని శిఖరాగ్ర గ్రామం మోనంగి. 2020లో ఈ గ్రామానికి నంద- పగులుచెన్నూరు కూడలి నుంచి రూ.50 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం ప్రారంభించారు. రాళ్లు వేశాక మూడేళ్ల క్రితం పనులు ఆపేశారు. అప్పటి నుంచి రాళ్లు తేలిన దారిలోనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఐటీడీఏ డీఈఈ సంతోష్‌కుమార్ మాట్లాడుతూ.. నిధులు విడుదలైతే పనులు చేస్తామన్నారు.
– న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? పీబీపేట చర్చి ముందు బోరుకు ప్లాట్‌ఫాం లేకపోవడంతో నీరు పట్టేందుకు ఇబ్బందులు పడుతున్నాం. - వెంకటరమణ ● ప్లాట్‌ఫాం నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - రామారావు, సర్పంచి – సీతానగరం

? పాలకొండ సరస్వతీనగర్ ఎదురు వీధిలో రోడ్డుపై మురుగు పారుతోంది. - శ్రీను ● మురుగు పారకుండా చూస్తాం. - రత్నరాజ్, కమిషనర్ – పాలకొండ గ్రామీణం

? వీఆర్‌పేట ప్రధాన వీధి నుంచి బీసీ కాలనీకి వెళ్లే దారి బురదగా మారింది. - రమణ ● కార్యదర్శికి తెలియజేసి శుభ్రం చేయిస్తాం. - జీవీఆర్.మూర్తి, ఉప ఎంపీడీవో – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? గరుగుబిల్లి పీహెచ్‌సీ గేటు ముందు పరిసరాలు బురదగా మారాయి. రోగుల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. - ప్రవీణ్ ● శుభ్రత పనులు చేయిస్తాం. - సంతోష్ కుమార్, వైద్యుడు – న్యూస్‌టుడే, గరుగుబిల్లి

? బలిజిపేట- పెదపెంకి మార్గంలో నాలుగు చోట్ల ప్రమాద సూచికలు విరిగిపోయాయి. - పి.రామకృష్ణ, తుమరాడ ● పరిశీలించి కొత్తవి ఏర్పాటు చేస్తాం. - రామ్మోహనరావు, ర.భ.శాఖ జేఈ – బలిజిపేట

? పార్వతీపురం- బట్టివలస దారిలో కొండమలుపు వద్ద రోడ్డు కోతకు గురైంది. - గుంపస్వామి ● పరిశీలించి పూడుస్తాం. - సన్యాసిరావు, డీఈఈ – పార్వతీపురం గ్రామీణం

? పునరావాస కాలనీ ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభానికి లతలు అల్లుకున్నాయి. ప్రమాదం జరగకముందే తొలగించండి. - కిరణ్ ● లతలు తొలగిస్తాం. - సింహాచలం, జేఈ – పాచిపెంట

? తోట గ్రామంలో రక్షిత పథకం క్లోరినేషన్ చేయాలి. నీరు కలుషితం కాకుండా చూడాలి. - భాస్కరరావు ● క్లోరినేషన్ చేస్తాం. - మల్లేష్, కార్యదర్శి – గుమ్మలక్ష్మీపురం

? పాలకొండ- సీతంపేట రహదారిలో ఏలాం వద్ద రోడ్డుపై వృక్షాలు పెరిగిపోయాయి. - ప్రదీప్ ● వృక్షాలు తొలగిస్తాం. - రత్నరాజ్, నగర పంచాయతీ కమిషనరు – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

? పి.లేవిడిలో వీధి కాలువలు పూడికతో నిండిపోయాయి. దుర్వాసన, దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. - శంకరరావు, స్థానికుడు ● కాలువల్లో పూడిక తొలగించి, బ్లీచింగ్ వేయిస్తాం. - ఎ.వెంకటనాయుడు, ఇన్‌ఛార్జి ఈవోపీఆర్డీ – న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

కన్నుపడితే కబ్జా

ఆక్రమణకు అడ్డేది..

ఒకప్పుడు పంటలకు సాగునీరు, ప్రజలకు తాగునీరు అందించే చెరువులు నేడు ఆక్రమణలకు గురవుతున్నాయి. గర్భాల్లో నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు అడ్డుకోకపోవడంతో కొందరు యథేచ్ఛగా కబ్జా చేస్తున్నారు. దీంతో బందలు కనుమరుగవుతున్నాయి.

రూపురేఖలు మాయం..

పార్వతీపురం పురపాలక: పార్వతీపురం పట్టణంలోని రాయగడ రోడ్డులో దేవునిబంద ఖాళీ స్థలంలా మారిపోయింది. 4.93 ఎకరాల్లో విస్తరించి ఉండగా 1.5 ఎకరాల్లో ఆక్రమణలే కనిపిస్తున్నాయి. దీనిలో నిర్మాణాలు జరుగుతున్నా చర్యలు చేపట్టడం లేదు. వైకేఎం కాలనీలోని లంకెల చెరువుదీ ఇదే పరిస్థితి. బెలగాం రైతుబజారు రోడ్డులో నెల్లిచెరువును గతంలో క్రీడా మైదానంగా మార్చాలని భావించారు. ప్రస్తుతం దాని గర్భంలో కొందరు భవనాలు నిర్మిస్తున్నారు. కొత్తవలస సంగంనాయుడు చెరువులో కొందరు లేఅవుట్లు వేయగా రైతులు అడ్డుకున్నారు.

సాలూరు: పట్టణంలోని పేరసాగరం, డబ్బీవీధి వడ్డాది కోనేరు, కోటవీధి రాణి చెరువు ఆక్రమణకు గురయ్యాయి. గతంలో నీటి అవసరాలు తీర్చే రాణి చెరువును పూర్తిగా కప్పేసి భవనాలు నిర్మించారు. వడ్డాది కోనేరు గట్టుపై ఇళ్లు కట్టేశారు. పేరసాగరం నాలుగు వైపులా ఆక్రమణలతో నిండిపోయింది. ఆక్రమణలుంటే చర్యలు చేపడతామని సాలూరు తహసీల్దారు నీలకంఠరావు తెలిపారు.

ఏకంగా జీడి తోటలే!

సీతానగరం: జోగింపేట రెవెన్యూలో ఉన్న ఎరుకు నాయుడు చెరువును సగం మేర కబ్జా చేశారు. సుమారు 9 ఎకరాలకు గాను 4 ఎకరాల్లో కొందరు జీడి, మామిడి తోటలు వేశారు. ఆక్రమణలపై రైతులు కలెక్టరేట్‌కు వెళ్లినా చర్యలు తూతూమంత్రంగానే ఉండటంతో మరోసారి తహసీల్దారు ప్రసన్నకుమార్ వద్దకు వెళ్లి ఆవేదన చెందారు. దీంతో ఆయన ఇటీవల సిబ్బందితో వెళ్లి ఆక్రమణలు గుర్తించారు.

సర్వేకే పరిమితం..

కొమరాడ: మండలంలోని కోటిపాంలో 89 సెంట్లలో జంగం చెరువు ఉంది. ఇది 59 సెంట్ల మేర ఆక్రమణకు గురైందని ఆయకట్టు రైతులు రెండు నెలల క్రితం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అప్పటి డీటీ శివయ్య, సర్వేయరు సమక్షంలో హద్దులు పరిశీలించారు. తర్వాత పట్టించుకోకపోవడంతో ఆక్రమణలు ఇప్పటికీ కొనసాగుతున్నాయని గ్రామస్థులు మరోసారి కలెక్టరేట్ బాట పట్టారు.

యాజమాన్య పద్ధతులు పాటించాలి

సీతంపేట, న్యూస్‌టుడే: రైతులు సాగు విధానంలో తగిన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు సాధించవచ్చని ఏవో వై.వాహిని అన్నారు. మండలంలోని పులిపుట్టి, కుడ్డపల్లిలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. వరి, మొక్కజొన్న, చిరుధాన్యాలు, పత్తి తదితర పంటల సాగుపై సూచనలు చేశారు. ప్రభుత్వం అందించే పథకాల గురించి తెలియజేశారు.

సమాజంలో వైద్యుల పాత్ర కీలకం

ఘనంగా వైద్యుల దినోత్సవం

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ప్రాంతీయాసుపత్రిలో జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బి.చంద్రరాయ్ జయంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి పర్యవేక్షకుడు బి.శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించారు. వైద్యనిపుణులు డి.వి.శ్రీనివాస్, కె.రాజేష్, శివప్రసాద్, ఉష, జశ్వంతి, జోయల్, అమృత తదితరులు పాల్గొన్నారు. ● దోనుబాయి పీహెచ్‌సీ వైద్యాధికారి భానుప్రతాప్‌ను మలేరియా సబ్ యూనిట్ అధికారి జె.మోహనరావు, సిబ్బంది సన్మానించారు. ● పార్వతీపురం పట్టణం, పురపాలక: జిల్లాలో మంగళవారం వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డీఎంహెచ్‌వో కార్యాలయం, జిల్లా ఆసుపత్రి, సీహెచ్‌సీలు, పీహెచ్‌సీల్లో అధికారులు, వైద్యులు కేకులు కోశారు. సమాజంలో వైద్యుని పాత్ర ఎంతో కీలకమైందని డీఎంహెచ్‌వో భాస్కరరావు పేర్కొన్నారు. ● పార్వతీపురంలో ప్రముఖ వైద్యులను లయన్స్ క్లబ్ సభ్యులు సత్కరించారు. కనిపించే దేవుడు వైద్యుడు అని, వారు మరింత చిత్తశుద్ధితో సేవలు అందించాలని వక్తలు సూచించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు సీహెచ్.చలపతి రావు, సభ్యులు పాల్గొన్నారు.



సీతంపేటలో రాయ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆసుపత్రి పర్యవేక్షకుడు శ్రీనివాసరావు, వైద్యులు

ఇంటింటికీ తెదేపా

సాలూరు గ్రామీణం, మక్కువ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమం విజయవంతం చేయాలని మంత్రి సంధ్యారాణి పిలుపునిచ్చారు. మంగళవారం సాలూరులో కార్యకర్తలు, నాయకులతో సమావేశమయ్యారు. పాచిపెంట, మక్కువ మండలాధ్యక్షులుగా పి.యుగంధర్, గుళ్ల వేణుగోపాల నాయుడును నియమించినట్లు మంత్రి చెప్పారు. మక్కువలో వేణుగోపాల నాయుడు, కార్యకర్తలు కేకు కోసి సంబరాలు చేసుకున్నారు.

యుగంధర్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న మంత్రి సంధ్యారాణి, నాయకులు

పేదల కళ్లలో ఆనందం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పెంచిన పింఛనుతో పేదల కళ్లలో ఆనందం కనిపిస్తోందని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అన్నారు. మండలంలోని కొత్తవలసలో పింఛన్లు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో రోడ్లు, తాగు, సాగు నీరు, ఇళ్ల నిర్మాణాలపై దృష్టి సారించినట్లు చెప్పారు. ఆమె వెంట ఎంపీపీ అధ్యక్షురాలు కళావతి, తెదేపా మండల కన్వీనర్ నరేష్, ఎంపీడీవో త్రివిక్రమరావు, తహసీల్దారు శేఖర్, నాయకులు లక్ష్మణరావు, దాసు, భారతమ్మ, జలరాం ఉన్నారు.

కొత్తవలసలో పింఛను సొమ్ము పంపిణీ చేస్తున్న విప్ జగదీశ్వరి, నాయకులు

రూ.60 లక్షలతో తాగునీటి పథకం పనులు

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో ప్రజల సామాజిక అవసరాలు తీర్చనున్నట్లు ఎమ్మెల్యే బి.విజయచంద్ర పేర్కొన్నారు. మంగళవారం కారాడవలసలో పింఛన్లు పంపిణీ చేశారు. గ్రామంలో రూ.20 లక్షలతో రోడ్డు వేశామని, తాగునీటి పథకానికి రూ.60 లక్షలు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. నాయకులు కె.రామం, పి.శ్రీవాణి, సత్యనారాయణ, తవిటినాయుడు తదితరులు పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయచంద్ర

www.JANAKULA.IN

కూరగాయల ధరలు

పార్వతీపురం రైతు బజారులో శనివారం సాయంత్రానికి కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. (కిలో.. రూపాయల్లో..) టమాటా: 30, వంకాయలు: 36, బెండ: 26, బీర: 40, చిక్కుడు: 34, పచ్చిమిర్చి: 50, కాకర: 36, క్యారెట్: 40, బీట్‌రూట్: 40, దొండ: 23, బంగాళదుంపలు: 20, అల్లం: 66, వెల్లుల్లి: 80, క్యాప్సికమ్: 75, అరటి కాయ: 5, ఆనప కాయ: 12. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

తెరపై ఈనాడు

పార్వతీపురం: వీరభద్ర సినిమా: కన్నప్ప, మార్గన్ ★ టీబీఆర్: కుబేర
పాలకొండ: రామకళామందిర్- కన్నప్ప ★ సాయికళామందిర్- మార్గన్ ★ వెంకటగౌరి (సన్ మ్యాక్స్) - కుబేర
సాలూరు: శ్రీరామ- 8 వసంతాలు, లక్ష్మి- కుబేర, శ్రీలక్ష్మి- కన్నప్ప
– న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, పాలకొండ, సాలూరు

పాఠశాలకు ఉపకరణాల వితరణ

సీతానగరం: మరిపివలస ఉన్నత పాఠశాలలో ప్రార్థన, సమావేశాల సమయంలో వినియోగించేందుకు రూ.23 విలువైన సౌండ్ సిస్టమ్‌ను దాతలు ఎం.సత్యనారాయణ, ప్రభాకరరావు వితరణ చేశారు. ఉపకరణాలను హెచ్.ఎం.విజయలక్ష్మికి అందజేశారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

సీతానగరం: ఈనెల 9న దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొంటామని సీహెచ్‌వో రమణకు ఆశాలు నోటీసు అందజేశారు. కనీస వేతనం అమలు చేయాలని, ఒప్పంద జీవోలు విడుదల చేయాలని డిమాండు చేశారు. సిటు మండల కార్యదర్శి వెంకటరమణ, ఆశాలు పద్మ, లక్ష్మి, రమణమ్మ పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతతో డెంగీ దూరం

పాలకొండ, న్యూస్‌టుడే: పరిసరాల శుభ్రత పాటిస్తే డెంగీకి దూరంగా ఉండొచ్చని పాలకొండ ప్రాంతీయ ఆసుపత్రి వైద్యుడు రత్నతేజ్ అన్నారు. డెంగీ మాసోత్సవాల్లో భాగంగా పాలకొండ పట్టణంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ర్యాలీ చేపట్టారు.

వైభవంగా హీరాపంచమి పూజలు

పాలకొండ, భామిని, న్యూస్‌టుడే: రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం హీరాపంచమి నిర్వహించారు. జగన్నాథుడు భక్తులకు వరాహ లక్ష్మీనరసింహ అవతారంలో దర్శనమిచ్చారు. పాలకొండలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మఠం విశ్వనాథ్ దాస్ పూజలు చేశారు. ● బత్తిలి జగన్నాథ ఆలయంలో హీరాపంచమి ఉత్సవాన్ని నిర్వహించినట్లు మహంత్ మదన్ గోపాల్‌దాస్‌జీ మఠాధిపతి తెలిపారు. చతుర్థ ప్రహర నామ సంకీర్తన చేస్తూ పురవీధుల గుండా ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.

ప్రత్యేక అలంకరణలో జగన్నాథుడు

నామసంకీర్తన చేస్తున్న భక్తులు

2.50 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: కురుపాం రేంజ్ పరిధిలో ఈ ఏడాది 86 హెక్టార్లలో 2.50 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యమని రేంజ్ అధికారి గంగరాజు తెలిపారు. మండలంలోని పి.ఆమిటి, కారివలస ప్రాంతాల్లో మొక్కలు పరిశీలించారు. నాలుగు నర్సరీల్లో టేకు, తెల్లమద్ది, వేప, ఏగిస, ఎర్రచందనం మొక్కలు పెంచినట్లు చెప్పారు. ఇప్పటికే 15 వేల మొక్కలు నాటామని, 30 వేల మొక్కలు రైతులకు అందజేశామన్నారు. బీట్ అధికారి శ్రీను, సిబ్బంది ఉన్నారు.

న్యాయం చేయాలని మంత్రికి వినతి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: తమకు న్యాయం చేయాలని కోరుతూ గతంలో సాక్షర భారత్‌లో పనిచేసిన వీసీవోలు మంత్రి నారా లోకేశ్‌ను కలిసి వినతి పత్రం అందించారు. తమను 2010లో వీసీవోలుగా గ్రామాల్లో నియమించారని 2018లో తొలగించారని రేవళ్ల పాండురంగనాయుడు తెలిపారు. ఉమ్మడి విజయనగరంలో మొత్తం 1,840 మంది రోడ్డున పడ్డారని వివరించారు. న్యాయం చేయాలని కోరారు.

5న వైకాపా నియోజకవర్గ సమావేశం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పార్వతీపురంలో ఈనెల 5న నిర్వహించే వైకాపా నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే జోగారావు కోరారు. మంగళవారం పార్వతీపురం పట్టణం, మండలం, సీతానగరం, బలిజిపేట మండలాల నాయకులతో మాట్లాడారు. శనివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్ రాజు అధ్యక్షతన ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం ఉంటుందన్నారు.

సేవలతో ఉద్యోగులకు గుర్తింపు

బలిజిపేట, బలిజిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్యోగ విరమణ పొందిన మండలంలోని పణుకువలస పాఠశాల హెచ్ఎం జెంజేటి నారాయణరావు, ఆయన భార్య సూర్యకుమారిని పాఠశాల కమిటీ, ఏపీటీఎఫ్ సభ్యులు, ఉపాధ్యాయులు సత్కరించారు. ఆయన సేవలను కొనియాడారు. ఏపీటీఎఫ్ నాయకులు జి.నరసన్నాయుడు, ఆర్.ఫకీరునాయుడు తదితరులు పాల్గొన్నారు. ● వీరఘట్టం: కంబరవలస పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న హెచ్ఎం వై.లక్ష్మి, ఉపాధ్యాయులు ఎ.వెంకటరావు, ప్రశాంతి, రత్నం, శ్రీనివాసరావును హెచ్ఎం బి.రామారావు, ఉపాధ్యాయులు సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు. ● దశుమంతపురంలో జి.ప్రసాద్, ఎస్.రామకృష్ణారావు, పి.నాగేశ్వరరావును ఎంఈవో ఆర్.ఆనందరావు, హెచ్ఎం మల్లేశ్వరరావు, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు తదితరులు సన్మానించారు.

కంబరవలస జడ్పీ ఉన్నత పాఠశాలలో..

నారాయణరావు దంపతులకు సత్కారం

ఆషాఢ మాసోత్సవాలు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కోటదుర్గమ్మ ఆలయంలో ఆషాఢ మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు బుజ్జిబాబు తెలిపారు. మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ నెలలో శాకంబరి రూపంలో అలంకరించి పూజలు చేస్తామన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు

సీతానగరం: సీతానగరం ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన బి.శ్రావణి, వి.ప్రియాంక, వి.సమితశ్రీ, తనూజకు సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఎ.నరసింహం జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు రూ.10 వేలు చొప్పున నగదు అందించారు. హెచ్ఎం ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

3న ప్రైవేటు పాఠశాలల బంద్

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రైవేటు, అన్ఎయిడెడ్ పాఠశాలలు గురువారం బంద్ పాటిస్తున్నట్లు సంబంధిత యాజమాన్యాల సంఘం సభ్యులు మంగళవారం తెలిపారు. రాష్ట్రంలో కొందరు అధికారులు ప్రైవేటు పాఠశాలలపై అతిగా స్పందిస్తున్నారని, తనిఖీలు చేపట్టడం దురదృష్టకరమని రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీను, జిల్లా గౌరవాధ్యక్షుడు సీహెచ్.భాస్కరరావు, జిల్లా అధ్యక్షుడు టి.వెంకటనాయుడు, కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి పి.రవికుమార్ అన్నారు. ఇలాంటి ఏకపక్ష నిర్ణయాలు ఇబ్బందికరంగా మారాయన్నారు.

14 మందిపై కేసులు

మక్కువ, న్యూస్‌టుడే: మండలంలో ఇటీవల మద్యం తాగి వాహనాలు నడిపిన 14 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై ఎం.వెంకటరమణ తెలిపారు. వీరిని కోర్టులో హాజరు పర్చగా ఒక్కొక్కరికీ రూ.10 వేలు చొప్పున రూ.1.40 లక్షలు జరిమానా విధించినట్లు తెలియజేశారు.

3 తులాల బంగారం చోరీ

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఫలహారశాల నిర్వహించే ధనరాజు ఇంట్లో మంగళవారం మధ్యాహ్నం దొంగతనం జరిగింది. ఎవరూ లేని సమయంలో ఇంట్లో ప్రవేశించి 3 తులాల బంగారం, రూ.లక్ష నగదు చోరీ చేశారని యజమాని ఫిర్యాదు చేసినట్లు ఎస్సై నర్సింహమూర్తి తెలిపారు. కేసు నమోదు చేశామన్నారు.

జూదరుల అరెస్టు

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎరుకుల వీధిలో జూదం ఆడుతున్న 13 మందిని సాలూరు పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.23,800, రెండు చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ అప్పలనాయుడు తెలిపారు.

యువతి అదృశ్యం

పార్వతీపురం పట్టణం, పురపాలక, న్యూస్‌టుడే: పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చదువుతున్న యువతి రెండు రోజులుగా కనిపించడం లేదని ఆమె తల్లిదండ్రులు పట్టణ ఠాణాలో ఫిర్యాదు చేశారు. స్నేహితురాలి ఇంట్లో శుభకార్యానికి వెళ్లి వస్తానని ఆదివారం బయటకు వెళ్లిందని, తిరిగి రాలేదన్నారు. బంధువులు, స్నేహితుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభ్యం కాకపోవడంతో ఫిర్యాదు చేశామన్నారు.

సారా స్వాధీనం

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: సాలూరు పట్టణ పరిధిలోని ఎరుకుల వీధిలో మహిళ నుంచి 120 సారా పొట్లాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ దాసు, ఎస్సై అప్పలరాజు, హెచ్‌సీ చిన్నంనాయుడు తెలిపారు. ఆమెపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

రోగాలకు అడ్డుకట్ట వేయాలి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్యంపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి టి.కొండలరావు సూచించారు. మంగళవారం మండలంలోని ఎం.అల్లువాడలో పరిసరాలను శుభ్రం చేయించారు. వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో అంటు రోగాలు ప్రబలే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు శుభ్రత కార్యక్రమాలు చేపట్టేలా చూడాలన్నారు. ఎంపీడీవో కె.ధర్మారావు, సర్పంచి బి.పరిసినాయుడు ఉన్నారు.

హామీలు అమలు చేయాలని ఆందోళన

సాలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గతంలో సమ్మె చేసిన సమయంలో కార్మికులకు పురపాలక అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేకపోతే మరో పోరాటం చేస్తామని కార్మికుల సంఘం నాయకులు ఎన్.వై.నాయుడు, టి.రాముడు అన్నారు. మంగళవారం సాలూరులో ఆందోళన చేపట్టారు. ఒప్పంద కార్మికులు నలుగురు మృతి చెందితే ఇప్పటికీ పరిహారం, ఆయా కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వలేదన్నారు. పట్టణంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచాలన్నారు.

నినాదాలు చేస్తున్న కార్మికులు

విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి

విద్యార్థులకు పరీక్షలు చేస్తున్న వైద్యులు

కొమరాడ, న్యూస్‌టుడే: విద్యార్థుల ఆరోగ్యంపై వైద్యశాఖ ప్రత్యేక దృష్టి సారించిందని కొమరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అరుణ్‌కుమార్ అన్నారు. మంగళవారం పెదఖేర్జిల ఆశ్రమ పాఠశాలలో 300 మంది విద్యార్థులకు పరీక్షలు చేశారు. రక్త నమూనాలు సేకరించి ఇద్దరికి జ్వరాలు ఉన్నట్లు నిర్ధారించారు. సెలవుల అనంతరం పాఠశాలలకు రావడంతో శరీరంలో కొన్ని మార్పులు వస్తాయన్నారు. వేడినీరు, పోషకాహారం తీసుకోవాలని, ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

పెండింగ్ కేసులు పరిష్కరించండి

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని పాలకొండ డీఎస్పీ ఎం.రాంబాబు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం జియ్యమ్మవలస పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. దస్త్రాలు, పరిసరాలు పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. ఎన్‌ఫోర్సుమెంట్ ఎక్కువ కేసులు నమోదు చేసేలా చూడాలన్నారు. చినమేరంగి సీఐ టీవీ తిరుపతిరావు, ఎస్సై ఎన్.ప్రశాంత్‌కుమార్, శిక్షణ ఎస్సైలు ఉన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న డీఎస్పీ రాంబాబు

జీడి పిక్కల కొనుగోలుపై నిలదీత

ఏపీఎంను ప్రశ్నిస్తున్న సర్పంచి

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండల సమావేశాలకు అధికారులు పూర్తి సమాచారంతో రావాలని ఎంపీపీ ఎం.శోభారాణి సూచించారు. మంగళవారం పార్వతీపురం మండల సమావేశంలో జీడి పిక్కల కొనుగోలులో జాప్యంపై వెలుగు ఏపీఎం సన్నిబాబును రావికోన సర్పంచి రామస్వామి ప్రశ్నించారు. డోకిశీల, గంగాపురంలో 3 వేల కిలోలు కొన్నామని, రావికోనలో పరిస్థితి తెలుసుకుంటామని ఏపీఎం సమాధానమిచ్చారు. ఎంపీడీవో రమేష్, ఉప ఎంపీడీవో మూర్తి, ఉప ఎంపీపీలు రవికుమార్, జగన్నాథ్, సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రకటన

మహారాజశ్రీ సాలూరు జూనియర్ సివిల్ జడ్జ్ వారి సముఖమునకు
E.P.No.40/2024 IN O.S.No.115/2020
Between:
బోనెల శివ ...DHR
And:
బిరుసు మంగ ...JDR

పై నెంబరు దావా డిక్రీ బాకీ వసూలు చేయు నిమిత్తము JDR తాలూకా ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి అయిన అస్బెస్టా సిమెంటు రేకుల ఇల్లు వేలం యిస్తియారుకి లోబడి పై కోర్టులో తేది: 28-7-2025న ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల మధ్యకాలంలో బహిరంగంగా వేలం జరుగును గాన వలియువారు పాడుకొనవచ్చునని ఇందుమూలంగా తెలియచేయడమైనది. యిస్తియారు చూసి తక్కిన భోగట్టా తెలుసు కొనవచ్చును.

షెడ్యూలు వివరం:
District: Vizianagaram (At present Parvathipuram Manyam District)
Municipality: Salur, Village/Town: Salur, Ward No. 11, Door No. 53-7
Nature of the property: Asbestas cement tinsheet roofed house
Row: Western row of CC Road
Name of the street: China Harijanapeta Street
Measurements: East to West: 10 feet (Approximately), North to South: 30 feet (Approximately)
Boundaries: East: Terraced house of Birusu Appala Swamy, South: C C Road, West: House of Birusu Tulamma, North: CC Road
DHR Value: Rs. 4,00,000/-, Amin Value: Rs. 3,50,000/-, JDR value not furnished
స్థిరాస్తి వేలం యిస్తియారు షరతులకు లోబడి వేలం కాబడును.
REGU SURYANARAYANA, BA, BL
ADVOCATE for DHR, Devara Veedhi, SALUR, Parvathipuram Manyam Dist, Cell 7382071863

(c) eenadu

ఈనాడు ప్రకాశం
బుధవారం 2 జులై 2025

సుపరిపాలనలో తొలి అడుగుకు శ్రీకారం

- నేటి నుంచి నెల రోజులపాటు ఇంటింటికీ తెదేపా శ్రేణులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో గతేడాదిగా అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న ఉద్దేశంతో ఎన్డీయే ప్రభుత్వం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ నెల 2వ తేదీ (నేటి) నుంచి నెల రోజులపాటు ఇంటింటికీ తెదేపా శ్రేణులు వెళ్లాలని ఈ నెల 29న అమరావతిలో జరిగిన తెదేపా ఎంపీలు, ఎమ్మెల్యేల సమావేశంలో తెదేపా అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దిశానిర్దేశం చేశారు. ఈ నెల 2వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమం ప్రారంభించనుండగా; జిల్లాలోనూ నెల రోజుల పాటు 'సుపరిపాలనలో తొలి అడుగు-ఇంటింటికీ తెదేపా' నిర్వహించేవిధంగా ప్రణాళిక చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా జిల్లాలోని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు సమాయత్తమవుతున్నారు. ఆ దిశగా ఒంగోలు, మార్కాపురంలో మంగళవారం ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, కందుల నారాయణరెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఏడాది పాలనలో ఎన్డీయే ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు తెలియజేయడంతోపాటు వైకాపా కుట్ర రాజకీయాలను వివరించనున్నారు. నెలరోజులపాటు నిర్వహించ నున్న కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డితోపాటు తెదేపా ఎమ్మెల్యేలు పాల్గొనున్నారు.

ఒంగోలులో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, పక్కన పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, నాయకులు

2,557 పొగాకు బేళ్ల తిరస్కరణ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలోని రెండు రీజియన్ల పరిధిలో మంగళవారం జరిగిన పొగాకు వేలంలో 2,557 బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. ఎస్‌బీఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 5,382 బేళ్లు రాగా 1,322, ఎస్‌ఎల్ఎస్ రీజియన్ పరిధిలోని కేంద్రాలకు 5,082 బేళ్లు రాగా 1,235 బేళ్లు తిరస్కరించారు. కిలో అత్యధిక ధర రూ.280, అత్యల్ప ధర రూ.150 చొప్పున పలికింది.

తల ఎత్తి చూడకుంటే... తలకు కట్టు ఖాయమంతే!

కనిగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలోని డయాలసిస్ కేంద్రానికి వచ్చే రోగులు, సహాయకులు అప్రమత్తంగా ఉండాల్సిందే. భవనం పైకప్పు పలుచోట్ల పెచ్చులూడిపడుతుండడం ప్రమాదకరంగా మారింది. తాజాగా మంగళవారం ఆసుపత్రికి వచ్చిన ఓ వ్యక్తిపై పెచ్చులూడి పడడంతో స్వల్ప గాయమైంది. తక్షణమే అధికారులు స్పందించి భవనానికి మరమ్మతులు చేయించాలని రోగులు, సహాయకులు కోరుతున్నారు. ఈ విషయమై ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ భవనానికి మరమ్మతులు చేయిస్తామన్నారు.

–న్యూస్‌టుడే, కనిగిరి

జగదాంబకు నీరాజనం

మార్కాపురం పట్టణంలోని మార్కండేశ్వరస్వామి ఆలయంలో వారాహి నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం జగదాంబ అమ్మవారు వారాహి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారిని పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

–న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం

చెన్నకేశవుడి భూములకు మోక్షం!

- కబ్జాదారుల నుంచి ఇటీవల 15.30 ఎకరాల స్వాధీనం
- మరో 70 ఎకరాల జప్తునకు దేవాదాయ శాఖ చర్యలు

మార్కాపురం పట్టణంలోని శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవస్థానం భూముల ఆక్రమణపై దేవాదాయశాఖ అధికారులు ఉక్కుపాదం మోపారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం భూముల స్వాధీనానికి చర్యలు చేపట్టారు. ఆక్రమితదారుల నుంచి ఆలయ మాన్యం భూముల స్వాధీనం చేసుకుంటున్నారు. దేవస్థానానికి చెందిన ఆరు రకాల సర్వేస్ మాన్యం భూములు కలిపి 322.51 ఎకరాలుంది. ఇటీవల ఆక్రమణదారులకు అధికారులు నోటీసులిచ్చి రూ.15 కోట్ల విలువైన 15.30 ఎకరాల వరకు స్వాధీనం చేసుకున్నారు. మరో 70 ఎకరాల వరకు స్వాధీనం చేసుకోవడానికి రెవెన్యూశాఖ అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. –న్యూస్‌టుడే, మార్కాపురం

ఆక్రమణలో ఉన్న చెన్నకేశవస్వామి దేవస్థానం భూములను స్వాధీనం చేసుకుంటున్న దేవాదాయ శాఖ అధికారులు

- దేవస్థానానికి చెందిన భూముల్లో ఆక్రమణదారుల చెరలో ఉన్న గోగులదిన్నెలోని సర్వే నంబరు 5663లో 4.96 ఎకరాలు, మార్కాపురం పట్టణంలో 206-ఎ, బిల్లో 1.52 ఎకరాలు, 611-1లో 1.09 ఎకరాలు, 755లో 1.03 ఎకరాలు, 1127లో 1.70 ఎకరాలు, 624లో 1.08 ఎకరాలు, 808లో 1.07 ఎకరాలు, సర్వే నంబరు 1133లో రెండెకరాలు కలిపి మొత్తం 15.30 ఎకరాలు స్వాధీనం చేసుకున్నారు.

- ఆక్రమణదారుల చేతుల్లో ఉన్న దేవస్థానానికి చెందిన మరో 70 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకోవడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాల మేరకు మార్కాపురం దేవాదాయశాఖ అధికారులు ఈ నెల 23న మార్కాపురం ఉప కలెక్టర్, తహసీల్దారు కార్యాలయాల్లో దరఖాస్తులు అందజేశారు. మాన్యం భూములకు సంబంధించి సర్వే నంబరు 268-2ఏలో 0.36 ఎకరాలు, 268-2బిలో 3.69 ఎకరాలు, 303లో 1.39 ఎకరాలు, 393-1లో 16.7 ఎకరాలు, 393-బిలో 8.01 ఎకరాలు, 394లో 2.24 ఎకరాలున్నాయి. ఇవే కాకుండా మరో 50 వరకు ఉన్న సర్వే నంబర్లలో ఉన్న భూమి వివరాలతో అధికారులకు దరఖాస్తు చేశారు. చెన్నకేశవస్వామి దేవస్థానం భూములే కాకుండా మార్కాపురం మండలంలో పలు ఆలయాలకు చెందిన 172 ఎకరాలు వెబ్ ల్యాండ్‌లో ఇతరుల పేరిట ఉంది. వీటిని కూడా స్వాధీనం చేసుకునేందుకు దరఖాస్తు చేశారు.

చట్టపరంగా స్వాధీనం చేసుకుంటాం

లక్ష్మీచెన్నకేశవస్వామి దేవస్థానానికి చెందిన భూములను చట్టపరంగా స్వాధీనం చేసుకుంటాం. ఆక్రమణదారుల చేతుల్లో ఉన్న భూములను స్వాధీనం చేసుకోవడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే 15 ఎకరాలు స్వాధీనం చేసుకున్నాం. తాజాగా మరో 70 ఎకరాలను స్వాధీనం చేసుకోవానికి రెవెన్యూశాఖకు దరఖాస్తు చేశాం

– జి.శ్రీనివాసరెడ్డి, ఈవో

ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సభకు స్థల పరిశీలన

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురంలో ఈ నెల 4వ తేదీన ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో మార్కాపురంలో మంగళవారం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అధికారులు, నాయకులతో కలిసి వివిధ ప్రాంతాలను పరిశీలించారు. తొలుత కళాశాల రహదారిలోని వ్యవసాయ మార్కెట్ యార్డును పరిశీలించారు. ఇక్కడ చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఉప కలెక్టర్ వెంకట త్రివినాగ్‌తో చర్చించారు. అనంతరం మార్కాపురం-తర్లుపాడు రహదారిలో స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాటర్‌గ్రిడ్ పథకానికి శంకుస్థాపనతోపాటు బహిరంగ సభ ఉంటుందన్నారు. పూర్తిస్థాయిలో పర్యటన షెడ్యూల్ వచ్చిన అనంతరం సభ ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. వీరివెంట జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి కాశీనాథ్, భాజపా అసెంబ్లీ కన్వీనరు కృష్ణారావు, తదితరులున్నారు.

మార్కాపురం- తర్లుపాడు రహదారిలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఉప కలెక్టర్ వెంకట త్రివినాగ్, నాయకులు

కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని కౌలు రైతులకు నిర్దేశించిన లక్ష్యం మేరకు సీసీఆర్సీ కార్డులు జారీ చేయాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. జిల్లాలోని ఆర్డీవోలు, తహసీల్దార్లతో మంగళ వారం ఆమె సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 46,015 మంది కౌలు రైతులకు సీసీఆర్సీ కార్డులు జారీ చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 11,579 మందికి జారీ చేశామన్నారు. నివేశన స్థలాలకు సంబంధించిన దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న లేఅవుట్లల్లో ఖాళీ స్థలాల వివరాలపై నివేదిక పంపాలన్నారు. క్షేత్రస్థాయిలో భూముల రీ సర్వే ప్రక్రియను పక్కాగా చేపట్టాలని ఆమె సూచించారు. అన్నదాత-సుఖీభవ పథకంలో ఈకేవైసీ ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. సమావేశంలో జేసీ రోణంకి గోపాలకృష్ణ, ఎస్‌డీసీలు వరకుమార్, శ్రీధర్, జాన్సన్, డీఏవో శ్రీనివాసరావు, డీఎస్‌వో పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నూజివీడులోనే శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్‌ఐటీ పీయూసీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లకు చెందిన పీయూసీ తరగతులను నూజివీడు క్యాంపస్‌లోనే నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఇక్కడి క్యాంపస్‌లో వసతి గృహాలు, తరగతి గదులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పలు వసతి గృహాలను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు. గతంలో ఇక్కడున్న శ్రీకాకుళం ఇంజినీరింగ్ విభాగాన్ని శ్రీకాకుళం క్యాంపస్‌కు తరలించేందుకు నిర్ణయించారు. ఈ నెల 2, 3వ తేదీల్లో శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు, 4, 5వ తేదీల్లో ఒంగోలు క్యాంపస్ విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియను నూజివీడులోనే నిర్వహిస్తారు. గైర్హాజరైన విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని రెండో కౌన్సెలింగ్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తికాగానే జులై 14వ తేదీ నుంచి తరగతులు ప్రారంభిస్తామని రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ ప్రకటించారు.

త్వరలో అన్నదాత సుఖీభవ!

- తొలి విడతగా రైతుల ఖాతాలకు రూ.7 వేలు నగదు జమ

www.JANAKULA.IN

న్యూస్‌టుడే, తాళ్లూరు

రైతులను ఆదుకునేందుకు ఎన్డీయే ప్రభుత్వం సన్నద్ధమైంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఒక్కో రైతుకు రూ.20 వేలు వంతున సాయం అందించేందుకు రంగం సిద్ధమైంది. కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ యోజన కింద రూ.6 వేలు, రాష్ట్ర ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రూ.14 వేలు కలిపి మొత్తం రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. ఈ సాయాన్ని మూడు విడతల్లో రైతులకు అందజేసేందుకు చర్యలు చేపట్టినట్లు ప్రకటించారు. తొలి విడతగా జూన్ 20వ తేదీకి రూ.7 వేల సాయం అందిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలో రైతుల ఈకేవైసీ ప్రక్రియ పూర్తికానందున పంపిణీలో జాప్యం జరిగింది. రైతుల జాబితాలను ప్రతి మండలంలోని వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బందికి పంపించి రైతుసేవా కేంద్రాల్లో రైతుల నుంచి బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేశారు. జిల్లాలో మరో 1,249 మంది రైతులు బయోమెట్రిక్ చేయించుకోవాల్సి ఉంది. ఆయా రైతుల ఆచూకీ సిబ్బందికే తెలియని పరిస్థితి నెలకొంది. ఈ మేరకు తొలి విడత కింద రూ.7 వేలు వంతున అందనున్నాయి. మరో వారం రోజుల్లో నగదు సాయం అందే అవకాశం ఉన్నట్లు సమాచారం. జిల్లా పరిధిలో అర్హులుగా తేలిన వారిలో బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేసుకున్న 2,67,003 మందికి ఒక్కొక్కరికి రూ.7 వేలు వంతున మొత్తం రూ.186.90 కోట్ల మేర సాయం పంపిణీ కానుంది. పథకంలో భాగంగా ఖరారైన రైతుల వివరాల జాబితాలను డీఏవో శ్రీనివాసరావు ప్రకటించారు.

మొత్తం అర్హులైన రైతులు: 2,68,252	ఈకేవైసీ పూర్తయిన వారు: 2,67,003	ఈకేవైసీ చేయించుకోవాల్సిన వారు: 1,249	అందనున్న సాయం: రూ.186.90 కోట్లు

పొగాకు కొనుగోళ్ల బహిష్కరణకు రైతుల నిర్ణయం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కెట్ సంక్షోభం దృష్ట్యా రోజు రోజుకు పొగాకు ధరలు తగ్గుముఖం పడుతున్న నేపథ్యంలో వ్యాపారుల వైఖరికి నిరసనగా జిల్లాలోని అన్ని వేలం కేంద్రాల్లో ఈ నెల 3వ తేదీ నుంచి నిరవధికంగా పొగాకు కొనుగోళ్లు నిలిపేయాలని రైతులు తీర్మానం చేశారు. పొగాకు ధరల తగ్గుదలను నిరసిస్తూ జిల్లాలోని అన్ని వేలం కేంద్రాల్లో మంగళవారం రైతు సంఘం నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ధరల తగ్గుదలపై స్థానిక వేలం కేంద్రాల అధికారులతో చర్చించారు. ఈ నెల 2వ తేదీన గుంటూరులోని పొగాకు బోర్డు ప్రధాన కార్యాలయంలో వ్యాపార ప్రతినిధులు, రైతు సంఘం నాయకులతో జరగనున్న సమావేశంలో వ్యాపారుల వైఖరి ఆధారంగా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. లోగ్రేడ్ రకం పొగాకుతోపాటు అన్ని రకాల పంట ఉత్పత్తికి గిట్టుబాటు ధరలు కల్పించాలని డిమాండు చేశారు. అందుకు కంపెనీ ప్రతినిధులు అంగీకరించకుంటే వేలాన్ని బహిష్కరించనున్నట్లు అధికారులకు వినతిపత్రం అందజేశారు.

సమావేశమైన రైతు సంఘం నాయకులు

తొలి రోజు 93.29 శాతం పింఛన్ల పంపిణీ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో జులైకు సంబంధించి తొలిరోజైన మంగళవారం రాత్రి 9 గంటల సమయానికి 93.29 శాతం మంది పింఛనుదారులకు నగదు పంపిణీ చేశారు. జిల్లాలోని 2,80,625 మంది లబ్ధిదారులకు రూ.123.01 కోట్ల నిధులు విడుదలయ్యాయి. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఉదయం 7 గంటల నుంచి పింఛన్ల పంపిణీ ప్రారంభించారు. తొలిరోజు 2,61,789 మందికి రూ.114.32 కోట్ల నగదు పంపిణీ జరిగింది. మిగిలిన వారికి బుధవారం పంపిణీ చేయనున్నారు. టంగుటూరు మండలం పొందూరులో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి ప్రారంభించారు.

లబ్ధిదారుకు నగదు అందజేస్తున్న మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

4 నుంచి సెలవులో కలెక్టర్

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు కలెక్టర్ తమీమ్ అన్సారియా వ్యక్తిగత పనుల నిమిత్తం సెలవులో ఉండనున్నారు. అప్పటి వరకు జేసీ రోణంకి గోపాలకృష్ణ కలెక్టర్‌గా అదనపు బాధ్యతల్లో కొనసాగుతారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

'గ్రీన్‌ఫీల్డ్' నిర్వాసితులకు న్యాయం చేస్తాం

మద్దిపాడు, న్యూస్‌టుడే: విజయవాడ బెంగళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు త్వరలోనే నష్ట పరిహారం అందించేలా చూస్తామని ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వరకుమార్ అన్నారు. పరిహారం అందకపోవడంతో దుగ్గిరెడ్డిపాలెంలో రహదారి నిర్మాణ పనులను స్థానిక రైతులు అడ్డుకుంటున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం సబ్ కలెక్టర్ ఆ ప్రాంతానికి వెళ్లి పనులు పరిశీలించారు. ఈ మేరకు గ్రామానికి చెందిన ఆశీర్వాదం, దుద్దుకుంట కోటయ్య, ఆకుల పెద్ద గంగిరెడ్డి తదితరుల భూముల వివరాలు రెవెన్యూ దస్త్రాలు, ఆన్‌లైన్‌లో ఉన్నా అధికారులు విచారణ చేయకుండా ఏడబ్ల్యూ భూములని పేర్కొన్నారని వారు ఆరోపించారు. దీంతో తమకు పరిహారం అందలేదన్నారు. తమకు న్యాయం చేసిన తర్వాతే పనులు చేసుకోవాలని బాధిత రైతులు కోరారు. స్పందించిన ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ఆ భూముల దస్త్రాలు పరిశీలించారు. ఇప్పటికే సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని, వీలైనంత త్వరగా పరిష్కరిస్తామన్నారు.

క్షయ నిర్మూలనే లక్ష్యం!

- జిల్లాలో 4,24,004 అనుమానితులపై సర్వే
- హ్యాండ్ ఎక్స్‌రే యంత్రాలతో వైద్య పరీక్షలు

పరీక్షలు చేస్తున్న సిబ్బంది

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

క్షయ(టీబీ)వ్యాధిని 2030 నాటికి దేశంలో పూర్తిగా అరికట్టాలనేది కేంద్ర ప్రభుత్వం సంకల్పం. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో వ్యాధి లక్షణాలున్న వారిని గుర్తించి వెంటనే చికిత్స అందించేందుకు ముక్తి భారత్ అభియాన్ ఇంటెన్సిఫైడ్ టీబీ పేరిట ప్రత్యేక కార్యాచరణకు శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు చేపట్టిన చర్యలకు భిన్నంగా ఈసారి జిల్లాల వారీగా అనుమానితులు, సమస్యాత్మక వ్యాధులున్న వారిని ముందుగా గుర్తించారు. వనరబుల్ గ్రూపు కింద వారిని చేర్చి తాజాగా వారి గృహాలను సందర్శించి ఆరోగ్య పరిస్థితిపై వివరాలు సేకరిస్తున్నారు. జిల్లాలో అయిదు నెలల కిందట అసంక్రమిత వ్యాధుల విభాగం (ఎన్‌సీడీ) సర్వే చేపట్టింది. ఈ మేరకు 60 ఏళ్లు నిండినవారు, మధుమేహ వ్యాధిగ్రస్థులు, పొగ, మద్యం తాగేవారు, బరువు బీఎంఐ 18.5 కన్నా తక్కువ ఉన్నవారు, గడిచిన అయిదేళ్లలో టీబీ బారినపడి కోలుకున్నవారు, వారి సన్నిహితులను గుర్తించారు. జిల్లాలో 4,24,004 మంది జాబితాను రాష్ట్ర వైద్యశాఖ నుంచి జిల్లా డీఎంహెచ్‌వో కార్యాలయానికి పంపారు. ఇంటింటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిపై సమాచారం సేకరించడంతో పాటు ఎక్స్‌రే తీయాలని ఆదేశాలిచ్చారు. డీఎంహెచ్‌వో డాక్టర్ టి.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జిల్లా టీబీ కంట్రోల్ విభాగం అధికారిణి డాక్టర్ బి.శ్రీవాణి నేతృత్వంలో గత 2వ తేదీ నుంచి సర్వే చేపట్టారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి రూపొందించిన కరపత్రాలు, బ్రోచర్లను మంగళవారం ఒంగోలు నగరంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

137 మందికి వ్యాధి నిర్ధారణ:

జిల్లాలో ఈ ఏడాది డిసెంబరులోగా సర్వే పూర్తికావాల్సి ఉండగా, ఇప్పటివరకు 1,12,817 మందికి సర్వే పూర్తయింది. వీరిలో 137 మందికి వ్యాధి నిర్ధారణ అయింది. టీబీ అలర్ట్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సహకారంలో మద్దిపాడు, చీమకుర్తి, మార్కాపురంలో మొబైల్ వాహనాలు ఏర్పాటు చేశారు. మిగిలిన ప్రాంతాల్లో వైద్య సిబ్బందికి హ్యాండ్ హెల్త్ ఎక్స్‌రే యంత్రాలను సమకూర్చారు. ఒంగోలు నగరంలో రోజుకు 80 నుంచి 100 మందికి స్క్రీనింగ్ జరుగుతోంది. హెల్త్ వెల్‌నెస్ సెంటర్లలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు, హెల్త్ వర్కర్లు సర్వేలో పాల్గొంటున్నారు.

జిల్లా జనాభా: 24,72,445	ఇప్పటివరకు పూర్తి: 1,12,817	సర్వే పూర్తయ్యేది:
టీబీ స్క్రీనింగ్ లక్ష్యం: 4,24,004	వెలుగుచూసిన కేసులు: 137	డిసెంబరు ఆఖరు

స్టార్ హాస్పిటల్స్ వైద్యనిపుణులను
ఇప్పుడు స్టార్ ఇన్ఫర్మేషన్ సెంటర్ & సూపర్ స్పెషాలిటీ క్లినిక్స్, ఒంగోలులో సంప్రదించగలరు
STAR HOSPITALS Expertise • Excellence • Empathy Hyderabad

డా. జ్యోత్స్న గుత్తికొండ
MBBS, MD, AB Nephrology (USA)
సీనియర్ కన్సల్టెంట్, నెఫ్రాలజీ & ట్రాన్స్‌ప్లాంట్ ఫిజిషియన్
హెచ్.ఓ.డి - నెఫ్రాలజీ & ట్రాన్స్‌ప్లాంట్

డా. వి. అపూర్వ
MBBS, MS (General Surgery), Dr. NB Vascular Surgery
కన్సల్టెంట్ - వాస్కులర్ & ఎండోవాస్కులర్ సర్జరీ

మీరు ఈ క్రింది సమస్యలతో బాధపడుతున్నారా?
- దీర్ఘకాలిక బి పి & చక్కెర వ్యాధి ఉన్నవారు
- మూత్రపిండముల యొక్క వైఫల్యం
- దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి సమస్య
- మూత్రం ఆపుకొనలేని సమస్య
- కిడ్నీ ఇన్ఫెక్షన్
- అధికస్థాయిలో యూరియా మరియు క్రియేటినిన్ ఉన్నవారు
- దీర్ఘకాలంగా డయాలసిస్ పై ఉన్నవారు
- కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ పై రెండవ అభిప్రాయం కొరకు

మీరు ఈ క్రింది సమస్యలతో బాధపడుతున్నారా?
- కాళ్ళ వాపులు
- రక్తనాళాలు ఉబ్బటం
- వేరికోస్ వీన్స్
- డయాబెటిక్ ఫుట్
- మానని పుండ్లు, గాయాలు
- డీప్ వీన్ థ్రాంబోసిస్
- రక్తనాళాలు చిట్లుట
- రక్తప్రసరణ నెమ్మదించడం
- రక్తనాళాలలో అవరోధం

03 జులై, 2025 (ప్రతి నెల 1వ గురువారం అందుబాటులో కలరు)
ఉ॥ 10:00 - సా॥ 04:00
స్టార్ ఇన్ఫర్మేషన్ సెంటర్ & సూపర్ స్పెషాలిటీ క్లినిక్స్ వేమూరి మెడికల్స్ వెనుక, సుందరయ్య భవన్ రోడ్, ఒంగోలు
అపాయింట్‌మెంట్స్ కొరకు, కాల్ చేయండి:
9063 443 707 | 9849 133 956
స్టార్ హాస్పిటల్స్: నానక్‌రామ్‌గూడ । బంజారాహిల్స్

విద్యారంగంలో 30 సం॥ల సుదీర్ఘ అనుభవం కలిగిన మేనేజ్‌మెంట్ సారథ్యంలో
మహిళా ఇంజనీరింగ్ కాలేజి

SRI HARSHINI
COLLEGE OF ENGINEERING & TECHNOLOGY FOR WOMEN
(Affiliated to JNTUK, KAKINADA, & Approved by AICTE, New Delhi)
Yedugundlapadu, ONGOLE, PRAKASAM (DT), A.P. - 523101

COURSES OFFERED
100% ప్లేస్‌మెంట్స్ లక్ష్యంగా
ఆడ పిల్లలకు భద్రత.. భరోసా.. శ్రీ హర్షిణి

B.Tech :
- CSE (Computer Science & Engineering)
- CSE (Artificial intelligence)
- CSE (Artificial Intelligence & Data Science)
- CSE (Artificial intelligence & Machine learning)
- ECE (Electronics & Communication Engineering)
- IT (Information Technology)

MBA
MCA

A/C HOSTEL FACILITY AVAILABLE IN CAMPUS

శ్రీ హర్షిణి డిగ్రీ & పి.జి. కాలేజి
EXCLUSIVE మహిళా డిగ్రీ క్యాంపస్
ONGOLE

B.SC :
- Artificial Intelligence
- Data Science
- Quantum Technology
- Computer Science
- Biotechnology
- Microbiology
- Aquaculture
- Chemistry

B.C.A, I B.C.A (DATA SCIENCE)
B.B.A I B.Com (Computers)

M.SC :
- Computers
- Chemistry
- Physics
- Mathematics

M.Com



Gorantla Ravi Kumar
Chairman

Smt. Gorantla Kavitha
Secretary & Correspondent

✦ ONGOLE ✦ YEDUGUNDLAPADU ✦ MARTUR ✦ ADDANKI
Cell: 98482 46222, 92464 62444, 70939 73777, 92464 62446
KALYANI ADS

(c) eenadu

జలం చూపు.. కడలి వైపు

● చెక్‌డ్యామ్‌లు నిర్మిస్తే ఫలితం

దుర్భిక్ష పరిస్థితులు వెంటాడే జిల్లాలో అమూల్య జలం అనంత సాగరంలో కలిసిపోతోంది. ఏటా పెద్దఎత్తున వర్షాలు కురుస్తున్నా నీటిని ఒడిసి పట్టకపోవడంతో వృథా అవుతున్నాయి. చెక్‌డ్యాంల నిర్మాణంతో నిల్వ చేసుకునే అవకాశమున్నా గత పాలకుల నిర్లక్ష్యంతో ఫలితం లేకుండాపోతోంది. కొత్త పాలకులు వీటిపై దృష్టి సారిస్తే ముసి, పాలేరు వాగుల పరిధిలో వేలాది ఎకరాల భూములను సస్యశ్యామలం చేసే వీలుంది.

న్యూస్‌టుడే, కొండపి గ్రామీణం, టంగుటూరు

కొండపి నియోజకవర్గం పరిధిలో పాలేరు, ముసి వాగులు సుమారు 150 కిమీ మేర ప్రవహిస్తున్నాయి. వర్షాకాలమొస్తే వరద నీటితో ఉగ్రరూపం దాలుస్తాయి. వీటి తాకిడికి చుట్టుపక్కల ప్రాంతాలు జలమయమవుతుంటాయి. రెండు రోజుల తర్వాత చూస్తే చుక్క నీరు కూడా కన్పించని పరిస్థితి. ముసి వాగు పరిధిలో వేలాది ఎకరాల భూమిని రైతులు సాగు చేస్తుంటారు. వర్షాకాలంలో ఓ మాదిరిగా జలాలు అందుబాటులో ఉన్నా వేసవి వస్తే చుక్క నీరు అందక పొలాలన్నీ నిలువెల్లా ఎండిపోయి తీవ్రంగా నష్టపోతున్నారు. గతంలో కొండపి, టంగుటూరు, జరుగుమల్లి మండలాల పరిధిలో నాలుగు చెక్ డ్యామ్‌లు మాత్రమే నిర్మించారు. మరిన్నింటిని నిర్మిస్తే నీటిని కాపాడుకోవచ్చు. ఈ వాగు టంగుటూరు మండలం పసుపుముద్ర వద్ద సముద్రంలో కలుస్తోంది. ఈ వాగు పరిధిలో వరి, పత్తి, మిరపతో పాటు పొగాకు, శనగ, కంది, జొన్న పంటలు సాగు చేస్తున్నారు.

■ **అక్కడ నిర్మిస్తే మేలు:** ముసిపై కొండపి మండలం మద్దులూరు, అనకర్లపూడి, రేగలగడ్డపాలెం, చోడవరం, ముప్పవరంలో చెక్ డ్యామ్‌లు నిర్మిస్తే ఎంతో మేలు చేకూరుతుంది. అదేవిధంగా టంగుటూరు మండలం పొందూరు, ఎం.నిడమానూరు, కారుమంచి, జయవరం, కాకుటూరివారిపాలెం, జమ్ములపాలెం, తూర్పు నాయుడు పాలెం, ఆలకూరపాడు, అనంతవరం వద్ద ఏర్పాటు చేయాలని రైతన్నలు కోరుతున్నారు.

■ **పాలేరుపైనా నిర్లక్ష్యం :** వేసవిలో వాగులు ఎండుముఖం పట్టడంతో భూగర్భ జలాలు ఎండిపోయి బోర్లలో నీరు రావడం లేదు. పాలేరు వాగు పరిధిలోనూ చెక్‌డ్యామ్‌లు తగినన్ని లేకపోవడంతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. ఈ పరిస్థితుల్లో జరుగుమల్లి, పొన్నలూరు మండలాల్లో ప్రవహిస్తూ వ్యవసాయ, తాగు నీటి అవసరాలు తీరుస్తున్న పాలేరు వాగుపై ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉంది. దీని పరిధిలో సుమారు 16 వరకు చెక్‌డ్యాంలు నిర్మించాలని ఆయా మండల రైతులు, ప్రజలు కోరుతున్నారు.

రావివారిపాలెం వద్ద పాలేరు వాగులో ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు (పాత చిత్రం)

రూ.60 కోట్లతో అంచనాలు

ముసి, పాలేరు వాగుల్లో నీటి నిల్వకు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి అంచనాలు తయారు చేశాం. సుమారు రూ.60 కోట్లతో నిర్మించేందుకు యోచిస్తున్నారు. ఒంగోలు బ్రాంచ్ కెనాల్ (ఓబీసీ) నుంచి 0.6 టీఎంసీ నీటిని ముసి వాగుకు తరలించేందుకు మంత్రి స్వామి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.

- రవికుమార్, జల వనరుల శాఖ, కొండపి ఏఈఈ

శ్రీశైలం, సున్నిపెంటను మార్కాపురంలో కలపాలి

మార్కాపురం, న్యూస్‌టుడే: వెలిగొండ ప్రాజెక్టులో కీలకం కానున్న శ్రీశైలం, సున్నిపెంట అటవీ బీట్‌లను మార్కాపురం డీఎఫ్‌వో పరిధిలో విలీనం చేయాలని మార్కాపురం గౌడ సంఘం నాయకులు మంగళవారం ఉప కలెక్టర్ బి.సహాధిత్ వెంకట త్రివినాగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కాపురాన్ని ప్రభుత్వం జిల్లా చేసే యోచనలో ఉందన్నారు. ఈ నేపథ్యంలో నల్లమల అటవీ ప్రాంతమంతా మార్కాపురానికి దగ్గరలో ఉన్నందున వెలిగొండ ప్రాజెక్టు జలాల సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు శ్రీశైలం, సున్నిపెంట మండలాలను మార్కాపురం డీఎఫ్‌వో పరిధిలో కలపాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించిన హెడ్ రెగ్యులేటర్లన్నీ నంద్యాల జిల్లా పరిధిలో ఉన్నందున భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రంగస్వామి గౌడ్, లక్ష్మయ్య గౌడ్, నాగార్జున గౌడ్, విజయభాస్కర్ గౌడ్, రాజశేఖర్ గౌడ్, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, సతీష్, భూషణం, రంగారావు తదితరులు పాల్గొన్నారు.

ఉప కలెక్టర్ సహాధిత్ వెంకట త్రివినాగ్‌కు వినతిపత్రం అందజేస్తున్న గౌడ సంఘం నాయకులు

బీకేపాడులో కేంద్ర బృందం పర్యటన

తాళ్లూరు, న్యూస్‌టుడే : కేంద్రం బృందం సభ్యులు జి.సుధీర్, ఎం.ప్రశాంత్, పలువురు అధికారులు మంగళవారం మండలంలోని బొద్దికూరపాడులో పర్యటించారు. పారిశుద్ధ్యం, మురుగునీటి నిర్వహణ, తడి చెత్త- పొడి చెత్త నిర్వహణ తీరు గురించి పరిశీలించారు. వారు గ్రామంలోని పలువురు ఇళ్ల వద్దకు, ప్రభుత్వ పాఠశాలల వద్దకు విచ్చేసి తనిఖీ చేశారు. కంపోస్టు ఎరువు తయారీ గురించి, మరుగుదొడ్ల వినియోగంపై విచారించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు, ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల నిర్వహణను పరిశీలించారు. ప్రార్థనా మందిరాలు, వైద్య కేంద్రాల వద్ద పరిశుభ్రతల తీరును గమనించారు. ఇక్కడి పరిస్థితులపై వివరంగా విచారించామని, ఉన్నతాధికారులకు నివేదించిన తదుపరి గ్రామ పంచాయతీకి ర్యాంకును ఇస్తామన్నారు. ఏఈ వాలిబాబు, సర్పంచి ఎం.శ్యాంసన్, ఉపసర్పంచి పులి ప్రసాద రెడ్డి, స్వచ్‌భారత్ కన్సల్టెంట్ ఖాజావలీ, ఆర్పీ సురేష్‌బాబు, పలువురు సిబ్బంది, ప్రముఖులు పాల్గొన్నారు.

సంక్షేమానికే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం : మంత్రి స్వామి

టంగుటూరు, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా అర్హులందరికీ పింఛన్లు అందిస్తున్నామని, దేశంలోనే ఇలాంటి సంక్షేమ పాలనను మరో ప్రభుత్వం అమలు చేయడం లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి బాలవీరాంజనేయస్వామి అన్నారు. ఎన్టీఆర్ సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని టంగుటూరు మండలం పొందూరు గ్రామంలో మంగళవారం అధికారులు నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. గతంలో ఒక్క నెల పింఛను తీసుకోకపోయినా రద్దయ్యేదని, నేడు కూటమి ప్రభుత్వంలో మూడు నెలలైనా ఆ సమస్య లేదన్నారు. గ్రామాల్లో ఎన్నో ఏళ్ల నుంచి అభివృద్ధి పనులు చేస్తోంది తెదేపా ప్రభుత్వమేనని చెప్పారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెద్ద మొత్తంలో ఆహ్వానించామని, 8 లక్షల మందికి ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో లక్ష్మీప్రసన్న, జిల్లా వెల్ఫేర్ డీడీ లక్ష్మానాయక్, తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో దేవసేన కుమారి పాల్గొన్నారు.

● **పోలీసులపై ఆగ్రహం.. :** పింఛన్ల పంపిణీలో భాగంగా మంత్రి స్వామి ఎస్సీ కాలనీల్లో పర్యటించారు. ఈ క్రమంలో స్థానిక మహిళలు మురుగుకాల్వలను ఏర్పాటు చేయాలని, మురుగు పోయే మార్గం చూపాలని కోరారు. అదే క్రమంలో కాలనీల్లో గొలుసు దుకాణాలు ఇష్టారీతిన వెలిశాయని, రాత్రి, పగలు అనే తేడా లేకుండా విచ్చలవిడిగా విక్రయిస్తున్నట్లు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులపై మంత్రి స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మరోమారు గొలుసు దుకాణాలపై తనకు ఫిర్యాదు రాకూడదంటూ గట్టిగా చెప్పారు. ఎక్సైజ్ అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలో మద్యం విక్రయిస్తున్న వారిని అదుపులోకి తీసుకొని టంగుటూరు స్టేషన్‌కు తరలించారు. మరికొందరు గ్రామం నుంచి పరారయ్యారు.

మాట్లాడుతున్న మంత్రి స్వామి, చిత్రంలో ఇతర అధికారులు

బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడి అరెస్టు

◆ సహకరించిన మహిళ, యువకుడి పట్టివేత

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : ఓ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తితో పాటు సహకరించిన మహిళ, మరో వ్యకిని అరెస్ట్ చేసినట్లు మార్కాపురం డీఎస్పీ నాగరాజు తెలిపారు. మంగళవారం గిద్దలూరు గ్రామీణ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. కడప జిల్లా కలసపాడు మండలం గోపవరంపల్లెకు చెందిన చంద్రశేఖర్ నాయుడు, కొమరోలు మండలం తాటిచెర్ల మోటులో భోజనం హోటల్ నిర్వహిస్తున్నాడు. అతనికి మహానందిపల్లెకు చెందిన కేతకుమారితో వివాహేతర సంబంధముంది. ఇటీవల చంద్రశేఖర్ నాయుడు కేతకుమారిని సంప్రదించి ఓ బాలికను తీసుకురావాలని కోరాడు. దీంతో ఈ నెల 26న కేతకుమారి తనకు దూరపు బంధువైన ఓ బాలికకు మాయమాటలు చెప్పి తాటిచర్ల మోటుకు తీసుకొచ్చింది. అప్పటికే చంద్రశేఖర్ నాయుడితో పాటు కలసపాడు మండలం గోపవరంపల్లెకు చెందిన మూడమనుసు బాలుడు అలియాస్ బాలయ్య అక్కడకు చేరుకున్నారు. అనంతరం వారు బాలికతో బీర్లు తాగించగా. ఆమె స్పృహ కోల్పోగా చంద్రశేఖర్ నాయుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. కుమార్తె ఆచూకీ లేకపోవడంతో 26వ తేదీ అర్ధరాత్రి తల్లి తాటిచెర్ల మోటుకు వచ్చి చంద్రశేఖర్ నాయుడును నిలదీసింది. దీంతో ఆగ్రహానికి గురైన చంద్రశేఖర్..తనకు రాజకీయ పలుకుబడి ఉందని, వెంటనే వెళ్లిపోకుంటే చంపుతానని బెదిరించాడు. దీంతో గత నెల 27 కొమరోలు పోలీస్ స్టేషన్‌లో బాలిక తల్లి ఫిర్యాదు చేయగా పోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేశారు. ఈ మేరకు నిందితులు ముగ్గురిని మంగళవారం అరెస్టు చేశారు. గిద్దలూరు గ్రామీణ సీఐ రామకోటయ్య, కొమరోలు ఎస్ఐ నాగరాజు, పోలీసులు పాల్గొన్నారు.

నిందితులతో మార్కాపురం డీఎస్పీ నాగరాజు, సీఐ రామకోటయ్య

వ్యాధులపై అప్రమత్తత అవసరం

దర్శి, న్యూస్‌టుడే: వర్షాకాలంలో మలేరియా, డెంగీ వంటి ప్రాణాంతక వ్యాధులు వ్యాపించే అవకాశముందని వైద్యబృందం అప్రమత్తంగా ఉండి ప్రజలు జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా మలేరియా అధికారి మధుసూదనరావు అన్నారు. దర్శి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు మండలంలోని చందలూరు పీహెచ్‌సీని మంగళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలల్లో దస్త్రాలు పరిశీలించడంతో పాటు ల్యాబ్‌లో జరుగుతున్న పరీక్షల తీరును తనిఖీ చేశారు. పరీక్షలను పెంచాలని, గ్రామాల్లో విషజ్వరాలపై అవగాహన పెంచాలని కోరారు. డెంగీ ప్రబలే అవకాశం అధికంగా ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డెంగీ ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కనిగిరి డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.సుజన, డా.చేతన్, డా.సక్రునాయక్, దర్శి మలేరియా సబ్ యూనిట్ అధికారి డా.బసవారెడ్డి, వైద్య సిబ్బంది, ఆశాలు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

చీమకుర్తిలోని సహకార బ్యాంకు బ్రాంచిని పరిశీలిస్తున్న పీడీసీసీబీ ఛైర్మన్ డాక్టర్ సీతారామయ్య

సహకార వారోత్సవాలు ప్రారంభం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ సహకార వారోత్సవాలను జిల్లాలో పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఈవో రాఘవయ్యతో కలసి బ్యాంకు ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం చీమకుర్తి బ్రాంచిని సందర్శించారు. బ్యాంకు పనితీరు గురించి సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కూనంనేనివారిపాలెంలో మోడల్ ఆడిటింగ్, జనరల్ బాడీ మీటింగ్, బోర్డు మీటింగ్ జరిగే విధానం గురించి అవగాహన కల్పించే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ నెల ఆరో తేదీ వరకు సహకార వారోత్సవాలు జరుగుతాయన్నారు.

హామీల అమలుకు డిమాండు

ముండ్లమూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు అన్నారు. మండలంలోని శంకరాపురం గ్రామంలో మంగళవారం రెండో రోజు పార్టీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు రూ.3వేలు జీవన భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటివి నేటికీ అమలు కాలేదన్నారు. 2023లో జగన్ ప్రభుత్వం ఆపిన అసైన్ పట్టాల భూములు ఆన్‌లైన్ చేయాలని అన్నారు. ప్రభుత్వ వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేసి మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
పొదిలి బ్రాంచ్
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 523240

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించిననూ తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది.11/07/2025 శుక్రవారం మ॥ 3.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి బ్రాంచి ఆవరణలో బహిరంగవేలం వేయబడును. వేలం వేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులు ఎవరైనా మరణించి యున్నచో వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

లోన్ ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు మరియు చిరునామా	స్థూల బరువు
045916540000072	తిరుమలశెట్టి చిన్న తిరుపతయ్య తండ్రి చిన్న రాఘవులు డో.నెం.15-238-6ఎ, రాంనగర్, పొదిలి, ప్రకాశం జిల్లా	14.00 గ్రా॥

తేది: 02-07-2025 స్థలం: పొదిలి
సం/- బ్రాంచి మేనేజర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

పొగాకు రైతులు నష్టపోకుండా చర్యలు

మద్దిపాడు, న్యూస్‌టుడే: పొగాకు రైతులు నష్టపోకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. మంగళవారం మద్దిపాడు మండలం గార్లపాడులో మార్క్‌ఫెడ్ గోదాంను తనిఖీ చేశారు. కొనుగోలు విధానాన్ని పరిశీలించి రైతులు, మార్క్‌ఫెడ్ అధికారులతో మాట్లాడారు. అనంతరం ఎన్ని ఎకరాల్లో సాగు చేశారు, దిగుబడి ఎంత వచ్చింది తదితర వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. పూర్తి స్థాయిలో నల్లబర్లీ పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయిస్తామన్నారు. అనంతరం గార్లపాడులోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి విద్యార్థులతో కలసి భోజనం చేశారు. మెనూ అమలు చేస్తున్నారా అని వారిని ప్రశ్నించారు. వారానికి ఒకసారి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహణను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఆమె వెంట తహసీల్దార్ ఆదిలక్ష్మి, ఎంపీడీవో ప్రసాద్, మండల వ్యవసాయాధికారి స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

www.JANAKULA.IN

సిమెంటు బల్ల కూలి బాలుడి దుర్మరణం

ప్రమాద ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎస్సై శివ

కురిచేడు, న్యూస్‌టుడే: సిమెంటు బల్ల కూలి ఓ బాలుడు మృతి చెందిన సంఘటన వి.వై కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..పడమర నాయుడుపాలెం పంచాయతీలోని వీవై కాలనీకి చెందిన బొజ్జా అంకమరావు, లక్ష్మీ దంపతులకు ఇద్దరు మగ పిల్లలు, ఇద్దరు ఆడ పిల్లలు సంతానం. వారి కుమారుడు బొజ్జా మహీధర్ (13) స్థానికంగా ఉంటున్న మల్లికార్జున, గంగారిత్విక్‌తో కలిసి ఆడుకుంటూ అక్కడే అసంపూర్తిగా ఉన్న ఓ ఇంటి వద్దకు వెళ్లారు. అక్కడి ఇంటిపైనున్న బల్లపైకి ఎక్కగా. . ఒక్కసారిగా కింద ఉన్న మహీధర్‌పై పడిపోయింది. పక్కనే ఉన్న గంగా రిత్విక్‌కు తీవ్ర గాయమైంది. వెంటనే బాధితులు ఓ ట్రాక్టర్ తీసుకొచ్చి బల్లను తొలగించగా, అప్పటికే మహీధర్ ప్రాణాలు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న ఎస్సై శివ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి.. : ఒంగోలు నేరవిభాగం: ఒంగోలు నగర పరిధి కొప్పోలు శివారు పొలాల్లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. స్థానికంగా సుమారు యాభై ఏళ్ల వయస్సు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు తాలూకా పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై ఫిరోజ్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతి చెందిన వ్యక్తి బూడిద రంగు బనియన్, నీలిరంగు నిక్కర్ ధరించి ఉన్నాడు. అతని వయస్సు సుమారు యాభైఏళ్లు ఉంటుందని అంచనా. మృతుడి వివరాలు తెలిసినవారు 880516 5748 నంబరులో సంప్రదించాలని ఎస్సై ఫిరోజ్ సూచించారు.

లారీ చోదకుడికి జైలుశిక్ష

కంభం, న్యూస్‌టుడే : మద్యం తాగడమే కాకుండా మితిమీరిన వేగంతో లారీ నడిపిన చోదకుడికి గిద్దలూరు కోర్టు న్యాయమూర్తి భరత్‌చంద్ర రూ.10 వేల నగదు జరిమానా, 15 రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. విజయవాడ నుంచి మదనపల్లికి సోమవారం రాత్రి మితిమీరిన వేగంతో లారీ నడుపుతున్న డ్రైవర్‌ను అరెస్టు చేసి మంగళవారం న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా న్యాయమూర్తి జైలుశిక్ష విధించారని ఎస్సై నరసింహారావు తెలిపారు.

గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ఒంగోలు నేరవిభాగం: అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు మంగళవారం ఒంగోలులో అరెస్టు చేశారు. ఒంగోలు ఎక్సైజ్ సీఐ ఎ.లీనా కథనం మేరకు..ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు ఒంగోలులో విస్తృతంగా తనిఖీలు చేపడుతుండగా.. స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద ఎనిమిది కేజీల గంజాయి లభ్యమైంది. నిందితుడిని చిత్తూరు జిల్లా నగరి మండలానికి చెందిన ఎస్.మణిగా గుర్తించారు. దాడుల్లో సబ్ ఇన్‌స్పెక్టర్ సి.హెచ్.గీత, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది పి.రవి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 590 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.88/-.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 98, రిటైల్ లైవ్ - 120, చికెన్ విత్ స్కిన్ - 174, చికెన్ స్కిన్‌లెస్- 198

అడక్కుండానే సంతాన నిరోధక ఆపరేషన్

● వైపాలెంలో డాక్టర్ల నిర్వాకం

యర్రగొండపాలెం పట్టణం : ఓ గర్భిణికి సిజేరియన్‌తో పాటు సంతాన నిరోధక శస్త్ర చికిత్స చేయడంతో బాధితులు లబోదిబోమంటున్నారు. డాక్టర్ల నిర్వాకంపై వారు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సంఘటన యర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాలలో మంగళవారం చోటుచేసుకుంది. బాధిత దంపతులు తెలిపిన వివరాల ప్రకారం.. వై.పాలెం మండలం నర్సాయపాలేనికి చెందిన పులుకూరి అమోస్, భార్య రిబ్కా దంపతులు. వారికి ఓ బిడ్డ ఉండగా, రిబ్కా మరోమారు గర్భం దాల్చింది. ఈ మేరకు మంగళవారం ఆమెకు నొప్పులు మొదలుకాగా, వెంటనే వై.పాలెం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. పరీక్షించిన వైద్యులు సిజేరియన్ ఆపరేషన్ అవసరమవుతుందని చెప్పడంతో..అందుకు అంగీకరించి కాగితాలపై సంతకం పెట్టామని బాధితులు చెబుతున్నారు. అనంతరం శస్త్ర చికిత్సతో బిడ్డను బయటకు తీశారు. కుటుంబ సభ్యులకు అనుమానమొచ్చి సిజేరియన్ ఒక్కటే చేశారా అని ప్రశ్నించగా..సంతాన నిరోధక శస్త్ర చికిత్స కూడా చేసేశామని చెప్పడంతో వారు హతాశులయ్యారు. దీనిపై బాధితులు ఆందోళన చేయగా..గర్భసంచిలో ఇన్‌ఫెక్షన్ ఉండటంతో చేయాల్సి వచ్చిందని చెప్పారు. దీనిపై వైద్యశాల ఇన్‌ఛార్జి యదిద్యాను ప్రశ్నించగా ఆపరేషన్ చేసింది శివానందం, రాంజీ అనే వైద్యులని చెప్పారు. పిల్లలు పుట్టకుండా ఆపరేషన్ చెయ్యమని వారు కోరారని, అందువల్లే చేశామని వైద్యులు చెప్పారని ఆయన వివరణ ఇచ్చారు.

వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితురాలు రిబ్కా

ఉద్యోగం పేరిట వైకాపా మహిళా నేత మోసం

మద్దిపాడు, న్యూస్‌టుడే: ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ఓ యువకుడిని వైకాపా మహిళా నేత మోసం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం..మద్దిపాడుకు చెందిన పల్నాటి బ్రహ్మానాయుడు ఐటీఐ చదువుకుని ఉద్యోగం రాక ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో 2021లో షిఫ్ట్ ఆపరేటర్ లేదా ఏదో ఓ ప్రభుత్వం ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికినన వైకాపా మహిళా నేత బడుగు ఇందిరకు..ఆమె భర్త కోటేశ్వరరావు సమక్షంలోనే రూ.2 లక్షలిచ్చానని బాధితుడు ఆరోపించారు. అప్పటి నుంచి ఉద్యోగం ఇవ్వకపోవడంతో గత నెల 23న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా..మద్దిపాడు పోలీస్ స్టేషన్‌కు సిఫార్సు చేశారు. ఈ మేరకు అక్కడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దీనుల చెంతకు రేషన్

● దివ్యాంగులు, వృద్ధులకు చురుగ్గా పంపిణీ

దీనులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దకే రేషన్ అందజేత కార్యక్రమం బాలారిష్టాలు దాటి సాఫీగా సాగుతోంది. ఎండీయూ వాహనాలతో సరకుల పంపిణీ నిలిపేసి నేరుగా రేషన్ డీలర్ల ద్వారా అందించే కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం ఇటీవల శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా వృద్ధులు, దివ్యాంగులు, రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి అందిస్తున్నారు. జులై నెలకు సంబంధించి సరకులను ఆ నెలారంభానికి అయిదు రోజుల ముందు నుంచే పంపిణీకి ఏర్పాట్లు చేసింది. ఇది సఫలీకృతమవుతోందని ఇటు అధికారులతో పాటు అటు లబ్ధిదారులు కూడా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

న్యూస్‌టుడే, తాళ్లూరు

జిల్లావ్యాప్తంగా 38 మండలాల్లో వృద్ధులు, వికలాంగులకు 77,770 కార్డులున్నాయి. వారికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జూన్ 26 తేదీనే సరకుల పంపిణీ ప్రారంభించారు. మొదటి నెల అయినప్పటికీ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లడంతో అయిదారు రోజుల్లోనే దాదాపు యాభై శాతానికి పైగా అందించారు. దివ్యాంగులు, వృద్ధుల వివరాలు సేకరించి వారిళ్లకు వెళ్లి అందించడం సవాలైనా. .యంత్రాంగ, డీలర్ల సమన్వయంతో ఇది సాఫీగా సాగింది. అదే ఉత్సాహంతో జులైలో చురుగ్గా అందించనున్నారు. గత నెలలో మాదిరి ఇళ్ల వద్దకు వెళ్లి అందజేస్తున్నట్లు డీఎస్‌వో పద్మశ్రీ తెలిపారు.

■ **ఎనిమిది మండలాల్లో అరవై శాతం పైగా.. :** జిల్లాలోని ఎనిమిది మండలాల్లో 60 శాతంపైగా, మరో పన్నెండు మండలాల్లో యాభైనుంచి అరవై శాతం లోపు అందించారు. మద్దిపాడులో అత్యధికంగా 65.26 శాతం పంపిణీ జరిగింది. ప్రతి నెలలో నెలాఖరుకన్నా ఆరేడు రోజుల ముందే రేషన్ పంపిణీ ప్రారంభించి నెలాఖరుకు నూరు శాతం అందించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. డీలర్లకు ముందుగానే గోదాముల నుంచి బియ్యం, పంచదారను చేయవేయడం ద్వారా లక్ష్యాన్ని చేరుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇదీ దివ్యాంగుల రేషన్ చిత్రం

- ■ జిల్లాలోని మండలాలు : 38
- ■ మొత్తం దుకాణాలు : 1392
- ■ సరకులు అందజేసింది : 38,399
- ■ ఇంకా సరకులు ఇవ్వాల్సింది : 39,37

రజానగరంలో వ్యాధి పీడితురాలికి సరకుల అందజేత

EENADU Classifieds

PEOPLE CARE

OLD AGE HOME
రామకృష్ణ గ్రూప్ (AP No:1) VJA. వృద్ధులకు, పేషంట్ల సేవలకు, ఇంటి/వంటపని, జీబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 95052 76677, 82474 49036.

REAL ESTATE

FLAT FOR SALE
Ready to Occupy, Fully Furnished 2800 Square Feet. Duplex flat for sale at Gupthas Royale (Gauted Community) 2 Car Parkings, 5 Ac's and 3 BEDS, Dining Table etc.. Back side of Ratna Mahal Theatre/ Hotel Sarovar, Ongole. Cell: 9849119754.

JOBS
Required DATA Entry Operator, Receptionist & Office boy. Male/Female, Salary 15K to 22K- Q: Degree (P/F) Good Communication Skills to Work in Business Financial Services. Mail: akaudit2019@gmail.com ✆ 96669 46767, 96666 28628.

ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు 2,3 సం॥లు అనుభవం కలిగిన అకౌంటెంట్ కావలెను. సెల్: 99895 47304.

రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. భో+వ+మంచి జీతం + ఇన్సెంటివ్స్ కలవు. 9959021122/ 9959031122.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయం లో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బు ను వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు..
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు 80087 09902
మార్కాపురం 80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

(c) eenadu

మార్కాపురం

•మార్కాపురం • గిద్దలూరు • యర్రగొండపాలెం

తొలి అడుగును జయప్రదం చేద్దాం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: సుపరిపాలనలో భాగంగా జులై 2వ తేదీ నుంచి పట్టణాలు, గ్రామాల్లో జరిగే 'తొలి అడుగు' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నాయకులకు సూచించారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో మంగళవారం క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జిల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటింటికీ వెళ్లి సంవత్సర కాలంగా తెదేపా చేసిన మంచి పనులను ప్రజలకు వివరించాలన్నారు. రైతుల కోసం కేంద్రంతో పాటు రాష్ట్ర నిధులు జోడించి త్వరలో ఇవ్వబోవు అన్నదాత సుఖీభవ పథకాలను సైతం ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కె.బాలవెంకటరమణ, జి.సుబ్బారెడ్డి, కె.శ్రీనివాసులు, ఇబ్రహీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

హామీలు నెరవేరుస్తూ ప్రగతి పథం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రగతి బాటలో సాగుతోందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం ఉదయం గిద్దలూరు పురపాలికలోని 7వ వార్డులో పింఛన్ లబ్ధిదారులకు నగదు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. గిద్దలూరు 7వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన చౌక దుకాణాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దారు ఎం.ఆంజనేయరెడ్డి, పురపాలక కమిషనర్ ఈ.వి.రమణబాబు, వార్డు కౌన్సిలర్ జయలక్ష్మి, పట్టణ తెదేపా అధ్యక్షుడు షానేషావలి, గిద్దలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బైలడుగు బాలయ్య, సహకార బ్యాంక్ ఛైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని బోయలపల్లె గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను తెదేపా ఇన్‌ఛార్జి ఎరిక్షన్‌బాబు మంగళవారం పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. వృద్ధులతో పాటు వితంతువులు, దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, ప్రభుత్వ అధికారులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు నగదు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, అధికారులు


పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎరిక్షన్‌బాబు

జాతీయ సమ్మెలో అంగన్‌వాడీలు

గిద్దలూరుపట్టణం:ఈనెల 9న కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ చేపడుతున్న జాతీయ సమ్మెలో తాము సైతం పాల్గొంటున్నట్లు అంగన్‌వాడీ కార్యకర్తలు మంగళవారం ఐసీడీఎస్ కార్యాలయంలో సమ్మె నోటీసు అందజేశారు. అంగన్‌వాడీ కార్మిక సంఘం ప్రతినిధులు డి.స్వర్ణకుమారి, రమణమ్మ, రత్నమ్మ, సారమ్మ, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు పురపాలకంలో విద్యుత్తు లైన్లలో మరమ్మతుల దృష్ట్యా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ నారాయణరెడ్డి తెలిపారు. గిద్దలూరు పురపాలకంలోని ప్రశాంతినగర్ తదితర ప్రాంతంలో విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ తెలియజేశారు.

సారా రహితం.. పేదింట సంతసం

▶ సత్ఫలితాలిచ్చిన నవోదయం 2.0

న్యూస్‌టుడే, బేస్తవారపేట: జిల్లాను సారా రహితంగా ఇటీవల కలెక్టర్ తమీమ్ అన్సారియా ప్రకటించారు. నాటుసారాపై ప్రజల్లో అవగాహన కల్పించి దాన్ని నిర్మూలించడానికి ప్రభుత్వం చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం సత్ఫలితాలిచ్చింది. జిల్లాను నాటుసారా రహితంగా మార్చడమే లక్ష్యంగా ఈ ఏడాది ఫిబ్రవరి 19 నుంచి జిల్లాలో ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టారు.

గ్రామాలపై ప్రత్యేక నిఘా..

జిల్లాలో ముఖ్యంగా మార్కాపురం ఎక్సైజ్ సబ్‌డివిజన్ పరిధిలోని సారా ప్రభావిత ప్రాంతాలను గుర్తించి అక్కడి సారా బట్టీలు ఉన్న ప్రాంతాలు, రవాణా మార్గాలు, విక్రయిస్తున్న గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. సారా కేసులకు సంబంధించి పాత నిందితులను స్టేషన్‌కు పిలిపించి వారికి కౌన్సెలింగ్ సైతం నిర్వహించారు. దీంతో మూడు నెలల నుంచి జిల్లాలో ఎటువంటి నాటుసారా తయారీ, విక్రయాలు చేసినట్లు ఒక్క కేసు నమోదు కాలేదు.

ప్రభావిత గ్రామాలు 35...

జిల్లాలో నాటుసారా తయారీ, వాడకంలో అధికంగా పశ్చిమ ప్రకాశం ఉండటం గమనార్హం. జిల్లాలోని 38 మండలాలకు గాను పశ్చిమ ప్రకాశంలోని మార్కాపురం ఎక్సైజ్‌శాఖ సబ్ డివిజన్ కింద మార్కాపురం, కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు, కంభం తదితర ఐదు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో 35 నాటుసారా ప్రభావిత గ్రామాలు ఉన్నాయి. వీటిని ఏ, బీ, సీ కేటగిరులుగా విభజించారు.

నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు...

నాటుసారా తయారీ, రవాణా, విక్రయాలు చేసే వారికి అవగాహన కల్పించి ఆయా కార్యకలాపాల నుంచి పూర్తిగా మానుకోవాలని సూచించారు. వారు కార్యకలాపాలు అలాగే కొనసాగిస్తే తొలుత తహసీల్దార్ వద్ద రూ.2 లక్షలు పూచీకత్తుతో బైండోవర్ చేస్తున్నారు. తయారీకి బెల్లం సరఫరా చేసేవారిని సైతం కేసులోకి చేరుస్తున్నారు.

ప్రత్యామ్నాయ ఉపాధి..

నాటుసారా తయారీనే వృత్తిగా కలిగిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపిస్తున్నారు. కిరాణా దుకాణం, ఆటోలు, గేదెలు, మేకలు, గొర్రెల పెంపకం, చిరు వ్యాపారాలు చేసుకోవడానికి ప్రభుత్వం నుంచి పలు పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటున్నారు.

కోనపల్లిలో ర్యాలీ నిర్వహణ

ఇది అందరి విజయం..

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రాన్ని నాటుసారా రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ఈ క్రమంలో నవోదయం 2.0 ను తెరపైకి తీసుకొచ్చింది. అందులో భాగంగా జిల్లాలోని మార్కాపురం ఎక్సైజ్‌శాఖ సబ్ డివిజన్ పరిధిలో ఆ కార్యక్రమాన్ని ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించి ప్రజల్లో అవగాహన తీసుకువచ్చాం. ఇది అందరి విజయం. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తాం.

– ఎస్.కొండారెడ్డి, ఎక్సైజ్ సీఐ, కంభం.

మార్కాపురం ఏడీఏ బాధ్యతల స్వీకరణ

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురం వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు (ఏడీఏ)గా డి.బాలాజీనాయక్ మంగళవారం కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం గిద్దలూరు ఏడీఏగా పనిచేస్తూ మార్కాపురంలో ఇన్‌ఛార్జిగా విధులు నిర్వహిస్తున్న ఆయన సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడకు రెగ్యులర్‌గా వచ్చారు.

సమస్యల పరిష్కారానికి భిక్షాటనతో నిరసన

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న ఇంజినీరింగ్ విభాగ కార్మికులు తమ సమస్యలపై మంగళవారం ప్లాస్టిక్ ప్లేట్లతో భిక్షాటన చేస్తూ వినూత్నంగా నిరసన తెలిపారు. జీతాలు పెంచకపోతే తాము భిక్షాటన చేయక తప్పదని కార్యాలయం ఎదుట పేర్కొన్నారు. ప్రస్తుతం తమకు రూ.13వేలే జీతం చెల్లిస్తున్నారని, ఈ జీతంతో తాము ఎలా బతకాలని వాపోయారు. ఈ కార్యక్రమం సీఐటీయూ నాయకులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ముందు ప్లేట్లతో భిక్షాటన, పక్కన సీఐటీయూ నాయకులు

పంటల బీమాతో అధిక ప్రయోజనం

కంభం, న్యూస్‌టుడే: పంటల బీమాతో అధిక ప్రయోజనం చేకూరుతుందని వ్యవసాయాధికారి మహమ్మద్ అన్నారు. మండలంలోని లింగాపురం, యర్రబాలెం గ్రామాల్లో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన సాగులో ఉన్న పత్తి పంటను పరిశీలించి మాట్లాడారు.

కంభం: పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి మహమ్మద్

❖ రాచర్ల: మండలంలోని జేపీ చెరువు, చిన్నగాని పల్లి గ్రామాల్లో వ్యవసాయాధికారి మహబూబ్ బాషా రైతులకు పలు సూచనలు చేశారు.

❖ పొదిలి: కౌలు రైతులు తప్పనిసరిగా పంట సాగు హక్కుపత్రాలు తీసుకోవాలని వ్యవసాయాధికారి డి.శ్రీనివాసులు కోరారు.

❖ మార్కాపురం గ్రామీణం: ఖరీఫ్ సీజనుకు సంబంధించి రైతులు పంటలకు బీమా చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి కె.బుజ్జిబాబు అన్నారు. మార్కాపురం అర్బన్, వేములకోట గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించారు.

❖ గిద్దలూరు పట్టణం: రైతులు ఖరీఫ్ సీజన్‌లో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గిద్దలూరు మండల వ్యవసాయశాఖ అధికారి యేరువ విజయభాస్కర్ రెడ్డి సూచించారు. ఆయన గిద్దలూరు మండలం కృష్ణంశెట్టిపల్లె, దిగువమెట్ట తదితర గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

❖ బేస్తవారపేట: మొక్కజొన్న పైరును సాగు చేసే రైతులు ఆయా విత్తనోత్పత్తి కంపెనీ ప్రతినిధుల నుంచి అగ్రిమెంట్ తీసుకున్న తర్వాతే పంట సాగు చేయాలని ఏవో అబ్దుల్ రఫీక్ సూచించారు.

❖ తర్లుపాడు: అధిక పెట్టుబడులు పెట్టి సాగు చేసే వాణిజ్య పంటలతో రైతులు తీవ్రంగా నష్టాలపాలవుతున్నారని అందుకే ప్రతి ఒక్కరూ పప్పు దినుసుల సాగువైపు మరలాలని ఏవో జ్యోష్ణదేవి సూచించారు. మండలంలోని తాడివారిపల్లె, మంగళకుంట గ్రామాలోని రైతులతో కలిసి మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు.

నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

బేస్తవారపేట; పాఠశాల బస్సుల విషయంలో ఆయా యాజమాన్యాలు తప్పనిసరిగా నిబంధనలను పాటించాలని, వాటిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మార్కాపురం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎ.మాధవరావు హెచ్చరించారు. స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బేస్తవారపేట సమీపంలో మంగళవారం పాఠశాల బస్సుల ఫిట్‌నెస్‌పై తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో కంభానికి చెందిన శ్రీ చైత్ర హైస్కూల్ సంబంధించిన బస్సుకు ఫిట్‌నెస్, ట్యాక్స్ తదితరాలేవీ లేని కారణంగా రూ.1,69,040 అపరాధ రుసుం విధించారు. అనంతరం బస్సును సీజ్ చేసి బేస్తవారపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

మద్యం గొలుసు దుకాణాలను అరికట్టాలి

కంభం, న్యూస్‌టుడే: కంభం, బేస్తవారపేట, అర్ధవీడు మండలాల పరిధిలో అక్రమంగా మద్యం గొలుసు దుకాణాలు ఏర్పాటు చేసి, అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నారు. వాటిని అరికట్టాలని కోరుతూ కందులాపురం గ్రామానికి చెందిన నరాల చెన్నారెడ్డి, మరికొందరు మంగళవారం తహసీల్దార్ కిరణ్‌కు వినతి పత్రం అందజేశారు.

ర్యాలీ ప్రారంభిస్తున్న ప్రధానోపాధ్యాయుడు చంద్రశేఖర్‌రెడ్డి

డెంగీ నివారణకు ప్రత్యేక చర్యలు

మార్కాపురం, న్యూస్‌టుడే: డెంగీ నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మార్కాపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి ఆర్.నాగేంద్రారెడ్డి అన్నారు. మంగళవారం జాతీయ డెంగీ మాసోత్సవాల సందర్భంగా స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నుంచి మార్కాపురం పట్టణం వరకు విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ప్రధానోపాధ్యాయుడు ఎ.చంద్రశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, వీరారెడ్డి, దామోదర్‌రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు ఎం.కాశయ్య, సత్యనారాయణరాజు, శ్రీనివాసులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్, శిరస్త్రాణం తప్పనిసరి

మార్కాపురం: మార్కాపురంలో వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్‌లు, శిరస్త్రాణం ధరించకుండా నడిపితే చట్ట ప్రకారం భారీ స్థాయిలో అపరాధ రుసుంలు విధిస్తారని మార్కాపురం ట్రాఫిక్ ఎస్సై హరోన్ అన్నారు. మంగళవారం మార్కాపురం పట్టణంలో భారీ సంఖ్యలో వాహనాలను నిలుపుదల చేసి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులకు లైసెన్స్‌తో పాటు శిరస్త్రాణం, ఆర్సీ బుక్, పొల్యూషన్ తదితర పత్రాలను దగ్గర ఉంచుకోవాలని సూచించారు.

www.JANAKULA.IN

ర్యాలీలో విద్యుత్తుశాఖ ఉద్యోగులు

విద్యుత్తు ప్రమాదాలపై అవగాహన

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : గిద్దలూరు విద్యుత్తుశాఖ సబ్ డివిజన్ పరిధిలోని విద్యుత్తు ఉద్యోగులు మంగళవారం ఉదయం గిద్దలూరులో జాతీయ విద్యుత్తు భద్రతా వారోత్సవాలు చేపట్టారు. విద్యుత్తు ప్రమాదాలపై ప్రజలకు అవగాహనతో పాటు నివారణ చర్యలను తెలియజేశారు. కార్యక్రమంలో ఏఈలు నారాయణరెడ్డి, వెంకటేశ్వరరావు, సబ్ ఇంజినీర్లు బాలగురవయ్య, జలీల్, విద్యుత్తుశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

కంభం : విద్యుత్తు ప్రమాదాలపై అప్రమత్తత అవసరమని ఆ శాఖ డీఈఈ శ్రీనివాస్ అన్నారు. కంభం, బేస్తవారపేట, అర్ధవీడు మండలాల ఉద్యోగులు మంగళవారం ఆ శాఖ కార్యాలయం నుంచి కందులాపురం కూడలి వరకూ అవగాహన ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడికి అభినందనలు

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: రాష్ట్ర భాజపా అధ్యక్షుడిగా నూతనంగా ఎంపికైన పీవీఎన్ మాధవ్‌ను ఆ పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ బాధ్యుడు ఎనుముల నాగేశ్వరరావు, ఆ పార్టీ నాయకులు మంగళవారం అభినందనలు తెలిపారు. విజయవాడలో ఆయనను కలిసిన వారిలో నాగేశ్వరరావుతో పాటు దోర్నాల, యర్రగొండపాలెం మండలాల అధ్యక్షులు గండి వీరారెడ్డి, మాదాల సూర్యనారాయణ తదితరులున్నారు.

దర్శి డివిజన్‌లో పోలీసు చట్టం అమలు

పొదిలి: దర్శి పోలీసు సబ్ డివిజన్ పరిధిలో ఈనెల 1 నుంచి 31 వరకు 30 పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని దర్శి డీఎస్పీ బి.లక్ష్మీనారాయణ తెలిపారు. ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు.

రహదారిపై ఆక్రమణల తొలగింపు

పొదిలి, న్యూస్‌టుడే: కొత్తూరులో ఒంగోలు-కర్నూలు ప్రధాన రహదారిపై ఉన్న వ్యాపార హోర్డింగ్‌లు, సామగ్రిని తొలగించుకోవాలని కమిషనరు కె.ఎల్.నారాయణరెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆర్టీసీ బస్టాండ్ ముందు దుకాణాల వద్ద ఎత్తుగా వేసిన గ్రావెల్‌ను ఆయన తొలగించారు. రహదారి అంచుల్లో నీరు పారేలా చేస్తున్నట్లు చెప్పారు. పది రోజులక్రితం పలువురు వ్యాపారులకు స్వచ్ఛందంగా తొలగించుకోవాలని కోరినా బోర్డులు తీయకపోవడంతో పంచాయతీ సిబ్బందితో హోర్డింగ్‌లను, మట్టిని తొలగించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎ.మారుతీరావు, సిబ్బంది ఉన్నారు.

విద్యార్థులకు చేయూత అభినందనీయం

కంభం: విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయమని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బెల్లం కొండ సాయిబాబు అన్నారు. మండలంలోని తురిమెళ్ల ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకూ చదువుతున్న విద్యార్థులకు ఆ పార్టీ నాయకుడు చెన్నకేశవులు సుబ్బారాయుడు మంగళవారం జామెంట్రీ బాక్సులు అందజేసి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు లంకా నరసింహారావు, ప్రసాద్, లోకేష్, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బెల్లంకొండ సాయిబాబు

❖ **విద్యార్థికి ప్రశంసలు**

పొదిలి: పొదిలికి చెందిన సోమిశెట్టి రామ్మూర్తి కుమారుడు సాయిచక్రిని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అభినందించాడు. జేఈఈ అడ్వాన్స్‌లో ఓపెన్ కేటగిరిలో ఆల్ ఇండియా 33వ ర్యాంకు సాధించాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మంగళవారం మార్కాపురంలో విద్యార్థిని పిలిపించి ఆశీర్వదించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన బోధన

రాచర్ల: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యాబోధన జరుగుతోందని ఎంఈవోలు మొయినుద్దీన్, గిరిధరశర్మ అన్నారు. స్థానిక పంచాయతీలోని పేట ప్రాథమిక పాఠశాలను మంగళవారం తనిఖీ చేసి మాట్లాడారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంఈవో-1 మొయినుద్దీన్‌ను యూటీఎఫ్ నాయకులు సత్కరించారు.

వైద్యుల సేవలు మరువలేనివి

కంభం, న్యూస్‌టుడే : వైద్యులు సమాజానికి చేస్తున్న సేవలు మరువలేనివని లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు తన్నీరు బాలరంగారావు, కార్యదర్శి వెంకటరావు, కోశాధికారి గుండయ్య అన్నారు. వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శిరీష, ప్రియదర్శిని, శ్రీదేవి, పద్మావతిభాయ్, శివనాయక్, విజయ్, శ్రావ్య, ఫణి కిశోర్, శేఖర్‌నాయక్‌లను ఘనంగా సత్కరించి మాట్లాడారు.

❖ మార్కాపురం, న్యూస్‌టుడే: వైద్యుల సేవలు ప్రశంసనీయమని మార్కాపురం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు డాక్టర్ కె.వంశీకృష్ణ అన్నారు. మార్కాపురం శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎన్.ఫణీంద్రారెడ్డి, డాక్టర్ రాంబాబుతో పాటు పలువురు వైద్యులు పాల్గొన్నారు.

కంభం: వైద్యులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

❖ పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: స్థానిక సామాజిక ఆరోగ్యకేంద్రంలో వైద్యులు ఆంజనేయులు, బాదరయ్య, వైద్యసంజీవ్, లావణ్య, మౌనికలతో వైద్యసిబ్బంది కేక్ కట్ చేశారు.

గుంతలమయం.. రాకపోకలకు భయం

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: మండలంలోని ఎదురాళ్లపాడు- గనివినపాడు గ్రామానికి వెళ్లే రహదారి అధ్వానంగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయిదు కిలోమీటర్ల మార్గానికి ఎలాంటి మరమ్మతులు చేయలేదు. దారంతా కంకరతేలడంతో రాకపోకలకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. ఈ దారిలోనే ప్రజలు అంభపురం, రేగడపల్లి, వాగుమడుగు, గనివినపాడు, బురదపాలెం గ్రామాలకు రాకపోకలు సాగించాల్సి ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దివ్యాంగులకు నిత్యావసర వస్తువుల అందజేత

కంభం, న్యూస్‌టుడే : మండలంలోని తురిమెళ్ల గ్రామానికి చెందిన మాజీ సైనిక ఉద్యోగి ఆవుల సుబ్బారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కంభం, బేస్తవారపేట, అర్ధవీడు మండలాల బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిత్యావసర వస్తువులను ఆ సంఘ కార్యాలయంలో మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు తోట కోటేశ్వరరావు, పులి శ్రీనివాసప్రసాద్, సూరే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న నగలు, సొమ్ము తిరిగి అప్పగింత

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పోగొట్టుకున్న బంగారపు సొమ్మును పోలీసులు రికవరీ చేసి బాధితునికి అప్పగించిన సంఘటన యర్రగొండపాలెంలో మంగళవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు అయ్యంబొట్లపల్లెకు చెందిన పెద్దిపోగు కోటయ్య బంగారం తాకట్టు పెట్టి రుణం కోసం రూ.లక్ష ఖరీదుచేసే బంగారపు సొమ్మును బ్యాంకుకు తీసుకెళ్లేందుకు జేబులో వేసుకుని ఇంటి నుంచి ద్విచక్రవాహనంపై బయలు దేరాడు. సోడా తాగేందుకు వై.పాలెం బస్టాండ్ కూడలిలో ఆగాడు. డబ్బులు తీసే క్రమంలో జేబులో ఉన్న బంగారం జారీ కిందపడింది. దానిని వెంటనే ఒక వ్యక్తి తీసుకున్నాడు. అతడిని ఒక మహిళ గమనించింది. ఈ విషయంపై కోటయ్య మే 31 న వై.పాలెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు రంగంలోకి దిగి ఆకేసు పై విచారణ చేపట్టారు. కిందపడిన బంగారపు సొమ్ము ను దొంగిలించిన వ్యక్తిని చూచిన మహిళను పోలీసులు విచారించారు. ఆ విచారణలో దొంగిలించిన వ్యక్తి పేరును ఫొటోను గుర్తు పట్టింది. దీంతో దొంగను అదుపులోకి తీసుకుని విచారించగా సొమ్మును తీసుకున్నట్లు ఒప్పుకున్నాడు. మంగళవారం రూ.లక్ష ఖరీదు చేసే సొమ్మును బాధితుడు కోటయ్యకు పోలీసులు అప్పగించినట్లు ఎస్సై చౌడయ్య తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
గిద్దలూరు పట్టణం: 8008574135
యర్రగొండపాలెం : 8008552658

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: కొనకనమిట్ల బస్టాండ్ సెంటర్ - ఎస్సీకాలనీ వెళ్లే మార్గంలో ముళ్ల మొక్కలు ఏపుగా పెరిగి రహదారిని ఆక్రమించాయి. ఈ మార్గంలో ప్రయాణం కష్టంగా మారింది.

– శేఖర్, స్థానికుడు

✓: రెండు రోజుల్లో రహదారికి ఇరువైపులా పెరిగిన మొక్కలను తొలగిస్తాం.

– శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి

రాచర్ల, న్యూస్‌టుడే:

?: స్థానిక పంచాయతీ బీసీ కాలనీలో పక్కా కాలువల్లో మురుగు పేరుకుపోయి నీరు పారడం లేదు. దుర్వాసన వస్తోంది. అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. కాలువల్లో పేరుకుపోయిన మురుగు తొలగించాలి.

– శ్రీనివాసులు, స్థానికుడు

✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి బీసీ కాలనీలోని కాలువల్లో పేరుకుపోయిన మురుగు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.

– వెంకట్రామిరెడ్డి, ఎంపీడీవో, రాచర్ల

పంపిణీ పారదర్శకం.. లబ్ధిదారులకు ప్రయోజనం

❖ అంగన్‌వాడీ కేంద్రాల్లో అర్హులకు పోషకాహారం

న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం:

అంగన్‌వాడీ కేంద్రాల్లో పారదర్శకతకు పెద్దపీట వేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సమగ్ర మహిళా, శిశు సంక్షేమశాఖ ఆదేశాలను అనుసరించి జులై 1 తేదీనుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో లబ్ధిదారుల ముఖ హాజరు తప్పనిసరి చేసింది. కేంద్రాల కార్యకర్తలు సరకులు, ఆహార పంపిణీ సమయంలో పోషణ్ ట్రాకర్ యాప్‌లో ముఖ గుర్తింపు తప్పనిసరిగా నమోదు చేయనున్నారు. మార్కాపురం ప్రాజెక్టు పరిధిలో మొత్తం 208 అంగన్‌వాడీ కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 195 మంది కార్యకర్తలు, 201 మంది ఆయాలు పనిచేస్తున్నారు. మార్కాపురం మండలం, అర్బన్, తర్లుపాడు మండలాలు దీని పరిధిలోనికి వస్తాయి.

గతంలో సరకులు పక్కదారి..

మార్కాపురం మండలాన్ని 3 సెక్టార్లుగా విభజించారు. గత వైకాపా ప్రభుత్వం తీసుకువచ్చిన యాప్‌లు లోపాలమయంగా ఉండటంతో కేంద్రంలో సరకులు పక్కదారి పట్టేవి. సరకుల వృథాను కట్టడి చేయడానికి కూటమి ప్రభుత్వం సరికొత్త పోషణ్ ట్రాకర్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీనిద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పక్కాగా అందేవిధంగా చర్యలు చేపడుతున్నారు. అందులోభాగంగానే ఇటీవల బాల సంజీవని యాప్ 2.0ను కూడా తీసుకొచ్చింది. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ముఖహాజరు తప్పనిసరి. ఎంతమంది కేంద్రాలకు వస్తున్నారో భోజనం వడ్డించే సమయంలో చరవాణిలో ఫొటో తీసి తప్పనిసరిగా యాప్‌లో అప్‌లోడ్ చేయాలి. యాప్‌ల నిర్వహణపై ఇప్పటికే సిబ్బందికి శిక్షణనిచ్చారు.

తిప్పాయపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో సరకులు పంపిణీ చేస్తున్న సిబ్బంది

పక్కాగా పర్యవేక్షిస్తున్నాం

కేంద్ర ప్రభుత్వం జులై 1 నుంచి అమలులోకి తీసుకువచ్చిన ముఖ ఆధారిత గుర్తింపు పక్కాగా అమలయ్యేలా సిబ్బందికి సూచనలు జారీ చేశాం. ఇకపై కార్యకర్తలు రెండు యాప్‌లలో లబ్ధిదారుల వివరాలు నమోదు చేయనున్నారు. దీంతో గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ఎంతమేర పోషకాహారం పంపిణీ అవుతుందో పర్యవేక్షణ శులభతరమౌతుంది.

– ఎం.పద్మావతి, సీడీపీవో, మార్కాపురం ప్రాజెక్టు

దరఖాస్తుల ఆహ్వానం

మార్కాపురం, న్యూస్‌టుడే: : మార్కాపురం డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేయబోతున్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ-మాన్యువల్ స్కావెంజర్ కమిటీల్లో సభ్యులను నియమించడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మార్కాపురం సహాయ సాంఘిక సంక్షేమ అధికారి ఎన్.అరుణ తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 15వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు పత్రాన్ని స్థానిక మార్కాపురం సహాయ సాంఘిక సంక్షేమశాఖ కార్యాలయంలో అందజేయాలని ఆమె కోరారు.

పత్తి పంట పరిశీలన

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని జమ్మిదోర్నాల, అసానాబాద్ గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్‌నాయక్ మంగళవారం పత్తి పంటను పరిశీలించారు. రైతులకు సూక్ష్మ పోషకాల లోపాలు, సస్యరక్షణ చర్యల గురించి వివరించారు. వ్యవసాయశాఖ ద్వారా అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు.

అంకిత భావంతో పనిచేస్తేనే గుర్తింపు

బేస్తవారపేట, న్యూస్‌టుడే; అంకిత భావంతో పనిచేస్తేనే ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు ఉంటుందని ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి అన్నారు. బదిలీ, పదోన్నతిపై పలు ప్రాంతాలకు వెళ్లిన ఉపాధ్యాయులకు ఆమె అధ్యక్షతన ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని బేస్తవారపేట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.

బదిలీపై పలు ప్రాంతాలకు వెళుతున్న ఉపాధ్యాయులతో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి తదితరులు

(c) eenadu

కనిగిరి

•కనిగిరి •దర్శి •కొండపి

అన్ని వర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం

కనిగిరిలో పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, నాయకులు

దర్శిలో లబ్ధిదారుకి నగదు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే పాపారావు, మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య, కమిషనర్ మహేష్ తదితరులు

కనిగిరి, న్యూస్‌టుడే: అన్ని వర్గాలకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కనిగిరి మున్సిపాలిటీలోని శంకవరంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో తెదేపా ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటి అమలు చేస్తున్నామన్నారు. అందులో పింఛన్ల పెంపు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు ఉన్నాయన్నారు. వచ్చే నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. పథకాల గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఏనుగు శ్రీను, పెన్నా ఏడుకొండలు, బారాయిమామ్, వెంకటేశ్వర్లు, రసూల్, ఖాజా, రమణారెడ్డి పాల్గొన్నారు.

◗ పీసీపల్లి: మండల ప్రత్యేక అధికారి పానకాలరావు, మండల తెదేపా అధ్యక్షుడు వి.రామయ్యలు పెదఅలవలపాడు, పీసీపల్లిలో సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. పెదఅలవలపాడులో వైద్య శిబిరాన్ని పరిశీలించారు. డిప్యూటీ ఎంపీడీవో రాంప్రసాద్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

◗ హనుమంతునిపాడు: మండలంలో 3,973 మంది లబ్ధిదారులు ఉండగా.. ఒక్కరోజే 91 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో ఎం.రంగసుబ్బారాయుడు తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.

◗ దర్శి: పట్టణంలోని 12వ వార్డులో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీలను నెరవేరుస్తూ మాట నిలబెట్టుకుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పిచ్చయ్య, కమిషనర్ మహేష్, నాయకులు రంగా, మహమ్మద్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

◗ తాళ్లూరు: మండలంలో తొలిరోజు 92 శాతం మేరకు పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో దారా హనుమంతరావు తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు ఉదయం నుంచే ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు నగదు పంపిణీ చేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పీసీపల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రం పీసీపల్లిలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సీహెచ్.ఉష మంగళవారం పరిశీలించారు. మౌలిక వసతులు, గదులు, విద్యుత్తు, భద్రతపరమైన ఇతర అంశాలను పరిశీలించారు. ప్రజల ఓటుహక్కు వినియోగానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని బీఎల్వోలకు సూచించారు.

విద్యుత్తు ప్రమాదాలపై అప్రమత్తం

దర్శి, న్యూస్‌టుడే: విద్యుత్తు ప్రమాదాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని దర్శి విద్యుత్తు డివిజన్ ఈఈ శ్రీనివాసులు సూచించారు. విద్యుత్తు భద్రతా వారోత్సవాల సందర్భంగా మంగళవారం పట్టణంలో అధికారులు, విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే పాపారావు జెండా ఊపి దీనిని ప్రారంభించారు. పొదిలి రోడ్డులోని ఉపకేంద్రం నుంచి గడియారస్తంభం వరకు ఈ ర్యాలీ సాగింది. ఈఈ మాట్లాడుతూ.. విద్యుత్తు సమస్య ఉత్పన్నమైతే సిబ్బందికి తెలిపి మరమ్మతులు చేయించుకోవాలని, సొంతంగా చేయవద్దన్నారు. అరకొర పరిజ్ఞానంతో విద్యుత్తు పనులు చేయవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో డీఈ రవికుమార్, ఆయిదు మండలాల ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.

వారధి.. ఇలా సాకారమైంది!

● 'ఈనాడు' కథనాలతో వంతెన నిర్మాణం పూర్తి

● ఏడు గ్రామాలకు తొలగనున్న కష్టాలు

పాలేరు వాగుపై గన్నవరం వద్ద పూర్తయిన వంతెన నిర్మాణం

న్యూస్‌టుడే, కనిగిరి, వెలిగండ్ల

అక్కడ వాగుపై వంతెన లేక ఏడు గ్రామాల ప్రజలు వర్షాకాలంలో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఏళ్ల కాలంగా పిల్లర్లు వేసి వదిలేశారు. గతేడాది డిసెంబర్‌లో కురిసిన జోరు వానలకు పిల్లర్ల వద్ద నీళ్లు నిలిచిపోయాయి. అక్కడి పరిస్థితి, వారధి నిర్మాణం ఆవశ్యకత గురించి 'ఈనాడు'లో ప్రచురించిన కథనాలతో కూటమి ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసింది. దీంతో వంతెన కల సాకారమైంది.

మొదలెట్టారు.. మధ్యలో వదిలేశారు!

వడివడిగా వారధి పనులు

వంతెన నిర్మాణంపై గత డిసెంబర్, ఈ ఏడాది మార్చిలో 'ఈనాడు'లో ఇచ్చిన కథనాలు

స్పందించి.. రూ.1.85 కోట్లు మంజూరు చేసి..

కనిగిరి నియోజకవర్గంలోని వెలిగండ్ల మండలం గన్నవరం వద్ద పాలేరు వాగుపై వంతెన నిర్మాణానికి పదిహేనేళ్ల క్రితం నాటి ప్రభుత్వం సంకల్పించింది. పిల్లర్ల వరకు కొంతమేర నిర్మించి నిధుల లేమి కారణంతో పనులు ఆగిపోయాయి. వర్షం వస్తే వాగును దాటాలంటే నీటి ప్రవాహం ఎక్కువై రాకపోకలు సాగించేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతుండేవారు. కొన్ని సందర్భాల్లో రెండు మూడు రోజులు ఎక్కడి వారు అక్కడే ఉండాల్సి వచ్చేది. చివరకు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, చిరువ్యాపారులు. . ఇలా అందరూ ఇక్కట్లు ఎదుర్కొనేవారు. ఇక్కడి ప్రజల కష్టాలపై 'ఈనాడు'లో గత ఏడాది డిసెంబర్ 12వ తేదీన 'మొదలెట్టారు.. మధ్యలో వదిలేశారు' అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పంచాయతీరాజ్ అధికారులు దీనిపై ప్రభుత్వానికి నివేదిక అందించారు. దీంతో కూటమి ప్రభుత్వం రూ.1.85 కోట్లు మంజూరు చేసింది. ఆ తర్వాత వెంటనే టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి పనులు ప్రారంభించారు. ఈ ఏడాది మార్చి 16న వారధి నిర్మాణంపై 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ప్రస్తుతానికి వంతెన నిర్మాణం పూర్తయింది. దీంతో గన్నవరం, ఎస్సీకాలనీ, చెన్నంపల్లి, గండ్లోపల్లి, గుమ్మళ్లకర్ర, పందువ, గుడిపాటిపల్లి గ్రామాల ప్రజల కష్టాలు తీరనున్నాయి. మండలకేంద్రం వెలిగండ్ల వెళ్లడానికి గుడిపాటిపల్లి గ్రామస్థులకు ఈ వంతెన వల్ల ఏడు కిలోమీటర్ల మేర దూరం తగ్గనుంది.

త్వరలో ప్రారంభం

గన్నవరం వంతెన నిర్మాణం పూర్తయింది. కొద్ది మట్టి పోసి చదును చేస్తే రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ప్రజలతో పాటు, వాహనాలు వెళ్లొచ్చు. ఎంత వర్షం కురిసి వరదలు వచ్చినా ఏడు గ్రామాల ప్రజల ఇబ్బందులు తీరినట్లే. త్వరలో ప్రజాప్రతినిధులతో వారధిని ప్రారంభోత్సవం చేయిస్తాం. –ఎలీషా, పంచాయతీరాజ్ ఏఈఈ

క్షయ నిర్మూలనకు కృషి

టంగుటూరు, న్యూస్‌టుడే: క్షయను సమూలంగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి సూచించారు. తూర్పునాయుడుపాలెంలో జిల్లా క్షయ నివారణ అధికారుల సమక్షంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

గోడ ప్రతులను విడుదల చేస్తున్న మంత్రి స్వామి, అధికారులు

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వ వైద్యశాలల్లో ఉచితంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. టీబీ నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం గోడప్రతులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో లెప్రసీ, క్షయ వ్యాధి నివారణ నోడల్ అధికారిణి డాక్టర్ శ్రీవాణి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రుణాల చెల్లింపుపై గందరగోళం

తాళ్లూరు: వీవోఏ నిర్వాకం కారణంగా తమకు నోటీసులు అందాయని తాళ్లూరు దళితవాడకు చెందిన నాలుగు స్వయం సహాయక సంఘాల్లోని సుమారు పదిహేనుమంది మహిళలు వాపోయారు. వారు మాట్లాడుతూ. . తాము రుణాలను పూర్తిగా చెల్లించామని, అయినా రూ.రెండు లక్షల వరకు బకాయిలు చెల్లించాలని ఎంఎంఎస్ నుంచి నోటీసులు అందాయన్నారు. డబ్బులు చెల్లించిన రశీదులను వెలుగు అధికారులకు చూపించడంతో మంగళవారం వారందరినీ కార్యాలయానికి పిలిపించారు. సీసీ కోటేశ్వరమ్మ చెప్పిన ప్రకారమే తాను డబ్బులు జమచేశామని, తనకేమీ సంబంధం లేదని వీవోఏ రాధ మాట్లాడడంతో.. మహిళలు కోపోద్రిక్తులయ్యారు. దీంతో కొంత సమయం గందరగోళం నెలకొంది.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

సింగరాయకొండ గ్రామీణం: గ్రామీణ ప్రాంతాల్లో యువత మహిళా చట్టాలు, హక్కులపై అవగాహన కల్పించాలని ఎస్సై మహేంద్ర పిలుపునిచ్చారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపల్ సౌజన్య ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పల్లెల్లో గంజాయి విక్రయాలు, మద్యం గొలుసు దుకాణాలు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. వేధింపులు ఎదురైతే వెంటనే 100కు ఫోన్‌చేస్తే నిరోధిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో మెలగాలని, చదువుల్లో రాణించి ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు.

ఆసక్తికర బోధన అవసరం

టంగుటూరు, న్యూస్‌టుడే: మండలంలోని కందులూరు జడ్పీ ఉన్నత పాఠశాలను డీఈవో ఎ.కిరణ్ కుమార్ సందర్శించారు. ముందుగా తరగతుల వారీగా సమీక్షించి విద్యార్థుల మేధస్సును పరీక్షిస్తూ ప్రశ్నలు వేశారు. పిల్లలకు చదువు పట్ల ఆసక్తి కలిగించి, వెనుకబడిన విద్యార్థులకు రెమిడీయల్ శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం రుచి చూశారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు జి.సుబ్బారావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

టంగుటూరు: మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో కిరణ్‌కుమార్, ఉపాధ్యాయులు

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

ముండ్లమూరు, న్యూస్‌టుడే: స్థానిక ఆదర్శ పాఠశాలను డిప్యూటీ డీఈవో ఎ.చంద్రమౌళేశ్వరరావు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులను సూచించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి ఆహార పదార్థాల నాణ్యత పరిశీలించారు. ఆయన వెంట ఎంఈవో వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ పాఠశాలలో ఒప్పంద పీడీగా పని చేస్తున్న ప్రిన్సిపల్ పూర్ణచంద్రరావు ఫిర్యాదు మేరకు డిప్యూటీ డీఈవో విద్యార్థులను, అధ్యాపక సిబ్బందిని విచారించారు. నివేదికను అధికారులకు అందజేస్తామని తెలిపారు.

ఏడీఏగా అదనపు బాధ్యతలు

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి సబ్‌డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకుడిగా ఏవో షేక్ జైనులాబ్దిన్ మంగళవారం పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఏడీగా పనిచేస్తున్న ఇ.వి.రమణ సాధారణ బదిలీల్లో భాగంగా ఎర్రగొండపాలెం వెళ్లారు. అదనపు బాధ్యతలు చేపట్టిన జైనులాబ్దిన్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే రాయితీలు, పథకాలు రైతులకు చేరువయ్యేలా కృషి చేస్తానన్నారు. నూతన వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించి సాగులో అధిక దిగుబడులు సాధించేలా కృషి చేస్తామని తెలిపారు.

ఎంఈవో-1గా కోటిరెడ్డి

పామూరు, న్యూస్‌టుడే: మండలంలో విద్యాభివృద్ధికి కృషిచేస్తానని ఎంఈవో పి.కోటిరెడ్డి తెలిపారు. పామూరు మండల విద్యాశాఖాధికారి-1గా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న ఆయన మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించి విధులకు హాజరు కావాలని సూచించారు. ఆయనను ఎంఈవో-2 జి.కరుణకుమారి, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. అనంతరం పామూరు పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.

ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా ఈశ్వరమ్మ...

దర్శి: మండల ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా డి.ఈశ్వరమ్మ నియమితులయ్యారు. కొనకనమిట్ల ఎంపీడీవోగా విధులు నిర్వర్తిస్తున్న ఆమెకు దర్శి ఇన్‌ఛార్జిగా పూర్తి అదనపు బాధ్యతలు ఇస్తూ జడ్పీ సీఈవో మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు దర్శి ఎంపీడీవోగా విధులు నిర్వరిస్తున్న కృష్ణమూర్తి గత నెల 30న ఉద్యోగ విరమణ చేశారు.

మండల సర్వేయరుగా మహేష్..

తాళ్లూరు: మండల సర్వేయరుగా మహేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. కొరిశపాడు నుంచి ఆయన బదిలీపై వచ్చారు. తహసీల్దారు ఎల్.లక్ష్మీనారాయణ, డీటీ ఫణీంద్రలను మర్యాద పూర్వకంగా కలిశారు.

వ్యక్తి మృతికి కారణమైన ముద్దాయికి రెండేళ్ల జైలు

మేడికొండూరు, న్యూస్‌టుడే: గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన కేసులో ముద్దాయికి 2 సంవత్సరాలు జైలు శిక్ష విధించారని పోలీసులు తెలిపారు. సీఐ నాగూర్‌మీరాసాహెబ్ తెలిపిన వివరాల మేరకు.. 2021, జనవరిలో డోకిపర్రు అడ్డరోడ్డు వద్ద అదే గ్రామానికి చెందిన గుంటుపల్లి వెంకటేశ్వరరావు, అతడి భార్య అనిత ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా.. హనుమంతునిపాడు మండలం వేములపాడుకు చెందిన మాలంపాటి శ్రీకాంత్‌రెడ్డి కారులో అతివేగంగా వస్తూ ఢీకొన్నాడు. ఘటనలో భర్త మృతి చెందగా..భార్య గాయాలపాలైంది. నేరం రుజువు కావడంతో ముద్దాయి శ్రీకాంత్‌రెడ్డికి రెండేళ్ల జైలు, రూ.500 జరిమానా విధిస్తూ మంగళవారం గుంటూరు ఐదో కోర్టు జడ్జి పోలారు లత తీర్పు వెల్లడించారని సీఐ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

కనిగిరి : 8008574114, (10 AM TO 1 PM)
దర్శి: 9848 671678, కొండపి: 96424 56296

న్యూస్‌టుడే, దొనకొండ, దర్శి

?: దొనకొండలోని ఎస్టీ కాలనీ పక్కనే సాగర్ నీటి పైపులైను ఉన్నా.. కొళాయి ఏర్పాటు చేయలేదు. బిందె నీటి కోసం మరో వీధికి వెళ్లి తెచ్చుకుంటున్నాం. – కోటేష్, దొనకొండ

✓: గ్రామాలకు వెళ్లే లైను అయినందున కొళాయిలు వేయకూడదు. నిధులు వస్తే ట్యాంకు నిర్మించి నీరు అందేలా చూస్తాం. – కిరణ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

?: దర్శి పట్టణం 19వ వార్డు పుచ్చలమెట్టలో కొత మిషన్ రోడ్డులో నిత్యం కుక్కలు అధిక సంఖ్యలో తిరుగుతూ రాకపోకలు సాగిస్తున్న వారిపై దాడులు చేస్తున్నాయి. అధికారులు తగు చర్యలు తీసుకోవాలి. – మురళీకృష్ణ, స్థానికుడు

✓: మున్సిపాలిటీ పరిధిలో కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరిస్తాం. –మహేష్, మున్సిపల్ కమిషనర్

కనిగిరిలో వైద్యులను సత్కరించిన మున్సిపల్ ఛైర్మన్ అబ్దుల్ గఫార్ తదితరులు

వైద్యులకు సన్మానం

కనిగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని కమ్యూనిటీ వైద్యశాలలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటసుబ్బయ్య, వైద్యులు తిరుపతిరెడ్డి, సునీత, యోషితలను సన్మానించారు.

◗ సి.ఎస్.పురం: సి.ఎస్.పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. వైద్యులు ఎస్.మురళి, మహేష్ కేకు కోశారు. సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు.

◗ తాళ్లూరు: తాళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్యులు ప్రవీణ్, రాజేష్‌యాదవ్‌లను ఘనంగా సత్కరించారు. పర్యవేక్షకుడు రవి, యూడీసీ శిరీషా, ఫార్మాసిస్టు రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

దర్శి, న్యూస్‌టుడే: పట్టణంలోని సందువారిపాలేనికి చెందిన దర్జీ కుమార్తె హారిక అనారోగ్యంతో మృతి చెందింది. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి సూచనల మేరకు తక్షణ సహాయార్థం రూ.25 వేలను హారిక తల్లిదండ్రులకు పార్టీ నాయకులు అందజేశారు. నాయకులు వాసు, కర్ణ శ్రీను, రామయ్య, జనార్దన్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సర్వర్ మొరాయింపుతో సతమతం

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: సర్వర్ మొరాయింపుతో కార్డుదారులు సి.ఎస్.పురంలోని తహసీల్దార్ కార్యాయానికి సమీపంలోని చౌక దుకాణం వద్ద మంగళవారం పడిగాపులు కాశారు. ఒకటో తేదీ తొలిరోజు నిత్యావసరాలు తీసుకునేందుకు వచ్చినవారు అక్కడ సర్వర్ సక్రమంగా లేక వేచి ఉన్నారు. వృద్ధులు, మహిళలు, పురుషులు చాలా సమయం నిత్యావసరాలు తీసుకునేందుకు వచ్చి అక్కడే నిల్చొని కొందరు, కూర్చుని మరికొందరు నిరీక్షించారు. రేషన్ డీలర్లు నిర్ణీత వేళలు పాటించి నిత్యావసరాలు ఇవ్వడంలేదని, ఎక్కువ రోజులు ఇవ్వకుండా సరకులు అయిపోయాయని సమాధానం చెబుతున్నారని కార్డుదారులు ఆరోపిస్తున్నారు.

సర్వే చేయాలని వినతి

మర్రిపూడి, న్యూస్‌టుడే: మండలంలోని వెంకటకృష్ణాపురం పరిధిలోని గ్రామకంఠం భూమి సర్వే నంబర్ 15లో సర్వే చేయాలని గ్రామానికి చెందిన బొట్లగుంట రాధా, నాగమణి, కొత్తపల్లి ఆదెమ్మ మంగళవారం తహసీల్దార్ జనార్దన్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఆ స్థలాన్ని కొన్నేళ్లుగా పశువులదొడ్డిగా వినియోగించుకుంటున్నామన్నారు. కొందరు ఆ స్థలంలో నిర్మాణ పనులు చేపట్టగా అడ్డుకోవడంతో ఘర్షణ చోటుచేసుకుందన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి గాయాలైన సంఘటన మండలంలోని ఉప్పలపాడు కూడలికి సమీపంలో మైదుకూరు-సింగరాయకొండ 167బి జాతీయ రహదారిపై మంగళవారం జరిగింది. ఎస్సై ఎం.వెంకటేశ్వరనాయక్ తెలిపిన వివరాల మేరకు.. ఉప్పలపాడు ఎస్టీ కాలనీకి చెందిన అటేలయ్య పనులకు వెళుతూ తన బావమరిది కోసం ఉప్పలపాడు కూడలికి సమీపంలో రహదారిపై నిల్చొని ఉన్నారు. ఈ క్రమంలో డీజీపేట నుంచి పామూరు వెళుతున్న ఓ వాహనం అదుపుతప్పి అతడిని ఢీకొంది. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని కనిగిరి వైద్యశాలకు తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

వరకట్న వేధింపులపై కేసు నమోదు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వివాహం జరిగినప్పటి నుంచి అదనపు కట్నం కోసం భర్త వేధిస్తున్నాడని వివాహిత ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు గ్రామీణ ఎస్సై బాల మహేంద్రనాయక్ తెలిపారు. పట్టణంలోని రెవెన్యూ కాలనీకి చెందిన యువతితో కొండపి మండలం కట్టుబడివారిపాలేనికి చెందిన దామా శ్రీకాంత్‌కు 2019లో వివాహమైంది. కట్నం కోసం వేధిస్తుండడంతో గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సభ్యులు దూరం.. లేకుంది కోరం

◗ రెండోరోజూ సీఎస్‌పురం మండల సమావేశం వాయిదా

మండల పరిషత్తు సమావేశ మందిరంలో సభ్యులురాక ఖాళీగా ఉన్న కుర్చీలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మండలంలో పాలకులు, అధికారులకు ప్రజా సమస్యలు పట్టడం లేదు. సోమవారం మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం జరగాల్సి ఉండగా ఎంపీపీ ఎం.వెంకటేశ్వర్లు, తెదేపాకు చెందిన అరివేముల ఎంపీటీసీ సభ్యుడు బి.వెంకటేశ్వర్లు మాత్రమే హాజరయ్యారు. కోరం లేకపోవడంతో ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య మంగళవారానికి సమావేశం వాయిదా వేశారు. మంగళవారం కూడా ఎంపీపీతోపాటు, మరో ఇద్దరు మాత్రమే ఎంటీటీసీ సభ్యులు హాజరయ్యారు. మండలంలో 13 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా అందులో 11 మంది వైకాపా, ఒకరు తెదేపా, ఒకరు స్వతంత్ర సభ్యులు ఉన్నారు. ఎంపీపీ బెంగళూరులో, ఉప ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి హైదరాబాద్, రెండో ఉప ఎంపీపీ బి.ప్రభంజన బెంగళూరు, జడ్పీటీసీ సభ్యుడు ఎం.శ్రీనివాసులు పుణేలో తమ పనుల నిమిత్తం ఉంటూ.. అప్పుడప్పుడు ఇక్కడికి వస్తుంటారు. పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఇతర రాష్ట్రాల్లో వ్యాపారాలు చేసుకుంటూ స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు. కొద్ది మంది సభ్యులు మాత్రమే వారి ప్రాదేశికాలు, పంచాయతీల పరిధిలో సమస్యలను సమావేశంలో లేవనెత్తి చర్చిస్తారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి పనులు చేయాలనే ఆలోచనలేని పాలకులు ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కోరం లేక మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని రెండోసారి వాయిదా వేసినట్లు ఎంపీడీవో ఎల్.బ్రహ్మయ్య చెప్పారు. తర్వాత 90 రోజుల్లో తిరిగి సమావేశాన్ని ఎప్పుడు నిర్వహించేది తెలియజేస్తామని తెలిపారు.

రాత పుస్తకాల పంపిణీ

వెలిగండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని కొటాలపల్లి ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన దాతలు కొండ్రు విజయభాస్కర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి మంగళవారం విద్యార్థులకు రూ.25వేలు విలువ చేసే నోట్ పుస్తకాలు ఎంఈవోలు దాసు ప్రసాద్, దేవిరెడ్డి రామిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఈవోలు మాట్లాడుతూ దాతలు ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చేయూత నివ్వాలన్నారు. అనంతరం దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వై.రమణారెడ్డి, ఉపాధ్యాయులు మాధవరావు, సంధాని బాషా, తిరుపతయ్య, ఎస్ఎంసీ ఛైర్మన్ గిరిజ తదితరులు పాల్గొన్నారు.

తుప్పల్లో సంపద కేంద్రం.. దారి పక్కనే దుర్గంధం!

ఊళ్లపాలెం రహదారి వద్ద పేరుకుపోయిన వ్యర్థాలు (అంతర చిత్రం) సంపద కేంద్రం ఇలా..

గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దడంతో పాటు పంచాయతీలకు ఆదాయాన్ని సమకూర్చాలనే లక్ష్యంగా గత తెదేపా ప్రభుత్వం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను రూ.లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసింది. పల్లెల్లో చెత్త సేకరణకు రిక్షాలను సమకూర్చి హరిత రాయబారుల పేరుతో పారిశుద్ధ్య కార్మికులను నియమించింది. అప్పట్లో రోజువారీ చెత్త సేకరణతో గ్రామాల్లోని వీధులు పరిశుభ్రంగా ఉండేవి. అనంతరం వైకాపా ప్రభుత్వం ఆ లక్ష్యాన్ని నీరుగార్చింది. సంపద కేంద్రాలను ఏమాత్రం పట్టించుకోకపోవడంతో అవి నిరుపయోగంగా మారి పిచ్చి మొక్కలు, చిల్లచెట్లకు నిలయమయ్యాయి. కొన్ని చోట్ల మందుబాబులు, అసాంఘిక కార్యకలాపాలకు నెలవయ్యాయి. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున సంపద తయారీ కేంద్రాలపై దృష్టి సారించి వినియోగంలోకి తీసుకురావాలని సంకల్పించింది. క్షేత్ర స్థాయిలో పంచాయతీ అధికారులు మిన్నకుండిపోవడం వల్ల గ్రామాల్లో వ్యర్థాలు రోడ్ల పక్కకు చేరుతున్నాయి. సింగరాయకొండ మండలంలోని ఊళ్లపాలెం ప్రధాన రహదారి వెంబడి నెలల తరబడి చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. మరోవైపు ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన సంపదకేంద్రం చుట్టూ తుప్పలు ఆవరించాయి. దీనిపై ఒంగోలు డీఎల్పీవో పద్మను వివరణ కోరగా.. పది రోజుల క్రితం పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించామన్నారు. వెంటనే షెడ్ల వద్ద పిచ్చి మొక్కలను తొలగించి, అన్ని గ్రామాల్లో చెత్త సేకరించి సంపద కేంద్రాలకు తరలించేలా చర్యలు చేపడతామని తెలిపారు.

–న్యూస్‌టుడే, సింగరాయకొండ గ్రామీణం

చెత్త నిర్వహణ తప్పనిసరి

మర్రిపూడి: గ్రామాల్లో సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని డిప్యూటీ ఎంపీడీవో నాగూరు పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. మంగళవారం కెల్లంపల్లి పంచాయతీ జీ.అగ్రహారంలో తడి-పొడి చెత్తపై స్థానికులకు అవగాహన కల్పించారు. ఇళ్లల్లోనే చెత్తను వేర్వేరు డబ్బాల్లో వేస్తే ఉదయాన్నే పారిశుద్ధ్య సిబ్బంది వచ్చి తీసుకెళ్తారని తెలిపారు.

దోమలు కుట్టకుండా చూసుకోండి

కురిచేడు: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం జిల్లా మలేరియా నివారణ అధికారి ఎన్.మధుసుదనరావు తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందులు, ల్యాబ్‌ను పరిశీలించారు. గ్రామంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు దోమకాటు వల్ల కలిగే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్యాధికారి రవితేజకుమార్ పాల్గొన్నారు.

ద్వితీయ వర్ధంతి

మీ చెరగని చిరునవ్వు మా మనస్సులో చిరస్థాయిగా నిలిచినా మీ మరణం మాకు తీరనిలోటు. మీరు మా నుండి దూరమై రెండు సంవత్సరములు గడిచిననూ మీ మధుర స్మృతులు, జ్ఞాపకాలు మా మదిలో పదిలం మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవతుని ప్రార్థిస్తూ...

ద్వితీయ వర్ధంతి: ది. 02-07-2025 బుధవారం ఉదయం. గం॥ 8.30 నుండి పామూరు మండలం, కోడిగుంపల గ్రామంలోని మా వ్యవసాయ క్షేత్రము నందు జరుపబడును. కావున తెలియజేయడమైనది.

కీ॥శే॥ కొప్పల్లి సుబ్బరాయుడు గారు
సీనియర్ అడ్వకేట్ - కనిగిరి
జననం: 1-7-1938 మరణం: 2-7-2023

కుమారులు: కొప్పల్లి నాగేశ్వరరావు కోడళ్లు: నిర్మల
సురేష్‌చౌదరి - సరళ
అల్లుళ్లు: కందుల రామారావు - కుమార్తెలు: సుశీల
గుంటుపల్లి చెంచురామయ్య- నాగ వసంత
మనుమలు, మనుమరాళ్లు,ముని మనుమలు మనుమరాళ్లు

www.JANAKULA.IN

(c) eenadu

ఒంగోలు
●ఒంగోలు ● సంతనూతలపాడు

అక్రమ అరెస్టులు చేసింది మీరే...

● వైకాపా నాయకులపై దామచర్ల ఆగ్రహం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జనార్దన్, పక్కన నాయకులు రియాజ్, శ్రీనివాసరావు తదితరులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: 'గత వైకాపా ప్రభుత్వం నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేసింది. మద్య నిషేధం అమలు చేస్తామని చెప్పి... బీప్ లిక్కర్ విక్రయించి ఎందరో ప్రాణాలను బలిగొన్నారు. అటువంటి వారు ఇప్పుడు సూపర్ సిక్స్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉంద'ని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. ఒంగోలులోని తెదేపా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా ఒంగోలు పార్లమెంట్ బాధ్యుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని... అన్ని ఆధారాలతో లిక్కర్ కేసులో కూటమి ప్రభుత్వం అరెస్ట్ చేసిందన్నారు. ఇష్టానుసారం తప్పులు చేసి, రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్న వారిని అరెస్టులు చేస్తుంటే... వైకాపా నాయకులు నానా యాగీ చేస్తున్నారని విమర్శించారు. 'వారి హయాంలో ఒంగోలులో తెదేపా నాయకులపై అక్రమంగా 83 కేసులు పెట్టారు. జైలుకు పంపారు. మహిళలను సైతం కొట్టారు. బాధిత కుటుంబాలు ఎంత వేదన అనుభవించాయో నాకు తెలుసన్నారు. మీ మీద, మీ కుటుంబీకుల పైనా కేసులు పెట్టి లోపలకు పంపితే ఆ బాధేంటో తెలుస్తుందని పేర్కొన్నారు. జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం మరో 15 ఏళ్లు అధికారంలో ఉంటుందన్నారు. ఏదో కాలంలో పల్లెల్లో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను విమర్శించే స్థాయి మీకుందా అని ప్రశ్నించారు. సమావేశంలో భాజపా నాయకులు శ్రీనివాస రావు, నగర మేయర్ గంగాడ సుజాత, తెదేపా నాయకులు కామేపల్లి శ్రీనివాసరావు, ఎద్దు శశికాంత్ భూషణ్, సింగరాజు రాంబాబు పాల్గొన్నారు.

గిరిజన భవనం అభివృద్ధికి చర్యలు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ప్రతి బింబించేలా జిల్లా గిరిజన భవనాన్ని అభివృద్ధి చేయనున్నట్లు కలెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. ఒంగోలులోని భవనాన్ని మంగళవారం పరిశీలించారు. జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి వరలక్ష్మితో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. నగర పాలక సంస్థ నుంచి తాగునీటి కనెక్షన్‌తో పాటు, మురుగు పారుదల వ్యవస్థ మెరుగు, పరిసరాల పరిశుభ్రతకు చర్యలు తీసుకోవాలని ఆమె నిర్దేశించారు. ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో ఆలోగా భవనం ఆధునికీకరణ పనులు చేపట్టి, అవసరమైన సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్, గనులశాఖ అధికారి రాజశేఖర్, నగర పాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ మధుసూదనరావు పాల్గొన్నారు.

రుద్రభూమినీ వదల్లేదు!

● దర్గాగా ఆక్రమించి పంటల సాగు
● రంగాయపాలెంలో వైకాపా నాయకుల నిర్వాకం

న్యూస్‌టుడే - కొత్తపట్నం (ఒంగోలు కర్నూలు రోడ్డు)

గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఖాళీ స్థలం కనిపిస్తే చాలు కబ్జా చేశారు. చివరకు శ్మశానవాటికలను వదల్లేదు. కొత్తపట్నం మండలం రంగాయపాలెంలో చోటుచేసుకున్న ఉదంతమే ఇందుకు నిదర్శనం. దాదాపు మూడు ఎకరాల ప్రభుత్వ స్థలంతో పాటు... దానిని ఆనుకుని ఉన్న రుద్రభూమిలోని మరో ఎకరా ఆక్రమించుకుని నేటికీ దర్జాగా పంటలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ భూముల విలువ రూ.1.50 కోట్లు పైమాటే.

■ **కన్నేసి కబ్జా చేశారు..:** రంగాయపాలెం గ్రామస్థుల వినతి మేరకు 2001లో అప్పటి ప్రభుత్వం రెండు ఎకరాల భూమిని శ్మశానవాటిక కోసం కేటాయించింది. అప్పటి నుంచి స్థానికులు అక్కడే దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఈ స్థలం ఎల్‌పీఎం నం.4033లో ఉంది. ఈ పక్కనే ఎల్‌పీఎం నం.4030లో మరో 2.94 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో సదరు భూముల పై ఆ పార్టీ నాయకులు కన్నేశారు. మొదట్లో ఇసుక తవ్వకాలు ప్రారంభించారు. అడ్డగోలుగా తవ్వి... ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకున్నారు. తరువాత ఆ స్థలంలో పంటల సాగు ప్రారంభించారు. అక్కడితో ఆగకుండా పక్కనే ఉన్న శ్మశానస్థలంపైనా కన్నేసి... అందులోని ఎకరా స్థలాన్ని ఆక్రమించి ఆకుకూరలు సాగు ప్రారంభించారు. అప్పట్లోనే కొందరు గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. రెవెన్యూ అధికారులు కూడా పట్టించుకోలేదు.

శ్మశాన స్థలం ఆక్రమించి సాగు చేస్తున్న ఆకుకూరలు

■ **తహసీల్దారుకు ఫిర్యాదు...:** ప్రస్తుతం శ్మశాన స్థలం బాగా కుంచించుకు పోవడంతో దహన సంస్కారాల సమయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. వసతుల కల్పనకూ అవకాశం లేక అవస్థలు పడుతున్న నేపథ్యంలో కొందరు గ్రామస్థులు... మంగళవారం కొత్తపట్నంలోని రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి తహసీల్దారు శాంతికి ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియజేసి ఆధారాలు సమర్పించారు. తహసీల్దారు స్పందిస్తూ... సిబ్బందితో పరిశీలన చేయించి, ఆక్రమణలు ఉంటే తొలగిస్తామని తెలిపారు.

వైద్యుల సేవలు ఎనలేనివి

ఒంగోలు: సదస్సులో పాల్గొన్న డాక్టర్ శివకృష్ణ, విద్యార్థులు

వైద్యుల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన వేడుకలో జిల్లా 104 నోడల్ అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడారు. వైద్యులు అందిస్తున్న సేవలను కొనియాడారు. సంతనూతలపాడు: వాసవీ, మహిళా క్లబ్‌ల ఆధ్వర్యంలో డాక్టర్ రాధాదేవిని సత్కరించారు. చీమకుర్తి: మేదరమెట్లకు చెందిన ప్రముఖ వైద్యుడు డాక్టర్ కోదండరామిరెడ్డికి డాక్టర్ బి.జవహర్ వైద్య సేవ పురస్కారం అందజేశారు. ◗ ఉపాస్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో డాక్టర్స్ డే, చార్టర్డ్ అకౌంటెంట్స్ డే వేడుకలు నిర్వహించారు. సీనియర్ వైద్యుడు డాక్టర్ రాంబాబు దంపతులను, చార్టెడ్ అకౌంటెంట్స్ బాల, కూరపాటి సుబ్బారావులను సత్కరించారు. డైరెక్టర్లు ఉమాపతి చౌదరి, ప్రకాష్ చవల, అనిల్‌కుమార్, అనపర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు. ◗ వీఐపీ రోడ్డులోని శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన వేడుకలో డాక్టర్ శివకృష్ణ పాల్గొని విద్యార్థులకు పలు అంశాలు తెలియజేశారు. - న్యూస్‌టుడే బృందం

శాంతిభద్రతల పరిరక్షణలో డ్రోన్లు కీలకం

ఒంగోలు నేరవిభాగం, నాగులుప్పలపాడు - న్యూస్‌టుడే: శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణలో డ్రోన్ల పాత్ర కీలకంగా మారిందని ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పేర్కొన్నారు. సామాజిక బాధ్యత, సేవా స్ఫూర్తితో పలువురు దాతలు పోలీసుశాఖకు వీటిని అందజేస్తున్నారు. ఈ క్రమంలో నాగులుప్పలపాడు మండలం ఈదుమూడికి చెందిన కూనం వీరభద్రరావు, కూనం పూర్ణచంద్రరావులు అధునాతన డ్రోన్‌ను ఎస్పీకి మంగళవారం అందజేశారు. నిడమానూరుకు చెందిన తెదేపా నాయకుడు మారెళ్ల శ్రీనివాసరావు బ్రీత్ ఎనలైజర్ సమకూర్చారు. వీటిని నాగులుప్పలపాడు ఎస్సై రజియా సుల్తానాకు ఎస్పీ అందజేశారు. సీఐ ఎన్.శ్రీకాంత్‌బాబు పాల్గొన్నారు.

ఎస్పీ దామోదర్‌కు డ్రోన్ అందజేస్తున్న వీరభద్రరావు

చెత్త సంపద కేంద్రం పునరుద్ధరించండి

మద్దిపాడు, న్యూస్‌టుడే: గతంలో ఉత్తమ పురస్కారం అందుకున్న మద్దిపాడులోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని తిరిగి పునరుద్ధరించాలని జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకట నాయుడు పంచాయతీ అధికారులను ఆదేశించారు. మద్దిపాడులో మంగళవారం నిర్వహించిన ఎన్ఆర్ సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్న ఆయన... కార్యదర్శి సూరిబాబు, సర్పంచి వెంకటేశ్వర్లుతో కలిసి సంపద కేంద్రాన్ని పరిశీలించారు. సిమెంట్ బదులుగా చెత్త కుండీల నిర్మాణానికి పంచాయతీలో తీర్మానం చేసినట్లు కార్యదర్శి తెలిపారు. వర్షాకాలం ఆరంభమైనందున పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా జాగ్రత్త వహించాలని డీపీవో సూచించారు. తెదేపా మండల అధ్యక్షుడు ఉప్పుగుండూరి నాగేశ్వరావు, పాలకవర్గ సభ్యులు నవులూరి శివ, నూనె శ్రీను పాల్గొన్నారు.

నేటి నుంచి సుపరిపాలన పండగ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం నుంచి నెల రోజుల పాటు నిర్వహిస్తున్న 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ పేర్కొన్నారు. ఈ మేరకు ఒంగోలులోని పీఏజీ కల్యాణ మండపంలో మంగళవారం రాత్రి నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అదే సమయంలో స్థానిక సమస్యలు సైతం గుర్తించాలని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఘన విజయం వెనుక కార్యకర్తల కష్టం దాగుందన్నారు. నగరంలోని 5, 6 డివిజన్లలో బుధవారం జరిగే కార్యక్రమాల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. సమావేశంలో పీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య, మున్సిపల్ మాజీ ఛైర్మన్లు యక్కల తులసీరావు, మంత్రి శ్రీనివాసరావు, నాయకులు టీవీ.శ్రీరామమూర్తి, కామేపల్లి శ్రీనివాసరావు, సింగరాజు రాంబాబు, కె.కుసుమకుమారి, దాచర్ల రమణయ్య, షేక్ కపిల్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

జన సురక్షపై గ్రామాల్లో ప్రచారం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ రంగ బ్యాంకుల ఆధ్వర్యంలో సెప్టెంబరు నెలాఖరు వరకు గ్రామ పంచాయతీల్లో జన సురక్ష పథకంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎల్‌డీఎం రమేష్ తెలిపారు. పీఎం జన్‌ధన్ యోజన, జీరో ఖాతా, ఉచిత డెబిట్ కార్డు, పీఎం జీవన జ్యోతి బీమా, అటల్ పెన్షన్ యోజన తదితరాలపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. సంబంధిత గోడపత్రాలను భాగ్యనగర్‌లోని లీడ్ బ్యాంకు కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. కెనరా బ్యాంకు రీజినల్ హెడ్ బి.రాఘవేంద్ర, యూబీఐ ఆర్.ఎం. శ్రీనివాసరావు, ఇతర బ్యాంకుల ఉద్యోగులు పాల్గొన్నారు.

కౌన్సిల్ సమావేశం నిర్వహణకు వినతి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు కలెక్టర్ తమీమ్ అన్సారియాను కోరారు. బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా కలెక్టర్‌ను ఘనంగా సత్కరించారు. ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు చిన్నపరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి, కార్యదర్శి వరకుమార్, నాయకులు ఎం.శ్రీనివాసరావు, సురేష్‌బాబు, ఏసురత్నం, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గ్రానైట్ వాహనాలకు జరిమానా

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: చీమకుర్తి నుంచి అధిక లోడుతో వెళ్తున్న రెండు టిప్పర్లను పోలీసులు ఇటీవల అదుపులోకి తీసుకున్నారు. ఒక్కో వాహనానికి రూ.50 వేలు చొప్పున జరిమానా విధించినట్లు సీఐ శ్రీకాంత్ బాబు తెలిపారు. మద్యం మత్తులో ఆటో నడుపుతున్న పేర్నమిట్టకు చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరచగా... న్యాయమూర్తి రూ.10 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించాలని సీఐ తెలిపారు.

సీపీఎం నాయకుడు మృతికి సంతాపం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ఉప్పుగుండూరుకు చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు బెల్లం శ్రీరాములు (90) మంగళవారం మృతి చెందారు. పార్టీ రాష్ట్ర నాయకులు జాలా అంజయ్య, జిల్లా కార్యదర్శి షేక్ మాబు, జయంత్‌బాబు తదితరులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు.

పింఛనుతో సామాజిక భద్రత

చీమకుర్తి: అగ్రహారంలో పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు సత్యనారాయణపురంలో మంగళవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీని ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ప్రారంభించారు. లబ్ధిదారులకు నగదు అందజేసి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. తెదేపా నగర అధ్యక్షుడు బండారు మదన్, కొఠారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ◗ ఒంగోలు అన్నవరప్పాడు కాలనీలో కలెక్టర్ తమీమ్ అన్సారియా చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. నగర కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ మధుసూదనరావు పాల్గొన్నారు.

చీమకుర్తి, న్యూస్‌టుడే: పింఛనుతో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు సామాజిక భద్రత లభిస్తుందని ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. కె.అగ్రహారంలో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛను మొత్తం అందజేశారు. మద్దిపాడు మార్కెట్ కమిటీ ఛైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, తెదేపా మండల అధ్యక్షుడు గొట్టిపాటి రాఘవరావు, రంపతోటి అంకారావు, లోకేష్, రామబ్రహ్మం, ఏడుకొండలు, తాతినేని రాము, శ్రీనివాసరెడ్డి, జ్యోతి, ఏసోబు, శేషయ్య, గొల్లపూడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు: మండలంలో 93.58 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయినట్లు ఎంపీడీవో సురేష్ బాబు తెలిపారు. మంగమూరులో నిర్వహించిన కార్యక్రమంలో తెదేపా నాయకులు అబ్బూరి శ్రీనివాసరావు, నల్లూరి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు: లబ్ధిదారుకు నగదు అందజేస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, కమిషనర్ వెంకటేశ్వరరావు

ఫింగర్ ప్రింట్స్ ఎస్సైగా శివసుబ్రహ్మణ్యం

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా ఫింగర్ ప్రింట్స్ విభాగం ఎస్సైగా బి.శివసుబ్రమణ్యం... మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.

అనంతరం ఎస్పీ దామోదర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అమరావతిలోని ఫింగర్ ప్రింట్స్ బ్యూరోలో పనిచేస్తూ బదిలీపై జిల్లాకు వచ్చారు.

తోటలు... మందుబాబులకు అడ్డాలు

www.JANAKULA.IN

చీమకుర్తి పట్టణ పరిసరాల్లోని సరుగుడు, జామాయిల్ తోటలు మందుబాబులకు అడ్డాగా మారుతున్నాయి. వారు తాగాక వదిలేసిన గ్లాసులు, పాలిథిన్ సంచులతో ఆయా తోటలు నిండి పోతున్నాయి. దీనికి తోడు సీసాలు పగలగొడుతుండడంతో.. ఆ పెంకులు ఎక్కడ గుచ్చుకుంటాయోనని భయపడుతూ పనులు సాగించాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. ఆకతాయిలు సిగిరెట్లు కాల్చి పడేసే సమయంలో ఏమాత్రం అగ్గి రాజుకున్నా విలువైన తోటలు కాలిపోయే ప్రమాదం ఉంది. ఎన్నెస్పీ కాలనీ శివారులో ఇదే రీతిలో ప్రమాదం చోటుచేసుకుని సుమారు మూడెకరాల తోట దగ్ధమైంది. పోలీసు, ఎక్సైజ్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.- న్యూస్‌టుడే, ఒంగోలు

చెత్తకు నిప్పు... పొగతో ముప్పు

ఒంగోలు నగరం నుంచి నేతాజీ కాలనీకి వెళ్లే దారిలో కనిపించిన దృశ్యమిది. పరిసరాల్లో సేకరించిన వ్యర్థాలు రహదారి పక్కనే కుప్పలుగా పోసి నిప్పు పెడుతున్నారు. దీంతో పొగ కమ్మేసి ఆ మార్గంతో పాటు, సమీపంలోని బైపాస్‌లో వెళ్లే వాహనదారులు సైతం ఇబ్బంది పడుతున్నారు. వ్యర్థాలు ఇక్కడ వేయకుండా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు

వృథా... తప్పని వ్యధ!

ఒంగోలులోని మామిడిపాలెం అంబేడ్కర్ విగ్రహం వద్ద పైపులైను పగిలి పెద్ద మొత్తంలో తాగు నీరు వృథాగా కాలువలోకి పోతోంది. దీంతో ఈ పరిధిలోని ప్రాంతాలకు సరిగా నీరందడం లేదు. వారం రోజులుగా ఇదే పరిస్థితి ఉందని... నగర పాలక సంస్థ సిబ్బంది చూసి వెళ్లినా బాగు చేయడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని విన్నవిసుతన్నారు.

- ఈనాడు, ఒంగోలు

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ అయిన ప్రకాశం జిల్లా, ఒంగోలు టౌన్, గోపాల్‌నగర్, డోరు నెం.39-6-16 నివాసం **షేక్ కాలేషా గారి కుమారుడు షేక్ అజ్మీర్ భాషా** అనువారు నాకు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఈ క్రింది ప్రకటన ఇవ్వడమైనది.

నా క్లయింట్ ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ఒంగోలు టౌన్, గోపాల్‌నగర్, డోరు నెం. 39-6-16 నివాసి షేక్ కాలేషా గారి కుమారుడు షేక్ సుల్తాన్ భాష అనువారి వద్ద నుండి సెటిల్‌మెంట్ దస్తావేజు ద్వారా పొంది ఒంగోలు సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం.**11484/2021**గా నా క్లయింటు పేరున రిజిష్టరు కాబడి నా క్లయింటు స్వాధీనానుభవములో వుండి యున్నది. ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తికి సంబంధించిన లింకు డాక్యుమెంటు అయిన స్థిరాస్తి స్థలం విక్రయ దస్తావేజు డాక్యుమెంటు నెం.**327/1986** తాలూకు ఒరిజినల్ డాక్యుమెంటును నా క్లయింటు జిరాక్స్ తీయించుటకు వారి ఇంటి వద్ద నుండి మోటారు సైకిల్‌పై మంగమూరు రోడ్డులోని మోరు ప్రక్కన గల జిరాక్స్ షాపు వద్దకు వెళ్ళి జిరాక్స్ తీయించుకుందామని మా క్లయింటు బండికి తగిలించిన సంచిని గమనించగా, సదరు సంచి కనిపించలేదు. దరిమిలా నా క్లయింటు ఎంత వెతికిననూ సదరు సంచి, అందులోని డాక్యుమెంట్లు కనిపించలేదు. కావున పై పేర్కొన్న డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలియజేయగలరు. సదరు డాక్యుమెంట్లు ను ఉపయోగించి ఎవరికైనా ఎటువంటి లావాదేవీలు జరిపిన యెడల అవి నా క్లయింటును బద్ధపరచజాలవు.

షెడ్యూలు : ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ రి., ఒంగోలు నగరపాలక సంస్థలో పరిధిలో చేరిన ఒంగోలు రూరల్ గ్రామ సర్వే నెం. **118** నేలపి ప్లాను దాఖలా నెం.7 రు ప్లాటు స్థలమునకు హద్దులు: **తూర్పు :** తాతా చిన వెంకట సుబ్బయ్య నెం.6 రు ప్లాటు స్థలము. ఈ దిశ 66 అ॥లు. **దక్షిణం :** 33 అ॥లు వెడల్పు గల రోడ్డు, ఈ దిశ 40 అ॥లు, **పడమర :** తాతా చిన వెంకట సుబ్బయ్య నెం.8 రు ప్లాటు, ఈ దిశ 66 అ॥లు. **ఉత్తరం :** పత్తి చెల్లయ్య గారి భూమి, ఈ దిశ 40 అ॥లు.
ఈ హద్దులలోని 2640 చ॥అ॥లు (లేక) 36 గదుల 48 చ॥అ॥లు (లేక) 293.3 చ॥గ॥లు (లేక) 245.2 చ॥మీ॥లు స్థలములో 1/2వ వంతు 146.6/9 చ॥గ॥లు పోను 146.6/9 చ॥గ॥లు (లేక) 122.55 చ॥మీ॥ల స్థలము.
స్థలం : ఒంగోలు తేదీ : 01-07-2025

సి. బాలవర్ధి రాజు, M.B.A., LL.B.,
జానపాటి అనిల్ కుమార్, M.A., LL.B.,
న్యాయవాదులు, మంగమూరు రోడ్డు, మోరు సూపర్ మార్కెట్ ఎదురు, ఒంగోలు, ప్రకాశం జిల్లా. సెల్ : 9290774633

జల సంరక్షణ పనుల పురోగతికి కృషి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలోని వాటర్‌షెడ్ పనుల పురోగతికి అదనపు పీడీ వండర్‌మెన్ మంచి కృషి చేశారని డ్వామా పీడీ జోసెఫ్‌కుమార్ కొనియాడారు. ఆయన ఉద్యోగ విరమణ సభలో పీడీ మాట్లాడుతూ... జల సంరక్షణ పనుల్లో తనదైన ముద్ర చాటారని పేర్కొన్నారు. ఆయన హయాంలోనే మర్రిపూడి, పీసీపల్లి ప్రాజెక్టులకు జాతీయ స్థాయిలో పురస్కారాలు లభించాయన్నారు. పల్నాడు డీఆర్డీఏ పీడీ ఝాన్సీరాణి, డ్వామా ఏపీడీలు నిర్మలాదేవి, భాస్కరరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వండర్‌మెన్ దంపతులను సత్కరిస్తున్న పీడీ జోసెఫ్‌కుమార్, అధికారులు

రోటరీ సేవలకు పురస్కారాలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: గత ఏడాది కాలంగా వివిధ రంగాల్లో చేసిన సేవలకు గాను చీమకుర్తి రోటరీక్లబ్‌కు ఎనిమిది అవార్డులు లభించినట్లు క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కడవా రామకృష్ణ, కందుకూరి సుధాకర్ తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన రోటరీక్లబ్ 3150 అవార్డుల ప్రదానోత్సవంలో క్లబ్ గవర్నర్ శరత్ చంద్ర చేతుల మీదుగా పురస్కారాలు అందుకున్నారు. మాజీ అధ్యక్షులు పోకూరి రామకృష్ణారెడ్డి, గుండా చిన వెంకటేశ్వర్లు, కాబోయే అధ్యక్ష, కార్యదర్శులు తొగటి శ్రీనివాసరావు, పారెళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ గవర్నర్ నుంచి అవార్డులు అందుకుంటున్న చీమకుర్తి క్లబ్ ప్రతినిధులు

సమాజంపై అవగాహన అవసరం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: బాలికలు సమాజంపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై రజియా సుల్తానా పేర్కొన్నారు. నాగులుప్పలపాడు ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు రాత పుస్తకాలు

ఒంగోలు, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్‌కు అండగా ఉంటామని అపెక్స్ పాఠశాల కరస్పాండెంట్ శివకోటిరెడ్డి తెలిపారు. పాత్రికేయుల పిల్లల కోసం మంగళవారం రాత పుస్తకాలు అందజేశారు. సుజాతనగర్‌లోని పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో అధ్యక్షుడు అజయ్‌బాబు, ప్రసాద్, వసంతకుమార్, కోటయ్య, సునీల్, సర్వేశ్వరరావు, బుజ్జి పాల్గొన్నారు.

ఉత్సాహంగా వన మహోత్సవం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సిండికేట్ రైతు సహకార సొసైటీలో మంగళవారం వన మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సొసైటీ ఎండీ ఎం.శంకర్‌ప్రసాద్ పేర్కొన్నారు. తెదేపా మండలాధ్యక్షుడు మద్దినేని హరిబాబు, సొసైటీ పర్సన్ ఇన్‌ఛార్జి ఎన్.సురేంద్రబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

చీమకుర్తి, న్యూస్‌టుడే: 'భారత రాజ్యాంగం.. కనీస అవగాహన' అన్న అంశంపై రాజ్యాంగ పరిరక్షణ వేదిక, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 22న సంతనూతలపాడు నియోజకవర్గ స్థాయిలో వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షుడు చుండూరి రంగారావు తెలిపారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి నగదు ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు తెలిపారు. విద్యార్థులతంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు ఎన్.వి.ఎస్ కుమార్, ఎన్.వెంకటేశ్వరరెడ్డి, ఎన్.శ్రీకృష్ణ వర్మ, వి.కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
ఒంగోలు కర్నూల్ రోడ్డు : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: ఒంగోలు అంజయ్యరోడ్డు: ఒంగోలు నార్త్ బైపాస్ వంతెన వద్ద వ్యర్థాలు పారబోస్తున్నారు. గాలికి అవి రహదారంతా విస్తరించి వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. - రాము, నగరవాసి
✓: సిబ్బందిని పంపి వ్యర్థాలు తొలగిస్తాం.
- శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: సంతనూతలపాడు: ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల నుంచి కామేపల్లివారిపాలెం మలుపు వరకు మురుగు ప్రవాహం సాగక సమస్య నెలకొంది. దుర్వాసనతో పాటు దోమల సమస్య పెరిగింది.
- బి.యలమంద, స్థానికుడు
✓: జేసీబీతో మురుగు పోయే మార్గం ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం.
- ప్రతాప్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి

రైల్వే పార్కింగ్... రుసుములతో బేజార్!

● కనీస వసతులు లేకపోయినా భారీగా వసూలు

న్యూస్‌టుడే - ఒంగోలు అంజయ్యరోడ్డు

ఒంగోలు రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ రుసుములు మరీ ఎక్కువగా వసూలు చేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ద్విచక్ర వాహనానికైతే ప్రతి నాలుగు గంటలకు రూ.10 చొప్పున, రోజుకైతే రూ.40 చొప్పున జీఎస్టీతో కలిపి వసూలు చేస్తున్నారు. కారు, ఇతర వాహనాలకైతే రూ.150 వరకు బాదేస్తున్నారు. రైలు ఛార్జీల కంటే ఈ రుసుములే అధికంగా ఉన్నాయని ప్రయాణికులు వాపోతున్నారు.

❍ **వందలాదిగా ప్రయాణాలు... :** ఒంగోలు స్టేషన్ నుంచి అటు చీరాల, విజయవాడ, ఇటు నెల్లూరు, గూడూరు, తిరుపతి, చెన్నై నగరాలకు నిత్యం వందలాదిగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. బస్సు ఛార్జీలతో పోలిస్తే రైలు టికెట్ ధరలు తక్కువగా ఉండడం... ఆయా ట్రైన్ల సమయాలూ అనుకూలంగా ఉండడంతో ఎక్కువ మంది రైలు ప్రయాణానికే మొగ్గు చూపుతున్నారు. వీరిలో ఉదయం వెళ్లి సాయంత్రానికి తిరిగొచ్చే ఉద్యోగులు, చిరు వ్యాపారులే ఎక్కువ. ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై వచ్చి... స్టేషన్‌లో పార్కు చేసి తిరుగు ప్రయాణంలో వాహనం తీసుకుని వెళ్తుంటారు. ప్రస్తుతం పార్కింగ్ రుసుములు భారీగా వసూలు చేస్తుండడంతో వీరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాహనాలు నిలిపే చోట కనీస వసతులూ ఉండవని చెబుతున్నారు. రైల్వే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రైల్వే పార్కింగ్‌లో నిలిపిన ద్విచక్ర వాహనాలు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు, ఆంజనేయ కాంప్లెక్స్, భాగ్యనగర్, 2వ లేన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523001.

బంగారు నగల వేలం ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు సందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించిననూ తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేదీ.11.07.2025 శుక్రవారం మ॥ 3.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారి బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలం వేయగా వచ్చిన సొమ్ముతో సదరు అకౌంటు పూర్తిగా చెల్లుబాటు కాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకొని మిగిలిన బకాయి వసూలు చేయబడును. ఈ దిగువ ఖాతాదారులు ఎవరైనా మరణించి యున్నచో వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. అప్పు నోటీసులు అందని వారికి మరియు నోటీసులను తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

లోన్ ఖాతా నెంబరు.	ఋణగ్రహీతల పేర్లు & చిరునామా	నగల బరువు
గాంధీ రోడ్డు బ్రాంచ్-33070, ఒంగోలు. ఫోన్ : 70040 70260		
330706540039745	శ్రీ కొప్పోలు శివాజీ, తండ్రి : మాలకొండయ్య, హెచ్ నెం.33-05-6742, సాయిబాబా నగర్, కర్నూలు రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.	25 గ్రాములు
330706540038645	శ్రీమతి పొదర్తి సునీత, భర్త : సుబ్బారావు, 20-1-58-2, లంబాడి వీధి, SRMT ఆఫీసు దగ్గర, కోనేటిబావి, ఒంగోలు.	41 గ్రాములు
330706540039449	శ్రీ తుపాకుల గోపరాజు, 00, తోపుపాలెం, నాగులుప్పలపాడు మండలం, కసుపర్తి, ఒంగోలు.	14 గ్రాములు
NKRM బ్రాంచ్-11821, ఒంగోలు. ఫోన్ : 77024 44508		
118216630003049	శ్రీ కొప్పోలు శివాజీ, తండ్రి : మాలకొండయ్య, హెచ్ నెం.33-05-6742, సాయిబాబా నగర్, కర్నూలు రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.	65 గ్రాములు

నియమ నిబంధనలు: 1) వేలంలో పాల్గొనువారు రూ.10,000/-(అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే) ధరావత్తు చెల్లించవలెను. 2) వేలంలో సక్సెస్ఫుల్ బిడ్డరు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి ఆభరణములను పొందవలెను. వేలంలో అనసక్సెస్ఫుల్ బిడ్డరు వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. 3) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) ఏ స్థితిలోనైనా వేలం రద్దు చేయుటకు గాని, నిలుపుదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేదీ: 01.07.2025, స్థలం: ఒంగోలు సం/- బ్రాంచ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
బుధవారం జులై 2, 2025

బరితెగింపు...

నిబంధనల ప్రకారం నదిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు. ప్రవాహానికి అడ్డంకులు సృష్టించరాదు. కలువాయి మండలం రాజుపాలెం వద్ద ఇసుక రీచ్‌కు అనుమతులు వచ్చాయంటూ.. కొందరు ఏకంగా నదిలోనే రోడ్డు వేస్తున్నారు. ఆ చర్యలతో తమకు అవస్థలు తప్పవేమోనని పరీవాహక ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇసుక తరలింపునకు అనుమతులు వచ్చినా.. ర్యాంప్ మాత్రమే ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుందని, ఇలా చేయడం తగదని అంటున్నారు. అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కలువాయి

రైలు ప్రయాణికులపై స్వల్ప భారం

నెల్లూరు (రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: కేంద్రం 2020 తర్వాత రైలు ఛార్జీలను స్వల్పంగా పెంచింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి అవి అమల్లోకి వచ్చాయి. సెకండ్ క్లాస్ టిక్కెట్లను 500 కి.మీ. వరకు పెంచలేదు. అంతకు పైబడి కి.మీ.కు అర్ధ పైసా పెంచారు. సబ్ అర్బన్ (మెమో) రైళ్లు, సీజన్ టికెట్లపైన ప్రభావం లేదు. మెయిల్, ఎక్స్‌ప్రెస్, సూపర్ ఫాస్ట్ రైళ్లలో నాన్ ఏసీలో కి.మీ.కు పైసా, ఏసీలో రెండు పైసల మేర పెరిగింది. నెల్లూరు నుంచి చెన్నై, విజయవాడ, తిరుపతి వంటి పట్టణాలకు పెంపు ప్రభావం పడలేదు. విశాఖపట్టణం, బెంగళూరు, త్రివేండ్రం, న్యూ దిల్లీ వంటి దూర ప్రాంతాలకు సెకండ్ క్లాస్ టికెట్లతో పాటు ఏసీ, నాన్ ఏసీల టికెట్ల ధరలు పెరిగాయి. నెల్లూరు నుంచి హైదరాబాద్‌కు రూ.205 నుంచి రూ.210, విశాఖపట్టణానికి రూ.205 నుంచి రూ.210, బెంగళూరుకు రూ.165 నుంచి రూ.170కి పెరిగింది.

ఉపాధికి.. ఉందో దారి

నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం ద్వారా 50 శాతం రాయితీ

ఈనాడు, నెల్లూరు

పాడి పరిశ్రమపై ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహించేందుకు.. వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నా.. జిల్లాలో ఆశించిన స్థాయిలో సద్వినియోగం చేసుకోవడం లేదు. 2021-22లో ప్రారంభమైన ఈ పథకాన్ని రాష్ట్ర పశుసంవర్ధకశాఖ నిర్వహిస్తోంది. దీనిద్వారా గొర్రెలు, మేకల పెంపకానికి రాయితీ రుణాలు అందిస్తోంది. లబ్ధిదారులకు ఒక్కో యూనిట్‌కు 50 శాతం రాయితీ ఇస్తుండగా.. కనిష్ఠంగా రూ. పది లక్షలు, గరిష్ఠంగా యూనిట్‌కు రూ. 50 లక్షల వరకు ఉంటోంది. ఈ రుణానికి సంబంధించిన డబ్బు రెండు విడతలుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుండగా.. జిల్లాలో ఇప్పటి వరకు 19 గొర్రెలు, మేకల యూనిట్లు మాత్రమే మంజూరయ్యాయి. ఒక కోళ్లఫారం, గడ్డిని ఎండబెట్టే ప్లాంట్ వచ్చాయి. దీనికి కారణం.. ఎక్కువగా రూ. కోటి యూనిట్‌కు దరఖాస్తు చేసుకోవడం.. బ్యాంకు ఇచ్చే రుణానికి ష్యూరిటీ చూపించలేకపోవడమేనని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అలా కాకుండా తక్కువ పెట్టుబడితో మొదలు పెట్టి, విడతల వారీగా పెంచుకుంటూ పోతే ప్రయోజనం ఉంటుందని చెబుతున్నారు.

గొర్రెల కోసం ఏర్పాటు చేసిన షెడ్లు

యూనిట్ గొర్రెలు–పొట్టేళ్లు	రాయితీ రూ.లక్షల్లో
500–25	50
400–20	40
300–15	30
200–10	20
100–05	10

దరఖాస్తు విధానం

గొర్రెలు, మేకల యూనిట్ల పెంపకం రుణ మంజూరుకు www.nim.udyamimitra.in వెబ్‌సైట్ ద్వారా మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి. పాన్, ఆధార్ కార్డు, చిరునామా నిర్ధారణ పత్రం, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, రుణం తీసుకునే బ్యాంకు స్టేట్‌మెంట్ ఆన్‌లైన్ అప్‌లోడ్ చేయాలి.

నిబంధనలు ఇలా..

- లబ్ధిదారుడికి కనీసం అయిదు ఎకరాల వ్యవసాయ భూమి ఉండాలి. ఇతరులదైనా లీజుకు తీసుకోవచ్చు. పశుపోషణలో తగిన అనుభవం.. యూనిట్ మంజూరుకు బ్యాంకు అనుమతి తీసుకోవాలి.

వైద్యసేవలో.. వసూళ్లపర్వం!

గత ఏడాది కాలంలో 33 మందికి తిరిగి చెల్లించేలా చర్యలు

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే

డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ పథకం ద్వారా అర్హులైన వారికి పూర్తిస్థాయిలో ఉచితంగా వైద్యం అందించాల్సి ఉండగా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉంటున్నాయి. కార్డు ఉన్నా.. రోగులకు అదనపు భారం తప్పడం లేదనే మాట వినిపిస్తోంది. వ్యాధి నిర్ధారణ పరీక్షలకు రోగులే సొమ్ములు చెల్లించాల్సి వస్తుందనగా.. మరోవైపు ప్రభుత్వం ఇస్తున్న సాయం ఏమాత్రం సరిపోవడం లేదంటూ కొన్ని నెట్‌వర్క్ ఆసుపత్రులు రోగులను కూడా చేర్చుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

ఓ ఆసుపత్రిలోని ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ కేంద్రం

3,255 రకాల సర్జరీలు

పథకం ద్వారా 2,255 రకాల సర్జరీలు, థెరపీలు అందిస్తుండగా.. జిల్లాలో జీజీహెచ్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి, రెండు ఏరియా ఆసుపత్రులు, పది సీహెచ్‌సీలు, 52 పీహెచ్‌సీలు, 36 దంత వైద్యశాలలు, 30 వరకు కార్పొరేట్ ఆసుపత్రులు నెట్‌వర్క్ పరిధిలో సేవలు అందిస్తున్నాయి.

సంవత్సరం	జరిగిన సర్జరీలు, చికిత్సలు	ఖర్చు మొత్తం (రూ. కోట్లలో)
2024–25	56,478	125.62
2025–26 (ఇప్పటి వరకు)	11,253	24.66

గత రెండేళ్లలో..

ఈ క్రమంలో ప్రభుత్వం ఏటా రూ. కోట్లలోనే ఖర్చు చేస్తోంది. నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో 60 శాతం ప్రైవేటువే కాగా.. చాలా చోట్ల వ్యాధి నిర్ధారణ పరీక్షల పేరుతో రోగి సొంత డబ్బులు ఖర్చు చేయిస్తున్నారని.. ఆ క్రమంలో వారిపై రూ.అయిదు వేల నుంచి రూ.పదివేల వరకు భారం పడుతోందని, ఇక ఎముకలు విరిగితే.. చికిత్సల్లో భాగంగా వేసే ఇంప్లాంటేషన్(రాడ్లు)కు నాణ్యత పేరుతో అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

రూ. 2,17,594 పెనాల్టీ..

గత ఏడాది కాలంలో.. వివరాలు సేకరించే క్రమంలో.. స్కానింగ్, రక్త పరీక్షల పేరుతో పలు నెట్‌వర్క్, ప్రైవేటు ఆసుపత్రులు రోగుల నుంచి డబ్బు వసూలు చేసినట్లు తేలింది. దాంతో 33 మందికి తిరిగి చెల్లించేలా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఆయా ఆసుపత్రులకు రూ. 2,17,594 పెనాల్టీలు వేశారు. ఇక ఆరోగ్య పీడితులు కోలుకుని ఇంటికి వెళ్లే సమయంలో ఆరోగ్య మిత్రలు.. వారి అభిప్రాయాలు, సేవలో పాలు, సంతృప్తి స్థాయి తెలుసుకుని సంబంధిత విభాగానికి తెలియజేయాల్సి ఉన్నా.. కొందరు పట్టించుకోవడం లేదనే అపవాదు ఉంది.

డబ్బు అడిగితే.. ఫిర్యాదు చేయవచ్చు

నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో అదనంగా డబ్బు అడిగితే నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. వ్యాధి నిర్ధారణ పరీక్షల బిల్లులనూ చెల్లిస్తున్నాం. తనిఖీల్లో పరీక్షలకు డబ్బు కట్టిన 33 మందికి.. తిరిగి చెల్లించేలా చూశాం. నిబంధనలు ఉల్లంఘించే ఆసుపత్రులపై చర్యలు తప్పవు. – సుధీర్, డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు జిల్లా సమన్వయకర్త

సమష్టి కృషితోనే అభివృద్ధి

దిశ సమావేశంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, చిత్రంలో జడ్పీ ఛైర్‌పర్సన్, కలెక్టర్ ఆనంద్, ఎమ్మెల్సీ కల్యాణ్ చక్రవర్తి, ఇన్‌ఛార్జి సీఈవో

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: 'నిధుల అలభ్యత ఉందా? సమస్యలు ఉన్నాయా? నా దృష్టికి తీసుకురండి. సమష్టిగా కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధికి బాటలు వేద్దా'మని జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షక కమిటీ(దిశ) ఛైర్మన్ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధికారులను కోరారు. జడ్పీ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని పలు గంటల పాటు వివిధ అంశాలపై సమీక్షించారు. ముందుగా జడ్పీ ఇన్‌ఛార్జి సీఈవో మోహన్‌రావు ప్రభుత్వం నియమించిన తొమ్మిది మంది కొత్త సభ్యులను పరిచయం చేశారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, అధికారుల నివేదికలు.. సమాధానాలను సమర్పించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ.. ఈనాం అనే ఆన్‌లైన్ కార్యక్రమాన్ని, ఫసల్‌బీమా పథకాన్ని, సూక్ష్మసేద రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచనలు చేశారు. కలెక్టర్ ఆనంద్‌తో కలిసి సుమారు మూడు న్నారు. ఉపాధి పథకం కింద అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలకు నిధులు ఇస్తున్నారా? అని డీపీ గంగాభవానిని ఆరా తీశారు. పనులు నత్తనడక సాగుతున్నాయని అభిప్రాయపడ్డారు. పంచాయతీరాజ్, విద్య, వైద్యం, జలవనరులు, పశుసంవర్ధకశాఖ, రవాణా తదితర శాఖలపై సమీక్షించారు. ఏఎస్‌పేట ఎంపీపీ పద్మజారెడ్డి అంగన్‌వాడీ కేంద్రాల్లోని పలు సమస్యలను ప్రస్తావించగా.. కలెక్టర్ స్పందిస్తూ ఫ్యాన్లు, ఇతర సదుపాయాల కల్పనకు ప్రతి పంచాయతీ నుంచి రూ. పదివేలు కేటాయించాలని డీపీవో శ్రీధర్‌రెడ్డిని ఆదేశించారు. పంచాయతీరాజ్‌శాఖ ఇన్‌ఛార్జి ఎస్ఈ బి.సత్యనారాయణ తాను జిల్లాకు కొత్తగా వచ్చానని, తన వద్ద నివేదికలు లేవని చెప్పడంతో కలెక్టర్ తప్పుపట్టారు. దాంతో ఎస్ఈ అప్పటికప్పుడే వాటిని సమావేశం ముందు ఉంచారు. అంగన్‌వాడీ భవన నిర్మాణ విషయంలో పీఆర్, విద్యాశాఖ అధికారులు వెనుకడుగు వేస్తున్నారని జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ తప్పుబట్టారు. ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి కేంద్రం విడుదల చేస్తున్న నిధుల విషయం ముందుగా అధికారులకు చెప్పడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశానికి శాసనసభ, రాజ్యసభ సభ్యులు, తిరుపతి ఎంపీ, తదితరులకు ఆహ్వానం పంపినా వారెవరూ రాకపోవడం విమర్శలకు తావిచ్చింది.

ఉత్సవంలో అమ్మవారు

కమనీయం.. కలిగిరమ్మ ఉత్సవం

పంచాయతీ ప్రజల ఆరాధ్య దేవత కలిగిరమ్మ తిరునాళ్ల సందర్భంగా మంగళవారం జిర్రావారిపాలెంలో గ్రామోత్సవం కనువిందుగా సాగింది. భక్తులు అడుగడుగునా హారతులు పట్టి మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం ఎడ్ల బండ లాగుడు పోటీలు నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. – న్యూస్‌టుడే, కలిగిరి

చిటేపల్లి తిప్ప సమీపంలో 2019లో నిర్మించిన మదర్ ప్లాంట్

పథకం వ్యయం రూ. 4.70 కోట్లు
మరమ్మతులకు రూ. 3.20 కోట్లు

వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం.. ఫలితం

న్యూస్‌టుడే, పొదలకూరు: మెట్ట ప్రాంత ప్రజలకు శుద్ధ జలాన్ని అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకాన్ని వైకాపా ప్రభుత్వం గాలికి వదిలేసింది. ఇప్పుడు దాన్ని తిరిగి వినియోగంలోకి తీసుకురావడం తలకు మించిన భారంగా పరిణమించింది. 2019లో మంత్రిగా ఉన్న ప్రస్తుత సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పొదలకూరు మండలం చిట్టేపల్లి తిప్ప సమీపంలో రూ. 4.70 కోట్లతో నీటి శుద్ధి పథకాన్ని ఏర్పాటు చేయించారు. మదర్ ప్లాంట్ నుంచి ఏడు ట్యాంకర్ల ద్వారా గ్రామాలకు నీరందించేలా పథకాన్ని రూపొందించారు. 35చోట్ల మినీ ట్యాంకులు నిర్మించి.. రూ. 2కే 20 లీటర్లు అందించారు. నూతన సాంకేతిక పరిజ్ఞానం(రిమోట్ డిస్పెన్సరీ యూనిట్ల)తో ఏటీఎం తరహా కార్డు పెట్టి.. నీటిని పట్టుకునే ఏర్పాట్లు చేశారు. కొన్నిరోజులు సరఫరా సవ్యంగానే జరిగినా.. అనంతరం రాష్ట్రంలో కొలువుదీరిన వైకాపా ప్రభుత్వం ఈ పథకాన్ని విస్మరించింది. సుమారు అయిదేళ్లు మూలన పడటంతో ట్రాక్టర్లు, ట్యాంకర్లు తుప్పుపట్టాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టగా.. మరమ్మతులకు సుమారు రూ. 3.50 కోట్ల వరకు ఖర్చవుతుందని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అంటే.. రూ. 4.70 కోట్లతో పెట్టిన పథకానికి.. ఇప్పుడు మరమ్మతులకే రూ. 3.50 కోట్లు పెట్టాల్సి వస్తోందన్న మాట. దీనిపై ప్రజలు విస్తుబోతున్నారు.

- దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేశ్ మాట్లాడుతూ.. అయిదేళ్లుగా పరికరాలన్నీ వినియోగంలో లేవని, మరమ్మతులు, విద్యుత్తు బిల్లుల చెల్లింపులకు సుమారు రూ. 3.20 కోట్లు ఖర్చవుతోందన్నారు. ఆ మేరకు అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. అనుమతులు వచ్చిన వెంటనే వినియోగంలోకి తెస్తామన్నారు.

www.JANAKULA.IN

పింఛన్ల పంపిణీ 93.74 శాతం పూర్తి

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం పండగ వాతావరణంలో నిర్వహించారు. సచివాలయ ఉద్యోగులతో పాటు ప్రజాప్రతినిధులు ఉదయం 6 గంటల నుంచే లబ్ధిదారులకు నగదు అందజేశారు. మొదటి రోజు 93.74 శాతం పూర్తయింది. నెల్లూరు నగరం పొదలకూరు రోడ్డులోని గౌతమ్‌నగర్ రెండో వీధిలో ఉంటున్న మానసిక దివ్యాంగురాలు భానుశ్రీ ఇంటికి కలెక్టర్ ఆనంద్ స్వయంగా వెళ్లి రూ. 15వేలు అందజేశారు. ఆమె తల్లి కామాక్షమ్మతో మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. బాలికను సమీపంలోని భవిత కేంద్రంలో చేర్పించి విద్యాబుద్ధులు నేర్పించాలని, వెంకటాచలంలోని సీఆర్సీకి తీసుకువెళ్లి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ప్రభుత్వపరంగా సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. 42వ డివిజన్‌లో మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి సంయుక్తంగా అర్హులకు పింఛన్లు పంపిణీ చేశారు.

పింఛను అందించి చిన్నారితో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY & SCIENCES : TIRUPATI
(AUTONOMOUS)
Venkatapuram (V), Karakambadi Road, Renigunta (M), Tirupati. AP
NBA & NAAC Accredited Institution
17 Years of Academic Excellence and for Discipline
Trusted by 76 Recruiters for on campus drives
B.Tech - CSE, AI&ML, AI&DS, CSE (Data Science), CSIT, CSE (Cyber Security), ECE, EEE, Mech Engg. and Civil Engg.
M.Techs - Computer Science & Engineering, Digital electronics & Communication Systems, Power systems, Production Engineering & Engineering Design, Structural Engineering, Master of Business Administration, Master of Computer Applications.
Contact - 9701591084
Date:01-07-2025
Sd/- PRINCIPAL

తవ్వుకుపో.. తలూపుతుంటాం!

యథేచ్ఛగా గ్రావెల్, మట్టి తవ్వకాలు

ఈనాడు, నెల్లూరు: జిల్లాలో గ్రావెల్, మట్టి అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట పడటం లేదు. నెల్లూరు నగరంతో పాటు కావలి, దగదర్తి, సర్వేపల్లి, వెంకటాచలం, ఆత్మకూరు, సంగం, ఉదయగిరి, వింజమూరు.. ఇలా ప్రతి నియోజకవర్గంలో భారీ యంత్రాలతో తవ్వకాలు చేస్తూ టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా లేఅవుట్లు, ఇతర వాణిజ్య అవసరాలకు తరలిస్తూనే ఉన్నా.. మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ, పోలీసు అధికారులకు మాత్రం కనిపించడం లేదు. ఎవరైనా ఫిర్యాదు చేసినా.. అడ్డుకోవాల్సింది పోయి.. వీరే సదరు అక్రమార్కులకు సమాచారం చేరవేస్తున్నారనే విమర్శలు నెలకొన్నాయి. స్థానిక పరిస్థితుల నేపథ్యంలో కొన్నిసార్లు హడావుడిగా అక్కడికి వెళ్లినా.. కేసులు పెట్టడం.. వాహనాలు సీజ్ చేయడం తదితరాలు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

రెండు రోజులుగా రాపూరు పెద్ద చెరువులో కొందరు మట్టి తవ్వకాలు చేపట్టారు. రెండు జేసీబీలతో పగలు, రాత్రి తేడా లేకుండా తీసి.. పులిగిపాడు సమీపంలోని ఓ సంస్థకు తరలిస్తున్నారు. స్థానికంగా స్పందన రాకపోవడంతో.. ప్రజలు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో పాటు సీఎంవోకు ఫిర్యాదు చేయడంతో ఎట్టకేలకు కదిలారు. కానీ, తవ్వకాలు నిలిపి.. అక్కడున్న వాహనాలను పంపించివేయగా.. అదే అదనుగా అక్రమార్కులు సైదాదుపల్లి చెరువులో తవ్వకాలకు తెగబడ్డారు. ఒక్కో ట్రిప్పు రూ. 4,500కు విక్రయిస్తూ.. జేబులు నింపుకొంటున్నా పట్టించుకోవడం లేదు.

ఇటీవల వింజమూరులోని మల్లపరాజువాగు చెరువులో గ్రావెల్ తవ్వకాలపై ఫిర్యాదులు అందడంతో అధికారులు అక్కడికి వెళ్లారు. సుమారు 50 క్యూబిక్ మీటర్లు తవ్వినట్లు గుర్తించి.. వారితో రూ. 8వేలు డీడీ కట్టించుకున్నారు. అనుమతి తీసుకోకుండా చెరువులో యంత్రాలతో మట్టి తవ్వకాలపై నోరుమెదపలేదు. దీనిపై ఎవరైనా ప్రశ్నిస్తే.. స్థానిక ప్రజాప్రతినిధి కార్యాలయం నుంచి వాహనాల నంబర్లు వచ్చాయని, వాటిని అడ్డుకోలేమని చెబుతుండటం గమనార్హం.

కాసుల కష్టం.. కదలని పథకం

ఈనాడు, నెల్లూరు: నెల్లూరు నగరం ఆకర్షణీయంగా మారేందుకు ప్రధాన అడ్డంకి.. నగరంలో అసంపూర్తిగా ఉన్న భూగర్భ మురుగునీటి వ్యవస్థ పనులే. గతంలో తెదేపా హయాంలోనే సుమారు 85 శాతం పనులు పూర్తయినా.. మిగిలిన 15 శాతం పూర్తి చేసేందుకు వైకాపా ప్రభుత్వం నానా కష్టాలు పడింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పనులు పునః ప్రారంభించినా.. అనుకున్నంతగా ముందుకు సాగడం లేదు. ఇప్పటికే గుత్తేదారుకు రూ. 150 కోట్ల బకాయిలు ఉండటం.. కొత్తగా చేసే వాటికి నిధులు రాకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. హడ్కో ద్వారా రూ. 160 కోట్ల రుణం వస్తుందని చెప్పడంతో పాటు బడ్జెట్‌లో రూ. 126.53 కోట్లు కేటాయించినట్లు చెబుతున్నా.. నిధులు మాత్రం విడుదల కాలేదు. నగరంలో మొత్తం 420 కి.మీ. పైప్‌లైన్ వేయాల్సి ఉండగా.. 2019కి ముందే 390కి.మీ పూర్తి చేశారు. మరో 30కి.మీ పూర్తి చేయాల్సి ఉండగా.. వైకాపా పాలకులు పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఇప్పటివరకు 10.9కి.మీలు పూర్తి చేశారు. జూన్ నెలలో 1.35 కి.మీ. వేయడంతో పాటు 550ఎం డీడబ్ల్యూసీ పైప్‌లైన్, 850ఎం యూపీవీసీ హెచ్‌ఎస్‌సీ పైపులైన్, 30 ఐసీ ఛాంబర్లు ఏర్పాటు చేశారు. దీనిపై ప్రజారోగ్యశాఖ ఎస్ఈ మోహన్ మాట్లాడుతూ.. యూజీడీ పనులకు బిల్లులు రావాల్సిన మాట వాస్తవమే అన్నారు. విషయం ఉన్నతాధికారుల దృష్టిలో ఉందని, అయినా పనులు జరుగుతూనే ఉన్నాయన్నారు. వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నగరంలో యూజీడీ పనులు

(c) eenadu

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు, (లెవెల్ 2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూ పార్క్ జెన్.4/1, టిటిసి, థానె బేలాపూర్ రోడ్డు, ఘాన్సోలి, నేవి ముంబాయి-400710.
బ్రాంచ్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.26-2-7, 2వ అంతస్తు, పద్మావతి ప్లాజా, కెనరా బ్యాంక్ ప్రక్కన, ఎ.కె.నగర్, నెల్లూరు (జిల్లా)-524004

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తరువాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఉద్దేశిత అమ్మకం ప్రకటన

1. చందలూరు కేశవ రావు, తండ్రి: చెన్నయ్య (ఋణగ్రహీత), పాత డి.నెం.10/94, క్రొత్త డి.నెం.10-1-122, సుదర్శనం వారి వీధి, సంతపేట, నెల్లూరు (జిల్లా)-524001.
2. చందలూరు స్వరాజ్యం, భర్త: చందలూరు కేశవ రావు (హామీదారు), పాత డి.నెం.10/94, క్రొత్త డి.నెం.10-1-122, సుదర్శనం వారి వీధి, సంతపేట, నెల్లూరు (జిల్లా)-524001.
3. శ్రీరాం ఇందిరమ్మ, భర్త: కలపాటి విజయ కుమార్ (హామీదారు), డి.నెం.24-1-1533, ఆదర్శ నగర్ కాలనీ, ఎల్ఐసి కార్యాలయం దగ్గర, దర్గామిట్ట, నెల్లూరు (జిల్లా)-524003.

అయ్యా/అమ్మా,

విషయం: సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 తో చదువబడు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కి రావాల్సిన బకాయి ...

[illegible]

తేది: 01.07.2025, స్థలం: నెల్లూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

సచివాలయ కార్యదర్శి వినతిపై విచారణ

కావలి: పట్టణంలో 21వ వార్డు సంక్షేమ కార్యదర్శి రావెళ్ల భాస్కర్ వినతిపై మంగళవారం గూడూరు సబ్ కలెక్టర్ ఎ.వెంకటేశ్వర్లు విచారణ చేశారు. గత వైకాపా పాలనలో ఆత్మకూరు సస్పెండ్ చేశారని మంత్రులు లోకేశ్, నారాయణకు భాస్కర్ విన్నవించారు. ఈమేరకు వారి ఆదేశాలతో విచారణ జరిగింది.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478, 4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.14/16, 1వ అంతస్తు, ఐసిఎస్‌రోడ్డు, గూడూరు (మండలం), తిరుపతి (జిల్లా) - 524101

భౌతిక స్వాధీనతా ప్రకటన (రూల్8(3) ప్రకారం)
(సర్ఫేసి చట్టం లోని 13(4) ప్రకారం స్థిరాస్తి యొక్క భౌతిక స్వాధీనత)

గమనిక: **"శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"** చెన్నైలోని ఎన్‌సిఎల్‌టి యొక్క ఉత్తర్వుల ప్రకారం **"శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"**తో విలీనమైనది మరియు ఆ తరువాత **"శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరున 30.11.2022 నాటి పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ప్రకారం 30.11.2022 నుండి **"శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్"** గా మార్చబడినది

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(సదరు చట్టం)లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (సదరు రూల్స్) యొక్క రూల్3తో చదువుకోవాల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(ఎస్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్‌నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పట్టికలో వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున (ఎస్‌ఎఫ్‌ఎల్) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు, **గౌరవనీయ చీఫ్ మెట్రోపాలిటన్-కం - ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, నెల్లూరు వారి** ఉత్తర్వుల మేరకు సదరు చట్టంలోని సెక్షన్ 14 యొక్క నిబంధనలను అనుసరించి దిగువ పేర్కొన్న తనఖా ఆస్తులను **తేది. 01.07.2025న భౌతికంగా** స్వాధీనం చేసుకోవడమైనదని ఇందుమూలముగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

రుణఖాతానెం. GUDRBTF1804300016 డిమాండ్ నోటీసు తేది:01.12.2022

రుణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) **స్వాతి జయంపు అనే పి.స్వాతి,** తండ్రి శ్రీనివాసులురెడ్డి, డి.నెం.80 పోటుపాళెం, చిల్లకూరు మండలం, నెల్లూరు జిల్లా - 524412
2) **పి.శ్వేత (చనిపోయినారు),** భర్త చరణ్,
3) **పి.బ్రహ్మానందరెడ్డి,** తండ్రి సుధాకర్‌రెడ్డి, డి.నెం.178, అయ్యవారిపాళెం (గ్రామం) చిల్లకూరు మండలం, నెల్లూరు జిల్లా - 524412
4) **టి.సుబ్బిరెడ్డి** తండ్రి వెంకటరెడ్డి, డి.నెం.54-3-15/6/30, టిఎస్ఆర్ సద్విలాస్ అపార్ట్‌మెంట్స్, ఇసుకతోట, హెచ్.బి.కాలనీ, విశాఖపట్నం - 530022
5) **పుచ్చలపల్లి చరణ్,** డి.నెం.1-57, పడమర వీధి, కోటపోలూరు గ్రామం సూళ్లూరుపేట (మండలం), నెల్లూరు జిల్లా - 524123
6) **పుచ్చలపల్లి జితిన్** తండ్రి పి.చరణ్, డి.నెం.1-57, పడమర వీధి, కోటపోలూరు గ్రామం సూళ్లూరుపేట (మండలం), నెల్లూరు జిల్లా - 524123
(5,6 వారలు చనిపోయిన నెం.2 యొక్క వారసులు)

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.85,04,643/- (ఎనభై ఐదు లక్షల నాలుగు వేల ఆరు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తుల వివరములు:-

షెడ్యూలు-1: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు సబ్ జిల్లా, గూడూరు మండలం, పోటుపాళెం గ్రామ పంచాయతీ, తూర్పు గూడూరు గ్రామలెక్కదాఖలా పట్టా నెం.693, సర్వేనెం.1493-బి లో ఎ.3.30 సెంట్లలో ఎ.1.30 సెంట్లు, పట్టానెం.1515, సర్వేనెం.1494 లో ఎ.0.27 సెంట్లలో ఎ.0.15 సెంట్లు వెరసి మొత్తం విస్తీర్ణం ఎ.1.45 సెంట్లలో ...

[illegible]

ప్రదేశం: గూడూరు సం/- అధీకృత అధికారి,
తేది: 01.07.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కోర్కెల రొట్టెల మార్పు

ఈనెల 6 నుంచి జరగనున్న బారాషహీద్ దర్గా రొట్టెల పండగకు ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. ... అదే సమయంలో ఇతర ప్రాంతాలకు చెందిన కొందరు భక్తులు ముందస్తుగానే వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. కోర్కెల రొట్టెలు మార్చుకుంటున్నారు. మంగళవారం వరంగల్ జిల్లా నుంచి వచ్చిన భక్తులు సంతాన రొట్టెలు మార్చుకున్నారు. - ఈనాడు, నెల్లూరు

భీముడు, బకాసురుల భీకర యుద్ధం

నెల్లూరు (జడ్పీ), న్యూస్‌టుడే: వేలాది మంది భక్తులు చూస్తుండగా.. భీముడు, బకాసురుల మధ్య ... భీకరంగా యుద్ధం చేశారు. చివరకు బకాసురుని సంహరించారు. ఈ సన్నివేశం నగరంలోని మూలాపేట ద్రౌపదీ దేవి సమేత శ్రీకృష్ణ ధర్మరాజస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం జరిగింది. సాయంత్రం యుద్ధానికి ముందు భీముడు మూలాపేటలో ఊరేగింపుగా ... వాటి కోసం జనం ఎగబడ్డారు.

ఆర్ఎస్ఆర్ హైస్కూల్ దత్తత: ఎంపీ

పాఠశాలను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి

నెల్లూరు(విద్య): ఆర్ఎస్ఆర్ హైస్కూల్‌ను దత్తత తీసుకున్నాను. అభివృద్ధికి సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అధికారులకు సూచించారు. స్టోన్‌హౌస్‌పేటలోని ఆర్ఎస్ఆర్ మున్సిపల్ స్కూల్‌ను మంత్రి నారాయణ, ఎంపీ మంగళవారం పరిశీలించారు. అనంతరం వీఆర్ హైస్కూల్లో తరగతులను తిలకించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యా సౌకర్యాలను మంత్రి కల్పించారు. ఇక్కడ మేటి విద్యార్థులకు విద్యాబోధన అందుతున్నట్లు తెలిపారు. కమిషనర్ నందన్, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ప్రవేశాలకు వెబ్ ఆప్షన్ల అవకాశం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశాలకు వెబ్ ఆప్షన్ల ప్రక్రియ ప్రారంభమైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. జులై 2, 3వ తేదీల్లో 50 నుంచి 90 వేల ర్యాంకు, 4, 5 తేదీల్లో చివరి ర్యాంకు వరకు ఆప్షన్లు నమోదు చేసుకోవాలని, 6న ఆప్షన్లలో మార్పు చేసుకునే అవకాశముందని, జులై 9న సీట్ల కేటాయింపు జరుగుతుందని పేర్కొన్నారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు స్పాట్ అడ్మిషన్ల కోసం ప్రిన్సిపల్‌ను సంప్రదించాలని సూచించారు.

శాంతి భద్రతల సమస్య సృష్టించేందుకే జగన్ జైలుయాత్రలు : సోమిరెడ్డి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: శాంతి భద్రతల సమస్య సృష్టించేందుకే జగన్ జైలుయాత్రలు చేస్తున్నారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే, మంత్రిగా పాపాలు చేసి జైల్లో ఉన్న కాకాణిని పరామర్శించేందుకు జగన్ నెల్లూరు వస్తారంట అంటూ ఎద్దేవా చేశారు. రెంటపాళ్లలో నాగమల్లేశ్వరరావు విగ్రహావిష్కరణకు వెళ్లి ముగ్గురి ప్రాణాలను బలిగొన్నారన్నారు. మూడు కార్లు, 100 మంది జనానికి అనుమతి తీసుకుని 9గంటల పాటు 80 కిలోమీటర్లు ర్యాలీ చేశారన్నారు. ఆయన కారు కింద సింగయ్య ప్రాణం నలిగిపోతే కనీసం ఆసుపత్రికి తీసుకెళ్లాలనే మానవత్వం కూడా చూపలేదని తెలిపారు. నెల్లూరులో పాతిక మందితో పరామర్శకు అనుమతి తీసుకున్నారని, మరో వైపు తలసిల రఘురాంని వారం రోజులుగా నెల్లూరులో పెట్టి ప్రతి నియోజకవర్గానికి టార్గెట్లు పెడుతున్నారని విమర్శించారు. అన్ని నియోజకవర్గాల నుంచి 70వేల మందిని సమీకరించాలని లక్ష్యాలను విధిస్తున్నారని తెలిపారు. అడ్డంగా దోచుకున్న సొత్తు ఉందని, డబ్బు వెదజల్లి జనాల్ని పోగేసి అమాయకులను చంపుతారా అని ప్రశ్నించారు. జాతీయ స్థాయిలో ప్రకంపనలు సృష్టిస్తున్న ఏపీ లిక్కర్ స్కామ్ వ్యవహారాలు బయటపడుతుండటంతో జగన్ వెన్నులో వణుకు పుడుతోందన్నారు.

మంటలు రేగి.. బంకులపైకి దూసుకొచ్చిన టిప్పర్

బంకులపైకి వచ్చిన టిప్పర్

కావలి, న్యూస్‌టుడే: పట్టణంలోని తుమ్మలపెంట బస్టాండ్ మార్గంలో వెళుతున్న ఓ టిప్పర్ నుంచి అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మంగళవారం ఉదయం ఈ ఘటన జరగడంతో టిప్పర్ డ్రైవర్ భయాందోళనతో అందులో నుంచి దూకేయగా అదుపుతప్పి రహదారి అంచున ఉన్న బంకుల వైపు దూసుకెళ్లింది. ఆసమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈసమాచారంతో అగ్నిమాపక సిబ్బంది వాహనంతో వచ్చి మంటలు అదుపుచేశారు.

జంట హత్యలపై డీఎస్పీ విచారణ

దుత్తలూరు, న్యూస్‌టుడే : దుత్తలూరు పంచాయతీ కమ్మవారిపాలెం సమీపంలో ఉన్న ఏసీ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన జంట హత్యలపై కావలి డీఎస్పీ శ్రీధర్ మంగళవారం విచారించారు. సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా నిందితుడి భార్య వెంకాయమ్మతో పాటు స్థానికులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక పోలీసులు ఉన్నారు.

చేపల వేట సాగిస్తే కఠిన చర్యలు

అనంతసాగరం : సోమశిల జలాశయంలో చేపల అక్రమ వేట సాగిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా మత్స్యశాఖ సహాయకులు శ్రీనివాసులు అన్నారు. మంగళవారం జలాశయం పరిసర ప్రాంతాలను ఆయన మత్స్యశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆగస్టు 31వ తేదీ వరకు చేప గుడ్డు దశలో ఉంటుందని చేపల పునరుత్పత్తి కోసం జలాశయంలో వేట నిషేధమని తెలిపారు. ఎగువ ప్రాంతంలో తనిఖీలు చేస్తుండగా చేపలను తరలిస్తున్న మత్స్యకారుడిని అదుపులోకి తీసుకున్నారు. మొదటి తప్పుగా జరిమానా విధించి చేపలను స్వాధీనం చేసుకున్నారు. కార్యక్రమంలో ఎఫ్‌డీవో సురేష్, సిబ్బంది ఉన్నారు.

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ.9,347
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.74,776
వెండి గ్రాము :	రూ.113.00

వెంకాబ్ కోళ్ల ధరలు

బ్రాయిలర్ (రైతుధర)	98
రిటైల్	120
లేయర్	115
బ్రాయిలర్స్	174
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	198
లేయర్ మాంసం	195
నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	114
లేయర్	112
బ్రాయిలర్స్	210
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	232
లేయర్ మాంసం	190

కార్యదర్శుల బదిలీల కౌన్సెలింగ్ ప్రశాంతం

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: జిల్లాలోని గ్రామ సచివాలయాల పరిధిలో పనిచేస్తున్న గ్రామ కార్యదర్శుల బదిలీల కౌన్సెలింగ్ ప్రశాంతంగా పూర్తి చేశారు. జిల్లా పంచాయతీ అధికారి ఎల్.శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రక్రియ మంగళవారం పూర్తయింది. గ్రేడ్- 5 కార్యదర్శులుగా అయిదేళ్లు పూర్తి చేసిన వారు 114 మంది, అలాగే అభ్యర్థన మేరకు బదిలీ అయినవారు 41 మంది ఇలా మొత్తం 156 మందికి ఉత్తర్వులు ఇస్తున్నారు. గ్రేడ్-6కు సంబంధించిన కార్యదర్శులు అయిదేళ్లు పూర్తయిన 270 మంది, అలాగే అభ్యర్థన మేరకు బదిలీ అయిన 107 మందికి బదిలీ ఉత్తర్వులు విడుదల చేశారు.

బాల్య వివాహం నిలిపివేత

కొండాపురం, న్యూస్‌టుడే: బాల్య వివాహాన్ని అధికారులు అడ్డుకున్న సంఘటన మంగళవారం మండలంలోని ఓ గ్రామంలో చోటుచేసుకుంది. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుజాత వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఓ కుటుంబంలోని బాలికకు 18 ఏళ్లు నిండకున్నా వివాహం చేస్తున్నారు. ఈ సమాచారంతో సూపర్‌వైజర్ వచ్చి బాలిక తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. సీడీపీవోకు సమాచారం అందించారు. పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో వీఆర్వో డమ్ము మాలకొండయ్య, కార్యదర్శి రవీంద్ర, అంగన్‌వాడీ కార్యకర్త కల్యాణి పాల్గొన్నారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు, (లెవెల్ 2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూ పార్క్ జెన్.4/1, టిటిసి, థానె బేలాపూర్ రోడ్డు, ఘాన్సోలి, నేవి ముంబాయి-400710.
బ్రాంచ్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.16-537, 2వ అంతస్తు, ఇందిరా భవన్ రోడ్, నెల్లూరు (జిల్లా)-524001

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తరువాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఉద్దేశిత అమ్మకం ప్రకటన

[illegible]

తేది: 01.07.2025, స్థలం: గూడూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు, (లెవెల్ 2), బిల్డింగ్ నెం.క్యూ2, ఆరం క్యూ పార్క్ జెన్.4/1, టిటిసి, థానె బేలాపూర్ రోడ్డు, ఘాన్సోలి, నేవి ముంబాయి-400710.
బ్రాంచ్ ఆఫీస్: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.16-537, 2వ అంతస్తు, ఇందిరా భవన్ రోడ్, నెల్లూరు (జిల్లా)-524001

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) క్రింద 30 రోజుల తరువాత అమ్మకం గురించి సమాచారమిస్తూ ఉద్దేశిత అమ్మకం ప్రకటన

[illegible]

తేది: 01.07.2025, స్థలం: గూడూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

EDUCATION
DISTANCE EDUCATION

10th, Inter, BA, BCom, BSc, BCA, BBA, MBA, MCA, MSc, MA, B.Tech, Diploma, M.Tech, B.Lisc, M.Lisc, Paramedical, Ph.D. Cont: ✆ 80080 10144

FURNITURE & FURNISHING
FURNITURE FOR SALE

PEOPLE CARE
OLD AGE HOME

Lotus Retirement Home : ఆహ్లాదకరమైన వాతావరణంలో రుచికరమైన ఆహారం & వినోద కార్యక్రమాలతో స్థాపించబడిన సంస్థ. నెల్లూరు ✆ 89859 65614

REAL ESTATE
HOUSE FOR SALE

కాకుపల్లిలో హైవేకి ఆనుకొని 35 అంకణముల స్థలములోని ఇల్లు అమ్మకమునకు కలదు. Call: 94901 25320

TO LET

నెల్లూరు, మూలాపేట, వెలాంగిణి స్కూల్ దగ్గర తులిప్స్ అపార్ట్‌మెంట్‌లో 3 బెడ్ రూమ్, కారు పార్కింగ్ గల ఫ్లాట్ బాడుగకు ★ శివాలయం సెంటర్‌లో 2 బెడ్‌రూమ్ (2 ఫ్లోర్) బాడుగకు. Contact: 63042 21315, 94357 16132

హరనాథపురం, 2వ వీధిలో SVS స్కూల్ దగ్గర గ్రౌండ్ ఫ్లోర్, 2 BHK ఇండిపెండెంట్ హౌస్, 1st ఫ్లోర్, 2 BHK + 1 రూమ్, కారు పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ 94402 67292, 94405 03202

FOR SALE / TOLET
Commercial Complex for SALE (18 Ankanams) at AZAD CENTRE CIRCLE, Chinna Bazar Road, Santhapet, Nellore
BROKERS EXCUSE GENUINE BUYERS ONLY
S.S. BASHA
90032 04695
90422 80671

JOBS

Wanted Male Marketing Staff, Class Room In-charges and Female Receptionist Qualification any Degree, Age Limit : 25 to 45 Years. Salary : 10000/- to 25000/- Working Location : Master Minds College Nellore. Contact : 92487 33309.

★ Wanted Female Tele-callers Educations Institute, Qualification. Any Degree. Salary + Incentives. Contact: 91773 86631

నెల్లూరు, బృందావనం, పద్మావతి హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సులు కావలెను. అనుభవం ఉన్న నర్సులకు జీతం: 15,000/- నుండి 20,000/- ఇవ్వబడును. ✆ 95027 18995

రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. భో+వ+మంచి జీతం + ఇన్సెంటివ్స్ కలవు. 9959021122/ 9959031122.

నెల్లూరు జిల్లాలో ప్రముఖ ఫైనాన్స్ నందు పనిచేయడానికి కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను (పురుషులు) మరియు టెలికాలర్ కావలెను. (మహిళలు మాత్రమే), Address: B.V.నగర్. ✆ 63000 03008

TOURS AND TRAVELS

మహాలయ పక్షంలో నేపాల్ (ముక్తినాథ్) 6.9.25 తేదీ, 12 రోజులు, టికెట్ 25,000 రైలు, భోజనం, A/C బస్సు, రూం. కె.వాసు, నెల్లూరు. ✆ 94913 40504

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/w 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే వివరాలకు..
నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కావలి

•కావలి •ఉదయగిరి •కందుకూరు

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
కందుకూరు:70939 81624, ఉదయగిరి : 80085 73944

సమస్య: మా గ్రామంలో త్రీపేజ్ విద్యుత్తు సరఫరా పనుల్లో జాప్యం జరుగుతుంది.
- వెంకటేశ్వర్లు, ఆనెమడుగు గ్రామ

సమాధానం: ప్రస్తుతం ఆర్‌డీఎస్ఎస్ పనులు జరుగుతున్నాయి. అవి పూర్తైతే తప్పకుండా త్రీపేజ్ విద్యుత్తు సరఫరా చేస్తాం. **- చేజర్ల శ్రీనివాసులురెడ్డి, ఏఈ, ఎస్పీడీసీఎల్, కావలి మండలం - న్యూస్‌టుడే, కావలి**

? దగదర్తి - సున్నపుబట్టి రహదారి పక్కన కోళ్ల వ్యర్థాలు వేస్తున్నారు. **- రంగయ్య**
✓ సిబ్బందికి చెప్పి కోళ్ల వ్యర్థాలు తీయిస్తాం. **- మయూరి, పంచాయతీ కార్యదర్శి, దగదర్తి -న్యూస్‌టుడే, దగదర్తి**

? అమ్మపాలెం పంచాయతీ పరిధిలోని బంగార క్రుపాలెంలో రక్షిత పథకం ట్యాంకు సమీపంలో వీధి దీపం వెలగడం లేదు. **- వెంకటేశ్వర్లు**
✓ పరిశీలించి వెలగని వాటికి మరమ్మతులు చేయిస్తాం. **- రవి, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, వలేటివారిపాలెం**

? స్థానిక బీసీ వసతి గృహం మార్గంలో వీధి దీపాలు వెలగడం లేదు. **-ఎస్. సంతోష్‌కుమార్**
✓పరిశీలించి వెలిగిస్తాం. **- నరేశ్, పంచాయతీ కార్యదర్శి- న్యూస్‌టుడే, గుడ్లూరు**

ఆర్ఎంకు మహిళా కండక్టర్ల సత్కారం

కావలి, న్యూస్‌టుడే: ఆర్టీసీ నెల్లూరు రీజినల్ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన షేక్ షమీమ్‌ను కావలి డిపో మహిళా కండక్టర్లు సత్కరించారు. మంగళవారం నెల్లూరు వెళ్లి ఆమెను అభినందించారు. కార్యక్రమంలో ఎ.ధనమ్మ, గోవిందమ్మ, గీతాబాయి, ధనలక్ష్మి, లక్ష్మి పాల్గొన్నారు.

తువ్వ ఇసుక తొలగింపు

కావలి, న్యూస్‌టుడే: తుమ్మలపెంట రహదారి అభివృద్ధి పనుల్లో జరుగుతున్న తప్పిదాలను ర.భ శాఖ సరిదిద్దేందుకు సన్నద్ధమైంది. గత నెల 26న 'ఈనాడు'లో ప్రచురితమైన 'తూతూ మంత్రం.. తువ్వ ఇసుకతో తంత్రం' కథనానికి ర.భ అధికారులు స్పందించారు. రహదారి అంచున తువ్వ ఇసుక తొలగించి గ్రావెల్ నింపారు.

స్పందనకు వందనం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం పొగాకు కొనుగోలు చేయకుండా చోద్యం చూస్తోందని రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె. వీరారెడ్డి ఆరోపించారు. కందుకూరు-2 వేలం

'చోద్యం చూస్తున్న కేంద్ర ప్రభుత్వం'

కేంద్రంలో పొగాకు వేలాన్ని మంగళవారం రైతు సంఘం నాయకులు పరిశీలించారు. కొనుగోళ్లపై బోర్డు అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పి.మాలకొండయ్య, బి.సురేష్‌బాబు, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఆదేశాలు పట్టవు.. సరకులు అందవు

న్యూస్‌టుడే, కావలి

ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తున్న దివ్యాంగులు

వృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకే డీలర్లు వెళ్లి సరకులు ఇవ్వాలన్న ఆదేశాలు అమలుకావడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సరకుల పంపిణీని డీలర్ల ద్వారా ఇచ్చే ఏర్పాట్లు చేసింది. దీంతో అందరూ దుకాణాలకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. వృద్ధులు, దివ్యాంగులకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. రేషన్ పంపిణీ ప్రారంభమయ్యే ఒకటో తేదీకి ముందుగా అయిదు రోజుల్లో డీలర్లు వారిళ్లకే వెళ్లి రేషన్ అందజేయాలని ప్రభుత్వం ఆదేశించింది. అయితే చాలామంది దివ్యాంగులు తమ ఇళ్లకు వచ్చి ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు. ఈమేరకు కావలి ఆర్డీవో ఎం.సన్నివంశీకృష్ణను ఇటీవల పలువురు కలిసి ఫిర్యాదు చేశారు. మంచానికే పరిమితమైన మా పట్ల కనికరం చూపి, ఆకలి బాధ తీర్చేలా సహకరించాలని కోరారు.

ప్రతి దుకాణాదారుడికి కార్డుదారుల జాబితా ప్రభుత్వం అందజేస్తోంది. అందులో దివ్యాంగులు, వృద్ధుల వివరాలు ఎంతమంది ఉన్నారనే వివరాలు పొందుపరచనందున అందరికీ పంపిణీ కావడం లేదని తెలుస్తోంది. వీరి మ్యాపింగ్ ప్రక్రియ సరిగా లేదని, తమ పరిధిలో లేని కార్డుదారులని కొందరు డీలర్లు రేషన్ పంపిణీ చేయడం లేదు.

ఇదీ పరిస్థితి

రేషన్ డీలర్లు	: 1513
మొత్తం రేషన్ కార్డులు	: 7,21,524
దివ్యాంగులు, 65 ఏళ్లు దాటిన వృద్ధులు	: 89,847
సరకులు తీసుకున్న వారు	: 50315

ఆదేశాలు అమలవ్వాలి
సుబ్రహ్మణ్యం, దివ్యాంగుడు, చెన్నాయపాలెం

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు. ప్రస్తుత నెలకు సంబంధించి గత నెల చివరి అయిదు రోజుల్లో అందరికీ ఇచ్చినా నాకు ఇవ్వలేదు.

కొందరికే : శంకర్, దివ్యాంగుడు, ఉపాధ్యాయ కాలనీ, కావలి

నాకు రెండు కాళ్లూ పనిచేయవు. కొందరు దివ్యాంగులకు మాత్రమే ఇళ్ల వద్ద రేషన్ ఇస్తున్నారు. చాలా చోట్ల ఇదేవిధంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించాలి. దివ్యాంగులందరూ పంపిణీ జాబితాల్లో చేరేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

రాష్ట్ర కార్యాలయం వివరాలతోనే
విజయకుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి, నెల్లూరు

మొత్తం కార్డుదారుల్లో 65 సంవత్సరాలు దాటిన వారు, దివ్యాంగులున్నారనే వివరాలతో జాబితాలు స్థానికంగా రూపొందించలేదు. తమ శాఖ రాష్ట్ర కార్యాలయం నుంచే ఆయా వివరాలతో జాబితాలు వచ్చాయి. వాటి ప్రకారం పంపిణీ చేస్తున్నాం. ముందస్తుగా ఇచ్చిన అయిదు రోజులతో సంబంధం లేకుండా ఇప్పుడైనా ఇవ్వాలని సూచిస్తాం.

కూలిన వంతెన గోడ

గ్రామం నుంచి జి.కొత్తపల్లె వెళ్లే రోడ్డులో గండిపాలెం జలాశయం అయిదో నంబరు కాలువపై ఉన్న వంతెన గోడ పడిపోయి ప్రమాదకరంగా ఉంది. అక్కడ పెద్ద మలుపు ఉండడంతో వంతెన గోడ రెండు వైపులా ధ్వంసమైంది. వేగంగా వచ్చే ద్విచక్ర వాహనదారులు కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. అధికారులు గోడ నిర్మించాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, వరికుంటపాడు**

శివారు.. ముక్కు మూసుకోవాల్సిందే!

ఈ చిత్రం పట్టణంలోని ముసునూరు నుంచి జాతీయ రహదారిపైకి చేరే ప్రాంతంలో అనధికారిక డంపింగ్ యార్డు. పట్టణానికి అన్ని దిక్కుల్లో శివారు ప్రాంతాలు ఇలా చెత్తతో నిండి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. పారిశుద్ధ్య సిబ్బంది ఎక్కడపడితే అక్కడ ఇలా పోస్తున్నారు. ఈ విషయమై పురపాలక కమిషనర్ జి.శ్రావణ్‌కుమార్ స్పందిస్తూ చెత్తను కంపోస్టు యార్డులకే తరలించేలా చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, కావలి**

మభ్యపెట్టి.. మన్ను కొట్టి

మండలంలోని పెదపవని సాగు నీటి చెరువు నుంచి అనుమతులు లేకుండా మట్టి తరలిస్తుండడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజులుగా పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో తీసుకెళుతున్నట్లు తెలిపారు. సోమవారం ట్రాక్టర్లను అడ్డుకున్నా ఫలితం లేదని గ్రామస్థులు వివరించారు. ఈవిషయమై చెరువు ఆయకట్టు సంఘం అధ్యక్షుడు మలిశెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. **- న్యూస్‌టుడే, లింగసముద్రం**

చప్టా.. కూలేట్టు!

పట్టణంలోని 15వ వార్డు రైస్‌మిల్లు రోడ్డు యర్రగుంటపాలెంలో చప్టా శిథిలావస్థకు చేరింది. పదేళ్ల క్రితం నిర్మించగా మరమ్మతులకు గురై ప్రమాదకరంగా మారింది. వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులకు అర్జీలిచ్చినా పరిష్కారం కాలేదని వాపోతున్నారు. మున్సిపల్ డీఈ గణపతి మాట్లాడుతూ మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

ఉలవపాడు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి దిగ్బంధించిన రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని బీసీ కులాల రాష్ట్ర జేఏసీ ఛైర్మన్ మిరియం శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. రామచంద్రయాదవ్, మిగిలిన రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

'రియల్'తో సర్దుబాటు నిజమేగా: రామిరెడ్డి

కావలి, న్యూస్‌టుడే: రియల్ లేఅవుట్ల కుంభకోణంలో నిందితులతో సర్దుబాటు జరిగినట్లు ఉందని మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు. మంగళవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ గత వైకాపా పాలనలో రూ.700 కోట్ల విలువైన 128 ఎకరాల ప్రభుత్వ భూముల్ని స్థిరాస్తి వ్యాపారులు కబ్జా చేశారని ఎమ్మెల్యే చాలా సార్లు ఆరోపించారన్నారు. విచారణ చేసి ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకోవాలని కోరుతుంటే స్పందన లేదన్నారు. దీన్ని బట్టి రియల్ వ్యాపారులతో కుమ్మక్కైనట్లే కదా అని ప్రశ్నించారు. ఆయనతో పాటు పలువురు నాయకులు ఉన్నారు

సంక్షోభంలోనూ సంక్షేమ పథకాల అమలు: ఇంటూరి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: సంక్షోభంలోనూ ప్రజలకు సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. పట్టణంలోని కేసరగుంట కాలనీలో మంగళవారం లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కమిషనర్ కె.అనూష, తెదేపా నాయకులు దామా మల్లేశ్వరరావు, ఉప్పుటూరి విష్ణు పాల్గొన్నారు. ఆనందపురంలో మోపాడు ఆయకట్టు పరిధిలో ఉన్న పల్లె వాగులో పూడికతీత పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఏడు పంట కాలువల అభివృద్ధికి రూ.43 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కృష్ణారెడ్డి, తలపనేని రవి, మురళి, కంద్రా మాల్యాద్రి, ఉప్పుటూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి

www.JANAKULA.IN

కష్టపడితే కౌన్సిలర్లుగా ఎన్నిక : ఎమ్మెల్యే

కావలి, న్యూస్‌టుడే: వచ్చే పురపాలక ఎన్నికల్లో కష్టపడితే కౌన్సిలర్లుగా గెలుపొందు ... లకు ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి సూచించారు. బుధవారం నుంచి జరగనున్న సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంపై మంగళవారం తన నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమీక్షించారు. తొలిరోజు 15వ వార్డులో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. మాజీ ఎమ్మెల్యే, దివంగత వంగవీటి మోహనరంగా కాంస్య విగ్రహాన్ని పట్టణంలోని రైతుబజార్ వద్ద బుధవారం ఆవిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. దీనికి రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ, నిమ్మకాయల రామానాయుడు, రంగా తనయుడు, మాజీ ఎమ్మెల్యే రాధాకృష్ణ హాజరవుతారన్నారు. తమ సామాజికవర్గం వారంతా హాజరుకావాలని కావలి కాపు నాడు నాయకులు దేవరకొండ శ్రీనివాసులు, బాబురావు, పసుపులేటి శ్రీనివాసులు తదితరులు ఆహ్వానించారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి, తదితరులు

ఘనంగా వైద్యుల దినోత్సవం

ఉదయగిరి: మాట్లాడుతున్న విశ్రాంత డీఎంహెచ్‌వో మాశిలామణి

కావలి, వింజమూరు, కందుకూరు, న్యూస్‌టుడే: వైద్యుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. కావలి, కందుకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లోని ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థల్లో ఈవేడుకలు జరిగాయి. వైద్యులను సత్కరించారు. వీటిలో వైద్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కావలి: రెడ్‌క్రాస్‌లో వైద్యులకు సత్కారం.. కందుకూరు: డాక్టర్ మల్లికార్జునను సత్కరిస్తున్న ఆర్యవైశ్య ప్రతినిధులు

మై తెదేపా యాప్‌పై శిక్షణ

వింజమూరు, న్యూస్‌టుడే : గ్రామంలోని తెదేపా ప్రధాన కార్యాలయంలో మంగళవారం మైతెదేపా యాప్‌పై ఆ పార్టీ శ్రేణులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. రాష్ట్ర కార్యాలయం నుంచి వచ్చిన సి.కార్తీక్ ఎనిమిది మండలాల కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులు, బూత్ కన్వీనర్లు, గ్రామ కమిటీ నాయకులకు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో రాజకీయ విభాగం మేనేజర్ మాలెపాటి చైతన్య, వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడికి అభినందనలు

గుడ్లూరు : భాజపా రాష్ట్ర అధ్యక్షునిగా ఎంపికైన పీవీఎన్ మాధవ్‌ను ఆ పార్టీ మండల బాధ్యులు ఇన్నమూరి సుధాకర్ మంగళవారం కలిశారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో కలిసి అభినందనలు తెలిపారు.

తాగునీటి సమస్యపై గ్రామస్థుల వినతి

ఉదయగిరి, న్యూస్‌టుడే : పట్టణంలోని షబ్బీర్ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కాలనీవాసులు మంగళవారం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ డిప్యూటీ ఎంపీడీవో కరీముల్లాకు విన్నవించారు. స్పందించిన ఆయన ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని వారికి భరోసా ఇచ్చారు.

వేధింపులపై కేసు నమోదు

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వివాహం జరిగినప్పటి నుంచి అదనపు కట్నం కోసం భర్త వేధిస్తున్నాడని వివాహిత ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు గ్రామీణ ఎస్సై బాల మహేంద్రనాయక్ తెలిపారు. పట్టణంలోని రెవెన్యూ కాలనీకి చెందిన యువతితో ప్రకాశం జిల్లా కొండపి మండలంలోని కట్టుబడివారిపాలేనికి చెందిన దామా శ్రీకాంత్‌కి 2019లో వివాహమైంది. కట్నం కోసం వేధిస్తుండడంతో గ్రామీణ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఈ భవనాలు.. నిర్లక్ష్యానికి ఆనవాళ్లు

న్యూస్‌టుడే, అల్లూరు

పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా అసంపూర్తి భవనాలు నిలుస్తున్నాయి. ప్రారంభించిన వాటిని పూర్తి చేయకుండా మధ్యలోనే ఆపేస్తున్నారు. దీంతో ప్రజాధనం వృథా అవుతుంది. అల్లూరు నగర పంచాయతీలో గత వైకాపా ప్రభుత్వ పాలనలో హడావుడిగా రూ.కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాల్లో భవనాల నిర్మాణాలు ప్రారంభించి పూర్తి చేయలేదు. అల్లూరుపేటలోని పేటసత్రం, అల్లూరుపేటలో పార్కు, అల్లూరులోని చేపల మార్కెట్ ప్రాంతాల్లో సచివాలయాలు, రైతు భరోసా, ఆరోగ్య కేంద్రాల పేరుతో నిర్మాణాలు ప్రారంభించారు. శ్లాబు వరకు చేసి వదిలివేశారు. సంవత్సరాలుగా పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. మరోవైపు అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారుతున్నాయి. అల్లూరు మేజరు పంచాయతీగా ఉన్న సమయంలో పరిపాలన భవన నిర్మాణం కోసం పునాది వరకు పనులు చేసి ఆపేశారు. దశాబ్దాలు కావడంతో శిథిలావస్థకు చేరుకుంది. ప్రస్తుతం నగర పంచాయతీ హోదా వచ్చింది. సొంత భవనం లేకపోవడంతో అద్దె వాటిల్లో కొనసాగుతుంది. సచివాలయాలు కూడా అద్దె భవనాల్లో ఉన్నాయి. నార్తుమోపూరులో భవనం పూర్తయినా ప్రారంభించలేదు. సింగపేటలో రెండు చోట్ల పునాదుల్లోనే నిలిపేశారు. ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ రాజ్ ఏఈ భాస్కర్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా త్వరలో పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

అల్లూరుపేట సత్రంలో అసంపూర్తిగా సచివాలయ భవనం

కార్యాలయం లేకపోవడం బాధాకరం
- రామయ్య, అల్లూరు

అల్లూరు నగర పంచాయతీగా మారినా కనీసం కార్యాలయ భవనం లేకపోవడం బాధాకరం. సిబ్బంది విధులు నిర్వహించేందుకు ఇబ్బందులు పడుతున్నారు.

సాగునీటి వనరుల మరమ్మతులకు నిధులు

ఉదయగిరి : ఉదయగిరి జలవనరుల శాఖ సబ్‌డివిజన్ పరిధిలో సాగునీటి వనరుల మరమ్మతులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ నిధులు మంజూరు చేయించినట్లు జలవనరుల శాఖ ఉదయగిరి డీఈఈ చంద్రమౌళి పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి 24 పనులకు రూ. 1.11 కోట్లు మంజూరయ్యాయన్నారు. వీటితో వారం రోజుల్లో పనులు ప్రారంభించి నెలాఖరులోపు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో గండిపాలెం జలాశయం కమిటీ ఛైర్మన్ అడుసుమల్లి వెంకటసుబ్బయ్య, ఏఈ సురేష్ పాల్గొన్నారు.

కార్మికులు, కర్షకుల శ్రేయస్సుకు పాటుపడాలి

కావలి : కార్మికులు, కర్షకుల శ్రేయస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మోహనరావు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన కొత్త కార్మిక చట్టాలను రద్దు చేయాలన్నారు. ఈ నెల 9న జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఎం నాయకులు కోటేశ్వరరావు, పెంచలయ్య, కృష్ణమోహన్, మధుసూదన్‌రావు పాల్గొన్నారు.

కొత్త కార్మిక చట్టాల రద్దుకు డిమాండ్

ఉలవపాడు : లేబర్ కోడ్‌ను రద్దు చేసి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు జీవీబీ కుమార్ అన్నారు. మంగళవారం ఉలవపాడులో సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల తొమ్మిదో తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలు, కార్మికులతో సమావేశం నిర్వహించారు.

సమస్యలిలా.. పరిష్కారం చూపరా!

న్యూస్‌టుడే, బిట్రగుంట

బోగోలు మండలంలోని నాగులవరం - దగదర్తి మండలంలోని నారాయణపురం మధ్య లింకు రోడ్డు ఏర్పాటు చేస్తే బోగోలు, జలదంకి మండలాల్లోని 15 గ్రామాల మధ్య రవాణా వ్యవస్థ మెరుగుపడుతోంది. గత అయిదేళ్ల వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కార్యరూపం దాల్చలేదు. అలాగే గ్రామ సమీపంలో డీఎం కాలువ పైనున్న వంతెన కూడా కూలేందుకు సిద్ధంగా ఉంది. ఈ గ్రామ చెరువు కింద రెండెకరాల భూములకు వెళ్లే దారి కూడా దెబ్బతింది.

సొంత భవనమే లేదు

నాగులవరం గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్చి ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు సొంత భవనం లేదు. నాడు- నేడు కార్యక్రమంలో చేపట్టిన భవనం నిధులు లేక అసంపూర్తిగా నిలిచింది. పిల్లలను బడికి పంపేందుకు తల్లిదండ్రులు విముఖత చూపుతున్నారు. అలాగే సాగునీటి వనరులు అభివృద్ధి లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ చెరువు అభివృద్ధికి ప్రపంచ బ్యాంకు నిధులు మంజూరైనా గత ప్రభుత్వం బిల్లుల చెల్లింపుల్లో నిర్లక్ష్యం చేసిందని గుత్తేదారులు పనులు నిలిపేశారు.

కూలేందుకు సిద్ధంగా ఉన్న వంతెన

కట్టలు బలహీనం

చెన్నారెడ్డిపాళెం చెరువు సమీపంలో ఎస్వీపీఎం ఛానల్ కట్టలు బలహీనంగా ఉన్నాయి. వీటి అభివృద్ధికి కూడా ఐదేళ్లు గ్రహణం పట్టింది. పంచాయతీ పరిధిలోని కొత్తూరు, దళితవాడల ప్రజలకు మంచినీరు సులువుగా అందించేందుకు ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మించాల్సిన అవసరం ఉంది. ఈ విషయాన్ని బోగోలు ఎంపీడీవో సుబ్రహ్మణ్యం దృష్టికి తీసుకెళ్లగా సమస్యలపై ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులకు సమాచారం అందించి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.



(c) eenadu

కోవూరు

• కోవూరు • సర్వేపల్లి • ఆత్మకూరు

బయట ప్రాంతాల్లో ఉంటే ఆన్‌లైన్‌లో జమచేస్తాం

విడవలూరు, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రతి నెలా 3,04,000 మంది లబ్ధిదారులకు 132 కోట్ల రూపాయలను వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పింఛన్ ద్వారా నగదు అందిస్తున్నామని డీఆర్డీఏ పీడీ నాగరాజకుమారి తెలిపారు. విడవలూరు మండలం పార్లపల్లి ఎస్టీ కాలనీలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని పలువురికి నగదు అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేస్తోందన్నారు. దివ్యాంగ విద్యార్థులు బయట హాస్టల్స్, పాఠశాలలు, కళాశాలల్లో ఉన్నట్లు తెలియజేస్తే సచివాలయ సిబ్బంది ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లో ఆన్‌లైన్ ద్వారా జమ చేస్తామని పేర్కొన్నారు. ఎంపీడీవో నగేశ్ కుమారి, ఏపీఎం వెంకమ్మ, పంచాయతీ కార్యదర్శి తిరుపతయ్య ఉన్నారు.

వీఎస్‌యూలో రక్తదాన శిబిరం

వెంకటాచలం, ముత్తుకూరు, న్యూస్‌టుడే: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా వీఎస్‌యూలో ఎన్ఎస్ఎస్ మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. విద్యార్థులు, వీఎస్‌యూ ఉద్యోగులు మొత్తం 80 మంది రక్తదానం చేశారు. రిజిస్ట్రార్ సునీత, గుండె వ్యాధి నిపుణులు శ్రీనివాస రాజు పాల్గొన్నారు. ముత్తుకూరులో బుజ్జమ్మ సేవా ట్రస్ట్, గ్రామీణ వైద్యుల సంయుక్త ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. 152 మంది యువకులు రక్తదానం చేశారు.

క్యాంటమ్ వ్యాలీ దేశానికే దిక్సూచి

వెంకటాచలం, న్యూస్‌టుడే: అమరావతిలో ఏర్పాటు కానున్న క్యాంటమ్ వ్యాలీ దేశానికే దిక్సూచి కానుందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని ఇస్కపాళెంలో మంగళవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఏడాదికి పింఛన్ల పంపిణీకి రూ.33వేల కోట్లు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. హామీల్లో భాగంగా... ఇప్పటికే పింఛన్లు పెంపి, ఉచిత గ్యాస్ సిలిండర్లు సరఫరా, అమ్మకు వందనం తదితర పథకాలు అమలు చేస్తున్నామని, త్వరలో అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం అందుబాటులోకి రానున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో రూ.121 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. సీఎం చంద్రబాబు రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తుంటే... మాజీ సీఎం జగన్ రెడ్డి జైళ్ల పరామర్శల పేరుతో కాలం గడుపుతున్నారని ఎద్దేవా చేశారు. ఎంపీడీవో కల్పన, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

అంగన్‌వాడీల్లో ముఖ గుర్తింపు సాధ్యమేనా..?

చిన్నారులతో ఐసీడీఎస్ పర్యవేక్షకురాళ్లు, సిబ్బంది

న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం, కొడవలూరు

జులై 1 నుంచి అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆహార పంపిణీ సమయాల్లో లబ్ధిదారుల ముఖ గుర్తింపు(ఫేసియల్ రికగ్నైజేషన్)ను కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ప్రస్తుతం అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న సదుపాయాల ద్వారా ఇది ఎంతవరకు సాధ్యమనేది కార్యకర్తల్లో ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మూడు నుంచి ఆరేళ్ల పిల్లలు గర్భిణులు, బాలింతలు ఇలా లబ్ధిదారుల ముఖ గుర్తింపు విధానంలో ఇప్పటికే ఉన్న యాప్ పనులతో సాంకేతిక సామగ్రి సక్రమంగా పనిచేయక అనేక ఇబ్బందులు పడుతున్నారు.

● కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు నియోజకవర్గాల్లో 865 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వీటిలో 10,567 మంది గర్భిణులు, బాలింతలు, 23,476 మంది చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నారు. కేంద్రాల్లో నిర్వహించే పనులకు సంబంధించి ఇప్పటికే పలు అంశాలు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు. గత వైకాపా పాలనలో అయిదేళ్ల క్రితం ప్రతి అంగన్‌వాడీ కేంద్ర కార్యకర్తకు ప్రభుత్వమే చరవాణులు అందించింది. వాటిలో 75 శాతం మేర మూలకు చేరాయి. ఉన్న వాటిలో సక్రమంగా పని చేయకపోవడం, డేటా సరిపోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా చోట్ల సిబ్బంది సొంత చరవాణులు వినియోగిస్తున్నారు.

● లబ్ధిదారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరకులు ఇచ్చే సమయంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి పోషణ్ ట్రాకర్, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి బాల సంజీవని యాప్‌లతో వీటిని కచ్చితంగా అప్‌లోడ్ చేయాలి. వీరి చరవాణుల్లో ఉన్న అంతర్జాలం సక్రమంగా పనిచేయక, పనులు సకాలంలో పూర్తికాక సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. సరకులిచ్చే సమయంలో లబ్ధిదారుడి ఆధార్‌కు లింక్ అయిన చరవాణికి వచ్చే ఓటీపీ ఎంటర్ చేయాలి. ఇదంతా చేయాలంటే ఎక్కువ సమయం పడుతోందని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● కోవూరు సీడీపీవో జ్యోతి మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాల్లో ముఖ గుర్తింపునకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు గతంలో ఇచ్చిన చరవాణులు పనిచేయడం లేదన్నారు. దీనికి సంబంధించి ఎన్ని అవసరమో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) కోవూరు : 80085 73987, సర్వేపల్లి : 80085 73980, ఆత్మకూరు: 8008573949

సమస్య : బుచ్చిరెడ్డిపాళెం పరిధిలోని శేషాద్రి నగర్ సమీపంలో మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది. –శ్రీనివాసులురెడ్డి, బుచ్చి

సమాధానం : పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – బాలకృష్ణ, నగర పంచాయతీ కమిషనర్

? కొడవలూరు మండలం దామేగుంటలో దోమలు ఎక్కువగా ఉన్నాయి.–రాజ, స్థానికులు

✓ సమస్య పరిష్కరిస్తాం. –సుబ్బారావు, ఎంపీడీవో

? మనుబోలు మండలం జట్లకొండూరులోని పలు వీధుల్లో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. –శీనయ్య, స్థానికుడు

✓ శుభ్రం చేయిస్తాం. – తులసీరాం, ఉపసర్పంచి

? పొదలకూరులో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. – జయరామయ్య, స్థానికుడు

✓ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తాం.–యశ్వంత్‌సింగ్, పంచాయతీ కార్యదర్శి

? పొదలకూరు రూరల్ పరిధిలోని నరసారెడ్డి కాలనీలో వీధి దీపాలు మరమ్మతులకు గురై పది రోజులుగా వెలగడం లేదు. – స్థానికుడు

✓ సరిచేయిస్తాం – నరసింహారావు, ఎంపీడీవో

? సంగం గ్రంథాలయం వద్ద వీధి దీపం వెలగడం లేదు. రాత్రిపూట సంగం- పొదలకూరు మార్గంలో చీకటిగా ఉంది. – స్థానికులు

✓ మరమ్మతులు చేయిస్తాం.–నరసయ్య,ఈవో

? సంగం మండలం కోలగట్లలో ఎస్సీ కాలనీ వీధి దీపం వెలగడం లేదు. – స్థానికుడు

✓ ఇబ్బందులు తొలగిస్తాం– ఫణీంద్ర, ఈవో

? మర్రిపాడు మండలం పి.ఎన్.పల్లి పంచాయతీ కుంటనీళ్లపాడులో మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. – శ్రీను, స్థానికుడు

✓ శుభ్రం చేయిస్తాం. – శ్రీలత, పంచాయతీ కార్యదర్శి

? మర్రిపాడు మండలం కృష్ణాపురం సెంటర్‌లో వ్యర్థాలు పేరుకుపోయాయి. – రమేశ్, స్థానికుడు

✓ పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయిస్తాం. – వెంగల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి

? విడవలూరు మండలం అలగానిపాడులో దోమల బెడద అధికంగా ఉంది. కనీసం బ్లీచింగ్ చల్లాలి. – జగన్‌మోహన్, స్థానికులు

✓ చర్యలు చేపడతాం. –మస్తాన్‌ఖాన్, ఈవోపీఆర్డీ

? ఇందుకూరుపేట మండలం గంగపట్నం-పల్లిపాలెంలో పైపులు మరమ్మతులకు గురై తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. – గ్రామస్థులు

✓ మరమ్మతులు చేయించి తాగునీరందిస్తాం. – శ్రీకాంత్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి

? చేజర్ల మండలం సోమశిల దక్షిణ కాలువ పరిధిలోని దాని ఉప కాలువల గట్లపై కంప చెట్లు పెరిగి రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. – తిమ్మాయిపాలెం రైతులు

✓ తొలగించేలా చర్యలు తీసుకుంటాం. – నారాయణరావు, జలవనరులశాఖ ఏఈ

వాహనమిత్ర పథకాన్ని అమలు చేయాలి

ప్రసంగిస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్

బుచ్చిరెడ్డి పాళెం, న్యూస్‌టుడే: ఆటోడ్రైవర్లకు వెంటనే వాహనమిత్ర పథకాన్ని అమలు చేయాలని ఆటో కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముజఫర్ అహ్మద్ డిమాండ్ చేశారు. బుచ్చి అంబేడ్కర్ భవనంలో ఆటో కార్మిక సంఘం ఆరో మహాసభలు మంగళవారం జరిగాయి. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.21 ప్రకారం ఆర్టీఏ కార్యాలయంలో వాహనాలకు అవసరమైన అన్ని రకాల సేవలపై వందల రెట్లు ఫీజులు పెంచి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఐక్యంగా పోరాటాలు చేసి డిమాండ్లు సాధించుకోవాలన్నారు. సీఐటీయూ జిల్లాకార్యదర్శి అజయ్‌కుమార్ కార్మికుల సమస్యలపై మాట్లాడారు. 27 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆటోవర్కర్లు భారీ ర్యాలీ నిర్వహించారు.

వైకాపా తప్పిదాలతో రోడ్డు పనుల్లో జాప్యం

ముదివర్తిపాళెంలో వృద్ధురాలికి పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

ఇందుకూరుపేట, కోవూరు, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ తప్పిదాలతోనే మైపాడు రోడ్డు పనుల్లో జాప్యం జరిగిందని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఇందుకూరుపేట మండలం ముదివర్తిపాళెంలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ముదివర్తిపాళెం దశాబ్దాల కల ముదివర్తిపాళెం- ముదివర్తి వద్ద పెన్నానదిపై కాజ్‌వే నిర్మాణం, మైపాడు రోడ్డు నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తామన్నారు. ముదివర్తిపాళెం మిక్స్‌డ్ కాలనీలో పింఛన్ లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ నగదు అందజేశారు. కార్యక్రమంలో పవన్‌కుమార్‌రెడ్డి, కల్యాణ్‌రెడ్డి, చెంచుకిశోర్, కోడూరు కమలాకర్‌రెడ్డి, నాగరాజు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. ఇంటింటికీ తెదేపా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నెల్లూరు గ్రామీణ మండలం కనుపర్తిపాడు గ్రామంలోని వీపీఆర్ కన్వెన్షన్ హాల్‌లో మంగళవారం జరిగిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. తమను గెలిపించిన తెదేపా కార్యకర్తలను ఎప్పటికీ మరువబోమన్నారు. తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, చెముకుల చైతన్య, నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరుగైన సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యం

మాట్లాడుతున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ఆత్మకూరు, మర్రిపాడు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాలనలో మెరుగైన సంస్కరణలు తీసుకొచ్చి నాణ్యమైన సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఆత్మకూరు ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సుపరిపాలనలో తొలి అడుగును విజయవంతంగా పూర్తి చేసుకొని రెండో ఏడాది చేపట్టాల్సిన భవిష్యత్తు కార్యాచరణపై సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. 30 రోజుల పాటు ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించి వారి ఆమోదం తీసుకొని, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అభిప్రాయ సేకరణ చేస్తామన్నారు. గ్రామ, మండల స్థాయి వరకు కార్యకర్తలు అందరూ భాగస్వామ్యం కావాలన్నారు. మల్లెంకొండలో అదృశ్యమైన వృద్ధుల ఘటనపై మంత్రి స్పందించారు. ఇద్దరు డీఎస్పీల ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలతో అటవీ ప్రాంతంతో గాలింపు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. పోలీసు, రెవెన్యూ, అటవీశాఖ డ్రోన్లతో గాలిస్తున్నామన్నారు.

అటవీ భూముల్లో గ్రావెల్ తవ్వకాలు

కలువాయి, న్యూస్‌టుడే: కలువాయిలోని రిజర్వ్ ఫారెస్ట్ నుంచి మంగళవారం అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న రెండు లారీలు, తవ్వుతున్న యంత్రాన్ని సీజ్ చేశామని మైనింగ్ ఆర్ఐ స్వాతి తెలిపారు. వాటిని వాహనాలను కలువాయి పోలీసులకు అప్పగించారు.

పంట నమోదు తప్పనిసరి

విడవలూరు, న్యూస్‌టుడే: రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని కోవూరు ఏడీఏ అనిత అన్నారు. విడవలూరు మండలం అలగానిపాడు, ముదివర్తిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వరి పంటకు ఆగస్టు 15, వేరు సెనగ పంటకు జులై 31 తేదీ లోగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు వీఆర్వోల వద్ద సీసీఆర్ కార్డులు పొందాలన్నారు. మండల వ్యవసాయాధికారిణి లక్ష్మీ, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

మురుగు ఇలా.. నడక ఎలా?

బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీలోని వెంకటేశ్వర స్వామి గుడి వీధిలో మురుగు నీరు ప్రవహిస్తోంది. ఈ వైపు వెళ్లాలంటే ప్రజలు, భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. నగర పంచాయతీ కమిషనర్ బాలకృష్ణ మాట్లాడుతూ ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, బుచ్చి

విష పురుగులతో భయాందోళన

వెంకటాచలం మండలం తిక్కవరప్పాడు పంచాయతీ మల్లుగుంట సంఘం గిరిజన కాలనీలో అంగన్‌వాడీ భవనం శిథిలావస్థకు చేరడంతో పాఠశాల మరొక చోటకు మార్చారు. పాత భవనాన్ని పట్టించుకోకపోవడంతో ప్రాంగణం మొత్తం ముళ్ల చెట్లతో నిండిపోయాయి. భవనం నివాసాల మధ్యలో ఉండటం, పక్కన కూడా చెట్లు అధికంగా ఉండటంతో రాత్రివేళల్లో విషపురుగుల సంచారం అధికంగా ఉంది. పంచాయతీ అధికారులు స్పందించి చెట్లు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వెంకటాచలం

నిత్యావసరాలకు పడిగాపులు

చౌకదుకాణాల ద్వారా నిత్యావసర సరకుల పంపిణీ మంగళవారం సక్రమంగా అందక లబ్ధిదారులు ఇబ్బందులు పడ్డారు. బయోమెట్రిక్ నమోదు చేసే సర్వర్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో ఉదయం పది గంటల వరకు పనిచేయలేదు. తరువాత పనిచేసినా, సాయంత్రం అయిదు గంటల తరువాత అంతరాయం ఏర్పడటంతో ఈ దుస్థితి ఏర్పడింది. తహసీల్దారు సోమ్లానాయక్ దృష్టికి తీసుకెళ్లగా ఉన్నతాధికారులకు తెలియచేసి ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు. – న్యూస్‌టుడే, సంగం

గదుల నిర్మాణం.. పునాదులకే పరిమితం

మర్రిపాడు మండలం పొంగూరు ఉన్నత పాఠశాలలో అదనపు గదుల నిర్మాణ పనులు నిధుల కొరతతో అసంపూర్తిగా ఉంది. పిల్లర్ల వరకు పనులు చేసి వదిలేశారు. ఫలితంగా గదుల చాలక విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల వరండాలో తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి గదుల నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం)

మురుగు నీరు పారేదెలా?

పొదలకూరు పట్టణ పరిధిలోని అగచాట్లపురం మసీదు ఎదురు వీధిలో సైడు కాలువలు శిథిలావస్థకు చేరాయి. పూడిక తొలగించపోవడంతో మురుగునీరు ప్రవహించే వీలులేక ఇళ్ల ముందు రోడ్లపై చేరి ఇబ్బందులు పడుతున్నామని, పలుమార్లు పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. మండల అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు

పద్నాలుగేళ్లుగా అద్దె భవనంలోనే..!

పొదలకూరు రూరల్, న్యూస్‌టుడే: పొదలకూరు పట్టణ పరిధిలోని విఘ్నేశ్వరకాలనీ మొదటి వీధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం దశాబ్ద కాలం నుంచి అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. ప్రస్తుత భవనం మొత్తం రేకులతో నిర్మించి ఉండటంతో పిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పద్నాలుగేళ్లుగా వివిధ భవనాల్లో అద్దెను చెల్లిస్తూనే నిర్వహిస్తున్నారు. పదిహేను మంది పిల్లలు కేంద్రానికి వస్తున్నారని, వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో తమ పిల్లలను కేంద్రానికి పంపేందుకు తల్లులు ఇష్టపడటం లేదు. వర్షాకాలంలో ఇక్కడి రావాలంటే తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయని గర్భిణులు, బాలింతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కారణంగా చాలా మంది పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో చేరుస్తున్నారు. గత వైకాపా పాలనలో పలుమార్లు ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వం స్పందించి నూతన భవనం నిర్మిస్తే ఉపయోగకరంగా ఉంటుందని విన్నవిస్తున్నారు.

విఘ్నేశ్వరకాలనీ రేకుల భవనంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రం

పది ప్రతిభావంతులకు సాయం

కోవూరు, సంగం, న్యూస్‌టుడే: కోవూరు మండలం పాటూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోతరగతి పరీక్షల్లో ప్రతిభ చూపిన ముగ్గురు విద్యార్థులకు దాత సుధాకర్ రెడ్డి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం మంగళవారం నగదు పురస్కారాలను ప్రదానం చేసారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు రూ.50వేలు, 20వేలు, పదివేలు చొప్పున అందజేశారు. ప్రతిభను ప్రోత్సహించేందుకు ప్రతి ఏటా నగదు పురస్కారాలను అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

● సంగం మండలం తరుణవాయిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పది ప్రతిభావంతులు పి.మధుచరణ్, బి.జ్యోతి, యు.మేఘశ్యామ్‌లకు ప్రోత్సాహక నగదు పారితోషికాలను అందించారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు చల్లా ప్రభాకర్ యాదవ్ తన తండ్రి పెంచలయ్య జ్ఞాపకార్థం వితరణ చేశారు.

నగదు పురస్కారాలు అందుకున్న వారితో దాత సుధాకర్‌రెడ్డి

చేపపిల్లల ఉత్పత్తి కేంద్రంలో ముళ్ల చెట్లు తొలగింపు

యంత్ర సాయంతో చెట్ల తొలగింపు

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిలలోని చేప పిల్లల ఉత్పత్తి కేంద్రంలో ఏపుగా పెరిగిపోయిన ముళ్ల చెట్లను మత్స్యశాఖ ఏడీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో తొలగించారు. మంగళవారం సోమశిల జలాశయం తనిఖీ చేసేందుకు వచ్చారు. ఉత్పత్తి కేంద్రంలో చేప పిల్లలను పెంచేందుకు కచ్చా పాండ్స్‌ను ఇక్కడ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పొక్లెయిన్‌తో పూర్తిగా శుభ్రం చేయిస్తున్నామన్నారు.

ప్రత్యేక బలగాలతో గాలింపు

అనంతసాగరం, న్యూస్‌టుడే: వారం రోజుల క్రితం మల్లెం కొండయ్య స్వామి అటవీ ప్రాంతంలో అదృశ్యమైన వృద్ధులు కోటపాటి రత్నయ్య నాయుడు, సుబ్బయ్య నాయుడు ఆచూకీ కోసం మంగళవారం ప్రత్యేక బలగాలు రంగంలోకి దిగాయి. ఉన్నతాధికారుల ఆదేశాలతో ఎస్సై సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో రెవెన్యూ, అటవీ శాఖ, 15 మంది ప్రత్యేక బలగాలు, స్థానికులతో కలిసి సుమారు 30 మందితో ప్రత్యేక బృందం చిలకలమర్రి అటవీ ప్రాంతం మార్గంలోకి ప్రవేశించి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు వృద్ధుల ఆచూకీని అధికారులు గుర్తించలేదు.

కట్టుకున్నోడే కడతేర్చాడు

బాలాయపల్లి, న్యూస్‌టుడే: భార్యపై అనుమానంతో ఆమెను భర్త హత్య చేశాడు. పోలీసుల కథనం మేరకు.. రాపూరు మండలం గోనుపల్లికి చెందిన సిద్ధమ్మ(40).. మండలంలోని అంబలపూడికి చెందిన వెంకటేశ్వర్లు దంపతులు. ఇదే గ్రామానికి చెందిన రైతు సురేష్‌కు చెందిన మామిడి తోటలో పనిచేస్తూ అక్కడే నివాసముంటున్నారు. ఈ నేపథ్యంలో భార్యపై అనుమానాలు పెంచుకున్న భర్త ఆమెను తరచూ వేధిస్తున్నాడు. ఈ క్రమంలో తోటలో సోమవారం రాత్రి గొడవ జరిగింది. ఆగ్రహానికి గురైన వెంకటేశ్వర్లు కర్రతో భార్య తలపై కొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. తోట యజమాని ద్వారా సమాచారం అందుకున్న గోనుపల్లిలో ఉంటున్న ఆమె కుమారుడు అంకయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీఎస్పీ గీతాకుమారి, సీఐ వెంకటరమణ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని వెంకటగిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

టోల్‌ప్లాజా గదిని ఢీకొన్న చికెన్ వ్యర్థాల వాహనం

మర్రిపాడు, న్యూస్‌టుడే: డి.సి.పల్లి టోల్ ప్లాజా గదిని మంగళవారం కర్ణాటక నుంచి సంగం వైపు చికెన్ వ్యర్థాలతో వెళుతున్న మినీ లారీ ఢీకొంది. ప్రమాదంలో గది దెబ్బతినగా, సిబ్బందికి ప్రమాదం తప్పింది. గది మరమ్మతులకు నగదు ఇవ్వాలని కోరగా అందుకు లారీ యజమాని నిరాకరించాడు. ప్రమాదానికి కారణమైన మినీ లారీని టోల్‌ప్లాజా సిబ్బంది అక్కడే ఆపేశారు. చికెన్ వ్యర్థాల దుర్వాసనతో అటుగా రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

చికిత్స పొందుతూ మృతి

బుచ్చిరెడ్డిపాళెం, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన జొన్నవాడ సమీపంలో జరిగింది. స్థానికులు, పోలీసుల కథనం మేరకు.. మండలంలోని జొన్నవాడ సమీపంలో గత నెల 30న మద్యం మత్తులో అపస్మారక స్థితిలో ఉండటంతో స్థానికులు గుర్తించి 108 సహాయంతో నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు ఎస్సై సంతోష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

విడవలూరు, న్యూస్‌టుడే: 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించి, 30 శాతం ఐఆర్ ప్రకటించి, పెండింగ్ డీఏలు విడుదల చేసి ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని బీటీఏ(బహుజన టీచర్స్ అసోసియేషన్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విడవలూరు మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. వావిళ్ల, రామతీర్థం సముదాయాల్లోని పాఠశాలలో సభ్యత్వ సమోదు కార్యక్రమం జరిగింది. బీటీఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కిశోర్, శంకరయ్య, జిల్లా గౌరవాధ్యక్షుడు చిన్నయ్య, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువల అభివృద్ధి

మనుబోలు, న్యూస్‌టుడే: ఉపాధి హామీ నిధులతో పంట కాలువలను అభివృద్ధి చేస్తున్నామని ఏపీవో రాజమ్మ తెలిపారు. మంగళవారం మండలంలోని కాగితాలపూరు గ్రామంలో జరుగుతున్న పనులను ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ గ్రామంలో సుమారు రూ.1.80 లక్షలతో పంట కాలువలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

పారిశుద్ధ్యం మెరుగుకు కృషి చేయాలి

మనుబోలు, న్యూస్‌టుడే : పారిశుద్ధ్యం మెరుగుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని డీఎల్‌పీవో రమణయ్య కోరారు. మంగళవారం మనుబోలులో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను ఆయన పరిశీలించి, ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్త బుట్టలను పంపిణీ చేశారు. దుకాణాదారులు రోడ్లపై చెత్తను వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గరుడయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఫలితాలు భేష్.. పాఠాలు చెప్పేవారేరీ

సత్వరం నియమించాలంటున్న విద్యార్థినులు

న్యూస్‌టుడే, కలువాయి, పొదలకూరు

ప్రభుత్వ హైస్కూల్ ప్లస్‌ల్లో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పాఠాలు బోధించే అధ్యాపకుల కొరత ఏర్పడింది. కోవూరు, సర్వేపల్లి, ఆత్మకూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో పలు చోట్ల ఇదే పరిస్థితి నెలకొంది.

● కలువాయిలోని బీవీఎన్నార్ హైస్కూల్ ప్లస్‌లో ఈ ఏడాది ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో వంద శాతం పాసయ్యారు. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో 95 శాతం ఉత్తీర్ణత సాధించి బాలికల విభాగంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రథమ సంవత్సరంలో ఒక విద్యార్థికి 470కు గాను 463 మార్కులు సాధించింది. అధ్యాపకులు బాగా చదువు చెబుతున్నారనే ఉద్దేశంతో ఈ ఏడాది కళాశాలలో చేరే వారి సంఖ్య పెరిగింది. చదువు మాన్పిద్దామనుకునే పేద కుటుంబాల్లోని పలువురు కేవలం బాలికలకు కళాశాల అందుబాటులో ఉండటంతో చేర్పిస్తున్నారు. దీంతో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారు. 2023లో ఏడు మంది పీజీటీ అధ్యాపకులను ప్రభుత్వం నియమించింది.

బీవీఎన్నార్ హైస్కూల్ ప్లస్‌లో చదువుతున్న విద్యార్థినులు

చేరిన వారిలో ఆందోళన...

హైస్కూల్ ప్లస్‌లో అధ్యాపకుల కొరత ఉండటంతో విద్యార్థినుల్లో ఆందోళన మొదలైంది. ఇక్కడ పనిచేస్తున్న అధ్యాపకులు ఇటీవల జరిగిన బదిలీల్లో పలువురు వెళ్లిపోయారు. ముఖ్యంగా ఫిజిక్స్, ఇంగ్లీష్, బోటనీ సబ్జెక్టు బోధించే అధ్యాపకులు లేరు. ప్రస్తుతం ఇంటర్మీడియట్‌లో మొత్తం 130 మంది చదువుతున్నారు. కనీసం సర్దుబాటులో భాగంగా వెళ్లిన వారినే నియమించడం లేదా అతిథి అధ్యాపకులను ఏర్పాటు చేసి బోధనకు ఇబ్బంది లేకుండా చూడాలని విద్యార్థినుల తల్లిదండ్రులు ఉన్నతాధికారులను కోరుతున్నారు. దీనిపై వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.

విద్యుత్తు నియంత్రిక ధ్వంసం

సైదాపురం: అనంతమడుగు పొలాల్లోని విద్యుత్తు నియంత్రికను గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి ధ్వంసం చేసినట్లు గ్రామంలోని పలువురు రైతులు తెలిపారు. నియంత్రికలోని రాగి తీగలను అపహరించుకెళ్లారని, డిస్కం అధికారులకు చెప్పినట్లు పేర్కొన్నారు.

తెగచెర్లలో బంగారం చోరీ

రాపూరు, న్యూస్‌టుడే: మండలంలోని తెగచెర్లలో సోమవారం రాత్రి చోరీ జరిగింది. సుగుణమ్మ ఇంటి ఆవరణలో నిద్రిస్తుండగా రూ.2 లక్షల నగదుతో పాటు రెండు ఉంగరాలు, రెండు కమ్మలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకెళ్లారు. చోరీకి గురైన మొత్తం సరాసరిన రూ.3 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. బాధితురాలు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పేర్కొన్నారు.

విశ్రాంత డ్రైవర్ ఆత్మహత్య

రాపూరు: అనారోగ్యంతో బాధపడుతున్న ఆర్టీసీ విశ్రాంత డ్రైవర్ ఆత్మహత్యకు పాల్పడ్డారు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు... మండలంలోని మద్దూరుపల్లికి చెందిన విశ్రాంత ఆర్టీసీ డ్రైవర్ అంకయ్య రాపూరులోని లక్ష్మీపురంలో నివాసముంటున్నారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మద్యంలో పురుగుల మందు కలిపి తాగారు. సీహెచ్‌సీలో చికిత్స పొందుతూ మృతిచెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

In The Court of the III Addl. Junior Civil Judge, Nellore.
O.S.No. 821 / 2019
M/s. Corporation Bank, Muthukuru Branch, rep.by its Branch Manager ... Plaintiff
Vs
1. Engilala Sujatha and another ...Defendants
Notice to 1st Defendant
Engilala Sujatha, W/o Venkata Rathnam, Presently residing at Dammayapalem Village and Post, Muthukuru Mandalam, SPSR Nellore District.
పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తే. 31-07-2025దికి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
Cell: 94403 90245

(c) eenadu

నెల్లూరు

• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

వైద్యుల వేషధారణలో విద్యార్థులు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం పాఠశాలలో వెత్తేఖాన్‌పేటలోని నారాయణ పాఠశాలలో వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి చిన్నపిల్లల వైద్యురాలు మాలిని మాట్లాడుతూ విద్యార్థులు జంక్ ఫుడ్స్ తినడం వల్ల చిన్నతనంలోనే వ్యాధుల బారిన పడుతున్నారు.. వాటి జోలికి పోరాదని సూచించారు. విద్యార్థులకు ఉచిత వైద్యసేవలు అందించారు. చిన్నారులు వైద్యుల వేషధారణలో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో డాక్టర్లు విజయమేవన, విజయభావన ప్రిన్సిపల్ లావణ్య, వైస్ ప్రిన్సిపల్ ధరణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సేవలతో గుర్తింపు

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ

నెల్లూరు(కలెక్టరేట్): సేవ, ఉద్యమ స్ఫూర్తి కలగలిసిన నేత చొప్పా రవీంద్రబాబు అని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన కలిగిరి తహసీల్దార్ చొప్పా రవీంద్రబాబు సత్కార కార్యక్రమాన్ని మంగళవారం నగరంలోని పురమందిరంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ యువత ఇలాంటి అధికారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం రవీంద్రబాబు, కామేశ్వరి దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో ఏపీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శులు పెంచలరెడ్డి, దారియల్, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శులు సుధాకర్‌రెడ్డి, రాంప్రసాద్, ఏపీ స్టేట్ జిల్లా అధ్యక్షుడు పెంచలరావు పాల్గొన్నారు.

పాలసేకరణ ధర పెంపు

నెల్లూరు(మార్కెట్ సెంటర్): జిల్లాలో పాడి రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని పాల సేకరణ ధర పెంచినట్లు విజయ డెయిరీ ఛైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రకటనలో తెలిపారు. పది శాతం వెన్న ఉన్న పాలకు లీటర్‌కు ఒకటిన్నర రూపాయి ధర పెరుగుతుందని చెప్పారు.

ఆక్రమణ.. ఆపై అక్రమ నిర్మాణం

రహదారులపైనే గదుల ఏర్పాటు

● బీవీ నగర్‌లో రోడ్డు ఆక్రమించి రెండు గదులు నిర్మించారు. వీటి కారణంగా రాకపోకల సమస్య తలెత్తింది. ఆక్రమణపై 'ఈనాడు'లో కథనం రావడంతో నగరపాలక అధికారులు వాటిని తొలగించారు.

● బీవీ నగర్‌లోనే కాదు.. ఇలాంటివి పదికి పైగా డివిజన్లలో ఉన్నాయి. అధికారులు పట్టించుకోకపోవడంతో వీటి నిర్మాణాల సంఖ్య ఏటా పెరిగిపోతోంది.

– న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

కోటమిట్ట మెక్లిన్స్‌రోడ్డు బీజీఎస్ కల్యాణ మండపం వెనుక వీధిలో నిర్మించిన గది

నెల్లూరు నగరం విస్తరించింది. గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. నగర వ్యాప్తంగా భవన నిర్మాణాలు ఊపందుకున్నాయి. నగరపాలకసంస్థ పట్టణ ప్రణాళిక విభాగం నుంచి తీసుకున్న అనుమతుల ప్రకారం.. నిర్మించే భవనాలకు పొంతనే ఉండటం లేదు. దీంతో పాటు భవన నిర్మాణ సమయంలో వీధులను ఆక్రమించి ప్రత్యేకంగా గదులను నిర్మిస్తున్నారు. అందులో సిమెంటు, ఇతర భవన నిర్మాణ సామగ్రిని భద్ర పరుస్తున్నారు. ఆ తరువాత అద్దెలకు ఇస్తున్నారు.

అద్దెలకిచ్చి..

భవన నిర్మాణం సమయంలో రోడ్డుపై నిర్మించిన గదులను పనులు పూర్తయిన తర్వాత తొలగించాల్సి ఉంది. కానీ భవన యజమానులు వాటిని వాచ్‌మెన్ల నివాసం ఉండేందుకు ఉపయోగిస్తున్నారు. మరికొందరు వాటిని అద్దెలకు ఇస్తున్నారు. ప్రాంతాన్ని బట్టి రూ.3వేల నుంచి రూ.5వేల వరకు ప్రతినెలా అద్దె వసూలు చేస్తున్నారు. నగరంలోని కోటమిట్ట మెక్లిన్స్‌రోడ్డు, వేదాయపాళెం, బీవీనగర్, మనుమసిద్ధినగర్, మాగుంట లేఅవుట్, గాయత్రీ నగర్, దర్గామిట్ట పోలీస్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఏ వీధిలో చూసినా రోడ్లపై నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన గదులే దర్శనమిస్తాయి. నగరంలో చేపడుతున్న భవన నిర్మాణాలను ప్రతి రోజూ పరిశీలించాలని కమిషనర్ వైవో నందన్ ఆదేశాలు ఇస్తున్నా.. క్షేత్రస్థాయిలో సచివాలయ ప్లానింగ్ సెక్రటరీలు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.

కోటమిట్ట మీరామొహిద్దీన్ దర్గా రోడ్డులో..

అడ్డంగా ఇసుక, కంకర

భవన నిర్మాణం కోసం తీసుకొచ్చిన ఇసుక, కంకరను రోడ్లపైనే భారీగా నిల్వ చేస్తున్నారు. దీంతో వాహనచోదకులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. స్లాబు వేసే సమయంలో ఏకంగా రోడ్డును మూసేస్తున్నారు. ప్రజలు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొంటున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

● రోడ్లను ఆక్రమించి నిర్మించిన గదులను తొలగిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందన్ తెలిపారు.

రొట్టెల పండగ కమిటీ ప్రమాణస్వీకారం

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: బారాషహీద్ దర్గా రొట్టెల పండగకు వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. మంగళవారం దర్గా ఆవరణలో రొట్టెల పండగ కమిటీ 80 మందితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ బారాషహీద్ దర్గా కమిటీ సభ్యులంతా రొట్టెల పండగను విజయవంతం చేసి, మంచి పేరు తీసుకురావాలన్నారు. రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ అందరూ అంకితభావంతో పని చేయాలన్నారు. గతంలో కంటే మిన్నగా ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ తెలిపారు. అనంతరం రొట్టెల పండగ గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్, వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ఖుదావన్, పలువురు నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పోలీసు అధికారుల ఉద్యోగ విరమణ

ఉద్యోగ విరమణ పొందిన వారితో ఎస్పీ, అదనపు ఎస్పీ

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: పోలీసు శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన అధికారులు, సిబ్బంది మంగళవారం ఉద్యోగ విరమణ చేశారు. వారికి ఎస్పీ జి.కృష్ణకాంత్ ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన వారికి విరమణ తప్పదన్నారు. శేష జీవితం హాయిగా గడపాలని కోరారు. ఉద్యోగ విరమణ పొందిన వారిలో ఏఎస్సైలు ఎంవీ సత్యనారాయణ రావు, ఎస్కే మస్తాన్, అబ్రహం, ఏఆర్ ఎస్సై జీవీ రమణయ్య, డబ్బా ఏఎస్సై రాధాకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ పి.హరిప్రసాద్, సీఎస్ వి.శ్రీనివాస రావు, క్లాస్-4 పి.అంకయ్య, హోంగార్డు వి.మోహన్, ఎస్డీ ఇంద్రాజ్ బాషా ఉన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య, ఏఆర్ డీఎస్పీ చంద్రమోహన్, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రసాద రావు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య సేవలు

క్లినిక్‌లో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరులోని వాస్కులర్ సర్జన్ క్లినిక్ మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ సుదర్శన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం క్లినిక్‌లో ఉచిత పరీక్షలు నిర్వహించిన ఆయన మాట్లాడుతూ శనివారం వరకు ఉచిత ఓపీ సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఉదయం పది నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ఓపీ సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

గుర్రపు డెక్క తొలగింపు వేగవంతం

నెల్లూరు స్వర్ణాల చెరువులో పెద్దఎత్తున పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగిస్తున్నారు. మంత్రి నారాయణ ప్రత్యేక రుద్ర ఆక్వా ఆల్ట్రా క్లీనింగ్ యంత్రాన్ని నెల్లూరుకు రప్పించారు. చెరువులో రెండు రోజులుగా యంత్రం సహాయంతో విస్తృతంగా గుర్రపు డెక్కను తొలగిస్తున్నారు. గతంలో కార్మికులు చెరువులో దిగి తీస్తుండగా.. పలు సమస్యలు ఎదుర్కొన్నారు. దాంతో యంత్రం సాయంతో తొలగిస్తున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

ఎవరికీ పట్టని వీధి పేరు బోర్డులు

నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో పలు వీధులకు పేర్లు తెలిపే బోర్డులు ఏర్పాటు చేశారు. గతంలో తెదేపా హయాంలో జన్మభూమి పథకం కింద ప్రజా భాగస్వామ్యంతో రోడ్లు నిర్మించి పలు వీధులకు దాతల పేర్లు పెట్టారు. ఇందుకు ప్రత్యేకంగా సిమెంటుతో బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే వాటి పర్యవేక్షణ విస్మరించారు. పలుచోట్ల రంగులు వెలిశాయి. ఇంకొన్నిచోట్ల కింద పడిపోయాయి. అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

ఒకేచోట రెండు కుండీలా!

అధికారుల తీరు కారణంగా నగరపాలిక నిధులు వృథా అవుతున్నాయి. నెల్లూరు నగరంలో చెత్తకుండీలు లేక కొన్ని ప్రాంతాల్లో రోడ్డుపైనే చెత్తాచెదారాలు వేస్తున్నారు. దాంతో రహదారులు చెత్తమయవుతున్నాయి. వేదాయపాలెంలో చెత్త కుండీ ఉన్నా.. అదనంగా మరొకటి ఏర్పాటు చేశారు. దీనివల్ల ఒకటి వృథాగా ఉంది. అధికారులు చర్యలు తీసుకుని కుండీని మరో ప్రాంతంలో ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(వేదాయపాలెం)

డెంగీపై అవగాహన ర్యాలీ

ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో సుజాత

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: డెంగీ మాసోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం నుంచి గుప్తా పార్కు వరకు సాగిన ర్యాలీని డీఎంహెచ్‌వో సుజాత ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ డెంగీపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమలు వ్యాప్తి చెందకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మలేరియా అధికారి హుసేనమ్మ, సహాయ అధికారి నాగార్జునరావు, డాక్టర్ ఖాదర్‌వలీ తదితరులు పాల్గొన్నారు.

పీసీసీ దృష్టికి కార్యకర్తల సమస్యలు

నెల్లూరు(జడ్పీ), న్యూస్‌టుడే: విభేదాలకు తావులేకుండా అందరం కష్టపడి పనిచేద్దామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉడతా వెంకట్రావ్ యాదవ్ అన్నారు. మంగళవారం ఇస్కాన్‌సిటీలో నెల్లూరు గ్రామీణ నియోజకవర్గ నాయకులు, సన్నిహితులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్థానికంగా సమస్యలు పరిష్కారం కాకుంటే పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిల దృష్టికి తీసుకెళతామన్నారు. కార్యక్రమంలో నాయకులు షేక్ అల్లాఉద్దీన్, కొండా సంజయ్, సుధీర్, రెహమాన్, వై.మల్లికార్జునరెడ్డి, హాజీ మహ్మద్, హనీఫ్, నరేశ్, సయ్యద్ అష్రఫ్, సుజాత, ఖలీల్, సమీర్, రహమతుల్లా, భద్రి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వెంట్రావుయాదవ్

జీతాలు పెంచాలని కార్మికుల ఆందోళన

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థలో మంచినీటి సరఫరా, వీధిలైట్లు, డ్రైనేజీ తదితర సౌకర్యాల కల్పనలో కీలకపాత్ర పోషిస్తున్న ఇంజినీరింగ్ విభాగం కార్మికులు అత్యంత తక్కువ జీతాలు తీసుకుంటూ ఇబ్బందులు పడుతున్నారని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర గౌరవాధ్యక్షుడు కత్తి శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం నగరపాలకసంస్థ కార్యాలయం ఎదుట ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నియమించిన వేతన సవరణ కమిషన్ కనీస వేతనం రూ.26వేలు తక్కువ లేకుండా ఉండాలని నిర్ణయిస్తే కార్మికుల జీతం కేవలం రూ.13వేలే ఉండటం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించి జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్ విభాగం అధ్యక్ష, కార్యదర్శులు మునిమోహన్‌బాబు, ఎం.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ఇంజినీరింగ్ విభాగం కార్మికులు

అనుమతి మేరకే నిర్మాణాలు

www.JANAKULA.IN

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థ పరిధిలో చేపడుతున్న నూతన భవన నిర్మాణాలు పట్టణ ప్రణాళిక విభాగం అనుమతి మేరకే జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. మంగళవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకున్న ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు 17వ డివిజన్ చిల్డ్రన్స్‌పార్కు రోడ్డు పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న భవన నిర్మాణాలను పరిశీలించి అనుమతి పత్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ ప్రాంతంలో అనుమతుల నమూనాలను తప్పనిసరిగా ప్రదర్శించాలని యజమానులకు సూచించారు. అనంతరం 23వ డివిజన్ కల్లూరుపల్లి రోడ్డు బాబూజగ్జీవన్‌రావు కాలనీలో రెవెన్యూ విభాగానికి సంబంధించి ఫిర్యాదును పరిశీలించారు. భవనానికి సంబంధించి కొలతలను వేయించి, అసెస్‌మెంట్ డిమాండ్లను తనిఖీచేసి సరిపోల్చారు. కార్యక్రమంలో ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భవనాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ నందన్

పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: రొట్టెల పండగ ఏర్పాట్లలో పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఒ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో రొట్టెల పండగ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల ఆరో తేదీ నుంచి అయిదు రోజుల పాటు నిర్వహించే పండగకు గతంలోకంటే ఎక్కువగా భక్తులు వస్తారని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. స్వర్ణాల చెరువులో సరిపడా నీటిని ఉంచాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో మొబైల్ మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. వైద్య బృందాలు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. సమావేశంలో జేసీ కార్తీక్, ఏఎస్పీ సౌజన్య, నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్, ఆర్డీవో అనూష, విద్యుత్తు, ఇరిగేషన్ ఎస్ఈలు విజయన్, దేశ్‌నాయక్, డీఎంహెచ్‌వో సుజాత తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్స్ పోయినవి

కాకొల్లు కోటేశ్వరరావు S/o. కాకొల్లు వెంకట సుబ్బయ్య, D.No. 4-2-219, లక్ష్మీనరసింహ స్వామి నగర్, N.D.R. లేఅవుట్, ఉస్మాన్ సాహెబ్‌పేట, నెల్లూరు-2. నేను 19-6-25 తేదిన నెల్లూరు బాలాజినగర్‌లో జెరాక్స్ తీసుకుని ఇంటికి ఆటోలో వెళ్ళుచుండగా ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట గ్రామంలోని ప్లాటుకు సంబంధించిన డాక్యుమెంట్ నెం. 228/1990 పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాకు తెలియజేయగలరు.

Ph: 98498 25183

In The Court of The Senior Civil Judge: Atmakur
O.S.No. 72 / 2019

1. Madala Subba Rao and another - Plaintiffs

Vs

1. Madala Bujjaiah and others - Defendants

Notice

To
D10. Madala Bhavani
D/o. Ramanaiah, D.No. 3-218, Near Transform, Nagendra Nagar, Settigunta Road, Nellore City.
D11. Madala Srinivasulu
S/o. Ramanaiah, D.No. 3-218, Near Transform, Nagendra Nagar, Settigunta Road, Nellore City.

పై నెంబరు కేసులో వాదులు మీమీద పై వారి కోర్టులో దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తేది: 8-7-2025న వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

T.Suresh, L.L.B., Advocate, Atmakur

మేమున్నాం.. మీకు తోడుగా!
(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య : నారాయణ ఇంజినీరింగ్ కళాశాల దగ్గర డొంకరోడ్డులో విద్యుద్దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. – సత్యనారాయణరెడ్డి

సమాధానం: విద్యుద్దీపాలను ఏర్పాటు చేస్తాం. – వైవో నందన్, కమిషనర్

? పొదలకూరురోడ్డు కావేరినగర్‌లో కాలువలు పూడికతో నిండిపోయాయి. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. వ్యాధులు ప్రబలుతున్నాయి. – రమ్యశ్రీ

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ చైతన్య, ఆరోగ్యాధికారి

– న్యూస్‌టుడే, నెల్లూరు(నగరపాలకసంస్థ)

బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే జరిమానా

యంత్రంతో పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తున్న ఆరోగ్యాధికారి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసే వారిని గుర్తించి జరిమానా విధించాలని నగరపాలకసంస్థ ఆరోగ్యాధికారి డాక్టర్ చైతన్య సూచించారు. మంగళవారం నగరంలోని ఆకుతోట, మన్సూర్‌నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణను క్రమం తప్పకుండా చేపట్టాలన్నారు. కాలువల్లో పూడికతీత పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పింఛనుదారుల సమావేశం రేపు

నెల్లూరు(విద్య): ప్రభుత్వ పింఛనుదారుల సమావేశం గురువారం ఉదయం పది గంటలకు బీవీనగర్‌లోని రాష్ట్ర ప్రభుత్వ పింఛనర్ల అసోసియేషన్ భవన్‌లో జరుగుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ఎం.గౌస్ ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బీఎస్ఎన్ఎల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): బీఎస్ఎన్ఎల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా టెలికాం అడ్వైజరీ కమిటీ ఛైర్మన్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కోరారు. నగరంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో టెలికం అడ్వైజరీ కమిటీ(టీఏసీ) రెండో సమావేశం మంగళవారం జరిగింది. ఎంపీ మాట్లాడుతూ.. సంస్థ బలోపేతానికి అందరూ కలిసి పనిచేయాలన్నారు. సంస్థ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ అమరేంద్రరెడ్డి, డీజీఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాలికను ఆదుకుంటాం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట): ఇందుకూరుపేట మండలంలోని కుడితిపాలెం గ్రామం కాకర్లదిబ్బలో చిత్రహింసలకు గురైన బాలికను వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఆదుకుంటామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దంపతులు అన్నారు. నగరంలోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారిని వారు మంగళవారం పరామర్శించారు.

రోడ్డుపై వ్యర్థాల తొలగింపు

నెల్లూరు(మార్కెట్ సెంటర్): నెల్లూరు నగరం వెంకటరెడ్డినగర్ వద్ద రోడ్డుపై నిల్వ ఉంచిన భవన వ్యర్థాలను తొలగించారు. రోడ్డుపై వ్యర్థాలు.. ట్రాఫిక్‌కు కష్టాలు శీర్షికన సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి స్పందించిన అధికారులు వ్యర్థాలను తొలగించడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సంక్షిప్త సమాచారం

దొంగ అరెస్టు

నెల్లూరు (నేర విభాగం): ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు ఆభరణాలు దొంగిలించిన దొంగను వేదాయపాలెం పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి ఆరు గ్రాముల బంగారు, 150 గ్రాముల వెండి ఆభరణాలు, టీవీ స్వాధీనం చేసుకున్నారు. నెల్లూరుగ్రామీణ మండలం కొండాయపాలేనికి చెందిన గోపిశెట్టి సునీల్ చెడు వ్యసనాలకు బానిసై దొంగగా మారాడు. గతనెల 30న ఉమ్మారెడ్డి గుంట వద్ద ఎన్జీవో కాలనీలో ఓ ఇంటిపై పోర్షన్‌లో గల రేకుల ఇంటి తాళం తొలగించి దొంగతనానికి పాల్పడ్డాడు. నిందితుడిని పట్టుకున్న వేదాయపాలెం పోలీసులను నగర డీఎస్పీ అభినందించారు.

గోడ నిర్మించారని ఫిర్యాదు

నెల్లూరు(నేర విభాగం): తన స్థలం ముందు గోడ నిర్మించారని బాధితురాలు నెల్లూరు గ్రామీణం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసుల కథనం మేరకు. . నెల్లూరుగ్రామీణంలోని దొడ్ల డెయిరీ వద్ద శ్రీవాణికి ఎకరా పొలం ఉంది. పొలం బాట దగ్గర గేటు ఏర్పాటు చేసుకున్నారు. గేటు ఎదురుగా ప్రసాద్ రెడ్డి అనే వ్యక్తి గోడ కట్టారని అందుకు ఆమె అభ్యంతరం తెలుపుతూ ఫిర్యాదు చేశారు. గ్రామీణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు మేనేజర్‌గా రాజ్‌కుమార్

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: రైతు సాధికార సంస్థ అయిన ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్‌గా రాజ్‌కుమార్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా వ్యవసాయ శాఖ వనరుల కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న రాజ్‌కుమార్‌ను ప్రాజెక్టు మేనేజర్‌గా నియమించగా.. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న మాలకొండయ్య కాకినాడ వ్యవసాయ వనరుల కేంద్రానికి బదిలీ అయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయాన్ని చిత్తశుద్ధితో ముందుకు తీసుకెళతామని తెలిపారు.

వృద్ధుల కళ్లల్లో ఆనందం

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: పింఛన్‌దారుల కళ్లలో ఆనందం చూస్తే సంతోషంగా ఉందని మంత్రి నారాయణ అన్నారు. నగరంలోని 42వ డివిజన్ మన్సూర్‌నగర్‌లో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి మంత్రి పాల్గొన్నారు. ● 17వ డివిజన్‌లోని చిల్డ్రన్స్ పార్కును మంత్రి నారాయణ పరిశీలించారు. పార్కు అభివృద్ధికి చేపట్టాల్సిన పనులపై కమిషనర్ నందన్‌కు పలు సూచనలు చేశారు. స్కేటింగ్ శిక్షణ పొందుతున్న చిన్నారులతో మంత్రి ముచ్చటించారు.

దుర్గగుడి క్లాక్‌రూంలో బ్యాగ్ మాయం

ఈనాడు, అమరావతి: నెల్లూరు నగరానికి చెందిన వంశీకృష్ణ సోమవారం దుర్గమ్మ గుడిలో అమ్మవారి దర్శనానికి వచ్చాడు. మధ్యాహ్నం 12 గంటలకు దర్శనానికి వెళ్తూ.. తన చేతిలో ఉన్న బ్యాగులో రూ.36 వేల విలువైన చరవాణి, తన తండ్రి ఇన్సూరెన్స్ పేపర్లు, పవర్ బ్యాంక్, రూ.5 వేలు సహా ఇతర వస్తువులన్నీ కలిపి పెట్టి.. దుర్గగుడి క్లాక్‌రూంలో టోకెన్ తీసుకుని ఉంచాడు. దర్శనం ముగిశాక.. 2.30 గంటలకు వచ్చి టోకెన్ చూపించగా బ్యాగ్ లేదని నిర్వాహకులు తెలిపారు. ప్రశ్నిస్తే.. ఎవరో వచ్చి మీ నంబరు ఉన్న టోకెన్ ఇచ్చి.. బ్యాగు తీసుకెళ్లిపోయారని చెప్పారు. దీంతో ఆయన విజయవాడ వన్‌టౌన్‌లో ఫిర్యాదు చేశారు.

మూణ్నాళ్ల ముచ్చటే..

న్యూస్‌టుడే, నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట)

నగరంలో చేస్తున్న పలు అభివృద్ధి పనులు నాసిరకంగా ఉండి మూణ్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి.. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడంలో భాగంగా.. హరనాథపురం సమీపంలో సర్వేపల్లి కాలువపై బ్రిడ్జి నుంచి ముత్తుకూరు రోడ్డు జాతీయ రహదారి అండర్ బ్రిడ్జి వరకు రోడ్డు మధ్యలో కొన్నేళ్ల క్రితం డివైడర్‌ను నిర్మించారు. పలు రకాల మొక్కలను వాటి మధ్య నాటారు. ఆహ్లాదకర వాతావరణం కోసం గోడలకు రంగులు వేశారు. ఇందుకు కార్పొరేషన్ నిధులు వెచ్చించారు. నిర్వహణ పనులను నగరపాలక సంస్థ చేయాల్సిఉంది. నగరంలో చేస్తున్న పలు అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపిస్తోందనే విమర్శలు వస్తున్నాయి. డివైడర్ గోడల సిమెంట్ పెచ్చులు ఊడిపోతూ.. కంకర తేలుతోంది. నాసిరకంగా నిర్మించడంతో పాటు వాహనాలు ఢీకొని గోడలు పడిపోయే స్థితిలో ఉన్నాయి. ఇప్పటికైనా మరమ్మతు పనులు చేపట్టి డివైడర్ దెబ్బతినకుండా చూడాలని స్థానిక ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

సిమెంట్ పెచ్చులూడిన డివైడర్

తెరపై ఈనాడు

స్క్రీన్. 1 కుబేర, తెలుగు, నాలుగు షోస్, స్క్రీన్ ..2. కన్నప్ప, తెలుగు, నాలుగు షోస్, స్క్రీన్..3.ఎఫ్1 తెలుగు రెండు, షోస్, కన్నప్ప తెలుగు రెండు షోస్ స్పైస్.సినిమాస్: స్క్రీన్ 1. డీ..సితారే జమీన్ పర్, హిందీ ఒక షో, మా హిందీ మూడు షోస్, స్క్రీన్..2 మార్గన్, తెలుగు రెండుషోస్, సితారే జమీన్ పర్, హిందీ రెండు షోస్, స్క్రీన్..3. ఎఫ్1 తెలుగు రెండుషోస్, ఎఫ్1, ఇంగ్లీషు 2 షోస్, స్క్రీన్.. 4. కుబేర తెలుగు, నాలుగు షోస్, స్క్రీన్..5. కన్నప్ప, తెలుగు నాలుగు షోస్, రెయిన్ సినిమా, స్క్రీన్ 1.. కుబేర తెలుగు, (తెలుగు), స్క్రీన్. 2.కన్నప్ప (తెలుగు), స్క్రీన్..3.. ఎఫ్1 తెలుగు, ఎఫ్1, ఇంగ్లీషు, స్క్రీన్..4.. మార్గన్ తెలుగు, మా, హిందీ, సిరిమల్టీప్లెక్స్ : స్క్రీన్ 1 కన్నప్ప, స్క్రీన్ 2 కుబేర, స్క్రీన్ 3 మార్గన్, స్క్రీన్ 4 భైరవం

ఉత్తరక్రియలు

నెల్లూరు నగర తెలుగుదేశం పార్టీ క్రియాశీలక నిస్వార్థ కార్యకర్తగా తుది శ్వాస వరకు కొనసాగిన మా కుమారుడు శ్రీ శాఖమూరి సుబ్బరాయుడు గారు తేది: 15-06-2025 ఆదివారం నాడు స్వర్గస్తులైనారు. వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రీ శాఖమూరి సుబ్బరాయుడు గారు
మరణం : 15-06-2025

పెద్దకర్మ : తేది : 03-07-2025 గురువారం నాడు ఉదయం 10 గం॥లకు, నెల్లూరు, నిప్పో ఫ్యాక్టరీ ప్రక్కవీధిలోని న్యూ మిలిటరీ కాలనీ 6వ వీధిలోని మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

ఇట్లు : తల్లిదండ్రులు శాఖమూరి యానాదినాయుడు - పెంచలమ్మ

(c) eenadu

ఉద్యోగమేళాను సద్వినియోగం చేసుకోండి

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్ఎస్‌పీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 4న నిర్వహిస్తున్న ఉద్యోగమేళాను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్ కోరారు. మంగళవారం అందుకు సంబంధించిన గోడపత్రాలు విడుదల చేశారు. 15 ప్రముఖ కంపెనీల ప్రతినిధులు హాజరై అర్హులైన యువతీయువకులను ఉద్యోగాలకు ఎంపిక చేస్తారని కళాశాల ప్రిన్సిపల్ ఎం. ప్రగతి పేర్కొన్నారు. విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డు, రెండు ఫొటోలతో రావాలన్నారు.

ఉత్సాహంగా చదరంగం పోటీలు

‘ఈనాడు-ఈటీవీ ఛాంపియన్’ ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగులకు చదరంగం పోటీలు జరిగాయి. మంగళవారం అనంతపురంలోని కృష్ణకళామందిరంలో నిర్వహించిన పోటీల్లో పలువురు ఉద్యోగులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎత్తుకు పైఎత్తు వేస్తూ రాణించారు. విజేతలకు అనంతపురం జిల్లా రెవెన్యూ అధికారి మలోల, ‘ఈనాడు’ యూనిట్ సారథి టీవీ. చంద్రశేఖర ప్రసాద్ తదితరులు ట్రోఫీలు అందజేశారు.

పూర్తి వివరాలు 6వ పేజీలో..

భద్రతా లోపాలు.. కార్మికులే సమిధలు!

తూముకుంట పారిశ్రామికవాడ

- పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు
- తూతూమంత్రంగా తనిఖీలు

ఈనాడు, అనంతపురం -న్యూస్‌టుడే, హిందూపురం: పరిశ్రమల్లో భద్రతా లోపాలు కార్మికుల ప్రాణాలను బలిగొంటున్నాయి. కొన్ని యాజమాన్యాలు కనీస రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్లే ప్రమాదాలు సంభవిస్తున్నాయి. దీనికితోడు అధికారుల పర్యవేక్షణ కొరవడింది. నిబంధనలు పాటిస్తున్నారా.. లేదా అన్నది అధికారులకు పట్టడం లేదు. ఉమ్మడి అనంత జిల్లాలోని సిమెంటు, స్టీల్, రసాయన పరిశ్రమల్లో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. తనిఖీల్లో లోపాలను గుర్తించినా సంబంధిత యాజమాన్యాలపై కఠినంగా వ్యవహరించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

నైపుణ్యం కొరవడి..

ఉమ్మడి జిల్లాలో ప్రధానంగా తాడిపత్రి, హిందూపురం, రాయదుర్గం ప్రాంతాల్లో సిమెంట్, స్టీలు, పాలిమర్స్, క్యాస్ట్ ఐరన్, పెయింట్.. తదితర పరిశ్రమల్లో వేలాది మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఆయా చోట్ల రియాక్టర్లు, బాయిలర్లు, బ్లాస్ట్ ఫర్నేస్‌ల వంటి కీలక విభాగాల వద్ద సాంకేతిక అంశాలపై అవగాహన, నైపుణ్యం ఉన్నవారితోనే పనిచేయించాలి. అర్హతలున్న వారినే విధుల్లో నియమించాలంటే ఆ మేరకు ఎక్కువ వేతనాలు ఇవ్వాల్సి ఉంటుంది. ఈక్రమంలో కొన్ని యాజమాన్యాలు నైపుణ్యం, విద్యార్హత లేని వారిని నియమించుకుంటున్నాయి. నామమాత్రపు శిక్షణ ఇచ్చి కీలక ప్రదేశాల్లో పనిచేయిస్తున్నారు. దాదాపు అన్ని పరిశ్రమల్లో బిహార్, ఒడిశా తదితర రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకొచ్చి ఇక్కడ కార్మికులుగా చేర్చుకుంటున్నారు.

కొన్ని ఉదంతాలు..

- ఈ ఏడాది జూన్‌లో హిందూపురంలోని తూముకుంట పారిశ్రామికవాడలో ఉన్న స్టీల్ పరిశ్రమలో కడ్డీ గుచ్చుకుని బిహార్ కార్మికుడు మృత్యువాతపడ్డాడు.
- గతేడాది నవంబరులో శింగనమల మండలం లోలూరులోని కర్పూరం ఫ్యాక్టరీలో రియాక్టర్ నుంచి గ్యాస్ లీకై ఏడుగురు కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.
- అదే ఏడాది డిసెంబరులో యాడికి మండల పరిధిలోని సిమెంట్ పరిశ్రమ కోల్‌మిల్లులో ప్రమాదం సంభవించడంతో ఓ కార్మికుడు మరణించాడు. ఐదుగురు గాయపడ్డారు.
- 2023, మార్చిలో తూముకుంటలోని స్టీల్ పరిశ్రమలో కర్ణాటకకు చెందిన కార్మికుడు వెల్డింగ్ చేస్తుండగా అక్కడికక్కడే చనిపోయాడు.
- 2021లో ఫార్మా పరిశ్రమలో కార్మికుడిపై రియాక్టర్ పడటంతో మృత్యువాతపడ్డాడు.

ఇరు జిల్లాల్లో ఇలా..

జిల్లా	పరిశ్రమలు	కార్మికులు
అనంతపురం	604	18,363
శ్రీసత్యసాయి	317	36,508

పర్యవేక్షణ ఏదీ?

చాలా పరిశ్రమల్లో పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టడం లేదు. ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ విభాగం అధికారులు పర్యవేక్షించాలి. ఎప్పటికప్పుడు తనిఖీ చేసి ప్రమాదాలు జరగకుండా ఏ మేరకు చర్యలు తీసుకుంటున్నారనే అంశాలను పరిశీలించాలి. ఒకవేళ ఉల్లంఘనలు ఉంటే అక్కడికక్కడే సరిచేయించడమో.. చర్యలు తీసుకోవడమో చేయాలి. అధికారులు ఇవేమి పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి.

నిబంధనలు ఉల్లంఘిస్తే నోటీసులిస్తున్నాం

- రాధాకృష్ణ, పరిశ్రమల సేఫ్టీ అధికారి

పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు గ్లౌజ్, మాస్కు, హెల్మెట్ తప్పనిసరి. దీంతోపాటు సేఫ్టీ అధికారిని నియమించుకోవాలి. ప్రతి ఫ్యాక్టరీలో 24 గంటల పాటు అంబులెన్స్ అందుబాటులో ఉంచుకోవాలి. నిబంధనలు పాటించని పరిశ్రమల్లో ఎప్పటికప్పుడు తనిఖీ చేసి నోటీసులు ఇస్తున్నాం. తగిన చర్యలు తీసుకుంటున్నాం.

వైకాపా నాయకుడి ఇంట్లో సీబీఐ తనిఖీలు

బత్తల హరిప్రసాద్ నివాసం వద్ద సీబీఐ అధికారుల బృందం

కదిరి పట్టణం, కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా కదిరి మండలం కుమ్మరవాండ్లపల్లిలో జిల్లా వైకాపా నాయకుడు డాక్టర్ బత్తల హరిప్రసాద్ నివాసంలో మంగళవారం రాత్రి సీబీఐ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఆ సమయంలో హరిప్రసాద్ అందుబాటులో లేరు. ఆయన కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చిన అధికారులు... అవసరమైన సమాచారాన్ని సేకరించారు. వైద్యకళాశాలల్లో సీట్ల భర్తీ, ప్రైవేటు కళాశాలలకు అనుమతులు ఇప్పించే విషయంలో భారీ స్థాయిలో లంచాలు తీసుకున్నట్లు ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలో దాడులు జరిగినట్లు తెలుస్తోంది. సీబీఐ సీఐ శ్రావణ్‌కుమార్ నేతృత్వంలో అధికారుల బృందం తనిఖీలు చేపట్టింది. అర్ధరాత్రి 12 గంటల తరువాత కూడా తనిఖీలు కొనసాగాయి.

దేశ ప్రగతిలో భాగస్వాములు కండి

అనంతపురం (అరవిందనగర్) న్యూస్‌టుడే: దేశ ఆర్థిక ప్రగతిలో భాగస్వాములవ్వాలని సెంట్రల్ జీఎస్టీ (సెంట్రల్ గూడ్స్, సర్వీసెస్ ట్యాక్స్) అనంతపురం డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ సుందర్ రాజు పారిశ్రామికులు, ఆడిటర్లను కోరారు. అనంతలోని సంగమేశ్‌నగర్లోని సెంట్రల్ జీఎస్టీ భవన్లో మంగళవారం సీజీఎస్టీ డే ఉత్సవాలను నిర్వహించారు. అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ డివిజన్‌కు కేటాయించిన లక్ష్యాలు, లక్ష్య సాధన సంతృప్తికరంగా ఉందన్నారు. నూతన పన్ను విధానంతో దేశ ఆర్థిక ప్రగతి మరింత బలోపేతమవుతుందన్నారు. క్యూ టే హంగ్ (హ్యుందాయ్ ట్రాన్సిస్ ఇండియా), సుబ్రత్ కుమార్ (మొహపాత్ర సీనియర్ జీయం ఫైనాన్స్, కమర్షియల్ ,అల్ట్రాటెక్ సిమెంట్స్ లిమిటెడ్), శామ్ కృష్ణ (సీఎఫ్ఓ, ఆర్జాస్ స్టీల్స్ ఇండియా), ఛార్టెడ్ అకౌంటెంట్లు చంద్రశేఖర్ గుప్త, స్పందేశ్ చౌదరి, హరీశ్, నాగశేషు పాల్గొన్నారు.

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY & SCIENCES : TIRUPATI
(AUTONOMOUS)
Venkatapuram (V), Karakambadi Road, Renigunta (M), Tirupati. AP
NBA & NAAC Accredited Institution
17 Years of Academic Excellence and for Discipline
Trusted by 76 Recruiters for on campus drives
B.Tech - CSE, AI&ML, AI&DS, CSE (Data Science) , CSIT, CSE (Cyber Security) , ECE, EEE, Mech Engg. and Civil Engg.
M.Techs - Computer Science & Engineering, Digital electronics & Communication Systems, Power systems, Production Engineering & Engineering Design, Structural Engineering, Master of Business Administration, Master of Computer Applications.
Contact - 9701591084
Date:01-07-2025
Sd/- PRINCIPAL

బహిరంగ ప్రకటన

దిగువ వారికి చెందిన వ్యవసాయ భూముల యావత్తును కొనుగోలు చేయాలని మా క్లయింట్లు సంప్రదింపులు జరుపుతున్నారు:

1) రిజిస్టర్డ్ ఆఫీసు “షాలోం” # 16, కాన్వెంట్ రోడ్, బెంగుళూరు-560025 వద్ద గల, దాని భాగస్వామి శ్రీ డేవిడ్ జె లోబో తండ్రి పేరు ఎఫ్.ఎక్స్.లోబో ద్వారా ప్రాతినిథ్యం వహించబడుతున్న మెసర్స్ అనంతపూర్ కోకోనట్ బ్రీడింగ్ ఫార్మ్ ఎల్.ఎల్.పి (ఒక లిమిటెడ్ లయబిలిటి పార్టనర్‌షిప్ ఫర్మ్)కు చెందిన మరియు దిగువ తెలిపిన షెడ్యూలు-1లో మరింత వివరంగా గల ఆస్తి.

2) 1-167, చోలెమర్రి గ్రామం, రొద్దం మండలం, అనంతపూర్-515124 నివాసి అయిన శ్రీ వై.టి.విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి పేరు వై.టి.రామక్రిష్ణారెడ్డి కి చెందిన దిగువ తెలిపిన షెడ్యూలు-2 లో మరింత వివరంగా గల ఆస్తి.

3) 1-167, చోలెమర్రి గ్రామం, రొద్దం మండలం, అనంతపూర్-515124 నివాసి అయిన శ్రీ రామక్రిష్ణారెడ్డి తండ్రి పేరు తిప్పారెడ్డి కి చెందిన దిగువ తెలిపిన షెడ్యూలు-3 లో మరింత వివరంగా గల ఆస్తి.

4) 1-171, చోలెమర్రి గ్రామం, రొద్దం మండలం, అనంతపూర్-515124 నివాసి అయిన శ్రీమతి జయమ్మ భర్త పేరు వై.సదాశివరెడ్డి కి చెందిన దిగువ తెలిపిన షెడ్యూలు-4 లో మరింత వివరంగా గల ఆస్తి.

పైన తెలిపిన వ్యవసాయ భూములన్నీ ఆంధ్రప్రదేశ్ శ్రీ సత్యసాయి జిల్లా, రొద్దం మండలం, చోలెమర్రి గ్రామం, ఎస్ఆర్‌డి పెనుకొండ వద్ద గలవు. అవి ఇక మీదట “షెడ్యూలు ఆస్తులు” గా వ్యవహరించబడుతాయి.

షెడ్యూలు-1 : సర్వే నెం.41/1లో 6 ఎకరాల 77 సెంట్లు మరియు సర్వే నెం.45/1ఎలో 0 ఎకరాల 92 సెంట్లు, మొత్తం 7 ఎకరాల 69 సెంట్లు మరియు ఉమ్మడి సరిహద్దులు: తూర్పు: సర్వే నెం.41/5లో వై. శివారెడ్డి భూమి, పడమర: సర్వే నెం. 41/2లో వై.టి. సదాశివ్ రెడ్డి భూమి, ఉత్తరం: సర్వే నెం.40లో గొరక కదిరప్ప భూమి, దక్షిణం: సర్వే నెం.45/2లో వంక భూమి.

షెడ్యూలు-2 : సర్వే నెం.41/3లో 7 ఎకరాల 01 సెంట్లు మరియు ఉమ్మడి సరిహద్దులు: తూర్పు: సర్వే నెం. 41/2లో వై.టి సదాశివ్ రెడ్డి భూమి, పడమర: సదరు సర్వే నెం. 41/3లో లక్ష్మీ నరసమ్మ భూమి భాగం, ఉత్తరం: సర్వే నెం.40లో గొరక కదిరప్ప భూమి, దక్షిణం: సర్వే నెం.45/1బిలో రామకృష్ణా రెడ్డి భూమి.

షెడ్యూలు-3 : సర్వే నెం.45/1బిలో 0 ఎకరాల 61 సెంట్లు మరియు ఉమ్మడి సరిహద్దులు: తూర్పు: సర్వే నెం. 45/1సిలో వై.జయమ్మ భూమి, పడమర: సదరు సర్వే నెం. 45/1డిలో శివారెడ్డి భూమి భాగం, ఉత్తరం: సర్వే నెం.41/3లో వై.టి. విష్ణు వర్ధన్ రెడ్డి భూమి, దక్షిణం: సర్వే నెం.45/2లో వంక భూమి.

షెడ్యూలు-4 : సర్వే నెం.45/1సిలో 0 ఎకరాల 62 సెంట్లు మరియు ఉమ్మడి సరిహద్దులు: తూర్పు: సర్వే నెం. 45/1ఎలో డేవిడ్ జె లోబో భూమి, పడమర: సదరు సర్వే నెం. 45/1బిలో రామకృష్ణారెడ్డి భూమి భాగం, ఉత్తరం: సర్వే నెం.41/2లో వై.టి. సదాశివ్ రెడ్డి భూమి, దక్షిణం: సర్వే నెం.45/2లో వంక భూమి.

ఏ వ్యక్తి లేదా వ్యక్తులకు షెడ్యూలు ఆస్తులు లేదా దానిలో ఏ భాగంలో అయినా ఏవైనా హక్కులు, టైటిలు లేదా క్లెయిములు కనుక ఉంటే లేదా షెడ్యూలు ఆస్తులు లేదా వాని డాక్యుమెంట్లు లేదా ఆస్తుల స్వంతదారులపట్ల లేదా నా క్లయింట్ల పేరిట జరుగు ఈ విక్రయంపై ఉంటే, వారు ఈ బహిరంగ ప్రకటన జారీ చేసిన పదిహేను (15) రోజుల లోగా దిగువ సంతకందారుకు లిఖితపూర్వకంగా షెడ్యూలు ఆస్తులు లేదా వానిలో భాగంలో తమ క్లెయిములను బలపరచు డాక్యుమెంటరీ రుజువులతో సంప్రదించాలి, లేని ఎడల ఈ వ్యవధి తరువాత షెడ్యూలు ఆస్తులలో ఏ క్లెయిములూ లేవని భావించి, నా క్లయింటు విక్రయ వ్యవహారంలో ముందుకు సాగుతారు.

ఇంద్ర ధనుష్, ఎం.ఎ, అడ్వొకేట్
2, 1వ అంతస్తు, 2వ మెయిన్ రోడ్, వసంత్‌నగర్, బెంగళూరు-560052.
మొబైల్: 996 496 3333

www.JANAKULA.IN

ఆర్థిక ఇబ్బందులున్నా సంక్షేమ పథకాల అమలు

రామాంజినమ్మకు పింఛను అందజేస్తున్న మంత్రి సవిత, నాయకులు

పెనుకొండ, న్యూస్‌టుడే: రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని బీసీ సంక్షేమశాఖమంత్రి సవిత పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని వెంకటగిరిపాళ్యంలో మంత్రి ఇంటింటికీ వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు , ఉచిత గ్యాస్ సిలిండర్లు లబ్ధిదారులకు అందజేశారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం ఆరగించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంట్లో ఎంతమంది పాఠశాలకు వెళ్లే చిన్నారులుంటే అందరికీ తల్లికి వందనం నగదును తల్లుల ఖాతాల్లో జమ చేశామని గుర్తు చేశారు. రెండు విడతలుగా ఇళ్లస్థలాలు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్‌కుమార్, ఎంపీడీవో నరేశ్‌కృష్ణ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కేశవయ్య, తెదేపా మండల కన్వీనర్ ఈశ్వర్‌ప్రసాద్, పట్టణ కన్వీనర్ శ్రీరాములు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పీఏసీఎస్)కు త్రిసభ్య కమిటీలను నియమించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ఇన్‌ఛార్జీలుగా అధికారులు వ్యవహరిస్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో 54 సంఘాలకు నియామకాలుంటాయి. ఒక్కో సంఘానికి ముగ్గురు చొప్పున మొత్తం 162 మందిని పదవులు వరించనున్నాయి. ప్రతి పీఏసీఎస్‌కు ఛైర్మన్, ఇద్దరు సభ్యులను నియమిస్తారు. జిల్లాలోని సహకార సంఘాలకు త్రిసభ్య కమిటీని నియమించేందుకు మూడు నెలలు క్రితమే ఆశావహుల నుంచి పేర్లు తీసుకున్నారు. ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు సిఫార్సు చేసిన పేర్లను ఎంపిక చేసి జిల్లా సహకారశాఖ ఉన్నతాధికారులకు పంపారు. పేర్లు అందించడంలో హిందూపురం, మడకశిర, పుట్టపర్తి ముందంజలో ఉండగా, కదిరి, ధర్మవరం, పెనుకొండ, రాప్తాడు నియోజకవర్గాలు వెనుకంజలో ఉన్నాయి. మిగిలిన సంఘాలకు ఎంపికను కసరత్తు చేస్తున్నారు. ఇప్పటి వరకు 26 సంఘాలకు త్రిసభ్య కమిటీల పేర్లు పరిశీలించి అర్హత ఉన్నట్లు అధికారులు ధ్రువీకరణ చేసి ప్రభుత్వానికి నివేదించారు. 18 సంఘాలకు సిఫార్సుకు నాయకుల మధ్య అధికంగా పోటీ ఉండటంతో నేటికి పంపలేదు. ఐదు రోజుల్లో ప్రభుత్వం త్రిసభ్య కమిటీలను ప్రకటించే అవకాశం ఉందని డీసీవో కృష్ణానాయక్ తెలిపారు.

కొడికొండ- శిర మధ్య నాలుగు వరుసల రహదారి

ప్రస్తుతం రెండు వరుసలుగా ఉన్న జాతీయ రహదారి

మరింత సాఫీగా సాగనున్న ప్రయాణం

హిందూపురం, మడకశిర, చిలమత్తూరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారుల అభివృద్ధిలో భాగంగా కొడికొండ- శిర 544ఈ జాతీయ రహదారి నాలుగు వరుసలు రూపుదిద్దుకోనుంది. దీనికోసం ప్రతిపాదనలు (డీపీఆర్) సిద్ధం చేసి పంపాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖను కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. భవిష్యత్తులో ఈ రహదారుల్లో వాహనాల రద్దీ పెరిగే అవకాశం ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. జాతీయ రహదారుల నిబంధనల మేరకు 24 మీటర్ల మేర రహదారి విస్తరించి ఉండాలి. దీనిలో 4 మీటర్లు డివైడర్ ఏర్పాటు చేయగా మిగిలిన 20 మీటర్లలో రహదారి ఉండాలి. ప్రస్తుతం రెండు వరుసలుగా ఉన్న జాతీయ రహదారులను నాలుగు వరుసలుగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో వాహనాల రాకపోకలు పెరిగి ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

ఎన్‌హెచ్ 44, 48కు అనుంధానంగా..

కశ్మీర్ నుంచి కన్యాకుమారి ఎన్‌హెచ్ 44, బెంగళూరు నుంచి పుణె జాతీయ రహదారి 48తో అనుసంధానం చేస్తూ 2016-17లో కొడికొండ- శిర జాతీయ రహదారి 544ఈ 99 కిలోమీటర్లు రూ. వెయ్యి కోట్లతో ఏర్పాటు చేశారు. ఈ రహదారి అందుబాటులోకి రావటంతో అనంతపురం, తాడిపత్రి నుంచి మంగళూరు పోర్టు, పుణె, ముంబయి తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు సులువుగా చేరుతున్నాయి.

విస్తరణకు అందుబాటులో అవసరమైన భూమి

కొడికొండ నుంచి మడకశిర వరకు నాలుగు వరుసల రహదారి ఏర్పాటు చేసేందుకు అనువైన భూమి అందుబాటులో ఉంది. రెండు వరసల జాతీయ రహదారి ఏర్పాటు చేసే సమయంలోనే అధికారులు ముందస్తుగా అదనంగా భూసేకరణ చేశారు. మడకశిర నుంచి శిర వరకు రెండు వరసల రహదారికి మాత్రమే భూసేకణ చేసినందున ఇక్కడ అదనంగా సేకరించాల్సి ఉంది.

‘బాలయ్య ఇలాఖాలో పారదర్శకతకు పెద్దపీట’

పనుల వివరాలను వెల్లడిస్తున్న మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఛైర్మన్ రమేశ్

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే బాలకృష్ణ నేతృత్వంలో పని చేస్తున్నామని, ఎలాంటి అక్రమాలు జరగవని, ఏ రికార్డునైనా పరిశీలించుకోవచ్చని, తమ హయాంలో పారదర్శకతకు పెద్దపీట వేశామని మున్సిపల్ ఛైర్మన్ రమేశ్ పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఆరోపణలు చేసిన వైకాపా కౌన్సిలర్లకు రికార్డులను పరిశీలించుకోవడానికి మంగళవారం మున్సిపాలిటీలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి వైకాపా కౌన్సిలర్లు శివ, అసిఫ్, నాగేంద్ర, మల్లికార్జున, రామచంద్ర, జబీవుల్లా తదితరులు హాజరయ్యారు. వారికి అన్ని రికార్డులను అందజేసి, మురుగు కాలువల పూడికతీతలో ఎక్కడ అక్రమాలు జరిగాయో చూపాలని కోరారు. పూడికతీతకు సంబంధించి అన్ని దస్త్రాలను కౌన్సిలర్ల ముందు ఉంచారు. వైకాపా కౌన్సిలర్లు ఇచ్చిన డీసెంటు పత్రాన్ని సైతం కలెక్టర్‌కు పంపామని వివరించారు. చేసిన ప్రతి పనికి జియో ట్యాగింగ్ పద్ధతిలో పని చేయడానికి ముందు, తరువాత ఫొటోలు తీశామని తెలిపారు. ఇంకా బిల్లుల చెల్లింపు జరగలేదని పేర్కొన్నారు. ఇక నుంచి ప్రతి నెలా మున్సిపాలిటీకి వచ్చిన ఆదాయం, చేసిన ఖర్చులను పద్దుల వారీగా సభ్యులకు అందజేస్తామని వివరించారు. మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఇంజినీర్ దస్తగిరి, ఏఈలు శంకర్, జనార్దన్, తెదేపా, భాజపా కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీశ్, గిరి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా.. అనంతదే అగ్రస్థానం!

రెండోసారి రికార్డు

ఎన్ఐసీ కేంద్రంలో పింఛన్ల పంపిణీని పర్యవేక్షిస్తున్న పీడీ శైలజ, అధికారులు

అనతపురం (అశోక్‌నగర్), పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీలో అనంతపురం జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. ప్రతి నెలా రెండు, మూడు స్థానంలో అనంతపురం ఉండగా ఈ నెలలో ఏకంగా మొదటి స్థానానికి ఎగబాకి రెండోసారి రికార్డు నమోదు అయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంటి వద్దకే పింఛన్లను గ్రామ, వార్డు సచివాలయం సిబ్బంది ద్వారా పంపిణీకి శ్రీకారం చుట్టారు. పంపిణీ చేయడంతో పాటు ప్రజల్లో ఉన్న సంతృప్తి స్థాయిని అదే రోజు ప్రభుత్వం ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా లబ్ధిదారులకు నేరుగా ఫోన్ చేసి సర్వే చేస్తున్నారు.

జిల్లా	పింఛన్లు	మంజూరైంది రూ.కోట్లలో	పంపిణీ రూ.కోట్లలో	స్థానం
అనంతపురం	2,77,192	123.47	118	1
శ్రీసత్యసాయి	2,60,883	114.04	106.83	13

ఈనేపథ్యంలో ఎప్పటికప్పుడు పంపిణీ ప్రక్రియ పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఇతరత్రా వారికి భరోసా కల్పిస్తున్నారు.

బదిలీ అయినా..

గ్రామ, వార్డు సచివాలయాల్లోని సిబ్బంది 80 శాతం వరకు బదిలీ అయ్యారు. మహిళా పోలీసులకు సంబంధించి మంగళవారం ఉదయం వరకు కౌన్సెలింగ్‌లోనే ఉండి అనంతరం పింఛన్లు పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతపురం జిల్లాలో పింఛన్ల పంపిణీలో 5,665 మంది సిబ్బంది పంపిణీ చేశారు. కలెక్టర్ వినోద్‌కుమార్ ఉరవకొండ మండలం వెలిగొండలో పింఛన్లు పంపిణీ చేశారు.

విజయ రహస్యం

- అనంతపురం జిల్లాలో ఉదయం గంటలకే పంపిణీ ప్రక్రియ ప్రారంభం అయింది. ఇటీవల కలెక్టర్ వినోద్‌కుమార్ అధికారులతో, పంపిణీ చేసే సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.
- డీఆర్‌డీఏ పీడీ శైలజతో పాటు 36 మంది అధికారులు కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ కేంద్రంలో ఉండి ఉదయం నుంచి సాయంత్రం 6 గంటల వరకు పర్యవేక్షించారు. ఎక్కడైనా వెనుకబడి ఉన్నా, సాంకేతిక సమస్యలు ఎదురైనా వెంటనే ఆయా మండలాల్లోని స్పెషల్ ఆఫీసర్లను అప్రమత్తం చేశారు.

తాడిపత్రి ప్రథమం.. గుంతకల్లు చివర

అనంతపురం జిల్లాలో 95.78 శాతం మందికి మొదటి రోజే పింఛన్లు పంపిణీ చేసి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలవగా, శ్రీసత్యసాయిలో 94.04 శాతం మందికి పంపిణీ చేశారు. జిల్లాలో 97.98 శాతంతో తాడిపత్రి ప్రథమం, రాయదుర్గం 970.5 శాతంతో రెండో స్థానంలో నిలిచింది. 11 మండలాల్లో 96 శాతానికి పైగా చేరుకుంది. గుంతకల్లు మండలంలో కేవలం 93.59 శాతం మందికి పంపిణీ చేయడంతో జిల్లాలో చిట్ట చివరన నిలిచింది.

ఆనందం, ఆరోగ్యం.. ఆటలతో సొంతం

'ఈనాడు - ఈటీవీ ఛాంపియన్' రెవెన్యూ ఉద్యోగుల చెస్ పోటీలు

చదరంగంలో ఎత్తులు వేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: జీవిత కాలంపాటు ఆరోగ్యం, ఆనందంగా ఉండాలంటే ఆటపాటల పోటీల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని జిల్లా రెవెన్యూ అధికారి మాలోల పిలుపునిచ్చారు. ఆటలు నిజ జీవితానికి ముడిపడి ఉన్నాయని, ఈ విషయం ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. మంగళవారం 'ఈనాడు-ఈటీవీ ఛాంపియన్' ఆధ్వర్యంలో రెవెన్యూ ఉద్యోగుల చదరంగం పోటీలు కృష్ణకళా మందిరంలో జరిగాయి. ఈ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఉద్యోగం, కుటుంబ బాధ్యతలతో మొద్దుబారిన మెదడు చురుకుగా పనిచేయాలంటే ఆటలు ఆడటం, పాటలు పాడటం జీవితంలో అంతర్భాగం చేసుకోవాలని సూచించారు. ఉద్యోగులకు మానసిక ఉల్లాసాన్ని కలిగించడానికి 'ఈనాడు-ఈటీవీ' యాజమాన్యం ఆటల పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి పోటీల నిర్వహణకు ప్రోత్సాహం అందిస్తామని హామీ ఇచ్చారు. ఏ రోజు పని అదేరోజు పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకోవాలని, వాయిదాలు వేయడం మానుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పోటీల్లో ఓడిన వారు తప్పులను సరిదిద్దుకుని రాబోయే రోజుల్లో గెలవడానికి సాధన చేయాలని సూచించారు. రెవెన్యూ ఉద్యోగుల క్రీడలు, సాంస్కృతిక సంఘం జిల్లా అధ్యక్షుడు దివాకర్‌రావు మాట్లాడుతూ.. రెవెన్యూ ఉద్యోగులకు చదరంగం పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. 'ఈనాడు' అనంతపురం యూనిట్ మేనేజరు చంద్రశేఖర్ ప్రసాద్ మాట్లాడుతూ.. నిత్యం పని ఒత్తిడితో సతమతమవుతున్న ఉద్యోగుల కోసం వివిధ రకాల క్రీడలు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం విజేతలకు డీఆర్‌ఓ మాలోల చేతుల మీదుగా ట్రోఫీలు అందజేశారు. చెస్ ఆర్బిటర్ ఉస్సేన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం రాష్ట్ర మాజీ కార్యదర్శి పగడాల మల్లికార్జున్ పాల్గొన్నారు.

చెస్ ఆడుతున్న మహిళలు

ఛాంపియన్‌గా ఎన్.మల్లికార్జున

రెవెన్యూ ఉద్యోగుల జిల్లా స్థాయి చెస్ పోటీల్లో గార్లదిన్నె డీటీ ఎన్.మల్లికార్జున విజేతగా నిలిచారు. నాకౌట్ విధానంలో జరిగిన ఈ పోటీల్లో ఆయన అందరి ఎత్తులను చిత్తుచేసి ట్రోఫీ అందుకున్నారు. రెండో స్థానాన్ని జి.గురుప్రసాద్ చేజిక్కించుకున్నాడు. పోటీల్లో పలువురు ఉద్యోగులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఎత్తులకు పై ఎత్తులు వేసి పోటీలను ఆసక్తికరంగా మార్చారు. గెలిచిన, ఓడిన ఉద్యోగులు క్రీడాస్ఫూర్తిని చాటారు. విజేతలకు డీఆర్‌ఓ మాలోల ట్రోఫీలు అందజేశారు.

ట్రోఫీ అందుకోవడం గర్వంగా ఉంది

ఈ పోటీల్లో విజేతగా నిలవడం ఆనందంగా ఉంది. ఉద్యోగంలో ఎంతో ఒత్తిడికి గురవుతున్న రెవెన్యూ ఉద్యోగులకు ఇలాంటి పోటీలు చాలా అవసరం. ఇదే స్ఫూర్తితో ఏ స్థాయి పోటీలు జరిగినా పాల్గొంటాను. **- ఎన్.మల్లికార్జున, చెస్ ఛాంపియన్**

ఇలాంటి పోటీలు అవసరం

'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలు ఎంతో ఉత్సాహాన్ని నింపాయి, ఇలాంటి పోటీలు ప్రతి ఏటా నిర్వహిస్తే ఉద్యోగులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది.. రెండో స్థానం సాధించినందుకు గర్వంగా ఉంది. **- గురుప్రసాద్, ద్వితీయ స్థానం**

కుళ్లాయిస్వామికి నిత్యపూజా నివేదన

అగ్నిగుండంలో దుంగలు వేస్తున్న భక్తులు

నార్పల, న్యూస్‌టుడే : గూగూడు కుళ్లాయిస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అర్చకులు పీర్లకు మంగళవారం నిత్యపూజా నివేదన చేశారు. ఉదయం 7 గంటల నుంచే పీర్లను దర్శించుకోవడానికి భక్తులు బారులు తీరారు. ఉత్సవాల్లో భాగంగా ప్రధాన ఘట్టం సమీపిస్తుండటంతో గూగూడుకు భక్తుల తాకిడి పెరిగింది. కలప దుంగలను ట్రాక్టర్లలో తీసుకొచ్చి అగ్నిగుండంలో వేసి మొక్కులు తీర్చుకున్నారు. మొదట ఆంజనేయస్వామిని దర్శించుకొని కుళ్లాయిస్వామి పీర్లమాకానంలో పూజలు నిర్వహించారు. అనంతరం గుండంలో చక్కెర, కొబ్బెర వేశారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్పీ జగదీశ్ ఆధ్వర్యంలో నిరంతరం డ్రోన్లతో పర్యవేక్షిస్తున్నారు. బుధవారం ఐదో సరిగెత్తు జరగనుంది.

ఇకనుంచైనా సత్ప్రవర్తనతో మెలగాలి

న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజశేఖర్

మాట్లాడుతున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టుదల, ఆవేశం, పలు కారణాలతో నేరాలు, ఘటనలకు పాల్పడి జైలుకు వచ్చి విలువైన కాలాన్ని వృథా చేసుకొంటున్నారనని, ఇప్పటి నుంచైనా సత్ప్రవర్తనతో మెలగాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి రాజశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన స్థానిక సబ్‌జైల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దస్త్రాలు, అక్కడి సౌకర్యాలు పరిశీలించి ఖైదీలతో ముఖాముఖిగా మాట్లాడారు. 'గతంలో చేసిన తప్పిదం వల్ల కుటుంబ సభ్యులు ఎన్నో ఇబ్బందులు పడుతుంటారు.. ఇకనుంచైనా జీవితంలో మార్పులు తెచ్చుకునేలా అందరితో కలిసిమెలిసి ఉండాలని పేర్కొన్నారు. ఎవరికైనా న్యాయపరమైన సలహాలు, సూచనలు సహాయం కావాలంటే సంస్థ తరఫున ఉచితంగా కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌జైల్ సూపరింటెండెంట్ ధనుంజయనాయుడు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ దాదా ఖలందర్, సిబ్బంది పాల్గొన్నారు.

రానున్న ఐదు రోజుల్లో తేలికపాటి వర్షాలు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: ఉమ్మడి అనంతపురం జిల్లాలో రానున్న ఐదు రోజుల్లో చిరుజల్లులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని రేకులకుంట వాతావరణ కేంద్రం శాస్త్రవేత్త నారాయణస్వామి తెలిపారు. ఐదు రోజుల పాటు ఈదురు గాలులు వీస్తాయన్నారు. ఆ రోజుల్లో పగటి ఉష్ణోగ్రతలు 32.5 నుంచి 33.9 డిగ్రీలుగానూ, రాత్రి ఉష్ణోగ్రతలు 24.2 నుంచి 25.6 డిగ్రీలుగా నమోదయ్యే అవకాశం ఉందన్నారు. నైరుతి దిశగా గాలులు గంటకు 13 కిలోమీటర్ల వేగంతో వీస్తాయన్నారు. ఉదయం పూట గాలిలో తేమ 72 శాతం, మధ్యాహ్నం పూట 43 శాతం ఉంటుందని శాస్త్రవేత్త తెలిపారు.

ఫుట్‌బాల్ పోటీల విజేత శ్రీసత్యసాయి జట్టు

రెండు, మూడు స్థానాల్లో తిరుపతి, అనంతపురం

శ్రీసత్యసాయి జిల్లా జట్టుతో నిర్వాహకులు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో శ్రీసత్యసాయి జిల్లా జట్టు విజేతగా నిలిచింది. మంగళవారం జూనియర్ బాలుర ఫుట్‌బాల్ పోటీల్లో భాగంగా ఫైనల్ మ్యాచ్‌లో తిరుపతి జట్టుతో శ్రీసత్యసాయి జట్టు తలపడింది. దీంతో రెండోస్థానంలో తిరుపతి, మూడో స్థానంలో అనంతపురం జట్టు నిలిచినట్లు నిర్వాహకులు ప్రకటించారు. పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులు త్వరలో అమృత్‌సర్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. అనంతరం విజేత జట్లకు ట్రోఫీలు, ధ్రువపత్రాలు, అందజేశారు.

కదిరిలో నిజామాబాద్ ఖైదీ!

ఖైదీ జీవన్ (సీసీ కెమెరా చిత్రం)

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: తెలంగాణ రాష్ట్రం నిజామాబాద్ జిల్లా సెంట్రల్ జైలులో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న ఖైదీ జీవన్ పారిపోయి వచ్చి కదిరిలో ఉన్నట్లు సీసీ కెమెరా ఫొటో ద్వారా గుర్తించినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. సెంట్రల్ జైలు పెట్రోలు బంకులో పనిచేస్తూ జూన్ 29న అక్కడి నుంచి పారిపోయారు. వెంటనే అప్రమత్తమైన జైలు అధికారులు రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు సమాచారాన్ని అందించారు. సోమవారం కదిరి బస్టాండు పరిసర ప్రాంతాల్లో ఖైదీ జీవన్ సంచరిస్తున్నట్లు పోలీసులు గుర్తించి పట్టుకునేందుకు అక్కడికి చేరుకున్నారు. ఇంతలో పోలీసుల కదలికలు పసిగట్టిన ఖైదీ పారిపోయాడు. వెంటనే పోలీసులు జీవన్ ఫొటోలు విడుదల చేసి.. వాటి ఆధారంగా ఖైదీని గుర్తించిన వారు సమాచారం ఇవ్వాలని కదిరి పట్టణ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

బీటెక్, బీఫార్మసీ పరీక్ష ఫలితాల విడుదల

జేఎన్‌టీయూ: జేఎన్‌టీయూ పరిధిలో ఏప్రిల్, మే నెలల్లో నిర్వహించిన బీటెక్, బీఫార్మసీ పరీక్ష ఫలితాలు మంగళవారం విడుదల చేశారు. వీసీ సుదర్శనరావు, రిజిస్ట్రార్ కృష్ణయ్య ఆదేశాల మేరకు పరీక్షల విభాగం అధికారులు ఫలితాలు విడుదల చేశారు. బీటెక్ మూడో సంవత్సరం మొదటి, రెండో సెమిస్టర్ సప్లిమెంటరీ, బీఫార్మసీ మూడో సంవత్సరం ఒకటి, రెండు సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి.

పెద్దారెడ్డి అవినీతిపై పక్కా ఆధారాలున్నాయి

మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి

మాట్లాడుతున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి అవినీతి, అరాచకాలపై నా వద్ద చిట్టా ఆధారాలున్నాయి. దేనికీ భయపడను. పెద్దారెడ్డి సమాజానికి చీడ పురుగులాంటివాడు. ఆయన ఆక్రమించిన స్థలాలు కావాలా.. ఇళ్లు కావాలా? చెప్పండి. [illegible] అని తెదేపా నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సవాల్ విసిరారు. వైకాపా నాయకులు [illegible] జేసీ స్పందించారు. మంగళవారం అనంతపురం నగరంలో [illegible] విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పవర్ ఉంటే జుట్టు.. లేకుంటే కాళ్లు అంటూ జేసీ ఫ్లెక్సీ ప్రదర్శించారు. పెద్దారెడ్డి మాట తీరును టీవీలో మీడియాకు చూపించారు. అనంతరం జేసీ మాట్లాడుతూ. . సాక్షి దినపత్రిక, ఛానెల్‌లో తాను వైకాపాలో చేరుతానని ప్రచారం చేస్తున్నారు. ఎందుకు చేరాలో చెప్పండి. అది ఒక పార్టీనా? అంటూ జేసీ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పెద్దారెడ్డి కట్టుకున్న ఇళ్లు కూడా దొంగదని రిజిస్ట్రేషన్ అధికారులే తేల్చారు. కొండలు, గుట్టలు వదల్లేదు. భూములు సోలార్‌కు మారినా.. పట్టాదారు పాసు పుస్తకాలు అలానే ఉన్నాయని ప్రశ్నించారు. గోరంట్ల మాధవ్ కొడవళ్లు నీ హయాంలో చూడలేదా? ఆ కొడవళ్ల సంగతి ప్రస్తావించిన ప్రతిసారీ ప్రజలు అసహ్యించుకుంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్‌మెన్ లేకుండా నేను, నా కొడుకు తిరుగుతున్నాం. గతంలో పని చేసిన డీఎస్పీ చైతన్య.. తనను ఎంతగానో ఇబ్బంది పెట్టారు. ఇప్పటికీ ప్రభుత్వానికి ఫిర్యాదులు చేస్తూనే ఉన్నాం.. ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఏదో రోజు చర్యలు చేపట్టే టైం వస్తుంది.. మా వాళ్లకు చెబుతున్నా.. స్టోర్లు సరిగా పంచాల్సిందే. అంగన్‌వాడీ సరిగా చూడాల్సిందే. ఉపాధి హామీ పథకంలో సక్రమంగా జరగాల్సిందే. లేకపోతే దాంట్లోనే మనకు చెడ్డపేరు వస్తోందని చెప్పానన్నారు.

WWW.JANAKULA.IN

వైకాపా నాయకుడితో సీఎం పర్యటన ఏర్పాట్ల పనులు

జిల్లా విద్యాశాఖ అధికారులతో వైకాపా నాయకుడు అనిల్ (వృత్తంలో)

కొత్తచెరువు, న్యూస్‌టుడే : కొత్తచెరువులో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన రెండో వారంలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీ ఉన్నత పాఠశాల మైదానాల్లో పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఆయా పనులను ఓ గుత్తేదారుడు పంపిన వ్యక్తి చేస్తున్నాడు. అతను వైకాపాకు చెందిన లోచర్ల అనిల్ అని, అతనిపై స్థానిక తెదేపా నాయకులు అభ్యంతరం చెప్పారు. అతనితో పనులు ఎలా చేయిస్తారని అధికారులను ప్రశ్నించారు. పనుల పర్యవేక్షణలో భాగంగా డీఈవో కిష్టప్ప, సమగ్ర శిక్షా అభయాన్ ఏపీసీ దేవరాజ్‌లతో కలిసి చర్చిస్తుండగా పక్కనే వైకాపా నాయకుడు ఉన్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీనిపై సమగ్రశిక్ష అభయాన్ ఏపీసీ దేవరాజ్‌ను వివరణ కోరగా ప్రస్తుతం ఎస్ఎస్ఏలో పనులు చేస్తున్న గుత్తేదారు పంపిన వ్యక్తికి పనులు చేయాలని పురమాయించామన్నారు. అయితే అతను ఏ పార్టీకి చెందినవారో తమకు తెలియదన్నారు. స్థానికంగా అభ్యంతరం వ్యక్తం చేసిన తెదేపా యువత తామే ఆ పనులు చేస్తామనడంతో వారికే అప్పగించామని చెప్పారు.

క్రెడిట్ కార్డుపై బీమా పేరిట బురిడీ

చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: క్రెడిట్ కార్డుపై బీమా యాక్టివేషన్ అయిందంటూ ఓ న్యాయవాదిని ఆగంతుకుడు బురిడీ కొట్టించిన వైనంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై సత్యనారాయణ తెలిపిన వివరాల మేరకు .. చెన్నేకొత్తపల్లి మండలం బసినేపల్లి గ్రామానికి చెందిన న్యాయవాదికి.. ఐసీఐసీఐ బ్యాంకునకు సంబంధించి నాలుగు క్రెడిట్ కార్డులు ఉన్నాయి. వీటిపై బీమా యాక్టివేషన్ అయితే అదనపు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అవసరమైతే యాక్టివేషన్ చేసుకోండి.. లేకపోతే డీ యాక్టివేట్ చేసుకోండి అంటూ ఆగంతుకుడి వద్ద నుంచి మే 5న బాధితుడికి ఫోన్ వచ్చింది. నాకు అవసరం లేదు అని వెంకటరామిరెడ్డి తెలిపాడు. మీకు వాట్సప్ ద్వారా ఓ లింక్ పంపిస్తాం, అందులో మీ వివరాలు నమోదు చేసి డీ యాక్టివేట్ చేసుకోండి అని ఓ లింక్ పంపించాడు. వివాహ పనుల్లో బిజీగా ఉన్న వెంకటరామిరెడ్డి లింక్ ఓపెన్ చేసి వివరాలు నమోదు చేసి తన ఇంటిలోని వారికి చరవాణి ఇచ్చేశాడు. 6, 7, 9 తేదీల్లో పలు దఫాలుగా రూ. 1.15 లక్షలు క్రెడిట్ కార్డు నుంచి ఆగంతుకుడు నగదు ఉపసంహరించాడు. 20 రోజులయ్యాక వెంకటరామిరెడ్డి క్రెడిట్ కార్డు చెక్ చేసుకొని వినియోగదారుల సేవా కేంద్రానికి ఫిర్యాదు చేశాడు. క్రెడిట్ కార్డు ద్వారా ఆన్‌లైన్ లావాదేవీలు జరిగాయని, సంబంధిత బ్యాంకును సంప్రదించాలని వినియోగదారుల సేవా కేంద్ర సమన్వయకర్త బాధితుడికి తెలిపాడు. బ్యాంకుకు వెళ్లి సమస్యను వివరించగా 84 రోజుల్లో నగదు రీఫండ్ చేయిస్తామని బ్యాంకు అధికారులు బాధితుడికి తెలిపారు. 1098 పోర్టల్ ద్వారా సైబర్ క్రైమ్ వారికి ఫిర్యాదు చేయగా డ్రా చేసిన ఆగంతుకుడి వివరాలేవీ ఏవీ కనిపించలేదన్నారు. విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేయడంతో మంగళవారం కేసు నమోదు చేశారు.

ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందనే ఫిర్యాదు చేశా..

నకిలీ ఈ-స్టాంపు వ్యవహారంలో ఆరోపణలు తగవు: ఉన్నం మారుతీచౌదరి

మాట్లాడుతున్న ఉన్నం మారుతీచౌదరి

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం నకిలీ ఈ-స్టాంపు వ్యవహారంలో తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి కుమారుడు, తెదేపా నేత ఉన్నం మారుతీ చౌదరి పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో మారుతీచౌదరి పాత్ర ఉందని కళ్యాణదుర్గం డీఎస్పీ రవిబాబు పాత్రికేయుల సమావేశంలో వెల్లడించిన విషయాన్ని ఖండిస్తూ..మంగళవారం అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మారుతీ చౌదరి మాట్లాడారు. నకిలీ ఈ-స్టాంపు వ్యవహారం గత వైకాపా ప్రభుత్వం నుంచే నడుస్తోందన్నారు. ప్రభుత్వానికి గండి కొట్టే విధంగా మీసేవా కేంద్ర నిర్వాహకుడు బాబు వ్యవహరించారని అతను.. గతంలో సాక్షి యాజమాన్యం కింద పని చేశారని పేర్కొన్నారు. మాజీ మంత్రి ఉషశ్రీచరణ్‌కు అత్యంత సన్నిహితుడిగా ఉన్న సమయంలో కళ్యాణదుర్గంలో ఉన్న మూడు మీ సేవా కేంద్రాలను మూత వేయించారన్నారు. దీంతో కోపం పెంచుకున్న ఆది.., మీ సేవా కేంద్రంలో పని చేస్తున్న కొంత మంది కుర్రాళ్లు ఈ నకిలీ ఈ-స్టాంపుల గురించి తనకు వివరించారని చెప్పారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకునే వారు కాదని భావించి, నెల కిత్రం నకిలీ ఈ-స్టాంపును రిజిస్ట్రేషన్ల శాఖ ఐజీకి వాట్సప్ ద్వారా పంపానన్నారు. ఐజీకి తాను వాట్సప్ చేయటంతోనే ఇదంతా బయటకు వచ్చిందన్నారు. అంతేగానీ తాను కుట్ర చేయాలనే ఉద్దేశంతో ఈ నకిలీ వ్యవహారాన్ని బయటకు తెచ్చానని ఆరోపించడం సరైంది కాదన్నారు. 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో తమకు ఎవరితోనూ శత్రుత్వం లేదన్నారు. రాజకీయంగా ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. తనపై అనవసరంగా ఆరోపణలు చేస్తున్నారని, ఈ వ్యవహారంలో డీఎస్పీ తన పేరును ఏ విధంగా ప్రస్తావించారో సమాధానం చెప్పాలన్నారు. మీసేవ బాబు గతంలో వైకాపాలో ఉండి, తర్వాత తెదేపాలో చేరారని వివరించారు.

గుత్తేదారుడిపై దాడి

గాయపడిన అశోక్‌కుమార్

ధర్మవరం, న్యూస్‌టుడే: తాడిమర్రి మండలం దాడితోట సమీపంలోని దాబా వద్ద మంగళవారం వైఎస్ఆర్ కడప జిల్లా పార్నపల్లికి చెందిన అశోక్‌కుమార్‌పై దాడి జరిగింది. అశోక్‌కుమార్ చిత్రావతి జలాశయం వద్ద నిర్మాణంలో ఉన్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పనులకు సామగ్రి సరఫరా చేస్తున్నాడు. దాబా వద్ద ఉన్న తనపై పార్నపల్లికి చెందిన పుల్లా నాయుడు, ధనుంజయ మరికొందరు కర్రలతో దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆరు నెలలుగా బెదిరింపులకు పాల్పడుతున్నారని, హైడ్రో పవర్ ప్రాజెక్ట్‌కు సామగ్రి సరఫరా చేయడం మానుకోవాలంటూ తనను విచక్షణా రహితంగా కొట్టారని అశోక్‌కుమార్ పోలీసులకు తెలిపాడు. గాయపడిన అతన్ని స్థానికులు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తాడిమర్రి పోలీసులు వివరాలు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

మహిళా క్రికెట్ రాష్ట్ర ప్రాబబుల్స్‌కు ఎంపిక

తేజశ్వినిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ స్మిత

కదిరి, న్యూస్‌టుడే: అండర్-19 మహిళా క్రికెట్ రాష్ట్ర ప్రాబబుల్స్ జట్టుకు కదిరి క్రీడాకారిణి తేజశ్విని ఎంపికైనట్లు కోచ్ నజీర్ తెలిపారు. ఆంధ్ర క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 2 నుంచి వైజాగ్‌లో ప్రారంభం కానున్న టీ-20 పోటీల్లో పాల్గొంటున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా క్రీడాకారిణిని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ స్మిత అభినందించారు. ఇటీవల అండర్-19 జిల్లా జట్టుకు ఎంపికై నెల్లూరులో జరిగిన అంతర్ జిల్లాల పోటీల్లో కుడిచేతి మీడియం పేసర్‌గా అద్భుతంగా రాణించింది. దీంతో రాష్ట్ర ప్రాబబుల్స్ బీ-జట్టుకు అవకాశం పొందింది. క్రికెట్‌లో రాణిస్తున్న తేజశ్వినిని కదిరి మండల క్రికెట్ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఉపాధ్యక్షులు పవన్‌కుమార్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ నరసింహాచారి అభినందించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Cell: 7382114647

EDUCATION

G. 9030661651, ATP.

TO LET

COMMERCIAL

9398196472, 8142938310.

JOBS

Cont: 9666332816, 9866676307

MARKETING/ SALES

8374559867, 8465066566.

గమనిక

రూ. 395/- మాత్రమే

వివరాలకు

8008709784

APS RTC

టెండరు ప్రకటన

HEFT ENERGY
CONCEPT TO COMPLETION

WALK-IN DRIVE
M/s HEFT ENERGY PRIVATE LIMITED

Join one of the fastest-growing companies in Renewable Energy Sector We are conducting walk-in interviews for the following roles:

Positions: Technicians

Date & Time: 05-07-2025 to 06-07-2025, Time: 9.00 AM to 05.00 PM

Venue: Alexander Hotels, No.11-120, Sapthagiri Circle, OPP. To Municipal Corporation office, Anantapur, AP – 515001.

Eligibility

- Qualification: ITI - Fitter, Electrician, Rigger & Mechanical
- Experience: 1–5 years – Preferable from Wind Sector, Engineering & Construction. ITI / Diploma – Freshers
- Experienced Technicians (Non-Qualified) Minimum 3 Years experience in Wind, Engineering & Construction.
- Helper – Experienced in construction Sector – Minimum 3 yrs

Bring updated resume, Present employer salary slips, Aadhar Card, PAN Card, Passport Size photo, Academic & Experience Certificates.

Note: "Male Candidates Only"

Contact: 9344997784, 9626499837
Email: hr@heft-energy.com

Canara Bank RSETI ఉద్యోగ ప్రకటన

ఫ్యాకల్టీ

ఆఫీస్ అసిస్టెంట్

అటెండర్

వాచ్‌మెన్ / గార్డనర్

... పుట్టపర్తి-515134. ఫోన్ 89777 18982

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

సుబ్రహ్మణేశ్వరుడికి కందిబేడల అభిషేకం

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: హిందూపురం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వెళ్లే దారిలో ఉన్న సప్తఫణి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో స్కంద షష్ఠి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి భక్తులు సమర్పించిన 101 కిలోల కందిబేడలతో అభిషేకం చేశారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ నిర్వాహకులు, పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజలు చేశారు.

ఘనంగా వారాహి అమ్మవారి ఉత్సవాలు

అమ్మవారికి హారతులు సమర్పిస్తున్న ఆర్యవైశ్య మహిళలు

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని చిన్నమార్కెట్ సర్కిల్‌లో ఉన్న సత్యనారాయణస్వామి ఆలయంలో మంగళవారం వారాహి అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి మహిళలు కుంకుమార్చన, పుష్పార్చన చేశారు. భక్తి గీతాలను ఆలపిస్తూ నవ హారతులను సమర్పించారు. ఆలయ అధ్యక్షుడు ఆదినారాయణగుప్త, సత్యనారాయణస్వామి మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 80085 73018
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: ఆర్.అనంతపురం వీధుల్లో మురుగు ప్రవహిస్తోంది. దోమల బెడద ఉంది. **-నరసింహప్ప**
సమాధానం: మురుగును శుభ్రపరుస్తాం. **-లలితమ్మ, పంచాయతీ కార్యదర్శి, ఆర్.అనంతపురం**
సమస్య: చత్రం రంగాపురంలోని తాగునీటి బోరులో ఉప్పునీరు వస్తోంది. **-నాగరాజు**
సమాధానం: కొత్త బోరు తవ్వించేందుకు చర్యలు చేపడతాం. **-విజయ్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, మడకశిర.**
–న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

సమస్య: శ్రీనివాస థియేటర్ నుంచి తేజా నర్సింగ్ హోమ్ వరకు రోడ్డుకు ఎడమవైపు కాలువలు శుభ్రం చేయడంలేదు. **-సత్యనారాయణ**
సమస్య: పట్టణంలోని కంసలపేటలో ఉన్న చౌడేశ్వరీ ఆలయం నుంచి మెయిన్‌బజార్ వెళ్లే ప్రాంతంలో కాలువలు శుభ్రం చేయకపోవడంతో దోమలు విపరీతంగా ఉన్నాయి. **-రమేశ్**
సమాధానం: పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయిస్తాం. **-శంకర్ శానిటరీ ఇన్‌స్పెక్టర్, హిందూపురం.** –న్యూస్‌టుడే, హిందూపురం అర్బన్
సమస్య: కెంచయ్యపాళ్యంలో వీధి దీపాలు లేక అంధకారంలో ఉంటున్నాం. **-దాసప్ప**
సమాధానం: వెంటనే ఏర్పాటు చేస్తాం. **-జయమ్మ, సర్పంచి, శంకరగల్లు**
సమస్య: మద్దనకుంట దిన్నమీది కాలనీలో తాగునీటి సమస్య నెలకొంది. **- నాగరాజు**
సమాధానం: పరిశీలించి వెంటనే పరిష్కరిస్తాం. **-అమరీశ్, పంచాయతీ కార్యదర్శి, మద్దనకుంట.** –న్యూస్‌టుడే, గుడిబండ

సమస్య: ఆర్టీటీ కాలనీలో ఉన్న నీటి తొట్టె వద్ద పేరుకున్న చెత్తను తొలగించాలి. **-వినోద్.**
సమాధానం: కార్మికులతో తొలగింపజేస్తాను. **-వెంకటేశ్, పంచాయతీ కార్యదర్శి, యర్రగుంట.**
సమస్య: ఊటుకూరులోని సచివాలయం సమీపంలో వీధి దీపాలు వెలగడం లేదు. **-కృష్ణ**
సమాధానం: మరమ్మతులు చేయించి వెలిగేలా చూస్తాను. **-దిలీప్. సర్పంచి ఊటుకూరు.**
–న్యూస్‌టుడే, పరిగి

సమస్యలు పరిష్కరించారు

హిందూపురం గ్రామీణం: మున్సిపల్ పరిధిలో కాలనీల్లోని సమస్యలను ప్రజలు 'ఈనాడు'లో ప్రచురితమయ్యే 'మేమున్నాం..మీకు తోడుగా' దృష్టికి తీసుకురావడంతో సంబంధిత అధికారులు స్పందించి వాటిని పరిష్కరించారు. పట్టణంలోని విద్యానగర్‌లో మున్సిపల్ కుళాయిల్లో తాగునీరు రావడంలేదని ఈనెల 27న ప్రచురితం కావడంతో అధికారులు పరిశీలించి ప్రత్యామ్నాయంగా సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టారు. పళనీనగర్‌లో మురుగుకాలువలను పారిశుద్ధ్య విభాగాధికారి శంకర్ చొరవతీసుకొని సిబ్బందిచేత శుభ్రం చేయించారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు

హిందూపురం, రొద్దం : భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ ఎన్నికైన సందర్భంగా హిందూపురం, రొద్దం మండలాల నాయకులు ఆయనను విజయవాడలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీసత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షుడు జీఎం శేఖర్, స్థానిక భాజపా నాయకులు పి. వేణుగోపాలరావు, సెంట్రల్ సీడీ డైరెక్టర్ రమేశ్‌రెడ్డి, పట్టణ మాజీ కన్వీనర్ నగేశ్ , రొద్దం మండల కన్వీనర్ పవన్‌లతో పాటు పలువురు నాయకులు కలిసినవారిలో ఉన్నారు.

సన్న బియ్యం.. రుచికర భోజనం

సంతోషం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు

గోరంట్ల బాలుర ఉన్నత పాఠశాలలో వడ్డిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులు

పెనుకొండ, గోరంట్ల, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారిన క్రమంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చేపట్టిన సమూల మార్పుల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డొక్కాసీతమ్మ మధ్యాహ్న భోజనం కోసం సన్నబియ్యం సరఫరా చేస్తోంది. ఇది విద్యార్థులకు వరంగా మారింది. భోజనం రుచికరంగా ఉండడంతో విద్యార్థులు మధ్యాహ్నం వేళ సంతృప్తిగా తింటున్నారని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అంటున్నారు.

గతంలో తూకాల సమస్య

గత ప్రభుత్వ హయాంలో లావుబియ్యం సరఫరా చేసేవారు. అవి సరిగా ఉడక్కపోవడంతో ముద్దగా ఉన్న అన్నం విద్యార్థులు తినేవారు కాదు. చాలామంది విద్యార్థులు ఇళ్ల నుంచి క్యారియర్లు తెచ్చుకొనే వారు. మరోవైపు బియ్యం చౌకదుకాణ డీలర్ల ద్వారా సరఫరా అయ్యేవి. అప్పట్లో తూకాల సమస్య ఉండేది. అలాంటి సమస్యలకు చెక్ పెడుతూ 25 కిలోల బస్తాలుగా సన్నబియ్యం నేరుగా పాఠశాలలకే అందిస్తున్నారు. దీంతో తూకాలు తక్కువ అనే మాట వినబడే ప్రసక్తే లేదు. అంతే కాదు క్యూఆర్ కోడ్ స్కాన్‌చేసి ఓటీపీ ఆధారంగా బియ్యం దిగుమతి చేస్తున్నారు. ఒకవేళ బియ్యం చోరీ జరిగిన సంచిపై ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా ఏ పాఠశాలకు సరఫరా అయిందన్న విషయం గుర్తించవచ్చు.

నియోజకవర్గం పరిధిలో పాఠశాలలు, విద్యార్థుల వివరాలు

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
గోరంట్ల	101	5537
రొద్దం	63	4073
పరిగి	59	5136
పెనుకొండ	50	4234
సోమందేపల్లి	57	4073

గతంలో ముద్దగా ఉండేది

గతంలో అన్నం ముద్దగా ఉండడంతో రుచిలేక పడేసేవాళ్లం. సరిగా భోజనం చేసేవాళ్లం కాదు. ఇపుడు సన్న బియ్యం ఇస్తుండడంతో రుచిగా ఉంటోంది. బాగా భోజనం చేస్తున్నాం. గుడ్డు, చిక్కీతోపాటు భోజనం మంచిగా ఉంటోంది. **-ఉదయ్‌కిరణ్, 8వ తరగతి**

ఇష్టంగా తింటున్నాం

ప్రస్తుతం ఇస్తున్న సన్నబియ్యంతో అన్నం రుచిగా ఉండడంతో బాగా భోజనం చేస్తున్నాం. గతంలో అందిస్తున్న భోజనం సరిగా నాణ్యత లేకపోవడంతో తినలేక ఇంటి నుంచి క్యారియర్ తెచ్చుకొనే పరిస్థితి ఉండేది. ఇపుడు ఆసమస్య లేదు. **- బాబ్‌జాన్, పదోతరగతి**

ఎటువంటి ఫిర్యాదులు రావడం లేదు

గతంలో బియ్యం బస్తాల్లో తూకాలు, రవాణా సమస్య ఉండేవి. ఇపుడు 25 కిలోల బస్తాలు నేరుగా పాఠశాలకే సరఫరా చేశారు. సన్నబియ్యంతో వండిన అన్నం రుచిగా ఉండడంతో పిల్లలు సంతృప్తిగా తింటున్నారు. విద్యార్థుల నుంచి భోజనానికి సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు రాలేదు. **-ఈశ్వరప్రసాద్, హెచ్ఎం, బాలుర ఉన్నత పాఠశాల, గోరంట్ల**

సేవల్లో వైద్యుల పాత్ర గొప్పది

పరిగి డా.స్వరూపారెడ్డిని సన్మానిస్తున్న తెలుగు యువత కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, తదితరులు

పరిగి, న్యూస్‌టుడే: నేటి సమాజంలో వైద్య సేవల్లో డాక్టర్ల పాత్ర గొప్పదని తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం అంతర్జాతీయ డాక్టర్స్ డే సందర్భంగా పరిగిలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యురాలు డా. స్వరూపారెడ్డి, వైద్య సిబ్బందిని తెలుగు యువత కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, అతని మిత్ర బృందం ఘనంగా సన్మానించారు.

పెనుకొండ : స్థానిక ప్రభుత్వ వైద్యశాలలోని వైద్యులను బహుజన చైతన్య వేదిక(బీసీవీ) వ్యవస్థాపకుడు శివరామకృష్ణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. బీసీవీ శ్రేణులు పాల్గొన్నారు.

మంత్రి దృష్టికి పురం ఆసుపత్రి సమస్యలు

మంత్రికి వినతిపత్రం అందిస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు, పురం నాయకులు

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం జిల్లా ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం విజయవాడలోని మంత్రి కార్యాలయంలో జిల్లా భాజపా అధ్యక్షుడు శేఖర్, నాయకులు పరిగి వేణుగోపాలరావు, నగేశ్ తదితరులు వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు వినతిపత్రం అందించారు. ఆసుపత్రిలో దాదాపు ఏడేళ్ల నుంచి సీటీస్కాన్ యంత్రం మరమ్మతులకు నోచుకోక నిరుపయోగంగా ఉందని, పాత ఆసుపత్రి భవనంలో విద్యుత్తు కోత సమయంలో రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, డయాలసిస్ కేంద్రంలో సమస్యలు, ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పోస్టులు భర్తీ చేయాలని కోరారు. స్పందించిన మంత్రి సీటీస్కాన్ యంత్రం ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకొని ఇతర సమస్యలు త్వరగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు అందిస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అసెంబ్లీ కోకన్వీనర్ వెంకటశివప్ప, హిందూపురం గ్రామీణ మండలం, లేపాక్షి, చిలమత్తూరు మండలాల పార్టీ అధ్యక్షులు చక్రపాణిరెడ్డి, నరసింహమూర్తి, హరిప్రసాద్‌రెడ్డి, యువమోర్చానాయకుడు ఉదయ్‌కుమార్, ఆదిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు

మడకశిర, న్యూస్‌టుడే : రాష్ట్రం అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు పేర్కొన్నారు. పట్టణంలోని తెదేపా క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా తెదేపా నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. గత ఐదేళ్లలో వైకాపా ప్రభుత్వం చేసిన అవినీతి, అరాచకాలు, విధ్వంసంతో రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని, తిరిగి నింపేందుకు రాష్ట్రానికి పెట్టుబడులను సాధించేందుకు కూటమి ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తోందన్నారు. ఉదాహరణకు మడకశిర నియోజకవర్గంలోనే సోలార్ ప్రాజెక్టు, డిఫెన్స్ పరిశ్రమ, గార్మెంట్స్ ప్రారంభించి వేలమందికి ఉపాధి కల్పించామన్నారు. మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ నియోజకవర్గంలో గుంతలు పడిన ప్రతి రహదారిని మరమ్మతులు చేశామన్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వానికి, ప్రజలకు వారధులు ఉండి అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మండల కన్వీనర్ నాగరాజు, మార్కెట్‌యార్డు ఛైర్మన్ గురుమూర్తి, నాయకులు భక్తర్, కౌన్సిలర్ రాజా, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

www.JANAKULA.IN

94.64 శాతం పింఛన్ల పంపిణీ

సోమందేపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మంగళవారం పంపిణీ చేశారు. మొత్తం 6,272 మంది లబ్ధిదారులకు గాను రూ.2,71,96,000లు పంపిణీ (94.64 శాతం) చేసినట్లు ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ తెలిపారు. మాగేచెరువు, రంగేపల్లి గ్రామాల్లో సర్పంచి నరసింహులు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు వెంకటరమణ, శేషప్ప, తెదేపా కన్వీనర్ వెంకటేశులు, సిబ్బందితో కలిసి ఎంపీడీవో పలువురు లబ్ధిదారులకు పింఛన్ల సొమ్ము అందజేశారు.

అంగన్‌వాడీలకు ఎలక్ట్రికల్ సామగ్రి పంపిణీ

అంగన్‌వాడీలకు ఎలక్ట్రికల్ కుక్కర్లు, స్టవ్‌లు అందజేస్తున్న మంత్రి సవిత, ఐసీడీఎస్ అధికారులు

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని 82 అంగన్‌వాడీ కేంద్రాలకు మంజూరైన ఎలక్ట్రిక్ కుక్కర్లు, స్టవ్‌లను మంగళవారం మంత్రి సవిత ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన మరుగుదొడ్లు, తాగునీళ్లు, విద్యుత్తు సౌకర్యం లాంటి మౌలిక సదుపాయాలను సమకూర్చిందన్నారు. అంగన్‌వాడీలు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో ధనలక్ష్మి, పర్యవేక్షకులు పుష్పలత, అనురాధ, విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలనలో తొలిఅడుగు ప్రజల్లో తీసుకెళ్లాలి

పెనుకొండ : కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. మంగళవారం స్థానిక తెదేపా కార్యాలయంలో మండల, గ్రామ కమిటీలు, యూనిట్, క్లస్టర్, బూత్ బాధ్యులతో నిర్వహించిన విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి సవిత కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికీ తిరిగి ప్రజలందరికీ వివరించాలని సూచించారు. ఏడాది కాలంలో చేసిన మంచిని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు నరసింహరావు, తెదేపా శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నీరు నింపరు.. సమస్య తీర్చరు

గుజ్జేమొరబాగలలో నీటి ట్యాంకు వృథాగా ఉంది. ట్యాంకుకు నీరు నింపి సరఫరా చేయకపోవడంతో దూర ప్రాంతం నుంచి తెచ్చుకుంటున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సర్పంచి నారాయణప్ప మాట్లాడుతూ ట్యాంకుకు నీరు నింపి ప్రజలకు ఇబ్బంది లేకుండా సరఫరా చేస్తామన్నారు. –న్యూస్‌టుడే, గుడిబండ

కుళాయి విరిగి తాగునీరు వృథా

క్యాంపురం గ్రామంలో కుళాయి పైపు విరిగిపోవడంతో తాగునీరు వృథాగా వెళ్తోంది. కొత్త కుళాయి ఏర్పాటు చేసి వృథాను అరికట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి అశ్వర్థరెడ్డి మాట్లాడుతూ కుళాయి బిగించి నీటిని సరఫరా చేస్తామన్నారు.
–న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలి

రాగిపంట యాజమాన్య పద్ధతులు వివరిస్తున్న ఏవో

గోరంట్ల, న్యూస్‌టుడే: పంటసాగుకు ముందు విత్తనశుద్ధి తప్పనిసరిగా చేయాలని, భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని మండల వ్యవసాయాధికారి శంకరనాయక్ సూచించారు. మండలంలోని కాటేపల్లి, వడిగేపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులను పొలాల్లోకి తీసుకెళ్లి రాగి, మినుములు, మొక్కజొన్న, వేరుసెనగ పంటల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు.

రొద్దం : భూసార ఫలితాల ఆధారంగా ఎరువులు వాడుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి రాజేశ్ తెలిపారు. చెర్లోపల్లి, బుచ్చెర్ల గ్రామాల్లో మంగళవారం వ్యవసాయశాఖ ఇతర అనుబంధ శాఖలతో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.

3న ప్రైవేటు పాఠశాలల మూసివేత

గోరంట్ల, న్యూస్‌టుడే: ఆర్టీఈ (విద్యాహక్కు చట్టం)కి సంబంధించి వచ్చిన వివాదాస్పద అంశాలపై ప్రభుత్వం నుంచి స్పష్టమైన సమాధానం రాకపోవడంతో అందుకు నిరసనగా జులై 3వ తేదీన అన్ని ప్రైవేటు పాఠశాలలు మూసివేస్తున్నట్లు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోసువాసా పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈవిషయం గమనించాలని కోరారు.

నెట్‌బ్యాంకింగ్ ద్వారానే డీడీలు తీయాలి

పెనుకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వం రాయితీపై అందించే సూక్ష్మ, బిందు, తుంపర సేద్యం పరికరాల కోసం రైతులు చెల్లించాల్సిన నగదును ఫోన్‌పే, గూగుల్‌పే, నెట్‌బ్యాంకింగ్ ద్వారా మాత్రమే డీడీలు తీసుకోవాలని, ఎక్కడైనా తప్పు జరిగితే కఠిన చర్యలు చేపడతామని ఏపీఎంఐపీ పీడీ సుదర్శన్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక ఉద్యానశాఖ కార్యాలయంలో ఏపీఎంఐపీలో పనిచేస్తున్న డ్రిప్పు, స్ప్రింక్లర్ కంపెనీల డీసీవోలు, డీలర్లకు శిక్షణ నిర్వహించారు.

ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

సోమందేపల్లి : సమాజంలో ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భక్తిభావంతో పాటు సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవాలని గురువులు బండారు రాజేంద్ర ప్రసాద్, బోదానంద ఆదినారాయణరెడ్డి, ఆర్.వెంకటరమణ తెలిపారు. మంగళవారం స్థానిక చాకార్లపల్లిలో వెలసిన ఆశ్రమంలో ఇబ్రహీం బాబా ఆరాధనోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఇబ్రహీం బాబా సమాధి, కాశీ చంద్రమౌళీశ్వర స్వామికి విశేష పూజలు చేశారు. ధర్మవరానికి చెందిన భక్తులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఆగిన ఉన్న లారీని ఢీకొన్న బస్సు.. ఇద్దరికి గాయాలు

ప్రమాదానికి గురైన బస్సు, లారీ

పెనుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని హరిపురం శివారులో 44వ జాతీయ రహదారిపై మంగళవారం వేకువజామున హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళుతున్న ప్రైవేటు బస్సు, ఆగి ఉన్న లారీని ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని అమ్మవారిపల్లి గ్రామానికి చెందిన సాయినాథ్‌రెడ్డి బెంగళూరులోని భాష్యం కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం అభ్యసిస్తున్నాడు. మంగళవారం కళాశాలకు వెళ్లేందుకు బస్సు ఎక్కాడు. 5 కిలోమీటర్లు ప్రయాణించగానే బస్సు ప్రమాదానికి గురై సాయినాథరెడ్డి తీవ్రగాయాలపాలయ్యాడు. ఆయనతోపాటు హైదరాబాద్‌కు చెందిన చంద్రశేఖర్‌రెడ్డి అనే మరో వ్యక్తి గాయపడ్డారు. క్షతగాత్రులను 108వాహనంలో పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. తీవ్రంగా గాయపడిన సాయినాథరెడ్డిని ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. ప్రమాదంలో ధ్వంసమైన బస్సును అమ్మవారిపల్లిలోని కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు.

ట్రాక్టర్.. ఐచర్ వాహనం ఒకరికి తీవ్ర గాయాలు

కోడూరుతోపు(చిలమత్తూరు), న్యూస్‌టుడే: ఐచర్ వాహనం అతివేగంగా వచ్చి కంకర లోడ్‌తో వెళుతున్న ట్రాక్టర్‌ను ఢీకొన్న ప్రమాదంలో డ్రైవర్‌కు తీవ్రగాయాలయ్యాయి. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు పార్శిల్ లోడ్‌తో వెళ్తున్న ఐచర్ వాహనం దళవాయిపల్లి గ్రామం నుంచి కోడూరుకు కంకర లోడ్‌తో వస్తున్న ట్రాక్టర్‌ను వేగంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ట్రాక్టర్ రెండు చక్రాలు ఎగిరిపడ్డాయి. ఐచర్ వాహనం 50 మీటర్లు దూరం ఈడ్చుకు వెళ్లి డివైడర్‌పై ఉన్న ఒక స్తంభాన్ని ఢీకొని నిలిచిపోయింది. ట్రాక్టర్ డ్రైవర్ ధనుంజయకు తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు.

రహదారి ప్రమాదంలో మహిళకు..

పెనుకొండ: మండలంలోని కియా ఇండియా పరిశ్రమ సమీపంలోని వేగనిరోధకాల వద్ద ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడిన ఘటనలో మహిళా సెక్యూరిటీగార్డు విజయమ్మకు తీవ్రగాయాలయ్యాయి. మంగళవారం ఉదయం మక్కాజిపల్లితండాకు చెందిన విజయమ్మ 5.30కే మొదటి షిఫ్ట్ డ్యూటీకి వెళ్లేందుకు కుమారితో కలసి ద్విచక్రవాహనంపై వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. విజయమ్మను పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు.

స్కూల్ బస్సు తాకడంతో వ్యక్తికి..

హిందూపురం, న్యూస్‌టుడే: హిందూపురం గ్రామీణ మండలం కిరికెర గేట్ వద్ద మంగళవారం సాయంత్రం తూముకుంట నుంచి ద్విచక్ర వాహనంలో వస్తున్న గుర్తుతెలియని వ్యక్తిని ప్రైవేట్ పాఠశాల బస్సు ఢీకొంది. క్షతగాత్రుడిని వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి వైద్యసేవలు అందిస్తున్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

మొక్కలు నాటుతున్న రోటరీ క్లబ్ సభ్యులు

హిందూపురం అర్బన్, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ సాధ్యమని రోటరీక్లబ్ అధ్యక్షుడు కల్యాణ్‌కుమార్ పేర్కొన్నారు.. మంగళవారం పట్టణంలోని బాలాజీ థియేటర్ సర్కిల్‌లో ఉన్న రోటరీక్లబ్ ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం, ఛార్టెడ్ అకౌంటెంట్ దినోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రైల్వేస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. శిబిరం ఏర్పాటు చేసి 60మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి శ్రీధర్‌గౌడ్, సభ్యులు వరదరాజు, శ్రీనివాసులు, బదిరినాథ్, అరుణ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

సైలెన్సర్ లేని వాహనాలకు జరిమానా

సోమందేపల్లి : సోమందేపల్లిలో సోమవారం అర్ధరాత్రి సమయంలో సైలెన్సర్ లేని ద్విచక్ర వాహనాలతో అలజడి రేపిన పలువురు చోదకులకు రూ.8 వేల జరిమానా విధించినట్లు ఎస్సై రమేశ్‌బాబు తెలిపారు. బ్రాహ్మణపల్లిలో ఒకవర్గం వారు జెండాను ఎగురవేసిన అనంతరం పెనుకొండకు వెళ్లారు. పలు ద్విచక్ర వాహనాల్లో కొన్ని సైలెన్సర్ తొలగించి అర్ధరాత్రి వేళ పెద్ద శబ్దంతో వేగంగా వెళ్తూ నిద్రలో ఉన్న ప్రజలు, పిల్లలు, వృద్ధులు ఉలిక్కిపడేలా చేశారని ఎస్సై చెప్పారు.

తెదేపా కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు

మడకశిర, న్యూస్‌టుడే : బుడ్డయ్యపాళ్యం గ్రామానికి చెందిన తెదేపా కార్యకర్త వెంకటేశ్ ప్రమాదవశాత్తు మృతిచెందడంతో పార్టీ నుంచి రూ.5లక్షలు మంజూరైంది. తెదేపా సభ్యత్వం తీసుకోవడంతో పార్టీ బీమా కింద ఆర్థికసాయం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి తెలిపారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్త కుటుంబానికి రూ.5లక్షల పరిహారం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, నాయకులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యాపారి బలవన్మరణం

మంజునాథ

పావగడ, న్యూస్‌టుడే : నాగలాపురంలో చిల్లర కొట్టు ద్వారా వ్యాపారం చేసుకొంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ఎం. టి. మంజునాథ (35) బలవన్మరణం చెందినట్లు వై. ఎన్. హొసకోట పోలీసులు తెలిపారు. వ్యాపారం కోసం ప్రైవేట్ వ్యక్తుల నుంచి అప్పులు చేసి..వాటిని తిరిగి కట్టలేక ఒత్తిడికి గురై సోమవారం రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందినట్లు భార్య లక్ష్మి ఫిర్యాదు చేసింది. మృతుడికి కీర్తన (11) జాహ్నవి (9) లహరి(7) అనే ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

వైకాపా పాపం.. మైనార్టీలకు శాపం

◆ ఆరేళ్లుగా పూర్తికాని షాదీఖానాలోని భోజనశాల ◆ కూటమి ప్రభుత్వంపై ఆశలు

అర్ధాంతరంగా ఆగిన డైనింగ్ హాల్

గోరంట్ల, న్యూస్‌టుడే: గోరంట్ల పట్టణంలో 2014-19 తెదేపా హయాంలో షాదీఖానా ప్రాంగణంలో వంటగది, డైనింగ్ హాల్ నిర్మాణాలకు అప్పటి ఎంపీ, ఎమ్మెల్యేలు నిధులు మంజూరు చేశారు. దీంతో పనులు ప్రారంభించి నిధులకు సరిపడా పనులు చేశారు. అనంతరం జరిగిన ఎన్నికల్లో వైకాపా అధికారంలోకి రావడంతో అయిదేళ్ల పాటు ఈ నిర్మాణం గురించి పట్టించుకోలేదు. దీంతో అప్పటి నుంచి ఆరేళ్లకుపైగా మైనార్టీలకు షాదీమహల్ ఉన్నా ఉపయోగంలేని పరిస్థితి ఉందని ముస్లింలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా గోరంట్లతోపాటు వివిధ గ్రామాల్లో మైనార్టీలు ఉన్నారు. వీరు ఏ కార్యక్రమాలు షాదీఖానాలో చేసినా భోజన ఏర్పాట్లు మరోచోట చేసుకోవాల్సి ఉందని అంటున్నారు. అంతేకాకుండా డైనింగ్‌హాల్, వంటగది సౌకర్యం లేని కారణంగా మైనార్టీలు అధిక అద్దెలు చెల్లించి ఇతర మండపాల్లో శుభకార్యక్రమాలు చేసుకుంటున్నామని చెబుతున్నారు. అప్పట్లో తెదేపా పుణ్యమా అని నిధులు మంజూరయ్యాయని, ప్రస్తుతం మళ్లీ కూటమి ప్రభుత్వంలో నిధులు మంజూరుచేస్తే ఆగిన పనులు పూర్తి చేసుకుంటామని మైనార్టీ నాయకులు అంటున్నారు. ఈ విషయాన్ని స్థానిక ఎంపీడీవో నరేంద్రకుమార్ దృష్టికి తీసుకెళ్లగా మైనార్టీలు వినతి ఇస్తే విషయాన్ని వివరిస్తూ మైనార్టీ కార్పొరేషన్‌కు ప్రతిపాదనలు పంపుతామని చెప్పారు.

మహారాజ రాజశ్రీ మడకశిర జూనియర్ సివిల్ జడ్జి: మడకశిర

O.S. 197/2024

Bet:-
1. కురుబ రత్నమ్మ W/o Late కెంచప్ప, D/o Late లింగప్ప, R/o చిత్రదుర్గం టౌన్ & జిల్లా. ... వాది
V/s
1. L.నాగప్ప S/o Late L.లింగప్ప R/o కుంబారవీధి, అమరాపురం టౌన్ & మండలం, శ్రీసత్యసాయి (జిల్లా).
2. కురుబ పార్వతమ్మ W/o ప్రసాద్ D/o Late లింగప్ప, R/o కన్యకాపరమేశ్వరిగుడి వెనుకల, మడకశిర తాలూకా, టౌన్, శ్రీసత్యసాయి (జిల్లా). ... ప్రతివాది

అనే 2వ ప్రతివాదిపై పైన గౌరవ మడకశిర జూనియర్ సివిల్ జడ్జి కోర్టు యందు భాగపరిష్కారము నిమిత్తము వాది దావాను దాఖలు చేసియున్నారు. మీకు ఏమైన అభ్యంతరము, ప్రత్యుత్తరము చెప్పదలచుకుంటే 11-7-2025 తేదీన స్వతహాగా కానీ, వకీలు ద్వారా కాని హాజరు కాగలరు. మీకు ఆధారములు, దస్తావేజులతో పై తెలిపిన తేదీలకు హాజరు కాగలరు అని సదరు గౌరవ కోర్టు ఉత్తర్వులు చేయడమైనది. పైన చెప్పబడిన తేది యందు నీవు హాజరు కాకుండా తప్పిన యెడల నీ పరోక్షమందు ఆ వ్యాజ్యమును విమర్శ చేసి తీర్మానించడం జరుగును అని నీవు తెలుసుకోవలసినది.
తేది: 2-7-2025, స్థలం: మడకశిర.
అర్జీదారుల వకీలు
Y.V.పట్టాభి, లాయరు, 9966456562

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

పేదలకు అండగా కూటమి ప్రభుత్వం

చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, న్యూస్‌టుడే: పేదలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం కదిరి ఆర్అండ్‌బీ అతిథి గృహంలో నియోజకవర్గ వ్యాప్తంగా 16 మందికి రూ.11.78 లక్షలు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ప్రభుత్వ సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు.

సూపరింటెండెంట్‌గా బాధ్యతల స్వీకరణ

ధర్మవరం: ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా డా.తిప్పేంద్ర నాయక్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు డా.మాధవి, ఆసుపత్రి సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తామని తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా కేకు కోశారు. రోటరీక్లబ్ ప్రతినిధులు వైద్యులను సన్మానించారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగభూషణ, విజయభాస్కర్, కోశాధికారి నరేంద్రరెడ్డి పాల్గొన్నారు.

డా.తిప్పేంద్రనాయక్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డా.మాధవి

సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి

ఓబులదేవరచెరువు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బీజీఆర్ కళాశాలలో పుట్టపర్తి నియోజకవర్గం తెదేపా కన్వీనర్లు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జిలు, గ్రామ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈనెల 2 నుంచి ఇంటింటికీ కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమం ప్రారంభం కానుంది. త్వరలో అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఏడాదికి రూ.20వేలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా తొలివిడత రూ.7వేలు రైతుల ఖాతాల్లో జమచేస్తోందన్నారు. బుధవారం అమడగూరు మండలంలోని కస్సముద్రం నుంచి ఇంటింటికీ కూటమి ప్రభుత్వం అనే కార్యక్రమానికి ఎమ్మెల్యే, మాజీ మంత్రి హాజరు కానున్నట్లు తెలిపారు. సమావేశంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు ఓబుళరెడ్డి, ఓడీసీ, అమడగూరు, నల్లమాడ మండలాల తెదేపా కన్వీనర్లు జయచంద్ర, గోపాల్‌రెడ్డి, మైలేశంకర్ తదితరులు పాల్గొన్నారు.

భాజపా రాష్ట్ర అధ్యక్షుడి నియామకంపై హర్షం

కదిరి, న్యూస్‌టుడే: రాష్ట్ర భాజపా అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవన్ నియామకంపై కిసాన్‌మోర్చా అగ్రికల్చర్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శరత్‌కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి దశలో ఏబీవీపీ కార్యకర్త రాజకీయ జీవితం ప్రారంభించి, శాసన మండలి సభ్యుడిగా సేవలందించారని పేర్కొన్నారు. ప్రస్తుతం భాజపా అధ్యక్షుడిగా మాధవన్ నియామకంతో పార్టీ మరింత బలోపేతమవుతుందని తెలిపారు.

నేడు సుపరిపాలనలో తొలిఅడుగు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని కుమ్మరవాండ్లపల్లిలో బుధవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ప్రారంభించనున్నారు. ఇంటింటికీ తిరుగుతూ కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించనున్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల సభ్యులు పెద్దఎత్తున పాల్గొనాలని ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది కోరారు.

ధర్మవరం: తెదేపా నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం బుధవారం మారుతి రాఘవేంద్రస్వామి కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నామని తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి హరీశ్ బాబు చౌదరి పేర్కొన్నారు. ధర్మవరం తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొంటారని తెలిపారు.

ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి

పుట్టపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, యాజమాన్యం పరిష్కరించాలని ఈయూ అధ్యక్ష, కార్యదర్శులు జీవీపీ రెడ్డి, శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం పుట్టపర్తిలో వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి అమలు చేయనున్న మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. కార్మికులకు సంబంధించి అపరిష్కృతంగా ఉన్న 18 రకాల సమస్యల పరిష్కారం కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 4, 5 తేదీల్లో శ్రీ సత్యసాయి జిల్లాలోని ఆరు డిపోల ఎదుట గేట్ మీటింగ్‌లు, ధర్నాలు నిర్వహించి నిరసనలు వ్యక్తం చేస్తామని వివరించారు.

కొండెక్కిన కూరగాయల ధరలు

కొనలేమంటున్న సామాన్యులు

ధర్మవరం: సంత మార్కెట్‌లో కాయగూరలు

ధర్మవరం పట్టణం, పుట్టపర్తి, కదిరి, న్యూస్‌టుడే: రోజురోజుకు సామాన్యులు కొనలేని విధంగా కూరగాయల ధరలు ఆకాశానంటుతున్నాయి. మార్కెట్‌లో నిత్యావసర సరకులు, వంటగ్యాస్ ధరలు ఉక్కిరిబిక్కిరి చేస్తుంటే... కూరగాయల ధరలు కూడా పెరుగుతున్నాయి. ఎండలకు కూరగాయల సాగు పూర్తిగా తగ్గిపోవడం, ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకోవడంతో ధరలు చుక్కలు చూపిస్తున్నాయని వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు.

కాయగూరలు	మార్కెట్‌లో ధరలు (కిలో)
బీన్స్	రూ.100
ముల్లంగి	రూ.100
క్యారెట్	రూ.100
వంకాయలు	రూ.80
ఆలూ	రూ.80
అల్లం	రూ.100
కాకర	రూ.80
చిక్కుడు	రూ.80

నియంత్రణ ఏదీ?

ఎన్నికల సమయంలో చెప్పిన నాయకులు కంటికి కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు. సామాన్యులకు అందుబాటులో ఉండేలా నిత్యావసరాలు, కూరగాయల ధరల నియంత్రించేందుకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు, సాగు చేసిన పంటలకు కనీస మద్దతు ధర, కోల్డ్ స్టోరేజీలను నిర్మిస్తామని చెప్పిన నాయకులు కనిపించడం లేదు. గత ఐదేళ్ల కిందట జిల్లా వ్యాప్తంగా సుమారు 25 వేల హెక్టార్లలో కూరగాయల పంట సాగు చేసేవారు. ప్రస్తుతం 15వేల ఎకరాల లోపు చేరినట్లు ఉద్యానవన శాఖాధికారుల గణాంకాలు చెబుతున్నాయి. రెండెకరాల్లోపు ఉన్న రైతులు కూరగాయల పంటలు పండిస్తున్నారు. టమాటా, మిర్చి, బీర, వంకాయలు, ఆకుకూరలు వంటివి మాత్రమే సాగు చేస్తున్నారు. క్యారెట్, బీన్స్, ముల్లంగి, క్యాబేజీ, క్యాలీఫ్లవర్, బీట్‌రూట్ ఇతర ప్రాంతాల నుంచే దిగుమతి అవుతున్నాయి. ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి స్థానికంగానే కాయగూరల సాగు పెంచేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సామాన్యులు తినలేని పరిస్థితి

పెరుగుతున్న కాయగూరల ధరలు చూస్తుంటే సామాన్యులు తినలేని పరిస్థితి నెలకొంది. ఇంటి వద్దకు వచ్చే తోపుడుబండ్లు, గంపల్లోని కాయగూరలు తక్కువ ధరకు ఏవి వస్తున్నాయో అవే కొనుగోలు చేస్తున్నాం. సంపాదనలో ఎక్కువ భాగం కాయగూరలకే పెట్టాల్సి వస్తోంది. **- నూర్జహాన్, కదిరి**

రూ.500లకు సంచి నిండటం లేదు

వంటలు రుచిగా ఉండాలంటే పోషకాలతో కూడిన మంచి కూరలు ఉండాల్సిందే. రోజూ తాజా కాయగూరలు అవసరం కాబట్టి ఎంత ధరైనా కొనాల్సిందే. రూ.500లకు సంచి నిండా రావడం లేదు. అధికారులు ధరలను నియంత్రించి సామాన్యులను అదనపు భారం నుంచి తప్పించాలి. **- రమణమ్మ, పుట్టపర్తి**

కాశీవిశ్వనాథస్వామి ఆలయ భూములు కాపాడాలి

ధర్మవరం, న్యూస్‌టుడే: పట్టణంలోని కాశీ విశ్వనాథస్వామి ఆలయ భూమిని కాపాడాలని శివాలయాల్లోని కమిటీల సభ్యులు, భక్తులు సమావేశాలు నిర్వహించారు. కాశీ విశ్వనాథస్వామి ఆలయం, త్రిలింగేశ్వర ఆలయంతో పాటు పలు ఆలయాల్లో భక్తులు సమావేశమయ్యారు. కాశీ విశ్వనాథస్వామి ఆలయ భూమి అన్యాక్రాంతం అవుతోందని దేవాదాయ శాఖ, ప్రభుత్వం పరిరక్షించాలని కోరారు. హిందూ శ్మశానవాటికకు 25 ఎకరాలు కేటాయించాలని కోరారు. డా.వివేక్, ద్వారకానాథ్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులు రాకుండా కాలువ పనులు

కనగానపల్లి, న్యూస్‌టుడే: స్థానికులకు ఇబ్బందులు లేకుండా రోడ్డుకు అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న కాలువ పనులను సక్రమంగా చేపట్టాలని పీఆర్ డీఈ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండలం ముక్తాపురంలో చేపడుతున్న కాల్వ పనులను స్థానిక పంచాయతీ కార్యదర్శి సుధాకర్‌రెడ్డితో కలిసి పరిశీలించారు. ముక్తాపురంలో రాకపోకలు సాగించడానికి ఉన్న ఏకైక ప్రధాన రహదారిలో వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల గ్రామస్థులతో పాటు అధికారులు ఇబ్బందులు పడేవారన్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని రోడ్డుకు అనుసంధానంగా ఏర్పాటు చేస్తున్న కాల్వకు రూ.13 లక్షల నిధులు వెచ్చించి పనులను చేపడుతున్నామన్నారు.

కదిరి: కేకు కోస్తున్న డీఎంహెచ్‌వో ఫైరోజాబేగం

ధర్మవరం పట్టణం: వైద్యురాలు పద్మాను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

వైద్య సేవలో అలసత్వం తగదు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగుల సేవల విషయంలో అలసత్వం తగదని డీఎంహెచ్‌వో డాక్టర్ ఫైరోజాబేగం అన్నారు. మంగళవారం కదిరి ప్రాంతీయ వైద్యశాలలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని కేకు కోసి పంచిపెట్టారు.

ధర్మవరం పట్టణం: పట్టణంలోని కాకతీయ, రిషి విద్యాలయ పాఠశాల్లో యజమాన్యం వైద్యులు పద్మా, సుబ్బారావు, ఆదిశేషులను సన్మానించారు.

తనకల్లు: తనకల్లుసామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులను తెదేపా నాయకులు సన్మానించారు.

ముదిగుబ్బ: మలకవేములక్రాస్ ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి నాగేంద్రనాయక్ ఆధ్వర్యంలో వైద్యులను సన్మానించారు.

ధర్మవరం: డా.నరసింహులును సన్మానిస్తున్న ఐఎంఏ ప్రతినిధులు, వైద్యులు

ధర్మవరం: పేదలకు జీవితాంతం ఉచిత వైద్య సేవలు అందిస్తానని విశ్రాంత జిల్లా అంధత్వ నివారణ అధికారి డా.నరసింహులు అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్, వైద్యులు ఆయన్ని, ఆయన సతీమణి జయశ్రీని ఘనంగా సన్మానించారు. ఐఎంఏ ధర్మవరం శాఖ అధ్యక్షుడు డా.వాసుదేవరెడ్డి, డా.ప్రసాద్‌రెడ్డి, డా.సుబ్బరావు, డా.కుళ్లాయప్ప పాల్గొన్నారు.

నల్లచెరువు: పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

పుట్టపర్తి: పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

www.JANAKULA.IN

కొత్తచెరువు: వృద్ధురాలు వెంకటమ్మకు పింఛను అందిస్తున్న కలెక్టర్ చేతన్

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ.. ప్రజా సంక్షేమ ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యేలు కందికుంట వెంకటప్రసాద్, పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి, కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. మంగళవారం పుట్టపర్తి, కదిరి, ధర్మవరం నియోజకవర్గాల్లో పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, బృందం**

రహదారుల పనులు వేగవంతం చేయండి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లాలో జాతీయ రహదారులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో ఎన్‌హెచ్ 342, ఎన్‌హెచ్ 716జీ, ఎన్‌హెచ్ 544జీ జాతీయ రహదారులు, భూసేకరణ పురోగతిపై సంబంధిత శాఖాధికారులతో జేసీ అభిషేక్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే ప్రక్రియలో భాగంగా రహదారుల విస్తరణ చర్యలు చేపట్టామని తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణం, వాటి అభివృద్ధికి అదనంగా చేపడుతున్న భూసేకరణ పనులు వేగవంతం చేయాలన్నారు. రెవెన్యూ డివిజన్ల పరిధిలోని ఆర్డీవోలు భూసేకరణ పెండింగ్ పనులను పునఃపరిశీలించి వచ్చే సమావేశంలో సాధ్యాసాధ్యాలపై నివేదికను అందజేయాలని ఆదేశించారు. ఎన్‌హెచ్ 342 ప్యాకేజీ బుక్కపట్నం మండలం బుచ్చయ్యగారిపల్లి, ముదిగుబ్బ మండలం దొరిగిల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల గోడ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్యాకేజీ 2 పుట్టపర్తి మండలం అమగోండపాళ్యం గ్రామానికి చెందిన పెండింగ్ బిల్లులపై చర్చించారు. సమావేశంలో ఆర్డీవోలు సువర్ణ, వీవీఎస్‌శర్మ, మహేశ్, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ వెంకటసుబ్బయ్య, ఎన్‌హెచ్, ఆర్అండ్‌బీ అధికారులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: మండలంలోని వెల్దుర్తి గ్రామం నుంచి ఎర్రోనిపల్లి వరకు రహదారి శిథిలమై గుంతలు ఏర్పడ్డాయి. **- శేఖర్, గంగినేపల్లి**

సమాధానం: నిధులు మంజూరయ్యాయి. పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటాం. **- అబ్దుల్ ఖాదర్, ఇన్‌ఛార్జి పీఆర్ ఏఈ**

సమస్య: చెన్నేకొత్తపల్లి ప్రధాన బస్టాండ్ వెనుక వైపు సామాజిక భవనం శిథిలం కావడంతో తొలగించిన శిథిలాలను అలాగే వదిలివేశారు. **- నారాయణస్వామి, స్థానికుడు**

సమాధానం: వెంటనే శిథిలాలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. **- చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి**

– న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

సమస్య: దాదులూరు జిల్లా పరిషత్తు ప్రాథమిక పాఠశాల సమీపాన విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. **- లింగమయ్య, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి, విద్యుత్తు నియంత్రిక స్థానాన్ని మరొక చోటకు బదిలీ చేస్తాం. **- విష్ణువర్ధన్ రెడ్డి, జేఎల్ఎం.**

సమస్య: మండలంలోని ముక్తాపురం శ్మశాన వాటికలో ముళ్ల కంపలు పెరగి.. మృతదేహాలను పూడ్చడానికి ఇబ్బందులు పడుతున్నారు. **- నారాయణస్వామి, స్థానికుడు.**

సమాధానం: శ్మశాన వాటికలో ముళ్ల పొదలను తొలగిస్తాం. **- సుధాకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, ముక్తాపురం**

– న్యూస్‌టుడే, కనగానపల్లి

సమస్య: ముదిగుబ్బ శివారులోని కదిరి రోడ్డుకి రువైపులా చెత్త, వ్యర్థాలు పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. శుభ్రం చేయాలి. **- కరుణాకర్, ముదిగుబ్బ**

సమాధానం: వెంటనే చెత్తను తొలగిస్తాం.

సమస్య: గేట్‌కొట్టాలలో నివాసాల నుంచి వెలువడే వ్యర్థాలు, మురుగునీరు ప్రధాన రహదారిపైకి చేరడంతో కాలనీలో దారులన్నీ రొచ్చుగా మారుతున్నాయి. డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తే రాకపోకలకు ఇబ్బందులు తీరుతాయి. **- బాషా, ముదిగుబ్బ**

సమాధానం: వృథానీరు రోడ్లపై వేయకుండా చర్యలు తీసుకుని, కాలువలు ఏర్పాటు చేస్తాం. **(పై సమస్యలకు ఎంపీడీవో దివాకర్ సమాధానమిచ్చారు)** – న్యూస్‌టుడే, ముదిగుబ్బ

వీధిదీపాల ఏర్పాటు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువు మేజరు పంచాయతీ నాలుగు రోడ్ల కూడలిలో వీధి దీపాల ఏర్పాటు పనులను ఈవో శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు. 'మేమున్నాం.. మీకు తోడుగా' 'ఈనాడు'లో ప్రచురించిన సమస్యలపై పంచాయతీ అధికారులు స్పందించారు. 650 మీటర్ల తీగను ఐదు రోజుల కిందటే తెప్పించారు. మంగళవారం క్రేన్ అందుబాటులోకి రావడంతో బుక్కపట్నం రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం నుంచి కృష్ణదేవరాయల విగ్రహం వరకూ ఐదు స్తంభాలకు తీగలు లాగి దీపాలు ఏర్పాటు చేశారు.

సీపీఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయండి

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ధర్మవరంలో రెండ్రోజులు జరిగే సీపీఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి మధు తెలిపారు. మంగళవారం ముదిగుబ్బలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జులై 31, ఆగస్టు 1 న జిల్లా మహాసభలు జరుగుతాయన్నారు. ఏఐటీయూసీ జిల్లా నాయకుడు రమణ, సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు, సీపీఐ నాయకులు తిప్పయ్య, రాధాకృష్ణ, ఈశ్వర్‌నాయక్ పాల్గొన్నారు.

పాఠశాలకు ఫ్యాన్ల వితరణ

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కుమ్మరవాండ్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు మంగళవారం కదిరి ఎస్‌బీఐ అధికారులు, సిబ్బంది ఫ్యాన్లు అందజేశారు. ఎస్‌బీఐ 70వ వార్షికోత్సవం సందర్భంగా సుమారు రూ.15 వేలు విలువ చేసే 8 ఫ్యాన్లు వితరణ చేశారు. మెయిన్ బ్రాంచ్ మేనేజరు హరిప్రసాద్, డిప్యూటీ మేనేజరు సుజిత, ప్రధానోపాధ్యాయుడు రాజగోపాల్ రెడ్డి, తెదేపా నాయకులు ప్రేమలత, భార్గవ్, అంజి పాల్గొన్నారు.

నాలుగో తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలి

కనగానపల్లి, న్యూస్‌టుడే: ఆశా కార్యకర్త నియామానికి అర్హత ఉండి ఆశక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని మండల వైద్యాధికారి చెన్నారెడ్డి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని తూంచెర్లలో ఒకటి, కనగానపల్లిలో ఒక ఆశా కార్యకర్త పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. సంబంధిత గ్రామ, వార్డులో నివసిస్తూ, వయసు 24 సంవత్సరాల నుంచి 45 వయసు కలిగి వివాహితై ఉండాలి. పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. అర్హత కలిగిన వారు ఈ నెల 4వ తారీఖు లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు పత్రాలను మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గానీ, సంబంధిత పంచాయతీ కార్యాలయాల్లో అందజేయాలని తెలిపారు.

పొంచి ఉన్న ప్రమాదం

ముదిగుబ్బ మండలం సానేవారిపల్లిలో విద్యుత్తు స్టార్టర్ పెట్టె చేతికందే ఎత్తులో ప్రమాదకరంగా ఉంది. స్టార్టర్ పెట్టెకు మూత లేకపోవడంతో తీగలు, ఫ్యూజులు బయటకు కనిపిస్తున్నాయి. ఈ మార్గంలో విద్యార్థులు పాఠశాలకు వెళ్తుంటారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం జరిగే అవకాశం లేకపోలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్టార్టర్ పెట్టె ఎత్తు పెంచి, మూత ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని సానేవారిపల్లి పంచాయతీ కార్యదర్శి రాధ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి, చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, ముదిగుబ్బ**

రసాయన మందు కలిపిన నీరు తాగి గొర్రెలు మృతి

తాడిమర్రి, న్యూస్‌టుడే: మండలంలోని పూల ఓబయ్యపల్లికి చెందిన రైతులు సురేశ్, ముత్యాలప్ప, సూరిలకు సంబంధించిన 11 గొర్రెలు రసాయన మందు కలిపిన నీరు తాగి మృతిచెందాయి. మంగళవారం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలోకి 30 గొర్రెలను మేతకు తీసుకెళ్లారు. తిరిగివస్తుండగా వచ్చేదారిలో ఓ రైతు తోటలో రసాయన మందు కలిపిన నీటిని తాగి 11 గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందాయి. మిగతా గొర్రెల పరిస్థితి విషమంగా ఉంది. దీంతో సుమారు రూ.60 వేలు నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోయారు.

✦ పిన్నదరి గ్రామంలో బాబా పక్రుద్దీన్‌కు సంబంధించిన రెండు పొట్టేళ్లు విద్యుత్తు స్తంభం వద్ద గడ్డి మేస్తుండగా అర్త్ వైర్ తగిలి మృతిచెందాయి. దీంతో రూ.30 వేలు నష్టం వాటిల్లినట్లు వాపోయాడు. రెండు ఘటనలను పశువైద్యాధికారి యూనస్ పరిశీలించి, వివరాలు నమోదు చేసుకున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్తు తీగలు

కొత్తచెరువులో ధర్మవరం రహదారి పక్కన వేలాడుతున్న 11 కేవీ విద్యుత్తు తీగలతో ప్రమాదం పొంచి ఉంది. రంపపు మిల్లు దగ్గర తీగలు వాహనాలకు తగిలే ఎత్తులో ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని టింబరు డిపోల యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఏఈ వెంకటేశ్ నాయక్‌ను వివరణ కోరగా స్తంభం ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

- న్యూస్‌టుడే, కొత్తచెరువు

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

ఓబుళదేవరచెరువు, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన చాకలి ఆదినారాయణ కుటుంబాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి మంగళవారం పరామర్శించారు. అన్నివిధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం ఆర్థికసాయం అందజేశారు.

బుక్కపట్నం: బుక్కపట్నంలో పలువురు తెదేపా కార్యకర్తలు ఇటీవల ప్రమాదాలకు గురయ్యారు. వారిని మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందించారు. కార్యకర్తలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

అరుణాచలానికి ప్రత్యేక బస్సు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం నుంచి ఈనెల 9న అరుణాచలానికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సు సర్వీసు నడుపుతున్నట్లు ఆర్టీసీ డీఎం సత్యనారాయణరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 6 గంటలకు బస్సు బయల్దేరుతుందన్నారు. అరుణాచలం గిరి ప్రదర్శన, కాణిపాకం, గోల్డెన్ టెంపుల్ దర్శనం చేసుకోవచ్చన్నారు. వెళ్లివచ్చేందుకు రూ.1400 ఛార్జి ఉంటుందని చెప్పారు. భక్తులు ఆన్‌లైన్‌లో లేదా ఆర్టీసీ బస్టాండ్ రిజర్వేషన్ కేంద్రంలో సీట్లు రిజర్వ్ చేసుకోవచ్చన్నారు.

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: వాల్మీకి, బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని రాష్ట్ర వాల్మీకి సేవా సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు. సంఘం తొలి వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం కదిరిలో సమావేశం నిర్వహించారు. ఏడాది పాటు ఆర్‌వీఎస్ఎస్ చేపట్టిన కార్యక్రమాలను సమీక్షించారు. రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమూర్తి, నాయకులు ఆనంద్, శ్రావణ్, శివప్రసాద్, నరసింహులు, అంజనాదేవి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: మండలంలోని కొడవండ్లపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు మంగళవారం ఘనంగా సన్మానించారు. కొడవండ్లపల్లి ప్రధానోపాధ్యాయులు శంకర్ పుట్లూరు మండలంలోని కడవకల్లుకి, ఇక్కడికి రామానాయుడు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా బదిలీ ఉపాధ్యాయులకు తోటి సిబ్బంది సత్కరించారు.

మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెకు దిగుతామని ఏపీఎంయూ జేఏసీ జిల్లా అధ్యక్షుడు మహేశ్ తెలిపారు. కార్మికులు చేపడుతున్న దీక్ష మంగళవారం ఆరో రోజుకు చేరింది. కార్మిక సంఘం నాయకులతో కమిషనర్ ప్రమోద్‌కుమార్ చర్చించారు. అంతకు ముందు ఇంజినీరింగ్ కార్మికులు పురపాలక కార్యాలయం ఎదుట కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. కార్మిక సంఘం నాయకులు సురేశ్, సాయి గణేశ్, శ్రీరాములు, పరమేశ్వరప్ప, రామ్మోహన్ పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలుపుతున్న కార్మికులు

రెండు ఇళ్లలో చోరీ

బత్తలపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని మాల్యవంతంలో రెండు ఇళ్లలో చోరీలు జరిగాయి. గ్రామానికి చెందిన సద్దల కేశవయ్య రాత్రి ఇంటిపైన నిద్రిస్తుండగా దుండగులు చొరబడి గొలుసు, రెండు ఉంగరాలు, కమ్మలు మొత్తం 4 తులాల బంగారం ఎత్తుకెళ్లారని మంగళవారం ఫిర్యాదు చేశాడు. అదే రాత్రి గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ ఇంట్లో బీరువాను పగలగొట్టి కమ్మలు, బ్యాంకు పాసుపుస్తకాలు ఎత్తుకెళ్లారని బాధితుడు వాపోయాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు.

వెలగని దీపాలు.. తొలగని చీకట్లు

ప్రమాదాలు, చోరీలు జరుగుతున్నా పట్టని అధికారులు

జాతీయ రహదారిపై అంధకారం

కొక్కంటిక్రాస్ (తనకల్లు), న్యూస్‌టుడే: తనకల్లు, కొక్కంటిక్రాస్‌లోని 42వ నంబర్ జాతీయ రహదారిలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ అంధకారం నెలకొంటుంది. చీకట్లో వేగంగా వచ్చే వాహనాల కింద పడి వైకల్యం పొందిన వారెందరో. మరోవైపు వరుస చోరీలతో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు మరమ్మతులు చేయకపోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

✦ కొక్కంటిక్రాస్‌లో జాతీయ రహదారిపై ఉన్న సూపర్ మార్కెట్ ఎదుట ఉంచిన ఉప్పు బస్తాలను గత నెలలో దుండగులు ఎత్తుకెళ్లారు. ఏకంగా వాహనం తీసుకువచ్చి బస్తాలను తీసుకెళ్లిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో నిక్షిప్తం అయ్యాయి. రహదారి పక్కన నిలిపి ఉంచిన ఆటోలు, వాహనాల బ్యాటరీలను సైతం చోరులు ఎత్తుకెళుతున్నారు.

✦ తనకల్లులో జాతీయరహదారి పక్కనే ఇంటి ముందు ఉంచిన ద్విచక్ర వాహనాన్ని కొంతకాలం కిందట దుండగులు ఎత్తుకెళ్లారు. ఇలా దాదాపు నాలుగు ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. ఇంతవరకూ వాటి ఆచూకీ లభ్యం కాలేదు.

ప్రజల భద్రతకు పటిష్ఠ చర్యలు

- గోపి, ఎస్ఐ, తనకల్లు

వీధి దీపాలు వెలగని విషయం జాతీయ రహదారి అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. తనకల్లు, కొక్కంటిక్రాస్‌లో రోడ్డు ప్రమాదాలు, చోరీలు ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. వీధి దీపాలకు మరమ్మతులు చేయించి ఇలాంటి ఘటనలు జరగకుండా చూస్తాం.

పోషకాహార లోపాన్ని అధిగమించాలి

పుట్టపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పోషకాహార లోపం లేకుండా సేవలందించాలని సీడీపీవో జయంతి సూచించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పుట్టపర్తి ప్రాజెక్టు పరిధిలోని కార్యకర్తలు, ఆయాలతో సమీక్ష నిర్వహించారు. పోషకాహారం అందించాలో తెలిపారు. బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు తెలపాలని ఎంపీపీ రమణారెడ్డి సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పథకాలను గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకుంటే పోషకాహార లోపాన్ని అధిగమించవచ్చని ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి తెలిపారు.

మాట్లాడుతున్న సీడీపీవో జయంతి

(c) eenadu



బోరు పడక.. నీటికి నడక..!

ఈ చిత్రంలో నెత్తిన బిందెలతో నడుచుకుంటూ వెళ్తున్నవారు కొత్తూరు మండలం కారిగూడ పంచాయతీలోని ఎగువ దొండమానుగూడ గ్రామస్థులు. గ్రామంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. ఊరిలో బోరు లేకపోవడంతో నిత్యం దూరంగా ఉన్న బావిలోని నీరే దిక్కవుతోంది. వేసవిలో ఆ నీరు కూడా అడుగంటిపోతోందని, వర్షాకాలంలో కలుషితమై ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో బోరు వేయించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సాగర్ మాట్లాడుతూ సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేసి.. పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

– న్యూస్‌టుడే, కొత్తూరు

జనాలపై సమ్మెట పోటు..!

● విధులకు దూరంగా ఇంజినీరింగ్ సిబ్బంది ● సేవలందక ప్రజలకు తప్పని అవస్థలు

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

పురపాలకశాఖ పరిధిలోని ఇంజినీరింగ్ విభాగంలో పొరుగు సేవల పద్ధతి కింద పని చేస్తున్న కార్మికులు, సిబ్బంది సుమారు నెలన్నర నుంచి సమ్మె చేస్తున్నారు. జిల్లాలోనూ తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ 227 మంది సక్రమంగా విధులు నిర్వర్తించట్లేదు. శ్రీకాకుళం నగరపాలక సంస్థలో మే 14 నుంచి విధులు బహిష్కరించి నిరసన తెలియజేస్తున్నారు. ఈ ప్రభావంతో పౌర సేవలు సక్రమంగా అందని పరిస్థితి నెలకొంది. ఆమదాలవలస, పలాస-కాశీబుగ్గ, ఇచ్ఛాపురం పట్టణాల్లో విధులకు హాజరవుతూనే ధర్నాలు చేస్తున్నారు.

వీధి దీపాలు మరమ్మతులకు నోచుకోకపోవడంతో బైరివానిపేట ప్రధాన రహదారిలో చీకట్లు

ఇంజినీరింగ్ విభాగం పరిధిలోని సిబ్బంది..

ఫిట్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, గ్యాంగ్ మ్యాన్లు, వాటర్ సప్లయి మజ్దూర్లు, పంపు ఆపరేటర్లు, వాల్వు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, ఎలక్ట్రికల్ సహాయకులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్లు, వాచ్ మ్యాన్లు, స్టోర్ కీపర్లు, ప్రణాళిక విభాగం చైన్ మ్యాన్లు, ఆఫీసు అటెండర్లు, జూనియర్ సహాయకులు.

జిల్లా కేంద్రంలో ఎక్కువ ఇబ్బంది..

ఆమదాలవలస, ఇచ్ఛాపురం, పలాస-కాశీబుగ్గ పురపాలికల్లో సమ్మె ప్రభావం పెద్దగా లేదు. శ్రీకాకుళం నగరంలో కార్మికులు పూర్తిగా విధులకు దూరంగా ఉండటంతో ఇబ్బందులు రోజురోజుకు పెరుగుతున్నాయి. పారిశుద్ధ్యం నిర్వహణ నుంచి అభివృద్ధి పనులు పర్యవేక్షణ వరకు క్షేత్రస్థాయిలో అడుగడుగునా సమస్యలే కనిపిస్తున్నాయి. చివరికి స్టోర్ కీపర్లు, వాచ్‌మ్యాన్లు, అటెండర్లు, భద్రతా సిబ్బంది సైతం సమ్మెలో ఉండటంతో రెగ్యులర్ ఉద్యోగులు పని భారంతో సతమతమవుతున్నారు. ఈ విషయమై నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాదరావు మాట్లాడుతూ 'ప్రభుత్వ ఆదేశం మేరకు సమ్మె చేస్తున్న కార్మికులు, సిబ్బందితో మాట్లాడాం. విధులకు హాజరుకావాలని కోరాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం' అని తెలిపారు.

ప్రభావం ఇలా..

■ శ్రీకాకుళం నగరంలో తాగునీటి పైపులైన్ల మరమ్మతులు సకాలంలో నిర్వహించేవారు లేక సరఫరాలో తరచూ ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

■ 47 రోజుల నుంచి వీధి దీపాల నిర్వహణ పూర్తిగా గాడి తప్పింది. ఈఈ, డీఈ, ఏఈలు ఉన్నప్పటికీ ఎలక్ట్రికల్ సహాయకులు లేకపోవడంతో మరమ్మతులు జరగట్లేదు. చాలా వీధుల్లో రాత్రి వేళ అంధకారం అలముకుంటోంది.

■ రహదారుల్లో గోతులు పూడ్చటం, కాలువలపై పలకలు సరి చేయడం, మొక్కల పెంపకం, రహదారుల పక్కన పనికిరాని మొక్కల తొలగింపు, ఇతర మరమ్మతులు, నీటి మళ్లింపు పనులు ఇవేమీ జరగట్లేదు.

■ కార్యాలయంలో పలు దస్త్రాల తయారీ, ఆన్‌లైన్‌లో ఉత్తర ప్రత్యుత్తరాలు వంటి పాలనా వ్యవహారాల బాధ్యతలు చేపట్టే డేటా ఎంట్రీ ఆపరేటర్లు లేక చాలా పనుల్లో జాప్యం జరుగుతోంది.

■ ఇంజినీరింగ్, ప్రణాళిక, రెవెన్యూ, ప్రజారోగ్య విభాగాలకు సంబంధించి సేవలన్నీ ఎక్కడికక్కడ స్తంభించిపోయాయి.

పొరుగు సేవల సిబ్బంది సంఖ్య ఇలా.. శ్రీకాకుళం నగరం: 133 ఆమదాలవలస: 43 పలాస-కాశీబుగ్గ: 30 ఇచ్ఛాపురం: 21

94.05 శాతం పింఛన్ల పంపిణీ

ఉమిలాడలో వృద్ధురాలికి పింఛను నగదు అందజేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, చిత్రంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తదితరులు

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా మంగళవారం చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ 94.05 శాతం పూర్తయింది. శ్రీకాకుళం నగరపాలక సంస్థ, 30 మండలాలు, 3 పురపాలక సంఘాల్లో 732 సచివాలయాల సిబ్బంది 12,158 క్లస్టర్లలో లబ్ధిదారులకు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు సొమ్ము అందజేశారు. మొత్తం 2.89 లక్షల మందికి రూ.183.29 కోట్లు పంపిణీ చేసినట్లు డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు.

నూజివీడులోనే శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ పీయూసీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లకు చెందిన పీయూసీ తరగతులను నూజివీడు క్యాంపస్‌లోనే నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఇక్కడి క్యాంపస్‌లో వసతి గృహాలు, తరగతి గదులను సిద్ధం చేయాలని ఆదేశించారు. రాజీవ్‌గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం(ఆర్జీయూకేటీ) రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పలు వసతి గృహాలను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు. గతంలో ఇక్కడ ఉన్న శ్రీకాకుళం ఇంజినీరింగ్ విభాగాన్ని శ్రీకాకుళం క్యాంపస్‌కు తరలించేందుకు నిర్ణయించారు. 2, 3 తేదీల్లో శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు, 4, 5 తేదీల్లో ఒంగోలు క్యాంపస్ విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియను నూజివీడులోనే నిర్వహిస్తారు. గైర్హాజరైన విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని రెండో కౌన్సెలింగ్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే జులై 14 నుంచి తరగతులు ప్రారంభిస్తామని రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ ప్రకటించారు.

ఖాళీలు ఎందుకు దాచి పెట్టారు?

బదిలీల్లో నిబంధనలు అతిక్రమించారంటూ సచివాలయ ఏఎన్ఎంల నిరసన

కౌన్సెలింగ్‌కు హాజరైన ఏఎన్ఎంలు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న గ్రేడ్-3 ఏఎన్ఎంల బదిలీల్లో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు నిబంధనలు అతిక్రమించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని 605 మంది గ్రేడ్-3 ఏఎన్ఎంలకు ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ద్వారా స్థానచలనం కల్పించాల్సి ఉంది. ఆదివారం ప్రారంభించిన ప్రక్రియ మంగళవారం తెల్లవారుజామున 3 గంటల వరకు నిర్వహించారు. సీనియార్టీలో వెనక ఉన్నవారు రెండు రోజుల పాటు డీఎంహెచ్‌వో కార్యాలయం వద్ద పడిగాపులు కాశారు. నిబంధనలు పాటించడం లేదంటూ కౌన్సెలింగ్‌కు హాజరైన వారు అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో అధికారుల తీరుకు నిరసనగా ధర్నా చేపట్టారు.

■ శ్రీకాకుళం నగరంలోని వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న 13 మందిని గార, శ్రీకాకుళం గ్రామీణ మండలాలు, ఎచ్చెర్ల ఇతర ప్రాంతాల్లోని సచివాలయాలకు బదిలీ చేశారు. ఈ విషయమై జిల్లా కేంద్రంలోని ఏఎన్ఎంల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఆదివారంపేట, డీసీసీబీ కాలనీ, పలు వార్డు సచివాలయాల్లో పోస్టుల ఖాళీలు మొదట 100 మంది కౌన్సెలింగ్ సమయంలో చూపకుండా 300 దాటిన తర్వాత చూపడంతో అధికారులను నిలదీశారు. సీనియార్టీలో మొదటి వరుసలో ఉన్న వారికి దక్కని పోస్టులు చివరిలో ఉన్న వారికి రావడంపై నిరసన తెలిపారు. ఆయా ఖాళీలు ఎందుకు దాచిపెట్టారని ప్రశ్నిస్తున్నారు. చేతివాటానికి పాల్పడి, నేతల సిఫార్సులకు తలొగ్గి అర్హులకు అన్యాయం చేశారని ఆరోపిస్తున్నారు. ఈ విషయమై డీఎంహెచ్‌వో కె.అనితను 'న్యూస్‌టుడే' సంప్రదించగా నిబంధనల మేరకే బదిలీలు చేపట్టామని స్పష్టం చేశారు. సీనియార్టీ ప్రాతిపదికన వారు కోరిన స్థానాలు కేటాయించామని వివరించారు.

చేను తడిసేలా.. రైతు మురిసేలా..!

నేటి నుంచి ఖరీఫ్ సాగుకు వంశధార నీరు

–న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్, హిరమండలం

గొట్టా బ్యారేజీ వద్ద నీరు

ఖరీఫ్ సీజన్ మొదలైంది. రైతులు వ్యవసాయ పనులు ముమ్మరం చేశారు. అడపాదడపా కురుస్తున్న వర్షాలతో నారు మళ్లను సిద్ధం చేసుకుని.. విత్తనాలు జల్లే పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు జిల్లాలోని ప్రధాన ఆయకట్టు రైతులు సాగు నీటి కోసం వంశధార నది వైపు చూస్తున్నారు. ఆ మేరకు అధికారులు సైతం ముందుగానే నీరందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. గొట్టా బ్యారేజీలో 1480 టీఎంసీల నీరు నిల్వ చేసి కుడి, ఎడమ కాలువల ద్వారా అందించేందుకు సన్నద్ధమవుతున్నారు. అందులో భాగంగా బుధవారం మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు తొలి విడతగా ఎడమ కాలువకు 500 క్యూసెక్కులు విడుదల చేయనున్నారు.

గొట్టా బ్యారేజీ నుంచి ఎడమ కాలువ ద్వారా 12 మండలాల్లోని 398 గ్రామాల్లో రైతులకు సాగు నీరందించాల్సి ఉంది. హిరమండలం, నరసన్నపేట, మెళియాపుట్టి, జలుమూరు, సారవకోట, పోలాకి, టెక్కలి, కోటబొమ్మాళి, సంతబొమ్మాళి, నందిగాం, పలాస, వజ్రపుకొత్తూరు మండలాల్లోని 1,48,230 ఎకరాలకు ఈ కాలువ నీరే ప్రధాన ఆధారం. దీంతో పాటు కాలువపై 20 వరకు ఎత్తిపోతల పథకాలున్నాయి. వాటి పరిధిలో మరో 20 వేల ఎకరాల సాగు విస్తీర్ణం ఉంది.

మూడేళ్లుగా ఇదీ పరిస్థితి..

సంవత్సరం	నీటి వినియోగం (టీఎంసీల్లో)	సాగు విస్తీర్ణం (లక్షల ఎకరాల్లో)
2023-24	18.97	1.48
2024-25	17.75	1.53
2025-26	20 (లక్ష్యం)	1.53 (అంచనా)

లక్ష్యం 20 టీఎంసీలు..

కాలువపై పలు చోట్ల నిర్మించిన ఓటీలు, వంతెనలు, షట్టర్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. 15 ఏళ్ల నుంచి షట్టర్ల కుంభకోణం కొలిక్కిరాక పాడైన వాటిని మార్చడం లేదు. ఫలితంగా ఏటా నీటి విడుదల సమయంలో అనేక చోట్ల లీకులు ఏర్పడి శివారు ప్రాంతాలకు నీరందని పరిస్థితి నెలకొంటోంది. గరిష్ఠంగా 2480 క్యూసెక్కుల వరద ప్రవాహ సామర్థ్యంతో ఎడమ ప్రధాన కాలువను నిర్మించారు. క్రమేపీ లీకులు, పూడికల కారణంగా సామర్థ్యం 1980 క్యూసెక్కులకు తగ్గిపోయింది. దీనికి తోడు గుర్రపుడెక్క పెద్దఎత్తున పెరిగిపోవడంతో నీటి ప్రవాహానికి పెద్ద అడ్డంకిగా మారుతోంది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని అధికారులు గొట్టా బ్యారేజీ నుంచి 20 టీఎంసీల నీరందించేందుకు చర్యలు చేపట్టారు. ప్రకృతి అనుకూలించి ఒడిశా భూభాగంలో వర్షపాతం ఆధారంగా పూర్తిస్థాయి ఆయకట్టుకు నీరందితే ఈ ఖరీఫ్‌లో మంచి దిగుబడులు వచ్చే అవకాశముంది.

ఏర్పాట్లు పూర్తి..: వంశధార ఎడమ కాలువ ద్వారా నీటి విడుదలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ముందుగా 500 క్యూసెక్కులతో టెక్కలి, పలాస నియోజకవర్గాల పరిధిలోని చెరువులను నింపుతాం. ఆ తర్వాత పొలాలకు నీరందిస్తాం.

- స్వర్ణకుమార్, ఎస్ఈ, వంశధార ప్రాజెక్టు

రెంట్ ఫర్ లీజుకు ఇవ్వబడును
పలాస RTC కాంప్లెక్స్ ఎదురుగా దొరగారు రోడ్డు (30 అ॥ రోడ్డు), (2 రోడ్లు) ఖాళీ స్థలం 60x70 (అడుగులు) రెంట్ ఫర్ లీజుకు ఇవ్వబడును మీకు నచ్చిన విధంగా, కట్టి ఇవ్వబడును.
Cont: 9985266091, 9279599999

www.JANAKULA.IN

బీపీఈడీ, డీపీఈడీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్లలోని డా. బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం పరిధిలోని బీపీఈడీ, డీపీఈడీ విద్యార్థులకు రెండో సెమిస్టర్ పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఉదయం 10 నుంచి ఒంటి గంట వరకు జరిగాయి. ఇవి ఈ నెల 4వ తేదీ వరకు కొనసాగనున్నాయి. తొలి రోజు పరీక్షకు 359 మంది విద్యార్థులకు 348 మంది హాజరయ్యారు. వర్సిటీ రెక్టార్ బిడ్డికి అడ్డయ్య, అకాడమిక్ డీన్ డా.కె.స్వప్నవాహిని పర్యవేక్షించారు.

భారం కొంతే..

● జిల్లాపై స్వల్పంగా రైలు ఛార్జీల పెంపు ప్రభావం
● పలాస నుంచి విశాఖ వరకు పెరగని రుసుం

– న్యూస్‌టుడే, పలాస

రైల్వేశాఖ పెంచిన ఛార్జీలను మంగళవారం నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. జిల్లావాసులపైనా ఆ ప్రభావం స్వల్పంగా పడింది. పలాస నుంచి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం వెళ్లేందుకు పాత రుసులనే ప్రకటించి ప్రయాణికులకు అదనపు భారం లేకుండా చేసింది. మిగిలిన ప్రాంతాలకు ఆయా తరగతులవారీగా రూ.0.05 పైసల నుంచి రూ.2 పైసల వరకు పెంచింది.

జిల్లాలోని శ్రీకాకుళం రోడ్డు, ఇచ్ఛాపురం, పలాస, ఆమదాలవలస వంటి ప్రధాన రైలు నిలయాల నుంచి సుమారు 10 వేల మంది వివిధ ప్రాంతాలకు ప్రయాణిస్తుంటారు. సోంపేట, నౌపడా, తిలారు వంటి చిన్న స్టేషన్ల నుంచి కూడా 1000 మంది వరకు ప్రయాణాలు సాగిస్తారు. వీరిలో దూరప్రాంతాలకు వెళ్లేవారిపైనే ఛార్జీల పెంపు ప్రభావం పడనుంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం రైలు నిలయాల వరకు ఛార్జీలు పెంచలేదు. పలాస నుంచి ఒడిశాలోని ఖుర్దా రోడ్ చేరుకునేందుకు 221 కిలోమీటర్ల దూరానికి రూ.5 పెంచింది. గతంలో రూ.85 ఉన్న టికెట్ ధర.. ఇప్పుడు రూ.90కు పెరిగింది.

పలాస నుంచి వివిధ ప్రాంతాలకు సాధారణ తరగతి ఛార్జీలు ఇలా.. (రూ.లలో)

ఎక్కడికి	కిలోమీటర్లు	పాతది	కొత్తది
సికింద్రాబాద్	894	255	260
చెన్నై	983	190	200
తిరుపతి	939	275	285
బెంగళూరు	1306	355	360
బిలాయి	637	210	220

రిజర్వేషన్ ఛార్జీల పెంపు ఇలా.. పలాస నుంచి (రూ.లలో)

ఎక్కడివరకు	ద్వితీయ శ్రేణి		శీతల మూడో శ్రేణి (3ఏసీ)	
	పాతది	కొత్తది	పాతది	కొత్తది
సికింద్రాబాద్	450	460	1215	1230
చెన్నై	510	520	1345	1360
తిరుపతి	490	500	1300	1315
బెంగళూరు	575	585	1545	1560
బిలాయి	390	400	1020	1030

తరగతుల వారీగా..

సాధారణ రైళ్లలో 500 కిలోమీటర్ల వరకు ఛార్జీలు పెంచలేదు. 501 నుంచి 1500 కిలోమీటర్ల వరకు రూ.5, 1,501 నుంచి 2,500 వరకు రూ.10, 2,501 నుంచి 3 వేల కిలోమీటర్ల వరకు రూ.15 చొప్పున పెంపు అమలు చేశారు. ఈ లెక్కన సాధారణ రైళ్లల్లో ద్వితీయ శ్రేణి జనరల్, స్లీపర్ క్లాస్ ప్రయాణికులపై కిలోమీటరుకు 0.05 పైసలు, మెయిల్/ఎక్స్‌ప్రెస్‌లో పైసా, ఏసీ తరగతులకు సంబంధించి 2 పైసల చొప్పున రుసుం పెరిగింది.

మంచం పట్టిన టీడీవలస

విష జ్వరాలతో అల్లాడుతున్న గ్రామస్థులు

జి.సిగడాం, న్యూస్‌టుడే: జి.సిగడాం మండలం టంకాల దుగ్గివలసలో జ్వరం పంజా విసిరింది. సుమారు 50 మంది వరకు విష జ్వరాలతో బాధపడుతున్నారు. గ్రామానికి చెందిన టంకాల చిట్టెమ్మ, టి.వెంకటేశ్, బి.పాపారావు, టి.మోహనరావు, గిరిజాల శ్రీరాములు, సీహెచ్.శ్యామలరావు, టి.శ్రీరాములు, టి.అప్పలనర్సమ్మ, టి.చరణ్ తదితరులు జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడి కాలువల్లో పూడిక నిల్వ ఉండటంతో పాటు పనికిరాని మొక్కలు పెరిగిపోయాయి. ప్రతి వీధిలోనూ అపరిశుభ్రత తాండవిస్తోంది. నెలల తరబడి పారిశుద్ధ్యం పనులు చేపట్టకపోవడంతో పాటు కలుషిత నీటినే తాగాల్సి వస్తోందని, పారిశుద్ధ్యం మెరుగుకు అధికారులు చర్యలు చేపట్టడం లేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజుల నుంచి జ్వరాలతో బాధపడుతున్నా పట్టించుకునే వారే కరవయ్యారని, వైద్యాధికారుల ఆచూకీ లేకపోవడంతో ఆర్ఎంపీలే దిక్కవుతున్నారని రోగులు వాపోతున్నారు. ఈ విషయాన్ని జి.సిగడాం పీహెచ్‌సీ వైద్యాధికారి యశ్వంత్ వద్ద ప్రస్తావించగా జ్వరాలు తగ్గుముఖం పడుతున్నాయని, గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఎంపీడీవోకు తెలియజేశామన్నారు.

జ్వరంతో బాధపడుతున్న శ్రీరాములు

సాగునీటి కాలువలకు మహర్దశ!

ఈనాడు కథనానికి స్పందన

పొందూరు మండలంలో సాగునీటి కాలువలకు మహర్దశ పట్టింది. మరమ్మతులకు గురైన నారాయణపురం కుడి ప్రధాన కాలువ, పిల్ల కాలువలతోపాటు రెల్లిగెడ్డలో మరమ్మతులు గురికావడంతో ఈనెల 29న 'సాగునీరు పారేదెలా..!' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఎమ్మెల్యే కూన రవికుమార్ స్పందించారు. ఆయన చొరవతో మండలంలో 5 సాగునీటి సంఘాల పరిధిలో 18 పనులకు రూ.97లక్షలు మంజూరయ్యాయి. వీటితోపాటు తాడివలస వద్ద రెల్లిగెడ్డలో నిలిచిపోయిన మరమ్మతు పనుల కోసం కలెక్టర్ రూ.14లక్షలు నిధులు మంజూరు చేశారు. మొత్తం రూ.1.11కోట్లతో పనులు ముమ్మరంగా చేపడుతున్నారు. ఖరీఫ్ నాటికి పనులు పూర్తిచేసే విధంగా ఇరిగేషన్ డీఈ రవీంద్రనాయుడు, ఏఈ రాంబాబు పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ నిధులతో ప్రధాన కాలువలో గుర్రపుడెక్క తొలగింపు, పిల్లకాలువలో పూడికతీత, తాడివలస, లచ్చయ్యపేట, బొడ్డేపల్లి, మజ్జిలపేట, కోటిపల్లి, గోకర్ణపల్లి, తోలాపి, దల్లవలస, కనిమెట్ట, సింగూరు, మొదలవలస కాలువలు మరమ్మతులు పనులు చేపడుతున్నారు. - న్యూస్‌టుడే, పొందూరు

లోకేశ్ ఆదేశం.. బాధిత జవానుకు న్యాయం

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: వైకాపా నేతల అండతో తమ భూమిని కాజేయాలని చూస్తున్నారని బీఎస్ఎఫ్ జవాను ఓ వీడియోలో ఆవేదన వ్యక్తం చేయగా.. మంత్రి నారా లోకేశ్ స్పందించారు. చర్యలు తీసుకోవాలని చెప్పడంతో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ రెవెన్యూ, పోలీసు అధికారులను విచారణకు పంపించారు. జిల్లాలోని టెక్కలి మండలం చిన్నసాన పంచాయతీ గుడివాడ గ్రామానికి చెందిన రొక్కం శివాజీ తన 3 సెంట్ల స్థలంలో వ్యవసాయం చేసేందుకు యత్నించగా అతని సోదరుడు నీలకంఠేశ్వరరావుతోపాటు మరో ఇద్దరు అడ్డుకుంటున్నారు. కొన్నాళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తుండటంతో శివాజీ కుమారుడు బీఎస్ఎఫ్ జవాను అశోక్ వీడియోలో ఆవేదన వ్యక్తం చేయగా మంత్రి లోకేశ్ స్పందించారు. విచారించిన అధికారులు, పోలీసులు నీలకంఠేశ్వరరావుతోపాటు మరో ఇద్దరిపై బైండోవర్ కేసు నమోదు చేశారు.

జవాను తల్లిదండ్రులతో మాట్లాడుతున్న అధికారులు

వైద్యులు ప్రసాద్, మాధురిలను సత్కరిస్తున్న ఐఎంఏ సభ్యులు

సీనియర్ వైద్యులకు సన్మానం

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (శ్రీకాకుళం) ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో ఈ కార్యక్రమం జరిగింది. ఉత్తమ వైద్యసేవలు అందించిన సీనియర్ వైద్యుల సేవలను సంఘ జిల్లా అధ్యక్షుడు డా.సనపల నరసింహమూర్తి, ఇతర సభ్యులు కొనియాడారు. అనంతరం సీనియర్ వైద్యులు కె.సి.చంద్రనాయక్, డి.పార్వతి, ఎ.పి.ప్రసాద్, కూన మాధురి, కె.సునీల్‌నాయక్, ఎస్.విజయ, ఎం.శ్రీకాంత్, టి.శశికళను జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమంలో సభ్యులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

వేతనాలు పెంచాలని వినతి

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఆర్జీయూకేటీ పరిధిలోని ట్రిపుల్ ఐటీలో అతిథి అధ్యాపకులుగా పని చేస్తున్న 44 మందిని ఒప్పంద ఉద్యోగులుగా గుర్తించి 110 జీవో ప్రకారం వేతనాలు పెంచాలని కోరారు. ఈమేరకు మంగళవారం విద్యాశాఖామంత్రి నారా లోకేశ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ తమను ఒప్పంద అధ్యాపకుల నియామకంగా 2018 ప్రకటన ఇచ్చి అతిథి అధ్యాపకులుగా కొనసాగిస్తున్నారన్నారు. దీనివల్ల తామంతా తక్కువ వేతనాలకు పనిచేస్తున్నామని తెలిపారు. రెడ్డి లక్ష్మంనాయుడు, పి.నవీన్, వై.నారాయణరావు, నజీర్, లోక్‌నాథ్ పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేశ్‌కు సమస్య వివరిస్తున్న ట్రిపుల్ ఐటీ అతిథి అధ్యాపకులు

సర్వే బృందాలు అడ్డగింత

సర్వే బృందాన్ని అడ్డుకుంటున్న స్థానిక రైతులు

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరు, మందస ప్రాంతాల్లో ఎయిర్‌పోర్టు ఏర్పాటుపై దిల్లీ నుంచి వచ్చిన సర్వే బృందాన్ని మంగళవారం స్థానిక రైతులు అడ్డుకున్నారు. అనకాపల్లి, బిడిమి సమీప తోటల్లో నేల స్వభావ పరీక్షలు నిర్వహించేందుకు ఐదుగురు సభ్యులతో కూడిన ప్రైవేటు బృందం, వీరితోపాటు పలాస ఆర్డీవో ఆదేశాల మేరకు స్థానిక వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పర్యటించారు. వీరిని స్థానికులు అడ్డుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా తొందరపాటు చర్యలు చేపట్టొదని, కనీసం సమాచారం కూడా లేకుండా భూ పరీక్షలకు పాల్పడటం సరికాదన్నారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఎలాంటి సర్వేలు చేయొద్దన్నారు. అక్కడ నుంచి సర్వే బృందం వెనక్కి వెళ్లిపోయినట్లు రైతులు తెలిపారు. పచ్చని పంట తోటల్లో పోర్టు నిర్మాణం చేయొద్దని పేర్కొన్నారు.

పరామర్శల పేరిట జగన్ నాటకాలు

మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్య

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: 'జగన్ అనే భూతం మళ్లీ వస్తే మేం ఇక్కడ ఉండగలమా అని పెట్టుబడులు పెట్టే పారిశ్రామిక వేత్తలు ఓ ప్రశ్న వేస్తున్నారు. జగన్ అనే భూతాన్ని 1000 అడుగుల గొయ్యి తవ్వి. అందులో కప్పేస్తాం' అని హామీ ఇస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. సంతబొమ్మాళి మండలం ఉమిలాడలో ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంగళవారం అందజేశారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడారు. 'జగన్‌మోహన్‌రెడ్డి పరామర్శల పేరిట నాటకాలు ఆడుతున్నారు. సొంత కార్యకర్త కారు కిందపడి చనిపోతే పరామర్శించలేదు. గంజాయి బ్యాచ్, బెట్టింగ్ బ్యాచ్‌లు దగ్గరకు వెళ్తున్నారు. ఇంతకంటే దారుణం ఇంకొకటి ఉండదు' అని వ్యాఖ్యానించారు. ఈ నెలలో అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభించి రైతులకు తొలి విడతలో రూ.8వేలు, రెండో విడతలో రూ.8వేలు, మూడో విడతలో రూ.4వేలు చొప్పున మొత్తం రూ.20వేలు అందజేస్తామని తెలిపారు. రీ-సర్వే పేరుతో వైకాపా ప్రభుత్వం భూములను అస్తవ్యస్తం చేసిందని, భూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ఏడాదిలో పరిష్కరిస్తామని తెలిపారు. రూ.1.60కోట్లతో బీచ్ రహదారి, రూ.33లక్షలతో నిర్మించిన అంతర్గత రహదారులు ప్రారంభించి, రూ.57లక్షలతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. జోరువానలో మంత్రి పర్యటన సాగింది.

చేపడితేనే బతుకు బంగారం..!

న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

సంప్రదాయ మత్స్యకారులకు చేపల వేటే ప్రధాన ఆధారం. వేట నిషేధ కాలంలో ఇళ్లకే పరిమితమయ్యారు. ప్రస్తుతం ప్రతికూల వాతావరణం నెలకొనడంతో సముద్రంపైకి వెళ్లక జీవనం భారంగా మారింది. అప్పుడప్పుడు ప్రాణాలకు తెగించి వెళ్లినా చేపలు లభించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తప్పడం లేదు. స్థానికంగా మరో ఉపాధి లేక వలస బాట పడుతున్నారు.

మంచినీళ్లుపేట తీరంలో వలలకు మరమ్మతులు చేస్తున్న మత్స్యకారులు

జిల్లాలో తీర ప్రాంతం: 193 కి.మీ.
మండలాలు: 11 గ్రామాలు: 104
ఇంజిన్ బోట్లు 1,602
నాటు తెప్పలు, పడవలు 2,670

వేట సాగక మత్స్యకారులకు తప్పని ఆర్థిక ఇబ్బందులు

ఇదీ పరిస్థితి

జిల్లా వ్యాప్తంగా సుమారు 15 వేల మంది మత్స్యకారులు సముద్రంపై చేపల వేట సాగిస్తున్నారు. పరోక్షంగా మరో లక్ష మందికి పైగా జీవనోపాధి పొందుతున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 60 రోజులు వేటకు వెళ్లలేదు. నిషేధ కాలం ముగిసిన తరువాత సన్నద్ధమైనా బంగాళాఖాతంలో ఏర్పడిన ఆవర్తనం, అల్పపీడనాలు అడ్డంకిగా నిలిచాయి. రెండు వారాలు గడిచినా అల్పపీడన ప్రభావం కొనసాగుతుండటంతో మత్స్యకారులు ముందుకు వెళ్లలేకపోతున్నారు. కొందరు తప్పని పరిస్థితుల్లో చిన్న వలలు వేస్తూ ప్రమాదకరంగా వేట సాగిస్తూ ఖర్చులు అధిగమించే ప్రయత్నం చేస్తున్నారు. నవంబరు వరకు వాయుగుండాలు, తుపానుల ప్రభావం అధికంగా ఉంటుందని.. కొన్ని నెలల పాటు బతుకుదెరువు కష్టమేనని వాపోతున్నారు.

అసంపూర్తిగా జెట్టీలు, హార్బర్ల ఏర్పాటు పనులు

వైకాపా పాలనలో జెట్టీలు, హార్బర్లు నిర్మిస్తున్నామని ప్రకటనలు చేసినా ఎక్కడా పూర్తి చేయలేదు. తీర ప్రాంతాల్లో కనీస వసతులు కల్పించలేకపోయారు. మత్స్యకారులకు రాయితీపై వేట సామగ్రి సమకూర్చకపోవడంతో ఐదేళ్ల పాటు ఆర్థికంగా చితికిపోయారు. కూటమి ప్రభుత్వం ఏర్పడగానే మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంది. మత్స్యకారుల సేవలో పథకం కింద రూ.20 వేలు రెట్టింపు సాయం అందజేసింది. అసంపూర్తిగా ఉన్న జెట్టీలు, హార్బర్ల పనులు వేగవంతం చేయాల్సి ఉంది. చేపల నిల్వ కేంద్రాలు, శీతలీకరణ గిడ్డంగులు ఏర్పాటు చేస్తే కొంత ఉపశమనం లభిస్తుందని మత్స్యకార సంఘాల ప్రతినిధులు అభిప్రాయపడుతున్నారు. బోట్లు, వలలు, ఐస్ పెట్టెలు, ఇంధన రాయితీ సహా సాంకేతిక పరిజ్ఞానంతో వేట సాగించే ఆధునిక సామగ్రి అందజేయాలని కోరుతున్నారు. మత్స్యకార కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వేట సాగని సమయాల్లో ప్రత్యామ్నాయ జీవనోపాధి అవకాశాలు కల్పించేలా కుటీర పరిశ్రమలు నెలకొల్పాలని ఆశిస్తున్నారు.

అధికంగా వలసలే..

వజ్రపుకొత్తూరు మండలంలో 11 తీర పంచాయతీలున్నాయి. మంచినీళ్లపేట, నువ్వలరేవు, కొత్తపేట, దేవునల్తాడ, డోకులపాడులో ఎక్కువగా వేట సాగిస్తున్నారు. సరైన చేపలు లభించకపోవడంతో వందల సంఖ్యలో చెన్నై, ముంబయి, కోల్‌కతా, పారాదీప్ ఇతర రేవులకు వలస వెళ్తున్నారు. పడవల యాజమానుల వద్ద వేటకు సంబంధించి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పండగలు, ఉత్సవాల సమయంలో తప్ప స్వస్థలాలకు రావడం లేదు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం..

మత్స్యకారులకు రాయితీపై సాంకేతిక పరికరాలు, ఇతర వేట సామగ్రి అందించడానికి చర్యలు తీసుకుంటున్నాం. సంక్షేమ పథకాలు పక్కాగా అమలు చేసేలా పర్యవేక్షిస్తున్నాం. జెట్టీ నిర్మాణ పనులకు సంబంధించి ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం.

- ధర్మరాజు పాత్రో, మత్స్యకార అభివృద్ధి అధికారి, టెక్కలి డివిజన్

నేడు ఆటోవాలాల నిరసన ప్రదర్శన

ఇచ్ఛాపురం: గతంలో ఇచ్ఛాపురంలోనే ఐదు మండలాల పరిధిలోని ఆటోవాలాలకు వాహన సామర్థ్యపరీక్ష (ఫిట్‌నెస్) జరిగేదని, ఈ విధానాన్ని మార్చివేసి, అందరినీ జిల్లా కేంద్రంలో పరీక్షలకు హాజరు కావాలనే నిబంధన పెట్టడం సరికాదని భజరంగ్ నియోజకవర్గస్థాయి మోటారు సంఘం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం తులసమ్మమందిరం కూడలి నుంచి పురుషోత్తపురం కూడలి వరకు ఆటోలతో ప్రదర్శన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

నీటి పైపులు చోరీ

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘానికి చెందిన నీటి పైపులు చోరీ జరిగినట్లు పుర ఏఈ మహేష్ ఫిర్యాదు చేశారని సీఐ సూర్యనారాయణ మంగళవారం పేర్కొన్నారు. జాతీయ రహదారి కంబిరిగాం కూడలి ప్రాంతంలో ఉంచిన పైపులు చోరీ జరిగినట్లు సోమవారం గుర్తించారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

ఇంటింటికీ వెళ్లండి.. చేసింది చెప్పండి..

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని తెదేపా శ్రీకాకుళం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కలమట వెంకటరమణ శ్రేణులకు మంగళవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఇంటింటికీ వెళ్లి రానున్న రోజుల్లో చేపట్టనున్న కార్యక్రమాల గురించి చెప్పాలన్నారు. క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు, పార్టీ గ్రామ, మండల అధ్యక్షులు తమ వంతు బాధ్యతగా ఇందులో భాగస్వాములు కావాలని సూచించారు. కరపత్రాన్ని అందజేసి కూటమి పాలన గురించి తెలియజేసి. . ఇంటి సభ్యులతో ఫొటో దిగాలన్నారు. ప్రభుత్వంపై వారి అభిప్రాయాన్ని నమోదు చేయాలని స్పష్టం చేశారు.

వైద్యులు ఉండరు.. వైద్యం అందదు..

కవిటి సీహెచ్‌సీలో చిన్నారులకు వైద్యం అందని ద్రాక్షలా మారింది. ఇక్కడికి వైద్యం కోసం చిన్నారులను తీసుకొస్తున్న తల్లిదండ్రులు వైద్యుడి కోసం ఎదురు చూసి చూసి వెనుదిరుగుతున్నారు. స్థానిక చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బాలక సురేష్ ఆసుపత్రి ప్రాంగణానికి వచ్చి యాప్‌లో ముఖహాజరు వేసుకుని వెంటనే వెనుదిరుగుతున్నారని పలువురు రోగులు, స్థానికులు ఆరోపిస్తున్నారు. అతనికి ఫోన్ చేస్తే అదిగో వస్తాను, ఇదిగో వస్తున్నానని చెప్పడంతో ఉదయం వచ్చిన వారు సాయంత్రం వరకు వేసి చూసి వెనుదిరగాల్సి వస్తోందని వాపోతున్నారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో విలేకర్ల బృందం అక్కడికి వెళ్తే అప్పటికీ తలుపులు తెరుచుకోలేదు. దీనిపై సీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రామ్‌జీని వివరణ కోరగా ఇప్పటికే కమిషనర్‌కు ఫిర్యాదు వెళ్లిందని, దాని ప్రాప్తికి షోకాజ్ నోటీస్ ఇచ్చామని, మరోమారు ఉన్నతాధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. - న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ప్రభుత్వ సూచనలు అమలు చేయాల్సిందే

ఇచ్ఛాపురం ఏపీ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డీఈవో తిరుమల చైతన్య

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: విద్యావ్యవస్థలో ప్రగతి కోసం ప్రభుత్వం నిర్దేశించిన సూచనలను అన్ని పాఠశాలలు అనుసరించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.తిరుమలచైతన్య అన్నారు. ఇచ్ఛాపురంలో వివిధ పాఠశాలలను మంగళవారం తనిఖీ చేసి, పలు సూచనలు చేశారు. పురుషోత్తపురంలోని ఏపీ ఆదర్శ పాఠశాలలో అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాల తీరును పరిశీలించారు. పాఠశాలలో అమలు చేసే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం తీరును గమనించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రభుత్వం సూచించిన మెనూ పాటించాలని వంట నిర్వాహకులకు ఆదేశించారు. ఎంఈవో కె.అప్పారావు, ప్రిన్సిపల్ డి.వైకుంఠరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం ముచ్చింద్ర ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.

www.JANAKULA.IN

కూర్మనాథుని హుండీ ఆదాయం రూ.14 లక్షలు

గార మండలం శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రంలో మంగళవారం హుండీల ఆదాయాన్ని లెక్కించారు. 90 రోజులకు రూ.14,16,372 లభించిందని ఈవో నరసింహనాయుడు తెలిపారు. దేవాదాయ శాఖ అధికారులు, వైదిక సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, గార (శ్రీకూర్మం)

రేపు వైకాపా విస్తృత స్థాయి సమావేశం

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: ఈ నెల 3న నిర్వహించనున్న వైకాపా విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ కోరారు. వైకాపా జిల్లా కార్యాలయంలో మంగళవారం వివిధ విభాగాల నాయకులు, నియోజకవర్గ సమన్వయకర్తలతో ఆయన సమావేశమయ్యారు. అరసవల్లి రోడ్డులోని ఓ హోటల్‌లో గురువారం మధ్యాహ్నం సమావేశం జరుగుతుందని తెలిపారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిశీలకుడు కుంబా రవిబాబు, ఉత్తరాంధ్ర సమన్వయకర్త కురసాల కన్నబాబు హాజరవుతారని పేర్కొన్నారు. ఆ పార్టీ సమన్వయకర్త చింతాడ రవికుమార్, నాయకులు మామిడి శ్రీకాంత్, ఎ.సూరిబాబు, గొండు కృష్ణమూర్తి, ఆరంగి మురళి, చిట్టి జనార్దన, అంబటి శ్రీనివాసరావు, గేదెల పురుషోత్తం, రౌతు శంకరరావు, పొన్నాడ రుషి పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి కృషి

కేకు తినిపిస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

కొత్తూరు, న్యూస్‌టుడే: పేదల సంక్షేమానికి ప్రత్యేకంగా దృష్టిసారిస్తామని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు స్పష్టం చేశారు. కొత్తూరు మండలంలోని తెదేపా నాయకుడు, సామాజికవేత్త బామిడి రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మామిడి పుట్టిన రోజు వేడుకల్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కుంచాలపేట కల్యాణ మండపం ఆవరణలో వైద్య శిబిరం, రక్తదాన శిబిరాలు నిర్వహించడంతోపాటు నీలకంఠాపురం నుంచి కుంచాలపేట వరకూ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అవకాశం కల్పించిన ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. అనంతరం కేకు కోశారు.

సహకార వారోత్సవాలు ప్రారంభం

పాతశ్రీకాకుళం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ)లో మంగళవారం అంతర్జాతీయ సహకార వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా శ్రీకాకుళం నగరంలోని బ్యాంకు ప్రధాన కార్యాలయ ఆవరణలో ఛైర్మన్ ఎస్.సూర్యనారాయణ మొక్క నాటారు. సహకార సంఘాల సభ్యులకు ఉత్తమ సేవలందిస్తామని.. పారదర్శకంగా బాధ్యతలు నిర్వర్తిస్తామని తెలిపారు. సీఈవో డి.సత్యనారాయణ, జీఎంలు డి.వరప్రసాద్, ఎస్వీఎస్ జగదీష్ పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న డీసీసీబీ అధ్యక్షుడు సూర్యనారాయణ

జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు ఎంపిక

గీతిక

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు జిల్లాకు చెందిన క్రీడాకారిణి ఎంపికైంది. గత నెల 28, 29 తేదీల్లో కర్నూలులో నిర్వహించిన మహిళా రగ్బీ అండర్-18 రాష్ట్ర స్థాయి పోటీలకు జిల్లా నుంచి బి.గీతిక, కె.షాలిని హాజరయ్యారు. గీతిక ఉత్తమ ప్రతిభతో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే జట్టులో స్థానం దక్కించుకుంది. ఈ నెల 5న డెహ్రాడూన్‌లో నిర్వహించనున్న పోటీల్లో తలపడనుంది. శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులను యాజమాన్య ప్రతినిధులు మంగళవారం అభినందించారు. ప్రిన్సిపల్ వీటీ నాయుడు, డైరెక్టర్ ఎం.గౌరీశంకర్, అధ్యాపకులు హేమసుందర్, పి.భాగ్యలక్ష్మి, పరిపాలనాధికారి వి.లక్ష్మీపతి పాల్గొన్నారు.

తక్కువ ధరకు బంగారం పేరిట టోకరా

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే: తక్కువ ధరకు బంగారం ఇస్తామని మోసం చేసిన ఉదంతమిది. శ్రీకాకుళం గ్రామీణ పోలీసు స్టేషన్ ఎస్సై కె.రాము తెలిపిన వివరాల మేరకు కాకినాడకు చెందిన శ్రీను ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. అక్కడ ఓ మార్ట్ వద్ద పరిచయమైన మహిళ తక్కువ ధరకు బంగారం ఇస్తామని నమ్మబలికింది. ఈ విషయమై శ్రీకాకుళంలోని ఆమె సోదరుడితో ఫోన్‌లో మాట్లాడించింది. ఆయన సోదరుడు సూరిబాబుతో కలిసి శ్రీకాకుళం నగర పరిధి పెద్దపాడులోని అప్పన్నమ్మతల్లి ఆలయం వద్దకు మంగళవారం చేరుకున్నారు. తులం బంగారం రూ.50 వేలకే వస్తుందని అక్కడికి కారులో వచ్చిన వారు కొన్ని వస్తువులు చూపారు. వారిని నమ్మి రూ.6 లక్షలు అందజేశారు. కొంత దూరం వెళ్లి చూడగా నకిలీవని గుర్తించి 112కు ఫోన్ చేసి పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి గ్రామీణ పోలీసు స్టేషన్ సిబ్బంది చేరుకునేసరికి మోసం చేసిన వారు జారుకున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

లారీ ఢీకొని ఉప సర్పంచికి తీవ్ర గాయాలు

రణస్థలం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై కోష్ట సమీపంలోని శ్రీకృష్ణ ఆలయం వద్ద నిలిచి ఉన్న లారీని విశాఖ వైపు నుంచి ద్విచక్రవాహనంపై వస్తున్న వీఎన్‌పురం పంచాయతీ ఉప సర్పంచి మింది ఆదినారాయణ ఢీకొనడంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించారు. జేఆర్‌పురం ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దోమల నివారణకు ప్రత్యేక కార్యాచరణ

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా ఈ నెల 31 వరకు వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో డెంగీ నివారణ మాసోత్సవాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శ్రీకాకుళం నగరంలో మంగళవారం వైద్యారోగ్య శాఖ సిబ్బంది అవగాహన ర్యాలీ చేపట్టారు. డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు ప్రదర్శనగా వెళ్లి డెంగీ నివారణపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి పీవీ సత్యనారాయణ మాట్లాడారు. పంచాయతీలు, పురపాలక సంఘాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు, దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనికి అవసరమైన ప్రణాళిక రూపొందించామన్నారు. వైద్యారోగ్య శాఖ అధికారులు డాక్టర్ సుజాత, వెంకటరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రదర్శనగా వెళ్తున్న వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది

EENADU Classifieds

JOBS

Looking for Sales & Marketing Professional for Food Manufacturing Company in Srikakulam Town bachelor Degree and Social Media knowledge required Cont: 8555873846 for details. Drive sales growth. billed brand presence.

శ్రీకాకుళం దగ్గరలో వ్యవసాయం చేయించుటకు కుటుంబంతో వచ్చే సూపర్‌వైజర్ కావలెను. వివరాలకు సంప్రదించండి. ✆ 6303972751.

ట్రయినీ మెషిన్ ఆపరేటర్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్, సేల్స్ & మార్కెటింగ్ స్టాఫ్. Qlf: ITI/ DIP/ DEG/ ENGG. 17K- 20K+ & ఫ్రీ రూమ్+ ఫుడ్. ✆ 6371797847

ACCOUNTING

శ్రీకాకుళంటౌన్‌లో గల ప్రముఖ స్కూల్ నందు అకౌంటెంట్‌గా పనిచేయుటకు M.Com అర్హత కలిగి స్కూల్ అకౌంటింగ్ నందు అనుభవం గలవారు వెంటనే సంప్రదించండి: 8885331377.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు, నైట్ వాచ్‌మెన్, టెలికాలర్, ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. అర్హత: 10th, హిందీ మాట్లాడాలి. Ct: 7306582829, 6300682457, 0891-3570630.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సమగ్ర శిక్షాలో ముగిసిన బదిలీల ప్రక్రియ

కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న సమగ్ర శిక్షా ఏపీసీ శశిభూషణ్

కలెక్టరేట్(శ్రీకాకుళం),న్యూస్‌టుడే: జిల్లా సమగ్ర శిక్షాలో బదిలీల ప్రక్రియ మంగళవారం ముగిసింది. జిల్లా ప్రాజెక్టు కార్యాలయంలో మంగళవారం పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్లు, సీఆర్‌పీ, ఎంఐఎస్, ఐఈఆర్‌పీ, కేజీబీవీ బోధన, బోధనేతర సిబ్బందికి సంబంధించి ఏపీసీ ఎస్.శశిభూషణ్ కౌన్సెలింగ్ నిర్వహించారు. అన్ని కేటగిరీలకు సంబంధించి 65 దరఖాస్తులు రాగా, 33 మందికి స్థానచలనం కలిగింది. మిగిలిన 32 మంది పాత స్థానాల్లోనే కొనసాగనున్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	100	155	175

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

నిర్వహణ నిధులొచ్చాయ్..!

పాఠశాలలు, కళాశాలలకు మహర్దశ

న్యూస్‌టుడే, పొందూరు, జి.సిగడాం

విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పాఠశాలల్లో వసతుల కల్పన, విద్యార్థులకు ఏకరూప దుస్తులు, నాణమైన భోజనం, పాఠ్య, రాత పుస్తకాలు అందేలా పర్యవేక్షిస్తోంది. వైకాపా ప్రభుత్వం బడుల నిర్వహణకు నిధులు కేటాయించకపోవడంతో ప్రధానోపాధ్యాయులు సొంత నిధులు వ్యయం చేసేవారు. ప్రస్తుత ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇబ్బందులు తలెత్తకుండా తొలి విడత 50 శాతం నిధులు విడుదల చేసింది. అందులో 10 శాతం మెగా తల్లిదండ్రుల సమావేశానికి, మరో 10 శాతం స్వచ్ఛతకు మిగిలిన మొత్తాన్ని ఇతరత్రా అవసరాలకు వ్యయం చేయాలని మార్గదర్శకాలు జారీ చేసింది. ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్తు ఉన్నత, పురపాలక, జూనియర్ కళాశాలలకు నిధులు అందనున్నాయి.

జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత బడులు: 2,226
ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలలు: 427
పాఠశాలలు, కళాశాలలకు మంజూరు చేసిన నిధులు: 3.08 కోట్లు

విద్యార్థుల సంఖ్య	తొలి విడతలో ఇచ్చే మొత్తం (రూ.వేలల్లో..)
0-30	10
31-100	25
101-250	50
250-1,000	75
1,001 ఆపై..	రూ.లక్ష

ఇబ్బందులకు అడ్డుకట్ట

పాఠశాలల నిర్వహణ ఖర్చులకు సక్రమంగా నిధులు రాకపోవడంతో సుద్దముక్కలు, ఇతర సామగ్రి కొనుగోలుకు ఉపాధ్యాయులు అవస్థలు పడేవారు. కొన్నిచోట్ల పర్యవేక్షణ కొరవడటంతో బడులు పరిసరాలు అపరిశుభ్రంగా దర్శనమిచ్చేవి. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా కూటమి ప్రభుత్వం 50 శాతం నిధులు ముందుగానే విడుదల చేయడంతో ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు బిల్లుల చెల్లింపు బాధ్యత ప్రభుత్వం తీసుకోవడంతో పెద్ద భారం తప్పిందని అభిప్రాయపడ్డారు.

రెండు రోజుల్లో జమ చేస్తాం..

పాఠశాలలు, కళాశాలల (ఎస్ఎంసీ) ఖాతాలకు రెండు రోజుల్లో నిర్వహణ నిధులు జమ చేస్తాం. ఇప్పటికే దీనికి సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశాం. తొలి విడతలో 2,653 పాఠశాలలు, కళాశాలలకు ప్రభుత్వం రూ.3.08 కోట్లు మంజూరు చేసింది. మిగిలిన మొత్తాన్ని విద్యా సంవత్సరం ముగిసే లోపు విడుదల చేస్తుంది. పీఎంశ్రీ పాఠశాలలకు ఈ నిధులు 100 శాతం వచ్చాయి.

- ఎస్.శశిభూషణ్, ఏపీసీ, సమగ్ర శిక్షా, శ్రీకాకుళం

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

ఆకతాయిలతో ఇబ్బందులు పడుతున్నారా..?

రేపు కాశీబుగ్గ డీఎస్పీకి ఫోన్ చేయండి..

మీ ప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందా... రౌడీ మూకలు, ఆకతాయిలతో ఇబ్బంది పడుతున్నారా.. కళాశాలలు, విద్యా సంస్థల వద్ద వేధింపులు ఉన్నాయా.. పోలీస్ ఠాణాకు వెళ్తే న్యాయం జరగడం లేదా.. రహదారి ప్రమాదాలకు నిలయంగా మారిన ప్రాంతాలున్నాయా.. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు మీ పరిసర ప్రాంతంలో ఎవరైనా విక్రయిస్తున్నారా.. సమాజ శ్రేయస్సు కోరి చట్టపరిధిలోకి వచ్చే ఏ సమస్య అయినా కాశీబుగ్గ డీఎస్పీ వి. వెంకట అప్పారావుతో నేరుగా చెప్పుకొనే అవకాశం 'ఈనాడు' కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా కింది నంబర్లకు ఫోన్ చేయడమే. – న్యూస్‌టుడే, కాశీబుగ్గ

తేదీ: 03.07.2025 (గురువారం) | ఫోన్ నంబరు: 63099 90805

(ఉదయం 10 నుంచి 11 గంటల వరకు).. వివరాలు పంపాల్సిన వాట్సాప్ నంబరు: 93900 63987

సర్కారు బడుల్లో నాణ్యమైన విద్య అందించాలి

ఎస్.ఆర్.సి.పురం పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో తిరుమల చైతన్య

కంచిలి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలని డీఈవో తిరుమల చైతన్య సూచించారు. మంగళవారం పురుషోత్తపురం, ఎస్ఆర్‌సీ పురం ప్రభుత్వ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పురుషోత్తపురంలో గతంలో 26 మంది విద్యార్థులు ఉండగా ఈ ఏడాది 43 మందికి చేరడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన ఉన్నత, ఆదర్శ, కేజీబీవీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రత్యేకాధికారులతో సమావేశం నిర్వహించారు. నాలుగు మండలాల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

ఘనంగా హీరాపంచమి

పలాస, ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, కంచిలి, న్యూస్‌టుడే: జగన్నాథ స్వామి రథోత్సవాల్లో భాగంగా మంగళవారం హీరా పంచమి నిర్వహించారు. పలాస రైల్వేమైదానంలో లక్ష్మీదేవి ఊరేగింపుగా మేళతాళాలతో గుండిచా మందిరం వద్దకు వచ్చి జగన్నాథుడితో కలహమాడే ఘట్టాలు పురోహితులు నిర్వహించారు. రథానికి ఉండే శీల విరగ్గొట్టి లక్ష్మీదేవి తిరిగి మందిరానికి ప్రయాణమైంది. భక్తజన సందోహం మధ్య జగన్నాథుడి రథయాత్ర సాగుతోంది. ★ ఇచ్ఛాపురంలో ఉగ్రనరసింహస్వామి రూపాన బలభద్రస్వామి, వామన అవతారంలో శ్రీజగన్నాథ స్వామి భక్తులకు కనువిందు చేశారు. చిన్నజగన్నాథస్వామి కూడా నరసింహస్వామి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ★ కవిటి, సోంపేట, బారువ, కంచిలి ఆలయాల్లో జగన్నాథుడు నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఇచ్ఛాపురం: నరసింహస్వామిగా బలభద్రుడు.. వామనావతారంలో జగన్నాథుడు

సోంపేటలో...

పలాసలో గుండిచా మందిరం వద్ద లక్ష్మీదేవికి పూజలు

అన్నదాతకు పొలం పిలుపు.. సాగులో గెలుపు

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం, కంచిలి గ్రామీణం

సాగులో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపుతూ, రైతులకు ఆధునిక సాంకేతిక పద్ధతులపై అవగాహన కల్పించడానికి కూటమి ప్రభుత్వం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ ఖరీఫ్‌లో విత్తనం నాటే దగ్గర నుంచి పంట చేతికందే వరకు ప్రతి దశలో వ్యవసాయశాఖ అధికారులు రైతులకు చేదోడుగా నిలుస్తున్నారు. ప్రకృతి సేద్యం, రసాయన ఎరువుల వాడకంలో జాగ్రత్తలు, విత్తనాల ఎంపిక, బయో ఎరువులు, యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నారు.

ప్రతి మంగళ, బుధవారాల్లో..

వ్యవసాయాధికారులు ప్రతి మంగళ, బుధవారాల్లో పొలం పిలుస్తోంది ద్వారా క్షేత్ర సందర్శన చేసి రైతుల సందేహాలను నివృత్తి చేస్తున్నారు. వారంలో నాలుగు గ్రామాల వంతున నెలకు 16 గ్రామాల్లో ఈ కార్యక్రమం జరగనుంది.

నియోజకవర్గంలో ఇలా..

మండలం	సాగు లక్ష్యం(హెక్టార్లలో)	రైతులు...
కవిటి	1,132	2,794
ఇచ్ఛాపురం	3,127	6,743
కంచిలి	3,486	8,322
సోంపేట	3,555	6,743

అధిక రసాయనాలతో నష్టం

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ప్రకృతి సాగును ప్రోత్సహించేలా రైతుల్లో అవగాహన కల్పిస్తారు. సాగులో రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు ఎక్కువగా వినియోగించడం వల్ల నేల కలుషితమవుతుంది. దీంతో భూమిలో పోషకాలు నశించి చీడపీడలు పెరిగి దిగుబడులు తగ్గుతున్నాయి. ప్రకృతి సాగును ప్రోత్సహించేలా సీఎన్ఎఫ్ సిబ్బంది రైతులకు జీవామృతం, బీజామృతం తదితర కషాయాల తయారీపై అవగాహన కల్పిస్తున్నారు.

ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేలా రైతులకు అవగాహన

సద్వినియోగం చేసుకోవాలి

రైతులకు విస్తరణ సేవలు, ఆధునిక వ్యవసాయ శాస్త్రీయ పరిజ్ఞానం, పంటల ఉత్పత్తి పెంచేందుకు సూచనలు, సలహాలు, రైతు మిత్ర సంఘాలతో వ్యవసాయ విజ్ఞానం, ఆధునిక సమాచార పరిజ్ఞానం, వ్యవసాయ అనుబంధ సేవలపై రైతులకు అవగాహన కల్పిస్తాం. – **పి. శ్రీదేవి, మండల వ్యవసాయాధికారిణి, కవిటి**

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)

ఇచ్ఛాపురం : 9440437129
పలాస : 8008574279
కవిటి గ్రామీణం : 8309638875
పలాస గ్రామీణం: 7386408926
కంచిలి గ్రామీణం: 9704568738

?: పురుషోత్తపురం పెద్దవీధి నుంచి జాతీయ రహదారికి చేరుకునే మార్గంలో కాలువ ఇబ్బందికరంగా ఉంది. – జి.నాగేశ్వరరావు, ఇచ్ఛాపురం

★ చర్యలు చేపడతాం. – **ఎన్.రమేష్, కమిషనర్ – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం**

?: పలాస మండలం చిన్న గురుదాసుపురంలో చెత్త సేకరించేందుకు హరిత రాయబారులు రావడం లేదు. – గ్రామస్థులు

★ సమస్యను పరిష్కరిస్తాం. – **అప్పారావు, పంచాయతీ కార్యదర్శి, గురుదాసుపురం – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం**

శక్తి యాప్‌పై అవగాహన

కాశీబుగ్గ: అత్యవసర సమయాల్లో శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని శక్తి టీం ఎస్ఐ రవికుమార్ అన్నారు. కాశీబుగ్గ దరి చిన్నబాడాం ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఎత్తు పెంచండి

ఇచ్ఛాపురం మండలం తిప్పనపుట్టుగలో మంచి నీటి బావి నంద తక్కువ ఎత్తులో ఉండటంతో నీరు తోడేటప్పుడు అందులో పడిపోయే ప్రమాదముందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు పరిశీలించి నంద ఎత్తును పెంచాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి ఎస్.కృష్ణను వివరణ కోరగా పంచాయతీకి ఆర్థిక సంఘం నిధులు వచ్చిన తరువాత సర్పంచుని సంప్రదించి ఎత్తును పెంచుతామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

పాడైంది.. పట్టించుకోండి..

డి.గొనపపుట్టుగలో సోలార్ పథకం గతేడాది మరమ్మతులకు గురై పని చేయడం లేదు. దీంతో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నామని, చేతి పంపు వద్దకు వెళ్లి తెచ్చుకోవాల్సి వస్తోందని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పథకాన్ని మరమ్మతులు చేపట్టి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వంశీని వివరణ కోరగా పథకం గడువు కాలం అయిపోయిందని సర్పంచితో మాట్లాడి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

అల్లుకున్న నిర్లక్ష్యం

కవిటి నుంచి జగతి, బెజ్జిపుట్టుగ వెళ్లే రోడ్డులో విద్యుత్తు స్తంభానికి తీగ జాతి మొక్కలు అల్లుకున్నాయి. దీంతో విద్యుత్తు సరఫరాకు నిత్యం అంతరాయం ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాటిని తొలగించి విద్యుత్తు సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు. దీనిపై విద్యుత్తుశాఖ ఏఈ యు.శ్రీనివాసరావును వివరణ కోరగా మొక్కలు తొలగించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

వంటగది బాగు చేయరూ..

మందస మండలం బొగాబంద పాఠశాలకు చెందిన మధ్యాహ్న వంటకాలు నిర్వహించే వంట గది ఇది. తిత్లీ తుపాను గాలులకు పైకప్పు ధ్వంసమైంది. దీంతో వినియోగానికి దూరమైంది. అధికారులు స్పందించి రేకులతో పైకప్పు వేసి వినియోగంలోకి తేవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఎంఈవో లక్ష్మణరావు తెలిపారు. – న్యూస్‌టుడే, హరిపురం(మందస)

కల్వర్టు శిథిలం

ఇచ్ఛాపురం పుర పరిధి స్వేచ్ఛానగర్ 2వ మార్గంలోని కల్వర్టు పలకలు ధ్వంసమయ్యాయి. ఆరు ఉండాల్సిన పలకలు మూడే ఉన్నాయి. మరొకటి శిథిలమై ప్రమాదకరంగా మారింది. ఆదే వీధిలో వారం రాకపోకలు సాగించేందుకు వినియోగించే ఈ కల్వర్టును మరమ్మతులు చేపట్టి, రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. సిమెంటు పలకలు సర్దుబాటు చేసి, సమస్యను పరిష్కరిస్తామని కమిషనర్ రమేష్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఆంజనేయ స్వామికి వడలతో పూజలు

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: కాశీబుగ్గలో ఆంజనేయ స్వామికి 10,116 వడల (గారెలు)తో మంగళవారం పూజలు నిర్వహించారు. కాశీబుగ్గ బంకేశ్వర్యమ్మ దేవాలయ అర్చకులు రామానంద స్వామి పర్యవేక్షణలో ఆంజనేయ ట్రాలీ రిక్షా కార్మిక సంఘం వారు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. పాతజాతీయ రహదారిపై ఉండే బంకేశ్వర్యమ్మ ఆలయ ప్రాంగణంలో ఆంజనేయ స్వామి విగ్రహానికి వడలతో పూజలు చేశారు. మాజీ మంత్రి గౌతు శివాజీ, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ ఛైర్మన్ వజ్జ బాబూరావు, ట్రాలీ రిక్షా కార్మిక సంఘం గౌరవాధ్యక్షుడు డి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామికి వడలతో పూజలు చేస్తున్న మాజీ మంత్రి శివాజీ తదితరులు

కొలహలంగా పూండిలో ఆటో కార్మికుల సంబరాలు

పలాసపురంలో గ్రామదేవత ఉత్సవాలు

ఘనంగా గ్రామదేవతలకు చల్లదనోత్సవాలు

వజ్రపుకొత్తూరు గ్రామీణం, సోంపేట: పూండి బస్టాండ్ అభిరామ ఆటో అసోసియేషన్ నేతృత్వంలో మంగళవారం బోగదేవి, పాలపోలమ్మ అమ్మవార్లకు చల్లదనోత్సవాలు నిర్వహించారు. పూజారిబ్బన్నపురంలో పెద్దమ్మతల్లి గ్రామదేవత సంబరాలు ప్రారంభమయ్యాయి. * పలాసపురం గ్రామదేవతలకు చల్లదనోత్సవాలు నిర్వహించారు.

www.JANAKULA.IN

వేడుకగా సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయంలో సుబ్రహ్మణ్యస్వామి అభిషేకం, కల్యాణ వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తుల సహకారంతో మంగళవారం ఉదయం పాలు, పంచామృతాలతో అభిషేక ఘట్టాలను అర్చకులు ఎస్.జనార్ధనాచార్యులు, ఎస్‌కేఎన్ మూర్తి చేశారు. ఆషాఢమాస శుద్ధ షష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకుని కల్యాణం జరిపించినట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

మందస, న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా ఈ నెల 9న చేపట్టనున్న సార్వత్రిక సమ్మెలో పాల్గొని దానిని విజయవంతం చేయాలని సీపీఐఎంఎల్ లిబరేషన్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం మందస, చినబరాపురం, కొండలోగాం ప్రాంతాల్లో [illegible] నిర్వహించారు. ఎం.రామారావు, పి.నాగేశ్వరరావు, కె.ఈశ్వరరావు, సింహాద్రి, రవి, కాంతారావు, ఉమ, సురేంద్ర పాల్గొన్నారు.

మందసలో సమ్మె విజయవంతానికి ప్రచార ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా సంఘాలు

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

వజ్రపుకొత్తూరు, మందస, న్యూస్‌టుడే: కొండపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలు మధుసూదనరావు, గ్రామస్థులు జ్ఞాపికలతో సత్కరించారు. మారుమూల కొండ ప్రాంతంలో దాదాపు 9 ఏళ్లపాటు పని చేయడం ఎంతో సాహసోపేతమైనదన్నారు. విద్యార్థుల ప్రతిభకు ఆమె చేసిన కృషి ప్రశంసనీయమన్నారు. ప్రధానోపాధ్యాయుడు ధర్మారావు, ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

★ మందస మండలం బాలిగాం ఎంపీపీ పాఠశాలల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఆర్.గోవిందరావు, భారతి, పద్మను గ్రామస్థులు మంగళవారం సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, హరిపురం (మందస)

కొండపల్లిలో ఉపాధ్యాయురాలికి సన్మానం

మందస మండలం బాలిగాంలో....

ఆ భూముల జోలికి ఎవరూ వెళ్లకూడదు

హరిపురం (మందస), న్యూస్‌టుడే: నల్లబొడ్లూరును ఆనుకుని ఉన్న తొమ్మిది ఎకరాల కొండ భూములపై ఎవరూ అజమాయిషీ చేయకూడదని, చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దారు ఎం.శ్రీకాంత్ హెచ్చరించారు. వైకాపా హయాంలో స్థానిక నేతల ఆధ్వర్యంలో అభివృద్ధి పేరుతో ఆ ప్రాంతంలోని మొత్తం కంకర కొల్లగొట్టిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం వచ్చాక ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టికి నల్లబొడ్లూరు, పెద్దబొడ్డులూరు గ్రామ పెద్దలు తీసుకెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు తహసీల్దారు కొండ ప్రదేశాన్ని మంగళవారం సందర్శించి రెండు గ్రామాల పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఆ భూముల విషయమై కోర్టులో ఉన్నందున ఎవరూ ఆ భూముల జోలికి వెళ్లకూడదని సూచించారు. అదే భూములపై గతంలో తెదేపా ప్రభుత్వ హయాంలో డీపట్టా పొందిన లబ్ధిదారులు తనకు దరఖాస్తులు అందజేస్తే పరిశీలిస్తామన్నారు. ఎస్సై కృష్ణప్రసాద్, నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

పొదుపు చేస్తారు.. ప్రజాసేవకు వినియోగిస్తారు..

పలాస, న్యూస్‌టుడే: రామకృష్ణాపురంలో సత్యసాయి విద్యావిహార్‌కు చెందిన విద్యార్థులంతా తమ కోరికలను తగ్గించుకుని పొదుపు చేస్తూ ప్రతినెలా 1వ తేదీ ఆ నగదుతో ప్రజాసేవ చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం, స్వామి చిత్రపటం, విభూది అందజేశారు. సత్యసాయి విద్యావిహార్ ఛైర్మన్ మల్లా రామేశ్వరరావు, ప్రిన్సిపల్ ప్రీతీచౌదరి, నారాయణసేవ ఇన్‌ఛార్జి దాలేటి తదితరులు పాల్గొన్నారు.

పలాస ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు విభూది పంపిణీ చేస్తున్న సత్యసాయి విద్యార్థులు

ప్రజా విశ్రాంతి భవనం ప్రారంభం..

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: యు.బొనమాలిలో రూ. 3 లక్షల నిధులతో నూతనంగా నిర్మించిన ప్రజా విశ్రాంతి భవనాన్ని ఎంపీపీ పి.దేవదాస్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. గణప పింహాచలం, వైకుంటరావు, లడ్డుకేశవ పాత్రో, సురేశ్, తిరుపతిరావు, జయరాం పాల్గొన్నారు.

కార్మిక సంఘ అధ్యక్షుడి మృతికి సంతాపం

సోంపేట, న్యూస్‌టుడే: తాపీమేస్త్రీ కార్మిక సంఘం అధ్యక్షుడు తోట మోహన్‌రావు(78) మంగళవారం మృతి చెందడంతో కార్మిక, భవననిర్మాణ, బీసీ సంక్షేమ, ఇతర సంఘాల ప్రతినిధులు సంతాపం తెలిపారు. దశాబ్దాలుగా సోంపేట శ్రీశయన సంఘం అధ్యక్షుడిగా పలు కార్యక్రమాలు చేసిన మోహన్‌రావు థర్మల్ వ్యతిరేక ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించారు. ఆదివారం ఆరోగ్య పరిస్థితిలో ఇబ్బందులు ఏర్పడడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. శ్రీకాకుళంలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు.

పశువుల దాణా సరఫరా

మందస, వజ్రపుకొత్తూరు: కూటమి ప్రభుత్వం 50 శాతం రాయితీపై కల్పించిన పశువుల దాణాను పశుసంవర్ధక శాఖాధికారులు, కూటమి నాయకులు మందసలో మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. తెదేపా రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టరు బి.దుర్యోధనరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పశుసంవర్ధకశాఖ ఏడీ డి.రవికృష్ణ, మందస, హరిపురం పశువైద్యులు పాల్గొన్నారు. ★ వజ్రపుకొత్తూరు పశు వైద్య కార్యాలయం వద్ద ఏడీ చంద్రశేఖర్ పశు దాణా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్యాధికారి పాపారావు పాల్గొన్నారు.

జీవకోటి మనుగడకు వ్యవసాయం ప్రధానం

కంచిలి, న్యూస్‌టుడే: రైతులు, నేలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందంటూ బూరగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు తెలిపారు. మంగళవారం ప్రపంచ వ్యవసాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వీరు మిగిలిన తరగతుల విద్యార్థులకు జీవకోటి మనుగడకు వ్యవసాయమే ప్రధానమైనదని, రైతులు ఎంతగానో శ్రమించి పంటలు పండించి అందజేస్తున్నారని వివరించారు.

వైద్య వృత్తి గొప్పది

కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం, సోంపేట, న్యూస్‌టుడే: అన్ని వృత్తుల్లో వైద్య వృత్తి గొప్పదని మండల కోఆప్షన్ సభ్యులు పాండవ శేఖర్ అన్నారు. మంగళవారం కవిటి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం వైద్యులు డాక్టర్ రామ్‌జీకి సత్కరించారు. సీతాలు, కృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. ★ జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జ్ఞానభారతి పాఠశాలలో సంస్థ కార్యదర్శి జోహర్‌ఖాన్, హెచ్ఎం రశీదా సుల్తానా, అదనపు పరిపాలనాధికారి సయ్యద్ సుల్తానా ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి వైద్యాధికారి డా.పి.దేవేంద్రరెడ్డి, ఇతర వైద్య ప్రముఖులు డా.ఎం.శ్రీనివాస్, డా.టి.మోహన్ వెంకటేశ్‌లను సత్కరించారు. ట్రస్ట్ సభ్యులు రమణమూర్తి, ప్రిన్సిపల్ ఐబీ పండా పాల్గొన్నారు. ★ సామాజిక దృక్పథంతో పనిచేసే వైద్యులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.రాజేంద్రప్రసాద్ అన్నారు. సోంపేటలో సీనియర్ వైద్యులు ఎన్.దాసు, పి.రమేష్‌కుమార్‌లను ఘనంగా సన్మానించారు. సోంపేట, పలాస, ఇచ్ఛాపురం ఐఎంఏ వైద్యులు పాల్గొన్నారు. సోంపేట మెడికల్ షాపు యూనియన్ ప్రతినిధులు సంఘ అధ్యక్షుడు వజ్జ కృష్ణారావు ఆధ్వర్యంలో పట్టణంలోని వైద్యులకు మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు తెదేపా మండల సమావేశం

సోంపేట: సోంపేట తెదేపా మండల సర్వసభ్య సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు పార్టీ అధ్యక్షుడు నాగేశ్వరరావు తెలిపారు. సోంపేట మోడల్ స్కూలులో బుధవారం బుద్ధుడి విగ్రహావిష్కరణతోపాటు ఇతర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తల్లిదండ్రుల కమిటీ అధ్యక్షుడు ఈశ్వరరావు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ అశోక్, మాజీ మంత్రి శివాజీ పాల్గొననున్నారు.

గిరిజన భూముల పరిశీలన

మందస: చీపి పంచాయతీ బెత్తుకోల, పద్మాపురం, బి.పద్మాపురం పరిధిలో గిరిజనుల సాగులో ఉన్న భూములు ఆక్రమణలకు గురయ్యాయని తెలుసుకుని ఆదివాసీ సంఘం నాయకులు మంగళవారం వాటిని పరిశీలించారు. అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కె.మోహనరావు, గురునాథం పాల్గొన్నారు.

ఉద్యోగాలు భర్తీ చేయాలి

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: ఎల్ఐసీలో ఉద్యోగాలు భర్తీ చేయాలని సంఘ నాయకులు పేర్కొన్నారు. ఉద్యోగుల సంఘ వార్షికోత్సవం నేపథ్యంలో కాశీబుగ్గలోని కార్యాలయం వద్ద మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పలువురు మాట్లాడారు. బ్రాంచ్ మేనేజర్ బిసాయ్, సుబ్బారావు, మాధవరావు పాల్గొన్నారు.

రోగులకు అందుబాటులో ఆక్సిజన్ కాన్సంట్రేటర్

వజ్రపుకొత్తూరు గ్రామీణం: ఉద్దానం హెల్పింగ్ సొసైటీ నేతృత్వంలో 5 లీటర్ల ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌ను కొనుగోలు చేసి అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ వ్యవస్థాపకుడు కీలు విజయ్‌కుమార్ చెప్పారు. ఈమేరకు పూండిలో మంగళవారం సంఘ సభ్యులతో కలిసి మాట్లాడారు. అలాంటి పరిస్థితి రాకుండా సంఘం ద్వారా దీనిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అత్యవసర సమయంలో దీని అవసరం ఉన్నవారు 78427 65668 నంబరులో సంప్రదించొచ్చని సూచించారు.

వ్యాధుల కాలం.. మురుగే భయం

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం పురపాలక సంఘంలో పాత, కొత్త కాలనీలు సుమారు 12 ఉన్నాయి. ఇవి కాకుండా గతంలో బంజరు భూములుగా ఉండే ప్రాంతాల్లోనూ ప్రస్తుతం నివాసాలు పెరిగాయి. రూ. లక్షలు వెచ్చించి కట్టుకున్న ఇంటి చుట్టూ మురుగు తిష్ఠ వేయడంతోపాటు వాడుకనీరు కూడా బయటకు పోయే పరిస్థితి లేకపోవడంతో ఆయా ప్రాంతాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. సాధారణ రోజుల్లో ఎలా ఉన్నా, వర్షాకాలంలో అంటు, కాలానుగుణ వ్యాధులు పెరిగే పరిస్థితిలో పరిశుభ్రత ఎంతో ముఖ్యం. కానీ ఇచ్ఛాపురం పురపాలిక పరిధిలో చాలా కాలనీల్లో మౌలిక సదుపాయాలు లేవు. చివరికి కాలువలే లేని దుస్థితి.

★ బెల్లుపడ కాలనీలోని ఓ వీధిలో పాత కాలువ ఉంది. ఇది రోడ్డుకు సమాంతరంగా మారడంతో మురుగు రహదారి పైనే తిష్ఠ వేస్తోంది. చిన్న వర్షం పడినా, కాలువలో మురుగు నీరంతా రోడ్డుకు చేరుతోంది. ఇంకా పెద్ద వర్షం పడితే ఆ నీరంతా ఇళ్లల్లోకి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద కాలువలను ప్రధాన వీధుల్లో నిర్మించి, వాటికి వీధి కాలువలను అనుసంధానం చేస్తే తప్ప ఈ సమస్యకు పరిష్కారం అవ్వదని వార్డు కౌన్సిలర్ ప్రదీప్ కుమార్ అన్నారు. ఇదే కాలనీలో మరో వీధిలో విద్యుత్తు స్తంభాలు లేవు.

★ 20వార్డు పరిధిలోని గాంధీనగర్, కొండకాలనీ, ఎన్‌బీ కాలనీ, డిగ్రీకాలనీల్లో మురుగు వ్యవస్థ అభివృద్ధి చెందాల్సి ఉంది. కొన్ని రోడ్లు, ఒకట్రెండు చోట్ల కాలువల నిర్మాణం చేపట్టామని, పూర్తిస్థాయిలో సమస్యకు పరిష్కారం అవసరమని వార్డు కౌన్సిలర్ ఆదిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వార్డు పరిధిలో ఐదు కాలనీలు ఉన్నాయి. ఎన్టీఆర్ నగర్ రూపుదిద్దుకుంటోంది. ఈ ప్రాంతంలో రోడ్లతోపాటు మురుగు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

కాలువలు లేవు.. రంగా కాలువ ఉన్నా నీరు పారదు

బెల్లుపడకాలనీలో ఏళ్లతరబడి సమస్య.. దోమలు, దుర్గంధంతో అవస్థ

ఇబ్బంది పడుతున్నాం..

తమ కాలనీలో కచ్చా కాలువలు నదులు, వాగుల్లా రోడ్డుపై మెలికలు తిరుగూ, ప్రతి ఇంటికి దుర్గంధం, దోమలను చేరవేస్తున్నాయి. సాధారణ రోజుల్లో కాలువలను దాటుకుంటూ ముందుకు సాగుతాం. వర్షం పడితే ఆ పరిస్థితి ఉండటం లేదు. రోడ్డంతా మురుగు తిష్ఠ వేస్తోంది. – **పైల రాంబాబు, సాయమ్మ, లక్ష్మి**

పరిశీలిస్తాం..

మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. చెత్త, వాడుక నీరు రోడ్డుపై వదలకుండా సహకరించండి. – **ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం**

రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

బెలగాంలో నారుమడిని పరిశీలిస్తున్న ఏవో శ్రీదేవి

ఇచ్ఛాపురం, కంచిలి గ్రామీణం, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. మంగళవారం బెల్లుపడలో సహాయ సంచాలకులు టి.భవానీ శంకర్ పొలం పిలుస్తోంది నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ బాహుదా కాలువల మరమ్మతులు చేయాలని, యంత్రాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఏవో అజయ్‌కుమార్ పాల్గొన్నారు. ★ కంచిలి ఏవో కె.సురేశ్ డోలగోవిదపురం, పోలేరు గ్రామాల్లో రైతులు, కౌలురైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ★ కవిటి మండలం శిలగాం, బెలగాం గ్రామాల్లో ఏవో శ్రీదేవి పొలం పిలుస్తోంది నిర్వహించి గట్లపై కంది సాగు, జీడిలో కొమ్మ కత్తిరింపులపై రైతులకు అవగాహన కల్పించారు.

వ్యవసాయ శాఖ ఏడీగా రామారావు

పలాస: పలాస వ్యవసాయ శాఖ ఏడీఏగా ఎం.రామారావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన అనకాపల్లిలో ఏడీఏగా పనిచేసి బదిలీపై పలాస రాగా, ఇక్కడ పనిచేస్తున్న ఎల్.వి మధు నరసన్నపేట ఏడీఏగా బదిలీ అయ్యారు. * పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం మొగిలిపాడు, పలాస మండలం కైజోలలో ఏడీఏ రామారావు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఏవో పోలారావు, సీహెచ్ శారద, రాధ పాల్గొన్నారు.

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

మురుగు నిల్వ లేకుండా చూడండి

వసతిగృహంలో మందు పిచికారీ చేయిస్తున్న వైద్య సిబ్బంది

జలుమూరు, హిరమండలం, న్యూస్‌టుడే: దోమల నివారణతోనే కాలానుగుణంగా వచ్చే వ్యాధులను దూరం చేయవచ్చని జలుమూరు పీహెచ్‌సీ వైద్యాధికారి సుజాత అన్నారు. జలుమూరులోని పలు వసతిగృహాల్లో దోమల నివారణ మందు పిచికారీ చేశారు. మలేరియా, డెంగీ వంటి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. మురుగునీరు నిల్వలేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ❖ వర్షాకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని హిరమండలం పీహెచ్‌సీ వైద్యాధికారి యశ్వంత్‌కుమార్, సంతోష్ అన్నారు. మంగళవారం కల్లట గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఉపహార్ వసతి గృహంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. తాగునీటి వనరులు శుభ్రం చేయించారు. ❖ హిరమండలం పీహెచ్‌సీ వైద్యాధికారి ఫరూక్ హుస్సేన్ ఆధ్వర్యంలో జాతీయ డెంగీ నివారణ దినం ర్యాలీ జరిగింది.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మండలం లాబర గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను సీతంపేట ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. జరుగుతున్న తరగతులను విద్యార్థులతో కలిసి విన్నారు. వంట గది, మరుగుదొడ్లు, పాఠశాల, వసతి గృహాలు పరిశీలించారు.

ఉపాధ్యాయుడి బోధనలు వింటున్న ఏపీవో చిన్నబాబు

ఇంటికే నీరొస్తుంది.. ఇక్కట్లు తీరుస్తుంది..!

తాగునీటి పథకం నిర్మాణానికి పనులు ప్రారంభం

పాతపట్నం, న్యూస్‌టుడే: నియోజకవర్గం పరిధిలో నీటి వనరులు పుష్కలంగా ఉన్నా, పాతపట్నం ప్రజలు తాగునీటి కష్టాలు తప్పలేదు. దూర ప్రాంతాల నుంచి కుండలతో నీరు తెచ్చుకోవడం, ట్యాంకర్లతో సరఫరా చేయడం వంటి సన్నివేశాలు ఇక్కడ నిత్యకృత్యం. కూటమి సర్కారు ఈ పరిస్థితులు లేకుండా శాశ్వత పరిష్కారానికి శ్రీకారం చుట్టింది. మరో రెండేళ్లలో ఇంటింటికీ తాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టింది.

పథకానికి శంకుస్థాపన చేసిన కేంద్ర మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే మామిడి(పాత చిత్రం)

570 గ్రామాలకు జలం

వంశధార నది నుంచి నీరు అందించేందుకు ఇటీవల కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం మండలం కాగువాడ గ్రామంలో నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఇప్పటికే మెళియాపుట్టిలో ఒక ప్లాంట్ నిర్మించారు. కాగువాడతోపాటు హిరమండలం మండలం సుభలయిలోనూ మరొకటి నిర్మించనున్నారు. ఇవి పూర్తయితే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు నీటి సరఫరా చేయొచ్చు. రెండేళ్లలో పూర్తి కానున్న ఈ ప్రాజెక్టు అందుబాటులోకి వస్తే పాతపట్నం, మెళియాపుట్టి, ఎల్.ఎన్.పేట, కొత్తూరు, హిరమండలం, టెక్కలి, సీతంపేట మండలాల్లోని 578 గ్రామాలకు నీరు అందుతుంది. దీని కోసం 670 కిలోమీటర్ల పైప్‌లైన్ సైతం వేయనున్నారు.

సమయానికి పూర్తి చేస్తాం

నిర్దేశించిన సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. తొలుత కాగువాడలోని నిర్మించి, తరువాత సుభలయి కాలనీకి స్థలం పరిశీలించి, పనులు చేపడతాం. – ఆకుల, డీఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్ ప్రాజెక్టు, పాతపట్నం

కలుపునివారణ చర్యలు తప్పనిసరి

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: వెదజల్లిన వరిపై రెండురోజుల వ్యవధిలోని విధిగా కలుపునివారణ చర్యలు చేపట్టాలని టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకుడు జగన్‌మోహనరావు సూచించారు. ఎత్తురాళ్లపాడులో మంగళవారం రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రిటిలాక్లోర్ మందును స్ప్రే చేయాలని లేదా ఇసుకలో కలిపి చల్లుకోవాలని సూచించారు. అనంతరం పదిహేను రోజుల్లోగా ఒక బస్తా డీఏపీ, 25 కిలోల యూరియా, 20 కిలోల పొటాష్ వేసుకోవాలని సూచించారు.

రైతులకు సూచనలిస్తున్న టెక్కలి సహాయ సంచాలకుడు జగన్‌మోహనరావు

ఘనంగా వైద్యుల దినోత్సవం

నరసన్నపేట, న్యూస్‌టుడే: డాక్టర్ల దినోత్సవం సందర్భంగా నరసన్నపేటలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం వేడుకలు జరిగాయి. ప్రముఖ వైద్యులు ఎస్.కృష్ణారావు, సుధారాణితో పాటు పలువురు వైద్యుల ఇళ్లకు వెళ్లి లయన్స్ క్లబ్ ప్రతినిధులు సన్మానాలు చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తంగుడు రజాజీ, కార్యదర్శి పొట్నూరు రమేష్, కోశాధికారి కాశిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లు కృష్ణారావు, సుధారాణిలను సత్కరిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

వైభవంగా పాలపోలమ్మ సంబరాలు

సంతబొమ్మాళి మండలం నౌపడ గ్రామంలో ఘనంగా పాలపోలమ్మ తల్లి సంబరాలు మంగళవారం నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు దర్శనానికి పోటెత్తారు. అనంతరం అమ్మవారికి మొక్కులు చెల్లించి పల్లకిలో ఊరేగించారు. –న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

మొక్కలు నాటడం అభినందనీయం

హిరమండలం, న్యూస్‌టుడే: మొక్కలు నాటి, సంరక్షించే బాధ్యత తీసుకోవడం అభినందనీయమని రామరాజు ఛారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు పి.రామరాజు అన్నారు. మంగళవారం ఎం.అవలంగి జడ్పీ ఉన్నత పాఠశాలలో సైన్సు ఉపాధ్యాయుడు డి.ధనుంజయరావును ఆయన ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సత్కరించారు. ధనుంజయరావు పాఠశాలలో విధుల్లో చేరినప్పటి నుంచి 2022 ఆగస్టు 15 నుంచి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభించారన్నారు.

పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, రామరాజు

రోడ్డుపైకి రావాలంటే భయం

నరసన్నపేట మండలం ఉప్పరిపేట ప్రాథమిక పాఠశాల రహదారిని ఆనుకొని నిత్యం వాహనాల రద్దీగా ఉంటోంది. విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని అధికారులను ఉపాధ్యాయులు కోరారు. పంచాయతీ రాజ్ డీఈఈ సత్యనారాయణ వద్ద ప్రస్తావించగా పరిశీలించి ఏర్పాటు చేస్తామన్నారు. –న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

మురుగు కదలనంటోంది..

సారవకోటలోని పలు ప్రధాన వీధుల్లో కాలువలు మురుగుతో నిండి దయనీయంగా కనిపిస్తున్నాయి. దోమలు పెరిగి, దుర్గంధం తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడితే మురుగు రోడ్డుపైకి వచ్చి చేరుతోందని తెలిపారు. పారిశుద్ధ్య పనులు చేపట్టాలని కోరారు. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కార్యదర్శి లక్ష్మి తెలిపారు. కనిపిస్తున్న చిత్రం సారవకోట మార్కెట్ వీధి కాలువది. –న్యూస్‌టుడే, సారవకోట

వ్యర్థాలతో అవస్థలు

కొత్తపేట కూడలి నుంచి సామాజికఆసుపత్రి వెళ్లే మార్గంలో వ్యర్థాలు వేసేస్తున్నారు. దీంతో రాకపోకలు చేసే ప్రజలు దుర్గంధం, దుర్వాసనలతో ఇబ్బందులు పడుతున్నారు. శుభ్రంగా ఉంచాల్సిన స్థలాన్ని పాడు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంపీడీవో ఫణీంద్రకుమార్ వివరణ కోరగా తొలగిస్తామన్నారు. –న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

తోవలో ఇలా.. నడిచేదెలా..?

నరసన్నపేట మండలం బీసీపురం గ్రామానికి ఆనుకొని ఉన్న జీలు బట్టీలో పూడిక తొలగించి నడిచే తోవలో వేసేశారని స్థానికులు ఫిర్యాదు చేశారు. రాకపోకలకు ఇబ్బందిగా ఉండటంతో పాటు దోమలు అధికమయ్యాయని వాపోయారు. వంశధార ఏఈ వద్ద సమస్య ప్రస్తావించగా పూడిక తరలించేస్తామని వెల్లడించారు. – న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

సాంకేతికతతో ఉజ్వల భవిష్యత్తు

నరసన్నపేట, న్యూస్‌టుడే: మారిన విద్య విధానంలో సాంకేతికత వైపు విద్యార్థుల దృష్టి సారించాలని స్థానిక సీఐ ఎం.శ్రీనివాసరావు సూచించారు. స్థానిక పద్మావతి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మద్రాస్ ఐఐటీ నేతృత్వంలో స్కూల్ కనెక్ట్ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులకు ధ్రువ పత్రాలు అందించారు. సాంకేతికతను అందిపుచ్చుకుంటే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు.

ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో సీఐ శ్రీనివాసరావు

రూపుమారిన కాలువలు

వైకాపా హయాంలో సాగునీటి కాలువలు నిరుపయోగంగా మారాయి. ఈ సమస్యలపై గతేడాది మే నెల 18న ఈనాడులో 'కాలువలు కన్నీళ్లు' శీర్షికతో కథనం వెలువడింది. మంత్రి అచ్చెన్నాయుడు స్పందించి చర్యలు ఆదేశించగా కాలువలు పునరుద్ధరించడంతో కొత్త రూపు సంతరించుకున్నాయి. –న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

ఎల్ఎన్‌పేట: వామనవతారంలో జగన్నాథుడు

జలుమూరు: తిలారు ఆర్ఎస్‌లో పూజలందుకుంటూ..

పాతపట్నంలో..

www.JANAKULA.IN

వామన అవతారంలో జగన్నాథుడు

జలుమూరు, న్యూస్‌టుడే: రథయాత్ర ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. జగన్నాథుడు మంగళవారం వామన అవతారంలో దర్శనమిచ్చాడు. భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. హీరా పంచమి సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఘనంగా ఎమ్మెల్యే మామిడి జన్మదిన వేడుకలు

పాతపట్నంలో రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

పాతపట్నం, ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని పలు మండలాల్లో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పలుచోట్ల ఆయన అభిమానులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పూజలు నిర్వహించడంతోపాటు వైద్యశిబిరాలు ఏర్పాటు చేశారు. కేకు కోసి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే పాల్గొని వైద్య శిబిరాన్ని పరిశీలించారు.

పోలీసుల బదిలీ

హిరమండలం, న్యూస్‌టుడే: హిరమండలం పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహించిన పలువురికి బదిలీ అయినట్లు ఎస్సై ఎండీ యాసిన్ మంగళవారం తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహించిన పోలీసు కానిస్టేబుల్‌లు వెంకటరమణ, సీహెచ్ మురళి, ఎం.మన్మధరావు, వి.వి.నాయుడు, పి.శ్రీను, మహిళా పోలీసు బి.సంధ్యారాణిలు వేరే మండలాలకు బదిలీ అయ్యారు. ఇతర మండలాల నుంచి బదిలీపై వచ్చిన ఏఎస్సై చంద్రరావు, పోలీసు కానిస్టేబుల్‌లు గొల్లారావు, కేవీకే రాజు, ముత్యాలరావు, మహిళా పోలీసు ఉషారాణి ఇక్కడ విధులు చేపట్టారన్నారు.

పోర్టు రహదారిలో భూముల సమస్య పరిష్కరిస్తాం: మంత్రి

టెక్కలి, సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: మూలపేట పోర్టు అనుసంధాన రహదారిలో రైతులు లేవనెత్తిన సమస్యను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పరిష్కారం చూపారు. మంగళవారం రహదారి ప్రారంభం నుంచి చివరి వరకు పర్యటించిన ఆయన స్థానికుల సమస్యలను పూర్తి విన్నారు. రహదారి పొడవునా సాగునీరు అందించేందుకు అవసరమైన చోట్ల 22 బాక్స్ కల్వర్టులు నిర్మించాలని ఆదేశించారు. నిధులను త్వరలోనే మంజూరు చేస్తామని ఈ లోగా పనులు ప్రారంభించాలని చెప్పారు. జాతీయ రహదారి వద్ద ముందుగా రైతులకు జాతీయ ఆహార భద్రత మిషన్ పంపిణీ చేసిన విత్తనాలను పంపిణీ చేశారు. మోదుగువలస, బొన్నివాడ, వేమలాడ విశ్వనాథపురం గ్రామాల మీదుగా వెళ్లిన ఆయన స్థానికుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అక్కడి నుంచి ఆకస్మికంగా మూలపేట పోర్టు పరిశీలనకు వెళ్లారు. పనుల పురోగతిని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. ఈయనతో పాటు ఆర్డీవో కృష్ణమూర్తి, వంశధార ఈఈ శేఖర్‌రావు, ఏపీ మారిటైం బోర్డు ఏఈ భానోజిరావు, జీఎం శంకరరావు, టెక్కలి, నందిగాం, సంతబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షులు భగాది శేషగిరిరావు, అజయ్‌కుమార్, భీమారావు, పోలాకి చంద్రశేఖర్, బాలకృష్ణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోర్టు పనులు పరిశీలిస్తున్న అచ్చెన్నాయుడు

నేడు తర్లిపేటలో సుపరిపాలనలో తొలిఅడుగు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండలం తర్లిపేటలో మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొంటారు. బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు తర్లిపేటలో పర్యటించి అనంతరం 5 గంటలకు సంతబొమ్మాళి మండలం కాపుగోదాయవలస, 6.30 గంటలకు లక్ష్మీపురం గ్రామాలను సందర్శిస్తారు.

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పాతపట్నంలో వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, నాయకులు

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ సందర్భంగా ఆయా చోట్ల లబ్ధిదారులకు సొమ్ము అందజేశారు. పేదలకు చేయూత ఇవ్వడమే సర్కారు లక్ష్యమని ఉటంకించారు.

పోలాకి: గజపతినగరంలో దివ్యాంగురాలికి పింఛను అందజేస్తూ..

ఉపాధ్యాయుడికి సన్మానం

పోలాకి, హిరమండలం, న్యూస్‌టుడే: కోడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేసి ఉద్యోగ విరమణ చేసిన ప్రసాదరావుకు మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు. హెచ్ఎం జి.శాంతి ఆయన సేవలను కొనియాడారు.

❖ విధి నిర్వహణలో ఉద్యోగులు అందజేసే సేవలే సమాజంలో మంచి గుర్తింపు ఇస్తాయని ఎంఈవో కె.రాంబాబు అన్నారు. కోరాడకాలనీ జడ్పీ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చెందిన ఎస్ఏ ఉపాధ్యాయుడు ఎం.అప్పలనాయుడును సన్మానించి సేవలు ప్రశంసించారు.



రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

ఇచ్ఛాపురం, కంచిలి గ్రామీణం, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. మంగళవారం బెల్లుపడలో సహాయ సంచాలకులు టి.భవానీ శంకర్ పొలం పిలుస్తోంది నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ బాహుదా కాలువల మరమ్మతులు చేయాలని, యంత్రాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఏవో అజయ్‌కుమార్ పాల్గొన్నారు. ★ కంచిలి ఏవో కె.సురేశ్ డోలగోవిదపురం, పోలేరు గ్రామాల్లో రైతులు, కౌలురైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ★ కవిటి మండలం శిలగాం, బెలగాం గ్రామాల్లో ఏవో శ్రీదేవి పొలం పిలుస్తోంది నిర్వహించి గట్లపై కంది సాగు, జీడిలో కొమ్మ కత్తిరింపులపై రైతులకు అవగాహన కల్పించారు.

అవీ.. ఇవీ.. అన్నీ

విద్యార్థులకు వైద్య పరీక్షలు

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోట సమీకృత వసతిగృహంలో మంగళవారం స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిణి సౌమ్య వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. విద్యార్థులకు పరీక్షలు చేయగా 12 మంది చర్మసంబంధిత సమస్యతో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఆందోళన వద్దని, ఔషధాలు అందించారు.

పారిశుద్ధ్య కార్మికులు విధుల బహిష్కరణ

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక మేజర్ పంచాయతీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం విధులు బహిష్కరించారు. మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో బహిష్కరించినట్లు తెలిపారు. అనంతరం కొన్ని గంటల తరువాత వేతనాలు చెల్లించడంతో సమస్య పరిష్కారమైంది.

బీమా ఉద్యోగులకు ఏఐఐఈఏ అండ

నరసన్నపేట, న్యూస్‌టుడే: అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం వజ్రోత్సవ వేడుకలు మంగళవారం నరసన్నపేటలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎల్ఐసీ కార్యాలయ ప్రాంగణంలో నరసన్నపేట శాఖ అధ్యక్షుడు ఆర్.సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. బీమా కార్మికులను ఉద్దేశించి సురేష్‌బాబు మాట్లాడుతూ ఉద్యోగులకు ఏఐఐఈఏ అండగా నిలుస్తుందన్నారు.

అంగన్‌వాడీ పీవోగా లక్ష్మీబాయి

కొత్తూరు, న్యూస్‌టుడే: స్థానిక అంగన్‌వాడీ పీవోగా పి.లక్ష్మీబాయి నియమితులయ్యారు. ఇక్కడ పనిచేసిన పీవో విమలకుమారిని పాడేరుకు బదిలీ చేశారు. అప్పటి నుంచి పోస్టు ఖాళీగా ఉండడంతో హిరమండలం సెక్టార్ పర్యవేక్షకురాలిగా పనిచేస్తున్న లక్ష్మీబాయిని పూర్తి అదనపు బాధ్యతల్లో నియమించారు. ఈ మేరకు ఆమె మంగళవారం విధుల్లో చేరారు. బాధ్యతగా పనిచేస్తామని పేర్కొన్నారు.

నూతన సారథికి శుభాకాంక్షలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: రాష్ట్ర భాజపా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్‌కు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కోటబొమ్మాళి మండల అధ్యక్షుడు మెట్ట తిరుమలరావు తదితరులు మంగళవారం నూతన సారథిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

పర్యావరణ సుస్థిరతపై పుస్తకావిష్కరణ

టెక్కలి, న్యూస్‌టుడే: పర్యావరణ సుస్థిరతపై రచయిత మద్ది విశ్వనాథరెడ్డి రచించిన 'సాలోయింగ్ ఇంపాక్ట్' పుస్తకాన్ని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం ఆవిష్కరించారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటైన శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం, కొల్లిపాడు గ్రామ కాపురస్తులైన గొరుసు పూర్ణ W/o. వెంకటి ఇచ్చిన భోగట్టాపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా..

ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థి నా క్లయింట్ కొనుగోలు చేసి స్వాధీనహక్కు అనుభవంలో కలదు. సదరాస్థికి సంబంధించిన ఒరిజినల్ క్రియచీటి దస్తావేజు తేది 17-07-2014 నెం.819/2014 of S.R.O. Kotabommali ను నా క్లైయింటు జిరాక్స్ తీయు నిమిత్తం తేది 07-06-2024 న కొల్లిపాడు నుంచి బోరుభద్రకు బైక్ పై వెళ్తున్నప్పుడు పోయినది. సదరు ఒరిజినల్ క్రియచీటి దస్తావేజు పోయినట్లు సంతబొమ్మాళి పోలీసువారికి రిపోర్టు చేయగా Not Trace Certificate Dt.22-06-2024 ఇచ్చియున్నారు. సదరు ఒరిజినల్ దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల దానిని నా క్లయింట్‌కుగాని, నాకు గాని అందజేయవలసినదిగా కోరడమైనది.

సదరాస్థి బ్యాంకులో తాకట్టు పెట్టుటకు నా క్లయింటు ప్రతిపాదించియున్నది. కావున సదరాస్థిపై వేరెవ్వరికి ఎట్టి హక్కులు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన వారం దినములు లోగా వారి వారి ఆక్షేపణలు నాకుగాని, నా క్లయింటుకు గాని స్వయంగా కాని రిజిస్టర్ పోస్టు ద్వారా కాని తెలియజేయవలయును. లేని యెడల సదరాస్థిపై వేరెవ్వరికి ఎట్టి హక్కులు గాని, ఆక్షేపణలు గాని లేవని భావించబడునని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

షెడ్యూలు: శ్రీకాకుళం జిల్లా, సంతబొమ్మాళి మండలం, కోటబొమ్మాళి సబ్.రి.యిలాఖా కొల్లిపాడు గ్రామంలో గల ఖాళీ స్థలంనకు సర్వే నెం. 130-4B, గల స్థలం కొలతలు తూ॥ప॥ 26 అడుగులు ఉ॥ద॥ 57 అడుగులు అనగా 164.67 చ.గ.కు హద్దులు: తూ॥ గొరుసు చంద్రమ్మ తాలూకా ఖాళీ స్థలం, ద॥ వీధి రోడ్డు ప॥ గొరుసు తవిటమ్మ, తా॥ దాబా యిల్లు ఉ॥ మేఘవరం గ్రామంనకు పోయే రోడ్డు.

తేది: 01-07-2025
స్థలం: సోంపేట

MANGI CHALAPATHI RAO,
Advocate, Sompeta
Cell: No.9440550328

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ఎల్ఎన్ పేట మండలం పెద్ద కొల్లివలస గ్రామానికి చెందిన బూర్లె చిన్నారావు అనే జనసేన కార్యకర్త ప్రమాదవశాత్తు మృతి చెందాడు. సుడా ఛైర్మన్ ఎమ్మెల్సీ నాగబాబు దృష్టికి తీసుకెళ్లగా చిన్నారావు తల్లిదండ్రులు అప్పారావు, నారాయణమ్మలకు రూ.5లక్షలు చెక్కును అందజేశారు.

ఎమ్మెల్సీ నాగబాబు చేతుల మీదుగా చెక్కు అందుకుంటున్న చిన్నారావు తల్లిదండ్రులు

అందుబాటులో ఆక్సిజన్ కాన్సంట్రేటర్

వజ్రపుకొత్తూరు గ్రామీణం: ఉద్దానం హెల్పింగ్ సొసైటీ నేతృత్వంలో 5 లీటర్ల ఆక్సిజన్ కాన్సంట్రేటర్‌ను కొనుగోలు చేసి అందుబాటులోకి తెచ్చినట్లు సంస్థ వ్యవస్థాపకుడు కీలు విజయ్‌కుమార్ చెప్పారు. ప్రాణాపాయ పరిస్థితి రాకుండా సంఘం ద్వారా దీనిని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అవసరం ఉన్నవారు 78427 65668 నంబరుకు సంప్రదించాలన్నారు.

కాలువలకు జలకళ

వేగంగా పూడికతీత పనులు

జలుమూరు, న్యూస్‌టుడే: ఖరీఫ్ సమయంలో శివారు భూములకు సైతం సాగునీరు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఓఎన్ఎం, డీఎంఎఫ్ నిధులు రూ.1.80 కోట్లతో పూడిక, పనికిరాని మొక్కలతో నిండిపోయిన కాలువలను పునరుద్ధరిస్తున్నారు.

రాణా గ్రామంలో సమీపంలో నీటితో నిండిన వంశధార ప్రధాన ఎడమ కాలువ

శివారు భూములకు అందేలా..

నీరు విడుదల చేసిన ఏ ఆటంకం లేకుండా శివారు ఆయకట్టుకు సైతం నీరందించేలా వంశధార అధికారులు ప్రణాళిక రూపొందిస్తున్నారు. జలుమూరు, సారవకోట, నరసన్నపేట, పోలాకి మండలాల్లోని కాలువ పరిధిలో సుమారు 52 వేల ఎకరాల వరకు పంట సాగవుతుండగా యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నారు. 'ప్రభుత్వ ఆదేశాలతో శరవేగంగా చర్యలు తీసుకుంటున్నాం. త్వరలో కాలువలు జలకళ సంతరించుకుంటుంది' అని వంశధారశాఖ డీఈఈ శిమ్మ శ్రీనివాసరావు తెలిపారు.

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

ఆకతాయిలతో అవస్థలు పడుతున్నారా..?

రేపు శ్రీకాకుళం డీఎస్పీకి ఫోన్ చేయండి..

మీ ప్రాంతం ఆసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందా... రౌడీ మూకలు, ఆకతాయిలతో ఇబ్బంది పడుతున్నారా.. కూడళ్లు, విద్యా సంస్థల వద్ద వేధింపులు ఉన్నాయా.. పోలీస్ స్టేషన్ వెళ్లే న్యాయం జరగడం లేదా.. రహదారి ప్రమాదాలకు నిలయంగా మారిన ప్రాంతాలున్నాయా.. మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు మీ పరిసర ప్రాంతంలో విచ్చలవిడిగా విక్రయిస్తున్నారా.. సమాజ శ్రేయస్సు కోసం చట్టపరిధిలోకి వచ్చే ఏ సమస్య అయినా శ్రీకాకుళం డీఎస్పీ వివేకానందతో నేరుగా చెప్పుకొనే అవకాశం 'ఈనాడు' కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా కింది నంబర్లకు ఫోన్ చేయడమే. - ఈనాడు, డిజిటల్ శ్రీకాకుళం

తేదీ: 03.07.2025 (గురువారం) | ఫోన్ నంబరు: 63900 90804

(ఉదయం 10 నుంచి 11 గంటల వరకు).. వివరాలు పంపాల్సిన వాట్సాప్ నంబరు: 63900 90804

సుపరిపాలనలో తొలి అడుగు విజయవంతం చేయండి

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న విజయనగరం ఎంపీ అప్పలనాయుడు

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో చేపట్టిన 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. విజిలెన్స్ సమీపంలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం అమలుపై నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన కార్యక్రమాలు, అమలు చేసిన పథకాలు ఇంటింటికీ తెలియజేయాలన్నారు. కష్టపడిన ప్రతి నాయకుడికి పార్టీ నుంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ సమయంలో నాయకులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. తెదేపా జిల్లా పూర్వ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, డీసీఎంఎస్ అధ్యక్షుడు చౌదరి అవినాష్, మండలాధ్యక్షులు మల్లేసు, శ్యామ్, సురేష్, రవి పాల్గొన్నారు.

కిమ్స్‌ను సందర్శించిన కలిశెట్టి

శ్రీకాకుళం నగరం: నగరంలోని కిమ్స్ ఆసుపత్రిని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మంగళవారం సందర్శించారు. ఆయనకు కిమ్స్ డైరెక్టర్ జి.సోమేశ్వరరావు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అప్పలనాయుడు మాట్లాడుతూ జిల్లా ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు కిమ్స్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

టెండర్ల ఖరారు.. ఇంటింటికీ తాగునీరు..

న్యూస్‌టుడే, రణస్థలం

జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీరందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసి గుత్తేదార్లను ఖరారు చేసింది. వైకాపా హయాంలో పనులు ప్రారంభించినప్పటికీ రాష్ట్ర వాటా నిధులు ఇవ్వక పోవడంతో అప్పట్లో గుత్తేదార్లకు బిల్లులు నిలిచిపోయాయి. గతంలో జిల్లా, నియోజకవర్గం యూనిట్‌గా పనులు కేటాయించారు. పనులు ప్రారంభించినా గుత్తేదార్లకు ఆర్థిక భారంతో సకాలంలో పనులు పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ పథకంలో పనులను ప్యాకేజీలుగా విభజించి టెండర్లు పిలవడంతో చాలా మంది పనులు దక్కించుకున్నారు. టెండర్ల ప్రక్రియ పూర్తయి పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి.

రణస్థలంలో ఓవర్ హెడ్‌ట్యాంకు ఏర్పాటుపై గ్రామస్థులతో మాట్లాడుతున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రేవతి

వివరాలు ఇలా..

మండలం	మంజూరైన పనులు	నిధులు (రూ.కోట్లలో)
ఎచ్చెర్ల	103	40
జి.సిగడాం	55	18
లావేరు	81	27
రణస్థలం	174	54

● నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉంది. ఇక్కడ భూగర్భ జలాలు అడుగంటిపోయి బోర్లు పనిచేయని దుస్థితి. ఈ పరిస్థితుల్లో గ్రామాల్లో జల్‌జీవన్ మిషన్ ద్వారా తాగునీటి ఎద్దడిని తీర్చాల్సిన అవసరం ఉంది. ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేసి తాగునీరు అందిస్తారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో 413 పనులకు రూ.139 కోట్లతో టెండర్లు పిలవగా 357 పనులకు టెండర్లు ఖరారయ్యాయి.

సకాలంలో పూర్తి చేయిస్తాం..

నియోజకవర్గంలో టెండర్లు ఖరారైన పనులను సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదార్లకు చెప్పాం. మిగిలిన పనులకు కూడా టెండర్లు ఖరారు చేయిస్తాం. గత ప్రభుత్వ హయాంలో పూర్తికాని 70 పనులకు కూటమి ప్రభుత్వం గడువు పొడిగించింది. వాటిని కూడా పూర్తి చేయాలని గుత్తేదార్లకు తెలియజేశాం. - దుర్గాప్రసాదరావు, గ్రామీణ నీటి సరఫరా డీఈ, రణస్థలం

తెరపై ఈనాడు

● కిన్నెరా: కన్నప్ప ● శ్రీదుర్గ: ఏపీ-1 ది మూవీ (తెలుగు) ● శ్రీకృష్ణ: చంద్రేశ్వర ● మారుతి: 8 వసంతాలు ● ఎస్వీసీ (రామలక్ష్మణ): కుబేర ● సరస్వతి: సితారే జమీన్ పర్ ● సూర్యమహల్: కన్నప్ప ● సరస్వతి: మార్గన్ - న్యూస్‌టుడే, పాతబస్టాండ్

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

? బుడితివలసలో వీధి కాలువల్లో పూడిక తొలగించాలి. దోమల బెడద ఎక్కువగా ఉంది. - బి.రామారావు, బుడితివలస
● కాలువలను పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - రామారావు, ఈవోపీఆర్డీ
? కొత్తకోట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆట స్థలాన్ని అభివృద్ధి చేయాలి. - కె.గోవిందరావు, కొత్తకోట
● ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. నిధులు మంజూరు కాగానే అభివృద్ధికి కృషి చేస్తాం. - డి.బాలరాజు, ఎంఈవో, - న్యూస్‌టుడే, సరుబుజ్జిలి
? ఉసవానిపేట విద్యుత్ పరిధిలో పట్టణంలో విద్యుత్ స్తంభాలు సకాలంలో తొలగించడం లేదు. - రవి, స్థానికులు
● సకాలంలో తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - జాన్సన్, ఇన్‌ఛార్జి పుర కమిషనర్, ఆమదాలవలస
? పారిశ్రామిక వాడలోని రహదార్లో వీధి దీపాలు వెలగడం లేదు. - రమ్య, స్థానికులు
● చర్యలు చేపడతాం. - జాన్సన్, ఇన్‌ఛార్జి పుర కమిషనర్, ఆమదాలవలస - న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

భాజపా జాతీయ మండలి సభ్యుడిగా వేణుగోపాలం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: భాజపా జాతీయ మండలి సభ్యునిగా జిల్లాకు చెందిన పైడి వేణుగోపాలం నియమితులయ్యారు. గతంలో ఆయన ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా, రాష్ట్ర పదాధికారిగా, ఉమ్మడి రాష్ట్ర కార్యదర్శిగా పని చేశారు. ఆయన నియామకంపై జిల్లా నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

నూతన అధ్యక్షుడిని కలిసిన ఎమ్మెల్యే

రణస్థలం: భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షునిగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్‌ను మంగళవారం విజయవాడలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు కలిసి అభినందనలు తెలిపారు. భాజపా నూతన అధ్యక్షుడి ఆధ్వర్యంలో రాష్ట్రంలో పార్టీ బలోపేతమవుతుందన్నారు.

ప్రమాదం కాదా..!

సరుబుజ్జిలి మండలంలోని బప్పడాం ప్రాథమిక పాఠశాల వద్ద తాగునీటి బోరు మరమ్మతులకు గురైంది. పూర్తిస్థాయిలో గొట్టాన్ని తొలగించకుండా విడిచిపెట్టారు. దీంతో పిల్లలు అందులో రాళ్లు, ఇసుక వేస్తూ ఆటలాడుకుంటున్నారు. ఈ విషయాన్ని ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ ఆకాష్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

ఇది రహదారే

పొందూరు మండలం కృష్ణాపురం, రెడ్డిపేట గ్రామాల మధ్య ఉన్న రహదారి సోమవారం కురిసిన వర్షానికి బురదమయమైంది. శ్రీకాకుళం నుంచి రాజాం వెళ్లే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, పొందూరు, పొందూరు గ్రామీణం

తొట్టె నిర్మించినా వృథా

పశువుల తాగునీటి దాహార్తి తీర్చేందుకు మండలంలోని బప్పడాం గ్రామంలో ఉపాధిహామీ పథకం పనుల్లో భాగంగా చెత్తసంపద కేంద్రం పక్కన నీటి తొట్టెను నిర్మించారు. మూడు నెలలు అవుతున్నా.. నీరు నిల్వ చేయకపోవడంతో తొట్టె వృథాగా పడి ఉంది. ఉపాధిహామీ పథకం ఈసీ రమాదేవి వద్ద విలేకరులు ప్రస్తావించగా సమస్య పరిష్కరిస్తామన్నారు. - న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

కుక్కలతో బెంబేలు

శ్రీకాకుళం నగరంలోని కోడిరామ్మూర్తి స్టేడియం, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల రహదారి, కళాశాల ఆవరణలో కుక్కలు గుంపులుగా సంచరిస్తూ ప్రజలపై దాడులకు దిగుతున్నాయి. స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ప్రసాదరావు వద్ద ప్రస్తావించగా కుక్కలకు శస్త్రచికిత్సలు నిర్వహించి వాటి సంతతిని అరికట్టడానికి చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

వ్యర్థాలతో అధ్వానం

పురపరిధిలోని మెట్టక్కివలస, ఉసవానిపేట, పంతులుపేట, గేదెలవానిపేట, గాంధీనగర్, సొండిగారి ఇతర ప్రాంతాల్లో వ్యర్థాలు పడేస్తున్నారు. కుక్కలు, పందులు రోడ్డుపైకి లాగేయడంతో దుర్వాసనతోపాటు అధ్వానంగా ఉంటున్నాయి. ఇంఛార్జి మున్సిపల్ కమిషనర్ జాన్సన్ వద్ద ప్రస్తావించగా చెత్త తొలగిస్తామన్నారు. -న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

దేశం గర్వించే వ్యక్తి బీఆర్ అంబేడ్కర్

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: దేశం గర్వించే వ్యక్తి డా.బీఆర్ అంబేడ్కర్ అని ఎమ్మెల్యే, పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మంగళవారం మెట్టక్కివలస గాంధీనగర్ దళితవాడలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహ విష్కరణలో ఆయన పాల్గొని మాట్లాడారు. అణగారిన వర్గాలకు విముక్తి కల్పించారని, నేడు దేశంలో అనేక సంస్కరణలు ఆయన చెప్పినవేనని కొనియాడారు. ఆసందర్భంలో మాజీ సభాపతి తమ్మినేని సీతారాం మాట్లాడారు. ఒకే వేదికపై రెండు ప్రధాన పార్టీలకు చెందిన అధికార, ప్రతిపక్షాలలోని బావమరుదులు పక్కపక్కనే కూర్చొని ఉండటంతో సభా ప్రాంగణంలోని ప్రజలు ఆసక్తిగా తిలకించారు. వారు మాత్రం మాట్లాడుకోకుండా, ఎవరి దారి వారిదే అన్నట్లు వారివారి అనుచరులతో వెళ్లిపోయారు. నాయకులు రవికుమార్, సూర్యనారాయణ, రామ్మోహనరావు, అప్పారావు, రమేష్, గీతాసాగర్ పాల్గొన్నారు.

మెట్టక్కివలసలో ఒకే వేదికపై ఎమ్మెల్యే, పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్, మాజీ సభాపతి తమ్మినేని సీతారాం

తాగునీరు సరఫరా చేయరూ..

పొందూరు/గ్రామీణం: పొందూరు పట్టణంలో ఆనపల్లి వీధి, గొల్లవీధి, గాంధీనగర్-1, సాయిబుల కాలనీలో నీటి సరఫరా సరిగా లేదని దీంతో ఇబ్బందులు పడుతున్నామని ఆయా ప్రాంతీయులు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పొందూరు మండల మహిళా కార్యాలయం వద్ద సర్పంచి ఆర్.లక్ష్మి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. పట్టణంలో పలు అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మాణాలకు చర్యలు చేపట్టాలని తెలిపారు. తెదేపా మండల, పట్టణ అధ్యక్షుడు రామ్మోహనరావు, శ్రీరంగనాయకులు, ఎంపీటీసీ సభ్యులు గిరి, శంకర్‌రావు, పంచాయతీ ఈవో మోహన్‌బాబు పాల్గొన్నారు.

4 నుంచి సామాజిక తనిఖీలు

లావేరు, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా 18వ విడత సామాజిక తనిఖీలు ఈనెల 4వ తేదీ నుంచి చేపట్టనున్నట్లు ఎస్‌ఆర్‌పీ బి.సూర్యనారాయణ తెలిపారు. మంగళవారం మండల పరిషత్తు కార్యాలయంలో వీఎస్‌ఏలకు రెండు రోజుల శిక్షణలో భాగంగా తొలి రోజు సామాజిక తనిఖీలు ఎలా చేపట్టాలన్న దానిపై శిక్షణ ఇచ్చారు. మండలంలోని 2024 ఏప్రిల్ 01 నుంచి 2025 మార్చి 31 మధ్యలో చేపట్టిన రూ.29 కోట్ల పనులకు తనిఖీలు నిర్వహిస్తామన్నారు. డీఆర్‌పీలు, వీఎస్‌ఏలు పాల్గొన్నారు.

జగన్నాథస్వామికి పూజలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలో పలు దేవాలయాల్లో మంగళవారం జగన్నాథస్వామి వివిధ అవతారాల్లో దర్శనమిచ్చారు. మొండేటి వీధిలోని శిర్డీ సాయి మందిరంలో నరసింహావతారంలో అలంకరించారు. [illegible] లోని గుండిచా మందిరంలో జగన్మోహిని రూపంలో దర్శనమిచ్చారు. పాండురంగ వీధిలోని శ్రీరామమందిరం, పాలకొండ రోడ్డులోని కోదండ రామాలయంలో, జి.టి.రహదారిలోని రామమందిరంలో, అరసవల్లిలో జగన్నాథస్వామి రథయాత్ర ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.

www.JANAKULA.IN

మొండేటి వీధి శిర్డీ సాయి మందిరంలో నరసింహస్వామి అవతారంలో జగన్నాథుడు

నరసింహావతారంలో దర్శనం

జగన్నాథుడి రథయాత్రలో భాగంగా మంగళవారం స్వామి నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు సూర్యనారాయణ ఆధ్వర్యంలో పూజలు చేపట్టారు. ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు అన్నసమారాధన చేపట్టారు. - న్యూస్‌టుడే,బూర్జ

ఇంటి వద్దకే పింఛను.. లబ్ధిదారుల్లో ఆనందం

శ్రీకాకుళం నగరం, సరుబుజ్జిలి, ఆమదాలవలస గ్రామీణం, లావేరు, బూర్జ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఆదేశాలతో గ్రామాలు, పట్టణాల్లో నాయకులు ఇంటి వద్దకే వెళ్లి పింఛను అందజేయడంతో లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం కనిపించిందని ఎమ్మెల్యే, రాష్ట్ర పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్ అన్నారు. మంగళవారం శ్రీకాకుళం, ఆమదాలవలస, ఎచ్చెర్ల నియోజకవర్గాల్లో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పింఛను పంపిణీ చేశారు.

శ్రీకాకుళం నగరంలో పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్

మూలసవలాపురంలో వృద్ధుడికి నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే కూన రవికుమార్

పాఠశాలను కొనసాగించాల్సిందే..

బూర్జ, న్యూస్‌టుడే: పాఠశాలను యథావిధిగా కొనసాగించాలని, లేదంటే తమ పిల్లలను మీరు చెప్పే పాఠశాలకు పంపించలేమని అల్లెన గ్రామస్థులు మంగళవారం అక్కడికి వచ్చిన ఉపవిద్యాశాఖాధికారి విజయకుమారి, ఎంఈవోలు శ్యామసుందరరావు, ధనుంజరావుకు విన్నవించారు. పాఠశాలల పునఃప్రారంభం నుంచి విలీనం కారణంగా స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల నుంచి 6, 7, 8 తరగతుల వారు సుమారు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలవలస ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని వాపోయారు. దీనిపై పునరాలోచన చేసేవిధంగా డీఈవో తిరుమల చైతన్య, ఎమ్మెల్యే రవికుమార్ దృష్టిలో పెడతామని విజయకుమారి మాటిచ్చారు.

ఉప విద్యాశాఖాధికారి విజయకుమారికి సమస్యలు వివరిస్తున్న గ్రామస్థులు

ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

లయన్స్‌క్లబ్ హర్షవల్లి ఆధ్వర్యంలో...

శ్రీకాకుళం సాంస్కృతికం, పొందూరు, శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలోని ఓ హోటల్‌లో మంగళవారం లయన్స్ క్లబ్ హర్షవల్లి ఆధ్వర్యంలో జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ హర్షవల్లి పూర్వ అధ్యక్షుడు వావిలపల్లి జగన్నాథం నాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డా.మేడిశెట్టి సత్యస్వరూప్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ★ లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే, ఛార్టెడ్ అకౌంటెంట్స్ డే నిర్వహించారు. విశ్రాంత డీఎంహెచ్‌వో బగాది జగన్మోహనరావు, పైడి సింధూర, లయన్ మెంటార్ నటుకుల మోహన్, క్లబ్ కార్యదర్శి రాంగోపాల్, డా.బొడ్డేపల్లి సురేష్, లయన్ విష్ణుమూర్తి పాల్గొన్నారు. మెడికవర్ ఆసుపత్రిలో వైద్యుల దినోత్సవం జరిగింది. డీఎస్పీ వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ★ తాడివలస, కింతలి పీహెచ్‌సీల్లో జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించారు.

లయన్స్‌క్లబ్ శ్రీకాకుళం సెంటర్ ఆధ్వర్యంలో..

విశ్రాంత ఈఈకి సత్కారం

జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో ఈఈగా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన ఎన్.వెంకటరావును ఆ శాఖ ఇంజినీర్లు ఘనంగా సత్కరించారు. శ్రీకాకుళం నగరంలోని ఓ హోటల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విధి నిర్వహణలో ఆయన అందించిన సేవలను కొనియాడారు. పీఆర్ ఇంజినీరింగ్ విభాగం ఇన్‌ఛార్జి ఎస్ఈ రవి, సిబ్బంది పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

సంతోషిమాత అమ్మవారి జయంత్యుత్సవాలు ప్రారంభం

శ్రీకాకుళం సాంస్కృతికం: పాత శ్రీకాకుళంలోని సంతోషిమాత దేవస్థానంలో మంగళవారం అమ్మవారి జయంత్యుత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు అభిషేకాలు నిర్వహించారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఈ నెల 5 వరకు ఉత్సవాలు జరుగుతాయని కిరణ్‌శర్మ తెలిపారు.

భక్తిశ్రద్ధలతో వారాహి నవరాత్రులు

విశాలాక్షి అమ్మవారు

పొందూరు/గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు పట్టణంలోని కోదండ రామస్వామి ఆలయంలో విశాలాక్షి అమ్మవారికి ఆషాఢమాసం సందర్భంగా గుప్త నవరాత్రుల వారాహి అమ్మవారి పూజలు ఘనంగా చేపట్టారు. మంగళవారం అమ్మవారిని కూరగాయాలతో అలంకరించి ఆలయ అర్చకులు జగ్గుబాబు పూజలు చేపట్టారు.

హక్కుపత్రాలు సాగులో ఉన్నవారికి ఇవ్వరా?

బూర్జ: సాగులో ఉన్న దళిత, పేద కుటుంబాలకు చెందిన పలువురికి హక్కు పత్రాలు ఇవ్వకుండా ఎక్కడో ఉన్న పెత్తందారికి రెవెన్యూ అధికారులు ఎలా ఇస్తారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాపు సింహాచలం ప్రశ్నించారు. అన్నంపేటలో మంగళవారం బాధితరైతు కుటుంబాలతో సమావేశమయ్యారు.

క్షయను నిర్మూలించాలి

రణస్థలం, న్యూస్‌టుడే: క్షయ వ్యాధిని నిర్మూలించాలని కోరుతూ సిబ్బంది మంగళవారం వేల్పురాయిలో గ్రామస్థులకు అవగాహన కల్పించారు. వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత ప్రభుత్వం ఆరు నెలలపాటు మందులు, పౌష్టికాహారానికి ఆర్థిక సాయం అందజేస్తారన్నారు. టీబీ సూపర్‌వైజరు భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం సీసాల పట్టివేత

లావేరు, న్యూస్‌టుడే: కొత్తకుంకాంలో అక్రమంగా గొలుసు దుకాణం నిర్వహిస్తున్న లంకలపల్లి శ్రీనివాసరావు నుంచి 217 మద్యం సీసాలను టాస్క్‌ఫోర్స్ పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. మద్యం అక్రమ అమ్మకాలపై సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. స్వాధీనం చేసుకున్న మద్యం సీసాలను లావేరు పోలీసుస్టేషన్‌కు అప్పగించినట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి.లక్ష్మణరావు తెలిపారు.

జూదరుల అరెస్టు

జి.సిగడాం, న్యూస్‌టుడే: ఆనందపురం శ్మశాన వాటిక షెడ్డులో జూదమాడుతున్న అయిదుగురిని టాస్క్‌ఫోర్సు అధికారులు పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి రూ.10,470 నగదు, అయిదు చరవాణులు స్వాధీనం చేసుకున్నామన్నారు. ఎస్సై మధుసూదనరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడికి వీడ్కోలు

గార మండలం బలరాంపురం ఎంపీయూపీ పాఠశాలలో పని చేసిన కింతలి సత్యనారాయణ ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయనకు మంగళవారం పాఠశాలలో వీడ్కోలు పలికి సత్కరించారు. బదిలీపై వెళ్లిన ఎస్‌వీఆర్ మూర్తి, వై.విశ్వనాథంను సన్మానించారు. గ్రామస్థులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, గార (బలరాంపురం)

సమస్యల వలయంలో బైరివానిపేట

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

శ్రీకాకుళం నగరపాలక సంస్థ పరిధిలోని బైరివానిపేట ప్రాంత వాసులు మౌలిక వసతులు లేక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికీ పలు వీధులు సీసీ రహదారులకు నోచుకోలేదు. మట్టి రోడ్లతో ఇబ్బంది పడుతున్నారు. ఇంటింటికీ కుళాయిల పేరిట రహదారులు తవ్వేసి వదిలేయడంతో ఇక్కట్లు తప్పడం లేదు. సీసీ కాలువల లేకపోవడంతో వాడుక నీరు నిలిచిపోతోంది. దోమలు వృద్ధి చెంది, దుర్వాసన వస్తోంది.

మందుబాబులకు అడ్డా .. నగరపాలక ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో సెలవురోజులు, రాత్రివేళ పాఠశాల బయట వరండాతో పాటు పరిసరాలు మందుబాబులు, జూదరులకు అడ్డాగా మారింది. అనధికార నిర్మాణాలు చేపడుతున్నా.. అడిగేవారు లేరు. వీధి దీపాలు వెలగక అంధకారం అలుముకుంటోంది. కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయి. 'ప్రాధాన్య క్రమంలో సమస్యలు పరిష్కరిస్తాం. నిధుల లభ్యత చూసి సీసీ రహదారులు, కాలువలు నిర్మిస్తాం' అని శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ పీవీవీడీ ప్రసాదరావు తెలిపారు.

సీసీ కాలువలు లేకపోవడంతోపాటు పనికిరాని మొక్కలు పెరిగి అధ్వానంగా కనిపిస్తున్న బైరివానిపేట రోడ్డు

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు అయిన శ్రీ శిల్లా నాగ కోటేశ్వరరావు S/o. లేట్ రామారావు మరియు శిల్లా వెంకట నాగ భానోజీరావు S/o. లేట్ రామారావు, స్థిర నివాసం కోమటి వీధి, ఫాజుల్‌బేగ్‌పేట, గుజరాతీపేట పోస్ట్, శ్రీకాకుళం మున్సిపాలిటీ, శ్రీకాకుళం జిల్లా, జన ఇరువురు తరపున ఇస్తున్న బహిరంగ ప్రకటన.

యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, మా క్లయింట్లుకు పైన పేర్కొన్న స్థిర నివాసంలోను మరియు చుట్టుప్రక్కల ఉమ్మడి స్థిర, చరాస్తులు కలవు. వారికి వంశపారంపర్యంగా మరియు వారి యొక్క స్వసిద్ధముగా సంపాదించిన అవిభక్తమైన ఆస్తులు ఉన్నవి. కొద్ది రోజుల క్రితం మాకు తెలియవచ్చిన విషయమేమంటే వారి సోదరుడు శిల్లా చిట్టి నాగ విశ్వేశ్వరావు మరియు అతని భార్య శిల్లా జయంతి కుమారి దిగువ పేర్కొన్న షెడ్యూల్ దాఖలా ఆస్తి తమకు సంక్రమించినది అని అసత్య ప్రచారం చేస్తున్నారు. సదరు ఆస్తి మా క్లయింట్లు యొక్క ఉమ్మడి అవిభక్త ఆస్తి, సదరు ఆస్తిపై వారికి కూడా సమాన హక్కులు కలిగియున్నారు. కావున యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, సదరు షెడ్యూల్ ఆస్తిపై ఎవ్వరైనా ఎటువంటి లావాదేవీలు వారి సోదరునితో గాని అతని భార్య అయిన జయంతి కుమారితో గాని జరిపినట్లయితే అవి చెల్లనేరవు. మరియు మా క్లయింట్లు వారిపై న్యాయబద్ధముగా, చట్ట బద్ధముగా అన్ని చర్యలు తీసుకొందురు. కావున సదరు షెడ్యూల్ ఆస్తి ఉమ్మడి ఆస్తి అని గుర్తించి, వారు చూపించే పత్రములు అన్ని న్యాయపరముగా చెల్లనేరవు అని ముందుగా ఈ బహిరంగ ప్రకటన ద్వారా యావన్మంది ప్రజానీకానికి తెలియజేసుకొనుచున్నాము.

షెడ్యూలు వివరం :- శ్రీకాకుళం జిల్లా. శ్రీకాకుళం సబ్-డి వారి యిలాఖా, శ్రీకాకుళం మున్సిపాలిటీలో చేరిన ఫాజుల్‌బేగ్‌పేట, కోమటి వీధి, మున్సిపల్ సిమ్మెంటు రోడ్డుకు దక్షిణ శ్రేణిలో యున్నట్టిన్నీ సర్వే నెం :- 114/1 భాగమైనట్టిన్నీ, ఖాళీ స్థలంలకు కొలతలు, హద్దులు వివరం :- 1వ ప్రతి వివరం :- (ద. నెం. 3157/1980 రుగా దఖలుపడినది)

తూ॥ప॥లకు 12 అడుగులు (3.66 మీటర్లు), ఉ॥ద॥లకు 94 అడుగుల 6 అం॥లు (28.81 మీటర్లు), కొలతలు అనగా 126 చ॥గ॥లు లేక 105.356 చ॥మీ॥ విస్తీర్ణం గల ఖాళీ స్థలంనూ, యిందుకు అత్తి తూర్పు దిశలో....

2వ ప్రతి వివరం :- (ద॥ నెం. 3158/1980 రుగా దఖలుపడినది)

తూ॥ప॥లకు 12 అడుగులు (3.66 మీటర్లు), ఉ॥ద॥లకు 94 అడుగుల 6 అం॥లు (28.81 మీటర్లు), కొలతలు అనగా 126 చ॥గ॥లు లేక 105.356 చ॥మీ॥ విస్తీర్ణం గల ఖాళీ స్థలంన్నూ, యిందుకు అత్తి తూర్పు దిశలో....

3వ ప్రతి వివరం :- (ద॥ నెం. 2129/1980 రుగా దఖలుపడిన డోరు నెం. 16-9-24 రు గల పురాతన పురిఇల్లు దిబ్బ అయి ప్రస్తుతం ఖాళీ స్థలంగా వున్నటువంటి), తూ॥ప॥లకు 15 అడుగుల 6 అం॥లు (4.65 మీటర్లు) ఉ॥ద॥లకు 73 అడుగులు (63.90 మీటర్లు) కొలతలు అనగా 125.722 చ॥గ॥లు లేక 104.60చ.మీ. విస్తీర్ణం గల ఖాళీ స్థలం, 1, 2, 3 ప్రతులు ఒకే ప్రతిగా యున్నందున **హద్దులు :- తూర్పు:-** కిల్లంశెట్టి భాస్కరరావు వగైరాల తాలూకు డాబా ఇల్లు కొంతమేరన్నూ, ఇందుల 4వ ప్రతి స్థలం కొంతమేర, **దక్షిణ:-** నా తాలుకు డాబా ఇంటి పెరటి గోడ, **పడమర:-** కనకం కామరాజు గారి తాలుకు కాంపౌండు వాల్. **ఉత్తర:-** మున్సిపల్ సిమ్మెంటు రోడ్డు, యిందుల 3వ ప్రతికి అత్తి తూర్పు దిశలో ఉన్న...

4వ ప్రతి వివరం : (ద. నెం. 1698/1991 రుగా దఖలుపడినది.)

తూ॥ప॥లకు 6 అడుగులు (1.80 మీటర్లు), ఉ॥ద॥లకు 3 అడుగులు (0.90 మీటర్లు), కొలతలు అనగా 2 చ॥గ॥లు లేక 1.68 చ॥మీ॥ విస్తీర్ణం గల ఖాళీ స్థలంకు **హద్దులు:- తూర్పు:-** యిందుల 5వ ప్రతి సందు స్థలం, **దక్షిణ:-** నా తాలుకు డాబా ఇంటి పెరటి గోడ, **పడమర:-** యిందుల 3వ ప్రతి, **ఉత్తర:-** కిల్లంశెట్టి భాస్కరరావు వగైరాల తాలుకు డాబా ఇల్లు,

5వ ప్రతి వివరం : (ద. నెం. 2129/1982 రుగా దఖలుపడినది.)

తూ॥ప॥లకు 2 అడుగుల 2 అం॥లు (0.61 మీటర్లు), ఉ॥ద॥లకు 59 అడుగులు (17.983 మీటర్లు), కొలతలు అనగా 14.422 చ॥గ॥లు లేక 12.508 చ॥మీ॥ విస్తీర్ణం గల ఖాళీ స్థలం ఇందులో సమిష్టి 2/3 వ వంతు హక్కు అనగా 9.614 చ॥గ॥లు లేక 8.039 చ॥మీ॥ విస్తీర్ణం గల స్థలం సమిష్టి అయినందున మొత్తం స్థలంకు **హద్దులు:- తూర్పు:-** కిల్లంశెట్టి కరుణకుమారి గుప్త వగైరాల తాలూకు పెంకుటి ఇల్లు ఆవరణలు, **దక్షిణ:-** నా తాలుకు డాబా ఇంటి పెరటి గోడ, **పడమర:-** కిల్లంశెట్టి భాస్కరరావు వగైరాల తాలుకు డాబా ఇల్లు కొంతమేర, యిందుల 4వ ప్రతి, **ఉత్తర:-** మున్సిపల్ సిమ్మెంటు రోడ్డు.

బరాటం హరినారాయణ
అడ్వకేట్, శ్రీకాకుళం. Cell: 9441356812

(c) eenadu

నేటి నుంచి తేలికపాటి వర్షాలకు అవకాశం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో నేటి నుంచి 7వ తేదీ వరకు తేలికపాటి జల్లులు కురిసే అవకాశం ఉందని చెన్నై వాతావరణ పరిశోధన కేంద్రం తెలిపింది. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో... పశ్చిమ గాలుల వేగంలో మార్పు కారణంగా బుధవారం నుంచి 7వ తేదీ వరకు రాష్ట్రంలోని కొన్నిచోట్ల, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాలలో ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి జల్లులు పడతాయని తెలిపింది. బుధవారం తమిళనాడు, పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లోని కొన్నిచోట్ల ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీల సెల్సియస్ వరకు పెరుగుతాయని పేర్కొంది. రానున్న 24గంటల్లో చెన్నైలో ఆకాశం మేఘావృతమై కొన్నిచోట్ల తేలికపాటి వర్షం పడే అవకాశం ఉందని వివరించింది. బుధవారం దక్షిణ తమిళనాడు తీర ప్రాంతాలు, గల్ఫ్ ఆఫ్ మన్నార్, పక్కనే ఉన్న కన్నియాకుమరి సముద్ర ప్రాంతాలలో గంటకు 45 నుంచి 55కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్నందున మత్స్యకారులు అటుగా వెళ్లొద్దని సూచించింది.

వైభవంగా నటరాజస్వామి రథోత్సవం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: చిదంబరం నటరాజ స్వామి ఆలయంలో జరుగుతున్న ఆణి తిరుమంజన ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రథోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారు జామున ఉత్సవమూర్తులకు వేర్వేరుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయం నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చి ఐదు రథాలపై కొలువుదీర్చి ఉత్సవాన్ని ప్రారంభించారు. పంచ రథాలను తేరడి వద్ద నుంచి భక్తులు లాగారు. భక్తులు రథాల ముందు నీళ్లు చల్లి ముగ్గులు వేస్తూ శివకామ సుందరి సమేత నటరాజస్వామి, పరివార దేవతలకు స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వేడుకలో పాల్గొన్న భక్తజనం

నగరం మోతెక్కుతోంది

- పెరుగుతున్న శబ్దకాలుష్యం
- కేసులు నమోదవుతున్నా కనిపించని మార్పు

చెన్నైలో శబ్దకాలుష్య పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. కఠిన నిబంధనలు తెచ్చినా, జరిమానాలు విధిస్తున్నా బాధ్యుల్లో మార్పులు రావడంలేదు. ఒక్క చెన్నైలోనే ఏటా 9300 ఉల్లంఘన కేసులు నమోదవుతున్నాయి. ఇవన్నీ అనుమతి లేకుండా వివిధ రకాలుగా పరిమితికి మించిన హారన్లు, నిర్మాణపనులతో ధ్వనులుచేసిన వారిపై విధించిన కేసులు.

ఈనాడు-చెన్నై

చెన్నై నగరంలో రాత్రి సమయాల్లో అత్యంత ఎక్కువగా శబ్దకాలుష్య ప్రభావం ఉన్న ప్రాంతంగా టీనగర్ మారుతోంది. ఇరుకు రోడ్లలో వాహనాల హారన్ మోతలు, మెట్రోతో పాటు అక్కడ జరిగే నిర్మాణాలు తదితర కారణాలతో ఈ ప్రాంతం దద్దరిల్లుతోందని చెప్పాలి. తమిళనాడు కాలుష్యనియంత్రణ మండలి(టీఎన్‌పీసీబీ) పరిశీలనల్లోనూ ఇదే తేలింది. 65 డెసిబుల్స్‌కు మించిన శబ్దాలు ఉండకూడదని నిబంధన ఉన్నా అక్కడి రోడ్లపై దానికి మించేలా పరిస్థితులున్నాయి. దుకాణసముదాయ ప్రాంతాల్లో సైతం పరిమితికి మించి ఉంటోందని తేలింది.

చెన్నైలోని ఆలందూరు జీఎస్టీ రోడ్‌లో శబ్దకాలుష్య పరిస్థితులపై 'రీక్లెయిమ్ చెన్నై స్ట్రీట్స్' అనే సంస్థ ఇటీవల పరిశీలన చేసింది. సాయంత్రం 4గంటల సమయంలో 100 డెసిబుల్స్‌కి మించిన వాహన శబ్దాలు అక్కడ వినిపించాయి. ఇది చాలా ప్రమాదకరమని.. చెవుడు రావడం, అధిక రక్తపోటుకు కారణమవుతుందని ఆ సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది.

సూచీలో రికార్డయిన రీడింగులు

ఆసుపత్రుల పక్కన..

నిశ్శబ్దంగా ఉండాల్సిన ప్రాంతాల్లోనూ శబ్దకాలుష్యం తీవ్రమవుతున్నట్లు టీఎన్‌పీసీబీ తెలిపింది. ఎగ్మూరు, అన్నానగర్‌లాంటిచోట్ల ఆసుపత్రులు, పాఠశాలలు ఎక్కువ. ఇక్కడ సైతం 60-65 డెసిబుల్స్ ఉంటున్నట్లు వివరించింది. ఈ ప్రాంతాల్లో 50 డెసిబుల్స్‌కు మించకూడదని అధికారులు చెబుతున్నారు.

ఏడాదంతా..

షావుకారుపేటలో దుకాణ సముదాయాలు బాగా ఎక్కువ. ట్రాఫిక్ సమస్యలూ ఎక్కువే. ఇక్కడ జరిగిన పరిశీలనలో ఏడాదిలో 269 రోజులూ శబ్దకాలుష్య ఉల్లంఘనలు కనిపించినట్లు వెల్లడిస్తున్నారు. వేలచ్చేరిలాంటి రద్దీ ప్రాంతంలో రోజులో 80శాతం సమయం మోతలతోనే మారుమోగుతోందని వివరించారు. ఇక్కడ నిర్మాణ శబ్దాల్లో సమతుల్యత లోపించిందని సామాజిక కార్యకర్తలూ ఆరోపిస్తున్నారు.

నివేదికలున్నా..

ఐఐటీ మద్రాస్‌తో కలిసి టీఎన్‌పీసీబీ గతేడాది పరిశీలన చేసింది. వివిధరకాల శబ్దకాలుష్యాల్ని అనుసరించి నగరవ్యాప్తంగా ఉన్న పరిస్థితులు, దానికి కారణాల్ని విశ్లేషించాయి. 50 జోన్లకు సంబంధించిన నివేదికను తయారుచేసి ఇచ్చాయి. తద్వారా ప్రభుత్వం, గ్రేటర్ చెన్నై కార్పొరేషన్ తీసుకోవాల్సిన చర్యలపై స్పష్టత వస్తుందని ఐఐటీఎం నిపుణులు చెబుతున్నారు. దీనిపై స్పందన రావాల్సి ఉంది. మరోవైపు 2021లోనూ అప్పటి అధికారులు వివిధరకాల పరిశీలనలు చేసి రూ.1.85 కోట్లతో 106 శబ్దకాలుష్య యంత్రాల్ని ఏర్పాటుచేయాలని చూసినా.. ఆ ప్రాజెక్టులో ఇప్పటికీ పురోగతిలేదు.

కఠిన నిబంధనలు తెస్తే..

నగరంలో శబ్దకాలుష్యాన్ని నియంత్రించడానికి సరైన చర్యలు చేపట్టాల్సిన అవసరముందని సామాజిక కార్యకర్తలు చెబుతున్నారు. కఠినంగా ఉండేలా నిబంధనలు తేవాలని, ప్రజల్లో మార్పు తేవడంతో పాటు బాధ్యులకు గట్టి హెచ్చరికలు పంపేలా ఉండాలని వారు సూచిస్తున్నారు. ఆసుపత్రుల్లో, పాఠశాలల్లో శబ్దాలు చొరబడని కిటికీల్ని, తలుపులను అమర్చుకోవాలని సూచిస్తున్నారు.

టీవీకే జెండాలో ఏనుగు చిహ్నంపై ఉత్తర్వులు 3న

చెన్నై, న్యూస్‌టుడే: టీవీకే పార్టీ జెండాలో ఏనుగు గుర్తును ఉపయోగించడాన్ని నిషేధించాలని కోరుతూ బీఎస్పీ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు మద్రాసు సివిల్ కోర్టు తెలిపింది. టీవీకే జెండాలో ఏనుగు గుర్తు ఉపయోగించడానికి స్టే విధించాలంటూ బీఎస్పీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పెరియార్ అన్బన్ అలియాస్ ఇళంగోవన్ ఇటీవల మద్రాసు మొదటి సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. టీవీకే తరఫున కోర్టుకు సమర్పించిన సమాధాన పిటిషన్‌లో... బీఎస్పీ జెండాలో ఒకే ఏనుగు ఉండగా, టీవీకే జెండాలో రెండు ఏనుగులు ఉన్నాయని, ఇది ఓటర్లను గందరగోళానికి గురి చేయవని తెలిపింది. ఈ కేసు న్యాయమూర్తి జస్టిస్ చంద్రశేఖరన్ సమక్షంలో మంగళవారం విచారణకు రాగా బీఎస్పీ పిటిషన్ విచారణకు తగినది కాదంటూ టీవీకే తరఫున సీనియర్ న్యాయవాది విజయ్ నారాయణన్ తెలిపారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే తమకు అనుకూలంగా ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసిందని, ప్రచారం కోసమే ఈ పిటిషన్‌ను దాఖలు చేశారని పేర్కొన్నారు. ఇరుతరఫు వాదనలు విన్న తర్వాత బీఎస్పీ పిటిషన్‌పై ఈనెల 3న ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు.

'మెట్రో'లో 92.19 లక్షల మంది పయనం

వడపళని, న్యూస్‌టుడే: మెట్రోలో జూన్ నెలలో 92,19,925 మంది ప్రయాణించారని సీఎంఆర్ఎల్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. అత్యధికంగా జూన్ 27న 3,72,503 మంది ప్రయాణించారు. ఎన్‌సీఎంసీ సింగార చెన్నై కార్డుతో 44,03,575 మంది, క్యూఆర్‌తో 20,36,936, సీఎంఆర్ఎల్ ట్రావెల్ కార్డు ద్వారా 5,09,226 మంది ప్రయాణాలు చేశారు.

వైద్యులు.. నిస్వార్థ సేవకులు

సీఎం స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: నిస్వార్థ సేవ చేస్తున్న వైద్యులందరూ ప్రశంసార్హులని ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆయన తన 'ఎక్స్' పేజీలో ఓ సందేశాన్ని ట్వీట్ చేశారు. సామాన్య నేపథ్యం నుంచి వచ్చి రాష్ట్ర వైద్య నిర్మాణాన్ని బలోపేతం చేసి, ప్రజల సంక్షేమాన్ని కాపాడే ఉత్తమ వైద్యులందరికీ జాతీయ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలని తెలిపారు.

▸ అరెస్టయిన పోలీసులు ▸ ఎస్పీ ఆశిష్ రావత్

కాపలాదారుడి మృతి కేసులో డీఎస్పీ సస్పెన్షన్

- నిరీక్షణ జాబితాకు ఎస్పీ
- ఐదుగురు కానిస్టేబుళ్ల అరెస్టు

కాంచీపురం, న్యూస్‌టుడే: పోలీసు విచారణకు తీసుకెళ్లిన ఆలయ కాపలాదారుడు మృతి చెందిన ఘటన రాష్ట్రంలో కలకలం సృష్టిస్తోంది. డీఎంకే వైఫల్యమని, పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. ఈ కేసులో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. శివగంగై జిల్లా తిరుప్పువనం సమీపం మడపురంలోని భద్రకాళియమ్మన్ ఆలయంలో ప్రైవేటు సంస్థ తరఫున ఒప్పంద ప్రాతిపదికన పని చేస్తున్న కాపలాదారుడు అజిత్‌కుమార్‌ను చోరీ విషయమై శనివారం పోలీసులు తీసుకెళ్లారు. అనంతరం ఆయన మృతి చెందారు. పోలీసులు తీవ్రంగా కొట్టడంతోనే ప్రాణాలు కోల్పోయాడని కుటుంబీకులు తిరుప్పువనం పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. ఈ నేపథ్యంలో కానిస్టేబుళ్లు ప్రభు, కణ్ణన్, శంకర్ మణికంఠన్, రాజా, ఆనంద్, రామచంద్రన్‌ను సస్పెండ్ చేస్తూ ఎస్పీ ఆశిష్ రావత్ ఉత్తర్వులు జారీ చేశారు. అజిత్‌కుమార్ మృతదేహానికి మదురై రాజాజీ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. అతని శరీరంపై 18 చోట్ల గాయాలున్నట్లు నివేదికలో పేర్కొన్నట్లు తెలిసింది. కేసును సీబీసీఐడీకి దర్యాప్తునకు బదిలీ చేస్తూ డీజీపీ శంకర్ జివాల్ ఉత్తర్వులిచ్చారు. శవపరీక్ష నివేదిక ఆధారంగా మృతి కేసును హత్య కేసుగా మార్చారు. ఈ నేపథ్యంలో సస్పెండైన ఆరుగురు కానిస్టేబుళ్లలో ఐదుగురిని మంగళవారం అరెస్టు చేసి 15 రోజులు రిమాండ్‌కు తరలించారు. జిల్లా ఎస్పీ ఆశిష్‌రావత్‌ను తప్పనిసరి నిరీక్షణ జాబితాకు పంపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రామనాథపురం జిల్లా ఎస్పీ సందీప్‌కు శివగంగై జిల్లా బాధ్యతలు అప్పగించారు. మానామదురై డీఎస్పీ షణ్ముగ సుందరాన్ని సస్పెండ్ చేశారు. అజిత్‌కుమార్ మృతి కేసులో వెంటనే చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. రాష్ట్రంలో గత నాలుగేళ్లలో లాకప్‌డెత్ మరణాలు తగ్గాయని పేర్కొంది.

బాధిత కుటుంబీకులకు పరామర్శ

స్టాలిన్‌తో మాట్లాడుతున్న అజిత్‌కుమార్ తల్లి

వేళచ్చేరి: అజిత్ కుమార్ తల్లి, సహోదరుడు నవీన్‌కుమార్‌తో ముఖ్యమంత్రి స్టాలిన్ ఫోన్‌లో మాట్లాడి సంతాపం తెలియజేశారు. చాలా బాధాకరమని, జరిగిన ఘటనకు క్షమాపణ తెలిపారు. కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. నవీన్‌కుమార్‌కు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వడంతో పాటు అన్ని రకాల సాయాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రకటించిన నివారణ సాయాన్ని మంత్రి పెరియకరుప్పన్, కలెక్టరు పొర్కొడి మంగళవారం మృతుడి తల్లి, సహోదరుడిని కలిసి అందించారు.

www.JANAKULA.IN

కేసు దర్యాప్తు సీబీఐకి..

చెన్నై, న్యూస్‌టుడే: అజిత్‌కుమార్ మృతి కేసు దర్యాప్తును సీబీఐకి బదలాయిస్తూ ముఖ్యమంత్రి స్టాలిన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసులో ఎలాంటి అనుమానాలు వ్యక్తం కాకూడదనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు, సీబీఐ దర్యాప్తునకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు.

మనుషులా? యమకింకరులా?

చెన్నై, న్యూస్‌టుడే: 'మీరు మనుషులా? యమకింకరులా?' అంటూ పోలీసుల తీరుపై నటుడు తాడి బాలాజీ మండిపడ్డారు. శివగంగై జిల్లాలో ఆలయ కాపలాదారుడు అజిత్‌కుమార్ లాకప్ డెత్‌కు గురైన ఘటనపై ఆయన స్పందించారు. తన ప్రకటనలో... ఒకరు తప్పు చేశారా? లేరా? అని తెలియకుండానే వారిని కొట్టడానికి ఖాకీ చొక్కాకు ఏం హక్కు ఉందని ప్రశ్నించారు.

సిట్ ఏర్పాటు చేయాలి: విజయ్

చెన్నై, న్యూస్‌టుడే: కాపలాదారుడు అజిత్‌కుమార్ మృతి ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని టీవీకే అధ్యక్షుడు, నటుడు విజయ్ డిమాండ్ చేశారు. ఆయన తన ప్రకటనలో.. అజిత్‌కుమార్ లాకప్‌డెత్‌పై ప్రజల్లో పలు ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. సామాన్యుడికి అన్యాయం చేసే అధర్మశాఖగా రాష్ట్ర పోలీసుశాఖ ఉండటాన్ని ఈ ఘటన తేటతెల్లం చేస్తోందన్నారు. పలు పార్టీల ఒత్తిళ్లు, మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనం జోక్యంతో పోలీసుశాఖ తన చర్యలను ప్రారంభించిందని తెలిపారు. నాలుగేళ్లలో 24 మంది లాకప్‌లలో మరణించినట్లు మదురై ధర్మాసనం న్యాయమూర్తి అసంతృప్తి వ్యక్తం చేసిన నేపథ్యంలో ఆ మరణాలకు సంబంధించి రాష్ట్ర హోంశాఖ వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అజిత్‌కుమార్ మృతి కేసులో పోలీసులే దోషులు కావడంతో రాష్ట్ర పోలీసుశాఖ దర్యాప్తు జరిపితే న్యాయం లభించదన్నారు. అన్నా వర్సిటీ విద్యార్థిని కేసు తరహాలో మద్రాసు హైకోర్టు ప్రత్యక్ష పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేసి న్యాయాన్ని నెలకొల్పాలని కోరారు. ఇలాంటి దారుణం పునరావృతం కాదంటూ రాష్ట్ర ప్రజలకు హోంశాఖ బాధ్యతలు చేపట్టిన ముఖ్యమంత్రి స్టాలిన్ భరోసా ఇవ్వాలన్నారు. లేకుంటే వచ్చే శాసనసభ ఎన్నికల్లో ఈ అరచాకపు ప్రభుత్వానికి ప్రజలు అనూహ్యమైన ఓటమిని కానుకగా అందిస్తారని హెచ్చరించారు.

18 గాయాలు: ఈపీఎస్

సైదాపేట: అజిత్‌కుమార్ మృతి కేసును సీబీఐకి అప్పగించాలని మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో అజిత్‌కుమార్ శవపరీక్ష నివేదికలో ముఖం నుంచి పాదం వరకు 18 గాయాలు ఉన్నట్లు తెలిసిందన్నారు. పోలీసుల అరాచకంతో జరిగిన హత్య అని ఆరోపించారు.

జాతీయ మానవహక్కుల కమిషన్‌కు లేఖ

సైదాపేట: అజిత్‌కుమార్ మృతి కేసుకు సంబంధించి జాతీయ మానవహక్కుల కమిషన్‌కు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ లేఖ రాశారు. అందులో.. ఉన్నతస్థాయి విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. గత ఐదేళ్లలో జరిగిన లాకప్‌డెత్‌లపై రాష్ట్ర ప్రభుత్వం దగ్గర నివేదిక కోరాలని పేర్కొన్నారు. పోలీసుల విచారణలో మృతి చెందినవారి కుటుంబాలకు తగిన పరిహారం అందించారో లేదో తెలియజేయాలన్నారు.

ఎవరి ఆదేశాలతో దర్యాప్తు చేశారు?

ఆర్కేనగర్: అజిత్‌కుమార్ మృతి కేసు హైకోర్టు మదురై ధర్మాసనంలో మంగళవారం విచారణకు వచ్చింది. న్యాయమూర్తులు కొన్ని ప్రశ్నలు లేవనెత్తారు. అజిత్‌ని ఎందుకు బయట ఉంచి విచారించారని, పోలీసు ఎస్పీ, డీఎస్పీపై చర్యలు ఎందుకు తీసుకోలేదన్నారు. శవపరీక్ష నివేదికను ఇంకా ఫెడరల్ కోర్టు న్యాయమూర్తికి ఎందుకు సమర్పించలేదన్నారు. ఎవరి ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం దర్యాప్తు నిర్వహించిందో డీజీపీ సమాధానం చెప్పాలన్నారు. శివగంగై జిల్లా ఎస్పీని ఎందుకు బదిలీ చేశారని, సస్పెండ్ చేసి ఉండాల్సిందన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా ప్రత్యేక బృందం ఎందుకు దర్యాప్తు చేపట్టిందని ప్రశ్నించారు. భవిష్యత్తులో ఎక్కడా పోలీసులు ఇలా ప్రవర్తించకూడదని తెలిపారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటన దిగ్భ్రాంతికి గురి చేస్తోందని పేర్కొంది.

ప్రత్యేక అధికారి నియామకం..

కేసు విచారణకు మదురై ధర్మాసనం మంగళవారం ప్రత్యేక అధికారిని నియమించినట్లు వాదనలు వినిపించిన లాయర్ హెన్రీ తిపగ్నే తెలిపారు. మదురై నాలుగో అదనపు సెషన్స్ జడ్జి జాన్ సుందరలాల్ సురేష్ విచారణ అధికారిగా వ్యవహరిస్తారన్నారు. ఆయన జులై 8 నాటికి నివేదిక సమర్పిస్తారన్నారు. ధర్మాసనం సీబీసీఐడీ దర్యాప్తునకు కూడా ఆదేశించిందని తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న దురైమురుగన్

డీఎంకే కేవలం రాజకీయ పార్టీనే కాదు: దురైమురుగన్

వేలూరు, న్యూస్‌టుడే: డీఎంకే కేవలం రాజకీయ పార్టీ మాత్రమే కాదని, సామాజిక న్యాయానిక కట్టుబడిన పార్టీ అని పార్టీ ప్రధాన కార్యదర్శి దురైమురుగన్ తెలిపారు. వేలూరు జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలవడానికి డీఎంకే విజయాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు విడుదల చేయకుండా మోసగిస్తోందన్నారు. వరద సహాయక చర్యలకు రూ.600 కోట్లు అడిగామని, కానీ ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. కీళడి తవ్వకాలను కేంద్ర ప్రభుత్వం ఇంకా అంగీకరించలేదని తెలిపారు. డీఎంకే హిందీని వ్యతిరేకిస్తోందన్నారు. మహారాష్ట్రలో త్రిభాషా విద్యా విధానాన్ని ఉపసంహరించుకున్నారని పేర్కొన్నారు. ముందుగా దురైమురుగన్ పుట్టినరోజు సందర్భంగా జిల్లా కార్యదర్శి నందకుమార్ ఆయన్ను సత్కరించారు.

నైపుణ్య శిక్షణతో ఉపాధి

'వెట్రి నిశ్చయం' పథకాన్ని ప్రారంభిస్తున్న స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: 'నాన్ ముదల్వన్' తరహాలో మరో ఐకానిక్ పథకంగా 'వెట్రి నిశ్చయం' ఉంటుందని ముఖ్యమంత్రి స్టాలిన్ ధీమా వ్యక్తం చేశారు. చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ మైదానంలో మంగళవారం జరిగిన 'నాన్ ముదల్వన్' పథకం మూడో ఏడాది విజయోత్సవంలో ముఖ్యమంత్రి పాల్గొని 'వెట్రి నిశ్చయం' అనే పథకాన్ని ప్రారంభించారు. 'నాన్ ముదల్వన్' ద్వారా ఉద్యోగావకాశాలు పొందిన విద్యార్థులకు నియామక ఉత్తర్వులు అందించారు. ఆయన మాట్లాడుతూ... 'నాన్ ముదల్వన్'లో ఇప్పటివరకు 41లక్షల మంది విద్యార్థులు లబ్ధి పొందారని, మంచి ఉద్యోగావకాశాలతో ఉన్నతి సాధించారని తెలిపారు. మూడేళ్లలో 3,28,393 మంది దిగ్గజ సంస్థల్లో కొలువులు పొందారని పేర్కొన్నారు.

రూ.12 వేల వరకు ఉపకారవేతనం

అంతర్జాతీయ స్థాయిలోని దిగ్గజ శిక్షణా సంస్థలు, వ్యాపారరంగ సంస్థలతో సంయుక్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 18 నుంచి 35ఏళ్లలోపు నిరుద్యోగ విద్యావంతులు, మధ్యలోనే చదువు ఆపేసినవారిని గుర్తించి వారికి స్వల్పకాల నైపుణ్య శిక్షణ అందించే ఉద్దేశంతో 'వెట్రి నిశ్చయం' ప్రారంభించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఇందుకయ్యే ఖర్చును ప్రభుత్వం భరించనుందన్నారు. దివ్యాంగులు, గిరిజనులు, శ్రీలంక తమిళులు, మత్స్యకారులు, మైనారిటీలు, శుభ్రతా సిబ్బంది తదితర సామాజిక, ఆర్థికంగా వెనకబడిన తరగతులకు చెందిన అందరికీ ఈ పథకంలో ప్రాధాన్యం కల్పించి రూ.12వేలు వరకు ఉపకారవేతనం అందించనున్నట్లు ప్రకటించారు. సుదూర జిల్లాలు నుంచి శిక్షణ పొందేందుకు ఆసక్తి కనబరిచే విద్యార్థులకు భోజనంతో కూడిన బస వసతి కూడా కల్పించనున్నట్లు తెలిపారు. ఈ పథకంలో చేరడానికి 'స్కిల్ వాల్ట్' అనే యాప్‌నూ రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ యాప్‌లో ఏ కంపెనీలో ఉద్యోగావకాశం ఉంది? ఎలాంటి శిక్షణ అవసరమనే సమాచారం కూడా ఉంటుందన్నారు. కళాశాల విద్యార్థులకు ఈ ఏడాది నుంచి ల్యాప్‌టాప్‌లు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా తమిళనాడు నైపుణ్య పోటీలు 'టీఎన్ స్కిల్స్2025'లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్లను ప్రారంభించారు. 'నాన్ ముదల్వన్' విద్యార్థులు రూపొందించిన ఆవిష్కరణలను తిలకించారు. ముఖ్యమంత్రికి ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ జ్ఞాపికను అందించారు. కార్యక్రమంలో మంత్రులు పి.కె.శేఖర్‌బాబు, రాజకన్నప్పన్, జీసీసీ మేయర్ ప్రియ, ఎమ్మెల్యేలు పరంధామన్, శేఖర్, ఎంపీలు కళానిధి వీరాసామి, నవాజ్‌కని, ప్రభుత్వ అదనపు ప్రధానకార్యదర్శి ప్రదీప్ యాదవ్, కార్యదర్శి శంకర్, సీఐఐ ఛైర్మన్ ఉన్నికృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

భాజపా దాడులు ఎదుర్కోవడానికి

'ఓరణియిల్ తమిళ్‌నాడు'

ముఖ్యమంత్రి స్టాలిన్

మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: భాజపా దాడులను ఎదుర్కోవడానికి రాజకీయశక్తి అవసరమని, దానికోసమే 'ఓరణియిల్ తమిళ్‌నాడు'(ఒక జట్టులో తమిళనాడు) సన్నాహాలు ప్రారంభించామని డీఎంకే అధ్యక్షుడు, ముఖ్యమంత్రి స్టాలిన్ తెలిపారు. అన్నా అరివాలయంలోని డీఎంకే ప్రధాన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మంగళవారం స్టాలిన్ సమావేశమయ్యారు. 'ఓరణియిల్ తమిళ్‌నాడు' 45 రోజులు కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని 76 జిల్లా పార్టీల్లోనూ బహిరంగ సభల్లో మంత్రులు, జిల్లా కార్యదర్శులు ప్రసంగిస్తారని పేర్కొన్నారు. 3వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలవనున్నట్లు వెల్లడించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ సీనియర్లు తమ పోలింగ్ బూత్‌లలోని ఇళ్లకు వెళ్లనున్నారని తెలిపారు. పార్టీ సాంకేతిక విభాగం తరఫున నియోజకవర్గానికి ఒకరు చొప్పున 234 మందికి శిక్షణ అందించారని, వారు రాష్ట్రవ్యాప్తంగా 68వేల పోలింగ్ బూత్‌లలోని డిజిటల్ ఏజెంట్లకు శిక్షణ ఇచ్చారని పేర్కొన్నారు. తమిళనాడు నేల, భాష, ఆత్మాభిమాన్ని కాపాడేందుకు ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడమే 'ఓరణియిల్ తమిళ్‌నాడు' ప్రధానోద్దేశమని తెలిపారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ద్వారా రాష్ట్రం, తమిళం నష్టపోతున్నాయని తెలిపారు. రాజకీయంగా, సాంస్కృతికంగా, భాషపరంగా, ఆర్థికంగా రాష్ట్రానికి వ్యతిరేకంగా కేంద్రంలోని భాజపా నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జాతీయ విద్యావిధానం హిందీని రుద్దే విధానంగా మాత్రమే ఉందని, తమిళ భాషకు రూ.113 కోట్లు మాత్రమే కేటాయించి సంస్కృతానికి రూ.2,532 కోట్లు కేటాయించారని, తమిళులు చారిత్రక గర్వకారణమైన కీళడి నివేదికను ఉద్దేశపూరితంగా నిరాకరించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. వీటన్నిటినీ ప్రశ్నిస్తుండటంతో నియోజకవర్గాల పునర్విభజన పేరిట రాష్ట్ర లోక్‌సభ స్థానాల సంఖ్యను తగ్గించడానికి కుట్ర పన్నారని తెలిపారు. వాటిని రాష్ట్ర ప్రజలందరూ వ్యతిరేకించాలన్నారు. దానికోసం అధికార, ప్రతిపక్షం తేడా లేకుండా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలవనున్నామని పేర్కొన్నారు.

ఈపీఎస్ ఇంటికీ వెళ్తా..

మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానాలు ఇచ్చారు. ఓరణియిల్ తమిళ్‌నాడు ప్రచార ఉద్యమంలో భాగంగా ప్రతిపక్ష ఎడప్పాడి పళనిసామి నివాసం ఉన్న ప్రాంతానికి తాను వెళ్తే కచ్చితంగా ఆయన ఇంటికీ వెళ్తానని తెలిపారు. అమిత్‌షా, ప్రధాని మోదీ తరచూ తమిళనాడుకు రావాలని, అలా వచ్చినప్పుడు వారు చేసే అసత్య ప్రచారాన్ని ప్రజలు గమనిస్తారని తెలిపారు. అది ఎన్నికల్లో తమకు లాభిస్తుందన్నారు. గవర్నర్ కూడా మారకూడదని తెలిపారు.

లఘుచిత్ర పోటీ విజేతలకు బహుమతి ప్రదానం

చెన్నై, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మరుగుదొడ్డి వేడుకలు 3.0లో భాగంగా నిర్వహించిన లఘుచిత్ర పోటీల్లో తొలి బహుమతిని ప్రణతి సొంపల్లె అందుకున్నారు. మహానగర చెన్నై కార్పొరేషన్‌తో వాష్ ల్యాబ్, స్వచ్ఛ మిషన్, చీర్, రీసైకిల్ బిన్ సంస్థలు సంయుక్తంగా అంతర్జాతీయ మరుగుదొడ్డి వేడుకలు 3.0ను నిర్వహించాయి. లఘుచిత్ర పోటీల్లో విజేతల ఎంపికను సోమవారం సాయంత్రం నిర్వహించారు. విజేతలను సినీ దర్శకులు త్యాగరాజా కుమారరాజా, కిరుత్తికా ఉదయనిధి, కవి యుగభారతి ప్రకటించారు. తొలి బహుమతిగా రూ.లక్ష నగదు బహుమతిని ప్రణతి సొంపల్లె, రెండు, మూడో బహుమతులను ఆనంద్ ఎం.జె, అమర్ కీర్తి దక్కించుకున్నారు.

బహుమతి అందుకుంటున్న ప్రణతి సొంపల్లె

పురపాలక సంస్థ కౌన్సిల్ సభ్యత్వానికి దివ్యాంగుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

చెన్నై, న్యూస్‌టుడే: పురపాలక సంస్థల కౌన్సిల్ సభ్యులుగా నియామకాలకు దివ్యాంగులు నుంచి దరఖాస్తులను ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. ఈ మేరకు మున్సిపల్ నిర్వహణ సంచాలకులు విడుదల చేసిన ప్రకటనలో.. మహానగర చెన్నై కార్పొరేషన్ కౌన్సిల్‌కు https://hennaicorporation.gov.in అనే వెబ్‌సైట్‌లో, ఇతర కార్పొరేషన్, మున్సిపల్ కౌన్సిళ్లకు https:///tnurbantree.tn.gov.in/whatsnew అనే వెబ్‌సైట్, పట్టణ పంచాయతీ కౌన్సిళ్లకు https:///tn.gov.in/dtp లేక https:///dtp.tn.gov.in అనే వెబ్‌సైట్‌లో ఈనెల 17 వరకు దరఖాస్తులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. పట్టణ పంచాయతీ సరిహద్దుల్లో నివసించే అర్హులైన దరఖాస్తుదారులు సంబంధిత పట్టణ పంచాయతీ ఈవో వద్ద, మున్సిపల్/కార్పొరేషన్ సరిహద్దుల్లో నివసించే అర్హులైన దరఖాస్తుదారులు సంబంధిత మున్సిపల్/ కార్పొరేషన్ కమిషనర్‌కు నేరుగా లేదా తపాలా ద్వారా 17వ తేదీ సాయంత్రం 3 గంటల్లోపు సమర్పించాలని వెల్లడించారు.

పరమకుడి-రామనాథపురం రహదారి విస్తరణకు కేంద్రం ఆమోదం

వడపళని, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని పరమకుడి, రామనాథపురం మధ్య జాతీయ రహదారి (ఎన్‌హెచ్-87)ని నాలుగు వరుసలుగా విస్తరించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రాజెక్టును హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ (హెచ్ఏఎం)లోని రూ.1,853 కోట్ల వ్యయంతో చేపట్టనున్నట్టు కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మంగళవారం కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. మదురై, పరమకుడి, రామనాథపురం, మండపం, రామేశ్వరం, ధనుష్కోడి మధ్య ఉన్న కనెక్టివిటీ ప్రస్తుతం రెండు వరుసలుగా ఉంది. వాహనాల రద్దీ పెరగడంతో పరమకుడి నుంచి రామనాథపురం వరకు 46.7 కిలోమీటర్ల దూరం నాలుగు వరుసల నిర్మాణానికి కేంద్రం పచ్చజెండా ఊపింది. ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా రోజులో దాదాపు 8.4 లక్షలు, పరోక్షంగా 10.45 లక్షల మందికి ఉపాధి దొరకనుంది.

(c) eenadu

వేలూరు కలెక్టరేట్‌కు బాంబు బెదిరింపు

జాగిలంతో తనిఖీ చేస్తున్న దృశ్యం

వేలూరు, న్యూస్‌టుడే: వేలూరు కలెక్టర్ కార్యాలయంలో బాంబు ఉందని, త్వరలో పేలుతుందని కలెక్టర్ కార్యాలయానికి మంగళవారం ఓ లేఖ అందింది. అంతేకాకుండా జులై మొదటి వారంలో ఉగ్రవాద దాడి జరుగుతుందని కూడా అందులో ఉంది. సమాచారం మేరకు పోలీసులు జాగిలాలతో అక్కడికి చేరుకుని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. పేలుడు వస్తువులు లభించలేదు. ఆ లేఖలో తెన్‌కాశి జిల్లా కడయనల్లూర్‌కి చెందిన అన్నాదురై అనే పేరు ఉండటంతో దర్యాప్తు చేయగా తన పేరుతో గుర్తుతెలియని వ్యక్తులు ఈ విధంగా లేఖలు పంపుతున్నారని, దీంతో పలు జిల్లాల పోలీసులు దర్యాప్తు కోసం తనను పిలుస్తున్నారని అన్నాదురై తెలిపారు. దీనిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తిరుత్తణి ఆలయ హుండీల ఆదాయం రూ.2.20కోట్లు

కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

తిరుత్తణి, న్యూస్‌టుడే: తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో గత 38 రోజులుగా భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించారు. ఆలయ జాయింట్ కమిషనర్ రమణి సమక్షంలో సుమారు 100 మంది ఉద్యోగులు పాల్గొని లెక్కించారు. తద్వారా రూ.2.20 కోట్ల నగదు, 1030 గ్రాముల బంగారం, 15,405 గ్రాముల వెండి ఆదాయంగా లభించినట్లు అధికారులు తెలిపారు.

రాష్ట్రంలో పెరిగిన విద్యుత్తు ఛార్జీలు

జులై 1 నుంచి అమలు



- న్యూస్‌టుడే, వడపళని

రాష్ట్రంలో విద్యుత్తు ఛార్జీలు పెరిగాయి. పెరిగిన ఛార్జీలు అన్ని కేటగిరీల వారికి మంగళవారం నుంచి అమల్లోకి వస్తాయని సోమవారం ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేసింది. చిన్న, మధ్య తరగతి వినియోగదారులకు పెంపు భారం లేకుండా చూడాలని ముఖ్యమంత్రి స్టాలిన్ అధికారులకు ఆదేశించిన విషయాన్ని విద్యుత్తు శాఖ మంత్రి ఎస్ఎస్ శివశంకర్ పేర్కొన్నారు. గృహ వినియోగదారులకు మొదటి వంద యూనిట్లు ఉచితంగా అందించే పద్ధతి కొనసాగుతుందన్నారు. వంద యూనిట్ల కన్నా ఎక్కువ వినియోగించిన వారికి అదనపు రాయితీ కింద రూ.374.89 కోట్లు ఖర్చు పెట్టనుందని, కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్‌కు అనుగుణంగా 3.16 శాతం మేరకు పెంచినట్లు తెలిపారు. అదనపు రాయితీని తమిళనాడు విద్యుత్తు పంపిణీ సంస్థ (టీఎన్‌పీడీసీఎల్)కు చెల్లించడంతో గృహ వినియోగదారులపై పడే అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని పేర్కొన్నారు.

చిన్న పరిశ్రమలకు ఊరట

రెండు నెలలకు 500 యూనిట్లకన్నా ఎక్కువ వినియోగం కాని చిన్న వాణిజ్య సంస్థలు, 50 కేడబ్ల్యూ వరకు అనుసంధాన లోడ్ కలిగిన తక్కువ టెన్షన్ పరిశ్రమలు, కుటీర, లఘు పరిశ్రమలు, పవర్‌లూమ్ సంస్థలకు పెంచిన మొత్తాన్ని ప్రభుత్వం భరిస్తుంది. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు రూ.519.84 కోట్ల అదనపు భారం పడనుంది. అయితే వాణిజ్య సంస్థలు ప్రభుత్వం సవరించిన ఫిక్స్‌డ్ ఛార్జీలను చెల్లించాల్సి ఉంటుంది. మామూలు సరఫరా సేవలకు యూనిట్‌కు సుంకం రూ.8.55 నుంచి రూ.8.80 పెంచినందున అపార్ట్‌మెంట్లు, బహుళ అంతస్తుల్లో ఉంటున్న వారికి ఇబ్బంది కలుగుతుంది. ఫిక్స్‌డ్ ఛార్జీలు కేడబ్ల్యూకి రూ.1.08 నుంచి రూ.110 వరకు పెరిగింది.

వ్యవసాయం, గుడిసెల్లో వారికి ఉచితం

తమిళనాడు ఎలక్ట్రిసిటీ రెగులేటరీ కమిషన్(టీఎన్ఈఆర్సీ) బహుళ సంవత్సరాల సుంకాల సూత్రంలో భాగంగా 2022 నుంచి నాలుగోసారి సుంకాల సవరణ చేసింది. 2023 తర్వాత రెండోసారి గృహ వినియోగదారులకు రాష్ట్రం వంద శాతం పెంపును స్వీకరించింది. గృహ వినియోగదారులకు రెండు నెలలకోసారి మొదటి వంద యూనిట్ల వినియోగాన్ని ఉచితంగా, ఆ పైన వినియోగానికి రాయితీతో అందిస్తోంది. రాష్ట్రంలోని రైతులు, గుడిసెల్లో ఉండే వారికి ఉచిత విద్యుత్తు సరఫరా జరుగుతుంది.

- రాయితీ లేకుండా గృహ వినియోగదారులకు యూనిట్‌కు రూ.4.80 నుంచి రూ.4.95తో 15 పైసలు పెరిగి ఉండేది. 1,000 యూనిట్లకు మించితే యూనిట్‌కు రూ.11.80 నుంచి రూ.12.15 వరకు 35 పైసల వరకు పెరిగేది. ప్రయివేటు విద్యా సంస్థలు, ఛార్జింగ్ స్టేషన్లు, తాత్కాలిక కనెక్షన్లు, ప్రార్థనా స్థలాలు, స్థానిక సంస్థలు, పబ్లిక్ లైటింగ్‌లకు తక్కువ టెన్షన్ వినియోగదారుల సుంకాలు పెరగడంతో పెద్ద పరిశ్రమల్లాంటి అధిక టెన్షన్‌తో కూడిన వినియోగదారులకు, వినియోగ ఛార్జీలు యూనిట్‌కు 50 పైసల వరకు, ఫిక్స్‌డ్ ఛార్జీలు కేవీఏకు రూ.19 వరకు పెరిగాయి.

ఊటీలో ఓ షూటింగ్ స్పాట్

ఊటీలో సినిమా చిత్రీకరణలపై నిషేధం ఎత్తివేత

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ప్రముఖ పర్యాటక కేంద్రమైన నీలగిరి జిల్లాలోని ఊటీకి రాష్ట్రం నుంచేకాకుండా ఇతర రాష్ట్రాలు, విదేశాల నుంచి పర్యాటకులు వస్తుంటారు. ఏటా సుమారు 30లక్షల మంది వస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో వేసవి సీజన్‌లో పర్యాటకులకు ఇబ్బందులు కలగకుండా బొటానికల్ గార్డెన్, గులాబీ పార్కు, కున్నూర్ సిమ్స్ పార్కు తదితర 7 ముఖ్యమైన పర్యాటక ప్రాంతాలలో గత ఏప్రిల్ నుంచి జూన్ వరకు మూడు నెలలపాటు సినిమా చిత్రీకరణలకు నిషేధం విధించారు. ప్రస్తుతం వేసవి సీజన్ పూర్తి కావడంతో మంగళవారం నుంచి నిషేధం తొలగించారు. ఉద్యానవన శాఖకు చెందిన పార్కులలో షూటింగ్‌లు జరపడానికి ఉద్యానవనశాఖ కార్యాలయాన్ని సంప్రదించి రిజిస్టర్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.

7 మంది రాష్ట్ర జాలర్ల అరెస్టు

చెన్నై, న్యూస్‌టుడే: సముద్ర జలాల్లో సరిహద్దులు దాటారన్న అభియోగంపై రాష్ట్ర జాలర్లు ఏడుగురిని శ్రీలంక నావికాదళం అరెస్టు చేసింది. మన్నార్ ఉత్తర సముద్రంలో చేపలు పడుతున్న రామేశ్వరానికి చెందిన ఏడుగురు జాలర్లను శ్రీలంక నావికాదళం అరెస్టు చేసి వారి బోటు స్వాధీనం చేసుకుంది. గత రెండు రోజుల్లో 15 మంది మత్స్యకారులను అరెస్టు చేసి 2 బోట్లను స్వాధీనం చేసుకోవడం గమనార్హం.

కొడైకెనాల్ కొండ ప్రాంతాలలో ఎర్త్ మూవర్స్ కనిపిస్తే కఠిన చర్యలు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: దిండుక్కల్ జిల్లా కొడైకెనాల్ కొండ ప్రాంతాల్లో ప్రొక్లెయినర్స్, బోర్‌వెల్ యాంత్రాలు, క్వారీ యంత్రాలతో కొన్ని రోజులుగా సహజ వనరులు ప్రభావితమవుతున్నాయని ప్రభుత్వం వాటి వినియోగానికి నిషేధం విధించింది. అయినా వాటి వినియోగం ఆగలేదు. ఈ నేపథ్యంలో కొడైకెనాల్ కొండ ప్రాంతాల్లో మంగళవారం నుంచి ఈ వాహనాలు, యంత్రాలు తిరుగుతున్నట్లు గుర్తిస్తే సదరు ఆపరేటర్లపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరికలు చేశారు. వాహనాల నిర్వాహకులకు రూ.25వేల జరిమానా లేదా రెండేళ్ల జైలు శిక్ష విధిస్తామని తెలిపారు. ప్రొక్లెయినర్లు అత్యవసరమైతే జిల్లా యంత్రాంగం వద్ద అనుమతి పొందాలని సూచించారు. అదేవిధంగా మొదటిసారి జరిమానా విధిస్తామని, ఆ తర్వాత కూడా దొరికితే వాహనాలను స్వాధీనం చేసుకొని పోలీసుశాఖ ద్వారా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో తిరునావుక్కరసు పేర్కొన్నారు.

రైల్వే స్టేషన్‌లో వృద్ధుడికి గుండెపోటు

■ **సీపీఆర్ చేసి బతికించిన హెడ్ కానిస్టేబుల్**

సీపీఆర్ చేస్తున్న సతీష్

ట్రిప్లికేన్: కోయంబత్తూరు రైల్వేస్టేషన్‌లో రైల్వే భద్రతా దళం(ఆర్పీఎఫ్) పోలీసులు మంగళవారం గస్తీలో ఉండగా ప్లాట్‌ఫారం బెంచీపై కూర్చొని ఉన్న ఓ వృద్ధుడు గుండెనొప్పితో పడిపోయాడు. వెంటనే హెడ్ కానిస్టేబుల్ సతీష్ ఇన్‌స్పెక్టర్ కుమార్‌కి సమాచారం ఇచ్చారు. ఈలోగా కానిస్టేబుల్ రినీస్ సాయంతో సీపీఆర్ చేశారు. వృద్ధుడు స్పృహలోకి రావడంతో వెంటనే అంబులెన్స్‌లో కోయంబత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. సీపీఆర్ చేసిన ప్రాణాలు కాపాడిన సతీష్, ఆర్పీఎఫ్ పోలీసులను పలువురు అభినందిస్తున్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

వడపళని, న్యూస్‌టుడే: విద్యుత్తుశాఖ చేపడుతున్న మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు బెసంట్‌నగర్, ఆలందూరు, పల్లావరం, షోలింగనల్లూరు, అంబత్తూరు ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం కలగనుంది. ఈ మేరకు విద్యుత్తు శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

టైప్‌రైటింగ్ పరీక్షలకు దరఖాస్తుల స్వీకరణ

వడపళని, న్యూస్‌టుడే: టైప్‌రైటింగ్, షార్ట్‌హ్యాండ్, అకౌంటెన్సీ పరీక్షలకు మంగళవారం నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. పరీక్షలు ఆగస్టులో జరుగనున్నట్లు ఉన్నత విద్యా మండలి(డీఓటీఈ) కమిషనర్ జె.ఇన్నోసెంట్ దివ్య ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు www.dte.tn.gov.in వెబ్‌సైట్ ద్వారా 28వ తేదీలోగా దరఖాస్తులు సమర్పించాలని, ఆన్‌లైన్‌లో పంపిన దరఖాస్తుల్లో ఏదేని మార్పులు చేయాల్సి ఉంటే జులై 30 నుంచి ఆగస్టు 1వ తేదీలోగా చేసుకోవచ్చని పేర్కొన్నారు.

10న పీఎంకే సర్వసభ్య సమావేశం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: పీఎంకే సర్వసభ్య సమావేశం ఈనెల 10వ తేదీ కుంభకోణంలో జరుగనుంది. ఇందులో పార్టీ వ్యవస్థాపకుడు, అధ్యక్షుడైన రామదాస్ పాల్గొంటారు. ఆరోజు సాయంత్రం రామదాస్ పూంపుహార్ వెళ్లి అక్కడ నిర్వహించనున్న మహిళా సమావేశ ఏర్పాట్లను పరిశీలిస్తారు. అనంతరం మైలాడుతురైలో నిర్వహించే జిల్లా జనరల్ కమిటీ సమావేశానికి హాజరవుతారు. మరోపక్క అన్బుమణి జనరల్ బాడీ సమావేశాలను నిర్వహిస్తుండటం గమనార్హం.

విద్యార్థికి ఉపకారవేతనం చెక్కు అందిస్తున్న సంస్థ నిర్వాహకులు

విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణీ

వడపళని, న్యూస్‌టుడే: ప్రముఖ బంగారు ఆభరణాల విక్రయ సంస్థ 'జీఆర్‌టీ జ్యువెలర్స్' కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) పథకం కింద జీఆర్‌టీ మహాలక్ష్మి విద్యాలయాలో చదువుతున్న పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు పంపిణీ చేసింది. అర్హులైన 245 మంది విద్యార్థులకు మొత్తం రూ.1.31 కోట్ల నగదు అందజేసింది. ఇందులో ఆర్ట్స్, సైన్సు రెండో సంవత్సరం చదువుతున్న 106 మంది, మూడో సంవత్సరం చదువుతున్న 49 మంది ఉన్నారు. ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న 58 మంది, 3, 4 సంవత్సరాలు చదువుతున్న 28 మంది కూడా ఉపకార వేతనాలు అందుకున్నారు. ఇందుకు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జీఆర్ 'ఆనంద' అనంతపద్మనాభన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. సంస్థ మరో మేనేజింగ్ డైరెక్టర్ జీఆర్ రాధాకృష్ణన్ విద్యారంగంలో కూడా పెట్టుబడులు పెట్టి విద్యా రంగానికి సేవలు అందిస్తున్నారు.

వెంకయ్యనాయుడుకి సీఎం జన్మదిన శుభాకాంక్షలు

చెన్నై, న్యూస్‌టుడే: భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు జన్మదినం సందర్భంగా ఆయనకు ముఖ్యమంత్రి స్టాలిన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తన ప్రకటనలో... మంచి ఆరోగ్యం, సంతోషం, మరింత మేధస్సు లభించాలని ఆకాంక్షిస్తూ వెంకయ్యనాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ● **అఖిలేశ్ యాదవ్‌కు.. చెన్నై:** ఉత్తర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ జన్మదినం సందర్భంగా ఆయనకూ శుభాకాంక్షలు తెలిపారు. వి.పి.సింగ్ నేలలో సామాజికన్యాయ జ్యోతిని పట్టుకొని, ప్రగతిశీల రాజకీయ మార్గానికి వెలుగులు నింపి, తిరోగమన భావజాలాలకు వ్యతిరేకంగా తండ్రి ములాయం సింగ్ మార్గంలో సదా దృఢంగా అఖిలేశ్ యాదవ్ నిలబడాలని ఆకాంక్షించారు.

ఘనంగా 'ఫ్రెషర్స్ డే'

గుమ్మిడిపూండి: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం పెరువాయల్‌లోని టీజేఎస్ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థులను ఆహ్వానించే కార్యక్రమం (ఫ్రెషర్స్ డే) మంగళవారం ఘనంగా జరిగింది. టీజేఎస్ విద్యా సంస్థల అధినేత, ఎమ్మెల్యే గోవిందరాజన్ అధ్యక్షత వహించి విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశారు. మేనేజింగ్ డైరెక్టర్ ఆర్ముగం, డైరెక్టర్లు మనోజ్, కబిలన్ పాల్గొన్నారు.

విద్యార్థినికి విద్యా సామగ్రి అందిస్తున్న ఎమ్మెల్యే గోవిందరాజన్

నిర్మాణంలో ఉన్న నీళ్లట్యాంకులో మానవ మలం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: నిర్మాణంలో ఉన్న నీళ్లట్యాంకులో మానవ మలం ఉన్న సంఘటన దిండుక్కల్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు... దిండుక్కల్ జిల్లా తొట్టనంబట్టి-కరట్టుపట్టి రోడ్డులో కొత్తగా నీళ్లట్యాంకు నిర్మిస్తున్నారు. 90శాతం పనులు ముగిశాయి. సిమెంట్ పూత పనులు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా కార్మికులు ట్యాంకు పైకి ఎక్కి చూడగా లోపల తాగేసిన సిగరెట్ పీకలు, మందు సీసాలు కనిపించాయి. అదేవిధంగా పక్కన గోడలపై మానవ మలం పూసి ఉంది. వారి సమాచారం మేరకు పోలీసులు, రెవెన్యూశాఖ అధికారులు అక్కడకు చేరుకుని పరిశీలించి దర్యాప్తు చేపట్టారు.

www.JANAKULA.IN

చెట్టు నరికిన వ్యక్తికి రూ.1.5లక్షల జరిమానా

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు జిల్లా సవురిపాళైయంకి చెందిన కనకరాజ్ అనే వ్యక్తి.. స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆస్పత్రి ముందు రావి చెట్టు ఉందని, దాని కొమ్మలు ఎండిపోయి రోగులపై పడే ప్రమాదం ఉందని, కావున కొమ్మలను నరికేందుకు అనుమతి కోరుతూ తాలూకా కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. సరైన విధానాలను పాటించి ఆర్ఐ, వీఏఓ సమక్షంలో కొమ్మలను నరికి తొలగించాలని తహసీల్దార్ మహ్మద్ సైపు ఆదేశించారు. అయితే ప్రభుత్వ అధికారులు లేకుండా కనకరాజ్ చెట్టును నరికినందున స్థానికులు రెవెన్యూ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆదేశాలను ఉల్లంఘించి చెట్టును నరకడంతో కనకరాజ్‌కు రూ.1.5లక్షలు జరిమానా విధించారు. ఈ మొత్తాన్ని కనకరాజ్ చెల్లించారు.

'పత్తి రైతులను మోసగిస్తున్న ఏజెంట్లు'

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పత్తి రైతులను స్థానిక ఏజెంట్లు మోసగిస్తున్నారని అన్నాడీఎంకే మాజీ మంత్రి కామరాజ్ పేర్కొన్నారు. పత్తి రైతులకు మద్దతుగా, పత్తి వేలంలో స్థానిక ఏజెంట్ల ఆగడాలు అడ్డుకోవాలని అన్నాడీఎంకే తరఫున తిరువారూర్ రైల్వేస్టేషన్ వద్ద మంగళవారం ఆందోళన జరిగింది. ఇందులో జిల్లా కార్యదర్శి, మాజీమంత్రి కామరాజ్ పాల్గొని విలేకరులతో మాట్లాడుతూ... డెల్టా ప్రాంతాలలో పత్తి మొక్కలు చిన్నగా ఉన్నప్పుడు రెండుసార్లు అకాల వర్షాలు కురిసి దెబ్బతిన్నాయని, ప్రస్తుతం సీజన్ ముగిసినందున పత్తికి తగిన ధర లభించడం లేదని రైతులు సమ్మెకు దిగారన్నారు. గతేడాది కిలో రూ.81కి కొనుగోలు చేయగా నేడు రూ.52కే కొనుగోలు చేయడం దారుణమన్నారు. కోయంబత్తూర్, ఈరోడ్ వంటి నగరాల్లోని పత్తి మిల్లుల ఏజెంట్లు విక్రయ కేంద్రాల్లో జరిగే వేలంలో పాల్గొనరని, తిరువారూర్ చుట్టుపక్కల ఏజెంట్ల ద్వారానే వేలం జరుగుతోందన్నారు. దీనిని ఖండిస్తున్నట్లు తెలిపారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

విజేతలతో పాఠశాల ఛైర్‌పర్సన్ గౌరీ శంకర్ తదితరులు

ఊత్తుకోట: చెన్నైలోని క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో కరాటే పోటీలు సోమవారం నిర్వహించారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 5 వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఊత్తుకోటలోని విశ్వేశ్వరా మహోన్నత పాఠశాల విద్యార్థులు శంకర్, కుమార్ బంగారు పతకాలు సాధించారు. వీరు మంగళవారం పాఠశాలకు చేరుకోగా పాఠశాల ఛైర్‌పర్సన్ గౌరీ శంకర్, ప్రధానోపాధ్యాయుడు దినేష్, శిక్షకుడు విల్సన్ తదితరులు సత్కరించారు.

అగ్నిప్రమాద బాధితులకు మంత్రి పరామర్శ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుకోట్టై జిల్లా మెయివల్లిసాలై ప్రాంతంలో వందలాది కుటుంబాలు నివసిస్తున్నాయి. ఇక్కడి చెత్త గిడ్డంగిలో మంటలు ఏర్పడి నిప్పురవ్వలు ఎగసి పడటంతో 10కి పైగా గుడిసెలు దగ్ధమయ్యాయి. సమాచారం తెలుసుకున్న మంత్రి రఘుపతి మంగళవారం ఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. వారికి నిత్యావసరాలు, దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... కాపలాదారుడి మృతి ఘటనపై సీబీఐ దర్యాప్తు అవసరం లేదన్నారు. అన్నా వర్సిటీ విద్యార్థిని అత్యాచారం వ్యవహారంలో సీబీఐ దర్యాప్తు కావాలని అన్నారని, కానీ తాము తగిన విచారణ జరిపి నిందితులకు శిక్ష వేయించామన్నారు. పోలీసులు తప్పు చేసినా వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరి పాలనలో లాకప్‌డెత్‌లు అధికంగా జరిగాయో ప్రజలకు తెలుసన్నారు.

నిర్దిష్ట సీట్లు పొందితేనే గుర్తింపు: దురై వైగో

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: డీఎంకే కూటమిలో తమకు నిర్దిష్ట సీట్లు కేటాయిస్తేనే తమ ఉద్యమానికి గుర్తింపు లభిస్తుందని ఎండీఎంకే డిప్యూటీ ప్రధాన కార్యదర్శి దురై వైగో తెలిపారు. తిరుప్పూర్‌లో జరిగే పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొనడానికి విమానంలో మంగళవారం కోయంబత్తూరుకి చేరుకున్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. తమ ఉద్యమానికి కనీస గుర్తింపు రావాలని, అందుకుగాను కూటమిలో నిర్దిష్ట సీట్లు పొందాలని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. కానీ తుది నిర్ణయం పార్టీ అధిష్ఠానిదేనన్నారు. అదే సమయంలో తాము సీట్లు డిమాండ్ చేస్తున్నామనే తప్పుడు అభిప్రాయం ఉందని చెప్పారు.

నేటి నుంచి పశువులకు గోమారి టీకాలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నామక్కల్ జిల్లాలో పశువులకు ఏడో విడత గోమారి వ్యాధి నివారణ టీకాలు వేసే పనులు బుధవారం ప్రారంభం కానున్నాయి. 21 రోజులపాటు ఈ పనులు కొనసాగనున్నాయి. జిల్లాలో మొత్తం 2,98,400 పశువులకు టీకాలు వేయనున్నారు. ఈ పనుల కోసం జిల్లావ్యాప్తంగా వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్లు, ఇన్‌స్పెక్టర్లు, సహాయకులతో కూడిన మొత్తం 105 బృందాలను ఏర్పాటు చేశారు. అన్ని గ్రామాలకు వెళ్లి టీకాలు వేసే ఏర్పాట్లు చేశారు.

పేద విద్యార్థులకు ఆర్థిక సాయం

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు జిల్లా రెడ్‌హిల్స్‌లోని ధాన్యం వ్యాపారుల సంఘం ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పది, ప్లస్‌వన్, ప్లస్‌టూ పబ్లిక్ పరీక్షల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన పేద విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేసే కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే సుదర్శనం అధ్యక్షత వహించి 80 మంది విద్యార్థులకు సాయం అందజేశారు. సంఘ అధ్యక్షుడు తులసింగం, కార్యదర్శి లోకనాథన్, ఉపాధ్యక్షుడు గోపి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే సుదర్శనం

ఎ.రాజా వ్యాఖ్యలకు నిరసనగా భాజపా ఆందోళన

తమిళిసై, నారాయణన్ తిరుపతిని అరెస్టు చేసి తరలిస్తున్న పోలీసులు

సైదాపేట, న్యూస్‌టుడే: ఎంపీ ఎ.రాజా వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా భాజపా తరఫున మంగళవారం ఆందోళనలు జరిగాయి. డీఎంకే ఎంపీ ఎ.రాజా ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ... కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఓ మూర్ఖుడని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఎ.రాజా వ్యాఖ్యలను ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తమిళనాడు భాజపా ఆందోళనకు పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా చెన్నై తండయార్‌పేట్టైలో జరిగిన ఆందోళనలో పార్టీ నేతలు పాల్ కనకరాజ్, ఎస్‌జీ సూర్య, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు. ఉత్తర చెన్నై పశ్చిమం మూగాంబికై థియేటర్ వద్ద జరిగిన ఆందోళనలో సుమతి వెంకటేషన్, రాధాకృష్ణన్, ఆర్.ప్రకాష్, ఏఎన్ఎస్ ప్రసాద్ తదితర నేతలు పాల్గొన్నారు. అంబత్తూరు ఎస్టేట్‌లో జరిగిన ఆందోళనలో కరు నాగరాజన్, భాస్కర్, ఆనంద ప్రియ, అయనావరంలో వినోజ్.పి.సెల్వం, పరిమళా సంపత్, గాయత్రి దేవి, రంగనాయకులు, మధ్య చెన్నై శివానంద సాలైలో నారాయణన్ తిరుపతి, నాచ్చియప్పన్, ప్రేమ్‌కుమార్, సైదాపేట పనగల్ మాలిగై వద్ద డాల్ఫిన్ శ్రీధర్, కుమరి కృష్ణన్ తదితరులు, చెన్నై తూర్పు నాగాత్తమ్మాళ్ ఆలయం వద్ద కరాటే త్యాగరాజన్ తదితరులు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఎ.రాజాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఇదిలా ఉండగా అనుమతి లేకుండా ఆందోళన చేసినందుకు భాజపా నేతలు కొందరిని పోలీసులు అరెస్టు చేశారు.

అన్నా వర్సిటీ విద్యార్థిని అత్యాచార కేసు

అన్నామలై వద్ద దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్ కొట్టివేత

సైదాపేట, న్యూస్‌టుడే: అన్నా వర్సిటీలో విద్యార్థినిపై అత్యాచారం జరిగిన కేసులో నేరస్థుడైన జ్ఞానశేఖరన్ ఎవరెవరితో ఫోన్‌లో మాట్లాడారన్న దానిపై ఆధారాలు తన వద్ద ఉన్నాయని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై అప్పుడు మీడియాకు వివరించారు. ఈ కేసులో జ్ఞానశేఖరన్‌ను మాత్రమే దోషిగా తేలుస్తూ కోర్టు తీర్పునిచ్చింది. ఇదిలా ఉండగా అతను పలువురితో ఫోన్‌లో మాట్లాడినట్లు ఆధారం తన వద్ద ఉందని చెప్పిన అన్నామలైని విచారించాలని మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్ మంగళవారం విచారణకు రాగా.. న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టి వేసింది. రాజకీయ నాయకుల అభిప్రాయాలకు బదులివ్వాలా? అని ప్రశ్నించింది. ఇలాంటి అభిప్రాయాలను పట్టించుకోకూడదని, ఇలాంటి పిటిషన్‌లు దాఖలు చేయాలంటే రోజుకు 100 కేసులు దాఖలు చేయాల్సి వస్తుందని తెలిపింది.

నీచమైన చర్యలకు పాల్పడం: మంత్రి చక్రపాణి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తాము ఎప్పటికీ నీచమైన చర్యలకు పాల్పడమని ఆహారశాఖ మంత్రి చక్రపాణి తెలిపారు. దిండుక్కల్ జిల్లా నత్తం సమీపంలోని గోపాల్‌పట్టిలో డీఎంకే తరఫున డిజిటల్ విధానంలో సభ్యుల చేరికపై పోలింగ్ బూత్ ఏజెంట్ల సమావేశం మంగళవారం జరిగింది. ఇందులో మంత్రి చక్రపాణి పాల్గొని విలేకరులతో మాట్లాడుతూ.. వేడచందూర్‌లో జరిగిన కార్యక్రమంలో తాను పాల్గొన్నానని చెప్పారు. తర్వాత అన్నాడీఎంకే విడుదల చేసిన ప్రకటన చూసిన తర్వాతే జయలలిత చిత్రపటం అక్కడ చెత్తకుండీలో పడేసినట్లు తనకు తెలిసిందన్నారు. ఇలాంటి నీచమైన రాజకీయాలు డీఎంకే ఎప్పటికీ చేయదన్నారు. 2021లో డీఎంకే అధికారంలోకి వచ్చిన తర్వాత పాఠశాల విద్యార్థులకు ఇచ్చే బ్యాగులపై ఎడప్పాడి, జయలలిత ఫొటోలు అచ్చువేసి ఉండేవన్నారు. వాటిని ముఖ్యమంత్రి స్టాలిన్ తొలగించవద్దని అలానే ఉండనివ్వమని చెప్పారన్నారు. అలా వారి మార్గంలోనే తాము నడుస్తున్నామన్నారు. డీఎంకే గెలిచిన నియోజకవర్గాలే కాకుండా 234 నియోజకవర్గాలు అభివృద్ధి చెందాలన్నదే తమ ఆశయమన్నారు.

ప్రత్యేక రైళ్ల సేవలు పొడిగింపు

వడపళని, న్యూస్‌టుడే: తిరుచ్చిరాపల్లి - తాంబరం మధ్య ప్రత్యేక రైళ్ల సేవలను పొడిగించినట్లు దక్షిణ రైల్వే ఓ ప్రకటన విడుదల చేసింది. ● **06190** తిరుచ్చిరాపల్లి - తాంబరం, **06191** తాంబరం - తిరుచ్చిరాపల్లి జులై 1 నుంచి 30 వరకు (మంగళ, బుధ, శుక్ర, శని, ఆదివారాలు) నడుస్తుంది. రిజర్వేషన్లు కూడా అందుబాటులో ఉన్నాయి. ● **తాత్కాలికంగా అదనపు బోగీ... 22624** మదురై - తాంబరం రైలుకు ఒక ఏసీ త్రీ టైర్ ఎకానమీ, ఒక స్లీపరు బోగీని జులై 3 నుంచి డిసెంబరు 27 వరకు తగిలిస్తారు. ● **22623** తాంబరం - మదురై రైలుకు ఒక ఏసీ త్రీ టైర్ ఎకానమీ, ఒక స్లీపరు బోగీని జులై 4 నుంచి డిసెంబరు 28 వరకు జోడిస్తారు. ● **17313/17314** హుబ్బళి - చెన్నై సెంట్రల్ - హుబ్బళి రైలు ఎల్‌హెచ్‌బీ బోగీలతో నడుస్తుంది. హుబ్బళిలో జులై 2, చెన్నై సెంట్రల్‌లో జులై 3 నుంచి బయలుదేరే రైలుకు ఎల్‌హెచ్‌బీ బోగీలుంటాయి.

మెము సర్వీసులు తాత్కాలిక రద్దు

వడపళని: తాంబరం - విళుపురం, విళుపురం - చెన్నై బీచ్ మెము రైళ్లను తాత్కాలికంగా రద్దు చేసినట్లు దక్షిణ రైల్వే సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది. ● **66045** తాంబరం - విళుపురం 09.45 రైలు జులై 1, 5, 8, 12, 15, 29, 22, 26 తేదీలు ముండియంబాక్కం నుంచి బయలుదేరుతుంది. ● **66046** విళుపురం - చెన్నై బీచ్ 13.40 రైలు జులై 1, 5, 8, 12, 15, 19, 22, 26 తేదీలు ముండియంబాక్కం నుంచి నడుస్తుంది.

కాంచీపురం జిల్లా గోవిందవాడి సమీపం కమ్మవారిపాళ్యం గ్రామానికి చెందిన కవిన్ (19) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ జీవన్మృతి చెందాడు. అతని అవయవాలను కుటుంబీకులు దానం చేసినందున మృతదేహానికి మంగళవారం ప్రభుత్వం తరఫున నివాళులర్పిస్తున్న కాంచీపురం ఎంపీ జి.సెల్వం, సబ్ కలెక్టర్ ఆశిక్ అలీ తదితరులు **- కాంచీపురం, న్యూస్‌టుడే**

పెంచిన విద్యుత్తు ఛార్జీలు

ఉపసంహరించుకోవాలి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: పారిశ్రామిక రంగాన్ని కాపాడటానికి పెంచిన విద్యుత్తు ఛార్జీలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని టీఎంసీ అధ్యక్షుడు జీకే వాసన్ విజ్ఞప్తి చేశారు. ఆయన సోమవారం విడుదల చేసిన ప్రకటనలో.. పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు ఇప్పటికే వివిధ సమస్యలను ఎదుర్కొంటున్నాయని, ఈ స్థితిలో ప్రస్తుతం విద్యుత్తు ఛార్జీలను పెంచడం సరికాదన్నారు. సాధారణంగా మధ్య తరగతి కుటుంబానికి నెలకు 250 యూనిట్లుగా ఉండే వినియోగం 2 నెలల్లో 500 యూనిట్లకు చేరుకుంటోందని, అయితే 500 యూనిట్ల వరకు సూక్ష్మ, లఘు పరిశ్రమలకు పెంపు ఉండదని చెప్పారని, కానీ వాటి నెలవారీ వినియోగం కనీసం 1000 యూనిట్లు ఉన్నప్పుడు రాయితీ ఎలా వర్తిస్తుందన్నారు. కావున పెంచిన ఛార్జీలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

నమ్మించి మోసగించిన ప్రభుత్వం: అన్బుమణి

సైదాపేట: విద్యుత్ ఛార్జీల పెంపును ఖండిస్తున్నట్లు పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి రామదాస్ తెలిపారు. మంగళవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెరగవని సోమవారం సాయంత్రం వరకు ప్రభుత్వం చెబుతూ వచ్చిందని, అయితే సోమవారం అర్ధరాత్రి పెంచారని తెలిపారు. వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన విడుదల చేసిన మరో ప్రకటనలో.. పోలీసుల దర్యాప్తు సమయంలో కాపలాదారుడు అజిత్‌కుమార్ మృతి చెందిన కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. పోలీసులు దీన్ని సహజ మరణంగా చిత్రీకరించేందుకు యత్నిస్తున్నట్లు తెలుస్తోందన్నారు.

(c) eenadu

పోరాటమే కయిలన్ చిత్ర సారాంశం

✦ భాగ్యరాజ్

వేదికపై చిత్రబృందం, సినీరంగ ప్రముఖులు

చెన్నై, న్యూస్‌టుడే: అరుణ్ అజిత్ దర్శకత్వంలో శివద, రమ్యా పాండియన్ ముఖ్యపాత్రల్లో నటించిన చిత్రం 'కయిలన్'. ఈ నెల 25న చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ట్రైలర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చెన్నై నగరంలో నిర్వహించారు. దర్శకనటుడు భాగ్యరాజ్ ట్రైలర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ.. తన చిత్రాలకు పరభాషలో టైటిళ్లను పెట్టిన సందర్భాలను ఉదహరించారు. ఒక సినిమాకు 'డార్లింగ్ డార్లింగ్ డార్లింగ్' అని ఆంగ్లంలో, మరొక చిత్రానికి 'డాడీ డాడీ' అని టైటిళ్లు పెట్టగా ఇంకో సినిమాకు హిందీలో 'బేటా బేటా మేరా బేటా' టైటిల్ పెట్టానని గుర్తు చేసుకున్నారు. ప్రజలకు ఇష్టమైనవాటిని చేయాలనే ఉద్దేశంతో ఇలా టైటిళ్లు పెట్టానని, తమిళానికి వ్యతిరేకంగా ఇలా చేయలేదని, ఆ ఉద్దేశం మాత్రం కాదని వెల్లడించారు. మంచి సినిమా తీస్తే అది కచ్చితంగా విజయవంతం అవుతుందని, దానికి తాజా ఉదాహరణ 'టూరిస్ట్ ఫ్యామిలీ' అని తెలిపారు. 'కయిలన్' చిత్రం సారాంశం పోరాటమని, పోరాటం లేనిదే జీవితం లేదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాను సహాయ దర్శకుడిగా, దర్శకుడిగా పనిచేసిన పలు చిత్రాలను తెరకెక్కించే సందర్భంగా ఎదుర్కొన్న ఆటుపోట్లను వివరించారు.

కేపీవై బాలా చిత్రానికి గాంధీ కణ్ణాడి టైటిల్

చెన్నై: హాస్యనటుడు కేపీవై బాలా కథానాయకుడిగా ఓ చిత్రంలో నటిస్తున్నారు. దీనికి షరీఫ్ దర్శకత్వం వహిస్తుండగా చిత్రంలోని ఓ ముఖ్యమైన పాత్రలో నమితా కృష్ణమూర్తి నటిస్తున్నారు. ఆదిమూలం క్రియేషన్స్ పతాకంపై తొలిగా నిర్మితమవుతున్న ఈ చిత్రానికి మెర్విన్ సాలమన్, వివేక్ సంయుక్తంగా సంగీతం అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో చిత్రం టైటిల్ గ్లిమ్స్‌ను చిత్ర బృందం విడుదల చేసింది. చిత్రానికి 'గాంధీ కణ్ణాడి' టైటిల్‌ను ఖరారు చేసింది.

యాదుం అరియాన్ టీజర్ విడుదల

చెన్నై: 'సెందూర' చిత్ర దర్శకుడు గోపి దర్శకత్వంలో రూపొందుతున్న థ్రిల్లర్ చిత్రం 'యాదుం అరియాన్'. ఈ చిత్రం ద్వారా దినేష్ కథానాయకుడిగా పరిచయం అవుతున్నారు. అప్పుకుట్టి, తంబి రామయ్య తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. బ్రేకింగ్ పాయింట్ పిక్చర్స్ పతాకంపై నిర్మితమవుతున్న ఈ చిత్రానికి ధర్మ ప్రకాశ్ సంగీతం అందించారు. ఈ నెల చిత్రాన్ని విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్న నేపథ్యంలో టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇది హాలీవుడ్ శైలిలో వైవిధ్యభరితంగా రూపొందింది.

జై చిత్రం ఫస్ట్‌లుక్...

చెన్నై: బాబు విజయ్ దర్శకత్వంలో జై కథానాయకుడిగా నటిస్తున్న రొమాంటిక్ థ్రిల్లర్ చిత్రం 'సట్టైను మారుదు వానిలై'. బీవీ ఫ్రేమ్స్ పతాకంపై ఈ చిత్రాన్ని బాబు విజయ్ నిర్మించారు. మీనాక్షి గోవిందరాజన్ నాయికగా నటించగా యోగిబాబు, కేజీఎఫ్ ఫేమ్ గరుడ రామ్, శ్రీమన్ తదితరులు ఇతర ముఖ్యపాత్రల్లో నటించారు. చిత్రీకరణ పనులు పూర్తయిన నేపథ్యంలో నిర్మాణానంతర పనులు జరుగుతున్నాయి. ఆగస్టులో చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు జరుగుతున్న నేపథ్యంలో ఫస్ట్‌లుక్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఇందులో పోలీస్ స్టేషన్‌లో జైపై దాడి చేసే దృశ్యం చోటుచేసుకుంది.

సమావేశంలో అధ్యక్షురాలు సరస్వతి భూపతి, కౌన్సిలర్లు

ఆడి కృత్తికకు ఏర్పాట్లు చేయాలి

తిరుత్తణి, న్యూస్‌టుడే: ఆడి కృత్తికను పురస్కరించుకుని తిరుత్తణి సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం కనీస వసతులు కల్పించేందుకు ఏర్పాట్లు చేయాలని మంగళవారం తిరుత్తణి మున్సిపాలిటీ సమావేశంలో తీర్మానం ఆమోదించారు. అధ్యక్షురాలు సరస్వతి భూపతి నేతృత్వంలో జరిగిన సమావేశంలో కమిషనర్ బాలసుబ్రమణియం, కౌన్సిలర్లు పాల్గొన్నారు. తిరుత్తణి మురుగన్ ఆలయంలో ఆగస్టు 14 నుంచి 18వ తేదీ వరకు ఆడి కృత్తిక ఉత్సవాలు జరుగనున్న నేపథ్యంలో భక్తుల సౌకర్యార్థం అనేక వసతులు కల్పించాలని సమావేశంలో నిర్ణయించారు. ఆ మేరకు తిరుత్తణిలోని అనేక ప్రాంతాల్లో తాత్కాలికంగా బస్సు షెల్టర్లు, తాగునీటి ట్యాంకులు, మరుగుదొడ్లు తదితర వసతులు కల్పించాలని తీర్మానాన్ని ఆమోదించారు.

తాగునీటి కోసం రాస్తారోకో

రాస్తారోకోలో పాల్గొన్న మహిళలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఈరోడ్ జిల్లా సత్యమంగళం సమీపంలోని భవానీసాగర్, జీవానగర్ ప్రాంతాలలో గత కొన్ని రోజులుగా 10 రోజులకోసారి తాగునీరు సరఫరా చేస్తున్నారు. దీని గురించి స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం 80 మందికి పైగా మహిళలు ఖాళీ బిందెలతో పులియంపట్టి రోడ్డుపై రాస్తారోకోకు దిగారు. భవానీసాగర్ పోలీసులు, అధికారులు అక్కడకు చేరుకుని సమస్య పరిష్కరిస్తామని చెప్పడంతో శాంతించారు.

పేదల ప్రాణాలంటే చులకనా..?: తమిళిసై

సైదాపేట, న్యూస్‌టుడే: పేదల ప్రాణాలు అంటే అంత చులకనా అని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు తమిళిసై సౌందరరాజన్ ప్రశ్నించారు. మంగళవారం చెన్నై విమానాశ్రయంలో విలేకర్లతో మాట్లాడారు. ఆలయ కాపలాదారుడు అజిత్‌కుమార్ పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురై మృతి చెందడం ఆవేదన కలిగించిందన్నారు. ఇదేనా డీఎంకే ద్రావిడ మోడల్ ప్రభుత్వమా అని ప్రశ్నించారు. పీఎంకే సమస్యలకు అమిత్‌షాకు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. ఈ విషయమై డీఎంకే అసత్య ప్రచారాలు చేస్తోందన్నారు.

డిప్యూటీ ఈవోగా బాధ్యతల స్వీకరణ

సాగర్‌బాబు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయ డిప్యూటీ ఈవోగా కేవీ సాగర్‌బాబు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నెల్లూరు జిల్లా శ్రీమాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవోగా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం

టీనగర్: వైద్యులతో శరత్‌కుమార్, కళాశాల విద్యార్థులు

టీనగర్, న్యూస్‌టుడే: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3233 క్లబ్‌కు చెందిన ఆరోగ్య విభాగం తరఫున మంగళవారం చెన్నైలో వివిధ కార్యక్రమాలు జరిగాయి. డిస్ట్రిక్ట్ గవర్నర్ దేవేంద్రన్ నేతృత్వంలో 'హీలర్స్ హార్మోని - రోటరీ ట్రిబ్యూట్ టు డాక్టర్స్' పేరిట వైద్యులకు సత్కారం, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికులకు వైద్య శిబిరం, అన్నదానం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఎగ్మూరులోని ఓ ప్రముఖ హోటల్‌లో జరిగిన సత్కార కార్యక్రమంలో తమిళనాడు నుంచే కాకుండా దేశంలోని పలు ప్రాంతాల నుంచి వైద్యులు పాల్గొన్నారు. వారిని నిర్వాహకులు జ్ఞాపికలతో సత్కరించారు. విశిష్ట సేవలందించిన 8మంది ప్రముఖ వైద్యులకు పురస్కారాలు ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా ఆర్థోపెడిక్ సీనియర్ సర్జన్ మయిల్ వాహనన్, గౌరవ అతిథిగా థౌజండ్ లైట్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఎళిలన్ తదితరులు పాల్గొన్నారు. నగరంలోని ప్రముఖ ఆస్పత్రి డైరెక్టర్ మహ్మద్ రెలా తదితర ప్రముఖ వైద్యులు అవార్డులు అందుకున్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ రమేష్‌బాబు మాట్లాడుతూ.. తమ సంఘం తరఫున మంగళవారం ఒక్క రోజులోనే దాదాపు రూ.15 లక్షల విలువైన సేవలు అందించినట్లు తెలిపారు.

టీనగర్: డాక్టర్ మహ్మద్ రెలాకు అవార్డు అందజేస్తున్న మయిల్ వాహనన్, రమేష్ బాబు తదితరులు

వడపళని: అన్నదానం చేస్తున్న క్లబ్ సభ్యులు

వడపళని: లయన్స్ క్లబ్ ఆఫ్ మద్రాస్ ఫోర్ట్ సెయింట్ జార్జి ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. లయన్స్ బ్లడ్ బ్యాంక్ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో మితేష్ మెహతా బ్లడ్ బ్యాంకు బృందానికి ఆహారాన్ని అందించారు. డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ బోస్ మాట్లాడుతూ.. వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మొదటి వైస్ గవర్నర్ ఎం.జోషి ఆసుపత్రి పరిసరాల్లో ఉన్న 300 మందికి మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. క్లబ్ సభ్యులు ఎగ్మూరు ప్రభుత్వ శిశు ఆసుపత్రిలో కూడా అన్నదానం చేశారని కార్యదర్శి హేమల్ ఆర్.జోషి పేర్కొన్నారు.

ఎస్‌కేపీసీలో...

టీనగర్: చెన్నైలోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం ఛారిటీస్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం జరిగింది. కన్యకాపరమేశ్వరి మహిళా కళాశాల ఆవరణలోని కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో వైద్యులు పలువురు పాల్గొన్నారు. వారిని దేవస్థానం తరఫున నిర్వాహకులు శరత్‌కుమార్ తదితరులు సత్కరించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

డిగ్రీ ఐదో సెమిస్టర్ ఇన్‌స్టంట్ పరీక్షలు వాయిదా

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పరిధిలో డిగ్రీ ఐదో సెమిస్టర్ ఇన్‌స్టంట్ పరీక్షలు నాలుగు రోజులపాటు వాయిదా వేస్తున్నట్లు ఎస్వీయూ పరీక్షల విభాగం నియంత్రణాధికారి రాజమాణిక్యం ఓ ప్రకటనలో తెలిపారు. జులై 2వ తేదీ నుంచి ప్రారంభం కావాల్సిన యూజీ ఐదో సెమిస్టర్ ఇన్‌స్టంట్ పరీక్షలు జులై 7వ తేదీ నుంచి జరుగుతాయని, పరీక్షల నూతన టైంటేబుల్‌ను ఎస్వీయూ పరీక్షల వెబ్‌సైట్‌లో చూడవచ్చని తెలిపారు.

కనులపండువగా పరాశరేశ్వరుని రథోత్సవం

నారాయణవనం, న్యూస్‌టుడే: శ్రీ చంపకవల్లి సమేత పరాశరేశ్వర స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం ఆలయంలో మూలవర్లకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనసేవ నిర్వహించారు. రాత్రి స్వామి, అమ్మవార్లను నూతన పట్టువస్త్రాలు, పుష్పాలతో విశేషంగా అలంకరించి రథంపై కొలువుదీర్చి మాడ వీధి ఉత్సవం జరిపారు. కార్యక్రమంలో తితిదే ఏఈవో రవి, సూపరింటెండెంట్ దర్శయ్య, ఆలయాధికారి నాగరాజు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనానికి సర్వదర్శనం టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో, రూ.300 ప్రత్యేక ప్రవేశదర్శనం టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో దర్శనం లభించనుంది. సోమవారం శ్రీవారిని 78,730 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.5.30 కోట్లు హుండీ కానుకలు లభించాయి.

మరీచి మహర్షి జయంతి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీ మరీచి మహర్షి జయంతి కార్యక్రమం మంగళవారం స్థానిక మండపంలో ఘనంగా జరిగింది. తితిదే ఆళ్వార్ ప్రబంధ ప్రాజెక్టు, శ్రీ వైఖానస దివ్య సిద్ధాంత వివరిని సభ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా స్వామి, అమ్మవార్ల చిత్రపటాలకు, మరీచి మహర్షి చిత్రపటానికి మంగళ హారతులు సమర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. వైఖానస శాస్త్రానికి మూలపురుషుడైన శ్రీ విఖనస మహర్షి శిష్యుడైన శ్రీ మరీచి మహర్షి విమానార్చన కల్పం అనే గ్రంథాన్ని రచించారని తెలిపారు. శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆరాధన, విధి విధానాలకు ఈ గ్రంథం ఎంతో ప్రమాణికమైందన్నారు. ఈ గ్రంథంలో పేర్కొన్న విధంగానే శ్రీవారికి అష్టాదళ పాదపద్మారాధన సేవ జరుగుతోందని చెప్పారు. కార్యక్రమంలో వైఖానస ఆగమ పండితులు గంజాం ప్రభాకరాచార్యులు, తితిదే వైఖానస ఆగమ సలహాదారులు అర్చకం అనంతశయనం దీక్షితులు, ఖాద్రి నరసింహాచార్యులు, పీకే వరదన్ భట్టాచార్యన్, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఆచార్యులు గంజాం రామకృష్ణ, జాతీయ సంస్కృత విద్యాపీఠం ఆచార్యులు తనోజు విష్ణువరన్, ధర్మగిరి వేదవిజ్ఞాన పీఠం విద్యారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

దక్షిణ చెన్నైకి కీలకంగా
సెయింట్ థామస్ మౌంట్ మెట్రో స్టేషను

✦ రెండో విడత 5వ మార్గంలో నిర్మాణం

మౌంట్ మెట్రో స్టేషను

- న్యూస్‌టుడే, వడపళని

చెన్నై నగరంలో జరుగుతున్న మెట్రో రెండో దశ పనుల్లో భాగంగా మిడ్ జర్నీ వ్యవస్థను తొలగించే దిశగా సీఎంఆర్ఎల్ ప్రణాళికలు చేస్తోంది. రెండో దశ అయిదో మార్గం ఆలందూరు నుంచి సెయింట్ థామస్ మౌంట్ వరకు 1.25 కిలోమీటర్ల ఎలివేటెడ్ వయాడక్ట్‌తో విస్తరించే పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం ఎలివేటెడ్ నిర్మాణానికి సమాంతరంగా నడుస్తున్న కొత్త లింకుకు పైన అప్‌లో రెండు, డౌన్ మార్గంలో రెండు ట్రాక్‌లుంటాయి. రెండో మార్గం (సెయింట్ థామస్ మౌంట్ - చెన్నై సెంట్రల్), అయిదో మార్గం (మాధవరం నుంచి షోలింగనల్లూరు)కు పూర్తి స్థాయిలో ఇంటర్ చేంజ్‌గా మారే వీలుంటుంది. అందుకు తగినట్టుగా డిజైన్ చేసి నిర్మాణం జరుపుతున్నారు.

కొత్త డిజైన్

తొలుత అనుకున్న ప్రణాళిక ప్రకారమయితే మడిపాక్కం, మేడవాక్కం లేదా షోలింగనల్లూరు లాంటి శివారు ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు ఆలందూరులో దిగి మరో రైలు మారాల్సి ఉంది. మార్పు చేసిన కొత్త డిజైన్‌తో రైళ్లకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. కొత్తగా చేసిన డిజైన్‌కు స్థలావసరం కూడా ఉంది. అదనపు భూమిని కూడా సీఎంఆర్ఎల్ కొనుగోలు చేసింది. కొత్త లింకుకు తగిన విధంగా మలుపులుంటాయని సీఎంఆర్ఎల్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ టి.అర్జునన్ పేర్కొన్నారు. ఖాళీ స్థలంలో కొత్త భవనంతో పాటు ప్రయాణికులకు సౌకర్యాలు కూడా మెరుగు పడనున్నాయని, ఆలందూర్‌తో సమానంగా సెయింట్ థామస్ మౌంట్ స్టేషను కూడా దక్షిణ ప్రాంత రవాణాకు కీలకం కానుందని అర్జునన్ తెలిపారు.

ఎమ్మార్టీఎస్‌తో అనుసంధానం

సెయింట్ థామస్ మౌంట్ స్టేషను మార్గాన్ని మాస్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్(ఎమ్మార్టీఎస్)తో అనుసంధానించడానికి ప్రణాళికలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో సెయింట్ థామస్ వద్ద జరుగుతున్న ప్రాజెక్టు ప్రాముఖ్యతను సంతరించుకుంటోంది. వేళచ్చేరి నుంచి జరుగుతున్న తుది దశ పనులు ముందుకు సాగక దశాబ్ద కాలమైంది. దీంతో ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మార్టీఎస్ ప్రాజెక్టును కూడా సీఎంఆర్ఎల్‌కు అప్పగిస్తే ఇప్పటికే పూర్తయ్యేదని అభిప్రాయం తెలుపుతున్నారు.

నవంబరులో సేవలు

వేళచ్చేరి-మౌంట్, ఎమ్మార్టీఎస్‌ల మధ్య మెట్రో నిర్మాణం కారణంగా జాప్యం జరిగినట్లు దక్షిణ రైల్వే పేర్కొంది. తిల్లైగంగా నగర్, మౌంట్ ప్రాంతంలో మెట్రోకు సంబంధించిన పనులు చాలా రోజుల క్రితమే పూర్తయ్యాయని, దక్షిణ రైల్వే పనులకు ఎలాంటి సంబంధం లేదని సీఎంఆర్ఎల్ అధికారులు తెలిపారు. మెట్రో అయిదో మార్గాన్ని 2026లో ప్రారంభించాలనేది సీఎంఆర్ఎల్ ఆశయం. వేళచ్చేరి-సెయింట్ థామస్ మౌంట్ మధ్య త్వరలోనే పనులు పూర్తవుతాయని, సేవలు నవంబరు నుంచి ప్రారంభమవుతాయని మంత్రి టీఎం అన్బరసన్ ఆదివారం పేర్కొన్నారు. సీఎంఆర్ఎల్ ఆధ్వర్యంలో నిర్వహణ, సేవలు జరగనున్న నేపథ్యంలో ప్రయాణికుల డిమాండు బాగానే ఉంటుందని తెలిపారు.

www.JANAKULA.IN

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూరు సమీప విడైయూరుకు చెందిన మారి (70) భవన నిర్మాణ కార్మికుడు. ఈయన సోమవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కనున్న విద్యుత్తు స్తంభాన్ని ఢీకొంది. ప్రమాదంలో కిందపడి తీవ్రంగా గాయపడిన మారిని స్థానికులు తిరువళ్లూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

పరిశ్రమ వ్యర్థాల ట్యాంకులో పడి కార్మికుడు...

ఆర్కేనగర్: మదురైకు చెందిన నాగలింగం (60) పెయింటర్. ఈయన తిరుప్పూర్ భారతిపురం ప్రాంతంలో కుటుంబంతో నివసిస్తున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం ఉదయం నాగలింగం ముగ్గురు కార్మికులతో కలిసి ప్రైవేట్ డైయింగ్, వాషింగ్ ప్లాంట్‌లో పనికి వెళ్లాడు. అక్కడ పనిచేస్తున్న సమయంలో తాగునీటి కోసం వెళ్లిన నాగలింగం మూత వేయకుండా ఉన్న వ్యర్థాల ట్యాంకులో ప్రమాదవశాత్తు పడిపోయాడు. అతని కేకలు విని పరుగున వచ్చిన తోటి కార్మికులు బయటకు తీయడానికి ప్రయత్నించి విఫలమయ్యారు. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని బయటకు తీశారు. అప్పటికే చనిపోయినట్లు గుర్తించారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

వంతెన నిర్మాణ పనుల్లో మానవ ఎముకల లభ్యం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: కృష్ణగిరి జిల్లా హోసూర్ మొదటి సిప్కాట్ ప్రాంతం బెంగుళూరు రహదారిలో పైవంతెన నిర్మాణ పనులు రెండేళ్లుగా జరుగుతున్నాయి. ఇక్కడ ఉత్తరాది రాష్ట్రాల కార్మికులు పనిచేస్తున్నారు. గత నెల 29వ తేదీ నిర్మాణ ప్రాంతంలో మట్టి నింపుతుండగా మానవ ఎముకలు కనిపించాయి. దీని గురించి జూజూవాడి గ్రామ నిర్వాహక అధికారి ప్రభాకరన్ సిప్కాట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సోమవారం ఘటనాస్థలిలో పరిశీలించి తొడ ఎముక, రెండు చేతి ఎముకలు, ఓ ప్యాంట్ గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని హోసూర్ ప్రభుత్వ ఆస్పత్రికి పంపారు. హోసూర్, చుట్టుపక్కల ప్రాంతాలు, కర్ణాటక రాష్ట్రంలో అదృశ్యమైన వారి గురించి, వంతెన నిర్మాణ కార్మికుల గురించి దర్యాప్తు చేస్తున్నారు.

తంజావూర్‌లో ప్లస్‌వన్ విద్యార్థి ఆత్మహత్య

✦ ఉపాధ్యాయుడి అరెస్ట్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుడు దూషించడాని ప్లస్‌వన్ విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. తంజావూర్ మాతా కోట్టై రెస్లిన్‌నగర్‌కు చెందిన శ్రీనివాసన్ బ్యాటరీ దుకాణం నడుపుతున్నాడు. ఇతని కుమారుడు శ్రీరామ్ తంజావూర్ బస్టాండ్ వద్ద ఉన్న ఓ ప్రైవేట్ సీబీఎస్ఈ పాఠశాలలో ప్లస్‌వన్ చదువుతున్నాడు. కంప్యూటర్ సైన్స్ ఉపాధ్యాయుడు సిమ్‌గాస్ గతనెల 28న అందరి ఎదుట శ్రీరామ్‌ను దూషించాడు. ఆవేదనకు గురైన శ్రీరామ్ పాఠశాలకు వెళ్లకుండా ఇంట్లోనే ఉన్నాడు. ఎంత సేపటికీ బయటికి రాకపోవడంతో సోమవారం రాత్రి అతని తల్లిదండ్రులు గది తలుపులు తెరచి చూడగా ఉరికి వేలాడుతూ కనిపించాడు. కుటుంబీకులు పాఠశాల వద్దకు వెళ్లి ఆందోళన చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి ఉపాధ్యాయుడు సిమ్‌గాస్‌ను మంగళవారం అరెస్ట్ చేశారు.

తహసీల్దారు జీపుపై కూర్చొని రీల్స్ చేసిన యువకుడు...

దేవనాథన్

గుమ్మిడిపూండి: తిరువళ్లూరు జిల్లా గుమ్మిడిపూండి సమీపం సిందలకుప్పానికి చెందిన దేవనాథన్ అనే యువకుడు సామాజిక మాధ్యమాల్లో రీల్స్ చేస్తుంటాడు. ఇదిలా ఉండగా అతను మంగళవారం గుమ్మిడిపూండి తాలూకా కార్యాలయం వద్ద నిలిపి ఉన్న తహసీల్దారు జీపుపై కూర్చుని రీల్స్ చేసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశాడు. ఇందుకు సంబంధించి ఆర్ఐ హేమకుమార్ సిప్కాట్ పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు దర్యాప్తు చేసి దేవనాథన్‌ను అరెస్టు చేశారు.

పోక్సో కేసులో దోషికి 20 ఏళ్ల జైలు శిక్ష

కలైయరసన్

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు జిల్లా పొళ్లాచ్చిలో 2023లో 16 ఏళ్ల బాలికను కలైయరసన్ అనే వ్యక్తి లైంగికంగా వేధించాడు. ఇతన్ని పొళ్లాచ్చి ఆల్ ఉమెన్ పోలీసులు పోక్సో చట్టం కింద అరెస్టు చేశారు. ఈ కేసు విచారణ జిల్లా పోక్సో ప్రత్యేక కోర్టులో ఉంది. ఈ నేపథ్యంలో సోమవారం విచారణ ముగిసింది. నేరం రుజువు కావడంతో కలైయరసన్‌కి 20ఏళ్ల జైలు శిక్ష, రూ.17వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

ఆలయంలో చోరీ

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విరుదునగర్ జిల్లా కలెక్టరు కార్యాలయ సమీపంలోని కూరైగుండు గ్రామంలో కాళియమ్మన్ ఆలయం ఉంది. మంగళవారం ఉదయం ఆలయాన్ని తెరవడానికి వచ్చిన పూజారి తలుపులు తీసి ఉండటంతో దిగ్భ్రాంతి చెందాడు. లోనికెళ్లి చూడగా హుండీ పగులగొట్టి కానుకలు చోరీ చేసినట్లు గుర్తించారు. స్థానికుల సాయంతో శూలక్కరై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశ్వక్సేనుని ఊరేగింపు

శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో పుష్పయాగానికి అంకురార్పణ

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో బుధవారం జరగనున్న పుష్పయాగానికి సంబంధించి మంగళవారం సాయంత్రం 5.30 - 8.30 గంటల మధ్య సేనాధిపతి ఉత్సవం, అంకురార్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీ విశ్వక్సేనుడు ఆలయ మాడ వీధుల్లో విహరించారు. ఆ తరువాత అంకురార్పణ కార్యక్రమాలు చేపట్టారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు శ్రీ గోవిందరాజస్వామి, అమ్మవార్ల ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పలురకాల పుష్పాలు, పత్రాలతో శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారికి అభిషేకం చేస్తారు. అనంతరం సాయంత్రం 6 - 7.30 గంటల వరకు స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగి భక్తులను ఆశీర్వదించనున్నారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి, ఇతర అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ బలవన్మరణం

క్రైం కార్నర్

వేళచ్చేరి, న్యూస్‌టుడే: విళుపురం సమీప వి.కొత్తమంగళం గ్రామానికి చెందిన రామచంద్రన్(37) ఉళుందూర్‌పేటలో సాయుధదళ విభాగంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నారు. ఈయనకు భార్య పెనిత్త (33), ముగ్గురు పిల్లలున్నారు. పెనిత్త సెంజి కృష్ణాపురంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తుండటంతో కృష్ణాపురంలో నివాసం ఉంటున్నారు. మద్యానికి బానిసైన రామచంద్రన్ నెల రోజులుగా విధులకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్నాడు. ఈ క్రమంలో సోమవారం రాత్రి పక్క వీధిలో ఉంటున్న తన అక్క ఇంటికి వెళ్తున్నాని చెప్పి వెళ్లాడు. మంగళవారం వేకువ జామున తన అక్క ఇంటికి సమీపంలో ఉన్న చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సెంజి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టానికి తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

వరకట్న వేధింపులతో నవవధువు...

లోకేశ్వరి

రెడ్‌హిల్స్: తిరువళ్లూరు జిల్లా పొన్నేరి ముస్లింనగర్‌కు చెందిన లోకేశ్వరి (24)కి కాట్టావూరుకు చెందిన పన్నీరు అనే యువకుడితో జూన్ 27న వివాహం జరిగింది. కట్నంగా 5 సవర్ల బంగారు నగలు ఇస్తామని చెప్పిన యువతి తల్లిదండ్రులు 4 సవర్లు ఇచ్చారు. ఈ క్రమంలో మిగిలిన సవర నగలు తీసుకురావాలని భర్త, అత్తమామలు వేధించడంతో లోకేశ్వరి సోమవారం రాత్రి పడక గదిలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టానికి తరలించారు. పన్నీరు, అతని కుటుంబీకుల వద్ద దర్యాప్తు చేస్తున్నారు.

జిల్లాలో 55 మంది గొలుసు దొంగలు

✦ ఆరు ఘటనల్లో ముగ్గురు నిందితుల అరెస్టు

సీఐ గోపికి రివార్డు అందజేస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి జిల్లాలో 55 మంది బంగారు గొలుసు దొంగలు ఉన్నారు.. వారిపై నెల్లూరు, చిత్తూరు పోలీసుల సహకారంతో నిఘా పెట్టాం.. వారిని నిలువరించేందుకు ప్రత్యేక బృందం పనిచేస్తోంది' అని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. శ్రీ కాళహస్తి సమీప ప్రాంతాల్లో గత కొంతకాలంగా చైన్ స్నాచింగ్‌కు పాల్పడుతూ అరెస్టైన ముగ్గురు నిందితుల వివరాలను మంగళవారం డీపీవోలో వెల్లడించారు. స్వాధీనం చేసుకున్న సుమారు 180 గ్రాముల బంగారు నగలను మీడియా ఎదుట ప్రదర్శించారు. ఎస్పీ మాట్లాడుతూ.. 'డీఎస్పీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు శ్రీకాళహస్తి - తిరుపతి మార్గంలోని నంది రెస్టారెంట్ వద్ద సోమవారం ముగ్గురు నిందితులను అరెస్టు చేశాయి. ఆరు ఘటనల్లో నిందితులైన వీరిని తమిళనాడు రాష్ట్రం మేల్లైకుటూరు పంచాయతీ వండలూరుకు చెందిన మణిమారన్ (29), వెంకటగిరికి చెందిన మారిమాణిక్యం (25), శ్రీకాళహస్తి భాస్కర్‌పేటకు చెందిన కొట్టంబేటి రాజ (20)గా గుర్తించారు. ప్రధాన నిందితుడు మణిమారన్‌పై 40 వరకు గొలుసు దొంగతనాల కేసులు ఉన్నాయి. ఐదేళ్లుగా నిందితులు జిల్లాలో గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్నారు. చెడు వ్యసనాలకు బానిసలైన వీరు.. ఒంటరిగా వెళ్తున్న మహిళల మెడలో మంగళసూత్రాలు కాజేస్తారు. వీరి నుంచి సుమారు 180 గ్రాముల బంగారు ఆభరణాలు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. కేసులో ప్రతిభ కనబరిచిన అదనపు ఎస్పీ నాగభూషణరావు, డీఎస్పీ శ్యామ్‌సుందర్, శ్రీకాళహస్తి పట్టణ సీఐ గోపి, పీసీలు హేమాద్రి, శంకరయ్య, అరుణ్‌కుమార్, హోంగార్డు బాల గంగాధర్‌రెడ్డికి ఎస్పీ రివార్డులు ప్రకటించారు. సమావేశంలో అదనపు ఎస్పీ వెంకట్రావు, నాగభూషణరావు, డీఎస్పీ నరసింహమూర్తి, సీఐ గోపి పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

ప్రభుత్వమే ఆదరవు చూపాలి

జీడీ నెల్లూరు: జైన్ పరిశ్రమ ఎదుట ఉన్న ట్రాక్టర్లు

● పలుకుబడికి చెక్ పెట్టి.. సిండికేట్లను దారిలోకి తెస్తేనే!

● మామిడిపై సీఎం సమీక్షించాలని అన్నదాతల వేడుకోలు

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: మామిడి రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నడూ లేని విధంగా అదనపు రాయితీ ఇస్తానని ప్రకటించింది. తోతాపురి కాయలు విక్రయిస్తే కిలోకు రూ.4 ప్రభుత్వం అదనంగా ఇచ్చేలా రూ.200 కోట్ల వరకు భారాన్ని భరిస్తానని వెల్లడించింది. అయితే గుజ్జు పరిశ్రమలు, ర్యాంపుల నిర్వాహకులు ఆశించిన ధర ఇవ్వకపోవడంతో అన్నదాతలు నిరాశకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో సొంత నియోజకవర్గం కుప్పంలో బుధవారం పర్యటించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మామిడి రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై పరిశ్రమ వర్గాలు, అధికారులతో సమీక్షించి ఓ పరిష్కారాన్ని చూపితే ప్రయోజనం ఉంటుంది.

ఈ ఏడాది ఆశించిన దాని కన్నా అధికంగా తోతాపురి దిగుబడులు వచ్చాయి. గతంతో పోలిస్తే సరాసరి లక్ష- 1.20 లక్షల టన్నులు ఎక్కువగా ఉంది. పొరుగునే ఉన్న క్రిష్ణగిరి జిల్లాలోనూ ఇదే పరిస్థితి తలెత్తడంతో అక్కడి నుంచే ఉమ్మడి చిత్తూరు జిల్లాకు మామిడి వస్తోంది. సీజన్ ప్రారంభంలోనే కిలోకు రూ.8 చెల్లించాలని వ్యాపారులకు.. చిత్తూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లు సుమిత్‌కుమార్, వెంకటేశ్వర్ సూచించినా సిండికేట్ కారణంగా ఆ ధర రావడం లేదు. ప్రస్తుతం అత్యధిక పరిశ్రమలు కిలోకు రూ.5 మాత్రమే ఇవ్వడం, టోకెన్లు దొరక్కపోవడంతో అన్నదాతలు ఆగ్రహంగా ఉన్నారు.

రూ.5 ఇప్పిస్తే ఉపశమనం

మరోవైపు గుజ్జు పరిశ్రమలు కిలోకు రూ.5-6 మాత్రమే ఇస్తున్నాయి. ర్యాంపుల నిర్వాహకులు రూ.2-3 చెల్లిస్తున్నారు. ప్రభుత్వం ప్రస్తుతం ప్రకటించిన కిలోకు రూ.4కు అదనంగా మరో రూపాయి ఇస్తే ఎంతోకొంత కష్టాల నుంచి గట్టెక్కుతారు.

అన్నదానంలో వినియోగిస్తేనే..

అంతర్జాతీయ మార్కెట్‌లో మామిడి గుజ్జుకు డిమాండ్ లేదని గుజ్జు పరిశ్రమల ప్రతినిధులు అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో దేశీయంగా మార్కెట్ పెరిగితేనే మామిడి రైతులకు కష్టాలు తప్పుతాయి. ఎప్పటి నుంచో పారిశ్రామికవర్గాలు కోరుతున్న విధంగా రాష్ట్రంలో ప్రముఖ ఆలయాలైన తిరుమల, శ్రీశైలం, విజయవాడ దుర్గమ్మ, శ్రీకాళహస్తి, కాణిపాకంలో నిర్వహించే అన్నదానంలో మామిడి రసాన్ని అందిస్తే ప్రస్తుతానికి ఉపశమనం లభిస్తుంది. గతంలోనే ఈ ప్రతిపాదన ముఖ్యమంత్రి ముందుకు వచ్చినా ఆ దిశగా అడుగులు వేయలేదు.

కొన్ని స్థానిక పరిశ్రమలతో తలనొప్పి..

గంగాధరనెల్లూరు మండలంలోని జైన్ పరిశ్రమ.. మిగతావాటితో పోలిస్తే ధర ఎక్కువ ఇస్తోంది. కొన్ని పరిశ్రమల ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నాయి. ర్యాంపులు కిలోకు రూ.2-3 మాత్రమే ఇస్తున్నాయని.. తాము రూ.4 మాత్రమే చెల్లిస్తామని స్పష్టం చేస్తున్నారు. ఇటువంటి వాటిపై ఉక్కుపాదం మోపేలా అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వాలి. తద్వారా సిండికేట్‌కు చెక్ పెట్టినట్లవుతుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు తమకున్న పలుకుబడితో ఇష్టారాజ్యంగా టోకెన్లు తీసుకుని మిగతా రైతులకు అన్యాయం చేయకూడదని స్పష్టమైన ఆదేశాలివ్వాలి.

కుంగిన దారి ప్రాణాలు మింగేసేలా..!

తిరుపతి నుంచి రేణిగుంట వెళ్లే మార్గంలో ప్రమాదం పొంచి ఉంది. శెట్టిపల్లి రైల్వే లెవల్‌క్రాస్ సమీపంలో భూగర్భ డ్రైనేజీ పైపులు లీకేజీ కారణంగా రహదారి కుంగిపోయింది. వర్షాకాలంలో అనుకోని ఘటన జరగకముందే సంబంధిత అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.
- ఈనాడు, తిరుపతి

మందుల కొరత తీర్చండి

● 'ఈనాడు' ఫోన్‌ఇన్‌లో డీఎంహెచ్‌వోకు పలువురి నివేదన

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ప్రజల చెంతకు నాణ్యమైన వైద్యసేవలు చేర్చడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, ఆసుపత్రుల అవసరాలకు అనుగుణంగా సకాలంలో మందులు సరఫరా అయ్యేలా చూస్తామని డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్ తెలిపారు. వైద్యసేవల్లోని లోటుపాట్లు, రోగుల సమస్యలపై 'ఈనాడు' ఆధ్వర్యంలో మంగళవారం ఆయనతో 'ఫోన్‌ఇన్' నిర్వహించగా.. ప్రజల ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

? ప్రశ్న: చిల్లకూరు పీహెచ్‌సీలో మందులు ఇవ్వడం లేదు. సూది మందులు వేయడం లేదు. మా తల్లి పడకపై ఉండగా అవసరమైన మందులు ఇవ్వడం లేదు. ఏఎన్ఎం గ్రామానికి వస్తున్నా ఫలితం లేదు. - చంద్రశేఖర్, చిల్లకూరు

✓ డీఎంహెచ్‌వో: నెలరోజులకు సరిపడా మందులను సాయంత్రానికల్లా మీ ఇంటికి పంపిస్తాం. ఇండెంట్ పెట్టిన మందులను త్వరగా తెప్పిస్తాం. పీహెచ్‌సీని తనిఖీ చేసి లోటుపాట్లు గుర్తించి సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటా. సంబంధిత మెడికల్ ఆఫీసర్ నుంచి నివేదిక తెప్పించుకుంటాం. గ్రామాల్లో ఏఎన్ఎం, ఆరోగ్యశాఖ సిబ్బంది సేవలు మెరుగుపరుస్తాం.

? చిన్నేరి పీహెచ్‌సీలో సిబ్బంది సక్రమంగా పనిచేయడం లేదు. అడిగితే స్టాఫ్ నర్సు, అటెండర్ లేరని.. దానివల్ల ఆలస్యం అవుతోందని చెబుతున్నారు. టీకాలు, సూది మందులు వేసుకోవడానికి ఇబ్బందులు తప్పడం లేదు. మందుల కోసం క్యూలో నిలబడాల్సి వస్తోంది. - జయచంద్ర, చిన్నేరి గ్రామం

✓ మందుల పంపిణీలో జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటాం. సాధారణ బదిలీల్లో భాగంగా అక్కడున్న స్టాఫ్‌నర్సు మరోచోటకు వెళ్లారు. కొత్త నియామకంపై కడప రీజినల్ డైరెక్టర్‌కు నివేదించాం. మరో రెండు నెలల్లో కొత్త స్టాఫ్‌నర్సు వస్తారు. చిత్తూరు కమిటీకి తెలియజేసి త్వరలో అటెండర్‌ను నియమిస్తాం.

? బీఎన్‌కండ్రిగ పీహెచ్‌సీలో రాత్రివేళ వైద్యులు, సిబ్బంది ఉండరు. చికిత్స అందడం లేదు. క్షయకు మందులు అడిగితే లేవంటున్నారు. చిన్న పిల్లలకు టీకాలు వేయడం లేదు. - రామ్మూర్తి, బీఎన్ కండ్రిగ

✓ వారం రోజులుగా మందుల కొరత ఉన్నది వాస్తవమే. ప్రధాన డ్రగ్ స్టోర్ నుంచి జాప్యం నెలకొనడంతో ఇబ్బందులు ఉన్నాయి. అన్నిరకాల మందులు త్వరలో అందుబాటులోకి తెస్తాం. నిరంతరం వైద్యసేవలు అందేలా సిబ్బంది పనితీరుపై ఆరా తీస్తాం.

? శ్రీకాళహస్తి భాస్కర్‌పేట యూపీహెచ్‌సీలో రక్తపరీక్షలు చేయడం లేదు. జ్వరాలు, వాంతులు, విరేచనాలతో అక్కడికి వెళ్తే పట్టించుకోవడం లేదు. వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. - గోపాల్ నాయుడు, శ్రీకాళహస్తి

✓ వ్యాధి నిర్ధారణకు ప్రతి పీహెచ్‌సీ, యూపీహెచ్‌సీల్లో రక్త పరీక్షలు చేయాలి. ఇకపై రోజూ పరీక్షలు చేసేలా చూస్తాం. వైద్యులు విధుల్లో ఎందుకులేరో ఆరా తీస్తా. క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు ఒకరైనా ఆస్పత్రిలో ఉండాలి.

? మల్లం పీహెచ్‌సీలో రాత్రివేళ చికిత్స అందడం లేదు. ఒకే గదిలో అన్ని సేవలు ఉండటంతో సెలైన్ ఎక్కించుకోవాలన్నా కష్టమే. మందులు సక్రమంగా ఇవ్వడం లేదు. - శ్రీనివాసులు, మల్లం

✓ పీహెచ్‌సీ భవన నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. గదుల కొరత ఉంది. ఎప్పటికప్పుడు మందులు తెచ్చుకోవడంతో అన్ని రకాల మందులు ఉండటం లేదు.

? చిన్నపాండూరు పీహెచ్‌సీలో ఎఫ్ఎన్‌వోగా పనిచేస్తున్నా.. మూడు నెలలుగా జీతం రాలేదు. స్టాఫ్‌నర్సు, అటెండర్ లేనందున పని ఒత్తిడి తట్టుకోలేక పోతున్నాం. - కె.సునీత, ఎఫ్ఎన్‌వో, చిన్నపాండూరు

✓ సాంకేతిక ఇబ్బందులతో జీతం మంజూరులో సమస్య వచ్చి ఉంటుంది. పరిశీలించి చర్యలు తీసుకుంటా. స్టాఫ్ నియామకంపై ఉన్నతాధికారులకు తెలియజేశాం. త్వరలో కొత్త సిబ్బంది వస్తారు. మెడికల్ ఆఫీసర్ సూచనల మేరకు విధులు నిర్వహించండి. త్వరలో నేను పరిశీలిస్తా.

సీఎం పర్యటన షెడ్యూల్ ఇలా..

కుప్పం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధ, గురువారాల్లో కుప్పంలో పర్యటించనున్నారు. బుధవారం.. ● మధ్యాహ్నం 12.30: శాంతిపురం మండలం తుమ్మిశి హెలిప్యాడ్‌కు రాక. ● 12.50: ఏపీ మోడల్ స్కూల్ వద్ద బహిరంగ సభ ● 1.30 - 3: పలు ప్రారంభోత్సవాలు, సంక్షేమ పథకాల పంపిణీ, బహిరంగ సభలో ప్రసంగం. ● 3.00-4.00: ప్రభుత్వ కార్యక్రమాల ఒప్పందాలు, పథకాల స్టాళ్ల సందర్శన. ● 4.35-7: తిమ్మరాజుపల్లెలో ఇంటింటా ప్రజలతో మాటామంతీ. ● 7.05: శివపురంలోని స్వగృహంలో రాత్రి బస.

గురువారం.. 10.35-12.05: కుప్పం ప్రభుత్వాస్పత్రిలోని నెర్వ్ సెంటర్ ప్రారంభోత్సవం. 12.15-1.30: శివపురంలోని స్వగృహంలో అధికారులతో సమీక్ష. 2.30-4.00: తెదేపా శ్రేణులతో సమావేశం. 4.05: తుమ్మిశి హెలిప్యాడ్ నుంచి బెంగళూరుకు పయనం.

వైద్యురాలికి సత్కారం

విజయవాడ, న్యూస్‌టుడే: వైద్యుల దినోత్సవం సందర్భంగా విజయవాడ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో మంత్రి సత్యకుమార్, వీసీ చంద్రశేఖర్, ఏపీ మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీహరిరావు నుంచి తిరుపతికి చెందిన డాక్టర్ టి.భారతి అవార్డు అందుకున్నారు.

నాడు కన్నేశారు.. నేడు దున్నేశారు

● పేదల భూములు ఆక్రమించి సాగు చేస్తున్న వైనం

శ్రీకాళహస్తి: భీమవరం అక్కన్నగుంట చెరువు సమీపంలో సాగుకు సిద్ధం చేసిన గిరిజనుల భూమి

శ్రీకాళహస్తి, ఏర్పేడు, న్యూస్‌టుడే: 'నాడు- నేడు' అంటూ వైకాపా హయాంలో పాఠశాలల్లో అభివృద్ధి పనులు మాత్రం అరకొర చేసిన ఆ పార్టీ నేతలు.. కబ్జాల పర్వాన్ని మాత్రం కొనసాగించారు. ఆ పార్టీ హయాంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలకు ప్రణాళిక వేసుకున్న సదరు నేతలు ఇప్పుడు ఆ భూములను చదును చేసి వ్యవసాయ పనులు చేస్తున్నారు. శ్రీకాళహస్తి మండలం భీమవరం గ్రామానికి సమీపంలోని అక్కన్నచెరువు ఆనుకుని ప్రభుత్వ స్థలంలో ఎస్టీలు పూరిళ్లు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. ప్రస్తుతం పక్కా ఇళ్లు అందుబాటులోకి రావడంతో ఆ స్థలాన్ని వదలిపెట్టారు. వైకాపా హయాంలో కొందరు రాజకీయ అండతో ఈ స్థలాన్ని ఆక్రమించాలని చూశారు. ఎన్నికలు రావడంతో అప్పట్లో ఆగిపోయిందని గ్రామస్థులు చెబుతున్నారు.

దశల వారీగా కబ్జా..

ఇక్కడున్న స్థలాన్ని చుట్టూ పొలాలు కలిగిన భూస్వామి, రైతులు రాత్రి వేళల్లో జేసీబీ సాయంతో చదును చేసి తమ పొలాల్లోకి కలిపేసుకుంటున్నారు. ఏళ్ల క్రితం తమ కోసం ఇచ్చిన స్థలాలను ప్రస్తుతం అక్కడి వారు కబ్జా చేయడంపై ఎస్టీలు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. వారి ప్రయత్నాలు అడ్డుకోవాలని కోరుతున్నారు.

పరిశీలించి చర్యలు

కబ్జా విషయం మా దృష్టికి రాలేదు. సంబంధిత గ్రామ విస్తరణాధికారులతో మాట్లాడతాం. కబ్జాలకు అవకాశం లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటాం.
- జనార్దన్‌రాజు, తహసీల్దార్, శ్రీకాళహస్తి

కోరినంత.. ఇసుక

■ నిల్వ కేంద్రాల్లో ఏర్పాట్లు

జిల్లాలో ఇసుక నిల్వ కేంద్రాలు: 3 (తిమ్మినాయుడుపాలెం (కాటన్‌మిల్లు), అవిలాల, గాజులమండ్యం)
రోజుకు అవసరం: 5 వేల టన్నులు (అంచనా)
ప్రస్తుతం ఉన్న నిల్వ: 20 వేల టన్నులు
టన్ను ఇసుక ధర: రూ.700

జీవకోన (తిరుపతి), న్యూస్‌టుడే: జిల్లాలో ఇసుక కొరత రాకుండా అధికారులు చర్యలు చేపట్టారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా నిల్వలు పెంచుకోవాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రానున్న రోజుల్లో రోజుకు ఎంత ఇసుక అవసరం ఉంటుందన్న అంచనాతో ఆ కేంద్రాల్లో నిల్వలు పెంచుకునేలా ఏర్పాట్లు చేశారు. వర్షాల నేపథ్యంలో నదుల్లో ఇసుక లభ్యత ఉండని కారణంగా రెగ్యులర్ డీసిల్టింగ్ కేంద్రాలతోపాటు ఇతర ప్రాంతాల్లోని నదుల్లోనూ ఇసుక సేకరించేందుకు మైనింగ్ శాఖ అధికారులు వెసులుబాటు కల్పించారు.

కాటన్ మిల్లు సమీపంలోని విక్రయ కేంద్రంలో నిల్వలు

రాజంపేటతోపాటు జిల్లాలో స్వర్ణముఖి పరివాహక ప్రాంతంలోని పెళ్లకూరు, కోట మండలం గూడలి నుంచే కాకుండా చంద్రగిరి మండలం భీమవరం, రంగంపేట నుంచి తీసుకొనేలా ఏర్పాట్లు చేసుకున్నారు. నాలుగు టన్నుల సామర్థ్యంతో ట్రాక్టర్ ఇసుకను రూ.2800కు విక్రయిస్తున్నారు.

కేంద్రాల్లోనే కొనుగోలు చేయాలి

నదులు, కాలువ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు ఉచిత ఇసుక పథకాన్ని ఉపయోగించుకుంటున్నారని, వారి ముసుగులో అక్రమార్కులు చేస్తున్న దందాకు ఎవరూ మద్దతు పలకవద్దని అధికారులు కోరుతున్నారు. నాణ్యమైన ఇసుక లభ్యత ఉన్న విక్రయ కేంద్రాలను ఆశ్రయించాలని సూచిస్తున్నారు.

మాఫియాతో ఖజానాకు తూట్లు

జిల్లాలో గడిచిన ఐదు నెలలుగా ఇసుక మాఫియా అక్రమ తవ్వకాలతో ప్రభుత్వ ఖజానాకు తూట్లు పడ్డాయి. ఇసుక అక్రమ తరలింపులు పెద్దఎత్తున జరిగిన నేపథ్యంలో పట్టణ, నగర వాసుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇసుక విక్రయ కేంద్రాలు వెలవెలబోయాయి. నామమాత్రపు ధరకు ప్రభుత్వం ఇసుక విక్రయించినా కొనేవారు లేకుండాపోయారు. చివరకు భవన నిర్మాణ సంస్థలు, డెవలపర్లు సైతం అడ్డదారులను ఆశ్రయించే పరిస్థితులు ఉండటంతో జిల్లా యంత్రాంగం సమస్యలపై దృష్టిసారించింది.

www.JANAKULA.IN

నాణ్యత లేకున్నా కొని.. తితిదే ఖజానాకు గండికొట్టి!

● శ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీ యంత్ర పరికరాల కొనుగోలులోనూ అవినీతి

విజిలెన్స్ నివేదిక బహిర్గతమైతేనే..

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాటి వైకాపా అక్రమాలు, అవకతవకలు, నిబంధనల ఉల్లంఘనలపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. ఐదేళ్లలో తీసుకున్న నిర్ణయాలు, జరిగిన అవినీతిని విజిలెన్స్ అధికారులు నిగ్గు తేల్చి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. వీటిని తిరుమల తిరుపతి దేవస్థానానికి పంపి చర్యలకు సిఫార్సు చేయాల్సిన బాధ్యత సర్కార్‌పై ఉంది. నాటి తితిదే ఛైర్మన్లు, ఉన్నతాధికారుల పాత్ర ఏంటో బహిర్గతం కానుంది.

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: ఐదేళ్ల వైకాపా పాలనలో పాలకమండలిలోని పెద్దలు, కొందరు అధికారులు తితిదేను భ్రష్టు పట్టించారు. చివరికి చంద్రగిరి మండలం నర్సింగాపురంలోని శ్రీశ్రీనివాస ఆయుర్వేద ఫార్మసీకి అవసరమైన యంత్ర పరికరాల్లోనూ నాణ్యత లేనివి కొనుగోలు చేశారనే విమర్శలున్నాయి. రూ.3.90 కోట్లతో కొన్న యంత్రాలు.. ఔషధాల తయారీకి వినియోగించలేని దుస్థితిలో ఉన్నాయంటే నాటి పాలకులు ఎలా వ్యవహరించారో అర్థమవుతోంది. 2022 ఫిబ్రవరి 17న ఇలాంటి యంత్రాన్ని సరఫరా చేసేందుకు తితిదే ధర్మకర్తల మండలి సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. అసలు మందులు తయారు చేసే యంత్రాలు ఒకటి కూడా సరిగా పనిచేయడం లేదని ప్రయోగాత్మకంగా పరీక్షించిన రోజే వాటి డొల్లతనం బయటపడిందని ప్రస్తుత తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి ఆరోపిస్తున్నారు. యంత్ర పరికరాలు సరఫరా చేసే సంస్థకు అసలు అంత సామర్థ్యం ఉందా? లేదా? అని ముందుగానే పరిశీలించాలి. ఇలాంటివి జరగకుండా ఆఘమేఘాలపై హైదరాబాద్‌కు చెందిన సంస్థకు కట్టబెట్టడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి ఘటనలపై స్పందించి ఇప్పటికైనా చర్యలు తీసుకుంటే భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు జరగవు.

ఫ్లోబస్.. ప్రారంభం

తిరుపతి (మహిళా వర్సిటీ): శ్రీపద్మావతి మహిళా వర్సిటీలో సోమవారం ఎడోధ్వజ సంస్థకు చెందిన ఫ్లోబస్‌ను వీసీ ఆచార్య వి.ఉమ ప్రారంభించారు. వర్సిటీ టీబీఐలో ఇంక్యుబేటీ మధులాష్‌బాబు దీనిని రూపొందించారన్నారు. రిజిస్ట్రార్ రజిని, టీబీఐ సీఈవో సూర్యకుమార్, ఎడోధ్వజ సీఈవో మధులాష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రయోగశాలను పరిశీలిస్తున్న వీసీ ఉమ తదితరులు

ఓటేరులో వితంతు పింఛన్ అందజేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

జిల్లాలో 95.89% పింఛన్ల పంపిణీ

తిరుపతి (భవానీనగర్, నగరం): ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. మంగళవారం 2,49,054 మందికి రూ.106.65 కోట్లు (95.89%) పంపిణీ చేశారు. తిరుపతి గ్రామీణ మండలం ఓటేరు పంచాయతీలో కలెక్టర్ వెంకటేశ్వర్.. డీఆర్‌డీఏ పీడీ శోభన్ బాబు తదితరులతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు.

పుష్పయాగానికి శాస్త్రోక్తంగా అంకురార్పణ

ఆలయంలో విశ్వక్సేనుల ఉత్సవ ఊరేగింపు

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలో జరగనున్న పుష్పయాగానికి మంగళవారం సాయంత్రం అంకురార్పణ గావించారు. ఇందులో భాగంగా శ్రీవిష్వక్సేనులవారు ఆలయ మాడవీధుల్లో విహరించారు. బుధవారం ఉదయం 9.30 గంటలకు ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం, మధ్యాహ్నం ఒంటి గంట నుంచి నాలుగు గంటల వరకు వేడుకగా పుష్పయాగం నిర్వహించనున్నారు. సాయంత్రం స్వామివారి ఊరేగింపు జరగనుంది. ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో మునికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఏడు పాఠశాలల్లో ఆధార్ శిబిరాలు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: ఆధార్ ధ్రువపత్రాలు లేని విద్యార్థుల సౌలభ్యం కోసం బుధవారం నుంచి జిల్లా వ్యాప్తంగా ఏడు పాఠశాలల్లో నమోదు కేంద్రాలు ప్రారంభిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. తిరుపతిలోని ఎస్పీజేఎన్ఎం, తిరుచానూరు, గూడూరు (బాలికలు, బాలికలు), నాయుడుపేట (బాలురు), ఊరందూరు, పుత్తూరు (బాలికలు) జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో కేంద్రాలు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఉపయోగించుకోవాలని డీఈవో కోరారు.

ఇంటర్ ప్రవేశాలు.. కొలిక్కి

■ ప్రైవేటుకంటే మిన్నగా నమోదు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జిల్లాలో జూనియర్ కళాశాలల ప్రవేశాలు కొలిక్కి వచ్చాయి. తల్లికి వందనం పథకం అమలులో భాగంగా ప్రథమ సంవత్సరం ప్రవేశాల ప్రక్రియకు జూన్ 30వ తేదీతో ముగింపు పలికారు. జిల్లాలోని 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 27,962 మంది విద్యార్థులు, 119 ప్రైవేటు కళాశాలల్లో 23,292 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందినట్లు అధికారులు వెల్లడించారు. కూటమి ప్రభుత్వం ప్రస్తుత విద్యావిధానంలో తీసుకొచ్చిన మార్పులు, ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం పథకం వంటివాటికి ఆకర్షితులై ఎక్కువమంది విద్యార్థులు చేరినట్లు చెబుతున్నారు. ఇప్పటివరకు నమోదైన వారిలో అర్హులైన విద్యార్థులకు త్వరలో తల్లికి వందనం పథకం అమలు చేయనున్నారు.

● హైస్కూల్ ప్లస్‌లో నిరాశాజనకం.. జిల్లాలో మొత్తం 29 హైస్కూల్ ప్లస్‌లు ఉన్నాయి. వాటిలో ఈ ఏడాది ప్రథమ సంవత్సరంలో 599 మంది మాత్రమే చేరారు. రెండంకెల ప్రవేశాలు ఆరుచోట్ల మాత్రమే ఉన్నాయి. పాలమంగళంలో ఒకరు చేరగా చిల్లకూరు (బాలికలు), చిట్టేడు, చెంబేడులో చేరికలే నమోదు కాలేదు.

6లో రైతేరాజు

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY & SCIENCES : TIRUPATI
(AUTONOMOUS)
Venkatapuram (V), Karakambadi Road, Renigunta (M), Tirupati. AP
NBA & NAAC Accredited Institution
17 Years of Academic Excellence and for Discipline
Trusted by 76 Recruiters for on campus drives
B.Tech - CSE, AI&ML, AI&DS, CSE (Data Science), CSIT, CSE (Cyber Security), ECE, EEE, Mech Engg. and Civil Engg.
M.Techs - Computer Science & Engineering, Digital electronics & Communication Systems, Power systems, Production Engineering & Engineering Design, Structural Engineering, Master of Business Administration, Master of Computer Applications.
Contact - 9701591084
Date:01-07-2025
Sd/- PRINCIPAL

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, న్యూస్‌టుడే: టోకెన్లు లేని భక్తులకు 10 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. సోమవారం శ్రీవారిని 78,730 మంది దర్శించుకోగా రూ.5.30 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

104FM Tirupati
104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9000180635

గంజాయి పీలుస్తూ.. డ్రోన్ కెమెరాకు చిక్కి..

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు-తిరుపతి మార్గంలోని హోటల్ గ్రాండ్ రిడ్జ్ సమీపంలోని ఓ పాత భవనంలో గంజాయి పీలుస్తూ నలుగురు యువకులను పోలీసుల డ్రోన్ కెమెరాలు గుర్తించాయి. ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు గంజాయి స్థావరాలపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేకంగా నిఘా పెట్టారు. పాత భవనంలో నలుగురు యువకులు అనుమానాస్పదంగా కనిపించడంతో అప్రమత్తమైన ఈగల్ టీం అక్కడకు చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. గంజాయి పీలుస్తున్నట్లు గుర్తించి తిరుచానూరు పోలీసు స్టేషన్‌కు అప్పగించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను డ్రగ్స్‌కు దూరంగా ఉండేలా చూడాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

పాత భవనంలో ఉన్న యువకులు

జిల్లాలో 55 మంది గొలుసు దొంగలు

సీఐ గోపికి రివార్డు అందజేస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: 'జిల్లాలో 55 మంది బంగారు గొలుసు దొంగలు ఉన్నారు.. వారిపై నెల్లూరు, చిత్తూరు పోలీసుల సహకారంతో నిఘా పెట్టాం.. వారిని నిలువరించేందుకు ప్రత్యేక బృందం పనిచేస్తోంది' అని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పేర్కొన్నారు. శ్రీకాళహస్తి సమీప ప్రాంతాల్లో కొంతకాలంగా ఛైన్ స్నాచింగ్‌కు పాల్పడుతూ అరెస్టైన ముగ్గురు నిందితుల వివరాలను మంగళవారం డీపీవోలో వెల్లడించారు. 'డీఎస్పీ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు శ్రీకాళహస్తి - తిరుపతి మార్గంలోని నంది రెస్టారెంట్ వద్ద సోమవారం ముగ్గురు నిందితులను అరెస్టు చేశాయి. ఆరు ఘటనల్లో నిందితులైన వీరిని తమిళనాడు రాష్ట్రం వండలూరుకు చెందిన మణిమారన్ (29), వెంకటగిరికి చెందిన మారిమాణిక్యం (25), శ్రీకాళహస్తి భాస్కర్‌పేటకు చెందిన కొట్టంబేటి రాజ (20)గా గుర్తించారు. ప్రధాన నిందితుడు మణిమారన్‌పై 40 వరకు గొలుసు దొంగతనాల కేసులు ఉన్నాయి. వ్యసనాలకు బానిసలైన వీరు ఐదేళ్లుగా జిల్లాలో గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీరి నుంచి సుమారు 180 గ్రాముల బంగారు ఆభరణాలు, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. అదనపు ఎస్పీ నాగభూషణరావు, డీఎస్పీ శ్యామ్‌సుందర్, శ్రీకాళహస్తి పట్టణ సీఐ గోపి, పీసీలు హేమాద్రి, శంకరయ్య, అరుణ్‌కుమార్, హోంగార్డు బాల గంగాధర్‌రెడ్డికి ఎస్పీ రివార్డులు ప్రకటించాం' అని ఎస్పీ తెలిపారు.

దుండగుడిని పట్టుకున్న స్థానికులు

వృద్ధురాలికి బంగారాన్ని అప్పగిస్తున్న ఎస్సై రామస్వామి

సత్యవేడు, న్యూస్‌టుడే: వృద్ధురాలి మెడలో బంగారు గొలుసును తెంపి పరుగులు తీస్తున్న దుండగుడిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన సత్యవేడులో మంగళవారం చోటు చేసుకుంది. స్థానిక కుమ్మరిగుంట కాలనీ, పాపానాయుడువీధికి చెందిన వృద్ధురాలు నాగమ్మ బజారుకెళ్లి వస్తుండగా ఆమె మెడలోని నాలుగు సవర్ల బంగారు సరుడిని ఓ దుండగుడు లాక్కొని పారిపోయేందుకు యత్నించాడు. ఆమె కేకలు వేయడంతో స్థానికులు, చికెన్ చిన్నా, జగన్ వెంబడించి స్థానిక చాముండేశ్వరి థియేటర్ వద్ద పట్టుకున్నారు. నిందితుడిని, బంగారు గొలుసును పోలీసులకు అప్పగించారు. నిందితుడు తమిళనాడురాష్ట్రం చెదులపాకానికి చెందిన ప్రదీప్‌గా గుర్తించారు. పోలీసులు బంగారు గొలుసును బాధిత వృద్ధురాలికి అప్పగించారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జి.ఎస్.టి. 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

ఆయిల్‌పామ్ సాగు.. ప్రభుత్వ సహకారం బాగు

పుత్తూరు, న్యూస్‌టుడే: రైతుల ఆర్థికాభివృద్ధికి ఆయిల్‌పామ్ సాగు ఎంతో దోహదపడుతుంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ప్రస్తుతం ఈ సాగు విస్తరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో వంటనూనెల ధరలు బాగా పెరిగిపోయాయి. వినియోగదారులకు సరిపడా దొరకని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని ఉద్యానశాఖ అధికారులకు లక్ష్యం నిర్దేశించింది. దీంతో ఆ శాఖ అధికారులు గ్రామాల్లో రైతులకు సాగుపై అవగాహన కల్పిస్తున్నారు.

చిత్తూరు జిల్లాలో నగరి, విజయపురం, నిండ్ర, ఎస్ఆర్‌పురం మండలాల్లో సుమారు 300 ఎకరాల్లో, తిరుపతి జిల్లాలో పుత్తూరు, శ్రీకాళహస్తి, గూడూరు, వడమాలపేట సూళ్లూరుపేట తదితర ప్రాంతాల్లో 500 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. సాగు విస్తీర్ణం మరింత పెరిగేలా అధికారులు చర్యలు చేపడుతున్నారు. మనదేశం ఏటా విదేశాల నుంచి 50 శాతం వంటనూనె దిగుమతి చేసుకుంటోంది. ఈ కొరతను అధిగమించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అనేక రాయితీలు ఇచ్చి ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తున్నాయి. నీటి వసతి ఉన్న భూముల్లో పండిస్తే లాభాలు పొందొచ్చు.

● **రాయితీలివీ:** బిందుసేద్యం పరికరాలు 90 శాతం రాయితీపై రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోంది. మొక్క ప్రైవేటుగా కొంటే రూ.400-500 ఉంటుంది. ప్రభుత్వమే కంపెనీలకు నగదు చెల్లించి.. రైతులకు ఉచితంగా మొక్కలిచ్చేలా చర్యలు చేపట్టింది. దీనికి తోడు సంవత్సరానికి మొక్కలకు ఎరువుల కోసం రూ.11 వేలు, అంతర పంటల కోసం నాలుగేళ్ల పాటు రూ.11 వేలు అందిస్తారు. మొక్క ఒకసారి నాటితే 30-35 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుంది. నాటిన నాలుగేళ్ల వరకు అంతర పంటలుగా కూరగాయలు, ఆకుకూరలు, వేరుసెనగ, మిరప, టమాటా సాగు చేసుకోవచ్చు. నాలుగో ఏట దిగుబడి వస్తుంది.

● **ఆసక్తి చూపుతున్న రైతులు:** పుత్తూరు మండలం తిమ్మరాజు కండ్రిగ గ్రామానికి చెందిన రైతు సుధాకర్ రాజు తనకున్న నాలుగెకరాల్లో మొక్కలు నాటారు. ప్రస్తుతం ఇతర పంటల వల్ల నష్టాలు తప్ప ఆదాయం రావడం లేదని, దీంతో ఆయిల్‌పామ్ వైపు మొగ్గు చూపుతున్నట్లు పేర్కొన్నారు. తడుకు గ్రామంలో సుమారు 10 ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారు. మరికొందరు రైతులు కూడా సుముఖత చూపుతున్నారు. సాగు చేసేందుకు రైతులు ఎవరైనా ముందుకొస్తే స్థానిక ఉద్యానశాఖ అధికారులను సంప్రదిస్తే.. డాక్యుమెంటేషన్ పూర్తి చేసి వారికి మొక్కలు అందజేస్తామని ఉద్యానశాఖ ఏడీ కోటేశ్వరరావు పేర్కొన్నారు.

● **ఆదాయ వ్యయాలు:** ఎకరానికి రూ.40-50 వేల వరకు ఖర్చవుతుంది. 8-10 టన్నుల దిగుబడి వస్తుంది. పామాయిల్ టన్ను ధర ప్రస్తుతం రూ.22,500 వరకు ఉంది. ఎకరానికి రూ.2-2.50 లక్షల వరకు ఆదాయం లభిస్తుంది. ఖర్చులు పోను ఎకరానికి రూ.1.50 లక్షల ఆదాయం పొందొచ్చు.

చేనుకు చేవ.. రైతుకు తోవ

పంపిణీకి సిద్ధం చేస్తున్న పీఎండీఎస్ కిట్లు

పుంగనూరు, న్యూస్‌టుడే: పంట కాలంతో సంబంధం లేకుండా ప్రధాన పంటకు ముందుగా విత్తనాలు విత్తుకునే ప్రీ మాన్‌సూన్ డ్రై సోయింగ్(పీఎండీఎస్)ను ఎక్కువ మంది రైతులు అనుసరించేలా వ్యవసాయాధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గతేడాది 45,535 ఎకరాల్లో అమలు చేయగా ఈ ఏడాది 47,546 ఎకరాలకు విస్తరిస్తోంది.

జిల్లా వ్యాప్తంగా దుక్కులతో పొలాలను సిద్ధం చేస్తున్నారు. నవధాన్యాలతో పాటు ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు, నూనె గింజలు వంటి వివిధ విత్తనాలు వర్షాలకు ముందే భూమిలో చల్లాలి. వర్షాలకు అవి మొలకెత్తుతాయి. తొలుత ఆకుకూరలు కోతకు వస్తాయి. ఇవి పూర్తయ్యాక కూరగాయలు కోతకు వస్తాయి. తర్వాత వచ్చే చిరుధాన్యాలు, అపరాల దిగుబడులను అమ్ముకోవడం ద్వారా రైతుకు అదనపు ఆదాయం సమకూరుతుంది.

భూమికి సారం

పంటకు ప్రాణప్రదమైన భూమి పైపొర మట్టి కొట్టుకుపోకుండా పీఎండీఎస్ సాగు విధానం అడ్డుకుంటుంది. మొక్కలు సజీవ వేరు వ్యవస్థతో మట్టిని సారవంతం చేస్తాయి. 60 రోజుల తర్వాత ప్రధాన పంట సాగు చేసే కాలానికి అనుగుణంగా భూమిలో కలియ దున్నితే పచ్చిరొట్ట ఎరువుగా ఉపయోగపడుతుంది. పోషక విలువలతో కూడిన నవధాన్య పంట పశువులకు పచ్చిమేతగా పనికొస్తుంది. నేల గుల్లబారి వానపాములు వృద్ధి చెందుతాయి. నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది. వేర్ల ద్వారా భూమిలో వివిధ సూక్ష్మజీవులు పెరిగి ప్రధాన పంటకు కావాల్సిన సూక్ష్మ, స్థూల పోషకాలు లభిస్తాయి. మంచి దిగుబడులు వస్తాయి. పీఎండీఎస్ విధానంలో బహుళ ప్రయోజనాలు ఉన్నందున రైతులను ఆ దిశగా ప్రోత్సహిస్తున్నామని జిల్లా ప్రకృతి వ్యవసాయ ఏడీపీ వాసు తెలిపారు.

గొర్రెల్లో కాలిపుండ్ల నివారణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వర్షాలు పడే సమయంలో గొర్రెలు కాలిపుండ్ల వ్యాధితో ఇబ్బందులు పడుతుంటాయి. నడవలేక కుంటుతుంటాయి. ఈ వ్యాధి సూక్ష్మజీవుల కారణంగా వ్యాప్తి చెందుతుంది. చిత్తడి నేలలపై, వరికోతల తరువాత మంద తిరిగినప్పుడు ఈ లక్షణాలు ఎక్కువగా కనిపిస్తుంటాయి.

● **వ్యాధి లక్షణాలు:** గొర్రెల కాలి గిట్టల మధ్యలో ఎర్రగా కందుతుంది. మేత సరిగా మేయవు. బరువు తగ్గిపోతుంటాయి. ఎర్రగా కందిన భాగం ఉబ్బి చీము పట్టి చెడు వాసన వస్తుంది. వ్యాధి తీవ్రత కారణంగా గిట్టలు ఊడిపోయే ప్రమాదముంది.

● **చికిత్స:** వ్యాధి సోకిన గిట్టలను 10 శాతం మైలతుత్తం ద్రావణంతో కాని, 10 శాతం జింకు సల్ఫేట్ ద్రావణంతో లేదా 5 శాతం ఫార్మాలిన్ ద్రావణంతో రోజుకు రెండు దఫాలు శుభ్రం చేయాలి. యాంటీబయాటిక్ ఆయింట్‌మెంట్ 30 రోజులు పూయాలి. పశువైద్యుని సలహా ప్రకారం యాంటీబయాటిక్ మందులు వాడాలి.

● **మంద నుంచి వేరు చేయాలి:** మందలో వ్యాధి లక్షణాలు గమనించిన వెంటనే పశువైద్యున్ని సంప్రదించి చికిత్స అందించాలి. వ్యాధి సోకిన గొర్రెలను మంద నుంచి వేరు చేసి ఇంటి వద్దే ఉంచాలి. మందను చిత్తడి నేలల్లో, నీళ్లు నిలిచే ప్రదేశాల్లో కాకుండా ఎత్తయిన పొడి ప్రదేశాల్లో నిలపాలి.

- భాస్కర్, శ్రీకాళహస్తి
సహాయ సంచాలకులు, పశుసంవర్ధక శాఖ

ప్రశ్న జవాబు

రైతేరాజు

రేణిగుంట, న్యూస్‌టుడే:

ప్రశ్న: వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం, ప్రభుత్వ సహకారం గురించి తెలుపగలరు?

– రైతు యుగంధర్, కరకంబాడి

జవాబు: పురుగు, తెగుళ్లు, గడ్డి మందుల పిచికారీ కోసం రాష్ట్ర ప్రభుత్వం 80 శాతం రాయితీపై రైతు సంఘాలకు డ్రోన్లు ఇస్తోంది. రూ.10 లక్షల డ్రోన్ సెట్ రూ.2 లక్షలకే అందిస్తోంది. డ్రోన్ ద్వారా కేవలం 6 నిమిషాల్లోనే ఎకరా పురుగు మందు పిచికారీ చేయొచ్చు. అద్దెకు ఇచ్చినప్పుడు ఎకరాకు రూ.600 తీసుకుంటారు. కావాల్సిన రైతులు మండల వ్యవసాయాధికారి కార్యాలయం లేదా రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించవచ్చు.

– సునీల్‌కుమార్,
మండల వ్యవసాయాధికారి, రేణిగుంట

డయాలసిస్‌కు ప్రయాణ పాట్లు

- తగినన్ని కేంద్రాలు లేక బాధితుల్లో ఆవేదన
- సామాజిక బాధ్యత కింద తోడ్పాటునిస్తే ఊరట

పుత్తూరు, గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: మూత్రపిండాల బాధితులను డయాలసిస్ కేంద్రాల కొరత మెలిపెడుతోంది. మారిన ఆహార అలవాట్ల నేపథ్యంలో వ్యాధి ముదిరినవారు తరచూ డయాలసిస్ చేయించుకుంటేతప్ప ప్రాణాలు నిలబడవు. ప్రభుత్వ వైద్యశాలల్లో తగినన్ని కేంద్రాలు లేకపోవడంతో విధిలేక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తూ ప్రభుత్వం ఇచ్చే రూ.10,000 పింఛను చాలక అప్పులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలో కనీసం నియోజకవర్గానికో కేంద్రం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది.

ఉమ్మడి జిల్లాలో డయాలసిస్ పింఛనర్లు : 1,300 మంది

ప్రాంతం	పడకలు
నగరి	5
స్విమ్స్	150
రుయా	20
శ్రీకాళహస్తి	15
గూడూరు	13
మొత్తం	246

■ సత్యవేడుకు చెందిన మునెయ్య స్థానికంగా డయాలసిస్ కేంద్రం లేకపోవడంతో శ్రీకాళహస్తి, గూడూరు, తిరుపతి స్విమ్స్ లేదంటే చెన్నై వెళ్లాల్సిందే. ఒకసారి వెళ్తే వాహనం అద్దె సహా రూ.10 వేలు ఖర్చవుతుంది.

సత్యవేడు నియోజకవర్గంలో బాధితుల సంఖ్య అధికంగా ఉన్నా కేంద్రం లేదు. స్థానికులతోపాటు సమీప తమిళనాడు ప్రజలు, శ్రీసిటీ కార్మికులు విధిలేక 65 కి.మీ. దూరంలోని చెన్నై వెళ్తున్నారు. పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు సామాజిక బాధ్యతగా ఇక్కడ డయాలసిస్ కేంద్రం ఏర్పాటుచేస్తే పేదలకు ఎంతో మేలు జరుగుతుంది.

గూడూరులో తప్పని వరుస

సత్యవేడు, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, నాయుడుపేట ప్రాంతాల్లో బాధితుల సంఖ్య అధికం. గూడూరు ప్రాంతీయ వైద్యశాలకు సమీపంలోని 15 మండలాల నుంచి వస్తున్నారు. బిల్లుల పెండింగ్‌తో ఇక్కడ సరైన నిర్వహణ కొరవడింది. ఏసీలు పనిచేయక యంత్రాలు తరచూ మొరాయిస్తున్నాయి. 13 యంత్రాల్లో ఒకటి పాడవగా మిగిలిన వాటితో మూడు విడతల్లో రోజుకు 36 మంది డయాలసిస్ చేయించుకుంటున్నారు.

గూడూరు డయాలసిస్ కేంద్రం వద్ద వేచి ఉన్న బాధితులు, సహాయకులు

హలో.. ఎలా ఉన్నారు?

- కుప్పంలో ప్రారంభమైన డిజిటల్ వైద్యసేవలు
- ట్రయల్ రన్ పూర్తి చేసిన వైద్యులు

రాష్ట్రంలో ఇకపై ప్రభుత్వ ఆసుపత్రుల్లో డిజిటల్ వైద్యసేవలు అందుబాటులోకి రానున్నాయి. ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం ప్రభుత్వ ఆసుపత్రి.. ఈ పైలెట్ ప్రాజెక్టుకు వేదిక కానుంది. ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం, టాటా సంస్థ సహకారంతో 'టాటా డిజిటల్ నెర్వ్ కేంద్రం' ఏర్పాటు చేసింది. నెర్వ్ కేంద్రానికి నియోజకవర్గంలోని 13 పీహెచ్‌సీలను అనుసంధానించి ప్రతి రోగికి 'ఆభా' గుర్తింపు కార్డును ఇచ్చి, ఆరోగ్య పరిస్థితిని ఆన్‌లైన్ నమోదు చేయనున్నారు. మంగళవారం వర్చువల్ విధానంలో ట్రయల్ రన్ పూర్తి చేశారు. అలాగే గర్భిణుల కోసం ప్రతి పీహెచ్‌సీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వర్చువల్ ప్యాడ్ (పీప్యాడ్)ను కూడా పూర్తి చేశారు. పీహెచ్‌సీల్లో వైద్యులు లేని సమయాల్లో రోగులకు వర్చువల్ విధానంలో వైద్యం అందించి, వారికి అవసరమైన మందులు అందించనున్నారు.

❖ నెర్వ్ కేంద్రంలో మొత్తం 30 మంది ఉండగా.. వీరిలో ఐదుగురు వైద్యులు, ఐదుగురు స్టాఫ్ నర్సులు, నలుగురు డీఎన్‌సీ కో-ఆర్డినేటర్లు, 16 మంది రోగుల పరిరక్షణ కో-ఆర్డినేటర్లు ఉంటారు. వీరిలో ఇద్దరు మినహా మిగిలిన వారందరూ మహిళలే కావడం విశేషం. మరో ఆరు నెల్లో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ప్రతినిధులు తెలిపారు.

- ఈనాడు, చిత్తూరు; న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

ట్రయల్ రన్ వర్చువల్ విధానంలో వైద్యులు, డీఎన్‌సీ సిబ్బంది

ఎస్‌బీఐ కియోస్క్ యంత్రం ప్రారంభం

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయ సమీపంలోని లడ్డూ విక్రయ కేంద్రంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నూతన కియోస్క్ యంత్రాన్ని ఏర్పాటు చేశారు. బ్యాంకు డిప్యూటీ జనరల్ మేనేజర్ (బీఅండ్‌ఎం) దినేష్ గులాటీ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తులు శ్రీవారి విరాళాలు అందించేందుకు, లడ్డూ ప్రసాదం కొనుగోలు చేయడానికి ఈ యంత్రం ఉపయోగపడుతుందన్నారు. భక్తులకు డిజిటల్ సౌలభ్యం, పారదర్శకతను ఈ విధానం ప్రోత్సహిస్తుందన్నారు. అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యంత్రాన్ని ప్రారంభిస్తున్న డిప్యూటీ జనరల్ మేనేజర్ దినేష్ గులాటీ

అధికారి నుంచి అవార్డు అందుకుంటున్న ఇసుజు కంపెనీ ప్రతినిధి

జీఎస్టీ చెల్లింపులో ఇసుజుకు అవార్డు

శ్రీసిటీ(వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: వస్తుసేవల పన్ను(జీఎస్టీ) 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం తిరుపతి సీజీఎస్టీ కమిషనరేట్ కార్యాలయం ఆవరణలో 'సరళీకృత పన్నులు- పౌరుల సాధికారత' అనే అంశంపై జరిగిన వేడుకల్లో అవార్డులు అందజేశారు. పన్నుల చెల్లింపులో అగ్రశ్రేణి సంస్థలుగా గుర్తించిన ఏడింటిలో శ్రీసిటీలోని ఇసుజు మోటార్స్ ఇండియా ప్రై.లి పరిశ్రమ ప్రథమ స్థానం దక్కించుకుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డి మాట్లాడుతూ బాధ్యతాయుతమైన వ్యాపారవృద్ధి, పారదర్శకత, సామర్థ్యం మెరుగుకు జీఎస్టీ దోహదపడుతుందన్నారు. శ్రీసిటీలోని ఇసుజుకు అవార్డు రావడంపై హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల విజేత శ్రీసత్యసాయి

రెండు, మూడు స్థానాల్లో తిరుపతి, అనంతపురం జట్లు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో శ్రీసత్యసాయి జిల్లా జట్టు విజేతగా నిలిచింది. మంగళవారం జూనియర్ బాలుర ఫుట్‌బాల్ పోటీల్లో భాగంగా ఫైనల్ మ్యాచ్‌లో తిరుపతి జట్టుతో శ్రీసత్యసాయి జట్టు తలపడింది. దీంతో రెండోస్థానంతో తిరుపతి, మూడో స్థానంలో అనంతపురం జట్టు నిలిచినట్లు నిర్వాహకులు ప్రకటించారు. అనంతరం విజేత జట్లకు ట్రోఫీలు, ధ్రువపత్రాలు, పతకాలు అందజేశారు.

రెండో స్థానంలో నిలిచిన తిరుపతి జట్టు

డిగ్రీ ఐదో సెమిస్టర్ ఇన్‌స్టంట్ పరీక్షలు వాయిదా

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ పరిధిలో డిగ్రీ ఐదో సెమిస్టర్ ఇన్‌స్టంట్ పరీక్షలు వాయిదా వేస్తున్నట్లు వర్సిటీ పరీక్షల విభాగం నియంత్రణాధికారి రాజామాణిక్యం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ప్రారంభం కావాల్సిన పరీక్షలు జులై 7 నుంచి జరుగుతాయని, వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ చూడాలన్నారు.

ఛాంబర్లు ఖాళీ లేవంటూ సాకులు

మామిడి రైతులను ముప్పతిప్పలు పెడుతున్న గుజ్జు పరిశ్రమలు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లాలో ఈ ఏడాది గుజ్జు పరిశ్రమలు, రాష్ట్రప్రభుత్వ నిబంధనలను మామిడి రైతులను ముప్పుతిప్పలు గురిచేస్తున్నాయి. మూడు రోజులుగా తమ వద్ద ఛాంబర్లు ఖాళీగా లేవంటూ అన్‌లోడింగ్‌లో తీవ్ర జాప్యం ప్రదర్శిస్తున్నాయి. కొన్ని గుజ్జు పరిశ్రమలు మరింత ఇబ్బందులకు గురిచేస్తున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ సాయంతో తోతాపురి మామిడికి గిట్టుబాటు ధర కావాలంటే రైతులను ఆదుకోవాల్సిన గుజ్జు పరిశ్రమలు ఇదే అదనుగా భావించి పెంచివేస్తున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర ఎక్కడా అమలు కావడం లేదు. టన్ను రూ.5-6వేలకు కొనుగోలు చేస్తున్నారు. మరోవైపు అన్‌లోడింగ్‌కు 3-4 రోజులు పడుతుండడంతో రైతులు ఆవేదన గురవుతున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడడమే ఇందుకు కారణమని రైతులు ఆరోపిస్తున్నారు.

ఎన్టీఆర్ వైద్యసేవలు సమర్థంగా అమలుచేయాలి

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ వైద్యసేవ పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని.. రోగులకు సంతృప్తికర సేవలు అందించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. మంగళవారం సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. సమావేశంలో డ్వాకా రాజశేఖర్‌రెడ్డి, శివమహార్ తదితరులు పాల్గొన్నారు.

❖ జులై 1 నుంచి సెప్టెంబరు 30 వరకు నిర్వహించనున్న గ్రామస్థాయి జనసురక్ష కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని 774 గ్రామ పంచాయతీల పరిధిలో కార్యక్రమం జరుగుతుందని, ప్రజలకు కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై అధికారులు అవగాహన కల్పిస్తారన్నారు.

❖ జిల్లా పరిధిలో జరుగుతున్న జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులకు భూసేకరణ కార్యక్రమాన్ని త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ అన్నారు. భూసేకరణ పనులకు సంబంధించిన జేసీ శుభం బన్సల్‌తో కలిసి సమావేశం నిర్వహించారు.

www.JANAKULA.IN

ఎస్వీ ఆయుర్వేద ఫార్మసీ అక్రమాలు నిగ్గుతేల్చండి

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: తితిదేకు చెందిన శ్రీవెంకటేశ్వర ఆయుర్వేద ఫార్మసీలో యంత్రాల కొనుగోలులో జరిగిన అవకతవకలు, కుంభకోణంపై విచారణ జరిపి దోషులను శిక్షించాలని కోరుతూ మంగళవారం స్థానిక తితిదే పరిపాలన భవనంలోని ముఖ్య భద్రత నిఘాధికారి (సీవీఎస్‌వో) మురళీకృష్ణకు దేవస్థానం పాలకమండలి సభ్యుడు భానుప్రకాష్ రెడ్డి వినతి పత్రాన్ని సమర్పించారు. పవిత్రమైన శ్రీవారి సొమ్ములు తమ సొంత సొత్తుగా భావించి ఇష్టానుసారం దుర్వినియోగం చేశారని ఆయన ఆరోపించారు. గత పాలకమండలిలోని పెద్దలు అనేక అంశాల్లో అవినీతికి పాల్పడ్డారని వినతిపత్రంలో పేర్కొన్నారు.

సీవీఎస్‌వో మురళీకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న భానుప్రకాష్ రెడ్డి

శ్రీవారి ఆలయం ఎదుట కుటుంబ సభ్యులతో మంత్రి కొల్లు రవీంద్ర

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు మంగళవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, వరంగల్ ఎమ్మెల్యే బసవరాజు సారయ్య, నృత్య కళాకారిణి పద్మశ్రీ డా.ఆనంద శంకర్ జయంత్, వయోలిన్ విద్వాంసురాలు పద్మశ్రీ కన్యాకుమారి, వేణుస్వామి దర్శించుకున్నారు. ఆలయం వెలుపల మంత్రి మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్టు పూర్తిచేసి రాష్ట్రానికి సాగు, తాగు నీటి సమస్యలు పూర్తిగా తొలగించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

విధుల నుంచి ఉపాధ్యాయుడి తొలగింపు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: బీఎన్‌కండ్రిగ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లిష్ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.హరిబాబును విధుల నుంచి పూర్తిగా తొలగించారు. అధికారుల అనుమతి లేకుండా ఏడేళ్లుగా విధులకు గైర్హాజరైన నేపథ్యంలో ఆయనపై విచారణ కమిటీని నియమించి నివేదిక ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు.

మరికొందరికి తాఖీదులు: ముత్యాలరెడ్డిపల్లెలోని ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు తాఖీదులు జారీ చేసినట్లు డీఈవో కుమార్ మరో ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆకస్మిక తనిఖీలకు వెళ్లగా హెచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులు తమ విధులను సక్రమంగా నిర్వహించకపోవడాన్ని గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు.

చికెన్ ధరలు

వెన్‌కాబ్ (కిలో రూ.ల్లో)

బ్రాయిలర్ (రైతు ధర)	93
రిటైల్	115
లేయర్	115
బ్రాయిలర్	167
బ్రాయిలర్ స్కిన్ లెస్	190
లేయర్ మాంసం	195

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
శ్రీ పద్మావతి అమ్మవారి దేవాలయం, తిరుచానూరు
ఈ- టెండరు ప్రకటన

Roc.No: TTD-27021 (37)/38/2021-SRI PAT, తేదీ: 27-06-2025

ఒక సంవత్సర కాలవ్యవధికిగాను శ్రీ పీఏటీ, తిరుచానూరు, లడ్డూ పోటులో వినియోగించిన నెయ్యి విక్రయం నిమిత్తం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తితిదే, తిరుపతి వారిచే ఈ-టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరు ప్రకటన మరియు టెండరు వివరాల కొరకు లాగాన్ అవ్వవలసిన వెబ్‌సైట్: http://www.tirupatibalaji.ap.gov.in మరియు https://tender.apeprocurement.gov.in. తదుపరి వివరాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం:0877-2264585. షెడ్యూలు డౌన్‌లోడ్ ప్రారంభ మరియు ముగింపు తేదీ: 04-07-2025, ఉ॥10-00 గం॥లు మరియు 18-07-2025, మ॥1-00 గం॥లు

1. టెక్నికల్ బిడ్ తెరుచు తేదీ: 18-07-2025, సా॥ 03.30 గం॥లు
2. ప్రైస్ బిడ్ తెరుచు తేదీ: 18-07-2025, సా॥ 04.00 గం॥లు

TTD-40021/10/2025-PRO SEC (Adv.No:124), Dt: 01-07-2025 కార్యనిర్వహణాధికారి

నూజివీడులోనే శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ పీయూసీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లకు చెందిన పీయూసీ తరగతులను నూజివీడు క్యాంపస్‌లోనే నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఇక్కడి క్యాంపస్‌లో వసతిగృహాలు, తరగతి గదులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పలు వసతిగృహాలను యుద్ధప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు. గతంలో ఇక్కడ ఉన్న శ్రీకాకుళం ఇంజినీరింగ్ విభాగాన్ని శ్రీకాకుళం క్యాంపస్‌కు తరలించేందుకు నిర్ణయించారు. 2, 3 తేదీల్లో శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు, 4, 5 తేదీల్లో ఒంగోలు క్యాంపస్ విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియను నూజివీడులోనే నిర్వహిస్తారు. గైర్హాజరైన విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని రెండో కౌన్సెలింగ్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే జులై 14 నుంచి తరగతులు ప్రారంభిస్తామని రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ ప్రకటించారు.

నేరుగా ఖాతాల్లోకి ఉపాధి నిధుల బదిలీ

తిరుపతి (భవానీనగర్), న్యూస్‌టుడే: జిల్లా నీటి యాజమాన్యసంస్థ (డ్వామా) ద్వారా 2024-25లో నిర్మించిన నీటి తొట్టెలు, గోకులాలు, సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు వంటి నిర్మాణాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం స్పర్శ్ విధానం ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి (మెటీరియల్ కాంపోనెంట్) నిధులు మంజూరు చేసే ప్రక్రియను మంగళవారం ప్రారంభించినట్లు డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ తెలిపారు. గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.100 కోట్లు రావాల్సి ఉండగా అందులో రూ.40 కోట్లకు పైగా నిధులు ఖాతాలకు నేరుగా జమచేయనున్నట్లు ఆయన వెల్లడించారు.

అనుమానంతో భార్యను చంపిన భర్త

బాలాయపల్లి, న్యూస్‌టుడే: భార్యపై అనుమానంతో ఆమెను భర్త హత్య చేశాడు. పోలీసుల కథనం మేరకు.. రాపూరు మండలం గోనుపల్లికి చెందిన సిద్ధమ్మ(40).. మండలంలోని అంబలపూడికి చెందిన వెంకటేశ్వర్లు దంపతులు. ఇదే గ్రామానికి చెందిన రైతు సురేష్‌కు చెందిన మామిడి తోటలో పనిచేస్తూ.. అక్కడే నివాసముంటున్నారు. ఈ నేపథ్యంలో భార్యపై అనుమానాలు పెంచుకున్న భర్త ఆమెను తరచూ వేధించేవాడు. ఈ క్రమంలో తోటలో సోమవారం రాత్రి గొడవ జరిగింది. ఆగ్రహానికి గురైన వెంకటేశ్వర్లు కర్రతో భార్య తలపై కొట్టడంతో అక్కడికక్కడే సిద్ధమ్మ ప్రాణాలు కోల్పోయింది. ఈ విషయం తోట యజమాని ద్వారా సమాచారం అందుకున్న గోనుపల్లిలో ఉంటున్న ఆమె కుమారుడు అంకయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. డీఎస్పీ గీతాకుమారి, సీఐ వెంకటరమణ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి వెంకటగిరి తరలించారు.

భార్య అలిగి వెళ్లిందని భర్త ఆత్మహత్య

ఏడుకొండలు (పాత చిత్రం)

చిల్లకూరు, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో భార్య అలిగి పుట్టింటికి వెళ్లిందని భర్త ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన చిల్లకూరు మండలం తిప్పగుంటపాలెంలో ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికుల కథనం మేరకు.. గ్రామంలోని గిరిజన కాలనీకి చెందిన తాటిపర్తి ఏడుకొండలు(25), భార్య బత్తిన ఉష మధ్య ఎనిమిది నెలలుగా గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో ఆమె ఇటీవల పుట్టింటికి వెళ్లింది. మనస్తాపంతో ఏడుకొండలు స్నేహితులతో కలిసి రెండు రోజుల కిందట మద్యం తాగాడు. ఆ మత్తులో ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మంగళవారం ఉదయం ఇంట్లోంచి దుర్వాసన రావడాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వీఆర్‌ఏ పరంధామయ్య సహాయంతో తలుపు తెరిచి చూడగా ఉరికి వేలాడుతూ కన్పించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతునికి పదేళ్లలోపు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు సమాచారం.

ఆశించిన ఉద్యోగం రాలేదని బలవన్మరణం

కోట, న్యూస్‌టుడే: ఆశించిన ఉద్యోగం రాలేదని కోట మండలం కేశవరానికి చెందిన సునీల్(27) జీవితంపై విరక్తి చెంది విషం తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం మేరకు.. సునీల్ ఉన్నత చదువులు చదివాడు. ఉద్యోగ ప్రయత్నాలు చేశాడు. గత నెల వైజాగ్‌లో జరిగిన సీఆర్‌పీఎఫ్ సెలక్షన్‌కు వెళ్లాడు. అక్కడేం జరిగిందో తెలియదు కానీ 30వ తేదీ తెల్లవారుజామున విషం తాగి అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబీకులు గుర్తించి రాయవేలూరు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. బాధిత కుటుంబీకులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మరణానంతర పరీక్షలు నిర్వహించి మృతదేహాన్ని అప్పగిస్తామన్నారు. కుమారుడి మృతితో తల్లిదండ్రులు తమకు దిక్కెవరంటూ బోరున విలపిస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

గుణశేఖర్ (పాత చిత్రం)

తొట్టంబేడు: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన పెద్దకనపర్తి సమీపంలో సోమవారం అర్ధరాత్రి జరిగింది. పెద్దకనపర్తి ఎస్సీ కాలనీకి చెందిన బుడ్డా పరంధామయ్య, సుశీలమ్మల చిన్న కుమారుడు గుణశేఖర్(19) శ్రీకాళహస్తిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. రాత్రి వైద్యశాల నుంచి ఇంటికి వెళ్తుండగా గ్రామానికి అతి సమీపంలో బైక్ అదుపుతప్పి బోల్తా పడింది. గుణశేఖర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.

కాళంగి నదిలో మునిగి పశువుల కాపరి..

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: నదిలో దిగిన మూగజీవాలను ఒడ్డుకు మళ్లించేందుకు యత్నించి ప్రమాదవశాత్తు నీట మునిగి పశువుల కాపరి మృతి చెందారు. ఈ ఘటన మండల పరిధిలోని కాళంగి నదిలో మంగళవారం జరిగింది. ఎస్సై విశ్వనాథనాయుడు కథనం మేరకు.. ఆళత్తూరునకు చెందిన బాబురెడ్డి (54) మంగళవారం మూడు పశువులను కాళంగి నది సమీపంలో మేతకు తీసుకెళ్లాడు. పశువులు నీటిలోకి వెళ్లగా ఎక్కడ ప్రమాదంలో చిక్కుకుంటాయోనని భావించి వాటిని ఒడ్డుకు చేర్చేందుకు నదిలో దిగాడు. ఈత రాకపోకడంతో నదిలో లోతైన గుంతలో మునిగిపోయాడు. పోలీసులు మృతదేహాన్ని వెలికితీశారు.

గుర్తుతెలియని రైలు ఢీకొని వ్యక్తి..

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరు రైల్వే జంక్షన్ సమీపంలోని గాంధీనగర్ ప్రాంతంలో గుర్తు తెలియని రైలు ఢీకొని దిగువ వీరారెడ్డిపల్లికి చెందిన వెంకటసుబ్బయ్య (50) మృతి చెందారు. సోమవారం గాంధీనగర్ వైపు ఉన్న రైలు పట్టాలపై పశువులను తీసుకెళ్తుండగా రైలు ఢీకొనడంతో ఈ ఘటన జరిగింది. వెంకట సుబ్బయ్య 27వ వార్డు తెదేపా ప్రధాన కార్యదర్శి. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ సంతాపం తెలియజేశారు.

EENADU Classifieds

PERSONAL CLASSIFIEDS

CHANGE OF NAME

I, Gali Sreenivasulu (Old Name), S/o Gali Lakshmaiah, R/o. Door No: 18-1-46N, K.T. Road, Prashanth Nagar, Tirupati Urban Mandal, Tirupati District - 517501, Andhrapradesh. I Changed my Name to GALI SRINIVASULU. Henceforth, I will be known as Gali Srinivasulu.

I, ENAMMALA PRASAD, residing at D.No: 19-12-571, Bairagipatteda, Tirupati Urban, Tirupati District, Andhra Pradesh. I hereby declare that previously my daughter name was E HIMASREE (Old Name). Henceforth be known as ENAMMALA HASINI (New Name), D/o Enammala Prasad.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తిస్తుంది

JOBS

గమనిక

తిరుపతి
•తిరుపతి • చంద్రగిరి

నకిలీ వ్యక్తులను నమ్మి మోసపోవద్దు: తితిదే

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి దర్శనం, సేవలు ఇప్పిస్తామని చెప్పి మోసగించేవారిపట్ల భక్తులు అప్రమత్తంగా ఉండాలని తితిదే ఓ ప్రకటనలో మంగళవారం పేర్కొంది. పెద్దింటి ప్రభాకరాచార్యులు పేరుతో వైష్ణవ యాత్రాస్ అనే ఫేస్‌బుక్ పేజీ నడుపుతున్న వ్యక్తి శ్రీవారి అభిషేకం, ఆర్జిత సేవలు, వీఐపీ బ్రేక్, రూ.300 టికెట్లు ఇప్పిస్తామని ప్రచారం చేయడం తితిదే దృష్టికి వచ్చిందన్నారు. ఇలాంటి నకిలీ వ్యక్తులు, వెబ్‌సైట్లను నమ్మి మోసపోకూడదని, తితిదే అధికారిక వెబ్‌సైట్ ద్వారా మాత్రమే బుక్ చేసుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేసింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది.

గణనాథుడి సేవలో తితిదే అదనపు ఈవో

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామిని తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ మర్యాదల ప్రకారం ఈవో పెంచల కిషోర్, అర్చకులు రాజగోపురం వద్ద స్వాగతం పలికి దర్శనం చేయించారు. డిప్యూటీ ఈవో సాగర్‌బాబు, సూపరింటెండెంట్ కోదండపాణి, ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు ఉన్నారు.

వెంకయ్యచౌదరికి జ్ఞాపిక అందిస్తున్న ఈవో పెంచల కిషోర్

'జగన్ ఓ రాజకీయ నిరుద్యోగి'

తిరుపతి (క్రీడలు), న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఓ రాజకీయ నిరుద్యోగి, తన రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం యువతను వాడుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయంలో జరిగిన యువజన విభాగం సమావేశంలో కూటమి ప్రభుత్వంపై జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. వైకాపా ఐదేళ్ల పాలనలో యువత భవిష్యత్తుతో ఆటలాడుకున్న జగన్ ఇప్పుడు యువజన విభాగం సమావేశం ద్వారా యువతను తీర్చిదిద్దుతామనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ ప్రకటన ఇచ్చారా అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ అడిగితే గంజాయి, డ్రగ్స్, మద్యం ఇచ్చారని ప్రశ్నించారు. యువజన విభాగం పేరుతో రౌడీ షీటర్లతో సమావేశం పెట్టడం అత్యంత హేయమని, రాష్ట్రంలోని యువత ఎవరూ జగన్‌ను నమ్మే పరిస్థితి లేదని స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న శాప్ ఛైర్మన్ రవినాయుడు

ఎవరిదో.. 'నైపుణ్యం'

ఎస్వీయూలో 264 మందికి సామర్థ్య మదింపు పరీక్షలు

అకడమిక్ కన్సల్టెంట్ బోధనను పరిశీలిస్తున్న వర్సిటీ ఉన్నతాధికారులు

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూలోని అకడమిక్ కన్సల్టెంట్ల పొడిగింపు ప్రక్రియ సంబంధించి మదింపు ప్రక్రియ ప్రారంభమైంది. ఈనెల 5వ తేదీ వరకు ఇది కొనసాగనుంది. వర్సిటీలోని ఏడు కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న 264 మంది పనితీరు అంచనా వేయాలని నిర్ణయించిన నేపథ్యంలో తొలిరోజు వీసీ ఛాంబర్‌లో నిపుణుల పర్యవేక్షణలో వారి బోధనా సామర్థ్యాలు పరిశీలించారు. మొదటి రోజు 43 మంది హాజరయ్యారు.

గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో దాదాపు 174 మందిని నియమించారు. వారిలో చాలామందిలో సామర్థ్యాలు కొరవడినట్లు, తరగతులకు హాజరు కాకపోయినా జీతాలు పొందినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుత వర్సిటీలో కొన్ని సెల్ఫ్ ఫైనాన్స్ విభాగాలతో పాటు ఆర్ట్స్ విభాగంలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉంది. తొమ్మిది విభాగాలను విద్యార్థులు లేక రద్దు చేశారు. ఈ నేపథ్యంలో ఆయా విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న అకడమిక్ కన్సల్టెంట్లు, అతిథి ఆచార్యులను కొనసాగించడంపై త్వరలో నిర్ణయం తీసుకోనున్నారు.

ఒత్తిళ్లకు తలొగ్గుతారా?

అకడమిక్, అతిథి అధ్యాపకుల కొనసాగింపుపై వర్సిటీ పెద్దలు ఒత్తిళ్లకు తలొగ్గుతారా? లేదా? అన్నది ప్రస్తుతం పెద్ద ప్రశ్నార్థకంగా మారింది. గతం నుంచి వర్సిటీలో పాతుకుపోయిన అధ్యాపకులు తమనే కొనసాగించాలంటూ అన్ని రకాలుగా ఒత్తిళ్లు తెస్తున్నట్లు సమాచారం. సామర్థ్యం ఉన్నవారినే కొనసాగిస్తారా? లేక అందరినీ కొనసాగించి తమ 'నైపుణ్యం' చాటుకుంటారా అన్నది త్వరలో తేలనుంది.

సమర్థులకే పెద్దపీట

విద్యార్థులు లేక రద్దయిన విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న తాత్కాలిక అధ్యాపకులను పక్కన పెడతాం. ఎవరి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదు. సరైన పాఠాలు చెప్పని వారిని సాగనంపుతాం. ఈ విషయంలో న్యాయస్థానం వర్సిటీకి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. అందుకే స్వయంగా అకడమిక్ కన్సల్టెంట్ల బోధనా పద్ధతులను పరిశీలిస్తున్నాం. - అప్పారావు, వీసీ

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
తిరుపతి : 80080 20003
చంద్రగిరి : 80085 74561
పాకాల : 80085 74563

తిరుపతి (నగరపాలిక), న్యూస్‌టుడే: **సమస్య:** రామానుజ కూడలి గరుడ వారధి కింద ట్రాఫిక్ సిగ్నల్ అమర్చాల్సిన అవసరం ఉంది. వాహన చోదకులు మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణం అవుతున్నారు. **- సుధాకర శర్మ, తిరుపతి**

సమాధానం: నగరంలో ముఖ్యమైన ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నళ్ల ఏర్పాటుకు పోలీసుల సహకారంతో చర్యలు చేపడుతాం. **- అమరయ్య, నగరపాలిక ఉప కమిషనర్**

సమస్య: కేశవాయనగుంట - బైరాగిపట్టెడ ప్రధాన మార్గం సాయంత్రం వేళ వాహనాలతో నిండిపోతోంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **- చరణ్‌కుమార్, బైరాగిపట్టెడ.**

సమాధానం: ప్రణాళిక విభాగంతో చర్చించి చర్యలు చేపడుతాం. **- అమరయ్య, నగరపాలిక ఉప కమిషనర్**

చంద్రగిరి, న్యూస్‌టుడే: **సమస్య:** చంద్రగిరి-నాగయ్యగారిపల్లి లింకురోడ్డు రెడ్డివారిపల్లి మలుపు, ఆంజనేయపురం, ఎగువరెడ్డివారిపల్లి ప్రాంతాల్లో గుంతలమయమైంది. రాత్రి వేళ ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గుంతలను బాగుచేయాలి. **-రమేష్‌నాయుడు, స్థానికులు.**

సమాధానం: మరమ్మతులకు టెండర్లు ఆహ్వానించాం. టెండరు ఖరారు కాగానే బాగు చేయిస్తాం.

- అజిత్‌కుమార్‌రెడ్డి, ఏఈ, ర.భ, చంద్రగిరి.

సమస్య: ద్వారకానగర్‌కు వెళ్లే మార్గంలోని మూడురోడ్ల కూడలిలో రోడ్డు పక్కన చెత్త దర్శనమిస్తోంది. ఇక్కడ చెత్త కుండీ ఏర్పాటు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలి.

- కృష్ణమూర్తి, స్థానికుడు

సమాధానం: వ్యర్థాలను శుభ్రం చేయిస్తాం. అవసరమైన ప్రదేశాల్లో చెత్తకుండీల ఏర్పాటుకు పంచాయతీ సమావేశంలో చర్చించి చర్యలు తీసుకుంటాం.

-చంద్రశేఖర్‌రెడ్డి, ఈ.వో., చంద్రగిరి పంచాయతీ

పార్టీ కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆలపాటి రాజా, సుగుణమ్మ, నరసింహ యాదవ్, ఆర్సీ మునికృష్ణ తదితరులు

ఏడాది పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను బుధవారం నుంచి నెలరోజుల పాటు పార్టీ శ్రేణులు ఇంటింటా తిరుగుతూ ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ పరిశీలకుడు ఎమ్మెల్సీ ఆలపాటి రాజా, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, శాప్ ఛైర్మన్ రవినాయుడు, ఉప మేయర్ ఆర్సీ మునికృష్ణ, నాయకులు జేబీ శ్రీనివాస్, పులుగోరు మురళీకృష్ణారెడ్డి, మహేష్‌యాదవ్, బుల్లెట్ రమణ, జయప్రకాష్, గోపినాథ్‌రెడ్డి, రాజాయాదవ్, విజయకుమార్, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బస్‌స్టేషన్ ఏటీఎంగా భాస్కర్

తిరుపతి(ఆర్టీసీ), న్యూస్‌టుడే: ఆర్టీసీ తిరుపతి కేంద్రీయ బస్‌స్టేషన్ సహాయ ట్రాఫిక్ మేనేజర్ (ఏటీఎం)గా కె.సి.జి.భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు విధులు నిర్వహించిన డి.రామచంద్ర నాయుడు ఉద్యోగ విరమణ చేయడంతో నూతన ఏటీఎంగా మంగళం డిపో మేనేజర్‌గా ఉన్న కె.సి.జి. భాస్కర్‌ను నియమించారు. ఆయన మంగళవారం బాధ్యతలు చేపట్టారు.

హామీలు నెరవేర్చడం కూటమికే సాధ్యం: ఎమ్మెల్యే నాని

చంద్రగిరి, న్యూస్‌టుడే: ఇచ్చిన హామీలు నెరవేర్చడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. నడింపల్లి బీసీ కాలనీలో మంగళవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో ఆయన పాల్గొన్నారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 40 గృహాలతో బీసీ కాలనీ ఏర్పడిందని, ప్రస్తుతం పెచ్చులు ఊడిపడుతున్నాయని స్థానికులు తమ సమస్యను విన్నవించారు. స్పందించిన ఎమ్మెల్యే ఎన్టీఆర్ గృహకల్ప పథకం ద్వారా పక్కాగృహాల నిర్మాణానికి సహకరిస్తామన్నారు. అప్పటికప్పుడే గృహనిర్మాణశాఖ అధికారులతో మాట్లాడారు. తెదేపా మండల అధ్యక్షుడు బాలకృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గౌస్‌బాషా, సింగిల్ విండో ఛైర్మన్ వినోద్‌కుమార్‌రెడ్డి, ప్రవీణ్‌రాయల్, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


వృద్ధురాలికి పింఛను నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే పులివర్తి నాని

ఘనంగా మరీచి మహర్షి జయంతి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీమరీచి మహర్షి జయంతి మంగళవారం స్థానిక మండపంలో ఘనంగా జరిగింది. తితిదే ఆళ్వార్ ప్రబంధ ప్రాజెక్టు, శ్రీవైఖానస దివ్య సిద్ధాంత వివర్ధిని సభ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. వైఖానస శాస్త్రానికి మూలపురుషుడైన శ్రీవిఖనస మహర్షి శిష్యుడైన శ్రీమరీచి మహర్షి విమానార్చన కల్పం అనే గ్రంథాన్ని రచించారని తెలిపారు. శ్రీవారి ఆలయంలో నిర్వహించే ఆరాధన, విధి విధానాలకు ఈ గ్రంథం ఎంతో ప్రామాణికమైందన్నారు.

హనుమంత వాహనంపై కల్యాణ వెంకన్న

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి వారి సాక్షాత్కార వైభవోత్సవాల్లో రెండో రోజైన మంగళవారం స్వామివారు హనుమంత వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. అంతకుముందు ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు.

అనధికారిక నిర్మాణాలపై కమిషనర్ ఆగ్రహం

తిరుపతి (నగరపాలిక) : నగర పర్యటనలో భాగంగా కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం శివజ్యోతినగర్, ప్రగతినగర్, అయ్యప్ప కాలనీ, అంధుల శరణాలయం తదితర ప్రాంతాల్లో పర్యటించారు. అనుమతులు లేకుండా నిర్మిస్తున్న భవనాలను ఆమె గుర్తించారు. వీటిపై చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శివజ్యోతినగర్ వద్ద కొత్తగా నిర్మించిన రోడ్డు మొత్తం వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని, మద్యం తాగుతున్నారని స్థానికులు కమిషనర్ దృష్టికి తెచ్చారు. ప్రగతినగర్, అయ్యప్ప కాలనీల్లోని గుంతలు పూడ్చాలని ఆమె ఆదేశించారు.

గ్రామసభ దృష్టికి పలు సమస్యలు

తిరుపతి (గ్రామీణ) : చిగురువాడ గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవి దృష్టికి ప్రజలు పలు సమస్యలు తీసుకొచ్చారు. చిగురువాడ దిగువపల్లికి, ఎగువపల్లికి, వైఎస్ఆర్‌కాలనీకి సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా పలు తీర్మానాలకు ఆమోదం తెలిపారు. తెదేపా నాయకులు వార్తాల శ్రీనివాసయాదవ్, వార్డు సభ్యులు కిరణ్‌కుమార్‌రెడ్డి, వేమూరు సుధకార్, శివ, భాస్కర్, కృష్ణంరాజు, గ్రామస్థులు పాల్గొన్నారు.

వ్యర్థాల తొలగింపు

స్పందనకు వందనం

తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: వేదాంతపురం అగ్రహారం వద్ద రాయలచెరువు రోడ్డు పక్కనే కుప్పలుగా ఉన్న వ్యర్థాలను తొలగించారు. స్థానికులు, దుకాణాదారులు వ్యర్థాలు తీసుకొచ్చి రోడ్డుపక్కనే వేస్తుండగా సమస్య సోమవారం 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన వెలువడింది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి నస్రీన్‌బేగం సిబ్బందికి చెప్పి వ్యర్థాలు తొలగింపజేశారు.

మంచినీటి పైపులకు మరమ్మతు

ఈనాడు కథనానికి స్పందన

తిరుపతి (గ్రామీణ), న్యూస్‌టుడే: పెరుమాళ్లపల్లి తాగునీటి సమస్య తీరింది. రెండు రోజులుగా నీటి సరఫరా ఆగిపోవడంతో ప్రజలు ఇబ్బందిపడ్డారు. ఈనాడులో సోమవారం 'పగిలిన పైపు' శీర్షికన సమస్య ప్రచురితం కావడంతో అధికారులు అధికారులు స్పందించి పగిలిన గొట్టాలకు మరమ్మతుచేసి సరఫరాను పునరుద్ధరించారు.

మంచు కాదు.. వ్యర్థాల పొగ

తిరుపతి, రంగంపేట మార్గంలోని నాగయ్యగారిపల్లి సమీపంలో రోడ్డు పక్కన వ్యర్థాలు వేయగా మంగళవారం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో పెద్దఎత్తున పొగ వ్యాపించింది. దీంతో అటుగా వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రహదారి పరిసరాల్లో చెత్త వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, చంద్రగిరి గ్రామీణ**

దుకాణాలు నిర్మించి.. 33 నెలలు

ఎమ్మార్‌పల్లి పరిధిలోని న్యూమారుతీనగర్‌లో నగరపాలక నిధులు రూ.20 లక్షలు వెచ్చించి నిర్మించిన కూరగాయల మార్కెట్ ఇది. 2022 సెప్టెంబరులో ప్రారంభించి ఆవెంటనే తాళాలు వేయగా ఇప్పటివరకు తెరుచుకోలేదు. ఇక్కడి 15 దుకాణాలను అద్దెకు ఇవ్వడంతో నగరపాలికకు ఆదాయం సమకూరడంతో పాటు పలువురికి జీవనోపాధి లభిస్తుంది. పరిసర ప్రాంతాల ప్రజలకు కూరగాయల కొనుగోలుకు అనువుగా ఉంటుంది. **- న్యూస్‌టుడే, తిరుపతి (నగరపాలిక)**

www.JANAKULA.IN

పశువైద్య విద్యార్థుల ఆందోళన

తిరుపతి(పశువైద్య వర్సిటీ), న్యూస్‌టుడే: తిరుపతిలోని వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని పశువైద్య కళాశాల విద్యార్థులు మంగళవారం వర్సిటీ పరిపాలనా భవనం ఎదుట ఆందోళనకు దిగారు. వసతిగృహాల్లో తాగునీటి సమస్య, నాణ్యతలేని ఆహారం, విద్యుదీపాలు, స్నానపు గదుల సమస్య, బాలికల వసతి గృహం వద్ద కొరవడిన రక్షణ, అటవీ జంతువుల రాక తదితర సమస్యలను పరిష్కరించాలని కోరారు. పరిష్కార చర్యలు చేపడతామని డా. కె. వీరబ్రహ్మయ్య హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

పారిశుద్ధ్యం చూసి ఎమ్మెల్యే అవాక్కు

పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మంగళవారం స్థానిక మూడో డివిజన్ ప్రగతినగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక జనసేన నేతలు మురుగు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. కాలువల్లో చెత్త పేరుకుపోయి మురుగును చూసి అవాక్కయ్యారు. ఈ అంశాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి కాలువలను శుభ్రపరిచేలా చర్యలు తీసుకుంటానని స్థానికులకు హామీ ఇచ్చారు.

- న్యూస్‌టుడే, తిరుపతి (బైరాగిపట్టెడ)

మెగా వైద్య శిబిరం విజయవంతం

తిరుపతి (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: శ్రీరమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహించిన మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతమైనట్లు ఆసుపత్రి డైరెక్టర్ డా.డీబీ శశిధర్ రెడ్డి తెలిపారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 105 మందికి రక్త పరీక్షలు, ఎక్స్‌రే నిర్వహించారు. డా.రాధాకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కిషోర్, మనోజ్, రాజేష్ రెడ్డి, ప్రశాంత్, ప్రసాద్, సుబ్రహ్మణ్యరావు సేవలు అందించారు.

క్షతగాత్రుడి పరిస్థితిని ఆరా తీస్తున్న డా.డి.బి.శశిధర్ రెడ్డి

హోంగార్డులకు అండగా పోలీసు శాఖ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: హోంగార్డుల కుటుంబాలకు పోలీసు శాఖ అండగా నిలుస్తోందని ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. మంగళవారం డీపీవోలో ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డుకు.. అనారోగ్యంతో మృతిచెందిన హోంగార్డు కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున చెక్కులు అందజేశారు. కారుణ్య నియామకం కింద హోంగార్డు కుటుంబానికి ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పారు. జిల్లాలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన హోంగార్డు వెంకటరమణను సన్మానించి. ఆయన సేవలను కొనియాడారు. హోంగార్డుల ఒకరోజు వేతనం రూ.ఐదు లక్షలను ఆయనకు అందజేశారు. తితిదే విజిలెన్స్ విధులు నిర్వహిస్తూ మృతిచెందిన కృష్ణమూర్తికి జిల్లాలోని సహచర హోంగార్డుల సహకారంతో రూ.ఐదు లక్షల చెక్కును ఆయన భార్య అములుకు అందజేశారు. అదనపు ఎస్పీ వెంకట్రావు, ఏవో సురేష్, హోంగార్డ్స్ రైటర్ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జెండా ఆవిష్కరిస్తున్న బి.వి.మధుసూదనబాబు

ఘనంగా చార్టర్డ్ అకౌంటెంట్ల దినోత్సవం

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: చార్టర్డ్ అకౌంటెంట్స్ తిరుపతి శాఖ కార్యాలయంలో మంగళవారం చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవం నిర్వహించారు. తిరుపతి శాఖ అధ్యక్షుడు బి.వి.మధుసూదనబాబు జెండా ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం 5కే రన్, క్రీడాపోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పలువురు రక్తదానం చేశారు. సీనియర్ చార్టర్డ్ అకౌంటెంట్ రఘురామిరెడ్డి, ఫల్గుణకుమార్, సింహాద్రి నాయుడు, బాలాజీ కామిశెట్టి, నరేంద్ర మాడపాటి, ఎస్ ఐసీఏఎస్ఏ ఛైర్మన్ ఎ.తిరుమలేశ్వర నాయుడు, మధనమోహనరెడ్డి పాల్గొన్నారు.

'దుష్ప్రచారం తగదు'

తిరుపతి (భవానీనగర్) : కూటమి ప్రభుత్వంలో బీసీలకు అన్యాయం జరిగిందని తెదేపాపై వైకాపా దుష్ప్రచారం చేయడం సబబు కాదని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం హెచ్చరించారు. మంగళవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు.

జన్మదిన వేడుకలు.. తిరుపతి గ్రామీణ : యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్ జన్మదిన వేడుకలను టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వైకుంఠపురం ఆర్చి వద్ద నిర్వహించారు. **యర్రావారిపాలెం :** తెదేపా మండల అధ్యక్షుడు దేశిరెడ్డి రఘునాథ జన్మదిన వేడుకలను కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మహేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు.. ప్రాణదాతలు

తిరుపతి(వైద్యవిభాగం) : విపత్కర సమయంలోనూ ప్రజల ప్రాణాలు కాపాడిన వైద్యులు నిజమైన ప్రాణదాతలని తుడా ఛైర్మన్ డాలర్ దివాకర్ రెడ్డి అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా రుయా క్లినికల్ లెక్చరర్ గ్యాలరీలో వైద్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్వీఎంసీ ప్రిన్సిపల్ డా.రవిప్రభు, రుయా ఎంఎస్ డా.రాధ, డా.సుబ్బారావు, బయోకెమిస్ట్రీ విభాగాధిపతి డా.మాధవీలతను ఘనంగా సన్మానించారు. స్విమ్స్‌లో జరిగిన కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.బాలకృష్ణ నాయక్, ట్రాఫిక్ సీఐ సంజీవకుమార్, సర్జరీ విభాగాధిపతి డా.రోజారమణి తదితరులు పాల్గొన్నారు. వైద్యులు అల్లాడి మోహన్, శివకుమార్, అపర్ణబిట్ల, వనజాక్షమ్మ, ఉషాకళావత్ పాల్గొన్నారు.

డా.మాధవీలతను సన్మానిస్తున్న తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి తదితరులు

మాధవా.. కనుమా..!

లీలామహల్ నుంచి కరకంబాడీకి వెళ్లే మార్గంలో మాధవనగర్ వద్ద రహదారి పక్కన మురుగునీటి కాలువపై పైకప్పు లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. ఈ మార్గంలో వాకర్లు, విద్యార్థులు, స్థానికులు నిరంతరం రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి సమయంలో వెలుతురు లేని నేపథ్యంలో అధికారులు పరిష్కార చర్యలు తీసుకోవాల్సి ఉంది. **- ఈనాడు, తిరుపతి**

పూర్వ విద్యార్థుల దాతృత్వం

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: తిరుపతిలోని జవహర్‌లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ 1963 నాటి పూర్వ విద్యార్థులు మంగళవారం తాము చదివిన పాఠశాల విద్యార్థుల సౌలభ్యం కోసం నూతన కంప్యూటర్లను వితరణ చేశారు. హెచ్ఎం ఎన్.పరంజ్యోతికి రూ.7.50 లక్షల విలువైన కంప్యూటర్లను అందజేశారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డాక్టర్ కె.వెంకటాచలపతి, వై.ఎన్.మూర్తి, గోపాల్, డాక్టర్ ఆదినారాయణమూర్తి, డాక్టర్ ఛాయాదేవి, డాక్టర్ గోవర్ధిని, డాక్టర్ వత్సల, డి.ఎల్.నరసింహం, కె.రమణారెడ్డి, జి.ఎస్.రామ్, కె.లక్ష్మీనాథరావు తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ గదిని ప్రారంభిస్తున్న హెచ్ఎం పరంజ్యోతి, పూర్వ విద్యార్థులు

నూతన అధ్యక్షుడి ఎన్నికపై సంబరాలు

తిరుపతి (గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ ఎన్నిక కావడంతో ఆ పార్టీ స్థానిక నేతలు నగరంలో సంబరాలు నిర్వహించారు. సాంస్కృతిక విభాగం జిల్లా కన్వీనర్ గోపినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కలిసి మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకుల సుబ్రహ్మణ్యం యాదవ్, సుభాష్, రాజశేఖర్, సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు.

'కౌన్సెలింగ్‌లో నిబంధనలు పాటించలేదు'

తిరుపతి (కలెక్టరేట్), న్యూస్‌టుడే: చిత్తూరు ఎస్పీ కార్యాలయంలో జరిగిన మహిళా సంరక్షణ కార్యదర్శుల కౌన్సెలింగ్‌లో నిబంధనలు పాటించలేదని.. మరోసారి నిర్వహించాలని సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. బదిలీ ప్రక్రియను జీవో నం.6, సీనియార్టీ జాబితా ప్రకారం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో నాయకురాళ్లు ఆర్.నజమా, ఊర్మిళ, జ్ఞానాంబిక, విజయలక్ష్మి, గ్రామ, వార్డు సచివాలయాల సంఘం నాయకుడు కోటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

'మేయర్‌ను ఆహ్వానించకపోవడం అన్యాయం'

తిరుపతి(మంగళం), న్యూస్‌టుడే: గురుగ్రామ్‌లో ఈనెల 3, 4 తేదీల్లో నిర్వహించనున్న జాతీయ స్థాయి సదస్సుకు మేయర్ శిరీషను ఆహ్వానించకపోవడం అన్యాయమని ఎంపీ మద్దిల గురుమూర్తి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఉప మేయర్‌ను నామినేట్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

గ్రామ కమిటీ అధ్యక్షుడిపై దాడి

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: రంగంపేటకు చెందిన కొందరు యువకులు తనపై దాడి చేసినట్లు కందులవారిపల్లి తెదేపా గ్రామకమిటీ అధ్యక్షుడు సింగు చంద్రబాబు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సోమవారం రాత్రి కందులవారిపల్లికి చెందిన సురేష్ అనే కార్యకర్తను రంగంపేటలో కొందరు వైకాపా కార్యకర్తలు కొడుతుండగా అడ్డుగా వెళ్లి రక్షించడంతో యువకులు కక్షగట్టి కొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. నలుగురు యువకులపై కేసు నమోదు చేసినట్లు చంద్రగిరి సీఐ సుబ్బరామిరెడ్డి తెలిపారు.

ఏనుగుల దాడి బాధితులకు రూ.10 లక్షల పరిహారం

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: ఏనుగుల దాడిలో మృతి చెందిన చిన్నగొట్టిగల్లు మండలం చిట్టేచర్ల పంచాయతీ దాసరిగూడెంకు చెందిన ఆర్. సిద్ధయ్య కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని మంగళవారం ఎమ్మెల్యే పులివర్తి నాని, డీఎఫ్‌వో వివేక్ అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులు సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ జనసేన ఇన్‌ఛార్జి దేవర మనోహర్ పాల్గొన్నారు.

రుయా.. మోక్ష మార్గమేదీ!

మహిళ సాయంతో వస్తున్న వృద్ధుడు

ప్రధాన మార్గంలో దుస్థితి..

రుయా ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులకు సమస్యలు స్వాగతిస్తున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి నిత్యం 1000 నుంచి 1200 మంది వరకు ఓపీ కోసం వస్తుంటారు. సోమవారం ఈ సంఖ్య 2000 ఉంటుంది. ఆస్పత్రిలో అన్ని విభాగాలకు తగినన్ని వీల్‌ఛైర్లు, స్ట్రెచర్లు లేకపోవడంతో నడవలేని పరిస్థితిలో ఉన్న రోగులు వారి బంధువుల సాయంతో వస్తూ కనిపించారు. ప్రధాన ప్రవేశం వద్ద రహదారి అధ్వానంగా తయారైంది. అధికారులు పర్యవేక్షించి చర్యలు తీసుకోవాలని రోగుల బంధువులు కోరుతున్నారు.

- ఈనాడు, తిరుపతి

(c) eenadu

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు

వైద్య పరీక్షలు నిర్వహించిన పిల్లలతో వైద్యులు, సిబ్బంది

బాలసదన్ పిల్లలకు వైద్యసేవలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలసదన్ పిల్లలకు స్థానిక పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది ఉచిత వైద్యసేవలు అందించారు. మంగళవారం స్థానిక పాఠశాల ఆవరణలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించారు. వైద్యులు రూపేష్‌గౌడ్, ప్రదీప్, ప్రత్యూష, గుణశేఖర్ పాల్గొన్నారు.

తెలంగాణ సీఎంను కలిసిన సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలసి కలంకారి కండువాతో సత్కరించారు.

హైదరాబాద్‌లో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

పల్లంలో మట్టి తవ్వకాలపై వివాదం

ఏర్పేడు, న్యూస్‌టుడే: మట్టితవ్వకాలపై రెండువర్గాల మధ్య వివాదం నెలకొంది. ఈ ఘటన ఏర్పేడు మండలంలోని పల్లంలో జరిగింది. గ్రామానికి సమీపంలో డీకేటీ స్థలానికి చింతలపాళెంకు చెందిన ఓ గుత్తేదారు సొంత పొలం నుంచి మట్టి తరలిస్తుండగా పల్లంకు చెందిన ఓ నేత అడ్డుకున్నారు. ఈ ప్రాంతానికి ఎక్కడ మట్టి అవసరమైనా తామే తోలాలని తమ అనుమతి లేకుండా మిగిలిన వారు ఎట్టి పరిస్థితిలో తవ్వకాలు చేపట్టకూడదని వాగ్వివాదానికి దిగారు. దీంతో రెండు వర్గాల మధ్య వివాదానికి దారితీసింది. పల్లంకు చెందిన నేతపై చింతలపాళెం వారు పార్టీ పెద్దలకు ఫిర్యాదు చేశారు. పల్లంకు చెందిన నేత అన్ని విషయాల్లో జోక్యం చేసుకుంటూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా వ్యవహరిస్తున్న ఈయన దూకుడికి అడ్డుకట్టవేయకుంటే తాము గట్టి నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ముఖ్యనేతల ఎదుట వాపోయినట్లు సమాచారం.

వృద్ధురాలికి పింఛను నగదు అందిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

పింఛన్లతో వృద్ధులు, వితంతువులకు చేయూత

నారాయణవనం: ఎన్టీఆర్ సామాజిక పింఛను నగదు అందించి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ప్రభుత్వం చేయూతనందిస్తుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. మంగళవారం ఉదయం మండలంలోని కల్లూరుపురంలో పింఛన్ల పంపిణీలో పాల్గొని లబ్ధిదారులకు నగదు అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు, ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఎంపీడీవో అరుణ, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికే ప్రాధాన్యం

ఏర్పేడు: పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి గురవారెడ్డి తెలిపారు. మండలంలోని బండారుపల్లిలో మంగళవారం పింఛన్ల పంపిణీలో పాల్గొని మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అర్హులందరికీ వెంటనే పింఛన్లు మంజూరు చేయడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం పరిష్కరిస్తుందని పేర్కొన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు నాగరాజునాయుడు ఆధ్వర్యంలో పాపానాయుడుపేటలో పింఛన్లు పంపిణీ చేశారు.

ఇళ్ల వద్దకే పింఛన్లు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒకటో తేదీన ఇళ్ల వద్దకే పింఛను అందడంతో పింఛనుదారులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా మంగళవారం 95.8 శాతం మేర పింఛన్లు పంపిణీ చేశారు. వేకువజామున లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లిన సచివాలయ సిబ్బంది పింఛన్లను అందజేశారు. ఉదయం నుంచి సాయంత్రంలోపు శ్రీకాళహస్తి పట్టణం 96, శ్రీకాళహస్తి గ్రామీణ 96.6, తొట్టంబేడు 96.42, రేణిగుంట 95.83, ఏర్పేడు 95.41 శాతం మేర పూర్తి చేశారు.

చెరువు మట్టి.. చేష్టలుడిగి

నిఘా

- జలవనరుల్లో విచ్చలవిడిగా తవ్వకాలు
- రెండు శాఖల అధికారుల సహకారం

జేసీబీతో మట్టి తవ్వకాలు చేస్తున్న దృశ్యం

రేణిగుంట, న్యూస్‌టుడే: ఇటీవల శ్రీకాళహస్తి, ఏర్పేడు, సత్యవేడు నియోజకవర్గంలోని పలు మండలాల్లో.. తాజాగా రేణిగుంటలో మట్టిని కొల్లగొడుతున్న ఉదంతాలు వెలుగు చూశాయి. ఏళ్ల నుంచి కాపాడుకుంటూ వచ్చిన జలవనరుల్లో అక్రమార్కులు విచ్చలవిడిగా తవ్వకాలు చేపడుతున్నారు. యంత్రాలతో భూగర్భాన్ని చీల్చి.. లారీలు, ట్రాక్టర్లతో తరలిస్తూ కట్టల బలహీనానికి కారణమవుతున్నారు. తవ్విన మట్టిని నూతన వెంచర్లు తరలిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు.

అధికారుల సహకారంతో భక్షణ

జలవనరులను రక్షించాల్సిన అధికారులు ప్రయివేటు వ్యక్తులకు అనధికారికంగా అమ్మేస్తున్నారా..? అంటే అవుననే సమాధానం వినిపిస్తుంది. సత్యవేడు, శ్రీకాళహస్తి నియోజకవర్గాల్లోని పదుల సంఖ్యలో చెరువుల్లో నిత్యం తవ్వకాలు జరుగుతున్నాయి. దీనిపై స్థానికులు రెవెన్యూ, జలవనరుల శాఖ అధికారులకు సమచారం ఇచ్చినా వారి నుంచి స్పందన కరవైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమార్కులు, అధికారులు కలిసిపోయి మట్టిని తరలించి.. సొమ్ములు పంచుకుంటున్నారని బహిరంగంగానే విమర్శిస్తున్నారు.

రైతుల పేరుతో తవ్వకం.. రియల్టర్లకు అమ్మకం

రేణిగుంట మండలంలో అక్రమార్కులు మరో అడుగు ముందుకేశారు. భూసారం కోసం చెరువు మట్టిని పొలాలకు తరలిస్తున్నామని చెబుతారు. రైతుల కోసమని చెప్పి ఆనక ప్రయివేటు వెంచర్లకు ట్రాక్టర్‌కు రేటు కట్టి అమ్మేస్తున్నారు. నిత్యం స్వర్ణముఖి నదిలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న దానిని కట్టడి చేయడంలో అధికార యంత్రాంగం పూర్తిగా విఫలమైంది. గత వైకాపా ప్రభుత్వంలో అడ్డూ అదుపు లేకుండా అక్రమ రవాణా చేసిన వారే ప్రస్తుతం దందా సాగిస్తున్నారు. వారే మట్టి తవ్వకాలు సైతం చేపడుతున్నట్లు ఆరోపణలున్నాయి.

రహదారులకంటూ..

జాతీయ రహదారుల నిర్మాణం పేరుతో చెరువులను తవ్వేస్తున్నారు. రేణిగుంట మండలంలోని వెంకటాపురం చెరువు ఇందుకు వేదికైంది. కొందరూ కూటమి నాయకులు ఇక్కడ రైతులకు మట్టి సరఫరా చేశారు. తరువాత అదే కొనసాగించారు. మట్టిని ఇష్టానుసారంగా అమ్మకం చేపట్టారు. ఒకటి కాదు.. రెండు కాదు... రోజుకు వందల సంఖ్యలో ట్రాక్టర్లు సరఫరా చేస్తున్నారు.

పట్టపగలు బహిరంగంగానే..

కరకంబాడి-తిరుపతి జాతీయ రహదారి పక్కన వెంకటాపురం చెరువు ఉంది. ఇది చాలా పెద్దది. పురాతనమైంది. ఈ చెరువును సైతం అక్రమార్కులు వదిలిపెట్టలేదు. పట్టపగలు బహిరంగంగానే జేసీబీలు పెట్టి తవ్వకాలు చేపట్టారు. తవ్విన మట్టిని సమీపంలోని ఇంజినీరింగ్ కళాశాలకు విక్రయించినట్లు ఆరోపణలున్నాయి. వారు ఐదేళ్ల తలపెట్టిన భారీ నిర్మాణాలకు ఈ మట్టి చాలా ఉపయోగపడుతుందని సిఫార్సులు చెప్పడంతో అధిక ధర ఇచ్చి కొనుగోలు చేసినట్లు సమాచారం. మరో వైపు రేణిగుంట నుంచి అన్నసాముద్రదైర వెళ్లే మార్గంలోని ప్రయివేటు వెంచర్లకు ఇక్కడి మట్టిని తరలించారు. తమ వద్ద అనుమతి ఉందంటూ గత కొన్ని రోజులుగా ఇక్కడ తవ్వకాలు చేపడుతున్న ఇరిగేషన్ శాఖ అధికారులు మాత్రం మొద్దునిద్రలో ఉన్నారు.

విచారించి తగు చర్యలు

మట్టి తవ్వకాల విషయం మా దృష్టికి రాలేదు. జలవనరుల్లో తవ్వకాలకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదు. వెంటనే పరిశీలించి విచారణ చేయిస్తాం. అక్రమమని తెలితే కఠిన చర్యలు తీసుకుంటాం.

- శివారెడ్డి, ఈఈ, జలవనరుల శాఖ, రేణిగుంట

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308

ఏర్పేడు, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని రాజులపాళెంలో ఏళ్ల తరబడి మురుగు కాలువలు శుభ్రం చేయడం లేదు. ఫలితంగా నిత్యం దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నాం. కొన్నిచోట్ల కాలువలు పూర్తిస్థాయిలో పూడిపోయాయి. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి. **- కిశోర్, స్థానికుడు**

సమస్య: మండల కేంద్రంలోని బస్టాండ్ రహదారి ధ్వంసమైంది. రైల్వే గేటు వరకు ఇదే దుస్థితి. రాత్రిపూట తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలి. **- స్థానికులు**

సమాధానం: సంబంధిత పంచాయతీ కార్యదర్శులతో చర్చించి వెంటనే సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం. **- రమణకుమార్, ఈవోపీఆర్డీ, ఏర్పేడు**

నారాయణవనం, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని బ్రాహ్మణ తంగేల్ గ్రామంలోని మురుగు కాలువల్లో వ్యర్థాలు తొలగించలేదు. ఫలితంగా పూడిక పేరుకుని నీరు నిల్వ చేరుతోంది. దీంతో దుర్గంధం, దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. **- శరవణ, స్థానికుడు**

సమాధానం: కాలువల్లో వ్యర్థాలు తొలగించి మురుగు నిల్వ చేరకుండా చర్యలు చేపడతాం. **- వేణయ్య, ఈవోపీఆర్డీ**

సత్యవేడు, న్యూస్‌టుడే: సమస్య: మండలంలోని కన్నవరం హరిజనవాడలో పలువురు ఇళ్ల నిర్మాణం చేపట్టే క్రమంలో మురుగు కాలువను పూడ్చారు. ఎగువ ప్రాంతం నుంచి వచ్చే మురుగు రోడ్డుపైకి, ఇళ్ల మీదకు వస్తోంది. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. **-కిరణ్, స్థానికుడు**

సమాధానం: క్షేత్రస్థాయిలో పూడ్చిన కాలువను తీయించి సమస్య పరిష్కరిస్తాం. **- శ్రీకాంత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి**

మాంగల్యధారణ సందర్భంగా మాంగల్యాన్ని భక్తులకు చూపుతున్న ఆలయ ప్రధాన అర్చకులు పురుషోత్తం

కల్యాణానికి హాజరైన భక్తులు

ఆధ్యాత్మికం

ద్రౌపదీ కల్యాణం.. ఆద్యంతం రమణీయం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: వధువుగా ద్రౌపదీదేవి, వరునిగా పాండవ మధ్యముడైన పార్థుని పరిణయోత్సవం ఆద్యంతం రమణీయంగా సాగింది. శ్రీద్రౌపదీ సమేత ధర్మరాజులస్వామి ఆలయంలో మంగళవారం ఈ విశేషోత్సవం భక్తులకు నేత్రానందాన్ని కల్గించింది. ఉత్సవమూర్తులైన శ్రీకృష్ణ భగవానునితో పాటు ద్రౌపదీ సమేత అర్జునునికి విశేష రీతిలో అలంకరించారు. ముక్కంటి ఆలయ వేదపండితులు వేద మంత్రోచ్చారణల మధ్య సంకల్ప పూజలు చేపట్టారు. ధర్మరాజుల స్వామికి ఆలయ ప్రధాన అర్చకులు పురుషోత్తం, రవి పర్యవేక్షణలో కల్యాణోత్సవం ఘట్టం ప్రారంభమైంది. మేళతాళాలు, భక్తుల గోవింద నామస్మరణల మధ్య ఆలయ ప్రధాన అర్చకులు అమ్మవారికి మాంగల్యధారణ చేపట్టారు. స్థానికులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా స్కంద షష్టిపూజలు.. ఏర్పేడు, న్యూస్‌టుడే: స్కందషష్టిని పురస్కరించుకుని మండలంలోని పాపానాయుడుపేటలో వెలసిన శ్రీ వళ్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. క్షీరం, నారికేళం, సుగంధ ద్రవ్యాలతో దేవతామూర్తులను అభిషేకించారు. అనంతరం వేదపండితుల మంత్రోచ్చారణలతో దీప, ధూప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

వళ్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి

పరాశరేశ్వరస్వామి రథోత్సవం..

నారాయణవనం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ చంపకవల్లి సమేత పరాశరేశ్వర స్వామికి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం ఆలయంలో మూలవర్లకు అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకస్వాములు ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజన సేవ నిర్వహించారు. రాత్రి స్వామిఅమ్మవార్లకు నూతన పట్టు వస్త్రాలు, పుష్పాలతో విశేషంగా అలంకరించి రథంపై అధిరోహింపజేసి ఉత్సవం నిర్వహించారు. తితిదే ఏఈవో రవి, సూపరింటెండెంట్ ధర్మయ్య, ఆలయాధికారి నాగరాజు పాల్గొన్నారు.

రథంపై ఉత్సవర్లు

www.JANAKULA.IN

మాధవ్‌ను కలసి తీర్థప్రసాదాలు అందజేస్తున్న శ్రీకాళహస్తి నేతలు

భాజపా రాష్ట్రాధ్యక్షునికి ఘన సత్కారం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా నియమితులైన మాధవ్‌ను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ సూచనల మేరకు విజయవాడకు వెళ్లిన పార్టీ శ్రేణులు మాధవ్‌ను కలసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అసెంబ్లీ సహాయ సమన్వయకర్త సుబ్రహ్మణ్యంరెడ్డి నేతృత్వంలో పలువురు నేతలు కలిశారు. భాజపా జిల్లా పార్టీ మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప మాధవ్‌ను కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆదమరిస్తే.. ప్రమాదమే..!

పట్టణంలోని ఎన్‌వీఎస్ కల్యాణ మండపం నుంచి సున్నపు కాల్వ వరకు ఆర్‌అండ్‌బీ రహదారి అధ్వానంగా మారిపోయింది. అడుగడుగునా గుంతల మయంగా ఉండటంతో రాత్రి వేళల్లో వాహన చోదకులు అదుపుతప్పి కిందపడి పోతున్నారు. ఎక్కడ గుంతలున్నాయన్నది తెలియకపోవడం, వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో ఈ పరిస్థితి నెలకొంది. కొంత మేర అధ్వానంగా ఉన్న ఇక్కడి రహదారిని అభివృద్ధి పరిచే విధంగా అధికారులు శ్రద్ధ చూపాల్సి ఉంది. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

ఘనంగా జన్మదిన వేడుకలు.. శ్రీకాళహస్తి: వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు చెంచయ్యానాయుడు జన్మదిన వేడుకలను ఆ పార్టీ నేతలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ శ్రేణులతో కలసి ఆయన కేక్‌ను కోసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారం అన్నదానాలు, రోగులకు పండ్లు పంపిణీ తదితర కార్యక్రమాలు జరిపారు.

ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర.. ఏర్పేడు, న్యూస్‌టుడే: కొత్తవీరాపురం పంచాయతీ వడ్డిమిట్టలో వెలసిన రేణుక ఎల్లమ్మదేవి జాతర మంగళవారం ఘనంగా జరిగింది. వేకువ జామున నుంచే అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు చేపట్టారు. అనంతరం ఉత్సవ మూర్తిగా తీర్చిదిద్ది గ్రామోత్సవం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు, సారె అందజేశారు. మునిరత్నం రెడ్డి, శంకర్‌రెడ్డి, చిన్నయ్య, వర్మ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోళ్లు

రేణిగుంట: మామిడి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వర్ష జ్యూస్ పరిశ్రమ యజమానులకు ఆర్డీవో భానుప్రకాష్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం ఆయన ఇక్కడి పరిశ్రమను తనిఖీ చేసి మాట్లాడారు. రైతులకు ఇబ్బంది లేకుండా మామిడి కొనుగోళ్లు చేపడతామన్నారు. యాజమాన్యం ఇచ్చే టోకెన్ల పద్ధతికి రైతులకు సహకరించాలని సూచించారు. తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పరిశీలిస్తున్న ఆర్డీవో భానుప్రకాష్‌రెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి

పాఠశాల తరగతుల విలీనంపై నిరసన

ఆందోళన చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

నారాయణవనం, న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపురం ఎస్టీ కాలనీ ప్రాథమిక తరగతులను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. మంగళవారం పాఠశాలలో 3,4,5 తరగతులను సముదాయం ప్రాథమిక పాఠశాలలో విలీనం చేయడంపై ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేశారు. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విలీన ప్రక్రియను ఆపకపోతే ఆందోళన చేస్తామని స్పష్టం చేశారు. పిల్లలు రోజూ మూడు కిలోమీటర్లు దూరం రాకపోకలు సాగించడం కష్టమని వర్షాలు కురిస్తే అరుణానదిని దాటి వరద నీటిలో ప్రమాదం అంచున ఎలా వెళ్లివస్తారని ప్రశ్నించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య

కార్మిక సంక్షేమాన్ని విస్మరిస్తే సహించం

శ్రీకాళహస్తి: కార్మిక సంక్షేమాన్ని విస్మరిస్తే సహించబోమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య స్పష్టం చేశారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఆయన వివిధ కార్మిక సంఘాలతో సమావేశమయ్యారు. మోదీ పరిపాలనలో కార్మిక చట్టాలను హరించేస్తున్నారని ధ్వజమెత్తారు. కార్మికుల ప్రయోజనాలకు విఘాతం కల్గించే చట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెను విజయవంతం చేసేందుకు అందరూ సహకారం అందించాలని కోరారు. ఏఐటీయూసీ నేతలు రవి, మల్లి, ఐఫ్‌టీయూ నేతలు జాకీర్, సీఐటీయూ నేతలు గురవయ్య, వెంకటేష్, వేణు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

సదస్సులో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ నాగరాజు నాయుడు

తొట్టంబేడు, న్యూస్‌టుడే: విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. నాగరాజు నాయుడు పేర్కొన్నారు. కళాశాలలో మంగళవారం యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆవిష్కరణలు, వ్యవస్థాపకత్వంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కొత్త ఆలోచనలు ఆహ్వానించడంతో సామాజిక చైతన్యం మరింత మెరుగై సమాజాన్ని యువత దృఢంగా నిర్మించగలదని ఆయన అభిప్రాయపడ్డారు. వైస్ ప్రిన్సిపల్ నరసింహవర్మ, అధ్యాపకులు బాపనయ్య పాల్గొన్నారు.

పెట్రోల్ పోసుకుని నిరసన

ఏర్పేడు, న్యూస్‌టుడే: పాఠశాల విలీనాన్ని వ్యతిరేకిస్తూ మండలంలోని పాగాలిలో విద్యార్థుల తల్లిదండ్రులు మంగళవారం నిరసన కొనసాగించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులను పాఠశాలలకు పంపకపోవడంతో అధికారులు గ్రామానికి చేరుకుని తల్లిదండ్రులతో చర్చలకు యత్నించారు. అయితే ఈ క్రమంలో గతంలో మాదిరి 5 తరగతులు ఇక్కడే నిర్వహించాలని, విలీనం చేయవద్దని గ్రామానికి చెందిన సుబ్రహ్మణ్యం తలపై పెట్రోల్ పోసుకున్నారు. దీన్ని గుర్తించిన స్థానికులు వెంటనే పెట్రోల్ బాటిల్‌ను బలవంతంగా లాక్కుని అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో చేసేదేమి లేక అధికారులు వెనుదిరిగారు.

సుబ్రహ్మణ్యం నుంచి పెట్రోల్ బాటిల్ లాక్కుంటున్న స్థానికులు

వైద్యులకు సన్మానం

రేణిగుంట, న్యూస్‌టుడే: డాక్టర్స్‌డే సందర్భంగా రైల్వే ఆస్పత్రిలోని వైద్యులను ఆల్ ఇండియా రైల్వే మెన్స్ ఫెడరేషన్ రేణిగుంట బ్రాంచి నాయకులు సన్మానించారు. మంగళవారం రైల్వే ఆస్పత్రిలోని డివిజనల్ వైద్యాధికారిణి రెహానా పఠాన్, వైద్యులు చంద్రశేఖర్, హిమజ, వెంకట పవన్, రామ్మోహన్ రావును సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని వైద్యులను జన విజ్ఞాన వేదిక ఉపాధ్యక్షుడు ఓ.వెంకటరమణ, మండల కార్యదర్శి కుప్పుస్వామి గులాబీలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

దారి తప్పిన జింక.. అటవీ అధికారులకు అప్పగింత

నాగలాపురం, న్యూస్‌టుడే: మండలంలోని నందనం అటవీ ప్రాంతంలోని ఓ జింక సోమవారం అర్ధరాత్రి దాటాక తిరుపతి-చెన్నై జాతీయ రహదారిపైకి వచ్చింది. వాహనాల అలజడికి బెదిరిన జింకను కారు నెమ్మదిగా ఢీకొట్టడంతో గాయాలపాలైంది. కారు చోదకుడు సమాచారాన్ని సురుటుపల్లి వద్ద ఉన్న ప్రధాన రక్షకభటుడు మహమ్మద్ హనీఫ్‌కు తెలపడంతో ఆయన సిబ్బందితో కలసి జింకను సంరక్షించి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం జింకకు ప్రథమ చికిత్స చేసి అటవీ శాఖ సెక్షన్ అధికారి గంగులయ్యకు అప్పగించారు.

జింకను అధికారులకు అందిస్తున్న పోలీసులు

ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు, జేసీబీ స్వాధీనం

తొట్టంబేడు, న్యూస్‌టుడే: అనుమతుల్లేకుండా ఇష్టానుసారం నదిలో ఇసుక తవ్వకాలు చేపడితే ఉపేక్షించబోమని శ్రీకాళహస్తి రెండో పట్టణ సీఐ నాగార్జునరెడ్డి అక్రమార్కులను హెచ్చరించారు. పట్టణ సమీపంలోని స్వర్ణముఖిలో ఆదివారం అర్ధరాత్రి అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లు, జేసీబీ యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మంగళవారం ఆయన తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా రాత్రివేళల్లో జేసీబీ యంత్రంతో తవ్వకాలు చేపట్టినా, ట్రాక్టర్లతో తరలించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సీజ్ చేసిన వాహనాలను జరిమానా నిమిత్తం రెవెన్యూ అధికారులకు అప్పగించడం జరిగిందన్నారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు

నాగలాపురం, న్యూస్‌టుడే: నాగలాపురం గ్రామ శివారులోని తిరుపతి-చెన్నై జాతీయ రహదారిపై లారీ ఢీకొని ద్విచక్రవాహనంపై వెళుతున్న కేవీబీపురం నుంచి స్వస్థలమైన చెన్నైకు చెందిన విజయ్‌కుమార్ (62) తీవ్రగాయాలపాలయ్యాడు. స్థానికులు 108కు సమాచారమందించడంతో క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం నగరి వైద్యశాలకు తరలించారు. ప్రమాదానికి కారణమైన లారీ చోదకుడు ఆపకుండా వెళ్లిపోవడంతో ఎస్సై సునీల్ సమీప పోలీస్‌స్టేషన్‌లకు సమాచారమందించి లారీతో పాటు చోదకుడిని అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థికి .. రేణిగుంట, న్యూస్‌టుడే: గాజులమండ్యం పోలీసుస్టేషన్ పరిధిలో జరిగిన ప్రమాదంలో ఓ విద్యార్థి గాయపడ్డాడు. ఎల్లమండ్యం గ్రామానికి చెందిన యశ్వంత్ పదో తరగతి చదువుతున్నాడు. మంగళవారం విద్యార్థి రేణిగుంట-చెన్నై జాతీయ రహదారిపై సైకిల్‌పై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో యశ్వంత్ చేతికి గాయం కావడంతో చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. గాజులమండ్యం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. **తడ:** చేనిగుంట వద్ద జాతీయ రహదారి కూడలిలో మంగళవారం ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న ప్రమాదంలో వరదయ్యపాళెం మండలం చెదులుపాకానికి చెందిన మలిచి చెల్లయ్య తీవ్రంగా గాయపడ్డారు. చెల్లయ్య స్వగ్రామం నుంచి చేనిగుంటలో బంధువుల ఇంటికి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై బయల్దేరాడు. కూడలిలో మలుపు తిరిగే క్రమంలో నెల్లూరు నుంచి చెన్నై వెళ్లే లారీ వేగంగా ఢీకొట్టింది. దాంతో అతని కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. 108 సిబ్బంది పెంచలయ్య, దిలీప్ అతన్ని సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి, మెరుగైన చికిత్స కోసం చెన్నై తరలించారు.

నాడు కష్టం.. నేడు తీరలేదు

- చాలీచాలని గదుల్లో విద్యార్థుల అవస్థలు
- కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

నారాయణవనం: బాలుర ఉన్నత పాఠశాలలో అసంపూర్తి పనులు

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో మూడేళ్లుగా 'నాడు-నేడు పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదుల కొరత ఏర్పడి విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 123 గదులు నాడు-నాడులో ప్రారంభమై అసంపూర్తిగా నిలిచిపోయాయి.

ఉన్నవి కూల్చి..కష్టాలు మిగిల్చి

నాడు-నేడు కింద నూతనంగా తరగతి గదుల భవనాలకు నిధులు మంజూరవుతుందని ఆశ పడ్డ ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులకు ఆశాభంగమే మిగిలింది. గత ప్రభుత్వం పాఠశాలల తరగతి భవనాలకు మోక్షం కలుగుతుందనే ఆశతో పలు పాఠశాలల్లో శిథిలావస్థలోని భవనాలు కూల్చివేశారు. వాటి స్థానంలో నాడు-నేడు కింద నూతన తరగతి భవనాలను ప్రారంభించారు. అయితే కొత్తవి అసంపూర్తిగా నిలిచిపోవడం, శిథిల భవనాలను కూల్చివేయడంతో విద్యార్థుల పరిస్థితి దయనీయంగా మారింది. చాలీచాలని గదులు, వరండాలు, చెట్ల కింద తరగతులకు హాజరు కావాల్సిన పరిస్థితి ఉంది.

మచ్చుకు కొన్ని

నారాయణవనం బాలుర ఉన్నతపాఠశాలలో రెండేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయిన నాడు-నేడు పనులివి. పాఠశాలలో శిథిలావస్థలోని తరగతిగదిని దాతలు సింగరయ్య అతని కుమారుడు ఎన్‌ఆర్ఐ అనిల్ చొరవతో రూ.1.50 లక్షల నిధుల వితరణతో గదిని ఆధునికీకరించారు. దాతలు నిర్మించిన ఆ గదిని కూల్చివేసి నాడు-నేడు కింద నిర్మాణపనులు ప్రారంభించారు. అయితే పనులు రెండేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయింది.

- కడూరులో ప్రాథమిక పాఠశాల వర్షాలకు ఉరుస్తూ శిథిలం కావడంతో ఆ తరగతిగదిని కూల్చివేశారు. నూతన భవనానికి రూ.24లక్షలు మంజూరు కాగా, ఆ స్థలంలోనే నాడు-నేడు కింద నిర్మాణ పనులు ప్రారంభించారు. పనులు దక్కించుకున్న వైకాపా నాయకుని నిర్లక్ష్యం, ముందుగా నగదు చెల్లిస్తేనే నిర్మాణం చేపడతానని పట్టుబట్టడంతో పనులు మూడేళ్లుగా అసంపూర్తిగా నిలిచిపోయాయి. తరగతులను సమీపంలోనే ఓ అద్దెఇంట్లో నిర్వహిస్తున్నారు
- వరదయ్యపాళెం జడ్పీ ఉన్నతపాఠశాలలో నాడు-నేడు కింద నిధులు మంజూరు కాకపోవడంతో నూతన భవన నిర్మాణాలకు అదనపు స్థలం లేకపోవడంతో, శిథిలావస్థలో ఉరుస్తున్న పాతభవనాలను కూల్చివేశారు. వాటి స్థానంలో కొత్త గదులతో భవన నిర్మాణాన్ని ప్రారంభించారు. నేటికీ కొన్ని అసంపూర్తిగా నిలిచిపోవడంతో గదుల కొరత ఏర్పడింది. ఇటీవలే ఈ హైస్కూల్‌ను ప్లస్-2గా మార్చారు. దాదాపు 600మందికి పైగా పిల్లలు చదువుతున్నారు. దీనికితోడు విద్యార్థుల సంఖ్య అధికంగా ఉండటంతో తెలుగు, ఆంగ్ల మాధ్యమం పదోతరగతికి ఏ, బీ, సీ సెక్షన్లుగా తరగతులు నిర్వహించాల్సిన పరిస్థితిలో గదుల కొరతతో ఇరుకు మధ్య విద్యాభ్యాసం చేస్తున్నారు.

కడూరు: పునాదులకే పరిమితమైన దృశ్యం

(c) eenadu

గూడూరు

•గూడూరు • వెంకటగిరి • సూళ్లూరుపేట

గూడూరులో నిమ్మ ధరలు

మొదటి రకం: కేజీ రూ. 26 నుంచి రూ. 30 వరకు

రెండో రకం: కిలో రూ. 20 నుంచి రూ. 25 వరకు

కోళ్ల ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్	
బ్రాయిలర్	114
లేయర్	112
బ్రాయిలర్స్	210
బ్రాయిలర్స్ స్కిన్‌లెస్	232
లేయర్ మాంసం	190

రేంజ్ అధికారి నియామకం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: స్థానిక వన్యప్రాణి విభాగం డివిజనల్ అటవీ శాఖాధికారి కార్యాలయ పరిధిలోని పులికాట్‌కు రేంజ్ అధికారిగా వెంకటగిరిలో పనిచేస్తున్న డీవీ రమణయ్యకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ నియమించారు.

బదిలీలు.. నియామకాలు

తడ, న్యూస్‌టుడే: తడ తహసీల్దారు కార్యాలయంలో సీనియర్ సహాయకురాలిగా పనిచేస్తున్న వనజ అక్కడే ఆర్ఐగా నియమితులయ్యారు. దొరవారిసత్రంలో ఆర్ఐగా ఉన్న ప్రవీణ్‌రాయల్ బదిలీపై తడలో సీనియర్ సహాయకులుగా చేరారు. ఈ మేరకు జిల్లా అధికారుల నుంచి ఉత్తర్వులు అందాయని తడ తహసీల్దారు శరత్ బాబు మంగళవారం తెలిపారు.

ఆక్వా సాగుపై ఆరా

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని తిప్పగుంటపాలెంలో ఆక్వాసాగుపై మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్‌నాయక్ మంగళవారం ఆరా తీశారు. ఇక్కడున్న జికే ఆక్వాపార్క్‌లో పరికరాలను పరిశీలించారు. ఏరియేటర్లు, ఫీడర్లు, సీడ్ ప్యాకింగ్ యూనిట్లను సందర్శించారు. వెనామీ, టైగర్ రొయ్యల సాగును తనిఖీ చేశారు. జిల్లా మత్స్యశాఖాధికారి రాజేష్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

త్వరలోనే నిరుద్యోగ భృతి

పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన పేదలందరికీ ఇళ్ల వద్దకే పింఛన్లు అందజేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుదే దక్కుతుందని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని నల్లజొల్లమ్మ వీధి ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు మంగళవారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పథకాలు ప్రవేశపెట్టిందని చెప్పారు. త్వరలోనే మహిళ ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి కార్యక్రమాన్ని అమలు చేస్తారని తెలిపారు. కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, కల్పన, శ్రీధర్, రవీంద్రరెడ్డి, రహీమ్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికెళ్లి సంక్షేమ పథకాలు వివరించండి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయశ్రీ

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: తెదేపా నేతలు, కార్యకర్తలు ఇంటింటికెళ్లి సంక్షేమ పథకాల గురించి వివరించాలని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నేతలు, కార్యకర్తలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ బుధవారం నుంచి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నెలరోజులపాటు నిర్వహిస్తున్నామని చెప్పారు. నేతలు ప్రతి ఇంటికెళ్లి చేసిన మంచి పనుల గురించి తెలియజేయాలన్నారు. దీపం పథకం, తల్లికి వందనం, తదితర వాటిపై ప్రజలకు వివరించాలన్నారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ సుధాకర్‌రెడ్డి, నేతలు కిషోర్, శంకరయ్య, రవి, సెల్వం, శ్రీనివాసులునాయుడు, శ్రీనివాసులు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్య పరిష్కరించాలని వినతి

కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న నేతలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక పరిధిలోని కస్పూర్ వీధిలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, వెంటనే పరిష్కరించాలని కమిషనర్ వెంకటేశ్వర్లుకు జనసేన నేతలు వినతిపత్రం మంగళవారం అందజేశారు. వారు మాట్లాడుతూ కాలువల్లో మురుగునీరు నిల్వ చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. నాయకులు చంద్రనీల్, ఇంద్రవర్ధన్, నయీమ్, రాజశేఖర్, చైతన్య, శివ తదితరులు పాల్గొన్నారు.

పురపాలికల్లో రూ.1,622 కోట్లతో అభివృద్ధి పనులు

'న్యూస్‌టుడే'తో ప్రజారోగ్యశాఖ ఎస్‌ఈ మోహన్ వెల్లడి

ముఖాముఖి

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పురపాలక సంఘాల్లో పెండింగ్ పనులన్నీ ఇక వేగవంతం చేయనున్నామని, ప్రధానంగా తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు నెల్లూరు సర్కిల్ ప్రజారోగ్యశాఖ పర్యవేక్షక ఇంజినీర్ మోహన్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం సూళ్లూరుపేటలో 'న్యూస్‌టుడే'తో ముఖాముఖిగా మాట్లాడారు. అందులోని ప్రధానాంశాలు ఆయన మాటల్లోనే..

న్యూస్‌టుడే: మీ పరిధిలో ఎన్ని జిల్లాలు, పురపాలక సంఘాలున్నాయి?

ప.ప.ఇ: నెల్లూరు, ప్రకాశం, తిరుపతి, చిత్తూరు జిల్లాలున్నాయి. వీటి పరిధిలోని 26 పురపాలక సంఘాలు వస్తాయి.

న్యూ: గతంలో చిత్తూరు, తిరుపతి జిల్లాల పరిధిలో ఏఐఐబీ ద్వారా నీటి పథకాల పనులు చేపట్టారు. వైకాపా హయాంలో బిల్లుల చెల్లింపుల్లేక పనులు నిలిపేయడంతో అసంపూర్తిగా ఉన్నాయి. వాటిని మళ్లీ పునఃప్రారంభిస్తారా?

ప.ప.ఇ: వాస్తవమే. ఏఐఐబీ నిధులతో చిత్తూరు, పుత్తూరు, సూళ్లూరుపేట, నాయుడుపేట పురపాలక సంఘాల్లో చేపట్టిన పనులు అసంపూర్తిగా ఉన్నాయి. వాటిని తిరిగి చేయనున్నాం. ఇందుకుగాను అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్(యూఐడీఎఫ్) కింద నిధులు మంజూరు చేశారు. టెండర్లు పిలవనున్నాం.

న్యూ: సూళ్లూరుపేటలో నిర్మించనున్న వేసవి నీటి నిల్వ ట్యాంకు, ఇతర పనులకు యూఐడీఎఫ్ కింద నిధులెంత మంజూరయ్యాయి. పనులు ఎపుడు ప్రారంభిస్తారు. ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

ప.ప.ఇ: సూళ్లూరుపేట తాగునీటి పథకానికి రూ. 127 కోట్లు, నాయుడుపేటకు రూ. 201కోట్లు మంజూరయ్యాయి. త్వరలో టెండర్లు పిలుస్తాం. వర్షాకాలంలోగా పనులు ప్రారంభిస్తాం. 2027 కల్లా పనులు పూర్తి చేసి, ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తాం.

న్యూ: కూటమి వచ్చాక పురపాలక సంఘాల్లో ఏమైనా అభివృద్ధి పనులు జరుగుతున్నాయా?

ప.ప.ఇ: ప్రస్తుతం అభివృద్ధి పనులపైనే దృష్టి పెట్టాం. 26 పురపాలక సంఘాల్లో తాగునీటి పథకాలు, మురుగుశుద్ధి ప్లాంట్లు, సీసీ రోడ్లు, డ్రెయిన్లు తదితర వాటికి రూ. 1,622 కోట్లతో 73 పనులు చేయనున్నాం. ఈ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది.

న్యూ: సూళ్లూరుపేటలో మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్మాణం చేపడతారా?

ప.ప.ఇ: త్వరలోనే చేపట్టనున్నాం. మూడు ప్లాంట్ల నిర్మాణానికి రూ. 34.26 కోట్లను యూఐడీఎఫ్ నిధులు మంజూరు చేసింది. ఈ నెలలో టెండర్లు నిర్వహించి, త్వరలో ప్రారంభిస్తాం.

న్యూ: అమృత్-2 కింద నిధుల ఏమైనా మంజూరు చేశారా?

ప.ప.ఇ: సూళ్లూరుపేట పురపాలక సంఘానికి అమృత్-2 కింద రూ. 1.47 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో పనులు చేసేందుకు టెండర్లు పిలవనున్నాం.

మేమున్నాం.. మీకు తోడుగా..
గూడూరు: 85002 02046
నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 96188 78782
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

కోట, న్యూస్‌టుడే: సమస్య: అడ్డ రోడ్డు సమీపంలోని చల్ల కాలువ వంతెన వద్ద ఇరువైపుల విద్యుత్తు దీపాలు లేక అంధకారం నెలకొంటోంది. - ధనుంజయరావు, చోడవరం

సమాధానం: త్వరలో సమస్య పరిష్కరిస్తాం. - మల్లికార్జునరావు, ఇన్‌ఛార్జి ఏ.ఈ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: స్థానిక రైల్వే ఓవర్‌బ్రిడ్జి రోడ్డుపై రాత్రి ఉన్నట్టుండి మోటారు సైకిళ్లకు పడి గాయపడ్డారు. - విజయభాస్కర్

సమాధానం: మరమ్మతులు చేస్తున్నాం. - డీఈ పరమేశ్వర

సమస్య: లోతువానిగుంట వద్ద వెళ్లే రోడ్డు దెబ్బతిని విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - మోహన్

సమాధానం: రోడ్డు బాగు చేస్తాం. - ఫణిబాబు, కమిషనర్

సమస్య: రాజగోపాలపురం వచ్చే వీధిలో విద్యుత్తు తీగలు నేలకు దగ్గరలో ఉన్నాయి. - చంద్రశేఖర్

సమాధానం: తీగలను పైకి అమరుస్తాం. - శివశంకర్, ఏఈ

వెంకటగిరి: సమస్య: 18వవార్డు మార్కెట్‌లోని పెద్ద వీధిలోని కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. - నాగరాజు

సమాధానం: వ్యర్థాలు తొలగిస్తాం. - శానిటరీ ఇన్‌స్పెక్టర్

తాగునీటి సరఫరాపై ఉన్నతాధికారుల ఆరా

సూళ్లూరుపేట: పట్టణంలో తాగునీటి సరఫరా, నాణ్యతపై ప్రజారోగ్యశాఖ ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. పురపాలక సంఘంలో పలుచోట్ల కుళాయిల్లో కలుషితనీరు వస్తుండటంతో పట్టణవాసులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై మంగళవారం 'ఈనాడు'లో 'పురపాలిక కుళాయిల్లో కలుషిత నీరు' శీర్షికన కథనం ప్రచురితమైంది. అమరావతిలోని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ఈఎన్‌సీ ప్రభాకర్‌రావు స్పందించారు. నెల్లూరు సర్కిల్ ప్రజారోగ్యశాఖ పర్యవేక్షక ఇంజినీర్ మోహన్‌ను విచారణకు ఆదేశించారు. ఆయన, ఈఈ సుబ్బరాయుడును వెంటబెట్టుకుని సూళ్లూరుపేటకు వచ్చారు. పురపాలక కమిషనర్ చిన్నయ్య, డీఈఈ శ్రీనివాసులతో కలిసి పట్టణంలోని బాపూజీకాలనీ కుళాయిలో సరఫరా చేస్తున్న నీటిని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఇటీవల వర్షాలకు చెరువులోకి మట్టి,దుమ్ము దూళి కొట్టుకొచ్చిందని దాంతో నీరు ఎర్రగా మారిందన్నారు. పైపులైన్లలో కూడా అక్కడక్కడ మట్టి చేరడంతో నీరు ఎర్రగా వచ్చిందన్నారు. ప్రస్తుతం ఆ సమస్య లేదన్నారు. ఇక నుంచి కలుషితం లేని నీటిని అందిస్తామని చెప్పారు.

త్రిపుర గవర్నర్‌ను కలిసిన భారత్ ట్రస్టు ఛైర్మన్

కోట, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో మంగళవారం త్రిపుర గవర్నర్ ఇంద్రాసేనారెడ్డిని కోటకు చెందిన శ్రీభారత్‌ట్రస్టు ఛైర్మన్ కొమరికోటేశ్వరరావు కలిసి శాలువాతో సన్మానించారు. ట్రస్టు ఆధ్వర్యాన నిర్వహిస్తున్న విద్యావికాస కేంద్రాలపై గవర్నర్‌కు వివరించారు. విద్యార్థులను కులమతాలకు అతీతంగా అందర్నీ ఒకే చోట చేర్చి ఉన్నత ప్రమాణాలతో కూడిన గుణాత్మక విద్యను అందిస్తున్నట్లుగా వివరించినట్లు తెలిపారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

మల్బరీ మొక్కలపై అధ్యయనం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని వీఎస్ ఎస్సీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బోటనీ విభాగాధిపతి డాక్టర్ పి.విక్టోరియా రాణి మల్బరీ మొక్కల్లో భౌతిక, రసాయనిక మార్పులపై అధ్యయనం చేసి రాసిన వ్యాసాన్ని గ్రంథంగా ముద్రించారు. దీనిని మంగళవారం డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ శంకరశర్మ, అధ్యాపకులు ఆవిష్కరించారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో మంగళవారం వైద్యుల దినోత్సవాన్ని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సతీష్, హనుమంతరావు, సరిత ఆధ్వర్యాన నిర్వహించారు. వైద్యులు విశ్రాంత డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సాయిబాబా, మస్తానమ్మలను సన్మానించారు.

డాక్టర్ సాయిబాబా, మస్తానమ్మలను సన్మానిస్తున్న సభ్యులు సతీష్, కార్యదర్శి శ్రీనివాసులు

చిన్నారులకు వైద్యపరీక్షలు

చిన్నారులకు పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట శ్రీకాళహస్తి రోడ్డులోని పీహెచ్‌సీలో మంగళవారం వైద్యుల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు, వైద్యం అందించే తీరుపై డాక్టర్ సుబ్బారావు అవగాహన కల్పించారు. అనంతరం వైద్యులను సన్మానించారు. ప్రిన్సిపల్ మల్లికార్జున్, ఏవో గౌస్‌బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలసదనంలో వైద్య శిబిరం.. గూడూరు పట్టణం,వెంకటగిరి: రెండో పట్టణంలోని బాలసదనంలోని విద్యార్థినులకు ఆర్‌బీఎస్‌కే వైద్యులు మంగళవారం ఉచితంగా వైద్యపరీక్షలు, మందులు పంపిణీ చేశారు. ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పరీక్షలు చేశారు. సూపరింటెండెంట్ అరుణ, వైద్యులు ప్రదీప్, రూప్సీరాణి, దీప్తి, మధుబాబు పాల్గొన్నారు. వెంకటగిరిలోని మన్నేగుంట ప్రాథమిక పాఠశాలలోనూ నిర్వహించారు.

కళాశాలలో... వెంగమాంబాపురం (బాలాయపల్లి), న్యూస్‌టుడే: వెంగమాంబాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ప్రిన్సిపల్ కరుణకుమారి పాల్గొన్నారు.

క్రీడలతో సమాజంలో గుర్తింపు.. గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో, శ్రీ ఆదిశేషారెడ్డి జయంతిని పురస్కరించుకుని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను మంగళవారం నిర్వహించారు. ప్రతినిధులు మునిగిరీష్ మాట్లాడుతూ క్రీడలతో సమాజంలో మంచి గుర్తింపు, గౌరవం లభిస్తుందని చెప్పారు. గోపాల్‌రెడ్డి, డాక్టర్ జనార్దన్‌రెడ్డి, దశరథరామిరెడ్డి, వెంకటేశ్వర్లురెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, సురేంద్రరెడ్డి, కరిముల్లా, సురేష్‌బాబు, మోహన్‌రాజు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ సీపీఐ ధర్నా.. కోట, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట మంగళవారం సీపీఐ నాయకులు పలు సమస్యలపై ధర్నా నిర్వహించారు. సమస్యలతో కూడిన వినతి పత్రాలను ఉపతహసీల్దారు మల్లికార్జునరావుకు అందజేశారు. సీపీఐ కార్యదర్శి శశికుమార్, నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పేదలకు నివేశ స్థలాలు ఇస్తాననే హామీ నెరవేర్చలేదన్నారు. నారాయణ, శేషయ్య, భాస్కర్, కృష్ణ, శెట్టి, నజీర్ పాల్గొన్నారు.

తెదేపా నూతన అధ్యక్షుడికి సత్కారం .. కోట, న్యూస్‌టుడే: కొక్కుపాడులో మంగళవారం నూతనంగా నియమితులైన తెదేపా మండలాధ్యక్షుడు పలగాటి భాస్కర్‌రెడ్డిని నాయకులు, కార్యకర్తలు సత్కారాలు చేశారు. అందరం కలిసి ఐక్యంగా పార్టీ బలోపేతానికి సహకారం అందిస్తామని ప్రకటించారు. నేతలు జలీల్ అహ్మద్, వెంకట్‌రెడ్డి, సీతేంద్రరెడ్డి, మద్రిపోలయ్య, మధుయాదవ్, పోలమ్మ షంషుద్దీన్, సురేష్, నారాయణ పాల్గొన్నారు.

www.JANAKULA.IN

బీసీ ఆత్మగౌరవ సభ విజయవంతం చేయండి .. గూడూరు పట్టణం: ఈ నెల 6వ తేదీ, తిరుపతిలోని ఇందిరా మైదానంలో నిర్వహించే బీసీ ఆత్మ గౌరవ భరోసా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, వ్యవస్థాపక అధ్యక్షుడు పరసారత్నం తెలిపారు. పట్టణంలోని తపాల కార్యాలయ ప్రాంతంలో విలేకర్ల సమావేశాన్ని మంగళవారం నిర్వహించి మాట్లాడారు.

పంటల సాగుపై రైతులకు అవగాహన.. పెళ్లకూరు: కోత్తురులో మంగళవారం వ్యవసాయశాఖ అధికారులు పొలం బడి కార్యక్రమం నిర్వహించారు. స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు నాగార్జున్‌సాగర్ సాగు ముందు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. ఏవో విజయభారతి, వీఏఏ పాల్గొన్నారు.

15లోగా దరఖాస్తు చేసుకోండి.. కోట: చిట్టేడులోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో 2025-26, 27 విద్యా సంవత్సరానికి వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 176 సీట్ల భర్తీకి ఈనెల 15వ తేదీలోగా ఆన్‌లైన్‌లో అర్హులైన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి తెలిపారు.

ముందస్తు పరీక్షలతో వ్యాధి నివారణ.. వెంకటగిరి: ముందస్తు నిర్ధారణ పరీక్షలు నిర్వహించుకోవడం వల్ల క్యాన్సర్‌ను నివారించొచ్చని బంగారుపేట వైద్యాధికారి శివకృష్ణారెడ్డి అన్నారు. పాపమాంబాపురం, చింతగుంట పంచాయతీ పరిధిలో మంగళవారం పరీక్షలు నిర్వహించారు.

విధులకు ఆటంకం కల్గించారంటూ ఏపీవో ఫిర్యాదు.. వాకాడు: తన విధులకు ఆటంకం కల్గించారంటూ మండలంలోని ఉపాధి ఏపీవో విజయమ్మ మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగబాబు తెలిపారు.

అద్దె తగ్గించి.. ఆదాయానికి గండికొట్టి

దుకాణ సముదాయాల్లో ఇష్టారాజ్యంగా కేటాయింపులు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: ఖాళీ స్థలాల్లో దుకాణ సముదాయాల అభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టడం లేదు. రాబడి పెంచుకునే ప్రయత్నం చేయడం లేదు. కొత్త వాటి నిర్మాణానికి శ్రీకారం చుట్టడం లేదు. పాతవి తక్కువ అద్దెలకు ఇచ్చేందుకు పూనుకుంటున్నారు. వనరుల రాబడి పుష్కలంగా ఉండే పురపాలక సంఘంలో నిధుల కొరత ఏర్పడేలా చేస్తున్నారు. బకాయిల ఊబి నుంచి బయటపడే ప్రయత్నాలు చేయడం లేదు

వ్యాపారమున్నా.. చెల్లించరేం?

నాయుడుపేట పురపాలక సంఘం పరిధిలో ఆర్టీసీ బస్టాండు ఎదురున్న చదలవాడ కృష్ణమూర్తి సముదాయంలోని 2,3,8 దుకాణాలను నెలకు రూ. 8,290 అద్దెతో వేలంలో దక్కించుకున్నారు. మూడేళ్ల పాటు దుకాణం కేటాయించారు. ప్రస్తుతం నెలకు రూ.5వేల అద్దెతో చెల్లించేలా అనుమతులు ఇవ్వాలని కొత్తగా దక్కించుకున్న వారు కోరారు. సభ్యుల తీర్మాణంలో పెట్టి ఆమోదం పొందారు. అంతేకాకుండా రాజకీయ పలుకుబడితో తగ్గించుకుంటున్నారు. దుకాణాలను ఇబ్బడిముబ్బడిగా నిర్మించుకుని వ్యాపారాలు చేసుకుంటున్నారు. నిర్మాణ సమయంలో వాటికి ప్రస్తుతానికి పూర్తిగా మార్చేశారు. ఇరువైపులా అదనంగా నిర్మించడం, మధ్యలో గోడలు తొలగించి రెండు దుకాణాలను ఒకటిగా చేసుకుంటున్నారు. అలా బాగా వ్యాపారం జరుగుతున్నా తక్కువ అద్దెలు కడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు.

అర్ధాంతరంగా వదిలేసి

ఇటీవల కూరగాయల మార్కెట్‌కు సంబంధించిన వేలంలోనూ వ్యాపారులు సిండికేట్‌గా మారి గతం కంటే తక్కువ సొమ్ము చెల్లించేలా దక్కించుకున్నారు. ఇక నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి సముదాయంలో కింద మాత్రమే దుకాణాలు పూర్తి చేసి పైన ఉండే అర్ధాంతరంగా వదిలేశారు. ఇవి ఎప్పుడు పూర్తవతాయో అర్థం కాని పరిస్థితి. ఇక తోపుడు బండ్లు, గంపల్లో అమ్మేవారు, పాత బస్టాండు ఫీజులు వసూలుకు వేలం జరిపారు.

ప్రభుత్వాసుపత్రి ఎదురుగా అర్ధాంతరంగా ఆగిన దుకాణ సముదాయం పనులు

గతం కంటే తగ్గించి నగదు చెల్లించడంతో పురపాలక సంఘానికి నష్టం వచ్చేలా చేశారు. పట్టణంలోని గడియారం సెంటర్, సీఎస్‌తేజా సెంటరు, ఇంకా పలు చోట్ల ప్రభుత్వ స్థలాలు ఖాళీగా ఉన్నాయి. వీటిల్లో నిర్మించి అద్దెలకు ఇస్తే రాబడి పెరిగే అవకాశముంది. కానీ ఆ ప్రయత్నం చేయడంలేదు. వచ్చే రాబడి చాలడం లేదని పాలకులు, అధికారులు స్వాహా పర్వానికి శ్రీకారం చుట్టారు.

రాబడి తగ్గింది

దుకాణాల సముదాయాల ద్వారా నెలకు రాబడికి తక్కువ వస్తుందని, ఖర్చు ఎక్కువ అవుతుందని, ఏ అభివృద్ధి పని చేయలేకపోతున్నామని, అద్దెలపై చర్యలు తీసుకుంటామన్నారు. - ఎస్‌కే.ఫజులుల్లా, కమిషనర్

మద్యం స్వాధీనం.. కేసు నమోదు

తడ, న్యూస్‌టుడే: ఎస్సై కొండపనాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది మంగళవారం మాంబట్టులో దాడులు నిర్వహించి బహిరంగ ప్రదేశాల్లో మద్యం విక్రయిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 24 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. సుబ్రమణ్యం, మునీంద్ర ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

రెండు ద్విచక్ర వాహనాల ఢీ

నాయుడుపేట పట్టణం: స్థానిక మార్కెటింగ్ కమిటీ దుకాణాల వద్ద రోడ్డుపై మంగళవారం రాత్రి రెండు మోటారుసైకిళ్లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. వీరిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్సలు చేయించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

తడ, న్యూస్‌టుడే: చేనిగుంట వద్ద జాతీయ రహదారి కూడలిలో మంగళవారం ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న ప్రమాదంలో వరదయ్యపాళెం మండలం చెదులుపాకానికి చెందిన మలిచి చెల్లయ్య తీవ్రంగా గాయపడ్డారు. చెల్లయ్య స్వగ్రామం నుంచి చేనిగుంటలో బంధువుల ఇంటికి వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై బయల్దేరాడు. కూడలిలో మలుపు తిరిగే క్రమంలో నెల్లూరు నుంచి చెన్నై వెళ్లే లారీ వేగంగా ఢీకొట్టింది. దాంతో అతని కాలు విరిగి తీవ్రంగా గాయపడ్డాడు. 108 సిబ్బంది పెంచలయ్య, దిలీప్ అతన్ని సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి, మెరుగైన చికిత్స కోసం చెన్నై తరలించారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478,4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029. వెబ్‌సైట్: www.shriramfinance.in.
బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.14/16, 1వ అంతస్తు, ఐసిఎస్‌రోడ్డు, గూడూరు (మండలం), తిరుపతి (జిల్లా) - 524101

భౌతిక స్వాధీనతా ప్రకటన (రూల్8(3) ప్రకారం)
(సర్ఫేసి చట్టం లోని 13(4) ప్రకారం స్థిరాస్తి యొక్క భౌతిక స్వాధీనత)

గమనిక: "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" చెన్నైలోని ఎన్‌సిఎల్‌టీ యొక్క ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనమైనది మరియు ఆ తరువాత "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున 30.11.2022 నాటి పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ ప్రకారం 30.11.2022 నుండి " శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్" గా మార్చబడినది

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002(సదరు చట్టం)లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (సదరు రూల్స్) యొక్క రూల్3తో చదువుకోవాల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(ఎస్‌ఎఫ్‌ఎల్) యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్‌నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పట్టికలో వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున (ఎస్‌ఎఫ్‌ఎల్) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు, గౌరవనీయ చీఫ్ మెట్రోపాలిటన్-కం - ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, నెల్లూరు వారి ఉత్తర్వుల మేరకు సదరు చట్టంలోని సెక్షన్ 14 యొక్క నిబంధనలను అనుసరించి దిగువ పేర్కొన్న తనఖా ఆస్తులను తేది. 01.07.2025న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఇందుమూలముగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

రుణఖాతానెం. GUDRBTF1804300016 డిమాండ్ నోటీసు తేది:01.12.2022

రుణగ్రహీత పేరు మరియు చిరునామా:
1) స్వాతి జయంపు అనే పి.స్వాతి, తండ్రి శ్రీనివాసులురెడ్డి, డి.నెం.80 పోటుపాళెం, చిల్లకూరు మండలం, నెల్లూరు జిల్లా - 524412
2) పి.శ్వేత (చనిపోయినారు), భర్త చరణ్,
3) పి.బ్రహ్మానందరెడ్డి, తండ్రి సుధాకర్‌రెడ్డి, డి.నెం.178, అయ్యవారిపాళెం (గ్రామం) చిల్లకూరు మండలం, నెల్లూరు జిల్లా - 524412
4) టి.సుబ్బిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి, డి.నెం.54-3-15/6/30, టిఎస్‌ఆర్ సద్విలాస్ అపార్ట్‌మెంట్స్, ఇసుకతోట, హెచ్.బి.కాలనీ, విశాఖపట్నం - 530022
5) పుచ్చలపల్లి చరణ్, డి.నెం.1-57, పడమర వీధి, కోటపోలూరు గ్రామం సూళ్లూరుపేట (మండలం), నెల్లూరు జిల్లా - 524123
6) పుచ్చలపల్లి జితిన్ తండ్రి పి.చరణ్, డి.నెం.1-57, పడమర వీధి, కోటపోలూరు గ్రామం సూళ్లూరుపేట (మండలం), నెల్లూరు జిల్లా - 524123
(5,6 వారలు చనిపోయిన నెం.2 యొక్క వారసులు)

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.85,04,643/- (ఎనభై ఐదు లక్షల నాలుగు వేల ఆరు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తుల వివరములు:-
షెడ్యూలు-1: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు సబ్ జిల్లా, గూడూరు మండలం, పోటుపాళెం గ్రామ పంచాయతీ, తూర్పు గూడూరు గ్రామలెక్కదాఖలా పట్టా నెం.693, సర్వేనెం.1493-బి లో ఎ.3.30 సెంట్లలో ఎ.1.30 సెంట్లు, పట్టానెం.1515, సర్వేనెం.1494 లో ఎ.0.27 సెంట్లలో ఎ.0.15 సెంట్లు వెరశి మొత్తం విస్తీర్ణం ఎ.1.45 సెంట్లలో పడమరవైపు బాగం లోని 716.666చ.గ. స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 32.03అ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 100అ. లేదా 358.333 చ.గ. అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా. హద్దులు: తూర్పు: జయంపు స్వాతికి విక్రయించిన స్థలం, పడమర: కొత్తూరు వెంకట సురేంద్రకుమార్ స్థలం, ఉత్తరం చెన్నంపల్లి సుచిత్రాదేవి స్థలం, దక్షిణం: పోటుపాళెం రోడ్డు.
షెడ్యూలు-2: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు సబ్ జిల్లా, గూడూరు మండలం, పోటుపాళెం గ్రామ పంచాయతీ, తూర్పు గూడూరు గ్రామలెక్కదాఖలా పట్టా నెం.693, సర్వేనెం.1493-బి లో ఎ.3.30 సెంట్లలో ఎ.1.30 సెంట్లు, పట్టానెం.1515, సర్వేనెం.1494 లో ఎ.0.27 సెంట్లలో ఎ.0.15 సెంట్లు వెరశి మొత్తం విస్తీర్ణం ఎ.1.45 సెంట్లలో పడమరవైపు బాగం లోని 716.666చ.గ. స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 32.03అ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 100అ. లేదా 358.333 చ.గ. అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా. హద్దులు: తూర్పు: చెన్నంపల్లి సుచిత్రదేవికి మరియు ఈ ఆస్తికి 20అ. వెడల్పు గల రోడ్డు, పడమర: పుచ్చలపల్లి శ్వేతకు విక్రయించిన స్థలం, ఉత్తరం: చెన్నంపల్లి సుచిత్రాదేవి స్థలం, దక్షిణం: పోటుపాళెం రోడ్డు.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి భౌతికంగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్లించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: గూడూరు
తేది: 01.07.2025
సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రక్షణ గోడ విరిగిపడి నెలైంది

జాతీయ రహదారిపై చేనిగుంట వద్ద వంతెన రక్షణ గోడ విరిగిపడి నెల దాటింది. వాహనం ఢీకొట్టడంతో రక్షణ గోడ కొంత మేర విరిగి పడింది. దాంతో వాహన దారులు బిక్కుబిక్కు మంటూ రాకపోకలు సాగిస్తున్నారు. జాతీయ రహదారి నిర్వహణ సంస్థ దృష్టి సారించడం లేదని వాహనదారులు వాపోతున్నారు. పొరపాటున వంతెన అంచుకు వెళ్తే ప్రమాదం చోటుచేసుకునే అవకాశం లేకపోలేదు. నిర్వహణ సంస్థ గోడను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, తడ**

సాగునీరందక.. మేతలేక

వాకాడు స్వర్ణముఖి బ్యారేజీలో నీరు లేక ఎడారిని తలపిస్తోంది. పదిహేను రోజుల కిందట పెళ్లకూరు మండలం వద్ద నుంచి తెలుగుగంగ నీటిని 150 క్యూసెక్కులు విడుదల చేసినా ఆ నీరు చుక్క కూడా చేరుకోకపోవడంతో ప్రస్తుతం ఎడారిలా మారింది. దాంతో నదిలో పచ్చిక ఉండడంతో మూగజీవాలు మేతమేస్తూ మంగళవారం కనిపించాయి.

- **న్యూస్‌టుడే, వాకాడు**



బస్సుషెల్టరు లేక విద్యార్థుల అవస్థలు

తాడిమేడు నుంచి 100 మందికి పైగా విద్యార్థులు కళాశాలలు, పాఠశాలలకు ఇతర ప్రాంతాల నుంచి బస్సుల్లో వెళ్తుంటారు. అయితే వీరు బస్సులు కోసం ఎండకు ఎండుతూ, వానకు తడుస్తు వేచి ఉండాల్సిన పరిస్థితులున్నాయి. ఇక్కడ నుంచి కొత్తగుంటకు, ఆరూరు, నాయుడుపేట, మల్లాం, కోట, సూళ్లూరుపేటకు విద్యార్థులు వెళ్లాల్సి ఉంది. విద్యార్థులతోపాటు ప్రజలు కూడా ఇబ్బందులు పడక తప్పడం లేదు. పదేళ్లుగా బస్సు షెల్టరు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతున్నా నిధులు మంజూరు కాలేదు. ప్రతిపాదనలు పంపామని పంచాయతీరాజ్ అధికారులు తెలిపారు.

- **న్యూస్‌టుడే, చిట్టమూరు(కోట)**

పూలతోటలో ఆగని గ్రావెల్ తవ్వకాలు

దొరవారిసత్రం : పూలతోట పరిసర ప్రాంతాల్లోని అసైన్‌మెంటు, సీజేఎఫ్ఎస్‌తో పాటు ఇతర ప్రభుత్వ భూముల్లో గ్రావెల్ తవ్వకాలు ఆగనేలేదు. రెవెన్యూ, పోలీసు అధికారులు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. దీంతో రెండు రోజులుగా రాత్రివేళ గ్రావెల్‌ను పెద్ద యంత్రాలతో తవ్వి, పదుల సంఖ్యలో టిప్పర్ల ద్వారా సూళ్లూరుపేటకు తరలిస్తున్నారు. మంగళవారం రాత్రి కూడా 10 గంటల నుంచి గ్రావెల్ తవ్వకాలు ప్రారంభించి ఉదయం 5 గంటల వరకు తవ్వి తరలించారు. దీనిపై తహసీల్దార్ శైలకుమారి 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ గ్రావెల్ తవ్వకాలపై పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.



(c) eenadu

ఈనాడు
విశాఖపట్నం
బుధవారం 2 జులై 2025
సిటీ 5

కొండపై ఆవాసం... బతుకుతో పోరాటం..!

సాయిరామ్‌కొండపై ఇళ్లు

రోజురోజుకు నగరం విస్తరిస్తోంది. చుట్టూ కొండలు ఉండడంతో నిబంధనలకు విరుద్ధంగా వాటిపై కూడా ఇళ్లు కట్టేస్తున్నారు. అక్కడికి వెళ్లడానికి దారులు కూడా సరిగా ఉండవు. భారీ వర్షాలు పడితే కొండపై రాళ్లు, మట్టి జారి పడుతుంటాయి. అవి ఇళ్లపై పడితే పెద్ద ప్రమాదం తప్పదు. నగరంలో ఇళ్ల అద్దెలు భరించలేక కొందరు ఇక్కడే నివాసం ఉంటున్నారు. ఇటీవల ఆరిలోవ, విశాలాక్షినగర్ కొండవాలు ప్రాంతాల్లో రక్షణ గోడల నిర్మాణం చేపట్టారు. అన్ని ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేయాల్సి ఉంది. వర్షాకాలంలో ప్రమాదాలు జరగకుండా అధికారులు కొండలపై నివాసం ఉండేవారిని అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది. – ఈనాడు, విశాఖపట్నం


కైలాసపురం కొండపై..

మామూలోడు కాదు.. 'మార్కుల' మాయలోడు

ఏయూ రీవాల్యుయేషన్‌లో భారీగా అక్రమాలు

ఏటా విద్యార్థుల నుంచి రూ. 2 కోట్ల వసూలు

ఆచార్య ప్రసాదరెడ్డి నియమించిన అధికారే సూత్రధారి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ కేంద్రం అక్రమాలకు కేంద్ర బిందువుగా నిలుస్తోంది. పూర్వ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి నియమించిన ఓ అధికారి రీవాల్యుయేషన్‌లో అవకతవకలకు పాల్పడుతూ రూ.కోట్లు కొల్లగొడుతున్నాడు. గత ఆరేళ్లుగా అతని హవా నిరాటంకంగా కొనసాగుతుండటం గమనార్హం. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైనా ఆ అరాచక అధికారికి అడ్డుకట్ట పడకపోవడంపై వర్సిటీ వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది.

ఒక్కో సబ్జెక్టుకు రూ.15వేల వరకు వసూలు: ఆంధ్ర విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాలల్లో చదివే విద్యార్థుల మార్కుల జాబితాలను ఏయూ కంప్యూటర్ కేంద్రంలో తయారు చేస్తుంటారు. పరీక్ష ఫెయిలైన లేదా మార్కులు తక్కువ వచ్చాయని భావించిన పలువురు విద్యార్థులు రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేస్తుంటారు. ఈ విధంగా నెలకు వర్సిటీకి సమారు 5వేల నుంచి 6వేల వరకు దరఖాస్తులు వస్తుంటాయి. ఇందులో 150 నుంచి 200 మంది విద్యార్థులు అక్రమ పద్ధతిలో ఉత్తీర్ణులు కావడానికి కంప్యూటర్ కేంద్రంలోని అధికారిని ఆశ్రయిస్తున్నారు. ఒక్కో సబ్జెక్టులో ఉత్తీర్ణులు చేయడానికి రూ.10 వేల నుంచి రూ.15వేల వరకు ఆ అధికారి వసూలు చేస్తున్నాడు. ఈ విధంగా ఒక్క నెలలో రూ.15లక్షల వరకు కొల్లగొడుతున్నాడు. ఏడాదికి అక్రమ వసూళ్ల మొత్తం రూ.2కోట్ల వరకు ఉంటుందని అంచనా.

ఎలా అక్రమాలకు పాల్పడుతున్నారంటే..

రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థి జవాబు పత్రాన్ని సంబంధిత అధ్యాపకుడి చేత మూల్యాంకనం చేయిస్తారు. ఆ జవాబు పత్రం(ఆన్సర్ షీట్) కంప్యూటర్ కేంద్రానికి చేరుతుంది. అక్కడ జవాబు పత్రాన్ని స్కానింగ్ చేసి మార్కుల జాబితా తయారు చేస్తారు. ఇక్కడే డబ్బులిచ్చిన విద్యార్థికి పాస్ మార్కులు వచ్చేలా మాయ చేస్తున్నారు. జవాబుపత్రంపై చిన్న పెన్ను గీత పడినా దాన్ని కంప్యూటర్ ఆమోదించదు. అప్పుడు కంప్యూటర్‌లో మాన్యువల్‌గా మార్కులు నమోదు చేయాల్సి ఉంటుంది. అక్రమార్కులు జవాబుపత్రాలపై గీతలు పెట్టి మాన్యువల్‌గా విద్యార్థులకు పాస్‌మార్కులు వేసి మార్కుల జాబితా తయారు చేస్తున్నారు. దొడ్డిదారిలో ఉత్తీర్ణులవ్వాలనుకునే విద్యార్థులను ఆకర్షించేందుకు ఇంజినీరింగ్ కళాశాల ఆవరణ, ఏయూ అవుట్ గేట్ వద్ద, ఏయూ పరిపాలనా భవనం పరిసరాల్లో పలువురు వ్యక్తులను ఆ అధికారి నియమించుకున్నారు.

ఏయూ కంప్యూటర్ కేంద్రం ఉండేది ఇక్కడే

వెల్లడికాని 400మంది మార్కులు: రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకున్న 400 మంది విద్యార్థుల మార్కుల జాబితా విడుదల చేయలేదు. జనవరి నెలలో వీటిని రీవాల్యుయేషన్ చేసినట్లు చెబుతున్నారు. మార్కుల జాబితా విద్యార్థులకు పంపించకపోవడానికి కారణాలను అధికారులు బయట పెట్టకపోవడం గమనార్హం. ఓ విద్యార్థి రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోగా అతని జవాబుపత్రం లభించలేదని చెబుతున్నారు. ఆయా అక్రమాలపై లోతైన దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందని వర్సిటీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

★ కంప్యూటర్ కేంద్రం బాధ్యుడిగా ఏయూ కంప్యూటర్ సైన్స్ విభాగ ఆచార్యులను నియమించడం ఆనవాయితీగా వస్తోంది. దీనికి ఆరేళ్ల క్రితం అప్పటి ఉపకులపతి ఆచార్య ప్రసాదరెడ్డి తూట్లు పొడిచి మరో విభాగంలో పనిచేస్తున్న అధ్యాపకుడిని నియమించారు. అతను వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలిలో పనిచేసిన ఉన్నతాధికారికి బంధువు కావడం గమనార్హం. ప్రస్తుత వీసీ ఆచార్య జి.పి.రాజశేఖర్ కంప్యూటర్ కేంద్రంపై దృష్టి సారించి ప్రక్షాళన చేయాలని వర్సిటీ వర్గాలు కోరుతున్నాయి.

గిరి ప్రదక్షిణకు పక్కాగా ఏర్పాట్లు
కలెక్టర్ హరేంధిరప్రసాద్

అప్పూఘర్ బీచ్‌రోడ్డు వద్ద ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, సీపీ తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: సింహాచలం గిరి ప్రదక్షిణకు ఏర్పాట్లు పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ అధికారులను ఆదేశించారు. గత అనుభవాల దృష్ట్యా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన నగర సీపీ, ఇతర అధికారులతో కలిసి గిరి ప్రదక్షిణ జరిగే మార్గంలో పలు ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. "9వ తేదీ తెల్లవారు జాము నుంచి 10వ తేదీ సాయంత్రం వరకు తొలిపావంచా వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణపై దృష్టి సారించాలి. క్యూలైన్లు, రద్దీ ప్రదేశాల్లో తోపులాటకు అవకాశం లేకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలి. 400 తాత్కాలిక మరుగుదొడ్లు, అవసరమైన పారిశుద్ధ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలి. మొత్తం 32 కిలోమీటర్ల పొడవైన మార్గంలో వీధి దీపాలు, వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి, అంబులెన్స్‌లు సిద్ధంగా ఉంచాలి. అప్పూఘర్ వద్ద భక్తుల సముద్ర స్నానాలకు ఏర్పాటు చేసి, రక్షణ చర్యలకు గత ఈతగాళ్లను నియమించాలి' అని కలెక్టర్ ఆదేశించారు.

★ సీపీ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ... అస్త్రం యాప్ ద్వారా ట్రాఫిక్ సమాచారం పొందొచ్చన్నారు. హనుమంతువాక, ఇసుకతోట కూడళ్లలో తాత్కాలిక వంతెనలు ఏర్పాటు చేయాలన్నారు. డీసీపీలు అజిత, మేరీప్రశాంతి, జేసీ మయూర్ అశోక్, సింహాచలం ఆలయ ఈఓ త్రినాథరావు, డీఆర్వో భవానీశంకర్, అదనపు కమిషనర్ రమణమూర్తి, ఆర్డీఓ సంగీత్ మాథూర్, తదితరులు పాల్గొన్నారు.

గేమ్స్ కన్నా పాఠాలే మిన్న..!



తల్లి స్కూటర్ నడుపుతుండగా కుమారుడు వెనకాల కూర్చుని సెల్‌ఫోన్ చూస్తున్న ఈ దృశ్యం నగరంలోని ఎన్‌ఏడీ ప్రాంతంలో కనిపించింది. అందరూ అనుకున్నట్లు బాలుడు సెల్‌ఫోన్‌లో గేమ్స్ ఆడటం లేదు. అయస్కాంత తత్వం విద్యా కంటెంట్‌ను చదువుతున్నాడు. సెల్‌ఫోన్ దొరికితే కొందరు విద్యార్థులు సోషల్ మీడియాలో మునిగిపోతుంటే.. ఇలాంటి విద్యార్థులు దాన్ని సద్వినియోగం చేసుకుంటూ పాఠాలు చదువుతుండటం ముచ్చటగొలిపే అంశమే.. –ఈనాడు, విశాఖపట్నం

క్రమశిక్షణ, విధేయతకు పట్టం..!
భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్

ఈనాడు–విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా విశాఖకు చెందిన పీవీఎన్ మాధవ్ ఎంపిక కావడంపై కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీగా, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేసిన అనుభవంతోపాటు క్రమశిక్షణ, విధేయత ఆయనకు పదవి రావడానికి కారణమని భాజపా వర్గాలు చెబుతున్నాయి. పలు సభల్లో ప్రధాని మోదీతోపాటు, భాజపా జాతీయ నాయకుల ప్రసంగాలను మాధవ్ తెలుగులోకి అనువాదం చేసి గుర్తింపు పొందారు. ఆయన అసలుపేరు పోకల వెంకట నాగ మాధవ్. 1973 ఆగస్టు 10న మద్దిలపాలెంలో జన్మించారు. విజ్ఞాన్ విహార్ గుడిలోవ పాఠశాలలో 1వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదివారు. కృష్ణా కళాశాలలో బీకాం, ఆంధ్ర వర్సిటీలో ఎంబీఏ ఫైనాన్స్ పూర్తి చేశారు. విద్యార్థి నాయకుడిగా ఏబీవీపీలో చురుగ్గా పనిచేశారు.

ఫడ్నవీస్‌తో ఆసక్తికర అనుబంధం: ఇటీవల మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగు ప్రజలు నివశించే లాతూర్, బీడ్ జిల్లాలకు ఇన్‌ఛార్జిగా మాధవ్‌ను అధిష్ఠానం నియమించింది. ఎమర్జెన్సీ సమయంలో మాధవ్ తండ్రి చలపతిరావు మహారాష్ట్రలో అజ్ఞాత జీవితం గడిపారు. ఆ సమయంలో బాలుడిగా ఉన్న, ప్రస్తుత మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఆయనకు భోజనం అందించారు. ఇప్పుడు చలపతిరావు కుమారుడు మాధవ్, ఫడ్నవీస్ తరపున మహారాష్ట్రలో ఎన్నికల ప్రచారం చేయడం ఇద్దరి మధ్య ఆసక్తికర అనుబంధంగా సన్నిహితులు చెబుతున్నారు.

విశాఖ వాసులకు ముచ్చటగా మూడో అవకాశం: మాధవ్ తండ్రి పీవీ చలపతిరావు విశాఖ నుంచి భాజపా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులుగా పనిచేశారు. ఆ సమయంలో విశాఖ కార్పొరేషన్, అనకాపల్లి స్థానిక సంస్థల్లో భాజపా సత్తా చాటింది. తర్వాత ప్రస్తుతం ఒడిశా గవర్నర్‌గా పనిచేస్తున్న కంభంపాటి హరిబాబు 2012లో విశాఖ నుంచి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

★ ప్రస్తుతం మూడోసారి మాధవ్‌ను పదవి వరించింది. కూటమిలో తెదేపా, జనసేనతోపాటు భాజపా కీలక భాగస్వామి. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడిగా గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కొనసాగుతుండగా, ఇప్పుడు భాజపా అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ ఎంపిక కావడం.. ఇద్దరూ నగరవాసులు కావడం విశేషం.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి అవకాశం: మాధవ్ 2017 నుంచి 2023 మార్చి వరకు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీగా పనిచేసి ఉత్తరాంధ్రలోని సమస్యల పరిష్కారానికి కృషి చేసి గుర్తింపు పొందారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రధానంగా విశాఖ ఉక్కులో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. అదేవిధంగా రైల్వేజోన్, మెట్రో తదితర ప్రాజెక్టులకు కేంద్రం నుంచి అవసరమైన నిధులు వచ్చేలా చొరవ చూపేందుకు అవకాశం వచ్చింది. ప్రతి కార్యకర్త గర్వపడేలా భాజపా బలోపేతానికి కృషి చేస్తానని మాధవ్ తెలిపారు.

www.JANAKULA.IN

తొలగని శిథిలాలు.. చెరగని ప్రమాద గుర్తులు

★ సింహగిరిపై ఘోరానికి రెండు నెలలు

★ నిలిచిన 'ప్రసాద్' పథకం పనులు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం క్షేత్రంలో ఏప్రిల్ 30 చందనోత్సవం రోజున భక్తులపై గోడ కూలిన ఘటన జరిగి రెండు నెలలైంది. ఆ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం చెందారు. బాధ్యులైన దేవస్థానం, పర్యాటక శాఖకు చెందిన ఇంజినీరింగ్ అధికారులను సస్పెండ్ చేయడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేశారు.

★ అయితే ఇప్పటికీ ప్రమాదస్థలిలో సాధారణ పరిస్థితులు నెలకొనలేదు. మరో పక్క ప్రసాద్ పథకం పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

శిథిలాలతో భక్తుల అవస్థలు: ప్రమాదంపై ప్రభుత్వం స్పందించి త్రిసభ్య కమిటీ విచారణకు ఆదేశించింది. మే 1న కమిటీ సింహగిరిపై పర్యటించి లోపాలను గుర్తించింది. పనుల్లో భాగస్వాములైన ఇంజినీరింగ్ అధికారులతో పాటు గుత్తేదారుపై చర్యలకు సిఫార్సు చేసింది. ఈవో సుబ్బారావు, రెండు శాఖల అధికారులను సస్పెండ్ చేశారు. బాధ్యులపై పోలీసు కేసులు నమోదు చేసి ఆధారాలను సేకరించారు.

ప్రమాద ఘటన వద్ద పేరుకుపోయిన శిథిలాలు

★ కానీ, ఇప్పటికీ గోడ శిథిలాలను తొలగించ లేదు. ఆ ప్రాంతంలోకి ఎవరూ వెళ్లకుండా ఇనుప కంచె ఏర్పాటు చేసి వదిలేశారు. శిథిలాల తొలగింపునకు దేవస్థానం అధికారులు అనుమతి కోరగా.. అధికారికంగా పోలీసుల నుంచి అనుమతులు రాలేదని సమాచారం. శిథిలాల కారణంగా భక్తులు బస్‌స్టాండు నుంచి ఆలయానికి రాకపోకలు సాగించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

60 శాతం పనులే పూర్తి..

సింహగిరిపై రూ. 54కోట్లతో చేపట్టిన ప్రసాద్ పథకం పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. వాస్తవానికి 2024 డిసెంబరు నెలాఖరుకు పూర్తి కావాల్సి ఉన్నా 60 శాతం పనులే జరిగాయి. పర్యాటకశాఖ అధికారుల కోరిక మేరకు 2025 మార్చి నెలాఖరు వరకు గడువు పొడిగించారు. అప్పటికీ కొలిక్కి రాకపోవడంతో మరో రెండు నెలల గడువు కోరారు. ఇంతలోనే గోడ కూలడంతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి.

★ ఇప్పటికైనా పర్యాటకశాఖ మంత్రి, ఉన్నతాధికారులు ప్రసాద్ పథకం పనులపై దృష్టి సారించి వీలైనంత వేగంగా పూర్తి చేయాలని భక్తులు కోరుతున్నారు.

శ్రద్ధాంజలి

కీ॥శే॥ జనపరెడ్డి అప్పలరత్నం గారు
మరణం: 19-06-2025

మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము..

కుమారుడు - కోడలు
నరసింగరావు – అనిత
మనుమడు: శ్రీకర్
కుమార్తె - అల్లుడు
లక్ష్మి మంగ – శ్రీనివాసరావు
మనుమరాలు: కైవల్య

పెద్దకర్మ: తేది. 02-07-2025 బుధవారం నాడు మా స్వగృహం డో.నెం. 37-12-83/1/1, NGGO's కాలనీ నందు జరుపబడును. ఫోన్: 9515385349

ఇద్దరికి ఒక్కటే.. రెయిన్‌కోట్ భలే..!

విశాఖ నగరంలో మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. పనులపై వెళ్లాల్సిన వాహనచోదకులు రెయిన్ కోట్లు ధరించారు. అయితే మద్దిలపాలెం కూడలిలో కుటుంబ సభ్యులు ఇద్దరు ఒకే రెయిన్ కోట్ కప్పుకొని ద్విచక్రవాహనంపై వెళ్తూ 'ఈనాడు' కెమెరాకు చిక్కారు.
– ఈనాడు, విశాఖపట్నం

కత్తి పట్టిన రౌడీషీటర్ హతం

నాగమల్లి ఎల్లాజీ (పాతచిత్రం)

మాధవధార, న్యూస్‌టుడే: మద్యానికి డబ్బులు ఇవ్వాలని కత్తితో బెదిరించి దాడి చేసిన రౌడీషీటర్ స్థానికుల ఎదురు దాడిలో మృతి చెందాడు. కంచరపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. అల్లిపురం ప్రాంతానికి చెందిన నాగమల్లి ఎల్లాజీ(34) రౌడీషీటర్. మంగళవారం మధ్యాహ్నం జ్ఞానాపురం శ్మశానవాటిక వద్దకు వెళ్లాడు. మద్యం కొనుగోలుకు డబ్బులు ఇవ్వాలని అక్కడున్న సిబ్బందిని అడిగాడు. వారు ససేమిరా అనడంతో పలువురిపై కత్తితో దాడి చేశాడు. దీంతో అక్కడున్న నరసింహమూర్తి తన చేతిలో ఉన్న పారతో ఎల్లాజీ తలపై గట్టిగా కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కంచరపాలెం పోలీసుల సంఘటనా ప్రాంతానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. దాడికి పాల్పడిన వ్యక్తుల్లో నరసింహమూర్తితో పాటు మరో నలుగురు ఉన్నట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో తేలింది. వారందరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇన్‌ఛార్జి సీఐ రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వారం రోజుల కిందటే జైలు నుంచి వచ్చి..: ఎల్లాజీ వారం రోజులు క్రితమే జైలు నుంచి వచ్చాడు. ఇతనిపై వన్‌టౌన్, టూటౌన్, ఫోర్త్‌టౌన్ పోలీస్‌స్టేషన్లలో పలు కేసులు ఉన్నాయి. నిత్యం జ్ఞానాపురం శ్మశానవాటిక వద్దకు వచ్చి డబ్బులు ఇవ్వాలని సిబ్బందిని డిమాండ్ చేస్తుంటాడని, ఇవ్వకపోతే బెదిరిస్తూ ఉండేవాడని స్థానికులు చెబుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం కూడా మద్యం తాగొచ్చి కత్తి తీసి పలువురిపై దాడి చేశాడని దీంతో ఆత్మరక్షణ కోసం పారతో కొట్టడంతో మృతి చెందాడని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

(c) eenadu

మెరుగైన వైద్యం.. వసతులకు ప్రాధాన్యం..!

'ఈనాడు-ఫోన్‌ఇన్'లో కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారిణి డాక్టర్ ఐ.వాణి వెల్లడి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర జిల్లాల ఆరోగ్య ప్రదాయినిగా పేరొందిన విశాఖ కింగ్ జార్జ్ ఆసుపత్రి(కేజీహెచ్) ప్రజలకు మెరుగైన వైద్యసేవలతో పాటు, వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఐ.వాణి స్పష్టం చేశారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఫోన్‌ఇన్'లో ఆమె పాల్గొని... వివిధ సమస్యలపై ఫోన్ చేసిన ప్రజలకు సమాధానాలు ఇచ్చారు.

?: ఓపీ చీటీల జారీలో తీవ్రమైన జాప్యం జరుగుతోంది. ప్రస్తుతం చీటీలు పొందడం కష్టంగా ఉంటోంది. - మాధవస్వామి, 50వ వార్డు; - జి.శ్రీనివాసరావు, గాజువాక

✓: ప్రభుత్వ ఆదేశాలతో ఆధార్ ఆధారంగా ఆన్‌లైన్‌లో ఓపీ చీటీలు జారీ చేస్తున్నాం. ఇందుకు అవసరమైన సిబ్బందిని అందుబాటులో ఉంచి పది నిమిషాల్లోనే ప్రక్రియ పూర్తి చేస్తున్నాం. వృద్ధులు, మొబైల్స్ లేని వారికి మాత్రమే మాన్యువల్ పద్ధతిలో ఓపీ చీటీలు జారీ చేస్తున్నాం.

?: చర్మ వ్యాధులకు సంబంధించిన ఓపీ సేవలు రెండో అంతస్తులో ఏర్పాటు చేయడంతో వృద్ధులు వెళ్లేందుకు ఇబ్బందిగా ఉంటోంది. - ఎం.ఐజాక్, ఆరిలోవ. ✓: ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై పరిశీలిస్తాం.

?: దూర ప్రాంతాల నుంచి వచ్చే వారికి నెలకు సరిపడా మందులు ఇవ్వడం లేదు. వైద్యులు సిఫార్సు చేస్తున్నా, సిబ్బంది ఇవ్వడం లేదు. - సత్యనారాయణమూర్తి, శ్రీకాంత్‌నగర్. ✓: ఔషధాలు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశించాం. ఇకపై దృష్టి సారిస్తాం.

?: దివ్యాంగులకు వైకల్య ధ్రువీకరణ పత్రాల కోసం ఎన్నిసార్లు సంప్రదించాలి. - సంతోష్, చినవాల్తేర్; - సీహెచ్.కన్నయ్య, ఏయూ. ✓: సదరంలో స్లాట్ బుక్ చేసుకుని, నిర్ణీత తేదీ ప్రకారం వస్తే కేజీహెచ్ వైద్యులు పరిశీలించి, ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తారు.

?: ప్రభుత్వ పింఛనుదారులకు ప్రత్యేకంగా ఓపీ సేవలు అందించాలి. - ఏ.కృష్ణారావు, పెందుర్తి. ✓: ఎక్కువమంది పింఛనుదారులు వస్తుంటే.. వారికి ఒకటి రెండు రోజులు ప్రత్యేక ఓపీ సేవలు అందించే విషయమై ఆలోచించి, చర్యలు తీసుకుంటాం. ప్రస్తుతం రెండు పూటలా సాధారణ ఓపీ కొనసాగుతోంది. మధ్యాహ్నం 3వ నెంబర్ గదిలో ఔషధాలు పంపిణీ చేస్తున్నాం.

?: ఆసుపత్రిలో పని చేస్తున్న కొందరు నాలుగో తరగతి ఉద్యోగులు మామూళ్ల కోసం డిమాండ్ చేస్తున్నారు. ప్రసూతి విభాగంలో ఆడ బిడ్డ పుడితే ఇంత, మగబిడ్డ పుడితే ఇంత ఇవ్వాలంటూ వేధిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోవాలి. - రామారావు, మద్దిలపాలెం; అప్పారావు, పీఎంపాలెం.

✓: ఆసుపత్రిలో అందిస్తున్న సేవలన్నీ ఉచితమే. ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే.. టోల్ ఫ్రీ నెంబరు 0891-2590100, 0891-2590102కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు.

?: తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌తో పాటు, మహాప్రస్థానం వాహన సేవలు పూర్తిస్థాయిలో అందడం లేదు. - సీతారాం, ఎంవీపీకాలనీ

✓: ఆసుపత్రి ప్రసూతి విభాగంలో డిశ్చార్జి అయ్యే వారిలో 80 శాతం మందిని తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల్లో ఇళ్లకు పంపుతున్నాం. ఈ వాహనాల సేవలు పూర్తిగా ఉచితం. ఎవరూ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు.

స్నేహితురాలిని ఏమార్చి.. ఆభరణాల చోరీ

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఆభరణాల చోరీ కేసులో నిందితురాలిని పోలీసులు అరెస్టు చేశారు. నేర విభాగం ఏసీపీ డి.లక్ష్మణరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. సుజాతనగర్ సమీప విరాట్‌నగర్‌కు చెందిన రెడ్డి జ్యోతి, చినముషిడివాడ శ్రామికశక్తినగర్‌కు చెందిన ఎస్.వాణి (42) గత ఐదేళ్లుగా స్నేహితులు. గతంలో వీరిద్దరి భర్తలు నేవీలో ఉద్యోగం చేసేటప్పుడు ఏర్పడిన పరిచయం ఆత్మీయ బంధంగా మారి తరచూ రెండిళ్ల మధ్య రాకపోకలు జరిగేవి. ఈ క్రమంలో ఓ రోజు తన ఇంట్లోని బంగారు ఆభరణాలు మాయమైనట్లు జ్యోతి గుర్తించి.. స్నేహితురాలు వాణిపై అనుమానం వ్యక్తం చేస్తూ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు గత నెల 9న కేసు నమోదు చేసి ఆమె ఆచూకీ కోసం నిఘా పెట్టారు. నిందితురాలిని గుర్తించి మంగళవారం వాణిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సుమారు రూ.20లక్షల విలువైన 228.73 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసులో ప్రతిభ చూపిన వెస్ట్ సబ్ డివిజన్ నేర విభాగం సీఐ ఎస్.శ్రీనివాసరావు, ఎస్సై డి.సూరిబాబు, తదితర సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

స్వాధీనం చేసుకున్న బంగారు నగలను చూపిస్తున్న ఏసీపీ లక్ష్మణరావు

'నృసింహ' జగన్నాథస్వామి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరం టర్నర్‌చౌల్ట్రీ ఆవరణలో జరుగుతున్న జగన్నాథస్వామి రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామి వారు నృసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వాన జోరు ఎక్కువగా ఉన్నా.. భక్తులు హాజరై స్వామికి పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు జగన్నాథాచార్యులు పాల్గొన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం బాలల కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

పర్యాటక స్పీడు బోట్లు నిలుపుదల

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: వాతావరణ పరిస్థితుల కారణంగా రుషికొండ బీచ్ వద్ద సముద్రంలో నిర్వహిస్తున్న పర్యాటక స్పీడు బోట్లను మంగళవారం నిలిపి వేశారు. సాగరంలో అలల తీవ్రత, బలమైన ఈదురుగాలులు వీస్తుండడం తదితర ప్రతికూల పరిణామాల నేపథ్యంలో ఈ చర్యలు చేపట్టామని అధికారులు పేర్కొన్నారు.

మేడపాటి కృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలు

గురుద్వారా, న్యూస్‌టుడే: స్వాతి ప్రమోటర్స్ అధినేత మేడపాటి కృష్ణారెడ్డి పుట్టినరోజు వేడుకలను, సంస్థ వార్షికోత్సవాన్ని సీతమ్మధార కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన రెండు దశాబ్దాలుగా ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో 110కి పైగా వెంచర్లు పూర్తి చేశామన్నారు. అన్ని అనుమతులతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసిన వెంచర్లు వేసి కొనుగోలుదారుల మన్ననలు పొందుతున్నామని మేనేజింగ్ డైరెక్టర్ రమేశ్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ జి.రామారావు, సహాయక డైరెక్టర్ ఎంఎస్ఎన్ రాజు, ఉపాధ్యక్షుడు ఎంబీఎస్ సత్యనారాయణ, జీఎం, సిబ్బంది పాల్గొన్నారు.



కృష్ణారెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న ఎండీ రమేశ్‌రెడ్డి, సిబ్బంది

నూజివీడులోనే శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ పీయూసీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లకు చెందిన పీయూసీ తరగతులను నూజివీడు క్యాంపస్‌లోనే నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఇక్కడి క్యాంపస్‌లో వసతి గృహాలు, తరగతి గదులను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో పలు వసతి గృహాలను యుద్ధ ప్రాతిపదికన సిద్ధం చేస్తున్నారు. గతంలో ఇక్కడ ఉన్న శ్రీకాకుళం ఇంజినీరింగ్ విభాగాన్ని శ్రీకాకుళం క్యాంపస్‌కు తరలించడంతో నిర్వహించారు. 2, 3 తేదీల్లో శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు, 4, 5 తేదీల్లో ఒంగోలు క్యాంపస్ విద్యార్థులకు ప్రవేశాల ప్రక్రియను నూజివీడులోనే నిర్వహిస్తారు. గైర్హాజరైన విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని రెండో కౌన్సెలింగ్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే జులై 14 నుంచి తరగతులు ప్రారంభిస్తామని రిజిస్ట్రార్ అమరేంద్రకుమార్ ప్రకటించారు.

పారిశుద్ధ్యం నిర్వహణ, పచ్చదనం పెంపునకు ప్రణాళిక

కేంద్ర ప్రభుత్వ సంస్థల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, చిత్రంలో కమిషనర్ కేతన్‌గార్గ్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ, పచ్చదనం పెంపునకు కేంద్ర ప్రభుత్వ సంస్థలు తప్పనిసరిగా జీవీఎంసీతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వ సంస్థల అధికారులతో నిర్వహించిన సమావేశంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్, కలెక్టర్ పాల్గొన్నారు.

★ కలెక్టర్ మాట్లాడుతూ... 'ఆయా సంస్థల లోపల, బయట మురుగునీరు నిల్వలు లేకుండా చూసుకోవాలి. కాలువల్ని తరచూ శుభ్రం చేస్తుండాలి. జిల్లా యంత్రాంగం, జీవీఎంసీ, కేంద్ర సంస్థల మధ్య సమన్వయం కోసం ఓ కమిటీ ఏర్పాటు చేసుకోవాలి. ప్లాస్టిక్‌తో పాటు, ఇతర వ్యర్థాలు కాలువల్లోకి, గెడ్డల్లోకి చేరకుండా ఎక్కడికక్కడ ఇనుప జాలీలు ఏర్పాటు చేయాలి. పోర్టు, రైల్వే, గెయిల్, ఎన్‌హెచ్ఏఐ, ఐసీఎల్, స్టీల్ ప్లాంట్, హెచ్‌పీసీఎల్, కోరమాండల్, గంగవరం పోర్టు తదితర సంస్థల పరిసరాల్లో ఉత్పన్నమవుతున్న పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి శాశ్వత చర్యలు చేపట్టాలి. కాలువలు, గెడ్డల ఆక్రమణలు తొలగించాలి. పచ్చదనం పరిరక్షణ చర్యల్లో భాగంగా మొక్కల పెంపకానికి ప్రాధాన్యం ఇవ్వాలి' అని పేర్కొన్నారు.

★ కమిషనర్ కేతన్‌గార్గ్ మాట్లాడుతూ... ప్రజారోగ్యం దృష్ట్యా పారిశుద్ధ్య చర్యలకు జీవీఎంసీ పరంగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. జీవీఎంసీ సీఎంఓ డాక్టర్ నరేష్ కుమార్, ఆయా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

వస్తు, ఆహార నాణ్యతలో లోపాలు

నష్టపరిహారం చెల్లింపునకు ఆదేశాలు

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: వస్తు నాణ్యత, అమ్మకం తర్వాత అందించే సేవల్లో లోపం రుజువు కావడంతో చేతి గడియారం కొనుగోలు ధర వాపసుతో పాటు రూ.15 వేలు నష్టపరిహారం, రూ.10వేలు ఖర్చులకు చెల్లించాలని విశాఖ వినియోగదారుల ఫోరం-2 అధ్యక్షురాలు, న్యాయమూర్తి జి.వెంకటేశ్వరి మంగళవారం ప్రతివాదులను ఆదేశించారు. ఆ వివరాలు... నగరానికి చెందిన అబ్దుల్ వహాబ్ 2024 మే నెలలో జగదాంబ దరిలోని టైటాన్ వాచ్ షోరూంలో రూ.25,362లతో ఓ చేతి గడియారాన్ని కొనుగోలు చేశారు. వారంటీ కాలంలోనే గడియారం సరిగా పని చేయకపోవడంతో, పలుమార్లు తయారీ సంస్థకు ఫిర్యాదు చేశారు. అయినా ప్రయోజనం లేకపోవడంతో వినియోగదారుల ఫోరం-2లో ఫిర్యాదు చేసి, నోటీసు జారీ చేశారు. ఇరుపక్షాల వాదనలు, సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రతివాదులకు పైవిధంగా ఆదేశాలు జారీ చేశారు.

★ వస్తు పరిమాణం, అమ్మకం తర్వాత సేవల్లో లోపం రుజువు కావడంతో వినియోగదారుడికి కాఫీ ధర రూ.225 వాపసు చేయడంతో పాటు, రూ.25 వేలు నష్టపరిహారం, రూ.5 వేలు ఖర్చులకు చెల్లించాలని స్విగ్గీ సంస్థను న్యాయమూర్తి జి.వెంకటేశ్వరి ఆదేశించారు. ఆ వివరాలు.. దాబాగార్డెన్స్ ప్రాంతానికి చెందిన వీపీఎస్‌కే.భార్గవ్ 2024 డిసెంబరులో స్విగ్గీ ద్వారా ఏడుగురు వ్యక్తులకు సరిపోయే కాఫీని ఆర్డర్ చేశారు. తీసుకొచ్చిన కాఫీ ఐదుగురు వ్యక్తులకే సరిపోవడంతో... సంబంధిత సంస్థకు ఫిర్యాదు చేశారు. సంస్థ నుంచి సరైన ప్రతిస్పందన లేకపోవడంతో వినియోగదారుల ఫోరం-2లో ఫిర్యాదు చేశారు. వాదనలు పరిశీలించిన న్యాయమూర్తి ప్రతివాదులకు పైవిధంగా ఆదేశాలు జారీ చేశారు.

శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం
బురుజుపేట, విశాఖపట్నం
ఆర్.సి.నెం.ఏ3/53/2024, తేది.28-06-2025

E-Procurement / సీల్డు టెండరు కం బహిరంగ వేలం - పార్టు టెండరు ప్రకటన (4వ పిలుపు)

(1) ముడుపుబడి చీరలు మరియు జాకెట్టు ముక్కలు ప్రోగు చేసుకొను లైసెన్సు హక్కు, ఈ జిలంకల సంబంధించి తేది.01-04-2025 నుండి శాశ్వతముగా స్వీకరించిన చీరలు మరియు జాకెట్టు ముక్కలు మరియు టెండరు ఖరారు అయిన తేది నుండి తేది.31-03-2026 వరకు ప్రోగు చేసుకొను హక్కును, టెండరు షెడ్యూల్స్ తేది.02-07-2025 నుండి 04-07-2025 వరకు కార్యాలయము పని చేయు వేళలలో విక్రయించబడును. తేది.08-07-2025 ఉదయం 10.00 గం.ల నుండి 3.00 గం.ల వరకు టెండర్లు టెండరు బాక్సు నందు ప్రథమ ధరావత్తు డి.డి.ని జతపరచి టెండరు బాక్సు నందు వేయవలెను. అదే రోజు సాయంత్రం 4.00 గం.లకు హాజరైన పాటదారులు/ టెండరు దారుల సమక్షంలో తెరవబడును. ఈ ప్రొక్యూమెంట్ టెండర్ tender.apeprocurement.gov.in ద్వారా సమర్పించవచ్చును. తేది.01-07-2025 నుండి తేది.06-07-2025 సాయంత్రం 5.00 గం.ల వరకు బిడ్ సమర్పణ, టెక్నికల్ బిడ్ తేది.07-07-2025 సా॥ 3.00 గం.లకు మరియు ప్రైస్ బిడ్ తేది.08-07-2025న సాయంత్రం 4.00 గం.లకు తెరువబడును. శ్రీ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ అమ్మవారికి అలంకరణ నిమిత్తం వచ్చిన చీరలు తేది.10-07-2025 లక్ష్మీవారం ఉదయం 10.00 గం.ల నుండి శ్రీ అమ్మవారి ఆలయ మండపం నందు బహిరంగ వేలం ద్వారా విక్రయించబడును. భక్తులు ఈ అవకాశమును సద్వినియోగ పరచుకోవలసినదిగా కోరడమైనది. ఇతర పూర్తి వివరముల కొరకు దేవస్థానము కార్యాలయము పనిచేయు వేళలలో సంప్రదించగలరు.

శ్రీమతి కె. శోభారాణి, కార్యనిర్వహణాధికారిణి

వెనుకచూపు ఉంటే కదా..!

నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్తను వాహనాల్లో తరలించే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవడం లేదు. ముఖ్యంగా క్లోజ్డ్ కంపాక్ట్ వాహనాల్లో ఎట్టి పరిస్థితుల్లో చెత్త బయటకు కనిపించకూడదు. కాని మంగళవారం మధ్యాహ్నం మద్దిలపాలెం కూడలిలో ఆ వాహనం వెనుక వ్యర్థాలతోపాటు తొలగించిన భారీ ఫ్లెక్సీలు వేలాడుతూ కనిపించాయి. వెనుక వస్తున్న వాహనదారులు జాగ్రత్తగా పక్కకు వెళ్లాల్సిన పరిస్థితి. - ఈనాడు, విశాఖపట్నం

www.JANAKULA.IN

తలపై భద్రత.. ఇద్దరికీ బాధ్యత..!

నగరంలో ప్రమాదాల నివారణకు ద్విచక్ర వాహన చోదకుడితోపాటు వెనుక కూర్చున్న వారు హెల్మెట్ ధరించాలని పోలీసులు తరచూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో పలువురి వాహనదారుల్లో మార్పు కనిపిస్తోంది. ట్రాఫిక్ పోలీసులు లేకపోయినా.. వర్షం పడుతున్నా నిబంధనలు పాటిస్తున్నారు. భద్రతే ముఖ్యమంటూ ఇద్దరూ హెల్మెట్ ధరిస్తున్నారు. మద్దిలపాలెం కూడలిలో అలాంటి వాహనదారులు 'ఈనాడు' కెమెరాకు చిక్కారు.- ఈనాడు, విశాఖపట్నం

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our GAJUWAKA BRANCH.

CHIT GROUP	DURATION IN MONTHS	MONTHLY INSTALLMENT	CHIT VALUE
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
LT M	50	2,000	1,00,000
TT X	30	20,000	6,00,000
TT T	30	10,000	3,00,000

Please Contact Branch Manager Mr. P.SATYANARAYANA RAJU, for further details. Mobile No. 80082-48899, Landline: 0891-2516888.

పేదలకు సకాలంలో సంక్షేమ పథకాలు

పింఛను పంపిణీలో పాల్గొన్న ఎంపీ శ్రీభరత్, గండి బాబ్జీ, కూటమి నేతలు

గురుద్వారా, న్యూస్‌టుడే: తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో పేదలందరికీ సంక్షేమ పథకాలు సకాలంలో అందుతున్నాయని ఎంపీ ఎం.శ్రీభరత్ పేర్కొన్నారు. జీవీఎంసీ 24వ వార్డులో తెదేపా అధ్యక్షురాలు బర్ల పద్మలత ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీలో ఎంపీ శ్రీభరత్, జిల్లా తెదేపా అధ్యక్షుడు గండి బాబ్జీ లబ్ధిదారులకు పింఛను నగదు అందజేశారు. వృద్ధులతో మాట్లాడి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కూటమి నేతలు అడబాల నాని, కె.దేముడుబాబు, నూకరాజు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుకు పింఛను సొమ్ము అందిస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : అర్హులైన ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం పాలనలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని మేయర్ పీలా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఉదయం ఆయన రామ్‌నగర్‌లో పింఛన్ల పంపిణీలో పాల్గొని, లబ్ధిదారులకు నగదు అందజేశారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఒకటో తేదీ ఉదయమే పింఛన్లు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు.

వ్యర్థాల కోసం వెళ్లి.. ఊపిరాడక మృతి..

మాధవధార, కంచరపాలెం, న్యూస్‌టుడే: గెడ్డలో ప్లాస్టిక్ సీసాలను ఏరేందుకు వెళ్లిన వ్యక్తి వ్యర్థాల మధ్యలో ఇరుక్కుపోయి ఊపిరాడక మృతి చెందిన ఘటన ఊర్వశి కూడలి సేవా రహదారికి ఆనుకొని ఉన్న నలందనగర్ గెడ్డలో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి కంచరపాలెం పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తిక్కవానిపాలెంలో నివాసముంటున్న కట్ట వడ్డికాసులు(48) ఆటో నడుపుతూ, గెడ్డలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలను సేకరించి తుక్కు దుకాణాలను విక్రయిస్తుంటాడు. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో వడ్డికాసులు, భార్య రుక్మిణి ఇద్దరూ కలిసి ఆటోలో నలందనగర్ వచ్చి గెడ్డలో దిగారు. ముందు వడ్డికాసులు వెళ్లగా అతన్ని వెనుకాల పట్టుకుని రుక్మిణి ఉంది. గెడ్డ మధ్యలో దాదాపు పది అడుగుల ఎత్తు మేర వ్యర్థాల ఊబి ఉంది. దీన్ని గమనించని వడ్డికాసులు ప్లాస్టిక్ ఏరుకునేందుకు అందులో దిగడంతో ఒక్కసారిగా లోపలికి కూరుకుపోయాడు. భార్య రుక్మిణి తన వద్ద ఉన్న చున్నీ ఇవ్వగా బయటకు వచ్చేందుకు ప్రయత్నించినప్పటికీ నీటి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో ఇంకా లోపలికి వెళ్లిపోయాడు. ఊపిరాడక మృతి చెందాడు. వెంటనే స్థానికులు కంచరపాలెం పోలీసులకు, జీవీఎంసీ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన ప్రాంతానికి చేరుకున్నారు.

కె.వడ్డికాసులు(పాతచిత్రం)

★ **సుమారు 6 గంటల పాటు శ్రమించి మృతదేహం వెలికితీత:** ఒక వైపు వర్షం కురుస్తుండటంతో పాటు వ్యర్థాలు భారీగా పేరుకుపోవడంతో జీవీఎంసీ పారిశుద్ధ్యం, అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది సుమారు 6 గంటల పాటు శ్రమించి మృతదేహాన్ని బయటకు తీశారు. జోన్-5 జెడ్సీ బి.రాము, 54వ వార్డు తెదేపా అధ్యక్షుడు కుట్టా కార్తిక్ ఆధ్వర్యంలో రెండు భారీ పొక్లెయినర్లు తీసుకొచ్చి ముందుగా వ్యర్థాలను తొలగించారు. అగ్నిమాపక సిబ్బంది మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కంచరపాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తాళ్ల సహాయంతో గెడ్డలోకి దిగుతున్న అగ్నిమాపక సిబ్బంది

AUTO

VEHICLES FOR SALE

Creta 2022 Run 72000 Diesel * TATA Punch 2022 Run 7000 Petrol Owner Dirven for Sale. ✆ 9849113313, 8333859555.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

BUILDING CONSTRUCTION

ఇళ్ళు, ఫ్లాట్లు మీకు నచ్చిన విధంగా కట్టించి ఇవ్వబడును. 100 - 500 గజాలోపు స్థలాలు డెవలప్‌మెంట్ / అవుట్ రేట్‌కు కావలెను. * మావద్ద లోన్ సదుపాయం కలదు. MSR బిల్డర్స్ వైజాగ్. Ph: 9121314141.

EDUCATION

Paramedical Direct Admissions Best Job Guranteed Batchlor & Diploma Courses MPHW/ GNM, DMLT / B.Sc., MLT D. Anesthesia / Dialasis D.Cathlab, Phsyiotheraphy 30yrs. Old Campus 100% Placement 100% Theory & Practicals, Practicals in KGH DDR College Vizag Website : ddrgroupinstitutions.com Cont : 8919624744, 9885194049.

REAL ESTATE

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

North- East Corner Building for Sale. Ready to Move. 121 Sq.Yds. (Cellar+ G+1) 60 Ft., Double Rd., Facing. Prime Location at Atchutapuram ✆ 9885824528.

LAND FOR SALE

GENERAL

మధురవాడ స్టేడియం ఎదురుగా 400 చ॥గల భూమి మరియు NH:16కి 3 కిలోమీటర్ల దూరంలో 5 ఎకరాల కొబ్బరితోట అమ్మకమునకు కలదు. Cont: 9985843846.

PLOT FOR SALE

GENERAL

Prime Site 72 & 54 Cents at Dabbanda Near Simhachalam 18km from RTC Complex, Vizag. Contact: 8333859555, 9440320255.

TO LET

RUSHIKONDA

3200 Sft 3 BHK Flat for Rent @ Rushikonda Beach Road with 2 Car Parking, 3rd Floor, Sudhir Nivas, Maruthi Nagar. Ph: 8291989919.

EENADU eClassifieds

COMMERCIAL

BHEEMILI

10 DBBR flats suitable for group housing / coaching center hostel etc., at Bhimili Anandavanam road point. Cont: 9493026234, 9515725367.

JOBS

Walk-in-Interview. A 3 decades multi crore well dev. org. for Vizag Branches. 1. Divl. Managers: 12 No's, M/F, P.G. Retd. Gr-1 Gaz. Officers State / Central / Banking / Insurance Sectors. Salary + Perks 1.20 Lakhs P.M. 2. Sr. Managers: 15 No's, M/F, 5 years Business exp. in any Govt. / Private Sector. Salary + Perks: 1.00 Lakh P.M. 3. Sr. Supervisors: 18 No's, Only Female. Educated Housewives / Hotel management preferred. Salary + Perks.: 75,000/- P.M. Interviews on: 2nd & 3rd July. Cont: 6302219484.

Wanted Proficient Maths & Physics Teachers (Part/Full Time) for Saraswathi School Pendurthi Campus. ✆ 9613112233

Delivery Boys Wanted Visiting Card Co. - Vizag Salary 13K - 15K + Petrol Speak Telugu, Hindi. Call : 9887840205.

రామకృష్ణ బిల్డర్స్ & డెవలపర్స్ VJA కొరకు 10th ఆపైన చదివిన టెలీకాలర్స్, కస్టమర్‌కేర్ మరియు అన్ని రకాల M/F స్టాఫ్ కావలెను. భో+వ+మంచి జీతం + ఇన్సెంటివ్స్ కలవు. 9959021122/ 9959031122.

ప్రముఖ కార్పొరేట్ సంస్థ యందు పనిచేయుటకు మేనేజర్స్ కావలెను. M/F హౌస్‌వైవ్స్, Rtd., VRS టీచర్స్ కావలెను. F/P టైం శాలరీ & ఇన్సెంటివ్స్ కలవు. సంప్ర॥ ✆ 9676595920.

ద్విచక్ర వాహన ఫైనాన్స్ సంస్థనందు అనకాపల్లి పరిసర ప్రాంతాలలో కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్‌గా చేయుటకు ఆసక్తిగలవారు సంప్రదించగలరు. మంచి జీతం, ఇన్సెంటివ్. Cell: 91337 31415, 83090 14336.

* **లేడీ** ఆఫీసు ఇన్‌ఛార్జి-1. Qlf: డిగ్రీ * లేడీ రిసెప్షనిస్ట్-2. Qlf: ఇంటర్. మంచి జీతము కలదు. అర్జంట్‌గా కావలెను. ద్వారకానగర్ 3rd లైన్. వైజాగ్. సంప్రదించండి: 9121351451.

కళాసీలు కావలెను. జీతం 11,500/- భువనేశ్వరి పెయింట్స్ & హార్డ్‌వేర్, రామాటాకీస్, వైజాగ్. సెల్: 8886571718.

ప్రముఖ అగ్రగామి సంస్థలో మా కొత్త బ్రాంచిలో ఈ క్రింది అభ్యర్థులను ఎంపిక చేయబడును. అర్హత: కేంద్ర, రాష్ట్ర సంస్థల్లో పదవీవిరమణ చేసినవారు, ఆదాయం: 80,000 ఆపైన. కనీసం 35 సం॥లు పైబడినవారు, కనీసం ఒక సం॥ ఏదైనా సంస్థలో అనుభవం కలిగిన వారు అయి ఉండాలి. ✆ 9110781653 , 9032460409

FACULTY/ TEACHERS

Wanted Teacher for English and 1st to 5th Teachers, Sri Raghavendra School, Srinagar, Gajuwaka. Ph: 7095646444.

ACCOUNTING

Wanted Jr. Accountant: For manual work Receipts, Payments, Voucher's Filing, Book verification, (Q: B.Com) Bhuvaneswari Paints & H/W, Ramatalkies. Ph: 9848194141.

SECRETARIAT- OFFICE STAFF

An Export-Import Co Requires M/F Graduate, Min 5 Yr Exp, Proficient In English, Gem Tenders, Basic Accounting. 94418 36954.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు, నైట్ వాచ్‌మెన్, టెలికాలర్, ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. అర్హత: 10th, హిందీ మాట్లాడాలి. Ct: 7306582829, 6300682457, 0891-3570630.

సెక్యూరిటీ గార్డ్స్ (M/F) కావలెను. జగదాంబ ఏరియాలో పనిచేయుటకు. జీతము: 14,000/- & ఇతర సదుపాయాలు కలవు. ✆ 8179552684, 9966682926.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నీళ్ల ట్యాంకు కూల్చివేతలో అపశ్రుతి

ఇద్దరికి తీవ్ర గాయాలు

బొడ్డునాయుడుపాలెంలో శిథిలావస్థకు చేరిన ట్యాంకు

పనులు చేస్తుండగా కూలిపోయిందిలా..

పెందుర్తి, న్యూస్‌టుడే: ఓ నీళ్ల ట్యాంకు కూల్చివేతలో అపశ్రుతి చోటు చేసుకుని ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన మంగళవారం ఆలస్యంగా వెలుగు చూసింది. ఇందుకు సంబంధించిన వివరాలిలా.. పెందుర్తి మండలం ముదపాక పంచాయతీ బొడ్డునాయుడుపాలెంలో శిథిలావస్థలో ఉన్న నీళ్ల ట్యాంకును ఇంజినీరింగ్ నిపుణులు పరిశీలించాక దాన్ని కూల్చివేయాలని పంచాయతీ పాలకవర్గం నిర్ణయించింది. ఆ మేరకు గుత్తేదారు మనుషులు పనులు చేస్తుండగా అకస్మాత్తుగా ట్యాంకు కూలిపోయింది. ఈ ఘటనలో పెందుర్తి సమీప దొగ్గవానిపాలేనికి చెందిన దమ్ము నవీన్, ఆర్.శివప్రసాద్ తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వారిని 108లో కేజీహెచ్‌కు తరలించగా ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు. గాయపడిన వారిలో ఒకరు మైనర్ అయినప్పటికీ అతడితో పనులు చేయించడమేమిటని పలువురు విమర్శిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.

ఇద్దరికి జైలు, జరిమానా

విశాఖ లీగల్, న్యూస్‌టుడే : కులం పేరిట దూషించిన నేరం రుజువు కావటంతో ఇద్దరు నిందితులకు ఆరు నెలల చొప్పున జైలు శిక్షతో పాటు రూ.5వేలు చొప్పున జరిమానా చెల్లించాలని ఎస్సీ, ఎస్టీ (అత్యాచారాల నిరోధక) న్యాయస్థానం న్యాయమూర్తి పి.శ్రీసత్యాదేవి తీర్పు ఇచ్చారు. న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ బీవీఆర్.మూర్తి మంగళవారం తెలిపిన కేసు వివరాలివి. నగరంలోని బుచ్చిరాజుపాలేనికి చెందిన టి.సరస్వతి తన అవసరం నిమిత్తం అదే ప్రాంతానికి చెందిన జి.వెంకటేశ్వరరావు, జి.విజయ వద్ద బంగారం తాకట్టుపై కొంత నగదు అప్పుగా తీసుకున్నారు. ఆ తర్వాత పలుదఫాలుగా అప్పు తీర్చి, బంగారం వాపసు కోరారు. అయితే లెక్కల విషయంలో తేడాలు రావడంతో జరిగిన వాగ్వాదంలో వెంకటేశ్వరరావు, విజయ తనను కులం పేరిట దూషించారని సరస్వతి పోలీసులను ఆశ్రయించారు. పోలీసులు నిందితులపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి నిందితులకు పైవిధంగా శిక్ష విధించారు.

నేటి నుంచి ఇంటింటా పర్యటన : తెదేపా

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు... 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట బుధవారం నుంచి నెల రోజుల పాటు ఇంటింటా పర్యటిస్తారని విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్షులు గండి బాబ్జీ తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఏడాదిలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, త్వరలో అమల్లోకి తీసుకొచ్చే పథకాలను ప్రజలకు వివరించి, వారి అభిప్రాయాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ల సురేంద్ర, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం: వైద్యుల దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయంలో మంగళవారం విశాఖకు చెందిన డాక్టర్ కె.సత్యవరప్రసాద్ మంత్రి సత్యకుమార్, తదితరుల చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్నారు.

కానిస్టేబుల్, ఇద్దరు హోంగార్డుల సస్పెన్షన్..?

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : విధి నిర్వహణలో అక్రమాలకు పాల్పడిన కానిస్టేబుల్, ఇద్దరు హోంగార్డులను పోలీసు ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్టు సమాచారం. నగర పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఆ ముగ్గురు సిబ్బంది గత నెలలో పాతనగరంలోని ఓ మద్యం దుకాణం వద్దకు వెళ్లారు. విక్రయాల్లో అక్రమాలు జరుగుతున్నాయంటూ దుకాణ నిర్వాహకుల్ని బెదిరించి 105 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వాటిల్లో 60 సీసాలను స్టేషన్‌కు అప్పగించి, మిగిలినవి సొంతానికి వినియోగించుకున్నారు. విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు బాధ్యులపై చర్యలు తీసుకున్నట్టు తెలిసింది.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	79	70
లైవ్	101	90
డ్రెస్డ్	146	150
స్కిన్‌లెస్	167	160

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

పెందుర్తి, న్యూస్‌టుడే

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 - **కుబేర**

స్క్రీన్-2 - **కన్నప్ప**

చురుగ్గా పాలిటెక్నిక్ ఐచ్ఛికాల నమోదు

పెందుర్తి, న్యూస్‌టుడే: పాలిసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఐచ్ఛికాల నమోదు ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. మంగళవారం 30మంది అభ్యర్థులు పాల్గొన్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. చంద్రశేఖర్ తెలిపారు. మూడో తేదీ వరకు ఐచ్ఛికాల నమోదు జరుగుతుందన్నారు. కళాశాలలో హెల్ప్‌లైన్ సెంటర్ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న ఉచిత సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్టీసీ టికెట్ ఛార్జీలు 10 శాతం తగ్గింపు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: విశాఖపట్నం నుంచి విజయవాడ, హైదరాబాద్, రాజమహేంద్రవరం, అమలాపురం వెళ్లే అమరావతి, ఇంద్ర, వెన్నెల సీటర్ బస్సుల్లో టికెట్ ఛార్జీలు 10 శాతం తగ్గించినట్లు ఆర్ఎం బి.అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సంస్థ అధికారులు, సూపర్‌వైజర్లతో సమావేశమయ్యారు. గిరి ప్రదక్షిణ భక్తుల తరలింపునకు అవసరమైన బస్సుల్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో చీఫ్ మెకానికల్ ఇంజినీర్ కె.రాజశేఖర్, డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ కె.పద్మావతి, డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సాయినగర్ కాలనీలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. -బి.కనకరాజు, సబ్బవరం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -చైతన్య, ఈవోపీఆర్డీ, సబ్బవరం ?: సబ్బవరం కోమటి వీధిలో వ్యర్థాలు పేరుకుపోయి దోమల బెడద అధికంగా ఉంది. -పి.వెంకటరావు, సబ్బవరం ✓: వెంటనే పరిశీలించి వ్యర్థాలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. -వై.రాజేశ్వరరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: కృష్ణరాయపురం ప్రధాన రహదారిలో ఏర్పడిన గోతులకు మరమ్మతులు చేపట్టాలి. -నీలకంఠరావు, కృష్ణరాయపురం ✓: ఇంజినీరింగు విభాగం అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరిస్తాం. -హేమవతి, జోనల్ కమిషనర్

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ లుపిన్ పార్కు నుంచి శ్మశానవాటికకు వెళ్లే మార్గంలో ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలు, పేరుకుపోయిన వ్యర్థాల కారణంగా స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. -సంతోష్, స్థానికుడు ✓: మీప్రాంతంలో వెంటనే శుభ్రత చర్యలు చేపడతాం. -మురళీధర్ పట్నాయక్, పంచాయతీ కార్యదర్శి, పరవాడ

అధ్వాన దారులు..రాకపోకలకు ఇక్కట్లు

ఫోకస్

పరవాడ, న్యూస్‌టుడే

పరవాడ మండలంలోని పలు గ్రామాల రహదారులు అధ్వానంగా తయారయ్యాయి. రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పలురోడ్లు చిత్తడిగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బొట్టవానిపాలెం-రేఖవానిపాలెం మార్గంలో గొల్లగరువు వద్ద రోడ్డు బురదమయంగా మారి వాహనచోదకులు, పాదచారులు రాకపోకలకు అవస్థలు పడుతున్నారు. లంకెలపాలెం-అసకపల్లి ప్రధాన రహదారితో పాటు మెట్టపాలెం-పాతరాజానపాలెం రోడ్డు, వాడచీపురుపల్లి-వెంకటాపురం రోడ్డు, పెద్దస్వయంభూవరం నుంచి మూలస్వయంభూవరం మీదుగా సోమునాయుడుపాలెం వెళ్లే రోడ్లు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారాయి. కురుస్తున్న వర్షాలకు గుంతల్లో నీరు చేరడంతో లోతు తెలియక వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. రాత్రి వేళ ఈ సమస్య మరింత అధికంగా ఉండడంతో ప్రయాణికులు హడలిపోతున్నారు. గత ప్రభుత్వం కనీస మరమ్మతులు చేపట్టకపోవడంతో వీటికి ఈ దుస్థితి ఏర్పడిందని పరిసర గ్రామాల ప్రజలు వాపోతున్నారు. తరచూ వాహనాలు మొరాయిస్తున్నాయని ప్రయాణికులు గగ్గోలు పెడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి శిథిల రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

మెట్టపాలెం-పాతరాజానపాలెం రోడ్డు ఇలా..

రావాడ పంచాయతీ గొల్లగరువు గ్రామం వద్ద..

అసకపల్లి-లంకెలపాలెం మార్గంలో..

పైడివాడ గ్రామ సమీపంలో..

సబ్బవరం, న్యూస్‌టుడే: సుమారు 12 కిలోమీటర్ల అసకపల్లి-లంకెలపాలెం మార్గంలో అడుగడుగునా గుంతలు ఏర్పడడంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. సబ్బవరం ప్రాంతానికి చెందినవారు లంకెలపాలెం వెళ్లాలంటే ఇదొక్కటే మార్గం. ఈ మార్గంలో అసకపల్లి, ఎరుకునాయుడుపాలెం, పెదముషిడివాడ, లంకెలపాలెం మీదుగా ఆయా ప్రాంతాల రైతులు రోజూ కూరగాయలు తీసుకెళ్తుంటారు. పరవాడ ఫార్మాసిటీ, ఎన్టీపీసీలో పనిచేసే సబ్బవరం ప్రాంత ఉద్యోగులంతా ఈ మార్గంలోనే రాకపోకలు చేస్తారు. ఈ రోడ్డుకు కనీస మరమ్మతులు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గతంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు.

ఎన్‌క్రోజర్ల సుందరీకరణపై దృష్టి

ఎండాడ, న్యూస్‌టుడే: జూ సందర్శకులకు వీక్షణ అనుభవం కలిగించేందుకు జంతువులు, పక్షుల ఎన్‌క్లోజర్ల వద్ద సుందరీకరణకు ప్రాధాన్యమివ్వాలని అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ రాహుల్‌పాండే అన్నారు. మంగళవారం జూలో పర్యటించిన ఆయన పలు ఎన్‌క్లోజర్ల నిర్మాణ పనులు, తరలింపులను పరిశీలించారు. అంతరించిపోతున్న జంతువుల సంతానోత్పత్తి విషయంలో వైద్యాధికారుల పనితీరును అభినందించారు. జూలో చేస్తున్న అభివృద్ధి పనులు, సందర్శకుల వీక్షణకు కల్పిస్తున్న సౌకర్యాలు, జంతువుల దత్తత, భవిష్యత్తు ప్రాజెక్టులను అటవీ సంరక్షణాధికారి మొహమ్మదీవాన్‌మైదీన్, క్యూరేటర్ జి.మంగమ్మ ఆయనకు వివరించారు. అడవి పిల్లులు, ఎలుగుబంట్లు, తదితర వాటి ఎన్‌క్లోజర్ల సుందరీకరణకు అవసరమైన నివేదికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఎన్‌క్లోజర్ల వద్ద అధికారులతో మాట్లాడుతున్న సీసీఎఫ్ రాహుల్‌పాండే

కుట్టు శిక్షణ శిబిరం నిర్వహణ తీరుపై ఆరా..

సరిపల్లి (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం సరిపల్లి గ్రామంలో కొనసాగుతున్న కుట్టు శిక్షణ శిబిరాన్ని మండల పరిషత్ పరిపాలనాధికారి కొల్లి వెంకటరావు మంగళవారం తనిఖీ చేశారు. శిక్షణకు వస్తున్న మహిళల హాజరు పట్టీలను పరిశీలించారు. సుమారు పదిహేను కుట్టు మిషన్లు మరమ్మతులకు గురైనట్లు పలువురు ఆయన దృష్టికి తీసుకురాగా.. వెంటనే బీసీ కార్పొరేషన్ ప్రతినిధులతో ఫోన్‌లో మాట్లాడారు. తక్షణమే వాటికి మరమ్మతులు చేయించాలని ఆదేశించారు.

అసకపల్లి బంగారమ్మ తల్లికి జేజేలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అసకపల్లి గ్రామదేవత బంగారమ్మ పండగ మంగళవారం ఘనంగా జరిగింది. భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక నాయకులు కాపుశెట్టి శేషుబాబు, నీలవేణి తదితరులు దర్శించుకున్నారు.

ఘనంగా జీవీసీ దినోత్సవం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జీవీసీ దినోత్సవం ప్రిన్సిపల్ బి.సీతాలక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. జీవీసీ వల్ల ప్రయోజనాలను కామర్స్ విభాగాధిపతి ఎం.గోవిందరావు విద్యార్థులకు వివరించారు. ఈసందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

దేవీపురంలో ప్రత్యేక పూజలు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం దేవీపురంలో జరుగుతున్న వారాహి నవరాత్రుల్లో భాగంగా మంగళవారం అమ్మవారి ఎదుట శ్రీచక్ర ఆరాధనలో నిర్విఘ్నంగా వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రుద్రసహిత వారాహీ హోమం నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన నిర్వహించారు.

వామనావతారంలో జగన్నాథుడు

చింతలగ్రహారం(వేపగుంట), న్యూస్‌టుడే: చింతలగ్రహారం కృష్ణాలయంలో జరుగుతున్న జగన్నాథస్వామి రథోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారు వామనావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచి వర్షం కురుస్తున్నప్పటికి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. రాత్రి ఆలయ ప్రాంగణంలో జరిగిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

సరకుల లోడులో రికార్డు

పెదగంట్యాడ: ఆధునిక ఓడరేవుల్లో ఒకటైన అదానీ గంగవరం పోర్టు మంగళవారం తీర ప్రాంత సరకు నిర్వహణలో సరికొత్త రికార్డును నమోదు చేసుకుందని పోర్టు వర్గాలు తెలిపాయి. పోర్టులో ఎంవీస్టార్ నౌకలో 24 గంటల్లో 61,317 మెట్రిక్ టన్నుల సరకును లోడుచేయడం ద్వారా రికార్డు సృష్టించిందన్నారు. జనవరిలో 57వేల మెట్రిక్ టన్నుల రికార్డును అధిగమించిందన్నారు. ఉద్యోగ బృందం సమష్టి కృషికి ఇది నిదర్శనమని సంబంధిత వర్గాలు కొనియాడాయి.

మర్యాదపూర్వక కలయిక

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్‌ను జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు మంగళవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. 95, 97వ వార్డు నాయకులు చిక్కాల సతీశ్, దుర్గాప్రసాద్, కె.వి.సంతోష్, అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: స్థానిక ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. డీన్ రమాదేవి, ప్రధానోపాధ్యాయిని కవిత ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు వైద్యుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు, వారి సేవల ప్రాధాన్యతను ఉపాధ్యాయులు వివరించారు.

డాక్టర్ల వేషధారణలో ఉన్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

అఖిల భారత సమ్మె విజయవంతానికి పిలుపు

మాట్లాడుతున్న సిటూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9న సిటూ ఆధ్వర్యంలో జరుగనున్న అఖిల భారత సమ్మెను జయప్రదం చేయాలని సిటూ జిల్లా అధ్యక్షుడు కె.ఎం.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సమ్మెకు కార్మికులను సమాయత్తం చేసే కార్యక్రమంలో భాగంగా నాయుడుతోటలోని ఓ కల్యాణమండపంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిటూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.వెంకటరెడ్డి, కార్యదర్శి బి.జగన్, గోపాలపట్నం జోన్‌కమిటీ అధ్యక్షుడు జె.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతల సంక్షేమానికి కృషి: ఎమ్మెల్యే

పరవాడ, న్యూస్‌టుడే: రైతుల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నియోజకవర్గ స్థాయిలో పరవాడ రైతు సేవా కేంద్రం(ఆర్ఎస్‌కే) వద్ద మంగళవారం ఆయన ప్రారంభించి ప్రసంగించారు. అధికారులు రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు అందించాలని సూచించారు. అనంతరం పలువురికి వరి విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు, వ్యవసాయశాఖ ఏడీఏ సీహెచ్ సుబ్రహ్మణ్యం, పరవాడ, సబ్బవరం, పెందుర్తి మండలాల వ్యవసాయాధికారులు రమాదేవి, సత్యనారాయణ, చంద్రావతి, సర్పంచులు సిరిపురపు అప్పలనాయుడు, మోటూరు సన్యాసినాయుడు, కూటమి నాయకులు చింతకాయల ముత్యాలు, వియ్యపు చిన్నా, వర్రి పరదేశినాయుడు, వెన్నెల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వరి విత్తనాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు, స్థానిక నాయకులు

ఉత్సాహంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం చురుగ్గా సాగింది. ఉదయం 6గంటల నుంచే సిబ్బంది ఇంటింటికి వెళ్లి వర్షాన్ని సైతం లెక్క చేయకుండా లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. పరవాడ బొంకులదిబ్బ కూడలి సమీపంలో పలువురు లబ్ధిదారులకు ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు పింఛన్లు పంపిణీ చేశారు. పరవాడ మండల పరిషత్తు కూడలికి సమీపంలో ఉన్న పలువురు ఇళ్లకు వెళ్లి మాజీ ఎమ్మెల్యే, పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అందజేశారు. మండల వ్యాప్తంగా 95శాతం పింఛను ప్రక్రియ పూర్తయినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేశ్‌నాయుడు, ఈవోపీఆర్డీ దర్శనాథ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో 8020 మంది లబ్ధిదారులు ఉండగా 7744 మందికి పంపిణీ చేశామని, ఆ మేరకు ఈ ప్రక్రియ 96.38 శాతం పూర్తయినట్లు ఎంపీడీవో పి.పద్మజ తెలిపారు. ... లెక్క చేయకుండా అధికారులంతా సహకరించారన్నారు. ఎంపీడీవో ఉదయం 6గంటలకు సబ్బవరం మండలంలోని వంగలి గ్రామంలో పలువురికి పింఛన్లు పంపిణీ చేశారు. మిగిలిన లబ్ధిదారులకు బుధవారం అందజేస్తామన్నారు.

www.ENANAKULA.IN

వేపగుంట, న్యూస్‌టుడే: జీవీఎంసీ జోన్-8 పరిధిలో 93 శాతం పింఛన్లు పంపిణీ జరిగింది. జోన్ పరిధిలో 16490 మంది పింఛనుదారులు ఉండగా 15341 మందికి అందజేశారు. ఈ ప్రక్రియ కోసం ఈ జోన్‌కు రూ.7.31 కోట్లు మంజూరుగా కాగా ఒక్కరోజులోనే 89 నుంచి 98వ వార్డుల పరిధిలోని పింఛనుదారులకు రూ.6.78 కోట్లు అందజేసినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం విజయవంతంగా జరిగింది. తొమ్మిది గ్రామ సచివాలయాల పరిధిలోని 15 పంచాయతీల్లో 4145 మంది లబ్ధిదారులకు గాను 3923 మందికి పంపిణీ చేయగా..94.64 శాతం నమోదైనట్లు ఎంపీడీవో అప్పలరాజు వివరించారు. ఆయన వి.జుత్తాడ గ్రామంలో చేపట్టిన పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. రాంపురంలో జడ్పీ మాజీ ఫ్లోర్‌లీడర్ రెడ్డి నారాయణరావు పింఛన్లు పంపిణీ చేశారు.

పరవాడలో పింఛను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ

లబ్ధిదారునికి పింఛను సొమ్ము అందజేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు

'ఆర్క' సామాజిక సేవలు ఆదర్శనీయం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: సామాజిక సేవలో ఆర్క ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయమని పలువురు వక్తలు కొనియాడారు. మంగళవారం దయాల్‌నగర్‌లో ఆర్క ఫౌండేషన్ 4వ వార్షికోత్సవం పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అవయవ దాతల సంఘం అధ్యక్షురాలు సీతామహాలక్ష్మి, డిప్యూటీ మేయర్ గోవిందరాజు, మాజీ ఎమ్మెల్యేలు గురుమూర్తిరెడ్డి, నాగిరెడ్డి, ఎమ్మెల్యే గణబాబు కుమారుడు మౌర్యసింహ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ షాలిని, డాక్టర్ కార్తిక్, ఆర్క ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి సేవా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

ఫౌండేషన్ వార్షికోత్సవంలో చిన్నారుల సాంస్కృతిక వేడుక

వేర్వేరు కేసుల్లో ముగ్గురి అరెస్టు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన వేర్వేరు చోరీ కేసుల్లో ముగ్గురిని అరెస్టు చేసి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నట్లు నేర విభాగం ఏసీపీ డి.లక్ష్మణరావు తెలిపారు. ఆ వివరాలిలా.. * చినముషిడివాడ శాంతినగరం ప్రాంతానికి చెందిన మండా జయేశ్వరి పోర్టులో అటెండర్‌గా పని చేస్తుంటారు. ఆమె ప్రతిరోజు నరవ శ్రీను అనే వ్యక్తి ఆటోలో ఉద్యోగానికి వెళ్లి వస్తుంటారు. ఈ క్రమంలో మే 12వ తేదీ సాయంత్రం కార్యాలయం నుంచి ఇంటికి ఆటోలో వస్తుండగా నాయుడుతోట వద్ద ఓ యువతి అదే ఆటో ఎక్కింది. చినముషిడివాడ రాగానే జయేశ్వరి ఆటో దిగి ఇంటికెళ్లాక హ్యాండ్ బ్యాగ్ చూసుకోగా పర్సు, రూ.50వేల నగదు మాయమైనట్లు గుర్తించి ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆరా తీయగా.. కొత్తవలస మండలం ముషిరాం గ్రామానికి చెందిన మాకిరెడ్డి గణేశ్వరి అలియాస్ గని (19) నిందితురాలిగా గుర్తించి ఆమెను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

★ తన ఇంటి వద్ద నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనం చోరీకి గురైనట్లు రాంపురం గ్రామానికి చెందిన కర్రి హేమంత్ మే 14వ తేదీన ఫిర్యాదు చేశారు. ఈ కేసులో కొత్తవలస సమీప 202 కాలనీకి చెందిన గంటా ఏలేసు(29), మర్రి సతీశ్(27)లను నిందితులుగా గుర్తించి పోలీసులు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి నుంచి ద్విచక్ర వాహనం, రూ.46వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో ప్రతిభ చూపిన వెస్ట్ సబ్ డివిజన్ నేర విభాగం సీఐ ఎన్.శ్రీనివాసరావు, ఎస్ఐ డి.సూరిబాబు, ఏఎస్ఐ కె.శ్రీనివాసరావు, హెచ్‌సీ జి.నాగరాజు, మహిళా హెచ్‌సీ టి.పద్మజ, ఇతర సిబ్బందిని ఏసీపీ అభినందించారు.

వుడా భూముల్లో మొక్కలు వేసుకుంటే అభ్యంతరమెందుకు?

వేపగుంట, న్యూస్‌టుడే: తమ ఆధీనంలో ఉన్న భూముల్లో మొక్కలు వేసుకుంటే అడ్డు చెప్పడానికి మీరెవరంటూ వుడా భూపరిరక్షణ దళం సిబ్బందిని రైతులు ప్రశ్నించారు. వివాదాస్పద 144 ఎకరాల వుడా స్థలాల్లో రైతులు మంగళవారం మూకుమ్మడిగా యూకలిప్టస్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇటీవల ఇక్కడి స్థలాలను యోగా కార్యక్రమానికి వచ్చే వాహనాల పార్కింగ్ కోసమంటూ వీఎంఆర్డీఏ అధికారులు సుమారు 30 ఎకరాల మేర చదును చేయించినా.. ఆ పని కోసం వినియోగించలేదు. ఆ స్థలాలు చదును చేసి ఉండడం, ప్రస్తుతం వర్షాలు పడుతుండటంతో రైతులు మొక్కలు నాటే ప్రక్రియ చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న వుడా భూపరిరక్షణ దళ సిబ్బంది అక్కడకు చేరుకుని మొక్కలు నాటవద్దని రైతులను అడ్డుకునేందుకు యత్నించగా. . వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఓ పక్క భూ సమస్య పరిష్కరించకుండా, మరోవైపు పంటలు పండించుకోనీయకుంటే తామెలా బతకాలంటూ సిబ్బందిని ప్రశ్నించారు. దాంతో విషయం ఉన్నతాధికారులకు తెలియజేసి వారు అక్కడి నుంచి వెళ్లిపోవడంతో రైతులు యథావిధిగా పనులు కొనసాగించారు.

మొక్కలు వేస్తున్న రైతులు, చిత్రంలో భూపరిరక్షణ దళం సిబ్బంది

కర్రి రాము సేవలు మరువలేనివి

కోటనరవ(వేపగుంట), న్యూస్‌టుడే: పెందుర్తి మండల సీనియర్ తెదేపా నాయకులు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కర్రి రామునాయుడు(రాము) పార్టీకి, గ్రామానికి చేసిన సేవలు మరువలేనివని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. కర్రి రాము జయంతి మంగళవారం కోటనరవలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని, కర్రి రామునాయుడు మార్గ్ పేరిట నామకరణం చేసిన రహదారిని ఎమ్మెల్యే ప్రారంభించారు. 30 మంది యువకులు రక్తదానం చేశారు. రాము కుమారుడు, తెదేపా నాయకులు కర్రి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కార్పొరేటర్లు మొల్లి ముత్యాలనాయుడు, దాడి వెంకటరమేశ్, తెదేపా రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, జనసేన నాయకులు ఇందల రమణ తదితరులు పాల్గొన్నారు.



కర్రి రాము విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే గణబాబు తదితరులు

గిరి ప్రదక్షిణ ఏర్పాట్ల పరిశీలన

సింహాచలం, అడివివరం, న్యూస్‌టుడే: జులై 9న ప్రారంభమయ్యే సింహాచలం గిరి ప్రదక్షిణ ఉత్సవంలో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేయనున్నట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఈవో త్రినాథరావు, జీవీఎంసీ, దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి గిరి ప్రదక్షిణ మార్గంలోని వివిధ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై క్షేత్రస్థాయి సమీక్ష చేశారు. తొలుత సింహాచలం తొలిపావంచా వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై ఈవో త్రినాథరావుతో చర్చించారు. గిరి ప్రదక్షిణ మార్గంలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ చేపడతామన్నారు. ప్రధాన కూడళ్లలో అధికంగా మరుగుదొడ్లు, డ్రమ్ములతో నీరు అందుబాటులో ఉంచుతామన్నారు. సాగర తీరంలోని లుంబినీ పార్కు వద్ద స్నానపు గదులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాత్రివేళ ఇబ్బంది లేకుండా వీధిదీపాలు అమర్చడంతో పాటు మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. అవసరమైన చోట్ల విద్యుత్తు స్తంభాల మార్పు చేసేందుకు విద్యుత్తు శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. హనుమంతవాక మార్గంలో రోడ్డు అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గిరి ప్రదక్షిణ మార్గంలో అవసరమైన చోట్ల జీవీఎంసీ మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని, మిగిలిన చోట్ల దేవస్థానం చేపట్టాలని పేర్కొన్నారు. ఆ మేరకు జీవీఎంసీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఈవో త్రినాథరావుకు చెప్పారు. కార్యక్రమంలో దేవస్థానం ఈఈ సీహెచ్‌వీ రమణ, జోనల్ కమిషనర్లు శివప్రసాద్, రాము, హేమవతి, ఈఈలు సత్యనారాయణరాజు, సంపత్ కుమార్, శ్రీనివాసరావు, డీఈఈ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

వైద్యులు ప్రాణ దాతలు

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణం పోసి ప్రాణదాతలుగా నిలుస్తున్నారని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ(డీఎల్ఎస్ఏ) కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమి, రూపాకుల విశాలాక్షి ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మీనాక్షి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన డాక్టర్స్ డే వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కొవిడ్ సమయంలో వైద్యులు తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు సేవలందించారన్నారు. ఆంధ్ర వైద్య కళాశాల(ఏఎంసీ) ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి మాట్లాడుతూ రోగికి వైద్య సేవల పట్ల అవగాహన కల్పించి ప్రేమాభిమానాలతో వైద్యం అందించాలన్నారు. కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి మాట్లాడుతూ రోగికి సకాలంలో నాణ్యమైన వైద్యం అందిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చునన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉత్తమ సేవలు అందించిన వైద్యలను సత్కరించారు.

ముఠా కార్మికులకు న్యాయం చేయాలి

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: ముఠా కార్మికులకు న్యాయం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. లంకెలపాలెంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఠా కార్మికులకు పనిభద్రతతో పాటు రూ.10లక్షల బీమా, పింఛను సౌకర్యం కల్పించాలన్నారు. సిటూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

వేడుకగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య కల్యాణోత్సవం మంగళవారం సింహగిరిపై వైభవంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేతుడైన గోవిందరాజ స్వామిని అలంకరించి ఆలయ ఆస్థాన మండపంలోని వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయ వేడుకను జరిపించారు.

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

జగన్నాథుడికి అప్పన్న కానుకలు

సింహాచలం, న్యూస్‌టుడే: నగరంలో జరుగుతున్న జగన్నాథ స్వామి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నృసింహావతారాన్ని పురస్కరించుకుని సింహాద్రి అప్పన్న స్వామి తరపున కానుకలు సమర్పించారు. అప్పన్న ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఏఈవో ఎన్.ఆనంద్‌కుమార్, వేదపండితులు నగరానికి తరలి వెళ్లి జగన్నాథ స్వామికి పట్టువస్త్రాలు, ఫల పుష్పాలు సమర్పించారు. తొలుత అప్పన్న ఆలయంలో స్వామి అనుజ్ఞ తీసుకుని నాదస్వర మంగళవాయిద్యాల నడుమ బేడా మండపం ప్రదక్షిణం చేశారు.

స్వామికి కానుకలు సమర్పిస్తున్న అధికారులు, అర్చకులు

(c) eenadu

భీమిలి

సినిమాలు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్: ఎఫ్1

రాములప్ప: మారాన్

డ్రాగన్, శాతా: కుబేర

సప్తగిరి: కన్నప్ప

డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు అవకాశం కల్పిస్తున్నట్లు ప్రిన్సిపల్ డా. పి.శ్రీవాణి తెలిపారు. బీఎస్సీలో గణితం, రసాయనశాస్త్రం, జంతుశాస్త్రం, వృక్ష శాస్త్రం, కంప్యూటర్ సైన్సుల్లోనూ.. బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, జనరల్, బీఏలో చరిత్ర, రాజనీతి శాస్త్రాల్లో సీట్లు ఉన్నాయన్నారు. ఆసక్తి గల వారు 89788 83125, 86229 75829 నంబర్లను సంప్రదించాలన్నారు.

బకాయిల చెల్లింపులకు దరఖాస్తుల స్వీకరణ

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: బకాయిల చెల్లింపుల కోసం చిట్టివలస జ్యూటుమిల్లు కార్మికుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు కార్మిక ఐక్య కార్యాచరణ సమితి నేతలు తెలిపారు. చిట్టివలసలో మంగళవారం జరిగిన సమావేశంలో సంఘం నేతలు కర్రోతు వరహాలరావు (ఐఎన్‌టీయూసీ), కొండపు ఈశ్వరరావు (ఏఐటీయూసీ) మాట్లాడారు. యాజమాన్యం అంగీకరించిన నేపథ్యంలో ఈనెల 20వ తేదీలోగా కార్మికులు దరఖాస్తులను మిల్లు గేటు వద్ద ఏర్పాటు చేసిన కౌంటర్‌లో అందించాలన్నారు. కార్మిక సంఘాల నేతలు దల్లి అప్పలరెడ్డి, జీరు వెంకటరెడ్డి, ఎం.ఆదినారాయణ, చిల్ల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ.10 నుంచి మ. ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: మధురవాడ డీమార్ట్ సమీపంలోని బక్కన్నపాలెం రోడ్డు గోతులతో అధ్వానంగా తయారైంది. – స్థానికులు

✓: వీఎంఆర్డీఏ అభివృద్ధి చేస్తున్న ఈ రోడ్డులో టీడీఆర్‌లు మంజూరు కారణంగా ఆలస్యం జరుగుతోంది. – కె.వసంతకుమార్, జేఈ

?: సాగర్‌నగర్ రేషన్ డిపో పరిసర ప్రాంతాల్లో వీధిదీపాలు వెలగడం లేదు. – రాజేష్ (సాగర్‌నగర్)

✓: వీధి దీపాల మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. – గాయత్రి (వీధిదీపాల విభాగం, ఏఈ)

ఎన్‌క్లోజర్ల సుందరీకరణపై దృష్టి

ఎండాడ, న్యూస్‌టుడే: జూ సందర్శకులకు వీక్షణ అనుభవం కలిగించేందుకు జంతువులు, పక్షుల ఎన్‌క్లోజర్ల వద్ద సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ రాహుల్‌పాండే అన్నారు. మంగళవారం జూలో పర్యటించిన ఆయన పలు ఎన్‌క్లోజర్ల నిర్మాణ పనులు, ఆస్పత్రిలో తదితరాలను పరిశీలించారు. అంతరించిపోతున్న జంతువుల సంతానోత్పత్తి విషయంలో వైద్యాధికారుల పనితీరును అభినందించారు. జూలో చేస్తున్న అభివృద్ధి పనులు, సందర్శకుల సౌకర్యాలు, భవిష్యత్తు ప్రాజెక్టులను క్యూరేటర్ జి.మంగమ్మ ఆయనకు వివరించారు. అడవి పిల్లులు, ఎలుగుబంట్లు తదితర ఎన్‌క్లోజర్ల సుందరీకరణకు అవసరమైన నిధులకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.

జూలో జంతువుల ఎన్‌క్లోజర్లను పరిశీలిస్తున్న సీసీఎఫ్ రాహుల్‌పాండే

● వైభవంగా అప్పన్న నిత్య కల్యాణం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య కల్యాణోత్సవం మంగళవారం సింహగిరిపై వైభవంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేతుడైన గోవిందరాజ స్వామిని అలంకరించి ఆలయ ఆస్థాన మండపంలోని వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతా మూర్తుల పరిణయ వేడుకను జరిపించారు.

జీలకర్ర బెల్లం తంతు నిర్వహిస్తున్న అర్చకులు

● జగన్నాథుడికి అప్పన్న స్వామి కానుకలు

సింహాచలం, న్యూస్‌టుడే: నగరంలో జరుగుతున్న జగన్నాథ స్వామి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం నృసింహావతారాన్ని పురస్కరించుకుని సింహాద్రి అప్పన్న స్వామి తరఫున కానుకలు సమర్పించారు. అప్పన్న ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఏఈవో ఎన్. ఆనంద్‌కుమార్, వేదపండితులు నగరానికి తరలి వెళ్లి జగన్నాథ స్వామికి పట్టువస్త్రాలు, ఫల పుష్పాలు సమర్పించారు.

స్వామికి కానుకలు సమర్పిస్తున్న అధికారులు, అర్చకులు

● 100 మద్యం సీసాల స్వాధీనం

జేవీఅగ్రహారం (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: భీమిలి మండలం జేవీ అగ్రహారం గ్రామంలోని ఓ బెల్టు దుకాణం నిర్వాహకుడి ఇంట్లో సుమారు 100 మద్యం సీసాలను మంగళవారం భీమిలి పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు నిందితుడ్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

చేపలుప్పాడలో చెరువుల కబ్జా

నాగలి చెరువు గట్టును ధ్వంసం చేసి నిర్మిస్తున్న ప్రహరీ

చేపలుప్పాడ (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: భీమిలి మండలం బీచ్‌రోడ్డులోని చేపలుప్పాడలో నాగలి, పండవాని చెరువులు కబ్జాకు గురవుతున్నాయి. ఈ రెండు చెరువులను ఆనుకుని ఉన్న ఓ ప్రైవేటు లేఅవుట్ యాజమాన్యం సర్వేనంబరు 3/3లోని 1.68 ఎకరాల్లో ఉన్న పండవాని చెరువును దాదాపు 20 సెంట్ల మేర గ్రావెల్‌తో కప్పేసింది. దీనిపై రోడ్డు వేసే పనులు వేగంగా చేపడుతున్నారు. మరోవైపు సర్వే నంబరు 5లో 6.90 ఎకరాల్లోని నాగలి చెరువు గట్టును 300 మీటర్ల పొడవునా దాదాపు అర ఎకరం చెరువు స్థలాన్ని తవ్వేసి చుట్టూ ప్రహరీ నిర్మాణం చేపడుతున్నారు. ప్రస్తుతం జీవీఎంసీ నాలో వార్డులో ఉన్న ఈ ప్రాంతం గతంలో పంచాయతీగా ఉన్న సమయంలో ఉపాధి హామీ పథకం నిధులతో చెరువు గట్టును బలోపేతం చేశారు. ప్రస్తుతం ప్రైవేటు యాజమాన్యం సాగించిన విధ్వంసంతో చెరువు గట్టు మొత్తం నామరూపాల్లేకుండా పోయింది. భీమిలి-విశాఖ బీచ్ రోడ్డు మధ్యలో ఉన్న చేపలుప్పాడలో ప్రస్తుతం భూముల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఈ నేపథ్యంలో చెరువు స్థలాలపై అక్రమార్కుల కన్నుపడింది. కోట్లాది రూపాయల విలువైన స్థలాలు కబ్జాకు గురవుతున్నా రెవెన్యూ యంత్రాంగం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంపై గ్రామస్థులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా చెరువు స్థలాలను పరిరక్షించాలని స్థానిక తెదేపా మాజీ ఎంపీటీసీ సభ్యులు చీపుళ్ల శ్రీనివాసరావు, మాజీ సర్పంచి కారి అప్పారావు, తదితరులు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై భీమిలి మండల తహసీల్దార్ పి.రామారావును వివరణ కోరగా చేపలుప్పాడ ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని చెరువుల సంరక్షణకు కృషి చేస్తామన్నారు.

పండవాని చెరువును గ్రావెల్‌తో కప్పేసి రోడ్డు వేస్తున్న దృశ్యం

ఘనంగా అంతర్జాతీయ సహకార దినోత్సవం

మధురవాడ, న్యూస్‌టుడే: మధురవాడలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద అంతర్జాతీయ సహకార దినోత్సవం మంగళవారం నిర్వహించారు. 'మాస్ ట్రీ ప్లాంటేషన్ అండ్ మోడల్ ఆడిటింగ్ ఎక్సర్‌సైజ్' పేరుతో సహకార సంఘం అఫీషియల్ పర్సన్ ఇన్‌ఛార్జి ఎం.రమేష్ బాబు, కో-ఆపరేటివ్ డిపార్ట్‌మెంట్ సహాయ రిజిస్ట్రార్ కె.ఎస్. వి.జి.ప్రసాద్, సంఘం సీఈఓ ఎం.అప్పలరాజు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టారు. ముందుగా కార్యాలయం ప్రాంగణంలో సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. పి.ఎల్లం నాయుడు, మాజీ డైరెక్టర్ నాగోతి సూర్యప్రకాష్, పోతిన ప్రసాద్, యూనిట్ ఇన్‌ఛార్జి పిళ్లా రాము, పి.ఎం.ఎస్.కృష్ణ, టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ, పలువురు సభ్యులు హాజరయ్యారు.

మధురవాడ వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద మొక్కలు నాటుతున్న అధికారులు, నాయకులు, సభ్యులు

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులు, కళాశాల కార్యదర్శి, డైరెక్టర్లు, విద్యార్థినులు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మారుతున్న జీవన శైలి, వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో మహిళలు ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అరియా ఆసుపత్రి గైనకాలజిస్ట్, ప్రసూతి వైద్యురాలు శిల్పాహాస సామల్ల తెలిపారు. అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం మధురవాడ 'సీఎంటీ' బిజినెస్ స్కూల్‌లో 'మహిళల ఆరోగ్యం'పై జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పురుషులతో పోలిస్తే మహిళలు రెండింతలు ఒత్తిడికి గురవుతున్నారని, దీన్ని అధిగమించేందుకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సీఎంటీ బిజినెస్ స్కూల్ కార్యదర్శి డాక్టర్ విజయరవీంద్ర, కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్.దీపికాదాస్, సిమ్స్ కళాశాల ప్రిన్సిపల్ యు.లారెన్స్, సీఎంటీ డైరెక్టర్ అర్చన, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వ్యర్థాలకు నిలయంగా శ్మశానవాటిక

పీఎంపాలెం ఆఖరి బస్టాప్ సమీప శ్మశానవాటిక మార్గంలో కుప్పలుగా వ్యర్థాలు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఆరో వార్డు ఆఖరిబస్టాప్ దరి బి-2 కాలనీ సమీపంలో ఉన్న హిందూ శ్మశానవాటికకు వెళ్లే మార్గం భవన నిర్మాణ వ్యర్థాలకు అడ్డాగా మారింది. రాత్రి వేళ కొందరు లారీలతో వ్యర్థాలను తెచ్చి శ్మశానవాటికతో పాటు సంబంధిత మార్గంలో కుప్పలుగా వేస్తున్నారు. దీంతో అంతిమ సంస్కారాలు చేసేందుకు లోపలకు వెళ్లేందుకు స్థానికులు నానా అగచాట్లు పడుతున్నారు. దీనిపై జీవీఎంసీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రాంతీయులు కోరుతున్నారు.

నూతన వస్త్రాల పంపిణీ

పారిశుద్ధ్య సిబ్బందికి నూతన వస్త్రాలు అందిస్తున్న కార్పొరేటర్ పీవీ నరసింహం

అడివివరం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 98వ వార్డు కార్పొరేటర్ పీవీ.నరసింహం పుట్టినరోజు సందర్భంగా వార్డు పరిధిలోని 60 మంది పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఆయన నివాసం వద్ద జరిగిన కార్యక్రమంలో మహిళలకు చీరలు, పురుషులకు ప్యాంటు, చొక్కాలు అందజేశారు. అప్పన్న ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ఏఈవో ఆనంద్‌కుమార్ స్వామివారి ప్రసాదం, శేషమాల అందజేసి ఆశీర్వదించారు.

నారసింహ అవతారంలో జగన్నాథుడు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలోని ఇంద్రద్యుమ్న మందిరంలో నిర్వహిస్తున్న జగన్నాథ కల్యాణ రథోత్సవాల్లో భాగంగా జగన్నాథుడు మంగళవారం శ్రీ నారసింహ అవతారంలో భక్తులకు కనువిందు చేశారు.

పోలీసు అధికారులకు సన్మానం

పదోన్నతి పొందిన అధికారులను సన్మానిస్తున్న కమాండెంట్ పద్మనాభ రాజు

ఆనందపురం, న్యూస్‌టుడే: మధురవాడ బక్కన్నపాలెం 16వ బెటాలియన్ నుంచి ఇటీవల పదోన్నతి, బదిలీపై వెళ్లిన అధికారులను మంగళవారం సత్కరించారు. ఈ మేరకు బి.దిలీప్‌కుమార్, కె.వెంకటనాయుడు, ఎస్.మురళీకృష్ణ, పి.ఉమాశంకర్ రావు, పి.సత్యనారాయణ, ఎం.శివరామకృష్ణల సేవలను బెటాలియన్ కమాండెంట్ ఎస్. పద్మనాభరాజు కొనియాడారు. కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ పి.సత్యం, అసిస్టెంట్ కమాండెంట్లు వి.నారాయణ, ఎస్.మురళీధర్, బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు ఎనలేనివి

గీతంలో అతిథిని సత్కరిస్తున్న వైద్యులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: గీతం ఆసుపత్రి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (విశాఖ శాఖ) ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమాజానికి వైద్యులు అందించే అపూర్వ సేవల్ని గౌరవించే సంకల్పంతో ఈ వేడుక జరిపారు. ముఖ్య అతిథిగా విశ్రాంత ప్రముఖ ఈఎన్‌టీ సర్జన్ ఎస్‌కేఈ అప్పారావు మాట్లాడారు. వైద్యుల సేవా భావాన్ని కొనియాడారు. అతిథుల్ని సత్కరించారు. సీనియర్ జనరల్ ఫిజిషియన్ డాక్టర్ కేవీజీకే తిలక్, ఏఎంసీ ప్రిన్సిపల్ కేవీఎస్ఎం సంధ్యాదేవి, లయన్స్ క్యాన్సర్ అండ్ జనరల్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ కల్యాణ్ ప్రసాద్, గీతం ఆయా విభాగం కో-ఆర్డినేటర్ శ్రీవిద్య, వి.గౌతమ్, డీన్ ఎస్.పి.రావు, ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొన్నారు.

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస అవంతి ఫార్మసీ కళాశాలలో జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించారు. సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ వైడీ కల్యాణి ముఖ్య అతిథిగా మాట్లాడారు. వైద్యులు సమాజానికి అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రాజు, డాక్టర్ రవిచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి కృషి

గంభీరంలో పింఛను అందిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఆనందపురం, న్యూస్‌టుడే: దేశంలో ఎక్కడా లేని విధంగా ఏపీలో రూ.4 వేల పింఛను కూటమి ప్రభుత్వం అందిస్తోందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆయన మంగళవారం ఆనందపురం (గంభీరం), పద్మనాభం (పాండ్రంగి) గ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి పని చేస్తున్నామన్నారు. అతి త్వరలో అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తామన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తాత్రాజు అప్పారావు, వానపల్లి ముత్యాలరావు, గండ్రెడ్డి స్వామినాయుడు, కోరాడ రమణ, కసిరెడ్డి దామోదరరావు, తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా పార్కింగ్ స్థలాలు

www.JANAKULA.IN

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: బీచ్ రోడ్డులో ప్రముఖ సందర్శనీయ ప్రదేశాలుగా పేరొందిన సాగర్‌నగర్, గుడ్లవానిపాలెం, జూపార్కు బీచ్‌ల పరిసరాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు అధ్వానంగా ఉన్నాయి. చిన్నపాటి వర్షం కురిసినా బురదమయంగా మారుతున్నాయి. ఇక్కడి సాగర్‌నగర్, గుడ్లవానిపాలెం తీరాల్లో గతంలో జీ-20 నిర్వాహక సదస్సులో భాగంగా జీవీఎంసీ అధికారులు రూ.లక్షలు వెచ్చించి పలు సదుపాయాలు కల్పించారు. ఈ క్రమంలో సందర్శకుల వాహనాల పార్కింగ్‌కు అనువుగా మట్టితో చదును చేసి వదిలేశారు. అప్పట్లో పక్కాగా చర్యలు చేపడితే ఈ తరహా సమస్య తలెత్తేది కాదని పలువురు పేర్కొంటున్నారు. అలాగే జూపార్కు వద్ద కూడా ఇదే పరిస్థితి. పార్కింగ్ రుసుం వసూలు చేస్తున్న జూ అధికారులు అందుకు అనువుగా సదుపాయాలు కల్పించకపోవడంతో అసౌకర్యానికి గురవుతున్నామని సందర్శకులు వాపోతున్నారు. ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

సాగర్‌నగర్ బీచ్‌లో బురదమయంగా పార్కింగ్ స్థలం

రైతు సేవా కేంద్రాల్లో రాయితీపై విత్తనాలు

మాట్లాడుతున్న అప్పలస్వామి

తాటితూరు (తగరపువలస), న్యూస్‌టుడే: అన్ని రైతు సేవా కేంద్రాల్లో రాయితీపై విత్తనాలను అందిస్తున్నట్లు జిల్లా వ్యవసాయశాఖాధికారి అప్పలస్వామి చెప్పారు. టి.నగరపాలెంలో మంగళవారం జరిగిన 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కిలో వరి, వేరుశెనగ విత్తనాలపై రూ.5 రాయితీ, పచ్చిరొట్ట విత్తనాలను సగం ధరకు అందిస్తున్నామన్నారు. అధికారులు శివకోమలి, సురేశ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి సెడార్ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన శిబిరంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పాఠశాల కార్యనిర్వహణాధికారి సెరీనా వివేకా, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ అధికారి సునీత్‌కామత్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైద్యులు డా.సింధూర, డా.సాయికుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షలు చేసి మందులు అందించారు.

PUBLIC NOTICE

Notice is hereby given that Mr. Suresh Champalal Jain, S/o. Champalal Jain, R/o Visakhapatnam, intends to purchase the schedule Flat from Mr. Sarwasiddhi Srikanth, R/o. Kukatpally, Hyderabad, which originally acquired by his father through a Registered Sale Deed bearing No. 5033/2014, and later bequeathed to him by way of WILL Doc. No. 435/2016, on which mortgage debt exists in favour of the purchaser under Document No. 5239/2023.

Any person having any claim, objection, or interest in the above-mentioned property is hereby requested to submit the same in writing to the undersigned within seven (7) days from the date of publication of this notice.

SCHEDULE OF THE FLAT

Flat No. GF-3 (1100 sq.ft. with one car parking space of 100 sq.ft. in the stilt floor) in Sagar Maruthi Nivas apts, constructed on Plot Nos. 62 & 63, situated in Eenadu Layout, Yendada, Visakhapatnam, bounded by:
East: Common Corridor, **South:** Flat GF-4 & Open Space, **West:** Open Space, **North:** Open Space

T. Ravi Kumar, Advocate,
D.No. 30-09-2, Sarada Street,
Dabagardens, Visakhapatnam.
Cell: 93464 24173

గిరి ప్రదక్షిణ ఏర్పాట్ల పరిశీలన

అధికారులకు సూచనలిస్తున్న జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

సింహాచలం, అడివివరం, న్యూస్‌టుడే: జులై 9న ప్రారంభమయ్యే సింహాచలం గిరి ప్రదక్షిణ ఉత్సవంలో పాల్గొనే లక్షలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ఠ ఏర్పాట్లు చేయనున్నట్లు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఈవో త్రినాథరావు, జీవీఎంసీ, దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులతో కలిసి గిరి ప్రదక్షిణ మార్గంలోని వివిధ ప్రాంతాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై క్షేత్రస్థాయి సమీక్ష చేశారు. తొలుత సింహాచలం తొలిపావంచా వద్ద చేయాల్సిన ఏర్పాట్లపై ఈవో త్రినాథరావుతో చర్చించారు. గిరి ప్రదక్షిణ మార్గంలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణ చేస్తామన్నారు. సాగర తీరంలోని లుంబినీ పార్కు వద్ద స్నానపు గదులు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధాన కూడళ్లలో అధికంగా మరుగుదొడ్లు, డ్రమ్ములతో నీరు అందుబాటులో ఉంచుతామన్నారు. రాత్రివేళ ఇబ్బంది లేకుండా వీధిదీపాలు అమర్చడంతో పాటు మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. అవసరమైన చోట్ల విద్యుత్తు స్తంభాల మార్పు చేసేందుకు విద్యుత్తు శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. హనుమంతవాక మార్గంలో రోడ్డు అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు. గిరి ప్రదక్షిణ మార్గంలో జీవీఎంసీ అవసరమైన చోట్ల మౌలిక సదుపాయాలు కల్పిస్తుందని, మిగిలిన చోట్ల దేవస్థానం చేపట్టాలని పేర్కొన్నారు. ఆ మేరకు జీవీఎంసీ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఈవో త్రినాథరావుకు చెప్పారు. కార్యక్రమంలో దేవస్థానం ఈఈ సీహెచ్‌వీ రమణ, జోనల్ కమిషనర్లు శివప్రసాద్, రాము, హేమావతి, ఈఈలు సత్యనారాయణరాజు, సంపత్‌కుమార్, శ్రీనివాసరావు, డీఈఈ రామరాజు, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి జయంతి నిర్వహణపై సమీక్ష

అల్లూరి జన్మ గృహంలో ఎమ్మెల్యే గంటా, అధికారులు, నాయకులు

పద్మనాభం, న్యూస్‌టుడే: పాండ్రంగి గ్రామంలో ఈ నెల 4న నిర్వహించనున్న అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకల నిర్వహణపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పాండ్రంగిలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే ఆర్.ఎస్.డి.పి.అప్పలనరసింహరాజు నివాసంలో స్థానిక నాయకులు, పర్యాటక శాఖ అధికారులతో ఏర్పాట్ల గురించి చర్చించారు. అల్లూరి జన్మ గ్రామం పాండ్రంగి, పద్మనాభంలోని శ్రీఅనంత పద్మనాభ స్వామి ఆలయం, పొట్నూరులోని శ్రీకృష్ణదేవరాయలు విజయ స్తూపం, పద్మనాభంలోని మహారాజా రెండో విజయరామరాజు సమాధి, గుడిలోవ శ్రీరంగనాథ స్వామి దేవాలయం మొత్తం అయిదు ప్రాంతాలను కలిపి ఒక సర్క్యులర్ టూర్‌గా డిజైన్ చేయాలని పర్యాటక శాఖ అధికారులకు సూచించారు. అనంతరం అల్లూరి జన్మ గృహం, అసంపూర్తి మ్యూజియం, కోనేరులను పరిశీలించారు. పర్యాటక శాఖ అధికారులు, కూటమి నాయకులు, తదితరులు హాజరయ్యారు. అనంతరం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

★ 4న అల్లూరి జయంతి కాగా ఇప్పటికిప్పుడే సన్నాహక సమావేశాలు నిర్వహించి హడావుడి చేయడంపై స్థానికులు పెదవి విరుస్తున్నారు. గతంలో పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలు నిర్వహించేవారు. అవేమీ లేకుండా పర్యాటక శాఖ అధికారులు చివర్లో రావడం హడావుడిగా ఏర్పాట్లు చేయడం పరిపాటిగా మారిందని చెబుతున్నారు.

వీఎంఆర్డీఏ స్థలం ఆక్రమణకు యత్నం

మిథిలాపురి వుడా కాలనీలో ఆక్రమణకు గురవుతున్న వీఎంఆర్డీఏ స్థలం

మధురవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ ఏడో వార్డు మిథిలాపురి వుడా కాలనీలో జనావాసాల మధ్య ఖాళీగా ఉన్న వీఎంఆర్డీఏ స్థలంపై కబ్జాదారుల కన్ను పడింది. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో నీళ్లట్యాంక్ రోడ్డులో వీఎంఆర్డీఏ ఎవరికీ కేటాయించని సుమారు 500 గజాల స్థలం ఉంది. బహిరంగ మార్కెట్ ప్రకారం రూ.5 కోట్లు విలువ చేసే ఈ స్థలం మిథిలాపురి కాలనీ లేఅవుట్ మ్యాప్‌లో నెంబర్లు లేకుండా రెండు స్థలాలుగా చూపిస్తోంది. 1990లో లేవుట్ వేసి ప్లాట్లుగా విభజించే క్రమంలో సంబంధిత స్థలాలకు రోడ్డు లేకపోవడంతో ఎవరికీ కేటాయించకుండా ఖాళీగా విడిచి పెట్టారు. కొన్నాళ్ల తర్వాత సంబంధిత స్థలాలకు చేరువగా ఉన్న భూముల్లో షిప్‌యార్డు ఫేజ్-1 పేరుతో లేఅవుట్ వేశారు. దీంతో రెండు లేఅవుట్లకు రోడ్లు కలవడంతో ఆయా స్థలాల ముందు 40 అడుగుల రోడ్డు ఏర్పడింది. ఆపై వుడా అధికారులు వీటిని పట్టించుకోకుండా అలానే విడిచి పెట్టారు. కాలక్రమేణా దాదాపు 34 ఏళ్ల తర్వాత ప్రస్తుతం భూముల విలువ పెరగడంతో ఈ స్థలాలపై అక్రమార్కుల కన్ను పడింది. ఇదే అదనుగా రెండు స్థలాలను ఒకటిగా చేసి ఇటీవల చుట్టూ పునాది నిర్మించి మట్టితో చదును చేశారు. దీనిపై వీఎంఆర్డీఏ కమిషనర్ స్పందించి రూ.కోట్లు విలువ చేసే స్థలాలను కాపాడి ప్రజా ప్రయోజనాలకు వినియోగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

4న అమ్మవారికి ఆషాఢం సారె సమర్పణ

కొమ్మాది, న్యూస్‌టుడే: మధురవాడ చంద్రంపాలెం జాతరగట్టుపై కొలువుదీరిన దుర్గాలమ్మ అమ్మవారికి ఈ నెల 4న శాకంబరి ఉత్సవం, ఆషాఢం సారె సమర్పిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్ వెల్లడించారు. ఈ మేరకు ఏర్పాట్లపై ఆలయ కమిటీ సభ్యుల సమావేశం మంగళవారం జరిగింది. ఆ రోజు ఉదయం 10 గంటలకు చంద్రంపాలెం గ్రామం నుంచి మేళతాళాలతో ఊరేగింపుగా సారె తీసుకొచ్చి అమ్మవారికి నివేదిస్తామన్నారు. కమిటీ సభ్యులు పిళ్లా సూరిబాబు, నాగోతి తాతారావు, పిళ్లా శ్రీనివాసరావు, పోతిన శివ, పిళ్లా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో ఆలయ కమిటీ సభ్యులు

ఉద్యోగ విరమణ సత్కారం

శ్రీరామ్మూర్తి దంపతులను సన్మానిస్తున్న సహచర ఉపాధ్యాయులు

కొమ్మాది, న్యూస్‌టుడే: చంద్రంపాలెం ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పని చేసి ఉద్యోగ విరమణ పొందిన డి.శ్రీరామ్మూర్తి దంపతులను సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు మంగళవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను ఉపాధ్యాయులు కొనియాడారు. పూర్వ విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు ఎం.రాజబాబు, ప్రధానోపాధ్యాయుడు ఎం.వెంకటరావు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ అచ్యుతరావు, తదితరులు పాల్గొన్నారు.

రమణీయం.. గోశాల ఆవరణం

సింహాచలం గోశాల ఆవరణలో ప్రకృతి అందాల నడుమ సూర్య భగవానుడి సన్నిధి

సింహాచలం, న్యూస్‌టుడే: రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సింహాచలం కొండ పరిసరాలు ప్రకృతి రమణీయతతో కనువిందు చేస్తున్నాయి. కృష్ణాపురం అప్పన్న గోశాల ఆవరణలోని సూర్య భగవానుడి సన్నిధి మంగళవారం పచ్చని అందాలను సంతరించుకుంది. సింహగిరి కొండవాలులో మేఘ మాలికలు తేలుతూ దేవలోకాన్ని తలపించాయి. పలువురు భక్తులు ఛాయాచిత్రాలు తీసుకుంటూ మురిసిపోయారు.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలంగా ప్రజలయావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్లు అయినటువంటి గంటూపేట గ్రామం, పందలపాక పంచాయతీ, ఆనందపురం మండలం కాపురస్తులు 1) సువ్వాడ జగ్గారావు, S/o. లేటు రాములు మరియు SC, BC కోలనీ, ఆనందపురం గ్రామం, ఆనందపురం మండలం కాపురస్తులు 2) మీసాల పైడిరాజు, భర్త సూర్యనారాయణ వారు భీమునిపట్నం శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులోను మరియు శ్రీ ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులలో వరుసగా IA 567/2025 in OS 260/2025 మరియు IA 434/2025 in OS 261/2025 దావాలను శ్రీ పిల్లా వాసుదేవరావు S/o. అప్పారావు, దేవలాపాలెం గ్రామం, విశాఖపట్నం జిల్లా వారి మీద వేసి ఈ దిగువ తెలియజేసిన షెడ్యూలు ఆస్తులను జప్తు చేయడం జరిగినదని ఇందుమూలంగా తెలియజేయడమైనది. కావున ఈ దిగువ షెడ్యూలు ఆస్తులను పిల్లా వాసుదేవరావు S/o. అప్పారావు గారు దగ్గర కొన్న లేదా లీజుకు తీసుకున్నా అవి చెల్లనేరవని మరియు మా క్లయింట్లను బంధించవగినవి కావని ప్రజల యావన్మందికీ తెలియజేయడమైనది.

దావాల షెడ్యూలు: 1) IA 567/2025 in OS 260/2025 విశాఖపట్నం జిల్లా, ఆనందపురం మండలం, పందలపాక గ్రామంలో S.No. 31/2 Extent: 0.41 cents, S.No.31/2లో Extent: Ac 0.13 cents in Total Ac. 0.54 cents కి దావాలు.

తూర్పు: పిల్లా వాసుదేవరావు వగైరాల భూమి, **దక్షిణం:** గందవరపు రమణమ్మ గారి భూమి, **పడమర:** పోతిన గోవిందరావు గారి భూమి, **ఉత్తరం:** బకురపాలెం నుంచి ఆనందపురం పోవు రోడ్డు.

షెడ్యూలు - II: IA 434/2025 in OS 261/2025 డిటో జిల్లా, డిటో గ్రామంలో చేరిన S.No.29/13 & 14 Extent: Ac. 0.27 cents. **తూర్పు:** గోర్జ రోడ్డు, **దక్షిణం:** బాలి వెంకటరాజు వగైరాల భూమి, **పడమర:** బాలి వెంకటరాజు వగైరాల భూమి, **ఉత్తరం:** పిల్లా వాసుదేవరావు గారి భూమి.

భీమునిపట్నం
Dt.01-07-2025

M.V. PARVATEESAM
Advocate & Notary
#11-30-21, Subhash Road,
Bheemunipatnam-531163. Cell:
9849652677

విశాఖ తూర్పు

తితిదే కల్యాణ మండపంలో పూజలు చేస్తున్న భక్తులు

యాగానికి పుష్పాల సేకరణ

మద్దిలపాలెం: తిరుపతిలో గోవిందరాజు స్వామి పుష్ప యాగానికి విశాఖపట్నం నుంచి వివిధ జాతుల పుష్పాలను సేకరించారు. మంగళవారం ఎంవీపీకాలనీ తితిదే కల్యాణ మండపంలో ఆయా పుష్పాలకు పూజలు చేశారు. బుధవారం జరిగే పుష్పయాగానికి వాటిని తరలిస్తామని శ్రీవారి సేవకుల ప్రతినిధి హిమాంశు, తితిదే సభ్యులు తెలిపారు.

గిరి ప్రదక్షిణ మార్గం పరిశీలన

కార్పొరేషన్, న్యూస్‌టుడే : సింహాచలం నృసింహ స్వామి గిరి ప్రదక్షిణ సాగే మార్గాన్ని మంగళవారం కమిషనర్ కేతన్‌గార్గ్ పరిశీలించారు. ఆయన వెంట జీవీఎంసీ పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు ఉన్నారు. లుంబినీపార్క్, బీచ్, వెంకోజీపాలెం, సీతమ్మధార, నరసింహనగర్, మాధవధార, జాతీయ రహదారి, ఎన్ఎస్‌టీఎల్, లక్ష్మీనగర్, గోపాలపట్నం, తొలిపావంచా.. తదితర ప్రాంతాల్లో అధికారుల పర్యటన సాగింది. జీవీఎంసీ ఆధ్వర్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై వారు చర్చించారు. పర్యటనలో ప్రధాన ఇంజినీర్ పల్లంరాజు, పర్యవేక్షక ఇంజినీర్లు సత్యనారాయణరాజు, సంపత్‌కుమార్, శ్రీనివాసరావు, సీపీ మీనాకుమారి, జెడ్సీలు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎంవీపీ కాలనీ: 8008574768

మద్దిలపాలెం: 9912120229

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : ?: జీవీఎంసీ 17వ వార్డు ఎంవీపీకాలనీ సెక్టార్-4లోని పార్కు రహదారిపై వ్యర్థాలు పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాప్తి చెందుతుంది. -రవికుమార్, సెక్టార్-4 ✓: తక్షణమే సిబ్బందిని పంపి, శుభ్రత పనులు చేయిస్తాం. -ప్రసాద్, వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: తోటగరువు ఉన్నత పాఠశాల సమీప బీఎన్‌ఆర్‌నగర్ ప్రధాన రహదారిలో వీధి దీపాలు వారం రోజుల నుంచి వెలగటం లేదు. కొండ ప్రాంతం కావటంతో భయంగా ఉంటోంది. - కుందూరు కొండమ్మ, బీఎన్‌ఆర్‌నగర్ ✓: దీపాలు వెలిగించి సమస్య లేకుండా చూస్తాం. - గాయత్రి, ఏఈ

ఇందిరానగర్ (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: పాతడెయిరీ ఫారం కూడలి నుంచి ఇందిరానగర్ రామాలయం ముఖద్వారం వరకు ఉన్న ప్రధాన గెడ్డలోకి భూగర్భ డ్రైనేజీ మురుగు వదిలేస్తున్నారు. దీంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. - శ్రీనివాస్, ఇందిరానగర్ ✓: పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. - వెంకటరావు, ఏఈ

ఆరిలోవ, న్యూస్‌టుడే : ?: పార్వతీనగర్, శ్రీకాంత్‌నగర్ ప్రాంతాల్లో కొళాయిలు మూడు రోజుల నుంచి రావడం లేదు. తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. - వరహాలు, పార్వతీనగర్. ✓: పార్వతీనగర్ వంతెన వద్ద పైపులైనుకు లీకు పడింది. మరమ్మతులు చేయిస్తున్నాం. పనులు పూర్తికాగానే కుళాయిలకు నీరు సరఫరా చేస్తాం. - బి.రాజేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే : ?: పెదవాల్తేరు ఆర్సీడి ఆసుపత్రి రహదారిలో చెత్త కుప్పలు పేరుకుపోయాయి. దోమలు, ఈగలు, దుర్వాసనతో అవస్థలు పడుతున్నాం. - యశ్వంత్, స్థానికుడు ✓: వెంటనే సిబ్బందిని పంపించి చెత్తను తొలగిస్తాం. - ప్రకాష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

సాగుతున్న పనులు.. ప్రజలకు ఇక్కట్లు..!

కాలువ కోసం తవ్వకాలు.. నిలిచిన నీరు

రహదారిపై అడ్డంగా విద్యుత్తు స్తంభం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 22వ వార్డు పిఠాపురంకాలనీ, కళాభారతి రహదారిలో కాలువ నిర్మాణం ప్రారంభించి వారం రోజులు గడుస్తున్నా... పనులు ముందుకు సాగడం లేదు. పనుల కోసం ఎక్కడికక్కడ గోతులు తవ్వేయడంతో... ఇటీవల వర్షాలకు ఓ వృక్షం, విద్యుత్తు స్తంభం నేలకొరిగాయి. చెట్టును తొలగించిన అధికారులు, స్తంభాన్ని మాత్రం తొలగించకుండా వదిలేశారు. కాలువలో ఎక్కడికక్కడ మురుగు నీరు, వర్షం నీరు నిలిచిపోవడంతో తీవ్ర దుర్వాసన, దోమల బెడద ఎక్కువైందని నివాసితులు చెబుతున్నారు. ఇళ్లలోంచి బయటకు వచ్చే వీలు ఉండడం లేదని వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి... వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నడకమార్గం.. కుంగింది..!

ఎంవీపీకాలనీ బస్ కాంప్లెక్స్ సమీపంలో..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : ఎంవీపీకాలనీ బస్ కాంప్లెక్స్ సమీప రహదారి పక్కన ఉన్న నడకమార్గం మంగళవారం ఒక్కసారిగా కుంగిపోయింది. ఈ ప్రాంతంలో భూగర్భ విద్యుత్తు పనుల నిమిత్తం ఎక్కడికక్కడ తవ్వకాలు చేపట్టారు. అయితే నగరంలో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు నీరంతా అక్కడకు చేరింది. దీంతో నడకమార్గం పునాదులు పూర్తిగా నానిపోవడంతో.. సుమారు 80 మీటర్ల మేర కుంగిపోయింది. ఆ సమయం ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. నిర్మాణ పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించకపోవడం తోనే ఇలా జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

విరిగిపడిన చెట్ల కొమ్మలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : నగరంలో కురుస్తున్న వర్షాలకు, వీస్తున్న గాలులకు చెట్లకొమ్మలు విరిగిపోతున్నాయి. మంగళవారం మద్దిలపాలెం నుంచి సత్యంకూడలికి వెళ్లే మార్గంలోని రేసపువానిపాలెంలో పలుచోట్ల చెట్లకొమ్మలు విరిగి రోడ్డుపై పడ్డాయి. సంబంధిత సిబ్బంది స్పందించి ఆయా కొమ్మల్ని తొలగించి, రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు.

రేసపువానిపాలెంలో...

పూడిక పేరుకుపోయే.. మురుగు స్తంభించే..!

మద్దిలపాలెం- సత్యం కూడలి మార్గంలో..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : మద్దిలపాలెం జాతీయ రహదారి నుంచి సత్యంకూడలి వైపు వెళ్లే మార్గం పక్కన ఉన్న గెడ్డలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు పేరుకుపోయి, మురుగు నీరు స్తంభిస్తుంది. నెల రోజుల నుంచి పూడికలు తీయకపోవడంతో ఇదే పరిస్థితి నెలకొందని, ఈ సమస్యపై ఫిర్యాదు చేస్తున్నా...పారిశుద్ధ్య సిబ్బంది స్పందించడం లేదని కాలనీవాసులు చెబుతున్నారు. తీవ్ర దుర్వాసన, దోమల వ్యాప్తి ఎక్కువగా ఉందని వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. . సమస్యను పరిష్కరించాలని జనం కోరుతున్నారు.

ఆచార్య దోణప్ప జీవితం పరిశోధకులకు ఆదర్శం

ఆచార్య దోణప్ప చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఆచార్యులు, పరిశోధక విద్యార్థులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆచార్య తూమాటి దోణప్ప జీవితం తెలుగు పరిశోధకులకు ఆదర్శమని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎ.నరసింహారావు అన్నారు. ఏయూ తెలుగు విభాగంలో మంగళవారం విభాగాధిపతి ఆచార్య జర్రా అప్పారావు అధ్యక్షతన ఆచార్య తూమాటి దోణప్ప శత జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలుత ఆచార్య దోణప్ప చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ప్రిన్సిపల్ నరసింహారావు మాట్లాడుతూ మనిషి నాడీ కణాలను కదిలించే భాష తెలుగు అని కొనియాడారు. విశిష్ట అతిథి ఆచార్య నల్లా సత్యనారాయణ మాట్లాడుతూ ఆచార్య దోణప్ప చేసిన పరిశోధనలు ఆయన గొప్పతనాన్ని తెలియజేస్తుందన్నారు. కార్యక్రమంలో బి.వి.కె.కళాశాల విశ్రాంత అధ్యాపకులు డి.వి.సూర్యారావు, ఆచార్య వెలమల సిమ్మన్న, ఆచార్య బేతవోలు రామబ్రహ్మం, గిరీష్‌కుమార్, ఎం.దాసు, ఎం.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

తల్లి, కుమార్తె అదృశ్యం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: తల్లి, కూతురు అదృశ్యమైనట్లు ఎంవీపీ స్టేషన్ పోలీసులు తెలిపారు. ఆ వివరాలిలా.. శివాజీపాలెం ఆరు కొళాయిలు ప్రాంతానికి చెందిన బమ్మిడి లక్ష్మి (42) ఆమె కుమార్తె బమ్మిడి సాయి మధులత (22) అదృశ్యమయ్యారు. ఆర్థిక సమస్యల కారణంగా కుటుంబంలో ఇటీవల గొడవలు జరిగాయి. ఆ సమయంలో వీరిద్దరూ తీవ్ర మనస్తాపానికి గురై ఇంటి నుంచి వెళ్లిపోయారు. ఈ మేరకు కుటుంబ సభ్యులు మంగళవారం అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మురళీ పేర్కొన్నారు.

ఇలాగైతే ప్రయాణమెలా..?

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: హనుమంతువాక భక్త తుకారాం రామాలయం ఎదుర వీధిలో ఓ భవన యజమాని రోడ్డు మధ్యలో ఇసుక, పిక్క నిల్వ చేయడంతో రాకపోకలకు స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. ఈ వీధిలో విద్యుత్తు దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో వీటిని ఢీకొని వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. తక్షణం వీటిని తొలగించేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

ఆక్వారిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

గాంధీనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఆర్నమెంటల్ ఫిష్ ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానని కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు అన్నారు. నగరంలోని హోటల్‌లో మంగళవారం రాష్ట్ర ఆక్వారిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చొల్లంగి వీరబాబు, గౌరవాధ్యక్షుడిగా నాగవర్మ(విశాఖ), ఉపాధ్యక్షుడిగా కొవ్వూరి విమలబాబు (గుంటూరు), కార్యదర్శిగా బొల్ల బంగార్రాజు(రాజమహేంద్రవరం), సహ కార్యదర్శిగా టి.రంగారావు(విశాఖ), కోశాధికారిగా మీర్‌జమీర్ హుస్సేన్(నెల్లూరు) ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వనమాడి మాట్లాడుతూ ఆక్వారిస్ట్ అసోసియేషన్‌కు ప్రభుత్వం తరఫున ప్రోత్సాహకాలు అందించేందుకు తనవంతు సహకారమందిస్తానన్నారు. కార్యక్రమంలో పౌరసరఫరాల కార్పొరేషన్ డైరక్టర్ కడలి ఈశ్వరి, మత్స్యశాఖ డీడీ కృష్ణారావు, అధికారి గోపి, అసోసియేషన్ సభ్యులు సోమశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

భూలోకమాతకు పూజలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : ఎంవీపీకాలనీ సెక్టార్-11లోని భూలోకమాత ఆలయంలో మంగళవారం పెదవాల్తేరు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని వారాహిమాతగా అలంకరించి, భక్తులకు దర్శనాలు కల్పించారు.

స్పందనకు వందన

ఎట్టకేలకు వ్యర్థాల తొలగింపు

-న్యూస్‌టుడే, మద్దిలపాలెం: జీవీఎంసీ 20వ వార్డు శివాజీపాలెంలోని రామలక్ష్మి అపార్ట్‌మెంట్ రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయిన సమస్యపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించి.. తమ సిబ్బందితో శుభ్రత పనులు చేయించారు.

దోమల నివారణకు చర్యలు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: జీవీఎంసీ 10 వార్డు పరిధిలోని ఆదర్శనగర్ కొండవాలులో దోమల ఉద్ధృతి అధికంగా ఉందని, వీటి వల్ల తరచూ జ్వరాల బారిన పడుతున్నామని స్థానికుల ఫిర్యాదుల మేరకు 'ఈనాడు మేమున్నాం మీకు తోడుగా' శీర్షికతో సమస్యను ప్రచురితమైంది. దీంతో జీవీఎంసీ మలేరియా అధికారి మంగరాజు స్పందించి మంగళవారం ప్రజారోగ్య విభాగం సిబ్బందితో ఫాగింగ్ చేయించారు.

తొలిరోజు 92.09 శాతం పింఛన్ల పంపిణీ

అప్పూఘర్‌లో నగదు అందిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : ప్రభుత్వం అమలు చేస్తున్న ఎన్టీఆర్ సామాజిక పింఛన్ల పథకంలో భాగంగా మంగళవారం లబ్ధిదారులకు నగదు అందించారు. జోన్-3 పరిధిలో 14,697 మంది అర్హులు ఉండగా, తొలి రోజు 13,535 (92.09శాతం) మందికి నగదు పంపిణీ చేశామని జోన్-3 కమిషనర్ కె.శివప్రసాద్ తెలిపారు. సచివాలయం సిబ్బంది సాయంతో ఇంటింటికీ వెళ్లి వేలిముద్ర, ముఖ గుర్తింపు ఆధారంగా సొమ్ము అందజేశామన్నారు.

★ జీవీఎంసీ 23వ వార్డులో చేపట్టిన పంపిణీలో తెదేపా నాయకులు అప్పలరెడ్డి, రమేష్ రెడ్డి, గోవిందరెడ్డి, 22వ వార్డులో తెదేపా నాయకులు వెంకటరమణ, అప్పారావు, స్వామి, 16వ వార్డులో తెదేపా నాయకులు వాసు, ఉమారాణి, గోపి తదితరులు పాల్గొన్నారు.

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : అర్హులందరికీ ఒకటో తేదీనే పింఛన్లు అందించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ సూచించారు. మంగళవారం ఆయన జోన్-3 పరిధి అప్పూఘర్, మత్స్యకార కాలనీల్లో లబ్ధిదారులకు నగదు అందించారు. జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్, సహాయ వైద్యాధికారి బి.ప్రసాదరావు, ఏఈఈ రాము, పారిశుద్ధ్య సూపర్‌వైజర్ [illegible] తదితరులు పాల్గొన్నారు.

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: పెదవాల్తేరులో వార్డు అధ్యక్షుడు బైరెడ్డి పోతనరెడ్డి, సచివాలయ సిబ్బంది పలువురు లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే: 13వ వార్డు పరిధిలోని లబ్ధిదారులకు మంగళవారం పింఛన్లు పంపిణీ చేశామని కార్పొరేటర్ కె.సునీత తెలిపారు. వర్షం పడుతున్నప్పటికీ మంగళవారం ఉదయం ప్రారంభించి సాయంత్రానికల్లా పంపిణీ పూర్తి చేశామన్నారు.

www.JANAKBIJA.IN

ఘనంగా వ్యవస్థాపక వేడుకలు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : పిఠాపురంకాలనీలోని 'ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ)' విశాఖపట్నం బ్రాంచి కార్యాలయంలో మంగళవారం చార్టర్డ్ అకౌంటెంట్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచి ప్రతినిధులు ముందుగా జెండా ఆవిష్కరించారు. అనంతరం బీచ్‌రోడ్డులో నడక నిర్వహించి, తీర పరిసరాలను శుభ్రం చేసి, మొక్కలు నాటారు. స్థానిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు అందించారు. బ్రాంచి చైర్మన్ శ్రీధర్, కార్యదర్శి రామనాయుడు తదితరులు పాల్గొన్నారు.

[illegible] శ్రీధర్, చిత్రంలో ఇతర సభ్యులు

5న అవగాహన సదస్సు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : ఇంటర్నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడం, గాంధీ సెంటర్ సంయుక్త ఆధ్వర్యంలో 5న 'ప్రపంచ శాంతి'పై అవగాహన సదస్సు నిర్వహిస్తామని నిర్వాహకులు నరవ ప్రకాశరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుల్లయ్య కళాశాల గాంధీ సెంటర్‌లో సదస్సు జరుగుతుందన్నారు.

బృహత్తర ప్రణాళికపై 2వేల అభ్యంతరాల రాక

పరిశీలనకు ఏడుగురు సభ్యులతో కమిటీ నియామకం

ఈనాడు, విశాఖపట్నం : విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ)-2041 బృహత్తర ప్రణాళికపై ఇప్పటివరకు 2 వేల అభ్యంతరాలు వచ్చాయి. వీటి పరిశీలనకు ప్రభుత్వం ఏడుగురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసింది. వీరు అభ్యంతరాలను నిశితంగా పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనున్నారు. ముఖ్యంగా విశాఖ నగర పరిధిలోని కొన్ని రహదారులను ఎక్కడెక్కడ విస్తరిస్తారో చాలా మందికి తెలియకపోవడంతో దరఖాస్తు చేసుకోవడం లేదు. నగర పరిధిలో కీలకమైన 31 రహదారులకు ప్రతిపాదనలు చేశారు. వాటిని 40 మీటర్ల నుంచి 45 మీటర్లు, 18 మీటర్ల నుంచి 24 మీటర్లు, 80 మీటర్ల నుంచి వంద మీటర్ల వరకు ప్రతిపాదించారు. ఈ నేపథ్యంలో వాటికి సంబంధించిన వివరాలను వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ ఆధ్వర్యంలో ముఖ్యప్రణాళికాధికారి శిల్ప మంగళవారం విలేకరులకు వివరించారు. ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ గడువులోగా ప్రజలు అభ్యంతరాలు తెలియజేయాలన్నారు. ఈసారి వచ్చిన అభ్యంతరాలను అత్యంత పారదర్శకంగా పరిష్కరిస్తామని చెప్పారు.

స్వీయ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ స్వీయ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎముకల వైద్యులు డాక్టర్ వెంకట సత్యకిరణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఎంవీపీకాలనీ సమతా కళాశాలలో జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో వైద్యులు పాల్గొని.. పలు సూచనలు చేశారు. ప్రిన్సిపల్ జి.శ్రీనివాసరావు, డీన్, కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.విజయరవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

★ వెంకోజీపాలెం మెడికవర్ ఆసుపత్రిలోనూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురి వైద్యులను సత్కరించారు.

వెంకోజీపాలెం మెడికవర్ ఆసుపత్రిలో...

'కాంగ్రెస్‌తోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని ఆ పార్టీ స్పోర్ట్స్ ఛైర్మన్ జీవీవీఎస్.కమలాకర్ అన్నారు. మంగళవారం జగదాంబకూడలిలోని నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రాష్ట్ర పర్యటనకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. ప్రతి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారన్నారు. కార్యక్రమంలో నగర నాయకులు వర్మ, మహేష్, సూర్యనారాయణ, ప్రియాంక, వెంకటరమణ, రజియాబేగం, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన విభాగాధికారిగా జయవాసుకి

కార్పొరేషన్, న్యూస్‌టుడే : పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ల మండలంలో వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సి.జయవాసుకి బదిలీపై మహా విశాఖ నగరపాలక సంస్థకు రానున్నారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె ఏడాది పాటు డిప్యుటేషన్ పద్ధతిలో ఉద్యానవన విభాగాధికారిగా జీవీఎంసీలో విధులు నిర్వహించనున్నారు.

వ్యభిచార గృహంపై దాడి.. ముగ్గురి అరెస్టు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: వ్యభిచారం నిర్వహిస్తున్న ఓ గృహంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఆ వివరాలిలా..మూడో పట్టణ పరిధి రేసపువానిపాలెంలోని ఓ ఇంట్లో మంగళవారం రాత్రి వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేపట్టారు. నిర్వాహకులు నాగలక్ష్మి, రామకృష్ణ, విటుడు గోవింద్‌ను అదుపులోకి తీసుకొన్నారు. ఓ యువతిని రక్షించి మూడో పట్టణ స్టేషన్‌లో అప్పగించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఉదయం అదృశ్యం..తర్వాత ఆచూకీ లభ్యం

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: గురుద్వారా ప్రాంతానికి చెందిన 12 ఏళ్ల బాలిక మంగళవారం అదృశ్యమై తర్వాత త్రీటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ప్రత్యక్షమవడంతో కుటుంబీకులు ఊపిరి పీల్చుకున్నారు. ఆ వివరాలిలా.. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి నుంచి ఆసుపత్రి పనిమీద ఓ కుటుంబం విశాఖ వచ్చి గురుద్వారాలోని బంధువుల ఇంట్లో ఉంటున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం బాలిక కనిపించకపోవడంతో అంతా ఆందోళనకు గురై ద్వారకా పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఇదే రోజు రాత్రి సుమారు 8 గంటల సమయంలో త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ఆమె తిరుగుతుండగా పోలీసులు చేరదీసి స్టేషన్‌కు తరలించారు. త్రీటౌన్ ఎస్.ఐ సురేష్ అన్ని స్టేషన్లకు సమాచారం పంపడంతో బాలిక బంధువులు హుటాహుటిన చేరుకోవడంతో పాపను వారికి అప్పగించారు. ఆమె మానసిక పరిస్థితి బాగులేదని పోలీసులు తెలిపారు.

ఘనంగా పైడిమాంబ అమ్మవారి జాతర

ఆరిలోవ, న్యూస్‌టుడే: ముడసర్లోవ దీనదయాళపురంలో మంగళవారం పైడిమాంబ అమ్మవారి జాతర నిర్వహించారు. పంచామృతాలతో అభిషేకం, కుంకుమార్చనలు జరిగాయి. మహిళలు సామూహిక కుంకుమ పూజలు, అమ్మవారికి సారె సమర్పించినట్లు అర్చకులు ప్రసాద్ శర్మ తెలిపారు. సాయంత్రం ఘటాల ఊరేగింపు నిర్వహించామని గౌతమి గ్రామ సేవా సంఘం సభ్యులు తెలిపారు. 13వవార్డు తెదేపా నాయకులు పి.ధర్మారావు, వై.సురేష్, మజ్జి రమణి పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి అభిషేకాలు

ఆరిలోవ, న్యూస్‌టుడే: చినగదిలి నార్త్ శిర్డీ సాయి మందిర ప్రాంగణంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నాగబంధానికి పంచామృత అభిషేకం, తదితర పూజలు జరిగాయి. ఆషాఢమాసం తొలి మంగళవారం సందర్భంగా ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు అర్చకులు నగేష్ శర్మ తెలిపారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ జరిగిందని ఆలయ కమిటీ ఛైర్మన్ అప్పారావు చెప్పారు.

ఆర్టీసీ టికెట్ ఛార్జీలు 10 శాతం తగ్గింపు

అధికారులు, సిబ్బందితో సమావేశమైన ఆర్ఎం అప్పలనాయుడు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖపట్నం నుంచి విజయవాడ, హైదరాబాద్, రాజమహేంద్రవరం, అమలాపురం వెళ్లే అమరావతి, ఇంద్ర, నైట్‌రైడర్ శీతల బస్సుల్లో టికెట్ ఛార్జీలు 10 శాతం తగ్గించినట్లు ఆర్ఎం బి.అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సంస్థ అధికారులు, సూపర్‌వైజర్లతో సమావేశమయ్యారు. గిరి ప్రదక్షిణ భక్తుల తరలింపునకు అవసరమైన బస్సుల్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో చీఫ్ మెకానికల్ ఇంజినీర్ కె.రాజశేఖర్, డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ కె.పద్మావతి, డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

'స్థానిక గుత్తేదారులకు అవకాశమివ్వండి'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనుల్లో స్థానిక గుత్తేదారులకు అవకాశాలు ఇవ్వాలని, పెద్ద పెద్ద సంస్థలో పనులు చేయించే ప్రతిపాదనలు విరమించుకోవాలని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీవీ.నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం నగరంలో ఓ హోటల్లో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే టెండర్లు పూర్తయిన పనులను రద్దు చేసి, రూ.250 కోట్లు, రూ.500 కోట్లు తరహాలో ఒకే టెండర్ ఇవ్వడం ద్వారా పనులు సరిగా జరగవన్నారు. పెద్ద పెద్ద సంస్థల ప్రతినిధులు అందుబాటులో లేకపోవడంతో పనుల్లో నాణ్యత ఉండదన్నారు. జీవీఎంసీ నుంచి స్థానిక గుత్తేదారులకు సుమారు రూ.420 కోట్లు మేర బకాయిలు ఉన్నా.. . యోగాంధ్ర పనులు చేపట్టి విజయవంతం చేశామన్నారు.

మాట్లాడుతున్న జీవీఎంసీ గుత్తేదారుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, చిత్రంలో సభ్యులు

సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.సంజీవరెడ్డి మాట్లాడుతూ... కొన్నేళ్ల నుంచి వివిధ పనులకు సంబంధించిన బకాయి నిధులు నేటికీ విడుదల చేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. బకాయిల చెల్లింపులతో పాటు, ఇతర సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. సంఘం కోశాధికారి ఎస్.శ్రీనివాసరావు, సభ్యులు సింహాచలం, రమేష్, కృష్ణ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

ఆరిలోవ, న్యూస్‌టుడే: డాక్టర్స్ డే సందర్భంగా శ్రీకృష్ణాపురం ప్రాథమిక వైద్యశాల వైద్యులు, సిబ్బంది ఆధ్వర్యంలో మంగళవారం శ్రీకృష్ణాపురం గురుకుల పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా విద్యార్థులు తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తల గురించి వివరించారు. వ్యక్తిగత శుభ్రత గురించి విద్యార్థులకు వివరించామని జలుబు, దగ్గు, సాధారణ వ్యాధులకు మందులు అందజేశామని డాక్టర్ మహిత తెలిపారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ రాష్ట్రాలకు పరిపాలనా కార్యాలయం: డి.నెం.3-6-478, 4వ అంతస్తు, ఆనంద్ ఎస్టేట్ లిబర్టీ రోడ్డు, హిమాయత్‌నగర్, హైదరాబాద్ - 500029, వెబ్‌సైట్: www.shriramfinance.in. బ్రాంచ్ కార్యాలయము: డి.నెం.14/16, 1వ అంతస్తు, ఐసీఎస్‌రోడ్డు, గూడూరు (మండలం), నెల్లూరు (జిల్లా) - 524101

భౌతిక స్వాధీనతా ప్రకటన (రూల్ 8(3) ప్రకారం)

(సర్ఫేసి చట్టం లోని 13(4) ప్రకారం స్థిరాస్తి యొక్క భౌతిక స్వాధీనత)

గమనిక: "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" వెల్లడించిన ఎన్‌సీఎల్‌టీ యొక్క ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"లో విలీనమైనది మరియు ఆ తరువాత "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరును 30.11.2022 నాటి పేరు మార్పుకు అనుగుణంగా ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికేట్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్చబడినది.

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002(సదరు చట్టం)లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవాల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్(ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్‌నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవలసిందిగా దిగువ పట్టికలో వివరాలు గల ఋణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

బకాయి సొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున (ఎస్ఎఫ్ఎల్) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు, గౌరవనీయ చీఫ్ మెట్రోపాలిటన్-కం -ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి, నెల్లూరు వారి ఉత్తర్వుల మేరకు సదరు చట్టంలోని సెక్షన్ 14 యొక్క నిబంధనలను అనుసరించి దిగువ పేర్కొన్న తనఖా ఆస్తులను తేది. 01.07.2025న భౌతికంగా స్వాధీనం చేసుకోవడమైనదని ఇందుమూలముగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

రుణఖాతానెం. GUDRBTF1804300016 డిమాండ్ నోటీసు తేది:01.12.2022

రుణగ్రహీత పేరు మరియు చిరునామా:

1) స్వాతి జయంపు అనే పి.స్వాతి, తండ్రి శ్రీనివాసులురెడ్డి, డి.నెం.80 పోటుపాళెం, చిల్లకూరు మండలం, నెల్లూరు జిల్లా - 524412
2) పి.శ్వేత (చనిపోయినారు), భర్త చరణ్,
3) పి.బ్రహ్మానందరెడ్డి, తండ్రి సుధాకర్‌రెడ్డి, డి.నెం.178, అయ్యవారిపాళెం (గ్రామం) చిల్లకూరు మండలం, నెల్లూరు జిల్లా - 524412
4) టి.సుబ్బిరెడ్డి తండ్రి వెంకటరెడ్డి, డి.నెం.54-3-15/6/30, టివిఎస్ఆర్ సద్విలాస్ అపార్ట్‌మెంట్స్, ఇసుకతోట, హెచ్.బి.కాలనీ, విశాఖపట్నం - 530022
5) పుచ్చలపల్లి చరణ్, డి.నెం.1-57, పడమర వీధి, కోటపోలూరు గ్రామం సూళ్లూరుపేట (మండలం), నెల్లూరు జిల్లా - 524123
6) పుచ్చలపల్లి జితిన్ తండ్రి పి.చరణ్, డి.నెం.1-57, పడమర వీధి, కోటపోలూరు గ్రామం సూళ్లూరుపేట (మండలం), నెల్లూరు జిల్లా - 524123

(5,6 వారలు చనిపోయిన నెం.2 యొక్క వారసులు)

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి సొమ్ము: రూ.85,04,643/- (ఎనభై ఐదు లక్షల నాలుగు వేల ఆరు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తుల వివరములు:-

షెడ్యూలు-1: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు సబ్ జిల్లా, గూడూరు మండలం, పోటుపాళెం గ్రామ పంచాయతీ, తూర్పు గూడూరు గ్రామలెక్కదాఖలా పట్టా నెం.693, సర్వేనెం.1493-బి లో ఎ.3.30 సెంట్లలో ఎ.1.30 సెంట్లు, పట్టానెం.1515, సర్వేనెం.1494 లో ఎ.0.27 సెంట్లలో ఎ.0.15 సెంట్లు వెరశి మొత్తం విస్తీర్ణం ఎ.1.45 సెంట్లలో పడమరవైపు బాగం లోని 716.666చ.గ. స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 32.03అ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 100అ. లేదా 358.333 చ.గ. అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా. హద్దులు: తూర్పు: జయంపు స్వాతికి విక్రయించిన స్థలం, పడమర: కొత్తూరు వెంకట సురేంద్రకుమార్ స్థలం, ఉత్తరం చెన్నంపల్లి సుచిత్రాదేవి స్థలం, దక్షిణం: పోటుపాళెం రోడ్డు.

షెడ్యూలు-2: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా, గూడూరు రిజిస్ట్రేషన్ జిల్లా, గూడూరు సబ్ జిల్లా, గూడూరు మండలం, పోటుపాళెం గ్రామ పంచాయతీ, తూర్పు గూడూరు గ్రామలెక్కదాఖలా పట్టా నెం.693, సర్వేనెం.1493-బి లో ఎ.3.30 సెంట్లలో ఎ.1.30 సెంట్లు, పట్టానెం.1515, సర్వేనెం.1494 లో ఎ.0.27 సెంట్లలో ఎ.0.15 సెంట్లు వెరశి మొత్తం విస్తీర్ణం ఎ.1.45 సెంట్లలో పడమరవైపు బాగం లోని 716.666చ.గ. స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 32.03అ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 100అ. లేదా 358.333 చ.గ. అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా. హద్దులు: తూర్పు: చెన్నంపల్లి సుచిత్రదేవికి మరియు ఈ ఆస్తికి 20అ. వెడల్పు గల రోడ్డు, పడమర: పుచ్చలపల్లి శ్వేతకు విక్రయించిన స్థలం, ఉత్తరం: చెన్నంపల్లి సుచిత్రదేవి స్థలం, దక్షిణం: పోటుపాళెం రోడ్డు.

సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా (SFL) అధీకృత అధికారి పైన పేర్కొబడిన స్థిరాస్తులను ఋణగ్రహీతల నుండి భౌతికంగా స్వాధీనత తీసుకొనడమైనది. ఈ నోటీసు తర్వాత ఏ వ్యక్తికి విక్రయించుట గాని, ట్రాన్స్‌ఫర్ చేయుట గానీ, లీజు లేదా తనఖా ఆస్తులను దారి మళ్ళించుటకు గానీ యస్‌యఫ్‌యల్ వారి లిఖితపూర్వక అనుమతి లేకుండా చేయరాదు.

ప్రదేశం: గూడూరు
తేది: 01.07.2025

సం/- అధీకృత అధికారి,
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

విశాఖ ఉత్తరం

• విశాఖ ఉత్తరం • విశాఖ దక్షిణం

గిరి ప్రదక్షిణ మార్గం పరిశీలన

కార్పొరేషన్, న్యూస్‌టుడే : సింహాచలం నృసింహ స్వామి గిరి ప్రదక్షిణ సాగే మార్గాన్ని మంగళవారం కమిషనర్ కేతన్‌గార్గ్ పరిశీలించారు. ఆయన వెంట జీవీఎంసీ పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు ఉన్నారు. లుంబినీపార్క్, బీచ్, వెంకోజీపాలెం, సీతమ్మధార, నరసింహనగర్, మాధవధార, జాతీయ రహదారి, ఎన్ఎస్‌టీఎల్, లక్ష్మీనగర్, గోపాలపట్నం, తొలిపావంచా.. తదితర ప్రాంతాల్లో అధికారుల పర్యటన సాగింది. జీవీఎంసీ ఆధ్వర్యంలో చేయాల్సిన ఏర్పాట్లపై వారు చర్చించారు. పర్యటనలో ప్రధాన ఇంజినీర్ పల్లంరాజు, పర్యవేక్షక ఇంజినీర్లు సత్యనారాయణరాజు, సంపత్‌కుమార్, శ్రీనివాసరావు, సీపీ మీనాకుమారి, జెడ్సీలు శివప్రసాద్, రాము, హేమవతి తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

న్యూస్‌టుడే, జగదాంబకూడలి : ?: జీవీఎంసీ 31వ వార్డు గొల్లలపాలెం రామాలయం వెనుక వీధిలో ఉన్న వ్యర్థాలను తొలగించకపోవడంతో తీవ్ర దుర్వాసన వస్తుంది. –రాఘవ, స్థానికుడు ✓: సిబ్బందిని పంపి, వ్యర్థాలు తొలగిస్తాం. –ఎం.కామేశ్వరరెడ్డి, వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్

?: జీవీఎంసీ 29వ వార్డు ఆంధోనినగర్‌లో అనుసంధాన రహదారులు గోతులతో అధ్వానంగా మారడంతో.. వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు –గోపి, స్థానికుడు ✓: పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం . –ఆనంద్, ఏఈ

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: నాలుగో పట్టణ పోలీస్‌స్టేషన్ వెనుక రహదారిలో భారీ వాహనాలు నిలిపేసి ఆక్రమించడంతో ఇరుకుసందులా మారింది. స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. – నవీన్, స్థానికుడు ✓: ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాహన యజమానులకు జరిమానాలు విధిస్తాం. –వాణీశ్రీ, నాలుగో పట్టణ ట్రాఫిక్ ఎస్సై.

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 51వ వార్డు గాంధీనగర్‌లో కాలువలు వ్యర్థాలతో నిండిపోయి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. – నారాయణ, స్థానికుడు, ✓: కాలువలు శుభ్రతకు తగు చర్యలు తీసుకుంటాం.–హేమసుందర్, శానిటేషన్ కార్యదర్శి

స్పందనకు వందనం

న్యూస్‌టుడే, జగదాంబకూడలి: ★ ఏవీఎన్ కళాశాల ప్రవేశమార్గానికి అడ్డంగా ఆటోలు నిలుపుతుండడంతో విద్యార్థుల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతుందని 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు పోలీసులు స్పందించారు. ఆటోలను తొలగించి, డ్రైవర్లను హెచ్చరించారు.

★ కలెక్టరేట్ కూడలి సమీప బెల్లం వినాయకుడి ఆలయం ఎదురుగా పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం లేదని 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. వ్యర్థాలను తొలగించి, ఆయా ప్రదేశాలను శుభ్రం చేశారు.

'ఉత్తరం'లో 85 శాతం పింఛన్ల పంపిణీ

మాధవధార, న్యూస్‌టుడే: ఉత్తరం నియోజకవర్గంలో ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛన్లను మంగళవారం 85 శాతం పంపిణీ చేసినట్లు అధికారులు తెలిపారు. ఒకపక్క వర్షం కురుస్తున్నప్పటికీ వృద్ధులు, దివ్యాంగులు, వితంతువుల ఇళ్ల వద్దకే వెళ్లి వేలి ముద్రలు సేకరించి నగదు అందజేశామన్నారు.

మర్యాద పూర్వక కలయిక

సీతంపేట, న్యూస్‌టుడే: విశాఖపట్నం నగర పాలక సంస్థ నూతన కమిషనర్ కేతన్ గార్గ్‌ను 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వార్డులోని సమస్యలను ఆయనకు వివరించారు. చేయాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు చేయూత అందించాలని కోరారు.

ఉద్యానవన విభాగాధికారిగా జయవాసుకి

కార్పొరేషన్, న్యూస్‌టుడే : పశ్చిమ గోదావరి జిల్లా కాళ్ల మండలంలో వ్యవసాయ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సి.జయవాసుకి బదిలీపై మహా విశాఖ నగరపాలక సంస్థకు రానున్నారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె ఏడాది పాటు డిప్యుటేషన్ పద్ధతిలో ఉద్యానవన విభాగాధికారిగా జీవీఎంసీలో విధులు నిర్వహించనున్నారు.

కుటుంబీకులకు అప్పగింత

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఇటీవల అల్లూరి జిల్లా పాడేరుకు చెందిన యువతి(20) ఇంట్లో చెప్పకుండా విశాఖ వచ్చేయడంతో, గత నెల 28న నాలుగో పట్టణ పోలీసులు ఆమెను పట్టుకుని టీఎస్సార్‌లోని జీవీఎంసీ ఆశ్రయ కేంద్రానికి అప్పగించారు. ప్రేమ వ్యవహారంతోనే ఇంటి నుంచి బయటకు వచ్చేసినట్టు చెప్పడంతో... ఆశ్రమ నిర్వాహకులు బాధితురాలి సోదరికి సమాచారం ఇచ్చి, ఆ యువతిని అప్పగించారు.

3 నుంచి హరనాథ నామ సప్తాహం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : దువ్వాడ రాజీవ్‌నగర్‌లోని శ్రీ కుసుమ హరనాథ ఆశ్రమంలో 3 నుంచి 10వ తేదీ వరకు కుసుమ హరనాథ నామ సప్తాహం నిర్వహిస్తామని ఆశ్రమ అధ్యక్షులు బీవీ.బాబాజీ, కార్యదర్శి ఆర్వీఎస్.రమేష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. 168 గంటల పాటు భక్త బృందాలతో నిర్విరామ సంకీర్తన ఉంటుందన్నారు.

పోషకాహారం పక్కదారి పట్టకుండా..

అంగన్‌వాడీ కేంద్రాల్లో ముఖ గుర్తింపు తప్పనిసరి

మాధవధార, న్యూస్‌టుడే

గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించి ఆరోగ్య భారతాన్ని సృష్టించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. అయితే చాలా అంగన్‌వాడీ కేంద్రాల్లో వీరికి ఇచ్చే పోషకాహారం పక్కదారి పడుతోంది. దీనివల్ల ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదు. లబ్ధిదారులకు అందించే పోషకాహారం పక్కదారి పట్టకుండా ఉండేందుకు జులై 1 నుంచి ఆహార పంపిణీ సమయాల్లో లబ్ధిదారుల ముఖ గుర్తింపును కేంద్రం ప్రభుత్వం తప్పనిసరి చేసింది. దీనికోసం ప్రత్యేకంగా పోషణ ట్రాకర్ యాప్‌ను తీసుకొచ్చింది. వీరిలో ఎంత మంది కేంద్రాలకు వచ్చారో చరవాణి ద్వారా చిత్రాలు తీసి, అందులో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. దీనివల్ల లబ్ధిదారులకు ఏ మేరకు పోషకాహారం పంపిణీ జరిగిందో తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది.

లబ్ధిదారురాలి ముఖ గుర్తింపు తీసుకుంటున్న అంగన్‌వాడీ కార్యకర్త

విశాఖ అర్బన్ పరిధిలో..

★ అంగన్‌వాడీ కేంద్రాలు	273
★ గర్భిణులు	4323
★ బాలింతలు	6536
★ ఆరేళ్లలోపు చిన్నారులు	1924

★ ఇప్పటికే అనేక ఇబ్బందులు: అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించే పనులకు సంబంధించి ఇప్పటికే పలు అంశాలు ఆన్‌లైన్‌లో చేపడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వం అయిదేళ్ల కిందట ప్రతి అంగన్‌వాడీ కార్యకర్తకు ప్రభుత్వమే చరవాణి అందించింది. ప్రస్తుతం 75 శాతం మేర అవి మూలకు చేరాయి. ఉన్న 25 శాతం చరవాణులు పూర్తిస్థాయిలో పనిచేయక పోవడం, డేటా సరిపోకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చాలా మంది తమ సొంత చరవాణులను వినియోగిస్తున్నారు. లబ్ధిదారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా సరకులు ఇచ్చే సమయంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పోషణ్ ట్రాకర్, రాష్ట్ర ప్రభుత్వ బాల సంజీవని యాప్‌ల్లో వీటిని కచ్చితంగా అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. సరకులు ఇచ్చే సమయంలో లబ్ధిదారుల ఆధార్‌కు లింక్ అయిన చరవాణికి వచ్చే ఓటీపీ ఎంటర్ చేయాలి. చాలామంది లబ్ధిదారులు తమ చరవాణి నంబర్లు మార్చివేయడంతో అంగన్‌వాడీ కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఓటీపీ విధానాన్ని తొలగించి అంగన్‌వాడీ కార్యకర్తలకు నూతన చరవాణుల ఇవ్వాలని వారంతా కోరుతున్నారు.

ఎస్‌బీఐ పథకాలపై అవగాహన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : భారతీయ స్టేట్ బ్యాంకు ద్వారా అమలు చేస్తున్న వివిధ ఆర్థిక, బీమా పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని బ్యాంకు ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ మేరకు పథకాలపై రూపొందించిన గోడపత్రికను మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ప్రతినిధులు వెంకట్రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలో పాత్రికేయులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయిస్తామని, పాత్రికేయుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50శాతం ఫీజు రాయితీ ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హరేంధిరప్రసాద్ హామీ ఇచ్చారు. మంగళవారం ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య విశాఖ జిల్లా కమిటీ ప్రతినిధులు కలెక్టర్‌ను కలిసి సత్కరించారు. సంఘం నాయకులు శ్రీనుబాబు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక విడుదల చేస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, ఎస్‌బీఐ ప్రతినిధులు వెంకట్రావు, శ్రీనివాస్ తదితరులు

విశాఖ అభివృద్ధికి ప్రాధాన్యం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కోరారు. మంగళవారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ... విశాఖపై సీఎం చంద్రబాబు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించారని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు, కీలకమైన ప్రాజెక్టులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలన్నారు. అలాగే గాజువాక పరిధిలో అభివృద్ధి పనులకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. అనంతరం కమిషనర్‌ను సత్కరించారు. అంతకముందు జీవీఎంసీ ప్రధాన కార్యాలయానికి వచ్చిన పల్లాకు మేయర్ పీలా శ్రీనివాసరావు స్వాగతం పలికారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్, పల్లా శ్రీనివాస్, రౌతు శ్రీనివాస్, బొండా జగన్నాథం, లేళ్ల కోటేశ్వరరావు, ఎస్.వసంత తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ కేతన్‌గార్గ్‌తో మాట్లాడుతున్న తెదేపా రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు

సిబ్బంది తీరుపై జెడ్సీ అసహనం

అల్లిపురం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 34వ వార్డు పరిధిలో మంగళవారం జోన్-4 జెడ్సీ ఎం.మల్లయ్యానాయుడు క్షేత్రస్థాయి పర్యటన చేశారు. నివాస ప్రాంతాల్లో దోమల లార్వాలు గుర్తించిన ఆయన.. మలేరియా విభాగం అధికారులు, సిబ్బంది పనితీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పక్కాగా దోమల నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఏఎంహెచ్ఓ డాక్టర్ కృష్ణంరాజు, 34వ వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్ అప్పలరాజు, సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

జగన్నాథుని సన్నిధిలో మేయర్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : పాతనగరం టర్నర్ చౌల్ట్రీలో జరుగుతున్న జగన్నాథస్వామి రథయాత్ర ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామికి సింహాచలం దేవస్థానం తరఫున ఆలయ ఏఈఓ ఆనందకుమార్, ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు పట్టు వస్త్రాలు అందజేశారు. దేవాలయ ఏసీ అన్నపూర్ణమ్మ, ఈఈ రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు కుటుంబీకులు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

పూజలు చేస్తున్న మేయర్ పీలా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, స్వామి చిత్రపటం అందుకుంటున్న విప్ గణబాబు

పేదలకు ఆర్థిక భరోసా

అల్లిపురం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన 34వ వార్డులో పర్యటించి, అర్హులైన వారికి పింఛను నగదు అందించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకు సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జోన్-4 జెడ్సీ మల్లయ్యనాయుడు, ఏఎండీ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ, చిత్రంలో జెడ్సీ మల్లయ్యనాయుడు

అథ్లెటిక్స్ జట్టు మేనేజర్‌గా వరప్రసాద్

మురళీనగర్, న్యూస్‌టుడే: శ్రీలంకలో ఈనెల 5, 6 తేదీల్లో నిర్వహించనున్న 38వ శ్రీలంక ఇంటర్నేషనల్ మాస్టర్స్ ఓపెన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్- 2025 పోటీల్లో భారత జట్టు మేనేజర్‌గా ఇండియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్(ఐఎంఏఏ) సెక్రటరీ జనరల్ డాక్టర్ మంగ వరప్రసాద్ ఎంపికయ్యారు. జట్టు కోశాధికారి ఎం.రామారావు ఆయనకు సహాయంగా ఉంటారు. వీరంతా గురువారం శ్రీలంక బయలుదేరనున్నారు. ఈ సందర్భంగా సెక్టార్-8లో ఉన్న వావ్ అసోసియేషన్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మంగ వరప్రసాద్, రామారావులకు వావ్ సంచాలకులు శ్రీనివాసరాజు స్పోర్ట్స్ కిట్స్, దుస్తులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. భారత్ నుంచి 200 మంది అథ్లెట్లు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారని వరప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పీఆర్వో సి.హెచ్.వంశి, కార్యదర్శి ఎల్.వి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

www.JANAKULA.IN

క్రీడాకారులకు దుస్తులు అందజేస్తున్న శ్రీనివాసరాజు

సీతంపేట, న్యూస్‌టుడే: ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి ప్రాణం పోసి ప్రాణదాతలుగా నిలుస్తున్నారని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ(డీఎల్ఎస్ఏ) కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాలలో గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ, రూపాకుల విశాఖశ్రీ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మీనాక్షి అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన డాక్టర్స్ డే వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పలువురు ఉత్తమ సేవలు అందించిన వైద్యులను సత్కరించారు. ఆంధ్ర వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యాదేవి, కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి పాల్గొన్నారు.

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మంగళవారం విశాఖ దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేజీహెచ్ పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ ఐ.వాణి, సీఎస్ఆర్ఎంఓ డాక్టర్ శ్రీహరిని సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించి, వారికి సాంత్వన చేకూర్చాలన్నారు.

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఆంధ్ర వైద్య కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. [illegible] మాట్లాడుతూ సమాజంలో వైద్యులకు ప్రత్యేక గుర్తింపు ఉంటుందని, ఆపదలో ఉన్న వారికి

మెరుగైన వైద్య సేవలే లక్ష్యం

ఊపిరి పోయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసీ ప్రిన్సిపల్ సంధ్యాదేవి, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఏఎంసీలో సీపీ శంఖబ్రత బాగ్చీని సత్కరిస్తున్న ప్రిన్సిపల్ సంధ్యాదేవి, తదితరులు

గురుద్వారా, న్యూస్‌టుడే: కుటుంబ వైద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని లయన్స్ క్లబ్ ఆసుపత్రి ట్రస్టీ డాక్టర్ వెలగపూడి ఉమామహేశ్వరరావు పిలుపునిచ్చారు. సీతమ్మధారలోని ఆసుపత్రిలో పలువురు వైద్యులను సన్మానించారు. లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ ఎన్వీబీఎస్ఎస్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కల్యాణ్‌ప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు

అల్లిపురం, న్యూస్‌టుడే: ప్రజా ఆరోగ్య వేదిక, అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీహెచ్ విశ్రాంత వైద్యులు కె.సుబ్బరాజు, ఎస్.ప్రకాశరావును సత్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ వై.ఎల్.నరసింహారావు, ఇతర ప్రతినిధులు టి.కామేశ్వరరావు, చంద్రమౌళి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మురళీనగర్, న్యూస్‌టుడే: వనితా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ శరత్‌రామ్‌ను శాలువాతో సత్కరించారు. క్లబ్ అధ్యక్షురాలు పి.ప్రభావతి, రీజనల్ కౌన్సిలర్ యు.శుభ పాల్గొన్నారు. పేదలకు సేవలందిస్తున్న డాక్టర్ చాందినిని మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు కె.మాధవి, పూర్వ అధ్యక్షురాలు డి.శిరీష సత్కరించారు.

సత్కార కార్యక్రమంలో ఎన్వీబీఎస్ఎస్ ప్రసాద్, ఉమామహేశ్వరరావు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు

డాక్టర్ ఐ.వాణి, డాక్టర్ శ్రీహరిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

వైద్యుడిని సత్కరిస్తున్న వనితా వాకర్స్ క్లబ్ సభ్యులు

పార్వతి సేవలు మరువలేనివి

కంచరపాలెం, న్యూస్‌టుడే: ప్రభుత్వ కెమికల్ పాలిటెక్నిక్ కళాశాలలో సుదీర్ఘ కాలం పాటు సేవలందించి జూనియర్ అసిస్టెంటుగా పి.పార్వతి మంగళవారం స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆమెను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ సత్కరించారు. 34 ఏళ్లపాటు కళాశాలకు ఆమె అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పార్వతి దంపతులను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ, అధ్యాపకులు

రూ.8 కోట్లతో కల్యాణ మండపం నిర్మాణం

ఈనాడు కథనానికి స్పందన

గురుద్వారా, న్యూస్‌టుడే: జీవీఎంసీ 24వ వార్డు నక్కవానిపాలెం వివేకానంద కల్యాణ మండపానికి మహర్దశ పట్టనుంది. శిథిలావస్థలో ఉన్న మండపాన్ని తొలగించి కొత్తది నిర్మించాలంటూ 'ఈనాడు'లో పలు కథనాలు ప్రచురితమవడంతో కూటమి ప్రభుత్వం స్పందించింది. ఆధునిక వసతులతో విలాసవంతమైన నూతన మండపం నిర్మాణానికి జీవీఎంసీ రూ.8 కోట్లు మంజూరు చేసింది. ఇటీవల నిర్వహించిన జీవీఎంసీ కౌన్సిల్‌లో ఈ నిర్ణయం తీసుకున్నారు. తొలి విడతగా రూ.2 కోట్లు మంజూరు చేయగా మిగతావి పలు దఫాలుగా విడుదల చేయనున్నారు. నాలుగు అంతస్తుల భవనం నిర్మించి కింద సెల్లార్, మధ్యలో దుకాణాలు, మిగతా రెండు అంతస్తుల్లో డైనింగ్ హాల్, శుభకార్యం నిమిత్తం వినియోగించుకునేలా ప్రణాళిక రూపొందించారు. ప్రస్తుతం ఉన్న భవనాన్ని కూల్చివేస్తున్నారు. త్వరలో శంకుస్థాపన చేసి ఏడాదిలోగా అందుబాటులోకి తీసుకురానున్నారు.

పాత భవనాన్ని కూల్చివేస్తున్న దృశ్యం

'రక్షణ గోడలు పునరుద్ధరించండి'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగరంలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కొండవాలు ప్రాంతాల్లో రక్షణ గోడల్ని బలోపేతం చేయాలని, అవసరమైన చోట పునరుద్ధరించాలని మేయర్ పీలా శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం ఆయన 28వ వార్డు లయన్స్‌క్లబ్ ఎదురుగా ఉన్న జై సంతోషిమాత కాలనీ కొండవాలు ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంజినీర్లకు పలు సూచనలు చేశారు. పర్యవేక్షక ఇంజినీర్లు కేవీఎన్.రవి, పీవీవీ.సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

ఉక్కు, రైల్వే అధికారుల భేటీ

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : సరకు రవాణా కార్యకలాపాలు, మౌలిక సదుపాయాలు, ఇతర అంశాల్లో సమన్వయ ప్రక్రియను బలోపేతం చేయడమే లక్ష్యంగా వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా మంగళవారం స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించారు. వివిధ అంశాలపై ప్లాంట్ అధికారులతో చర్చించారు. ఉక్కు డైరెక్టర్ ఏకే.బాగ్చీ, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీ టికెట్ ఛార్జీలు 10 శాతం తగ్గింపు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖపట్నం నుంచి విజయవాడ, హైదరాబాద్, రాజమహేంద్రవరం, అమలాపురం వెళ్లే అమరావతి, ఇంద్ర, నైట్ రైడర్ శీతల బస్సుల్లో టికెట్ ఛార్జీలు 10 శాతం తగ్గించినట్టు ఆర్ఎం బి.అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సంస్థ అధికారులు, సూపర్‌వైజర్లతో సమావేశమయ్యారు. గిరి ప్రదక్షిణ భక్తుల తరలింపునకు అవసరమైన బస్సుల్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో చీఫ్ మెకానికల్ ఇంజినీర్ కె.రాజశేఖర్, డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ కె.పద్మావతి, డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

అధికారులు, సిబ్బందితో సమావేశమైన ఆర్ఎం అప్పలనాయుడు

రైల్వే అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో చేసిన మంచి పనులే పదవీ విరమణ తర్వాత తీపిగుర్తులుగా మిగిలిపోతాయని వాల్తేరు డీఆర్ఎం లలిత్ బోహ్రా పేర్కొన్నారు. రైల్వేలో వివిధ హోదాల్లో పనిచేసి పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రైల్వేన్యూకాలనీలోని శ్రీనివాస కల్యాణ మండపంలో మంగళవారం సన్మానించి సర్వీస్ ధ్రువపత్రాలు, మెడికల్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ రైల్వేల అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని, వారి సేవలను జాతి విస్మరించదన్నారు. విశ్రాంత ఉద్యోగులు తమ శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపడానికి సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ డీపీఓ కబీర్ అన్సారీ, డీజిల్ లోకోషెడ్ సీనియర్ డీఈఎం రుద్రరంజన్ మిశ్రా, ఇతర ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు మెడికల్ కార్డులు అందజేస్తున్న డీఆర్ఎం లలిత్ బోహ్రా

'కాంగ్రెస్‌తోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని ఆ పార్టీ స్పోర్ట్స్ ఛైర్మన్ జీవీవీఎస్.కమలాకర్ అన్నారు. మంగళవారం జగదాంబకూడలిలోని నగర కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇటీవల పీసీసీ అధ్యక్షురాలు షర్మిల రాష్ట్ర పర్యటనకు ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. కార్యక్రమంలో నగర నాయకులు వర్మ, మహేష్, సూర్యనారాయణ, ప్రియాంక, వెంకటరమణ, రజియాబేగం, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు కమలాకర్

'స్థానిక గుత్తేదారులకు అవకాశమివ్వండి'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనుల్లో స్థానిక గుత్తేదారులకు అవకాశాలు ఇవ్వాలని, పెద్ద పెద్ద సంస్థలో పనులు చేయించే ప్రతిపాదనలు విరమించుకోవాలని గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీవీ.నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం నగరంలో ఓ హోటల్లో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికే టెండర్లు పూర్తయిన పనులను రద్దు చేసి, రూ.250 కోట్లు, రూ.500 కోట్లు తరహాలో ఒకే టెండర్ ఇవ్వడం ద్వారా పనులు సరిగా జరగవన్నారు. పెద్ద పెద్ద సంస్థల ప్రతినిధులు అందుబాటులో లేకపోవడంతో పనుల్లో నాణ్యత ఉండదన్నారు. జీవీఎంసీ నుంచి స్థానిక గుత్తేదారులకు సుమారు రూ.420 కోట్లు మేర బకాయిలు ఉన్నా.. . యోగాంధ్ర పనులు చేపట్టి విజయవంతం చేశామన్నారు.

మాట్లాడుతున్న జీవీఎంసీ గుత్తేదారుల సంఘం అధ్యక్షుడు నాగరాజు, చిత్రంలో సభ్యులు

సంఘం ప్రధాన కార్యదర్శి ఎం.సంజీవరెడ్డి మాట్లాడుతూ... కొన్నేళ్ల నుంచి వివిధ పనులకు సంబంధించిన బకాయి నిధులు నేటికీ విడుదల చేయకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. బకాయిల చెల్లింపులతో పాటు, ఇతర సమస్యల్ని పరిష్కరించాలని కోరారు. సంఘం కోశాధికారి ఎస్.శ్రీనివాసరావు, సభ్యులు సింహాచలం, రమేష్, కృష్ణ, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బీమా రంగం బలోపేతమే లక్ష్యం

కార్పొరేషన్, న్యూస్‌టుడే : అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం (ఏఐఈఏ) 75వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం జైల్ రోడ్డులోని జీవిత బీమా కార్యాలయంలో నిర్వహించారు. సంఘం ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ మాట్లాడుతూ... బీమా రంగాన్ని ప్రైవేటీకరించాలన్న కేంద్రం ఆలోచనలను తిప్పికొట్టేలా ఉద్యోగులు ఐక్యంగా ఆందోళనలు చేస్తున్నారని, సంస్థను మరింత బలోపేతం చేయడానికి సంఘం తరపున కృషి జరుగుతోందన్నారు. బీమా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతున్నామన్నారు. సంఘం అధ్యక్షులు కామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏఐఐఈఏ ప్రధాన కార్యదర్శి వరప్రసాద్

రక్తదాన శిబిరం ఏర్పాటు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నగరంలోని మాస్టర్‌మైండ్స్ కళాశాలలో మంగళవారం చార్టర్డ్ అకౌంటెంట్స్ డే సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని రక్తాన్ని దానం చేశారు. కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్.అంజిరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు, నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలన్నారు.

శిబిరంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

PASSPORT MISSING
I, DHARMAVARAPU HARSHA VARDHAN S/o D. KRISHNA, Residing at D.No.101, A Block, Jeevan Visakha Apartments, MMTC Colony, Seethammadhara, Visakhapatnam. I lost my Passport bearing No. Z4668344 while Travelling from Airport to Seethammadhara on 08-01-2025. If anybody finds Please Contact.
8639772096

(c) eenadu

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

నరసింహావతారంలో జగన్నాథుడు

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడిలో శ్రీ జగన్నాథుని రథోత్సవాల్లో భాగంగా స్వామి వారు మంగళవారం నరసింహావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. హేరా పంచమి సందర్భంగా మహాలక్ష్మి దేవి అమ్మవారు ఆలయం నుంచి గరుడ వాహనంపై ఇంద్రద్యుమ్న హాలుకు చేరుకున్నారు. అక్కడ స్వామి వారితో జరిగే ఘర్షణ ఘట్టాన్ని అర్చకులు కళ్లకు కట్టినట్లు భక్తులకు వివరించారు. ఆలయ కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నాణ్యతా ప్రమాణాలపై కార్యశాల

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: క్వాలిటీ సర్కిల్ ఫోరం ఆఫ్ ఇండియా విశాఖపట్నం చాప్టర్ ఆధ్వర్యంలో రెండురోజుల కార్యశాల మంగళవారం కూర్మన్నపాలెంలోని ఓ హోటల్‌లో జరిగింది. 'సంస్థాగత పనితీరు కోసం నాణ్యతా ప్రమాణాలు, దాని అమలు' అనే అంశంపై ఈ కార్యశాల నిర్వహించారు. పరవాడ ఫైజర్ కంపెనీ హెడ్ మురళీధర్ శర్మ సంస్థాగత పనితీరు దాని ప్రాముఖ్యతను వివరించారు. 20 పరిశ్రమల నుంచి ప్రతినిధులు దీనికి హాజరయ్యారు. కార్యక్రమంలో చాప్టర్ ప్రతినిధులు ఎంబీసీ సాగర్, ఎస్‌కే సింగ్, ఎంఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఫైజర్ కంపెనీ హెడ్ మురళీధర్ శర్మ

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గాజువాక, న్యూస్‌టుడే: సమస్య: దిగువ ట్యాంక్ నుంచి జగ్గుసెంటర్ వరకు ఫుట్‌పాత్‌లు పాడయ్యాయి. ఎక్కడికక్కడ పలకలు పగిలిపోయి నడవడానికి వీల్లేకుండా పోయింది. – అప్పలరాజు, చినగంట్యాడ, సమాధానం: ఇంజినీరింగ్ సిబ్బందిని పంపుతాం. – జెడ్పీ శేషాద్రి, ?: గాజువాక 76వ వార్డు నడుపూరు, శిరందాసిపాలెంలో అక్కడక్కడే దీపాలు వెలుగుతున్నాయి. – సన్యాసిరావు, నడుపూరు, ✓: మరమ్మతులు చేసి వినియోగంలోకి తెస్తాం. –శివ, వీధి దీపాల నిర్వాహకుడు.

మల్కాపురం, న్యూస్‌టుడే: ?: మల్కాపురం నుంచి యారాడ వెళ్లే రహదారిలో రోడ్డును ఆక్రమించి ఇసుక, పిక్క వ్యాపారాలు చేస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – కిషోర్‌కుమార్, స్థానికుడు. ✓: రోడ్డు, కాలువలు ఆక్రమించి వ్యాపారాలు కొనసాగించే వారిపై చర్యలు చేపడతాం. – రమేష్, వార్డు శానిటేషన్ అధికారి

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 92వ వార్డు ఇందిరానగర్‌లోని ప్రధాన కాలువల్లో పూడికతో వర్షపు నీరు నిలిచి నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోంది. – చెల్లయ్య, ఇందిరానగర్, ✓: సిబ్బందిని పంపించి పూడికలు తొలగింపు చర్యలు తీసుకుంటాం. – గోపి, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

పూడిక తీశారు

స్పందనకు స్పందన

గోపాలపట్నం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 92వ వార్డు శ్రీరామ్‌నగర్ కాలువల్లో పూడిక తీశారు. సమస్యపై 'ఈనాడు'లో మేమున్నాం.. మీకు తోడుగాలో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించి మేటలు తొలగించారు.

ఉపాధ్యాయుల కొరత... బోధనలో కలత

పారిశ్రామిక ప్రాంతంలో చదువులకు ఇబ్బందే..

శ్రీహరిపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల

న్యూస్‌టుడే, సింధియా : కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమై పక్షం రోజులు దాటింది. పాఠాల బోధన ప్రారంభించే వేళకే ఉపాధ్యాయుల బదిలీలు క్రతువు ముగిసింది. ఇంకేముంది ఇక పాఠశాలకు వెళ్లి చదువుకోవడమే అనుకున్నారు విద్యార్థులు. అయితే చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. కొన్ని పాఠశాలల్లో పదుల సంఖ్యలో ఉపాధ్యాయులు లేరు. సబ్జెక్టు టీచర్లు కూడా లేని పాఠశాలలు ఉన్నాయి. ఇటీవల బదిలీలు జరిగినా అనుకున్న సంఖ్యలో ఇక్కడికి రాలేదు. మరోవైపు కొన్ని పాఠశాలల్లో సౌకర్యాల లేమి కూడా ఉంది.

శ్రీహరిపురం ఉన్నత పాఠశాలలో..: శ్రీహరిపురం ఉన్నత పాఠశాలలో 560 మంది విద్యార్థులు ఉండగా వీరికి బోధనా సిబ్బంది మాత్రం అన్ని సబ్జెక్టులకు కలిపి 20 మంది ఉన్నారు. నిబంధనల ప్రకారం 30 మంది ఉండాలి. పది మంది ఉపాధ్యాయుల కొరత ఉంది. అన్ని తరగతులకు ఒక్క హిందీ టీచరు కూడా లేకపోవడం విశేషం. ఇటీవల జరిగిన బదిలీల్లో ఎవరూ ఇక్కడకు రావడానికి మొగ్గుచూపక పోవడం మరో కారణంగా కనిపిస్తోంది. అలాగే వ్యాయామ ఉపాధ్యాయులు కూడా లేకపోవడం పరిస్థితికి దర్పణం పడుతోంది. లెక్కల సబ్జెక్టుకు ఇద్దరు ఉండాలి. అయితే ఒక్కరే ఉన్నారు. ఈ పాఠశాలలో మొత్తం 12 సెక్షన్లు ఉండగా తరగతి గదుల కొరత తీవ్రంగా వెంటాడుతోంది. అప్పటికీ సర్దుబాటు కోసం ఉపాధ్యాయుల స్టాఫ్ గదిలో సైతం విద్యార్థుల బోధనకు కేటాయించారు.

బడి ఉన్నా.. పిల్లలేరి?: జీవీఎంసీ 58వ వార్డు పిలకవానిపాలెం స్కూల్‌లో 33 మంది పిల్లలే ఉన్నారు. ఈ పాఠశాలను రెండేళ్ల కిందట రూ. లక్షలు వెచ్చించి నిర్మించారు. అలాగే 59వ వార్డు కొత్తనక్కవానిపాలెంలో 21 మంది మాత్రమే ఉన్నారు. గణపతినగర్ కొండపై ఉన్న పాఠశాలలో 9 మంది పిల్లలు మాత్రమే చదువుతుండటం గమనార్హం.

ఇక్కడా అదే పరిస్థితి..: మల్కాపురం పరిధిలోని జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం 950 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇంకా అడ్మిషన్లు కొనసాగుతున్నందున విద్యార్థుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఈ పాఠశాలలో 38 మంది ఉపాధ్యాయులు ఉండాలి. ప్రస్తుతం 24 మంది ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. 14 మంది ఉపాధ్యాయుల కొరత ఉంది. డీఎస్సీ ఫలితాలు వచ్చాక మిగతా ఉపాధ్యాయులను సర్దుబాటు చేస్తామని ఉన్నతాధికారులు చెప్తున్నారు. అయితే ఆ ప్రక్రియ అంతా జరిగేలోపు సగం విద్యా సంవత్సరం గడిచిపోతుంది.

–న్యూస్‌టుడే, మల్కాపురం

కొరత ఇలా..

సబ్జెక్ట్	ఉండాల్సింది	ఉన్నది	కొరత
తెలుగు	5	3	2
హిందీ	4	1	3
ఆంగ్లం	5	3	2
గణితం	6	3	3
భౌతికశాస్త్రం	5	2	3
వ్యాయామం	3	0	3

పెద్దసంఖ్యలో విద్యార్థులున్న మల్కాపురం జీవీఎంసీ ఉన్నత పాఠశాల

సరకుల లోడులో రికార్డు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఆదానీ ఓడరేవుల్లో ఒకటైన అదానీ గంగవరం పోర్టు మంగళవారం తీర ప్రాంత సరకు నిర్వహణలో సరికొత్త రికార్డును నమోదు చేసుకుందని పోర్టు వర్గాలు తెలిపాయి. పోర్టులో ఎంవీసీస్ నౌకలో 24 గంటల్లో 61,317 మెట్రిక్ టన్నుల సరుకును లోడుచేయడం ద్వారా రికార్డు సృష్టించిందన్నారు. జనవరిలో 57వేల మెట్రిక్ టన్నుల రికార్డును అధిగమించిందన్నారు. ఉద్యోగ బృందం సమిష్టి కృషికి ఇది నిదర్శనమని కొనియాడారు.

ఉక్కు, రైల్వే అధికారుల భేటీ

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: సరకు రవాణా కార్యకలాపాలు, మౌలిక సదుపాయాలు, ఇతర అంశాల్లో సమన్వయ ప్రక్రియను బలోపేతం చేయడమే లక్ష్యంగా వాల్తేర్ డీఆర్‌ఎం లలిత్ బోహ్రా మంగళవారం స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై ప్లాంట్ అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో రైల్వే అధికారులు, ఉక్కు డైరెక్టర్ ఏకే.బాగ్చి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

సుపరిపాలన కూటమికే సాధ్యం : పల్లా

గాజువాక, న్యూస్‌టుడే : ఏడాది కూటమి పాలన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం గాజువాక క్లబ్‌లో 'సుపరిపాలన తొలిఅడుగు' వర్క్‌షాపు తెదేపా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనెల 2 నుంచి సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నామన్నారు. నెలరోజుల కార్యక్రమంలో కూటమి నాయకులంతా పాల్గొంటారని, వైకాపా తప్పుడు ప్రచారాన్ని కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ పరిశీలకుడు చౌదరి సుపరిపాలన విధివిధానాలను తెలియజేశారు. సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాస్, గండం శ్రీనివాస్, లేళ్ల కోటేశ్వరరావు, బీసెట్టి పాత్రుడు, రాజాన రామారావు, కాకి గోవింద్‌రెడ్డి, రౌతు శ్రీనివాస్, నాయకులు పుల్లా విజయకుమార్, పులి రమణారెడ్డి, నల్లాని సూర్యనారాయణ, ఆళ్ళిన లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

సామాజిక సేవలు అభినందనీయం

చిన్నారుల నృత్య ప్రదర్శన

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: సామాజిక సేవలో ఆర్య ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయమని పలువురు వక్తలు కొనియాడారు. మంగళవారం దయాల్‌నగర్‌లో ఆర్య ఫౌండేషన్ 4వ వార్షికోత్సవం పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అవయవ దాతల సంఘం అధ్యక్షురాలు గూటూరు సీతామహాలక్ష్మి, డిప్యూటీ మేయర్ గోవిందరాజు, మాజీ ఎమ్మెల్యే గురుమూర్తిరెడ్డి, నాగిరెడ్డి, ఎమ్మెల్యే గణబాబు కుమారుడు మౌర్యసింహ డాక్టర్ మురళీకృష్ణ, డాక్టర్ షాలిని, డాక్టర్ కార్తిక్, ఆర్య ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురికి సేవా పురస్కారాలు అందజేశారు.

చురుగ్గా పింఛన్ల పంపిణీ

పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పి.గణబాబు, జెడ్పీ రాము

గాజువాక, పెదగంట్యాడ, గోపాలపట్నం, న్యూస్‌టుడే: గాజువాకలో పలుచోట్ల ఇంటింటా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ప్రారంభించారు. ఐకడిగొల్లలో జెడ్పీ శేషాద్రి, వార్డు అధ్యక్షుడు బలిగా బాలునాయుడు ఆధ్వర్యంలో ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, 75వ వార్డులో కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 40వ వార్డు ఏకే సీకాలనీలో ఎమ్మెల్యే గణబాబు, జోన్-5 కమిషనర్ బి.రాము పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. సచివాలయ సిబ్బంది, తెదేపా నాయకులు ప్రతినిధి సీలాపు జోగి, జిల్లా ఉపాధ్యక్షులు సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

రథాలమ్మ అమ్మవారి మారువారం పండగ

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : కణితి నిర్వాసిత కాలనీ ఆరాధ్య దైవం రథాలమ్మ అమ్మవారి సిరిమానోత్సవం మారువారం పండగ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు సమర్పించిన 860 చీరలు పేదలకు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ దేవత కమిటీ, వివిధ కుల సంఘాల పెద్దలు, యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అమ్మవారికి భక్తులు సమర్పించిన చీరలను పేదలకు అందజేస్తున్న కమిటీ ప్రతినిధులు

వైభవంగా [illegible] కల్యాణం

www.JANAKULA.IN

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య కల్యాణోత్సవం మంగళవారం సింహగిరిపై వైభవంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేతుడైన గోవిందరాజ స్వామిని అలంకరించి ఆలయ ఆస్థాన మండపంలోని వేదికపై ఆశీనులను చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయ వేడుకను జరిపించారు.

జాగ్రత్తలతోనే.. మలేరియా దూరం

సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే: వాతావరణం మారి ప్రస్తుతం వానలు పడుతున్న నేపథ్యంలో మలేరియా సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఏడు వార్డుల మలేరియా ఇన్‌స్పెక్టర్ డి.రవికుమార్ అన్నారు. జీవీఎంసీ 60వ వార్డు గుల్లలపాలెం మార్కెట్ వద్ద మలేరియా మాసోత్సవాల సందర్భంగా చేపట్టిన అవగాహన ర్యాలీలో ఆయన మాట్లాడారు. ర్యాలీలో మలేరియా, శానిటరీ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీహరిపురంలో మలేరియా మాసోత్సవ ర్యాలీ

భాజపా అధ్యక్షులు మాధవ్‌కు అభినందనలు

రాష్ట్ర భాజపా అధ్యక్షులు పీవీఎన్ మాధవ్‌కు మిఠాయి తినిపిస్తున్న పీఎస్సార్ మూర్తి, తదితరులు

సింధియా, న్యూస్‌టుడే : రాష్ట్ర భాజపా అధ్యక్షులుగా ఎన్నికైన పీవీఎన్ మాధవ్‌ను మంగళవారం హిందుస్థాన్ షిప్‌యార్డు గుర్తింపు యూనియన్ నాయకులు ప్రత్యేకంగా కలిసి అభినందించారు. ఈ మేరకు విజయవాడలో యూనియన్ ప్రధాన కార్యదర్శి పీఎస్సార్ మూర్తి, యూనియన్ నాయకులు గణేష్, కె.బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

గాజువాక, న్యూస్‌టుడే: భాజపా రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా నియమితులైన ఎంవీఎస్ మాధవ్‌ను విజయవాడలో మంగళవారం గాజువాక ప్రతినిధి బృందం ప్రత్యేకంగా అభినందించింది. గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు నేతృత్వంలో ఈ బృందం మాధవ్‌ను ఘనంగా సత్కరించింది.

నేడు ఆటోనగర్‌లో ఉచిత వైద్య శిబిరం

అక్కిరెడ్డిపాలెం(ఆటోనగర్), న్యూస్‌టుడే: ఆటోనగర్‌లో బుధవారం ఉచిత వైద్య శిబిరం జరుగుతుందని ఐలా సభ్యురాలు సీహెచ్ విశాలాక్షి ఒక ప్రకటనలో తెలిపారు. ఐలా కార్యాలయంలో ఐలా, వాసి, రైజ్ ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో శిబిరం జరుగుతుందన్నారు. పలు రకాల వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి మందులు పంపిణీ చేస్తారన్నారు. పారిశ్రామికవేత్తలు, పరిశ్రమల్లో పనిచేసే వారు, పరిసర కాలనీల ప్రజలు శిబిరంలో పాల్గొనాలని కోరారు.

విశ్రాంత ఉద్యోగులకు సత్కారం

గాజువాక, న్యూస్‌టుడే: బీసీ రోడ్డు పాఠశాల ఉపాధ్యాయులు బెహరా వెంకట నాగమణి ఉద్యోగ విరమణ సందర్భంగా ఆత్మీయ సమావేశం నిర్వహించారు. మంగళవారం బీసీ రోడ్డు కల్యాణ మండపంలో జరిగిన వేడుకలో కార్పొరేటర్ బీసెట్టి పాత్రుడు, ఎంఈఓ విశ్వనాథ్, మదర్ థెరిసా ట్రస్ట్ డైరెక్టర్ కోయిలాడ శ్రీనివాసరావు నాగమణిని సత్కరించి అభినందించారు.

★ గాజువాక జోనల్ కార్యాలయంలో నీటి సరఫరా విభాగం ఉద్యోగి గణపతి కృష్ణ, ట్యాక్స్ కలెక్టర్ వై.సత్యారావు పదవీ విరమణ సందర్భంగా జోనల్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో సత్కరించారు. జెడ్పీ శేషాద్రి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు ప్రశంసనీయం

అగనంపూడి, న్యూస్‌టుడే: అగనంపూడి ప్రాంతీయ ఆసుపత్రిలో జాతీయ వైద్యుల దినోత్సవం నిర్వహించారు. 85వ వార్డు తెదేపా అధ్యక్షుడు కర్రి దశేంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వైద్యుల సేవలను కొనియాడారు. సూపరింటెండెంట్ డాక్టర్ పి.గోపీకృష్ణ, ఏవో రవిరాజు, తెదేపా నాయకులు బి.సత్యనారాయణ, డొక్కా రమేష్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నడిరోడ్డుపై ఢిష్యుం.. ఢిష్యుం..

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక వంటిల్లు కూడలి అత్యంత రద్దీ మార్గం. విద్యాసంస్థలు, దుకాణాలు, వాణిజ్య సముదాయాలతో నిత్యం ట్రాఫిక్ ఉంటుంది. అలాంటి మార్గంలో మంగళవారం ఆవులు రోడ్డు మీద కొమ్ములతో కొట్టుకుంటూ భయానక వాతావరణం సృష్టించాయి. అటుగా వెళ్లేవారి మీద దాడికి యత్నించాయి. జనం భయపడి పరుగులు తీశారు. పశువులను యజమానులు రోడ్ల మీదే వదిలేస్తుండటంతో ఈ పరిస్థితి తలెత్తుతోందని ప్రజలు వాపోతున్నారు. వీటిని ఢీకొని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

ఘనంగా వైద్యుల దినోత్సవం

రక్తదాన శిబిరాలు ఏర్పాటు

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే : గాజువాకలో మంగళవారం పలుచోట్ల వైద్యుల దినం ఘనంగా నిర్వహించారు. దళ్లివాని పాలెం కూడలిలో దుర్గా శ్రీనివాస్ ఫ్యాబ్రికేషన్ ఆవరణలో ఉచిత కంటి, దంత వైద్య శిబిరం నిర్వహించారు. కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి ఈ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ నేత్రవ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. సంస్థ అధ్యక్షుడు జాగరపు శ్రీను అధ్యక్షత వహించారు. వాసన్ ఐ కేర్, వి.డెంటల్ వైద్యులు పాల్గొన్నారు.

★ గాజువాకలో ఇండస్ట్రియల్ బెల్టు ఇండియన్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వందేభారత్ బ్లడ్ బ్యాంక్ సౌజన్యంతో వైద్యులు రక్తదానం చేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు సత్యశేఖర్, కార్యదర్శి డాక్టర్ చిన, వందేభారత్ ప్రతినిధి వి.వినోద్‌బాలు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న దృశ్యం

బుజ్జాయి ఇక భద్రం

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను ప్రోత్సహించేందుకు గత తెదేపా ప్రభుత్వం బేబీ కిట్లు అందించింది. వీటితో నవజాత శిశువులను జాగ్రత్తగా ఇంటికి చేర్చేవారు. వైకాపా అధికారంలోకి వచ్చిన కొన్నాళ్ల తర్వాత ఈ పథకం పక్కన పెట్టేసింది. కూటమి ప్రభుత్వం మళ్లీ కిట్లను పంపిణీ చేసేందుకు సిద్ధమవుతోంది.

ఎక్కువమందికి లబ్ధి..: గోపాలపట్నం ప్రభుత్వ 30 పడకల ప్రసూతి ఆసుపత్రిలో ఏడాదికి 450 మందికి పైగా గర్భిణులు పేర్లు నమోదు చేసుకుంటున్నారు. ఎక్కువ మంది ఆసుపత్రుల్లోనే ప్రసవిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించే ప్రతి బిడ్డకూ 'ఎన్టీఆర్ బేబీ కిట్టు'ను ప్రభుత్వం అందించనుంది.

పేదలకు తగ్గనున్న భారం..: బయటి దుకాణాల్లో ఒక్కో కిట్టు రూ. 1000 చొప్పున విక్రయిస్తున్నారు. గోపాలపట్నం ఆసుపత్రికి ప్రసవాలకు వచ్చేవారు ఎక్కువ మంది గ్రామీణ ప్రాంత పేదలే ఉన్నారు. వీరు బయట కొనుగోలు చేయాలంటే ఆర్థిక భారమే. ఇలాంటి వారికి ప్రభుత్వ నిర్ణయంతో మేలు జరగనుంది.

రూ.1410 విలువైన వస్తువులు..: 19 వస్తువులతో రూ.1410 విలువ చేసే కిట్టును ప్రసవించిన తల్లికి ఇవ్వనున్నారు. ఇందులో దోమల నుంచి రక్షణ కల్పించే తెరతో పాటు బేబీ బెడ్, రెండు బేబీ డ్రెస్, టవల్స్, సబ్బులు, షాంపు, ఆయిల్, పౌడర్ ఉంటాయి.

త్వరలో అందుబాటులోకి వస్తాయి..: ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకున్న తర్వాత బిడ్డ సంరక్షణ కోసం ఎన్టీఆర్ బేబీ కిట్లను తల్లికి ఇస్తాం. ఉన్నతాధికారుల నుంచి సమాచారం వచ్చింది. కిట్లు సరఫరా అయ్యాక బాలింతలకు పంపిణీ చేస్తాం. –సుజాత, ఆసుపత్రి పర్యవేక్షకురాలు

జెట్టీ ప్రాజెక్టుపై సమీక్ష

జెట్టీ ప్రాజెక్టుపై సమీక్షిస్తున్న ఎమ్మెల్యే పల్లా, మత్స్యశాఖ అధికారులు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: యారాడ తీరంలో జెట్టీ, బ్రేక్‌వాటర్ ప్రాజెక్టు ఏర్పాటుపై మంగళవారం కేంద్ర, రాష్ట్ర మత్స్యశాఖల అధికారుల బృందం సమీక్షించింది. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు నేతృత్వంలో అధికారులు తీరాన్ని సందర్శించి జెట్టీ, బ్రేక్‌వాటర్ ప్రాజెక్టుకు అనువైన ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల జీవనోపాధికి, సముద్రంలో సురక్షిత వాతావరణం కల్పించేందుకు ఈ ప్రాజెక్టు ఎంతైనా అవసరమని గుర్తుచేశారు. గంగవరం పోర్టు వల్ల కోస్టల్ మెరైన్ ఎకో సిస్టం తీవ్రంగా దెబ్బతిందని, దీనివల్ల మత్స్యకారులకు ఉపాధిలేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రతినిధుల బృందం డైరెక్టర్ ఎండీ బెల్లియప్ప, ఏడీ గోపాలకృష్ణ, సీసీఐఈఎఫ్ అధికారులు దినేశ్‌కుమార్, ఆశాజ్యోతి, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, వార్డు ఇన్‌ఛార్జి కె. హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అఖిలపక్ష పోరుతో కార్మిక ప్రయోజనాలు సాకారం

సింధియా, న్యూస్‌టుడే: అఖిలపక్షంగా పోరు సాగిస్తేనే భవిష్యత్తులో కార్మిక ప్రయోజనాలు సాకారమవుతాయని సిటూ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గనాయుడు అన్నారు. 61వ వార్డు వెంకన్నపాలెం సిటూ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈనెల 9న జరిగిన సమ్మె విజయవంతం చేయాలన్నారు. ఇంటక్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగవల్లి నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు. గోడపత్రిక ఆవిష్కరించారు.

సమ్మె గోడపత్రికలను విడుదల చేస్తున్న అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు నాగభూషణం, జగ్గునాయుడు తదితరులు

అభివృద్ధి పనులపై జీవీఎంసీ కమిషనర్‌కు వినతి

కమిషనర్ కేతన్ గార్గ్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ జగన్, చిత్రంలో ఎమ్మెల్యే పల్లా

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ కమిషనర్‌గా నియమితులైన కేతన్ గార్గ్‌ను ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ కలిసి 87వ వార్డు అభివృద్ధిపై మంగళవారం వినతిపత్రం అందజేశారు. వడ్లపూడి ప్రధాన రహదారి, గాంధీబొమ్మ కూడలి నుంచి శ్మశానవాటిక వరకు రోడ్డు, ప్రధాన రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విన్నవించారు. వడ్లపూడి ప్రధాన రహదారి నిర్మాణంపై కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు కార్పొరేటర్ తెలిపారు.

అక్కిరెడ్డిపాలెం(బీహెచ్‌పీవీ), న్యూస్‌టుడే : జీవీఎంసీ 68వ వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష, లతీశ్ దంపతులు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్‌ను కలిశారు. వార్డు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు.

ఆర్టీసీ టికెట్ ఛార్జీలు 10 శాతం తగ్గింపు

అధికారులు, సిబ్బందితో సమావేశమైన ఆర్‌ఎం అప్పలనాయుడు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : విశాఖపట్నం నుంచి విజయవాడ, హైదరాబాద్, రాజమహేంద్రవరం, అమలాపురం వెళ్లే అమరావతి, ఇంద్ర, నైట్ రైడర్ శీతల బస్సుల్లో టికెట్ ఛార్జీలు 10 శాతం తగ్గించినట్లు ఆర్‌ఎం బి. అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ... ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం సంస్థ అధికారులు, సూపర్‌వైజర్లతో సమావేశమయ్యారు. గిరి ప్రదక్షిణ భక్తుల తరలింపునకు అవసరమైన బస్సుల్ని సిద్ధం చేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమావేశంలో చీఫ్ మెకానికల్ ఇంజినీర్ కె.రాజశేఖర్, డిప్యూటీ ట్రాఫిక్ మేనేజర్ కె.పద్మావతి, డిపో మేనేజర్లు పాల్గొన్నారు.

మూసుకుపోయిన మార్గం.. ఒకటే దుర్గంధం..

కణితిరోడ్డులో నిలిచిన మురుగు

గాజువాక, న్యూస్‌టుడే: గాజువాక 66వ వార్డు కణితి మార్కెట్‌ను ఆనుకుని ఇందిరాకాలనీ, అజీమాబాద్, కైలాస్‌నగర్‌లు ఉన్నాయి. ఇటీవల జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు పలుచోట్ల సీసీ డ్రైన్లు నిర్మించారు. అయితే తగిన అవుట్‌లెట్లు లేక మురుగునీరు ముందుకు పారడం లేదు. దీనికి తోడు నివాసితులు, దుకాణదారులు కాలువలపై సిమెంట్ పలకలు వేసి మురుగు మార్గాన్ని మూసేశారు. ఏమాత్రం వర్షాలు కురిసినా కాలువల నీరంతా రోడ్లపైనే పారుతోంది. పరిస్థితి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని డ్రైనేజీలను మెరుగుపర్చాలని వీరంతా కోరుతున్నారు.

డ్రైనేజీ దుస్థితి

ఇంకా తెరుచుకోలేదు..

విశాఖ విమల విద్యాలయం

ఉక్కునగరం (స్టీల్ సెక్టారు-3)న్యూస్‌టుడే: ఉక్కు నగరం విశాఖ విమల విద్యాలయం ఇంకా తెరుచుకోలేదు. వారం రోజుల క్రితం పాఠశాలను ప్రారంభించేందుకు అటు ఆర్‌సీఎం డయాసిస్, ఇటు ఉక్కు యాజమాన్యం చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. చర్చలు సానుకూలంగా సాగడంతో పాఠశాల ప్రారంభమవుతుందని అందరూ భావించారు. ఆ మరుసటి రోజు నుంచే బడి బాట పట్టవచ్చని విద్యార్థులు సంతోషించారు.

★ అయితే అది జరగలేదు. ఎంవోయూ ఇస్తేనే ప్రారంభించగలమని డయాసిస్ చెప్తోంది. ఇప్పటి వరకు పాఠశాల తెరవకపోవడం ఏమిటని రాష్ట్ర విద్యాశాఖ అధికారులు గానీ, ఉక్కు అధికారులుగానీ ప్రశ్నించడం లేదు.

★ ఇప్పటికే పాఠశాల నుంచి సుమారు 500మందికి పైగా టీసీలు తీసుకున్నారని సమాచారం. తమ పిల్లల పరిస్థితి ఏమిటని మిగతా విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

గోపాలపట్నంలో సినిమాలు

నరసింహ: కన్నప్ప, సుకన్య: కుబేర, సౌజన్య: మార్గన్

నిర్యాణము

మంచితనానికి మారుపేరుగా, ఆప్యాయత, అనురాగాలతో సమాజసేవే పరమావిధిగా, ఎదుటివారికి సహాయం చేసి వారి మోహంలో చిరునవ్వులు పూయిస్తూ.. అందరి హృదయాలలో నిలిచిన మా తండ్రి గారు శిర్లాం ప్రభాకరరావు గారు తేది.21.06.2025 ఉదయం 7 గంటలకు (జ్యేష్ఠ బహుళ ఏకాదశి) శనివారం నాడు శివైక్యం చెందినారు. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

శ్రీ శిర్లాం ప్రభాకరరావు గారు
టిడిపి సీనియర్ నాయకులు, 73వ వార్డు
జననం: 10-08-1960 మరణం: 21-06-2025

కుమారులు-కోడళ్ళు: శిర్లాం విద్యాసాగర్ - రాధిక
శిర్లాం నాగ వెంకట శ్రావణ సతీష్ - లతశ్రీ
మనుమరాళ్ళు: శిర్లాం సాయి సృజన, శిర్లాం తీర్థ వర్షిణి మరియు బంధుమిత్రులు

పెద్దకర్మ: తేది.02.07.2025 (బుధవారం) మరియు వైకుంఠ సమారాధన సింహగిరి కాలనీ, గాజువాక, విశాఖపట్నం నందు జరుగును. ఫోన్: 83283 96372

(c) eenadu

ఈనాడు
విజయనగరం
బుధవారం జులై 2, 2025

క్వాంటమ్.. విజ్ఞాన యానం



ఇంజినీరింగ్ విద్యలో ఇక మైనర్ కోర్సు
అమలుకు సిద్ధమైన జేఎన్‌టీయూ

న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

క్వాంటమ్ కంప్యూటింగ్.. ప్రస్తుతం ఎక్కడ విన్నా ఇదే పేరు.. ఆధునిక సాంకేతికత, అత్యాధునిక పరిజ్ఞానంతో పనిచేసే వ్యవస్థే ఈ విధానం. రెప్పపాటులోనే పని పూర్తిచేసే ఈ కంప్యూటర్లు రాష్ట్రంలో త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. ఆ దిశగా ఇప్పటికే 'క్వాంటమ్ వ్యాలీ' పేరుతో కూటమి ప్రభుత్వం ముందుకెళుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరంలోనే ఇంజినీరింగ్, డిగ్రీలో దీనిని మైనర్ కోర్సుగా పరిచయం చేసేందుకు విద్యాశాఖ అడుగులు వేస్తోంది. అందులో భాగంగా విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం అమలుకు సిద్ధమైంది.

3 క్రెడిట్లు..
విద్యాలయం: జేఎన్‌టీయూ గురజాడ
అనుబంధ కళాశాలలు: 26
కోర్సుకు ఇచ్చే క్రెడిట్లు: 03
సిలబస్ అంశాలు: అల్గారిథమ్స్, హార్డ్‌వేర్, మెమరీ, క్వాంటమ్‌తో కూడిన ఏఐ
ఎవరు చేయవచ్చు: కంప్యూటర్ సైన్స్‌తో పాటు అన్ని బ్రాంచుల విద్యార్థులు అర్హులు

బీటెక్‌లో..

ఇంజినీరింగ్ విద్యలో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ఈ ఏడాది మైనర్ కోర్సుగా పరిచయం చేస్తున్నారు. జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయంలో మూడు, నాలుగో సంవత్సరం విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. వీరు ఏదో ఒక సంవత్సరంలో ఈ కోర్సును చదువుకునేలా ఐచ్ఛికం చేశారు. సిలబస్ రూపకల్పన పూర్తయింది. ఈ కంప్యూటింగ్ గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, సీఎస్ఈ(ఏఐ)తో మిళితమై ఉంటుంది. విశ్వవిద్యాలయం పరిధిలో 26 అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలలకు సిలబస్‌ను అందించారు. ప్రత్యేకించి రిసోర్స్ పర్సన్లు లేకపోవడంతో అన్ని అనుబంధ కళాశాలల ఎఫ్‌డీపీ(ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం)ని నిర్వహించారు. 2000 మంది ఆచార్యులకు మరోసారి శిక్షణ ఇవ్వనున్నారు.

డిగ్రీలో ఇలా..

సింగిల్ మేజర్ విధానం అమల్లో ఉంది. ప్రస్తుతం రెండు ప్రధాన సబ్జెక్టులను చదువుతున్నారు. ఇక నుంచి డబుల్ మేజర్ విధానం తీసుకొచ్చే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది. మేజర్‌తో పాటు మైనర్ కోర్సులను కూడా చదవాల్సి ఉంటుంది. సీఎస్‌సీ విద్యార్థులకు తప్పనిసరి. ఉదాహరణకు.. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులు.. కంప్యూటర్ సైన్స్, గణితం సబ్జెక్టులను రెండు మేజర్లుగా చదువుతున్నారు. వీరంతా ఇప్పుడు మైనర్ కోర్సు కింద క్వాంటమ్ కంప్యూటింగ్ తీసుకోవాలి. త్వరలో అన్ని గ్రూపుల వారికి అందించే అవకాశం ఉందని **జేఎన్‌టీయూ ఉపకులపతి రాజ్యలక్ష్మి** తెలిపారు. విద్యార్థులతో పాటు తాము నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ఈ మేరకు కార్యశాలలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తు అంతా ఏఐ అనుసంధానిత క్వాంటమ్‌దేనని ఇంజినీరింగ్ విద్య నిపుణుడు **ఆర్.రాజేశ్వరరావు** వెల్లడించారు. ఈ కోర్సుకు మూడు క్రెడిట్లు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

రాజ్యలక్ష్మి రాజేశ్వరరావు

వాట్సాప్ గవర్నెన్స్ సేవల విస్తరణకు చర్యలు

మంత్రి శ్రీనివాస్

గజపతినగరం, న్యూస్‌టుడే: వాట్సాప్ గవర్నెన్స్ సేవల విస్తరణకు ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకున్నారని, ఆగస్టు 15 నుంచి 300 నుంచి 700కు విస్తరించనున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం గజపతినగరంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 'గత ప్రభుత్వం పింఛన్లకు నెలకు రూ.1,800 కోట్లు ఖర్చు చేస్తే.. ప్రస్తుతం రూ. 2,700 కోట్లు వెచ్చిస్తున్నాం. గత ప్రభుత్వం అయిదేళ్లలో అన్ని శాఖలను విస్మరించి, అభివృద్ధిని భూస్థాపితం చేసింది. ఏడాదిలో అన్ని శాఖలకు నిధులు కేటాయించి, ప్రజలకు సేవలు అందిస్తున్నాం. పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉపాధి రానుంది' అని ఆయన చెప్పారు.

నేటినుంచి ఇంటింటికీ తెదేపా

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంపీ కలిశెట్టి, ఐవీపీ తదితరులు

ఈనాడు, విజయనగరం, న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్: సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం నుంచి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అశోక్‌బంగ్లాలో మంగళవారం డీసీసీబీ ఛైర్మన్ నాగార్జున, ఎమ్మెల్యే అదితి గజపతిరాజుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. అంతకుముందు నాయకులతో కలిసి సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. బూత్ పరిధిలోని నాయకులు రోజూ 35 నుంచి 50 కుటుంబాలను కచ్చితంగా కలవాలన్నారు. కరపత్రాన్ని అందజేస్తున్న ఫొటోను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, ఏడాది పాలనపై అభిప్రాయం తెలుసుకోవాలని సూచించారు. సమస్యలు ప్రస్తావిస్తే నమోదు చేయాలన్నారు. మండలాధ్యక్షులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జులు విజయవంతానికి కృషిచేయాలని నాగార్జున, అదితి కోరారు. నాయకులు ఐవీపీ రాజు, ఐ. వరప్రసాద్, బంగారుబాబు, స్వర్ణలత, రవి, కోదండరావు పాల్గొన్నారు.

రానున్నవి మంచి రోజులు...: ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని తెదేపా పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. బుధవారం నుంచి 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం ప్రారంభం సందర్భంగా 'ఈనాడు'తో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి చేసింది చెబుతామన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం ఎంత భ్రష్టుపట్టిందో, ఏడాదిలో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలకు వివరిస్తామన్నారు. రానున్నవి మంచి రోజులని చెబుతామన్నారు.

8 నుంచి సీటీయూలో తక్షణ ప్రవేశాలు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం(సీటీయూ)లో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి పీజీ కోర్సుల్లో ఖాళీ సీట్లకు ఈనెల 8, 9వ తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఉప కులపతి తంత్రవాహి శ్రీనివాసన్ ఓ ప్రకటనలో తెలిపారు. 8న రసాయనశాస్త్రం, బయో టెక్నాలజీ, ఎంబీఏ, 9న ఎంఏ ఆంగ్లం, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, సోషియాలజీ, ట్రైబల్ స్టడీస్, సోషల్ వర్క్ కోర్సుల్లో ప్రవేశాలు ఉంటాయని, ఆసక్తిగలవారు ఉదయం 10 గంటలకు విద్యార్హత ధ్రువపత్రాలతో హాజరుకావాలని, ఇతర వివరాలకు www.ctuap.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

స్ఫూర్తిగా నిలవాలి

నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: రానున్న తరానికి ప్రస్తుతం పనిచేస్తున్న ఉద్యోగులు స్ఫూర్తిగా నిలవాలని ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. పోలీసు శాఖలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన పోలీసు కంట్రోల్ రూమ్ ఎస్సై ఎం.వేణుగోపాల స్వామి, కె.తిరుమలరాజు, సర్దార్ ఖాన్, ఏఎస్సై ఆర్‌వీఏ.నర్సింగరావు, ఏఆర్ ఎస్సై గుంపస్వామిని మంగళవారం తన కార్యాలయంలో సత్కరించారు. సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి, మంచి గుర్తింపు తెచ్చుకున్నారని కొనియాడారు. ఏఎస్పీ పి.సౌమ్యలత, ఏఆర్ ఏఎస్పీ జి.నాగేశ్వరరావు, ఏఆర్ డీఎస్పీ వై.రవీంద్రారెడ్డి, ఎస్‌బీ సీఐలు ఏవీ.లీలారావు, ఆర్‌వీకే.చౌదరి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ వకుల్ జిందాల్

నూజివీడులోనే శ్రీకాకుళం, ఒంగోలు
ట్రిపుల్ ఐటీ పీయూసీ తరగతులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం, ఒంగోలు ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లకు చెందిన పీయూసీ తరగతులను నూజివీడు క్యాంపస్‌లోనే నిర్వహించేందుకు ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు క్యాంపస్‌లో వసతి గృహాలు, తరగతి గదులను ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ ఆచార్య అమరేంద్రకుమార్ ఆధ్వర్యంలో సిద్ధం చేస్తున్నారు. గతంలో శ్రీకాకుళం ఇంజినీరింగ్ విభాగాన్ని శ్రీకాకుళం క్యాంపస్‌కు తరలించేందుకు నిర్ణయించారు. 2, 3 తేదీల్లో శ్రీకాకుళం క్యాంపస్ విద్యార్థులకు, 4, 5 తేదీల్లో ఒంగోలు క్యాంపస్ విద్యార్థుల ప్రవేశాల ప్రక్రియను నూజివీడులోనే నిర్వహిస్తారు. గైర్హాజరైన విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని రెండో కౌన్సెలింగ్‌ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే జులై 14 నుంచి తరగతులు ప్రారంభిస్తామని రిజిస్ట్రార్ ప్రకటించారు.

నిధులు బొక్కేసి.. అక్రమాలతో కప్పేసి..

ఉపాధి హామీ పథకంలో అవినీతి ఊట

ఈనాడు, విజయనగరం

గ్రామీణులకు పని కల్పించి, ఆర్థిక స్థిరత్వం కల్పించేలా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకం అక్రమార్కులకు వరమైంది. వలస వెళ్లినవారు, చనిపోయిన వారి పేరున తప్పుడు మస్తర్లు వేసి నిధులు పక్కదారి పట్టించారు. గత ప్రభుత్వాల హయాంలో జరిగిన అవినీతి తవ్వేకొద్దీ ఊరినట్లు సామాజిక తనిఖీల్లో బయటపడినా చర్యల్లేవు.

ఉపాధి పథకంలో ఎక్కువగా చెరువుల్లో పూడికతీత, కందకాల తవ్వకం పనులు చేపట్టారు. గత ప్రభుత్వ పాలనలో పనిలోకి రాని వేతనదారుల పేరిట దొంగ మస్తర్లు, అధిక కొలతలు, చేసిన పనులే మళ్లీ చేసి దస్త్రాల్లో నమోదు చేశారు. ఎంపీడీవోలు, ఏపీవోల నుంచి క్షేత్ర స్థాయి సిబ్బంది వరకు ఇందులో పాత్ర ఉన్నట్లు సామాజిక తనిఖీల్లో బయటపడింది. ఒక్కో తనిఖీకి రూ.50 వేలు నుంచి రూ.లక్ష వసూలు చేసినట్లు ఫిర్యాదులొచ్చినా.. పర్యవేక్షణాధికారి స్పందన లేదని ఆరోపణలున్నాయి.

వీరూ వేతనదారులే..

భోగాపురం మండలంలో 2023-24లో చేపట్టిన ఉపాధి పనుల్లో మృతులు, పరిశ్రమల కార్మికులు, వలసదారులు పనులు చేసినట్లు మస్తర్లు వేసి సుమారు రూ.45 లక్షలు స్వాహా చేశారు. గత డిసెంబరులో జరిగిన సామాజిక తనిఖీలో ఈ అక్రమాలు వెలుగుచూశాయి. లింగాలవలస, భోగాపురానికి చెందిన ఓదూరు పాప, శీల సూరి, ఎరుబోతు గౌరమ్మ మృతి చెందినా పనులు చేసినట్లు దస్త్రాల్లో చూపారు. కవులువాడలో కొత్త చెరువు, కొయ్యవాని చెరువుల్లో పనులు చేయకుండా రూ.20 లక్షలు కూలీల ఖాతాల్లో జమ చేసి, ఈ మొత్తాన్ని మేట్లు, క్షేత్ర సహాయకులు, కూలీలు పంచుకున్నారు. ఇతర గ్రామాల కూలీల పేరిట మస్తర్లు వేసి రూ.18 లక్షలు అక్రమాలకు పాల్పడ్డారు. మొక్కలు నాటకుండా, వెల్‌నెస్ భవనం నిర్మించకుండా నిధులు అందుకున్నారు.

తిన్నది ఎక్కువ.. కక్కింది తక్కువ..

2008-09 నుంచి 2023-24 వరకు ఉమ్మడి జిల్లాలో చేపట్టిన 459 తనిఖీల్లో 7,053 మంది ఉద్యోగులు అక్రమాలకు పాల్పడి, రూ.2,94,57,582 మింగేసినట్లు తేల్చారు. ఇందులో రూ.1,51,04,434 రికవరీ చేయగా, ఇంకా రూ.1,42,53,113 ఉంది. 'నీరు-చెట్టు' పథకం కింద 65 మంది రూ.2,76,89,516 స్వాహా చేశారు. ఇందులో జలవనరుల శాఖ ఏఈలు, ఏపీవో, బీపీఎం, డీఈఈ, ఈఈ, ఈసీ, ఎఫ్ఏ, పీవో, సర్పంచులు, టీఏలు భాగస్వాములయ్యారు. అన్ని కోణాల్లో విచారించి 29 మంది రూ.28,02,488 పక్కదారి పట్టించినట్లు గుర్తించారు. వారిలో 27 మంది నుంచి రూ.25,93,295 రికవరీ చేశారు. 'నిధుల దుర్వినియోగంపై సామాజిక తనిఖీల్లో రుజువైన ఉద్యోగుల వేతనాల నుంచి రికవరీ చేస్తున్నాం. కొందరిపై చర్యలు తీసుకుంటున్నాం. గతంలో 'నీరు-చెట్టు' పథకం కింద నిధుల దుర్వినియోగంపై జలవనరుల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది..' అని జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారులు పేర్కొన్నారు.

ఇష్టారీతిన చెల్లింపులు

జిల్లాల విభజనకు ముందు సాలూరు మండలంలో 2019-20 నుంచి 2021-22 వరకు జరిగిన పనుల వద్ద వర్క్‌సైట్ బోర్డుల ఏర్పాటుకు రూ.74.49 లక్షలు చెల్లించారు. ఇందులో రూ.44.95 లక్షలు జీజీఐ ఖాతాలో, మిగిలిన రూ.29.54 లక్షలు గ్రామ పంచాయతీ సహా పలువురి వ్యక్తిగత ఖాతాల్లో జమ చేశారు. బోగస్ సంస్థ పేరిట మెంటాడ మండల అధికారులు బోర్డులు కొనుగోలు చేశారని విచారణలో బయటపడినా చర్యలు తీసుకోలేదు. పూసపాటిరేగ మండలంలో శ్మశానవాటికలు అభివృద్ధి చేయకుండా డబ్బులు చెల్లించారు. మేట్ల శిక్షణ పేరిట కొందరు ఏపీవోలు డబ్బులు దారిమళ్లించారు. నామమాత్రపు చర్యలే ఉన్నాయి.

www.JANAKULA.IN

దారంతా మడుగు.. వేసేదెలా అడుగు?

కాలనీ ప్రధాన రహదారి దుస్థితి

బురదలో నిలిచిపోయిన ఆటో

ఎస్.కోట పట్టణంలోని పుణ్యగిరి సమీపంలోని జగనన్న కాలనీలో రోడ్డు అధ్వానంగా తయారైంది. ఇటీవల కురిసిన వర్షాలకు బురదమయమైంది. కనీసం నడిచి వెళ్లలేని దుస్థితి. బైకు, ఆటో చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ పడిపోతామేమోనని బిక్కుబిక్కుమంటూ వెళ్తున్నారు. అత్యవసరమైతే అంబులెన్సు కూడా రాలేని పరిస్థితి. విషయం మండల ఇంజినీరింగ్ అధికారి సత్యనారాయణ వద్ద ప్రస్తావించగా.. ప్రస్తుతం కాలువ పనులు జరుగుతున్నాయని, రహదారులకు సంబంధించి ప్రతిపాదనలు పంపించాల్సి ఉందన్నారు. - న్యూస్‌టుడే, శృంగవరపుకోట

రాజాంలో తాగునీటికి తిప్పలు

రెండ్రోజులుగా నిలిచిన సరఫరా

పర్యవేక్షిస్తున్న మున్సిపల్ ఏఈ వెంకటరామరాజు

రాజాం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలో తాగునీటి ఇబ్బందులు చుట్టుముట్టాయి. మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తుండడంతో పాటు రేగిడి మండలం సంకిలి నాగావళి నదీ సమీపంలోని బావుల వద్ద మోటార్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో పరిస్థితి పూర్తిగా చేయిదాటింది. కొన్ని ప్రాంతాలకు నాలుగు, మిగిలిన ప్రాంతాలకు రెండ్రోజులుగా సరఫరా నిలిచిపోవడంతో వేలమంది ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్తు నియంత్రికలో సమస్యలు తలెత్తడంతో నది నుంచి నీటిని తోడేందుకు వీలు కాలేదు. మంగళవారం వేకువజాము వరకు ఈపీడీసీఎల్ సిబ్బంది లైన్ల పరిశీలనలో ఉన్నారు. పురపాలిక ఏఈ పర్యవేక్షించారు. ఎట్టకేలకు విద్యుత్తు సమస్య పరిష్కరించడంతో మంగళవారం నుంచి మోటార్ల ద్వారా నీటిని తోడి రాజాంలోని ట్యాంకులు నింపుతున్నారు. బుధవారం నుంచి సరఫరా చేస్తామని కమిషనర్ రామ అప్పలనాయుడు తెలిపారు.

అక్కడ వదిలేసి.. ఇక్కడ నీళ్లిస్తారా?

★ పదేళ్లుగా తాటిపూడి లీకులు
★ చిట్టడవుల్లా కాలువలు

షట్టర్లు దెబ్బతినడంతో వృథాగా పోతున్న నీరు

గంట్యాడ, గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజల సాగు, తాగునీటి అవసరాలకు 57 ఏళ్ల క్రితం గోస్తనీ నదిపై తాటిపూడి జలాశయాన్ని నిర్మించారు. కొన్నేళ్లుగా నిర్వహణ లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. షట్టర్లు దెబ్బతిని, పదేళ్లుగా నీరు వృథాగా పోతోంది. మరోపక్క సాగునీటి కాలువలు చిట్టడవుల్ని తలపిస్తున్నాయి. ఈ సమస్యలు పరిష్కరించకుండానే బుధవారం నీరు విడుదల చేయడానికి అధికారులు సన్నాహాలు చేయడంతో రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

★ **జలాశయం:** తాటిపూడి ★ **గరిష్ఠ నీటిమట్టం:** 297 అడుగులు ★ **లక్ష్యం:** గంట్యాడ, ఎస్.కోట, జామి మండలాల్లోని 35 గ్రామాల పరిధిలోని 15,365 ఎకరాలకు సాగునీరు, విశాఖ, ఎస్.కోటకు తాగునీరు ★ **సాగునీటి సంఘాలు:** పది ★ **కావాల్సిన లస్కర్లు:** సుమారు 14 మంది, ★ **ప్రస్తుతం ఉన్నది:** సున్న

● 2011-16లో జైకా నిధులు రూ.23 కోట్లతో 11 కి.మీ మేర సిమెంటు లైనింగ్, ఫ్లోరింగ్ చేయాల్సి ఉన్నప్పటికీ.. పనులు పూర్తికాలేదు. దీనివల్ల చివరి ఆయకట్టుకు నీరు అందని పరిస్థితి.

ఇవీ సమస్యలు

● మధుపాడకు వెళ్లే ఎద్దోడు మదుము, పీఎస్ ఛానల్‌పై మదుములు, తూములు, షట్టర్లకు మరమ్మతులు చేయాలి. ● బోనంగి వద్ద మదుములు నిర్మించాలి. దడి చెరువు నుంచి వెలగాడ, తామరాపల్లికి నీరు అందడం లేదు. ● సీతారాంపురం, పెంటశ్రీరాంపురం గ్రామాల మధ్య ఉన్న ఏడు కంతల (పాయలు) కాలువ, నల్లచెరువు, డివిజన్ డ్యామ్, జామి, అలుగుబిల్లి, గోపాలపల్లి, జాగరం కాలువలపై ఉన్న డ్యామ్ పనులు చేయాలి.

నిల్వ ఉండక ఇబ్బందులు

జలాశయం రెగ్యులేటర్, స్పిల్‌వే బాటమ్ సీళ్లు, రోకర్ ఆరమ్‌లు పని చేయడం లేదు. 365 రోజులు నీరు వృథాగా పోతోంది. కొత్త షట్టర్లు 10 ఏళ్లుగా గట్టుపై పడి ఉన్నాయి. సకాలంలో వర్షాలు పడకపోతే నీటి నిల్వ తగ్గి సాగు నీరు అందని పరిస్థితి.

షట్టర్లు అమర్చుతాం..

షట్టర్ల మరమ్మతులకు రూ.8 లక్షలు మంజూరయ్యాయి. నిపుణులు వచ్చిన వెంటనే పనులు చేయిస్తాం. జలాశయం ఆధునికీకరణకు ప్రతిపాదనలు పంపాం. మదనాపురం వద్ద పూడిక తీశాం.
- **హేమ్‌కుమార్, తాటిపూడి, ఏఈ, కె. జగన్నాథరావు, ఆయకట్టు సంఘం అధ్యక్షుడు, తాటిపూడి**

గండ్లు పూడ్చితేనే గండం తప్పేది

రెండేళ్లుగా మరమ్మతులకు నోచుకోని కాలువ

సంతకవిటి మండలంలోని మడ్డువలస ఉపకాలువలకు రెండేళ్ల కిందట పడిన గండ్లు ఇవి. మరమ్మతులు చేపట్టకపోవడంతో ఎంఆర్, ఎస్ఆర్.అగ్రహారాలు, చింతలపేట, షాలీపేట, మల్లయ్యపేట, మంతిన తదితర గ్రామాల్లోని వందల ఎకరాలకు సాగునీరు అందడం లేదు. మరోవైపు భారీవర్షాలకు సమీపంలోని పొలాలు, గ్రామాలు ముంపుబారిన పడుతున్నాయి. 24 ఎల్ కాలువదీ ఇదే పరిస్థితి. శ్రీహరినాయుడుపేట వద్ద ఏర్పడిన గండి గురించి అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని గోళ్లవలస సర్పంచి దాలినాయుడు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మడ్డువలస ప్రాజెక్టు డీఈఈ నాగేశ్వరరావును వివరణ కోరగా.. పూడ్చివేత పనులు చేస్తున్నామని, ఉపకాలువల మరమ్మతులకు ఇంకా నిధులు రాలేదన్నారు. - న్యూస్‌టుడే, సంతకవిటి

చూడు సారథి.. ప్రమాదానికిదే వారధి

సంతకవిటి మండలంలోని పీజేపేట, శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం పరిధిలోని నారాయణపురం గ్రామాల మధ్య ర.భ.శాఖ ప్రధాన రహదారిలో నారాయణపురం ఆనకట్ట ఎడమ ప్రధాన కాలువపై ఉన్న శిథిల వంతెన ఇది. వారధికి ఇరువైపులా రక్షణ గోడలు కూలిపోయాయి. పైకప్పు పెచ్చులూడుతోంది. ఇది ఎప్పుడు కుప్ప కూలి.. ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటుగా నిత్యం భారీ ఇసుక లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ముప్పు తప్పదు. ఈ సేతువు లేకుంటే రెండు జిల్లాల ప్రజల రాకపోకలు నిలిచిపోతాయి. శిథిల వంతెన స్థానంలో కొత్తది నిర్మించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరైన వెంటనే నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆర్అండ్‌బీ ఏఈ ఆంజనేయ నాయకర్ తెలిపారు. - న్యూస్‌టుడే, సంతకవిటి

ఈ రోడ్లు.. ఇంతేనట

కూనేరు రోడ్డులోని చోళపదం వద్ద ఇలా..

ఉమ్మడి జిల్లాలోని పలు ప్రధాన రహదారులు అధ్వానంగా దర్శనమిస్తున్నాయి. ఏళ్లుగా వాటి పరిస్థితి అలానే ఉన్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. పార్వతీపురం నుంచి కొరాపుట్ వెళ్లే మార్గంలో చినబొండపల్లి వంతెన వద్ద చినుకు పడితే చోదకులకు వణుకు పుడుతోంది. కొరాపుట్, జయపురం(ఒడిశా), జగదల్‌పూర్(ఛత్తీస్‌గఢ్), పార్వతీపురం, మక్కువ మండలాల వారికి ఇదే ప్రధాన మార్గం. రోజూ 500లకుపైగా వాహనాలు తిరుగుతాయి. నిర్వహణ లేకపోవడంతో ఇలా ఎక్కడికక్కడే భారీ గుంతలు ఏర్పడ్డాయి. వర్షం పడితే ప్రమాదాలు జరుగుతున్నాయి. మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించామని ర.భ.శాఖ డీఈఈ అప్పాజీ తెలిపారు. ★ మరోవైపు పార్వతీపురం నుంచి కూనేరు వెళ్లే రాష్ట్రీయ దారిదీ ఇదే దుస్థితి. మంగళవారం చోదకులు అష్టకష్టాలు పడ్డారు. - న్యూస్‌టుడే, కొమరాడ, పార్వతీపురం గ్రామీణం

చినబొండపల్లిలో..

మంగమ్మ బిడ్డ నవ్వాడు

80 రోజుల తర్వాత నిలిచిన ప్రాణం
పార్వతీపురం ఆసుపత్రి వైద్యుల ఘనత

మంగమ్మకు డ్రైఫ్రూట్స్ ఇస్తున్న పర్యవేక్షకురాలు నాగశివజ్యోతి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: మగబిడ్డ జన్మించాడన్న ఆనందం ఆ అమ్మ కళ్లలో కొన్ని క్షణాలే ఉన్నాయి. తక్కువ బరువుతో పుట్టిన పసికందును చూసి తల్లిదండ్రులతో పాటు వైద్యులూ ఆశలు వదిలేశారు. చివరి ప్రయత్నంగా జిల్లా ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ నవజాత శిశు కేంద్రంలో వైద్యులు చేసిన పోరాటంతో ఆ బిడ్డ ముఖంలో చిరునవ్వులు చిందాయి.

కొమరాడ మండలంలోని జాల గ్రామానికి చెందిన గిరిజన దంపతులు చిన్నారావు, మంగమ్మ. ఆమెకు నెలలు నిండక ముందే నొప్పులు రావడంతో కూనేరు రామభద్రపురం పీహెచ్‌సీలో చేర్పించారు. ఏప్రిల్ 11న మగబిడ్డ జన్మించారు. కేవలం 730 గ్రాముల బరువుతో పాటు శ్వాసకోశ లోపం, రక్తంలో సూక్ష్మ జీవుల వృద్ధి, నిద్రలో శ్వాస ఆగిపోవడం, కండర సంబంధిత సమస్యలు వెంటాడాయి. దీంతో పార్వతీపురంలోని జిల్లా ఆసుపత్రిలో ఉన్న నవజాత శిశు కేంద్రానికి తరలించారు. అక్కడ 80 రోజులు చికిత్స అందించగా ఆరోగ్యం మెరుగు పడటంతో మంగళవారం ఇంటికి పంపించారు.

వైద్యం ఎలాగంటే.. శిశువుకు ఎక్కువ రోజులు కృత్రిమ శ్వాస (ఆక్సిజన్) అందిస్తూ ఇంట్రావెనస్ యాంటీబయాటిక్స్ ద్వారా ఇన్‌ఫెక్షన్లను నివారించారు. కంగారూ మదర్ కేర్ ద్వారా శిశువు తాప నియంత్రణ, తల్లి బంధం పెంపొందించడం, వినికిడి, నేత్ర సంబంధ స్క్రీనింగులతో వైద్యం అందించారు. దీంతో బిడ్డ బరువు 1.6 కిలోలకు చేరుకుంది. అన్ని రకాల సమస్యల నుంచి బయట పడినట్లు **ఆసుపత్రి పర్యవేక్షకురాలు నాగశివజ్యోతి** తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవల సామర్థ్యానికి ఈ కేసు నిదర్శనమన్నారు. నవజాత శిశు కేంద్రం వైద్యులు గణేష్ చైతన్య, రాజీవ్, చిన్న పిల్లల వైద్యులను ఆమె అభినందించారు. బిడ్డను ఇంటికి తీసుకెళ్తూ ఆ గిరిజన దంపతులు వైద్య బృందానికి ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు.

వడివడిగా వాడల అభివృద్ధి

బొబ్బిలి, న్యూస్‌టుడే: ప్రతి నియోజకవర్గాన్ని పారిశ్రామికవాడగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం అడుగులు వేసింది. ముందుగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు నెలకొల్పేందుకు అడుగులు వేసింది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నెల్లూరు జిల్లా ఆత్మకూరు నుంచి వర్చువల్‌గా ఎంఎస్ఎంఈలకు శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా అన్ని నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసేందుకు అధికారులు స్థలాలను సేకరించారు. తాజాగా బొబ్బిలి, ఎస్.కోట, నెల్లిమర్ల, గజపతినగరం నియోజకవర్గాల్లో పార్కుల అభివృద్ధికి రూ.28 కోట్లతో ప్రభుత్వం టెండర్లు పూర్తి చేసింది. ఒక్కో చోట రూ.7 కోట్లతో త్వరలోనే పనులు ప్రారంభించనున్నారు. దీంతో నిరుద్యోగులకు ఆశలు చిగురించాయి.

ఇవి కల్పిస్తారు

★ గ్రామీణ ప్రాంతాల్లో 20 ఎకరాలకు తక్కువ కాకుండా పార్కు ఏర్పాటు ★ పట్టణ ప్రాంతాల్లో తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ పరిశ్రమలు ★ ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్సు(ఎఫ్ఎఫ్‌సీ)ల నిర్మాణం ★ షెడ్లు నిర్మించి విద్యుత్తు, నీటి వసతి వంటి మౌలిక సదుపాయాల కల్పన ★ ఉత్పత్తుల మార్కెటింగుకు ప్రభుత్వం చొరవ ★ ఆసక్తి కలిగిన వారు పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం ★ రైతులు కూడా సొంత భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే వెసులుబాటు ★ ప్లగ్ అండ్ పే విధానంలో అన్ని రకాల సదుపాయాల అమలు

రామభద్రపురం మండలం కొట్టక్కిలో గుర్తించిన స్థలం

త్వరలో పనుల ప్రారంభం

రాజాం, చీపురుపల్లి, విజయనగరంలో టెండరు పిలిచేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. స్థలాల గుర్తింపు కొలిక్కి వచ్చింది. టెండర్లు పూర్తయిన చోట కొన్ని రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహికులు ముందుకు రావాలి. - మురళీమోహనరావు, ఏపీఐఐసీ జోనల్ ప్రబంధకుడు

జిల్లాలో ఎంఎస్ఎంఈల వివరాలు ఇలా..

నియోజకవర్గం	మండలం	గ్రామం	విస్తీర్ణం(ఎకరాల్లో)
బొబ్బిలి	రామభద్రపురం	కొట్టక్కి	30.00
ఎస్.కోట	కొత్తవలస	బలిగట్టం	57.09
నెల్లిమర్ల	నెల్లిమర్ల	నెల్లిమర్ల	03.00
గజపతినగరం	బొండపల్లి	కొండకిండాం	57.49
రాజాం	రేగిడి ఆమదాలవలస	సంకిలి	20
చీపురుపల్లి	గరివిడి	కుమరాం	10
విజయనగరం	విజయనగరం	కొండకరకం	10

మానసాదేవి.. మనసా స్మరామి

చీపురుపల్లి మండలం రామలింగాపురంలో స్వయంభూగా వెలసిన మానసాదేవికి మంగళవారం ఆషాఢమాస పూజలు నిర్వహించారు. వేదపఠనాల మధ్య పంచామృత అభిషేకాలు అనంతరం తల్లిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ఆవరణలో పలువురు భక్తులు కుంకుమార్చన చేశారు. - న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

పైడిమాంబ.. పాహిమాం

ఉత్తరాంధ్రుల ఆరాధ్య దేవత విజయనగరం పైడితల్లి అమ్మవారు మంగళవారం ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆషాఢ మాసం కావడంతో తల్లిని పుష్పాలతో అలంకరించారు. వనంగుడి అమ్మవారు పట్టుచీరతో కనువిందు చేశారు. అంతకుముందు వేదపఠనాల మధ్య పంచామృతాలతో అభిషేకాలు జరిగాయి. - న్యూస్‌టుడే, కంటోన్మెంట్

చోరీకి వచ్చాడు.. మత్తులో నిద్రపోయాడు!

బొబ్బిలి, న్యూస్‌టుడే: వ్యసనాలకు బానిసయ్యాడు. కుటుంబ సభ్యులు దూరంగా ఉంచడంతో భిక్షాటనతో పాటు దొంగతనాలకు అలవాటు పడ్డాడు. ఈ క్రమంలో ఓ ఇంట్లోకి చోరీకి వెళ్లి మద్యం మత్తులో అక్కడే నిద్రలోకి జారుకుని.. చివరికి పోలీసులకు పట్టుబడ్డాడు ఓ కేటుగాడు. ఈ ఘటన బొబ్బిలి పట్టణం గొల్లపల్లి దాడితల్లి కాలనీలో మంగళవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. ఎస్సై రమేష్ వివరాల మేరకు.. గొల్లపల్లి కాలనీలో నివాసం ఉంటున్న ఎస్.శ్రీనివాసరావు మూడు రోజుల క్రితం కుటుంబంతో కలిసి స్వగ్రామం అలజంగి వెళ్లారు. ఈ క్రమంలో బొబ్బిలి మండలం పిరిడి గ్రామానికి చెందిన కృష్ణ ఆ ఇంటి తాళాలు విరగ్గొట్టి రెండు రోజుల కిందట లోపలికి ప్రవేశించాడు. బీరువాలోని సామగ్రి చిందర వందర చేశాడు. ఇంట్లోని వెండి, ఇత్తడి సామగ్రిలో కొన్ని తీసుకుని దుకాణంలో అమ్మాడు. వచ్చిన డబ్బుతో పూటుగా మద్యం తాగి మళ్లీ అదే ఇంట్లోకి వెళ్లి హాయిగా నిద్రపోయాడు. గుర్తించిన స్థానికులు మంగళవారం సాయంత్రం ఇంటి యజమానికి తెలియజేశారు. అక్కడే ఉన్న బంధువులు వెళ్లి చూడగా.. ఇంట్లో నిద్రపోయి కనిపించాడు. పోలీసులు చేరుకుని, నిందితుడిని స్టేషన్‌కు తరలించారు. విలువైన వస్తువులు ఏమీ పోలేదని గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు దర్యాప్తు నిర్వహిస్తున్నామని ఎస్సై తెలిపారు.

గదిలో చిందర వందరగా సామగ్రి

ఇంట్లో నిద్రిస్తున్న వ్యక్తి

ఎదురు లేని వెదురు సోయగం

గిరిజన ప్రాంతాల్లో ఎక్కువగా లభించే వెదురుతో వివిధ రకాల గృహోపకరణాలు తయారు చేస్తున్నారు సీతంపేట మండలం మేకవ గ్రామస్థులు. ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నాబార్డు సహకారంతో మన్యం సహజ వీడీవీకే ద్వారా 30 మంది గిరిజనులు ఇప్పటికే శిక్షణ పొందారు. వ్యవసాయ, కూలి పనులు ముగించుకున్న తరువాత, సెలవు రోజుల్లో వెదురు సేకరిస్తూ, వివిధ రకాల కళాకృతులను తీర్చిదిద్దుతున్నారు. స్టాండులు, స్టూళ్లు, బ్యాగులు, టీపాయ్‌లు, బొకేలు, పూలు, కుర్చీలు, టేబుళ్లు, సోఫాలను తయారు చేస్తూ మార్కెట్లు, ఎగ్జిబిషన్లు, ఔట్‌లెట్లు, ఇతరత్రా వేదికలపై స్టాల్స్ పెడుతూ అమ్మకాలు చేపడుతున్నారు. ఒక్కొక్కరూ నెలకు రూ.5 వేల నుంచి రూ.15 వేల వరకు సంపాదిస్తున్నారని ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు, సమన్వయకర్త బి.శంకరరావు తెలిపారు. గిరాకీ ఉన్న నేపథ్యంలో తగిన తోడ్పాటు అందిస్తున్నామని చెప్పారు. - న్యూస్‌టుడే, సీతంపేట

సిద్ధమైన పుష్పగుచ్ఛాలు

వెదురు కుర్చీలు, బల్లలు

మేకవ గ్రామంలో తయారీ దారుడు

ఏఎంసీ బలోపేతానికి కృషి: ఎంపీ

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఏఎంసీ ఛైర్మన్, సభ్యులు, చిత్రంలో ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యే లలితకుమారి తదితరులు

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: కొత్తవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. మంగళవారం కొత్తవలస మండలం తుమ్మికాపల్లిలోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో ఏఎంసీ పాలకవర్గ ప్రమాణస్వీకారం జరిగింది. లక్కవరపుకోట మండలం గనివాడ గ్రామానికి చెందిన ఛైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు, సభ్యులతో మార్కెట్ కమిటీ సహాయ సంచాలకుడు బి.రవికిరణ్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తయితే ఈ ప్రాంత రైతులకు సాగునీటికి ఇబ్బంది ఉండదన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా చేయాల్సిన పనులు పూర్తి చేయాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే సహకారం అందిస్తామన్నారు. ప్రకృతి సాగుపై అన్నదాతలు దృష్టి సారించాలని సూచించారు. కొత్తవలసలో రైతు బజారు, మార్కెట్ కమిటీ కార్యాలయాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి కోరారు. ఇందుకూరి సుధారాజు, కేబీఏ.రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు రూ.లక్ష విరాళం

www.JANAKULA.IN

సీతారాంను సత్కరిస్తున్న సర్పంచి, ఎంఈవో, ఎస్ఎంసీ ఛైర్మన్, నాయకులు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: గుమ్మలక్ష్మీపురానికి చెందిన బి.రాఘవులు, ఈశ్వరమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు సీతారాం (టెలికాం విశ్రాంత డీఈ) స్థానిక జడ్పీ పాఠశాలకు రూ.లక్ష విరాళం అందించారు. రాఘవులు స్మారక శాశ్వత విద్యా కానుక పేరుతో బ్యాంకులో డిపాజిట్ చేసి వడ్డీ డబ్బులను ఏటా పదిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు అందజేయనున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఎంఈవో-2 బీముడు, సర్పంచి గౌరీశంకరరావు, ఎస్ఎంసీ ఛైర్మన్ రాజేష్, ఉప సర్పంచి కిశోర్ తదితరులు సత్కరించారు.

అంగన్‌వాడీల బలోపేతంపై దృష్టి: కలెక్టర్

చీరలను పరిశీలిస్తున్న శ్యామ్‌ప్రసాద్

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో అంగన్‌వాడీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు అందరూ సహకరించాలని కలెక్టరు ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని అడ్డాపుశీల అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. మౌలిక వసతులు, పోషకాహారం, నాణ్యమైన విద్య అందించాలన్నారు. చిన్నారులతో ముచ్చటించారు. ★ మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని కలెక్టర్ సూచించారు. అడ్డాపుశీలలో స్త్రీనిధి రుణం రూ.1.10 లక్షలు తీసుకుని నిర్వహిస్తున్న చీరల దుకాణం పరిశీలించారు. వస్త్రాల నాణ్యతను చూసి, మహిళలను అభినందించారు. డీఆర్డీఏ పీడీ సుధారాణి, ఎంపీడీవో రమేష్ ఉన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం.. విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు- 2025కు అర్హతగల ఉపాధ్యాయులు దరఖాస్తులు చేసుకోవాలని డీఈవో యు.మాణిక్యం నాయుడు సూచించారు. పదేళ్ల సర్వీసు పూర్తి చేసిన ప్రభుత్వ, జడ్పీ, మండల పరిషత్తు, ఎయిడెడ్, పురపాలక యాజమాన్యాల్లో పనిచేస్తున్న వారు అర్హులని, ఆన్‌లైన్‌లో ఈనెల 13 లోగా వివరాలు నమోదు చేసుకోవాలని, ఇతర సమాచారానికి https://nationalawardstoteacher.education.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	90	150	160

వ్యసనాలతో తీవ్ర ముప్పు

మాట్లాడుతున్న టాస్క్‌ఫోర్సు సీఐ బంగారు పాప

నేరవార్తావిభాగం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని టాస్క్‌ఫోర్సు సీఐ బంగారు పాప సూచించారు. భారతీయ న్యాయ సేవా ఫౌండేషన్, విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం జమ్ము నారాయణపురం పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వినియోగంతో ముప్పు తప్పదని హెచ్చరించారు. విక్రయాలు, రవాణా, వినియోగంతో కేసులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని చెప్పారు. నిందితులను గుర్తిస్తే 100, 1972కు తెలియజేయాలని కోరారు. చెడు వ్యసనాలకు దూరమైతేనే మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఎంఈవో సత్యవతి, ఫౌండేషన్ సలహాదారుడు శ్రీనివాస్ సోము, కార్యదర్శి విజయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు హరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

3న వైకాపా జిల్లా విస్తృతస్థాయి సమావేశం

మాట్లాడుతున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరంలో ఈనెల 3న జరగనున్న వైకాపా జిల్లాస్థాయి విస్తృత సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు కోరారు. మంగళవారం ధర్మపురిలో విలేకరులతో మాట్లాడారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ, ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జి కురసాల కన్నబాబు పాల్గొంటారన్నారు. ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో హామీలేవీ అమలు కాలేదన్నారు. ప్రజల వద్దకు వెళ్లి రచ్చబండ నిర్వహించి వారికి తెలియజేస్తామన్నారు. జిల్లాలో ఏం జరుగుతోందో తెలియడం లేదన్నారు. 5వ తేదీ మధ్యాహ్నం పార్వతీపురం నియోజకవర్గ స్థాయి సమావేశం జరుగుతుందన్నారు. కేవీ.సూర్యనారాయణరాజు, నరసింహమూర్తి, నెక్కల నాయుడు బాబు, సిరిపురపు జగన్, పతివాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

EENADU Classifieds

JOBS

శ్రీకాకుళం దగ్గరలో వ్యవసాయం చేయించుటకు కుటుంబంతో వచ్చే సూపర్‌వైజర్ కావలెను. వివరాలకు సంప్రదించండి. ✆ 6303972751.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు, నైట్ వాచ్‌మెన్, టెలికాలర్, ఫీల్డ్ ఆఫీసర్లు కావలెను. అర్హత: 10th, హిందీ మాట్లాడాలి. Ct: 7306582829, 6300682457, 0891-3570630.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పాముకాటుకు గిరిజన యువకుడి మృతి

సంతోష్‌కుమార్ (పాతచిత్రం)

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట మండలం చెక్కాపురానికి చెందిన మండంగి సంతోష్‌కుమార్ (31) పాముకాటుకు గురై మంగళవారం శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మృతి చెందినట్లు దోనుబాయి ఎస్సై ఎస్.కె.మస్తాన్, ఏఎస్సై త్రినాథరావు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం రాత్రి ఇంట్లో మంచంపై నిద్రిస్తున్న సమయంలో అర్ధరాత్రి తర్వాత సంతోష్‌కుమార్‌కు పాము కాటు వేసింది. సమీపంలోని దోనుబాయి పీహెచ్‌సీకి తీసుకువచ్చి ప్రథమ చికిత్స చేసి, అక్కడి నుంచి పాలకొండ ప్రాంతీయాసుపత్రికి, శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై మస్తాన్ తెలిపారు. శ్రీకాకుళంలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. కుటుంబాన్ని పోషించాల్సిన కుమారుడి మృతితో తల్లిదండ్రులు సుభద్ర, బలరాం, ఇద్దరు సోదరులు, సోదరి కన్నీరుమున్నీరు అవుతున్నారు. ముగ్గురు కుమారుల్లో చిన్నవాడైన సంతోష్‌కుమార్‌ను గారాబంగా పెంచిన తల్లిదండ్రులు విగతజీవిగా పడి ఉన్న కొడుకును చూసి తీవ్రంగా రోదిస్తున్నారు. కలివిడిగా ఉండే యువకుడి మృతితో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

యువతి ఆత్మహత్య

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలతో యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన గంట్యాడ మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ సాయికృష్ణ వివరాల మేరకు.. రామవరం పంచాయతీ కరకవలస గ్రామానికి చెందిన ఎస్.సత్యవేణి(24) స్థానికంగా ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నారు. గత కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్నారు. వైద్యుల్ని సంప్రదించి, మందులు వాడుతున్నా ఫలితం లేకపోవడంతో మనస్తాపానికి గురయ్యారు. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లోని పంకాకు ఉరివేసుకున్నారు. గుర్తించిన తల్లిదండ్రులు విజయనగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి తండ్రి అప్పారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

వాహనంతో వచ్చి కొల్లగొట్టి..!

గజపతినగరం, న్యూస్‌టుడే: గజపతినగరం రైల్వే స్టేషను కాలనీలో దొంగతనం జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. కాలనీకి చెందిన పి.పార్వతి ఆదివారం ఇంటికి తాళం వేసుకుని హైదరాబాద్‌లోని కుమార్తె వద్దకు వెళ్లారు. కుమారుడు గణపతి సమీప పురిటిపెంటలో భార్యతోపాటు నివాసం ఉంటున్నారు. తల్లి ఊర్లో లేకపోవడంతో మంగళవారం ఉదయం ఉద్యోగానికి వెళ్లే ముందు రోజు మాదిరిగానే ఇంటికి వెళ్లి తాళాలు పరిశీలించుకుని వెళ్లాడు. సాయంత్రం చూడగా తాళాలు విరగ్గొట్టి ఉన్నాయి. చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు తెలియజేశారు. ఇంట్లో ఏం పోయిందనే విషయం పార్వతి వస్తే కానీ తెలిసే పరిస్థితి లేదు. మధ్యాహ్నం ఒక వాహనం రెండు గంటలపాటు దొంగతనం జరిగిన ప్రాంతంలో ఉండి వెళ్లిందని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని పోలీసులు జాతీయ రహదారి వద్ద ఉన్న సీసీ కెమెరా ఫుటేజీలో గుర్తించినట్లు సమాచారం. ఎస్ఐ కిరణ్ కుమార్ నాయుడు వద్ద ప్రస్తావించగా.. దొంగతనం జరిగిందని, పార్వతి వస్తే పూర్తి సమాచారం తీసుకుని చర్యలు చేపడతామని తెలిపారు.

శుభ్రత పాటిద్దాం.. డెంగీని అరికడదాం

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: మీ పరిసరాల్లో ఖాళీ కొబ్బరి బొండాలు.. పనికిరాని టైర్లు ఉన్నాయా.. కాలువల్లో మురుగు పేరుకుపోయిందా.. రోజుల కొద్దీ నీరు నిలిచిపోతోందా.. అయితే వెంటనే శుభ్రత చర్యలు పాటించండి. బొండాలు, టైర్లు దూరంగా విసిరేసి.. కాలువలను శుభ్రం చేయించుకోండి. లేకపోతే డెంగీ దోమ విజృంభించి మీ ఆరోగ్యాన్ని పాడు చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మంగళవారం నుంచి జిల్లాలో జాతీయ డెంగీ మాసోత్సవాలు చేపట్టి అవగాహన కల్పిస్తున్నారు.

ఏటా కేసులు..

జిల్లాలో పరిసరాల శుభ్రత సక్రమంగా పాటించకపోవడంతో ఏటా డెంగీ జ్వరాలు నమోదు అవుతున్నాయి. ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తున్నా పూర్తిస్థాయిలో స్పందన కనిపించడం లేదు. 2023లో 232, 2024లో 123 నమోదవగా ఈ ఏడాది ఇప్పటి వరకు 08 మాత్రమే నమోదయ్యాయి. వర్షాలు పడుతున్నందున కేసులు నమోదయ్యే అవకాశం ఉందని డీఎంహెచ్‌వో భాస్కరరావు తెలిపారు. మంగళవారం పలు పాఠశాలల్లో మలేరియా నియంత్రణాధికారిణి మణి, అధికారులు సూర్యనారాయణ, జగన్మోహనరావు, వినోద్, రామచంద్రతో కలిసి అవగాహన కల్పించారు. 1503 పాఠశాలలు, 351 పంచాయతీల్లో సదస్సులు నిర్వహిస్తామని చెప్పారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు

ఇవీ లక్షణాలు.. తీవ్ర జ్వరం, తలనొప్పి, కీళ్లు, కండరాల నొప్పులు, వికారం, వాంతులు తదితరాలు. వీటిలో ఏ లక్షణాలు ఉన్నా సమీప వైద్యులను సంప్రదించాలి.

పాటించాల్సిన జాగ్రత్తలు..

డెంగీ దోమలు నిల్వ నీటిలో పెరుగుతాయి. ఈ నేపథ్యంలో నివాస ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి. ❖ పాత్రలపై మూతలు ఏర్పాటు చేయాలి. ❖ ఇళ్ల పరిసరాల్లో ఖాళీ కొబ్బరి బొండాలు, టైర్లు ఉంచొద్దు. ❖ పనికిరాని మొక్కలు తొలగించి శుభ్రత పాటించాలి. ❖ కూలర్లలో నీరు మారుస్తూ ఉండాలి. ❖ ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తే దోమలను నియంత్రించవచ్చు.

(c) eenadu

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

బీమాతో పేదలకు ఎంతో మేలు

గుర్ల, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన పేదలకు వరం అని లీడ్ బ్యాంకు మేనేజరు వి.వి.రమణమూర్తి అన్నారు. మంగళవారం మండలంలోని ఆనందపురంలో గుర్ల డీసీసీబీ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ప్రధాన మంత్రి సురక్ష బీమా కూడా ఉందన్నారు. వీటిలో చేరడం ద్వారా కుటుంబ పెద్దకు ప్రమాదం సంభవించి, మరణించినా బీమా లభిస్తుందని చెప్పారు. ప్రస్తుతం సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, దీని పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. డీసీసీబీ జీఎం సత్యనారాయణ మాట్లాడుతూ.. తమ బ్యాంకు ద్వారా అన్ని రకాల సేవలు అందిస్తున్నామన్నారు. ఏజీఎం శ్రీనివాసనాయుడు, గుర్ల మేనేజరు హరికేశవరావు, సర్పంచి మీసాల సత్యవతి పాల్గొన్నారు.

ఖాళీల భర్తీకి చర్యలు

మెంటాడ, న్యూస్‌టుడే: మెంటాడ కేజీబీవీలో 100 శాతం సీట్లు భర్తీ చేయాలని ప్రత్యేకాధికారిణి శారదను సమగ్ర శిక్షా ఏపీసీ రామారావు ఆదేశించారు. మంగళవారం కేజీబీవీని సందర్శించారు. ఇంటర్‌లో ప్రవేశాల వివరాలపై ఆరా తీశారు. గతేడాది కంటే మంచి ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. విద్యార్థుల హాజరు, దస్త్రాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి- 80085 74348

? నీలావతి గ్రామ ప్రధాన కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. **- స్థానికులు**
★ పరిశుభ్రత పనులు చేయిస్తాం. **- వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ - న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం**
? గుర్ల ఎమ్మార్సీ భవనం పెచ్చులు ఊడిపోతున్నాయి. వెంటనే నూతన భవనం మంజూరు చేయాలి. **- స్థానికులు**
★ ప్రతిపాదనలు పంపాం. **- భానుప్రకాష్, ఎంఈవో - న్యూస్‌టుడే, గుర్ల**
? సోంపురం గ్రామంలోని పలు వీధి కాలువల్లో మురుగు తొలగించాలి. **- స్థానికులు**
★ చర్యలు తీసుకుంటాం. **- వెంకటరమణ, ఈవోపీఆర్డీ - న్యూస్‌టుడే, రామభద్రపురం**
? పాలవలసలో రైతు సేవా కేంద్రం నిర్మాణ పనులు అసంపూర్తిగా ఉన్నాయి. **- స్థానికులు**
★ వెంటనే చర్యలు తీసుకుంటాం **- రమేష్, ఏఈ, గుర్ల - న్యూస్‌టుడే, గుర్ల**

ఏడాదిలో ఎంతో అభివృద్ధి చేశాం: కొండపల్లి

గంట్యాడలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్

గజపతినగరం, గంట్యాడ, బొండపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసిందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గజపతినగరం కార్యాలయంలో గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి మండలాల బూత్‌స్థాయి, క్లస్టర్, మండల స్థాయి పార్టీ నేతలతో మాట్లాడారు. ప్రభుత్వ పాలన గురించి ప్రతి ఇంటికి వెళ్లి చెప్పాలని, ప్రజలకు నమ్మకం పెంచాలని సూచించారు. 'తొలి అడుగు' కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని, అంతా భాగస్వాములు కావాలన్నారు. మార్కెట్ కమిటీ అధ్యక్షుడు పీవీవీ గోపాలరాజు, కోరాడ కృష్ణ, గంట్యాడ శ్రీదేవి, చప్ప చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. గంట్యాడలో జరిగిన కార్యక్రమంలోనూ మంత్రి పాల్గొన్నారు. కొండలరావు, భాస్కరరావు, స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు. అంబటివలసలో పలువురికి మంత్రి పింఛన్లు అందజేశారు. గ్రామంలో జరిగిన సదస్సులో మాట్లాడుతూ.. ప్రభుత్వం హామీలు నెరవేర్చుతోందన్నారు.

మాధవ్ అభినందనీయులు

శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

చీపురుపల్లి గ్రామీణం, రాజాం, గరివిడి, న్యూస్‌టుడే: ఉత్తరాంధ్ర నుంచి భాజపా నూతన అధ్యక్షుడిగా నియమితులైన పీవీఎన్ మాధవ్‌కు అభినందనీయులని జనసేన ఉమ్మడి జిల్లా సమన్వయకర్త కోట్ల కృష్ణ పేర్కొన్నారు. ★ మాధవన్‌ను జిల్లా అధ్యక్షుడు యు.రాజేష్‌వర్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోటగిరి నారాయణరావు, రాజాం పట్టణ అధ్యక్షుడు జొన్నాడ రంజిత్‌కుమార్, సీనియర్ నాయకులు వి.గిరిబాబు, జి.నాగరాజు, ఎం.రామారావులు మంగళవారం విజయవాడలో కలిసి అభినందనలు తెలిపారు. ★ మాధవ్ నియామకం పట్ల ఆ పార్టీ చీపురుపల్లి నియోజకవర్గ కో-కన్వీనరు మన్నెపురి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో హర్షం తెలిపారు.

సమస్యల సుస్తీ.. వసతుల నాస్తి

ఆరోగ్య కేంద్రాల్లో అవస్థలు

న్యూస్‌టుడే– సంతకవిటి, వంగర, రేగిడి, రాజాం గ్రామీణం, చీపురుపల్లి గ్రామీణం, గుర్ల

గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్య సేవలు అందించాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. సరిపడా భవనాలు, నైట్ వాచ్‌మెన్‌లు లేకపోవడం.. సిబ్బంది కొరత.. తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో మందులు సరిపడా ఉన్నా.. ఇతర సమస్యలు వేధిస్తున్నాయని రోగులు, సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సిబ్బంది కొరత

సంతకవిటి పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యాధికారులకు ప్రస్తుతం ఒక్కరే ఉన్నారు. ఓపీ చూస్తే.. గ్రామాల్లో సేవలు అందించేందుకు వెళ్లలేకపోతున్నామని వైద్యాధికారి నాగేంద్రప్రసాద్ తెలిపారు. ముగ్గురు స్టాఫ్ నర్సులకు ఇద్దరు మాత్రమే ఉన్నారు. ఏఎన్ఎంలు- 4, నైట్ వాచ్‌మెన్, కంప్యూటర్ ఆపరేటర్, ఎంఎన్‌వో పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. ఆరేళ్ల కిందట రూ.40 లక్షలతో చేపట్టిన ప్రయోగశాల పనులు మధ్యలోనే నిలిపేశారు. మండవకురిటి పీహెచ్‌సీలో ఒక ఏఎన్ఎం, ఎమ్ఎల్‌హెచ్‌పీని నియమించాల్సి ఉందని వైద్యాధికారి ప్రశాంత్ తెలిపారు. ★ గుర్ల, తెట్టంగి పీహెచ్‌సీల్లో నైట్ వాచ్‌మెన్ లేక ఇబ్బంది పడుతున్నామని వైద్యసిబ్బంది చెబుతున్నారు.

పరికరాలు నిరుపయోగం

చీపురుపల్లి మండలం మొత్తానికి కర్లాం పీహెచ్‌సీ ఒక్కటే దిక్కు. దీని పరిధిలో 54 వేలు జనాభా ఉన్నారు. రెండో పీహెచ్‌సీ ఏర్పాటుకు గతంలో ప్రతిపాదనలు వెళ్లినప్పటికీ కార్యరూపం దాల్చలేదు. రెండు నెలల క్రితం ల్యాబ్ టెక్నీషియన్ డిప్యుటేషన్‌పై వేరే ఆసుపత్రికి వెళ్లడంతో ఇక్కడ ఇబ్బందులు పడుతున్నామని వైద్యాధికారిణి ఎం.శ్రీలక్ష్మి తెలిపారు. ★ రేగిడి, బూరాడ పీహెచ్‌సీల పరిధిలో 69,572 మంది జనాభా ఉన్నారు. రేగిడిలో ఎంపీ నిధులతో సమకూర్చిన చేతులు శుభ్రం చేసుకునే పరికరం, వేడినీరు వచ్చే సోలార్ పరికరం పనిచేయడం లేదు. వరండాలో మందులు పెట్టారు. ఫార్మసిస్టు, ల్యాబ్ టెక్నీషియన్, పీహెచ్ఎన్, ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి.

వంగరలో కూలిపోయిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రహరీ

రేగిడిలో నిరుపయోగంగా నీటి ట్యాంకు

ప్రమాదకరంగా భవనం..

రాజాం మండలం బొద్దాంలో భవనం పలుచోట్ల పెచ్చులూడి ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. మందులు నిల్వచేసే గది వర్షం పడితే కారిపోతోంది. ప్రహరీ పలుచోట్ల కూలిపోవడంతో పశువులు లోపలికి ప్రవేశిస్తున్నాయి. సమస్యలను ఉన్నతాధికారుల దృష్టిలో పెట్టామని వైద్యాధికారిణి సిద్దేశ్వరి తెలిపారు. బీ వంగరలో పీహెచ్ఎన్, ఎఫ్ఎన్ఓ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇక్కడ పనిచేసే ఓ వైద్యాధికారి సెలవులో ఉండగా.. మరొకరు ఇటీవల బదిలీపై వెళ్లారు. దీంతో అరసాడ పీహెచ్‌సీ వైద్యాధికారి ఈశ్వరరావు ఈనెల 25న అదనపు బాధ్యతలు చేపట్టారు. అదనపు గదులను గుత్తేదారుడు అప్పగించకపోవడంతో వరండాలో మందులు పెడుతున్నారు. ప్రహరీ కొంత భాగం కూలిపోయింది. అరసాడలో పీహెచ్ఎన్, సీహెచ్‌వో, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

చెత్త తొలగింపు

వంగర, న్యూస్‌టుడే: మండలంలోని ఎం.సీతారాంపురం బీసీ బాలుర వసతి గృహం సమీపంలో చెత్త పేరుకుపోయి స్థానికులు ఇబ్బందులు పడ్డారు. దీనిపై గత నెల 30న 'ఈనాడు'లో 'ఇలాగైతే రోగాలు రావా' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఎంపీడీవో రఘునాథాచారి ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది చెత్తను తొలగించి, పరిసరాలు శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లారు.

పరిసరాలు శుభ్రం

స్పందనకు వందనం

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: రాజాం మండలం బొద్దాం గ్రామం వద్ద రాజాం-చీపురుపల్లి ప్రధాన రహదారి పక్కన కాలువ గట్టుపై వ్యర్థాలను పడేయడంతో గత నెల 28న 'ఈనాడు'లో 'వ్యర్థాలమయం.. అటువెళ్లలేం' శీర్షికతో వచ్చిన వార్తకు అధికారులు స్పందించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జేసీబీతో గట్టుపై ఉన్న చెత్తాచెదారం తొలగించారు.

రహదారి నిర్మాణం ప్రారంభం

చీపురుపల్లి, న్యూస్‌టుడే: చీపురుపల్లి పట్టణం శివాలయం వీధిలో ఎట్టకేలకు సిమెంట్ రహదారి, కాలువ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. సంతానలక్ష్మి ఆలయ కూడలి నుంచి శివాలయం, పంచాయతీ కార్యాలయం మీదుగా వెళ్లే కీలక రహదారి గోతులమయమై అధ్వానంగా తయారైంది. దీనిపై పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో కొన్ని రోజుల కిందట పనులు ప్రారంభించారు. నిర్మాణాలు పూర్తయితే దీర్ఘకాలికంగా ప్రజలు పడుతున్న అవస్థలు తీరనున్నాయి.

గోతుల దారిలో అవస్థల ప్రయాణం

రేగిడి మండలంలోని కొమెర వెంకటాపురం రహదారి గోతులతో అధ్వానంగా తయారైంది. గొల్లపేట, కొమెర మంగళాపేట ఎంఆర్‌పేట సమీపంలో రహదారి మరింత దారుణంగా తయారైంది. ఈ రహదారిలో అప్పాపురం, లక్ష్మీపురం, గొల్లపేట, మంగళాపేట, కొమెర, వెంకటాపురం, ఆదవరం తదితర గ్రామాలు ఉన్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు గోతుల్లో నీరు నిలిచి ప్రయాణికులు పాట్లు పడుతున్నారు. రహదారి బాగు చేయాలని కోరుతున్నారు. దీనిపై జేఈ రియాజ్‌ను అడగ్గా.. పరిశీలించి చర్యలు చేపడతామని చెప్పారు. – న్యూస్‌టుడే, రేగిడి

నమ్మండి.. ఇది మురుగు కాలువే

గజపతినగరం మండలం కెంగువ గ్రామం గొల్ల వీధికి వెళ్లే రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన మురుగు కాలువ ఇది. ఈ ప్రాంతంలో వర్షాకాలంలో వరద ఎక్కువగా రావడంతో వెడల్పుగా కట్టారు. కానీ స్థానికులు కాలువలో చెత్త వేసి, ఇలా కప్పేశారు. వరద వస్తే వెళ్లే మార్గం లేకుండా పోయింది. వెంటనే శుభ్రం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటామని ఈవోపీఆర్డీ సుగుణాకరరావు అన్నారు. – న్యూస్‌టుడే, గజపతినగరం

విద్యార్థులకు తాగునీటి ఇక్కట్లు

వసాది జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో వారం రోజులుగా విద్యార్థులు తాగునీటి ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. నీటిని సరఫరా చేసే విద్యుత్తు మోటారు మరమ్మతులకు గురవడంతో సమస్య ఏర్పడింది. దీంతో ఇక్కడ చదువుతున్న 97 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇంటి నుంచే నీటి సీసాలు తెచ్చుకుంటున్నారు. తక్షణమే మోటారును బాగుచేసి, సమస్యను పరిష్కరిస్తామని ఎంఈవో-2 వెంకటరావు అన్నారు. – న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

పూడిక ఇలా.. నీరు పారేదెలా?

దేవుపల్లి ప్రధాన ఎం.ఎన్.ఛానల్ నుంచి పిల్ల కాలువ ద్వారా కనిమెరక గ్రామం గొడిబంద చెరువుకు సాగునీరు పారుతుంది. ఈ కాలువలో స్థానికులు చెత్త, ఇళ్ల శిథిలాలు పడేశారు. దీనికితోడు తుప్పలు బాగా పెరిగిపోయాయి. ఫలితంగా సాగునీరు పారని పరిస్థితి ఏర్పడింది. అధికారులు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. త్వరలో చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ శాఖ ఏఈ ఎ.సూరిదు తెలిపారు. – న్యూస్‌టుడే, బొండపల్లి

కుప్పకూలిన పెంకుటిల్లు

రాజాం, న్యూస్‌టుడే: నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రాజాం పట్టణంలోని ఎస్సీ వీధిలో పెంకుటిల్లు పైకప్పు కూలింది. ఆ సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న దాలయ్యకు గాయాలయ్యాయి. స్థానికులు ఆసుపత్రికి తీసుకెళ్లారు. ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

పాఠకులకు తప్పిన ప్రమాదం

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: గంట్యాడ శాఖ గ్రంథాలయాన్ని మంగళవారం ఉదయం తెరిచి లోపలికి వెళ్తున్న సమయంలో ఒక్కసారిగా స్లాబ్ పైపెచ్చులు ఊడిపడ్డాయి. ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదు. భవనం శిథిలావస్థకు చేరడంతో నిత్యం పాఠకులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు భవనాన్ని వేరేచోటకు మార్చాలని కోరుతున్నారు. జిల్లా గ్రంథాలయాధికారిణి లక్ష్మిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా తక్షణమే పరిశీలించి, చర్యలు చేపడతామన్నారు.

వ్యాన్‌ను ఢీకొన్న గూడ్స్ రైలు

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: మరడాం గ్రామ సమీపంలో బొలెరో వ్యాన్‌ను గూడ్స్ రైలు ఢీకొట్టింది. స్థానిక రైతు రాగోలు బాల మురగనాయుడు వ్యాన్‌లో ఎక్కించి వెనుకకు తిప్పుతున్న సమయంలో పట్టాల పైవరకు జారిపోయింది. ఆ క్రమంలో విశాఖపట్నం-రాయగడ గూడ్స్ ఢీకొట్టింది. ప్రమాదంలో వ్యాన్ బోల్తా పడింది. చోదకుడు రామునాయుడుకి ఎటువంటి ప్రమాదం జరగలేదు.

ఏడుగురు అరెస్టు.. దత్తిరాజేరు: మరడాం గ్రామంలో జూదం ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రాజేష్ తెలిపారు. వీరి నుంచి రూ.2,800 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

మద్యం సీసాలు స్వాధీనం.. బొబ్బిలి గ్రామీణం, బొబ్బిలి: బొబ్బిలి మండలంలోని అలజంగిలో ఓ వ్యక్తి నుంచి 20 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ చిన్నంనాయుడు తెలిపారు. గ్రామాల్లో అనధికారికంగా గొలుసు దుకాణాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఐ బి.రాముడు, సిబ్బంది ఉన్నారు.

ఎమ్మెల్యే కళా జన్మదిన వేడుకలు

www.JANAKULA.IN

చీపురుపల్లి నుంచి గరివిడి వరకు తెదేపా శ్రేణుల ర్యాలీ

గరివిడి, చీపురుపల్లి, రాజాం, న్యూస్‌టుడే: చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు జన్మదిన వేడుకలను మంగళవారం తెదేపా శ్రేణులు అట్టహాసంగా నిర్వహించాయి. గరివిడి మండలం కాపు శంభాం నుంచి ర్యాలీగా చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం వరకు కళాను తీసుకువచ్చి.. పూజలు చేయించారు. ర్యాలీ మార్గమధ్యంలో బీజేపాలెం, జీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జనసేన కార్యాలయం పార్టీ వద్ద ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కేవీఆర్ ఫంక్షన్ హాలులో కేకును కోశారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి రామ్‌మల్లిక్‌నాయుడు, నాయకులు కె.త్రిమూర్తులరాజు, రౌతు కామునాయుడు, డి.రామచంద్రుడు, పి.బలరాం, తాడ్డి సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు. ★ కళా వెంకటరావు జన్మదిన వేడుకలు రాజాం పట్టణంలో నిర్వహించారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.


కళా వెంకటరావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ

మొలక శాతం చూడాలి.. బిల్లులు ఇవ్వాలి

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

ఏడీఏ ఎ.నిర్మలజ్యోతి

గజపతినగరం, న్యూస్‌టుడే: ఖరీఫ్ కాలం ప్రారంభమైందని, రైతులకు అవసరమైన అన్ని సేవలు అందిస్తామని గజపతినగరం ఏడీఏ అలజంగి నిర్మలజ్యోతి అన్నారు. సోమవారం బాధ్యతలు స్వీకరించిన ఆమె 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ఎరువులు, పురుగు మందులు, యాంత్రీకరణ ఇతర సేవలకు ముందుగా రైతు సేవా కేంద్రాల్లో పేరు నమోదు చేసుకునేలా అవగాహన కల్పిస్తామని చెప్పారు. ఆ వివరాలు ఆమె మాటల్లోనే..

కేసులు పెడతాం: రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, పురుగు మందుల విక్రయాల్లో అధిక ధరలు వసూలు చేసినా.. మొలక శాతం కట్టకుండా విత్తనాలు విక్రయించినా నిబంధనల ప్రకారం కేసులు పెడతాం. ఇప్పటికే విత్తనాలు, ఎరువుల నమూనాలు సేకరించి ప్రయోగశాలలకు పంపించాం. ప్రతి విక్రయానికి ప్రైవేటు డీలర్లు రైతులకు బిల్లులు ఇవ్వాలి. లేకుంటే నిబంధనలు అతిక్రమించినట్లే.

బీమాతో ధీమా
రైతులు వేసిన ప్రతి పంటకు బీమా చెల్లిస్తే నష్టాల సమయంలో ప్రభుత్వ సాయం అందుతుంది. సేవా కేంద్రాల్లో బీమా చెల్లింపులు చేసుకునే అవకాశం ఉంది.

90 శాతం అందించాం: ఖరీఫ్ కాలానికి సంబంధించి గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, మెంటాడ మండలాల్లోని 14 వేల హెక్టార్ల పంటలకు 2,289 టన్నుల మిశ్రమ, నేరుగా వేసే ఎరువులు కావాల్సి ఉంది. 60 టన్నులు రైతులు కొనుగోలు చేశారు. రైతు సేవా కేంద్రాల్లో 150 టన్నులు అందుబాటులో ఉంది. అన్ని ఆర్ఎస్‌కేల్లో 9,521 క్వింటాల వరి విత్తనాలు ఉంచి.. 90 శాతం రైతులకు అందించాం. పది శాతం నారుమడులు వేశారు. 150 క్వింటాళ్ల పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు పంపిణీ చేశాం. అవసరమైన విత్తనాలు తెప్పించేలా చర్యలు తీసుకుంటాం.

లోటు వర్షపాతం: సబ్ డివిజన్‌లో జూన్ నెల వరకు 12 మి.మీ లోటు వర్షపాతం ఉంది. ఇప్పటికి 165 మి.మీ వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 153 మి.మీ నమోదైంది. చెరువుల్లోకి నీరు రాలేదు. నారుమడులు వేసేందుకు ఇబ్బందులు పడుతున్నారు. రోజూ వర్షం కురుస్తున్నా సరిపడినంత లేదు. పరిస్థితి చూసుకుని, నారు వేయాలి. దీనిపై గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం.

పేదలకు భోజన క్యారేజీల పంపిణీ

గరివిడి, న్యూస్‌టుడే: చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు జన్మదినం సందర్భంగా మంగళవారం వెయ్యి మంది పేద మహిళలకు భోజన క్యారేజీలు, మంచినీటి సీసాలను తెదేపా నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు, దుర్గా మల్లేశ్వరి సేవా ట్రస్టు ఛైర్మన్ ముల్లు రమణ పంపిణీ చేశారు. కళా వెంకటరావు చేతుల మీదుగా పంపిణీ ప్రారంభించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్మల్లిక్ నాయుడు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సామగ్రి అందిస్తున్న రమణ

ఉపాధ్యాయులకు సన్మానం

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పిరిడి ఉన్నత పాఠశాలలో పనిచేసి ఇతర ప్రాంతాలకు బదిలీపై వెళ్లిన ఏడుగురు ఉపాధ్యాయులు సత్యనారాయణ, సీతంనాయుడు, తిరుపతిరావు, శ్రీదేవి, ధనుంజయరావు, సంగీత, గోపాలంతోపాటు సీఆర్‌పీ సూర్యనారాయణను మంగళవారం సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు మధుసూదనరావు తదితరులు ఉన్నారు.

కాజ్‌వేపై ట్రాఫిక్ ఇక్కట్లు

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: పారాది వద్ద వేగావతి నదిపై నిర్మించిన కాజ్‌వేపై వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ఒకేసారి రెండు భారీ వాహనాలు ఎదురెదురుగా రావడంతో తప్పించే మార్గంలేక అరగంట సేపు నిలిచాయి. ట్రాఫిక్ పోలీసులు చేరుకుని వాహనాలను వెనక్కి మళ్లించి, రాకపోకలు పునరుద్ధరించారు.

'హామీలు అమలు చేసేలా ఒత్తిడి పెంచుతాం'..

గజపతినగరం: కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేలా ఒత్తిడి పెంచేందుకు వైకాపా చర్యలు తీసుకుందని మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. ఈనెల 3న జిల్లా కేంద్రంలో, 7న నియోజకవర్గ కేంద్రంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. అప్పలనాయుడు, ఆదినారాయణ, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు ఎనలేనివి

బొబ్బిలిలో వైద్యులను సత్కరిస్తున్న రోటరీ క్లబ్ సభ్యులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా బొబ్బిలి పట్టణంలోని ప్రముఖ కంటి వైద్య నిపుణుడు కేవీ అప్పారావు, రామనరేష్, బొబ్బిలి సీహెచ్‌సీ ఇన్‌ఛార్జి జి.శశిభూషణరావు తదితరులను రోటరీ క్లబ్ సభ్యులు మంగళవారం సత్కరించారు. వైద్యుల సేవలు ఎనలేనివని, ఓ వ్యక్తి ప్రాణం నిలబెట్టే సామర్థ్యం కేవలం వారికి మాత్రమే ఉందని కొనియాడారు. రోటరీ క్లబ్ జిల్లా అధ్యక్షుడు జేసీ రాజు, బొబ్బిలి యూనిట్ అధ్యక్షుడు శ్రీహరి, సభ్యులు పాల్గొన్నారు. ★ **తెర్లాం:** పెరుమాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు ఎస్.శ్రీనివాసరావు, మనోజ్ఞ రమణి ఆధ్వర్యంలో కేకు కోశారు. కంటి వైద్య నిపుణుడు వసంతరావు, సీహెచ్‌వో పద్మలత, సూపర్‌వైజరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ★ **గరివిడి:** గరివిడి వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో వాసవీ వనితా క్లబ్ ఆధ్వర్యంలో చిన్న పిల్లల వైద్య నిపుణుడు పల్లా వెంకయ్య, గైనకాలజిస్టు పి.తులసీమహాలక్ష్మిలను సత్కరించారు. వి.సంతోషి, అమరా శ్రీదేవి, గుప్త తదితరులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ.. ప్రతి నెలా 5న గరివిడిలో ఉచిత వైద్య పరీక్షలు చేస్తామని తెలిపారు.

గరివిడిలో వెంకయ్య, తులసి దంపతులకు సన్మానం

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భూమి పూజ చేస్తున్న పుర అధ్యక్షుడు శరత్, కమిషనర్

బొబ్బిలి, న్యూస్‌టుడే: పట్టణంలో పలు అభివృద్ధి పనులకు పురపాలక అధ్యక్షుడు రాంబార్కి శరత్‌బాబు మంగళవారం భూమిపూజ చేశారు. సంఘం వీధిలో రూ.10.60 లక్షలతో సీసీ రోడ్డు, సాయినగర్‌లో రూ.4 లక్షలతో కల్వర్టు, సీసీ రహదారి నిర్మాణం, పాత వెంకట కృష్ణా థియేటర్ వద్ద రూ.3 లక్షలతో కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ చేశారు. కమిషనర్ రామలక్ష్మి, డీఈ కిరణ్‌కుమార్, ఏఈలు గుప్తా, కోటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్లు, ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకంపై దృష్టి

రామభద్రపురం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పండ్ల తోటల పెంపకంపై రైతులు దృష్టి పెట్టాలని ఏపీడీ రమామణి అన్నారు. రామభద్రపురం ఉపాధి కార్యాలయంలో మాట్లాడుతూ.. మండలంలో 125 ఎకరాల్లో మామిడి, జీడి, కొబ్బరి తదితర మొక్కలను నాటాలని సూచించారు. ఉపాధి పనులు అన్ని గ్రామాల్లో చేపట్టాలని కోరారు. జాబ్ కార్డులు సకాలంలో కార్మికులకు అందించాలని చెప్పారు. అనంతరం ఏపీవో త్రినాథరావుతో కలిసి రామభద్రపురంలో పంట కుంటలు, గట్లపై పనులను పరిశీలించారు. రైతులతో మాట్లాడి, సమస్యలు తెలుసుకున్నారు.

మామిడి తోటలో రైతులతో మాట్లాడుతున్న ఏపీడీ రమామణి

తాత్కాలిక మరమ్మతులకు ప్రతిపాదనలు

వెంకటరావు, డీఈ, ర.భ.శాఖ

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి సబ్ డివిజన్ పరిధిలో పలు రకాల రహదారులు, కల్వర్టుల తాత్కాలిక మరమ్మతులకు అంచనాలు తయారు చేస్తున్నామని ర.భ.శాఖ డీఈ వెంకటరావు అన్నారు. మంగళవారం బొబ్బిలిలో విలేకర్లతో మాట్లాడారు. పారాది వద్ద పురాతన కల్వర్టు పాడైందన్నారు. మరమ్మతుల కోసం రూ.9.2 లక్షలతో ప్రతిపాదనలు పంపామన్నారు. డివిజన్‌లో పలు రహదారుల మరమ్మతులకు రూ.15 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. పినపెంకి ఆకులకట్ట రహదారికి రూ.2.9 కోట్లతో టెండర్లు పూర్తయ్యాయని చెప్పారు. సీఆర్ఆర్ రహదారి మరమ్మతులకు రూ.4.5 కోట్లు ఉన్నాయని, టెండర్లు పిలవాల్సి ఉందని చెప్పారు. శాశ్వత మరమ్మతులకు నిధులు మంజూరు కావాల్సి ఉందన్నారు.

సురక్షిత తాగునీరు సరఫరా చేస్తాం

గంట్యాడ, గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబానికి సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయడమే ధ్యేయమని జిల్లా ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కవిత అన్నారు. రామవరం, గంట్యాడ గ్రామాల్లో పథకాలు, వాల్వులను పరిశీలించారు. కలుషితం లేని నీటిని అందజేయాలని సూచించారు. అనంతరం గంట్యాడలో రూ.45 లక్షలతో చేపట్టిన రక్షిత మంచినీటి పథకం పనులను ఆమె పరిశీలించారు. కంట్రోల్ డీఈఈ రమణప్రభాత్, జేఈ నానిబాబు, డీఈఈ తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

వాల్వును పరిశీలిస్తున్న ఎస్ఈ కవిత

ఉచిత వైద్య శిబిరం

రోగుల్ని పరీక్షిస్తున్న వైద్యులు

బాడంగి, న్యూస్‌టుడే: కోడూరు గ్రామంలో కీన్స్ ఎన్ఆర్ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 200 మందిని వైద్యులు పరీక్షించి, ఉచితంగా మందులు అందించినట్లు పీఆర్వో సత్యనారాయణ తెలిపారు. 10 మంది రోగులకు వివిధ శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారని చెప్పారు. వైద్యులు అభినయ, షాలిని, అరుణ్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుర్ల ఎంపీడీవోగా వరప్రసాద్

గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల ఎంపీడీవోగా వరప్రసాద్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ పనిచేసిన శేషుబాబు సామర్లకోటకి బదిలీ కావడంతో ఏవోగా పనిచేస్తున్న వరప్రసాద్‌కు బాధ్యతలు అప్పగించారు.

(c) eenadu

విజయనగరం

•విజయనగరం •నెల్లిమర్ల •ఎస్.కోట

కళ్లకు గంతలతో నిరసన

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: జిందాల్ యాజమాన్యంతో పాటు అన్ని పార్టీల నాయకులు కలిసి తమ కళ్లు మూసి మోసం చేశారంటూ భూ నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం బొడ్డవరలో ఎమ్మెల్సీ రఘురాజు నివాసం వద్ద కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. అన్ని పార్టీల వారు కంపెనీ యాజమాన్యానికి కొమ్ముకాస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయకపోతే ఆందోళనలు తీవ్రం చేస్తామన్నారు.

కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకొని నిరసన తెలుపుతున్న నిర్వాసితులు

తెరపై ఈనాడు

విజయనగరంలో... ✦ ఎన్సీఎస్: కన్నప్ప ✦ శ్రీకృష్ణ: 8 వసంతాలు, ఎస్-1(తెలుగు డబ్బింగ్) ✦ లీలామహల్: కుబేర ✦ రజనీ స్క్రీన్-1: కన్నప్ప ✦ శివరంజని స్క్రీన్-2: కుబేర ✦ హిమగిరి: మార్గన్ ✦ సప్తగిరి: కన్నప్ప – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో నిర్వహణ పనుల నిమిత్తం బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈఈ పి.త్రినాథరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూతికపేట, మొయిద, నారాయణపట్నం, చింతలపేట, మజ్జిపేట గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తామని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	-80089 02900
విజయనగరం గ్రామీణం	-80085 74317
ఎస్.కోట	-80085 74326
భోగాపురం	-70959 54646

? మర్రి చెన్నారెడ్డి కాలనీ, బాబామెట్ట వర్డ, జొన్నగుడ్డి, దాసన్నపేట రైతుబజారు, యాతవీధిలో దీపాలు వెలగడం లేదు. - స్థానికులు
● సిబ్బందిని పంపించి బాగు చేయిస్తాం. - ప్రవంతి, ఏఈ –విజయనగరం పట్టణం

దీపాలు వెలిగాయ్..

స్పందనకు వందనం

విజయనగరం పట్టణం: గోపాలనగర్, వైఎస్సార్ నగర్, కలెక్టరేట్ కాలనీ ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదని ఆయా ప్రాంతాల ప్రజలు 'మేమున్నాం.. మీకుతోడుగా'కు తెలియజేశారు. సమస్యను ఏఈ ప్రవంతి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి చర్యలు తీసుకున్నారు.

పరిసరాలు శుభ్రం

విజయనగరం పట్టణం: నగరపాలక పరిధిలోని నాయుడు కాలనీ దారిలో మురుగు పేరుతోందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు చెప్పారు. విషయాన్ని ప్రజారోగ్య అధికారి కె.సాంబమూర్తి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి శుభ్రం చేయించారు.

లీకులు సరిచేసేందుకు చర్యలు

జామి, న్యూస్‌టుడే: జామిలో మంచినీటి పైపులైన్ లీకులపై గత నెల 29న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. డిప్యూటీ ఎంపీడీవో ఉమ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ పార్వతి గ్రామంలో పర్యటించారు. మంచినీటి సరఫరా తీరును పరిశీలించారు. క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయాలని, లీకులు సరిచేయాలని ఈవోను ఆదేశించారు.

ప్రమాదం తప్పింది..!

లక్కవరపుకోట: సోంపురం కూడలి నుంచి గొల్జాం గ్రామం వెళ్లే మార్గంలో రోడ్డుకు ఆనుకుని పంట పొలాల్లో ఇనుప స్తంభాలతో నియంత్రిక, తీగలు ప్రమాదకరంగా ఉన్నాయని 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి విద్యుత్తుశాఖ అధికారులు స్పందించారు. సిబ్బందిని పంపించి సరిచేశారు. ● లక్కవరపుకోట: ఎల్.కోట రామాలయం దగ్గర విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా ఉండడంపై ఇటీవల 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి విద్యుత్తుశాఖ అధికారులు స్పందించారు. కొత్త స్తంభాన్ని వేసి, తీగలను సరిచేశారు.

పరుగు వేగాన పనులు

ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనులు జోరందుకున్నాయి. 15వ ఆర్థిక సంఘం నిధులతో సకాలంలో పూర్తి చేస్తున్నారు. కొత్త వాటికి గత నెల 24న జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో పాలకవర్గం పచ్చజెండా ఊపింది. మరోవైపు 2023-24 రెండో ఇన్‌స్టాల్‌మెంట్ టైడ్ (గ్రాంట్), అన్‌టైడ్ నిధులకు సంబంధించి రూ.8.02 కోట్లు రాగా.. వాటిని ఖర్చు చేసేదుకు అడుగులు పడుతున్నాయి.

వీటికే వెసులుబాటు..

15వ ఆర్థిక సంఘ నిధులు టైడ్, అన్‌టైడ్ కింద విడుదల అవుతుంటాయి. టైడ్ గ్రాంటును ప్రతిపాదించిన పనులకే వినియోగించాలి. అన్‌టైడ్ సొమ్మును వేటికైనా వాడుకోవచ్చు. నీటి సరఫరా, రోడ్లు, కాలువలు, ప్రహరీలు, పార్కులు అభివృద్ధికి వెచ్చించవచ్చు.

తోటపాలెం నరసింహనగర్‌లో రూ.8 లక్షలతో అభివృద్ధి కానున్న కాలువ

కొత్త ప్రతిపాదనలివీ..

2020-21 అన్‌టైడ్‌లో రద్దు చేసిన వాటి స్థానంలో మూడు పనులకు రూ.10 లక్షలు, టైడ్ గ్రాంటుకు సంబంధించి 12 పనులకు రూ.1.55 కోట్లు కేటాయించారు. 2021-22లో మిగిలిన సొమ్ముతో ఒక దానికి రూ.30 లక్షలు, 2022-23 సొమ్ముతో ఆరు పనులకు రూ.62.70 లక్షలు, 2023-24 నిధులతో నాలుగు పనులకు రూ.41 లక్షలతో చేపట్టనున్నారు. 2023-24 ఆర్థిక ఏడాదిలో రెండో విడత వచ్చిన నిధుల్లో రూ.2.45 కోట్లతో వార్షిక ప్రణాళికలు ఆమోదం చేయనున్నారు. రద్దయిన వాటి స్థానంలో కొత్తవి ప్రతిపాదిస్తున్నామని, త్వరలో రూ.8.02 కోట్లతో పనులు జరగనున్నాయని కమిషనర్ నల్లనయ్య తెలిపారు.

నగరపాలికలో ఇలా..	ప్రతిపాదిత పనులు	పూర్తయినవి	ప్రగతిలో ఉన్నవి	ప్రారంభం కావాల్సినవి	విడుదలైన నిధులు	ఖర్చు
	228	128	8	42	రూ.56.32 కోట్లు	రూ.34.43 కోట్లు

పారిశుద్ధ్య పనులు తప్పనిసరి

కోరుకొండలో పనులు పరిశీలిస్తున్న డీపీవో

విజయనగరం గ్రామీణం, అయ్యన్నపేట, న్యూస్‌టుడే: వర్షాల నేపథ్యంలో కాలానుగుణ వ్యాధులు పొంచి ఉన్నాయని, గ్రామాల్లో పారిశుద్ధ్య లోపం లేకుండా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి మల్లికార్జునరావు ఆదేశించారు. మంగళవారం విజయనగరం మండలం కోరుకొండ గ్రామంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. చెత్త, వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. లోపాలుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం నీళ్ల ట్యాంకులను తనిఖీ చేసి, క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. ఈవోపీఆర్డీ సీహెచ్.కన్నబాబు తదితరులు పాల్గొన్నారు. ● జడ్పీ సీఈవో సత్యనారాయణ కొండకరకాంలో పర్యటించి, ట్యాంకులను చూశారు.

ఏఐఐఈఏ వ్యవస్థాపక దినోత్సవం

కేకు కోస్తున్న నాయకులు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం(ఏఐఐఈఏ) 75వ వ్యవస్థాపక దినోత్సవం మంగళవారం విజయనగరంలోని జీవిత బీమా కార్యాలయంలో జరిగింది. సంఘం పతాకం, లోగో ఆవిష్కరించారు. అనంతరం కేకు కోశారు. కార్యదర్శి ఆర్.అప్పలనాయుడు, ప్రధాన కార్యదర్శి డి.ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు. ● శృంగవరపుకోట: ఎస్.కోటలో విశాఖ డివిజన్ ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, సంఘం అధ్యక్షురాలు కామేశ్వరి ఆధ్వర్యంలో పుణ్యగిరి పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, సంచులు పంపిణీ చేశారు.

ఆదమరిస్తే ప్రమాదమే..!

డెంకాడ మండలంలోని పినతాడివాడ నుంచి గొడిపాలెం వెళ్లే రహదారిలో పాలగెడ్డ జలాశయం సమీపంలో రహదారి పక్కన ఉన్న గుంత ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. వాహన చోదకులు ఏమాత్రం ఆదమరిచినా దానిలో పడిపోయే అవకాశం ఉంది. రాత్రి వేళల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విషయం ఎంపీడీవో భవాని వద్ద ప్రస్తావించగా.. సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, డెంకాడ

చెట్టు కాదు.. విద్యుత్తు స్తంభమే..!

ఎస్.కోట పట్టణంలో ప్రాంతీయాసుపత్రి ఆవరణ మీదుగా శ్రీనివాసకాలనీకి సరఫరా వెళ్తున్న విద్యుత్తు స్తంభానికి లతలు అల్లుకుని ప్రమాదకరంగా ఉన్నాయి. ఆసుపత్రి వెనుక నుంచి వెళ్తున్న ఈ లైనులో స్తంభాలు కనిపించకుండా విద్యుత్తు తీగలకు లతలు చుట్టుకోవడంతో ఎప్పుడు ప్రమాదం ముంచుకొస్తుందోనని సిబ్బంది, రోగులు భయాందోళన చెందుతున్నారు. ఈ విషయం ఆసుపత్రి బయో మెడికల్ ఇంజినీర్ శ్రీకాంత్ వద్ద ప్రస్తావించగా.. విద్యుత్తు శాఖ అధికారులకు పలుమార్లు తెలియజేశామని, వారు చర్యలు తీసుకోవాల్సి ఉందని తెలిపారు. – న్యూస్‌టుడే, శృంగవరపుకోట

దారులు ఇలా.. రాకపోకలెలా?

విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని పలు ప్రధాన ప్రాంతాల్లో పక్కా దారులు లేక, మట్టి రోడ్లు బురదమయంగా మారుతున్నాయి. స్థానిక 34వ డివిజన్ పరిధిలోని పైడితల్లమ్మ కోవెల మార్గం అధ్వానంగా దర్శనమిస్తోంది. ఇటుగా రాకపోకలు సాగించేవారు నిత్యం అవస్థలు పడుతున్నారు. వీధిదీపాలు సైతం లేవని, కుక్కలు వెంటాడుతున్నాయని ఆ ప్రాంత వాసులు బోరుమంటున్నారు. పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని కమిషనరు పి.నల్లనయ్య తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

రూ.60 లక్షల వ్యయం.. నిరుపయోగం

అలంకారప్రాయంగా ఆక్సిజన్ ప్లాంటు

కరోనా వంటి విపత్కర సమయంలో రోగులకు ఆక్సిజన్ అందుబాటులో ఉంచేందుకు రూ.60 లక్షలతో ఎస్.కోట ప్రాంతీయాసుపత్రిలో 2021లో ఏర్పాటు చేసిన ఆక్సిజన్ ప్లాంటు నిరుపయోగంగా మారింది. విజయనగరం, పార్వతీపురం జిల్లా ఆసుపత్రుల తరువాత ఇక్కడే 500 ఎల్‌పీఎం ఆక్సిజన్ ప్లాంటును ఏర్పాటు చేశారు. విద్యుత్తు అంతరాయాలు లేకుండా 120 కేవీ జనరేటర్ కూడా పెట్టారు. ఆసుపత్రిలో అప్పటివరకు 20 పడకలకు మాత్రమే ఆక్సిజన్ సిలిండర్లు పెట్టేవారు. ప్లాంటు అందుబాటులోకి వచ్చాక 50 పడకలకు సరఫరా చేసేలా పైపులైను ఏర్పాటు చేశారు. కానీ ఒక్కసారి కూడా వినియోగించలేదు. సుమారు రెండేళ్ల క్రితం ఆసుపత్రిలో విద్యుత్తు సరఫరా ఎల్‌టీ నుంచి హెచ్‌టీకి మార్చారు. పాత కనెక్షను తొలగించారు. కానీ కొత్త కనెక్షను ఇవ్వలేదు. అప్పటి నుంచి విద్యుత్తు సౌకర్యం లేక ప్లాంటు మూలన ఉంది. వినియోగంలోకి తీసుకొస్తే అత్యవసర సమయాల్లో ఉపయోగపడుతుందని, చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. విషయం ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టరు నీల వద్ద ప్రస్తావించగా.. పలు మార్లు ఏపీఎంఎస్ఐడీసీ అధికారులకు లేఖలు రాసినా స్పందించలేదన్నారు. దీనితో పాటు పలు విద్యుత్తు సంబంధిత సమస్యలు ఉన్నాయన్నారు. – న్యూస్‌టుడే, ఎస్.కోట

సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం

రాజీవ్‌నగర్ కాలనీలో పింఛను అందిస్తున్న ఎమ్మెల్యే అదితి

విజయనగరం పట్టణం, మయూరికూడలి, ఎస్.కోట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ఒకే విధంగా ప్రాధాన్యమిస్తూ ప్రజలకు మేలు చేస్తోందని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు అన్నారు. మంగళవారం 28వ డివిజన్ రాజీవ్‌నగర్ కాలనీలో పింఛన్లు పంపిణీ చేశారు. పట్టణంలో 22,825 మందికి, గ్రామీణంలో 5865 మందికి ప్రతినెలా ఇస్తున్నామని చెప్పారు. మూడు అన్న క్యాంటీన్లను ప్రారంభించామని చెప్పారు. రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి పాల్గొన్నారు. ★ రాజీవ్‌నగర్‌లోని బీసీ బాలుర కళాశాల వసతి కేంద్రంలో దాత డా.తిరుమల ప్రసాద్ సమకూర్చిన ఆర్వో ప్లాంటును ఎమ్మెల్యే ప్రారంభించారు. ★ ఎస్.కోటలో ఎమ్మెల్యే లలితకుమారి పింఛన్లు పంపిణీ చేశారు.

ఘనంగా వైద్యుల దినోత్సవం

ప్రభుత్వ వైద్య కళాశాల ప్రాంగణంలో వేడుకల్లో పాల్గొన్న కళాశాల ప్రధానాచార్యురాలు కె.పద్మలీల తదితరులు

వైద్యవిభాగం, విద్యావిభాగం, న్యూస్‌టుడే: వైద్యుల దినోత్సవం సందర్భంగా ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం నిర్వాహకులు మంగళవారం డీఎంహెచ్‌వో ఎస్.జీవనరాణిని సత్కరించారు. సంఘం నాయకులు గెద్ద చిరంజీవి, కర్రి సత్యనారాయణ, మక్కువ రమణ పాల్గొన్నారు. ● ప్రభుత్వ వైద్య కళాశాలలో ప్రధానాచార్యురాలు కె.పద్మలీల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. సీతం ఇంజినీరింగ్ కళాశాలలో ఏపీ గ్రంథాలయ సంఘం ఆధ్వర్యంలో పలువురు వైద్యులను సత్కరించారు.

పర్యావరణ పరిరక్షణకు 4 వేల మొక్కలు

మొక్కలు నాటుతున్న గ్రామస్థులు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: మండలంలోని కొవ్వాడ అగ్రహారంలో పర్యావరణ పరిరక్షణకు సర్పంచి కోట్ల రఘు శ్రీకారం చుట్టారు. ఆయన సొంత నిధులతో 4 వేల మొక్కలు నాటనున్నారు. మంగళవారం మొదట విడతగా గ్రామంలోని శివాలయం ప్రాంగణం నుంచి పలు శ్మశాన వాటికల్లో నాటారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, ఆలయాలు, శ్మశాన వాటికలు, పాఠశాలలు, క్రీడా మైదానాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పోలిపార్ప్స్, ఎకోఫామ్, ఉజీనియా, పాక్‌టైల్, గోల్డ్ మిర్చ్, గ్రీన్ మిర్చ్ జాతులకు చెందిన మొక్కలు తెచ్చినట్లు పేర్కొన్నారు. ఉప సర్పంచి బడి నరపయ్య, నాయకులు దేబార్కి అప్పారావు, జమ్ము అప్పలనాయుడు, కోట్ల సత్యం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు తెలుసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న కర్రోతు బంగార్రాజు

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: కూటమి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మంగళవారం పూసపాటిరేగలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ నాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీఎం ఆదేశాల మేరకు.. జులై 2 నుంచి నియోజకవర్గ వ్యాప్తంగా సుపరిపాలనకు తొలి అడుగు కార్యాక్రమాన్ని చేపట్టాలన్నారు. ప్రతి బూత్ పరిధిలో రోజుకు సుమారు 30 నుంచి 50 కుటుంబాలను కలిసి వారి సమస్యలు తెలుసుకోవాలన్నారు. నాయకులు నజీర్, మహంతి శంకరరావు, కర్రోతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక శిక్షణకు అవకాశం

అయ్యన్నపేట: విజయనగరంలోని ఆక్వాల్యాబ్‌లో సాంకేతిక శిక్షణ కోసం మహారాజా కళాశాల విద్యార్థులను ఆహ్వానించినట్లు ల్యాబ్ ఎఫ్‌డీవో వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం కళాశాల అధ్యాపకులతో మాట్లాడారు. తర్ఫీదు అనంతరం ధ్రువపత్రాలు అందిస్తామని చెప్పారు.

నేడు మెగా ఉద్యోగ మేళా

కొత్తవలస: తుమ్మికాపల్లిగేటుకు సమీపంలోని వాగ్దేవి కళాశాల ప్రాంగణంలో మంగళవారం మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ కోటిన మహేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12 సంస్థల ప్రతినిధులు పాల్గొంటారన్నారు. ఏదైనా డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్మీడియట్, పదో తరగతి అర్హత ఉన్న నిరుద్యోగ యువత హాజరుకావచ్చన్నారు.

నిరసనకు అనుమతించాలి

శృంగవరపుకోట: జిందాల్ భూనిర్వాసితులు శాంతియుతంగా, చట్టబద్ధంగా నిరసన తెలిపేందుకు అనుమతివ్వాలని ఎస్పీ, కలెక్టరును ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు కోరారు. మంగళవారం విజయనగరంలో కలిసి వినతి అందించారు. కలెక్టరు అందుబాటులో లేకపోవడంతో ఫోన్లో మాట్లాడారు. ఇటీవల ఆందోళనలకు ఒక్కరోజు అనుమతి ఇచ్చి నిలిపేశారన్నారు.

www.JANAKULA.IN

వేడుకగా ప్రమాణ స్వీకారం

వైద్యవిభాగం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం ఎగ్జిక్యూటివ్ మెంబరుగా నగరానికి చెందిన వైద్య నిపుణుడు జేసీనాయుడు మంగళవారం విజయవాడలో ప్రమాణ స్వీకారం చేశారు.

అప్రమత్తత అవసరం

విజయనగరం పట్టణం: సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగర పాలక సంస్థ కమిషనరు పి.నల్లనయ్య సూచించారు. మంగళవారం గుర్తుతెలియని వ్యక్తి కమిషనరు పేరుతో ట్రేడ్ లైసెన్సులు కట్టించుకున్నట్లు వచ్చిన సమాచారంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. తరచూ ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయన్నారు. నేరుగా కార్యాలయంలో చెల్లించాలని సూచించారు.

గంజాయితో ఇద్దరి అరెస్టు

నేరవార్తా విభాగం: నగరంలో రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి నుంచి గంజాయి కొంటున్న యువకులు బి.గణేష్, బి.రాహుల్‌ను అరెస్టు చేసి, 300 గ్రాముల సరకు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు.

యువకుల నిజాయతీ

కొత్తవలస: స్థానిక ఆర్టీసీ కాంప్లెక్సులో బంగారు రూ.70 వేల విలువచేసే నల్లపూసలతో బంగారు తాడు, రూ.10 వేల నగదుతో దొరికిన పర్సును పోగొట్టుకున్న వ్యక్తికి మంగళపాలెం గ్రామానికి చెందిన పొలమరశెట్టి జగదీష్ స్నేహితులకు అందజేశారు.

లక్ష్మణమూర్తి సేవలు చిరస్మరణీయం

మయూరి కూడలి: గ్రంథాలయ ఉద్యమ నేత జయంతి రామలక్ష్మణమూర్తి సేవలు చిరస్మరణీయమని జయంతి స్మారక గ్రంథాలయ సంస్థ ప్రతినిధి, గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్‌పర్సన్ రొంగళి పోతన్న అన్నారు. కేంద్ర గ్రంథాలయంలో జయంతి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.

ఇంజినీరింగ్ కార్మికుల నిరసన

విజయనగరం పట్టణం: తమ సమస్యలు పరిష్కరించాలంటూ విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలోని ఇంజినీరింగ్ కార్మికులు సంస్థ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రజారోగ్య అధికారికి సమ్మె నోటీసు అందజేశారు. పూర్తిస్థాయిలో వేతనం ఇవ్వాలని ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎ.జగన్మోహనరావు డిమాండు చేశారు.

జనసేనలో 25 కుటుంబాల చేరిక

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: జనసేన పార్టీ విజయనగరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, తూర్పుకాపు సంక్షేమ కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి ఆధ్వర్యంలో మంగళవారం జొన్నవలస గ్రామానికి చెందిన సుమారు 25 కుటుంబాలు జనసేనలోకి వచ్చాయి. యశస్వి కండువాలు కప్పి ఆహ్వానించారు.

ఉప ప్రణాళిక నిధులు విడుదల చేయాలి

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏపీ దళిత మహాసభ జిల్లా అధ్యక్షుడు గంటాన అప్పారావు డిమాండు చేశారు. మంగళవారం జిల్లా దళిత నాయకులతో కలిసి ఎల్.కోటలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదైనా.. ఉప ప్రణాళిక నిధులు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. దళితులకు భూ సమస్యలు అధికంగా ఉన్నాయని, రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని ఆతవ ఉదయబాస్కర్ అన్నారు. కలెక్టరు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా దళిత బహుజన ఫ్రంట్ అధ్యక్షుడు పి.సూరిదేముడు తదితరులు పాల్గొన్నారు.

వియ్యంపేట గురుకులంలో 40 సీట్లు ఖాళీ

కొత్తవలస, న్యూస్‌టుడే: వియ్యంపేటలోని డా.బి.ఆర్.అంబేడ్కర్ బాలికల గురుకులంలో 5వ తరగతిలో ప్రవేశాలకు 40 సీట్లు ఉన్నాయని ప్రిన్సిపల్ లక్ష్మి మంగళవారం తెలిపారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారికి ఈ సీట్లు కేటాయించినట్లు చెప్పారు. ఉమ్మడి జిల్లాలో ఆసక్తి ఉన్నవారు నేరుగా గురుకులానికి వచ్చి ఈ నెల 5వ తేదీలోగా దరఖాస్తులు అందజేయాలన్నారు. ఎటువంటి ప్రవేశ పరీక్ష నిర్వహించకుండానే సీటు కేటాయిస్తామన్నారు. అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

గ్రంథాలయం నిర్మాణానికి చర్యలు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోటలో శిథిలమైన గ్రంథాలయ భవనాన్ని తొలగించి, కొత్తది నిర్మించేందుకు పూర్తి బాధ్యత తీసుకుంటానని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. మంగళవారం శిథిల భవనాన్ని పరిశీలించారు. నిత్యం సుమారు 130 మంది పాఠకులు వచ్చి చదువుకుంటారని, భవనం ప్రమాదకరంగా ఉండడంతో భయాందోళన చెందుతున్నారని గ్రంథాలయాధికారి శ్రీధర్ ఎమ్మెల్సీకి తెలియజేశారు. నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేశారు.

గృహాలు పునరుద్ధరించాలి

గుండాలపేట ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

డెంకాడ, న్యూస్‌టుడే: పెదతాడివాడ పంచాయతీ గుండాలపేటలో ఇందిరమ్మ పథకం కింద నిర్మించిన గృహాలు శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా ఉన్నాయని, పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు ఎమ్మెల్యే లోకం నాగమాధవిని కోరారు. మంగళవారం ముంజేరులోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి సమస్య విన్నవించారు. ★ భోగాపురం: రైతులకు సాగునీరు అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. ఎమ్మెల్యే స్వగృహంలో నియోజకవర్గంలోని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పునరుద్ధరణపై స్టేట్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ త్రినాథ్‌తో సమీక్షించారు. గతంలో ప్రారంభించి నిలిచిపోయిన ప్రాజెక్టులను పునరుద్ధరించాలని కోరారు.

డీఈవో పాఠశాలల సందర్శన.. జామి: కుమరాం, జామి ఉన్నత పాఠశాలలను డీఈవో యు.మాణిక్యంనాయుడు మంగళవారం సందర్శించారు. కుమరాంలో పదో తరతగతి విద్యార్థుల ప్రగతి తెలుసుకున్నారు. రాత పుస్తకాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించారు. ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా వాటిని చూడాలన్నారు. పదిలో ఉత్తీర్ణత శాతం పెంచడానికి ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఎంఈవోలు జయశ్రీ, గంగరాజు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పోయినది

మహారాజ శ్రీ విజయనగరం-I టౌన్ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ గారికి వ్రాసుకున్న దరఖాస్తు విన్నపములు.

అయ్యా!

విజయనగరం జిల్లా, విజయనగరం వెస్టు సబురి॥ యిలాకా విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్, కణపాక మధుర అయ్యన్నపేటలో యున్నటువంటిన్నీ "మహాలక్ష్మీనగర్" అను పేరు గల కోలనీలో రస్తాకు దక్షిణ శ్రేణిలో యున్నటువంటిన్నీ సర్వే నెం. 89/1రులో భాగమైనటువంటిన్నీ స్థిరాస్థి ప్లాటు నెం. 14రు A-బ్లాకు ఖాళీ స్థలమును నేను నా స్వార్జితపు ద్రవ్యంతో ఇంటూరి కుమారి గారి నుండి తే. 26-09-2008దీని విజయనగరం వెస్టు సబురి॥ వారి ఆఫీసులో 1వ పుస్తకం దస్తావేజు నెం. 2932/2008రుగా రిజిష్టరీ కాబడిన శుద్ధ క్రయ దస్తావేజు ద్వారా క్రయపర్చుకున్నాను. సదరాస్తి నా స్వాధీన హక్కు అనుభవంలో గలదు. నేను క్రయపర్చుకున్న దస్తావేజునకు లింక్ డాక్యుమెంట్ అన్నీ కలిపి నేను జెరాక్స్ తీసుకునేందుకు షాపునకు పంపియున్నాను. మా అబ్బాయి అన్ని డాక్యుమెంట్స్ కలిపి జెరాక్స్ షాపునకు తీసుకువెళ్తుండగా ఈ మధ్య దారిలో అందులో ఒక డాక్యుమెంట్ నెం. 3265/1989రు గల డాక్యుమెంట్ ఎక్కడో జారి పడిపోయింది. మేము చాలా సార్లు వెతికినా దొరకలేని కారణం చేత మీ స్టేషన్‌లో కంప్లైంట్ చేయుటకు వచ్చియున్నాను. నాపై దయదల్చి దస్తావేజు నెం. 3265/1989రు గల డాక్యుమెంట్ వెతికి పెడతారని మిమ్ముల్ని ప్రార్థిస్తున్నాను.

జతపర్చిన దస్తావేజు నెం. 3265/1989రు.

ఇట్లు మీ విధేయులు

CH. సూరికుమారి, 7386872299

సేవలతోనే గుర్తింపు..!

ఎస్.కోట: ఉద్యోగ విరమణ చేసినవారిని సత్కరిస్తున్న డీఎం

జామి, న్యూస్‌టుడే: ఏ రంగంలోనైనా ఉత్తమ సేవలతోనే గుర్తింపు లభిస్తుందని డీఈవో మాణిక్యం నాయుడు అన్నారు. జామి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన అబ్దుల్ రెహమాన్ వీడ్కోలు సభలో మంగళవారం మాట్లాడారు. రెహమాన్ దంపతులను ఘనంగా సత్కరించారు. సమగ్ర శిక్షా ఏపీసీ రామారావు, డీడీఈవో రమణ, ఎంఈవోలు జయశ్రీ, గంగరాజు తదితరులు పాల్గొన్నారు. ★ లక్కవరపుకోట: వేపాడ మండలం బానాదిలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన సూరాభత్తుల వెంకటనారాయణకు వీడ్కోలు సభ నిర్వహించారు. ఎల్.కోట, వేపాడ ఎంఈవోలు కూర్మారావు, బాలభాస్కరరావు హాజరయ్యారు. ★ శృంగవరపుకోట: ఉద్యోగ విరమణ చేసిన ముగ్గురు ఆర్టీసీ ఉద్యోగులను ఎస్.కోట డిపోలో ఘనంగా సత్కరించారు. డిపో మేనేజరు కోటంశెట్టి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కండక్టర్లు బీవీ రమణ, ఎస్.తవిటయ్య, మెకానిక్ నూకరాజుకు వీడ్కోలు పలికారు. ★ డెంకాడ: ఉద్యోగ విరమణ పొందిన రఘుమండ ఉన్నత పాఠశాల సాంఘికశాస్త్రం ఉపాధ్యాయుడు బాత దిలీప్‌కుమార్, హిందీ ఉపాధ్యాయుడు జి.గౌరీప్రసాద్‌ను ప్రధానోపాధ్యాయిని బమ్మిడి ఇందిర ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

ఉద్యోగ విరమణ సత్కారాలు

త్రినాథరావు దంపతులను సత్కరిస్తున్న జడ్పీ ఛైర్మన్

విజయనగరం అర్బన్, అయ్యన్నపేట, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు పరిపాలనాధికారి ఆరవిల్లి త్రినాథరావు ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా జడ్పీ సమావేశమందిరంలో త్రినాథరావు, నాగమణి దంపతులను జడ్పీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు సత్కరించారు. ★ పేద, మధ్యతరగతి విద్యార్థుల విద్యా సంక్షేమానికి ఎంఈవో పీవీబీ.రామచంద్రరాజు నిరంతరం కృషి చేశారని డీఈవో మాణిక్యంనాయుడు కొనియాడారు. విజయనగరంలో ఆయన్ను సత్కరించారు.

పారిశుద్ధ్య కార్మికుల నిరసన

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎ.జగన్మోహన్‌రావు డిమాండు చేశారు. మంగళవారం నెల్లిమర్ల నగర పంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం కమిషనరు ఎ.తారకనాథ్‌కు సమ్మె నోటీసు అందజేశారు. 17 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాలకు జీవోలు జారీ చేయాలన్నారు. తల్లికి వందనం తదితర సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. శేఖర్, శ్రీను, పైడిరాజు పాల్గొన్నారు.

(c) eenadu

● తాడేపల్లిగూడెం పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం ఇది. శిథిలావస్థకు చేరిన ఈ భవనం ఎప్పుడు కూలుతుందోనన్న భయంతో విద్యార్థులు కాలంవెళ్లదీస్తున్నారు. గోడలు బీటలు తీసి, శ్లాబు దెబ్బతినడంతో వర్షం కురిస్తే నీరంతా గదుల్లోనే ఉంటుంది. కిటికీల దోమల మెస్‌లు పూర్తిగా పాడవడంతో రాత్రి సమయంలో దోమలతో విద్యార్థులు సహవాసం చేస్తున్నారు.

ఇలాగైతే చదవలేం తడుస్తూ ఉండలేం

వర్షం కురిస్తే కారిపోతున్న వసతి గృహాలు

పాలకోడేరు, తాడేపల్లిగూడెం అర్బన్, పాలకొల్లు, భీమవరం పట్టణం, న్యూస్‌టుడే

జిల్లాలోని సాంఘిక సంక్షేమ, బీసీ వసతి గృహాలకు సరైన భవనాలు లేకపోవడంతో విద్యార్థులు అష్టకష్టాలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నరసాపురం, భీమవరం పట్టణాల్లో భవనాలు శిథిలావస్థకు చేరాయి. పాలకొల్లులో కూలిపోవడానికి సిద్ధంగా ఉండటంతో రెండేళ్ల కిందట అద్దె భవనంలోకి తరలించారు. ప్రస్తుతం సగానికి పైగా వసతి గృహాలు కనీస మౌలిక సౌకర్యాలు లేని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఫలితంగా వర్షాకాలం వచ్చిందంటే విద్యార్థులకు ముప్పుతిప్పలు తప్పడం లేదు. పలు చోట్ల శ్లాబులు సైతం దెబ్బతినడంతో వర్షపు నీరు నేరుగా గదుల్లోకి లీకవడంతో నిద్ర లేని రాత్రిళ్లు గడుపుతున్నారు. వీటికి తోడు మరుగుదొడ్లు, తాగునీరు వంటి సౌకర్యాలు అంతంతమాత్రంగా ఉండటంతో విద్యార్థులు ఇక్కడ ఉండేందుకు ఇష్టపడటం లేదు. దీంతో ఏటా వారి సంఖ్య తగ్గిపోతోంది. కలెక్టర్ ఆదేశాల మేరకు పలుచోట్ల భవనాలకు మరమ్మతులతో పాటు మరుగుదొడ్లు, తాగునీరు వంటి సౌకర్యాలను మెరుగుపర్చుతున్నట్లు సాంఘిక సంక్షేమ జిల్లా అధికారిణి శోభారాణి తెలిపారు.

● పాలకోడేరు మండలం కోరుకొల్లులో సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం చుట్టూ కచ్చా డ్రెయినేజీ, తుప్పలు ఉండటంతో విద్యార్థులు దుర్వాసన, దోమలతో బాధపడుతున్నారు. భవనం శ్లాబు దెబ్బతినడంతో వర్షాకాలంలో విద్యార్థుల సామగ్రితో పాటు పుస్తకాలు తడిసిపోతున్నాయి. మరుగుదొడ్ల తలుపులు ఊడిపోయాయి.

జిల్లాలో వసతి గృహాల వివరాలు	
సాంఘిక సంక్షేమ	35
విద్యార్థులు	1400
బీసీ	29
విద్యార్థులు	860
గిరిజన	2
విద్యార్థులు	60

కలెక్టర్ దృష్టికి వెళ్లినా..

ఇటీవల ఉండిలోని ఎస్సీ, బీసీ వసతిగృహాలను కలెక్టర్ సీహెచ్ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్తు మోటారు పని చేయకపోవడంతో నీటికి ఇబ్బందిగా ఉందని, భోజనం రుచిగా ఉండటం లేదని విద్యార్థులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. భవనాన్ని పరిశీలించిన కలెక్టర్ మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.

రెవెన్యూ సిబ్బందికి ఉద్యోగోన్నతి

నరసాపురం, న్యూస్‌టుడే: రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న పలువురు సిబ్బందికి ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఏలూరు కలెక్టర్ వెట్రి సెల్వి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. సీనియర్ అసిస్టెంట్లు, రీ సర్వే డీటీలుగా పనిచేస్తున్న 14 మందికి రెగ్యులర్ డీటీలుగా, సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న 15 మందికి రీ సర్వే డీటీలుగా ఉద్యోగోన్నతి కల్పించి పశ్చిమగోదావరి, ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాలకు కేటాయించారు.

రైతేరాజు కథనాలు 6లో

చుట్టూ నీళ్లు.. ఇవేనా ఊళ్లు!

● పేదల కాలనీల్లో కనీస వసతుల లేమి ● గత సర్కారు నిర్వాకంతో లబ్ధిదారులకు అగచాట్లు

జిల్లాలో ఇలా..	
ప్రభుత్వ లేఅవుట్లు:	625
మార్గాలను ఏర్పాటు చేసినవి	122

మార్టేరు, అత్తిలి గ్రామీణ, పాలకోడేరు, పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే:

కాలనీలు కాదు.. సకల సౌకర్యాలతో ఊళ్లు నిర్మించి పేదల జీవన స్థితి గతులను మార్చేస్తామంటూ గత పాలకులు చేసిన ప్రకటనలు నీటి మీద రాతలుగానే మిగిలాయి. ముంపు భయం, మౌలిక సదుపాయాల లేమితో పేదల కాలనీల్లో లబ్ధిదారులకు నిత్యం అవస్థలు తప్పడం లేదు. ఇచ్చిన పట్టాలు వెనక్కి తీసుకుంటామంటూ భయపెట్టి మరీ నిర్మాణాలు చేయించిన నాటి ప్రభుత్వం ఈ కాలనీలకు వెళ్లేందుకు సరైన రహదారులను కూడా వేయించలేదు. ఇక అంతర్గత మార్గాలైతే చిన్నపాటి వర్షానికే బురద కయ్యల్లా మారిపోతున్నాయి. ఇళ్లు నిర్మించని లేవుట్‌లు చిట్టడవుల్లా మారాయి. 'న్యూస్‌టుడే' పలు ప్రాంతాల్లో పేదల కాలనీలను పరిశీలించగా అనేక సమస్యలు వెలుగు చూశాయి.

అత్తిలి పరిధి బొంతువారిపాలెం రోడ్డులో పేదల ఇళ్ల నిర్మాణాల కోసం అయిదెకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన లేఅవుట్ ఇది. ఇక్కడ 315 మందికి పట్టాలు మంజూరు చేయగా బాగా పల్లపు ప్రాంతం కావడంతో ఏ ఒక్కరూ గృహ నిర్మాణాలకు ముందుకు రాలేదు. ప్రస్తుత వర్షాలకు ఈ లేవుట్ చెరువును తలపిస్తోంది.

పెనుగొండ మండలం సిద్ధాంతంలో దాదాపు ఆరెకరాల విస్తీర్ణంలో ఈ లేఅవుట్‌ను ఏర్పాటు చేశారు. 221 మందికి పట్టాలు ఇచ్చినా సౌకర్యాలు లేక ఏ ఒక్కరూ నిర్మాణాలు చేయలేదు. దీంతో ఆ ప్రాంతమంతా పిచ్చిమొక్కలు పెరిగి ఇలా చిట్టడివిని తలపిస్తోంది.

● పెనుమంట్ర మండలం మాముడూరు కాలనీ వాసులది విచిత్రమైన పరిస్థితి. గోస్తనీ కాలువ గట్టుకు చేర్చి ఏర్పాటు చేసిన కాలనీ నివాసితులు సర్పాలు, విష కీటకాల బెడదతో ఇబ్బంది పడుతున్నారు.

● పాలకోడేరు మండలం మోగల్లులోని కాలనీలో 685 మందికి స్థలాలు కేటాయించగా సుమారు 300 మంది ఇళ్లు కట్టారు. ఈ లేవుట్ పల్లంగా ఉండటంతో వర్షం వస్తే ముంపునకు గురవుతోంది. రహదారులను నిర్మించకపోవడంతో సాధారణ రోజుల్లో సైతం రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు.

● పెనుమంట్ర మండలం బ్రాహ్మణచెరువు లేఅవుట్‌లో అంతర్గత మార్గం దుస్థితిది. ఇక్కడ సరైన దారులు లేక రాత్రి వేళ ఇళ్ల నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. పక్కనే ఉన్న చెన్నాడ చెరువు కాలువలో ప్రవాహం పెరిగితే ఈ కాలనీ వెనుక ప్రాంతమంతా ముంపునకు గురవుతోంది. వర్షాకాలం వచ్చిందంటే ఈ ప్రాంత వాసులంతా బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సి వస్తోంది.

లబ్ధిదారురుడికి సొమ్ము అందిస్తున్న నాగరాణి

పింఛనుతో ఆర్థిక భద్రత: కలెక్టర్

మార్టేరు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ సామాజిక భరోసా పింఛను పథకం పేదలకు ఆర్థిక భద్రతకు దోహదపడుతుందని కలెక్టర్ సీహెచ్ నాగరాణి అన్నారు. పెనుమంట్ర మండలం ఆలమూరు గ్రామంలో ఆమె మంగళవారం పింఛన్ల నగదు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. సిబ్బంది సొమ్మును ఇళ్లకు తెచ్చి ఇస్తున్నారా.. లేదా అంటూ ఆరా తీశారు. అనంతరం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో 4,600 మంది సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పింఛను సొమ్ము పంపిణీలో భాగస్వాములయ్యారని చెప్పారు. మొత్తం 2,23,837 మంది లబ్ధిదారులకు రూ96.51 కోట్ల నగదు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఒకటో తేదీ సాయంత్రానికి నూరుశాతం పంపిణీ పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో పలు అంశాలపై మాట్లాడారు. స్థానిక సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీడీవో ప్రభాకర్ రావు, తహసీల్దారు రవికుమార్, తెదేపా యువ నాయకుడు పితాని వెంకట్, సర్పంచి ఎం.వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యురాలు పి.ఆశాలత, తెదేపా మండలాధ్యక్షుడు వెలగల బుల్లిరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఎం.సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా రెండో రోజు కౌన్సెలింగ్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ట్రిపుల్ ఐటీలో అడ్మిషన్ల ప్రక్రియ రెండో రోజు ప్రశాంతంగా సాగింది. రిజిస్ట్రార్ ఆచార్య సంద్ర అమరేంద్రకుమార్ పర్యవేక్షణలో ట్రిపుల్ ఐటీ ఉద్యోగులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. మొత్తం 555 మందిని ప్రవేశాలకు హాజరవ్వాలని అధికారులు విద్యార్థులకు లేఖలను పంపారు. అడ్మిషన్లు పొందిన వారి సంఖ్య 434 కాగా.. వారిలో బాలురు 134, బాలికలు 300 మంది ఉన్నారు. గైర్హాజరైన వారందరికి మరోసారి అవకాశం కల్పిస్తామని ఆర్జీయూకేటీ రిజిస్ట్రార్ పేర్కొన్నారు

ప్రైవేటు పాఠశాలలకు రేపు సెలవు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రైవేట్ పాఠశాలలపై తీసుకుంటున్న ఏకపక్ష చర్యలను నిరసిస్తూ ఈ నెల 3న రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలలు మూసివేస్తామని ఆంధ్రప్రదేశ్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అక్కినేని కృష్ణకిశోర్ తెలిపారు. ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపై కొందరు అధికారులు అతిగా వ్యవహరిస్తున్నారని, ప్రభుత్వం సమస్యలను పరిష్కరించాలని కోరారు.

పంట రుణాలకు ప్రాధాన్యం

● వార్షిక ప్రణాళిక రూ.29,608 కోట్లు ● ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి ● లీడ్ బ్యాంక్ మేనేజర్ నాగేంద్ర ప్రసాద్

ఈనాడు డిజిటల్, భీమవరం:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ నాగేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. ప్రజలకు బ్యాంకింగ్ విధానాలపై నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా రుణ ప్రణాళిక గతేడాది 85 శాతం అమలు చేశామని, ఈ ఏడాది వందశాతం పూర్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. జిల్లా వార్షిక రుణ ప్రణాళిక రూ.29,608 కోట్లలో అత్యధికంగా వ్యవసాయానికి రూ.15,057 కేటాయిస్తున్నామని వివరించారు. బ్యాంకింగ్ సేవలపై ఈనాడుతో మాట్లాడుతూ...

కౌలురైతుల కోసం: గతేడాది 23వేల మందికి రుణాలిస్తే ఈ ఏడాది 35 వేలకు పెంచాం. కౌలు భూములపై యజమానికి రుణం ఉంటే రైతుకు మంజూరు కాదు. దాన్ని అధిగమించాలంటే అయిదుగురు అంతకుమించి ఉమ్మడి బాధ్యత గ్రూపు(జాయింట్ లైబులిటీ - జేఎల్‌జీ)గా ఏర్పాటైతే వారికి రుణ సదుపాయం కల్పిస్తాం.

విద్యకు తోడ్పాటు: ప్రతిభ కలిగిన వారు ఉన్నత విద్యనభ్యసించేందుకు ఆర్థికంగా తోడ్పాటునందిస్తున్నాం. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.118 కోట్లు లక్ష్యం కాగా ఇప్పటికే 29 శాతం మంజూరు చేశాం.

బీమాతో ధీమా: పంట నష్టం వలన కలిగే ఆర్థిక ఇబ్బందుల నుంచి వరి రైతులను ఆదుకునేందుకు ప్రధానమంత్రి ఫసల్ బీమాయోజన(పీఎంఎఫ్‌బీవై) పథకాన్ని రాష్ట్రంలో మన జిల్లాతో పాటు శ్రీసత్యసాయి, విజయనగరం జిల్లాల్లో మాత్రమే అమలు చేస్తున్నారు. పంట కోతల ప్రయోగాల(సీసీఈ) వివరాల ప్రకారం నిర్దిష్ట దిగుబడి కంటే తక్కువ ఉన్నట్లయితే కేంద్ర, రాష్ట్ర, అగ్రికల్చర్ ఇన్స్యూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా (ఏఐసీ)లు నష్టపరిహారం చెల్లిస్తాయి. బ్యాంకులో రుణం తీసుకుని, తీసుకోని వారు సైతం ఎకరాకు రూ.210 ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది.

పరిశ్రమలకు దన్నుగా : ప్రభుత్వ ప్రాధాన్య అంశాల్లో ఒక్కటైన ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తున్నాం. వాటికి ఆర్థిక తోడ్పాటు అందిస్తే కొందరికి ఉపాధి కూడా లభిస్తుంది. సూక్ష్మ రూ.2,884 కోట్లు, చిన్న రూ.2,274, మధ్యతరహా పరిశ్రమలకు రూ.3,239 కోట్లు, ఇతరత్రా రూ.10 కోట్లు మొత్తం రూ.8,407 కోట్లు రుణాలుగా ఇవ్వనున్నాం.

ఇతర రంగాలకు: ఎగుమతులకు రూ.239 కోట్లు, గృహ నిర్మాణం రూ.496 కోట్లు, సూర్యఘర్‌కు రూ.9 కోట్లు, సామాజిక మౌలిక సదుపాయాలకు రూ.43 కోట్లు, ఇతరత్రాకు రూ.300 కోట్లు కేటాయించాం.

అవగాహన ముఖ్యం : చేతిలో స్మార్ట్‌ఫోన్ ఉంటే ఇంట్లో కూర్చునే పనులన్నీ అయిపోతున్నాయి. ఇటీవల డిజిటల్ లావాదేవీలు పెరిగాయి. వాటి విని[illegible] అవగాహన కూడా అంతే అవసరం. లేకుంటే సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకుంటాం.

www.JANAKULA.IN

ఇతరత్రా	మౌలిక సదుపాయాలు
1,611	228

రుణ ప్రణాళిక (రూ.కోట్లలో)	రబీకి	ఖరీఫ్	పంట రుణాలు	టర్మ్‌లోన్లు
	3,787	4,429	8,418	4,800

తొలి అడుగు.. మేలి మలుపు

నేటి నుంచి ఇంటింటికీ తెదేపా నేతలు

ఈనాడు డిజిటల్, భీమవరం: వైకాపా పాలనలో విధ్వంసం నుంచి ఎలా బయట పడ్డామనే విషయాలు తెలియజేయడానికి కూటమి ప్రభుత్వం 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం తలపెట్టింది. జిల్లాలో బుధవారం నుంచి ప్రారంభం కానున్న కార్యక్రమంలో ఏడు నియోజకవర్గాల్లోని పార్టీ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించేందుకు సిద్ధమైనట్లు జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు తెలిపారు.

మమేకమై...భరోసానిస్తూ.. ఏడాది పాలనలో ఒక్కో సమస్యను పరిష్కరిస్తూ వస్తున్నామనే విషయాన్ని ప్రజలకు తెలియజేస్తామని, ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి భరోసా కల్పిస్తామని తెదేపా నాయకులు చెబుతున్నారు. జాయింట్ ఎల్పీలతో రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని పరిష్కారానికి ప్రభుత్వానికి నివేదిస్తామని అంటున్నారు.

ప్రజలతో సమన్వయం: నాయకులు, అధికారుల మధ్య సమన్వయంతో పాటు ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు దోహదపడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. ప్రభుత్వం తలపెట్టిన ప్రతి కార్యక్రమాన్నీ విమర్శిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న వైకాపా విమర్శలను, అబద్ధాలను వివరించనున్నారు. నెల రోజుల పాటు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటారు.

పింఛను మొదలు తల్లికి వందనం వరకు: పెంచిన పింఛను అమలు మొదలు ఎంత మంది పిల్లలుంటే అంతమందికి తల్లికి వందనం అమలు తీరు వరకు వివరిస్తారు. నాటి రహదారుల్లో ప్రయాణకష్టాలు, వైకాపా హయాంలో భవన నిర్మాణ కార్మికులు పడిన ఇబ్బందులు, ఉపాధి లేక యువత రాష్ట్రాన్ని వదిలి వెళ్లిన తీరును నేటి ఏడాది పాలనలో వారికి ఏవిధంగా లబ్ధి చేకూర్చారో వివరించనున్నారు. డీఎస్సీ నోటిఫికేషన్‌తో పాటు యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగ కల్పనకు చేపట్టిన ప్రణాళిక వివరిస్తారు. నేడు ఒకటో తేదీనే జీతాలు, పింఛను అందుతున్న తీరుపై వారి సంతృప్తిని తెలుసుకుంటారు. జనసేన ఎమ్మెల్యేలు ఉన్న చోట పార్టీ ఇన్‌ఛార్జుల సారథ్యంలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు.

4న మహా సుదర్శన హోమం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం మావుళ్లమ్మ ఆలయ ప్రాంగణంలో ఈ నెల 4న మహా సుదర్శన హోమం నిర్వహించనున్నట్లు ఆలయ సహాయ కమిషనర్ బి.ఎం.నగేష్ మంగళవారం తెలిపారు. ఈ ప్రాంతం సుభిక్షం ఉండాలని, ప్రజలందరి ఆర్థిక సమస్యలు తొలగాలని కోరుతూ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు సూచన మేరకు తొలిసారిగా హోమం నిర్వహిస్తున్నామన్నారు. అధిక సంఖ్యలో భక్తులందరూ పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

నేత్రపర్వం.. జగన్నాథుడి రథోత్సవం

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం(ఇస్కాన్) ఏలూరు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మూడో రోజు జగన్నాథస్వామి రథయాత్ర నగరంలో నేత్రపర్వంగా కొనసాగింది. ముఖ్యఅతిథిగా హాజరైన త్రిదండి సుఖదేవ్ గోస్వామి మహారాజ్, ఎల్.ఎల్.పరాయణ్ దాస్, నిత్యముక్తాదాస్, బాలాజీ ప్రభు, తిరుపాణియం శ్రీనివాస్ పెరుమాల్ రథోత్సవాన్ని ప్రారంభించారు. యాత్రలో సాంస్కృతిక కళా బృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భక్తులు స్వామివారి రథాన్ని లాగేందుకు పోటీపడ్డారు. రామకోటి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై స్వామివార్లను కొలువుదీర్చి కథా ప్రవచనం, మహా హారతి, పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమాల్లో ఏలూరు ఇస్కాన్ మందిర అధ్యక్షులు రాధావల్లభ దాస్, రూపమయి కిశోర్ దాస్ ప్రభు ఇస్కాన్ ప్రతినిధులు, నగర ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

గురుకులం పిలుస్తోంది

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాలోని ఎనిమిది గురుకుల పాఠశాలల్లో 5 నుంచి 9వ తరగతి వరకు మిగిలి ఉన్న 424 సీట్లు భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. అభ్యర్థులకు ఈ నెల 8న ఉదయం 10 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. దరఖాస్తులను 6వ తేదీలోగా సంబంధిత పాఠశాలలో అందజేయాలన్నారు. నరసాపురంలోని బాలికల పాఠశాలలో 48 సీట్లు, గోపాలపురం బాలికలు-37, ఏలూరు (వంగూరు వద్ద) బాలికలు-52, వేములదీవి (నరసాపురం స్టేషన్‌పేట) మత్స్యకారుల బాలురు-37, పాలకొల్లు (కట్టుకాలువ) బాలురు-119, పెనుగొండ(పోడూరు) బాలురు-63, తాడేపల్లిగూడెం బాలురు-38, కొవ్వూరు (వాడపల్లి) బాలురు పాఠశాలలో 30 సీట్లు ఉన్నాయని చెప్పారు.

అందుకున్నారు.. ఆనందంగా!

● వృద్ధులు, దివ్యాంగులకు ముందుగానే రేషన్ ● ఐదు రోజుల్లో 62 శాతం పంపిణీ

● ఈమె పాలకొల్లు మండలం దగ్గులూరు చెందిన బూడిద మహాలక్ష్మి. వయసు 75 ఏళ్లు. వృద్ధులు, దివ్యాంగులకు జులై నెల రేషన్ సరకులను జూన్ నెలాఖరులోపే అందించాలని ప్రభుత్వం ఆదేశించడంతో సంబంధిత డీలర్ వాటిని 28వ తేదీనే మహాలక్ష్మి ఇంటికి తీసుకెళ్లి అప్పగించారు. గత ప్రభుత్వ హయాంలో ఎండీయూ వాహనం ఎప్పుడొస్తుందోనని ఎదురు చూడాల్సి వచ్చేది. వేళాపాళా లేకుండా ఆ వాహనం వస్తే.. దాని చుట్టూ గుమిగూడిన జనం పూర్తయ్యే వరకు నిరీక్షించి సరకులు తీసుకునేవారు. కూటమి ప్రభుత్వం జూన్ నుంచి 65 ఏళ్లు దాటిన వృద్ధులకు వారి ఇళ్ల వద్దకే సరకులు తీసుకెళ్లి అందించే విధానాన్ని ప్రవేశపెట్టింది. వయసు పైబడిన వారికి ఈ విధానం ఎంతో ఊరటనిస్తోందని మహాలక్ష్మి చెప్పారు.

పాలకొల్లు, న్యూస్‌టుడే: రేషన్ కార్డు దారుల్లో వృద్ధులు, దివ్యాంగులు, ప్రత్యేక అవసరాలుగల వారికి ఇళ్ల వద్దే సరకులు అందజేసే విధానానికి కూటమి ప్రభుత్వం గత నెలలో శ్రీకారం చుట్టింది. జూన్ 5లోపు తొలివిడత పూర్తిచేసి మళ్లీ అదే నెలాఖరులో జులై నెల సరకులను సైతం అందించారు. ప్రతి నెలాఖరులో ఇదే విధానాన్ని కొనసాగించనుండటంతో లబ్ధిదారులు ఐదు రోజులు ముందుగానే సరకులు పొందనున్నారు.

యలమంచిలిలో వృద్ధురాలికి సరకులు

71,673 కార్డుల గుర్తింపు.. జిల్లాలో 20 మండలాల్లో ప్రత్యేక అవసరాలు, 65 ఏళ్లు దాటినవారి రేషన్ కార్డులు 71,673 ఉన్నట్లు గుర్తించారు. వీటిలో జూన్ 30 నాటికి 44,232 (62 శాతం) కార్డులకు డీలర్లు సరకులు అందించారు. మిగిలిన లబ్ధిదారులు స్థానికంగా లేకపోవడంతో అందించలేకపోయినట్లు డీలర్లు చెబుతున్నారు.

నరసాపురం ముందంజ

భీమవరం, తాడేపల్లిగూడెం, నరసాపురం డివిజన్లను పరిశీలిస్తే నరసాపురం 65.16 శాతంతో పంపిణీలో ముందంజలో ఉంది. తాడేపల్లిగూడెం 61.03, భీమవరం 58.58 శాతం కార్డులకు సరకులు అందించారు, పెనుగొండ మండలం 70 శాతంతో జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది.

రేషన్ దుకాణాలు	కార్డుదారులు	నెలకు అందించే బియ్యం	పంచదార
1,052	5,67,651	8,700 మెట్రిక్ టన్నులు	284 మెట్రిక్ టన్నులు

చేపల రేవుకు చుక్కాని!

నేడు కేంద్ర బృందం పరిశీలన

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: నరసాపురం మండలం బియ్యపుతిప్ప వద్ద ఫిష్ ల్యాండింగ్ కేంద్రం (చేపల రేవు) నిర్మాణానికి గ్రహణం వీడనుంది. వైకాపా ప్రభుత్వ హయాంలో నిలిచిన పనుల్ని పూర్తి చేసేందుకు కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ చేసిన కృషి ఫలించింది. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కోస్టల్ ఇంజినీరింగ్ ఫర్ ఫిషరీస్ (బెంగళూరు) శాస్త్రవేత్తల బృందం బుధవారం ఈ కేంద్రం నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించి ప్రభుత్వానికి నివేదిక అందించనుంది.

అభివృద్ధికి ఊతం.. ఫిష్ ల్యాండింగ్ కేంద్రం ఈ ప్రాంత అభివృద్ధికి ఊతం కానుంది. ఇక్కడ బోట్లను నిలుపుకోవడానికి వీలుగా జెట్టీలు నిర్మిస్తారు. మత్స్య ఉత్పత్తుల విక్రయ కేంద్రం, బోట్లు, వలలకు మరమ్మతులు చేసుకునేందుకు సదుపాయాలు కల్పిస్తారు. పెట్రోలు బంకులు, పలు వ్యాపార సంస్థలు నెలకొల్పే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం ఈ కేంద్రం నిర్మాణాన్ని పునఃప్రారంభించి వేగంగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టిందని.. దీనిలో భాగంగానే కేంద్ర బృందం పరిశీలనకు వస్తుందని మత్స్యశాఖ సహాయ సంచాలకుడు ఎల్ఎల్ఎన్ రాజు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

గత సర్కారు పాపమే.. గతంలో తెదేపా ప్రభుత్వం ఈ ప్రాంతంలో ఫిష్ ల్యాండింగ్ కేంద్రం నిర్మాణానికి రూ.18.50 కోట్లు మంజూరు చేయగా అప్పట్లో మంత్రి నారా లోకేశ్ భూమి పూజ చేశారు. తరువాత గుత్తేదారు సుమారు రూ.2 కోట్ల వరకు వెచ్చించి నిర్మాణాలు చేశారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులు నిలిచిపోయాయి. ఇక్కడ ఫిష్ ల్యాండింగ్ సెంటరు కాదు.. మినీ ఫిషింగ్ హార్బరు నిర్మిస్తామంటూ గత ప్రభుత్వంలో మంత్రులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నరసాపురం సభలో ప్రకటించారు. సీఆర్‌జడ్ నిబంధనల ప్రకారం ఫిషింగ్ హార్బరు నిర్మాణానికి పలు కేంద్ర సంస్థల నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంది. ఈ దిశగా ఎలాంటి ప్రయత్నాలు లేకపోవడంతో నిర్మాణానికి ముందడుగు పడలేదు.

ఫిష్ ల్యాండింగ్ కేంద్రం నిర్మాణ ప్రాంతం

సరఫరా నిలిచి.. వరుసలో అలసి!

పురపాలక కార్యాలయం వద్ద బారులు తీరిన ప్రజలు

నరసాపురం, పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలో తాగునీటి ఎద్దడి తీవ్రమైంది. పురపాలక ఇంజినీరింగ్ పొరుగుసేవల ఉద్యోగులు సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన ఆందోళనలో భాగంగా విధులు బహిష్కరించారు. పట్టణంలో తాగునీటి పథకం వద్ద శాశ్వత సిబ్బంది లేరు. దీనికి తోడు మోటార్లు మరమ్మతులకు గురికావడంతో రెండ్రోజులుగా కుళాయిల నుంచి నీటి సరఫరా నిలిచిపోయింది. ఈ ప్రాంతంలో భూగర్భ జలాల్లో ఉప్పుశాతం ఎక్కువగా ఉండటంతో వాటిని ఇంటి అవసరాలకు వినియోగించే పరిస్థితి లేదు. దీంతో ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇదే అదనుగా ఆర్వో ప్లాంటు నిర్వాహకులు డబ్బా నీళ్లకు ధరలు పెంచారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురపాలక కార్యాలయ ప్రాంగణంలో ఉన్న కుళాయి నీటిని పట్టుకునేందుకు మంగళవారం ప్రజలు బారులు తీరారు. పట్టణంలో పంట కాలువలో పలువురు డబ్బాలు, పాత్రల్లో నింపి తీసుకువెళ్తున్నారు.

నేటితో ముగియనున్న పరీక్షలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మెగా డీఎస్సీ-2025 పరీక్షలు బుధవారంతో ముగుస్తున్నాయి. జిల్లాలోని అయిదు కేంద్రాల్లో 16,634 మంది అభ్యర్థులు పరీక్షలు రాయాల్సి ఉంది. ఈనెల 1వ తేదీ వరకు 14023 మంది అభ్యర్థులకు గాను 1377 మంది గైర్హాజరయ్యారని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. జిల్లాలోని మూడు పరీక్షా కేంద్రాల్లో మంగళవారం జరిగిన మెగా డీఎస్సీ-2025 పరీక్షలకు 21 మంది గైర్హాజరయ్యారని డీఈవో ఇ.నారాయణ తెలిపారు.

ఎంపీడీవోల కార్యవర్గం ఎన్నిక 6లో

నకిలీ దస్తావేజులు తనఖాపెట్టి రూ.లక్షలు కాజేసి

కేరళ డీజీపీగా చంద్రశేఖర్ బాధ్యతలు

వీరవాసరం, న్యూస్‌టుడే: కేరళ డీజీపీగా వీరవాసరం గ్రామానికి చెందిన రావాడ ఆజాద్ చంద్రశేఖర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వీరవాసరంలో ఆయన బంధువులు, స్నేహితులు, గ్రామస్థులు మిఠాయిలు పంచారు.

క్రికెట్ జట్టు ఎంపిక

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సీనియర్ పురుషుల క్రికెట్ జట్టును ఎంపిక చేసినట్లు క్రికెట్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. జులై 3 నుంచి 13 వరకు మూలపాడులో నిర్వహించే సెంట్రల్ జోన్ అంతర జిల్లాల క్రికెట్ పోటీల్లో ఈ జట్టు సభ్యులు పాల్గొంటారని అన్నారు. జట్టు కెప్టెన్‌గా బి.మునీశ్వర్మ, వైస్ కెప్టెన్‌గా జీవన్ స్వామి నాయుడు ఎన్నికైనట్లు వెల్లడించారు. కె.రేవంత్ నాగకుమార్, హరీశ్, ఎం.హర్షవర్ధన్, వి.జశ్వంత్, ఎ.దినేశ్, పి.భువనేశ్వర్, బి.సాయి చరణ్‌తేజ, ఎండీ మెహబూబ్ ఆలీ, ఎ.ప్రేమ్‌చంద్, జి.రుత్విక్, వి.దీపక్‌చంద్, రాకేశ్, బి.జయకృష్ణ సభ్యులుగా ఎంపికైనట్లు తెలియజేశారు.

అన్నీ తెలుసుకోండి ఉన్నతంగా చదువుకోండి

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే

ఇంజినీరింగ్ కౌన్సెలింగ్‌కు సమయం ఆసన్నమైంది. సాంకేతిక కళాశాలల్లో ప్రవేశానికి జులై 17 నుంచి కౌన్సెలింగ్ నిర్వహించేలా ప్రభుత్వం షెడ్యూలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఎలాంటి బ్రాంచి ఎంపిక చేసుకోవాలి? కళాశాల ఎంపిక చేసుకునే సమయంలో ఏ అంశాలను దృష్టిలో ఉంచుకోవాలి? అనే ప్రశ్నలు విద్యార్థులకు తలెత్తుతుంటాయి.

✦ ఇంటర్ తర్వాత విద్యార్థులు ఎంసెట్, జేఈఈ, ఇతర విశ్వవిద్యాలయాల ప్రవేశ పరీక్షలు రాసి ఇంజినీరింగ్, ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్ ఐటీ కళాశాలల్లో మంచి కళాశాల, బ్రాంచిలో చేరాలని ఆత్రుతగా చూస్తున్నారు.

✦ టాపర్స్ సీఎస్ఈకి ప్రాధాన్యత ఇస్తుండగా తర్వాత స్థానాల్లో ఐటీ, ఈసీఈ, ఈఈఈ బ్రాంచ్‌లు ఉన్నాయి.

✦ ఏ బ్రాంచిలో చదివినా సాఫ్టువేర్, ఐటీ కొలువులు సాధించవచ్చు.

ఉభయ జిల్లాల్లో ఇంజినీరింగ్ కళాశాలల వివరాలు	కళాశాలలు	సీట్లు
ఏలూరు జిల్లా	7	3,700
పశ్చిమగోదావరి జిల్లా	9	5,200

కంప్యూటర్స్ సైన్స్‌లో రాణించాలంటే..



సాంకేతిక విద్యార్థులు

కంప్యూటర్స్ సైన్స్, ఏఐ, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ బ్రాంచిలు తీసుకోవాలనుకుంటున్న విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే స్వీయ సముపార్జన అలవాటు చేసుకోవాలి. సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవటానికి మొదటి సంవత్సరం నుంచే సీ ప్రోగ్రామింగ్, కోడింగ్, తదితర అంశాలపై పట్టు సాధించాలి. రెండో ఏడాది నుంచి డేటాస్ట్రక్చర్స్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. నాలుగో సంవత్సరంలో మంచి ప్రాజెక్టులు ఎంపిక చేసుకోవాలి. ఫుల్‌స్టాక్ డెవలపర్, డేవ్‌ఆప్స్ ఇంజినీర్, సైబర్ సెక్యూరిటీ అనలిస్టు, క్లౌడ్ ఆర్కిటెక్టు, బ్లాక్ చెయిన్ డెవలపర్ వంటి ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. ఏఐ డేటా సైన్స్ చేసిన వారికి డేటాసైంటిస్టు, బిగ్ డేటా అనలిస్టు, బిజినెస్ ఇంటెలిజెన్సు, స్వయం నియంత్రిత వాహనాలు, ఆటోమేషన్ రంగాల్లో మెషీన్‌లెర్నింగ్‌కు ప్రాధాన్యం ఉంది. **- పి.వెంకటేశ్వరరావు, కంప్యూటర్స్ సైన్స్ నిపుణుడు**

విషయ పరిజ్ఞానం అవసరం

మెకానికల్ ఇంజినీరింగ్ ఎవర్ గ్రీన్ బ్రాంచి. చదవాలనుకునే విద్యార్థులకు ఒక వస్తువును తయారు చేయటానికి కావాల్సిన విషయ పరిజ్ఞానం అవసరం. డిజైన్, థర్మల్, మాన్యుఫ్యాక్చరింగ్, ఇండస్ట్రియల్ మేనేజ్‌మెంటుపై దృష్టి సారించాలి. క్రమం తప్పకుండా పారిశ్రామిక పర్యటనలు చేయాల్సి ఉంటుంది. కంప్యూటర్స్ పరిజ్ఞానం కూడా అందిపుచ్చుకోవాల్సి ఉంటుంది. నిర్మాణ రంగం ప్రస్తుతం అన్ని ప్రాంతాల్లో ఊపు అందుకుంటోంది. **- కె.శివాజీబాబు, మెకానికల్ రంగ నిపుణుడు**

భౌతికశాస్త్రంపై పట్టు తప్పనిసరి

ఈసీఈ చదవాలంటే భౌతిక శాస్త్రంపై పట్టు ఉండాలి. వీరికి మొదటి సంవత్సరంలో ఫిజిక్స్ బేసిక్స్ థియరీ, సెమీకండక్టర్ ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ డివైజెస్‌లలో పట్టు ఉండాలి. ఈ మూడింటినీ జాగ్రత్తగా చదివి పట్టు సాధించాలి. కంప్యూటర్ సాఫ్టువేర్‌కు సంబంధించి కొన్ని లాంగ్వేజెస్‌తో ప్రోగ్రాం రూపొందిస్తారు. ప్రస్తుతం ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ రూపకల్పన తయారీ రంగంలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. మూడో సంవత్సరంలో వీఎల్ఎస్ఐ, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, మైక్రో ఎలక్ట్రానిక్స్, మైక్రోవేవ్, రాడార్, సిగ్నల్ ప్రాసెసింగ్, వంటి శాఖలపై అధ్యయనం చేయాల్సి ఉంది. ఈఈఈ విద్యార్థులకు కూడా అటు ప్రభుత్వ రంగంలో, ప్రైవేటు రంగంలో అవకాశాలున్నాయి. సోలార్ ఎనర్జీకి పెరుగుతున్న ప్రాధాన్యతా క్రమంలో ఈ బ్రాంచికి అవకాశాలున్నాయి. **- ఆర్.వెంకటరావు, భౌతికశాస్త్ర నిపుణుడు**

మిశ్రమ సాగుతో మంచి ఆదాయం

ఆదర్శంగా నిలుస్తున్న రైతు

పెనుగొండ గ్రామీణ, మార్టేరు, న్యూస్‌టుడే

తక్కువ విస్తీర్ణంలోనూ మిశ్రమ పంటల సాగు చేపట్టి మంచి ఆదాయం ఆర్జించవచ్చని నిరూపించారు పెనుగొండ మండలం సిద్ధాంతం శివారు ఘటాలదిబ్బకు చెందిన రైతు మామిడిశెట్టి ఏడుకొండలు. ఆయన డిగ్రీ చదివినా వ్యవసాయం మీద ఉన్న మక్కువతో కూరగాయల సాగుకు శ్రీకారం చుట్టారు. 30 ఏళ్ల తర్వాత ఆయన కొత్త ఆలోచనలతో సాగు చేయడం ప్రారంభించారు. దీనిలో భాగంగా నాలుగెకరాల కౌలు భూమిలో వరి, ఎకరం సొంత భూమిలో దొండ, కంద మిశ్రమ సాగు చేస్తున్నారు. ఆయా సీజన్లకు అనుగుణంగా పంటను మారుస్తూ మంచి ఆదాయం ఆర్జించడమే కాకుండా తనతో పాటు మరికొందరికి ఉపాధి కల్పిస్తున్నారు. ఈ సాగుకు సంబంధించిన విషయాలను ఆయన 'న్యూస్‌టుడే'కు వివరించారు.

ఘటాలదిబ్బలో దొండ పంటలో సాగు చేస్తున్న కంద

ఏడాదికి రూ.లక్ష ఆదాయం

దొండ, కంద పంటలకు సంబంధించి విత్తనం, పందిరి, కూలీలు, ఇతర ఖర్చులన్నీ కలిపి దాదాపు రూ.2.50 లక్షలు అవుతోంది. అన్నీ అనుకూలిస్తే ఖర్చులన్నీ పోనూ ఏడాదికి రూ.లక్ష నుంచి లక్షన్నర ఆదాయం వస్తోంది. కంద పంట కాలం వ్యవధి ఆరు నెలలు కాగా.. దొండ పంట చేతికి రావడానికి 180 రోజుల సమయం పడుతుంది. సుమారు రెండేళ్లకు పైగా పంటనిస్తుంది. దొండ పంటలో నష్టమనే మాట ఉండదు. ఈ పంటను సిద్ధాంతం, పెనుగొండ ఇతర స్థానిక మార్కెట్‌లకు తీసుకెళ్లి వ్యాపారులకు విక్రయిస్తాం.

కంద సాగులో లాభమెక్కువ.. కంద సాగు పెట్టుబడి అంతగా ఉండదు. అనుకూలిస్తే మాత్రం మంచి ఆదాయమే వస్తోంది. కంద మొక్క వేర్లు మట్టిని గుల్ల చేస్తాయి. పంటల మీద చీడ పీడల సమస్య అంతగా ఉండదు. సరైన విత్తనం ఎంచుకుని సరైన సమయంలో ఎరువులు వేస్తే చాలు. 'నేనే మరో నలుగురికి పని కల్పిస్తున్నాననే సంతృప్తి నాకుంది. ప్రకృతి వైపరీత్యాల తీవ్రత ఎక్కువగా ఉంటే మాత్రం కొంత నష్టం ఉంటుంది. ఎప్పుడూ ఒకటే కాకుండా పరిస్థితులకు అనువుగా పంటలను ఎంపిక చేసి సాగు చేస్తే సిరులు కురిపిస్తాయని రైతు ఏడుకొండలు తెలిపారు.

అరటిలో పోషక లోపాలపై జాగ్రత్త అవసరం

పెనుమంట్ర, న్యూస్‌టుడే: అరటి సాగులో పోషక లోపాలు, తెగుళ్ల బెడదతో దిగుబడి తగ్గే అవకాశం ఉంది. మొక్కల మధ్య దూరం తక్కువ ఉంటే చీడపీడలు ఆశిస్తాయని అవగాహనతో ఈ సమస్యను అధిగమించవచ్చునని ఉద్యానాధికారిణి ప్రియదర్శిని తెలిపారు. దీనికి సంబంధించి ఆమె పలు సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు.

★ పొటాష్ ధాతువు లోపిస్తే ఆకుల అంచు పసుపుగా మారి మొత్తం ఎండిపోతుంది. దీనికి గాను మొక్కకు 80 గ్రాముల చొప్పున మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌ను 40 రోజుల వ్యవధిలో నాలుగు సార్లు వేయాలి. లీటరు నీటిలో ఐదు గ్రాముల సల్ఫేట్ ఆఫ్ పొటాష్ కలిపి ఆకులపై చల్లాలి.

★ అరటిలో జింకు లోపిస్తే ఈనెల వెంట చారలు వస్తాయి. ఆకు పాలిపోయి అడుగు భాగం ముదురు ఊదా రంగులోకి మారుతుంది. దీని నివారణకు ఒక్కో మొక్క మొదళ్లో 10 గ్రాముల జింక్ సల్ఫేట్ వేయాలి. లీటరు నీటిలో జింక్ సల్ఫేట్ కలిపి ఆకులపై పిచికారీ చేయాలి.

★ గంధకం లోపిస్తే లేత ఆకులు ఆకుపచ్చగా మారడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీనికి గంధకం ఉన్న ఎరువు వినియోగించాలి.

డా. పి.విజయలక్ష్మి, ప్రధాన శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం

మీరూ అడగొచ్చు ✆ చరవాణి 73826 33692

ఉద్యాన విశ్వవిద్యాలయం న్యూస్‌టుడే

ప్రశ్న: వంగలో నారుకుళ్లు తెగులును ఎలా నివారించాలి ? - **పూర్ణచంద్రరావు, వేల్పూరు**

సమాధానం: ఎత్తైన మడుల్లో నారు పెంచాలి. నారుమడిని కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా./లీటరు నీటిలో కలిపి మడిని బాగా తడిపిన తర్వాత విత్తుకోవాలి. ఒక కిలో విత్తనాలకు కార్బెండిజమ్ 1 గ్రా., థైరమ్ 1.5 గ్రా. కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలి. జీవనియంత్రక శిలీంద్రాలు ట్రైకోడెర్మా విరిడి, ట్రైకోడెర్మా హార్జియారమ్ 4-6 గ్రా/ కిలో విత్తనానికి పట్టించాలి. లేదా ట్రైకోడెర్మా విరిడి, ట్రైకోడెర్మా హార్జియారమ్ 1-2 కిలోలు 10 కిలోల పశువుల ఎరువుకు జత చేసి విత్తే ముందు నారుమడి మట్టిలో బాగా కలపాలి. అధిక వర్షాలకు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి.

www.JANAKULA.IN

ప్లాంకాన్ ఉత్పత్తితో మేత వినియోగం అదుపు

మొగల్తూరు, న్యూస్‌టుడే: ఆక్వా చెరువుల్లో ఉత్పత్తి వ్యయం పెరిగి సాగు చేస్తున్న రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. యాజమాన్య పద్ధతులు అవలంబించడం ద్వారా సాగు వ్యయాన్ని అదుపు చేయవచ్చని భీమవరానికి చెందిన ఆక్వారంగ నిపుణుడు డాక్టర్ అడబాల గోపాలరావు సూచించారు. చెరువుల్లో ప్లాంక్టాన్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు ఇలా ఉన్నాయి. ఈస్టు 250 గ్రాములు, బెల్లం, అగ్రిలైమ్, డీపీపీ ఒక్కొక్కటి అరకిలో చొప్పున, డీవోబీ మూడు కిలోలు, సూపర్ రెండున్నర కిలోలు, ప్రొబయాటిక్ 25 గ్రాములు లేదా సూపర్ పీఎస్ అరలీటరు చొప్పున తీసుకుని 200 లీటర్ల నీటిలో కలపాలి. ఖాళీగా ఉన్న పాత్రలో రెండు రోజులు నిలువ చేసి ఆ నీటిని చేపలు, రొయ్యల సాగు చేస్తున్న ఆక్వా చెరువులో చల్లాలి. ఇలా చేయడం ద్వారా చేపలు, రొయ్యలు ఆరోగ్యంగా ఉండటంతో పాటు మేతల వినియోగం తగ్గించవచ్చని గోపాలరావు రైతులకు సూచించారు.

వరిలో విత్తనశుద్ధి తప్పనిసరి

మార్టేరు, న్యూస్‌టుడే: వరి సాగు చేపట్టే క్రమంలో తప్పనిసరిగా విత్తనశుద్ధి చేయాలని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సహ పరిశోధనా సంచాలకులు టి.శ్రీనివాస్ తెలిపారు. విత్తన శుద్ధికి సంబంధించి ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. ప్రతి కిలోకు 2.5 గ్రాముల కార్బెండిజమ్‌తో కలిపి పొడి విత్తనశుద్ధి చేసుకోవాలి. లేదంటే విత్తనం మొలకగట్టి వేసుకొనేటప్పుడు ఒక లీటరు నీటికి ఒక గ్రాము కార్బెండిజమ్ కలిపి విత్తనాన్ని 24గంటలు నానబెట్టి మళ్లీ 24 గంటలు మండి కడితే సరైన మొలక వస్తుంది. ప్రతి సెంటుకు ఐదు కిలోల విత్తనం అవసరం అవుతోంది. విత్తనం ఎక్కువైతే నారు బలహీనంగా తయారవుతోంది. కొన్ని రకాల విత్తనాల్లో నిద్రావస్థ ఉంటుంది. దానిని సైతం తొలగించుకోవాలని సూచించారు.

చదరంగం క్రీడతో మెదడుకు పదును

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: చెస్ మెదడుకు పదును పెట్టే క్రీడ అని జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ బాషా అన్నారు. ఏలూరులోని జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయ సమావేశ మందిరంలో 'ఈనాడు ఛాంపియన్' ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ కార్యాలయ ఉద్యోగులకు మంగళవారం చెస్ పోటీలు నిర్వహించారు. ఉద్యోగులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు కూడా క్రీడలో ఎంతో అవసరమన్నారు. ప్రధానంగా చెస్ ఆడటం వల్ల ఆలోచన శక్తి పెరిగి త్వరితగతిన మంచి నిర్ణయాలు తీసుకుంటారన్నారు. విధుల్లోనూ ఉత్సాహంగా ఉంటారని చెప్పారు. 'ఈనాడు' సంస్థ వార్తలకే పరిమితం కాకుండా సమాజంలో పలు చైతన్య కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తుందన్నారు. పోటీల్లో గెలుపొందిన కె.కాళికామాత (ప్రథమ), ఎం.శ్రీనివాసరావు (ద్వితీయ)లకు డీఏవో బహుమతులు అందజేశారు. కార్యాలయ పర్యవేక్షకులు డీఎస్ ఆచార్యులు కార్యక్రమాలు పర్యవేక్షించారు. సీనియర్ సహాయకులు వీఎస్ఆర్ గంగాధరరావు, ఉద్యోగులు కార్యక్రమానికి సహకరించారు. పోటీకి జాన్ వెస్లీ ఆర్బిట్రేటర్‌గా వ్యవహరించారు.

ఈనాడు ఛాంపియన్

కాళికామాతకు బహుమతి అందజేస్తున్న హబీబ్ బాషా

చెస్ ఆడుతున్న ఉద్యోగులు

ఎంపీడీవోల కార్యవర్గం ఎన్నిక

నూతనంగా ఎన్నికైన కార్యవర్గంతో ఎంపీడీవోలు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలోని ఎంపీడీవోల సంఘం సమావేశం భీమవరం మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బీఎస్ఎస్ఎస్ కృష్ణమోహన్ (ఆచంట), ప్రధాన కార్యదర్శిగా ఎన్.గంగాధరరావు (భీమవరం), ఉపాధ్యక్షులుగా జి.స్వాతి (కాళ్ల), ఎ.శ్రీనివాస్ (ఇరగవరం), కోశాధికారిగా సీహెచ్ త్రిశూలరాణి (మొగల్తూరు), కార్యనిర్వాహక కార్యదర్శిగా ఎంవీఎస్ఎస్ శ్రీనివాస్ (ఉండి), ప్రచార కార్యదర్శిగా టీఎస్ మూర్తి (పెనుగొండ), పి.శామ్యూల్ (అత్తిలి)ను ఎన్నుకున్నారు.

విద్యారంగాన్ని భ్రష్టు పట్టించి ఇప్పుడు మాటలేల?

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైకాపా పాలనలో విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై లేనిపోని వ్యాఖ్యలు చేయడం సరికాదని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.మహేశ్ యాదవ్ అన్నారు. స్థానిక తెదేపా జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈసెట్ కౌన్సెలింగ్ నిర్వహించడం లేదంటూ కూటమి ప్రభుత్వంపై జగన్ మోహన్ రెడ్డి విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. గత వైకాపా పాలనలో ఈసెట్ కౌన్సెలింగ్ ఎప్పుడు నిర్వహించారో ఆయనకు తెలియదా? అని ప్రశ్నించారు. 2022లో సెప్టెంబరులో, 2023లో జులైలో ఈసెట్ కౌన్సెలింగ్ నిర్వహించారని మహేశ్ యాదవ్ గుర్తుచేశారు.

జాతీయ ఉపాధ్యాయ పురస్కారాలకు దరఖాస్తులు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధ్యాయుల పురస్కారాలకు దరఖాస్తులు కోరుతున్నట్లు డీఈవో ఇ.నారాయణ తెలిపారు. కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 2025 విద్యా సంవత్సరానికి గాను పురస్కారాల స్వీయ ప్రతిపాదనల మార్గదర్శకాలను జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు, పురపాలక పాఠశాలల ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు తెలియజేస్తున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నకిలీ దస్తావేజులు తనఖా పెట్టి.. రూ.లక్షలు కాజేసి..

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: నకిలీ దస్తావేజులు తనఖాపెట్టి మహిళను మోసగించడంతో పాటు రూ.లక్షలు కాజేసిన వ్యక్తిపై జంగారెడ్డిగూడెం పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. ఎస్సై జబీర్ కథనం మేరకు.. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన మాడా పార్వతి వద్ద అదే పట్టణానికి చెందిన ఉద్దగిరి సత్యనారాయణ 2018లో 250 గజాల స్థలం దస్తావేజులు తనఖా పెట్టి రూ.20 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. కొంతకాలం తరువాత ఆ స్థలం విలువ రూ.33 లక్షల వరకు ఉందని, మిగతా నగదు ఇచ్చి స్థలాన్ని కొనుగోలు చేయాలని పార్వతిని సత్యనారాయణ కోరడంతో ఆమె రూ.17 లక్షలను అతడికి ఇచ్చారు. అనంతరం ఆ స్థలాన్ని చూపించమని తాను పలుమార్లు అడిగినా చూపించకపోగా.. చంపుతానని బెదిరిస్తున్నట్లు పార్వతి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఇతర భాషలపైనా పట్టు సాధించాలి : జేసీ

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : విద్యార్థులు మాతృభాషతోపాటు ఇతర భాషలను కూడా మక్కువగా నేర్చుకొని వాటిపైనా పట్టు సాధించాలని జేసీ టి.రాహుల్‌కుమార్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం అత్తిలి జడ్పీ బాలికోన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పదో తరగతి విద్యార్థినులతో మాట్లాడారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు అర్థమవుతున్నాయా? మధ్యాహ్న భోజనం రుచిగా ఉంటుందా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు భోజనాలు వడ్డించారు. వంటగదిని పరిశీలించి తగు సూచనలిచ్చారు. మరుగుదొడ్లు, పాఠశాల ఆవరణ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్ దశిక వంశీ, ఎంఈవో-1, 2 రమేష్, ప్రసాద్, ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కె.సముద్రపుగట్టులోని చౌకధరల దుకాణాన్ని జేసీ సందర్శించారు. ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నవారితో మాట్లాడారు. అత్తిలి గ్రామంలో ఇప్పటివరకు 450 ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసినట్లు తహసీల్దార్ వంశీ తెలిపారు.

భోజనం వడ్డిస్తున్న రాహుల్ కుమార్ రెడ్డి

ఇసుక లారీ ఢీకొని వ్యక్తి మృతి

పాలకోడేరు, న్యూస్‌టుడే: గొల్లలకోడేరు వివేకానంద నగర్ సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న పాలకోడేరు గ్రామానికి చెందిన ఆవాల వెంకటేశ్వరరావు (41) మృతి చెందారు. మృతుని భార్య దుర్గాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై ఎన్.హరిబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సోమవారం సాయంత్రం గొల్లలకోడేరు నుంచి ద్విచక్ర వాహనంపై వస్తున్న వెంకటేశ్వరరావును ఎదురుగా వచ్చిన ఇసుక లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిందని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.

సుపరిపాలనకు ప్రతీక చంద్రబాబు: మంత్రి

పాలకొల్లు, న్యూస్‌టుడే: సుపరిపాలనకు బ్రాండ్ అంబాసిడర్ సీఎం చంద్రబాబు అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా చేపట్టిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం అమలుపై నియోజకవర్గ స్థాయి సమావేశం మంగళవారం రాత్రి పాలకొల్లులో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి నిమ్మల తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. జులై 2 నుంచి నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో తెదేపా శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అరాచక పాలనతో ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తే పరిపాలన దక్షత కలిగిన చంద్రబాబు దానిని మళ్లీ గాడిలో పెడుతున్నారన్నారు. కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్ నేతృత్వంలో సుపరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతు ఇవ్వాలని కోరారు. అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం త్వరలోనే అమలవుతాయని పేర్కొన్నారు. ఇంటింటా తెదేపా కార్యక్రమంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్, పార్టీ పరిశీలకులు పెచ్చెటి చంద్రమౌళి, రవీంద్రనాథ్ ఠాగూర్, పెచ్చెటి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, కోడి విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామానాయుడు

రామదూతా.. అతులిత బలధామా

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం కావడంతో భక్తులు పోటెత్తారు. స్వామివారికి ప్రీతికరమైన తమలపాకులతో అష్టోత్తరం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి దర్శనార్థం విచ్చేసిన భక్తులు ఆలయ ముఖమండపం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మంగళవారం ఒక్కరోజే వివిధ సేవల రూపేణా రూ.1,75,143 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో ఆర్వీ చందన తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -90 రిటైల్ ధర 112 చికెన్ విత్ స్కిన్ - 162, చికెన్ స్కిన్‌లెస్ - 185.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 96, 104, 115 చికెన్ విత్ స్కిన్ - 184 చికెన్ స్కిన్‌లెస్ - 194.

ఖాతాదారుల నగదు ఖాళీ

తపాలా శాఖ ఉద్యోగిపై వేటు

పోడూరు, న్యూస్‌టుడే: పోడూరు మండలం పెనుమదం తపాలా కార్యాలయంలో పొదుపు ఖాతాదారుల నగదు గల్లంతైన వ్యవహారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీనిపై అప్రమత్తమైన ఆశాఖ అధికారులు విచారణ జరిపి బాధ్యుడైన ఉద్యోగిని సస్పెండ్ చేశారు. అధికారుల కథనం ప్రకారం. . గుంటూరుకు చెందిన మండగుర్తి నిఖిల్ గతేడాది డిసెంబర్ 3న పెనుమదం శాఖలో పోస్టుమాస్టర్‌గా విధుల్లో చేరారు. నాలుగు నెలల వ్యవధిలో అతడు రూ.లక్ష పైగా ఖాతాదారుల నగదును సొంతానికి వాడుకున్నట్లు ఆరోపణలున్నాయి. దీనిపై ఖాతాదారుల నుంచి ఫిర్యాదులు అందడంతో పాలకొల్లు ప్రధాన తపాలా కార్యాలయ సహాయ పర్యవేక్షకుడు ఏవీఎన్ నరసింహారావు విచారణ చేపట్టారు. సుమారు 20 మంది బాధితులను విచారించారు. నిఖిల్ నుంచి నగదు రాబట్టి ఖాతాదారులకు వ్యక్తిగత ఖాతాలకు జమ చేయడంతో పాటు అతడిని సస్పెండ్ చేశారు. మరో నలుగురికి నగదు జమ చేసి ఖాతా పుస్తకాలను అందజేయాల్సి ఉందని అధికారులు తెలిపారు.

గోదారి.. రంగుమారి

కొత్త నీటితో కళకళ

కుక్కునూరు, న్యూస్‌టుడే: గోదావరి నురగ కక్కుతూ కొత్తనీటితో కళకళలాడుతోంది. ఎగువ ప్రాంతంలో నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోదావరిలోకి కొత్తనీరు చేరుతోంది. మొన్నటివరకూ నాలుగున్నర అడుగుల మేర ప్రవహించిన నీటి మట్టం, మంగళవారం 8 అడుగులు దాటి ప్రవహిస్తోంది. ఒకేసారి వరద పెరగడంతో ఇసుక తిన్నెలపై వేసుకున్న జాలర్ల గుడిసెలు నీటమునిగాయి. వింజరం, కుక్కునూరులలోని జాలర్ల కుటుంబాలు సామగ్రి సర్దుకొని ఒడ్డుకు చేరుకున్నాయి. తెలంగాణ అంతటా ముసురు నెలకొనడంతో, వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. గోదావరి ఉప నదులతో పాటు తాలిపేరు, పెదవాగు వంటి వాగుల ద్వారా తెలంగాణ ప్రాంతంలో కురిసిన వర్షపు నీరంతా నదిలోకి చేరుతోంది. పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ కుక్కునూరు మండలం గొమ్ముగూడెం వరకు వచ్చాయి. దీంతో గొమ్ముగూడెం వద్ద గోదావరి రెండువైపులా గట్లను తాకేలా నీటితో నిండి ఉంది. గోదావరిలో నీటి ప్రవాహం పెరగడంతో అధికారులు, తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా మెలగాల్సిన సమయం కూడా ఆసన్నమైంది.

ఫారం నెం.3
(రెగ్యులేషన్-15(1)(a)ను చూడగలరు)
డెట్స్ రికవరీ అపిలేట్ ట్రిబ్యునల్ నందు, కోల్‌కతావద్ద
9, పాత పోస్ట్ ఆఫీస్ వీధి, 7వ అంతస్తు, కోల్‌కతా-700001.
డైరీ నెం. 466/2025 రెగ్యులర్ అపీలు నెం.----/2025

ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రై.లి., ... **అపీలుదారు**
వర్సెస్
టు,
వంకిన సుదర్శన రామారావు మరియు ఇతరులు .... **ప్రతివాదులు**

1. **మునుకుంట్ల శ్రీనివాస్ శివకుమార్ తండ్రి వెంకట రామకృష్ణ,** డి.నెం.7-47-45, రైల్వే స్టేషన్ మాస్టర్, చేబ్రోలు, సంతోష్‌నగర్, (వృద్ధాశ్రమ్) వెనుక వైపు), పరంజ్యోతి స్కూల్ సమీపాన, తాడేపల్లిగూడెం, ప.గో. జిల్లా- 534101. **(ప్రతివాది నెం.2)**
2. **పాతుల వెంకటసాయి బాబు తండ్రి సీతాబరం,** ఇంటి నెం.3-123, పెంజురువు రోడ్, అంబేద్కర్ విగ్రహం సమీపాన, రాయకుదురు, వీర వాసరం మండలం, ప.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్-534247. **(ప్రతివాది నెం.3)**
3. పాతుల రామలక్ష్మి భర్త పి.వెంకట సాయిబాబు, ఇంటి నెం.3-123, పెంజురువు రోడ్, అంబేద్కర్ విగ్రహం సమీపాన, రాయకుదురు, వీర వాసరం మండలం, ప.గో.జిల్లా, ఆంధ్రప్రదేశ్-534247. **(ప్రతివాది నెం.4)**

సమన్లు

1. అపీలుదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 18 క్రింద గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డిఆర్‌టి, విశాఖపట్నం ద్వారా జారీ చేయబడిన ఉత్తర్వు మరియు ఇతర పరిహారాల మీద ఒక అపీలును దాఖలు చేశారు. సదరు క్లెయిమ్‌కు సమాధానం ఇచ్చేందుకు 15-7-2025న ఉ.10.30 గం. లకు లేదా ఆ తర్వాత వెంటనే ట్రిబ్యునల్‌కు అనుకూలమైన సమయంలో ట్రిబ్యునల్ ఎదుట మీరు హాజరయి లిఖితపూర్వక వివరణను దాఖలు చేయవల్సిందిగా మీకు ఇందుమూలముగా సమను ఇవ్వడమైనది.
2. మీరు ఏవేని డాక్యుమెంట్లను దాఖలు చేయదల్చినచో, లిఖితపూర్వక వివరణతోపాటు ఒక జాబితాతో వాటిని దాఖలు చేయవచ్చును.
3. మీరు స్వయంగాగాని లేదా తగువిధంగా సూచించబడిన న్యాయవాది/అడ్వొకేట్ ద్వారా గాని ట్రిబ్యునల్ సమక్షంలో హాజరయి, మీ నమోదిత చిరునామా మరియు హాజరు యొక్క మెమోను దాఖలు చేయవలెను.
4. ఇందులో తెలిపిన తేదీన మీరు హాజరుకాని పక్షంలో, సదరు ప్రొసీడింగ్ మీ పరోక్షంలో విచారించబడుతుంది మరియు నిర్ణయించబడుతుందని గమనించగలరు.

ఈ ట్రిబ్యునల్ యొక్క అధికారిక ముద్రతో 30 జూన్ 2025న నాచే జారీచేయబడినది.

సం/-
సమన్లు జారీ చేయుటకు అధీకృత అధికారి రిజిస్ట్రార్
డెట్స్ రికవరీ అపిలేట్ ట్రిబ్యునల్, కోల్‌కతా

92.7 FM Rajamahendravaram
92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 6304901226

EENADU Classifieds

PROFESSIONAL SERVICES

ASTROLOGY

REAL ESTATE

FLAT FOR SALE

PLOT FOR SALE

SECURITY GUARDS

JOBS

WANTED Qualified Teachers to teach 6th to 10th in E.M. for Social, Telugu, Hindi, English. Cont: Sri Vidyaniketan (EM) High School, Chinakapavaram. Cont: 95031 80118, 94410 08848.

గమనిక

భీమవరం
• భీమవరం • ఉండి

భూమి పరిశీలన

దస్త్రాలు పరిశీలిస్తున్న ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి

కోళ్లపర్రు (ఆకివీడు), న్యూస్‌టుడే: మండలంలో ఆర్డీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పర్యటించారు. తొలుత కోళ్లపర్రులో విద్యుత్తు ఉపకేంద్రం సమీపంలో ఉన్న 4.75 ఎకరాలు తమదని, ఆ భూమి వివరాలు తమ పేరుతో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అదే గ్రామానికి చెందిన బండారు వెంకట సత్యనారాయణ, వెంకట సూర్యనారాయణ అధికారులకు అర్జీ పెట్టుకున్నారు. దీనిపై ఆర్డీవో క్షేత్రస్థాయితో పాటు ఆన్‌లైన్‌లోనూ భూమి వివరాలను తనిఖీ చేశారు. అనంతరం పెదకాపవరంలో ఇటీవల అభివృద్ధి చేసిన పశువుల చెరువును పరిశీలించారు. తహసీల్దార్ ఎన్.వెంకటేశ్వరరావు, డీటీ ఫరుక్, ఆర్ఐ ఆంజనేయులు పాల్గొన్నారు.

అనుమతులు లేని వసతిగృహాలపై చర్యలు తీసుకోండి

ఆందోళన చేస్తున్న ఏబీవీపీ నాయకులు

కొవ్వాడ అన్నవరం (భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని కొవ్వాడ అన్నవరం పరిధిలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు వసతి గృహాలపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) శ్రేణులు మంగళవారం ఆందోళన చేశాయి. చట్టవిరుద్ధంగా నిర్వహిస్తున్న అటువంటి వసతి గృహాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డీఎస్పీ జయసూర్యకు వినతిపత్రం అందజేశారు. ఏబీవీపీ భీమవరం విభాగ్ కన్వీనర్ కాగిత డిన్నుచందు, జిల్లా కన్వీనర్ రాయి వెంకట్‌దుర్గాసాయి, నగర కార్యదర్శి జగదీశ్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)

భీమవరం పట్టణం	:80085 74471	వీరవాసరం	:80085 74475
భీమవరం మండలం	:80085 74533	ఉండి	:80085 74526
ఆకివీడు	:80085 74525	పాలకోడేరు	:80085 74467
కాళ్ల	: 80085 74474		

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? భీమవరంలోని 38, 39 వార్డుల్లో రహదారి అంచులను పురపాలక పారిశుద్ధ్య సిబ్బందితో 15 రోజుల కిందట శుభ్రం చేయించారు. దారి పొడవునా ఉన్న మట్టి, దుమ్మును అంచుల్లో గుట్టలుగా వేశారు. వాటిని తీయక వర్షాలకు మట్టి గుట్టలు రహదారిపైకి చేరుతుంది. అంచులకెళ్తే వాహనాలు జారిపోతున్నాయి. - **స్థానికులు** ✔ మట్టిని వెంటనే తొలగింపజేయిస్తాం. - **ఎ.రాంబాబు, పురపాలక సహాయ కమిషనర్**

చినుకు చిటపట.. అడుగు తటపట

కోపల్లె కాలనీలో అధ్వానంగా ప్రధాన మార్గం

కాళ్ల, న్యూస్‌టుడే: గత వైకాపా పాలకుల తప్పిదాలు కాళ్ల మండలం కోపల్లె, కాళ్లలో పేదల కాలనీల్లోని నివాసితులకు శాపాలుగా మారాయి. చిన్నపాటి వర్షమొస్తే కొలనులుగా మారే రహదారులు, డ్రెయినేజీల కారణంగా మురుగు చేరి దుర్వాసన, దోమల బెడదతో నరకయాతన అనుభవిస్తున్నారు.

కోపల్లెలో సుమారు 111 మందికి గృహాలు మంజూరు కాగా 75 పూర్తి చేయగా 20 నిర్మాణ దశలో ఉన్నాయి. మిగిలినవి ప్రారంభించలేదు. రహదారులను చూసి లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. ప్రధాన, అంతర్గత రహదారులు పలుచోట్ల అధ్వానంగా మారడంతో రాత్రి సమయంలో తీవ్ర అవస్థలు పడుతున్నారు. కాళ్ల ప్రధాన రహదారికి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాలనీలో 120 మందికి ఇళ్లు మంజూరు కాగా సుమారు 30 మంది గృహ ప్రవేశాలు చేయగా మరో 40 మంది ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. మిగిలిన వారు నిర్మాణానికి ముందుకు రాని పరిస్థితి. ప్రధాన రహదారి ఇరువైపులా పిచ్చిమొక్కలు పెరిగిపోవడంతో విష సర్పాల సంచారంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. వీధి దీపాలు పలుచోట్ల వెలగడం లేదని, ప్రధానంగా రహదారి, డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో నిత్యం అవస్థలు పడుతున్నామని వాపోయారు. రేషన్ దుకాణానికి సుమారు రెండు కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఈ విషయమై హౌసింగ్ ఇన్‌ఛార్జి ఏఈ ఎన్.సచిన్‌దత్త మాట్లాడుతూ రహదారులకు నిధులు మంజూరు కాగానే పంచాయతీ శాఖ పనులు చేపడుతుందని అన్నారు.

విస్సాకోడేరు (పాలకోడేరు), న్యూస్‌టుడే: గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పేదల కాలనీల్లో రహదారుల సౌకర్యం లేకపోవడంతో స్థానికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. మొత్తం 16 లేఅవుట్లలో కాలనీలను ఏర్పాటు చేసి 2080 మందికి పట్టాలు జారీ చేశారు. వీరిలో 1780 మందికి గృహాలు మంజూరు చేయగా సుమారు 800 మంది నిర్మించుకున్నారు. ముఖ్యంగా మోగల్లు, విస్సాకోడేరు, కోరుకొల్లు, కొండేపూడి, వేండ్ర, పాలకోడేరు, కుముదవల్లి, శృంగవృక్షం కాలనీల్లో గడిచిన రెండేళ్ల నుంచి వందల సంఖ్యలో లబ్ధిదారులు నివాసం ఉంటున్నారు. అంతర్గత రహదారులు నిర్మించకపోవడంతో రాకపోకలకు నానాయాతన పడుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో మట్టి, బురదతో తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. విస్సాకోడేరు, కుముదవల్లి, శృంగవృక్షం, పాలకోడేరులో కాలనీకి చేరే ప్రధాన రహదారులు సైతం అస్తవ్యస్తంగా మారడంతో నరకయాతన పడుతున్నట్లు మహిళలు వాపోతున్నారు. పేదల కాలనీల్లో అంతర్గత రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు చేశామని, నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామని గృహ నిర్మాణ సంస్థ ఏఈ నరసింహారావు తెలిపారు.

మోగల్లు కాలనీలో రహదారి దుస్థితి

కోలమూరు: నారుమడిలో నిలిచిన వర్షపు నీటిని బయటకు తోడిస్తున్న రైతు

ఆదిలోనే అదనపు పెట్టుబడి

ఉండి, న్యూస్‌టుడే: ఖరీఫ్ సాగు ప్రారంభ దశలోనే అన్నదాతలకు అవరోధాలు ఎదురవుతున్నాయి. నిన్న, మొన్నటివరకు పొడి వాతావరణం ఉండటంతో ఎక్కడికక్కడ రైతులు నారుమడులు పోసుకునే పనిలో పడ్డారు. సోమవారం అర్ధరాత్రి నుంచి ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం మంగళవారం ఉదయం వరకు వివిధ ప్రాంతాల్లో పడింది. దీంతో కోలమూరు, ఉప్పులూరు, ఉండి, యండగండి, చిలుకూరు, చెరుకువాడ, మెదప్లులేరు, చినపుల్లేరు, వాండ్రం, ఎన్నార్పీఅగ్రహారం, మహదేవపట్నం తదితర పల్లపు ప్రాంతాల్లోని లేత నారుమడుల్లో అధికంగా నీరు చేరింది. కారాలు, ఆయిల్ ఇంజిన్లు వేసి నీటిని బయటకు పంపించే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. ఎకరాకు రూ.500 నుంచి రూ.వెయ్యి వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.

కూటమి పాలనలో ప్రశాంతంగా ప్రజలు

పింఛన్ అందిస్తున్న తోట సీతారామలక్ష్మి

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. భీమవరం పట్టణం బలుసుమూడిలో మంగళవారం జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రం ప్రశాంతంగా, ప్రజలు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగుతుందన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్, కౌన్సిలర్, యూనిట్ ఇన్‌ఛార్జులు బొక్కా శ్రీనివాస్, బొల్ల రాంబాబు, గంధం రావు, వీరమల్లు వెంకటరమణ పాల్గొన్నారు.

నేటి నుంచి అల్లూరి జయంతోత్సవాలు

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు యువజన సాంస్కృతిక సమాఖ్య, శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 2 నుంచి 4 తేదీ వరకు అల్లూరి సీతారామరాజు జయంతోత్సవాలు నిర్వహించనున్నట్లు సమాఖ్య అధ్యక్షుడు కె.వెంకట్రాజు తెలిపారు. హౌసింగ్ బోర్డు వెంకన్న ఆలయ కల్యాణ మండపంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2న కెప్టెన్ ఆయన స్వాతం జయంతోత్సవాలు ప్రారంభించి, 2, 3 తేదీల్లో జిల్లాలో అల్లూరి విగ్రహాలకు నివాళులర్పించే కార్యక్రమం, అల్లూరి వేషధారణలో విద్యార్థులకు పోటీలు, 4న ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు.

3న సదస్సు.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా జిల్లా సదస్సును ఈ నెల 3న నిర్వహిస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బి.గణేష్ తెలిపారు. అల్లూరి త్యాగం- నేటి యువత కర్తవ్యం అనే అంశంపై భీమవరంలోని ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో జరిగే సదస్సులో వక్తలుగా ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణ రావు పాల్గొంటారని పేర్కొన్నారు.

జాతీయ పోటీలకు ఎంపిక

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మహారాష్ట్రలోని నాసిక్‌లో ఈ నెల 5, 6, 7 తేదీల్లో జరిగే జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలకు భీమవరానికి చెందిన 13 మంది ఎంపికయ్యారని ఫెన్సింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జి.ఎస్.వి.కృష్ణమోహన్ తెలిపారు. విజయవాడలో ఇటీవల నిర్వహించిన పోటీల్లో జూన్ 29న జరిగిన రాష్ట్రస్థాయి అండర్-10, 12 విభాగాల్లో పతకాలతో జాతీయ స్థాయికి ఎంపికైనట్లు చెప్పారు.

స్మార్ట్ మీటర్లు ఆపకుంటే ఉద్యమం

సమావేశంలో మాట్లాడుతున్న బలరాం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బి.బలరాం డిమాండ్ చేశారు. పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సమావేశం ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కేతా గోపాలన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. బలరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించి నేడు వాటిని ఏర్పాటు చేస్తుండటాన్ని తప్పుబట్టారు. ఇప్పటికే విద్యుత్తు బిల్లుల చెల్లింపులో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై స్మార్ట్ మీటర్ల భారం వేయడం దారుణమన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోకపోతే ప్రజలను ఐక్యం చేసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన రైల్వే ఛార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్వీ గోపాలన్ మాట్లాడుతూ రైతులకు రబీ ధాన్యం బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు కౌరు పెద్దిరాజు, బి.వాసుదేవరావు, చింతకాయల బాబూరావు, కర్రి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఫసల్ బీమాపై విస్తృత ప్రచారం

గోడపత్రిక ఆవిష్కరించిన అధికారులు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపై రైతుల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఆయన కార్యాలయంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన గోడపత్రికను ఆవిష్కరించారు. దీనిని అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఏఐసీ) సంస్థ పంట బీమా ప్రీమియం వివరాలను తెలియజేస్తూ రూపొందించినట్లు తెలిపారు. ఏఐసీ జిల్లా సమన్వయకర్త చక్రధర్, సిబ్బంది పాల్గొన్నారు.

5న విద్యుత్తు ఒప్పందాలపై నిరసన

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వం అదానీతో చేసుకున్న విద్యుత్తు ఒప్పందాలు నిరసిస్తూ జులై 5న చేపట్టిన ఆందోళనలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. మంగళవారం ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో జరిగిన సీపీఐ భీమవరం పట్టణ 25వ మహాసభలో పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 6, 7 తేదీల్లో ఉండిలో నిర్వహించనున్న సీపీఐ 27వ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలన్నారు. ఇటీవల మృతి చెందిన ప్రజా నాట్య మండలి రాష్ట్ర నాయకుడు నారాయణరావుకు నివాళులు అర్పించారు. సీపీఐ పట్టణ సమితి సభ్యుడు వై.వి.ఆనందరావు, చెల్లబోయిన రంగారావు, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కలిశెట్టి వెంకటరావు, నాయకులు నెక్కంటి సుబ్బారావు, పుష్పకుమారి పాల్గొన్నారు.

పట్టణ కమిటీ ఎన్నిక: సీపీఐ భీమవరం పట్టణ కార్యదర్శిగా చెల్లబోయిన రంగారావు, సహాయ కార్యదర్శిగా మల్లుల శ్రీనివాసరావులు ఎన్నికయ్యారు. సభ్యులుగా వై.వి.ఆనందరావు, కిలారి మల్లేశ్వరరావు, పోతుల యాకోబు, పాలా త్రిమూర్తులు, నీలాపు శ్రీను తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

గ్రామసభలు వెలవెల

వీరవాసరం, న్యూస్‌టుడే: పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మంగళవారం వీరవాసరంతో పాటు మిగిలిన అన్ని పంచాయతీల్లో సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు ఏర్పాటు చేశారు. వీటిపై ప్రజలకు పూర్తి అవగాహన లేకపోవడం, మరో వైపు వరి నాట్లు తదితర కారణంగా హాజరు కరువైంది. దీంతో అధికారులు, పాలకవర్గ సభ్యులు సభల్లో ఏమీ చర్చ లేకుండానే ముగించారు. కేవలం సర్పంచి, కార్యదర్శులు రూపొందించిన పనులపై తీర్మానాలు చేశారు. ఎంపీడీవో వి.బి.అప్పారావు, ఉప తహసీల్దార్ ఎస్.సుబ్బారావు, సర్పంచులు చికిలే మంగతాయారు, దాసరి శ్రీలక్ష్మి, గెడ్డం భారతి, ఓమిడి లక్ష్మి, నల్లమిల్లి వేణుక పాల్గొన్నారు.

భీమవరం సినిమా

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే

శ్రీపద్మాలయ స్క్రీన్ 1	కన్నప్ప
శ్రీపద్మాలయ స్క్రీన్ 2	కుబేర
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 1	కన్నప్ప
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 2	మార్గన్
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 3	కుబేర
ఏవీజీ సినిమాస్ స్క్రీన్ 4	ఎఫ్1 ది మూవీ (తెలుగు)
విజయలక్ష్మి స్క్రీన్	మార్గన్

www.JANAKULA.IN

అమ్మో.. ఈ దారిలో వెళ్లడమా!!

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం - తాడేపల్లిగూడెం ప్రధాన రహదారి ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. కలెక్టరేట్, విద్యాసంస్థలకు, కార్యాలయాలకు వెళ్లేందుకు ఇదే ముఖ్యదారి. అలాంటి చోట అండర్ పాస్‌లో పారిశుద్ధ్య నిర్వహణ లోపించింది.

భీమవరం రెండో పట్టణ పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కూడలి నుంచి డాక్టర్ బీవీ రాజు మార్గ్‌కు వచ్చే దారిలోని రైల్వే అండర్ పాస్ ఇది. వేలాది వాహనాలు, ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉంటోంది. వర్షం కురిస్తే ఇదీ పరిస్థితి. కాలిబాటపై రాళ్లు తొలగించారు. అండర్‌పాస్‌లో నడుద్దామంటే బురద, పూడిక పేరుకుపోయింది. అడుగేద్దామంటే బురద. వాహనాల చక్రాలు జారిపోతున్నాయి. రెండు రోజుల వ్యవధిలో అయిదుగురు ద్విచక్ర వాహన చోదకులు కిందపడి గాయపడ్డా క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో చూసేవారు లేరు. మురుగు నిలిచిపోకుండా గతంలో ఇక్కడ ఏర్పాటు చేసిన రెండు ఇంజిన్లు అపహరణకు గురయ్యాయి. అండర్‌పాస్‌ను వెంటనే శుభ్రం చేయిస్తానని, మురుగు నిలిచిపోకుండా చర్యలు తీసుకుంటామని పుర కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు.

గొట్టానికి చిల్లు.. నీరు ఎలా వెళ్లు

ఆకివీడు నగర పంచాయతీ పరిధిలో కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా కాని ప్రాంతాలకు అయిదు వేల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకర్‌తో అందిస్తున్నారు. చినపల్లివీధి, పెదపల్లివీధి తదితర ప్రాంతాల్లో రహదారులు ఇరుకుగా ఉండటంతో ట్యాంకర్ లోపలికి వెళ్లకపోవడంతో ప్రధాన రహదారిపై ఉంచి అక్కడి నుంచి పైపు ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. సుమారు 300 మీటర్ల పొడవున గల పైపునకు అనేకచోట్ల చిల్లులు పడ్డాయి. దీంతో సగానికి పైగా నీరు లీకై డ్రెయినేజీలోకి చేరుతోంది. పైగా రహదారిపై నీరు ఉండిపోవడంతో వాహన చోదకులు జారిపడిపోతున్నారు. కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి. అధికారులు, కౌన్సిలర్లు స్పందించి కొత్త పైపు ఏర్పాటు చేసి తాగునీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయాన్ని ఏఈ సురేష్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా కొత్త పైపు కొని తాగునీటిని సరఫరా చేస్తామని చెప్పారు. - **న్యూస్‌టుడే, ఆకివీడు**

ట్యాంకర్ ద్వారా తాగునీటి సరఫరా

నీటిని పట్టుకుంటున్న మహిళలు

అంగన్‌వాడీల్లో ఆనంద హేల

వీరవాసరం, న్యూస్‌టుడే

మినీ అంగన్‌వాడీల దశ మారనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఈ కేంద్రాలను ఉన్నతీకరించనున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో భీమవరం నియోజకవర్గంలో విడతల వారీగా సెప్టెంబరు నెల నాటికి 12 కేంద్రాలకు వర్గోన్నతి కల్పించేలా ఇటీవల మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

నియోజకవర్గంలోని రెండు గ్రామీణ మండలాలు, పట్టణంతో కలిపి 224 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. ప్రభుత్వ నిర్ణయంతో 12 మినీ అంగన్‌వాడీ కేంద్రాల్లో పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన వారికి కార్యకర్తగా వర్గోన్నతి కల్పించి నెలకు రూ.11,500 వేతనం ఇవ్వనున్నారు. కొత్తగా సహాయకురాలి పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇప్పటి వరకు కార్యకర్తలకు రూ.7,500 వేతనం వచ్చేది. దీని వల్ల చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన సేవలు అందించే వెసులుబాటు కలుగుతుంది.

మరిన్ని సేవలు అందుతాయి

.. నేను 2013 నుంచి రాజులగరువు మినీ అంగన్‌వాడీలో సహాయకురాలిగా పనిచేస్తున్నా. చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్యం, పోషణ పర్యవేక్షణ అంతా నేనే చూడాల్సి వచ్చేది. ప్రధాన అంగన్‌వాడీగా మార్పు చేయడం వల్ల నేను వర్గోన్నతి పొందడంతో పాటు సహాయకురాలిగా కొత్త వారు రావడంతో మరిన్ని సేవలు అందిస్తాం. - **యరకరాజు విజయదుర్గ**

నేర సమాచారం

బ్యాటరీలు దొంగతనం.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: బైపాస్ రోడ్డులోని లారీల షెడ్డులో జూన్ 14న లారీ బ్యాటరీలను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని, వాటి విలువ రూ.60 వేలు ఉంటుందని వీరవాసరానికి చెందిన కె.శ్రీరామ్‌కుమార్ ఫిర్యాదు చేశారని సీఐ ఎం.నాగరాజు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: చెరువుల వద్ద పనికి వెళ్తున్నానని చెప్పి రెండో పట్టణం శివరావుపేటకు చెందిన డి.విజయకుమార్ జూన్ 30 నుంచి కనిపించడం లేదని అతని కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేసినట్లు ఏఎస్సై ఎన్.వెంకట్రావు తెలిపారు.

ఆటో చోరీ.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇంటి ముందు ఉంచిన ఆటో చోరీకి గురైందని రెండో పట్టణంలోని 35వ వార్డుకు చెందిన పి.గురునాయుడు ఫిర్యాదు చేశారని ఎస్సై రెహమాన్ తెలిపారు.

అవి ఇవి అన్నీ

రేషన్ పంపిణీ పరిశీలన.. భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: రెండో పట్టణంలో రేషన్ దుకాణాలను తహసీల్దార్ రాంబాబు తనిఖీ చేశారు. అక్కడ సరకుల పంపిణీ ఎలా జరుగుతుందో పరిశీలించారు. లబ్ధిదారులకు ఇబ్బంది రాకుండా పంపిణీ చేయాలని డీలర్లకు ఆయన సూచించారు.

దుకాణాలు ప్రారంభం.. ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు పరిధిలోని సమతానగర్, సిద్దాపురం, దుంపగడప రైల్వేగేటు, ధర్మాపురం అగ్రహారం ప్రాంతంలో లబ్ధిదారులు దుకాణాలు దూరంగా ఉన్నాయని, సమీప ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించారు. ఆ మేరకు మంగళవారం కొత్తగా రెండు చోట్ల ఏర్పాటు చేసిన దుకాణాలను తెదేపా నాయకులు గొంట్లా గణపతి, గంధం ఉమా ప్రారంభించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం.. ఉండి, న్యూస్‌టుడే: ఉండిలో మంగళవారం అత్యధికంగా 22.4 మి.మీ. వర్షపాతం నమోదైంది. పల్లపు ప్రాంతాల్లో మంగళవారం తెల్లవారేసరికి సీసీ రహదారులపై అడుగు మేర నీరు నిలిచిపోయింది. మరోవైపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గంటల తరబడి సరఫరా నిలిచిపోవడంతో కొన్ని నివాసాల్లో ఇన్వర్టర్లు సైతం మొరాయించాయని పలువురు వాపోయారు.

రేపు వేంకటావధాని జయంతి వేడుకలు.. ఉండి, న్యూస్‌టుడే: కళాప్రపూర్ణ, ఆచార్య వేంకటావధాని జయంతి వేడుకలు 3న యండగండిలో నిర్వహిస్తున్నామని సాహితీ సంస్థ అధ్యక్షుడు చెరుకువాడ అప్పల రామకృష్ణవర్మ తెలిపారు. ఈ ఏడాది దివాకర్ల సాహితీ పురస్కారాన్ని సహస్రావధాని బ్రహ్మశ్రీ కోట వెంకటలక్ష్మీ నరసింహానికి అందజేయనున్నట్లు చెప్పారు.

విద్యారంగానికి మంచి రోజులు.. భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: వైకాపా పాలకులు విద్యారంగాన్ని నిర్వీర్యం చేశారని తెదేపా పట్టణ అధ్యక్షుడు మద్దుల రాము విమర్శించారు. పట్టణంలోని 14వ వార్డులో పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి చెల్లబోయిన గోవింద్ పాల్గొన్నారు.

త్వరలో గేట్ మీటింగ్‌లు.. భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు 4, 5 తేదీల్లో జిల్లాలోని నాలుగు ఆర్టీసీ డిపోల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి అల్లం సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. దానిలో భాగంగా గేట్ మీటింగ్‌లు, ధర్నాలు చేస్తామని పేర్కొన్నారు.

నిలిచిన ట్రాఫిక్.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం బుధవారం మార్కెట్‌లోని పైవంతెన దగ్గర టిప్పర్ కొద్దిసేపు నిలిచిపోయింది. దాంతో రహదారికి ఇరువైపులా ట్రాఫిక్ నిలిచి ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. ట్రాఫిక్ పోలీసులు వచ్చి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

సీతారామరాజు విగ్రహానికి వినతి.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భీమవరంలోని ఇంజినీరింగ్ పొరుగు సేవల సిబ్బంది భీమవరం పురపాలక సంఘ కార్యాలయం నుంచి ఏఎస్ఆర్ నగర్‌లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. జేఏసీ ప్రతినిధుల సమక్షంలో వినతి పత్రాన్ని అల్లూరి విగ్రహానికి అందజేశారు.

6న రజక సభ

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో జులై 6న జరిగే రజక ఆకాంక్ష సభను విజయవంతం చేయాలని రజక కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పులూరి చంద్రశేఖర్ కోరారు. భీమవరంలో మంగళవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు రజక కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ సి.సావిత్రి, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, పాకా సత్యనారాయణ తదితరులు హాజరు కానున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా సభకు సంబంధించిన గోడపత్రాన్ని సంఘం ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.

విద్యార్థులకు ప్రోత్సాహకం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని ఐఎంఏ భవనంలో వైద్యులు కేక్ కోసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన ఆకివీడుకు చెందిన నలుగురు విద్యార్థులకు రూ.10 వేల చొప్పున నగదు, జ్ఞాపికలు అందజేశారు. వైద్యులు పీబీ ప్రతాప్‌కుమార్, మహేష్‌వర్మ, బిలాల్, కవిత, మాధవి, పద్మావతి పాల్గొన్నారు.

గ్రామ కమిటీలకు ఏకగ్రీవంగా పేర్లు

కాళ్ల, న్యూస్‌టుడే: తెదేపా గ్రామ కమిటీల ఏర్పాటుకు అన్ని గ్రామాల్లో ఏకగ్రీవంగా పేర్లు అందించినట్లు కమిటీల ఎన్నికల పరిశీలకుడు గోపాలకృష్ణంరాజు తెలిపారు. మంగళవారం పెదఅమిరంలో బొండాడ, వేంపాడు, పెదఅమిరంలో కమిటీల ఏర్పాటుకు మాజీ ఎంపీపీ ఆరేటి వెంకటరత్నప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. డీసీ ఛైర్మన్లు గోకరాజు వెంకటనరసింహరాజు, తోట ఫణిబాబు, మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, సర్పంచి డి.సోమేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రత్యక్ష దైవాలు.. వైద్యులు

ఉండి: ప్రభుత్వ వైద్యులను సన్మానించిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు

ఉండి, న్యూస్‌టుడే: మన కంటికి కనిపించే ప్రత్యక్ష దైవాలు వైద్యులని వక్తలు అభిప్రాయపడ్డారు. వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉండి పీహెచ్‌సీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లు బి.సాయిచంద్ర, సునందలను సత్కరించారు. ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణ రాజు, లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గాదిరాజు రంగరాజు, పెన్మెత్స రంగ ప్రసాదరాజులు మాట్లాడుతూ వైద్య రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ సేవామూర్తులేనని ప్రశంసించారు. లయన్స్ మాజీ అధ్యక్షులు సత్తి బ్రహ్మారెడ్డి, కన్నెగంటి రూత్‌కళ తదితరులు పాల్గొన్నారు.

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనలో వైద్యులు కీలకమని తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి అన్నారు. భీమవరం పట్టణానికి చెందిన డాక్టర్ చీడే సత్యనారాయణను సన్మానించారు. 86 సార్లు రక్తదానం చేసి ప్రాణదాతగా పేరు తెచ్చుకున్నారన్నారు.

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు లయన్స్ క్లబ్, ఆదర్శ, అభయా లయన్స్ క్లబ్ ప్రతినిధులు, సభ్యులు సంయుక్తంగా ఆసుపత్రులకు వెళ్లి వైద్యులు, ఆడిటర్ చింతారావును సత్కరించారు. కె.చంద్రశేఖర్, ఆర్‌వీఎస్ సూర్యనారాయణరాజు, జి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరంలో ప్రముఖ దంత వైద్యురాలు కళ్యాణిని వీరవాసరం కళా పరిషత్ అధ్యక్షుడు గుండా రామకృష్ణ, ఎంపీపీ వీరవల్లి దుర్గాభవాని, ఉప ఎంపీపీ అడ్డాల శ్రీరామచంద్రమూర్తి, మండల తెదేపా అధ్యక్షుడు కొల్లేపర శ్రీనివాసరావు, వీరవల్లి చంద్రశేఖర్, పరిషత్ సభ్యులు సత్కరించారు.

పాలకోడేరు, న్యూస్‌టుడే: పాలకోడేరు పీహెచ్‌సీలో వైద్యుడు గులాబ్‌రాజ్‌కుమార్, స్వర్ణ నిరంజన్‌లను సిబ్బంది కుమారి, ప్రభాకరరావు, శంకర్, అమ్మాజీ, విజయప్రసాద్ సన్మానించారు.

వైద్యురాలు కల్యాణిని సత్కరిస్తున్న కళాపరిషత్ సభ్యులు

కాళ్ల, న్యూస్‌టుడే: కాళ్ల ఆసుపత్రిలో వైద్యాధికారులు సీహెచ్.రంగనాయుడు, ఎస్.సునీల్‌కు సిబ్బంది పూల కుండీలు అందించి కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు.

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్లు చుండూరి మల్లీశ్వరి, గోపాలకృష్ణంరాజు, శంకర్‌కుమార్ వర్మ, సీఏలు కె.ఎస్.ఎన్.రాజులను సత్కరించారు. మార్నింగ్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ రామకృష్ణ, సీఏలు శ్రీకాంత్, ప్రతాప్‌లను సన్మానించారు.

అర్హులైన కౌలురైతులందరికీ రుణాలు

వాండ్రంలో సీసీఆర్ కార్డులు అందుకున్న కర్షకులు

ఉండి, న్యూస్‌టుడే: అర్హులైన కౌలురైతులందరికీ పంట రుణాలందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని సర్పంచుల ఛాంబర్ మండల అధ్యక్షుడు దాసరి వెంకటకృష్ణ తెలిపారు. వాండ్రం, ఉండి, కలిగొట్ల, ఆరేడులో మంగళవారం సభలు నిర్వహించారు. వాండ్రంలో వెంకటకృష్ణ మాట్లాడుతూ కౌలురైతులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని వివరించారు.

నూతన కార్యవర్గం

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: భీమవరం సీనియర్ సిటిజన్స్ ఫోరం ఫర్ బెటర్ సొసైటీ నూతన కార్యవర్గం సంఘం జిల్లా అధ్యక్షుడు అడ్డాల నాగసూర్యసత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. వ్యవస్థాపక అధ్యక్షుడిగా మెంటే సోమేశ్వరరావు, గౌరవాధ్యక్షుడిగా మేళం దుర్గాప్రసాద్, అధ్యక్షుడిగా నల్లం వెంకటకృష్ణనాగేశ్వరరావు, సహాయ అధ్యక్షుడిగా మట్లపూడి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బోనం పాండురంగారావు, నిర్వహణ కార్యదర్శిగా తాళ్లపూడి గాంధీ, కోశాధికారిగా కట్రెడ్డి సత్యనారాయణ, 10 మంది ప్రతినిధులు ఎన్నికైనట్లు నిర్వహణ కార్యదర్శి తెలిపారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ర్యాలీ

సీఐటీయూ ఆధ్వర్యంలో ద్విచక్రవాహన ప్రదర్శనలో కార్మికులు

కాళ్ల, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ద్విచక్రవాహన ర్యాలీ కాళ్లలో మంగళవారం నిర్వహించారు. మండల అధ్యక్ష, కార్యదర్శులు గొర్ల రామకృష్ణ, మండా సూరిబాబు మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన కోడ్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నూతన విధానం అమల్లోకి వస్తే కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 9న దేశవ్యాప్తంగా చేపట్టిన కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు.

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

లోక్ అదాలత్‌లో సమ న్యాయం

మాట్లాడుతున్న న్యాయమూర్తి రాజ్యలక్ష్మి

నరసాపురం, న్యూస్‌టుడే: లోక్‌అదాలత్‌లో పరిష్కారమయ్యే కేసుల్లో కక్షిదారులకు సమన్యాయం అందుతుందని జూనియర్ సివిల్ జడ్జి ఎస్.రాజ్యలక్ష్మి అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి చేపట్టాల్సిన కార్యాచరణపై మంగళవారం కోర్టు హాలులో పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. లోక్ అదాలత్ ద్వారా కలిగే ప్రయోజనాలపై కక్షిదారులకు అవగాహన కల్పించాలని సూచించారు. పట్టణ సీఐ బి.యాదగిరి, ఎస్సైలు సీహెచ్ జయలక్ష్మి, వై.నాగలక్ష్మి, ఎస్సై సూర్యభాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

గాలి వీస్తే.. అంధకారమే!

ఆచంట, న్యూస్‌టుడే: గాలి వీచినా, ఓ మోస్తరు వర్షం కురిసినా ఆచంట మండలంలో పలు గ్రామాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోతోంది. సోమవారం రాత్రి గాలి, వర్షానికి గంటల తరబడి విద్యుత్తు సరఫరా ఆగిపోవడంతో 12 గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారం రోజుల నుంచి తరచూ సరఫరా నిలిచిపోతుండటంతో ఆ శాఖ ఇన్‌ఛార్జి ఏఈ రామారావు ఆధ్వర్యంలో సిబ్బంది పెనుగొండ నుంచి ఆచంట వరకు విద్యుత్తు లైన్లపై చెట్ల కొమ్మలు తొలగించి, వాలిపోయిన స్తంభాలను సరి చేశారు. కానీ సోమవారం రాత్రి మరోసారి సరఫరా నిలిచిపోవడంతో ఆచంటలో పాటు వల్లూరు పరిసర గ్రామాల వినియోగదారులు అధికారులకు ఫిర్యాదు చేశారు. సాంకేతిక సమస్యల కారణంగానే సరఫరా ఆగిందని, సిబ్బంది దానిని సరిచేశారని డీఈఈ రామకృష్ణ చెప్పారు.

హనుమకు తమలపాకుల పూజలు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు కెనాల్ రోడ్డులో కొలువైన దాసాంజనేయ స్వామిని మంగళవారం తమలపాకులు, తులసీ దళాలతో అలంకరించి విశేష పూజలు చేసి గారెల దండ సమర్పించారు. యడ్లబజారులోని పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్త బృందం సభ్యులు హనుమాన్‌చాలీసా పారాయణం చేశారు.

దుర్గమ్మకు కుంకుమార్చన

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండలోని జడ్డువారి వీధిలో కనకదుర్గమ్మ ఆలయ వార్షికోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. ఉదయం అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు.

పెనుమంట్ర, న్యూస్‌టుడే: జుత్తిగ, నత్తారామేశ్వరం, మార్టేరు గ్రామాల్లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయాల్లో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుల దోష నివారణ పూజలు చేశారు.

సుబ్రహ్మణ్యేశ్వరునికి అభిషేకాలు

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండలోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం అర్చకుడు కందుకూరి పణి ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు.

మహేంద్రి అలంకరణలో వారాహిమాత

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మల్లిపూడిలోని శ్రీ వారాహిమాత ఆలయంలో నవరాత్రి మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆరో రోజైన మంగళవారం అమ్మవారు మహేంద్రి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకుడు వారణాసి రామలింగ శాస్త్రి ఆధ్వర్యంలో అమ్మవారికి పంచామృతాభిషేకాలు, సహస్రనామార్చనలు చేశారు.

అలనాటి గురువుకు సత్కారం

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతం ఉన్నత పాఠశాలలో 48 ఏళ్ల కిందట శ్రీరామచంద్రమూర్తి (రాము) తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేశారు. ఆయన మంగళవారం ఆధ్యాత్మిక ప్రవచనాలు చెప్పడానికి సిద్ధాంతం వచ్చారు. 1975-76 బ్యాచ్ పూర్వ విద్యార్థులకు ఈ సమాచారం తెలియడంతో వారంతా ఆ ప్రాంగణానికి వచ్చి ఆయనను ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువును చూసి భావోద్వేగానికి గురై పాదాభివందనాలు చేశారు.

నిధులున్నా.. లేదు పురోగతి!

జల్‌జీవన్ మిషన్ పనుల్లో జాప్యం

పోడూరు, పాలకొల్లు గ్రామీణ, నరసాపురం గ్రామీణ, పెనుగొండ గ్రామీణ, యలమంచిలి: ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చి రక్షిత నీరు అందించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన జల్‌జీవన్ మిషన్ పనులు పల్లెల్లో నత్తనడకన సాగుతున్నాయి. క్షేత్ర స్థాయిలో సాంకేతిక కారణాలతో పనులు మందగించాయి. గ్రామాల్లో ముందుగా పైపులైను విస్తరణ పనులు పూర్తి చేస్తున్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, ఫిల్టర్ బెడ్లు, సంపులు, ఇతర నిర్మాణాలు ఏళ్ల తరబడి కొనసాగుతూనే ఉన్నాయి.

ఇదీ పరిస్థితి.. పోడూరు మండలం కొమ్ముచిక్కాలలో రూ.3.08 కోట్లతో జల్‌జీవన్ మిషన్ పనులు ప్రారంభించారు. పైపులైను విస్తరణ, 2 లక్షల లీటర్ల సామర్థ్యమున్న మైక్రో ఫిల్టర్ బెడ్ల పనులు పూర్తయ్యాయి. ఓవర్‌హెడ్ ట్యాంకు, మంచినీటి చెరువు తవ్వకం పనులు పూర్తి కావాల్సి ఉంది. ఈ గ్రామంలో సుమారు 850 మందికి కుళాయి కనెక్షన్లు ఇచ్చారు. కానీ పనులు నత్త నడకన సాగుతుండటంతో ప్రజలకు నీటి కష్టాలు తప్పడం లేదు. పోడూరులో నల్లా వెంకయ్య చెరువు నుంచి పోడూరు వరకు సుమారు 2 కిలోమీటర్లు పైపులైను విస్తరణ పనులు జరుగుతున్నాయి. మిగిలిన నిర్మాణాలు కొలిక్కిరాలేదు. పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బుద్ధేశ్వరరావు తెలిపారు.

ప్రాంతాల వారీగా వివరాలు ఇలా..

మండలం	పనులు	నిధులు (రూ.లక్షల్లో)	కుళాయి కనెక్షన్లు
పాలకొల్లు	61	1636.75	1,382
నరసాపురం	152	3236.98	5,340
పెనుగొండ	19	550.00	--
పోడూరు	45	1050.00	2,650

పాలకొల్లు మండలం కొత్తపేటలో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.48 లక్షలతో చేపట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణం తుది దశకు చేరింది. పైపులైన్ల విస్తరణ పూర్తయింది. మైక్రో ఫిల్టర్ బెడ్ల పనులు కొలిక్కిరాకపోవడంతో ఇంటింటి కుళాయి కనెక్షన్లు ఇవ్వలేదు.

నేరుగా విజ్జేశ్వరం నుంచి.. పశ్చిమ డెల్టాలో అన్ని గ్రామాలకు విజ్జేశ్వరంలో కాటన్ బ్యారేజీ నుంచి పైపులైను ద్వారా నీటిని సరఫరా చేయాలనే ప్రతిపాదనలు ఉన్నాయి. క్లస్టర్ల వారీగా కొన్ని గ్రామాలను ఎంపిక చేసి అక్కడి నుంచి మిగిలిన ప్రాంతాలకు శుద్ధి చేసిన జలాలను సరఫరా చేసేలా ప్రణాళిక రూపొందించారు. ఈ ప్రాజెక్టుపై ఇటీవల కేంద్ర బృందం పరిశీలన చేసింది.

నిఘాతో శాంతి భద్రతల పరిరక్షణ

మాట్లాడుతున్న నాయకర్

నరసాపురం, న్యూస్‌టుడే: నిఘా కెమెరాలు శాంతి భద్రతల పరిరక్షణకు దోహదపడతాయని.. వీటి ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతల నుంచి విరాళాల సేకరణ కోసం పట్టణంలో డీఎస్పీ జి.శ్రీవేద అరవింద అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బులియన్ వర్తకుల సంఘం నరసాపురం శాఖ అధ్యక్షుడు వినోద్ కుమార్‌జైన్, సీఐ బి.యాదగిరి, పలు వ్యాపార సంఘాల ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి ఆదేశాలు.. పట్టణంలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పురపాలక కమిషనర్ ఎం.అంజయ్యను ఆదేశించారు. పట్టణంలో తాగునీటి పథకాన్ని, చెరువును ఆయన మంగళవారం సందర్శించారు. విద్యుత్తు మోటార్లకు వెంటనే మరమ్మతులు చేయించాలని సూచించారు. ఆయన వెంట పలువురు కూటమి నాయకులు, సిబ్బంది ఉన్నారు.

మెప్మా సిబ్బందికి ట్యాబ్‌ల అందజేత.. పట్టణంలో మెప్మా ఆర్పీలకు ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు మంగళవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు.

6న పెంపుడు జంతువులకు టీకాలు

పెనుగొండ, న్యూస్‌టుడే: ప్రపంచ అంటువ్యాధుల నివారణ దినోత్సవం సందర్భంగా ఈ నెల 6న పెంపుడు జంతువులకు అన్ని పశువైద్యశాలల్లో ఉచితంగా టీకాలు వేస్తామని పశు సంవర్ధకశాఖ తాడేపల్లిగూడెం డివిజన్ ఉప డైరెక్టర్ ఎల్‌కే సుధాకర్ తెలిపారు. పాడి పశువుల్లో కృత్రిమ గర్భధారణకు రాయితీపై వీర్య నాళికలు అందిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా 95 శాతం పెయ్య దూడలే జన్మిస్తాయన్నారు.

పింఛనుదారులతో మంత్రి నిమ్మల

పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు బ్రాడీపేటలో వృద్ధులు, దివ్యాంగులకు వారి ఇళ్ల వద్ద రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం పింఛను సొమ్ము అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా సీఎం చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా పింఛను పెంచి అందిస్తున్నారన్నారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. పురపాలక కమిషనర్ బి.విజయసారథి, నాయకులు పాల్గొన్నారు.

పెనుగొండ, న్యూస్‌టుడే: పెనుగొండ, వడలి తదితర గ్రామాల్లో మంగళవారం సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు పింఛన్ల సొమ్ము పంపిణీ చేశారు. తొలిరోజు 94 శాతం మందికి పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో తెలిపారు.

10 AM to 1 PM
మేమున్నాం.. మీకు తోడుగా..
నరసాపురం: 80085 74504
పాలకొల్లు : 80085 74510
ఆచంట : 91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని చర్చి రోడ్డు వెంబడి చెత్త వేస్తున్నారు. - **వి. నాగరాజు, నరసాపురం**
✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **అంజయ్య, పురపాలక కమిషనర్**
? జె.సీకిలే రోడ్డులో వెంబడి కాలువల్లో మురుగు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. - **జాన్ డేవిడ్, నరసాపురం**
✔ పరిశీలించి చర్యలు చేపడతాం. - **వి.ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: ? గ్రామంలో మంచినీటి చెరువు వద్దకు వెళ్లే అంతర్గత రహదారి పక్కన చెత్త గుట్టలుగా పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. - **ఎస్. సూర్యప్రకాశరావు, సరిపల్లి**
✔ సమస్య పరిష్కరించేలా గ్రామ కార్యదర్శికి సూచినలిస్తాం. - **కె.నాగేంద్రకుమార్, ఈవోపీఆర్డీ**

ఆచంట, న్యూస్‌టుడే: ? కోనపోతుగుంట- ఆచంట మధ్య వీధిదీపాలు వెలగడం లేదు. - **గుత్తుల శ్రీనివాస్, స్థానికుడు**
✔ వర్షాల కారణంగా సమస్య ఏర్పడింది. మరమ్మతులు చేయిస్తాం. - **నాగబాబు, పంచాయతీ కార్యదర్శి**

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? వెదుళ్లపాలెంలో డ్రెయినేజీలు లేకపోవడంతో మురుగు రహదారిపై నిలిచిపోతోంది. - **సురేష్, స్థానికుడు**
✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **అజయ్, పంచాయతీ కార్యదర్శి**

పాలకొల్లు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ? అచ్చుగట్లపాలెంలో వీధి దీపాలు వెలగడం లేదు. - **శేషు, స్థానికుడు**
✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **రాజ్‌కుమార్, పురపాలక డీఈ**

వీధి దీపాలకు మరమ్మతులు

పెనుగొండ, న్యూస్‌టుడే: కొవ్వూరువారి వీధిలో వీధి దీపాలు వెలగకపోవడంపై గత నెల 28న 'ఈనాడు- మేమున్నాం..మీకు తోడుగా'లో ప్రచురితమైన వార్తకు సర్పంచి నక్కా శ్యామలాసోని, ఎంపీడీవో టి.సూర్య నారాయణమూర్తి స్పందించి మరమ్మతులు చేయించారు.

పూడిక, వ్యర్థాల తొలగింపు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో పలు చోట్ల డ్రెయిన్ల నుంచి తీసిన పూడిక మట్టిని అక్కడే వదిలేయడంతో రహదారులు అపరిశుభ్రంగా మారాయి. దీనిపై గత నెల 25న **'సిబ్బంది నిర్లక్ష్యం.. ప్రజలకు శాపం'** శీర్షికన **'ఈనాడు'**లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఆయా ప్రాంతాల్లో పూడిక మట్టిని తరలించి శుభ్రం చేయించారు.

పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: తామరాడ, ములపర్రు, సిద్ధాంతం, దేవ, తదితర గ్రామాల్లో సామూహిక మరుగుదొడ్ల చుట్టూ వ్యర్థాలు, తుప్పలు పేరుకుపోయిన తీరుపై గత నెల 23న 'కానరాని స్వచ్ఛత' శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన అధికారులు ఆయా ప్రాంతాల్లో వ్యర్థాలను తొలగించి శుభ్రం చేయించారు.

పరివర్తకాన్ని అల్లుకున్న పాదులు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం కాపవరంలో తాగునీటి ట్యాంకు వద్ద విద్యుత్తు పరివర్తకాన్ని ఇలా పాదులు అల్లుకుపోయి చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగాయి. వీటి వల్ల తరచూ విద్యుత్తు అంతరాయాలు ఏర్పడుతున్నాయని, భారీ వర్షాలు కురిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను విద్యుత్తు ఏఈ ఎల్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకువెళ్లగా పరిష్కారానికి చర్యలు చేపడతామని చెప్పారు.

దారి ఇలా.. రాకపోకలు ఎలా?

పోడూరు, న్యూస్‌టుడే: పుంత రహదారులు అధ్వాన స్థితికి చేరాయి. కొన్ని గ్రామాల్లో పుంత మార్గాలు ఇప్పటికీ మట్టి రోడ్లుగానే మిగిలాయి. వర్షాలకు అవి బురదమయంగా మారడంతో వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ప్రయాసలు తప్పడం లేదు. కొన్ని మార్గాలు కనీసం నడిచేందుకు కూడా అనువుగా లేవు. ఖరీఫ్ సీజన్లో నాట్లు వేయడానికి నారును ఒక ప్రాంతం నుంచి మరోచోటుకు రవాణా చేయాలి. కానీ ట్రాక్టర్లు వెళ్లే మార్గం లేకపోవడంతో ఎడ్ల బళ్లు లేదా కూలీలను వినియోగించాల్సి వస్తోంది. దీంతో అదనపు వ్యయం తప్పడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పోడూరు మండలంలో కవిటం - కొమ్ముచిక్కాల మధ్య పుంత మార్గాన్ని గ్రావెల్‌రోడ్డుగా అభివృద్ధి చేయాలని రైతులు కోరుతున్నారు. ఈ అంశంపై పంచాయతీరాజ్ ఏఈ నవీన్ స్పందిస్తూ పుంత రహదారులకు ప్రత్యేక గ్రాంట్ మంజూరు కావాల్సి ఉందన్నారు.

www.JANAKULA.IN

కమ్మేసిన కిక్కిస!

వేలాది ఎకరాల్లో మురుగును మళ్లించే వేగోస్తనీ డ్రెయిన్లో పూడిక రైతులకు పెద్ద సమస్యగా మారింది. ప్రస్తుతం భారీగా కిక్కిస పెరిగిపోవడంతో కొన్ని ప్రాంతాల్లో కాలువ ఆనవాళ్లు కూడా కనిపించడం లేదు. దీంతో భారీ వర్షాలు కురిసినపుడు పరీవాహక ప్రాంతాల్లో పొలాలు ముంపులో చిక్కుకుంటున్నాయి. ఒక పక్క ఆక్రమణలు.. మరో పక్క వ్యర్థాలు, గుర్రపుడెక్క, కిక్కిసతో ప్రవాహానికి అవరోధాలు ఏర్పడుతున్నాయి. పెనుమంట్ర మండలం సోమరాజు ఇల్లింద్రపర్రు నుంచి మాముడూరు వరకు సుమారు 6 వేల ఎకరాల్లో చేలు ఏటా ముంపు బారిన పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - **న్యూస్‌టుడే, పెనుమంట్ర**

స్మార్ట్ మీటర్లు ఆపకుంటే ఉద్యమం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బి.బలరాం డిమాండ్ చేశారు. పట్టణంలోని పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సమావేశం ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కేతా గోపాలన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. బలరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించి నేడు వాటిని ఏర్పాటు చేస్తుండటాన్ని తప్పుబట్టారు. ఇప్పటికే విద్యుత్తు బిల్లులు చెల్లించలేని సామాన్య, మధ్యతరగతి ప్రజలపై స్మార్ట్ మీటర్ల భారం వేయడం దారుణమన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోకపోతే ప్రజలను ఐక్యం చేసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన రైల్వే ఛార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ.గోపాలన్ మాట్లాడుతూ రైతులకు రబీ ధాన్యం బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

5న విద్యుత్తు ఒప్పందాలపై నిరసన

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రభుత్వం అదానీతో చేసుకున్న విద్యుత్తు ఒప్పందాలు నిరసిస్తూ జులై 5న చేపట్టిన ఆందోళనలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు కోరారు. మంగళవారం ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయంలో జరిగిన సీపీఐ భీమవరం పట్టణ 25వ మహాసభలో పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 6, 7 తేదీల్లో ఉండిలో నిర్వహించనున్న సీపీఐ 27వ జిల్లా మహాసభలు విజయవంతం చేయాలన్నారు. ఇటీవల మృతి చెందిన ప్రజా నాట్యమండలి రాష్ట్ర నాయకుడు నారాయణరావుకు నివాళులు అర్పించారు.

బంగారు గొలుసు చోరీ

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: మహిళ మెడలో గొలుసు చోరీకి గురైన ఘటన యలమంచిలి మండలం కాజలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. కాజకు చెందిన గుబ్బల సుజాత అదే గ్రామంలో కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి దుకాణాన్ని మూసి ఇంటికి వెళ్తుండగా గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి ఆమె మెడలోని నాలుగు కాసుల బంగారు గొలుసు లాక్కొని పరారయ్యారు. దీనిపై సుజాత మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెచ్‌సీ జాన్సన్‌రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆర్వో ప్లాంటు ఏర్పాటు

ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే మాధవనాయుడు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే బండారు మాధవనాయుడు తండ్రి ప్రతాప్ నాయుడు జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం సరిపల్లిలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను మాధవనాయుడు, సర్పంచి ఈదా సురేశ్‌బాబుతో కలిసి మంగళవారం ప్రారంభించారు. గ్రామస్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్లాంటును ఏర్పాటు చేసినట్లు మాధవనాయుడు పేర్కొన్నారు. బండారు పటేల్ రాజా నాయుడు, కేదాసు కనకరాజు, మైలాబత్తుల ఉమా, దేవరపు నాని, ఉప సర్పంచి గమిడి రత్నరాజు, సరిపల్లి బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన దీక్షలు

శిబిరంలో కార్మికులు

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం పురపాలక ఇంజినీరింగ్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆందోళన మంగళవారం కొనసాగింది. ఏపీ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారం కోరుతూ చేపట్టిన నిరసన దీక్షలను కొనసాగించారు. పలు సంఘాల నాయకులు దీక్షా శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు.

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలో బీజీబీఎస్ మహిళా కళాశాల అధ్యాపకులు చేపట్టిన ఆందోళన మంగళవారం కొనసాగింది. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ తమపై కక్ష సాధింపు ధోరణి అవలంబిస్తున్నారని, కళాశాలలోకి అనుమతించకుండా గేట్లకు తాళాలు వేయిస్తున్నారని ఆరోపించారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని టీఎల్ఎస్ మనోహరి, పి.ఝాన్సీలక్ష్మి, వి.గంగాలక్ష్మి, ఒ.జ్యోతి తెలిపారు.

వైద్యుల సేవలు అమూల్యం

డీఎస్పీ శ్రీవేదను సత్కరిస్తున్న క్లబ్ సభ్యులు

పాలకొల్లు, మార్కెట్, న్యూస్‌టుడే: ప్రాణం పోసేది అమ్మ అయితే.. ఆపదలో ఉన్నప్పుడు ఆ ప్రాణాన్ని నిలిపేది వైద్యులేనని.. వారి సేవలు అమూల్యమని నరసాపురం డీఎస్పీ జి.శ్రీవేద అన్నారు. పాలకొల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్స్‌డే, ఛార్టర్డ్ అక్కౌంటెంట్స్ దినోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు శిడగం సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా డీఎస్పీ శ్రీవేద పాల్గొని మాట్లాడారు. సమాజంలో నేరుగా కనిపించే దైవాలు వైద్యులని కొనియాడారు. స్థానిక కంటి ఆసుపత్రిలో నిర్వహించిన సభలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాబ్జి, సామాజిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్షకురాలు యర్రా మాధురి, కంటి ఆసుపత్రి వైద్యులు, ఛార్టర్డ్ అక్కౌంటెంట్ ఆర్.జె.ఎల్.శశికళను సత్కరించారు. క్లబ్ కార్యదర్శి డోనెల ప్రసాద్, కోశాధికారి దేవరపు ప్రసాద్, డిస్ట్రిక్ట్ గవర్నర్ పాపారావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

★ రోటరీ క్లబ్ ఆఫ్ గోదావరి ఆధ్వర్యంలో స్థానిక డీఎన్నార్ మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు, సిబ్బందికి ఉచితంగా రక్త పరీక్షలు నిర్వహించారు.

★ జీవీఎస్‌వీఆర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన వేడుకలో వైద్యుడు బిదాన్ చంద్రరాయ్‌ను సత్కరించారు.

పెనుగొండ, న్యూస్‌టుడే: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పెనుగొండలో మానవత స్వచ్ఛంద సంస్థ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ వైద్యులు కలిదిండి రామచంద్రరాజు, మేడపాటి మురళీ జోగిరెడ్డి, కర్రి భారతి, ఎస్.వి.డి.పవన్‌కుమార్, పులగం కృష్ణకల్యాణ్‌లను ఘనంగా సత్కరించారు.

చేపలు పట్టి.. రోడ్డు పక్క వదిలేసి!

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: కొప్పర్రులో జడ్పీ ఉన్నత పాఠశాలలను ఆనుకుని ఉన్న ఊర చెరువులో చేపలు పట్టుకునేందుకు పంచాయతీ పాలకవర్గం, అధికారులు ఇటీవల వేలం నిర్వహించారు. ఈ హక్కులు దక్కించుకున్న వారు చేపలను వలతో ఒడ్డుకు చేర్చి పెద్ద వాటిని మార్కెట్‌కు తరలించారు. చిన్నవి, తినేందుకు పనికిరాని చేపలను మాత్రం ప్రధాన రహదారి పక్కనే వదిలేశారు. ఆ చేపలు కుళ్లి దుర్గంధం వస్తుండటంతో ఈ మార్గంలో భీమవరం- నరసాపురం పట్టణాలకు రాకపోకలు సాగించేలా వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను ఈవోపీఆర్డీ కె.నాగేంద్రకుమార్ దృష్టికి తీసుకెళ్లగా చేపలను తొలగించేలా గ్రామ కార్యదర్శికి సూచిస్తామని పేర్కొన్నారు.

తల్లికి వందనం.. బిడ్డలకు వాహనం!

పోడూరు, న్యూస్‌టుడే: కూటమి సర్కారు ఇటీవల 'తల్లికి వందనం' పథకం కింద తల్లుల ఖాతాల్లో నగదు జమ చేసింది. ఈ సొమ్ముతో కొందరు తమ పిల్లలకు కొత్త సైకిళ్లు కొనిచ్చారు. పోడూరు మండలంలో ఎనిమిది జడ్పీ పాఠశాలలు ఉన్నాయి. ఆర్టీసీ బస్సు సదుపాయం లేని శివారు గ్రామాల విద్యార్థులు రెండు, మూడు కిలోమీటర్ల దూరం నుంచి సైకిళ్లపైనే ఈ పాఠశాలలకు వస్తున్నారు. ఇలాంటి వారంతా ఇప్పుడు కొత్త సైకిళ్లపై సందడి చేస్తున్నారు.

రహదారులపై పశువుల తిష్ఠ

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలంలో పలు గ్రామాల్లో రద్దీగా ఉండే రహదారిపై పశువులు, శునకాలు తిష్ఠ వేస్తుండటంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాలకొల్లు మండలం పూలపల్లి, చింతపర్రు, గవరపేట, వరిధనం, అరట్లకట్ట గ్రామాల్లో వీధి కుక్కలు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయి. రహదారులపై పశువులు సంచరిండంతో రాత్రి వేళ వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ సమస్యపై ఎంపీడీవో ఎన్.ఉమామహేశ్వరరావు స్పందిస్తూ పశువుల యజమానులకు నోటీసులు అందజేస్తామన్నారు.

స్తంభాన్ని ఢీకొట్టిన కారు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: పెనుమంట్ర రాజీవ్ కాలనీ ప్రాంతంలో అత్తిలి వైపు వెళ్తున్న కారు అదుపు తప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు క్షేమంగా బయటపడ్డారు. ఆ సమయంలో విద్యుత్తు సరఫరా నిలిచిపోవడంతో ప్రమాదం తప్పింది.

జూద స్థావరంపై దాడి

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరులో నిర్వహిస్తున్న జూద స్థావరంపై మంగళవారం దాడి చేసినట్లు ఎస్సై వై.నాగలక్ష్మి తెలిపారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని రూ.7,200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

కాలువలో మహిళ మృతదేహం

నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని మత్స్యపురి వంతెన సమీపాన సాగునీటి కాలువలో గుర్తు తెలియని దాదాపు 45 ఏళ్ల వయసున్న మహిళ మృతదేహం లభ్యమైంది. దీనిపై వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై జయలక్ష్మి తెలిపారు. మృతదేహంపై తెలుపు, నీలం రంగు చీర, నలుపు రంగు జాకెట్టు, మెడలో తాయెత్తులు ఉన్నాయన్నారు.

వివాహిత అదృశ్యం

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాలకు చెందిన వివాహిత జూన్ 27న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించినా ఆమె ఆచూకీ దొరకలేదు. దీంతో ఆమె భర్త మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై బి.సురేంద్రకుమార్ కేసు నమోదు చేశారు.

నిబంధనలు పాటించాల్సిందే..

పత్రాలను తనిఖీ చేస్తున్న అధికారి

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: నిబంధనలకు అనుగుణంగా పాఠశాలల బస్సులను నిర్వహించాలని పాలకొల్లు రవాణా శాఖ అధికారి అజ్మీర బద్ధు స్పష్టం చేశారు. పట్టణంలో పలు పాఠశాలల బస్సులను ఆయన మంగళవారం తనిఖీ చేశారు. అత్యవసర పరికరాలు, డ్రైవర్ లైసెన్స్, వాహన పత్రాలను పరిశీలించారు. అవి లేనివారికి జరిమానా విధించారు.

విద్యా కిట్ల పంపిణీ

యలమంచిలి, న్యూస్‌టుడే: బూరుగుపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యాకిట్లు పంపిణీ మంగళవారం జరిగింది. తెదేపా మండల అధ్యక్షుడు మామిడిశెట్టి పెద్దిరాజు మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం విద్యాశాఖ మంత్రి లోకేశ్ అనేక సంస్కరణలు అమలు చేస్తున్నారన్నారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు బోణం నాని, పలువురు నాయకులు పాల్గొన్నారు.

यूनियन बैंक ऑफ इंडिया | Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మార్టేరు బ్రాంచ్, పశ్చిమ గోదావరి జిల్లా

ఖాతాదారులకు గమనిక

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మార్టేరు బ్రాంచ్ ఖాతాదారులు తేది.14-07-2025 నుండి ఇంటి నెం.8-59, సుభాష్ వీధి (శివాలయం వీధి), మార్టేరు -534122, పశ్చిమ గోదావరి జిల్లా, ఆం.ప్ర. సమీపంలో ఉన్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మార్టేరు బ్రాంచ్ యొక్క కొత్త ప్రాంగణం నుండి లావాదేవీలు నిర్వహించుకోగలరని, నూతన ప్రాంగణంలోనికి మారుచున్న కారణంగా విజ్ఞప్తి చేయుచున్నారు.

సం/- బ్రాంచ్ హెడ్

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం

మొక్క నాటుతున్న అధికారి శ్రీనివాసు, తదితరులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రాథమిక సహకార సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం మండలంలోని పాలూరు సహకార సంఘం సొసైటీ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భీమవరం డివిజనల్ సహకార సంఘం అధికారి ఆదిమిల్లి శ్రీనివాసు మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటాలన్నారు. సబ్ డివిజనల్ ఆడిటర్ నోవల్ ఆడిటింగ్ చేయడం జరిగింది. తణుకు సబ్ డివిజన్ పరిధిలోని ఆడిటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు కార్డులు త్వరితగతిన తీసుకోవాలి

మండపాకలో రైతులకు అవగాహన కల్పిస్తున్న రాజేంద్ర

తణుకు, న్యూస్‌టుడే: నరుమడి వేసిన 4 రోజులకు పొలం దమ్ము చేయడం ప్రారంభించాలని మండల వ్యవసాయాధికారి రాజేంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. పొలం పిలుపోరింది కార్యక్రమంలో భాగంగా మంగళవారం కేనాల, మండపాక గ్రామాల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడారు. కౌలు రైతులు సీసీఆర్‌సీ కార్డులు త్వరితగతిన తీసుకోవాలని, నాట్లు పూర్తైన వెంటనే పంటను ఈ క్రాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏవోలు అయ్యప్ప, సంపత్, రైతులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM
తాడేపల్లిగూడెం: 79950 67078
పెంటపాడు: 79939 36123
తణుకు: 85558 50851
తణుకు గ్రామీణం: 63005 79402

పెంటపాడు, న్యూస్‌టుడే: ? పెంటపాడు మండలం కస్పా పెంటపాడులోని ఎస్సీకాలనీ వద్ద రహదారికి ఇరువైపులా చెత్త కుప్పలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది. స్థానికులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. - రాజు
✔ చెత్త కుప్పలు తొలగిస్తాం. - నాగరాజు, పంచాయతీ కార్యదర్శి
? బోడపాడులో ఇంటింటా చెత్త సేకరణ సక్రమంగా జరగడంలేదు. ఫలితంగా ఇళ్లల్లో చెత్త పేరుకుపోతోంది. - శ్రీనివాస్
✔ సమస్య పరిష్కరిస్తాం - ఆనంద్, పంచాయతీ కార్యదర్శి

నిర్వహణ ఘోరం.. ఆటలకు దూరం

ఉన్నత పాఠశాలల్లోని క్రీడా మైదానాల దుస్థితి

ఆటస్థలం లేని బాలికోన్నత పాఠశాల

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లోని మైదానాలు చిట్టడవుల్ని తలపిస్తున్నాయి. పలు చోట్ల వాటి నిర్వహణ గాలికి వదిలేయడంతో ఆడుకునేందుకు విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. గత వైకాపా సర్కారు మైదానాలను విస్మరించడంతో విద్యార్థులు ఆటలకు దూరమవుతున్నారు. తణుకు నియోజకవర్గంలోని తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల్లో 26 జడ్పీ ఉన్నత పాఠశాలలు ఉండగా 12 వేల మందికిపైగా విద్యార్థులు చదువుకుంటున్నారు. పలు పాఠశాలల్లో మైదానాలే లేవో పడం గమనార్హం. మరికొన్ని చోట్ల నిర్వహణ లేక అధ్వానంగా మారాయి. చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారుతున్నాయి. దీనిపై అత్తిలి మండల విద్యాశాఖాధికారుల వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా మైదానాల నిర్వహణ కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.

● అత్తిలి బాలికోన్నత పాఠశాలలో 400 మంది విద్యార్థులున్నారు. పాలూరు, అత్తిలి, ఉరదాళ్ల పాలెం, ఉ.సుమద్రుపుట్టు తదితర గ్రామాల విద్యార్థులు ఈ పాఠశాలకే వచ్చి ఆటలాడాలంటే ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ మైదానం లేకపోవడంతో ఎంతో నైపుణ్యం ఉన్న క్రీడాకారులున్నా ఆటలకు దూరం కావాల్సిన దుస్థితి. దీంతో క్రీడల్లో రాణించలేకపోతున్నారు.

● అత్తిలి, కొమ్మర, మంచిలి, వరిఘేడు, బల్లిపాడు ఉన్నత పాఠశాలలకు మైదానాలున్నా నిర్వహణ లేక కొన్ని మైదానాల్లో వర్షపు నీరు బయటకు వెళ్లే దారిలేక గుంతలు ఏర్పడ్డాయి. మరికొన్ని మైదానాల్లో పిచ్చి మొక్కలు మొలిచాయి. ఇరగవరం మండలం రేలంగి, తూర్పు విప్పర్రు, ఇరగవరం గ్రామాల్లో పాఠశాలల మైదానాలు సరైన నిర్వహణ లేకపోవడంతో విద్యార్థులు ఆటలకు దూరం కావాల్సివస్తోంది. మైదానాల్లో పిచ్చి మొక్కలు పెరగడంతో విద్యార్థులు భయాందోళనలకు గురవుతున్నారు.

అత్తిలి పాఠశాలలో ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు

అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

ఖర్చు రహిత డ్రైడే పాటించాలి

తణుకు, న్యూస్‌టుడే: దోమ పుట్టుక నివారించేందుకు ఖర్చు రహిత డ్రైడేను రోజూ పాటించాలని తణుకు సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు అన్నారు. జాతీయ డెంగీ మాసోత్సవాన్ని మంగళవారం స్థానిక షైలెరియా యూనిట్ వద్ద ఆయన ప్రారంభించారు. జులైలో ఆరోగ్య సిబ్బంది క్షేత్రస్థాయిలో ఇంటింటికీ వెళ్లి దోమల నివారణకు తీసుకోవాల్సి చర్యలపై అవగాహన కల్పిస్తారన్నారు. ఏడు రోజులు పైబడి ఉన్న నీటి నిల్వలు దోమల ఉత్పత్తికి స్థావరాలన్నారు. వాటిని అరికట్టేందుకు నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలన్నారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ శుభ్రత పాటిస్తే నివారణ సాధ్యమని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో షైలేరియా కంట్రోల్ యూనిట్ సూపర్ వైజర్ సత్యనారాయణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వార్డ్ ఎన్విరాన్మెంట్ శానిటరీ సెక్రెటరీలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

మాట్లాడుతున్న ఆదినారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం మరుగున పెట్టిన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి. ఆదినారాయణ కోరారు. స్థానిక సిపాయిపేటలో మంగళవారం నిర్వహించిన సంఘం ప్రాంతీయ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఛైర్మన్‌ను నియమించడం మంచి విషయమన్నారు. పెండింగ్‌లో ఉన్న క్లెయిములకు సంబంధించిన నిధులు విడుదల చేయాలని కోరారు. 50 ఏళ్ల నిండిన కార్మికులకు పింఛను సదుపాయం కల్పించాలని కోరారు. పంతం రామకృష్ణ, పెరికల శివరామకృష్ణ, రోకళ్ల ఏసు తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

తహసీల్దార్ కార్యాలయం ఎదుట న్యాయవాదుల నిరసన

తణుకు, న్యూస్‌టుడే: కోల్‌కతాలో న్యాయ విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలని అఖిల భారత న్యాయవాదుల సంఘం కోరింది. ఈ మేరకు న్యాయవాదులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన చేపట్టి తహసీల్దార్ అశోక్ వర్మకు వినతిపత్రం అందజేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కామన మునిస్వామి మాట్లాడుతూ కళాశాలల్లో మహిళలకు పూర్తి రక్షణ కల్పించాలని, న్యాయవాదుల రక్షణ కోసం సమగ్ర చట్టం చేయాలని కోరారు. న్యాయవాదులు కొలు వెంకటేశ్వర్లు, కొండ్ర శ్రీనివాసరావు, పుట్ల శ్రీనివాసు, చింతపల్లి నాగేశ్వరరావు, యు.పులేశ్వరరావు, పిట్ల శ్యామూల్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సుపరిపాలనలో తొలి అడుగు

మాట్లాడుతున్న రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: జగన్ గత ఐదేళ్లలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. పట్టణంలోని వెంకటకృష్ణ కన్వెన్షన్‌లో మంగళవారం తెదేపా నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమంతో రాష్ట్రం సుపరిపాలన దిశగా కొనసాగుతోందన్నారు. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, సూపర్ సిక్స్ ఎన్నికల హామీలు మేరకు సంక్షేమాన్ని అమలు చేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. జులై 2 నుంచి ఆగస్టు 2 వరకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బుధవారం అత్తిలి మండలం కేసమ్ముద్రపుగట్టు గ్రామంలో ఉదయం 8 గంటలకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. తెదేపా శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ఎవరికి ఎంత మేర పథకాలు అందించామో ఏ హామీలు అమలు చేశాము నేడి లబ్ధిదారులకు తెలియజేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. దీనికి సంబంధించి 234 బూత్‌లవారీగా ఇన్‌ఛార్జిలు బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. తణుకు నియోజకవర్గం రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేయాలన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసాతో పేదలకు అండ: ఎమ్మెల్యే

వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న బొలిశెట్టి శ్రీనివాస్, తదితరులు

తణుకు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా పేదలకు కూటమి ప్రభుత్వం ఆర్థిక భరోసా ఇస్తుందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ఈ పథకంలో భాగంగా సోమవారం పట్టణంలోని 4వ వార్డులో రాధాకృష్ణ ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒకటో తేదీనే దాదాపు 98 శాతం పింఛన్ల ప్రక్రియ పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఒకటో తేదీ సెలవు వస్తే దానికి ముందు రోజు ఇచ్చే విధంగా ప్రణాళికలు చేశారన్నారు. నియోజకవర్గంలో రూ.35 వేల పింఛన్లకు పైగా సుమారు రూ.150 కోట్లు అందజేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధితో పాటు పేదరికం లేని సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం టౌన్, పెంటపాడు, న్యూస్‌టుడే: పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని భవన నిర్మాణ ఇతర కార్మికుల బోర్డు ఛైర్మన్, నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి వలవల బాబ్జీ అన్నారు. మంగళవారం ఆయన తాడేపల్లిగూడెం మండలం పుల్లాయిగూడెం, పెంటపాడు మండలం కస్పాపెంటపాడు గ్రామాల్లో సామాజిక పింఛను పంపిణీని పరిశీలించి, లబ్ధిదారులకు పింఛను సొమ్ము అందజేశారు. టైలర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ ఆకాశపు స్వామి, కిలపర్తి వెంకట్రావు, దాసరి అప్పన్న, గండం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధుల పింఛను రెట్టింపు చేసి వృద్ధులకు అండగా నిలిచిందని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్ అన్నారు. స్థానిక 17వ వార్డులో మంగళవారం సామాజిక పింఛను సొమ్ము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా అర్హులందరికీ పింఛను అందజేస్తున్నట్లు వెల్లడించారు. తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఈ నెల 9న దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవనంలో సమ్మెకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు కార్మికులకు తీవ్ర నష్టం చేస్తాయన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. దీనికి వ్యతిరేకంగా సమ్మె నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. నాయకులు జవ్వాది శ్రీను, కె.రామకృష్ణ, రామిరెడ్డి, చల్లా చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

తణుకు గ్రామీణం, న్యూస్‌టుడే: కార్మిక చట్టాల పరిరక్షణ కోరుతూ ఈ నెల 9న చేపట్టే సమ్మెను దేశవ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వెల్ఫేర్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బళ్ల చినవీరభద్రరావు కోరారు. యూనియన్ సమావేశాన్ని అధ్యక్షుడు యర్ర మల్లికార్జునరావు అధ్యక్షతన మంగళవారం వేల్పూరు పార్వతీదేవి ఆలయంలో నిర్వహించారు. సంఘం నాయకులు వి.నాగేశ్వరరావు, సోరపల్లి రామకృష్ణ, తిరునాథం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు ఆపకుంటే ఉద్యమం

భీమవరం టౌన్, న్యూస్‌టుడే: స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బి.బలరాం డిమాండ్ చేశారు. పట్టణంలోని పువ్వలపల్లి సుందరయ్య భవనంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సమావేశం ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కేతా గోపాలన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. బలరాం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించి నేడు వాటిని ఏర్పాటు చేయడమేంటని ప్రశ్నించారు. ఇప్పటికే విద్యుత్తు బిల్లుల పెంపుతో సామాన్య, మధ్యతరగతి ప్రజలపై స్మార్ట్ మీటర్ల భారం వేయడం దారుణమన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని విరమించుకోకపోతే ప్రజలను ఐక్యం చేసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన రైల్వే ఛార్జీలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్వీ.గోపాలన్ మాట్లాడుతూ రైతులకు ధాన్యం బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు కొరు పెద్దిరాజు, బి.వాసుదేవరావు, చింతకాయల బాబూరావు, కర్రి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

www.JANAKULA.IN

బంగారం, వెండి చోరీ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి ఇంట్లోని విలువైన బంగారం, వెండి ఆభరణాలు చోరీ చేసిన ఘటనపై పట్టణ పోలీసులు మంగళవారం కేసు నమోదు చేశారు. వారి కథనం మేరకు.. స్థానిక సుబ్బారావుపేటకు చెందిన బల్ల వేణు వర్మ గత నెల 24న కుటుంబ సభ్యులతో తీర్థయాత్రలకు వెళ్లారు. మంగళవారం ఉదయం తిరిగి వచ్చి చూసేసరికి ఇంటికి వేసిన తాళాలు పగులగొట్టడంతోపాటు బీరువాలో భద్రపరిచిన ఆరు కాసుల బంగారు వస్తువులు, కిలో వెండి కనిపించ లేదు. దీంతో చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై నాగరాజు తెలిపారు.

తప్పిన ముప్పు రహదారిపైకి ద్విచక్ర వాహనం జారి పడి ఒకరికి తీవ్ర గాయాలు

తణుకు, న్యూస్‌టుడే: అధికారుల నిర్లక్ష్యం ఓ వ్యక్తి ప్రమాదానికి కారణమైంది. ద్విచక్రవాహనంపై ప్రయాణిస్తున్న వ్యక్తి లారీ చక్రాల కింద పడి కాలు నుజ్జు అయిన ఘటన మంగళవారం తణుకు పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని జంగారెడ్డిగూడెం నుంచి ఉండ్రాజవరం కూడలి వరకు జైభారత్ నిర్మాణ పనులు కొన్ని నెలలుగా సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో తవ్విన మట్టిని బీసీ రహదారిపై వేయడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రహదారి మొత్తం బురదమయంగా మారింది. ఈ క్రమంలో పట్టణంలోని సజ్జాపురానికి చెందిన దోసపాటి దుర్గా ప్రసాద్ ద్విచక్ర వాహనంపై పాలంగి వైపు నుంచి తణుకు వస్తుండగా ఉండ్రాజవరం కూడలి సమీపంలో వాహనం అదుపుతప్పి లారీ చక్రాల కింద పడి కాలు నుజ్జు అయింది. స్థానికులు 108కు సమాచారం అందించారు. సుమారు 30 నిమిషాలు దాటినా వాహనం రాకపోవడంతో ప్రైవేటు వాహనంపై స్థానిక ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం రాజమహేంద్రవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో ట్రాఫిక్ స్తంభించి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

అధికారుల నిర్లక్ష్యం వల్లే.. వర్షాలు కురుస్తున్న సమయంలో డ్రైనేజీ తవ్వకాలు చేయడంతో రహదారులు బురదమయంగా మారి తరచూ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ప్రధాన రహదారి కావడంతో నిత్యం వేల సంఖ్యలో వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ఈ మార్గంలో అధికారులు వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

'అరవల్లి ఘటనను వక్రీకరించొద్దు'

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి మండలం అరవల్లి గ్రామంలో జరిగిన మాల వర్గాలపై దాడిని వక్రీకరించి సామాజిక మాధ్యమంలో తణుకుకు చెందిన అబ్బూరాజు లాజర్ చేసిన ఆరోపణలను అత్తిలి మండల మాల సమాఖ్య ఖండించింది. మండల మాల సమాఖ్య నాయకులు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కొట్లాటలో జరిగిన వాస్తవాలను గ్రహించాలన్నారు. పొనుగు వినయ్ కుమార్, బుడితి సుజన్‌కుమార్, బట్టు నాగరాజు, ఇమ్మానియేలు పాల్గొన్నారు.

ఉళ్లన్నారు.. ఉసూరుమనిపించారు

మౌలిక సదుపాయాలు లేక లబ్ధిదారుల నరకయాతన

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే

మండలం	మొత్తం లేఅవుట్లు	ఇచ్చిన పట్టాలు	మంజూరైన ఇళ్లు	పూర్తయినవి	పూర్తికానివి
అత్తిలి	48	2122	1478	368	1110
ఇరగవరం	41	1880	1254	448	806
తణుకు రూరల్	25	3842	3287	1032	2255
తణుకు అర్బన్	5	7546	2684	780	1904

పేదల కాలనీల కోసం గత వైకాపా ప్రభుత్వం లోతట్టు ప్రాంతాల్లో స్థలాలు కేటాయించడంతో లబ్ధిదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చినుకు పడితే చాలు కాలనీల దారులు నడవలేని విధంగా బురదమయంగా మారుతున్నాయి. ఆదరాబాదరా కదిలిన వర్షాలకు కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి. ద్విచక్రవాహనాల రాకపోకలకు కూడా ఇబ్బందులు తప్పడంలేదు. కాలనీలు కాదు ఊళ్లు నిర్మిస్తున్నామని గత వైకాపా ప్రభుత్వంలో నాయకులు ఊదరగొట్టారు. క్షేత్ర స్థాయిలో మాత్రం పేదలకు నివాసయోగ్యం కాని స్థలాలను అంటగట్టారు. పలు చోట్ల లేఅవుట్లు ఏర్పాటు చేసినా సరైన మౌలిక సదుపాయాలు లేక లబ్ధిదారులు అవస్థలు పడుతున్నారు. అత్తిలి, ఇరగవరం, తణుకు మండలాల్లోని 119 లేఅవుట్లలో 15,390 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. వారిలో 2,602 మంది మాత్రమే నిర్మాణాలు పూర్తిచేశారు. లేఅవుట్లలోకి భవన నిర్మాణ సామగ్రి తీసుకెళ్లలేని పరిస్థితి.

అత్తిలిలో కాలనీలోకి వెళ్లే దారి

ఆర్థిక ఇబ్బందులతో కొందరు, నివాసయోగ్యం కాక మిగిలిన వారు నిర్మాణాలు చేపట్టలేదు.

కూటమి ప్రభుత్వంపై ఆశలు.. పనికిరాని స్థలాలిచ్చారని, అలాంటి వాటి పట్టాలు రద్దుచేసి ఎన్నికల తర్వాత కొత్తగా స్థలాలు మంజూరు చేస్తామని కూటమి ప్రభుత్వ పెద్దాలు సీఎం, సహా పలువురు మంత్రులు హామీ ఇవ్వడంతో లబ్ధిదారుల్లో ఆశలు పెరిగాయి.

క్షేత్రస్థాయి సర్వే: ప్రస్తుతం నియోజకవర్గంలో ఖాళీగా ఉన్న స్థలాలను క్షేత్రస్థాయి సర్వే నిర్వహించారు. లబ్ధిదారుల అభిప్రాయాలు సేకరించారు. నివేదికలు ప్రభుత్వానికి పంపినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

నివాసయోగ్యం కాని లేఅవుట్

సమ్మెలో మున్సిపల్ కార్మికులు

హామీలు అమలు చేయండి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: కనీస వేతనాలు ఇచ్చేంతవరకు సమ్మె విరమించేదిలేదని మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు స్పష్టం చేశారు. సమ్మెలో భాగంగా స్థానిక పురపాలక కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ చాలీచాలని జీతాలతో ఆర్థికంగా అవస్థలు పడుతున్నామని, సంక్షేమ పథకాలు సైతం తమకు వర్తింపజేయడం లేదని వాపోయారు. ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు గ్రాట్యుటీ ఇవ్వాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని కోరారు. బందారు శ్రీను, ప్రసాద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు అందక వెతలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: నాలుగు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న స్వీపర్లు, ఆయాలు, రాత్రి కాపలాదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెలా జీతాలు అందేలా కూటమి ప్రభుత్వంపైనే ఆశలు పెట్టుకున్నామన్నారు. అత్తిలి మండలంలో 59 మంది ఆయా, స్వీపర్లు, 10 మంది రాత్రి కాపలాదారులు విధులు నిర్వహిస్తున్నారు. వారికి నెలకు రూ.6వేలు చొప్పున వేతనం ప్రభుత్వం అందజేస్తోంది. నాలుగు నెలల వేతనం వెంటనే అందించి ఆర్థిక ఇబ్బందులు నుంచి గట్టెక్కించాలంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి నెలా మొదటి వారంలో వేతనాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ వేతనాలు అందేలా ప్రతిపాదనలు పంపినట్లు ఎంఈవోలు రమేష్, ప్రసాద్ తెలిపారు.

వైద్యుల సేవలు అమూల్యమైనవి

తాడేపల్లిగూడెంలో...

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: సుబ్బారావుపేటలో మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైద్యుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు వైద్యులను సన్మానం సత్కరించారు. కార్యదర్శి మిరియాల కిశోర్, కోశాధికారి యర్రా అంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ✦ గణేశ్‌నగర్‌లో ఎయిర్ స్ట్రిప్ మహిళా వాకర్స్ ఆధ్వర్యంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న వైద్యులను సత్కరించారు. డా. కుంట్ల కనకదుర్గ, కె.రామలక్ష్మి, లక్ష్మి, కుంట్ల కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: వైద్యుల సేవలు అమూల్యమైనవని డీసీహెచ్ఎస్ సూర్యనారాయణ అన్నారు. స్థానిక ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్యుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బంది కేక్ కోసి మిఠాయిలు పంచారు. డీసీహెచ్ఎస్ మాట్లాడుతూ కొవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి ఎంతో మంది ప్రాణాలు రక్షించిన ఘనత వైద్యులకు దక్కుతుందన్నారు. ఇన్‌చార్జి సూపరింటెండెంట్ కీర్తి, డాక్టర్ అరుణ, చైతన్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులను సత్కరిస్తున్న క్లబ్ సభ్యులు

తణుకు, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎ.రాజు అధ్యక్షతన క్లబ్ తరఫున వైద్యులు కె.రంగంశెట్టి, కె.మహాలక్ష్మి, డి.చంద్రశేఖర్ రెడ్డి, జె.బాల సుబ్రహ్మణ్యం, ఎ.కృష్ణమోహన్, ఎం.రాజేశ్వరిలను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. క్లబ్ కార్యదర్శి అడ్డాల వెంకటేశ్వరరావు, సభ్యులు పాల్గొన్నారు.

తణుకు, న్యూస్‌టుడే: తణుకు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కరుణాకర్ చౌదరి అధ్యక్షతన వైద్యులు జె.ప్రభాకర్‌రావు, నిమ్మగడ్డ అమృతరావు, ఎం.రాజేందర్‌ను ముఖ్య అతిథి డాక్టర్ హస్నెన్ అహ్మద్ సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. సంఘ కార్యదర్శి స్వామి, కోశాధికారి అభిరామ్‌స్వరూప్, సభ్యులు పాల్గొన్నారు.

ఇరుకు గదుల్లో ఆర్‌ఎస్‌కేలు

ఇబ్బందులు పడుతున్న సిబ్బంది, రైతులు

పెంటపాడు, న్యూస్‌టుడే

రైతులకు మెరుగైన సేవలు అందించాలని గత వైకాపా ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలు(ఆర్‌బీకే) ఏర్పాటు చేసింది. వాటికోసం భవనాల నిర్మాణం చేపట్టింది. సకాలంలో నిధులు విడుదల కాకపోవడంతో పెంటపాడు మండలంలోని చాలా గ్రామాల్లో పనులు పునాదుల దశలోనే నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్‌బీకేలను ఆర్‌ఎస్‌కేలుగా మార్చి రైతులకు సేవలందిస్తున్నారు. ప్రస్తుతం అసంపూర్తి నిర్మాణాల్లో పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు అల్లుకుపోయి చిట్టడవుల్ని తలపిస్తున్నాయి. పలు భవనాలు శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన పూర్తిచేయాలని రైతులు కోరుతున్నారు.

✪ పెంటపాడు మండలం రావిపాడులో రైతు సేవా కేంద్రం(ఆర్‌ఎస్‌కే) భవనం అసంపూర్తిగా నిలిచిపోవడంతో నాలుగేళ్లుగా సొసైటీ కార్యాలయం పైఅంతస్తులో పంచాయతీ కార్యాలయం, ఆర్‌ఎస్‌కే ఒకే గదిలో నిర్వహిస్తున్నారు. ఇరుకుగా ఉండడంతో సిబ్బంది, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

✪ జట్లపాలెంలో ఆర్‌ఎస్‌కే నిర్మాణంలో గతంలో భవనం పునాదుల దశలో నిలిచిపోయింది. దీంతో వెలిస్తూగా ఓ సామాజిక భవనంలో ఆర్‌ఎస్‌కే నిర్వహిస్తున్నారు. వేరే ప్రాంతంలో ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

జట్లపాలెంలో పునాది దశలో నిలిచిన రైతు సేవా కేంద్రం

20 గ్రామాల్లో ఆర్‌ఎస్‌కేలు ఏర్పాటు చేశారు. 11 భవనాల నిర్మాణం పూర్తిచేసి కార్యకలాపాలు చేపట్టారు. జట్లపాలెం, బి.కొండేపాడు గ్రామాల్లో పునాది దశలోనే నిలిచిపోయాయి. పెంటపాడులోని మూడు కేంద్రాలు, అలంపురం, కస్పాపెంటపాడు, రావిపాడుతోపాటు మిగిలిన మూడు చోట్ల వివిధ దశల్లో నిలిచిపోయాయి. నిధులు విడుదల చేస్తే తప్ప పూర్తి చేయలేమని గుత్తేదారులు వాపోతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదించాం

అసంపూర్తిగా నిలిచిపోయిన ఆర్‌ఎస్‌కేలకు సంబంధించి ఉన్నతాధికారులకు నివేదించాం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే పనులు పూర్తి చేస్తాం. - ఉప్పలపాటి శ్రీనివాస్, పంచాయతీ రాజ్, డీఈ, తాడేపల్లిగూడెం

మండలంలో ఇదీ పరిస్థితి..

పెంటపాడు మండలంలో 22 గ్రామాలుండగా

సమస్యలతో సావాసం

వార్డు: 21
జనాభా: 2,721

తాడేపల్లిగూడెం టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పట్టణం 21వ వార్డులోని బోదిగట్టు ప్రాంతం సమస్యలకు నిలయంగా మారింది. వార్డులోని ప్రధాన కాలువ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోవడంతో మురుగు ముందుకెళ్లడం లేదు. ఫలితంగా దుర్వాసన, దోమల విజృంభణతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మురుగు కాలువలోని వ్యర్థాలు తొలగించాలని కోరుతున్నారు. వార్డులో రోజూ దోమల మందు పిచికారీ చేస్తే తప్ప ఇక్కడ నివాసం ఉండలేని పరిస్థితులున్నాయని స్థానికులు చెబుతున్నారు. పురపాలక సంఘం వారు పైపుల ద్వారా సరఫరా చేసే తాగునీరు శివారు వీధులకు చేరకపోవడంతో అవస్థలు పడుతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వార్డులోని సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

వ్యర్థాలతో నిండిన మురుగు కాలువ

పరిష్కరిస్తాం.. వార్డులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. శివారు వీధులకు తాగునీరు అందేలా చూస్తాం.

డా॥ పొలడుగు రామకృష్ణ
MD, DM, (Nephrology), MISN)
ప్రతి బుధవారం
రాజేష్ డయాబెటిస్ & ఎండోక్రైన్ సెంటర్
అపాయింట్‌మెంట్ కొరకు
99665 97774, 99858 26655

(c) eenadu

లోక్ అదాలత్ నిర్వహణపై సమీక్ష

జడ్జి బాబా ఫకృద్దీన్

కడప న్యాయవిభాగం: ఈ నెల 5న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌పై జడ్జి బాబా ఫకృద్దీన్ ఉమ్మడి జిల్లా పోలీసు అధికారులతో కడప లోక్ అదాలత్ భవనంలో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. స్టేషన్ల వారీగా కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో కడప, అన్నమయ్య జిల్లాల పోలీసులు పాల్గొన్నారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా...

చెస్ పోటీల్లో తలపడుతున్న ఉద్యోగులు

విజేతలకు జ్ఞాపికలు అందిస్తున్న డీఆర్వో వెంకటపతి, 'ఈనాడు' కడప యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు

కడప ఏడురోడ్లు, జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: 'ఈనాడు ఛాంపియన్' ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు గత పద్దెనిమిది రోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి చదరంగం పోటీలు సందడిగా ముగిశాయి. జిల్లాలోని పలు శాఖల అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపే ధ్యేయంగా ఎత్తులు, పైఎత్తులతో తలపడ్డారు. విజేతలుగా నిలిచిన వారికి కడప కలెక్టరేట్‌లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో బహుమతులు అందించారు. ఈ సందర్భంగా 'ఈనాడు' చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలను వక్తలు కొనియాడారు. ఉద్యోగుల మానసిక ఉల్లాసానికి క్రీడలు నిర్వహించడం ప్రశంసనీయమని అభినందించారు.

- వివరాలు 6వ పేజీలో...

జిల్లాలో 94.41 శాతం పింఛన్ల పంపిణీ

పింఛను నగదు అందిస్తున్న పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను మొదటి రోజైన మంగళవారం విజయవంతంగా పంపిణీ చేశారు. సాయంత్రం 6 గంటల సమయానికి 94.41 శాతం మందికి పింఛన్ల నగదును అందించినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2,54,232 మందికిగాను 2,40,016 మందికి పంపిణీ చేశారు. సచివాలయ సహాయకులు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. కొన్ని చోట్ల పురపాలక కమిషనర్లు, ఎంపీడీవోలు, గ్రామ, వార్డు సచివాలయ సహాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మిగిలిన 14,216 మందికి బుధవారం అందిస్తారు.

ప్రమాదం.. నేరుస్తారా గుణపాఠం!

◆ ఉమ్మడి జిల్లాలో వరుస దుర్ఘటనలు
◆ విమర్శలకు తావిస్తున్న నిర్వహణ తీరు

ఈనాడు, కడప: పరిశ్రమలు ఉద్యోగాలు తెస్తాయి. చిన్నాచితకా వ్యాపారాలు వృద్ధి చెంది చుట్టుపక్కల ప్రాంతాలు బాగు పడతాయి. పన్నుల రాబడి అధికమై ప్రభుత్వాలకూ ఆదాయం సమకూరుతుంది. ఇటువంటి బంగారు బాతుల నిర్వహణలో అలసత్వం వహిస్తే మాత్రం పెను ప్రమాదం తప్పదు. కడుపు నింపేవే కడుపు కోతకు కారణమవుతాయి. జీవితానిచ్చేవే కుటుంబాలకు పెద్ద దిక్కును.. అండను లేకుండా చేస్తాయి. ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పవల్లులే రంగుల కలలను కాలరాస్తాయి. హైదరాబాద్ శివారు పటాన్‌చెరువు మండలం పాశమైలారంలోని సిగాచీ ఔషధ పరిశ్రమలో చోటుచేసుకున్న ప్రమాదం ఇందుకు నిదర్శనం. ఈ దుర్ఘటన అనేక కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. కడప జిల్లా ముద్దనూరు మండలం పెనికలపాడు గ్రామానికి చెందిన యువ దంపతులు నిఖిల్ కుమార్ రెడ్డి, శ్రీరమ్యలను బలి తీసుకుంది. ఈ పరిణామంతో జిల్లాలోని కొన్ని పరిశ్రమల్లోనూ భద్రతకు సంబంధించిన అంశం ఇప్పుడు చర్చకు దారి తీసింది.

కలసపాడు వద్ద చోటుచేసుకున్న పేలుడు ఘటనను పరిశీలిస్తున్న పోలీసులు(పాత చిత్రం)

● ఉదాసీన వైఖరి తగదు: పారిశ్రామిక వాడలు, గనుల్లో తరచూ సంభవిస్తున్న ప్రమాదాలు ప్రాణాలను బలి గొంటున్నాయి. ఎప్పుడేం జరుగుతోందోననే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కార్మికులు, ఉద్యోగులు విధులు నిర్వహించాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో తనిఖీల తీరు, యాజమాన్యాల నిర్వహణ తీరుపై అనుమానాలు కమ్ముకున్నాయి. ప్రమాదాలు చోటుచేసుకోకుండా కొన్ని యాజమాన్యాలు పటిష్ఠ చర్యలు అమలు చేయించడం లేదంటూ కార్మిక సంఘాల నాయకులు మండిపడుతున్నారు. చేతులు కాలాక విచారణ కమిటీల ఆర్భాటం తప్ప.. అనేక సందర్భాల్లో అసలు ఆ నివేదికల్ని అధికారులు కూడా బహిర్గతం చేయలేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా యాజమాన్యాలు ఉదాసీన వైఖరి విడనాడి భద్రతా లోపాల్ని గుర్తించి సరి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

2021

కలసపాడు మండలం మామిళ్లపల్లె వద్ద ముగ్గురాయి గనిలో భారీ పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో పది మంది మరణించారు. గనిలో ముగ్గు రాళ్లను తొలగించడానికి వినియోగించే జిలెటిన్ స్టిక్స్ పేలడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

2023

జమ్మలమడుగు మండలంలోని సిమెంట్ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్తు నియంత్రిక పేలడం ఇందుకు కారణమైంది. ఈ ఘటనతో పెద్దఎత్తున ఆస్తి నష్టం వాటిల్లగా.. కార్మికులు చాకచక్యంగా తప్పించుకోవడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు.

2022

పులివెందుల నియోజకవర్గం ఎం.తుమ్మలపల్లె యురేనియం పరిశ్రమలో వేడి నీళ్ల పైపు పగిలింది. ఈ ప్రమాదంలో ఆరుగురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను పరిశ్రమ వర్గాలు దాచి పెట్టే ప్రయత్నం చేయడం గమనార్హం.

2026

కడప పారిశ్రామిక వాడలో 45 వరకు పరిశ్రమలున్నాయి. వీటిల్లో వందల మంది ఉపాధి పొందుతున్నారు. ఇందులోని ఒక పరిశ్రమలో ప్రమాదం చోటుచేసుకుని భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది.

రాయచోటిలో ఉగ్ర నాగులు

అర్ధరాత్రి ఇద్దరి అరెస్టుతో ఉలికిపాటు ◆ సంబంధాలపై ఆరా తీస్తున్న పోలీసులు

రాయచోటి, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి.. ప్రశాంతతకు, ఘన చరిత్రకు పెట్టింది పేరు. గత పదిహేనేళ్లుగా పట్టణం శరవేగంగా విస్తరిస్తోంది. వ్యాపార కార్యకలాపాలు వృద్ధి చెందుతున్నాయి. ఇలాంటి తరుణంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకున్న ఓ ఉదంతం అందరినీ ఒక్కసారిగా కలవరపాటుకు గురిచేసింది. పట్టణంలో దాగి ఉన్న ఉగ్ర నాగులను చెన్నైకి చెందిన ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు పట్టుకున్నారనే వార్త తెలియడంతో రాయచోటి వాసులు ఉలిక్కిపడ్డారు.

● గత ముప్పై ఏళ్లుగా కార్యకలాపాలు: తమిళనాడుకు చెందిన వరుసకు సోదరులైన అబూబక్కర్ సిద్దీఖీ, మొహమ్మద్ అలీలు దశాబ్దాల క్రితమే రాయచోటికి వచ్చారు. ఇక్కడే వివాహాలు చేసుకుని స్థానికుల్లో కలిసిపోయారు. పైకి వస్త్ర వ్యాపారం చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నట్లు కనిపిస్తున్నా.. వీరు దేశంలోని వివిధ రాష్ట్రాల్లో చోటుచేసుకున్న బాంబు పేలుళ్లకు సంబంధించిన కేసుల్లో ప్రధాన నిందితులనే విషయం తెలిసి ఈ ప్రాంత వాసులు ఆందోళన చెందుతున్నారు. 1995 నాటి నుంచి దేశంలోని వివిధ ప్రధాన పట్టణాలు, నగరాల్లో సంభవించిన ఉగ్ర బాంబు పేలుళ్లతో వీరికి సంబంధం ఉన్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు గుర్తించి పట్టుకోగలిగారు. నిందితుల ఇళ్లలో ఉగ్రవాద సాహిత్యం.. బాంబుల తయారీకి ఉపయోగించే సామగ్రి లభించడం ఆందోళన కలిగిస్తోంది. ఇక్కడున్న కాలంలో వీరు మరి కొందరికి శిక్షణ ఇచ్చినట్లు తేలడం మరింత కలవరపాటుకు గురిచేస్తోంది.

మహమ్మద్ అలీ ఇంటి వద్ద పోలీసులు

● అప్రమత్తమైన జిల్లా పోలీసులు: రాయచోటిలో ఉగ్రవాదులను ఐబీ అధికారులు పట్టుకోవడంతో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. అన్ని స్టేషన్లను అప్రమత్తం చేశారు. రాయచోటిలోని కొత్తపల్లి, ఇతర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఉగ్ర నాగులైన అబూబకర్ సిద్దిక్, మహమ్మద్ అలీలు ఎవరెవరితో సంబంధాలు నెరిపారనే అంశంపై దృష్టి సారించి ఆరా తీస్తున్నారు. ఇద్దరు ఉగ్రవాదుల కుటుంబ సభ్యులతో పాటు సుండుపల్లికి చెందిన ఇద్దరు మహిళలను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దర్యాప్తులో మరెన్ని విషయాలు వెలుగు చూస్తాయో వేచి చూడాల్సి ఉంది.

మద్దనూరు వద్ద ఇక టోల్ వసూలు

ప్రారంభానికి సిద్ధమైన మంగపట్నం టోల్‌ప్లాజా

కొండాపురం, ముద్దనూరు, న్యూస్‌టుడే: ముద్దనూరు నుంచి తాడిపత్రి వరకు జాతీయ రహదారి(ఎన్‌హెచ్-67)ని 51.19 కి.మీ మేర నాలుగు వరుసలుగా నిర్మించారు. ఈ పనులను రూ. 425 కోట్లతో 2023 ఫిబ్రవరిలో చేపట్టి పూర్తి చేశారు. దీంతో ముద్దనూరు మండలం మంగపట్నం వద్ద టోల్‌ప్లాజా ఏర్పాటు చేసి ఇటుగా రాకపోకలు సాగించే వాహన చోదకుల నుంచి ఇకపై రుసుం వసూలు చేయనున్నారు. ఈ ప్రక్రియను బుధవారం నుంచి ప్రారంభించనున్నట్లు ఎన్‌హెచ్ ఏఈ సురేంద్రరెడ్డి మంగళవారం తెలిపారు. టోల్‌ప్లాజాను ఎనిమిది వాహనాలు వెళ్లడానికి.. మరో ఎనిమిది రావడానికి.. ఒకేసారి పదహారు వరకు రాకపోకలు సాగించడానికి వీలుగా తీర్చిదిద్దారు. సీసీ కెమెరాలు, భారీ విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేశారు.

పైపైకి టమాట ధర

మార్కెట్‌కు రైతులు తీసుకొచ్చిన టమాట

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: మదనపల్లె వ్యవసాయ మార్కెట్‌లో టమాట ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. రెండు నెలల తర్వాత సోమవారం కిలో రూ. 35 పలికింది. ఆ మరుసటి రోజైన మంగళవారం కిలోపై రూ.10 అదనంగా పెరిగి రూ. 45కు చేరింది. మార్కెట్‌లో అత్యల్పంగా కిలో రూ.25 పలికింది. మంగళవారం నాడు మార్కెట్‌కు రైతులు 1,153 టన్నుల కాయలను తీసుకొచ్చారు. మొదటి రకం కిలోకు రూ.39 -రూ.45, రెండో రకానికి రూ.25 - రూ.37 ధర లభించింది. సగటున రూ.32 నుంచి రూ.42తో రైతుల నుంచి వ్యాపారులు కొనుగోలు చేసినట్లు మార్కెట్ యార్డ్ కార్యదర్శి జగదీష్ తెలిపారు.

రాహువును తొలగించు తల్లీ

అలంకరణలో విజయ దుర్గాదేవి

కడప నగరం బిల్టప్ సర్కిల్ సమీపంలోని విజయ దుర్గాదేవి ఆలయంలో మంగళవారం రాహుకాల పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే మహిళలు జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అర్చకులు తొలుత అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. వేద పండితుల వేదమంత్రాల మధ్య పంచామృతాభిషేకం చేశారు. అనంతరం మహిళలు అమ్మవారికి ప్రత్యేక, రాహుకాల పూజలు చేశారు.

- న్యూస్‌టుడే, మారుతీనగర్

సామూహిక రాహుకాల పూజలు చేస్తున్న భక్తులు

www.JANAKULA.IN

ట్రిపుల్ ఐటీలో 878 మందికి ప్రవేశాలు

కౌన్సెలింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న డైరెక్టర్ కుమార స్వామి గుప్తా

వేంపల్లె, న్యూస్‌టుడే: ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలోని కేంద్ర గ్రంథాలయంలో రెండో రోజైన మంగళవారం చేపట్టిన కౌన్సెలింగ్‌లో 399 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందారు. సోమ, మంగళవారాల్లో వివిధ జిల్లాలకు చెందిన 878 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందగా.. 132 మంది గైర్హాజరయ్యారు. దీంతో ఆ సీట్లు ఖాళీగా మిగిలిపోయాయి. ఇడుపులపాయకు మొత్తం 1,060 సీట్లు కేటాయించగా.. అందులో సూపర్ న్యూమరరీ కోటా కింద తెలంగాణ, ఇతర రాష్ట్రాల విద్యార్థులకు 50 కేటాయించారు. మిగిలిన 1,010 సీట్లలో సోమవారం 443 మంది, మంగళవారం 435 మంది కౌన్సెలింగ్‌కు హాజరై ప్రవేశాలు పొందారు. మిగిలిన 132 సీట్లను పదో తరగతి మార్కులు మెరిట్ ఉన్న విద్యార్థులతో ఆ తర్వాత భర్తీ చేస్తారు. కౌన్సెలింగ్ ప్రక్రియను డైరెక్టర్ కుమార స్వామి గుప్తా పర్యవేక్షించారు. ఏవో రవికుమార్, అకడమిక్ డీన్ రమేష్ కైలాస్, ఆర్థిక అధికారి కోటేశ్వరి, ఈబీఎస్ సమన్వయకర్త సుధాకర్‌రెడ్డి, కౌన్సెలింగ్ నిర్వాహకులు లింగమూర్తి, జ్ఞానవెంకట్, అసోసియేట్ డీన్లు రాఘవరెడ్డి, రఫీ, నవీన్, పవన్, శ్రీకాంత్‌రెడ్డి, పీఆర్వో తిరుపతిరెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్త దీప్తి తదితరులు పాల్గొన్నారు.

ANNAMACHARYA
INSTITUTE OF TECHNOLOGY AND SCIENCES - KADAPA
(AUTONOMOUS)
Approved by AICTE & Affiliated to SBTET, Vijayawada.
Accredited by NBA (B.Tech - EEE, ECE & CSE) & NAAC 'A' Grade
Utukur (P), C.K.Dinne (V&M), Kadapa, YSR Dist., A.P.
Web: www.aitskadapa.ac.in
AP POLYCET COUNSELING CODE: AITK
Diploma (Polytechnic) Courses Offered:
❖ Electrical and Electronics Engineering (EEE)
❖ Electronics and Communication Engineering (ECE)
❖ Computer Engineering (CME)
Transport facility is available from Kadapa Town, Vontimitta, Rayachoti and Mydukur.
You can avail free help desk at our campus for web options.
For Details Contact :
9603999591, 8801236667, 7386324079

మినీ గోకులాలకు మంచి రోజులు

● జిల్లాకు రూ. 10.83 కోట్లు కేటాయింపు ● పోషకుల ఖాతాల్లో జమ కానున్న నగదు

సీతాపురంలో నిర్మించుకున్న షెడ్డు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: పాడి పరిశ్రమ ప్రోత్సాహానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా గత వైకాపా పాలనలో నిర్లక్ష్యానికి గురైన పశు పోషకులకు చేయూత ఇవ్వాలని సంకల్పించింది. ఎండ, వాన, చలి నుంచి పశువులకు రక్షణ కల్పించేలా పోషకులు మినీ గోకులాలను నిర్మించుకునేలా తొమ్మిది నెలల కిందట పచ్చజెండా ఊపింది. బిల్లులు సకాలంలో మంజూరవ్వక పోవడంతో నిర్మించుకున్న వారు నిన్నటి వరకు నిరాశ చెందారు. ఎట్టకేలకు నిధులు విడుదల కావడంతో వారికి ఊరట లభించనుంది.

● మొత్తం 849 మంజూరు: జిల్లాలో మొత్తం 849 మినీ గోకులం యూనిట్లను అధికారులు మంజూరు చేశారు. లబ్ధిదారులను పశు సంవర్ధక శాఖ, జిల్లా యాజమాన్య సంస్థ(డ్వామా) అధికారులు ఎంపిక చేశారు. తొలుత మండలానికి 25 యూనిట్లు మాత్రమే కేటాయించారు. ఆ తర్వాత ఆయా ప్రాంతాల పరిస్థితులకు అనుగుణంగా అదనంగా అనుమతిచ్చారు. సన్న, చిన్నకారు, ఎస్సీ, ఎస్టీ రైతులకు మంజూరులో ప్రాధాన్యం ఇచ్చారు. 849 మంజూరు చేయగా.. 830 మంది ముందుకొచ్చి పనులను మొదలు పెట్టారు. మట్టి దశలో 34, పునాది వేసినవి 94, పైకప్పు వరకు వచ్చినవి 7, ఇప్పటికే 675 పూర్తి చేశారు.

● ఆ మండలాలకు మొదటి భాగ్యం: ఈ ఏడాది మార్చి వరకు చేపట్టిన పనుల ప్రగతిని అనుసరించి జిల్లాకు ప్రభుత్వం రూ. 10.83 కోట్లు కేటాయించింది. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో మంగళవారం నుంచి నగదు జమ చేయనుంది. తొలుత బద్వేలు, వేంపల్లె, చాపాడు, తొండూరు, బ్రహ్మంగారి మఠం, సింహాద్రిపురం, మైదుకూరు, పెండ్లిమర్రి, దువ్వూరు, రాజుపాళెం, ఒంటిమిట్ట, గోపవరం, కొండాపురం, జమ్మలమడుగు, కాశినాయన మండలాల లబ్ధిదారులకు బిల్లుల భాగ్యం దక్కనుంది. ఈ విషయమై జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథకం సంచాలకుడు ఆదిశేషారెడ్డి మాట్లాడుతూ.. చేసిన పనిని పరిగణనలోకి తీసుకుని క్షేత్రస్థాయిలో సిబ్బంది ఇప్పటికే కొలతలు తీశారని చెప్పారు. ఆ మేరకు నగదు జమ చేయనున్నట్లు తెలిపారు. సాంకేతిక కారణాలతో ఎవరికైనా రాకుంటే దృష్టికి తేవాలని.. సమస్య పరిష్కరిస్తామని వివరించారు.

కొర్రపాడు రహదారికి కొత్త రూపు

విస్తరణకు రూ.5.24 కోట్ల నిధులు

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: బంగారు పురిగా ప్రొద్దుటూరు ప్రసిద్ధి. వాణిజ్య కేంద్రంగా పేరొందిన పట్టణంలో ఇప్పటికీ ఇరుకు ప్రధాన రహదారులే దర్శనమిస్తాయి. దశాబ్దాలుగా విస్తరణకు నోచుకోవడం లేదు. ఈ నేపథ్యంలో ఓ వైపు నానాటికీ పెరుగుతున్న జనాభా.. వాహన రద్దీతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. చోదకులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ సమస్యను అధిగమించే దిశగా ఇప్పుడు అడుగులు పడుతున్నాయి.

విస్తరణలో భాగంగా తొలగించనున్న ఎన్జీవో సభా భవనం

● వంద అడుగుల వెడల్పు: కొర్రపాడు రోడ్డును విస్తరణకు పురపాలక సంఘం అధికారులు కదిలారు. ఇప్పటికే రాజీవ్ కూడలి నుంచి ర.భ. శాఖ అతిథి భవనం వరకు కొర్రపాడు రోడ్డును సర్వే చేశారు. 50 నుంచి 60 అడుగుల వెడల్పుతో ఇరుకుగా ఉన్న మార్గాన్ని 1,250 అడుగుల పొడవు, 100 అడుగుల వెడల్పుతో విస్తరించాలని నిర్ణయించారు. ఆ మేరకు హద్దులను తెలుపుతూ గుర్తులు వేశారు. విస్తరణలో తొలగించే భవనాలు, పరిశ్రమలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, ఇళ్లు, ఖాళీ స్థలాలకు టీడీఆర్ బాండ్లు, నష్టపరిహారం చెల్లించనున్నారు.

● పరిహారంగా రూ. 13 కోట్లు: భవనాలు, స్థలాలు కోల్పోయే వారు మొత్తం 85 మందిగా అధికారులు గుర్తించారు. వీరికి గత నెల 2వ తేదీ నుంచి 15 రోజుల్లో అంగీకారం తెలపాలని నోటీసులు జారీ చేశారు. గడువులోపు ఎనిమిది మంది అంగీకరించగా, ఇద్దరు సూచిక గుర్తుల వరకు కట్టడాలను ఇప్పటికే తొలగించుకున్నారు. ఎర్రన్న కాలనీకి చెందిన సుమారు 15 దళిత కుటుంబాలకు చెందిన ఇళ్లు పూర్తిగా కోల్పోనుండడం ప్రక్రియకు అడ్డంకిగా మారింది. రాజీవ్ కూడలి దగ్గరలో ఉన్న ఏపీ ఎన్జీవో సభా భవనం పూర్తిగా కోల్పోనుంది. ఇది పురపాలక సంఘానికి చెందిన రస్తా పోరంబోకు స్థలమైన 15 సెంట్లలో నిర్మించారు. మిగతా 59 మంది సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. నష్ట పరిహారానికి రూ.13 కోట్లు అవసరమవుతోందని అధికారులు ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించారు. విస్తరణపై పురపాలక సంఘం ప్రణాళిక అధికారి(ఏసీపీ) నాగరాజు మాట్లాడుతూ.. రహదారిని అడుగుల మేర విస్తరణ చేయనున్నామని, స్థలాలు, భవనాలు కోల్పోనున్నవారికి టీడీఆర్ బాండ్లు, నష్టపరిహారం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు.

కమలాపురంలో కంత్రీలు

● వంద ఎకరాలు కొట్టేసిన వైకాపా నేతలు
● ఆక్రమిత భూమిలో ఎస్టేట్‌లు.. పంటలు

ఈనాడు, కడప, న్యూస్‌టుడే, కమలాపురం: వైకాపా అధికారంలో ఉండగా ఆ పార్టీ నేతలు రెచ్చిపోయారు. 'జీర్ణం.. జీర్ణం.. జగనన్న దయతో సర్వం జీర్ణం' అనుకుంటూ కొండలు, గుట్టలు, కాలువ గట్టులు, జల వనరుల ఆక్రమణలకు తెగబడ్డారు. ఆయన సొంత జిల్లాలో ఈ భూ దోపిడీ మరింత జోరుగా సాగింది. దాదాపు వంద ఎకరాలను ఆక్రమించుకుని సొంత ఎస్టేట్‌గా మార్చుకున్నారు. కొండ గుట్టనూ కలిపేసుకుని పంటల సాగు చేపట్టారు. తమ పలుకుబడితో ఏకంగా ప్రభుత్వం నుంచి పథకాలూ అందుకున్నారు.

ఆక్రమిత భూమికి వైకాపా నేతలు ఏర్పాటు చేసిన గేటు

● ప్రజాప్రతినిధులే అక్రమార్కులు: కమలాపురం జడ్పీటీసీ సభ్యురాలు సుమిత్ర భర్త లింగాల రాజశేఖర్‌రెడ్డి, ఆయన సోదరుడు బాల గంగిరెడ్డి కలిసికట్టుగా భూ ఆక్రమణకు పాల్పడ్డారు. కమలాపురం మండలం తురకపల్లె, ఎర్రగుంట్ల మండల పరిధిలోని టి.సుంకేసుల వద్ద కొండ గుట్టను చెరబట్టారు. అక్కడ వంద ఎకరాలకు పైగా స్థలాన్ని పొలాలుగా మార్చి ఏకంగా ఉద్యాన పంటల సాగు చేపట్టారు. ఈ విస్తీర్ణం చుట్టూ సొంత భూముల్లా ఇనుప కంచె ఏర్పాటు చేసి ఎస్టేట్‌లాగా మార్చుకున్నారు. వైకాపా హయాంలో చోటుచేసుకున్న ఈ భూదందాపై స్థానికులు పలుమార్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ అప్పట్లో పట్టించుకున్న వారు లేరు. పైగా వారికే వత్తాసు పలకడం గమనార్హం.

● రాయితీలిచ్చిన అధికారులు: అక్రమాన్ని అడ్డుకోవాల్సిన అధికారులు ఆ ఊసే మరిచారు. పైగా అక్రమంగా విద్యుత్తు కనెక్షన్లు, ఉద్యానశాఖ రాయితీలు సైతం అందించారు. ఈ కొండ గుట్టను పరిసర గ్రామాల ప్రజలు గతంలో పశువుల మేతకు వినియోగించుకునేవారు. ఇప్పుడు వైకాపా నేతల పుణ్యమా అని పశువుల మేతకూ ఇబ్బంది వచ్చి పడింది. వైకాపా హయాంలోనే తెదేపా నేతలు ఆక్రమణలను పరిశీలించి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తురకపల్లె రెవెన్యూ గ్రామం సర్వే నంబరు 75 కింద ప్రభుత్వానికి చెందిన 416 ఎకరాల గుట్ట భూమి ఉన్నట్లుగా రికార్డులు సూచిస్తున్నాయని.. ఆక్రమణలు స్వాధీనం చేసుకోవాలని విన్నవించారు. అయినా ఎలాంటి చర్యలు లేవు. ఇప్పటికైనా అధికారులు స్పందించి టి.సుంకేసుల గ్రామం వరకు విస్తరించి ఉన్న వైకాపా నేతల ఆక్రమణలపై చర్యలు తీసుకుంటారని ప్రజలు ఆశిస్తున్నారు.

వైద్యులకు వందనం

రక్తదాతను అభినందిస్తున్న వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జమున, వైద్యులు

మారుతీనగర్, న్యూస్‌టుడే: జాతీయ వైద్యుల దినోత్సవాన్ని కడప సర్వజన ఆసుపత్రి, వైద్య కళాశాల, సూపర్ స్పెషాలిటీ, జిల్లా మానసిక ఆసుపత్రిలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. తొలుత వైద్యులు, వైద్య విద్యార్థులు కేకు కోసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అనంతరం రక్త నిధి కేంద్రంలో డాక్టర్ రాజేంద్ర ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య విద్యార్థులు దాదాపు 115 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జమున, సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా మానసిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞాపకాల మదిలో...
జాతస్య హి ధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృతస్య చ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత ..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోము మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో
నివేదించడం తప్ప
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
ఈనాడు కార్యాలయము, ఆలంఖాన్‌పల్లి, కడప.
కడప : ✆ 99899 97626

(c) eenadu

మత్స్యశాఖ డీడీగా నాగయ్య

కడప గ్రామీణ, న్యూస్‌టుడే : జిల్లా మత్స్యశాఖ ఉప సంచాలకుడిగా నాగయ్య నియమితులయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొన్ని రోజులుగా డీడీ స్థానం ఖాళీగా ఉంది. ఇటీవల బదిలీల్లో జిల్లకు సహాయ సంచాలకుడిగా నాగయ్య వచ్చారు. ఇప్పుడు ఆయనకే డీడీ అదనపు బాధ్యతలు అప్పగించారు. మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు.

ధాన్యం బకాయిలు చెల్లించాలని డిమాండ్

కడప గ్రామీణ, న్యూస్‌టుడే : రైతులకు ధాన్యం బకాయిలను వెంటనే చెల్లించాలని డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి పేర్కొన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా వేల మంది రైతులకు రూ.కోట్లలో బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. నాయకులు విజయకుమార్, సిరాజుద్దీన్, సుశీల్‌కుమార్, బాబు, మైనుద్దీన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి

ఎల్ఎల్‌బీ మొదటి సెమిస్టర్ ప్రారంభం

మారుతీనగర్, న్యూస్‌టుడే : యోగివేమన విశ్వవిద్యాలయం అనుబంధ న్యాయ కళాశాల విద్యార్థులకు ఎల్ఎల్‌బీ మొదటి సెమిస్టర్ పరీక్షలను మంగళవారం నుంచి ఏపీజే అబ్దుల్ కలాం గ్రంథాలయ భవనంలో ప్రారంభించారు. పరీక్షలను ఆచార్య పద్మ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఆచార్య కృష్ణారావుతో కలిసి పరిశీలించారు. కట్టుదిట్టంగా పరీక్షల నిర్వహించాలని అధికారులకు సూచించారు. 684 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా వారిలో 99 మంది గైర్హాజరయ్యారని పరీక్షల అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, డాక్టర్ మునికుమార్ తెలిపారు. పరీక్షలు ఈ నెల 9వ తేదీ వరకు కొనసాగుతాయని తెలిపారు.

పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆచార్య పద్మ

ప్రాజెక్టుల్లో చేపల వేట నిషేధం

కడప గ్రామీణ, న్యూస్‌టుడే : జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల్లో చేపల వేట నిషేధిస్తున్నట్లు మత్స్యశాఖ ఉప సంచాలకుడు నాగయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 1 నుంచి ఆగస్టు 31 వరకు చేపల సంతానోత్పత్తి ప్రక్రియ ఉంటుందన్నారు. ఈ సమయంలో వేట నిషేధమన్నారు. జిల్లాలో గండికోట రిజర్వాయర్, బ్రహ్మంసాగర్, సోమశిల వెనుక జలాల్లో నిబంధనలు అతిక్రమించి చేపల వేటకు వెళితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

హజ్ యాత్రికులకు ఘన స్వాగతం

పులివెందుల: హజ్ యాత్రకు వెళ్లేందుకు ముస్లిం సోదరులకు కూటమి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్‌బాషా పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ విమానాశ్రయంలో హజ్ యాత్ర పూర్తి చేసుకుని వచ్చిన 529 మంది ముస్లిం సోదరులకు రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ హసన్‌బాషాతో కలిసి ఘన స్వాగతం పలికారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని గుర్తు చేశారు.

బ్రౌన్ గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

మారుతీనగర్, న్యూస్‌టుడే : సీపీ బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రానికి ఉమ్మడి ఏపీ మాజీ చీఫ్ సెక్రటరీ ఐఏఎస్ మోహన్‌కందా, గతంలో కడప కలెక్టర్‌గా విధులు నిర్వహించిన డాక్టర్ సంజీవరెడ్డి కుటుంబ సభ్యులు, విశ్రాంత తెలుగు రీడర్ డాక్టర్ సీహెచ్ శివరామకృష్ణశర్మ, ప్రముఖ రచయిత్రి శీలా సుభద్రాదేవి 700 పుస్తకాలను మంగళవారం తమ నివాసాల్లో అందించినట్లు పరిశోధనా కేంద్రం సంచాలకులు ఆచార్య పార్వతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వారు బహూకరించిన అమూల్యమైన గ్రంథాల్లో తిరుమల, అయోధ్య, 50 మోర్ క్రైం స్టోరీస్ తదితర పుస్తకాలున్నాయన్నారు. పుస్తకాలు అందజేసిన కుటుంబ సభ్యులను వైవీయూ వైస్‌ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, రిజిస్ట్రార్ ఆచార్య పద్మ ప్రత్యేకంగా అభినందించారు.

బ్రౌన్ గ్రంథాలయ సిబ్బందికి పుస్తకాలు అందజేస్తున్న డాక్టర్ సీహెచ్ శివరామకృష్ణశర్మ

ఎత్తుకు పైఎత్తు... విజయం సాధించేట్టు

● 'ఈనాడు' జిల్లాస్థాయి చెస్ ఛాంపియన్‌గా వీరేంద్రరావు

● ద్వితీయ స్థానంలో సుబ్బారావు

కడప ఏడురోడ్లు, జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : 'ఈనాడు ఛాంపియన్' ఆధ్వర్యంలో గత పదిహేను రోజులుగా వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు చెస్ పోటీలు నిర్వహించారు. అందులో విజేత, రన్నరప్‌లుగా నిలిచిన వారికి కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి చదరంగం పోటీలను ఈనాడు కడప యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. సమగ్రశిక్ష అకడమిక్ మానిటరింగ్ అధికారి (ఏఎంవో) వై.వీరేంద్రరావు విజేతగా, రిమ్స్ అసిస్టెంట్ సివిల్ సర్జన్ సుబ్బారావు రన్నరప్‌గా నిలిచారు. బహుమతుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా ఇన్‌ఛార్జి డీఆర్వో వెంకటపతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనాడు సంస్థ వార్తలతో పాటు ప్రజాహిత కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. 'లక్ష్య' కార్యక్రమం ద్వారా పలువురిని జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా తీర్చిదిద్దుతోందన్నారు. విధి నిర్వహణలో నిత్యం ఒత్తిడికి గురయ్యే ప్రభుత్వ ఉద్యోగులకు క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉద్యోగుల్లోని క్రీడా నైపుణ్యాలను వెలికితీస్తుండడం ప్రశంసనీయమన్నారు. ఈనాడు కడప యూనిట్ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గతంలో చెరువుల్లో పూడికతీత, మొక్కల పెంపకం తదితర ప్రజా ప్రయోజన కార్యక్రమాలను ప్రభుత్వ ఉద్యోగులతో కలిసి సంస్థ చేపట్టిందన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు పలు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది నుంచి ప్రభుత్వ ఉద్యోగులకు కూడా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అందులో భాగంగా చదరంగం పోటీలను నిర్వహించామన్నారు. త్వరలో క్యారమ్స్, బ్యాడ్మింటన్ పోటీలు ఉంటాయన్నారు. ఈ పోటీల్లో ప్రభుత్వ ఉద్యోగులు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. క్రీడల్లో పాల్గొనేందుకు ప్రభుత్వ ఉద్యోగుల నుంచి చక్కటి స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం విజేత వీరేంద్రరావు, సుబ్బారావులకు ట్రోఫీలు అందజేశారు. ఈనాడు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. టోర్నమెంట్ డైరెక్టర్‌గా అనీస్ దర్బారీ, ఆర్బిటర్లుగా శ్రీకాంత్, జాఫర్ వ్యవహరించారు.

పోటీలో పాల్గొన్న ప్రభుత్వ ఉద్యోగులు

చాలా సంతోషంగా ఉంది

ఈనాడు సంస్థ చేపట్టిన చదరంగం పోటీల నిర్వహణ అత్యున్నత స్థాయిలో ఉంది. ఏ మాత్రం రాజీ పడకుండా పోటీలను ఉన్నతస్థాయి ప్రమాణాలతో నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగుల్లో ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీస్తున్న సంస్థకు ప్రత్యేక అభినందనలు. ఇలాంటి టోర్నమెంట్లు మరిన్ని నిర్వహించాలి. జిల్లాస్థాయి చదరంగం పోటీల్లో విజేతగా నిలవడం సంతోషంగా ఉంది.

- వై.వీరేంద్రరావు, ఏఎంవో, సమగ్రశిక్ష

నిర్వహణ అభినందనీయం

ప్రభుత్వ ఉద్యోగులకు ఈనాడు సంస్థ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయం. ఈ పోటీల ద్వారా ఉద్యోగుల్లోని క్రీడా నైపుణ్యాలు వెలికి తీయడం సంతోషకరం. 'ఈనాడు ఛాంపియన్' జిల్లాస్థాయి చెస్ పోటీల్లో రన్నరప్‌గా నిలిచినందుకు ఆనందంగా ఉంది.

- సుబ్బారావు, అసిస్టెంట్ సివిల్ సర్జన్, రిమ్స్

చదరంగం అభివృద్ధికి దోహదం



ప్రభుత్వ ఉద్యోగులకు ఈనాడు సంస్థ నిర్వహించిన చెస్ టోర్నమెంట్ ద్వారా జిల్లాస్థాయిలో చెస్ అభివృద్ధికి దోహదపడుతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు పోటీలు నిర్వహించడంతో పాటు చక్కగా కవరేజీ చేస్తూ వచ్చారు. ఈ ప్రోత్సాహంతో మరింత మంది ఆసక్తి కనబరుస్తారు. ఈనాడు సంస్థ ఆధ్వర్యంలో ఈ టోర్నమెంట్ అత్యున్నత ప్రమాణాలతో నిర్వహించారు.

- అనీస్ దర్బారీ, టోర్నమెంట్ డైరెక్టర్

డబ్బులు ఇప్పించకపోతే ఆత్మహత్యలే శరణ్యం

కమలాపురం, న్యూస్‌టుడే : మోసం చేసి పారిపోయిన వ్యాపారుల నుంచి డబ్బులు ఇప్పించి ఆదుకోవాలని, లేకపోతే ఆత్మహత్యలే శరణ్యమని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం బాధిత రైతులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉప తహసీల్దార్ జ్యోతికి వినతిపత్రం అందజేశారు. అంతకుముందు వ్యాపారులు రాయించి ఇచ్చిన బాండ్లు, స్లిప్పులతో నిరసన వ్యక్తం చేశారు. రైతులు మాట్లాడుతూ.. మండలంలోని కోగటం, చదిపిరాళ్ల గ్రామాలకు చెందిన సుమారు 30 మంది రైతుల నుంచి నాలుగేళ్ల కిందట సతీష్, యాకిన్‌బాషా, జిలానీబాషా శనగలు కొనుగోలు చేశారని, అప్పటి నుంచి డబ్బులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గట్టిగా నిలదీయడంతో బాండ్లు రాయించి ఇచ్చారన్నారు. సతీష్ రూ.2.40 కోట్లు, యాకిన్‌బాషా రూ.4 కోట్లు, జిలానీబాషా రూ.30 లక్షలు ఇవ్వాల్సి ఉందన్నారు. సతీష్ తనకు రూ.3.75 లక్షలు ఇవ్వకపోవడంతో నా కుమార్తె వివాహం చేయలేకపోయానని, దీంతో ఆమె చనిపోయిందని, ఇప్పుడు నాకు ఆత్మహత్యే శరణ్యమని వెంకటసుబ్బారెడ్డి అనే రైతు వాపోయారు. సతీష్ తనకు రూ.7 లక్షలు ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటానని బషీర్ అనే రైతు పురుగు మందు డబ్బా చూపించారు. కొందరు నాయకులు, వ్యాపారులకు అండగా నిలుస్తున్నారని ఆరోపించారు. అధికారులు స్పందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

బాండ్లు, స్లిప్పులు చూపుతున్న బాధిత రైతులు

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసన

కడప బిల్టప్ : సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం నగరపాలక సంస్థ కార్మికులు (సీఐటీయూ) ఆధ్వర్యంలో మోకాళ్లపై నిల్చుని నిరసన తెలిపారు. సీఐటీయూ నగర అధ్యక్షుడు చంద్రారెడ్డి మాట్లాడుతూ.. 24 రోజులుగా ఆందోళనలు చేస్తుంటే ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ నెల 4న చలో విజయవాడ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. డ్రైవర్ యూనియన్ కార్యదర్శి సుంకర కిరణ్, శ్రీధర్, బాబు, నాగరాజు, సాయమ్మ, పెంచలమ్మ పాల్గొన్నారు.

ఆందోళనలో పాల్గొన్న కార్మికులు

10న అరుణాచలానికి ప్రత్యేక బస్సులు

కడప, చిన్నచౌకు, న్యూస్‌టుడే : ఈ నెల 10న పౌర్ణమి సందర్భంగా అరుణాచలానికి ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు ఆర్టీసీ ఆర్ఎం గోపాల్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కడప, బద్వేలు, మైదుకూరు, ప్రొద్దుటూరు, పులివెందుల, జమ్మలమడుగు డిపోల నుంచి ఒక్కో బస్సు సర్వీసు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

కాంక్రీట్ మిల్లర్ ఢీకొని ఒకరి మృతి

జయరామిరెడ్డి (పాత చిత్రం)

మైదుకూరు, బి.కోడూరు, న్యూస్‌టుడే : సర్వాయపల్లె రోడ్డులో నిర్మాణంలో ఉన్న బైపాస్‌రోడ్డు వద్ద ఆదివారం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గుంత జయరామిరెడ్డి (42) మంగళవారం మృతి చెందారు. ఈమేరకు మైదుకూరు పోలీసులకు సమాచారం అందింది. బి.కోడూరు మండలం గుంతపల్లెకు చెందిన జయరామిరెడ్డితోపాటు ఖాజీపేట మండలం శ్రీనివాసపురం వాసి వెంకటరమణారెడ్డి మరో ఇద్దరు కలిసి రోడ్డు పక్కన మాట్లాడుకుంటూ ఉండగా బైపాస్‌రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించిన కాంక్రీట్ మిల్లర్ ఢీకొంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జయరామిరెడ్డి చికిత్స పొందుతూ మృతి చెందారు.

రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడు..

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప శివారులోని అలంఖాన్‌పల్లె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ట్రాఫిక్ ఎస్సై జయరాములు తెలిపారు. అలంఖాన్‌పల్లెకు చెందిన ఓబయ్య (53) సోమవారం రాత్రి ద్విచక్రవాహనంపై బయటికి వెళ్లారు. తిరిగి ఇంటికి వెళ్తుండగా వాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టారు. ప్రమాదంలో ఓబయ్య అక్కడికక్కడే మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

www.JANAKULA.IN

అనుమానాస్పద స్థితిలో మహిళ..

హసీనా (పాత చిత్రం)

పులివెందుల, న్యూస్‌టుడే : పులివెందులలో ఓ మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. పులివెందులలోని స్వామి వివేకానంద పాఠశాల సమీపంలో నివాసం ఉంటున్న హసీనా (45) కువైట్‌కు వెళ్లి తిరిగొచ్చారు. పులివెందులలో వడ్డీ వ్యాపారం చేసేవారు. నాలుగు రోజులుగా ఆమె ఇంట్లో నుంచి బయటకు రాలేదు. మంగళవారం ఉదయం ఇంట్లో నుంచి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు వెళ్లి చూడగా హసీనా రక్తపు మడుగులో పడి ఉండటాన్ని గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. సీఐ చాంద్‌బాషా ఘటనా స్థలానికి చేరుకుని స్థానికులను విచారించారు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

చోరీ కేసులో నిందితుల అరెస్టు

లింగాల, న్యూస్‌టుడే : బోనాలలో వ్యవసాయ సామగ్రి చోరీ చేసిన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. సోమవారం రాత్రి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మద్యం మత్తులో పొలంలోని స్టాటరు చోరీ చేసి ద్విచక్రవాహనంపై తీసుకెళుతుండగా అదుపు తప్పి కిందపడిపోయాడు. అదే సమయంలో కుక్కలు మొరగడంతో గ్రామస్థులు గుర్తించి అతడిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. పోలీసులు తమదైన శైలిలో విచారించగా అతడికి మరికొందరు సహకరించినట్లు తెలిపారు. ముగ్గురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఇప్పటికే గ్రామంలో మోటార్లు, విద్యుత్తు తీగలు, బిందుసేద్యం పైపులు, ట్రాక్టర్లలోని డీజిల్ దొంగిలించడం లాంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. బాధితులు తమ వ్యవసాయ పరికరాలు చోరీకి గురయ్యాయని పెద్ద ఎత్తున పోలీసు స్టేషన్‌కు వచ్చి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఎస్సై మధుసూదనరావు సెలవుపై వెళ్లడంతో పులివెందుల ట్రాఫిక్ సీఐ హాజీవలి ఇన్‌ఛార్జి బాధ్యతలు చేపట్టారు. ఆయనను వివరణ కోరగా రెండు రోజుల్లో వివరాలు వెల్లడిస్తామన్నారు.

ఆన్‌లైన్ గేమ్ పేరుతో మోసం

కడప : జీవీ ఫుట్‌బాల్ తరహాలో కడపలో మరో ఆన్‌లైన్ గేమ్ తెరపైకి వచ్చింది. డబ్బులు పెట్టిన వారు నిలువునా మోసానికి గురయ్యారు. జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో బాధితులున్నారు. ఇదీ చైన్‌లింక్ తరహాలో ఉంది. ఒకరిని చేర్పిస్తే అదనంగా ఇస్తామని నమ్మించారు. ఇలా డబ్బులకు ఆశ పడి చాలా మంది ఆ గేమ్‌లో పెట్టుబడులు పెట్టారు. ఇలా సుమారు ఉమ్మడి జిల్లాలో వేల సంఖ్యలో బాధితులున్నారు. వారిలో ఎక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉండడం గమనార్హం. పెట్టుబడి పెట్టిన డబ్బులకు అదనంగా నెలకు రూ.వేలల్లో వస్తుండటంతో అందులో చేరారు. నిర్వాహకులు మాత్రం డబ్బులు రాబట్టి ఉడాయించినట్లు సమాచారం. బాధితులు కడప సైబర్ ఠాణాకు వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ గేమ్ నిర్వాహకులు ఎవరనేది ఇంకా తెలియరాలేదు. పోలీసులు ఆ దిశగా విచారిస్తున్నట్లు సమాచారం.

అత్యాచారం కేసులో జీవిత ఖైదు

క్రిష్టయ్య (పాత చిత్రం)

మైలవరం, న్యూస్‌టుడే: ఓ వివాహితపై మూడేళ్ల కిందట అత్యాచారానికి పాల్పడిన కేసులో మైలవరం మండలం వేపరాల గ్రామానికి చెందిన తిప్పాబతిని కృష్టయ్యకు జీవిత ఖైదు విధిస్తూ కడప ఏడీజే కోర్టు న్యాయమూర్తి రమేష్‌కుమార్ మంగళవారం తీర్పు చెప్పారు. వివాహిత తన ఇంట్లో చేనేత పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఒంటరిగా ఉండగా క్రిష్టయ్య అనే వ్యక్తి ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై 2022వ సంవత్సరం నవంబరులో మైలవరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో క్రిష్టయ్యకు జీవిత ఖైదు శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ జి.అశోక్‌కుమార్ అభినందించారు.

పరీక్ష వాయిదా వేయాలి వినతి

కడప విద్య, న్యూస్‌టుడే : టైప్, షార్ట్‌హ్యాండ్ పరీక్షలను రెండు వారాలపాటు వాయిదా వేసి విద్యార్థులను ఆదుకోవాలని ఏపీ టైప్ అండ్ షార్ట్ హ్యాండ్ ఇన్‌స్టిట్యూట్ అసోసియేషన్ (ఏపీటీఎస్ఐఏ) రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాములు కోరారు. ఈ మేరకు మంత్రి లోకేశ్‌కు లేఖ రాసినట్లు మంగళవారం కడపలో నిర్వహించిన సమావేశంలో తెలిపారు. అంతకుముందు ఏపీటీఎస్ఐఏ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రీజనల్ సెక్రటరీ నాగేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. షార్ట్ హ్యాండ్ టైపు పరీక్షలకు దరఖాస్తు చేసిన విద్యార్థులకు ప్రాక్టీస్ కోసం 40 రోజుల సమయం అవసరమన్నారు. జులై 12, 13 తేదీల్లో షార్ట్‌హ్యాండ్, 26, 27 తేదీల్లో టైపు పరీక్షలు నిర్వహిచేందుకు ఎస్‌బీటీఈటీ సిద్ధం కావడంతో తక్కువ సమయంలో శిక్షణ పొందే అవకాశం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. సభ్యులు ప్రొద్దుటూరు శ్రీనివాసులు, స్వామి, నవీన్, శివ పాల్గొన్నారు.

చలో రాజమండ్రికి తరలిరావాలి

అరవింద్‌నగర్, (కడప), న్యూస్‌టుడే : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుతూ ఈ నెల 6న తలపెట్టిన చలో రాజమండ్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చేలో రవి పిలుపునిచ్చారు. రాజమండ్రిలోని ఆనం కళాక్షేత్రంలో జరిగే సభకు రజక సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ సావిత్రితో పాటు పలువురు కేంద్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు హాజరవుతారని పేర్కొన్నారు.

బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడి అరెస్టు

● సహకరించిన మహిళ, యువకుడి పట్టివేత

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : ఓ బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన వ్యక్తితో పాటు సహకరించిన మహిళ, మరో వ్యకిని అరెస్ట్ చేసినట్లు మార్కాపురం డీఎస్పీ నాగరాజు తెలిపారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు గ్రామీణ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. వైఎస్సార్ కడప జిల్లా కలసపాడు మండలం గోపవరంపల్లెకు చెందిన చంద్రశేఖర్ నాయుడు కొమరోలు మండలం తాటిచెర్ల మోటులో భోజనం హోటల్ నిర్వహిస్తున్నాడు. అతనికి ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉంది. ఇటీవల చంద్రశేఖర్ నాయుడు ఆమెను సంప్రదించి తనకు ఓ బాలికను తీసుకురావాలని కోరాడు. దీంతో ఆమె గత నెల 26న తనకు దూరపు బంధువైన ఓ బాలికకు మాయమాటలు చెప్పి తాటిచర్ల మోటుకు తీసుకొచ్చింది. అప్పటికే చంద్రశేఖర్ నాయుడితో పాటు కలసపాడు మండలం గోపవరంపల్లెకు చెందిన మూడమనుసు బాలుడు అలియాస్ బాలయ్య అక్కడ ఉన్నాడు. వారు బాలికకు బీర్లు తాగించడంతో స్పృహ కోల్పోయింది. ఈ సమయంలో చంద్రశేఖర్ నాయుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక ఎంతకూ ఇంటికి రాకపోవడంతో వెతుక్కుంటూ తాటిచెర్ల మోటుకు వచ్చిన తల్లి చంద్రశేఖర్ నాయుడును నిలదీశారు. దీంతో ఆగ్రహానికి గురైన చంద్రశేఖర్.. తనకు రాజకీయ పలుకుబడి ఉందని, వెంటనే వెళ్లిపోకుంటే చంపుతానని బెదిరించాడు. దీంతో గత నెల 27వ తేదీన కొమరోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా నిందితులపై పోక్సో, ఎస్సీ, ఎస్టీ కేసులు నమోదు చేశారు. ఈ మేరకు నిందితులు ముగ్గురిని మంగళవారం అరెస్టు చేశారు. సమావేశంలో గిద్దలూరు గ్రామీణ సీఐ రామకోటయ్య, కొమరోలు ఎస్ఐ నాగరాజు, పోలీసు పాల్గొన్నారు.

ఉచిత న్యాయసాయంపై ఖైదీలకు అవగాహన

కడప న్యాయవిభాగం, న్యూస్‌టుడే : రాజంపేట, బద్వేలు ఉపకారాగారాలను జిల్లా న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ జడ్జి బాబా ఫక్రుద్దీన్ మంగళవారం పరిశీలించారు. లీగల్ ఎయిడ్ క్లినిక్‌లోని రిజిస్టర్లను పరిశీలించారు. ఖైదీల హక్కులపై అవగాహన కల్పించారు. ఉచిత న్యాయసాయం పొందొచ్చని తెలిపారు. ఖైదీల కేసు వివరాలు, ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలుంటే మండల న్యాయసేవా సంస్థను సంప్రదించాలని సూచించారు. రాజంపేట, బద్వేలు కారాగారాల అధికారులు, పారాలీగల్ వాలంటరీలు పాల్గొన్నారు.

రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

మాట్లాడుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ సునీల్‌కుమార్ రెడ్డి, పక్కన వైద్య బృందం

సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే : రిమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో మొట్టమొదటి సారిగా వైద్యులు క్లిష్టమైన శస్త్రచికిత్స చేసి విజయవంతం చేశారని రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్‌కుమార్ రెడ్డి తెలిపారు. శస్త్రచికిత్స విజయవంతమైన రోగితో కలిసి ఆసుపత్రిలో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. శస్త్రచికిత్స విజయవంతం చేసిన వైద్య బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా అధికారులు, శస్త్రచికిత్స చేసిన వైద్యులు మాట్లాడుతూ .. వేముల మండలానికి చెందిన ఓ వ్యక్తి తీవ్ర అనారోగ్యంతో పలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుని నయంకాకపోవడంతో రిమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి వచ్చారన్నారు. వైద్యులు ఆయనను పరీక్షించి అత్యంత అరుదైన హార్మోన్ స్రవించే గ్రంధి వ్యాధి అయిన ఫియోక్రోమోసైటోమాగా గుర్తించారన్నారు. దీంతో రోగికి అసాధారణ రక్తపోటు ఉండేదన్నారు. రోగికి శస్త్రచికిత్స చేసి విజయవంతంగా కణితిని తొలగించామన్నారు. భవిష్యత్తులో రక్తపోటు నియంత్రణకు మందులు వేసుకునే అవసరం కూడా ఉండదన్నారు. ప్రస్తుతం రోగి పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. మానసిక చికిత్సా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకట్రాముడు, సీఎస్ ఆర్ఎంవోలు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ రాజేశ్వరి, శస్త్రచికిత్స చేసిన వైద్యులు డాక్టర్ రాజారెడ్డి, డాక్టర్ శ్రీదీప్, డాక్టర్ మనోజ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆసక్తికరంగా క్రికెట్ పోటీలు

రెహాన్

వరుణ్‌సాయి నాయుడు

సాయిచరణ్

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే : ఏసీఏ అండర్-19 పురుషుల మల్టీ డే క్రికెట్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. కేఓఆర్ఎం మైదానంలో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో 3 వికెట్ల నష్టానికి 129 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన కడప జట్టు 67.3 ఓవర్లలో 303 పరుగులకు ఆలౌటైంది. ధీరజ్‌కుమార్‌రెడ్డి 70 పరుగులు చేశాడు. నెల్లూరు బౌలర్లలో భార్గవ్ మహేష్ 4 వికెట్లు సాధించాడు. అనంతరం నెల్లూరు జట్టు రెండో ఇన్నింగ్స్‌లో ఆట ముగిసే సమయానికి 38 ఓవర్లకు ఒక వికెట్ మాత్రమే కోల్పోయి 144 పరుగులు చేసింది. రోహిత్ 62, కారుణ్య ప్రసాద్ 46 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు.

● వైఎస్ఆర్ఆర్-ఏసీఏ స్టేడియంలో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో చిత్తూరుపై అనంతపురం జట్టు ఘన విజయం సాధించింది. 179 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో రెండో రోజు ఆటను ప్రారంభించిన అనంతపురం జట్టు 58.2 ఓవర్లలో 260 పరుగులకు ఆలౌటైంది. రెహాన్ 163 పరుగులతో సత్తా చాటాడు. చిత్తూరు బౌలర్లలో సాయిచరణ్‌కు 6 వికెట్లు దక్కాయి. చిత్తూరు జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 34.5 ఓవర్లలో 99 పరుగులకే కుప్పకూలింది. అనంతపురం బౌలర్లు వరుణ్ సాయి నాయుడు 7, సాయిప్రతాప్‌రెడ్డి 3 వికెట్లు తీసుకున్నారు. 29 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని వికెట్ నష్టపోకుండా ఛేదించి విజయం సాధించింది.

తరుణి చేతిలో ధరణి పులకింత

● ప్రకృతి వ్యవసాయంలో రాణిస్తున్న మహిళలు

కొండాపురం, రాజుపాళెం, న్యూస్‌టుడే: అందరూ చిన్న, సన్నకారు రైతులే. దిగుబడులు రాలేదని దిగాలుగా కూర్చోలేదు. ప్రస్తుత పరిస్థితులను అధిగమిస్తూ..వినూత్న పంథా ఎంచుకుని విశేషంగా రాణిస్తున్నారు. సేంద్రియ ఎరువులతో ఏడాది పొడవునా ఆరోగ్యకర పంటలు పండిస్తూ ఆదాయం ఆర్జిస్తున్నారు. రసాయనాలు లేని వ్యవసాయాన్ని కొత్త పుంతలు తొక్కిస్తున్నారు ఈ మహిళలు.. సంప్రదాయ సేద్యానికి భిన్నంగా..ప్రకృతి వ్యవసాయంతో పుడమి తల్లిని పులికింపజేస్తున్నారు. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా లాభాల పంటలు పడిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

సేంద్రియ సాగుతో నాణ్యమైన చీనీ పంట దిగుబడి

ఆరోగ్యం.. ఆదాయం..



ప్రకృతి సాగులో ఘన, ద్రవ జీవామృతం, కషాయాలు వాడటం వల్ల పంటలో నాణ్యమైన దిగుబడులతో పాటు మంచి ఆదాయం వస్తోంది. మేము 2 ఏళ్లగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్నాం. 1.5 ఎకరాలల్లో జామ పంటను సాగు చేశాం. ఈ ఏడాది పంట దిగుబడి చాలా బాగా వచ్చింది. అన్ని ఖర్చులు పోనూ సుమారు రూ.లక్షకుపైగా ఆదాయం వచ్చింది. అలాగే చీనీ, దానిమ్మ పంటలను కూడా ప్రకృతి వ్యవసాయంతో సాగు చేస్తున్నాం. ప్రస్తుతం కాపు దశలో ఉన్నాయి.

-దస్తగిరమ్మ, యామవరం

ఏడాదంతా సిరులే

మేము 2 ఎకరాల్లో చీనీ పంటను సేంద్రియ పద్ధతులతో 2023 నుంచి సాగు చేస్తున్నాం. అంతర్ పంటగా 20 సెంట్లలో ఏటీఎం విధానంలో గోంగూర, పాలకూర, ముల్లంగి, బీట్‌రూట్, మిరప, బెండ.. ఇలా పలు రకాల పంటను సాగు చేస్తున్నాం. దీంతో నిత్యం ఆదాయం వస్తోంది. ఇంటి ఖర్చులు పోనూ నెలకు రూ.5 వేలు మిగులుతుంది. సేంద్రియ ఎరువులతో పండించిన కూరగాయలు, ఆకుకూరలకు మార్కెట్లో మంచి గిరాకీ ఉంది.

-సల్మా, యామవరం

అవగాహన కల్పిస్తున్నాం..

ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఎరువులు, కషాయాలు, జీవామృతాల తయారీ, వినియోగంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. కషాయాలు. తయారు చేసుకోలేని రైతులకు స్వయంగా తయారు చేపిస్తున్నాం. సేంద్రియ ఎరువుల వినియోగంతో పర్యావరణ సమతుల్యత దెబ్బతినకుండా ఉంటుంది. చాలా మంది రైతులు సేంద్రియ సాగు చేయడానికి ముందుకు వస్తున్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సేంద్రియ వ్యవసాయంతోనే సాధ్యం.

-రామసుధ, యూనిట్ ఇన్‌ఛార్జి, ముద్దనూరు

EENADU Classifieds

BUSINESS SERVICES

JOBS

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కం॥ Cell: 7382114647.

పల్లాహాస్పిటల్, 7 రోడ్స్, కడప నందు పనిచేయుటకు X-RAY & C-ARM టెక్నిషియన్స్ కావలెను. Contact: 9849040153.

TO LET

COMMERCIAL

కడప పాతబస్టాండు YMB ఎన్‌క్లేవ్, Big C పైన, 1st ఫ్లోర్, 3000చ॥ అ॥ గల బిల్డింగ్(స్ట్రాంగ్‌రూం) బ్యాంకులకు, హాస్పిటల్స్‌కు, ఆఫీసులకు బాడుగకు కలదు. Contact: 9701824212.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 350/- మాత్రమే

Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

అందుబాటులో బయో రీసెర్చ్ కేంద్రం

బయోరిసెర్చ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రకృతి వ్యవసాయ అధికారి సురేష్

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు కషాయాలు, ద్రావణాలు రాజీలేని అంశాలు బయోరిసెర్చ్ కేంద్రంలో దొరుకుతాయని ప్రకృతి వ్యవసాయ స్టేట్ కమ్యూనికేషన్ అధికారి సురేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గూడెంచెరువు గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ఘన జీవామృతం, ద్రవ జీవామృతం అందుబాటులో ఉండేలా బయోరిసెర్చ్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీపీఎం ఎస్.వి. ప్రవీణ్‌కుమార్, ఎంఏవో శ్రీకాంత్‌రెడ్డి, వీఏఏ శివశంకర్, అడిషనల్ డీపీఎం వసంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • బద్వేలు • మైదుకూరు

బద్వేలులో 5న జాతీయ లోక్‌అదాలత్

మాట్లాడుతున్న న్యాయమూర్తులు పద్మశ్రీ, సరిత, ముఖేష్‌కుమార్

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు న్యాయస్థానంలో ఈనెల 5న జాతీయలోక్ అదాలత్ జరుగుతుందని న్యాయమూర్తులు పద్మశ్రీ, సరిత, ముఖేష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పోలీసు అధికారులు న్యాయవాదులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీ మార్గమే రాజ మార్గమని కక్షిదారులకు సూచించారు. జాతీయ లోక్‌అదాలత్‌తో కేసులను పరిష్కరించుకుని ప్రశాంత జీవనాన్ని గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ఖాతాదారుల విశ్వాసమే విజయానికి మూలం

టేకూరుపేట శాఖలో కేకు కోస్తున్న ఎస్బీఐ మేనేజర్ సంధ్య

పోరుమామిళ్ల, ఖాజీపేట, న్యూస్‌టుడే: ఎస్బీఐ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం పోరుమామిళ్ల మండలం టేకూరుపేట బ్రాంచి మేనేజర్ సంధ్య కేకు కోశారు. అందరికీ పంచిపెట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఖాతాదారులకు డిజిటల్ సేవలను అందిస్తున్నామన్నారు. ఆర్థిక, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఆశచూపే ఎటువంటి లింకులపై క్లిక్ చేయవద్దని తెలిపారు. బ్యాంకు ఉద్యోగులు శ్రీకాంత్‌రెడ్డి, చరణ్ రెడ్డి, వీరభద్రాచారి, అల్లాబకష్, దిలీప్, కిరణ్, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు. ఖాజీపేటలో మేనేజర్ శ్రీవాణి మాట్లాడుతూ సన్నకారు రైతుల నుంచి వ్యాపారుల వరకు ఆర్థిక సాయం అందించడంలో బ్యాంకు కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ఖాతాదారుల విశ్వాసమే తమ విజయానికి మూలమన్నారు.

అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

జమ్మలమడుగు: ముద్దనూరు రోడ్డులోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ఫిజిక్స్ (భౌతికశాస్త్రం) పోస్టుకు అతిథి అధ్యాపకుడిగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సంధ్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్‌లో కనీసం 50 శాతం మార్కులు సాధించినవారు అర్హులని చెప్పారు. ఈనెల 4వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, అయిదో తేదీ డెమో క్లాసు, ఇంటర్వ్యూ నిర్వహిస్తామని చెప్పారు.

సమస్యలు గుర్తించి... అక్కడికక్కడే పరిష్కరించి

● మెరుగైన పారిశుద్ధ్య పనులకు తక్షణ చర్యలు ● 'వాక్ విత్ ఈనాడు'లో పురపాలక కమిషనర్ నరసింహారెడ్డి

శివానగర్‌లో రహదారిపై మురుగునీటిని పరిశీలిస్తున్న కమిషనర్ నరసింహారెడ్డి పురపాలక సిబ్బంది

బద్వేలు, న్యూస్‌టుడే: ఏమ్మా.. వార్డులోని వీధుల్లో ఏఏ ఇబ్బందులు ఉన్నాయి.. వాటి పరిష్కారం కోరుతూ మా సిబ్బందికి ఏమైనా తెలియజేశారా.. కసువు రోజువారీగా తొలగిస్తున్నారా.. కాలువల్లో మురుగు పారుదల ఎలా ఉంది. పూడిక ఏమైనా నిలిచిందా.. వీధుల్లో దోమల బెడద ఉందా.. దోమల నివారణకు పొగ బండి మీ ప్రాంతానికి వస్తోందా అంటూ పురపాలక సంఘం కమిషనర్ వాకమళ్ల నరసింహారెడ్డి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. 'వాక్ విత్ ఈనాడు' కార్యక్రమంలో భాగంగా కమిషనర్ బద్వేలు పట్టణంలో ఏడో సచివాలయం పరిధిలోని శివానగర్, పూసలవాడ, సుందరయ్యకాలనీ తదితర వీధుల్లో పర్యటించారు. ప్రతి వీధికి వెళ్లి అక్కడ పరిసరాలను పరిశీలించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేశారు.

తక్షణ కార్యాచరణ

★ చెత్త సేకరణకు పారిశుద్ధ్య కార్మికులకు విధులు ★ రోడ్డు ఆక్రమణలో ఉన్న కంప చెట్లు వ్యర్థాల తొలగింపు ★ రోడ్డుపై తెలుగుగంగ, శుద్ధ జలాలు వదలకుండా చర్యలు ★ వీధి దీపాలు వెలిగేందుకు చర్యలు

కొనసాగుతున్న పనులు

★ సీసీరోడ్డు వైపుగా మురుగు, వర్షపు నీరు పారేందుకు పైపులైను ఏర్పాటు ★ ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు స్తంభం మార్పు ★ డ్రైనేజీ కాలువల నిర్మాణానికి శ్రీకారం

శివానగర్‌లో ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభం

ప్రజల వినతులు

ఈనాడు మీతోడు

శివానగర్‌లో పారిశుద్ధ్యం బాగుకు చర్యలు చేపట్టాలని, స్తంభాలకు వీధి దీపాలు వెలగడం లేదని, తెలుగు గంగ శుద్ధ జలాలను రోడ్డుపైకి వదులుతున్నారని, చెత్త సేకరణకు సకాలంలో పారిశుద్ధ్య కార్మికులను పంపాలని, రహదారిపై కాలువలు లేక రహదారిపై మురుగు వర్షపునీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని, రోడ్డు ఆక్రమణలవల్ల రాకపోకలకు కష్టంగా ఉందని, ప్రమాదకరంగా వీధిలో విద్యుత్తు స్తంభాలు ఉన్నాయని స్థానికులు కమిషనర్‌కు విన్నవించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు సమస్యల పరిష్కారానికే వార్డు పర్యటన చేపట్టామన్నారు. శివానగర్‌లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. సకాలంలో చెత్త సేకరణకు పారిశుద్ధ్య కార్మికులను పంపుతామన్నారు. రోడ్డుపై తెలుగుగంగ నీరు వదలకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీబీబీవో ఇన్‌ఛార్జి నరసయ్య, ఇన్‌ఛార్జి ఏఈ మహేష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, సంక్షేమ, విద్య, ప్రణాళిక, పారిశుద్ధ్య, విద్యుత్తు కార్యదర్శులు రమేష్, సిద్ధయ్య, వెంకటేశ్వర్లు, సుష్మా, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

బాలికకు ఆర్థిక సహాయం

బాలిక తేజవర్ధినికి ఆర్థిక సహాయ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు, న్యూస్‌టుడే : వెన్నెముక సమస్యతో బాధపడుతున్న మైదుకూరు మండలం జాండ్లవరం వీఆర్వోకాలనీకి చెందిన బాలిక సంబటూరు తేజవర్ధినికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేసిన రూ.2.50 లక్షలు ఆర్థిక సహాయ పత్రాన్ని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ అందజేశారు. బాలిక వెన్నెముక సమస్యతో బాధపడుతూ ఉందనే సమాచారాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి వివరించి ఆర్థిక సహాయం అందించేందుకు వీలుగా ఎల్‌వోసీ ఇప్పించారు. మంగళవారం గ్రామానికి చేరుకుని బాలికతో మాట్లాడి ఆరోగ్యస్థితిని తెలుసుకుని పత్రాన్ని అందించారు. పేదలకు అండగా ఉంటానని వారి సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు.

విద్యార్థులకు స్కాట్ దుస్తుల అందజేత

స్పందనకు వందనం

స్కాట్ దుస్తులు ధరించిన విద్యార్థులతో హెచ్‌ఎం వెంకటలక్షుమ్మ, పీడీ ఓబయ్య

చాపాడు, న్యూస్‌టుడే: చాపాడులోని గూడూరు అప్పయ్యగారి సుబ్బరాయుని జడ్పీ ఉన్నత పాఠశాలలో స్కాట్ విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించారు. కేంద్ర ప్రభుత్వం స్కాటు నిర్వహణకు పాఠశాలకు నిధులు మంజూరు చేస్తుంది. ఇక్కడ అమలుకు నోచుకోలేదంటూ సోమవారం 'ఈనాడు'లో 'స్కాట్ పేరిట నిధులు హాంఫట్' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో విద్యాశాఖాధికారులు స్పందించారు. ఇక్కడ పనిచేస్తూ బదిలీపై వెళ్లిన హెచ్‌ఎం గౌస్‌మొహిద్దీన్ మంగళవారం పాఠశాలకు చేరుకుని కొత్తగా వచ్చిన హెచ్‌ఎం వెంకటలక్షుమ్మ చేతుల మీదుగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించారు.

మరుగుదొడ్ల స్థలం నిర్మాణంపై వివాదం

స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో సాయిశ్రీ, ఆర్‌అండ్‌బీ డీఈ సురేష్ తదితరులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పట్టణం కోర్టు ఆవరణంలో రహదారుల భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ స్థలంపై వివాదం నెలకొంది. ఈ స్థలం రెవెన్యూ శాఖదని తహసీల్దారు గంగయ్య పనిని అడ్డుకున్నారు. వర్ష మాపక సూచికను తొలగించి నిర్మించడంపై తహసీల్దారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆర్డీవో సాయిశ్రీ సాయంత్రం సంఘటనా స్థలానికి చేరుకొని ఆర్‌అండ్‌బీ డీఈ సురేష్ ద్వారా సమాచారాన్ని తెలుసుకున్నారు. మరుగుదొడ్ల నిర్మాణ స్థలాన్ని కోర్టు సమీపం, తదితర ప్రాంతంలో నిర్మించాలని ఆర్‌అండ్‌బీ ఇంజినీర్లకు సూచించారు. అనంతరం అదనపు జిల్లా న్యాయమూర్తితో ఆర్డీవో మాట్లాడినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. స్థల వివాదం ఓ కొలిక్కికి రాలేదు.

శెట్టివారిపల్లె చెరువుకు 'అమృత్' యోగం

మైదుకూరు, న్యూస్‌టుడే : చెరువులు కళకళలాడితే రైతుల ఆనందం చెప్పలేనిది. ఆయకట్టుకు నీరు అందడమే కాదు భూగర్భ జలాల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుంది. స్థానికంగా వర్షాలు లేకపోయినా మైదుకూరు ప్రాంత పరిధి చెరువులకు తెలుగుగంగ జలాలు నింపడంతో పురపాలక పరిధిలో తాగునీటికి ఇబ్బందులు తొలగిపోయాయి. శెట్టివారిపల్లె చెరువుకు మహర్దశ పట్టింది. కేంద్ర ప్రభుత్వ పథకం అమృత్ పథకం కింద రూ.2.20 కోట్ల నిధులు మంజూరు చేసింది. దీంతో చెరువు ఆక్రమణలు, అంతర్భాగంలో కంపచెట్ల తొలగింపు... కట్ట, తూము, అలుగువంటివి అభివృద్ధికి నోచుకోనున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన ఏడాదిలో మైదుకూరు పరిధి చెరువులకు రెండుసార్లు నీరు నింపడంతో కళకళాడుతున్నాయి. అమృత్ పథకం కింద శెట్టివారిపల్లె చెరువును అభివృద్ధి చేయడం ద్వారా 0.011 టీఎంసీలు నింపే అవకాశం ఉంటుంది. ఆయకట్టు 130 ఎకరాలు అభివృద్ధి చెందుతుంది.

శెట్టివారిపల్లె చెరువు వ్యూ

5న ఉద్యోగ మేళా

బద్వేలు, న్యూస్‌టుడే: బద్వేలు పురపాలకలోని రాచపూడి నాగభూషణం డిగ్రీ పీజీ కళాశాలలో ఈనెల 5వ తేదీన సీఏటీ కంపెనీ ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఏవో వెంకటసాయికృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కంపెనీలో 150 వరకు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. 2022 నుంచి 2025 విద్యా సంవత్సరంలో డిగ్రీ చదివిన వారు అర్హులని తెలిపారు. బీఎస్సీ బీసీఏ చదివిన వారికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ మేళాకు హాజరయ్యే విద్యార్థులు 5వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరు కావాలని తెలిపారు.

రైతులను లంచం అడిగితే కఠిన చర్యలు

మైదుకూరు: వ్యవసాయ పంపుసెట్ల కనెక్షన్ల విషయంలో ఎవరూ రూపాయి కూడా లంచం ఇవ్వొద్దని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ రైతులకు పిలుపునిచ్చారు. మంగళవారం ప్రొద్దుటూరులోని కార్యాలయంలో విద్యుత్తు శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. రైతులను పీడించి డబ్బు తీసుకుంటున్నారనే విషయం తన దృష్టికి వచ్చిన విషయాన్ని అధికారులకు వివరించి హెచ్చరించినట్లు పేర్కొన్నారు. ఎవరైనా లంచం అడిగితే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. లంచం ఇవ్వజూపిన రైతులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నేటి నుంచి సుపరిపాలన తొలి అడుగు

బద్వేలు: సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం బుధవారం నుంచి బద్వేలులో జరుపనున్నట్లు తెదేపా ఇన్‌ఛార్జి రితీష్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో మంగళవారం జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, కూటమి నాయకులు, డీసీసీబీ ఛైర్మన్ మంచూరి సూర్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు

కొండాపురం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని జమ్మలమడుగు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి, భాజపా సీనియర్ నాయకులు శివ నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చౌటిపల్లె జడ్పీ పాఠశాలలో ఉద్యోగ విరమణ చేస్తున్న సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుడు వెంకటసుబ్బారెడ్డిని సన్మానించారు.

పాఠశాలలో ఆకస్మిక తనిఖీ

www.JANAKULA.IN

ముద్దనూరు: పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో తరగతి గదులు, నూతన భవనాలు, భోజనశాలలను, మరుగుదొడ్లను మంగళవారం ఆర్డీవో సాయిశ్రీ, తహసీల్దార్ అలీఖాన్ పరిశీలించారు. పాఠశాలలో మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉండటంతో ఆర్డీవో సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలోని సమస్యలను ఆరా తీశారు. యామవరం గ్రామంలో బయోగ్యాస్, చింతకుంట గ్రామంలో పవర్ విండ్ (గాలి మరలు) సంబంధించిన స్థలాన్ని పరిశీలించారు. డిప్యూటీ తహసీల్దార్ వరదకిషోర్‌రెడ్డి, ఆర్‌ఐ వెంకటలక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

కలసపాడు, న్యూస్‌టుడే: మండలకేంద్రంలో అభయాంజనేయస్వామి ఆలయం నూతనంగా పునర్నిర్మించి 41 రోజులు అయిన సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

డీసీసీ బ్యాంకు ఛైర్మన్‌కు అభినందనలు తెలుపుతున్న నాయకులు

అట్లూరు, న్యూస్‌టుడే: డీసీసీ బ్యాంకు ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం అట్లూరు, బద్వేలులో మండల నాయకులు వేడుకలు జరిపారు. బద్వేలులోని రాష్ట్ర నియోజకవర్గ సమన్వయకర్త రితీష్‌రెడ్డి, నియోజకవర్గ తెదేపా నాయకుల ఆధ్వర్యంలో సూర్యనారాయణరెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కోసి అందరికీ పంచిపెట్టారు. అంతకు ముందు అట్లూరు మండలంలోని కుంభగిరి క్రాస్‌లోని నరసింహస్వామి దేవస్థానంలో ఘనంగా పూజలు నిర్వహించారు. అట్లూరు, బద్వేలు వైద్యశాలలో రోగులకు పండ్లు పంచి పెట్టారు. తెదేపా నాయకులు మల్లికార్జునరెడ్డి, పోతిరెడ్డి రెడ్డయ్య, అరవ శ్రీనివాసులరెడ్డి, రాధాకృష్ణారెడ్డి, ఈశ్వరరెడ్డి, రామసుబ్బారెడ్డి, నరసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృత్తి నిపుణులకు ఘనంగా సన్మానం

వైద్యులు, చార్టెడ్ అకౌంటెంట్‌లను సత్కరిస్తున్న రోటరీ కార్యవర్గ సభ్యులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: సమాజ సేవ చేస్తున్న వైద్యులు, ఆర్థిక విధానాలను పరిపూర్ణంగా సమాజానికి అందజేసే చార్టెడ్ అకౌంటెంట్లను గౌరవించి సత్కరించుకోవడం సంతోషదాయకమని రోటరీ డిస్ట్రిక్ గవర్నర్ సాధు గోపాలకృష్ణ అన్నారు. డాక్టర్స్, చార్టెడ్ అకౌంటెంట్ దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రొద్దుటూరులోని రోటరీ క్లబ్‌లో కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో వారిని సత్కరించారు. వైద్యులు రాజా రామ్మోహన్‌రెడ్డి, లక్ష్మీనరసయ్య, అక్షిత్, నాగార్జున, నరసింహారెడ్డి, చాందినిబేగం, సుజాత, హరిత, రేష్మ, చార్టెడ్ అకౌంటెంట్లు, సాధు గోపాలకృష్ణ, నాగెళ్ల కృష్ణమూర్తిలను శాలువా, మొక్కలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

వైద్యుడికి పురస్కారం : బద్వేలు గ్రామీణ: పట్టణానికి చెందిన డాక్టర్ విష్ణువర్ధన్‌రెడ్డిని మంగళవారం డాక్టర్స్ డే సందర్భంగా మొల్ల సాహితీపీఠం తరపున వ్యవస్థాపక అధ్యక్షుడు గానుగపెంట హనుమంతరావు ప్రతిభా పురస్కారంతో సన్మానించారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలువురు సాహితీవేత్తలు పాల్గొన్నారు.

ఆక్రమణదారులకు పరామర్శలా

బయనపల్లెలో వైకాపా నేత ఇంటిని పరిశీలిస్తున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని బయనపల్లె చెరువు తట్టు పోరంబోకు స్థలంలో తొలగించిన ఆక్రమణలను మంగళవారం కడప ఎంపీ అవినాష్‌రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ భూమిలో వైకాపా నేత శ్రీకాంత్‌రెడ్డి నిర్మించిన ఇంటిని ఇటీవల అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా ఎంపీతోపాటు ఎమ్మెల్యే సుధ బయనపల్లె గ్రామానికి వచ్చి శ్రీకాంత్‌రెడ్డి ఇంటిని పరిశీలించారు. ఎంపీ, ఎమ్మెల్యేల పర్యటన పట్ల ప్రజల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి ఇంటి నిర్మించిన వారిని ప్రజాప్రతినిధులు ప్రోత్సహించడం ఏమిటని ప్రజలు చర్చించుకున్నారు. ప్రజాప్రతినిధులు ఆక్రమణదారులను పరామర్శిస్తే ప్రజలకు ఏం సందేశమిచ్చినట్లని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

పిల్లల చదువుకు సహకారం అందిస్తా: ఖాజీపేట: కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని బక్కాయపల్లి గ్రామానికి చెందిన రామచంద్రారెడ్డి పిల్లల చదువుకు సహకారం అందిస్తామని కడప ఎంపీ అవినాష్‌రెడ్డి హామీ ఇచ్చారు. సోమవారం ఆయన రామచంద్రారెడ్డి కుటుంబాన్ని పరామర్శించారు. ఎంపీ మాట్లాడారు.

మంత్రితో భేటీ

ప్రొద్దుటూరు వైద్యం: రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌ను ప్రొద్దుటూరు నియోజకవర్గ తెదేపా మాజీ ఇన్‌ఛార్జి జీవీ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ఉండవల్లిలోని ఆయన నివాసంలో మంగళవారం కలిశారు. ఆగిన కూరగాయల మార్కెట్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పడిన ఖాళీలు భర్తీ చేయాలని కోరారు.

జీలుగల కొరతపై ఆందోళన

చాపాడు, న్యూస్‌టుడే: వరి సాగుకు ముందుగా వేసే జీలుగ విత్తనాల సరఫరాపై మైదుకూరు ఏఎంసీ ఉపాధ్యక్షుడు నాయబ్‌రసూల్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం చాపాడు మండలం ఖాదర్‌పల్లెలో ఏడీఏ కృష్ణమూర్తి, ఏవో దేవీపద్మలత ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కుందూ తీరంలో ఉన్న తమ ప్రాంత పొలాల్లో అందరి కంటే ముందుగా వరినాట్లు వేస్తారని త్వరగా విత్తనాలు అందించాలని అధికారులను కోరారు. స్పందించిన ఏడీఏ మాట్లాడుతూ విత్తన కొరత తీవ్రంగా ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఆగ్రా నుంచి పచ్చిరొట్ట విత్తనాలను సరఫరా చేస్తోందన్నారు. బుధవారం చాపాడు, మైదుకూరు మండలాలకు వంద క్వింటాళ్లు చొప్పున వస్తాయని, ఆందోళన అవసరం లేదన్నారు.

మైలవరం.. మురుగుమయం

● ఉత్తరకాలువలో తొలగించని పూడిక
● యథేచ్ఛగా అక్రమ కట్టడాలు

– న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ

ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీలోని కాల్వకట్టవీధిలో చాన్నాళ్ల నుంచి మైలవరం ఉత్తర కాలువలో సాగునీటిపారుదల లేక పాచిపట్టిన మురుగు, వ్యర్థాలతోపాటు పెద్ద ఎత్తున అక్రమ కట్టడాలను నిర్మించారు. గృహ, భవనాల్లోకి వెళ్లేందుకు సమస్యాత్మక కాలువపై ర్యాంపులు, రాతి కట్టడాలు, పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకున్నారు. దీంతో మురుగుపారుదల లేక దోమలు, దుర్వాసన, జ్వరాలు, విష పురుగుల బెడదతో ప్రజారోగ్యానికి ముప్పు పొంచి ఉంది. దీనిపై కాలువలో పూడికతీత, ఆక్రమణలను తొలగించాలని కలెక్టరు, ప్రొద్దుటూరు లీగల్ సర్వీసు కమిటీ, జిల్లా పంచాయతీ అధికారికి స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో ఉన్నత అధికారుల ఆదేశాలతో పూడికతీతకు అడ్డుగా ఉన్న కట్టడాల తొలగింపునకు గోపవరం పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ నోటీసులు జారీ చేశారు. గత జనవరిలో గోపవరం బైపాసు రోడ్డు నుంచి ఎగువవైపు 500 మీటర్ల వరకు పూడికతీత, కాల్వపై ర్యాంపులు, ఇతర కట్టడాల తొలగింపు పనులకు రాజకీయ పెద్దల రంగప్రవేశంతో తదుపరి చర్యలను నిలిపేశారు. ఉత్తర కాలువలో మూడు కి.మీ వరకు పూడికతీత కోసం రూ.12 లక్షల అంచనా వ్యయాన్ని ప్రతిపాదించారు. కానీ రూ.30 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఆ మేరకు అంచనాలను పెంచాలన్న ప్రతిపాదనకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తిరస్కరించారు. పూడికతీత, ఆక్రమణల తొలగింపు పనులను చేపట్టకపోవడంతో స్థానికులు ఇటీవల పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించారు. ఆక్రమణదారుల ఓటు బ్యాంకు దృష్ట్యా ఈ దుస్థితి నెలకొందని విమర్శలు ఉన్నాయి. దీనిపై గోపవరం పంచాయతీ కార్యదర్శి రామకృష్ణను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా మైలవరం ఉత్తర కాలువపై పూడికతీతకు అడ్డుగా ఉన్న ఆక్రమణల తొలగింపునకు పోలీసు బందోబస్తు ఇవ్వాలని ఉన్నతాధికారుల వద్దకు వెళ్లినా అనుమతివ్వకపోవడంతోనే జాప్యం జరుగుతున్నట్లు తెలిపారు. దీనిపై తమ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి కార్యాచరణ వేగవంతం చేస్తామన్నారు.

కాల్వకట్టలోని మైలవరం కాలువలో అక్రమంగా నిర్మించిన కట్టడం

(c) eenadu

ఈనాడు మీతోడు - డీఈవోతో ఫోన్‌ఇన్

జిల్లాలో విద్యారంగ సమస్యలు, పాఠశాలల్లో వసతుల లేమి, నిర్వహణ సమస్యలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యాల నుంచి ఎదుర్కొంటున్న ఇబ్బందులు, నాణ్యమైన విద్య అందేందుకు ఎదురవుతున్న సమస్యలు, ఉపాధ్యాయుల కొరత ఇలా సమస్య ఏదైనా డీఈవో షంషుద్దీన్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషిచేసేందుకు 'ఈనాడు మీతోడు' మీకు అండగా నిలుస్తోంది. మీ సమస్య ఏదైనా నేరుగా డీఈవో దృష్టికి తీసుకెళ్లే అవకాశం కల్పిస్తోంది. - న్యూస్‌టుడే, కడప విద్య

92469 40687 | తేదీ : గురువారం 03-7-2025 | సమయం : ఉదయం 10 గంటల నుంచి 11 వరకు

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

కమిషనర్‌తో 'వాక్-విత్ ఈనాడు' రేపు

పులివెందుల పురపాలక కమిషనర్ రాముడు గురువారం 12వ సచివాలయం అంకాళమ్మపేట పరిధిలో పర్యటించనున్నారు. పట్టణ సమస్యలపై 'న్యూస్‌టుడే' వార్డు పరిశీలనలో భాగంగా అంకాళమ్మపేటలోని వీధుల్లో పర్యటిస్తారు. ఈ సందర్భంగా 12వ సచివాలయం పరిధిలోని ప్రజలు పడుతున్న ఇబ్బందులను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లొచ్చు. పురపాలక శాఖ పరిధిలో ఎదుర్కొంటున్న సమస్యలను ఆ ప్రాంత ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించాలని విన్నవించుకోవచ్చు. న్యూస్‌టుడే, పులివెందుల

రాముడు కమిషనర్

తేదీ : గురువారం 03-7-2025 | సమయం : ఉదయం 7.00 గంటలకు ప్రారంభం

సింహాద్రిపురంలో గంజాయి పట్టివేత

సింహాద్రిపురం, న్యూస్‌టుడే : స్థానిక సాయిబాబా ఆలయం వద్ద పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురి నుంచి 250 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచామని ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

గుత్తేదారుడిపై దాడి

ధర్మవరం, న్యూస్‌టుడే: తాడిమర్రి మండలం దాడితోట సమీపంలోని దాబా వద్ద మంగళవారం పార్వతిపల్లికి చెందిన అశోక్‌కుమార్‌పై దాడి జరిగింది. అశోక్‌కుమార్ చిత్రావతి జలాశయం వద్ద నిర్మాణంలో ఉన్న హైడ్రో పవర్ ప్రాజెక్టు పనులకు సామగ్రి సరఫరా చేస్తున్నారు. దాబా వద్ద ఉన్న తనపై పార్వతిపల్లికి చెందిన పుల్లన్న యుడు, దసులయ్య మరికొందరు కర్రలతో దాడి చేశారని ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆరు నెలలుగా బెదిరింపులకు పాల్పడుతున్నారని, హైడ్రో పవర్ ప్రాజెక్టుకు సామగ్రి సరఫరా చేయడం మానుకోవాలంటూ విచక్షణా రహితంగా కొట్టారని పోలీసులకు తెలిపారు. పోలీసులు వివరాలు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

నిందితుడికి రిమాండ్

పులివెందుల, న్యూస్‌టుడే : గంజాయి కేసులో ఖరారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు పులివెందుల పట్టణ సీఐ చాంద్‌బాషా మంగళవారం తెలిపారు. గత ఏప్రిల్‌లో నమోదైన కేసులో అప్పట్లో ఏ1గా మల్లికార్జున అనే వ్యక్తి కిలో గంజాయిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు పంపామన్నారు. అదే కేసులో పులివెందులలోని గుంతబజారుకు చెందిన షేక్ ఇర్ఫాన్ అనే వ్యక్తి ఏ2గా ఉన్నాడని అప్పటి నుంచి తప్పించుకుని తిరుగుతుండగా మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు పంపామని తెలిపారు.

పార్కింగ్ స్థలాలా... అవెక్కడ..?!

కడప, నేరవార్తలు, న్యూస్‌టుడే : కడప నగర జనాభాతో పాటు వాహనాల సంఖ్య కూడా రోజురోజుకూ గణనీయంగా పెరుగుతోంది. వసతులు కల్పనలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మారింది. నగరంలో ఇప్పటికీ సరైన పార్కింగ్ వసతి లేకపోవడంతో వాహనాలను రోడ్లపై ఇష్టానుసారంగా పార్కింగ్ చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్య జటిలంగా మారింది. వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేస్తుండటంతో పాదచారులు నడిరోడ్లపై నడవాల్సి వస్తోంది. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. నగరంలో కొన్ని స్థలాలు ఖాళీగా ఉన్నాయి. వాటిని పార్కింగ్‌కు వినియోగిస్తే ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని వాహనదారులు పేర్కొంటున్నారు.

● నగర పరిధిలో సుమారు నాలుగు లక్షల మంది జనాభా ఉన్నారు. రెండు లక్షల ద్విచక్రవాహనాలు, 50 వేల వరకు కార్లు, 10 వేల ఆటోలు ఉన్నాయి. వీటితో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి మరికొన్ని ఆటోలు నగరంలోకి వస్తున్నాయి. దీంతో నగరం మొత్తం ట్రాఫిక్‌తో కిక్కిరిసిపోతోంది. నగరంలో జరుగుతున్న వ్యాపారాల్లో సగం మేరకు వైవీ.స్ట్రీట్, బీకేఎం వీధి, మద్రాసు రోడ్డు, పాతబస్టాండు, ఏడురోడ్ల కూడలి ప్రాంతాల్లో జరుగుతుంటాయి. నగరవాసులు ఏ వస్తువు కొనుగోలు చేయాలన్నా వైవీ.స్ట్రీట్‌కు రావాల్సి వస్తుంది. వారు వచ్చిన నాలుగు చక్రాల వాహనాలను పార్కింగ్ చేసేందుకు సరైన పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో రోడ్లపై ఎక్కడపడితే అక్కడ నిలిపేస్తున్నారు. పాతకలెక్టరేట్ ఎదుట రోడ్డుపై ప్రతి రోజు నాలుగు చక్రాల వాహనాలను పార్కింగ్ చేస్తుంటారు. దీంతో పాదచారులు రోడ్డుపై నడవడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. గోకుల్ కూడలి వద్ద మధ్యాహ్నం వేళల్లో నాలుగు చక్రాల వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేస్తుండటంతో మిగిలిన వాహనదారులు వెళ్లేందుకు కూడా స్థలం ఉండటం లేదు. ట్రాఫిక్ నియంత్రణపై పోలీసులు దృష్టి సారించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అప్పట్లో పార్కింగ్ కోసం స్థలాలు కేటాయించినా అవి దుర్వినియోగానికి గురవుతున్నాయి.

పాతకలెక్టరేట్ వద్ద రోడ్డుపై నిలిపిన వాహనాలు

సిగ్నల్ దీపాలు కరవు : నగరంలోని కొన్ని మార్గాల్లో తప్ప ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. కొందరు వాహనదారులు నిబంధనలు పాటించడం లేదు. ఏ వాహనదారుడు ఎటు వైపు నుంచి వస్తారో తెలియడం లేదు. కోటిరెడ్డి కూడలి, కృష్ణాకూడలి వద్ద ఏడాదిన్నరగా సిగ్నల్ దీపాలు ఏర్పాటు చేయలేదు. పాతబస్టాండు, క్రిస్టియన్ లైన్, బీకేఎం వీధి, రమేష్ థియేటర్ రోడ్డు, అప్సరా కూడలి ఇలా చాలా ప్రాంతాల్లో ట్రాఫిక్ కిక్కిరిసి ఉంటుంది. పోలీసులు ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి. **- ప్రసాద్, కడప**

భారీ వాహనాలు వస్తున్నాయి : ఉదయం వేళల్లో నగరంలోకి లారీలు, ఇతర పెద్ద వాహనాలు రాకూడదనే నిబంధన ఉంది. కానీ పెద్ద వాహనాలు యథేచ్ఛగా వస్తున్నాయి. దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ఉన్న సిగ్నల్ లైట్లు కూడా సరిగ్గా పని చేయడం లేదు. దీంతో కూడళ్ల వద్ద ప్రమాదాలు జరుగుతున్నాయి. పాత బస్టాండులో ట్రాఫిక్ సక్రమంగా లేదు. ఆటోవాలాలు ఎక్కడ పడితే అక్కడ నిలపడంతో ఇతర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. **- బాలమునీంద్ర, కడప**

బంగారు దుకాణాల తనిఖీ

వేంపల్లె, న్యూస్‌టుడే : వేంపల్లె పట్టణంలోని బంగారు దుకాణాలను మంగళవారం కడప విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. కడపకు చెందిన ఓ సీఐ, ఇరువురు సిబ్బంది ఇక్కడి బంగారు దుకాణాలు తనిఖీ చేశారు. దుకాణాల్లోని బంగారు వస్తువులను తూకాలు వేసి వాటిని రికార్డులో నమోదు చేసుకున్నారు. ఈ విషయం తెలియడంతో మిగిలిన బంగారు దుకాణాలు, వస్త్ర దుకాణాలు, ఇతర దుకాణాల వారు తమ దుకాణాలకు తలుపులు వేసుకున్నారు. తనిఖీలకు వచ్చిన వీరు ఒకటి, రెండు దుకాణాలను తనిఖీలు చేసిన తర్వాత సదరు సీఐ, ఇద్దరు ఉద్యోగులు బంగారు దుకాణాల వారితో చర్చలు జరిపి రూ.2 లక్షలకు పైగా వసూలు చేసినట్లు సమాచారం.

CHANGE OF NAME

I, Giffty, S/o Y.S. Jayapal (Old Name), Resident of D.No. 4-34, R.T.C. Colony, Chinna chowk, Y.S.R. Kadapa Dist., A.P., I here by declare that I have changed my name as **Y.S. ADINETH PRIYATHAM** (New Name) for all future purposes.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి : కడప వారి కోర్టులో

EP No. 123/2019 / OS No. 384/2011

1. Smt. కె.వెంకటకాప్య @ ద్రాక్ష వెంకటకాప్య, 2) కె. శివరామయ్య, -D.Hrs/వాదులు

Vs

1. Smt. కె.అంజనమ్మ గారు గతించినందున ఆమె వారసులైన J.Drs No : 2, 4 to 7 మరియు ఇతరులు - J.Drs

పై E.Pలో J.Drs No. 8 & 9లకు పత్రికాముఖముగా డెలివరీ నోటీసులు

To

J.Dr. No : 8 : బండి అనిల్‌కుమార్, తండ్రి కీ॥శే॥ సంజీవయ్య,

J.Dr No. 9 : శ్రీమతి బండి అమ్ములు, D/o కీ॥శే॥ సంజీవయ్య, J.Dr. No : 8 & 9ల నివాసం, డోర్ నెం : 92-275, సాయిపేట, కడప నగరం అను మీరు J.Dr. నెం : 8 మరియు 9 రులుగా బండి ప్రభావతమ్మ గారి వారసులుగా పై E.Pలో ఉంటున్నారు. పై E.Pలో మీ యొక్క హాజరు గాను వాయిదా 11.07.2025వ తేదీకి ఉన్నది. కావున సదరు 11.7.25వ తేదీన ఉ॥ గం॥ 10.30 ని॥లకు మీరు ఖుద్దున గానీ, వకీలు ద్వారా గానీ రాజశ్రీ పై కోర్టుకు హాజరై, మీకు పై E.Pలో ఏవైనా ఆక్షేపణలు/అభ్యంతరాలు ఉన్న యెడల కోర్టు వారికి తెలుపుకోనంతట పై E.Pని మీ పరోక్షముగా తీర్మానించెదరు.

(రాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

యం.సుధాకర్ బాబ్జీ, వకీలు, కడప.

పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకుడిగా శ్రీనివాసులురెడ్డి

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే : పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకుడిగా శ్రీనివాసులురెడ్డి మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఉన్న ఉపసంచాలకుడు రమణయ్య ఉద్యోగ విరమణ చేయడంతో సహాయ సంచాలకుడిగా ఉన్న శ్రీనివాసులురెడ్డికి ఉప సంచాలకుడిగా ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ పథకాలను రైతులకు అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

మాట్లాడుతున్న ఈవోపీఆర్డీ సురేష్ బాబు

సీహెచ్‌సీ భవన నిర్మాణంలో జాప్యంపై ఆగ్రహం

చెన్నూరు, న్యూస్‌టుడే : సమ్మిళిత అభివృద్ధితోనే ప్రగతి సాధ్యమని ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల సభా భవనంలో ఎంపీడీవో కిరణ్‌మోహన్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఉప్పరపల్లె ఎంపీటీసీ సభ్యుడు నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయని, అధికారులు స్పందించి వాటిని స్వాధీనం చేసుకుని అభివృద్ధి పనులకు వినియోగించాలని సూచించారు. అసంపూర్తిగా ఉన్న సీహెచ్‌సీ భవన నిర్మాణ పనుల్లో జాప్యం నెలకొనడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. కొండపేట మధ్య ఉన్న వంతెన దిగువ నుంచే అక్రమంగా ఇసుక తరలిస్తున్నా, ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికారుల తీరుపై పలువురు సర్పంచులు విమర్శించారు. కొండపేట గ్రామ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధి హామీ పనులు చేపట్టాలని ఎంపీటీసీ సభ్యుడు నాగిరెడ్డి కోరారు.

ట్రిపుల్ ఐటీ నిర్వాహక ఇన్‌ఛార్జిగా పవన్‌కుమార్

వేంపల్లె, న్యూస్‌టుడే : ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ ప్రాంగణ నిర్వాహక ఇన్‌ఛార్జిగా రాచవీటి పవన్‌కుమార్ నియమితులయ్యారు. ఇక్కడి ఇంజినీరింగ్ ఈసీఈ విభాగంలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న ఆయనను నిర్వాహక ఇన్‌ఛార్జిగా నియమించారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండష్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.me

బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.42/107-1, ఓబుల్‌రెడ్డి కాంప్లెక్స్, అప్పర సర్కిల్, జయనగర్ కాలనీ, కడప

డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: కడప-2 (ఇకపై కంపెనీ / లెండర్‌గా వ్యవహరించబడతారు)**

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు.కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1) **కుందా మహేశ్వర** తండ్రి బుడ్డయ్య, రెడ్డివారిపల్లి, సురభి, బాలతిమ్మయ్యగారిపల్లె, చక్రాయపేట మండలం, కడప జిల్లా
2) **కె.వెంకటేశ్వర్లు** తండ్రి వెంకటేశ్, డి.నెం.10/66, సాయిపేట, కడప
3) **డి.వెంకటసుబ్బయ్య,** తండ్రి వెంకటేష్, డి.నెం.3/168, రెడ్డివారిపల్లి, సురబీ, బాలతిమ్మయ్యగారిపల్లె, చక్రాయపేట మండలం, కడప జిల్లా

ఎన్‌పిఏ తేది: **10.04.2019** డిమాండ్ నోటీసు తేది: **24.06.2025**

ఋణ మొత్తం రూ.**25,00,000** (ఇరవై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)

రుణఅగ్రిమెంట్ నెం.**CUDP4TF1807310004**

బకాయి అమౌంట్: రూ.**1,07,92,764/-** (ఒక కోటి ఏడు లక్షల తొంభై రెండు వేల ఏడు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు

వైయస్ఆర్ జిల్లా, కడప రిజిస్ట్రేషన్ జిల్లా, కడప అర్బన్ సబ్ జిల్లా కడప గ్రామలెక్కదాఖలా కడప సిటీ మరియు మున్సిపల్ కార్పొరేషన్ వార్డునెం.10, బెల్లంమండి వీధి, సర్కారు మాగాణి, డి.నెం.43/4ఎ లో ఎ.0.50 సెంట్లలో ఎ.0.25 సెంట్లు మరియు ఇందున 0.15 సెంట్లు లేదా 0.060 హెక్టార్ల ఖాళీ భూమి, హద్దులు: (డి.నెం.10/85కు సమీపంలో): తూర్పు: డి.నెం.46లోని భూమి, పడమర: డ్రైనేజి కాలువ, ఉత్తరం: ఇతరులభూమి, దక్షిణం: కుందా వెంకటేశ్వర్లు ఆస్తి, ఈ హద్దుల మధ్య ఎ.0.15 సెంట్లు లేదా 0.060 హెక్టార్లు లేదా 726 చ.గ. ఖాళీ స్థలం దారి హక్కు మరియు అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా.

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించ వలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనపరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియ జేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13) ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకుండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

ప్రదేశం : కడప | సం/- అధీకృత అధికారి,
తేది : 30.06.2025 | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న డీసీసీబీ ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి, సీఈఓ రాజామణి, అధికారులు

రక్తదాన శిబిరానికి స్పందన

కడప గ్రామీణ, న్యూస్‌టుడే : జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. బ్యాంకు ఛైర్మన్ సూర్యనారాయణరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా బ్యాంకు సమావేశ మందిరంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు, ఉద్యోగులు రక్తదానం చేశారు. ఛైర్మన్ కేక్ కోసి పంచిపెట్టారు. సీఈఓ రాజామణి, బ్యాంకు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

జిల్లా ఆర్థిక ప్రగతికి చేయూతనివ్వాలని వినతి

అరవింద్‌నగర్, (కడప) న్యూస్‌టుడే : జిల్లా ఆర్థిక ప్రగతికి ప్రత్యేక చేయూతనివ్వాలని సీఎం చంద్రబాబును తెదేపా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, జమ్మలమడుగు బాధ్యుడు భూపేష్‌రెడ్డి కోరారు. మంగళవారం సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎంను కలిశారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఉక్కు పరిశ్రమకు సంబంధించిన పనులను వేగవంతం చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. అంతేకాకుండా సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరారు. దీనిపై సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందించారని తెలిపారు.

సీఎం చంద్రబాబును కలిసిన తెదేపా నాయకులు

పోస్టుమెన్లు అందరి బంధువులు

వేంపల్లె, న్యూస్‌టుడే : పోస్టుమెన్లు అందరి బంధువులని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి పేర్కొన్నారు. వేంపల్లెలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ పోస్టల్ ఉద్యోగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక తపాలా కార్యాలయంలో పని చేస్తున్న పోస్టుమెన్లు వెంకటశివయ్య, రామ్మూర్తి, షాహిదాను సత్కరించారు. కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువకుమార్ రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, ప్రొద్దుటూరు, వేంపల్లె కాంగ్రెస్ నేతలు నజీర్, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, వేమా రాజా పాల్గొన్నారు.

తొండూరులో గురుకుల పాఠశాల ఏర్పాటు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే : తొండూరు మండలంలోని మల్లేలలో అధునాతన వసతులతో జ్యోతిరావు పులే గురుకుల విద్యాలయాన్ని త్వరలో నిర్వహణలోకి తీసుకురానున్నట్లు కలెక్టరు శ్రీధర్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి కలెక్టరు క్యాంప్ కార్యాలయంలో గురుకుల పాఠశాలకు సంబంధించి వసతులు, పెండింగ్ పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వెనుకబడి తరగతులు, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యాధునిక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని రహదారి, విద్యుత్తు, తాగునీరు, పచ్చదనం తదితర అన్ని రకాల సౌకర్యాలను కల్పించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆర్‌అండ్‌బీ ఈఈ మాధవి, డీఈ జగదీశ్వరరెడ్డి, డీఈవో షంషుద్దీన్, ఏపీసీ నిత్యానందరాజు పాల్గొన్నారు.

www.JANAKULA.IN

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పులివెందుల, న్యూస్‌టుడే : పులివెందులలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దారు నజీర్ అహమ్మద్ మంగళవారం సిబ్బందితో కలిసి పరిశీలించారు. పులివెందుల పరిధిలో మొత్తం 73 పోలింగ్ కేంద్రాలు ఉండగా మంగళవారం 50 కేంద్రాలను పరిశీలించారు. 1200 కంటే ఎక్కువ ఓటర్లు కలిగిన పోలింగ్ కేంద్రాన్ని రెండుగా విభజించాలని ఎన్నికల అధికారులు సూచించడంతో వాటిపై దృష్టి సారించామన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిరసనలు

కడప, చిన్నచౌకు, న్యూస్‌టుడే : ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 4, 5 తేదీల్లో నిరసనలు చేపడుతున్నట్లు ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు ఏఆర్ మూర్తి తెలిపారు. కడపలోని యూనియన్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.. విద్యుత్తు బస్సుల కొనుగోలులో ప్రభుత్వం ఆర్టీసీకి సహకరించాలని కోరారు. ఆరేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగోన్నతులకు ప్రభుత్వం అనుమతి ఇవ్వాలని కోరారు. అయిదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఈయూ నాయకులు బాలసుబ్రమణ్యం, రాఘురామ్‌గౌడ్, బాలవెంకటేష్ పాల్గొన్నారు.

వారాహి మాతకు ప్రత్యేక పూజలు

మారుతీనగర్, న్యూస్‌టుడే : స్థానిక చిన్నబెస్తవీధిలో వెలసిన బాల పోలేరమ్మ ఆలయంలో వారాహిమాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మంగళవారం కుంకుమార్చనను ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల్లో అమ్మవారు శక్తి స్వరూపంగా, సప్తమాతృకలలో, మహాదశ విద్యలలో ఒకరుగా దర్శనమిస్తారని అర్చకులు తెలిపారు. ఆరో రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు ప్రత్యేక అలంకరణలు చేశారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

తెలంగాణ సీఈవో నివాళి

సమాధి వద్ద నివాళులర్పిస్తున్న సుదర్శన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు

రామసముద్రం : రామసముద్రం మండలం తిరుమలరెడ్డిపల్లెకు చెందిన దివంగత మాజీ ఎంపీపీ సి. నారాయణరెడ్డి నాలుగో వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన కుమారుడు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సమాధి వద్ద కుటుంబ సభ్యులు, గ్రామస్థులు పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. మండలం, పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీకి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. గ్రామస్థులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకుల వేతనాలు పెంచాలని వినతి

వేంపల్లె, న్యూస్‌టుడే : ఆర్జీయూకేటీ పరిధిలోని ఇడుపులపాయ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీలలో విధులు నిర్వహించే ఒప్పంద అతిథి అధ్యాపకుల వేతనాలు పెంచాలని ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.కె. నజీర్ హుస్సేన్, లోకనాథ్ మంత్రి నారా లోకేశ్‌ను కోరారు. ఈ మేరకు మంగళవారం ఉండవల్లిలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. నాలుగు ట్రిపుల్ ఐటీలలో 2018 నుంచి 40 మంది అతిథి అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. తమకు లెక్చరర్ హోదా ఇచ్చి వేతనాన్ని రూ.33వేలకు పెంచాలని కోరారు. సంఘం ప్రతినిధులు మణికిరణ్, నారాయణ, సునీత, రమాదేవి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు. ● తెదేపా బలోపేతానికి కృషి చేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని తెలుగు యువత నాయకులు గంగాధర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి మంత్రి లోకేశ్‌ను కోరారు. ఈ మేరకు ఉండవల్లిలో మంత్రిని కలిసి సమస్యలు విన్నవించారు.

సమస్యలను మంత్రి లోకేశ్‌కు వివరిస్తున్న నజీర్‌హుస్సేన్

డ్రైవర్లను ఆదుకోవాలని వినతి

సమావేశంలో పాల్గొన్న డ్రైవర్లు

పులివెందుల, న్యూస్‌టుడే : డ్రైవర్ల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి పరిష్కరించాలని సేఫ్టీ డ్రైవర్ల సంఘం వ్యవస్థాపకుడు అన్వర్ బాషా కోరారు. మంగళవారం పట్టణంలోని జీపు స్టాండు వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళలకు ఉచిత బస్సు పథకం ద్వారా ఆటో, క్యాబ్, జీపు డ్రైవర్లు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. రోడ్డు, టోల్ ట్యాక్స్‌లు భారంగా మారాయని పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. రాయలసీమ బాధ్యుడు రామక్రిష్ణయ్య యాదవ్, డ్రైవర్ల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

కడపలో విద్యార్థులకు బ్రష్‌లు పంపిణీ చేస్తున్న వైద్యుడు ఆదర్శరెడ్డి

కడపలో వైద్యులను సన్మానిస్తున్న ఇంటాక్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు

వైద్యులు.. ప్రాణదాతలు

వైద్యులు ప్రత్యక్ష దైవాలని పలువురు నాయకులు, అధికారులు పేర్కొన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని కడప, పులివెందుల, కమలాపురం నియోజకవర్గాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో వైద్యులను సత్కరించారు. కరోనా సమయంలో వైద్యులు అందించిన సేవలను కొనియాడారు. **- న్యూస్‌టుడే బృందం**

వేంపల్లెలో వైద్య దంపతులు సంతోష్‌కుమార్‌రెడ్డి, అన్నపూర్ణమ్మను సత్కరిస్తున్న డాక్టర్ బాషా, కుటుంబీకులు

(c) eenadu